ఈనాడు
అల్లూరి సీతారామరాజు
మంగళవారం 24 ఫిబ్రవరి 2026

‘ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన’ నేడు

ఈనాడు

విశాఖపట్నంలోని ‘డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ హాల్, బుల్లయ్య కాలేజ్ పక్కన, రామా టాకీస్ వద్ద నిర్వహణ.

GGU
GODAVARI GLOBAL UNIVERSITY
RAJAMAHENDRAVARAM, A.P.
Call: 994 999 3483 | www.ggu.edu.in

ఈనాడు- విశాఖపట్నం: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ‘ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన’ నిర్వహిస్తోంది. ‘డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ హాల్, బుల్లయ్య కాలేజ్ పక్కన, రామా టాకీస్ దరి, విశాఖపట్నంలో మంగళవారం ఉదయం 9.30 గంటలకు ఈ మెగా సైన్స్ ఫెయిర్ ప్రారంభం కానుంది. విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని వివిధ పాఠశాలలకు చెందిన ఆరు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు తమ ప్రాజెక్టులతో పాల్గొననున్నారు. విద్యార్థులను వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహించడం ‘ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన’ ముఖ్య ఉద్దేశం. సుమారు 100 ప్రాజెక్టులు ప్రదర్శించనున్నారు.

‘రత్నాచల్ ఎక్స్‌ప్రెస్’కు ఎల్‌హెచ్‌బీ బోగీలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ప్రయాణికుల సౌకర్యార్థం మంగళవారం నుంచి విజయవాడ- విశాఖ మధ్య రాకపోకలు సాగించే రత్నాచల్ ఎక్స్‌ప్రెస్‌కు(12718/17) ఎల్‌హెచ్‌బీ బోగీలు అమర్చుతున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె. పవన్‌కుమార్ తెలిపారు.

▼ మార్చి 1 నుంచి 23 వరకు సంబల్‌పూర్- నాందేడ్ (20809), మార్చి 2 నుంచి 24 వరకు నాందేడ్- సంబల్‌పూర్ (20810) రైళ్లకు 2 థర్డ్ ఏసీ, ఓ స్లీపర్ బోగీ జత చేయనున్నట్లు తెలిపారు. ▼ మార్చి 4 నుంచి 25 వరకు సంబల్‌పూర్- ఈరోడ్ (08311), మార్చి 6 నుంచి 27 వరకు ఈరోడ్- సంబల్‌పూర్ (08312) రైళ్లకు 2 థర్డ్ ఏసీ, ఓ స్లీపర్ బోగీలను జత చేయనున్నట్లు తెలిపారు.

జాతీయ బురద రహదారి

జి.మాడుగుల మండలంలో సోమవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారి వర్షానికి బురదమయంగా మారింది. గాంధీనగర్‌లో సుమారు కిలోమీటరు దూరం ఎర్ర మట్టిలో వాహనచోదకులు నానా అవస్థలు పడ్డారు. జారి పడటంతో పలువురికి గాయాలయ్యాయి. రహదారి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండటంతో రాకపోకలకు ఇబ్బందులు పడాల్సి వస్తోందని చోదకులు వాపోతున్నారు. - న్యూస్‌టుడే, జి.మాడుగుల

అత్యవసర వైద్యం.. ఎగిరొచ్చే సాయం

పాడేరు, న్యూస్‌టుడే: మన్యంలోని మారుమూల గిరిజన ప్రాంతాలకు వైద్యసేవలు అందించడం ఇప్పటికీ పెద్ద సవాలే. కొండ ప్రాంతాల్లో పాము కరిచినా.. అత్యవసరంగా ఇంజక్షన్ వేయాలన్నా అప్పటికప్పుడు దొరకని పరిస్థితి. రక్త పరీక్షలు నిర్వహించాలంటే సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో గిరిజనుల కష్టాలను దూరం చేసేందుకు కూటమి ప్రభుత్వం సరికొత్త సాంకేతిక అస్త్రాన్ని సిద్ధం చేస్తోంది. రాష్ట్రంలోనే తొలిసారి వైద్య సేవలకు డ్రోన్ ఉపయోగించే అంశాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలిస్తోంది.

మందులు తరలించేందుకు ఉపయోగిస్తున్న డ్రోన్

జిల్లాలో దాదాపు 244 గ్రామ పంచాయతీలున్నాయి. వాటి పరిధిలో సుమారు 3,915 గ్రామాలుండగా వాటిలో ఇప్పటికి కేవలం 1,724 గ్రామాలకు మాత్రమే రహదారి లేదు. మిగిలిన 2,191 గ్రామాలకు ఎలాంటి రవాణా సదుపాయం లేదు. అత్యవసర సమయాల్లో ఈ గ్రామాలకు చేరుకోవాలంటే కాలినడకే శరణ్యం. ఆపదలు, అనుకోని విపత్తుల సమయాల్లో ఈ గ్రామాల ప్రజలకు వైద్య సేవలందడం లేదు. కనీసం బైక్ అంబులెన్సులు కూడా వెళ్లలేని పరిస్థితి. ఈ కారణంగానే నేటికీ గిరిజన ప్రాంతాల్లో తరచూ డోలీమోతలపై గిరిజనులు ఆధారపడాల్సి వస్తోంది. ఈ పరిస్థితిని గుర్తించిన ప్రభుత్వం ఆధునిక సాంకేతికత సహాయంతో గిరిజనులకు కనీస వైద్య సేవలు అందించాలని నిర్ణయించింది. పాడేరు కేంద్రంగా పైలట్ ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది.

▼ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ ఏడాది జనవరిలో డ్రోన్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఇక్కడి నుంచి చుట్టుపక్కల ప్రాంతాల్లోని 60 నుంచి 80 కిలోమీటర్ల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఈ సెంటర్‌ను అనుసంధానం చేశారు. ఇక్కడి నుంచి ఆరోగ్య కేంద్రాలకు డ్రోన్ ద్వారా ఔషధాలు పంపడంతోపాటు.. గ్రామాల నుంచి రక్త, మల, మూత్ర నమూనాలు వైద్య పరీక్షల కోసం తీసుకొస్తున్నారు. ఈ మేరకు రెడ్‌వింగ్ అనే ప్రైవేట్ సంస్థతో వైద్య-కుటుంబ సంక్షేమ శాఖ ఒప్పందం కుదుర్చుకుంది. ఇప్పటికే ఈశాన్య రాష్ట్రమైన అరుణాచల్ ప్రదేశ్‌లో సేవలందిస్తున్న ఈ సంస్థ రాష్ట్రంలో ‘ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్’ కింద ప్రాథమికంగా ఆరు నెలలపాటు ఉచితంగా సేవలు అందించడానికి అంగీకరించింది. భవిష్యత్తులో విశాఖ కేజీహెచ్ నుంచి పాడేరుకు మందుల రవాణాకూ డ్రోన్లు వినియోగించాలని భావిస్తున్నారు. కోల్డ్‌చైన్ సదుపాయంతో రెండు కేజీల వరకు డ్రోన్లు రవాణా చేయగలుగుతాయి.

▪ ఇప్పటికే ట్రయల్‌రన్‌లో భాగంగా చింతపల్లి, తాజంగి డ్రోన్లు పలుమార్లు వచ్చి వెళ్లాయి. రానున్న రోజుల్లో వైద్యులు, సిబ్బంది వెళ్లలేని ప్రాంతాలకు డ్రోన్ల సహాయంతో అత్యవసర మందులు, ఇతర వ్యాక్సిన్లు పంపించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

▪ పాడేరు, చింతపల్లి, అరకు, అనంతగిరి, ముంచంగిపుట్టు, సీలేరు వంటి ప్రాంతాల్లోని మారుమూల గ్రామాలకు డ్రోన్ సేవలను ప్రయోగాత్మకంగా పరిశీలిస్తున్నారు.

▪ రహదారి సదుపాయం లేని మారుమూల గ్రామాలకు డ్రోన్ల ద్వారా అందే వైద్య సేవలు ఎంతో మేలు చేస్తాయని, అత్యవసర పరిస్థితుల్లో ఈ గిరిజనుల తలరాతను మార్చేస్తాయని రెడ్‌వింగ్ సంస్థ ప్రతినిధి డాక్టర్ దీపిక పేర్కొన్నారు.

నకిలీ సామగ్రితో టోకరా

అరకులోయ, న్యూస్‌టుడే: మీరు రూపాయి కూడా చెల్లించనవసరం లేదు. మీకు కావాల్సిన సామగ్రి మీ ఇంటికే తెచ్చి అందిస్తాం అంటూ గిరిజన గ్రామాల్లో ప్రచారం చేస్తూ ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. విజయవాడ, నెల్లూరు, రాజమహేంద్రవరం తదితర ప్రాంతాలకు చెందిన వ్యాపారులు గిరిజన ప్రాంతాల్లో తిష్ఠ వేసి గిరిజనులను మోసం చేస్తున్నారు. వీరు స్వయంగా గ్రామాలకు వాహనాలపై వచ్చి వస్తువులు చేతిలో పెడుతున్నారు. ఎవరో దళారులు గిరిజనులపై కరుణ చూపిస్తున్నారనుకుంటే పొరబడినట్టే. వీరు ఈ వస్తువులకు వాయిదాల రూపంలో చెల్లించమని అడుగుతారు. ఇంతవరకు బాగానే ఉందనిపించినా... ఇక్కడే పెద్ద మోసం దాగుంది. స్వల్పకాలిక రుణం పేరుతో వీరు అంటగట్టే వస్తువ్ నాణ్యతలేని సామగ్రే. మిక్సీలు, కుక్కర్లు, టీవీలు, ఫ్యాన్ల ఎలక్ట్రానిక్ పరికరాలు నకిలీ బ్రాండ్లే. చిన్నపాటి తేడా ఉండే కంపెనీల పేర్లతో ఉన్న సామగ్రిని ఆటోల్లో పెట్టుకుని గ్రామాల్లో తిరుగుతూ విక్రయాలు చేస్తున్నారు. ఇవన్నీ జాతీయ నాణ్యత ప్రమాణాల సంస్థ (బీఐఎస్) ముద్రలేని వస్తువులే కావడం గమనార్హం. కొనుగోలుదారుల నుంచి ఆధార్ కార్డును తీసుకుని రూ. 1500 వస్తువును రూ. 3500 చొప్పున విక్రయిస్తున్నారు. గ్రామాల్లోని ప్రజలకు కంపెనీలపై అంతగా అవగాహన లేకపోవటంతో నిజమైన కంపెనీ వస్తువులుగా భావించి వారు చెప్పిన ధరకే కొనుగోలు చేస్తున్నారు. జిల్లాలో ప్రస్తుతం అన్నిచోట్లా ఈ వ్యాపారం జోరుగా సాగుతోంది. నకిలీ వస్తువులు కావడంతో వీటికి గ్యారంటీ, వారంటీ ఉండటం లేదు. వస్తువులు త్వరగా పాడైపోయినా వినియోగదారులు ఫిర్యాదు చేస్తున్నా వ్యాపారులు జులుం ప్రదర్శించి తమ సొమ్ము వసూలు చేసుకుంటున్నారు. నకిలీ వస్తువుల విక్రయాలపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించాలని గిరిజనులు కోరుతున్నారు.

గ్రామానికి ఆటోలో తీసుకువచ్చిన వస్తు సామగ్రి

తొలిరోజు 259 మంది గైర్హాజరు

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షల ప్రారంభం

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు సోమవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. 16 పరీక్ష కేంద్రాల్లో 4,727 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా.. 259 మంది గైర్హాజరయ్యారని డీఈవో భీమశంకరరావు చెప్పారు. ఉదయం 8.30 గంటలకు విద్యార్థులను గేటు వద్ద తనిఖీ కేంద్రాల్లోకి అనుమతించారు. పాడేరు మండలం రాయిమల పుట్టు గ్రామానికి చెందిన దివ్యాంగ విద్యార్థి సాలేబు శంకర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రానికి సోదరుడి సాయంతో వచ్చి పరీక్షకు హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని సహాయ కలెక్టర్ సాహిత్, రాష్ట్ర పరిశీలకుడు సుబ్రహ్మణ్యం వేర్వేరుగా పరిశీలించారు. పాడేరు శివారులో ఉన్న అగశపల్లి కేజీబీవీ విద్యార్థినులు, వమ్ము రిషువు గురుకుల, కేజీబీవీ విద్యార్థినులు పరీక్ష కేంద్రానికి వెళ్లేందుకు ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేశారు.

పెదబయలు గురుకుల కళాశాల ఆవరణలో విద్యార్థులను తనిఖీ చేస్తున్న పోలీసులు

అకాల వర్షం.. అంతటా కష్టం

పాడేరు, కొయ్యూరు, అనంతగిరి, పెదబయలు/గ్రామీణం, గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: ఈదురుగాలులతో వర్షం కురవడంతో జన జీవనం స్తంభించింది. జిల్లా వ్యాప్తంగా సోమవారం పలుచోట్ల వర్షం పడింది. నిర్మాణంలోనున్న జాతీయ రహదారి చిత్తడిగా మారడంతో రాకపోకలు సాగించేందుకు వాహన చోదకులు నానా పాట్లు పడ్డారు. అనంతగిరి మండల పరిధిలో డముకు, టైడా, శివలింగపురం, పినకోట, పెదకోట, కివర్ల తదితర ప్రాంతాల్లో సాయంత్రం 5 నుంచి 6.30 గంటల వరకు వర్షం కురిసింది. పెదబయలులో వారపు సంతకు వచ్చిన వారంతా ఇబ్బందులు పడ్డారు. కొయ్యూరు మండల కేంద్రంతోపాటు కాకరపాడు, చింతలపూడి, రాజానపల్లి, నడింపాలెం, పెదమాకవరం, శరభన్నపాలెం, బాలారం, డౌనూరులో ఓ మోస్తరు వర్షం పడింది. పాడేరు నుంచి పెదబయలు వచ్చే మార్గంలో పలుచోట్ల రహదారి అంచుల్లో నీరు చేరడంతో వాహనచోదకులు నిదానంగా రాకపోకలు సాగించారు.

దారకొండలో కురుస్తున్న వర్షం

పెదబయలులో వర్షంతో సంత ప్రదేశం ఖాళీ

ఆన్‌లైన్‌లోనూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రతి సోమవారం ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తోంది. కలెక్టరేట్, జిల్లా పోలీసు కార్యాలయాలకు వృద్ధులు, మహిళలు వ్యయప్రయాసల కోర్చి రావాల్సి ఉండటంతో ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసింది. ఇకపై ఆన్‌లైన్‌లోనూ ఫిర్యాదులు చేసేలా వెసులుబాటు కల్పించింది. ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు టోల్‌ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది.

▪ తొలుత pgrs.ap.gov.in వెబ్‌సైట్ హోం పేజీకి వెళ్లి లాగిన్‌పై క్లిక్ చేయాలి. సిటిజన్ ఐచ్ఛికం ఎంపిక చేసుకోవాలి. ఆధార్ నంబరు నమోదు చేయగానే ఓటీపీ వస్తుంది. దాని ద్వారా లాగిన్ అవ్వాలి. ఫిర్యాదు వ్యక్తిగతమా/సంఘానికి సంబంధించినదా అడుగుతుంది. పోలీసు శాఖకు సంబంధించినది అయితే సంబంధిత స్టేషన్‌కు వెళ్తుంది. పోలీసులు విచారించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు. సెల్‌ఫోన్ నుంచి 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. ప్రతి ఒక్కరూ ఈ సేవలను వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

అంతదూరం వెళ్లేసరికి అంతా బుగ్గి!

రెండు జిల్లాలు.. తొమ్మిది మండలాలు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

ఎండా కాలంలో అగ్ని ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఎక్కువ. ప్రజల నిర్లక్ష్యం, ఏమరపాటు ఇందుకు కారణమవుతుంది. ఈ ఏడాది మహాశివరాత్రి మరుసటి రోజు నుంచే భానుడు చుర్రుమంటున్నాడు. వేసవి ఆరంభంలోనే అగ్నిప్రమాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.

నీలంపేటలో నీలగిరి తోటకు అంటుకున్న మంటలు

నర్సీపట్నం అగ్నిమాపక కేంద్రం పరిధి చాలా ఎక్కువ. ఈ కేంద్రం నుంచి చివరి గ్రామాలు, మండల కేంద్రాలు 70 నుంచి 130 కిలోమీటర్ల దూరాన ఉన్నాయి. రోలుగుంట, కోటవురట్ల, నర్సీపట్నం, మాకవరపాలెం, నాతవరం, గొలుగొండ, అల్లూరి జిల్లాలోని గూడెంకొత్తవీధి, చింతపల్లి, కొయ్యూరు మండలాలు ఈ కేంద్రం పరిధిలోనే ఉన్నాయి. ఒకే సమయంలో రెండు చోట్ల అగ్నిప్రమాదాలు సంభవిస్తే ఎలమంచిలి, తుని, రావికమతం, అనకాపల్లిలోని కేంద్రాల నుంచి శకటాలను రప్పించాల్సి వస్తోంది. 28 కి.మీ. దూరానికి 50 కి.మీ. దూరంలో ఉన్న పొరుగు కేంద్రాల నుంచి శకటం వచ్చే సరికి జరగాల్సిన నష్టం జరిగిపోతోంది.

▪ నర్సీపట్నం కేంద్రం పరిధిలో గడిచిన ఐదేళ్లలో 553 అగ్నిప్రమాదాలు జరిగి రూ.9.84 కోట్ల ఆస్తి నష్టం జరిగింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ఇప్పటివరకు 18 చోట్ల ప్రమాదాలు సంభవించాయి. రూ.12.5 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని అంచనా. సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను ఆర్పడం ద్వారా రూ.51 లక్షల విలువైన ఆస్తిని కాపాడారు. తగిన వసతి, భవనం, అవసరమైన భూమి అందుబాటులో ఉన్నందున నర్సీపట్నంలో రెండో అగ్నిమాపక యూనిట్ ఏర్పాటు చేయాల్సిన అవసరముంది.

▪ రోలుగుంట మండలం కొంతలంలో ఈ నెల 12న నీలగిరి, టేకు, సరుగుడు తోటలు దగ్ధమై రూ. 1.2 లక్షల నష్టం వాటిల్లింది. అదే రోజు నాతవరం మండలం దద్దుగులలో పది ఎకరాల్లో సరుగుడు తోట, రెండు పూరిళ్లు కాలిపోయి రూ. 5 లక్షల ఆస్తి నష్టం జరిగింది. ఈనెల 8న నీలంపేట సమీపంలోని సాధూపాకల వద్ద పది ఎకరాల్లోని నీలగిరి తోటకు మంటలు అంటుకుని రూ. 2 లక్షల నష్టం వాటిల్లింది. తోటలతోపాటు గడ్డివాములు, వరికుప్పలు ఎక్కువగా కాలిపోయాయి.

ప్రమాదాల్లో నష్టపోయేది ఎక్కువగా రైతులే కావడం గమనార్హం. మద్యం సేవించేందుకు ఊరవతల తోటల్లోకి వెళ్లే వారు సిగరెట్ తాగి ఆర్పకుండా పడేస్తుండటంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. చాలా గ్రామాల్లో రోడ్డు పక్కనే చెత్తకుప్పలు ఉంటాయి. వీటికి పారిశుద్ధ్య సిబ్బంది నిప్పుపెట్టి వెళ్తుంటారు. మంటలు ఎగిసి సమీపంలోని తోటలకు అంటుకుంటున్నాయి. నెల్లిమెట్ట సమీపంలో ఇటీవల చెత్త నుంచి మంటలు ఎగసిపడుతుండటం గమనించిన పోలీసులు వెంటనే ఆర్పివేశారు.

నిర్లక్ష్యం ఇసుమంతైనా వద్దు...

చుట్ట, బీడీ, సిగరెట్ కాల్చి ఆర్పకుండా పడేయడం వల్లే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ నెలలో ఇప్పటి వరకు జరిగిన ఘటనలను విశ్లేషిస్తే తెలుస్తోంది. పొగతాగే వారి నిర్లక్ష్యం పెను నష్టానికి దారితీస్తోంది. తోటలు ఉన్న రైతులు ఫైర్‌లైన్లు ఏర్పాటు చేసుకుంటే ప్రమాద తీవ్రత తగ్గించుకోవచ్చు. నర్సీపట్నంలో రెండో యూనిట్ అగ్నిమాపక వాహనం అవసరాన్ని జిల్లా అధికారులు సభాపతి అయ్యన్నపాత్రుడి దృష్టికి తీసుకువెళ్లారు. - పి.ఎ.స్వామి, అగ్నిమాపక అధికారి, నర్సీపట్నం

ఖర్చు లేకుండా సౌరవిద్యుత్తు

ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా పీఎం సూర్యఘర్

అనకాపల్లి, న్యూస్‌టుడే

జిల్లాలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పొందుతున్న ఎస్సీ, ఎస్టీవర్గాలకు ఉచితంగా సౌర పలకలు ఏర్పాటు చేయడానికి విద్యుత్తు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. పైకప్పు అనువుగా ఉన్నవారి ఇళ్లకు రెండు కిలోవాట్ల సామర్థ్యంతో సౌరవిద్యుత్తు అందించనున్నారు. జిల్లాలో 39,440 ఇళ్లు ఉన్నట్లు గుర్తించారు. వీరిలో సొంత ఇళ్లు ఉన్నవారు, స్లాబ్‌లు కలిగిన వారు 21,480 వరకు ఉన్నారు. వీరిలో 15,860 మంది వీటి ఏర్పాటుకు ముందుకు వచ్చారు. అనకాపల్లి, కశింకోట, నర్సీపట్నం డివిజన్ల వారీగా టెండర్లు పిలిచారు. ఇప్పటికే గుత్తేదారులు సర్వే మొదలుపెట్టారు. మార్చి నెలాఖరులోగా అన్ని సౌర విద్యుత్తు కనెక్షన్లు వేస్తామని పర్యవేక్షక ఇంజినీర్ ప్రసాద్ తెలిపారు.

● పీఎం సూర్యఘర్ కింద ఒక్కో ఇంటిపై రెండు కిలోవాట్ల సౌర విద్యుత్తు పలకలు ఏర్పాటు చేస్తారు. లబ్ధిదారులు పైసా కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. ఇందుకు అయ్యే వ్యయంలో 55 శాతం కేంద్రం, 45 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తాయి. సౌర విద్యుత్తు ప్యానళ్లు ద్వారా నెలకు 240 యూనిట్లు విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. ప్రభుత్వం ఈవర్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అమలు చేస్తుంది. ఇప్పుడు వీటి ఏర్పాటుతో మరో 40 యూనిట్ల వరకు వినియోగించుకోవచ్చు. వీటిని అమర్చిన ఇంటికి నెలకు రూ.200 చొప్పున విద్యుత్తు అద్దె కూడా చెల్లిస్తుంది. భవిష్యత్తులో వీరు స్మార్ట్‌మీటర్ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉండదు.

చైతన్యం తెస్తున్నాం ...

సోలార్ ప్యానళ్లు పెట్టుకోవాలని ఎస్సీ, ఎస్టీలతో పాటు అందరికీ చెబుతున్నామని ఎస్ఈ జి.ప్రసాద్ తెలిపారు. ఈమేరకు సిబ్బంది స్వయంగా వెళ్లి చైతన్యం చేస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్ని ఇళ్లు ఉన్నాయి అక్కడ పలకలు ఏర్పాటు చేయడానికి అవకాశం ఏమేరకు ఉంది వంటి వివరాలు సేకరించామని తెలిపారు.

వీఎంఆర్‌డీఏ పనుల పురోగతిపై సమీక్ష

సిరిపురం(ఏయూ ప్రాంగణం), న్యూస్‌టుడే: వీఎంఆర్‌డీఏ ప్రణాళిక విభాగం అధికారులతో సంస్థ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్ సోమవారం సమీక్ష నిర్వహించారు. మాస్టర్‌ప్లాన్ ప్రాధాన్యత, రహదారుల రైట్ ఆఫ్ వే(ఆర్‌ఓడబ్ల్యూ) నిర్మాణ పరిహారం చెల్లింపులు, టెండర్ల స్థితి, పనుల పురోగతి, విద్యుత్తు స్తంభాల మార్పిడి, అమలు గడువులపై సమగ్రంగా చర్చించారు. అడవివరం - శొంఠ్యాం రహదారిలో ఉన్న ప్రైవేట్ నిర్మాణాల తొలగింపు ఈనెల 24 నుంచి ప్రారంభించాలని, 14కేవీ విద్యుత్తు స్తంభాల మార్పిడి పనులు మార్చి 15లోగా పూర్తి చేయాలని, ఈకో-సెన్సిటివ్ జోన్ పరిధిలో పనులు ఆలస్యం కాకుండా చేపట్టాలని, రక్షిత అటవీ ప్రాంత పరిధి(1.8కి.మీ)లో పనులు ప్రభుత్వం నుంచి అనుమతులు పొందిన తరువాత మాత్రమే చేపట్టాలన్నారు. తాళ్లవలస - కొత్తవలస రహదారి నిర్మాణంలో అంగీకారం తెలిపిన కట్టడాలను తక్షణమే తొలగించాలని, స్పందించని యజమానులకు నోటీసులు జారీ చేసి వారితో ప్రత్యక్షంగా చర్చించి సమస్యను పరిష్కరించాలన్నారు. బోయపాలెం - కాపులుప్పాడ, వేపగుంట - పినగాడి రహదారి టీడీఆర్ చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి ఆదివారం రహదారి నిర్మాణ పనులను డ్రోన్ ద్వారా చిత్రీకరించాలని నిర్ణయించారు. సమావేశంలో సంయుక్త కమిషనర్ రమేశ్, ప్రధాన ఇంజినీర్ వినయ్‌కుమార్, ప్రధాన ప్రణాళిక అధికారిణి వి.శిల్ప, ఆర్‌డీవో సంగీత్ మాథుర్, పర్యవేక్షక ఇంజినీర్ భవానీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీలేరులో విదేశీయుల సందడి

స్థానికులతో మాట్లాడుతున్న విదేశీయులు

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరులో మార్కెట్ సెంటర్‌లో జర్మనీకి చెందిన ఎం.దువైన్, జాబీబెన్ సోమవారం సందడి చేశారు. ఈ నెల 16న బైక్‌పై బయలుదేరి దిల్లీ నుంచి విజయవాడ, విశాఖ మీదుగా అరకులోయ, లంబసింగి అందాలను చూసి సీలేరు చేరుకున్నారు. భారతీయ సంస్కృతి, గిరిజనుల ఆచార సాంప్రదాయాలు చూసేందుకు ఈ యాత్ర చేపట్టామన్నారు. మన్యంలో ప్రకృతి అందాలు మనసును పులకింపచేసేలా ఉన్నాయన్నారు. సీలేరు నుంచి రంపచోడవరం మీదుగా రాజమహేంద్రవరం వెళ్తున్నట్లు చెప్పారు.

రంజాన్ వేళలు
ఇఫ్తార్: మంగళవారం సాయంత్రం 6:11 గం॥లకు
సహరి: బుధవారం తెల్లవారుజాము 4:59 గం॥లకు

పైన కూరగాయలు.. లోపల గంజాయి!

రూ. 1.19 కోట్ల విలువైన సరకు పట్టివేత

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: గంజాయి రవాణా కోసమే రెండు వాహనాలను స్మగర్లు కొనుగోలు చేశారు. వాటికి రహస్య అరలు తయారు చేయించారు. అందులో గంజాయి ప్యాకెట్లను ఉంచి ఎవరికీ అనుమానం రాకుండా పైన కూరగాయల లోడుతో ఒడిశా నుంచి అల్లూరి జిల్లా మీదుగా వస్తూ సోమవారం పోలీసులకు పట్టుబడ్డారు. 80 ప్యాకెట్లలో 160 కేజీల గంజాయితోపాటు రెండు బొలెరోలు, ఒక కారు, మోటారు సైకిల్, తొమ్మిది సెల్‌ఫోన్ల స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.1.19 కోట్లు ఉంటుందని నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

✦ తూర్పుగోదావరి జిల్లా మండపేటలోని సైదులుపేటకు చెందిన గుల్లిపల్లి హరిబాబు (36) ప్రధాన నిందితుడు. కంప్యూటర్స్ సైన్స్ చదివాడు. 2018లో 80 కేజీల గంజాయితో పట్టుబడి జైలుకు వెళ్లాడు. అక్కడ గంజాయి నిందితులతో కలిసి ముఠాగా ఏర్పడ్డాడు. కారాగారం నుంచి బయటకు వచ్చాక ఇద్దరు నిందితుల పేరుతో రెండు బొలెరో వాహనాలను కొనుగోలు చేశాడు. వాటికి రహస్య అరలు తయారు చేయించాడు. ఒడిశాలో కొనుగోలు చేసిన గంజాయిని రహస్య అరల్లో దాచి పైన కూరగాయలు లోడుతో ఇప్పటివరకు 12 పర్యాయాలు రవాణా చేశాడు. తాజాగా తమిళనాడులోని దిండిగల్‌కు గంజాయి తరలించే క్రమంలో ముఠా పోలీసులకు దొరికిపోయింది. పట్టుబడిన వారిలో మండపేటలోని రాజారత్నం వీధికి చెందిన వీరవల్లి దుర్గారావు, అల్లూరి జిల్లా పెదబయలు మండలం వన్నాడ గ్రామానికి చెందిన కొర్రా బొంజిబాబు, బయరాజులు గ్రామానికి చెందిన బొండా ప్రభాకర్, జి.మాడుగుల మండలం కరకపల్లికి చెందిన వంతల దావీదు ఉన్నారు. మండపేటకు చెందిన మాచవరపు ప్రసాదు, జి.మాడుగుల మండలం కరకపల్లికి చెందిన వంతల ఎలియా పారిపోయారు. వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

స్వాధీనం చేసుకున్న వాహనాలు

✦ నిందితులు ఒడిశాలోని కోటిపల్లి, జాన్‌బాయ్, మల్కాన్‌గిరి, అల్లూరి జిల్లా పెదబయలు, జి.మాడుగుల, చెరుకుంపాకలు, చింతపల్లి, రంపుల ఘాటీ, రింతాడ, రత్నంపేట, ఆడాకుల మీదుగా వస్తూ అనకాపల్లి జిల్లా నాతవరం మండలం వెదురుపల్లి వద్ద పోలీసులకు దొరికిపోయారు. నిందితుల్లో ఒకరు పారిపోతుండటంతో హెడ్ కానిస్టేబుల్ మూడు కిలోమీటర్లు వెంబడించి పట్టుకున్నారు. గంజాయితో నిందితులను అరెస్టు చేసిన సీఐ రేవతమ్మ, ఎస్సైలు తారకేశ్వరరావు (నాతవరం), రుషికేశ్వరరావు (కృష్ణదేవిపేట), రాజారావు (నర్సీపట్నం గ్రామీణం)ను డీఎస్పీ అభినందించారు.

‘డయల్ యువర్ సీఎండీ’కి అంతంతమాత్రమే స్పందన

13 జిల్లాల నుంచి 43 ఫిర్యాదులు రాక

విశాఖపట్నం, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారానికి ఈపీడీసీఎల్ సోమవారం గురుద్వారా దరి కార్పొరేట్ కార్యాలయంలో చేపట్టిన ‘డయల్ యువర్ సీఎండీ’ కార్యక్రమానికి స్పందన అంతంతమాత్రంగానే వచ్చింది. 13 జిల్లాల నుంచి కేవలం 43 మంది వినియోగదారులు తమ సమస్యలను సీఎండీ ఇమ్మడి పృథ్వీతేజ్ దృష్టికి తీసుకొచ్చారు. వీటిలో ప్రధానంగా విద్యుత్తు సరఫరాలో హెచ్చుతగ్గులు, రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటులో ఇబ్బందులు, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడిలో జాప్యం, వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ల ఎస్టిమేషన్లు, లైన్లు, బిల్లులు, స్తంభాల మార్పిడి వంటి పలు రకాల సమస్యలపై ఫిర్యాదులు రాగా వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని సీఎండీ హామీ ఇచ్చారు. 13 జిల్లాలకు సంబంధించిన కార్యక్రమం అయినప్పటికీ ప్రచార లోపం కారణంగా ఆశించినంతగా స్పందన రావడం లేదని, కార్యక్రమం తాలూకా ఉద్దేశాన్ని క్షేత్రస్థాయికి చేరుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు టి.వి.సూర్యప్రకాశ్, టి.వనజ, ఎస్.హరిబాబు, సీజీఎం వి.విజయలలిత, జీఎం ఎం.ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

ఫోన్‌లో సమస్యలు వింటున్న సీఎండీ ఇమ్మడి పృథ్వీతేజ్, అధికారులు

(c) eenadu

మత్తు తలకెక్కి.. అతివేగంతో రోడ్డెక్కి

గంజాయి, మద్యం మత్తులో ప్రమాదాల బారిన

ఈనాడు–విశాఖపట్నం: నగర రహదారులపై ఎక్కడో ఒకచోట నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. మత్తు, అతివేగం వల్ల నిండు ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. ద్విచక్ర వాహన చోదకులే ఎక్కువగా ప్రమాదాలబారిన పడుతున్నారు. అతివేగానికి, మద్యం మత్తుకు కళ్లెం వేసేలా తనిఖీలను ఇంకా సమర్థంగా నిర్వహించాల్సి ఉంది.

చీకట్లో గుర్తించక: పారిశ్రామిక ప్రాంతాలు, ఎన్ఏడీ కూడలి, తెలుగు తల్లి పైవంతెన, బీచ్ రోడ్డు, బీఆర్‌టీఎస్ మార్గాల్లో రాత్రి వేళల్లోనూ పలువురు ద్విచక్ర వాహన చోదకులు అతివేగంగా నడుపుతున్నారు. బీచ్ రోడ్డులో నిర్మానుష్య ప్రదేశాల్లో మద్యం, గంజాయి తాగి గమ్యానికి చేరుకునే క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నారు.

ద్విచక్ర వాహన ప్రమాదాలు

సంవత్సరం	ప్రమాదాలు	మృతులు	క్షతగాత్రులు
2023	350	95	215
2024	295	130	265
2025	252	141	250పైగా

కాలనీల్లో కొన్నిచోట్ల వీధిదీపాలు లేక వేగ నిరోధకాలు, గుంతలు గుర్తించక అదుపుతప్పి పడిపోతున్నారు.





సిబ్బంది చేతివాటం

బ్రీత్ అనలైజర్స్‌తో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేసే కొందరు సిబ్బందే మద్యం మత్తులో ఉంటున్నారనే ఆరోపణలూ వస్తున్నాయి. మరికొందరు మద్యం తాగిన వారిని గుర్తించినా వదిలేసేందుకు డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు చర్చ సాగుతోంది. కొందరిపై ఇలా ఆరోపణలు రాగా... నిర్ధారించిన వారిపై సీపీ చర్యలు తీసుకున్న ఉదంతాలున్నాయి. బీచ్ రోడ్డులో ప్రత్యేక బృందాలు నిర్మానుష్య ప్రదేశాల్లో మద్యం తాగిన వారిని పట్టుకున్నా సమీప కొన్ని దుకాణాల నంబర్లకు మందుబాబులతో ఫోన్‌పేలు చేయించి వదిలేస్తున్నారు. గతేడాది డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో రూ.10.49 కోట్ల జరిమానా విధించారు.

సేంద్రియంలో 'రాణి'ంపు

మడుల్లో ఆకుకూరలు, కూరగాయల సాగు

రైతేరాజు

పాయకరావుపేట, న్యూస్‌టుడే

సేంద్రియ విధానాలను అనుసరిస్తూ పండించిన పంటలకు మార్కెట్‌లో ఎప్పుడూ డిమాండు ఉంటుంది. ఖాళీ మడుల్లో కూరగాయలు, ఆకుకూరలు పండిస్తూ మహిళలు సేంద్రియ సాగులో రాణిస్తున్నారు. పాయకరావుపేట మండలం నామవరం గ్రామానికి చెందిన దార్ల భవాని ప్రకృతి వ్యవసాయం విభాగంలో పని చేస్తూ స్థానికంగా ఐదుగురు మహిళలకు అవగాహన కల్పించారు. వారితో కలిసి ఇళ్ల వద్ద ఖాళీ స్థలాల్లో సేంద్రియ పద్ధతుల్లో పంటలు పండించేందుకు నడుంబిగించారు. తోటకూర, గోంగూర, చుక్కకూర, పాలకూర, కొత్తిమీర, వంగ, ముల్లంగి, క్యారెట్, బీట్‌రూట్ పండిస్తున్నారు. గోమూత్రం, ఘన, ద్రవ జీవామృతాలను వీరే తయారు చేసి పంటలకు వినియోగిస్తున్నారు. పంట ఉత్పత్తులను ప్రతి సోమవారం పాయరావుపేటలోని మండల కాంప్లెక్సు ఆవరణలో స్టాళ్లు ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. 'క్రిమి సంహారక మందులు వాడని పంటలను చేరువ చేయాలన్నదే మా లక్ష్యం. మహిళల సహకారంతో సేంద్రియ పద్ధతులు పాటిస్తూ కూరగాయలు పండిస్తున్నామ'ని ఇసరపు దుర్గాదేవి, దార్ల భవాని చెబుతున్నారు. సాగు విస్తీర్ణం మరింత పెంచాలని భావిస్తున్నాం. తెగుళ్ల నివారణకు నీమాస్త్రం వాడుతున్నాం. మంచి ఫలితాలు వస్తున్నాయని కె.గంగాభవాని, శ్రీదేవి పేర్కొన్నారు.

జీవామృతం తయారీలో మహిళా రైతులు దుర్గాదేవి, భవాని, గంగాభవాని, శ్రీదేవి

స్వల్పంగా పెరిగిన నాసి, రంగు బెల్లం ధరలు

రకం	గత వారం	ఈ వారం
రంగులు	3,955	4,015
మధ్య	3,835	3,815
నాసి	3,420	3,440

అనకాపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి మార్కెట్‌లో గత వారం రోజులుగా నాసి, రంగు బెల్లం ధరలు స్వల్పంగా పెరిగాయి. నాసి రకాలు వంద కేజీలకు రూ.20 ధర పెరగగా, రంగులు రూ.60 పెరిగాయి. మధ్య రకాలు రూ.20 ధరలు తగ్గాయి.

బంతి మొక్కలతో చీడపీడలకు చెక్

? నీటి సదుపాయం ఉండటంతో రబీలో వరి సాగు చేస్తున్నా. చీడపీడలు ఆశించకుండా చేపట్టాల్సిన చర్య లేంటి. – రామారావు, తాజంగి

✦ పొలం గట్లపై బంతి పూల మొక్కలను పెంచడం ద్వారా వరి పంటను ఆశించే చీడపీడల బాధ తప్పుతుంది. క్రిమికీటకాలు, ఇతర పురుగులు బంతి పూలను ఆశించడం ద్వారా వరిలో నష్ట నివారణ తగ్గుతుంది.

? మొక్కజొన్న పైరును కత్తెర పురుగు ఆశిస్తోంది. నివారణకు ఏం చేయాలి. –గంగాధర్, జి.మాడుగుల

✦ పురుగు ఉద్ధృతి అధికంగా ఉంటే ఎకరాకు 200 లీటర్ల నీటిలో ఎమామెక్టిన్ బెంజోయేట్ 80 గ్రాములు / స్పైనోశాడ్ 60 మి.లీ. కలిపి ఆ ద్రావణాన్ని ఆకులన్నీ తడిచేలా పిచికారీ చేయాలి.

? రెండెకరాల పొలం ఖాళీగా ఉంటోంది. ప్రస్తుతం ఏ పంటలను సాగు చేయవచ్చు.

– ప్రసాద్, పాడేరు

✦ చాలాచోట్ల ఇప్పటికే రబీకి సంబంధించి వరి నారుమళ్లు వేశారు. కొన్నిచోట్ల నాట్లు వేస్తున్నారు. నీటి సదుపాయం ఉంటే ఆవాలు సాగు చేయవచ్చు. వేసవి నేపథ్యంలో కాయగూరల సాగు చేపట్టవచ్చు.

✦ రైతుల ప్రశ్నలు, సందేహాలకు పాడేరు ఏరువాక కేంద్రం విస్తరణ విభాగం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రదీప్‌కుమార్ సమాధానాలు ఇచ్చారు.

రైతు ప్రశ్న శాస్త్రవేత్త సలహా

– న్యూస్‌టుడే, చింతపల్లి

డ్రాగన్ ఫ్రూట్ రైతులకు రాయితీలు

అనకాపల్లి, న్యూస్‌టుడే

ఉద్యాన పంటల సాగును కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. నూతన పంటల సాగుకు ముందుకొచ్చే రైతులకు అండగా నిలుస్తోంది. తక్కువ నీటి వినియోగంతో ఫలసాయం ఇచ్చే డ్రాగన్ ఫ్రూట్ సాగుకు రాయితీలు అందిస్తోంది. ఈ ఏడాది 12.5 ఎకరాల్లో సాగు చేయించాలని ఉద్యాన అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటివరకు నాలుగు ఎకరాల్లో కొత్తగా పంట వేయించారు. ప్రస్తుతం జిల్లాలో గొలుగొండ, కోటవురట్ల, నర్సీపట్నం, పాయకరావుపేట, నక్కపల్లి మండలాల్లో 16 ఎకరాల్లో సాగవుతోంది.

ఎకరాకు రూ.64 వేలు : ఎకరా విస్తీర్ణంలో సాగు చేసేందుకు రూ.4 లక్షల వరకు పెట్టుబడి అవుతుంది. ఇందులో ప్రభుత్వం రూ.64,800 రాయితీగా ఇస్తోంది. ప్రారంభంలోనే పెట్టుబడి ఎక్కువ అవసరం. రెండో ఏడాది నుంచి ఫలసాయం చేతికొస్తుంది. మూడో ఏడాది నుంచి దిగుబడులు బాగుంటాయి. ఎకరాకు ఐదు నుంచి ఆరు టన్నుల వరకు ఫలసాయం వస్తుంది. టన్ను రూ.80 వేల వరకు ధర పలుకుతుంది. మే, జూన్‌లో పూత వచ్చి ఆగస్టు నుంచి అక్టోబరు వరకు కాపు కాస్తుంది.

గొలుగొండ సమీపంలో సాగవుతున్న డ్రాగన్ ఫ్రూట్

దీర్ఘకాలిక పంట... ఒకసారి వేస్తే 15 నుంచి 20 ఏళ్లపాటు దిగుబడి వస్తుందని ఉద్యాన శాఖ జిల్లా అధికారి రాజశేఖర్ చెప్పారు. తక్కువ నీటితో పండించవచ్చు. నీరు నిల్వ ఉండని ఇసుక, ఎర్ర మట్టి భూములు సాగుకు అనుకూలం. ఎకరాకు 400 నుంచి 450 మొక్కలు నాటవచ్చు.

సాగులో సందేహాలా.. ఫోన్ చేయండి రైతుల ప్రశ్నలు, సందేహాలకు అనకాపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త కేవీ రమణమూర్తి సమాధానాలిస్తారు. మంగళవారం ఉ. 10- సా. 4 గంటల వరకు 98496 36324 నంబరుకు ఫోన్ చేయవచ్చు.

ఏపీపీజీఈసెట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష(ఏపీపీజీఈసెట్-2026)కు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా మార్చి 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చునని సెట్ కన్వీనర్ ఆచార్య పి.మల్లికార్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 28, 29, 30 తేదీల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎంటెక్, ఎం.ఫార్మసీ, ఫార్మా-డిలో ప్రవేశాల కోసం రాష్ట్రంలో 13 కేంద్రాల్లో ఈ పరీక్ష జరుగుతుందని తెలిపారు.

ఏఎంసీ వైద్యులకు పదోన్నతులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఆంధ్ర వైద్య కళాశాల(ఏఎంసీ)లోని వివిధ విభాగాల్లో సహ ప్రొఫెసర్లుగా సేవలు అందిస్తున్న వారిలో కొందరికి ప్రొఫెసర్లుగా పదోన్నతి కల్పించి, బదిలీ చేశారు. మెడికల్ ఆంకాలజీ విభాగంలో డాక్టర్ కె.శిల్పకు, ఆప్తమాలజీలో డాక్టర్ మాధవికి, సైకియాట్రీలో డాక్టర్ కె.బాలరవికుమార్‌కు పదోన్నతి కల్పించి, ఏఎంసీలోనే నియమించారు. పీడియాట్రిక్ సర్జరీలో డాక్టర్ జి.హసంతిని తిరుపతి ఎస్వీఎంసీకి, కమ్యూనిటీ మెడిసిన్‌లో డాక్టర్ పీజే శ్రీనివాస్‌ను విజయనగరం జీఎంసీకి, ఈఎన్టీలో డాక్టర్ బి.రామచంద్రరావును కాకినాడ ఆర్ఎంసీకి, జనరల్ సర్జరీలో డాక్టర్ బి.వెంకటరావు, గైనకాలజీలో డాక్టర్ సుధాపద్మశ్రీని విజయవాడ ఎస్ఎంసీకి, అనంతపురంలో పని చేస్తున్న డాక్టర్ ఎస్.ఎన్.భాగ్యమ్మను ఏఎంసీ బయోకెమిస్ట్రీ విభాగానికి బదిలీ చేశారు.

పాడేరు, న్యూస్‌టుడే: అసోసియేట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న వారికి ప్రొఫెసర్లుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సౌరభ్ గౌర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్ర వైద్య కళాశాలలో రేడియాలజీలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న డాక్టర్ ఎన్.రాధ పదోన్నతిపై పాడేరు వైద్య కళాశాలలో ప్రొఫెసర్‌గా నియమితులయ్యారు. రెండు, మూడు రోజుల్లో ఆమె బాధ్యతలు స్వీకరించనున్నారు.

ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపనకు అంకురార్పణ

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరి క్షేత్రపాలకుడు బాలాత్రిపుర సుందరీ సమేత త్రిపురాంతక స్వామి ఆలయ ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠాపన ప్రక్రియకు పండితులు సోమవారం శాస్త్రోక్తంగా అంకురార్పణ చేశారు. ఆలయ ప్రధానార్చకులు వెంకటరమణమూర్తి శర్మ నేతృత్వంలో పండితులు వైదిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పార్వతీ పరమేశ్వరుల ఉత్సవమూర్తులను శోభాయమానంగా అలంకరించి నాదస్వర మంగళవాయిద్యాల నడుమ ఆలయ ప్రదక్షిణగా యాగశాల ప్రవేశం జరిపించారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, కుంభావాహన పూజలు జరిపారు. సాయంత్రం మృత్సంగ్రహణం, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠాపన, హోమం, ధ్వజారోహణ కార్యక్రమం జరిగాయి. సింహాచలం దేవస్థానం ఈవో జె.వెంకటరావు సతీసమేతంగా పూజల్లో పాల్గొని కంకణధారణ చేశారు. మంగళవారం విశేష హోమాలు, పూజలు, గ్రామ తిరువీధి జరగనున్నాయి.

పూజల్లో పాల్గొన్న ఈవో వెంకటరావు దంపతులు

మార్చి 25న ఏయూ స్నాతకోత్సవం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం 91, 92 సంయుక్త స్నాతకోత్సవం మార్చి 25వ తేదీన నిర్వహించనున్నట్లు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు ప్రకటన విడుదల చేశారు. ఆరోజు ఉదయం 11 గంటలకు బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఈ స్నాతకోత్సవం జరుగుతుంది. గతంలో దరఖాస్తు చేసిన వారందరూ స్నాతకోత్సవంలో పట్టాలు అందుకోనున్నారు. పట్టాలు స్వీకరించే వారు ఉదయం 10 గంటలకు ప్రాంగణానికి చేరుకోవాలని సూచించారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

నర్సీపట్నం, న్యూస్‌టుడే: గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని స్థానిక గురుకులం ప్రిన్సిపల్ కన్వీనర్ రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. నర్సీపట్నం, అచ్యుతాపురంలోని పాఠశాలల్లో 5వ, తరగతిలో చేరడానికి అలాగే 6,7,8 తరగతుల్లో మిగులు సీట్ల భర్తీకి నిర్వహించనున్న ప్రవేశ పరీక్షలకు వచ్చే మార్చి నెల 31వ, తేదీలోగా అన్‌లైన్లో దరఖాస్తులు అందజేయాలన్నారు. వచ్చే ఏప్రిల్ నెల 24వ, తేదీన వీటికి అనకాపల్లిలో పరీక్షలు చేపట్టనున్నారని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 8712625026 ఫోను నంబరును సంప్రదించవచ్చని తెలిపారు

జాతీయ స్థాయి వీల్‌ఛైర్ క్రికెట్ పోటీలు ప్రారంభం

సబ్బవరం, న్యూస్‌టుడే: 5వ జాతీయ స్థాయి వీల్‌ఛైర్ క్రికెట్ పోటీలు సోమవారం అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం గుల్లేపల్లిలోని ఓ ప్రైవేటు స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 26 తేదీ వరకు జరిగే ఈ పోటీలకు ఆంధ్ర, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన విభిన్న ప్రతిభావంతులైన (డిఫరెంట్ డిజేబుల్డ్) క్రీడాకారులు తరలి వచ్చారు.

★ ఏపీ దివ్యాంగుల క్రికెట్ కౌన్సిల్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సంయుక్తంగా చేపట్టిన ఈ పోటీల ప్రారంభ కార్యక్రమానికి పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ ముఖ్య అతిథిగా హాజరై వీల్‌ఛైర్ క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ క్రికెట్ అసోసియేషన్ దివ్యాంగుల విభాగ క్రికెట్ కమిటీ ఛైర్మన్ సురవరపు సుబ్బారావు, దివ్యాంగుల క్రికెట్ కౌన్సిల్ సభ్యులు యడ్లపల్లి సూర్యనారాయణ కృషిని ప్రశంసించారు. ఏపీ దివ్యాంగ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ నోడెక్స్ సంస్థ సభ్యులు సమకూర్చిన వీల్‌ఛైర్లను గండి బాబ్జీ నిర్వాహకులకు అందజేశారు. దివ్యాంగ క్రీడాకారుల క్రీడా ప్రతిభను గుర్తించి దేశ వ్యాప్తంగా చాటి చెప్పేలా కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. అనంతరం ఏపీ మెడికల్, హైపవర్ కమిటీ సభ్యులు, డాక్టర్ బొడ్డేపల్లి రఘు ఈ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అవెన్యూ స్పోర్ట్స్ ఎరీనా సీఈవో ఎం.వెంకటరమణ, శ్రీకాకుళం వీల్‌ఛైర్ క్రికెట్ సంఘం అధ్యక్షుడు జి.పి.నాయుడు, భవానీశంకర్, తదితరులు పాల్గొన్నారు.

★ తొలిమ్యాచ్‌లో టాస్ గెలిచిన తెలంగాణ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 116 పరుగులు చేసింది. అనంతరం రెండో బ్యాటింగ్‌కు దిగిన ఆంధ్ర జట్టు 16.2 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి విజయం సాధించింది. ఏపీ క్రీడాకారుడు అప్పలరాజు మ్యాన్ ఆఫ్ ద ప్లేయర్‌గా ఎంపికయ్యాడు. ★ రెండో మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఒడిశా 9.3 ఓవర్లలో 12 పరుగులు చేసి ఆల్‌అవుట్ అయింది. ఛత్తీస్‌గఢ్ జట్టు 1.5 ఓవర్లకు 13 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. కిశోర్ మ్యాన్ ఆఫ్ ద ప్లేయర్ దక్కించుకున్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ

డీఎస్ఎన్ఎల్‌యూలో 'మధ్యవర్తిత్వం'పై విశ్లేషణ

సబ్బవరం, న్యూస్‌టుడే: 'అంతర్జాతీయ వాణిజ్య మధ్యవర్తిత్వం'పై విశ్లేషణకు సంబంధించి సబ్బవరంలోని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం (డీఎస్ఎన్ఎల్‌యూ)లో ఈనెల 20 నుంచి 22వ వరకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి లోతైన విశ్లేషణ చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయ విద్యార్థులకు 'విస్‌మూట్' పోటీ నిర్వహించారు. విస్‌మూట్ అనేది అంతర్జాతీయ చట్టం. ఈ పోటీలో దేశంలోని వివిధ లా కళాశాలల నుంచి 20జట్లు పాల్గొన్నాయి. ముగింపు కార్యక్రమానికి ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. సమాజంలో మధ్యవర్తిత్వానికి ఎంతో ప్రాధాన్యం ఉందని, న్యాయ విద్యార్థులు మధ్యవర్తుల లోటు తీర్చడంలో కృషి చేయాలని సూచించారు.

విజేతలకు జ్ఞాపికలు అందిస్తున్న జస్టిస్ హరినాథ్

జాతీయ స్థాయి పారా వాలీబాల్ పోటీలకు గణేష్ ఎంపిక

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: పెనుగొల్లు శివారు సోముదేవుపల్లికి చెందిన పారా వాలీబాల్ క్రీడాకారుడు అన్నం గణేష్ జాతీయస్థాయి పారా వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 25 నుంచి 28 వరకు మీరట్‌లో 14వ సీనియర్ పారా సిట్టింగ్ వాలీబాల్ జాతీయస్థాయి టోర్నమెంట్ జరగనుంది. ఈ పోటీలకు ఏపీ జట్టులో అనకాపల్లి జిల్లా తరఫున గణేష్ ఎంపికయ్యారు.

అమ్మినోళ్లకు డబ్బులు... కొన్నోళ్లకు జబ్బులు!!

ఈనాడు, విశాఖపట్నం: తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో కల్తీ పాల ఘటన వణికిస్తోంది. ప్రాణాలు తీసేంత స్థాయిలో జరిగిన కల్తీ ఉదంతం కలకలం రేపుతోంది. ఈ నేపథ్యంలో మహానగరం విశాఖలో పరిస్థితి ఎలా ఉంది? అని ఎంతో మందిలో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇటీవల అధికారులు 40 చోట్ల తనిఖీలు చేసి ప్రమాణాలు పాటించని కొందరు విక్రేతలపై కేసులు నమోదు చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇళ్లు అద్దెకు తీసుకొని మోసపూరిత విధానాలతో కల్తీలకు పాల్పడి పాల ఉత్పత్తులు కృత్రిమంగా తయారు చేసే ముఠాలు నగరంలో ఉన్నట్లు గుర్తించారు.

రసాయనాలు కలిపి: పూర్ణ మార్కెట్ ప్రాంతంలో కల్తీ నెయ్యి తయారు చేస్తూ ఇటీవల కొందరు చిక్కారు. కొన్ని డబ్బాల్లో పాల పౌడర్‌ను వేసి వాటిల్లో పామాయిల్ నిల్వ చేస్తున్నారు. వీటికి ప్రమాదకర రసాయనాలు కలిపి ముద్దగా వచ్చిన పదార్థాన్ని వేడి చేసి డబ్బాల్లో వేసి సీలు ప్యాకింగ్‌తో నెయ్యి పేరుతో విక్రయానికి ఉంచారు. కర్ణాటక నుంచి వచ్చిన కొందరు ఇలా కల్తీకి పాల్పడుతున్నట్లు ఆహార భద్రతాధికారుల తనిఖీల్లో గుర్తించారు. భారీగా పామాయిల్ ప్యాకెట్లు, నిల్వ చేసిన ఇతర రసాయనాలు బయటపడ్డాయి. నమూనాల ప్రయోగశాలకు పంపగా తయారు చేసిన పదార్థాలు సురక్షితం కాదని తేలింది. వారిపై కేసు నమోదు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే సదరు వ్యక్తులకు తాఖీదులు పంపారు.

ఇటీవల అధికారులు స్వాధీనం చేసుకున్న కల్తీ నెయ్యి ఉంచిన బకెట్లు

'కల్తీ'తో మాయగాళ్ల ఇష్టారాజ్యం

అప్రమత్తంగా ఉండాలి: గృహాలకు వచ్చే పాలను కల్తీ చేసే ప్రమాదం లేకపోలేదని ఆహార భద్రతాధికారులు హెచ్చరిస్తున్నారు. పాల పౌడరలో యూరియా, మరికొన్ని పదార్థాలు కలిపి స్వచ్ఛమైన పాలులా కనిపించేలా, అనుమానం రాకుండా ఉండేందుకు వాటికి నురుగా వచ్చేలా చేస్తారు. నగరంలో పాల కల్తీ కేసులు ఇటీవల నమోదవ్వనప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. రైతుల నుంచి కొందరు మధ్యవర్తులు కొనుగోలు చేసి ఇంటింటికీ సరఫరా చేసే సందర్భాలు, నిల్వ కేంద్రాల్లో ఈ రకమైన మోసాలకు పాల్పడే అవకాశం ఉందంటున్నారు. నగరంలో 85 శాతం మంది ప్యాకెట్ పాలే వినియోగిస్తున్నట్లు సమాచారం.

మూడు జిల్లాల్లో తనిఖీలు: 'తూర్పుగోదావరి జిల్లాలో చోటు చేసుకున్న కల్తీ పాల వ్యవహారంతో అప్రమత్తమయ్యాం. అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, విశాఖ జిల్లాల్లోని పాల సేకరణ కేంద్రాలు, నిల్వ పాయింట్ల నుంచి నమూనాలు సేకరించాలని తనిఖీ అధికారులను ఆదేశించాం. శుభ్రత, శాస్త్రీయ పద్ధతులు పాటిస్తున్నారా లేదా అనేది తనిఖీ చేస్తాం' అని ఆహార భద్రత సహాయ తనిఖీ అధికారి కల్యాణచక్రవర్తి పేర్కొన్నారు.

బ్లూజెట్ పరిశ్రమకు 28న భూమిపూజ

హాజరుకానున్న మంత్రి లోకేశ్

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లాకు పారిశ్రామిక కేంద్రంగా అచ్యుతాపురం అవతరిస్తుందని దీనికి కూటమి పాలన దోహదం చేస్తోందని ఏపీ రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు తెలిపారు. అచ్యుతాపురంలో సోమవారం నియోజకవర్గ తెదేపా నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 28న మంత్రి నారా లోకేశ్ రాంబిల్లి మండలం సీతపాలెం వద్ద బ్లూజెట్ పరిశ్రమ భూమిపూజకు వస్తున్నారని, దీనికి వేలాదిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ పరిశ్రమతో రూ. 2300 కోట్లు పెట్టుబడులు వస్తున్నాయని, రెన్యూ సోలార్ రూ. 5 వేల కోట్లతో ఏర్పాటవుతోందని చెప్పారు. పూడిమడక వద్ద రూ. 1.20 లక్షల కోట్లతో ఏర్పాటు చేసే గ్రీన్ హైడ్రోజన్ హబ్ వల్ల 60 వేల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయడానికి సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారన్నారు. నాయకులు రాజాన రమేష్‌కుమార్, పీలా తులసీరామ్, పెంటకోట విజయ్, గొర్లె శివనారాయణమూర్తి, ఆడారి మంజు పాల్గొన్నారు.

ముగిసిన చదరంగం పోటీలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయూ) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ వర్సిటీ వేదికగా మూడు రోజుల పాటు జరిగిన దక్షిణ మండల (సౌత్‌జోన్) అంతర విశ్వవిద్యాలయాల మహిళల చదరంగం (చెస్) పోటీలు సోమవారంతో ముగిశాయి. దక్షిణ భారతదేశంలోని 80 యూనివర్సిటీల జట్లు తలపడగా తమిళనాడు విశ్వవిద్యాలయాల జట్లు విజేతగా నిలిచాయి. యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్, ఎస్ఆర్ఎమ్, భారతీయార్, పెరియార్ వర్సిటీల జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ, నాలుగో స్థానాలను కైవసం చేసుకున్నాయి. గీతం ప్రొ-వీసీ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, క్యాంపస్ లైఫ్ అసోసియేట్ డీన్ అరుణ్ కార్తిక్, లక్ష్మీభాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డీన్ (గ్వాలియర్) కృష్ణకాంత్ సాహు విజేత జట్లుకు ట్రోఫీలు, బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు.

విజేత జట్లతో గీతం క్రీడా విభాగాధికారులు

తట్టు నివారణకు చర్యలు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో తట్టు వ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించి తక్షణమే నివేదిక అందజేయాలని జిల్లా వైద్యాధికారి కృష్ణమూర్తినాయక్ ఆదేశించారు. డీఎంహెచ్‌వో కార్యాలయంలో సోమవారం తట్టు లక్షణాలకు సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేశారు. ముంచంగిపుట్టు, రూఢకోట, కిల్లోగుడ ప్రాంతాల్లో తట్టు వ్యాప్తిని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. విశాఖపట్నం జోన్-1 సర్వేలైన్స్ అధికారి డాక్టర్ జాన్, వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అదృశ్యమైన వ్యక్తి మృతి

అనంతగిరి, న్యూస్‌టుడే: కొద్ది రోజుల కిందట కనిపించకుండా పోయిన వ్యక్తి మృతదేహంగా లభ్యమైన ఘటన అనంతగిరి మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై శంకర్ తెలిపిన వివరాల ప్రకారం అరకులోయ మండలం బస్కి పంచాయతీ రంగినిగుడ గ్రామానికి చెందిన సమరెడ్డి రామ్మూర్తి ఈ నెల 11 న మువ్వంవలసలో జరిగిన ఓ పండగకు వచ్చాడు. తిరిగి ఇంటికి చేరుకోకపోవడం, ఫోన్ పని చేయకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు రెండు రోజుల తర్వాత అనంతగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా.. వేంగడ రహదారిలో మెట్టవలస గ్రామ సమీపంలో సోమవారం కుళ్లిన స్థితిలో మృతదేహాన్ని గుర్తించారు. రామ్మూర్తి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా.. వారి ఇక్కడకు వచ్చారు. మృతదేహం తన తండ్రిదేనని రామ్మూర్తి కుమారుడు గుర్తించాడని ఎస్సై చెప్పారు.

మహిళ హత్య కేసులో నిందితుడి అరెస్టు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: రాంగ్ నంబర్ ద్వారా పరిచయమైన మహిళకు దగ్గరై చివరకు డబ్బు, బంగారం కోసం ఆమెనే హత్య చేసిన కేసులో నిందితుడు ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. డీసీపీ లతామాధురి సోమవారం వివరాలు వెల్లడించారు. విజయనగరం జిల్లా బొబ్బిలి కోనేరుగట్టుకు చెందిన వంజరాన శివగంగరాజు అలియాస్ టాటూ శివ బెట్టింగ్, వ్యసనాలకు బానిసై జులాయిగా తిరుగుతుండేవాడు. తండ్రి సింహాచలం మరణించగా తల్లి, భార్య ఇద్దరు పిల్లలున్నారు. విశాఖ నగరంలోని ఆరిలోవ ప్రాంతానికి చెందిన కాపు లక్ష్మి (45) రాంగ్‌కాల్ ద్వారా పరిచయమైంది. ఆమెకు సోషల్‌మీడియా ద్వారా మరింత దగ్గరయ్యాడు. లక్ష్మి చీటీలు నిర్వహిస్తూ, వడ్డీలు తిప్పుతుండేది. ఆమెకు మాయమాటలు చెప్పి తరచూ డబ్బులు తీసుకునేవాడు. విషయం ఆమె భర్త, పిల్లలకు తెలియడంతో కట్టడి చేశారు. అప్పటికే రూ.కోటికిపైగా శివ అప్పుల్లో కూరుకుపోయాడు. ఇంట్లో ఎవరూ లేరని గ్రహించి ఈనెల 11న ఉదయం 10.30 గంటల సమయంలో లక్ష్మి వద్దకు వచ్చి తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నానంటూ డబ్బులు కావాలని కోరాడు. ఇప్పటికే చాలా డబ్బులు ఇచ్చానని ఆమె నిరాకరించింది. ఇంట్లో డబ్బులున్న విషయాన్ని గ్రహించి ఆమెను గొంతు నులిమి ఊపిరాడకుండా చేశాడు. చనిపోయిందని నిర్ధారించుకున్నాక ఇంట్లో ఉన్న రూ.5 లక్షలతోపాటు బంగారు ఆభరణాలు తీసుకుని పరారయ్యాడు. మృతురాలి భర్త రమణ ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు ముందుగా దన్‌బాద్, అక్కడ నుంచి కాశీ, దిల్లీ తిరిగి దన్‌బాద్ మీదుగా తమిళనాడుకు పారిపోవాలని యత్నిస్తుండగా సెల్‌టవర్ల ఆధారంగా విశాఖ రైల్వే స్టేషన్‌లో పట్టుకున్నారు. నగదు, బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

యూసీసీ క్రికెట్ పోటీలు ప్రారంభం

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : విశాఖ రైల్వే స్టేడియంలో సోమవారం యునైటెడ్ క్రికెట్ క్లబ్ (యూసీసీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఆంధ్ర క్రికెట్ సంఘం మాజీ ఉపాధ్యక్షుడు ప్రశాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టోర్నీలో పాల్గొనే క్రీడాకారులు ప్రతిభ చూపి, గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో యూసీసీ అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్.వి.ఆర్.మూర్తి, వై.వెంకటేష్, నిర్వాహక కమిటీ అధ్యక్షుడు పి.సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

★ తొలి మ్యాచ్‌లో కేవలైర్స్ సీసీ జట్టు 203 పరుగులతో విక్టోరియా సీసీ జట్టుపై గెలుపొందింది. కేవలైర్స్ జట్టు 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 263 పరుగులు చేసింది. జట్టులో మునీష్‌వర్మ 76, డి.వి.ఎస్.శ్రీరాం 60, కె.ఎస్.ఎస్.జయంత్ 55 పరుగులు చేశారు. అనంతరం విక్టోరియా సీసీ 60 పరుగులకు ఆలౌటైంది.

★ రెండో మ్యాచ్‌లో వైజాగ్ కోల్ట్ జట్టు 17 పరుగుల తేడాతో గాజువాక గ్రీన్స్ జట్టుపై గెలుపొందింది. వైజాగ్ కోల్ట్స్ జట్టు 20 ఓవర్లలో 240 పరుగులు చేసింది. ఎం.యువన్ 77, ఎస్.వి.రాహుల్ 47 పరుగులు చేశారు. గాజువాక గ్రీన్స్ జట్టు 20 ఓవర్లలో 223 పరుగులు చేసింది.

ప్రారంభోత్సవానికి హాజరైన ఏసీఏ మాజీ ఉపాధ్యక్షుడు ప్రశాంత్, యూసీసీ అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్.వి.ఆర్.మూర్తి, వై.వెంకటేష్ తదితరులు

లారీ ఢీకొని మహిళ దుర్మరణం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: లారీ ఢీకొని మహిళ దుర్మరణం పాలైన ఘటన సోమవారం జాతీయ రహదారి బీహెచ్‌పీవీ కూడలిలో చోటు చేసుకుంది. గాజువాక ట్రాఫిక్ పోలీసుల వివరాల ప్రకారం... సబ్బవరం సమీప ఆరిపాకకు చెందిన కరక ఈశ్వరమ్మ(41) బీహెచ్‌పీవీ కూడలిలో రోడ్డు దాటుతుండగా షీలానగర్ నుంచి గాజువాక వైపు వెళ్తున్న లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని, లారీని స్టేషన్‌కు తీసుకెళ్లారు. మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈశ్వరమ్మ బీహెచ్‌పీవీ నుంచి మింది వెళ్లే మార్గంలోని హోల్‌సేల్ దుకాణంలో చెప్పులు కొనుగోలుకు వచ్చినట్టు సమాచారం.

ఈశ్వరమ్మ (పాతచిత్రం)

పాఠశాల ప్రహరీని ఢీకొట్టి వ్యాన్ బోల్తా

సీలేరు, న్యూస్‌టుడే: కస్తూర్బా గాంధీ పాఠశాలలోకి వ్యాన్ దూసుకెళ్లిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. ఆ సమయంలో అక్కడ విద్యార్థులు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. పాఠశాల వద్ద నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇసుక లోడుతో వచ్చిన వ్యాన్ అదుపుతప్పి ప్రహరీని ఢీకొని బోల్తా పడింది.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	120	110
లైవ్	147	130
డ్రెస్‌డ్	213	230
స్కిన్‌లెస్	243	240

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు 89853 66570 | అరకులోయ: 63034 86346 | చింతపల్లి: 94404 07658

జి.మాడుగుల, న్యూస్‌టుడే: గెమ్మెలి పంచాయతీ సంపంగిపుట్టు, పొత్తడిగొంది పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు కావడం లేదు. నిర్వాహకులు ఇళ్ల వద్ద వండి అక్కడే పెడుతున్నారు. విద్యార్థులు పాఠశాల నుంచి అక్కడకు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారు. **- మోహన్, గెమ్మెలి గ్రామం** ✔: పాఠశాలల్లోనే మధ్యాహ్న భోజనం వండి పెట్టాలి. భోజన పథకం నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు. పాఠశాలను సందర్శించి తదుపరి చర్యలు చేపడతాం. **- బాబూరావు, ఎంఈవో, జి.మాడుగుల**

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: మండలంలోని పెదపేటలో ప్రాథమిక పాఠశాలకు భవనం లేక వంటషెడ్డులో తరగతులు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్న భోజనం తయారీకి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. **- లక్ష్మణుడు, స్థానికుడు** ✔: భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. **- కె.కృష్ణమూర్తి, ఎంఈఓ, ముంచంగిపుట్టు**

పెదబయలు, న్యూస్‌టుడే: సీతగుంట, పన్నెడ, లకేయిపుట్టు, బంగారుమెట్ట, గంపరాయి తదితర చోట్ల పంట పొలాల్లో జీవనాధార బావులు నిరుపయోగంగా ఉన్నాయి. వీటిని వినియోగంలోకి తీసుకొస్తే రెండు పంటలు పండించేందుకు అవకాశం ఉంటుంది. **- మల్లన్న, రైతు, పన్నెడ** ✔: వ్యవసాయాధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. **- ఎల్ పూర్ణయ్య, మండల పరిషత్తు కార్యాలయ ఏవో, పెదబయలు**

తొమ్మిది విద్యార్థులకు 'పది' పాఠాలు

విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే బ్రిడ్జి కోర్సు అమలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

పదో తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణతతోపాటు విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడమే లక్ష్యంగా విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. వంద రోజుల ప్రణాళిక అమలులో ఉపాధ్యాయులు నిమగ్నమయ్యారు. 20 రోజుల్లో పరీక్షలు ప్రారంభంకానున్నాయి. 2026-27 విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే తొమ్మిదో తరగతి విద్యార్థులకు పదో తరగతి సిలబస్ ప్రారంభించారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా బ్రిడ్జి కోర్సు అమలుకు శ్రీకారం చుట్టారు. వీరికి మార్చి 12 వరకు పదో తరగతికి పాఠ్యాంశాల బోధన జరగనుంది.

చింతపల్లి జడ్పీ పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థులు

▼ జిల్లాలో గిరిజన సంక్షేమ పాఠశాలలు 210, ఏకలవ్య 11, కేజీబీవీలు 11 ఉన్నాయి. తొమ్మిదో తరగతి చదువుతున్న వారు 15,259 మంది ఉన్నారు. పదో తరగతి పరీక్షలు అయ్యాక మిగతా తరగతుల విద్యార్థులకు పరీక్షలు ఉంటాయి. వీరికి ఇప్పటికే సిలబస్ పూర్తయింది. ఈ క్రమంతో తొమ్మిది విద్యార్థులకు పదో తరగతి సిలబస్ ప్రారంభించాలని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయడంతో బ్రిడ్జి కోర్సు అమలు చేస్తున్నారు. వేసవి సెలవులకు ముందే అసెస్‌మెంట్-2 పరీక్షలు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించారు.

▼ గణితం, సైన్స్, ఆంగ్లం, హిందీలో విద్యార్థులు పట్టు సాధించేలా పాఠ్య ప్రణాళిక తయారు చేశారు. ఆయా సబ్జెక్టులపై భయం పోగొట్టేలా బ్రిడ్జి కోర్సు ఉపకరిస్తుందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. గణితంలో ఎక్కువ మార్కులు సాధించడానికి పాటించాల్సిన విధానాలు, సైన్స్‌లో ప్రాథమిక పాఠ్యాంశాలను బోధించనున్నారు. వ్యాకరణం, సూత్రాలపై పట్టు పెంచుకునేలా మెలకువలు నేర్పుతారు. పదో తరగతి పరీక్ష తీరు, పాత ప్రశ్నలిచ్చి సమాధానాలు ఎలా రాయాలి అనే అంశాలపై సంబంధిత ఉపాధ్యాయులు అవగాహన కల్పించనున్నారు.

వెనుకబడిన వారిపై దృష్టిసారిస్తాం

కొత్త విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే బ్రిడ్జి కోర్సు అమలుతో విద్యార్థులు పట్టు పెంచుకుంటారు. వేసవి సెలవుల్లో కొంత సమయం చదువుకునేందుకు కేటాయించడానికి వీలుంటుంది. చదువులో వెనుకబడిన విద్యార్థులను ముందే గుర్తించి ప్రత్యేక తర్ఫీదు ఇవ్వొచ్చు. **- రామకృష్ణారావు, డీఈవో, పాడేరు**

మహిళలపై దాడుల నివారణకు చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ అభిషేక్

అరకులోయ, న్యూస్‌టుడే: మహిళలపై దాడులు జరగకుండా సచివాలయ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని పాడేరు డీఎస్పీ అభిషేక్ సూచించారు. అరకులోయలో సోమవారం డుంబ్రిగుడ, అనంతగిరి, అరకులోయ మండలాలకు చెందిన సచివాలయ పోలీసులతో సమావేశమయ్యారు. గ్రామాల్లో మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. ఎటువంటి సమస్య తలెత్తినా టోల్‌ఫ్రీ నంబర్లకు ఫోన్ చేసేలా వారిలో చైతన్యం తీసుకురావాలని చెప్పారు. సీఐ హిమగిరి, ఎస్సై గోపాలరావు పాల్గొన్నారు.

నిర్లక్ష్యానికి 'సూచీ'

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: మన్యంలో తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఘాట్ రోడ్లు అధ్వానంగా ఉండటం, ప్రమాదకర మలుపులు చోదకులకు నరకం చూపుతున్నాయి. అంతర్రాష్ట్ర రహదారిగా ఉన్న చింతపల్లి - సీలేరు రోడ్డు మరింత దయనీయంగా మారింది. ప్రస్తుతం కొంత మేర రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మలుపుల వద్ద ప్రయాణికులు, వాహన చోదకులకు కనిపించేలా గతంలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు తుప్పుపట్టాయి. కొన్నిచోట్ల సూచీలే లేవు. వీటి నిర్వహణను ఆర్అండ్‌బీ అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రమాదకర మలుపుల్లో అయినా బోర్డులను ఏర్పాటు చేయాలని వాహన చోదకులు కోరుతున్నారు.

రహదారి నిర్మించరూ..

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: దారెల పంచాయతీ పేటమాలిపుట్టు, కుమ్మరిపుట్టు గ్రామాల మధ్య మట్టి రోడ్డు అధ్వానంగా తయారైంది. కి.మీ పొడవున రోడ్డు నిర్మాణం చేపట్టక రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. రెండు గ్రామాల మధ్య రూ.40 లక్షలతో వంతెన నిర్మించి, ఇరువైపుల రోడ్డు వేయకుండా వదిలేశారని స్థానికులు చెబుతున్నారు. ఈ మార్గంలో కుమ్మరిపుట్టు, డింగుడ, తలింబా, రంగిలిసింగి, మురళీపుట్టు, డొక్రిపుట్టు గ్రామాల గిరిజనులు రాకపోకలకు సాగిస్తుంటారు. అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని వారంతా కోరుతున్నారు.

సమస్యల సంత

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: బూసిపుట్టు వారపు సంతలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ప్రతి మంగళవారం ఇక్కడ జరిగే సంతకు చుట్టుపక్కల గ్రామాల నుంచి గిరిజనులు అధిక సంఖ్యలో వస్తుంటారు. అటవీ, వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించి.. ఇంట్లోకి అవసరమైన నిత్యావసర సరకులను కొనుగోలు చేస్తుంటారు. సంతలో కనీస వసతులు లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. క్రయవిక్రయాలు సాగించేందుకు షెడ్లు లేక కర్రలు, టార్పాలిన్లతో పాకలు ఏర్పాటు చేసుకుంటున్నారు. కొందరు చెట్ల నీడన కూరగాయలు విక్రయించాల్సి వస్తోంది. సంత ప్రదేశంలో తాగునీటి సదుపాయం కల్పించేందుకు బోరు వేయాలని స్థానికులు కోరుతున్నారు.

సమయపాలన పాటించరా?

కార్యాలయం ఎదుట నిరీక్షిస్తున్న ప్రజాప్రతినిధులు

హుకుంపేట, న్యూస్‌టుడే: సమయపాలన పాటించకపోవడం, విధులకు సక్రమంగా హాజరుకాకుంటే సమస్యలు ఎలా పరిష్కరిస్తారు, మండల అభివృద్ధి ఎలా సాధ్యమని ప్రజాప్రతినిధులు ప్రశ్నించారు. ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించాల్సిన ఎంపీడీవో మధ్యాహ్నం 12 గంటలైనా విధులకు హాజరుకాకపోవడంతో సమస్యలపై వినతులు ఇచ్చేందుకు వచ్చిన వారంతా నిరాశతో వెనుదిరిగారన్నారు. పంచాయతీల్లో అభివృద్ధి పనులపై చర్చించేందుకు వచ్చిన సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు మండల పరిషత్తు కార్యాలయం ఎదుట నిరీక్షిస్తూ ఉండిపోయారు. ఉన్నతాధికారులు స్పందించి మండల స్థాయి అధికారులు, సిబ్బంది విధిగా సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని వారంతా కోరారు.

కాఫీ కొనుగోళ్లు ప్రారంభించాలి

పాడేరు, న్యూస్‌టుడే: గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఆదివాసీ రైతుల నుంచి కాఫీ కొనుగోళ్లు నిలిపివేయడం దారుణమని సీపీఎం జిల్లా కార్యదర్శి అప్పలనర్సయ్య అన్నారు. పాడేరులో సోమవారం మాట్లాడుతూ.. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు తగ్గాయని చెప్పి కొనుగోళ్లను నిలిపివేస్తే ఎలా అని ప్రశ్నించారు. జీసీసీ అధికారులు స్పందించి వెంటనే కొనుగోళ్లను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీ కేంద్రానికి కంచె ఏర్పాటు

సీలేరు, న్యూస్‌టుడే: కంపుమానుపాకలు అంగన్‌వాడీ కేంద్రానికి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కంచె ఏర్పాటు చేయడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కేంద్రానికి కంచె లేకపోవడంతో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. చైతన్య ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం కంచె ఏర్పాటు చేశారు.

వైద్య శిబిరంలో 185 మందికి పరీక్షలు

కొయ్యూరు, న్యూస్‌టుడే: నాబార్డ్, రాంకీ ఫౌండేషన్ సంయుక్తంగా అంతాడ గ్రామంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. విశాఖపట్నం నుంచి వచ్చిన వైద్యాధికారి ఈశ్వరచందు 185 మంది రోగులను పరీక్షించి మందులు ఇచ్చారు. గర్భిణులకు మల్టీ విటమిన్ మాత్రలు, ప్రొటీన్ పౌడర్ అందజేశారు. మాతోట మండల ప్రాజెక్టు అధికారి హరికృష్ణ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఎంపీపీ దంపతులకు సన్మానం

అనంతగిరి గ్రామీణం: గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల (బాలికలు-1) ప్రధానోపాధ్యాయుడు శ్యామ్‌సుందరరావు ఆధ్వర్యంలో ఎంపీపీ మితుల దంపతులను ఉపాధ్యాయులు సోమవారం సన్మానించారు. అనంతగిరి మండలాన్ని అభివృద్ధి పథంలో నడపడంలో తమవంతు సహకారం అందజేస్తామన్నారు. గిరిజన గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

ఉపాధ్యాయుల ధర్నా విరమణ

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ, జీపీఎస్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల సాధనకు ఈ నెల 24న చేపట్టాల్సిన ధర్నాను విరమిస్తున్నట్లు గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్టిబాబు సోమవారం తెలిపారు. భాష వాలంటీర్లను అప్‌గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసేందుకు, వార్డెన్ల నియామకంలో గతంలో అనుసరించిన విధానాలనే పాటించేందుకు, అన్ని క్యాడర్లలో పదోన్నతులు కల్పించే అంశంపై ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించారన్నారు.

ధ్యానంతో ఏకాగ్రత

అరకులోయ పట్టణం: ధ్యానంతో ఏకాగ్రత సాధ్యమని బ్రహ్మకుమారీస్ లీలాకుమారి చెప్పారు. అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథం, పద్మాపురం బ్రహ్మకుమారీస్ ధ్యానమందిరం ఆధ్వర్యంలో నషాముక్త్ భారత్‌పై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ అధికారులు విజయలక్ష్మి, నాగబాబు, అనితకుమారి పాల్గొన్నారు.

తొలిరోజు ప్రశాంతం

అరకులోయ పట్టణం: ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సోమవారం ప్రారంభమయ్యాయి. అరకులోయ ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో 525 మంది విద్యార్థులకు జనరల్ విభాగంలో 42 మంది, ఒకేషనల్ విభాగంలో 15 మంది గైర్హాజరయ్యారు. డీఎస్పీ అభిషేక్ ఈ కేంద్రాన్ని పరిశీలించారు. పరీక్ష సమయం ముగిసే వరకు సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని సూచించారు.

అనంతగిరి: స్థానిక కేంద్రంలో 207 మంది విద్యార్థులకు 198 మంది పరీక్షకు హాజరయ్యారు. ఉదయం 8 గంటలకే విద్యార్థులు కేంద్రం వద్దకు చేరుకున్నారు. 144 సెక్షన్ అమలులో ఉండటంతో అటుగా ఎవరూ వెళ్లకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.

హుకుంపేట: స్థానిక జూనియర్ కళాశాల కేంద్రంలో కేజీబీవీ, ఒకేషనల్ కళాశాల, జూనియర్ కళాశాలల విద్యార్థులు 312 మంది పరీక్ష రాయాల్సి ఉంది. వీరిలో 276 మంది హాజరయ్యారని ప్రిన్సిపల్ శ్రీనివాసరావు చెప్పారు. జూనియర్ కళాశాల, కేజీబీవీ కలిపి 10 మంది, ఒకేషనల్ కళాశాల నుంచి 26 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

అనంతగిరిలో ఉదయం 8 గంటలకు పరీక్ష కేంద్రం వద్దకు చేరుకుంటున్న విద్యార్థులు

పెదబయలు గ్రామీణం: పెదబయలు గురుకుల కళాశాల కేంద్రంలో 243 మంది విద్యార్థులకు 20 మంది హాజరుకాలేదు. ఒకేషనల్ విద్యార్థులు 18 మందికి 17 మంది పరీక్ష రాశారని ప్రిన్సిపల్ కేశవరావు చెప్పారు.

ముంచంగిపుట్టు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో 22 మంది గైర్హాజరయ్యారని ప్రిన్సిపల్ కొండన్నదొర తెలిపారు. కిలగాడ కేజీబీవీ, ముంచంగిపుట్టు జూనియర్ కళాశాల నుంచి 352 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 330 మంది వచ్చారన్నారు.

చింతపల్లి గ్రామీణం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, గురుకుల జూనియర్ కళాశాల, తాజంగి కేజీబీవీ విద్యార్థులు పరీక్షలు రాశారు. 742 విద్యార్థులకు 661 మంది హాజరయ్యారు.

కొయ్యూరు: కాకరపాడు గిరిజన సంక్షేమ బాలుర జూనియర్ కళాశాల కేంద్రంలో 190 మంది విద్యార్థులకు 167 మంది పరీక్ష రాశారు. గురుకుల కళాశాల నుంచి 16, కేజీబీవీ నుంచి ముగ్గురు, గిరిజన సంక్షేమ పాఠశాల నుంచి నలుగురు గైర్హాజరయ్యారని ప్రిన్సిపల్ లక్ష్మణ్ చెప్పారు. తహసీల్దార్ మురళీబాబు, సీఐ శ్రీనివాసరావు పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. సిట్టింగ్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టింది.

చింతపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద..

పాడేరు: పాడేరు జూనియర్ కళాశాలలో జనరల్/ ఒకేషనల్ విద్యార్థులు 396 మందికి 34 మంది పరీక్షకు హాజరుకాలేదని చీఫ్ సూపరింటెండెంట్ సీహెచ్ రమాదేవి చెప్పారు. గురుకుల కళాశాల కేంద్రంలో 463 విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 32 మంది హాజరు కాలేదని కళాశాల ప్రిన్సిపల్ భూలక్ష్మి తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తొమ్మిది గదుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. పరీక్ష ప్రారంభమయ్యే సమయానికి కొందరు విద్యార్థులు పరుగున వచ్చారు. వారికి ఏ గదులు కేటాయించారో చెప్పేందుకు కేంద్రం వద్ద ఎవరూ లేకపోవడంతో 9.20 గంటల వరకు పరీక్ష కేంద్రం ఆవరణలోనే ఉండిపోయారు.

సీలేరు: ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో 45 మంది విద్యార్థులకు 43 మంది హాజరయ్యారని ముఖ్య పర్యవేక్షణాధికారి శంకర్రావు చెప్పారు. ఎస్సై యాసిన్ సిబ్బందితో విద్యార్థులను తనిఖీ చేసి లోపలకు అనుమతించారు. గూడెంకొత్తవీధి గురుకుల కళాశాల కేంద్రంలో 158 మంది విద్యార్థులకు 158 మంది హాజరైనట్లు ప్రిన్సిపల్ వరలక్ష్మి చెప్పారు.

కాఫీ తోటల నిర్వహణపై నైపుణ్య శిక్షణ

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: కేంద్ర కాఫీ బోర్డు కాఫీ సాగులో తెగుళ్ల నివారణ, కాఫీ నాణ్యత, దిగుబడుల పెంపు తదితర అంశాలపై ఆసక్తి ఉన్న గిరిజన యువతకు అవసరమైన నైపుణ్య శిక్షణ ఇస్తోంది. ఏడాది కాలవ్యవధితో కూడిన ఈ శిక్షణను ఇప్పటికే అన్ని కాఫీ బోర్డుల్లోనూ అమలు చేస్తున్నారు. ఆర్వీనగర్ ప్రాంతీయ కాఫీ పరిశోధనా స్థానంలో గిరిజన యువతకు ఎస్టేట్ సూపర్‌వైజర్ సర్టిఫికెట్ కోర్సు కొనసాగుతోందని కేంద్రం అధినేత సునీల్‌బాబు చెప్పారు. గరిష్ఠంగా పది మంది వరకు శిక్షణ పొందవచ్చన్నారు. శిక్షణ సమయంలో నెలకు రూ.5 వేల చొప్పున ఉపకార వేతనం చెల్లిస్తామని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం ధ్రువపత్రాలను కాఫీ బోర్డు అందజేస్తుందన్నారు.

కాఫీ తోటలో శిక్షణ పొందుతున్న గిరిజన యువత

డిమాండ్ల సాధనకు రిలే దీక్షలు

పాడేరులో అంగన్‌వాడీ కార్యకర్తల నినాదాలు

పాడేరు, చింతపల్లి గ్రామీణం, జి.మాడుగుల, కొయ్యూరు, సీలేరు, న్యూస్‌టుడే: కనీస వేతనం అమలుతోపాటు సమస్యలు పరిష్కరించాలని డిమాండు చేస్తూ అంగన్‌వాడీ కార్యకర్తలు రిలే దీక్షలు ప్రారంభించారు. పాడేరులో ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి కార్యాలయం ఎదుట దీక్షా శిబిరాన్ని సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.భాగ్యలక్ష్మి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సుందరరావు సోమవారం ప్రారంభించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమ, మంగళ వారాలు రిలే దీక్షలు కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే చలో విజయవాడ కార్యక్రమం చేపడతామన్నారు. అంగన్‌వాడీ యూనియన్ నాయకులు అంబిక, దేవి, కుమారి, ఇంద్ర, జ్యోతి, కాంతమ్మ పాల్గొన్నారు.

★ చింతపల్లిలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్యపడాల్, అంగన్‌వాడీ కార్యకర్తల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రాములమ్మ, పెంటమ్మ, జి.మాడుగుల మండల కేంద్రంలో యూనియన్ మండల అధ్యక్షురాలు మోదకొండమ్మ, నాయకులు వెంకటలక్ష్మి, సింహాచలం, వరలక్ష్మి, సత్యవతి, చంద్రమణి, వరహాలమ్మ, కొయ్యూరు మండలం రాజేంద్రపాలెంలో సీఐటీయూ మండల గౌరవాధ్యక్షుడు సూరిబాబు యూనియన్ నాయకులు అచ్చియమ్మ, ముత్యాలమ్మ తదితరులు రిలే దీక్షలో పాల్గొన్నారు. సీలేరులో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గడుతూరి సత్యనారాయణ రిలే దీక్షను ప్రారంభించారు. సీపీఎం మండల కార్యదర్శి బుజ్జిబాబు, అంగన్‌వాడీ ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు సత్యవతి, అప్పలనర్సమ్మ పాల్గొన్నారు.

అరకులోయ పట్టణం, అనంతగిరి, డుంబ్రిగుడ, హుకుంపేట, పెదబయలు గ్రామీణం, ముంచంగిపుట్టు: న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు డుంబ్రిగుడలో రిలే దీక్షలు చేపట్టారు. ఆదివాసీ గిరిజన సంఘ నాయకులు మద్దతు తెలిపారు. సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ, అంగన్‌వాడీ కార్యకర్తల సంఘ నాయకులు కొండమ్మ, పవిత్ర, సత్యవతి, మల్లమ్మ, రాధ పాల్గొన్నారు. అనంతగిరిలో జడ్పీటీసీ సభ్యుడు గంగరాజు, సీఐటీయూ మండల కార్యదర్శి మోస్య, అంగన్‌వాడీ కార్యకర్తల సంఘ నాయకులు కళావతి, మంజుల, హుకుంపేటలో ఆదివాసీ గిరిజన సంఘ మండల కార్యదర్శి కృష్ణారావు, యూనియన్ నాయకులు కొండమ్మ, వసంత, రాధ, కృష్ణవేణి దీక్షలో కూర్చున్నారు. ముంచంగిపుట్టులో సీఐటీయూ మండల కార్యదర్శి శంకరరావు, కార్యదర్శి శంకరరావు, అంగన్‌వాడీ కార్యకర్తల సంఘ అధ్యక్షురాలు గంగాభవాని, ఈశ్వరి, విజయ, అమ్మాజీ, సత్యవతి, పెదబయలులో మంగమ్మ అంగన్‌వాడీ కార్యకర్తలు దీక్షలో పాల్గొన్నారు. అరకులోయలో సీఐటీయూ మండల కార్యదర్శి భగత్‌రాం అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలపై మాట్లాడారు. యూనియన్ నాయకులు నిర్మల, లక్ష్మి, గౌరమ్మ, సీత, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



డుంబ్రిగుడలో..

సమన్వయంతో సమస్యలకు పరిష్కారం

ముంచంగిపుట్టులో ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎంపీడీఓ ధర్మరాజు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తే సమస్యలకు పరిష్కారం చూపవచ్చని ఎంపీడీఓ ధర్మరాజు చెప్పారు. మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఆయా శాఖల అధికారులతో మాట్లాడి క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. పరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. కించాయిపుట్టులో సీసీ రోడ్డు నిర్మించాలని గ్రామస్థులు కోరారు. ఆధార్ కార్డుల జారీ, కాలువల నిర్మాణం, వాటిపై సిమెంటు పలకల ఏర్పాటుకు సంబంధించి పలువురు వినతులు అందజేశారు. ఎంఈవో కృష్ణమూర్తి, ఏఈ మురళీకృష్ణ, డీటీ దొన్ను, హౌసింగ్, ఐసీడీఎస్, వెలుగు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం మండల కేంద్రంలో నిర్వహించే పీజీఆర్ఎస్ అమలుకు అధికారులు సహకారం అందించాలని ఎంపీడీఓ రమణబాబు కోరారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించారు. వినతులు, ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి పరిష్కారం చూపాల్సి ఉంటుందన్నారు. తాగునీటి సరఫరా విభాగం జేఈ కల్యాణ్‌బాబు, డీటీ సత్యనారాయణ, ఉప ఎంపీడీవో జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనుల అడ్డగింత

రోడ్డుపై బైఠాయించిన దిగువపాకలు గ్రామస్థులు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ రహదారి (ఎన్‌హెచ్-516ఈ) విస్తరణ పనుల్లో అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ దిగువపాకలు గ్రామస్థులు సోమవారం ఆందోళనకు దిగారు. రహదారి విస్తరణలో నష్టపోయిన వారికి కాకుండా అనర్హుల ఖాతాల్లో అధిక మొత్తంలో పరిహారం జమ చేశారని పేర్కొన్నారు. విస్తరణలో భాగంగా ఇళ్లను తొలగించేందుకు వచ్చిన పొక్లెయిన్‌ను అడ్డుకుని రోడ్డుపై బైఠాయించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు గెమ్మెల అబ్బాయినాయుడు, ప్రియాంక, హర్ష, రేష్మ మాట్లాడుతూ.. ముందుగా నోటీసులు ఇవ్వకుండా పొక్లెయిన్‌తో వస్తే ఎలా అని ప్రశ్నించారు. ఈ విషయమై కోర్టులో కేసు వేయడంతో పాటు పీజీఆర్ఎస్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వం దృష్టికి కొత్తపాలెం సమస్యలు

సీలేరు, న్యూస్‌టుడే: గూడెంకొత్తవీధి మండలం కొత్తపాలెంలో నెలకొన్న సమస్యలను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు జనసేన మండల ఉపాధ్యక్షుడు బత్తుల సిద్ధార్థ్ మార్క్ చెప్పారు. మండలంలో మారుమూలనున్న ఈ గ్రామంలో జనసైనికులతో కలిసి సోమవారం పర్యటించారు. పీఎం జన్‌మన్ పథకంలో గృహాలు మంజూరు కాలేదని, అంగన్‌వాడీ కేంద్రం లేదని, తాగునీటి కుళాయిలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు పేర్కొన్నారు. జనసైనికులు సత్తిబాబు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థులతో మాట్లాడుతున్న జనసేన మండల ఉపాధ్యక్షుడు సిద్ధార్థ్ మార్క్

సంఘ సభ్యులకు చేయూత

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లి, గూడెంకొత్తవీధి మండలాల్లో పని చేస్తున్న శ్రీమహిళా మాతోట మ్యాక్స్ సొసైటీ సభ్యులకు కష్టకాలంలో చేయూత అందిస్తున్నట్లు సొసైటీ మేనేజర్లు బాబూరావు, సుబ్బారావు చెప్పారు. సంఘంలో పొదుపు చేస్తున్న సభ్యులతో ఏడాదికి రూ.100 చొప్పున బీమా ప్రీమియం కట్టిస్తున్నారు. ఏకారణంతోనైనా సభ్యులు మరణిస్తే తక్షణ పరిహారంగా బాధిత కుటుంబానికి రూ.10 వేలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. గూడెంకొత్తవీధి మండలం చరపల్లి, ఎర్నాపల్లి, అరటిచెట్ల వీధి గ్రామాల్లో ఇటీవల మరణించిన సభ్యుల కుటుంబాలకు సొసైటీ తరఫున సోమవారం పరిహారం అందజేశారు. అంతకుముందు సభ్యులు తీసుకున్న రుణం మొత్తాన్నీ మాఫీ చేయడంతోపాటు అప్పటి వరకు దాచుకున్న పొదుపు మొత్తాన్ని వడ్డీతో తిరిగి చెల్లించేలా బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ సీఈవో సత్యనారాయణ చెప్పారు.

బాధిత కుటుంబాలకు పరిహారం అందజేస్తున్న మ్యాక్స్ ప్రతినిధులు

గృహ నిర్మాణ బకాయిలు చెల్లించాలని ఆందోళన

చింతపల్లి, న్యూస్‌టుడే: పీఎం జన్‌మన్ పథకంలో ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు తక్షణమే బకాయిలు చెల్లించాలని ఆదివాసీ గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి డిమాండ్ చేశారు. చౌడుపల్లి పంచాయతీ పినకొత్తూరులో గృహ నిర్మాణ లబ్ధిదారులతో కలిసి సోమవారం ఆందోళన చేపట్టారు. బకాయిల చెల్లింపుల్లో జాప్యం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నెల 27న ఐటీడీఏ కార్యాలయం ఎదుట జరిగే ఆందోళన కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలను ఆవిష్కరించారు. గిరిజన సంఘ నాయకులు రాజుబాబు, పాపారావు, సత్తిబాబు, రమేష్, బుజ్జిబాబు పాల్గొన్నారు.

కొయ్యూరు: రాజేంద్రపాలెంలో గిరిజన సంఘ నాయకుడు ఎస్.సూరిబాబు ధర్నాకు సంబంధించి కరపత్రాలు పంపిణీ చేశారు. 2.0 సర్వే పూర్తయిన గిరిజనులకు ఇంటి స్థలం కేటాయించడంతోపాటు గృహాలు మంజూరు చేయాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఒక్కో గృహానికి రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పినకొత్తూరు గ్రామస్థులతో కలిసి గిరిజన సంఘ నాయకుల నిరసన

27న చలో ఐటీడీఏ

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: పీఎం జన్‌మన్ పథకంలో గృహ నిర్మాణ లబ్ధిదారులకు బిల్లుల బకాయిలు వెంటనే విడుదల చేయాలని, కూటమి ప్రభుత్వం పెంచిన రూ.లక్ష నిధులు జమ చేయాలని గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. హౌసింగ్ బిల్లుల బకాయిలు, సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 27న చలో ఐటీడీఏ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. చినలబుడు పంచాయతీ గొందివలస గ్రామంలో సోమవారం ప్రచారం నిర్వహించారు. గిరిజన సంఘ నాయకులు మల్లన్న, సుబ్బారావు, రాజు, బుజ్జిబాబు పాల్గొన్నారు.

జలగలగెడ్డ రహదారి నిర్మాణానికి సర్వే

చింతపల్లి, న్యూస్‌టుడే: లంబసింగి నుంచి జలగలగెడ్డ గ్రామానికి ఇటీవల ప్రభుత్వం రహదారిని మంజూరు చేసింది. ఉపాధి హామీ పథకం నిధులు రూ.90 లక్షలు కేటాయించింది. 650 మీటర్ల దూరం రోడ్డు నిర్మాణానికి సంబంధించి సోమవారం అటవీ, గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ అధికారులు సంయుక్తంగా సర్వే చేశారు. లంబసింగిని ఆనుకుని కొండపై జలగలగెడ్డ గ్రామం ఉంది. ఇక్కడ 15 ఆదివాసీ గిరిజన కుటుంబాలు నివసిస్తున్నాయి. కాలిబాట మినహా మరో మార్గం లేకపోవడంతో అత్యవసర సమయాల్లో రోగులు, గర్భిణులను డోలీల్లో ఆసుపత్రులకు తరలించాల్సి వస్తోంది. జలగలగెడ్డకు రహదారి నిర్మిస్తే మధ్యలో ఉన్న ఇళ్లు, కాఫీతోటలు, స్థలాలు పోతాయని, నష్టపరిహారం ఇవ్వాలంటూ లంబసింగి గ్రామస్థులు పట్టుబడుతున్నారు. ఈ విషయమై రెండు గ్రామాలకు చెందిన వారికి తరచూ వివాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అటవీ, గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ అధికారులు సమగ్ర సర్వే నిర్వహించారు. అటవీ శాఖ నుంచి అనుమతులు వచ్చిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించే అవకాశాలున్నాయి. సర్వేలో లంబసింగి అటవీ బీట్ అధికారి కొండబాబు, గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ విభాగం పర్యవేక్షకులు శ్రీను పాల్గొన్నారు.

సర్వే చేస్తున్న అటవీ, గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ అధికారులు

(c) eenadu

మంగళగిరీశా.. లక్ష్మీప్రాణేశా..

తలువచప్పరం వాహనంపై స్వామి, అమ్మవార్ల గ్రామోత్సవం

గరుడ పతాకావిష్కరణ

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ధ్వజారోహణ కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి ధ్వజ స్తంభానికి గరుడ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వామివారి కల్యాణోత్సవానికి భక్తజనులను, దేవతలను ఆహ్వానించేందుకు సూచికగా ఈ క్రతువు నిర్వహించారు. గరుత్మంతునికి నివేదన చేసిన ప్రసాదాన్ని గరుడ ముద్దలుగా సంతానం లేని దంపతులకు అందజేశారు. మంగళగిరి మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ ఉత్సవానికి కైంకర్యపరులుగా వ్యవహరించారు. రాత్రి తలువచప్పరం వాహనంపై స్వామి, అమ్మవార్ల గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్ సునీల్‌కుమార్ పర్యవేక్షించారు.

ఉద్యోగం పేరుతో మోసం కేసులో జైలు

తాడేపల్లి (ఏఎన్‌యూ), న్యూస్‌టుడే: తాడేపల్లిలో ఉద్యోగం పేరుతో దొంతిరెడ్డి అనుదీప్‌రెడ్డిని మోసం చేసిన ముగ్గురికి మంగళగిరి న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. పోలీసుల కథనం మేరకు 2019లో దొంతిరెడ్డి అనుదీప్‌రెడ్డి అనే వ్యక్తిని జమ్మిలిదిన్నె బసిరెడ్డి, దేవిరెడ్డి తిరుపతి రెడ్డి, జమ్మిలిదిన్నె ప్రవళ్లికలు కస్టమ్స్ కార్యాలయంలో ఉద్యోగం ఇప్పిస్తామని రూ.40 లక్షలు తీసుకొని పరారయ్యారు. ఈ ముగ్గురు తనను మోసం చేశారంటూ అనుదీప్‌రెడ్డి 2019 ఆగస్టు 2న తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేసిన పోలీసులు నిందితులను అరెస్టు చేసి న్యాయస్థానంలో ప్రవేశపెట్టారు. న్యాయమూర్తి ప్రసన్నలక్ష్మి ఈ ముగ్గురికి మూడేళ్ల జైలు శిక్ష, ఒక్కొక్కరికీ రూ.10 వేల జరిమానా విధించారని పోలీసులు తెలిపారు.

అప్పులిచ్చి.. అవాక్కయ్యారు!

ఒకే మిర్చి నిల్వకు రూ.50 కోట్ల రుణాలిచ్చిన నాలుగు బ్యాంకులు

పరారీలో శీతల గోదాము యజమాని

ఈనాడు - అమరావతి

మిర్చి నిల్వ ఒక్కటే.. రుణాలిచ్చిన బ్యాంకులు నాలుగు. ఒకటీ రెండూ కాదు.. ఏకంగా రూ.50 కోట్లు. రైతులకు తెలియకుండా వారి పేరుతో అప్పు తీసుకున్న సదరు శీతల గోదాము యజమాని కనిపించకుండా పోవడంతో బ్యాంకర్లు అవాక్కయ్యారు. ఇందులో రెండు ప్రభుత్వరంగానివైతే.. మరో రెండు ప్రైవేటువి.

పక్కా ప్రణాళిక ప్రకారమే...

రైతులు మిర్చి విక్రయించిన వెంటనే బ్యాంకుకు రుణం, వడ్డీ కలిపి మొత్తం చెల్లించాకే మిగిలిన సొమ్ము తీసుకెళ్లాలన్నది నిబంధన. రుణం తీసుకున్న తేదీ నుంచి ఏడాది గడువు ఉంటుంది. ఎంతకూ బకాయి వసూలు కాకపోవడంతో ఒక బ్యాంకు అధికారులు సంబంధిత రైతులకు నోటీసులిచ్చారు. తాజాగా షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మరో బ్యాంకు ఉన్నతాధికారులు శీతల గోదాములో తనిఖీ చేసి మిర్చి నిల్వల్లేవని గుర్తించారు. మిగిలిన రెండు బ్యాంకుల అధికారులు కూడా మిర్చి లేకపోవడం చూసి ఖంగుతిన్నారు. ఒకవైపు సరకు లేకపోవడం.. మరోవైపు గోదాము యజమాని కనిపించకపోవడంతో బ్యాంకు ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

స్థిరాస్తి వ్యాపారంలోకి మళ్లించి....

ఆ సొమ్మును శీతల గోదాము యజమాని స్థిరాస్తి వ్యాపారంలో పెట్టుబడి పెట్టినట్టు తెలిసింది. ఆ వ్యాపారం ఆశించిన స్థాయిలో లేకపోవడం, మరోవైపు రుణం తీసుకున్న గడువు ముగియడంతో సర్దుబాటు చేయలేక చేతులెత్తేశారని చెబుతున్నారు. ఎక్కువ రుణం ఇచ్చిన బ్యాంకు నుంచి తీవ్ర ఒత్తిడి రావడంతో కొంత చెల్లించారు. ప్రస్తుతం వడ్డీతో కలిపి రూ.50 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంది.

నలిగిపోతున్న రైతులు...

బ్యాంకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేస్తుండడంతో రైతులు నలిగిపోతున్నారు. పిల్లలను చదువుల కోసం విదేశాలకు పంపుతున్నవారికైతే ఇది ఇబ్బందికరంగా తయారైంది. ఒక రైతు రూ.20 లక్షలు చెల్లించి ఎన్‌వోసీ తీసుకోవడం గమనార్హం. గోదాము యజమాని చేసిన మోసానికి అటు రైతులతోపాటు ఇటు బ్యాంకు ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రుణం మంజూరు ఎలా?

శీతల గోదాములో నిల్వ చేసిన మిర్చికి ఒక బ్యాంకులో రైతులకు రుణం ఇవ్వడం సహజం. ఇక్కడ గోదాము యజమాని ఒకే మిర్చి నిల్వను చూపిస్తే ఏకంగా నాలుగు బ్యాంకులు రుణాలివ్వడానికి కారణాలేమిటన్నది ప్రశ్న. ఇతర బ్యాంకుల్లో రుణాలు తీసుకోలేదని నిర్ధారించుకోకుండా మంజూరు చేశారా? ఒక బ్యాంకులో ఓసీ తీసుకున్నా మిగిలిన రుణాలిచ్చే సమయంలో నిబంధనలు ఎందుకు పాటించలేదన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కొందరు బ్యాంకు అధికారుల సహకారం ఉన్నట్లు ఆరోపణలొస్తున్నాయి. దీనిపై సమగ్ర దర్యాప్తు చేస్తే మరిన్ని విషయాలు వెలుగులోకొచ్చే అవకాశం ఉంది.

పెన్నా-గోదావరి అనుసంధానానికి అడుగులు

■ భూసేకరణకు యంత్రాంగం కసరత్తు ■ బడ్జెట్లో రూ.200 కోట్ల కేటాయింపుతో కదలిక

ఈనాడు - అమరావతి

పెన్నా-గోదావరి అనుసంధాన ప్రాజెక్టు భూసేకరణకు అడుగులు పడుతున్నాయి. ఇందుకోసమే ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.200 కోట్లు కేటాయించిందని జలవనరులశాఖ ఇంజినీర్లు చెబుతున్నారు. ఈ ప్రాజెక్టు తొలి దశకు 3,437.76 ఎకరాలు అవసరం. నిధుల లభ్యతను దృష్టిలో పెట్టుకుని వైకుంఠపురం నుంచి నకరికల్లు వరకు నీటిని ఎత్తిపోసేందుకు ఐదు పంపుహౌస్‌లు నిర్మించే ప్రాంతం వరకు భూసేకరణ చేయాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకు 466.35 ఎకరాలు అవసరమని తేల్చారు. రూ.124.69 కోట్లు వెచ్చించాల్సి ఉంటుంది. పంపుహౌస్‌ల నిర్మాణ సమయంలో కాలువలకు అవసరమైన భూసేకరణ చేయడం వల్ల ప్రాజెక్టు జాప్యం లేకుండా ముందుకు కదులుతుందని భావిస్తున్నారు. 8 గ్రామాల్లో భూమి సేకరించాల్సి ఉండగా.. గతంలో మూడు గ్రామాల్లో ప్రాథమిక ప్రకటన విడుదల చేశారు. కొన్నాళ్లుగా ఈ ప్రక్రియ ఆగిపోవడంతో తాజాగా బడ్జెట్‌లో నిధులు కేటాయించడంతో కదలిక రానుంది.

లింగాపురం వద్ద పంపుహౌస్ నిర్మాణం కోసం తవ్విన బావి

ప్రయోజనాలివే...

- తొలి దశ పూర్తయితే సాగర్ కాలువ కింద గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లోని 9.61 లక్షల ఆయకట్టు స్థిరీకరణ.
- 698 గ్రామాలకు తాగునీటి భరోసా.
- సముద్రంలోకి వృథాగా వెళ్లే గోదావరి నీటిలో 73 టీఎంసీలు ఉపయోగించుకునే వెసులుబాటు.
- పత్తి, మిర్చి, వరి వంటి పంటలకు సాగునీటి లభ్యత. భూగర్భ జలాల వృద్ధి.

ప్రస్తుతం ఉన్న ప్లాన్ ప్రకారం నీటిని ఎత్తిపోసే సామర్థ్యం
7 వేల క్యూసెక్కులు

మొత్తం ప్రాజెక్టుకయ్యే వ్యయం
రూ.6020.15 కోట్లు

ఇప్పటివరకు గుత్తేదారులకు చెల్లించిన సొమ్ము
రూ.1030.65 కోట్లు

ఇంతవరకు జరిగిందిదీ...

తొలిదశలో వైకుంఠపురం వద్ద కృష్ణా నదిలో నీటిని నకరికల్లు వద్ద సాగర్ కుడి కాలువలోకి ఎత్తిపోసే ప్రాజెక్టును గత తెదేపా ప్రభుత్వం 2018లో ప్రారంభించింది. వైకాపా హయాంలో ఒక్కడుగూ ముందుకు పడలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక కొంతమేర పనులు జరిగినా.. ప్రాజెక్టులో కొన్ని మార్పులు చోటుచేసుకున్నాయి. ఫలితంగా పనులు కొన్నాళ్లుగా ఆగిపోయాయి. భూసేకరణకు గత బడ్జెట్లో రూ.200 కోట్లు కేటాయించినా.. ఖర్చు చేయలేదు. ఆయా పంపింగ్ కేంద్రాలకు అవసరమైన భూమిని సేకరిస్తే ప్రాజెక్టు సామర్థ్యం పెంచినా పెద్దగా ఇబ్బందులు ఉండవని గుర్తించిన యంత్రాంగం తొలుత ఆ ప్రక్రియపై దృష్టి పెట్టింది.

భూసేకరణ ఇలా.. అంకెలు ఎకరాలలో	
విభాగం	సేకరించాల్సింది
ప్రైవేటు	2874.38
దేవాదాయశాఖ	233.88
ప్రభుత్వ	329.50
మొత్తం	3437.76

ఇక్కడ వైద్యుల్లేరు.. అక్కడ వసతి లేదు..!

జీజీహెచ్‌లో 'పల్మనాలజీ' విభాగం లేక ఇబ్బందులు

ఈనాడు - అమరావతి

గుంటూరు జీజీహెచ్‌లో పల్మనాలజీ వైద్యుల్లేరు. ఇక్కడికి మూడు కిలోమీటర్ల దూరంలో అమరావతి రోడ్డులో ఉన్న ప్రభుత్వ ఛాతీ, సాంక్రమిక వ్యాధుల వైద్యశాలలో (ఐడీ) వైద్యులున్నారు. వసతి సౌకర్యాల్లేవు. ఫలితంగా రోగుల వైద్య పర్యవేక్షణ.. అత్యవసర స్థితిలో జీజీహెచ్ నుంచి అంతదూరం వెళ్లలేక.. అక్కడికి వెళ్లినా వసతి లేక అవస్థలు పడుతున్నారు.

గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు ఆరోగ్య సమస్యలతో వస్తున్న రోగుల్లో కొందరికి ఒక్కసారిగా శ్వాస ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వెంటనే వైద్య సేవలు అందించేందుకు జీజీహెచ్‌లో సంబంధిత నిపుణులు లేరు. సగటున రోజుకు 60 నుంచి 70 మంది రోగులు దగ్గు, ఆయాసం, ఉబ్బసం, గుండె, ఊపిరితిత్తుల సమస్యలతో వస్తున్నారు. తీవ్ర ఇన్‌ఫెక్షన్ వ్యాధులున్న రోగులైతే నేరుగా ఐడీ ఆసుపత్రికే వెళ్తున్నారు. ఇతర రోగులకు ఛాతీ సమస్యలు ఎదురైనప్పుడే జీజీహెచ్‌లో ఇబ్బంది అవుతోంది. కేసు సీరియస్ అయితే తప్ప ఐడీ ఆసుపత్రి వైద్యులు రావడం లేదు.

జనరల్ మెడిసిన్ వైద్యులే దిక్కు

రోగుల ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని జనరల్ మెడిసిన్, గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్యులే జీజీహెచ్‌లో పల్మనాలజీ సేవలందిస్తున్నారు. ఛాతీ సంబంధ సమస్యలున్నవారికి 2019 వరకు జీజీహెచ్‌లో వారంలో రెండు రోజులపాటు ఇక్కడే ఓపీ చూసేవారు. కొవిడ్ సమయంలో రెండేళ్లపాటు ఓపీ సేవలు నిలిచిపోగా.. పల్మనాలజీ విభాగ యూనిట్ వైద్యులు ఛాతీ ఆసుపత్రిలోనే ఉంటున్నారు. అత్యవసరమైతే తప్ప జీజీహెచ్‌కు రావడం లేదు. వాంతులు, విరేచనాలు.. లేదా ఇతర ఆరోగ్య సమస్యలతో జీజీహెచ్‌కు వచ్చిన రోగుల్లో పల్మనాలజీ సమస్యలు తలెత్తితే జనరల్ మెడిసిన్ వైద్యులు పూర్తిస్థాయిలో దృష్టి పెట్టలేక ఐడీ ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఛాతీ వైద్యుల పరిశీలన, ధ్రువీకరణ ఉంటే తప్ప శస్త్రచికిత్సలకు అవకాశం కల్పించకపోవడం మరో సమస్య.

రెండేళ్ల క్రితమే లేఖ ఇచ్చినా..

ఛాతీ ఆసుపత్రిలోని పల్మనాలజీ విభాగాన్ని పూర్తిగా జీజీహెచ్‌కు తరలించాలని రెండేళ్ల క్రితం అప్పటి సూపరింటెండెంట్.. వైద్య కళాశాల ప్రిన్సిపల్‌కు లేఖ రాశారు. స్పందన రాకపోవడంతో.. ఛాతీ వైద్యులు జీజీహెచ్‌లో ఓపీ సేవలందించేలా ఏర్పాట్లు చేస్తామని, ఆ మేరకు అనుమతించాలని డీఎంఈ స్థాయికి మరో లేఖ రాశారు.

పాడుబడి.. పగుళ్లిచ్చిన భవనాలు

ప్రభుత్వ ఛాతీ, సాంక్రమిక వ్యాధుల వైద్యశాలలో అరవై ఏళ్ల క్రితం భవనాలు పాడుబడి పగుళ్లిచ్చాయి. 2021లో రూ.50 కోట్లు మంజూరైనా.. చివరి నిమిషంలో ఆ నిధులు వైద్య విద్యార్థుల వసతిగృహాల నిర్మాణానికి మళ్లించారు. ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్.. ఇలా ఒక యూనిట్ పోస్టులతోపాటు 4 ఎంఎస్‌లు, 6 [illegible].. ఇలా పలు పోస్టులు భర్తీ కావాల్సి ఉంది. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వీ రమణ 'ఈనాడు'తో మాట్లాడుతూ.. ఉన్నతస్థాయి ఆదేశాల మేరకు పల్మనాలజీ సేవలు ఐడీ ఆసుపత్రిలోనే కొనసాగుతున్నట్టు చెప్పారు. జీజీహెచ్‌లో రోగులకు ఇబ్బందుల్లేకుండా జనరల్ మెడిసిన్ వైద్యులు సేవలు అందిస్తున్నారన్నారు.

భవిష్య నిధి రూ.11.24 కోట్లు జమ

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రభుత్వ, మండల పరిషత్తు ప్రాథమిక, జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, ఉద్యోగులు భవిష్య నిధిలో నగదు కోసం దరఖాస్తు చేసుకోగా.. ప్రభుత్వం విడతల వారీగా విడుదల చేస్తోంది. 2025, ఆగస్టులో దరఖాస్తు చేసుకున్న 132 మంది ఉపాధ్యాయులు, ఉద్యోగుల ఖాతాల్లో రూ.11,24,42,558 సోమవారం జమ చేసింది. పొదుపు చేసుకున్న నగదులో పాక్షికంగా కొంత ఉపసంహరణకు దరఖాస్తు చేసుకున్నారు. 2025, సెప్టెంబరు నుంచి 2026, ఫిబ్రవరి 15 వరకు 1,182 మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సంబంధించి పీఎఫ్ ప్రతిపాదనలు రూ.78,56,83,411 ప్రభుత్వం వద్ద ఉన్నాయి. జిల్లాపరిషత్తు అధికారులు ప్రతి నెలా 15వ తేదీలోపు దరఖాస్తు చేసుకున్న వారి ప్రతిపాదనలను సీఎఫ్ఎంఎస్‌కు అప్‌లోడ్ చేస్తున్నారు. ప్రభుత్వం నిధుల లభ్యతను బట్టి మూడు నుంచి నాలుగు నెలల సమయంలో జమ చేస్తోంది.

కాలువలకు 2,656 క్యూసెక్కుల నీరు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి సోమవారం 2,656 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. వీటిలో కృష్ణా తూర్పు ప్రధాన కాలువకు 502, కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు 2,010, గుంటూరు చానల్‌కు 144 క్యూసెక్కుల మేర ఇస్తున్నారు. కృష్ణా తూర్పు ప్రధాన కాలువ నుంచి రైవస్‌కు 302, బందరు కాలువకు 200 క్యూసెక్కుల చొప్పున వదిలారు. బ్యారేజీ వద్ద నీటి మట్టం 12 అడుగులకు గాను 11.9 అడుగులు ఉంది.



రంజాన్ వేళలు
ఇఫ్తార్: (మంగళవారం) సాయంత్రం: 6.19
సహరి: (బుధవారం) ఉదయం: 5.11

నిజం చెబుతారా.. నివేదిక దాచేస్తారా...!

➤ 'దూరవిద్య' పరీక్షల్లో అక్రమాలపై ప్రత్యేక విచారణ పూర్తి
➤ ఐదు రోజుల క్రితమే ఉన్నతాధికారుల చేతికి రిపోర్ట్

ఈనాడు - అమరావతి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో దూరవిద్య పరీక్షల్లో అక్రమాలపై ప్రత్యేక కమిటీ విచారణ నివేదిక ఐదు రోజుల క్రితం ఇచ్చింది. ఇప్పటి వరకు దీని వెలుగు చూడలేదు. బాధ్యులపై చర్యలకు అధికారులు మీనమేషాలు లెక్కిస్తుండడం అనుమానాలకు తావిస్తోంది. [illegible] వర్గాలు దిద్దుబాటు చర్యలు చేపట్టాయి. ముగ్గురు సభ్యులతో ప్రత్యేక స్క్వాడ్ ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో విచారణ చేయించాయి. కమిటీ పరిశీలనలో అనేక లోపాలు బయటపడినట్టు విశ్వసనీయంగా తెలిసింది.

30 పేజీలు.. 1,250 మంది విద్యార్థులు..

ప్రత్యేక తనిఖీ బృందం ప్రొద్దుటూరు, రాజమహేంద్రవరం, దాచేపల్లి, అనంతపురం, దర్శి.. ఇలా అనేక ప్రాంతాల్లోని పరీక్ష కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించగా.. అడుగడుగునా దొంగతనం బయటపడింది.

■ దర్శిలోని ఓ కేంద్రానికి తనిఖీ బృందం వెళ్లగా.. నిర్వాహకులు ఉదయం 95 శాతం హాజరు చూపించారు. బృందం మరోసారి సాయంత్రం తనిఖీకి వెళ్లినప్పుడు 50 శాతం మంది పరీక్ష రాస్తున్నట్లు గుర్తించారు.

■ [illegible] 135 మందిని ఇంపర్సనేషన్ కింద బుక్ చేయగా.. ప్రత్యేక స్క్వాడ్ తనిఖీకి వెళ్లేసరికి నిర్దేశ సమయానికి ముందే పరీక్ష నిర్వహించినట్లు గుర్తించింది.

■ [illegible] ఒకరికి బదులు మరొకరు పరీక్ష రాస్తున్నట్లు తేలింది.

■ గైర్హాజరైనవారు, ఇంపర్సనేషన్, సస్పెక్ట్ మాల్ ప్రాక్టీస్ (ఎస్ఎంపీ).. ఇలా అనేక అంశాలు ప్రతిపాదిస్తూ మొత్తం 1,250 మంది విద్యార్థుల జాబితా సిద్ధం చేసి 30 పేజీల నివేదికను సీల్డ్ కవర్‌లో ప్రత్యేక బృందం వీసీ, రిజిస్ట్రార్, రెక్టార్‌కు సమర్పించింది.

3 పేజీల్లో ప్రతిపాదనలు

లోపాల గుట్టు తేల్చడానికి ఉన్నతాధికారులు తొలిసారిగా ప్రత్యేక బృందాన్ని నియమించినప్పుడు ఏఎన్‌యూలో సానుకూల వాదన వినిపించింది. ఇప్పుడు ఆ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవడానికి వెనుకాడుతుండడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నివేదిక చివరి మూడు పేజీల్లో అనేక ప్రతిపాదనలు, సూచనలను ప్రత్యేక బృందం ప్రస్తావించింది. పరీక్షల తీరు, నిర్వహణలో లోపాలు, చక్కదిద్దడానికి ఏం చేయాలి? అన్న వివరాలను సమగ్రంగా నివేదించింది. వీటిపై ఉన్నతాధికారులు ఏం చేస్తారో వేచి చూడాల్సిందే.

మనసు తుళ్లింత.. యువత కేరింత..

వీఐటీ-ఏపీలో ఘనంగా విటోపియా-2026 ఫెస్ట్

విటోపియా-2026 ఫెస్ట్‌లో సంగీత విభావరిలో గాయకుల సందడి

ఈనాడు, అమరావతి - న్యూస్‌టుడే, తుళ్లూరు

సంగీత ఝరిలో మనసులు పులకించాయి. కట్టిపడేసే నృత్యాలు జోష్ నింపాయి.. ఆకట్టుకునే గీతాలు నాట్యం చేయించాయి. అమరావతిలోని వీఐటీ-ఏపీలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న విటోపియా-2026 ఫెస్ట్ అందరినీ ఆకట్టుకుంటోంది. విద్యార్థుల కేరింతలతో సందడి వాతావరణం నెలకొంది. నేపాల్, బంగ్లాదేశ్, ఉగాండా, శ్రీలంక, ఇరాక్, టాంజానియా తదితర దేశాలకు చెందిన వీఐటీ-ఏపీ విద్యార్థులు తమ దేశీయ వస్త్రధారణలతో, సంప్రదాయ నృత్యాలతో ఆకట్టుకున్నారు. మనదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, బిహార్ తదితర రాష్ట్రాలవారు జానపద, సంప్రదాయ కళారూపాలతో సందడి చేశారు.

క్రీడాకారులకు బహుమతులు

రెండోరోజు విటోపియా-2026 క్రీడాపోటీల్లో విజేతలకు బహుమతులందజేశారు. అర్జున అవార్డు గ్రహీత జ్యోతి యర్రాజీ చేతుల మీదుగా ప్రతిభా పాటవాలు ప్రదర్శించిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. సాయంత్రం నుంచి సాంస్కృతిక వేడుకల సందడి మొదలైంది. ప్రోషోలో మోహన భోగరాజు, అబ్దుల్ వాహబ్ బ్యాండ్, డి.జె.నోటోరియస్ సంగీత విభావరులు అందరినీ కట్టిపడేశాయి. రంగురంగుల విద్యుద్దీపాల వెలుగుల్లో.. యువతీ యువకుల ఈలలు, కేరింతలతో ప్రాంగణం హోరెత్తింది. సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు వివిధ నృత్యాలు ఆకట్టుకోగా.. సాయంత్రం ప్రోషోలో బ్యాండ్ సర్కిల్స్, బ్యాండ్ మక్కా, దర్శన్ రావల్, డీజే తేరీ మీకో కార్యక్రమాలు కనువిందు చేశాయి. మంగళవారం ఉదయం సంప్రదాయ నృత్య ప్రదర్శనలు, నుక్కాడ్ నాటక్ స్ట్రీట్ ప్లే.. రాత్రి మోహన్ సిస్టర్స్, పైనాపిల్ ఎక్స్‌ప్రెస్, డీజే పృథ్వీసాయి, బ్యాండ్ సర్కిల్స్ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

కృష్ణానగర్ ఇంటర్ పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు

ఇంటర్ పరీక్షలకు 97.48 శాతం హాజరు

మంగళగిరి వీజే జూనియర్ కళాశాలలో పరీక్ష తీరు పరిశీలిస్తున్న ఆర్ఐవో సునీత

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: ఇంటర్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. 87 కేంద్రాల్లో 34,792 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా.. తొలి రోజు 774 మంది గైర్హాజరయ్యారు. వృత్తి విద్యకు సంబంధించి 1,226 మందికి 1,093 మంది హాజరైనట్టు అధికారులు తెలిపారు. మొత్తం హాజరు శాతం 97.48. మంగళగిరిలోని వీజే జూనియర్ కళాశాలలో పరీక్షల తీరును ఆర్ఐవో జి.సునీత పరిశీలించారు. పరీక్షకు ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతించేది లేదని చెప్పడంతో విద్యార్థులు సకాలంలో హాజరయ్యారని చెప్పారు. హెల్ప్‌లైన్ నంబరుకు ఫిర్యాదులేమీ రాలేదు.

☛ గుంటూరులోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగడంతో విద్యార్థులు ఇబ్బంది పడ్డారు.

ఫైబర్‌నెట్ వర్కు మెయింటెనెన్స్ కోసం వెండర్సు కావలెను

విజయవాడ మరియు గుంటూరు ప్రాంతాలలో ఫైబర్ లేయింగ్ (Fiber Laying) ఆప్టికల్ ఫైబర్ కేబుల్ (OFC), నిర్వహణ కోసం అనుభవం ఉన్న సర్వీస్ పార్టనర్సు ACT FIBERNET కోసం కావలెను.
ఇది దీర్ఘకాలిక ప్రాజెక్ట్. వివరాల కోసం నేరుగా వచ్చి కలవగలరు.
(ఉ. 9.30 నుండి మధ్యాహ్నం 1 గంట మధ్యలో)
జాక్సన్, పరమేష్
ACT FIBERNET
LEPL ICON MALL
2వ అంతస్తు, పటమట, NH-16, విజయవాడ, NTR జిల్లా

విద్యార్థులకు బోధన రుసుం విడుదల

పరీక్షల సమయంలో ప్రయోజనం

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే

ఉన్నత విద్య అభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థులకు బోధన రుసుంతో పాటు ఉపకార వేతనాలను కూటమి ప్రభుత్వం విడుదల చేసింది. 2025-26 విద్యా ఏడాదికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు బోధన రుసుం, ఉపకార వేతనాలను కలిపి ఒకేసారి రూ.16,55,22,900 విడుదల చేయడంతో విద్యార్థులకు ఇబ్బందులు తొలగిపోయాయి.

కొన్ని ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేశాయి. విషయం ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఉన్నత విద్య, సంక్షేమ శాఖల అధికారులతో మాట్లాడి కళాశాలలకు విద్యార్థుల తరఫున బోధన రుసుం విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయించారు.

☛ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రాధాన్యక్రమంలో బోధన రుసుం విడుదల చేసిన ప్రభుత్వం వారు ఎలాంటి భయం లేకుండా చదువుకునే పరిస్థితిని కల్పించింది. మార్చి, ఏప్రిల్ నెలల్లో వార్షిక పరీక్షలు జరగనున్నాయి. గతంలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సకాలంలో విడుదల చేయలేదు. దీంతో పలు ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు పరీక్షల సమయంలో హాల్ టికెట్లను నిలిపేశాయి. పరీక్షల అనంతరం కూడా ఫీజులు విడుదల కాలేదని ధ్రువపత్రాలు, టీసీలు ఇవ్వకపోవడంతో విద్యార్థులే ఉన్నత విద్య, ఆపై కోర్సుల్లో ప్రవేశాల కోసం ఫీజులు చెల్లించి తీసుకునేవారు. ఈ విద్యా సంవత్సరం అలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

విభాగం	ఎస్సీ విద్యార్థులు	నిధులు (రూ.ల్లో)	ఎస్టీ విద్యార్థులు	నిధులు (రూ.ల్లో)
బోధన రుసుం	8,841	13,09,03,700	406	1,63,44,000
ఉపకార వేతనాలు	8,263	1,82,75,200	-	--

నిధులు విడుదలయ్యాయి: యు.చెన్నయ్య, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు

ప్రభుత్వం బోధన రుసుం, ఉపకార వేతనాలు విడుదల చేయడంతో విద్యార్థులు చదువుతున్న కళాశాలలకు నిధులు విడుదలయ్యాయి. అర్హులందరూ వివరాలు చూసుకుని ధ్రువీకరణ చేసుకోవాలి. ఈ విద్యా ఏడాదిలో ముందుగానే నిధులు విడుదల చేయడంతో విద్యార్థులకు ప్రయోజనం చేకూరింది.

ఊరించి.. ఉసూరుమనిపించి..

మిర్చి ధరల నేలచూపు

మిర్చియార్డు, న్యూస్‌టుడే

మిర్చి ధరలు నేలచూపు చూస్తున్నాయి. గత వారం వరకు ఊరించిన ధరలు ప్రస్తుతం ఉసూరుమనిపిస్తున్నాయి. అన్ని రకాల ధరలు పతనమయ్యాయి. ఈ ఏడాది మిర్చి సీజన్ ప్రారంభమయ్యాక సోమవారం అధికంగా మిర్చి బస్తాలు యార్డుకు వచ్చాయి. సరకు అధికంగా రావడం, ఎగుమతులు మందగించడంతో వ్యాపారులు ధరలు ఒక్కసారిగా తగ్గించేశారు. గత వారంతో పోలిస్తే కొన్ని రకాల ధరలు రూ.2,000, మరికొన్ని రకాలు రూ.5,000 పైగానే తగ్గాయి. చివరకు 341, దేవనూరు డీలక్స్ రకాలు కూడా తగ్గుముఖం పట్టాయి. ఈ పరిణామం రైతులను కలవరపాటుకు గురి చేస్తోంది.

ఇంతలోనే అంతలా..

గత మిర్చి సీజన్‌లోనూ ధరలు మరీ ఇంతలా తగ్గలేదు. గతేడాది అనుభవాలను దృష్టిలో పెట్టుకుని రైతులు మిర్చి సాగు విస్తీర్ణం తగ్గించారు. మన రాష్ట్రంతో పాటు తెలంగాణ, కర్ణాటకలోనూ సాగు గతేడాది కంటే తగ్గింది. 2024-25 సంవత్సరంలో 1,96,153 హెక్టార్లలో సాగు చేయగా.. 2025-26 సంవత్సరంలో 1,08,223 హెక్టార్లకే పరిమితమైందని అధికారులు పేర్కొంటున్నారు. సరిగ్గా పంట చేతికి అంది వచ్చే సమయంలో ధరలు తగ్గుతున్నాయి. చైనాతో పాటు విదేశాలకు ఎగుమతులు మందగించడం, కర్ణాటకలో మార్కెట్ యార్డుకు అధికంగా సరకు రావడమే దీనికి కారణమని వ్యాపారులు చెబుతున్నారు. క్వింటాలుకు 334 రకం ధర రూ.1,500, నంబర్ 5 రూ.2,500, 341 రూ.4,000 వరకు తగ్గింది. బాడిగకు కూడా రూ.4,000 పడిపోయింది. దేవనూరు డీలక్స్ రూ.6,500 వరకు తగ్గింది. తేజ రకం రూ.500 తగ్గింది. ఎగుమతులు లేకపోయినా వారం రోజుల్లోనే ధరలు ఇంతలా తగ్గడం ఏమిటని రైతులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. చివరకు గత వారాంతంలో ఉన్నంత కూడా ఇప్పుడు లేవని గుర్తు చేస్తున్నారు.

వారం వ్యవధిలోనే మిర్చి ధరల్లో వ్యత్యాసం ఇలా..		
రకం	16వ తేదీ	23వ తేదీ
334	13,500-21,500	13,500-20,000
నంబర్ 5	13,500-22,500	13,500-20,000
341	14,000-24,500	14,000-20,500
తేజ	13,000-18,500	13,000-18,000
బాడిగ	14,000-25,000	14,000-21,000
దేవనూరు డీలక్స్	15,500-27,000	15,500-21,500
ఆర్మూర్	13,000-17,000	13,000-16,500
తాలు	7,500-12,000	7,500-11,000

అధికంగా సరకు...

ధరలు తగ్గుతుండడంతో రైతులు విక్రయాలకు మొగ్గు చూపుతున్నారు. రాబోయే రోజుల్లో ఇంకా తగ్గుతాయేమోనన్న ఆందోళన వారిని వెంటాడుతోంది. రైతులు సోమవారం 1,17,276 బస్తాలు యార్డుకు తరలించారు. ఈ ఏడాది సీజన్ ఆరంభమయ్యాక ఇంత పెద్ద మొత్తంలో సరకు రావడం ఇదే ప్రథమం. అందులో 1,10,365 బస్తాలు విక్రయాలు జరిగాయి.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

జీఎస్‌టీ 5% అదనం
ప్రకటనల కొరకు సంప్రదించండి: 80085 10541

గడువులోగా అర్జీలు పరిష్కరించాల్సిందే

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ప్రజల అర్జీలను నిర్ణీత గడువు లోగా పరిష్కరించాల్సిందే నని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో అర్జీలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. అర్జీల పరిష్కారానికి శ్రద్ధ చూపని అధికారులపై చర్యలు తప్పవన్నారు. ఐవీఆర్ఎస్ విధానంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలుపై దృష్టి పెట్టాలన్నారు. పీజీఆర్ఎస్‌కు 240 వినతులు రాగా, రెవెన్యూ క్లినిక్‌లో 110 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని కొనసాగించాలని వినతి

పెదనందిపాడు మండలం గొరిజవోలుగుంటపాలెంలో అందరికీ అందుబాటులో ప్రభుత్వ భవనంలో ఉన్న సచివాలయాన్ని అబ్బినేనిగుంటపాలెం తరలించడం సరికాదని గ్రామస్థులు వి.జగదీశ్వరరెడ్డి, జి.రత్నకుమారి, వి.బాపమ్మ తదితరులు పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. సచివాలయాన్ని ప్రస్తుతమున్న ప్రభుత్వ భవనంలోనే కొనసాగించాలని కోరుతున్నారు.

గొరిజవోలుగుంటపాలెం గ్రామస్థుల నినాదాలు

బడ్జెట్‌పై రైతులకు అభద్రత : బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగాలకు 50 శాతం నిధులు కేటాయించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్ పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. అన్నదాత సుఖీభవ పథకానికి నిధులు తగ్గించడం, కౌలు రైతుల ప్రస్తావన లేకపోవడం, వడ్డీ రాయితీ, ధరల స్థిరీకరణ నిధులకు తగిన కేటాయింపులు లేవని, ఉచిత పంట బీమా రద్దు, ప్రకృతి విపత్తుల సహాయ నిధి లేమితో రైతులను అభద్రతకు గురి చేస్తుందన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చిన్ని తిరుపతయ్య, వై.వెంకటేశ్వరరావు, పి.వి.జగన్నాథం, కె.రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు సౌకర్యాలు కల్పించండి: కార్మిక సంక్షేమ బోర్డులో గతంలో ఉన్న అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. గతంలోని క్లెయిమ్‌లకు నిధులు మంజూరు చేయాలని, ప్రమాదంలో మరణించిన కార్మికులకు రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల సత్యనారాయణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ.అరుణ్ కుమార్, ఎ.హనుమంతరావు, రావుల అంజిబాబు పాల్గొన్నారు.

కౌలురైతులకు గుర్తింపుకార్డులు ఇవ్వాలి

కలెక్టరేట్‌కు వచ్చిన కౌలు రైతు సంఘం నాయకులు

భూ యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా కౌలురైతులందరికీ గుర్తింపు కార్డులిచ్చి, పంట రుణాలు మంజూరు చేయాలని, అన్నదాత సుఖీభవ వర్తింపజేయాలని కౌలు రైతుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాశం రామారావు పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, కౌలురైతుల సంఘం జిల్లా కార్యదర్శి మన్నవ మల్లేశ్వరరావు, నాయకులు ప్రకాశరావు, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కలల తీరం చేరువైన క్షణం

ఉత్సాహంగా ఎన్నారై వైద్య కళాశాల స్నాతకోత్సవం

మంగళగిరి (గ్రామీణం, న్యూస్‌టుడే: వైద్యులు కావాలన్న కల నెరవేరడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. వైద్య పట్టాలందుకున్న పిల్లల్ని చూసుకుని తల్లిదండ్రులు మురిసిపోయారు. మంగళగిరి ఎన్నారై అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రాంగణంలో సోమవారం సాయంత్రం స్నాతకోత్సవం వేడుకగా జరిగింది. 2020- 26 బ్యాచ్‌కు చెందిన ఎంబీబీఎస్ పూర్తి చేసిన 193 మంది విద్యార్థినీవిద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్స్ ఛైర్మన్ లావు రత్తయ్య మాట్లాడారు. వైద్యులు ఏఐ వంటి ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు. రోగులతో ఆప్యాయంగా మాట్లాడితే వారిలో మనోధైర్యం పెరుగుతుందన్నారు. దీని వల్ల త్వరగా కోలుకునే అవకాశం ఉందన్నారు. ఎన్నారై అకాడమీ ఆఫ్ సైన్సెస్ అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధన రావు, డీన్ డాక్టర్ లక్ష్మి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అతిథుల చేతుల మీదుగా పట్టా అందుకుంటున్న విద్యార్థి

టాపర్‌గా నిలవడం ఆనందంగా ఉంది..

నా పేరు అన్నవరపు కృష్ణప్రియ. మాది గుంటూరు. కాలేజీలో అధ్యాపకుల స్ఫూర్తి, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఎంబీబీఎస్ పూర్తి చేశాను. ఐదేళ్ల కోర్సులో టాపర్‌గా నిలవడం ఆనందంగా ఉంది. జనరల్ మెడిసిన్‌లో పీజీ చేయాలని ఉంది.

చిన్ననాటి ఆకాంక్ష నెరవేరింది..

నా పేరు పాములపర్తి కీర్తిశ్రీ. మాది విజయవాడ. 77.95 శాతం మార్కులతో గైనకాలజీ సబ్జెక్టులో సిల్వర్ మెడల్ వచ్చింది. డాక్టర్ అవ్వాలన్న నా చిన్ననాటి ఆకాంక్ష నెరవేరింది.

జనరల్ మెడిసిన్‌లో పీజీ చేస్తా..

నా పేరు తుమ్మలపల్లి లక్ష్మీప్రసన్న. మాది గుంటూరు. చిన్ననాట నుంచి వైద్యురాలిని కావాలనేది నా కల. పట్టుదలతో చదివి జనరల్ మెడిసిన్ విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించడం ఆనందంగా ఉంది. ఇదే స్ఫూర్తితో పీజీ చేస్తా.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.

జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034.

స్వాధీనతా ప్రకటన

M/s శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద మా రిజిస్టర్డు ఆఫీసును కలిగి, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. జోనల్ కార్యాలయం చిరునామా : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034 సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ పట్టికలోని వివరాలు గల ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు క్రింది ఆస్తిని తేది 21 ఫిబ్రవరి 2026 న స్వాధీనపర్చుకున్నారు.

ఋణగ్రహీత & హామీదారుల పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1. కొల్లి సీతారామయ్య, తండ్రి : వెంకటేశ్వర్లు, డి నెం.3-99, పొలడుగు పోస్ట్, మేడికొండూరు మండలం, గుంటూరు జిల్లా, పొలడుగు, గుంటూరు. 2. కొల్లి అంజనేయులు, తండ్రి : వెంకటేశ్వర్లు, డి నెం.3-95, పొలడుగు పోస్ట్ మేడికొండూరు మండలం, గుంటూరు జిల్లా, పొలడుగు, గుంటూరు. 3. కొల్లి వీరమ్మ, తండ్రి : వెంకటేశ్వరరావు, డి నెం.3-95, పొలడుగు పోస్ట్, మేడికుండూరు మండలం, గుంటూరు జిల్లా, పొలడుగు, గుంటూరు.	ఋణ ఖాతా నెం. VNKN3TF2201290001 రిఫరెన్స్ క్రింద చెల్లించవలిసిన మొత్తం బకాయి రూ. 36,37,008/- (ముప్పై ఆరు లక్షలు ముప్పై ఏడు వేల ఎనిమిది రూపాయలు మాత్రమే) డిమాండ్ నోటీసు తేది: 10-09-2025

కొల్లి సీతారామయ్య గారికి చెందిన ఆస్తి వివరములు :

గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి సబ్ జిల్లా, మేడికొండూరు మండలం, పొలడుగు గ్రామ పంచాయతీ ఏరియా, పొలడుగు గ్రామం, డి నెం.128 సందు విస్తీర్ణం ఎ. 28.27 సెంట్లులోని విస్తీర్ణం 296.92 చ॥గ॥ల స్థలం మరియు 60.82 చ॥గ॥ల రోడ్డు ప్రభావిత ప్రాంతాన్ని మినహాయించిన తర్వాత, మిగిలిన విస్తీర్ణం 236.10 చ॥గ॥లు లేదా 197.4 చ॥మీ॥ల స్థలం, దానితో పాటు నిర్మించబడిన RCC రూఫ్ రెసిడెన్షియల్ భవనం డోర్ నెం.3-96 మరియు అసెస్‌మెంట్ నెం.740 తో కలదు. హద్దులు: తూర్పు: కొల్లి శేషయ్య గారి స్థలం, దక్షిణం: పంచాయతీ బజార్, పడమర: బజార్, ఉత్తరం: సుండు వెంకటేశ్వరరావు గారి స్థలం.

పైన చెప్పబడిన విస్తీర్ణం 236.10 చ॥గ॥లు లేదా 197.4 చ॥మీ॥ల స్థలం, దానితో పాటు నిర్మించబడిన RCC రూఫ్ రెసిడెన్షియల్ భవనం డోర్ నెం.3-96 మరియు అసెస్‌మెంట్ నెం.740 తో కలదు. (ఈ ఆస్తి S.R.O. సత్తెనపల్లి యొక్క డాక్యుమెంట్ నెం. 1362/2016 యొక్క షెడ్యూల్‌కు సంబంధించినది).

సాధారణ ప్రజానీకమంతటికీ ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా ఇందులో పైన తెలిపిన స్థిరాస్తిపై SFL యొక్క అధీకృత అధికారి చట్టబద్ధ లాంఛనాత్మక స్వాధీనతను కలిగియున్నారు మరియు ఈ నోటీస్ అందిన తరువాత ఋణగ్రహీతలు లేదా ఎవరేని ఇతరులు SFL యొక్క లిఖితపూర్వక ముందస్తు అనుమతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే ఇతర విధంగానూ బదిలీ చేయరాదు, లావాదేవీ జరపరాదు / అన్యాక్రాంతం చేయరాదు.

తేది: 21.02.2026, ప్రదేశం : గుంటూరు — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

భావన రామచంద్రరావు ఆదర్శనీయులు

చిత్రపటం వద్ద నివాళి అర్పించిన మంత్రి మనోహర్

నివాళి అర్పించిన ఎమ్మెల్సీ ఆలపాటి తదితరులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పారిశ్రామిక వేత్తగా వందలాది మందికి ఉపాధిని కల్పించడంతో పాటు విపత్తుల సమయంలో ప్రజలకు అండగా నిలిచిన భావన రామచంద్రరావు ఆదర్శనీయులని మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కొనియాడారు. తెనాలి పట్టణంలోని ఓ కల్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన రామచంద్రరావు సంతాప సభలో వారు పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులు భావన శ్రీనివాసరావు, గోపీచంద్, గోపీకృష్ణ తదితరులతో మాట్లాడారు. తమ సంతాపాన్ని తెలిపారు. రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, గాదె వెంకటేశ్వరరావు, ఉగ్గిరాల సీతారామయ్య, దాసరి రాము, తోటకూర రమణారావు, పసుపులేటి మురళీకృష్ణ, బందారు రవికాంత్, హరిదాసు గౌరీశంకర్, ఖుద్దూస్, ఇస్మాయిల్ బేగ్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, అధికారులు, ప్రజలు హాజరై నివాళులు అర్పించారు.

26 నుంచి మిర్చియార్డులో ఉచిత భోజన పథకం

శీతలగిడ్డంగిలో నిల్వ ఉంచిన సరకు అమ్ముకున్నారని ఛైర్మన్ అప్పారావుకు ఫిర్యాదు చేస్తున్న రైతులు

మిర్చియార్డు, న్యూస్‌టుడే: మిర్చియార్డులో గురువారం నుంచి రైతులకు ఉచిత భోజన పథకం ప్రారంభించనున్నట్లు ఛైర్మన్ కుర్రా అప్పారావు వెల్లడించారు. మిర్చియార్డు ఆవరణలో సోమవారం ఆయన సమావేశమై మాట్లాడారు. రైతులకు ఉచిత భోజన పథకం ఇప్పటి వరకు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. ఎవరు తక్కువ ధరకు టెండర్ కోట్ చేశారో వారికే అల్పాహారం, భోజన పథకం అప్పగించాలన్నారు. నాణ్యత తగ్గితే కాంట్రాక్టు రద్దు చేస్తామని నిబంధన విధించాలని సూచించారు. రైతులకు కడుపునిండా నాణ్యమైన అల్పాహారం, భోజనాన్ని పెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. గురువారం నుంచి ఆ పథకం అమలు చేయాలన్నారు. డ్రైనేజీ కాలువలో వ్యర్థాలు మెరుగుపర్చాలన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన కొందరు రైతులు ఛైర్మన్ అప్పారావును కలిసి మాదేశ్ క్రెడిట్ తాము ఒక శీతలగిడ్డంగిలో మిర్చి బస్తాలు నిల్వ చేసుకున్నామని, మాకు తెలియకుండా 1,148 మిర్చి బస్తాలను యజమాన్యం అమ్ముకుంది, న్యాయం చేయాలని కోరారు. రైతుల మిర్చి బస్తాలను వారికి అప్పగించేలా యజమానులతో మాట్లాడాలని అధికారులను సూచించారు. పల్నాడు జిల్లా జాలాది గ్రామానికి చెందిన ఓరుగంటి సత్యనారాయణ కుమార్తె త్రివేణి... ఛైర్మన్‌ను కలిసి తన తండ్రి సత్యనారాయణ కమీషన్ ఏజెంట్‌కు 450 బస్తాలు విక్రయించారని, రూ.10 లక్షల ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆమె వాపోయారు. కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్ బిట్రగుంట మల్లిక, కార్యదర్శి చంద్రిక, పలువురు అధికారులు పాల్గొన్నారు. ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఛైర్మన్ అప్పారావును కలిసి అభినందనలు తెలిపారు.

గనుల శాఖలో కొలువంటూ టోకరా

★ నకిలీ నియామక పత్రం ఇచ్చి రూ.15 లక్షలు స్వాహా

★ ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన బాధితుడు

బాపట్ల, న్యూస్‌టుడే: గనుల శాఖలో నెలకు రూ.40 వేల వేతనంతో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి రూ.15 లక్షలు వసూలు చేసి నకిలీ నియామక పత్రం, ఐడీ కార్డు అందజేసి తనను మోసం చేశారని కారంచేడు మండలం ఇనుమెళ్లవారిపాలెనికి చెందిన నల్లూరి మనోజ్‌కుమార్ ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో సీసీఎస్ డీఎస్పీ జగదీష్ నాయక్‌కు అర్జీ అందజేశారు. బాధితుడు మాట్లాడుతూ తెనాలి మండలం అంగలకుదురుకు చెందిన గిరి ఏపీఎండీసీలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి గుంటూరుకు చెందిన పసల వీర వెంకట సూర్యకుమార్ వద్దకు తీసుకెళ్లారన్నారు. విజయవాడకు చెందిన శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తిని పరిచయం చేసి తన నుంచి మూడు విడతల్లో రూ.15 లక్షల నగదు వసూలు చేశారన్నారు. బాపట్ల గనుల శాఖ కార్యాలయం వద్ద 2024 సెప్టెంబరు 9న నకిలీ నియామక పత్రం, ఐడీ కార్డు అందజేసి చీరాలలో ఉద్యోగం చేయాలని చెప్పారన్నారు. 15 రోజులకు పైగా ఓ క్వారీ వద్ద విధుల్లో ఉంచి మొదటి నెలలో రూ.18 వేల వేతనం చెల్లించారని తెలిపారు. తర్వాత నుంచి క్వారీ మూసి వేశారని చెప్పి విధుల్లో నుంచి తప్పించారన్నారు. అప్పటి నుంచి ఎలాంటి వేతనం చెల్లించలేదన్నారు. తన పేరుతో ఇచ్చిన నియామక పత్రం, ఐడీ కార్డు ఫేక్ అని తర్వాత తెలిసిందన్నారు. దీనిపై వారిని నిలదీయగా శ్రీనివాసరెడ్డి రూ.5 లక్షల చెక్కు ఇచ్చినట్లు పేర్కొన్నారు. దానిని బ్యాంకులో వేస్తే బౌన్స్ అయిందన్నారు. తీసుకున్న రూ.15 లక్షలు తిరిగివ్వాలని కోరితే మరుసటి నెల అంటూ ఏడాదికి పైగా తిప్పించుకుని మోసం చేశారని వాపోయారు. దళారులపై కఠినచర్యలు చేపట్టి, తన నగదు వెనక్కి ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. సీసీఎస్ డీఎస్పీ స్పందించి కారంచేడు పోలీసులకు ఫోన్ చేసి నిందితులపై వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాలని ఆదేశించారు.


నకిలీ నియామక పత్రం, గుర్తింపుకార్డు చూపిస్తున్న బాధితుడు మనోజ్‌కుమార్

91.9 FM Vijayawada

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమం	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వైకాపాకు చెందిన గుంటూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ డైమండ్‌బాబు సోదరుడు వనమాల వజ్రబాబు ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ.4 లక్షలు తీసుకుని మోసం చేశారని పొన్నూరు మండలం కసుకూరుకు చెందిన లింగం షాలెం రాజు సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. స్పందించిన అధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని పొన్నూరు పోలీసులను ఆదేశించారు. 'బీఎస్సీ కంప్యూటర్స్, ఎంసీఏ చేశా. ఓ వ్యక్తి ద్వారా పరిచయమైన వజ్రబాబు తన సోదరుడి సహకారంతో గుంటూరు నగరపాలక సంస్థలో శాశ్వత ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ.5 లక్షలు ఇవ్వమన్నారు. కమిషనర్, మేయర్, ఇతర సిబ్బందికి డబ్బులివ్వాల్సి ఉంటుందని చెప్పారు. 2025 ఫిబ్రవరిలో రూ.3 లక్షలు తీసుకుని, ప్రామిసరీ నోటు రాసిచ్చారు. విద్యార్హత సర్టిఫికెట్స్, బయోడేటా నకళ్లు ఇచ్చా. వారం తరువాత మరో రూ. లక్ష తీసుకున్నారు. మిగిలిన డబ్బులు ఉద్యోగ నియామకపత్రం అందాక ఇవ్వాలన్నారు. ఎంతకీ ఉద్యోగం రాకపోవడంతో డబ్బులివ్వమని అడిగా. అందరికీ పంచేశానని, ఉద్యోగం వచ్చే వరకు ఆగాలని చెప్పారు. ఇటీవల వెళ్లి గట్టిగా అడిగేసరికి కొట్టారు. చంపేస్తానని బెదిరించారు. తర్వాత నాపైనే పోలీసులకు తప్పుడు ఫిర్యాదు ఇచ్చారని షాలెంరాజు వివరించారు.

ఉద్యోగం పేరుతో రూ.4 లక్షలు తీసుకున్నారు

జీఎంసీ డిప్యూటీ మేయర్ సోదరుడిపై ఫిర్యాదు

ప్రామిసరీ నోట్ చూపిస్తున్న బాధితుడు షాలేం రాజు

బ్యాంక్ ఆఫ్ బరోడా

జోనల్ ఆఫీస్ స్ట్రెస్సడ్ అస్సెట్ రికవరీ బ్రాంచ్, 3-5-822/5, మొదటి అంతస్తు, హైదర్‌గూడ మెయిన్ రోడ్డు, హైదర్‌గూడ, హైదరాబాద్ - 500029. Email: armhyd@bankofbaroda.co.in

[See Proviso to Rule 9(1)] of The Security Interest (Enforcement) Rules, 2002

SARFAESI యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1) లోని నిబంధనలు ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా డైరెక్టర్ (లు), ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్డ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అదే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "రీకోర్స్ లేకుండా" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తు(లు)/బకాయి మొత్తము/రిజర్వు ధర/ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత/లు/ హామీదారు/లు పేర్లు మరియు చిరునామా	ఏవైనా, తెలిసిన ఎన్‌కంబరెన్స్‌తో గల స్థిరాస్తి వివరములు	మొత్తము బకాయి	ఇ-వేలం తేది మరియు సమయం	(1) రిజర్వు ధర (2) ఆస్తి ధరావత్తు (3) బిడ్ పెంపుదల	స్వాధీనత స్వభావం: (నిర్మాణాత్మక / భౌతిక)	ఆస్తి తనిఖీ తేది & సమయం మరియు సంప్రదించు వివరములు
(I) 1. మెస్సర్స్ శ్రీ లక్ష్మీ ట్రేడర్స్, ప్రొప్రయిటర్ : శ్రీమతి సక్కుర్తి వసుమతి, డి.నెం.4-4-92, 2వ లైన్, చంద్రమౌళీ నగర్, మహాలక్ష్మీ నిలయం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522007. వేరొక చిరునామా: 2. రిజిస్టర్డు ఆఫీస్ చిరునామా: గోడౌన్ చిరునామా: కేరాఫ్ : శ్రీ గిరి కాటన్ ట్రేడర్స్, నెం.1136, శ్రీ రామ్ కాటన్ జిన్నింగ్ మిల్, సూర్యదేవర పేట, ఏటుకూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522017. 3. శ్రీమతి సక్కుర్తి వసుమతి (ప్రొప్రయిటర్), డి.నెం.4-4-92, 2వ లైన్, చంద్రమౌళీ నగర్, మహాలక్ష్మీ నిలయం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522007. హామీదారులు: 4. శ్రీ సక్కుర్తి వరప్రసాద్, చిరునామా: డి.నెం.4-4-92, 2వ లైన్, చంద్రమౌళీ నగర్, మహాలక్ష్మీ నిలయం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522007. 5. మెస్సర్స్ శ్రీ లక్ష్మీ శ్రీనివాస కాటన్ ట్రేడర్స్ (తనఖాదారు), ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్ : శ్రీ సక్కుర్తి వర ప్రసాద్, శ్రీమతి సక్కుర్తి వసుమతి, రిజిస్టర్డు ఆఫీస్ : డి.నెం. 4/141, నల్లపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522005. 6. శ్రీ సక్కుర్తి వర ప్రసాద్, మెస్సర్స్ శ్రీ లక్ష్మీ శ్రీనివాస కాటన్ ట్రేడర్స్ యొక్క మేనేజింగ్ పార్ట్‌నర్, రిజిస్టర్డు ఆఫీస్: డి.నెం.4/141, నల్లపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522005. 7. శ్రీమతి సక్కుర్తి వసుమతి, మెస్సర్స్ శ్రీ లక్ష్మీ శ్రీనివాస కాటన్ ట్రేడర్స్ యొక్క పార్ట్‌నర్, రిజిస్టర్డు ఆఫీస్ : డి.నెం.4/141, నల్లపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522005. (II) 1. మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ సక్కుర్తి వర ప్రసాద్, రిజిస్టర్డు ఆఫీస్: డి.నెం.4-141, అసెస్మెంట్ నెం.1021128143, నల్లపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522005. 2. కేరాఫ్ చిరునామా: మెస్సర్స్ శ్రీ గిరి కాటన్ ట్రేడర్స్, నెం.1136, శ్రీ రామ్ కాటన్ జిన్నింగ్ మిల్, సూర్యదేవర పేట, ఏటుకూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522017. 3. శ్రీ సక్కుర్తి వరప్రసాద్ (ప్రొప్రయిటర్) చిరునామా: డి.నెం.4-4-92, 2వ లైన్, చంద్రమౌళీ నగర్, మహాలక్ష్మీ నిలయం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522007. 4. శ్రీమతి సక్కుర్తి వసుమతి చిరునామా: డి.నెం.4-4-92, 2వ లైన్, చంద్రమౌళీ నగర్, మహాలక్ష్మీ నిలయం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522007. 5. మెస్సర్స్ శ్రీ లక్ష్మీ శ్రీనివాస కాటన్ ట్రేడర్స్ (తనఖాదారు), ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్ : 1) శ్రీ సక్కుర్తి వర ప్రసాద్, 2) శ్రీమతి సక్కుర్తి వసుమతి, రిజిస్టర్డు ఆఫీస్: డి.నెం.4/141, నల్లపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522005. 6. శ్రీ సక్కుర్తి వర ప్రసాద్, మెస్సర్స్ శ్రీ లక్ష్మీ శ్రీనివాస కాటన్ ట్రేడర్స్ యొక్క మేనేజింగ్ పార్ట్‌నర్, రిజిస్టర్డు ఆఫీస్ : డి.నెం.4/141, నల్లపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522005. 7. శ్రీమతి సక్కుర్తి వసుమతి, మెస్సర్స్ శ్రీ లక్ష్మీ శ్రీనివాస కాటన్ ట్రేడర్స్ యొక్క పార్ట్‌నర్, రిజిస్టర్డు ఆఫీస్ : డి.నెం.4/141, నల్లపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522005.	తనఖాదారు మెస్సర్స్ శ్రీ లక్ష్మీ శ్రీనివాస కాటన్ ట్రేడర్స్‌కు చెందిన దిగువ తెలిపిన ఆస్తిని ఇద్దరు ఋణగ్రహీతలు అనగా (1) మెస్సర్స్ శ్రీ లక్ష్మీ ట్రేడర్స్ మరియు (2) మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్ వారి ఋణాలకు భద్రతగా బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి అనుకూలంగా తనఖా పెట్టినారు. ఆస్తి షెడ్యూలు: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డివిజన్, నల్లపాడు గ్రామ పంచాయితీ ఏరియా, డోర్ నెం.4-141, అసెస్మెంట్ నెం.824, డి.నెం.606 లోని ఎ.3.49 సెంట్లు లేదా 16891.6 చ॥గ॥లు విస్తీర్ణం గల భూమి మరియు భవనం (ఎ.సి.సి గోడౌన్) యావత్తు ఆస్తి (ఎస్.సి.నెం.H.T/G.N.T/273, కరెంట్ కనెక్షన్స్) అన్నీ ఈజిమెంట్ హక్కులతో కలదు. హద్దులు: తూర్పు: భాస్కర్ కాటన్ మిల్స్‌కు చెందిన ఆస్తి - 605'-00", దక్షిణం : దుగ్గెంపూడి వెంకట రెడ్డి మరియు ఇతరులకు చెందిన ఆస్తి - 253'-00", పడమర : చైతన్య పల్వరైజింగ్ మిల్స్‌కు చెందిన ఆస్తి - 596'-00", ఉత్తరం : శ్రీనివాస కాలనీకి చెందిన ఆస్తి కొంతమేర - 102', 30' వెడల్పు రోడ్డు - 30' మరియు మరలా శ్రీనివాస కాలనీకి చెందిన ఆస్తి - 124', మొత్తం 256-00". మెస్సర్స్ శ్రీ లక్ష్మీ శ్రీనివాస కాటన్ ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్ : శ్రీ సక్కుర్తి వర ప్రసాద్ మరియు శ్రీమతి సక్కుర్తి వసుమతి వారి పేరున కలదు. తెలిసిన ఎన్‌కంబరెన్స్: విశాఖపట్నంలోని డిఆర్‌టి నందు ఎస్.ఎ.నెం.505/2025 దాఖలా చేయబడినది.	(I). మెస్సర్స్ శ్రీ లక్ష్మీ ట్రేడర్స్ : తేది.19.05.2024 నాటికి రూ. 5,58,88,118.56 పై (అక్షరాల ఐదు కోట్ల యాభై ఎనిమిది లక్షల ఎనభై ఎనిమిది వేల నూట పద్దెనిమిది రూపాయల యాభై ఆరు పైసలు మాత్రమే) మరియు తేది.20.05.2024 నుండి లెక్కించబడే వర్తించని వడ్డీ, ఉంటే ఇతర రుసుములు, మరియు జరిగిన / జరగబోయే వ్యయాల వసూలుతో సహా. (II). మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్ : తేది.05.05.2024 నాటికి రూ. 4,59,23,371.94 పై (అక్షరాల నాలుగు కోట్ల యాభై తొమ్మిది లక్షల ఇరవై మూడు వేల మూడు వందల డెబ్బై ఒక్క రూపాయల తొంభై నాలుగు పైసలు మాత్రమే) మరియు తేది.06.05.2024 నుండి లెక్కించబడే వర్తించని వడ్డీ, ఉంటే ఇతర రుసుములు, మరియు జరిగిన / జరగబోయే వ్యయాల వసూలతో సహా.	13-03-2026 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 03.00 గం॥ల వరకు	(1) రిజర్వు ధర : రూ. 11,00,00,000/- (అక్షరాల పదకొండు కోట్ల రూపాయలు మాత్రమే) భూమి మరియు భవనము రెండింటికి కలిపి. (2) ధరావత్తు : రూ. 1,10,00,000/- (అక్షరాల ఒక కోటి పది లక్షల రూపాయలు మాత్రమే) (3) బిడ్ పెంపుదల: రూ. 5,00,000/- (అక్షరాల ఐదు లక్షల రూపాయలు మాత్రమే)	భౌతిక స్వాధీనం	తేది. 05-03-2026 ఉ॥11.00 గం.ల నుండి మ॥03.00 గం.ల వరకు అధీకృత అధికారి : పి. సుధాకర్, చీఫ్ మేనేజర్, మొబైల్ : 6374163844

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్ సైట్ : https://www.bankofbaroda.in/e-auction.htm నందలి మాచే ఇవ్వబడిన లింకును చూడండి మరియు ఆన్‌లైన్ వేలం పోర్టల్ https://baanknet.com కూడ చూడవచ్చును. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి, మొబైల్ నెం.6374163844/8807426142/8328548382ను సంప్రదించగలరు.

దయచేసి గమనించండి: పైన తెలిపిన ఇద్దరు ఋణగ్రహీతలు (1) మెస్సర్స్ శ్రీ లక్ష్మీ ట్రేడర్స్ మరియు (2) మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్ వారు బ్యాంక్ ఆఫ్ బరోడా, గుంటూరు బ్రాంచ్ నుండి క్రెడిట్ సౌకర్యాలు పొందినారు మరియు రెండు ఖాతాలు ఎన్‌పిఎ గా వర్గీకరించబడినందున, మా గుంటూరు బ్రాంచ్ SARFAESI చట్టం 2002 నిబంధనలు అమలు చేసింది. బ్యాంక్ ఆఫ్ బరోడా పాలసీ ప్రకారం, ఖాతా(లు) ఇప్పుడు రికవరీ ప్రయోజనం కోసం బ్యాంక్ ఆఫ్ బరోడా, ZOSARB, హైదరాబాద్‌కు బదిలీ చేయబడ్డాయి. అందువల్ల, ఋణగ్రహీత / హామీదారు(లు) మరియు ఇప్పటి నుండి, SARFAESI చట్టం 2002 క్రింద చర్యలను బ్యాంక్ ఆఫ్‌బరోడా, ZOSARB, హైదరాబాద్ వారు ముందుకు తీసుకెళ్తారని సాధారణ ప్రజానీకము గమనించవలెను.

ప్రదేశం : హైదరాబాద్, తేది : 23-02-2026 — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

బీసీవై అధ్యక్షుడు రామచంద్రయాదవ్‌పై కేసు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట ఆదివారం బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ నిర్వహించిన బీసీ సింహగర్జన సభలో కోర్టు నియమాలు ధిక్కరించినందుకు మంగళగిరి గ్రామీణ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై రవితేజ ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌వో వెంకట్ చిరుమామిళ్ల తెలిపారు. సభ నిర్వహించేందుకు న్యాయస్థానం 14 షరతులతో అనుమతి ఇచ్చిందని వాటిని అడుగడుగునా రామచంద్ర యాదవ్ ఉల్లంఘించారని.. బీఎన్ఎస్ 283, 126(2), 125, 270 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. 'జాతీయ రహదారిపై రామచంద్ర యాదవ్ ఊరేగింపుగా రావడంతో వందలాది వాహనాలు నిలిచిపోయాయి. సాయంత్రం నాలుగున్నరకు ఒక్కసారిగా దాదాపు 100 వాహనాలతో జాతీయ రహదారిపైకి రావడంతో ఇతరుల వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సెక్షన్ పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉన్నందున అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు చేయకూడదని నిబంధనలున్నా... రామచంద్ర యాదవ్ అతిక్రమించారు' అని రవితేజ ఫిర్యాదులో పేర్కొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 122, రిటైల్ ధర - 149, చికెన్ విత్‌స్కిన్ - 216, చికెన్ స్కిన్‌లెస్ - 246.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213 చికెన్ స్కిన్‌లెస్ - 243.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 135, 144, 155 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

గుంటూరు 16వ డివిజన్లో వెంచర్. నారాకోడూరు వెళ్ళే రోడ్డుకి దగ్గర్లో 30॥అ. రోడ్డు ఫెన్సింగ్ ఎంట్రన్స్ గేటు చ॥గ॥ రూ.13,500/- మాత్రమే. స్పాట్ రి. ✆ 83175 28192

JOBS

Wanted B or D Pharmacy candidates to work in a pharmacy, n Guntur city, pci registration mandatory. Call: 6300975241.

Wanted b.com or M.B.A candidates to work as an accountant in medical distribution firm in guntur city. ✆ : 63009 75241.

ప్రముఖ విద్యా సంస్థకు 1 నుండి 10 తరగతులకు బోధించుటకు టీచర్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆: 96038 65657/ 658, తెనాలి.

తాడికొండ, అడ్డరోడ్ హోటల్ KK గ్రాండ్ రూమ్స్ & కన్వెన్షన్. కంప్యూటర్ నాలెడ్జి కలిగి హోటల్ నిర్వహణ చేయుటకు సూపర్‌వైజర్ కావలెను. 98492 14413.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్ను, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. శ్రీ వసతి, భో.జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

గుంటూరు - నారాకోడూరు ప్రముఖ కంపెనీ SO, సెక్యూరిటీ గార్డ్స్ 8H 14 వేలు - 10 వేలు 4 శెలవులు. ✆ 85209 77729, 85209 77759.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజీ నందు Senior Civil Engineersగా పని చేయుటకు పురుషులు కావలెను. జీతము 50,000/- నుండి 60,000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: Civil Engineering. వయస్సు: 30 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 8978480429.

కొటక్ బ్యాంక్ అనుబంధ సంస్థకు రిటైర్డ్ VRS, స్టేట్ మరియు సెంట్రల్ ఎంప్లాయీస్, టీచర్స్, రియల్ ఎస్టేట్ వారు కావలెను. వ: 35-70, Q:10th, జీ: 12-15 వేలు ✆ 63041 81391

SECURITY GUARDS

గుంటూరు జిల్లా దాచేపల్లి నందు సిమెంట్ ఫ్యాక్టరీకై సెక్యూరిటీ గార్డ్స్‌కు, సూ" వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ కా.జీ: 19-30K. ఉచిత రూం, క్యాంటీన్. 95738 84686, 98492 07174.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..

ఈనాడు లో ప్రకటన ఇవ్వటం

పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

తెనాలి

•తెనాలి •పొన్నూరు

నిత్యాన్నదానానికి విరాళం

దాత భాస్కరరావుకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఈవో లీలాకుమార్

పెదకాకాని, న్యూస్‌టుడే: పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థానంలోని నిత్యాన్నదాన పథకానికి బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం సూరేపల్లికి చెందిన ఆర్.భాస్కరరావు రూ.లక్ష నగదు ఆలయ ఈవో లీలాకుమార్‌కు సోమవారం అందజేశారు. స్వామిని దర్శించుకున్న అనంతరం దాతకు వేద పండితులు ఆశీర్వచనం అందించగా, ఈవో స్వామివారి చిత్రపటం ఇచ్చారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని ఆయన తెలిపారు.

బీఏఈడీ మూడో సెమిస్టర్ ఫలితాల విడుదల

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలోని వ్యాయామ కళాశాలల్లో గతేడాది డిసెంబరులో నిర్వహించిన మూడో సెమిస్టర్ పరీక్ష ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాద్ సోమవారం విడుదల చేశారు. మొత్తం 302 మంది పరీక్ష రాయగా 294 మంది ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. జవాబు పత్రాల పునఃమూల్యాంకన కోసం ఈ నెల 27లోపు ఒక్కో పేపరుకు రూ.1860 చెల్లించాలన్నారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)

అత్యధికం: 7600

అత్యల్పం: 6000

సగటు: 7000

- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? తెనాలి పట్టణ నందులపేట పాలాద్రి కాలువ పక్కన పరుచూరి వారి వీధి 3వ బజారులో సగం రోడ్డు వేసి వదిలేశారు. పలుమార్లు అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదు. - **స్థానికులు, నందులపేట**

✔ క్షేత్ర పరిశీలన చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

? తెనాలి పట్టణ యడ్లలింగయ్య కాలనీలో వీధిదీపాలు వెలగడం లేదు. - **సురేష్, యడ్లలింగయ్య కాలనీ**

✔ సత్వరం మరమ్మతులు చేయిస్తాం.

– **రామఅప్పలనాయుడు, మున్సిపల్ కమిషనర్**

★ తెనాలి మండలం సోమసుందరపాలెం, కఠెవరం ప్రధాన రోడ్డు వెంబడి వ్యర్థాలు వేస్తున్నారని అందిన ఫిర్యాదు మేరకు పంచాయతీల సిబ్బంది స్పందించారు. వాటిని తొలగింపజేశారు. ★ తెనాలి మండలం జగ్గడిగుంటపాలెం, పెదరావూరు మధ్య వీధి దీపాలు వెలగడం లేదనే ఫిర్యాదుతో పంచాయతీ అధికారులు స్పందించి.. మరమ్మతులు చేయించారు. – **న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

చెరువు జాగా.. దర్జాగా పాగా..!

పట్టించుకోని పంచాయతీ, రెవెన్యూ అధికారులు

పెదకాకాని పల్లాలమ్మ చెరువును ఆక్రమించి..

పెదకాకాని, న్యూస్‌టుడే: పెదకాకాని మండలంలో పలు చెరువులు ఆక్రమణలకు గురవుతున్నా పంచాయతీ, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో చెరువుల విస్తీర్ణాలు తగ్గిపోతున్నాయి. ● పెదకాకానిలోని పల్లాలమ్మ చెరువు 40 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఉంది. దర్గా వైపు పేదలు ఇళ్లు నిర్మించుకున్నారు. తొలుత వారు ఒకటి నుంచి రెండు సెంట్ల స్థలంలో ఇళ్లు నిర్మించుకుని జీవనం సాగించారు. తదనంతరం అంతటితో ఆగకుండా సిమెంటు వ్యర్థాలు వేసి విస్తీర్ణం పెంచి.. స్వాధీనం చేసుకుని బయటి వ్యక్తులకు విక్రయిస్తున్నారు. దీంతో దాదాపు నలభై శాతం చెరువు ఆక్రమణలకు గురైంది. అయినా ఏ అధికారి అటు వైపు వెళ్లి ఇదేమని ప్రశ్నించిన దాఖలాలు లేవు. ● ఇదే గ్రామంలో 12 ఎకరాల కోమటి కుంట చెరువు ఆటోనగర్ వైపు కొందరు ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ● నంబూరు గ్రామంలో పంచాయతీ సమీపంలోని చెరువును స్థానికులు ఆక్రమించుకుని ఇళ్లు నిర్మిస్తున్నారు. ఇలా మండలంలో పలు గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

తీవ్రంగా నష్టపోయే ప్రమాదం..

వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసినప్పుడు చెరువులోకి చేరాల్సిన నీరు ఈ ఆక్రమణల కారణంగా గ్రామాల్లోకి చేరుతుంది. ఫలితంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెరువులను ఆక్రమించకూడదు అని సుప్రీం కోర్టు ఆదేశాలు ఉన్నా.. వాటిని ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇలా నీటి వనరుల స్థలాలను ఆక్రమించుకుంటే ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు.

చర్యలు తీసుకుంటాం..

ప్రస్తుతం చెరువుల సంరక్షణ బాధ్యత పంచాయతీలకు కేటాయించారు. వాళ్ల తరఫు నుంచి ఫిర్యాదు అందితే ఉమ్మడి కార్యాచరణ చేపడతాం. సంయుక్తంగా వెళ్లి ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. - **పి.కృష్ణకాంత్, తహసీల్దారు, పెదకాకాని**

తెనాలి సమగ్రాభివృద్ధే లక్ష్యం

అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

కొల్లిపర, న్యూస్‌టుడే: నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రణాళికతో ముందడుగు వేస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. కొల్లిపర మండలం అత్తోట పరిధిలో గుంటూరు-హనుమానిపాలెం మార్గంలో రూ.3.30 కోట్ల నిధులతో చేపట్టనున్న రోడ్డు పనుల శిలాఫలకాన్ని ఆయన సోమవారం ఆవిష్కరించారు. గత వైకాపా ప్రభుత్వం ప్రజల ప్రాథమిక అవసరాల్లో ఒకటైన రోడ్ల విషయంలో పూర్తి నిర్లక్ష్యం వహించిందని, కనీసం మరమ్మతులు కూడా చేపట్టకపోవడంతో గుంతలు కాస్తా గోతులుగా మారాయన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో నియోజకవర్గంలో 10 రహదారుల అభివృద్ధికి రూ.25.70 కోట్లు మంజూరు అయ్యాయని, పీపీపీ విధానంలో మరికొన్ని ప్రధాన రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నామని వివరించారు. ప్రస్తుత పనులను వీలైనంత త్వరగా పటిష్ఠ నాణ్యతతో పూర్తి చేయాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సమస్యలన్నీ పరిష్కరిస్తాం

అర్జీలు స్వీకరిస్తున్న ఏవో శ్రీధర్‌బాబు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఆక్రమణలు, అడ్డంకులు, సర్వే, వ్యక్తిగత సమస్యల పరిష్కారం కోసం ప్రజలు 12 అర్జీలు అందించారు. తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఏవో శ్రీధర్‌బాబు ప్రజల నుంచి అర్జీలు తీసుకుని వివరాలు తెలుసుకున్నారు. సంబంధిత విభాగాలకు పంపారు. సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పారు.

వినతులు ఇలా.. ఇతరుల ఆస్తికి పొరపాటున తమ ఆధార్ నంబరు లింక్ కావడంతో ఉపకార వేతనం అందడం లేదని ★ అనధికారికంగా బోర్‌వెల్ తవ్వారని కొలకలూరు నుంచి ★ ఆక్రమణ జరిగిన ఇళ్లు ఖాళీ చేయకుండా బెదిరిస్తున్నారని తెనాలి బుర్రిపాలెం రోడ్డు వాసి ★ పినపాడు ప్రాంతంలోని భూమి పురపాలక సంఘ పరిధిలో ఉందా.. మండల పరిధిలో ఉందా స్పష్టత ఇవ్వడం లేదని ★ పినపాడులో పంట కాలువపై రోడ్డు వేయటం లేదని ★ స్థలం ఆక్రమించారని పత్తుబలిపేట వ్యక్తి ★ దస్తావేజుల్లో 11 సెంట్ల స్థలం ఉండగా రీ సర్వేలో 10 సెంట్లు మాత్రమే చూపించారని పెదరావూరు నుంచి ★ తాగునీరు, వీధి దీపాలు లేవని దంతలూరు నుంచి ★ కుల ధ్రువీకరణ పత్రాల మంజూరుకు సిబ్బంది ఇబ్బందులు పెడుతున్నారని అంగలకుదురు నుంచి అర్జీలు వచ్చాయి.

అఖిల భారత సమావేశంలో తెనాలి ప్రతినిధులు

తెనాలి టౌన్: అఖిల భారత సీనియర్ సిటిజెన్స్ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో భువనేశ్వర్‌లో నిర్వహించిన జాతీయ సమావేశంలో పాల్గొన్నట్లు 'ది తెనాలి సీనియర్ సిటిజెన్స్ సంక్షేమ సంఘ' ప్రతినిధులు సోమవారం తెలిపారు. అధ్యక్ష, కార్యదర్శులు గుమ్మడి నారాయణరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అక్షరాల్లో ఒదిగి.. శాంతి సందేశమిచ్చి..!

రోటరీ ఇంటర్నేషనల్ శాంతి నిర్మాణం, సంఘర్షణ నివారణ మాసోత్సవాల్లో భాగంగా మారీసుపేటలోని నల్లమోతు చెంచు రామానాయుడు పురపాలక ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం మానవ శాంతి చిహ్నం ఆకృతి (లోగో), పీస్ ఆంగ్ల అక్షరాల్లో ఒదిగి సందేశమిచ్చారు. రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ప్రతినిధులు, ఉపాధ్యాయులు పర్యవేక్షించారు. - **న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

ఏఎన్‌యూ వద్ద ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులు

ఏఎన్‌యూ, తాడేపల్లి, న్యూస్‌టుడే: ఆంధ్రా విశ్వవిద్యాలయంలో ఏబీవీపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ ఏఎన్‌యూ ప్రధాన ద్వారం వద్ద విద్యార్థి సంఘం నాయకులు ధర్నా నిర్వహించారు. ఏయూలో కొంతమంది ఏఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ఏబీవీపీ విద్యార్థి సంఘం నేతలపై దాడికి పాల్పడటాన్ని నిరసిస్తూ ఆందోళన చేపట్టినట్లు తెలిపారు. ఏబీవీపీపై తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని హితవు పలికారు. ఏఎన్‌యూ అధ్యక్షులు హేమంత్‌రామ్, ఇతర విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నైపుణ్యాలు ఉంటేనే ఉపాధి అవకాశాలు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: అకడమిక్, కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్ ఉంటేనే ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వీసీ గంగాధర్ పేర్కొన్నారు. ఏఎన్‌యూలోని ఇంజినీరింగ్ విద్యార్థులకు ఎంట్రప్రెన్యూర్ డెవలప్‌మెంట్ అండ్ కెరీర్ రెడీనెస్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో రూసా 2.0 సహకారంతో ఏర్పాటు చేసిన వారం రోజుల శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. నేటి ప్రపంచంలో పోటీతత్వాన్ని ఎదుర్కోవాలంటే నైపుణ్యాలపై కచ్చితంగా పట్టు సాధించాలన్నారు. విద్యార్థులు ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుని మంచి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. సొంతంగా ఎదగాలనే ఆలోచనను నిజం చేసుకోవడానికి నిరంతరం శ్రమించాలని సూచించారు. డాటా సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్ ఉపాధ్యక్షులు ప్రకాశరావు మాట్లాడుతూ.. డాటా సెంటర్‌లో వినియోగించే టూల్స్‌పై అవగాహన ఉండాలని చెప్పారు. వీటిలో వినియోగిస్తున్న సాంకేతికతపై పట్టు సాధిస్తే త్వరగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, డాక్టర్ రామకృష్ణ, ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ తౌసీఫ్ అహ్మద్, ప్రిన్సిపల్ లింగరాజు, వైస్ ప్రిన్సిపల్స్ గోపికృష్ణ, చంద్రమౌళి, అధ్యాపకులు ధనలక్ష్మి, పుణ్యశేఖర్, చైతన్య, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూను సందర్శించిన కొరియా అధ్యాపకులు

ఆచార్య సాంగ్ యాంగ్ కాంగ్‌ను సత్కరిస్తున్న ఇన్‌ఛార్జి వీసీ గంగాధర్

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: దక్షిణ కొరియాలోని నేషనల్ యూనివర్సిటీ అధ్యాపకులు ఆచార్య సాంగ్ యాంగ్ కాంగ్, డాక్టర్ చేయ్ చెంఘో సోమవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో పర్యటించారు. పర్యాటక శాఖ సంచాలకులు డాక్టర్ నాయుడు, కొరియా అధ్యాపకులు ఏఎన్‌యూలోని బుద్ధిజం విభాగం, చరిత్ర, ఆర్కియాలజీ విభాగంలో పర్యటించారు. తొలిసారి ఏఎన్‌యూకు వచ్చిన ఆచార్య సాంగ్ యాంగ్ కాంగ్, డాక్టర్ చెంఘోకు వీసీ గంగాధర్ జ్ఞాపికలు ఇచ్చి ఘనంగా సత్కరించారు. రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, ఆచార్యులు మురళీమోహన్, స్వరూపారాణి, పూర్ణచంద్రరావు, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు గత ప్రయోజనాలు కల్పించాలి

పెదకాకాని, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికులకు గతంలో కల్పించిన సౌకర్యాలు మళ్లీ కల్పించాలని, వాటిలో ఎలాంటి మార్పులు చేసినా ఊరుకునే ప్రసక్తే లేదని ఏఐటీయూసీ నేత పుప్పాల సత్యనారాయణ డిమాండ్ చేశారు. పెదకాకాని సెంటర్లో భవన నిర్మాణ కార్మికులు నిర్వహించిన నిరసనలో ఆయన పాల్గొని మాట్లాడారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు కార్యకలాపాలు మొదలు పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నట్లు చెప్పారు. దీంతో పాటు ఈ ప్రకటనలో ప్రమాదంలో మృతి చెందిన కార్మికులకు ప్రయోజనాలు రావని మాట్లాడటం బాధాకరంగా ఉందని తెలిపారు.

నిరసన తెలుపుతున్న భవన నిర్మాణ కార్మికులతో పుప్పాల సత్యనారాయణ

అయోడిన్ లోపాలు నివారిద్దాం

కొల్లిపర, న్యూస్‌టుడే: జాతీయ అయోడిన్ రుగ్మతల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కొల్లిపరలో వైద్య సిబ్బంది సోమవారం పర్యటించారు. మున్నంగి పీహెచ్‌సీ వైద్యురాలు నేహ మాట్లాడుతూ.. అయోడిన్ లోపంతో ఏర్పడే రుగ్మతలను గ్రామస్థులకు వివరించారు. 6 నుంచి 12 ఏళ్లలోపు వయసున్న పిల్లలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. గ్రామస్థులు వినియోగిస్తున్న ఉప్పు తదితర నమూనాలను సేకరించారు. సుమతి, లక్ష్మి, అనిత తదితరులు పాల్గొన్నారు.

సూచిక బోర్డు కనిపిస్తోందా..?

రహదారుల వెంట ప్రమాదాలను నివారించేందుకు సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తారు. గుంటూరు చీరాల ప్రధాన రహదారిలో చేబ్రోలు పోలీస్‌స్టేషన్ సమీపంలో మురుగు కాలువ వంతెన గోడ వద్ద ఏర్పాటు చేసిన ప్రమాద సూచిక బోర్డును మళ్ల చెట్లు కప్పేశాయి. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని.. కొమ్మలను తొలగించి బోర్డు కనిపించేలా చేయాలని వాహనదారులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, చేబ్రోలు**

వ్యర్థాలు తొలగించరూ..

యడ్లలింగయ్య కాలనీలో కాలువ నిర్మించేందుకు తొలగించిన వ్యర్థాలను ప్రైవేటు స్థలంలో వేసి తీయడం లేదని సంబంధితులు వాపోతున్నారు. మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి తొలగించాలని కోరినట్లు తెలిపారు. వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

- **న్యూస్‌టుడే, తెనాలి(కొత్తపేట)**

రద్దీ సమయంలో చెత్త తరలింపా..?

తెనాలి పట్టణంలో నిత్యం రద్దీగా ఉండే జిలేబి కోట్ల బజార్‌లో చెత్త డంపింగ్ పాయింట్ ఉంది. ఇక్కడి నుంచి చెత్తను జనంతో రద్దీగా ఉండే సమయం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట నడుమ తరలిస్తున్నారు. అప్పుడు దాదాపు 15 నిమిషాల పాటు ట్రాఫిక్ నిలిచిపోతుంది. వ్యర్థాల తరలింపు కూడా పూర్తిగా జరగడం లేదు. తరలింపు వేళలను మార్చడంతో పాటు.. ఇతర సమస్యలను పరిష్కరించాల్సి ఉంది. - **న్యూస్‌టుడే, తెనాలిటౌన్**

దుర్వాసన.. దోమల బెడదతో ఇబ్బందులు

అమరావతి కాలనీలోని ప్రైవేటు స్విమ్మింగ్ పూల్ బయట మురుగు కాలువలు పూడిక తీయక అధ్వానంగా మారాయి. దుర్వాసన, దోమల బెడద అధికమై ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు వాపోతున్నారు. వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

- **న్యూస్‌టుడే, తెనాలి(కొత్తపేట)**

పాఠశాలకు ప్రహరీ నిర్మించరూ..!

తెనాలి మండలం పెదరావూరు ప్రాథమిక పాఠశాల ఇలా ప్రహరీ లేకుండా ఉంది. సంవత్సరాలుగా సమస్య కొనసాగుతున్నా పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఈ పాఠశాల ఆవరణలోనే నిర్మాణ దశలో ఆరోగ్య కేంద్రం నిలిచి ఉంది. ప్రహరీ లేకపోవడంతో ఎవరైనా వచ్చిపోయే పరిస్థితి ఉండటంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా చొరవ చూపించాల్సిన అవసరం ఉంది. - **న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

ఇంటర్ పరీక్షల సందడి

తెనాలిలోని ఒక పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలిలోని 11 ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద సోమవారం సందడి నెలకొంది. మొదటి ఏడాది, మొదటి రోజు పరీక్ష కావడంతో విద్యార్థుల వెంబడి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కూడా ఆయా కేంద్రాల వద్దకు చేరుకున్నారు. పోలీసులు, సిబ్బంది తనిఖీలు నిర్వహించి విద్యార్థులను కేంద్రాల్లోకి పంపారు. రైల్వేస్టేషన్ రోడ్డులోని ఓ పరీక్షా కేంద్రానికి 10 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థిని పర్యవేక్షకులు అనుమతించకపోవడంతో వెనుదిరగాల్సి వచ్చింది.

అంగన్‌వాడీల రిలే నిరాహార దీక్ష

దీక్షలో కార్యకర్తలు, ఆయాలు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధిలో భాగస్వాములైన కార్యకర్తలు, ఆయాల వేతనాల పెంపు, ఉద్యోగోన్నతి, ఖాళీ పోస్టుల భర్తీ వంటి వాటికి సరిపోనూ ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కె.బాబూప్రసాద్ కోరారు. సోమవారం పట్టణ పరిధిలోని ఐసీడీఎస్ కార్యాలయం సమీపంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న కార్యకర్తలు, ఆయాలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ స్పందించి డిమాండ్ల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సంఘం నాయకులు షేక్ హుస్సేన్ వలి, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అధ్యక్ష, కార్యదర్శులు పి.విజయలక్ష్మి, ఎలిజిబెత్‌రాణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రోటరీ క్లబ్ వార్షికోత్సవం

కేక్ కోస్తున్న ప్రతినిధులు, విద్యార్థులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: రోటరీ క్లబ్ వార్షికోత్సవ వేడుకలు తెనాలి మండలం పెదరావూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, మారీసుపేటలోని నల్లమోతు చెంచు రామానాయుడు పురపాలక ఉన్నత పాఠశాలల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. రోటరీ ప్రతినిధులు విద్యార్థులతో కలిసి కేకులు కోశారు. పలువురు విద్యార్థులు రోటరీ సేవలను వివరిస్తూ ఆవిష్కరించిన చిత్రాలు ఆకట్టుకున్నాయి. ఈదర వెంకటపూర్ణచంద్, నల్లూరి వెంకటేశ్వరరావు, గుమ్మడి ప్రసాద్, గుమ్మడి వెంకటనారాయణ, బెల్లంకొండ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోండి

ఎంపీడీవోకు వినతిపత్రం అందిస్తున్న గ్రామస్థులు

కొల్లిపర, న్యూస్‌టుడే: మండల పరిధిలోని తూములూరు, మున్నంగి, చెముడుబాడు, అన్నవరపులంక గ్రామ పంచాయతీల నిధులు దుర్వినియోగం అయినట్లు వార్త పత్రికల్లో ప్రచురితమైందని, పరిశీలనలు చేపట్టిన అధికారుల నివేదికలను బహిర్గతం చేయాలని తూములూరు గ్రామస్థులు సోమవారం ఎంపీడీవో వి.విజయలక్ష్మికి వినతిపత్రం సమర్పించారు. నిధుల దుర్వినియోగంలో సర్పంచి పాత్రపై సందేహాలను వ్యక్తం చేశారు. సంబంధిత అధికారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో వివరించాలని కోరారు. ప్రజా పరిరక్షణ ఐక్య వేదిక సభ్యులు కిశోర్‌రెడ్డి, ఎ.సుధాకరరెడ్డి, వంగా సాంబిరెడ్డి, కె.సునీల్, వి.విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

పొన్నూరు, న్యూస్‌టుడే: కర్నూల్ బార్ అసోసియేషన్ న్యాయవాది పవన్ కుమార్‌పై ఇటీవల 4వ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్సై దాడిచేసి బెదిరించిన ఘటనకు నిరసనగా సోమవారం పొన్నూరులో న్యాయవాదులు విధులు బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఘటనకు కారణమైన పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు.

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: కర్నూలు ఘటనను ఖండిస్తూ తెనాలి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన తెలిపారు. ఈ మేరకు సోమవారం తెనాలి న్యాయస్థానాల వద్ద నినాదాలు చేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కొల్లిపర, న్యూస్‌టుడే: బొమ్మువానిపాలెం మాజీ సర్పంచిగా సేవలందించి.. ఇటీవల మరణించిన కొల్లి శివరామరెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ సోమవారం పరామర్శించారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. అనంతరం బొమ్మువానిపాలెం, కొల్లిపర తదితర గ్రామాల్లో పర్యటించారు.

హామీలను వెంటనే అమలు చేయాలి

పొన్నూరు: వైకాపా ప్రభుత్వం తమ హయాంలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో ఉన్న రూ. 1600 కోట్లను దారి మళ్లించిందని.. కూటమి ప్రభుత్వం వాటిని వెనక్కి తెప్పించి కార్మికుల సంక్షేమానికి వినియోగించాలని నియోజకవర్గ ఏఐటీయూసీ అధ్యక్షుడు ఆర్.రామారావు అన్నారు. ఏఐటీయూసీ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.

ద్విచక్రవాహనం అదుపుతప్పి వ్యక్తి దుర్మరణం

పొన్నూరు: ద్విచక్రవాహనం అదుపుతప్పి వ్యక్తి మృతిచెందిన ఘటన. పొన్నూరు గ్రామీణ పోలీసుల కథనం మేరకు.. పట్టణ 8వ వార్డుకు చెందిన ఈ.శ్రీనివాసరావు (28) ద్విచక్రవాహనంపై సోమవారం బాపట్ల జిల్లా నందిరాజుతోటలో ఉన్న తన పిల్లల వద్దకు వెళ్లారు. తిరిగి వస్తుండగా ములుకుదురు సమీపంలో వాహనం అదుపు తప్పి కిందపడ్డాడు. స్థానికులు పొన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు.

భర్త వేధింపులతో భార్య ఆత్మహత్య

గురజాల, న్యూస్‌టుడే: భర్త వేధింపులు తట్టుకోలేక భార్య రైలు కిందపడి బలవన్మరణం చెందింది. గురజాల రైల్వే హాల్ట్ సమీపంలో ఈ ఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు, బంధువుల వివరాల మేరకు.. బాపట్ల జిల్లా ఇంకొల్లుకు చెందిన అంచె కిశోర్‌బాబుతో గుంటూరు జిల్లా పొన్నూరు మండలం మామిళ్లపల్లికి చెందిన వీరిశెట్టి వైష్ణవి (35)కి తొమ్మిదేళ్ల కిందట వివాహం జరిగింది. అతడికి గతంలో వివాహం కాగా భార్యకు విడాకులు ఇచ్చారు. అలాగే ఆమెకు వివాహమై భర్తకు దూరమైంది. కాగా ఇద్దరికీ ఇది రెండో వివాహం. కిశోర్‌బాబు గురజాల వాగ్దేవి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్నారు. వైష్ణవి రెంటచింతలలోని బాల వికాస్ స్కూల్‌లో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్నారు. వీరికి ఆరేళ్ల కుమారుడు రోషన్ ఉన్నాడు. ప్రస్తుతం స్థానిక సాయి బృందావన్ కాలనీలో నివాసం ఉంటున్నారు. గతంలో ఇద్దరూ మలేసియాలో కొంతకాలం పని చేసి వచ్చారు. కుమారుడు పుట్టిన రెండేళ్ల తర్వాత నుంచి భర్త వేధింపులకు గురి చేస్తున్నాడని బంధువులు తెలిపారు. అతడి ప్రవర్తన సరిగా లేకపోవడం, అనుమానంతో ప్రవర్తించడం, చిన్న విషయానికి గొడవ పడి, వేధింపులకు గురిచేసేవాడని పేర్కొన్నారు. ఇదే విషయంపై పలుమార్లు పెద్దమనుషులు పంచాయితీలు చేసినా మార్పు రాలేదన్నారు. కుమారుడిని తల్లికి దూరంగా పెట్టాలని చూసేవాడన్నారు. దీంతో గతంలో ఆమె థైరాయిడ్ టాబ్లెట్‌లో ఎక్కువగా మింగి ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు చెప్పారు. భర్త వేధింపులతో విసిగిపోయిన ఆమె సోమవారం రైలు కిందపడింది. గుర్తించిన స్థానికులు వెంటనే 108కు సమాచారం ఇవ్వగా.. సిబ్బంది అక్కడికి చేరుకుని గురజాల ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి తల్లిదండ్రులు చంద్రశేఖరరావు, పద్మజ మాట్లాడుతూ అల్లుడు కిశోర్‌బాబు, అత్త, మామలు అంజమ్మ, సాంబయ్య వేధింపులు ఎక్కువయ్యాయని, వారే చంపేసి పట్టాలపై పడవేసి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. రైల్వే పోలీసులు విచారణ చేపట్టారు.

వనితలు.. ప్రకృతి మిత్రులు

ఏటీఎమ్ పద్ధతిలో కూరగాయలు సాగుచేసి అమ్మకాలు

చేబ్రోలు, న్యూస్‌టుడే

కూరగాయలు విక్రయిస్తున్న మహిళా రైతు రాణి

ప్రకృతి వ్యవసాయం చేసేందుకు పురుషుల కంటే మహిళా రైతులే అధికంగా ముందుకు వస్తున్నారు. చేబ్రోలు మండలంలో ఇప్పటికే ఐదు గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తుండగా.. ఈ ఏడాది నుంచి మరో నాలుగు గ్రామాల రైతులు ముందుకు వచ్చారు. వారిలో అధికంగా మహిళా రైతులు ఉండటం విశేషం. వారందరి పంట పొలాల్లో ఇటీవల మట్టి నమూనాలు సేకరించి అధికారులు.. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ కింద అవగాహనా సదస్సు నిర్వహించారు. అందులో గత నాలుగేళ్లుగా వ్యవసాయం చేస్తున్న మహిళా రైతులతో ఘన, ద్రవ జీవామృతాలు, చేప, వేప కషాయాలు తయారు చేసే విధానంపై అవగాహన కల్పించారు.

కుటుంబ పోషణ.. ప్రధాన పంటకు పెట్టుబడి.. ప్రధాన పంటలతోపాటు 20 సెంట్ల భూమిలో ఆకుకూరలు, కూరగాయలు 15 రకాల వరకు పండిస్తున్నారు. వారు పండించిన పంటను వరుస వారీగా ప్రభుత్వ కార్యాలయాల సముదాయం, వడ్లమూడి, నారాకోడూరు కూడలి ప్రాంతంలో ప్రతి సోమవారం ప్రత్యేకంగా విక్రయిస్తున్నారు. వచ్చిన ఆదాయంతో కుటుంబ పోషణతో పాటు ప్రధాన పంటకు అవసరమైన పెట్టుబడి చేకూరుతుందని వారు చెబుతున్నారు.

అప్పులు తీర్చాం..

నా భర్త సహాయంతో రెండెకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేయగా రూ.60 వేల వరకు అప్పులయ్యాయి. ప్రకృతి వ్యవసాయం గురించి తెలియడంతో.. అధికారుల సూచన మేరకు తక్కువ ఖర్చుతో సాగు చేసినప్పటికీ మొదటి రెండు సంవత్సరాలు దిగుబడి తగ్గింది. రెండేళ్లుగా మంచి దిగుబడులు రావడంతో అప్పులు తీర్చాం. ఏడాది కాలంగా ఏటీఎం పద్ధతిలో కూరగాయలు సాగు చేసి నేరుగా విక్రయించుకోవడంతో అదనంగా రూ.20 వేల వరకు ఆదాయం వస్తుంది.

- **రాణి, వేజండ్ల**

(c) eenadu

గడువులోగా అర్జీలు పరిష్కరించాల్సిందే

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ప్రజల అర్జీలను నిర్ణీత గడువు లోగా పరిష్కరించాల్సిందేనని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో అర్జీలను స్వీకరించిన అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. అర్జీల పరిష్కారానికి శ్రద్ధ చూపని అధికారులపై చర్యలు తప్పవన్నారు. పీజీఆర్ఎస్ విధానంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు తీరును దృష్టి పెట్టాలన్నారు. పీజీఆర్ఎస్‌కు 240 వినతులు రాగా, రెవెన్యూ క్లినిక్‌లో 110 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని కొనసాగించాలని వినతి

పెదనందిపాడు మండలం గొరిజవోలుగుంటపాలెంలో అందరికీ అందుబాటులో ప్రభుత్వ భవనంలో ఉన్న సచివాలయాన్ని అబ్బినేనిగుంటపాలెం తరలించడం సరికాదని గ్రామస్థులు వి.జగదీశ్వరరెడ్డి, జి.రత్నకుమారి, వి.బాబయ్య తదితరులు పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. సచివాలయాన్ని ప్రస్తుతమున్న ప్రభుత్వ భవనంలోనే కొనసాగించాలని కోరుకున్నారు.

గొరిజవోలుగుంటపాలెం గ్రామస్థుల నినాదాలు

బడ్జెట్‌పై రైతులకు అభద్రత: బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగాలకు 50 శాతం నిధులు కేటాయించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్ పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. అన్నదాత సుఖీభవ పథకానికి నిధులు తగ్గించడం, మొత్తం నిధులు ప్రస్తావన లేకపోవడం, పద్దే రాయితీ, ధరల స్థిరీకరణ నిధులకు తగిన కేటాయింపులు లేవని, ఉచిత పంటల బీమా రద్దు, ప్రకృతి విపత్తుల సహాయ నిధి లేమితో రైతులను అభద్రత గురి చేస్తున్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చిన్న తిరుపతయ్య, వై.వెంకటేశ్వరరావు, పి.వి.జగన్నాథం, కె.రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు సౌకర్యాలు కల్పించండి: కార్మిక సంక్షేమ బోర్డులో గతంలో ఉన్న అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. గతంలోని క్లెయిమ్‌లకు నిధులు మంజూరు చేయాలని, ప్రమాదంలో మరణించిన కార్మికులకు రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల సత్యనారాయణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ.అరుణ్ కుమార్, ఎ.హనుమంతరావు, రావుల అంజిబాబు పాల్గొన్నారు.

కౌలురైతులకు గుర్తింపుకార్డులు ఇవ్వాలి

కలెక్టరేట్‌కు వచ్చిన కౌలు రైతు సంఘం నాయకులు

భూ యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా కౌలురైతులందరికీ గుర్తింపు కార్డులివ్వాలి, పంట రుణాలు మంజూరు చేయాలని, అన్నదాత సుఖీభవ వర్తింపజేయాలని కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాశం రామారావు పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, కౌలురైతుల సంఘం జిల్లా కార్యదర్శి మన్నవ మల్లేశ్వరరావు, నాయకులు ప్రకాశరావు, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కలల తీరం చేరువైన క్షణం

ఉత్సాహంగా ఎన్నారై వైద్య కళాశాల స్నాతకోత్సవం

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: వైద్యులు కావాలన్న కల నెరవేరడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. వైద్య పట్టాలందుకున్న పిల్లల్ని చూసుకుని తల్లిదండ్రులు మురిసిపోయారు. మంగళగిరి ఎన్నారై అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రాంగణంలో సోమవారం సాయంత్రం స్నాతకోత్సవం వేడుకగా జరిగింది. 2020-26 బ్యాచ్‌కు చెందిన ఎంబీబీఎస్ పూర్తి చేసిన 193 మంది విద్యార్థినీవిద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్స్ ఛైర్మన్ లావు రత్తయ్య మాట్లాడారు. వైద్యులు ఏఐ వంటి ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు. రోగులతో ఆప్యాయంగా మాట్లాడితే వారిలో మనోధైర్యం పెరుగుతుందన్నారు. దీని వల్ల త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందన్నారు. ఎన్నారై అకాడమీ ఆఫ్ సైన్సెస్ అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధనరావు, డీన్ డాక్టర్ లక్ష్మి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అతిథుల చేతుల మీదుగా పట్టా అందుకుంటున్న విద్యార్థి

టాపర్‌గా నిలవడం ఆనందంగా ఉంది..

నా పేరు **అన్నవరపు కృష్ణప్రియ.** మాది గుంటూరు. కాలేజీలో అధ్యాపకుల సూచనలు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఎంబీబీఎస్ పూర్తి చేశాను. ఐదేళ్ల కోర్సులో టాపర్‌గా నిలవడం ఆనందంగా ఉంది. జనరల్ మెడిసిన్‌లో పీజీ చేయాలని ఉంది.

చిన్ననాటి ఆకాంక్ష నెరవేరింది..

నా పేరు **పాములూరి కీర్తిశ్రీ.** మాది విజయవాడ. 77.35 శాతం మార్కులతో గైనకాలజీ సబ్జెక్టులో సిల్వర్ మెడల్ వచ్చింది. డాక్టర్ అవ్వాలన్న నా చిన్ననాటి ఆకాంక్ష నెరవేరింది.

జనరల్ మెడిసిన్‌లో పీజీ చేస్తా..

నా పేరు **తుమ్మలపల్లి లక్ష్మీప్రసన్న.** మాది గుంటూరు. చిన్నప్పటి నుంచి వైద్యురాలిని కావాలనేది నా కల. పట్టుదలతో చదివి జనరల్ మెడిసిన్ విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించడం ఆనందంగా ఉంది. ఇదే సబ్జెక్టులో పీజీ చేస్తా.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.

జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034.

స్వాధీనతా ప్రకటన

M/s శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద మా రిజిస్టర్డు ఆఫీసును కలిగి, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. **జోనల్ కార్యాలయం చిరునామా : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ పట్టికలోని వివరాలు గల ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు క్రింది **ఆస్తిని తేది 21 ఫిబ్రవరి 2026 న స్వాధీనపర్చుకున్నారు.**

ఋణగ్రహీత & హామీదారుల పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1. కొల్లి సీతారామయ్య, తండ్రి : వెంకటేశ్వర్లు, డి నెం.3-99, పాలడుగు పోస్ట్, మేడికొండూరు మండలం, గుంటూరు జిల్లా, పాలడుగు, గుంటూరు. **2. కొల్లి ఆంజనేయులు, తండ్రి : వెంకటేశ్వర్లు,** డి నెం.3-95, పాలడుగు పోస్ట్ మేడికొండూరు మండలం, గుంటూరు జిల్లా, పాలడుగు, గుంటూరు. **3. కొల్లి వీరమ్మ, తండ్రి : వెంకటేశ్వరరావు,** డి నెం.3-95, పాలడుగు పోస్ట్, మేడికుందూరు మండలం, గుంటూరు జిల్లా, పాలడుగు, గుంటూరు.	రుణ ఖాతా నెం. VNKN3TF2201290001 రిఫరెన్స్ క్రింద చెల్లించవలిసిన మొత్తం బకాయి **రూ. 36,37,008/- (ముప్పై ఆరు లక్షలు ముప్పై ఏడు వేల ఎనిమిది రూపాయలు మాత్రమే) డిమాండ్ నోటీసు తేది: 10-09-2025**

కొల్లి సీతారామయ్య గారికి చెందిన ఆస్తి వివరములు :

గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి సబ్ జిల్లా, మేడికొండూరు మండలం, పాలడుగు గ్రామ పంచాయతీ ఏరియా, పాలడుగు గ్రామం, డి నెం.128 నందు విస్తీర్ణం ఎ. 28.27 సెంట్లులోని విస్తీర్ణం 296.92 చ॥గ॥ల స్థలం మరియు 60.82 చ॥గ॥ల రోడ్డు ప్రభావిత ప్రాంతాన్ని మినహాయించిన తర్వాత, మిగిలిన విస్తీర్ణం 236.10 చ॥గ॥లు లేదా 197.4 చ॥మీ॥ల స్థలం, దానితో పాటు నిర్మించబడిన RCC రూఫ్ రెసిడెన్షియల్ భవనం డోర్ నెం.3-96 మరియు అసెస్‌మెంట్ నెం.740 తో కలదు. **హద్దులు: తూర్పు:** కొల్లి శేషయ్య గారి స్థలం, **దక్షిణం:** పంచాయతీ బజార్, **పడమర:** బజార్, **ఉత్తరం:** నుండు వెంకటేశ్వరరావు గారి స్థలం.

పైన చెప్పబడిన విస్తీర్ణం 236.10 చ॥గ॥లు లేదా 197.4 చ॥మీ॥ల స్థలం, దానితో పాటు నిర్మించబడిన RCC రూఫ్ రెసిడెన్షియల్ భవనం డోర్ నెం.3-96 మరియు అసెస్‌మెంట్ నెం.740 తో కలదు. **(ఈ ఆస్తి S.R.O. సత్తెనపల్లి యొక్క డాక్యుమెంట్ నెం. 1362/2016 యొక్క షెడ్యూల్‌కు సంబంధించినది).**

సాధారణ ప్రజానీకమంతటికీ ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా ఇందులో పైన తెలిపిన స్థిరాస్తిపై SFL యొక్క అధీకృత అధికారి చట్టబద్ధ లాంఛనాత్మక స్వాధీనతను కలిగియున్నారు మరియు ఈ నోటీస్ అందిన తరువాత ఋణగ్రహీతలు లేదా ఎవరేని ఇతరులు SFL యొక్క లిఖితపూర్వక ముందస్తు అనుమతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే ఇతర విధంగానూ బదిలీ చేయరాదు, లావాదేవీ జరపరాదు / అన్యాక్రాంతం చేయరాదు.

తేది: 21.02.2026, ప్రదేశం : గుంటూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

భావన రామచంద్రరావు ఆదర్శనీయులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పారిశ్రామిక వేత్తగా వందలాది మందికి ఉపాధి కల్పించడంతో పాటు విపత్తుల సమయంలో ప్రజలకు అండగా నిలిచిన భావన రామచంద్రరావు ఆదర్శనీయులని మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కొనియాడారు. తెనాలి పట్టణంలోని ఓ కల్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన రామచంద్రరావు సంతాప సభలో వారు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులు భావన శ్రీనివాసరావు, గోపీచంద్, గోపీకృష్ణ తదితరులతో మాట్లాడారు, తమ సంతాపాన్ని తెలిపారు. రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, గాదె వెంకటేశ్వరరావు, ఉగ్గిరాల సీతారామయ్య, దాసరి రాము, తోటకూర రమణారావు, పసుపులేటి మురళీకృష్ణ, బండారు రవికాంత్, హరిదాసు గౌరీశంకర్, ఖుద్దూస్, ఇస్మాయిల్ బేగ్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, అధికారులు, ప్రజలు హాజరై నివాళులు అర్పించారు.

చిత్రపటం వద్ద నివాళి అర్పించిన మంత్రి మనోహర్

నివాళి అర్పించిన ఎమ్మెల్సీ ఆలపాటి తదితరులు

సీఎం సహాయ నిధితో ఊరట

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: అనారోగ్య బాధితులకు మంత్రి నారా లోకేశ్ చొరవతో సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను తెదేపా నాయకులు సోమవారం అందజేశారు. పెదవడ్లపూడికి చెందిన జవ్వాది సాంబశివరావుకు రూ.65,536, అనురాధ రూ.1,24,523, వాకా శ్రీనివాసరావుకు రూ. 33,864 విలువైన చెక్కులను మంగళగిరి మార్కెట్ యార్డు ఛైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్ పంపిణీ చేశారు. నిడమర్రుకు చెందిన గాలం నాగేశ్వరరావుకు రూ.20,541, కాజకు చెందిన విజయలక్ష్మికి రూ.37,378 వేలు చొప్పున సాయం అందింది.

తాడేపల్లి (ఏఎన్‌యూ), న్యూస్‌టుడే: గుండిమెడలో వి.అంజలికి మంజూరైన రూ.67,369 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పార్టీ నాయకుడు కొమ్మారెడ్డి కిరణ్ అందజేశారు.

ఉత్సాహంగా ఆటల పోటీలు

మేడికొండూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఎన్ఆర్ఐ ఐటీ కళాశాలలో సోమవారం సరితమ్ టూకే-26 ఆటల పండుగ ఘనంగా ప్రారంభమైంది. అంతర్ కళాశాలల స్థాయిలో బాల బాలికలకు కబడ్డీ, బాల్ బాడ్మింటన్, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నారు. కళాశాల ప్రిన్సిపల్ సంజయ్ రిబ్బన్ కత్తిరించి పోటీలను ప్రారంభించారు. శిక్షకులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యంపై కేసు

గొట్టిపాడు(ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: వివాహిత అదృశ్యంపై కేసు నమోదైంది. ప్రత్తిపాడు పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గొట్టిపాడుకు చెందిన సుజారాణి(35)కి పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం జాలాది గ్రామానికి చెందిన రమేశ్‌తో 14 ఏళ్ల కిందట వివాహమైంది. ఇద్దరు సంతానం ఉన్నారు. ఏడాది నుంచి సుజారాణి ఆరోగ్యం సక్రమంగా లేకపోవడంతో గొట్టిపాడులో తల్లిదండ్రులతోనే ఉంటున్నారు. ఈ నెల 15న ఇంట్లో ఎవరూ లేని సమయంలో ప్రార్థనా మందిరానికి వెళ్లిన ఆమె తిరిగిరాలేదు. ఆమె తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎన్.నరహరి చెప్పారు.

గనుల శాఖలో కొలువంటూ టోకరా

★ నకిలీ నియామక పత్రం ఇచ్చి రూ.15 లక్షలు స్వాహా

★ ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన బాధితుడు

బాపట్ల, న్యూస్‌టుడే: గనుల శాఖలో నెలకు రూ.40 వేల వేతనంతో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి రూ.15 లక్షలు వసూలు చేసి నకిలీ నియామక పత్రం, ఐడీ కార్డు అందజేసి తనను మోసం చేశారని కారంచేడు మండలం జరుబులవారిపాలేనికి చెందిన నల్లూరి మనోజ్‌కుమార్ ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో సీసీఎస్ డీఎస్పీ జగదీష్ నాయక్‌కు అర్జీ అందజేశారు. బాధితుడు మాట్లాడుతూ తెనాలి మండలం అంగలకుదురుకు చెందిన గిరి ఏపీఎండీసీలో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి గుంటూరుకు చెందిన పసల వీర వెంకట సూర్యకుమార్ వద్దకు తీసుకెళ్లాడన్నారు. విజయవాడకు చెందిన శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తిని పరిచయం చేసి తన నుంచి మూడు విడతల్లో రూ.15 లక్షల నగదు వసూలు చేశారన్నారు. బాపట్ల గనుల శాఖ కార్యాలయం వద్ద 2024 సెప్టెంబరు 9న నకిలీ నియామక పత్రం, ఐడీ కార్డు అందజేసి చీరాలలో ఉద్యోగం చేయాలని చెప్పారన్నారు. 15 రోజులకు పైగా ఓ క్వారీ వద్ద విధుల్లో ఉంచి మొదటి నెలలో రూ.18 వేల వేతనం చెల్లించారని తెలిపారు. తర్వాత నుంచి క్వారీ మూసి వేశారని చెప్పి విధుల్లో నుంచి తప్పించారన్నారు. అప్పటి నుంచి ఎలాంటి వేతనం చెల్లించలేదన్నారు. తన పేరుతో దళారులు ఇచ్చిన నియామక పత్రం, ఐడీ కార్డు ఫేక్ అని తర్వాత తెలిసిందన్నారు. దీనిపై వారిని నిలదీస్తే శ్రీనివాసరెడ్డి పేరుతో రూ.పది లక్షల చెక్కు ఇచ్చినట్లు పేర్కొన్నారు. దానిని బ్యాంకులో వేస్తే బౌన్స్ అయిందన్నారు. తీసుకున్న రూ.15 లక్షలు తిరిగివ్వాలని కోరితే ఈ నెల, మరుసటి నెల అంటూ ఏడాదికి పైగా తిప్పించుకుని మోసం చేశారని వాపోయారు. దళారులపై కఠినచర్యలు చేపట్టి, తన నగదు వెనక్కి ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. సీసీఎస్ డీఎస్పీ స్పందించి కారంచేడు పోలీసులకు ఫోన్ చేసి నిందితులపై వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాలని ఆదేశించారు.

నకిలీ నియామక పత్రం, గుర్తింపుకార్డు చూపిస్తున్న బాధితుడు మనోజ్‌కుమార్

91.9FM Vijayawada 91.9 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

ఉద్యోగం పేరుతో రూ.4 లక్షలు తీసుకున్నారు

జీఎంసీ డిప్యూటీ మేయర్ సోదరుడిపై ఫిర్యాదు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వైకాపాకు చెందిన గుంటూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ డైమండ్‌బాబు సోదరుడు వనమాల వజ్రబాబు ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ.4 లక్షలు తీసుకుని మోసం చేశారని పొన్నూరు మండలం కసుకూరుకు చెందిన లింగం షాలెం రాజు సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. స్పందించిన అధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని పొన్నూరు పోలీసులను ఆదేశించారు. 'బీఎస్సీ కంప్యూటర్స్, ఎంసీఏ చేశా. ఓ వ్యక్తి ద్వారా పరిచయమైన వజ్రబాబు తన సోదరుడి సహకారంతో గుంటూరు నగరపాలక సంస్థలో శాశ్వత ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ.5 లక్షలు ఇవ్వమన్నారు. కమిషనర్, మేయర్, ఇతర సిబ్బందికి డబ్బులివ్వాల్సి ఉంటుందని చెప్పారు. 2025 ఫిబ్రవరిలో రూ.3 లక్షలు తీసుకుని, ప్రామిసరీ నోటు రాసిచ్చారు. విద్యార్హత సర్టిఫికెట్స్, బయోడేటా నకళ్లు ఇచ్చా. వారం తరువాత మరో రూ.లక్ష తీసుకున్నారు. మిగిలిన డబ్బులు ఉద్యోగ నియామకపత్రం అందాక ఇవ్వాలన్నారు. ఎంతకీ ఉద్యోగం రాకపోవడంతో డబ్బులివ్వమని అడిగా. అందరికీ పంచేశానని, ఉద్యోగం వచ్చే వరకు ఆగాలని చెప్పారు. ఇటీవల వెళ్లి గట్టిగా అడిగేసరికి కొట్టారు. చంపేస్తానని బెదిరించారు. తర్వాత నాపైనే పోలీసులకు తప్పుడు ఫిర్యాదు ఇచ్చార'ని షాలెంరాజు వివరించారు.

ప్రామిసరీ నోట్ చూపిస్తున్న బాధితుడు షాలేం రాజు

బీసీవై అధ్యక్షుడు రామచంద్రయాదవ్‌పై కేసు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట ఆదివారం బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ నిర్వహించిన బీసీ సింహగర్జన సభలో కోర్టు నియమాలు ధిక్కరించినందుకు మంగళగిరి గ్రామీణ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై రవితేజ ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌వో వెంకట్ చిరుమామిళ్ల తెలిపారు. సభ నిర్వహించేందుకు న్యాయస్థానం 14 షరతులతో అనుమతి ఇచ్చిందని వాటిని అడుగడుగునా రామచంద్ర యాదవ్ ఉల్లంఘించారని.. బీఎన్ఎస్ 283, 126(2), 125, 270 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. 'జాతీయ రహదారిపై రామచంద్ర యాదవ్ ఊరేగింపుగా రావడంతో వందలాది వాహనాలు నిలిచిపోయాయి. సాయంత్రం నాలుగున్నరకు ఒక్కసారిగా దాదాపు 100 వాహనాలతో జాతీయ రహదారి పైకి రావడంతో ఇతరుల వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సెక్షన్ పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉన్నందున అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు చేయకూడదని నిబంధనలున్నా... రామచంద్ర యాదవ్ అతిక్రమించారు' అని రవితేజ ఫిర్యాదులో పేర్కొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో/కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 122, రిటైల్ ధర - 149, చికెన్ విత్‌స్కిన్ - 216, చికెన్ స్కిన్‌లెస్ - 246.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213 చికెన్ స్కిన్‌లెస్ - 243.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 135, 144, 155 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

బ్యాంక్ ఆఫ్ బరోడా

జోనల్ ఆఫీస్ స్ట్రెస్డ్ అస్సెట్ రికవరీ బ్రాంచ్, 3-5-822/5, మొదటి అంతస్తు, హైదర్‌గూడ మెయిన్ రోడ్డు, హైదర్‌గూడ, హైదరాబాద్ - 500029. Email: armhyd@bankofbaroda.co.in

[See Proviso to Rule 9(1)] of The Security Interest (Enforcement) Rules, 2002

SARFAESI యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1) లోని నిబంధనలు ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా డైరెక్టర్ (లు), ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్‌డ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అదే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "రీకోర్స్ లేకుండా" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తు(లు)/బకాయి మొత్తము/రిజర్వు ధర/ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత/లు/ హామీదారు/లు పేర్లు మరియు చిరునామా	ఏవైనా, తెలిసిన ఎన్‌కంబరెన్స్‌తో గల స్థిరాస్తి వివరములు	మొత్తము బకాయి	ఇ-వేలం తేది మరియు సమయం	(1) రిజర్వు ధర (2) ఆస్తి ధరావత్తు (3) బిడ్ పెంపుదల	స్వాధీనత స్వభావం: (నిర్మాణాత్మక / భౌతిక)	ఆస్తి తనిఖీ తేది & సమయం మరియు సంప్రదించు వివరములు
(I) 1. మెస్సర్స్ శ్రీ లక్ష్మీ ట్రేడర్స్, ప్రొప్రయిటర్ : శ్రీమతి సక్కుర్తి వసుమతి, డి.నెం.4-4-92, 2వ లైన్, చంద్రమౌళీ నగర్, మహాలక్ష్మీ నిలయం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522007. వేరొక చిరునామా: **2. రిజిష్టర్డు ఆఫీస్ చిరునామా: గోడౌన్ చిరునామా:** కేరాఫ్ : శ్రీ గిరి కాటన్ ట్రేడర్స్, నెం.1136, శ్రీ రామ్ కాటన్ జిన్నింగ్ మిల్, సూర్యదేవర పేట, ఏటుకూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522017. **3. శ్రీమతి సక్కుర్తి వసుమతి (ప్రొప్రయిటర్),** డి.నెం.4-4-92, 2వ లైన్, చంద్రమౌళీ నగర్, మహాలక్ష్మీ నిలయం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522007. **హామీదారులు: 4. శ్రీ సక్కుర్తి వరప్రసాద్, చిరునామా:** డి.నెం.4-4-92, 2వ లైన్, చంద్రమౌళీ నగర్, మహాలక్ష్మీ నిలయం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522007. **5. మెస్సర్స్ శ్రీ లక్ష్మీ శ్రీనివాస కాటన్ ట్రేడర్స్ (తనఖాదారు), ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్ : శ్రీ సక్కుర్తి వర ప్రసాద్, శ్రీమతి సక్కుర్తి వసుమతి, రిజిష్టర్డు ఆఫీస్ :** డి.నెం.4/141, నల్లపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522005. **6. శ్రీ సక్కుర్తి వర ప్రసాద్, మెస్సర్స్ శ్రీ లక్ష్మీ శ్రీనివాస కాటన్ ట్రేడర్స్ యొక్క మేనేజింగ్ పార్ట్‌నర్, రిజిష్టర్డు ఆఫీస్:** డి.నెం.4/141, నల్లపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522005. **7. శ్రీమతి సక్కుర్తి వసుమతి, మెస్సర్స్ శ్రీ లక్ష్మీ శ్రీనివాస కాటన్ ట్రేడర్స్ యొక్క పార్ట్‌నర్, రిజిష్టర్డు ఆఫీస్ :** డి.నెం. 4/141, నల్లపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522005.	తనఖాదారు మెస్సర్స్ శ్రీ లక్ష్మీ శ్రీనివాస కాటన్ ట్రేడర్స్‌కు చెందిన దిగువ తెలిపిన ఆస్తిని ఇద్దరు ఋణగ్రహీతలు అనగా (1) మెస్సర్స్ శ్రీ లక్ష్మీ ట్రేడర్స్ మరియు (2) మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్ వారి ఋణాలకు భద్రతగా బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి అనుకూలంగా తనఖా పెట్టినారు. **ఆస్తి షెడ్యూలు:** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డివిజన్, నల్లపాడు గ్రామ పంచాయితీ ఏరియా, డోర్ నెం.4-141, అసెస్మెంట్ నెం.824, డి.నెం.606 లోని ఎ.3.49 సెంట్లు లేదా 16891.6 చ॥గ॥లు విస్తీర్ణం గల భూమి మరియు భవనం (ఎ.సి.సి గోడౌన్) యావత్తు ఆస్తి (ఎస్.సి.నెం.H.T/ G.N.T/273, కరెంట్ కనెక్షన్స్) అన్నీ ఈజిమెంట్ హక్కులతో కలదు. హద్దులు: **తూర్పు:** భాస్కర్ కాటన్ మిల్స్‌కు చెందిన ఆస్తి - 605'-00", **దక్షిణం :** దుగ్గెంపూడి వెంకట రెడ్డి మరియు ఇతరులకు చెందిన ఆస్తి - 253'-00", **పడమర :** చైతన్య పల్వరైజింగ్ మిల్స్‌కు చెందిన ఆస్తి - 596'-00", **ఉత్తరం :** శ్రీనివాస కాలనీకి చెందిన ఆస్తి కొంతమేర - 102', 30' వెడల్పు రోడ్డు - 30' మరియు మరలా శ్రీనివాస కాలనీకి చెందిన ఆస్తి - 124', మొత్తం 256-00". మెస్సర్స్ శ్రీ లక్ష్మీ శ్రీనివాస కాటన్ ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్ : శ్రీ సక్కుర్తి వర ప్రసాద్ మరియు శ్రీమతి సక్కుర్తి వసుమతి వారి పేరున కలదు. తెలిసిన ఎన్‌కంబరెన్స్: విశాఖపట్నంలోని డిఆర్‌టి నందు ఎస్.ఎ.నెం.505/2025 దాఖలా చేయబడినది.	(I). మెస్సర్స్ శ్రీ లక్ష్మీ ట్రేడర్స్ : తేది.19.05.2024 నాటికి రూ. 5,58,88,118.56 పై (అక్షరాల ఐదు కోట్ల యాభై ఎనిమిది లక్షల ఎనభై ఎనిమిది వేల నూట పద్దెనిమిది రూపాయల యాభై ఆరు పైసలు మాత్రమే) మరియు తేది.20.05.2024 నుండి లెక్కించబడే వర్తించని వడ్డీ, ఉంటే ఇతర రుసుములు, మరియు జరిగిన / జరగబోయే వ్యయాల వసూలతో సహా.	13-03-2026 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 03.00 గం॥ల వరకు	(1) రిజర్వు ధర : రూ. 11,00,00,000/- (అక్షరాల పదకొండు కోట్ల రూపాయలు మాత్రమే) భూమి మరియు భవనము రెండింటికి కలిపి. (2) ధరావత్తు : రూ. 1,10,00,000/- (అక్షరాల ఒక కోటి పది లక్షల రూపాయలు మాత్రమే) (3) బిడ్ పెంపుదల: రూ. 5,00,000/- (అక్షరాల ఐదు లక్షల రూపాయలు మాత్రమే)	భౌతిక స్వాధీనం	తేది. 05-03-2026 ఉ॥11.00 గం.ల నుండి మ॥03.00 గం.ల వరకు. అధీకృత అధికారి : పి. సుధాకర్, చీఫ్ మేనేజర్, మొబైల్ : 6374163844
(II) 1. మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ సక్కుర్తి వర ప్రసాద్, రిజిష్టర్డు ఆఫీస్: డి.నెం.4-141, అసెస్మెంట్ నెం.1021128143, నల్లపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522005. **2. కేరాఫ్ చిరునామా:** మెస్సర్స్ శ్రీ గిరి కాటన్ ట్రేడర్స్, నెం.1136, శ్రీ రామ్ కాటన్ జిన్నింగ్ మిల్, సూర్యదేవర పేట, ఏటుకూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522017. **3. శ్రీ సక్కుర్తి వరప్రసాద్ (ప్రొప్రయిటర్) చిరునామా:** డి.నెం.4-4-92, 2వ లైన్, చంద్రమౌళీ నగర్, మహాలక్ష్మీ నిలయం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522007. **4. శ్రీమతి సక్కుర్తి వసుమతి చిరునామా:** డి.నెం.4-4-92, 2వ లైన్, చంద్రమౌళీ నగర్, మహాలక్ష్మీ నిలయం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522007. **5. మెస్సర్స్ శ్రీ లక్ష్మీ శ్రీనివాస కాటన్ ట్రేడర్స్ (తనఖాదారు), ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్ : 1) శ్రీ సక్కుర్తి వర ప్రసాద్, 2) శ్రీమతి సక్కుర్తి వసుమతి, రిజిష్టర్డు ఆఫీస్:** డి.నెం.4/141, నల్లపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522005. **6. శ్రీ సక్కుర్తి వర ప్రసాద్, మెస్సర్స్ శ్రీ లక్ష్మీ శ్రీనివాస కాటన్ ట్రేడర్స్ యొక్క మేనేజింగ్ పార్ట్‌నర్, రిజిష్టర్డు ఆఫీస్ :** డి.నెం. 4/141, నల్లపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522005. **7. శ్రీమతి సక్కుర్తి వసుమతి, మెస్సర్స్ శ్రీ లక్ష్మీ శ్రీనివాస కాటన్ ట్రేడర్స్ యొక్క పార్ట్‌నర్, రిజిష్టర్డు ఆఫీస్ :** డి.నెం.4/141, నల్లపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522005.		(II). మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్ : తేది.05.05.2024 నాటికి రూ. 4,59,23,371.94 పై (అక్షరాల నాలుగు కోట్ల యాభై తొమ్మిది లక్షల ఇరవై మూడు వేల మూడు వందల డెబ్భై ఒక్క రూపాయల తొంభై నాలుగు పైసలు మాత్రమే) మరియు తేది.06.05.2024 నుండి లెక్కించబడే వర్తించని వడ్డీ, ఉంటే ఇతర రుసుములు, మరియు జరిగిన / జరగబోయే వ్యయాల వసూలతో సహా.				

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్ సైట్ :https://www.bankofbaroda.in/e-auction.htm నందలి చూచే ఇవ్వబడిన లింకును చూడండి మరియు ఆన్‌లైన్ వేలం పోర్టల్ https://baanknet.com కూడ చూడవచ్చును. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి, మొబైల్ నెం.6374163844/8807426142/8328548382ను సంప్రదించగలరు.

దయచేసి గమనించండి: పైన తెలిపిన ఇద్దరు ఋణగ్రహీతలు (1) మెస్సర్స్ శ్రీ లక్ష్మీ ట్రేడర్స్ మరియు (2) మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్ వారు బ్యాంక్ ఆఫ్ బరోడా, గుంటూరు బ్రాంచ్ నుండి క్రెడిట్ సౌకర్యాలు పొందినారు మరియు రెండు ఖాతాలు ఎన్‌పిఎ గా వర్గీకరించబడినందున, మా గుంటూరు బ్రాంచ్ SARFAESI చట్టం 2002 నిబంధనలు అమలు చేసింది. బ్యాంక్ ఆఫ్ బరోడా పాలసీ ప్రకారం, ఖాతా(లు) ఇప్పుడు రికవరీ ప్రయోజనం కోసం బ్యాంక్ ఆఫ్ బరోడా, ZOSARB, హైదరాబాద్‌కు బదిలీ చేయబడ్డాయి. అందువల్ల, ఋణగ్రహీత / హామీదారు(లు) మరియు ఇప్పటి నుండి, SARFAESI చట్టం 2002 క్రింద చర్యలను బ్యాంక్ ఆఫ్‌బరోడా, ZOSARB, హైదరాబాద్ వారు ముందుకు తీసుకెళ్తారని సాధారణ ప్రజానీకము గమనించవలెను.

ప్రదేశం : హైదరాబాద్, తేది : 23-02-2026 సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

గుంటూరు 16వ డివిజన్లో వెంచర్. నారాకోడూరు వెళ్ళే రోడ్డుకి దగ్గర్లో 30॥అ. రోడ్డు ఫెన్సింగ్ ఎంట్రన్స్ గేటు చ॥గ॥ రూ.13,500/- మాత్రమే. స్పాట్ రి. ✆ 83175 28192

JOBS

Wanted B or D Pharmacy candidates to work in a pharmacy, n Guntur city, pci registration mandatory. Call: 6300975241.

Wanted b.com or M.B.A candidates to work as an accountant in medical distribution firm in guntur city. ✆ : 63009 75241.

ప్రముఖ విద్యా సంస్థకు 1 నుండి 10 తరగతులకు బోధించుటకు టీచర్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆: 96038 65657/ 658, తెనాలి.

తాడికొండ, అడ్డరోడ్ హోటల్ KK గ్రాండ్ రూమ్స్ & కన్వెన్షన్. కంప్యూటర్ నాలెడ్జి కలిగి హోటల్ నిర్వహణ చేయుటకు సూపర్‌వైజర్ కావలెను. 98492 14413.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భోజ. 20K. ✆ 99120 11499, 99120 11899

గుంటూరు - నారాకోడూరు ప్రముఖ కంపెనీ SO, సెక్యూరిటీ గార్డ్స్ 8H 14 వేలు - 10 వేలు 4 శెలవులు. ✆ 85209 77729, 85209 77759.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజీ నందు Senior Civil Engineersగా పని చేయుటకు పురుషులు కావలెను. జీతము 50,000/- నుండి 60,000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: Civil Engineering. వయస్సు: 30 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 8978480429.

కొటక్ బ్యాంక్ అనుబంధ సంస్థకు రిటైర్డ్, VRS, స్టేట్ మరియు సెంట్రల్ ఎంప్లాయీస్, టీచర్స్, రియల్ ఎస్టేట్ వారు కావలెను. వ: 35-70, Q:10th, జీ: 12-15 వేలు ✆ 63041 81391

SECURITY GUARDS

గుంటూరు జిల్లా దాచేపల్లి నందు సిమెంట్ ఫ్యాక్టరీకై సెక్యూరిటీ గార్డ్స్/సె॥ సూ" ఫైర్మెన్ ఫీల్డ్ ఆఫీసర్స్ కా.జీ: 19-30K. ఉచిత రూం, క్యాంటీన్. 95738 84686, 98492 07174.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

పెదనందిపాడు: కాలికి గాయమైన ఓ విద్యార్థిని పరీక్ష హాలుకు తీసుకెళ్తూ

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. ఈ కళాశాలలోని పరీక్ష కేంద్రంలో 110 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 14 మంది గైర్హాజరు అయినట్లు ప్రిన్సిపల్ వీరరాఘవయ్య తెలిపారు. ప్రమాదం పాలై నడవలేని ఓ విద్యార్థిని వారి బంధువు ఎత్తుకుని పరీక్ష హాలుకు తీసుకువచ్చారు. మరో దివ్యాంగుడు కూడా మిత్రుడి సహాయంతో కేంద్రానికి చేరుకున్నారు. **మేడికొండూరు, న్యూస్‌టుడే:** సిరిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తొలి రోజు మొదటి ఏడాది సంబంధించి తెలుగు పరీక్ష జరిగింది. మొత్తం 95 గాను 92 మంది హాజరు కాగా ముగ్గురు గైర్హాజరయ్యారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

అమరావతిని హరిత రాజధానిగా తీర్చిదిద్దుదాం

అధికారులకు ట్రాక్టర్ తాళాలను అందజేస్తున్న సీఆర్డీఏ కమిషనర్ కె.కన్నబాబు

తుళ్లూరు, న్యూస్‌టుడే: అమరావతిని హరిత రాజధానిగా తీర్చిదిద్దడానికి సీఆర్డీఏ కృషి చేస్తోందని సీఆర్డీఏ కమిషనర్ కె.కన్నబాబు అన్నారు. సీఆర్డీఏ రీజియన్ పరిధిలో మొక్కల పెంపకం, పచ్చదనం నిర్వహణ కోసం 36 హెచ్‌పీ ట్రాక్టర్‌ను సీఆర్డీఏ కొనుగోలు చేసింది. రాయపూడి సమీపంలోని ప్రధాన కార్యాలయంలో సోమవారం సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు నూతన ట్రాక్టర్ తాళాలను సంబంధిత అధికారులకు అందజేశారు. తొలుత పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ల్యాండ్ స్కేప్, ఎన్విరాన్‌మెంట్ విభాగం అడిషనల్ డైరెక్టర్ బి.జాన్ బెన్నీ, హార్టికల్చర్ అధికారి ఏ.శివరామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా ప్రతిష్ఠా మహోత్సవాలు

భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తున్న చినజీయర్ స్వామి

తాడేపల్లి (ఏఎన్‌యూ), న్యూస్‌టుడే: తాడేపల్లి విజయకీలాద్రిపై విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా సోమవారం చాయాధివాసం, హయగ్రీవ ఇష్టి, జలాధివాసం, పూర్ణాహుతి, తీర్థప్రసాద గోష్ఠి పూజలు నిర్వహించారు. త్రిదండి చినజీయర్ స్వామి, త్రిదండి అహోబిల రామానుజ జీయర్‌స్వాములు ఉత్సవాలను పర్యవేక్షించారు.

గాయని సాధ్యకు గవర్నర్ అభినందనలు

కాకుమాను, న్యూస్‌టుడే: చిన్నతనంలో అంతర్జాతీయ వేదికలపై సంగీతంలో రాణిస్తూ 20 అవార్డులు అందుకున్న కాకుమాను మండలం కొండపాటూరు గ్రామానికి చెందిన జాలిక పోలవరపు సాధ్యను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అభినందించారు. కాటూరి మెడికల్ కళాశాల, ఆసుపత్రికి చెందిన కాటూరి సుబ్బారావు మనవరాలైన సాధ్య ప్రస్తుతం బెంగళూరులో ఉంటున్నారు. సోమవారం విజయవాడలో ఆమె గవర్నర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. అంకితభావం, క్రమశిక్షణ, కళాత్మకతతో సంగీతంలో బంగారు పతకాలు తీసుకురావడం గర్వకారణమని గవర్నర్ ప్రశంసించారు. సాధ్య తల్లిదండ్రులు డాక్టర్ సిరిశ్య, డాక్టర్ స్వరాలను కూడా అభినందించారు.

ప్రాంగణ ఎంపికల్లో సత్తా

గుంటూరురూరల్, న్యూస్‌టుడే: ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో 'యూ వరల్డ్' సంస్థ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో కళాశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు ప్రిన్సిపల్ కొల్లా శ్రీనివాస్ తెలిపారు. సోమవారం విద్యార్థులను యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు అభినందించారు.

అడుగడుగునా తూట్లు.. ఎన్నాళ్లీ పాట్లు

ఫిరంగిపురం: గుంతలమయమైన పొనుగుపాడు రోడ్డు

పెదనందిపాడు: ఉప్పలపాడు సమీపంలో ఇలా..

అధ్వాన రహదారులతో జనం అవస్థలు

ఫిరంగిపురం, పెదనందిపాడు, న్యూస్‌టుడే: గ్రామాలను మండల కేంద్రాలకు కలిపే పలు కీలక రహదారులు గుంతలు తేలి జనానికి నరకం చూపుతున్నాయి. ఫిరంగిపురం మండలం పరిధిలో పొనుగుపాడు, గుడిమెట్లపాలెం గ్రామాల్లో రహదారులు ఏళ్లుగా గుంతలు పడి ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. గుంటూరు-నరసరావుపేట వెళ్లే జాతీయ రహదారి నుంచి సుమారు 3 కి.మీ దూరంలో పొనుగుపాడు గ్రామం ఉంది. ఇక్కడ సుమారు 4700 మంది జనాభా ఉన్నారు. ప్రస్తుతం ఈ రోడ్డు గుంతలమయంగా మారింది. ★ తక్కెళ్లపాడు సచివాలయ పరిధిలోని గరుడాచలపాలెం గ్రామ జనాభా సుమారు 2400. ఈ గ్రామానికి సరైన రోడ్డు సదుపాయం లేదు. ఏళ్లుగా ప్రజాప్రతినిధులు, అధికారులు హామీలు ఇవ్వడమే కానీ పట్టించుకున్న దాఖలాలు లేవని స్థానికులు చెబుతున్నారు. ★ పెదనందిపాడు-చిలకలూరిపేట రహదారిలో ఉప్పలపాడు సమీపంలో రహదారి గుంతలు పడి రాకపోకలకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ★ పెదనందిపాడు-గుంటూరు రహదారిలో బస్‌స్టేషన్ సమీపంలోనూ రోడ్డు గుంతలమయమైంది. ఇక్కడ వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. ★ అన్నపర్రు-కొప్పర్రుల మధ్య నూసాలమ్మ గుడి సమీప రహదారి కోతకు గురైంది.

కార్మికులకు జీతాలు చెల్లించండి

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ఏడు నెల జీతాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రత్తిపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట కార్మికులు సోమవారం బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు 4 నెలలు, విద్యుత్, నీటి సరఫరా చేసే సిబ్బందికి 7 నెలల జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమయంలో వైకాపా సర్పంచి వి.రమాదేవి కార్మికులతో బైఠాయించి మద్దతు తెలిపారు. జీతాలు ఇవ్వకుండా అధికారులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. డిప్యూటీ ఎంపీడీవో షేక్ ఆదమ్ షఫీ పంచాయతీ కార్యాలయానికి చేరుకుని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు, సర్పంచి, కార్మికులతో చర్చించారు. త్వరలోనే జీతాలు చెల్లిస్తామని చెప్పడంతో నిరసన విరమించారు. అనంతరం అధికారులకు వినతులు అందజేశారు.

'చెక్కు బుక్‌లు లేకపోవడంతోనే అక్రమాలు'

ప్రత్తిపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో చెక్కు బుక్‌లు లేకుండా చేసి సర్పంచి రమాదేవి, వైకాపా నాయకులు పంచాయతీ డబ్బులను దుర్వినియోగం చేస్తున్నారని తెదేపా వార్డు సభ్యుడు కాకాని సురేశ్‌బాబు ఆరోపించారు. ప్రత్తిపాడు పంచాయతీ కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశంలో వార్డు సభ్యులతో కలిసి మాట్లాడారు. ఎంబుక్ లేకుండా రూ.6 లక్షలు గతంలో డ్రా చేశారని చెప్పారు. కావాలనే కూటమి నాయకులపై, అధికారులపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన [illegible] గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి గుంటూరు సిటీ, బృందావన్ గార్డెన్స్, కొత్త డోర్.నెం.13-9-418 కాపురస్తులు లేటు వెంపరాల రాంబాబుగారి కుమారుడు కిషోర్ బాబు గారికి ది.27-08-2024న హక్కు విడుదల దస్తావేజు నెం.6329/2024 యస్.ఆర్.ఓ. కొరిటెపాడు ద్వారా వెంపరాల లక్ష్మీబాయి మరియు వెంపరాల విజయశాంతి గార్ల నుండి(2/3వ వంతు) హక్కువిడుదల దస్తావేజు ద్వారా సంక్రమించి ఆ తదాది షెడ్యూలు దాఖలా ఆస్తిని కిషోర్ బాబు గారు సర్వ హక్కులతో అనుభవించుచున్నారు. అట్టి ఆస్తిని అమ్ముటకు బహిరంగ పరచగా నా క్లయింటు కొనుగోలు చేయుటకు సిద్ధపడి యున్నారు.కావున షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, ఆక్షేపణలు, తనఖాలు, తాకట్లు, ఇతర అగ్రి మెంట్లు వగైరాలు ఉన్నయెడల ఈ ప్రకటన తేది నుండి 7రోజులలోగా నాకు గాని, నా క్లయింటుకు గాని వ్రాతపూర్వకమైన ఆధారాలతో తెలియజేయగలరు. గడువు లోగా షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎట్టి క్లయిములు వగైరాలు రాని యెడల నిష్పేచిత ఆస్తిగా భావించి నా క్లయింటు సదరు వెంపరాల కిషోర్ బాబు గారి వద్ద నుండి సక్రమ మైన విక్రయ దస్తావేజును పొందగలరని తదుపరి వచ్చు ఎట్టి క్లయిములు షెడ్యూలు ఆస్తిని గాని నా క్లయింటు హక్కులనుగాని బైండుచేయజాలవు.

షెడ్యూలు:గుంటూరు డి॥, ప్రత్తిపాడు సబ్ డి॥, కొర్నెపాడు శివారు పుల్లడిగుంట గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన దస్తావేజు దాఖలా కొర్నెపాడు గ్రామ డి.నెం.472 రు. య.19-23 సెంట్లు మింజుమలె య.1-07 సెంట్లు భూమికి ప్రభుత్వం వారిచే జరుపబడిన రీ సర్వే అనంతరం శ్రీయుత వట్టిచెరుకూరు మండల తహాశీల్దారు గారిచే జారీ చేయబడిన వెబ్‌ల్యాండింగ్ అడంగల్, 1-బి రికార్డుల రీత్యా యల్.పి.నెం.3263రు, దాఖలా కొర్నెపాడు గ్రామ డి.నెం.471/1ఎ, 472/1, 472/1ఎ, 472/2 ర్లు యందు య.1-07 సెంట్లు శేరి మెరక భూమికి **హద్దులు:తూర్పు:** మా తాలూకు భూమి హద్దు, **దక్షిణం :** మాదల శకుంతల గారి భూమి హద్దు, **పడమర:**మా తాలూకు భూమి హద్దు, **ఉత్తరం :**చెరువు మాన్యం హద్దు.

నందిగల ప్రసాద రెడ్డి, M.A.,M.L., అడ్వకేట్
గోకుల్ కాంప్లెక్స్, ఫస్ట్ ఫ్లోర్, చందన బ్రదర్స్ ప్రక్కన,
జిన్నాటవర్ సెంటర్, గుంటూరు. సెల్ : 9848234919

అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు, నాయకులు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: అన్ని వర్గాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే రామాంజనేయులు అన్నారు. సోమవారం అబ్బినేని గుంటపాలెం వద్ద ఆయన ఎండీఆర్ అదనపు నిధులు రూ.6.70 కోట్లతో అబ్బినేనిగుంటపాలెం నుంచి వల్లూరు, వట్టిచెరుకూరు పాండ్రపాడు 16.97 కిలోమీటర్ల రహదారుల మరమ్మతులకు, తారురోడ్డు వేసేందుకు భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిధుల మంజూరుకు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కృషి చేశారన్నారు. వైకాపా సర్పంచులు ఇష్టంవచ్చినట్లు వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రత్తిపాడు పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతవరప్పాడు రింగ్ రోడ్డుకు సీఆర్‌డీఏ నిధులు రూ.5 కోట్లు మంజూరు అయ్యాయని, పాత మద్రాసు రోడ్డులో ప్రత్తిపాడు, పెదనందపాడు రోడ్డులలో సెంట్రల్ లైటింగ్ నిమిత్తం రూ.16 కోట్లు మంజూరుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బి.వందనాదేవి మాట్లాడుతూ అంబటి రాంబాబు తప్పుచేసి కప్పిపుచ్చుకునేలా వ్యవహరిస్తున్నారని, జగన్ ఎవరిని ఎలా తిట్టాలో స్లిప్పులు ఇస్తారని విమర్శించారు. తెలుగు రైతు ఉపాధ్యక్షుడు చెంచయ్య, కూటమి నాయకులు, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు చేయాలి

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నారాయణ గుప్తా, ఆర్‌టీఐహెచ్, సీసీఈ అధికారులు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరిలోని రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్), కమిషనరేట్ కాలేజియేట్ ఎడ్యుకేషన్(సీసీఈ) ఆధ్వర్యంలో 'పీఎం యూఎస్‌హెచ్ఏ' కార్యక్రమంలో భాగంగా సోమవారం విద్యార్థులకు 5 రోజుల బూట్ క్యాంప్ ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా రూసా రాష్ట్ర ప్రాజెక్టు ఆఫీసర్, ఐఏఎస్ డాక్టర్ నారాయణ గుప్తా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో ఆలోచనా సామర్థ్యం పెంపునకు, సమాజంలో ఎదురయ్యే సవాళ్లను అర్థవంతమైన పరిష్కారంతోపాటు వాటిని ఆచరణీయ వ్యాపారాలుగా మార్చేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. విద్యార్థులు అవకాశాలను వినియోగించుకుని సృజనాత్మక ఆలోచనలు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 మంది డిగ్రీ కళాశాలల విద్యార్థులను ప్రతిభ ఆధారంగా ఈ క్యాంప్‌నకు ఎంపిక చేశారు. సీసీఈ అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డాక్టర్. సీహెచ్ తులసి, ఏవీ కవిత, తరుణ్ కృష్ణకుమార్, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం

పెదనందిపాడు, న్యూస్‌టుడే: శనగ రైతులకు మేలు చేసేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని జిల్లా వ్యవసాయాధికారిణి పద్మావతి అన్నారు. పాలపర్రులోని జీడీసీఎంఎస్‌లో మార్క్‌ఫెడ్ సహకారంతో ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని ఆమె సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం క్వింటా శనగలు రూ. 5,870 చొప్పున కొనుగోలు చేస్తుందని, ఈ కేంద్రాన్ని అన్నవరం, ఉప్పలపాడు రైతులు వినియోగించుకోవాలన్నారు. పెదనందిపాడు కేంద్రంలో గొరిజవోలుగుంటపాలెం, అబ్బినేనిగుంటపాలెం, కొప్పర్రు, అన్నపర్రు, వరగాని, నాగులపాడు పుసులూరు కేంద్రం కింద రావిపాడు, గోగులమూడి రైతులు విక్రయించుకోవాలని చెప్పారు. పంట నమోదు చేసుకున్న విస్తీర్ణం ప్రకారం ఒక ఎకరాకు సగటున 12 క్వింటాళ్ల వంతున విక్రయించుకోవచ్చన్నారు. మార్క్‌ఫెడ్ డీఎం నరసింహారెడ్డి, ఏడీఏ మోహనరావు, ఏవో సుబ్రహ్మణ్యం, జీడీసీఎంఎస్ సిబ్బంది, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

1) NTR జిల్లా, విజయవాడ పట్టణం, శ్రీరామచంద్రనగర్, వసంత్‌నివాస్, ఫ్లాట్ నెం.502, డోర్ నెం.48-13-4, కాపురస్థుడు చందోలు దేవదాసు గారి కుమారుడు చందోలు నాగేశ్వరరావు
2) బాపట్ల జిల్లా, నగరం మండలం, నగరం గ్రామం, కాపులపాలెం, డోర్ నెం.1-26 కాపురస్థుడు సనకా పున్నారావు గారి కుమారుడు సనకా శ్రీనివాసరావు గార్ల వల్ల సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా! పై తెలిపిన నా క్లయింట్స్ ఈ దిగువ తెలియచేసిన షెడ్యూలు ఆస్తిని కొనుగోలు చేయబోవుచున్నారు. సదరు ఆస్థి సాక నరసింహమూర్తి గారికి మంగళగిరి రిజిష్టార్ ఆఫీసు నందు విక్రయ దస్తావేజు నెం.2158/1979గా సంక్రమించి యున్నది. దరిమిల వారి ఎటువంటి లిఖిత పూర్వక ఏర్పాటు చేయనందున సదరు ఆస్తి సాక నరసింహమూర్తి గారి కుటుంబసభ్యుల జాయింట్ ఆస్థి అయివున్నది. సదరు ఆస్తిని సాక నరసింహమూర్తిగారి కుటుంబ సభ్యులు అమ్మజూపగా పై తెలిపిన నా క్లయిట్లు కొనుగోలు చేయుటకు ఇష్టపడి ఉన్నారు. సదరు ఆస్తిని గురించి ఎవ్వరికైన ఏమైనా అభ్యంతరములు ఉన్నయెడల ఈ నోటీసు ఇచ్చిన రోజు నుండి వారం రోజులలోపు ఈ క్రింది తెలిపిన న్యాయవాదికి తెలియచేయగలరు.

షెడ్యూలు

గుంటూరు డి, మంగళగిరి సబ్.డి వారి ఇలాకా, మంగళగిరి మండలం, నవులూరు శివారు యర్రబాలెం గ్రామ పంచాయితీలోని నవులూరు గ్రామం తాలుకు సర్వే నెం.810-1రు, య7.85 సెంట్లు మింజుమలె నాకు విక్రయ బయానా అగ్రిమెంటు ద్వారా సంక్రమించిన చ.గ.377లు స్థలమునకు **హద్దులు:- తూర్పు:** ప్లాటు నెం.15 యడ్ల రమేష్‌బాబు స్థలం హద్దు మీ.20.74ర్లు, **దక్షిణం:** మీ7.6 వెడల్పు గల బజారు మీ.15.2ర్లు, **పడమర:** ప్లాటు నెం.13, మీరం సావిత్రమ్మ స్థలం హద్దు మీ.20.70ర్లు, **ఉత్తరం:** మీ 7.6 వెడల్పు గల బజారు హద్దు. మీ.15.24ర్లు. ఈ హద్దుల మధ్య **చ.గ.377లు లేక చ.మీ.318.12ర్లు** ఖాళీ నివేశన స్థలమున్నూ, సదరు ఆస్థికి లోగడ నుండి యున్న యావత్తు నడవ యీజ్‌మెంట్ హక్కులతో సహా.

CH.MICHALE, Advocate,
Tenali. Cell: 9848769420

మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

మాట్లాడుతున్న ఏపీ సలహాదారు సీతాశర్మ

తాడేపల్లి (ఏఎన్‌యూ), న్యూస్‌టుడే: మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఏపీ ప్రభుత్వ సలహాదారు సీతాశర్మ చెప్పారు. తాడేపల్లి కేఎల్ విశ్వవిద్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా సమ్మిట్‌లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తనకు ఎదురైన ఆటంకాలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. పియానో నేర్చుకునే సమయంలో విద్యను కొంత అశ్రద్ధ చేసినప్పటికీ.. ఆ తర్వాత సరిదిద్దుకుని విజయం సాధించానని చెప్పారు. విద్యార్థి దశలో ఇతర వ్యాపకాలకు ఆకర్షితులు కావద్దని సూచించారు. రమేష్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ మమత మాట్లాడుతూ మహిళలు మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండటంతో పాటు సామాజికంగా ఉన్నతంగా ఉండాలన్నారు. రిజిస్ట్రార్ సుబ్బారావు, ఛాన్సలర్ సత్యనారాయణ, కార్యదర్శి కోనేరు శివకాంచనలత తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో లోతైన అవగాహన

ఏఎన్‌యూ, తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి మండలం వడ్డేశ్వరం కేఎల్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను రిజిస్ట్రార్ డాక్టర్ సుబ్బారావు ప్రారంభించారు. వ్యక్తిత్వ వికాసం, సాహిత్యం, పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు, బాలల సాహిత్యం, ఆధ్యాత్మిక గ్రంథాలను ప్రదర్శనలో పెట్టారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ సుబ్బారావు మాట్లాడుతూ అంతర్జాలం కంటే గ్రంథాలయాలే లోతైన అవగాహన కలిగిస్తాయన్నారు. పుస్తకాల ప్రాముఖ్యత, నిత్య పఠనం, నోట్‌బుక్ తయారు చేసుకుంటే మంచి విలువైన సమాచారం సొంతమవుతుందని విద్యార్థులకు సూచించారు. డిజిటల్ సమాచారంపై ఎక్కువగా ఆధారపడకూడదని ఆయన సూచించారు. సీనియర్ డైరెక్టర్ గురుమూర్తి గంగాధర్ మాట్లాడుతూ గ్రంథాలయంలో 2 లక్షలకు పైగా పుస్తకాలున్నాయని చెప్పారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రంథాలయాధికారి కిషోర్, డాక్టర్ కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలు



నా భర్తగారైన
కీ.శే. నన్నపనేని అంకినీడుచౌదరి
(మోటరు అంకమ్మ) గారు
తేది: 23-2-2026న స్వర్గస్థులైనారని
తెలియజేయుటకు చింతిస్తున్నాము
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తూ...

అంతిమయాత్ర:
తేది: 24.2.2026 మంగళవారం
కాకుమాను మండలం బోడిపాలెం గ్రామంలోని
మా స్వగృహం నుండి ఉదయం 10 గంలకు
బయలుదేరును. కావున తెలియజేయడమైనది.

కీ॥శే॥ నన్నపనేని అంకినీడుచౌదరి గారు
(మోటరు అంకమ్మ)
మాజీ సర్పంచ్, బోడిపాలెం, కాకుమాను మండలం

భార్య :
నన్నపనేని చిన్నమ్మ
కుటుంబ సభ్యులు &
బంధుమిత్రులు

వేతన సవరణ అమలు చేయరూ..

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: జీవో నంబరు 36 వెంటనే అమలు పరిచి వేతన సవరణ చేయాలని ఏపీ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక (జేఏసీ) జిల్లా అధ్యక్షుడు కొండవీటి చిన్నారావు డిమాండ్ చేశారు. తమ దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ప్రత్తిపాడు సహకార బ్యాంకు ఎదుట అంబేడ్కర్ విగ్రహం వద్ద సోమవారం ఉద్యోగులు, సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని, 2019 తర్వాత సహకార సంఘంలో చేరిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, రూ.5 లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య బీమా కల్పించాలని, పీఏసీఎస్ ద్వారా రైతులకు రుణాలు మంజూరు చేయాలని కోరారు.

భర్త ప్రాణం తీసిన వివాదం

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: రాజధాని నిర్మాణ పనుల నిమిత్తం కూలీలుగా వచ్చిన దంపతుల మధ్య ఏర్పడిన వివాదం భర్త మృతికి దారితీసింది. రాజధాని అమరావతి నిర్మాణ పనులు చేపట్టిన ఓ కంపెనీలో వెంకటేశ్వర నాయక్(30), ప్రియాంకబాయి దంపతులు కూలీలుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం వీరు కురగల్లులో ఉంటున్నారు. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం వెంకటేశ్వరనాయక్ మద్యం తాగొచ్చి భార్యతో గొడవకు దిగాడు. ఈ క్రమంలో ఇద్దరూ చేతులతో ఒకరిపైఒకరు దాడి చేసుకోగా గాయాలయ్యాయి. దీన్ని గమనించిన అక్కడే పనిచేస్తున్న కృష్ణ అనే వ్యక్తి కర్రతో వెంకటేశ్వరనాయక్ తలపై బలంగా కొట్టాడు. దీంతో తీవ్ర రక్తస్రావమైంది. గాయపడిన భార్యాభర్తలిద్దరినీ గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ భర్త సోమవారం మృతి చెందాడు. మృతుడి తండ్రి వాక్య నాయక్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంగన్వాడీలకు ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలి

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ పథకాలను అంగన్వాడీ కార్యకర్తలకు వర్తింపజేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బి.లక్ష్మణరావు డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రత్తిపాడు సీడీపీవో కార్యాలయం ఎదుట సోమవారం అంగన్వాడీ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు, ప్రత్తిపాడు ప్రాజెక్టు కార్యదర్శి పి.ప్రేమలత మాట్లాడారు. రెండేళ్లు కావస్తున్నా హామీలను అమలు చేయకుండా కూటమి నాయకులు మోసం చేస్తున్నారని విమర్శించారు. మార్చి 2న 'చలో విజయవాడ' చేపడుతున్నట్లు చెప్పారు.

చికిత్స పొందుతూ క్షతగాత్రుడి మృతి

కొర్నెపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: కొర్నెపాడుకు చెందిన నిడమోలు తిరుపతయ్య(32) ఆదివారం రాత్రి గుంటూరు నుంచి ద్విచక్రవాహనంపై వెళుతూ పుల్లడిగుంట, కొర్నెపాడు మధ్య ఆర్అండ్‌బీ రోడ్డుపై నుంచి పక్కనే ఉన్న నీరు లేని కాలువలో పడిపోయారు. తీవ్ర గాయాలతో గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందినట్లు సీఐ రామానాయక్ సోమవారం తెలిపారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

నిమిషం నిబంధన రద్దు చేయండి

తాడేపల్లి (ఏఎన్‌యూ), న్యూస్‌టుడే: ఇంటర్ పరీక్షల్లో నిమిషం ఆలస్యమైనా అనుమతి నిరాకరణ విధానాన్ని రద్దు చేయాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం తాడేపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో పరీక్షల పర్యవేక్షణ అధికారికి పీడీఎస్‌యూ నేతలు వినతి పత్రం అందించారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్, కార్యదర్శి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

తెదేపా నాయకుడి మృతి

బోడిపాలెం(కాకుమాను), న్యూస్‌టుడే: మండలంలోని బోడిపాలెంలో మాజీ సర్పంచి, తెదేపా సీనియర్ నాయకుడు నన్నపనేని అంకినీడు చౌదరి (90) సోమవారం మృతి చెందారు. ఆయన 1987- 1994 వరకు సర్పంచిగా పని చేశారు. మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల వీరయ్య చౌదరికి అత్యంత సన్నిహితుడిగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. మంగళవారం ఆయన అంత్యక్రియలు గ్రామంలో నిర్వహించనున్నారు.

జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం. రితిక (9వ తరగతి) జిల్లాస్థాయిలో జరిగిన స్టోరీటెల్లింగ్ ఇన్ ఇంగ్లీష్ పోటీలో ప్రథమ స్థానం సాధించిందని హెచ్ఎం శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం బాలికకు అప్న జడ్పీహెచ్ఎస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ఎన్ఆర్ఐ, తెదేపా లాస్ ఏంజిల్స్ అధ్యక్షుడు ఆళ్ల వెంకట్ రూ.5 వేలు నగదు బహుమతి అందజేశారు.

'తాగునీరు సురక్షితమే'

దుగ్గిరాల, న్యూస్‌టుడే: దుగ్గిరాలలో సేకరించిన తాగునీటి నమూనాలకు నాణ్యతా పరీక్షలు చేయించగా నీటిలో లవణాలన్నీ తగిన ప్రమాణాల్లోనే ఉన్నాయని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కల్యాణ చక్రవర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిర్యాదుదారు ట్యాంకులోనే కాలుష్యం ఉండవచ్చని ఆయన పేర్కొన్నారు.

మహారాజశ్రీ మంగళగిరి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు వారి దివ్యసముఖము నందు

E.P.No.17/2022 in O.S.No.81/2021

బిట్వీన్:-

బళ్ళారి రమేష్ ... డి.హెచ్.ఆర్.
Vs
బళ్ళారి సుమంత్ ..... జె.డి.ఆర్.

పై నెంబరు అమలు పిటిషన్ దాఖలా షెడ్యూల్ ఆస్తిని వేలం వేయించుట ద్వారా డిక్రీ బాకీ రాబట్టుకొను నిమిత్తం పై సదరు డి.హెచ్.ఆర్, జెడిఆర్ పై శ్రీ కోర్టు యందు అమలు పిటిషన్ దాఖలు చేసుకొనగా, జెడిఆర్ డిక్రీ బాకీ చెల్లించక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఈ క్రింది పిటిషన్ దాఖలా షెడ్యూల్ ఆస్తిని ది.12.03.2026 తేదీన ఉదయం 10.30 గ.లకు అమ్మకం నిమిత్తం బహిరంగముగా వేలం పాట నిర్వహించుచున్నారు. కావున పాటదారులు ఎవరైన సరే కోర్టు వారు నిర్వహించు వేలం పాట యందు పాల్గొని పాట పాడుకొనవలసిందిగా ఈ ప్రకటన ద్వారా యావన్మందికి తెలియచేయటమైనది.

షెడ్యూల్ : గుంటూరు జిల్లా మంగళగిరి - సబ్-డి, మంగళగిరి మండలం, మంగళగిరి మునిసిపల్ ఏరియాలో చేరిన S.Nos.234, 235 & 236 నెంబరులోని డోర్.నెం. 3-323 & 3-324, అసెస్మెంట్ . నెం. 1023007292, 1023007293 నెంబర్లు గల 133 చ.గ. స్థలము మరియు అందులోని మూడు అంతస్తుల RCC బిల్డింగ్‌కు హద్దులు: తూర్పు : షెడ్యూలాస్తి ప్రహరి గోడ మరియు నిడుముక్కల వెంకటేశ్వరరావు గారి ప్రహరి గోడ హద్దు. దక్షణం : షెడ్యూలాస్తి ప్రహరి గోడ మరియు బళ్ళారి రంగ నాయుకులు గారి ఆస్తి హద్దు. పడమర: మునిసిపల్ బజారు. ఉత్తరం: షెడ్యూలాస్తి ప్రహరి గోడ మరియు వనమా అరుణ్ కుమార్ గారి ఆస్తి హద్దు. తిరిగి ఉత్తరం: షెడ్యూలాస్తి ప్రహరి గోడ మరియు వనమా అరుణ్ కుమార్ గారి ఆస్తి హద్దు.

పై హద్దుల మధ్య గల స్థలము మరియు అందులోని RCC బిల్డింగ్‌లో జెడిఆర్ కి గల 1/2వ వంతు అవిభాజ్యపు వాటా అనగా 66.5 చ.గ స్థలము అందులోని RCC బిల్డింగ్‌లో హక్కుతో సహా. (ఈ.సి దాఖలా అన్యాక్రాంతములు దావా జప్తుకి లోబడి పాట జరుగవలెను)

డి.హెచ్.ఆర్. విలువ Rs.33,00,000/-
అమీనా విలువ Rs.1,50,00,000/-

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వేలం తేది: 12.03.2026.
ఫర్ దర్ హియరింగ్ : 27.03.2026.

ఇట్లు : లంకా శివరామ్ ప్రసాద్, డి.హెచ్.ఆర్. తరుపు న్యాయవాది. మంగళగిరి, గుంటూరు జిల్లా. Cell.No.9848269818

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
మంగళగిరి బ్రాంచ్, నెం.5-470 & 5-470ఎ, తెనాలి రోడ్డు, మంగళగిరి.
ఫోన్: 08645-234208, E-mail: iob3798@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (నెం.54 ఆఫ్ 2002) క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది" అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https://baanknet.com నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీ మునేశ్వరరావు సనమండ, కేరాఫ్ గంటి నరేంద్రకుమార్, హెచ్.నెం.4-21, యాదవ రామాలయం దగ్గర, తాడంకి, పమిడిముక్కల మండలం, ఉయ్యూరు, ఆంధ్రప్రదేశ్-521256

బకాయి మొత్తం : తేది.20.02.2026 నాటికి రూ.62,29,300/-, NPA తేది. 29.02.2020, డిమాండ్ నోటీసు తేది : 27.10.2025

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది.26-10-2025 నాటికి రూ.60,94,109/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్వాధీనత నోటీసు తేది: 04.02.2026

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: తేది.03-02-2026 నాటికి రూ.62,19,120/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు: గుంటూరు జిల్లా-522508, పెదకాకాని మండలం, కొప్పురావూరు గ్రామం, కొప్పురావూరు గ్రామ పంచాయితీ, జడ్‌పి హైస్కూల్ దగ్గర రాములమ్మ తల్లి గుడి పక్కన రోడ్డు, డోర్ నెం.5-112/1, నివాస గృహాల చుట్టూత గల, డి.నెం.84లోని క్రింద మరియు మొదటి అంతస్తులతో గ్రానైట్ స్టోన్ ఫ్లోరింగ్, కప్‌బోర్డ్స్ గల సెమీఫర్నిష్డ్ రెసిడెన్షియల్ నివాసం. ఆస్తికి హద్దులు: ఉత్తరం : కామినేని రాములు గారి ఆస్తి, దక్షిణం : పరకండ్ల వెంకటేశ్వర్లు గారి ఆస్తి, తూర్పు: కామినేని మాధవరావు గారి ఆస్తి, పడమర : పంచాయితీ బజార్ 18 అ॥ల వెడల్పు సిసి రోడ్డు.

రిజర్వుధర: రూ.39,67,000/- ధరావత్తు ధర : రూ.3,96,700/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: తేది.26-03-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 02.00 గం॥ల వరకు మరియు https://baanknet.com ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 5 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https://baanknet.com పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని 26-03-2026, మధ్యాహ్నం 2.00 గంటలలోపు బదిలీ చేయవలెను.

బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి ఋణభారములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది.24-02-2026 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది:24-02-2026 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.26-03-2026, మ॥ 2.00 గం॥ల వరకు

* ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : https://baanknet.com లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in, మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, మంగళగిరి బ్రాంచ్, ఎమ్ పి కళ్యాణ మండపం ప్రక్కన, తెనాలి రోడ్డు, మంగళగిరి - 522503. ఫోన్: 8925953798 లేదా సర్వీస్ ప్రొవైడర్ :M/s. Bank Asset Auction Network (BAANKNET) , రిజిష్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: psba@psballiance.com (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 21-02-2026, ప్రదేశం : మంగళగిరి సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

గుంటూరు తూర్పు

ధర వరలు

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 14, వంగ 20, బెండ 26, పచ్చిమిర్చి 46, కాకర 42, క్యారెట్ 24, క్యాబేజీ 18, బీర 40, దొండ 45, బంగాళదుంప 20, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 35, దోస 34, పొట్ల 25, చామ 23, గోంగూర 10, తోటకూర 15, చుక్కకూర 15, మెంతికూర 5, కొత్తిమీర 20, బీట్‌రూట్ 25, కీర 42, క్యాప్సికం 65, అల్లం 75, ఫ్రెంచి బీన్స్ 60, సొర 10, అరటి 8. -న్యూస్‌టుడే, పట్నంబజారు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

స్పందన: ఐపీడీ కాలనీ ప్రధానరోడ్డులోని సైడుకాలువల్లో పూడికలు చేరడంతో మురుగునీటి పారుదలకు ఆటంకంగా ఉందని స్థానికుడు హసన్ 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సిబ్బందిని పంపి పూడికలు తీయించారు.

☛ షాప్‌ఎంప్లాయిస్ కాలనీ ప్రధానరోడ్డులో రెండురోజులుగా చెత్త కుప్పలు తీయకపోవడంతో వీధులు అపరిశుభ్రంగా మారుతున్నాయని స్థానికుడు మనోహర్ సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారులకు తెలియజేశారు. వారు సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరించారు. -న్యూస్‌టుడే, నగరపాలకసంస్థ

నాడు శిథిలం.. నేడు పదిలం

గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయం పైభాగం పెచ్చులూడి ప్రమాదకరంగా మారినా గత వైకాపా ప్రభుత్వం కనీస మరమ్మతులు చేయించలేదు. దీంతో సిబ్బంది ఐదేళ్లపాటు బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం జిల్లా పరిషత్ కార్యాలయం, అతిథిగృహాల మరమ్మతులకు రూ.30 లక్షల నిధులు విడుదల చేసింది. దీంతో శిథిలావస్థకు చేరిన భవనానికి మరమ్మతులు చేయించారు. - ఈనాడు అమరావతి

మరమ్మతుల అనంతరం ఇలా..

విరబూసిన 'ఆహ్లాదం'

గుంటూరు ఆర్టీసీ బస్‌స్టాండ్ నుంచి జాతీయ రహదారి వరకు ఉన్న పలు చోట్ల రహదారి ఇరువైపులా విరబూసిన పూల చెట్లు కొత్త కళను తీసుకొచ్చాయి. టబెబుయా పల్లిడా (కాశ్మీరం) అనే ఈ అలంకరణ వృక్షం ఫిబ్రవరి నుంచి మే నెల వరకు ఆకులన్నీ రాలిపోయి పూర్తిగా పువ్వులతో వికసిస్తుందని, పలు ఔషధ గుణాలు కూడా ఉంటాయని వృక్షశాస్త్ర అధ్యాపకులు రాజనాల వేణుమాధవ్ తెలిపారు. - ఈనాడు అమరావతి.

ప్రాంగణ ఎంపికల్లో సత్తా

గుంటూరురూరల్, న్యూస్‌టుడే: ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో 'యూ వరల్డ్' సంస్థ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో కళాశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు ప్రిన్సిపల్ కొల్లా శ్రీనివాస్ తెలిపారు. సోమవారం విద్యార్థులను యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు అభినందించారు.

ఇంతికి తోడుగా.. సొంతకాళ్లపై నిలబడేలా...

కూటమి సర్కారు చేయూత ● పైలెట్ ప్రాజెక్టులుగా చాయ్‌రాస్తా.. డీజీ-లక్ష్మి యూనిట్లు

న్యూస్‌టుడే - నగరపాలక సంస్థ

కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక మహిళాభ్యున్నతికి పట్టణ పేదరిక నిర్మూలన పథకం (మెప్మా) ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తోంది.

స్వయం సహాయక సంఘాల మహిళలు తీసుకున్న రుణాలు సద్వినియోగం చేసుకునేలా 'ఒక కుటుంబం-ఒక వ్యాపారవేత్త' నినాదంతో ప్రోత్సహిస్తోంది. గత వైకాపా పాలనలో మహిళా సంఘాల ముసుగులో పెద్దఎత్తున రుణాలు దుర్వినియోగమయ్యాయి. భారీగా అవకతవకలు చోటుచేసుకున్నాయి. అప్పటికే ఉన్న యూనిట్లు మూతపడ్డాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చాయ్‌రాస్తా, అరకు కాఫీ, తృప్తి క్యాంటీన్, ఎగ్‌కార్ట్‌ల వంటి యూనిట్ల ఏర్పాటును ప్రోత్సహిస్తోంది. ర్యాపిడో సంస్థతో అనుసంధానమై పట్టణాల్లో కాలుష్య నివారణకు ఉపయోగపడే ఎలక్ట్రిక్ వెహికల్స్‌ను రాయితీపై అందజేస్తోంది. తద్వారా ఆయా కుటుంబాలు ఆర్థికంగా బలపడాలన్నది ప్రభుత్వ యోచన. నగరంలో త్వరలోనే చాయ్ రాస్తా, డీజీ-లక్ష్మి పథకాల పైలెట్ ప్రాజెక్టులు అమల్లోకి రానున్నాయి. ఇప్పటికే కలెక్టరేట్ వద్ద ఉన్న మెప్మా కార్యాలయం వద్ద కంటైనర్‌లలో చాయ్‌రాస్తా, డీజీ-లక్ష్మి యూనిట్లు ఏర్పాటు చేస్తున్నారు.

☛ మెప్మా పథకాలను సద్వినియోగం చేసుకునేందుకు మహిళలు పెద్ద ఎత్తున ముందుకొస్తున్నారు. జీఎంసీ ఉపాసెల్‌కు దరఖాస్తులు చేస్తున్నారు. ☛ అయితే.. జీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం, ఇతర విభాగాల నుంచి సహకారం సక్రమంగా అందడం లేదు. యూనిట్ల ఏర్పాటుకు స్థలాలను చూపడంలో జాప్యం చేస్తున్నారు.

నగరంలోని డివిజన్‌లు	57
మహిళా సంఘాలు	10,500
సభ్యుల సంఖ్య	1.05 లక్షలు

చాయ్‌రాస్తా

డిజి-లక్ష్మి కౌంటర్

కుటుంబాల ఆర్థిక పురోగతికి అవకాశం..

ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు పాతగుంటూరు అలీనగర్‌కు చెందిన యాసీన్ మహిళా పొదుపు సంఘానికి చెందిన షేక్ ఖాజాబీ ముందుకొచ్చి చాయ్‌రాస్తా ఏర్పాటు చేస్తున్నారు. లబ్ధిదారు వాటాగా రూ.66 వేలు చెల్లించారు. బ్యాంకు రూ.6.60 లక్షల రుణం మంజూరు చేసింది. దీంతో మెప్మా కార్యాలయం వెనుక కంటైనర్‌లో చాయ్ రాస్తా అందుబాటులోకి తెస్తున్నారు. ఏడు రకాల హెల్దీ తేనీటితోపాటు ఆరు రకాల చాయ్, మూడు రకాల కాఫీలు లభిస్తాయి. శీతల పానీయాలతోపాటు అల్పాహారం కూడా ఇక్కడ దొరికేలా చూస్తున్నారు. బ్యాంకు రుణం తీర్చేందుకు ఐదేళ్ల గడువు ఇచ్చారు. ☛ డీజీ-లక్ష్మి కౌంటర్‌లో మీ-సేవలో మాదిరిగా పౌర సేవలను అందించనున్నారు. పైలెట్ ప్రాజెక్ట్ యూనిట్‌ను మెప్మా కార్యాలయం వద్ద ఏర్పాటు చేశారు. ☛ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని కష్టపడితే కుటుంబాల ఆర్థిక వృద్ధి తప్పక సాధించవచ్చని అధికారులు చెబుతున్నారు. ☛ చాయ్‌రాస్తా, డిజి-లక్ష్మి కౌంటర్లను ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న లాంఛనంగా ప్రారంభించనున్నట్లు మెప్మా పీడీ విజయలక్ష్మి తెలిపారు.

మైనార్టీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి

శాసనసభలో ఎమ్మెల్యే నసీర్

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: మైనార్టీల అభ్యున్నతి, ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. శాసనసభలో ఆయన మైనార్టీల సంక్షేమం, న్యాయశాఖ అంశంపై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం బడ్జెట్‌లో మైనార్టీలకు అత్యధికంగా నిధులు కేటాయించినందుకు సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వంలో 78 గురుకులాలకు నిధులు నిలిపేయగా.. ప్రస్తుత బడ్జెట్‌లో రూ.200 కోట్లు కేటాయించారన్నారు. ఉన్నత విద్య అందించేందుకు అబ్దుల్ కలాం విదేశీ విద్య పథకం ద్వారా రూ.20 కోట్లు కేటాయించారని చెప్పారు. గత వైకాపా ప్రభుత్వంలో దీనిని మూలన పడేయడంతో విద్యార్థులు రోడ్డెక్కారన్నారు. జనవికాస్ యోజన పథకాన్ని గత వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం చేయగా.. కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించి 120 పథకాలను అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. ఉర్దూను ద్వితీయ భాషగా గుర్తించడంతో పాటు ఉర్దూ ఘర్‌లు, షాదిఖానాలకు నిధులు కేటాయించారన్నారు. దూదేకుల అభ్యున్నతికి రూ.50 కోట్లు కేటాయించారని ఎమ్మెల్యే నసీర్ వివరించారు.

అసెంబ్లీ సమావేశాలు వీక్షించిన ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినులు

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినులకు అరుదైన అవకాశం లభించింది. సోమవారం శాసనసభ సమావేశాలు ప్రత్యక్షంగా తిలకించారు. సభ కార్యకలాపాలు వీక్షించడం ద్వారా విద్యార్థులు ప్రజాస్వామ్య పరిపాలన విధానాల పట్ల అవగాహన కలుగుతుందని శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ అవకాశం కల్పించారు. కార్యక్రమంలో కళాశాల రాజనీతిశాస్త్ర విభాగాధిపతి బి.లలిత్‌బాబు, అర్థశాస్త్ర విభాగాధిపతి కోటేశ్వరరావు, అధ్యాపకులు మల్లికార్జున్, చరిత్ర అధ్యాపకులు అనురాధ, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ఎం.సంతోష్‌కుమారి పాల్గొన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ వీఆర్.జ్యోత్స్నకుమారి విద్యార్థినులకు ఈ అవకాశం కల్పించినందుకు శాసనసభ స్పీకర్‌కు, కళాశాల విద్యా కమిషనర్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్థినులతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు

నిర్ణీత సమయంలోగా ఫిర్యాదుల పరిష్కారం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రజల ఫిర్యాదులు, అర్జీల పరిష్కారంపై ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మేయర్ కోవెలమూడి రవీంద్ర సూచించారు. సోమవారం జీఎంసీ కౌన్సిల్ హాల్‌లో కమిషనర్ మయూర్ అశోక్‌తో కలిసి ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా 56 ఫిర్యాదులందాయి. వీటిని ఆయా విభాగాలకు పంపించి.. నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలని ఆదేశించారు. కమిషనర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌తోపాటు ఇతర మార్గాల ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధిత అధికారి బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతి అర్జీకి శాశ్వత పరిష్కారం చూపాలని, చేయకుంటే వివరాలతో సంబంధిత ఫిర్యాదికి తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డీసీలు సీహెచ్ శ్రీనివాస్, జి.సాంబశివరావు, సీపీ రాంబాబు, ఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాఫిర్యాదులు స్వీకరిస్తున్న మేయర్ కోవెలమూడి రవీంద్ర, చిత్రంలో కమిషనర్ మయూర్ అశోక్

కిక్కిరిసిన పీజీఆర్ఎస్ విభాగం

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: గత మూడు వారాలుగా పీజీఆర్ఎస్ రద్దవడంతో సోమవారం పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ఫిర్యాదుల విభాగం కిక్కిరిసిపోయింది. మొత్తం రెండు వందల ఫిర్యాదులు నమోదయ్యాయి. డీఎస్పీలు మధుసూదనరావు, అజీజ్, శ్రీనివాసరావు, సీఐ బిలాలుద్దీన్ ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

☛ బొంగరాలబీడుకు చెందిన కిరణ్ అదే ప్రాంతానికి చెందిన యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఇరువురి కుటుంబ సభ్యుల నుంచి రక్షణ కల్పించాలని ఫిర్యాదు అందజేశారు.

ఫిర్యాదులు పరిశీలిస్తున్న డీఎస్పీలు మధుసూదనరావు, అజీజ్, శ్రీనివాసరావు

వడ్డీ వ్యాపారులు వేధిస్తున్నారు

ఆర్టీసీ డ్రైవర్‌గా పని చేస్తున్న నా భర్త శ్రీనివాసరావు ఇల్లు కొనుగోలు సమయంలో కొంతమంది వద్ద వడ్డీకి రూ.30 లక్షల వరకు రుణం తీసుకున్నారు. వడ్డీ చెల్లిస్తూ వచ్చారు. అయినా.. రుణదాతలు అధిక వడ్డీలు విధించి కట్టాలని ఒత్తిడి తెస్తున్నారు. వారి వేధింపులు తట్టుకోలేక నా భర్త జనవరి 26న ఆత్మహత్యే శరణ్యమంటూ లేఖ రాసి వెళ్లిపోయారు. వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకుని, నా భర్త ఆచూకీ కనిపెట్టాలని కోరా.

- రాజ్యలక్ష్మి, పొన్నూరు

తప్పుడు ఫిర్యాదుతో ఇబ్బందిపెడుతున్నారు

ఓ కానిస్టేబుల్ తాను చేసిన అప్పులకు నన్ను బాధ్యుడిని చేస్తూ నాపై పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేశారు. నన్ను ఇబ్బంది పెడుతున్నారు.

- రాజ, సిరిపురం

ఏబీసీ కేంద్ర నిర్మాణం వేగవంతం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో వీధి కుక్కల సంతాన నిరోధక శస్త్రచికిత్స (ఏబీసీ) కేంద్రం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కమిషనర్ మయూర్ అశోక్ ఆదేశించారు. సోమవారం పొన్నూరురోడ్డులోని ఏబీసీ కేంద్రం నిర్మాణ పనులు, సుద్దపల్లిడొంకలోని మురుగునీటి పంపింగ్ స్టేషన్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనుల్లో జాప్యం జరగడానికి వీల్లేదన్నారు. శస్త్రచికిత్సలు, టీకాలు వేసేందుకు సంబంధిత ఏజెన్సీకి వర్క్ ఆర్డర్ ఇచ్చినట్టు చెప్పారు. వైద్యులు, సిబ్బందికి ప్రత్యేక విశ్రాంతి గదుల నిర్మాణం చేపట్టాలన్నారు. ఫిర్యాదులు వస్తున్న ప్రాంతాల్లో వెటర్నరీ అసిసెంట్ సర్జన్ పరిశీలించాలన్నారు. ఎస్ఎస్‌ల వారీగా వీధికుక్కలకు ఫీడింగ్ జోన్ల ఏర్పాటు కోసం స్థలాలపై వివరాలు తీసుకోవాలని చెప్పారు. పొన్నూరురోడ్డులోని జీఎంసీ స్థలాలపై సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఏసీపీని ఆదేశించారు. సుద్దపల్లిడొంకలోని మురుగునీటి పంపింగ్ కేంద్రం, సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంటును పరిశీలించి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చేలా పనులు చేపట్టాలన్నారు. పర్యటనలో ఎస్ఈ వెంకటేశ్వరరావు, డీసీపీ సూరజ్‌కుమార్, ఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మీనారాయణ, ఈఈ సుందరరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు ఆదేశాలిస్తున్న కమిషనర్ మయూర్ అశోక్

వాకింగ్ ట్రాక్ నిర్మాణం పూర్తి చేయండి

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: వల్లూరివారితోటలోని వెల్ఫేర్ సెంటర్ స్థలాన్ని కార్మికశాఖ కమిషనర్ శేషగిరిరావు పరిశీలించారు. ఆ స్థలాన్ని నగరపాలక సంస్థకు బదిలీ చేయాలని సూచించడం హర్షణీయమని సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. త్వరితగతిన పనులు ప్రారంభించి వాకింగ్ ట్రాక్ నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

వీధి శునకాల సమస్య పరిష్కరించండి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో వీధికుక్కల సమస్య పరిష్కరించాలని కోరుతూ 19, 20 డివిజన్లకు చెందిన కూటమి నాయకులు కమిషనర్ మయూర్ అశోక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇటీవల బాలుడిపై వీధి కుక్క దాడి అనంతరం ఎమ్మెల్యే గల్లా మాధవి వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో వెంటనే స్పందించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ డ్రైవ్

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో వీధికుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని, త్వరలోనే ఏబీసీ కేంద్రం అందుబాటులోకి వస్తుందని కమిషనర్ మయూర్ అశోక్ చెప్పారు. సోమవారం ఆయన ఆదేశాల మేరకు వెటర్నరీ సర్జన్ డాక్టర్ నాగేశ్వరరావు నేతృత్వంలో నల్లచెరువు, ఆర్.అగ్రహారం ప్రాంతాల్లో 18 వీధికుక్కలను పట్టుకుని టీకాలు ఇచ్చారు. ఎక్కడైనా వీధికుక్కల సమస్యలుంటే జీఎంసీ కాల్‌సెంటర్ 0863-2345103 నంబరుకు తెలియజేయాలన్నారు.

ఆర్.అగ్రహారంలో వీధికుక్కను పట్టుకున్న సిబ్బంది

వైద్యులకు పదోన్నతులు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: జీఎంసీలో అసోసియేట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న పలువురు వైద్యులకు పదోన్నతి కల్పిస్తూ వైద్యారోగ్య శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. పదోన్నతుల అనంతరం గుంటూరు వైద్య కళాశాల బయోకెమిస్ట్రీ విభాగంలో పనిచేస్తున్న డాక్టర్ కె. మరియకుమారిని విజయవాడలోని ఎస్ఎంసీ కళాశాలకు బదిలీ చేశారు. మైక్రో బయాలజీ విభాగంలో పనిచేస్తున్న డాక్టర్ బీవీ శివమ్మను ఇక్కడే కొనసాగాలని ఆదేశించారు. ఓబీజీలో పనిచేస్తున్న డాక్టర్ సునీతను కాకినాడ జీజీహెచ్‌కు, డాక్టర్ సాధనను తిరుపతి ఎస్వీఎంసీకి, డాక్టర్ స్వరూపరాణిని విజయవాడ ఎస్ఎంసీకు, రేడియేషన్ అంకాలజీ నుంచి డాక్టర్ సతీష్‌కుమార్‌ను ఒంగోలు జీఎంసీకి బదిలీ చేశారు. డాక్టర్ కేఎన్ మాధవిని ఇక్కడే కొనసాగిస్తున్నారు.

బార్బర్ దుకాణాలకు ఉచిత విద్యుత్తు ఇవ్వరా?

పట్నంబజారు, న్యూస్‌టుడే: నాయీ బ్రాహ్మణ బార్బర్ దుకాణాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు జీవో అమల్లో విద్యుత్తుశాఖ అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని ఏపీ నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ నరసింహారావు అన్నారు. నాజ్ సెంటర్‌లోని కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలకు రూ.60 వేలు, పట్టణ ప్రాంతాలకు రూ.75 వేల చొప్పున ఆదాయ ధ్రువీకరణ పత్రం ఉంటేనే బార్బర్ దుకాణాలకు ఉచిత విద్యుత్తు ఇస్తామని అధికారులు సాకులు చెబుతున్నారన్నారు. తహసీల్దారు కార్యాలయాల్లో ఆదాయ ధ్రువీకరణ పత్రం రూ.1.20 లక్షలకు దిగువన ఇవ్వడం సాధ్యం కాదంటున్నారని తెలిపారు. అధికారులు స్పందించి ఆదాయ ధ్రువీకరణపత్రంతో సంబంధం లేకుండా కుల ధ్రువీకరణపత్రం, లేబర్ లైసెన్సు ఆధారంగా పథకాన్ని అమలు చేయాలని కోరారు. సమావేశంలో కోడూరు అంకమ్మరావు, తమ్ముడు శ్రీను, తిరువల్లూరు హరినాథ్, అద్దంకి రవి తదితరులు పాల్గొన్నారు.

1 నుంచి ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు

పట్నంబజారు, న్యూస్‌టుడే: నందివెలుగురోడ్డు వస్త్రనగర్‌లోని పద్మావతి, గోదాదేవి సమేతా కామ్యసిద్ధి వేంకటాచల స్వామి దేవస్థానంలో మార్చి 1 నుంచి 5 వరకు ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధ్యక్షుడు బూసిరెడ్డి మల్లేశ్వరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలయ కార్యదర్శి మండవ వెంకట శేషగిరిరావు, కోశాధికారి మద్దినేని నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కూరపాటి వెంకట నరసింహారావు, ఉప కార్యదర్శి చేబ్రోలు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాల్ని తొలగించరూ?

వినోభనగర్‌లోని మెయిన్ డ్రెయిన్‌లో వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో మురుగునీటి ప్రవాహం నిలిచిపోతోంది. దోమల బెడద ఎక్కువై ఇబ్బందులు పడుతున్నామని ప్రాంతవాసులు వాపోతున్నారు. - న్యూస్‌టుడే, పట్నంబజారు

భౌభౌలతో తప్పని ఇబ్బందులు

ఆనందపేట పరిసర ప్రాంతాల్లో వీధికుక్కలతో ఇబ్బందులు పడుతున్నామని ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై సంచరిస్తూ దాడి చేసి గాయపరుస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. - న్యూస్‌టుడే, పట్నంబజారు

తాగునీటి వృథాను అరికట్టండి

కాకుమానువారితోట అమ్మవారి ఆలయం ఎదురుగా తాగునీటి పైపునకు లీకులు పడడంతో రోడ్డుపై నీరు వృథాగా పోతోంది. రెండు వారాలుగా ఇదే పరిస్థితి. -న్యూస్‌టుడే, నెహ్రూనగర్

శ్మశానవాటిక కలప వంటకు వినియోగించిన హోటల్ సీజ్..

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ముస్లిం శ్మశాన వాటికలో కలపను పొన్నూరురోడ్డులోని రాయల్‌ఫుడ్ వే బిర్యానీ సెంటర్‌లో వంటకు వినియోగించినందున సదరు హోటల్‌ను జీఎంసీ ప్రజారోగ్య విభాగం అధికారులు సీజ్ చేశారు. కమిషనర్ మయూర్ అశోక్ ఆగ్రహం వ్యక్తంచేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో ప్రజారోగ్య అధికారులు హోటల్‌కు వెళ్లి పరిశీలించారు. శ్మశానవాటిక కట్టెలను వినియోగించినట్లు తేల్చారు. వాటిని విద్యుత్తు ప్లాంటుకు తరలించకుండా హోటల్‌కు చేరవేసిన డ్రైవర్‌ను విధుల నుంచి తొలగించారు. హోటల్‌కు డీఅండ్‌వో ట్రేడ్ లైసెన్స్ లేకపోవడంపై కమిషనర్ ప్రజారోగ్య అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రతి మంగళవారం ప్రతి డివిజన్‌లో ట్రేడ్ లైసెన్స్‌లపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. తాను ఆకస్మికంగా తనిఖీ చేస్తామని హెచ్చరించారు.

హోటల్‌ను సీజ్ చేస్తున్న సిబ్బంది

అనధికార హోల్‌సేల్ మార్కెట్ ఖాళీ చేయాల్సిందే

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగర శివారు బైపాస్‌రోడ్డులో జీఎంసీ నుంచి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌ను నిలిపేసి ఆ స్థలం ఖాళీ చేయాలని కమిషనర్ మయూర్ అశోక్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నెలాఖరులోగా ఖాళీ చేయాలని అధికారులు నోటీసులిచ్చారు.

రూ. 3.31 లక్షల సిగరెట్ల జప్తు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: అనుమతులు లేని సిగరెట్లను అక్రమంగా నిల్వ చేసిన ఇంటిపై సోమవారం విజిలెన్స్ ఎస్పీ సూర్యశ్రావణ్‌కుమార్ ఆదేశాలతో గుంటూరు అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. సత్తెనపల్లిలో వడ్డవల్లి ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో నోముల కోటేశ్వరరావు ఇంట్లో బిల్లులు లేకుండా నిల్వ చేసిన రూ.3.31 లక్షల విలువైన సిగరెట్లను జప్తు చేశారు. కోటేశ్వరరావుతోపాటు అతనికి సిగరెట్లు సరఫరా చేసిన సత్తెనపల్లికి చెందిన సుబ్బారావు గుప్తాలపై పోలీసుస్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. తనిఖీల్లో విజిలెన్స్ సీఐ చంద్రశేఖర్, అసిస్టెంట్ జియాలజిస్టు అనిల్‌బాబు, ఎస్సై అమీర్ పాల్గొన్నారు.

వస్త్రనగర్‌లో 11 మంది జూదరుల అరెస్టు

పట్నంబజారు, న్యూస్‌టుడే: వస్త్రనగర్‌లోని ఓ ఇంట్లో జూదం ఆడుతున్న 11 మంది యువకుల్ని సోమవారం పాతగుంటూరు పోలీసులు అరెస్టు చేశారు. కన్నా, గోపీ అనే యువకులు జూదం నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈమేరకు పోలీసులు అక్కడికి చేరుకొని వారిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 11 సెల్‌ఫోన్లు, రూ.80 వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు.

వైభవంగా అమ్మవారి గ్రామోత్సవం

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: కొత్తపేట శివాలయంలో బాలాత్రిపురసుందరీ దేవి, నందీశ్వరుల విగ్రహాల పునః ప్రతిష్ఠా మహోత్సవాల సందర్భంగా సోమవారం గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. అర్చకులు ఫణికుమార్‌శర్మ, వేణుగోపాల్ బృందం పూజాదికార్యక్రమాలు చేశారు. ఈవో వీరారెడ్డి, ధర్మకర్తలమండలి ఛైర్మన్ శేషతల్పసాయి, సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

నూతన విగ్రహాల ఊరేగింపు

హరిత ఇంధనానికి పడిగాపులు

గుంటూరు నగరంలో సీఎన్‌జీ (కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్) కావాలంటే గంటల తరబడి వేచి ఉండాల్సిందే. ఇటీవల ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాల సంఖ్య నగర పరిధిలో గణనీయంగా పెరిగింది. సీఎన్‌జీతో నడిచే ఆటోలు, ట్రక్కులు, కార్లు, భారీ వాహనాల సుమారు నాలుగు వేలు వరకు ఉంటాయి. కానీ సీఎన్‌జీ ఫిల్లింగ్ బంకులు మాత్రం నాలుగే ఉండడం, సరఫరా పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. తెల్లవారుజామున 4 గంటల నుంచే బంకుల వద్ద వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు ఆటో చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీఎన్‌జీ కొరతను డీఎస్‌వో దృష్టికి తీసుకువెళ్లగా... సమస్య తమ దృష్టికి రాలేదని, విచారించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. - ఈనాడు, అమరావతి

అధికారుల నిర్లక్ష్యంతో కొలిక్కిరాని సమస్య

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: రైల్వే పార్సిల్ కార్యాలయానికి నిత్యం వందల మంది వస్తుంటారు. ఇక్కడి నుంచి చేపలు, ద్విచక్రవాహనాలు, ఇతర వస్తువులు పలు ప్రాంతాలకు పార్సిల్ రూపంలో వెళుతుంటాయి. ఈ రోడ్డులోకి రావాలంటే ప్రయాణికులు, ప్రజలు ముక్కు మూసుకోవాల్సిందే. ఏడాదిగా మురుగు సమస్య ప్రజలను వెంటాడుతోంది. సైడు కాలవలు సక్రమంగా లేక పార్సిల్ కార్యాలయం ఎదుట మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. దీనికితోడు పారిశుద్ధ్యం అధ్వాన్నంగా ఉండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. పక్కనే రైల్వే స్టేషన్‌కు సంబంధించి పార్కింగ్ స్టాండ్ వద్ద వదిలేసిన ద్విచక్రవాహనాలను తీసుకొచ్చి గుత్తేదారుడు రోడ్డుపై పడేస్తున్నాడు.

కార్యాలయం సమీపంలో నిలిచిన మురుగు

ట్రాఫిక్ జామ్‌తో వాహనదారుల అవస్థలు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ కావడంతో సోమవారం వాహనచోదకులు అవస్థలు పడ్డారు. శ్రీనగర్ నుంచి బొంగరాలబీడు మీదుగా మూడు వంతెనల మార్గంలో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. శనక్కాయల ఫ్యాక్టరీ కూడలి నుంచి కొత్తపేటవైపు, రైలుపేట నుంచి మూడు వంతెనలకు వెళ్లే రహదారి, నెహ్రూనగర్ ప్రాంతాల్లో ట్రాఫిక్ నిలిచిపోవడంతో ఇబ్బందిగా మారిందని వాహనచోదకులు వాపోయారు. డొంకరోడ్డు వద్ద భారీ వాహనం నిలిచిపోవడంతో అరండల్‌పేట, కాకుమానువారితోట, డొంకరోడ్డు వైపు వాహనాలు అర కిలోమీటర్ వరకు బారులు తీరాయి. సమాచారం తెలుసుకున్న తూర్పు ట్రాఫిక్ పోలీసు సిబ్బంది మూడు వంతెనల వద్దకు చేరుకొని వాహనాలను క్రమబద్ధీకరించడంతో సమస్య తీరింది.

బారులుతీరిన వాహనాలు

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వండి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలు రమణ డిమాండ్ చేశారు. సోమవారం అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరావు, శివలీల, సంధ్య, విజయకుమారి, నాగమణి, చిన్న వెంకాయమ్మ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న రమణ, శ్రీనివాసరావు, శివలీల, సంధ్య, విజయకుమారి

25న చలో విజయవాడ విజయవంతం చేయండి

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25న చలో విజయవాడ ధర్నాను విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) అధ్యక్షుడు పెదబాబు పిలుపునిచ్చారు. సోమవారం కంకరగుంట ఎస్టీయూ భవన్‌లో సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాజీ, శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పెదబాబు

గాడ్గే బాబా ఆదర్శనీయులు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, సంఘ సంస్కర్త సంత్ గాడ్గే బాబా ఆదర్శనీయులని ఏపీ రజక జనసేవా సంఘ రాష్ట్ర కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు, బహుజన పొలిటికల్ కేంద్ర కో ఆర్డినేటర్ సాధు మాల్యాద్రి అన్నారు. సోమవారం గుంటూరులోని కార్యాలయంలో గాడ్గే బాబా జయంతి కార్యక్రమం నిర్వహించారు. నాయకులు సంజీవరావు, వీరాస్వామి, సురేష్, సాంబయ్య, మురళీకృష్ణ, రమాదేవి, వెంకటేశ్వరరావు, సుజాత పాల్గొన్నారు.

చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జూపూడి శ్రీనివాసరావు, సాధు మాల్యాద్రి, సంజీవరావు, వీరాస్వామి, సురేష్

(c) eenadu

గుంటూరు పశ్చిమ

బీసీ భవన నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: గుంటూరు పశ్చిమలో బీసీ భవన నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించాలని ఎమ్మెల్యే గళ్లా మాధవి కోరారు. శాసనసభలో ఆమె బీసీ సంక్షేమంపై మాట్లాడారు. పశ్చిమ నియోజకవర్గంలో బీసీలు అధికంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన బీసీ భవన నిర్మాణానికి ఈ బడ్జెట్‌లో నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరారు. బీసీల సంక్షేమానికి రూ.51,021 కోట్లు కేటాయించడం కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు. వెనుకబడిన వర్గాల ఆర్థిక, సామాజిక పురోగతికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఆదరణ 3.0 కింద రూ.1000 కోట్లు, ఉచిత విద్యుత్తుకు రూ.600 కోట్లు, బీసీ వసతిగృహాల పురోగతికి రూ.300 కోట్లు, ఎన్టీఆర్ విదేశీ విద్య పథకం కింద అధికంగా నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు. బీసీలపై జరుగుతున్న దాడుల్ని అరికట్టేందుకు రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ బీసీ రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు.

ధర వరలు

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 13, వంగ 24, బెండ 23, పచ్చిమిర్చి 42, కాకర 42, బీర 36, క్యాలిఫ్లవర్ 26, క్యాబేజి 18, క్యారెట్ 26, దొండ 35, బంగాళదుంప 20, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుళ్లు 25, దోస 30, సొర 15, పొట్లకాయ 25, అరటికాయ 10, పెద్ద చిక్కుళ్లు 45, చామదుంప 24, బీట్‌రూట్ 23, మునగ 15, కీరదోసకాయ 40, బీన్స్ 55, క్యాప్సికం 59, కొత్తిమీర 20, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 55, అల్లం 75, వెల్లుల్లి 155. -న్యూస్‌టుడే, పట్టాభిపురం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80086 22566, 97042 53525, 80085 74897

వ్యర్థాల తొలగింపు: కంకరగుంట వంతెన కింద చెత్తతో కూడిన వ్యర్థాలు పేరుకుపోవడంతో దోమల బెడద ఎక్కువైంది. సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా జీఎంసీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన వెంటనే స్పందించి పారిశుద్ధ్య సిబ్బందిని పంపి వ్యర్థాలు తొలగించేలా చర్యలు తీసుకున్నారు.

కాలువలో పూడికతీత: అశోక్‌నగర్ 2వలైన్ ప్రాంతంలో రహదారి పక్కనున్న కాలువలో మురుగు ముందుకు కదలడంలేదు. దీంతో దుర్వాసన, దోమల వల్ల ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా జీఎంసీ శానిటరీ సూపర్‌వైజర్ ఎన్‌వీఎస్ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లాం. ఆయన స్పందించి సిబ్బందితో కాలువలోని మురుగు ముందుకు కదిలేలా పూడికతీతకు చర్యలు తీసుకున్నారు. - న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం

25న చలో విజయవాడ విజయవంతం చేయండి

గుంటూరు విద్య: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25న చలో విజయవాడ ధర్నాను విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) అధ్యక్షుడు పెదబాబు పిలుపునిచ్చారు. సోమవారం కంకరగుంట ఎస్టీయూ భవన్‌లో సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాజీ, శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో పతకాల వేట..

రాష్ట్ర స్థాయి పోటీల్లో నగర విద్యార్థుల ప్రతిభ

న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం (గుంటూరు)

వారంతా పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్నారు. క్రీడల్లోనూ రాణిస్తే ప్రభుత్వ కొలువులు సాధించవచ్చనే లక్ష్యంతో పవర్ లిఫ్టింగ్‌ను ఎంచుకుని కోచ్ కమరుద్దీన్ వద్ద తర్ఫీదు పొందుతున్నారు. ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు అమరావతి పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో కర్నూలు డీఎస్ఏ ఔట్‌డోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటారు. పతకాలు సాధించిన నగర క్రీడాకారుల గురించి తెలుసుకుందాం..

దేశానికి ప్రాతినిధ్యం వహించాలని..

- కె.సత్యరామరాజు, నల్లచెరువు

మాది నల్లచెరువు. కిట్స్ అక్షర కళాశాలలో డిప్లొమా చదువుతున్నా. తండ్రి రాజశ్రీధర్ కాటన్ వ్యాపారం, తల్లి దేవిక గృహిణి. ఏడాది నుంచి తర్ఫీదు పొందుతున్నా. ఈ నెల 13న కర్నూలులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో (జూనియర్స్) 53 కిలోల విభాగంలో డెడ్‌లిఫ్ట్‌లో బంగారు పతకం సాధించా. మొదటి ప్రయత్నంలోనే పతకం గెలుపొందా. జాతీయ స్థాయి పోటీల్లో రాణిస్తూ.. దేశానికి ప్రాతినిధ్యం వహించడమే లక్ష్యం.

ఒలింపిక్ పతకమే లక్ష్యం..

మాది ఏటీ అగ్రహారం. ఎస్‌కేబీఎం ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నా. ప్రధానోపాధ్యాయుడు ఖాజావలి, వ్యాయామ ఉపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్ ప్రోత్సాహంతో కోచ్ కమరుద్దీన్ దగ్గర మూడు నెలల నుంచి పవర్ లిఫ్టింగ్‌లో తర్ఫీదు పొందుతున్నా. కర్నూలులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో (సబ్ జూనియర్స్) 74 కిలోల విభాగంలో డెడ్ లిఫ్ట్‌లో బంగారు పతకం సాధించా. ఒలింపిక్స్‌లో పతకం సాధించాలనేదే లక్ష్యం. - పి.వినోద్‌కుమార్, ఏటీ అగ్రహారం

అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటతా..

మాది అలీనగర్. మాతృశ్రీ కళాశాలలో ఎంపీసీ చదువుతున్నా. తండ్రి పఠాన్ ఉస్మాన్‌ఖాన్ చిన్నప్పుడు చనిపోవడంతో తల్లి పఠాన్ ముంతాజ్‌ఖాన్ వస్త్ర దుకాణంలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. రెండేళ్ల నుంచి పవర్‌లిఫ్టింగ్ నేర్చుకుంటున్నా. దాత, విశ్రాంత ఆర్మీ కుంచల రాగుర్ సాయంతో కర్నూలులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో (సబ్ జూనియర్స్) 53 కిలోల విభాగంలో పవర్‌లిఫ్టింగ్‌లో రజతం సాధించా. అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించడమే లక్ష్యం. - పఠాన్ రెహాన్‌ఖాన్, అలీనగర్

వైద్యులకు పదోన్నతులు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: జీఎంసీలో అసోసియేట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న పలువురు వైద్యులకు పదోన్నతి కల్పిస్తూ వైద్యారోగ్య శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. పదోన్నతుల అనంతరం గుంటూరు వైద్య కళాశాల బయోకెమిస్ట్రీ విభాగంలో పనిచేస్తున్న డాక్టర్ కె. మరియకుమారిని విజయవాడలోని ఎస్ఎంసీ కళాశాలకు బదిలీ చేశారు. మైక్రో బయాలజీ విభాగంలో పనిచేస్తున్న డాక్టర్ బీవీ శివమ్మను ఇక్కడే కొనసాగాలని ఆదేశించారు. ఓబీజీలో పనిచేస్తున్న డాక్టర్ సునీతను కాకినాడ జీజీహెచ్‌కు, డాక్టర్ సాధనను తిరుపతి ఎస్వీఎంసీకి, డాక్టర్ స్వరూపరాణిని విజయవాడ ఎస్ఎంసీకు, రేడియేషన్ అంకాలజీ నుంచి డాక్టర్ సతీష్‌కుమార్‌ను ఒంగోలు జీఎంసీకి బదిలీ చేశారు. డాక్టర్ కేఎన్ మాధవిని ఇక్కడే కొనసాగిస్తున్నారు.

ప్రాంగణ ఎంపికల్లో సత్తా

గుంటూరురూరల్, న్యూస్‌టుడే: ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో 'యూ వరల్డ్' సంస్థ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో కళాశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు ప్రిన్సిపల్ కొల్లా శ్రీనివాస్ తెలిపారు. సోమవారం విద్యార్థులను యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు అభినందించారు.

సివిల్ సర్వీసెస్ దైనందిని ఆవిష్కరణ

ఏపీ సివిల్ సర్వీసెస్ అధికారుల సంఘం నూతన సంవత్సర దైనందినిని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా సోమవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఖాజావలి, గుంటూరు ఆర్డీవో కె.శ్రీనివాసరావు, డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీకుమారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, కలెక్టరేట్

గాడ్గే బాబా ఆదర్శనీయులు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, సంఘ సంస్కర్త సంత్ గాడ్గే బాబా ఆదర్శనీయులని ఏపీ రజక జనసేవా సంఘ రాష్ట్ర కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు, బహుజన పొలిటికల్ కేంద్ర కో ఆర్డినేటర్ సాధు మాల్యాద్రి అన్నారు. సోమవారం గుంటూరులోని కార్యాలయంలో గాడ్గే బాబా జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు గాడ్గే బాబా సేవలను కొనియాడారు. నాయకులు సంజీవరావు, వీరాస్వామి, సురేష్, సాంబయ్య, మురళీకృష్ణ, రమాదేవి, వెంకటేశ్వరరావు, సుజాత పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఇంద్రజాల ప్రదర్శన

ఆర్‌ఎల్ ప్రసాద్ మాటల బొమ్మ ప్రదర్శన

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై ఏపీ మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ పి.సి.సర్కార్ జయంత్యుత్సవాలు సోమవారం రాత్రి జరిగాయి. గుంటూరు ప్రాంతానికి చెందిన 9 మంది ఇంద్రజాలికులు ప్రదర్శనలు ఇచ్చారు. బాబు నాయుడు, డాక్టర్ రామకుమార్, వి.ఆర్.వాగోలు, నాగేంద్రప్రసాద్, రాంబాబు, డాక్టర్ ఆర్.ఎల్.ప్రసాద్ తదితరులు చేసిన ఇంద్రజాల ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇందులో బాల ఇంద్రజాలికులు బేబి శ్రీవల్లి, మాస్టర్ ధనుష్ ప్రదర్శనలు అందరినీ అబ్బురపర్చాయి. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో సంఘ కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎల్.ప్రసాద్.. సర్కార్ జీవిత విశేషాలను వివరించారు.

వైభవంగా గౌరీశంకరస్వామి కల్యాణం

లక్ష బిల్వార్చన చేస్తూ..

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్థానిక మారుతినగర్‌లోని శ్రీకంచి కామకోటి పీఠ మారుతీ దేవాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న 40వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం లక్ష్మీగణపతి స్వామి విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకుని లక్ష మోదక యాగం చేశారు. హంస శివానంద భారతీ స్వామి జ్యోతి వెలిగించి కార్యక్రమాలు ప్రారంభించారు. గంగా గౌరీ సమేత గౌరీ శంకరస్వామి కల్యాణం, ఊరేగింపు, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, లక్ష బిల్వార్చన చేశారు. సాయంత్రం పి.నందకుమార్ బృందం భక్తి సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ పాలకమండలి సభ్యులు కొర్రపాటి రామారావు దంపతులు తదితరులు పాల్గొనగా కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

విరబూసిన 'ఆహ్లాదం'

గుంటూరు ఆర్టీసీ బస్టాండ్ నుంచి జాతీయ రహదారి వరకు ఉన్న పలు చోట్ల రహదారి ఇరువైపులా విరబూసిన పూల చెట్లు కొత్త కళను తీసుకొచ్చాయి. టబెబుయా పల్లిడా (కాశ్మీరం) అనే ఈ అలంకరణ వృక్షం ఫిబ్రవరి నుంచి మే నెల వరకు ఆకులన్నీ రాలిపోయి పూర్తిగా పువ్వులతో వికసిస్తుందని, పలు ఔషధ గుణాలు కూడా ఉంటాయని వృక్షశాస్త్ర అధ్యాపకులు రాజనాల వేణుమాధవ్ తెలిపారు. - ఈనాడు అమరావతి.

నాడు శిథిలం.. నేడు పదిలం

గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయం పైభాగం పెచ్చులూడి ప్రమాదకరంగా మారినా గత వైకాపా ప్రభుత్వం కనీస మరమ్మతులు చేయించలేదు. దీంతో సిబ్బంది ఐదేళ్లపాటు బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం జిల్లా పరిషత్ కార్యాలయం, అతిథిగృహాల మరమ్మతులకు రూ.30 లక్షల నిధులు విడుదల చేసింది. దీంతో శిథిలావస్థకు చేరిన భవనానికి మరమ్మతులు చేయించారు. - ఈనాడు అమరావతి

← నాడు ప్రధాన కార్యాలయం పైకప్పు దుస్థితి మరమ్మతుల అనంతరం ఇలా.. →

హరిత ఇంధనానికి పడిగాపులు

గుంటూరు నగరంలో సీఎన్‌జీ (కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్) కావాలంటే గంటల తరబడి వేచి ఉండాల్సిందే. ఇటీవల ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాల సంఖ్య నగర పరిధిలో గణనీయంగా పెరిగింది. సీఎన్‌జీతో నడిచే ఆటోలు, ట్రక్కులు, కార్లు, భారీ వాహనాల సుమారు నాలుగు వేల వరకు ఉంటాయి. కానీ సీఎన్‌జీ ఫిల్లింగ్ బంకులు మాత్రం నాలుగే ఉండడం, సరఫరా పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. తెల్లవారుజామున 4 గంటల నుంచే బంకుల వద్ద వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు ఆటో చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీఎన్‌జీ కొరతను డీఎస్‌వో దృష్టికి తీసుకువెళ్లగా... సమస్య తమ దృష్టికి రాలేదని, విచారించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. - ఈనాడు, అమరావతి

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

పూజా కార్యక్రమంలో భక్తులు

గుంటూరు సాంస్కృతికం: అరండల్‌పేట అష్టలక్ష్మీ సమేత లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం 31వ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రధానార్చకుడు మర్రిపాటి ప్రసాద్ బృందం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైద్య పింఛను అందించి ఆదుకోండమ్మా..!

అర్జీదారుడి సమస్య తెలుసుకుంటున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: అనారోగ్యం, వైకల్యంతో పీజీఆర్ఎస్‌కు వచ్చిన వారి వద్దకు వెళ్లి కలెక్టర్ తమీమ్ అన్సారియా సోమవారం అర్జీలు స్వీకరించారు. గుంటూరు నగరం ఆనందపేటకు చెందిన ఇక్బాల్ సుల్తానా నాలుగేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమయ్యారు. ఆక్సిజన్ నిరంతరం ఉండాల్సిన పరిస్థితి. అనారోగ్యంతో ఉన్న ఆమెను తీసుకుని కుటుంబ సభ్యులు సోమవారం పీజీఆర్ఎస్‌కు వచ్చారు. వైద్య ఖర్చులకు భారంగా ఉందని, వైద్య పింఛను మంజూరు చేయాలని కుటుంబ సభ్యులు కోరారు. దీనిపై కలెక్టర్ స్పందించి మందులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా వైద్య పింఛను కింద మంజూరుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

వీధికుక్కల బెడద నుంచి కాపాడండి

నగరంలో వీధి కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో పీజీఆర్ఎస్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. కుక్కల బెడదతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇటీవల నల్లచెరువులో వీధికుక్కలు దాడి చేశాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇటువంటి సంఘటనలు రోజూ నగరంలో అనేకం జరుగుతున్నాయని నగర సమితి కార్యదర్శి అరుణకుమార్ తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశానుసారం సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నగర సమితి సభ్యులు ఎన్.చిన్న, జె.చైతన్య తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు, ఇళ్ల స్థలాల సమస్యలు పరిష్కరించరూ..

వృద్ధాప్య, వితంతు పింఛన్లు మంజూరు చేయాలని, అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు అందించాలని భాజపా జనతా వారధి ఆధ్వర్యంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. గత ప్రభుత్వ హయాంలో హిందూ దేవాలయాలపై దాడులు, దేవుళ్ల విగ్రహాల తలలను ధ్వంసం చేసిన ఘటనలపై విచారణ జరపాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేసు సత్యనారాయణ, జనతా వారధి కోకన్వీనర్లు కె.మేరీసరోజిని, షేక్ సాంబశివరావు, మార్తా నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఏబీసీ కేంద్ర నిర్మాణం వేగవంతం

అధికారులకు ఆదేశాలిస్తున్న కమిషనర్ మయూర్ అశోక్

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో వీధికుక్కల సంతాన నిరోధక శస్త్రచికిత్స (ఏబీసీ) కేంద్రం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కమిషనర్ మయూర్ అశోక్ ఆదేశించారు. సోమవారం పొన్నూరురోడ్డులోని ఏబీసీ కేంద్రం నిర్మాణ పనులు, సుద్దపల్లిడొంకలోని మురుగునీటి పంపింగ్ స్టేషన్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనుల్లో జాప్యం జరగడానికి వీల్లేదన్నారు. శస్త్రచికిత్సలు, టీకాలు వేసేందుకు సంబంధిత ఏజెన్సీకి వర్క్ ఆర్డర్ ఇచ్చినట్టు చెప్పారు. వైద్యులు, సిబ్బందికి ప్రత్యేక విశ్రాంతి గదుల నిర్మాణం చేపట్టాలన్నారు. ఫిర్యాదులు వస్తున్న ప్రాంతాల్లో వెటర్నరీ అసిసెంట్ సర్జన్ పరిశీలించాలన్నారు. ఎస్ఎస్‌ల వారీగా వీధికుక్కలకు ఫీడింగ్ జోన్ల ఏర్పాటు కోసం స్థలాలపై వివరాలు తీసుకోవాలని చెప్పారు. పొన్నూరురోడ్డులోని జీఎంసీ స్థలాలపై సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఏసీపీని ఆదేశించారు. సుద్దపల్లిడొంకలోని మురుగునీటి పంపింగ్ కేంద్రం, సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంటును పరిశీలించి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చేలా పనులు చేపట్టాలన్నారు. పర్యటనలో ఎస్ఈ వెంకటేశ్వరరావు, డీసీపీ సూరజ్‌కుమార్, ఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మీనారాయణ, ఈఈ సుందర్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత సమయంలోగా ఫిర్యాదుల పరిష్కారం

ప్రజాఫిర్యాదులు స్వీకరిస్తున్న మేయర్ కోవెలమూడి రవీంద్ర, చిత్రంలో కమిషనర్ మయూర్ అశోక్

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రజల ఫిర్యాదులు, అర్జీల పరిష్కారంపై ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మేయర్ కోవెలమూడి రవీంద్ర సూచించారు. సోమవారం జీఎంసీ కౌన్సిల్ హాల్‌లో కమిషనర్ మయూర్ అశోక్‌తో కలిసి ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా 56 ఫిర్యాదులందాయి. వీటిని ఆయా విభాగాలకు పంపించి.. నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలని ఆదేశించారు. కమిషనర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌తోపాటు ఇతర మార్గాల ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధిత అధికారి బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతి అర్జీకి శాశ్వత పరిష్కారం చూపాలని, చేయకుంటే వివరాలతో సంబంధిత ఫిర్యాదికి తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డీసీలు సీహెచ్ శ్రీనివాస్, జి.సాంబశివరావు, సీపీ రాంబాబు, ఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ సమావేశాలు వీక్షించిన విద్యార్థినులు

విద్యార్థినులతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినులకు అరుదైన అవకాశం లభించింది. సోమవారం శాసనసభ సమావేశాలు ప్రత్యక్షంగా తిలకించారు. సభ కార్యకలాపాలు వీక్షించడం ద్వారా విద్యార్థులు ప్రజాస్వామ్య పరిపాలన విధానాల పట్ల అవగాహన కలుగుతుందని శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ అవకాశం కల్పించారు. కార్యక్రమంలో కళాశాల రాజనీతి శాస్త్ర విభాగాధిపతి బి.లలిత్‌బాబు, అర్థశాస్త్ర విభాగాధిపతి కోటేశ్వరరావు, అధ్యాపకులు మల్లికార్జున్, చరిత్ర అధ్యాపకులు అనురాధ, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ఎం.సంతోష్‌కుమారి పాల్గొన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ వీఆర్.జ్యోత్స్నకుమారి విద్యార్థినులకు ఈ అవకాశం కల్పించినందుకు శాసనసభ స్పీకర్‌కు, కళాశాల విద్యా కమిషనర్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

బార్బర్ దుకాణాలకు ఉచిత విద్యుత్తు ఇవ్వరా?

పట్నంబజారు, న్యూస్‌టుడే: నాయీ బ్రాహ్మణ బార్బర్ దుకాణాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు జీవో అమల్లో విద్యుత్తుశాఖ అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని ఏపీ నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ నరసింహారావు అన్నారు. నాజ్ సెంటర్‌లోని కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలకు రూ.60 వేలు, పట్టణ ప్రాంతాలకు రూ.75 వేల చొప్పున ఆదాయ ధ్రువీకరణ పత్రం ఉంటేనే బార్బర్ దుకాణాలకు ఉచిత విద్యుత్తు ఇస్తామని అధికారులు సాకులు చెబుతున్నారన్నారు. తహసీల్దారు కార్యాలయాల్లో ఆదాయ ధ్రువీకరణపత్రం రూ.1.20 లక్షలకు దిగువన ఇవ్వడం సాధ్యం కాదంటున్నారని తెలిపారు. అధికారులు స్పందించి ఆదాయ ధ్రువీకరణపత్రంతో సంబంధం లేకుండా కుల ధ్రువీకరణపత్రం, లేబర్ లైసెన్సు ఆధారంగా పథకాన్ని అమలు చేయాలని కోరారు. సమావేశంలో కోడూరు అంకమ్మరావు, తమ్ముడు శ్రీను, తిరువల్లూరు హరినాథ్, అద్దంకి రవి తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వండి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలు రమణ డిమాండ్ చేశారు. సోమవారం అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

అనధికార హోల్‌సేల్ మార్కెట్ ఖాళీ చేయాల్సిందే

నగరపాలక సంస్థ: నగర శివారు బైపాస్‌రోడ్డులో జీఎంసీ నుంచి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌ను నిలిపేసి ఆ స్థలం ఈ నెలాఖరులోగా ఖాళీ చేయాలని కమిషనర్ మయూర్ అశోక్ ఆదేశాలు జారీ చేశారు.

రూ. 3.31 లక్షల విలువైన సిగరెట్ల జప్తు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: అనుమతులు లేని సిగరెట్లను అక్రమంగా నిల్వ చేసిన ఇంటిపై సోమవారం విజిలెన్స్ ఎస్పీ సూర్యశ్రావణ్‌కుమార్ ఆదేశాలతో గుంటూరు అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. సత్తెనపల్లిలో వడ్డవల్లి ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో నోముల కోటేశ్వరరావు ఇంట్లో బిల్లులు లేకుండా నిల్వ చేసిన రూ.3.31 లక్షల విలువైన సిగరెట్లను జప్తు చేశారు. కోటేశ్వరరావుతోపాటు అతనికి సిగరెట్లు సరఫరా చేసిన సత్తెనపల్లికి చెందిన సుబ్బారావు గుప్తాలపై పోలీసుస్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. తనిఖీల్లో విజిలెన్స్ సీఐ చంద్రశేఖర్, అసిస్టెంట్ జియాలజిస్టు అనిల్‌బాబు, ఎస్సై అమీర్ పాల్గొన్నారు.

మిఠాయి వ్యాపారి అనుమానాస్పద మృతి

పటమట, న్యూస్‌టుడే: మిఠాయి వ్యాపారి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన విజయవాడలోని మాచవరం పోలీస్ స్టేషన్‌లో పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గుంటూరుకు చెందిన గడ్డం సుమంత్ (28) మిఠాయి వ్యాపారం చేస్తున్నారు. మాచవరంలో ఉంటున్న వివాహితతో మూడు నెలల నుంచి సహజీవనం చేస్తూ.. ఆమె నివాసంలోనే ఉంటున్నారు. వారి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. సోమవారం ఉదయం 9 గంటల సమయంలో ఆమె బయటకు వెళ్లి ఇంటికి తిరిగి రాగా.. పడక గదిలో ఫ్యాన్‌కు సుమంత్ ఉరి వేసుకుని ఉన్నారు. ఆమె పెద్దగా కేకలు వేయడంతో స్థానికులు వచ్చి అతన్ని కిందికి దింపి చూడగా.. అప్పటికే మృతి చెందారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసినట్లు సీఐ వెంకట రమణ తెలిపారు.

వివాహిత అదృశ్యంపై కేసు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: వివాహిత ఒకరు అదృశ్యమైనట్లు అరండల్‌పేట ఠాణాలో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. సాకేతపురానికి చెందిన అలివేలు మంగమ్మకు భర్త సత్యనారాయణతో మనస్పర్థలు వచ్చాయి. ఇంట్లో చెప్పకుండా ఆమె వెళ్లిపోయారు. తండ్రి కోటేశ్వరరావు కుమార్తె కోసం పలు ప్రాంతాల్లో గాలించినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బార్‌లో సామగ్రి ధ్వంసం చేసిన ముగ్గురిపై..

పట్టాభిపురం, న్యూస్‌టుడే: వసంతరాయపురానికి చెందిన శివకృష్ణ శారదా కాలనీ ఆర్చి సెంటర్‌లోని విజయసారథి బార్, రెస్టారెంట్‌లో క్యాషియర్‌గా పని చేస్తున్నారు. ఆదివారం రాత్రి రాజ్‌కుమార్, జేమ్స్, మనోజ్ మద్యం మత్తులో గొడవ పడ్డారు. బార్ షట్టర్లు మూసివేసి కుర్చీలు ధ్వంసం చేశారు. క్యాషియర్ శివకృష్ణ ప్రశ్నించినందుకు చంపుతానని బెదిరించారు. దీంతో ఆయన అరండల్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ముగ్గురిపై కేసు నమోదు చేశారు.

ప్రతి ఒక్కరూ శోభాయాత్రకు తరలిరావాలి

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: శ్రీరామనవమి సందర్భంగా వచ్చే నెల 27న తలపెట్టిన శోభాయాత్రకు హిందువులు తరలిరావాలని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ అన్నారు. శ్రీరామ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరగనున్న శ్రీరామనవమి శోభాయాత్రకు సంబంధించిన కరపత్రాలు సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ శోభాయాత్ర పాత గుంటూరులోని మణిహోటల్ సెంటర్ నుంచి మార్చి 27న సాయంత్రం 4.12 గంటలకు ప్రారంభమై గోరంట్లలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో ముగుస్తుందన్నారు. సంఘ పరివార్ క్షేత్రాలు, స్వామీజీల ఆశీస్సులతో ఈ యాత్ర జరుగుతుందన్నారు. హిందూ ధర్మ ఆచారం ప్రకారం ఉదయం ప్రతి హిందూ కుటుంబం ఇళ్లలో కల్యాణ పూజాది కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు. యోగి శ్రీనివాస ప్రభుస్వామీజీ, ఎం.సుధాకర్ యాదవ్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు నిరంజన్, కార్యదర్శి మాధవశర్మ, అంకరాజు తదితరులు పాల్గొన్నారు.

1 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు

పట్నంబజారు, న్యూస్‌టుడే: నందివెలుగురోడ్డు వస్త్రనగర్‌లోని పద్మావతి, గోదాదేవి సమేత కామ్యసిద్ధి వేంకటాచల స్వామి దేవస్థానంలో మార్చి 1 నుంచి 5 వరకు ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధ్యక్షుడు బూసిరెడ్డి మల్లేశ్వరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.

వీధికుక్కలకు వ్యాక్సినేషన్ డ్రైవ్

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో వీధికుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని, త్వరలోనే ఏబీసీ కేంద్రం అందుబాటులోకి వస్తుందని కమిషనర్ మయూర్ అశోక్ చెప్పారు. సోమవారం ఆయన ఆదేశాల మేరకు వెటర్నరీ సర్జన్ డాక్టర్ నాగేశ్వరరావు నేతృత్వంలో నల్లచెరువు, ఆర్.అగ్రహారం ప్రాంతాల్లో 18 వీధికుక్కలను పట్టుకుని టీకాలు ఇచ్చారు. ఎక్కడైనా వీధికుక్కల సమస్యలుంటే జీఎంసీ కాల్‌సెంటర్ 0863- 2345103 నంబరుకు తెలియజేయాలన్నారు.

శ్మశానవాటిక కలప వంటకు వినియోగించిన హోటల్ సీజ్

హోటల్‌ను సీజ్ చేస్తున్న సిబ్బంది

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ముస్లిం శ్మశాన వాటికలో కలపను పొన్నూరురోడ్డులోని రాయల్‌ఫుడ్ వే బిర్యానీ సెంటర్‌లో వంటకు వినియోగించినందున సదరు హోటల్‌ను జీఎంసీ ప్రజారోగ్య విభాగం అధికారులు సీజ్ చేశారు. కమిషనర్ మయూర్ అశోక్ ఆగ్రహం వ్యక్తంచేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో ప్రజారోగ్య అధికారులు హోటల్‌కు వెళ్లి పరిశీలించారు. శ్మశానవాటిక కట్టెలను వినియోగించినట్లు తేల్చారు. వాటిని విద్యుత్తు ప్లాంటుకు తరలించకుండా హోటల్‌కు చేరవేసిన డ్రైవర్‌ను విధుల నుంచి తొలగించారు. హోటల్‌కు డీఅండ్‌వో ట్రేడ్ లైసెన్స్ లేకపోవడంపై కమిషనర్ ప్రజారోగ్య అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రతి మంగళవారం ప్రతి డివిజన్‌లో ట్రేడ్ లైసెన్స్‌లపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. తాను ఆకస్మికంగా తనిఖీ చేస్తామని హెచ్చరించారు.

(c) eenadu

పదో తరగతి పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి?

- విద్యార్థుల్లో సందేహాల నివృత్తికి అవకాశం
- 'ఈనాడు-ఈటీవీ-విద్యాశాఖ ఆధ్వర్యంలో ఫోన్ ఇన్ రేపు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నాయి. విద్యార్థులు పుస్తకాలతో కుస్తీపడుతూ ఎవరికి వారు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నారు. ప్రభుత్వం కూడా వివిధ కార్యక్రమాలు అమలు చేస్తూ వారికి ప్రత్యేకంగా బోధిస్తోంది. అయితే పరీక్షల్లో ఎలాంటి ప్రశ్నలు వస్తాయో.. మంచి మార్కులు వస్తాయో లేదో అన్న ఆందోళన అందరిలోనూ ఉంటుంది. తల్లిదండ్రులకు కూడా అనేక సందేహాలు ఉంటాయి. ఎలా చదివితే మంచి మార్కులు వస్తాయి.ఏయే సబ్జెక్టులకు ఎంత సమయం కేటాయించాలి.ఏయే చాప్టర్లలో ఎక్కువ ప్రశ్నలు వస్తాయి. ప్రశ్నల సరళి ఎలా ఉంటుంది.సిలబస్ బయట ప్రశ్నలు కూడా అడిగే అవకాశం ఉంటుందా? మంచి మార్కులు సాధించడం ఎలా? ఇలాంటి అనేక సందేహాలు నివృత్తి చేసుకునే అవకాశాన్ని ఈనాడు కల్పిస్తోంది. దీనిలో భాగంగానే జిల్లా విద్యాశాఖాధికారితో పాటు ఆయా సబ్జెక్టుల నిపుణులు అందరినీ ఒకే వేదికపైకి తీసుకొస్తోంది.

ఉపాధ్యాయుడు	సబ్జెక్టు	ఫోన్ నంబరు
కె.బాలకృష్ణ	తెలుగు	99492 77148
జె.ఝాన్సీ	హిందీ	92929 09954
పీఆర్ సీతాకుమారి	ఇంగ్లీష్	92904 50064
కె.వాహిని	గణితం	94417 63640
కె.అంకాలరావు	భౌతికశాస్త్రం	93904 31368
వీఎస్ మల్లేశ్వరరావు	జీవశాస్త్రం	98495 01067
షాజహ్‌బేగం	సాంఘికశాస్త్రం	92939 45076
బి.దుర్గాదీప్తి	సంస్కృతం	98494 58556
ఎండీ హనీఫ్	ఉర్దూ	89786 77336

ఫోన్ చేయాల్సిన సమయం: ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు
తేదీ: ఫిబ్రవరి 25, బుధవారం

కాల్వలకు 2,656 క్యూసెక్కుల నీరు

ఎన్టీఆర్ కలెక్టరేట్ : నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి సోమవారం 2,656 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. వీటిలో కృష్ణా తూర్పు ప్రధాన కాల్వకు 502, కృష్ణా పశ్చిమ ప్రధాన కాల్వకు 2,010, గుంటూరు ఛానల్‌కు 144 క్యూసెక్కుల మేర ఇస్తున్నారు. కృష్ణా తూర్పు ప్రధాన కాల్వ నుంచి కేఈబీకి 302, బందరు కాల్వకు 200 క్యూసెక్కుల చొప్పున వదిలారు. బ్యారేజీ వద్ద నీటి మట్టం 12 అడుగులకు గాను 11.9 అడుగులు ఉంది.

రాసిందే మందు.. చెప్పిందే రోగం!

- విచ్చలవిడిగా పెయిన్ కిల్లర్లు, యాంటీబయాటిక్స్ వినియోగం
- లైసెన్స్ లేకుండా నిల్వ చేసి మరీ వాడుతున్న ఆర్‌ఎంపీలు...

ఈనాడు - అమరావతి

నందిగామ, తిరువూరు, జగ్గయ్యపేట, అవనిగడ్డ, పెడన తదితర నియోజకవర్గాల్లో ఆర్‌ఎంపీలు లైసెన్సులు తీసుకోకుండా రూ. లక్షల విలువైన ఔషధాలను నిల్వ చేస్తున్నారు. డ్రగ్ కంట్రోల్ అధికారుల తనిఖీల్లో పెద్దఎత్తున మందులు దొరుకుతున్నాయి. అత్యధికంగా పెయిన్ కిల్లర్ మందు బిళ్లలు, ఇంజక్షన్లు, యాంటీబయాటిక్స్ ఉండడం ఆందోళనకర పరిణామం. నొప్పి రాగానే.. తక్షణ ఉపశమనానికి విచ్చలవిడిగా పెయిన్ కిల్లర్ సూదిమందులు గుచ్చుతున్నారు. ఏ మందు వాడితే ఎవరొచ్చి చూస్తారనే.. ధోరణి వీరిలో పెరిగిపోతోంది. జ్వరం వచ్చిన రోజే తగ్గిపోవాలని. . యాంటీబయాటిక్స్ ఇస్తున్నారు. అందుకే వీటినే అధికంగా నిల్వ చేస్తున్నారు.

వైద్యారోగ్యశాఖ పర్యవేక్షణ లేక.. ఆర్‌ఎంపీ, పీఎంపీ క్లినిక్‌లు కుప్పలుతెప్పలుగా గ్రామాల్లో వెలిశాయి. ఆర్‌ఎంపీలు కేవలం ప్రాథమిక వైద్యానికే పరిమితం కావాలి. కానీ.. క్లినిక్‌లను తెరిచేసి.. అనుబంధంగా రూ. లక్షల విలువైన మందులను నిల్వ చేసి. . దర్జాగా వైద్యం అందిస్తూ.. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.

అరాచకం ఇలా...

- జగ్గయ్యపేట మండలం బలుసుపాడులో ఒక ఆర్‌ఎంపీ దగ్గర రూ. లక్ష విలువైన మందులు దొరికాయి.
- జగ్గయ్యపేట టౌన్‌లో మరో ఆర్‌ఎంపీ దగ్గర రూ.2 లక్షల మందులు పట్టుకున్నారు.
- పెనుగంచిప్రోలు మండలం తోటచర్లలో ఇంకో ఆర్‌ఎంపీ దగ్గర రూ. లక్ష మందులు దొరికాయి.

పట్టించుకునేదెవరు?

తిరువూరు, సమీప ప్రాంతాల్లో కిడ్నీ బాధితులు పెరగడంతో.. ఇక్కడ ఆర్‌ఎంపీలు ఎక్కువయ్యారు. నొప్పి వెంటనే తగ్గడానికి పెయిన్ కిల్లర్ ఇంజక్షన్లను విచ్చలవిడిగా వాడుతుండంతో కిడ్నీ సమస్యల తీవ్రత పెరిగిపోతోంది. ఎవరొచ్చి చూస్తారలెమ్మని మందులనూ పెద్దఎత్తున నిల్వ చేస్తున్నారు. ఆ మందులకు గడువు ముగిసినా.. వాటినే రోగులకు ఇస్తున్నారు. మందులపై తయారీ, ముగింపు తేదీలు, బ్యాచ్ నంబర్లను చూసే పరిస్థితి గ్రామీణుల్లో ఉండదు.

పోటీ పెరిగిన వేళ...

ప్రస్తుతం ఆర్‌ఎంపీల మధ్య పోటీ పెరిగి.. నొప్పులు, జ్వరాలు, వ్యాధులకు.. తక్షణ ఉపశమనానికి పెయిన్ కిల్లర్లు, యాంటీబయాటిక్స్, గ్యాస్ బిళ్లలను ఇస్తున్నారు. 'రోగులకు వెంటనే ఉపశమనమిచ్చే మందులను ఇవ్వకపోతే.. మరొకరి దగ్గరికి వెళ్లిపోతున్నారు. దీంతో తప్పక నొప్పినివారణ మందులను ఇస్తున్నామని' ఓ ఆర్‌ఎంపీ వెల్లడించారు. అవగాహన కల్పించాల్సిన వైద్యారోగ్య శాఖ మాత్రం తీవ్ర ఫిర్యాదులొస్తేనే.. క్షేత్రానికెళ్లి క్లినిక్‌లను మూయించి.. అంతటితో సరిపెడుతోంది.

ఇల్లు రాయించుకున్నారు.. పట్టించుకోవడం మానేశారు

సూర్యారావు దంపతులు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఇల్లు రాయించుకున్నారు... మమ్మల్ని పట్టించుకోవడం మానేశారు... మా ఇల్లు తిరిగి వచ్చేలా అధికారులు న్యాయం చేయాలని మచిలీపట్నం బుట్టాయిపేటకు చెందిన వృద్ధ దంపతులు ఎం.సూర్యారావు, లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ గతంలో తమ కొడుకు చెడు వ్యసనాల బారిన పడడంతో ఉన్న ఆస్తిని పాడు చేస్తే అతనికి ఉన్న ఇద్దరు ఆడపిల్లలు ఇబ్బందులు పడతారని వారిద్దరిపేరిట ఉన్న ఇంటిని రిజిస్ట్రేషన్ చేశాం. కొన్నాళ్లు బాగానే చూశారు. తరవాత మనవరాళ్లు పట్టించుకోవడం లేదు, కొడలు కూడా చూడటం లేదు. కొడుకు ఉన్నా అతన్ని కూడా వారు పట్టించుకోవడం మానేశారు. లేవలేని స్థితిలో ఉన్న మేము తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అనేకమంది కుటుంబ సభ్యులతో చెప్పినా ప్రయోజనం లేకుండా పోయింది. మమ్మల్ని చూడకుండా మా ఆస్తిని మాత్రం అనుభవిస్తున్నారు. మనవరాళ్ల పేరిట రాసిన ఇంటిని తిరిగి మాపేరిట రిజిస్ట్రేషన్ చేయించేలా ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని' వారు కలెక్టరేట్‌లో అర్జీ ఇచ్చారు.

సౌర వినియోగం... నెలానెలా ఆదాయం

మచిలీపట్నం ఆశీర్వాదపురంలోని ఓ ఇంటిపై ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్

న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్, పెడన, బంటుమిల్లి

వైకాపా హయాంలో విద్యుత్తు భారాలతో ఇబ్బందులు పడిన ప్రజలు కూటమి ప్రభుత్వం ఇస్తున్న వెసులుబాటుతో ఊపిరి పీల్చుకుంటున్నారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించి పలు రాయితీలు అందించేలా చర్యలు తీసుకుంటోంది. విద్యుత్తు కొరతను అధిగమించే క్రమంలో వినియోగదారులనే ఉత్పత్తిదారులను చేయాలన్న లక్ష్యంతో సౌర విద్యుత్తును ప్రోత్సహిస్తోంది. జిల్లా వ్యాప్తంగా సౌర వినియోగదారులు గ్రిడ్‌కు అదనంగా సరఫరా చేసిన విద్యుత్తుకు సంబంధించిన నిధులు మొట్టమొదటిసారిగా లబ్ధిదారుల ఖాతాలకు విడుదల చేశారు.

సమస్యలకు పరిష్కారం..తగ్గిన భారం.. ట్రూఅప్ ఛార్జీల పేరిట అదనంగా వసూలు చేయడంతో బెంబేలెత్తిపోయారు. దీనిపై వివిధ పక్షాల ఆధ్వర్యంలో ఆందోళనలు, ధర్నాలు చేసిన ఘటనలు కూడా ఉన్నాయి. కూటమి ప్రభుత్వం ట్రూఅప్‌నుంచి ట్రూడౌన్ చేయడంతో ప్రస్తుతం భారాలు తగ్గాయి. దీంతోపాటు రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంది. ఇందుకోసం పలు రాయితీలు కూడా ప్రకటించింది.

డివిజన్	వాడేవారు	చెల్లింపులు(రూ.)
మచిలీపట్నం	1,454	10,96,795
గుడివాడ	1,958	13,31,685
ఉయ్యూరు	1,224	9,16,512
మొత్తం	4,636	33,44,992

ఒక కిలోవాట్ సోలార్ ప్లాంట్‌కు రూ. 30వేలు, రెండు కిలోవాట్‌లకు రూ. 60వేలు, మూడుకిలోవాట్‌లు ఆపైన ఉంటే రూ. 78వేల వరకు రాయితీ ఇస్తున్నారు. ఎస్సీ, ఎస్టీలు అయితే ఒక్కో ఇంటికి 2 కిలోవాట్ల సోలార్‌ప్లాంట్ ఉచితంగా అమర్చేలా చర్యలు తీసుకున్నారు.

వినియోగదారులే ఉత్పత్తిదారులు.. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 4,636 మంది తమ ఇళ్లపై సోలార్‌ప్లాంట్లు ఏర్పాటు చేసుకున్నారు. వారు తమ ఇంటి అవసరాలకు వినియోగించగా మిగిలిన విద్యుత్తును గ్రిడ్‌కు సరఫరా చేస్తున్నారు. అలా మిగిలిన విద్యుత్తును యూనిట్‌కు రూ. 2.09పైసల చొప్పున విద్యుత్‌శాఖ కొనుగోలు చేస్తోంది. అలా కొనుగోలు చేసిన విద్యుత్తుకు సంబంధించి మొట్టమొదటిగా సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు మూడు నెలలకు ప్రభుత్వం రూ. 33.45లక్షలు విడుదల చేసింది. ఇకపై ప్రతినెలా చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించడంతో అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకున్నారు. నేరుగా వారి ఖాతాలకే జమ అవుతాయి.

అందరూ వినియోగించుకోవాలి: వి.వి.చిరంజీవి, విద్యుత్తుశాఖ ఎస్ఈ

ప్రభుత్వ ప్రోత్సాహకాలతో ఎక్కువ మంది ముందుకొస్తున్నారు. గ్రిడ్‌కు తీసుకున్న విద్యుత్తుకు సకాలంలో చెల్లింపులు చేస్తున్నాం. ప్రభుత్వ ఆదేశాలతో ఇకపై నెలా నెలా అందించేలా చర్యలు తీసుకున్నాం. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలి.

సజావుగా ఇంటర్ పరీక్షలు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు సోమవారం నుంచి సజావుగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు ఇంటర్ ప్రథమ సంవత్సర సెకండ్ లాంగ్వేజ్‌లో విద్యార్థి ఎంపికను బట్టి తెలుగు, సంస్కృతం, హిందీ తదితర సబ్జెక్టుల పరీక్షలు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 63 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 23,396 మంది విద్యార్థులకు 22,936 మంది హాజరయ్యారు. 460 మంది గైర్హాజరైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి సరళకుమారి తెలిపారు. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదన్నారు. 9గంటలకు పరీక్షలు ప్రారంభం కాగా మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన వివిధ కేంద్రాల వద్ద ఉదయం 8గంటలకే సందడి వాతావరణం నెలకొంది. హిందూ, పద్మావతి, స్టార్, ఆర్‌కే, లేడియాంప్టిల్ తదితర కళాశాలల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

హిందూ కళాశాల వద్ద విద్యార్థులకు సూచనలు ఇస్తున్న పోలీసులు

చూసైనా మారండి.. క్షేమంగా వెళ్లండి..

జాతీయ రహదారులపై అతివేగంతో వాహనాలు నడిపి ప్రాణాలు పోగొట్టుకుంటున్న ఘటనలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. పోలీసులు, రవాణాశాఖ వారు ప్రమాదాల నివారణకు ఎన్నో చర్యలు తీసుకుంటున్నారు. వాహనాలు నడిపే సమయంలో వాహనచోదకులు కాస్తంత సంయమనంతో నడిపితే ప్రమాదాలను నియంత్రించవచ్చు. దీని కోసం విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారిలో బ్లాక్‌స్పాట్లలో ప్రమాదాలకు గురై ధ్వంసమైన వాహనాలను పోలీసులు ప్రదర్శనగా ఉంచుతున్నారు. రాత్రివేళల్లో సైతం కనిపించేలా వాటికి రేడియం స్టిక్కర్లను అతికిస్తున్నారు. వీటిని చూసైనా వాహనదారులు నెమ్మదిగా వాహనాలను నడిపి ప్రమాదరహితంగా ప్రయాణాలు చేసి ఇంటికి చేరతారని పోలీసులు ఆశిస్తున్నారు. - ఈనాడు, అమరావతి

ఉయ్యూరు మండల కేంద్రం సమీపంలో..

శిరస్త్రాణం లేకుంటే ఇదే గతి..

నేటి నుంచి 'రత్నాచల్'కు ఎల్‌బీహెచ్ బోగీలు

విజయవాడ (రైల్వేస్టేషన్) : విజయవాడ- విశాఖపట్నం మధ్య నడిచే రైలు నెంబరు 12717/12718 రత్నాచల్ ఎక్స్‌ప్రెస్‌ను మంగళవారం నుంచి అత్యాధునిక ఎల్‌బీహెచ్ బోగీలతో నడపనున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు సోమవారం తెలిపారు. ఈ రైలుకు 12 ఛైర్ కార్లు, 3 థర్డ్ ఏసీ ఛైర్‌కార్‌లు, ఒక ప్యాంట్రీ కార్, 4 జనరల్ బోగీలు, ఒక లగేజీ కమ్ దివ్యాంగుల బోగీ, ఒక పవర్‌కార్‌తో కలిపి 22 బోగీలు ఉంటాయన్నారు. దశల వారీగా విజయవాడ డివిజన్‌లో అన్ని రైళ్లను ఎల్‌హెచ్‌బీ బోగీలతో నడపనున్నట్లు చెప్పారు.

నగరమా.. నరకమా!

"ఇంటర్ పరీక్షల తొలి రోజే విజయవాడలో ట్రాఫిక్ భారీగా స్తంభించింది. కీలకమైన బందరు రోడ్డు, బెంజి సర్కిల్ పద్మవ్యూహాన్ని తలపించాయి. పరీక్ష ముగిశాక ఒక్కసారిగా విద్యార్థులు, వారి తల్లిదండ్రుల వాహనాలు, ప్రైవేటు విద్యాసంస్థల బస్సులు ఒకేసారి రోడ్డుపైకి రావడంతో కిలోమీటర్ల కొద్దీ వాహనాలు ఆగిపోయాయి. ఎండ తీవ్రత పెరగడం, ఆపై బందరు రోడ్డు ఇసుకేస్తే రాలనంతగా కిక్కిరిసి ప్రజలు నరకం చూశారు. బెంజి సర్కిల్‌లో ట్రాఫిక్ సాధారణ స్థితికి రావడానికి గంటపైనే పట్టింది."

- వాహనాలతో కిక్కిరిసిన బందరు రోడ్డు
- ఇంటర్ పరీక్షల తొలి రోజే యాతన...

బెంజి సర్కిల్ పరిసరాల్లో 27 కేంద్రాలు...

ఇంటర్ పరీక్షలకు నగరంలో వివిధ ప్రాంతాల్లో 71 కేంద్రాలు ఉన్నాయి. వీటిలో నిత్యం రద్దీగా ఉండే బెంజి సర్కిల్, చుట్టుపక్కల ప్రాంతాల్లో 27 పరీక్షా కేంద్రాలను ఇంటర్మీడియట్ బోర్డు కేటాయించింది. విద్యార్థులను వదిలిపెట్టి, తిరిగి తీసుకెళ్లేందుకు కేంద్రాలకు వచ్చే తల్లిదండ్రుల కార్లు, ద్విచక్ర వాహనాలకు తోడు బస్సులు భారీగా వస్తున్నాయి. ఉదయం వేర్వేరు సమయాల్లో పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు రావడంతో పెద్దగా ఇబ్బందిలేదు. మధ్యాహ్నం 12 గంటలకు పరీక్షయ్యాక అందరూ ఒకేసారి రోడ్డెక్కడంతో పరిస్థితి దారుణంగా మారింది. కనీసం నడిచేందుకూ దారి కనిపించలేదు. అంబులెన్సులు కూడా ట్రాఫిక్‌ను దాటేందుకు అష్టకష్టాలు పడ్డాయి.



బందరురోడ్డులో ఇంటర్ పరీక్షలు రాసి బయటకు వచ్చిన విద్యార్థుల అవస్థలు

బెంజిసర్కిల్ వద్ద ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయిన అంబులెన్స్

నలుదిక్కులా చుక్కలు...

బందరు రోడ్డుకు ఇరువైపులా ఎక్కువ కాలేజీలు ఉన్నాయి. బెంజి సర్కిల్ నుంచి ఇందిరాగాంధీ స్టేడియం వరకు, పటమట వైపు ఆటోనగర్ వరకు వాహనాలు బారులు తీరాయి. ఈ రద్దీ ప్రభావం కేవలం బందరు రోడ్డుకే పరిమితం కాలేదు. చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపైనా పడింది. పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డు, శిఖామణి సెంటర్, సిద్ధార్థ, జమ్మిచెట్టు సెంటర్, తదితర ప్రాంతాల్లోనూ రద్దీ ప్రభావం కనిపించింది. - ఈనాడు, అమరావతి

ప్రత్యామ్నాయం అవశ్యం...

పరీక్షల వేళ ఇంటర్మీడియట్ బోర్డు కానీ పోలీసులకు కానీ ప్రత్యామ్నాయ ప్రణాళికను రూపొందించలేదు.

- విద్యార్థులను తీసుకొచ్చే బస్సులను కేంద్రాల వద్ద కాకుండా దూరంగా నిలిపేలా పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి, అక్కడే ఉంచేలా చూడాలి.
- కేంద్రాలకు సమీపంలో ఖాళీ రోడ్లనూ ఉపయోగించుకోవాలి.
- పరీక్షయ్యాక బస్సులన్నీ ఒకేసారి కాకుండా విడతల వారీగా పంపించాలి.
- బందరు రోడ్డు, బెంజి సర్కిల్, ఇతర ముఖ్య ప్రాంతాల్లో సాధారణ ట్రాఫిక్‌ను రెండు గంటలు అనుమతించకుండా.. ప్రత్యామ్నాయ మార్గాల్లో మళ్లిస్తే కొంత ఉపశమనం కలిగే వీలుంది.

ఖరీఫ్ నాటికి యూరియా కొరత ఉండకూడదు

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: రాబోయే ఖరీఫ్ సీజన్ నాటికి జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీకే బాలాజీ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం జేసీ నవీన్‌తో కలిసి యూరియా సన్నద్ధతపై సమీక్ష నిర్వహించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఖరీఫ్‌లో ప్రవేశపెడుతున్న కొత్త యాప్‌పై అవగాహన కోసం గుంటూరు, ఏలూరు జిల్లాల్లో నిర్వహిస్తున్న పైలట్ ప్రాజెక్టుపై అధ్యయనం చేయాలని చెప్పారు. ఎప్పటికప్పుడు 1500 మెట్రిక్ టన్నుల బఫర్ యూరియా నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. తొలకరి ప్రారంభం నుంచే యూరియా పంపిణీపై దృష్టి పెట్టాలని, మే నుంచి జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్‌రూం ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. పీఏసీఎస్‌లతో పాటు ఆర్‌ఎస్కేల స్థాయిలోనూ యూరియా పంపిణీకి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఏఎస్పీ వీవీ నాయుడు, జిల్లా వ్యవసాయాధికారిణి పద్మావతి, మార్క్‌ఫెడ్ డీఎం మురళీకిషోర్, ఆర్డీవోలు పాల్గొన్నారు.

అంతిమయాత్ర

కపిలేశ్వరపురం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సీనియర్ నాయకులు కీ॥శే॥ మూల్పూరి గోవింద్ ప్రభాకర్ గారు ది. 22-02-2026 మధ్యాహ్నం 1.00 గం॥కు స్వర్గస్తులైనారు అని తెలియచేయుటకు చింతిస్తున్నాము.

కీ॥శే॥ మూల్పూరి గోవింద్ ప్రభాకర్ గారు
కీ॥శే॥ మూల్పూరి నరసింహారావు గారి జ్యేష్ఠ కుమారుడు
తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సీనియర్ నాయకులు
కపిలేశ్వరపురం, పమిడిముక్కల మండలం

అంతిమయాత్ర
ది. 24-02-2026 మంగళవారం ఉదయం 8 గం॥లకు పమిడిముక్కల మండలం, కపిలేశ్వరపురం గ్రామంలో మా స్వగృహము నుండి బయలుదేరును. కావున తెలియచేయడమైనది.

ఇట్లు: కుటుంబ సభ్యులు
బంధుమిత్రులు మరియు సన్నిహితులు

Estd : 1914 THE ELURU CO-OP URBAN BANK
TECU BANK
ది ఏలూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్
పరిపాలనా కార్యాలయం: 1వ అంతస్తు, డోర్ నెం: 4-1-14, కెనాల్ రోడ్డు, అగ్రహారం, ఏలూరు-534001, ఏలూరు జిల్లా, సెల్: 9133372519

ఉద్యోగ ప్రకటన

అనుభవజ్ఞులైన బోర్డు ఆఫ్ డైరక్టర్లు మరియు ప్రొఫెషనల్స్ చే నిర్వహించబడుతూ, బ్యాంకింగ్ రంగంలో 112 సంవత్సరములుగా సేవలు అందించుచున్న TECU బ్యాంక్‌కు ప్రస్తుతం 9 శాఖలను కలిగి ఉంది. ఏలూరు కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ బ్యాంకులో "చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్" (CEO)గా పనిచేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి.

1. **అర్హతలు (Eligibility Criteria):** అభ్యర్థి గ్రాడ్యుయేట్ అయి ఉండాలి. ఈ క్రింది అర్హతలు కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ● బ్యాంకింగ్‌లో CAIIB పబ్లిసిటి/బ్యాంకింగ్ & ఫైనాన్స్‌లో డిప్లొమా. ● కో-ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో డిప్లొమా లేదా సమాన అర్హత. ● చార్టర్డ్ అకౌంటెంట్/కాస్ట్ అకౌంటెంట్/MBA (ఫైనాన్స్) లేదా. ● ఏదైనా విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్.
2. **వయస్సు:** కనీసం 35 సంవత్సరాలు పూర్తి చేసి ఉండాలి. ● 65 సంవత్సరాలు వయస్సు మించరాదు.
3. **అనుభవం:** బ్యాంకింగ్ రంగంలో మధ్య/ఉన్నతస్థాయి మేనేజ్‌మెంట్‌లో కనీసం 8 సంవత్సరాల అనుభవం. ● Urban Cooperative Bankలు లేదా. ● రుణాలు, ఏసెట్ ఫైనాన్సింగ్ చేసే NBFCలో పనిచేసే అనుభవం కూడా పరిగణలోకి తీసుకొనబడుతుంది.
4. తెలుగు మరియు ఇంగ్లీష్ భాషపై పూర్తి అవగాహన ఉండాలి.

దరఖాస్తు విధానం: అర్హత కలిగి, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ది.10.03.2026వ తేది లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. బయోడేటా ఫారం, విద్యార్హత పత్రాలు, అనుభవ ధ్రువపత్రం జత చేయాలి. దరఖాస్తులను పైన చూపబడిన పరిపాలనా కార్యాలయం, ఏలూరు చిరునామాకు పంపగలరు. వివరములకు www.tecubank.com ను చూడగలరు. ఈ-మెయిల్ అడ్రస్: hr@tecubank.com
షార్ట్ లిస్ట్ చేసిన అభ్యర్థులను వ్యక్తిగత ఇంటర్వ్యూ కోసం సమాచారం ఇవ్వబడుతుంది. దీనిపై ఎటువంటి కరస్పాండెన్స్ అమోదించబడదు.

ప్రదేశం: ఏలూరు,
తేదీ: 23-02-2026
సం/-
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

పురాతన వంతెన.. ప్రమాదం అంచున..

రామవరప్పాడు గ్రామం, రైల్వేస్టేషన్ ప్రాంతాలను జాతీయ రహదారికి అనుసంధానం చేసే రైవస్ కాలువపై శిథిలావస్థకు చేరిన వంతెన పక్కనే 2018లో కొత్తది నిర్మించారు. ప్రమాదకరంగా మారిన పాత వంతెనను మూసివేయకపోవడంతో ఇప్పటికీ ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. - ఈనాడు, అమరావతి

విద్యుత్తు బస్సులు.. వచ్చేస్తున్నాయ్

ఈనాడు - అమరావతి

రూ.23 కోట్లతో విద్యాధరపురంలో నిర్వహణ కేంద్రం

నగర దారిలో విద్యుత్తు బస్సులు పరుగులు పెట్టనున్నాయి. విజయవాడకు వంద బస్సులు కేటాయించగా.. విద్యాధరపురం డిపోలో వీటి నిర్వహణ కేంద్రం ఏర్పాటవనుంది. ఇప్పటికే ఒప్పంద ప్రక్రియ పూర్తవగా ఆరు నెలల్లో బస్సులు రోడ్డెక్కనున్నాయి. కాలుష్య నివారణకు పీఎం ఈ-బస్ సేవా పథకం ద్వారా నడుపుతున్న వీటి నిర్వహణ భారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పంచుకోనున్నాయి.

కాలుష్యానికి సెలవిక...

ప్రస్తుతం 400 సిటీ బస్సులు ఉన్నాయి. విద్యుత్తు బస్సుల రాకతో అవసాన దశలోని బస్సులను తొలగిస్తారు. తద్వారా 7,000 లీటర్ల డీజిల్ ఆదా అవుతుంది. గతంలో తిరుపతి ఐఐటీ బృంద అధ్యయనంలో విజయవాడలో కార్బన్‌మోనాక్సైడ్ ఆందోళనకరంగా ఉందని గుర్తించింది. విద్యుత్తు బస్సులతో కొంత కాలుష్యం తగ్గుతుంది.

100 బస్సులు.. 11 మార్గాలు..

- కాళేశ్వరరావు మార్కెట్ -ఆటోనగర్
- హెచ్‌బీ కాలనీ - ఆటోనగర్
- రైల్వేస్టేషన్ - ఆటోనగర్,
- హెచ్‌బీ కాలనీ - పెనమలూరు
- సిటీ బస్‌పోర్టు - విస్సన్నపేట
- కేఆర్ మార్కెట్ - పామర్రు
- పీఎన్‌బీఎస్ - గవర్నమెంట్ ప్రెస్
- జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ-ఆటోనగర్
- జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ-తాడిగడప
- ఎన్ఎస్‌బీ నగర్ - ఆటోనగర్
- సిటీబస్ పోర్టు -మైలవరం

రూపుమారేలా...

❖ విద్యుత్తు బస్సు నిర్వహణ కేంద్రం ఏర్పాటుతో విద్యాధరపురం డిపో రూపురేఖలు మార్చనున్నారు. మెరక పనులు, ప్లాట్‌ఫారాలు, అధికారులు, నిర్వాహకుల కార్యాలయ భవనాల నిర్మాణం, ఇతర సివిల్ పనులకు రూ. 12.5 కోట్లు కేటాయించారు. 6,000 కేవీ సామర్థ్యంతో సబ్‌స్టేషన్, ఛార్జింగ్ స్టేషన్ నిర్మాణం, 5 బస్సులకు ఒక్కోటి చొప్పున 20 ఛార్జింగ్ పాయింట్లు, వైరింగ్, ఇతర ఎలక్ట్రికల్ సామగ్రికి రూ. 10.5 కోట్లు వినియోగించనున్నారు. ❖ కేంద్రం 60 శాతం.. రాష్ట్రం 40 శాతం నిధులు సమకూర్చనుంది. ❖ పినాకిల్ మొబిలిటీ సంస్థకు బస్సుల నిర్వహణ బాధ్యత అప్పగించారు. 250 మంది డ్రైవర్లను ఈ సంస్థ సమకూరుస్తుండగా.. 250 మంది కండక్టర్లను ఆర్టీసీ సర్దుబాటు చేస్తుంది.

మహిళలకు ఉచితమే...

ఒక్కో బస్సుకు 40 సీట్లుంటాయి. ఉచిత బస్సు పథకం వర్తించనుంది. మొత్తం 100 విద్యుత్తు బస్సులను 11 రూట్లలో తిప్పనున్నారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్: (మంగళవారం) సాయంత్రం: 6.17
సహరి: (బుధవారం) ఉదయం: 5.08

ప్రాణాలు తీసిన లోన్ యాప్

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : లోన్‌యాప్‌లో రూ. 80వేలు రుణం తీసుకున్నాడు. అసలు కన్నా వడ్డీ ఎక్కువైంది. ఈఎంఐలు కట్టలేనని వేడుకున్నా.. వసూలుదారులు వదలలేదు. వారి వేధింపులు ఎక్కువవడంతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. సూర్యారావుపేటకు చెందిన కలపాల సత్యసాగర్ (28) గొల్లపూడిలోని ఒక కార్పొరేట్ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకులో పని చేస్తున్నాడు. ఆదివారం తెల్లవారుజామున 4గంటల సమయంలో బాత్‌రూంలో వాంతులు చేసుకుంటుండగా తండ్రి ఇశ్రాయేల్ చూశారు. మళ్లీ 6 గంటల సమయంలో కడుపునొప్పి తాళలేకపోతున్నానని చెప్పడంతో ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లారు. మార్గమధ్యంలో తాను పురుగుల మందు తాగానని తండ్రికి తెలిపాడు. లోన్ యాప్‌లో రూ. 80వేలు తీసుకున్నానని, దాని ఈఎంఐలు కట్టలేకపోతుండడంతో ఒత్తిడి చేస్తున్నారని వివరించాడు. మనస్తాపంతో పురుగుల మందు తాగానని చెప్పడంతో.. ఐసీయూకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. తండ్రి ఇశ్రాయేల్ ఫిర్యాదు మేరకు సూర్యారావుపేట పోలీసులు కేసు నమోదు చేశారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

మత్తులో తండ్రిపై కొడవలితో దాడి చేసి హత్య

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: చిన్న విషయమై మాటా మాటా పెరిగి మత్తులో పెంచి పోషించిన కన్న తండ్రిపై ఓ తనయుడు కొడవలితో దాడిచేసి హత్య చేసిన సంఘటన కృష్ణా జిల్లా పామర్రు మండలంలో చోటుచేసుకుంది. మత్తు కుటుంబాల్ని ఏవిధంగా ఛిద్రం చేస్తోందో తెలియజేయడానికి ఈ ఘటనే సాక్ష్యాధారంగా నిలుస్తోంది. వివరాల్లోకి వెళ్తే.. పామర్రు మండల పరిధిలోని కొండిపర్రు పంచాయతీ శివారు డీవీ గూడెనికి చెందిన చదువుల సురేష్(45) వ్యవసాయ కూలీ. భార్య మల్లేశ్వరి పదేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. కుమారుడు చదువుల చంద్రమహేష్(22) ఐటీఐ చదివి ఖాళీగా ఉంటున్నాడు. కుమార్తె పూజిత ఇంటర్ వరకు చదివి ఇంటి వద్దే ఉంటోంది. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో చంద్రమహేష్ స్నానం చేసేందుకు కట్టెల పొయ్యిపై వేడి నీళ్లు కాస్తుండగా... మంట తగ్గించాలంటూ తండ్రి మందలించాడు. ఈ విషయమై తండ్రి కొడుకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అప్పటికే మత్తులో ఉన్న చంద్రమహేష్ పక్కనే ఉన్న పచ్చగడ్డి కోసే కొడవలితో తండ్రిపై దాడి చేశాడు. ఈ ఘటనలో సురేష్ గొంతు పక్కనే మెడకు బలమైన రంధ్రం ఏర్పడి తీవ్ర రక్తస్రావమైంది. అతడిని 108లో మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందాడు. పామర్రు పోలీసులు చంద్రమహేష్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ● చంద్రమహేష్ మద్యానికి, గంజాయికి బానిసై తరచూ ఇంటి వద్ద తండ్రితో గొడవ పడేవాడని స్థానికులు చెబుతున్నారు. గ్రామంలో అక్రమ మద్యం అమ్మకాలు, విచ్చలవిడి గంజాయి అమ్మకాల వల్లే యువత పెడదారి పడుతున్నారని, వాటికి అడ్డుకట్ట వేయాలని ఉన్నతాధికారులను స్థానికులు కోరుతున్నారు.

చంద్రమహేష్

అంగీకారపత్రాన్ని అందజేస్తున్న కుటుంబ సభ్యులు

అభ్యుదయ మహిళ కామేశ్వరి

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: అభ్యుదయ మహిళ కామేశ్వరి అని మచిలీపట్నంలోని పింగళి వెంకయ్య ప్రభుత్వ వైద్య కళాశాల అనాటమీ విభాగాధిపతి, వైస్ ప్రిన్సిపల్ డా.ఆశాలత అన్నారు. గుడివాడకు చెందిన కోడూరు కామేశ్వరి ఆదివారం మృతి చెందారు. తన భౌతికకాయాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనకు ఇవ్వాలన్న ఆమె చివరికోరిక మేరకు కుటుంబ సభ్యులు సోమవారం వైద్య కళాశాలకు అప్పగించారు.

బోధన మెరుగ్గా ఉండాలి.. భోజనం నాణ్యంగా ఉండాలి

గూడూరు, న్యూస్‌టుడే: విద్యార్థులకు అందించే బోధన మెరుగ్గా, భోజనం నాణ్యతతో ఉండాలని జిల్లా విద్యాశాఖాధికారి యూవీ సుబ్బారావు అన్నారు. సోమవారం ఆయన గూడూరు జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న విద్యాంజలి శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యాంజలి కార్యక్రమం ద్వారా పాఠశాలలకు అవసరమైన సౌకర్యాలు, వనరులపై సంబంధిత పోర్టల్లో నమోదు చేయాలని చెప్పారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు సమష్టి కృషి అవసరమని తెలిపారు. విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పరీక్ష కేంద్రానికి విద్యార్థులు ఎలాంటి ఆందోళన లేకుండా ధైర్యంగా వెళ్లాలని, ఆ దిశగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. అనంతరం కృష్ణాపురం జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులకు వివిధ అంశాలపై సమీక్షించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

మాట్లాడుతున్న డీఈవో యూవీ సుబ్బారావు

ఏప్రిల్ నుంచి జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: జిల్లాలో జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ ఏప్రిల్ నుంచి ప్రారంభం కానున్నట్లు కలెక్టర్ డీకే బాలాజీ స్పష్టం చేశారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో ఆయన సమావేశమై మాట్లాడారు. జనాభా లెక్కల సేకరణ కోసం నియమించిన ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు, ఇతర సిబ్బందికి ఎటువంటి మినహాయింపులు ఉండవన్నారు. జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధతో ఇంటింటి జాబితా సేకరణ చేపట్టాలని సూచించారు. సమాచార హక్కు చట్టం ద్వారా అర్జీదారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేలా సౌలభ్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. దీనిపై జిల్లా స్థాయిలో డీఆర్వో నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని, వచ్చిన దరఖాస్తులను నెల వ్యవధిలో సమాధానం ఇచ్చేలా ప్రజా సమాచార అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, జేసీ, అధికారులు

పనితీరు మార్చుకోనివారిని నా వద్దకు పంపండి

పీజీఆర్ఎస్‌కు వచ్చే అర్జీలకు ప్రాధాన్యం ఇవ్వాలని పదేపదే చెబుతున్నా కొందరు అధికారులు తీరుమార్చుకోకపోవడాన్ని తప్పుపట్టారు. పనితీరు సక్రమంగా లేని మండల స్థాయి అధికారులను ప్రతి సోమవారం మధ్యాహ్నం తన వద్దకు పంపాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం పీజీఆర్ఎస్‌కు వచ్చే అధికారులు, ప్రజలకు ఉచితంగా అల్పాహారం అందజేస్తున్న సత్యసాయి సేవా సమితి కార్యకర్తలు సాయిబృంద, నరేంద్ర, సాయిబాబు, మణికంఠలను కలెక్టర్ శాలువాలతో సత్కరించారు. ఎంపీడీవో కార్యాలయాల్లో కంప్యూటర్ ఆపరేటర్లకు ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం నాయకులు వినతిపత్రం ఇచ్చారు. వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు దాదాపు 112 అర్జీలు, ఉద్యోగుల గ్రీవెన్స్ సంబంధించి 25 అర్జీలు అందజేశారు.

జోగి సోదరుల బెయిల్ రద్దు పిటిషన్లపై విచారణ వాయిదా

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో వైకాపా నేత జోగి రమేష్, అతని సోదరుడు రాము బెయిల్ తిరస్కరణ పిటిషన్‌పై విచారణ మంగళవారానికి వాయిదా పడింది. ఈ పిటిషన్‌పై ఇన్‌ఛార్జి న్యాయస్థానమైన 7వ ఏడీజే కోర్టులో సోమవారం విచారణకు వచ్చింది. నిందితులకు కోర్టు ద్వారా నోటీసులు పంపేందుకు 24కు న్యాయాధికారి వాయిదా వేశారు. ఇదే కేసులో తాండ్ర రమేష్ (ఏ15) బెయిల్ పిటిషన్‌పై విచారణ ఎక్సైజ్ కోర్టులో విచారణకు వచ్చింది. నిందితుడి తరఫు న్యాయవాది హాజరుకాకపోవడంతో తదుపరి విచారణ బుధవారానికి వాయిదా వేశారు.

ఏడాది పొడవునా ఆదాయం

సీజన్ల వారీగా కూరగాయలు సేద్యం చేస్తున్న కౌలు రైతులు

రైతేరాజు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

ఏడాది పొడవునా కూరగాయ పంటలు సాగుచేస్తూ చక్కని ఆదాయం పొందుతున్నారు నందిగామ మండలం మాగల్లుకు చెందిన కౌలు రైతులు. పొరుగు గ్రామంలో పొలాన్ని కౌలుకు తీసుకుని పలురకాల కూరగాయ పంటలు సాగు చేస్తున్నారు. మార్కెట్‌లో ఒక్కోసారి ధరలు పెరిగినా.. తగ్గినా నష్టపోకుండా చూసుకుంటున్నారు. నేలబావికి ఆయిల్ ఇంజిన్ ఏర్పాటుచేసి నీటితడులిస్తున్నారు.

ఎకరం సాగుతో రూ.50 వేలు మిగులు



మాగల్లుకు చెందిన **బిల్లా ప్రభుదాసు** పల్లగిరి గ్రామం వద్ద ఎకరం పొలం ఏడాదికి రూ.25 వేలు చెల్లించి కౌలుకు తీసుకున్నారు. ఇందులో అరెకరంలో బెండ తోట, అరెకరంలో దోస పంట సాగు చేస్తున్నారు. ఈ ఏడాది మార్కెట్‌లో కూరగాయలకు గిరాకీ ఉంది. వీటిని నందిగామ రైతుబజారులో విక్రయించి లాభం పొందారు. సీజన్ల వారీగా కూరగాయలను మారుస్తూ పంటలు సాగుచేస్తున్నారు. కుటుంబ సభ్యులు పొలం పనులు, కాయకోత పనులు చేస్తున్నారు. ఏడాదిలో సాగు ఖర్చులు సుమారు రూ.50 వేలు అవుతోందని కౌలు, సాగు ఖర్చులు పోను ఏడాదికి రూ.50 వేలు ఆదాయం వస్తోందని ప్రభుదాసు తెలిపారు. అయిదేళ్లుగా కూరగాయల సాగుచేస్తున్నానని పేర్కొన్నారు.

ఆదుకున్న పంటలు

ఇదే గ్రామానికి చెందిన **పెరికల లక్ష్మణరావు** ఏడాదికి రూ.25 వేలు చెల్లించి ఎకరం పొలం కౌలుకు తీసుకున్నారు. ఇందులో అరెకరంలో బెండ, అరెకరంలో కాకర సాగుచేస్తున్నారు. వివాహాల సీజన్‌లో వీటికి మంచి ధర లభించింది. కౌలుకు అదనంగా ఈ పంటలు సాగుకు రూ.లక్ష పెట్టుబడి పెట్టారు. ఈ రెండు పంటల సాగుతో ఖర్చులు పోను ఏడాదికి నికరంగా రూ.50 వేలు ఆదాయం పొందుతున్నారు. అన్ని సీజన్లలో కూరగాయలు పండించడంవల్ల ఒక్కో సీజన్‌లో ధర తగ్గినా మరో సీజన్లో పెరిగిన ధరకు విక్రయించడంవల్ల నష్టం రాకుండా ఉంటోంది. వంగతోట సాగుచేసి కాపురాక నష్టపోయామని, బెండ, కాకర సాగుతో లాభం వచ్చిందని లక్ష్మణరావు తెలిపారు. కుటుంబ సభ్యులు నిత్యం పొలం పనులు చేయడంవల్ల జీవనం సాగుతోందని సంతోషం వ్యక్తం చేశారు.

వేసవిలో మేకల, గొర్రెల రక్షణ

పమిడి ముక్కల, న్యూస్‌టుడే: రానున్నది వేసవి కాలం. ఈ సమయంలో గొర్రెలు, మేకల సంరక్షణకు సరైన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కృష్ణాపురం పశువైద్యాధికారి రామ్‌నరేష్ సూచించారు.

ఎండ వేడిమి ఉద్ధృతంగా ఉన్నప్పుడు వీచే వడగాడ్పుల నుంచి రక్షణకు మూడు రకాల చర్యలు అవసరమని వివరించారు.

★ మొదటిది వీటిని ఉంచే షెడ్లు ఇరుకుగా ఉండి పైరేకుల నుంచి వేడి షెడ్డులోకి రావడంతో అవి ఉష్ణతాపానికి గురవుతాయి. గొంతు ఎండి దాహంతో నీరసిస్తాయి. చిన్నపిల్లలయితే చనిపోయే ప్రమాదం ఉంటుంది. అందుకని షెడ్డులోకి గాలి, వెలుతురు రావాలి. షెడ్డు పైకప్పు వేడెక్కకుండా చర్యలు తీసుకోవడం, ఎండ వేడిమి తగ్గేవరకు దఫాల వారీగా నీళ్లు అందిస్తే అవి సేద తీరుతాయి.

★ రెండోది వీటిని కట్టివేసే షెడ్ల చుట్టూ చెట్లు పెంచి నీడ ఉండేలా చూసుకోవాలి. వేడి గాలులు తగలకుండా పరదాలు ఏర్పాటు చేసి తరచూ తడపడం చేయాలి. మేత కోసం వెళ్లినప్పుడు ఎండ తీవ్రతను బట్టి వాటిని నీడ నిచ్చే చెట్ల కిందకు చేర్చాలి. స్వచ్ఛమైన నీరు అందుబాటులో పెట్టాలి.

★ మూడోది జీవాలను మేత కోసం ఉదయాన్నే తోలుకెళ్లి 10 గంటల లోపల ఇంటికి చేర్చాలి. సాయంత్రం 5 గంటల తర్వాత బయటకు తీసుకెళ్లాలి. నీరు తాగించడం, ఒంట్లో శక్తి తగ్గకుండా ఖనిజ లవణాల మిశ్రమాల దాణాను పెట్టడం మంచిది. అవి నీరసంగా కనిపించినా, అనారోగ్యం పాలైనట్టు అనిపించినా సమీప పశువైద్యులను సంప్రదించి వైద్యం అందించాలి.

మొక్కజొన్నలో కత్తెర పురుగుతో జాగ్రత్త!

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: మొక్కజొన్నకు కత్తెర పురుగు ఆశించడంతో ఎక్కువ నష్టం వాటిల్లుతోందని వ్యవసాయ శాఖ అధికారిణి శ్రీదేవి తెలిపారు. కత్తెర పురుగు ఉద్ధృతి వల్ల లార్వాలు ఆకులు, మొవ్వలు, కంకులు తినేయడంతో అధిక నష్టం కలుగుతుంది. నివారణకు ఎకరాకు 10 లింగాకర్షక బుట్టలతో ఎస్ఎఫ్ ల్యూర్ అనే ఎరలను అమర్చి పురుగుల ఉనికిని గమనించాలి. ఆడ పురుగులు కలవకుండా మగ పురుగులన్నీ బుట్టల్లో పడిపోయి చనిపోతాయి. విత్తిన 20- 25 రోజుల తర్వాత వేప నూనె 1500 పీపీఎం 5 మి.లీ నీటిలో కలిపి పిచికారీ చేసి రెక్కల పురుగులను పైరుపై గుడ్లు పెట్టకుండా నివారించాలి. గుడ్డు పరాన్నజీవి అయిన ట్రైకోగ్రామాకిలోనిస్ పంట విత్తిన 10వ రోజు నుంచి నాలుగుసార్లు వారం రోజుల వ్యవధిలో వదలాలి. ట్రైకోగ్రామా పరాన్నజీవులను ఎకరాకు 20 వేల వరకు వాడుకోవాలి.

ప్రశ్న: షేడ్‌నెట్‌లో కూరగాయల నారు పెంపకం ఎలా? వివరించండి?

- బి.నాగరాజు, రైతు, పూషడం

సమాధానం: షేడ్‌నెట్‌లో ప్లాస్టిక్ ట్రేలలో ఉత్పత్తి చేసిన నారు దృఢంగా, చీడపీడల నుంచి సంరక్షణ కలిగి ఉంటుంది. మొక్కలకు నీరు, ఎరువులు వినియోగించుకునే శక్తి సామర్థ్యాలు, ప్రతికూల పరిస్థితులను తట్టుకోగల సామర్థ్యం పెరుగుతుంది. నారుపోసి పెంచుకుని సాగు చేసే కూరగాయలైన టమాట, మిరప, వంగ, పూలమొక్కలు- బంతి, పండ్ల మొక్కలు- బొప్పాయి మొదలైన నారుమళ్లలో పెంచుకునే ప్రోట్రేలలో, షేడ్‌నెట్ల కింద పెంచుకున్నట్లయితే మొక్కకు అనుకూల పరిస్థితులు అంటే తేమశాతం, కాంతి సరిపడా అంది మంచి నాణ్యత గల నారును పొంద వచ్చు. సాధారణంగా నారు పెంచుకోవడానికి 50శాతం నీడనిచ్చే షేడ్‌నెట్‌లను ఎంచుకోవాలి. ప్రోట్రేలలో నారు పెంచడానికి 54×27 సెం.మీ పరిమాణం గల ట్రేలను వాడతారు. అందులో టమాట, వంగ, మిరప వంటి నారు పెంపకానికి 4సెం.మీ లోతుగల 98 గుంతల గల ట్రేలను వాడుకోవాలి. పుచ్చ, కర్బూజ వంటి మొక్కలైతే 40 గుంతలు కలిగిన ట్రేలను ఎన్నుకోవాలి.

- వి.మంజువాణి, ఉద్యాన శాస్త్రవేత్త, కృషి విజ్ఞానకేంద్రం, ఘంటసాల

- ఘంటసాల, న్యూస్‌టుడే

నూతన బార్లకు నోటిఫికేషన్ విడుదల

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: జిల్లాలో మిగిలిపోయిన ఐదు బార్లకు గెజిట్ నోటిఫికేషన్ సోమవారం విడుదల చేసినట్లు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి గంగాధరరావు తెలిపారు. పెడన పురపాలక సంఘ పరిధిలో ఒకటి, గుడివాడ పురపాలక సంఘ పరిధిలో నాలుగు బార్లకు సంబంధించిన దరఖాస్తులను ఆన్‌లైన్ లేదా నేరుగా మార్చి 2వ తేదీ సాయంత్రం 6గంటల లోపు సమర్పించాలన్నారు. ప్రతి దరఖాస్తుతో పాటు రూ.5లక్షల దరఖాస్తు రుసుము, రూ.10వేలు ప్రాసెసింగ్ ఫీజు అందజేయాలన్నారు. మార్చి 4న కలెక్టరేట్‌లో లాటరీ ప్రక్రియ ద్వారా బార్‌లు కేటాయిస్తారన్నారు. ప్రతి బార్‌కు నాలుగు దరఖాస్తులు వస్తేనే లాటరీ తీస్తారని స్పష్టం చేశారు. ఇతర వివరాలకు 99636 04239, 84669 81837 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

వివాహిత అనుమానాస్పద మృతి

గుడివాడ, న్యూస్‌టుడే: కడుపు నొప్పి తాళలేక ఓ వివాహిత పురుగు మందు సేవించి ఆత్మహత్యకు యత్నించి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. గుడివాడ రూరల్ పోలీసుల కథనం ప్రకారం తట్టివర్రు గ్రామానికి చెందిన కొల్లూరి జాన్ భార్య మరియమ్మ ఈనెల 18వ తేదీన పురుగు మందు తాగింది. ఆమెను విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. ఈమే రకు అనుమానాస్పద మృతిగా రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో ఒక్కింటికి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206 చికెన్ స్కిన్‌లెస్ - 234.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

ప్రకటన

నా క్లయింటు శ్రీ గంధం రాజేష్ కుమార్, తండ్రి సత్యనారాయణ, ప్రసాదంపాడు, విజయవాడ వాస్తవ్యుల నుండి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా..
నా క్లయింటు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా ఆస్తిని సదరు స్థిరాస్తి యజమానులైన శ్రీమతి గద్దం మేరి సుజాత, తండ్రి దేవదాసు, భర్త శ్రీ రాచప్రోలు మోహనరావు, చోడవరం, విశాఖపట్నం వారి నుండి క్రయం పొందుటకు నిశ్చయించుకొని కొంత సొమ్మును అడ్వాన్సుగా చెల్లించి వారి నుండి ది. 28-01-2026న విక్రయ ఖరారును పొందియున్నారు. శ్రీ గద్దం దేవదాసు, తండ్రి రూబెన్, మచిలీపట్నం వాస్తవ్యులు ది. 03-07-1998న క్రయ దస్తావేజు నెం.2037/1998, సబ్ రిజిస్ట్రీ కంకిపాడుగా షెడ్యూలు దాఖలా ఆస్తిని క్రయం పొంది నిర్వివాదముగా అనుభవించుచూ, సదరు ఆస్తి మరియు వారి ఇతర ఆస్తుల విషయమై ది. 14-10-2011న నెం. 263/బికె3/2011, జిల్లా రిజిస్ట్రీ, మచిలీపట్నం దాఖలా రిజిస్టర్డ్ వీలునామాను వ్రాసి ది. 13-11-2020న పరమపదించిన దరిమిలా అందలి అంశములు ఆధారముగా తాను స్వాధీన పరుచుకొని, తాడిగడప మునిసిపాలిటీ వారిచే ఫైల్ నెం. ఎల్‌ఆర్ఎస్ 2020/కెఆర్ఐ/టిడిజిడిపి/ పిఒఆర్ఎ/75495 రుగా ఎల్.ఆర్.ఎస్. స్కీమ్ దాఖలా లేఅవుట్ ప్లాన్ ఆర్.ఎల్.పి.నెం.351/2012రుగా పొంది నిర్వివాదముగా అనుభవించుచున్న ఎటువంటి తగాయిదాలు గానీ, కోర్టు గ్రంథములు గానీ, మనోవర్తి దావాలు గానీ, తనఖాలు గానీ లేని నిర్వివాద ఆస్తియని నా క్లయింటుకు చెప్పుచూ మరియున్నూ సదరు రిజిస్టర్డ్ వీలునామానందు షెడ్యూలు ఆస్తికి సంబంధించిన హద్దులయొక్క ప్లాట్ నెంబర్లు మరియు కొలతలు తప్పుగా ఉదహరించినందువలన సదరు తప్పులు గద్దం దేవదాసు గారి జీవితకాలమునందు గమనించనందున, తనతోపాటు గద్దం దేవదాసు గారి ఇతర కుటుంబ సభ్యులు కూడా పార్టీలుగా చేరి సంతకములు చేయుదురని నా క్లయింటుకు తెలియచెప్పుచూ విక్రయ ఖరారును చేసియున్నారు. సదరు విషయమై ఎవరికైననూ, ఏవిధమైన అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు గానీ, క్లెయిములు గానీ, మరియే యితర మనోవర్తి దావాలు, హక్కులు గానీ ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి ఏడు రోజులలో లిఖితపూర్వకముగా తగిన ఆధారములతో ఈ దిగువ చిరునామాకు రిజిస్టరీ పోస్టు తిరుగు రశీదు ద్వారా తెలియచేయవలసినదిగా కోరడమైనది. సదరు గడువు తేదీలోగా చట్టప్రకారము చెల్లదగు ఎటువంటి అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు గానీ, క్లెయిములు గానీ రానియెడల నా క్లయింటు షెడ్యూలు దాఖలా ఆస్తిని నిర్వివాద ఆస్తిగా భావించి మిగిలిన క్రయ ప్రతిఫలమును చెల్లించి వారి నుండి నా క్లయింటు పేరిట గానీ, లేదా నా క్లయింటు కోరిన వారి పేరిట గానీ రిజిస్టర్ చేయించుకొనగలరు. తదుపరి వచ్చు క్లెయిములు నా క్లయింటును గానీ సదరు ఆస్తిని గానీ ఏ విధంగాను బైండు చేయజాలవు.
షెడ్యూలు: కృష్ణా జిల్లా కంకిపాడు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, తాడిగడప మునిసిపాలిటీ ఏరియాలో చేరిన (పెనమలూరు మండలం) పోరంకి గ్రామ ఆర్.ఎస్.నెం. 49/4రులో ఏపిసిఆర్‌డిఏ కమిషనర్ వారి ప్రొసీడింగ్స్ ఫైల్ నెం. ఎల్‌ఆర్ఎస్ 2020/కెఆర్ఐ/టిడిజిడిపి/పిఒఆర్ఎ/75495 రుగా అప్రూవ్ కాబడిన ప్లాట్ నెం. 785బి దాఖలా చ॥గ॥ 209.00లు లేక చ॥మీ॥ 174.74ర్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 789రు దాఖలా స్థలము - అ.33.0లు. **దక్షిణం:** అ.33.0లు వెడల్పు గల రోడ్డు- అ.57.0లు, **పడమర:** అ.33.0లు వెడల్పు గల రోడ్డు- అ.33.0లు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 785ఎ రు దాఖలా స్థలము అ.57.0లు. ఈ నాలుగు హద్దుల మధ్య చ॥గ॥ 209.00లు లేక చ॥మీ॥ 174.74ర్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము మరియు అందలి రివాజుగాగల హక్కులతో సహాయున్నూ.

Dr. ధారా సత్యనారాయణ, Advocate,
డోరు నెం. 36-12-13/3, డా॥ కిలారు బుచ్చిబాబు వీధి, మొఘల్‌రాజపురం, విజయవాడ-520 010, Cell No. 94403 20435. Phone No. 0866-2573736.
విజయవాడ, తేది. 23-02-2026

విజేతను అభినందిస్తున్న స్టేడియం కమిటీ సభ్యులు

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకం

గుడివాడ, న్యూస్‌టుడే: నేపాల్‌లో జరిగిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం జిమ్ పవర్ లిఫ్టర్ జి.దుర్గా సత్యనారాయణ 66 కేజీల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించారు. ఇది తమకు గర్వకారణమని స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక స్టేడియంలో విజేతను సోమవారం అభినందించారు. కోచ్‌లు మారెళ్ల వెంకటేశ్వరరావు, జంపా ఉషాకుమారిల శిక్షణలో ఘన విజయం సాధించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, సభ్యులు వల్లభనేని లక్ష్మీకృష్ణ వరప్రసాద్, దొప్పలపూడి రవి కుమార్, మున్నలూరి లక్ష్మణరావు పాల్గొన్నారు.

సమాజ సేవతోనే తగిన గుర్తింపు

రావెళ్ల ఉదయ్‌కుమార్ దంపతులను సన్మానిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, తెదేపా నేతలు

చల్లపల్లి, న్యూస్‌టుడే: సమాజ సేవతో తగిన గుర్తింపు దక్కిన వ్యక్తి రావెళ్ల ఉదయ్‌కుమార్ అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. చల్లపల్లిలోని చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో రావెళ్ల యువసేన ఆధ్వర్యంలో ఉదయ్‌కుమార్‌కు సన్మాన సభ జరిగింది. రావెళ్ల కృష్ణ సేవాసమితి ద్వారా 2004 నుంచి విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేస్తూ ఇటీవల అమెరికా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారిచే సేవలో గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా సభా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రావెళ్ల ఫౌండేషన్ ఛైర్మన్ రావెళ్ల ఉదయ్‌కుమార్-సుధాబిందు దంపతులను భారీ గజమాలతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల ద్వారా డాక్టరేట్ అందుకోవడం నియోజకవర్గానికే గర్వకారణమని తెలిపారు. నాయకులు కొనకళ్ల జగన్నాధరావు(బుల్లయ్య), కనపర్తి శ్రీనివాసరావు, వెంకట్రామ్(రాజా), నిడమానూరి దిలీప్‌కుమార్, రావెళ్ల ప్రవీణ్‌కుమార్, ఏఎంసీ ఛైర్మన్లు తోట కనకదుర్గ, కొల్లూరి వెంకటేశ్వరరావు, గొర్రెపాటి గోపీచంద్, బాబాప్రసాద్, బోలెం నాగమణి, పైడిపాముల స్వప్న, రాజులపాటి కళ్యాణి, సర్పంచ్ కృష్ణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

మానవతా దృక్పథంతో న్యాయం చేయండి

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: అమానవీయ చర్యలకు పాల్పడుతూ.. అవమానపరుస్తూ.. ప్రాణరక్షణ లేకుండా చేస్తున్న వారి నుంచి రక్షణ కల్పించడంతో పాటు తగిన న్యాయం చేయాలంటూ బాధితులు జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ఆశ్రయించారు. రక్తం పంచుకుని పుట్టిన వారు, రక్తసంబంధీకుల దాష్టీకాల నుంచి తమకు విముక్తి ప్రసాదించాలని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదులు సమర్పించారు.

● మోపిదేవిలంక ప్రాంతానికి చెందిన వృద్ధురాలైన సీతమ్మకు భర్త చనిపోవడంతో ప్రభుత్వ ఉద్యోగిగా ఆయనకు వచ్చే పింఛను ఆమెకు వస్తోంది. భర్త ఉండగా కట్టిన ఇంట్లోనే ఉంటూ పింఛనుతో జీవితం వెళ్లదీస్తోంది. సీతమ్మ సంతానమైన ఇద్దరు కుమారులకు ఆమె భర్త ఉన్నపుడే ఆస్తులు మొత్తం పంపిణీ చేశారు. ప్రస్తుతం తల్లికి వస్తున్న పింఛను, ఉంటున్న ఇంటిపై కన్ను పడిన ఇద్దరు కొడుకులు వాటిని తమకు అప్పగించాలని కొన్ని నెలలుగా తీవ్ర మానసిక, శారీరక వేదనకు గురిచేస్తున్నారు. అవి కూడా అప్పగిస్తే ఏకాకిగా ఉన్న తనకు దిక్కెవరంటూ కన్నీటి పర్యంతమవుతూ న్యాయం కోరుతూ ఫిర్యాదు సమర్పించారు.

● పమిడిముక్కల ప్రాంతానికి చెందిన రంగయ్య, ఆయన సోదరుడు తాత ముత్తాతల నుంచి వచ్చిన ఆస్తిని సమానంగా పంచుకున్నారు. రంగయ్యకు ఇద్దరు ఆడపిల్లలు. రంగయ్యకు అండ ఎవరూ లేరని ఆస్తులపై కన్నేసిన సోదరుడి కుమారులు కొంతకాలంగా వాటిని ఆక్రమించుకుని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అదేమని అడిగితే భౌతికదాడులకు పాల్పడుతున్నారు. చేసేదేమీలేక స్థానిక స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే సివిల్ వివాదం అంటూ ఫిర్యాదు స్వీకరించకపోవడంతో నిస్సహాయస్థితిలో ఉన్న ఆయన అధికారులకు తన గోడు వెళ్లబోసుకున్నారు. తమ కుటుంబాన్ని ఆదుకోవాలంటూ

గ్రామీణ ఆరోగ్య కేంద్రానికి రూ.20లక్షల భూమి వితరణ

కార్యదర్శికి దానపత్రాలు అందజేస్తున్న శ్రీరామచంద్ర దుర్గాప్రసాద్

మద్రివాడ(పమిడిముక్కల), న్యూస్‌టుడే: మద్రివాడలోని గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి స్థానికుడు జొన్నవిత్తుల శ్రీరాములు జ్ఞాపకార్థం వారి కుమారుడు జొన్నవిత్తుల సత్యనారాయణ శర్మ, ఆయన కుటుంబ సభ్యులు కలిపి రూ.20లక్షలు విలువైన 6 సెంట్ల భూమిని గ్రామ పంచాయతీకి విరాళంగా అందజేశారు. దానపత్రాలను వారి తరఫున జొన్నవిత్తుల శ్రీరామచంద్ర దుర్గాప్రసాద్ సచివాలయ కార్యదర్శి స్మైలీకి సోమవారం అందజేశారు. సర్పంచి వండపు గడవల ఫ్రాన్సిస్(పండు), తెదేపా నాయకులు యార్లగడ్డ రాజేంద్ర ప్రసాద్, గ్రామస్థులు వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

'స్వచ్ఛ సుందర చల్లపల్లి' పుస్తకం అందజేత

చల్లపల్లి, న్యూస్‌టుడే: స్వచ్ఛ సుందర చల్లపల్లి అభివృద్ధికి కృషి చేసిన రాజ్యసభ సభ్యులు, ప్రముఖ సినీ రచయిత కోడూరి విశ్వ విజయేంద్రప్రసాద్ వద్దకు వెళ్లి ధన్యవాదాలు చెప్పినట్లు స్వచ్ఛ రథ సారథులు డాక్టర్ డి.ఆర్.కె.ప్రసాద్, డాక్టర్ టి.పద్మావతి తెలిపారు. ఎంపీ నిధులు రూ.50లక్షలను కేటాయించి అభివృద్ధికి పాటుపడినందుకు డాక్టర్ ఎ.వి.గురవారెడ్డితో కలసి వెళ్లి స్వచ్ఛ సుందర చల్లపల్లి ఉద్యమ విశేషాలను పుస్తక రూపంలో అందజేసినట్లు తెలిపారు. రాజ్యసభ సభ్యులు విజయేంద్రప్రసాద్ కేటాయించిన రూ.50లక్షల నిధుల్ని పలు అభివృద్ధి పనులకు ఉపయోగించినట్లు తెలిపారు.

ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య


గణేష్‌నాయక్ (పాత చిత్రం)

పెనమలూరు, విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా పెనమలూరులోని ఓ కార్పొరేట్ కళాశాల విద్యార్థి ఆదివారం అర్ధరాత్రి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మార్కాపురం జిల్లా గిద్దలూరు సమీపంలోని బురుజపల్లితండాకు చెందిన మూడావత్ బాలాజీనాయక్ కుమారుడు ఎం.గణేష్‌నాయక్(19) ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. రెండ్రోజుల క్రితం మరో విద్యార్థి సెల్‌ఫోన్‌కు గణేష్‌నాయక్ ఓ అభ్యంతరకర మెసేజ్ చేసినట్లు, ఈ వ్యవహారం తల్లిదండ్రులకు తెలుస్తుందనే భయంతో ఆదివారం రాత్రి 10.30 గంటల సమయంలో కళాశాల గోడదూకి బయటకు వెళ్లిపోయి ఆటోలో రైల్వే స్టేషన్ చేరుకొని ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. తన సోదరుడికి ఫోన్ చేసి ఆటోడ్రైవర్‌కు రూ.100 ఫోన్‌పే ద్వారా చెల్లించాలని కోరినట్లు పోలీసులు చెపుతున్నారు. రాత్రి ఒంటి గంట సమయంలో గణేష్‌నాయక్ రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు రైల్వే పోలీసులు తల్లిదండ్రులకు సమాచారం అందించారు. దీంతో తండ్రి బాలాజీనాయక్, తల్లి ఆదిలక్ష్మి, బంధువులు సోమవారం కళాశాల వద్దకు చేరుకొన్నారు. కుటుంబసభ్యుల రోదనలు, వేదనలతో కళాశాల వద్ద విషాద వాతావరణం నెలకొంది. కుమారుడి బలవన్మరణాన్ని వీరు జీర్ణించుకోలేకపోయారు. ప్రభుత్వ రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

HCG The Specialist in Cancer Care
సిటీ క్యాన్సర్ సెంటర్
చలసాని వెంటక కృష్ణయ్య వీధి, సూర్యారావుపేట, విజయవాడ-2
ఫోన్: 0866-2436661, 2432180, 9885260759
ఈవినింగ్ క్లినిక్స్
ప్రతి రోజు 5 to 7 PM అపాయింట్‌మెంట్స్ కొరకు
డా॥ ఎం. గోపిచంద్ M.S., M.Ch., DNB., Surgical Oncologist
డా. కె. లక్ష్మీప్రియదర్శిని MD., DM., Medical Oncologist
డా.. వి.ఎస్.ఎన్. రావు DCP., DMRT., MD (RT)., Radiation Oncologist
నవ్యాంధ్రప్రదేశ్‌లో అత్యంత అనుభవజ్ఞులైన అతిపెద్ద క్యాన్సర్ వైద్య బృందం గల హాస్పిటల్

EENADU e Classifieds

AUTO
VEHICLES FOR SALE
AP-40-DE-4328 New TAFE 245 DI Tractor Model 2024 is for Sale in as is where is Condition. Sundaram Finance Ltd. ✆ 94409 09726.
AP-40-DJ-5219 New TAFE 245 DI Tractor Model 2024 is for Sale in as is where is Condition. Sundaram Finance Ltd. ✆ 94409 09726.
AP-39-WD-7416 New Holland 3600-251 HP Tractor Model 2025 is for Sale in as is where is Condition. Sundaram Finance Ltd. ✆ 94409 09726.

BUSINESS SERVICES
బంగారం కొనబడును బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును స్పాట్‌క్యాష్. 8142292071

BUSINESS OFFER
విజయవాడ గుంటూరు జిల్లాలో ఉద్యోగ అవకాశాలు మీ ఇంటి నుంచి సంపాదించే అవకాశం. ఏవిధమైన పెట్టుబడి లేని వ్యాపార ఉద్యోగాల కోసం 9399999867.

FINANCIAL SERVICES
స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఎక్కడ ఉన్నా ఏసంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. 50లక్షలులోపు, అయోధ్య కోఆపరేటివ్ బ్యాంక్. ✆ 93969 99669.

JOBS
SAAVI GOLD & DIAMONDS
MARKETING Experience:Minimum 2 years Experience in Jewellery Industry
DRIVER Minimum Qualification 10th
GOLDSMITH Minimum of 3 to 4 years of Exp in Jewellery
PLEASE SEND YOUR CV OR CALL US ON 9885241372 hr@bombayjewellery.com
ON 24TH Feb, Tuesday. MG ROAD, VIJAYAWADA.

విజయవాడలోని ప్రముఖ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు డేటాఎంట్రీ ఆపరేటర్స్, టెలీకాలర్స్, కౌన్సిలర్స్ కావలెను. Age:18-30Yrs. ✆ 89777 96932
మ్యారేజ్ సంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ గల ఇన్‌ఛార్జ్ (F) జీ: 20K, రిసెప్షనిస్ట్ (F) జీ: 15K. ఏదైనా డిగ్రీ, VJA-7. ✆ 87905 99799.

Required Support and Marketing Staff Qual: B.Sc.(Computers) Exp. Preferred. Contact: Kireeti Soft Technologies Ltd. ✆ 98497 11644.
శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భో.జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

పల్లెపాలెం (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: జీవితాలను నాశనం చేసే మత్తు పదార్థాలకు విద్యార్థులంతా దూరంగా ఉండాలని కోస్టల్ సెక్యూరిటీ సీఐ వసంతబాబు, ఎస్సై ఫణిమోహన్‌లు అన్నారు. మండలంలోని లక్ష్మీపురం పల్లెపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు కొప్పినీడి సూర్యప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. మత్తు, మాదక ద్రవ్యాల కారణంగా జీవితాలు ఎలా నరకప్రాయంగా మారతాయో వివరించారు. గంజాయి, గుట్కా, కొకెయిన్ వంటి మత్తు పదార్థాల జోలికి పోరాదని హితవుపలికారు. 'సే ఎస్ టూ లైఫ్', 'సే నో టూ డ్రగ్స్' అనే నినాదాన్ని విద్యార్థులతో చెప్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యేసుపాదం, విజయ్‌కుమార్, నడకుదిటి మురళీకృష్ణ, ప్రభ, రేఖ, దుర్గాజ్యోతి, త్రివేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర వరలు

టమాట 14, వంగ 20, బెండ 24, పచ్చిమిర్చి 42, కాకర 34, క్యాబేజీ 16, క్యారెట్ 24, దొండ 33, బంగాళదుంప 23, ఉల్లిపాయలు 22, గోరుచిక్కుడు 24, దోస 27, సొర 10,08, అరటికాయ 7,6, చిక్కుళ్లు 28, బీర 24, చామదుంప 26, మునగ 08/10, కంద 42, బీట్‌రూట్ 26, కీరదోస 40, బీన్స్ 50, క్యాప్సికం 60, అలసందలు 26, చిలకడదుంప 28, కొత్తిమీర 12/06, పుదీనా 15/05. మంగళవారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలు వర్తిస్తాయి.

- మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే

సినిమాలు

రేవతి: నవాబ్‌కేఫ్
మినీరేవతి: బూకీ
సిరికృష్ణ: మనశంకర వరప్రసాద్
సిరివెంకట్: హే బల్వంత్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందన: ❖ నగరంలోని గాంధీనగర్‌లో రహదారి పక్కన చెత్త మేటవేసుకుపోయింది. స్థానికులతో రాకపోకలు సాగించే ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యను ఆ ప్రాంతవాసులు మేమున్నాం మీకుతోడుగా ద్వారా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు.
❖ నగరంలోని ఖొజ్జిల్లిపేటలో రోడ్డు పక్కన డ్రైయిన్‌లో పూడిక తొలగించకపోవడంతో మురుగు పారుదలకు ఆటంకంగా మారింది. స్థానికులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా అధికారులకు వివరించడంతో స్పందించి పూడిక తొలగించేలా చర్యలు తీసుకున్నారు.
? తోటమూల వెలుగు కార్యాలయం ముందు మురుగు రోడ్డు మీదకు వచ్చింది. కార్యాలయంలోకి వెళ్లేందుకు ఇబ్బంది నెలకొంది. - మండల సమాఖ్య మహిళలు
✔ ఈ సమస్య త్వరితగతిన పరిష్కరిస్తాం. - కాగిత రామాంజనేయులు, మున్సిపల్ ఏఈ
– మచిలీపట్నం కార్పొరేషన్, పెడన, న్యూస్‌టుడే
? నందమూరుకు ఈ వేసవిలో ట్యాంకరు ద్వారా తాగునీరు సరఫరా చేయాలి. సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి. - స్థానికులు. ✔ గ్రామంలో ఉన్న చేతి పంపులు మరమ్మతు చేయించాం. బావులు క్లోరినేషన్ చేయించాం. వేసవిలో తాగు నీటికి ట్యాంకరు పంపాలని ఉన్నతాధికారులను కోరాం. - జానకి, గ్రామ కార్యదర్శి, నందమూరు
–పెడన గ్రామీణం, న్యూస్‌టుడే

విద్యా వ్యవస్థ ప్రగతికి విద్యాంజలి 2.0

పెడన, న్యూస్‌టుడే: విద్యాంజలి 2.0 ద్వారా ప్రభుత్వ విద్యా సంస్థలు మరింతగా ప్రగతి సాధిస్తాయని ఎంఈవో సలోమి అన్నారు. స్థానిక బంగ్లాస్కూల్లోని విద్యాశాఖ కార్యాలయంలో సోమవారం విద్యాంజలిపై జరిగిన సదస్సులో ఆమె మాట్లాడారు. స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ విద్యా సంస్థల్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టినట్లు చెప్పారు. పూర్వ విద్యార్థులు, వివిధ హోదాల్లోని ప్రముఖులు, సామాజిక సేవకులు పాఠశాల ప్రగతికి తోడ్పాటు అందించేందుకు ముందుకొస్తే సంబంధిత హెచ్ఎంలు మార్గదర్శకంగా ఉంటున్నారు. ఇంటర్ బోర్డ్ విశ్రాంత అధికారి మట్టా రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ..తమ లాంటి విశ్రాంత అధికారులకు ప్రభుత్వ పాఠశాలల్లో భాగస్వామ్య అవకాశం ఈ పథకం ద్వారా అందుబాటులోకి వచ్చిందన్నారు. ఎంఈవో-2 వైవీ హరినాథ్, రిసోర్స్‌పర్సన్లు సత్యనారాయణ, నాగేశ్వరరావు, ఎస్ఎంసీ ఛైర్‌పర్సన్ సుధారాణి పాల్గొన్నారు.

వేదన చూడండి.. వేగిరం తీర్చండి..

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

అనేకసార్లు అర్జీలు అందించాం. మండల అధికారులకు మొరపెట్టుకున్నాం. సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని' ప్రజలు మొరపెట్టుకున్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికతో పాటు ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌కు వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలపై అర్జీలు అందించి న్యాయం చేయాలని కోరారు.

అర్జీలు అందజేస్తున్న ప్రజలు

స్థలం ఆక్రమించారు: ఎం.నరసింహారెడ్డి, లింగవరం, గుడివాడ మండలం



మాకున్న భూమిలో 20 సెంట్లు ఆక్రమించారు. నేను దివ్యాంగుడిని. అధికారుల చుట్టూ తిరగలేక ఇబ్బంది పడుతున్నాం. మండల అధికారులు స్పందించకపోవడంతో కుటుంబ సభ్యుడిని తోడు తీసుకుని వచ్చాను. మాకు న్యాయం చేయాలి.

రీసర్వేతో ఇక్కట్లు: బాసా శ్రీరామాంజనేయులు, కమలాపురం, పెడన మండలం

వైకాపా హయాంలో చేపట్టిన రీసర్వేకు ముందు ఎలాంటి ఇబ్బందులు లేవు. ఆ తరవాత మా భూమి 15సెంట్లు విస్తీర్ణం తగ్గింది. గ్రామ వీఆర్వో, మండల స్థాయి అధికారులనూ సంప్రదించాం. ప్రస్తుతం అడిగితే రికార్డుల్లో కనిపించడం లేదని అంటున్నారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని కొలతలు వేయించి మా భూమి మాకు అప్పగించాలి.

హద్దులు ఏర్పాటు చేయాలి: మేకా వీరరాఘవయ్య, చినపాండ్రాక, కృత్తివెన్ను మండలం

మాకున్న భూమిలో 1.45 సెంట్ల విస్తీర్ణంలో కొంత భాగాన్ని రహదారికి తీసుకున్నారు. కొంత పరిహారం ఇచ్చారు. ఇంకా రావాల్సి ఉంది. ఉన్న భూమి కొలతలు వేసి హద్దులు ఏర్పాటు చేయాలి. దీనిపై తహసీల్దారు కార్యాలయంలో చెప్పినా స్పందించకపోవడంతో రెవెన్యూ క్లినిక్‌కు వచ్చా.

దారిలేకుండా ఇబ్బందులు: ఎం.సీతాదేవి, మడక, పెడన మండలం

మా స్థలాన్ని పక్కనే ఉన్న వాళ్లు ఆక్రమించారు. రాకపోకలకు ఇబ్బంది పెడుతున్నారు. దీనిపై మండల స్థాయిలో ఫిర్యాదు చేస్తే కొలతలు వేసి వెళ్లారు. ఫెన్సింగ్ వేయించుకుందామని అనుకుంటే మళ్లీ ఆటంకాలు కలిగిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు చొరవ తీసుకుని సమస్య పరిష్కరించాలి.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

పెడన, న్యూస్‌టుడే: ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై-2 షేక్ బషీర్ చెప్పారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో సోమవారం ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. కొంత మంది డ్రైవర్లు రహదార్లపై ఆటోలు నిలిపి వెళ్లిపోతున్నారని, తద్వారా ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందన్నారు. ప్రధానంగా బంటుమిల్లి రోడ్డు, బంగ్లాస్కూలు, గూడూరు రోడ్లలో ఈ సమస్య ఎక్కువగా ఉందని, ఇకపై ఈ తరహా ఉల్లంఘనలకు పాల్పడితే రవాణా శాఖ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

మేకావానిపాలెంలో ఎక్సైజ్ దాడులు

మేకావానిపాలెం (మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: మచిలీపట్నం ఉత్తర మండలం మేకావానిపాలెంలో ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. ఇటీవల 'ఈనాడు'లో కొట్టుకో యాభై.. పెట్టుకో ఆపై' శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించిన ఎక్సైజ్ అధికారులు దాడులు చేపట్టారు. దాడుల్లో 180ఎంఎల్ సీసాలు 8 పట్టుబడ్డాయి. ఎక్సైజ్ అధికారులు కేసు నమోదు చేశారు.

కనీస వేతనంగా రూ.26వేలు చెల్లించండి

బందరు: రిలే దీక్షలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనంగా రూ.26వేలు చెల్లించాలని, ఇతర సమస్యల పరిష్కారంపై చర్యలు తీసుకోవాలని ఏపీ అంగన్‌వాడీ హెల్పర్స్, వర్కర్స్ యూనియన్ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం కలెక్టరేట్ ధర్నా చౌక్‌లో సిబ్బంది రిలే దీక్ష నిర్వహించారు. కార్యక్రమానికి సంఘీభావం పలికిన ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు లింగం ఫిలిప్, జయరావు, ప్రాజెక్టు అధ్యక్షురాలు లక్ష్మి మాట్లాడుతూ అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలపై ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం దారుణమన్నారు. ఖాళీగా ఉన్న 164 సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి గ్రాట్యుటీ అమలుకు మార్గదర్శకాలు రూపొందించాలన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ విజయవాడలో మార్చి 2న తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కార్యకర్తలు, సహాయకులు రిలే దీక్షలో పాల్గొన్నారు.

బంటుమిల్లి: ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సీఐటీయూ పిలుపు మేరకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని, తదితర డిమాండ్లతో సోమవారం బంటుమిల్లిలోని ఐడీసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. రిలే దీక్షలో సీఐటీయూ మండల కార్యదర్శి మాజేటి శివశ్రీనివాసరావు, ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు గోపిలక్ష్మీ, కృష్ణవేణి, శ్రీదేవి, మావుళ్లమ్మ, గీత, జోషి, కమల పాల్గొన్నారు.

సేవాభావం పెంపొందించుకోవాలి

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ సేవాభావం పెంపొందించుకోవాలని రాష్ట్ర మైనారిటీస్ కార్పొరేషన్ డైరెక్టర్ హసీమ్‌బేగ్ అన్నారు. నగరంలోని స్టార్ విద్యా సంస్థల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని బియ్యం, కందిపప్పు తదితరాలు సేకరించారు. అలా సేకరించిన వాటిని సోమవారం వివిధ సంస్థలకు వితరణగా అందించారు. కార్యక్రమంలో తెదేపా నగర అధ్యక్షుడు లోగిశెట్టి వెంకటస్వామి, తెలుగు మహిళా నాయకురాలు కరెడ్ల సుశీల, భాజపా మత్స్యవిభాగ రాష్ట్ర కన్వీనర్ బొమ్మిడి గణేష్ తదితరులు ప్రసంగించారు. మొత్తం 2,500 కేజీల బియ్యం, 150కేజీల కందిపప్పు, 150కేజీల నూనె వివిధ సంస్థలకు అందించినట్లు విద్యా సంస్థల యాజమాన్య ప్రతినిధులు పి.శ్రీరామ్, అయ్యప్పస్వామి తెలిపారు.

బియ్యం పంపిణీ చేస్తున్న హసీమ్‌బేగ్ తదితరులు

'విగ్రహాలపై దాడులకు జగన్‌దే బాధ్యత'

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాలు, విగ్రహాల ధ్వంసం వంటి ఘటనలకు జగన్‌రెడ్డి బాధ్యత వహించాలని భాజపా నాయకులు డిమాండ్ చేశారు. జనతా వారధి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లో వారు జేసీ నవీన్‌కు తమ డిమాండ్లకు సంబంధించిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జనతావారధి కో కన్వీనర్ ఘంటా సతీష్, పార్టీ నాయకులు భాస్కరరావు, తదితరులు మాట్లాడుతూ 2019 నుంచి 2024 వరకూ రాష్ట్రంలో రామతీర్థంలో రథాన్ని తగలబెట్టడం, వివిధ దేవాలయాల్లో దాడులకు పాల్పడి విధ్వంసం చేయడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. అన్ని ఘటనలపై విచారణ చేయించి జగన్‌రెడ్డితో పాటు ఇతర బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు.

సామాజిక ఆసుపత్రికి వైద్యులను కేటాయించండి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాగిత

బంటుమిల్లి, న్యూస్‌టుడే: బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల ప్రజలకు ఉపయుక్తంగా ఉండేలా 2014-2019 మధ్య చిన్నపాండ్రాకలో 30 పడకల ఆసుపత్రి కోసం భవనాన్ని నిర్మించామని, తరవాత వచ్చిన ప్రభుత్వం దానిని పట్టించుకోలేదని, పూర్తి స్థాయిలో వైద్యులను, అవసరమైన ఉపకరణాలు కేటాయించి అందుబాటులోకి తీసుకురావాలని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ సోమవారం అసెంబ్లీలో సభ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రస్తుతం రెండు మండలాల ప్రజలు అత్యవసర వైద్య సేవలకు సుమారు 45 కి.మీ దూరం వెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు. ముంథా తుపాను కారణంగా పెడన నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 3690 హెక్టార్లలో పంట నష్టం జరిగిందని, రైతులకు పరిహారం అందించాలని కోరారు. పలు సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లారు.

బాలల సంరక్షణకు అనేక చట్టాలు

బాలికలతో మాట్లాడుతున్న న్యాయమూర్తి కేవీఆర్ కృష్ణయ్య

మచిలీపట్నం (గొడుగుపేట): బాలల సంరక్షణకు అనేక చట్టాలు అండగా ఉన్నాయని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కేవీఆర్ కృష్ణయ్య అన్నారు. బందరు మండలం మంగినపూడిలోని వింగ్స్ అవుట్‌రీచ్ ఫౌండేషన్ వసతిగృహాన్ని సోమవారం ఆయన సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు ఉచిత న్యాయసహాయం అందిస్తున్నందున వినియోగించుకోవాలని సూచించారు. బాలికలు అపరిచిత వ్యక్తుల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి సమస్య ఉన్నా సంస్థ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వసతి గృహ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

రక్షణ శూన్యం..చూస్తే కలవరం

బందరు నగరం ఆర్టీసీ కాలనీలోని విద్యుత్తు ఫ్యూజ్‌బాక్స్ స్థానికులను కలవరపెడుతోంది. నేలకు రెండు అడుగుల ఎత్తులో దీన్ని ఏర్పాటు చేశారు. కనీస దానికి తలుపు అమర్చలేదు. రక్షణ చర్యలు లేవని చిన్నారుల తల్లిదండ్రులు కలవరపడుతున్నారు.
- భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే

గతుకుల దారి.. కష్టమే మరి..

నవీన్‌మిట్టల్‌కాలనీ-చినకరఅగ్రహారం రహదారి వాహనదారులతో కన్నీళ్లు పెట్టిస్తోంది. అడుగుకో గుంతతో రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారింది. వైకాపా ప్రభుత్వంలో అష్టకష్టాలు పడ్డామని, కూటమి ప్రభుత్వమైనా సత్వరమే స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. - మేకావానిపాలెం (మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే

వ్యర్థాల గుట్టలు.. తీయక తిప్పలు

నగరంలోని డంపింగ్ యార్డు నుంచి చల్లపల్లి బైపాస్‌రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్త, ఇతర వ్యర్థాల గుట్టలతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. స్వచ్ఛాంధ్ర స్ఫూర్తికి విఘాతం కలుగుతోందని, వాటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.
- మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

వృథాగా నీరు.. ఇంతేనా తీరు

బందరు నగరం బైపాస్ రోడ్డులో మూడు స్తంభాల కూడలి నుంచి వాసవీ భవన్ మధ్యలో రోడ్డు పక్కన పైపులైన్‌కు లీకులు ఏర్పడి తాగు నీరు వృథాగా పోతోంది. అధికారులు స్పందించి లీకులకు మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.
- మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే

ముక్కుమూసుకో..మురుగు దాటిపో..

పెడన పట్టణం డీటీపాలెం మురుగు కాల్వ వేసవిలోనూ పొంగి పొర్లుతోంది. మురుగు కాల్వకు ఔట్‌ఫాల్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రామలక్ష్మీ కాలనీవాసులకు ఏడాది పొడవునా ఇబ్బందులు తప్పటం లేదు. కాలు తీసి కాలు వేయలేక పోతున్నారు. మురుగు కాల్వకు ఔట్ ఫాల్ ఏర్పాటు చేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పెడన గ్రామీణం

పునాదులు..ఇలా ఎన్నేళ్లు!

మచిలీపట్నం కలెక్టరేట్ పరిధిలో ఆర్డీవో కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో తెదేపా ప్రభుత్వ హయాంలో ఆధునిక వసతులతో భవనం నిర్మించాలని నిర్ణయించడంతో పాటు రూ.2.25 కోట్లు కేటాయించారు. 2018 సెప్టెంబరు 28న పనులు ప్రారంభించారు. రూ.40లక్షల విలువైన పనులు పూర్తి చేశారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక పనులు ఆగిపోయాయి. కూటమి ప్రభుత్వంలోనైనా దీన్ని పూర్తి చేయాల్సి ఉంది.
- మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

ప్రసాద్ సేవలు స్ఫూర్తిదాయకం

నివాళులు అర్పిస్తున్న నాయకులు

మచిలీపట్నం కార్పొరేషన్: ప్రసాద్ సేవలు స్ఫూర్తిదాయకమని పలువురు నాయకులు అన్నారు. నగరానికి చెందిన తెదేపా సీనియర్ నాయకులు దేవర ప్రసాద్ సంస్మరణ సభను సోమవారం దేశాయిపేట టిడ్కో కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ ఎన్టీఆర్ అభిమానిగా, అభిమానుల సంఘ నాయకుడిగా తన వెంటే ఉండేవారన్నారు. తెదేపాలో ఏ పదవి ఇచ్చినా తన ప్రత్యేకత చాటుకునేవారని పేర్కొన్నారు. డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, తెదేపా రాష్ట్ర నాయకులు కొనకళ్ల జగన్నాథరావు(బుల్లయ్య), మున్సిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, జనసేన నగర అధ్యక్షులు గడ్డంరాజు, కార్పొరేటర్ అన్నం ఆనంద్, ఏఎంసీ ఛైర్మన్ కుంచే దుర్గాప్రసాదు(నాని), పరాసుపేట ఆంజనేయస్వామి ఆలయ ఛైర్మన్ ఆలపాటి రమేష్, మంత్రి కొల్లు రవీంద్ర తనయుడు పునీత్ చంద్ర తదితరులు నివాళులు అర్పించారు.

ప్రభుత్వ మాజీ సలహాదారుపై ఫిర్యాదు

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో దేవాదాయశాఖ సలహాదారుడిగా పనిచేసిన జ్వాలాపురపు శ్రీకాంత్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ పీవీ ఫణికుమార్ చిలకలపూడి స్టేషన్‌లో సీఐ నబీకి ఫిర్యాదు చేశారు. ఇటీవల శ్రీకాంత్ తన ప్రసంగంలో బ్రాహ్మణ వర్గాలను కించపర్చేలా పాలిచ్చే ఆవు, తన్నే దున్నపోతు వంటి పోలికలతో అవమానపర్చారన్నారు. భాజపా నాయకులు ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, బ్రాహ్మణ సంఘ నాయకుడు నిమ్మగడ్డ శ్రీధర్ తదితరులు ఫిర్యాదు అందచేసిన వారిలో ఉన్నారు.

ఒరిగింది.. నిలబెట్టండి

నోబుల్ కళాశాల-చిలకలపూడి రహదారిలో కలెక్టర్ బంగ్లా వెనుక విద్యుత్తు స్తంభం కొద్దిగా ఒరిగింది. పెనుప్రమాదం చోటుచేసుకోక ముందే అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.
- భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే

అంతిమ యాత్రలోనూ.. అంతులేని కష్టాలు

గ్రామంలో ఎవరైనా మరణిస్తే వారి అంత్యక్రియలు నిర్వహించడానికి శ్మశానవాటికకు వెళ్లాలంటే పంట కాలువలోకి దిగి మృతదేహాన్ని మోసుకెళ్లాల్సిన దుస్థితి బంటుమిల్లి మండలం ముల్లపర్రు పంచాయతీ గొల్లగూడెం పరిధిలో నెలకొంది. సుమారు 20 ఏళ్లుగా ఇబ్బంది పడుతున్నామని, కాలువపై వంతెన నిర్మించాలని గొల్లగూడెం గ్రామస్థులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, బంటుమిల్లి

పట్టుబట్టాడు.. ప్రతిభ చాటాడు

న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

క్రికెట్‌లో అండర్-14కు ఎంపికైన చిన్నోడు

క్రికెట్.. ఈ క్రీడలో రాణించాలంటే అంత సులువేమీ కాదు. అందులో సరైన వసతులు, శిక్షణ ఇచ్చే కేంద్రాలు లేని మచిలీపట్నం నుంచి క్రికెట్ క్రీడాకారుడు తయారు కావాలంటే ఆషామాషీ కాదు. అందుకే ఆకాంక్ష ఉన్నా మచిలీపట్నం పరిసర ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు వెనుకంజ వేసే పరిస్థితి. కానీ సాధించాలన్న సంకల్పం...రాణించాలన్న పట్టుదల ఉంటే అవేమీ అడ్డుకాదని నిరూపించాడు మచిలీపట్నంకు చెందిన లలిత్. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ తరపున అండర్-14 రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికై అందరి దృష్టిని ఆకర్షించడంతో పాటు ప్రముఖుల మన్ననలు అందుకుంటున్నాడు.

సాధన చేస్తున్న లలిత్

వందల మందితో పోటీపడి..

❖ ఇంట్లో కుటుంబ సభ్యులు ఎవరూ క్రీడాకారులు లేరు. అయినా అతనికి చిన్నప్పటి నుంచే క్రికెట్ అంటే ఇష్టం. తోటి స్నేహితులు ఎవరూ లేకపోయినా అతనే బ్యాట్, బంతి పట్టుకుని ఆడుకునేవాడు.

ఇటీవల ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన ట్యాలెంట్ హంట్‌లో బ్యాట్స్‌మెన్‌గా, బౌలర్‌గా, ఫీల్డర్ (ఆల్‌రౌండర్)గా తన సత్తాచాటుకుని సెలక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. ఇలా వివిధ జిల్లాల్లో నిర్వహించిన ట్యాలెంట్ హంట్‌లలో ప్రతిభ చాటుకున్నవారికి విజయనగరంలో పోటీలు నిర్వహించగా అక్కడ కూడా అదే ఆటతీరుతో రాష్ట్ర జట్టులో చోటు దక్కించుకున్నాడు.

నేపథ్యం: లలిత్ తండ్రి టి.పెద్దిరాజు మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తుండగా, తల్లి వెంకటలక్ష్మి గృహిణి. కొడుకు ఆకాంక్షను గుర్తించి ప్రోత్సహిస్తున్నారు. కోచ్ గుబ్బల సుధాకర్, క్రికెట్ క్రీడాకారుడు పీవీడి ప్రసాద్‌ల పర్యవేక్షణలో సాధన చేస్తున్నాడు. కలెక్టర్ డీకే బాలాజీ అతన్ని సత్కరించి అభినందనలు తెలియజేయడంతో పాటు అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న లలిత్ క్రీడల్లో విజయాలు సాధించాలని పలువురు క్రీడాకారులు ఆకాంక్షిస్తున్నారు.

మాదక ద్రవ్యాలను పూర్తిగా మట్టుపెడదాం

అవగాహన సదస్సులో విద్యార్థులు

మచిలీపట్నం క్రైం: సమాజంలో మహమ్మారిలా వ్యాపిస్తున్న మాదక ద్రవ్యాల వ్యసనాన్ని పూర్తిగా మట్టుపెట్టడంలో విద్యార్థులు కీలకభూమిక పోషించాలని ఈగల్‌టీం అధికారులు చెప్పారు. స్థానిక విజయానంద డిగ్రీ కళాశాలలో సోమవారం శక్తి బృందాలు, ఈగల్ టీం, మహిళా స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యాన మాదక ద్రవ్యాల వ్యసనం, సైబర్ నేరాలు, పోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బృంద సభ్యులు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల శారీరక, మానసిక సమస్యలతో పాటు సామాజికంగా తీవ్రమైన దుష్ప్రభావాలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలి

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్ల పరిధిలో బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీకే బాలాజీ రాజకీయ పక్షాల ప్రతినిధులకు సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం వివిధ పక్షాల ప్రతినిధులతో ఎన్నికల అంశాలపై చర్చిస్తూ పలు సూచనలు చేశారు. ఏప్రిల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోకుండా ఓటర్ల జాబితా సక్రమంగా లేదంటూ వేలెత్తి చూపడం సహేతుకం కాదన్నారు. జిల్లా వ్యాప్తంగా ఫారం 6, 7, 8 క్లైమ్‌లకు సంబంధించి 76,170 అర్జీలు అందగా 73,474 అర్జీలు పరిష్కరించారన్నారు. జిల్లాలోని 1769 పోలింగ్ కేంద్రాల్లో 32 కేంద్రాల స్థలాలను మార్చేందుకు, 170 కేంద్రాల పేర్లు మార్చేందుకు, 73 కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. డీఆర్వో చంద్రశేఖరరావు, రాజకీయ పక్షాల ప్రతినిధులు బత్తిన దాస్, పీవీ గంజేంద్రరావు, కొడాలి శర్మ, సిలార్‌దాదా, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారం

కమిటీ సభ్యులతో నాయకులు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరంలోని నిజాంపేటలో బొబ్బిలి వేణుగోపాలస్వామి ఆలయ నూతన అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. కమిటీ ఛైర్మన్‌గా మోదుగుమూడి వెంకటేశ్వరరావు, సభ్యులు యార్లగడ్డ శ్రీనివాసప్రసాద్, పంచకర్ల మూర్తిత్రయ మారుతిరామ్, యర్రపోతు స్వామి, కోట దుర్గాప్రసాదరావు, మత్తి వెంకటేశ్వరరావు, యార్లగడ్డ మణిదీప్, దాసరి అరవింద్‌కుమార్, తాడికొండ కృష్ణమూర్తి, తోపుల శ్రీనివాసరావులు ప్రమాణ స్వీకారం చేశారు. తెలుగు మహిళా నాయకురాలు కరెడ్ల సుశీల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, తెదేపా రాష్ట్ర నాయకులు కొనకళ్ల జగన్నాథరావు(బుల్లయ్య), భాజపా నియోజకవర్గ కన్వీనర్ సోడిశెట్టి బాలాజీరావు, కార్పొరేటర్ అన్నం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు.. ప్రగతికి అవరోధాలు

పెదచందాల (కృత్తివెన్ను), పెడన, న్యూస్‌టుడే: బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశే లక్ష్యంగా మహిళలు, అంగన్‌వాడీ సిబ్బంది పని చేయాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ యూన్సీరాణి అన్నారు. సోమవారం మండలంలోని గరిశపూడి పంచాయతీ పెదచందాల అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. బాల్యవివాహాల నిర్మూలనకు ప్రభుత్వం 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

పెడన, న్యూస్‌టుడే: సమాజ సమగ్ర ప్రగతికి బాల్య వివాహాలు అవరోధంగా నిలుస్తాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పిట్ల కల్పవల్లి అన్నారు. బాల్య వివాహాల నిరోధంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

మున్సిపల్ ఆశీలతో వ్యాపారులకు భారం

పెడన, న్యూస్‌టుడే: పెడన పురపాలికలో సరకు రవాణా వాహనాల నుంచి వసూలు చేస్తున్న ఆశీలతో వ్యాపారులు నష్టపోతున్నారని పెడన పట్టణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆందోళన వెలిబుచ్చింది. ఛాంబర్ ప్రతినిధులు సోమవారం మున్సిపల్ కమిషనర్ కొండయ్యను కలిసి సమస్య వివరించారు. రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా ఆశీల పాటదారులు రవాణా వాహనాల నుంచి వసూలు చేస్తున్నారని ఈ ఛార్జీలను వ్యాపారులు చెల్లించాల్సి రావడంతో నష్టపోతున్నామన్నారు. పొరుగున ఉన్న మచిలీపట్నంలోనూ ఈ తరహా వసూళ్లు లేవన్నారు. ఈ క్రమంలో ఆశీల పేరుతో ఒక లారీకి రూ.200-రూ.500 వరకు వసూలు చేయడాన్ని నిరసించారు. వ్యాపారులు బొలిశెట్టి బాలరాజు, కొల్లిపర పాండురంగారావు, వీణం శ్రీనివాస్ తదితరులు కమిషనర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందన: ★ పెనమలూరు అంబేడ్కర్‌నగర్ కాలనీ చోడవరం రహదారి వెంట కొన్ని వీధి దీపాలు వెలగడంలేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా గ్రామకార్యదర్శి అహ్మద్‌కు ఆదివారం ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన సోమవారం ఉదయం ఆ ప్రాంతంలో 8 నూతన దీపాలు ఏర్పాటు చేయించారు.

★ గోసాల చింతకట్టపై వీధి కుళాయిలు ఏర్పాటు చేయించాలని స్థానికులు మూడ్రోజుల కిందట గ్రామకార్యదర్శి కూర్మారావు దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన ఈ ప్రాంతంలో వేర్వేరు చోట్ల రెండు కుళాయిలను ఏర్పాటు చేయించారు.

★ చోడవరం పంచాయతీ, పోస్టాఫీసు బజారుల్లో తరచూ తాగునీటి పైప్‌లైన్లు పగిలిపోతుండడంతో నీరు వృథాగా పోతోందని నాలుగురోజుల కిందట స్థానికులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా గ్రామ కార్యదర్శి నరసింహారావు దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. సోమవారం జరిగిన పంచాయతీ సర్వసభ్య సమావేశంలో ఆయా ప్రాంతాల్లో కొత్తగా తాగునీటి పైపులైన్లు ఏర్పాటు చేయించడానికి గానూ అంచనాలను తయారు చేయాలనే అంశాన్ని అజెండాలో చేర్చారు. ఈ ప్రతిపాదనను వెంటనే ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు పంపనున్నట్లు కార్యదర్శి తెలిపారు. – న్యూస్‌టుడే, పెనమలూరు

★ ఉయ్యూరు పట్టణం 14, 15 వార్డుల్లోని కాలువల్లో మురుగు నిలిచి దోమల బెడద ఎక్కువైందని స్థానికులు మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా పురపాలిక పారిశుద్ధ్య విభాగానికి ఫిర్యాదు చేశారు. స్పందించిన శానిటరీ విభాగం బాధ్యుడు ఫణీంద్ర ఆయా ప్రాంతాల్లో దోమల మందు పిచికారీ చేయించారు. – న్యూస్‌టుడే, ఉయ్యూరు

బస్టాండ్‌కి దారి చూపారు.. **కంకిపాడు, న్యూస్‌టుడే:** కంకిపాడు బస్టాండు తూర్పు మార్గంలో ఇనుప సామగ్రి, వ్యర్థాలు అడ్డుగా ఉండడంతో ప్రయాణికులు పడుతున్న అవస్థలపై ఈ నెల 19వ తేదీన 'బస్టాండ్‌కు దారేది' శీర్షికన చిత్రవార్త ప్రచురితమవగా ఉయ్యూరు ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రసాద్ స్పందించారు. వాటిని సిబ్బందితో తీయించి నడక మార్గం సరి చేయించారు. దీంతో ప్రయాణికులకు అవస్థలు తప్పాయి.

కూటమి ప్రభుత్వ పాలన విజయవంతం

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టిపాటి రామకృష్ణప్రసాద్ అన్నారు. సోమవారం కంకిపాడు వచ్చిన ఆయన పలువురు తెదేపా నాయకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల హామీలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కృషి చేస్తున్నారన్నారు.

బీసీసెల్ అధ్యక్షుడికి సన్మానం

కంకిపాడు గ్రామీణం, పెనమలూరు, న్యూస్‌టుడే: తెదేపా నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షుడిగా ఎంపికైన సంగెపు రంగారావును కంకిపాడు పద్మశాలి సంఘ నాయకులు సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పద్మశాలీల సమస్యలను వివరించారు. కార్యక్రమంలో పానకాల రావు, దుర్గాభవాని, బుద్ధుడు తదితరులు పాల్గొన్నారు. ★ పెనమలూరులో తెదేపా నాయకులు కోయ ఆనంద్, పీతా గోపీచంద్, తదితరులు సన్మానించారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

రామవరప్పాడు, న్యూస్‌టుడే: విద్యుత్తు తీగల మరమ్మతుల నేపథ్యంలో ఎనికేపాడు ఉపకేంద్రం పరిధిలో మంగళవారం ఉదయం 9 నుంచి 11.30 గంటల మధ్య ప్రసాదంపాడులోని కోళ్ల ఫార్మ బజార్, వివేకానంద స్కూల్ రోడ్, బీఎంపీఎస్ రోడ్ తదితర ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం ఉంటుందని ఈఈ పి.హరిబాబు తెలిపారు.

ఆలయ వార్షికోత్సవం

పెనమలూరు, న్యూస్‌టుడే: పెనమలూరు శ్రీగోపాలకృష్ణ స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం మంగళవారం నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్వామివార్లకు అభిషేకం, వార్షికహోమం, కల్యాణం జరపనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

అవే తప్పులు.. మళ్లీ తిప్పలు

లోపభూయిష్టంగా నాటి 'రీసర్వే' వివరాలు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: రెవెన్యూ రికార్డుల్లో కచ్చితత్వం, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారమంటూ వైకాపా హయాంలో నిర్వహించిన రీసర్వే చాలాచోట్ల తప్పులతడకగా కొనసాగింది. సర్వే సమయంలోనే పొరపాట్లు చేసిన రెవెన్యూ సిబ్బంది, ఆ ప్రక్రియ పూర్తయి, తుది వివరాలు ఖరారు చేసే క్రమంలోనూ వాటి పరంపర కొనసాగించారు. మహిళా రైతుని పురుషుడిగా పేర్కొనడం, పురుషుడి ఫోటో బదులు మహిళ ఫోటో ముద్రించడం, ఎవరివో ఆధార్, చరవాణి నంబర్లు మరెవరికో వేయడం, కులం, సర్వే నంబర్లు, విస్తీర్ణాలు సైతం మార్చేసి జగన్ బొమ్మలతో జారీ చేసిన పుస్తకాలు తీవ్ర దుమారం రేపాయి. తాజాగా వాటి స్థానే రాజముద్రతో ఇచ్చిన పుస్తకాల్లోనూ ఇవే పునరావృతమవ్వడం గమనార్హం. ● బిళ్లనపల్లికు చెందిన కాకుల సుజాతకు, ఆమె కుమారుడు శశిధర్‌కు అయిదేసి ఎకరాల చొప్పున పొలం ఉంది. రీ సర్వేకు ముందు ఎవరి సర్వే నంబర్లు వారికి, విస్తీర్ణం సక్రమంగానే ఉండేది. కానీ రీసర్వే పుస్తకాల్లో మాత్రం సుజాతకు చెందిన సర్వే నంబర్లు కూడా ఆమె కుమారుడి పుస్తకంలో చేర్చేశారు. దీంతో వీరికి బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు కావడంలేదు. పైగా వీరు బీసీ వర్గానికి చెందిన వారైతే గతంలో మాదిరి ఓసీ వర్గంగానే నమోదు చేశారు. ● బాపులపాడుకు చెందిన గూడవల్లి కృష్ణతులశమ్మను లక్ష్మీతులశమ్మగా పేర్కొనడంతో పాటు, ఆమెకు సర్వే నంబర్లు 124-3, 3ఎ, 124-5బిలో 2.62 ఎకరాలు ఉంటే రీసర్వే తర్వాత 1.92 ఎకరాలే ఉన్నట్లుగా పుస్తకం జారీ చేశారు. పైగా ఆమెని పురుషుడిగా పేర్కొనడంతో పాటు, ఆధార్, చరవాణి సంఖ్యలు సైతం ఎవరివో నమోదు చేశారు. తాజా పుస్తకంలోనూ ఇవే వచ్చాయి.



బీసీకు బదులు ఓసీగా నమోదు చేయడంతో పాటు, తల్లి సర్వే నంబర్లూ కుమారుడి పుస్తకంలో ముద్రించారు

మండలం	రీసర్వే జరిగిన గ్రామాలు	పాస్ పుస్తకాలు
గన్నవరం	9	4,383
బాపులపాడు	17	7,185
ఉంగుటూరు	27	7,338

సమన్వయ లోపం: ప్రభుత్వ రాజముద్రతో కేవలం భూముల విస్తీర్ణం, వాటి ఎల్పీఎం నంబర్లు, ఇతర వివరాలతో మాత్రమే కొత్త పాస్ పుస్తకాలను రూపొందించారు. గ్రామాల వారీగా గత నెల 2 నుంచి 9 వరకు గ్రామసభల్లో రైతులకు అందజేశారు. కానీ గతంలో వచ్చిన తప్పులతోనే ఇవీ రావడంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో తప్పులు దొర్లిన పుస్తకాలను వెనక్కి తీసుకుని కొత్తవి జారీ చేసేలా అధికార్లు దిద్దుబాటు చర్యలు చేపట్టారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

కానూరు, న్యూస్‌టుడే : తాడిగడప పురపాలిక, పెనమలూరు మండల పరిధిలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం ఈ పరిధిలోని 19 పరీక్ష కేంద్రాల్లో 10 వేలకు పైగా విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు పరీక్ష జరిగింది. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పెనమలూరు ట్రాఫిక్ సీఐ వెంకటనారాయణ ఏర్పాట్లు చేశారు.

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: పెరికీడులోని శ్రీచింతా సీతయ్య జూనియర్ కళాశాలను నాలుగు కళాశాలలకు చెందిన విద్యార్థులకు పరీక్ష కేంద్రంగా కేటాయించారు. 149 మంది విద్యార్థులకు పరీక్షలు రాయాల్సి ఉండగా, తొలిరోజు 13 మంది గైర్హాజరయ్యారని ప్రిన్సిపల్ కృపావతి తెలిపారు.

అక్రమకట్టడం కూల్చివేత

కానూరు, న్యూస్‌టుడే : కానూరు మురళీనగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమకట్టడాన్ని తాడిగడప పురపాలిక టౌన్‌ప్లానింగ్ సిబ్బంది సోమవారం కూల్చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ షేక్‌నజీర్ మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

తాడిగడప, న్యూస్‌టుడే: ప్రాధాన్య క్రమంలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. సోమవారం తాడిగడపలో వెలగపూడి రామకోటయ్య వీధి, లిప్రాకాలనీ, కిలారు శ్రీరాములు వీధిలో రూ.90 లక్షలతో నిర్మించిన సీసీరోడ్లను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో అనుమోలు ప్రభాకరరావు, కూటమి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

రిబ్బను కత్తిరిస్తున్న ఎమ్మెల్యే బోడేప్రసాద్, పక్కన నాయకులు

అత్యవసర వైద్యానికి సాయం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: అనారోగ్యానికి గురై శస్త్రచికిత్సకు డబ్బుల్లేక ఇబ్బంది పడుతున్న ఓ మహిళకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అండగా నిలిచారు. బాపులపాడు మండలం తిప్పనగుంటకు చెందిన తిరువీధి మేరీ గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరగా.. తన కుటుంబ సభ్యులు బాపులపాడు టీడీపీ అధ్యక్షుడు కొమ్మారెడ్డి రాజేష్ ద్వారా యార్లగడ్డను ఆశ్రయించారు. స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి కార్యాలయ అధికార్లతో మాట్లాడి, రూ.49,492 ఎల్వోసీ మంజూరు చేయించారు. సోమవారం దీనికి సంబంధించిన పత్రాలను అందజేశారు. సాయల నాగేశ్వరరావు, కణజం సాంబశివరావు పాల్గొన్నారు.

ఎల్వోసీ పత్రాలు అందిస్తున్న యార్లగడ్డ వెంకట్రావు

చట్టాలపై అవగాహన తప్పనిసరి

కాటూరు(ఉయ్యూరు(గ్రామీణం), న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు తమకు రక్షణగా ఉండే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఉయ్యూరు రూరల్ ఎస్సై డి.సుభాషిణి సూచించారు. సోమవారం కాటూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పోక్సో చట్టం, బాల్య వివాహాల నిరోధం, మత్తు పదార్థాల వల్ల అనర్థాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపవద్దని, రహదారి భద్రతా నిబంధనలు పాటించాలని కోరారు.

విద్యార్థులకు సూచనలిస్తున్న ఎస్సై సుభాషిణి

పింఛను ఇప్పించి ఆదుకోండి

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: 'రెండు సార్లు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. ఒక కన్ను కనిపించదు. నడిస్తే ఎప్పుడు పడిపోతారో తెలియదు. అయినా పింఛను కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోందని ఉయ్యూరు మండలం కాటూరు గ్రామానికి చెందిన విజయలక్ష్మి వాపోయారు. 'నా భర్త మస్తాన్‌రావు లేవలేని స్థితిలో ఉండటంతో కుటుంబపోషణ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఎప్పటి నుంచో ఇలాగే ఉంటున్నా అధికారులు స్పందించడం లేదు. సదరం ధ్రువపత్రం కోసం దరఖాస్తు చేసుకుంటే ఒకటి రెండేళ్లకు కంటిచూపు వస్తుందని నమోదు చేశారట. దీంతో పింఛను కూడా రాదని అంటున్నారు. మండల స్థాయిలో తిరిగి తిరిగి విసిగిపోయి కలెక్టర్‌కు నా భర్త పరిస్థితిని చూపించాలని అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి ఇక్కడికి తీసుకొచ్చాం. మా పరిస్థితి గమనించి ఇప్పటికైనా పింఛను ఇప్పించి ఆదుకోవాలని' విజయలక్ష్మి వేడుకున్నారు.

మస్తాన్‌రావు, విజయలక్ష్మి

సోమవారం.. సేంద్రియ వారం

సేంద్రియ సాగును ప్రోత్సహించడంతో పాటు, సేంద్రియ ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించే ఉద్దేశంతో బాపులపాడు ప్రభుత్వ కార్యాలయాల సముదాయాల వద్ద ప్రతి సోమవారం కూరగాయలు, ఆకుకూరలను విక్రయిస్తున్నారు. వివిధ గ్రామాల్లో ప్రకృతి సాగు విధానంలో పండించిన వివిధ రకాల కూరగాయలతో ఇక్కడ ఓ స్టాల్ ఏర్పాటు చేస్తున్నారు. కార్యాలయాల్లో పనిచేసే అధికారులు, సిబ్బంది, పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే సందర్శకులు వీటిని కొనుగోలు చేస్తున్నారు. - న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్

భక్తిశ్రద్ధలతో గీతాపారాయణం

గండిగుంట(ఉయ్యూరు(గ్రామీణం), న్యూస్‌టుడే: గండిగుంట దత్తదేవాలయ ప్రాంగణంలోని గణపతి సచ్చిదానంద జ్ఞాన బోధసభలో సంపూర్ణ శ్రీమద్భగవత్ గీతాపారాయణాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. లోక కల్యాణం, విశ్వశాంతి కోసం సంపూర్ణ గీతా పారాయణం నిర్వహించామని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. 150 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నసమారాధన జరిగింది.

రాకపోకలకు నరకయాతనే

పోరంకి రామాపురంకాలనీకి వెళ్లే ప్రధానరోడ్డు మొదట్లో రోడ్డు గోతులమయంగా మారడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడంలేదు. ఇటీవల డ్రెయినేజీ పనుల నిమిత్తం గోతులు తవ్వి పనులు పూర్తి చేశారు. కానీ రోడ్డు మొదట్లో రోడ్డును సమాంతరంగా చేయకుండా వదిలేశారు. దీంతో వాహనదారులు, ప్రజలు, వృద్ధులు, చిన్నపిల్లలు రాకపోకలకు నరకయాతన పడుతున్నారు. గుంతలతో ద్విచక్రవాహనదారులు రాత్రివేళ పడిపోతున్నారు. ఇప్పటికైనా పురపాలిక అధికారులు స్పందించి అవసరమైన చర్యలు చేపట్టి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు - న్యూస్‌టుడే, పోరంకి

అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అంగన్‌వాడీ సిబ్బందికి అన్యాయం చేసిందని ఏపీ రైతుసంఘ జిల్లా నాయకుడు సీహెచ్.శ్రీహరి ఆరోపించారు. సోమవారం కంకిపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ వర్కర్స్, అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండురోజుల రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన ఆయన మాట్లాడుతూ.. అంగన్‌వాడీలకు కనీసవేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఇచ్చిన హామీలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు అధ్యక్షురాలు నళిని కుమారి, సీఐటీయూ నాయకులు లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే పట్టించుకోవడం లేదని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరావు విమర్శించారు. గన్నవరం ఐసీడీఎస్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ప్రాజెక్ట్ కార్యదర్శి ఏ.కనకదుర్గ, సీఐటీయూ మండల కన్వీనర్ తాతబ్బాయి, అంగన్‌వాడీ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు శాంతి పాల్గొన్నారు.

కంకిపాడు ఐసీడీఎస్ కార్యాలయం వద్ద నిరాహారదీక్ష

విద్యాభివృద్ధికి భాగస్వామ్యం అవసరం

ఉయ్యూరు, న్యూస్‌టుడే: విద్యాంజలి 2.0 పోర్టల్ ద్వారా పాఠశాలల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో అవసరమని ఉయ్యూరు ఎంఈవో, విద్యాంజలి కోర్సు డైరక్టర్ బి.సుధారాణి అన్నారు. ఉయ్యూరు జెడ్పీ పాఠశాలలో సోమవారం జరిగిన విద్యాంజలి 2.0 శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. స్వచ్ఛంద, కార్పొరేట్ సంస్థలు, పూర్వ విద్యార్థి సంఘాలు, విశ్రాంతి ఉద్యోగులు, నిపుణులు, మేధావులు ఈ మహోద్యమంలో పాల్గొని విద్యాభివృద్ధితో పాటు పాఠశాలల అభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.వి.నాగేశ్వరరావు, రిసోర్స్ పర్సన్ పి.వి.రమణ, హెచ్‌ఎం సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఈవో సుధారాణి

ద్విచక్రవాహనం ఢీ..ఒకరికి గాయాలు

కంకిపాడు గ్రామీణం: ద్విచక్రవాహనం ఢీ కొట్టడంతో ఒకరికి తీవ్రగాయాలైన ఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. కాకినాడ జిల్లా బెండపూడికి చెందిన బల్లా బాబ్జి మద్దూరులో చెరకు కొట్టేందుకు వచ్చాడు. ఈనెల 21న అనారోగ్యంతో బాధపడుతూ.. ఆసుపత్రికి వెళ్లేందుకు కరకట్టపై నడిచి వస్తుండగా గుర్తుతెలియని బైకు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాబ్జికి తీవ్రగాయాలు కాగా తోటి కూలీలు విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారంతో కంకిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోక్సో కేసులో నిందితుడికి రిమాండ్

చిట్టినగర్, న్యూస్‌టుడే: పోక్సో కేసులో నిందితుడికి 14 రోజులు రిమాండ్ విధించినట్లు కొత్తపేట సీఐ చిన కొండలరావు సోమవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కామయ్యతోపు, శ్రీనివాసనగర్ ప్రాంతానికి చెందిన యగ్ని హేమంత్ నాగసాయి(27) కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. సాయిరాం థియేటర్ సమీపంలోని నాగమ్మ సత్రం ప్రాంతంలో 16 ఏళ్ల బాలికకు మాయమాటలు చెప్పి ఆమె ఇష్టానికి వ్యతిరేకంగా బలవంతంగా శారీరక సంబంధం పెట్టుకున్నాడు. ఈ నేపథ్యంలో ఈనెల 19వ తేదీన ఆ బాలిక కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. పశ్చిమ ఏసీపీ ఎన్‌ఎస్‌వీకే.దుర్గారావు దర్యాప్తు అనంతరం నిందితుడిని అరెస్టు చేసి చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి అతనికి రిమాండ్ విధించడంతో విజయవాడ సబ్‌జైలుకి తరలించినట్లు సీఐ తెలిపారు.

దాడి చేసిన వ్యక్తికి..

ఉయ్యూరుగ్రామీణం: స్థలం వివాదంలో జరిగిన ఘర్షణలో ఒకరిపై దాడిచేసిన వ్యక్తికి కోర్టు రిమాండ్ విధించింది. ఉయ్యూరు రూరల్ ఎస్సై కె.సురేశ్‌బాబు తెలిపిన వివరాల మేరకు.. చిన ఓగిరాలకు చెందిన యార్లగడ్డ శ్రీనివాసరావు, పశ్చిమాల కనకదుర్గారావుకు మధ్య పెద ఓగిరాల పరిధిలో స్థలం విషయమై వివాదంతో తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఆదివారం సాయంత్రం వివాద స్థలంలోకి కనకదుర్గారావు అక్రమంగా ప్రవేశించి శ్రీనివాసరావు కుమారుడు సాయికృష్ణను ఇనుపరాడ్డుతో కొట్టి గాయపరిచాడు. దీంతో వారు ఫిర్యాదు చేయగా కోర్టు ఉత్తర్వులు ఉల్లంఘిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న కనకదుర్గారావును అరెస్టు చేసి సోమవారం కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

ప్రకటన

మా క్లయింటు అడుసుమిల్లి సుధాకర్ గారి కుమారుడు అడుసుమిల్లి నవీన్ కుమార్, నివాసం: డి.నెం. 5-15, ట్యాంక్ బజార్, నిడమానూరు, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియ చేయునది ఏమనగా... దిగువ షెడ్యూలు ఆస్తిని కొనుగోలు నిమిత్తం మా క్లయింటు సజ్జ సుబ్బారావు గారి భార్య సజ్జ సుజన కుమారి నుండి విక్రయ అగ్రిమెంట్ [illegible]

బండ్ల సాంబశివరావు, డి. నాగలక్ష్మి, న్యాయవాదులు
డి.నెం.27-20-3, [illegible] విజయవాడ. ది.23-02-2026

ప్రకటన

[illegible]

తేది : 23-02-2026
Y. Bala Krishna, B.Sc., L.L.B., Advocate,
Near: Patamata Sub Registrar Office,
Kalanagar, Benz Circle, Vijayawada-10,
Ph: 9347284499

విజయరాజరాజేశ్వరీ..శరణు

ప్రత్యేకాలంకరణలో అమ్మవారు, హాజరైన మహిళలు

పెనమలూరు, న్యూస్‌టుడే: పెదపులిపాక శ్రీ విజయరాజరాజేశ్వరీ దేవి ఆలయంలో మూడ్రోజుల పాటు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. వేదపండితులు గోపూజ, శివునికి అభిషేకం, సామూహిక లలితాపారాయణం జరిపించారు. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త శ్రీ మల్లాప్రగడ శ్రీమన్నారాయణ లలితా సహస్రనామ విశిష్టతను వివరించారు. ఆశ్రమ పీఠాధిపతి శ్రీ వాసుదేవానందగిరి స్వామిజీ ఆధ్వర్యాన సాయంత్రం ఆలయంలో ఉపాలయ అధిష్టాన దేవతాహోమాలు, అమ్మవారి పల్లకీసేవ, విశేషహారతులు, పవళింపు సేవలు జరిగాయి.

ఆలయానికి పల్లకీ బహూకరణ

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడు ధర్మకోనేరు చెరువు వద్ద ఉన్న శ్రీభ్రమరాంబిక సమేత శ్రీశైల మల్లికార్జునస్వామి ఆలయానికి పెరికీడుకు చెందిన నండూరి శర్మ, పద్మావతి దంపతులు సోమవారం పల్లకీ బహూకరించారు. ఆలయ నిర్వాహకులు గూడవల్లి చిన్నా, నాగయ్య, రమేష్, రాంబాబు, పెరికీడు శివాలయం కమిటీ సభ్యులు రంగారావు, బాబు, సాంబశివరావు పాల్గొన్నారు.

పల్లకీ అందిస్తున్న దాతలు

సాంకేతిక పరిజ్ఞానంతో ఉపాధి అవకాశాలు

రామవరప్పాడు, న్యూస్‌టుడే: రోజు రోజుకు అభివృద్ధి చెందుతున్న నూతన సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధిస్తే ఉన్నత ఉద్యోగావకాశాలు అందిపుచ్చుకోవచ్చని ట్యూషన్స్ ఫర్ యూ సంస్థ సాంకేతిక నిపుణులు ఈలూరి వంశీ కృష్ణ అన్నారు. ఎనికేపాడులోని ఎస్‌ఆర్‌కే కళాశాలలో సీఎస్‌ఈ(ఎఐఎంఎల్) విద్యార్థులకు గత ఆరు రోజులుగా జరుగుతున్న 'మల్టీ మోడల్ జనరేటివ్ ఏఐ' వర్క్‌షాపు సోమవారంతో ముగిసింది. ఈ సందర్భంగా విద్యార్థులు మల్టీమోడల్ ఏఐ ఆధారంగా రూపొందించిన ప్రాజెక్టులు ప్రదర్శించారు. ప్రిన్సిపల్ కె.రమేష్, సీఎస్‌ఈ విభాగాధిపతి అనూష అధ్యాపకులు పాల్గొన్నారు.

సహకార సంఘం ఉద్యోగుల నిరసన

హనుమాన్‌జంక్షన్: తమ సమస్యల పరిష్కారం కోరుతూ కొన్ని నెలలుగా ఆందోళన బాట పట్టిన సహకార సంఘం ఉద్యోగులు సోమవారం వినూత్నంగా నిరసన తెలియజేశారు. బాపులపాడు మండలం తిప్పనగుంట, చిరివాడలతో పాటు, తేలప్రోలు కేడీసీసీ బ్యాంకు పరిధిలోని 6 సహకార సంఘాల ఉద్యోగులు పొట్టిపాడులో ఎన్టీఆర్ విగ్రహానికి వినతిపత్రాలు సమర్పించారు. జీవో 36 అమలు, వేతన సవరణ, ఉద్యోగ విరమణ వయసు ప్రభుత్వ 62కు పెంచడం డిమాండ్లతో నినాదాలు చేశారు.

గ్రహణం మొర్రిపై అవగాహన సదస్సు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం మండలం చిన్నఅవుటపల్లి డా.సుధా, నాగేశ్వరరావు సిద్ధార్థ దంత వైద్య కళాశాల ఆవరణలో గ్రహణంమొర్రి అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. అంగిలి చీలిక, గ్రహణం మొర్రి సంబంధిత అవగాహన సదస్సును శస్త్రచికిత్సల విభాగాధిపతులు డా.కోటేశ్వరరావు, డా.శ్రీకాంత్ డా.రవి చంద్ర, డా.కిరణ్‌లతో కలిసి ప్రిన్సిపల్ డాక్టర్ రామోజీరావు ప్రారంభించారు. అనంతరం పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి సూచనలు, సలహాలు చేశారు.

సమరశంఖం విజయవంతానికి పిలుపు

కంకిపాడు, న్యూస్‌టుడే: డిమాండ్ల సాధనలో భాగంగా రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) ఆధ్వర్యంలో ఈ నెల 25న 'సమరశంఖం' పేరుతో విజయవాడలోని ధర్నాచౌక్ వద్ద నిర్వహించే 'మహాధర్నా'ను విజయవంతం చేయాలని జిల్లా శాఖ అధ్యక్షుడు పీకా ఇమ్మానుయేలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కంకిపాడులోని సంఘ కార్యాలయంలో సోమవారం గోడపత్రికలతో ప్రదర్శన చేశారు. సంఘ ప్రతినిధులు ఎ.శ్రీనివాసమూర్తి, పి.వి.కృష్ణమోహన్, మీర్జా ముతహర్ తదితరులు పాల్గొన్నారు.

వేతన బకాయిలు చెల్లించాల్సిందే

గండిగుంట(ఉయ్యూరు(గ్రామీణం), న్యూస్‌టుడే : వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ ఉయ్యూరు మండల సీఐటీయూ కన్వీనర్ బి.రాజేశ్ ఆధ్వర్యంలో గండిగుంట గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం ఆందోళన చేశారు. ఐద్వా మహిళా సంఘం మండల కన్వీనర్ కీర్తి, పావని, పంచాయతీ వర్కర్స్ నాయకురాలు లక్ష్మీరాజ్యం, రంగమ్మ, శ్రీను పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు సంత్ గాడ్గేబాబా

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: పేదప్రజలకు కుల, మత, వర్గ బేధాలు లేకుండా అనాథ శరణాలయాలు, కళాశాలలు, పాఠశాలలు, గోసంరక్షణ కేంద్రాలను ఏర్పాటుచేసిన సంత్ గాడ్గేబాబా ప్రతిఒక్కరికీ ఆదర్శమని భాజపా జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్ అన్నారు. సోమవారం కంకిపాడు బస్టాండు కూడలిలో సంత్ గాడ్గేబాబా జయంతి నిర్వహించి ఆయన సేవలను కొనియాడారు. కంకిపాడు, పెనమలూరు పార్టీ మండల అధ్యక్షులు గుళ్లపూడి శ్రీనివాసరావు, ఎట్టాల శ్రీనివాసరావు, దీవి రోహిణీకుమార్, మహిధర్ పాల్గొన్నారు.

ఇళ్లు తొలగించొద్దని వినతి

కానూరు, తాడిగడప, న్యూస్‌టుడే : యనమలకుదురు కొండ వెనక ప్రాంతంలో సర్వే నంబరు 14లో గత 30 ఏళ్లుగా నివాసం ఉంటున్న తమ ఇళ్లను తొలగించవద్దంటూ స్థానికులు కమిషనర్ షేక్‌నజీర్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. తమకు న్యాయం చేయాలని కోరారు.

చెత్త సేకరణ నిలిపివేత

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడు గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటి పన్నుల బకాయిలు భారీగా పేరుకుపోయిన నేపథ్యంలో అధికారులు వసూళ్ల పురోగతిపై దృష్టి సారించారు. పన్నులు చెల్లించకపోతే కుళాయి ద్వారా నీటి సరఫరా నిలిపివేయడంతో పాటు, చెత్త సేకరణ చేయమంటూ ముందస్తుగానే మైకు ప్రచారం చేశారు. ఈ క్రమంలోనే మేడేపూడి సుబ్బారావు నగర్ రోడ్డులో ఉన్న అపార్టుమెంట్‌లో వారం రోజుల నుంచి చెత్త సేకరణ నిలిపేశారు. 40 ఫ్లాట్లలో నివసిస్తున్న వారిలో సగానికి పైగా యజమానులు ఏళ్ల నుంచి పన్నులు చెల్లించకపోవడంతో అధికార్లు ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. అసాధారణంగా పెంచిన పన్నులు తగ్గిస్తామంటూ పదేళ్ల నుంచి సభలు, సమావేశాలు పెడుతున్న అధికారులు, ఇప్పటివరకు తుది నిర్ణయం ప్రకటించలేదని, అలాంటప్పుడు నిర్బంధ వసూళ్లకు పాల్పడడం ఏమిటంటూ ఫ్లాట్లలో నివసిస్తున్న వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రైవేటు రిక్షాలో చెత్త తరలిస్తున్న అపార్ట్‌మెంట్ సిబ్బంది

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజినల్ ఆఫీసు, విజయవాడ.
4వ అంతస్తు, ధూమ్ కాంప్లెక్స్, శ్రీనివాసనగర్, బ్యాంక్ కాలనీ, విజయవాడ-520008.

పోరంకిలో నూతన శాఖను ప్రారంభించుటకు ఆవరణ కావలెను

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు పోరంకిలో నూతన శాఖను ప్రారంభించుటకు మెయిన్‌రోడ్ సందు 900 - 1300 చ.అ.ల కార్పెట్టు ఏరియాతో సకల సదుపాయాలు, సౌకర్యాలతో సమృద్ధికరమైన విద్యుత్తు, పార్కింగ్ సౌకర్యాలతో గ్రౌండ్ ఫ్లోర్ కలిగియున్న యజమానులు / పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్స్ నుండి ఆఫర్లు ఆహ్వానించుచున్నది. ఈ వసతి వెంటనే ఇచ్చుటకు సిద్ధముగా ఉండవలెను. ఆసక్తి కలిగిన ఆఫరుదారులు ది.02-03-2026 తేదీ సాయంత్రం 5.00 గం॥ల లోగా పైన పేర్కొన్న చిరునామాకు రెండు వేర్వేరు కవర్లపైన "టెక్నికల్ బిడ్" మరియు "ప్రైస్ బిడ్" అని వ్రాసి మరియు టెక్నికల్ బిడ్‌తోపాటు రూ.5,000/- బయానాను సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్, విజయవాడ పేరుమీద విజయవాడలో జమయ్యేలాగా డిమాండ్ డ్రాఫ్టును తీసి వారి ఆఫర్లను సమర్పించవలెను. పబ్లిక్ సెక్టార్ యూనిట్స్ / గవర్నమెంటు డిపార్టుమెంట్స్‌కు చెందిన ఆవరణ కలిగియున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరములకు దయచేసి www.centralbankofindia.co.in కు లాగిన్ కాగలరు. బ్యాంక్ వారు ఎలాంటి కారణములు చూపకుండానే ఆఫర్‌ను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు పూర్తి హక్కు కలిగియున్నారు.

ది రీజనల్ హెడ్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజినల్ ఆఫీస్, విజయవాడ

(c) eenadu

గుడివాడ

• గుడివాడ • పామర్రు • అవనిగడ్డ

మా పొలాల మాటేమిటి సారూ...

గుడివాడ, న్యూస్‌టుడే: బాపులపాడు మండలం కాకులపాడు గ్రామంలోని తన 58 సెంట్ల పొలాన్ని ప్రభుత్వ భూమిగా 22ఏలో చేర్చారని దీనివలన తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అట్లూరి సీతారామస్వామి గుడివాడ ఆర్డీవో కార్యాలయంలో సోమవారం జరిగిన రెవెన్యూ క్లినిక్‌లో ఫిర్యాదు చేశారు. మరో ఐదుగురు గుడివాడ ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యంకు వారి సమస్యలను తెలుపుతూ అర్జీలను సమర్పించారు. గత సర్వేలో తమ పొలాలను తప్పుగా చూపారని, రీసర్వే చేయాలని లింగవరం గ్రామవాసులు ముగ్గురు విజ్ఞప్తి చేశారు. ☛ పురపాలక సంఘం కౌన్సిల్ హాలులో కమిషనర్ సింహాద్రి మనోహర్ నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో సత్యనారాయణపురంలో డ్రెయినేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని రెండు ప్రాంతాల వాసులు విన్నవించారు. గుడివాడ తుమ్మల రామబ్రహ్మం పార్కులో వాకర్ల కోసం వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేయాలని వాకర్స్ నేతలు వినతులు సమర్పించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

గుడివాడ: 89775 35999 పామర్రు : 80085 74684 అవనిగడ్డ: 80085 74679

? కోడూరు మండలంలోని ఉల్లిపాలెం, సాలెంపాలెం, వేణుగోపాలపురం, హరిపురం గ్రామాలను కలిసి ఉన్న పులివర్తి వారి లెఫ్ట్ ట్రిబ్యుటరీ డ్రెయిన్ గత రెండేళ్లుగా పూడిక తీయకపోవడంతో పొలాలు ముంపునకు గురవుతూ రైతులు నష్టపోతున్నారు. డ్రెయిన్ పూడిక తీయించాలి.

? కోడూరు మండలంలోని న్యాఇరాలి డ్రెయిన్ నుంచి నదిలోకి నీరు వెళ్లే షట్టర్లు పాడైపోయి ఉప్పునీరు సముద్రం నుంచి పొలాల వైపు రావడంతో బీడు భూములుగా వదిలివేశారు. వెంటనే షట్టర్లు కొత్తవి ఏర్పాటు చేసి బీడు భూములను సాగులోకి తీసుకురావాలి.

- గుడిశేవ సూర్యనారాయణ, ఉల్లిపాలెం, కోడూరు మండలం

✔ పులివర్తి వారి లెఫ్ట్ ట్రిబ్యూటరీ డ్రెయిన్ 2024లో పూడిక తీయించాము. వచ్చే ఏడాది పూర్తి స్థాయిలో పూడిక తీయిస్తాం.

✔ పాలకాయతిప్ప అవుట్‌ఫాల్ స్లూయిస్ శిథిలావస్థకు చేరడంతో కొత్తది నిర్మించేందుకు సుమారు రూ.5కోట్లతో ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించాం. త్వరలోనే ఈసమస్యకు పరిష్కారం వస్తుంది.

- కరీం, కోడూరు మండల డ్రెయినేజీ ఏఈ

- న్యూస్‌టుడే, కోడూరు

ఇంటర్మీడియట్ పరీక్షలకు 945 మంది గైర్హాజరు

గుడివాడ: జిల్లాలోని 98 పరీక్ష కేంద్రాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు 36567 మంది జనరల్ విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా వారిలో 945 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ ఇంటర్ వారు 1598 మంది పరీక్ష రాయాల్సి ఉండగా వారిలో 153 మంది గైర్హాజరు అయ్యారు. పరీక్ష కేంద్రాలకు 100 అడుగుల దూరంలో జిరాక్స్ దుకాణాలు, ఇంటర్నెట్ సెంటర్లు మూయించారు. పోలీసులు, అధ్యాపకులు విద్యార్థుల హాల్ టికెట్లను తనిఖీ చేసి కేంద్రాలోకి పంపారు. గుడివాడ పట్టణంలోని పలు కళాశాలల వద్ద పరీక్ష సమయంలో ట్రాఫిక్ నిలిచి పోయింది.

శ్రీవిద్య కళాశాల పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు, కుటుంబీకులు

పామర్రు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ప్రారంభమైన ప్రథమ సంవత్సరం ఇంటర్ పరీక్షల ప్రశాంతంగా జరిగాయి. సోమవారం పరీక్షలకు 229 మంది హాజరు కావాల్సి ఉండగా 223 మంది హాజరయ్యారని పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు తెలిపారు.

మొవ్వ(కూచిపూడి): మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. పరీక్ష రాయడానికి వచ్చిన మొదటి సంవత్సరం విద్యార్థులను అధికారులు తనిఖీ చేశారు. జనరల్ విద్యార్థులతో పాటు వృత్తివిద్యార్థులు కలిపి 168 మందికి గాను 16 మంది గైర్హాజరయ్యారు. ఘంటసాల మహాత్మాగాంధీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్(బాలికల కళాశాల) విద్యార్థులు కూడా మొవ్వలోనే పరీక్షలు రాశారు. ఎం.శ్రీనివాసరావు(అవనిగడ్డ), డీవోగా ఎం.ఆదివిష్ణు(నిమ్మకూరు) పర్యవేక్షణ అధికారులుగా వచ్చారు. తొలిరోజు సిట్టింగ్ స్క్వాడ్‌గా అవనిగడ్డ కళాశాల హిందీ అధ్యాపకులు ఎం.చంద్రశేఖర్ తనిఖీ చేశారు.

కబడ్డీ చిచ్చర పిడుగులు

మంటాడ(పమిడిముక్కల), పామర్రు రూరల్ - న్యూస్‌టుడే

రెడ్డిపాలెంకి చెందిన పేద కుటుంబాల బాలబాలికలు క్రీడా నైపుణ్యంతో విజేతలుగా నిలిచారు. వీరు తాడంకి జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతూ క్రీడారంగంలో మెరిసిపోతున్నారు. ఇటీవల విజయవాడలో ఓ సంస్థ నిర్వహించిన కబడ్డీ టోర్నమెంటులో ప్రథమ స్థానంలో నిలిచారు. దీంతో జూన్‌లో చెన్నైలో జరిగే సౌత్ ఇండియా కబడ్డీ టోర్నమెంటులో రాష్ట్రం తరఫున ఆడేందుకు సిద్ధమవుతున్నారు. నలుగురిలో ముగ్గురు బాలికలు కావడం విశేషం. వీరు వ్యాయామ ఉపాధ్యాయుడు రవీంద్రబాబు శిక్షణలో తర్ఫీదు పొందుతున్నారు. తోటవల్లూరులోని హీల్ సంస్థ ఈ కబడ్డీ క్రీడాకారులకు శిక్షణ ఇవ్వనుంది.

ట్రోఫీతో పీఈటీ రవీంద్రబాబు

కూతకు వెళితే బొంగరంలా తిరుగుతూ పాయింట్లు తీసుకురావడంలో నేర్పరి పదో తరగతి విద్యార్థిని పీరీంట్ల వల్లి. 2025 మార్చిలో కర్నూలు జిల్లా ఐడ్వేల్‌లో జరిగిన స్టేట్ టోర్నమెంటులో ఉత్తమ ప్రతిభాప్రదర్శన, ఆగస్టులో గుంటూరులో జూడ్ నిర్వహించిన కబడ్డీ పోటీల్లో 17 ఏళ్లలోపు విభాగంలో ప్రథమ స్థానం సాధించింది. కర్నూలు జిల్లా జోలాపురంలో జరిగిన 17 ఏళ్లలోపు విభాగం బాలికల రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచింది.

రన్నింగ్‌లో పతకాలు సాధించిన 10వ తరగతి విద్యార్థిని బోయ వెంకటలక్ష్మి కబడ్డీలోనూ మేటి అని చెప్పుకొంటోంది. 2023, నవంబరు గుడివాడలో జరిగిన 600 మీటర్ల రన్నింగ్ విభాగంలో జిల్లాస్థాయిలో, 2024 బాపట్ల జిల్లా చిట్టిబలానిపాలెంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో, అవనిగడ్డలో జరిగిన జిల్లాస్థాయి లో 400మీటర్ల పోటీలలో ద్వితీయ స్థానంలో నిలిచింది. గత సంవత్సరం కడప జిల్లా పులివెందులలో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ సబ్‌జూనియర్స్ పోటీల్లో మూడో స్థానం సాధించింది. కర్నూలు జిల్లా ఐడ్వేల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ సబ్‌జూనియర్స్ పోటీల్లో ద్వితీయ శ్రేణిలో నిలిచింది.

ఆటలో కూతకు వచ్చినవారిని ఒడుపుగా పట్టి పాయింట్లు తేవడంలో 7వ తరగతి విద్యార్థిని **రౌతు సాయి కుమారి** కీలకంగా వ్యవహరిస్తుంది. 2025 మార్చిలో జరిగిన రాష్ట్రస్థాయి 14 ఏళ్లలోపు బాలికల విభాగంలో జిల్లా తరఫున పాల్గొని బంగారు పతకం సాధించింది.

ప్రత్యర్థి బరిలోకి వెళ్లి వారికి అందకుండా పాయింట్లు తీసుకురావడంలో పదో తరగతి విద్యార్థి **ఆళ్ల తులసీరామ్** దిట్ట. అవనిగడ్డలో జిల్లాస్థాయిలో జరిగిన 17 ఏళ్లలోపు విభాగం కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచాడు.

పేదల జీవితాల మెరుగుదలే పీ4 లక్ష్యం

చిన్నారికి వినికిడి పరికరం అందిస్తున్న ఎమ్మెల్యే రాము

గుడివాడ, న్యూస్‌టుడే: పేదల జీవన విధానంలో మార్పులు తీసుకుని వచ్చి వారి ఆర్థిక ప్రగతికి దోహద పడటమే పీ4 ప్రధాన లక్ష్యం అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక ప్రజావేదికలో బాపూజీ నగర్‌కు చెందిన బధిరుడైన 8 ఏళ్ల మహ్మద్ రసూల్‌కు ఎన్నారై వీర్నాల బాలాజీ సహకారంతో ఖరీదైన వినికిడి పరికరాన్ని సోమవారం రాము అందించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి ముందుచూపుతో పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించారని, దీనికి చాలా మంది ఎన్నారైలు తమ సహకారం అందిస్తున్నారన్నారు. కూటమి పార్టీ నేతలు పాల్గొన్నారు.

విద్యాంజలి పోర్టల్‌పై శిక్షణ

గుడివాడ, న్యూస్‌టుడే: పాఠశాలలోని అన్ని అవసరాలను విద్యాంజలి పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని గుడివాడ ఎంఈవో 2 బి.బాలాజీ పేర్కొన్నారు. స్థానిక ఎస్‌పీఎస్ పురపాలక ఉన్నత పాఠశాలలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విద్యాంజలి విద్యా పోర్టల్‌పై ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ఆర్పీలు బొబ్బిలి నాగేశ్వరరావు, మధుసూదన బాలాజీ, మిద్దె శ్రీనివాసరావు, ఎస్ఎంసీ ఛైర్మన్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, సీఆర్ఎంటీలు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహన చోదకులకు శిరస్త్రాణం తప్పనిసరి

పామర్రు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహన చోదకులు శిరస్త్రాణం తప్పని సరిగా వినియోగించాలని లేదంటే చర్యలు తప్పవని పామర్రు ఎస్.ఐ వి.రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. బల్లిపర్రు సెంటర్‌లో జాతీయ రహదారి 65పై బ్లాక్ స్పాట్ వద్ద చోదకులకు సోమవారం అవగాహన కల్పించారు. అధిక లోడు, అధిక వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం అని, నిర్లక్ష్యం వలన ప్రాణాలు పోతాయని సూచించారు.

'మన కోసం మనం ట్రస్ట్'కు రూ.లక్ష విరాళం

డాక్టర్ డి.ఆర్.కె.ప్రసాద్‌కు విరాళాన్ని అందజేస్తున్న దాతలు

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి గ్రామస్థులు మొక్కపాటి పాండురంగారావు జ్ఞాపకార్థం భార్య పార్వతమ్మ చల్లపల్లి అభివృద్ధి ఉద్యమం కోసం మనుమలు శివకార్తీక్, ఫణీంద్ర ద్వారా మనకోసం మనం ట్రస్ట్‌కు రూ.లక్ష విరాళాన్ని నిర్వాహకులు డాక్టర్ డి.ఆర్.కె.ప్రసాద్‌కు సోమవారం అందజేశారు. ఈసందర్భంగా దాతలు స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు, నిర్వాహకుల్ని అభినందించారు.

వీబీజీ రామ్‌జీ పథకంతో ఉపాధికి ఊతం

పాతఎడ్లంక(అవనిగడ్డ గ్రామీణం): కేంద్ర ప్రభుత్వం రూపొందించిన వీబీజీ రామ్‌జీ పథకం గ్రామీణ ప్రాంతాల్లో శ్రమజీవుల ఉపాధికి ఊతంగా ఉంటుందని భాజపా నేత, పథకం జిల్లా కన్వీనర్ జీవీ నగరాయలు చెప్పారు. పాత ఎడ్లంకలో ఉపాధి హామీ పథకంపై గ్రామస్థులకు సోమవారం అవగాహన కల్పించారు. భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు బోగాది చంద్రశేఖర్, భూపతి సుబ్రహ్మణ్యం, చిట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జూద శిబిరాలపై పోలీసుల నిఘా

పెదపారుపూడి, న్యూస్‌టుడే: మండలంలోని మహేశ్వరపురం, భూషణగుళ్ల, దూళ్లవానిగూడెం, మోపర్రు, వెంట్రప్రగడ, వానపాముల గ్రామాలలో జూద శిబిరాలను విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారు. ఆయా గ్రామాల ప్రజలు జూదం ఆడి తాగి చేసే అల్లరి తట్టుకోలేక పోలీసులకు సమాచారం ఇచ్చినా వారు దాడులు చేసేలోపే తప్పించుకుంటున్నారని చెబుతున్నారు. జూద నిర్వాహకులు పోలీసులు వచ్చే దారిలో తమ సొంత మనుషులను పెట్టి వారికి డబ్బులు ఇచ్చి పోలీసులు వచ్చే సమాచారం ముందుగానే తెలుసుకుని తప్పించుకుంటున్నారు. ఉన్నతాధికారులు వీటిపై ప్రత్యేక నిఘా పెట్టి జూదం అరికట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయంపై పెదపారుపూడి ఎస్సై ఆర్.శ్రీధర్‌బాబును వివరణ కోరగా జూద శిబిరాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇప్పటికే అన్ని గ్రామాలలో డ్రోన్ ద్వారా నిఘా పెట్టామని అన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

ఘంటసాల, న్యూస్‌టుడే: తాడేపల్లిలో తెదేపా నేత యార్లగడ్డ వీరభద్రరావు మాతృమూర్తి కృష్ణబాయమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, తెదేపా నాయకులు వీరభద్రరావును పరామర్శించారు.

బాబూరావు మృతి తీరనిలోటు

అవనిగడ్డ: గొప్ప చరిత్ర పరిశోధకుడు యద్దనపూడి విఠల్ వేణుగోపాలరావు (కరణం బాబూరావు) మరణం పరిశోధక, సాహిత్య రంగాలకి తీరని లోటని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. అపూర్వమైన దివిసీమ చరిత్రను వెలికి తీయాలనే తపనతో కృషి చేసిన గొప్ప చరిత్రకారుడు బాబూరావు అని కొనియాడారు.

ఎంఆర్ సాహితీ పురస్కారం ప్రదానం

కృష్ణకిషోర్‌కు పురస్కారాన్ని అందిస్తున్న వికాస సమితి సభ్యులు

గుడివాడ(సత్యనారాయణపురం): తెలుగు భాష వికాస సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవంలో భాగంగా సాహితీవేత్త కృష్ణకిషోర్‌కు ఎం.ఆర్ నాగేశ్వరరావు స్ఫూర్తి పురస్కారాన్ని విశ్రాంత ఎంఈవో బి.శంకర్‌నాథ్, డైట్ కాలేజీ విశ్రాంత ప్రిన్సిపల్ ఎంవీజీ ఆంజనేయులు సోమవారం అందజేశారు. తెలుగు భాషపై బాల్యం నుండే పట్టు సాధించేలా ప్రతి ఒక్కరికీ అవగాహన పెంచాలన్నారు. సమితి సమన్వయకర్త డీఆర్‌బీ ప్రసాద్, ఎన్జీవో నాయకులు షేక్ ఫరీద్ భాష, వసుధ బసవేశ్వరరావు, అవిర్నేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

పతకాలను చూపుతున్న విద్యార్థులు

గుడివాడ, న్యూస్‌టుడే: నిడదవోలులో ఇటీవల జరిగిన 3వ సౌత్ ఇండియా గోజు రియో కరాటే ఛాంపియన్‌షిప్‌లో పట్టణంలోని రాఘవేంద్ర నగర్ శ్రీసాయి షైనింగ్ స్టార్ పబ్లిక్ స్కూలు విద్యార్థులు సత్తా చాటారని ప్రిన్సిపల్ లింగమనేని ప్రవంతి పేర్కొన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను, కోచ్ రామకృష్ణను నిర్వాహకుడు లింగమనేని జగదీష్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్యశిబిరానికి స్పందన

రోగులను పరీక్షిస్తున్న వైద్య బృందం

పామర్రు(గ్రామీణం, న్యూస్‌టుడే: నిమ్మకూరులో సోమవారం నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్యశిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా నేతృత్వంలో స్థానిక కల్యాణ మండపంలో ఎన్టీఆర్ ట్రస్టు సహకారంతో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి వారు వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ శ్రావణ్‌కుమారి, జ్యోతి, మన్విత, రవిశంకర్, శరత్, కృష్ణప్రసాద్, లక్ష్మణ్ పాల్గొని 142 మందిని పరీక్షించారు. తెదేపా మండల అధ్యక్షుడు కుదురవల్లి ప్రవీణ్‌చంద్ర, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: పేదల ఆరోగ్య రక్షణే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని గుడ్లవల్లేరు ఎంపీడీవో ఎండీ ఇమ్రాన్ పేర్కొన్నారు. శేరీకల్వపూడిలో విలేజ్ క్లినిక్ వద్ద అధునాతన మొబైల్ డయోగ్నస్టిక్ యూనిట్ బస్సు ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను సోమవారం నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు, వృద్ధులు పాల్గొన్నారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించాలని, లేదంటే ప్రాణాపాయం ఉంటుందని వైద్యాధికారి ఎం.యశశ్విని వివరించారు. ఈ మొబైల్ పరీక్షా కేంద్రంలో ప్రధానమైన మూడు పరీక్షా పరికరాలు పనిచేయడం లేదని సర్పంచి కొత్తూరి లక్ష్మీనారాయణ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఫిర్యాదు చేయగా మచిలీపట్నం నుంచి సాంకేతిక నిపుణులు సాయంత్రం 5 గంటలకు వచ్చి వాటిని బాగు చేయడం గమనార్హం.

ప్రభుత్వం సంక్షేమ పథకాల అమల తీరు బాగు

పామర్రు, న్యూస్‌టుడే: ప్రభుత్వం జారీ చేసిన చట్టాలను అధికారులు అమలు జరిపితేనే సంబంధిత వర్గాలకు మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. సోమవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. ఇటీవల భువనేశ్వర్‌లో నిర్వహించిన సమావేశంలో అక్కడికి వచ్చిన వారందరూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రశంసించారని చెప్పారు. కూటమి ప్రవేశపెట్టిన పీ4 పథకం ఎంతో మందికి ఉపయోగపడుతుందని వివరించారు. బడ్జెట్‌లో మూడో వంతు సంక్షేమానికి కేటాయించడం వల్ల కృతజ్ఞతలు తెలియజేశారు.

ఓటర్ల జాబితా తయారీపై వీడియో కాన్ఫరెన్స్

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ డివిజనల్ పంచాయతీ అధికారి కార్యాలయంలో గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డీఎల్‌పీవో జి.సంపత్ కుమారి, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించాలి

చల్లపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రబడ్జెట్‌లో వ్యవసాయ, అనుబంధ రంగాలకు తగినన్ని నిధులు కేటాయించి, రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్‌బెనర్జీ సోమవారం అన్నారు. ఈ బడ్జెట్ రైతులను, కౌలురైతులను తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయ రీసర్వే అధికారిణి సి.హెచ్.నీలిమకు అందజేశారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్‌బాబు, రైతుసంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ, అభివృద్ధిని అందిస్తూ ముందుకెళ్తుందని తెదేపా మండల అధ్యక్షుడు వీరపనేని శివరామప్రసాద్ అన్నారు. తోట్లవల్లూరులో సోమవారం 'మై టీడీపీ యాప్' గోడ ప్రతులను ఆవిష్కరించారు. నేతలు శివశంకర్, ప్రకాష్, రమణ, గోపాలకృష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్లు అనగా కృష్ణా జిల్లా గుడివాడ పట్టణం డోర్.నెం. 2/54-ఎ కాపురస్తులు 1) మానికొండ వెంకటరావు గారి కుమారుడు వెంకట సత్యనారాయణ, వీరి కుమారుడు వెంకట సాయినేత్రలు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా.. నా క్లయింట్లు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని హైదరాబాద్ వాస్తవ్యులైన బుస్సరౌతు నరసింహారావు గారి భార్య బుస్సరౌతు డింపుల్ పూజిత, D/o జనపాల వెంకట చంద్రశేఖర్ గారి వద్ద నుండి కొనుగోలు చేయుటకు ది. 29-11-2025వ తేదీన వారి నుండి అస్వాధీన విక్రయ ఎగ్రిమెంటు పొందియున్నారు. సదరు విక్రయ ఎగ్రిమెంటు తేదీన క్రయ ధనము మొత్తములో రూ. 16,00,000/-లు బయానాగా చెల్లించినారు. మిగిలిన క్రయధనము సదరు ఎగ్రిమెంటు తేదీ నుండి మూడు నెలల 15 రోజులు లోగా చెల్లించి వారి నుండి రెగ్యులర్ రిజిష్టర్డు క్రయ దస్తావేజు పొందవలసియున్నది. నా క్లయింట్లు షెడ్యూలు దాఖలా ఆస్తిని కొనుగోలు చేయుటలో ఎవ్వరికైనా ఏవిధమైన అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు గానీ ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి పది రోజుల లోపుగా వ్రాతపూర్వకముగా తెలియజేయవలసినదిగాను, లేని యెడల షెడ్యూలు దాఖలా ఆస్తిని నిర్వివాద ఆస్తిగా పరిగణించి నా క్లయింట్లు సదరు బుస్సరౌతు డింపుల్ పూజిత గారి వద్ద నుండి రెగ్యులర్ రిజిష్టర్డు క్రయ దస్తావేజు పొందగలరని, దరిమిలా వచ్చే ఏవిధమైన అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు గానీ నా క్లయింట్లను ఏవిధముగానూ బైండు చేయజాలదని నా క్లయింట్లు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారము ఇందుమూలముగా తెలియజేయటమైనది.

షెడ్యూలు దాఖలా ఆస్తి వివరము:-

కృష్ణా జిల్లా, గుడివాడ సబ్.రి. వారి యిలాకా, గుడివాడ మున్సిపల్ 16వ వార్డులో చేరిన గుడివాడ గ్రామంలోని స్థిరాస్తి పై స్వభావములో చూపిన విధముగా నాకు సర్వ హక్కులు కలిగి మీకు నేను విక్రయించుటకు ఏర్పాటు చేసుకున్న గుడివాడ గ్రామంలోని రీ.సర్వే నెం: 189రు లోగడ గల డోర్.నెం: 16-275-1రు అసెస్మెంట్ నెం: 1068014358రు చ॥గ॥ 246 1/3 ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు. **తూర్పు:** మేడిబోయిన సత్యనారాయణ గారి స్థలము, **దక్షిణం:** మున్సిపల్ బజారు, **పడమర:** తప్పెట్ల వెంకట నారాయణ వగైరాల స్థలము, **ఉత్తరం:** శేగు బలరామయ్య గారి స్థలము. ఈ హద్దుల మధ్య చ॥గ॥ 246 1/3లు ఖాళీ నివేశన స్థలము.

ఇట్లు: **నీలం బెంజిమెన్,** అడ్వకేట్
D.No: 16/261-A5, S.N.Puram,
Gudiwada - 521 301. Cell : 94407 40022.
గుడివాడ, ది. 23-02-2026

చట్టాలపై అవగాహన అవసరం

వల్లూరుపాలెం(తోట్లవల్లూరు), న్యూస్‌టుడే: చట్టాలపై విద్యార్థులకు కనీస అవగాహన కలిగి ఉండాలని పమిడిముక్కల సీఐ చిట్టిబాబు అన్నారు. వల్లూరుపాలెంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాల వినియోగం, పోక్సో వంటి అంశాలపై సోమవారం అవగాహన కల్పించారు. ఎస్సై పరిమి కిషోర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెదపారుపూడి, న్యూస్‌టుడే: వానపాముల జడ్పీ హైస్కూల్‌లో ఎస్సై ఆర్.శ్రీధర్‌బాబు చట్టాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత, బాలబాలికల రక్షణ, పోక్సో చట్టం, బాల్యవివాహాల నిరోధం, మత్తు పదార్థాల వ్యతిరేకత వంటి అంశాలపై వివరించారు.

నరేగా సామాజిక తనిఖీ గ్రామసభ

పెదపారుపూడి, న్యూస్‌టుడే: పెదపారుపూడిలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ గ్రామసభ సోమవారం నిర్వహించారు. డీఆర్‌పీ రాజాబాబు మాట్లాడుతూ ఉపాధి పనుల్లో ఏమైనా అభ్యంతరాలు ఉంటే గ్రామసభ దృష్టికి తీసుకునిరావాలన్నారు.

రామాలయానికి రూ.3.61 లక్షల విరాళం

తాడంకి(పమిడిముక్కల): నూతనంగా నిర్మితమైన తాడంకిలోని సీతారామచంద్రస్వామి ఆలయానికి సోమవారం రూ.3.61లక్షలు విరాళం అందింది. స్థానిక పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ బొర్రా వీరవెంకట రామ్మోహనరావు (చినబాబు) రూ.2,25,999, ఈడే వెంకటసత్యనారాయణ రూ.1,00,116 తదితరులు విరాళాలు అందజేశారు. మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, బొర్రా, దాతలు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళాలిస్తున్న దాతలు

సైన్స్ మెటీరియల్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే పాటూరి రామయ్య, ఎస్సై వేమన చందన తదితరులు

జటావత్ రెడ్డి సేవలు ఆదర్శనీయం

ఘంటసాల: మాజీ సర్పంచి జటావత్ రెడ్డి సామాజిక సేవలు ఆదర్శనీయమని మాజీ ఎమ్మెల్యే పాటూరి రామయ్య తెలిపారు. సోమవారం తెలుగురావుపాలెంలో మాజీ సర్పంచి జటావత్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన స్తూపం వద్ద నివాళుర్పించారు. శ్రీకాకుళం ఎస్సీ బాలికల వసతి గృహంలో పదో తరగతి విద్యార్థినులకు సైన్స్ స్టడీ మెటీరియల్‌ను మాజీ ఎమ్మెల్యే పాటూరి రామయ్య, ఎస్సై వేమన చందన ఆవిష్కరించి విద్యార్థినులకు పంపిణీ చేశారు. సర్పంచి ప్రసాద్‌బాబు, డేవిడ్ రాజు పాల్గొన్నారు.

ప్ర క ట న

నా క్లయింటు ఎన్.టి.ఆర్.జిల్లా రూరల్ మండలము ఆటోనగర్ వై .ఎస్ .ఆర్.తాడిగడప డోర్ నెం.1108/1రు కాపురస్తులు అల్లంశెట్టి లేటు రాధాకృష్ణ గారి కుమారుడు కోటేశ్వరరావు గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా, వీరికి చెందిన ఈదిగువ షెడ్యూలు ఆస్తిని హామీగా ఉంచి ఏదేని బ్యాంకులలో ఋణమును పొందుటకు ప్రయత్నము చేయుచున్నారు. ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని అల్లంశెట్టి రాధాకృష్ణ గారు ది.24-06-1974 వతేదీన అల్లంశెట్టి మల్లేశ్వరమ్మ గారికి దఖలు పరచి అందుకుగాను దఖలు దస్తావేజు నెం.1916/1974 రుగా రిజిస్టరు చేయించారనియు,సదరు దస్తావేజు నందు మల్లేశ్వరమ్మ గారికి జీవిత కాలము అయివేజు హక్కును, వారి తదనంతరము వీరి కుమారులు కోటేశ్వరరావు గారికిన్ని సురేష్ బాబు గారికిన్ని పూర్తి హక్కులు కలుగుసటుల దఖలు దస్తావేజు రిజిస్టరు చేయించారనియు తెలుపుతూ తదుపరి మల్లేశ్వరమ్మ గారికి గల జీవితకాలపు హక్కును వదులుకొనుచు అందుకుగాను హక్కు విడుదల దస్తావేజు నెం.512/2026 రుగా రిజిస్టరు చేయించినారని తెలియచేయుచున్నారు.అయితే మల్లేశ్వరమ్మ గారు రాధాకృష్ణ గార్లు కలసి లోగడ అనగా ది. 13-06-2012 వతేదీన అల్లంశెట్టి కోటేశ్వరరావు గారికి దఖలు దస్తావేజు నెం.1320/2012 రుగా రిజిస్టరు చేయించి తదుపరి వారందరును కలసి దఖలు దస్తావేజును రద్దు పరచుకొనుచు ది.01-08-2016 వతేదీన రద్దు దస్తావేజు నెం.1862/2016 రుగా రిజిస్టరు చేయించారనియు అయితే రద్దు కాబడిన దస్తావేజు నెం.1862/2016 రు గైరువీలు (పోయినది) అయినదని తెలియచేయుచున్నారు. కనుక ఈ దిగువ షెడ్యూలు ఆస్థిపై ఎవరికైనను ఏవిధములైన చెల్లదగు అభ్యంతరములు,కోర్టు జప్తులు,ఇంజక్షన్లు, భాగలబ్ద తగాదాలు వగైరాలు ఏదైనా వున్నచో ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజులలోపు ఈ దిగువ తెలిపిన అడ్రస్‌కు రిజిస్టరు పోస్టు తిరుగుటపా ద్వారా పంపవలసినది,లేనిచో అభ్యంతరములు లేవని ఎంచి నాక్లయింటు ఏదేని బ్యాంకులలో ఋణమును పొందెదరు. తదుపరి వచ్చు క్లయిములు, అభ్యంతరములు నాక్లయింటును ఏవిధముగాను బైండు చేయజాలవు. **ఆస్తిషెడ్యూలు:** కృష్ణాజిల్లా,పామర్రు గ్రామ పంచాయతీ.పామర్రు మండలము రీ సర్వే నెం .268 రు డివిజన్ రీత్యా రీ సర్వే నెం .268/10 డోర్ నెం. 23-121 పాత అసెస్మెంట్ నెం.3737, కొత్త అసెస్మెంట్ నెం.2035980001090రు దాఖలా స్థిరాస్తికి హద్దులు. తూర్పు:అల్లంశెట్టి సురేష్ బాబు గారి ఆస్థి.దక్షిణము :అల్లంశెట్టి కోటేశ్వరరావు మరియు నందిపాటి పద్మారెడ్డి గార్ల ఆస్థి పడమర:కోటి వాసు గారి ఆస్థి, ఉత్తరము:పంచాయతీ రోడ్డు. పై నాలుగు హద్దుల మధ్య చ.గ 146.5 ర్లు లేక చ.మీ 122.57ర్లు స్థిరాస్తి నివేశన స్థలము అందలి కట్టడములు అందలి యావత్తు ఈజ్‌మెంటు హక్కులతో సహా. **పి. రామమోహనరావు, దామ లక్ష్మణ కుమార్, పి.ఎస్.టి. వెంకటేశ్వర్లు, అడ్వకేట్స్.**

డోరు నెం.23-2-1, సత్యనారాయణపురం, విజయవాడ-11, సెల్: 9392114922

తెదేపా నాయకుడు మృతి

గోవింద ప్రభాకర్‌రావు

కపిలేశ్వరపురం (పమిడిముక్కల), న్యూస్‌టుడే: కపిలేశ్వరపురానికి చెందిన తెదేపా నాయకుడు ముల్పూరి గోవింద ప్రభాకర్ రావు విజయవాడలో వైద్యచికిత్స పొందుతూ సోమవారం మరణించారు. పార్టీ ఆవిర్భావం నుంచి క్రియాశీలక సభ్యుడిగా ఉంటూ మంచి వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. కపిలేశ్వరపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ అధ్యక్షునిగా పనిచేశారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

నేత్రదానం

పార్వతి

పామర్రు, న్యూస్‌టుడే: పామర్రుకు చెందిన పార్వతి ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు. దీంతో వాసవీ క్లబ్ అధ్యక్షుడు దివ్వెల శివయ్య, తదితరులు మృతురాలి కుమారుడు వంశీతో నేత్రదానంపై మాట్లాడి అంగీకరింపజేశారు. ఈ నేపథ్యంలో వాసవీ క్లబ్ అధ్యక్షులు తాడిగడపకు చెందిన ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలకు సమాచారం అందించగా సిబ్బంది వచ్చి సోమవారం మృతురాలి కార్నియాలను సేకరించారు. కమలాకరనాథ్, సాయిబాబు పాల్గొన్నారు.

జాబ్ మేళాతో విద్యార్థులకు అవకాశం

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.మాధవి, టెక్నాలజీ సిబ్బంది

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వ వేమూరి సుందరరామయ్య ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో జవహర్ నాలెడ్జి సెంటర్(జేకేసీ), ఐక్యూఏసీ వారు సంయుక్తంగా 'డ్రోన్ పైలెట్- జాబ్ మేళాను' సోమవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.మాధవి అధ్యక్షతన జేకేసీ సమన్వయకర్త మల్లేశ్వరమ్మ, ఐక్యూఏసీ సమన్వకర్త కేర్ మంజుల ఆధ్వర్యంలో జాబ్‌మేళా జరిగింది. సొసైటీ ఫర్ లెర్నింగ్ టెక్నాలజీస్(ఎస్‌వోఎల్‌ఈటిఈ)వారు నిర్వహించిన జాబ్‌మేళాకు 58 మంది విద్యార్థులు పేర్లు నమోదు చేసుకున్నారు. జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు వేమూరి పరిశుద్ధరాజు, తెదేపా నాయకులు మండవ బుజ్జికోటేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలకు బ్యాటరీ వాహనాల అందజేత

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: మహిళాలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే చంద్రబాబు ధ్యేయమని తెదేపా మండల అధ్యక్షుడు వీరపనేని శివరామప్రసాద్ పేర్కొన్నారు. డ్వాక్రా గ్రూపుల ద్వారా మహిళలు రూ.24 వేలు చెల్లిస్తే బ్యాటరీ సైకిళ్లు అందజేస్తామన్నారు. తెదేపా నాయకులు వీరంకి పరుశురామ్, పండు స్వామి, లుక్కా రేణుకారావు, గోపాలకృష్ణ, వల్లూరు రాంబాబు, తటూకూరి రమణ, మూడే శివశంకర్, ఏపీఎం సాంబశివరావు, డీప్యూటీ ఎంపీడీవో శ్యాంసన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పామర్రు: ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా ఆదేశాల మేరకు స్థానిక వెలుగు కార్యాలయం వద్ద ఎలక్ట్రికల్ సైకిళ్లు పంపిణీ చేశారు. ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు ఏఎంసీ ఛైర్మన్ జన్ను శోభన్‌బాబుల చేతుల మీదుగా కార్యక్రమం జరిగింది. అధికారులు, కూటమి నాయకులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

మొవ్వ(కూచిపూడి): అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలంటూ మొవ్వ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు మొవ్వ కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్షలు సోమవారం నిర్వహించారు. దీక్షలో సంఘ అధ్యక్షురాలు డి.రాజారత్నం మాట్లాడారు. వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శీలం నారాయణరావు సంఘ కార్యదర్శి టి.శివకుమారి, గౌరవ అధ్యక్షురాలు విజయలక్ష్మి పాల్గొన్నారు.

పామర్రు: ఎన్నికలకు ముందు అంగన్‌వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని జిల్లా సీఐటీయూ కార్యదర్శి ఒ.గంగాధరప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల యూనియన్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడారు.

(c) eenadu

పదో తరగతి పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి?

- విద్యార్థుల్లో సందేహాల నివృత్తికి అవకాశం
- 'ఈనాడు-ఈటీవీ-విద్యాశాఖ ఆధ్వర్యంలో ఫోన్ ఇన్ రేపు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నాయి. విద్యార్థులు పుస్తకాలతో కుస్తీపడుతూ ఎవరికి వారు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నారు. ప్రభుత్వం కూడా వివిధ కార్యక్రమాలు అమలు చేస్తూ వారికి ప్రత్యేకంగా బోధిస్తోంది. అయితే పరీక్షల్లో ఎలాంటి ప్రశ్నలు వస్తాయో.. మంచి మార్కులు వస్తాయో లేదో అన్న ఆందోళన అందరిలోనూ ఉంటుంది. తల్లిదండ్రులకు కూడా అనేక సందేహాలు ఉంటాయి. ఎలా చదివితే మంచి మార్కులు వస్తాయి.ఏయే సబ్జెక్టులకు ఎంత సమయం కేటాయించాలి.ఏయే చాప్టర్లలో ఎక్కువ ప్రశ్నలు వస్తాయి. ప్రశ్నల సరళి ఎలా ఉంటుంది.సిలబస్ బయట ప్రశ్నలు కూడా అడిగే అవకాశం ఉంటుందా? మంచి మార్కులు సాధించడం ఎలా? ఇలాంటి అనేక సందేహాలు నివృత్తి చేసుకునే అవకాశాన్ని ఈనాడు కల్పిస్తోంది. దీనిలో భాగంగానే జిల్లా విద్యాశాఖాధికారితో పాటు ఆయా సబ్జెక్టుల నిపుణులు అందరినీ ఒకే వేదికపైకి తీసుకొస్తోంది.

ఉపాధ్యాయుడు	సబ్జెక్టు	ఫోన్ నంబరు
కె.బాలకృష్ణ	తెలుగు	99492 77148
జె.రూన్సీ	హిందీ	92929 09954
పీఆర్ సీతాకుమారి	ఇంగ్లీష్	92904 50064
కె.వాహిని	గణితం	94417 63640
కె.అంకాలరావు	భౌతికశాస్త్రం	93904 31368
వీఎస్ మల్లేశ్వరరావు	జీవశాస్త్రం	98495 01067
షాజహాబేగం	సాంఘికశాస్త్రం	92939 45076
బి.దుర్గాదీప్తి	సంస్కృతం	98494 58556
ఎండీ హనీఫ్	ఉర్దూ	89786 77336

ఫోన్ చేయాల్సిన సమయం: ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు
తేదీ: ఫిబ్రవరి 25, బుధవారం

విద్యుత్తు అదాలత్ నేడు

సూర్యారావుపేట : విద్యుత్తు సమస్యల పరిష్కారానికి మంగళవారం ఉదయం సూర్యారావుపేటలోని విద్యుత్తు సర్కిల్ కార్యాలయంలో విద్యుత్తు అదాలత్ నిర్వహించనున్నారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. నగర విద్యుత్తు వినియోగదారులు బిల్లుల్లో లోపాలు, లో ఓల్టేజీ, సరఫరాలో అంతరాయాలు, మీటరు పనితీరుపై అనుమానం... తదితర సమస్యలను లిఖిత పూర్వకంగా తెలియజేస్తే పరిష్కరిస్తామని ఈఈ రవీంద్రబాబు తెలిపారు.

నగరమా.. నరకమా!

- వాహనాలతో కిక్కిరిసిన బందరు రోడ్డు
- ఇంటర్ పరీక్షల తొలి రోజే యాతన...

"ఇంటర్ పరీక్షల తొలి రోజే విజయవాడలో ట్రాఫిక్ భారీగా స్తంభించింది. కీలకమైన బందరు రోడ్డు, బెంజి సర్కిల్ పద్మవ్యూహాన్ని తలపించాయి. పరీక్ష ముగిశాక ఒక్కసారిగా విద్యార్థులు, వారి తల్లిదండ్రుల వాహనాలు, ప్రైవేటు విద్యాసంస్థల బస్సులు ఒకేసారి రోడ్డుపైకి రావడంతో కిలోమీటర్ల కొద్దీ వాహనాలు ఆగిపోయాయి. ఎండ తీవ్రత పెరగడం, ఆపై బందరు రోడ్డు ఇసుకేస్తే రాలనంతగా కిక్కిరిసి ప్రజలు నరకం చూశారు. బెంజి సర్కిల్‌లో ట్రాఫిక్ సాధారణ స్థితికి రావడానికి గంటపైనే పట్టింది."

బందరురోడ్డులో ఇంటర్ పరీక్షలు రాసి బయటకు వచ్చిన విద్యార్థుల అవస్థలు

బెంజి సర్కిల్ పరిసరాల్లో 27 కేంద్రాలు...

ఇంటర్ పరీక్షలకు నగరంలో వివిధ ప్రాంతాల్లో 71 కేంద్రాలు ఉన్నాయి. వీటిలో నిత్యం రద్దీగా ఉండే బెంజి సర్కిల్, చుట్టుపక్కల ప్రాంతాల్లో 27 పరీక్షా కేంద్రాలను ఇంటర్మీడియట్ బోర్డు కేటాయించింది. విద్యార్థులను వదిలిపెట్టి, తిరిగి తీసుకెళ్లేందుకు కేంద్రాలకు వచ్చే తల్లిదండ్రుల కార్లు, ద్విచక్ర వాహనాలకు తోడు బస్సులు భారీగా వస్తున్నాయి. ఉదయం వేర్వేరు సమయాల్లో పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు రావడంతో పెద్దగా ఇబ్బందిలేదు. మధ్యాహ్నం 12 గంటలకు పరీక్షయ్యాక అందరూ ఒకేసారి రోడ్డెక్కడంతో పరిస్థితి దారుణంగా మారింది. కనీసం నడిచేందుకూ దారి కనిపించలేదు. అంబులెన్సులు కూడా ట్రాఫిక్‌ను దాటేందుకు అష్టకష్టాలు పడ్డాయి.

బెంజిసర్కిల్ వద్ద ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయిన అంబులెన్స్

నలుదిక్కులా చుక్కలు...

బందరు రోడ్డుకు ఇరువైపులా ఎక్కువ కాలేజీలు ఉన్నాయి. బెంజిసర్కిల్ నుంచి ఇందిరాగాంధీ స్టేడియం వరకు, పటమట వైపు ఆటోనగర్ వరకు వాహనాలు బారులు తీరాయి. ఈ రద్దీ ప్రభావం కేవలం బందరు రోడ్డుకే పరిమితం కాలేదు. చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపైనా పడింది. పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డు, శిఖామణి సెంటర్, సిద్ధార్థ, జమ్మిచెట్టు సెంటర్, తదితర ప్రాంతాల్లోనూ రద్దీ ప్రభావం కనిపించింది. – ఈనాడు, అమరావతి

ప్రత్యామ్నాయం అవశ్యం...

పరీక్షల వేళ ఇంటర్మీడియట్ బోర్డు కానీ పోలీసులకు కానీ ప్రత్యామ్నాయ ప్రణాళికను రూపొందించలేదు.

- విద్యార్థులను తీసుకొచ్చే బస్సులను కేంద్రాల వద్ద కాకుండా దూరంగా నిలిపేలా పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి, అక్కడే ఉంచేలా చూడాలి.
- కేంద్రాలకు సమీపంలో ఖాళీ రోడ్లనూ ఉపయోగించుకోవాలి.
- పరీక్షయ్యాక బస్సులన్నీ ఒకేసారి కాకుండా విడతల వారీగా పంపించాలి.
- బందరు రోడ్డు, బెంజి సర్కిల్, ఇతర ముఖ్య ప్రాంతాల్లో సాధారణ ట్రాఫిక్‌ను రెండు గంటలు అనుమతించకుండా.. ప్రత్యామ్నాయ మార్గాల్లో మళ్లిస్తే కొంత ఉపశమనం కలిగే వీలుంది.

ఆంధ్రా లయోలా జూనియర్ కళాశాల కేంద్రానికి వచ్చిన విద్యార్థులు

ఇంటర్ పరీక్షలు మొదలయ్యాయ్..

విజయవాడ సిటీ, మాచవరం, న్యూస్‌టుడే : ఇంటర్మీడియట్ పరీక్షలు సోమవారం సజావుగా ప్రారంభమయ్యాయి. నగరంలోని వీబీ సిద్ధార్థ, శారదా కళాశాలల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలను కలెక్టర్ లక్ష్మీశ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని, విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించామని తెలిపారు. మాల్‌ప్రాక్టీస్‌ను నివారించేందుకు చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. డీఐఈఓ బి.ప్రభాకరరావు మాట్లాడుతూ.. జిల్లాలో 36,567 మంది పరీక్ష రాయాల్సి ఉండగా... 35,622 మంది హాజరయ్యారని వెల్లడించారు. విద్యార్థులను ఉదయం 8.30 గంటలకే కేంద్రాల్లోకి అనుమతించారు. కేంద్రాల పరిసరాలు విద్యార్థులు, తల్లిదండ్రులతో కళకళలాడాయి.

భూ సమస్యలకు కాయకల్ప చికిత్స

'క్లిక్' అయిన రెవెన్యూ క్లినిక్‌లు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : నగరంలోని కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్‌ల నిర్వహణ ద్వారా భూ సమస్యలను పరిష్కరించగలుగుతున్నట్లు కలెక్టర్ జి.లక్ష్మీశ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇది జిల్లాలో విజయవంతంగా అమలు అవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరి 5వ తేదీన కార్యక్రమం ప్రారంభించగా.. ఈ నెల 16వ తేదీ వరకు మొత్తం 332 అర్జీలు అందినట్లు వెల్లడించారు. వీటిలో 22-ఎకు సంబంధించి 36, ఆర్వోఆర్ 59, మ్యుటేషన్లు 18, ఎఫ్-లైన్ 70, ఇతర సమస్యలకు సంబంధించి 121 వినతులు అందాయని తెలిపారు. అర్జీల్లో 97 పూర్తి స్థాయిలో పరిష్కరించినట్లు ఆయన వివరించారు.

రంజాన్ వేళలు
ఇఫ్తార్: (మంగళవారం) సాయంత్రం: 6.17
సహరి: (బుధవారం) ఉదయం: 5.10

ఫైబర్‌నెట్ వర్క్ మెయింటెనెన్స్ కోసం వెండర్స్ కావలెను
విజయవాడ మరియు గుంటూరు ప్రాంతాలలో ఫైబర్ లేయింగ్ (Fiber Laying) ఆప్టికల్ ఫైబర్ కేబుల్ (OFC), నిర్వహణ కోసం అనుభవం ఉన్న సర్వీస్ పార్ట్‌నర్స్ ACT FIBERNET కోసం కావలెను.
ఇది దీర్ఘకాలిక ప్రాజెక్ట్. వివరాల కోసం నేరుగా వచ్చి కలవగలరు.
(ఉ. 9.30 నుండి మధ్యాహ్నం 1 గంట మధ్యలో)
జాక్సన్, పరమేష్
ACT FIBERNET
LEPL ICON MALL
2వ అంతస్తు, పటమట, NH-16, విజయవాడ, NTR జిల్లా

గరుడ పతాకావిష్కరణ

మంగళగిరీశా.. లక్ష్మీప్రాణేశా..

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ధ్వజారోహణ కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి ధ్వజ స్తంభానికి గరుడ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వామి వారి కల్యాణోత్సవానికి భక్త జనులను, దేవతలను ఆహ్వానించేందుకు సూచికగా ఈ క్రతువు నిర్వహించారు. గరుత్మంతునికి నివేదన చేసిన ప్రసాదాన్ని గరుడ ముద్దలుగా సంతానం లేని దంపతులకు అందజేశారు.

వాట్సప్‌లోనే అద్దె వ్యవహారాలు

- తమిళంలోనే లావాదేవీల సంభాషణలు...
- మ్యూల్ ఎకౌంట్ల కేసులో నలుగురు నిందితులకు కస్టడీ

ఈనాడు - అమరావతి: అద్దె ఖాతాల వ్యవహారాల కోసం నిందితులు ప్రత్యేకంగా ఓ వాట్సప్ గ్రూప్ పెట్టేశారు. లావాదేవీల వ్యవహారాలు, నగదు జమ, బదిలీ, ఓటీపీలన్నీ.. దానిలోనే జరిగాయి. ఇందులో నలుగురే సభ్యులుగా ఉన్నారు. వీరు పట్టుబడినా.. ఇంకెవరు ఉన్నారో తెలియకుండా సూత్రధారులు జాగ్రత్తపడ్డారు. యనమలకుదురులో వెలుగుచూసిన మ్యూల్ ఎకౌంట్స్ కేసులో నలుగురు నిందితులను సైబర్ పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. తొలిరోజు సోమవారం రవికుమార్ (ఏ1), స్టీవెన్ (ఏ2), బాజి (ఏ3), దుర్గాప్రసాద్ (ఏ4)లను అద్దె ఖాతాల వ్యవహారాలపై ప్రశ్నించారు. చెన్నైవాసి సుబ్రమణి రాజా వెంకట్ పాత్రపై ఆధారాలు లభించగా ఏ5గా చేర్చారు. అతను శుక్రవారం లొంగిపోయే వీలుంది.

అంతా తమిళంలోనే... వాట్సప్ గ్రూప్‌లో నలుగురు సభ్యులు రెండేసి నెంబర్లతో ఉన్నారు. రవికుమార్, అతని సోదరుడు స్టీవెన్‌లు సభ్యులుగా ఉన్నారు. మరో ఇద్దరు చెన్నైవాసులు. ఒకరు సుబ్రమణి రాజా వెంకట్, మరొకరి వివరాలు తెలియలేదు. వీరంతా తమిళులే కావడంతో గ్రూప్‌లో సంభాషణలన్నీ తమిళంలోనే సాగాయి. ఇంకెన్ని గ్రూప్‌లు ఉన్నాయి? ఇంకెందరు ఉన్నారో.. తెలియలేదు. ఏ1, ఏ2లు.. రాజా వెంకట్ ఒక్కరే తెలుసని వెల్లడించారు.

ఫోర్జరీ సంతకంతో.. శ్రీనివాస్ అనే వ్యక్తితో ఇండియన్ బ్యాంకులో రవికుమార్.. 'శ్రీనివాస బుక్స్ అండ్ స్టేషనరీ' పేరుతో కరెంట్ ఖాతా తెరిపించాడు. తర్వాత అతని చెక్కుతో ఖాతా నుంచి డబ్బు డ్రా చేసేందుకు చెక్కుపై శ్రీనివాస్ సంతకాన్ని ఫోర్జరీ చేశాడు. దీనిని బ్యాంకు సిబ్బంది గుర్తించి నిలదీశారు. అసలు ఖాతాదారు శ్రీనివాస్‌ను పిలిపించగా... వీరి మధ్య గొడవ జరిగింది. దీంతో ఫోన్ నెంబరునూ మార్చాడు. గొడవను దుర్గాప్రసాద్ సర్దుబాటు చేశాడు. ఈకేసులో శ్రీనివాస్‌ను పోలీసులు పిలిచి విచారించి.. సాక్షిగా చేర్చే వీలుంది.

ఏకంగా 150 ఖాతాలు...

ఈ వ్యవహారాలకు 150 ఖాతాలు తెరవగా.. ఇందులో 36 మాత్రమే విజయవాడలో తెరిచినవి. మిగిలినవి ఇతర రాష్ట్రాలవి. వీటిని చెన్నైకి చెందిన నిందితులు అందజేసినట్లు తేలింది. ఇవి నాగపట్నం, కుంభకోణం, తదితర ప్రాంతాల బ్యాంకు ఖాతాలుగా తేలింది.

బంధం.. డబ్బుతో బలోపేతం...

అద్దె ఖాతాలు తెరిపించేందుకు రవికుమార్.. నిర్మలా కాన్వెంట్ వద్ద ఇండియన్ బ్యాంకుకు వెళ్లగా.. అక్కడి పొరుగుసేవల ఉద్యోగి దుర్గాప్రసాద్ పరిచయమయ్యాడు. ఇద్దరిదీ యనమలకుదురు కావడంతో బంధం ఏర్పడింది. ఇతనికి డబ్బులు అవసరమైన ప్రతిసారీ రవి నగదు ఇచ్చేవాడు. తాను డబ్బుల కోసమే అద్దె ఖాతాలను తెరిపించే విషయంలో సాయం చేసినట్లు ఏ4 వెల్లడించాడు.

IndianOil
IndianOil
మార్కెటింగ్ విభాగం తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యాలయం
కొండపల్లి, విజయవాడలోని మా టెర్మినల్‌లో డాక్టర్-ఇన్-అటెండెన్స్ (వైద్యుడు)గా పనిచేయుటకు వైద్య నిపుణుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడినవి. పార్ట్ టైమ్ పద్ధతిలో వారానికి మూడు రోజులు, రోజుకు రెండు గంటల చొప్పున (నెలకి 52 గంటలు మించకుండా) నియమించబడెదరు. M.D. (మెడిసిన్) / MS (జనరల్ సర్జరీ) / MBBS ఉత్తీర్ణతతో పాటు జనరల్ ప్రాక్టీషనర్‌గా ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన వైద్యులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. M.D. (మెడిసిన్) / MS (జనరల్ సర్జరీ) చేసిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఫ్యాక్టరీల నిబంధనల ప్రకారం, అభ్యర్థి వద్ద పారిశ్రామిక ఆరోగ్యంలో శిక్షణ పొందిన సర్టిఫికేట్ (అసోసియేట్ ఫెలో ఆఫ్ ఇండస్ట్రియల్ హెల్త్ (AFIH) ఉండాలి. అయితే, నియమితులైన ఒక సంవత్సరం లోపు ఫ్యాక్టరీల చట్టం ప్రకారం అవసరమైన అర్హతలను పొందుతామని అంగీకరించే అభ్యర్థులను కూడా పరిగణించవచ్చు. M.D. (మెడిసిన్) / MS (జనరల్ సర్జరీ) చేసిన వైద్యులకు గంటకు రూ. 1535/- మరియు MBBS అర్హత కలిగిన వైద్యులకు గంటకు రూ. 1190/- చొప్పున రిటైనర్ ఫీజు చెల్లించబడుతుంది. హాజరైన రోజుల ఆధారంగా పారితోషికం చెల్లించబడుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును "Application for Panel Doctor" అని ముద్రించిన సీల్డ్ కవర్‌లో జనరల్ మేనేజర్ (టెర్మినల్), ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, కాదిమిపొత్తవరం, పినపాక PO, కొండపల్లి, విజయవాడ, పిన్ కోడ్: 521228 చిరునామాకు 13.03.2026 తేదీలోపు పంపగలరు. దరఖాస్తులో (1) పేరు; (2) పుట్టిన తేదీ; (3) విద్యార్హతలు; (4) అనుభవం; మరియు (5) నివాసం మరియు క్లినిక్ చిరునామా, టెలిఫోన్ నంబర్, సెల్ నంబర్ & ఇమెయిల్ ఐడి ఉండాలి. మరింత సమాచారం కోసం, దయచేసి ssrinivas@indianoil.in అనే ఇ-మెయిల్ ఐడికి వ్రాయండి లేదా శ్రీ ఎస్ శ్రీనివాస్, జనరల్ మేనేజర్ (టెర్మినల్) ను మొబైల్ నంబర్ 9979977199 లో సంప్రదించండి.

34 బార్లకు నోటిఫికేషన్ జారీ

మార్చి 4న కలెక్టరేట్‌లో లాటరీ

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ నూతన బార్ పాలసీలో భాగంగా ఎన్టీఆర్ జిల్లాలో మిగిలిపోయిన 34 బార్లకు సోమవారం నోటిఫికేషన్ జారీ చేశారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 33 బార్లకు, జగ్గయ్యపేట మున్సిపాలిటీ పరిధిలో 1 బార్‌కు మార్చి 2వ తేదీ సాయంత్రం 6 గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలి. వాటిని లాటరీ తీసి, కేటాయిస్తారు. లీజు 2026, మార్చి 1 నుంచి 2028, ఆగస్టు 31 వరకు ఉంటుంది. దరఖాస్తు రుసుము రూ.5 లక్షలు చెల్లించాలి. నిబంధనల ప్రకారం కనీసం 4 దరఖాస్తులు వచ్చిన బార్లకే లాటరీ తీస్తారు. మార్చి 4వ తేదీ ఉదయం 8 గంటలకు విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ తీయనున్నారు.

రాసిందే మందు.. చెప్పిందే రోగం!

- విచ్చలవిడిగా పెయిన్ కిల్లర్లు, యాంటీబయాటిక్స్ వినియోగం
- లైసెన్స్ లేకుండా నిల్వ చేసి మరీ వాడుతున్న ఆర్ఎంపీలు...

ఈనాడు – అమరావతి

"నందిగామ, తిరువూరు, జగ్గయ్యపేట, అవనిగడ్డ, పెడన తదితర నియోజకవర్గాల్లో ఆర్ఎంపీలు లైసెన్స్‌లు తీసుకోకుండా రూ.లక్షల విలువైన ఔషధాలను నిల్వ చేస్తున్నారు. డ్రగ్ కంట్రోల్ అధికారుల తనిఖీల్లో పెద్దఎత్తున మందులు దొరుకుతున్నాయి. అత్యధికంగా పెయిన్ కిల్లర్ మందు బిళ్లలు, ఇంజక్షన్లు, యాంటీబయాటిక్స్ ఉండడం ఆందోళనకర పరిణామం. నొప్పి రాగానే.. తక్షణ ఉపశమనానికి విచ్చలవిడిగా పెయిన్ కిల్లర్ సూదిమందులు గుచ్చుతున్నారు. ఏ మందు వాడితే ఎవరొచ్చి చూస్తారనే.. ధోరణి వీరిలో పెరిగిపోతోంది. జ్వరం వచ్చిన రోజే తగ్గిపోవాలని. . యాంటీబయాటిక్స్ ఇస్తున్నారు. అందుకే వీటినే అధికంగా నిల్వ చేస్తున్నారు."

వైద్యారోగ్యశాఖ పర్యవేక్షణ లేక.. ఆర్ఎంపీ, పీఎంపీ క్లినిక్‌లు కుప్పలుతెప్పలుగా గ్రామాల్లో వెలిశాయి. ఆర్ఎంపీలు కేవలం ప్రాథమిక వైద్యానికే పరిమితం కావాలి. కానీ.. క్లినిక్‌లను తెరిచేసి.. అనుబంధంగా రూ.లక్షల విలువైన మందులను నిల్వ చేసి. . దర్జాగా వైద్యం అందిస్తూ.. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.

అరాచకం ఇలా...

- జగ్గయ్యపేట మండలం బలుసుపాడులో ఒక ఆర్ఎంపీ దగ్గర రూ.లక్ష విలువైన మందులు దొరికాయి.
- జగ్గయ్యపేట టౌన్‌లో మరో ఆర్ఎంపీ దగ్గర రూ.2 లక్షల మందులు పట్టుకున్నారు.
- పెనుగంచిప్రోలు మండలం తోటచర్లలో ఇంకో ఆర్ఎంపీ దగ్గర రూ.లక్ష మందులు దొరికాయి.

పట్టించుకునేదెవరు?

తిరువూరు, సమీప ప్రాంతాల్లో కిడ్నీ బాధితులు పెరగడంతో.. ఇక్కడా ఆర్ఎంపీలు ఎక్కువయ్యారు. నొప్పి వెంటనే తగ్గడానికి పెయిన్ కిల్లర్ ఇంజక్షన్లను విచ్చలవిడిగా వాడుతుండడంతో కిడ్నీ సమస్యల తీవ్రత పెరిగిపోతోంది. ఎవరొచ్చి చూస్తారలెమ్మని మందులనూ పెద్దఎత్తున నిల్వ చేస్తున్నారు. ఆ మందులకు గడువు ముగిసినా.. వాటినే రోగులకు ఇస్తున్నారు. మందులపై తయారీ, ముగింపు తేదీలు, బ్యాచ్ నంబర్లను చూసే పరిస్థితి గ్రామీణుల్లో ఉండదు.

పోటీ పెరిగిన వేళ...

ప్రస్తుతం ఆర్ఎంపీల మధ్య పోటీ పెరిగి.. నొప్పులు, జ్వరాలు, వ్యాధులకు.. తక్షణ ఉపశమనానికి పెయిన్ కిల్లర్లు, యాంటీబయాటిక్స్, గ్యాస్ బిళ్లలను ఇస్తున్నారు. 'రోగులకు వెంటనే ఉపశమనమిచ్చే మందులను ఇవ్వకపోతే.. మరొకరి దగ్గరికి వెళ్లిపోతున్నారు. దీంతో తప్పక నొప్పినివారణ మందులను ఇస్తున్నామని' ఓ ఆర్ఎంపీ వెల్లడించారు. అవగాహన కల్పించాల్సిన వైద్యారోగ్య శాఖ మాత్రం తీవ్ర ఫిర్యాదులొస్తేనే.. క్షేత్రానికెళ్లి క్లినిక్‌లను మూయించి.. అంతటితో సరిపెడుతోంది.

నేటి నుంచి 'రత్నాచల్'కు ఎల్‌బీహెచ్ బోగీలు

విజయవాడ (రైల్వేస్టేషన్) : విజయవాడ- విశాఖపట్నం మధ్య నడిచే రైలు నెంబరు 12717/12718 రత్నాచల్ ఎక్స్‌ప్రెస్‌ను మంగళవారం నుంచి అత్యాధునిక ఎల్‌బీహెచ్ బోగీలతో నడపనున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు సోమవారం తెలిపారు. ఈ రైలుకు 12 ఛైర్ కార్లు, 3 థర్డ్ ఏసీ ఛైర్‌కార్‌లు, ఒక ప్యాంట్రీ కార్, 4 జనరల్ బోగీలు, ఒక లగేజీ కమ్ దివ్యాంగుల బోగీ, ఒక పవర్‌కార్‌తో కలిపి 22 బోగీలు ఉంటాయన్నారు. దశల వారీగా విజయవాడ డివిజన్‌లో అన్ని రైళ్లను ఎల్‌హెచ్‌బీ బోగీలతో నడపనున్నట్లు చెప్పారు.

కాల్వలకు 2,656 క్యూసెక్కుల నీరు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి సోమవారం 2,656 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. వీటిలో కృష్ణా తూర్పు ప్రధాన కాల్వకు 502, కృష్ణా పశ్చిమ ప్రధాన కాల్వకు 2,010, గుంటూరు ఛానల్‌కు 144 క్యూసెక్కుల మేర ఇస్తున్నారు. కృష్ణా తూర్పు ప్రధాన కాల్వ నుంచి కేఈబీకి 302, బందరు కాల్వకు 200 క్యూసెక్కుల చొప్పున వదిలారు. బ్యారేజీ వద్ద నీటి మట్టం 12 అడుగులకు గాను 11.9 అడుగులు ఉంది.

నార్త్ ఇన్‌ఛార్జి ఏసీపీగా భానుప్రకాశ్‌రెడ్డి

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : నార్త్ ఏసీపీ స్రవంతిరాయ్ సోమవారం రిలీవ్ అయ్యారు. ఆమెను అనిశాకు బదిలీ చేయడంతో.. అనిశా కేంద్ర కార్యాలయంలో రిపోర్ట్ చేశారు. ఆమె స్థానంలో టెక్నికల్ వింగ్ ఏసీపీ భానుప్రకాశ్‌రెడ్డిని ఇన్‌ఛార్జి నార్త్ ఏసీపీ నియమించగా.. ఆయన బాధ్యతలు స్వీకరించారు.

Estd : 1914
THE ELURU CO-OP URBAN BANK
TECU BANK
ది ఏలూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్
పరిపాలనా కార్యాలయం: 1వ అంతస్తు, డోర్ నెం: 4-1-14, కెనాల్ రోడ్డు, అగ్రహారం, ఏలూరు-534001, ఏలూరు జిల్లా, సెల్: 9133372519
ఉద్యోగ ప్రకటన
అనుభవజ్ఞులైన బోర్డు ఆఫ్ డైరెక్టర్లు మరియు ప్రొఫెషనల్స్ చే నిర్వహించబడుతూ, బ్యాంకింగ్ రంగంలో 112 సంవత్సరములుగా సేవలు అందించుచున్న TECU బ్యాంకుకు ప్రస్తుతం 9 శాఖలను కలిగి ఉంది. ఏలూరు కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ బ్యాంకులో "చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్" (CEO)గా పనిచేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి.
1. అర్హతలు (Eligibility Criteria): అభ్యర్థి గ్రాడ్యుయేట్ అయి ఉండాలి. ఈ క్రింది అర్హతలు కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
● బ్యాంకింగ్‌లో CAIIB వంటివి/బ్యాంకింగ్ & ఫైనాన్స్‌లో డిప్లొమా. ● కో-ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో డిప్లొమా లేదా సమాన అర్హత. ● చార్టర్డ్ అకౌంటెంట్/కాస్ట్ అకౌంటెంట్/MBA (ఫైనాన్స్) లేదా. ● ఏదైనా విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్.
2. వయస్సు: కనీసం 35 సంవత్సరాలు పూర్తి చేసి ఉండాలి. ● 65 సంవత్సరాలు వయస్సు మించరాదు.
3. అనుభవం: బ్యాంకింగ్ రంగంలో మధ్య/ఉన్నతస్థాయి మేనేజ్‌మెంట్‌లో కనీసం 8 సంవత్సరాల అనుభవం. ● Urban Cooperative Bankలు లేదా. ● రుణాలు, ఏసెట్ ఫైనాన్సింగ్ చేసే NBFCలో పనిచేసే అనుభవం కూడా పరిగణలోకి తీసుకొనబడుతుంది.
4. తెలుగు మరియు ఇంగ్లీష్ భాషపై పూర్తి అవగాహన ఉండాలి.
దరఖాస్తు విధానం: అర్హత కలిగి, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ది.10.03.2026వ తేది లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. బయోడేటా ఫారం, విద్యార్హత పత్రాలు, అనుభవ ధ్రువపత్రం జత చేయాలి. దరఖాస్తులను పైన చూపబడిన పరిపాలనా కార్యాలయం, ఏలూరు చిరునామాకు పంపగలరు. వివరములకు www.tecubank.com ను చూడగలరు. ఈ-మెయిల్ అడ్రస్: hr@tecubank.com
షార్ట్ లిస్ట్ చేసిన అభ్యర్థులను వ్యక్తిగత ఇంటర్వ్యూ కోసం సమాచారం ఇవ్వబడుతుంది.
దీనిపై ఎటువంటి కరస్పాండెన్స్ ఆమోదించబడదు.
ప్రదేశం: ఏలూరు, సం/-
తేదీ: 23-02-2026 చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

నైపుణ్య వృద్ధి.. ఉద్యోగ సిద్ధి

కరెన్సీనగర్, న్యూస్‌టుడే

నిరుద్యోగ యువత, విద్యార్థులకు వృత్తి నైపుణ్య కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇచ్చి.. వారిలో నైపుణ్యాలు (స్కిల్స్) పెంపొందించడంపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఆధ్వర్యంలో అధికారులు ఎన్టీఆర్ జిల్లాలోని కొన్ని డిగ్రీ/ఇంజినీరింగ్ కళాశాలల్లో స్కిల్ సెంటర్లు ఏర్పాటు చేసి వృత్తి నైపుణ్య కోర్సుల్లో శిక్షణ ఇప్పిస్తున్నారు. జిల్లాలో 10 ఎంప్లాయిబిలిటీ స్కిల్ సెంటర్లు, 6 సీఎం ఎక్సలెన్స్ సెంటర్లు ఏర్పాటు చేసి 55 కోర్సుల్లో శిక్షణ ఇప్పిస్తున్నారు.

అందుబాటులో నైపుణ్య యాప్...

- యువతకు అభిరుచి ఉన్న కోర్సుల్లోనే అధికారులు శిక్షణ ఇప్పిస్తున్నారు. అందుకు 'నైపుణ్యం' యాప్ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటి వరకు ఎన్టీఆర్ జిల్లాలో 4384 మంది తమ వివరాలు నమోదు చేసుకున్నారని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 54 ఉద్యోగ మేళాలు నిర్వహించి 3,977 మందికి వివిధ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు కల్పించినట్లు పేర్కొన్నారు.
- 'ఎన్ఏఐపీయూఎన్‌వైఏఎం.ఏపీ.జీవోవీ.ఇన్' వెబ్‌సైట్‌లోనూ నిరుద్యోగ యువత తమ పూర్తి వివరాలు నమోదు చేసుకోవచ్చు. ఉద్యోగాలు కల్పించే కంపెనీలు కూడా రిజిస్టర్ చేసుకుంటాయి. ఇప్పటివరకు 150 పరిశ్రమలు నమోదైనట్లు అధికారులు చెబుతున్నారు.

శిక్షణ తీసుకుంటున్న నిరుద్యోగులు

- విజయవాడలో పీబీ సిద్ధార్థ, స్టెల్లా, ఆంధ్రా లయోల డిగ్రీ, పీజీ, కేబీఎన్, ఎస్ఆర్ఆర్, దుర్గామల్లేశ్వర మహిళ, తిరువూరులో ఎస్ఎల్ఆర్ ప్రతిభ, మైలవరంలో లకిరెడ్డి హనిమిరెడ్డి, కంచికచర్ల డిగ్రీ కళాశాలల్లో 10 ఎంప్లాయిబిలిటీ స్కిల్ సెంటర్లు ఏర్పాటు చేశారు.
- ఎస్ఆర్‌కే, విజయ (ఎనికేపాడు), లకిరెడ్డి బాలిరెడ్డి (మైలవరం), మిక్ (కంచికచర్ల), పొట్టిశ్రీరాములు చలువాది మల్లికార్జునరావు, లయోల (విజయవాడ) ఇంజినీరింగ్ కళాశాలల్లో సీఎం ఎక్సలెన్స్ సెంటర్లు ప్రారంభించారు.
- ఆయా కేంద్రాల్లో ఏఐ, డి-జాన్గో, ఏడబ్ల్యూఎస్ పైథాన్, టాలీ, ఎంఎస్ ఆఫీస్... తదితర 55 రకాల కోర్సులు 30-90 రోజుల వ్యవధిలో నేర్పిస్తున్నారు.

విద్యుత్తు బస్సులు.. వచ్చేస్తున్నాయ్

ఈనాడు – అమరావతి

రూ.23 కోట్లతో విద్యాధరపురంలో నిర్వహణ కేంద్రం

నగర దారిలో విద్యుత్తు బస్సులు పరుగులు పెట్టనున్నాయి. విజయవాడకు వంద బస్సులు కేటాయించగా.. విద్యాధరపురం డిపోలో వీటి నిర్వహణ కేంద్రం ఏర్పాటవనుంది. ఇప్పటికే ఒప్పంద ప్రక్రియ పూర్తవగా ఆరు నెలల్లో బస్సులు రోడ్డెక్కనున్నాయి. కాలుష్య నివారణకు పీఎం ఈ-బస్ సేవా పథకం ద్వారా నడుపుతున్న వీటి నిర్వహణ భారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పంచుకోనున్నాయి.

కాలుష్యానికి సెలవిక...

ప్రస్తుతం 400 సిటీ బస్సులు ఉన్నాయి. విద్యుత్తు బస్సుల రాకతో అవసాన దశలోని బస్సులను తొలగిస్తారు. తద్వారా 7,000 లీటర్ల డీజిల్ ఆదా అవుతుంది. గతంలో తిరుపతి ఐఐటీ బృంద అధ్యయనంలో విజయవాడలో కార్బన్‌మోనాక్సైడ్ ఆందోళనకరంగా ఉందని గుర్తించింది. విద్యుత్తు బస్సులతో కొంత కాలుష్యం తగ్గుతుంది.

100 బస్సులు.. 11 మార్గాలు..

- కాళేశ్వరరావు మార్కెట్ -ఆటోనగర్
- హెచ్‌బీ కాలనీ - ఆటోనగర్
- రైల్వేస్టేషన్ - ఆటోనగర్,
- హెచ్‌బీ కాలనీ - పెనమలూరు
- సిటీ బస్‌పోర్టు - విస్సన్నపేట
- కేఆర్ మార్కెట్ - పామర్రు
- పీఎన్‌బీఎస్ - గవర్నమెంట్ ప్రెస్
- జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ-ఆటోనగర్
- జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ-తాడిగడప
- ఎన్ఎస్‌బీ నగర్ - ఆటోనగర్
- సిటీబస్ పోర్టు -మైలవరం

రూపుమారేలా...

❖ విద్యుత్తు బస్సు నిర్వహణ కేంద్రం ఏర్పాటుతో విద్యాధరపురం డిపో రూపురేఖలు మార్చనున్నారు. మెరక పనులు, ప్లాట్‌ఫారాలు, అధికారులు, నిర్వాహకుల కార్యాలయ భవనాల నిర్మాణం, ఇతర సివిల్ పనులకు రూ. 12.5 కోట్లు కేటాయించారు. 6,000 కేవీ సామర్థ్యంతో సబ్‌స్టేషన్, ఛార్జింగ్ స్టేషన్ నిర్మాణం, 5 బస్సులకు ఒక్కోటి చొప్పున 20 ఛార్జింగ్ పాయింట్లు, వైరింగ్, ఇతర ఎలక్ట్రికల్ సామగ్రికి రూ.10.5 కోట్లు వినియోగించనున్నారు. ❖ కేంద్రం 60 శాతం.. రాష్ట్రం 40 శాతం నిధులు సమకూర్చనుంది. ❖ పినాకిల్ మొబిలిటీ సంస్థకు బస్సుల నిర్వహణ బాధ్యత అప్పగించారు. 250 మంది డ్రైవర్లను ఈ సంస్థ సమకూరుస్తుండగా.. 250 మంది కండక్టర్లను ఆర్టీసీ సర్దుబాటు చేస్తుంది.

మహిళలకు ఉచితమే...

ఒక్కో బస్సుకు 40 సీట్లుంటాయి. ఉచిత బస్సు పథకం వర్తించనుంది. మొత్తం 100 విద్యుత్తు బస్సులను 11 రూట్లలో తిప్పనున్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

మత్తు రహిత సమాజమే లక్ష్యం

ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖరబాబు, డీసీపీ సరిత, నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తదితరులు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మత్తు రహిత సమాజమే లక్ష్యంగా డ్రగ్స్‌పై దండయాత్ర కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని, ఇది కేవలం ప్రదర్శన కాదని, యువత భవిష్యత్తు కాపాడే సంకల్పమని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలనే సదుద్దేశంతో సీపీ ఎస్.వి.రాజశేఖరబాబు నేతృత్వంతో అడ్మిన్ డీసీపీ కె.జి.వి.సరిత పర్యవేక్షణలో 'డ్రగ్స్‌పై దండయాత్ర' నినాదంతో చేపట్టిన సైకిల్ యాత్ర 28వ రోజైన సోమవారం జగ్గయ్యపేటకు చేరుకుంది. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మత్తు కుటుంబాలను నిశ్శబ్దంగా నాశనం చేస్తుందని తెలిపారు. సీపీ రాజశేఖరబాబు మాట్లాడుతూ ఒక్కసారి డ్రగ్స్‌కు అలవాటు పడితే భవిష్యత్తు నాశనమవుతుందని యువత గుర్తించాలన్నారు. డ్రగ్స్ సరఫరాదారులపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాలను ప్రయోగిస్తామని హెచ్చరించారు. ఈగల్ విభాగం అధికారులు మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు భయంకరంగా ఉంటాయన్నారు. నాడీ వ్యవస్థ దెబ్బతిని మనిషి విచక్షణ కోల్పోతాడన్నారు. విద్యావంతులైన యువత ఈ విష వలయంలో చిక్కుకోకుండా ఉండడమే ప్రధాన లక్ష్యంగా కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. డ్రగ్స్‌పై ఎటువంటి సమాచారం ఉన్నా.. వెంటనే 112, 1972 నంబర్లకు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. వేదికపై పట్టణంలోని పాఠశాలల విద్యార్థులు నృత్యాలు, అవగాహన నాటికలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం, అడ్మిన్ డీసీపీ సరిత, ఈగల్ టీం ఎస్పీ నగేష్, ఆర్డీవో బాలకృష్ణ, డీసీపీ లక్ష్మీనారాయణ, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐలు, విద్యార్థులు, యువత, మహిళలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతినిధులనుద్దేశించి ప్రసంగిస్తున్న సత్యనారాయణరెడ్డి

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే : ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్ల ఐక్య కార్యాచరణ కమిటీ (ఐకాస)ని పునర్ వ్యవస్థీకరించుకోవడం ద్వారా సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణరెడ్డి అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగ సంఘాల నాయకులతో సోమవారం గాంధీనగర్‌లోని ఏపీ ఎన్జీవో హోమ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అత్యంత కీలకమైన ఉద్యోగ సంఘాల ఐకాసను గత ఐదు సంవత్సరాలుగా వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని దుయ్యబట్టారు. దీనిని పునర్ వ్యవస్థీకరించి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. నవంబరులో ప్రభుత్వం ఆరు డిమాండ్లపై హామీ ఇచ్చిందని, వీటిలో అయిదు అంశాలపై ఉత్తర్వులు ఇచ్చిందని గుర్తు చేశారు. సీపీఎస్ విధానంలో ఉన్న ఉద్యోగులను నిబంధనల ప్రకారం ఓపీఎస్‌లోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలు, గురుకుల పాఠశాలల ఉద్యోగుల పదవీ విరమణ వయసును 62 సంవత్సరాలు చేసే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి పి.రమేష్, సి.వి.ఆర్.ప్రసాద్, కె.శ్రీనివాసరావు, జె.రాజేంద్రప్రసాద్, ఎం.రాజబాబు, సి.హెచ్.రామకృష్ణ, డి.రవీంద్రప్రసాద్, సి.హెచ్.సాయి కిషోర్, బేగం, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆస్తి.. భూ వివాదాల ఫిర్యాదులే అధికం

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రతి సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 81 ఫిర్యాదులు వచ్చాయి. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు డీసీపీ ఉదయరాణి బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. వచ్చిన 81 ఫిర్యాదుల్లో భూ.. ఆస్తి వివాదాలు 48 వచ్చాయి. ఇవి కాక కుటుంబ కలహాలు 8, మహిళా సంబంధ నేరాలు 4, దొంగతనాలు 3, వివిధ మోసాలు 2, ఇతర సమస్యలపై 16 చొప్పున వచ్చాయి. వీటిని సంబంధిత పోలీస్‌స్టేషన్లకు పంపి, సత్వరమే పరిష్కరించాలని ఆమె ఆదేశాలు జారీ చేశారు.

యువతి సమస్య తెలుసుకుంటున్న డీసీపీ ఉదయరాణి

జోగి సోదరుల బెయిల్ రద్దు పిటిషన్లపై విచారణ వాయిదా

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో వైకాపా నేత జోగి రమేష్, అతని సోదరుడు రాము బెయిల్ తిరస్కరణ పిటిషన్‌పై విచారణ మంగళవారానికి వాయిదా పడింది. ఈ పిటిషన్‌పై ఇన్‌ఛార్జి న్యాయస్థానమైన 7వ ఏడీజే కోర్టులో సోమవారం విచారణకు వచ్చింది. నిందితులకు కోర్టు ద్వారా నోటీసులు పంపేందుకు 24కు న్యాయాధికారి వాయిదా వేశారు. ఇదే కేసులో తాండ్ర రమేష్ (ఏ15) బెయిల్ పిటిషన్‌పై విచారణ ఎక్సైజ్ కోర్టులో విచారణకు వచ్చింది. నిందితుడి తరఫు న్యాయవాది హాజరుకాకపోవడంతో తదుపరి విచారణ బుధవారానికి వాయిదా వేశారు.

సాంకేతిక పరిజ్ఞానంతో దేశాభివృద్ధి వేగవంతం

జ్యోతి వెలిగిస్తున్న సంజయ్‌బారు, శంకర్, నాగేశ్వరరావు తదితరులు

రాఘవయ్యపార్క్ కూడలి(కృష్ణలంక), న్యూస్‌టుడే : 21వ శతాబ్దం.. ఆసియా అభివృద్ధి శతాబ్దమని ప్రముఖ ఆర్థికవేత్త, ప్రధాని మాజీ మీడియా సలహాదారు సంజయ్ బారు పేర్కొన్నారు. కనకదుర్గాంబ, డాక్టర్ జంధ్యాల దక్షిణామూర్తి ఫ్యామిలీ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఎంబీ విజ్ఞాన కేంద్రంలో సోమవారం సాయంత్రం డాక్టర్ దక్షిణామూర్తి స్మారక ఉపన్యాసం కార్యక్రమం ఏర్పాటు చేశారు. 'అభివృద్ధి చెందుతున్న ఆసియాలో అభివృద్ధి చెందుతున్న భారత దేశం' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ప్రస్తుతం ఏడు శాతంగా ఉన్న దేశం ఆర్థిక వృద్ధి.. 10-12శాతానికి పెరిగితే ప్రపంచంలో అగ్రస్థానంలో నిలుస్తుందన్నారు. దేశంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు సృష్టించాలంటే పరిశ్రమలు, తయారీ రంగం మరింత అభివృద్ధి చెందాలని చెప్పారు. ఐటీ, సేవల రంగంలో భారత్ ముందంజలో ఉన్నప్పటికీ.. తయారీ, ఎగుమతులు మరింత బలపడాల్సి ఉందన్నారు. ప్రస్తుత విద్యావ్యవస్థ పాశ్చాత్య దేశాల వ్యాపార విధానాలను అనుసరిస్తున్నట్లుగా ఉందన్నారు. జపాన్, కొరియా, చైనా తదితర దేశాల అభివృద్ధి నమూనాల నుంచి ఇంకా నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తే.. దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని వివరించారు. సంస్థ అధ్యక్షుడు డాక్టర్ జంధ్యాల శంకర్, ట్రస్టీలు డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు, కె.దుర్గా ప్రసాద్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఏడాది పొడవునా ఆదాయం

సీజన్ల వారీగా కూరగాయలు సేద్యం చేస్తున్న కౌలు రైతులు

రైతేరాజు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

ఏడాది పొడవునా కూరగాయ పంటలు సాగుచేస్తూ చక్కని ఆదాయం పొందుతున్నారు నందిగామ మండలం మాగల్లుకు చెందిన కౌలు రైతులు. పొరుగు గ్రామంలో పొలాన్ని కౌలుకు తీసుకుని పలురకాల కూరగాయ పంటలు సాగు చేస్తున్నారు. మార్కెట్‌లో ఒక్కోసారి ధరలు పెరిగినా.. తగ్గినా నష్టపోకుండా చూసుకుంటున్నారు. నేలబావికి ఆయిల్ ఇంజిన్ ఏర్పాటుచేసి నీటితడులిస్తున్నారు.

ఎకరం సాగుతో రూ.50 వేలు మిగులు

మాగల్లుకు చెందిన **బిల్లా ప్రభుదాసు** పల్లగిరి గ్రామం వద్ద ఎకరం పొలం ఏడాదికి రూ.25 వేలు చెల్లించి కౌలుకు తీసుకున్నారు. ఇందులో అరెకరంలో బెండ తోట, అరెకరంలో దోస పంట సాగు చేస్తున్నారు. ఈ ఏడాది మార్కెట్‌లో కూరగాయలకు గిరాకీ ఉంది. వీటిని నందిగామ రైతుబజారులో విక్రయించి లాభం పొందారు. సీజన్ల వారీగా కూరగాయలను మారుస్తూ పంటలు సాగుచేస్తున్నారు. కుటుంబ సభ్యులు పొలం పనులు, కాయకోత పనులు చేస్తున్నారు. ఏడాదిలో సాగు ఖర్చులు సుమారు రూ.50 వేలు అవుతోందని కౌలు, సాగు ఖర్చులు పోను ఏడాదికి రూ.50 వేలు ఆదాయం వస్తోందని ప్రభుదాసు తెలిపారు. అయిదేళ్లుగా కూరగాయల సాగుచేస్తున్నానని పేర్కొన్నారు.

ఆదుకున్న పంటలు

ఇదే గ్రామానికి చెందిన **పెరికల లక్ష్మణరావు** ఏడాదికి రూ.25 వేలు చెల్లించి ఎకరం పొలం కౌలుకు తీసుకున్నారు. ఇందులో అరెకరంలో బెండ, అరెకరంలో కాకర సాగుచేస్తున్నారు. వివాహాల సీజన్‌లో వీటికి మంచి ధర లభించింది. కౌలుకు అదనంగా ఈ పంటలు సాగుకు రూ.లక్ష పెట్టుబడి పెట్టారు. ఈ రెండు పంటల సాగుతో ఖర్చులు పోను ఏడాదికి నికరంగా రూ.50 వేలు ఆదాయం పొందుతున్నారు. అన్ని సీజన్లలో కూరగాయలు పండించడంవల్ల ఒక్కో సీజన్‌లో ధర తగ్గినా మరో సీజన్లో పెరిగిన ధరకు విక్రయించడంవల్ల నష్టం రాకుండా ఉంటోంది. వంగతోట సాగుచేసి కాపురాక నష్టపోయామని, బెండ, కాకర సాగుతో లాభం వచ్చిందని లక్ష్మణరావు తెలిపారు. కుటుంబ సభ్యులు నిత్యం పొలం పనులు చేయడంవల్ల జీవనం సాగుతోందని సంతోషం వ్యక్తం చేశారు.

వేసవిలో మేకల, గొర్రెల రక్షణ

పమిడి ముక్కల, న్యూస్‌టుడే: రానున్నది వేసవి కాలం. ఈ సమయంలో గొర్రెలు, మేకల సంరక్షణకు సరైన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కృష్ణాపురం పశువైద్యాధికారి రామ్‌నరేష్ సూచించారు.

ఎండ వేడిమి ఉద్ధృతంగా ఉన్నప్పుడు వీచే వడగాడ్పుల నుంచి రక్షణ కూడా రైతుల చర్యలు అవసరమని వివరించారు.

★ మొదటిది వీటిని ఉంచే షెడ్డు ఇరుకుగా ఉండి వైకులు నుంచి వేడి షెడ్డులోకి రావడంతో అవి ఉష్ణతాపానికి గురవుతాయి. గొంతు ఎండి దాహంతో నీరసిస్తాయి. చిప్పిలలువుతో చనిపోయే ప్రమాదం ఉంటుంది. అందుకని షెడ్డులోకి గాలి, వెలుతురు రావాలి. షెడ్డు పైకప్పు వేడెక్కకుండా చర్యలు తీసుకోవాలి. ఎండ వేడిమి తగ్గేవరకు దవాలె వారీగా నీళ్లు అందిస్తే అవి సేద తీరుతాయి.

★ రెండోది వీటిని కట్టివేసే షెడ్ చుట్టూ చెట్లు పెంచి నీడ ఉండేలా చూసుకోవాలి. వేడి గాలులు తగలకుండా పరదాలు ఏర్పాటు చేసి తరచూ తడపడం చేయాలి. మేత కోసం వెళ్లినప్పుడు ఎండ తీవ్రతను బట్టి వాటిని నీడ నిచ్చే చెట్ల కిందకు చేర్చాలి. స్వచ్ఛమైన నీరు అందుబాటులో పెట్టాలి.

★ మూడోది జీవాలను మేత కోసం ఉదయాన్నే తోలుకెళ్లి 10 గంటల లోపల ఇంటికి చేర్చాలి. సాయంత్రం 5 గంటల తర్వాత బయటకు తీసుకెళ్లాలి. నీరు తాగించడం, ఒంట్లో శక్తి తగ్గకుండా ఖనిజ లవణాల మిశ్రమాల దాణాను పెట్టడం మంచిది. అవి నీరసంగా కనిపించినా, అనారోగ్యం పాలైనట్టు అనిపించినా సమీప పశువైద్యులను సంప్రదించి వైద్యం అందించాలి.

మొక్కజొన్నలో కత్తెర పురుగుతో జాగ్రత్త!

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: మొక్కజొన్నకు కత్తెర పురుగు ఆశించడంతో ఎక్కువ నష్టం వాటిల్లుతోందని వ్యవసాయ శాఖ అధికారిణి శ్రీదేవి తెలిపారు. కత్తెర పురుగు ఉధృతి వల్ల లార్వాలు ఆకులు, మొవ్వలు, కండలు తినేయడంతో పంట దిగుబడి తగ్గుతుంది. నివారణకు ఎకరాకు 10 లింగాకర్షక బుట్టలతో ఎస్ఎఫ్ ల్యూర్ అనే ఎరలను అమర్చి పురుగు ఉనికిని గమనించాలి. ఆడ పురుగులు కలవకుండా మగ పురుగులన్నీ బుట్టల్లో పడిపోయి చనిపోతాయి. విత్తిన 20- 25 రోజుల తర్వాత వేప నూనె 1500 పీపీఎం 5 మి.లీ లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేస్తే రెక్కల పురుగులను పైరుపై గుడ్లు పెట్టకుండా నివారించాలి. గుడ్ల పరాన్నజీవి అయిన ట్రైకోగ్రామా కిలోనిస్ పంట విత్తిన 10వ రోజు నుంచి నాలుగుసార్లు వారం రోజుల వ్యవధిలో వదలాలి. ట్రైకోగ్రామా పరాన్నజీవులను ఎకరాకు 20 వేల వరకు వదులుకోవాలి.

ప్రశ్న: షేడ్‌నెట్‌లో కూరగాయల నారు పెంపకం ఎలా? వివరించండి?

\- బి.నాగరాజు, రైతు, పూషడం

సమాధానం: షేడ్‌నెట్‌లో ప్లాస్టిక్ ట్రేలలో ఉత్పత్తి చేసిన నారు దృఢంగా, చీడపీడల నుంచి సంరక్షణ కలిగి ఉంటుంది. మొక్కలకు నీరు, ఎరువులు వినియోగించుకునే శక్తి సామర్థ్యాలు, ప్రతికూల పరిస్థితులను తట్టుకోగల సామర్థ్యం పెరుగుతుంది. నారుపోసి పెంచుకుని సాగు చేసే కూరగాయలైన టమాట, మిరప, వంగ, పూలమొక్కలు- బంతి, చండ్ర మొక్కలు- బొప్పాయి మొదలైన నారుమొక్కలను పెంచుకునే ప్రోట్రేలో, షేడ్‌నెట్ కింద పెంచుకున్నట్లయితే మొక్కకు అనుకూల పరిస్థితులు అంటే తేమశాతం, కాంతి సరిపడా అంది మంచి నాణ్యత గల నారును పొందవచ్చు. సాధారణంగా నారు పెంచుకోవడానికి 50శాతం నీడనిచ్చే షేడ్‌నెట్‌లను ఎంచుకోవాలి. ప్రోట్రేలలో నారు పెంచడానికి 54×27 సెం.మీ పరిమాణం గల ట్రేలను వాడతారు. అందులో టమాట, వంగ, మిరప వంటి నారు పెంచడానికి 4సెం.మీ లోతుగల 98 గుంతల గల ట్రేలను వాడుకోవాలి. పుచ్చ, కర్బూజ వంటి మొక్కలైతే 40 గుంతలు కలిగిన ట్రేలను ఎన్నుకోవాలి.

\- వి.మంజువాణి, ఉద్యాన శాస్త్రవేత్త, కృషి విజ్ఞానకేంద్రం, ఘంటసాల

\- ఘంటసాల, న్యూస్‌టుడే

కౌలు రైతుల డిమాండ్లు తీర్చాల్సిందే

విజయవాడలో 30 గంటల దీక్ష

ధర్నాచౌక్‌లో దీక్ష ప్రారంభిస్తున్న శోభనాద్రీశ్వరరావు

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే : రాష్ట్రంలోని కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు కోరారు. కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ రూ.20వేలు ఇవ్వాలని, భూ యజమాని సంతకం తొలగించి, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పంట రుణాలు, నష్ట పరిహారం, బీమా మొత్తం కౌలు రైతులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధనకు సోమవారం ఏపీ కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల కమిటీల ఆధ్వర్యంలో 30 గంటల నిరవధిక దీక్షలను విజయవాడ ధర్నాచౌక్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొలం కౌలుకు ఇచ్చే సందర్భంలో భూ యజమాని కౌలు ఒప్పంద పత్రంపై సంతకం చేయడం వల్ల ఏమాత్రం నష్టం లేదని, భూమి ఎట్టిపరిస్థితుల్లోనూ పోదని చెప్పారు. కౌలు రైతులు ఎంతగా శ్రమిస్తున్నా.. వారికి అప్పులే మిగులుతున్నాయని ఆవేదన చెందారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. . రాష్ట్రంలో వ్యవసాయం ఉంది అంటే అది కౌలు రైతుల పుణ్యమేనని పేర్కొన్నారు. రానున్న కాలంలో సన్న, చిన్నకారు రైతులు మాయమైపోతారని.. భూములు మొత్తం కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లిపోతాయన్నారు. ప్రజా ఉద్యమకారులపై ఎస్మా ప్రయోగించడం అత్యంత పాశవికమని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సీనియర్ నాయకుడు వై.కేశవరావు మాట్లాడుతూ.. ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయానికి రూ.52 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నప్పటికీ.. కౌలు రైతుల ప్రస్తావన మాట మాత్రంగా కూడా లేదని విమర్శించారు. కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వం అనుసరించిన విధానాలను తీవ్రంగా నిరసించి అధికారంలోకొచ్చాక వాటినే అనుసరిస్తున్నారని విమర్శించారు. ధర్నాకు కౌలు రైతుల సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షుడు లక్ష్మణస్వామి అధ్యక్షత వహించారు. తొలుత నాయకులు పంచకర్ల రంగారావు, జె.వెంకటేశ్వరరావు, జి.సీతారెడ్డి తదితరులకు వడ్డే అరుణ దీక్షామాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆశయం నెరవేర్చేలా అధికారుల కృషి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వం ఆశయం. దీనిని నెరవేర్చడానికి ప్రతి అధికారి కృషి చేయాలి. అర్జీదారులు సంతృప్తి చెందేలా పారదర్శకంగా పరిష్కారం చూపాలని కలెక్టర్ జి.లక్ష్మీశ ఆయా శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. నగరంలోని కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్‌లను సోమవారం నిర్వహించారు. పీజీఆర్ఎస్‌లో మొత్తం 104 వినతులు స్వీకరించినట్టు తెలిపారు. వీటిలో పోలీస్ శాఖకు 24, మున్సిపల్ 20, పంచాయతీరాజ్ 20, డీఆర్డీఏ 7, ఆరోగ్య శాఖ 5, విద్య, రిజిస్ట్రేషన్, మార్కెటింగ్ శాఖలకు మూడేసి, వ్యవసాయం, డ్వామా, ఆర్అండ్‌బీ, సాంకేతిక విద్య శాఖలకు రెండేసి, విద్యుత్తు, పౌరసరఫరాలు, బీసీ కార్పొరేషన్, గనులు తదితర శాఖలకు ఒక్కొక్కటి చొప్పున వినతులు అందాయి. జేసీ ఎస్.ఇలక్కియా, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, వార్డు/గ్రామ సచివాలయాల జిల్లా అధికారిణి జి.జ్యోతి, కేఆర్సీ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కె.పోసిబాబు, డీఆర్డీఏ పీడీ ఎ.ఎన్.వి.నాంచారరావు, డీపీవో డి.ఎ.ఎఫ్.విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన విలువిద్య పోటీలు

విజేతలతో అతిథులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానంలో రెండు రోజుల పాటు జరిగిన ఎన్టీపీవీఎస్ ఖేలో ఇండియా మహిళా జాతీయ స్థాయి ర్యాంకింగ్ ఆర్చరీ టోర్నీ సోమవారం ముగిసింది. టోర్నీలో వివిధ విభాగాల నుంచి 170 మంది తలపడ్డారు. సబ్ జూనియర్ కాంపౌండ్ విభాగంలో వి.స్ఫూర్తి (భీమవరం) పసిడి, జూనియర్ కాంపౌండ్ విభాగంలో కె.రుషికీర్తన (విజయవాడ) రజతం, వి.ప్రియవైష్ణవి (విజయవాడ) కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. వీఎంసీ ట్రాఫిక్ అండ్ స్పోర్ట్స్ కమిటీ మాజీ ఛైర్మన్ దోనేపూడి శంకర్, హైకోర్టు న్యాయవాది పి.రాజశేఖర్, టోర్నీ కాంపిటీషన్ డైరెక్టర్ అరుంధతి విజేతలకు పతకాలు, నగదు బహుమతులు అందజేశారు. రాష్ట్ర ఆర్చరీ సంఘం ఛైర్మన్ చెరుకూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు బి.శ్రావణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బెవర వెంకట రమణ, జిల్లా ఆర్చరీ సంఘం కోశాధికారి గొట్టిపాటి ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు తీసిన లోన్ యాప్

పురుగుల మందు తాగి యువకుడి మృతి

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : లోన్ యాప్‌లో రూ.80వేలు రుణం తీసుకున్నాడు. అసలు కన్నా వడ్డీ ఎక్కువైంది. ఈఎంఐలు కట్టలేనని వేడుకున్నా. . వసూలుదారులు వదలలేదు. వారి వేధింపులు ఎక్కువ కావడంతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే.. సూర్యారావుపేటకు చెందిన కలపాల సత్యసాగర్ (28) గొల్లపూడిలోని ఒక కార్పొరేట్ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకులో పని చేస్తున్నారు. ఆదివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో బాత్‌రూంలో వాంతులు చేసుకుంటుండగా.. తండ్రి ఇశ్రాయేల్ చూశారు. మళ్లీ 6 గంటల సమయంలో కడుపునొప్పి తాళలేకపోతున్నానని చెప్పడంతో ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లారు. మార్గమధ్యంలో తాను పురుగుల మందు తాగానని తండ్రికి తెలిపారు. లోన్‌యాప్‌లో రూ.80 వేలు తీసుకున్నానని, దానికి సంబంధించిన ఈఎంఐలు కట్టలేకపోతుండడంతో ఒత్తిడి చేస్తున్నారని వివరించారు. మనస్తాపంతో పురుగుల మందు తాగానని చెప్పడంతో.. ఐసీయూకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందారు. దీనిపై తండ్రి ఇశ్రాయేల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సూర్యారావుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

గణేష్‌నాయక్ (పాత చిత్రం)

పెనమలూరు, విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా పెనమలూరులోని ఓ కార్పొరేట్ కళాశాల విద్యార్థి ఆదివారం అర్ధరాత్రి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మార్కాపురం జిల్లా గిద్దలూరు సమీపంలోని బురుజపల్లితండాకు చెందిన మూడావత్ బాలాజీ నాయక్ కుమారుడు ఎం.గణేష్‌నాయక్(19) ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. రెండ్రోజుల క్రితం మరో విద్యార్థి సెల్‌ఫోన్‌కు గణేష్‌నాయక్ ఓ అభ్యంతరకర మెసేజ్ చేసినట్లు, ఈ వ్యవహారం తల్లిదండ్రులకు తెలుస్తుందనే భయంతో ఆదివారం రాత్రి 10.30 గంటల సమయంలో కళాశాల గోడదూకి బయటకు వెళ్లిపోయి ఆటోలో రైల్వే స్టేషన్ చేరుకొని ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. తన సోదరుడికి ఫోన్ చేసి ఆటోడ్రైవర్‌కు రూ.100 ఫోన్‌పే ద్వారా చెల్లించాలని కోరినట్లు పోలీసులు చెబుతున్నారు. రాత్రి ఒంటి గంట సమయంలో గణేష్‌నాయక్ రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు రైల్వే పోలీసులు తల్లిదండ్రులకు సమాచారం అందించారు. దీంతో తండ్రి బాలాజీ నాయక్, తల్లి ఆదిలక్ష్మి, బంధువులు సోమవారం కళాశాల వద్దకు చేరుకొన్నారు. కుటుంబసభ్యుల రోదనలు, వేదనలతో కళాశాల వద్ద విషాద వాతావరణం నెలకొంది. కుమారుడి బలవన్మరణాన్ని వీరు జీర్ణించుకోలేకపోయారు. ప్రభుత్వ రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఫేస్‌బుక్ ఖాతాలో భార్యకు అసభ్య సందేశాలు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : పాఠశాల స్నేహితుడినని ఓ వ్యక్తి నుంచి ఫేస్‌బుక్‌లో ఫ్రెండ్ రిక్వెస్ట్ వస్తే.. ఆమె అంగీకరించారు. ఆ తర్వాత అసభ్యకరమైన సందేశాలు వస్తుండడంతో సైబర్‌క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ సందేశాలు పంపేది భర్తేనని తేలడంతో కన్నీరుమున్నీరుగా విలపించారు. వివరాల్లోకి వెళితే.. విజయవాడ నగర శివారు ప్రాంతానికి చెందిన ఓ యువతి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నారు. ఆమెకు తెలంగాణ రాష్ట్రం ఖమ్మంకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ నాగుబండి నవీన్‌తో 2023, జనవరిలో వివాహమైంది. వీరికి రెండేళ్ల పాప ఉంది. భర్తతో విభేదాల కారణంగా 2025, డిసెంబరు నెలలో ఆమె పుట్టింటికి వచ్చేశారు. డిసెంబరు 15 నుంచి 20వ తేదీ మధ్య ఆమె ఫేస్‌బుక్ ఐడీకి పాఠశాల స్నేహితుడినంటూ ఓ వ్యక్తి నుంచి రిక్వెస్ట్ రావడంతో అంగీకరించారు. కొన్ని రోజుల తర్వాత వరుసగా అసభ్యకరమైన సందేశాలు వస్తుండడంతో ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. దీనిపై గత నెల 28న విజయవాడ సైబర్ క్రైం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. పోలీసులు విచారణ చేపట్టారు. ఆ యువతికి అసభ్యకరమైన సందేశాలు పంపించేది.. ఆమె భర్త నవీన్‌గా తేల్చారు. భర్త వేధింపులపై తగిన చర్యలు తీసుకోవాలంటూ బాధితురాలు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో రూ.లలో)
విజయవాడ: బ్రాయిలర్ ఫారం కోళ్లు లైవ్ ధర -115 డ్రెస్డ్ ధర 142 విత్ స్కిన్ -206 విత్‌అవుట్ స్కిన్ - 234. సూర్యారావుపేట & ట్రేడర్స్ ... లేయర్ ఫారం ... - 260.

APSRTC టెండరు ప్రకటన
http://www.apsrtc.ap.gov.in(tenders)
Rc.P7/797(01)/2026-NTR/VJA, తేది.23.02.2026

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
REV65-ATOMPD/1/2026-J1, Dt:21/02/2026
www.apeprocurement.gov.in

91.9 FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

HCG The Specialist in Cancer Care సిటీ క్యాన్సర్ సెంటర్
చలసాని వెంకట కృష్ణయ్య వీధి, సూర్యారావుపేట, విజయవాడ-2
ఫోన్: 0866-2436661, 2432180, 9885260759
ఈవినింగ్ క్లినిక్స్ ప్రతి రోజు 5 to 7 PM
డా॥ ఎం. గోపీచంద్ M.S., M.Ch., DNB., Surgical Oncologist
డా. కె. లక్ష్మీప్రియదర్శిని MD., DM., Medical Oncologist
డా. వి.ఎస్.ఎన్. రావు DCP, DMRT., MD (RT)., Radiation Oncologist

EENADU Classifieds
AUTO — VEHICLES FOR SALE
AP-40-DE-4328 New TAFE 245 DI Tractor Model 2024 is for Sale in as is where is Condition. Sundaram Finance Ltd. 94409 09726.
AP-40-DJ-5219 New TAFE 245 DI Tractor Model 2024 is for Sale in as is where is Condition. Sundaram Finance Ltd. 94409 09726.
AP-39-WD-7416 New Holland 3600-2S1 HP Tractor Model 2025 is for Sale in as is where is Condition. Sundaram Finance Ltd. 94409 09726.
BUSINESS SERVICES
BUSINESS OFFER
FINANCIAL SERVICES
JOBS
SAAVI GOLD & DIAMONDS — MARKETING, DRIVER, GOLDSMITH — 9885241372 hr@bombayjewellery.com — On 24th Feb, Tuesday. MG ROAD, VIJAYAWADA.
Required Support and Marketing Staff Qual: B.Sc.(Computers) Exp. Preferred. Contact: Kireeti Soft Technologies Ltd. 98197 11644.
BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జీఎస్‌టీ 5% అదనం
గమనిక

తిరువూరు

• తిరువూరు • మైలవరం

ఎర్రన్నాయుడికి ఘన నివాళి

మైలవరంలో నివాళులర్పిస్తున్న తెదేపా నాయకులు

మైలవరం, న్యూస్‌టుడే : కేంద్ర మాజీ మంత్రి, తెదేపా నేత ఎర్రన్నాయుడు జయంతిని పురస్కరించుకుని సోమవారం మైలవరం ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఎర్రన్నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. పార్టీకి, రాష్ట్రాభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. లితీష్, గోపాలస్వామి, కరీం, ప్రసాద్, అంకరాజు, బాలకృష్ణ, రేణుక, షహనబేగం పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

స్పందన: ● కోడూరు ఎస్సీ ఏరియాలోని నియంత్రిక పాడైపోయి విద్యుత్తు సరఫరా నిలిచిపోయిందని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా అధికారులకు తెలిపారు. స్పందించిన లైన్‌మెన్ నియంత్రిక ఏర్పాటు చేసి విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించారు.

● కవులూరు కొత్త కాలనీలో పంచాయతీ బోరు మరమ్మతులకు గురైందని స్థానికులు అధికారులకు తెలిపారు. స్పందించిన కార్యదర్శి సరోజ సిబ్బందితో బోరుకు మరమ్మతులు చేయించారు. - న్యూస్‌టుడే, జి.కొండూరు

? నరసాపురంలోని సత్తుపల్లి రోడ్డులో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. - స్థానికులు ✔ పారిశుద్ధ్య కార్మికులను పంపించి శుభ్రం చేయిస్తాం. - జి.స్వాతి, పంచాయతీ కార్యదర్శి, నరసాపురం - న్యూస్‌టుడే, విస్సన్నపేట

రోబోటిక్ లీగ్- 2026 కరపత్రాల ఆవిష్కరణ

తిరువూరు, న్యూస్‌టుడే : స్థానిక శ్రీనిధి పాఠశాలలో ఈ నెల 27, 28 తేదీల్లో జాతీయ స్థాయి రోబోటిక్ లీగ్- 2026 నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎం.కిషోర్‌బాబు సోమవారం తెలిపారు. దీన్ని స్కైస్పేస్ విశాఖపట్టణం వారి భాగస్వామ్యంతో కలిసి చేపడుతున్నట్లు హెచ్‌ఎం ఆర్.వెంకట నారాయణ చెప్పారు. స్కైస్పేస్ సీఈవో ఇందుగు.వేణుకుమార్ ఆధ్వర్యంలో పలు రంగాల్లో ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం దీనికి సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు.

తిరుగుతున్నా పట్టించుకోరు.. ఉపాధి చూపించరు!

పనులు లేక అవస్థలు పడుతున్న జనాలు

జి.కొండూరు, న్యూస్‌టుడే

వేసవిలో ఉపాధి పనులకు వెళ్లి కడుపు నింపుకోవచ్చని ఆశించిన మునగపాడులోని పేదల ఆశలు అడియాసలయ్యాయి. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు వ్యవసాయ పనులు సరిగా సాగక పోవడంతో గ్రామస్థులంతా పని కోసం ఎదురు చూస్తున్నారు. వేసవి సమీపించడంతో ఉపాధి పనులకు వెళ్లవచ్చని ఆశించిన వారికి పని దొరక్క పోవడంతో ఆందోళన చెందుతున్నారు.

విరుద్ధంగా నడుస్తోందని..: సాధారణంగా గ్రామాల్లో అక్టోబర్ 2వ తేదీ నుంచి గ్రామ సభలు నిర్వహించి పనులు గుర్తించి జాబ్ కార్డు ఉన్న పేదలకు డిమాండ్ మేరకు పని కల్పించేందుకు క్షేత్ర స్థాయి సహాయకుడు, అధికారులు కృషి చేస్తుంటారు. మునగపాడులో మాత్రం అందుకు విరుద్ధంగా నడుస్తోందని గ్రామస్థులు మండిపడుతున్నారు. పని కల్పించాలని రెండు నెలలుగా ఉపాధి హామీ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో క్షేత్ర స్థాయి సహాయకుడు లేకపోవడం, స్థానిక నాయకులు చెబితేనే పని కల్పిస్తానని ఓ అధికారి చెబుతుండడంతో జనాలు వాపోతున్నారు. పని చూపించకపోతే తమ జీవనం ఎలా కొనసాగించాలని పేదలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉపాధి పని కల్పించి తమకు ఆర్థిక చేయూత ఇవ్వాలని వారు కోరుతున్నారు.

పిచ్చిచెట్లతో అధ్వానంగా ఎన్నెస్పీ కాలువ

ఎదురు చూస్తున్నాం

ఖరీఫ్‌లో వ్యవసాయం పనులు సరిగా సాగలేదు. వేసవిలోనైనా ఉపాధి హామీ పని దొరుకుతుందేమోనని ఎదురు చూస్తున్నాం. కూలీ పనులు దొరక్క పూట గడిసే పరిస్థితి లేకుండా పోయింది. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలి. - మండల వాణి

కడుపు నింపుకొంటాం..

గ్రామంలోని కాలువల్లో పూడిక, జంగిల్ క్లియరెన్స్ చేయాల్సిన పనులు చాలా వరకు పెండింగ్ ఉన్నాయి. డిమాండ్ మేరకు తమకు పని కల్పిస్తే కడుపు నింపుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. - గంజి స్వామి

డిమాండ్ పత్రం ఇస్తే..

బడ్జెట్ పుష్కలంగా ఉంది. డిమాండ్ పత్రం ఇస్తే పని కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నాం. మునగపాడుకు క్షేత్ర స్థాయి సహాయకుడు లేకపోయిన పక్క గ్రామానికి చెందిన క్షేత్ర సహాయకుడితో మస్టర్లు తీసుకుంటాం. - బీవీ రామకృష్ణ నాయక్, ఎంపీడీవో, జి.కొండూరు

ఆకట్టుకున్న సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శన

పెనుగొలను(గంపలగూడెం), న్యూస్‌టుడే : పెనుగొలను జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం హెచ్‌ఎం ఎం.దుర్గాప్రసాద్, సైన్స్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు తయారు చేసిన పలు సైన్స్ ప్రాజెక్టులతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. అనంతరం వీటిని సిద్ధం చేసిన వారికి బహుమతులు అందజేశారు. ఎస్ఎంసీ ఛైర్మన్ ఎ.ఆంజనేయులు, తెదేపా నాయకుడు ఎన్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మానసిక ఎదుగుదలకు అయోడిన్ ఉప్పు ఉపయుక్తం

చిన్నారులకు అయోడిన్ పరీక్షలు నిర్వహిస్తున్న సయ్యద్ ఫర్హీన్

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం గ్రామీణం), న్యూస్‌టుడే : పిల్లల్లో మానసిక, శారీరక ఎదుగుదలకు అయోడిన్ ఉప్పు ఎంతో ఉపయోగపడుతుందని ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సయ్యద్ ఫర్హీన్ అన్నారు. గుంటుపల్లి సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలలో ఆరు నుంచి 12 ఏళ్ల వయసు గల విద్యార్థులకు సోమవారం అయోడిన్ నిర్ధారణ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వోలు మానస, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

'పేరుకే బీసీ.. చేసేదంతా వైకాపా భజనే'

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: బీసీలను రెచ్చగొట్టేందుకే బీసీ గర్జన అని తెదేపా నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వి.వెంకటకృష్ణ అన్నారు. ఇబ్రహీంపట్నంలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. బీసీపై పేరుతో పార్టీని ఏర్పాటు చేసిన రామచంద్ర యాదవ్ బీసీలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఆయనకు ప్రత్యేక ఆలోచనలు ఏమి లేవని, వైకాపా అజెండానే ఆయన జెండా అని వ్యాఖ్యానించారు. బీసీలందరూ తెదేపా వైపే ఉన్నారని చెప్పారు.

నివాస స్థలాల పంపిణీ త్వరగా ప్రారంభిస్తే మేలు

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

గంపలగూడెం, తిరువూరు, న్యూస్‌టుడే : ఎన్నికల సందర్భంగా కూటమి ఇచ్చిన హామీ మేరకు అర్హులైన పేద ప్రజలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు పంపిణీ ప్రక్రియను త్వరగా ప్రారంభించాలని తిరువూరు ఎమ్మెల్యే కె.శ్రీనివాసరావు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. సోమవారం జరిగిన శాసనసభ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇళ్ల స్థలాల కోసం నియోజకవర్గంలోని ప్రజలు నిరీక్షిస్తున్నట్లు ఆయనచెప్పారు. అదే విధంగా తిరువూరులో టిడ్కో గృహాలను వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ముఖ్యమంత్రి చొరవ చూపి వాటిని త్వరగా సిద్ధం చేయించి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ఎమ్మెల్యే కోరారు.

యాప్‌లు పనిచేయక కుస్తీలు పడుతున్నాం

మైలవరంలో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

మైలవరం, న్యూస్‌టుడే : అధికారంలోకి వస్తే అంగన్‌వాడీలకు వేతనాలు పెంచుతామన్న హామీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ సుధార్, జిల్లా కార్యదర్శి ఎం.వి.మహేష్ అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో మెరుగైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా సోమవారం రిలే దీక్షలను వారు ప్రారంభించారు. ప్రధాన రహదారిపై ప్రదర్శన చేసి, పంచాయతీ కార్యాలయ కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు. సంఘం ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శి సీహెచ్ శారద, పుష్ప కుమారి, మాణిక్యం, బుల్లెమ్మ, నిర్మల, కుమారి తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద..

తిరువూరు, న్యూస్‌టుడే : తిరువూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

ఇబ్రహీంపట్నం (గ్రామీణం), న్యూస్‌టుడే : నియోజకవర్గంలోని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అన్నారు. ఇబ్రహీంపట్నం గ్రామీణ మండలం దాములూరులో రూ.20 లక్షల మండల పరిషత్తు నిధులతో ఏర్పాటు చేసిన తాగునీటి పైపులైన్ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం చిలుకూరులో రూ.25 లక్షలతో నిర్మించనున్న డ్రెయినేజీ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీడీవో శకుంతల, కూటమి నాయకులు పాల్గొన్నారు.

దాములూరులో కుళాయి నుంచి నీరు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

ఉమాగౌరీశంకరునికి విశేష పూజలు

గంపలగూడెం, న్యూస్‌టుడే : మండలంలోని కొత్తపల్లి, పెనుగొలను, మేడూరు, గంపలగూడెం, కొణిజర్ల, గోసవీడు గ్రామాల్లోని శివాలయాల్లో సోమవారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

కొత్తపల్లి: ప్రత్యేక అలంకరణలో శివలింగం

విగ్రహ ప్రతిష్ఠ పూజలు ప్రారంభం

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : రాయనపాడులోని సోమేశ్వర శివలింగ, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ పూజలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ నెల 25న విగ్రహ ప్రతిష్ఠ నేపథ్యంలో గోపూజ, శోభాయాత్ర నిర్వహించారు.

సత్యాలపాడు(గంపలగూడెం), న్యూస్‌టుడే : సత్యాలపాడులోని వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి ప్రాంగణంలో నూతన నిర్మించిన శివాలయంలో విగ్రహాల ప్రతిష్ఠోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి.

భవన నిర్మాణానికి నిధుల కేటాయింపు

ఇబ్రహీంపట్నం గ్రామీణం: మూలపాడు పశువైద్యశాల భవనం శిథిలావస్థకు చేరి విధులు నిర్వహించడానికి వైద్యులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చినుకు పడితే భవనం కారుతూ వైద్యశాలకు చెందిన మందులు, పరికరాలు, దస్త్రాలు తడిసి ముద్దవుతున్నాయి. ఈ సమస్యపై 'ఈనాడు' పలు కథనాలు ప్రచురితమయ్యాయి. స్పందించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ ఎన్టీటీపీఎస్ మంజూరు చేస్తున్న సీఎస్ఆర్ నిధుల్లో రూ.40 లక్షలను నూతన భవన నిర్మాణానికి కేటాయించాలని కొండపల్లి పురపాలిక ఛైర్మన్ చిట్టిబాబుకు సూచించారు. దీంతో ఆయన నిధులు కేటాయిస్తున్నట్లు ఇటీవల నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ప్రకటించారు.

సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అవాస్తవం

గంపలగూడెం, న్యూస్‌టుడే : కొత్త పింఛన్ మంజూరుకు దరఖాస్తు చేసుకోవాలంటూ కొన్ని రోజులుగా సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని ఎంపీడీవో టి.సరస్వతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించి ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎటువంటి అధికారిక ఉత్తర్వులు వెలువడ లేదన్నారు. ప్రస్తుతం భర్త మృతి చెందితే అతని పింఛన్ భార్యకు మంజూరు చేసే ప్రక్రియ అమల్లో ఉందన్నారు.

మహిళలను ప్రోత్సహించాలన్నదే లక్ష్యం

కుట్టు శిక్షణ ప్రారంభిస్తున్న సమగ్ర శిక్షా రాష్ట్ర ఐఈ కో-ఆర్డినేటర్ అన్నపూర్ణ

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : కుటుంబ ఆర్థిక వెసులుబాటుకు తోడ్పడే మహిళలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వృత్తి విద్యా కోర్సులను నేర్పించే కార్యక్రమాన్ని భవిత కేంద్రాల్లో చేపట్టిందని సమగ్ర శిక్షా రాష్ట్ర ఐఈ కో-ఆర్డినేటర్ అన్నపూర్ణ అన్నారు. ఈ మేరకు సోమవారం ఇబ్రహీంపట్నం భవిత కేంద్రంలో టైలరింగ్‌ను ఆమె ప్రారంభించారు. సమగ్ర శిక్షా అధికారులు వనజ, నారాయణ, ఎంఈవో పుష్పలత, భవిత పాఠశాల హెచ్‌ఎం నరసమ్మ తదిరులు పాల్గొన్నారు.

దీక్షా కాలం.. పోషకాల హలీం..

ఇబ్రహీంపట్నం గ్రామీణం, కొండపల్లి, న్యూస్‌టుడే

రంజాన్ మాసంలోనే తయారు చేసే హలీం విక్రయాలు మైలవరం నియోజకవర్గంలో జోరుగా సాగుతున్నాయి. దీని రుచులను కేవలం ముస్లింలే కాకుండా అన్ని వర్గాల వారు ఆస్వాదిస్తున్నారు. ఇందు కోసం కొండపల్లి, ఇబ్రహీంపట్నంలతో పాటు మైలవరంలో కూడా ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేశారు. రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు ముగిసిన అనంతరం మసీదుల సమీపంలోనే ఈ కేంద్రాల్లో విక్రయాలు ప్రారంభించి రాత్రి వరకు కొనసాగిస్తున్నారు. హలీం హైదరాబాద్‌కు పెట్టింది పేరు. అక్కడ సాధారణ రోజుల్లోనూ అమ్మకాలు సాగుతుంటాయి. ప్రస్తుతం రంజాన్ మాసం నేపథ్యంలో ఇబ్రహీంపట్నం, కొండపల్లిల్లోనూ ఆ రుచులు అందుబాటులోకి వచ్చాయి. దీంతో కొండపల్లి పురపాలిక పరిసర ప్రాంతాల నుంచి దీక్షపరులతో పాటు ఇతరులు హలీం తినడానికి తరలి వస్తున్నారు.

స్టాల్‌లో విక్రయాలు చేస్తున్న అప్పసర్

తయారీ విధానం ఇలా.

.: హలీం తయారు చేయడానికి కనీసం అయిదారు గంటల సమయం పడుతోందని తయారీదారులు చెబుతున్నారు. దీన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బట్టీలో వేసి కింద మంట పెట్టి ఉడికిస్తారు. తయారీలో శుభ్రమైన కోడి, మేక మాంసంతో పాటు ప్రత్యేక పోషక విలువలు ఉండే పప్పు ధాన్యాలు వాడుతారు. రుచి కోసం గోధుమలు, బాదం, డ్రైఫ్రూట్స్, మసాలాలు, రవ్వ, స్వచ్ఛమైన నెయ్యి, సుగంధ ద్రవ్యాలను కలుపుతారు.

అదనపు శక్తి కోసం..

దీక్ష సమయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏమి తినక పోవడంతో కోల్పోయిన శక్తిని పొందేందుకు అందరూ ఇష్టంగా హలీం తింటారు. మాంసహార ప్రియులు కూడా దీన్ని తినడానికి ఆసక్తి చూపుతున్నారు. దీని తయారీ కష్టంతో కూడుకున్న పని. ఎంత ఉడికితే అంత రుచిగా ఉంటోంది. - అప్పసర్, హలీం స్టాల్ నిర్వాహకుడు, కొండపల్లి

సజావుగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

మైలవరం, న్యూస్‌టుడే : ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో సోమవారం మొదటి ఏడాది విద్యార్థులకు తెలుగు, సంస్కృతం పరీక్ష నిర్వహించారు. స్థానిక వీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 324 మందిని కేటాయించగా 311 మంది హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ రాధాకృష్ణ తెలిపారు. ఎస్వీఆర్‌జీ కళాశాలలో 239 మందిని కేటాయించగా 226 మంది పరీక్ష రాసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ బుచ్చిబాబు వెల్లడించారు.

పెదకొమిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

గంపలగూడెం, న్యూస్‌టుడే : మండలంలోని పెదకొమిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని కేంద్రం వద్దకు విద్యార్థులు ఉదయం 8.30 గంటలకు చేరుకున్నారు. తొలిరోజు తల్లిదండ్రులు, అధ్యాపకులు వారి వెంట వచ్చారు.

విస్సన్నపేట, న్యూస్‌టుడే : విస్సన్నపేటలోని నాలుగు పరీక్షా కేంద్రాల వద్దకు విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాలల అధ్యాపకులు తరలివచ్చారు. స్థానిక ఎస్సై అర్జున్‌రాజు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

మైలవరంలో పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులు

విస్సన్నపేటలో తల్లిదండ్రులతో తరలివస్తూ..

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : కంభంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన పరీక్షకు మొత్తం 174 మందికి 165 హాజరు అయ్యారని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ప్రసాద్ తెలిపారు.

దుమ్ము, ధూళి వస్తుందంటే దాడి చేయబోతారా..?

కొండపల్లి, న్యూస్‌టుడే : క్రషర్ లారీల రాకపోకలతో కొండపల్లి అరుణానగర్‌లో దుమ్ము, ధూళి ఏర్పడి ఇబ్బందిగా ఉందని స్థానికులు కొన్ని రోజులుగా టెంటు వేసుకొని నిరసన తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి ఇద్దరు యువకులు టెంటు వద్దకు రాగా అక్కడ మహిళలు మాత్రమే ఉండడంతో టెంటును తొలగించే ప్రయత్నం చేశారు. వారు ఎదురుతిరగడంతో సమీపంలోని పురుషులు వచ్చి టెంటును ఎవరు తొలగించమన్నారని యువకులను అడిగారు. ఓ క్రషర్ సూపర్‌వైజర్ తమను పంపాడని వారికి సమాధానమిచ్చారు. ఆగ్రహం చెందిన స్థానికులు ఆ యువకులను పట్టుకొని పోలీసులకు అప్పగించారు.

డిమాండ్లు పరిష్కరించే వరకు ఆందోళన

నల్లరిబ్బన్లతో నిరసన తెలుపుతున్న సహకార సంఘాల ఉద్యోగులు

మైలవరం, న్యూస్‌టుడే : డిమాండ్ల సాధన కోసం నిరసన దీక్ష చేస్తున్న సహకార సంఘాల ఉద్యోగులు సోమవారం స్థానిక కేడీసీసీ బ్యాంకు కార్యాలయం ఎదుట కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకుని నిరసన తెలిపారు. దీక్షా శిబిరం నుంచి ప్రధాన రహదారుల వెంట ప్రదర్శన చేశారు. సంఘం నాయకులు మాట్లాడుతూ తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించే వరకు నిరసన కొనసాగిస్తామన్నారు. ఎం.సాంబశివరావు, సీహెచ్ కిశోర్‌బాబు, కె.సతీష్, జి.గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు పీఆర్సీ అమలు చేయాలి

కొండపల్లి, న్యూస్‌టుడే : సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కొండపల్లి పురపాలిక పారిశుద్ధ్య కార్మికులు నినాదాలు చేశారు. మున్సిపల్ కార్మికులకు 12వ పీఆర్సీ అమలు చేయాలంటూ కరపత్రాల ఆవిష్కరణ, పంపిణీ కార్యక్రమాన్ని కొండపల్లి చెత్త నుంచి సంపద కేంద్రం వద్ద సోమవారం నిర్వహించారు. మున్సిపల్ వర్కర్స్ అధ్యక్షుడు సురేష్, కార్యదర్శి కృష్ణ, నవీన్, అప్పారావు, దేవుళ్లు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : రంగాపురం, నాగులూరు విద్యుత్తు ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో మంగళవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు రంగాపురం లైన్‌మెన్ హరి తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

రైతులకు నిధుల కేటాయింపులో అన్యాయం

గంపలగూడెం, న్యూస్‌టుడే : రాష్ట్ర బడ్జెట్‌లో రైతులకు అన్యాయం జరిగిందని సీపీఐ నాయకులు విమర్శించారు. దీనిపై జిల్లా, నియోజకవర్గ సీపీఐ నాయకులు టి.కృష్ణయ్య, సీహెచ్.వెంకటేశ్వరరావు, ఎస్‌కే.నాగుల్‌మీరా ఆధ్వర్యంలో సోమవారం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కార్యాలయంలోని అధికారులకు వినతిపత్రం అందజేశారు.

వాగ్గేయకారుడు అన్నమయ్యకు నివాళి

పెనుగొలను(గంపలగూడెం), న్యూస్‌టుడే : మండలంలోని పెనుగొలను ప్రధాన ప్రాథమిక పాఠశాలలో సోమవారం వాగ్గేయకారుడు అన్నమయ్య వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు నివాళులర్పించారు.

అవీ ఇవీ

పది రాష్ట్రాల్లో లెప్రా సంస్థ వైద్య సేవలు

విద్యార్థినికి కేకు తినిపిస్తున్న అధికారులు

గంపలగూడెం, న్యూస్‌టుడే : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం లెప్రా సొసైటీ 37వ వార్షికోత్సవం నిర్వహించారు. ఇందులో లెప్రా సంస్థ రాష్ట్ర సమన్వయకర్త రాధిక మాట్లాడుతూ సంస్థ ద్వారా పది రాష్ట్రాల్లో కుష్ఠు, బోధ వ్యాధితో పాటు మరో అయిదు రకాల వ్యాధిగ్రస్తులకు సేవలందిస్తున్నట్లు తెలిపారు. బాధితులకు వైద్య సేవలతో పాటు ఆర్థిక, సామాజికాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నట్లు చెప్పారు. సర్పంచి కె.పుల్లమ్మ, సంస్థ అధికారులు ఏవీ.బాషా, చంద్రశేఖర్, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని వినతి

గంపలగూడెం, న్యూస్‌టుడే : కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరుతూ మండలంలోని పెనుగొలనుకు చెందిన భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు ఎస్.రామారావు, ఐ.పిచ్చియ్య, ఎం.మురళీ తదితరులు స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు.

'ప్రతిపక్ష నేతలపై దాడులు హేయం'

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : కూటమి పాలనలో ప్రతిపక్ష నేతలపై దాడులు చేయడం మంచి సంస్కృతేనా అని మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభరెడ్డి అన్నారు. మాజీ మంత్రి జోగి రమేష్‌ను ఆయన సోమవారం ఇబ్రహీంపట్నంలో పరామర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. దాడి జరిగిన వీడియోలను వీక్షించారు. కాపులు, బలహీన వర్గాలే లక్ష్యంగా దాడులు జరుగుతుండడం హేయమన్నారు. వైకాపా నాయకులు పాల్గొన్నారు.

మామిడి సాగుపై అవగాహన అవసరం

రైతులకు సూచనలిస్తున్న నూజివీడు ఉద్యాన శాఖ శాస్త్రవేత్త రాధారాణి

తిరువూరు, న్యూస్‌టుడే : తిరువూరు మండలం లక్ష్మీపురం గ్రామంలో సోమవారం మామిడి రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నూజివీడు ఉద్యాన శాఖ శాస్త్రవేత్త డాక్టర్.కె.రాధారాణి, తిరువూరు ఇన్‌ఛార్జి ఉద్యాన శాఖ అధికారి సుహేల్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మామిడి పంటలో అన్నదాతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారు వివరించారు. రైతులు, అధికారులు పాల్గొన్నారు.

రబీ వరిలో అగ్గి తెగులు..

విస్సన్నపేట, న్యూస్‌టుడే : రబీ వరిలో అగ్గి తెగులు, పాము పొడ తెగులు, జింకు లోపం గమనించామని విస్సన్నపేట వ్యవసాయ సహాయ సంచాలకులు కె.శశికళ, ఏవో షేక్ టిప్పుసుల్తాన్ తెలిపారు. క్షేత్ర సందర్శనలో భాగంగా సోమవారం చంద్రుపట్ల గ్రామంలో వారు పర్యటించి రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఏఈవో ఉషారాణి, వీహెచ్ఏ జములారావు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : మద్దులపర్వ గ్రామంలోని వరి పొలాలను విస్సన్నపేట వ్యవసాయ సహాయ సంచాలకులు కె.శశికళ, రెడ్డిగూడెం ఇన్‌ఛార్జి ఏవో టిప్పుసుల్తాన్, రైతులతో కలిసి పరిశీలించారు. ఏఈవో బిజిలీ తదితరులు పాల్గొన్నారు

5న ఆశా కార్యకర్తల ధర్నా

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : విజయవాడలోని అలంకార్ కూడలిలో మార్చి నెల 5వ తేదీన నిర్వహించే ఆశా కార్యకర్తల రాష్ట్ర స్థాయి ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ అనుబంధ జిల్లా ఆశా కార్యకర్తల సంఘం అధ్యక్షురాలు ఎ.కమల పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారం కోరుతూ.. నగరంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ జి.లక్ష్మీశకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఆమె మాట్లాడుతూ.. కార్యకర్తలకు వేతనాలు పెంచి ఏడు సంవత్సరాలు అయిందన్నారు. నిత్యావసరాలు, విద్య, వైద్యం తదితర ధరలు/ ఖర్చులు పెరుగుతున్నా.. వేతనాలు పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీలను భర్తీ చేయాలని ఆమె కోరారు.

కాలువలు ఇలా.. నీటి ప్రవాహం ఎలా?

ఎన్నెస్పీ మేజర్ కాల్వల్లో దట్టంగా పెరిగిన ముళ్ల పొదలు, పిచ్చిచెట్లు నీటి ప్రవాహానికి అడ్డుగా మారాయి. మైలవరం బ్రాంచి కాల్వ రెడ్డిగూడెం మండలం కూనపరాజుపర్వ గ్రామం వద్ద రంగాపురం మేజర్ కాల్వ ప్రారంభం అవుతోంది. దీనిలో పెరిగిన పొదలు వల్ల నీరు చివరి భూములకు అందడం లేదని అన్నదాతలు వాపోతున్నారు. అధికారులు స్పందించి పొదలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రెడ్డిగూడెం

మురుగు నిల్వ.. దుర్వాసనతో వెత

జి.కొండూరు టమాటా మార్కెట్ సమీపంలో మురుగు నిల్వ ఉండి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువలు లేకపోవడంతో చుట్టు పక్కల నుంచి వచ్చే మురుగు నీరంతా సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఎదురుగా ఉన్న ఖాళీ ప్రాంతంలో నిలుస్తోందని వాపోతున్నారు. అధికారులు స్పందించి సరైన డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, జి.కొండూరు

భర్త వేధింపులపై కేసు

గంపలగూడెం, న్యూస్‌టుడే : మండల కేంద్రానికి చెందిన కరిమికొండ శిరీష ఫిర్యాదు మేరకు కొండపల్లికి చెందిన భర్త నాగవెంకటసత్యభరత్‌రాజు, అత్తమామలు శ్రీలక్ష్మి, శ్రీనివాసరావు, మరిది ప్రణీత్‌పై వేధింపుల కేసు నమోదు చేసినట్లు ఎస్సై- 2 శశిధర్ సోమవారం తెలిపారు. తనకు రాజుతో 2022లో వివాహం కాగా ఉద్యోగ రీత్యా యూకేలోని మాంచెస్టర్‌కు తీసుకెళ్లారని, 2023 నుంచి అదనపు కట్నం కోసం శారీరకంగా, మానసికంగా వేధింపులకు పాల్పడినట్లు శిరీష ఫిర్యాదులో తెలిపారు. పెళ్లి సమయంలో తన తల్లిదండ్రులు భర్త కుటుంబానికి నగదు, బంగారం కట్నంగా ఇచ్చినట్లు ఆమె చెప్పారు.

విజయవాడ తూర్పు

ముందస్తు జాగ్రత్తలతో అగ్ని ప్రమాదాల నివారణ

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ఆసుపత్రులు, షోరూంల నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు పాటించడం వల్ల అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని నగరపాలక సంస్థ అగ్నిమాపక విభాగాధికారి మాల్యాద్రి పేర్కొన్నారు. భవానీపురంలోని పలు ఆసుపత్రులను అగ్నిమాపక విభాగాధికారులు సోమవారం పరిశీలించారు. మాల్యాద్రి మాట్లాడుతూ.. మంటలను ఆర్పే పరికరాలను దుకాణాలు, షోరూంలు, ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక విభాగాధికారి నరేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఆమోదం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థాయీ సంఘం సభ్యులు ఆమోదం తెలిపారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన నగర పాలక సంస్థ కార్యాలయంలో స్థాయీ సంఘ సమావేశం సోమవారం నిర్వహించారు. రాజీవ్‌గాంధీ, తదితర ఉద్యానవనాల్లో సెక్యూరిటీ గార్డులను ఒప్పంద ప్రాతిపదికన నియమించాలని నిర్ణయించారు. జిమ్‌లు, స్విమ్మింగ్ పూల్స్ వద్ద కోచ్‌లను భర్తీ చేయడం, వారి వేతనాల పెంపుపై చర్చించారు. వివిధ ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ టెండర్లకు ఆమోదం తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
కరెన్సీనగర్: 80085 74652

స్పందన: ◆ మూడో డివిజన్ కరెన్సీనగర్ ప్రధాన వీధిలో భూగర్భ డ్రైనేజీ పొంగుతోందని స్థానిక నివాసి పి.సుబ్బారావు మేమున్నాం. ..మీకు తోడుగా ద్వారా ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో పూడిక తీయించారు.

◆ 13వ డివిజన్ జేడీ నగర్ మూడో క్రాస్ రోడ్డు ప్లాట్ నెంబరు 111 ఖాళీ స్థలంలో వ్యర్థాలు పడి దుర్వాసన వస్తోందని స్థానిక నివాసి వంశీ మేమున్నాం... మీకు తోడుగా ద్వారా శానిటరీ అధికారి పి.వి.సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో వ్యర్థాలను తొలగించారు.

◆ 4వ డివిజన్ భారతీనగర్ రెండో రోడ్డు నోవోటెల్ వద్ద 4-7/32 విద్యుత్తు స్తంభానికి ఉన్న దీపం వెలగడం లేదని స్థానిక నివాసి రత్నాకర్‌రావు మేమున్నాం... మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు. **- న్యూస్‌టుడే, కరెన్సీనగర్**

పతకాలు కొడతాం.. కొలువులు సాధిస్తాం

న్యూస్‌టుడే - విజయవాడ క్రీడలు

పటమటలోని కేబీసీ జడ్పీ ఉన్నత పాఠశాల బాలికలు హ్యాండ్‌బాల్‌లో సత్తా చాటుతున్నారు. అదే పాఠశాలలో గతేడాది జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-17 పోటీల్లో విన్నర్ ట్రోఫీ అందుకున్నారు. అందులో నలుగురు రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించారు. వారిలో బుష్రా తబసుమ్, నాయుడు లేపాక్షి జాతీయ పోటీలో మెరుగైన ప్రతిభ ప్రదర్శించారు. వారిపై కథనం.

హ్యాండ్‌బాల్‌లో కేబీసీ జడ్పీహెచ్‌ఎస్ బాలికల ప్రతిభ

ఐపీఎస్ కావాలనే లక్ష్యంతో..

'పది' చదువుతున్న **బుష్రా తబసుమ్** ఐపీఎస్ కావాలనే లక్ష్యంతో సాధన చేస్తోంది. పీడీ దుర్గారావు వద్ద సాధన మొదలుపెట్టింది. సనత్‌నగర్‌కు చెందిన అహ్మద్ (ఆటో డ్రైవర్), రిజ్వానా (హోటల్ కార్మికురాలు)ల కుమార్తె తబసుమ్. 2021లో గన్నవరంలో జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ జట్టు ఎంపిక పోటీలో ఆడింది. జట్టులో స్థానం దక్కలేదు. మరుసటి ఏడాది హ్యాండ్‌బాల్, నెట్‌బాల్, చౌక్‌బాల్‌లో సాధన ప్రారంభించింది. తెనాలిలో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో ఎన్టీఆర్ జిల్లా జట్టుకు ఆడి విన్నర్ ట్రోఫీ సాధనలో కీలకంగా మారింది. 2023లో తెలంగాణలో జరిగిన జాతీయ స్థాయి చౌక్‌బాల్ పోటీలో రాష్ట్రానికి ఆడింది. రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్, నెట్‌బాల్ పోటీల్లో పతకాలు సాధించింది. గత నెలలో గుజరాత్‌లో జరిగిన జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ హ్యాండ్‌బాల్ పోటీల్లో రాష్ట్రానికి ఆడింది.

క్రీడా కోటాలో ఉద్యోగానికి..

'తొమ్మిది' చదువుతున్న **నాయుడు లేపాక్షి** క్రీడా కోటాలో కొలువు సాధిస్తానని చెబుతోంది. సనత్‌నగర్‌కు చెందిన సింహాచలం (చెఫ్), సుధారాణి (ప్రైవేటు ఉద్యోగిని) దంపతుల కుమార్తె లేపాక్షి. హ్యాండ్‌బాల్, నెట్‌బాల్, ఫెన్సింగ్‌లో శిక్షణ తీసుకుంది. 2024లో తెనాలిలో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో జిల్లా జట్టు రన్నరప్ ట్రోఫీ సాధనలో కీలకంగా మారింది. అక్కడే జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో జట్టు పసిడి సాధనకు దోహదపడింది. మైసూర్‌లో జరిగిన జాతీయ పోటీలకు అర్హత సాధించింది. నెట్‌బాల్, ఫెన్సింగ్‌లోనూ రాష్ట్ర స్థాయిలో పతకాలు అందుకుంది. గత ఏడాది నంద్యాలలో జరిగిన 'ఏక్ భారత్.. శ్రేష్ఠ భారత్' ఎన్‌సీసీ జాతీయ శిబిరంలో పాల్గొంది. గత నెల గుజరాత్‌లో జరిగిన జాతీయ స్కూల్ గేమ్స్ హ్యాండ్‌బాల్ పోటీల్లో రాష్ట్ర జట్టుకు ఆడింది.

మార్గదర్శకంగా.. రామాయణ బోధనలు

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సాంబశివరావు, పూర్ణచందు, శ్యామలానంద ప్రసాద్ తదితరులు

పటమట, న్యూస్‌టుడే: ఆధునిక జీవన శైలిలో కూడా రామాయణ బోధనలు మార్గదర్శకంగా ఉంటాయని ప్రముఖ సాహితీవేత్త గుమ్మా సాంబశివరావు అన్నారు. సోమవారం పటమటలోని సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో కొల్లి కోటేశ్వరరావు రచించిన సంక్షిప్త రామాయణం పుస్తకాన్ని శతాధిక గ్రంథకర్త పూర్ణచందు, అసమాన అవధాన సార్వభౌమ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ ముఖ్యఅతిథులుగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం కొండపల్లి మాధవరావు ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు, అసోసియేషన్ అధ్యక్షుడు పొన్నగంటి సాంబశివరావు, గౌరవాధ్యక్షుడు సూర్యదేవర పాపారావు, కార్యదర్శి కొల్లిపర రామ్మోహన్‌రావు, సభ్యులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల అభ్యున్నతికి ఎర్రన్న కృషి

ఎర్రన్నాయుడు చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న తెదేపా నేతలు

పటమట, న్యూస్‌టుడే: బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు అని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొప్పన భవకుమార్ అన్నారు. ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా సోమవారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఆయన చిత్రపటానికి తెదేపా నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. రాష్ట్ర భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, మాదిగాని గురునాథం, యర్రెని వేదవ్యాస్, పామర్తి కిషోర్‌బాబు, జి.వి.నరసింహారావు, సయ్యద్ గౌసియా, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

జీవ శాస్త్రాలపై మరింత అధ్యయనం అవసరం

విద్యార్థులతో మిల్కియోర్, రెక్స్ ఏంజిలో తదితరులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: జీవ శాస్త్ర విద్యను సంప్రదాయ పరిమితుల నుంచి బయటకు తీసుకురావాలని అమెరికా అలబామా విశ్వవిద్యాలయం ఆచార్యుడు రవికుమార్ అన్నారు. ఆంధ్ర లయోల కళాశాల వృక్ష, జంతు, సూక్ష్మ జీవ, బయోటెక్నాలజీ, ఆహార సాంకేతిక, వ్యవసాయ గ్రామీణాభివృద్ధి విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు సోమవారం కళాశాలలో ప్రారంభించారు. కీలకోపన్యాసం చేసిన ఆయన జీవ శాస్త్రం భవిష్యత్తు శాస్త్రవేత్తలను, ఆవిష్కర్తలను సమాజానికి అందించగలదని అన్నారు. పరిశోధన ఆధారిత అభ్యాసాన్ని ప్రోత్సహించాలని సూచించారు. తొలుత కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కియోర్, కరస్పాండెంట్ ఫాదర్ రెక్స్ ఏంజిలో, రెక్టార్ ఫాదర్ జో సెబాస్టియన్ సదస్సును ప్రారంభించారు. మొదటి రోజు 70 మంది తమ పరిశోధన పత్రాలను సమర్పించారు. విదేశీ సలహాదారుడు కిషోర్ బాబు, సదస్సు కన్వీనర్ కె.బాలచంద్ర, వైస్ ప్రిన్సిపల్ శివ కుమారి, టి.రోజ్‌మేరీ, శ్రీలక్ష్మి, సంధ్యశ్రీ, జెమీమా, చాంద్ బాషా పాల్గొన్నారు. దాదాపు 10 కళాశాలల నుంచి విద్యార్థులు వచ్చారు.

పీజీఆర్ఎస్‌కు 25 ఫిర్యాదులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులకు సూచించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యానచంద్ర మాట్లాడుతూ.. ఫిర్యాదుదారుడికి సంతృప్తికరమైన పరిష్కారం చూపాలని, ఆ సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులపై సమీక్షించారు. ప్రజారోగ్య విభాగానికి వచ్చిన సమస్యపై నివేదిక సరిగా లేకపోవడంతో కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు 25 మంది ఫిర్యాదులు అందజేశారు. అందులో పట్టణ ప్రణాళిక విభాగానికి పది, ఇంజినీరింగ్‌కు ఏడు, రెవెన్యూకు 3, ప్రజారోగ్యానికి 2, ఎస్టేట్ విభాగానికి 2, హార్టికల్చర్‌కు ఒక ఫిర్యాదు వచ్చింది. అదనపు కమిషనర్లు రవీంద్రరావు, డి.చంద్రశేఖర్, సిటీప్లానర్ కె.సంజయ్‌రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారు సమస్య తెలుసుకుంటున్న కమిషనర్ ధ్యానచంద్ర

ఆటల్లో వైద్య విద్యార్థుల ప్రతిభ

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: ఈ నెల 20, 21 తేదీల్లో గుంటూరు జిల్లాలోని చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జాతీయ స్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. ఆ పోటీల్లో సిద్ధార్థ వైద్య కళాశాల నుంచి పురుషుల చెస్, బాల్‌బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొని విజేతలుగా నిలిచినట్లు ప్రిన్సిపల్ డా.ఏడుకొండలరావు సోమవారం తెలిపారు. బాల్‌బ్యాడ్మింటన్ జట్టు సభ్యులు ఎం.ఉదయ్‌భాస్కర్, ఎం.ఓబులేసు, బీఎల్‌వీ కుమార్, ఎం.ప్రవీణ్‌కుమార్, వి.రణదీప్, కేడీవీ రెడ్డి, శ్రీరామ్‌కుమార్, చెస్ క్రీడాకారుడు వెంకటసాయితేజ విజయం సాధించినట్లు పేర్కొన్నారు. పీడీ రాము, వైస్ ప్రిన్సిపల్ కె.ప్రవతి, ఎస్.గోవింద, కె.ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో ప్రిన్సిపల్ ఏడుకొండలరావు, పీడీ రాము

నవాబ్ కేఫ్ చిత్ర బృందం సందడి

బెంజి సర్కిల్(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : నగరంలో నవాబ్ కేఫ్ చిత్ర బృందం సోమవారం సందడి చేసింది. బెంజి సర్కిల్‌లోని ట్రెండ్‌సెట్ మాల్‌లో ప్రదర్శిస్తున్న నవాబ్ కేఫ్ సినిమాను బృందం తిలకించింది. ఈ సందర్భంగా హీరో శివ కందుకూరి మాట్లాడుతూ.. ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన వచ్చిందని, విజయవాడ నుంచి తమకు చాలా మెసేజ్‌లు వచ్చాయని, స్వయంగా కృతజ్ఞతలు చెప్పడానికి వచ్చామని తెలిపారు. హీరోయిన్ తేజు అశ్విని మాట్లాడుతూ తనది విజయవాడని, ఈ చిత్రంలో అన్ని అంశాలు ఉన్నాయని, యువతకు తప్పకుండా నచ్చుతుందని తెలియజేశారు. దర్శకుడు ప్రమోద్ హర్ష మాట్లాడుతూ ఈ చిత్రంలో ప్రేమ సన్నివేశాలతో పాటు తండ్రి, కొడుకుల మధ్య వచ్చే సన్నివేశాలు నిజ జీవితానికి దగ్గరగా ఉంటాయని తెలిపారు.

దారిపై మురుగు... పరుగు

ఎనిమిదో డివిజన్ కరాచీ బేకరీ సమీపంలోని అంతర్గత రహదారిపై మ్యాన్‌హోల్ నుంచి మురుగు బయటకు వస్తోంది. అటుగా ప్రయాణించే పాదచారులు, వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. దుర్వాసన వస్తోందని స్థానికులు చెబుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.
- మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే

చెట్ల కొమ్మలు తొలగించండి

ప్రజాశక్తి నగర్‌లోని శిఖర పాఠశాల రహదారి పక్కన చెట్ల కొమ్మలు, వ్యర్థాలు పడేశారు. కొన్నాళ్ల నుంచి తొలగించకుండా వదిలేశారు. అపరిశుభ్రత నెలకొంది. నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం అధికారులు కూడా వాటిని తరలించడం లేదు. రహదారిపై వెళ్లే వాహనదారులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వాటిని తొలగించాలని కోరుతున్నారు.
- మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే

డ్రెయిన్‌పై దిమ్మెలు వేయండి

పీవీపీ మాల్ రోడ్డు ఆర్‌ఆర్ జాయింట్స్ కూడలి వద్ద వాహనాల రద్దీగా ఉంటుంది. ఆ పక్కనున్న సిరిపురం దేవసహాయం వీధి మీదుగా ఉడ్‌పేట, నెహ్రూనగర్, శిఖామణి సెంటర్, మధుచౌక్‌కు వెళ్తారు. అలాంటి చోట కల్వర్టు పక్కన డ్రెయిన్‌పై దిమ్మెలు లేవు. రాత్రి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడ్డారు. దిమ్మెలు ఏర్పాటు చేయాలి. **- విజయవాడ సిటీ, న్యూస్‌టుడే**

మూసుకుపోయిన రహదారి

రాణిగారితోట 17వ డివిజన్ శాంపిల్ భవనం వెనుక రహదారి కొద్ది రోజులుగా భవన నిర్మాణ సామగ్రితో మూసుకుపోయింది. రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి.. పాదచారులు, వాహనాల రాకపోకలకు అడ్డు లేకుండా నిర్మాణ సామగ్రి ఏర్పాటు చేసుకొనేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత వ్యక్తులతో మాట్లాడాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు. **- కృష్ణలంక, న్యూస్‌టుడే**

దీపం ఉన్నా.. వెలుతురు లేదు

8వ డివిజన్ పాత ఐదో నంబరు రూటు ఐటీఐ బస్‌స్టాప్ సమీపంలోని ముసునూరి నారాయణరావు వీధిలో 8-27/14 విద్యుత్తు స్తంభం చుట్టూ చెట్ల కొమ్మలు అల్లుకున్నాయి. స్తంభానికి వీధి దీపం ఉన్నా.. వెలుగు బయటకు రావడం లేదు. చెట్టును పూర్తిగా నరికేయకుండా.. వెలుతురు వచ్చేలా కొమ్మలు కొంత తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. **- కరెన్సీనగర్, న్యూస్‌టుడే**

మిఠాయి వ్యాపారి అనుమానాస్పద మృతి

పటమట, న్యూస్‌టుడే: మిఠాయి వ్యాపారి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గుంటూరుకు చెందిన గడ్డం సుమంత్ (28) మిఠాయి వ్యాపారి. మాచవరంలో ఉంటున్న వివాహితతో మూడు నెలల నుంచి సహజీవనం చేస్తూ.. ఆమె నివాసంలోనే ఉంటున్నారు. వారి మధ్య గొడవలు జరుగుతున్నాయి. సోమవారం ఉదయం ఆమె బయటకు వెళ్లి ఇంటికి తిరిగి రాగా.. పడక గదిలో ఫ్యాన్‌కు సుమంత్ ఉరి వేసుకుని ఉన్నారు. ఆమె పెద్దగా కేకలు వేయడంతో స్థానికులు వచ్చి అతన్ని కిందికి దింపి చూడగా.. అప్పటికే మృతి చెందారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసినట్లు సీఐ వెంకట రమణ తెలిపారు.

జనాభా ఆధారంగా బడ్జెట్ కేటాయించాలి

పటమట, న్యూస్‌టుడే: బీసీలకు బడ్జెట్‌లో రూ.20 వేల కోట్లు కేటాయించడం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.మారేష్ అన్నారు. సోమవారం గురునానక్ కాలనీలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో కుల సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ కుల కార్పొరేషన్లకు జనాభా ఆధారంగా బడ్జెట్ కేటాయించాలని అన్నారు. అప్పుడే కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు తప్ప నిధులు కేటాయించలేదని గుర్తు చేశారు. వెంటనే ఆదరణ పథకాన్ని ప్రారంభించాలని, కులవృత్తులను గౌరవిస్తూ ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు. బడ్జెట్‌లో కేటాయించిన నిధులు 100 శాతం బీసీలకే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు చేయూత

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : 19వ డివిజన్‌లోని తెదేపా కార్యకర్త కుటుంబానికి చెందిన ఓ విద్యార్థినికి కళాశాల ఫీజు కోసం తెదేపా యువనేత గద్దె క్రాంతికుమార్ రూ.20 వేల ఆర్థిక సాయాన్ని సోమవారం అందజేశారు. తెదేపా డివిజన్ అధ్యక్షుడు భాగం సాయిప్రసాద్, ఎస్.ఫిరోజ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు. ◆ పాఠశాలకు వెళ్లిరావడానికి ఇబ్బంది పడుతున్న ఓ విద్యార్థికి వైఎస్ఆర్ ఛారిటీస్ ఛైర్మన్ యలమంచిలి జయప్రకాశ్ సైకిల్‌ను అశోక్‌నగర్‌లోని ఛారిటీ కార్యాలయంలో సోమవారం అందజేశారు. యలమంచిలి రామ్మోహన్‌రావు, అనుమోలు పూర్ణ, గోగం బాలకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

WANTED
Female Delar - 2 No's
To work on Terminal (NSE/BSE) for a leading share Broking Firm. Good Communication Skills & Experience are Preffered. Those with out experience also will be considered. Contact:
M.Satish Babu
Motilal Oswal Fin Ser Ltd
9848116686

టపాసులు పడి గడ్డివాము దగ్ధం

పటమట, న్యూస్‌టుడే: రామలింగేశ్వరనగర్ సోమవారం టపాసులు పడి గడ్డివాము దగ్ధమైంది. స్థానిక శ్మశానవాటికలో టపాసులు వెలిగించగా.. అవి ప్రమాదవశాత్తు సమీపంలోని విజయ్ భాస్కర్‌కు చెందిన గడ్డివాముపై పడి మంటలు అంటుకున్నాయి. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు మంటలు అదుపు చేసినా అప్పటికే గడ్డివాము పూర్తిగా దగ్ధమైంది. 12 ఎకరాల గడ్డి కాలిపోయిందని, విలువ సుమారు రూ.3.2 లక్షలు ఉంటుందని అగ్నిమాపక అధికారులు తెలిపారు. సంఘటన స్థలాన్ని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, వైకాపా నాయకుడు అవినాష్ వేర్వేరుగా పరిశీలించారు.

పరిశోధన రంగంలో రాణిస్తే మేలు

విజయవాడ సిటీ, : విద్యార్థులు పరిశోధన రంగంలో రాణిస్తే మేలని అమెరికాలోని అలబామా విశ్వవిద్యాలయం బయోసైన్స్, మెడిసిన్ డైరెక్టర్ రవికుమార్ అన్నారు. సిద్ధార్థ మహిళా కళాశాల బయోకెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో 'బయో స్పార్క్ 2కే26' అంతర్జాతీయ సదస్సు సోమవారం నిర్వహించారు. పరిశోధన, ఆవిష్కరణ, ఉపాధి అవకాశాలు, ఆధునిక శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి అనే అంశాలపై రవికుమార్ ప్రసంగించారు. ప్రిన్సిపల్ వి.వి.ఎస్.సుబ్రహ్మణ్యకుమార్ తదితరులు పాల్గొన్నారు. పోస్టర్ ప్రజంటేషన్, షార్ట్ వీడియో మేకింగ్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

స్వర్గ పురి.. సమస్యల సుడి

అధ్వాన స్థితిలో మరుగుదొడ్లు

కృష్ణలంక, న్యూస్‌టుడే

కృష్ణలంకలోని స్వర్గ పురి సమస్యలతో సతమతం అవుతోంది. సుమారు వందేళ్ల కిందట ఇక్కడ శ్మశానవాటిక ఏర్పాటు చేశారు. 1991లో వీఎంసీ విద్యుత్తు క్రిమిటోరియాన్ని అందుబాటులోకి తెచ్చింది. నగరంలో హిందూ శ్మశాన వాటికలు ఉన్నప్పటికీ... ప్రాధాన్యత రీత్యా స్థానికులు ఇక్కడికే మృతదేహాలను తీసుకొస్తారు. అవసరాలకు అనుగుణంగా వసతులు కల్పించాల్సిన వీఎంసీ పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు, బంధువులకు ఇబ్బందులు తప్పడం లేదు.

☛ మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్వహణ అధ్వానంగా ఉంది. తాగునీటి యంత్రం పని చేయడం లేదు.

☛ అంత్యక్రియలకు హాజరైన వారు స్నానాలు చేసి వెళ్తారు. ఇక్కడ స్నాన వాటిక 1985లో నిర్మించారు. అది శిథిలావస్థకు చేరిందని ప్రజలు చెబుతున్నారు.

కమిషనర్ ఆదేశించినా...

☛ రోజూ సుమారు 12 మృతదేహాలు అంత్యక్రియల నిమిత్తం వస్తాయి. వేసవిలో ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

☛ సిబ్బంది కొరత ప్రధాన సమస్యగా మారింది. విద్యుత్తు క్రిమిటోరియం, కట్టెలపై దహనానికి ఇప్పుడున్న సిబ్బందికి అదనంగా మరికొందరిని నియమించాలి. వారికి వేతనాల చెల్లింపు కూడా సక్రమంగా లేదనే విమర్శ ఉంది.

☛ 2019లో అప్పటి తెదేపా ప్రభుత్వం రూ.కోటితో పచ్చదనం పెంపొందించింది. విద్యుత్తు దహన వాటిక ఫర్నేస్‌ను ఆధునికీకరించింది. తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వంలో నిర్వహణ లోపాలు తలెత్తాయి. స్వర్గపురి దుస్థితికి చేరుకుంది.

☛ గతేడాది అక్టోబర్ 15న వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర స్వర్గపురిని పరిశీలించారు. మౌలిక సదుపాయాలు పెంపొందించాలని అధికారులను సూచించారు. ఆదేశాలు జారీ చేసి 4 నెలలైనా... అధికారులు స్పందించ లేదు. ఇప్పటికైనా స్పందించి వసతులు ఏర్పాటు చేయాలని నగరవాసులు కోరుతున్నారు.

ఆత్మీయ గురువుకు అశ్రునివాళి

క్రమశిక్షణ, పట్టుదలతో మాకు రాజకీయాలను నేర్పించి, మా వెన్నంటి ఉండి మమ్మల్ని రాజకీయ నాయకులుగా ప్రజలు మెచ్చుకునేలా తీర్చిదిద్దిన మా అన్నయ్య **శ్రీ మూల్పూరి గోవింద ప్రభాకర్ (గోవింద్) గారి** ఆకస్మిక మరణానికి చింతిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ..

శ్రీ మూల్పూరి గోవింద ప్రభాకర్ (గోవింద్) గారు
కపిలేశ్వరపురం
మరణం 22-2-2026

మీ తమ్ముళ్ళు : **గూడపాటి గిరిధర్ వెంకట కృష్ణారావు (గిరిబాబు)**, గరికపర్రు
వీరపనేని శివరామప్రసాద్ (శివరాం)
తోట్లవల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు

అంతిమయాత్ర : ది. 24-2-2026 మంగళవారం ఉదయం 9 గంటలకు కపిలేశ్వరపురంలో వారి స్వగృహము నుండి బయలుదేరును. కావున తెలియపరచటమైనది.

జైన సాధువుల పాదయాత్రతో ఆధ్యాత్మిక చైతన్యం

పటమట, న్యూస్‌టుడే : గురునానక్ కాలనీలోని జైన తేరాపంత్ భవన్‌కు వచ్చిన జైన తేరాపంత్ ఆచార్య మహాశ్రమణ్ శిష్యులు రష్మీ మునిశ్రీ, శివాయుష్ మునిశ్రీలను సోమవారం ఎంపీ కేశినేని శివనాథ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు. వారు రాజస్థాన్ నుంచి పాదయాత్ర చేస్తూ గురునానక్ కాలనీలోని జైన తేరాపంత్ భవన్‌కు చేరుకున్నారు. ఎంపీ మాట్లాడుతూ సాధువుల పాదయాత్ర ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం తీసుకువస్తుందని అన్నారు. కార్యక్రమంలో జైన సమాజానికి చెందిన ప్రముఖులు దినేష్ జైన్, శ్యామ్ సుఖా, జగదీష్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

సాధువులతో మాట్లాడుతున్న ఎంపీ శివనాథ్

సవాళ్లు స్వీకరిస్తేనే ఉన్నత స్థానం

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : విద్యార్థులు సౌకర్యాలను కోరుకోకుండా సవాళ్లను స్వీకరించాలని, అటువంటివారే జీవితంలో ఉన్నత స్థానానికి చేరుతారని సిద్ధార్థ పూర్వ విద్యార్థి, వ్యక్తిత్వ వికాస నిపుణుడు గద్దె వెంకటేశ్వరరావు అన్నారు. పీబీ సిద్ధార్థ కళాశాలలో బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరూ చేసే పనులు చేయకుండా భిన్నంగా ఆలోచించాలని, అదనపు నైపుణ్యాలు, అర్హతలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో డీన్ ఆచార్య రాజేశ్ సి.జంపాల, అధ్యాపకులు రెహిమాన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అతిథిని సత్కరించారు.

వెంకటేశ్వరరావును సన్మానించిన డీన్ రాజేశ్, రెహిమాన్ తదితరులు

(c) eenadu

నందిగామ
•నందిగామ •జగ్గయ్యపేట

3న తిరుపతమ్మ ఆలయం మూసివేత

పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలులోని శ్రీతిరుపతమ్మ అమ్మవారి ఆలయాన్ని చంద్రగ్రహణం వల్ల మార్చి 3న మూసివేయనున్నట్లు ఆలయ ఈవో మహేశ్వరరెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం 7.30 గంటలకు ఆలయంలో భాగ భోగం, మహా నివేదన అనంతరం ఆలయానికి కవాటబంధం చేయనున్నట్లు చెప్పారు. 4న యథావిధిగా ఉదయం నిత్య పూజలు చేసి భక్తులకు దర్శనం కల్పిస్తామన్నారు.

తిరునాళ్లపై 26న సమావేశం

తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్ల నిర్వహణకు సంబంధించి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో ఈనెల 26న సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో మహేశ్వరరెడ్డి తెలిపారు. అమ్మవారి సత్రాల్లో మధ్యాహ్నం మూడు గంటలకు నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ అధ్యక్షతన జరిగే సమన్వయ కమిటీ సమావేశానికి అధికారులంతా హాజరుకావాలని కోరారు.

భారీ కేటాయింపులతో మహిళలకు ఆర్థిక స్వావలంబన

నందిగామ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం బడ్జెట్‌లో మహిళాభ్యున్నతికి భారీ కేటాయింపులు చేశారని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలిపారు. అసెంబ్లీలో సోమవారం బడ్జెట్‌పై ఆమె మాట్లాడారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీ రుణాలిచ్చేందుకు రూ. రెండు వేల కోట్లు కేటాయించారన్నారు. గ్రామీణ జీవనోపాధి మిషన్‌కు రూ.1200 కోట్లు, మహిళా రైతుల సాధికారతకు రూ. 30 కోట్లు కేటాయించిందన్నారు. దీపం-2.0 రూ.2601 కోట్లు ఇచ్చి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తున్నారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి రూ.1420 కోట్లు కేటాయించారని తెలిపారు. మహిళలకు అన్ని విధాల అండగా ఉన్న బడ్జెట్ తీసుకొచ్చిన సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కోగంటి బాబు, నాగమల్లిక

పేరకలపాడు(కంచికచర్ల): శనగ రైతులకు అండగా ఉండేలా ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల వద్ద కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని వ్యవసాయ మార్కెట్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోగంటి బాబు అన్నారు. పేరకలపాడులో ఏర్పాటు చేసిన శనగల కేంద్రాన్ని మార్క్‌ఫెడ్ డీఎం నాగమల్లికతో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. శనగలకు ప్రభుత్వం మద్దతు ధర రూ.5875 ప్రకటించిందని, కొనుగోలు కేంద్రాల్లో తమ పంటను విక్రయించుకోవడం ద్వారా రైతులు మద్దతు ధర పొందాలని సూచించారు. సర్పంచి మన్నె సాత్విక, పీఏసీఎస్ అధ్యక్షుడు చవళం రాజేష్, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అయోడిన్ పరీక్షలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: చందాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ అయోడిన్ లోప రుగ్మతల నియంత్రణ కార్యక్రమం(ఎన్ఐడీడీసీపీ) నిర్వహించారు. 6-12 సంవత్సరాలలోపు వయసు గల విద్యార్థులకు అయోడిన్ పరీక్షలు నిర్వహించారు. లింగాలపాడు పీహెచ్‌సీ వైద్యాధికారి ఎల్.గౌతమి ఆధ్వర్యంలో 90 మందిని పరీక్షించగా గ్రేడ్-1లో ముగ్గురికి, గ్రేడ్-2లో ఇద్దరికి అయోడిన్ లోపం ఉన్నట్టు నిర్ధారించారు. వైద్యాధికారి మాట్లాడుతూ అయోడిన్ లోపంవల్ల బుద్ధి మాంద్యంగల పిల్లలు పుడతారని చెప్పారు. అయోడిన్ ఉన్న ఉప్పు వాడాలని సూచించారు.

రూ.195 కోట్ల ఉపాధి పనులు

న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రూ.195 కోట్ల విలువైన పనులు పూర్తిచేశారు. మొత్తం రూ.230 కోట్ల విలువైన పనులకు 85 శాతం పూర్తయ్యాయి. మిగిలిన 15 శాతం పనులు పురోగతిలో ఉన్నాయి. జిల్లాలో 289 పంచాయతీలను 16 బ్లాకులుగా విభజించి పనులు చేయిస్తున్నారు. 41 లక్షల పనిదినాలు కల్పించాలన్నది లక్ష్యం కాగా ఇప్పటివరకు 37.93 లక్షలు కల్పించారు. వీరిలో 1483 మంది కూలీలకు 100 రోజుల పనిదినాలు కల్పించారు. ఒక్కో కూలీకి దినసరి వేతనం రూ.307 ఉండగా సరాసరి రూ.295 లభించింది. కూలీల వేతనాలకు రూ.111.25 కోట్లు చెల్లించారు. మెటీరియల్‌కు రూ.78.82 కోట్లు చెల్లించాల్సి ఉంది. 3.67 లక్షల మంది కూలీలకు 2.07 జాబ్‌కార్డులు ఇచ్చారు. ఏడాదికి 100 రోజుల పనిదినాలు కల్పించాలన్న లక్ష్యంతో ఎన్ఆర్‌జీఎస్ ఉద్యోగులు పనులు చేయించారు. ఈ ఏడాది పంట కాలువల పూడికతీత, వరదకట్టలు పోయడం, మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం, వాగుల్లో పూడిక తీత, పంట కుంటల తవ్వకం పనులు చేయించారు. ప్రస్తుతం పండ్ల మొక్కలకు పాదులు తీయించడం, పంట కాలువల్లో పూడికతీత పనులు చేయిస్తున్నారు.

◆ నందిగామ మండలంలో 20,596 మంది కూలీలకు గాను 16,824 మంది పనులకు హాజరవుతున్నారు. 2,46,764 పనిదినాలు కల్పించారు. అయితే 11940 జాబ్‌కార్డులకు గాను కేవలం 69 జాబ్ కార్డులకు 100 రోజుల పనిదినాలు కల్పించారు. కూలీలకు సరాసరి దినసరి వేతనం రూ.291గా ఉంది. ఇప్పటివరకు రూ.12.53 కోట్ల పనులు పూర్తి చేశారు. మార్చి 31నాటికి ఆర్థిక సంవత్సరం పూర్తవుతున్నందున లక్ష్యం మేరకు పనులు కల్పించడానికి చర్యలు చేపట్టారు. ప్రస్తుతం అంబారుపేట వద్ద మునేటి వరదకు పడిన గండికి కట్ట పోయిస్తున్నారు. పాతకంచలలో పంట కాలువల్లో పూడిక తీయిస్తున్నారు. వ్యక్తిగత గోకులం షెడ్లు, సామూహిక గోకులం షెడ్ల నిర్మాణ పనులు, పండ్ల మొక్కలకు పాదులు తదితర పనులను కూలీలతో చేయిస్తున్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఈ పథకాన్ని వీబీ- జీ రామ్‌జీగా మార్పు చేయడంతోపాటు కూలీలకు ఏడాదికి 125 రోజుల పనిదినాలు కల్పించాలన్న లక్ష్యంతో ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

పాతకంచలలో డ్రెయిన్ పూడిక తీస్తున్న ఉపాధి హామీ కూలీలు

నూరుశాతం పనులు పూర్తిచేయిస్తా
:ఎ.రాము, జిల్లా డ్వామా పీడీ

మార్చి ఆఖరుకు లక్ష్యాన్ని పూర్తిచేయిస్తా. ఇప్పటివరకు రూ.40 కోట్లు మెటీరియల్ బిల్లులు చెల్లించాల్సి ఉంది. కూలీల వేతనాలు పూర్తిగా చెల్లించాం. మార్చి ఆఖరు నాటికి మిగిలిన రూ.35 కోట్లు విలువైన పనులు పూర్తిచేయించాలన్నది లక్ష్యం. సకాలంలో పూర్తిచేసేలా కృషిచేస్తా.

తొలిరోజు సజావుగా ఇంటర్ పరీక్షలు

మరియనివాస్ కేంద్రం లోపలకు వెళుతున్న విద్యార్థులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: ఇంటర్ పరీక్షలు సోమవారం తొలిరోజు సజావుగా ప్రారంభమయ్యాయి. నందిగామలో ప్రథమ ఇంటర్ విద్యార్థులు అరగంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. మొత్తం ఏడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రథమ ఇంటర్ తెలుగు, సంస్కృతం పరీక్షలు జరిగాయి. కేవీఆర్ కళాశాలలో 253 మందికి 241, మరియనివాస్ కళాశాల కేంద్రంలో 237కి 231, చైతన్య జూనియర్ కళాశాల కేంద్రంలో 549కి 504 మంది హాజరయ్యారు. తేజ డీవీఆర్ కళాశాల కేంద్రంలో 432కి 22 మంది, దీక్ష జూనియర్ కళాశాల కేంద్రంలో 209 కి 12, సిద్ధార్థ సహకార జూనియర్ కళాశాలలో 445కి 16 మంది గైర్హాజరయ్యారు. అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

కంచికచర్ల: ఇంటర్‌పరీక్షలకు కంచికచర్లలోని నాలుగు కేంద్రాల్లో 1117 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద నందిగామ గ్రామీణ సీఐ డి.చవాన్ ఆధ్వర్యంలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

న్యాయవాదుల నిరసన

నందిగామ, న్యూస్‌టుడే: కర్నూలు బార్ అసోసియేషన్ సభ్యుడు ఎం.పవన్‌కుమార్‌పై సీఐ విక్రమ్‌సింహా దాడి చేయటాన్ని నిరసిస్తూ నందిగామలో సోమవారం న్యాయవాదులు నిరసన తెలిపారు. స్థానిక కోర్టు వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద్రు బాబువిద్యాసాగర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదులకు రక్షణ చట్టం తీసుకురావాలన్నారు. సీఐపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి అద్దంకి మణిబాబు, న్యాయవాదులు సాంబశివరావు, సత్యనారాయణమూర్తి, మార్కండేయులు, సురేష్, ముక్తేశ్వరరావు, సైదా పాల్గొన్నారు.

రామకోటి ఉత్సవాలు ప్రారంభం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం 73వ రామకోటి ఉత్సవాలను ప్రారంభించారు. గుంటూరు శృంగేరి విరూపాక్ష పీఠాధిపతి గంభీరానంద భారతి మహాస్వామి వేడుకకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వామీజీ భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. రామకోటి రాసిన పుస్తకాలను పూజించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, కౌన్సిలర్ ఏచూరి రత్నకుమారి జ్యోతి వెలిగించారు. సీతారామచంద్రుల ఉత్సవమూర్తులకు అభిషేకం, పుష్పాలంకరణ చేశారు. కేతేపల్లి శివ రామకృష్ణప్రసాద్, సూర్యకళ దంపతులు శ్రీనివాస కల్యాణం చేయించారు. అర్చకులు దీవి వెంకటరత్నమాచార్యులు, అథోక్షజాచార్యులు కల్యాణ క్రతువు నిర్వహించారు. కల్యాణ మండపాన్ని ఆలయ ఛైర్మన్, అయ్యప్పసేవా సమితి అధ్యక్షుడు మహంకాళి వెంకన్న శిష్యబృందం పూలతో అలంకరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ఎన్.నరసింహమూర్తి, సీతారామ నామ సంకీర్తన సంఘం గౌరవాధ్యక్షుడు కొంకిమళ్ల లీలాప్రసాద్, అధ్యక్షుడు డి.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఊటుకూరి వెంకటసత్యనారాయణ గుప్తా, కోశాధికారి కొత్త నాగప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

గంభీరానంద భారతి స్వామిని స్వాగతిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ కృష్ణకుమారి, భక్తులు

తిరుపతమ్మ ఆలయంలో సీపీ దంపతుల పూజలు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులోని తిరుపతమ్మవారి దేవాలయాన్ని విజయవాడ సీపీ రాజశేఖరబాబు దంపతులు సోమవారం సందర్శించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. వేద పండితులు, అర్చకులు, పూజారులు వేద ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటం అందజేశారు. ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుడు రమేశ్‌బాబు, జగ్గయ్యపేట సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అర్జున్, ఆలయ ఏఈవో శ్రీనివాసరావు, ప్రధాన అర్చకుడు గోపీబాబు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తల రిలే దీక్షలు

నందిగామ, న్యూస్‌టుడే: సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద సోమవారం రిలే దీక్షలు చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కటారపు గోపాల్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. మినీ అంగన్‌వాడీల్లో పని చేస్తున్న సిబ్బందికి అర్హతల విషయంలో సడలింపు ఇచ్చి మెయిన్ సెంటర్లకు మార్చాలన్నారు. ప్రీ ప్రైమరీ స్కూళ్లను బలోపేతం చేసి పిల్లలకు తల్లికి వందనం పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నందిగామ ప్రాజెక్టు కార్యదర్శి కె.సరళ, నాయకులు ఐ.వెంకట్రావమ్మ, సుజాత, పుల్లమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గోకులం షెడ్డు పరిశీలన

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: గండ్రాయిలోని కమ్యూనిటీ గోకులం షెడ్డును కలెక్టర్ లక్ష్మీశ సోమవారం సందర్శించారు. అక్కడ పశుపోషణకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. రూ.10 లక్షలతో పల్లె పండగ 2.0 ద్వారా నిర్మించిన గోకులంలో 24 పశువుల సంరక్షణకు సరిపడా సౌకర్యాలు ఉన్నాయని, ఇది స్థానిక పాడి రైతులకు ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. గడ్డిని ముక్కలుగా కోయడానికి చాప్ కట్టర్, మంచి నీటి సౌకర్యం కల్పించామన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ లక్ష్మీశ

నిధుల వినియోగంపై ఫిర్యాదు

చందర్లపాడు, న్యూస్‌టుడే: కొడవటికల్లు పంచాయతీ నిధుల వినియోగంలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ గ్రామానికి చెందిన కొరారు శ్రీనివాసరావు సోమవారం విజయవాడలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టరుకు ఫిర్యాదుచేశారు. 2022- 2026 మధ్య సాధారణ, 15వ ఆర్థిక సంఘం, పడవ నిర్వహణ పాట ద్వారా పంచాయతీకి సమకూరిన నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. పూర్తిస్థాయి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఒరిజినల్ దస్తావేజు పోయినది

ఐలపోగు సర్వేశ్వరరావు, S/o లాజరస్
Dr.No: 11-101, నందిగామ, ఎన్.టి.ఆర్. జిల్లా.
ఒరిజినల్ దస్తావేజు నెంబర్ 92/2016
నందిగామ సబ్ రిజిస్ట్రార్ ఇలాకానకు
సంబంధించిన దస్తావేజు నందిగామలో
జిరాక్స్ నిమిత్తం బైకు మీద వెళుతుండగా
జారి పడిపోయినవి. ఎవరికైనా దొరికినయెడల
ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.
✆ 93463 73966

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛనర్లు, వారి కుటుంబ సభ్యుల కోసం రూపొందించిన ఈహెచ్‌ఎస్ ద్వారా నగదు రహిత వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అసెంబ్లీలో ప్రస్తావించారు. ఈహెచ్‌ఎస్ కార్డు ద్వారా నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో చికిత్స పొందే అవకాశం ఉందని, సుమారు రూ.2 లక్షల వరకు వైద్య సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత ఆధునిక వైద్య విధానాల్లో కొన్ని తీవ్రమైన జబ్బులకు రూ.లక్షల్లో ఖర్చవుతున్న నేపథ్యంలో ఈ పరిమితి వల్ల ఉద్యోగులు నష్టపోతున్నారని తెలిపారు. అప్పులు చేసి చికిత్స చేయించుకున్నా, మెడికల్ రీయింబర్స్‌మెంట్ కోసం దరఖాస్తు చేస్తే.. తక్కువ మొత్తం చెల్లిస్తోందని ఉద్యోగుల ఆందోళన చెందుతున్నారని వివరించారు. జగ్గయ్యపేటకు చెందిన ఆర్టీసీ ఉద్యోగి బొడ్డు పరమేశ్వర్ కుమారుడు బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ కోసం రూ.30 లక్షలు ఖర్చవుతుందని తెలియగా.. దానికి సీఎం సహృదయంతో రూ.10 లక్షలు మంజూరు చేసినా.. చికిత్స ప్రారంభించే లోపే మృతి చెందడం దురదృష్టకరమన్నారు. బాధితులకు ఈహెచ్‌ఎస్ ద్వారా లభించే మొత్తానికి అదనంగా అయ్యే మిగిలిన ఖర్చును ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

డ్రగ్స్‌పై దండయాత్ర ర్యాలీ

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడలో 'డ్రగ్స్‌పై దండయాత్ర' పేరుతో ఐదుగురు మహిళా పోలీసులు ప్రారంభించిన సైకిల్ యాత్ర సోమవారం చిల్లకల్లు నుంచి జగ్గయ్యపేటకు చేరుకుంది. ఈ సందర్భంగా వారికి తెదేపా సమన్వయ కమిటీ సభ్యుడు శ్రీరాం చిన్నబాబు, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు రామలక్ష్మి, పోలీసులు ఘనంగా స్వాగతం పలికారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత ర్యాలీలో పాల్గొన్నారు.

మహిళా పోలీసులకు స్వాగతం పలుకుతున్న శ్రీరాం చిన్నబాబు, రంగాపురం రాఘవేంద్ర, రామలక్ష్మి

నందిగామలో రేపు

నందిగామ : డ్రగ్స్‌పై దండయాత్ర మహిళా పోలీసుల సైకిల్ ర్యాలీ ఈ నెల 25న నందిగామలో జరుగుతుందని స్థానిక సీఐ వైవీవీఎల్ నాయుడు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మునగచర్ల అడ్డరోడ్డు వద్ద సైకిల్ యాత్రకు ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ, సాయంత్రం సమావేశం జరుగుతుందని చెప్పారు.

26న కంచికచర్లలో

కంచికచర్ల: డ్రగ్స్‌పై దండయాత్ర సైకిల్ ర్యాలీ ఈ నెల 26 న కంచికచర్ల మండలంలో జరగనుందని నందిగామ గ్రామీణ సీఐ డి.చవాన్ తెలిపారు. 26న కీసర సమీపంలోని బీజేటీ కళాశాలలో, 27న మిక్ ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో కంచికచర్ల ఎస్సై-1 పి.విశ్వనాథ్, వీరులపాడు ఎస్సై అభిమన్యు, కంచికచర్ల ఎస్సై- 2 నాని నరేందర్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్ నమూనాల ప్రదర్శన

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: చందాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం సైన్స్ నమూనాలను ప్రదర్శించారు. ఈ నెల 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల స్థాయిలో ఆరు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులు 35 రకాల నమూనాలను ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయుడు అట్లూరి రాజశేఖర్, సైన్స్ ఉపాధ్యాయులు రాజేంద్రబాబు, లక్ష్మీనారాయణ పర్యవేక్షించారు.

ప్రదర్శనలో విద్యార్థులతో ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్, ఉపాధ్యాయులు

మెస్సర్స్ ది రామ్ కో సిమెంట్స్ లిమిటెడ్
కుమారసామి రాజా నగర్-521 457, జగ్గయ్యపేట మండలం, NTR జిల్లా, ఆంధ్రప్రదేశ్

ప్రకటన

మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్ మెంట్, ఫారెస్ట్ మరియు క్లైమేట్ చేంజ్, న్యూ ఢిల్లీ వారు మాచే ప్రతిపాదించబడిన మా సిమెంట్ ప్లాంట్ విస్తరణ క్లింకర్ ఉత్పత్తి సామర్థ్యము (సాలీనా 4.685 మిలియన్ టన్నుల నుండి 5.622 మిలియన్ టన్నులు) పెంపుదల మరియు సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యము (సాలీనా 3.65 మిలియన్ టన్నుల నుండి 4.38 మిలియన్ టన్నులు) కు పర్యావరణ అనుమతి (ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్) MoEF&CC ఆర్డర్ నెం. J-11011/403/2006-IA.II(I) తేది 21.02.2026 (EC Identification No. EC25A1101AP5425382N) ద్వారా విడుదల చేసినారు.

ఈ అనుమతి పత్రాల నకలు మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్ మెంట్, ఫారెస్ట్ మరియు క్లైమేట్ చేంజ్ వారి వెబ్ సైట్ http:/envfor.nic.in నందు మరియు మా కంపెని యొక్క వెబ్ సైట్ నందు పొందుపరచబడినవి.

తేది: 23-02-2026
ఆశిష్ కుమార్ శ్రీవాస్తవ
సీనియర్ ప్రెసిడెంట్-మ్యానుఫ్యాక్చరింగ్

నిత్యాన్నదానానికి విరాళం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: తిరుమలగిరిలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నిత్యాన్నదానానికి ఆదివారం దాతలు విరాళం అందించారు. తెలంగాణ కోదాడకు చెందిన చింతల లింగయ్య - పద్మ కుమారుడు వినయ్ నిత్యాన్నదానానికి రూ.25 వేలు విరాళంగా అందించారు. ఆలయ అర్చకులు దాతలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, స్వామివారి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించారు.

దివ్యస్మృతి

శ్రీమతి ముత్తేవి వాసంతి
జననం: 15-07-1961 మరణం: 12-02-2026

ఎన్నో తరాలుగా వేదాద్రి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి వారి సన్నిధిలో అనువంశిక అర్చనాదులతో తరిస్తున్న కుటుంబం నుండి నా ఇంటికి వచ్చి, నా జీవితానికి వెలుగునిచ్చి, తిరిగి ఆ నారసింహునిలో లీనమైన నా ఇల్లాలు శ్రీమతి వాసంతి దివ్య స్మృతిలో...

భర్త: డా॥ ముత్తేవి రవిప్రసాద్
ఎం.ఎ., పి.హెచ్.డి.
విశ్రాంత ఆంధ్రోపన్యాసకులు,
కాకాని వెంకటరత్నం కళాశాల,
నందిగామ - 521 185

కుమారుడు: చి॥ ముత్తేవి ఆషాకిరణ్
కోడలు: చి॥ల॥సౌ॥ ఉషాజ్యోతి
మనుమడు: చి॥ ప్రణవ్‌చంద్ర
మనుమరాలు: చి॥ కల్యాణశ్రీ వల్లభ

హృదయపూర్వక కృతజ్ఞతలు

శ్రీమతి & శ్రీ కరారు రమేష్ గారు
ఈనాడు సీనియర్ ఏజెంట్, జగ్గయ్యపేట

గత 30 సంవత్సరాలు పైగా ఈనాడు ఏజెంట్‌గా విశిష్ట సేవలందించి, చందాదారుల మన్ననలు పొంది, అంకిత భావంతో పనిచేసి, తన దగ్గర పనిచేసే పేపర్ బాయ్స్‌ని తన ఫ్యామిలీ మెంబర్స్‌లా చూసుకుంటూ.. ఈనాడు యాజమాన్యం దృష్టిలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని సుదీర్ఘకాలం సేవలందించిన శ్రీ కరారు రమేష్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు. వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో విలసిల్లాలని మనసారా కోరుకుంటూ..

కుమారులు : ప్రశాంత్ కరారు, సాయికృష్ణ కరారు
తల్లి: కరారు సులోచన
తమ్ముడు - మరదలు : మేచినేని శ్యామ్‌ప్రసాద్ - అనురాధ
మామయ్య - అత్తయ్య : దేవులపల్లి వెంకటేశ్వరరావు - ప్రమీల
కుమార్తె : మేచినేని బింధుసాయి మరియు బంధుమిత్రుల అభినందనలతో..

చికిత్స పొందుతూ యువకుడి మృతి

టంగుటూరు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతిచెందాడు. పోలీసుల కథనం మేరకు.. ఎన్టీఆర్ జిల్లా వత్సవాయికి చెందిన రేవంత్‌కుమార్(19), మరో యువకుడు నాగేంద్రబాబు.. ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం సమీపంలోని ఓ డ్రోన్ కంపెనీలో పనిచేస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనంపై టంగుటూరు వచ్చి వెళుతుండగా.. రైల్వే అండర్‌పాస్ వద్ద మరో ద్విచక్ర వాహనం వారిని ఢీకొంది. ఈ ఘటనలో రేవంత్‌కుమార్ తలకు తీవ్ర గాయం కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు, నాగేంద్రబాబు కాలు విరిగింది. వీరిద్దరినీ 108 వాహనంలో రిమ్స్‌కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రేవంత్‌కుమార్ సోమవారం ఉదయం మృతిచెందాడు. ఈ ఘటనపై క్షతగాత్రుడు నాగేంద్రబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా సంత్ గాడ్గే బాబా జయంతి

నందిగామ, న్యూస్‌టుడే: భాజపా ఆధ్వర్యంలో సంత్ గాడ్గే బాబా జయంతిని సోమవారం ఇక్కడ ఘనంగా నిర్వహించారు. స్థానిక భారత్ టాకీస్ సెంటర్‌లో బాబా చిత్రపటానికి భాజపా నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ సంఘ సేవా కార్యక్రమాలతోపాటు సామాజిక న్యాయం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్యనారాయణ, కొండ, సీతారామయ్య, కామేశ్వరరావు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

బాబా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న భాజపా నాయకులు

సిలువగిరి తిరునాళ్లకు పోటెత్తిన విశ్వాసులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: సిలువగిరి తిరునాళ్లకు సోమవారం రాత్రి క్రైస్తవ విశ్వాసులు పోటెత్తారు. మూడురోజులుగా నిర్వహిస్తున్న తిరునాళ్ల చివరిరోజున పరిసర గ్రామాల విశ్వాసులు తరలి వచ్చి సామూహికంగా క్రీస్తు సువార్త స్వస్థత ప్రార్థనలు చేశారు. జపమాల, పరిశుద్ధ సిలువ మార్గం నిర్వహించారు. విజయవాడ ఆర్సీఎం బిషప్ రైట్ రెవరెండ్ డాక్టర్ తెలగతోటి జోసఫ్ రాజారావు ముఖ్య అతిథిగా హాజరై సమష్టి దివ్యబలిపూజ నిర్వహించారు. ఆర్సీఎం పాదర్లు ఎం.పిలో మెన్‌రాజు, కిషోర్, దత్తు, జయరాజు, క్రీస్తురాజు, జోసఫ్‌తంబి, సుగుణరాజు స్వస్థత ప్రార్థనలు చేశారు. సిలువగిరి విచారణ బృందం భక్తిపాటలు ఆలపించింది. కొణతమాత్మకూరు లూర్థు మాత నాట్యమండలి కళాకారులు సిలువధారి నాటకాన్ని ప్రదర్శించారు. ఆర్సీఎం సంఘ పెద్దలు పి.ఆంథోనిరాజు, బి.మరియన్న, కట్టా పెద్దమరియన్న, చెరుకుమల్లి రామారావు పాల్గొన్నారు.

సమష్టి దివ్యబలిపూజ నిర్వహిస్తున్న ఆర్సీఎం బిషప్ జోసఫ్‌రాజారావు

(c) eenadu

విజయవాడ పశ్చిమ

యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే : యానాదుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.సి.పెంచలయ్య డిమాండ్ చేశారు. సోమవారం ధర్నా చౌక్‌లో నిర్వహించిన నిరసన దీక్షలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మందికిపైగా సంఘీయులు ఉన్నా.. రాజకీయంగా, అభివృద్ధిపరంగా పూర్తిగా వెనుకబడి ఉన్నారన్నారు. గిరిజన జాతుల్లో మొదటి స్థానంలో యానాదులు ఉన్నారని.. తమకు ఎస్సీ వర్గీకరణ చేసి, ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నెల 28వ తేదీ వరకు దీక్షలు కొనసాగిస్తామని తెలిపారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

చిట్టినగర్, న్యూస్‌టుడే : ఇంటర్మీడియేట్ పరీక్షలు సోమవారం తొలిరోజు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. కొత్తపేట కేబీఎన్ కళాశాలలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పలు కేంద్రాల్లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న 1053 మంది విద్యార్థుల్లో 49 మంది గైర్హాజరయ్యారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు పరీక్ష రాసి వచ్చే వరకు కేంద్రాల వద్ద వేచి ఉన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా కొత్తపేట సీఐ చిన కొండలరావు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

కేబీఎన్ కళాశాల కేంద్రం వద్ద విద్యార్థులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

? చిట్టినగర్ సర్కిల్-1 కార్యాలయం వెనుక వీధిలో కుళాయి నుంచి మంచి నీరు లీకవుతుంది. **- సరస్వతి, స్థానికురాలు**

నీటి వృథాను అరికడతాం. **- రామకృష్ణ, మంచినీటి విభాగం ఏఈ** ? కుమ్మరి వీధి ఐదో లైన్‌లో కాలువలో పూడిక పేరుకుపోయింది. **- రాజేశ్వరి, స్థానికురాలు** ? పూడిక తీయిస్తాం. **- నరసింహారావు, స్థానిక శానిటరీ అధికారి**

- విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే

స్పందన: ✔ చిట్టినగర్ మట్టా లాజరస్ పాఠశాల ఆవరణలోని కాలువలో పూడిక పేరుకుందని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా పారిశుద్ధ్యాధికారులకు తెలియజేశారు. వారు స్పందించి కార్మికులతో పూడిక తీయించారు.

✔ గొల్లపాలెంగట్టు క్వారీ సెంటర్ ప్రాంతంలో కుక్కల బెడద అధికంగా ఉందని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా వెటర్నరీ విభాగాధికారులకు తెలియజేశారు. వారు స్పందించి సిబ్బందితో కుక్కలను పట్టించి తరలించారు.

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే

పైవంతెనే శరణ్యం

వాహన రద్దీ నియంత్రణపై ప్రజల వేడుకోలు

న్యూస్‌టుడే, చిట్టినగర్

అమరావతి రాజధానిగా రూపుదిద్దుకుంటున్న తరుణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వాహనాలు పెరిగాయి. తద్వారా వాటి రద్దీ పెరగడంతో ట్రాఫిక్ వెతలు ఎక్కువయ్యాయి. పశ్చిమ నగరంలో ప్రధానంగా చిట్టినగర్ కూడలి నిత్యం వాహనరద్దీతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. కాళేశ్వరరావు మార్కెట్ నుంచి, పాల ఫ్యాక్టరీ వైపు, సొరంగం మార్గంలో నుంచి, ఎర్ర కట్ట రోడ్డు ఇలా నాలుగు రహదార్ల కూడలిగా చిట్టినగర్ ఉంది. అక్కడ ట్రాఫిక్ సమస్యతో ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన పరిస్థితి. అనుకున్న సమయానికి గమ్యాన్ని చేరుకోలేక పోతున్నారు. ట్రాఫిక్ రద్దీని క్రమబద్ధీకరించాలంటే పైవంతెన నిర్మాణమే శరణ్యమని స్థానికులు, వాహనదారులు అంటున్నారు. పాలకులు, అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించి పైవంతెన నిర్మించి ట్రాఫిక్ సమస్య తీర్చాలని కొందరు తమ అభిప్రాయాలను 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.

చిట్టినగర్ కూడలిలో పరిస్థితి ఇదీ..

వారధి నిర్మిస్తే మేలు: శిరీష, ప్రైవేటు ఉద్యోగి

చిట్టినగర్ కూడలికి ఏ సమయంలో వచ్చినా వాహనాల రద్దీ కనిపిస్తుంది. ట్రాఫిక్ సిగ్నళ్లు కూడా పని చేయవు. చోదకులు అడ్డదిడ్డంగా వస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. పోలీసులు ఉన్నప్పటికీ నియంత్రణ అంతంత మాత్రమే. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఈ కూడలిలో పైవంతెన నిర్మించాల్సిన అవసరం ఉంది.

పాలకులు దృష్టి సారించాలి: కిరణ్‌కుమార్, కేఎల్‌రావు నగర్

హైదరాబాద్ నుంచి నగరానికి వచ్చే, వెళ్లే వాహనాలు ఎక్కువ శాతం చిట్టినగర్ సొరంగం నుంచే రాకపోకలు సాగిస్తున్నాయి. అంబాపురం, నైనవరం, జక్కంపూడి, కొత్తూరు తాడేపల్లి, ఇతర ప్రాంతాల నుంచి కాళేశ్వరరావు మార్కెట్‌కి, దుర్గగుడికి, పాతబస్తీలోని గోల్డు మార్కెట్‌కు, రైల్వేస్టేషన్‌కు చిట్టినగర్ కూడలి మీదుగానే వెళ్లాలి. పైవంతెన నిర్మాణంపై పాలకులు చొరవ చూపాలి.

వాహనాల రాకపోకలు

ప్రాంతం	ద్విచక్ర వాహనాలు	ఆటోలు
చిట్టినగర్ కూడలి	10000-12000	1500-2000
అన్ని రకాల బస్సులు	మినీ, ఇతర వాహనాలు	కార్లు
60- 80	200	1200-1400

సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించండి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులకు సూచించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యానచంద్ర మాట్లాడుతూ... ఫిర్యాదుదారుడికి సంతృప్తికరమైన పరిష్కారం చూపాలని, ఆ సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదుపై సమీక్షించారు. ప్రజారోగ్య విభాగానికి వచ్చిన సమస్యపై నివేదిక సరిగా లేకపోవడంతో కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు 25 మంది ఫిర్యాదులు అందజేశారు. అందులో పట్టణ ప్రణాళికా విభాగానికి పది, ఇంజినీరింగ్‌కు ఏడు, రెవెన్యూకు 3, ప్రజారోగ్యానికి 2, ఎస్టేట్ విభాగానికి 2, హార్టికల్చర్‌కు ఒక ఫిర్యాదు వచ్చింది. అదనపు కమిషనర్లు రవీంద్రరావు, డి.చంద్రశేఖర్, సిటీప్లానర్ కె.సంజయ్‌రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారు సమస్య తెలుసుకుంటున్న కమిషనర్ ధ్యానచంద్ర

హలీమ్ స్టాళ్ల సందర్శన

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాత బస్తీ పంజా సెంటర్‌లో రంజాన్ ఉపవాస దినాల సందర్భంగా ప్రత్యేకంగా హలీమ్ స్టాళ్లు ఏర్పాటయ్యాయి. సోమవారం రాత్రి పశ్చిమ ఎమ్మెల్యే, కేంద్ర మాజీ మంత్రి సుజనాచౌదరి వీటిని సందర్శించారు. దుకాణదారులతో కలిసి వ్యాపార నిర్వహణ, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేకు మాజీ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ సాదర స్వాగతం పలికారు. ఓ స్టాల్‌లో కూర్చుని అక్కడి ఆహారాన్ని రుచించారు. ఆయన మాట్లాడుతూ.. నిబంధనల ప్రకారం దుకాణాల ఏర్పాటు చేసుకుంటే ఎటువంటి ఇబ్బందులు ఉండవని వ్యాపారస్తులకు ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో తెదేపా నాయకుడు ఎంఎస్ బేగ్, సలీం, తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుజనాచౌదరి, మాజీ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్

ముందస్తు జాగ్రత్తలతో అగ్ని ప్రమాదాల నివారణ

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ఆసుపత్రులు, షోరూంల నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు పాటించడం వల్ల అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని నగరపాలక సంస్థ అగ్నిమాపక విభాగాధికారి మాల్యాద్రి పేర్కొన్నారు. భవానీపురంలోని పలు ఆసుపత్రులను అగ్నిమాపక విభాగాధికారులు సోమవారం పరిశీలించారు. మాల్యాద్రి మాట్లాడుతూ.. మంటలను ఆర్పే పరికరాలను దుకాణాలు, షోరూంలు, ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక విభాగాధికారి నరేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రి సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న అధికారులు

అభివృద్ధి పనులకు ఆమోదం

సమావేశంలో మేయర్ భాగ్యలక్ష్మి, అధికారులు, సభ్యులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థాయీ సంఘం సభ్యులు ఆమోదం తెలిపారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన నగర పాలక సంస్థ కార్యాలయంలో స్థాయీ సంఘ సమావేశం సోమవారం నిర్వహించారు. రాజీవ్‌గాంధీ, తదితర ఉద్యానవనాల్లో సెక్యూరిటీ గార్డులను ఒప్పంద ప్రాతిపదికన నియమించాలని నిర్ణయించారు. జిమ్‌లు, స్విమ్మింగ్ పూల్స్ వద్ద కోచ్‌లను భర్తీ చేయడం, వారి వేతనాల పెంపుపై చర్చించారు. వివిధ ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ టెండర్లకు ఆమోదం తెలిపారు.

వైభవోపేతంగా శ్రీసుబ్రహ్మణ్యేశ్వరుడి కల్యాణ మహోత్సవం

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై సోమవారం షష్ఠి తిథి సందర్భంగా మల్లికార్జున మహా మండపంలోని ఏడో అంతస్తులో కళావేదిక వద్ద శ్రీవల్లి దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, కల్యాణార్థ క్రతువు పూర్తి చేశారు. కార్యక్రమంలో ట్రస్టుబోర్డు ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ(గాంధీ) పాల్గొని స్వామివార్లకు పూజలు నిర్వహించారు.

ప్రవర్తనలో మార్పు రాకపోతే కఠిన చర్యలు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: దుర్గగుడిలో భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలు ఆర్‌టీజీఎస్(రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) ద్వారా ప్రభుత్వానికి చేరుతుందని, తద్వారా ఆలయ ప్రతిష్ఠ మసకబారడమే కాకుండా ర్యాంకింగ్‌లో వెనుకపడుతుందని దుర్గగుడి ఈఓ వీకే శీనానాయక్ అన్నారు. సోమవారం ఆలయంలోని వివిధ సేవలకు చెందిన గుత్తేదారులతోనూ, ఆయా సిబ్బందితోనూ ఆయన ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన వారికి వివరించారు. చెప్పులస్టాండ్, సెక్యూరిటీ సిబ్బంది దురుసుప్రవర్తన, ప్రసాదం కౌంటర్‌లో దురుసు ప్రవర్తన, కొబ్బరికాయలు కొట్టే వద్ద రుసుం వసూలు వంటి వాటిపై చర్చించారు. భవిష్యత్తులో ఇవి పునరావృతమైతే గుత్తేదారుడి లైసెన్స్ రద్దు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గుత్తేదారులు, సిబ్బందితో సమావేశమైన శీనానాయక్

ప్రమాదకరంగా విద్యుత్తు స్తంభం

స్థానిక 35వ డివిజన్ గుర్రాల వారి వీధిలో విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా ఉంది. ఒక వైపునకు ఒరిగిపోవడంతో ఎప్పుడు కూలిపోతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇటు వైపుగా రాకపోకలు సాగించేందుకు భయపడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

- పెజ్జోనిపేట, న్యూస్‌టుడే

సాంకేతిక విప్లవానికి వీఎల్ఎస్ఐ ప్రధాన కారకం

చిట్టినగర్, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతిక విప్లవానికి 'వెరీ లార్జ్ స్కేల్ ఇంటిగ్రేషన్'(వీఎల్ఎస్ఐ) ప్రధాన కారకంగా నిలుస్తుందని ఎస్ఆర్ఎం విశ్వ విద్యాలయం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం అసోసియేటెడ్ ప్రొఫెసర్ దుర్గా ప్రకాశ్ అన్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాల ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో 'వీఎల్ఎస్ఐ డిజైన్' అనే అంశంపై అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. రాబోయే కాలంలో కృత్రిమ మేధ, ఐవోటీ, 5జీ వంటి రంగాల అభివృద్ధికి ఇది మరింత కీలకంగా మారుతుందన్నారు. సాంకేతికపరమైన అనేక పరికరాల్లో ఉపయోగించే ప్రధాన భాగం వీఎల్ఎస్ఐ చిప్‌లని తెలిపారు. ప్రిన్సిపల్ కృష్ణవేణి మాట్లాడుతూ.. ప్రభుత్వం మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలతో చిప్ తయారీ యూనిట్లను ప్రోత్సహిస్తోందని చెప్పారు. ఏవో నారాయణరావు, వైస్ ప్రిన్సిపాళ్లు వెంకటేశ్వరరావు, రమేష్, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రొఫెసర్ దుర్గాప్రకాష్

రైతుబజారుల్లో కూరగాయల ధరలు

వంకాయలు-20/22, టమాటా-13, బెండ-24, పచ్చిమిర్చి-42, కాకర-34, బీర-26/24, క్యాలీఫ్లవర్-15/20, క్యాబేజీ-14, క్యారెట్-24, దొండ-32, బంగాళదుంప-22, ఉల్లిపాయలు-22, గోరుచిక్కుళ్లు-24, దోస-16/26, సొర-8/7, పొట్ల-30, అరటికాయ-5/6, చామదుంప-26, అల్లం-72, మునగ-10/8, ఆకు కూరలు (కట్ట)-2.50, కంద-42, బీట్‌రూట్-26, కీరదోస-40, బీన్స్-50, క్యాప్సికమ్-60, చింతకాయలు-65, నిమ్మ (డజను)-36/48, కొత్తిమీర-5/10, పుదీనా-5/15, ముల్లంగి-8, పచ్చిమామిడి-20/25/30. (నిన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి.

- న్యూస్‌టుడే, విజయవాడ రైతుబజారు

బోధనా తీరు మార్పుతో ఉత్తమ ఫలితాలు

చిట్టినగర్, న్యూస్‌టుడే: మారుతున్న కాలానుగుణంగా అధ్యాపకులు, పరిశోధకులు తమ బోధనా పద్ధతులు మార్చుకుంటూ.. ఉత్తమ ఫలితాలను సాధించేందుకు కృషిచేయాలని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్ష కార్యదర్శులు మల్లికార్జునరావు, అమర్ సుధీర్ అన్నారు. ఆ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం, ఎస్‌కేపీవీవీ హిందూ హైస్కూల్స్ కమిటీ ఆధ్వర్యంలో 'అడ్వాన్స్ రీసెర్చ్ పపర్ రైటింగ్, స్కాలర్ టూల్స్, జర్నల్ సెలెక్షన్ స్ట్రాటజీస్' అనే అంశంపై ఐదు రోజుల పాటు నిర్వహించే ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం సోమవారం ప్రారంభమైంది. వివిధ దేశాలకు చెందిన ప్రముఖ విశ్వవిద్యాలయాల విద్యావేత్తలతో ఆన్‌లైన్‌లో అధ్యాపకులకు, పరిశోధకులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. కెనడాకు చెందిన మౌంట్ రాయల్ విశ్వవిద్యాలయం రిసోర్స్ పర్సన్ విక్రమ్ కుమార్ ఆయా అంశంపై ఉపన్యసించినట్లు తెలిపారు. ప్రిన్సిపల్ శరవణ కుమార్, విభాగాధిపతి బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

జైన సాధువుల పాదయాత్రతో ఆధ్యాత్మిక చైతన్యం

పటమట, న్యూస్‌టుడే : గురునానక్ కాలనీలోని జైన్ తేరా పంత్ భవన్‌కు వచ్చిన జైన తేరా పంత్ ఆచార్య మహాశ్రమణ్ శిష్యులు రష్మీ మునిశ్రీ, శివాయుష్ మునిశ్రీలను సోమవారం ఎంపీ కేశినేని శివనాథ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు. జైన సాధువులు రాజస్థాన్ నుంచి పాదయాత్ర చేస్తూ గురునానక్ కాలనీలోని తేరాపంత్ భవన్‌కు చేరుకున్నారు. ఎంపీ మాట్లాడుతూ జైన సాధువుల పాదయాత్ర ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం తీసుకువస్తుందన్నారు. జైనసమాజ ప్రముఖులు దినేష్, శ్యామ్ సుఖా, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

సాధువులతో మాట్లాడుతున్న ఎంపీ శివనాథ్

అరకొర వసతులతో అంగన్‌వాడీలు

న్యూస్‌టుడే, భవానీపురం

నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలు సమస్యల నడుమ కొనసాగుతున్నాయి. విద్యార్థులు కూర్చునేందుకు సరైన సౌకర్యాలు లేవు. భవానీపురం, విద్యాధరపురం, చిట్టినగర్, కొత్తపేట, మల్లికార్జునపేట, కేదారేశ్వరపేట, కేఎల్‌రావునగర్, తదితర ప్రాంతాలల్లో వందకు పైగా అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వాటిలో చాలా వరకు అద్దె భవనాల్లోనే నిర్వహిస్తున్నారు. సరైన వసతులు లేకున్నా.. నగర పరిధిలో రూ.10 వేలు పైగా అద్దె చెల్లించాల్సిందే. దీంతో తక్కువ అద్దెకు సౌకర్యాలు లేని ఇళ్లను అంగన్‌వాడీ కార్యకర్తలు తీసుకుంటున్నారు. అయినా ప్రభుత్వం నుంచి అద్దె డబ్బులు సక్రమంగా రాకపోవటంతో చెల్లించలేక కార్యకర్తలు ఇబ్బంది పడుతున్నారు.

అద్దె భవనంలో నిర్వహిస్తున్న భవానీపురంలోని కేంద్రం

అసౌకర్యాల మధ్య నిర్వహణ...

కొన్ని చోట్ల ఒక గృహంలోనే రెండు, మూడు కేంద్రాలను నిర్వహిస్తున్నారు. దీంతో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు, చిన్నారులతో కేంద్రాలు ఇరుకుగా మారుతున్నాయి. కూర్చునేందుకు, అటూ ఇటూ తిరిగేందుకు కనీసం సరకులు, వండిపెట్టేందుకు సరిపడా స్థలం లేదు. కొన్ని కేంద్రాలు రేకుల షెడ్లు, పెంకుల ఇళ్లలో ఉంటున్నాయి. చిన్నపాటి వర్షం వచ్చిందంటే కేంద్రాల్లోకి నీరు చేరుతుంది. కేంద్రాల్లో చిన్నారులకు సులువుగా, సృజనాత్మకంగా అర్థమయ్యేలా వివరించాలంటే అందుకు తగినట్లుగా పరిసరాలు ఉండాలి.

చార్టులు, బొమ్మలతో బోధన, నృత్యాలు, ఆటపాటలు, చదువుకు సంబంధించిన సామగ్రితో పాటు వివిధ నూతన పద్ధతుల్లో చిన్నారులకు బోధించాలంటే ప్రభుత్వం పక్కా భవనాలు, పూర్తి స్థాయిలో సౌకర్యాలను కల్పించాలి. చాలా ప్రాంతాల్లో శాశ్వత కేంద్రాల నిర్మాణానికి స్థలాల కొరత వేధిస్తోంది. నగరపాలక సంస్థకు చెందిన సామాజిక స్థలాల్లో భవనాలను నిర్మించి అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తే చిన్నారులకు సౌకర్యంగా ఉంటుంది. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

పోక్సో కేసులో నిందితుడికి రిమాండ్

చిట్టినగర్, న్యూస్‌టుడే: పోక్సో కేసులో నిందితుడికి 14 రోజులు రిమాండ్ విధించినట్లు కొత్తపేట సీఐ చిన కొండలరావు సోమవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కామయ్యతోపు, శ్రీనివాసనగర్ ప్రాంతానికి చెందిన యగ్ని హేమంత్ నాగసాయి(27) కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. సాయిరాం థియేటర్ సమీపంలోని నాగమ్మ సత్రం ప్రాంతంలో 16 ఏళ్ల బాలికకు మాయమాటలు చెప్పి ఆమె ఇష్టానికి వ్యతిరేకంగా బలవంతంగా శారీరక సంబంధం పెట్టుకున్నాడు. ఈ నేపథ్యంలో ఈనెల 19వ తేదీన ఆ బాలిక కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. పశ్చిమ ఏసీపీ ఎన్ఎస్‌వీకే.దుర్గారావు దర్యాప్తు అనంతరం నిందితుడిని అరెస్టు చేసి చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి అతనికి రిమాండ్ విధించడంతో విజయవాడ సబ్‌జైలుకి తరలించినట్లు సీఐ తెలిపారు.

5న ఆశా కార్యకర్తల ధర్నా

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : మార్చి నెల 5వ తేదీన విజయవాడలోని అలంకార్ కూడలిలో నిర్వహించే ఆశా కార్యకర్తల రాష్ట్ర స్థాయి ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ అనుబంధ జిల్లా ఆశా కార్యకర్తల సంఘం అధ్యక్షురాలు ఎ.కమల పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారం కోరుతూ.. నగరంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ జి.లక్ష్మీశకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఆమె మాట్లాడుతూ.. కార్యకర్తలకు వేతనాలు పెంచి ఏడు సంవత్సరాలు అయిందన్నారు. నిత్యావసరాలు, విద్య, వైద్యం తదితర ధరలు/ ఖర్చులు పెరుగుతున్నా.. వేతనాలు పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. తమకు సంబంధం లేని వివిధ పనులు చేయిస్తున్నారని, సెలవులు లేకపోవడంతో అనారోగ్యానికి గురవుతున్నట్టు వివరించారు. జిల్లా సంఘం కోశాధికారి పి.శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షురాలు టి.హవేలీ కుమారి, జిల్లా నాయకులు ఎ.కుమారి, హెచ్.శ్యామల, ఎస్.డి.గౌసియా, వై.అరుణకుమారి, ఎన్.సరిత బి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ లక్ష్మీశకు వివరిస్తున్న కమల తదితరులు

మార్గదర్శకంగా.. రామాయణ బోధనలు

పటమట, న్యూస్‌టుడే: ఆధునిక జీవన శైలిలో కూడా రామాయణ బోధనలు మార్గదర్శకంగా ఉంటాయని ప్రముఖ సాహితీవేత్త గుమ్మా సాంబశివరావు అన్నారు. సోమవారం పటమటలోని సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో కొల్లి కోటేశ్వరరావు రచించిన సంక్షిప్త రామాయణం పుస్తకాన్ని శతాధిక గ్రంథకర్త పూర్ణచందు, అసమాన అవధాన సార్వభౌమ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ ముఖ్యఅతిథులుగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం కొండపల్లి మాధవరావు ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు, అసోసియేషన్ అధ్యక్షుడు పొన్నగంటి సాంబశివరావు, గౌరవాధ్యక్షుడు సూర్యదేవర పాపారావు, కార్యదర్శి కొల్లిపర రామ్మోహన్‌రావు, సభ్యులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సాంబశివరావు, పూర్ణచందు, శ్యామలానంద ప్రసాద్ తదితరులు

బలహీన వర్గాల అభ్యున్నతికి ఎర్రన్న కృషి

పటమట, న్యూస్‌టుడే: బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు అని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొప్పన భవకుమార్ అన్నారు. ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా సోమవారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఆయన చిత్రపటానికి తెదేపా నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. రాష్ట్ర భవన, ఇతర నిర్మాణ కార్మికుల సలహా కమిటీ ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామ రాజు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, మాదిగాని గురునాథం, యెర్నేని వేదవ్యాస్, పామర్తి కిషోర్‌బాబు, జి.వి.నరసింహారావు, సయ్యద్ గౌసియా, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

ఎర్రన్నాయుడు చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న తెదేపా నేతలు

నవాబ్ కేఫ్ చిత్ర బృందం సందడి

బెంజి సర్కిల్(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : నగరంలో నవాబ్ కేఫ్ చిత్ర బృందం సోమవారం సందడి చేసింది. బెంజి సర్కిల్‌లోని ట్రెండ్‌సెట్ మాల్‌లో ప్రదర్శిస్తున్న నవాబ్ కేఫ్ సినిమాను బృందం తిలకించింది. ఈ సందర్భంగా హీరో శివ కందుకూరి మాట్లాడుతూ.. ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన వచ్చిందని, విజయవాడ నుంచి తమకు చాలా మెసేజ్‌లు వచ్చాయని, స్వయంగా కృతజ్ఞతలు చెప్పడానికి వచ్చామని తెలిపారు. హీరోయిన్ తేజు అశ్విని మాట్లాడుతూ తనది విజయవాడని, ఈ చిత్రంలో అన్ని అంశాలు ఉన్నాయని, యువతకు తప్పకుండా నచ్చుతుందని తెలియజేశారు. దర్శకుడు ప్రమోద్ హర్ష మాట్లాడుతూ ఈ చిత్రంలో ప్రేమ సన్నివేశాలతో పాటు తండ్రి, కొడుకుల మధ్య వచ్చే సన్నివేశాలు నిజ జీవితానికి దగ్గరగా ఉంటాయని తెలిపారు.

సినిమాలు

నవాబ్ కేఫ్: ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), ఏబీఆర్ సినిమాస్(కానూరు)

బూకి: జయరామ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటెల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు), ఏబీఆర్ సినిమాస్(కానూరు)

అల్ఫా: స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), రామ్ సినిమాస్(గుణదల)

త్రిశంకు: ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్)

సీతా పయనం: ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), రామ్ సినిమాస్(గుణదల), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటెల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు), ఏబీఆర్ సినిమాస్(కానూరు)

కపుల్ ఫ్రెండ్లీ: శైలజ(గాంధీనగర్), సాయిరామ్, స్వాతి(భవానీపురం)

ఫంకీ: జీ-3(రాజ్-యువరాజ్), ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), అప్సర, స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సాయిరామ్, సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటెల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు), ఏబీఆర్ సినిమాస్(కానూరు)

నిలవే: ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), రామ్ సినిమాస్(గుణదల), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటెల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట)

యుఫోరియా: ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), రామ్ సినిమాస్(గుణదల), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటెల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు), ఏబీఆర్ సినిమాస్(కానూరు)

- విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే

కాంగ్రెస్ కార్యాలయాలపై దాడులు సిగ్గుచేటు

ఆంధ్రరత్నభవన్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా చెప్పు చేతల్లో కీలు బొమ్మలా మారిపోయారని ఏపీసీసీ ఉపాధ్యక్షుడు వి.గురునాథం విమర్శించారు. భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందంతో దేశంలోని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. కాంగ్రెస్ కార్యాలయాలపై భాజపా నాయకుల దాడిని ఖండిస్తూ సోమవారం ఆంధ్రరత్నభవన్ వద్ద కాంగ్రెస్ నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రశ్నించిన వారిపై దాడులకు తెగబడడం భాజపాకు పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నగర ఉపాధ్యక్షుడు షేక్ అబ్దుల్ అన్సారీ మాట్లాడుతూ.. భాజపా 12 సంవత్సరాల పాలన దేశాన్ని తిరోగమనంలోకి నెట్టిందన్నారు. సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మీసాల రాజేశ్వరరావు మాట్లాడుతూ.. చైనా రోబో ఇండియాలో తయారైందంటూ ప్రదర్శించి, దేశ పరువు ప్రతిష్ఠలను దిగజార్చారని విమర్శించారు. దీన్ని ప్రశ్నించిన యువజన కాంగ్రెస్‌ను తప్పుపడుతూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కార్యాలయాలపై దాడులు చేయటం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో ఖుర్షీదా, ఎం.డి.గౌస్, పీటర్ జోసెఫ్, కుసుమంచి గణేష్, బూదాల జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్ల బిగింపును ప్రతిఘటిస్తాం

భవానీపురం, న్యూస్‌టుడే: స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రయత్నాలను అడ్డుకుంటామని సీపీఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్య బాబు పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గం భవానీపురం ఆశ్రమం రోడ్‌లో హిమసాయి టవర్స్ లో స్మార్ట్ మీటర్ ఏర్పాటు ప్రయత్నాన్ని సీపీఎం నాయకులు, అపార్ట్‌మెంట్‌వాసులు సోమవారం అడ్డుకున్నారు. సత్య బాబు మాట్లాడుతూ నగరంలో విద్యుత్తు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు చర్యల ప్రక్రియ ఎక్కడైనా ప్రారంభిస్తే ప్రజలు వెంటనే వ్యతిరేకించాలని పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్లను ప్రజలు ధ్వంసం చేయాలని నారా లోకేష్ ఎన్నికల ముందు ప్రకటించారని, అయినా నేడు వాటి ఏర్పాటుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. కేంద్రంలోని ఎన్డీఏ కూటమి అదానీ సంస్థతో ఒప్పందాలు చేసుకొని అది చేపట్టిన స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రోత్సహిస్తోందన్నారు. కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు ఎస్ సుబ్బారెడ్డి, ఎండి మస్తాన్, ఎస్ గురప్ప, తదితరులు పాల్గొన్నారు.

వేస్ట్ పిక్కర్లకు రిక్షాల పంపిణీ

ఎన్టీఆర్ కలెక్టరేట్: రహదారులు, పరిసరాల్లో వృథాగా పడేసిన వాటిని ఏరుకుని జీవించే (వేస్ట్ పిక్కర్లు) మహిళలకు ప్రత్యామ్నాయ జీవనోపాధుల కింద దళిత బహుజన రిసోర్స్ సెంటరు (డీబీఆర్సీ) ఆధ్వర్యంలో రిక్షాలు, తోపుడు బళ్లను కలెక్టర్ జి.లక్ష్మీశ సోమవారం పంపిణీ చేశారు. లబ్ధిదారులు చిన్న వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా, సామాజికంగా పురోగతి సాధించాలని, పిల్లలను బాగా చదివించుకోవాలని సూచించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

WANTED
Female Delar - 2 No's
To work on Terminal (NSE/BSE) for a leading share Broking Firm. Good Communication Skills & Experience are Preffered. Those with out experience also will be considered. Contact:
M.Satish Babu
Motilal Oswal Fin Ser Ltd
9848116686

విజయవాడ మధ్య

ప్రజలు సంతృప్తి చెందేలా సమస్యల పరిష్కారం

వివరాలు అడిగి తెలుసుకుంటున్న కమిషనర్ ధ్యానచంద్ర

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అధికారులను సూచించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యానచంద్ర మాట్లాడుతూ... ఫిర్యాదుదారుడికి సంతృప్తికరమైన పరిష్కారం చూపాలని, ఆ సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత పీజీఆర్‌ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులపై సమీక్షించారు. ప్రజారోగ్య విభాగానికి వచ్చిన సమస్యపై నివేదిక సరిగా లేకపోవడంతో కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నిర్వహించిన పీజీఆర్‌ఎస్‌కు 25 మంది ఫిర్యాదులు అందజేశారు. అందులో పట్టణ ప్రణాళిక విభాగానికి 10, ఇంజినీరింగ్‌కు ఏడు, రెవెన్యూకు 3, ప్రజారోగ్యానికి 2, ఎస్టేట్ విభాగానికి 2, హార్టికల్చర్‌కు ఒక ఫిర్యాదు వచ్చింది. అదనపు కమిషనర్లు రవిచంద్ర, డి.చంద్రశేఖర్, సిటీప్లానర్ కె. సంజయ్‌రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రన్నాయుడి సేవలు మరువలేం


ఎర్రన్నాయుడి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు, కుటుంబ సభ్యులు

చుట్టుగుంట, న్యూస్‌టుడే: స్థానిక విశాలాంధ్ర రోడ్డులోని బొబ్బిలి తాండ్ర పాపారాయుడు రేడర్ల బ్రహ్మనాయుడు ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం దివంగత మాజీ కేంద్ర మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజలకు ఆయన అందించిన సేవలను కొనియాడారు. ట్రస్టు వ్యవస్థాపక ఛైర్మన్ మడిచర్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు విడిది కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి నివాళి అర్పించారు. బ్రహ్మానందరెడ్డినగర్‌లోని చలసాని వెంకట రంగారావు వీఎంసీ ఎలిమెంటరీ స్కూల్లో విద్యార్థులకు ఆట వస్తువులు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనానికి కావాల్సిన స్టీలు ప్లేట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తాన్న పూర్ణచంద్రరావు, అల్లు మురళి, చింతల నారాయణ, బంకురు వెంకటేశ్వరరావు, బి.త్రిమూర్తులు, బి.రంగారావు, కె. అప్పారావు, జీవీ నాయుడు, పి.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతికి ఐలాపురం కృషి

వెంకయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీ కేశినేని శివనాథ్

దుర్గాగ్రహారం (సీతారాంపురం), న్యూస్‌టుడే: [illegible] వృత్తి చెందిన బీసీ నాయకుడు, వ్యాపారవేత్త, మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య కుటుంబ సభ్యులను ఎంపీ కేశినేని శివనాథ్ సోమవారం పరామర్శించారు. దుర్గాగ్రహారంలోని నివాసానికి వెళ్లి.. వెంకయ్య కుమారుడు రాజా, అరుణకుమారితో పాటు ఇతర కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంకయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బీసీ వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని ఎంపీ కొనియాడారు. టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా అర్బన్ ఎన్ఆర్ఐ సమన్వయకర్త వల్లభనేని నరసింహాచారి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సొంగా సంజయ్‌వర్మ, టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరజీసాయి పాల్గొన్నారు.

పార్కుకు కొత్త కళ

ఊయలలపై ఊగుతున్న చిన్నారులు

మధురానగర్, న్యూస్‌టుడే: మధురానగర్ లెక్చరర్స్ కాలనీలోని ముత్యాల శ్రీనివాసరావు నగరపాలకసంస్థ పార్కులో కొత్త ఊయలలను ఏర్పాటు చేశారు. ఊయలలు పిల్లలతో కళకళలాడుతున్నాయి. ఈ పార్కులోని ఆట పరికరాలు శిథిలావస్థకు చేరాయి. ఊయలలు వంటివి లేకుండా పోయాయి. ఫలితంగా సందర్శకుల రాక వెలవెలబోతున్నాయి. పార్కుల దుస్థితిపై ఈ నెల 19న 'ఈనాడు'లో 'పార్కులపై నిర్లక్ష్యమేలా?' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై అధికారులు స్పందించారు. మరో రెండు కొత్త ఊయలలు బిగించారు. రంగుల రాట్నంను సరిచేశారు. తూగుడు బల్లకు మరమ్మతులు చేశారు. అనేక మంది విద్యార్థులు తల్లిదండ్రులతో వచ్చి ఆడుకుంటున్నారు. పార్కుకు కొత్త కళ వచ్చినట్లయింది.

గోడు వినరూ... కరుణ చూపరూ..

పీజీఆర్‌ఎస్‌లో ప్రజల అర్జీలు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే

విజయవాడ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తరలి వచ్చి తమ సమస్యలు తెలియజేశారు. సమస్యల పరిష్కారంతోపాటు ప్రభుత్వం పథకాలు వర్తింపజేయాలని, చేయూతనివ్వాలని పలువురు విజ్ఞప్తి చేశారు.

20సార్లు తిరిగినా.. ఫలితం శూన్యం

నందిగామ నుంచి మధిర వెళ్లే రోడ్డులో గృహాలు, ప్రార్థన మందిరం చెంతన మున్సిపల్ దుకాణ సముదాయం ఉంది. ఇందులో ఓ స్టీల్ షాపు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇనుప పైపులు తదితరాల ఎగుమతి, దిగుమతి చేస్తున్నారు. ఈ క్రమంలో శబ్దకాలుష్యం భరించలేపోతున్నాం. ఈ సమస్య పరిష్కారానికి ఇప్పటికి 20సార్లు కలెక్టరేట్‌లో అర్జీలు దాఖలు చేసినా ఫలితం కనిపించలేదు. మీ సమస్య పరిష్కరించడమైనది అని సమాచారం ఇస్తున్నారని, వాస్తవానికి ఆ సమస్య మాత్రం పరిష్కారం కావడం. - వంగవరపు నాగయ్య, నందిగామ

ప్రాణ హాని ఉంది

మాకు 339 గజాల స్థలంలో రెండు ఇళ్లు ఉన్నాయి. ఒక ఇంటిని అద్దెకు ఇచ్చి జీవనం సాగిస్తున్నాం. బంధువులు ఆ ఇల్లును ఖాళీ చేయించారు. సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. పోలీస్ స్టేషనులో ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. బంధువుల నుంచి ప్రాణహాని ఉంది. వారి నుంచి నాకు రక్షణ కల్పించాలని వేడుకుంటున్నా. - కుర్రా అమ్మారావు, మధురానగర్

చక్కెర వ్యాధితో దివ్యాంగుడినయ్యాను

మాది విజయవాడ గ్రామీణ మండలం, కొత్తూరు తాడేపల్లి. నాకు చక్కెర వ్యాధి సోకింది. మూడేళ్ల క్రితం వైద్యులు కుడి కాలును తొలగించారు. దీంతో దివ్యాంగుడినయ్యా. జీవనోపాధి కోసం నడవడానికి ఇబ్బందులు పడుతున్నాను. మూడు చక్రాల మోటార్ వాహనం సమకూర్చాలని అర్జీ ఇచ్చాను. అధికారులు స్పందించి.. చేయూత ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను. - ఒర్సు గోవింద్, కొత్తూరు తాడేపల్లి

పింఛను మంజూరు చేయాలి

పిల్లలకు పెళ్లిళ్లు చేశాను. వారు దూర ప్రాంతాల్లో స్థిరపడ్డారు. నేను ఒక్కడినే ఒంటరిగా జీవిస్తున్నాను. వృద్ధాప్య పింఛను మంజూరు చేస్తే.. నాకు ఆసరాగా ఉంటుంది. కలెక్టరేట్‌లో అర్జీ ఇచ్చాను. అధికారులు పరిశీలించి.. వెంటనే మంజూరు చేయాలని కోరుతున్నాను. - కటారపు జోసెఫ్ (66), ప్రైజర్‌పేట, చిట్టినగర్

ధర వరలు

వంకాయలు-20/22, టమాటా-13, బెండ-24, పచ్చిమిర్చి-42, కాకర-34, బీర-26/24, క్యాలీ ఫ్లవర్-15/20, క్యాబేజీ-14, క్యారెట్-24, దొండ-32, బంగాళదుంప-22, బీరకాయలు-22, గోరుచిక్కుడు-24, దోస-16/26, సొర-8/7, పొట్ల-30, అరటికాయ-5/6, చామదుంప-26, అల్లం-72, మునగ-10/8, ఆకు కూరలు (కట్ట)-2.50, కంద-42, బీట్ రూట్-26, కీరదోస-40, బీన్స్-50, క్యాప్సికమ్-60, చింతకాయలు-65, నిమ్మ (డజను)-36/48, కొత్తిమీర-5/10, పుదీనా-5/15, ముల్లంగి-8, పచ్చిమామిడి-20/25/30. (నిన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి. - న్యూస్‌టుడే, విజయవాడ రైతుబజారు

అమరావతిలో తెలుగు వెలగాలి


ప్రచార పత్రాలు ఆవిష్కరిస్తున్న వెంకటేశ్వరరెడ్డి, నారాయణ తదితరులు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: ప్రజా రాజధాని అమరావతిలో తెలుగు వెలగాలని, ఆ వెలుగులో అమరావతి వికసించాలని ఆల్ ఇండియా మంటసాల చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కోట వెంకటేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం గాంధీనగర్‌లోని కొత్త పూర్ణానంద కళావేదికపై నవ్యాంధ్ర చైతన్య వేదిక, తెలుగు కళావాహిని సంయుక్త ఆధ్వర్యంలో సినీ సంగీత వేదిక నిర్వహించారు. ఆదిలీల ఫౌండేషన్ అధ్యక్షుడు ఎస్. ఆదినారాయణ తెలుగు భాష ప్రాముఖ్యతను వివరించారు. వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. 15వ జాతీయ మహాసభల ప్రారంభోత్సవాన్ని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ చరిత్ర, వర్తమానం, భవిష్యత్తు గురించి ప్రజల్లో చైతన్యం కలిగించేలా సాంస్కృతిక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. దీనికి సంబంధించిన ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. గాయకుడు రాంబాబు, రమణారెడ్డి, సుమలత, మీనా కుమారి తదితరులు మంటసాల గేయాలను రమ్యంగా ఆలపించారు. కార్యక్రమంలో ఆదిలీల ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బి.అంజనేయరాజు, గుండుగోలు సూర్యప్రసాద్, చింతకాయల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

5న ఆశా కార్యకర్తల ధర్నా

కలెక్టర్ లక్ష్మీశకు సమస్యలు వివరిస్తున్న కమల తదితరులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: మార్చి నెల 5వ తేదీన విజయవాడలోని అలంకార్ కూడలిలో నిర్వహించే ఆశా కార్యకర్తల రాష్ట్ర స్థాయి ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ అనుబంధ జిల్లా ఆశా కార్యకర్తల సంఘం అధ్యక్షురాలు ఎ. కమల పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారం కోరుతూ.. సంఘం నాయకులతో కలిసి కలెక్టరేట్‌లో కలెక్టర్ జి.లక్ష్మీశకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఆమె మాట్లాడుతూ.. నిత్యావసర సరకుల ధరలు, విద్య, వైద్యం తదితర ఖర్చులు పెరుగుతున్నా.. ఆశా కార్యకర్తలకు వేతనాలు పెంచి ఏడు సంవత్సరాలు అయిందన్నారు. వేతనాలు పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. తమకు సంబంధం లేని పనులు చెయ్యిస్తున్నారని, సెలవులు లేకపోవడంతో అనేక రోగాలకు గురవుతున్నట్లు వివరించారు. జిల్లా సంఘం కోశాధికారి పి.శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షురాలు టి.హవేలీ కుమారి, జిల్లా నాయకులు ఎ.కుమారి, హెచ్.శ్యామల, ఎస్.డి.గౌసియా, వై.అరుణకుమారి, ఎస్.సరిత, బి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వేస్ట్ పిక్కర్లకు రిక్షాల పంపిణీ

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రహదారులు, పరిసరాల్లో వృథాగా పడేసిన వాటిని ఏరుకుని జీవించే (వేస్ట్ పిక్కర్లు) మహిళలకు ప్రత్యామ్నాయ జీవనోపాధుల కింద డీఆర్‌డీఏ బహుజన రిసోర్స్ సెంటర్ (డీబీఆర్సీ) ఆధ్వర్యంలో సైకిల్ రిక్షాలు, తోపుడు బళ్లను కలెక్టరేట్‌లో కలెక్టర్ జి.లక్ష్మీశ సోమవారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. లబ్ధిదారులు చిన్న వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా, సామాజికంగా పురోగతి సాధించాలని పేర్కొన్నారు. పిల్లలను బాగా చదివించుకోవాలని సూచించారు. డీబీఆర్సీ జిల్లా సమన్వయకర్త రమాదేవి మాట్లాడుతూ.. చెత్త ఏరుకునే మహిళల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచి, వారికి స్థిరమైన ఉపాధి చూపాలనే లక్ష్యంతో సహాయం చేస్తున్నట్టు వివరించారు.

కాంగ్రెస్ కార్యాలయాలపై దాడులు సిగ్గుచేటు

ఆంధ్రరత్నభవన్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా చెప్పుచేతల్లో కీలుబొమ్మలా మారిపోయారని ఏపీసీసీ ఉపాధ్యక్షుడు వి.గురునాథం విమర్శించారు. భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందంతో దేశంలోని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. కాంగ్రెస్ కార్యాలయాలపై భాజపా నాయకుల దాడిని ఖండిస్తూ సోమవారం ఆంధ్రరత్నభవన్ వద్ద కాంగ్రెస్ నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రశ్నించిన వారిపై దాడులకు తెగబడడం భాజపాకు పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నగర ఉపాధ్యక్షుడు షేక్ అబ్దుల్ అన్సారీ మాట్లాడుతూ.. భాజపా 12 సంవత్సరాల పాలన దేశాన్ని తిరోగమనంలోకి నెట్టిందన్నారు. సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మీసాల రాజేశ్వరరావు మాట్లాడుతూ.. చైనా రోబో ఇండియాలో తయారైందంటూ ప్రదర్శించి, దేశ పరువు ప్రతిష్ఠలను దిగజార్చారని విమర్శించారు. దీన్ని ప్రశ్నించిన యువజన కాంగ్రెస్‌ను తప్పుపడుతూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కార్యాలయాలపై దాడులు చేయటం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో ఖుర్షీదా, ఎం.డి.గౌస్, పీటర్ జోసెఫ్, కుసుమంచి గణేష్, బూదాల జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

జనాభా ఆధారంగా బడ్జెట్ కేటాయించాలి

పటమట, న్యూస్‌టుడే: బీసీలకు బడ్జెట్‌లో రూ.20 వేల కోట్లు కేటాయించడం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.మారేష్ అన్నారు. సోమవారం గురునానక్ కాలనీలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో కుల సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ కుల కార్పొరేషన్లకు జనాభా ఆధారంగా బడ్జెట్ కేటాయించాలని అన్నారు. అప్పుడే కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన లక్ష్యం నెరవేరుతుందన్నారు. గత ప్రభుత్వం కార్పొరేషన్లను ఏర్పాటు చేశారు తప్ప నిధులు కేటాయించలేదని గుర్తు చేశారు. వెంటనే ఆదరణ పథకాన్ని ప్రారంభించాలని, కులవృత్తులను గౌరవిస్తూ ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు. బడ్జెట్‌లో కేటాయించిన నిధులు 100 శాతం బీసీలకే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు.

బుడమేరులోకి మురుగు నీరు

న్యూరాజరాజేశ్వరి పేట, అమరావతి కాలనీ నుంచి అయోధ్యనగర్‌కు వెళ్లే ఆర్‌యూబీ మార్గంలో భూగర్భ డ్రైనేజీ నుంచి మురుగు లీకవుతోంది. ఇదంతా బుడమేరులో కలుస్తోంది. సంబంధిత అధికారులు స్పందించి.. డ్రైనేజీ పైపునకు మరమ్మతులు చేయాలని, మురుగు బుడమేరులో కలవకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, అజిత్‌సింగ్‌నగర్

సంపుపై దిమ్మెలు ఏవీ?

మధురానగర్ రిజర్వాయర్ల వద్ద కొత్తగా నిర్మించిన సంపుపై దిమ్మెలు లేక ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. రిజర్వాయర్లు శుభ్రం చేసినప్పుడు ఆ నీటిని ఏలూరు కాలువలోకి మళ్లించేందుకు గత నెలలో ఇక్కడ సంపు నిర్మాణం చేపట్టారు. దాదాపు 5 అడుగుల లోతులో నీరు ఉంది. సంపుపై దిమ్మెలు వేసేందుకు సిద్ధం చేశారు కానీ ఏర్పాటు చేయలేదు. పిల్లలు, పెద్దలు ఎవరైనా పడిపోతే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. రెండు రోజుల క్రితం సత్యనారాయణపురం రైల్వేకాలనీలో ఒక బాలుడు ఇలాంటి నీటి సంపులోనే పడిపోయాడు. స్థానికులు సకాలంలో చూడడంతో ప్రాణాపాయం తప్పింది. అదే తరహా ప్రమాదకర పరిస్థితే ఇక్కడా నెలకొంది. ఎలాంటి ప్రమాదాలు జరగక ముందే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మధురానగర్

రహదారిపై వెళ్లేదెలా?

స్థానిక ఉడిపి హోటల్ రోడ్డులో భూగర్భ డ్రైనేజీ నుంచి మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. ఇటు వైపు రాకపోకలు సాగించే వారు ముక్కుమూసుకొని వెళ్లాల్సి వస్తోంది. గతంలోనూ అనేక సార్లు ఈ పరిస్థితి తలెత్తినా.. సంబంధిత అధికారులు తూతూ మంత్రంగా పనులు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ సమస్య పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సత్యనారాయణపురం(గాంధీనగర్)

రక్షణ చర్యలు షురూ..!

బి.ఆర్.టి.ఎస్. రోడ్డులో ఓపెన్ డ్రెయిన్ పక్కనే రక్షణ కంచె నిర్మాణానికి అధికారులు శ్రీకారం చుట్టారు. ఓపెన్ డ్రెయిన్ల వద్ద ప్రమాదకర పరిస్థితులు ఉండడంతో.. ఆవులు, గేదెలు దానిలో పడిపోతున్నాయి. వాహనాలు అదుపు తప్పి, ఓపెన్ డ్రెయిన్లలోకి దూసుకుపోతున్నాయి. ఇనుప దిమ్మెలు ఏర్పాటు చేశారు కానీ.. రెయిలింగ్ లేదు. దీంతో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారుల నిర్లిప్తతపై 'నోళ్లు తెరిచినా.. కళ్లు తెరవరా..?' శీర్షికన ఈ నెల 18న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించారు. సోమవారం ఇనుప రెయిలింగ్ నిర్మాణ పనులు చేపట్టారు. కాగా రైల్వేకాలనీ వైపు కూడా కంచె ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. - మధురానగర్, న్యూస్‌టుడే

అభివృద్ధి పనులకు ఆమోదం

సమావేశంలో మేయర్ భాగ్యలక్ష్మి, అధికారులు, సభ్యులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థాయీ సంఘం సభ్యులు ఆమోదం తెలిపారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన నగర పాలక సంస్థ కార్యాలయంలో స్థాయీ సంఘ సమావేశం సోమవారం నిర్వహించారు. రాజీవ్‌గాంధీ, తదితర ఉద్యానవనాల్లో సెక్యూరిటీ గార్డులను ఒప్పంద ప్రాతిపదికన నియమించాలని నిర్ణయించారు. జిమ్‌లు, స్విమ్మింగ్ పూల్స్ వద్ద కోచ్‌లను భర్తీ చేయడం, వారి వేతనాల పెంపుపై చర్చించారు. వివిధ ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ టెండర్లకు ఆమోదం తెలిపారు.

నవాబ్ కేఫ్ చిత్ర బృందం సందడి

హీరో శివ, హీరోయిన్ తేజు అశ్విని, దర్శకుడు ప్రమోద్ హర్ష

బెంజి సర్కిల్(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : నగరంలో నవాబ్ కేఫ్ చిత్ర బృందం సోమవారం సందడి చేసింది. బెంజి సర్కిల్‌లోని ట్రెండ్‌సెట్ మాల్‌లో ప్రదర్శిస్తున్న నవాబ్ కేఫ్ సినిమాను బృందం తిలకించింది. ఈ సందర్భంగా హీరో శివ కందుకూరి మాట్లాడుతూ.. ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన వచ్చిందని, విజయవాడ నుంచి తమకు చాలా మెసేజ్‌లు వచ్చాయని, స్వయంగా కృతజ్ఞతలు చెప్పడానికి వచ్చామని తెలిపారు. హీరోయిన్ తేజు అశ్విని మాట్లాడుతూ తనది విజయవాడని, ఈ చిత్రంలో అన్ని అంశాలు ఉన్నాయని, యువతకు తప్పకుండా నచ్చుతుందని తెలియజేశారు. దర్శకుడు ప్రమోద్ హర్ష మాట్లాడుతూ ఈ చిత్రంలో ప్రేమ సన్నివేశాలతో పాటు తండ్రి, కొడుకుల మధ్య వచ్చే సన్నివేశాలు నిజ జీవితానికి దగ్గరగా ఉంటాయని తెలిపారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

'వర్సిటీల్లో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాలు నిషేధించాలి'

మాట్లాడుతున్న లక్ష్మణరావు. పక్కన రావన్, రాజేంద్రప్రసాద్, రామ్మోహన్

రాఘవయ్యపార్క్ కూడలి (కృష్ణలంక), న్యూస్‌టుడే : విద్యా సంస్థల్లో ఆర్‌ఎస్‌ఎస్ మతోన్మాద కార్యకలాపాలను నిషేధించాలని రౌండ్ టేబుల్ సమావేశం పేర్కొంది. ఆంధ్రా విశ్వవిద్యాలయంలో పరిణామాలపై ఎంబీ విజ్ఞాన కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయాన్ని మత విద్వేషాలతో రెచ్చగొట్టేందుకు ఆర్‌ఎస్‌ఎస్ చేసిన ప్రయత్నాన్ని అడ్డుకున్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు. బయట వ్యక్తులు వచ్చి శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నా.. ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. విద్యార్థుల మధ్య విద్వేషాలు రగిల్చడం తగదన్నారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ. . సెక్షన్ 30 అమల్లో ఉన్నప్పటికీ లోపలకు దౌర్జన్యంగా చొరబడి దాడులు చేయడానికి ప్రయత్నం చేశారన్నారు. విద్యార్థి సంఘాల జెండా పోల్స్‌ను ధ్వంసం చేశారని, రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారని పేర్కొన్నారు. పోలీసుల సమక్షంలోనే ఇవన్నీ జరిగినప్పటికీ.. విద్యార్థి సంఘాల మధ్య ఘర్షణగా చిత్రీకరించి, ఆర్‌ఎస్‌ఎస్ తప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు ఆరోపించారు. ఐలు రాష్ట్ర నాయకుడు సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధంగా విద్యార్థులు చేపట్టే పోరాటాలకు అండగా నిలబడి న్యాయపరమైన సహాయాన్ని అందిస్తామన్నారు. సామాజిక కార్యకర్త రావన్ మాట్లాడుతూ.. ఏబీవీపీ ముసుగులో బయటి వ్యక్తులు దుర్మార్గంగా ప్రవర్తించడం బాధాకరమన్నారు. వర్సిటీలో మతతత్వ సంస్థలకు అనుమతులు ఉండకూడదన్నారు. విశ్వవిద్యాలయాల్లో లౌకికవాదాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, విద్యార్థులు, ఆచార్యులపై దాడికి పాల్పడిన ఆర్‌ఎస్‌ఎస్ వ్యక్తులను అరెస్ట్ చేయాలని, మతోన్మాద చర్యలకు అడ్డుకట్ట వేయాలని తీర్మానం చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.రామ్మోహన్ అధ్యక్షత వహించారు. పలు సంఘాలకు చెందిన వి.వెంకటేశ్వర్లు, సూర్యారావు, అశోక్‌కుమార్, కుసుమాంజలి, నాసర్, భాస్కర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల అమలుకు డిమాండ్

గాంధీనగర్, న్యూస్‌టుడే : ప్రైవేటు రంగంలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలని సోషలిస్టు కూటమి జాతీయ కార్యదర్శి ఎల్.జైబాబు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో బీసీల స్థితిగతులపై అధ్యయనం చేసి, స్థానిక సంస్థల్లో బీసీ కోటా ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో బిల్లు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పొట్లూరి దేవి, బి.జయచంద్రగౌడ్, శ్రీనివాస్, గాజుల లక్ష్మీనారాయణ, ఆకుల పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

దోమల బెడద తీర్చలేరా..?

సీపీఎం నాయకుల నినాదాలు

పాయకాపురం : విజయవాడ నగర శివారు ప్రాంతం కండ్రిక, రాజీవ్‌నగర్, సుందరయ్యనగర్, అజిత్‌సింగ్‌నగర్, వాంబేకాలనీ ప్రాంతాల్లో దోమల బెడద అధికంగా ఉందని, కార్పొరేషన్ సిబ్బంది పట్టించుకోవడం లేదని సీపీఎం మధ్య నగర కార్యదర్శి కె.దుర్గారావు ఆరోపించారు. సోమవారం 63వ డివిజన్ సుందరయ్యనగర్ కూడలిలో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... కార్పొరేషన్ అధికారులు తమకు పట్టనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కౌన్సిల్‌లోని అధికార, ప్రతిపక్ష నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ అభివృద్ధిని విస్మరించారన్నారు. ఫాగింగ్ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పీరు సాహెబ్, సాంబిరెడ్డి, లింగాల నిర్మల, అప్పన్న పాల్గొన్నారు.

ముందస్తు జాగ్రత్తలతో అగ్ని ప్రమాదాల నివారణ

సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న అధికారులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ఆసుపత్రులు, షోరూంల నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు పాటించడం వల్ల అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని నగర పాలక సంస్థ అగ్నిమాపక విభాగాధికారి మాల్యాద్రి పేర్కొన్నారు. భవానీపురంలోని పలు ఆసుపత్రులను అగ్నిమాపక విభాగాధికారులు సోమవారం పరిశీలించారు. మాల్యాద్రి మాట్లాడుతూ.. మంటలను ఆర్పే పరికరాలను దుకాణాలు, షోరూంలు, ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక విభాగాధికారి నరేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

ధర్నా కార్యక్రమంలో సంఘం నాయకులు

యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే : యానాదుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.సి. పెంచలయ్య డిమాండ్ చేశారు. సోమవారం ధర్నా చౌక్‌లో నిర్వహించిన నిరసన దీక్షలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మందికిపైగా సంఘీయులు ఉన్నా.. రాజకీయంగా, అభివృద్ధిపరంగా పూర్తిగా వెనుకబడి ఉన్నారన్నారు. గిరిజన జాతుల్లో మొదటి స్థానంలో యానాదులు ఉన్నారని.. అన్ని రాజకీయ పార్టీలు వివక్ష చూపుతున్నాయని విమర్శించారు. తమకు ఎస్సీ వర్గీకరణ చేసి, ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నెల 28వ తేదీ వరకు దీక్షలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రావూరి రాజు, పి.శ్రీనివాసరావు, ఉష, కల్యాణి, కృష్ణవేణి, శశిరేఖ, పి.కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీ.. చిన్నారికి గాయాలు

మధురానగర్, న్యూస్‌టుడే : బి.ఆర్.టి.ఎస్. రోడ్డు దాటుతున్న బాలికను అతివేగంగా వచ్చిన ద్విచక్రవాహనం ఢీ కొట్టడంతో తలకు గాయమైనట్లు గుణదల పోలీసులు కేసు నమోదు చేశారు. గులాబీతోటకు చెందిన రావూరి జ్యోత్స్న సత్యనారాయణపురంలోని నగరపాలకసంస్థ పాఠశాలలో మూడో తరగతి చదువుతోంది. ఈ నెల 19న దుకాణానికి వెళ్లి బి.ఆర్.టి.ఎస్. రోడ్డు దాటుతుండగా.. అతివేగంగా వచ్చిన ద్విచక్రవాహనం ఢీ కొట్టింది. తల, కాలికి గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం మంగళగిరిలోని ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. దీనిపై తల్లి నందిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుణదల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మిఠాయి వ్యాపారి అనుమానాస్పద మృతి

పటమట, న్యూస్‌టుడే: మిఠాయి వ్యాపారి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గుంటూరుకు చెందిన గడ్డం సుమంత్ (28) మిఠాయి వ్యాపారి. మాచవరంలో ఉంటున్న వివాహితతో మూడు నెలల నుంచి సహజీవనం చేస్తూ.. ఆమె నివాసంలోనే ఉంటున్నారు. వారి మధ్య గొడవలు జరుగుతున్నాయి. సోమవారం ఉదయం ఆమె బయటకు వెళ్లి ఇంటికి తిరిగి రాగా.. పడక గదిలో ఫ్యాన్‌కు సుమంత్ ఉరి వేసుకుని ఉన్నారు. ఆమె పెద్దగా కేకలు వేయడంతో స్థానికులు వచ్చి అతన్ని కిందికి దింపి చూడగా.. అప్పటికే మృతి చెందారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసినట్లు సీఐ వెంకట రమణ తెలిపారు.

ఆలయ సిబ్బందితో సమావేశం

విజయవాడ వన్‌టౌన్: దుర్గగుడిలో భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలు ఆర్‌టీజీఎస్(రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) ద్వారా ప్రభుత్వానికి చేరుతుందని ఈఓ వీకే శీనానాయక్ అన్నారు. సోమవారం ఆలయంలోని వివిధ సేవలకు చెందిన గుత్తేదారులు, సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. పలు సూచనలు చేశారు.

WANTED

Female Delar - 2 No's

To work on Terminal (NSE/BSE) for a leading share Broking Firm. Good Communication Skills & Experience are Preffered. Those with out experience also will be considered. Contact:

M.Satish Babu

Motilal Oswal Fin Ser Ltd

9848116686

'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నేడు

విశాఖపట్నంలోని 'డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ హాల్, బుల్లయ్య కాలేజ్ పక్కన, రామా టాకీస్ వద్ద నిర్వహణ.

GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in

ఈనాడు– విశాఖపట్నం: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. 'డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ హాల్, బుల్లయ్య కాలేజ్ పక్కన, రామా టాకీస్ దరి, విశాఖపట్నంలో మంగళవారం ఉదయం 9.30 గంటలకు ఈ మెగా సైన్స్ ఫెయిర్ ప్రారంభం కానుంది. విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని వివిధ పాఠశాలలకు చెందిన ఆరు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు తమ ప్రాజెక్టులతో పాల్గొననున్నారు. విద్యార్థులను వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహించడం 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' ముఖ్య ఉద్దేశం. సుమారు 100 ప్రాజెక్టులు ప్రదర్శించనున్నారు.

పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ తుహిన్‌సిన్హా

తొలిరోజు హాజరు 13,097

అనకాపల్లి పట్టణం,, న్యూస్‌టుడే: అనకాపల్లిలో ఇంటర్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. 34 కేంద్రాల్లో ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు 13,657మంది రాయాల్సి ఉండగా 13,097 మంది హాజరైనట్లు జిల్లా ఇంటర్‌బోర్డు అధికారి వినోద్ బాబు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్షలు జరిగాయి. అనకాపల్లిలోని పరీక్షా కేంద్రాలను ఎస్పీ తుహిన్‌సిన్హా సందర్శించి భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు. అనకాపల్లి డీఎస్పీ శ్రావణి పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ.. రైతులకు ఒరిగిందేమిటి!

ఏడాదంతా సెస్ వసూళ్లకే పరిమితం

అన్నదాత మేలు మరిచిన యార్డులు

అనకాపల్లి, నర్సీపట్నం, న్యూస్‌టుడే

జిల్లాలోని మార్కెట్ కమిటీలు రైతుల ప్రయోజనాలను గాలికొదిలేశాయి. కేవలం సెస్ వసూలుకే కమిటీలు పరిమితం అవుతున్నాయి. జిల్లాలోని ఆరు మార్కెట్ కమిటీలకు 2025-26 సీజన్‌లో రూ. 9.67 కోట్లు ఆదాయం వస్తుందని అంచనా వేయగా.. ఇంతవరకు రూ. 6.29 కోట్లు వచ్చింది. పాయకరావుపేట దాదాపు 90 శాతం వసూలు చేయగా, ఎలమంచిలి, మాడుగుల మార్కెట్ కమిటీలు 53 శాతం వసూలు చేశాయి. వచ్చే నెలాఖరు లోపు లక్ష్యం ఏవిధంగా చేరుకోవాలని ఆలోచిస్తున్నారే కాని రైతులకు కనీస సౌకర్యాలు కల్పించడంపై దృష్టి సారించడం లేదు. ఈ సీజన్‌లో ఇంతవరకు ఒక్క రూపాయి అన్నదాతల కోసం ఖర్చు చేసింది లేదు.

విశాలమైన యార్డు ఉన్నా..

అనకాపల్లి మార్కెట్ యార్డుకు జాతీయ స్థాయిలో గుర్తింపు ఉంది. ఇక్కడ బెల్లం అమ్మకాలు జోరుగా సాగుతాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు యార్డుకు వస్తారు. ఇక్కడ వందలాది మంది కార్మికులు పని చేస్తుంటారు. వీరికి కనీసం స్వచ్ఛమైన తాగునీరు లేదు. యార్డులో రెండు మూత్రశాలలు ఏర్పాటు చేశారు. ఎటువంటి నిర్వహణ లేకపోవడంతో తుప్పలు పెరిగిపోయాయి. యార్డులో కనీసం క్యాంటీన్ సౌకర్యం లేదు. గతంలో ఒకటి ఉండేది. తర్వాత దాన్ని మూసివేశారు. రైతులు విశ్రాంతి తీసుకునేందుకు భవనం నిర్మించారు. తర్వాత దీన్ని వ్యవసాయశాఖ కార్యాలయానికి కేటాయించారు. మురుగు కాలువలు లేకపోవడంతో చిన్న వర్షం పడినా నీరు నిలిచిపోతోంది.

నర్సీపట్నం యార్డులో నిరుపయోగంగా ఉన్న షెడ్

మార్కెట్ కమిటీ	లక్ష్యం	వసూలు
	(రూ. లక్షల్లో)	
అనకాపల్లి	185	120
నర్సీపట్నం	207	132
ఎలమంచిలి	225	117
చోడవరం	106	60
పాయకరావుపేట	184	167
మాడుగుల	60	32

రైతు బంధు లేదు...

జిల్లాలో నర్సీపట్నం యార్డులో గతంలో రైతు బంధు పథకాన్ని అమలు చేసేవారు. దీనివల్ల మార్కెట్‌లో ధరలు తక్కువగా ఉన్న సమయంలో గోదాముల్లో సరకు నిల్వ చేసుకునేవారు. రైతులకు సరకు విలువలో 75 శాతం రుణంగా తక్కువ వడ్డీకి అందించేవారు. మార్కెట్‌లో ధరలు బాగున్నప్పుడు అమ్మకాలు చేసుకునేవారు. ఈ ఏడాది పథకం అమలుకు రూ. 20 లక్షలు కేటాయించినా ఒక్క రూపాయి ఇవ్వలేదు. మినరల్ వాటర్ ప్లాంట్ ఉన్నా పనిచేయడం లేదు. సిమెంటు రహదారులు ఏర్పాటు చేయాల్సి ఉంది. యార్డులో ఎటువంటి సౌకర్యాలు లేకపోవడంతో రైతులు పంట ఉత్పత్తులు తీసుకురావడం లేదు.

✦ పాయకరావుపేట మండలం పి.ఎల్.పురంలో యార్డు ఉంది. వారంలో ఒక రోజే పనిచేస్తుంది. ప్రతి ఆదివారం ఇక్కడ పశువుల సంత నిర్వహిస్తారు. మిగిలిన రోజులు మూతపడే ఉంటుంది. ఈ ప్రాంతంలో మామిడి, అరటి సాగు ఎక్కువ. ఇథనాల్‌తో పండ్లు మగ్గించే ఛాంబర్ ఏర్పాటు చేశారు. ఇది మూలకుచేరి నాలుగేళ్లు కావస్తున్నా పట్టించుకోలేదు.

✦ చోడవరంలో 11 ఎకరాల్లో విశాలమైన యార్డు ఏర్పాటు చేశారు. ఇక్కడ ఎటువంటి క్రయవిక్రయాలు జరగడం లేదు. కమిటీ కేవలం సమావేశాలకే పరిమితమవుతుంది.

ఖర్చు లేకుండా సౌరవిద్యుత్తు

ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా పీఎం సూర్యఘర్

అనకాపల్లి, మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే

జిల్లాలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పొందుతున్న ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉచితంగా సౌర పలకలు ఏర్పాటు చేయడానికి విద్యుత్తు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. పైకప్పు అనువుగా ఉన్నవారి ఇళ్లకు రెండు కిలోవాట్ల సామర్థ్యంతో సౌరవిద్యుత్తు అందించనున్నారు. జిల్లాలో 39,440 ఇళ్లు ఉన్నట్లు గుర్తించారు. వీరిలో సొంత ఇళ్లు ఉన్నవారు, స్లాబ్‌లు కలిగిన వారు 21,480 వరకు ఉన్నారు. వీరిలో 15,860 మంది వీటి ఏర్పాటుకు ముందుకు వచ్చారు. అనకాపల్లి, కశింకోట, నర్సీపట్నం డివిజన్ల వారీగా టెండర్లు పిలిచారు. ఇప్పటికే గుత్తేదారులు సర్వే మొదలుపెట్టారు. మార్చి నెలాఖరులోగా అన్ని సౌర విద్యుత్తు కనెక్షన్లు వేస్తామని పర్యవేక్షక ఇంజినీర్ ప్రసాద్ తెలిపారు.

● పీఎం సూర్యఘర్ కింద ఒక్కో ఇంటిపై రెండు కిలోవాట్ల సౌర విద్యుత్తు పలకలు ఏర్పాటు చేస్తారు. వీటి ఏర్పాటుకు లబ్ధిదారులు పైసా కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. ఇందుకు అయ్యే వ్యయంలో 55 శాతం కేంద్రం, 45 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తాయి.

● సౌర విద్యుత్తు ప్యానళ్ల ద్వారా నెలకు 240 యూనిట్లు విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. ప్రభుత్వం ఈవర్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అమలు చేస్తుంది. ఇప్పుడు వీటి ఏర్పాటుతో మరో 40 యూనిట్ల వరకు వినియోగించుకోవచ్చు. వీటిని అమర్చిన ఇంటికి నెలకు రూ.200 చొప్పున విద్యుత్తు అద్దె కూడా చెల్లిస్తుంది. భవిష్యత్తులో వీరు స్మార్ట్‌మీటర్ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉండదు.

వినియోగదారుల్లో చైతన్యం తెస్తున్నాం

సోలార్ ప్యానళ్ల ఏర్పాటు చేసుకోవాలని ఎస్సీ, ఎస్టీలతో పాటు అందరికీ చెబుతున్నామని ఎస్ఈ జి.ప్రసాద్ తెలిపారు. ఈమేరకు సిబ్బంది స్వయంగా వెళ్లి చైతన్యం చేస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్ని ఇళ్లు ఉన్నాయి అక్కడ పలకలు ఏర్పాటు చేయడానికి అవకాశం ఏమేరకు ఉంది వంటి వివరాలు సేకరించామని తెలిపారు.

వీఎంఆర్‌డీఏ పనుల పురోగతిపై సమీక్ష

విశాఖపట్నం, న్యూస్‌టుడే: వీఎంఆర్‌డీఏ ప్రణాళిక విభాగం అధికారులతో సంస్థ కమిషనర్ ఎన్. తేజ్‌భరత్ సోమవారం సమీక్ష నిర్వహించారు. మాస్టర్‌ప్లాన్ ప్రాధాన్యత, రహదారుల రైట్ ఆఫ్ వే(ఆర్ఓడబ్ల్యూ) నిర్మాణ పరిహారం చెల్లింపులు, టెండర్ల స్థితి, పనుల పురోగతి, విద్యుత్తు స్తంభాల మార్పిడి, అమలు గడువులపై సమగ్రంగా చర్చించారు. అడవివరం - శొంఠ్యాం రహదారిలో ఉన్న ప్రైవేట్ నిర్మాణాల తొలగింపు ఈనెల 24 నుంచి ప్రారంభించాలన్నారు. తాళ్లవలస - కొత్తవలస రహదారి నిర్మాణంలో అంగీకారం తెలిపిన కట్టడాలను తక్షణమే తొలగించాలన్నారు.

'రత్నాచల్ ఎక్స్‌ప్రెస్'కు ఎల్‌హెచ్‌బీ బోగీలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: విజయవాడ-విశాఖ మధ్య రాకపోకలు సాగించే రత్నాచల్ ఎక్స్‌ప్రెస్‌కు (12718/17) మంగళవారం నుంచిఎల్‌హెచ్‌బీ బోగీలు అమర్చుతున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ✦ మార్చి 1 నుంచి 23 వరకు సంబల్‌పుర్-నాందేడ్ (20809), మార్చి 2 నుంచి 24 వరకు నాందేడ్- సంబల్‌పుర్ (20810) రైళ్లకు 2 థర్డ్ ఏసీ, ఓ స్లీపర్ బోగీ జత చేయనున్నట్లు తెలిపారు. ✦ మార్చి 4 నుంచి 25 వరకు సంబల్‌పుర్- ఈరోడ్ (08311), మార్చి 6 నుంచి 27 వరకు ఈరోడ్- సంబల్‌పుర్ (08312) రైళ్లకు 2 థర్డ్ ఏసీ, ఓ స్లీపర్ బోగీలను జత చేయనున్నట్లు తెలిపారు.



రంజాన్ వేళలు
ఇఫ్తార్: మంగళవారం సాయంత్రం 6:05 గం॥లకు
సహరి: బుధవారం తెల్లవారుజాము 5:03 గం॥లకు

తెలిసి చేస్తున్న తప్పు.. తెచ్చిపెడుతోంది ముప్పు

ఎలమంచిలి, న్యూస్‌టుడే

జాతీయ రహదారిపై వాహనాల వేగం గంటకు వంద కిలోమీటర్లపైనే ఉంటోంది. ఎవరైనా హఠాత్తుగా రోడ్డుమీదకొస్తే వాహనదారులు అప్రమత్తం అయ్యేలోగానే ప్రమాదం సంభవించే ఆస్కారం ఉంది. వాటిని నివారించే లక్ష్యంతో రహదారి మధ్యలో గ్రిల్స్ ఏర్పాటు చేశారు. కానీ క్రమేపీ ఇవి తగ్గిపోతూ వస్తున్నాయి. కొన్నిచోట్లా నామమాత్రంగానే మిగిలాయి.

జాతీయ రహదారిపై కశింకోట సమీపంలో తొలగించిన గ్రిల్స్

జిల్లాలో జాతీయ రహదారి అడ్డురోడ్డు, ఎలమంచిలి మినహాయించి మిగతా అన్ని చోట్లా గ్రామాల మధ్యలో నుంచే వెళ్తోంది. ఈ గ్రామాల ప్రజలు సురక్షితంగా రాకపోకలు సాగించేందుకు.. రోడ్డు దాటేందుకు వీలుగా అధికారిక మార్గాలు, డివైడర్లు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా పాడి పశువులు, మూగ జీవాలు సంచరించే ప్రాంతాల్లోనూ అవతల రోడ్డునుంచి ఇవతల రోడ్డులోకి హఠాత్తుగా వచ్చేయకుండా గ్రామాలు లేని చోట్ల రోడ్డు మధ్య ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేశారు. కానీ చుట్టూతిరిగి రావాల్సి వస్తోందనే ఉద్దేశంతో ఎవరికి నచ్చినచోట వారు వీటిని తొలగించి అనధికార ద్వారాలు తెరిచారు. ఇంకొన్నిచోట్ల మందుబాబులు తొలగించి పట్టుకుపోయారు. గ్రిల్స్ లేకపోవడంతో జనాలు అటు, ఇటు పరుగెత్తి రోడ్డు దాటుతున్నారు. ఆకస్మికంగా ఇలా రోడ్డు దాటుతున్న వారిని వేగంగా వస్తున్న వాహనాలు ఢీకొట్టడంతో మృత్యువాత పడుతున్నారు. మనిషి దగ్గరపడ్డాక వాహనాన్ని కంట్రోల్ చేయలేక బ్రేక్ వేసి బోల్తాపడిన వాహనాలూ అనేకం ఉన్నాయి. జాతీయ రహదారి పొడవునా గ్రిల్స్ తొలగించిన చోట్లనే ఏటా 40 నుంచి 50 వరకూ ప్రమాదాలు జరుగుతున్నాయి. 20 నుంచి 30 మంది వరకూ చనిపోతున్నారు. జాతీయ రహదారి నిర్వహణ బాధ్యతలు చేపట్టిన వారు ఇవన్నీ పరిశీలించి ఎప్పటికప్పుడు ప్రమాదాల నివారణకు వీటిని సరిచేయాలి. దీనిని నేషనల్ హైవే అథారిటీ అధికారులు పర్యవేక్షించాలి. ఇటీవల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను పోలీసు రవాణా శాఖ అధికారులు కలిసి ఉమ్మడిగా తనిఖీలు చేశారు. దారిపొడవునా తొలగించి ఉన్న గ్రిల్స్ చూసి విస్తుపోయారు. నిర్వహణ దారుణంగా ఉందని గుర్తించారు.

✦ అనకాపల్లి సమీపంలోని కళాశాల కూడలి వద్ద రెండు రోడ్ల మధ్యలో ఇనుప గ్రిల్స్ ఉండీ లేనట్టుగా తయారయ్యాయి. పిసినికాడ, కశింకోట, బయ్యవరం, తాళ్లపాలెం, నర్సింగబిల్లి, నక్కపల్లి, ఉద్దండపురం ప్రాంతాల్లో వీటిని పూర్తిగా తొలగించారు. ప్రమాదాలు ఎక్కువ ఇక్కడే జరుగుతున్నాయి.

✦ గ్రిల్స్ రాత్రుళ్లు సైతం ఇవి స్పష్టంగా కనిపించేలా ప్రతి ఆరునెలలకు వీటికి పసుపు రంగు పెయింట్ వేయాలి. ఇది ఎక్కడా జరగడం లేదు.

జాతీయ రహదారి పొడవు : 64 కిలోమీటర్లు (అనకాపల్లి- పాయకరావుపేట మధ్య)

గ్రిల్స్ తొలగించిన ప్రాంతాలు మొత్తం : 113

దేవాదాయ భూమిలో దూరిన దొంగలెవరు?

నిషేధిత జాబితా నుంచి తప్పించే యత్నం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

అనకాపల్లి రింగురోడ్డులో రూ. కోట్ల విలువజేసే దేవస్థాన భూమి విషయంలో జిల్లా యంత్రాంగం ప్రైవేట్ వ్యక్తులవైపు మొగ్గు చూపడం వివాదాస్పదమవుతోంది. కోర్టు తీర్పు ఇచ్చిన భూములకు సైతం రక్షణ లేకపోయిందంటూ దేవాదాయ శాఖ అధికారులు గగ్గోలు పెడుతున్నారు.

● అనకాపల్లిలోని సర్వే నంబరు 1539/5లో 2.49 ఎకరాల భూమిని సత్రం కోసం కన్యకాపరమేశ్వరి దేవస్థానానికి దూరి కామమ్మ 2005లో దత్తత ఇచ్చారు. ఇందులో ఎన్టీఆర్ మార్కెట్ యార్డు కోసం 1.38 ఎకరాల భూమిని తీసుకుని నష్టపరిహారం చెల్లించారు. మిగిలిన 1.11 ఎకరాల స్థలం దేవాదాయ శాఖ ఆధీనంలోనే ఉంది. ఈ భూమిని కొంతమంది ఆక్రమించాలని ప్రయత్నించగా.. విశాఖపట్నం కన్యకాపరమేశ్వరి దేవస్థాన సభ్యులు హైకోర్టు, దేవాదాయ కోర్టులను ఆశ్రయించారు. రెండుచోట్లా కామమ్మ సత్రానికి చెందిన భూములుగా తీర్పు వచ్చింది. దీంతో 2017లో దేవాదాయ శాఖ భూమిగా పేర్కొంటూ సంబంధిత స్థలంలో బోర్డులు కూడా పెట్టారు. క్రయవిక్రయాలకు వీలులేని 22ఎ నిషేధిత జాబితాలో చేర్చారు.

● ఈ భూమి తనకు వారసత్వంగా లభించిందని. . దీనిని నిషేధిత జాబితా నుంచి తొలగించాలంటూ కాండ్రేగుల చినతల్లి అనే మహిళ 2022లోనే జిల్లా అధికారులకు దరఖాస్తు పెట్టుకున్నారు. దీనిపై న్యాయస్థానం సైతం స్పష్టమైన తీర్పునిచ్చిన నేపథ్యంలో అధికారులు దీనిపై స్పందించలేదు. అయితే ఉన్నట్టుండి సర్వే నంబరు 1539/5లోని భూమిని ఇనాం వెట్‌గా ప్రకటిస్తూ కలెక్టర్ కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది. 1బీలో ఈ భూమి కాండ్రేగుల చినతల్లి పేరు మీద ఉండటం దేవాదాయ శాఖ అధికారులను సైతం విస్తుపోయేలా చేసింది.

● కామమ్మ సత్రం భూములు కాజేసే యత్నాలు జరుగుతున్నాయని.. దీనిని అడ్డుకోవాలని కోరుతూ విశాఖపట్నంలోని కన్యకాపరమేశ్వరి దేవస్థాన సభ్యులు అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. అనకాపల్లి ఆర్డీఓ, తహసీల్దార్‌కు సైతం అర్జీ ఇచ్చారు.

● రెవెన్యూ రికార్డుల ప్రకారం ఇది ఇనాం భూమిగానే ఉందని, 22ఎ నిషేధిత జాబితాలో లేదని కలెక్టర్ కార్యాలయం నుంచి ఓ ప్రకటన విడుదల చేశారు. సెటిల్‌మెంట్ ఫర్ అడంగల్ (ఎస్ఎఫ్ఏ) యల్లపు సమ్మన్న పట్టాదారుగా నమోదయ్యాయన్నారు. కాండ్రేగుల చినతల్లికి వారసత్వంగా ఈ భూమి వచ్చిందని.. కన్యకాపరమేశ్వరి దేవస్థానానికి దూరి కామమ్మ దత్తత ఇచ్చినట్లు రికార్డుల్లో నమోదు కాలేదని అందులో పేర్కొన్నారు.

● ఐజీఆర్ఎస్ (ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్) రికార్డుల ప్రకారం ఇది వెంకటేశ్వర స్వామి దేవస్థానం భూమిగా ఉందని జిల్లా దేవాదాయ శాఖ అధికారి సుధారాణి తెలిపారు. ఒకే భూమిపై దేవాదాయశాఖ అధికారులు ఒకలా, కలెక్టర్ కార్యాలయ వర్గాలు మరోలా పేర్కొనడం గమనార్హం. దీనిపై సమగ్రంగా విచారణ చేస్తే అసలు విషయాలు వెలుగు చూస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

భూముల అప్పగింతకు మార్గం సుగమం

నక్కపల్లి, న్యూస్‌టుడే: మిత్తల్ స్టీల్‌ప్లాంటు అవసరమైన సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. తొలివిడతగా కేటాయించిన భూములను అప్పగించడానికి అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ క్రమంలోనే ఇందులో ఉన్న నిర్వాసితుల ఇళ్ల తొలగింపు ప్రక్రియ కొలిక్కి వచ్చింది. భూములు కేటాయించిన గ్రామాల్లో కొంత మేర ఇళ్లను తొలగించాల్సి రావడంతో వాటిని గుర్తించడం, పరిహారం, ప్యాకేజీ ప్రకటన తదితర కార్యక్రమాలు వేగవంతంగా పూర్తిచేశారు. ఈ విషయంలో నిర్వాసితుల నుంచి వచ్చిన డిమాండ్లను పరిష్కరించడానికి హోంమంత్రి వంగలపూడి అనిత చొరవ తీసుకుని మెరుగైన పరిహారం అందించేలా చర్యలు చేపట్టారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు ఈ భారీ కర్మాగారం శంకుస్థాపనకు హాజరవుతారన్న ప్రకటనలతో అధికార యంత్రాంగం భూమి అప్పగింత కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసింది. రోజూ నిర్వాసితులను పిలిచి మాట్లాడి తీసుకున్న ఇళ్లను ఖాళీ చేయించేలా వారిని ఒప్పించారు. తర్వాత వాటిని తొలగించే పనులు మొదలు పెట్టారు. ఇలా మూలపర్ర, చందనాడ, తమ్మయ్యపేట, తుమ్మలపేట, బుచ్చిరాజుపేట, డీఎల్‌పురం తదితర గ్రామాల్లో 317 ఇళ్లను తొలగించారు. ప్రస్తుతం ఇళ్ల తొలగింపు పని దాదాపు పూర్తి చేశారు. తొలి విడత కింద కేటాయించిన 2020 ఎకరాల భూమి ప్రస్తుతం సిద్ధం చేశారు.

ఇళ్లు తొలగిస్తున్న పొక్లెయిన్

గ్రామం	తొలగించిన ఇళ్లు	నిర్వాసితులు
మూలపర్ర	122	195
తమ్మయ్యపేట	88	156
తుమ్మలపేట	25	73
బుచ్చిరాజుపేట	11	22
కొత్తూరు	23	70
పాటిమీద	21	51
చందనాడ	21	47
డీఎల్‌పురం	6	21

సమష్టి కృషితోనే... మంత్రి అనిత, కలెక్టర్ ఇళ్ల తొలగింపు ప్రక్రియపై ఎప్పటికప్పుడు సమీక్షించేవారు. నాలుగు నెలల కిందటే నిర్వాసితులందరికీ పునరావాస కాలనీలో ఇళ్ల స్థలాలను కేటాయించాం. ఇక్కడ అన్ని సదుపాయాలను కల్పించే పని చివరిదశకు చేరుకుంది. నిర్వాసితులను పిలిచి అభివృద్ధిని వివరించి, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను తెలియజేశాం. మరోవైపు అధికారులు, ఉద్యోగులు తగిన సహకారం అందించారు. – వీవీ రమణ, ఆర్డీఓ, నర్సీపట్నం

అంతదూరం వెళ్లేసరికి అంతా బుగ్గి!

రెండు జిల్లాలు.. తొమ్మిది మండలాలు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

ఎండా కాలంలో అగ్ని ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఎక్కువ. ప్రజల నిర్లక్ష్యం, ఏమరపాటు ఇందుకు కారణమవుతుంది. ఈ ఏడాది మహాశివరాత్రి మరుసటి రోజు నుంచే భానుడు చుర్రుమంటున్నాడు. వేసవి ఆరంభంలోనే అగ్నిప్రమాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.

నీలంపేట వద్ద నీలగిరి తోటకు అంటుకున్న మంటలు

నర్సీపట్నం అగ్నిమాపక కేంద్రం పరిధి చాలా ఎక్కువ. ఈ కేంద్రం నుంచి చివరి గ్రామాలు, మండల కేంద్రాలు 70 నుంచి 130 కిలోమీటర్ల దూరాన ఉన్నాయి. రోలుగుంట, కోటవురట్ల, నర్సీపట్నం, మాకవరపాలెం, నాతవరం, గొలుగొండ, అల్లూరి జిల్లాలోని గూడెంకొత్తవీధి, చింతపల్లి, కొయ్యూరు మండలాలు ఈ కేంద్రం పరిధిలోనే ఉన్నాయి. ఒకే సమయంలో రెండు చోట్ల అగ్నిప్రమాదాలు సంభవిస్తే ఎలమంచిలి, తుని, రావికమతం, అనకాపల్లిలోని కేంద్రాల నుంచి శకటాలను రప్పించాల్సి వస్తోంది. 28 కి.మీ. దూరానికి 50 కి.మీ. దూరంలో ఉన్న పొరుగు కేంద్రాల నుంచి శకటం వచ్చే సరికి జరగాల్సిన నష్టం జరిగిపోతోంది.

▌ నర్సీపట్నం కేంద్రం పరిధిలో గడచిన ఐదేళ్లలో 553 అగ్నిప్రమాదాలు జరిగి రూ.9.84 కోట్ల ఆస్తి నష్టం జరిగింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ఇప్పటివరకు 18 చోట్ల ప్రమాదాలు సంభవించాయి. రూ.12.5 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని అంచనా. సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను ఆర్పడం ద్వారా రూ.51 లక్షల విలువైన ఆస్తిని కాపాడారు. తగిన వసతి, భవనం, అవసరమైన భూమి అందుబాటులో ఉన్నందున నర్సీపట్నంలో రెండో అగ్నిమాపక యూనిట్ ఏర్పాటు చేయాల్సిన అవసరముంది.

ప్రమాదాల్లో నష్టపోయేది ఎక్కువగా రైతులే కావడం గమనార్హం. మద్యం సేవించేందుకు ఊరవతల తోటల్లోకి వెళ్లే వారు సిగరెట్ తాగి ఆర్పకుండా పడేస్తుండటంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. చాలా గ్రామాల్లో రోడ్డు పక్కనే చెత్తకుప్పలు ఉంటాయి. వీటికి పారిశుద్ధ్య సిబ్బంది నిప్పుపెట్టి వెళ్తుంటారు. మంటలు ఎగిసి సమీపంలోని తోటలకు అంటుకుంటున్నాయి. నెల్లిమెట్ట సమీపంలో ఇటీవల చెత్త నుంచి మంటలు ఎగిసిపడుతుండటం గమనించిన పోలీసులు వెంటనే ఆర్పివేశారు.

▌ రోలుగుంట మండలం కొంతలంలో ఈ నెల 12న నీలగిరి, టేకు, సరుగుడు తోటలు దగ్ధమై రూ. 1.2 లక్షల నష్టం వాటిల్లింది. అదే రోజు నాతవరం మండలం దద్దుగులలో పది ఎకరాల్లో సరుగుడు తోట, రెండు పూరిళ్లు కాలిపోయి రూ. 5 లక్షల ఆస్తి నష్టం జరిగింది. ఈనెల 8న నీలంపేట సమీపంలోని సాధుపాకల వద్ద పది ఎకరాల్లోని నీలగిరి తోటకు మంటలు అంటుకుని రూ. 2 లక్షల నష్టం వాటిల్లింది. తోటలతోపాటు గడ్డివాములు, వరికుప్పలు ఎక్కువగా కాలిపోయాయి.

నిర్లక్ష్యం ఇసుమంతైనా వద్దు...

చుట్ట, బీడీ, సిగరెట్ కాల్చి ఆర్పకుండా పడేయడం వల్లే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ నెలలో ఇప్పటి వరకు జరిగిన ఘటనలను విశ్లేషిస్తే తెలుస్తోంది. పొగతాగే వారి నిర్లక్ష్యం పెను నష్టానికి దారితీస్తోంది. తోటలు ఉన్న రైతులు ఫైర్‌లైన్లు ఏర్పాటు చేసుకుంటే ప్రమాద తీవ్రత తగ్గించుకోవచ్చు. నర్సీపట్నంలో రెండో యూనిట్ అగ్నిమాపక వాహనం అవసరాన్ని జిల్లా అధికారులు సభాపతి అయ్యన్నపాత్రుడి దృష్టికి తీసుకువెళ్లారు. – పి.ఎ.స్వామి, అగ్నిమాపక అధికారి, నర్సీపట్నం

పైన కూరగాయలు.. లోపల గంజాయి!

రూ. 1.19 కోట్ల విలువైన సరకు పట్టివేత

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: గంజాయి రవాణా కోసమే రెండు వాహనాలను స్మగ్లర్లు కొనుగోలు చేశారు. వాటికి రహస్య అరలు తయారు చేయించారు. అందులో గంజాయి ప్యాకెట్లను ఉంచి ఎవరికీ అనుమానం రాకుండా పైన కూరగాయల లోడుతో ఒడిశా నుంచి అల్లూరి జిల్లా మీదుగా వస్తూ సోమవారం పోలీసులకు పట్టుబడ్డారు. 80 ప్యాకెట్లలో 160 కేజీల గంజాయితోపాటు రెండు బొలెరోలు, ఒక కారు, మోటారు సైకిల్, తొమ్మిది సెల్‌ఫోన్ల స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.1.19 కోట్లు ఉంటుందని నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

✦ తూర్పుగోదావరి జిల్లా మండపేటలోని సైదులుపేటకు చెందిన గుల్లిపల్లి హరిబాబు (36) ప్రధాన నిందితుడు. కంప్యూటర్స్ సైన్స్ చదివాడు. 2018లో 80 కేజీల గంజాయితో పట్టుబడి జైలుకు వెళ్లాడు. అక్కడ గంజాయి నిందితులతో కలిసి ముఠాగా ఏర్పడ్డాడు. కారాగారం నుంచి బయటకు వచ్చాక ఇద్దరు నిందితుల పేరుతో రెండు బొలెరో వాహనాలను కొనుగోలు చేశాడు. వాటికి రహస్య అరలు తయారు చేయించాడు. ఒడిశాలో కొనుగోలు చేసిన గంజాయిని రహస్య అరల్లో దాచి పైన కూరగాయలు లోడుతో ఇప్పటివరకు 12 పర్యాయాలు రవాణా చేశాడు. తాజాగా తమిళనాడులోని దిండిగల్‌కు గంజాయి తరలించే క్రమంలో ముఠా పోలీసులకు దొరికిపోయింది. పట్టుబడిన వారిలో మండపేటలోని రాజారత్నం వీధికి చెందిన వీరవల్లి దుర్గారావు, అల్లూరి జిల్లా పెదబయలు మండలం వన్నాడ గ్రామానికి చెందిన కొర్రా బొంజిబాబు, బయరాజులు గ్రామానికి చెందిన బొండా ప్రభాకర్, జి.మాడుగుల మండలం కరకపల్లికి చెందిన వంతల దావీదు ఉన్నారు. మండపేటకు చెందిన మాచవరపు ప్రసాదు, జి.మాడుగుల మండలం కరకపల్లికి చెందిన వంతల ఎలియా పారిపోయారు. వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు.



వాహనం లోపల ఏర్పాటుచేసిన రహస్య అరల్లో గంజాయి

✦ నిందితులు ఒడిశాలోని కోటిపల్లి, జాస్‌బాయ్, మల్కాన్‌గిరి, అల్లూరి జిల్లా పెదబయలు, జి.మాడుగుల, చెరుకుంపాకలు, చింతపల్లి, రంపుల ఘాటీ, రింతాడ, రత్నంపేట, ఆడాకుల మీదుగా వస్తూ అనకాపల్లి జిల్లా నాతవరం మండలం వెదురుపల్లి వద్ద పోలీసులకు దొరికిపోయారు. నిందితుల్లో ఒకరు పారిపోతుండటంతో హెడ్ కానిస్టేబుల్ మూడు కిలోమీటర్లు వెంబడించి పట్టుకున్నారు. గంజాయితో నిందితులను అరెస్టు చేసిన సీఐ రేవతమ్మ, ఎస్సైలు తారకేశ్వరరావు (నాతవరం), రుషికేశ్వరరావు (కృష్ణదేవిపేట), రాజారావు (నర్సీపట్నం గ్రామీణం)ను డీఎస్పీ అభినందించారు.

జిల్లాలో నూరుశాతం అక్షరాస్యతే లక్ష్యం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: అక్షర ఆంధ్రలో భాగంగా జిల్లాను నూరుశాతం అక్షరాస్యతగా తీర్చిదిద్దాలని కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం అక్షర ఆంధ్ర కార్యక్రమంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతలో 93,056 మంది నిరక్షరాస్యులను గుర్తించామన్నారు. 9,351 మంది వాలంటీర్ల సహకారంతో రోజూ తరగతులు నిర్వహిస్తూ చదవడం, రాయడం, లెక్కలు వంటివి నేర్పిస్తున్నామన్నారు. ఆన్‌లైన్ ద్వారా హాజరు నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు ఈనెల 28న బేస్‌లైన్ పరిజ్ఞానంపై ప్రీ ఫైనల్ అంచనా పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని మండలాల, మున్సిపాలిటీల పరిధిలో గ్రామ, వార్డు సచివాలయాలు, పాఠశాలలు, కమ్యూనిటీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పంచాయతీ కార్యాలయాల్లో ఈ పరీక్ష జరుగుతుందన్నారు. ఫలితాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఎంపీడీవోలు, ఏపీఓలు, ఏపీఎంలు, మున్సిపల్ కమిషనర్లు సమన్వయం చేసుకొని పరీక్షను విజయవంతం చేయాలని జిల్లా వయోజన విద్యాశాఖ సహాయ సంచాలకులు డి.చిన్నికృష్ణను ఆదేశించారు. గృహ నిర్మాణ సంస్థ పీడీ శ్రీనివాస్, జడ్పీ ముఖ్య కార్య నిర్వహణాధికారి నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

(c) eenadu

రెవెన్యూ క్లినిక్‌తో భూ సమస్యల పరిష్కారం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: భూ సమస్యలను రెవెన్యూ క్లినిక్ ద్వారా పరిష్కరించాలని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు (పీజీఆర్ఎస్) భారీగా అర్జీదారులు తరలివచ్చారు. జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యలపై 175 దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్ విజయకృష్ణన్, జేసీ శౌర్యమాన్ పటేల్ వినతులు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను సకాలంలో పరిష్కరించాలన్నారు. డివిజన్, మండల, గ్రామ స్థాయిల్లో నిర్వహించే పీజీఆర్ఎస్‌కు సంబంధిత శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలన్నారు.

★ రెవెన్యూ క్లినిక్‌లో భూ సమస్యలకు సంబంధించిన 256 అర్జీలను స్వీకరించారు. వీటిని తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

★ దేశ రక్షణలో అసువులు బాసిన, విధి నిర్వహణలో గాయపడిన మాజీ సైనికులు, వారి కుటుంబాల సంక్షేమానికి ఉద్దేశించిన సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి ప్రతి ఒక్కరూ ఉదారంగా విరాళాలు అందించాలని కలెక్టర్ విజయకృష్ణన్ కోరారు. కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నర్సీపట్నం, ఎలమంచిలి పురపాలక సంఘాల తరఫున పతాక దినోత్సవానికి రూ. 2.42 లక్షల ఫ్లాగ్ ఫండ్ చెక్కును స్వయం సహాయక సంఘాల సభ్యులకు జేసీ శౌర్యమాన్ పటేల్‌తో కలిసి కలెక్టర్ అందజేశారు. మెప్మా పీడీ సరోజిని, స్వయం సహాయక సంఘాల సభ్యులు వరలక్ష్మి, మాధవి, కుమారి పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్, జేసీ శౌర్యమాన్ పటేల్

బాధితులకు న్యాయం చేయాలి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ఫిర్యాదులను చట్టపరిధిలో పరిష్కరించి బాధితులను తగిన న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో 60 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదుదారులతో ఆయన నేరుగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీటిని ఏడురోజుల్లోగా పరిష్కరించి నివేదికను జిల్లా ఎస్పీ కార్యాలయానికి పంపాలని ఎస్‌హెచ్‌ఓలకు ఆదేశాలు జారీచేశారు.

సేంద్రియంలో 'రాణి'ంపు

మడుల్లో ఆకుకూరలు, కూరగాయల సాగు

రైతేరాజు

పాయకరావుపేట, న్యూస్‌టుడే

సేంద్రియ విధానాలను అనుసరిస్తూ పండించిన పంటలకు మార్కెట్‌లో ఎప్పుడూ డిమాండు ఉంటుంది. ఖాళీ మడుల్లో కూరగాయలు, ఆకుకూరలు పండిస్తూ మహిళలు సేంద్రియ సాగులో రాణిస్తున్నారు. పాయకరావుపేట మండలం నామవరం గ్రామానికి చెందిన దార్ల భవాని ప్రకృతి వ్యవసాయ విభాగంలో పని చేస్తూ స్థానికంగా ఐదుగురు మహిళలకు అవగాహన కల్పించారు. వారితో కలిసి ఇళ్ల వద్ద ఖాళీ స్థలాల్లో సేంద్రియ పద్ధతుల్లో పంటలు పండించేందుకు నడుంబిగించారు. తోటకూర, గోంగూర, చుక్కకూర, పాలకూర, కొత్తిమీర, వంగ, ముల్లంగి, క్యారెట్, బీట్‌రూట్ పండిస్తున్నారు. గోమూత్రం, పేడ, ద్రవ జీవామృతాలను వీరే తయారు చేసి పంటలకు వినియోగిస్తున్నారు. పంట ఉత్పత్తులను ప్రతి సోమవారం పాయకరావుపేటలోని మండల కార్యాలయం ఆవరణలో స్టాల్ ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. క్రిమి సంహారక మందులు వాడని పంటలను అందించాలన్నదే మా లక్ష్యం. మహిళల సహకారంతో సేంద్రియ పద్ధతులు పాటిస్తూ కూరగాయలు పండిస్తున్నామని ఐసర్ల దుర్గాదేవి, దార్ల భవాని చెబుతున్నారు. సాగు విస్తీర్ణం మరింత పెంచాలని భావిస్తున్నారు. తెగుళ్ల నివారణకు నీమాస్త్రం వాడుతున్నాం. మంచి ఫలితాలు వస్తున్నాయని కె.గంగాభవాని, శ్రీదేవి పేర్కొన్నారు.

జీవామృతం తయారీలో మహిళా రైతులు దుర్గాదేవి, భవాని, గంగాభవాని, శ్రీదేవి

స్వల్పంగా పెరిగిన నాసి, రంగు బెల్లం ధరలు

రకం	గత వారం	ఈ వారం
రంగులు	3,955	4,015
మధ్య	3,835	3,815
నాసి	3,420	3,440

అనకాపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి మార్కెట్‌లో గత వారం రోజులుగా నాసి, రంగు బెల్లం ధరలు స్వల్పంగా పెరిగాయి. నాసి రకాలు వంద కేజీలకు రూ.20 ధర పెరగగా, రంగులు రూ.60 పెరిగాయి. మధ్య రకాలు రూ.20 ధరలు తగ్గాయి.

డ్రాగన్ ఫ్రూట్ రైతులకు రాయితీలు

అనకాపల్లి, న్యూస్‌టుడే

ఉద్యాన పంటల సాగును కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. నూతన పంటల సాగుకు ముందుకొచ్చే రైతులకు అండగా నిలుస్తోంది. తక్కువ నీటి వినియోగంతో ఫలసాయం ఇచ్చే డ్రాగన్ ఫ్రూట్ సాగుకు రాయితీలు అందిస్తోంది. ఈ ఏడాది 12.5 ఎకరాల్లో సాగు చేయించాలని ఉద్యాన అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటివరకు నాలుగు ఎకరాల్లో కొత్తగా పంట వేయించారు. ప్రస్తుతం జిల్లాలో గొలుగొండ, కోటవురట్ల, నర్సీపట్నం, పాయకరావుపేట, నక్కపల్లి మండలాల్లో 16 ఎకరాల్లో సాగవుతోంది.

ఎకరాకు రూ.64 వేలు : ఎకరా విస్తీర్ణంలో సాగు చేసేందుకు రూ.4 లక్షల వరకు పెట్టుబడి అవుతుంది. ఇందులో ప్రభుత్వం రూ.64,800 రాయితీగా ఇస్తోంది. ప్రారంభంలోనే పెట్టుబడి ఎక్కువ అవసరం. రెండో ఏడాది నుంచి ఫలసాయం చేతికొస్తుంది. మూడో ఏడాది నుంచి దిగుబడులు బాగుంటాయి. ఎకరాకు ఐదు నుంచి ఆరు టన్నుల వరకు ఫలసాయం వస్తుంది. టన్ను రూ.80 వేల వరకు ధర పలుకుతుంది. మే, జూన్‌లో పూత వచ్చి ఆగస్టు నుంచి అక్టోబరు వరకు కాపు కాస్తుంది.

గొలుగొండ సమీపంలో సాగవుతున్న డ్రాగన్ ఫ్రూట్

దీర్ఘకాలిక పంట... ఒకసారి వేస్తే 15 నుంచి 20 ఏళ్లపాటు దిగుబడి వస్తుందని ఉద్యాన శాఖ జిల్లా అధికారి రాజశేఖర్ చెప్పారు. తక్కువ నీటితో పండించవచ్చు. నీరు నిల్వ ఉండని ఇసుక, ఎర్రమట్టి భూములు సాగుకు అనుకూలం. ఎకరాకు 400 నుంచి 450 మొక్కలు నాటవచ్చు.

సామగ్రిని అందజేస్తున్న డీపీటీఓ ప్రవీణ

డ్రైవింగ్ శిక్షణలో ఆర్టీసీకి గుర్తింపు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనుభవజ్ఞులైన అధికారులు, సిబ్బందితో నిర్వహిస్తున్న డ్రైవింగ్ శిక్షణలో ఆర్టీసీకి మంచి గుర్తింపు వచ్చిందని జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి వి.ప్రవీణ తెలిపారు. అనకాపల్లి ఆర్టీసీ బస్ స్టేషన్‌లో సోమవారం 12వ బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్యారేజీ, ప్రత్యేక బస్సులు, శిక్షణ సామగ్రి అందుబాటులో ఉన్నాయన్నారు. శిక్షణ పొందిన వారందరికీ ఉద్యోగం, ఉపాధి లభిస్తోందన్నారు. శిక్షణలోనే అన్ని సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ విడత శిక్షణకు 16 మందిని ఎంపిక చేశామన్నారు. వారిలో 14 మందికి ఎస్సీ కార్పొరేషన్ ఆర్థిక సాయం ఇస్తోందని, మరో ఇద్దరు సొంత రుసుంలతో శిక్షణకు హాజరవుతున్నారన్నారు. మహిళలు కూడా శిక్షణ పొందుతున్నారన్నారు. డిపో మేనేజర్ హనుమశ్రీ, సహాయ మేనేజర్ గౌరి, శిక్షణ కేంద్రం బాధ్యుడు ఆడారి బాపునాయుడు తదితరులు పాల్గొన్నారు.

భూములు లాక్కుంటే ఉపేక్షించం

కలెక్టరేట్ న్యూస్‌టుడే: రాంబిల్లి మండలం పంచదార్ల గ్రామంలో ఏళ్ల తరబడి సాగులో ఉన్న రైతుల భూములను రెవెన్యూ అధికారులు బలవంతంగా తీసుకోవాలని చూస్తే ఉపేక్షించేది లేదని విస్తృత దళిత సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కౌన్సిల్ కన్వీనర్ బూసి వెంకటరావు పేర్కొన్నారు. కలెక్టరేట్ వద్ద సోమవారం రైతులతో కలిసి ధర్నా చేపట్టారు. రెవెన్యూ సిబ్బంది, అధికారులు భూముల్లోకి ప్రవేశించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

★ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని వైకాపా దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు భాస్కరరావు ఆధ్వర్యంలో దివ్యాంగులతో కలిసి ధర్నా చేపట్టారు. అనంతరం జేసీని కలిసి వినతి పత్రం అందజేశారు.

★ కౌలు రైతులకు కార్డులు మంజూరు చేసి రుణాలు, అన్నదాత సుఖీభవ వర్తింపజేయాలని కౌలు రైతు సంఘం జిల్లా కన్వీనర్ ఎస్.బ్రహ్మాజీ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో కౌలు రైతులకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలన్నారు. అర్హత ఉన్న కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు మంజూరు చేయాలన్నారు. సంఘ ప్రతినిధులు,, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

★ మాడుగుల మండలం పోతనపూడి అగ్రహారంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చుట్టూ ఉన్న 16 టేకు చెట్లను అక్రమంగా నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని పప్పల వెంకట గణేష్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. బాధ్యులను గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

నక్కపల్లి, న్యూస్‌టుడే: రాజయ్యపేటలో జిరాయితీ భూములకు పరిహారం పెంచాలని పలువురు రైతులు ఆర్డీఓ వి.వి.రమణను కలిసి వినతిపత్రం అందించారు. 2016లో ఎకరాకు రూ.16లక్షల చొప్పున చెల్లించారని, గ్రామంలో సేకరణకు తీసుకోవాల్సిన జిరాయితీ భూమి మరికొంత ఉందన్నారు. వీటికి రెట్టింపు పరిహారం ఇప్పించాలన్నారు. మైలపల్లి మహేశ్‌బాబు, అప్పలరాజు, వీర్రాజు, స్వామి, తాతలు తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న రాంబిల్లి మండలం రైతులు, నాయకులు

బంతి మొక్కలతో చీడపీడలకు చెక్

? నీటి సదుపాయం ఉండటంతో రబీలో వరి సాగు చేస్తున్నా. చీడపీడలు ఆశించకుండా చేపట్టాల్సిన చర్యలేంటి. – రామారావు, తాజంగి

✦ పొలం గట్లపై బంతి పూల మొక్కలను పెంచడం ద్వారా వరి పంటను ఆశించే చీడపీడల బాధ తప్పుతుంది. క్రిమికీటకాలు, ఇతర పురుగులు బంతి పూలను ఆశించడం ద్వారా వరిలో నష్ట నివారణ తగ్గుతుంది.

? మొక్కజొన్న పైరును కత్తెర పురుగు ఆశిస్తోంది. నివారణకు ఏం చేయాలి. –గంగాధర్, జి.మాడుగుల

✦ పురుగు ఉద్ధృతి అధికంగా ఉంటే ఎకరాకు 200 లీటర్ల నీటిలో ఎమామెక్టిన్ బెంజోయేట్ 80 గ్రాములు / స్పైనోశాడ్ 60 మి.లీ. కలిపి ఆ ద్రావణాన్ని ఆకులన్నీ తడిచేలా పిచికారీ చేయాలి.

? రెండెకరాల పొలం ఖాళీగా ఉంటోంది. ప్రస్తుతం ఏ పంటలను సాగు చేయవచ్చు.

– ప్రసాద్, పాడేరు

✦ చాలాచోట్ల ఇప్పటికే రబీకి సంబంధించి వరి నారుమళ్లు వేశారు. కొన్నిచోట్ల నాట్లు వేస్తున్నారు. నీటి సదుపాయం ఉంటే ఆవాలు సాగు చేయవచ్చు. వేసవి నేపథ్యంలో కాయగూరల సాగు చేపట్టవచ్చు.

రైతు ప్రశ్న? శాస్త్రవేత్త సలహా

✦ రైతుల ప్రశ్నలు, సందేహాలకు పాడేరు ఏరువాక కేంద్రం విస్తరణ విభాగం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రదీప్‌కుమార్ సమాధానాలు ఇచ్చారు.

– న్యూస్‌టుడే, చింతపల్లి

సాగులో సందేహాలా.. ఫోన్ చేయండి రైతుల ప్రశ్నలు, సందేహాలకు అనకాపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త కేవీ రమణమూర్తి సమాధానాలిస్తారు. మంగళవారం ఉ. 10- సా. 4 గంటల వరకు 98496 36324 నంబరుకు ఫోన్ చేయవచ్చు.

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లాకు పారిశ్రామిక కేంద్రంగా అచ్యుతాపురం అవతరిస్తుందని దీనికి కూటమి పాలన దోహదం చేస్తోందని ఏపీ రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు తెలిపారు. అచ్యుతాపురంలో సోమవారం నియోజకవర్గ తెదేపా నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 28న మంత్రి నారా లోకేశ్ రాంబిల్లి మండలం సీతపాలెం వద్ద బ్లూజెట్ పరిశ్రమ భూమిపూజకు వస్తున్నారని, దీనికి వేలాదిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ పరిశ్రమతో రూ. 2300 కోట్లు పెట్టుబడులు వస్తున్నాయని, రెన్యూ సోలార్ రూ. 5 వేల కోట్లతో ఏర్పాటవుతోందని చెప్పారు. పూడిమడక వద్ద రూ. 1.20 లక్షల కోట్లతో ఏర్పాటు చేసే గ్రీన్

లోకేశ్ పర్యటన 28న

హైడ్రోజన్ హబ్ వల్ల 60 వేల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయడానికి సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారన్నారు. నాయకులు రాజాన రమేష్‌కుమార్, పీలా తులసీరామ్, పెంటకోట విజయ్, గొర్లె శివనారాయణమూర్తి, ఆడారి మంజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రగడ నాగేశ్వరరావు

విద్యుదాఘాతంతో మహిళ మృతి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: దిబ్బపాలెంలోని పొలం వద్ద సోమవారం విద్యుదాఘాతానికి గురై మహిళ మృతిచెందింది. బీశెట్టి మంగతల్లి (52) పొలం పని చేస్తూ మోటారు వేయడానికి స్విచ్ వేయగా విద్యుదాఘాతానికి గురైంది. ఆమెను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందింది. కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ ఎస్సై రవికుమార్ తెలిపారు.

చికిత్స పొందుతూ సైకిల్ మెకానిక్..

తుని, న్యూస్‌టుడే: పెట్రోలు దాడిలో తీవ్రంగా గాయపడిన సైకిల్ మెకానిక్ కె.నానాజీ (45) కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందారు. ఎస్సై విజయబాబు తెలిపిన వివరాల మేరకు.. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం శ్రీరాంపురం గ్రామానికి చెందిన కె.నానాజీ, రామభద్రపురం గ్రామానికి చెందిన బైక్ మెకానిక్ రాజుల మధ్య ఈ నెల 18న వివాదం చోటుచేసుకుంది. రాజు, నానాజీపై పెట్రోలు పోసి నిప్పుపెట్టడంతో 50 శాతానికి పైగా శరీరం కాలిపోయింది. వెంటనే తుని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యానికి కుటుంబ సభ్యులు కాకినాడ జీజీహెచ్‌కు తీసుకువెళ్లారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. నిందితుడు రాజుని అరెస్టుచేసి కోర్టుకు హాజరుపరచగా, న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు తెలిపారు.

చట్టాలపై అవగాహన కీలకం

నక్కపల్లి: మండలంలోని గొడిచెర్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై సోమవారం అవగాహన కల్పించారు. సీఐ జె.మురళీ ఆధ్వర్యంలో ఎస్సై సాహిబా అంజుమ్ విద్యార్థులతో మాట్లాడారు.

పది ఫలితాల్లో గుర్తింపు తెచ్చే బాధ్యత ఉపాధ్యాయులదే!

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: పదో తరగతి ఫలితాల్లో జిల్లాకు రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకొచ్చే బాధ్యత ఉపాధ్యాయులదేనని జిల్లా విద్యాశాఖాధికారి అప్పారావు నాయుడు అన్నారు. పెదపాడు జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో వందరోజుల ప్రత్యేక తరగతులను సోమవారం సాయంత్రం ఆయన తనిఖీ చేశారు. పేదవిద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేసి రాష్ట్రస్థాయిలో మొదటి మూడు స్థానాల్లో ఒకటి జిల్లాకు దక్కేలా అందరూ కష్టపడి పనిచేయాలని కోరారు. జీవితంలో మొదటిసారి ఎదురయ్యే పరీక్షను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని విద్యార్థులకు సూచించారు. మంచి ఆహారం, నిద్రను పాటించాలన్నారు. విద్యా సమన్వయకర్త వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో డీఈఓ అప్పారావునాయుడు

జాతీయ స్థాయి పారా వాలీబాల్ పోటీలకు గణేష్ ఎంపిక

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: మండలంలో పెనుగొల్లు శివారు సోముదేవపల్లికి చెందిన పారా వాలీబాల్ క్రీడాకారుడు అన్నం గణేష్ త్వరలో జరిగే జాతీయ స్థాయి పారా వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 25 నుంచి 28 వరకు ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో 14వ సీనియర్ పారా సిట్టింగ్ వాలీబాల్ జాతీయ స్థాయి టోర్నమెంట్ జరగనుంది. ఈ పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టులో అనకాపల్లి జిల్లా తరపున గణేష్ ఎంపియ్యారు. ఈ సందర్భంగా గణేష్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

ఎలమంచిలి, న్యూస్‌టుడే: కర్నూలులో న్యాయవాదిపై అక్కడి సీఐ దాడికి పాల్పడటం దారుణమని న్యాయవాదుల అసోసియేషన్ అధ్యక్షులు తల్లా సత్యనారాయణ అన్నారు. సీఐ దాడికి నిరసనగా సోమవారం ఎలమంచిలిలో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. సీఐపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎలమంచిలిలో మానవహారంగా ఏర్పడి ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎల్‌వి.రామకృష్ణ, ఎస్.శ్రీనివాసపట్నాయక్, కూనిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎలమంచిలిలో ధర్నా చేస్తున్న న్యాయవాదులు

డీఎస్ఎన్ఎల్‌యూలో 'మధ్యవర్తిత్వం'పై పోటీలు

సబ్బవరం: దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం (డీఎస్ఎన్ఎల్‌యూ)లో విస్-ప్రీ మూట్ 2వ ఎడిషన్ జరిగింది. విస్ మూట్ అంతర్జాతీయ చట్టం. మధ్యవర్తిత్వంపై దృష్టి సారించే న్యాయవిద్యార్థుల కోసం ప్రధాన వార్షిక పోటీ ఆస్ట్రియాలోని వియన్నాలో నిర్వహిస్తారు. సన్నాహక పోటీల్లో భాగంగా మాదిరి కోర్టు (విస్-ప్రీ మూట్)ను డీఎస్ఎన్ఎల్‌యూలో చేపట్టారు. దేశంలోని ప్రముఖ లా యూనివర్సిటీల నుంచి 20జట్లు పాల్గొన్నాయి. ముగింపు కార్యక్రమానికి ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. మధ్యవర్తిత్వం సబ్జెక్టుతో డీఎస్ఎన్ఎల్‌యూ ఈ పోటీ నిర్వహించడం సముచిత నిర్ణయమన్నారు. మాదిరి కోర్టులో విజేతలకు జ్ఞాపికలు, ధ్రువపత్రాలు అందించారు. ఉపకులపతి సూర్యప్రకాశరావు ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ డాక్టర్ విశ్వచంద్రనాథ్ మాదాసు పాల్గొన్నారు.

విజేతలకు జ్ఞాపికలు అందిస్తున్న జస్టిస్ హరినాథ్

పట్టని హెచ్చరికలు.. ఆగని ప్రమాదాలు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: అనకాపల్లి-పాయకరావుపేట జాతీయ రహదారిపై ఎక్కడపడితే అక్కడ లారీలను రోడ్డుపై నిలిపివేస్తున్నారు. వీటివల్లే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పోలీసులు ఓ వైపు హెచ్చరిస్తున్నా పట్టించుకోవడంలేదు. ప్రమాదకర ప్రాంతాల్లో లారీలు నిలపకుండా ప్రతి పది కిలోమీటర్లకు ఒక పోలీస్ హైవే పెట్రోల్ వాహనాన్ని ఏర్పాటు చేసినా వారు స్పందించడంలేదు. జాతీయ రహదారిపై ఆగిఉన్న వాహనాలను ఢీకొడుతున్న ప్రమాదాలు జరుగుతున్నా కళ్లు తెరవడంలేదు. లారీలు నిలిపేందుకు జాతీయ రహదారిపై ట్రక్‌లేబేలు ఏర్పాటు చేసినా డ్రైవర్లు వారికి నచ్చిన చోట వాహనాలను పార్క్ చేస్తున్నారు. ప్రమాదాల నివారణకు పోలీసులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

నర్సింగబిల్లి వద్ద రోడ్డుపై నిలిపివేసిన లారీలు

జాతీయ స్థాయి వీల్‌ఛైర్ క్రికెట్ పోటీలు ప్రారంభం

సబ్బవరం, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి వీల్‌ఛైర్ క్రికెట్ పోటీలు సోమవారం గుల్లేపల్లిలో ప్రారంభమయ్యాయి. ఏపీ దివ్యాంగుల క్రికెట్ కౌన్సిల్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ చేపట్టిన ఈ పోటీల ప్రారంభ కార్యక్రమానికి పెందుర్తి తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. డాక్టర్ బొడ్డేపల్లి రఘు ఈ పోటీలను ప్రారంభించారు. తొలి మ్యాచ్‌లో టాస్ గెలిచిన తెలంగాణ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 116 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఆంధ్ర జట్టు 16.2 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి విజయం సాధించింది. ఏపీ క్రీడాకారుడు అప్పలరాజు మ్యాన్ ఆఫ్ ద ప్లేయర్‌గా ఎంపికయ్యాడు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న గండి బాబ్జీ

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	120	110
లైవ్	147	130
డ్రెస్డ్	213	230
స్కిన్‌లెస్	243	240

సాంకేతిక రంగంలో మార్పులపై అవగాహనే కీలకం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులపై అవగాహన పెంపొందించుకోవాలని డైట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైకుంఠరావు తెలిపారు. కళాశాలలో రెండురోజుల పాటు ఏసీ పినాకా 2026 అంతర్జాతీయ సదస్సు సోమవారం ప్రారంభమైంది. బిలాయ్ ఐఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ విశ్వేస్ జటాల వర్చువల్ విధానంలో విద్యార్థులతో మాట్లాడారు. హై కంప్యూటింగ్, ఏఐను విద్యార్థులకు వివరించారు.

ఆధారాలులేని పట్టాదారు పాసుపుస్తకాల రద్దు

నక్కపల్లి, న్యూస్‌టుడే: వేంపాడు రెవెన్యూ పరిధిలో ఓ రైతుకు చెందిన భూమిని ఎలాంటి ఆధారాలు లేకుండా రిజిస్ట్రేషన్‌ను చేయించుకుని తెచ్చుకున్న పట్టాదారు పాసుపుస్తకాలను ఆర్డీఓ వీవీ రమణ రద్దు చేశారు. ఈ భూమిని వివాదంలో పెట్టాలని తహసీల్దారుకు ఆదేశించారు. ఎవరైనా భూమి తమదని దరఖాస్తు చేసుకుంటే సమగ్ర విచారణ చేయాలన్నారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గూండీ, చెన్నై - 600032.
Website: http://www.shriramfinance.in./auction
ఆఫీస్ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, డి.నెం.14-1-1/2బి, 2వ అంతస్తు, మోర్ ఎదురుగా, మహారాణిపేట, విశాఖపట్నం-530002 మరియు బ్రాంచ్ ఆఫీస్ ద్వారకా నగర్

అనుబంధం - IV-A (రూల్ 8(6) r/w 9(1) యొక్క నిబంధనను చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) r/w 9(1) నందలి నిబంధనతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు తెలియజేయునది ఏమనగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టబడిన / ఛార్జి చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ "(గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది) యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనపర్చుకోబడినవి మరియు పట్టికలో ఇవ్వబడిన విధంగా సదరు రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు తేది.31-03-2026న ఉ॥ 11.00 గం. నుండి మ.1.00 గం. మధ్య ఇ-వేలంలో "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడును. రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల వివరాలు, బకాయి సొమ్ము, స్థిరాస్తి సంక్షిప్త వివరం మరియు తెలిసిన ఎన్‌కంబరెన్స్‌లు, స్వాధీనత రకం, రిజర్వు ధర మరియు ధరావతు మరియు పెంపుదల దిగువనీయబడినవి :

ఋణగ్రస్తులు/సహ ఋణగ్రస్తులు / గ్యారంటీదారులు / మార్టిగేజిదారుల పేరు	తేది & మొత్తం 13(2) డిమాండ్ నోటీసు	డిమాండ్ నోటీసు తేది	ఆస్తి వివరాలు (చోడవరం ఎస్ఆర్ఓ, డాక్యుమెంట్ నెం.896/2018 ప్రకారం రొంగలి పరమేశ్వరరావు & రొంగల భూలక్ష్మణరావు గార్లకు చెందిన ఆస్తి)	ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు	వేలం జరిగే తేది & సమయం	సంప్రదించబడాల్సిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1.రొంగలి పరమేశ్వరరావు, తండ్రి : అప్పల స్వామి నాయుడు, డి.నెం.6, మెయిన్ రోడ్డు, రావికమతం, విశాఖపట్నం -531032 (ఋణగ్రహీత). 2. రొంగల భూలక్ష్మణరావు, తండ్రి : అప్పల స్వామి నాయుడు, డి.నెం.6, మెయిన్ రోడ్డు, రావికమతం, విశాఖపట్నం -531032 (హామీదారు). 3. ఆర్.వి. వెంకట ప్రసాద రావు, తండ్రి: అప్పల స్వామి నాయుడు, డి.నెం.6, మెయిన్ రోడ్డు, రావికమతం, విశాఖపట్నం -531032 (హామీదారు)	తేది.14.09.2022 నాటికి చెల్లించాల్సిన మొత్తం రూ.81,98,889/- తో పాటు తేది.15.09.2022 నుండి రుణ ఒప్పందం నెం. VIZA2TF1802260002 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడిన తదుపరి వడ్డీ ప్లస్ చార్జీలు	14-09-2022 ఏవైనా ఎన్‌కంబరెన్స్‌లు : తెలీదు ముందస్తు అమ్మకం ప్రకటన తేది: 26-12-2024	విశాఖపట్నం జిల్లా, చోడవరం సబ్ డిస్ట్రిక్ట్, రావికమతం మండలం, రావికమతం గ్రామ పంచాయితీ మరియు గ్రామ ఖాతాలో, పాస్ బుక్ నెం.225699 ప్రకారం, పట్టా నెం.99, ఎస్.నెం.106/5 లోని ఎ.0.40 సెంట్లు లేదా 0.160 హెక్టార్లు లేదా 1936 చ॥గ॥లు లేదా 1618.74 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: ఉగ్గిన నాయుడు గారి మెట్ట భూమి, పడమర: రోడ్డు, ఉత్తరం: ముక్కా పాపారావు మొ॥ వారి మెట్ట భూమి, దక్షిణం: కురచ లక్ష్మి గారి మెట్ట భూమి. రిజర్వు ధర మొత్తం : రూ.52,27,200/- ఇఎండి మొత్తం : రూ.5,22,720/- బిడ్ పెంపుదల : రూ.25,000/- మరియు అలాంటి గుణిజాల్లో గల పెంపుదల. ఇఎండి సమర్పించుటకు చివరి తేది : 30-03-2026, సమయం : ఉ॥ 10.00 గం॥ల నుంచి సా॥ 5.00 గం॥ల వరకు	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట డిడి	31 మార్చి, 2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుంచి మ॥ 1.00 గం॥ వరకు	మొహ్మద్ పరవరీష్, 9000404168. వై.తాతాజీ 7780627930. కస్టమర్ కేర్ : 022 -40081572 ఆస్తి తనిఖీ చేయు తేది : 28-03-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

ఇ-వేలం తేది అనగా ఇ-వేలం ప్రక్రియ ప్రారంభమైనప్పుడు లేదా ముందు తేది.31-03-2026లోగా పైన తెలిపిన మొత్తముతోపాటు చెల్లింపు తేదీనాటికి వడ్డీ మరియు అనుబంధ ఖర్చులను చెల్లించవల్సిందిగా లేని యెడల సదరు ఆస్తి వేలం వేయబడునని / విక్రయించబడునని తెలియజేస్తున్నాము. ఆసక్తి గల బిడ్డర్‌లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం.9833922941, Mr. GAURAV NAMBOODIRI <gaurav.n@samil.in> మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, మొహ్మద్ పరవీష్, మొబైల్ నెం.9000404168, వై. తాతాజీ, మొబైల్ నెం.778062793 నందు సంప్రదించగలరు. బకాయి శేషం ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ "శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్" యొక్క వెబ్‌సైట్ (https:// eauctions.Samil.in/home) పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింకు https://www.shriramfinance.in/auction ను చూడండి.
గమనిక : "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పునకనుసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.
ప్రదేశం : విశాఖపట్నం, తేది : 21-02-2026 అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఎక్కడ ఉన్నా ఏసంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. 50లక్షలులోపు, అయోధ్య కోఆపరేటివ్ బ్యాంక్. ✆ 93969 99669.

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ 'మం' గోవిందాపురం రోడ్డు హైవేకి 1/2km తారురోడ్డు ఫేసింగ్ 8 & 3.1/2 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకుకలదు. ✆ 9440255187.

PLOT FOR SALE

KOTHAVALASA

కొత్తవలస-రాయపూర్ హైవేకి1KMలో 516E పెందుర్తి-అరకు రానున్న హైవేకి 2KMలో VMRDA PLOTS గజం: 12వేలు. 7416862947, 9182857713

TO LET

WANTED

GENERAL

RK బీచ్‌రోడ్డుకు దగ్గరగా 2BHK (or) 3BHK Full Furnished House required 3Months ఇల్లు అద్దెకు కావలెను. ✆9848299619.

JOBS

FIRST TIME IN VIZAG
GOLDEN OPPORTUNITY
India's leadings MNC Company inviting
All Gazetted Officers, BANKERS, NRI's, STEEL PLANT VRS & State | Central RETIRED Employees
FIXED SALARY + INCOME Upto 12 LAKHS
PENSION FACILITY
Family Medical Benefit
Please Contact for Details
92484 31540
ROOPA HR Manager
D.No. 48-14-92,
Near Ramatalkies Road
Vizag-530013

WANTED
MARKETING EXECUTIVES
Interview Timings: 10 AM to 6 PM
THURSDAY 26-02-2026
HARI HARA ENGINEERING
UPVC & ALUMINIUM DOORS & WINDOWS
Autonagar, Visakhapatnam
9885842255, 8977712462

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే మొదటినెల 5వేలు కమీషన్. వర్కర్స్ జీ:15K, ప్రీవసతి,ఫుడ్. 8121541212

ఉద్యోగ అవకాశం (పదవీ విరమణ చేయువారికి) ప్రముఖ అగ్రగామి సంస్థలో ఈక్రింది అర్హత కలిగిన వారికి వైజాగ్ మా బ్రాంచీలయందు ఉద్యోగావకాశం కల్పించబడును. అర్హత: 1. ప్రభుత్వ & ప్రైవేట్ సంస్థల్లో పదవీ విరమణ చేయువారు (స్త్రీ/పు) 2. వర్క్‌ఫ్రం హోం, పార్ట్‌టైమ్ జాబ్ చేయు ఆసక్తి కలవారు షిఫ్ట్ డ్యూటీస్ వారికి కూడా అవకాశం. నెలకు ప్యాకేజ్ : 70 వేల రూ॥ నుండి లక్షా యాభై వేల వరకు. గత అనుభవాన్ని, అర్హతను పరిగణనలోనికి తీసుకొని తగు ఉద్యోగం, ప్యాకేజ్ ఇంటర్వ్యూ సమయంలో నిర్ణయించబడును. వెంటనే నియామకం కల్పించబడును. ఇంటర్వ్యూ: ఫిబ్రవరి 24, 25. ✆ 9290060887, 9177296835.

ఫ్రీ ల్యాబ్ టెక్నీషియన్ కోచింగ్‌తో జాబ్, ఏజ్18-35, ఇంటర్‌సైన్స్‌తో, 900 గం॥ మెడికల్ కోచింగ్ వైజాగ్‌లో స్టైపండ్, Govt. ఫ్రీ సర్టిఫికెట్ 8074699673

SECURITY GUARDS

సెక్యూరిటీగార్డ్స్ :- మధురవాడ ఏరియాలో చేయుటకు గార్డ్స్ కావలెను. 8 గం॥ డ్యూటీ, వ: 25-45, 10th, మంచి జీతం, ✆ 9440387815, 0891-2721672

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

తెరపై ఈనాడు

అనకాపల్లి పట్టణం: రాజా: **హాయ్ బల్వంత్,** రామచంద్ర: **నిలవే,** వెంకటేశ్వర: **స్కయ్,** ఉదయం, మొదటి ఆట, **చథా పథ్ర** మేట్నీ, రెండోఆట, సత్యనారాయణ స్క్రీన్1: **అనగనగా ఒకరాజు,** స్క్రీన్2: **ఆల్ఫా,** పర్తిసాయి: **మన శంకర వరప్రసాద్‌గారు,** షిర్డిసాయి: **విత్‌లవ్,** **అచ్యుతాపురం:** శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1: **కపుల్ ఫ్రెండ్లీ,** స్క్రీన్-2: **ఫంకీ.**

నేడు, రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఈనెల 24న హరిపాలెం, తిమ్మరాజుపేట, పెదపాడు, ఖాజీపాలెం, జగ్గన్నపేటలకు 25న ఎం.జగన్నాథపురం, మల్లవరం, నరేంద్రపురం, ఉప్పవరం, యర్రవరం గ్రామాలకు విద్యుత్తు సరఫరా ఉండదని ఈఈ. రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

ప్రతి కుటుంబం లక్షాధికారి కావాలన్నదే ధ్యేయం

చెక్కు అందజేస్తున్న రామకృష్ణ

కశింకోట, న్యూస్‌టుడే: ప్రతి కుటుంబాన్ని లక్షాధికారులను చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పనిచేస్తున్నారని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీమరశెట్టి రామకృష్ణ అన్నారు. కశింకోట జనసేన కార్యాలయంలో సోమవారం డీఆర్‌డీఏ వెలుగు ఏపీఎం పార్వతీబాయి ఆధ్వర్యంలో మహిళా సమాఖ్య సభ్యులకు వివిధ వ్యాపారాల అభివృద్ధికి రూ.35.10 లక్షల చెక్కును అందజేశారు. నాయకులు బుదిరెడ్డి మోహన్, దాడి నాగరాజు, మజ్జి సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

అ వీ ఇ వీ

ఓటరు జాబితాలు సిద్ధం చేయండి

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ఓటరు జాబితాలను సకాలంలో సిద్ధం చేయాలని ఇన్‌ఛార్జి డిప్యూటీ ఎంపీడీఓ వై.సత్యనారాయణ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులకు ఓటరు జాబితాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబితాల్లో చేర్పులు, మార్పులు, ఇంటినంబరు ఆధారంగా కుటుంబ సభ్యుల ఓట్లన్నీ ఒకే వార్డులో ఉండేలా చూడాలన్నారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. పి.ఎల్.పురం కార్యదర్శి శివరాం, కుమారస్వామి, వరహాలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనారోగ్య సమస్యలు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలతో అనారోగ్యం ఏర్పడుతుందని ఎలమంచిలి ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు సుహాసిని తెలిపారు. పూడిమడకలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సోమవారం అవగాహన ర్యాలీ, సమావేశం జరిగింది. బాలికల ఆరోగ్యం, విద్య, మానసిక సమస్యలు ఎదురవుతాయన్నారు. వీటిని అడ్డుకోవడానికి గ్రామస్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యావంతులు ఐసీడీఎస్‌కు సహకరించాలన్నారు. అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, గర్భిణులు పాల్గొన్నారు.

ఉపాధి పనులకు శ్రీకారం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: మల్లవరంలో ఉపాధి పనులను సర్పంచి పిన్నంరాజు వాసు సోమవారం ప్రారంభించారు. కూలీలకు సకాలంలో వేతనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సర్పంచి కోరారు. నాయకులు చందక శివ, చందక బాబ్జీ, వీఆర్‌ఓ రాజు పాల్గొన్నారు.

పాఠశాలకు క్రీడా కిట్ అందజేత

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉద్దండపురం ఉన్నత పాఠశాలకు బిగ్ హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం క్రీడా కిట్‌ను ఎంఈఓ-2 ఆర్.నాగన్నదొరకు దీన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో నిరుపేద విద్యార్థులకు సంస్థ ద్వారా చదువు సామగ్రితో పాటు, కాస్మెటిక్స్, దుస్తులు తదితర వాటిని అందిస్తున్నారన్నారు. పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అచ్యుతాపురంలో తెదేపా నాయకుడు ధర్మిరెడ్డి సన్యాసినాయుడు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం సీఐ చంద్రశేఖరరావు ప్రారంభించారు. మొదటిరోజు మజ్జిగను అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డ్రీమ్స్ నాయుడు, ధర్మిరెడ్డి నాయుడుబాబు, ఎంపీటీసీ సభ్యుడు లాలం శ్రీను పాల్గొన్నారు.

నూకాలమ్మకు పట్టువస్త్రాలు సమర్పిస్తాం

అనకాపల్లి, న్యూస్‌టుడే: నూకాలమ్మకు పద్మశాలి సంఘం తరఫున ఏటా జాతర సందర్భంగా పట్టువస్త్రాలు సమర్పించనున్నట్లు జాతీయ ఖాదీ బోర్డు పూర్వపు సభ్యులు పొన్నగంటి అప్పారావు దేవస్థానం ఛైర్మన్ పీలా నాగశ్రీను, ఈవో వై.శ్రీధర్‌లకు సోమవారం వినతిపత్రం అందజేశారు. నూకాలమ్మ పండగను ప్రభుత్వం రాష్ట్ర జాతరగా గుర్తించిందని, అమ్మవారికి అందరం కలిసి పట్టువస్త్రాలు ఏటా సమర్పించాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. జిల్లా అధ్యక్షులు తిప్పాన అప్పారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ దొడ్డి ఈశ్వరరావు, పట్టణ అధ్యక్షులు గెడ్డం దివ్యతేజ పాల్గొన్నారు.

ఆకుకూరలతో లాభాలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: ఆకుకూరల సాగుతో తక్కువ సమయంలో అధిక లాభాలు పొందవచ్చని శాస్త్రవేత్త రాజ్‌కుమార్ తెలిపారు. ఆవకండంలో సోమవారం ఉద్యాన రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో డిమాండ్‌కు అనుగుణంగా పంటలు సాగు చేసుకోవాలని తెలిపారు. అనకాపల్లి వ్యవసాయదారుల సంఘం ఉపాధ్యక్షులు విల్లూరి పైడారావు అధ్యక్షత వహించారు. నాయకులు పొలిమేర గొల్లబాబు, కర్రి గణేష్, కొణతాల ఉమామహేశ్వరరావు, బుద్ధ లక్ష్మణరావు పాల్గొన్నారు.

సకాలంలో సరకులు అందించాలి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర పౌరసరఫరాల బోర్డు డైరెక్టర్ మాల కొండయ్య రేషన్ పంపిణీపై ఆరా తీశారు. సోమవారం కలెక్టరేట్‌కు వచ్చిన ఆయన డీఎస్ఓ మూర్తిని కలిశారు. గత నెలలో మిగిలి సరకుల వివరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా లబ్ధిదారులకు సకాలంలో సరకులు అందించాలన్నారు. భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరరావు, నాయకులు గంగుపాం నాగేశ్వరరావు, తమరాన దాలినాయుడు పాల్గొన్నారు.

పది పరీక్షల్లో నూతన పర్యవేక్షణ విధానం

అచ్యుతాపురం, నెహ్రూచౌక్, కశింకోట, (అనకాపల్లి), న్యూస్‌టుడే

పది పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని ఒక వైపు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్న విద్యాశాఖ పర్యవేక్షణను కట్టుదిట్టం చేసేందుకు చర్యలు తీసుకుంది. పరీక్షల్లో అవకతవకలు జరగకుండా రాష్ట్రస్థాయిలో ఇన్విజిలేటర్ల నియామకం చేపట్టింది. ఇన్విజిలేషన్, డీఓ, చీఫ్ సూపరింటెండెంట్లు, సిట్టింగ్ స్క్వాడ్‌ల నియామయానికి నూతన విధానం తీసుకొచ్చింది. దీనికి జిల్లాకు ఎంత మంది అవసరమనే విషయాన్ని సేకరించింది. గతంలో మాదిరిగా అందరూ ప్రభుత్వం నుంచే కాకుండా ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి 30 శాతం మంది సిబ్బందిని దీనికి వినియోగిస్తున్నారు. దివ్యాంగులు, మహిళలు, దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బంది పడే వారితోపాటు అనారోగ్యంతో ఉన్నవారు, ఉద్యోగ విరమణకు దగ్గర్లో ఉన్నవారు స్వచ్ఛందంగా వస్తే తప్ప వారిని నియమించరాదని ఆదేశాలు జారీ చేశారు. ఇన్విజిలేషన్‌కు చేయడానికి ముందుకొచ్చేవారి వివరాలను మాత్రమే ఇవ్వాలని సూచించారు. జిల్లాస్థాయి నుంచి జాబితా వెళ్లిన తరవాత ఇన్విజిలేటర్లుగా నియమిస్తారు. రాష్ట్రస్థాయి నుంచి జాబితా విడుదల అయితే దీనిలో మార్పులు చేయడానికి అవకాశముండదు. సబ్జెక్టు టీచర్లను ఆ పరీక్షకు ఇన్విజిలేటర్లుగా నియమించకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తెలుగు, హిందీ, ఆంగ్ల పరీక్షలు జరిగే రోజుల్లో గణితం, సోషల్, సైన్స్ సబ్జెక్టులకు చెందిన ఉపాధ్యాయులను, గణితం, సోషల్, సైన్స్ సబ్జెక్టులకు సంబంధించిన పరీక్షలకు తెలుగు, హిందీ, ఆంగ్ల ఉపాధ్యాయులను నియమిస్తారు. జిల్లా సమాచారాన్ని ఇప్పటికే ఉన్నతాధికారులకు పంపించినట్లు డీఈఓ అప్పారావు నాయుడు తెలిపారు. దీని వల్ల ఎటువంటి అవకతవకలకు ఆస్కారం ఉండదన్నారు.

పరీక్షా కేంద్రాలు- 102 | విద్యార్థులు-20577 | ఇన్విజిలేటర్లు-1325 | డీఓలు-102 | చీఫ్ సూపరింటెండెంట్లు-102 | సిట్టింగ్ స్క్వాడ్స్-21 | ఫ్లైయింగ్ స్క్వాడ్స్-05

ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

నక్కపల్లిలో నెంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు

పాయకరావుపేట, ఎస్.రాయవరం, నక్కపల్లి, ఎలమంచిలి, అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. పాయకరావుపేటలో పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులు, తల్లిదండ్రుల రాకతో సందడిపోయింది. అడ్డురోడ్డులో పరీక్ష కేంద్రం వద్ద బందోబస్తును సీఐ రామకృష్ణ, ఎస్సై విభీషణరావు పర్యవేక్షించారు. నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులను తనిఖీ చేసిన అనంతరం కేంద్రాల్లోకి పంపించారు. ఎలమంచిలిలో అరగంట ముందుగానే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. కొక్కిరాపల్లి గురుకుల పాఠశాల కేంద్రంలో 488 మందికి గాను 477 మంది హాజరయ్యారు. అచ్యుతాపురం కేంద్రానికి విద్యార్థులు నిర్దేశించిన సమయానికే పరీక్షకు హాజరయ్యారు. విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు రాకతో కేంద్రాల వద్ద కోలాహలం నెలకొంది.

అచ్యుతాపురం కేంద్రం వద్ద కోలాహలం

కొండగెడ్డకు మోక్షమెప్పుడో?

కొండగెడ్డలు నిర్లక్ష్యపు నీడలో మగ్గుతున్నాయి. మండలంలోని నామవరం, సీతారాంపురం గ్రామాల మధ్య నుంచి గెడ్డలు ప్రవహిస్తున్నాయి. ఖరీఫ్ సీజన్‌లో రైతులు ఈ నీటినే పంటలకు వినియోగిస్తుంటారు. ప్రస్తుతం గెడ్డల్లో పెద్దఎత్తున పూడిక పేరుకుపోయింది. పిచ్చి మొక్కలు నిలయంగా మారాయి. దీనికితోడు చెత్తాచెదారం వేస్తుండటంతో రూపురేఖలు మారిపోయాయి. వర్షాకాలంలో గెడ్డల్లో ఉద్ధృతంగా వచ్చే నీటి దాటికి కోతకు గురవుతున్నాయి. దీంతోపాటు పూడిక కారణంగా నీరు నిల్వ ఉండటం లేదు. దీంతో రైతులకు ఇబ్బందులు వస్తున్నాయి. అధికారులు స్పందించి కొండగెడ్డల ఆధునికీకరణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

– పాయకరావుపేట, న్యూస్‌టుడే

నామవరంలో కొండగెడ్డ

రూ.లక్షలు నీళ్లపాలు.. ఏడాదికే బీటలు

మునగపాక మండల ప్రజాపరిషత్తు కార్యాలయ భవనాలను మరమ్మతులు పేరిట రూ. 30 లక్షలతో మెరుగులు దిద్దిన ఏడాదికే మళ్లీ బీటలు వారింది. ఈ కార్యాలయం పిల్లర్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. సన్‌షేడ్లు విరిగిపోయాయి. శిథిలభవనంపైనే మరో అదనపు భవనం నిర్మించి సమావేశ మందిరాన్ని వివిధ శాఖ అధికారుల కార్యాలయాలుగా వినియోగిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో దెబ్బతిన్న పిల్లర్లు, సన్‌షేడ్ల మరమ్మతులు చేపట్టారు. తిరిగి పిల్లర్లు యథావిధిగా బీటలు వారాయి. స్లాబ్, సన్‌షేడ్ల పెచ్చులు ఊడి పడుతున్నాయి. రోజూ ఏదో సమయంలో కార్యాలయంలో ఈ పరిస్థితి ఎదురవుతోంది. బితుకుబితుకుమంటూ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు.

– న్యూస్‌టుడే, మునగపాక

పైకప్పు నుంచి ఊడిపడుతున్న పెచ్చులు

రహదారి అధ్వానం

ఎలమంచిలి-గాజువాక రహదారి అధ్వానంగా మారింది. వెంకటాపురం కూడలి నుంచి కొత్తూరు వరకు సుమారు అయిదు కిలోమీటర్ల మేర గోతులు పడటంతో రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు. ధారభోగాపురం కూడలి వద్ద మోకాలు లోతున భారీ గోతులతో వాహనచోదకులు పడరాని పాట్లు పడుతున్నారు. కనీసం గుంతలు కూడా పూడ్చలేదని విమర్శిస్తున్నారు. ఈ విషయాన్ని జేఈ సత్యవాణి వద్ద ప్రస్తావించగా ఈ రహదారికి రూ. 2 కోట్లు మంజూరయ్యాయని, టెండర్లు పిలిచామన్నారు. త్వరలో రహదారి అభివృద్ధి చేస్తామని ఆమె చెప్పారు.

– న్యూస్‌టుడే, రాంబిల్లి

భోగాపురం వద్ద గోతులు

వెల్లూరు ధర్మసాగరం చెరువులో యంత్రాలతో పూడిక తీత

రూ.28 లక్షలతో చెరువు అభివృద్ధి

రాంబిల్లి, న్యూస్‌టుడే: సుమారు 550 ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించే వెల్లూరు ధర్మసాగరం చెరువును సీఎస్‌ఆర్ నిధులు రూ. 28 లక్షలతో అభివృద్ధి చేస్తున్నారు. ఏపియన్ రంగుల పరిశ్రమ సీఎస్‌ఆర్ పథకంలో ఈ చెరువు పనులు చేపట్టింది. ఈ చెరువు గర్భం విస్తీర్ణం మొత్తం 25.67 ఎకరాల్లో ఉండగా ఆక్రమణలతో ఎనిమిది ఎకరాలకు చెరువు కుదించుకుపోయింది. ఆక్రమణలు తొలగించకుండా చెరువు పనులు చేస్తుండటంతో సాగునీటి నిల్వలకు పెద్దగా ఉపయోగం ఉండదని రైతులు వాపోతున్నారు. ఈ విషయమై ఏఈ కె.శివాజీ వద్ద ప్రస్తావించగా మార్చి సమీపిస్తున్న తరుణంలో పనులు చేపట్టాల్సి వచ్చిందన్నారు.

అంగన్‌వాడీ సిబ్బంది సమస్యల పరిష్కారానికి పోరుబాట

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అంగన్‌వాడీ సిబ్బంది న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి పోరుబాట పట్టాల్సి వచ్చిందని ఈ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నాగశేషు అన్నారు. అనకాపల్లిలో సోమవారం జరిగిన అంగన్‌వాడీ సిబ్బంది సమావేశంలో ఆమె మాట్లాడారు. 2019 నుంచి అంగన్‌వాడీ సిబ్బందికి ఎటువంటి వేతనాలు పెంపు జరగలేదన్నారు. అధికారులు పట్టించుకోక పోవడంతో ఇక ఉద్యమ బాట పట్టాల్సి వచ్చిందన్నారు. 25, 26 తేదీల్లో రిలే నిరాహార దీక్షలు, మార్చి 2న చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది అంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రాజెక్టు కార్యదర్శి ఎన్.వరలక్ష్మి, అధ్యక్షులు కృష్ణ వేణి, కాసులమ్మ, తనూజ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

★ అంగన్‌వాడీ కార్యకర్తల కనీస వేతనం రూ. 26 వేలు చేయాలని, మే నెలలో అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించాలని కోరుతూ కొత్తూరులో ఉన్న ఐసీడీఎస్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం సీడీపీఓకు వినతిపత్రం అందజేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ మారిశెట్టి వెంకట అప్పారావు కోరారు. తిమ్మరాజుపేటలో 'మన బడిని కాపాడుకుందాం రండి' అని గ్రామస్థులతో కలిసి సోమవారం ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ బడులు మూసివేస్తే పేదలు, అణగారిన వర్గాలకు చెందిన వారు విద్యకు దూరమవుతారన్నారు. సర్పంచి శరగడం భాగ్యలక్ష్మి, శివబాపునాయుడు, ఎస్ఎంసీ కమిటీ ఛైర్మన్ అలేటి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యమని తెదేపా, జనసేన మండల పార్టీ అధ్యక్షులు యిత్తంశెట్టి సన్యాసినాయుడు, అన్నం బాబ్జీ పేర్కొన్నారు. ములకలాపల్లిలో పల్లె పండుగ 2.0లో రూ. 6 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రజలు కృషి చేయాలన్నారు.

కోటవురట్ల, న్యూస్‌టుడే: బాపిరాజు కొత్తపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచి పెట్ల లింగన్ననాయుడు ప్రారంభించారు. సుమారు రూ. 52 లక్షల విలువ చేసే 10 సీసీ రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. పంచాయతీ వార్డు సభ్యులు, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాక చెరువు కాలువ ప్రాంతంలో రూ.13 లక్షలతో సిమెంట్ రోడ్డు పనులకు మండల జనసేన అధ్యక్షుడు టెక్కలి పరుశురామ్ సోమవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు దాడి ముసిలినాయుడు, బొడ్డేడ అప్పలనాయుడు, మొల్లేటి సత్యనారాయణ, కాండ్రేగుల సంధ్య, ఆడారి శ్రీకాంత్, గణేష్, చంద్రరావు పాల్గొన్నారు.

సర్వే నిలిపివేయండి

మునగపాక, నక్కపల్లి, ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: సమాచారం ఇవ్వకుండా చేస్తున్న సర్వే పనులను అడ్డుకోవాలని కోరుతూ పాటిపల్లి, మంగళవరపుపేట గ్రామాల రైతులు సోమవారం తహసీల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. తమ భూముల్లో పంటలు వేశామని వాటిలో ఇష్టానుసారంగా తిరుగుతూ పంటలను తొక్కేస్తు సర్వే చేస్తున్నారని రైతులు రాపేటి రామకృష్ణ, ఆడారి అప్పారావు, భాస్కరరావు, సరిసా అప్పల శివన్నారాయణ, యల్లపు సూరి అప్పారావు తదితరులు విన్నవించారు.

★ నక్కపల్లి సాయినగర్ కాలనీలో దీర్ఘకాలంగా స్థానికులు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులు తీర్చాలని మహిళలు . భాజపా జిల్లా నాయకుడు కోసూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి పీవీపీ రాజశేఖర్‌కు వినతిపత్రం అందించారు. జాతీయ రహదారి దాటి వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తుందన్నారు. తక్షణం నీటి సరఫరా పునరుద్ధరించాలని కోరారు. అడ్డురోడ్డు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో అయిదు ఫిర్యాదులు వచ్చినట్లు ఉప తహసీల్దార్ నానాజీ తెలిపారు. ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వాకపాడు పంచాయతీ పరిధిలో గృహనిర్మాణ పథకం బిల్లుల మంజూరులో అవకతవకలు జరిగాయని బంగారమ్మపాలెంకు చెందిన ఒకరు ఫిర్యాదు చేశారు.

కొత్తూరు (అనకాపల్లి), కలెక్టరేట్, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ తహసీల్దార్ ఆనందరావుకు సంఘ ప్రతినిధులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ బోర్డులో 2014 నుంచి పెండింగ్‌లో ఉన్న వాటిని పరిష్కరించాలని కోరారు. సత్యనారాయణ, సూరిబాబు, వెంకటేష్, రాజు, రాము పాల్గొన్నారు.

★ అన్నదాత సుఖీభవ పథకం గత ఏడాది బకాయిలను వెంటనే విడుదల చేయాలని రైతు సంఘ ప్రతినిధులు కోరిబిల్లి శంకరరావు, వైఎన్ భద్రం, నరాలశెట్టి సత్యనారాయణ, మత్తుర్తి సూరిబాబు, విత్తనాల పోతురాజు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కౌలు రైతులకు అన్నదాత పథకాన్ని వర్తింపజేయాలన్నారు.

★ వైకాపా ప్రభుత్వ హయాంలో హిందూ దేవాలయాలు, అంతర్వేదిలో రథం దహనం చేసిన ఘటనపై సమగ్ర విచారణ చేయాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి డా.భరత్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ★ ఎలమంచిలి పరిధిలోని జాతీయ రహదారిని ఆనుకొని నిర్వహిస్తున్న వ్యభిచార గృహాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జంపపాలెనికి చెందిన చాకలి నూకరాజు కలెక్టర్‌కు వినతిప్రతం అందజేశారు.

తాగునీటి సమస్యతో గగ్గోలు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: తాగునీటి మోటార్‌కు విద్యుత్తు సరఫరాను తొలగించడంతో పల్లె జనాలు పొలాల వెంట పరుగు పెడుతున్నారు. దొప్పెర్ల శివారు గ్రామమైన తమ్మయ్యపేట ప్రజలు దశాబ్దాలుగా తాగు నీటికోసం శ్మశానంలో ఉండే బోరును ఉపయోగించుకునేవారు. ఈ సమస్యను పరిష్కరించడానికి గతంలో గ్రామంలో బోరు తీసి విద్యుత్తు కనెక్షన్ ఏర్పాటు చేశారు. ఈ కనెక్షన్‌ను ఆరు నెలల క్రితం తొలగించడంతో గ్రామానికి దూరంగా ఉన్న చేతి బోరు నుంచి నీటిని తెచ్చుకుంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరుతున్నారు.

తమ్మయ్యపేట గ్రామస్థుల నిరసన

స్వచ్ఛరథం ప్రారంభం

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లి మండలానికి కేటాయించిన స్వచ్ఛరథాన్ని సోమవారం మండల పరిషత్తు కార్యాలయం వద్ద అధికారులు, కూటమి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, ఎంపీడీఓ చైతన్య, తెదేపా నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ... వాహనం గ్రామాల్లోకి వెళ్లి చెత్తను సేకరిస్తుందని, ఇందుకుగాను ప్రజలకు వస్తువులను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. గింజాల లక్ష్మణరావు, కురందాసు నూకరాజు, ఫాతిమున్నీసా, వెలగా శ్రీను, సర్పంచి పొడగట్ల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు కొండ్ర కనకారావు తదితరులు పాల్గొన్నారు.

తెదేపా కమిటీల్లో మహిళలు, యువతకు ప్రాధాన్యం

సమావేశంలో చర్చిస్తున్న నాయకులు

నక్కపల్లి, న్యూస్‌టుడే: కమిటీల్లో మహిళలు, యువతకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని తెదేపా నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు పేర్కొన్నారు. సారిపల్లిపాలెంలోని మంత్రి అనిత క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీల్లో కచ్చితంగా మహిళలకు 33 శాతం చోటు కల్పించాలన్నారు. అనంతరం నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీల నిర్వహణపై చర్చించారు. విజేతకు రూ. లక్ష, రన్నర్‌కు రూ. 50 వేల నగదు బహుమతి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గింజాల లక్ష్మణరావు, కురందాసు నూకరాజు, దేవర సత్యనారాయణ, పెదిరెడ్డి చిట్టిబాబు, నానేపల్లి రాఘవ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722 | ఎలమంచిలి- 80085 74726 | పాయకరావుపేట- 80085 74750

నక్కపల్లి, న్యూస్‌టుడే: ?: ఉపమాక శివాలయం ఎదుట చేతి పంపు పనిచేయక నిరుపయోగంగా మారింది. దీన్ని అధికారులు పట్టించుకోవడం లేదు– **నాయుడు.** ✔: దీన్ని పరిశీలించి వినియోగంలోకి తీసుకువస్తాం. – **జయప్రకాశ్, కార్యదర్శి**

అనకాపల్లి, న్యూస్‌టుడే: ?: లక్ష్మీదేవిపేటలో పందులు ఎక్కువగా తిరుగుతున్నాయి. – **పీలా తులసీరామ్, అనకాపల్లి.** ✔: పందులు సంచరించకుండా చర్యలు తీసుకుంటాం. – **రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్**

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ?: అనకాపల్లి విజయరామరాజుపేటలో మినీ తాగునీటి పథకం పనిచేయడం లేదు. – **రాజామణి, అనకాపల్లి.** ✔: నీటి పథకానికి మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరిస్తాం. – **శేఖర్, జీవీఎంసీ ఈఈ**

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ?: అచ్యుతాపురంలో పైవంతెన పనులతో హైమాస్ట్ దీపాలను తొలగించినా ప్రత్యామ్నాయ దీపాలను ఏర్పాటు చేయలేదు. – **శేఖర్, అచ్యుతాపురం.** ✔: స్తంభాలు ఏర్పాటు చేసి దీపాలను ఏర్పాటు చేస్తాం. – **శ్రీనివాసరావు, ఏఈ**

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని మంగవరం రోడ్డులోని కాలువలో చెత్త పేరుకుపోయింది. మురుగు ముందుకు పారడం లేదు. కాలువ శుభ్రం చేయించాలి.– **కొండబాబు, స్థానికుడు** ✔: డ్రైనేజీలు శుభ్రం చేయిస్తాం. – **వై. సత్యనారాయణ, పంచాయతీ ఈవో**

స్పందనకు వందనం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్‌నగర్‌లోని తుప్పుపట్టిన స్తంభాన్ని అధికారులు తొలగించారు. ఈనెల 6న 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా సమస్యను అధికారుల దృష్టికి తీసుకురాగా సోమవారం కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయడంతో సమస్య తీరింది.

లక్ష్మణరావు మృతి తీరనిలోటు

మునగపాక, న్యూస్‌టుడే: తెదేపా ఎస్సీసెల్ నాయకులు బీలా లక్ష్మణరావు అకాలమరణం పార్టీకి తీరని లోటని జిల్లా తెలుగుమహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు అన్నారు. మునగపాకలో సోమవారం లక్ష్మణరావు సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలవేసి నివాళులర్పించారు. ఇతని భార్య శ్రీకాళహస్తి దేవాలయం బోర్డు డైరెక్టరు స్రవంతిని పరామర్శించారు. గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, మాదిగ కార్పొరేషన్ డైరెక్టరు డొక్కా నాగభూషణం, మండల తెదేపా అధ్యక్షుడు పెంటకోట విజయ్, కాయల మురళీ, వేగి కృష్ణ, నరసింగరావు, శివ, లక్ష్మణరావు పాల్గొన్నారు.

దివ్యాంగుడికి మూడు చక్రాల సైకిల్ అందజేత

ఎలమంచిలి గ్రామీణం: జంపపాలెంకు చెందిన దివ్యాంగుడు రాపేటి వెంకట్‌కు ఎంపీపీ రాజాన శేషు మూడు చక్రాల సైకిల్‌ను అందచేశారు. ఎంపీడీవో కొండలరావు, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల అందజేత

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి ఏఎంఏఏ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి, విజేతలకు యాజమాన్య కమిటీ అధ్యక్ష, కరస్పాండెంట్లు గ్రంధి సత్యసురేష్, కొణతాల శివకుమార్, హెచ్‌ఎం కోరిబిల్లి లావణ్య బహుమతులు అందజేశారు. అనకాపల్లి వర్తక సంఘం సేవా భావంతో వైద్య, విద్యా సంస్థలను నిర్వహిస్తోందని వారు చెప్పారు. వారి స్ఫూర్తి అనుగుణంగా మంచి నడక, నడవడికతో విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. యాజమాన్య కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులందజేస్తున్న ప్రతినిధులు

(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

తాగు నీరెప్పుడిస్తారు...?

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం శివారు నర్సయ్యపేట శివారులోని ఎన్టీఆర్ కాలనీకి రక్షిత తాగునీరు ఎప్పుడు సరఫరా చేస్తారంటూ కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు. కాలనీ నివాసుల దాహార్తి తలెత్తకుండా ఉండేందుకు ఓవర్‌హెడ్ టాంకు నిర్మాణం చేపట్టి పూర్తి చేశారు. ప్రస్తుతం ఇది అలంకారప్రాయంగా దర్శనమిస్తోంది. దీన్ని మళ్లీ వినియోగంలోకి తీసుకురావాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఎన్టీఆర్ కాలనీ మూడు భాగాలుగా ఉంది. మూడింటిలో కలిపి 593 మందికి నివాసిత పట్టాలను అందజేశారు. ట్యాంకును వినియోగంలోకి తెచ్చి వేసవిలో ఇక్కట్లు లేకుండా చూడాలని కోరుతున్నారు.

నర్సయ్యపేట ఎన్టీఆర్ కాలనీలో నిర్మించి వదిలేసిన తాగునీటి పథకం

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య ఆడి1: 100 డేస్ లవ్ స్టోరీ, ఒన్ ప్లస్ ఒన్ ఆఫర్, సైక్, అమరావతికి ఆహ్వానం, ఆడి2: యుఫోరియా, ఆడి3: ఫన్‌కీ, ఆడి4: ఓ రోమియో, క్రైం 101. **చోడవరం:** సాయిలక్ష్మి: హే భగవాన్, శ్రీసాయిలక్ష్మి: ఫిబ్-14, పూర్ణా: మన శంకర వరప్రసాద్ గారు

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నర్సీపట్నం, న్యూస్‌టుడే: గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని స్థానిక గురుకులం ప్రిన్సిపల్ జిల్లా కన్వీనర్ రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నర్సీపట్నం, అచ్యుతాపురంలోని పాఠశాలల్లో 5వ, తరగతిలో చేరడానికి అలాగే 6,7,8 తరగతుల్లో మిగులు సీట్ల భర్తీకి నిర్వహించనున్న ప్రవేశ పరీక్షలకు వచ్చే మార్చి నెల 31వ, తేదీలోగా ఆన్‌లైన్లో దరఖాస్తులు అందజేయాలన్నారు. వచ్చే ఏప్రిల్ నెల 24వ, తేదీన వీటికి అనకాపల్లిలో పరీక్షలు చేపట్టనున్నారని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 8712625026 ఫోను నంబరును సంప్రదించవచ్చని తెలిపారు

స్పందించారు.. చక్కదిద్దారు..

కాలం చెల్లిన మంచినీటి పథకం కూల్చివేత

దేవరాపల్లి, న్యూస్‌టుడే : దేవరాపల్లి నడిబొడ్డున శిథిలావస్థలో ఉన్న రక్షిత మంచినీటి పథకాన్ని అధికారులు ఎట్టకేలకు సోమవారం కూల్చివేయించారు. కాలం చెల్లిన ఈ వాటర్ ట్యాంకు ఏ క్షణంలో కూలుతుందోనన్న భయంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందేవారు. ప్రమాదకర పరిస్థితిలో ఈ ట్యాంకు గురించి ఈ నెల 19న 'శిథిలావస్థలో రక్షిత మంచినీటి పథకం' శీర్షికతో 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనిపై సర్పంచి పెంటమ్మ, ఉప సర్పంచి భాస్కరరావు, పంచాయతీ అభివృద్ధి అధికారిణి అనంత ఉమాదేవి స్పందించారు. ఆంధ్రవిశ్వ విద్యాలయానికి చెందిన ఇంజనీరింగ్ నిపుణుల పర్యవేక్షణలో మంచినీటి పథకాన్ని సురక్షితంగా కూల్చివేయడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

ట్యాంకు కూల్చివేతకు వచ్చిన యంత్రాలు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వేసవిలో పశువులు దాహార్తిని తీర్చుకోవడానికి ఏర్పాటు చేసిన నీటితొట్టెల్లోకి ఎట్టకేలకు నీళ్లు వచ్చాయి. ఉపాధి హామీ పథకం నిధులతో పలు గ్రామాల్లో నీటితొట్టెలను నిర్మించారు. వాటిల్లో నీటిని నింపకపోవడంతో చాలాచోట్ల అక్కరకు రాకుండా ఉన్నాయి. ప్రస్తుతం ఎండలు ముదరడంతో చెరువులు, వాగుల్లో నీరు అడుగంటి తాగునీటి కోసం మూగజీవాలు అల్లాడుతున్నాయి. దీనిపై 'అంబా..నీళ్లేవి?' శీర్షికన సోమవారం ఈనాడులో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పశువులకు తాగునీరు అందుబాటులో విధంగా ఏర్పాట్లు చెయ్యాలని ఆదేశించారు. ఈమేరకు కోమళ్లపూడి, బంగారుమెట్ట తదితర గ్రామాల్లో తొట్టెల్లో నీటిని నింపించారు. అన్ని నీటితొట్టెల్లోనూ తాగునీరు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకున్నట్లు ఎంపీడీఓ శివప్రసాద్ నారాయణ, ఏపీఓ వరహాలబాబు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు.. ఔషధ కిట్లు

చోడవరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రాకతో అంగన్‌వాడీ కేంద్రాలు పిల్లలకు విషయ పరిజ్ఞానం, ఆరోగ్యం అందించే కార్యక్రమాలు మెరుగవుతున్నాయి. పోషకాహారం, ప్రాథమిక విద్యను నేర్పించడంతో సరిపెట్టకుండా ఆరోగ్యంపై శ్రద్ధ వహించేలా చర్యలు శ్రీకారం చుడుతున్నారు. ఇందులోభాగంగా కేంద్రాలకు వచ్చే పిల్లలకు చిన్నపాటి గాయాలైనా, అస్వస్థతకు గురైనా తక్షణం ప్రాథమిక చికిత్స అందించడానికి ప్రభుత్వం కిట్లను అందజేసింది. ఇందులో వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు ఔషధాలు ఉన్నాయి. నియోజకవర్గంలోని చోడవరం, బుచ్చెయ్యపేట, రావికమతం, రోలుగుంట మండలాలోని 294 కేంద్రాలకు అందజేశారు.

కె.కాలనీ కేంద్రానికి వచ్చిన మందులు

మండలాల వారీగా వివరాలు

మండలం	అంగన్‌వాడీ కేంద్రాలు	బాలింతలు	గర్భిణులు	మూడేళ్ల లోపు పిల్లలు	ఆరేళ్ల లోపు పిల్లలు
బుచ్చెయ్యపేట	68	311	272	1376	1017
చోడవరం	78	390	398	1722	1100
రావికమతం	88	324	295	1478	1086
రోలుగుంట	60	197	166	829	643
మొత్తం	294	1222	1131	5405	3846

11 రకాల వస్తువులు: పిల్లల్లో వచ్చే సాధారణ వ్యాధుల కోసం మెడిసిన్ కిట్ ఉపయోగించడంపై కార్యకర్తకు సమాచారాన్ని ముద్రించిన పత్రాన్ని ఇచ్చారు. కిట్‌లో పారాసిటమాల్ సిరప్(60ఎం.ఎల్), నియోమైసిన్ ఆయిట్‌మెంట్, సిప్రోఫ్లాక్సాసిన్ చుక్కల మందు, బెంజైల్ బోంజోయేట్ ద్రావణం, పోవిడిన్ అయోడిన్, క్లోర్‌ఫెసిర్‌మైన మేలియేట్ సిరప్, ఫ్యురజోలిడైన్ సిరప్, సిల్వర్ సల్ఫాడయాజిన్, క్రిమిసంహారక ద్రావణం, అబ్జార్బెంట్ కాటన్, రోలర్ బేండేజ్ తదితరాలు కిట్‌లో ఉంటాయి.

ప్రాథమిక వైద్యం..

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎవరికి ఎలాంటి గాయమైనా, ఆరోగ్య సమస్య ఏర్పడినా ప్రాథమికంగా ముందులిచ్చే సదుపాయం సమకూరింది. అన్ని కేంద్రాలకు వీటిని సరఫరా చేశాం. పిల్లలు, గర్భిణులను దృష్టిలో పెట్టుకుని వైద్య సదుపాయం అందుబాటులోకి తెచ్చాం కేంద్రాలకు వచ్చే పిల్లల విషయంలో తల్లిదండ్రులు నిశ్చింతగా ఉండొచ్చు. **– మంగతాయారు, ప్రాజెక్టు ఆఫీసర్, సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం, రావికమతం**

రూ. 54.5 లక్షల వ్యయంతో ల్యాబ్ సదుపాయం

దేవరాపల్లి, న్యూస్‌టుడే : దేవరాపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక ల్యాబ్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఎమ్మెల్యే **బండారు సత్యనారాయణమూర్తి** స్పష్టం చేశారు. ఈ ల్యాబ్ (బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనం) నిర్మాణానికి రూ. 54.5 లక్షలు మంజూరు చేశామన్నారు. ఈ భవన నిర్మాణానికి గతంలో రూ. 50 లక్షలు మంజూరు చేశారన్నారు. అవి సరిపోవని భావించి అదనంగా మరో రూ.4.5 లక్షలు కలిపామన్నారు. టెండర్లు పూర్తయిన వెంటనే పనులు ప్రారంభమవుతాయన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలుపుదల

దేవరాపల్లి, న్యూస్‌టుడే : తారువ విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు మంగళవారం ఉదయం సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈఈ శంకర్రావు తెలిపారు. తారువ, తిమిరాం, వాకపల్లి, నీలంపేట, కొత్తూరు, మారేపల్లి, మామిడిపల్లి గ్రామాల ప్రజలు సహకరించాలన్నారు.

నర్సీపట్నం: ఏరియా ఆసుపత్రి, వెలమవీధి, ముస్లింబడి, కొత్తవీధి, గవరవీధి, పాతసంతబయిల్లో విద్యుత్తు సరఫరాను మధ్యాహ్నం నుంచి నిలుపు చేస్తున్నట్లు ఈఈ రామకృష్ణ పేర్కొన్నారు.

అ వీ ఇ వీ

క్రీడా సామగ్రి అందజేత

రోలుగుంట, న్యూస్‌టుడే: మండలంలోని జగ్గంపేటకు చెందిన జనసేననేత లాలం నర్సింగరావు సొంతనిధులతో గ్రామానికి చెందిన క్రీడాకారులకు వాలీబాల్ కిట్లను అందజేశారు. గ్రామానికి చెందిన క్రీడల్లో రాణించాలని ఆకాంక్షతో వీటిని సమకూరుస్తున్నట్లు నర్సింగరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరరావు, నానాజీ, రమేష్, చినబాబు, గోపి పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం నేడు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన మాడుగులలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం పాలకేంద్రం వద్ద జరగనుంది. భారత నిర్మాణ సేన ట్రస్ట్ ఆధ్వర్యంలో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ సౌజన్యంతో కంటి పరీక్షలు చేయనున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉపాధి పనులపై ప్రజావేదిక

మాకవరపాలెం, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా జరిగిన పనులపై మంగళవారం మండల పరిషత్తు కార్యాలయం వద్ద ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఛాయాసుధ తెలిపారు. 31 పంచాయతీ గ్రామాల్లో సర్వే బృందం సభ్యులు నిర్వహించిన వెల్లడైన వివరాలు ఉదయం 10 గంటల నుంచి చదివి తెలియజేయనున్నట్లు తెలిపారు.

అక్షరాంధ్రను సద్వినియోగం చేసుకోండి

చీడికాడ, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రవేశపెట్టిన అక్షరాంధ్ర కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ హేమసుందరరావు సూచించారు. చీడికాడ మండలం జైతవరంలో అక్షరాంధ్ర కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం ఆయన పరిశీలించరు. కేంద్రంలో చదువుకున్న మహిళలతో మాట్లాడారు. పింఛను పంపిణీ చేస్తున్న సిబ్బంది ప్రవర్తన తీరుపై ఆరా తీశారు.

నాతవరం జడ్పీ పాఠశాలలో విచారణ

నాతవరం : స్థానిక జడ్పీ పాఠశాలలో టేకు చెట్ల నరికివేతపై అందిన ఫిర్యాదుపై డిప్యూటీ డీఈవో అప్పారావు సోమవారం విచారణ చేపట్టారు. పాఠశాల క్రీడా ప్రాంగణానికి అడ్డంగా ఉన్నందున వీటిని తొలగించాలని హెచ్.ఎం. కె.సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యా కమిటీ తీర్మానించిందన్నారు. ఈ క్రమంలోనే పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ చిటికెల శ్రీను సాయంత్ర వేళలో వీటిని తొలగించారని పేర్కొన్నారు. వీటి నిమిత్తం రూ. 12 వేలు పాఠశాల ఖాతాలో జమ చేసేందుకు ఇచ్చారని హెచ్.ఎం. సత్యనారాయణ తెలిపారు.

మాడుగుల సంతకు కొత్త చింతపండు

సంతలో చింతపండు కావిళ్లు

మాడుగుల, న్యూస్‌టుడే : మాడుగుల వారపు సంతకు సోమవారం భారీగా కొత్త చింత పండు వచ్చింది. కావిడి చింతపండు రూ. 1800 వరకు పలికింది. ఎక్కువ రోజులు నిల్వఉండి మంచి రుచి కలిగిఉండటం ఇక్కడి చింతపండు ప్రత్యేకత అని కొనుగోలుదారులు చెబుతున్నారు. రానున్న మూడు నెలల వరకు గ్రామీణ ప్రాంతాల నుంచి సరకును విక్రయించేందుకు అధిక సంఖ్యలో జనం వస్తుంటారు. మన్యంలో దేవపురం, సలుగు, ఐనాడ పంచాయతీల్లో 21 గ్రామాల నుంచి చింత పండు అమ్మకానికి వస్తుంది.

పంచాయతీ భవనం ప్రారంభం

గొలుగొండ, న్యూస్‌టుడే: కొత్తఎల్లవరంలో కొత్తగా నిర్మాణం పూర్తయిన భవనంలో పంచాయతీ కార్యాలయాన్ని సోమవారం తెదేపా యువనేత నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిలర్ రాజేష్, స్థానిక సర్పంచి రాంబాబు చేతులు మీదుగా రిబ్బన్ కట్ చేసి పరిపాలన గదులను ప్రారంభించారు. ఇకపై గ్రామస్థులందరికి ఎటువంటి సేవలైనా సులభంగా అందుబాటులోకి వస్తాయని రాజేష్ అన్నారు. గత పాలకులు మధ్యలో వదిలేసిన అన్ని భవనాలు త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు కూటమి ప్రభుత్వం సమకూరుస్తుందని పేర్కొన్నారు.

రిబ్బను కత్తిరిస్తున్న రాజేష్

నరికారు.. నాటారు.. నిర్వహణ మరిచారు!

మొక్కలు నాటే సమయంలో చూపే శ్రద్ధ ఆ తర్వాత ఉండదనేందుకు నర్సీపట్నం గ్రామీణ పోలీసు స్టేషన్ ఎదుట, టౌన్ పోలీసు స్టేషన్ పక్కన కనిపిస్తున్న ఈ మొక్కే నిదర్శనం. గతంలో ఏపుగా ఎదిగిన చెట్లను నరికేశారు. నరికివేతకు గురైన చెట్ల మొదళ్లు ఇప్పటికీ కనిపిస్తున్నాయి. వాటి పక్కనే నాటిన మొక్కల్లో ఓ మొక్క ఇలా నేలకొరిగి రోజులు గడుస్తున్నా దానికో ఊతమిచ్చి నిలబెట్టేలా ఎవరూ శ్రద్ధ చూపడం లేదు. అక్కడే మురుగులో పందులు పొర్లాడుతున్నాయి. ప్రతి నెలా మూడో శనివారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర పేరుతో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని మార్గదర్శకాలు ఉన్నా ఎవరూ పట్టించుకోలేదు. – న్యూస్‌టుడే, నర్సీపట్నం అర్బన్

అర్జునగిరిలో రూ.30 లక్షలతో సీసీ రోడ్డు

చీడికాడ, న్యూస్‌టుడే: అంతర్గత సిమెంటు రోడ్ల నిర్మాణంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెదేపా మండలాధ్యక్షుడు పోతల చిన్నంనాయుడు అన్నారు. చీడికాడ మండలం అర్జునగిరిలో కలిగొట్ల రోడ్డు నుంచి బుగత చెరువు కల్లాలకు వెళ్లే సిమెంటు రోడ్డు పనులను సోమవారం స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. రూ. 30 లక్షలతో రూ. 750 మీటర్ల మేర సిమెంటు రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా గ్రామశాఖ అధ్యక్షుడు, ఏఎంసీ డైరక్టర్ జాజిమొగ్గల ప్రసాద్, సీనియర్ నాయకుడు కశిరెడ్డి గణపతి, పెంటకోట అమ్మతల్లినాయుడు, పెంటకోట సూరిబాబు, దాలినాయుడు, కామరాజు పాల్గొన్నారు.

పనులను ప్రారంభిస్తున్న చిన్నంనాయుడు, నాయకులు

పూత, పిందె దశల్లో జాగ్రత్తలు

రోలుగుంట, న్యూస్‌టుడే: మామిడిలో పూత విస్తారంగా ఉన్న నేపథ్యంలో దాన్ని సంరక్షించుకుంటేనే ఆశాజనకమైన ఫలితాలను సాధించడానికి అవకాశం ఉంటుందని జిల్లాఉద్యాన అధికారి లావణ్య సూచించారు. రోలుగుంటతోపాటు చోడవరం తదితర ప్రాంతాల్లోని మామిడితోటల్లో సందర్శించి రైతులకు అవసరమైన సూచనలిచ్చారు. సస్యరక్షణ, పురుగుల మందు వాడకం, తెగుళ్లను గుర్తించడం ఈ సీజన్లో మామిడిపై ఈగ, తెగుళ్ల బారిన పడకుండా ఫ్రూట్‌కవర్స్ 50శాతం వరకూ రాయితీపై అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం జారీచేసిన నిబంధనలను అనుసరించి వీటిని అందజేస్తామన్నారు. కొండెంపూడి కేవీకే శాస్త్రవేత్తలు రాజశేఖర్, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఉత్సవాలకు వెంకన్న ఆలయం ముస్తాబు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది వెంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవాలకు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. కొండపైన ఆలయానికి సున్నాలు, రంగులు వేసి ముస్తాబు చేస్తున్నారు. మెట్లమార్గానికి రంగులు వేసి అందంగా తీర్చిదిద్దుతున్నారు. కొండపై నుంచి పెదబజారు వీధి వరకు విద్యుద్దీపాలంకరణ ఏర్పాటు చేస్తున్నారు. వర్తకసంఘం ఆధ్వర్యంలో నాలుగు రోడ్ల కూడలి వద్ద విద్యుద్దీపాలంకరణ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 27 నుంచి కల్యాణోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఆరు రోజుల పాటు ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయి. జిల్లా నలుమూలల నుంచి భారీగా భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు.

రంగులు వేస్తున్న సిబ్బంది

వడ్డాది మీదగా నూకాంబిక శోభాయాత్ర

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: అనకాపల్లి నూకాంబిక శోభాయాత్ర సోమవారం వడ్డాది మీదగా సాగింది. మార్చి 8న అమ్మవారి ఆలయాన్ని పునఃప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహాలతో వచ్చేనెల 5 వరకు శోభాయాత్ర నిర్వహిస్తున్నారు. జిల్లాలోని ప్రధానపట్టణాలు, గ్రామాల మీదగా యాత్ర కొనసాగుతుంది. వడ్డాదిలో పలువురు భక్తులు శోభాయాత్రకు స్వాగతం పలికి పూజలు చేశారు.

నూకాంబిక అమ్మవారి ఉత్సవ విగ్రహాలతో శోభాయాత్ర

చెంచమ్మ కలశం ఊరేగింపు

రావికమతం, న్యూస్‌టుడే: గర్నికంలో గ్రామదేవత చెంచమ్మతల్లి పండగ సందర్భంగా అమ్మవారి కలశం ఊరేగింపు సోమవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిపించారు. రావికమతం పరిసర ప్రాంతంలో మహిమగల గ్రామ దేవతగా ప్రత్యేక గుర్తింపు పొందిన గర్నికం చెంచమ్మతల్లి పండగ బుధవారం వైభవోపేతంగా జరగనుంది.

★ వడ్డాది కూడలి వద్ద మోదమాంబ అమ్మవారి తీర్థమహోత్సవాలు నేటి నుంచి జరగనున్నాయి. మూడు రోజుల పాటు ఉత్సవాలను వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని ముస్తాబు చేసి విద్యుద్దీపాలంకరణ ఏర్పాటు చేశారు.

గర్నికంలో ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు

వినాయక ఆలయ వార్షికోత్సవం

రోలుగుంట, న్యూస్‌టుడే: స్థానిక ప్రధాన కూడలివద్ద కొలువైన సిద్ధి వినాయక ఆలయ వార్షికోత్సవాన్ని నిర్వహించడానికి విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లతోపాటు భక్తులంతా స్వామివారిని దర్శించుకోవడానికి వీలుగా సన్నాహాలు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

పరీక్ష కేంద్రాలపై పటిష్ఠ నిఘా

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పరీక్ష తొలిరోజు ప్రశాంతంగా ముగిసింది. మండలంలో ఆరు పరీక్ష కేంద్రాలు ఏర్పాటయ్యాయి. డీఎస్పీ శ్రీనివాసరావు అంబేడ్కర్ గురుకులం, జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాలు పరిశీలించారు. పరీక్ష కేంద్రాల పరిసరాలపై పోలీసులు డ్రోన్‌తో నిఘా ఉంచారు. అంబేడ్కర్ గురుకుల పరీక్ష కేంద్రంలో పోతురాజు అనే విద్యార్థి అస్వస్థతకు గురి కావడంతో డీఎస్పీ స్వయంగా తన వాహనంలో ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకొచ్చి చికిత్స చేయించారు.

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: గొలుగొండ మండలం కృష్ణదేవిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతగా జరిగాయి. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కృష్ణదేవిపేట ఎస్సై రిషికేశ్వరరావు బందోబస్తు నిర్వహించారు.

ఆసుపత్రిలో విద్యార్థితో మాట్లాడుతున్న డీఎస్పీ

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం వార్షిక పరీక్షలు సోమవారం నుంచి ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. చోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలతోపాటు శ్రీవిజ్ఞాన్, ఉషోదయా, వివేకానంద జూనియర్ కళాశాలల్లో పరీక్షలు నిర్వహించారు.

దేవరాపల్లి, న్యూస్‌టుడే: ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు ప్రశాంతంగా ముగిశాయని ప్రిన్సిపల్ బి.రాధ తెలిపారు. పరీక్ష రాసిన అనంతరం కేజీబీవీకి చెందిన ఓ బాలిక అస్వస్థతకు గురవ్వగా, ఆమెకు తోటివారు సపర్యలు చేసిన అనంతరం ఆటోలో తమ విద్యాలయానికి తీసుకెళ్లారు.

జీడి రైతుల సమస్యపై చర్చించాలి

దేవరాపల్లి, న్యూస్‌టుడే : జీడి రైతుల సమస్యలపై అసెంబ్లీలో చర్చ లేవనెత్తాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు డి. వెంకన్న డిమాండు చేశారు. స్వదేశంలో పండే జీడిపిక్కలకు గిట్టుబాటు ధర కల్పించాలని, విదేశాల నుంచి జీడిపిక్కల దిగుబడిపై నిషేధం విధించాలన్నారు. తమకు ప్రభుత్వం న్యాయం చేయాలంటూ వాలాబు తదితర ప్రాంతాలకు చెందిన జీడి రైతులు సోమవారం ఆందోళన చేపట్టారు.

డిమాండ్ల సాధనకు నిరసన

నర్సీపట్నం, న్యూస్‌టుడే: ఏపీ సహకార జేఏసీ పిలుపుతో ఉమ్మడి విశాఖ జిల్లా పీఏసీఎస్ ఉద్యోగులు సోమవారం స్థానిక సబ్‌కలెక్టరేట్ వద్ద దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగుల నిరవధిక సమ్మెతో రైతులు అవస్థలు పడుతున్నా ఎవరూ చొరవ తీసుకోవడం లేదని పేర్కొన్నారు. ప్రధాన రోడ్డులో నిరసన ప్రదర్శన చేపట్టారు. వీరికి సీఐటీయూ నాయకులు రాజు, చిరంజీవి సంఘీభావం ప్రకటించారు.

నర్సీపట్నం అర్బన్: కర్నూలులో న్యాయవాదిపై దాడిని ఖండిస్తూ స్థానిక న్యాయవాదులంతా సోమవారం తమ విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. స్థానిక కోర్టు సముదాయాల ముందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు రక్షణ కల్పించాలంటూ నినాదాలు చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్, శివకృష్ణ ప్రతినిధులు నర్సింహం, నాగేశ్వరరావు, సత్యనారాయణ, బుల్లిదొర, మంగ పాల్గొన్నారు.

కోర్టు ఎదుట నినాదాలు చేస్తున్న న్యాయవాదులు

చదువుకుంటేనే మంచి భవిష్యత్తు

హాజరైన విద్యార్థులు

చోడవరం పట్టణం: చదువుకుంటునే విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు ఉంటుందని సీఐ అప్పలరాజు తెలిపారు. సోమవారం స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాలలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ట్రిపుల్‌ఐటీలో 20సీట్లు సాధించడమే లక్ష్యమని హెచ్‌ఎం రామిరెడ్డి తెలిపారు. ఎంఈఓలు పాండురంగారావు, సింహాచలం పాల్గొన్నారు.

ఒత్తిడి తగ్గడానికి ధ్యానం అవసరం

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అప్పారావు ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులకు మెడిటేషన్‌పై అవగాహన రామచంద్ర మిషన్ ప్రతినిధులు మురళీ మోహన్, మాధవి అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రభుత్వ ఉద్యోగులు పనిఒత్తిడితో సతమతమవుతున్నారని ఒత్తిడి తగ్గించుకోవడానికి మెడిటేషన్ ఎంతో ఉపయోగకరమన్నారు.

పంచాయతీల వారీగా ఓటర్ల జాబితా

చోడవరం, న్యూస్‌టుడే: పంచాయతీలో వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితాను జాగ్రత్తగా సిద్ధం చేయాలని ఎంపీడీఓ సీతారామస్వామి అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీఓ అధ్యక్షతన ఓటర్ల జాబితాపై పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. పంచాయతీలలో ఓటర్లు, పోలింగ్ కేంద్రాల జాబితాలను నిర్ధారించుకిని అధికార యంత్రాంగానికి అందజేసేలా ప్రణాళికను సిద్ధం చేసినట్లు ఎంపీడీవో తెలిపారు.

కార్యదర్శులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

గొలుగొండ, న్యూస్‌టుడే: నర్సీపట్నం - కృష్ణదేవిపేట వెళ్లే మార్గంలో దూరం తెలిపే కిలోమీటరు రాళ్లపై కె.డి.పేట అని పేరు రాశారు. పేరు మార్చి కృష్ణదేవిపేట అని రాయించాలి. **– భాస్కరరావు, సామాజిక కార్యకర్త,** ✔: కె.డి.పేట పేరుపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. త్వరలోనే కృష్ణదేవిపేట అని రాయిస్తాం. – ప్రసాదరావు, జేఈ, ర.భ.శా.

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: లింగభూపాలపుర అగ్రహారం తాగునీటి పథకం ట్యాంకు సమీపంలో పైపులైన్ నుంచి నీరు లీకవుతోంది. రోడ్డంతా బురదగా మారడంతో పాటు తాగునీరు కలుషితమవుతోంది. **– అప్పారావు, లింగభూపాలపుర అగ్రహారం,** ✔: అది గృహావసరాల కోసం వేసిన పైప్‌లైను. లీకేజీని అరికట్టడానికి పైపులైన్‌కి మరమ్మతులు చేయించుకోమని సమాచారం ఇచ్చారు. ఈ సారి నోటీసు ఇచ్చి చర్యలు తీసుకుంటాం. – వెంకటపద్మ, పంచాయతీ కార్యదర్శి

ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు

కె.కోటపాడు, న్యూస్‌టుడే : ఇష్టపడి చదివితే పది పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చని జిల్లా అకడమిక్ ఫోరం ప్రతినిధులు డీసీఈబీ ఛైర్మన్ సత్యనారాయణ, రాజగోపాల్‌లు అన్నారు. వీరు సోమవారం కె.కోటపాడు ఉన్నత పాఠశాలను పర్యవేక్షించారు. ప్రధానోపాధ్యాయిని పద్మావతి పాల్గొన్నారు.

విద్యార్థులకు సూచనలిస్తున్న ప్రతినిధులు

సంక్షేమ బోర్డు కార్యకలాపాలు కొనసాగించాలి

చోడవరం, న్యూస్‌టుడే: భవన నిర్మాణ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఏఐటీయూసీ అనుబంధ సంస్థ బాలగణపతి తాపీ మేస్త్రీ సంఘం ప్రతినిధులు కోరారు. స్థానిక తహసీల్దారు రామారావును సంఘాధ్యక్షుడు కోన నూకరాజు, నాళం ప్రసాదు కలిసి వినతిపత్రం అందజేశారు. 2014 నుంచి సంక్షేమ బోర్డులో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్ పరిష్కారం కావడం లేదని పేర్కొన్నారు.

సంత్‌గాడ్గే స్ఫూర్తితో సేవలు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: మానవసేవే మాధవసేవ అని ప్రబోధించిన సంత్‌గాడ్గే బాబా స్ఫూర్తితో సేవా కార్యక్రమాలను నిర్వహించాలని భాజపా జిల్లా అధ్యక్షుడు పరమేశ్వరరావు సూచించారు. సంత్‌గాడ్గే జయంతి సందర్భంగా సోమవారం ఉత్తరవాహిని వద్ద భాజపా ఓబీసీ విభాగం జిల్లా డాక్టర్ కేవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటైన సమావేశంలో మాట్లాడారు. నిరుపేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి పనిచేయాలని, సామాజిక సమానత్వం సాధించాలని కోరారు. డెయిరీ డైరక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ, మండల కమిటీ అధ్యక్షుడు బోళెం శివ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా భాజపా అధ్యక్షుడు పరమేశ్వరరావు

శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవస్థానం

బహిరంగ వేలం ప్రకటన

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్
స్క్రీన్-1: హే బలవంత్
స్క్రీన్-2: అల్కా

నేడు ఏయూలో 'హెల్మెట్ ఫర్ లైఫ్' ర్యాలీ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ప్రజలకు శిరస్త్రాణం ప్రాధాన్యతను తెలియజేస్తూ ఆంధ్ర విశ్వవిద్యాలయం సామాజిక బాధ్యతగా "హెల్మెట్ ఫర్ లైఫ్" ద్విచక్రవాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య హరినాథ్ తెలిపారు. ఏయూ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. మంగళవారం ఉదయం 11 గంటలకు ఏయూ పరిపాలనా భవనం నుంచి ర్యాలీ ప్రారంభించి సిరిపురం కూడలి, రేడియో కేంద్రం, ఆర్కే బీచ్ మీదుగా ఏయూ కన్వెన్షన్ సెంటర్ వరకు సాగుతుందన్నారు.

పెందుర్తి

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

పరవాడ, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని లంకెలపాలెం హైస్కూల్ హెచ్ఎం రౌతు నాగేశ్వరరావు అన్నారు. పాఠశాలలో సోమవారం దాతల సహకారంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్య నివారణకు పెద్దఎత్తున మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. పాఠశాలను పచ్చదనంతో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మొక్కలు అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, పీఎంసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: సమస్య: బంటారాలకాలనీలోని కాలువలో వ్యర్థాలు పేరుకు పోయాయి. -వెంకటరావు, రామారావు, స్థానికులు. ✓: వెంటనే పరిశీలించి శుభ్రత చర్యలు చేపడతాం. -ప్రసాదరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ-భరణికం మార్గంలో వీధిదీపాలు లేక రాత్రి వేళ ఇబ్బందులు పడుతున్నాం. -రమణ, పరవాడ ✓: మీప్రాంతంలో త్వరలో వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. -మల్లికార్జునరావు, డిప్యూటీ ఎంపీడీవో, పరవాడ

ఎట్టకేలకు గెడ్డలో పూడికల తొలగింపు

స్పందనకు వందనం

పాయిపురాజుపాలెం (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 96వ వార్డు పాయిపురాజుపాలెం సాయిబాబా ఆలయం సమీపంలో కొన్నాళ్లుగా గెడ్డలో వ్యర్థాలు పేరుకుపోయి తరచూ ఇబ్బందులు తలెత్తాయి. ఈ సమస్యపై సోమవారం 'ఈనాడు'లో వెలువడిన కథనానికి వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమణ మూర్తి స్పందించారు. సిబ్బందితో గెడ్డలో పూడిక తీయించి శుభ్రత చర్యలు చేపట్టారు.

'భవన నిర్మాణ కార్మికుల్ని ఆదుకోండి'

కార్పొరేషన్, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంఘం (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి పడాల రమణ కోరారు. సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద కార్మికులు, ఏఐటీయూసీ ప్రతినిధులు నిర్వహించిన ఆందోళనలో ఆయన పాల్గొన్నారు. కార్మిక సంక్షేమ బోర్డులో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లు వెంటనే చెల్లించాలని, కార్మికుడు మరణిస్తే రూ. 5 లక్షలు పరిహారం, మట్టి ఖర్చులు రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమాన్ని గత వైకాపా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కూటమి ప్రభుత్వం స్పందించి... తగిన న్యాయం చేయాలని కోరారు. అనంతరం 'చలో కలెక్టరేట్' పేరిట ర్యాలీ నిర్వహించి, కలెక్టరుకు వినతిపత్రాలు అందజేశారు. కార్మిక, ఏఐటీయూసీ నాయకులు కూన కృష్ణారావు, పిల్లి వీర్రాజు, బోర చినబాబు, సూరిబాబు, నారాయణరావు, ఈశ్వరరావు, శివారెడ్డి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనలో పాల్గొన్న కార్మికులు, ఏఐటీయూసీ ప్రతినిధులు

కాలువలు నిర్మించారు.. అవుట్‌లెట్ మరిచారు

పెందుర్తి-సబ్బవరం రోడ్డులో తప్పని అవస్థలు

పెందుర్తి, న్యూస్‌టుడే: సంకల్పం మంచిదే అయినా సరైన ప్రణాళిక, ముందు చూపు లేకపోతే ఎదురయ్యే పరిణామాలు సమస్యలు సృష్టిస్తాయని నిరూపించేందుకు జీవీఎంసీ 96వ వార్డులో భారీ ఎత్తున చేపట్టిన కాలువల నిర్మాణమే ఉదాహరణ. పెందుర్తి - సబ్బవరం, పెందుర్తి - ఆనందపురం మార్గాల్లో రూ. కోట్ల వ్యయంతో జీవీఎంసీ అధికారులు రహదారి విస్తరణ, కాలువల నిర్మాణం పనులు చేపట్టారు. దీని వల్ల ప్రజలకు మేలు జరగడంతో పాటు మురుగు సమస్యలు తీరుతాయని భావించారు. కానీ, అవుట్‌లెట్‌లు లేకుండానే పనులు చేపట్టడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.

అవుట్‌లెట్ లేక వీధి చివర పేరుకుపోయిన వ్యర్థాలు

మరోచోట కాలువలో పెద్దఎత్తున నిలిచిపోయిన మురుగు నీరు

కొన్ని నెలలుగా ఇక్కట్లు

పెందుర్తి - సబ్బవరం రోడ్డులో కాలువల నిర్మాణం జరిగి మూడు నెలలవుతోంది. ప్రస్తుతం ఆ కాలువల్లో మురుగు ప్రవహిస్తున్నా అవుట్‌లెట్ సదుపాయం లేకపోవడంతో ఎక్కడి మురుగు అక్కడే నిలిచిపోయింది. పెద్ద కాలువలు కావడంతో వ్యర్థాలతో పాటు మురుగు భారీ ఎత్తున పేరుకుపోయి తీవ్రమైన దుర్వాసన, దోమలతో నివాసితులు ఇబ్బంది పడుతున్నారు. కాలువలు ఇళ్ల ముందే ఉండడంతో నిత్యం నరకం అనుభవిస్తున్నామని వాపోతున్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

కొత్తగా నిర్మించిన కాలువలపై పలకలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదకరంగా మారాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు, వృద్ధులు కాలువలు దాటాలంటే భయపడాల్సి వస్తోందన్నారు. ఇటీవల ఓ చిన్నారి మురుగులో పడిపోగా.. స్థానికులు సకాలంలో స్పందించడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకుంది. ఈ విషయంపై గత నెలలో పెందుర్తి జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటికీ ఎలాంటి చర్యలు లేవని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. దీనిపై వార్డు ఏఈ శివరామ్‌ప్రసాద్ వద్ద ప్రస్తావించగా.. త్వరలో అవుట్‌లెట్ కోసం కల్వర్టు నిర్మాణం చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

వినతుల స్వీకరణ

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట జోనల్ కార్యాలయంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం జరిగింది. జెడ్సీ శంకరరావు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. చినముషిడివాడ, దొగ్గనిపాలెం, పులగానిపాలెం, బాలాజీనగర్‌ల్లో రహదారులు నిర్మించాలని, వీధి దీపాలు, మంచినీటి సదుపాయం కల్పించాలని పలువురు వినతులిచ్చారు. పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: వీఎంఆర్‌డీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి 16 ఫిర్యాదులు అందాయి. ప్రణాళిక విభాగానికి 10, ఎస్టేట్ 3, సాంకేతిక విభాగానికి 1, పరిపాలన 2 ఫిర్యాదులు వచ్చాయి. వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్ భరత్ ఫిర్యాదులు స్వీకరించారు.

అర్జీదారుల సమస్యలు తెలుసుకుంటున్న జెడ్సీ శంకరరావు

లారీ ఢీకొని మహిళ దుర్మరణం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: లారీ ఢీకొని మహిళ దుర్మరణం పాలైన ఘటన సోమవారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం... సబ్బవరం సమీప అసకపల్లికి చెందిన కరక ఈశ్వరమ్మ(41) బీహెచ్‌పీవీ కూడలిలో రోడ్డు దాటుతుండగా షీలానగర్ నుంచి గాజువాక వైపు వెళ్తున్న లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని, లారీని స్టేషనుకు తీసుకెళ్లారు. మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈశ్వరమ్మ బీహెచ్‌పీవీ నుంచి మిందీ వెళ్లే మార్గంలోని హోల్‌సేల్ దుకాణంలో చెప్పులు కొనుగోలుకు వచ్చినట్టు సమాచారం.

మహిళలకు ఉచిత శిక్షణ

సింహపురికాలనీ(వేపగుంట), న్యూస్‌టుడే: స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా మహిళలకు ఉచిత కారు డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం సింహపురికాలనీలో ప్రారంభించారు. నాబార్డు సంస్థ ద్వారా అందించే ఈ శిక్షణ తరగతులను మహిళలు వినియోగించుకోవాలని కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు కోరారు. సంబంధిత ఉచిత శిక్షణ కార్యక్రమంపై అవగాహన ర్యాలీతోపాటు, శిక్షణ తరగతులను కార్పొరేటర్ జెండా ఊపి ప్రారంభించారు. నాబార్డు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు, నాబార్డు సంస్థ ప్రతినిధులు

స్వచ్ఛతకు తొలి ప్రాధాన్యం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖ జిల్లాలో స్వచ్ఛతకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ అన్నారు. భీమిలి మండలం తాటితూరు, ఆనందపురం మండలం ఎల్వీపాలెం, పెందుర్తి మండలం ఎస్ఆర్‌పురం గ్రామాలకు స్వర్ణాంధ్ర కార్పొరేషన్ సమకూర్చిన మూడు బ్యాటరీ స్వచ్ఛరథాలను సోమవారం ఆయన కలెక్టరేట్‌లో ప్రారంభించారు. ప్రతి 'ఈ-ఆటో' విలువ రూ.1.40 లక్షలు ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో వ్యర్థాల సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణకు వాహనాలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఎంపీపీ శ్రీనివాసరావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్ఈ రామస్వామి, పంచాయతీరాజ్ డీఈ సత్యనారాయణ, ఏపీడీ అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛరథాలను ప్రారంభిస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

పెందుర్తి, న్యూస్‌టుడే: స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో చేపట్టిన రెండు రోజుల ప్రాంగణ ఎంపికలు సోమవారం ప్రారంభమయ్యాయి. ప్రిన్సిపల్ ఫ్లోరా, కరస్పాండెంట్ వియోలిన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐబీఎం, సిస్కో, డెల్, హెచ్‌పీ వంటి బహుళ సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొని అభ్యర్థులకు తొలి దశ ఇంటర్వ్యూలు నిర్వహించారు. రెండో దశ ఇంటర్వ్యూలను మంగళవారం చేపడతామని, కొత్తగా పాస్ అయిన వారు సైతం పాల్గొనవచ్చని కరస్పాండెంట్ పేర్కొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న వివిధ సంస్థల ప్రతినిధులు

ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండలంలో ఇంటర్మీడియట్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ప్రథమ సంవత్సర జనరల్, ఒకేషనల్ విభాగాలకు సంబంధించిన పరీక్షలు జరిగాయి. పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బయట ప్రభుత్వ కేంద్రాన్ని కేటాయించారు. ప్రైవేట్ అవసరమైన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం ఆ సదుపాయం ఏర్పాటు చేసింది. పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏడు కేంద్రాల్లో ఈ పరీక్షలు జరిగాయి. ఆయా కేంద్రాల వద్ద పెందుర్తి సీఐ కె.వి. సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం స్టేషన్ నుంచి పరీక్ష పత్రాలు రవాణా చేసే సమయంలో అధ్యాపకులు, పోలీసు సిబ్బందికి సీఐ సూచనలిచ్చారు.

పరవాడ, సబ్బవరం, న్యూస్‌టుడే: పరవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థులు 417 మందికి గాను 403 మంది హాజరైనట్లు పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ జామి లక్ష్మీకుమారి తెలిపారు. ఈ కేంద్రాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీ చేసింది. డిపార్టుమెంటల్ అధికారిగా సతీష్‌కుమార్ వ్యవహరించారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు ★ సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనూ ఈ పరీక్షలు తొలిరోజు ప్రశాంతంగా జరిగాయి. పి.సూర్యశ్రీ, బి.మురళీధర్ తదితర అధికారులు పర్యవేక్షించారు.

పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద పరీక్ష అనంతరం విద్యార్థుల కోలాహలం

బిల్లుల ఉపసంహరణకు డిమాండ్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని విశాఖ జిల్లా పింఛనుదారుల సంఘం అధ్యక్ష, కోశాధికారులు డీడీ ప్రసాదరావు, టి.గోపాలకృష్ణ కోరారు. పింఛనుదారులకు ఇబ్బంది కలిగించేలా ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన బిల్లులను ఉపసంహరించుకోవాలని కోరుతూ ఈనెల 22, 23న హరియాణాలో అఖిల భారత పింఛనుదారుల సమాఖ్య ఆధ్వర్యంలో మహాసభలు జరిగాయి. ఆయా సభలకు హాజరైన జిల్లా ప్రతినిధులు పలు సమస్యలపై ప్రస్తావించి, నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్రం స్పందించి న్యాయం చేకపోతే... ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

వేపగుంట, న్యూస్‌టుడే: సింహపురికాలనీ 11 కేవీ విద్యుత్ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా అప్పన్నపాలెం, జేఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీ, సింహపురి లేఅవుట్ ఫేజ్-1, ఫేజ్-2, పద్మావతినగర్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏపీఈపీడీసీఎల్ జోన్-3 ఈఈ బి.సింహాచలం నాయుడు తెలిపారు.

నేడు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్ మంగళవారం విశాఖ రానున్నారు. విజయవాడ నుంచి ఉదయం 8.30 గంటలకు నగరానికి చేరుకుని, స్థానికంగా ఏర్పాటు చేసే కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం తిరిగి విజయవాడకు పయనమవుతారు.

భూసమస్యలపై 115 అర్జీలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : రెవెన్యూ సంబంధిత సమస్యలపై సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌కు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు 115 వినతులు అందజేశారు. విశాఖ, భీమిలి ఆర్డీఓలు సుధాసాగర్, సంగీత్‌మాథుర్, ఆయా మండలాలకు చెందిన తహసీల్దార్లు, పలువురు డిప్యూటీ కలెక్టర్లు పాల్గొన్నారు. ఆయా సమస్యలపై ఆరా తీసి, పరిష్కారానికి హామీ ఇచ్చారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఆర్డీఓలు, తహసీల్దార్లు, డిప్యూటీ కలెక్టర్లు

'వికసిత భారత్ - ఏయూ అవకాశాలు' గోడపత్రిక ఆవిష్కరణ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏయూ ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో 'వికసిత భారత్, స్వర్ణాంధ్ర 2047 - ఏయూ అవకాశాలు' అనే అంశంపై నిర్వహించనున్న ప్యానెల్ డిస్కషన్ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. మార్చి 7న ఇంజినీరింగ్ కళాశాలలోని డాక్టర్ వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో ప్యానెల్ డిస్కషన్ జరగనుందన్నారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాలల్లో చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదిగి వివిధ రంగాల్లో స్థిరపడ్డ వారు హాజరై ప్రసంగించనున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఐవీఎన్ఎస్‌కే విశ్వనాథరావు, వీఆర్ రావు, ఎస్.జోగేంద్ర, సీహెచ్ రవిశంకర్, డీన్‌లు ఆచార్య డి.లలితాభాస్కరి, ఆచార్య కె.రాజేంద్రప్రసాద్, డి.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

వికసిత భారత్ గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఏయూ వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్, తదితరులు

క్వాంటమ్ కంప్యూటింగ్‌పై సదస్సు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ గాయత్రీ విద్యా పరిషత్ (జీవీపీ) డిగ్రీ అండ్ పీజీ కోర్సుల కళాశాలలో 'క్వాంటమ్ కంప్యూటింగ్ ఫర్ జెన్-జెడ్' అనే అంశంపై సోమవారం సాంకేతిక సదస్సును ప్రారంభించారు. జీవీపీలో కొత్తగా నెలకొల్పిన క్వాంటమ్ ఇన్నోవేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ సదస్సు మూడు రోజుల పాటు జరగనుంది. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.ఎస్.బోస్, సభ్యుడు ప్రొఫెసర్ పి.వి.శర్మ మాట్లాడారు. పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థుల్లో క్వాంటమ్ కంప్యూటింగ్‌పై అవగాహన, ఆధునిక సాంకేతిక రంగాల్లో నైపుణ్యత పెంపొందించే లక్ష్యంగా ఈ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. సెంటర్ కన్వీనర్ డాక్టర్ శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

'గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావడం నా అదృష్టం'

సబ్బవరం, న్యూస్‌టుడే: గ్లోబల్ సమ్మిట్‌కు హాజరై తిరిగి వచ్చిన సందర్భంగా అనకాపల్లి జిల్లా సబ్బవరం ప్రతిభ విద్యాలయం విద్యార్థిని దొడ్డి హర్షితను సోమవారం పలువురు అభినందించారు. ఆమె ఈనెల 19న దిల్లీలోని భారత్ మండపంలో జరిగిన గ్లోబల్ సమ్మిట్‌కు హాజరైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 'గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావడం నా అదృష్టం. ఇండియా థింకర్ ప్రెన్యూర్ ఛాలెంజ్‌లో టాప్ 50లో ఒకరిగా నిలిచా. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నాయని తెలిసి కూడా ఈ సమ్మిట్‌లో పాల్గొనేందుకు నా తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం ఎంతో ప్రోత్సహించారు. అక్కడ నా ప్రాజెక్టుకు మంచి స్పందన వచ్చింది. ఈ విషయంలో మెంటార్ రాజశేఖర్ ఎంతో సహకరించారు. ఆస్ట్రేలియాలో స్థిరపడిన ఓ వ్యక్తి నా ఆలోచనను మెచ్చుకున్నారు.' అని ఆమె పేర్కొంది. అనంతరం హర్షితను నిర్వాహకులు ఆదిరెడ్డి రమణ, డైరెక్టర్ శరత్ తేజ, వైస్ ప్రిన్సిపల్ కనకమహాలక్ష్మి, రాజశేఖర్, పూజిత తదితరులు అభినందించారు.

దొడ్డి హర్షితను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్య ప్రతినిధులు, ఉపాధ్యాయులు

IN THE COURT OF THE HON'BLE
ADDL. DISTRICT JUDGE CHEVELLA
RANGAREDDY DISTRICT
AT: CHEVELLA
I.A.No. 1384 OF 2025
IN
O.S No. 729 OF 2025
Between:
B. Satyanarayana & others.
... Petitioner/ Plaintiffs
AND
B. Laxmi & others
...Respondents/ Defendants
To
Aloysis Wicket S/o. Wicket S. Ignativs, Aged 60 years, Occ: Finance Manager, R/o. Plot No.188, Simhadri Puram Colony, H.B. Colony, Visakhapatnam-530 022, AP.
NOTICE
Whereas the Petitioner /Plaintiffs filed the above case against you & others. The case is posted on 10-03-2026 for your appearance before the said court on the said date at 10: 30 AM., if you fails to appear on the said date and time before the said court the case will be decided as per law.
// BY ORDER OF THE COURT //
P. RAVI, Advocate,
Sangareddy, Cell: 9440848595

మాతృభాషా దినోత్సవ పోటీల్లో ప్రతిభ

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం నిర్వహించిన పోటీల్లో స్థానిక ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల విద్యార్థులు మెరుగైన ప్రదర్శన చేసినట్లు ప్రధానోపాధ్యాయిని కవిత తెలిపారు. పద్యం, భావం చెప్పడంలో ఎస్.కృష్ణచరిత ప్రథమ స్థానం, తెలుగు అక్షరాలతో చిత్రలేఖనం అంశంలో వి.అమృత వర్షిణి, కె.భాగ్యశ్రీ ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సంబంధిత విద్యార్థినులను అభినందించారు.

జ్ఞాపికలు అందుకున్న విద్యార్థినులతో ప్రధానోపాధ్యాయిని కవిత, ఉపాధ్యాయులు

అంగన్‌వాడీలకు కనీస వేతనాలు చెల్లించాలి

కార్పొరేషన్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీలకు కనీస వేతనాలు చెల్లించాలని, కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటలక్ష్మి కోరారు. పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద అంగన్‌వాడీలు నిరసన చేపట్టారు. వైకాపా హయాంలో చేపట్టిన ఆందోళనలకు చంద్రబాబునాయుడు, లోకేశ్, పవన్‌కల్యాణ్ మద్దతు ప్రకటించారని, అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యల్ని పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తగిన న్యాయం చేయాలని కోరారు. సంఘం సభ్యులు నూకరత్నం, తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

శ్రీశ్రీశ్రీ పైడిమాంబ అమ్మవారి మహోత్సవం
మా ఆరాధ్యదైవం శ్రీశ్రీశ్రీ పైడిమాంబ అమ్మవారి మహోత్సవంనకు
విచ్చేయు భక్త జనావళికి, విద్యార్థినీ విద్యార్థులకు,
వారి తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు
స్వాగత శుభాకాంక్షలు
SUMEDHA VIDYANIKETAN
Near: Sub Station
Parawada New Colony, 9866149758
డా॥ K. విజయలక్ష్మి

శ్రీశ్రీశ్రీ పరదేశిమాంబ అమ్మవారి మహోత్సవం
మా ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ పరదేశిమాంబ అమ్మవారి జాతర మహోత్సవానికి విచ్చేయు భక్త జనావళికి
స్వాగత శుభాకాంక్షలు
పైల రామారావు
Ex. సర్పంచ్ - తానాం, పరవాడ మండలం

అష్టలక్ష్మీ నమోస్తుతే..

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రి క్షేత్రంలో జరుగుతున్న ఫాల్గుణ పక్షోత్సవాల్లో భాగంగా సోమవారం మహాలక్ష్మీ అమ్మవారి సన్నిధిలో భక్తజనం అష్టలక్ష్మీ స్తోత్ర పారాయణం చేశారు. ఆలయ ప్రధానార్చకులు మహర్షి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు సిరుల తల్లిని విశేషంగా అలంకరించి శ్రీసూక్త సహిత కుంకుమార్చన జరిపారు. ధూపదీప సేవలు చేసి నివేదనలు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక పారాయణం చేశారు. అర్చకులు భక్తులను వేద మంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.

ఘనంగా అమ్మవారి ఉత్సవాలు...

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ పైడిమాంబ, తానాం పరదేశిమాంబ అమ్మవారి ఉత్సవాలు రెండోరోజు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటుచేసిన ఎల్ఈడీ విద్యుత్తు దీపాలంకరణ ఆకట్టుకుంది. అమ్మవారి గరగను, ఘటాలను గ్రామపురవీధుల్లో ఊరేగించారు. పెద్దఎత్తున బాణసంచా కాల్చారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గ్రామ పెద్దలు, ఉత్సవకమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పరవాడలో పైడిమాంబ గరగ ఊరేగింపు

గ్రామాల్లో జాతరకు భారీ ఏరాట్లు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ పైడిమాంబ, తానాం పరదేశిమాంబ, దేశపాత్రునిపాలెం పోలమాంబ అమ్మవారి జాతర మంగళవారం జరగనుంది. ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. సాయంత్రం అమ్మవార్ల అనుపోత్సవం, రాత్రికి పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. సీఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

కల్యాణం..కమనీయం

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: నాయుడుతోట సమీప రవినగర్ శేషాద్రి శిఖరంపై గల కల్యాణ వేంకటేశ్వస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి వారి కల్యాణోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అన్నసమారాధన చేపట్టారు. బ్రహ్మోత్సవాల చివరిరోజైన మంగళవారం చక్రస్నానం తదితర కార్యక్రమాలు జరుగుతాయని అర్చకులు శ్రీనివాసస్వామి తెలిపారు.


రవినగర్ శేషాద్రి శిఖరంపై కల్యాణ వేడుక నిర్వహిస్తున్న అర్చకులు

ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపనకు అంకురార్పణ

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరి క్షేత్రపాలకుడు బాలాత్రిపుర సుందరీ సమేత త్రిపురాంతక స్వామి ఆలయ ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠాపన ప్రక్రియకు పండితులు సోమవారం శాస్త్రోక్తంగా అంకురార్పణ చేశారు. ఆలయ ప్రధానార్చకులు వెంకటరమణమూర్తి శర్మ నేతృత్వంలో పండితులు వైదిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పార్వతీ పరమేశ్వరుల ఉత్సవమూర్తులను శోభాయమానంగా అలంకరించి నాదస్వర మంగళవాయిద్యాల నడుమ ఆలయ ప్రదక్షిణగా యాగశాల ప్రవేశం జరిపించారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, కుంభావాహన పూజలు జరిపారు. సాయంత్రం మృత్సంగ్రహణం, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠాపన, హోమం, ధ్వజారోహణ కార్యక్రమం జరిగాయి. సింహాచలం దేవస్థానం ఈవో జె.వెంకటరావు సతీసమేతంగా పూజల్లో పాల్గొని కంకణధారణ చేశారు. మంగళవారం విశేష హోమాలు, పూజలు, గ్రామ తిరువీధి జరగనున్నాయి.

పూజల్లో పాల్గొన్న ఈవో వెంకటరావు దంపతులు

శ్రీశ్రీశ్రీ పరదేశిమాంబ అమ్మవారి జాతర మహోత్సవ శుభాకాంక్షలు
మా ఇలవేల్పు, అందరి ఆరాధ్యదైవం
శ్రీశ్రీశ్రీ పరదేశిమాంబ అమ్మవారి జాతర
మహోత్సవానికి విచ్చేయుచున్న ప్రియతమ నాయకులకు, అశేష భక్తజనావళికి మా హృదయపూర్వక స్వాగత శుభాకాంక్షలు.
కన్నూరు వెంకటరమణ
Ex. వైస్ ఛైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ
శ్రీమతి కన్నూరు దేవి
సర్పంచ్, తానాం

(c) eenadu

కంటికి ఇంపుగా

ఆస్వాదించే మనసుండాలి గానీ ప్రతి దృశ్యంలోనూ రమణీయం దాగి ఉంటుంది. గతంలో ఎండిన శింగనమల చెరువు, బోడికొండలతో కనిపించిన పరిస్థితి. కాలం మారింది. అభివృద్ధికి బాటలు పడ్డాయి. చెరువు నిండింది. కొండలు పచ్చగా మారాయి. ఈఅందాలకు గాలి మరలు తోడై ఆహ్లాదకర దృశ్యం ఆవిష్కృతం అయింది. - ఈనాడు, అనంతపురం

పింఛన్ కాజేత.. ఉద్యోగి సస్పెన్షన్

ఉరవకొండ, బ్రహ్మసముద్రం, న్యూస్‌టుడే: మృతి చెందిన వ్యక్తి పింఛన్‌ను అక్రమంగా కాజేస్తున్న బ్రహ్మసముద్రం మండలం భైరవానితిప్ప స్వర్ణగ్రామం సంక్షేమ సహాయకుడు తిప్పేస్వామిని విధుల నుంచి సస్పెండ్ చేస్తూ సోమవారం కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 19న 'ఈనాడు'లో 'పింఛన్ల పంపిణీలో.. చేతివాటం' శీర్షికన ప్రచురితమైన కథనానికి జిల్లా ఉన్నతాధికారులు స్పందించారు. విచారించి, బాధ్యుడైన అతడిని సస్పెండ్ చేశారు. 2022లో ఈ ఉద్యోగి ఉరవకొండ మండలం కౌకుంట్ల స్వర్ణగ్రామం-2లో విధులు నిర్వర్తించిన సమయంలో వై.రామాపురంలో మృతి చెందిన ఎర్రిస్వామికి చెందిన పింఛన్‌ను ఆ కుటుంబ సభ్యులకు తెలియకుండా కాజేశాడు. ఆ పింఛన్‌ను తాను పనిచేసే చోటుకు బదిలీ చేసుకుని అక్రమాన్ని కొనసాగించాడు. మృతుడి భార్య ఇటీవల పింఛన్ కోరుతూ పీజీఆర్ఎస్‌లో దరఖాస్తు చేయడంతో ఈ అక్రమం వెలుగు చూసింది.

28నే ఎన్టీఆర్ భరోసా పంపిణీకి ఏర్పాట్లు

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: మార్చి నెల ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల సొమ్ము ఈ నెల 28నే పంపిణీ చేయనున్నారు. ఈమేరకు డీఆర్‌డీఏకు సెర్ప్ కార్యాలయం నుంచి సమాచారం వచ్చింది. మార్చి 1న ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పెన్షన్ మొత్తాలను అర్హుల ఇళ్ల వద్దకు వెళ్లి అందజేస్తారు. ప్రతి నెలా అనంతపురం జిల్లాలో 2.77లక్షల మంది పింఛనుదారులకు రూ.123కోట్లు పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. ఏదైనా కారణాలతో 28న సొమ్ము అందుకోలేని వారికి మార్చి 2న మధ్యాహ్నం నుంచి స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డుల వద్ద అందజేస్తారు.

గుట్ట బద్దలు.. గ్రానైట్‌తో కాసులు

రాళ్లగుట్టలో నిరంతరం తవ్వకాలు ఇలా..

బయన్నపేటలో దోపిడీపర్వం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: బుక్కరాయసముద్రం మండల పరిధిలోని బయన్నపేట గ్రామ శివార్లలో రాళ్లగుట్ట ఉంది. ఇక్కడ రెండో శ్రేణి గ్రానైట్ ఉంటుంది. మూడేళ్లుగా అక్రమంగా తవ్వకాలు జరిపి రూ.కోట్ల విలువైన గ్రానైట్ రాళ్లను తరలిస్తున్నా సంబంధిత అధికారులకు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తికి సర్వే నంబరు 285లో 3.5 హెక్టార్ల ప్రభుత్వ రాళ్లగుట్టలో గ్రానైట్ క్వారీ నిర్వహించడానికి అనుమతులు ఇచ్చారు. 2023, జనవరి నాటికి లీజు అగ్రిమెంట్ ముగిసింది. దీంతో లీజుదారు క్వారీలో తన కార్యకలాపాలు ముగిస్తున్నానని... తనకు సంబంధం లేని వ్యక్తులు కొనసాగిస్తే చర్యలు తీసుకోవాలని మూడేళ్ల క్రితమే గనుల శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా యంత్రాంగం చోద్యం చూస్తుండటం గమనార్హం.

★ కొందరు అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో బయటి ప్రాంతాల చెందిన అక్రమార్కులు దందాను సాగిస్తున్నారు.

అనుమతులు లేకున్నా..

ఎలాంటి అనుమతులు లేకుండానే భారీ యంత్రాలతో తవ్వకాలు చేస్తున్నారు. సుమారు 6 టన్నుల నుంచి 7 టన్నుల ముడి గ్రానైట్‌ను వెలికితీసి రూ.50 వేలకు పైగా విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇక్కడ తవ్వినవాటిని తాడిపత్రిలోని పాలిష్ పరిశ్రమలకు పంపుతున్నారు. అక్రమంగా తవ్వకాలు సాగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టరు, గనులశాఖ, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేకుండా పోయిందని బయన్నపేట వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం భారీ యంత్రాలతో ప్రకృతి వనరులను కొల్లగొడుతున్నా పట్టించుకునే నాథుడే కరవయ్యారు. ఈ విషయంపై జిల్లా మైనింగ్ అధికారి ఆదినారాయణను వివరణ కోరగా బయన్నపేటలో అక్రమ తవ్వకాలు జరుపుతున్న వారిని గుర్తించి కఠినచర్యలు తీసుకుంటామన్నారు.

పుట్టగొడుగై ఆసరా

గుంతకల్లు, న్యూస్‌టుడే : సాగులో వినూత్నంగా రాబడి తీసుకోవాలని ఎంతో మంది ప్రయత్నాలు చేస్తుంటారు. అలాంటి వారిలో గుత్తి డీజిల్ లోకో షెడ్డులో టెక్నీషియన్‌గా పని చేస్తున్న రామాంజనేయులు పుట్టగొడుగుల సాగు ఎంచుకొన్నాడు.

✦ ప్రాంతీయ పట్టణంలోని తిలక్‌నగర్‌లో రామాంజనేయులు, శిరీష దంపతులు పుట్టగొడుగుల సాగుచేస్తున్నారు. మట్టి, వరిగడ్డి సాయంతో సేంద్రియ ఎరువులని వాడుతూ పండిస్తున్నారు. వాటి విత్తనాలను హైదరాబాద్, బెంగళూరు, గుల్బర్గాల్లో కొనుగోలు చేస్తున్నారు. వాటిని పండించడానికి ప్రత్యేకంగా షెడ్లను నిర్మించుకొని చేపట్టడంతో ఆసరాగా నిలుస్తోంది.

ఉత్పత్తి ఇలా..

మొలకలు : జొన్నల నుంచి ఉత్పత్తి చేసిన స్పాను వరిగడ్డి, మట్టితో తయారు చేసిన బెడ్‌లో ఉంచుతారు. 25 రోజుల నుంచి పుట్టగొడుగులు మొలకలు రావడం ప్రారంభం అవుతాయి.

అమ్మకం : కిలో రూ.300 నుంచి రూ.350 వరకు అమ్ముతున్నారు. ప్రతినెలా 300 కిలోలకు పైగా పుట్టగొడుగులు వస్తాయి. **పోషకాలు :** మాంసానికి ప్రత్యామ్నాయంగా పోషక పదార్థాలున్న వంటకం. ప్రొటీన్లు, విటమిన్లు, జింక్ శరీరానికి ఉపయుక్తం. కొవ్వు శాతం తక్కువ.

పండించే విధానాలు.. ఉష్ణోగ్రత: పెంచే షెడ్డులో ఉష్ణోగ్రత 29 నుంచి 31 డిగ్రీల సెంటీగ్రేడు ఉండాలి. కంట్రోల్ పరికరం ద్వారా తేమశాతం 100 ఉండే విధంగా చూసుకోవాలి.

రకాలు: ఐదారు రకాలు ఉంటే ఇందులో పాల పుట్టగొడుగుల రకం చాలా మేలైనదని, తినడానికి రుచికరంగా ఉంటాయి.

ఇంకా విస్తరణ..

సాగు చేయడానికి ఎక్కువ జాగ్రత్తలు తీసుకుంటున్నాం. కుటుంబ సభ్యుల సహాయంతో సాగు చేస్తున్నాను. భవిష్యత్తులో సాగును విస్తరింప జేయాలని నిర్ణయించుకున్నాను. ఉత్పత్తి చేపట్టి మరిన్ని లాభాలు పొందేలా ప్రణాళికలు ఉన్నాయి. - రామాంజనేయులు

కోటలో శ్రీవారి కల్యాణం

గుత్తికోటలోని చారిత్రక లక్ష్మీనరసింహ స్వామి కల్యాణం సోమవారం కమనీయంగా సాగింది. ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. వేదపండితులు శ్రీదేవి, భూదేవి సమేత విగ్రహాలను ఉంచి కల్యాణం జరిపించారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కోటలో పండుగ వాతావరణం నెలకొంది. - న్యూస్‌టుడే, గుత్తి

తెల్లనివన్నీ పాలు కాదు

ధనదాహంతో కల్తీ

"ఇటీవల అనంతపురం నగరం బళ్లారి బైపాస్‌లోని ఓ హోటల్‌లో పెరుగును పరీక్షించగా కల్తీ అని తేలింది. జాయింట్ కలెక్టర్ నిర్వాహకులకు జరిమానా విధించారు."

"గతేడాది ఫిబ్రవరిలో రాప్తాడు మండలం బండమీదపల్లికి చెందిన రామిరెడ్డి మాల్టోడెక్స్ట్రిన్ అనే పిండి పదార్థంతో నకిలీ పాలు తయారు చేస్తూ విజిలెన్స్ అధికారులకు పట్టుబడ్డాడు. అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేసి ఛార్జిషీట్ దాఖలు చేశారు. ప్రస్తుతం జేసీ కోర్టులో నడుస్తోంది."

"శ్రీకంఠం సర్కిల్‌లో అనుమతులు, రిజిస్ట్రేషన్ లేకుండా లూజ్‌గా పాలు విక్రయిస్తున్నారు. అధికారులు ఇటీవలే నోటీసులు జారీ చేసినా స్పందించని పరిస్థితి."

ఈనాడు, అనంతపురం: పొద్దున్నే పాలు, పాలతో చేసిన టీ, కాఫీ తాగడం చాలామందికి అలవాటు. ఆరోగ్యకరమని పిల్లలకు పాలు తాగిస్తుంటారు. పాలు నాణ్యమైనవైతే నిజంగా మేలే.

➡ కొందరు అక్రమార్కులు వెన్నశాతం ఎక్కువ రావడానికి నూనె, చిక్కదనం కోసం పిండిపదార్థాలు, నురగ కోసం డిటర్జెంట్, యూరియా కలుపుతూ కల్తీ చేస్తున్నారు. రసాయనాలతో ఏకంగా సింథటిక్ పాలు తయారు చేసి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు.

➡ 2021 నుంచి ఇప్పటివరకు ఉమ్మడి అనంతపురంలో 57 చోట్ల నుంచి పాలు, పాల ఉత్పత్తుల నమూనాలను పరిశీలించగా.. 11వాటిలో కల్తీ ఉన్నట్లు గుర్తించారు.

ఇలా కనిపెట్టొచ్చు..

● పాలల్లో కల్తీని గుర్తించే 'మిల్క్ అడల్టరేషన్ టెస్టింగ్ కిట్‌లు' మార్కెట్లో దొరుకుతున్నాయి. రూ.250 నుంచి రూ.500 వరకు ఉంటున్నాయి.

● కొందరు పాలలో 20 శాతం వరకు నీరు కలిపి విక్రయిస్తున్నారు. స్వచ్ఛమైన పాలు 0.55 డిగ్రీల వద్ద గడ్డకడతాయి. ఈ ఉష్ణోగ్రత మారిందంటే నీరు కలిపారని అర్థం.

● ఒక గిన్నెను ఏటవాలుగా ఉంచి దానిపై ఒక చుక్క పాలను వేస్తే కిందకు జారుతుంది. అలా జారిన మార్గంలో గిన్నెపై తెల్లటిచారలు కనిపిస్తే అవి స్వచ్ఛమైన పాలు.

● చెంచాలో 2-3 మి.లీ పాలను అంతే మొత్తం నీటితో మరగబెట్టి చల్లార్చాక అందులో టించర్ అయోడిన్ 5 చుక్కలు వేయాలి. నీలిరంగులోకి మారితే పిండిపదార్థాలు కలిపినట్లు.

● మెడికల్ షాపుల్లో దొరికే 'యూరియాసే స్ట్రిప్స్'పై పాలు చుక్కలు వేయగానే గీతలు కనిపించాయంటే యూరియా కలిపారని అర్థం.

ఆదమరిస్తే భూగర్భంలోకే..

తాడిపత్రిలో ప్రధాన కూడలి అది. నిత్యం వేల సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగిస్తుంటాయి. అనంతపురం, కడప, యల్లనూరు వైపు వెళ్లే వాహనాలతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఈ మలుపులో భూగర్భ మురుగు పైపులను శుభ్రం చేసేందుకు తీసిన గుంత అత్యంత ప్రమాదకర రీతిలో ఉంది. ఇనుప గ్రిల్ లేదు. హెచ్చరిక బోర్డులేదు. తాత్కాలిక పరిష్కారానికి నాపరాళ్ల బండలను వేయడంతో అవి కాస్తా విరిగి కాలువలోనే పడ్డాయి. మున్సిపల్ ఏఈ నాగేంద్ర వివరణ కోరగా మలుపులో ఉన్న గుంతను మూసేసి వాహనదారులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్‌టుడే, తాడిపత్రి

డబ్బులిస్తామన్నా.. వివరాలేవీ?

ఫీజు బకాయి చెల్లింపు గందరగోళం

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: వేల సంఖ్యలో విద్యార్థుల సమాచారం అందకపోవడంతో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఎలా ఇవ్వాలో అధికారులకు పాలుపోవడం లేదు. సర్వే ప్రక్రియ పూర్తయి, బకాయి ఫీజు మొత్తం చెల్లిస్తామంటున్నా ఆ విద్యార్థులు వివరాలు ఇవ్వకుండా ఎందుకు దూరంగా ఉన్నారో అంతుచిక్కడం లేదు. వైకాపా హయాంలో 2023-24 విద్యా ఏడాదికి సంబంధించి మూడు విడతల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు. ఆ మొత్తాన్ని ఇస్తామని కూటమి ప్రభుత్వం చెప్పడంతో, ఆ లెక్కలు తేల్చే పనిని సాంఘిక సంక్షేమ విభాగం జిల్లాలోని గ్రామ, వార్డు సచివాలయాల సంక్షేమ కార్యదర్శులకు అప్పగించింది.

అనంతపురం జిల్లాలో ఇదీ పరిస్థితి

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి: రూ. 29కోట్లు

అర్హులైన విద్యార్థులు: 33,570

సర్వేలో వివరాలిచ్చింది: 30,350

ఇవ్వని వారు: 3,220

సొమ్ము ఇచ్చేందుకు తర్జనభర్జన

విద్యార్థుల కోర్సులు పూర్తయ్యాయి. ఆయా కళాశాలలు ఒత్తిడితో కొందరు ఫీజులు చెల్లించి సర్టిఫికెట్లు పొందారు. ఇంకొందరు ఫీజులు చెల్లించలేక మిన్నకుండిపోయారు. అనంతపురం జిల్లాలోని సచివాలయాల వారీగా విద్యార్థులు ఫీజులు చెల్లించి ఉంటే రసీదులు, చేయని పక్షంలో ఆయా వివరాలు అందజేశారు. ఈమేరకు యాప్‌లో సచివాలయం ఉద్యోగులు సంబంధిత డేటాను అనుసంధానం చేశారు. ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు మొత్తం సొమ్ము జమైంది. అవసరమైన వివరాలు ఇవ్వని విద్యార్థులకు ఏవిధంగా రీయింబర్స్‌మెంటు చేస్తారన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇటీవల 2024-25 ఆర్థిక ఏడాదికి నిధులు విడుదల చేయగా, పాత బకాయిలపై ఇంకా స్పష్టత ఇవ్వలేదు.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (సా॥)	సహర్ (ఉ॥)
అనంతపురం	6.27	5.23
గుంతకల్లు	6.31	5.18
తాడిపత్రి	6.29	5.15

ఏడిపిస్తారు..

తెల్లారింది.. ఉదయ్ సెల్‌కు మెసేజ్ వచ్చింది. డీపీ (డిస్‌ప్లే పిక్చర్) చూస్తే అమ్మాయి బొమ్మ. పేరు శిల్ప. ఆసక్తిగా ఓపెన్ చేశాడు. హాయ్ అన్నాడు. పరిచయాలు మొదలు.. అభిరుచులన్నీ మెసేజ్ రూపంలోనే వివరించాడు. ముచ్చట్లు, పొగడ్తలు, నవ్వులు.. అన్నీ ఎమోజీలు పెడుతూ చాటింగ్‌తో కానిచ్చేశాడు.

మరుసటి దినం..

శిల్ప మెచ్చుకోలు కోసం లవ్ సింబల్స్, కాసింత లోతైన డిస్కషన్స్ జరిగాయి. సంభాషణ ముందుకు సాగించేందుకు 'కాల్ మాట్లాడుకుందామా' అని మెసేజ్ పెట్టాడు. 'ఇప్పుడు బిజీ.. ఇంకెప్పుడైనా'.. అని రిప్లై..

వారం గడిచాక..

హలో, హాయ్ నుంచి మొదలైన సంభాషణ బుజ్జి, కన్నా, బంగారం లాంటి పదాలకు చేరింది. ఉదయ్ ప్రవర్తనలోనూ మార్పులు.. శిల్పపై ఇష్టం పెరిగిపోయింది. ముచ్చట్ల మెసేజ్‌లు.. ముద్దుల సింబల్స్ దాకా చేరింది. తన వివరాలను అన్నీ దాచుకోకుండా చెప్పేశాడు. కాస్త ధైర్యం తెచ్చుకొని మనం కలుద్దామా..అని మెసేజ్ పంపాడు. తప్పకుండా.. అంటూ అవతలి నుంచి రిప్లై.. ఇక చూస్కో గాల్లో తేలడం మొదలుపెట్టాడు.

కలవడానికి ముందు..

శిల్ప మాటలు వినాలని ఆరాటం.. ఒకసారి కాల్ చేయనా అన్న మెసేజ్‌కు.. ఎలాగూ రేపు కలుస్తున్నాం కదా.. కళ్లలో కళ్లు పెట్టి మాట్లాడుకుందాం.. అని సమాధానం వచ్చింది. ఉదయ్ ముఖం సిగ్గు మొగ్గలైంది. కుతూహలం రెండింతలైంది.

కలిసే రోజు..

ఉదయ్‌కి కాళ్లు ఆడటం లేదు. బుజ్జీ నాకు నీలం రంగు చీరంటే ఇష్టం.. ఆ రంగు చీర కట్టుకొని వస్తావా.. అని మెసేజ్ టైపు చేస్తుండగా.. అవతలి నుంచి ఠక్కున ఓ మెసేజ్ వచ్చింది. దాన్ని చూసి డంగై పోయాడు. ఊహలు, కలలు వెక్కిరించాయి. ఇంతకీ వచ్చిన రిప్లై ఏంటంటే.. బంగారం.. నేను అమ్మాయిని కాదు అబ్బాయినే.. అని..

ఆందోళన..

శిల్ప ఆడ మనిషి అనుకొని మొత్తం అకౌంట్ నంబర్లు, ఆధార్ కార్డుతో సహా అన్నీ వివరాలు చెప్పేశా.. జరగరానిదేదైనా జరుగుతుందేమోనన్న బెంగతో సైబర్ పోలీసుల వద్దకు పరిగెత్తాడు..

ఉమ్మడి అనంతపురం జిల్లాలో (అంచనా)

ఫేక్ డీపీలను నమ్మి మోసపోతున్నవారు: సగటున నెలకు 6 నుంచి 10 మంది

వలపు వల పేరుతో : నెలకు సగటున నలుగురు..

– అనంతపురం డెస్క్

బీరువా తెరుచుకుంది.. అక్రమం రుజువైంది!

➤ గుంతకల్లు సహకార సంఘంలో పైకం పక్కదారి ➤ముగ్గురు ఉద్యోగుల సరెండర్

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: గుంతకల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఉద్యోగుల అక్రమాలు వెలుగు చూశాయి. పాలకవర్గానికి తెలియకుండా రూ.18.06 లక్షల కొత్త రుణాలు ఇవ్వడమే కాకుండా.. రైతులకు తెలియకుండా రుణాలను నవీకరణ చేయడం సంచలనం రేపుతోంది. సొసైటీ ఉద్యోగులు, బ్యాంకు అధికారులు కుమ్మక్కై అక్రమాలకు ఒడిగట్టినట్లు తెలుస్తోంది. ఒక ఉద్యోగి బీరువాలో అనధికారికంగా ఆరు ఉంగరాలు, ఒక గొలుసు, రూ.90 వేలనగదు ఉన్నట్లు నిగ్గు తేల్చారు. సొసైటీ సీఈఓ కుళ్లాయప్ప, స్టాఫ్ అసిస్టెంట్లు మధుకృష్ణ, అంజనరెడ్డిలను పాలకవర్గం సరెండరు చేసింది.

తేలిన నిజాలు..

గుంతకల్లు సొసైటీలో అక్రమాలు జరుగుతున్నట్లు డీఎల్‌సీఓ వెంకటరామిరెడ్డికి ఛైర్మన్ మస్తానప్ప ఫిర్యాదు చేశారు. సహకారశాఖ సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఎంవీ సుజాతమ్మను విచారణ అధికారిణిగా నియమించారు. రెండు నెలలు విచారణ జరిపి నిగ్గు తేల్చారు. సంఘం తీర్మానం లేకుండా రూ.18 లక్షలు కొత్తరుణాలు మంజూరు చేసినట్లు తేలింది. సొసైటీ సీఈఓ కుళ్లాయప్ప, బ్యాంకు అధికారులు పుల్లయ్య, సూపర్‌వైజర్ ఫిరోజ్‌బేగం పాత్ర ఉన్నట్లు స్పష్టమైంది.

అక్రమ పద్ధతుల్లో రుణాలు

- మస్తానప్ప, గుంతకల్లు సొసైటీ ఛైర్మన్

రూ.18.06 లక్షల రుణాలు ఎలాంటి తీర్మానం లేకుండా మంజూరు చేసిన విషయం వాస్తవమే. సొసైటీ ఉద్యోగులను సరెండర్ చేశాం. బ్యాంకు అధికారులను బదిలీ చేయాలని కోరాం. లోతైన విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం.

✦ ఒకరుణం మంజూరుకు పాలకవర్గం తీర్మానం, అర్హత పత్రాలు సమర్పించాలి. కాసులకు కక్కుర్తిపడి అధికారులు పాలకవర్గానికి తెలియకుండా రుణాలు మంజూరు చేయడం వివాదాస్పదైంది. రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ అయినప్పటికీ వారితో ఎంతమేరకు వసూలు చేశారన్నది తేలాల్సి ఉంది.

✦ రైతుల ఆమోదం లేకుండా రూ.6 కోట్ల మేరకు రుణాలను నవీకరించారు. కొందరు రైతులతో డిమాండ్ చేసి కమీషన్ తీసుకున్నట్లు తేలింది.

✦ వైకాపా ప్రభుత్వ హయాంలో స్టాఫ్ అసిస్టెంట్లుగా అక్రమ పద్ధతుల్లో ఉద్యోగాలు పొంది పాలకవర్గానికి తెలియకుండా ఏకంగా జీతాలను రూ.23 వేల వరకు పెంచుకోవడంపైనా వివాదం నడుస్తోంది.

ఏకరువుకూ కష్టాలే

మొరాయించిన సర్వర్

వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులను బృందాలుగా ఏర్పాటు చేసి అర్జీలు రాసి ఇచ్చేవారు. పది కౌంటర్లు ఏర్పాటు చేసినా కొన్ని మాత్రమే పని చేశాయి. మరోవైపు సర్వర్ మొరాయించింది. ఎండవేడిమికి తట్టుకోలేక విలవిల్లాడారు. రెవెన్యూ భవన్‌లో ఏసీలు పని చేయలేదు. ఫ్యాన్లు ఊసేలేదు. వచ్చే వారం నుంచైనా తగినన్ని షామియానాలు, తాగునీరు, ఏసీలు సక్రమంగా పనిచేసేలా చూడాల్సి ఉంది.

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: రెండు వారాల విరామం తర్వాత ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) కార్యక్రమం జరగడంతో అర్జీదారులు అధికసంఖ్యలో తరలివచ్చారు. సోమవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. అర్జీ రాయించుకోడానికి.. ఆన్‌లైన్‌లో నమోదు.. అధికారులకు ఇవ్వడానికి గంటలకొద్దీ నిరీక్షించాల్సి వచ్చింది. మండేఎండలోనే గంటకుపైగా వరుసలో నిల్చోవాల్సి వచ్చింది. తాగునీరు అందుబాటులో లేదు. నీడ కోసం చిన్న షామియాన వేశారంతే. ఒక్కరోజే 696 అర్జీలు రావడం విశేషం.

40 టన్నుల టమాటా కొనుగోలు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: ఈనెల 22న 'ఈనాడు'లో 'టమాటా కొనుగోళ్లు కొన్నాళ్లేనా?' శీర్షికన ప్రచురితమైన కథనంపై మార్కెటింగ్ శాఖ అధికారులు స్పందించారు. సోమవారం ఉదయం కక్కలపల్లి టమాటా మార్కెట్‌ను జిల్లా మార్కెటింగ్ శాఖ ఏడీ రాఘవేంద్రకుమార్, గ్రేడ్-2 కార్యదర్శి రూప్‌కుమార్ సందర్శించారు. సోమవారం మార్కెట్‌లో కిలో రూ.5.50-6.50 చొప్పున టమాటాలు కొనుగోలు చేశారు.

✦ కక్కలపల్లి మార్కెట్‌లో టమాటా ధరలు తగ్గడంతో జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు జిల్లా మార్కెటింగ్ శాఖ 350 టన్నులు కొనుగోలు చేసి ఇతర జిల్లాలకు ఎగుమతి చేసింది. దీనికి సంబంధించి రూ.34,44,035 బకాయి ఉన్నట్లు అధికారులు తెలిపారు. చెల్లింపులు ఆలస్యమవడంతోనే కొనుగోలు చేయలేని పరిస్థితిలో ఉన్నామని ఓ అధికారి చెప్పడం గమనార్హం.

చిత్తూరు, శ్రీకాళహస్తి, వైఎస్సార్ కడప, హిందూపురం, జమ్మలమడుగు, నంద్యాల, రాయచోటి, నాయుడుపేట, రాజంపేట, ఎమ్మిగనూరు పట్టణాలకు 4 టన్నుల చొప్పున 40 టన్నులు లారీల్లో పంపాం. - ఏడీఎం

ప్రగతి మార్గానికి ఉన్నతి

● రాష్ట్రస్థాయిలో అనంత తృతీయ స్థానం

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: వెనుకబడిన కుటుంబాలకు ఉన్నతి నిధులు ఉన్నతమైన మార్గంగా మారాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ మహిళా సంఘాల్లోని సభ్యులకు ఉన్నతి, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు నేరుగా వారికే వినియోగించి వెనుకబడిన కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయి. వైకాపా హయాంలో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన సబ్ ప్లాన్ నిధులను కూడా పక్కదారి పట్టించడంతో ఆ నిధులు నేరుగా వారికి దక్కకుండా పోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేటాయించిన నిధులు వారికే వినియోగించే విధంగా గత ఆర్థిక సంవత్సరం నుంచే ప్రారంభించడంతో ఆ ఫలాలు తాజాగా కన్పిస్తున్నాయి.

భయం నుంచి భరోసా దిశగా..

రాయదుర్గం మండలం రాయంపల్లికి చెందిన గంగమ్మ 40 సెంట్లలో నర్సరీ పెట్టారు. వివిధ రకాల కూరగాయలకు సంబంధించి రైతులకు ఒక్కో మొక్క 40 పైసలు చొప్పున విక్రయిస్తారు. ఈలెక్కన 5 లక్షల మొక్కలు వస్తాయి. 8 నెలలపాటు నర్సరీ పెట్టి.. అన్ని ఖర్చులు పోయి కనీసం రూ.1.50 లక్షలు ఆదాయం పొందుతున్నారు. గతంలో చాలా ఇబ్బందులు పడేవాళ్లం. వాటికి తట్టుకోలేక పిల్లల చదువులు మాన్పించాం. తర్వాత అరుంధతి సంఘంతో పాటు ఉన్నతి ద్వారా రూ.2.50 లక్షల రుణం పొంది భయం లేకుండా జీవనం సాగిస్తున్నాం. - గంగమ్మ, రాయంపల్లి

రుణఫలం..

లక్ష్యసాధన : ఉన్నతి పథకం ద్వారా అనంతపురం జిల్లా లక్ష్యాన్ని అధిగమించింది. కేటాయించిన వాటి కంటే సెర్ప్ నుంచి ఇంకా అదనంగా నిధులను అందించి రాష్ట్రంలో అనంతపురం జిల్లా మూడో స్థానంలో నిలిచింది.

రుణాలు : గ్రామాల్లో ఆయా ప్రాంతాలకు అనువైన వాటిని ఎంపిక చేసుకుంటే సంఘం నుంచి ఇచ్చే రుణాలతోపాటు రూ.50 వేల నుంచి లక్షవరకు ఉన్నతి పథకం ద్వారా వడ్డీ లేని రుణాలు అందించారు.

వ్యాపారాలు : నర్సరీలు, హోటళ్లు, అంగళ్లు, చిరుధాన్యాలు, పిండిమిషన్లు, జ్యూస్ దుకాణాలు, షామియానా, పూల వ్యాపారం, బట్టల వ్యాపారం, గుజిరీ యూనిట్లు అందజేశారు.

● అనంతపురం జిల్లాలో అత్యధికంగా రుణాలు పొందిన నియోజకవర్గం: **శింగనమల (731 మంది మహిళలు)**

● శ్రీసత్యసాయి జిల్లాకు రూ.14.90 కోట్లు 3,081 మందికి ఇవ్వాలని లక్ష్యాన్ని నిర్దేశించగా ఇప్పటి దాకా రూ.8.47 కోట్లు 1156 మందికి రుణాలు ఇచ్చి రాష్ట్రంలో 14వ స్థానంలో నిలిచింది.

సంపు.. కలుషితం కంపు

తాగునీటి సరఫరా అంటే ఎన్నో జాగ్రత్తలతో ముడిపడి ఉంటుంది. ఇందుకు భిన్నంగా కణేకల్లు మండలం సొల్లాపురం వద్ద హనకనహాళ్ గ్రామం వద్ద తాగునీటి సంపు వద్ద పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. సంపు నిండాక, నీరు చుట్టుపక్కల పరిసరాల్లో నిలిచి అధ్వానంగా మారింది. దీని పైకప్పు ద్వారానికి మూతలు లేవు. గాలికి మట్టి, దుమ్ము అందులోకి వెళ్తోంది. దాదాపు 3 వేల మందికి తాగునీరు అందించే ఈ సంపును తక్షణం బాగు చేయాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, కణేకల్లు



(c) eenadu

న్యాయపర సమస్యల్లో పేదలకు అండ

- అర్జీ రూపంలో అందిస్తే పరిష్కారం
- 'ఈనాడు-మీతోడు'లో డీఎల్ఎస్ఏ కార్యదర్శి ఎన్.రాజశేఖర్

ఫోన్‌లో సమస్య వింటున్న రాజశేఖర్

అనంతపురం (మూడోరోడ్డు), న్యూస్‌టుడే: మహిళలు, దివ్యాంగులు, విపత్తులతో నష్టపోయిన బాధితులు, రూ.3 లక్షల్లోపు వార్షికాదాయం కలిగిన పౌరులందరికీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ(డీఎల్ఎస్ఏ) అండగా ఉంటుందని ఆ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఎన్.రాజశేఖర్ తెలిపారు. ఆయన సోమవారం 'ఈనాడు-మీతోడు' కార్యక్రమంలో భాగంగా పాఠకులు అడిగిన న్యాయ సందేహాలకు సంస్థ నుంచి ఎలా సాయం పొందవచ్చో వివరించారు. జిల్లా కేంద్రంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థతో పాటు ఉమ్మడి జిల్లాలోని ప్రతి కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవాధికార సంస్థ(ఎంఎల్ఎస్ఏ)లు అందుబాటులో ఉన్నాయన్నారు. బాధితులు తెల్ల కాగితంపై సమస్య రాసి, అర్జీ రూపంలో అందించాలన్నారు. ఇరు వర్గాలను హాజరుపరిచి రాజీ మార్గంలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం పాఠకులు అడిగిన సందేహాలకు తగు సూచనలు ఇచ్చారు.

❓ ఇసుక అక్రమ రవాణా కేసు 14 మందిపై ఉంది. ఇందులో కొందరు నిందితులు కోర్టుకు రావడం లేదు. మా కేసు పరిష్కారంలో జాప్యం జరుగుతోంది. లోక్ అదాలత్‌లో పరిష్కారానికి అవకాశం ఉందా.
-సుబ్బరాయుడు, బుక్కరాయసముద్రం

✅ తరచూ కోర్టుకు హాజరవుతున్న నిందితులు లోక్ అదాలత్‌కు అర్జీ పెట్టుకోండి. మిగతా నిందితులను కేసు నుంచి విభజించి మీకు పరిష్కార మార్గాన్ని చూపుతారు. జరిమానా చెల్లించి కేసు నుంచి విముక్తి చేసుకోవచ్చు.

❓ నా కుమారుడు విద్యుత్తు శాఖలో లైన్‌మెన్‌గా ఎంపికయ్యాడు. నియామకంపై కోర్టులో కేసు పెండింగ్‌లో ఉందన్నారు. కోర్టు నుంచి తీర్పు వచ్చినా ఉద్యోగం ఇవ్వలేదు. **-అంజినయ్య, గుంతకల్లు**

✅ కోర్టు తీర్పు ప్రతులతో పాటు మీ కుమారుడు ఎంపికైన రికార్డులను తీసుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో సంప్రదిస్తే వాటిని పరిశీలిస్తాం.

❓ నేను ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలో రుణం తీసుకున్నా. చెల్లించాల్సిన దానికన్న రూ.30 వేలు అదనంగా కలిపి ఇవ్వాలంటూ నా వాట్సాప్‌నకు నోటీసులు పంపారు. అంతే గాకుండా రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎదుట హాజరు కావాలని ఆదేశించారు. పరిష్కార మార్గం ఉందా?
- లక్ష్మీనారాయణ, రాయదుర్గం

✅ మీరు రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించడండి. పరిష్కారం కాకపోతే అర్జీ రూపంలో రాయదుర్గంలోని మండల న్యాయ సేవాధికార సంస్థలో ఫిర్యాదు చేయండి. ఫైనాన్స్ ప్రతినిధులను పిలిపించి పరిష్కారానికి కృషి చేస్తారు.

❓ 2004లో ఓ పేద మహిళకు ప్రభుత్వం 3 సెంట్ల ఇంటి స్థలం కేటాయించింది. ఈ భూమి పట్టాను భర్త కుదవ బెట్టాడు. దానిపై కొనుగోలు చేసిన వ్యక్తులు అగ్రిమెంటు రాసుకున్నారు. ఆమెకు న్యాయం జరుగుతుందా.
- చెన్నారెడ్డి, పెద్దపప్పూరు

✅ ప్రభుత్వ పట్టాపై అగ్రిమెంటు చెల్లదు. మీరు ఆ మహిళతో తాడిపత్రి మండల న్యాయ సేవాధికార సంస్థలో ఓ అర్జీ ఇవ్వండి. రెవెన్యూ అధికారులకు నోటీసులు పంపి, మరో పట్టా మంజూరుకు కృషి చేస్తారు.

❓ అన్నదమ్ముల మధ్య ఆస్తి వివాదం. మా సోదరుడు ఒకరికి అసైన్డ్ భూమి కేటాయించాం. మిగిలిన ఇద్దరం కలిసి రిజిస్ట్రేషన్ భూమి పంచుకున్నాం. అసైన్డ్ భూమి తీసుకున్న సోదరుడు తనకు భాగ పరిష్కారాల్లో వాటా ఇవ్వలేదని కోర్టుకు వెళ్లాడు.
- వెంకటేశ్, మానేపల్లి, శ్రీసత్యసాయి జిల్లా

✅ మీ వివాదం కోర్టులో ఉంది కాబట్టి మార్చి 14న జరిగే లోక్ అదాలత్‌లో రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చు. సోదరులు మాట్లాడుకొని సంబంధిత లోక్ అదాలత్‌కు అర్జీ పెట్టుకుంటే పరిష్కారానికి కృషి చేస్తాం.

❓ నేను ఓ ఆలయ అర్చకుడిని. కొన్నేళ్లుగా పూజలు చేస్తున్నా. ఆ గుడికి వ్యవసాయ భూమి ఉంది. గతంలో మేమే ఆ భూమిని సాగు చేసుకునే వారం. దానికి పట్టాలు చేసుకోవాలని రెవెన్యూ అధికారులు నోటీసులు పంపారు. అప్పట్లో మా పెద్దలకు తెలియకపోవడంతో చేసుకోలేదు. ప్రస్తుతం ఆ భూమిని కబ్జా చేయడానికి కొందరు యత్నిస్తున్నారు. **-రామచంద్రస్వామి, హిందూపురం**

✅ మీరు హిందూపురం మండల న్యాయసేవాధికార సంస్థకు మీ వద్దనున్న రికార్డులతో పాటు అర్జీ అందజేయండి. అక్కడ న్యాయమూర్తి రెవెన్యూ అధికారులకు నోటీసులు పంపి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారు.

❓ మా పొలం రస్తా కోసం ఎనిమిదిమంది రైతులం కలిసి భూమి కొనుగోలు చేశాం. అదే మార్గంలో మరో (9వ) రైతు ఉన్నాడు. ఆయన మరో మార్గంలో రస్తా కొనుగోలు చేశాడు. ప్రస్తుతం మా రస్తాలోనే వెళుతున్నాడు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశాం. స్టేషన్‌లో పంచాయతీ చేసి మా రస్తా వాడుతున్నందుకు 9వ రైతు డబ్బు చెల్లించాలని చెప్పారు. ఇప్పటివరకు ఆయన డబ్బు ఇవ్వలేదు. **-వెంకటేశులు, గుంతకల్లు**

✅ మీరు భూమి కొనుగోలు రికార్డులతో పాటు గుంతకల్లు మండల న్యాయ సేవాధికార సంస్థలో ఫిర్యాదు చేయండి. మార్చి 14న నిర్వహించే లోక్ అదాలత్‌లో పరిష్కరిస్తారు.

❓ ప్రభుత్వం 3 సెంట్ల స్థలం ఇంటి కోసం కేటాయించింది. ప్రస్తుతం సరిహద్దు సమస్య తలెత్తింది.
- మంజునాథ్, మడకశిర, బాలకృష్ణ, కళ్యాణదుర్గం

✅ మీ సమస్యను తెల్లకాగితంపై రాసి మీ సమీప కోర్టులో ఉన్న మండల సేవాధికార సంస్థలో అందజేయండి.

లేగ దూడలు.. సంరక్షణ పద్ధతులు

రైతేరాజు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: పాడి రైతులు తగిన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా లేగదూడలను సంరక్షించుకోవచ్చని కొర్రపాడు పశువైద్యాధికారి డాక్టర్ గోవిందరాజులు తెలిపారు. వేసవిలో లేగదూడలను సంరక్షించుకునే పద్ధతులను ఆయన ఈ కింది విధంగా వివరించారు.

ఆరోగ్యవంతమైన లేగదూడలు

తీసుకోవాల్సిన జాగ్రత్తలివిగో!

- పాడిరైతులు అధిక పాలదిగుబడి ఇచ్చే గిర్, సహివాల్, రెడ్‌సింధీ, జెర్సీ రకం లేగదూడలను సంరక్షించుకుంటే భవిష్యత్తులో ఆశించిన లాభాలు వస్తాయి.
- లేగ దూడలు పుట్టిన వెంటనే రైతులు ముక్కు, నోరు శుభ్రం చేయడంతో పాటు, పరిశుభ్రమైన కత్తెరతో బొడ్డును 3 అంగులాల దూరం ఉంచి కత్తిరించాలి. ఇన్ఫెక్షన్ కాకుండా టించర్ పూయాలి.
- ముర్రు పాలను లేగదూడలకు తాపించడం వల్ల రోగ నిరోధకశక్తి పెరుగుతుంది. మూడు నెలల పాటు పాలు తాపించి, తర్వాత కొద్దికొద్దిగా గడ్డి, దాణా అలవాటు చేయాలి.
- దూడకు నట్టల నివారణ మందులు ఆరు నెలల పాటు, ప్రతి నెలా క్రమం తప్పకుండా వేయించాలి. పెద్ద పశువులకు దూరంగా దూడలను కట్టివేయాలి.
- వేసవిలో వడదెబ్బ తగలకుండా చెట్లకింద, పశువుల పాకలో దూడలు ఉంచాలి. తగినంత నీరు తాపించాలి. పశువుల పాక చుట్టూ గోనెసంచులు కట్టి నీరు పెట్టాలి. తద్వారా వేసవి తాపం తగ్గుతుంది.
- గాలికుంటువ్యాధి, జబ్బవాపు, గొంతువాపు, బ్రూసెల్లోసిస్ టీకాలు పశువైద్యాధికారిని సంప్రదించి వేయించాలి.

కళింగర.. రాబడి తనివితీరా!

ముదిగుబ్బ, న్యూస్‌టుడే : ముదిగుబ్బ మండలంలోని రామస్వామితండాకు చెందిన రైతు లక్ష్మానాయక్ కళింగర పంట సాగు చేసి అధిక లాభాలు గడించారు. గతేడాది నవంబరులో మూడు ఎకరాల్లో పంట సాగు చేశారు. ముందుగా ఐదు మడకలతో దున్నించి రోటావేటర్‌తో భూమిని చదును చేయించారు. అనంతపురంలోని ఓ ఫర్టిలైజర్ దుకాణంలో సుప్రీత్ రకానికి చెందిన కళింగర విత్తనాలు 500 గ్రాములున్న ప్యాకెట్ రూ.1,320తో 25 ప్యాకెట్లు కొనుగోలు చేశారు. బోదులు తోలించి మల్చింగ్‌షీట్ ఏర్పాటు చేసి బిందుసేద్యం పద్ధతిలో సాగుచేశారు. బోదుల మధ్యమూడున్నర అడుగు, మొక్కల మధ్య ఒకటిన్నర అడుగు దూరంతో మొక్కలు నాటించారు.

కళింగర దిగుబడి

రైతు లక్ష్మానాయక్

తెగుళ్లను నివారిస్తూ...

మొక్క నాటినప్పటి నుంచి దిగుబడి కోసేవరకు పంటలో వైరస్, కొమ్మఛీలడం, డౌనీ, బూడిద తెగుళ్లు వ్యాపించాయి. మొదటి దశలోనే గుర్తించి ఫ్లెసివా, మెరీవియన్ మందులు పిచికారీ చేసి, కవాచ్ మందును డ్రిప్పు ద్వారా వదిలారు. విడతలవారీగా మందులు పిచికారీ చేయడంతో తెగుళ్లను కట్టడి చేశారు.

● తోట మధ్యలో బంతిపూలు సాగుచేయడంతో తెగుళ్ల తక్కువగా వ్యాపించాయని రైతు చెబుతున్నారు. విత్తనం కొనుగోలు, సేద్యం, కూలీ ఖర్చులన్నీ కలిపి రూ.2లక్షలు పెట్టుబడి పెట్టారు.

75 రోజులకు కోత: ఎరువులు, మందులు బాగా వినియోగించడంతో పంట దిగుబడి బాగొచ్చింది. ఫిబ్రవరి మొదటి వారంలో కోత కోయగా 32 టన్నులు, రెండో కోతలో 14 టన్నులు దిగుబడి వచ్చింది. విజయవాడకు చెందిన వ్యాపారులకు ముదిగుబ్బలోనే టన్ను రూ.10,500తో విక్రయించారు. అందులో పెట్టుబడి ఖర్చులు పోయి రూ.2.83లక్షలు లాభం మిగిలింది.

సమస్య - సమాధానం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న పంట సాగు ఎక్కువగా ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో చీడపీడల నుంచి పంటను రక్షించుకోవాలని కళ్యాణదుర్గం కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త **చంద్రాయుడు** చరవాణి : 7702544492 నంబరుకు ఫోన్ చేసి పంటకు సంబంధించి సలహాలు, సూచనలు పొందవచ్చు.

సమస్య: మొక్కజొన్నకు టార్సికం ఆకుఎండు తెగులు ఆశించింది. నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి.
- నరసింహులు, జానంపల్లి

సమాధానం: ప్రస్తుతం మొక్కజొన్న పంట ఆకులపై పొడవుగా, కోలాకారపు బూడిద, గోధుమ రంగు మచ్చలు కనిపిస్తాయి. నివారణకు మాంకోజెబ్ 2.5 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి.

సమస్య: మొక్కజొన్నలో కాండం తొలుచు పురుగు ఎక్కువగా కనిపిస్తోంది. పంటను ఎలా రక్షించుకోవాలి.- గోవిందప్ప, ఆవులెన్న

సమాధానం: 10-20 రోజుల పంట కాలానికి క్లోరాంట్రా నిలిప్రోల్ 20 ఎస్‌సీ 0.3 మి.లీ లీటరు నీటిలో కలిపి పంటకు పిచికారీ చేయాలి. 20-30 పంట కాలమైతే కార్బోఫిరాన్ 3జీ గుళికలు ఎకరానికి 3 కిలోలు పంట ఆకుల సుడుల్లో వేయాలి.

వర్షాలు రాక ముందే మేల్కొందాం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే : వర్షాలు కురవక ముందే ముందస్తు భూసంరక్షణ పాటించాలని ప్రకృతి వ్యవసాయం ఉమ్మడి జిల్లా ప్రాజెక్టు మేనేజరు లక్ష్మానాయక్ సూచిస్తున్నారు. ఆయన ఆదేశాలతో సీనియర్ ప్రోగ్రాం అధికారి నవీన్, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ శిక్షకులు శివశంకర్ స్థానిక వ్యవసాయ క్షేత్రాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

భూసంరక్షణ విధానాలు: చెరువు మట్టి, బూడిద, బీజాంమృతంలో తగినన్ని నీళ్లు కలుపుకొని విత్తన గుళికలు తయారు చేసుకోవాలి. ఈ విధానంతో తయారు చేసిన గుళికలు ఘనజీవామృతం పొడితో పాటు పొలాల్లో వేసుకోవాలి. తద్వారా భూమి ఆరోగ్యంగా ఉంటుంది.

ఉపయోగాలివిగో..

భూసంరక్షణ విధానాలు పాటించడం వల్ల భూమిలో విత్తే విత్తనాలకు చీమల బెడద నుంచి రక్షణ కవచంగా ఉంటుంది. 10 శాతం తేమ శాతాన్ని పెంపొందిస్తుంది. రెండు నెలల వరకు విత్తనాలు భూమిలోనే నిల్వ ఉంటాయి. తక్కువ వర్షపాతం నమోదైనా పంటలు దెబ్బతినవు. ఆతర్వాత వర్షాలు పడితే పంట నాణ్యతగా ఉంటూ దిగుబడులు బాగా వస్తాయి. దీనికి తోడు రైతుకు వ్యవసాయ పెట్టుబడులు తగ్గుతాయి.

విత్తన గుళికలు తయారు చేసే విధానాన్ని చూపుతున్న శిక్షకులు

నత్రజని వాడకంలో జాగ్రత్త

చిట్కా

శింగనమల, న్యూస్‌టుడే : వరిలో సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటిస్తే నాణ్యతతో కూడిన దిగుబడులు సాధించవచ్చని శింగనమల వ్యవసాయధికారి అన్వేష్ కూమార్ తెలిపారు. వరిలో ఎరువుల యాజమాన్యం పాటించాలన్నారు. రబీ సీజన్‌లో ఎకరాకు నత్రజని 48 కిలోలు, 24 కిలోల పోటాషియం అవసరం ఉంటుంది. 48 కిలోల నత్రజని మూడు దఫాలుగా సమానంగా ఇవ్వాల్సి ఉంటుంది. నత్రజని వాడకంలో సమతుల్యతను విస్మరించరాదు.

ఏపీ జేఏసీ జిల్లా కొత్త కమిటీ ఎంపిక

మాట్లాడుతున్న జేఏసీ జిల్లా ఛైర్మన్ జక్కల మాధవ

రుద్రంపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర జేఏసీ పిలుపుతో అనంతపురం జిల్లా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమాఖ్య (జేఏసీ) సోమవారం ఎన్జీఓ హోమ్‌లో కొత్త కమిటీని ఎన్నుకుంది. ఛైర్మన్‌గా ఏపీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు మాధవ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా ఎస్టీయూ నాయకుడు రామాంజనేయులు, కో-ఛైర్మన్లుగా ఆర్టీసీ విభాగం ప్రతాప్ నారాయణ, ఆప్టా సంఘం ప్రతినిధి వెంకటరత్నం, పెన్షనర్ల సంఘం సభ్యులు పెద్దన్నగౌడ్, వైస్ ఛైర్మన్లుగా ఏపీటీఎఫ్-257 సంఘం నాయకులు నరేష్‌కుమార్, యూటీఎఫ్ ప్రతినిధి వెంకటేశ్వరప్ప, ఖజానా విభాగం మహేశ్వర రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ సంఘం నుంచి శ్రీధర్‌బాబు, సహాయ కార్యదర్శులుగా గ్రామ సచివాలయ ఉద్యోగ సంఘం చీరాల చంద్ర, ఏపీటీఎఫ్-1938 సంఘం సభ్యులు శ్రీనివాసరెడ్డి, రాజేంద్రప్రసాద్, శాంతమణి, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఏపీఎన్జీఓ జిల్లా కార్యదర్శి రవికుమార్, కోశాధికారిగా ఏపీఎన్జీఓ కోశాధికారి ప్రవీణ్‌కుమార్, మహిళా విభాగం జమీలా బేగం తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాధవ మాట్లాడుతూ రాష్ట్ర జేఏసీ ఛైర్మన్ విద్యాసాగర్ నాయకత్వంలో ఉద్యోగులకు రావాల్సిన 12వ పీఆర్సీ కమిషన్, ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణ, పెండింగ్ డీఏలుతో పాటు ఇతర ఆర్థిక, ఆర్థికేతర అంశాల సాధనకు పని చేస్తామన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్‌డిపార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెని 7382114647.

REAL ESTATE

హిందూపురం రైల్వేస్టేషన్‌కి 3kmలో అద్భుతంగా డెవలప్ చేసిన ప్రాజెక్ట్‌లో ప్లాట్లు & 38 లక్షలకే డబుల్ బెడ్‌రూమ్ హౌసెస్ కలవు. సం: 6281824204

PLOT FOR SALE

అరవకూరు దగ్గర, బళ్లారి హైవేకి మొదటి బిట్టు, కార్గో హబ్-ఎయిర్‌పోర్ట్ దగ్గరలో 50 సెంట్స్ ప్లాటు అమ్మకానికి కలదు. సంప్ర: 9908469828.

JOBS

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే మొదటినెల 5వేలు కమీషన్. వర్కర్స్ జీ: 15K, ఫ్రీ వసతి, ఫుడ్. 8121541212

ప్రముఖ ఎడ్యుకేషన్ ఆఫీసు ATPలో జాబ్ చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Qua: ఇంటర్ పైన Ph: 9515671633, 9391075143.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS

5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం

తొలిరోజు 775 మంది గైర్హాజరు

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ ఆనంద్

ఆలస్యమవడంతో పరుగు పరుగున వస్తున్న విద్యార్థినులు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పరీక్షలు సోమవారం మొదలయ్యాయి. కలెక్టర్ ఆనంద్ శ్రీసత్యసాయి ఆర్ట్స్ అండ్ సైన్స్ బాలికల జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా పర్యవేక్షించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అన్ని కేంద్రాల్లో వైద్య శిబిరాలు, తాగు నీరు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఆర్ఐవో వెంకటరమణనాయక్ తెలిపారు. అనంత జిల్లాలో 64 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. తొలిరోజు జనరల్ విద్యార్థులు 22,848కిగాను 22213 మంది, ఒకేషనల్ విద్యార్థులు 2,306కిగాను 2166 మంది పరీక్ష రాశారు. మొత్తం 775 మంది గైర్హాజరయ్యారు. ఆర్ఐవో వెంకటరమణ నాయక్ మూడు, డీవీఈవో గురవయ్యశెట్టి ఆరు, పరీక్షల నిర్వహణ కమిటీ నాలుగు, సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు ఎనిమిది, ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు 12 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

ఎస్ఎస్‌బీయన్ కళాశాల వద్ద బారులు తీరిన విద్యార్థులు

సురక్షిత ప్రయాణానికి ఓఎంఎస్ : డీఆర్ఎం

గుంతకల్లు, న్యూస్‌టుడే: రైల్వే ప్రయాణికుల సురక్షిత ప్రయాణానికి ఉపయోగపడే ఓసిలేషన్ మానిటరింగ్ సిస్టం (ఓఎంఎస్) కంప్యూటర్‌ను పూర్తిస్థాయిలో వినియోగించాలని డీఆర్ఎం చంద్రశేఖర గుప్తా, ఏడీఆర్ఎం సుధాకర్ వెల్లడించారు. డివిజన్ కోసం రూ. 35 లక్షలతో కొన్న కంప్యూటర్‌ను సోమవారం రైల్వే జంక్షన్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైల్వే లైన్ల పటిష్ఠతతో పాటు రైళ్లు లైన్లలో వెళ్లే సమయంలో బోగీలు కిందకు, పైకి, పక్కకు ఎంత కదులుతాయో ఈ పరికరం రికార్డు చేసి వివరాలను అధికారులకు అందజేస్తుందని తెలిపారు. ఇంజినీరింగ్ సిబ్బంది ఒక బోగీలో ఈ పరికరాన్ని ఉంచి ట్రాక్‌లను పరిశీలిస్తారన్నారు. లైన్ల పరిస్థితి సక్రమంగా లేదని కంప్యూటర్ ఇచ్చిన రికార్డులో ఉంటే విషయాన్ని సంబంధిత అధికారులకు అప్పగించి లోపాలను సరిదిద్దుతామన్నారు. ప్రయాణికుల సురక్షిత ప్రయాణం రైల్వేలైన్లపై ఆధారపడి ఉందని తెలిపారు. దీన్ని గుంతకల్లు డివిజన్‌లో సమర్థంగా వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో కోఆర్డినేషన్ శ్రీనివాస్, సీనియర్ డీఓఎం శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓఎంఎస్‌ను ప్రారంభిస్తున్న డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, ఏడీఆర్ఎం సుధాకర్ తదితరులు

కబ్జాదారులతో 'రెవెన్యూ' కుమ్మక్కు!

భూవివాదాలకు అధికారులే కారణం

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్, జేసీ విష్ణుచరణ్, డీఆర్ఓ మాలోల

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో ముడుపులకు కక్కుర్తిపడి భూరికార్డుల్లో మార్పులు చేశారు. దశాబ్దాల తరబడి సాగులో యజమానులే ఉన్నా.. 'ఆన్‌లైన్'లో మాత్రం అక్రమార్కులు చొరబడ్డారు. మరికొన్ని చోట్లా బలహీనులను గెంటేసి భూములను కబ్జా చేసి దర్జాగా ఉంటున్నారు. నిజమైన హక్కుదారులు మాత్రం న్యాయం కోసం అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. ఇందుకు కారణం వీఆర్‌ఓ, తహసీల్దార్లే. కాసులకు కక్కుర్తిపడి ప్రజల మధ్య వివాదాలకు తెరలేపారు. ఈ తరహా బాగోతాలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)లో కుప్పలు తెప్పలుగా వెలుగు చూస్తున్నాయి. సోమవారం కలెక్టరేట్‌లో అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ ఒ.ఆనంద్, జేసీ విష్ణుచరణ్, సహాయ కలెక్టర్ సచిన్, డీఆర్ఓ మాలోల, ప్రత్యేక ఉప కలెక్టర్లు ఆనంద్, రామకృష్ణారెడ్డి, పద్మావతి, రామ్మోహన్, మల్లికార్జునుడు, తదితరులు బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు.

మచ్చుకు కొన్ని ఇలా..!

● ఆత్మకూరు పొలంలో సర్వే నంబరు 172లో 44.84 ఎకరాలు మా తండ్రి పేరుపై ఉంది. ఇప్పుడు ఆ భూమిని కొందరు ఆక్రమించుకుని విక్రయించారని బాధితుడు రాఘవేంద్ర కలెక్టర్‌కు మొర పెట్టుకున్నారు.

● ప్రభుత్వం ఇచ్చిన రెండెకరాలను వైకాపా నాయకుడు 2022లో ఆక్రమించుకున్నాడని బాధితురాలు **పర్వీన్** కంటతడి పెట్టారు. అక్కడే దర్గా ఏర్పాటు చేసుకుని, పొలాన్ని నమ్ముకుని బతుకుతున్నాం. ఆన్‌లైన్‌లో వైకాపా నాయకుడి పేరు ఉంది. దీన్ని కలెక్టర్ ఆనంద్ తీవ్రంగా పరిగణించారు. అక్కడే ఉన్న ఆత్మకూరు తహసీల్దారుపై తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు.

● బీకే సముద్రం మండలం జంతులూరు పొలంలో సర్వే నంబరు 80/2లో 2.49 ఎకరాలను స్థానిక వైకాపా నాయకుడు ఆక్రమించాడని బాధితుడు రమణ కలెక్టర్‌కు అర్జీ అందించారు. 1980లోనే తండ్రి వెంకటప్ప పేరుపై డి.పట్టా ప్రభుత్వం ఇచ్చిందన్నారు. కబ్జాదారుడి నుంచి తమ భూమి వెనక్కి ఇప్పించాలని విన్నవించారు.

మొండి బకాయిల వసూలుకే ఓటీఎస్

మాట్లాడుతున్న ఏడీసీసీ బ్యాంకు ఛైర్మన్ ఎం.కేశవరెడ్డి

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: మొండి బకాయిల వసూలుకు ఏకకాల రుణ పరిష్కార పథకం (ఓటీఎస్) ఏకైక మార్గమని ఏడీసీసీ బ్యాంకు అధ్యక్షుడు ఎం.కేశవరెడ్డి తెలిపారు. ఈ పథకాన్ని వచ్చే జూన్ వరకు అమలు చేస్తామని, రైతులను చైతన్యవంతులను చేసి బకాయిలు వసూలు చేయాల్సిన బాధ్యత సొసైటీలపై ఉందన్నారు. ఆయన సోమవారం సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఓటీఎస్ ద్వారా 50 శాతం బకాయిలు మాఫీ చేస్తామని, రుణం చెల్లించలేని రైతు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొన్ని సొసైటీల్లో పాలకవర్గాలకు సమాచారం లేకుండా అప్పు ఇస్తున్నారని, వారిపై కఠినచర్యలు తీసుకోవాలని గుంతకల్లు సొసైటీ ఛైర్మన్ మస్తానప్ప డిమాండ్ చేశారు. బ్యాంకు ఉద్యోగుల్లో కొందరు తప్పులు చేస్తుండటంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఛైర్మన్ కేశవరెడ్డి హామీ ఇచ్చారు. సొసైటీల్లో ఎదురవుతున్న సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. నాబార్డు పథకాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పలువురు కోరారు. అనంతరం 2026-27 బడ్జెట్ ప్రతిపాదనలను సభ్యులు ఆమోదించారు. సమావేశంలో బ్యాంకు సీఈఓ సురేఖరాణి, రెండు జిల్లాల డీసీఓలు అరుణకుమారి, కృష్ణానాయక్ పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షల్లో 12 మంది డిబార్

ఎస్కేయూ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో జరుగుతున్న మొదటి సెమిస్టర్ పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతున్న 12 మంది విద్యార్థులు డిబార్ అయ్యారు. అనంతపురంలోని శ్రీచైతన్య డిగ్రీ కళాశాలలో ముగ్గురు, ఎస్ఎల్ఎన్ కళాశాలలో ఆరుగురు, గుత్తి ఎమ్ఎస్ నుంచి ఒకరు, ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇద్దరు డిబార్ అయినట్లు పరీక్షల విభాగం సంచాలకుడు ఆచార్య జీవీ రమణ తెలిపారు.

ఫార్మసీ పరీక్షా ఫలితాలు విడుదల

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూలో పరిధిలో నిర్వహించిన బీఫార్మసీ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. తృతీయ ఏడాది మొదటి సెమిస్టర్ రెగ్యులర్, సప్లిమెంటరీ, రెండో సంవత్సరం ఆర్15, ఆర్19 పరీక్షా ఫలితాలను వీసీ, రిజిస్ట్రార్ ఆదేశాల మేరకు పరీక్షల విభాగం అధికారులు నాగప్రసాద్‌నాయుడు, శివకుమార్, శారద, శ్రీధర్, అంకారావు విడుదల చేశారు.

రైల్వే క్వార్టర్స్‌లో దొంగల బీభత్సం

నాలుగు ఇళ్లలో బంగారు ఆభరణాలు, నగదు చోరీ

బాలాజీనాయక్ దంపతుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న సీఐ మనోహర్

గుంతకల్లు పట్టణం: గుంతకల్లులోని ప్రభాత్ నగర్‌లోని రైల్వే క్వార్టర్స్‌లో ఆదివారం అర్ధరాత్రి నాలుగు ఇళ్లల్లో దొంగలుపడి బంగారం, నగదు ఎత్తుకెళ్లారు. రెక్కీ నిర్వహించి మరీ చోరీలకు పాల్పడ్డారు. మొదీనాబాదుకు వెళ్లే రోడ్డులోని రైల్వే క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న బాలాజీ నాయక్ తన కుటుంబ సభ్యులు కలిసి అనంతపురానికి వెళ్లారు. దుండగులు ఇంటి తలుపులకు వేసిన గడిని కోసి ఇంట్లోకి చొరబడ్డారు. బీరువా తాళం పగలగొట్టి 40 తులాలు బంగారు ఆభరణాలు, రూ.2.20 లక్షల నగదును ఎత్తుకెళ్లారు. ఇదే లైనులో జి.నరసింహారెడ్డి ఇంట్లోనూ ఎవరూ లేకపోవడంతో రూ.3 తులాల బంగారు ఆభరణాలను చోరీ చేశారు. అక్కడికి సమీపంలోనే రాజేశ్ ఇంట్లోని విలువైన పత్రాలు, ప్రక్కనే నాగరాజు కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసుకుని పెళ్లికి వెళ్లగా బీరువాలో దాచిన 5 తులాల బంగారు ఆభరణాలను చోరీ చేసినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒకటో పట్టణ సీఐ మనోహర్, ఎస్సై కల్యాణ్ కేసు నమోదు చేశారు.

అరెస్టు పేరుతో బెదిరింపులు

- కేసు కట్టకుండా ఉండేందుకు బేరసారాలు
- ఏసీబీకి చిక్కిన అవినీతి పోలీసులు

సింహాద్రిపురం, న్యూస్‌టుడే: చోరీకి పాల్పడిన దొంగను వదిలేశారు. కాసులు రాబట్టుకోవడంపై దృష్టి పెట్టారు. అరెస్టు పేరుతో వేరొకరిని బెదిరింపులకు గురిచేశారు. లంచమిస్తే కేసు కట్టకుండా ఉంటామంటూ బేరసారాలకు దిగారు. చివరికి ఏబీసీ అధికారులకు దొరికిపోయి ఊచలు లెక్కబెడుతున్నారు ఇద్దరు పోలీసులు. ఇందుకు సంబంధించిన వివరాలను సింహాద్రిపురం పోలీస్ స్టేషన్‌లో ఏసీబీ కడప డీఎస్పీ సీతారామారావు, సీఐ నాగరాజు సోమవారం వెల్లడించారు.

అనిల్‌కుమార్ (ఎస్సై), ఎన్వీ రమణ (సీఐ)

ఇదీ సంగతి: బంగారు గొలుసు ఒకటి చోరీకి గురైందని ఈనెల 7న సింహాద్రిపురం పోలీసులకు ఫిర్యాదు అందింది. విచారణలో భాగంగా సీసీ కెమెరా ఫుటేజీ పరిశీలించారు. బిహార్‌కి చెందిన దిలీప్‌తో పాటు మరొకరు చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. వారికి ద్విచక్ర వాహనాన్ని అనంతపురానికి చెందిన ఆటో కన్సల్టెన్సీ నిర్వాహకుడు బ్రహ్మం విక్రయించినట్లు తెలుసుకున్నారు.

● సింహాద్రిపురం ఎస్సై అనిల్‌కుమార్, పులివెందుల గ్రామీణ సీఐ ఎన్వీ.రమణ వక్రబుద్ధి చూపారు. ద్విచక్ర వాహనం అమ్మిన వ్యక్తిని చోరీ కేసులో అరెస్టు చేస్తామంటూ బెదిరించి రూ.7 లక్షలు డిమాండ్ చేశారు. చివరికి రూ.2 లక్షలు తీసుకునేందుకు బేరం కుదుర్చుకున్నారు. మొదటి విడతగా రూ. 50 వేలు తీసుకున్నారు. మిగతా మొత్తం ఇవ్వాలని ఒత్తిడి తేవడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. వారి సూచనల మేరకు మిగిలిన మొత్తాన్ని సింహాద్రిపురం పోలీస్ స్టేషన్‌లో ఎస్సైకి లంచంగా ఇస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం సీఐని అరెస్ట్ చేశారు. ఈయన స్వస్థలం శ్రీసత్యసాయి జిల్లా కదిరి. అనిల్‌కుమార్ సింహాద్రిపురం ఎస్సైగా ఈ నెల 4నే ఇక్కడ విధుల్లో చేరారు. ఏడో తేదీన చోరీ కేసు నమోదు చేశారు.

ఏఆర్ కానిస్టేబుల్‌పై కేసు

అనంత నేరవార్తలు: సామాజిక మాధ్యమం ద్వారా ఓ మహిళను వేధించిన ఏఆర్ కానిస్టేబుల్‌పై నగర పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు.. గురుమోహన్‌రెడ్డి ఏఆర్ విభాగంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. ఆయన ఇటీవల ఫేస్‌బుక్‌లో ఫ్రెండ్ రిక్వెస్టు పెట్టిన అతివకు తరచూ అసభ్యకర సందేశాలను మెసెంజర్‌లో పంపుతూ ఉండేవాడు. గమనించిన ఆమె భర్త (అతడూ పోలీసే) ప్రశ్నించాడు. తనకు తెలియదని, కొన్ని రోజులుగా ఇలాంటి సందేశాలు పంపుతున్నాడని భర్తకు చెప్పింది. ఈ నేపథ్యంతో భార్యాభర్తలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

(c) eenadu

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

ఉత్సాహంగా రాతిదూలం లాగు పోటీలు

నగదు బహుమతి అందిస్తున్న తెదేపా నాయకులు

కుందుర్పి, న్యూస్‌టుడే: వడ్డేపాళ్యంలో రెండు రోజులుగా జరుగుతున్న వీరాంజనేయ స్వామి ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు సోమవారం ఆలయ కమిటీ, గ్రామ రైతుల ఆధ్వర్యంలో వృషభాల రాతిదూలం లాగు పోటీలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వృషభాల యజమానులు పోటీల్లో పాల్గొన్నారు. మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో అత్యధిక దూరం లాగిన వృషభాల యజమానులకు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పంపించిన రూ.50 వేల నగదును స్థానిక తెదేపా నాయకులు అందజేశారు. ఆలయ కమిటీ తరఫున కూడా నగదు అందజేశారు.

చాబాల చెరువును నింపాలి

గడేహోతూరు వద్ద వంకకు మళ్లిన నీటిని పరిశీలిస్తున్న ఏఈఈ భాస్కర్, తెదేపా నాయకులు

వజ్రకరూరు: వజ్రకరూరు మండలం రాగులపాడు హంద్రీనీవా కాలువ నుంచి దర్శపురి కెనాల్ బ్రాంచ్‌కు వెళ్తున్న నీటిని చాబాల చెరువుకు మళ్లించే పనులను సోమవారం ఏఈఈ భాస్కర్, చాబాల మాజీ సర్పంచి ఎర్రిస్వామి, తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి వన్నూరుస్వామి పరిశీలించారు. రెండు రోజుల వ్యవధిలో కాలువకు మరమ్మతులు చేయించి చెరువుకు నీళ్లు పంపుతామని తెలిపారు. తెదేపా నాయకులు రాము, మురళి, ఈశ్వరయ్య, తిమ్మప్ప, సదానంద, రైతులు గోపాల్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985666661
ఉరవకొండ: 8008573071

సమస్య: ఆర్టీసీ బస్సులను అధికారులు పాల్తూరు మల్లాపురం మీదుగా దర్గాహొన్నూరు దాకా నడపడం వల్ల విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. **- డిగ్రీ, ఇంటర్ విద్యార్థులు, తాతకాపురం, బొల్లనగుడ్డం**

సమాధానం: పాల్తూరు వద్ద వాగుపై నిర్మించిన వంతెన దెబ్బతిన్నందు వల్ల పాల్తూరు నుంచి మల్లాపురం, దర్గాహొన్నూరు, గోవిందవాడ క్రాస్ వరకు బస్సును నడుపుతున్నాం. త్వరలో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. **-హంపన్న, ఉరవకొండ డిపో మేనేజర్ - న్యూస్‌టుడే, బొమ్మనహాళ్**

అటకెక్కిన సుందరీకరణ పనులు

"**న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం:** రాయదుర్గం పట్టణంలో ప్రధాన రహదారిపై డివైడర్ల సుందరీకరణ పనులు అటకెక్కాయి. వీటిపై ఉన్న మొక్కలు, మట్టి తొలగించి ఆరు నెలలు గడుస్తున్నా నేటికీ తదుపరి పనులు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. డివైడర్ నడుమ వేసిన మట్టి అలాగే వదిలేయడంతో వాహనాలు వెళ్లే క్రమంలో దుమ్ముధూళి పడుతోంది. దీంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎండాకాలంలో పట్టణవాసులు బయటకు రావాలంటే భయపడే పరిస్థితి ఏర్పడుతుంది."

ప్రధాన రహదారిపై డివైడర్ల సుందరీకరణ పనులకు ప్రారంభం నుంచి అడుగడుగునా ఆటంకాలు ఏర్పడుతున్నాయి. పనులు నత్తతో పోటీ పడుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాత మొక్కలు తొలగించి

అడుగడుగునా ఆటంకమే

చేందుకే నెల సమయం తీసుకున్నారు. మధ్యలో వృథా మట్టిని తొలగించి, మళ్లీ నింపే ప్రయత్నం చేస్తుండగా ఆరోపణలు వచ్చాయి. కొత్త మట్టి నింపి నెల రోజులు గడుస్తున్నా.. నేటికీ ఒక్క అడుగు కూడా అభివృద్ధి వైపు పనులు జరగడం లేదు.

మొక్కలు తొలగించి మట్టి వేసి వదిలేశారిలా..

ఉన్న పచ్చదనాన్ని పీకేసి..

గతంలో లక్ష్మీబజారు నుంచి వినాయక సర్కిల్ వరకు మొక్కలు ఉండేవి. వీటి కత్తిరింపు, నిర్వహణ సరిగా లేకపోవడంతో ఇష్టానుసారంగా పెరిగి చోదకులకు ఇబ్బంది కలిగించేవి. కొత్త మొక్కలు నాటుతామని హడావుడిగా పాత మొక్కలు తొలగించిన గుత్తేదారులు నేడు అలాగే నిర్లక్ష్యంగా వదిలేశారు. రానున్న ఎండాకాలం తరుణంలో చోదకులు రాకపోకలు కొనసాగించేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మొక్కలు నాటిఉంటే వాటికి తరచుగా నీరు పెట్టడం వల్ల చల్లదనం ఉండేది. ప్రస్తుతం దుమ్ము, ధూళితో ప్రజలు అవస్థలు పడుతున్నారు.

గుత్తేదారులకు తాఖీదులు ఇస్తాం

దివాకర్‌రెడ్డి, కమిషనర్

అనంతపురం ప్రధాన రహదారిపై రూ.7.5 లక్షల వ్యయంతో సుందరీకరణ పనులు పూర్తి చేయడంలో ఆలస్యం ప్రదర్శిస్తున్న గుత్తేదారుకు నోటీసులు జారీ చేస్తాం. మొక్కలు ఆర్డరు ఇచ్చినప్పటికీ నర్సరీ నుంచి సమయానికి చేరుకోకపోవడంతో పనులు ఆలస్యమవుతున్నట్లు ప్రాథమిక సమాచారం ఉంది. వీలైనంత త్వరలో పనులు పూర్తిచేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం.

తాగునీటిని సరఫరా చేసి ఆదుకోండి

రాయదుర్గం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎంసీఏ లేఅవుట్, ఆంజనేయస్వామి లేఅవుట్ వద్ద అన్నపూర్ణేశ్వరి ఆలయ పరిసరాల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలని ఆ ప్రాంత ప్రజలు మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డికి సోమవారం విజ్ఞప్తి చేశారు. వారానికి రెండు మార్లు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న నీరు చాలటం లేదని, 'కనీసం మూడు ట్యాంకర్ల నీటినైనా అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. కమిషనర్ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలో అన్నపూర్ణేశ్వరీ ఆలయం వద్ద కొత్త బోరు, పైపులు వేసి సిస్టన్‌లు ఏర్పాటు చేస్తామన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి

అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్, అంగన్‌వాడీ సిబ్బంది

విడపనకల్లు: విడపనకల్లు మండల కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు విజయ, పుష్ప, పద్మ ఆధ్వర్యంలో 'బాల్య వివాహాల నిర్మూలన విముక్త కార్యక్రమం' నిర్వహించారు. డ్రాప్‌అవుట్ పిల్లల తల్లులకు అవగాహన కల్పించి ర్యాలీ, ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో బాలికలు, ప్రజలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

హంద్రీనీవాలో మహిళ మృతదేహం

వజ్రకరూరు: వజ్రకరూరు మండలం రాగులపాడు హంద్రీనీవా కాలువ పంప్‌హౌస్ వద్ద సోమవారం గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించి మహిళ సుమారు 45 సంవత్సరాల పైబడి వయస్సు ఉంటుందన్నారు. పోస్టుమార్టం నిమిత్తం గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై నాగస్వామి పేర్కొన్నారు.

చిన్నారికి పాముకాటు

చికిత్స పొందుతున్న జ్యోతి, కాలు ఇలా..

విడపనకల్లు, న్యూస్‌టుడే: విడపనకల్లు మండలం హావళిగి గ్రామంలో 13 నెలల చిన్నారిని పాము కరిచిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు, ఐసీడీఎస్ అధికారులు తెలిపిన వివరాల మేరకు హావళిగి ఎస్సీ కాలనీకి చెందిన ఉల్లిగప్ప- చిన్ని దంపతుల కుమార్తె జ్యోతి శనివారం సాయంత్రం ఇంటి బయట పొదల వద్ద మట్టిలో ఆడుకొంటుండగా పాము కరిచింది. వెంటనే చిన్నారి గట్టిగా ఏడవడంతో కుటుంబ సభ్యులు, స్థానికులు అక్కడే ఉన్న పామును చంపివేశారు. చిన్నారిని హుటాహుటిన బళ్లారి ఓపీడీ ఆసుపత్రికి తరలించారు. శనివారం రాత్రి నుంచి జ్యోతికి ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతున్నట్లు అంగన్వాడీ కార్యకర్త సునీత పేర్కొన్నారు. పాము విష ప్రభావంతో చిన్నారి జ్యోతి కాలు నల్లగా కందిపోయింది.

మహిళా సాధికారతే ప్రధాన లక్ష్యం

మాట్లాడుతున్న విశాలఫెర్రర్

ఉరవకొండ, న్యూస్‌టుడే: మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించి, సాధికారిత దిశగా అడుగులు వేయాలన్నదే లక్ష్యంగా మహిళా సహకార బ్యాంకులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్డీటీ మహిళా సాధికారిత విభాగం డైరెక్టర్ విశాలఫెర్రర్ పేర్కొన్నారు. ఉరవకొండ, విడపనకల్లు మండలాల్లోని ఆర్డీటీ మహిళా సంఘాల్లో సభ్యులుగా ఉన్న 2384 మంది సంఘంగా ఏర్పడి సమత మహిళా సహకార బ్యాంకును పట్టణంలో ఏర్పాటు చేసుకున్నారు. దానిని ఆమె సోమవారం సభ్యులతో కలిసి ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీటీ ఆర్డీ కృష్ణవేణి, ఏటీఎల్ నల్లపరెడ్డి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజు, డివిజన్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రవి, నాయకులు చెన్నప్ప, గోపాల్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

సదస్సులో మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్

కంబదూరు, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి.. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం తిమ్మాపురం గ్రామం గురుకుల పాఠశాలలో ఎక్సైజ్ సీఐ, ఎస్సై బాలకృష్ణ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, సామాజిక దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది, ఉపాధ్యాయ బృంద సభ్యులు పాల్గొన్నారు.

జోరుగా మద్దానేశ్వరస్వామి జాతర

మద్దానేశ్వరస్వామిని దర్శించుకున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: 74ఉడేగోళం సమీపంలో నిర్వహించిన మద్దానేశ్వరస్వామి జాతరకు సోమవారం భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఆలయంలో స్వామివారికి విశేష పూజలు చేశారు. జిల్లా తెదేపా అధ్యక్షుడు పూల నాగరాజు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఆలయం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. క్లాస్-1 కాంట్రాక్టర్ కాంతారెడ్డి నేతృత్వంలో భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం చేపట్టారు. రాయదుర్గం దేవాదాయశాఖ ఈఓ నరసింహారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు బసవరాజు, ఆలయ కమిటీ సభ్యులు జయన్న, మంజునాథ, మల్లికార్జున, మహానంది, దరణేష్, గోవిందప్ప పాల్గొన్నారు.

నెమలి వాహనంపై చంద్రమౌళీశ్వరుడు

ఉరవకొండ: ఉరవకొండ కరిబసవస్వామి గవిమఠం బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి చంద్రమౌళీశ్వరుడు నెమలి వాహనంపై విహరించాడు. ఉదయం నుంచి ఆలయంలో స్వామి మూల విరాట్టుకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. రాత్రి మఠం పీఠాధిపతి చెన్నబసవ రాజేంద్రస్వామి ఆజ్ఞ మేరకు ఉత్స విగ్రహాన్ని అలంకరించి, మంగళ వాద్యాల నడుమ వాహనం వద్దకు తీసుకొచ్చారు. కార్యక్రమంలో మఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్రస్వామి, ఆలయ సహాయ కమిషనరు మల్లికార్జున ప్రసాద్, మఠం అర్చకుడు విరుపాక్షి, ఏజెంటు రాజన్నగౌడ్, వీరశైవ సంఘం ప్రతినిధులు నిరంజన్‌గౌడ్, జయరామిరెడ్డి, బసవరాజు పాల్గొన్నారు.

లక్ష్మీ వెంకటేశ్వరస్వామి గ్రామోత్సవం

ఉరవకొండ పట్టణంలోని డ్రైవర్స్ కాలనీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రతిష్ఠించనున్న లక్ష్మీ వెంకటేశ్వరస్వామి విగ్రహాలను సోమవారం పట్టణంలో ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై గ్రామోత్సవాన్ని నిర్వహించారు. యువతులు కలశాలు చేతపట్టి ముందు నడువగా, మంగళ వాద్యాలు, డప్పు శబ్దాల మధ్య శ్రీవారి ఊరేగింపు ప్రధాన వీధుల్లో వైభవంగా సాగింది. ఈ విగ్రహాలను 26న ప్రతిష్ఠించనున్నారు.

లక్ష్మీ వెంకటేశ్వరస్వామి, కలశాలతో భక్తులు

కాలనీల్లో కంపచెట్లు

ఉరవకొండ మండలం నింబగల్లు గ్రామంలోని జగనన్న కాలనీ ఇది. సుమారు 50 మందికి ఇళ్ల స్థలాలు కేటాయించారు. గత ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి అందించిన ఆర్థిక సాయం సరిపోదన్న కారణంగా లబ్ధిదారులు అక్కడ ఇళ్లు నిర్మించేందుకు ముందుకు రాలేదు. దీంతో ఆ కాలనీలో భారీగా కంపచెట్లు పెరిగిపోయాయి. ప్రస్తుత ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలకు సాయం పెంచింది. అయినా కంపను తొలగించే దిశగా గృహ నిర్మాణ, పంచాయతీ అధికారులు చొరవ చూపడం లేదు. ఇప్పటికైనా సంబంధికులు తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. **- న్యూస్‌టుడే, ఉరవకొండ**

మురుగు తొలగించరూ...!

రాయదుర్గం పట్టణం రైల్వేస్టేషన్ సమీపం కృష్ణాశ్రమం సమీపంలో కొద్ది రోజుల కిందట కొత్తగా సీసీ దారి నిర్మించారు. క్యూరింగ్ నిమిత్తం పొట్టును పరిచారు. అది చెల్లాచెదురు కావడంతోపాటు కాలువలోకి జారి మురుగు కదలకుండా అడ్డుగా మారింది. కొందరు తమ ఇళ్ల ముందు తొలగించుకున్నప్పటికీ కొన్నిచోట్ల అలాగే ఉండటంతో మురుగు కదలకపోవడంతో దుర్వాసన వస్తోందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు మురుగు సాఫీగా ముందుకు కదిలేందుకు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం

పందుల స్వైరవిహారం.. తప్పని ఇక్కట్లు

ఉరవకొండ పట్టణంలోని ఆయా కాలనీల్లో కొన్నాళ్లుగా పందుల సంచారం ఎక్కువైంది. ఇళ్ల పరిసరాల్లో గుంపులుగా సంచరిస్తూ అపరిశుభ్రతకు కారణం అవుతున్నాయి. కొన్నిచోట్ల అవి ఇళ్లల్లోకి దూసుకుపోతున్న సందర్భాలు లేకపోలేదు. వీధుల్లో చిన్న పిల్లల మీద ఎక్కడ దాడి చేస్తాయోనని స్థానికులు నిత్యం ఆందోళన చెందుతున్నారు. అధికారులు దీనిని గుర్తించి పందులను జనావాసాలకు దూరంగా తరలించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఎంపీడీవో రవిప్రసాద్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.- **న్యూస్‌టుడే, ఉరవకొండ**

నిరుపయోగంగా ట్యాంకు

వజ్రకరూరు మండలం వీసీ ప్యాపిలి గ్రామంలోని బీసీ కాలనీలో దారి పక్కన ఉన్న నీటి ట్యాంకు నిరుపయోగంగా మారింది. గతంలో ఈ ట్యాంకు నీటిని ప్రజలు తమ అవసరాలకు వినియోగించుకొనేవారు. కొన్నాళ్ల కిందట నుంచి ట్యాంకుకు నీళ్లు నింపడం లేదు. దీంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ట్యాంకుకు నీళ్లు నింపాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంగా కార్యదర్శి రవికుమార్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ పరిశీలించి ట్యాంకుకు నీళ్లు నింపుతామని పేర్కొన్నారు. **- న్యూస్‌టుడే, వజ్రకరూరు**

మట్టిపై తడబడితే ప్రమాదమే

ఉరవకొండ పట్టణంలో 42వ జాతీయ రహదారిపై అక్కడక్కడ మట్టి పేరుకుపోయింది. దానిని ఎప్పటికప్పుడు తొలగించే దిశగా జాతీయ రహదారి అధికారులు చర్యలు చేపట్టడం లేదు. దీని కారణంగా ద్విచక్ర, ఇతర చిన్న వాహనదారులు వేగంలో మట్టిపై తడబడి ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయి. గతంలో రాత్రిపూట పలువురు వాహనదారులు ఇలా ప్రమాదాలకు గురయ్యారు. దీనిని గుర్తించి మరిన్ని ప్రమాదాలు చోటుచేసుకోకుండా అధికారులు మట్టిని తొలగింపజేయాలని వాహనదారులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఉరవకొండ**

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు

ఉద్దేహాళ్‌లో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి శ్రావణ్‌కుమార్, సిబ్బంది

కళ్యాణదుర్గం, డి.హీరేహాళ్, బొమ్మనహాళ్: గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వైద్యాధికారి శ్రావణ్‌కుమార్, హెచ్‌ఎం కేఎం నాగేంద్ర పేర్కొన్నారు. సోమవారం ఉద్దేహాళ్ ప్రాథమిక మెయిన్ పాఠశాలలో ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. విద్యార్థులకు వండిన వంటను పరిశీలించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో నాగమణి, ఆరోగ్య కార్యకర్తలు జానకి, గోవర్ధన్ పాల్గొన్నారు. ● అయోడిన్ ఉన్న ఉప్పును వాడటం ద్వారానే పిల్లలు బాగా ఎదుగుతారని వైద్యులు అమృతవర్షిణి, కళ్యాణ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని వడ్డెకాలనీ, పార్వతీనగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అయోడిన్ వైద్య పరీక్షలు చేసి, అవగాహన కల్పించారు. ● డి.హీరేహాళ్ పీహెచ్‌సీ వైద్యాధికారులు శ్రావణ్‌కుమార్, నజిని ఆధ్వర్యంలో మడెనహళ్లి ప్రభుత్వ పాఠశాలలోని సుమారు 90 మంది విద్యార్థులకు అయోడిన్ లోపంపై పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చాముండేశ్వరి, ఏఎన్‌ఎం పార్వతి, హెల్త్ సహాయకులు రమణ, మధుబాబు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తల దీక్షలు

రాయదుర్గం పట్టణం, కళ్యాణదుర్గం గ్రామీణం, కంబదూరు, ఉరవకొండ, కణేకల్లు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ వర్కర్లకు గ్రాట్యుటీ అమలు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట రిలే దీక్షలు నిర్వహించారు. సీఐటీయూ నాయకుడు మల్లికార్జున ఈ దీక్షలకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్, ఆయాల యూనియన్ అధ్యక్షుడు గోవిందమ్మ, కార్యదర్శి మేరి, కోశాధికారి రాధమ్మ, సెక్టార్ ప్రతినిధులు రాధిక, మెహ్రూన్, అనురాధ, లలిత, శోభ, సావిత్రి పాల్గొన్నారు. ● సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు తిప్పేరమ్మ, కార్యదర్శి పాతక్క అన్నారు. సోమవారం స్థానిక స్త్రీశిశు సంక్షేమశాఖ కార్యాలయం అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి రిలేదీక్షలు చేపట్టారు. ● డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కార్యకర్తలు ప్లే కార్డులు చేతపట్టి కంబదూరు ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట రిలే దీక్షలు చేపట్టారు. వెంటనే వేతనాలు పెంచాలి, కనీస వేతనాలు ఇవ్వాలని కోరారు. ● ఉరవకొండ ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట రిలేదీక్షలు చేపట్టారు. కార్మికులపై పని ఒత్తిడి పెరుగుతోందని వాపోయారు. వారి ఆందోళనకు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చెన్నరాయుడు, ప్రతినిధి బసవరాజు మాట్లాడారు. ● కనీస వేతనం రూ.26 వేలకు పెంచి డిమాండ్లు ఆమోదించకుంటే ఆందోళన చేస్తామని కణేకల్లు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగుల యూనియన్ కార్యదర్శి పార్వతి, అధ్యక్షుడు రామాంజినమ్మ పాల్గొన్నారు.

రాయదుర్గంలో ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ, సీఐటీయూ నాయకులు

డివిజన్ రద్దు ఉపసంహరించుకోవాలి

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గంలో ఏళ్ల నుంచి కొనసాగుతున్న రోడ్డు భవనాల శాఖ డివిజన్ కార్యాలయం రద్దు చేయాలనే ఆలోచనను ఉపసంహరించుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో ఏవో చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేసిన సందర్భంగా నాయకులు మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ పౌర హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు దొణతిమ్మ, న్యాయవాది ఆంజనేయులు, నాయకులు రమేష్, నీలకంఠ, నరసింహులు, నారాయణ పాల్గొన్నారు.

'పక్షపాత వైఖరి వీడాలి'

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: డీఎం వ్యవహార శైలి, పక్షపాత వైఖరితో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ట్రాఫిక్ సూపర్‌వైజర్ షంషుద్దీన్‌కు వినతి పత్రం అందజేసిన సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఈయూ డిపో అధ్యక్షుడు వేణుగోపాల్, ఉపాధ్యక్షులు దినేష్, నాయకులు వెంకటేశులు, సురేష్, శ్రీరాములు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యానికి ఇక్కట్లు

సోమవారం పనుల్లో నిమగ్నమైన కార్మికులు

ఉరవకొండ, న్యూస్‌టుడే: పట్టణం రోజురోజుకు విస్తరిస్తోంది. కొత్త కాలనీలు ఏర్పడుతున్నాయి. కాని పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య మాత్రం పెరగడం లేదు. దీంతో శుభ్రత కార్యక్రమాలకు ఇక్కట్లు ఎదురవుతున్నాయి. మేజర్ పంచాయతీ అయిన ఉరవకొండలో 20కిపైగా కాలనీలు ఉండగా, 9 వేల నివాస గృహాలు ఉన్నాయి. సుమారు 50 వేల జనాభా ఉంది. వీటికితోడు కొత్త కాలనీలు ఏర్పడుతున్నాయి. పారిశుద్ధ్య కార్మికులు మాత్రం 88 మందే. వీరిలో 11 మంది శాశ్వత కార్మికులు, 37 మంది ఒప్పంద, ఐదుగురు టైమ్ స్కేల్ పద్ధతితో పనిచేస్తున్నారు. మరో 35 మంది స్వచ్ఛభారత్ కింద ఉన్నారు. ఏళ్లు గడుస్తున్నా వారి సంఖ్య మాత్రం పెరగడం లేదు. దీని కారణంగా పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

వారానికి ఒకసారి శుభ్రత కరవే

ఉరవకొండ పట్టణంలో ఐదారు రోజులకు ఒకసారి కూడా శుభ్రత చర్యలు ఉండవు. ప్రధానంగా శివారు కాలనీల్లో మరింత ఇబ్బందిగా మారుతోంది. కొన్నిచోట్ల వారానికి ఒకసారి కూడా వీధులు, మురుగు కాలువల్లో శుభ్రత పనులు చేపట్టడం లేదు. ఈ నేపథ్యంలో విస్తరిస్తున్న పట్టణానికి అనుగుణంగా వారి సంఖ్యను పెంచే దిశగా అధికారులు చొరవ చూపడం లేదు. కనీసం ప్రభుత్వానికి ప్రతిపాదించిన దాఖలాలు లేవు. ఉన్నవారితోనే పనులు కొనసాగిస్తుండటంతో పట్టణవాసులు అపరిశుభ్రతను, వసతుల లేమితో ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

ప్రణాళికతో చేయిస్తున్నాం: రవిప్రసాద్, ఎంపీడీవో

పట్టణంలో ఇళ్లకు అనుగుణంగా స్వచ్ఛభారత్ కార్మికులు ఉన్నారు. పంచాయతీలో ఉన్న వారితోనే ప్రణాళికపరంగా పారిశుద్ధ్య పనులు చేయించాలని అధికారులను ఆదేశిస్తాం. అన్ని కాలనీల్లో పనులు సకాలంలో జరిగేలా చూస్తాం. పంచాయతీ ఆదాయం పెరిగితే వారి సంఖ్యను పెంచే ప్రయత్నం చేస్తాం.

26న ఉద్యోగ మేళా

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 26న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ నరసింహారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న మేళాలో 10 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొని ముఖాముఖి నిర్వహించనున్నారని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 78010 31771 నంబరులో సంప్రదించాలని ఆయన కోరారు.

ఆదర్శలో ప్రవేశానికి దరఖాస్తులు

కణేకల్లు, న్యూస్‌టుడే: స్థానిక ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశానికి నిర్వహించే పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ రెహానాబేగం పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి పూర్తిచేసిన విద్యార్థులు మార్చి 31 లోపు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి కార్మికులను ఆదుకోవాలని కోరుతూ సోమవారం ఉప తహసీల్దార్ రాఘువేంద్రకు నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రాముడు, ఆనంద్, ప్రకాష్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

వజ్రకరూరు, న్యూస్‌టుడే: వజ్రకరూరు పాఠశాలలో పగడాల పెద్ద చలపతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి సోమవారం బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం స్వర్ణలత, కేజీబీవీ ప్రిన్సిపల్ ధనలక్ష్మి, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

'కౌలు రైతు చట్టం' తేవాలి

వజ్రకరూరు, న్యూస్‌టుడే: కౌలు రైతుల చట్టాన్ని తీసుకురావాలనే డిమాండ్‌తో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా

అ వీ.. ఇ వీ.. అ న్నీ..

కార్యదర్శి మల్లికార్జున, రైతు సంఘం తాలూకా కార్యదర్శి బసవరాజు, సీపీఐ మండల కార్యదర్శి హస్సేన్‌భాష ఆధ్వర్యంలో సోమవారం వజ్రకరూరులోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాలూకా కార్యదర్శి సుల్తాన్, రైతు సంఘం నాయకులు చంద్రాయుడు, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

గంజాయి మొక్కల స్వాధీనం

కుందుర్పి, న్యూస్‌టుడే: కొలిమిపాళ్యం గ్రామ సమీపంలో నాగరాజు తన వ్యవసాయ పొలంలో వేరుసెనగ పంట మధ్యలో అక్రమంగా సాగుచేసిన గంజాయి మొక్కలను తొలగించి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు. పోలీసుల రాకను గమనించిన నాగరాజు అక్కడి నుంచి పరారయ్యారు.

క్రమశిక్షణతో ఎదగాలి

కణేకల్లు, న్యూస్‌టుడే: విద్యార్థులు భవిష్యత్తును ఉన్నతంగా మలచుకునేలా క్రమశిక్షణతో, ప్రణాళికతో చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలని 'ధనిక్ భారత్ విద్యా సంస్థల డైరెక్టర్ బాలలత పేర్కొన్నారు. సోమవారం కణేకల్లు క్రాసింగులోని విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్లు రవికుమార్, లక్ష్మి, కౌసల్యల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 'నైపుణ్యం, జ్ఞానం, సామర్థ్యం' పెంపుపై విద్యార్థుకు అవగాహన కల్పించారు. ఉన్నత లక్ష్యం దిశగా అడుగులు వేసి, అనుకున్నది సాధించేందుకు నిరంతరం శ్రమించాలని ఆమె సూచించారు. డైరెక్టర్లు అజయ్ విక్రమ్, సాంబశివరావ్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న బాలలత

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

కలెక్టర్ ఆనంద్‌కు వినతి పత్రం అందిస్తున్న కనుంపల్లి ప్రసాద్

ఉపాధిహామీ అక్రమాలపై చర్యలు తీసుకోండి

గార్లదిన్నె (గ్రామీణం): మండల పరిధిలోని కనుంపల్లి గ్రామంలో జరిగిన ఉపాధిహామీ అక్రమాలపై సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆ గ్రామానికి చెందిన ప్రసాద్ కలెక్టర్ ఆనంద్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగులు, పనులకు వెళ్లని వారి ఖాతాల్లో సొమ్ము జమ అయిందని ఆరోపించారు. సుమారు రూ.30లక్షల వరకు అవినీతి జరిగిందని వీటిపై ఉన్నతాధికారుల చేత పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని కలెక్టరును కోరినట్లు వారు తెలిపారు.

ఆలయ ఆస్తులు కాపాడుకుందాం

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రి నియోజకవర్గంలోనే ఎక్కువ ఆస్తులు యాడికి మండల కేంద్రంలోని చెన్నకేశవ ఆలయానికి ఉన్నాయని వాటిని కాపాడేందుకు అందరూ ముందుకు రావాలని తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. సుమారు 1200 ఎకరాలు స్వామివారికి ఉండేవని, ప్రస్తుతం కొంత మంది వాటిని కబ్జా చేశారన్నారు. దీంతో ఉత్సవాలకు చందాలు అడిగే పరిస్థితి వచ్చిందని అన్నారు. ప్రస్తుతం రానున్న ఉత్సవాల అనంతరం పోలీసుల అతిథిగా సమావేశం నిర్వహిస్తాం, అందులో అందరూ పాల్గొని సలహాలు ఇవ్వాలన్నారు. తప్పకుండా చెన్నకేశవస్వామి ఆస్తులన్నీ ఆక్రమదారుల నుంచి విడిపించి, సంరక్షించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: గుంతకల్లులో బస్టాండు ఏరియా మటన్ మార్కెట్ రోడ్డులో డ్రైనేజీలో ప్లాస్టిక్ వ్యర్థాలు పడి దుర్వాసన వస్తోంది. - చంద్ర, స్థానికుడు

సమాధానం: కాలువలో వ్యర్థాలను తొలగిస్తాం. - గంగాధర్, శానిటేషన్ కార్యదర్శి, 19వ సచివాలయం

సమస్య: భాగ్యనగర్‌లో దండుమిట్ట ఏరియాలో సీసీరోడ్లు దెబ్బతిన్నాయి. కొత్త నిర్మాణాలు చేపట్టాలి. - శేఖర్, స్థానికుడు

సమాధానం: ప్రతిపాదనలు పంపాం. - హరికృష్ణ, ఏఈ, గుంతకల్లు పురపాలక సంఘం - న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

సమస్య: మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలోని 5వ వార్డులో ఉన్న చేతిపంపు పనిచేయడం లేదు. -జాలిమేనులు, కేశవాపురం

సమాధానం: ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు చేయించి, నీరు అందిస్తాం. -రామాంజనేయులు, సర్పంచి, కేశవాపురం - న్యూస్‌టుడే, గార్లదిన్నె గ్రామీణం

రూ.కోట్లు వెచ్చించారు.. ఖాళీగా వదిలేశారు

గుంతకల్లు, గుత్తి, ఉరవకొండ: రైతులు పండించే ఉత్పత్తులను విక్రయించుకోవడంలో భాగంగా వారికి కావాల్సి సదుపాయాలను ప్రభుత్వం మార్కెట్ యార్డుల ద్వారా ఏర్పాటు చేసింది. ప్రస్తుతం నిర్వహణా మార్గదర్శక క్రయవిక్రయాలు జరపడానికి అధికారులు చొరవ చూపడంలేదు. గుంతకల్లు, గుత్తి, ఉరవకొండలలో ఉన్న యార్డులు ప్రస్తుతం వృథాగా ఉన్నాయి. అన్నదాతలు పండించిన పంటను అమ్ముకోవడానికి నానా తంటాలు పడుతున్నారు. యార్డుల నిర్మాణాల కోసం ప్రభుత్వం దాదాపు రూ.100 కోట్ల మేర ఖర్చు చేసింది.

రైతులకు ఉపయోగపడని యార్డులు

గుంతకల్లులో ప్రభుత్వం రూ.10 కోట్లకు పైన ఖర్చు చేసి ఆరు పెద్ద గోదాములు, ఓపెన్ కవర్ ప్లాట్‌ఫారంలను రైతుల ఉత్పత్తులను భద్రపర్చుకోవడానికి 40 వరకు గదులను నిర్మించింది. పదేళ్ల క్రితం క్రయవిక్రయాలు బాగా జరిగి, నేడు కొను గోళ్లు ఎవరూ చేయడంలేదు. గుంతకల్లుతో పాటు మిగిలిన రెండు మండలాల్లో కర్షకులు ఎక్కువగా కందులు, సెనగలు, వేరుసెనగ సాగు చేస్తున్నారు. పంటను అమ్ముకోవడానికి ఇతర ప్రాంతాలకు కొందరు, మరి కొందరు స్థానిక వ్యాపారుల వద్దే తక్కువ ధరకు విక్రయిస్తూ నష్టపోతున్నారు. దీంతో యార్డులకు రావాల్సి ఆదాయం దెబ్బతింటోంది.

● గుత్తి, ఉరవకొండ యార్డుల పరిస్థితి అలానే నెలకొంది. పనిచేసే సిబ్బంది వేకెన్సీపోస్టులను నిర్వహిస్తూ వచ్చే ఆదాయంతో జీతాలను పొందుతున్నారు. యార్డుల నిధులతో

గుంతకల్లు: రైతుల వారి ఉత్పత్తులను ఉంచుకోవడానికి నిర్మించిన షెల్టర్

గ్రామీణ ప్రాంతాలకు చెందిన రోడ్లను అభివృద్ధి చేయాల్సిన నిబంధనుంది. అధికారులు రైతుల ఉత్పత్తులను వ్యాపారులు యార్డుకు వచ్చి కొనే విధంగా చేయడంలో విఫలమవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు యార్డుల్లో అన్నదాతలు తమ ఉత్పత్తులను అమ్ముకునే విధంగా చూడాలని వారు కోరుతున్నారు.

వ్యాపారులకు తాఖీదులు జారీ చేశాం

యార్డుల్లో ఐంతకాలం క్రయవిక్రయాలు జరగలేదు. ఇక నుంచి రైతులు వారు పండించే పంటలను అమ్ముకునేలా సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించాం. వ్యాపారులు వారి దుకాణాల వద్ద కాకుండా, యార్డులో మాత్రమే కొనాలని వారికి తాఖీదులు జారీ చేశాం. యార్డును అభివృద్ధి చేయడానికి అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నాం. - బాలాజీరావు, కార్యదర్శి, గుంతకల్లు వ్యవసాయ మార్కెట్ యార్డు

నేటి నుంచి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు

యాడికి, న్యూస్‌టుడే: యాడికిలో కొలువైన లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. 11 రోజుల పాటు జరిగే ఉత్సవాల కోసం ఆలయాన్ని పందిళ్లు, విద్యుత్తు దీపాలతో అలంకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. మంగళవారం అంకురార్పణతో మొదలు ప్రతిరోజూ పుష్పక విమానం, సింహ, శేష, శ్రీఆంజనేయ, గరుడోత్సవం, గజేంద్రోత్సవం, అశ్వ, హంస వాహనం ఉంటాయి. కల్యాణం, రథోత్సవం జరుగుతాయి. మార్చి మూడో తేదీన గ్రామోత్సవాలు, ఆదోని జరిగే కల్యాణం, ప్రధాన రథోత్సవం ఉదయం ఆరు గంటలకే మొదలు పెట్టి, మధ్యాహ్నం రెండు గంటలకు ముగుస్తుందని ప్రధాన అర్చకులు హరిస్వామి తెలిపారు. అలాగే సాయంత్రం ఏడు గంటలకు ఆలయ మూసివేస్తామని, అనంతరం భక్తులకు దర్శనం ఉంటుందన్నారు.

చెన్నకేశవస్వామి మూలవిరాట్

పెద్దవుత్తున్న క్రీడా పోటీలు..

ఉత్సవాలను పురస్కరించుకుని పెద్దవుత్తున్న వివిధ రకాల పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. 24, 25 తేదీల్లో రాష్ట్రస్థాయి కబడ్డీ, 26, 27, 28న రాతి గుండు, బరువు, కర్రసాము, మార్చి ఒకటిన నృత్యం, నాలుగున రాతి దూలం లాగుడు పోటీలు నిర్వహిస్తున్నారు. పోటీలకు మొత్తం రూ.5.90లక్షలు నగదును ఎమ్మెల్యే, దాతలు అందజేస్తున్నారు.

సర్పంచి అవినీతిపై విచారణ చేపట్టండి

✦ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన గ్రామస్థులు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కేకే అగ్రహారం పంచాయతీలో వైకాపా సర్పంచి భాగ్యమ్మ, ఆమె భర్త రామ్మోహన్, గ్రామ కార్యదర్శి రియాజ్‌తో కలిసి పంచాయతీ నిధులను దారి మళ్లించారని గ్రామస్థులు సోమవారం కలెక్టరేట్‌కు ఫిర్యాదు చేశారు. 2021 నుంచి 2026 మధ్య పంచాయతీ అభివృద్ధికి రూ.62.88 లక్షలు ప్రభుత్వం కేటాయించినట్లు సమాచార హక్కుచట్టం ద్వారా తెలుసుకున్నామన్నారు. అయితే ఈ నిధులను సర్పంచి భర్త రామ్మోహన్ బ్యాంకు ఖాతాకు రూ.22 లక్షలు, కార్యదర్శి రియాజ్ ఖాతాకు రూ.2.51 లక్షలు, సర్పంచి బంధువు రామాంజనేయులు ఖాతాకు రూ.10 లక్షలు ఇలా దాదాపు రూ.38 లక్షలు అక్రమంగా కాజేసినట్లు సమాచార హక్కుచట్టం ద్వారా వెలుగులోకి తీసుకువచ్చామన్నారు. అయితే ఈ నిధులతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. వారిపై విచారణ చేపట్టి, చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంపై ఎంపీడీవో సాల్మన్‌రాజు, డిప్యూటీ ఎంపీడీవో సదాశివం విచారణ కోరగా ఈ మటనపై విచారణ చేస్తామని తెలిపారు.

రైతులకు న్యాయం చేయాలని వినతి

గార్లదిన్నె (గ్రామీణం), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం వ్యవసాయానికి బడ్జెట్‌లో 50శాతం నిధులు కేటాయించి, వారికి న్యాయం చేయాలని ఏపీ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఏపీ రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం నిరసన తెలిపి ఉప తహసీల్దార్ మల్లికార్జునకు వినతి పత్రం అందజేశారు.

తాడిపత్రి: శిబిరంలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రాజేష్‌గౌడ్

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

గుంతకల్లు, శింగనమల, తాడిపత్రి నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు తమ సమస్యల పరిష్కారానికి సోమవారం ఆందోళనలు చేపట్టారు. పలు చోట్ల నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వం వెంటనే దిగిరావాలని డిమాండ్ చేశారు.
-న్యూస్‌టుడే బృందం

25వరకు ఈ-పంట నమోదు

పంట నమోదు చరవాణిలో తనిఖీ చేస్తున్న ఏడీఏ అల్తాఫ్ అలీఖాన్

గార్లదిన్నె (గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని రబీ పంటలు సాగు చేసిన రైతులు ఈ-పంట నమోదుకు ఈ నెల 25వరకు అవకాశం ఉందని వ్యవసాయశాఖ ఏడీఏ అల్తాఫ్ అలీఖాన్ సూచించారు. మండల పరిధిలోని మర్తాడు గ్రామంలో జరుగుతున్న నమోదు కార్యక్రమాన్ని సోమవారం ఆయన సందర్శించి పరిశీలించారు. ప్రతి రైతు ఈ-పంట నమోదుతోపాటు ఏపీఏఆర్ విశిష్ట నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సోమశేఖర్, ఏఈవో సూర్య హరితబాబు, వీఏఏ మహేశ్వర్, వీహెచ్ఏ శశిధర్, రైతులు పాల్గొన్నారు.

రహదారి పనులకు శ్రీకారం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని జంతులూరు వద్ద ఏర్పాటైన 14 బెటాలియన్‌లో రూ.1.94 కోట్లతో 4 కిలోమీటర్ల మేర రహదారుల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని అదనపు కమాండెంట్ కేశవరెడ్డి తెలిపారు. బెటాలియన్‌లో ఉన్న సమస్యలను ఇటీవల ఎమ్మెల్యే శ్రావణిశ్రీ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆమె స్పందించి ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయించారన్నారు. ఎంపీపీ సునీత, డిప్యూటీ ఎంపీడీవో సదాశివతో కలిసి సోమవారం పనులకు భూమిపూజ చేశారు. బెటాలియన్ అధికారులు పాల్గొన్నారు.

పనులు ప్రారంభిస్తున్న అదనపు కమాండెంట్ కేశవరెడ్డి, ఎంపీపీ సునీత తదితరులు

అమరవీరుడి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: భారత సరిహద్దుల్లో వీరమరణం పొందిన జి.సుబ్బయ్య సతీమణి లీలావతికి ప్రభుత్వం ఉద్యోగావకాశం కల్పించింది. నార్పలకు చెందిన సుబ్బయ్య డిసెంబరు 9, 2024లో అమరుడయ్యారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆర్‌అండ్‌బీ శాఖలో లీలావతికి ఉద్యోగం ఇచ్చింది. జిల్లా మాజీ సైనికుల సంఘం ఆమెను సత్కరించింది. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కెప్టెన్ డి.పేకన్న, ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర రావు, కోశాధికారి తిమ్మారెడ్డి, సభ్యులు రవికుమార్, నాగిరెడ్డి, నరసింహులు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

పప్పుసెనగ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలో రైతుల సౌకర్యార్థం పప్పుసెనగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఏవో అంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. కావున అమ్మాలనుకున్న రైతులు రైతు సేవా కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తారని, క్వింటాకు రూ.5875లు ధర కేటాయించినట్లు తెలిపారు. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విద్యార్థులకు క్రమశిక్షణ ముఖ్యం

యాడికి, న్యూస్‌టుడే: ఉన్నతంగా ఆలోచించి వాటిని సార్థకం చేయడానికి ప్రతి విద్యార్థి కృషి చేయాలని విద్యాధికారి కాశప్ప పేర్కొన్నారు. ప్రపంచ ఆలోచన దినోత్సవాన్ని నంబరు-4 పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. చిన్న వయసులోనే విద్యార్థులు క్రమశిక్షణ, సహాయం, సేవాభావం అలవర్చుకోవాలని సూచించారు. స్కౌట్ విద్యార్థులకు విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు విజయమ్మ రూ.7వేలు విలువ చేసే దుస్తులు అందజేశారు. హెచ్ఎం చంద్రశేఖర్, ఉపాధ్యాయులు రవీంద్ర, తేజ, వరలక్ష్మి, రంగస్వామిరెడ్డి, పద్మావతి పాల్గొన్నారు.

20 మంది బైండోవర్

యాడికి, న్యూస్‌టుడే: మండలంలోని కోనఉప్పలపాడు గ్రామానికి చెందిన 20 మందిని పోలీసులు సోమవారం బైండోవర్ చేశారు. గతంలో ఇరువర్గాల మధ్య ఓ కేసుకు సంబంధించి పలు మార్లు గొడవలు జరిగాయి. దీంతో ఇకపై ఘర్షణలు పాల్పడకుండా ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు వద్ద వారిని బైండోవర్ చేయించారు.

కౌలురైతులను ఆదుకోవాలి

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: కౌలురైతులను ఆదుకోవడంతోపాటు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేయాలని కోరుతూ సోమవారం సీపీఐ నాయకులు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. సీపీఐ సీనియర్ నాయకులు నారాయణ, అల్లాబకాష్, హుసేన్ పీరా, శ్రీనివాసరెడ్డి, ముత్యాలరెడ్డి, రంగస్వామి తదితరులు పాల్గొని ఉచిత పంటల బీమా పథకాన్ని పునరుద్ధరించాలని, పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని ఉప తహసీల్దారు వెంకటేశ్వరమ్మకు అందజేశారు.

శింగనమల: వ్యవసాయం, అనుబంధ రంగాలకు 50 శాతం నిధులను కేటాయించి, కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని జిల్లా రైతు సంఘం చెన్నప్ప అధ్యక్షుడు అన్నారు. యాదవ్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏవో కూమారికి అన్వేష సోమవారం వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతులను, కౌలు రైతులను తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మధుయాదవ్, భాష తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: ఉప తహసీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మలుపులు.. ప్రమాద గుబులు

గుంతకల్లు -కర్నూలు ఆర్‌అండ్‌బీ రహదారిలో కసాపురం గ్రామం పరిధిలోని రోడ్డులో పలుచోట్ల ప్రమాదకరమైన మలుపులున్నాయి. నిత్యం వందలాది వాహనాలు ప్రయాణించే కసాపురం గ్రామంలోనే ఐదు, గ్రామానికి సమీపంలోనూ నాలుగు మలుపులున్నాయి. ప్రతిరోజూ ఇక్కడ వాహన ప్రమాదాలు జరుగుతునే ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మలుపుల్లో సూచికలు ఏర్పాటు చేసి, ప్రయాణికులకు అవగాహన కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గుంతకల్లు

అధ్వానంగా సాగునీటి కాలువ

వందల ఎకరాలకు నీటిని అందించిన సాగునీటి కాలువలు ప్రస్తుతం ముళ్లపొదల్లోకి చేరాయి. పదిహేనేళ్లుగా గుత్తి చెరువు కింద ఉన్న ఆయకట్టు సాగులో లేదు. దీంతో ఆయకట్టు మొత్తం కంపచెట్లతో ఏపుగా పెరిగిపోయాయి. చెరువులో సాగునీరు సమృద్ధిగా ఉన్నా.. అన్నదాతలు సాగు చేయడానికి ముందుకు రావడం లేదు. రాను రాను సాగునీటి కాలువలు శిథిలమైపోతున్నాయి. రైతులు సాగుచేయడానికి ముందుకు రావాలని జలవనరులశాఖ అధికారులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం

మరమ్మతులు చేయండి

తాడిపత్రి పట్టణంలోని పుట్లూరు రోడ్డు సర్కిల్‌లో ప్రధాన రహదారి ప్రమాదకరంగా ఉంది. మురుగునీటి పైపులైన్ మరమ్మతుల కోసం తవ్వకాలు జరిపిన సిబ్బంది, మరమ్మతుల అనంతరం అలానే వదిలేశారు. మలుపులో రహదారిపై ఇలా ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేసి ప్రమాదాలు జరగకుండా నివారించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, తాడిపత్రి పట్టణం

పూడిక.. మురుగు కదలక

గుత్తిలోని పత్తికొండ రోడ్డు పక్కన ఉన్న మురుగు కాలువ అధ్వానంగా మారింది. కాలువలో పూడిక ఎక్కువ అవడంతో మురుగు ముందుకు కదలడం లేదు. పక్కనే విద్యార్థుల వసతి గృహం ఉండటంతో వారు ఇబ్బంది పడుతున్నారు. రాత్రివేళ దోమల బెడదతో రోగాల బారిన పడుతున్నామని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 10 మీటర్ల దూరంలోనే మున్సిపాలిటీ కార్యాలయం ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.
-న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం

ఇరుకు రోడ్లు.. ప్రయాణికుల పాట్లు

గుత్తి, గుత్తి ఆర్ఎస్‌లో ఇరుకు రోడ్లతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వందల కొద్ది వాహనాలు రాకపోకలు ఉన్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. గుత్తి ఆర్ఎస్‌లో రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రధాన రహదారి ఇరుకుగా ఉంది. వాహనాలు ఎదురుగా వస్తే, నిమిషాల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. రోడ్ల పక్కనే వాహనాలను ఆపేస్తుండటంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం

ఆర్మీ జవాన్ మృతి

నరేశ్

గార్లదిన్నె, న్యూస్‌టుడే: గార్లదిన్నెకు చెందిన ఆర్మీ జవాన్ నరేశ్ (36) ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగారు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు గార్లదిన్నెకు చెందిన నల్లప్ప, మణిరత్నమ్మలకు కుమారుడు నరేశ్.. 15 ఏళ్ల క్రితం ఆర్మీలో చేరి కుటుంబసభ్యులను పోషిస్తున్నారు. జమ్మూకశ్మీర్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. ఈయనకు భార్యతోపాటు కుమారుడు, కుమార్తెను ఉన్నారు. గతనెలలో సెలవుపెట్టి గార్లదిన్నె వచ్చారు. తిరిగి ఈనెల 6న జమ్మూకశ్మీర్ వెళ్లి విధుల్లో చేరారు. త్వరలోనే పదవీ కాలం ముగుస్తుందని... ఇంటికి వస్తావని ఎన్నో ఆశలు పెట్టుకున్నాం. అంతలోనే వెళ్లిపోయావా.. అని కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు.

చికిత్స పొందుతూ వ్యక్తి..

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తిలోని సీపీఐ కాలనీకి చెందిన హనుమన్న(40) సోమవారం రాత్రి మరణించాడు. అప్పుల బాధతో అతడు ఇటీవల విష ద్రావణం తాగాడు. మెరుగైన చికిత్స కోసం అతన్ని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ.. మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

గొడ్డలితో దాడి.. ఒకరికి గాయాలు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: మండలంలోని మల్లేనిపల్లిలో పాతకక్షల కారణంగా దాడిచేసుకోవడంతో ఒకరు గాయపడినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. గ్రామంలో నాగన్న, ముత్యాలు అనే వ్యక్తుల కుటుంబాల మధ్య మనస్పర్థలు ఉన్నాయి. సోమవారం పరస్పరం గొడవ పడటం వల్ల ముత్యాలు అనే వ్యక్తి గొడ్డలితో దాడిచేయగా నాగన్న తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స కోసం 108 వాహనంలో మొదట పెద్దవడుగూరు ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

పురపాలిక అభివృద్ధికి సహకరించాలి

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రి పురపాలిక అభివృద్ధికి అందరూ సహకరించాలని మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో పర్యటించారు. తాడిపత్రిలో జీవనం సాగించేందుకు అన్ని రకాల వసతులు ఉన్నాయని, అందుకే ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి వలసలు వస్తున్నారని తెలిపారు. కావున ప్రస్తుతం పెరిగిన ట్రాఫిక్‌కు అనుగుణంగా విస్తరణ కూడా చేపడతామని తెలిపారు. వ్యాపారులు, తోపుడుబండ్ల వ్యక్తులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యర్థాలను మున్సిపల్ వాహనాలకు ఇవ్వడం, ఇళ్ల ముందు ఉన్న మురుగును శుభ్రం చేసుకోవాలని సూచించారు.

మద్యం దుకాణంలో చోరీ

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: స్థానిక పంచాయతీలోని ఎన్టీఆర్ మార్గ్‌లో ఉన్న రాయుడు మద్యం దుకాణంలో దొంగల్ హల్‌చల్ చేశారు. దుకాణంలో నగదు, మద్యం సీసాలను ఎత్తుకెళ్లారు. దొంగల చొరబడిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. పోలీసుల వివరాల మేరకు రాయుడు మద్యం దుకాణంలో నలుగురు దొంగలు ముఖాలకు ముసుగులు ధరించి ఆదివారం అర్ధరాత్రి వేళ షెట్టర్లు ధ్వంసం చేసి దుకాణంలో కౌంటర్‌లో ఉన్న రూ.30 వేల నగదుతో పాటు మద్యం సీసాలను చోరీ చేశారు. ఉదయాన్నే దుకాణ నిర్వాహకులు చోరీని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు తెలపారు.

దుకాణంలో చొరబడుతున్న దొంగలు (సీసీ కెమెరా చిత్రం)

ఏపీఆర్ఎస్‌లో ప్రవేశ పరీక్షలకు దరఖాస్తుల ఆహ్వానం

గుత్తి, న్యూస్‌టుడే: జిల్లాలోని గుత్తి ఏపీఆర్ఎస్(బాలికలు)లో 5,6,7,8 తరగతుల్లో ప్రవేశాలకు నిర్వహించే పరీక్షలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ స్వాతి తెలిపారు. 5వతరగతిలో పూర్తిగా ప్రవేశాలకు రాత పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అలాగే 6,7,8 తరగతుల్లో మిగిలిపోయిన సీట్లను కూడా ప్రవేశ పరీక్షల్లో వచ్చే మార్కుల ఆధారంగా భర్తీ చేస్తామన్నారు. అర్హులైన వారు మార్చి 31లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

శింగనమల, న్యూస్‌టుడే: మండలంలోని పెరవలి గ్రామంలో సోమవారం వాల్మీకుల ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకులంతా ఐక్యంగా ఉండాలని, మహర్షి స్ఫూర్తితో జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వాల్మీకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వాల్మీకి సంఘం సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, నాయకులు

నిందితుల ఆస్తులు ఫ్రీజ్

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన 'వెల్త్ అండ్ ఫైనాన్స్ సొల్యూషన్' ఆస్తులను ఫ్రీజ్ చేస్తూ రాష్ట్ర హోంశాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆన్‌లైన్ ఉద్యోగాల పేరుతో ఒక్కొక్కరి నుంచి రూ.2 నుంచి రూ.7 లక్షల వరకు సంస్థ వసూలు చేసింది. కంపెనీ ఎత్తేయడంతో లబోదిబోమంటూ బాధితులు ఆందోళన చేపట్టారు. గతేడాది అక్టోబరు 14న బాధితుల ఫిర్యాదుతో నిర్వాహకులు ఎ.రాజారెడ్డి, ఎస్.మహేశ్వరరెడ్డి, బాచిరెడ్డి వీరారెడ్డి, బి.శ్రీకాంతరెడ్డిపై దొర్నిపాడు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. నిందితులను నవంబరు 16న పోలీసులు అరెస్టు చేశారు. అనంతపురం జిల్లా యల్లనూరు మండలం గొడ్డుమర్రి గ్రామంలోనూ ఇలాంటి అక్రమ వసూళ్లకు పాల్పడటంతో అక్కడా కేసులు నమోదయ్యాయి. సుమారు రూ.100 కోట్ల వరకు ప్రజల నుంచి ఉద్యోగాల పేరుతో తీసుకున్నట్లు తెలుస్తుండగా ఫ్రీజ్ చేసిన ఆస్తుల విలువ మాత్రం తక్కువగా ఉంది.

కాలనీ సమస్యలు.. స్పందించని తీరు

కాలనీ సమాచారం
కాలనీ : మోమినాబాదు
గృహాలు : 1400
జనాభా : 5600

గుంతకల్లు, న్యూస్‌టుడే: పట్టణంలోని మోమినాబాదులో మురుగు కాలువలు అస్తవ్యస్తంగా మారి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. షాపింగ్ గదులు కూలుతున్నా కూడా మున్సిపల్ అధికారులకు పట్టించుకోవడం లేదు. అవి ఎప్పుడు కూలుతాయోనని వ్యాపారులు ముందుకు రాకపోవడంతో పలు గదులు వృథాగా మారాయి.

● కాలనీలోని పాత బస్టాండు ప్రాంతంలో మున్సిపల్ అధికారులు 40 సంవత్సరాల కిందట 50 షాపింగ్ గదులను నిర్మించారు. వాటికి మరమ్మతులు చేయక 15 వరకు గదులు గత పది సంవత్సరాల నుంచి వృథాగా ఉన్నాయి. కొన్ని గదుల ముందు భాగాలు, పైకప్పులు కూలిపోయాయి. దీంతో గత 10 సంవత్సరాల్లో మున్సిపాలిటీ దాదాపు రూ.20 లక్షల వరకు ఆదాయాన్ని కోల్పోయింది.

● పట్టణానికి చెందిన ప్రధాన మురుగు కాలువ మోమినాబాదు నుంచే ప్రారంభమవుతుంది. వర్షం పడిన సమయంలో నీరు కాలువలో పట్టక ప్రధాన రహదారిపై ఆగుతుంది. దీనికి అనుబంధంగా ఉండే కాలువలు కూడా శిథిలమయ్యాయి. వాటికి అధికారులు మరమ్మతులు చేయడం లేదు.

● మోమినాబాదు పట్టణం నడిబొడ్డున ఉంది. కాలనీలో ఒక్క పార్కు కూడా లేదు. రోడ్లు చిన్నగా ఉండటంతో ఆటోలు వెళ్లడానికి కూడా కష్టంగా ఉంది. కాలనీకి ఇక్కడున్న గుంత బావికి విద్యుత్తు మోటారును ఏర్పాటుచేసి నీటిని సరఫరా చేసేవారు. ప్రస్తుతం దీనిని మూలనపడేశారు. కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

కూలిన షాపింగ్ గదుల ముందు భాగం

మరమ్మతులు చేపడతాం

పాతబస్టాండులో మున్సిపల్ షాపింగ్ గదులను పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేస్తాం. వాటిని వ్యాపారులు వినియోగించుకునే విధంగా చూస్తాం. పెద్ద కాలువ విస్తరణకు ఎక్కువ నిధులు అవసరం. నిధులు సమకూరిన తరువాత పనులను ప్రారంభిస్తాం. చిన్న మురుగు కాలువలను కూడా బాగు చేస్తాం. - హరికృష్ణ, ఏఈ

(c) eenadu

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్లాట్లు

అనంతపురం (శ్రీనివాస్‌నగర్): జిల్లాలోని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్లాట్లు కేటాయింపు కోసం మూడు ప్రాంతాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను నెలకొల్పామని ఏపీఐఐసీ జెడ్ఎం నాగకుమార్ తెలిపారు. కూడేరులోని 7.23 ఎకరాల విస్తీర్ణంలో 93 ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి. కళ్యాణదుర్గం మండలం తిమ్మసముద్రంలో 13.40 ఎకరాల్లో 8 ప్లాట్లు సిద్ధంగా ఉంచామన్నారు. తాడిపత్రి మండలం ఊరిచింతల సమీపంలో 10.86 ఎకరాల్లో 112 ప్లాట్లను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కేటాయిస్తున్నామన్నారు. అనంత నగరంలోనూ పట్టు పరిశ్రమ కార్యాలయ ఆవరణలో 4 ఎకరాల్లో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సు నిర్మిస్తున్నామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం భూమి విలువపై 75 శాతం రాయితీ కల్పిస్తుందని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

అనంతపురం

•అనంతపురం •రాప్తాడు

ఐసీడీఎస్ పీడీగా శ్రీదేవి

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ(ఐసీడీఎస్) పీడీగా ఎం.శ్రీదేవి నియమితులయ్యారు. పూర్తి అదనపు బాధ్యతలు(ఎఫ్ఏసీ) మాత్రమే అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆమె కడప జిల్లా బద్వేల్ ప్రాజెక్టు సీడీపీఓగా ఉన్నారు. ఇక్కడ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు తీసుకుంటారా లేదా అన్నది అనుమానమే. ఎందు రాయోటి కేంద్రంగా ఇన్‌ఛార్జి పీడీ బాధ్యతలు ఇచ్చినా తీసుకోలేదు. గతంలో అనంతపురం జిల్లా పీడీగా పనిచేస్తూ సస్పెన్షన్‌కు గురైన నాగమణి ప్రకాశం జిల్లా పీడీగా నియమితులయ్యారు. తొలుత ఈమె అనంతపురం జిల్లాకే వస్తారని ప్రచారం సాగినా, చివరికి ప్రకాశం జిల్లాకు పంపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

అశోక్‌నగర్: 8008573011
రాంనగర్: 8008573001
కమలానగర్: 7032975446

సమస్య: భాగ్యనగర్ మొదటి క్రాస్ వద్ద చెత్తా చెదారం కుప్పగా పోసి వదిలేశారు. **-మహమ్మద్ రఫీ, స్థానికుడు**

సమాధానం: పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి తీయిస్తాం.

సమస్య: మారుతినగర్ మూడో క్రాస్‌లో శ్రీరామచంద్ర మిషన్ వద్ద చెత్తను కాలుస్తున్నారు. **-భాస్కర్, స్థానికుడు**

సమాధానం: చెత్త వాహనంలో వేయాలి. కాల్చకుండా చర్యలు తీసుకుంటాం.

(పై ప్రశ్నలకు నగరపాలక ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారి నరసింహ సమాధానాలు ఇచ్చారు.)

– న్యూస్‌టుడే, అశోక్‌నగర్, కమలానగర్

నిర్లక్ష్యపు మురుగు ఎన్నాళ్లు?

మొక్కలు పెరిగి.. నీరు నిలిచి..

ఈ చిత్రంలో కనిపిస్తున్న మురుగు కాలువ నగరంలోని మారుతి నగర్‌లో డోరు నంబరు 6/4/820 ఇళ్ల సమీదాయాల వద్ద ఉంది. వీధి మొదటి నుంచి మొదలై వంద డుగుల పొడవు ఉంటుంది. మొత్తం చెత్తాచెదారంతో నిండిపోయింది. ప్రస్తుతం అందులో టమాటా మొక్కలు పెరుగుతున్నాయంటే ఎన్నాళ్లుగా శుభ్రం చేయలేదో అర్థమవుతుంది. వీధిలో రెండు వైపులా ఇళ్లు ఉండటంతో స్థానికుడు ఇబ్బంది పడుతున్నారు.

దుర్వాసన, దోమలతో తప్పని అవస్థలు

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: నగరంలోని పలు ప్రాంతాల్లో మురుగు కాలువలను నెలల తరబడి శుభ్రం చేయడం లేదు. ఫలితంగా మురుగు నీరు ముందుకు కదలడం లేదు. కొన్ని చోట్ల చెత్తాచెదారం, వ్యర్థాలతో నిండిపోయి కాలువల జాడ తెలియడం లేదంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థమవుతుంది. నగరవాసులు భరించలేని దుర్వాసనతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎక్కువ రోజులు కాలువల్లో చెత్త పేరుకుపోవడంతో దోమలకు ఆవాసంగా మారాయి. వాటి రొదతో రాత్రివేళల్లో నిద్రకు దూరమవుతున్నామని నగరవాసులు ఆవేదన చెందుతున్నారు. ప్రధాన రహదారులు, కూడళ్లలోని పెద్ద పెద్ద మురుగు కాలువలే కాకుండా సందుల్లో ఉన్న చిన్న చిన్న వాటినీ సక్రమంగా శుభ్రం చేస్తున్న దాఖలాలు లేవు. స్వచ్ఛాంధ్ర నేపథ్యంలో నగరపాలక ఉన్నతాధికారులు స్పందించి వాటిని రోజూ శుభ్రం చేయాలని, దోమలతో అంటువ్యాధులు ప్రబలకుండా గట్టి చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు.

అనంత మున్సిపల్ కార్పొరేషన్‌లో...

నగరంలో నివాసాలు:	80 వేలు
జనాభా:	3.46 లక్షలు
పారిశుద్ధ్య సిబ్బంది:	817
మురుగు కాలువల పొడవు:	438 కిలోమీటర్లు

నమ్మండి.. ఇది డ్రైనేజీనే

నగర పరిధి కోవూరు నగర్ శివారులోని మురుగు కాలువ చెత్తాచెదారంతో నిండిపోయింది. ఆరుబయలు వ్యాయామశాల, క్రీడా ప్రాంగణం ఉన్న ప్రహరీ పక్కగుండా ఇది వెళుతోంది. రోజూ ఉదయాన్నే నడక, వ్యాయామానికి వచ్చేవారు దుర్వాసనతో ముక్కులు మూసుకుంటున్నారు. దాని ఎదురుగా ఉన్న ఇళ్లలోని వారు దోమల బాధ భరించలేక తామే చెత్తను కాల్చేశామని చెబుతున్నారు. నెలలతరబడి శుభ్రం చేయకుండా వదిలేస్తే ఎలాగని వాపోతున్నారు.

ఇంధన పొదుపు తప్పనిసరి

ప్రసంగిస్తున్న వీసీ సుదర్శనరావు

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ విద్యార్థులు ఇంధన పొదుపుపై ప్రయోగాలు జరిపి పర్యావరణాన్ని కాపాడాలని జేఎన్‌టీయూ ఉపకులపతి ఆచార్య సుదర్శనరావు సూచించారు. జేఎన్‌టీయూలోని ట్రిపుల్ ఈ విభాగంలో 'ఎనర్జీ కన్జర్వేషన్ అండ్ ఎనర్జీ ఎఫిషియన్సీ' అనే అంశంపై ఐదు రోజుల కార్యశాలను ఆయన సోమవారం ప్రారంభించి మాట్లాడారు. ఇంధన వినియోగాన్ని తగ్గించాలని, భవనాలు, పరిశ్రమల్లో విద్యుత్తు ఆదా చేయాలన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులు విద్యుత్తు ఆదాపై కొత్త ఆవిష్కరణలు చేయాలన్నారు. ఇంధనం, పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలన్నారు. విద్యుత్తు నిర్వహణ, ఆదాలో జేఎన్‌టీయూకి స్వర్ణ పతకం దక్కిన విషయాన్ని గుర్తుచేశారు. ఎలక్ట్రికల్ విద్యార్థులకు మంచి అవకాశాలున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నెడ్‌క్యాప్ డైరెక్టర్ శివశంకర్‌నాయుడు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాంప్రదాయేతర ఇంధన వనరుల అభివృద్ధికి చేస్తున్న కృషిని వివరించారు. ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ అధికారులు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసులు, కార్యక్రమం డైరెక్టర్ ఆచార్య సుజాత, ప్రిన్సిపల్ చెన్నారెడ్డి, విభాగాధిపతి రామశేఖర్‌రెడ్డి, భరత్‌కుమార్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే : గౌరి: **బూకి,** గాయత్రి: **నవాబ్ కేఫ్,** గౌతమి : **విత్ లవ్,** నీలిమ : **ఆల్ఫా,** త్రివేణి : **కపుల్ ఫ్రెండ్లీ,** ఎస్వీ సినిమా : **ఫంకీ,** శాంతి: **హే బల్వంత్,** సుధా : **మన శంకర వరప్రసాద్.**

కాయగూరల ధరలు

అరవిందనగర్ (అనంతపురం): (అనంతపురం పాతూరు మార్కెట్లో ధరలు కిలో రూ.లలో) టమాటాలు 20, రెండో రకం 10, ఉల్లిగడ్డలు 35, రెండో రకం 25, బంగాళా దుంపలు 25, మిర్చి 50, రెండో రకం 40, బెండకాయలు 25, వంకాయలు 25, ముల్లంగి 20, బీట్‌రూట్ 40, బీరకాయలు 40, కాకరకాయలు 40, చౌళేకాయలు 30, క్యాప్సికమ్ 35, చిక్కుడుకాయలు 35, అనప కాయలు 40, క్యారెట్ 30, బీన్స్ 40, క్యాబేజీ 40, మునగకాయలు 150, నిమ్మకాయలు (వంద) 500, అల్లం 75.

ఉద్యోగిపై దాడి: బాధ్యులపై చర్యలకు వినతి

అనంత నగరపాలక: నగరంలోని వినాయకనగర్‌లో ఉన్న 3వ స్వర్డవార్డు అడ్మిన్ కార్యదర్శి పి.రవికుమార్‌పై దాడి చేసిన వారిపై చర్యలకు సహకరించాలని ఇన్‌ఛార్జి కమిషనరు రాజశేఖర్‌ను వార్డు ఉద్యోగుల సంఘం కోరింది. సోమవారం బాధిత ఉద్యోగితో కలిసి సంఘం అధ్యక్షుడు వీరనారప్ప, పలువురు నేతలు ఈమేరకు ఇన్‌ఛార్జి కమిషనర్‌కు విన్నవించారు. ఆస్తి పేరు మార్పునకు సంబంధించి 20న జరిగిన దాడిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని, ఇంకా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అధికారులు జోక్యం చేసుకోవాలని కోరారు.

సంత్ గాడ్గే బాబా త్యాగాలు ఎనలేనివి

బాబా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రజక సంఘం సభ్యులు, సీపీఐ నాయకులు

ఆజాద్‌నగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: సామాజిక ఉద్యమకారుడు సంత్ గాడ్గే బాబా జయంతిని సోమవారం నగరంలోని సీపీఐ ప్రధాన కార్యాలయంలో రజక వృత్తిదారుల సమాఖ్య, ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా పాల్గొన్న సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగమయ్య, సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు గాడ్గే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. మహారాష్ట్ర సమాజంపై గాడ్గే బోధనల ప్రభావం ఎక్కువగా ఉందన్నారు. ఆయన వ్యక్తిత్వం, భావజాలానికి బీఆర్ అంబేడ్కర్ ప్రభావితుడై గురువుగా సంబోధించే వారని గుర్తుచేశారు.

తపోవనం (అనంత గ్రామీణం): సంత్ గాడ్గే బాబా జయంతి సందర్భంగా భాజపా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నాయకులు శ్రమదానం చేశారు. చీపుర్లు బట్టి వీధులను శుభ్రం చేశారు. గంగానగర్ సమీపంలోని ధోబీ ఘాట్‌లో బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువ మోర్చా అధ్యక్షుడు సునీల్‌రెడ్డి మాట్లాడుతూ సంఘ సంస్కర్త గాడ్గే బాబాను ఆదర్శంగా తీసుకుంటే వీధులన్నీ శుభ్రంగా ఉంటాయన్నారు. బుద్ధుడి తరహాలో త్యాగ మార్గాన్ని ఎంచుకున్న బాబా ఒక చేతిలో చీపురు, తలపై మట్టిచిప్పతో గ్రామాలను శుభ్రం చేస్తూ ప్రజల్లో చైతన్యం నింపిన మానవతా మూర్తి అని కొనియాడారు.

అమరవీరుడి భార్యకు ప్రభుత్వోద్యోగం

తపోవనం (అనంత గ్రామీణం): భారత సరిహద్దుల్లో వీర మరణం పొందిన జి.సుబ్బయ్య సతీమణి లీలావతికి ప్రభుత్వం ఉద్యోగావకాశం కల్పించింది. నార్పలకు చెందిన సుబ్బయ్య డిసెంబరు 9, 2024లో అమరుడయ్యాడు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆర్అండ్‌బీ శాఖలో లీలావతికి ఉద్యోగం ఇచ్చింది. జిల్లా మాజీ సైనికుల సంఘం ఆమెను సత్కరించింది. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కెప్టెన్ డి.షేకన్న, ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

వెట్టిచాకిరి నిర్మూలన అందరి బాధ్యత

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: వెట్టిచాకిరి వ్యవస్థ నిర్మూలనే ఏకైక లక్ష్యంగా పనిచేయాలని కలెక్టర్ ఆనంద్ సూచించారు. ఆయన సోమవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్సు హాలులో 'వెట్టిచాకిరి వ్యవస్థ నిర్మూలన, సామర్థ్య పెంపుదల' అనే అంశంపై జరిగిన జిల్లాస్థాయి సదస్సులో పాల్గొన్నారు. ప్రచార పత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. వెట్టిచాకిరి ఉండటానికి వీల్లేదన్నారు. వెట్టిచాకిరి చేయించినా, చేయించుకున్నా నేరమేనన్నారు. సదస్సులో జేసీ విష్ణు చరణ్, డీఆర్ఓ మాలోల, డీసీఎల్ లక్ష్మీనరసయ్య, ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ఘంట ప్రియాంక, రెడ్స్ భానుజ, తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతుల ధర్నా

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: తమ సమస్యలు తీర్చాలంటూ ఏపీ కౌలు రైతుల సంఘం సభ్యులు సోమవారం కలెక్టరేట్ ముందు 30 గంటల నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. ఆ సంఘం కార్యదర్శి బాల రంగయ్య మాట్లాడుతూ 'అన్నదాత సుఖీభవ' కింద సాగు ఖర్చులకు రూ.20వేలు కౌలు రైతులకు ఇవ్వాలని, కొత్త చట్టాన్ని తేవాలని డిమాండ్ చేశారు. సాగు ఖర్చులు పెరుగుతున్నా రాయితీల్లో కోతలు విధిస్తున్నారని వాపోయారు. పలురకాల పంటలకు మార్కెట్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారులపై ఆధారపడటంతో కౌలు రైతులు దోపిడీకి గురవుతున్నారన్నారు. ధర్నాలో సంఘం అధ్యక్షుడు రంగారెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకటేసు, సభ్యులు నరసింహానాయక్, రామాంజినేయులు, ఎర్రమ్మ, తిప్పమ్మ, సుజాత, పండ్ల తోటల సంఘం శివారెడ్డి, స్వరాజ్య వేదిక నాయకురాలు భానుజా, అనంత హక్కుల వేదిక సోమర రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల సమస్యల పరిష్కారానికి వినతి

కలెక్టర్‌కు సప్తగిరి కూడలి పరిస్థితిని వివరిస్తున్న షకీల్‌షఫీ, మతపెద్దలు

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: రంజాన్ ఉపవాస దీక్షలు సందర్భంగా రాష్ట్ర ముతవల్లీల సంఘం అధ్యక్షుడు కె.ఎం.షకీల్‌షఫీ సారథ్యంలో సోమవారం కలెక్టర్ ఆనంద్‌ను మత పెద్దలు కలెక్టరేట్‌లో కలిసి తమ సమస్యలు విన్నవించారు. నగరంలోని సప్తగిరి కూడలిలోని నమాజ్ కట్ట(ఈద్గా మస్జీద్) రోడ్డు విస్తరణ, వాణిజ్య దుకాణాల నిర్మాణాలు, ఇతర అంశాలను ప్రస్తావించారు. వీటిపై సంబంధిత అధికారులతో మాట్లాడిన తర్వాతే తగిన నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో న్యాయవాది రెహమాన్, అంగడి ఇసాక్, విశ్రాంత ఈడీ తాజు, పూల బాష, ప్రభుత్వ ఖాజీ జాహిద్ హుస్సేన్, కట్టుబడి బాబాజీ, ఐఎంఎం మహబూబ్ బాషా, డాన్ సాదిక్, హెల్పింగ్ హ్యాండ్స్ షబ్బీర్, షేక్ నూర్‌బాష, షాకీర్, ఇమామ్‌లు ఉన్నారు.

స్వర్ణాంధ్ర క్యాలెండర్ విడుదల: జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ(ఐఅండ్‌పీఆర్) ఆధ్వర్యంలో రెవెన్యూ భవన్‌లో కలెక్టర్ ఆనంద్ స్వర్ణాంధ్ర-2047 క్యాలెండర్ విడుదల చేశారు. సంపన్న, ఆరోగ్యవంత, సంతోషకర రాష్ట్ర సాధనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పేదరిక నిర్మూలన, సమగ్ర సాంకేతికత, స్వచ్ఛాంధ్ర, నాణ్యమైన ఉత్పత్తులు, విద్యుత్తు, ఇంధనం తదితరాల సాధనే లక్ష్యంగా ముందుకెళుతున్నట్లు చెప్పారు.

● వంద శాతం అక్షరాస్యత సాధనకు పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. 1,25,578 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రచార పత్రాల విడుదల చేసి మాట్లాడారు. 28న ప్రీ ఫైనల్, మార్చిలో నిర్వహించే ప్లానెట్ పరీక్షల్లో అభ్యాసకులు ఉత్తీర్ణులు కావాలన్నారు. అనంతరం ఇద్దరు హిజ్రాలకు గుర్తింపు, ధ్రువీకరణ పత్రాలు జారీ చేశారు.

'రిజిస్ట్రార్‌ను పదవి నుంచి తొలగించాలి'

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: ప్రభుత్వ చట్టానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న రిజిస్ట్రార్ కృష్ణయ్యను పదవి నుంచి తొలగించాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. జేఎన్‌టీయూ పరిపాలన భవనం వద్ద వారు సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఆ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అఖిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ చట్టానికి విరుద్ధంగా ఆరేళ్లపైబడి రిజిస్ట్రార్ పదవిలో కొనసాగుతున్నారన్నారు. వెంటనే ఆయనను తొలగించాలని వీసీకి వినతిపత్రం సమర్పించారు.

జేఎన్‌టీయూలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ మెకానికల్ విభాగంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వీసీ సుదర్శనరావు ప్రారంభించి మాట్లాడారు. 27 వరకు జరగనున్న శిబిరంలో ఉద్యోగులు, విద్యార్థులు కంటి పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రిన్సిపల్ చెన్నారెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారులు కళ్యాణిరాధ, ఓంప్రకాష్, ఆచార్య హేమచంద్రారెడ్డి, అజిత, మమత తదితరులు పాల్గొన్నారు.

'రాష్ట్ర బడ్జెట్‌లో సాగుకు ప్రాధాన్యమేదీ?'

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయానికి ప్రాధాన్యత తగ్గించడాన్ని నిరసిస్తూ జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో అనంతపురం తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున మాట్లాడారు. బడ్జెట్ కర్షకులు, కౌలు రైతులను నిరాశకు గురిచేసిందన్నారు. సాగుకు కేవలం 4.31 శాతమే కేటాయించడం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేలా ఉందన్నారు. అన్నదాత సుఖీభవ పథకానికి గతంతో పోల్చితే కేటాయింపులు తగ్గాయన్నారు. కౌలు రైతుల ప్రస్తావన లేకపోవడం శోచనీయమన్నారు. ధర్నాలో మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి, రైతు సంఘం నాయకులు వన్నారెడ్డి, ఎం.రమేష్, పోతులయ్య, శ్రీకాంత్, దుర్గాప్రసాద్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానాభివృద్ధే 'ధనిక్ భారత్' ధ్యేయం

విద్యార్థి సందేహాన్ని నివృత్తి చేస్తున్న బాలలత

రుద్రంపేట, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో జ్ఞానం నింపి బలమైన వ్యక్తిత్వం కలిగిన బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ధనిక్ భారత్ విద్యా సంస్థల డైరెక్టర్ బాలలత మల్లవరపు తెలిపారు. ఆమె సోమవారం రుద్రంపేట సమీపంలోని ఓ కన్వెన్షన్ హాలులో విద్యార్థులు, తల్లిదండ్రులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రగతి భారత్ లక్ష్యంగాతమ విద్యా సంస్థలను తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించినట్లు చెప్పారు. ధనిక్ అనే భావన కేవలం సంపదకే పరిమితం కాదని, నైపుణ్యం, జ్ఞానం, సామర్థ్యం పెంపు ధనిక్‌లో భాగమన్నారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ విద్యా పరిపాలన నిపుణుడు, సంస్థాగత వ్యూహకర్త సాంబశివరావు, వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ సలీం తదితరులు పాల్గొన్నారు.

27న పెన్షనర్ల సంఘం జిల్లా కమిటీ ఎంపిక

రుద్రంపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా కమిటీని 27న ఎన్నుకుంటున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పెద్దన్న గౌడ్, జయరామప్ప తెలిపారు. 25న ఎన్నికల అధికారి అబ్దుల్ ఖరీఫ్ నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. పించనుదారులు హాజరై ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

అంగన్‌వాడీ ఉద్యోగుల రిలే దీక్ష

అనంతపురం (శ్రీనివాస్‌నగర్): తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఏపీ అంగన్‌వాడీ కార్యకర్త, సహాయకుల సంఘం సభ్యులు సోమవారం అనంత అర్బన్ ప్రాజెక్టు కార్యాలయం ఆవరణలో రిలే దీక్షలు చేపట్టారు. కనీస వేతనం అమలు, గ్రాట్యుటీ ఇవ్వాలని, ఆయాలకు కార్యకర్తలుగా పదోన్నతి కల్పించాలని, రాజకీయ జోక్యాన్ని నివారించాలని, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని నినాదాలు చేశారు.

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా మా కక్షిదారుడయిన **పప్పిరెడ్డి సుధాకర్ రెడ్డి** తండ్రి పి.వెంకట రమణ రెడ్డి, నివాసం డోర్ నెం.5-72-9, కక్కలపల్లి కాలనీ, విద్యారణ్యనగర్, అనంతపురం గారికి హక్కు అనుభవం గల ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ **నెం.5936/1984** తేది 02-06-1984, **నడిమిదొడ్డి ఫకీరప్ప** తండ్రి రోశప్ప, గోవిందరాయుని పేట, శింగనమల మండలం గారి పేరుతో ఉన్న ఒరిజినల్ పత్రము మోటార్ సైకిల్‌పై కనగానపల్లి బ్యాంకులో తన పనిముగించుకొని అనంతపురంలోని తన నివాసానికి వస్తుండగా పోగొట్టుకొని పోయినవి. ఈ విషయము కనగానపల్లి పోలీసు స్టేషను నందు ఫిర్యాదు చేసి వారి నుంచి ఒక సర్టిఫికెట్ పొందివున్నామని కావున తమ వద్ద ఒరిజినల్ లింకు పత్రములు నకలు మాత్రమే వున్నవని తెలిపియున్నారు. కావున ఎవరికైన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని గురించి సదరి పత్రములు గురించి గానీ ఆక్షేపణలున్నచో ఈ ప్రకటన వెలువడిన 15 రోజులలోపల నాకు తెలుపుకోరుచున్నాను.

షెడ్యూలు

అనంతపురం రి.డి. అనంతపురం రూరల్ సబ్.డికు చేరిన కక్కలపల్లి గ్రామం పొలం రుద్రంపేట పంచాయితీ ఏరియాలోని ఆస్తి వివరం. బాబు వివరం, సర్కారు కుష్కి, సర్వే నెం.331/3, A.C.: 4.33 పైకి A.C.: 3.00 పైకి A.C. 0.05, హెచ్.ఎస్: 0.020, ప్లాటు నెం.24. **చెక్కుబంది: తూర్పు:** ప్లాట్ నెం.25, **దక్షణం:** ప్లాట్ నెం.36, **పడమర:** ప్లాట్ నెం.23, **ఉత్తరం:** రోడ్డు. **కొలతలు: తూర్పు - పడమర:** 33 అడుగులు లేక 10.06 మీటర్లు, **ఉత్తరం-దక్షిణం:** 66 అడుగులు లేక 20.12 మీటర్లు.

చిలమకూరి శ్రీనివాసులు, అడ్వకేట్
అనంతపురం. సెల్: 9490122008

ఆర్డీటీ ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణకు డిమాండ్

కమలానగర్, న్యూస్‌టుడే: జిల్లాలోని పేదలకు అండగా నిలిచిన ఆర్డీటీ ఎఫ్‌సీఆర్ఏను పునరుద్ధరించాలని ఎఫ్‌సీఆర్ఏ సాధన సమితి నాయకులు కొర్రపాడు రమణ, అక్కులప్ప, రాజు డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద వారు నిరసన తెలిపి మాట్లాడారు. ఈ అంశంపై సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ కేంద్రంతో చర్చించాలని కోరారు.

సహకార ఉద్యోగుల నిరసన ఉద్ధృతం



కేశవరెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న ఉద్యోగుల సంఘం నాయకులు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు నిరసనలు తీవ్రం చేశారు. ఉమ్మడి జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులంతా కలిసి సోమవారం ఏడీసీసీ బ్యాంకు ప్రధాన కార్యాలయం ముందు ధర్నా చేశారు. సహకార శాఖ రిజిస్ట్రార్‌కు వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. బ్యాంకు అధ్యక్షుడు ఎం.కేశవరెడ్డి వారిని పిలిచి కాసేపు చర్చించారు. ప్రభుత్వ దృష్టికి సమస్యలు తీసుకెళ్లి పరిష్కరించేలా ఒత్తిడి తెస్తామని హామీ ఇచ్చారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటనాయుడు, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల డీసీఓలు అరుణకుమారి, కృష్ణానాయక్ ధర్నాకు సంఘీభావం ప్రకటించారు. ధర్నాలో రెండు జిల్లాల సంఘాల అధ్యక్షులు ఆర్.శ్రీనివాసులు, ఆంజనేయులు, కార్యదర్శులు శ్రీనివాసులు, హరికృష్ణ, ఉపాధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, పి.హనుమంతరెడ్డి, ఎం.హనుమంతరెడ్డి, రెండు జిల్లాల కార్యవర్గ సభ్యులు ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ సొసైటీల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ హెచ్ఆర్ విధానం అమలు చేసేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సహకార శాఖ రిజిస్ట్రార్ స్పందించి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

యువకుడి అదృశ్యం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధి నాయక్‌నగర్‌కు చెందిన భరద్వాజ్ నాయక్ అనే యువకుడు సోమవారం అదృశ్యమయ్యాడు. ఆయన ఉదయం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు స్థానికంగా, బంధువులు, మిత్రుల వద్ద ఆచూకీ కోసం ఆరా తీశారు. ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

దొంగతనాలపై కేసు నమోదు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: నగర శివారులోని జాతీయ రహదారి 44 పక్కనున్న మైస్ విల్లాస్‌లో రెండు రోజుల క్రితం జరిగిన చోరీలపై బాధితుల ఫిర్యాదుతో నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీఐ జగదీశ్ వివరాలు తెలిపారు. కర్నూలు జిల్లావాసి చింతల రామపుల్లారెడ్డి జువారి సిమెంటు కంపెనీలో పనిచేస్తూ మైస్ విల్లాస్‌లో కుటుంబంతో ఉంటున్నారు. వారి పిల్లలు విజయవాడలో చదువుతుండడంతో చూడటానికి 21న రామపుల్లారెడ్డి తన భార్యతో వెళ్లారు. అదేరోజు రాత్రి వారింట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. 2.5 తులాల బంగారు గొలుసు, వజ్రాలు పొదిగిన కమ్మలు, ఉంగరం, కొన్ని వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లారు. వారి పక్కింట్లో ఉంటున్న విశ్వనాథ రెడ్డికి చెందిన బంగారు ఉంగరాన్ని దొంగలించారు. సమాచారం అందుకున్న పోలీసులు క్లూస్‌టీం ద్వారా వేలిముద్రలు, ఇతర ఆధారాలు సేకరించారు.

బీమా లక్ష్య సాధన భేష్

అనంతపురం (అరవిందనగర్), న్యూస్‌టుడే: బీమా సంకల్ప్ 3.0 కార్యక్రమంలో భాగంగా రూ.2.69కోట్లు పీఎల్ఐ, ఆర్పీఎల్ఐ ప్రీమియం సేకరణతో తపాలా శాఖ, అనంతపురం డివిజన్ కర్నూలు రీజియన్‌లో ద్వితీయ స్థానం సాధించిందని డివిజన్ ఎస్పీ కోనేటి అమర్‌నాథ్ తెలిపారు. లక్ష్య సాధనకు కృషి చేసిన సిబ్బందిని అభినందించారు. డివిజన్ ఎస్పీ ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో సిబ్బందితో కలిసి కేకు కోశారు.

నేడు పీఎంశ్రీ పాఠశాలల పరిశీలన

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: కేంద్ర బృందం పీఎంశ్రీ పాఠశాలలను మంగళవారం పరిశీలించనుంది. ఐఏఎస్ అధికారి సచ్చిదానందప్రసాద్ నేతృత్వంలో బృందం సభ్యులు సోమవారం అనంత జిల్లాకు చేరుకున్నారు. జిల్లాలో 44 పీఎంశ్రీ పాఠశాలలున్నాయి. సచ్చిదానందప్రసాద్‌కు అనంత, శ్రీసత్యసాయి జిల్లాల డీఈవోలు ప్రసాద్‌బాబు, కిష్టప్ప స్వాగతం పలికారు.

ఉప్పు తగ్గితే ఆరోగ్యానికి ముప్పే

విద్యార్థిని పరీక్షిస్తున్న వైద్యురాలు సారిక, పర్యవేక్షిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ దేవి

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: శరీరంలో ఉప్పు (అయోడిన్) తగ్గితే అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని డీఎంహెచ్‌వో డాక్టర్ ఈ.బి.దేవి తెలిపారు. నగరంలోని హమాలి కాలనీలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో సోమవారం వైద్యులు విద్యార్థులకు జరిపిన అయోడిన్ పరీక్షలను ఆమె పర్యవేక్షించి మాట్లాడారు. జాతీయ అయోడిన్ లోపాల నివారణ సర్వేలో భాగంగా జిల్లాలో 30 పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లోపం ఉన్న పిల్లలను గుర్తించి, అవగాహన కల్పించి అవసరమైన వైద్య సేవలందిస్తామని వెల్లడించారు. ఉప్పుతోనే కాకుండా చేపలు, రొయ్యలు, గుడ్లు, పాలు, పెరుగు, కోడి మాంసం తినడం ద్వారా శరీరానికి అవసరమయ్యే అయోడిన్ లభిస్తుందన్నారు. ఉప్పు తగ్గితే అలసట, బలహీనత, అసహనం, బరువు పెరగడం తదితర సమస్యలు వస్తాయన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ విష్ణుకుమార్, ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ అంజనేయులు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సారిక, ఏఎన్ఎం, ఆశా సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ప్రింటర్స్ డే శుభాకాంక్షలు

42 సంవత్సరాలుగా మా వ్యాపారాన్ని ఆదరించి, మా ఉన్నతికి సహకరిస్తున్న మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు, మా సిబ్బందికి, ప్రింటింగ్ ప్రెస్ అభిమానులకు ప్రింటర్స్ డే శుభాకాంక్షలు.

Ln.R.Lakshmi Narayana | R.జనార్ధన

శ్రీ మూకాంబిక ఆఫ్‌సెట్ ప్రింటర్స్
18/691, నీరుగంటి వీధి, పాతవూరు, అనంతపురము.
Ph: 9440204141, 9966645457

ప్రింటర్స్‌డే శుభాకాంక్షలు

రాధా ప్రింటర్స్
10/361, సరోజినీ రోడ్, అనంతపురము - 515 001.
94402 85208, 81253 02246, 81253 53479.
radhaaprintersatp@gmail.com, worksradhaaprinters@gmail.com



మీ రాధా ప్రింటర్స్ దిగ్విజయంగా 35 సంవత్సరాలు పూర్తిచేసుకోబోతుందని తెలుపుటకు సంతోషిస్తున్నాము. మా ఉన్నతికి సహకరించిన మా ఖాతా దారులు, శ్రేయోభిలాషులకు ప్రింటర్స్‌డే శుభాకాంక్షలు

SRP శ్రీ రాఘవేంద్ర ప్రింటర్స్
ప్లాట్ నెం. 187-191, M.S.M.E. ఇండస్ట్రియల్ పార్క్, రాప్తాడు మండలం, అనంతపురము జిల్లా.
81253 02246, 94402 85208 srprintersatp@gmail.com

(c) eenadu

రాయచోటి: ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులు

ఇంటర్ పరీక్షలు తొలిరోజు ప్రశాంతం

ఇంటర్మీడియట్ తొలి ఏడాది పరీక్షలు సోమవారం తొలిరోజు ప్రశాంతంగా జరిగాయి. 14,012 మంది విద్యార్థులకు 13,420 మంది హాజరయ్యారని డీఐఈవో రవి తెలిపారు. ఒకేషనల్ విద్యార్థులు 1,191 మందికి 1,022 మంది పరీక్ష రాశారని చెప్పారు. - న్యూస్‌టుడే, మదనపల్లె విద్య, రాయచోటి

శాస్త్రోక్తంగా శాంతి అభిషేకాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు శాంతి అభిషేకంతో సోమవారం ముగిశాయి. ఈ విశేషోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఆలయ ఆవరణలోని అలంకార మండపం వద్ద సంకల్పపూజలు నిర్వహించారు.

అర్జీలు పరిశీలిస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

పరిష్కరించండి.. నివేదిక ఇవ్వండి

మదనపల్లె (గ్రామీణ), న్యూస్‌టుడే: అర్జీదారుల సమస్యలపై క్షేత్రస్థాయిలో విచారించి నివేదిక ఇవ్వాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో బాధితుల నుంచి 348 అర్జీలు అందాయి.

ఈనాడు అన్నమయ్య

మంగళవారం ఫిబ్రవరి 24, 2026

మాటలు చెప్పి.. మూటలు కాజేసి

ఓటీపీ, పాస్‌వర్డ్లు పంచుకుంటే కుచ్చుటోపీ

లావాదేవీల్లో ఓటీపీలను ఏ పరిస్థితుల్లోనూ ఎవరికీ చెప్పొద్దు. కాలక్రమంలో అనుగుణంగా దుస్తులు, ఆహారంలో మార్పులు చేసుకున్నట్లే పాస్‌వర్డ్‌లను మార్చుకోవడం తప్పనిసరి. డిజిటల్ మోసాలను అరికట్టే విషయంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. - 'మన్ కీ బాత్'లో ప్రధాని నరేంద్రమోదీ పిలుపు

మదనపల్లె, తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: డిజిటల్ ప్రపంచంలో అప్రమత్తంగా లేకపోతే మోసపోక తప్పదని చెప్పడానికి పైఉదాహరణలే నిదర్శనం. ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు, ఆధార్ నంబర్లు గుర్తు తెలియని వ్యక్తులకు సైతం ఇస్తూ మోసపోతున్న ఘటనలు తరచూ చోటు చేసుకుంటున్నాయి. ఇందులో విద్యావంతులే ఎక్కువగా ఉండటం గమనార్హం. సైబర్ నేరగాళ్ల వలకు చిక్కి నష్టపోతున్నారు.

ఎవరికీ చెప్పొద్దు..

- నంబర్లతో వచ్చే లింకులను హ్యాకర్ల నుంచి వచ్చినవిగా గుర్తించి అప్రమత్తం కావాలి.
- హెల్ప్‌లైన్ పేరిట వచ్చే లింకులు.. ఓటీపీల జోలికెళ్లవద్దు.
- ఫోన్ చేసి ఓటీపీ చెప్పమంటే అంగీకరించవద్దు. నమ్మకంగా ప్రయత్నం చేస్తారు.
- నమ్మకం లేని వ్యక్తులు.. ఫోన్లకు స్పందించి ఆధార్ నంబర్, బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్, ఓటీపీ, సీవీవీ నంబరు, కేవైసీ చేయవద్దు.

మూడు నెలలకోసారి మార్చండి

ప్రభుత్వ పథకాలు పొందేవారు.. పెన్షన్ తీసుకునే వారు.. నగదు లావాదేవీలు జరిపేవారు.. కేవైసీ, రిజిస్ట్రేషన్, బ్యాంకుల నుంచి ప్రజల వ్యక్తిగత డేటా లీక్ అవుతుంటుంది. ఇది వరకే కొందరికి పాస్‌వర్డ్, బ్యాంకు వివరాలు వెల్లడించి ఉంటారు. దీర్ఘకాలం ఒకే పాస్‌వర్డ్ ఉంచితే అక్రమాలు జరిగే అవకాశం ఉంటుంది. అందుకే ప్రతి మూడు నెలలకోసారి.. డేటా సురక్షితం కాదని తెలిసిన వెంటనే పాస్‌వర్డ్, పిన్ నంబర్లు మార్చుకోవాలి.

స్ట్రాంగ్ పాస్‌వర్డ్ అవసరం: హ్యాకర్లు గుర్తించలేని పాస్‌వర్డ్, పిన్ నంబర్లు పెట్టుకోవాలి. మన నుంచి కాజేసిన దరఖాస్తు సమాచారంతో ఆ నంబర్లను తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. వరుస సంఖ్యలు, పుట్టిన తేదీలు లాంటి సులువైనవి పెట్టుకోవడం సురక్షితం కాదు. సంఖ్యలు.. ఆంగ్ల పదాలు.. ఆల్ఫాబెట్ పదాలతో కూడి స్ట్రాంగ్ పాస్‌వర్డ్ పెట్టుకుంటే హ్యాకర్లు గుర్తించలేరు.

అసలు ఉండాల్సిందిలా..

- ఈకేవైసీ, నగదు ఉపసంహరణ, నగదు బదిలీ, బిల్లుల చెల్లింపులకు సంబంధించిన లావాదేవీలు జరిపితే ఆయా శాఖల నుంచి ఓటీపీలు వస్తుంటాయి. వీటి మాటున సైబర్ నేరగాళ్లు కొత్తపేరిట మార్పులతో సమాచారాలు పంపిస్తారు. ఓటీపీ నంబరు చరవాణికి వచ్చే మెసేజ్‌లో ముందు రెండు ఆంగ్ల పదాల తర్వాత ఏ సర్వీసు నుంచి వచ్చిందనే ఆరు ఆంగ్ల అక్షరాల తర్వాత పీ,ఎస్,టీ,జీ అని వస్తే అసలు ఓటీపీలుగా భావించాలి.
- **పీ - ప్రొవైడర్:** క్రెడిట్ కార్డు రుణాలు నెలవారీ చెల్లింపులుగా మార్చుకోమని వచ్చే సమాచారం, సిమ్ కార్డు రీఛార్జ్ సమాచారం, బీమా పాలసీ చెల్లింపులకు సంబంధించిన సమాచారాల నిమిత్తం వచ్చే సమాచారాలు.. ఓటీపీలు నిజమైనవిగా నమ్మవచ్చు.
- **ఎస్ - సర్వీసెస్:** జీతాలకు సంబంధించి, ప్రభుత్వ దరఖాస్తుల సమాచారం, పథకాలకు ఎంపికైన సేవల సమాచారం.. చెల్లింపులకు వచ్చే ఓటీపీలను నమ్మవచ్చు.
- **టీ - ట్రాన్‌జాక్షన్:** డెబిట్, క్రెడిట్ కార్డుతో నగదు ఉపసంహరణ, బిల్లుల నిమిత్తం చివర టీ అని వచ్చే ఎస్ఎంఎస్ ఓటీపీని నమ్మి వెల్లడించవచ్చు.
- **జి - గవర్నమెంట్:** ప్రభుత్వ సంస్థల నుంచి ప్రజలకు వచ్చే సమాచారం.. నగదు బదిలీల నిమిత్తం వచ్చే సమాచారం చివరన జీ అని వస్తుందని గమనించాలి.

బుల్‌బుల్ పిట్ట.. ఈల వేసేదెట్టా?

కనువిందు చేసిన అర లక్ష పక్షులు

నీటిలో ఈల బాతు పిల్ల

ఏర్పేడు, న్యూస్‌టుడే: తిరుపతి ఐసర్ పక్షుల పరిశోధన విభాగం, రాష్ట్ర అటవీ శాఖ, తిరుపతి నేచర్ సొసైటీ సమన్వయంతో మూడు రోజులుగా నిర్వహిస్తున్న గరుడ అట్లాస్ కార్యక్రమంలో 274 జాతులకు సంబంధించిన 55 వేల పక్షులను వీక్షించారు. ప్రధానంగా నీటిలో తేలియాడుతూ తిరిగే చిన్న ఈల బాతు పిల్లతో పాటు తిరుపతి ప్రాంతంలో మొట్టమొదటగా ఎల్లో టిట్ గుర్తించారు. కొండ ప్రాంతాల్లో నివసించే రాప్టర్ షాహీన్ ఫాల్కన్, ఎల్లో త్రోటెడ్ బుల్‌బుల్, రెడ్ నెక్డ్ ఫాల్కన్, స్పాట్ బ్రెస్టెడ్ రైల్, బ్లాక్ ఈగల్‌ను గుర్తించినట్లు నిర్వాహకులు వివరించారు.

పక్షుల గుర్తింపులో పాల్గొన్న విద్యార్థులు

ఎల్లో త్రోటెడ్ బుల్‌బుల్

ఇండియన్ ఎల్లో టిట్

కల్తీ పాపాలు.. ప్రజారోగ్యానికి శాపాలు!

తరచూ వెలుగు చూస్తున్న ఘటనలు

ఈనాడు, అన్నమయ్య, న్యూస్‌టుడే- మదనపల్లె వైద్యం: ద్రవ పదార్థాల్లో దివ్యౌషధంగా పరిగణించే పాల విషయంలో వెలుగు చూస్తున్న ఊహించని వాస్తవాలు ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. పాలను కల్తీ చేసేవారికి కఠిన శిక్షలు అమలు చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించినా జిల్లాలో ఎవరిపైనా చర్యలు తీసుకున్న దాఖలాల్లేవు. కాసుల కక్కుర్తితో అనుమతి లేని పాల కేంద్రాల అక్రమాలు, కొందరు వ్యాపారుల పా'పాలు' జనం ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. పటిష్ఠ తనిఖీలు, కఠినశిక్షలు లేకపోవడంతో కృత్రిమంగా పాలను తయారు చేసే ఆగడాలు ఆగడం లేదు. ఆపై పాల కల్తీ తీరుపై సరైన పర్యవేక్షణ ఉండటం లేదు. ప్రజానీకానికి తెలియకుండానే రకరకాల అవశేషాలున్న రసాయనాలు శరీరంలోకి వెళ్తూ లేనిపోని వ్యాధులకు కారణమవుతున్నాయి.

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ప్రమాణాల ప్రకారం ప్రతి మనిషికి రోజుకు 180 మిల్లీ లీటర్ల పాలు అవసరం. ఈ లెక్కన జిల్లాలో 16.97 లక్షల జనాభాకు దాదాపు 3.50 లక్షల లీటర్ల పాలు అవసరం. వ్యాపారాలు, శుభకార్యాలకు లెక్కేసినా దాదాపు 4.50 లక్షల లీటర్ల పాల డిమాండ్ ఉంది. జిల్లాలో 2.70 లక్షల సంకర జాతి పాడి పశువుల ద్వారా నిత్యం 10 లక్షల పాల ఉత్పత్తి జరుగుతోంది. సంకర జాతి పాడి పశువులు ఎక్కువగా ఉన్నందున పాల దిగుబడి బాగుంది. గేదెలు నాలుగు వేలు మాత్రమే ఉన్నాయి. జిల్లా అవసరాలకు, ఉత్పత్తికి భారీ వ్యత్యాసం ఉన్నా కొందరు అక్రమాలకు పాల్పడి జనజీవితాలను అనారోగ్యం పాలు చేస్తున్నారు.

జాగ్రత్తలు తప్పనిసరి

కల్తీ పాలతో వ్యాధి నిరోధకశక్తి తగ్గిపోతుంది. వాంతులు, విరేచనాలు సంభవిస్తాయి. చిక్కదనం కోసం వాడే యూరియా మూత్రాశయం, మూత్రపిండాలను దెబ్బతీస్తుంది. నిల్వ కోసం కలిపే ఫార్మలిన్ అనే రసాయనంతో జీర్ణకోశ వ్యవస్థ అస్తవ్యస్తమవుతుంది. రసాయనాల మూలంగా ఉదర, కాలేయ సంబంధిత సమస్యలొస్తాయి. పాల కొనుగోలులో జాగ్రత్తలు తీసుకోవాలి. **- డాక్టర్ ప్రశాంతి, జనరల్ ఫిజీషియన్, మదనపల్లె**

అక్రమాలు ఇలా

పాల కోసం లీటరుకు రూ.70 నుంచి రూ.100 వెచ్చించడానికి ప్రజలు వెనుకాడటం లేదు. లాభాల కోసం కొందరు కల్తీకి పాల్పడుతున్నారు. మామూలుగా రెండు లీటర్ల పాలల్లో యూరియా, బియ్యం పిండి, సోడా వంటివి కలిపి 5 నుంచి 6 లీటర్లు చేస్తున్నారు.

నిషేధమున్నా..

ఆక్సిటోసిన్ ఇంజక్షన్లపై నిషేధమున్నా రహస్యంగా తెచ్చి పాడి పశువులకు ఇచ్చి పాల దిగుబడి పెంచేవారూ ఉన్నారు. గ్లూకోజ్, సోడియం హైడ్రాక్సైడ్, గంజి పౌడరు, జంతువుల కొవ్వు కొన్ని రకాల పాల పౌడులను కలిపేవారు సైతం లేకపోలేదు.

చర్యలు కరవై..

ఇలాంటి దందాలు జిల్లాతో పాటు సమీపంలోని ఉమ్మడి అనంతపురం, వైఎస్ఆర్ కడప జిల్లాలో విజిలెన్స్ విచారణలో వెలుగు చూశాయి. తదుపరి చర్యలు లేవు. నాణ్యత ప్రమాణాల తనిఖీ వ్యవస్థ నామమాత్రంగా మారిపోయింది. ఉన్న అరకొర సిబ్బంది మామూళ్ల మత్తులో మునిగితేలుతున్నారనే ఆరోపణలున్నాయి.

విద్యార్థినికి బోధిస్తున్న ఉపాధ్యాయిని

రంజాన్ వేళలు	ఇఫ్తార్ మంగళవారం (సా)	సహర్ బుధవారం (ఉ)
మదనపల్లె	6.28	5.14
రాయచోటి	6.26	5.12

రైతేరాజు 6లో

నువ్వొస్తేనే పాఠశాల

పుంగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పల్లె ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో రోజు రోజుకు విద్యార్థుల సంఖ్య తగ్గిపోతోంది. పుంగనూరు మండలంలో పది మందిలోపు విద్యార్థులున్న పాఠశాలలో 32; ఐదుగురున్న పాఠశాలలు 15 ఉన్నాయి. ఒకరిద్దరు విద్యార్థులున్న పాఠశాలలు నాలుగేసి ఉన్నాయి. ఈ నేపథ్యంలో పిచ్చిగుండ్లపల్లె పాఠశాలలో ఒక విద్యార్థినికి ఒక ఉపాధ్యాయురాలు బోధిస్తున్నారు. ఆ బాలిక వస్తేనే పాఠశాల నడుస్తోంది.

అత్యవసర సేవకులకు అండగా..

108 సిబ్బంది జీతాల పెంపు

ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు సమాచారం అందితే చాలు.. క్షణాల్లో అక్కడికి కుయ్.. కుయ్ మంటూ వెళ్లి బాధితులను శరవేగంగా ఆసుపత్రులకు చేరవేస్తున్న 108 అంబులెన్స్ సిబ్బందికి జీతాలు పెంచుతున్నట్లు కూటమి ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. గతంలో ఇచ్చిన హామీ మేరకు వేతన శ్లాబు పెంచడంపై సిబ్బంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 'థాంక్యూ సీఎం సర్' అని ప్లకార్డులు ప్రదర్శిస్తూ కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. **- న్యూస్‌టుడే, కలికిరి**

'థాంక్యూ సీఎం సర్' ప్లకార్డుల ప్రదర్శన

జిల్లాలో 108 అంబులెన్స్‌లు 31 ఉండగా.. 135 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. వీరిలో 110 మందికి ప్రభుత్వ నిర్ణయం ద్వారా లబ్ధి చేకూరనుంది. 15, 20 ఏళ్ల సర్వీసు దాటిన వారికి సైతం త్వరలోనే వేతనాల శ్లాబు పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఐదేళ్ల సర్వీసు పూర్తిచేసుకున్న ఈఎంటీలు, పైలెట్లు, 10 ఏళ్లు పూర్తి చేసుకున్న వారికి వేతన శ్లాబులు వేర్వేరుగా ఉంటాయి. దీని ప్రకారం జీతాలను రూ.2 వేల చొప్పున ప్రభుత్వం పెంచింది. ఐదేళ్లలోపు శ్లాబులో ఉన్న ఈఎంటీకి రూ.22 వేలు, పైలెట్‌కు రూ.20 వేలు, 5 నుంచి 10 ఏళ్ల శ్లాబులో ఉన్న ఈఎంటీకి రూ.28 వేలు, చోదకుడికి రూ.26 వేలు, పదేళ్ల ఈఎంటీకీ రూ.32 వేలు, చోదకుడికి రూ.30 వేల వరకు వేతనం అందుతుంది.

విస్మరించిన గత ప్రభుత్వం

కొవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి సేవలు అందించిన 108 సిబ్బందిని గత వైకాపా ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. తమ జీతాల శ్లాబులు పెంచాలని ఎన్నోసార్లు వేడుకున్నా కనీసం పట్టించుకోలేదు. దీంతో చాలీచాలని జీతాలతో వారు నిన్నమొన్నటి వరకు నెట్టుకొచ్చారు. తాజాగా కూటమి ప్రభుత్వ నిర్ణయంతో వారి జీవితాల్లో వెలుగులు నిండాయి.

జన గణనకు సన్నద్ధం

పుంగనూరు, మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజల జీవన ప్రమాణాలను మార్చేందుకు ఉద్దేశించిన పథకాల రూపకల్పనకు జనాభా లెక్కలే కీలకం. పాలనా సౌలభ్యం కోసం, పేదరిక నిర్మూలనకు జనగణన దోహదం చేస్తోంది. ఇంతటి ప్రాధాన్యం గల జనగణనకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. 2011లో నిర్వహించిన జనాభా లెక్కల తర్వాత 2021లో చేపట్టాల్సి ఉండగా కొవిడ్‌తో నిలిచిపోయింది. జిల్లాల విభజన తర్వాత తొలిసారిగా ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జనగణనకు చురుగ్గా సన్నాహాలు జరుగుతున్నాయి. తొలుత గృహాలు, నిర్మాణాల జాబితా తయారీ, వాటి నమోదు ప్రక్రియకు కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది. మొదటి దశలో ప్రతి ఇంటికీ వెళ్లి ఏ తరహా నిర్మాణం, వంట గది, స్నానాల గది తదితర సదుపాయాల వివరాలు నమోదు చేస్తారు. ఒక్కో ఎన్యుమరేటర్‌కు 150 గృహాలు వచ్చేలా చూస్తారు. రెండో దశలో జనాభా గణన ప్రాంభమవుతుంది.

జిల్లా వివరాలు ఇలా

విస్తీర్ణం	6,439 చ.కి.మీ.
పట్టణ స్థానిక సంస్థలు	4
గ్రామ పంచాయతీలు	411
రెవెన్యూ గ్రామాలు	431
కుటుంబాలు	3,54,287
జనాభా	14.77 లక్షలు
అక్షరాస్యత	57.82 శాతం

కొత్త జిల్లా ప్రకారమే

2026 జనవరిలో జిల్లాల విభజన జరిగింది. కొత్తగా ఏర్పడిన జిల్లాలో ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలు, రెండు రెవెన్యూ డివిజన్లు, 25 మండలాలు ఉన్నాయి. దీని ప్రకారం గ్రామాలు, పట్టణాల్లో జనాభా లెక్కలు చేపట్టనున్నారు. ఈసారి గణన ప్రక్రియ మొబైల్ యాప్, ఆన్‌లైన్ ద్వారా డిజిటల్ విధానంలో జరగనున్నట్లు తెలుస్తోంది. కొత్తగా స్వీయ గణన నమోదు అవకాశాన్ని కల్పిస్తున్నట్లు కేంద్రం పేర్కొంది. ఎన్యుమరేషన్ బ్లాకులు, సిబ్బందిని నియమించాల్సి ఉంది.

జల సంరక్షణకు సీఎం కితాబు

సీఎం పెట్టిన పోస్టు

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లాలో వినూత్నంగా చేపట్టిన జలసంరక్షణ పనులపై సీఎం చంద్రబాబు.. జిల్లా అధికారులకు కితాబు ఇచ్చారు. నీటి సంరక్షణ విషయంలో రాష్ట్రంలో జిల్లా రెండో స్థానానికి చేరిన అంశంపై 'ఈనాడు'లో సోమవారం 'జలధార.. భూమాత కడుపార' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన సీఎం చంద్రబాబు.. తన ఇన్‌స్టాగ్రాంలో కలెక్టర్ నిశాంత్ కుమార్ ఫొటో ట్యాగ్‌చేసి ఇన్‌స్టాగ్రాంలోని ఎన్‌సీబీఎన్ అఫిషియల్ పేజీలో పోస్టు పెట్టారు. ఒక ఏడాదిలోనే నీటి సంరక్షణ ఫలితాలు సాధించడం అభినందనీయమని సీఎం పేర్కొన్నారు.

ఘనంగా ఉయ్యాలోత్సవం

రాయచోటి, న్యూస్‌టుడే: శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను చక్కగా అలంకరించి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఉయ్యాలలో ఆశీనులను చేశారు. అర్చకులు ఉయ్యాలోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక, కన్నడ భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాలను విజయవంతంగా పూర్తి చేసిన అధికారులు, ఈవో వెంకటరమణారెడ్డికి ఆలయ కమిటీ ఛైర్మన్ మనోజ్‌కుమార్, సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

తవ్వేయ్.. అడిగేదెవరు..!

ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు

ఆవులశెట్టిగారిపల్లి సమీపంలో తవ్వుతున్న మట్టి

గాలివీడు, న్యూస్‌టుడే: స్థానిక లక్కిరెడ్డిపల్లె రోడ్డులో ఆవులశెట్టిగారిపల్లి సమీపంలో సర్వే నంబరు 833-బిలో 1.51 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది. అందులో ఎంపీపీ పాఠశాలకు 33 సెంట్లు, శ్మశానానికి 44 సెంట్లు కేటాయించాలని అధికారుల పరిశీలనలో ఉంది. మిగిలిన స్థలంలో పనిచేయని రక్షిత మంచినీటి పథకం, కంప చెట్లు ఉన్నాయి. సెంటు స్థలం రూ.లక్షల్లో ధర పలుకుతోంది. కొందరు ఇంటి పనులకు తెర ఎత్తారు. ప్రస్తుతం గుట్టుచప్పుడు కాకుండా నిర్మాణాలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై వీఆర్వో రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ఎవరికీ అనుమతులు ఇవ్వలేదన్నారు. చర్యలు తీసుకుంటామన్నారు.

వసతిగృహాలకు పూర్వ వైభవం

19 చోట్ల వంద శాతం పనుల పూర్తి

చిన్నమండెంలో ముస్తాబైన సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహం

చిన్నమండెం, న్యూస్‌టుడే: జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతిగృహాలకు పూర్వ వైభవం వచ్చింది. ఏళ్ల తరబడి కనీస మరమ్మతులు లేని భవనాల పనులు పూర్తిచేసేందుకు కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. జిల్లాలోని 25 మండలాల్లోని 34 వసతిగృహాలకు.. రూ.10.29 కోట్లు మంజూరు చేశారు. టెండర్లు పూర్తయిన వాటి పనులు వరుసగా చేస్తున్నారు. ఇప్పటికే 19 వసతిగృహాల్లో పనులు వందశాతం పూర్తయ్యాయి. గత వైకాపా ప్రభుత్వం ఆయా వసతిగృహాల్లోని చిన్నపాటి పనులకు కూడా పైసా ఖర్చు పెట్టలేదు. ఫలితంగా వాటిలో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వీటిపై విద్యాశాఖ దృష్టి సారించింది. వసతిగృహాల్లో పనులకు ప్రతిపాదనలు తీసుకొని నిధులు మంజూరు చేసింది.

34 చోట్ల రూ.10.29 కోట్లతో

జిల్లాలో 25 మండలాల్లో 43 వసతిగృహాలు ఉన్నాయి. వీటిలో 3,260 మంది విద్యార్థులు ఉంటున్నారు. వీటిలో 34 వసతి గృహాల్లో పనులకు రూ.10.29 కోట్లు మంజూరయ్యాయి. ఆయా నిధులతో దెబ్బతిన్న కిటికీలు, తలుపులు బాగు చేయడం, కరెంటు మరమ్మతులు చేయడం, తాగునీటి సమస్య తీర్చడం, రంగులు వేయడం తదితర పనులు చేపట్టారు. ఇందులో 19చోట్ల పనులు పూర్తయ్యాయి. మరో 14చోట్ల 80 శాతం జరిగాయి. ఒకచోట నేటికీ మొదలు కాలేదు. చిన్నమండెంలో రూ.19 లక్షలతో చేపట్టిన పనులు పూర్తయ్యాయి. ఇందులో తాగునీటి కోసం విద్యార్థులకు ఆర్వో ప్లాంట్ సైతం ఏర్పాటు చేశారు. ఈ పనులపై జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిక అధికారి దామోదరరెడ్డి మాట్లాడుతూ 80శాతం పైన సాగుతున్న పనులు త్వరగానే పూర్తవుతాయని, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందిరానున్నాయని పేర్కొన్నారు.

బాంబు బెదిరింపుతో ముమ్మర తనిఖీలు

సీఆర్‌పీఎఫ్ నీడలో సైనిక్ స్కూల్

సైనిక్ స్కూల్‌లో తనిఖీ చేస్తున్న బాంబు స్క్వాడ్

కలికిరి, కలికిరి గ్రామీణ, న్యూస్‌టుడే: కలికిరి సైనిక్ స్కూల్‌లో బాంబ్, డాగ్ స్క్వాడ్ సోమవారం ముమ్మర తనిఖీలు నిర్వహించాయి. కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలు, విమానాశ్రయాలు, రైల్వేస్టేషన్లు, సైనిక్ స్కూళ్లలో బాంబులు పెట్టామని సోమవారం ఆగంతకుల నుంచి బెదిరింపు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోనూ ముమ్మర తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో సీఐ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో కలికిరి సైనిక్ స్కూల్‌లోని అన్ని ప్రాంతాలను నిశితంగా బాంబ్, డాగ్ స్క్వాడ్‌లతో తనిఖీ చేశారు. పాఠశాల చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎవరినీ అనుమతించలేదు. ఆ ప్రదేశాలకు కొత్తవారిని ఎవరినీ రానీయకుండా పోలీసులు పర్యవేక్షించారు. ఎలాంటి బాంబు ఆనవాళ్లు లేకపోవడంతో విద్యార్థులు, సైనిక్ స్కూల్ అధికారులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ఈ నేపథ్యంలో సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ గ్రూప్ కెప్టెన్ చరణ్‌జిత్ సింగ్ పరదేశి.. సీఆర్‌పీఎఫ్ డీఐజీ అనుపమ్ శర్మను కలిశారు. సీఆర్‌పీఎఫ్ ప్రత్యేక పర్యవేక్షణలో సైనిక్ స్కూల్‌లో జవాన్లతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

తృతీయ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తృతీయ వార్షికోత్సవం సందర్భంగా మోకాళ్ళ నొప్పులతో బాధపడుతూ నడవలేని వారికి సువర్ణావకాశం

గౌరవనీయులు మా డా|| యస్.జహంగీర్ బాషా, డా|| జయభారతి అన్నారెడ్డి గార్లు JB హాస్పిటల్ ప్రారంభించి నేటికి 3 సం||లు అయిన సందర్భంగా మా హృదయపూర్వక అభినందన మందారమాలలు. రాయలసీమలోనే ప్రప్రథమంగా Most Advanced & Latest American Johnson & Johnson కంపెనీ యొక్క Velys రోబోటిక్ కీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్సలు ఇప్పుడు JB హాస్పిటల్‌లో.

జెబి హాస్పిటల్ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా (24.02.2026) నమోదు చేయించుకొన్న మొదటి 20 మందికి 3 లక్షల 50 వేల రూపాయల విలువైనటువంటి రోబోటిక్ మోకాళ్ళ మార్పిడి శస్త్ర చికిత్సను 30 సంవత్సరముల మన్నిక గల అమెరికా మోకాలి చిప్పల (ATTUNE)ను వేసి అతి తక్కువ ధరకే చేయబడును.

MANAGEMENT & STAFF
JB HOSPITAL
COMPLETE ORTHO CARE & MULTI SPECIALITY HOSPITAL
D.No. 42/347-14-2-2-1, Opp. RTC Busstand Ingate, Beside Hotel Raghvendra, Indane Gas Street, Simhapuri Colony, KADAPA - 516 001, Cell : 87904 12295.

(c) eenadu

బహుళ పంట.. లాభాల నిశ్చింత

నాయుడుపేట, పెళ్లకూరు, న్యూస్‌టుడే: ఉన్న కొద్దిపాటి మెట్ట పొలాన్ని సాగు భూమిగా మార్చి బహుళ పంట సాగుతో అధిక దిగుబడులు, రాబడి సాధిస్తున్నారు పెళ్లకూరు మండలంలోని శిరసనంబేడు చెందిన రైతు కె.శేఖర్‌రెడ్డి. ఇతని సాగు పద్ధతులు సన్న, చిన్నకారు రైతులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి.

● కొంతకాలం కిందట పక్క గ్రామం నుంచి శిరసనంబేడుకు వలస వచ్చిన ఆయన శివారు ప్రాంతంలో బీడుగా ఉన్న 1.5 ఎకరాల్లో భూమిని అతితక్కువ ధరకు కొనుగోలు చేశారు. ఈ ప్రాంతంలో నీటి లభ్యత తక్కువ ఉన్నా వ్యవసాయంపై మక్కువతో సాగుకు ఉపక్రమించారు. మొదట రూ.5 లక్షల పెట్టుబడి పెట్టి మెట్టభూమిని సాగుకు సిద్ధం చేసి చుట్టూ రక్షణగా కంచె నిర్మించారు. నీటి కోసం బోర్ పాయింట్ ఏర్పాటు చేశారు.

సాగు ఇలా.. రాళ్ల భూమి కావడంతో మొదట తైవాన్ జామ నాటారు. ఇవి పెరిగిన తరువాత ఇదే భూమిలో డ్రాగన్, సపోటా, మామిడి, బత్తాయి, నిమ్మ, ఉసిరి మొక్కలు నాటారు. మధ్యలో అంతర సాగు కింద వివిధ మొక్కలు, ఆకుకూరలు సాగు చేశారు. గట్లులో టేకు, ఎర్రచందనం, కొబ్బరి వేశారు. నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని డ్రిప్ పద్ధతిలో నీటిని సరఫరా చేసే పరికరాలు ఏర్పాటు చేశారు. వేసవిలో మామిడి, కొబ్బరి, మిగతా సమయంలో పూలు, కూరగాయలు ఇతర పండ్లు వస్తున్నాయి. వీటిని నాయుడుపేటకు తరలించి విక్రయిస్తున్నారు. ఇలా నెల మొత్తం ఐదు టన్నుల వరకు ఉద్యాన ఉత్పత్తులు, అమ్మకాల ద్వారా ఏడాదికి ఖర్చులుపోనూ రూ.5 లక్షల వరకు రాబడి పొందుతూ ఇతర రైతులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.

రైతేరాజు

ధాన్యం పొందడంలో జాగ్రత్తలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: జిల్లాలోని పలు ప్రాంతాల్లో వరి కోతకు దశకు చేరుకుంది. ముందస్తుగా నాటిన రైతులు పంట కోతలు కోస్తున్నారు. అయితే ధాన్యం ఉత్పత్తులు పొందడంలో జాగ్రత్తలు పాటించకపోతే నష్టాలు చవిచూడాల్సిన పరిస్థితి తప్పదు.

■ వరి కోతకు వచ్చే 15 రోజుల నుంచే నీటి తడులను పూర్తిగా నిలిపి వేయాలి. పొలంలో కల్తీ గింజలు లేకుండా వేరు చేయాలి.
■ చివరి గింజ వచ్చే వరకు పంటను కోయకూడదు. అలా చేస్తే తాలు వచ్చే ప్రమాదముంది. తాలు ఎక్కువగా ఉంటే అమ్ముకోవడానికి అవస్థలు పడాల్సి ఉంటుంది.
■ ముందు ఉన్న సమయంలో పంట కోస్తే గింజలు మెత్తపడి నలుపు రంగులోకి మారే అవకాశముంది. ■ ఆలస్యంగా కోసే సమయంలో రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలి. ■ పంట కోసిన తరువాత వీలైనంతగా ఆరబెట్టాలి. ■ ఆరబెట్టే సమయంలో పల్చగా పోయాలి. ■ ఆరబోసిన తరువాత రోజుకు ఒకసారి ధాన్యాన్ని తిరగబోయాలి. దీంతో అడుగున ఉన్న గింజలు పైకి, పైన ఆరినవి అడుగుకు చేరడంతో ధాన్యం అంతా పూర్తిగా ఆరేందుకు అవకాశం ఉంటుంది. ■ ధాన్యం ఆరబెట్టకపోతే గింజలు రంగుమారి నాణ్యత దెబ్బతినే అవకాశముంది. చెత్త, మట్టి, తేమ లేకుండా చూసుకోవాలి. తాలు ఎక్కువగా వస్తే గాలికి ఆరబోయాలి. ■ తేమ 17 శాతంలోపు ఉంటేనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేస్తుంది. ■ సస్యరక్షణ ధాన్యం ఇళ్లల్లో దాచుకునే సమయంలో ఐదారు నెలలు నిల్వ ఉంచాలంటే చెక్క బల్లపై నిల్వ చేసుకుంటే ప్రయోజనం ఎక్కువ. - **రమేష్‌బాబు, ఏడీఏ, శ్రీకాళహస్తి వ్యవసాయ డివిజన్**

పశుబీమా.. పాడిరైతుకు ధీమా

కలకడ, న్యూస్‌టుడే: జిల్లాలో రైతులు పాడి పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. వ్యవసాయం చేస్తున్నా లాభాల కంటే నష్టాలే అధికంగా ఉన్నందున ఎక్కువ మంది రైతులు పశుపోషణపై ఆధారపడుతున్నారు. జిల్లాలో బీమా సౌకర్యం మళ్లీ ప్రారంభమైంది. ప్రభుత్వం నుంచి బడ్జెట్ విడుదల కావడంతో అధికారులు అన్నిచోట్లా ప్రారంభించారు. నిరుపేదలకు తక్కువ ఖర్చుతో బీమా లభిస్తుంది. పశుపోషకులకు పథకం ద్వారా లబ్ధి చేకూరనుంది. అనారోగ్యంతో మరణించిన పశువులకు బీమా కింద పరిహారం కూడా ప్రభుత్వంలో ఒక కుటుంబం గరిష్ఠంగా 10 పశువులకు బీమా చేయించుకోవచ్చు. ఒకసారి చేయిస్తే మూడేళ్ల వరకు వర్తిస్తుంది. పశువులతో పాటు మేకలు, గొర్రెలకు బీమా సౌకర్యం కల్పిస్తున్నారు.

ఆధునిక పద్ధతుల్లో సంపంగి సాగు

రేణిగుంట, న్యూస్‌టుడే: కరకంబాడి పంచాయతీ గొల్లపల్లెకు చెందిన రైతు జయశంకర్ సంపంగి సాగులో రాణిస్తున్నారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సహకారంతో హైబ్రిడ్ సింగిల్ రకమైన 'అర్క ప్రజ్వల్' దుంపలను ఎంచుకున్నారు. 30 సెం.మీ. ఎడంతో బోదెలు వేసి వాటిపై 30 సెంటీమీటర్ల దూరంలో నాటారు. ఎకరాకు పది టన్నుల పశువుల ఎరువును దుక్కిలో వేశారు. సిఫారసు మేరకు 80 కిలోల నత్రజని, 80 కిలోల భాస్వరం, 80 కిలోల పొటాష్ ఆరు దఫాలుగా రెండు నెలల వ్యవధిలో వేశారు. ప్రవర్ధన క్షేత్రంలో కలుపు యాజమాన్యం కోసం నాటిన 72 గంటలలోపు ఎకరాకు 1.2 కిలోల అట్రాజిన్ కలుపు మందును పిచికారి చేసి 40 రోజుల తరువాత, 75 రోజులప్పుడు చేతితో రెండుసార్లు కలుపు తీశారు. సులిపురుగుల నివారణకు చివరి దుక్కిలో ఎకరాకు వంద కిలోల వేపపిండి, రెండు కిలోల చొప్పున ట్రైకోడెర్మ విరిడి, సూడోమోనాస్ ఫ్లోరెసెన్స్, పెసిలో మైసెస్ లిలాసినస్ కలిపి ఉపయోగించారు. ప్రజ్వల్ రకంలో పొడవాటి పూలకాడ (95 సెం.మీ) ఉండటంతో పుష్పాలు54 పూల బరువు 2.24 గ్రాములు ఉంటాయి. స్థానిక రకం (ఎకరాకు-2038 కిలోలు)తో పోలిస్తే 52 శాతం అధిక దిగుబడి (ఎకరాకు 3096), రెట్టింపు నికర రాబడి రూ.83 వేలు, అధిక ఆదాయ వ్యయ నిష్పత్తి (2.17)ని పొందుతున్నారు. మూడేళ్లుగా రైతు ఈ రకాన్ని సాగు చేస్తూ గ్రామంలోనే ఆదర్శంగా నిలిచారు. గత డిసెంబర్‌లో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కేవీకేను సందర్శించిన సమయంలో రైతు జయచంద్ర తన అధిక దిగుబడులను ఇక్కడ పంచుకున్నారు.

ప్రశ్న జవాబు

రేణిగుంట, న్యూస్‌టుడే: **ప్రశ్న:** వరిపంట కంకులలో తెల్లగా వెన్నుపోతుంది. దీనికి కారణమేమిటి, ఎలా నివారించాలి? - **రైతు దామోదర్, పిల్లపాలెం**

జవాబు: మోగి పురుగు ఈనె మొదలులో రంధ్రం చేసి కణాలన్నింటినీ తింటూ తెల్ల వెన్ను రావడానికి కారణమవుతుంది. దీని నివారణకు కార్‌టాప్ హైడ్రోక్లోరైడ్ పొడిమందు సాయంత్రం వేళలో ఎకరానికి 200 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేసుకున్నట్లయితే నష్టాన్ని నివారించవచ్చు.
- **సునీల్‌కుమార్, మండల వ్యవసాయాధికారి, రేణిగుంట**

ఆలకించండి.. పరిష్కరించండి

☛ మండలాల్లో సమస్యలు పట్టించుకోవట్లేదు
☛ బాధితుల కన్నీటి వేదన

సమస్యలకు పరిష్కారం చూపాలని ప్రజలు అధికారుల ఎదుట గోడు వెళ్లబోసుకుంటున్నారు.. మండలాల్లోని కార్యాలయాల్లో అసలు తమ బాధలు ఆలకించేవారే లేరని వాపోతున్నారు.. ఏళ్లుగా తిరుగుతున్నా సమస్యలు పరిష్కారం కావట్లేదని, అందుకే ఇక్కడివరకు వచ్చామని వాపోతున్నారు. ఉన్నతాధికారులైనా కనికరించి న్యాయం చేయాలని వేడుకున్నారు. **న్యూస్‌టుడే, మదనపల్లె గ్రా రాయచోటి, పీలేరు**

కలెక్టరేట్‌లో ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అర్జీలు ఆన్‌లైన్ చేసేందుకు క్యూకట్టిన బాధితులు

క్వారీలో అక్రమ రవాణా అరికట్టండి



సదుం-సోమల మండలాల సరిహద్దుల్లో ఉన్న 82. నాయనపాకాల రెవెన్యూ ఫారెస్టులో రూ.కోట్లు విలువ జేసే క్వారీ నుంచి అక్రమ రవాణా సాగుతోంది. అధికారులు నిర్వాహకులపై కేసు నమోదు చేయాలి. క్వారీ భూమి సరిహద్దులో ఉన్నందున సోమల, సదుం తహసీల్దార్లు తమ పరిధి కాదని చెబుతున్నారు. ఉన్నతాధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలి.
-విశ్వనాథరెడ్డి, చెరకువారిపల్లె, సదుం మండలం

పట్టా భూమిని.. డీకేటీగా మార్చేశారు..

మాది రామాపురం మండలం గోపగుడిపల్లి. పూర్వీకుల నుంచి వచ్చిన 60 సెంట్ల పట్టా భూమిని ఇటీవల డీకేటీగా రికార్డుల్లో మార్చారు. తప్పు సరిదిద్దాలని రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగా. ఆర్డీవో కార్యాలయానికి వెళ్లాలని చెప్పారు. గతంలో పీజీఆర్ఎస్‌లో అర్జీ ఇచ్చినా పరిష్కారం కాలేదు. మళ్లీ అర్జీ ఇచ్చేందుకు ఆర్డీవో కార్యాలయానికి వచ్చా. **-సీతారామయ్య, రైతు, గోపగుడిపల్లి**

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి..

దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయాలని కోరాం. నడవలేని వారికి మూడు చక్రాల మోటారు వాహనాలు, స్కూటీలు నియోజకవర్గానికి 25 చొప్పున ఇవ్వాలని పీజీఆర్ఎస్‌లో అర్జీ ఇచ్చా. జిల్లా కేంద్రంలో మేళా నిర్వహించి దివ్యాంగులకు ఉచితంగా లైసెన్సులు మంజూరు చేయాలని పలుమార్లు వినతులిచ్చినా ఎవరూ ఆలకించలేదు. **-బాలాజీకుమార్, దివ్యాంగుల సంఘ ప్రతినిధి**

చెరువులు కబ్జా చేస్తున్నా పట్టించుకోవడం లేదు..



బి.కొత్తకోట పరిధిలో పెద్దచెరువు, కానగలకుంటచెరువు, వసంతప్పచెరువుల చుట్టూ ప్రైవేటు వ్యక్తులు కబ్జాలకు పాల్పడుతున్నారు. సర్వే చేసి ఆక్రమణలను తొలగించాలని అధికారులకు గత కొన్నేళ్లుగా ఫిర్యాదులు, అర్జీలు సమర్పిస్తున్నా పట్టించుకోవడం లేదు. దీంతో భవిష్యత్తులో తాగునీరు, సాగునీరు లేకుండా పోతుంది.
- ఖాదర్‌వల్లి, బి.కొత్తకోట

11 ఏళ్లుగా తిరుగుతున్నాం..

కందకూరు గ్రామం వద్ద హంద్రీ-నీవా కాలువ కోసం డీకేటీ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఈ భూములకు సంబంధించి పరిహారం ఇంత వరకు ప్రభుత్వం నుంచి మంజూరు కాలేదు. గత 11 ఏళ్లుగా కార్యాలయాలను ఆశ్రయిస్తున్నా. ఇప్పటికీ న్యాయం జరగలేదు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. **- సాబ్‌జాన్, కందకూరు, పెద్దతిప్పసముద్రం**

తపాలా కార్యాలయంలో ఖాతాదారుల సొమ్ము స్వాహా

సదుం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చెరుకువారిపల్లె తపాల కార్యాలయంలో ఖాతాదారులు దాచుకున్న సొమ్ము స్వాహా అయిన విషయం సోమవారం మండలంలో చోటు చేసుకుంది. ఖాతాదారుల ఫిర్యాదు మేరకు.. చెరకువారిపల్లె బ్రాంచ్ పోస్టుమాస్టర్‌గా ధనలక్ష్మీ పని చేస్తున్నారు. ఆమె ఇటీవల కాలంలో పుంగనూరు అరడుగంట అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టుమాస్టర్‌గా బదిలీపై వెళ్లారు. నాలుగు రోజుల క్రితం చెరకువారిపల్లెలోని ఖాతాదారుల ఇళ్లకు వెళ్లి పోస్టాఫీసులో ఇన్స్‌పెక్షన్ ఉందంటూ పుస్తకాలు సేకరించుకుంది. ఆమెను నమ్మిన ఖాతాదారులు పుస్తకాలు ఇచ్చారు. దీంతో పలువురు గ్రామస్థులు పోస్టాఫీసుకు వెళ్లి తమ పుస్తకాలను తిరిగి ఇవ్వమని అడిగారు. అయితే కొంతమందికి మాత్రమే ఆమె ఇచ్చి మిగిలిన వారి పుస్తకాలు తిరిగి ఇవ్వలేదు. మీరు నాకు ఇవ్వలేదని ఖాతాదారులతో వాగ్వాదానికి దిగింది. దీంతో ఖాతాదారులు కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. ఈ విషయం తెలుసుకున్న పుంగనూరు తపాలా ఇన్స్‌పెక్టర్ మోహన్ తన సిబ్బందితో కార్యాలయంలో ఖాతాలను పరిశీలించారు. విచారణలో చాలా మంది ఖాతాల్లో డబ్బులు జమ చేయకుండానే ఆమె స్వాహా చేసినట్లు ఇన్స్‌పెక్టర్ మోహన్ నిర్ధారణ చేశారు. వెంటనే సస్పెండు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. మరో నాలుగు రోజుల్లో విచారణ చేపట్టి ఎంత మొత్తం నగదు స్వాహా అయిన విషయాన్ని తేలుస్తామని ఇన్స్‌పెక్టర్ మోహన్ తెలిపారు.

ఖాతాదారుల పుస్తకాలు పరిశీలిస్తున్న అధికారులు

50 కేంద్రాలు.. 13,420 మంది హాజరు

మదనపల్లె నేరవార్తలు, రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో 50 కేంద్రాల్లో జనరల్ విద్యార్థులు 13,420 మంది సోమవారం పరీక్ష రాశారు. ఉదయాన్నే పరీక్ష కేంద్రాలకు చేరుకుని హాల్ టికెట్లు నంబర్లు సరిచూసుకుని పరీక్ష కేంద్రానికి వెళ్లారు. పోలీస్‌స్టేషన్ల నుంచి ప్రశ్నపత్రాలను పోలీసు బందోబస్తు మధ్య కేంద్రాలకు తరలించారు.

కేంద్రం వద్ద నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు, కుటుంబ సభ్యులు

స్వల్ప వివాదం.. మదనపల్లె పట్టణంలోని చంద్రాకాలనీ గురుకుల పాఠశాల వద్ద ఇద్దరు విద్యార్థినులను బురఖా తీసి పరీక్షకు హాజరు కావాలని గురుకుల పాఠశాల సెక్యూరిటీ సిబ్బంది చెప్పడంతో వివాదం నెలకొంది. విద్యార్థిని తల్లిదండ్రులు వారితో గొడవకు దిగారు. గదిలోకి వెళ్లి బురఖా మొత్తం తొలగించాలని చెప్పడంతో వివాదానికి కారణమైంది. సెక్యూరిటీ సిబ్బందికి తెలియక చెప్పారని పరీక్షల నిర్వాహకులు క్షమాపణలు అడగడంతో వివాదం సద్దుమణిగింది. రెండో పట్టణ ఎస్ఐ రామాంజనేయులు, సిబ్బందితో సమస్య సద్దుమనిగేలా చేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా వ్యాప్తంగా సిబ్బందికి చెప్పామని డీఐఈఓ రవి తెలిపారు.

జ్వరంతో విద్యార్థిని మృతి

రేణిగుంట, రామసముద్రం: ఇంటర్మీడియట్ చదువుతున్న ఓ విద్యార్థిని జ్వరంతో మృతిచెందినట్లు గ్రామీణ పోలీసులు సోమవారం తెలిపారు. అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలానికి చెందిన విద్యార్థిని (16) ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. శుక్రవారం విద్యార్థినికి జ్వరం రావడంతో కళాశాల యాజమాన్యం రేణిగుంటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స చేయించారు. అయితే జ్వరం తగ్గకపోవడంతో విద్యార్థిని తల్లిదండ్రులు తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడ మరో ఆసుపత్రికి తరలించాలని చెప్పడంతో రుయాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు పేర్కొన్నారు.

SRI BOYAKONDA GANGAMMA DEVASTHANAM
Diguvapalli Village, Chowdepalli Mandal, Annamayya District
Short Tender Notice in Rc.No. B1/31/2026 dt : 21.02.2026
Individual E-Tenders are invited from for Supply of Man Power on Out Sourcing basis to work in Sri Boyakonda Gangamma Devasthanam, Diguvapalle for a period of one year. For Tender details log on to the web-site https://tender.apeprocurement.ap.gov.in. For further details Contact Phone : +919491000741.
Sd/- J. Ekambaram
Executive Officer & Deputy Commissioner

8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
రేవంత్ న్యూరో కేర్
RNC
శ్రీ సరస్వతి విద్యానికేతన్ స్కూల్ ఎదురుగా, 4వ లైన్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి.
ఫోన్ : 0877-2226086, 9912806086
ప్రత్యేకతలు :-
- పక్షవాతము
- మూర్ఛవ్యాధి
- తలనొప్పి
- మెడ, నడుము నొప్పి
- నరములు, కండరముల బలహీనత
- కాళ్లు, చేతులు తిమ్మిర్లు, మంటలు
- కళ్ళుతిరుగుట
- స్పృహకోల్పోవుట
- చేతులు, కాళ్ళు వణుకుట
- మతిమరుపు
- నిద్ర సమస్యలు

డా॥ ఎం. రేవంత్ రెడ్డి, MD., DM
(JIPMER, Pondicherry)
మెదడు, వెన్నుపూస మరియు నరముల వైద్యనిపుణులు
మాకు సహాయ సహకారాలు అందించిన గౌరవనీయులైన డాక్టర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు అందరికీ పేరు పేరున 8వ వార్షికోత్సవ సందర్భంగా
కృతజ్ఞతాభి వందనములు

విద్యార్థిని కరిచిన పిచ్చికుక్క

పాతరాయచోటి(రాయచోటి), న్యూస్‌టుడే: పాతరాయచోటిలో పిచ్చికుక్క సోమవారం స్వైర విహారం చేసింది. జెండామాను వీధికి చెందిన ఏడో తరగతి విద్యార్థి సంతోష్(12)ను. . వెంబడించి రెండు కాళ్లపై కరిచి తీవ్రంగా గాయపరిచింది. పాఠశాల నుంచి ఇంటికి వచ్చి భోజనం చేసి తిరిగి పాఠశాలకు వెళ్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. రక్తస్రావంతో రోదిస్తున్న అతడిని.. షేక్ రియాజ్ తన ద్విచక్ర వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తెచ్చి చికిత్స చేయించడమే కాక బాలుడి కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. అంతకుముందు ఉదయం మరో వ్యక్తిని అదే ప్రాంతంలో ఆ కుక్క కరిచిందని స్థానికులు తెలిపారు.

సంతోష్‌కు చికిత్స అందిస్తున్న సిబ్బంది

పోలీసు శాఖకు రూ.10 లక్షల విరాళం

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లా పోలీసు శాఖకు మదనపల్లెకు చెందిన పారిశ్రామికవేత్త, రియల్టర్ టి.కృష్ణప్పనాయుడు (టీకేఎన్) రూ.10 లక్షల విరాళాన్ని సోమవారం అదనపు ఎస్పీ వెంకటాద్రికి అందజేశారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఆయన అదనపు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న ఎస్పీ కార్యాలయం, పట్టణంలోని రోడ్ల విస్తరణ, డివైడర్ల ఏర్పాటుకు తనవంతు సాయంగా సామాజిక బాధ్యతగా చెక్కును సీఐలు మహమ్మద్ రఫీ, మోహన్‌కుమార్ ఆధ్వర్యంలో అదనపు ఎస్పీకి అందజేశారు. ఆయన్ను అదనపు ఎస్పీతో పాటు, సీఐలు అభినందించారు.

అదనపు ఎస్పీ వెంకటాద్రికి చెక్కు అందజేస్తున్న కృష్ణప్పనాయుడు

పొదుపు.. జీవితాల్లో మలుపు

☛ కుటుంబాలకు బాసటగా ☛ రాణిస్తున్న మహిళలు

న్యూస్‌టుడే, గాలివీడు

వారందరూ గ్రామీణ ప్రాంత మహిళలు.. కొంతవరకు చదువుకున్నారు.. తమ కుటుంబాలకు ఆసరాగా నిలవడానికి స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరారు.. తమవంతుగా కొద్దిమొత్తం పొదుపు చేస్తూ అది అంతకంతకూ పెరిగాక బ్యాంకుల్లో రుణాలు పొందారు.. అనంతరం తామే సొంతంగా ఆసక్తి ఉన్న వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని వాటిలో చక్కగా రాణించారు.. ఆపై పలువురికి ఉపాధి కల్పిస్తూ ఆర్థికంగా నిలదొక్కుకున్న మహిళలపై కథనం.

కోడిగుడ్ల వ్యాపారంతో..

నేను వెంకటేశ్వర స్వయం సహాయక మహిళా పొదుపు సంఘంలో సభ్యురాలిని. బ్యాంకు రుణం రూ.50 వేలు, స్త్రీనిధి రూ.50 వేలు, సీఐఎఫ్ రూ.50 వేలు, పొదుపు రూ.50 వేలు మొత్తం రూ.రెండు లక్షలతో కోడిగుడ్ల వ్యాపారం ప్రారంభించా. కుటుంబ సభ్యులతో కలిసి వ్యాపారం కొనసాగిస్తున్నాం. నెలనెలా లాభాన్ని ఆర్జిస్తున్నాం. బయటి వ్యక్తుల నుంచి రుణాలు తీసుకునే బాధ తప్పింది. రుణంతో పాటు పొదుపు బ్యాంకులో జమ చేస్తున్నా. ఇంటి అవసరాలు, పిల్లల చదువులకు ఇబ్బంది లేదు. నేడు సొంతంగా వ్యాపారం చేసే స్థాయికి ఎదిగాను. **-మల్లిక**

పాడిఆవుల పోషణతో..

గాలివీడు దేవతా స్వయం సహాయక సంఘంలో సభ్యురాలిని. బ్యాంకు రుణం రూ.2 లక్షలు తీసుకున్నా. రెండు పాడిఆవులు కొనుగోలు చేశాం. వాటి పోషణకు గడ్డి పెంపకం చేపట్టాం. నిత్యం 18 లీటర్ల పాలను భర్త రమేష్.. పాల కేంద్రానికి సరఫరా చేస్తున్నారు. వచ్చే ఆదాయం పిల్లల ఉన్నత చదువులకు ఉపయోగపడుతోంది. తీసుకున్న రుణంతో పాటు నెలవారీ పొదుపు జమ చేస్తున్నా. నాతో పాటు మండల సమాఖ్య ద్వారా గ్రూపు సభ్యులకు రుణాలు మంజూరు చేశారు. ఆర్థికంగానూ కాకా ఎదుగుతుండటం ఈ పొదుపు ఎంతో ఉపయోగపడుతుంది. **-ప్రసన్న**

నంజంపేట పోస్ట్‌మాస్టర్‌కు రాష్ట్రస్థాయి అవార్డు

సోమల, న్యూస్‌టుడే: పుంగనూరు సబ్ డివిజన్ పరిధిలోని నంజంపేట బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్(బీపీఎం) చిదానందం తపాలాశాఖ అందిస్తున్న సేవలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నందుకుగానూ రాష్ట్ర స్థాయి ప్రథమ అవార్డును అందుకున్నారు. ఆయన పొదుపు ఖాతాలు, రికరింగ్ డిపాజిటిట్లు, సుకన్య సమృద్ధి ఖాతాలు, పీఎల్ఐ, ఆర్‌పీఎల్ఐ బీమా సేవలు, స్పీడ్ పోస్టలతో పాటు 1924 ఖాతాలు ప్రారంభింపజేశారు. 30ఆర్‌పీఎల్ఐ ప్రతిపాదనలు సమీకరించి రూ.4,14,398 ప్రీమియం సేకరించడంతో ప్రథమ స్థానంలో నిలిచాడు. ఆదివారం విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ల చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

చంద్రబాబు, జ్యోతిరాదిత్య సింధియా, పెమ్మసాని చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న చిదానందం

రాజకీయ కక్ష సాధింపులు తగవు

తంబళ్లపల్లె జనసేన ఇన్‌ఛార్జి సాయినాథ్

ములకలచెరువు, న్యూస్‌టుడే: నన్ను దెబ్బ తీసేందుకు, ఎలాంటి సంబంధం లేని విషయాల్లో నా ప్రస్తావన తెచ్చి కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్నారని తంబళ్లపల్లె జనసేన ఇన్‌ఛార్జి పోతుల సాయినాథ్ పేర్కొన్నారు. సోమవారం ములకలచెరువు జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్న చేసిన తప్పును తమ్ముడిపై వేయడం తగదని, తప్పు చేసిన వారిని శిక్షించేందుకు చట్టాలు ఉన్నాయన్నారు. 'నేను ఎవరిని భయపెట్టలేదు. బాలిక అపహరణ విషయం నాకు తెలియదు. తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారమిచ్చి చర్యలు తీసుకోవాలని చెప్పా' అని పేర్కొన్నారు.

గంజాయి తాగుతున్న యువకుడి అరెస్టు

రాయచోటి, న్యూస్‌టుడే: పట్టణంలో గంజాయి తాగుతున్న యువకుడిని సోమవారం అరెస్టు చేశామని ఎస్పీ ధీరజ్ ఓ ప్రకటనలో తెలిపారు. రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన యువడిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు సరికొత్త సాంకేతికతను వినియోగిస్తున్నామని, గంజాయి విక్రేతలు, వినియోగదారులపై డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

మనస్తాపంతో మహిళ ఆత్మహత్య

రాయచోటి, న్యూస్‌టుడే: పట్టణంలోని కొలిమిమిట్టలో అనారోగ్యంతో బాధపడుతున్న ఓ మహిళ ఆదివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడింది. పటాన్ రఫీకి.. అదే ప్రాంతానికి చెందిన రహానా(37)తో 20 ఏళ్ల కిందట వివాహమైంది. వారికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఇటీవల రహానా అనారోగ్యానికి గురైంది. ఆరోగ్యం క్షీణించడంతో మనస్తాపం చెందిన ఆమె ఆదివారం రాత్రి ఇంట్లో ఇనుప కడ్డీకి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వారు తెలిపారు.

రైతులను అసభ్యంగా మాట్లాడినందుకు ఫిర్యాదు

గుర్రంకొండ: స్థానిక సచివాలయంలోని ఉద్యానశాఖ ఉద్యోగి అక్రమ్‌బాషా.. రైతులను అసభ్యంగా మాట్లాడినందుకు సోమవారం తహసీల్దార్ ఫణికుమార్‌కు.. రైతులు ఫిర్యాదు చేశారు. శనివారం యూరియా పంపిణీ చేసినపుడు అతనికి నచ్చిన వారికి, అధిక ధర ఇచ్చేవారికి పంపిణీ చేసి, రైతులతో అసభ్యకరంగా మాట్లాడారని మార్కెట్ కమిటీ డైరెక్టర్ బయ్యారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

EENADU Classifieds

FINANCIAL SERVICES
స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఎక్కడ ఉన్నా ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. 50 లక్షలు లోపు, అయోధ్య కోఆపరేటివ్ బ్యాంక్. ✆ 93969 99669.

HEALTH & CARE
PAEDIATRIC
శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పుట్టిన బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE
FLAT FOR SALE
GENERAL
TIRUPATI 3BHK Flat for SALE. Spacious 2000 Sqft East Facing in Narayana Puram, Lift & Car Parking Available.9703358869.

తిరుపతి గెస్ట్‌లైన్ హోటల్‌కి ఆనుకొని మాస్టర్ ప్లాన్ 80 feet రోడ్డుకు AB AAVAS Phoenix Tower Smart Homesలో 2 BHK, 3 BHK Flats సేల్స్‌కు కలవు. RERA Project. 9505502346.

TO LET
2 BHK Apt With Car Parking, At Vaishnavi Apts, Kt Road, Tirupathi For Rent 18000/Pm. Contact: 92465 44817, 98498 60397.

JOBS
EXP. FEMALE Tele Caller, Salary: 10K - 15K + Bonus Q: Above Inter, Follow-up calls only. Leelamahal, TPT ✆ 98486 25575.
హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే మొదటినెల 5వేలు కమీషన్. వర్కర్స్ జీ:15K, ఫ్రీవసతి,ఫుడ్. 8121541212
అడ్మినిస్ట్రేటివ్ పర్సన్స్ కావలెను. Qly: డిగ్రీ/ MBA అనుభవం, ఉత్సాహవంతులైన వారు తిరుపతి టౌన్‌లో పనిచేయుటకు. ఆకర్షణీయమైన జీతం. ✆ 97034 02722
ఆటో డ్రైవర్ కావలెను. అనుభవం, లైసెన్స్ కలిగి ఉండవలెను. (తిరుపతి టౌన్‌లో పనిచేయుటకు) ఆకర్షణీయమైన జీతం. Cont: 97034 02722

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు

(c) eenadu

రాయచోటి
• రాయచోటి • పీలేరు

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

పీలేరు, న్యూస్‌టుడే: కర్నూలులో న్యాయవాదిపై దౌర్జన్యం చేసిన సీఐపై చర్యలు తీసుకోవాలని, న్యాయవాదుల రక్షణ చట్టం చేయాలన్న డిమాండ్ సాధన కోసం పీలేరు న్యాయవాదులు సోమవారం విధులు బహిష్కరించారు. మంగళవారం సైతం విధులు బహిష్కరిస్తామని న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి తెలిపారు.

దరఖాస్తు చేసుకోవాలి

కంభంవారిపల్లి: 2026-27 విద్యా సంవత్సరానికి స్థానిక ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశానికి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ శీనా నాయక్ సోమవారం తెలిపారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 24న ఉంటుందని, ఈ పరీక్షకు ఆన్‌లైన్‌లో మార్చి 31 లోగా.. దరఖాస్తు చేసుకోవాలన్నారు. సంబంధిత ఉపాధ్యాయులను సంప్రదించాలని ఆయన కోరారు.

సమస్యలు పరిష్కరిస్తాం

గుర్రంకొండ: అర్హత ఉన్న న్యాయమైన సమస్యలను తక్షణం పరిష్కరిస్తామని తహసీల్దార్ పణిసుమార్ అర్జీదారులకు స్పష్టం చేశారు. సరిమడుగు, సూరప్పగారిపల్లె, చెర్లోపల్లె తదితర గ్రామాల నుంచి పలువురు తమ భూ సమస్యలను పరిష్కరించాలని సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో అర్జీలు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
(10 AM TO 1 PM)
రాయచోటి: 9703622242
పీలేరు: 8008574958
చిన్నమండెం: 9440170752

-న్యూస్‌టుడే, గాలివీడు

సమస్య: నాలుగు రోడ్ల కూడలిలో లక్కిరెడ్డిపల్లె రోడ్డు సమీప ఎగువ వీధిలోని కొళాయిని ధ్వంసం చేయడంతో తాగునీరు వృథాగా పోతోంది. -వెంకటరమణ, సానికుడు

సమాధానం: కొళాయిలను మరమ్మతులు చేయిస్తాం. నీటి వృథాను అరికట్టేందుకు ప్రజలు సహకరించాలి. -దీప్తి, సర్పంచి, గోరన్‌చెరువు

చెత్త తొలగింపు

చిన్నమండెంలోని పీర్ల మకాను దగ్గర చెత్త నిల్వల సమస్యపై డిప్యూటీ ఎంపీడీవో శ్రీధర్‌కు మార్ రెడ్డి స్పందించారు. సోమవారం సిబ్బందిచే శుభ్రం చేయించారు. -న్యూస్‌టుడే, చిన్నమండెం

మాదకద్రవ్యాల నివారణపై అవగాహన ప్రదర్శన

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ఎంతోమంది జీవితాలు నాశనం అవుతున్నాయని, వాటికి దూరంగా ఉండాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రేఖ పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వల్ల సమాజానికి కలిగే హానికర ప్రభావాలపై ఆదర్శ పాఠశాల విద్యార్థులు సోమవారం స్థానికంగా ఉన్న గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. వీటి నిర్మూలనకు ప్రతి పౌరుడు ముందుకు రావాలని కోరారు. ఆపై గ్రామస్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

పీహెచ్‌సీల్లో క్షయ నిర్ధారణ పరీక్షలు

క్షయ నిర్ధారణ పరీక్షలు ప్రభుత్వ పీహెచ్‌సీల్లో ఉచితంగా చేస్తున్నారని గాలివీడు వైద్యాధికారిణి శ్వేత తెలిపారు. స్థానిక జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాలలో సోమవారం క్షయ వ్యాధిగ్రస్థుల సంద ర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. పర్యవేక్షకులు హరి, ఎంపీహెచ్‌ఏ శ్రీనివాసులు రెడ్డి, హెచ్ఎం మన్సూర్‌బాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, గాలివీడు

విద్యార్థినుల ప్రతిభ

రామాపురం: రాజంపేటలో నిర్వహించిన జాతీయ సదస్సు స్పార్క్ ఆర్ ఎక్స్‌లో ప్రతిభ కనబరిచి తమ విద్యార్థినులు బహుమతులు సాధించారని త్రినయ్ పారా మెడికల్ కళాశాల ఛైర్మన్ మన్నూరు భాస్కర్ సోమవారం తెలిపారు. అరుణ, సాయి శివాని తమ ప్రతిభ చూపారన్నారు. వారిని ఛైర్మన్ భాస్కర్, ప్రిన్సిపల్ నాగేంద్ర, బోధన సిబ్బంది అభినందించారు.

విసుగొస్తోంది.. తిరగలేకున్నాం

* ఎవరూ పట్టించుకోవట్లేదు
* న్యాయం చేయాలని వేడుకోలు

న్యూస్‌టుడే, పీలేరు

చిన్నచిన్న సమస్యలు సైతం మండల కార్యాలయాల్లో పరిష్కారం కావట్లేదు.. విసిగి వేసారి వివరాలు ఆర్డీవో కార్యాలయాల వరకు వస్తున్నారు.. కనీసం తమ గోడు ఆలకించేవారే లేరని వాపోతున్నారు పలువురు అర్జీదారులు.. ఉన్నతాధికారులు దృష్టిపెట్టి తమ సమస్యలు పరిష్కరించాలని సోమవారం ఆర్డీవో కార్యాలయంలో ఏవో సురేష్‌కు వినతులు ఇచ్చి వేడుకున్నారు.

భాగపరిష్కారం భూమికి పట్టా ఇవ్వాలి..

పీలేరు మండలం ఎర్రగుంటపల్లె గ్రామంలో 41 సెంట్ల డీకేటీ భూమి 50 ఏళ్ల కిందట మా తండ్రి నరసింహులు రాజుకు ఇచ్చారు. ఆ భూమిని నలుగురు కుమారులమైన మేము భాగపరిష్కారాలు చేసుకున్నాం. అయితే ఇప్పటివరకు నాలుగుకి వేర్వేరుగా పట్టాలు ఇవ్వలేదు. ఒక్కొక్కరిపై పదకొండు సెంట్లు విభజించి పట్టా ఇవ్వాలి. అర్జీని ఎర్రగుంటపల్లె సచివాలయంలో ఇచ్చినా ఇప్పటివరకు పరిష్కరించలేదు. -సహదేవరాజు, ఎర్రగుంటపల్లె, పీలేరు మండలం

మా భూమి ఇతరుల పేరుతో నమోదైంది..

మాది కంభంవారిపల్లె మండలం గర్నిమిట్ట. సర్వే నంబరు 8, 10, 12, 1497బి-1, 322-2లో మొత్తం 8.78 సెంట్ల భూమి ఉంది. ఇది పిత్రార్జితం ఆస్తి. నా వాటా 1-6 భాగం మొత్తం 1.45 సెంట్లు. అయితే కృష్ణమూర్తి, రాజగోపాల్‌శెట్టి.. తమ భూమిని 1-బి అడంగల్‌లో వారి పేరుతో నమోదు చేయించుకున్నారు. రికార్డులు పరిశీలించి నా భూమి నాకు దక్కేలా చూడాలి. -శ్రీనివాసులు, గర్నిమిట్ట, కంభంవారిపల్లె మండలం

పరిహారం చెప్పినంతా ఇవ్వలేదు..



పీలేరు రైల్వేగేటు సమీప వంతెన నిర్మాణానికి నా ఇంటిని కొంత తొలగించాలని అధికారులు తెలిపారు. సర్వే చేసి పరిహారం రూ.మూడు లక్షల దాకా వస్తుందన్నారు.. ఈ నెల ఐదో తేదీన నా బ్యాంకు ఖాతాలో రూ.16,757 జమ చేశారు. పరిహారం తక్కువగా ఉన్నందున పరిశీలించి న్యాయం చేయాలి. -లక్ష్మీనారాయణ శెట్టి

* నాకు కేవీపల్లె మండలం గర్నిమిట్టలోని కొత్తవడ్డెపల్లెలో 50 సెంట్ల భూమి ఉంది. పక్కనున్న ప్రభుత్వ భూమిని మా చిన్నాన్న కుమారుడు వెంకటరమణ ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నాడని వెంకటరమణ పేర్కొన్నారు.

దస్త్రాలు కనిపించడం లేదయ్యా..



నేను పీలేరు యల్లమంద మలుపులో నివసిస్తున్నా. కలికిరి మండలం పత్తెగడ పంచాయతీలో కొనుగోలు చేసిన భూములకు సంబంధించి సర్వే నం.109ఏలో, 108 ఏలో 0.51 సెంట్ల భూమిని కొనుగోలు చేశాం. ఆ భూమి నా పేరిట మార్చేందుకు కలికిరి రెవెన్యూ కార్యాలయంలో మ్యుటేషన్‌కు దరఖాస్తు అందజేశా. అక్కడి ఉద్యోగులు పనిచేయకుండా తీవ్ర జాప్యం చేస్తున్నారు. పైగా దస్త్రాలు కనిపించడం లేదని చెబుతున్నారు. అక్కడి రెవెన్యూ కార్యాలయంలో పని జరగనందున ఆర్డీవో కార్యాలయానికి వచ్చా. -రామనాథంరెడ్డి, యల్లమంద మలుపు

భూమి రాయించుకుని వదిలేశారు..

కంభంవారిపల్లె మండలం గ్యారంపల్లె గ్రామం సంకేనగట్టపల్లెకు చెందిన యల్లమ్మకు. కలికిరి మండలం మునోళ్లపల్లె పంచాయతీలో 12 ఎకరాల పొలం ఉంది. దీన్ని నా మనవళ్లు ముగ్గురు వారి పేరిట రాయించుకుని ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోవట్లేదు. క్షేత్రస్థాయిలో విచారించి న్యాయం చేయాలి.

-యల్లమ్మ తరఫున గంగిరెడ్డి, గ్యారంపల్లె

మామిడి రైతులకు రాయితీపై కవర్లు

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మామిడి తోటలు సాగు చేసిన రైతులకు ప్రభుత్వం 50 శాతం రాయితీతో కవర్లు అందజేస్తోందని మార్కెట్ కమిటీ ఛైర్మన్ షఫీ నాయక్, ఉద్యానశాఖ అధికారి సింధూరి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని కోనంపేట రైతు సేవా కేంద్రంలో రాయితీ కవర్లను రైతులకు వారు అందజేశారు. వారు మాట్లాడుతూ మామిడి తోటలు సాగు చేసే రైతులు అధిక మొత్తంగా ఉండాలన్నారు. కాయలు నిమ్మకాయ సైజు నుంచే కాయలకు తెగుళ్లు, పురుగు ఆశించకుండా రక్షణగా ఉంటుందన్నారు. ఒక కవరు రూ.2 అవుతుందని, రైతుకు రూ.1కే అందజేస్తోందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రజాక్, వెంకట నారాయణ, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు కవర్లు అందజేస్తున్న మార్కెట్ కమిటీ ఛైర్మన్ షఫీనాయక్

ఈ రోడ్డుకు మోక్షమెన్నడో..?

గర్నిమిట్ట నుంచి మోటుపల్లోళ్ల పల్లె మీదుగా కలకడకు పదేళ్ల క్రితం తారురోడ్డు నిర్మించారు. ప్రస్తుతం అది నిరుపయోగంగా మారింది. అప్పట్లో ఆర్టీసీ అధికారులు బస్సు నడపాలనే ఉద్దేశంతో సర్వే నిర్వహించారే తప్ప బస్సు వేయలేదు. ఈ మార్గంలో బస్సు నడిపితే టమాటా రైతులు తమ ఉత్పత్తులు కలకడ మార్కెట్‌కు తీసుకెళ్లడానికి అనుకూలంగా ఉంటుంది. పైగా ఇక్కడి నుంచి కలకడకు వెళ్లే వారు నేరుగా వెళ్లొచ్చు. ప్రస్తుతం కలకడకు వెళ్లాలంటే పొంతలచెరువు వెళ్లి, అక్కడి నుంచి వెళ్తున్నారు. ఈ మార్గంలో బస్సు నడిపితే దూరం తగ్గడంతో పాటు ఛార్జీ తగ్గుతుంది. అధికారులు చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, కంభంవారిపల్లి

అదుపు తప్పితే అంతే..!

రాయచోటి పట్టణంలో బస్టాండు నుంచి బస్సులు బయటికి వెళ్లే మార్గంలో ఓ గుంత ఉంది. బస్సులు ఇక్కడకు రాగానే ఎదురుగా వాహనం వస్తే ప్రమాదం పొంచి ఉంది. వాహనం పక్కకు తప్పించి వెళ్లాలంటే కష్టమే. అదుపు తప్పిందో ఆ గోతిలో పడిపోవడం ఖాయం. ఇప్పటికే చాలామంది ఇక్కడ గుంత ఉందని తెలియక పడిపోయిన ఘటనలు అనేకం. ఇక రాత్రి వేళ వాహనదారులు, పాదచారుల తిప్పలు అన్నీఇన్నీకావు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దీన్ని పూడ్చివేయాలని లేదా దానిపై రక్షణకు బండ వేయాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, రాయచోటి

ఇక్కడ ఇంతే.. పట్టించుకోరంతే..!

కలకడ కొత్తపల్లె దళితవాడ వద్ద తాగునీటి కోసం ఏర్పాటు చేసిన కొళాయి పైపులు మరమ్మతులకు గురయ్యాయి. ఫలితంగా తాగునీరు వృథాగా పోతోంది. కొళాయి వద్ద దిమ్మె కూడా లేక పోవడం, బిందెలతో నీరు పట్టుకోవడానికి అనువుగా లేదు. కారణం అక్కడ మురుగు నీరు నిలిచి ఉండటమే. దీంతో పారిశుద్ధ్యం సైతం లోపిస్తోంది. పంచాయతీ అధికారులు స్పందించి కొళాయి వద్ద శుభ్రం చేయించి, దిమ్మె నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, కలకడ

పక్కకు జారి.. ప్రమాదం పొంచి

కలికిరి పెద్దచెరువు కట్టపై లోతైన మలుపు వద్ద ఉన్న సూచిక పక్కకు జారి మలుపును సూచించే అవకాశం లేకుండా పోయింది. ఈ మార్గం కలికిరి నుంచి పలు గ్రామాల మీదుగా సదుం వరకు ఆర్టీసీ, ప్రైవేటు వాహనాలు తిరుగుతూ ఉంటాయి. వీటితోపాటు ద్విచక్ర వాహనాల్లో చోదకులు నిత్యం ప్రయాణిస్తూ ఉంటారు. మలుపు వద్ద సూచిక పక్కకు జారడంతో తెలియక ప్రమాదాల బారిన పడుతున్నారు.

-న్యూస్‌టుడే, కలికిరి

అమ్మో.. దుర్గంధం

మదనపల్లె మార్గంలో ఎస్సీ బాలికల సంక్షేమ వసతిగృహం, ఎస్టీ బాలుర గురుకుల పాఠశాల, బాలాజీ పాల శీతల కేంద్రం పక్కపక్కనే ఉన్నాయి. వీటి పక్కనే ఉన్న మురుగు కాలువలోకి ఇక్కడి నుంచి వ్యర్థ నీరు వెళ్తుంది. ఈ కాలువ పడమర నుంచి తూర్పునకు ప్రవాహం వెళ్లేలా నిర్మించారు. పెద్ద కాలువలో కలిసేచోట మిట్టగా ఉంటుంది. దీంతో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు ఇరుక్కుపోయి మురుగు ప్రవాహానికి ఆటంకాలు ఏర్పడ్డాయి. నిలిచిన వ్యర్థాలతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఈ కాలువ పక్కనే ఉండటంతో దోమల బెడద అధికంగా ఉందని విద్యార్థులు వాపోతున్నారు. -న్యూస్‌టుడే, పీలేరు గ్రామీణ

తొలిరోజు ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

కలికిరి.. ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో పరీక్ష రాసి వస్తున్న విద్యార్థులు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే బృందం: ఇంటర్ పరీక్షలు తొలిరోజు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. పీలేరు, కలకడ, కంభంవారిపల్లె వాల్మీకిపురం, గుర్రంకొండ, కలికిరి, పరీక్షలకు హాజరయ్యారు. కలకడ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శ కళాశాల, కస్తూర్బా విద్యాలయం, గ్యారంపల్లె గురుకుల కళాశాల, మహల్ ఉర్దూ కళాశాలల్లో పరీక్ష నిర్వహించారు. రామాపురం: మండలంలోని ఆదర్శ పాఠశాలల్లో ఇంటర్ తొలి సంవత్సరం మొదటి పరీక్ష ప్రశాంతంగా నిర్వహించామని ప్రిన్సిపల్ శ్యామలాదేవి తెలిపారు.

పీలేరు.. విద్యార్థులను పరిశీలిస్తున్న ఇన్విజిలేటర్

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

ఐసీడీఎస్ కార్యాలయం వద్ద బైఠాయించి నినదిస్తున్న అంగన్‌వాడీలు

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లా అంగన్‌వాడీ యూనియన్ గౌరవ అధ్యక్షులు భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. యూనియన్ నాయకులు సిద్ధమ్మ, సుమలత, శైలజ, ఉమారాణి, పీరమ్మ, అంజలి పాల్గొన్నారు. లక్కిరెడ్డిపల్లె: అంగన్‌వాడీ కార్యకర్తలు.. ఐసీడీఎస్ ప్రాజెక్టు అధ్యక్షురాలు సుకుమారి ఆధ్వర్యంలో ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఓబులమ్మ, ప్రభావతి, స్వప్న, ప్రశాంతి, గంగులమ్మ పాల్గొన్నారు. వాల్మీకిపురం: అంగన్‌వాడీ మినీ సెంటర్లను అంగన్‌వాడీ మెయిన్ సెంటర్లుగా మార్చాలని కోరుతూ వాల్మీకిపురం ఐసీడీఎస్ కార్యాలయ పరిధిలోని కలకడ, వాల్మీకిపురం, గుర్రంకొండ, కలికిరి మండలాలకు చెందిన అంగన్‌వాడీలు సీడీపీవో కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. నాయకురాలు చంద్రమ్మ, అపర్ణ, భూకలైశ్వరి, అమ్మాజీ, దేవసేన, శారద, వాల్మీకిపురం, కలికిరి, కలకడ, గుర్రంకొండ మండలాల అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

'వైకాపా నేతలు దేవుడిని క్షమాపణ కోరాలి'

సంబేపల్లె, న్యూస్‌టుడే: వైకాపా నాయకులు చేసిన తప్పులు ఒప్పుకొని దేవుడిని క్షమాపణ కోరాలని పాల ఏకిరి కార్పొరేషన్ ఛైర్మన్ కె.నాగేశ్వర నాయుడు సోమవారం పేర్కొన్నారు. మాజీ సీఎం జగన్, వైకాపా నేతలకు దేవుడంటే భక్తి, భయం లేదన్నారు. హిందువుల మనోభావాలంటే అసలు ఏమాత్రం లెక్కేలేదన్నారు. జగన్ దర్శకత్వంలోనే కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ఫొటోలతో ఎమ్మెల్సీలు నానా హంగామా చేశారని, చివరకు చట్టసభలను వెకిలి వేషాల కేంద్రంగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరమ పవిత్రమైన దేవుడి ప్రసాదాన్ని కల్తీ చేసి పాపం మూటగట్టుకున్నారన్నారు. తితిదేను తమ రాజకీయ అవసరాలకు వేదిక చేశారని, దేవుడితో ఆటలాడినందునే 11 సీట్లకు పరిమితమయ్యారన్నారు. ఏ మతాన్నయినా గౌరవించటం జగన్ నేర్చుకోవాలని హితవు పలికారు.

యువ.. సేవాపథం

* అందివచ్చిన ప్రోత్సాహం
* ఎన్ఎస్ఎస్‌తో ముందుకు
* రాణిస్తున్న యువత

న్యూస్‌టుడే, పీలేరు గ్రామీణ

నేటి తరం యువత చదువుతో పాటు ఆసక్తి ఉన్న రంగాల్లో రాణిస్తూ ప్రత్యేకత చాటుకుంటున్నారు.. స్థానిక సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఈ కోవకే చెందుతారు.. కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి ప్రోత్సాహం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి యర్రయ్య సారథ్యంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సేవాభావంతో ముందుకు సాగుతున్నారు.. గ్రామాలను దత్తత తీసుకోవడం, రక్తదాన శిబిరాల నిర్వహణ, గ్రామీణ రహదారుల్లో గుంతలు పూడ్చటం, మొక్కలు నాటి వాటి సంరక్షణ తదితర సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రత్యేకత చూపుతున్నారు.. తద్వారా అందరి ప్రశంసలు అందుకుని విజయవంతంగా ముందుకు సాగుతున్న యువతపై కథనం.

మేకలవానికాలువలో సేవా కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు..

మారుమూల గ్రామాల్లోని ప్రజలు అవగాహన లేక ఎవరిపని వారు చేసుకుని వెళ్తుంటారు. ఇలాంటి వారికి సమాజంపై అవగాహన అవసరం. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటూ వ్యాధులు దరిచేరకుండా ఉండాలని ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నాం. ఈ మేరకు ఒక గ్రామాన్ని దత్తత తీసుకున్నాం. అక్కడ ఆయా కార్యక్రమాలు చేపట్టాం. -మనోజ్‌కుమార్

ఆరోగ్యంపై అవగాహన..

ఎన్ఎస్ఎస్ వాలంటీరుగా చేరడంతో క్రమశిక్షణతో పాటు సమయపాలన అలవాటైంది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు దైనందిన జీవితంలో ఆరోగ్యంపై ఒకింత అశ్రద్ధ వహిస్తుంటారు. పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం విషయాల్లో ప్రజలను చైతన్యవంతులను చేయడమే లక్ష్యం. ఈ దిశగా కృషి చేస్తున్నాం. -రిహానా

భావితరాల శ్రేయస్సుకు..

ఎంతో ఉత్సాహంగా ఎన్ఎస్ఎస్ వాలంటీరుగా చేరా. పీలేరు మండలం ముడుపులవేముల పంచాయతీ మేకలవానికాల్వ గ్రామాన్ని దత్తత తీసుకున్నాం. వీధులు శుభ్రం చేయడం, చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగించే కార్యక్రమాలు చేపట్టాం. భవిష్యత్తు తరాలకు మంచి జరిగేలా వీధుల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకున్నాం. -సుబహాన్

బాధ్యత పెరిగింది..

చదువుతూ సేవా కార్యక్రమాలపై అవగాహన పెంచుకోవడం నాలో బాధ్యత మరింత పెంచింది. ఎన్ఎస్ఎస్‌లో చేరడంతో క్రమశిక్షణ, సమయపాలన, దేహదారుఢ్యం, నాయకత్వ లక్షణాలు మెరుగుపరచుకున్నా. సేవ చేయడం బాధ్యతగా తలచి గ్రామాన్ని దత్తత తీసుకున్నాం. అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాం. గ్రామీణ వాతావరణం చక్కగా ఉంది. -ప్రవీణ్

జాబ్‌కార్డులు ఇవ్వాలని నిరసన

ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న గోరాన్‌చెరువు కూలీలు

గాలివీడు, న్యూస్‌టుడే: ఉన్న జాబ్‌కార్డులు తొలగించి కూలి పనులు చూపకుండా జాప్యం చేస్తున్నారని గోరాన్‌చెరువు పంచాయతీ కుమ్మరపల్లికు చెందిన కూలీలు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద జాబ్‌కార్డులు ఇవ్వాలని నినదిస్తూ సంబంధిత దరఖాస్తు కాపీలు చేబూని ఆందోళన నిర్వహించారు. ఈకేవైసీ చేయకుండా నిర్లక్ష్యం వహించి జాబ్‌కార్డు తొలగించారని విమర్శించారు. కార్యాలయం చుట్టూ పలుమార్లు తిరిగినప్పటికీ పట్టించుకోలేదన్నారు. న్యాయం చేయాలని ఎంపీడీవో చంద్రమౌళీశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. అర్హులైన వారికి జాబ్‌కార్డుల్లో పేర్లు తప్పక నమోదు చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో కూలీలు సద్దుమణిగారు.

సేవా సారథులు..

* స్వచ్ఛంద సంస్థల స్థాపనతో కార్యక్రమాలు
* అట్టడుగు వర్గాలతో మమేకం

చిన్నజీయర్ స్వామి నుంచి అవార్డు అందుకుంటున్న వినయ్ కుమార్

న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ

మానవ సేవే మాధవ సేవగా భావిస్తూ.. సమాజానికి తమవంతు సేవ చేయాలన్న ఉద్దేశంతో సేవా సంస్థలు పలు పని చేస్తుంటాయి.. ఆపదలో ఉన్నవారు, పేదలు, వృద్ధులు, దివ్యాంగులకు తమవంతు సేవ చేస్తూ అందరి ప్రశంసలు అందుకుంటుంటాయి.. నియోజకవర్గానికి చెందిన కొందరు యువకులు సేవా సంస్థలు స్థాపించి, సొంత నిధులు, దాతల సహకారంతో సేవాకార్యక్రమాలు చేపట్టి ప్రశంసలు అందుకుంటున్నారు.

సేవే లక్ష్యం..

రాయచోటి మండలానికి చెందిన వీరబల్లి వినయ్‌కుమార్ 2020లో 'డాక్టర్ అబ్దుల్ కలామ్ యువ కెరటం' ట్రస్టు స్థాపించాడు. పలు సేవా కార్యక్రమాలు, విద్యార్థుల్లో సృజనాత్మకత పెంచే వైజ్ఞానిక సదస్సులు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు, ఉచిత వైద్య రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నాడు. వీటితోపాటు విరివిగా అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నాడు. ఇప్పటి వరకు ఈ సంస్థ ఆధ్వర్యంలో 65 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు సేవలందించాడు. ఇక మొక్కలు నాటడం, వాటి సంరక్షణలో మమేకమయ్యాడు. పేద విద్యార్థులకు రూ. లక్షల విలువ చేసే విద్యా సామగ్రి ఉచితంగా అందజేశాడు. ఓ పాజిటివ్ రక్త గ్రూపు కలిగిన వినయ్‌కుమార్ ఇప్పటివరకు 17సార్లు రక్తదానం చేశాడు. అతడి సేవలకు గుర్తింపుగా ఎన్నో అవార్డులు, పురస్కారాలు, ప్రశంసలు లభించాయి.

నిత్యావసర సరకులు, దుస్తులు పంపిణీ చేస్తున్న నాగార్జున

ప్రవాసులకు అండగా..

గుడె ఫౌండేషన్‌ను 2015లో గుడె నాగార్జున స్థాపించాడు. ప్రవాసాంధ్రులు కువైట్‌లో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈ సంస్థ ఎనలేని కృషిచేస్తోంది. ఏజెంట్లు వల్ల మోససోయినవారు, అక్కడి సేట్‌ల ద్వారా సమస్యలు ఎదుర్కొంటున్న వారిని తిరిగి స్వదేశానికి తీసుకురావడానికి అవసరమైన ప్రక్రియను మొత్తం ఈ సంస్థ చూస్తోంది. మన దేశ ఎంబసీతో మాట్లాడి వారికి సహాయ సహకారాలు అందజేస్తోంది. కువైట్‌లో మరణించినవారి మృతదేహాలను స్వదేశాలకు పంపడంలోనూ ఈ ఫౌండేషన్ సభ్యులు విశేష కృషి చేస్తున్నారు. కొవిడ్ సమయాన నియోజకవర్గంలో నిత్యావసర సరకులు, అన్నదానం, వైద్య పరికరాలు అందజేశారు. గ్రామీణ క్రీడాకారుల ప్రోత్సాహానికి నగదు పురస్కారాలు సైతం అందజేస్తున్నారు.

మమ్మల్ని నిలపండి.. దారి చూపెడతామండి..!

ట్రాన్స్‌ఫార్మర్ వద్ద నేలపై పడిపోయిన సూచిక బోర్డు

ప్రమాదాలు జరగకుండా, దూర ప్రాంతాలకు దారులు చూపేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తారు. ఏవైనా ఇబ్బందులు, ప్రమాదాలు జరిగినపుడు అవి పొరపాటున నేలకొరుగుతుంటాయి. ఈ పరిస్థితుల్లో అధికారులు ఏం చేయాలి? వెంటనే మరమ్మతులు చేయించి వాహనదారులకు ఉపయోగకరంగా ఉండేలా మళ్లీ వీటిని ఏర్పాటు చేయాలి. అయితే ఇక్కడ అధికారుల నిర్లక్ష్యం నెలలుగా కన్పిస్తోంది. పట్టణంలోని చిత్తూరు రింగ్‌రోడ్డుకు ఆనుకుని మలుపులో ఉన్న సూచికబోర్డు కింద పడిపోయింది. అయినా పట్టించుకునే వారు లేరు. శివాలయం సర్కిల్‌లో నెల క్రితం ఊరి దిక్కులు సూచించే బోర్డు పడిపోయింది. అయినా పట్టించుకునే అధికారులు లేరు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆయా సూచికల బోర్డులకు మరమ్మతులు చేయించి వాటిని ఎప్పటిలానే వాటి స్థానంలో నిలపాలని స్థానికులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, రాయచోటి పట్టణం

నెల రోజులుగా శివాలయం గోడ పక్కన సూచిక బోర్డు

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయడం ఏమనగా: నా కక్షిదారు మెస్సర్స్ శ్రీరాం సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, తిరుపతి-1 బ్రాంచ్ మేనేజర్ వారు ఇచ్చిన భోగట్టా ప్రకారము ఈ క్రింద కనిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తి డి.నెం. 302, కె.ఎన్.ఆర్. అపార్ట్‌మెంట్, న్యూ బాలాజీ కాలనీ, తిరుపతి నగరం, తిరుపతి జిల్లాలో కాపురముండు వి.లక్ష్మీ రాజేశ్వరి, భర్త వి.ఉమాపతిరెడ్డి గారికి చెందినదనియు, సదరు ఆస్తిని రిజిస్టరు తనఖా చేయించుకొని సదరు వి.ఉమాపతిరెడ్డి, తండ్రి వి.నాగిరెడ్డి గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి ఈ క్రింద కనిన షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎటువంటి హక్కులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 7 దినములలోగా ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా కక్షిదారు బాధ్యులు కారు.

షెడ్యూలు

The entire schedule vacant site measuring an extent of 199.99 Square yards out of total Ac. 6-31 cents in Sy.No. 790 of Rayachoty Village fields, Rayachoty Mandal, Rayachoty Municipality within the limits of S.R.O. Rayachoty, Annamayya District erstwhile Y.S.R. Kadapa District. **Bounded by:** **East:** Site of Palagiri Abdul Rahiman, **West:** Site of Chinna Bala Narayana, **North:** Sanjeeva Nagar Colony Road, **South:** Road. **Measuring:** East-West=30 feets, North-South=60 feets. The schedule property proposed to be mortgage situated at Rayachoty Municipality at Rayachoty Village Polam in Sy.No. 790 an extent of 199.99 square yards vacant house site.

Sri C.Sunil Kumar Reddy, B.A., B.L., Advocate, R/o 69/83, Old Post Office Street, O/o 1st line, Kothapeta, Rayachoty Town, Post, Mandal, Annamayya District, Cell No. 9441738746.

(c) eenadu

మదనపల్లె

• మదనపల్లె • తంబళ్లపల్లె • పుంగనూరు

ముత్యపు పందిరి వాహనంపై ప్రసన్న వేంకటేశ్వరస్వామి

కల్లూరు (మంగళంపేట), న్యూస్‌టుడే: మంగళంపేటలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం ముత్యపు పందిరి వాహనంపై ఊరేగారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పురవీధుల్లో స్వామివారు ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం సింహ వాహనంపై భక్తులకు స్వామివారు ఏకాంతంగా దర్శనమిచ్చారు.

హుండీ ఆదాయం రూ.59.69 లక్షలు

బోయకొండ(చౌడేపల్లె), న్యూస్‌టుడే: బోయకొండ గంగమ్మ దేవస్థానానికి రూ. 59.69లక్షలు హుండీ ద్వారా ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఏకాంబరం తెలిపారు. గత 45రోజులుగా భక్తులు సమర్పించిన కానుకలను సోమవారం ఆలయ ఆవరణలో సిబ్బంది లెక్కించారు. బంగారం 38గ్రాములు, వెండి 155గ్రాములు వచ్చినట్లు ఈవో వివరించారు. దేవాదాయ శాఖ చిత్తూరు ఏసీ చిట్టెమ్మ, ఇండియన్ బ్యాంకు పుంగనూరు శాఖ అధికారులు, పోలీసులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కానుకలను లెక్కిస్తున్న సిబ్బంది

పకడ్బందీగా పదో తరగతి పరీక్షలు నిర్వహించాలి

మాట్లాడుతున్న డీఆర్వో మధుసూదన్‌రావు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు జరుగనున్న పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని డీఆర్వో మధుసూదన్‌రావు విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణకు సంబంధించిన వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ.. పరీక్షా కేంద్రాల్లో కాపీయింగ్ జరిగితే బాధ్యులైనవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో 124 పరీక్షా కేంద్రాల్లో 22,149 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇదే తేదీల్లో మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభమయ్యే పరీక్షలకు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ కింద పది, ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షా సమయాల్లో వీలైనన్ని బస్సు సర్వీసులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 104, 108 వాహనాలు అందుబాటులో పెట్టాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పరీక్షా సామగ్రి వితరణ

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థినులకు జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా పరీక్షా సామగ్రిని అందించారు. సోమవారం పౌరసరఫరాలశాఖ డీటీ ఫిరోజ్‌ఖాన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఆ సంఘం మౌలాలి, నాయకులు రఘు, చంద్ర, వేణు, చలపతి, పాఠశాల ఉపాధ్యాయులు శంకర్, శివప్రసాద, మంజుల పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం

కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోని వైనం

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికి తిరగని కార్యాలయాలు లేవు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలు సమర్పిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు. రెవెన్యూ సమస్యలపై స్పందన కరవు. భూ సమస్యలు అధికంగా ఉన్నాయి. అధికారుల చేసిన తప్పిదాల కారణంగా బాధితులు కార్యాలయాలకు ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

నా పేరిట అదనంగా భూములు

నాకు 4.32 ఎకరాల డీకేటీ భూమి ఉంది. ఇటీవల రీసర్వేలో ముడమూరు గ్రామం వద్ద రెండు వేర్వేరు సర్వే నంబర్లలో నాకు ఎటువంటి భూములు లేకపోయిన రెవెన్యూ అధికారులు దాదాపు ఏడు ఎకరాల భూమి ఉన్నట్లు దస్త్రాల్లో నమోదు చేశారు. దీన్ని తొలగించాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు.

- లక్ష్మీనారాయణ, బొంతలవారిపల్లె, పెద్దతిప్పసముద్రం

ఆన్‌లైన్‌లో ఇతరుల పేర్లు నమోదు చేశారు

1917లో మా పెద్దలు భూమిని కొనుగోలు చేశారు. ఇందుకు సంబంధించి దస్త్రాలు ఉన్నాయి. ఆన్‌లైన్‌లో మా పేర్లు నమోదు చేయకుండా ఇతరుల పేర్లు నమోదు చేశారు. దీనిపై న్యాయం చేయాలని గత మూడేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా.

- శ్రీనివాసులు, గరుగుపల్లె, గాలివీడు

సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట నిరసనలు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: కలెక్టరేట్ ఎదుట సోమవారం వివిధ ప్రాంతాలకు చెందిన సమస్యలను పరిష్కరించాలని వివిధ సంఘాలు ఆందోళన నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఎస్సీలకు కేటాయించిన సీజేఎఫ్ఎస్ పట్టాలను క్రమబద్ధీకరించాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు యమలాసుదర్శన్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట చౌడేపల్లె మండలం కాటిపేరి గ్రామంలో ఎస్సీలకు కేటాయించిన భూములకు సంబంధించిన పట్టాలను రద్దు చేయడంపై బాధితులు నిరసన చేశారు. ఇటీవల ఈ భూమిని ప్రభుత్వ భూమిగా ప్రకటిస్తూ ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పట్టాలు రద్దుచేసినట్లు బోర్డు పెట్టారు.

మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నిరసన వ్యక్తం చేస్తున్న హిజ్రాలు

స్వాతిహిజ్రాను మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పట్టణంలోని హిజ్రాలు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట స్వాతికి జరిగిన అన్యాయంపై నిరసన చేశారు. పట్టణంలోని రామారావుకాలనీకి చెందిన భార్యభర్తలు గత కొన్ని సంవత్సరాల కింద స్వాతి హిజ్రా నుంచి అవసరాల నిమిత్తం వంతుల వారిగా నగలు, నగదు తీసుకున్నారని ఆరోపించారు. దీన్ని అడిగితే ఇవ్వకుండా తిరిగి దౌర్జన్యం చేస్తూ దాడికి పాల్పడుతున్నారన్నారు. దీనిపై పోలీస్‌స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశామని, న్యాయం జరగడం లేదన్నారు. తమకు న్యాయం చేయాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు.

పీటీఎంలో కలప అక్రమ రవాణా

మండలంలో పచ్చని చెట్లను అక్రమంగా నరికి కలపగా బి.కొత్తకోటకు పెద్ద ఎత్తున తరలిస్తున్నా పట్టించుకునే వారు కరవయ్యారు. పల్లె ప్రాంతాల్లోని ప్రభుత్వ భూములు, కుంటల్లో, నిర్మానుష ప్రదేశాల్లోని చెట్లను నరికి రాత్రి వేళల్లో అక్రమంగా తరలిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, పెద్దతిప్పసముద్రం

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. 201మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 197మంది రాసినట్లు పరీక్షల చీఫ్ శ్రీధర్ తెలిపారు. ★ పుంగనూరు గ్రామీణం: పట్టణంలోని బసవరాజ ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలల్లో సోమవారం జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సరం మొదటి పేపర్ తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం, తమిళ పరీక్షకు 39 మంది గైర్హాజరైనట్లు పరీక్షల నిర్వహణాధికారి గల్లా గంగాధర్‌నాయుడు తెలిపారు. మొత్తం 799 మంది విద్యార్థులకు 760 మంది హాజరైనట్లు పేర్కొన్నారు.

సత్వరం స్పందించండి: ఎస్పీ

బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ ధీరజ్

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: సమస్యలపై సత్వరం స్పందించాలని పోలీసు సిబ్బందిని ఎస్పీ ధీరజ్ అన్నారు. సోమవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా బాధితులతో ఆయన నేరుగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రెండు సంవత్సరాల క్రితం తన ఇంట్లో చోరీ జరిగిందని ఇప్పటి వరకు తనకు న్యాయం జరగలేదని ఆ బాధతో తన భార్య కూడా మృతి చెందిందని మోతీనగర్‌కు చెందిన శ్రీనివాసరావు కోరారు. పట్టణంలోని తన ఇంటి స్థలాన్ని జనసేన నాయకుడి అనుచరుడు కాజేసేందుకు యత్నిస్తున్నారని మహిళ ఫిర్యాదు చేశారు.

అభివృద్ధిపై ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే వినతి

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: మదనపల్లె అభివృద్ధిపై ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు వినతిపత్రం అందజేశారు. రాజధాని అమరావతిలో జరిగిన అసెంబ్లీ సమావేశంలో భాగంగా ఎమ్మెల్యే ముఖ్యమంత్రిని కలిసి మదనపల్లె సమస్యలను వినతిపత్రం ద్వారా విన్నవించారు.

రాష్ట్రస్థాయి చెస్‌పోటీలకు ఎంపిక

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి చెస్‌పోటీలకు నిమ్మనపల్లె జడ్పీఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి చైతన్య ఎంపికయ్యారు. సాఫ్‌లీగ్ అండర్ 17విభాగంలో విద్యార్థి ఎంపికైనట్లు ఉపాధ్యాయులు శారద, కల్పన, వెంకటగోపాల్ తెలిపారు.

వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

సోమల, న్యూస్‌టుడే: విద్యార్థులు సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యాధికారి జయసింహ, ఉప ఆరోగ్య వైద్యాధికారి మహమ్మద్ రఫీ పేర్కొన్నారు. మండలంలోని నంజంపేట ఉన్నత పాఠశాలలో సోమవారం వేసవిలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం హెచ్‌ఎం కుసుమాంబ, సీహెచ్‌వో అమర్‌నాథ్, వసంతకుమార్, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. **మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే:** పశువుల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని జిల్లాధికారి డాక్టర్ గుణశేఖర్‌పిళ్లై యంత్రాంగాన్ని ఆదేశించారు. స్థానిక మిషన్ కాంపౌండ్‌లో డివిజన్‌లోని సహాయ సంచాలకులు, వైద్యాధికారులతో సోమవారం సాయంత్రం ఉప సంచాలకులు డాక్టర్ రసూల్‌సాహెబ్‌తో కలసి సమావేశం ఏర్పాటు చేశారు.

సమావేశం నిర్వహించాలని వినతి

రామసముద్రం, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీల సమస్యలపై చర్చించడానికి ప్రతి నెల చివరి రోజున మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించాలని నియోజకవర్గ మాలమహానాడు సంఘ నాయకులు సోమవారం తహసీల్దార్ అజారుద్దీన్‌కు వినతిపత్రం సమర్పించారు.

శివాలయ స్థల కబ్జాను అడ్డుకోండి

ములకలచెరువు, న్యూస్‌టుడే: ములకలచెరువు మండలం గూడుపల్లిలోని శివాలయం ఆలయానికి సంబంధించిన స్థలం ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు తహసీల్దార్ ప్రదీప్, ఎంపీడీవో హరినారాయణకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఓ వ్యక్తి గతంలో గడ్డివాము వేసుకున్నాడని, ఎవరు వెళ్లకుండా కంచె ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో విశ్వనాథ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకటరమణ, భాస్కర్‌రెడ్డి, అశ్వర్థనారాయణరెడ్డి, సంతోష్, లక్ష్మీనారాయణ, నాగమల్లప్ప, శ్రీనివాసులురెడ్డి, శంకర, వెంకటరమణ, రెడ్డిశేఖర్‌రెడ్డి, మల్‌రెడ్డి ఉన్నారు.

ఈద్గా తొలగింపునకు సన్నాహాలు ఆపండి

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: దశాబ్దాలుగా ఎంబీటీ రోడ్డులో ఉన్న ఈద్గాలో తాము ప్రార్థనలు చేస్తున్నామని, ఈ స్థలాన్ని ఓ కళాశాల వారు తొలగించేందుకు సన్నాహాలు చేస్తున్నారని అంగళ్లు జామియా మసీదు మతపెద్దలు, పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు ఎస్పీ ధీరజ్ కనుబిల్లికి సోమవారం వినతిపత్రం అందజేశారు.

తల్లిదండ్రులపై తనయుడి దాడి

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: తల్లిదండ్రులపై తనయుడు దాడి చేసి గాయపరచిన సంఘటన మదనపల్లె మండలంలో సోమవారం జరిగింది. స్థానిక సీటీఎం క్రాస్‌రోడ్డుకు చెందిన ఉత్తన్న సెలూన్ షాపు నిర్వహిస్తున్నాడు. ఇతనికి భార్య సరస్వతి, కుమారుడు పవన్‌కుమార్ ఉన్నారు. మద్యానికి బానిసైన పవన్‌కుమార్ తాగేందుకు డబ్బు ఇవ్వాలని తల్లిదండ్రులపై దాడి చేశాడు. వారిని మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

అదృశ్యమైన బాలిక ఆచూకీ లభ్యం

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: ములకలచెరువు మండలానికి చెందిన బాలిక (17) రెండు రోజుల క్రితం అదృశ్యమైన విషయం తెలిసిందే. ఓ పార్టీకి చెందిన వ్యక్తి తీసుకెళ్లినట్లు అనుమానంగా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టిన ములకలచెరువు సీఐ వెంకటేశ్వర్లు బాలిక బెంగళూరులోని ఇస్కాన్ టెంపుల్ వద్ద ఉన్నట్లు గుర్తించి మదనపల్లె తెచ్చారు. బాలిక తాను కుటుంబ సభ్యులతో వెళ్లనని చెప్పడంతో తిరుపతిలోని సీడబ్ల్యూసీ అధికారులకు అప్పగించనున్నట్లు సీఐ తెలిపారు.

పాముకాటుతో వ్యక్తి మృతి

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: పాముకాటుతో వ్యక్తి మృతి చెందిన ఘటన బి.కొత్తకోట మండలంలో చోటు చేసుకుంది. గట్టు గ్రామానికి చెందిన టి.బాబు (60) కూలీపనులు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి భార్య లక్ష్మీదేవి, కుమార్తె అనిత ఉన్నారు. సోమవారం గ్రామానికి సమీపంలో ఉన్న పొలంలోకి కూలీపనులకు వెళ్లాడు. పాము కాటు వేసింది. మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

కడుపు నొప్పి తాళలేక..

చౌడేపల్లె, న్యూస్‌టుడే: కడుపు నొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో జరిగింది. స్థానికుల కథనం మేరకు.. మండలంలోని పెద్దయల్లకుంట్లకు చెందిన గణపతిరెడ్డి(50) కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. మద్యానికి బానిసయ్యాడు. ఈ నేపథ్యంలో కడుపు నొప్పి తీవ్రంగా రావడంతో సోమవారం మద్యం సేవించి ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

వరకట్న వేధింపుల కేసు నమోదు

పుంగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ధోబి కాలనీకి చెందిన దివ్య కలకడకు చెందిన సాగర్‌తో రెండేళ్ల కిందట వివాహమైంది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారని నమ్మించి వివాహం చేశారు. నా జీతంపై ఆధారపడి జీవిస్తూ, అదనపు వరకట్నం తీసుకురావాలని వేధిస్తున్నారని ఆమె ఫిర్యాదు చేసింది. ఎస్సై అన్సార్ బాషా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

బస్సు ఢీకొని వృద్ధుడికి తీవ్రగాయాలు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: బస్సు ఢీకొని వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన మదనపల్లె పట్టణంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. రామసముద్రం మండలం కుదురుచీమనపల్లె పంచాయతీ రాగిమాకులపల్లెకు చెందిన రామప్ప (65) సొంత పనిపై గుర్రంకొండకు వెళ్లాడు. తిరిగి మదనపల్లెకు వచ్చి ఆర్టీసీ బస్టాండులో రామసముద్రం బస్సు ఎక్కేందుకు వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొంది. మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతికి తరలించారు.

మద్యం కేసులో నిందితుడి అరెస్టు

రామసముద్రం, న్యూస్‌టుడే: కర్ణాటక మద్యం అక్రమ రవాణా కేసులో ఇద్దరు నిందితులను సోమవారం అరెస్టు చేసినట్లు ఎస్సై ఉమామహేశ్వర్‌రెడ్డి తెలిపారు. కర్ణాటక రాష్ట్రం బేడపల్లె నుంచి రామసముద్రానికి చెందిన అనిల్‌కుమార్, నాగరాజు 292 మద్యం ప్యాకెట్లను తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి నిందితులను రిమాండుకు తరలించామన్నారు.

గుజ్జు పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

టమాట రైతులకు గిట్టుబాటు కల్పించేందుకు బోర్డు ఏర్పాటు చేయాలి బహుజన యువసేన అధ్యక్షుడు పునిత్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి కలెక్టర్ నిశాంత్‌కుమార్‌కు అర్జీ సమర్పించారు. ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న మదనపల్లెలో టమాట రైతులకు కనీసం గిట్టుబాటు ధరలు లేక నష్టపోతున్నారన్నారు. కొన్నిసార్లు రోడ్లపై పారబోయాల్సిన పరిస్థితి ఉంటుంది. మదనపల్లె పరిధిలో ప్రభుత్వం గుజ్జు పరిశ్రమలను ఏర్పాటు చేసి, రాయితీలు ఇవ్వాలి. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: పాఠశాలల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని సమగ్రశిక్ష ఏపీసీ డాక్టర్ అనురాధ అన్నారు. సోమవారం మదనపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఆమె మాట్లాడారు. జిల్లాలో ఏపీ శాట్ వారు 48 పాఠశాలల్లో నిర్వహణ, మధ్యాహ్న భోజనం, నిధుల వినియోగం, పరిసరాల నిర్వహణపై సూక్ష్మంగా తనిఖీ చేసి నివేదిక పంపారన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

మదనపల్లె సీడీపీవో కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ మదనపల్లె ప్రాజెక్టు అధ్యక్షురాలు మధురవాణి డిమాండ్ చేశారు. సోమవారం ఐసీడీఎస్ సీడీపీవో కార్యాలయం ఎదుట సీఐటీయూ అనుబంధ సంఘం ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. తమ సమస్యల పరిష్కారానికి 23 నుంచి 27వ తేది వరకు సీడీపీవో కార్యాలయం ఎదుట మూడురోజులు, కలెక్టరేట్ ఎదుట రెండురోజులు రిలేనిరాహారదీక్షలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఐద్వా జిల్లా కన్వీనర్ భాగ్యమ్మ, మండల కన్వీనర్ రెడ్డిప్రసన్నలు మద్దతు పలికారు. ప్రాజెక్టు కార్యదర్శి గంగాదేవి, కోశాధికారి విజయ, సెక్టార్ లీడర్లు సుజన, లక్ష్మీదేవి, శ్యామవేణి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు. ● కల్లూరు (పులిచెర్ల), న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను కూటమి ప్రభుత్వం పరిష్కరించాలని సోమవారం పులిచెర్ల ఐసీడీఎస్ కార్యాలయ వద్ద రిలే నిరాహారదీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. సంఘ సభ్యులు సరస్వతి, అలివేలు, ప్రేమలత, మొబీనా మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీరు మేరకు గ్రాట్యుటీ అమలు చేయాలన్నారు.

నూతన కౌలు చట్టాన్ని తీసుకురావాలి

తహసీల్దారు కిషోర్‌కుమార్‌రెడ్డికి అర్జీ సమర్పిస్తున్న ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రంగారెడ్డి, సీపీఐ నాయకులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: ఎన్నికల హామీల్లో భాగంగా నూతన కౌలు చట్టాన్ని తీసుకురావాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రంగారెడ్డి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణప్పలు డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కిషోర్ కుమార్‌రెడ్డికి సంఘ నాయకులు అర్జీ సమర్పించారు. అన్నదాత సుఖీభవ పథకానికి గతంలో రూ. 9400 కోట్లు ఉండగా ప్రస్తుతం రూ. 6,660 కోట్లు మాత్రమే బడ్జెట్ కేటాయించారన్నారు. కౌలు రైతుల ప్రస్తావనే లేదన్నారు. రూ. 3,500 కోట్ల బకాయిలు వెంటనే వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, సీపీఐ నాయకులు మురళి, రెడ్డిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'సంఘమిత్ర ఉద్యోగ కేటాయింపులో రాజకీయం'

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: చౌడసముద్రం వీవో -1 సంఘమిత్ర ఉద్యోగం కేటాయింపులో రాజకీయం చేస్తున్నారని గ్రామానికి చెందిన గంగాదేవి ఆరోపించింది. సోమవారం కలెక్టర్ నిశాంత్‌కుమార్‌తో పాటు డీఆర్‌డీఏ పీడీ నాగేశ్వరరావుకు ఫిర్యాదు చేసింది. ఇందుకోసం రాజకీయ నాయకులు, వెలుగు సిబ్బంది వీవోలు కొంత మంది లీడర్లు సన్నాహాలు చేస్తున్నారని దీనిపై విచారించి అర్హత ఉన్న తనకు సంఘమిత్ర ఉద్యోగం కల్పించాలని అర్జీ సమర్పించింది.

వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి



గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్, అధికారులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అధికారులను కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో వయోజనుల విద్యాశాఖ ఆధ్వర్యంలో 'ఉల్లాస్-అక్షర ఆంధ్ర కార్యక్రమ' గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 2029 నాటికి ఉల్లాస్ కార్యక్రమం ద్వారా వయోజనులందరిని అక్షరాస్యులుగా మార్చడమే లక్ష్యమన్నారు. ఈ పథకం ద్వారా వారికి ప్రాథమిక విద్య అందిస్తామన్నారు. దీంతో పాటు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, వాణిజ్య నైపుణ్యాలు, ఆరోగ్య సంరక్షణ, కుటుంబ సంక్షేమం తదితర జీవన వైవిధ్యం నేర్పడం జరుగుతుందన్నారు. జిల్లా, మండల, పట్టణ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేపడతామని.. స్వచ్ఛంద ఉపాధ్యాయులు (వాలంటీర్లు) ద్వారా తరగతులు నిర్వహిస్తామన్నారు. వాలంటీర్లను నమోదు చేయడానికి ఉల్లాస్ మొబైల్‌యాప్‌ను ఉపయోగించనున్నట్లు చెప్పారు. అక్షర ఆంధ్ర వాచకాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యాడీడీ వెంకటసుబ్బారెడ్డి, డీఆర్వో మధుసూదన్‌రావు, సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి, ఆర్డీవో శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నిధులు కేటాయించాలి

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నిధులు భవన కార్మికులకే కేటాయించాలని ఇతర పథకాలకు ఈ నిధులు మళ్లించరాదని భవన నిర్మాణ కార్మికులు రామచంద్ర శ్రీరాములు చాంద్‌బాషా వెంకటరమణ గంగాధర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో వినతి పత్రాన్ని కార్మికులు తహసీల్దారు తపస్వినికి ఇచ్చారు.

ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: బి.కొత్తకోట ఆదర్శ విద్యాలయంలో ఆరో తరగతిలో ప్రవేశాల కోసం సోమవారం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ బీఎస్ లీషానందిని ఓ ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరంలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ ఏడాదిఏప్రిల్ 12న జరగనున్న ప్రవేశపరీక్ష రాయడానికి అర్హులని పేర్కొన్నారు.

బడ్జెట్‌లో రైతుల అన్యాయంపై నిరసన

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి అన్యాయం జరిగిందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణప్ప, నియోజకవర్గ కార్యదర్శి మనోహర్‌రెడ్డిలు ఆరోపించారు. రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక తహసీల్దారు బావాజాన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

ఆదర్శ గ్రామానికి రూ. కోటి బహుమతి

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో సోలార్ విద్యుత్తును వందశాతం ఏర్పాటు చేసే ప్రాంతాన్ని ఆదర్శ గ్రామంగా ఎంపిక చేసి, గ్రామానికి కేంద్ర ప్రభుత్వం రూ.కోటిని బహుమతిగా అందజేయనుందని విద్యుత్తుశాఖ ఎస్ఈ సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి ఒకటి, అయిదు నియోజకవర్గాల్లో 5 పంచాయతీలను ప్రయోగాత్మకంగా ఎంపిక చేశామని తెలిపారు. వీటిలో వందశాతం సోలార్ విద్యుత్తు కార్యక్రమం పూర్తయిన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎంపికవుతుందని తెలిపారు.

మెరుగైన విద్యుత్తు అందించడమే లక్ష్యం

ములకలచెరువు, న్యూస్‌టుడే: వినియోగదారులకు మెరుగైన విద్యుత్తు అందించడమే లక్ష్యమని ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ గంగాధరం అన్నారు. సోమవారం తంబళ్లపల్లె మండలం, కన్నెమడుగు 33/11కేవీ విద్యుత్ ఉపకేంద్రంలో తంబళ్లపల్లె రూరల్, మార్రిమాకులపల్లి ఫీడర్లకు ఏర్పాటు చేసిన నూతన బ్రేకర్లను అధికారులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఈఈ విజయ్‌భాస్కర్, డీఈలు గోవిందరెడ్డి, రమణారెడ్డి, ఏఈలు సురేంద్ర, శేషుకుమార్ ఉన్నారు.

అధికారులు ఏర్పాటు చేసిన బోర్డు తొలగింపు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: కోళ్లబైలు పంచాయతీ-2 లో అనధికార లేఅవుట్ వేశారు. ఇందులో పంచాయతీ కార్యదర్శి పేరుతో బోర్డు ఏర్పాటు చేశారు. అందులో గ్రామపంచాయతీ అనుమతి లేని కారణంగా ఈ లేఅవుట్‌లో ప్లాట్లు కొనడం, అమ్మడం చట్టరీత్యా నిషేధించడమైంది. కావున ఈ లేఅవుట్‌లో ఎవరైనా ప్లాట్లు కొన్న, అమ్మినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాశారు. అయితే ఈ బోర్డును ఎవరో కింద పడేశారు. బోర్డును తొలగించిన విషయాన్ని పంచాయతీ కార్యదర్శి రవి దృష్టికి తీసుకెళ్లగా తొలగించిన వారిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆందోళనలు చేస్తే చర్యలు తీసుకుంటాం

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: అనుమతి లేకుండా రహదారులపై ఆందోళనలు చేస్తే చర్యలు తప్పవని మదనపల్లె ఒకటో, రెండో పట్టణ సీఐలు రాజారెడ్డి, మహమ్మద్‌రఫి హెచ్చరించారు. ఈ నెల 17న మదనపల్లెలోని నీరుగట్టువారిపల్లెలో అత్యాచారం, హత్యకు గురైన ఏడేళ్ల చిన్నారి సంఘటనలో పలువురు ఎలాంటి అనుమతి లేకుండా జాతీయ రహదారిపై ఉదయం నుంచి సాయంత్రం వరకు రాకపోకలకు ఇబ్బంది కలిగించారు. జిల్లా ఎస్పీ ధీరజ్ ఆదేశానుసారం డ్రోన్ ద్వారా ఆందోళనకు కారణమైన 30 మందిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేశాం. కౌన్సెలింగ్‌కు వైకాపా, సీపీఐ, బీఎస్పీ, బహుజన సేనతో పాటు పలు సంఘాల నాయకులు, ప్రజలు హాజరయ్యారు.

వివిధ సంఘాల నాయకులకు కౌన్సెలింగ్ ఇస్తున్న రెండోపట్టణ సీఐ మహమ్మద్ రఫి

భవన నిర్మాణ కార్మికుల ధర్నా

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: తమ సంక్షేమానికి బోర్డు పునఃప్రారంభించాలని సోమవారం బి.కొత్తకోట తహసీల్దారు కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు ధర్నా చేశారు. తహసీల్దారు ఎ.బావాజాన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్.సలీంబాషా, నాయకులు కె.బాలకృష్ణ, ఎస్.గఫూర్, ఎండీ షఫీ, బి.కుమార్, షౌకత్ పాల్గొన్నారు.

బి.కొత్తకోట: ధర్నా చేస్తున్న కార్మికులు

స్వచ్ఛభారత్‌తో పరిసరాల పరిశుభ్రత

కార్యక్రమంలో భాజపా నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి తదితరులు

ములకలచెరువు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు స్వచ్ఛభారత్ చేపట్టి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని భాజపా సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి, ఓబీసీ జనరల్ కార్యదర్శి బండి ఆనంద్, మెర్చా రాష్ట్ర కోశాధికారి రామదాసు అన్నారు. సోమవారం సంత్ గాడ్గే జయంతి సందర్భంగా ములకలచెరువు ఆర్టీసీ బస్టాండ్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పలువురిని సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు రమేష్‌నాయుడు, గోపాల్‌రెడ్డి, జయరాంరెడ్డి, రేపన శివప్రసాద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు
బాపట్ల
మంగళవారం ఫిబ్రవరి 24, 2026

ఇంటర్ పరీక్షలకు 95 శాతం విద్యార్థులు హాజరు

వేమూరు పరీక్ష కేంద్రంలోకి వెళుతున్న విద్యార్థులు

బాపట్ల, వేమూరు, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పరీక్షలు జిల్లాలో సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులు ఉదయం ఎనిమిది గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు. తొలిరోజు పరీక్షలకు మొత్తం 10,075 మందికి 9,584 మంది (95 శాతం) హాజరయ్యారు. 491 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలకు సమీపంలోని జిరాక్సు కేంద్రాలను ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తెరవరాదని అధికారులు నిషేధాజ్ఞలు విధించారు. బాపట్ల జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రం సమీపంలోని జిరాక్సు కేంద్రం తెరిచి ఉన్నా అధికారులు మూసివేయించకపోవడంపై విమర్శలొచ్చాయి. వేమూరు కేంద్రం వద్ద ఉదయం 8 గంటల నుంచే విద్యార్థుల సందడి మొదలైంది.

భవిష్య నిధి రూ.11.24 కోట్లు జమ

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రభుత్వ, మండల పరిషత్తు ప్రాథమిక, జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, ఉద్యోగులు భవిష్య నిధిలో నగదు కోసం దరఖాస్తు చేసుకోగా.. ప్రభుత్వం విడతల వారీగా విడుదల చేస్తోంది. 2025 ఆగస్టులో దరఖాస్తు చేసుకున్న 132 మంది ఉపాధ్యాయులు, ఉద్యోగుల ఖాతాల్లో రూ.11,24,42,558 సోమవారం జమ చేసింది. పొదుపు చేసుకున్న నగదులో పాక్షికంగా కొంత ఉపసంహరణకు దరఖాస్తు చేసుకున్నారు. 2025 సెప్టెంబరు నుంచి 2026 ఫిబ్రవరి 15 వరకు 1,182 మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సంబంధించి పీఎఫ్ ప్రతిపాదనలు రూ.78,56,83,411 ప్రభుత్వం వద్ద ఉన్నాయి. జిల్లాపరిషత్తు అధికారులు ప్రతి నెలా 15వ తేదీలోపు దరఖాస్తు చేసుకున్న వారి ప్రతిపాదనలను సీఎఫ్ఎంఎస్‌కు అప్‌లోడ్ చేస్తున్నారు. ప్రభుత్వం నిధుల లభ్యతను బట్టి మూడు నుంచి నాలుగు నెలల సమయంలో జమ చేస్తుంది.

పొలాలు తవ్వేసి.. చెరువులుగా మార్చేసి..

తీరంలో అక్రమంగా ఆక్వా సాగు

న్యూస్‌టుడే, బాపట్ల, రేపల్లె అర్బన్

ప్రజ్ఞం శివారులో తవ్విన రొయ్యల చెరువు

వివరాలు ఎకరాల్లో
జిల్లాలో ఆక్వా సాగు విస్తీర్ణం: 20,839
సీఏఏ, మత్స్యశాఖ వద్ద రిజిస్టరైంది: 13,021.55
అనధికార సాగు : 7,817.45

జిల్లాలోని తీర ప్రాంతంలో ఏటా అక్రమ ఆక్వా సాగు పెరుగుతోంది. అనుమతులు లేకుండా వ్యవసాయ భూముల్ని తవ్వేసి చెరువులుగా మారుస్తున్నారు. కోస్తా ఆక్వా కల్చరల్ అథారిటీ (సీఏఏ), మత్స్యశాఖ వద్ద చెరువులను రిజిస్టర్ చేసుకోవడం లేదు. అక్రమసాగుతో భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి. పంట భూములు చవుడుబారి దిగుబడులు పడిపోతున్నాయి.

సున్నిత ప్రాంతాల్లో తవ్వరాదు.. వ్యవసాయ భూముల్లో రొయ్యల చెరువు తవ్వాలంటే తొలుత తహసీల్దారు, ఏవో, జల వనరుల శాఖ ఏఈ, ఎఫ్‌డీవో, విద్యుత్తు ఏఈ, భూగర్భ జలవనరుల శాఖ అధికారులతో కూడిన మండల కమిటీ నుంచి అనుమతి తీసుకోవాలి. రొయ్యల సాగుకు సీఏఏ లేదా మత్స్యశాఖ నుంచి అనుమతి ఉండాలి. రొయ్యల చెరువులతో సమీపంలో వ్యవసాయ భూములకు ఎలాంటి నష్టం జరగరాదు. ఊటనీరు పంట పొలాల్లోకి వెళ్లకుండా చుట్టూ కాలువలు తవ్వి బయటకు పంపించాలి. పర్యావరణపరంగా సున్నిత ప్రాంతాల్లో చెరువులు తవ్వరాదు. అధికారులు ఈ అంశాలన్నింటిని పరిశీలించిన తర్వాతే చెరువుల తవ్వకాలకు అనుమతి ఇస్తారు. రొయ్యల సాగుకు ముందుగా రిజిస్టర్ చేసుకోవాలి. సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి సంస్థ (ఎంపెడా) నిబంధనల ప్రకారం రిజిస్టరై అధికారికంగా సాగు చేస్తున్న చెరువుల్లోని రొయ్యలనే వ్యాపారులు, ఎగుమతిదారులు కొనుగోలు చేయాలి.

పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదులు వస్తున్నా.. జిల్లాలో వేల ఎకరాల్లో అనధికార ఆక్వా సాగు జరుగుతోంది. నగరం, నిజాంపట్నం మండలాల్లో అనుమతులు లేకుండా చెరువులు తవ్వి రొయ్యలు సాగు చేస్తున్నందున కలుషిత జలాలతో సారవంతమైన పంట భూములు దెబ్బతిని వరి, అపరాలు సాగుచేసే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనుమతులు లేని చెరువులకు అసలు కరెంటు కనెక్షన్ ఇవ్వరాదు. విద్యుత్తు అధికారులకు ముడుపులిచ్చి అక్రమంగా తీసుకుంటున్నారు. అక్రమ రొయ్యల సాగుపై పీజీఆర్ఎస్‌లో పలువురు ఫిర్యాదులుచేస్తున్నారు. రిజిస్టర్ కాని చెరువులపై రూ.10 వేల నుంచి రూ.25 వేల వరకు జరిమానా విధించే అధికారం మత్స్య శాఖకు ఉంది. ఈ విషయమై మత్స్యశాఖ డీడీ గాలిదేవుడు మాట్లాడుతూ ఆక్వా సాగుకు అనుమతి తీసుకోవాలని, రిజిస్ట్రేషన్ లేకుంటే విద్యుత్తు రాయితీ అందదన్నారు.

సమాచారం ఇవ్వండి.. సాయం పొందండి

హైవే ప్రయాణంలో అత్యవసర సాయానికి 1033

న్యూస్‌టుడే, ఖాజీపాలెం (పిట్టలవానిపాలెం), నగరం

జాతీయ రహదారుల అభివృద్ధితో దూర ప్రాంతాలకు కూడా వేగంగా చేరుకునే వెసులుబాటు ఉంటోంది. నిత్యం ప్రజా, సరకు రవాణా వాహనాలతోపాటు కార్లు, బస్సులు ప్రయాణిస్తుంటాయి. వాహనదారులకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్ఏఐ) ఉచిత సేవలు అందిస్తోంది. ఇందుకోసం 1033 హెల్ప్‌లైన్ నంబరు అందుబాటులో ఉంది. కోల్‌కతా నుంచి చెన్నై మార్గం 16వ నంబరు, నాగులుప్పలపాడు నుంచి దిగమర్రు మార్గం 216 నంబరు జాతీయ రహదారులు జిల్లా పరిధిలో ఉన్నాయి. ఈ మార్గాలపై నిత్యం సుమారు 30 వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఏదైనా సమస్య ఎదురైతే 1033 నంబరుకు వాహనదారులు సమాచారం అందించి సాయం పొందవచ్చు. జాతీయ రహదారిలో ఎక్కడైనా ప్రమాదం జరిగినా లేదా ఎవరైనా గాయపడినా 1033 నంబరుకు ఫోన్ చేస్తే హైవే అంబులెన్స్‌తో పాటు పెట్రోలింగ్ మొబైల్ వాహన సిబ్బంది వచ్చి బాధితులకు ప్రాథమిక చికిత్స అందిస్తూనే ఆసుపత్రికి తరలిస్తారు. ట్రాఫిక్ అవాంతరాలు లేకుండా పోలీసుల సాయంతో కలిసి చర్యలు చేపడతారు.

● ప్రయాణిస్తున్న వాహనం ఇంధనం లేక నిలిస్తే అదే నంబరుకు ఫోన్ చేస్తే అవసరమైన ఇంధనం తెచ్చి ఇస్తారు. ఇంధనం రుసుం తప్ప అదనంగా చెల్లించే అవసరం ఉండదు. ● ఎక్కడైనా రోడ్లపై ప్రమాదకరంగా వాహనాలు ఆగినా, నిలిచినా ఈ నంబరుకు ఫోన్ చేస్తే మెకానిక్‌లను తీసుకురావడం లేదా క్రేన్ సాయంతో ఆ వాహనాన్ని మరమ్మతులు చేసే చోటుకు తరలించడం వంటివి చేస్తారు. ● టోల్ ప్లాజాల వద్ద తాగునీరు, మరుగుదొడ్లు లేకపోయినా, సిబ్బంది సక్రమంగా వ్యవహరించకున్నా ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చు. ● అంబులెన్స్ పెట్రోలింగ్ వాహనం ప్రతి 45 కిలోమీటర్ల పరిధిలో ఒకటి నిరంతరం సేవలందిస్తుంది.

● జాతీయ రహదారి ఎక్కడైనా బాగా దెబ్బతిన్నా, రహదారి వెంట ఆక్రమణలున్నా హోర్డింగ్‌లు, చెట్లు వంటివి కూలే పరిస్థితుల్లో ఉన్నా ఫిర్యాదు చేస్తే తక్షణం చర్యలు తీసుకుంటారు.

తాత్కాలిక సిబ్బందిపై వేటు

'ఈనాడు' కథనానికి స్పందన

బాపట్ల, న్యూస్‌టుడే: ధాన్యం సేకరణలో రైతుల నుంచి చేస్తున్న అక్రమ వసూళ్లపై 'కీలక నేత.. కమీషన్ల మేత' శీర్షికన సోమవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పౌరసరఫరాల సంస్థ ఉన్నతాధికారులు స్పందించారు. ధాన్యం సేకరణ బాధ్యతల నుంచి డీసీఎంఎస్ తాత్కాలిక సిబ్బంది జి.పవన్, కె.రమేష్ బాబు, సంస్థ ఉద్యోగి ఐ.సాంబశివరావులను తప్పిస్తూ సంస్థ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారని డీఎం శ్రీలక్ష్మి తెలిపారు. ధాన్యం సేకరణలో ఎలాంటి ఆరోపణలు రాకుండా పారదర్శకంగా నిబంధనల మేరకు సిబ్బంది పనిచేసేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తేమ శాతం, గోనె సంచుల లభ్యత, రవాణా ఆలస్యం, ఇతర సమస్యలపై రైతులు జిల్లాస్థాయిలో ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబరు 77028 06804కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అందిన ప్రతి ఫిర్యాదుపై జిల్లా యంత్రాంగం తక్షణమే పరిశీలించి పరిష్కరిస్తుందని తెలిపారు.

ఇక్కడ వైద్యుల్లేరు.. అక్కడ వసతి లేదు..!

జీజీహెచ్‌లో పల్మనాలజీ విభాగం లేక ఇబ్బందులు

ఈనాడు - అమరావతి

గుంటూరు జీజీహెచ్‌లో పల్మనాలజీ వైద్యుల్లేరు. ఇక్కడకు మూడు కిలోమీటర్ల దూరంలో అమరావతి రోడ్డులో ఉన్న ప్రభుత్వ ఛాతీ, సాంక్రమిక వ్యాధుల వైద్యశాలలో (ఐడీ) వైద్యులున్నా.. వసతి సౌకర్యాల్లేవు. ఫలితంగా రోగుల వ్యథ వర్ణనాతీతం. అత్యవసర పరిస్థితుల్లో జీజీహెచ్ నుంచి అంతదూరం వెళ్లలేక.. అక్కడికి వెళ్లినా వసతి లేక అవస్థలు పడుతున్నారు.

గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు ఆరోగ్య సమస్యలతో వస్తున్న రోగుల్లో కొందరిలో ఒక్కసారిగా శ్వాస ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వెంటనే వైద్య సేవలందించేందుకు జీజీహెచ్‌లో సంబంధిత నిపుణులు లేరు. సగటున రోజుకు 60 నుంచి 70 మంది రోగులు దగ్గు, ఆయాసం, ఉబ్బసం, గుండె, ఊపిరితిత్తుల సమస్యలతో వస్తున్నారు. తీవ్ర ఇన్‌ఫెక్షన్ వ్యాధులున్న రోగులైతే నేరుగా ఐడీ ఆసుపత్రికి వెళ్తున్నారు. ఇతర రోగులకు ఛాతీ సమస్యలు ఎదురైనప్పుడే జీజీహెచ్‌లో ఇబ్బంది అవుతోంది. కేసు సీరియస్ అయితే తప్ప ఐడీ ఆసుపత్రి వైద్యులు రావడం లేదు.

జనరల్ మెడిసిన్ వైద్యులే దిక్కు.. రోగుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని జనరల్ మెడిసిన్, గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్యులే జీజీహెచ్‌లో పల్మనాలజీ సేవలందిస్తున్నారు. ఛాతీ సంబంధ సమస్యలున్నవారికి 2019 వరకు వారానికి రెండు రోజులపాటు ఇక్కడే ఓపీ చూసి వైద్యసేవలందించేవారు. కొవిడ్ సమయంలో సుమారు రెండేళ్లపాటు అన్నిరకాల ఓపీ సేవలు నిలిచిపోగా.. పల్మనాలజీ విభాగానికి చెందిన అన్ని యూనిట్ల వైద్యులు ఛాతీ ఆసుపత్రిలోనే ఉంటున్నారు. అత్యవసరమైతే తప్ప జీజీహెచ్‌కు రావడం లేదు. వాంతులు, విరేచనాలు. . లేదా ఇతర ఆరోగ్య సమస్యలతో జీజీహెచ్‌కు వచ్చిన రోగుల్లో అనూహ్యంగా పల్మనాలజీ సమస్యలు తలెత్తితే జనరల్ మెడిసిన్ వైద్యులు పూర్తిస్థాయిలో దృష్టి పెట్టలేక ఐడీ ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఛాతీ వైద్యుల పరిశీలన, ధ్రువీకరణ ఉంటే తప్ప శస్త్రచికిత్సలకు అవకాశం కల్పించకపోవడం మరో సమస్య.

రెండేళ్ల క్రితమే లేఖ.. ఛాతీ ఆసుపత్రిలోని పల్మనాలజీ విభాగాన్ని పూర్తిగా జీజీహెచ్‌కు తరలించాలని రెండేళ్ల క్రితం అప్పటి సూపరింటెండెంట్.. వైద్య కళాశాల ప్రిన్సిపల్‌కు లేఖ రాశారు. స్పందన రాకపోవడంతో.. ఛాతీ వైద్యులు జీజీహెచ్‌లో ఓపీ సేవలందించేలా ఏర్పాట్లు చేస్తామని, ఆ మేరకు అనుమతించాలని డీఎంఈ స్థాయికి మరో లేఖ రాశారు.

పగుళ్లిచ్చిన భవనాలు.. ప్రభుత్వ ఛాతీ, సాంక్రమిక వ్యాధుల వైద్యశాలలో అరవై ఏళ్ల క్రితం భవనాలు పాడుబడి పగుళ్లిచ్చాయి. 2021లో రూ.50 కోట్లు మంజూరైనా.. చివరి నిమిషంలో ఆ నిధులు వైద్య విద్యార్థుల వసతిగృహాల నిర్మాణానికి మళ్లించారు. ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్.. ఇలా ఒక యూనిట్ పోస్టులతోపాటు 4 ఎంఎన్‌వో, 6 రెస్పిరేటరీ టెక్నీషియన్స్.. ఇలా పలు పోస్టుల భర్తీ జరగాల్సి ఉంది. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వీ రమణ 'ఈనాడు'తో మాట్లాడుతూ.. ఉన్నతస్థాయి ఆదేశాల మేరకు పల్మనాలజీ సేవలు ఐడీ ఆసుపత్రిలోనే కొనసాగుతున్నట్లు చెప్పారు. జీజీహెచ్‌లో రోగులకు ఇబ్బందుల్లేకుండా జనరల్ మెడిసిన్ వైద్యులు సేవలందిస్తున్నారన్నారు.

26 నుంచి మిర్చియార్డులో ఉచిత భోజన పథకం

శీతల గిడ్డంగిలో నిల్వ ఉంచిన సరకు అమ్ముకున్నారని చైర్మన్ అప్పారావుకు ఫిర్యాదు చేస్తున్న రైతులు

మిర్చియార్డు, న్యూస్‌టుడే: మిర్చియార్డులో గురువారం నుంచి రైతులకు ఉచిత భోజన పథకం ప్రారంభించనున్నట్లు ఛైర్మన్ కుర్రా అప్పారావు వెల్లడించారు. మిర్చియార్డు అధికారులతో సోమవారం ఆయన సమావేశమై మాట్లాడారు. రైతులకు ఉచిత భోజన పథకం ఇప్పటివరకు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. ఎవరు తక్కువ ధరకు టెండర్ కోట్ చేశారో వారికే అల్పాహారం, భోజన పథకం అప్పగించాలన్నారు. రైతులకు కడుపు నిండా నాణ్యమైన అల్పాహారం, భోజనం పెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. గురువారం నుంచి ఇది అమలు చేయాలన్నారు. డైనింగ్ హాలులో వసతులు మెరుగుపర్చాలన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన కొందరు రైతులు ఛైర్మన్ అప్పారావును కలిసి మూడేళ్ల కిందట తాము ఒక శీతల గిడ్డంగిలో మిర్చి బస్తాలు నిల్వ చేసుకున్నామని, తమకు తెలియకుండా 1,148 మిర్చి బస్తాలను యాజమాన్యం మాయం చేసిందని, న్యాయం చేయాలని కోరారు. రైతుల మిర్చి బస్తాలను వారికి అప్పగించేలా యజమానులతో మాట్లాడాలని అప్పారావు అధికారులకు సూచించారు. పల్నాడు జిల్లా జలాలపురానికి చెందిన ఓరుగంటి సత్యనారాయణ కుమార్తె త్రివేణి... ఛైర్మన్‌ను కలిసి తన తండ్రి సత్యనారాయణ కమీషన్ ఏజెంట్‌కు 450 బస్తాలు విక్రయించారని, రూ.10 లక్షల ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆమె వాపోయారు.

6లో
ఇసుక నేల.. పుచ్చసాగు భళా
వేసవిలో గేదెల సంరక్షణ చర్యలు
రైతేరాజు

అప్పిచ్చి.. అవాక్కయ్యారు!

ఒకే మిర్చి నిల్వకు రూ.50 కోట్ల రుణాలిచ్చిన నాలుగు బ్యాంకులు

పరారీలో శీతల గోదాము యజమాని

ఈనాడు - అమరావతి

మిర్చి నిల్వ ఒక్కటే.. రుణాలు ఇచ్చిన బ్యాంకులు నాలుగు. ఒకటీ రెండూ కాదు.. ఏకంగా రూ.50 కోట్లు. రైతులకు తెలియకుండా వారి పేరుతో అప్పు తీసుకున్న సదరు శీతల గోదాము యజమాని కనిపించకుండా పోవడంతో బ్యాంకర్లు అవాక్కయ్యారు. ఇందులో రెండు ప్రభుత్వ రంగానివైతే.. మరో రెండు ప్రైవేటువి కావడం గమనార్హం.

పక్కా ప్రణాళిక ప్రకారమే...

రైతులు మిర్చి విక్రయించిన వెంటనే బ్యాంకుకు రుణం, వడ్డీ కలిపి మొత్తం చెల్లించాకే మిగిలిన సొమ్ము తీసుకెళ్లాలన్నది నిబంధన. రుణం తీసుకున్న తేదీ నుంచి ఏడాది గడువు ఉంటుంది. ఎంతకూ బకాయి వసూలు కాకపోవడంతో ఒక బ్యాంకు అధికారులు సంబంధిత రైతులకు నోటీసులిచ్చారు. తాజాగా షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మరో బ్యాంకు ఉన్నతాధికారులు శీతల గోదాములో తనిఖీ చేసి మిర్చి నిల్వల్లేవని గుర్తించారు. మిగిలిన రెండు బ్యాంకుల అధికారులు కూడా మిర్చి లేకపోవడం చూసి ఖంగుతిన్నారు. ఒకవైపు సరకు లేకపోవడం.. మరోవైపు గోదాము యజమాని కనిపించకపోవడంతో బ్యాంకు ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

స్థిరాస్తి వ్యాపారంలోకి మళ్లించి....

ఆ సొమ్మును శీతల గోదాము యజమాని స్థిరాస్తి వ్యాపారంలో పెట్టుబడి పెట్టినట్టు తెలిసింది. ఆ వ్యాపారం ఆశించిన స్థాయిలో లేకపోవడం, మరోవైపు రుణం తీసుకున్న గడువు ముగియడంతో సర్దుబాటు చేయలేక చేతులెత్తేశారని చెబుతున్నారు. ఎక్కువ రుణం ఇచ్చిన బ్యాంకు నుంచి తీవ్ర ఒత్తిడి రావడంతో కొంత చెల్లించారు. ప్రస్తుతం వడ్డీతో కలిపి రూ.50 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంది.

నలిగిపోతున్న రైతులు...

బ్యాంకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేస్తుండడంతో రైతులు నలిగిపోతున్నారు. పిల్లలను చదువుల కోసం విదేశాలకు పంపుతున్నవారికైతే ఇది ఇబ్బందికరంగా తయారైంది. ఒక రైతు రూ.20 లక్షలు చెల్లించి ఎన్‌వోసీ తీసుకోవడం గమనార్హం. గోదాము యజమాని చేసిన మోసానికి అటు రైతులతోపాటు ఇటు బ్యాంకు ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రుణం మంజూరు ఎలా?

శీతల గోదాములో నిల్వ చేసిన మిర్చికి ఒక బ్యాంకులో రైతులకు రుణం ఇవ్వడం సహజం. ఇక్కడ గోదాము యజమాని ఒకే మిర్చి నిల్వను చూపించి నాలుగు బ్యాంకుల్లో రుణాలు రుణాలివ్వడానికి కారణాలేమిటన్నది ప్రశ్న. ఇతర బ్యాంకుల్లో రుణాలు తీసుకోలేదని నిర్ధారించుకోకుండా మంజూరు చేశారా? ఒక బ్యాంకులో ఓడీ తీసుకున్నాక మిగిలినవి రుణాలిచ్చే సమయంలో నిబంధనలు ఎందుకు పాటించలేదన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కొందరు బ్యాంకు అధికారుల సహకారం ఉన్నట్టు ఆరోపణలొస్తున్నాయి. దీనిపై సమగ్ర దర్యాప్తు చేస్తే మరిన్ని విషయాలు వెలుగులోకొచ్చే అవకాశం ఉంది.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

పర్చూరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్స్ కోర్సు ఉచిత శిక్షణకు ఈ నెల 28లోపు దరఖాస్తు చేసుకోవాలని నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి ఎం.మాధవి సోమవారం తెలిపారు. స్థానిక బీఏఆర్అండ్‌టీఏ జూనియర్ కళాశాలలోని స్కిల్ హబ్ సెంటర్‌లో మూడు నెలలపాటు శిక్షణ ఇస్తారన్నారు. ఇంటర్, డిగ్రీ, బీటెక్ చదివి, 18 నుంచి 35 సంవత్సరాల్లోపు యువతీ, యువకులు అర్హులని కళాశాల ప్రిన్సిపల్ ఎస్.శేషుకుమారి, స్కిల్‌హబ్ కో-ఆర్డినేటర్ పి.వినోద్‌కుమార్ వివరించారు.

పెన్నా-గోదావరి అనుసంధానానికి అడుగులు

భూసేకరణకు యంత్రాంగం కసరత్తు ■ బడ్జెట్లో రూ.200 కోట్ల కేటాయింపుతో కదలిక

ఈనాడు - అమరావతి

పెన్నా-గోదావరి అనుసంధాన ప్రాజెక్టు భూసేకరణకు అడుగులు పడుతున్నాయి. ఇందుకోసమే ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.200 కోట్లు కేటాయించిందని జలవనరులశాఖ ఇంజినీర్లు చెబుతున్నారు. ఈ ప్రాజెక్టు తొలి దశకు 3,437.76 ఎకరాలు అవసరం. నిధుల లభ్యతను దృష్టిలో పెట్టుకుని వైకుంఠపురం నుంచి నకరికల్లు వరకు నీటిని ఎత్తిపోసేందుకు ఐదు పంపుహౌస్‌లు నిర్మించే ప్రాంతం వరకు భూసేకరణ చేయాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకు 466.35 ఎకరాలు అవసరమని తేల్చారు. రూ.124.69 కోట్లు వెచ్చించాల్సి ఉంటుంది. పంపుహౌస్‌ల నిర్మాణ సమయంలో కాలువలకు అవసరమైన భూసేకరణ చేయడం వల్ల ప్రాజెక్టు జాప్యం లేకుండా ముందుకు కదులుతుందని భావిస్తున్నారు. 8 గ్రామాల్లో భూమి సేకరించాల్సి ఉండగా.. గతంలో మూడు గ్రామాల్లో ప్రాథమిక ప్రకటన విడుదల చేశారు. కొన్నాళ్లుగా ఈ ప్రక్రియ ఆగిపోవడంతో తాజాగా బడ్జెట్‌లో నిధులు కేటాయించడంతో కదలిక రానుంది.

లింగాపురం వద్ద పంపుహౌస్ నిర్మాణం కోసం తవ్విన బావి

ప్రయోజనాలివే...

- తొలి దశ పూర్తయితే సాగర్ కాలువ కింద గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లోని 9.61 లక్షల ఆయకట్టు స్థిరీకరణ.
- 698 గ్రామాలకు తాగునీటి భరోసా.
- సముద్రంలోకి వృథాగా వెళ్లే గోదావరి నీటిలో 73 టీఎంసీలు ఉపయోగించుకునే వెసులుబాటు.
- పత్తి, మిర్చి, వరి వంటి పంటలకు సాగునీటి లభ్యత. భూగర్భ జలాల వృద్ధి.

ప్రస్తుతం ఉన్న ప్లాన్ ప్రకారం నీటిని ఎత్తిపోసే సామర్థ్యం: 7 వేల క్యూసెక్కులు

మొత్తం ప్రాజెక్టుకయ్యే వ్యయం: రూ.6020.15 కోట్లు

ఇప్పటివరకు గుత్తేదారులకు చెల్లించిన సొమ్ము: రూ.1030.65 కోట్లు

ఇంతవరకు జరిగిందిదీ...

తొలిదశలో వైకుంఠపురం వద్ద కృష్ణా నదిలో నీటిని నకరికల్లు వద్ద సాగర్ కుడి కాలువలోకి ఎత్తిపోసే ప్రాజెక్టును గత తెదేపా ప్రభుత్వం 2018లో ప్రారంభించింది. వైకాపా హయాంలో ఒక్కడుగూ ముందుకు పడలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక కొంతమేర పనులు జరిగినా.. ప్రాజెక్టులో కొన్ని మార్పులు చోటుచేసుకున్నాయి. ఫలితంగా పనులు కొన్నాళ్లుగా ఆగిపోయాయి. భూసేకరణకు గత బడ్జెట్లో రూ.200 కోట్లు కేటాయించినా.. ఖర్చు చేయలేదు. ఆయా పంపింగ్ కేంద్రాలకు అవసరమైన భూమిని సేకరిస్తే ప్రాజెక్టు సామర్థ్యం పెంచినా పెద్దగా ఇబ్బందులు ఉండవని గుర్తించిన యంత్రాంగం తొలుత ఆ ప్రక్రియపై దృష్టి పెట్టింది.

భూసేకరణ ఇలా.. అంకెలు ఎకరాల్లో	
విభాగం	సేకరించాల్సింది
ప్రైవేటు	2874.38
దేవాదాయశాఖ	233.88
ప్రభుత్వ	329.50
మొత్తం	3437.76

గనుల శాఖలో ఉద్యోగం పేరిట టోకరా

నకిలీ నియామక పత్రం ఇచ్చి రూ.15 లక్షలు కాజేత

బాపట్ల, న్యూస్‌టుడే: గనుల శాఖలో నెలకు రూ.40 వేల వేతనంతో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి రూ.15 లక్షలు వసూలు చేసి నకిలీ నియామక పత్రం, ఐడీ కార్డు అందజేసి తనను మోసం చేశారని కారంచేడు మండలం జరుబులవారిపాలేనికి చెందిన నల్లూరి మనోజ్‌కుమార్ ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో సీసీఎస్ డీఎస్పీ జగదీష్ నాయక్‌కు అర్జీ అందజేశారు. బాధితుడు మాట్లాడుతూ తెనాలి మండలం అంగలకుదురుకు చెందిన గిరి ఏపీఎండీసీలో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి గుంటూరుకు చెందిన పసల వీరవెంకటసూర్యకుమార్ వద్దకు తీసుకెళ్లాడన్నారు. విజయవాడకు చెందిన శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తిని పరిచయం చేసి తన నుంచి మూడు విడతల్లో రూ.15 లక్షల నగదు వసూలు చేశారన్నారు. బాపట్ల గనుల శాఖ కార్యాలయం వద్ద 2024 సెప్టెంబరు 9న నకిలీ నియామక పత్రం, ఐడీ కార్డు అందజేసి చీరాలలో ఉద్యోగం చేయాలని చెప్పారన్నారు. 15 రోజులకుపైగా ఓ క్వారీ వద్ద విధుల్లో ఉంచి మొదటి నెలలో రూ.18 వేల వేతనం చెల్లించారని తెలిపారు. తర్వాత నుంచి క్వారీ మూసి వేశారని చెప్పి విధుల్లో నుంచి తప్పించారన్నారు. అప్పటినుంచి ఎలాంటి వేతనం చెల్లించలేదన్నారు. తన పేరుతో దళారులు ఇచ్చిన నియామక పత్రం, ఐడీ కార్డు ఫేక్ అని తర్వాత తెలిసిందన్నారు. దీనిపై వారిని నిలదీస్తే శ్రీనివాసరెడ్డి పేరుతో రూ.పది లక్షల చెక్కు ఇచ్చినట్లు తెలిపారు. దానిని బ్యాంకులో వేస్తే బౌన్స్ అయిందన్నారు. తీసుకున్న రూ.15 లక్షలు తిరిగి ఇవ్వాలని కోరితే ఈ నెల, మరుసటి నెల అంటూ ఏడాదికి పైగా తిప్పించుకుని మోసం చేశారని వాపోయారు. దళారులపై కఠిన చర్యలు చేపట్టి, తన నగదు వెనక్కి ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. సీసీఎస్ డీఎస్పీ స్పందించి కారంచేడు పోలీసులకు ఫోన్ చేసి నిందితులపై వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాలని ఆదేశించారు.

సెలక్షన్ గ్రేడ్ పురపాలికగా చిలకలూరిపేట

జీవో విడుదల చేసిన ప్రభుత్వం

చిలకలూరిపేట పట్టణం, గ్రామీణ, న్యూస్‌టుడే: చిలకలూరిపేట మున్సిపాలిటీని సెలక్షన్ గ్రేడ్ పురపాలక సంఘంగా మారుస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. గత నెల 28న కౌన్సిల్ తీర్మానం చేసి గ్రేడ్-1 నుంచి సెలక్షన్ గ్రేడ్ పురపాలక సంఘంగా మార్చాలని ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపించారు. దాంతోపాటు 2022-23 నుంచి 2024 -25 వరకు ఆదాయ, వ్యయ వివరాలను సమర్పించారు.

ప్రయోజనాలు ఇలా.. చిలకలూరిపేట సెలక్షన్ గ్రేడ్‌గా అప్‌గ్రేడ్ కావడంతో ఉద్యోగుల సంఖ్య పెరగనుంది. ఇంజినీరింగ్ సెక్షన్‌లో ఈఈ స్థాయి అధికారి నియమితులవుతారు. ప్రభుత్వం మంజూరు చేసే నిధుల వాటా రెట్టింపవుతుంది. తాగునీటి సౌకర్యం, రహదారుల విస్తరణ, పారిశుద్ధ్యం మెరుగు, పట్టణాభివృద్ధికి అవకాశం ఉంటుంది. ప్రస్తుత వార్షికాదాయం రూ.22.10 కోట్లు. సెలక్షన్ గ్రేడ్‌తో మరింత పెరగనుంది. తద్వారా పుర ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవకాశం ఏర్పడుతుంది.

పెరగనున్న నిధుల వాటా.. పురపాలక సంఘం సెలక్షన్ గ్రేడ్‌గా మారేందుకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సహకారం అందించారని పురపాలక సంఘ కమిషనర్ శ్రీహరిబాబు తెలిపారు. ప్రభుత్వం నుంచి నిధుల వాటా పెరగనుందన్నారు. తద్వారా పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు పూర్తి స్థాయిలో అవకాశం ఏర్పడుతుందని, అభివృద్ధిలో మరింత పురోగతి సాధించవచ్చన్నారు.

కట్టలు కుంగి.. గోడలు పగిలి..

■ అధ్వానంగా సాగు, మురుగు కాలువలు ■ మరమ్మతులకు ముందుగా అనుమతులిస్తేనే మేలు


కోతకు గురై దెబ్బతిన్న పర్చూరు వాగు కట్ట

న్యూస్‌టుడే, బాపట్ల, పెదపులివర్రు (భట్టిప్రోలు)

అనుమతుల్లో జాప్యంతో ఏటా కాలువల మరమ్మతులు సక్రమంగా జరగక రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. వేసవిలో సాగు, మురుగునీటి కాలువల్లో అత్యవసర మరమ్మతులకు జలవనరుల శాఖ అధికారులు ప్రతిపాదనలు ఈఎన్‌సీకి పంపారు. నిరుడు అనుమతులివ్వడంలో జాప్యం జరిగింది. మే రెండో వారంలో అనుమతులు రాగా టెండర్లు పిలిచేసరికి వర్షాలు మొదలయ్యాయి. ఈసారైనా ముందుగా మేల్కొంటే కాలువలు త్వరగా బాగు చేయడానికి అవకాశం ఉంటుంది.

తాత్కాలిక పనులతో నష్టం.. గత అక్టోబర్లో వచ్చిన మొంథా తుపానుకు కొమ్మమూరు కాలువ, నల్లమడ వాగు, పర్చూరు వాగు, సాకి వాగు, ఆలేరు వాగు కట్టలకు గండ్లు పడ్డాయి. తాత్కాలికంగా ఇసుక బస్తాలు వేసి గండ్లు పూడ్చారు. జిల్లెళ్లమూడి వంతెన వద్ద నల్లమడ వాగు కట్ట గత జూన్‌లోనే కుంగింది. రూ.8 లక్షలు ఖర్చు చేసి ఆగస్టులో మరమ్మతులు పూర్తి చేశారు. అక్టోబరు 30న వచ్చిన వరదకు కట్ట మళ్లీ కుంగి వంతెన ప్రమాదకరంగా మారింది. కట్టను పటిష్ఠం చేసే పనులు అత్యవసరంగా చేయాల్సి ఉంది.

సాగునీటి కాలువలకు ప్రతిపాదిత మరమ్మతుల పనులు: 324
కావాల్సిన నిధులు: రూ.17.41 కోట్లు
మురుగుకాలువల్లో ప్రతిపాదిత పనులు: 318
మంజూరు చేయాల్సిన నిధులు: రూ.17.29 కోట్లు

కుంగిన నల్లమడ వాగు కట్ట

కొత్త షట్టర్లు అమర్చితేనే.. రేపల్లె బ్యాంకు కెనాల్, నిజాంపట్నం, ఆరమండ, పీటీ, తూర్పు కాలువ, స్టూవర్టుపురం, బాపట్ల, శ్రీరంగపురం ఛానల్స్‌లో దెబ్బతిన్న కట్టలకు మరమ్మతులు చేసి శిథిలావస్థలో ఉన్న లాకుల వంతెనలు, స్లూయిజ్‌ల స్థానంలో కొత్తగా నిర్మించాలి. తుప్పుపట్టిన, కూలిన షట్టర్లు తొలగించి కొత్తవి అమర్చాలి. కాలువల్లో పూడికలు తీయించి చివరి ఆయకట్టుకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలి. సమస్యపై జలవనరుల శాఖ ఎస్ఈ వెంకటరత్నం మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయగానే టెండర్లు పిలిచి ఏప్రిల్‌లో కాలువల్లో మరమ్మతులు ప్రారంభిస్తామన్నారు. ఖరీఫ్ సాగు ప్రారంభమయ్యేలోగా అన్ని పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

అనుసంధానం.. అధ్వానం

నగరం, న్యూస్‌టుడే: అనుసంధాన రహదారి అధ్వానంగా మారడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ధూళిపూడి ఆర్అండ్‌బీ రహదారి నుంచి కొలగానివారిపాలెం, పమిడిమర్రు గ్రామాలను కలిపే అనుసంధాన రహదారి ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోవడం లేదు. రాత్రివేళ ప్రయాణం ప్రాణ సంకటంగా మారిందని వాహనదారులు వాపోతున్నారు. అధికారులు స్పందించి రహదారిని అభివృద్ధి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

కొలగానివారిపాలెం రహదారి దుస్థితి

(c) eenadu

ప్రజలు సంతృప్తి చెందేలా అర్జీల పరిష్కారం

అర్జీదారుల సమస్య తెలుసుకుంటున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ భావన

బాపట్ల, న్యూస్‌టుడే: అధికారులు చిత్తశుద్ధితో పని చేసి ప్రజలు సంతృప్తి చెందేలా అర్జీలు పరిష్కరించాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ భావన అన్నారు. కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో 197 మంది అర్జీలు అందజేశారు. వారి సమస్యలు తెలుసుకున్న భావన తన పరిధిలోని వాటికి తక్షణమే పరిష్కారం చూపారు. ఆమె మాట్లాడుతూ పెద్ద సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. అర్జీలు పెండింగ్‌లో లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోరాదన్నారు. ఇన్‌ఛార్జి డీఆర్వో లవన్న, డీఎంహెచ్‌వో విజయమ్మ, గుంటూరు జడ్పీ డిప్యూటీ సీఈవో కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డీపీవోలో పీజీఆర్ఎస్‌కు 70 అర్జీలు

బాపట్ల, న్యూస్‌టుడే: సమస్యలపై అర్జీదారులు అందజేసిన ఫిర్యాదులను చట్టపరిధిలో విచారించి నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామని ఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో 70 అర్జీలు వచ్చాయి. వారి సమస్యలను ఎస్పీ ఉమామహేశ్వర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సంబంధిత పోలీసుస్టేషన్ల ఎస్సైలు, సీఐలకు ఫోన్ చేసి ఫిర్యాదులపై సత్వర విచారణ చేపట్టి న్యాయం చేయాలని ఆదేశించారు. అర్జీదారుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించినా, జాప్యం చేసినా ఉపేక్షించేది లేదని పోలీసు అధికారులను హెచ్చరించారు. వేధింపులు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీలు, మోసాలు, తదితర సమస్యలపై ఎక్కువ అర్జీలు వచ్చాయి. సీసీఎస్ డీఎస్పీ జగదీష్ నాయక్, పీజీఆర్ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాల మీదకు తెచ్చిన ఈత పోటీ

నల్లమడ వాగులో ఇద్దరు యువకులు గల్లంతు

బాపట్ల, న్యూస్‌టుడే: స్నేహితుల మధ్య ఈత పోటీ ప్రాణాల మీదకు తెచ్చింది. పట్టణ శివారున అప్పికట్ల పరిధిలోని నల్లమడ వాగులో ఇద్దరు యువకులు గల్లంతైన ఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు.. పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లికి చెందిన పీటా లీలావంశీకృష్ణ, బాపట్ల మండలం ముత్తాయపాలెం పంచాయతీ కనకద్రినగర్ నివాసి వేటగిరి చందు స్నేహితులు. వంశీకృష్ణ ఏసీ మెకానిక్, చందు భవన నిర్మాణ కార్మికుడిగా పని చేస్తున్నారు. పిట్టలవానిపాలెం మండలం పోతరకట్లవారిపాలెంలోని అమ్మమ్మ ఇంటికి వంశీకృష్ణ ఏసీ మరమ్మతుల నిమిత్తం వచ్చాడు. పని ముగించుకుని బాపట్లలో స్నేహితుడు చందును కలిశాడు. మద్యం కొని ఇద్దరూ కలిసి సోమవారం మధ్యాహ్నం అప్పికట్ల మార్గంలోని నల్లమడ వాగు రైల్వే వంతెన వద్దకు వెళ్లారు. మరో ఇద్దరు యువకులను అక్కడికి పిలిపించారు. వీరిలో ఒకరు వంశీకృష్ణ సోదరుడు కాగా మరో యువకుడు చందు స్నేహితుడు. మద్యం మత్తులో ఈత పందెం వేసుకున్నారు. వాగు అవతలి ఒడ్డుకు ఈదుకుంటూ వెళ్లి తిరిగి రెండో ఒడ్డుకు వస్తుండగా.. నీటి ప్రవాహ ఉద్ధృతికి అప్పటికే అలసిపోయిన చందు కొట్టుకుపోయాడు. అతడిని కాపాడేందుకు వాగులోకి దూకిన వంశీకృష్ణ నీటి ప్రవాహంలో గల్లంతయ్యాడు. ప్రమాద సమాచారం తెలుసుకుని తహసీల్దారు సలీమా, బాపట్ల గ్రామీణ సీఐ శ్రీనివాసరావు, ఎస్సై శ్రీనివాస్ పోలీసు, రెవెన్యూ సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో అక్కడే ఉన్న యువకుల స్నేహితులను వారు విచారించారు. నల్లమడ వాగులో పడవ ద్వారా గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం రాత్రి వరకు ఎలాంటి ఆచూకీ లభించలేదు. ఘటనపై బాపట్ల గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేశారు.

పీఆర్సీ సాధనకు చలో విజయవాడ 25న

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్టీయూ నేతలు

బాపట్ల, న్యూస్‌టుడే: నూతన పీఆర్సీ కమిషన్ నియామకం, మధ్యంతర భృతి సాధన కోసం ఈ నెల 25న విజయవాడలో ఉపాధ్యాయుల సమరశంఖం ధర్నా నిర్వహిస్తున్నట్లు ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు బడుగు శ్రీనివాస్ తెలిపారు. ఎస్టీయూ జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో చలో విజయవాడ సమరశంఖం ధర్నా కరపత్రాలను నేతలు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు, పింఛనుదారులకు ఆర్థిక బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు చేయాలన్నారు. ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులకు వెంటనే ప్రయోజనాలు కల్పించాలన్నారు. నేతలు అమరనాథ్, వెంకటేశ్వర్లు, నాగరాజు, సుభాని, జిలాని, నారాయణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఏజీ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న విశ్రాంత ఏడీఏఆర్ పాపిరెడ్డి, ఏడీ ప్రసూనరాణి

బాపట్ల, న్యూస్‌టుడే: దక్షిణభారత దేశంలో రెండో ఏజీ కళాశాలగా 1945లో స్థాపించిన బాపట్ల వ్యవసాయ కళాశాలలో చదివినందుకు పూర్వ విద్యార్థులుగా గర్వపడుతున్నామని వ్యవసాయ పరిశోధన విభాగం సహాయ సంచాలకుడు పాపిరెడ్డి అన్నారు. కళాశాలలో 1965-69 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కళాశాలలో ఏజీ బీఎస్సీ చదివి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థులంతా డైమండ్ జూబ్లీ సమావేశంలో కలుసుకున్నామన్నారు. ప్రత్యేకంగా బాపట్ల ఏజీ కళాశాలకు తొలి మహిళా ఏడీగా ప్రసూనరాణి పని చేస్తుండటం ఆనందంగా ఉందన్నారు. ఏడీ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల పాత్ర కీలకమన్నారు. దేశ, విదేశాల్లో ఉన్నత స్థానాలకు ఎదిగి కళాశాల ప్రతిష్ఠ పెంచారన్నారు. కెనరా బ్యాంకు ఎండీ, ఛైర్మన్ నాగేశ్వరరావు, యూకో బ్యాంకు ఛైర్మన్ వేణుగోపాలరావు మాట్లాడుతూ కళాశాల తమకు కన్నతల్లి లాంటిదన్నారు. గురువులు నేర్పిన క్రమశిక్షణ, ఉన్నత విలువలు, విద్యా జీవితంలో ఎదగటానికి దోహదపడ్డాయన్నారు. కళాశాలలో అడుగుపెట్టగానే విద్యార్థి జీవితంలో మధుర జ్ఞాపకాలు గుర్తుకుతెచ్చుకునట్లు పేర్కొన్నారు. పూర్వ విద్యార్థుల సంఘం నేతలు కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, మస్తాన్‌రెడ్డి , వెంకయ్య, పట్టాభిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ విద్యార్థులు అటవీ రాయబారులు కావాలి

బాపట్ల: ఏజీ బీఎస్సీ విద్యార్థులు స్థిరమైన లక్ష్యాన్ని ఏర్పరుచుకుని నిబద్ధతతో సాగితే వ్యవసాయ అటవీ రాయబారులుగా వెలుగొందుతారని ఐసీఏఆర్ సీఏఎఫ్ఆర్ఐ సంచాలకుడు అరుణాచలం అన్నారు. ఏజీ కళాశాలలో సోమవారం నిర్వహించిన స్థిరత్వం కోసం అడవుల పెంపకం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక వనాలు పెంచటం ద్వారా అటవీ భూమి విస్తీర్ణాన్ని 33.33 శాతానికి పెంచి పర్యావరణ సమతుల్యతకు కృషి చేయాలన్నారు. కళాశాల ఏడీ ప్రసూనరాణి, వృక్షశాస్త్ర నిపుణులు కేవీఎస్‌రావు, పీజీ డీన్ రమణ, సేద్య విభాగ ఆచార్యులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 122, రిటైల్ ధర - 149, చికెన్ విత్‌స్కిన్ - 216, చికెన్ స్కిన్‌లెస్ - 246.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213 చికెన్ స్కిన్‌లెస్ - 243.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ట్టింగ్ ధర - 135, 144, 155 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

మూడు విభాగాలకు ఒకటే కార్యాలయం

సిబ్బంది పనిచేసే కార్యాలయం

పనులు నిలిచిన భవన నిర్మాణం

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మూలపాలెంలో స్వర్ణ గ్రామ, వైద్యం, రైతు సేవలు ఇలా మూడు విభాగాల సిబ్బంది ఒకే కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం విధులు నిర్వహించే భవనం రెండు గదులతో శిథిలావస్థలో ఉంది. మూడు విభాగాల సిబ్బంది 10 మందికి పైగా ఇరుకుగదుల్లో విధులు నిర్వహిస్తున్నారు. స్వర్ణ గ్రామ కార్యాలయం నిర్మాణానికి 2023లో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.40 లక్షలు మంజూరయ్యాయి. దాదాపు రూ.10 లక్షల వరకు భవన నిర్మాణానికి నిధులు ఖర్చు చేసి బేస్‌మట్టం వరకు నిర్మించారు. పనులు ఆగిపోవటంతో నిధులు వెనక్కి వెళ్లాయి. ప్రభుత్వ నిధులతో భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈవిషయమై ఎంపీడీవో బాబురావు మాట్లాడుతూ భవన నిర్మాణానికి నిధులు లేవు. ఉన్నతాధికారుల దృష్టికి సమస్య తీసుకెళ్లి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానన్నారు.

పీఎం విశ్వకర్మతో చేతి వృత్తులకు సాయం

చేనేత ఉత్పత్తుల స్టాల్ ప్రారంభిస్తున్న ఎంపీ కృష్ణప్రసాద్

బాపట్ల, న్యూస్‌టుడే: పీఎం విశ్వకర్మ ద్వారా చేతి వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి కేంద్రం ఇతోధిక సాయం చేస్తూ వారి జీవన ప్రమాణాల మెరుగుకు కృషి చేస్తోందని ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో బాపట్లలో ఏర్పాటు చేసిన పీఎం విశ్వకర్మ ప్రదర్శన, వాణిజ్య ఉత్సవాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కేంద్రం అందిస్తున్న రుణ సాయాన్ని సద్వినియోగం చేసుకుని జీవనోపాధిని మెరుగుపరుచుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు మార్కెటింగ్ అవకాశాలు విస్తృత పరుస్తున్నట్లు తెలిపారు. విశ్వకర్మ కళాకారుల సంక్షేమానికి కేంద్రం చేయూత అందిస్తోందన్నారు. కేంద్రం అనుమతి తీసుకుని కళాకారుల్లో నైపుణ్యాలు పెంపొందించటానికి ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో పురపాలక సంఘాల్లో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

‘ఉపాధి’ హామీ చట్టాన్ని కొనసాగించాలి

ప్రదర్శనలో నాయకులు

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: గ్రామీణ పేదల పొట్టకొట్టే వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్ చట్టాన్ని రద్దు చేసి మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని కొనసాగించాలని అఖిల భారత రైతు కూలీ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు.గనిరాజు అన్నారు. సోమవారం సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ప్రదర్శన నిర్వహించి పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి పని దినాలు 200కు పెంచి రోజువారీ కూలీ రూ.700 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధిహామీ పనుల్లో జరుగుతున్న అవినీతిని అరికట్టాలన్నారు. ఉపాధి పని చేస్తూ మృతిచెందితే కుటుంబ సభ్యులకు రూ.20లక్షల పరిహారం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు పోతురాజు, ఎస్.ఏసమ్మ, ఆర్.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

మా క్లయింటు రాయపాటి ఆదిలక్ష్మి, ప్రస్తుత నివాసం America, WA 99350, Prosser, 1313 Quarterhorse Trl గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా.. ఈ దిగువ షెడ్యూలు దాఖలా 1 టు 5 ఐటమ్‌లుగా గల స్థిరాస్తులు బాపట్ల జిల్లా, గూడవల్లి గ్రామములో చెరుకుపల్లి సబ్ రిజిస్ట్రారు వారి యిలాకాలో చేరి మా క్లయింటు యొక్క సర్వ సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములతో ఉండి అనుభవించుచున్నారు. మా క్లయింటు విదేశాలలో ఉండుటవలన సదరు విషయము ఆసరాగా తీసుకుని కొంతమంది వ్యక్తులు అమ్ముటకు మరియు అన్యాక్రాంతము చేయుటకు ప్రయత్నించుచూ వారి పేర పవరాఫ్ అటార్నీ ఉన్నట్లుగా సృష్టించి ప్రయత్నం చేయుచున్నారు. కావున దిగువ షెడ్యూలు స్థిరాస్తులపై ఎటువంటి లావాదేవీలు చేసిననూ చెల్లనేరవు. వారిపై సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకొనబడును.

షెడ్యూలు

(1) బాపట్ల జిల్లా, గూడవల్లి గ్రామము, చెరుకుపల్లి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో చేరిన ఆర్.యస్.నెం. 538/2, 538/7లో య. 1.26 శెంట్లు.
(2) బాపట్ల జిల్లా, గూడవల్లి గ్రామము, చెరుకుపల్లి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో చేరిన ఆర్.యస్.నెం. 539/3లో య. 0.50 శెంట్లు
(3) బాపట్ల జిల్లా, గూడవల్లి గ్రామము, చెరుకుపల్లి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో చేరిన ఆర్.యస్.నెం. 433/1లో య. 0.50 శెంట్లు
(4) బాపట్ల జిల్లా, గూడవల్లి గ్రామము, చెరుకుపల్లి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో చేరిన ఆర్.యస్.నెం.539/1లో య. 0.78 1/2 శెంట్లు.
(5) బాపట్ల జిల్లా, గూడవల్లి గ్రామము, చెరుకుపల్లి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో చేరిన ఆర్.యస్.నెం. 402/6లో డోర్ నెం. 5-53 చ.గ. 601 ట్ల మరియు 415.05 చ.గ.లు వెరశి 1016.5 చ.గ.లు నివేశన స్థలము.

ఇట్లు: **యం.డి. హయత్, వి.వి.ఆదినారాయణ**
అడ్వకేట్స్, డోరు నెం.41-9-18, రామాలయం వీధి, యల్.ఆర్.కె. టవర్స్, 2వ ఫ్లోరు, నాయుడుపేట, కృష్ణలంక, విజయవాడ-13. సెల్ నెం. 94401 74135, 98663 11245

మత్స్యశాఖ - బాపట్ల జిల్లా

ఆన్‌లైన్ షార్ట్ టెండరు కొటేషన్ల కొరకు ఆహ్వానము

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మత్స్యశాఖవారు, భారత ప్రభుత్వం, మెరైన్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్స్ డెవలప్‌మెంట్ అథారిటీ వారి ఆర్థిక సహాయంతో రేపల్లె మండలం నిర్మలానగర్ (H/O పోటుమెరక) గ్రామములోని దత్తత తీసుకున్న ST మత్స్యకారుల ఆక్వా చెరువులకు మౌళిక సదుపాయాల కల్పనలో భాగంగా ఇంటర్నల్ వైరింగ్ (ఎలక్ట్రికల్) చేయుట కొరకు అర్హులైనవారు **షార్ట్ టెండర్ కొరకు కొటేషన్లు తేది: 25.02.2026 నుండి తేది: 04.03.2026 మధ్యాహ్నం 3.00 గం॥ల లోపు** దాఖలు చేయవలెను. ఏదైనా వివరములు తెలుసుకోదలచిన యెడల జిల్లా మత్స్యశాఖ అధికారి, బాపట్ల వారిని వారి కార్యాలయంలో ఆఫీసు పనివేళలో సంప్రదించగలరు.

సం.॥ **కె.శ్రీనివాసనాయక్,** జిల్లా మత్స్యశాఖ అధికారి, బాపట్ల జిల్లా. సెల్: 9440814735, 9182916117

91.9 FM Vijayawada ఈ FM 91.9 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఇసుక నేల.. పుచ్చసాగు భళా

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం ఇసుక నేలల్లో మామిడి తోటలో అంతర పంటగా పుచ్చకాయల సాగు చేస్తున్నారు. చినగంజాం, పూలవారిపాలెం, పెదగంజాం, మోటుపల్లి తదితర ప్రాంతాల్లో రైతులు పుచ్చకాయల సాగుపై దృష్టి పెట్టారు. మామిడి తోటలో రెండుసార్లు రోటావేటర్‌తో దుక్కి దున్ని, ఎకరం విస్తీర్ణంలో కిలో విత్తనాలు నాటారు. వారం రోజులకు మొక్క మొలిచి, 20 రోజులకు తీగలు అల్లుకున్నాయి. 45 రోజులకు దిగుబడి ప్రారంభమైంది. 90 రోజులకు మూడు నుంచి 10 కిలోల బరువు వరకు కాయలు పెరిగాయి. ఎకరాకు పంట కాలంలో రెండు సార్లు దుక్కికి రూ.3 వేలు, విత్తనాలు రూ.3 వేలు, ఇతర ఖర్చులు రూ.30 వేలు వ్యయం చేశారు. టన్ను రూ.13 వేల వరకు పలుకుతోంది. ఎకరానికి సుమారు ఆరు టన్నుల దిగుబడి వస్తుంది. ఆరు టన్నులకు రూ. 78 వేలు వస్తుంది.

ఆదాయం బాగుంది

ఎకరం మామిడి తోటలో అంతర్ పంటగా పుచ్చకాయల సాగు చేపట్టా. విత్తనం వేసినప్పట్నుంచి 90 రోజులు పంట కాలం. ఇసుక నేలల్లో బాగా కాయలు ఊరతాయి. ఎకరానికి ఆరు నుంచి ఎనిమిది టన్నుల వరకు దిగుబడి వస్తుంది. ప్రస్తుతం టన్ను ధర రూ.13 వేలు పలుకుతోంది. అన్ని ఖర్చులు పోను రూ.40 వేల వరకు ఆదాయం వస్తుంది. **- పోలయ్య, రైతు, చినగంజాం**

రైతేరాజు

వేసవిలో గేదెల సంరక్షణ చర్యలు

దాచేపల్లి, న్యూస్‌టుడే: వేసవిలో గేదెలకు చూలు కట్టించడం, అధిక వేడి బారిన పడకుండా పాటించాల్సిన మెలకువలు, లాభదాయక పాడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను దాచేపల్లి పశు సంవర్ధకశాఖ అధికారి చెన్నయ్య వివరించారు. వేసవి ఎండలతో గేదెల్లో ఎద ఆగిపోతుంటుంది. ఈ లక్షణాలు ప్రస్ఫుటంగా కనిపించవు. ఎద కొచ్చినవి మాత్రం తెల్లవారుజాము రెండున్నర నుంచి నాలుగు గంటల మధ్య మడి నుంచి తీగలు వేస్తాయి. ఇవి గేదెలు దైనందిన కార్యక్రమాల్లోకి వెళ్లాక కనిపించవు. వీటిని గుర్తించిన కొందరు అభ్యుదయ రైతులు చూలు కట్టిస్తారు. ఇలా చేసి పాల కొరత ఉన్న వేసవిలో పాడితో ఎక్కువ ఆదాయం పొందుతారు. వేడి తట్టుకోలేనివి అజీర్తితో బాధపడుతుంటాయి. వీటికి ప్రథమ చికిత్స కింద అల్లం, సొంటి, వామును ముద్ద చేసి పెట్టాలి. ఈ మోతాదు పశువు ఆకృతి మేరకు అందించాలి. ఎండాకాలంలో శరీర నిర్మాణ ప్రకారం పచ్చిమేత 25 నుంచి 40 కిలోలు, రెండుసార్లు ఎండుగడ్డి ఇచ్చి అధిక పాలదిగుబడి పొందొచ్చు. వీటిని కొట్టాల్లో ఉంచడం సురక్షితం. ఎండల్లో విప్పడం వల్ల వాతావరణంలోని వేడికి డీహైడ్రేషన్, వడదెబ్బ వంటి అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. గేదెలను ఉదయం ఏడు నుంచి పది, సాయంత్రం 4 నుంచి ఆరు గంటల సమయంలో విప్పడం మంచిది.

పెసర సాగుకు అనుకూలం

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: పెసర సాగుకు ఇదే సరైన సమయమని పిడుగురాళ్ల ఏడీఏ శ్రీకృష్ణదేవరాయలు సూచించారు. పత్తి, వేరుసెనగ, కంది, మిరప పంటల అనంతరం బోర్లు, బావులు ఉన్న రైతులు పెసర, మినుము సాగు చేయవచ్చు. సకాలంలో విత్తితే పూత, పిందె దశలో అధిక ఉష్ణోగ్రతల వల్ల దెబ్బతినకుండా దిగుబడులు పొందవచ్చు. తటస్థ నేలలు, తేలికపాటి నుంచి మధ్యస్థ నేలలు పెసర పంటకు, బరువైన నేలలు మినుము సాగుకు అనుకూలం. పల్లాకు తెగులును తట్టుకునే డబ్ల్యూజీజీ-37, డబ్ల్యూజీజీ-42, ఎల్‌బీజీ-787, టీబీజీ-104 మినుము రకాలు అనుకూలమైనవి. ఎకరానికి 6-8 కిలోలు అవసరం. తొలిదశలో తెగుళ్లను అరికట్టడానికి కిలో విత్తనానికి 5 గ్రాములు ఇమిడోక్లోప్రిడ్ లేదా థయోమిథాక్సామ్ 5 గ్రాములతో మాంకోజెబ్ 2.5 గ్రాములు కలిపి విత్తనశుద్ధి చేయాలి.

సంప్రదించొచ్చు.. సలహా పొందొచ్చు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: రైతులకు డిజిటల్ సేవలు అందించేందుకు వీలుగా ‘ఫార్మర్ చాట్’ పేరుతో ప్రభుత్వం ప్రత్యేక యాప్ అందుబాటులోకి తీసుకువచ్చింది. డిజిటల్ గ్రీన్ ట్రస్టు సహకారంతో రూపొందించిన ఈ యాప్ ద్వారా వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి, కోళ్లు, మేకల పెంపకం, మత్స్య సాగుకు సంబంధించిన మెలకువలు, తెగుళ్ల నివారణ తదితర వివరాలు తెలుసుకోవచ్చు. స్థానిక భాషలో సమాచారం అందించడం దీని ప్రత్యేకం. గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్లి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ❖ మొబైల్ ఫోన్‌లో లొకేషన్ ఆధారంగా అదే రోజు, వచ్చే నాలుగైదు రోజుల్లో వాతావరణ పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియజేస్తుంది. ❖ సాగు చేసే పంటలకు సంబంధించి ఎలాంటి సలహాలు కావాలన్నా వాయిస్ రూపంలో సంక్షిప్త సందేశం పంపడం ద్వారా పొందవచ్చు. ❖ పంటలకు సోకే చీడపీడల గుర్తింపు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏ పంటకు ఏ ఎరువు వేయాలి. నీరు ఎప్పుడు పెట్టాలి వంటి సలహాలు ఇస్తుంది.

గుంటూరు, న్యూస్‌టుడే

రైతు ప్రశ్న? శాస్త్రవేత్త సలహా

ప్రశ్న: పండు మిర్చి కోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి?: **- మోహన్‌రావు, బడేపురం, తాడికొండ మండలం**

సమాధానం: మిరప కాయలు రంగు, ఘాటు నాణ్యతను నిర్దేశిస్తాయి. మిరప నాణ్యతాప్రమాణాల్లో తేమ ప్రముఖ పాత్ర వహిస్తుంది. కాయలు కోసినప్పుడు 75-80 శాతం తేమ ఉంటుంది. దీనిని 10 నుంచి 11 శాతం వచ్చే వరకు ఆరబెట్టుకోవాలి. మిరపకాయలు పొడవుగా ఉండి గింజలు బరువు, కాయ మంచి రంగు ఘాటు ఉంటే అవి నాణ్యమైనవి. నాణ్యమైన ఎండు మిర్చిని పొందడానికి కోతకు ముందు, కోత సమయంలో, కోత అనంతరం తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

కల్లంలోని ఎండు మిర్చిని పరిశీలిస్తున్న శాస్త్రవేత్త

కోతకు ముందు జాగ్రత్తలు.. కోతకు ముందే పంటకు నీటి తడులు ఇవ్వాలి. కోతకు 15 రోజుల ముందు నుంచి ఎటువంటి సస్య రక్షణ మందులు పిచికారీ చేయకూడదు. దీనివలన పురుగు మందుల అవశేషాలు లేకుండా మిర్చి ఎగుమతులకు అనుకూలంగా ఉంటాయి.

కోత సమయంలో.. మొక్కల మీద పూర్తి పక్వానికి వచ్చి రంగు తిరిగిన వెంటనే కాయలను పొడి వాతావరణంలో కోయాలి. ఇందువల్ల కాయలు ఎండినప్పుడు ముడతలు పడక మంచి నిగారింపు వస్తుంది. మొక్కల మీద ఎక్కువగా లేక ఆర పండనిస్తే కాయలు ముడత పడి ఎండకు రంగు తగ్గి నాణ్యత పోతుంది. కాయ నాణ్యత, దిగుబడులు పెరగాలంటే సరైన సమయంలో కోయాలి. కాయలను 7-8 సార్లు కోస్తే మంచి నాణ్యత వస్తుంది. కాయలు కోసిన తరువాత జాగ్రత్తగా ఒక రోజు రాశిగా పోసి పట్టాలు కప్పి సరి సమానంగా పండేలా చూడాలి. కాయలను పట్టాలపై లేదా కాంక్రీటు కల్లాలపై ఆర బెట్టుకోవాలి. 10 శాతం తేమ వచ్చే వరకు 15-20 రోజుల వరకు కాయలను తిరగేస్తూ ఎండ బెట్టుకోవాలి.

- డాక్టర్ ఎం.నగేష్, ఆంగ్రూ ఏరువాక కేంద్రం సమన్వయకర్త

ఆధునిక చికిత్సతో క్షయ వ్యాధి దూరం

ప్రదర్శన నిర్వహిస్తున్న అదనపు డీఎంహెచ్‌వో సోమ్లానాయక్, కళాశాల ప్రిన్సిపల్ వీరరాఘవయ్య, వైద్య, ఆరోగ్య సిబ్బంది

బాపట్ల, న్యూస్‌టుడే: ఆధునిక చికిత్స విధానాలతో క్షయ వ్యాధి తగ్గించవచ్చని అదనపు డీఎంహెచ్‌వో సోమ్లానాయక్ అన్నారు. టీబీ వారోత్సవాల సందర్భంగా ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో అవగాహన ప్రదర్శన సోమవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ వీరరాఘవయ్య మాట్లాడుతూ క్షయ వ్యాధి బాధితులకు నెలకు రూ.6 వేలు చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తుందన్నారు. విద్యార్థులు మై భారత్ పోర్టల్‌లో నమోదై టీబీ రోగులకు స్వచ్ఛందంగా సేవ చేయాలన్నారు. దాతల ద్వారా పౌష్టికాహారం అందించాలన్నారు. అధ్యాపకులు, వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

‘రక్షణ సైన్యం’ సమాధుల తోట కాపాడాలని వినతి

బాపట్ల, న్యూస్‌టుడే: రక్షణ సైన్యం సంస్థకు చెందిన పట్టణంలోని సమాధుల తోట భూమిని రైల్వేశాఖ విద్యుత్తు ఉపకేంద్రానికి ఇవ్వాలని కోరుతూ అధికారులు నోటీసు ఇచ్చారని సంస్థ ప్రతినిధులు బెనర్జీ మీనన్, వరప్రసాదరావు అన్నారు. కలెక్టరేట్లో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో ఇన్‌ఛార్జి డీఆర్వో లవన్నను రక్షణసైన్యం సంస్థ ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల నేతలు కలిసి రైల్వే అధికారులకు సమాధుల తోట భూమి ఇచ్చేది లేదని తెలిపారు. భూసేకరణ ప్రతిపాదనను రైల్వే అధికారులు విరమించుకునేలా చూడాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. రక్షణ సైన్యం సంఘాలకు చెందిన వ్యక్తులు మరణించిన సమయంలో భౌతికకాయాలను తోటలో సమాధి చేస్తున్నట్లు తెలిపారు. నేతలు జీవన్, రత్నప్రసాద్, సుధీర్, శ్యామ్ లివింగ్‌స్టన్, సుందరదాస్, మణి భూషణ్, రాము, చార్వాక, శరత్ తదితరులు పాల్గొన్నారు.

వెబ్‌ల్యాండ్ నుంచి భూమి తొలగించారని ఫిర్యాదు

బాపట్ల, న్యూస్‌టుడే: కారంచేడు మండలం కుంకులమర్రులో సర్వే నంబరు 574/1లో తన తల్లి కొల్లా నారాయణమ్మ పేరు మీద ఉన్న 48 సెంట్ల భూమిని తహసీల్దారు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా వెబ్‌ల్యాండ్ నుంచి ఏకపక్షంగా తొలగించారని కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో కుమారుడు కొల్లా సుబ్బారాయుడు ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ తాము గతంలో 20 సెంట్ల భూమిని విక్రయించామని, అది పోగా ఇంకా 28 సెంట్ల భూమి తల్లి పేరు మీద ఉండాలన్నారు. కాని వెబ్‌ల్యాండ్‌లో భూమి ఏమీ లేనట్లుగా చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ నిబంధనల ప్రకారం వెబ్‌ల్యాండ్‌లో నుంచి భూమి వివరాలు తొలగించాలంటే తొలుత యజమానికి నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాలన్నారు. కారంచేడు తహసీల్దారు ఏకపక్షంగా వ్యవహరించి అన్యాయం చేశారని ఫిర్యాదు చేశారు. జేసీ విచారణ చేసి తహసీల్దారుపై చర్యలు తీసుకోవాలని కోరారు.

భర్త వేధింపులతో భార్య ఆత్మహత్య

వైష్ణవి (పాత చిత్రం)

గురజాల, న్యూస్‌టుడే: భర్త వేధింపులు తట్టుకోలేక భార్య రైలు కిందపడి బలవన్మరణం చెందింది. గురజాల రైల్వే హాల్ట్ సమీపంలో ఈ ఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు, బంధువుల వివరాల మేరకు.. బాపట్ల జిల్లా ఇంకొల్లుకు చెందిన అంచె కిషోర్‌బాబుతో గుంటూరు జిల్లా పొన్నూరు మండలం మామిళ్లపల్లికి చెందిన వీరిశెట్టి వైష్ణవి (35)కి తొమ్మిదేళ్ల కిందట వివాహం జరిగింది. అతడికి గతంలో వివాహం కాగా భార్యకు విడాకులు ఇచ్చారు. అలాగే ఆమెకు వివాహమై భర్తకు దూరమైంది. కాగా ఇద్దరికీ ఇది రెండో వివాహం.

కిషోర్‌బాబు గురజాల వాగ్దేవి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్నారు. వైష్ణవి రెంటచింతలలోని బాల వికాస్ స్కూల్‌లో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్నారు. వీరికి ఆరేళ్ల కుమారుడు రోషన్ ఉన్నాడు. ప్రస్తుతం స్థానిక సాయి బృందావన్ కాలనీలో నివాసం ఉంటున్నారు. గతంలో ఇద్దరూ మలేసియాలో కొంతకాలం పని చేసి వచ్చారు. కుమారుడు పుట్టిన రెండేళ్ల తర్వాత నుంచి భర్త వేధింపులకు గురి చేస్తున్నాడని బంధువులు తెలిపారు. అతడి ప్రవర్తన సరిగా లేకపోవడం, అనుమానంతో ప్రవర్తించడం, చిన్న విషయానికి గొడవ పడి, వేధింపులకు గురిచేసేవాడని పేర్కొన్నారు. ఇదే విషయంపై పలుమార్లు పెద్దమనుషులు పంచాయితీలు చేసినా మార్పు రాలేదన్నారు. కుమారుడిని తల్లికి దూరంగా పెట్టాలని చూసేవాడన్నారు. దీంతో గతంలో ఆమె థైరాయిడ్ టాబ్లెట్‌లో ఎక్కువగా మింగి ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు చెప్పారు. భర్త వేధింపులతో విసిగిపోయిన ఆమె సోమవారం రైలు కిందపడింది. గుర్తించిన స్థానికులు వెంటనే 108కు సమాచారం ఇవ్వగా.. సిబ్బంది అక్కడికి చేరుకుని గురజాల ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి తల్లిదండ్రులు చంద్రశేఖరరావు, పద్మజ మాట్లాడుతూ అల్లుడు కిషోర్‌బాబు, అత్త, మామలు అంజమ్మ, సాంబయ్య వేధింపులు ఎక్కువయ్యాయని, వారే చంపేసి పట్టాలపై పడవేసి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఈమేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. ఘటనపై రైల్వే పోలీసులు విచారణ చేపట్టారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

గుంటూరు 16వ డివిజన్లో వెంచర్. నారాకోడూరు వెళ్ళే రోడ్డుకి దగ్గర్లో 30॥అ. రోడ్లు ఫెన్సింగ్ ఎంట్రన్స్ గేట్లు చ॥గ॥ రూ.13,500/- మాత్రమే. స్పాట్ రి. ✆ 83175 28192

JOBS

Wanted B or D Pharmacy candidates to work in a pharmacy, n Guntur city, pci registration mandatory. Call: 6300975241.

Wanted b.com or M.B.A candidates to work as an accountant in medical distribution firm in guntur city. ✆ : 63009 75241.

ప్రముఖ విద్యా సంస్థకు 1 నుండి 10 తరగతులకు బోధించుటకు టీచర్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆: 96038 65657/ 658, తెనాలి.

తాడికొండ, అడ్డరోడ్ హోటల్ KK గ్రాండ్ రూమ్స్ & కన్వెన్షన్. కంప్యూటర్ నాలెడ్జి కలిగి హోటల్ నిర్వహణ చేయుటకు సూపర్‌వైజర్ కావలెను. 98492 14413.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భో.జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

గుంటూరు - నారాకోడూరు ప్రముఖ కంపెనీ SO, సెక్యూరిటీ గార్డ్స్ 8H 14 వేలు - 10 వేలు 4 సెలవులు. ✆ 85209 77729, 85209 77759.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజీ నందు Senior Civil Engineersగా పని చేయుటకు పురుషులు కావలెను. జీతము 50,000/- నుండి 60,000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: Civil Engineering. వయస్సు: 30 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 8978480429.

కొటక్ బ్యాంక్ అనుబంధ సంస్థకు రిటైర్డ్, VRS, స్టేట్ మరియు సెంట్రల్ ఎంప్లాయీస్, టీచర్స్, రియల్ ఎస్టేట్ వారు కావలెను. వ: 35-70, Q:10th, జీ: 12-15 వేలు ✆ 63041 81391

SECURITY GUARDS

గుంటూరు జిల్లా దాచేపల్లి నందు సిమెంట్ ఫ్యాక్టరీకి సెక్యూరిటీ గార్డ్స్‌, సూ" వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ కా.జీ: 19-30K. ఉచిత రూం, క్యాంటీన్. 95738 84686, 98492 07174.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

(c) eenadu

బాపట్ల
•బాపట్ల •రేపల్లె •వేమూరు

26న మెగా ఉద్యోగ మేళా

నగరం: రేపల్లె నియోజకవర్గం పరిధిలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ కృషి చేస్తున్నారని శ్రీ వెలగపూడి రామకృష్ణ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి, ప్రిన్సిపల్ అనగాని హరికృష్ణ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, శ్రీవెలగపూడి రామకృష్ణ డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 26న స్థానిక కళాశాల ప్రాంగణంలో మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబ్‌మేళాలో 22 బహుళ కంపెనీలకు చెందిన నిర్వాహకులు టెక్నికల్ నాన్‌టెక్నికల్ విభాగాల్లో సుమారు 1450 మందికి ఉద్యోగ అవకాశాలు నేరుగా కల్పిస్తారన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఉదయం 9 గంటలకు అర్హత పత్రాలతో హాజరు కావాలన్నారు. వివరాలకు 99892 87425, 94946 09151.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి

కొల్లూరు, న్యూస్‌టుడే : మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో వినతిపత్రాన్ని అందించారు. రైతు సంఘ జిల్లా అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య మాట్లాడుతూ మెట్ట, మాగాణి పరిధిలో ఎక్కువగా జొన్న, మొక్కజొన్న పంటలు సాగు చేశారన్నారు. రైతులకు గిట్టుబాటు ధర ఉండేలా చూడాలని కోరారు. ఇప్పటికే వరదలు, తుపాన్ల ప్రభావంతో రైతుల నష్టపోయారని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. వరద నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయక కార్యదర్శి బొలగాని సుబ్బారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే: ? మండలంలోని కోమలి చెరువు కట్టపై ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు విషపురుగులకు నిలయంగా మారాయి. **- రఘు, కోమలి**

✔ పరిశీలించి వెంటనే కలుపు మందు పిచికారీ చేసి సమస్య పరిష్కరిస్తాం. **-శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి, కోమలి**

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: ? చెరుకుపల్లి సంతబజారులో మురుగు కాలువ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ప్రతి శనివారం జరిగే సంతలో దుకాణాలు పెట్టుకునేందుకు ఇబ్బందులు పడుతున్నాం. **-చిరువ్యాపారులు**

✔ పనులు వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం. **-కేజేప శ్రీనివాసన్, డిప్యూటీ ఎంపీడీవో, చెరుకుపల్లి**

బీచ్ రోడ్డు అభివృద్ధి పనుల పరిశీలన

నిజాంపట్నం, న్యూస్‌టుడే: తీరప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెదేపా నేత అనగాని శివప్రసాద్ అన్నారు. సోమవారం ఆయన దిండి పరిశావారిపాలెం బీచ్ రోడ్డు అభివృద్ధి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటక ప్రాంతంగా తీరాన్ని తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బి. రామకృష్ణ తదితరులున్నారు.

ఇల్లు కూల్చిన వారిపై చర్యలకు వినతి

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికకు ఒక అర్జీ మాత్రమే వచ్చినట్లు తహసీల్దార్ పద్మావతి తెలిపారు. గూడవల్లికి చెందిన ఘంటా అంకినీడు వరప్రసాద్ తన పాత ఇంటిని కొందరు కూల్చివేశారని, సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అర్జీ అందజేశారు.

నైపుణ్య తరగతులు.. ఉద్యోగ అవకాశాలు

న్యూస్‌టుడే, నేతాజీనగర్ (రేపల్లె అర్బన్), ఆర్ట్స్‌కాలేజీ (బాపట్ల)

పోటీ ప్రపంచంలో అందరికీ కొలువులు దక్కడం కష్టతరమవుతోంది. బీటెక్ వంటి సాంకేతిక కోర్సులు చదివిన వారు సైతం ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్నారు. లక్షల్లో విద్యావంతులుంటే నైపుణ్యం కలిగిన యువతకు మాత్రమే కార్పొరేట్ సంస్థలు అవకాశాలు కల్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు యువత ఆసక్తి చూపుతోంది. ప్రభుత్వం యువతకు నైపుణ్య శిక్షణ పెంపుతోపాటు ఉపాధి కల్పనకు చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా రేపల్లె అనగాని భగవంతరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో యువతకు మూడు నెలలపాటు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. డిగ్రీ, బీటెక్ వంటి కోర్సులు చదివిన వారికి పైథాన్, జావా స్క్రిప్ట్, హెచ్‌టీఎంఎల్, ఎస్‌క్యూఎల్, ఫుల్‌స్టాక్ తదితర అంశాలపై తర్ఫీదు ఇస్తున్నారు. అలాగే బాపట్ల నియోజకవర్గం ఖాజీపాలెంలోని కేవీఆర్, కేవీఆర్, ఎంకేఆర్ కళాశాలలోనూ యువతకు నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. వీటిని యువత సద్వినియోగం చేసుకుంటోంది.

శిక్షణ తరగతిలో విద్యార్థులు

సాఫ్ట్‌వేర్ కొలువు సాధించాలి

బీఏ పూర్తిచేసి కొంత మేర కంప్యూటర్ పరిజ్ఞానం నేర్చుకున్నా. సాఫ్ట్‌వేర్ కొలువు సాధించాలనే సంకల్పనతో శిక్షణ తీసుకుంటున్నా. పైథాన్, జావా స్క్రిప్ట్‌పై పట్టుసాధించేందుకు ఎప్పటికప్పుడు అనుమానాలు నివృత్తి చేసుకుంటున్నా. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇచ్చి జాబ్‌మేళా నిర్వహించి ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పూర్తిస్థాయిలో మెలకువలు నేర్చుకుంటున్నా. **- ఆశ్లేష**

సద్వినియోగం చేసుకుంటున్నా

నైపుణ్యం ఉన్న వారికే ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటున్నాయి. శిక్షణలో నేర్పిస్తున్న అంశాలపై పట్టు సాధించేందుకు కృషి చేస్తున్నా. (ఏఐ)ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలనే ధ్యేయంతో తర్ఫీదు తీసుకుంటున్నా. బయట పైథాన్, జావా శిక్షణ తీసుకోవాలంటే చాలా ఖర్చవుతుంది. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నా. ఉద్యోగ సాధనకు అవసరమైన నైపుణ్యాలు వృద్ధి చేసుకుని త్వరగా స్థిరపడాలన్నదే లక్ష్యం. **- ఉదయ్‌కిరణ్, బీఎస్సీ ఫిజిక్స్**

కీవాల్స్ వేశారు.. రోడ్డు మరిచారు..

భవనంవారిపాలెం(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: భవనంవారిపాలెం ప్రధాన రహదారి నుంచి కొత్తరెడ్డిపాలెం శ్మశాన వాటిక, రైతులు పొలాలకు వెళ్లే రహదారి నిర్మాణం నత్తనడకన సాగుతోంది. 2023లో అప్పటి వైకాపా ప్రభుత్వం రూ.4 లక్షలు మంజూరు చేయడంతో హడావిడిగా రహదారి నిర్మాణం చేపట్టారు. ఎన్నికల ముందు వైకాపా నాయకులు కీవాల్స్ నిర్మాణం చేసి వదిలేశారు. కంకర వేసి రోలింగ్ చేయకపోవడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. కాలినడకన వెళ్లేందుకు వీలుపడటం లేదని రైతులు, గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

అమృతలూరు, న్యూస్‌టుడే: అమృతలూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పది, ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు అమృతలూరుకు చెందిన కొత్తపల్లి సూర్యకాంతమాంబ జ్ఞాపకార్థం కుమారుడు భాస్కరరావు సహకారంతో పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు నిరీక్షణరావు దాతకు కృతజ్ఞతలు తెలిపారు. మైనేని రత్నప్రసాద్, కొడాలి కోటేశ్వరావు, పచ్చల సుధాకర్, తదితరులున్నారు.

రేపల్లెలో ఆరు అర్జీలు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆరు అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో రామలక్ష్మి తెలిపారు. భూమిని ఆన్‌లైన్ చేయాలి, ఇంటి స్థలం, పొలాలకు సర్వే చేయించి హద్దులు చూపాలి, తన స్థలంలో మట్టి తవ్విన, విద్యుత్తు మీటర్లు, సామగ్రి తీసుకెళ్లిన వారిపై చర్యలు తీసుకోవాలని ఇద్దరు బాధ్యులు అర్జీలు అందజేశారు.

రెవెన్యూ క్లినిక్‌లో తొమ్మిది..

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: బాపట్ల తహసీల్దారు కార్యాలయంలో సోమవారం జరిగిన రెవెన్యూ క్లినిక్‌లో తొమ్మిది అర్జీలు అందినట్లు తహసీల్దారు షేక్ షలీమ తెలిపారు. గ్రామాల్లోని రైతులు కార్యాలయంలో ప్రతి వారం జరిగే రెవెన్యూ క్లినిక్‌ను సద్వినియోగం చేసుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు.

ప్రమాదకర మలుపు

నదీముల్లాయపాలెం మలుపు వద్ద ఇలా..

చందోలు(పిట్టలవానిపాలెం),న్యూస్‌టుడే: పిట్టలవానిపాలెం మండలంలోని రహదారులు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరగటం, మలుపుల వద్ద కనిపించకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. చందోలు నుంచి చోడిపాలెం వెళ్లే ప్రధాన రహదారికి నదీముల్లాయపాలెం మలుపు వద్ద పిచ్చి మొక్కలు పెరిగి ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. రహదారి అభివృద్ధి పనులతో పాటు, మలుపుల వద్ద పిచ్చి మొక్కలు తొలగించాలని కోరుతున్నారు.

సిమెంట్ రహదారిపై వ్యర్థాలు!

పెనుగుదురుపాడు (చుండూరు), న్యూస్‌టుడే: చుండూరు మండలం సచివాలయం సమీపంలో రూ. లక్షల ప్రజాధనంతో నిర్మించిన సిమెంట్ రోడ్డుపై పశువుల వ్యర్థాలు వేస్తున్నారు. దీంతో ఆ రోడ్డున నడిచే వారు ఇబ్బంది పడుతున్నారు. పంచాయతీ అధికారులకు విషయం తెలిసినా పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని రోడ్డుపై వేసిన చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో సుదీపను వివరణ కోరగా పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతామని సమాధానం ఇచ్చారు.

పెనుగుదురుపాడులోని సచివాలయం సమీపంలో ఇలా..

ఇంటర్ పరీక్ష కేంద్రాల సందర్శన

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ నిబంధనల మేరకు పరీక్షలు పక్కాగా నిర్వహించాలని ఆర్డీవో రామలక్ష్మి చెప్పారు. సోమవారం రేపల్లె ప్రభుత్వ, జేఎల్‌బీ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి ఏడాది పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. సీసీ కెమెరాలు పనితీరు, విద్యార్థులకు కల్పించిన తాగునీరు తదితర సదుపాయాలు పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చూడాలని, పిల్లలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. తహసీల్దారు మోర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రేపల్లెలో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో రామలక్ష్మి

15 మంది గైర్హాజరు

వేమూరు, న్యూస్‌టుడే: వేమూరులోని ఇంటర్ పరీక్షల కేంద్రంలో సోమవారం 15 మంది గైర్హాజరు అయినట్లు పర్యవేక్షకురాలు గాయత్రి తెలిపారు. మొత్తం 185 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 170 మంది మాత్రమే హాజరైనట్లు చెప్పారు. పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఇంటర్ పరీక్షల కమిటీ సభ్యులు కోదండరాము, జాన్‌సైదా తనిఖీ చేశారు. తహసీల్దార్ సుశీల పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు.

వేమూరు పరీక్ష కేంద్రం వద్ద వివరాలు అడిగి తెలుసుకుంటున్న తహసీల్దార్ సుశీల

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

కారూరు (చెరుకుపల్లి గ్రామీణ): కారూరు పీహెచ్‌సీ వైద్యులు సోమవారం మండలంలోని పరిధిలోని జాతీయ పాఠశాల, ఎంపీపీ పాఠశాలల్లో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. చిన్నారుల ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారు. 19 మంది విద్యార్థుల మూత్ర నమూనాలు సేకరించి పరీక్షలకు పంపారు. అవసరమైన వారికి విటమిన్ మాత్రలు అందించారు. ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సవరణ

ది. 20-2-2026వ తేదీన నా క్లయింటు అయిన షేక్ సద్దాం షరీఫ్ వారి తరుపున ఈనాడు దినపత్రిక రేపల్లె ఎడిషన్‌లో షెడ్యూలు ఆస్తి రు. 3.34లలో రు. 0.14 3/4 ట్లు లేక చ.గ. 712లు అని ప్రచురించుటకు బదులుగా రు. 3.34 ట్లుగా ప్రచురించబడినది. కావున ఆయా దినపత్రికలో ప్రకటించిన ప్రకటనను ఈ సవరణ అనుబంధముగా చదువుకొనవలసినదిగా యావన్మందికి తెలియజేయుచున్నాను.

ఇట్లు:
D.S.V. PRASADA RAO
Advocate B.Com., B.A; B.L
Flat No.502, Datta Sai Towers,
Alluri Sita Rama Raju Road,
Indira Nayak Nagar Colony,
Azith Singh Nagar, Vijayawada-15

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రెండు వారాలకు మించి జ్వరం, దగ్గుతో పాటు బరువు తగ్గడం, ఆయాసం, ఛాతీలో నొప్పి ఉంటే ప్రభుత్వ వైద్యశాలను ఆశ్రయించాలని రేపల్లె ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ పృథ్వీగణేష్ చెప్పారు.

ముగిసిన క్షయ వారోత్సవాలు

ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో సోమవారం టీబీ (క్షయ) వారోత్సవాల ముగింపు సందర్భంగా సమావేశం నిర్వహించారు. వ్యాధి నిర్ధారణ జరిగిన రోగులకు పౌష్టికాహారం నిమిత్తం నెలకు రూ.వెయ్యి చొప్పున అందజేస్తారన్నారు. ప్రతివ్యాధికి ప్రభుత్వం మందులు అందుబాటులో ఉంచిందని వైద్యుల సూచనల మేరకు వాడితే నయమవుతాయని తెలిపారు. వైద్యులు శ్రీమన్నారాయణ, జీవన్‌కుమార్, సూపర్‌వైజర్లు చక్రధరరావు, వెంకటేశ్వరరావు, సారంగపాణి, శ్రీధర్ పాల్గొన్నారు.

ప్రదర్శనలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు

ప్రారంభించారు.. పనులు మరిచారు..

న్యూస్‌టుడే, ఉల్లిపాలెం (నగరం)

సీహెచ్‌సీ భవనం కోసం కేటాయించిన స్థలం

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు నగరం మండలం ధూళిపూడిలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సామాజిక ఆరోగ్య కేంద్రం(సీహెచ్‌సీ)గా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో సీహెచ్‌సీ భవన నిర్మాణానికి 2024 ఆగస్టు 8న శంకుస్థాపన చేశారు. గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సీహెచ్‌సీగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగా సుమారు రూ.8 కోట్ల వ్యయంతో అధునాతన భవన సముదాయం నిర్మించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో శంకుస్థాపన చేశారు. ఇది అందుబాటులోకి వస్తే సుమారు 77 గ్రామాలకు మెరుగైన వైద్య సేవలు అందే అవకాశం ఉంటుంది. గతంలో ఒకసారి శంకుస్థాపన చేసి వదిలేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే మంత్రి అనగాని సత్యప్రసాద్, ఇతర నాయకులు మళ్లీ శంకుస్థాపన చేశారు. నెలలు గడుస్తున్నా నిర్మాణ పనులు ప్రారంభానికి నోచుకోలేదు. సీహెచ్‌సీ భవనం కోసం కేటాయించిన స్థలం వృథాగా ఉంది. ధూళిపూడితో పాటు పరిసర గ్రామ ప్రజలు అత్యవసర వైద్య సేవల కోసం రేపల్లె, చెరుకుపల్లి, తెనాలి, గుంటూరు పట్టణాలకు పరుగులు తీస్తుంటారు. అదే గ్రామంలో పెద్దాసుపత్రి ఉంటే ఇతర ప్రాంతాలకు పరుగులు తీయాల్సిన అవసరం ఉండదని ఉచితంగా మెరుగైన వైద్యసేవలు పొందే అకాశం ఉంటుందని స్థానికులు ఆశ పడుతున్నారు. ఈ విషయమై డాక్టర్ రెబ్బా జాన్ మాట్లాడుతూ మార్చి నెలలో నిర్మాణం పనులు ప్రారంభించేందుకు అవకాశం ఉందన్నారు.

స్పీకర్ అయ్యన్న పాత్రుడు, అనగాని సత్యప్రసాద్‌లతో విద్యార్థులు

అసెంబ్లీ ఆవరణలో ఎమ్మెల్యే ఆనందబాబుతో విద్యార్థులు

అసెంబ్లీ సమావేశాలు తిలకించిన విద్యార్థులు

ఉల్లిపాలెం(నగరం), న్యూస్‌టుడే: నేటి బాలలను రేపటి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. విద్యార్థులతో అసెంబ్లీ సమావేశాలు నిర్వహించింది. ఈ క్రమంలోనే నగరం మండలం ఉల్లిపాలెం, చెరుకుపల్లి మండలం గుళ్లపల్లి, నిజాంపట్నం మండలం అడవులదీవి జడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు సోమవారం అసెంబ్లీ సమావేశాలను తిలకించే అవకాశం కల్పించారు. అనంతరం సభాపతి అయ్యన్న పాత్రుడు, రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కలిశారు.

ఐలవరం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన..

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలను సోమవారం మండలంలోని ఐలవరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు తిలకించారు. అసెంబ్లీ జరిగే తీరును తెలుసుకున్నారు. ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు దగ్గరుండి స్పీకర్, మంత్రులను పరిచయం చేశారు.

యెండూరికి సేవా పురస్కారం

చెరుకుపల్లి గ్రామీణ: రాజోలుకు చెందిన యెండూరి సత్యనారాయణకు సేవా సాంస్కృతిక సంస్థ అందించే సీవీ రామన్ అకాడమీ సేవా పురస్కారం దక్కింది. ఆదివారం రాత్రి విజయవాడలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన ప్రముఖ వ్యాపారవేత్త అంబికా కృష్ణ, నిర్వాహకులు శ్రీకృష్ణ చాముండేశ్వర మహర్షి, వెంకటేశ్వరరావు నుంచి అవార్డు అందుకున్నారు. గ్రామీణ ప్రాంతంలో పలు సేవా కార్యక్రమాలు, విద్యార్థులను స్ఫూర్తి కలిగించేలా మోటివేషన్ తరగతులు నిర్వహిస్తున్నారు.

గ్రామాలకు స్వచ్ఛ రథం సేవలు

చినగంజాం: చినగంజాం పంచాయతీ పరిధిలోని ప్రజలు స్వచ్ఛ రథం సేవలను సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ ఏవో పూర్ణచంద్రరావు, సర్పంచి ఆత్మారావు అన్నారు. ఇక నుంచి స్వచ్ఛ రథం గ్రామంలోని వీధుల ద్వారా ఇళ్ల వద్దకు వస్తుందన్నారు. ఆ సమయంలో స్వచ్ఛ రథం వద్ద ఉండే ధరల పట్టిక సూచించిన ప్రకారం ఇళ్లలో వృథాగా ఉండే పుస్తకాలు, ప్లాస్టిక్ వస్తువులను విక్రయించుకోవచ్చునని తెలిపారు.

ఐఎల్‌టీడీ అధ్యక్షుడి ఎన్నిక నేడు

కొత్తపేట(వేటపాలెం): ఐఎల్‌టీడీ కో-ఆపరేటివ్ సొసైటీ హౌస్ కన్‌స్ట్రక్షన్ ఇండస్ట్రియల్ లిమిటెడ్‌కు ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. ఓట్ల లెక్కింపు సోమవారం వేకువ వరకు కొనసాగింది. పీజే ప్రసాద్ ప్యానల్స్‌లో ప్రసాదుతో పాటు జె.శివకుమార్, డీఎం మోజెస్, డేటా అశోక్ ప్యానల్‌లో అశోక్‌తో పాటు కోటి సుధాలు విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. వీరు మంగళవారం అధ్యక్షుడిని ఎన్నుకోనున్నారు.

వేగంగా ఎన్టీఆర్ భవన్ నిర్మాణం

బాపట్ల, న్యూస్‌టుడే: తెదేపా బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయమైన ఎన్టీఆర్ భవన్ నిర్మాణ పనులు జిల్లా ప్రజాప్రతినిధుల సహకారంతో శరవేగంగా చేపడతామని తెదేపా అధ్యక్షుడు సలగల రాజశేఖరబాబు చెప్పారు. పట్టణంలోని తన కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా బాధ్యతలు చేపట్టిన బాపట్ల పార్లమెంట్ తెదేపా కమిటీ క్రియాశీలకంగా పనిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే ధ్యేయంగా పని చేస్తుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. వైకాపా చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడతామని పేర్కొన్నారు. పార్లమెంట్ పార్టీ కార్యాలయ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన, భూమి పూజ, నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాలను విజయవంతం చేసిన మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. నేతలు మద్దాల ముసలయ్య, అల్లం గోపీకృష్ణ, షేక్ ఫరీద్‌మస్తాన్, జిట్టా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పర్యావరణ హిత సంచుల తయారీ

విద్యార్థులు తయారు చేసిన సంచులు చూపుతున్న ఉపాధ్యాయినులు

ఈపూరుపాలెం (చీరాల గ్రామీణం), న్యూస్‌టుడే: చీరాల మండలం ఈపూరుపాలెం జడ్పీ బాలికోన్నత పాఠశాలలో సోమవారం నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో పర్యావరణ హిత సంచుల తయారీపై ఉపాధ్యాయులు, విద్యార్థులకు కార్యశాల నిర్వహించారు. ముందుగా జిల్లా గ్రీన్ కోర్ సమన్వయకర్త, పాఠశాల జీవ శాస్త్ర ఉపాధ్యాయిని జె.రత్నకుమారి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన ఎకో ఫ్రెండ్లీ బ్యాగులను ఉపాధ్యాయులకు బహూకరించారు. హెచ్ఎం హనోరా, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయుడికి..

మండలంలోని తూర్పుపాలేనికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు ఇంకొల్లు రంగారావుకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేవా పురస్కారం దక్కింది. ఈ నెల 22న డిజిటల్ సమావేశంలో నిర్వాహకులు రంగారావుకు పురస్కారం అందించారు. ఉపాధ్యాయునిగా విరమణ చేసినా నేటికీ ఏదొక పాఠశాలలో ఆయన విద్యార్థులకు ఉచితంగా ఆంగ్లం, గణితం, సైన్సు పాఠ్యాంశాలు బోధిస్తున్నారు. విద్యార్థుల్లో సామాజిక స్పృహ, మూఢనమ్మకాలపై చైతన్యం కలిగిస్తున్నందుకు పురస్కారం దక్కింది.

మినుముకు తెగుళ్ల బెడద

దిగుబడిపై ప్రభావం ఉంటుందని రైతుల ఆందోళన

న్యూస్‌టుడే, కంకటపాలెం, అప్పికట్ల, కేబీపాలెం (బాపట్ల టౌన్), కర్లపాలెం, కొల్లూరు

ఖరీఫ్‌లో రైతులు శ్రమకోర్చి సాగు చేసిన వరి చాలా చోట్ల అల్పపీడనాలు, తుపానుల దాటికి దెబ్బతింది. రైతులు నష్టపోయారు. కొందరికైతే పెట్టుబడులు కూడా రాలేదు. ఈ క్రమంలో రబీలో ఆరుతడి పంటల్లో భాగంగా మినుము వైపు మొగ్గి ఆ పంటను సాగు చేశారు. ప్రారంభంలో పైరు బాగానే ఉంది. పూతదశకు వచ్చే కొద్దీ తెగుళ్ల ఆశించి రైతుల ఆశ నీరుగారుతోంది. దీంతో పురుగు మందులు పిచికారీ చేస్తున్నారు. బాపట్ల నియోజకవర్గంలో సుమారు 24 వేల ఎకరాల్లో మినుము సాగు చేశారు. పంట కాలపరిమితి మూడు నెలలు. అయితే పీయూ 31 రకం సాగు చేస్తే 75 రోజులకే చేతికి వస్తుంది. పంట ప్రారంభం నుంచి పంట చేతికొచ్చే వరకు సాగుఖర్చు ఎకరానికి రూ.15 వేల నుంచి రూ.20 వేలు ఉంటుంది. పంట బాగుంటే ఎకరానికి 7 లేదా 8 క్వింటాళ్ల చొప్పున దిగుబడి వస్తుంది. పెట్టుబడులు పోను ప్రస్తుతం ఉన్న ధరల ప్రకారం సుమారు రూ. 30 వేల వరకు రైతుకు మిగులుతుంది.

ఆకుముడత, అగ్గితెగులుతో..: పంటను తెగుళ్ల ఆశించడంతో రైతులు పురుగు మందు కొడుతున్నారు. పైర్లకు ఎక్కువగా ఆకుముడత, అగ్గితెగులు, పండాకు తెగులు, తెల్లతెగుళ్లతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మూడు మండలాల్లో ఈ తెగుళ్లు కనిపిస్తున్నాయి. మినుము ఆరుతడి పంట కాబట్టి నీళ్లు లేకపోయినా బెట్టకు వస్తుంది. నీళ్లు ఎక్కువ పెడితే పండాకు తెగుళ్ల బెడద ఉంటుంది. ఇటీవల కాలంలో పొలాలకు రైతులు నీరు పెట్టడంతో బాపట్ల మండలంలోని పిన్నిబోయినవారిపాలెం హైదరపేట, అప్పికట్ల, కంకటపాలెం, కేబీపాలెం, ఈతేరు, మర్రిపూడి, గుడిపూడి కర్లపాలెం మండలం పేరలి, సమ్మెటవారిపాలెం, నల్లమోతువారిపాలెం, కర్లపాలెం గ్రామాల్లోని పైర్లకు పండాకు తెగులు అధికంగా కనిపిస్తోంది. ఈ తెగుళ్లతో దిగుబడిపై చాలా ప్రభావం ఉంటుంది. రబీలో కూడా నష్టం ఎదురైతే పరిస్థితి అగమ్యగోచరంగా ఉంటుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై ఏవో శారదా మాట్లాడుతూ పండాకు, ఆకుముడత తెగుళ్లకు మల్టీకేర్ పొడిని పిచికారీ చేయాలి. పూతలో పురుగును పారదోలేందుకు పెడస్టాల్, మూవ్, రేమాన్ వంటి నీటి మందులను పిచికారీ చేసుకోవాలని చెప్పారు.

తెగులు సోకిన పైరుకు మందు పిచికారీ

3వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఫోకస్ కంటి హాస్పిటల్

శ్రీ గాజులవారి ఇలవేల్పు శ్రీ వీరనాగమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ ఆహ్వానము

కుచ్చెళ్లపాడు గ్రామం, వేమూరు మండలం
ది.24-02-2026 మంగళవారం నుండి
ది.26-02-2026 గురువారం వరకు
గురువారం ఉ॥12.00లకు అన్నప్రసాద వితరణ
ఇట్లు : గాజుల వారి వంశస్థులు మరియు ఆడపడుచులు

హృదయపూర్వక శుభాకాంక్షలు

విష్ణు మొలకల వరలక్ష్మి సాయిరాం, చైర్మన్
S.శ్యామలరాణి Vice-Chairperson
C.జకరయ్య సెక్రటరీ
V.రాజశేఖర్ కరస్పాండెంట్
ప్రిన్సిపాల్ & స్టాఫ్ మరియు విద్యార్థినీ, విద్యార్థులు
Dr. PAUL RAJ ENGINEERING COLLEGE
Approved by AICTE & Affiliated to JNTU Kakinada,
ISO 9001-2008 Certified Institution YETAPAKA, Polavaram District., A.P.
Cell: 9848539227, 9848042481, 9494180808

చీరాల

• చీరాల • పర్చూరు

గ్రామాలకు స్వచ్ఛ రథం సేవలు

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలు స్వచ్ఛ రథం సేవలను సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ ఏవో పూర్ణచంద్రరావు, సర్పంచి రాయని ఆత్మారావు అన్నారు. ఇక నుంచి స్వచ్ఛ రథం గ్రామంలోని వీధుల ద్వారా ఇళ్ల వద్దకు వస్తుందన్నారు. ఆ సమయంలో స్వచ్ఛ రథం వద్ద ఉండే ధరల పట్టిక సూచించిన ప్రకారం ఇళ్లలో వృథాగా ఉండే పుస్తకాలు, ప్లాస్టిక్ వస్తువులను విక్రయించుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సుధీర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ రథాన్ని ప్రారంభిస్తున్న ఏవో పూర్ణచంద్రరావు, సర్పంచి ఆత్మారావు

ఆలయాల అభివృద్ధిపై సమావేశం

పర్చూరు, న్యూస్‌టుడే: పర్చూరులోని దేవాలయాలకు సంబంధించి చేపట్టనున్న పునర్నిమాన పనులకు సంబంధించి సోమవారం రాత్రి గ్రామపెద్దలు, ప్రజలు స్థానిక వేణుగోపాలస్వామి దేవాలయంలో సమావేశమయ్యారు. భీమేశ్వరస్వామి దేవాలయానికి రూ.1.50 కోట్లు, వేణుగోపాలస్వామి దేవాలయానికి రూ.1.75కోట్ల నిధులు సీజీఎఫ్ కింద ప్రభుత్వం కేటాయించింది. దీనికి 33శాతం నిధులు ప్రజల నుంచి సేకరించే అంశంపై చర్చించారు. ఇందులో రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు ఉప్పుటూరి మురళీకృష్ణ, ఆకుల శ్రీనివాసరావు, కఠారి సురేంద్రబాబు, కృష్ణంశెట్టి శ్రీనివాసరావు, గడ్డిపాటి శ్రీనివాసరావు, ఒగ్గిశెట్టి నరసింహం, బృందావనం లక్ష్మీనాథ్‌లు పాల్గొన్నారు. నిధులు మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల: 9154846713 వేటపాలెం: 8008574099
చీరాల గ్రామీణ: 6309994673 పర్చూరు: 9063144743
మార్టూరు: 8008574106 ఇంకొల్లు: 8008574102
చినగంజాం: 8008574103

చెత్త తొలగింపు

వేటపాలెం, న్యూస్‌టుడే: ఓరుగంటిరెడ్డివీధికి వెళ్లే దారిలో ఉన్న నియంత్రిక వద్ద చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వస్తోందని ఆప్రాంత వాసులు 'మేమున్నాం-మీకు తోడుగా' దృష్టికి సోమవారం తీసుకొచ్చారు. స్పందించిన పంచాయతీ కార్యదర్శి సురేంద్ర పారిశుద్ధ్య సిబ్బందిని పంపి అక్కడ శుభ్రం చేయించారు.

అప్పటిదాక తెలియదు.. అంటుకుంటే ఆరదు..!

◆ పెరుగుతున్న గ్యాస్ సిలిండర్ ప్రమాదాలు
◆ లీకులపై అప్రమత్తత అవసరం

న్యూస్‌టుడే-చీరాల గ్రామీణం

ఈ నెల 21న కారంచేడు మండలం కుంకలమర్రు గ్రామంలోని ఒక ఇంటిలో రాత్రి పూట గ్యాస్ సిలిండర్ మార్చే క్రమంలో గ్యాస్ లీకై మంటలు వ్యాపించాయి. బాలిక దుస్తులకు మంటలు అంటుకున్నాయి. కుటుంబ సభ్యులు అప్రమత్తమై తడి గుడ్డ చుట్టి గ్యాస్ ఆపడంతో పెద్ద ప్రమాదం తప్పింది. * చీరాల శివాలయం సమీపంలోని ఒక హోటల్‌లో ఇటీవల అకస్మాత్తుగా గ్యాస్ సిలిండర్ పేలి రూ.లక్షల మేర ఆస్తి నష్టం జరిగింది. యజమానితో పాటు సిబ్బంది తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. కాలంతో సంబంధం లేకుండా ఈ ప్రమాదాలు తరచూ చోటుచేసుకుంటుండటంతో ఎప్పుడు ఏమవుతుందోనని మహిళలు, కర్మాగారాల్లో పని చేసే కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ప్రమాదాలు ఇలా.. (2026 జనవరి వరకు)

సంవత్సరం	ప్రమాదాలు	గ్యాస్ లీకులు	షార్ట్ సర్క్యూట్లు	ఆస్తి నష్టం (రూ.)
2023-24	91	07	37	వంద కోట్లు
2024-25	62	04	22	రెండు కోట్లు
2025-26	50	02	09	2.50 కోట్లు

జాగ్రత్తలతో మేలు

చీరాల అగ్నిమాపక శాఖ పరిధిలో చీరాల, వేటపాలెం, చినగంజాం, కారంచేడు, పర్చూరు, ఇంకొల్లు మండలాలున్నాయి. ఈ మండలాలల పరిధిలో ఏటా గ్యాస్ లీకులు, విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కేసులు తరచూ నమోదవుతున్నాయి. వినియోగదారులు అప్రమత్తంగా ఉండటం ద్వారా ప్రమాదాలు జరగకుండా చూడటంతోపాటు ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూసుకోవచ్చు. గ్యాస్ సిలెండర్ ఇంటికి రాగానే బాయ్‌తో చెక్ చేయించాలి. వాషర్ తీయించి గ్యాస్ వచ్చే మార్గంలో నీరు పోయాలి. గాలి బుడగలు వస్తుంటే మరొకటి తీసుకోవాలి. ప్రతి ఆరునెలలకు ఒకసారి ట్యూబు మార్చుకోవాలి. ఐఎస్ఐ మార్కు ఉన్నది వాడితే మంచిది. గ్యాస్ లీకైతే విద్యుత్తు వస్తువులు వినియోగించకూడదు. మంటలు వ్యాపిస్తే తడి గుడ్డతో సిలిండర్‌కు చుట్టి గ్యాస్ ఆపేయాలి. వెంటనే అగ్నిమాపక శాఖకు 101 ద్వారా తెలియజేయాలి.

అవగాహన కల్పిస్తున్నాం

గ్యాస్ సిలిండర్ ప్రమాదాలపై వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి. ఇంట్లో లూజు వైరింగ్ లేకుండా చూసుకోవాలి. విద్యుత్తు ప్రసారాలు నియంత్రించే ఎంసీబీలను వినియోగించుకోవాలి. ఒకే సాకెట్ ద్వారా ఓవర్ లోడింగ్ లేకుండా చూసుకోవాలి. ఎర్త్ వైర్ ఏర్పాటుతో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ బెడద లేకుండా చూసుకోవచ్చు. ఏటా 12 సదస్సులు, ప్రదర్శనలు నిర్వహిస్తున్నాం. గ్యాస్ లీకులు, షార్ట్ సర్క్యూట్‌పై విద్యార్థులు, గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

– వీవీ రామకృష్ణ, ఫైర్ అధికారి, చీరాల

చేనేత సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

చీరాల, న్యూస్‌టుడే : చేనేతల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ చేనేత ఉప వృత్తుల వారికి కూడా నేత నేసేవారికి ఉన్న సదుపాయాలు కల్పించాలని సభ దృష్టికి తీసుకొచ్చారు. జిల్లాలో 71 సొసైటీలు ఉంటే అందులో 41 చీరాలలో ఉన్నాయని వివరించారు. కరోనా తరువాత ఇవి దెబ్బతిన్నాయని వారికి బకాయిలు చెల్లించడంతోపాటు మార్కెటింగ్ ఇన్‌సెంటివ్స్ ఇవ్వాలని కోరారు. గతంలో చేనేత కార్మికులకు ఆరోగ్య బీమా ఉండేదని, అది తిరిగి ప్రారంభించే విషయం తెలియజేయాలన్నారు. చేనేతలకు ఉచిత విద్యుత్తు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. దీనిపై చేనేత, జౌళిశాఖ మంత్రి సవిత మాట్లాడుతూ ఉపవృత్తులవారికి కూడా సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

అవగాహనతోనే క్షయ నివారణ

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: అవగాహనతోనే క్షయ వ్యాధి నివారించుకోవచ్చునని డాక్టర్ షేక్ సాయి కరిష్మా అన్నారు. టీబీ వారోత్సవాల ముగింపు సందర్భంగా పాపరాజు తోటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. దగ్గుతో పాటు గళ్ల పడుతుంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఎస్‌టీఎల్ఎస్ టి.నరేంద్రబాబు, ఎస్‌టీఎస్ పి.వర్షధార, టీబీహెచ్‌వీ కె.శ్రీలక్ష్మి, ఎంపీహెచ్‌వో రియాజ్, భవ్య, నీలిమా ఉన్నారు.

గోడపత్రికలు ప్రదర్శిస్తున్న వైద్యులు, సిబ్బంది

పర్యావరణ హిత సంచుల తయారీ

ఈపూరుపాలెం (చీరాల గ్రామీణం), న్యూస్‌టుడే: చీరాల మండలం ఈపూరుపాలెం జడ్పీ బాలికోన్నత పాఠశాలలో సోమవారం నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో పర్యావరణ హిత సంచుల తయారీపై ఉపాధ్యాయులు, విద్యార్థులకు కార్యశాల నిర్వహించారు. ముందుగా జిల్లా గ్రీన్ కోర్ సమన్వయకర్త, పాఠశాల జీవ శాస్త్ర ఉపాధ్యాయిని జె.రత్నకుమారి పలు సూచనలు చేశారు. అనంతరం వ్యర్థాలతో పర్యావరణ హితంగా పలు వస్తువులు తయారు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన ఎకో ఫ్రెండ్లీ బ్యాగులను ఉపాధ్యాయులకు బహూకరించారు. హెచ్ఎం హనోరా, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

విద్యార్థులు తయారు చేసిన సంచులు చూపుతున్న ఉపాధ్యాయినులు

విద్యార్థులకు పౌష్టికాహారం అందజేత

విద్యార్థులకు పౌష్టికాహారం అందజేస్తున్న రోటరీక్లబ్ సభ్యులు

పర్చూరు, న్యూస్‌టుడే : స్థానిక ఏఎన్అండ్‌వీఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో సోమవారం పౌష్టికాహారాన్ని అందజేశారు. రోటరీ క్లబ్ 121 సంవత్సరాల వేడుకల్లో భాగంగా 10వ తరగతి పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న దృష్ట్యా పౌష్టికాహారం అందించినట్లు క్లబ్ అధ్యక్షుడు టి.కృష్ణమోహన్ తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. కె.ఆంజనేయులు, ఏజీఎన్ శ్రీనివాసరావు, పి.చంద్రశేఖర్, జి.శ్రీనివాసరావు, హెచ్ఎం అవని తదితరులు పాల్గొన్నారు.

పాసు పుస్తకాల్లో తప్పులు తొలగించాలి

మార్టూరు, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వంలో దొర్లిన తప్పులను సరిచేసి పాసుపుస్తకాలు ఇవ్వాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కృష్ణయ్య, జిల్లా నాయకుడు కందిమళ్ల రామకోటేశ్వరరావు అన్నారు. మార్టూరు తహసీల్దార్ కార్యాలయ వద్ద సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రీసర్వేలో తలెత్తిన సమస్యలను రెవెన్యూ అధికారులు పరిష్కరించాలన్నారు. అనంతరం బాపట్ల ఆర్డీవో గ్లోరియా, తహసీల్దార్ ప్రశాంతికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వీరవల్లి కృష్ణమూర్తి, బోడెంపూడి సూరిబాబు, జి.మోహనరావు, అంకమ్మ చౌదరి, హనుమంతరావు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న రైతు సంఘం నాయకులు

ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడిగా నాగిరెడ్డి

పర్చూరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) పర్చూరు మండలశాఖ అధ్యక్షుడిగా పర్చూరు జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎం.నాగిరెడ్డి ఎన్నికయ్యారు. సోమవారం ఏపీటీఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా బి.రామకోటిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎస్ఎం సుభాని, కార్యదర్శులుగా షేక్.ఖాజావలీ, బి.చింపారెడ్డి, ఎం.శ్రీనివాసరావు, మహిళా కార్యదర్శులుగా జె.పద్మావతి, వి.నాగలక్ష్మిలు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో ఎ.శివకోటేశ్వరరావును కలిశారు. ఈసందర్భంగా ఏపీటీఎఫ్ నూతన కాలమానిని, డైరీని ఆవిష్కరించారు. నూతన కమిటీ సభ్యులను పలువురు అభినందించారు.

కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎంఈవో శివకోటేశ్వరరావు, ఏపీటీఎఫ్ సభ్యులు

ఎన్నికల హామీలు అమలు చేయాలి

చీరాల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎస్టీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలు అమలు చేయాలని కోరుతూ ఈనెల 25న చేపడుతున్న సమర శంఖం కార్యక్రమానికి సంబంధించిన పోస్టరును సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా నాయకులు ప్రభాకరరావు, ఏసురత్నం, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, రాజకుమార్, సుబ్బారెడ్డి మాట్లాడారు. పీఆర్‌సీ, ఐఆర్, పెండింగ్ డీఏలు అమలు చేయడంలో నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఆందోళన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఉపాధ్యాయులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

సమర శంఖం గోడపత్రిక ఆవిష్కరిస్తున్న నాయకులు

నేడు మేలుజాతి లేగ దూడల ప్రదర్శన

పోలూరు(యద్దనపూడి), న్యూస్‌టుడే: మండలంలోని పోలూరులో 24న పశుసంవర్ధక శాఖ నేతృత్వంలో మేలుజాతి లేగదూడల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు పశువైద్యాధికారి డాక్టర్ శారద తెలిపారు. పశుపోషకుల ఉన్నతి కోసం ప్రభుత్వం పశువులకు వైద్య సేవలు, మందుల పంపిణీ చేస్తోందన్నారు. పోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశు సంపదతతో హాజరై ఉచిత సేవలు పొందాలన్నారు.

జాతీయ లోక్ అదాలత్ విజయవంతానికి వినతి

పర్చూరు, న్యూస్‌టుడే : స్థానిక పర్చూరు కోర్టు భవనాల సముదాయంలో మార్చి 14న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రశాంతి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఇందులో రాజీచేయదగిన అన్ని క్రిమినల్, సివిల్ కేసులు, చెక్‌బౌన్స్, కుటుంబ తగాదాల కేసులు పరిష్కరిస్తామన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చెత్తకు నిప్పు.. బూడిదతో ముప్పు

ఇంకొల్లు, న్యూస్‌టుడే: స్థానిక సంపద సృష్టి కేంద్రంలో బూడిద దిబ్బలు దర్శనమిస్తున్నాయి. ఇంకొల్లు మేజరు పంచాయతీలో 2018లో రూ.5లక్షల వ్యయంతో సంపదసృష్టి కేంద్రం మంజూరు చేశారు. నిర్మాణ స్థలం ముప్పవరం ఆర్‌అండ్‌బీ రహదారి పక్కన అప్పేరు వాగులో ఉండటంతో పనులకు ఆటంకాలు ఏర్పడ్డాయి. దీంతో నిర్మాణం చేపట్టి 9ఏళ్లు గడుస్తున్నా ఇంకా పూర్తికాలేదు. పిల్లర్లువేసి వాటిపై రేకులు మాత్రమే వేశారు. గ్రామాల్లో సేకరించిన చెత్తను సంపద సృష్టి కేంద్రం చుట్టూ వేయడంతో పేరుకుపోయాయి. వ్యర్థాలకు తరచూ నిప్పు పెడుతుండటంతో బూడిద దిబ్బలు దర్శనమిస్తున్నాయి. పొగ, బూడిదతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. కేంద్రం వినియోగంలోకి తేవాలని, అప్పటివరకు వ్యర్థాలు కాల్చకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

కాలువలో వ్యర్థాలు.. సాగు నీటికి ఆటంకాలు

ఇంకొల్లు, న్యూస్‌టుడే: సాగరు కాలువలో వ్యర్థాల కారణంగా సాగునీటికి ఆటంకాలు ఏర్పడుతున్నాయి. కోటపాడు మేజరులోని పావులూరు మైనరులో పలుచోట్ల వ్యర్థాలు కాలువలో కలిసి నీటి ప్రవాహం ముందుకు సాగక రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఎగువ ప్రాంతంలో పొలాల్లోని వ్యర్థాలను కాలువల్లో వేస్తున్నారు. పావులూరు గ్రామం పక్కనే కాలువ ప్రవహిస్తుండటంతో పెద్దమొత్తంలో వ్యర్థాలు కాలువలో వేస్తున్నారు. పావులూరు మైనరుకు వారబంది అమలు చేస్తున్నారు. కాలువకు నీరు విడుదల చేసిన సమయంలో వ్యర్థాలు కొట్టుకొచ్చి సైఫన్ దగ్గర చేరుతున్నాయి. సకాలంలో వాటిని తొలగించకపోతే ఎగువన కాలువకు గండ్లు పడే ప్రమాదముంది. కొన్నిచోట్ల రైతులే వ్యర్థాలు తొలగించుకుంటున్నారు. కాలువలో వ్యర్థాలు వేయకుండా చూడాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

ఆహారంలో ఉప్పు ఉండేలా చూడాలి

కారంచేడు, చినగంజాం, చీరాల గ్రామీణం: చిన్నారులకు అందించే ఆహారంలో తప్పనిసరిగా ఉప్పు(అయోడిన్) తగిన పరిమాణంలో ఉండేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కారంచేడు పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ పి.పృథ్వీ, డాక్టర్ ఆర్.సాయిప్రశాంతి సూచించారు. సోమవారం కారంచేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాలలోని చిన్నారులకు అయోడిన్ పరీక్షలు చేశారు. ❖ చినగంజాం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పి.సాయిశ్రీచరణ్ పెదగంజాం ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు గయిటర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. అయోడిన్ ఉప్పు వాడకం తగ్గితే మానసిక ఎదుగుదల తగ్గి, హైపోథైరాయిడ్ సమస్య వస్తుందన్నారు. ❖ చీరాల మండలం ఈపూరుపాలెం పాఠశాలల్లో విద్యార్థులకు ఆరోగ్య సిబ్బంది పరీక్షలు నిర్వహించారు.

విద్యార్థిని పరీక్షిస్తున్న డాక్టర్ సాయిశ్రీచరణ్

హరిబాబు మృతి ఉద్యమానికి లోటు

ఇంకొల్లు: హరిబాబు మృతి హేతువాద ఉద్యమానికి తీరని లోటని భారత హేతువాద సంఘం కార్యదర్శి మేడూరి సత్యనారాయణ పేర్కొన్నారు. ఇంకొల్లు జడ్పీ ఉన్నత పాఠశాల మాజీ ఛైర్మన్ తుమాటి హరిబాబు దశదిన కర్మ సోమవారం నిర్వహించారు. హేతువాద ఉద్యమానికి అందించిన సేవలను మేడూరి కొనియాడారు. కార్యక్రమంలో హేతువాద సంఘ ప్రతినిధులు దరియావలి, రాజశేఖర్, సుబుద్ధి, సంగీతరావు, లింకన్, సింగయ్య, రాజా తదితరులు పాల్గొన్నారు.

ఐఎల్‌టీడీ అధ్యక్షుడి ఎన్నిక నేడు

కొత్తపేట(వేటపాలెం), న్యూస్‌టుడే: ఐఎల్‌టీడీ కో-ఆపరేటివ్ సొసైటీ హౌస్ కన్‌స్ట్రక్షన్ ఇండస్ట్రియల్ లిమిటెడ్‌కు ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. ఓట్ల లెక్కింపు సోమవారం తెల్లవారు జాము వరకు కొనసాగింది. ఈ సందర్భంగా పీజే ప్రసాద్ ప్యానల్స్‌లో ప్రసాదుతో పాటు జె.శివకుమార్, డీఎం మోజెస్, డేటా అశోక్ ప్యానల్ అశోక్‌తో పాటు కోటి సుధాలు విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి, న్యాయవాది మాగంటి సాయికృష్ణ తెలిపారు. వీరు మంగళవారం అధ్యక్షుడిని ఎన్నుకోనున్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

పర్చూరు: అధిక ధరలకు సిగరెట్లు విక్రయిస్తే చర్యలు తప్పవని తూనికలు కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ కె.నాగేశ్వరరావు హెచ్చరించారు. సోమవారం పర్చూరులో అధిక ధరలకు విక్రయిస్తున్న దుకాణాలపై దాడులు చేశారు. నాలుగు షాపుల వారికి రూ.12వేలు జరిమానా విధించినట్లు తెలిపారు.

బడుగులకు అధికారంతోనే సామాజిక న్యాయం

విజయ్‌నగర్‌కాలనీ(చీరాల గ్రామీణం), న్యూస్‌టుడే: చట్ట సభల్లోకి బలహీన వర్గాల వారు ప్రవేశించినపుడే సామాజిక న్యాయం జరుగుతుందని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు పరంజ్యోతి పేర్కొన్నారు. చీరాల రూరల్ మండలం విజయ్‌నగర్ కాలనీలోని పార్టీ కార్యాలయంలో సోమవారం మహాత్మా జ్యోతిరావు పులె అనుచరుడు సంత్ గాడ్గే జయంతి కార్యక్రమం నిర్వహించారు. రజక సామాజిక వర్గానికి చెందిన గాడ్గే విద్యా ప్రగతికి విశేష కృషి చేశారని వక్తలు పేర్కొన్నారు. బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

పర్చూరులో పరీక్ష కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థినులు

చీరాల అర్బన్, వేటపాలెం, ఇంకొల్లు, పర్చూరు, మార్టూరు, న్యూస్‌టుడే: పర్చూరు, చీరాల నియోజకవర్గాల్లోని పరీక్షా కేంద్రాల్లో సోమవారం ఇంటర్ విద్యార్థులు పరీక్షలు రాశారు. తొలిరోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. కేంద్రాల వద్ద ప్రతి విద్యార్థిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపారు. ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించలేదు. వేటపాలెం బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళాశాలలో పరీక్షలను ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు పరిశీలించారు. * ఇంకొల్లు దగ్గుబాటి నీలమోహన్ జూనియర్ కళాశాలలో ఇంకొల్లు జడ్పీ, డ్రీమ్స్, ఆదర్శ కళాశాలలు, పంగులూరు మండలంలోని బూదవాడ జడ్పీ, పంగులూరు ఎంఎస్ఆర్ కళాశాలలకు చెందిన విద్యార్థులు పరీక్షలు రాశారు. కేంద్రాన్ని తహసీల్దార్ శ్రీనివాస్, సీఐ రమణయ్య పరిశీలించారు. * బీఏఆర్అండ్‌టీపీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తొలిరోజు 28 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదని పరీక్షల నిర్వహణాధికారి కె.ఉషారాణి, చీఫ్ సూపరింటెండెంట్ జి.రవికుమార్ తెలిపారు. పరీక్షా కేంద్రాన్ని తహసీల్దార్ పి.బ్రహ్మయ్య, ఎస్సై పులి గోపిలు తనిఖీ చేశారు. *బాపట్ల ఆర్డీవో గ్లోరియా మార్టూరులో శ్రీహర్షిణి, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో కేంద్రాలను పరిశీలించారు.

వేటపాలెంలో పరిశీలిస్తున్న ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు

స్వర్ణ నంది అవార్డు గ్రహీతలకు అభినందన

చినగంజాం, వలపర్ల(మార్టూరు), న్యూస్‌టుడే: బాపట్ల జిల్లా, చినగంజాం మండలం, ఆవులదొడ్డి పాత గొల్లపాలెనికి చెందిన రంగస్థల నటుడు డాక్టర్ మద్దిన ఏడుకొండలు యాదవ్ తెలుగు టెలివిజన్, స్వర్ణ నంది అవార్డు-2026కు ఎంపికయ్యారు. తెలంగాణలోని ఆదర్శ కళానిలయం సంస్థ ఆదివారం సాయంత్రం అవార్డు, ప్రశంస పత్రాన్ని ఏడుకొండలుకు అందజేసింది. ఈ సందర్భంగా పెదగంజాం కళాపరిషత్, చినగంజాం మండల కళాకారుల బృందం సోమవారం అభినందించారు. * మార్టూరు మండలంలోని వలపర్లకు చెందిన నేతాజీ విద్యాసంస్థల అధినేత సయ్యద్ కరీముల్లాకు ఆదర్శ కళానిలయం సంస్థ అవార్డు, ప్రశంస పత్రాన్ని అంజేసింది. కరీముల్లాను పలువురు ప్రముఖులు అభినందించారు.

సర్వే కోసం రెండు అర్జీలు

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం రెవెన్యూ కార్యాలయంలో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్‌లో ప్రజల నుంచి సర్వే కోసం రెండు అర్జీలు అందాయని తహసీల్దార్ జె.ప్రభాకరరావు తెలిపారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పల్లె రోడ్లకు మహర్దశ

రాజుపాలెం, ద్రోణాదుల (మార్టూరు): గ్రామీణ ప్రాంతంలో మౌలిక వసతులు కల్పించడంలో భాగంగా పల్లె రోడ్లకు మహర్దశ పట్టింది. మార్టూరు మండలంలోని వివిధ గ్రామాల్లో సౌకర్యవంతంగా సీసీ రహదారుల నిర్మాణం, మెరుగైన పారిశుద్ధ్యం కింద కాలువల ఏర్పాటు పనులు వేగంగా సాగుతున్నాయి. డేగరమూడి, రాజుపాలెంలోని ఎస్టీ కాలనీ, ఎస్సీ కాలనీల్లోని వివిధ ప్రాంతాల్లో 4 పనులను రూ.45 లక్షలతో చేపట్టారు. ప్రస్తుతం సిమెంటు రోడ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. వలపర్ల-ద్వారకపాడు రహదారి పనులు రూ.కోటి నిధులతో ప్రారంభించారు. జొన్నతాళిలో రూ.30 లక్షలు, ద్రోణాదులలో రూ.60 లక్షలు, ఇసుకదర్శిలో రూ.30 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేపట్టారు. పనులు పూర్తయితే అంతర్గత రోడ్లపై గ్రామీణుల రాకపోకలకు సులభంగా ఉంటుంది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఎన్ఆర్‌జీఎస్, పీఆర్ ఇంజినీర్లు, అధికారులతో సమీక్షించి మార్చి చివరికి పనులు పూర్తి చేయాలన్నారు. దీంతో ఆయా గ్రామాల్లో కాలువలు, రోడ్ల అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

రంగులు అద్దుతూ.. అక్షరాలు దిద్దుతూ..!

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో విద్య

చీరాల అర్బన్, వేటపాలెం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పూర్వపు ప్రాథమిక విద్యార్థులకు ఆటపాటల ద్వారా విద్య అందించాలి. గత ప్రభుత్వంలో కిట్లు సరఫరా చేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చీరాల మండలంలో 90, వేటపాలెం 92, పట్టణంలో 95 కేంద్రాలకు అంగన్‌వాడీ కేంద్రాలకు కిట్లు సరఫరా చేశారు. ఆయా కేంద్రాలకు ఇచ్చిన ఒక్కో కిట్‌లో 11 రకాల వస్తువులు ఉన్నాయి. బిల్డింగ్ బ్లాక్స్, పజిల్ కార్డులు, సీక్వెన్స్ కార్డులు, తిక్, లైట్ క్రయాన్స్, కంజర్, రంగుల తాడుల్లో గుచ్చేందుకు వీలుగా పూసలు, తెలుగు అక్షరాలు, నంబర్లు తెలిపే క్యాలెండర్లు, షూలేసులు, కలర్ రిబ్బన్లు, అసెస్‌మెంట్ కార్డులు ఉన్నాయి. వాటి వినియోగంతో పిల్లలు శ్రద్ధగా ఉంటున్నారని అంగన్‌వాడీ కార్యకర్తలు అంటున్నారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
చీరాల బ్రాంచ్, 14/156, హైస్కూల్ రోడ్డు, చీరాల, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్-523155,
ఫోన్.8925950383, E-Mail: iob0383@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (నెం.54 ఆఫ్ 2002) క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

[illegible]

https://baanknet.com

బకాయి: తేది.23.02.2026 నాటికి రూ.21,57,857.99/-, NPA తేది. 29.07.2025, డిమాండ్ నోటీసు తేది : 07.08.2025
డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది.07-08-2025 నాటికి రూ.22,13,336.02/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.
స్వాధీనత నోటీసు తేది: 04.12.2025
స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: తేది.04-12-2025 నాటికి రూ.22,82,101.02/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

[illegible]

రిజర్వు ధర: రూ.3,25,39,000/- ధరావతు సొమ్ము: రూ.32,53,900/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/-

ఇ-వేలం తేది మరియు సమయము: తేది.30-03-2026, ఉ॥ 11.00 గం॥ నుండి మ॥ 01.00 గం॥ వరకు
https://baanknet.com

ధరావతు సొమ్ము చెల్లించడానికి చివరి తేది: 30-03-2026
ఆస్తుల తనిఖీ తేది మరియు సమయము: 24-02-2026 నుండి
ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులో కలిపి బిడ్డు దాఖలు చేయు చివరి తేది.30-03-2026, ఉ॥ 1.00 గం॥ వరకు

[illegible]

* చట్టబద్ధ బకాయిలు ఉన్నా బ్యాంక్ బాకీలకు ప్రాధాన్యత ఉంటుంది.

[illegible]

తేది : 23-02-2026, ప్రదేశం : చీరాల
సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

ఈనాడు చిత్తూరు

మంగళవారం ఫిబ్రవరి 24, 2026

హంస వాహనంపై సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

పుత్తూరులోని శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు సోమవారం హంస వాహనంపై ఊరేగారు. ఏలుమలై, కైలాసం, రామదాసు కుటుంబసభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఆలయ ధర్మకర్త సుందరం, భక్తులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, పుత్తూరు

రైతేరాజు 6లో

మాటలు చెప్పి.. మూటలు కాజేసి

ఓటీపీ, పాస్‌వర్డ్‌లు పంచుకుంటే కుచ్చుటోపే

లావాదేవీల్లో ఓటీపీలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ చెప్పొద్దు. కాలాలకు అనుగుణంగా దుస్తులు, ఆహారంలో మార్పులు చేసుకున్నట్లే పాస్‌వర్డ్‌లను మార్చుకోవడం తప్పనిసరి. డిజిటల్ మోసాలను అరికట్టే విషయంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. – 'మన్ కీ బాత్'లో ప్రధాని నరేంద్రమోదీ సూచన

చిత్తూరు, తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: డిజిటల్ ప్రపంచంలో అప్రమత్తంగా లేకపోతే మోసపోక తప్పదని చెప్పడానికి పైఉదాహరణలే నిదర్శనం. ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు, ఆధార్ నంబర్లు గుర్తు తెలియని వ్యక్తులకు సైతం ఇస్తూ మోసపోతున్న ఘటనలు తరచూ చోటు చేసుకుంటున్నాయి. ఇందులో విద్యావంతులే ఎక్కువగా ఉండటం గమనార్హం. సైబర్ నేరగాళ్ల వలకు చిక్కి నష్టపోతున్నారు.

ఎవరికీ చెప్పొద్దు..

- నంబర్లతో వచ్చే లింకులను హ్యాకర్స్ నుంచి వచ్చినవిగా గుర్తించి అప్రమత్తం కావాలి.
- హెల్ప్‌లైన్ పేరిట వచ్చే లింకులు.. ఓటీపీల జోలికెళ్లవద్దు
- ఫోన్ చేసి ఓటీపీ చెప్పమంటే అంగీకరించవద్దు. వెంటనే పోలీసులకు చెప్పాలి.
- నమ్మకం లేని వ్యక్తులు.. ఫోన్లకు స్పందించకూడదు. వారు అడిగే ఆధార్ నంబర్, బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్, ఓటీపీ, సీవీవీ నంబరు, కేవైసీని పంచుకోవద్దు.

మూడు నెలలకోసారి మార్చండి

ప్రభుత్వ పథకాలు పొందేవారు.. పెన్షన్ తీసుకునే వారు.. నగదు లావాదేవీలు జరిపే వారు.. కేవైసీ, రిజిస్ట్రేషన్, బ్యాంకుల నుంచి ప్రజల వ్యక్తిగత డేటా లీక్ అవుతూ ఉంటుంది. ఇది వరకే కొందరికి పాస్‌వర్డ్, బ్యాంకు వివరాలు వెల్లడించి ఉంటారు. దీర్ఘకాలం అదే పాస్‌వర్డ్ ఉంచితే అక్రమాలు జరిగే అవకాశం ఉంటుంది. అందుకే ప్రతి మూడు నెలలకోసారి.. డేటా సురక్షితం కాదని తెలిసిన వెంటనే పాస్‌వర్డ్, పిన్ నంబర్లు మార్చుకోవాలి.

- **స్ట్రాంగ్ పాస్‌వర్డ్ అవసరం:** హ్యాకర్లు గుర్తించేలా పాస్‌వర్డ్, పిన్ నంబర్లు పెట్టుకోకూడదు. మన నుంచి కాజేసిన చరవాణి సమాచారంతో ఆ నంబర్లను తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. వరుస సంఖ్యలు, పుట్టిన తేదీలు ఇలా సులువైనవి పెట్టుకోవడం సురక్షితం కాదు. సంఖ్యలు.. ఆంగ్ల పదాలు.. ఆల్ఫాబీటా పదాలతో కూడి స్ట్రాంగ్ పాస్‌వర్డ్ పెట్టుకుంటే హ్యాకర్లు గుర్తించలేరు.

అసలు ఓటీపీలు ఇలా..

- ఈకేవైసీ, నగదు ఉపసంహరణ, నగదు బదిలీ, బిల్లుల చెల్లింపులకు సంబంధించి లావాదేవీలు జరిపితే ఆయా శాఖల నుంచి ఓటీపీలు వస్తుంటాయి. వీటి మాటున సైబర్ నేరగాళ్లు కొద్దిపాటి మార్పులతో సమాచారాలు పంపిస్తారు. ఓటీపీ నంబరు చరవాణికి వచ్చే మెసేజ్‌లో ముందు రెండు ఆంగ్ల పదాల తర్వాత ఏ సర్వీసు నుంచి వచ్చిందనే ఆరు ఆంగ్ల అక్షరాల తర్వాత పీ,ఎస్,టీ,జీ అని వస్తే అసలు ఓటీపీలుగా భావించాలి.
- **పి- ప్రొవైడర్:** క్రెడిట్ కార్డు రుణాలు నెలవారీ చెల్లింపులుగా మార్చుకోమని వచ్చే సమాచారం, స్వైప్ కార్డు రీఛార్జ్‌ల సమాచారం, బీమా వాయిదా చెల్లింపులకు సంబంధించిన సమాచారాల నిమిత్తం వచ్చే సమాచారాలు.. ఓటీపీలు నిజమైనవిగా నమ్మవచ్చు.
- **ఎస్ - సర్వీసెస్:** జీతాలకు సంబంధించి, ప్రభుత్వ దరఖాస్తుల సమాచారం, పథకాలకు ఎంపికైన సేవల సమాచారం.. చెల్లింపులకు వచ్చే ఓటీపీలను అంగీకరించవచ్చు
- **టి - ట్రాన్‌జాక్షన్:** డెబిట్, క్రెడిట్ కార్డులతో నగదు ఉపసంహరణ.. బదిలీల నిమిత్తం చివర టీ అని వచ్చే ఎస్ఎంఎస్ ఓటీపీని నమ్మి వెల్లడించవచ్చు.
- **జి - గవర్నమెంట్:** ప్రభుత్వ సంస్థల నుంచి ప్రజలకు వచ్చే సమాచారం.. నగదు బదిలీల నిమిత్తం వచ్చే సమాచారం చివరన జీ అని వస్తుంది.

నైతిక విలువల్లేని ఏ పనైనా విషంతో సమానం

చాగంటి కోటేశ్వరరావు

జ్యోతి వెలిగిస్తున్న చాగంటి, చిత్రంలో కలెక్టర్ వెంకటేశ్వర్, డీఈవో కేవీఎన్ కుమార్ తదితరులు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: నైతిక విలువలు లేని ఏపనైనా విషంతో సమానమని, ప్రతి విద్యార్థి చిన్ననాటి నుంచే నైతిక విలువలతో కూడిన చదువు, నిజాయతీతో కూడిన క్రమశిక్షణ అలవర్చుకోవాలని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, నైతిక విలువల సలహాదారు చాగంటి కోటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'విలువల విద్యాసదస్సు'కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. జాతిపిత మహాత్మాగాంధీ సాధారణ జీవితం ఈ దేశానికి స్వాతంత్ర్యం, చైతన్యం తెచ్చిందన్నారు. నిజాయతీ, క్రమశిక్షణ, పరిశుభ్రతపై ఆయన చూపిన కట్టుబాటును విద్యార్థులకు వివరించారు. వ్యక్తులు మారితేనే సమాజం మారుతుందని, ప్రతివిద్యార్థి తన జీవితంలో ఆలోచనలను ఉన్నతం చేస్తూ ఆచరణలో పెట్టాలని సూచించారు. పరిశుభ్రత ఆరోగ్యానికి తొలిమెట్టని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్రకృతి, పర్యావరణాన్ని రక్షించే దిశగా విద్యార్థులు అడుగులు ముందుకేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎస్ఈఆర్టీ డైరెక్టర్ ఎం.వి.కృష్ణారెడ్డి, డీఈవో కేవీఎన్ కుమార్, సమగ్రశిక్షా అధికారి గౌరీశంకర్, పద్మావతి మహిళా వర్సిటీ రిజిస్ట్రార్ ఉష తదితరులు ప్రసంగించారు.

కల్తీతో అనారోగ్యంపాలు

జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల్లో తయారీ

ఈనాడు– చిత్తూరు, తిరుపతి: అనారోగ్యంతో ఉన్నప్పుడు కోలుకోవడానికి పాలు తాగమని వైద్యులు సూచిస్తారు. ప్రస్తుతం కల్తీరాయుళ్ల స్వచ్ఛమైన పాలనూ కల్తీ చేస్తుండటంతో అందరిలో ఆందోళన నెలకొంది. తాజాగా రాజమహేంద్రవరంలో నలుగురు మృతికి కల్తీ పాలే కారణమని అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ పరిణామం మన జిల్లాలోనూ యంత్రాంగం అప్రమత్తం కావాల్సిన అవసరాన్ని చెబుతోంది.

పాడిపైనే ఉపాధి ఎక్కువ..

జిల్లాలో వ్యవసాయ రంగం తర్వాత పాడిపైనే ఎక్కువ మంది ఉపాధి పొందుతున్నారు. ఇందులో గృహ వినియోగంతోపాటు చిల్లింగ్ సెంటర్ల నుంచి డెయిరీలు నిర్వాహకులు ఎక్కువగా కొనుగోలు చేస్తుంటారు. ఇటీవల కుప్పం నియోజకవర్గ పరిధిలోని సరిహద్దుల్లో ఉన్న కల్తీపాలు తయారీ.. కర్ణాటకలోని బళ్లగిరిలో అక్కడి పోలీసులు, ప్రజారోగ్య విభాగం అధికారులు దాడులు చేశారు. ఇందులో శాంతిపురం మండలానికి చెందిన ఇద్దరు, రామకుప్పం మండల వాసి ఒకరిని అరెస్టు చేశారు. వీరు కాలం చెల్లిన పాల పొడిని తక్కువ ధరకు కొనుగోలు చేసి పామోలిన్, యూరియా, నీరు కలిపి కల్తీ పాలను తయారు చేసినట్లు వెల్లడించారు.

ఉచితంగా పరీక్షలు..

- తిరుపతిలోని కాలేజీ ఆఫ్ డెయిరీ టెక్నాలజీలో నమూనాలు ఇస్తే పరీక్షలు చేస్తారు.
- ఇక్కడ ఎక్కువగా డెయిరీలు, ఎక్కువ పరిమాణంలో పాలు కొనుగోలు చేసే వారు పరీక్షలు చేయించుకుంటారు.

ప్రభావం ఇలా..

కల్తీ పాలు తాగడం వల్ల కాలేయం, మూత్రపిండాలు ముందుగా ప్రభావితమవుతాయి. పిల్లల్లో అజీర్తి తలెత్తుతుంది. వాంతులు, విరేచనాలు అవుతాయి.

ఇలా గుర్తించండి..

- జిల్లాలో దాదాపు 90 శాతం ఆవు పాల ఉత్పత్తే జరుగుతోంది.
- ఆవు పాలు కొంత పసుపు రంగులో, గేదెవి తెల్ల రంగులో ఉంటాయి.
- ఆవు పాలు అని చెప్పి అవి తెలుపు రంగులో ఉంటే కల్తీ జరిగినట్టే.
- రంగు, రుచి, వాసనను బట్టి కల్తీ పాలను గుర్తించవచ్చు.
- వెన్న శాతం మరీ ఎక్కువ, లేదంటే తక్కువగా వచ్చినా అనుమానించాల్సిందే.
- పరీక్ష నాళికలో 5 మి.లీ పాలను తీసుకుని అందులో 2 మి.లీ. అయోడిన్ వేసి కలిపితే పాలు ముదురు ఎరుపు రంగులోకి మారితే మాల్టోడెక్స్‌ట్రిన్ కలిపినట్టు.
- పాలు వేడి చేశాక, వేలికి రాసుకుంటే నెమ్మదిగా జారిపోవాలి. చిక్కగా ఉంటే కల్తీ జరిగినట్టు.

చిక్కదనం.. వెన్న కోసం

- పాలు చిక్కగా, తెల్లగా ఉండటానికి యూరియా, గంజి, డిటర్జెంట్, మాల్టోడెక్స్‌ట్రిన్, పామోలిన్, పిండి పదార్థాలు, ఇతర రసాయనాలు కలుపుతున్నారు.
- వెన్న శాతం పెంచడానికి వెజిటబుల్ కొవ్వులు, చెడిపోకుండా ఉండటానికి సంరక్షణకారులు (ప్రిజర్వేటివ్స్), నిల్వ ఉండటానికి న్యూట్రలైజర్స్ పాలల్లో కలుపుతారు.
- ఒక లీటరు పాలకు అదనంగా మరో లీటరు కృత్రిమంగా తయారు చేస్తుంటారు.
- ఆవులు ఎక్కువగా పాలు ఇచ్చేందుకు ఆక్సీటోసిన్ ఇంజక్షన్లు వాడుతున్నారు.

ననియాల.. ఎన్నేళ్లో ఇలా..?

'ఎకోటూరిజం' ప్రాజెక్టులో ఆగిన నిర్మాణాలు

కూలిపోయిన క్యాంటీన్ పైకప్పు

కుప్పం, న్యూస్‌టుడే: కుప్పంలో అటవీ పర్యాటకం అభివృద్ధి పనులు ముందుకు కదలడం లేదు. ఎనిమిదేళ్ల కిందట తెదేపా పాలనలో రామకుప్పం మండలంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో ననియాల ఎకో టూరిజం ప్రాజెక్టు నిర్మాణాలను సీఎం చంద్రబాబు ప్రారంభించగా.. వైకాపా ఐదేళ్ల పాలనలో పనులు మూలకుచేరాయి. ఇటీవల మూడు ఉడెన్ హౌస్‌ల మరమ్మతులకు రూ.9లక్షలు మంజూరు చేశారు. పనులు పూర్తికాకపోవడంతో సందర్శకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు రూ.2 కోట్ల నిధులు కేటాయించగా.. నిర్మాణాలకు రూ.కోటి మాత్రమే వెచ్చించారు.

ప్రస్తుతం ఇలా..

- చెక్కలతో రూపుదిద్దుకున్న కెఫెటేరియా, రెస్టారెంట్ పైకప్పు కూలిపోయింది.
- ఉడెన్ కాటేజీలు చెదలు పడుతున్నాయి.
- డార్మెంటరీల నిర్మాణం అసంపూర్తిగా వదిలేశారు.
- ఈత కొలను నీళ్లు లేక పాడైపోతోంది.
- అటవీ అందాలు, వన్యప్రాణుల వీక్షణకు రోప్‌వే నిర్మాణానికి నోచుకోలేదు.
- నీటి సరఫరా ట్యాంకు పనులు పూర్తి కాలేదు.

సందర్శకుల్లో నిరుత్సాహం

ననియాల అడవిలో ప్రకృతి సోయగాల వీక్షణకు వచ్చే సందర్శకులకు తగిన సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. కుంకీ ఏనుగుల సంరక్షణ కేంద్రానికి దగ్గర్లోనే ఎకో టూరిజం ప్రాజెక్టు ఉండటంతో.. అటవీ అందాల సందర్శనకు జనం ఆసక్తి చూపుతున్నారు. ఆదివారాలు, ఇతరత్రా సెలవు రోజుల్లో వందల సంఖ్యలోనే సందర్శకులు వస్తుంటారు. కనీస వసతులతో పాటు భోజనం, తాగు నీరు తదితర సౌకర్యాలు లేనందున.. కొండంత ఉత్సాహంతో వచ్చే సందర్శకులు ఉసూరుమని వెనుదిరుగుతున్నారు.

పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్‌కు 36 ఫిర్యాదులు

బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ తుషార్‌డూడి

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్‌కు 36 ఫిర్యాదులు అందాయి. దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఫిర్యాదు రూపంలో అందించారు. ఎస్పీ తుషార్‌డూడి ఫిర్యాదులను స్వీకరించారు. ఆపై జూమ్ సమావేశం ద్వారా పోలీసు అధికారులతో మాట్లాడారు. ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించి వారం రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాజశేఖర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల్ని వెంటనే పరిష్కరించాలి

అర్జీదారుతో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్‌లో వివిధ సమస్యలపై 96 వినతులు అందాయి. జేసీ ఆదర్శ్ రాజేంద్రన్, శిక్షణ కలెక్టర్ నరేంద్రపడాల్, డీఆర్వో మోహన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

- తవణంపల్లి మండలం నల్లిశెట్టిపల్లెకు రెగ్యులర్‌గా ఆర్టీసీ బస్సు సర్వీసులు నడపాలని పరిసరాల్లోని 19 గ్రామాల ప్రజలు విన్నవించారు. గ్రామంలో వెటర్నరీ డాక్టర్ లేకపోవడంతో పశుపోషణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోయారు.
- వైకాపా హయాంలో హిందూ సంస్కృతిపై జరిగిన కుట్రపై దర్యాప్తు చేయాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు.
- * కాణిపాకం గ్రామ పంచాయతీలో దినసరి, వారపు సంత టెండర్‌ను మరో 11 నెలలు పొడగించాలని ఐరాల మండలం అగరంపల్లెకు చెందిన రాధ విన్నవించారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

సమయం మించిపోతుండటంతో పీసీఆర్ కళాశాల వద్ద పరుగు తీస్తున్న విద్యార్థులు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు జిల్లాలో సోమవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మొదటి రోజు 14,617 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. జనరల్ గ్రూప్స్‌లో 13,675 మందికి గాను 13,101మంది, వృత్తి విద్య కోర్సుల్లో 1,698 మందికి 1,516 మంది పరీక్ష రాశారు. డీఐఈవో రఘుపతి చిత్తూరులో, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు పలమనేరు, పుంగనూరు పరిధిలోని పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. నిమిషం ఆలస్యంగా వచ్చిన వారిని కేంద్రాల్లోకి అనుమతించలేదు. కొన్నిచోట్ల ప్రైవేటు కళాశాలల సిబ్బంది నిబంధనలకు విరుద్ధంగా గదుల్లోకి వెళ్లి కొన్నిచోట్ల తిరగడం కన్పించింది.

ఆచార్యులుగా పదోన్నతులు.. బదిలీలు

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: పదోన్నతుల స్క్రీనింగ్ కమిటీ సిఫార్సులకు వైద్య ఆరోగ్యశాఖ ఆమోదం తెలిపింది. స్పెషాలిటీల వారీగా పలువురు అసోసియేట్ ప్రొఫెసర్లకు ఆచార్యులుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వ కార్యదర్శి సౌరభ్ గౌర్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. విశాఖ, కడప నుంచి డా.హసంతి, డా.చరిత, డా.మల్లికార్జునను తిరుపతి ఎస్వీఎంసీకి, ఇక్కడి నుంచి డా.హెచ్.రాజకుమారిని నెల్లూరుకు, డా.రాజ్యలక్ష్మి, డా.వాణిశ్రీలను విజయవాడకు, డా.దేవసేనను పిడుగురాళ్లకు, డా.శ్రీనివాసరావును నెల్లూరుకు, డా.రవిశంకర్‌ను పిడుగురాళ్లకు, ఈఎన్‌టీ డా.శ్రీనివాస్‌ను కడపకు, జనరల్ సర్జరీ నుంచి డా.శారదను, పిడియాట్రిక్ విభాగం నుంచి డా.శశికుమార్‌ను, ఓబీజీ నుంచి డా.లక్ష్మీనారాయణమ్మ, డా.సునీతను నెల్లూరుకు మార్చారు. ఎస్వీఎంసీ ఓబీజీ నుంచి డా.నిర్మలాదేవిని ప్రసూతి ఆస్పత్రికి బదిలీ చేశారు. అనంతపురం నుంచి డా.పద్మశ్రీ, గుంటూరు నుంచి డా.సాధనను ఎస్వీఎంసీకి, ఇక్కడి రేడియోడయాగ్నోస్టిక్స్ నుంచి డా.శ్రీధర్‌ను కర్నూలు కళాశాలకు బదిలీ చేశారు.

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు ఎనిమిది గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడుగంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. ఆదివారం శ్రీవారిని 76,506 మంది భక్తులు దర్శించుకోగా రూ.4.20 కోట్ల హుండీ కానుకలు లభించాయి. శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద సోమవారం 14 వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి మంగళవారం వేకువజామున మూడు నుంచి రాత్రి పది గంటల వరకు దర్శనం కానుంది. శ్రీవారి మెట్టు నడకదారి భక్తులకు మరో రెండు వేల టోకెన్లు జారీ చేశారు.

పూజ స్ఫూర్తి.. దేశానికి కీర్తి

తిరుపతి(క్రీడలు), న్యూస్‌టుడే: 30 దేశాలు.. 50కిపైగా అంతర్జాతీయ స్థాయి టోర్నీలు.. మూడు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లు, రెండు ఆసియా ఛాంపియన్‌షిప్‌ల్లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించి.. దేశ కీర్తిని నిలబెడుతున్నారు దండు పూజ. పీవీ సింధు, కిందాబి శ్రీకాంత్, స్వాతిక్ సాయిరాజ్ వంటి క్రీడాకారులతో కలిసి ఒకే అకాడమీలో శిక్షణ పొంది వివి టోర్నీల్లో రాణించిన ఆశించిన స్థాయిలో పేరు రాలేదు. తిరుపతికి చెందిన ఈ యువతికి ఇటీవల కూటమి ప్రభుత్వం నూతన క్రీడా పాలసీలో భాగంగా ప్రోత్సాహకంగా రూ.8 లక్షల ఆర్థిక సాయం అందించడంతో గుర్తింపు దక్కింది.

పతకాలు కొల్లగొట్టి...

గాయత్రినగర్‌కు చెందిన ఆచార్య డి.జయచంద్ర, దేవకి దేవి దంపతుల కుమార్తె పూజ. కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయంలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ పూర్తి చేసింది. తండ్రి ఆచార్యుడిగా తిరుపతి పశువైద్య కళాశాలలో పనిచేస్తున్నారు. అతనూ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కావడంతో ఆయన స్ఫూర్తితో ఐదేళ్ల వయసు నుంచే పూజ షటిల్ బ్యాడ్మింటన్‌లో సాధన ఆరంభించింది. పదేళ్ల సాధనలో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తాచాటి 2012 నుంచి జాతీయ స్థాయిలో పతకాలు కైవసం చేసుకుంది. 2012లో ఇంఫాల్ వేదికగా జరిగిన జాతీయ ఛాంపియన్‌షిప్‌లో టీమ్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం, 2014లో పట్నా వేదికగా జరిగిన అండర్- 19 జాతీయ ఛాంపియన్‌షిప్‌లో మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో స్వర్ణం, మహిళా డబుల్స్‌లో కాంస్య, 2019లో అసోంలో జరిగిన జాతీయ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య, 2023 పుణేలో జరిగిన జాతీయ ఛాంపియన్‌షిప్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో కాంస్య పతకాలు, 2023లో గోవా వేదికగా జరిగిన 37వ జాతీయ పోటీల్లో దండు పూజ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ డబుల్స్‌లో స్వర్ణం, మహిళా టీమ్ ఈవెంట్‌లో కాంస్యం దక్కించుకుంది.

ఆర్థిక సహకారం లేక..

2023లో టోక్యో వేదికగా జరిగిన ఒలింపిక్స్‌లో అవకాశం పొందటానికి సంవత్సరానికి 16 అంతర్జాతీయ ఛాంపియన్‌షిప్‌ల్లో రాణించాల్సి ఉంటుంది. ఆపై ప్రయాణం సాగించడానికి ఆర్థిక సహకారం లేకపోవడంతో వెనుకబడింది. తన ప్రతిభకు గుర్తింపుగా 2023లో క్రీడా కోటా ద్వారా కర్ణాటక ఆదాయ పన్ను శాఖలో కొలువు వరించింది. ప్రస్తుతం బెంగళూరులో ఆదాయ పన్ను ఇన్‌స్పెక్టర్‌గా విధులు పని చేస్తోంది.

104FM Tirupati ఈ FM 104 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008555167, 9154991499

26న సివిల్స్‌పై అవగాహన సదస్సు

తిరుపతి(వ్యవసాయం), న్యూస్‌టుడే: తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర పశువైద్య వర్సిటీ పరిధిలోని పశువైద్య కళాశాలలో ఈనెల 26న సివిల్ సర్వీసెస్‌పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల అసోసియేట్ డీన్ డా.జగపతి రామయ్య తెలిపారు. సివిల్స్ కోచింగ్‌లో జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన డా.పి.వి.లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ ఛైర్మన్ డా.పి.వి.లక్ష్మయ్య, ఎందరో ఔత్సాహికులను ఐఏఎస్, ఐపీఎస్‌లుగా తీర్చిదిద్దిన పలువురు నిపుణులు ఈ సదస్సుకు హాజరవుతున్నట్లు ఆయన వివరించారు. సివిల్స్ అవకాశాలు, యూపీఎస్సీకి సన్నద్ధత, సిలబస్, పరీక్షా విధానం, సన్నద్ధతకు అవసరమైన వనరుల అంశాలపై సందేహాలను నివృత్తి చేయనున్నట్లు డా.జగపతిరామయ్య వివరించారు.

ఉత్సవర్లకు.. విశేష అభిషేకాలు

శాస్త్రోక్తంగా శాంతి అభిషేకాలు

సంకల్ప పూజలు నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయంలో పదమూడు రోజుల పాటు నిర్వహించిన మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు శాంతి అభిషేకంతో ముగిశాయి. ఈ విశేషోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఆలయ ఆవరణలోని అలంకార మండపం వద్ద సంకల్పపూజలు నిర్వహించారు. ఆలయ అనువంశిక ప్రధాన దీక్షా గురుకుల్ స్వామినాథన్ నేతృత్వంలో యాగపూజలు జరిగాయి. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పూర్ణాహుతి కార్యక్రమంలో సంకల్ప పూజలు ముగించారు. అనంతరం అలంకార మండపంలో కొలువుదీరిన శ్రీజ్ఞానప్రసూనాంబిక సమేత సోమస్కందమూర్తి, శ్రీ-కాళ-హస్తులు, భరద్వాజ మహర్షి, శ్రీవినాయకస్వామి, శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, భక్తకన్నప్ప, చండికేశ్వరుడు, దక్షిణామూర్తి, నిత్యకల్యాణ, నిత్యోత్సవ, ప్రదోషమూర్తులు, గౌరీదేవి, అయ్యప్ప, తొండమాన్ చక్రవర్తితో పాటు వివిధ ఉత్సవమూర్తుల విశేష పూజా ద్రవ్యాలతో అభిషేకాలు పూర్తి చేశారు. చివరగా యాగకలశంలోని పవిత్రజలంతో అభిషేకాలు జరిపారు. ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్, ఈవో బాపిరెడ్డి, ట్రస్టుబోర్డు సభ్యులు పాల్గొన్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

ఆలకించి.. పరిష్కారం చూపండయ్యా..!

☛వ్యయప్రయాసలకోర్చి వచ్చాం ☛బాధితుల వేడుకోలు

తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నాం. మండలాల్లో తమ గోడు వినే వారే కరవు. క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది కరుణించడం లేదు. చేసేదేమిలేక విసిగివేసారి.. ఎంతో శ్రమకోర్చి.. ఇక్కడకు వచ్చాం. మీరైనా మా బాధలు ఆలకించి.. సమస్యలకు పరిష్కారం చూపాలని పలువురు బాధితులు తమ ఆవేదనను వెల్లబుచ్చారు. తమ పట్ల కరుణించాలని అధికారులను వేడుకున్నారు.

చిత్తూరు(మిట్టూరు), కలెక్టరేట్, న్యూస్‌టుడే

మూడేళ్లుగా తిరుగుతున్నాం..

మొదటి విడత రీసర్వే అస్తవ్యస్తంగా చేపట్టారు. రికార్డుల్లో ఉన్న భూమి విస్తీర్ణాన్ని తగ్గించేశారు. అప్పటి గ్రామ సర్వేయర్ తమకు తెలియకుండానే సబ్-డివిజన్ చేసి..గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పేరులో నమోదు చేశారని..న్యాయం కోసం మూడేళ్లుగా తిరుగుతున్నామంటూ చిత్తూరు రూరల్ మండలం గువ్వకల్లుకు చెందిన ప్రతాప్‌రెడ్డి, హేమాద్రిరెడ్డి, తులసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. సమగ్రంగా విచారించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

దౌర్జన్యంగా భూమి ఆక్రమణ

తాము సాగు చేస్తున్న భూమిని ఆక్రమించేందుకు తమ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దౌర్జన్యానికి పాల్పడుతున్నాడంటూ..న్యాయం చేయాలని చిత్తూరు గ్రామీణ మండలం చెర్లోపల్లికి చెందిన పూర్ణచంద్ర వేడుకున్నారు. తనకు తల్లిదండ్రుల నుంచి సక్రమంచిన 1.9ఎకరాల భూమిలో పశుగ్రాసం, వేరుసెనగ సాగు చేస్తున్నానని. . గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తమ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆవేదన చెందారు. న్యాయం చేయాలని వినతి చేశారు.

దొంగ పట్టా సృష్టించుకొని.. బెదిరిస్తున్నారు

దొంగ పట్టా సృష్టించుకుని తమల్ని బెదిరిస్తున్నారు.. తమకు న్యాయం చేయాలంటూ ఎస్ఆర్‌పురం మండలం శెట్టివానత్తంకు చెందిన శ్రీనివాసులు కుటుంబ సభ్యులు వేడుకున్నారు. వేం గోపాలపురం గ్రామ లెక్క దాఖలులో ఉన్న 1.5ఎకరాల భూమిలో తరతరాల నుంచి తాము పంటలు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నాం. పక్క పొలం వ్యక్తులు ఈ భూమి తమ దంటూ బెదిరిస్తున్నారు. తమకు పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేసి న్యాయం చేయాలని వేడుకున్నారు.

Endowments Department,
Sri Grama Devatha Temples, (Srivani Trust Funds),
Kuppam Constituency, Chittoor District.
e-Procurement Tender
NIT NO.P/COE/946/2025, Dt:05-12-2025
E-Tenders are invited through the e-Procurement portal for Re-Construction of Temples and Balance works in kuppam constituency. Interested bidders may visit the official website www.apeprocurement.gov.in for detailed information, eligibility criteria and submission guidelines.
Assistant Commissioner, Endowments Department, Chittoor.

జాతీయస్థాయిలో వేము కళాశాల విద్యార్థుల ప్రతిభ

ఉత్తమ ప్రతిభచూపిన వేము ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు

పూతలపట్టు, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి హ్యాకథాన్ కోడ్ సంగ్రామంలో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని పి. కొత్తకోట వేము ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ నవీన్ కిలారి తెలిపారు. బెంగళూరులో అల్లయన్స్ విశ్వవిద్యాలయం నిర్వహించిన హ్యాకథాన్ కోడ్ సంగ్రామంలో తమ కళాశాల విద్యార్థులు జాహ్నవి, అశ్విన్, రాంచరణ్‌తేజ, మదన్, గిరిధర్ విస్తృతంగా రూపొందించిన సోషల్ టెక్ పరిజ్ఞానంతో 'డిజిటల్ సేఫ్టీ అండ్ సైబర్‌హైజిన్ ఫర్ ఉమెన్' ప్రాజెక్టు రూ.లక్ష నగదు బహుమతి సాధించి ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. మరో ప్రాజెక్టుకు బెస్ట్ యూఐ/యూఎక్స్ డిజైన్ అవార్డుతో పాటు రూ.10వేలు నగదు బహుమతి వచ్చిందన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ చంద్రశేఖర్‌నాయుడు, అధ్యాపకులు సోమవారం అభినందించారు.

ప్రాణం తీస్తున్న గర్భాశయ క్యాన్సర్

పెనుమూరు: దేశంలో మహిళలను గర్భాశయ క్యాన్సర్ తీవ్రంగా ఇబ్బంది పెడుతోందని ఎమ్మెల్యే థామస్ అన్నారు. సోమవారం శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏటా 1.25 లక్షల కొత్త కేసులు నమోదవుతున్నాయని చెప్పారు. వీటిల్లో 35,691 మంది మృత్యువాత పడుతున్నట్లు పేర్కొన్నారు. ఏపీలో ప్రతి ఏటా 2,426 మంది మరణిస్తున్నట్లు నివేదికలు తెలుపుతున్నాయని వెల్లడించారు. రాష్ట్ర బడ్జెట్‌లో వైద్య, ఆరోగ్య శాఖకు కేటాయించిన నిధుల్లో కొంత భాగాన్ని వ్యాక్సిన్లు, పరీక్షలు ఉచితంగా చేసేందుకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

బహుళ పంట.. లాభాల నిశ్చింత

నాయుడుపేట, పెళ్లకూరు, న్యూస్‌టుడే: ఉన్న కొద్దిపాటి మెట్ట పొలాన్ని సాగు భూమిగా మార్చి బహుళ పంట సాగుతో అధిక దిగుబడులు, రాబడి సాధిస్తున్నారు పెళ్లకూరు మండలంలోని శిరసనంబేడుకు చెందిన రైతు కె. కేశవరెడ్డి. ఇతని సాగు పద్ధతులు నచ్చి, చిన్నకారు రైతులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి.

● కొంతకాలం కిందట పక్క గ్రామం నుంచి శిరసనంబేడుకు వలస వచ్చిన ఆయన శివారు ప్రాంతంలో బీడుగా ఉన్న 1.5 ఎకరాల్లో భూమిని అతితక్కువ ధరకు కొనుగోలు చేశారు. ఈ ప్రాంతంలో నీటి లభ్యత తక్కువ ఉన్న వ్యవసాయంపై మక్కువతో సాగుకు ఉపక్రమించారు. ముందు రూ.5 లక్షల పెట్టుబడి పెట్టి మెట్టభూమిని సాగుకు సిద్ధం చేసి చుట్టూ రక్షణగా కంచె నిర్మించారు. నీటి కోసం ఫిల్టర్ పాయింట్ ఏర్పాటు చేశారు.

సాగు ఇలా..

రాళ్ల భూమి కావడంతో మొదట తైవాన్ జామ నాటారు. ఇవి పెరిగిన తరువాత ఇదే భూమిలో డ్రాగన్, సపోటా, మామిడి, బత్తాయి, నిమ్మ, ఉసిరి మొక్కలు నాటారు. మధ్యలో అంతర సాగు కింద వివిధ మొక్కలు, ఆకుకూరలు సాగు చేశారు. గట్లులో టేకు, ఎర్రచందనం, కొబ్బరి వేశారు. నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని డ్రిప్ పద్ధతిలో నీటిని సరఫరా చేసే పరికరాలు ఏర్పాటు చేశారు. వేసవిలో మామిడి, కొబ్బరి, మిగతా సమయంలో పూలు, కూరగాయలు ఇతర పండ్లు వస్తున్నాయి. వీటిని నాయుడుపేటకు తరలించి విక్రయిస్తున్నారు. ఇలా నెల మొత్తం ఏదు టన్నుల వరకు ఉద్యాన ఉత్పత్తులు, అమ్మకాల ద్వారా ఏడాదికి ఖర్చులుపోను రూ.5 లక్షల వరకు రాబడి పొందుతూ ఇతర రైతులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.

రైతేరాజు

ధాన్యం పొందడంలో జాగ్రత్తలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: జిల్లాలోని పలు ప్రాంతాల్లో వరి చేతికందే దశకు చేరుకుంది. ముందస్తుగా నాటిన రైతులు పంట కోతలు కోస్తున్నారు. అయితే ధాన్యం ఉత్పత్తులు పొందడంలో జాగ్రత్తలు పాటించకుంటే నష్టాలు చవిచూడాల్సిన పరిస్థితి తప్పదు.

■ వరి కోతకు వచ్చే 15 రోజుల నుంచే నీటి తడులను పూర్తిగా నిలిపి వేయాలి. పొలంలో కల్తీ గింజలు లేకుండా వేరు చేయాలి. ■ చివరి గింజ వచ్చే వరకు పంటను కోయకూడదు. అలా చేస్తే తాలు వచ్చే ప్రమాదముంది. తాలు ఎక్కువగా ఉంటే అమ్ముకోవడానికి అవస్థలు పడాల్సి ఉంటుంది. ■ మంచు ఉన్న సమయంలో పంట కోస్తే గింజలు మెత్తపడి నలుపు రంగులోకి మారే అవకాశముంది. ■ యంత్రంతో కోసే సమయంలో రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలి. ■ పంట కోసిన తరువాత వీలైనంతగా ఆరబెట్టాలి. ■ ఆరబెట్టే సమయంలో పల్చగా పోయాలి. ■ ఆరబోసిన తరువాత రోజుకు ఒకసారి ధాన్యాన్ని తిరగబోయాలి. దీంతో అడుగున ఉన్న గింజలు పైకి, పైన ఆరినవి అడుగకు చేరడంతో ధాన్యం అంతా పూర్తిగా ఆరేందుకు అవకాశం ఉంటుంది. ■ ధాన్యం ఆరబెట్టకపోతే గింజలు రంగుమారి నాణ్యత దెబ్బతినే అవకాశముంది. చెత్త, మట్టి, తేమ లేకుండా చూసుకోవాలి. తాలు ఎక్కువగా వస్తే గాలికి ఆరబోయాలి. ■ తేమ 17 శాతంలోపు ఉంటేనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేస్తుంది. ■ సన్నరకం ధాన్యం ఇళ్లల్లో దాచుకునే సమయంలో బస్తాలను నేలమీద కాకుండా చెక్క బల్లలపై నిల్వ చేసుకుంటే ప్రయోజనం ఎక్కువ. **- రమేష్‌బాబు, ఏడీఏ, శ్రీకాళహస్తి వ్యవసాయ డివిజన్**

పశుబీమా.. పాడిరైతుకు ధీమా

కలకడ, న్యూస్‌టుడే: జిల్లాలో రైతులు పాడి పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. వ్యవసాయం చేస్తున్న రైతులు లాభాల కంటే నష్టాలే అధికంగా ఉన్నందున ఎక్కువ మంది రైతులు పశుపోషణపై ఆధారపడుతున్నారు. జిల్లాలో బీమా సౌకర్యం మళ్లీ ప్రారంభించారు. ప్రభుత్వం నుంచి బడ్జెట్ విడుదల కావడంతో అధికారులు అన్నిచోట్లా ప్రారంభించారు. నిధుల లభ్యతను బట్టి అమలు చేస్తున్నారు. పశుపోషకులు పథకం ద్వారా లబ్ధి చేకూరనుంది. అనారోగ్యంతో మరణించిన పశువులకు బీమా కింద పరిహారం కూడా ప్రభుత్వంలో ఒక కుటుంబం గరిష్ఠంగా 10 పశువులకు బీమా చేయించుకోవచ్చు. ఒకసారి చేయిస్తే మూడేళ్ల వరకు వర్తిస్తుంది. పశువులతో పాటు మేకలు, గొర్రెలకు బీమా సౌకర్యం కల్పిస్తుంది.

ఆధునిక పద్ధతుల్లో సంపంగి సాగు

రేణిగుంట, న్యూస్‌టుడే: కరకంబాడి పంచాయతీ గొల్లపల్లికి చెందిన రైతు జయశంకర్ సంపంగి సాగులో రాణిస్తున్నారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సహకారంతో హైబ్రిడ్ సింగిల్ రకమైన 'అర్క ప్రజ్వల్' దుంపలను ఎంచుకున్నారు. 30 సెం.మీ. ఎడంతో బోదెలు వేసి వాటిపై 30 సెంటీమీటర్ల దూరంతో నాటారు. ఎకరాకు పది టన్నుల పశువుల ఎరువును దుక్కిలో వేశారు. సిఫారసు మేరకు 80 కిలోల నత్రజని, 80 కిలోల భాస్వరం, 80 కిలోల పొటాష్ ఆరు దఫాలుగా రెండు మాసాల వ్యవధిలో వేశారు. ప్రధాన క్షేత్రంలో కలుపు యాజమాన్యం కోసం నాటిన 72 గంటలలోపు ఎకరాకు 1.2 కిలోల అట్రజిన్ కలుపు మందును పిచికారి చేసి 40 రోజుల తరువాత, 75 రోజులప్పుడు చేతితో రెండుసార్లు కలుపు తీశారు. సూక్ష్మధాతుల నివారణకు చివరి దుక్కిలో ఎకరాకు వంద కిలోల వేప పిండి, రెండు కిలోల చొప్పున ట్రైకోడెర్మ విరిడి, సూడోమోనాస్ ఫ్లోరెసెన్స్, సెపిలో మైసెస్ లిలాసినస్ కలిపి ఉపయోగించారు. ప్రజ్వల్ రకంలో పొడవాటి పూలకాడ (95 సెం.మీ) ఉండటంతో పుష్పాలు54 పూల బరువు 2.24 గ్రాములు ఉంటుంది. స్థానిక రకం (ఎకరాకు-2038 కిలోలు)తో పోలిస్తే 52 శాతం అధిక దిగుబడి (ఎకరాకు 3096), రెట్టింపు నికర రాబడి రూ.83 వేలు, అధిక ఆదాయ వ్యయ నిష్పత్తి (2.17)ని పొందుతున్నారు. మూడేళ్లుగా రైతు ఈ రకాన్ని సాగు చేస్తూ గ్రామంలోనే ఆదర్శంగా నిలిచారు. గత డిసెంబర్‌లో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కేవీకేను సందర్శించిన సమయంలో రైతు జయచంద్ర తన అధిక దిగుబడులను ఇక్కడ పంచుకున్నారు.

ప్రశ్న జవాబు

రేణిగుంట,న్యూస్‌టుడే:

ప్రశ్న: వరిపంట కంకిదశలో తెల్లగా వెన్నుపోతుంది. దీనికి కారణమేమిటి, ఎలా నివారించాలి?

- రైతు దామోదర్, పిల్లపాళెం

జవాబు: మొగి పురుగు ఆశ మొదలలో రంధ్రం చేసి కణజాలన్నింటినీ తింటూ తెల్ల వెన్ను రావడానికి కారణమవుతుంది. దీని నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ పొడిమందు సాయంత్రం వేళలో ఎకరానికి 200 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేసుకున్నట్లయితే నష్టాన్ని నివారించవచ్చు.

- సునీల్‌కుమార్, మండల వ్యవసాయాధికారి, రేణిగుంట

8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
RNC
రేవంత్ న్యూరో కేర్
శ్రీ సరస్వతి విద్యానికేతన్ స్కూల్ ఎదురుగా, 4వ లైన్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి.
ఫోన్ : 0877-2226086, 9912806086
ప్రత్యేకతలు :-
- పక్షవాతము
- మూర్ఛవ్యాధి
- తలనొప్పి
- మెడ, నడుము నొప్పి
- నరములు, కండరముల బలహీనత
- కాళ్లు, చేతులు తిమ్మిర్లు, మంటలు
- కళ్ళుతిరుగుట
- స్పృహకోల్పోవుట
- చేతులు, కాళ్ళు వణుకుట
- మతిమరుపు
- నిద్ర సమస్యలు

డా॥ ఎం. రేవంత్ రెడ్డి, MD., DM (JIPMER, Pondicherry)
మెదడు, వెన్నుపూస మరియు నరముల వైద్యనిపుణులు
మాకు సహాయ సహకారాలు అందించిన గౌరవనీయులైన డాక్టర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు అందరికీ పేరు పేరునా 8వ వార్షికోత్సవ సందర్భంగా
కృతజ్ఞతాభి వందనములు

కొనసాగుతున్న సహకార ఉద్యోగుల సమ్మె

సంఘాల్లో నిలిచిన రూ.250 కోట్ల లావాదేవీలు

తమ సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ ఉమ్మడి జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు చేపట్టిన సమ్మె కారణంగా రూ. కోట్ల లావాదేవీలు నిలిచాయి. ఈ నెల 16 నుంచి ఉద్యోగులు సహకార సంఘాల కార్యాలయాలకు తాళాలు వేసి..సమ్మెలో కొనసాగుతున్నారు. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతుల రుణాల మంజూరు నుంచి వ్యవసాయ ఉపకరణాలు అందడం లేదు.

- న్యూస్‌టుడే చిత్తూరు నగరం

సమ్మె బాటలో 300 మంది..

మూతపడిన జీడీనెల్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం

పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ అమలు, గ్రాట్యూటీ, ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంపుదల, ఉద్యోగుల సర్వీసుల క్రమబద్ధీకరణ తదితర డిమాండ్ల సాధన కోసం సహకార సంఘాల ఉద్యోగులు గడిచిన వారం రోజులుగా సమ్మె చేపట్టారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 75 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉండగా.. ప్రతి సంఘంలోని 75 మంది సీఈవోలతో పాటు..స్టాఫ్ అసిస్టెంట్లు, సబ్ స్టాఫ్ కలిపి మొత్తం..300 మంది ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. దీంతో సంఘాల ద్వారా ప్రధానంగా వ్యవసాయ, వ్యవసాయేతర రుణాల బట్వాడా ప్రక్రియ ఎక్కడికక్కడ ఆగిపోయింది.

నిలిచిన మందుల పంపిణీ..

రైతులకు ఎరువులు, క్రిమి సంహారక మందుల పంపిణీ నిలిచింది. బంగారు తనఖాపై పంట రుణాల మంజూరు ఆగిపోవడంతో..రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి సహకార సంఘం ద్వారా రూ. 3కోట్ల రుణ మంజూరు చొప్పున గడిచిన వారం రోజులుగా రూ. 250కోట్లకు పైగా లావాదేవీలు ఆగిపోయాయి. జిల్లా స్థాయిలో చిత్తూరులోని డీసీసీబీ ప్రధాన కార్యాలయం ఎదుట సోమవారం ధర్నాకు పిలుపునిచ్చినా..పోలీసుశాఖ నుంచి అనుమతి లేకపోవడంతో నిరసన కార్యక్రమాన్ని ఉద్యోగులు విరమించుకున్నారు. ప్రభుత్వం స్పందించకపోతే సమ్మె కొనసాగిస్తామని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు విజయకుమార్‌రెడ్డి తెలిపారు.

విద్యుత్తు సమస్యలపై నిర్లక్ష్యం వద్దు

చిత్తూరు(మిట్టూరు): 'డయల్ యువర్ ఎస్ఈ'కు ఐదు సమస్యలు ప్రస్తావనకు వచ్చినట్లు జిల్లా విద్యుత్తు శాఖ ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ పేర్కొన్నారు. నాణ్యమైన విద్యుత్తు సరఫరా, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎస్ఈ కార్యాలయంలో సోమవారం ఉదయం 8.30 నుంచి 9.30 గంటల వరకు కార్యక్రమం జరిగింది. కార్యాలయ ప్రోగ్రామ్ అధికారి రెడ్డెప్ప పాల్గొన్నారు.

నగరి పురపాలక సంఘ కార్యాలయము
ఆర్.ఓ.సి.నెం: 5492/2020/ఏ1 తేదీ: 23.02.2026
బహిరంగ వేలము ప్రకటన
ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా నగరి పురపాలక సంఘమునకు చెందిన క్రింద తెలిపిన ప్రతిఫలము ఇచ్చు వనరులు 2026-2027 ఆర్థిక సం॥నకు సంబంధించిన గుత్తలు వసూలు చేసుకొను హక్కు బహిరంగ వేలము వేయుటకు పురపాలక చట్టం 1965, కౌన్సిల్ తీర్మానము ఆమోదము నెం: 91, తేదీ : 31.01.2026 మేరకు నగరి పురపాలక సంఘ కార్యాలయము నందు తేదీ : 03.03.2026న సమయము ఉదయం 11.00 గంటలకు కమిషనరు వారిచే గాని లేదా వారిచే అనుమతి పొందిన పురపాలక సిబ్బందిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును. ఈ వేలములో పాల్గొను లీజుదారులు ముందుగా ఈ దిగువ తెలిపిన విధముగా డిపాజిట్ (నగదు/డి.డి) రూపంలో చెల్లించి రెండు పాస్‌ఫోటోసైజు ఫోటోలు, ఆధార్ గుర్తింపు కార్డుతో (నకలు) తేవలెను మరియు చిత్తూరు జిల్లా అసాధారణ రాజ పత్రం నెం : 52/2026, తేదీ : 12.02.2026లో ఉండు షరతులకు బద్ధులై వేలమునకు పాల్గొనవలెను. నోటిఫికేషనులో నుదహరించిన మేరకు సాల్వెన్సీ దాఖలు చేయవలెను.
కాలపరిమితి తేదీ : 01.04.2026 నుండి తేదీ : 31.03.2027

వ. నెం.	వివరములు	డిపాజిట్టు రూ॥	సాల్వెన్సీ సర్టిఫికేటు
1	వారపుసంత (నగరి+సత్రవాడ)	6,00,000/-	2,00,000/-
2	దినసరి మార్కెట్	9,00,000/-	2,00,000/-
3	బస్టాండు	5,00,000/-	2,00,000/-
4	టాక్సీ ఆటోలు	6,00,000/-	2,00,000/-
5	జంతువధశాల	1,00,000/-	1,00,000/-

షరతులు:
1. లీజుదారులు జిల్లా గెజిట్ నెం: 52/2026, తేదీ : 12.02.2026 లోని షరతులకు లోబడి వసూలు చేయవలెను మరియు రశీదులు రెవిన్యూ ఆఫీసరు దగ్గర ముందుగానే ఆఫీసు సీలు వేయించుకోవలెను.
2. బహిరంగ వేలములో హెచ్చుపాటదారుడు పాట మొత్తమును కౌన్సిల్ ఆమోదము, పొందిన తేదీ నుండి 3 రోజులలోపు చెల్లించవలెను. చెల్లించనియెడల డిపాజిట్ మొత్తము జప్తు చేసి 2వ పాటదారునికి లీజు కేటాయించబడును. వారు 2వ పాటదారునికి కేటాయించిన 3 రోజులలోపు చెల్లించని యెడల వారి యొక్క డిపాజిట్ జప్తు చేసి 3వ పాటదారునికి కేటాయించబడును. వారు 3 రోజులలో చెల్లించవలెను.
3. సదరు వేలం పాటలో వార్డు సభ్యులు పాల్గొనరాదు.
4. కమిషనరు గారు నిర్ణయించు క్రమములో వేలము వేయబడును.
5. సర్కారు పాట కమిషనరు గారిచే నిర్ణయించబడును.
6. పురపాలక సంఘమునకు ఇదివరలో బకాయిలు ఉన్న వారు మరియు వారి కుటుంబ సభ్యులు అనర్హులు.
7. పై తెలిపిన షరతులు ఉల్లంఘించిన యెడల వారి లీజు రద్దు పరిచి తిరిగి బహిరంగ వేలము నిర్వహించబడును.

గమనిక: పై తెలిపిన బహిరంగ వేలమునకు సంబంధించిన వివరముల కొరకు ఈ కార్యాలయపు పనివేళల యందు రెవిన్యూ విభాగము నందు సంప్రదించవలెను.
కమిషనరు, నగరి పురపాలక సంఘం

ఉరుకులు.. పరుగులు

తనిఖీ చేస్తున్న సిబ్బంది

సోమవారం నుంచి ప్రారంభమైన ఇంటర్ పరీక్షలకు విద్యార్థులు తమ తల్లిదండ్రులు, సహాయకులతో ఆయా పరీక్షా కేంద్రాలకు తరలివచ్చారు. పరీక్షలు ప్రారంభం రోజు కావటంతో విద్యార్థులు తమకు కేటాయించిన గదులను వెతుక్కుంటూ కనిపించారు. చివరి క్షణంలో కొందరు విద్యార్థులు రావటంతో పరుగులు తీస్తూ కనిపించారు. **- ఈనాడు, చిత్తూరు**

DR. B.R.AMBEDKAR GURUKULAM, CHITTOOR DISTRICT
RECRUITMENT NOTICE
Dr. B.R. Ambedkar Gurukulam (Run under APSWREI Society)
Location: Ramakuppam, Chittoor District, Andhra Pradesh
A residential Dr.B.R.Ambedkar Gurukulam school established to provide quality education and holistic development to Scheduled Caste students from economically disadvantaged backgrounds invites applications from eligible and experienced candidates for the following position:
Position: Administrator (Residential Campus Head)
Preferred Background:
- Retired Colonel / Lieutenant Colonel (Army) or equivalent rank from Navy / Air Force
- Proven experience in leadership, personnel management, and institutional administration
- Demonstrated ability to enforce discipline while fostering a nurturing environment

Key Responsibilities:
- Overall administration of the residential school and hostel
- Establish and maintain discipline, safety, and student welfare systems
- Improve sanitation, hygiene, and campus infrastructure
- Strengthen academic monitoring and faculty accountability
- Build and lead an effective management team
- Promote values, character building, and healthy lifestyles among students
- Liaise with government departments and community stakeholders

Remuneration:
Negotiable and commensurate with experience and qualifications
Tenure:
Initial appointment for 2 years, extendable based on performance
How to Apply:
Submit an **Expression of Interest**, detailed **CV**, and a brief note outlining your **vision for transforming a residential school.**
Email: dco.ctr.swrs@gmail.com
Postal Address:
The District Coordinator, APSWREI Society, District Employment Office Complex, Near Government ITI, Chittoor - 517001
Last Date for Submission: 02.03.2026
Sd/- Collector & District Magistrate, Chittoor

రైతుల సమస్యలను పరిశోధన అంశాలుగా చేర్చాలి

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: వ్యవసాయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశోధన అంశాలుగా చేర్చాలని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ సైంటిస్ట్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ విశాలాక్షి పేర్కొన్నారు. సోమవారం స్థానిక మార్కెటింగ్ శాఖ ఏడీ కార్యాలయంలో జిల్లా ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. . పంటల్లో పరిశోధన, విస్తరణ ఫలితాలు ప్రతి రైతుకు అందేలా శాస్త్రవేత్తలు, అనుబంధ శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. సాగు సమస్యలను పరిశోధన అంశాలుగా చేర్చినప్పుడే..వ్యవసాయం లాభసాటిగా మారుతుందన్నారు. ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో 2026-27లో చేపట్టనున్న ప్రణాళికలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ రామకృష్ణారావు వివరించారు. కార్యక్రమంలో పరిశోధన సంచాలకులు ప్రతిమ, అధికారులు సావిత్రి, చంద్రశేఖర్, గీత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి నాయకుల కిడ్నాప్ కేసు విచారణ వేగవంతం

తిరుచానూరు, న్యూస్‌టుడే: కలెక్టరేట్ ఎదుట ఇటీవల జరిగిన విద్యార్థి నాయకుల కిడ్నాప్ కేసు విచారణను తిరుచానూరు పోలీసులు వేగవంతం చేశారు. మోహన్‌బాబు వర్సిటీకి చెందిన పీఆర్వో సతీష్, సిబ్బంది మునిచంద్ర, వాసును మూడురోజుల కిందట కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకున్నారు. డీఎస్పీ ప్రసాద్ ఆధ్వర్యంలో సీఐ సునీల్‌కుమార్, సిబ్బంది అన్ని కోణాల్లో వారిని విచారణ చేస్తున్నారు. ఘటన వెనుక ఎవరున్నారు? ఎవరి ఆదేశాలతో ఈ పని చేశారో ఆరాతీశారు. ఈ కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న సినీనటుడు మోహన్‌బాబు, ఆయన కుమారుడు మంచు విష్ణును విచారణకు రావాలంటూ పలు దఫాలుగా పోలీసులు నోటీసులు ఇచ్చినా వారి నుంచి ఎటువంటి స్పందన లేదని తెలుస్తోంది. దీనిపై పోలీసులు న్యాయ సహాయం తీసుకోనున్నట్లు సమాచారం.

పురుగు మందు తాగి యువకుడి మృతి

వైద్య సిబ్బందితో గొడవ పడుతున్న బంధువులు

నగరి, న్యూస్‌టుడే: పురుగుల మందు తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ విజయపురం మండలం ఎం.అగరంకు చెందిన సుధాకర్(26) సోమవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సరైన వైద్యం అందించకపోవడంతోనే మృతి చెందాడని సుధాకర్ బంధువులు నగరి ఆసుపత్రిలో వైద్య సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. వివరాలిలా.. గ్రామానికి చెందిన సుధాకర్ సీఏ చదివాడు. గురువారం ఉద్యోగ ప్రయత్నం కోసం బెంగుళూరు వెళ్లాడు. మానసిక వేదనకు గురై శుక్రవారం చేతులు, గొంతు కోసుకున్నాడు. బెంగుళూరులో ప్రథమ చికిత్స అనంతరం నగరిలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించారు. పరిస్థితి కుదుటపడటంతో ఆదివారం ఉదయం ఇంటికి తీసుకెళ్లారు. మరలా అతను సోమవారం తెల్లవారుజామున పురుగుల మందు తాగాడు. గుర్తించిన కుటుంబసభ్యులు నగరి ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. చికిత్స సరిగా అందకనే మృతి చెందాడని బంధువులు వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరికి పోలీసుల జోక్యంతో వివాదం సద్దుమణిగింది.

EENADU e Classifieds

FINANCIAL SERVICES
స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఎక్కడ ఉన్నా ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. 50 లక్షలు లోపు, అయోధ్య కోఆపరేటివ్ బ్యాంక్. ✆ 93969 99669.

HEALTH & CARE
PAEDIATRIC
శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పురిటి బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE
FLAT FOR SALE
GENERAL
TIRUPATI 3BHK Flat for SALE. Spacious 2000 Sqft East Facing in Narayana Puram, Lift & Car Parking Available.9703358869.

తిరుపతి గెస్ట్‌లైన్ హోటల్‌కి ఆనుకొని మాస్టర్ ప్లాన్ 80 feet రోడ్డుకు AB AAVAS Phoenix Tower Smart Homesలో 2 BHK, 3 BHK Flats సేల్స్‌కు కలవు. RERA Project. 9505502346.

TO LET
2 BHK Apt With Car Parking, At Vaishnavi Apts, Kt Road, Tirupathi For Rent 18000/Pm. Contact: 92465 44817, 98498 60397.

JOBS
EXP. FEMALE Tele Caller, Salary: 10K - 15K + Bonus Q: Above Inter, Follow-up calls only. Leelamahal, TPT ✆ 98486 25575.
హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే మొదటినెల 5వేలు కమీషన్. వర్కర్స్ జీ:15K, ఫ్రీవసతి,ఫుడ్. 8121541212
అడ్మినిస్ట్రేటివ్ పర్సన్స్ కావలెను. Qly: డిగ్రీ/ MBA అనుభవం, ఉత్సాహవంతులైన వారు తిరుపతి టౌన్‌లో పనిచేయుటకు. ఆకర్షణీయమైన జీతం. ✆ 97034 02722
ఆటో డ్రైవర్ కావలెను. అనుభవం, లైసెన్స్ కలిగి ఉండవలెను. (తిరుపతి టౌన్‌లో పనిచేయుటకు) ఆకర్షణీయమైన జీతం. Cont: 97034 02722

EENADU THE WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

చిత్తూరు

• చిత్తూరు • పూతలపట్టు • గంగాధరనెల్లూరు • నగరి

8న వన్నెకుల ఆత్మీయ సమ్మేళనం

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న నాయకులు

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: వన్నెకుల క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 8న తిరుపతిలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. చిత్తూరులో సోమవారం ఆత్మీయ సమ్మేళన గోడపత్రికలు ఆవిష్కరించారు. తిరుపతిలో జరిగే ఈ సమ్మేళనంలో వివాహ పరిచయ వేదికను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నాయకులు త్రిమూర్తి, సుబ్రహ్మణ్యం, ఉదయ్‌కుమార్, శంకర్ పాల్గొన్నారు.

మండల పీడీవో సంఘం నియామకం

మనోరంజని

జ్యోతీశ్వరన్

పెనుమూరు, న్యూస్‌టుడే: మండలంలోని పంచాయతీ అభివృద్ధి అధికారుల సంఘం అధ్యక్షురాలిగా పులికల్లు పంచాయతీ అభివృద్ధి అధికారిణి వి.మనోరంజని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఉపాధ్యక్షుడిగా ఎం.కె.దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా జ్యోతీశ్వరన్, సంయుక్త కార్యదర్శిగా ఎన్.ఉదయరేఖ, కోశాధికారిగా వి.జన్మశ్రీ, కార్యనిర్వాహక సభ్యుడుగా కె.మధు ఎన్నికయ్యారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

సర్వేయర్ కుటుంబానికి చేయూత

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సర్వేయర్ తులసీరామ్ కుటుంబ సభ్యులకు కలెక్టర్ సుమిత్‌కుమార్ సోమవారం ఆర్థికసాయం అందజేశారు. గుడుపల్లె మండలం చీకటిపల్లి గ్రామ సర్వేయర్ డిప్యూటేషన్‌పై విజయపురంలో పని చేస్తున్నారు. నగరి ఆర్డీవో కార్యాలయంలో సమావేశంలో హాజరయ్యేందుకు ప్రయాణమైన అతను గతేడాది డిసెంబరు 19న రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బాధిత కుటుంబానికి సర్వే శాఖ ఉద్యోగులు రూ.1,95,750, జిల్లా అధికారుల సంఘం రూ.41 వేలు అందించగా, కలెక్టర్ నిధుల నుంచి రూ.2 లక్షలు కలిపి మొత్తంగా రూ.4,36,750 అందజేశారు. డీఆర్వో మోహన్‌కుమార్, సర్వేశాఖ డీడీ జయరాజ్ తదితరులు పాల్గొన్నారు. ● డిజిటల్ నర్వ్, సంజీవని ప్రాజెక్టుపై కలెక్టర్ సుమిత్‌కుమార్ చిత్తూరు నియోజకవర్గంలోని డాక్టర్లతో సమీక్షించారు.

ఇదీ నగరమే నమ్మండి..!

■ అభివృద్ధికి నోచుకోని కాలనీలు ■ కాలువలు, రోడ్ల నిర్మాణం కరవు

డివిజన్: 46, జనాభా: 4500, ప్రాంతాలు: మంగసముద్రం, విజయలక్ష్మికాలనీ, ఓబనపల్లె, పాంచాలపురం, పంత్రాంపల్లె, దర్గామిట్ట, ఇందిరమ్మకాలనీ

స్థానిక 46వ డివిజన్ పరిధిలోని పాంచాలపురం కాలనీలో కనీస సదుపాయాల లేక స్థానికులు అవస్థలు పడుతున్నారు. సరైన దారి లేకపోవడంతో ఎగుడుదిగుడుగా ఉన్న మట్టిరోడ్లపై వాహనాల ప్రయాణం దుర్భేద్యమైంది. వీధిదీపాలు ఉన్నా.. సక్రమంగా వెలగని పరిస్థితి. కాలువల నిర్మాణం చేపట్టకపోవడంతో నివాసాల ఎదుట చిన్నపాటి గుంతల్లో మురుగు నిల్వ ఉంటోంది.

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని పలు వీధుల్లో మౌలిక సదుపాయాల కొరత కారణంగా ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వైకాపా ప్రభుత్వంలో డ్రైనేజీ కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తిగా చేపట్టలేదు. నిధుల కొరత కారణంగా వీధుల్లో సదుపాయాలు అందుబాటులోకి తీసుకురాలేదు. దీంతో ఏళ్ల తరబడి సమస్యలతో స్థానికులు సతమతమవుతున్నారు. నగరపాలక కౌన్సిల్ ఏర్పాటైనా.. డివిజన్లకు నిధుల మంజూరు, అభివృద్ధి పనుల నిర్వహణను గాలికొదిలేశారు ప్రజాప్రతినిధులు. ఫలితంగా ప్రజలకు అవస్థలు తప్పడం లేదు.

పాంచాలపురంలో రోడ్డు దుస్థితి

డివిజన్: 5, జనాభా: 4వేలు ప్రాంతాలు: చెంగల్రాయమిట్ట, సీకే పల్లె, సాంబయ్యకండిగ, పుత్తూరు రోడ్డు, రఘురాంనగర్ కాలనీ, రిజర్వు పోలీస్ కాలనీ, విజయానగర్, కామేశ్వరనగర్

స్థానిక 5వ డివిజన్ పరిధిలోని విజయానగర్‌లో పారిశుద్ధ్య లోపం కారణంగా స్థానికులకు సమస్యలు తప్పడం లేదు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో.. ఎటు చూసినా మురుగునీటి నిల్వలే కనిపిస్తున్నాయి. ఫలితంగా దోమల బెడద ఎక్కువైందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా నగరపాలక అధికారులు స్పందించి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు.

సదుపాయాలు కల్పిస్తాం

సదుపాయాల్లేని ప్రాంతాల్లో మౌలిక వసతుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తాం. సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతాం.

- వెంకట్రామిరెడ్డి, నగరపాలక ఎంఈ

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

పాలసముద్రం, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని దీనబంధుపురం ఆదిఆంధ్రవాడ గ్రామంలో మురుగు కాలువలు ఏర్పాటు చేయాలి. కాలువ లేకపోవడంతో మురుగు వీధుల్లో నిల్వ ఉంటోంది. - మురుగయ్య

సమాధానం: వీధుల్లో మురుగునీటి కాలువ ఏర్పాటుకు ఇప్పటికే ప్రణాళిక ఉన్నతాధికారులకు పంపించాం.
- సత్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో

తవణంపల్లె, న్యూస్‌టుడే: సమస్య: మత్యం గ్రామంలో వీధి దీపాలు వెలగడం లేదు. ఆన్‌ఆఫ్ స్విచ్‌లు సరిగా లేనందున సమస్య తలెత్తుతోంది. - స్థానికులు

సమాధానం: పంచాయతీ అధికారులతో మాట్లాడి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం.
- హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో, తవణంపల్లె

పరీక్షను పరిశీలిస్తున్న ఎస్సై రాజశేఖర్, ప్రధానోపాధ్యాయిని హరిత

చదువుతో పాటు ధైర్యం అవసరం

పాలసముద్రం: నేటి సమాజంలో విద్యార్థులకు చదువుతో పాటు ధైర్యం చాలా ముఖ్యమని ఎస్సై రాజశేఖర్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఎస్‌ఆర్‌కండ్రిగ జడ్పీ ఉన్నత పాఠశాలలో ధైర్య-స్థైర్య కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలకు అవగాహన పోటీ పరీక్ష నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ చూపిన వారికి ఎస్పీ తుషార్‌డూడి చేతుల మీదుగా బహుమతులు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో రాజేంద్రప్రసాద్, ప్రధానోపాధ్యాయిని హరిత పాల్గొన్నారు.

విరాళం అందిస్తున్న ఉమశ్రీ గుణకళ కుటుంబ సభ్యులు

వరసిద్ధుడి ఆలయానికి రూ.లక్ష విరాళం

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు అందిస్తున్న నిత్యాన్నదాన పథకానికి రూ.50,116, గోసంరక్షణ పథకానికి రూ.50,116 మొత్తం రూ.లక్షను విశాఖపట్నానికి చెందిన ఉమశ్రీ గుణకళ... ఆలయ సూపరింటెండెంట్ వాసుకు సోమవారం అందజేశారు. దాత, కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఇన్‌స్పెక్టర్ బాలాజీనాయుడు పాల్గొన్నారు.

రాత్రి 10లోపు దుకాణాలు మూసేయాలి

చిత్తూరు (గ్రామీణ), న్యూస్‌టుడే: మురకంబట్టు, పెనుమూరు క్రాస్ పరిసర ప్రాంతాల్లో రాత్రి 10లోపు దుకాణాలు, హోటళ్లను మూసేయాలని తాలూకా, టీఎస్‌ఆర్‌పేట పోలీస్‌స్టేషన్ ఎస్సైలు అశోక్‌కుమార్, మల్లికార్జున, వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. దొడ్డిపల్లె, మురకంబట్టు, పెనుమూరు క్రాస్ పరిసర ప్రాంతాల్లో సోమవారం వాహనాల తనిఖీ చేసి గస్తీ చేపట్టారు. మురకంబట్టు, పెనుమూరు ప్రాంతాల్లో కళాశాలలు, హాస్టళ్లు ఉండటంతో యువత అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే ప్రమాదం ఉందన్నారు. ఈ ప్రాంతాలపై నిఘా ఉంటుందని దుకాణ యజమానులు, హోటళ్ల నిర్వాహకులు ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

మామిడి రైతుల నిరసన

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: తోతాపురి మామిడి కిలోకు అదనంగా రూపాయి చొప్పున అందజేయాలని డిమాండు చేస్తూ మామిడి రైతులు సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. మామిడి రైతు సంక్షేమ సంఘం నాయకుడు హరిబాబు మాట్లాడుతూ... గుడిపాల మండలం కొత్తపల్లె సమీపంలోని మామిడి గుజ్జు పరిశ్రమ కిలో మామిడికి రూ.4 చొప్పున చెల్లించింది. అదనంగా మరో రూపాయి చెల్లించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ గుజ్జు పరిశ్రమ ప్రతినిధులను ఆదేశించారన్నారు. అదనపు నగదు కోసం పరిశ్రమ వద్దకు రైతులు వెళ్తే.. పట్టించుకోలేదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే అదనపు నగదు చెల్లించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు నీలకంఠనాయుడు, తులసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పౌరులుగా ఎదగాలి

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని తపాలా శాఖ జిల్లా సూపరింటెండెంట్ లక్ష్మణ్ తెలిపారు. స్థానిక నాగయ్య కళాక్షేత్రంలో సోమవారం లిటిల్‌రోస్ పాఠశాల వార్షికోత్సవం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ తపాలా శాఖ చేస్తున్న సేవలతో పాటు మహిళల అభివృద్ధికి ఉన్న పథకాలను వివరించారు. అదనపు ఎస్పీ వెంకటరమణ మాట్లాడుతూ.. పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువుపై శ్రద్ధ కలుగుతుందన్నారు. వేము ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ చంద్రశేఖర్‌నాయుడు.. విద్యార్థులు బాగా చదువుకుని సమాజంలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో లిటిల్‌రోస్ పాఠశాల ఛైర్మన్ గోపాలకృష్ణమూర్తి, డైరెక్టర్లు రాధిక, లోహిత్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులతో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పొన్నా యుగంధర్

ప్రణాళికాబద్ధంగా చదవడమే విజయరహస్యం

కార్వేటినగరం, న్యూస్‌టుడే: ప్రణాళికాబద్ధంగా చదవడమే విజయ రహస్యమని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పొన్నా యుగంధర్ అన్నారు. మండలంలోని డీఎంపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి సోమవారం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాధమునిరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కండి

మాట్లాడుతున్న హరినాథరెడ్డి

పూతలపట్టు: తాము చదువుకున్న పాఠశాలల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు భాగస్వాములు కావాలని ప్రముఖ వైద్యుడు హరినాథరెడ్డి తెలిపారు. పి.కొత్తకోట జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆయన మాజీ ఎంపీటీసీ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డితో కలిసి ఇచ్చిన రూ.10లక్షల విరాళంతో నూతనంగా కమలమ్మ విద్యా వికాస వేదికను నిర్మించగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ... తాను చదువుకున్న పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ఎప్పుడు ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో వాసుదేవన్, మధుసూదన్‌రెడ్డి, హెచ్‌ఎం గోపి, సర్పంచి పద్మజారాణి, మాజీ సర్పంచి భాస్కర్‌రెడ్డి, పాలిటెక్నిక్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు రంగయ్యశెట్టి, గ్రామ ప్రముఖులు రాజరత్నంరెడ్డి, రెడ్డప్పరెడ్డి, సురేంద్ర నాయుడు, అమర్‌నాథరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణదేవరాయల జయంతిని అధికారికంగా నిర్వహించాలి

నిండ్ర, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయల జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బలిజ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జాతీయ కాపు సంఘం ప్రచార కార్యదర్శి గోపిరాయల్ తహసీల్దారు ఈశ్వర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం మండలాధ్యక్షుడు కన్నివేలురాయల్, నాయకులు బాలాజీరాయల్, జయచంద్ర, కృష్ణయ్య, రవి పాల్గొన్నారు.

పర్యావరణానికి పొగ బెడుతున్నారు..!

కేంద్ర పర్యావరణశాఖ పంచాయతీలు, నగరపాలికలు, పురపాలికల్లో చెత్తను కాల్చితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. దిల్లీలో ఇటీవల పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. అయితే ఇవేవీ లెక్క చేయకుండా అనునిత్యం ఎక్కడో చోట పంచాయతీలు, నగర, పురపాలికల్లో చెత్తను డంపింగ్ యార్డులకు తరలించకుండా స్థానికంగా కుప్పలు పోసి నిప్పు పెడుతున్నారు. పుత్తూరు పురపాలికలోని డంపింగ్ యార్డుకు సోమవారం నిప్పు పెట్టారు. **- న్యూస్‌టుడే, పుత్తూరు**

మంచిగా రాసేలా దీవించు స్వామీ

ఇంటర్మీడియేట్ పరీక్షలు ప్రారంభం కావడంతో సోమవారం ఆలయాల్లో విద్యార్థుల సందడి నెలకొంది. ఉదయం కొందరు విద్యార్థులు ఒంటరిగా రాగా మరికొందరు తమ తల్లిదండ్రులతో వచ్చి ఆలయాల్లో పూజలు చేశారు. పెనుమూరులోని శివాలయం, రామాలయం, ముత్యాలమ్మ ఆలయాల్లో విద్యార్థుల సందడి కనిపించింది. పెనుమూరు, వెదురుకుప్పం, కార్వేటినగరం, పాలసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ విద్యార్థులు పరీక్షలు రాశారు. మొత్తం 724 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 692 మంది హాజరయ్యారు.
- న్యూస్‌టుడే, పెనుమూరు

పుత్తూరు ఐసీడీఎస్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

అంగన్‌వాడీల వేతనాలు పెంచాలి

పుత్తూరు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తల వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వెంకటేష్ డిమాండ్ చేశారు. పుత్తూరు ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సోమవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. మార్చి 2న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మునికుమారి, విజయకుమారి, రాధ, లలిత, కృష్ణవేణి, గంగులమ్మ, జయంతి పాల్గొన్నారు.

నగరి: ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు, కార్మిక సంఘాల నాయకులు

తల్లడిల్లుతున్న తల్లి ప్రేమ

● దివ్యాంగ పింఛన్‌కు వేడుకోలు

బుడి బుడి అడుగులు వేస్తూ.. ఇల్లంతా తిరిగే వయసు ఆ పిల్లాడిది. వచ్చీరాని మాటలు వింటూ మురిసిపోయారు ఆ తల్లిదండ్రులు.. కానీ ఆ ఆనందం ఎంతో కాలం నిలువలేదు. ఊహించని ఘటనతో ఆ కుటుంబంలో ఆనందం ఆవిరైంది. వివరాలిలా... బంగారుపాళ్యం మండలం శేషాపురానికి చెందిన సూర్య, సుచిత్రల కుమారుడు చరణ్ తేజ్. నాలుగేళ్ల క్రితం ఇంటి మెట్లపై నుంచి చరణ్ కిందపడటంతో మూర్ఛ వచ్చింది. గుర్తించిన తల్లిదండ్రులు వెంటనే చిత్తూరు, తిరుపతి ఆసుపత్రుల్లో వైద్యులను సంప్రదించగా మెదడు దెబ్బతిందని నిర్ధారించారు. అప్పటి నుంచి నేటి వరకు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. ప్రస్తుతం కాళ్లు, చేతులు సహకరించడం లేదు. మాటలు రావటం లేదు. మంచానికే పరిమితమయ్యాడు ఆ చిన్నారి. దీంతో తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. ఇప్పటివరకు ఎలాంటి పింఛన్ రావడం లేదని రూ.15,000 పింఛన్ మంజూరు చేయాలని తల్లిదండ్రులు సోమవారం చిత్తూరు కలెక్టరేట్‌లో నిర్వహించే గ్రీవెన్స్‌లో అధికారులను వేడుకున్నారు.
- ఈనాడు, చిత్తూరు

కుమారుడిని ఎత్తుకుని కలెక్టరేట్‌కు వచ్చిన సుచిత్ర

సీఎం చిత్రం తీసివేతపై కేసు

వెదురుకుప్పం, న్యూస్‌టుడే: సిమెంటు రోడ్డు ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకంలో ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే చిత్రాలను చెరిపేసిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నవీన్‌బాబు తెలిపారు. వివరాలిలా.. మండలంలోని ఆళ్లమడుగు ఎస్సీ కాలనీ నుంచి గుండ్లకండ్రిగకు రూ.27లక్షలతో గతేడాది సీసీ రోడ్డు వేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే థామస్ చిత్రాలతో కూడిన శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు శిలాఫలకంపై ఉన్న ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేల చిత్రాలను చెరిపేశారంటూ చిత్తూరు పార్లమెంట్ వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి వెంకటరమణారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

చోదకుడికి జరిమానా.. గంగాధరనెల్లూరు: చిత్తూరు-పుత్తూరు మార్గంలో మద్యం తాగి కంటైనర్ నడిపిన చోదకుడికి చిత్తూరు న్యాయస్థానం రూ.పది వేలు జరిమానా విధించినట్లు సీఐ ప్రసాద్ సోమవారం తెలిపారు.

అప్రమత్తత అవసరం.. వడమాలపేట: సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీజీబీ బ్రాంచ్ మేనేజర్ కిరణ్‌కుమార్ అన్నారు. సోమవారం ఎస్‌బీఆర్‌పురంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

రైతులు అవగాహన పెంచుకోవాలి.. నిండ్ర: వేసవిలో సాగునీటి మోటార్లను నిరుపయోగంగా వదిలి పెట్టకుండా వారంలో ఒక రోజైనా ఆన్ చేసి ఆఫ్ చేయాలని టెక్స్‌మో(టారో) కంపెనీ ప్రతినిధి థామస్ అన్నారు. ఎలకాటూరులో రైతులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఫోన్ ద్వారా మోటారును ఆన్ ఆఫ్ చేసే ప్యానల్‌ను అమర్చుకోవడం వల్ల రైతులు రాత్రి వేళల్లో పొలాల వద్దకు వెళ్లాల్సిన పని ఉండదన్నారు.

దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు.. కార్వేటినగరం: ఈడిగపల్లికి చెందిన రుక్కుబాబు, దామోధరంపై అదే గ్రామానికి చెందిన ఏకాంబరం వర్గీయులు దాడికి పాల్పడినట్లు బాధితులు సోమవారం ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తేజస్విని తెలిపారు. రుక్కుబాబు కుటుంబానికి చెందిన భూమిలో వేరుసెనగ పంటను ఏకాంబరం వర్గీయులు ధ్వంసం చేయడంతో ఘర్షణ చేసుకుంది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

ల్యాప్‌టాప్ అందజేత..చిత్తూరు(సంతపేట): విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో శాంతిపురం మండలం బెల్లకోగిలకు చెందిన విభిన్న ప్రతిభావంతుడు, పాలిటెక్నిక్ తృతీయ సంవత్సరం విద్యార్థి విజయరాజ్‌కు.. జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ సోమవారం ల్యాప్‌టాప్‌ను అందజేశారు.

ఆరోగ్య ఉపకేంద్ర భవనాన్ని బాగుచేయండి

ఆందోళన చేస్తున్న గ్రామ మహిళలు

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: కోటాగారంలో పాడైన ఆరోగ్య ఉపకేంద్రం భవనాన్ని బాగు చేయాలని గ్రామ మహిళలు సోమవారం ఆందోళన చేపట్టారు. ఎన్నో ఏళ్ల నుంచి గ్రామంలో ఉన్న ఉపకేంద్రాన్ని పంచాయతీ పరిధి ఎట్టేరికి తరలించాలన్న ప్రయత్నాలను ఆపాలని డిమాండ్ చేశారు. గ్రామంలో అత్యవసర సమయాల్లో వైద్యసేవలు అందించే ఉపకేంద్రం భవనాన్ని బాగుచేసి..కొనసాగించాలని కోరారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకొంటామని వైద్యాధికారులు గ్రామస్థులకు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయండి

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరు కోర్టు ఆవరణలో మార్చి 14న శనివారం జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను జయప్రదం చేయాలని పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. మధ్య వర్తిత్వం కేసులు కూడా శాంతియుతంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. న్యాయవాదులు గాలి సురేష్‌బాబు, ఏజీపీ శేషాచలం పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలపై అందే ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని నగరపాలక ఎంఈ వెంకట్రామిరెడ్డి సూచించారు. స్థానిక నగరపాలక కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.
వెదురుకుప్పం: ప్రజా ఫిర్యాదుల స్వీకరణలో అందే ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలని తహసీల్దారు బాబు సూచించారు.

పిల్లల్లో పఠనా సామర్థ్యాలు పెంచాలి

గుడిపాల, న్యూస్‌టుడే: పిల్లల్లో పఠనా సామర్థ్యాలను పెంచాలని ఎంఈవో గణపతి అన్నారు. సోమవారం మండలంలోని వెప్పాలమానుచేను ప్రాథమిక, చిత్తపార జడ్పీ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలను పరిశీలించారు. సీఆర్పీలు వెంకటేష్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

'మై టీడీపీ' యాప్ పోస్టర్ల ఆవిష్కరణ

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న తెదేపా నాయకులు

నిండ్ర, న్యూస్‌టుడే: మండల కేంద్రం నిండ్రలో మండల తెదేపా నాయకుల సమక్షంలో మై టీడీపీ యాప్ పోస్టర్లను మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు సోమవారం ఆవిష్కరించారు. ప్రతి కార్యకర్త యాప్‌ను తమ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకునే విధంగా నాయకులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శ్రీశైలం ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు చక్రపాణిరెడ్డి, ఎంపీపీ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
బంగారుపాళ్యం: స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం మై టీడీపీ యాప్‌పై మండల అధ్యక్షుడు ధరణీప్రసాద్‌నాయుడు నాయకులు, కార్యకర్తలకు అవగాహన కల్పించారు.

స్వశక్తితో సర్వతోముఖాభివృద్ధి

● చిరువ్యాపారుల్లో రాణిస్తున్న మహిళలు

ఐరాల, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఉన్న ప్రతి ఆడపడుచును లక్షాధికారులుగా చేయడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారు. స్వయం సహాయ సంఘాలకు అందిస్తున్న రుణాలతో చిరువ్యాపారాలు చేస్తూ... లాభాలు గడిస్తూ మహిళలు ఆర్థికవృద్ధి సాధిస్తున్నారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో మహిళలు సొంతగా వ్యాపారాలను చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు... వారు సాధించిన విజయాలు...

ఫ్యాన్సీ దుకాణంతో వనిత

మండలంలోని బొమ్మసముద్రం పంచాయతీ తిరువణంపల్లెకు చెందిన వనిత... మునేశ్వర స్వయం సహాయ సభ్యురాలు. ఈమె గ్రామంలో ఫ్యాన్సీ దుకాణాన్ని నడుపుతున్నారు. దుకాణం నిర్వహణ ద్వారా వచ్చే లాభాలతో తన వ్యాపారాన్ని మరింత విస్తరించారు. మహిళలకు కావాల్సిన అన్ని రకాల ఫ్యాన్సీ వస్తువులను అందుబాటులో ఉంచి ఏడాదికి సుమారు రూ.2 లక్షలకు పైగా ఆదాయాన్ని ఆర్జిస్తూ ఇతర సంఘాల సభ్యులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

విద్యుత్తు పరికరాల దుకాణంతో..

మండలంలోని కామినాయన పల్లెకు చెందిన జయశ్రీ స్వయం సహాయ సంఘంలో సభ్యురాలు అంబికా. సంఘం తరపున రూ.2 లక్షల రుణం తీసుకుని ఆమె తన స్వగ్రామంలో చిన్నపాటి విద్యుత్తు పరికరాల దుకాణాన్ని ఏర్పాటు చేసుకుంది. పరిసర గ్రామాల్లో విద్యుత్తు పరికరాల దుకాణం లేకపోవడంతో వ్యాపారం బాగా సాగుతోందని అంబికా చెబుతున్నారు.

పాల వ్యాపారంతో మంచి లాభాలు

మండలంలోని కాణిపాకానికి చెందిన భువన ఇటీవల పాల వ్యాపారాన్ని ప్రారంభించారు. పాలు, పెరుగు, ఇతర పాల ఉత్పత్తులకు మంచి గిరాకీ ఉండటంతో నిత్యం వ్యాపారం బాగా జరుగుతోందని చెబుతున్నారు. పెట్టుబడి కోసం స్వయం సహాయ సంఘం నుంచి రూ.2 లక్షలు బ్యాంకు రుణం తీసుకొన్నది. వచ్చిన లాభాలతో కుటుంబ ఖర్చులు పోగా కొంత మేర పొదుపు చేసుకుంటున్నట్లు వివరించారు.

IN THE COURT OF THE HON'BLE
IX ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
E.P.No. 98 / 2024
Arb. No. 520 / 2022

Between:
M/s. Shriram Finance Ltd., Chittoor Branch
rep., by its S.P.A. Holder ..... Decree Holder
And:
1. K. Sivaji 2. K. Murarji ..... Judgment debtors

PROCLAMATION & SALE U/o. XXI RULE 66 & 67 OF C.P.C

That the above E.P. is filed by the D.Hr against the J.Dr.No.2 viz., K. Murarji, S/o K.Sreenivasulu residing at Dhalavaipalli Village, Madireddypalli Post, Yadamari Mandal, Chittoor – 517422 for attachment and sale of the schedule mentioned immovable property described hereunder towards realization of the amount payable by the above named J.Drs to the D.Hr company and the Hon'ble court directed for sale of schedule mentioned immovable property in Public Auction on 09-03-2026. So, it is informed that the interested bidders/ purchasers may participate in the auction sale to be conducted by the above said Hon'ble court on the above said date.

SCHEDULE

Andhra Pradesh - Chittoor District – Banarupalyam Sub-District – Yadamari Mandal –Dhalavaipalli Village – 183 Madhireddypalli Village Revenue Accounts – Noorenagar Village - Survey No.356-1C, R.C.C. molding house, within the following boundaries:
East : Foundation laid by Khadar Saheb, West : Rajaveedhi
North : Vacant site belongs to S. Amrut Ali, South : Street leading to house of Jaleel and Munwar house
East to West 31 ft. or 9.30 meters, North to South 13 ft. or 3.90 meters, total an extent of 44.77 sq. yds. total extent, constructed total extent of R.C.C. house in 403 sq. ft.

Note:
1) The E.P Schedule Property is valued at Rs.5,00,000/- (Decree Holder Value)
2) Amin Value :- 15,00,000 /-
3) Market Value :- 5,00,000 /-

Auction Date : 09-03-2026, Time: 10:30 A.M. onwards
Place: Hon'ble IX Addl. District Judge's Court, Chittoor
(By Order of the Court)

K.C. KISHOR KUMAR, B.Com., L.L.B., Advocates for Decree Holder

(c) eenadu

పలమనేరు

•పలమనేరు •కుప్పం

పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

బైరెడ్డిపల్లె: కమ్మనపల్లె ఆదర్శ పాఠశాలలో 2026-2027 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ అనిత తెలిపారు. విద్యార్థులు మార్చి 31లోపు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఓసీ, బీసీ విద్యార్థులు రూ.200, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.125 చొప్పున దరఖాస్తు రుసుం చెల్లించాల్సి ఉందన్నారు. **కుప్పం గ్రామీణ:** మండల పరిధి నడుమూరు ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశానికి ఏప్రిల్ 12న ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని ప్రిన్సిపల్ వినయ్ తెలిపారు. పూర్తి వివరాల కోసం పాఠశాలలో సంప్రదించాలని ఆయన కోరారు.

వ్యాసరచనలో సత్తా చాటిన విద్యార్థులు

బహుమతులతో మేలుమాయి విద్యార్థులు, ఉపాధ్యాయులు

గంగవరం, న్యూస్‌టుడే: విద్యా ప్రగతి పథం సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని మేలుమాయి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అనే అంశంపై పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో శ్రీపురం సీతారామయ్య, పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు వీరభద్రగౌడ్, నరేంద్ర, చంద్రశేఖరయ్య, ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ధైర్య స్పర్శ'తో భయానికి ముగింపు

కుప్పం పట్టణం (శాంతిపురం), న్యూస్‌టుడే: అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసి, శాంతిని నెలకొల్పేందుకు 'ధైర్య స్పర్శ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని డీఎస్పీ పార్థసారథి అన్నారు. శాంతిపురం మండలం శివరామపురం గ్రామంలో సోమవారం ధైర్య స్పర్శ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం, మహిళలపై వేధింపులు, జూదం, మాదక ద్రవ్యాల అరికట్టేందుకు దృష్టి పెట్టినట్లు చెప్పారు. గ్రామంలోని ముళ్ల పొదలను తొలగించి, వ్యర్థాలను శుభ్రం చేయించారు. 10 వీధి దీపాలు, నాలుగు సీసీ కెమెరాలు, రెండు వాల్ బోర్డులను ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో గ్రామీణ సర్కిల్ సీఐ మల్లేష్ యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ పార్థసారథి, గ్రామీణ సర్కిల్ సీఐ మల్లేష్ యాదవ్

ఆరోగ్య సంజీవనిపై అవగాహన

రామకుప్పం, న్యూస్‌టుడే: టాటా సంజీవని నెర్వ్ కేంద్రం ద్వారా అందుతున్న వైద్య సేవలపై గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అవగాహన కల్పించి, ప్రాజెక్టును విజయవంతం చేయాలని ప్రోగ్రామ్ మండల ప్రధాన కార్యదర్శి కామరాజు నాయక్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆనంద్‌రెడ్డి, సత్యనారాయణ, నరసింహులు, బాలకృష్ణ, రమ తదితరులు ఉన్నారు.

అవగాహన కల్పిస్తున్న కార్యక్రమం మండల ప్రధాన కార్యదర్శి కామరాజు నాయక్

స్వచ్ఛతకు శ్రీకారం.. వ్యర్థాలకు అర్థం

❖ పాత వస్తువులకు నిత్యావసర సరకులు
❖ ఊరూరా స్వచ్ఛరథం సేవలు

ప్రారంభించిన స్వచ్ఛరథం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్రతోనే ఆరోగ్యాంధ్ర.. స్వర్ణాంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందనే లక్ష్యంతో ప్రభుత్వం పరిసరాల పరిశుభ్రతకు వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోంది. ప్రతినెలా 3వ శనివారం పచ్చదనం.. పరిశుభ్రత పేరుతో పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ స్థలాల్లో వివిధ కార్యక్రమాలు చేపడుతోంది. గ్రామాల్లో ప్రజారోగ్య పరిరక్షణకు మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకుంటోంది. గ్రీన్‌అంబాసిడర్ల ద్వారా తడిచెత్త, పొడిచెత్తను సేకరించి సంపద తయారీ కేంద్రాల్లో ఎరువు తయారీ ప్రక్రియ చేపడుతోంది.

ఇంటి వద్దకే వెళ్లి..

పరిసరాలు అపరిశుభ్రంగా ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి పాత వస్తువులకు నిత్యావసర సరకులు అందించడానికి స్వచ్ఛరథం సేవలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా మండలానికి ఒక స్వచ్ఛ రథం కేటాయించారు. నెలలో ప్రతి పంచాయతీకి ఒక రోజు స్వచ్ఛరథం వెళ్లి ప్రజల నుంచి పాత వస్తువులను కొనుగోలు చేసి వారికి అవసరమైన నిత్యావసర సరకులను అందించనుంది.

కొనుగోలు ఇలా..

గ్రామాల్లో ప్రజలు వృథాగా పడేసే వస్తువులను కొనుగోలు చేస్తారు. వాటికి నగదు విలువ కట్టి దానికి సరిపడ నిత్యావసర సరకులు అందిస్తారు. పాత ఇనుము, పేపర్లు, పుస్తకాలు, అట్టపెట్టెలు, ప్లాస్టిక్ బాటిళ్లు, గాజు బాటిళ్లు, పాత స్టీలు, అల్యూమినియం వస్తువులను కొనుగోలు చేస్తారు.

సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వం ఉన్నతాశయంతో అమలు చేస్తోన్న స్వచ్ఛరథం సేవలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. ప్లాస్టిక్, ఇతర పాత వస్తువులను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా స్వచ్ఛరథం గ్రామానికి వచ్చినప్పుడు విక్రయిస్తే అవసరమైన నిత్యావసర వస్తువులు తీసుకోవచ్చు. ఇలా చేయడం వల్ల పరిసరాలు శుభ్రంగా ఉంటాయి. ప్రజల ఆరోగ్యం మెరుగవుతుంది. పాత వస్తువుల విక్రయంతో కొంత ఆదాయం కూడా వస్తుంది.
- ఉపేంద్ర, ఎంపీడీవో, బైరెడ్డిపల్లె

ఏ ధరకు కొంటారంటే..

పాత వస్తువు	కిలో ధర రూ॥ల్లో
ఇనుము	20
పేపర్లు	15
పుస్తకాలు	10
అట్టపెట్టెలు	10
ప్లాస్టిక్ బాటిళ్లు	20
గాజు బాటిళ్లు	2
స్టీలు వస్తువులు	40
అల్యూమినియం	120

విభిన్న ప్రతిభావంతుడికి ల్యాప్‌టాప్ అందజేత

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో శాంతిపురం మండలం బెల్లకోగిలకు చెందిన విభిన్న ప్రతిభావంతుడు, పాలిటెక్నిక్ తృతీయ సంవత్సరం విద్యార్థి విజయరాజకు.. జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ సోమవారం ల్యాప్‌టాప్‌ను అందజేశారు. శిక్షణ కలెక్టర్ నరేంద్రపడాల్, డీఆర్వో మోహన్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థికి ల్యాప్‌టాప్ అందిస్తున్న జేసీ ఆదర్శ్ రాజేంద్రన్

చెత్త సేకరణ ప్రారంభం

మల్లానూరులో స్వచ్ఛరథం ప్రారంభిస్తున్న తెదేపా మండలాధ్యక్షుడు రాజగోపాల్ తదితరులు

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: మండల పరిధి మల్లానూరులో సోమవారం స్వచ్ఛరథాన్ని ప్రారంభించారు. ఈ వాహనం ద్వారా చెత్తను సేకరించి బయోగ్యాస్ ఉత్పత్తి కేంద్రానికి తరలిస్తామని తెదేపా మండలాధ్యక్షుడు రాజగోపాల్ తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ సాంబశివ నాయకులు రమేష్, రామచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి

పలమనేరు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గంగరాజు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని అంగన్‌వాడీ కార్యాలయం ఎదుట రిలే దీక్షలు చేపట్టారు. ఈనెల 27న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజా, జయంతి, మంజునాథ్, బాలాజీ పాల్గొన్నారు.

కల్లూరు (పులిచెర్ల): అంగన్‌వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను కూటమి ప్రభుత్వం పరిష్కరించాలని సోమవారం పులిచెర్ల ఐసీడీఎస్ కార్యాలయ వద్ద రిలే నిరాహారదీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. సంఘ సభ్యులు సరస్వతి, అలివేలు, ప్రేమలత, మీనాక్షి మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు గ్రాట్యుటీ అమలు చేయాలన్నారు.

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట సోమవారం అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన చేపట్టారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీరికి మద్దతుగా సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గంగరాజు, మంజునాథ్, వెంకటరమణ, ప్రభావతి, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు

చెత్త సంపద.. తయారీ ఎక్కడ?

పెద్దపంజాణి మండలం కోళత్తూరు పంచాయతీ కేంద్రంలోని చెత్తనుంచి సంపద తయారీ కేంద్రం ముందుభాగంలో చెత్త కుప్పలుగా పోశారు. సేకరించిన చెత్తను తెచ్చి ఇలా పడేయడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. పంచాయతీ సిబ్బంది ఇక్కడి సంపద కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవడంలో విఫలమయ్యారు. ఇలా చెత్తను గుట్టలుగా వేయడంతో పరిసరాలు దుర్వాసన వస్తున్నాయి. ప్రభుత్వ లక్ష్యం నెరవేరేందుకు అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. **- న్యూస్‌టుడే, పెద్దపంజాణి**

నాటి రంగులు.. నేటికీ కొనసాగుతూ

రాష్ట్రంలో అధికారం మారినప్పటికీ ప్రభుత్వ భవనాలపై ఉన్న వైకాపా రంగులు మాత్రం మారడం లేదు. కుప్పం పురపాలిక పరిధిలోని తంబిగానిపల్లె ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉన్న ప్రకృతి వ్యవసాయ భవనంలో గత వైకాపా ప్రభుత్వంలో సచివాలయాన్ని నిర్వహించారు. నాడు భవనానికి పార్టీ రంగులు వేశారు. ఎన్నికల సమయంలో భవనానికి నామమాత్రంగా తెల్లరంగులు వేసి, చేతులు దులుపుకొన్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సి ఉంది. **- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం**

రోడ్డు నిర్మించండి సారూ..

కుప్పం పురపాలిక పరిధిలోని తంబిగానిపల్లె గ్రామానికి వెళ్లే దారి గుంతలమయమై, అధ్వానంగా ఉంది. గుంతలపైనే రాకపోకలు సాగించాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతోపాటు విద్యుత్తు తీగలు చేతికందే ఎత్తులో ఉండటం, మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ నిల్వ ఉండటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. విషయమై పురపాలక కమిషనర్ శ్రీనివాసరావు వివరణ కోరగా, మురుగునీటి కాలువలు, రోడ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం**

వంతెనపై ప్రమాదకర ప్రయాణం!

పెద్దపంజాణి-చలమంగళం మార్గంలో ఏటిపై ఉన్న వంతెన ప్రమాదకరంగా మారింది. వంతెనకు ఇరువైపులా ఉన్న రక్షణ దిమ్మెలు గతంలో జరిగిన ప్రమాదంలో విరిగిపోయాయి. ఇక్కడ రెండు వాహనాలు ఎదురుపడితే ప్రమాదకరంగా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. వంతెనపై ఇరువైపులా రక్షణ గోడలు నిర్మిస్తే వాహనాలు సురక్షితంగా వెళతాయి. అధికారులు పరిశీలించి రక్షణ గోడల నిర్మాణానికి చర్యలు తీసుకోవాల్సి ఉంది. **- న్యూస్‌టుడే, పెద్దపంజాణి**

మురుగులో తాగునీటి పైపులైను

బైరెడ్డిపల్లె పంచాయతీ పరిధిలోని మిట్టపల్లెలో తాగునీటి సరఫరా అధ్వానంగా ఉంది. గ్రామంలో మురుగునీటి కాలువ పక్కన తాగునీటి సరఫరా పైపులైను ఏర్పాటు చేశారు. పైపులైను నుంచి వరుసగా కుళాయి కనెక్షన్లు తీసుకున్నారు. పైపులు మురుగునీటి కాలువలోనే అమర్చుకున్నారు. ఇక్కడ నీరు వృథా అవుతోంది. మురుగు నీటిలోని మలినాలు పైపులైను పాడైతే నీరు కలుషితమయ్యే అవకాశం ఉంది. అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, బైరెడ్డిపల్లె**

ఈ-బస్సు రానట్లేనా.. లక్ష్యం నీరుగారినట్లేనా?

వెనక్కు వచ్చిన కుప్పం ఆర్టీసీ బస్సు..

కుప్పం ఆర్టీసీ డిపో

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: కుప్పం ఆర్టీసీ డిపోలోని బస్సులను ఈ-బస్సులుగా మార్చి.. నెట్ జీరో సాధించేందుకు కృషి చేస్తామని అధికారులు చెప్పారు. ఈ-బస్సులుగా మార్చే ప్రయోగం విజయవంతమైతే అన్ని బస్సులను మార్చనున్నట్లు చెప్పారు. ఇది విజయవంతమైతే రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని భావించారు. ఇందులో భాగంగా కుప్పం ఆర్టీసీ డిపో నుంచి ఓ బస్సును ఆరు నెలల క్రితం బెంగళూరు పంపారు. మూడు నెలల్లో పని పూర్తవుతుందని, బస్సు వస్తుందని అధికారులు భావించారు.

ప్రతి గ్రామానికీ..

ప్రతి గ్రామానికి ఈ-బస్సులతో సేవలు అందించనున్నట్లు.. వాటికి అవసరమైన ఛార్జింగ్ పాయింట్లను అన్ని చోట్లా ఏర్పాటు చేస్తామన్నారు. దీంతో చాలా వరకు వాయు కాలుష్యం తగ్గుతుందని భావించారు. పల్లెసీమలకు ఈ-బస్సు సేవలు రానున్నాయని అనుకున్నారు.

ప్రయోగం విఫలం!

సాధారణ బస్సును ఈ-బస్సుగా మార్చే ప్రక్రియ ఆగిపోయినట్లు తెలుస్తోంది. ఈ ప్రయోగం ఫలితం ఇవ్వలేదో.. పరిశ్రమ వారితో ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదరకపోవడం వల్లో వారం రోజుల క్రితం ఈ-బస్సుగా మార్చేందుకు వెళ్లిన బస్సు తిరిగి వచ్చింది. మళ్లీ యథావిధిగా బస్సు సర్వీసు నడుస్తోంది. దీంతో ఇన్నాళ్ల నిరీక్షణ నీరుగారినట్లయింది. విషయమై డిపో మేనేజర్ టీకే స్వామిని వివరణ కోరగా, వారం రోజుల క్రితం ఈ-బస్సుగా మార్పు చేసేందుకు పంపిన బస్సు వెనక్కి వచ్చిందని, యథావిధిగా సర్వీసు సేవలు కొనసాగిస్తున్నట్లు వివరించారు.

సర్వేయర్ కుటుంబానికి చేయూత

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సర్వేయర్ తులసీరామ్ కుటుంబ సభ్యులకు కలెక్టర్ సుమిత్‌కుమార్ సోమవారం ఆర్థికసాయం అందజేశారు. గుడుపల్లె మండలం చీకటిపల్లి గ్రామ సర్వేయర్ డిప్యూటేషన్‌పై విజయపురంలో పని చేస్తున్నారు. నగరి ఆర్డీవో కార్యాలయంలో సమావేశంలో హాజరయ్యేందుకు ప్రయాణమైన అతను గతేడాది డిసెంబరు 19న రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బాధిత కుటుంబానికి సర్వే శాఖ ఉద్యోగులు రూ.1,95,750, జిల్లా అధికారుల సంఘం రూ.41 వేలు అందించగా, కలెక్టర్ నిధుల నుంచి రూ.2 లక్షలు కలిపి మొత్తంగా రూ.4,36,750 అందజేశారు. డీఆర్వో మోహన్‌కుమార్, సర్వేశాఖ డీడీ జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

డ్రంకన్‌డ్రైవ్ పరీక్షలు

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎంబీటీ రహదారిలో పోలీసులు డ్రంకన్‌డ్రైవ్ పరీక్షలు చేపట్టారు. సోమవారం సాయంత్రం నాగమంగళం వద్ద నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు మోటారు వాహనాల్లో వచ్చే వారిని పరీక్షించారు. పలమనేరు ఎస్సై లోకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఇంట్లో చోరీపై వేలిముద్రల సేకరణ

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: మండల పరిధి నూలుకుంట గ్రామంలో ఓ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి బీరువాలో భద్రపరచిన రూ.లక్ష నగదు, నాలుగు సవర్ల బంగారం దొంగలించినట్లు బాధితుడు సుబ్రహ్మణ్యం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కుప్పం పోలీసులు సోమవారం నిపుణులతో వేలిముద్రల సేకరణ చేపట్టారు.

నాటు బాంబు పేలి కుక్క మృతి

కుప్పం పట్టణం (గుడుపల్లె), న్యూస్‌టుడే: గుడుపల్లె మండలం సాలచింతనపల్లె గ్రామ సమీపంలో నాటు బాంబు పేలి వీధి కుక్క మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. ఈ ఘటనలో చిన్న కుక్కపిల్లకు గాయాలయ్యాయి. వన్యప్రాణులను వేటాడేందుకు వేటగాళ్లు నాటు బాంబు పెట్టారని స్థానికులు అనుమానిస్తున్నారు. విషయమై గ్రామీణ సర్కిల్ సీఐ మల్లేష్ యాదవ్‌ను వివరణ కోరగా.. విచారిస్తున్నట్లు తెలిపారు.

వాహనం ఢీకొని జింకకు గాయాలు

కుప్పం పట్టణం (శాంతిపురం), న్యూస్‌టుడే: శాంతిపురం మండల పరిధిలోని బడుగుమాకులపల్లె సమీపంలో కుప్పం-పలమనేరు జాతీయ రహదారిపై సోమవారం గుర్తు తెలియని వాహనం ఢీకొని జింకకు గాయాలయ్యాయి. గ్రామ సమీపంలోని మామిడి తోట నుంచి రోడ్డు దాటుతున్న జింకను వాహనం ఢీకొనింది. తీవ్రగాయాలు కావడంతో స్పృహ కోల్పోయిన జింకను స్థానికులు రక్షించి, అటవీ సిబ్బందికి అప్పగించారు.

కోళ్ల వ్యర్థాలు.. రోడ్లమీదే!

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: మండలంలోని రాయలపేట పంచాయతీ కేంద్రంలోని చికెన్ దుకాణాల యజమానులు కోళ్ల వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడేస్తున్నారు. పలమనేరు-చౌడేపల్లె ప్రధాన రహదారిలో కోళ్ల వ్యర్థాలను పడేసి కాలుష్యాన్ని పెంచుతున్నారు. గ్రామానికి సమీపంలో వీటిని పడేయడంతో గ్రామస్థులు దుర్వాసన భరించలేక ఇబ్బందులు పడుతున్నారు. కొందరు వ్యవసాయ పొలాలకు వెళ్లే దారుల వెంబడి పడేయంతో రైతులకూ అవస్థలు తప్పడంలేదు. వ్యర్థాల నియంత్రణ చేయడంలో పంచాయతీ సిబ్బంది ఏమాత్రం పట్టించుకోకపోవడంతో చికెన్ దుకాణదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

ఏనుగుల గుంపు బీభత్సం

కల్లూరు(గడ్డంవారిపల్లె) న్యూస్‌టుడే: నిన్న దిగువమూర్తివారిపల్లె పంట పొలాలపై విజృంభించిన 16ఏనుగుల గుంపు నేడు గడ్డంవారిపల్లె పంచాయతీ పాపిరెడ్డిగారిల్లె, పగడాలవారిపల్లెలకు చెందిన రైతుల పొలాల్లో బీభత్సం సృష్టించింది. వరి పంటను పూర్తిగా తొక్కి, కొబ్బరి చెట్లను మొదలుకు విరిచేశాయి. అటవీ శాఖ అధికారులు పొలాలను పరిశీలించారు. **కుప్పం గ్రామీణ:** మండల పరిధి నూలుకుంట అటవీప్రాంతం దేవరకొండ పరిసరాల్లో ఒంటరి ఏనుగు మకాం వేసింది. ఈ ఏనుగును పంట పొలాలవైపు రాకుండా అటవీశాఖ సిబ్బంది రెండు బృందాలుగా పహారా కాస్తున్నారు.

యువ భారత్ వాలంటీర్ల నియామకం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: తీర్థం యువ భారత అసోసియేషన్ ఆధ్వర్యంలో వాలంటీర్ల నియామకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు వేకాంత్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లోని మండలాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు, యువత అభివృద్ధి, అవగాహన శిబిరాలు, కమ్యూనిటీ సేవా కార్యక్రమాల నిర్వహణ కోసం అంకిత భావంతో పనిచేసే వాలంటీర్లు అవసరమన్నారు. యువతలో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, దేశభక్తిని పెంపొందించే లక్ష్యంతో నియామకాలు చేస్తున్నట్లు వివరించారు. ఎంపికైన వాలంటీర్లకు అనుభవ పత్రం, నాయకత్వ శిక్షణ, నిబంధనల ప్రకారం స్టైఫండ్ ఇస్తామన్నారు.

ఇంటర్ పరీక్షకు ఏడుగురు గైర్హాజరు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: కమ్మనపల్లె ఆదర్శ పాఠశాలలో సోమవారం జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షకు ఏడుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ అనిత తెలిపారు. తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూ పరీక్షలకు 250 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా ఏడుగురు గైర్హాజరు కావడం జరిగిందన్నారు.

వైభవంగా ధ్వజారోహణం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: కడపనత్తంలో వెలసిన శ్రీనల గుండ్రాయస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం అంకురార్పణంతో ప్రారంభమయ్యాయి. ఆలయంలో అర్చకులు స్వామివారికి అభిషేకం, పుష్పాలంకరణతో అర్చనలు, పూజలు జరిపారు. ఆలయ ధ్వజస్తంభం వద్ద శాస్త్రోక్తంగా ధ్వజారోహణ పూజలను నిర్వహించారు. ఉభయదార్లుగా తులసీకుమార్, ప్రకాష్, రమేష్‌బాబు, మహేంద్ర, నాగరాజు కుటుంబీకులు వ్యవహరించారు.

పట్టణ ప్రణాళిక.. పుటలకే పరిమితమిక!

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలో మార్పుల కోసం ప్రతిపాదించిన మాస్టర్ ప్లాన్ కాగితాలకే పరిమితమైంది. 2018లో అధికారులు మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనలు సిద్ధం చేశారు. దానిపై అప్పట్లో ప్రజల నుంచి కొంత వరకు అభ్యంతరాలు వచ్చాయి. వాటిని కూడా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఇక ముసాయిదా మాస్టర్ ప్లాన్ 2041 కోసం పీకేఎంయూడీఏ గతేడాది ఒక ప్రకటన విడుదల చేసింది. అమృత్ పథకం ద్వారా పట్టణ అభివృద్ధి కోసం పలమనేరు మున్సిపల్ పరిధిని కూడా పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది.


పట్టణ ఏరియల్ వ్యూ

ప్రజల అభ్యంతరాలు..

ఇందులో రోడ్ల విస్తరణ, సుందరీకరణ, మురుగు కాలువల నిర్మాణాలు వంటివి ఉన్నాయి. పట్టణంలోని ప్రజలు దానికి సంబంధించి మొత్తం 26 అభ్యంతరాలను గతంలో అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అందులో ప్రధాన వీధుల్లో రోడ్ల విస్తరణ కారణంగా కొందరు తమ వ్యాపారాలు దెబ్బతింటాయని, మరికొందరు నివాసాలు కోల్పోతామని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.

విస్తీర్ణం పెరగనుందా?

పట్టణ విస్తీర్ణం పెంచడానికి ఈ ప్రణాళికలో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ప్రస్తుతం 17.76 చ.కి మీటర్ల విస్తీర్ణంలో ఉన్న పట్టణాన్ని పడమర రంగినాయనిపల్లె వరకు పెంచే ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి. టి. వడ్డూరు, బేరుపల్లె, మద్రిమాకులపల్లె, పెంగరగుంట, కోతిగుట్ట, జంగాలపల్లె వరకు విస్తీర్ణాన్ని పెంచాలనుకున్నా.. ఇప్పట్లో అది ఆచరణ సాధ్యమయ్యే పరిస్థితి కనిపించలేదు. ప్రభుత్వం నుంచి దీనికి సంబంధించిన ప్రతిపాదనలకు ఆమోదం తెలపలేదు. దీన్ని బట్టి మాస్టర్ ప్లాన్ ప్రతిపాదన మూలన పడినట్లు తెలుస్తోంది.

పరిశీలనలో ఉంది

పుర ఆదాయం పెరగాలంటే ఈ పంచాయతీని కలుపుకోవాల్సిన అవసరం ఉంది. అయితే దీనికి గంగవరం పంచాయతీ పాలకవర్గం తీర్మాణం కావాల్సి ఉన్నందున ఆ ప్రక్రియ ముందుకు సాగడంలేదు. వారు తమ పంచాయతీని రద్దు చేసుకుని మున్సిపాలిటీలో కలవడానికి ఇష్టపడటంలేదు. ఇదిలా ఉంటే మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనకు సంబంధించిన ఫైలు ప్రభుత్వ పరిశీలనలో ఉందని మున్సిపల్ కమిషనర్ ఎన్వీరమణారెడ్డి తెలిపారు.

పట్టణంలో కలిసిన గంగవరం!

ప్రస్తుతం తక్కువ పన్నులు ఉంటాయనే ఉద్దేశంతో చాలా మంది తమ వ్యాపారాలను పట్టణానికి ఆనుకుని ఉన్న గంగవరం పంచాయతీలో చేపడుతున్నారు. భవన సముదాయాలను కూడా అక్కడే నిర్మిస్తున్నారు. దీని వల్ల మున్సిపాలిటీ ఆదాయాన్ని కోల్పోతోంది. వాస్తవానికి గంగవరం పలమనేరులో కలిసిపోయింది. మున్సిపల్ రికార్డుల ప్రకారం పట్టణ సరిహద్దు గుండుబావి వరకే. అయితే తాజా నిర్మాణాల కారణంగా గంగవరం ఫ్లైఓవర్ వరకు పట్టణం విస్తరించింది.

ముత్యపు పందిరి వాహనంపై ప్రసన్న వేంకటేశ్వరస్వామి

కల్లూరు (మంగళంపేట), న్యూస్‌టుడే: మంగళంపేటలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం ముత్యపు పందిరి వాహనంపై స్వామివారు ఊరేగారు. అనంతరం పురవీధుల్లో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం సింహ వాహనంపై భక్తులకు స్వామివారు ఏకాంతంగా దర్శనమిచ్చారు.

జంప్ రోప్‌లో విద్యార్థినుల ప్రతిభ

కుప్పం పట్టణం(రామకుప్పం), న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లా కావలిలో ఈ నెల 22న జరిగిన 6వ రాష్ట్రస్థాయి జంప్ రోప్ ఛాంపియన్ షిప్ పోటీలలో రామకుప్పం కేజీబీవీ విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. వారిని ఎంఈవో-2 నారాయణ, ప్రిన్సిపల్ అమరావతి అభినందించారు. విద్యార్థినులు మూడు బంగారు పతకాలు, 12 వెండి పతకాలు, రెండు కాంస్య పతకాలను సాధించారని తెలిపారు. కార్యక్రమంలో పీటీ సంధ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజేతలతో ఎంఈవో-2 నారాయణ, ప్రిన్సిపల్ అమరావతి

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: పుణెలో నిర్వహించిన చందే ఫార్మ్‌లో అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిజ్ఞాష కార్యక్రమంలో కుప్పం బాలికోన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థినులు జనని, యశశ్విని తయారు చేసిన ప్రాజెక్టును ఎంపిక చేశారు. విద్యార్థులు స్పెషల్ కంసోలేషన్ బహుమతిని అందుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేష్‌బాబు తెలిపారు.

(c) eenadu

ఆలోచనలు విరియాలి.. ఆవిష్కరణలు మెరవాలి..!

ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. పాఠశాల స్థాయిలోనే సృజనాత్మకత వెలికితీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. విద్యార్థుల ఆలోచనలకు, ప్రయోగాలకు వేదికగా ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా పోలీసు కన్వెన్షన్ హాల్, రాజమహేంద్రవరంలో ఫిబ్రవరి 26వ తేదీన మెగాసైన్స్ ఫెయిర్ నిర్వహిస్తోంది.

SRI GOWTHAMI Learning for Life — GANDHIPURAM | SRIRAMNAGAR, RAJAMAHENDRAVARAM — 93486 55501 | 93486 55503

ఈనాడు — నమోదుకు: 77027 79616 — సమయం: ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు.

నిబంధనలు.. ● 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు మాత్రమే. ● ప్రాజెక్టును ముందుగా నమోదు చేసుకోవాలి. ● ఒక ప్రాజెక్టుకి ఇద్దరు విద్యార్థులకు అనుమతి. ● పాఠశాల/ బ్రాంచ్‌కి ఒక ప్రాజెక్టు మాత్రమే అనుమతి. ● మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఉంటాయి. ● పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రదానం. రిజిస్ట్రేషన్ చివరి తేదీ: ఫిబ్రవరి 24

నయనోత్సవం.. శ్రీవారి కల్యాణం

క్రతువు నిర్వహిస్తున్న అర్చకులు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఆత్రేయపురం శ్రీవెంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో రెండోరోజు సోమవారం స్వామివారి కల్యాణం కమనీయంగా జరిగింది. పారిశ్రామికవేత్త పాతపాటి వెంకటసత్యనారాయణరాజు దంపతులు, ఉద్దరాజు ధర్మరాజు, ఆలయ మేనేజర్ గొరింట వినయకుమార్‌రాజు తదితరులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. రాత్రి స్వామివారు హనుమంత వాహనంపై పురవీధుల్లో విహరించి భక్తులకు అభయప్రదానం చేశారు.

పాత బిల్లుల పంచాయితీ!

కూటమి ప్రభుత్వ రాకతో..

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్: గతంలో(2014-19) తెదేపా ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ పథకంలో కింద పలు అభివృద్ధి పనులు చేపట్టారు. వీటికి బిల్లులు చెల్లించే సమయానికి ప్రభుత్వం మారిపోయింది. అప్పట్లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఆ బిల్లులు నిలుపుదల చేసింది. గుత్తేదారులు బిల్లుల కోసం ఏళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

పాత బిల్లుల చెల్లింపునకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. జిల్లాలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పనులకు సంబంధించి బిల్లులు తయారు చేసి సీఎఫ్ఎంఎస్ ద్వారా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశాలు ఇచ్చింది. దీంతో అధికారులు పెండింగ్ బిల్లుల వివరాలను ఆన్‌లైన్ చేసే పనిలో నిమగ్నమయ్యారు.

వెబ్ పోర్టల్ మార్పు..: మెటీరియల్ కాంపొనెంట్ నిధులతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి. గత వైకాపా ప్రభుత్వం మాత్రం గ్రామ సచివాలయ భవన నిర్మాణాలకు మళ్లించింది. దీంతో కేంద్రం గత ప్రభుత్వంలోనే ఈ నిధులు వినియోగించే ఎన్ఐసీ పోర్టల్‌ను మూసి వేసింది. దాని స్థానంలో నిధి పోర్టల్‌ను ప్రవేశ పెట్టింది.

జిల్లా వివరాలు	
పంచాయతీలు	344
మండలాలు	20
విలువలు	రూ.4 కోట్లు
డివిజన్లు	3
పూర్తయినవి	50
అప్‌లోడ్ చేయాల్సిన పనులు	400

అప్‌లోడ్‌కు సాంకేతిక అడ్డంకులు

మరోవైపు ఈ పనుల వివరాలు అప్‌లోడ్ చేసేందుకు కొంత మంది ఇంజినీరింగ్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని గుత్తేదారులు వాపోతున్నారు.

సాంకేతిక ఇక్కట్లు..: 2014-19 మధ్య చేపట్టిన పనులకు గుత్తేదారులు, అధికారులు చేసుకున్న ఒప్పంద పత్రాలు, ఎంబుక్ రికార్డులు అందుబాటులో లేవు. ఆ పనులకు సంబంధించి వివరాలు ఆన్‌లైన్ చేయడం సాధ్యం కావడం లేదని అధికారులు చెబుతున్నారు. పనుల విలువ చాలా వరకు రూ.వేలల్లోనే ఉంది. ఒక పని వివరాలు ఆన్‌లైన్ చేసేందుకు మూడు నుంచి నాలుగు గంటల సమయం పడుతుందని సిబ్బంది వాపోతున్నారు.

5 రకాల పనులు..: గతంలో ఉపాధి హామీలో అయిదు రకాల పనులు నిర్వహించారు. నేరుగా ఉపాధి హామీ ద్వారా చేసేవి, ఎస్‌డీఎఫ్(స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్), ఉపాధి హామీ- ఎంపీ ల్యాడ్స్, ఉపాధి హామీ- ఎస్‌డీఎఫ్, గృహ నిర్మాణ శాఖ ద్వారా సీసీ రహదారులు, మెటీరియల్ కాంపొనెంట్ పనులు ఇందులో ఉన్నాయి. ఉపాధి హామీ, గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో జరిగినవి కొద్ది మొత్తంలోనే ఉండటంతో పెద్ద సమస్య లేదు. పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖ ద్వారా చేపట్టిన వాటికి మాత్రం సాంకేతిక ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

పూర్తయ్యే విధంగా చర్యలు

2014-19 మధ్య చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. మండలాల వారీగా పనుల వివరాలు సేకరించి ఆన్‌లైన్ చేస్తున్నాం. ఈక్రమంలో పలు రకాల సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. వీటిని అధికమిస్తూ ఆన్‌లైన్ చేస్తున్నాం.

- కృష్ణారెడ్డి, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ, ఈఈ

రేవులు దాటడమే పెద్ద పరీక్ష

మర్రిమూల రేవు నుంచి నదిదాటి ఇవతలకు వస్తున్న విద్యార్థులు

న్యూస్‌టుడే, పి.గన్నవరం, ఐ.పోలవరం: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సోమవారం నుంచి మొదలయ్యాయి. వీటి తరువాత పదోతరగతి, డిగ్రీ, బీటెక్, పాలిటెక్నిక్ తదితర తరగతుల వారికి జరుగుతాయి. నేటి నుంచి దాదాపు రెండు నెలల పాటు ఈ సీజన్ ఉంటుంది. ఈ సమయంలో మైదాన ప్రాంతాల నుంచే ఆయా కేంద్రాలకు చేరుకోవాలంటే నానా ఇబ్బందులు పడుతుంటారు. అలాంటిది లంకగ్రామాల నుంచి రేవులు దాటుకుని వచ్చేవారి పరిస్థితిని ఊహించుకోవచ్చు. రేవులు దాటి పరీక్షలు రాసి తిరిగి ఇళ్లకు చేరుకునేసరికి రాత్రి అవుతుంది. మళ్లీ ఉదయాన్నే రెండు మూడు గంటల ముందుగా బయలుదేరుతుంటామని వాపోతున్నారు.

ఈ ప్రాంతాల్లో..: పక్కనే ఉన్న పశ్చిమగోదావరి జిల్లా అయోధ్యలంక, మర్రిమూల గ్రామ విద్యార్థులు నిత్యం వశిష్ఠ గోదావరి నదీ పాయను మరపడవల్లో రేవులు దాటి పి.గన్నవరం వైపు ఉన్న పాఠశాలలు, కళాశాలల్లో చదువుతుంటారు. ఐ.పోలవరం మండలంలో వృద్ధగౌతమి మధ్యలో ఉన్న గోగుల్లంక, భైరవలంక గ్రామాల నుంచి గుత్తెనదీవి రేవు దాటి జి.వేమవరం రేవు వస్తుంటారు. పెదమల్లంక, ఆనగార్లంక, బూరుగులంక, జి.పెదపూడిలంక, అరిగెలవారిపేట, ఊడుమూడిలంక గ్రామాల ప్రజలు వరదలప్పుడు రేవుల్లో తాత్కాలిక మార్గాల నుంచి ప్రధాన రహదారుల వద్దకు చేరుకుని అక్కడి నుంచి బస్సులు, ఇతర వాహనాల్లో రాకపోకలు సాగిస్తుంటారు. ఈ గ్రామాల నుంచి 150 మంది పైబడి విద్యార్థులు ఉంటారు. కాట్రేనికోన మండలం మగసానితిప్ప వెళ్లాలంటే 45 నిమిషాల పాటు మరపడవలో ప్రయాణించి ఈ గ్రామానికి చేరుకోవాలి. వీరు రావడానికి నిత్యం పడే వెతలు అన్నీఇన్నీ కావు.

పరీక్ష రాస్తుండగా విద్యార్థినికి అస్వస్థత

ఆసుపత్రిలో కోలుకునే సరికి ముగిసిన సమయం

విద్యార్థినిని 108 అంబులెన్స్‌లో ప్రభుత్వాసుపత్రికి తరలిస్తున్న సిబ్బంది

ముమ్మిడివరం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరంలోని డా.ఎంజీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని సోమవారం పరీక్ష రాస్తూ తీవ్ర అనారోగ్యానికి గురైంది. కాట్రేనికోన మండలం కందికుప్పకు చెందిన ఆమె పరీక్ష ప్రారంభమైన అరగంట తర్వాత కడుపు నొప్పితో బాధపడటంతో అక్కడి వైద్య సిబ్బంది పరీక్షించారు. మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షల ఆందోళన, నీరసం తదితర కారణాలతో ఆమె అస్వస్థతకు గురైనట్లు వైద్యులు చెప్పారు. ఆమె కోలుకునే సరికి సమయం దాటిపోవడంతో పరీక్ష పూర్తిచేసే అవకాశం దక్కలేదు.

రామచంద్రపురం పురపాలక సంఘం

ఆర్.ఓ.సి.నెం.124/25-ఇ1, తేది: 23-02-2026

ఇ ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ నోటీసు

రామచంద్రపురం పురపాలక సంఘం నందు 15వ ఆర్థిక సంఘం & పురపాలక సంఘ సాధారణ నిధులు నుండి రూ.1,78,33,130/-లతో 46 పనులు చేయుటకు అంచనాలతో టెండర్లు పిలువబడినవి.

టెండర్ బిడ్ డౌన్‌లోడ్ : ప్రారంభ తేది: 22-02-2026 ఉ॥ గం.10.00 ల నుండి ముగింపు తేది: 25-02-2026 మ॥ గం॥ 3.00 ల వరకు

ఇప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు

టెండర్ బిడ్ డౌన్‌లోడ్ : ప్రారంభ తేది: 22-02-2026 ఉ॥ గం॥ 10.00 ల నుండి ముగింపు తేది: 09-03-2026 మ॥ గం॥ 3.00 ల వరకు

మిగిలిన వివరములు http://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు.

సం/- కె.వి.ఆర్.ఆర్.రాజు, కమిషనర్, రామచంద్రపురం మున్సిపాలిటీ

బహిరంగ వేలం నోటీసు

ముమ్మిడివరం నగర పంచాయతీ, రెవెన్యూ విభాగమునకు సంబంధించి 2026-27 సం॥మునకు గాను అనగా ది.01.04.2026 నుండి 31.03.2027 వరకు రోజువారీ మార్కెట్ మరియు వారపు సంత రుసుములు/ఆశీలు వసూలు చేసుకొనే హక్కును గుత్తకిచ్చుటకు గాను ది.03-03-2026 బుధవారం ఉదయం గం॥11.00లకు నగర పంచాయతీ కార్యాలయములో కమిషనరు వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే బహిరంగ వేలం నిర్వహించబడును.

ధరావత్తు రూ. 2,00,000/-
సాల్వెన్సీ/బ్యాంకు గ్యారంటీ రూ. 3,00,000/-

కావున పాటలో పాల్గొనదల్చిన వారు పూర్తి వివరములను కార్యాలయ పనివేళల యందు రెవిన్యూవిభాగము వారిని సంప్రదించగలరు.

సం/- పి. రవివర్మ, ముమ్మిడివరం నగర పంచాయితీ కమిషనరు

మింగేసిన కాలకూటం

కిడ్నీ సమస్యలతో మరో ముగ్గురి మృతితో విషాదం

ఈనాడు, రాజమహేంద్రవరం, న్యూస్‌టుడే, కంబాలచెరువు: ప్రశాంత నగరం రాజమహేంద్రవరంలో కల్లోలం సృష్టించిన కిడ్నీ వ్యాధులు స్థానికులకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. ఇప్పటివరకు 16 మంది బాధితులను అధికారులు గుర్తించగా వారిలో నలుగురు మృతి చెందినట్లు నిర్ధారించారు. కిడ్నీ సమస్యతో బాధపడుతూ రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో ఈనెల 20న మృతి చెందారని కుటుంబసభ్యులు చెబుతున్న బి.కనకరత్నం పేరును ఈ జాబితాలో చేర్చలేదు. ఘటనలకు పాల కల్తీ ప్రధాన కారణంగా ఇప్పటికే ఓ అంచనాకు వచ్చారు. కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ నరసింహకిశోర్ ఇతర అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించి సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. కాగా కోరుకొండ నరసాపురానికి చెందిన పాల వ్యాపారి గణేష్ నిర్వహిస్తున్న కేంద్రంలోని ఓ క్యాన్‌లో కల్తీ జరిగినట్లు తెలుస్తోందని ఐజీ అశోక్‌కుమార్ వెల్లడించారు.

రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో బాధితుల వద్దకు వెళ్తున్న వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండ్యన్, ఐజీ అశోక్‌కుమార్, కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ నరసింహకిశోర్ తదితరులు

తల్లడిల్లిన కుటుంబ సభ్యులు

మహాశివరాత్రి పర్వదినం వరకు సందడిగా గడిపిన ఇంటి పెద్దలు, పిల్లలు ఒక్కసారిగా ఆసుపత్రి పాలై వెంటిలేటర్లపై ప్రాణాలతో పోరాడుతుండడాన్ని కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. బాధితులకు డయాలసిస్ నిత్యం చేస్తున్నా ఇప్పటికీ చాలా మందికి మూత్ర విసర్జన కావడంలేదని తెలిపారు.

12 మందికి చికిత్స

కిడ్నీ సమస్యతో ఇప్పటివరకు చౌడేశ్వరినగర్ పరిసరాలకు చెందిన కృష్ణవేణి (76), టి.రమణి (58), రాధాకృష్ణమూర్తి (74), శేషగిరిరావు (72) మృతి చెందారు. చౌడేశ్వరనగర్, స్వరూప్‌నగర్, ఆర్టీఏ కార్యాలయం వెనుక ప్రాంతానికి చెందిన జి.వెంకటేశ్వరరావు (67), ఆర్.సూర్యకుమారి (62), జి.వెంకటలక్ష్మి (69), జి.సూర్యారావు (79), బి.వీరలక్ష్మి (60), కె.సత్యనారాయణ (82), కె.కృష్ణారావు (64), ఎన్.కొండబాబు (62), జైకృత్‌రాజ్ (2.9 ఏళ్లు), డి.రితిక్ (2), ఎ.రుహన్య(5 నెలల శిశువు), బి.అనంతలక్ష్మి (72) వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. రాజేంద్రనగర్‌కు చెందిన పిచ్చుక నాగేశ్వరరావు ఇదే సమస్యతో ఓ ఆసుపత్రిలో చేరినా అధికారులు ఇంకా నిర్ధారణ చేయలేదు.

48 గంటలు వేచి చూడాలన్నారు...

మా చిన్నారి కిడ్నీ సంబంధిత సమస్యతో వెంటిలేటర్‌పై ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. తొలుత వాంతి అయి, ఆ తర్వాత మూత్ర విసర్జన సైతం నిలిచిపోయింది. ప్రస్తుతం ఆసుపత్రిలో డయాలసిస్ చేస్తున్నారు. మరో రెండ్రోజులు గడిస్తే తప్ప ఏమీ చెప్పలేమన్నారు. మేము గణేష్ వద్ద నెలన్నరగా పాలు కొనుగోలు చేస్తున్నాం.

- తేజ, అయిదు నెలల శిశువు రుహన్య చిన్నాన్న

ఎంతో ఆరోగ్యంగా ఉండేవారు..

నా సోదరుడు శేషగిరిరావు ఆరోగ్యంగా ఉండేవారు. మధుమేహం మినహా ఎలాంటి వ్యాధులు లేవు. అప్పటికప్పుడే మూత్రం నిలిచిపోవడంతో 17న రాత్రి ఆసుపత్రిలో చేర్చాం. వెంటిలేటర్ పెట్టారు. గణేష్ వద్దే పాలు పోయించుకుంటున్నాం. ఆదివారం నుంచి కోమాలోనే ఉన్న శేషగిరి సోమవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ప్రభుత్వం ఇలాంటికల్తీని అరికట్టాలి.

- వాణి, మృతుడు శేషగిరిరావు సోదరి, లాలాచెరువు

పాల వ్యాపారిపై నాలుగు హత్య కేసుల నమోదు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలో కిడ్నీ సమస్యలకు కారణమైన కోరుకొండ మండలం నరసాపురానికి చెందిన పాల వ్యాపారి గణేశ్వరరావుపై నాలుగు హత్య కేసులు నమోదయ్యాయి. పోలీసులు సోమవారం రాత్రి అతనిని అరెస్టుచేశారు. కల్తీ పాలు తాగడం వల్లే చౌడేశ్వరనగర్‌కు చెందిన తాడి కృష్ణవేణి, తాడి రమణి, శేషగిరిరావు మృతిచెందారంటూ వీరి పిల్లలు మూడోపట్టణ పోలీసులకు వేర్వేరుగా ఫిర్యాదులందించారు. దీంతో సీఐ అప్పారావు మూడు హత్య కేసులు నమోదు చేశారు. స్వరూప్‌నగర్‌కు చెందిన ఎం.రాధాకృష్ణమూర్తి మృతిపై ఆయన కుమార్తె వెంకటదుర్గ ఫిర్యాదు మేరకు బొమ్మూరు పోలీసులు హత్య కేసు కట్టారు. కల్తీపాల వల్ల తన ఆరోగ్యం దెబ్బతిందని రాజేంద్రనగర్‌కు చెందిన వీరభద్రరావు ఒకటో పట్టణపోలీసులకు ఫిర్యాదు అందించారు. వీటన్నింటిపై కొవ్వూరు డీఎస్పీ దేవవరప్రసాద్ విచారణ చేస్తున్నారు.

అదిగదిగో.. అమృత్ ధార

కాకినాడ, కోనసీమ జిల్లాల్లో రూ.405 కోట్లతో 18 పనులు

ఈనాడు, అమలాపురం: కొన్నేళ్లుగా ఊరిస్తున్న అమృత్ 2.0 పనులు త్వర్లోనే పట్టాలెక్కబోతున్నాయి. ఇటీవలే టెండర్ల ప్రక్రియ పూర్తయి, గుత్తేదారుతో పని ఒప్పందం చేసుకున్నారు. కాకినాడ, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లో రూ.405 కోట్లతో 18 పనులు చేపట్టనున్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యం చేసిన ఈ పథకాన్ని కూటమి సర్కారు వచ్చిన తర్వాత గాడిలోకి తీసుకువచ్చింది. తాజా ఎస్ఎస్ఆర్ అంచనాలతో రెండు జిల్లాల్లోని 11 పట్టణ స్థానిక సంస్థల్లో ఒకే ప్యాకేజీగా చేపట్టనున్న పనులను హైదరాబాద్‌కు చెందిన సిపెట్ ప్రాజెక్ట్స్ అనే గుత్తేదారు సంస్థ దక్కించుకుంది.

ఏలేరు జలాశయం నుంచే..

కాకినాడతో పాటు ఏలేశ్వరం, గొల్లప్రోలు, పెద్దాపురం, సామర్లకోట, పిఠాపురానికి ఏలేరు జలాశయం నుంచే తాగునీటిని అందించనున్నారు. 2056 నాటికి జనాభా పెరుగుదలను అంచనా వేసి ఆ మేరకు సరఫరా చేస్తారు. ముడి నీటిని సామర్లకోటలో ఉన్న సాంబమూర్తి జలాశయానికి తరలించి అక్కడి నుంచి కాకినాడ నగర పరిధిలోని నీటి శుద్ధి ప్లాంట్ల ద్వారా సరఫరా చేస్తారు.. మిగతా పురపాలక, నగర పంచాయతీలకు గ్రావిటీ కాలువ ద్వారానే పంపించి వాటి పరిధిలో శుద్ధిచేసి కుళాయిలు ద్వారా అందిస్తారు.

జిల్లాలో పట్టాలెక్కనున్న కొన్ని పనుల వివరాలిలా

మంజూరైన పని	అంచనా విలువ (రూ.కోట్లలో)
మండపేట తాగునీటి సరఫరా ఉన్నతీకరణ ప్రాజెక్టు	29.02
ముమ్మిడివరంలో తాగునీటి సరఫరా సమగ్రాభివృద్ధి పనులు	15.91
అమలాపురం పురపాలికలో పనులు	11.51
రామచంద్రపురం నీటిసరఫరా పథకం	15.20

కోనసీమ జిల్లాలో తాగునీటి పథకాలను ఉన్నతీకరించి, చెరువులను పునరుద్ధరించి నీటి సమస్య పరిష్కరించనున్నారు.

పైపులైన్ కోసం లేఖలు

ఏలేరు జలాశయం నుంచి కాకినాడ జిల్లాలోని పట్టణ స్థానిక సంస్థలన్నింటికీ పైపులైన్లు వేయడానికి రహదారుల వెంబడి కాలువలు తవ్వాల్సి ఉంటుంది. ఇందుకు జాతీయ రహదారులు, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల అనుమతుల కోసం ప్రజారోగ్య శాఖ లేఖలు రాసింది. అనుమతులు రాగానే పనులు మొదలవుతాయి.

ఇంటర్ పరీక్షలకు తొలిరోజు 94.73 శాతం హాజరు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లాలో 40 కేంద్రాల్లో 13,592 మందికి 12,877 మంది (94.73 శాతం) హాజరయ్యారు. 715 మంది గైర్హాజరైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి కె.చంద్రశేఖరబాబు తెలిపారు. ఎక్కడా మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదన్నారు. 24న ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రారంభం కానున్నాయి.

పీజీఆర్ఎస్‌లో 200 అర్జీలు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో వస్తున్న అర్జీల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జేసీ నిశాంతి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజల నుంచి వారి సమస్యలపై వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో 200 మంది అర్జీలు అందజేసినట్లు చెప్పారు. వీటిని గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.

ఉద్యోగావకాశాలు

పోస్టు వివరాలు	ఖాళీలు	అర్హత
జనరల్ మేనేజర్	1	అడ్మినిస్ట్రేషన్‌లో 10 సం॥లు అనుభవం గల వారికి ప్రాధాన్యత
మేనేజర్ (హెచ్.ఆర్)	1	హెచ్.ఆర్ వర్క్ అనుభవం మరియు పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ తెలిసిన వారికి ప్రాధాన్యత
మేనేజర్	2	3సం॥లు పనిచేసిన అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత
డేటా ఎంట్రీ ఆపరేటర్స్	5	ఏదైనా డిగ్రీ మరియు కంప్యూటర్ నాలెడ్జ్ (Word, Excel, Internet) గలవారికి ప్రాధాన్యత
రిసెప్షనిస్ట్	1	10వ తరగతి ఆపైన చదివి మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత

సెలెక్ట్ అయిన వారికి 15,000/- నుండి 50,000/- వేల వరకు జీతం, PF, ESI అలవెన్సు ఉండును.
ఆసక్తి గలవారు 09-03-2026 లోపు మీ పూర్తి బయోడేటాను మాకు అందజేయగలరు. సెలెక్ట్ అయిన వారికి వెంటనే ఉద్యోగం ఇవ్వబడును.

AMARAVATHI MULTI PROJECTS & SERVICES PVT LTD
2nd Floor, Upadhi Bhavan, Opp. GAIL Office Street, AVA Road, Rajahmundry-533103,
Mail: Amaravathimultiprojectspvtltd@gmail.com, ✆ 77993 88888

ఉద్యోగావకాశాలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి పొంది ISO ఆథరైజ్డ్ సోలార్ కంపెనీ రాజమండ్రి కేంద్ర కార్యాలయంగా ఉమ్మడి తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలో పని చేయుటకు ఈ క్రింది సిబ్బంది కావలెను.

పోస్టు వివరాలు	ఖాళీలు	అర్హత
అసిస్టెంట్ జనరల్ మేనేజర్	1	అడ్మినిస్ట్రేషన్, బిజినెస్ డెవలప్‌మెంట్‌లో అనుభవం గల వారికి ప్రాధాన్యత
గ్రాఫిక్ డిజైనర్స్(ఆఫీస్)	2	గ్రాఫిక్ డిజైనింగ్‌లో అనుభవం గల వారికి ప్రాధాన్యత
ఏరియా మేనేజర్లు	18	మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత
వర్క్ సూపర్‌వైజర్లు	6	ఇంటర్ ఆపైన చదివి మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత
గోడౌన్ సూపర్‌వైజర్లు	4	ఇంటర్ ఆపైన చదివి మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత
పార్ట్‌టైమ్ ఏజంట్లు	30	నెలకు లక్ష రూపాయలు ఆపై సంపాదించుకునే అవకాశం కలదు.

మంచి జీతం PF, ESI, ఫీల్డ్‌లో పనిచేసేవారికి ట్రావెలింగ్ అలవెన్సు ఉండును.
ఆసక్తి గలవారు 09-03-2026 లోపు మీ పూర్తి బయోడేటాను మాకు అందజేయగలరు. సెలెక్ట్ అయిన వారికి వెంటనే ఉద్యోగం ఇవ్వబడును.

INDIAN GREEN ENERGY SOLUTIONS
1st Floor, Upadhi Bhavan, Opp. Gail Office Street, Ava Road, Rajahmundry - 533103,
✆ 0883-2444458, Mail: indiangreenenergysolutionsadm@gmail.com
ఇళ్ళకు, వ్యాపార సంస్థలకు కరెంట్ బిల్ లేకుండా సోలార్ కనెక్షన్‌ను ఈ రోజే తీసుకోండి.

క్షణాల్లో నగలు మాయం

● అంతర్ జిల్లా నేరస్థురాలి చేతివాటం
● రూ.20.5 లక్షల విలువైన బంగారం స్వాధీనం

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రాహుల్‌మీనా

అమలాపురం పట్టణం: ఆటోలు, బస్సుల్లో ప్రయాణిస్తూ ప్రయాణికుల లగేజీ, హ్యాండ్ బ్యాగ్‌ల్లోని విలువైన వస్తువులను చోరీ చేసే మహిళను పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం అమలాపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ రాహుల్‌మీనా ఆ వివరాలు వెల్లడించారు. తూర్పుగోదావరి జిల్లా గోకవరంలోని డ్రైవర్స్ కాలనీకి చెందిన నేరస్థురాలు మండి శివపార్వతి(33)ని అరెస్టు చేసి సుమారు రూ.20.5 లక్షల విలువైన 141.350 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఆమెపై అమలాపురం పట్టణం, రూరల్, గోపాలపురం, గోకవరం, కర్నూల్, కాకినాడ, పశ్చిమగోదావరి జిల్లాల్లోని పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయి.

సీసీ టీవీ ఫుటేజీ ఆధారంగా..

ఉప్పలగుప్తం మండలం బొరాయిపాలేనికి చెందిన తాటికొండ సత్యదేవి, ఆమె భర్త.. దుస్తులు కొనేందుకు సొంత ఆటోలో ఆదివారం రాత్రి అమలాపురం వచ్చారు. హైస్కూల్ సెంటర్ నుంచి గోఖలే సెంటర్ మధ్య ఓ మహిళ ప్రయాణికురాలి మాదిరి చంటిబిడ్డను ఎత్తుకుని వారి ఆటో ఎక్కి క్షణాల వ్యవధిలో దిగిపోయింది. ఇంతలో 3 తులాల బంగారు ఆభరణాలు ఉన్న తన హ్యాండ్ బ్యాగు పోయినట్లు సత్యదేవి గుర్తించారు. వెంటనే పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్ పర్యవేక్షణలో సీఐ వీరబాబు ఆధ్వర్యంలో ఎస్సై జోషి కేసు నమోదు చేశారు. సీసీ టీవీ ఫుటేజీ పరిశీలించారు. ఆటోలో ప్రయాణించిన మహిళ చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ఆమెను పట్టుకున్నారు. ఆదివారం రాత్రి అపహరించిన నగలతోపాటు గతంలో చోరీ చేసిన వాటిని ఆమె నుంచి స్వాధీనం చేసుకున్నారు. దొంగను పట్టుకున్న పట్టణ సీఐ వీరబాబు, క్రైం సీఐ గజేంద్రకుమార్, ఎస్సై పరదేశి, క్రైమ్ సిబ్బందిని అభినందించి బహుమతుల అందజేశారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఎక్కడ ఉన్నా ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. 50లక్షలు లోపు, అయోధ్య కోఆపరేటివ్ బ్యాంక్. ✆ 93969 99669.

REAL ESTATE

GENERAL

Site for Development 726 Sq.yd. K. Savaram, Vundrajavaram Mandalam, Tanuku East Godavari. ✆ 9676567999, 9866309661.

పెద్దాపురం గుడ్రాల సెంటర్, నవోదయ స్కూల్ దాటిన తరువాత విల్లాస్ 35 లక్షలలో, కాకినాడ పల్లంరాజునగర్‌లో 450 గజాల స్థలం అమ్మకం. ✆ 9550058067

FLAT FOR SALE

GENERAL

రాజమండ్రిలో గ్రూప్‌హౌస్‌నందు 2 BHK ఫ్లాట్స్ కేవలం 20 లక్షలు, నెలకు రూ.20 వేలు అద్దె. ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు. ✆ 90002 54511.

PLOT FOR SALE

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి, పిడింగొయ్యి పంచాయతీలో DTCP అప్రూవ్డ్ కలిగిన N/E 272 చ॥గ॥లు, N/F 272 చ॥గ॥ల స్థలములు అమ్మకం. Contact: 7382 19 4444.

TO LET

COMMERCIAL

అమలాపురం, పుల్లయ్యరామాలయం సెంటర్లో G+1 గల 2450 చదరపు గజముల కమర్షియల్ బిల్డింగ్ విశాలమైన పార్కింగ్‌తో అద్దెకు. 96761 15339, 93917 25999.

JOBS

కాకినాడ సైడా కాలేజీ నందు టెలీకాలర్స్(F) కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. కాల్: 73823 15999, 73820 15999.

రాజమండ్రి దేవిచౌక్‌లో గల శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ M/F కావలెను. Qul: డిగ్రీ, Contact: 99898 76799.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, జీ.జీ. 20K. ✆ 99120 11499, 99120 11899.

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Contact: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ, Cell: 94909 98888.

SECURITY GUARDS

కాకినాడ, పెద్దాపురం, ధవళేశ్వరంలలో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Contact Cell: 85004 98115, 98665 94189.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-75 పైII
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	18,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	18,000-21,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

రైల్వే రిజర్వేషన్ బుకింగ్ కేంద్రం మార్పు

తూర్పు రైల్వేస్టేషన్ వైపు ఏర్పాటు

తూర్పు రైల్వేస్టేషన్ వైపు మార్పు చేసిన టికెట్ బుకింగ్ కౌంటర్లు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రానున్న గోదావరి మహాపుష్కరాల నేపథ్యంలో రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్‌లో పునరాభివృద్ధి పనులు ప్రారంభించడానికి రైల్వే ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం రాత్రి రైల్వే రిజర్వేషన్ టికెట్ బుకింగ్ కార్యాలయాన్ని తూర్పు రైల్వేస్టేషన్ వైపు ఉన్న టికెట్ బుకింగ్ కార్యాలయంలోకి మార్పు చేశారు. స్టేషన్ పునరాభివృద్ధి పనులు పూర్తయ్యేవరకు ఒకటో ప్లాట్‌ఫామ్ వైపు ఉన్న రిజర్వేషన్ టికెట్ బుకింగ్ కౌంటర్లు తూర్పు బుకింగ్ కార్యాలయం వద్ద కొనసాగుతాయని స్టేషన్ మేనేజర్ శ్రీరంగనాథ్ తెలిపారు. మంగళవారం నుంచి ప్రయాణికులు ఇక్కడే రిజర్వేషన్ టికెట్లు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

అవి అక్కడే..

ప్రస్తుతం పశ్చిమ టెర్మినల్ ముఖద్వారం వద్ద ఉన్న జనరల్ టికెట్ బుకింగ్ కౌంటర్లు మాత్రం యథాస్థానంలోనే కొనసాగుతాయి. ఒకటో ప్లాట్‌ఫామ్‌పై రైళ్లు కూడా ఎప్పటిలాగే ఆగుతాయి. ప్రస్తుతానికి ఈ ప్లాట్‌ఫామ్‌ను బ్లాక్ చేయకుండానే పునరాభివృద్ధి పనులు చేపట్టనున్నారు.

డెల్టా క్యాన్సర్ సెంటర్
A Unit of Rajamahendri Healthcare Private Limited

గుర్తింపుతో భద్రత, చికిత్సతో ఆశ.
ఉచితంగా రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష & డాక్టర్ కన్సల్టేషన్
ఈ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా...
ఈ అవకాశం ఫిబ్రవరి 1 నుండి 28 వరకు మాత్రమే
"ప్రారంభ దశలో గుర్తిస్తే ప్రాణాలు కాపాడవచ్చు - ఈ రోజే మీ ఆరోగ్యాన్ని ప్రాధాన్యతగా తీసుకోండి".
ఇప్పుడే కాల్ చేయండి ✆ 9 613 613 613

(c) eenadu

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, విశాఖపట్నం

డోర్ నెం.26-15-150, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం-530001, ఆంధ్రప్రదేశ్. ఫోన్ నెంబర్: 0891-2537792 /2537782, మొబైల్: 9324517291, బ్రాంచ్ ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank.in

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 13-03-2026న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది మరియు సమయం: 13-03-2026, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు

(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును

1 ఋణగ్రహీతలు: 1) శ్రీ కలగత వీర నరసింహారావు, తండ్రి : చంద్రరావు, డి.నెం.1-153, అశోక్ నగర్, చింతలమోరి, మలికిపురం, కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533250. 2) శ్రీమతి కలగత విజయ కుమారి, భర్త : వీర నరసింహారావు, డి.నెం.1-153, అశోక్ నగర్, చింతలమోరి, మలికిపురం, కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533250.

బకాయి మొత్తం : తేది. 31.12.2025 నాటికి రూ.38,10,994/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల పది వేల తొమ్మిది వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

డా॥ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా (మామిడికుదురు ఎస్ఆర్ఓ), మలికిపురం మండలం, చింతలమోరి పంచాయితీ ఏరియా, శంకరగుప్తం గ్రామం వద్ద డోర్ నెం.1-252, ఆర్ ఎస్ నెం.214/2B నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 1.19 సెంట్లులోని ఎకరా 0.15 సెంట్లులోని విస్తీర్ణం ఎకరా 0.07 ½ సెంట్లు లేదా 363.00 చ॥గ॥లు భూమి మరియు G+1 భవనం శ్రీ కలగత వీర నరసింహారావు, తండ్రి: చంద్రరావు గారికి చెందినది. హద్దులు: తూర్పు: శ్రీ దొండపాటి లక్ష్మీ నారాయణ గారి ఆస్తి, దక్షిణం: రోడ్డు & శ్రీ నల్లి సంపతి రావు గారి ఆస్తి, పడమర: శ్రీ చంద్రశేఖర్ గారి ఆస్తి, ఉత్తరం: శ్రీ దొడ్డ లక్ష్మీ నారాయణ గారి ఆస్తి. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా ఎన్‌కంబ్రెన్స్: లేవు.

గమనిక: ఋణగ్రహీతచే డిఆర్‌టి విశాఖపట్నంలో 87/2024 నంబర్‌తో S.A దాఖలు చేయబడింది.

రిజర్వు ధర: రూ. 27,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,70,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 27,000/-

2 ఋణగ్రహీతలు : (1). M/s. శ్రీ లక్ష్మీకాంత బాయిల్డ్ & రా రైస్ మిల్, మేనేజింగ్ పార్టనర్ శ్రీ మల్లిడి వీర రాఘవ రెడ్డి, తండ్రి : నాగి రెడ్డి, డి నెం.2-50A, లొల్ల-అనపర్తి రోడ్, లొల్ల గ్రామం రామవరం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (2) శ్రీ మల్లిడి వీర రాఘవ రెడ్డి (మేనేజింగ్ పార్టనర్), తండ్రి : నాగి రెడ్డి, డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (3) శ్రీ మల్లిడి వెంకట కృష్ణ వర ప్రసాద రెడ్డి (మేనేజింగ్ పార్టనర్), తండ్రి : వీర రాఘవ రెడ్డి, డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (4) శ్రీమతి మల్లిడి గంధవతి (పార్టనర్), భర్త : వీర రాఘవ రెడ్డి, డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (5) శ్రీ తాడి పెద్దా రెడ్డి (పార్టనర్), తండ్రి : వెంకట సుబ్బారెడ్డి, డి.నెం.4-143, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (6) శ్రీమతి మల్లిడి శశికళ (పార్టనర్), భర్త : నాగి రెడ్డి, డి.నెం. 1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పు గోదావరి జిల్లా-533264. హామీదారులు : (1) శ్రీ మల్లిడి వీర రాఘవ రెడ్డి, తండ్రి : నాగి రెడ్డి, డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (2) శ్రీ మల్లిడి వెంకట కృష్ణ వర ప్రసాద రెడ్డి, తండ్రి : వీర రాఘవ రెడ్డి, డి.నెం. 1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (3) శ్రీమతి మల్లిడి గాంధావతి, భర్త : వీర రాఘవ రెడ్డి, డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (4) శ్రీ తాడి పెద్దా రెడ్డి, తండ్రి : వెంకట సుబ్బా రెడ్డి, డి.నెం. 4-143, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (5) శ్రీమతి మల్లిడి శశికళ, భర్త : నాగిరెడ్డి, డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (6) శ్రీ వంట రవీంద్రారెడ్డి, తండ్రి : రమణా రెడ్డి, డి నెం.23-3-357, G2-సాయి బాలాజీ కాజిల్, 2వ వీధి, టెక్కెమిట్ట, నెల్లూరు దర్గామిట్ట, నెల్లూరు జిల్లా-524003. (7) శ్రీ వాకా శ్రీనివాస రెడ్డి, తండ్రి : వెంకటేశ్వరలు, ఫ్లాట్ నెం.86, హెచ్.నెం.5-4-7/6, రామయ్య నగర్ రోడ్ నెం.4, బచ్‌పన్ స్కూల్ దగ్గర, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. (8). శ్రీ బొమ్మన పెంహలయా, తండ్రి : రమణయ్య, డి.నెం.26-1-2001, పెద్దబావి ఉమారెడ్డి గుంట, నెల్లూరు-524004. (9) శ్రీ ఆర్. మురుగున్, తండ్రి : S.K. రాజన్, 10, 3వ క్రాస్, S. G. పాల్య, C. V. రామన్ నగర్, బెంగుళూరు, కర్నాటక-560093. (10) శ్రీ చిట్టా వెంకటేశ్వర్లు, తండ్రి : లేటు రామకృష్ణయ్య, డి.నెం.7-1-204, యాదవ్ వీధి, రంగనాయకులపేట, నెల్లూరు-524001. (11) శ్రీమతి మల్లిడి దుర్గా లక్ష్మి, భర్త : వెంకట రెడ్డి, డి.నెం.1-94, రామవరం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (12) శ్రీమతి తేటల సత్యవతి, C/o. వీర రాఘవ రెడ్డి, డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి-533264. (13) శ్రీ నల్లమిల్లి నాగి రెడ్డి, తండ్రి : చిన్న సత్తి రెడ్డి, సర్వే నెం.9-37, రామవరం, అనపర్తి మండలం, తూర్పు గోదావరి-533264. (14) శ్రీ బి. వి. సురేష్ రెడ్డి, తండ్రి : వెంకు రెడ్డి, 269, KHB కాలనీ, కరమంగల 5వ బ్లాక్, బెంగళూరు సిటీ-560095. (15) శ్రీ బక్కయ్య మూడి భాస్కర్, తండ్రి : మాధవయ్య, డి.నెం.16-14-11786, పినాకిని నగర్, హరనాథ పురం, నెల్లూరు-524002. (16) శ్రీ నల్లమిల్లి చిన్న సత్తిరెడ్డి, తండ్రి : చిన నత్తిరెడ్డి, డి నెం.9-37, రామవరం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి-533264. (17) శ్రీ మల్లిడి వెంకట రెడ్డి, తండ్రి : నాగి రెడ్డి, డి నెం.1-94, రామవరం, అనపర్తి మండలం, తూర్పు గోదావరి-533264. (18) శ్రీ మల్లిడి నాగిరెడ్డి, తండ్రి : వీర రాఘవ రెడ్డి, డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (19) M/s. వెంకటేశ్వర రైస్ అండ్ ఫ్లోర్ మిల్, రామవరం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264.

బకాయి మొత్తం : తేది.31.12.2025 నాటికి రూ.42,64,13,049/- (అక్షరాల నలభై రెండు కోట్ల అరవై నాలుగు లక్షల పదమూడు వేల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి మండలం, రామవరం గ్రామం, సర్వే నెం.237/1, వార్డు నెం.1, డి నెం.1-19 వద్ద విస్తీర్ణం 621.00 చ॥గ॥లులోని రెసిడెన్షియల్ భూమి & భవనం శ్రీ మల్లిడి వీర రాఘవ రెడ్డి, తండ్రి : నాగిరెడ్డి గారికి చెందినది. హద్దులు : ఉత్తరం : మల్లిడి వెంకట రెడ్డి గారి ఆస్తి భాగం మరియు శ్రీ మల్లిడి నాగిరెడ్డి గారి ఆస్తి భాగం, దక్షిణం : రోడ్డు, తూర్పు : రోడ్డు, పడమర : శ్రీ మల్లిడి నాగిరెడ్డి గారి ఆస్తి. స్వాధీనత యొక్క స్వభావం : లాంఛనాత్మకంగా

రిజర్వు ధర: రూ. 83,35,000/- ధరావత్తు సొమ్ము: రూ. 8,33,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 84,000/-

3 ఋణగ్రహీతలు : M/s. మణి హాస్పిటల్స్ (మణి ఎంటర్‌ప్రైజ్ యొక్క యూనిట్), డి నెం.9-37-11, 1వ రోడ్డు, సౌత్ సెంట్రల్ ఎదురుగా నర్సీపట్నం, ఆంధ్రప్రదేశ్-531116. మేనేజింగ్ పార్టనర్ : శ్రీ మద్దిపాటి చైతన్య చౌదరి, మణి హాస్పిటల్స్, డి నెం.9-37-11, సౌత్ సెంట్రల్ ఎదురుగా, నర్సీపట్నం, ఆంధ్రప్రదేశ్-531116. పార్టనర్ : శ్రీ బి. సత్య తేజ, హెచ్ నెం.4-22/2, మొగల్ సెంటర్, వినాయకుని దేవాలయం దగ్గర, ఉండ్రాజవరం మండలం, వేలివెన్ను, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534329. హామీదారులు : 1) శ్రీ మద్దిపాటి చైతన్య చౌదరి, మణి హాస్పిటల్స్, డి నెం.9-37-11, సౌత్ సెంట్రల్ ఎదురుగా, నర్సీపట్నం, ఆంధ్రప్రదేశ్-531116. 2) శ్రీ ముళ్లపూడి భీమ రాజు, తండ్రి : కృష్ణారావు, ఇంటి నెం. 4-58/1, కొత్తపేట, చాగల్లు, పశ్చిమ గోదావరి జిల్లా-534342. 3) శ్రీ బి. సత్య తేజ, హెచ్ నెం.4-22/2, మొగల్ సెంటర్, వినాయకుని దేవాలయం దగ్గర, ఉండ్రాజవరం మండలం, వేలివెన్ను, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534329. 4) శ్రీ ముళ్లపూడి లక్ష్మణ్ కుమార్, తండ్రి: ముళ్లపూడి భీమ రాజు, ఇంటి నెం. 4-58/1, కొత్తపేట, చాగల్లు, పశ్చిమ గోదావరి జిల్లా-534342. 5) శ్రీ ముళ్లపూడి రామ్ కుమార్, తండ్రి: ముళ్లపూడి భీమ రాజు, ఇంటి నెం.4-58/1, కొత్తపేట, చాగల్లు, పశ్చిమ గోదావరి జిల్లా-534342. 6) శ్రీమతి మద్దిపాటి శివ పార్వతి, భర్త : మద్దిపాటి చైతన్య చౌదరి, ఇంటి నెం. 6-38, మెయిన్ రోడ్, పోలవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534315.

బకాయి మొత్తం: తేది. 31.12.2025 నాటికి బకాయి రూ.1,82,45,526/- (అక్షరాల ఒక కోటి ఎనభై రెండు లక్షల నలభై ఐదు వేల ఐదు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

పశ్చిమ గోదావరి జిల్లా (ఇప్పుడు తూర్పు గోదావరి జిల్లా), కొవ్వూరు సబ్ డివిజన్, చాగల్లు మండలం, గ్రామం యొక్క ఆర్.ఎస్. నెం.655/1బి, డి నెం. 4-238/1 & 4-237 నందు 1382.00 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలంలో నిర్మించబడిన రెసిడెన్షియల్ భవనం (i) శ్రీ ముళ్లపూడి భీమరాజు, (ii) శ్రీ ముళ్లపూడి లక్ష్మణ్ కుమార్, (iii) శ్రీ ముళ్లపూడి రామ్ కుమార్ మరియు (iv) శ్రీమతి మద్దిపాటి శివ పార్వతి పావని గార్లకు చెందినది. హద్దులు: తూర్పు: ఎమ్. భీమరాజు & ఇతరులు వదిలిన రోడ్డు, దక్షిణం: ముళ్లపూడి వెంకట రామకృష్ణ శ్రీనివాస్ గారి స్థలం మరియు ఇల్లు, పడమర: ఎమ్. భీమరాజు & ఇతరులు వదిలిన రోడ్డు, ఉత్తరం: ముళ్లపూడి రామ్ మోహన్ చౌదరి గారి స్థలం మరియు ఇల్లు. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 1,01,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 10,10,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,01,000/-

4 ఋణగ్రహీతలు : 1) శ్రీ పిబోడి పల్లం రాజు, తండ్రి: లేటు కృష్ణ మూర్తి, డి నెం.6-142, రాజుపాలెం, చినకొండేపూడి, రఘుదేవపురం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా-533287. 2) శ్రీ పిబోడి దుర్గా ప్రసాద్, తండ్రి: లేటు కృష్ణ మూర్తి, డి నెం.6-142, రాజుపాలెం, చినకొండేపూడి, రఘుదేవపురం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా-533287. హామీదారు: శ్రీమతి పిబోడి లక్ష్మీ గాయత్రి, భర్త : పల్లం రాజు, డి.నెం.6-142, రాజుపాలెం, చినకొండేపూడి, రఘుదేవపురం, సీతానగరం మండలం, తూర్పుగోదావరి జిల్లా-533287.

బకాయి మొత్తం : తేది. 31.12.2025 నాటికి రూ.69,06,221/- (అక్షరాల అరవై తొమ్మిది లక్షల ఆరు వేల రెండు వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

తూర్పు గోదావరి జిల్లా, సీతానగరం మండలం, చినకొండేపూడి గ్రామం & పంచాయితీ, ఆర్ ఎస్ నెం.524/1 నందు శ్రీ పిబోడి పల్లం రాజు, తండ్రి : లేటు కృష్ణ మూర్తి గారికి చెందిన విస్తీర్ణం 345.00 చ॥గ॥లు (247+98) లోని ఇంటి నెం.6-190 తో ఉన్న రెసిడెన్షియల్ భూమి మరియు జి+1 భవనం. హద్దులు : ఐటమ్ నెం.1 : (247.00 చ॥గ॥లు) : తూర్పు: 3 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి, దక్షిణం: పంచాయితీ దారి, పడమర : 4.5 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి, ఉత్తరం : 3 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి. ఐటమ్ నెం.2 : (98.00 చ॥గ॥లు) : తూర్పు: 4.5 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి, దక్షిణం: 3 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి, పడమర : వడ్లమూరు వెంకట సూర్యనారాయణ రాజు గారి స్థలం, ఉత్తరం : వడ్లమూరు వీరభద్రరాజు గారి స్థలం.

గమనిక: డిఆర్‌టి విశాఖపట్నంలో థర్డ్ పార్టీ వారు S.A. నెం. 610/2025 దాఖలు చేశారు. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 23,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,30,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 23,000/-

5 ఋణగ్రహీతలు : 1) M/s. రాజ్ ఎగ్జిమ్స్, డి నెం. 51-10-2, పురంవారి వీధి, జగన్నాయక్‌పూర్, కాకినాడ-533002. 2. శ్రీ బచ్చు సత్యనారాయణ, తండ్రి: వెంకటేశ్వర్లు (లేటు), M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క మేనేజింగ్ పార్టనర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. 3. శ్రీమతి బచ్చు అరుణ, భర్త: సత్యనారాయణ, M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క పార్టనర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. హామీదారు(లు) : 1. శ్రీ బచ్చు సత్యనారాయణ, తండ్రి: వెంకటేశ్వర్లు (లేటు), M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క మేనేజింగ్ పార్టనర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. 2. శ్రీమతి బచ్చు అరుణ, భర్త: సత్యనారాయణ, M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క మేనేజింగ్ పార్టనర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. 3. శ్రీమతి పంకాయల సులోచన, భర్త: వెంకట సూర్యనారాయణ మూర్తి, డి.నెం.3-2-108/A, నార్తు నెం.5, స్టేట్ బ్యాంక్ వీధి, కచేరిపేట, అమలాపురం-533201. 4. శ్రీ చాగంటి నందిని వెంకటేశ్వర్లు, తండ్రి: వీరేశ్వరరావు, డి.నెం.53-4-3, అశోక్‌నగర్ వీధి, కాకినాడ-533003. 5. శ్రీ అరిగెల సూరిబాబు, తండ్రి: లచ్చన్న, డి.నెం. 18-16-16, మంత్రిప్రగడవారి వీధి, సూర్యనారాయణపురం, కాకినాడ-533001. 6. శ్రీ కోట జగదీశ్ నాగ ప్రసాద్, తండ్రి: సూర్యనారాయణ, డి.నెం. 16-33-27, సాంబమూర్తినగర్, 1వ వీధి, కాకినాడ-533001. 7. శ్రీ కోట సురేష్ వెంకట మోహన్ కృష్ణ, తండ్రి: సూర్యనారాయణ, డి.నెం. 17-11-4/6A, కాకినాడ-533001. 8. శ్రీ గొల్లపల్లి సుబ్బారావు (అలియాస్ శ్రీకాంత్), తండ్రి: అప్పారావు, డి.నెం. 69-7-20/A, కాకినాడ-533005. 9. మరణించిన శ్రీ బాదంపూడి సత్యనారాయణ యొక్క చట్టపరమైన వారసులు: శ్రీ బాదంపూడి తరుణ్, తండ్రి: లేటు బాదంపూడి సత్యనారాయణ, చిరునామా: డి.నెం. 17-11-10/B, డెయిరీ ఫార్మ్ సెంటర్, వార్డు-13, కాకినాడ-533001. 10. మరణించిన శ్రీ బాదంపూడి సత్యనారాయణ యొక్క చట్టపరమైన వారసులు: శ్రీమతి బాదంపూడి గణేష్ కుమార్, తండ్రి: లేటు బాదంపూడి సత్యనారాయణ, చిరునామా: డి.నెం. 17-11-10/B, డెయిరీ ఫార్మ్ సెంటర్, వార్డు-13, కాకినాడ-533001.

బకాయి మొత్తం : తేది.31.12.2025 నాటికి రూ.5,06,53,066.14/- (అక్షరాల ఐదు కోట్ల ఆరు లక్షల యాభై మూడు వేల అరవై ఆరు రూపాయలు పద్నాలుగు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరములు

తూర్పు గోదావరి జిల్లా (ఇప్పుడు కాకినాడ జిల్లా), కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, కాకినాడ, శ్రీ నగర్, బృందావన్ నగర్ వీధి, పాత వార్డు నెం. 14, వార్డు నెం. 6, బ్లాక్ నెం. 11, డి.నెం. 2092/2, డి.నెం. 2-31-7, మొత్తం 496 చ॥గ॥ల విస్తీర్ణంలో 20.76 చ॥గ॥ల అవిభాజ్య వాటాతో "శ్రీరామ టవర్స్", 4వ అంతస్తులోని సుమారు 850 చ॥అ॥ల విస్తీర్ణంతో TF-8 ఫ్లాట్ శ్రీ బాదంపూడి సత్యనారాయణ గారికి చెందినది. హద్దులు: తూర్పు: ఇతరుల స్థలం మరియు ఇల్లు, పడమర: మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: ఇతరుల స్థలం మరియు ఇల్లు. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఓపెన్ స్పేస్, పడమర: కారిడార్, ఉత్తరం: ఫ్లాట్ నెం.TF-7, దక్షిణం: ఓపెన్ స్పేస్. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 20,25,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,02,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 21,000/-

6 ఋణగ్రహీత : M/s. దుర్గా ఆక్వా ఫీడ్స్, ప్రొప్రయిటర్: శ్రీమతి పడాల దుర్గా, భర్త: శ్రీ పడాల సుబ్రహ్మణ్యం, డి.నెం. 89-29-04/1, ఫ్లాట్ నెం.102, కింగ్స్ ప్యారడైజ్, సాయి బాలాజీ నగర్, ఫుడ్ కార్నర్ గుడ్ రోడ్డు పక్క, దొర్నెపల్లి స్టేషన్, మోరంపూడి రోడ్, రాజమండ్రి-533107. హామీదారు: శ్రీ పడాల సుబ్రహ్మణ్యం, తండ్రి: శ్రీ సూర్య ప్రకాశరావు, డి.నెం. 89-29-04/1, ఫ్లాట్ నెం. 102, కింగ్స్ ప్యారడైజ్, సాయి బాలాజీ నగర్, దుర్గమ్మ గుడి పక్క, మోరంపూడి రోడ్, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా-533107.

బకాయి మొత్తం : తేది.31.12.2025 నాటికి రూ.69,36,355.00 (అక్షరాల అరవై తొమ్మిది లక్షల ముప్పై ఆరు వేల మూడు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు ఎస్ఆర్ఓ పరిధి, శంఖవరం మండలం, కత్తిపూడి గ్రామం మరియు పంచాయితీ, ఆర్ ఎస్ నెం.151 నందు విస్తీర్ణం ఎ. 0.90 సెంట్లు లేదా 4356.00 చ॥గ॥లులోని రెసిడెన్షియల్ ఖాళీ స్థలం శ్రీమతి పడాల దుర్గా గారికి చెందినది. హద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: కలిదిండి సుబ్బరాజు గారి ఆస్తి భాగం మరియు ఇతరుల ఆస్తి, ఉత్తరం: ఇతరుల ఆస్తి, దక్షిణం: శ్రీ నెమల అప్పారావు గారి ఆస్తి. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 39,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,95,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 40,000/-

7 ఋణగ్రహీత(లు) : (1) M/s. శ్రీ వరలక్ష్మి ట్రేడర్స్, ప్రొప్రయిటర్: శ్రీ కరుటూరి సురేష్, షాప్ నెం.194, MGNC కాంప్లెక్స్, ద్వారపూడి గ్రామం, మండపేట మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341. (2) శ్రీ కరుటూరి సురేష్ (ప్రొప్రయిటర్), తండ్రి : సుబ్బారావు, డి.నెం.4-63/3, 4వ బ్లాక్, ద్వారపూడి గ్రామ పంచాయితీ, మండపేట మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341. తనఖాదారు(లు): (1) శ్రీ కరుటూరి సురేష్ (ప్రొప్రయిటర్), తండ్రి : సుబ్బారావు, డి.నెం. 7-234, బంగారయ్య కాలనీ, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341. హామీదారులు: (1) శ్రీ దండమూడి శ్రీహరి రావు, తండ్రి : లేటు వీర్రాజు, కేశవరం గ్రామం, మండపేట మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341. (2) శ్రీమతి దండమూడి వరలక్ష్మి, భర్త : దండమూడి శ్రీహరి రావు, కేశవరం గ్రామం, మండపేట మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341.

బకాయి మొత్తం : తేది.31.01.2026 నాటికి రూ.17,30,229.00 (అక్షరాల పదిహేడు లక్షల ముప్పై వేల రెండు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1: తూర్పు గోదావరి జిల్లా, తొర్రేడు, మెయిన్ రోడ్డు, 6వ వార్డు, డి నెం.6-126/1, ఆర్ ఎస్ నెం.174/2 నందు విస్తీర్ణం 177.75 చ॥గ॥లులోని రెసిడెన్షియల్ ఇల్లు శ్రీ దండమూడి శ్రీహరి రావు గారికి చెందినది. హద్దులు : తూర్పు : శ్రీ వెట్టికూటి గోవింద గారి ఆస్తి, పడమర : సాధారణ నడక దారి, ఉత్తరం : కాతేరు నుండి సీతానగరం రోడ్డు, దక్షిణం : శ్రీ దండమూడి సత్యనారాయణ గారి ఆస్తి. స్వాధీనత యొక్క స్వభావం : లాంఛనాత్మకంగా

రిజర్వు ధర: రూ. 20,15,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,01,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 21,000/-

ఆస్తి నెం.2: డా॥ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ద్వారపూడి, మండపేట ఓవర్ బ్రిడ్జ్ సెంటర్ దగ్గర, ఫ్లాట్ నెం.27, L.P. నెం.130/2012, డి నెం.10-99 దగ్గర, ఆర్ ఎస్ నెం.24 నందు విస్తీర్ణం 194.44 చ॥గ॥లులోని ఖాళీ స్థలం శ్రీమతి దండమూడి వరలక్ష్మి గారికి చెందినది. హద్దులు: తూర్పు : ఖాళీ ఫ్లాట్ నెం.34, పడమర : రోడ్డు, ఉత్తరం : ఖాళీ ఫ్లాట్ నెం.26, దక్షిణం : శ్రీ కరుటూరి సురేష్ గారి స్థలం – ఫ్లాట్ నెం.28. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 7,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 75,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 7,500/-

ఆస్తి నెం.3: డా॥ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, ద్వారంపూడి గ్రామ పంచాయితీ, పాత డి నెం.4-50, కొత్త డి నెం.4-63/3, 4వ బ్లాక్, ఆర్ ఎస్ నెం.10/1 నందు విస్తీర్ణం 146.00 చ॥గ॥లులోని ఆర్‌సిసి రెసిడెన్షియల్ భవనం శ్రీ కరుటూరి సురేష్ గారికి చెందినది. హద్దులు : తూర్పు : శ్రీమతి వాడ్రేవు సుబ్బలక్ష్మి గారి ఆస్తి, పడమర : నడకదారి, ఉత్తరం : శ్రీమతి గిరద చాముండేశ్వరి గారి ఆస్తి, దక్షిణం : సాధారణ నడక దారి. గమనిక : ఈ ఆస్తిపై శ్రీ కరుటూరి సురేష్ పేరు మీద హోమ్ లోన్ కూడా ఉన్నది. స్వాధీనత యొక్క స్వభావం : లాంఛనాత్మకంగా

రిజర్వు ధర: రూ. 26,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,65,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 27,000/-

8 ఋణగ్రహీత : శ్రీ గొంతిరెడ్డి రవి కుమార్, తండ్రి : వీర వెంకట సత్యనారాయణ, డి.నెం.2-265/1, గొంతిరెడ్డి వారి వీధి, లింగంపర్తి గ్రామం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా-533429. హామీదారు : శ్రీ గొంతిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ, తండ్రి : లేటు రాయుడు, C/o. డి.నెం.6-424, 2వ వీధి, మల్లయ్యపేట, రాజమండ్రి రూరల్, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా-533105.

బకాయి మొత్తం : తేది.31.12.2025 నాటికి రూ.53,82,028/- (అక్షరాల యాభై మూడు లక్షల ఎనభై రెండు వేల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

తూర్పు గోదావరి (ఇప్పుడు కాకినాడ జిల్లా), ఏలేశ్వరం మండలం, శ్రీ సూర్య జూనియర్ కాలేజ్ దగ్గర, యర్రవరం-ఏలేశ్వరం రోడ్డు, యర్రవరం గ్రామం, ఆర్.ఎస్ నెం.21/2, డి నెం. 4-169 వద్ద మొత్తం విస్తీర్ణం ఎకరా 1.43 సెంట్లులోని ఇందులో 191.66 చ॥గ॥లులోని రెసిడెన్షియల్ భూమి మరియు భవనం G+2 శ్రీ గొంతిరెడ్డి రవి కుమార్, తండ్రి : గొంతిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ గారికి చెందినది. హద్దులు : తూర్పు: రోడ్డు, దక్షిణం: శ్రీమతి తుంగ అమూల్య గారి ఆస్తి, పడమర: యర్రవరం-ఏలేశ్వరం రోడ్డు, ఉత్తరం: శ్రీ కొల్లుమల్ల సావిత్రి గారి ఆస్తి (స్కూల్ బిల్డింగ్). స్వాధీనత యొక్క స్వభావం: భౌతికంగా

రిజర్వు ధర: రూ. 20,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,05,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 21,000/-

9 ఋణగ్రహీత/లు : (1) M/s శ్రీ ధనలక్ష్మి ట్రేడర్స్, డి నెం.9-252, రాజానగరం రోడ్, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533343. ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మేనేజింగ్ పార్టనర్స్ : 1. శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి, 2. శ్రీ మేడపాటి సోమి రెడ్డి, 3. శ్రీమతి మేడపాటి సరోజిని. (2) శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి (మేనేజింగ్ పార్టనర్ M/s. శ్రీ ధనలక్ష్మి ట్రేడర్స్), తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి, డి.నెం.2-121, మున్సుబ్ గారి వీధి, బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. (3) శ్రీ మేడపాటి సోమి రెడ్డి (మేనేజింగ్ పార్టనర్ M/s.శ్రీ ధనలక్ష్మి ట్రేడర్స్) తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి, డి నెం.2-121, పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిలా-533343. (4) శ్రీమతి మేడపాటి సరోజిని (పార్టనర్ M/s. శ్రీ ధనలక్ష్మి ట్రేడర్స్), భర్త : మేడపాటి సత్యనారాయణ రెడ్డి, డి.నెం. 2-218, పాత గుబ్బలమ్మ వీధి బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిలా-533343. హామీదారులు : (1) శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి, తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి, డి నెం.2-121, మున్సుబ్ గారి వీధి, బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా-533343. (2) శ్రీ మేడపాటి సోమి రెడ్డి, తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి, డి.నెం.2-121, పాత గుబ్బలమ్మ వీధి బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. (3) శ్రీమతి మేడపాటి సరోజిని, భర్త : మేడపాటి సత్యనారాయణ రెడ్డి, M/s ధనలక్ష్మి ట్రేడర్స్ యొక్క పార్టనర్, డి.నెం.2-218, పాత గుబ్బలమ్మ, వీధి బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా-533343. (4) M/s విశ్వేశ్వర రైస్ మిల్లు & దాని భాగస్వాముల ఉమ్మడి & వివిధ బకాయిలుకు ప్రాతినిధ్యం వహిస్తున్నవారు 1) శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి, 2. శ్రీ మేడపాటి సోమి రెడ్డి, 3. శ్రీమతి మేడపాటి సత్యవతి, 4. మరణించిన శ్రీ మేడపాటి సత్యనారాయణ రెడ్డికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయన యొక్క చట్టపరమైన వారసులు, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. (5) శ్రీమతి మేడపాటి సత్యవతి (M/s. విశ్వేశ్వర రైస్ మిల్లు పార్టనర్), భర్త : సోమిరెడ్డి, డి.నెం.2-218, భలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి-533343. (6) శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి (M/s. విశ్వేశ్వర రైస్ మిల్లు పార్టనర్), తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి, డి నెం.2-121, మున్సుబ్ గారి వీధి, బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా-53343. (7) శ్రీ మేడపాటి సోమి రెడ్డి (M/s. విశ్వేశ్వర రైస్ మిల్లు పార్టనర్), తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి, డి నెం.2-121, పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా-533343. (8) మరణించిన శ్రీ మేడపాటి సత్యనారాయణ రెడ్డి యొక్క చట్టపరమైన వారసులు (M/s. విశ్వేశ్వర రైస్ మిల్ పార్టనర్), తండ్రి : సోమిరెడ్డి, 2-218, పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. (9) M/s. శ్రీ రాజ రాజేశ్వరి అగ్రి ఇండస్ట్రీస్ యొక్క ఉమ్మడి & వివిధ బకాయిలుకు ప్రాతినిధ్యం వహిస్తున్నవారు పార్టనర్స్ 1. శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి, 2. శ్రీ మేడపాటి సోమి రెడ్డి, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. (10) శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి, తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి (పార్టనర్ : M/s. శ్రీ రాజ రాజేశ్వరి అగ్రి ఇండస్ట్రీస్), డి నెం. 2-121, మునుసుబ్ గారి వీధి, బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. (11) శ్రీ మేడపాటి సోమి రెడ్డి, తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి, (పార్టనర్ : M/s. శ్రీ రాజ రాజేశ్వరి అగ్రి ఇండస్ట్రీస్), డి నెం.2-121, పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. (12) శ్రీమతి మేడపాటి సత్యవతి, భర్త : మేడపాటి సోమి రెడ్డి, డి నెం.2-218, పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. (13) శ్రీమతి మేడపాటి గంగాభవాని, భర్త : మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి, డి.నెం.2-121, పాత గుబ్బలమ్మ వీధి, తూర్పు గొబ్బలమ్మ వీధి-533343. (14) శ్రీమతి మేడపాటి దుర్గా మహాలక్ష్మి, భర్త : మేడపాటి సోమి రెడ్డి, డి నెం.2-121, పాత గుబ్బలమ్మ వీధి బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా-533343. (15) మరణించిన శ్రీ మేడపాటి సత్యనారాయణ రెడ్డి, తండ్రి : సోమిరెడ్డి యొక్క చట్టపరమైన వారసులు, డి నెం. 2-218, పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343.

బకాయి మొత్తం : తేది.31.12.2025 నాటికి రూ.23,71,07,471/- (అక్షరాల ఇరవై మూడు కోట్ల డెబ్బై ఒక్క లక్షల ఏడు వేల నాలుగు వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

తూర్పు గోదావరి జిల్లా, బిక్కవోలు మండలం మరియు సబ్-రిజిస్ట్రార్, కాపవరం గ్రామం మరియు పంచాయితీ, డి నెం.4-187, ఆర్ ఎస్ నెం.144/1 నందు విస్తీర్ణం ఎ. 0.84 సెంట్లు లేదా 4065.60 చ॥గ॥లులోని నిర్మించబడిన రూరల్ గోడౌన్ మరియు భూమి శ్రీమతి మేడపాటి దుర్గ మహాలక్ష్మి, భర్త : మేడపాటి సోమిరెడ్డి గారికి చెందినది. రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2259/2011, తేది.10.08.2011 ప్రకారం హద్దులు: తూర్పు : కర్రి నారాయణ రెడ్డి గారి ఆస్తి, పడమర : కొవ్వూరి పెద్దా రెడ్డి గారి ఆస్తి, దక్షిణం : మేడపాటి గంగాభవాని గారి ఆస్తి, ఉత్తరం : కర్రి నారాయణ రెడ్డి & కొవ్వూరి వెంకట రెడ్డి గార్ల ఆస్తి భాగం. స్వాధీనత యొక్క స్వభావం : లాంఛనాత్మకంగా

ఎన్‌కంబ్రెన్స్: లేవు. గమనిక : i. డాక్యుమెంట్ మరియు భౌతిక పరిశీలన ప్రకారం పై ఆస్తి చుట్టూ ఇతర భూములు ఉన్నాయి (భూమికి దారి లేదు). ii. తనఖాదారుడు మెస్సర్స్ పి.ఎస్.ఆర్ ఎంటర్‌ప్రైజెస్ వారికి అనుకూలంగా ఒక లీజు దస్తావేజును అమలు చేశారు మరియు తదనంతరం అదే ఆస్తిని డాక్యుమెంట్ నెం.7437/2024 ద్వారా ఏపీ రాష్ట్ర ఆర్థిక సంస్థకు తనఖా పెట్టారు.

రిజర్వు ధర: రూ. 1,40,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 14,05,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,41,000/-

10 ఋణగ్రహీతలు : (1). M/s. సాయిన్నా ఎగ్జిమ్స్, రిజిష్టర్డు ఆఫీస్: డి.నెం. 38-4-26, T-1, 4వ అంతస్తు, సత్య సాయి రెసిడెన్సీ, తిలక్ వీధి, కాకినాడ-533001. (2). శ్రీ చేకూరి శ్రీరామమూర్తి, మేనేజింగ్ పార్టనర్: M/s. సాయిన్నా ఎగ్జిమ్స్, డి.నెం. 5-123/C, శ్రీ సాయి గణేష్ గార్డెన్స్, వివేకానంద వీధి సెంటర్, అచ్చంపేట జంక్షన్, తిమ్మాపురం (పోస్టు) కాకినాడ-533005. (3) శ్రీ బచ్చు సత్యనారాయణ, తండ్రి: వెంకటేశ్వర్లు (లేటు), పార్టనర్: M/s. సాయిన్నా ఎగ్జిమ్స్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్ నగర్ పోస్ట్ ఆఫీస్ ఎదురుగా, కాకినాడ-533003, (4) శ్రీమతి బచ్చు అరుణ, భర్త: సత్యనారాయణ, పార్టనర్: M/s. సాయిన్నా ఎగ్జిమ్స్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్ నగర్ పోస్ట్ ఆఫీస్ ఎదురుగా, కాకినాడ-533003. హామీదారులు: (1) శ్రీ బచ్చు సత్యనారాయణ, తండ్రి: వెంకటేశ్వర్లు (లేటు), ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్ నగర్ పోస్ట్ ఆఫీస్ ఎదురుగా, కాకినాడ-533003, (2) శ్రీమతి బచ్చు అరుణ, భర్త: సత్యనారాయణ, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్ నగర్ పోస్ట్ ఆఫీస్ ఎదురుగా, కాకినాడ-533003. (3) శ్రీ చేకూరి శ్రీరామమూర్తి, డి.నెం. 5-123/C, శ్రీ సాయి గణేష్ గార్డెన్స్, వివేకానంద వీధి సెంటర్, అచ్చంపేట జంక్షన్, తిమ్మాపురం (పోస్టు), కాకినాడ-533005, (4) శ్రీ. పులఖండం సూరిబాబు, తండ్రి: పి. నరసింహారావు, చిరునామా: ఫ్లాట్ నెం.203, చౌరంగ్ సొసైటీ, ప్లాట్ నెం.4, సెక్టారు-16, సనపద, తానే జిల్లా, న్యూముంబాయి, మహరాష్ట్ర-400705. (5) శ్రీ. వెలుగుబంటి లచ్చారావు అలియాస్ లక్ష్మణరావు, తండ్రి: కాశీ విశ్వనాథరావు, చిరునామా: డి.నెం. 1-73, దుర్గా దేవాలయం దగ్గర, పనసపాడు గ్రామం, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా-533005. (6) శ్రీ. వెలుగుబంటి రామారావు, తండ్రి: కాశీ విశ్వనాథరావు, చిరునామా: డి.నెం. 1-74, దుర్గా దేవాలయం దగ్గర, పనసపాడు గ్రామం, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా- 533005. (7) శ్రీ. వెలుగుబంటి సుబ్బారావు, తండ్రి: కాశీ విశ్వనాథరావు, చిరునామా: డి.నెం. 1-76, దుర్గా దేవాలయం దగ్గర, పనసపాడు గ్రామం, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా- 533005, (8) శ్రీ. వెలుగుబంటి రాంబాబు, తండ్రి: కాశీ విశ్వనాథరావు, చిరునామా: డి.నెం. 1-77, దుర్గా దేవాలయం దగ్గర, పనసపాడు గ్రామం, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా- 533005.

బకాయి మొత్తం: తేది. 31.12.2025 నాటికి రూ. 23,32,98,452.55/- (అక్షరాల ఇరవై మూడు కోట్ల ముప్పై రెండు లక్షల తొంభై ఎనిమిది వేల నాలుగు వందల యాభై రెండు రూపాయల యాభై ఐదు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరములు

1: తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం కాకినాడ జిల్లా), కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం గ్రామపంచాయితీ మరియు గ్రామం, సర్వే నెం. 375/1, ఫ్లాట్ నెం. 183 లోని 311.11 చ॥గ॥, సర్వే నెం. 376, ఫ్లాట్ నెం. 189 లోని 250.83 చ॥గ॥ విస్తీర్ణం, కలిపి మొత్తం 561.94 చ॥గ॥ రెసిడెన్షియల్ ఖాళీ భూమి శ్రీ పులఖండం సూరిబాబు, తండ్రి: నరసింహారావు పేరునగలదు. ఐటమ్ నెం.1: ఫ్లాట్ నెం. 183 లోని 311.11 చ॥గ॥: తూర్పు: ఫ్లాట్ నెం. 182, పడమర: ఫ్లాట్ నెం. 184, ఉత్తరం: ఫ్లాట్ నెం. 176, దక్షిణం: 60 అ॥ల వెడల్పు రోడ్డు. ఐటమ్ నెం.2 : ఫ్లాట్ నెం. 189 లోని 250.83 చ॥గ॥: తూర్పు: ఈ ఫ్లాట్‌లో మిగిలిన స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: 60 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ఈ సర్వే నంబర్‌లో మిగిలిన స్థలం. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 973/2017 తేది.06.04.2017).

రిజర్వు ధర: రూ. 39,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,90,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 39,000/-

2: తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం కాకినాడ జిల్లా), కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం గ్రామ పంచాయితీ మరియు గ్రామం, సర్వే నెం. 380/1, ఫ్లాట్ నెం. 9 లోని 128.33 చ॥గ॥, సర్వే నెం. 375/1, ఫ్లాట్ నెం. 179 లోని 311.11 చ॥గ॥ కలిపి మొత్తం విస్తీర్ణం 439.44 చ॥గ॥ రెసిడెన్షియల్ ఖాళీ భూమి శ్రీ పులఖండం సూరిబాబు, తండ్రి: నరసింహరావు పేరునగలదు. ఐటమ్ నెం.1: ఫ్లాట్ నెం. 9 లోని 128.33 చ॥గ॥: తూర్పు: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ఈ ఫ్లాట్‌లో నందు రాఘవ స్థలం, ఉత్తరం: ఎల్.పి. నెం. 22/2000 స్థలం, దక్షిణం: 33 అ॥ వెడల్పు రోడ్డు. ఐటమ్ నెం.2: సర్వే నెం. 375/1, ఫ్లాట్ నెం. 179 లోని 311.11 చ॥గ॥: తూర్పు: ఫ్లాట్ నెం. 178, పడమర: ఫ్లాట్ నెం. 180, ఉత్తరం: ఫ్లాట్ నెం. 172, దక్షిణం: 60 అ॥ వెడల్పు రోడ్డు. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 972/2017 తేది. 06.04.2017).

రిజర్వు ధర: రూ. 29,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,90,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 29,000/-

3: తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం కాకినాడ జిల్లా), కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం గ్రామపంచాయితీ మరియు గ్రామం, సర్వే నెం. 376, 375/1 లోనున్న ఫ్లాట్ నెం. 198 లోని 294 చ॥గ॥, ఫ్లాట్ నెం. 220 లోని 80 చ॥గ॥, ఫ్లాట్ నెం. 374 లోని 311.66 చ॥గ॥ కలిపి మొత్తం విస్తీర్ణం 685.66 చ॥గ॥ రెసిడెన్షియల్ ఖాళీ భూమి శ్రీ పులఖండం సూరిబాబు, తండ్రి: నరసింహారావు పేరునగలదు. ఐటమ్ నెం.1: సర్వే నెం. 376, ఫ్లాట్ నెం. 198 లోని 294 చ॥గ॥: తూర్పు: ఫ్లాట్ నెం. 199, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఫ్లాట్ నెం. 197, దక్షిణం: ఇదే సర్వే నెం.లో ఫ్లాట్. ఐటమ్ నెం.2: సర్వే నెం. 376, ఫ్లాట్ నెం. 220 లోని 80 చ॥గ॥: తూర్పు: ఫ్లాట్ నెం. 221, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఫ్లాట్ నెం. 219, దక్షిణం: ఇదే సర్వే నెం.లో స్థలం. ఐటమ్ నెం.3: సర్వే నెం. 375/1, ఫ్లాట్ నెం. 374 లోని 311.66 చ॥గ॥: తూర్పు: ఫ్లాట్ నెం. 375, పడమర: ఫ్లాట్ నెం. 373, ఉత్తరం: ఫ్లాట్ నెం. 365, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 971/2017, తేది. 06.04.2017).

రిజర్వు ధర: రూ. 47,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 4,75,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 47,500/-

4: తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం కాకినాడ జిల్లా), కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం గ్రామపంచాయితీ మరియు గ్రామం, సర్వే నెం. 380/1, ఫ్లాట్ నెం. 3 లోని 264.00 చ॥గ॥, ఫ్లాట్ నెం. 4 లోని 240.17 చ॥గ॥, ఫ్లాట్ నెం. 8 లోని 144.83 చ॥గ॥ కలిపి మొత్తం విస్తీర్ణం 649 చ॥గ॥ రెసిడెన్షియల్ ఖాళీ భూమి శ్రీ పులఖండం సూరిబాబు, తండ్రి: నరసింహారావు పేరునగలదు. ఐటమ్ నెం.1: ఫ్లాట్ నెం. 3 లోని 264 చ॥గ॥: తూర్పు: ఫ్లాట్ నెం. 4, పడమర: ఫ్లాట్ నెం. 2, ఉత్తరం: ఎల్.పి. నెం. 22/2000 స్థలం, దక్షిణం: 33 అ॥ వెడల్పు రోడ్డు. ఐటమ్ నెం.2: ఫ్లాట్ నెం. 4 లోని 240.17 చ॥గ॥: తూర్పు: ఫ్లాట్ నెం. 5, పడమర: ఫ్లాట్ నెం. 3, ఉత్తరం: ఎల్.పి. నెం. 22/2000 స్థలం, దక్షిణం: 33 అ॥ వెడల్పు రోడ్డు. ఐటమ్ నెం.3: ఫ్లాట్ నెం. 8 లోని 144.83 చ॥గ॥: తూర్పు: ఫ్లాట్ నెం. 9, పడమర: ఫ్లాట్ నెం. 7, ఉత్తరం: ఎల్.పి. నెం. 22/2000 స్థలం, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 970/2017 తేది.06.04.2017). స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 40,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 4,05,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 40,500/-

11 ఋణగ్రహీతలు : M/s. వరలక్ష్మి రైస్ & జనరల్ స్టోర్స్, ప్రొప్రయిటర్: మానేపల్లి వెంకట రమణ, తండ్రి: సుబ్బారావు, డోర్ నెం. 3-120, మెయిన్ రోడ్డు, సర్పవరం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా-533005. ప్రొప్రయిటర్ : శ్రీ మానేపల్లి వెంకట రమణ, తండ్రి: సుబ్బారావు, డోర్ నెం. 3-339, జడ్‌పి హై స్కూల్ దగ్గర, సర్పవరం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా-533005. హామీదారు : శ్రీ మానేపల్లి చలమారావు, తండ్రి: సుబ్బారావు, డోర్ నెం. 3-32, పంచాయితీ ఆఫీసు వెనుక, సర్పవరం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా-533005.

బకాయి మొత్తం : తేది.31.12.2025 నాటికి రూ.3,30,77,560/- (అక్షరాల మూడు కోట్ల ముప్పై లక్షల డెబ్బై ఏడు వేల ఐదు వందల అరవై రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

ఆస్తి నెం.1 : కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం గ్రామం మరియు గ్రామ పంచాయితీ మునుపు కాకినాడ సబ్ రిజిస్ట్రీ, ప్రస్తుతం సర్పవరం సబ్ రిజిస్ట్రీ, కొత్త సర్వే నెం. 235/2/A, పాత సర్వే నెం. 191, పట్టా నెం. 84, శ్రీ మానేపల్లి చలమారావు పేరునగల ఎ. 0.55 సెంట్లు లేదా 2662 చ॥గ॥ విస్తీర్ణంలోని స్థలం. హద్దులు: తూర్పు: పార్టిషియన్ డీడ్ ప్రకారం ఈ నెంలో 4వ ఎగ్జిక్యూటెంట్ అనగా ఎమ్. వెంకట రమణకు కేటాయించిన ఆస్తి, పడమర: NFCL పైప్ లేన్ రోడ్డు, ఉత్తరం: లక్ష్మి, శ్రీవిజయ, గాయత్రి భూమి, దక్షిణం: బస్సా సత్యవేణి భూమి. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 96,30,000/- ధరావత్తు సొమ్ము: రూ. 9,63,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,00,000/-

ఆస్తి నెం.2 : కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం గ్రామం మరియు గ్రామ పంచాయితీ మునుపు కాకినాడ సబ్ రిజిస్ట్రీ, ప్రస్తుతం సర్పవరం సబ్ రిజిస్ట్రీ, ఎస్.నెం. 37/6, ఎల్.పి.నెం. 493/1986, శ్రీ మానేపల్లి చలమారావు పేరునగల ఫ్లాట్ నెం.1 లోని 97.33 చ॥గ॥ విస్తీర్ణం గల స్థలం. హద్దులు: తూర్పు: 24.00 అ॥ – రోడ్డు, పడమర: 24.00 అ॥ పార్టిషియన్ డీడ్ ప్రకారం ఈ నెంలో 3వ ఎగ్జిక్యూటెంట్‌కు కేటాయించిన ఆస్తి, ఉత్తరం: 36.6 అ॥ – లంకపల్లి కస్తూరిబాయి ఇల్లు, దక్షిణం: 36.6 అ॥ – పార్టిషియన్ డీడ్ ప్రకారం ఈ నెంలో 4వ ఎగ్జిక్యూటెంట్ అనగా ఎమ్. వెంకట రమణకు కు కేటాయించిన ఆస్తి. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 12,60,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,26,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 20,000/-

ఆస్తి నెం.3 : కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం గ్రామం, గ్రామ పంచాయితీ మునుపు కాకినాడ సబ్ రిజిస్ట్రీ, ప్రస్తుతం సర్పవరం సబ్ రిజిస్ట్రీ, ఎస్.నెం. 29/4, మొత్తం విస్తీర్ణం 517.60 చ॥గ॥లులోని ఉత్తరం వైపున శ్రీ మానేపల్లి చలమారావు పేరునగల 257.64 చ॥గ॥ విస్తీర్ణం (డీడ్ ప్రకారం) & 223.39 చ॥గ॥లు విస్తీర్ణం (వాస్తవంగా) స్థలం. హద్దులు: తూర్పు: 37.00 అ॥ – 10 అ॥ల వెడల్పు నడక దారి, పడమర: 33.00 అ॥ – నడక దారి, ఉత్తరం: 67 అ॥ – మండా సదాశివ రావు గారి స్థలం, దక్షిణం: 65.6 అ॥ – పార్టిషియన్ డీడ్ ప్రకారం ఈ నెంలో 4వ ఎగ్జిక్యూటెంట్‌కు కేటాయించిన ఆస్తి. స్వాధీనత యొక్క స్వభావం : నిర్మాణాత్మకంగా

గమనిక: కాంపిటెంట్ అథారిటీ నుండి చెల్లుబాటు అయ్యే ప్లాన్ లేకుండా ఆస్తి నెం.3 లోని భవనం నిర్మించబడినది.

రిజర్వు ధర: రూ. 39,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,90,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 40,000/-

12 ఋణగ్రహీతలు : శ్రీ పీతల శుభకర్ బాబు, తండ్రి: పి రాజారావు, డి.నెం. 2-42, రామాలయం వీధి, గద్దనపల్లి, కిర్లంపూడి మండలం, కాకినాడ, కాకినాడ జిల్లా-533431. ఋణగ్రహీత ఆఫీస్ చిరునామా : శ్రీ పీతల శుభకర్ బాబు, SR ASST MPP, మారేడుమిల్లి, రంపచోడవరం, తూర్పుగోదావరి జిల్లా-533228. హామీదారు : శ్రీ పి. కృపా రత్నం, తండ్రి: పి భాస్కర రావు, సీతంశెట్టి నగర్, రంపచోడవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా-533288.

బకాయి మొత్తం: తేది. 31.12.2025 నాటికి బకాయి రూ.30,85,143/- (అక్షరాల ముప్పై లక్షల ఎనభై ఐదు వేల నూట నలభై మూడు రూపాయలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

శ్రీ పీతల శుభకర్ బాబు గారికి చెందిన ఆస్తి : ఐటమ్-1 : కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్, గంగనపల్లి గ్రామం, కొత్త ఆర్.ఎస్. నెం.91/1 వద్ద విస్తీర్ణం 897 చ॥గ॥లో అవిభాజ్యపు వాటా 85 చ॥గ॥లు. హద్దులు: తూర్పు: 22 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ఎమ్. జార్జి రాజ రత్నం గారికి చెందిన ఆస్తి, ఉత్తరం: కె. సాలోమోన్ రాజు గారికి చెందిన ఆస్తి, దక్షిణం: ఇతరులకు చెందిన ఆస్తి.

ఐటెం-2: కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్, గంగనపల్లి గ్రామం, కొత్త ఆర్ ఎస్ నెం.91/1 వద్ద "శ్రీ వీరభద్ర నివాస్", గ్రౌండ్ ఫ్లోర్‌లోని విస్తీర్ణం 750 చ॥అ॥లుతో సెమీ-ఫినిష్డ్ 2 BHK ఫ్లాట్ నెం.జి2. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.జి1, పడమర: ఇతరుల యొక్క స్థలం, ఉత్తరం: శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం.

కో-ఆర్డినేట్స్ : 16.971619 N, 82.206852 E స్వాధీనత యొక్క స్వభావం : నిర్మాణాత్మకంగా

రిజర్వు ధర: రూ. 11,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,10,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 15,000/-

13 ఋణగ్రహీతలు : 1) శ్రీ రాజవరపు వెంకట వరాహ కృష్ణ కుమార్, తండ్రి : ఆర్ వి గోపాలరావు, డి నెం.68-8-1/3, ఎస్‌బిఐ కాలనీ, అశోక్ నగర్, కాకినాడ-533003. 2) శ్రీమతి రాజవరపు వెంకట లక్ష్మి, భర్త : రాజవరపు వెంకట వరాహ కృష్ణ కుమార్, డి నెం. 68-8-1/3, SBI కాలనీ, అశోక్ నగర్, కాకినాడ-533003.

బకాయి మొత్తం : తేది. 31.12.2025 నాటికి రూ.36,89,584/- (అక్షరాల ముప్పై ఆరు లక్షల ఎనభై తొమ్మిది వేల ఐదు వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఎ : కాకినాడ జిల్లా (ఇంతకుముందు తూర్పు గోదావరి జిల్లా), కాకినాడ రూరల్ మండలం, రమణయ్యపేట గ్రామం & గ్రామ పంచాయితీ, ఇంతకుముందు కాకినాడ సబ్ రిజిస్ట్రీ, ప్రస్తుతం సర్పవరం సబ్ రిజిస్ట్రీ, సర్వే నెం.69/1, 69/2, డి నెం. 9-12 దగ్గర, ఎల్‌పి నెం.64/1980 లోని ఫ్లాట్ నెం.2 మొత్తం విస్తీర్ణం 1044.56 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న విస్తీర్ణం 50 చ॥గ॥లు లేదా 41.80 చ॥మీ॥లు. హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.1 తో ఉన్న స్థలం, పడమర: నాయుడి ఆదికేశవులు రెడ్డి గారికి చెందిన ఫ్లాట్ నెం.3 తో ఉన్న స్థలం, దక్షిణం: సర్వే నెం.69/3 లోని భూమి, ఉత్తరం: 40 అ॥ల వెడల్పు రోడ్డు.

షెడ్యూల్-బి : షెడ్యూల్-ఎ ఆస్తి నందు "సంఘమిత్ర రెసిడెన్సీ" లోని మొత్తం బిల్టప్ ఏరియా 1360 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలు మొ॥వితో కలిపి) నాల్గవ అంతస్తులోని (4F-4) (సౌత్‌వెస్ట్ కార్నర్) రెసిడెన్షియల్ త్రీ బెడ్ రూమ్ ఫ్లాట్ నెం.4 (4F-4) తో కలదు. హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.4F-3, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: కారిడార్ & లిఫ్ట్, దక్షిణం: ఓపెన్ టు స్కై. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 37,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,70,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 50,000/-

బిడ్‌ను సమర్పించే ముందు మరియు ఇ-వేలం అమ్మకపు ప్రక్రియలలో పాల్గొనే ముందు, వేలం అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్: https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్: https://www.unionbankofindia.bank.in/auction-property/view-auction-property.aspx లను పూర్తిగా పరిశీలించాలని బిడ్డర్లకు సూచించడమైనది. ఆస్తిపై బ్యాంకుకు తెలిసిన మేరకు ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేవు. ఆసక్తి గల బిడ్డర్లు వేలం వివరాలు మరియు ఆస్తి తనిఖీకి సంబంధించిన వివరాలను తెలుసుకోవడానికి అధీకృత అధికారిని సంప్రదించవచ్చు. ఇమెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank.in, సంప్రదింపు ఫోన్ నంబర్: 9324517291

తేది : 24.02.2026, స్థలం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

రాజోలు
• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచి శ్రీను

సఖినేటిపల్లి: కోనసీమ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సోమవారం అంతర్వేది పల్లిపాలెం మినీ ఫిషింగ్ హార్బర్లో ప్రారంభమయింది. అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో నిర్వహించే ఈ టోర్నమెంట్‌ను సర్పంచి శ్రీను ప్రారంభించారు. 32 జట్లు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తొలిరోజు పోటీల్లో సఖినేటిపల్లి జట్టుపై అంతర్వేదికర బాబి11 జట్టు, నరసాపురం జట్టుపై అంతర్వేది ఏఆర్11 జట్టు విజయం సాధించాయి. కార్యదర్శి ముత్యాల రామరావు, తిరుమాని ఆచార్యులు, ఎంపీటీసీ సభ్యుడు నాగరాజు పాల్గొన్నారు.

26న హుండీల ఆదాయం లెక్కింపు

వాడపల్లి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లిలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో హుండీల ఆదాయాన్ని ఈ నెల 26న ఉదయం 10 గంటలకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో వసంత మండపంలో నిర్వహించనున్నట్లు దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

అయినవిల్లి, న్యూస్‌టుడే: లైన్ల మరమ్మతుల కారణంగా మంగళవారం అయినవిల్లి ఉపకేంద్రం పరిధిలోని చింతనలంక, వెలువలపల్లి, అద్దంకివారిలంక గ్రామాల్లో మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ కె.రాంబాబు తెలిపారు.

విద్యుత్తు, ప్లంబింగ్ కార్మికుల నిరసన

రాజోలులో తహసీల్దార్ భాస్కర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రాజోలు, న్యూస్‌టుడే: డిమాండ్ల సాధన కోసం రాజోలు ప్రైవేట్ ఎలక్ట్రికల్ అండ్ ప్లంబింగ్ కార్మికులు సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం రాజోలు తహసీల్దార్ భాస్కర్‌కు నాయకులు వినతిపత్రం అందజేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమా, వైద్య సహాయం అందించాలని, ప్రతి కార్మికుడికి రూ.5 వేలు పింఛను ఇవ్వాలని కోరారు.

ఆధ్యాత్మిక భావం.. బాల వికాసం

మామిడికుదురులోని బాలవికాస్ కేంద్రంలో శ్లోకాలను పఠిస్తున్న చిన్నారులు

న్యూస్‌టుడే, మామిడికుదురు

పిల్లల్లో విజ్ఞానానికి మరిన్ని మెరుగులు దిద్ది ఆధ్యాత్మిక భావనతో నైతిక విలువలు నేర్పించి అన్నింటా సామర్థ్యాలు పెంచుకునేలా తీర్చిదిద్దేందుకు బాల వికాస్ కేంద్రాలు కృషి చేస్తున్నాయి. పిల్లల్లో దేశభక్తిని పెంపొందించి, పర్యావరణ పరిరక్షణ దిశగా చైతన్యాన్ని తీసుకొచ్చి, సామాజిక బాధ్యతల పరంగా ప్రేరణ కల్పించేందుకు సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రతి ఆదివారం వీటిని నిర్వహిస్తున్నారు. రాజోలు, పి.గన్నవరం, కొత్తపేట నియోజకవర్గాల్లోని 45 చోట్ల దాదాపు 950 మంది వరకు చిన్నారులు వీటిని సద్వినియోగం చేసుకుంటున్నారు.

నైతిక విలువలతో విజ్ఞానదాయకంగా..

గ్రామాల్లో ఔత్సాహిక ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సేవకులు బాలవికాస్ కేంద్రాల్లో బోధకులుగా వైవిధ్యమైన విజ్ఞానదాయక అంశాలపై పిల్లలను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దుతున్నారు. శ్లోకాలు, ఆధ్యాత్మిక గీతాలను చక్కగా ఆలపించేలా శిక్షణ ఇస్తున్నారు. నైతిక విలువలను అలవరచుకుని అందర్నీ గౌరవించేలా అవగాహన కల్పిస్తున్నారు. ఆరోగ్య పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇవ్వడమే కాకుండా ధ్యానం, యోగాసనంలో శిక్షణ ఇస్తూ ఉత్తేజితుల్ని చేస్తున్నారు. ఏవిధమైన ఒత్తిడికి గురికాకుండా నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించుకోవడంలో ఇప్పట్నించే వారికి మార్గదర్శకాలు చెబుతున్నారు. సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించే విధంగా చైతన్యం తీసుకొస్తున్నారు.

నైపుణ్యాలను పెంచుతున్నాం..

బాల వికాస్ ద్వారా పిల్లలను తీర్చిదిద్దేందుకు ప్రతి వారం గ్రామాల్లో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న కేంద్రాల ద్వారా ఆశించిన విధంగా మంచి ఫలితాలు కనిపిస్తున్నాయి. చాలామంది కేంద్రాలకు వచ్చి నిర్దేశించిన అంశాలపై చక్కగా అభ్యాసం చేస్తున్నారు. వారిలో విజ్ఞానంతోపాటు నైతిక విలువలు, ఆధ్యాత్మిక భావనలు, సేవా దృక్పథం అలవడుతోంది. వీటిని మరింత విస్తరించేందుకు కృషి చేస్తున్నాం.
- అడబాల కొండబాబు, జిల్లా అధ్యక్షుడు, సత్యసాయి సేవా సంస్థలు

వెంకన్నస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

స్వామివారిని తిరుచ్చి వాహనంపై ఊరేగిస్తున్న గోవిందమాలధారులు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెంలోని పోతంశెట్టి రామిరెడ్డి పార్కు సమీపంలో అలివేలుమంగాపద్మావతి ఆండాళ్ సహిత వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకుడు కమల్‌నాథ్ ఆధ్వర్యంలో భక్తులు గోవింద మాలధారణ చేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ పడాల పెదవెంకటరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి హోమం, నీరాజన మంత్రపుష్పం, సర్వసేనాపతి పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను తిరుచ్చి వాహనంపై ఉంచి గోవింద మాలధారులు ఊరేగించారు. రాత్రి స్వామివారికి పూజలు చేసి పెద్దశేష వాహనంపై ఊరేగించారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

ఆలమూరు, న్యూస్‌టుడే: కర్నూలులో న్యాయవాది పవన్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు, దాడి చేసిన సీఐ విక్రమసింహపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆలమూరు బార్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం న్యాయవాది వేమగిరి నరసింహమూర్తి ఆధ్వర్యంలో కోర్టు విధులను బహిష్కరించారు. న్యాయవాదులపై దాడులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ కోర్టు ప్రాంగణంలో నిరసన తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.భీమశంకరం, కార్యదర్శి జి.రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ ఎం.కృపావరం, సంయుక్త కార్యదర్శి బి.మహాలక్ష్మి, కోశాధికారి గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన దీక్షలో..

అంగన్‌వాడీ సిబ్బంది రిలే దీక్ష

పి.గన్నవరం, న్యూస్‌టుడే: తమ డిమాండ్లు పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ సంఘం జిల్లా అధ్యక్షురాలు బండి వెంకటలక్ష్మి కోరారు. సోమవారం పి.గన్నవరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన రిలే దీక్ష చేపట్టారు. కడుపూడి వెంకటలక్ష్మి, జల్లి అనంతలక్ష్మి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు కోరుతూ ధర్నా

మలికిపురం: ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి కార్మికులను ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ కోరారు. రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా సోమవారం భవన నిర్మాణ కార్మికులు తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహసీల్దారు టి.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. కార్మికులకు బీమా, పింఛను సౌకర్యం కల్పించాలని కోరారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిశెట్టి నాగార్జునరావు, కట్టా పెద్దిరాజు, నక్కా రామారావు, నల్లి ప్రసాదరావు, పాటి శ్రీను, జల్లి ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

మామిడికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బోర్డుపై రూమ్ నంబర్లను చూసుకుంటున్న విద్యార్థినులు

మామిడికుదురు, రాజోలు, పి.గన్నవరం, అంబాజీపేట, మలికిపురం, రావులపాలెం పట్టణం, ఆలమూరు, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. పరీక్ష రాసేందుకు విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు. విద్యార్థులకు తాగునీరు తదితర సౌకర్యాలు సమకూర్చారు. వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. రాజోలు, కొత్తపేట, పి.గన్నవరం నియోజకవర్గాల్లో తొలిరోజు పరీక్ష ప్రశాంతంగా సాగింది. మొత్తం 3859 మంది విద్యార్థులకుగాను 3615 మంది హాజరయ్యారు. 244 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని అధికారులు తెలిపారు. మంగళవారం ద్వితీయ సంవత్సర విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కానున్నాయి.

చివరి నిమిషంలో కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థిని

అంబాజీపేటలో విజయచిహ్నం చూపుతున్న విద్యార్థినులు

రాజోలు జూనియర్ కళాశాలలోకి వస్తున్న విద్యార్థినులు

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

మలికిపురం, న్యూస్‌టుడే: పడమటిపాలెంలోని భూసమేత వేంకటేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ప్రధాన అర్చకులు సతీశ్ ఆధ్వర్యంలో వాడపల్లి బుచ్చిబాబు సారథ్యంలో వేద మంత్రోచ్చరణలతో స్వామి, అమ్మవారి కల్యాణం నిర్వహించారు. సుమారు 140 మంది భక్త దంపతులు కల్యాణ క్రతువులో బాణసంచా కాల్పులు, డోలు, సన్నాయి మేళాలతో స్వామి, అమ్మవార్ల దివ్యమూర్తులను గ్రామంలో ఊరేగించారు. అడబాల సుబ్బారావు, పద్మావతి దంపతులు, కుటుంబ సభ్యుల సహకారంతో అన్నసమారాధన నిర్వహించారు.

పడమటిపాలెం వేంకటేశ్వరస్వామి కల్యాణం

కోదండరామస్వామికి..

సఖినేటిపల్లి: రామేశ్వరంలోని కోదండ రామస్వామికి సోమవారం ఉదయం అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయ వేదపండితులు చింతా వెంకటశాస్త్రి ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. మురళీ కోలాటం, భజనలు చేశారు.

గుడి పునర్నిర్మాణ పనులకు విరాళం

విరాళం అందజేస్తున్న దాత

ఆత్రేయపురం: ఆత్రేయపురం వేణుగోపాలస్వామి, రాజరాజేశ్వరస్వామి (శివాలయం) ఆలయాల పునర్నిర్మాణ పనులకు గ్రామానికి చెందిన రుద్రరాజు రామరాజు(నాగులు) పేరిట కుమారుడు గోపిరాజు రూ.లక్ష విరాళాన్ని దేవస్థానం ఛైర్మన్ వేగేశ్న ప్రసాదరాజుకు సోమవారం అందజేశారు. దాత కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు.

పేదలకు మళ్లీ మంచి రోజులు: ఎమ్మెల్యే గిడ్డి

పి.గన్నవరం, న్యూస్‌టుడే: 'గత ప్రభుత్వం బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించింది. కూటమి ప్రభుత్వంలో పేదలకు మళ్లీ పూర్వ వైభవం వస్తోంది. అనేక సంక్షేమ కార్యక్రమాల అమలుకు బడ్జెట్‌లో పెద్దఎత్తున నిధులు కేటాయించారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన వసతులు కల్పించే విషయంలోనూ ప్రభుత్వం దృష్టి సారించాలి. ఉపకార వేతనాలూ పెంచాలి' అని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సోమవారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రస్తావించారు.

అధికంగా సభ్యత్వాలు చేర్పించండి

మలికిపురం, న్యూస్‌టుడే: జనసేన పార్టీని అధిక సంఖ్యలో సభ్యత్వాలను చేర్పించి బలోపేతం చేయాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టరు, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త గుండుబోగుల పెద్దకాపు అన్నారు. పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్ అధ్యక్షతన మలికిపురంలో జరిగిన సభ్యత్వ నమోదు అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల పార్టీ అధ్యక్షుడు మల్లిపూడి సత్తిబాబు, ఎంపీటీసీ సభ్యురాలు జక్కంపూడి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

పెర్లకాలువలో మెరుగైన నీటి ప్రవాహం

ఈనాడు కథనానికి స్పందన

మామిడికుదురు పరిధిలో అధ్వానంగా మారిన పెర్ల కాలువను చక్కదిద్దేందుకు నరేగా ఆధ్వర్యంలో పనులు చేపట్టడంతో బాగుపడింది. పంట కాలువ దుస్థితిపై ఈ నెల 19న 'కాలువ దుర్భరం.. రైతులు సతమతం' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. గుర్రపుడెక్క, తుప్పలు, వ్యర్థాలను తొలగింపు పనులు చేపట్టడంతో పారుదల మెరుగైంది. రెండ్రోజుల్లో మిగతా పనులు కూడా పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. - న్యూస్‌టుడే, మామిడికుదురు

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట:90323 93884

స్పందనకు వందనం

వీధి దీపాలకు మరమ్మతులు

ఆత్రేయపురం: కట్టుంగ గ్రామంలో విద్యుత్తు వీధి దీపాలు వెలగక ఇబ్బంది పడుతున్నామంటూ స్థానికులు తెలిపిన సమస్యను గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్ వద్ద ప్రస్తావించగా స్పందించారు. విద్యుత్తు లైన్లకు మరమ్మతులు చేయించి దీపాలు వేయించారు.

డ్రెయినేజీ శుభ్రం

రావులపాలెం పట్టణం: స్థానిక ఇందిరా కాలనీలోని కాలువ పూడికపోవడంతో మురుగు ముందుకు పారక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లగా సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు.

బిందెడు నీరు దొరకడమూ గగనమే!

రామరాజులంకలో గుంతలో కుళాయి నీటిని పట్టి బిందెలో నింపుతూ..

న్యూస్‌టుడే, మలికిపురం, సఖినేటిపల్లి

రాజోలు నియోజకవర్గంలోని శివారు ప్రాంతాల్లో ప్రజలు తాగునీటి వెతలతో సతమతమవుతున్నారు. కొన్ని గ్రామాల్లో కుళాయిలు నేలకు అడుగు ఎత్తులో ఉండటంతో గుంతలు తవ్వుకుని నీరు పట్టుకుంటున్నారు. మలికిపురం మండలం రామరాజులంక, సఖినేటిపల్లి మండలం గొంది గ్రామాల్లో ఈ పరిస్థితితో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్నిచోట్ల వారం పది రోజులకు కూడా సరఫరాకాని పరిస్థితి ఉంది.

విద్యుత్తు సరఫరా నిలిపివేస్తేనే..

రామరాజులంకలో కొందరు కుళాయిలకు మోటార్లు పెడుతుండటంతో శివారు గ్రామాలకు తాగునీరు అందడం లేదు. నీటి సరఫరా సమయంలో స్థానికులే విద్యుత్తు సరఫరా నిలిపివేస్తుంటారు. అలా చేసినా ఒక్కొక్కరికి బిందెడు నీరు దొరకడం గగనంగా ఉంటోందని బొరుసు సత్యమణి, వినుకొండ వెంకటలక్ష్మి, బొరుసు అనంతలక్ష్మి తదితర మహిళలు తెలిపారు. రావిచెట్టు ప్రాంతంలో ఐదు రోజులకోసారి నీరు వస్తోందని అంటున్నారు. మేడిచర్లపాలెం, తూర్పుపాలెం, శంకరగుప్తం, బట్టేలంక, ఇరుసుమండ, లక్కవరం శివారు ప్రాంతాలకు తాగు నీరందని పరిస్థితి ఉంది.

అంతర్వేది రక్షిత పథకం అందుబాటులోకి వస్తే..

అంతర్వేది దేవస్థానంలో రూ.17 కోట్లతో ఏర్పాటు చేసిన తాగునీటి పథకం అందుబాటులోకి వస్తే సఖినేటిపల్లి మండలంలో దాదాపు తాగునీటి సమస్యలు తగ్గుముఖం పడతాయని భావిస్తున్నారు. గత నెల 30న పవన్‌కల్యాణ్ పర్యటన వాయిదా పడడంతో పథకం ఇంకా వినియోగంలోకి రాలేదు. సుమారు 15 గ్రామాలకు తాగునీరందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

నియోజకవర్గంలో తాగు నీటి సమస్యల పరిష్కారానికి కృషి జరుగుతోంది. జల్ జీవన్ మిషను పథకంలో వాటర్ గ్రిడ్ పనులు ప్రారంభం కానున్నాయి. బొబ్బర్లంక నుంచి నేరుగా నియోజకవర్గానికి పైపులైను ద్వారా సురక్షిత తాగునీరు సరఫరా చేసేందుకు 650 కిలోమీటర్ల మేర పైపులైను, 30 వేల కుళాయిలు ఏర్పాటు చేస్తాం. మరిన్ని ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మిస్తే సమస్య దాదాపు పరిష్కారమవుతుంది.
- దేవ వరప్రసాద్, ఎమ్మెల్యే, రాజోలు

అర్హులందరికీ పథకాలు అందేలా కృషి

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందేలా కూటమి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మండల తెదేపా అధ్యక్షుడు కొప్పిశెట్టి ప్రసాద్ అన్నారు. రావులపాలెంలోని తెదేపా క్యాంపు కార్యాలయంలో సోమవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి జక్కంపూడి బాలాజీ, మానే ప్రసాద్, పసుపులేటి రాధాకృష్ణ, చిట్టూరి శ్రీనివాస్, పడాల బులికొండారెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

అయినవిల్లి: ముక్తేశ్వరం-తొగరపాయ ప్రధాన రహదారిలో సోమవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఇద్దరు గాయపడినట్లు స్థానికులు తెలిపారు. క్షతగాత్రులను అమలాపురం ఆసుపత్రికి తరలించారు. అమలాపురం పట్టణంలోని కొంకాపల్లికి చెందిన కె.అచ్యుతనాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై జ్యోతి తెలిపారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

రావులపాలెం పట్టణం: రావులపాలెంలోని ముసలిరామాలయం వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి ఆధ్వర్యంలో సీతారామచంద్రస్వామి, శిర్డీ సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బాబాకు అభిషేకం చేసిన పెన్నులను ఇంటర్, పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా అందించారు.

'అంబేడ్కర్‌ను అవమానిస్తే ఊరుకోం'

మామిడికుదురు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను ఎవరు అవమానించినా ఊరుకునేది లేదని మాల మహానాడు నాయకులు మామిడికుదురు మండలం పెదపట్నంలో సోమవారం జరిగిన సమావేశంలో తెలిపారు. ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ క్షమాపణ చెప్పాలన్నారు. తాము మాదిగ సోదరులకు వ్యతిరేకం కాదన్నారు. గతంలో మాల మహానాడు నేతలు కొందరు అంబేడ్కర్‌పై చేసిన వ్యాఖ్యలను కూడా తాము తీవ్రంగా ఖండించామన్నారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బొంతు మణిరాజు, నాయకులు చిలకపాటి శ్రీధర్, భూపతి వెంకటపతి, కలిగిత పల్లంరాజు, కొల్లాబత్తుల వెంకటరమణ, పెరుమాళ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి సాయం అందజేత

అయినవిల్లి: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థిక సాయాన్ని సోమవారం అయినవిల్లిలంకలో లబ్ధిదారులకు ఏఎంసీ ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాసరావు అందజేశారు. డెక్కా దుర్గాభవానికి రూ.62,163, జుత్తుక అరుణకుమారికి రూ.42,142 విలువైన చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కుమ్మరి మాధవి, మండల తెదేపా అధ్యక్షుడు వస్కా శ్యామ్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కోడూరి రఘు, కె.సద్గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా కళ్లజోళ్లు అందజేత

ఆలమూరు, న్యూస్‌టుడే: బడుగువానిలంకలో ఉమెన్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ఛైర్మన్, ఏజీపీ బూసి విద్యాప్రసన్న ఆధ్వర్యంలో సోమవారం 36 మందికి కళ్లజోళ్లు ఉచితంగా అందజేశారు. కాకినాడ సత్యం స్టడీ సర్కిల్ అధినేత బూసి విద్యాసాగర్, పాలూరి గోవిందు, వీర సత్యనారాయణ, ముప్పిరి వెర్రియ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో రహదారుల అభివృద్ధి

మలికిపురం, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ సహకారంతో ఉపాధి హామీ నిధులు రూ.45 లక్షలతో గ్రామంలో పలు రహదారులను అభివృద్ధి చేసుకోగలిగామని విశ్వేశ్వరాయపురం సర్పంచి చెల్లుబోయిన హెలీనా అన్నారు. గ్రామంలో రూ.12 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రహదారి నిర్మాణ పనులకు సోమవారం భూమిపూజ చేశారు. ఉపసర్పంచి, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఔషధగుణాల బంగారు చేప!

అంతర్వేది సముద్ర తీరంలో కృష్ణా జిల్లాకు చెందిన గంగపుత్రుల వలకు చిక్కిన బంగారు చేప (కచిడీ)ను పల్లిపాలెం మినీ ఫిషింగ్ హార్బర్‌కు సోమవారం తీసుకొచ్చారు. మగచేప రూ.80 వేల నుంచి రూ.లక్ష వరకు ధర వస్తుందని వ్యాపారులు తెలిపారు. పొట్టభాగం (బ్లాడర్) ఔషధ గుణాలు కలిగి ఉంటుందని రాజోలు మత్స్యశాఖ ఏడీ సిద్ధార్థవర్ధన్ తెలిపారు. - న్యూస్‌టుడే, సఖినేటిపల్లి

వృథాగా పారి.. పిల్ల కాలువలా మారి

ఇది మాచవరం కామయ్యకోడు తాగునీటి పథకానికి సంబంధించిన పైప్‌లైన్. స్థానిక చిన్నస్కూల్ తూము సమీపంలో లీకై చుట్టూ నీరంతా చిమ్ముతోంది. అటుగా వెళ్లేవారు దానిపై రాళ్లు అడ్డుగా పెట్టారు. అయినప్పటికీ వృథాగా పారుతూ రహదారి చెంతన పిల్లకాలువలా ప్రవహిస్తోంది. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తక్షణం పైపులైన్‌కు మరమ్మతు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, అంబాజీపేట

ట్రాఫిక్‌లో చిక్కుకున్న విద్యార్థులు

రాజోలు జాతీయ రహదారి పక్కన కూరగాయల టోకు మార్కెట్ వద్ద వాహనాలను ఇష్టానుసారంగా నిలుపుతుండటంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

రాజోలు కూరగాయల టోకు మార్కెట్ వద్ద వాహనాల రద్దీ

సోమవారం ఉదయం ఇంటర్మీడియట్ పరీక్ష రాసేందుకు ఆటోలు, బస్సుల్లో వెళ్తున్న విద్యార్థులు ట్రాఫిక్‌లో చిక్కుకోవడంతో హైరానా పడ్డారు. సమీపంలోని కానిస్టేబుల్ అక్కడికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడంతో విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయాన్ని ఎస్సై రాజేష్‌కుమార్ వద్ద ప్రస్తావించగా ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, రాజోలు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రాజోలు బ్రాంచ్ (00910), రాజోలు, డా.బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా
స్వాధీనతా ప్రకటన
(చర మరియు స్థిరాస్తుల కొరకు)
(రూల్ 8(1) చట్టం క్రింద)
చర మరియు స్థిరాస్తుల వివరణ
తేది: 18-02-2026
ప్రదేశం: రాజోలు
అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రాజోలు బ్రాంచ్ (00910), రాజోలు, డా.బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా
స్వాధీనతా ప్రకటన
(చర మరియు స్థిరాస్తుల కొరకు)
(రూల్ 8(1) చట్టం క్రింద)
చర మరియు స్థిరాస్తుల వివరణ
తేది: 18-02-2026
ప్రదేశం: రాజోలు
అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం • రామచంద్రపురం

పరిహారంపై నిర్ణయం తీసుకోవాలి

యానాం: దరియాలతిప్ప దీవి వద్ద జరిగిన ఓఎన్జీసీ పైప్‌లైన్ పేలుడులో నష్టపోయినవారికి పరిహారం చెల్లింపుపై వారంలో నిర్ణయం తీసుకోవాలని కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్‌కు సీఎం రంగసామి రాసిన లేఖను అందజేసినట్లు ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు తెలిపారు. కలెక్టర్ నేతృత్వంలో కాకినాడ, యానాం అధికారులు, ఓఎన్జీసీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో తగిన నిర్ణయం తీసుకోవాలని సీఎం లేఖలో సూచించారన్నారు. మార్చిలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చే అవకాశం ఉన్నందున ఈ లోగా నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్‌తో దరియాలతిప్ప, సీతారాంనగర్, బాలయోగినగర్, దొమ్మేటిపేట గ్రామాల పెద్దలు గిడ్ల చంద్రరావు, తిరుకోటి నాగేశ్వరరావు, మోకా బుజ్జి, చొల్లంగి రామకృష్ణ పాల్గొన్నారు.

యానాం క్రీడాకారుల ప్రతిభ

యానాం, న్యూస్‌టుడే: ఏసియా బాల్ బ్యాడ్మింటన్ ఫెడరేషన్ నిర్వహించిన ఇండో-నేపాల్, ఇండియా- ఇండోనేషియా బ్యాడ్మింటన్ టెస్ట్ సిరీస్‌లో యానాం క్రీడాకారులు ప్రతిభ చూపి పసిడి పతకాలు సాధించినట్లు రీజెన్సీ పబ్లిక్‌స్కూల్ వ్యాయామోపాధ్యాయుడు కోచ్ బొర్రా శ్రీనివాస్ తెలిపారు. నేపాల్‌లో జరిగిన పోటీల్లో బోడే గుణశ్యామ్ ప్రసాద్, ఇండోనేషియా పోటీల్లో ఎద్ద రవికుమార్ భారత్ తరఫున పతకాలు సాధించారన్నారు. యానాం బ్యాడ్మింటన్ క్లబ్ అధ్యక్షుడు కాపగంటి పవన్ కుమార్, కార్యదర్శి ఆనుగూ అరవ్ శేషసుమన్ వారిని సత్కరించారు. సహాయ కోచ్ రాయపురెడ్డి విజయ్ పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం

ఎస్పీ కార్యాలయంలో అర్జీదారు సమస్య వింటున్న ఎస్పీ రాహుల్‌మీనా

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: బాధితుల సమస్యలకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎస్పీ రాహుల్‌మీనా తెలిపారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీతో పాటు ఏఎస్పీ ఏవీఆర్‌పీబీ ప్రసాద్ అర్జీదారుల నుంచి 32 ఫిర్యాదులను స్వీకరించారు. కుటుంబ కలహాలు, భూ, ఆస్తి వివాదాలు, సివిల్ తగాదాలు, ఇతర వ్యక్తిగత సమస్యలపై బాధితులు ఫిర్యాదులు అందజేశారు. అర్జీలను సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు పంపించారు.

పల్లెపుష్కరిణి పనులకు భూమిపూజ

ద్రాక్షారామ: ద్రాక్షారామ భీమేశ్వరాలయం చెంతనున్న శ్రీపర్వత వర్ధిని సమేత రామలింగేశ్వరస్వామి కోనేరు అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ పథకం నిధులు రూ.9.97లక్షలతో పల్లెపుష్కరిణి పథకం ద్వారా ఈ చెరువును అభివృద్ధి చేయనున్నారు. తెదేపా నాయకుడు వాసంశెట్టి సత్యం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. సర్పంచి కొత్తపల్లి అరుణ, ఉప సర్పంచి నరాల సూర్యనారాయణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

యానాం పరిపాలనాధికారి ఆకస్మిక బదిలీ

● శివరాజ్‌మీనా నియామకం

అంకిత్‌కుమార్

శివరాజ్ మీనా

యానాం, న్యూస్‌టుడే: యానాం పరిపాలనాధికారి అంకిత్‌కుమార్‌ను కేరళలోని కేంద్రపాలిత ప్రాంతం మాహేకు బదిలీ చేశారు. 2023 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన గతేడాది సెప్టెంబరు 4న ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. ఆరు నెలల పదవీకాలం పూర్తి కాకుండానే బదిలీ జరగడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఆయన స్థానంలో పీసీఎస్ అధికారి శివరాజ్‌మీనాను నియమించారు. రాజస్థాన్‌కు చెందిన శివరాజ్‌మీనా 2019 ఫిబ్రవరి 23 నుంచి 2021, ఫిబ్రవరి 21 వరకు యానాం పరిపాలనాధికారిగా సమర్థంగా పనిచేశారు. అసెంబ్లీ ఎన్నికల తరుణంలో రెండోసారి ఆయనను నియమించడం గమనార్హం. ఆయన ప్రస్తుతం పుదుచ్చేరి పోర్టుల విభాగం డైరెక్టర్, జైళ్ల విభాగం ఐజీగా మరో రెండు కీలకశాఖల బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పుదుచ్చేరి వ్యాప్తంగా 14 మంది పీసీఎస్ అధికారులను తక్షణం బదిలీ చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు.

వెతలు తీర్చాలని వినతులు

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

తమ సమస్యలకు పరిష్కార మార్గాలు చూపాలని పలువురు అర్జీదారులు ఉన్నతాధికారులను కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు వినతులు అందజేశారు.

సాగునీరు అందక ఇబ్బందులు

మేమంతా అల్లవరం మండలం కొమరగిరిపట్నం గ్రామానికి చెందిన రైతులం. మా గ్రామంలోని 4వ నంబరు కాలువపై ఆధారపడి సుమారు 85 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. దానిని కౌలుకు సాగు చేస్తున్నాం. నాట్లు సమయంలో మాత్రమే నీరు వచ్చింది. తర్వాత పూర్తి స్థాయిలో రావడం లేదు. పొలాలు ఎండి పోతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి సాగు నీరు అందించాలి.

కొమరగిరిపట్నం రైతులు

దేవగుప్తం పంచాయతీ మహిళలు

తాగునీటి వసతి కల్పించాలి

మేమంతా అల్లవరం మండలం దేవగుప్తం పంచాయతీ పరిధిలో పెదంద్రపేట వాసులం. సుమారు 200 ఎస్సీ కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. మా ప్రాంతంలో భూగర్భ జలాలు ఉప్పుమయంగా మారాయి. ప్రభుత్వ కొళాయిల ద్వారా వచ్చే నీరే మాకు ఆధారం. మా ప్రాంతంలో నిర్మించిన ఓహెచ్ఆర్ ట్యాంకుకు నేరుగా కాలువ నీటిని ఎక్కించి సరఫరా చేస్తున్నారు. అది కలుషితం కావడంతో తాగేందుకు పనికిరావడం లేదు. పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదు.

అనధికారిక నిర్మాణం

మేం అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామం నుంచి వచ్చాం. గతంలో మాకు గౌతమీనగర్ సమీపంలో లే అవుట్ ఏర్పాటు చేసి పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చారు. అక్కడ వేరే గ్రామానికి చెందిన వ్యక్తి 235 ప్లాట్ పక్కన ఖాళీ స్థలంలో అనధికారికంగా ఇంటి నిర్మాణం చేస్తున్నారు. ప్రశ్నిస్తే దుర్భాషలాడుతూ, గొడవకు వస్తున్నారు. దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలి.

విభిన్న ప్రతిభావంతుల కార్యాలయం తరలించాలి

విభిన్న ప్రతిభావంతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వస్తున్న సంక్షేమ పథకాలు పొందేందుకు కార్యాలయం అందుబాటులో లేదు. కాకినాడ జిల్లాలోని కార్యాలయాన్ని అమలాపురం తరలించాలి. మాలో అర్హులైన ప్రతి ఒక్కరికి మూడు చక్రాల వాహనాలు అందించాలి. - అఖిల భారత దివ్యాంగ సంఘ సభ్యులు

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పామర్రు: కె.గంగవరం విద్యుత్తు కేంద్రం పరిధిలో వార్షిక నిర్వహణ, రంగులు వేయడం తదితర పనులు చేయడానికి వీలుగా కేంద్రం పరిధిలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ కె.రత్నాలరావు వెల్లడించారు. కె.గంగవరం, సత్యవాడ, తామరపల్లి, కుందూరు గ్రామాల్లో మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 వరకూ సరఫరా ఉండదన్నారు.

ద్రాక్షారామ పరిధిలో..

ద్రాక్షారామ: ద్రాక్షారామ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని వెంకటాయపాలెం, వేగాయమ్మ పేట, తోటపేట, అన్నాయిపేట గ్రామాల పరిధిలో మంగళవారం సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ రత్నాలరావు తెలిపారు. ఉదయం 10 నుంచి 2 వరకు సరఫరా ఉండదన్నారు. మంత్రి సేవలను కొనియాడారు.

నేడు యానాం రానున్న కాంగ్రెస్ బృందం

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి మాజీ సీఎం వి.నారాయణసామి, ఎంపీ వి.వైథిలింగం 'వాక్ ఫర్ యానాం'లో భాగంగా ఇక్కడికి వస్తున్నట్లు ఆ పార్టీ ఇన్‌ఛార్జి కాటంశెట్టి రామమూర్తి, అధ్యక్షుడు అరదాని దినేష్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పుదుచ్చేరి వ్యాప్తంగా నిర్వహిస్తున్న పాదయాత్రల్లో భాగంగా యానాంలో పర్యటిస్తున్నారని చెప్పారు. సీఎల్పీ నేత వైద్యనాథన్, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు పాల్గొంటున్నారు. పాదయాత్ర అనంతరం, పార్టీ కార్యాలయం వద్ద బహిరంగసభ నిర్వహిస్తామని రామమూర్తి తెలిపారు.

కొత్త ఆలయంలోకి..
సీతారామచంద్రమూర్తి

● నేటి నుంచి ప్రతిష్ఠ మహోత్సవాలు

అమలాపురం పట్టణం, కోనసీమ, న్యూస్‌టుడే: స్థానిక భూపయ్యఅగ్రహారంలోని సీతారామచంద్రమూర్తి ఆలయం 240 ఏళ్లుగా వేల శుభకార్యాలకు సాక్షీభూతంగా నిలిచింది. ఇక్కడ బాలసార, నామకరణం, అక్షరభ్యాసం, ఉపనయనం, వివాహాల వరకు ఎన్నో శుభకార్యాలు జరిగాయి. అగ్రహారం చుట్టుపక్కల పిల్లలు ఈ ప్రాంగణంలో ఆటపాటలతో బాల్యాన్ని గడిపారు. వర్ధమాన గాయకులు తమ తొలి కీర్తనలు ఇక్కడే ఆలపించారు. నాట్య కళాకారులు అరంగేట్రం చేసింది ఇక్కడే. పలు ఉత్తమ గ్రంథాల ఆవిష్కరణకు వేదికైంది. మధుర స్మృతులతో ముడిపడిన పాత ఆలయం సోమవారం నుంచి భక్తులకు అందుబాటులో ఉండదు. పక్కనే నిర్మించిన కొత్త ఆలయంలో పూజలు జరగనున్నాయి.

నూతన ఆలయం

ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాలు..

రహదారికి రెండున్నర అడుగులు కిందకు ఉండటం, వర్షకాలం వస్తే మురుగు లోపలికి రావడంతో ఇక్కడ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో సమీపంలోనే నూతన ఆలయాన్ని నిర్మించారు. భక్తుల విరాళాలు సుమారుగా 1.50 కోట్లు వెచ్చించారు. సోమవారం యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ఠాపన, శాంతి హోమాలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠ, పూర్ణాహుతి కార్యక్రమాలు బుధవారం ఏర్పాటు చేశారు.

1939కు పూర్వమే ఆలయం



ఇక్కడ 1939కు ముందు నుంచే ఆలయం ఉండేది. 1952లో బాలభక్త సమాజం ఏర్పాటు చేశాం. ఉత్తర ముఖంగా ఉన్న ఈ ఆలయాన్ని తూర్పునకు మార్చడానికి ప్రయత్నం చేశాం. ఆ కోరిక నెరవేరినందుకు ఆనందంగా ఉంది.

- శిష్ట్లా సూర్యనారాయణ, మున్సిపల్ మాజీ కౌన్సిలర్

తరతరాల చరిత్ర..



మా కుటుంబం నాలుగు తరాలుగా రాములవారికి సేవ లందిస్తోంది. కేశవాచార్యులు 80 ఏళ్లు, పెద్దింటి ఆచార్యులు 80 ఏళ్లు, సీతారామాచార్యులు 60 ఏళ్లు సేవ చేశారు. వారి తర్వాత నేను 30 ఏళ్లుగా అర్చకుడిగా ఉన్నా.- వాడపల్లి నారాయణాచార్యులు, అర్చకుడు

ఫ్లెక్సీలకు అనుమతులు తీసుకోవాలి

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఏర్పాటు చేసే ఫ్లెక్సీలకు ముందస్తు అనుమతులు తీసుకోవాలని అమలాపురం తాలూకా పోలీస్‌స్టేషన్ ఎస్సై వై.శేఖర్‌బాబు సూచించారు. ఇమ్మిడివరప్పాడులో సోమవారం సమావేశం నిర్వహించారు. గ్రామంలో శాంతియుత వాతావరణం ఉండాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో అసత్యాలను ప్రచారం చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సర్పంచి రేలంగి దుర్గారావు, ఏఎంసీ డైరెక్టర్ మందా గెద్దయ్య, ఎస్.మల్లేశ్వరరావు, సీహెచ్.చిరంజీవి, వై.శ్రీనివాస్, వి.ప్రసాద్, ఎమ్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు పరిష్కరించాలి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ముమ్మిడివరం సబ్ డివిజన్ పరిధిలో సహకార ఉద్యోగులు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. ముంగండ పీఏసీఎస్ సీఈఓ పోలిశెట్టి శేషగిరిరావు అకాల మృతికి సంతాపం తెలిపారు. శిబిరంలో సంఘ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి జయరాం, పోలిశెట్టి దుర్గాప్రసాద్, మంచెం బాబి, చిక్కం లింగయ్యనాయుడు, నిమ్మకాయల వాణి, అప్పారి సత్యప్రేమేశ్వరరావు పాల్గొన్నారు.

'ఎమ్మెల్సీ అనంతబాబును అరెస్టు చేయాలి'

రామచంద్రపురం: వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో కూటమి ప్రభుత్వం స్పందించి పోలీసు ఉన్నతాధికారులను సస్పెండ్ చేయడంపై రామచంద్రపురం నియోజకవర్గ కూటమి పార్టీ దళిత నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్సీ అనంతబాబును, ఆయన భార్యను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రవ్వా భూషణం, కాటే సుబ్రహ్మణ్యం, చిల్లా గోపాలకృష్ణ, తరపట్ల ఆనందరావు, గుంటూరు ప్రసాద్, తనికెళ్ల సత్తిబాబు, ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

దొంతికుర్రు గ్రామకమిటీ ఎన్నిక

కాట్రేనికోన, న్యూస్‌టుడే : దొంతికుర్రు తెదేపా గ్రామ కమిటీ ఎంపికను మండల పార్టీ అధ్యక్షుడు చెల్లి సురేష్ ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కాగిత భగవాన్, ఉపాధ్యక్షుడిగా కడలి నాగ సత్యప్రసాద్, కార్యదర్శిగా కొప్పిశెట్టి మణికంఠ రాజా, మరో పది మంది సభ్యులను ఎన్నుకున్నారు.

శిథిలావస్థలో భవనం

కాట్రేనికోన మండలం చెయ్యేరులో ఉప ఆరోగ్య కేంద్రం భవనం పాడవ్వడంతో ఇబ్బందిగా మారింది. సుమారు పదిహేనేళ్ల క్రితం నిర్మించిన ఈ భవనం స్లాబ్ శిథిలమై వర్షాకాలంలో నీరంతా గదుల్లోకి లీకై సిబ్బంది, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వచ్చే వర్షాకాలం లోపు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కాట్రేనికోన

అధ్వానంగా పంట కాలువ

అమలాపురం మండలం పేరూరులోని కౌశిక పంటకాలువ అధ్వానంగా మారింది. గుర్రపుడెక్క, పిచ్చి మొక్కలతో నిండిపోయింది. ఈ కాలువ వెంబడి నివాసం ఉంటున్న ప్రజలు దోమలతో ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు నిర్వహణ పనులు మరిచిపోయారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం దీనిని పట్టించుకునేవారే లేకపోవడంతో అవస్థలు తప్పడం లేదు. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకుని కౌశికకు కొత్తరూపు తీసుకురావాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

వంతెనపై గుంతలు

కాట్రేనికోన మండలం తీరగ్రామం పల్లం నుంచి నీలరేవుకు వెళ్లే మార్గంలో ఉప్పుటేరుమీద వంతెనపై పలుచోట్ల గుంతలు ఏర్పడ్డాయి. వాహన చోదకులు, నడిచివెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారు. సుమారు రెండు దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ వంతెన రక్షణగోడలు పాడవ్వడంతో పాటు మధ్యలో గుంతలు ఏర్పడ్డాయి. తీర గ్రామాలకు ఏకైక మార్గం కావడంతో మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కాట్రేనికోన

ప్రమాదకరంగా విద్యుత్తు స్తంభం

అమలాపురం మండలం సమనసలో పంటకాలువను ఆనుకుని ఉన్న విద్యుత్తు స్తంభంతో ప్రమాదం పొంచి ఉంది. చాలా రోజులుగా ఈ పరిస్థితి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఇదే ప్రాంతంలోని మద్యం దుకాణం వద్ద విద్యుత్తు స్తంభం ఒరిగిపోయింది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులతోపాటు స్థానికులు భయాందోళన చెందుతున్నారు.- న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

చిన్నారి వైద్యానికి విరాళం

ద్రాక్షారామ: కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన పునర్విక (2) అరుదైన వ్యాధితో బాధపడుతోంది. ఆమెకు రూ.16కోట్లు విలువైన ఇంజక్షన్ చేస్తే ఆరోగ్యం చేకూరుతుందని వైద్యులు నిర్ధారించారు. రామచంద్రపురం మండలం అన్నాయిపేటకు చెందిన విద్యార్థులు పెమ్మిరెడ్డి ప్రణవ్, ఎం.జనార్దన్, కె.హరీష్, ఎ.నాగసాయి. ఎ.భీమ వీరందరూ కలిసి గ్రామంలో విరాళాలు సేకరించారు. ఇప్పటివరకు సేకరించిన రూ.20వేలు ఆమె కుటుంబానికి పంపిస్తున్నామన్నారు.

సొమ్ము అందిస్తున్న మంత్రి సుభాష్

రూ.50వేలు ఆర్థికసాయం

రామచంద్రపురం: మండలంలోని వేగాయమ్మ పేటకు చెందిన చొల్లంగి సుబ్రహ్మణ్యం కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. మంత్రి సుభాష్ ద్వారా విశాఖపట్నానికి చెందిన వ్యాపారవేత్త పోతంశెట్టి ఆంజనేయులురెడ్డి విషయం తెలుసుకున్నారు. మంత్రి చేతులమీదుగా రూ.50వేలు బాధితుడికి అందించారు.

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఛైర్మన్ బోనం సతీష్

బీవీసీలో టెక్ మేనియా 2026

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే : భట్లపాలెం బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలలో టెక్ మేనియా 2026 వేడుకలను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐఎస్ ఇండియా ప్రతినిధి ఎం.ఎం.ఆంథోని హాజరయ్యారు. సాంకేతిక పోటీలను నిర్వహిస్తున్నట్లు కళాశాల ఛైర్మన్ బోనం సతీష్ తెలిపారు. ప్రాజెక్టు ఎక్స్‌పో, పేపర్ ప్రెజెంటేషన్, బిజినెస్ ప్లాన్, యాడ్ మేకింగ్, హెక్టాన్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల పోటీలను బీవీసీ అక్షర్ ఇంటర్నేషనల్ స్కూల్ ఎండీ బోనం విజయలక్ష్మి పర్యవేక్షించారు. రెండు రోజులపాటు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ జె.వి.జి. రామారావు తెలిపారు. బీవీసీ గ్రూప్ అధినేత బోనం కనకయ్య, కన్వీనర్లు ఎ.ఎస్.వి.జె.రాజగోపాల్, డాక్టర్ టి.ఎస్.ఎస్.ఫణి, ఏవో జక్కం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్‌తో నిప్పంటించుకుని ఆత్మహత్య

భీమేశ్వరరావు (పాత చిత్రం)

రామచంద్రపురం, న్యూస్‌టుడే: మతిస్థిమితం లేకపోవడం, దానికి తోడు కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి పెట్రోలు పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన రామచంద్రపురం పట్టణంలో జరిగింది. సీఐ వెంకటనారాయణ, ఎస్సై నాగేశ్వరరావు సోమవారం తెలిపిన వివరాల ప్రకారం.. రామచంద్రపురంలోని ఓ కళాశాల సమీపంలోని తుప్పల్లో కాలిన మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. డాగ్ స్క్వాడ్, క్లూస్‌టీంతో విచారణ చేశారు. ఎవరైనా హత్య చేశారా లేదా ఆత్మహత్య వంటి కోణాల్లో దర్యాప్తు చేశారు. 19వ వార్డు కమ్మవారి సావరానికి చెందిన గుత్తుల భీమేశ్వరరావు(55)గా గుర్తించారు.

మతిస్థిమితం లేకపోవడంతో..

భీమేశ్వరరావుకుకు భార్య, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. అందరికీ వివాహాలు అయ్యాయి. దాదాపు మూడేళ్ల క్రితం వరకు లారీ డ్రైవర్‌గా పనిచేసేవాడు. కొంతకాలంగా మతిస్థిమితం లేకపోవడంతో తలకు శస్త్రచికిత్స చేయించుకున్నారు. మానసిక స్థితి సరిగా లేకపోవడంతో ఇంట్లో తరచూ గొడవ పడుతుండేవాడు. కాళ్లు సరిగా పనిచేయక ఇటీవల ఆయన నడక కూడా మారింది. ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో పెట్రోల్ బంక్ వద్దకు వెళ్లి పెట్రోల్ కొన్నాడు. అక్కడి నుంచి ఘటనా స్థలానికి వచ్చి నిప్పు అంటించుకున్నారు. ఆయా ప్రాంతాల్లోని అన్ని సీసీ కెమెరాలు పరిశీలించిన తర్వాత ఆత్మహత్యగా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

సుదీర్ఘ కల.. నెరవేరుతున్న వేళ

పామర్రు: తామరపల్లి మంచినీటి పథకానికి ఎట్టకేలకు మోక్షం రానుంది. సుమారు రూ.35లక్షలతో గ్రామంలో కొత్తగా ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి సోమవారం భూమిపూజ జరిగింది. తెదేపా నేత నెక్కంటి బాలకృష్ణ పూజలో పాల్గొని మాట్లాడారు. గ్రామంలో ఏళ్ల నుంచి తాగునీరు సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కుందూరులో నుంచి తెచ్చుకోవాల్సి వచ్చేదని, అవి కూడా సరిపోయేవి కాదన్నారు. జలజీవన్ మిషన్‌లో భాగంగా ఇంటింటికీ కొళాయిలు వేశారని, ట్యాంకు నిర్మాణం పూర్తయితే నీటి ఇబ్బందులు తీరుతాయని సర్పంచి తోకల మంగా దేవి అన్నారు. గ్రామ పెద్దలు గన్ని శ్రీనివాసు, తోకల శ్రీనివాసు పాల్గొన్నారు.

భూమిపూజలో తెదేపా నేత బాలకృష్ణ, తదితరులు

తొలిరోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురం పట్టణం పరిధిలో ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల, ఎస్‌కేబీఆర్, ఆదిత్య, ఏఎస్ఎన్, శ్రీచైతన్య, మిరియం, నారాయణ కళాశాలలో ప్రత్యేక పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. పరీక్షకు ముందు తల్లిదండ్రులు తమ పిల్లలను దేవాలయాలకు తీసుకువెళ్లి పూజలు చేశారు. కొందరు తల్లిదండ్రులు, పలు పాఠశాలల అధ్యాపకులు పరీక్ష ముగిసే వరకు కళాశాలల వద్ద నిరీక్షించారు. ఎస్‌కేబీఆర్, ఆదిత్య, శ్రీచైతన్య, మిరియం కళాశాల ముందు ట్రాఫిక్ స్తంభించిపోయింది. సీఐ వీరబాబు బందోబస్తును పర్యవేక్షించారు.

అమలాపురం ఎస్‌కేబీఆర్ కళాశాల కేంద్రం వద్ద విద్యార్థులు

రామచంద్రపురం ప్రభుత్వ కళాశాల వద్ద సందడి

65 మంది గైర్హాజరు

ముమ్మిడివరం: ముమ్మిడివరంలోని మూడు కేంద్రాల్లో పరీక్షలు జరిగాయి. డా.ఎంజీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో 274 మందికి 247 మంది, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 244 మందికి 228 మంది, తారా జూనియర్ కళాశాలలో 233 మందికి 211 మంది పరీక్ష రాశారు. 65 మంది గైర్హాజరైనట్లు ఆయా పరీక్షా కేంద్రాల డీవోలు తెలిపారు.

రామచంద్రపురం, పామర్రు: రామచంద్రపురం పట్టణంలోని 5 కేంద్రాల్లో 1,672 మంది రాయాల్సి ఉండగా 22 మంది గైర్హాజరు అయినట్లు సీఎస్‌లు నాగశ్రీనివాస్, వీరన్న, తిరుపతిరెడ్డి, ప్రకాశ్, రాజు తెలిపారు. సీఐ వెంకటనారాయణ పర్యవేక్షణలో నియోజకవర్గంలోని ఆరు కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసినట్లు రామచంద్రపురం, కె.గంగవరం తహసీల్దారులు మృత్యుంజయరావు, శ్రీరామ్ తెలిపారు. ● పామర్రు కేంద్రంలో పరీక్ష ప్రశాంతంగా జరిగిందని పరీక్షాధికారులు చిన్నా వేదమూర్తి, బి.చంద్రశేఖర్ తెలిపారు.. 333 మంది హాజరు కావాల్సి ఉండగా ఆరుగురు గైర్హాజరు అయినట్లు చెప్పారు.

లింగాకర్షక బుట్టలు పంపిణీ

యానాం, న్యూస్‌టుడే: వరి రైతులకు సమస్యగా మారిన మండి పురుగుల నివారణకు లింగాకర్షక బుట్టలు ఎలా ఉపయోగించాలనే దానిపై ఆదివారం అవగాహన కల్పించారు. డిప్యూటీ డైరెక్టర్ చిక్కాల జోగిరాజు, ఫీల్డ్‌మ్యాన్ ఐకే ఖాన్ కనకాలపేట, మెట్టకూరు ఆయకట్టు రైతులకు లింగాకర్షక బుట్టలను పంపిణీ చేశారు. యర్రా జగన్నాథరావు, మొలగజ్జెల ఆనందరావు, కోన రామచంద్రరావు, ఆదినారాయణ, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

వీధులను శుభ్రంగా ఉంచుకోవాలి

ఉప్పలగుప్తం : వీధులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉప్పలగుప్తం ఎంపీడీవో డి.కృష్ణ కోరారు. గొల్లవిల్లిలో సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహానికి వెళ్లే రోడ్డులో సోమవారం ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టారు.

పాఠశాలలో ఆడిటోరియం ప్రారంభం

అల్లవరం, న్యూస్‌టుడే: కొమరగిరిపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో దాతల సహకారంతో నిర్మించిన ఆడిటోరియాన్ని సోమవారం ప్రారంభించారు. గ్రామానికి చెందిన మోసుగంటి గంగయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.3 లక్షలతో దీనిని నిర్మించారు. విద్యార్థులు అసెంబ్లీ నిర్వహణ, ఇతర కార్యక్రమాలకు వీలుగా ఈ నిర్మాణం చేపట్టినట్లు దాత, విశ్రాంత ఉపాధ్యాయుడు మోసుగంటి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను సత్కరించారు. ఎస్ఎంసీ ఛైర్మన్ సుంకర వాసు, ఎంఈవోలు కిరణ్‌బాబు, ఏడుకొండలు, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, బళ్ల సత్యనారాయణ, బాలకృష్ణ, గురునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మోసుగంటి వెంకటేశ్వరరావు దంపతులను సత్కరిస్తున్న ఎస్ఎంసీ కమిటీ సభ్యులు

క్రీడా వసతుల అభివృద్ధికి చర్యలు

యానాం, న్యూస్‌టుడే: యానాం పట్టణంతో పాటు గ్రామాల్లో నిర్మించిన మినీ ఇండోర్ స్టేడియంలలో చెక్క ఫ్లోరింగ్ నిర్మించేందుకు, బ్యాడ్మింటన్‌తో పాటు వాలీబాల్, బాస్కెట్‌బాల్ సాధన చేసేలా కోర్టుల నిర్మాణానికి కృషి చేస్తానని ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు అన్నారు. దరియాలతిప్ప ఇండోర్ స్టేడియంలో సోమవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను మల్లాడి ప్రారంభించారు. యానాం స్టేడియం తరహాలోనే దరియాలతిప్ప, గిరియాంపేట, సావిత్రినగర్, కనకాలపేట స్టేడియంలను ఆధునీకరిస్తామన్నారు. మెట్టకూరులోనూ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దరియాలతిప్ప యువత ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు జరుగుతున్న పోటీల్లో మొత్తం 30 జట్లు పాల్గొంటున్నాయి. ప్రారంభవేడుకలో గిడ్ల చంద్రరావు, తిరుకోటి నాగేశ్వరరావు, మల్లాడి సత్తిబాబు, గెద్దం వెంకట్రావు, మెల్లం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభ వేడుకలో ప్రసంగిస్తున్న మల్లాడి కృష్ణారావు

(c) eenadu

ఆలోచనలు విరియాలి.. ఆవిష్కరణలు మెరవాలి..!

ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. పాఠశాల స్థాయిలోనే సృజనాత్మకత వెలికితీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. విద్యార్థి ఆలోచనలకు ప్రయోగాలు చేసేలా ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా పోలీసు కన్వెన్షన్ హాల్, రిజర్వ్‌పోలీస్ లైన్ (ఉమామార్కండేశ్వరస్వామి కల్యాణ మండపం వద్ద) జాంపేట, రాజమహేంద్రవరంలో ఫిబ్రవరి 26న సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తోంది.

SRI GOWTHAMI Learning for Life
RAJAMAHENDRAVARAM
GANDHIPURAM | SRIRAMNAGAR
93486 55501 | 93486 55503



ఈనాడు

నిబంధనలు.. ● 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు మాత్రమే. ● ప్రాజెక్టును ముందుగా నమోదు చేసుకోవాలి. ● ఒక ప్రాజెక్టుకి ఇద్దరు విద్యార్థులకు అనుమతి. ● ఒక ప్రాజెక్టును మాత్రమే అనుమతి. ● మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఉంటాయి. ● పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రదానం. రిజిస్ట్రేషన్ చివరి తేదీ: ఫిబ్రవరి 24

నమోదుకు: 77027 79616
సమయం: ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గం.ల వరకు..

'కిసాన్ డ్రోన్' వినియోగంపై శిక్షణ

వి.ఎల్.పురం: వ్యవసాయంలో డ్రోన్ సాంకేతికత వినియోగాన్ని ప్రోత్సహించేందుకు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కిసాన్ డ్రోన్ ఆపరేటింగ్‌లో శిక్షణ ప్రారంభించినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి మురళి తెలిపారు. కొవ్వూరు, నిడదవోలు డిగ్రీ కళాశాలల్లోని స్కిల్ హబ్ కేంద్రాల్లో శిక్షణ ఉంటుందన్నారు.

మింగేసిన పాలకూటం

● రాజమహేంద్రవరంలో మరో ముగ్గురి మృతితో విషాదం
● పాల కల్తీ వల్లేనని దాదాపు నిర్ధారణకు వచ్చిన అధికారులు

ఈనాడు, రాజమహేంద్రవరం, న్యూస్‌టుడే, కంబాలచెరువు, నగరపాలక సంస్థ: ప్రశాంత నగరం రాజమహేంద్రవరంలో కల్లోలం సృష్టించిన కిడ్నీ వ్యాధులు స్థానికులను కలవరపెడుతున్నాయి. ఇప్పటివరకు 16 మంది బాధితులను అధికారులు గుర్తించగా వారిలో నలుగురు మృతి చెందినట్లు నిర్ధారించారు. కిడ్నీ సమస్యతో బాధపడుతూ రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో ఈనెల 20న మృతి చెందారని కుటుంబసభ్యులు చెబుతున్న బి.వసరద్రావు పేరును ఈ జాబితాలో చేర్చలేదు. ఈ ఘటనలకు పాల కల్తీ ప్రధాన కారణంగా ఇప్పటికే ఓ అంచనాకు వచ్చారు. కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ నరసింహకిశోర్ ఇతర అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించి సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. కాగా కోరుకొండ నరసాపురానికి చెందిన పాల వ్యాపారి గణేష్ నిర్వహిస్తున్న కేంద్రంలోని ఓ క్యాన్‌లో కల్తీ జరిగినట్లు తెలుస్తోందని ఏఎస్పీ అశోక్‌కుమార్ వెల్లడించారు.

లాలాచెరువు వద్ద నమూనా సేకరణ శిబిరం

లూజు పాలపై అప్రమత్తంగా ఉండాలి

కొన్ని రోజుల పాటు లూజు పాలపై అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య అధికారులు హెచ్చరిస్తున్నారు. ఎటువంటి అనుమానం కలిగినా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కమాండ్ కంట్రోల్ రూమ్ 9494060060 నంబరుకు ఫోన్ చేయాలని సూచించారు. వాహనాలపై వీధుల్లో విక్రయించే పాల వ్యాపారులపై నిఘా ఏర్పాటు చేశారు. కొంత మంది వ్యాపారుల నుంచి పాల నమూనాలు సేకరించారు.

12 మందికి చికిత్స

కిడ్నీ సమస్యతో ఇప్పటివరకు చౌడేశ్వరి నగర్ పరిసరాలకు చెందిన కృష్ణవేణి (76), టి.రమణి (58), రాధాకృష్ణమూర్తి (74), శేషగిరిరావు (72) మృతి చెందారు. చౌడేశ్వరనగర్, స్వరూప్‌నగర్, ఆర్ట్స్ కాలేజీ వెనుక ప్రాంతానికి చెందిన జి.వెంకటేశ్వరరావు (67), ఆర్.సూర్యకుమారి (62), జి.వెంకటలక్ష్మి (69), జి.సూర్యారావు (79), బి.వీరలక్ష్మి (60), కె.సత్యనారాయణ (82), కె.కృష్ణారావు (64), ఎన్.కొండబాబు (62), జైశ్వత్‌రాజ్ (2.9 ఏళ్లు), బి.రితిక్ (2), ఎ.యశస్విని (5 నెలల శిశువు), బి.అనంతలక్ష్మి (72) వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. రాజేంద్రనగర్‌కు చెందిన విష్ణుకు నాగేశ్వరరావు ఇదే సమస్యతో ఓ ఆసుపత్రిలో చేరినా అధికారులు ఇంకా నిర్ధారణ చేయలేదు.

14 ప్రాంతాల్లో శిబిరాలు

చౌడేశ్వరి నగర్, చెరుకువాడ, కంబాలపేట, ప్రకాశంనగర్, రాజేంద్రనగర్, మోరంపూడి తదితర ప్రాంతాల్లో సంబంధిత పాల వ్యాపారి పాలు పోసినట్లు తెలిసింది. దీంతో నగరంలో 14 చోట్ల శిబిరాలు వేసినట్లు ఆరోగ్యాధికారిణి వినూత్న తెలిపారు.

ఎంతో ఆరోగ్యంగా ఉండేవారు..

నా సోదరుడు శేషగిరిరావు ఆరోగ్యంగా ఉండేవారు. మధుమేహం మినహా ఎలాంటి వ్యాధులు లేవు. ఇప్పటికిప్పుడే మూత్రం నిలిచిపోవడంతో 17న రాత్రి ఆసుపత్రిలో చేర్పాం. వెంటిలేటర్ పెట్టారు. గణేష్ వద్దే పాలు పోయించుకుంటున్నాం. ఆదివారం నుంచి కోమాలోకి వెళ్లి శేషగిరి సోమవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ప్రభుత్వం ఇలాంటి కల్తీని అరికట్టాలి.

- వాణి, మృతుడు శేషగిరిరావు సోదరి, లాలాచెరువు

మాట్లాడే స్థితిలో లేడు..

మా బాబు జైశ్వత్‌రాజ్ ... 16న పాలు తాగిన తరువాత జ్వరం వచ్చింది. కిడ్నీ సమస్య అని తేలింది. ఎంతో ఉత్సాహంగా ఆడుకునే పిల్లాడిని ఇలా చూస్తుంటే తట్టుకోలేకపోతున్నాం. ఇలా పాలు కల్తీ చేసేవారిపై ఎవరు బాధ్యత వహిస్తారు..? ఇప్పటికే బాబుకు మూడుసార్లు డయాలసిస్ చేశారు. మళ్లీ చేయాలంటున్నారు.

- ఉమాదుర్గ, జైశ్వత్‌రాజ్ సమీప బంధువు

48 గంటలు వేచి చూడాలన్నారు..

మా చిన్నారి కిడ్నీ సంబంధిత సమస్యతో వెంటిలేటర్‌పై ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. తొలుత వాంతి అయి, ఆ తర్వాత మూత్ర విసర్జన స్తంభించిపోయింది. ప్రస్తుతం ఆసుపత్రిలో డయాలసిస్ చేస్తున్నారు. మరో రెండ్రోజులు గడిస్తే తప్ప ఏమీ చెప్పలేమన్నారు. మేము గణేష్ వద్ద నెలన్నరగా పాలు కొంటున్నాం.

- తేజ, ఐదు నెలల శిశువు రూపాయ చిన్నాన్న

మంచినీటి పైపులు పరిశీలన

ఆయా ప్రాంతాల్లో తాగునీరు లీకేజీపై యంత్రాంగం పరిశీలించింది. ఎక్కడైనా లీకేజీలు ఉన్నాయనే అనుమానంతో పైపుల ద్వారా వచ్చే నీటిని పరిశీలన చేశారు. నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపారు.

పాల వ్యాపారిపై నాలుగు హత్య కేసులు

కోరుకొండ మండలం నరసాపురానికి చెందిన పాల వ్యాపారి గణేశ్వరరావుపై నాలుగు హత్య కేసులు నమోదయ్యాయి. సోమవారం ఆతడిని అరెస్టు చేశారు. కల్తీ పాలు తాగడం వల్లే చౌడేశ్వరనగర్‌కు చెందిన తాడి కృష్ణవేణి, తాడి రమణి, శేషగిరిరావు మృతిచెందారంటూ వారి పిల్లలు పోలీసులకు వేర్వేరుగా ఫిర్యాదులందించారు. ఎం.రాధాకృష్ణమూర్తి మృతిపై ఆయన కుమార్తె ఫిర్యాదు మేరకు బొమ్మూరు పోలీసులు హత్య కేసు కట్టారు. కల్తీపాల వల్ల తన ఆరోగ్యం దెబ్బతిందని రాజేంద్రనగర్‌కు చెందిన వీరభద్రరావు ఒకటో పట్టణపోలీసులకు ఫిర్యాదు అందించారు. డీఎస్పీ దేవవరప్రసాద్ విచారణ చేస్తున్నారు.

భయాందోళన చెందవద్దు : కలెక్టర్ కీర్తిచేకూరి, ఎస్పీ నరసింహకిషోర్

అక్యూట్ రీనల్ ఫెయిల్యూర్ కేసులపై ప్రజలు భయాందోళన చెందవద్దని కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డి.నరసింహకిషోర్ కోరారు. రాజమహేంద్రవరంలోని పలు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న కిడ్నీ బాధితుల ఆరోగ్య పరిస్థితిని సోమవారం ఉదయం తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. చౌడేశ్వరినగర్, స్వరూప్‌నగర్ ప్రాంతాల్లో నమోదైన కిడ్నీ సంబంధిత కేసులపై జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తమైందన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో విచారణ చేపట్టామన్నారు.

బాధితుల ఆరోగ్య పరిస్థితి తెలుసుకుంటున్న కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ నరసింహకిషోర్ తదితరులు

పరీక్ష.. ప్రయాస

తొలి రోజు 20370 మంది హాజరు

ధవళేశ్వరం సెంటర్, ఏవీఏ రోడ్, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. తొలి రోజు ప్రథమ సంవత్సర విద్యార్థులకు 52 కేంద్రాల్లో పరీక్షలు జరిగాయి. మొత్తం 20,875కు గాను 20,370 మంది హాజరయ్యారు. కొన్ని కేంద్రాల వద్ద హాల్‌టికెట్ల నంబర్లు చూసుకునేందుకు సరైన బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

దివ్యాంగ కుమారైను పరీక్షకు తీసుకొస్తున్న తండ్రి

ఎటువంటి సౌకర్యాలు లేకపోయినా

● రాజమహేంద్రవరం వీటీ కళాశాలలో ఎటువంటి సౌకర్యాలు లేకపోయినా కేంద్రం కేటాయించడంతో విద్యార్థులు అవస్థలు పడ్డారు. ఇక్కడ ప్రహరీ లేకపోవడంతో ... పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశారు.

● ఏవీఏ కళాశాల సెంటరు వద్ద హాల్‌టికెట్ల నంబర్లు చూసుకునేందుకు సరైన ఏర్పాట్లు చేయకపోవటంపై విద్యార్థుల తల్లి దండ్రులు అసహనం వ్యక్తం చేశారు.

అర్ధగంట ముందుగా విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు పంపించారు. రాజానగరం, దివాన్‌చెరువు, పెద్దాపురం ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఇబ్బందులు పడ్డారు.

ట్రాఫిక్ వలయంలో..

దివాన్‌చెరువులోని ఫ్లైఓవర్ పనులు ప్రారంభించడంతో నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో గంటల కొద్దీ ట్రాఫిక్ జాం అవుతోంది.

ప్రహరీ లేని వీటీ కళాశాల పరీక్ష కేంద్రం

కడియం, కోరుకొండ: కడియం జడ్పీ ఉన్నత పాఠశాలలో హైస్కూల్ ప్లస్‌లోని ఇంటర్ విద్యార్థినులకు 9 కి.మీ. దూరంలోని మురమండ ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరీక్ష కేంద్రంగా కేటాయించారు.

20 నిమిషాలు ఆలస్యంగా బెల్లు..!

పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరుగుతాయి. రాజమహేంద్రవరంలో వీటీ కళాశాలలో 20 నిమిషాలు ఆలస్యంగా గంట కొట్టారు. ఆర్‌ఐవో వి.శారద స్పందిస్తూ 'కొందరు పాత సిలబస్ ప్రకారం పేపరు కావాలని కోరారు. దీంతో 20నిమిషాలు ఆలస్యంగా గంట కొట్టాల్సి వచ్చింది.' అని తెలిపారు.

వైభవం.. వీరభద్రుడి సంబరం

ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

వీరభద్రుడి సంబరాన్ని సోమవారం నగరంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. పుష్కరఘాట్‌లోని స్వామివారి మూలవిరాట్‌కు అభిషేకం నిర్వహించారు. పట్టువస్త్రాలు వివిధ రకాల పూలతో అలంకరించి హారతి సమర్పించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పూజలు చేశారు. తలపై వీరభద్రులతో నగర వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.

–న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం సాంస్కృతికం

రామచంద్రపురం పురపాలక సంఘం

ఆర్.ఓ.సి.నెం.124/25-ఇ1, తేది: 23-02-2026

ఇ ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ నోటీసు

రామచంద్రపురం పురపాలక సంఘం నందు 15వ ఆర్థిక సంఘం & పురపాలక సంఘ సాధారణ నిధులు నుండి రూ.1,78,33,130/-లతో 46 పనులు చేయుటకు అంచనాలతో టెండర్లు పిలువబడినవి.

టెండర్ బిడ్ డౌన్‌లోడ్ : ప్రారంభ తేది: 22-02-2026 ఉ॥ గం. 10.00 ల నుండి ముగింపు తేది: 25-02-2026 మ॥ గం॥ 3.00 ల వరకు

ఇప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు

టెండర్ బిడ్ డౌన్‌లోడ్ : ప్రారంభ తేది: 22-02-2026 ఉ॥ గం॥ 10.00 ల నుండి ముగింపు తేది: 09-03-2026 మ॥ గం॥ 3.00 ల వరకు

మిగిలిన వివరములు http://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు.

సం/- కె.వి.ఆర్.ఆర్.రాజు, కమిషనర్, రామచంద్రపురం మున్సిపాలిటీ

సూపరింటెండెంట్ వారి కార్యాలయము, జీ.టీ.జీ.హెచ్, రాజమహేంద్రవరం

టెండర్ నోటీసు

టెండర్.నోటీస్.నెం.002/G3/2026 Dt.21/02/2026.

సూపరింటెండెంట్, ప్రభుత్వ సమగ్ర బోధనాసుపత్రి, రాజమహేంద్రవరం వారు ఈ క్రింది పేర్కొన్న టెండర్లు ఆహ్వానించడమైనది.

1. జీ.టీ.జీ.హెచ్, రాజమహేంద్రవరం ఎముకల విభాగానికి కావలసిన ఆర్థో ఇంప్లాంట్స్‌ను సరఫరా చేయుటకు అర్హత గల సంస్థల నుండి టెండర్లు ఆహ్వానించడమైనది.

2. మిగిలిన వివరములు మరియు టెండరు దరఖాస్తుల కొరకు తేది. 25.02.2026 నుండి 09.03.2026 వరకు అన్ని పనిదినములలో ఉదయం 10:30 గం॥ల నుండి సా. 5:00 గం॥ల వరకు సూపరింటెండెంట్ వారి కార్యాలయం, ప్రభుత్వ సమగ్ర బోధనాసుపత్రి, రాజమహేంద్రవరం వారిని సంప్రదించవలసిందిగా తెలియజేయడమైనది.

సం/- సూపరింటెండెంట్
జీ.టీ.జీ.హెచ్, రాజమహేంద్రవరం

రైల్వే రిజర్వేషన్ బుకింగ్ కేంద్రం మార్పు..!

తూర్పు రైల్వేస్టేషన్ వైపు ఏర్పాటు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రానున్న గోదావరి మహాపుష్కరాల నేపథ్యంలో రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్‌లో పునరాభివృద్ధి పనులు ప్రారంభించడానికి రైల్వే ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం రాత్రి రైల్వే రిజర్వేషన్ టికెట్ బుకింగ్ కార్యాలయాన్ని తూర్పు రైల్వేస్టేషన్ వైపు టికెట్ బుకింగ్ కార్యాలయంలోకి మార్పు చేశారు. స్టేషన్ పునరాభివృద్ధి పనులు పూర్తయ్యేవరకు ఒకటో ప్లాట్‌ఫామ్ వైపు ఉన్న రిజర్వేషన్ టికెట్ బుకింగ్ కౌంటర్లు తూర్పు బుకింగ్ కార్యాలయం వద్ద కొనసాగుతాదని స్టేషన్ మేనేజర్ శ్రీరంగనాథ్ తెలిపారు. మంగళవారం నుంచి ప్రయాణికులు ఇక్కడే రిజర్వేషన్ టికెట్లు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

తూర్పు రైల్వేస్టేషన్ వైపు టికెట్ బుకింగ్ కార్యాయంలోకి మార్పు చేసిన పశ్చిమవైపు రిజర్వేషన్ టికెట్ బుకింగ్ కౌంటర్లు

అవి అక్కడే.. ప్రస్తుతం పశ్చిమ టెర్మినల్ ముఖద్వారం వద్ద ఉన్న జనరల్ టికెట్ బుకింగ్ కౌంటర్లు మాత్రం యథాస్థానంలోనే కొనసాగుతాయి. ఒకటో ప్లాట్‌ఫామ్‌పై రైళ్లు కూడా ఎప్పటిలాగే ఆగుతాయి. ప్రస్తుతానికి ఈ ప్లాట్‌ఫామ్‌ను బ్లాక్ చేయకుండానే పునరాభివృద్ధి పనులు చేపట్టనున్నారు.

'స్వచ్ఛ భారత్'కు స్ఫూర్తి సంత్ గాడ్గే బాబా

మనదేశ సామాజిక చరిత్రలో పరిశుభ్రతను ఒక ఆరాధనగా మార్చిన మహోన్నత వ్యక్తి సంత్ గాడ్గే బాబా అని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. సోమవారం రాజమహేంద్రవరం పుష్కర్‌ఘాట్ వద్ద నిర్వహించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాబా జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

–న్యూస్‌టుడే, దేవీచౌక్

కలెక్టరేట్‌లో 365 అర్జీల స్వీకరణ

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన జిల్లా స్థాయి ప్రజాసమస్యల పరిష్కారవేదిక(పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్‌కు కలిపి మొత్తం 365 అర్జీలు వచ్చాయి. డీఆర్వో సీతా రామమూర్తి, ఇతర శాఖల జిల్లా అధికారులు వివిధ సమస్యలపై వినతులు స్వీకరించారు. భూసంబంధ సమస్యల పరిష్కారం కోరుతూ రెవెన్యూక్లినిక్‌కు 173 అర్జీలు వచ్చాయి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి 97, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి 25, సహకార, వ్యవసాయ 11, ఆర్ అండ్‌బీ, రవాణాశాఖలకు 8 చొప్పున వినతులు వచ్చాయి. శాఖల వారీగా వీటిని పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను డీఆర్వో ఆదేశించారు.

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): ప్రజా సమస్యలకు సత్వర న్యాయం చేసేలా పోలీసు అధికారులు పని చేయాలని ఎస్పీ డి.నరసింహ కిషోర్ ఆదేశించారు. రాజమహేంద్రవరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్జీదారులతో మాట్లాడి 35 ఫిర్యాదులు స్వీకరించారు.

ఉద్యోగావకాశాలు

పోస్టు వివరాలు	ఖాళీలు	అర్హత
జనరల్ మేనేజర్	1	అడ్మినిస్ట్రేషన్‌లో 10 సం॥లు అనుభవం గల వారికి ప్రాధాన్యత
మేనేజర్ (హెచ్.ఆర్)	1	హెచ్.ఆర్ వర్క్ అనుభవం మరియు పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ తెలిసిన వారికి ప్రాధాన్యత
మేనేజర్	2	3సం॥లు పనిచేసిన అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత
డేటా ఎంట్రీ ఆపరేటర్స్	5	ఏదైనా డిగ్రీ మరియు కంప్యూటర్ నాలెడ్జ్ (Word, Excel, Internet) గలవారికి ప్రాధాన్యత
రిసెప్షనిస్ట్	1	10వ తరగతి ఆపైన చదివి మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత

సెలెక్ట్ అయిన వారికి 15,000/- నుండి 50,000/- వేల వరకు జీతం, PF, ESI అలవెన్సు ఉండును.
ఆసక్తి గలవారు 09-03-2026 లోపు మీ పూర్తి బయోడేటాను మాకు అందజేయగలరు. సెలెక్ట్ అయిన వారికి వెంటనే ఉద్యోగం ఇవ్వబడును.

AMARAVATHI MULTI PROJECTS & SERVICES PVT LTD
2nd Floor, Upadhi Bhawan, Opp. GAIL Office Street, AVA Road, Rajahmundry-533103,
Mail: Amaravathimultiprojectspvtltd@gmail.com, ✆ 77993 88888

ఉద్యోగావకాశాలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి పొంది ISO ఆథరైజ్డ్ సోలార్ కంపెనీ రాజమండ్రి కేంద్ర కార్యాలయంగా ఉమ్మడి తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలో పని చేయుటకు ఈ క్రింది సిబ్బంది కావలెను.

పోస్టు వివరాలు	ఖాళీలు	అర్హత
అసిస్టెంట్ జనరల్ మేనేజర్	1	అడ్మినిస్ట్రేషన్, బిజినెస్ డెవలప్‌మెంట్స్‌లో అనుభవం గల వారికి ప్రాధాన్యత
గ్రాఫిక్ డిజైనర్స్(ఆఫీస్)	2	గ్రాఫిక్ డిజైనింగ్‌లో అనుభవం గల వారికి ప్రాధాన్యత
ఏరియా మేనేజర్లు	18	మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత
వర్క్ సూపర్‌వైజర్లు	6	ఇంటర్ ఆపైన చదివి మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత
గోడౌన్ సూపర్‌వైజర్లు	4	ఇంటర్ ఆపైన చదివి మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత
పార్ట్‌టైమ్ ఏజంట్లు	30	నెలకు లక్ష రూపాయలు ఆపై సంపాదించుకునే అవకాశం కలదు.

మంచి జీతం PF, ESI, ఫీల్డ్‌లో పనిచేసేవారికి ట్రావెలింగ్ అలవెన్సు ఉండును.
ఆసక్తి గలవారు 09-03-2026 లోపు మీ పూర్తి బయోడేటాను మాకు అందజేయగలరు. సెలెక్ట్ అయిన వారికి వెంటనే ఉద్యోగం ఇవ్వబడును.

INDIAN GREEN ENERGY SOLUTIONS
1st Floor, Upadhi Bhavan, Opp. Gail Office Street, Ava Road, Rajahmundry - 533103,
✆ 0883-2444458, Mail: indiangreenenergysolutionsadm@gmail.com
ఇళ్ళకు, వ్యాపార సంస్థలకు కరెంట్ బిల్ లేకుండా సోలార్ కనెక్షన్‌ను ఈ రోజే తీసుకోండి.

మిగిలింది 36 రోజులే..!

పూర్తి కావాల్సిన 'ఉపాధి' పని దినాలు 14 వేలు

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించి, కూలీలకు ఉన్న ఊరిలోనే ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) ద్వారా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-2026)లో నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇంకా 14 వేల పని దినాలు కల్పించాల్సి ఉంది. ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా 36 రోజులే ఉంది. ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే శ్రామికులకు రోజుకు 400 పనిదినాల చొప్పున కల్పించాల్సి ఉంది.

పనులకు హాజరైన ఉపాధి శ్రామికులు

అంశం	లక్షల్లో
జాబ్‌కార్డులు	1.45
శ్రామికులు	2.21
పనులకు హాజరవుతోంది	1.71
పనిదినాల కల్పన లక్ష్యం	34
పూర్తయింది	33.86

చేపడుతున్న పనులు
✦ నీటి కుంటలు తవ్వకం ✦ చెరువులు, కాలువల్లో పూడికతీత ✦ పండ్ల తోటల పెంపకం ✦ పశువుల షెడ్లు, నీటితొట్టెల నిర్మాణం

పారదర్శకంగా..

గత వైకాపా ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకంలో కొన్నిచోట్ల అవినీతి, మస్టర్ల విషయంలో అవకతవకలు జరిగాయి. కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని పూర్తి పారదర్శకంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టింది. శ్రామికులకు ఈకేవైసీ, ముఖ ఆధారిత హాజరు విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ నేపథ్యంలో కొంత మేర పనులు మందగించాయి. వంద రోజుల పనిదినాలు 1,338 మందికే కల్పించగలిగారు. శ్రామికులకు సరాసరి వేతనం రూ.273.55 వరకు అందిస్తున్నామని జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) అధికారులు చెబుతున్నారు. పనికి హాజరయ్యే క్రియాశీలక శ్రామికుల సంఖ్య వచ్చేనెలలో అధికంగా ఉంటుందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన పనిదినాల లక్ష్యాన్ని అధిగమిస్తామని డ్వామా పీడీ నాగమహేశ్వరరావు తెలిపారు.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఎక్కడ ఉన్నా, ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. 50లక్షలు లోపు, అయోధ్య కోఆపరేటివ్ బ్యాంక్. ✆ 93969 99669.

REAL ESTATE

GENERAL

Site for Development 726 Sq.yd. K. Savaram, Vundrajavaram Mandalam, Tanuku East Godavari. ✆ 9676567999, 9866309661.

పెద్దాపురం గుర్రాల సెంటర్, నవోదయ స్కూల్ దాటిన తరువాత విల్లాస్ 35 లక్షలలో, కాకినాడ పల్లంరాజునగర్‌లో 450 గజాల స్థలం అమ్మకం. ✆ 9550058067

FLAT FOR SALE

GENERAL

రాజమండ్రిలో గ్రూప్‌హౌస్‌నందు 2 BHK ఫ్లాట్స్ కేవలం 20 లక్షలు, నెలకు రూ.20 వేలు అద్దె. ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు. ✆ 90002 54511.

EENADU e Classifieds

PLOT FOR SALE

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి, పిడింగొయ్యి పంచాయతీలో DTCP అప్రూవ్డ్ కలిగిన N/E 272 చ॥గ॥లు, N/F 272 చ॥గ॥ల స్థలములు అమ్మకం. Contact: 7382 19 4444.

TO LET

COMMERCIAL

అమలాపురం, పుల్లయ్యరామాలయం సెంటర్లో G+1 గల 2450 చదరపు గజముల కమర్షియల్ బిల్డింగ్ విశాలమైన పార్కింగ్‌తో అద్దెకు. 96761 15339, 93917 25999.

JOBS

కాకినాడ ఫైడా కాలేజీ నందు టెలీకాలర్స్(F) కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. కాల్: 73823 15999, 73820 15999.

రాజమండ్రి దేవిచౌక్‌లో గల శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ M/F కావలెను. Qul: డిగ్రీ, Contact: 99898 76799.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భోజనం. 20K. ✆ 99120 11499, 99120 11899.

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Contact: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ. Cell: 94909 98888.

SECURITY GUARDS

కాకినాడ, పెద్దాపురం, ధవళేశ్వరంలలో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Contact Cell: 85004 98115, 98665 94189.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-75 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	18,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	18,000-21,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లలో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

రొయ్య ధర.. మళ్లీ పెరిగిందయ్యా..!

న్యూస్‌టుడే, నిడదవోలు

రొయ్యల ధర ఆశాజనకంగా ఉండడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. కొన్నాళ్ల కిందట తుపాన్లు, అననుకూల వాతావరణ పరిస్థితులు, ఆపై అమెరికా ఆంక్షలతో ఎగుమతులపై సుంకాల బెడద తదితర కారణంగా ధర పడిపోయి ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. అనంతరం అమెరికా నిబంధనల సడలింపుతో కొద్దికొద్దిగా ధర పెరిగింది. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం స్పందించడంతో ఆస్ట్రేలియా, రష్యా, సౌదీ అరేబియా, యూపీ ఈల్లోనూ సానుకూలత లభించడంతో ధర చాలా రోజులుగా నిలకడగా ఉంది. ప్రస్తుతం మళ్లీ ధరలు పెరగడంతో రైతుల ఆశలు చిగురిస్తున్నాయి.

రొయ్యల పట్టుబడి

కౌంట్	ఈ నెల7న రూ.లలో	23న
100	255	265
80	285	295
60	335	345
40	385	400
30	485	500

● ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో చేపలు, రొయ్యలు 2.80 లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. దీనిలో 80 వేల ఎకరాల్లో రొయ్య పంట సాగులో ఉంది.

● అధికంగా అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 45 వేల ఎకరాల వరకు సాగులో ఉండగా, మిగిలిన సగం కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల్లో సాగులో ఉంది.

● 1,03,003 మంది రొయ్య పంట సాగు చేస్తున్న రైతులు ఉన్నారు.

ఈ అవకాశం ఫిబ్రవరి 1 నుండి 28 వరకు మాత్రమే
"ప్రారంభ దశలో గుర్తిస్తే ప్రాణాలు కాపాడవచ్చు - ఈ రోజే మీ ఆరోగ్యాన్ని ప్రాధాన్యతగా తీసుకోండి".
ఇప్పుడే కాల్ చేయండి ✆ 9 613 613 613

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్, విశాఖపట్నం
డోర్ నెం.26-15-150, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం-530001, ఆంధ్రప్రదేశ్. ఫోన్ నెంబర్: 0891-2537792 /2537782, మొబైల్: 9324517291, బ్రాంచ్ ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank.in

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 13-03-2026న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది మరియు సమయం: 13-03-2026, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు

(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును

1 <u>ఋణగ్రహీతలు:</u> 1) **శ్రీ కలగత వీర నరసింహారావు,** తండ్రి : చంద్రరావు, డి.నెం.1-153, అశోక్ నగర్, చింతలమోరి, మలికిపురం, కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533250. 2) **శ్రీమతి కలగత విజయ కుమారి, భర్త : వీర నరసింహారావు,** డి.నెం.1-153, అశోక్ నగర్, చింతలమోరి, మలికిపురం, కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533250.

<u>బకాయి మొత్తం :</u> తేది. 31.12.2025 నాటికి రూ.38,10,994/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల పది వేల తొమ్మిది వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

డా॥ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా (మామిడికుదురు ఎస్ఆర్ఓ), మలికిపురం మండలం, చింతలమోరి పంచాయితీ ఏరియా, శంకరగుప్తం గ్రామం వద్ద డోర్ నెం.1-252, ఆర్ ఎస్ నెం.214/2B నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 1.19 సెంట్లులోని ఎకరా 0.15 సెంట్లులోని విస్తీర్ణం **ఎకరా 0.07 ½ సెంట్లు లేదా 363.00 చ॥గ॥లు భూమి మరియు G+1 భవనం** శ్రీ కలగత వీర నరసింహారావు, తండ్రి: చంద్రరావు గారికి చెందినది. <u>హద్దులు:</u> **తూర్పు:** శ్రీ దొండపాటి లక్ష్మి నారాయణ గారి ఆస్తి, **దక్షిణం:** రోడ్డు & శ్రీ నల్లి సంపతి రావు గారి ఆస్తి, **పడమర:** శ్రీ చంద్రశేఖర్ గారి ఆస్తి, **ఉత్తరం:** శ్రీ దొడ్డ లక్ష్మి నారాయణ గారి ఆస్తి. <u>స్వాధీనత యొక్క స్వభావం :</u> భౌతికంగా ఎన్‌కంబ్రెన్సెస్: లేవు.

గమనిక: ఋణగ్రహీతచే డిఆర్‌టి విశాఖపట్నంలో 87/2024 నంబర్‌తో S.A దాఖలు చేయబడింది.

రిజర్వు ధర: రూ. 27,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 2,70,000/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ. 27,000/-

2 <u>ఋణగ్రహీతలు :</u> (1). **M/s. శ్రీ లక్ష్మీకాంత బాయిల్డ్ & రా రైస్ మిల్,** మేనేజింగ్ పార్టనర్ శ్రీ మల్లిడి వీర రాఘవ రెడ్డి, తండ్రి : నాగి రెడ్డి, డి నెం.2-50A, లొల్ల-అనపర్తి రోడ్, లొల్ల గ్రామం రామవరం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. **(2) శ్రీ మల్లిడి వీర రాఘవ రెడ్డి (మేనేజింగ్ పార్టనర్), తండ్రి : నాగి రెడ్డి,** డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. **(3) శ్రీ మల్లిడి వెంకట కృష్ణ వర ప్రసాద రెడ్డి (మేనేజింగ్ పార్టనర్), తండ్రి : వీర రాఘవ రెడ్డి,** డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. **(4) శ్రీమతి మల్లిడి గంధవతి (పార్టనర్), భర్త : వీర రాఘవ రెడ్డి,** డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. **(5) శ్రీ తాడి పెద్దా రెడ్డి (పార్టనర్), తండ్రి : వెంకట సుబ్బారెడ్డి,** డి.నెం.4-143, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. **(6) శ్రీమతి మల్లిడి శశికళ (పార్టనర్), భర్త : నాగి రెడ్డి,** డి.నెం. 1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పు గోదావరి జిల్లా-533264. <u>హామీదారులు :</u> **(1) శ్రీ మల్లిడి వీర రాఘవ రెడ్డి, తండ్రి : నాగి రెడ్డి,** డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. **(2) శ్రీ మల్లిడి వెంకట కృష్ణ వర ప్రసాద రెడ్డి, తండ్రి : వీర రాఘవ రెడ్డి,** డి.నెం. 1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. **(3) శ్రీమతి మల్లిడి గాంధావతి, భర్త : వీర రాఘవ రెడ్డి,** డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. **(4) శ్రీ తాడి పెద్దా రెడ్డి, తండ్రి : వెంకట సుబ్బా రెడ్డి,** డి.నెం. 4-143, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. **(5) శ్రీమతి మల్లిడి శశికళ, భర్త : నాగిరెడ్డి,** డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. **(6) శ్రీ వంత రవీంద్రారెడ్డి, తండ్రి : రమణా రెడ్డి,** డి నెం.23-3-357, G2-సాయి బాలాజీ కాజిల్, 2వ వీధి, టెక్కెమిట్ట, నెల్లూరు దర్గామిట్ట, నెల్లూరు జిల్లా-524003. **(7) శ్రీ వాకా శ్రీనివాస రెడ్డి, తండ్రి : వెంకటేశ్వరులు,** ప్లాట్ నెం.86, హెచ్.నెం.5-4-7/6, రామయ్య నగర్ రోడ్ నెం.4, బచ్‌పన్ స్కూల్ దగ్గర, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. **(8). శ్రీ బొమ్మన పెంచలయ్య, తండ్రి : రమణయ్య,** డి.నెం.26-1-2001, పెద్దభావి ఉమారెడ్డి గుంట, నెల్లూరు-524004. **(9) శ్రీ ఆర్. మురుగున్, తండ్రి : S.K. రాజన్,** 10, 3వ క్రాస్, S. G. పాల్య, C. V. రామన్ నగర్, బెంగుళూరు, కర్నాటక-560093. **(10) శ్రీ చిట్టా వెంకటేశ్వర్లు, తండ్రి : లేటు రామకృష్ణయ్య,** డి.నెం.7-1-204, యాదవ్ వీధి, రంగనాయకులపేట, నెల్లూరు-524001. **(11) శ్రీమతి మల్లిడి దుర్గా లక్ష్మి, భర్త : వెంకట రెడ్డి,** డి.నెం.1-94, రామవరం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. **(12) శ్రీమతి తేతల సత్యవతి,** C/o. వీర రాఘవ రెడ్డి, డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి-533264. **(13) శ్రీ నల్లమిల్లి నాగి రెడ్డి, తండ్రి : చిన్న సత్తి రెడ్డి,** సర్వే నెం.9-37, రామవరం, అనపర్తి మండలం, తూర్పు గోదావరి-533264. **(14) శ్రీ బి. వి. సురేష్ రెడ్డి, తండ్రి : వెంకు రెడ్డి,** 269, KHB కాలనీ, కరమంగల 5వ బ్లాక్, బెంగుళూరు సిటీ-560095. **(15) శ్రీ బక్కయ్య మూడి భాస్కర్, తండ్రి : మాధవయ్య,** డి.నెం.16-14-11786, పినాకిని నగర్, హరనాథ పురం, నెల్లూరు-524002. **(16) శ్రీ నల్లమిల్లి చిన్న సత్తిరెడ్డి, తండ్రి : చిన సత్తిరెడ్డి,** డి నెం.9-37, రామవవరం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి-533264. **(17) శ్రీ మల్లిడి వెంకట రెడ్డి, తండ్రి : నాగి రెడ్డి,** డి నెం.1-94, రామవరం, అనపర్తి మండలం, తూర్పు గోదావరి-533264. **(18) శ్రీ మల్లిడి నాగిరెడ్డి, తండ్రి : వీర రాఘవ రెడ్డి,** డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. **(19) M/s. వెంకటేశ్వర రైస్ అండ్ ఫ్లోర్ మిల్,** రామవరం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264.

<u>బకాయి మొత్తం :</u> **తేది.31.12.2025 నాటికి రూ.42,64,13,049/- (అక్షరాల నలభై రెండు కోట్ల అరవై నాలుగు లక్షల పదమూడు వేల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

<u>అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు</u>

తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి మండలం, రామవరం గ్రామం, సర్వే నెం.237/1, వార్డు నెం.1, డి నెం.1-19 వద్ద **విస్తీర్ణం 621.00 చ॥గ॥లులోని రెసిడెన్షియల్ భూమి & భవనం** శ్రీ మల్లిడి వీర రాఘవ రెడ్డి, తండ్రి : నాగిరెడ్డి గారికి చెందినది. <u>హద్దులు :</u> **ఉత్తరం** : మల్లిడి వెంకట రెడ్డి గారి ఆస్తి భాగం మరియు శ్రీ మల్లిడి నాగిరెడ్డి గారి ఆస్తి భాగం, **దక్షిణం** : రోడ్డు, **తూర్పు** : రోడ్డు, **పడమర** : శ్రీ మల్లిడి నాగిరెడ్డి గారి ఆస్తి. <u>స్వాధీనత యొక్క స్వభావం :</u> లాంఛనాత్మకంగా

రిజర్వు ధర: రూ. 83,35,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 8,33,500/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ. 84,000/-

3 <u>ఋణగ్రహీతలు :</u> **M/s. మణి హాస్పిటల్స్ (మణి ఎంటర్‌ప్రైజ్ యొక్క యూనిట్),** డి నెం.9-37-11, 1వ రోడ్డు, సౌత్ సెంట్రల్ ఎదురుగా నర్సీపట్నం, ఆంధ్రప్రదేశ్-531116. <u>మేనేజింగ్ పార్టనర్ :</u> **శ్రీ మద్దిపాటి చైతన్య చౌదరి,** మణి హాస్పిటల్స్, డి నెం.9-37-11, సౌత్ సెంట్రల్ ఎదురుగా, నర్సీపట్నం, ఆంధ్రప్రదేశ్-531116. <u>పార్టనర్ :</u> **శ్రీ బి. సత్య తేజ,** హెచ్ నెం.4-22/2, మొగల్ సెంటర్, వినాయకుని దేవాలయం దగ్గర, ఉండ్రాజవరం మండలం, వెలివెన్ను, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534329. <u>హామీదారులు :</u> **1) శ్రీ మద్దిపాటి చైతన్య చౌదరి,** మణి హాస్పిటల్స్, డి నెం.9-37-11, సౌత్ సెంట్రల్ ఎదురుగా, నర్సీపట్నం, ఆంధ్రప్రదేశ్-531116. **2) శ్రీ ముళ్లపూడి భీమ రాజు, తండ్రి : కృష్ణారావు,** ఇంటి నెం. 4-58/1, కొత్తపేట, చాగల్లు, పశ్చిమ గోదావరి జిల్లా-534342. **3) శ్రీ బి. సత్య తేజ,** హెచ్ నెం.4-22/2, మొగల్ సెంటర్, వినాయకుని దేవాలయం దగ్గర, ఉండ్రాజవరం మండలం, వెలివెన్ను, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534329. **4) శ్రీ ముళ్లపూడి లక్ష్మణ్ కుమార్, తండ్రి: ముళ్లపూడి భీమ రాజు,** ఇంటి నెం. 4-58/1, కొత్తపేట, చాగల్లు, పశ్చిమ గోదావరి జిల్లా-534342. **5) శ్రీ ముళ్లపూడి రామ్ కుమార్, తండ్రి: ముళ్లపూడి భీమ రాజు,** ఇంటి నెం.4-58/1, కొత్తపేట, చాగల్లు, పశ్చిమ గోదావరి జిల్లా-534342. **6) శ్రీమతి మద్దిపాటి శివ పార్వతి, భర్త : మద్దిపాటి చైతన్య చౌదరి,** ఇంటి నెం. 6-38, మెయిన్ రోడ్, పోలవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534315.

బకాయి మొత్తం: తేది. 31.12.2025 నాటికి బకాయి రూ.1,82,45,526/- (అక్షరాల ఒక కోటి ఎనభై రెండు లక్షల నలభై ఐదు వేల ఐదు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

<u>అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు</u>

పశ్చిమ గోదావరి జిల్లా (ఇప్పుడు తూర్పు గోదావరి జిల్లా), కొవ్వూరు సబ్ డివిజన్, చాగల్లు మండలం, గ్రామం యొక్క ఆర్.ఎస్. నెం.655/1బి, డి నెం. 4-238/1 & 4-237 నందు **1382.00 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలంలో నిర్మించబడిన రెసిడెన్షియల్ భవనం** (i) శ్రీ ముళ్లపూడి భీమరాజు, (ii) శ్రీ ముళ్లపూడి లక్ష్మణ్ కుమార్, (iii) శ్రీ ముళ్లపూడి రామ్ కుమార్ మరియు (iv) శ్రీమతి మద్దిపాటి శివ పార్వతి పావని గార్లకు చెందినది. **హద్దులు: తూర్పు:** ఎమ్. భీమరాజు & ఇతరులు వదిలిన రోడ్డు, **దక్షిణం:** ముళ్లపూడి వెంకట రామకృష్ణ శ్రీనివాస్ గారి స్థలం మరియు ఇల్లు, **పడమర:** ఎమ్. భీమరాజు & ఇతరులు వదిలిన రోడ్డు, **ఉత్తరం:** ముళ్లపూడి రామ్ మోహన్ చౌదరి గారి స్థలం మరియు ఇల్లు. **<u>స్వాధీనత యొక్క స్వభావం :</u> భౌతికంగా**

రిజర్వు ధర: రూ. 1,01,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 10,10,000/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,01,000/-

4 <u>ఋణగ్రహీతలు :</u> **1) శ్రీ పిబోడి పల్లం రాజు, తండ్రి: లేటు కృష్ణ మూర్తి,** డి నెం.6-142, రాజుపాలెం, చినకొండేపూడి, రఘుదేవపురం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా-533287. **2) శ్రీ పిబోడి దుర్గా ప్రసాద్, తండ్రి: లేటు కృష్ణ మూర్తి,** డి నెం.6-142, రాజుపాలెం, చినకొండేపూడి, రఘుదేవపురం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా-533287. <u>హామీదారు:</u> **శ్రీమతి పిబోడి లక్ష్మి గాయత్రి, భర్త : పల్లం రాజు,** డి.నెం.6-142, రాజుపాలెం, చినకొండేపూడి, రఘుదేవపురం, సీతానగరం మండలం, తూర్పుగోదావరి జిల్లా-533287.

<u>బకాయి మొత్తం :</u> తేది. 31.12.2025 నాటికి రూ.69,06,221/- (అక్షరాల అరవై తొమ్మిది లక్షల ఆరు వేల రెండు వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

తూర్పు గోదావరి జిల్లా, సీతానగరం మండలం, చినకొండేపూడి గ్రామం & పంచాయితీ, ఆర్ ఎస్ నెం.524/1 నందు శ్రీ పిబోడి పల్లం రాజు, తండ్రి : లేటు కృష్ణ మూర్తి గారికి చెందిన విస్తీర్ణం 345.00 చ॥గ॥లు (247+98) లోని ఇంటి నెం.6-190 తో ఉన్న **రెసిడెన్షియల్ భూమి మరియు జి+1 భవనం.** <u>హద్దులు :</u> **<u>ఐటమ్ నెం.1 : (247.00 చ॥గ॥లు) :</u> తూర్పు:** 3 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి, **దక్షిణం:** పంచాయితీ దారి, **పడమర :** 4.5 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి, **ఉత్తరం :** 3 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి. **<u>ఐటమ్ నెం.2 : (98.00 చ॥గ॥లు) :</u> తూర్పు:** 4.5 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి, **దక్షిణం:** 3 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి, **పడమర :** వడ్లమూరు వెంకట సూర్యనారాయణ రాజు గారి స్థలం, **ఉత్తరం :** వడ్లమూరు వీరభద్రరాజు గారి స్థలం.

గమనిక: డిఆర్‌టి విశాఖపట్నంలో థర్డ్ పార్టీ వారు S.A. నెం. 610/2025 దాఖలు చేశారు. <u>స్వాధీనత యొక్క స్వభావం :</u> భౌతికంగా

రిజర్వు ధర: రూ. 23,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 2,30,000/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ. 23,000/-

5 <u>ఋణగ్రహీతలు :</u> **1) M/s. రాజ్ ఎగ్జిమ్స్,** డి నెం. 51-10-2, పురంవారి వీధి, జగన్నాయక్‌పూర్, కాకినాడ-533002. **2. శ్రీ బచ్చు సత్యనారాయణ, తండ్రి: వెంకటేశ్వర్లు (లేటు),** M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క మేనేజింగ్ పార్టనర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. **3. శ్రీమతి బచ్చు అరుణ, భర్త: సత్యనారాయణ,** M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క పార్టనర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. <u>హామీదారు(లు) :</u> **1. శ్రీ బచ్చు సత్యనారాయణ, తండ్రి: వెంకటేశ్వర్లు (లేటు),** M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క మేనేజింగ్ పార్టనర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. **2. శ్రీమతి బచ్చు అరుణ, భర్త: సత్యనారాయణ,** M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క మేనేజింగ్ పార్టనర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. **3. శ్రీమతి పంకాయల సులోచన, భర్త: వెంకట సూర్యనారాయణ మూర్తి,** డి.నెం.3-2-108/A, వార్డు నెం.5, స్టేట్ బ్యాంక్ వీధి, కుచిమంచివారి అగ్రహారం, అమలాపురం-533201. **4. శ్రీ. చాగంటి సుందర పర్వతీశ్వరరావు, తండ్రి: వీరేశ్వరరావు,** డి.నెం.53-4-3, అత్తోటవారి వీధి, శివాలయం దగ్గర, జగన్నాయక్‌పూర్, కాకినాడ-533002. **5. శ్రీ అరిగెల సూకరాజు, తండ్రి: లచ్చన్న దొర,** డి.నెం. 18-16-16, మంత్రిప్రగడవారి వీధి, సూర్యనారాయణపురం, కాకినాడ-533001. **6. శ్రీ కోట జగదీశ్ నాగ ప్రకాశ్, తండ్రి: సూర్యనారాయణ,** డి.నెం. 16-33-27, సాంబమూర్తినగర్, 1వ వీధి, కాకినాడ-533001. **7. శ్రీ కోట సురేష్ మురళీ కృష్ణ, తండ్రి: సూర్యనారాయణ,** డి.నెం. 17-11-4/6A, రెవెన్యూ కాలనీ, 4వ వీధి, కాకినాడ-533001. **8. శ్రీ గొల్లపల్లి సుబ్బారావు (అలియాస్ జి శ్రీకాంత్), తండ్రి: అప్పారావు,** డి.నెం. 69-7-20/A, 1వ అంతస్తు, అమ్మకుటీర్, ఆశ్రమం స్కూల్ నార్త్ గేటు ఎదురుగా, కాకినాడ-533005. **9. మరణించిన శ్రీ బాదంపూడి సత్యనారాయణకు ప్రాతినిధ్యం వహిస్తున్నవారు చట్టబద్ధమైన వారసులు: శ్రీ బాదంపూడి తరుణ్,** తండ్రి: లేటు బాదంపూడి సత్యనారాయణ, చిరునామా: డి.నెం. 17-11-10/బి, డెయిరీ ఫార్మ్ సెంటర్, వార్డు-13, కాకినాడ-533001. **10. మరణించిన శ్రీ బాదంపూడి సత్యనారాయణకు ప్రాతినిధ్యం వహిస్తున్నవారు చట్టబద్ధమైన వారసులు: శ్రీ బాదంపూడి గణేష్ కుమార్,** తండ్రి: లేటు బాదంపూడి సత్యనారాయణ, చిరునామా: డి.నెం. 17-11-10/బి, డెయిరీ ఫార్మ్ సెంటర్, వార్డు-13, కాకినాడ-533001.

<u>బకాయి మొత్తం :</u> **తేది.31.12.2025 నాటికి రూ.5,06,53,066.14/- (అక్షరాల ఐదు కోట్ల ఆరు లక్షల యాభై మూడు వేల అరవై ఆరు రూపాయల పద్నాలుగు పైసలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

<u>అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరములు</u>

తూర్పు గోదావరి జిల్లా (ఇప్పుడు కాకినాడ జిల్లా), కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, కాకినాడ, శ్రీ నగర్, బృందావన్ వీధి, పాత వార్డు నెం. 14, వార్డు నెం. 5, బ్లాక్ నెం.2, టి.ఎస్. నెం. 2092/2, డి.నెం. 2-31-7, మొత్తం 406.94 చ॥గ॥ విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 20.76 చ॥గ॥ వాటాతో "శ్రీరామ్ టవర్స్", 4వ అంతస్తులో నిర్మాణపు 850 చ॥అ॥ (ఉమ్మడి ఏరియా కలిపి) ఏరియాతో రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. TF-5 శ్రీ బాదంపూడి సత్యనారాయణ పేరునగలదు. స్థలానికి హద్దులు: **తూర్పు:** ఇతరుల స్థలం మరియు ఇల్లు, **పడమర:** మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు, **దక్షిణం:** ఇతరుల స్థలం మరియు ఇల్లు. ఫ్లాట్‌కు హద్దులు: **తూర్పు:** ఒపెన్ టెర్రాస్, **పడమర:** శూన్యాకాశం, **ఉత్తరం:** మెట్లు మరియు కొంతమేర ఒపెన్ స్పేస్, **దక్షిణం:** శూన్యాకాశం. <u>స్వాధీనత యొక్క స్వభావం :</u> భౌతికంగా

రిజర్వు ధర: రూ. 20,25,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 2,02,500/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ. 21,000/-

6 <u>ఋణగ్రహీత :</u> **M/s. దుర్గా ఆక్వా ఫీడ్స్, ప్రొప్రయిటర్: శ్రీమతి పడాల దుర్గా, భర్త : శ్రీ పడాల దుర్గేశ్వరరావు,** డి.నెం. 89-29-04/1, ఫ్లాట్ నెం.102, కింగ్స్ ప్యారడైజ్, సాయి చైతన్య నగర్, దుర్గమ్మ గుడి రోడ్డు వైపు, పార్క్ దగ్గర, మోరంపూడి రోడ్, రాజమండ్రి. <u>హామీదారు :</u> **శ్రీ పడాల దుర్గేశ్వరరావు, తండ్రి : శ్రీ సూర్య ప్రకాశరావు,** డి.నెం. 89-29-04/1, ఫ్లాట్ నెం. 102, కింగ్స్ ప్యారడైజ్, సాయి చైతన్య నగర్, దుర్గమ్మ గుడి రోడ్డు వైపు, పార్క్ దగ్గర, మోరంపూడి రోడ్, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా-533107.

<u>బకాయి మొత్తం :</u> **తేది.31.12.2025 నాటికి రూ.69,36,355.00 (అక్షరాల అరవై తొమ్మిది లక్షల ముప్పై ఆరు వేల మూడు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు ఎస్ఆర్ఓ పరిధి, శంఖవరం మండలం, కత్తిపూడి గ్రామం మరియు పంచాయితీ, ఆర్ ఎస్ నెం.151 నందు **విస్తీర్ణం ఎ. 0.90 సెంట్లు లేదా 4356.00 చ॥గ॥లులోని రెసిడెన్షియల్ ఖాళీ స్థలం** శ్రీ పడాల దుర్గేశ్వర రావు గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** రోడ్డు, **పడమర:** కలిబోయిన సుభద్ర గారి ఆస్తి భాగం మరియు శ్రీ నెమల అప్పారావు గారి ఆస్తి భాగం, **ఉత్తరం:** ఇతరుల యొక్క భూమి, **దక్షిణం:** శ్రీ నెమల అప్పారావు గారి భూమి. <u>స్వాధీనత యొక్క స్వభావం :</u> భౌతికంగా

రిజర్వు ధర: రూ. 39,50,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 3,95,000/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ. 40,000/-

7 <u>ఋణగ్రహీత/లు :</u> **(1) M/s. శ్రీ వరలక్ష్మి టెక్స్‌టైల్స్,** ప్రొప్రయిటర్ : శ్రీ కరుటూరి సురేష్, షాప్ నెం.194, MGNC కాంప్లెక్స్, ద్వారపూడి గ్రామం, మండపేట మండలం, కోనసీమ జిల్లా-533341. **(2) శ్రీ కరుటూరి సురేష్ (ప్రొప్రయిటర్),** తండ్రి : సుబ్బారావు, డి నెం.4-63/3, 4వ బ్లాక్, ద్వారపూడి గ్రామం & పంచాయితీ, మండపేట మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341. **(3) శ్రీ కరుటూరి సురేష్ (ప్రొప్రయిటర్),** తండ్రి : సుబ్బా రావు, డి నెం.7-234, బంగారమ్మ కాలనీ, వేములపల్లి గ్రామం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341. <u>హామీదారులు :</u> **(1) శ్రీ దండమూడి శ్రీహరి రావు,** తండ్రి : లేటు వీర్రాజు, కేశవరం గ్రామం, మండపేట మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341. **(2) శ్రీమతి దండమూడి వరలక్ష్మి,** భర్త : దండమూడి శ్రీహరి రావు, కేశవరం గ్రామం, మండపేట మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341.

<u>బకాయి మొత్తం :</u> తేది.31.01.2026 నాటికి రూ.17,30,229.00 (అక్షరాల పదిహేడు లక్షల ముప్పై వేల రెండు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1: తూర్పు గోదావరి జిల్లా, తొర్రేడు, మెయిన్ రోడ్డు, 6వ వార్డు, డి నెం.6-126/1, ఆర్ ఎస్ నెం.174/2 నందు **విస్తీర్ణం 177.75 చ॥గ॥లులోని రెసిడెన్షియల్ ఇల్లు** శ్రీ దండమూడి శ్రీహరి రావు గారికి చెందినది. <u>హద్దులు :</u> **తూర్పు :** శ్రీ వెట్టికూటి గోవింద గారి ఆస్తి, **పడమర :** సాధారణ నడక దారి, **ఉత్తరం :** కాతేరు నుండి సీతానగరం రోడ్డు, **దక్షిణం :** శ్రీ దండమూడి సత్యనారాయణ గారి ఆస్తి. <u>స్వాధీనత యొక్క స్వభావం :</u> లాంఛనాత్మకంగా

రిజర్వు ధర: రూ. 20,15,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 2,01,500/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ. 21,000/-

ఆస్తి నెం.2: డా॥ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ద్వారపూడి, మండపేట ఓవర్ బ్రిడ్జ్ సెంటర్ దగ్గర, ఫ్లాట్ నెం.27, L.P. నెం.130/2012, డి నెం.10-99 దగ్గర, ఆర్ ఎస్ నెం.24 నందు **విస్తీర్ణం 194.44 చ॥గ॥లులోని ఖాళీ స్థలం** శ్రీమతి దండమూడి వరలక్ష్మి గారికి చెందినది. **హద్దులు: తూర్పు :** ఖాళీ ఫ్లాట్ నెం.34, **పడమర :** రోడ్డు, **ఉత్తరం :** ఖాళీ ఫ్లాట్ నెం.26, **దక్షిణం :** శ్రీ కరుటూరి సురేష్ గారి స్థలం – ఫ్లాట్ నెం.28. <u>స్వాధీనత యొక్క స్వభావం :</u> భౌతికంగా

రిజర్వు ధర: రూ. 7,50,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 75,000/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ. 7,500/-

ఆస్తి నెం.3: డా॥ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, ద్వారంపూడి గ్రామ పంచాయితీ, పాత డి నెం.4-50, కొత్త డి నెం.4-63/3, 4వ బ్లాక్, ఆర్ ఎస్ నెం.10/1 నందు విస్తీర్ణం 146.00 చ॥గ॥లులోని రెసిడెన్షియల్ భవనం శ్రీ కరుటూరి సురేష్ గారికి చెందినది. హద్దులు: [illegible] <u>స్వాధీనత యొక్క స్వభావం :</u> లాంఛనాత్మకంగా

రిజర్వు ధర: రూ. 26,50,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 2,65,000/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ. 27,000/-

8 ఋణగ్రహీత : శ్రీ గొంతెటి రవి కుమార్, తండ్రి : వీర వెంకట సత్యనారాయణ, డి.నెం. 2-265/1, గొంతెటి వారి వీధి, లింగంపర్తి గ్రామం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా-533429. హామీదారు : శ్రీ గొంతెటి వీర వెంకట సత్యనారాయణ, తండ్రి : లేటు రామయ్య, C/o. డి.నెం.6-424, [illegible] కాకినాడ జిల్లా-533105.

బకాయి మొత్తం : తేది.31.12.2025 నాటికి రూ.53,82,028/- (అక్షరాల యాభై మూడు లక్షల ఎనభై రెండు వేల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

[illegible] 1.43 సెంట్లులోని ఇందులో 191.66 చ॥గ॥లులోని [illegible] భవనం G+2 [illegible] <u>స్వాధీనత యొక్క స్వభావం :</u> [illegible]

రిజర్వు ధర: రూ. 20,50,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 2,05,000/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ. 21,000/-

9 **ఋణగ్రహీత/లు :** (1) M/s శ్రీ ధనలక్ష్మి ట్రేడర్స్, డి నెం.9-252, రాజానగరం రోడ్, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533343. ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మేనేజింగ్ పార్టనర్స్ : 1. శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి, 2. శ్రీ మేడపాటి సోమి రెడ్డి, 3. శ్రీమతి మేడపాటి సరోజిని. **(2) శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి (మేనేజింగ్ పార్టనర్ M/s. శ్రీ ధనలక్ష్మి ట్రేడర్స్), తండ్రి :** మేడపాటి సత్యనారాయణ రెడ్డి, డి.నెం.2-121, మున్సుబ్ గారి వీధి, బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. **(3) శ్రీ మేడపాటి సోమి రెడ్డి (మేనేజింగ్ పార్టనర్ M/s.శ్రీ ధనలక్ష్మి ట్రేడర్స్) తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి,** డి నెం.2-121, పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిలా-533343. **(4) శ్రీమతి మేడపాటి సరోజిని (పార్టనర్ M/s. శ్రీ ధనలక్ష్మి ట్రేడర్స్), భర్త :** మేడపాటి సత్యనారాయణ రెడ్డి, డి.నెం. 2-218, పాత గుబ్బలమ్మ వీధి బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిలా-533343. <u>హామీదారులు :</u> **(1) శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి,** తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి, డి నెం.2-121, మున్సుబ్ గారి వీధి, బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా-533343. **(2) శ్రీ మేడపాటి సోమి రెడ్డి,** తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి, డి.నెం.2-121, పాత గుబ్బలమ్మ వీధి బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. **(3) శ్రీమతి మేడపాటి సరోజిని,** భర్త : మేడపాటి సత్యనారాయణ రెడ్డి, M/s ధనలక్ష్మి ట్రేడర్స్ యొక్క పార్టనర్, డి.నెం.2-218, పాత గుబ్బలమ్మ, వీధి బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా-533343. **(4) M/s విశ్వేశ్వర రైస్ మిల్లు & దాని భాగస్వాముల ఉమ్మడి & వివిధ బకాయిలుకు ప్రాతినిధ్యం వహిస్తున్నవారు 1) శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి, 2. శ్రీ మేడపాటి సోమి రెడ్డి, 3. శ్రీమతి మేడపాటి సత్యవతి, 4. మరణించిన శ్రీ మేడపాటి సత్యనారాయణ రెడ్డికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయన యొక్క చట్టపరమైన వారసులు,** బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. **(5) శ్రీమతి మేడపాటి సత్యవతి (M/s. విశ్వేశ్వర రైస్ మిల్లు పార్టనర్), భర్త :** సోమిరెడ్డి, డి.నెం.2-218, భలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి-533343. **(6) శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి (M/s. విశ్వేశ్వర రైస్ మిల్లు పార్టనర్), తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి,** డి నెం.2-121, మున్సుబ్ గారి వీధి, బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా-53343. **(7) శ్రీ మేడపాటి సోమి రెడ్డి (M/s. విశ్వేశ్వర రైస్ మిల్లు పార్టనర్), తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి,** డి నెం.2-121. పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా-533343. **(8) మరణించిన శ్రీ మేడపాటి సత్యనారాయణ రెడ్డి యొక్క చట్టపరమైన వారసులు** (M/s. విశ్వేశ్వర రైస్ మిల్ పార్టనర్), **తండ్రి : సోమిరెడ్డి,** 2-218, పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. **(9) M/s. శ్రీ రాజ రాజేశ్వరి అగ్రి ఇండస్ట్రీస్ యొక్క ఉమ్మడి & వివిధ బకాయిలుకు ప్రాతినిధ్యం వహిస్తున్నవారు పార్టనర్స్ 1. శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి, 2. శ్రీ మేడపాటి సోమి రెడ్డి,** బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. **(10) శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి, తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి** (పార్టనర్ : M/s. శ్రీ రాజ రాజేశ్వరి అగ్రి ఇండస్ట్రీస్), డి నెం. 2-121, మునుసుబ్ గారి వీధి, బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. **(11) శ్రీ మేడపాటి సోమి రెడ్డి, తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి,** (పార్టనర్ : M/s. శ్రీ రాజ రాజేశ్వరి అగ్రి ఇండస్ట్రీస్), డి నెం.2-121, పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. **(12) శ్రీమతి మేడపాటి సత్యవతి, భర్త :** మేడపాటి సోమి రెడ్డి, డి నెం.2-218, పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. **(13) శ్రీమతి మేడపాటి గంగాభవాని, భర్త : మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి,** డి.నెం.2-121, పాత గుబ్బలమ్మ వీధి, తూర్పు గొబ్బలమ్మ వీధి-533343. **(14) శ్రీమతి మేడపాటి దుర్గా మహాలక్ష్మి, భర్త : మేడపాటి సోమి రెడ్డి,** డి నెం.2-121, పాత గుబ్బలమ్మ వీధి బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా-533343. **(15) మరణించిన శ్రీ మేడపాటి సత్యనారాయణ రెడ్డి, తండ్రి : సోమిరెడ్డి యొక్క చట్టపరమైన వారసులు,** డి నెం. 2-218, పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343.

<u>బకాయి మొత్తం :</u> **తేది.31.12.2025 నాటికి రూ.23,71,07,471/- (అక్షరాల ఇరవై మూడు కోట్ల డెబ్బై ఒక్క లక్షల ఏడు వేల నాలుగు వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

తూర్పు గోదావరి జిల్లా, బిక్కవోలు మండలం మరియు సబ్-రిజిస్ట్రార్, కాపవరం గ్రామం మరియు పంచాయితీ, డి నెం.4-187, ఆర్ ఎస్ నెం.144/1 నందు **విస్తీర్ణం ఎ. 0.84 సెంట్లు లేదా 4065.60 చ॥గ॥లులోని నిర్మించబడిన రూరల్ గోడౌన్ మరియు భూమి శ్రీమతి** మేడపాటి దుర్గ మహాలక్ష్మి, భర్త : మేడపాటి సోమిరెడ్డి గారికి చెందినది. **<u>రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2259/2011, తేది.10.08.2011</u> ప్రకారం <u>హద్దులు:</u> తూర్పు** : కర్రి నారాయణ రెడ్డి గారి ఆస్తి, **పడమర** : కొప్పూరి పెద్దా రెడ్డి గారి ఆస్తి, **దక్షిణం** : మేడపాటి గంగాభవాని గారి ఆస్తి, **ఉత్తరం** : కర్రి నారాయణ రెడ్డి & కొప్పూరి వెంకట రెడ్డి గార్ల ఆస్తి భాగం. **<u>స్వాధీనత యొక్క స్వభావం :</u> లాంఛనాత్మకంగా**

ఎన్‌కంబ్రెన్సెస్: లేవు. <u>**గమనిక :**</u> i. డాక్యుమెంట్ మరియు భౌతిక పరిశీలన ప్రకారం పై ఆస్తి చుట్టూ ఇతర భూములు ఉన్నాయి (భూమికి దారి లేదు). ii. తనఖాదారుడు మెస్సర్స్ పి.ఎస్.ఆర్ ఎంటర్‌ప్రైజెస్ వారికి అనుకూలంగా ఒక లీజు దస్తావేజును అమలు చేశారు మరియు తదనంతరం అదే ఆస్తిని డాక్యుమెంట్ నెం.7437/2024 ద్వారా ఏపీ రాష్ట్ర ఆర్థిక సంస్థకు తనఖా పెట్టారు.

రిజర్వు ధర: రూ. 1,40,50,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 14,05,000/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,41,000/-

10 <u>**ఋణగ్రహీతలు :**</u> (1). **M/s. సాయిన్నా ఎగ్జిమ్స్,** రిజిస్టర్డు ఆఫీస్: డి.నెం. 38-4-26, T-1, 4వ అంతస్తు, సత్య సాయి రెసిడెన్సీ, తిలక్ వీధి, కాకినాడ-533001. (2). **శ్రీ చేకూరి శ్రీరామమూర్తి,** మేనేజింగ్ పార్టనర్: M/s. సాయిన్నా ఎగ్జిమ్స్, డి.నెం. 5-123/C, శ్రీ సాయి గణేష్ గార్డెన్స్, వివేకానంద వీధి సెంటర్, అచ్చంపేట జంక్షన్, తిమ్మాపురం (పోస్టు) కాకినాడ-533005. (3) **శ్రీ బచ్చు సత్యనారాయణ, తండ్రి: వెంకటేశ్వర్లు** (లేటు), పార్టనర్: M/s. సాయిన్నా ఎగ్జిమ్స్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్ నగర్ పోస్ట్ ఆఫీస్ ఎదురుగా, కాకినాడ-533003, (4) **శ్రీమతి బచ్చు అరుణ, భర్త: సత్యనారాయణ,** పార్టనర్: M/s. సాయిన్నా ఎగ్జిమ్స్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్ నగర్ పోస్ట్ ఆఫీస్ ఎదురుగా, కాకినాడ-533003. <u>**హామీదారులు:**</u> **(1) శ్రీ బచ్చు సత్యనారాయణ, తండ్రి:** వెంకటేశ్వర్లు (లేటు), ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్ నగర్ పోస్ట్ ఆఫీస్ ఎదురుగా, కాకినాడ-533003, (2) **శ్రీమతి బచ్చు అరుణ, భర్త: సత్యనారాయణ,** ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్ నగర్ పోస్ట్ ఆఫీస్ ఎదురుగా, కాకినాడ-533003. (3) **శ్రీ చేకూరి శ్రీరామమూర్తి,** డి.నెం. 5-123/C, శ్రీ సాయి గణేష్ గార్డెన్స్, వివేకానంద వీధి సెంటర్, అచ్చంపేట జంక్షన్, తిమ్మాపురం (పోస్టు), కాకినాడ-533005, (4) **శ్రీ. పులఖండం సూరిబాబు, తండ్రి: పి. నరసింహారావు,** చిరునామా: ఫ్లాట్ నెం.203, చౌరంగ్ సొసైటీ, ప్లాట్ నెం.4, సెక్టారు-16, సనపద, తానే జిల్లా, న్యూముంబాయి, మహారాష్ట్ర-400705. (5) **శ్రీ. వెలుగుబంటి లచ్చారావు అలియాస్ లక్ష్మణరావు, తండ్రి: కాశీ విశ్వనాథరావు,** చిరునామా: డి.నెం. 1-73, దుర్గా దేవాలయం దగ్గర, పనసపాడు గ్రామం, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా-533005. (6) **శ్రీ. వెలుగుబంటి రామారావు, తండ్రి: కాశీ విశ్వనాథరావు,** చిరునామా: డి.నెం. 1-74, దుర్గా దేవాలయం దగ్గర, పనసపాడు గ్రామం, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా- 533005. (7) **శ్రీ. వెలుగుబంటి సుబ్బారావు, తండ్రి: కాశీ విశ్వనాథరావు,** చిరునామా: డి.నెం. 1-76, దుర్గా దేవాలయం దగ్గర, పనసపాడు గ్రామం, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా- 533005, (8) **శ్రీ. వెలుగుబంటి రాంబాబు, తండ్రి: కాశీ విశ్వనాథరావు,** చిరునామా: డి.నెం. 1-77, దుర్గా దేవాలయం దగ్గర, పనసపాడు గ్రామం, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా- 533005.

<u>బకాయి మొత్తం:</u> తేది. **31.12.2025 నాటికి రూ. 23,32,98,452.55/- (అక్షరాల ఇరవై మూడు కోట్ల ముప్పై రెండు లక్షల తొంభై ఎనిమిది వేల నాలుగు వందల యాభై రెండు రూపాయల యాభై ఐదు పైసలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరములు

1: తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం కాకినాడ జిల్లా), కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం గ్రామపంచాయితీ మరియు గ్రామం, సర్వే నెం. 375/1, ప్లాట్ నెం. 183 లోని 311.11 చ॥గ॥, సర్వే నెం. 376, ప్లాట్ నెం. 189 లోని 250.83 చ॥గ॥ విస్తీర్ణం, **కలిపి <u>మొత్తం</u> 561.94 చ॥గ॥ రెసిడెన్షియల్ ఖాళీ భూమి** శ్రీ పులఖండం సూరిబాబు, తండ్రి: నరసింహారావు పేరునగలదు. **<u>ఐటమ్ నెం.1: ప్లాట్ నెం. 183 లోని 311.11 చ॥గ॥</u>: తూర్పు:** ప్లాట్ నెం. 182, **పడమర:** ప్లాట్ నెం. 184, **ఉత్తరం:** ప్లాట్ నెం. 176, **దక్షిణం:** 60 అ॥ల వెడల్పు రోడ్డు. **<u>ఐటమ్ నెం.2 : ప్లాట్ నెం. 189 లోని 250.83 చ॥గ॥</u>: తూర్పు:** ఈ ప్లాట్‌లో మిగిలిన స్థలం, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** 60 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఈ సర్వే నంబర్‌లో మిగిలిన స్థలం. **(రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 973/2017 తేది.06.04.2017).**

రిజర్వు ధర: రూ. 39,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 3,90,000/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ. 39,000/-

2: తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం కాకినాడ జిల్లా), కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం గ్రామ పంచాయితీ మరియు గ్రామం, సర్వే నెం. 380/1, ప్లాట్ నెం. 9 లోని 128.33 చ॥గ॥, సర్వే నెం. 375/1, ప్లాట్ నెం. 179 లోని 311.11 చ॥గ॥ **కలిపి మొత్తం విస్తీర్ణం 439.44 చ॥గ॥ రెసిడెన్షియల్ ఖాళీ భూమి** శ్రీ పులఖండం సూరిబాబు, తండ్రి: నరసింహ రావు పేరునగలదు. **<u>ఐటమ్ నెం.1: ప్లాట్ నెం. 9 లోని 128.33 చ॥గ॥</u>: తూర్పు:** 33 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర:** ఈ ప్లాట్‌లో నందు రాఘవ స్థలం, **ఉత్తరం:** ఎల్.పి. నెం. 22/2000 స్థలం, **దక్షిణం:** 33 అ॥ వెడల్పు రోడ్డు. **<u>ఐటమ్ నెం.2: సర్వే నెం. 375/1, ప్లాట్ నెం. 179 లోని 311.11 చ॥గ॥</u>: తూర్పు:** ప్లాట్ నెం. 178, **పడమర:** ప్లాట్ నెం. 180, **ఉత్తరం:** ప్లాట్ నెం. 172, **దక్షిణం:** 60 అ॥ వెడల్పు రోడ్డు. **(రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 972/2017 తేది. 06.04.2017).**

రిజర్వు ధర: రూ. 29,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 2,90,000/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ. 29,000/-

3: తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం కాకినాడ జిల్లా), కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం గ్రామపంచాయితీ మరియు గ్రామం, సర్వే నెం. 376, 375/1 లోనున్న ప్లాట్ నెం. 198 లోని 294 చ॥గ॥, ప్లాట్ నెం. 220 లోని 80 చ॥గ॥, ప్లాట్ నెం. 374 లోని 311.66 చ॥గ॥ కలిపి **<u>మొత్తం</u> విస్తీర్ణం 685.66 చ॥గ॥ రెసిడెన్షియల్ ఖాళీ భూమి** శ్రీ పులఖండం సూరిబాబు, తండ్రి: నరసింహారావు పేరునగలదు. **<u>ఐటమ్ నెం.1: సర్వే నెం. 376, ప్లాట్ నెం. 198 లోని 294 చ॥గ॥</u>: తూర్పు:** ప్లాట్ నెం. 199, **పడమర:** 33 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 197, **దక్షిణం:** ఇదే సర్వే నెం.లో ప్లాట్. **<u>ఐటమ్ నెం.2: సర్వే నెం. 376, ప్లాట్ నెం. 220 లోని 80 చ॥గ॥</u>: తూర్పు:** ప్లాట్ నెం. 221, **పడమర:** 33 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 219, **దక్షిణం:** ఇదే సర్వే నెం.లో స్థలం. **<u>ఐటమ్ నెం.3: సర్వే నెం. 375/1, ప్లాట్ నెం. 374 లోని 311.66 చ॥గ॥</u>: తూర్పు:** ప్లాట్ నెం. 375, **పడమర:** ప్లాట్ నెం. 373, **ఉత్తరం:** ప్లాట్ నెం. 365, **దక్షిణం:** 33 అ॥ల వెడల్పు రోడ్డు. **(రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 971/2017, తేది. 06.04.2017).**

రిజర్వు ధర: రూ. 47,50,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 4,75,000/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ. 47,500/-

4: తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం కాకినాడ జిల్లా), కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం గ్రామపంచాయితీ మరియు గ్రామం, సర్వే నెం. 380/1, ప్లాట్ నెం. 3 లోని 264.00 చ॥గ॥, ప్లాట్ నెం. 4 లోని 240.17 చ॥గ॥, ప్లాట్ నెం. 8 లోని 144.83 చ॥గ॥ కలిపి **మొత్తం విస్తీర్ణం 649 చ॥గ॥ రెసిడెన్షియల్ ఖాళీ భూమి** శ్రీ పులఖండం సూరిబాబు, తండ్రి: నరసింహారావు పేరునగలదు. **<u>ఐటమ్ నెం.1: ప్లాట్ నెం. 3 లోని 264 చ॥గ॥</u>: తూర్పు:** ప్లాట్ నెం. 4, **పడమర:** ప్లాట్ నెం. 2, **ఉత్తరం:** ఎల్.పి. నెం. 22/2000 స్థలం, **దక్షిణం:** 33 అ॥ వెడల్పు రోడ్డు. **<u>ఐటమ్ నెం.2: ప్లాట్ నెం. 4 లోని 240.17 చ॥గ॥</u>: తూర్పు:** ప్లాట్ నెం. 5, **పడమర:** ప్లాట్ నెం. 3, **ఉత్తరం:** ఎల్.పి. నెం. 22/2000 స్థలం, **దక్షిణం:** 33 అ॥ వెడల్పు రోడ్డు. **<u>ఐటమ్ నెం.3: ప్లాట్ నెం. 8 లోని 144.83 చ॥గ॥</u>: తూర్పు:** ప్లాట్ నెం. 9, **పడమర:** ప్లాట్ నెం. 7, **ఉత్తరం:** ఎల్.పి. నెం. 22/2000 స్థలం, **దక్షిణం:** 33 అ॥ల వెడల్పు రోడ్డు. **(రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 970/2017 తేది.06.04.2017).** <u>స్వాధీనత యొక్క స్వభావం :</u> భౌతికంగా

రిజర్వు ధర: రూ. 40,50,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 4,05,000/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ. 40,500/-

11 <u>ఋణగ్రహీతలు :</u> M/s. వరలక్ష్మి రైస్ & జనరల్ స్టోర్స్, ప్రొప్రయిటర్: మానేపల్లి వెంకట రమణ, తండ్రి: సుబ్బారావు, డోర్ నెం. 3-120, మెయిన్ రోడ్డు, సర్పవరం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా-533005. <u>ప్రొప్రయిటర్ :</u> **శ్రీ మానేపల్లి వెంకట రమణ, తండ్రి:** సుబ్బారావు, డోర్ నెం. 3-339, జడ్‌పి హై స్కూల్ దగ్గర, సర్పవరం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా-533005. <u>హామీదారు :</u> **శ్రీ మానేపల్లి చలమారావు, తండ్రి:** సుబ్బారావు, డోర్ నెం. 3-32, పంచాయితీ ఆఫీసు వెనుక, సర్పవరం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా-533005.

<u>బకాయి మొత్తం :</u> **తేది.31.12.2025 నాటికి రూ.3,30,77,560/- (అక్షరాల మూడు కోట్ల ముప్పై లక్షల డెబ్బై ఏడు వేల ఐదు వందల అరవై రూపాయలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

<u>**ఆస్తి నెం.1 :**</u> కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం గ్రామం మరియు గ్రామ పంచాయితీ మునుపు కాకినాడ సబ్ రిజిస్ట్రీ, ప్రస్తుతం సర్పవరం సబ్ రిజిస్ట్రీ, కొత్త సర్వే నెం. 235/2/A, పాత సర్వే నెం. 191, పట్టా నెం. 84, శ్రీ మానేపల్లి చలమారావు పేరునగల **ఎ. 0.55 సెంట్లు లేదా 2662 చ॥గ॥ విస్తీర్ణంలోని స్థలం. హద్దులు: తూర్పు:** పార్టిషియన్ డీడ్ ప్రకారం ఈ నెంలో 4వ ఎగ్జిక్యూటెంట్ అనగా ఎమ్. వెంకట రమణకు కేటాయించిన ఆస్తి, **పడమర:** NFCL పైప్ లేన్ రోడ్డు, **ఉత్తరం:** లక్ష్మీ, శ్రీవిజయ, గాయత్రి భూమి, **దక్షిణం:** బస్సా సత్యవేణి భూమి. <u>**స్వాధీనత యొక్క స్వభావం :**</u> **భౌతికంగా**

రిజర్వు ధర: రూ. 96,30,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 9,63,000/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,00,000/-

<u>**ఆస్తి నెం.2 :**</u> కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం గ్రామం మరియు గ్రామ పంచాయితీ మునుపు కాకినాడ సబ్ రిజిస్ట్రీ, ప్రస్తుతం సర్పవరం సబ్ రిజిస్ట్రీ, ఎస్.నెం. 37/6, ఎల్.పి.నెం. 493/1986, శ్రీ మానేపల్లి చలమారావు పేరునగల **ప్లాట్ నెం.1 లోని 97.33 చ॥గ॥ విస్తీర్ణం గల స్థలం. హద్దులు: తూర్పు:** 24.00 అ॥ – రోడ్డు, **పడమర:** 24.00 అ॥ పార్టిషియన్ డీడ్ ప్రకారం ఈ నెంలో 3వ ఎగ్జిక్యూటెంట్‌కు కేటాయించిన ఆస్తి, **ఉత్తరం:** 36.6 అ॥ – లంకపల్లి కస్తూరిబాయి ఇల్లు, **దక్షిణం:** 36.6 అ॥ – పార్టిషియన్ డీడ్ ప్రకారం ఈ నెంలో 4వ ఎగ్జిక్యూటెంట్ అనగా ఎమ్. వెంకట రమణకు కు కేటాయించిన ఆస్తి. <u>**స్వాధీనత యొక్క స్వభావం :**</u> **భౌతికంగా**

రిజర్వు ధర: రూ. 12,60,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 1,26,000/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ. 20,000/-

<u>**ఆస్తి నెం.3 :**</u> కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం గ్రామం, గ్రామ పంచాయితీ మునుపు కాకినాడ సబ్ రిజిస్ట్రీ, ప్రస్తుతం సర్పవరం సబ్ రిజిస్ట్రీ, ఎస్.నెం. 29/4, మొత్తం విస్తీర్ణం 517.60 చ॥గ॥లులోని ఉత్తరం వైపున శ్రీ మానేపల్లి చలమారావు పేరునగల **257.64 చ॥గ॥ విస్తీర్ణం (డీడ్ ప్రకారం) & 223.39 చ॥గ॥లు విస్తీర్ణం (వాస్తవంగా) స్థలం. హద్దులు: తూర్పు:** 37.00 అ॥ – 10 అ॥ల వెడల్పు నడక దారి, **పడమర:** 33.00 అ॥ – నడక దారి, **ఉత్తరం:** 67 అ॥ – మండా సదాశివ రావు గారి స్థలం, **దక్షిణం:** 65.6 అ॥ – పార్టిషియన్ డీడ్ ప్రకారం ఈ నెంలో 4వ ఎగ్జిక్యూటెంట్‌కు కేటాయించిన ఆస్తి. <u>స్వాధీనత యొక్క స్వభావం :</u> నిర్మాణాత్మకంగా

<u>గమనిక:</u> **కాంపిటెంట్ అథారిటీ నుండి చెల్లుబాటు అయ్యే ప్లాన్ లేకుండా ఆస్తి నెం.3 లోని భవనం నిర్మించబడినది.**

రిజర్వు ధర: రూ. 39,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 3,90,000/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ. 40,000/-

12 <u>**ఋణగ్రహీతలు :**</u> **శ్రీ పీతల శుభకర్ బాబు, తండ్రి:** పి రాజారావు, డి.నెం. 2-42, రామాలయం వీధి, గడ్డనపల్లి, కిర్లంపూడి మండలం, కాకినాడ, కాకినాడ జిల్లా-533431. **ఋణగ్రహీత <u>ఆఫీస్ చిరునామా :</u> శ్రీ పీతల శుభకర్ బాబు,** SR ASST MPP, మారేడుమిల్లి, రంపచోడవరం, తూర్పుగోదావరి జిల్లా-533228. <u>**హామీదారు :**</u> **శ్రీ పి. కృపా రత్నం, తండ్రి: పి భాస్కర రావు,** సీతంశెట్టి నగర్, రంపచోడవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా-533288.

బకాయి మొత్తం: తేది. 31.12.2025 నాటికి బకాయి రూ.30,85,143/- (అక్షరాల ముప్పై లక్షల ఎనభై ఐదు వేల నూట నలభై మూడు రూపాయలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

<u>అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు</u>

శ్రీ పీతల శుభకర్ బాబు గారికి చెందిన ఆస్తి : <u>ఐటమ్-1 :</u> కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్, గంగనపల్లి గ్రామం, కొత్త ఆర్.ఎస్. నెం.91/1 వద్ద విస్తీర్ణం 897 చ॥గ॥లో **అవిభాజ్యపు వాటా 85 చ॥గ॥లు. హద్దులు: తూర్పు:** 22 అ॥ వెడల్పు రోడ్డు, **పడమర:** ఎమ్. జార్జి రాజ రత్నం గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం:** కె. సాలోమోన్ రాజు గారికి చెందిన ఆస్తి, **దక్షిణం:** ఇతరులకు చెందిన ఆస్తి. **ఐటెం-2:** కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్, గంగనపల్లి గ్రామం, కొత్త ఆర్ ఎస్ నెం.91/1 వద్ద "శ్రీ వీరభద్ర నివాస్", గ్రౌండ్ ఫ్లోర్‌లోని విస్తీర్ణం 750 చ॥అ॥లుతో సెమీ-ఫినిష్డ్ 2 BHK **ఫ్లాట్ నెం.జి2. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు:** ఫ్లాట్ నెం.జి1, **పడమర:** ఇతరుల యొక్క స్థలం, **ఉత్తరం:** శూన్యాకాశం, **దక్షిణం:** శూన్యాకాశం.

కో-ఆర్డినేట్స్ : 16.971619 N, 82.206852 E <u>స్వాధీనత యొక్క స్వభావం :</u> నిర్మాణాత్మకంగా

రిజర్వు ధర: రూ. 11,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 1,10,000/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ. 15,000/-

13 <u>ఋణగ్రహీతలు :</u> 1) **శ్రీ రాజవరపు వెంకట వరాహ కృష్ణ కుమార్, తండ్రి :** ఆర్ వి గోపాలరావు, డి నెం.68-8-1/3, ఎస్‌బిఐ కాలనీ, అశోక్ నగర్, కాకినాడ-533003. 2) **శ్రీమతి రాజవరపు వెంకట లక్ష్మి, భర్త : రాజవరపు వెంకట వరాహ కృష్ణ కుమార్,** డి నెం. 68-8-1/3, SBI కాలనీ, అశోక్ నగర్, కాకినాడ-533003.

<u>బకాయి మొత్తం :</u> **తేది. 31.12.2025 నాటికి రూ.36,89,584/- (అక్షరాల ముప్పై ఆరు లక్షల ఎనభై తొమ్మిది వేల ఐదు వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

<u>షెడ్యూల్-ఎ :</u> కాకినాడ జిల్లా (ఇంతకుముందు తూర్పు గోదావరి జిల్లా), కాకినాడ రూరల్ మండలం, రమణయ్యపేట గ్రామం & గ్రామ పంచాయితీ, ఇంతకుముందు కాకినాడ సబ్ రిజిస్ట్రీ, ప్రస్తుతం సర్పవరం సబ్ రిజిస్ట్రీ, సర్వే నెం.69/1, 69/2, డి నెం. 9-12 దగ్గర, ఎల్ పి నెం.64/1980 లోని ప్లాట్ నెం.2 మొత్తం విస్తీర్ణం 1044.56 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న విస్తీర్ణం 50 చ॥గ॥లు లేదా 41.80 చ॥మీ॥లు. **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.1 తో ఉన్న స్థలం, **పడమర:** నాయాది ఆదికేశవులు రెడ్డి గారికి చెందిన ప్లాట్ నెం.3 తో ఉన్న స్థలం, **దక్షిణం:** సర్వే నెం.69/3 లోని భూమి, **ఉత్తరం:** 40 అ॥ల వెడల్పు రోడ్డు.

<u>**షెడ్యూల్-బి :**</u> షెడ్యూల్-ఎ ఆస్తి నందు "సంఘమిత్ర రెసిడెన్సీ" లోని మొత్తం బిల్టప్ ఏరియా 1360 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలు మొ॥వితో కలిపి) నాల్గవ అంతస్తులోని (4F-4) (సౌత్‌వెస్ట్ కార్నర్) రెసిడెన్షియల్ త్రీ బెడ్ రూమ్ ఫ్లాట్ నెం.4 (4F-4) తో కలదు. **హద్దులు: తూర్పు:** ఫ్లాట్ నెం.4F-3, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** కారిడార్ & లిఫ్ట్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై. <u>స్వాధీనత యొక్క స్వభావం :</u> భౌతికంగా

రిజర్వు ధర: రూ. 37,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 3,70,000/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ. 50,000/-

బిడ్‌ను సమర్పించే ముందు మరియు ఇ-వేలం అమ్మకం ప్రక్రియలో పాల్గొనే ముందు, వేలం అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్: https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్: https://www.unionbankofindia.bank.in/auction-property/view-auction-property.aspx [illegible] ఆస్తిపై బ్యాంకుకు తెలిసిన ఇతర ఎటువంటి ఎన్‌కంబ్రెన్సెస్ లేవు. ఆసక్తి గల బిడ్డర్లు వేలం వివరాలు మరియు ఆస్తి తనిఖీకి సంబంధించిన వివరాలను తెలుసుకోవడానికి అధీకృత అధికారిని సంప్రదించవచ్చు. ఇమెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank.in, సంప్రదించు ఫోన్ నంబర్: 9324517291

తేది: 24.02.2026, స్థలం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

రాజమహేంద్రవరం

ఆలంబన సేవలు అభినందనీయం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: 'ఆలంబన' స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో విద్యా వారధి కార్యక్రమం ద్వారా ఉచితంగా ట్యూషన్ చెబుతూ విద్యార్థుల ఉన్నతికి కృషి చేయడం అభినందనీయమని స్వర్ణాంధ్ర వృద్ధుల కేంద్రం నిర్వాహకుడు గుబ్బల రాంబాబు అన్నారు. ఏవీఏ రోడ్డులోని ఆలంబన సంస్థ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సంస్థ నిర్వాహకురాలు భాగ్యలక్ష్మి తనకు వచ్చే పింఛనుకు తోడుగా కుటుంబ సభ్యుల ఆర్థిక సాయంతో 'ఆలంబన' ద్వారా విద్యావారధి 18 ఏళ్లుగా కొనసాగించడం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఆరంభ్ ఆటిజమ్ స్కూల్ నిర్వాహకురాలు శారద తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీరభద్రుడి ఉత్సవం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం పుష్కరఘాట్‌లో కొలువైన వీరభద్రుడి ఆలయంలో స్వామికి సోమవారం విశేష పూజలు చేశారు. వీరభద్రుడి ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. పురోహితుల మధ్య బ్రాహ్మణ నిర్వహణలో అభిషేకం చేశారు. వీరభద్రుడి ఉత్సవంలో కళాకారులు, శూలధారులు సందడి చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. మార్చి 4, 5 తేదీల్లో వీరభద్రుడి సంబరం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

విశేష అలంకరణలో వీరభద్రుడి మూలవిరాట్

శ్రీవారి శ్రీపుష్ప యాగం

గౌతమఘాట్‌లోని శ్రీరంగధామంలో శ్రీభూనీళా సమేత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం ఉదయం శ్రీభూనీళా సమేత స్వామివారికి తిరుమంజనం, విశేష పూజలు జరిగాయి.

వీధిలో కళాకారుల ప్రదర్శన

పుష్పాలంకరణలో శ్రీవారు

గూడ్స్ రైలు మేనేజర్‌కు పురస్కారం

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం గూడ్స్ రైలు మేనేజర్(రైల్వేగార్డు) పి.సైదినాయుడుకు 'ఎంప్లాయి ఆఫ్ ది మంత్' సేఫ్టీ అవార్డు లభించింది. దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌కు చెందిన 15 మంది ఉద్యోగులకు రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ చేతుల మీదుగా సోమవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో సేఫ్టీ అవార్డులు అందజేశారు. అవార్డులు అందుకున్నవారిలో గూడ్స్ రైలు మేనేజర్ సైదినాయుడు ఉన్నారు.

వివరాలు సేకరిస్తున్న సిబ్బంది

బాలుడి నుంచి నమూనా సేకరణ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న బత్తుల వెంకటలక్ష్మి

నరసాపురంలో గేదె నుంచి రక్త నమూనా సేకరిస్తున్న సిబ్బంది

నగరం.. అప్రమత్తం..!

కల్తీ పాల ఘటనపై కదిలిన యంత్రాంగం

కోరుకొండ, రాజానగరం, న్యూస్‌టుడే: లాలాచెరువు పరిధిలోని చౌడేశ్వరినగర్, స్వరూప్‌నగర్‌లో అనారోగ్య ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనమైంది. దీని మూలాలు కోరుకొండ మండలం నరసాపురంలో ఉండటంతో జిల్లా యంత్రాంగం అంతా సోమవారం అక్కడకు పరుగుతీసింది. పాల కల్తీ ఘటనకు సంబంధించి స్వరూప్‌నగర్‌లో 31 మంది నుంచి రక్తనమూనాలు సేకరించారు. పాలచర్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డా.జెనిఫర్, టెక్నీషియన్ అలీ ఐంటిబెటీ వేసి నమూనాలు తీసుకున్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో బాలప్రకాష్ పర్యవేక్షించారు.

● ఒక పాల క్యానులోనే కల్తీ జరిగినట్లు తెలుస్తోందని ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్‌కుమార్ తెలిపారు. కోరుకొండ మండలం నరసాపురంలోని పాల వ్యాపారి గణేష్ పాలకేంద్రాన్ని సోమవారం రాత్రి ఆయన పరిశీలించారు.

● నరసాపురంలో కలెక్టర్ కీర్తి చేకూరి, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, ఎస్పీ నరసింహకిషోర్, ఆర్డీవో కృష్ణనాయక్, డీఎంహెచ్‌వో శ్రీనివాస్ పర్యటించారు. పాలకేంద్రాన్ని పరిశీలించి, గ్రామస్థులు, రైతులతో మాట్లాడారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సతీమణి వెంకటలక్ష్మి అధికారులతో పాటు గ్రామంలో పర్యటించారు.

ప్రత్యేక శ్రద్ధతో సమీక్ష

టి.నగర్, ఏవీఏ రోడ్డు, కంబాలచెరువు: అనారోగ్య కేసులపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. జిల్లా అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ చౌదరితో కలిసి సోమవారం చౌడేశ్వరనగర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మృతుల కుటుంబాలకు యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించినట్లు తెలిపారు. ఈ ఘటనపై ఆరోగ్య మంత్రి సత్యకుమార్, మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధతో సమీక్ష చేస్తున్నారన్నారు. జిల్లా అధ్యక్షుడు బీవీఆర్ చౌదరి మాట్లాడుతూ పాలు కల్తీ చేసిన వారు ఎవరైనా సరే ఉపేక్షించేది లేదన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, బీవీఆర్, తదితరులు

● పాల కల్తీ వ్యవహారంలో అనారోగ్యం బారిన పడిన బాధితులను పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ తెలిపారు. ఆ మేరకు సోమవారం స్వరూప్ నగర్‌లో ఆయన పర్యటించారు. వైద్య శిబిరాలను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్, పార్టీ నాయకులు కడలి రామకృష్ణ, మరుకుర్తి రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక చేయూత

స్వరూప్ నగర్ కాలనీవాసి రాధాకృష్ణ మూర్తి అక్యూట్ రీనల్ ఫెయిల్యూర్‌తో మృతిచెందడంతో సోమవారం నియోజకవర్గ శాసనసభ్యుడు బత్తుల బలరామకృష్ణ సతీమణి, 'నా సేన కోసం నా వంతు' కమిటీ కో-ఆర్డినేటర్ వెంకటలక్ష్మి మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి రూ.50,000 ఆర్థిక సాయం అందించారు. కాలనీలోని ఆదే సమస్యతో చికిత్స పొందుతున్న బాధితుల ఇళ్లకు వెళ్లి ఆరోగ్యపరిస్థితి తెలుసుకున్నారు.

అతివల ఆరోగ్యానికి సురక్ష

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

పట్టణ ప్రాంత స్వయం సహాయక సంఘాలు(ఎస్‌హెచ్‌జీ)లోని మహిళా ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం 'సఖీ సురక్ష' కార్యక్రమాన్ని ఆమలు చేస్తోంది. 35 ఏళ్లలోపు మహిళల్లో శారీరక, మానసిక, పోషకాహార లోప సంబంధ రుగ్మతలు, జీవనశైలి వ్యాధులతో బాధపడుతున్నవారికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించడంతో పాటు ఆసుపత్రుల్లో చేర్పించి అవసరమైన వైద్యం అందించి ఆరోగ్యాన్ని మెరుగుపరచాలనేది ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం.

జాతీయ అర్బన్ ఆరోగ్య మిషన్ (ఎన్‌యూహెచ్ఎం) సహకారం, ఈ-వైద్య ప్రైవేట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో

ప్రత్యేక శిబిరాలు

గతేడాది నవంబరు 4 నుంచి వరకు నగర పరిధిలోని గాంధీపురం, ఆల్కాట్‌తోట నగరపాలక సంస్థ కల్యాణమండపం, తాడితోట, తుమ్మలోవలోని అంబేడ్కర్ సామాజిక భవనాల వద్ద తదితర ప్రాంతాల్లో 12 ప్రత్యేక వైద్యశిబిరాలు నిర్వహించారు. తొలివిడత ఎస్‌హెచ్‌జీల్లోని 35 ఏళ్లు పైబడిన 3,313 మంది మహిళలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు చేశారు.

నగరంలో ఎస్‌హెచ్‌జీ మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

గుర్తించిన రుగ్మతలు.. తీసుకుంటున్న చర్యలు

✦ రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్, కొలెస్ట్రాల్, గుండె జబ్బులు తదితర దీర్ఘకాలిక వ్యాధుల నిర్ధారణకు వైద్య పరీక్షలు చేశారు.

✦ పోషకాహార లోపం కారణంగా తలెత్తే రక్తహీనత, విటమిన్, ప్రొటీన్ లోపాలు తెలుసుకోవడంతో పాటు మానసిక ఆరోగ్యసమస్యలు సంబంధించి డిప్రెషన్, ఆందోళన, ఒత్తిడి వంటి వాటికి కౌన్సెలింగ్ అవసరాలు గుర్తించారు.

✦ వైద్య పరీక్షల నివేదికలను సంబంధిత మహిళల ఆధార్ అనుసంధాన ఫోన్ నంబరుకు పంపించారు.

✦ అధిక బరువు, లివర్, కిడ్నీ సమస్యలు, మోకాళ్లు, కీళ్లనొప్పులు, క్యాన్సర్ లక్షణాలు ఇలా వివిధ ఆరోగ్య సమస్యలతో ఉన్నవారిని గుర్తించి వారి ఆరోగ్య పర్యవేక్షణకు హెల్త్ రిసోర్సు పర్సన్లను నియమిస్తున్నారు.

తీవ్ర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ ఆసుపత్రుల్లో చేర్పించి వైద్యం అందించనున్నట్లు మెప్మా అధికారులు చెబుతున్నారు.

నగరంలో స్వయం సహాయక సంఘాలు	9,211
ఎస్‌హెచ్‌జీ సభ్యులు	93,744
35 ఏళ్లు దాటినది	30,000

ఆరోగ్య బీమా వర్తింపు

ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది ఎస్‌హెచ్‌జీ మహిళలకు నిర్వహించిన ఆరోగ్య పరీక్షల రికార్డు డిజిటలీకరణ నిర్వహించడంతోపాటు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద ప్రత్యేక ఆరోగ్య కార్డులు అందిస్తున్నారు. రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమా కవరేజ్‌తోపాటు ఏటా కనీసం నాలుగు సార్లు టెలీకన్సల్టేషన్ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు.

వివిధ రుగ్మతలకు వైద్య పరీక్షల వివరాలు

తొలివిడతలో వైద్యపరీక్షలు నిర్వహించింది	3,313
తీవ్ర అనారోగ్య లక్షణాలు ఉన్నవారు	694
మధ్యస్త లక్షణాలు	1,001
తక్కువ తీవ్రత	1,499
సాధారణ లక్షణాలు	119

వినతుల స్వీకరణ

టి.నగర్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో పీజీఆర్ఎస్ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం డిప్యూటీ కమిషనర్ వెంకట రమణ దరఖాస్తులు స్వీకరించారు. ఆయా విభాగాలకు సంబంధించి 33 అర్జీలు అందాయి. ఇంజినీరింగ్ 11, రెవెన్యూ 4, టౌన్ ప్లానింగ్ 7, పబ్లిక్ హెల్త్ 5, హౌసింగ్ 5, పింఛన్లకు సంబంధించి 1 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు పరిశీలిస్తున్న డిప్యూటీ కమిషనర్ వెంకట రమణ

ప్రాంగణ ఎంపికల్లో 46 మందికి ఉద్యోగాలు

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ప్రభుత్వ అటానమస్ కళాశాలలో శ్రీ జ్యోతి పాలిటెక్నిక్, ఆదిత్య జూనియర్ కళాశాలలు సోమవారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికలకు 72 మంది పీజీ విద్యార్థులు హాజరు కాగా 42 మందికి ఉద్యోగాలు లభించాయి. ఎంపికైన వారిలో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు 39 మంది ఉన్నారని కళాశాల జేకేసీ సమన్వయకర్త డాక్టర్ బి.హరినాథరెడ్డి తెలిపారు.

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

నగరంలోని నిత్యం రద్దీగా ఉండే టి.నగర్ ప్రాంతంలో సౌత్ ఇండియా బ్యాంకు వద్ద మ్యాన్‌హోల్ పాదచారులు, వాహనదారులకు ప్రమాదకరంగా ఉంది. బ్యాంకు బయట ఉన్న మ్యాన్‌హోల్ మూత పూర్తిగా దెబ్బతింది. నిత్యం వందలాది మంది విద్యార్థులు, పాదచారులు, వాహనాలు సంచరించే ప్రధాన మార్గం కావడంతో ఎవరైనా ఏమరపాటుగా ఉంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే,ఏవీఏ రోడ్డు

నీటి వృథా పట్టదా..?

వేంకటేశ్వర జనరల్ మార్కెట్ ప్రాంతంలో ప్రధాన రహదారిపై మంచినీటి కుళాయి పైపు దెబ్బతిని నీరు వృథా అవుతోంది. దీంతో ఎగువ ప్రాంతం వారికి మంచి నీటి సరఫరా సరిగా జరగడం లేదు. దీనిపై సంబంధిత అధికారులు త్వరితిగతిన స్పందించి పైపులైను మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

రహదారి పైనే వాహనాల నిలుపుదల

రాజమహేంద్రవరంలో ప్రధాన వర్తకం కేంద్రం దేవీచౌక్. ఉదయం నుంచి రాత్రి వరకు కొనుగోలుదారులతో రద్దీగా ఉంటుంది. ఇలాంటి రద్దీ కూడలిలో వాహనాల పార్కింగ్ సమస్యగా మారింది. చాలా మంది రహదారి మధ్య వాహనాలు నిలుపుదల చేస్తుండటంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. వాహనాలను రహదారిపై నిలపకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే,ఏవీఏ రోడ్డు

ఆఖరి క్షణంలో పరీక్ష కేంద్రానికి పరుగులు

ఏకేసీ కళాశాల వద్ద హాల్‌టికెట్ల నంబర్లు చూసుకుంటూ..

పరీక్షకేంద్రం వద్ద తనిఖీ

ఉరుకులు.. పరుగులు..

ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. నగరంలోని వివిధ పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాశారు. -న్యూస్‌టుడే, శ్యామలాసెంటర్,ఏవీఏ రోడ్డు

ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలంటూ ఆందోళన

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ), అఖిల భారత రైతు-కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) నాయకులు డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టీయూ, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం పీజీఆర్ఎస్‌లో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు మాట్లాడారు. ముఖ్యంగా కేశవరం, జి.యర్రంపాలెం, పుణ్యక్షేత్రం, నామవరం, శాటిలైట్‌సిటీ, మోరంపూడి గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ఆ ప్రాంతాల ప్రజలు రవాణాపరంగా ఇబ్బందులు పడుతున్నారని, ఆ గ్రామాల మీదుగా పల్లెవెలుగు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఐఎఫ్‌టీయూ, ఏఐకేఎంఎస్ నాయకులు

బాధిత కార్మికుడికి న్యాయం చేయండి.. నరేంద్రపురం గ్రామపరిధిలోని ఐశ్వర్య ఆగ్రో ఫుడ్ ఇండస్ట్రీస్‌లో ప్రమాదానికి గురైన బాధిత కార్మికుడు ఎస్.కె.బాషాకు న్యాయం చేయాలంటూ ఐఎఫ్‌టీయూ, రైతుకూలీ సంఘం నాయకులు డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. బాధిత కార్మికుడికి పూర్తిస్థాయి వైద్యం చేయించడంతోపాటు రూ.15 లక్షల నష్టపరిహారం పరిశ్రమ యాజమాన్యం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ పీజీఆర్ఎస్‌లో అధికారులకు వినతిపత్రం అందించారు.

సంత్ గాడ్గే బాబా జీవితం స్ఫూర్తిదాయకం

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని జిల్లా భాజపా కార్యాలయంలో సంత్ గాడ్గే బాబా జయంతి భాజపా ఓబీసీ మోర్చా, జిల్లా రజక సామాజిక వర్గీయుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంత్ గాడ్గే బాబా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ గ్రామ స్వచ్ఛత, సామాజిక సేవ, మానవతా విలువలకోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు సంత్ గాడ్గే బాబా అని కొనియాడారు ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న రజక సంఘం అధ్యక్షులకు జ్ఞాపికలు బహూకరించారు. రాజమహేంద్రవరం నగర రజకసంఘం అధ్యక్షుడు బొమ్మదేవర శ్రీనివాస్, భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి సాలగ్రామ లక్ష్మి ప్రసన్న, కార్యదర్శి బొమ్ముల దత్తు, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాలెపు సత్యసాయిరామ్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ చింతపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జ్ఞాపికలు అందుకున్న వారితో మాధవ్, ఓబీసీ మోర్చా నాయకులు

పాఠశాల సందర్శన.. శ్యామలాసెంటర్ : రాజమహేంద్రవరం సిటీ మున్సిపల్ హైస్కూల్లో సోమవారం నిర్వహించిన 'మన్ కీ బాత్ మనసులో మాట' క్విజ్ కార్యక్రమంలో ఏపీ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పాల్గొన్నారు. ప్రధాని నరేంద్రమోది మన్ కీ బాత్ కార్యక్రమానికి సంబంధించిన ప్రశ్నలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

కల్తీపాల ఘటనపై సమగ్ర విచారణకు డిమాండ్

వి.ఎల్.పురం: ఆకస్మికంగా మూత్రపిండాల వైఫల్యం(ఆక్యూట్ రీనల్ ఫెయిల్యూర్) కేసులపై సమగ్ర పరిశీలన, విచారణ జరిపించాలని సీపీఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం లాలా చెరువు, చౌడేశ్వర్‌నగర్ ప్రాంతాల్లో సీపీఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.పవన్, రాజా, రాంబాబు, నాగభూషణం తదితరులు పర్యటించి బాధితుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ● పాల కల్తీ కారణంగా మూత్రపిండాల వైఫల్యం సమస్య తలెత్తిందనే అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో తక్షణం దీనిపై విచారణ జరిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మధు డిమాండ్ చేశారు.

చదరంగం పోటీల్లో ప్రతిభ

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: తిరుపతిలో ఈ నెల 22, 23 తేదీల్లో జరిగిన శాప్ రాష్ట్ర స్థాయి చెస్ లీగ్ పోటీల్లో రాజమహేంద్రవరం క్రీడాకారిణి అనన్య అండర్-13 విభాగంలో వెండి పతకం సాధించిందని డీఎస్‌డీవో శేషగిరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు.

వెండి పతకం అందుకుంటున్న అనన్య

హ్యాండ్‌బాల్ పోటీల్లో విద్యార్థిని..

రాజమహేంద్రవరం సాంస్కృతికం: నన్నయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 2025 - 2026 ఏడాదికి సంబంధించిన అంతర కళాశాల మహిళల హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక పోటీలు ఈనెల 22, 23 తేదీల్లో గొల్లల మామిడాడలో జరిగాయని కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా కళాశాల పీడీ వై.సుధారాణి తెలిపారు. ఎంపిక ఈవెంట్‌లో వివిధ కళాశాలల నుంచి వచ్చిన క్రీడాకారుల్లో ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి హ్యాండ్ బాల్ జట్టును ఏర్పాటు చేశారన్నారు. అందులో తమ కళాశాల బీకామ్ విద్యార్థిని ప్రసన్నకుమారి ఎంపికైందన్నారు.

నన్నయ విశ్వవిద్యాలయంతో తరమండల్ ఒప్పందం

రాజానగరం: నన్నయ విశ్వవిద్యాలయం, తరమండల్ టెక్నాలజీస్ మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరిందని వీసీ ఎస్.ప్రసన్నశ్రీ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ఇంజినీరింగ్, పీజీ విద్యార్థులకు స్పేస్, డిఫెన్స్, క్వాంటం టెక్నాలజీలో మైనర్ స్పెషలైజేషన్ కోర్సులు తీసుకొచ్చేందుకు ఈ ఒప్పందం ఉపయోగపడుతుందన్నారు. పరిశ్రమ నిపుణుల ద్వారా బోధన, కార్యశాలలు, ఇంటర్న్‌షిప్‌లు లభిస్తాయన్నారు. భౌతికశాస్త్ర విభాగాధిపతి శీలం రాజ్యలక్ష్మి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ వి.పెర్సిస్‌ను అభినందించారు. రిజిస్ట్రార్ కె.వి.స్వామి, తరమండల్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు, సీఈవో ఎ.వినీల్ జుడ్సన్ పత్రాలను మార్చుకున్నారు. ● నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఎస్.ప్రసన్నశ్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా 40 ఏళ్లు పూర్తి చేసుకోవడంతో ఆమెను సత్కరించారు.

కార్యక్రమంలో వీసీ ప్రసన్నశ్రీ, అధికారులు

హలీంకు గులాం కావాల్సిందే..!

న్యూస్‌టుడే, శ్యామలా సెంటర్ :

రంజాన్ నెలను ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో చేస్తారు. రోజంతా ఉపవాసం ఉండి సాయంత్రం ప్రార్థనలు చేసి ఉపవాస దీక్ష ముగించిన అనంతరం హలీంను ఎంతో ఇష్టంగా తింటారు. పోషక విలువలతో కూడిన దీనిని తింటే రోజంతా ఉపవాస దీక్షలో కోల్పోయిన శక్తి ఒక్కసారిగా వస్తుందనటంలో సందేహం లేదు. అందుకే ఈ హలీంను ముస్లిం సోదరులతో పాటు అన్ని మతాల వారుఇష్టంగా తింటారు.

హలీంను వండేందుకు ప్రత్యేకంగా పెద్ద పెద్ద బానలు, బట్టీలు ఏర్పాటు చేస్తారు. దీనిని తయారు చేసేందుకు కనీసం 8నుంచి 10గంటల సమయం పడుతుంది. ఉదయం 8గంటలకే చికెన్, మటన్‌తోపాటు జీడిపప్పు, గోధుమలు, బాదం, మసాలాలు, రవ్వ, నెయ్యి వంటి పదార్థాలను బానలో వేసి కట్టెలతో వండుతారు. దీనికి సుగంధ ద్రవ్యాలు కలిపి వండటం వల్ల ఘుమఘుమలాడే వాసన వస్తుందంటారు ఈ వంటకాన్ని తయారు చేస్తున్న షేక్ అబ్దుల్ రెహ్మాన్..

తయారీకి 10 గంటలు

గ్రామీణ ప్రాంతాల నుంచి రాజమహేంద్రవరానికి హలీంను వండేందుకు విజయవాడ, హైదరాబాద్ నుంచి నిపుణులను తీసుకువచ్చి రాజమహేంద్రవరంలో ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసి వారిచే వండిస్తున్నారు. వీరికి అడ్వాన్స్ ఇచ్చి దుకాణాలు నిర్వహిస్తున్నారు. ఒక్కో దుకాణంలో సుమారు 20 నుంచి 30కేజీల వరకు హలీం తయారు చేస్తున్నారు. ఒక్క రాజమహేంద్రవరం జాంపేట మార్కెట్‌లో 25కుపైగా దుకాణాలు ఉండగా త్రీస్టార్, సాధారణ హోటళ్లలోనూ దీనిని విక్రయిస్తున్నారు. వీటి ధర రూ.150నుంచి రూ.200వరకు ఉంటుంది. ఒక్క రంజాన్‌మాసంలోనే విక్రయాల విలువ రూ.కోటి దాటుతుంది. రాజమహేంద్రవరం చుట్టుపక్కల ప్రాంతాలైన కడియం, రావులపాలెం, రాజానగరం, కొంతమూరు, వడిశలేరు, రంగంపేట తదితర ప్రాంతాల నుంచి నిత్యం ఇక్కడకు వస్తుంటారని ముఖ్యంగా ఆదివారాల్లో దుకాణాలు భోజనప్రియులతో కిటకిటలాడతాయని దుకాణదారులు చెబుతున్నారు.

హలీం దుకాణం వద్ద రద్దీ

శాసనసభ సందర్శన

దేవీచౌక్: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగానికి చెందిన 94 మంది విద్యార్థులు విద్యా పర్యటనలో భాగంగా సోమవారం ఆంధ్రప్రదేశ్ శాసన సభను సందర్శించారు. ప్రత్యక్షంగా శాసనసభ సమావేశాన్ని వీక్షించారు. బిల్లులు ప్రవేశపెట్టడం, చర్చించడం, ఓటింగ్ విధానం, బిల్లుల ఆమోదం వంటి అంశాలను పరిశీలించారు. తత్వశాస్త్ర, సామాజిక సేవ విభాగాధిపతి డాక్టర్ కె.సీతామహాలక్ష్మి, అధ్యాపకులు సయ్యద్ ఫరా యాస్మీన్, కేపీబీఎల్ సరోజ, రామారావు, ఎ.రామకృష్ణ, కె.ఈశ్వరరామ్ తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్ అయ్యన్నపాత్రుడుతో అధ్యాపకులు, విద్యార్థులు

టెండరు ప్రకటన

బి.ఆర్.కె.రాయల్ సిటీ, రాజమండ్రి నందు రీ పెయింటింగ్ పనులు మరియు సి.సి. టీవి కెమారాలు సరఫరా & ఇన్‌స్టలేషన్ పనుల నిమిత్తం అనుభవజ్ఞులైన ఏజన్సీలు / కాంట్రాక్టర్ ల నుండి కొటేషన్లు ఆహ్వానిస్తున్నాము. సైట్ విజిట్ మరియు పూర్తి వివరాల కోసం సంప్రదించండి. ఫోన్ : 9030752155

మేనేజ్‌మెంట్ కమిటీ

BRK Royal City Flat Owners Association
Opp : East Railway Station, Aava Road,
Rajahmundry, E.G.District, A.P

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం

ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలంటూ ఆందోళన

వి.ఎల్.పురం: అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ), అఖిల భారత రైతు-కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) నాయకులు డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టీయూ, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం పీజీఆర్‌ఎస్‌లో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు మాట్లాడారు. కేశవరం, జి.యర్రంపాలెం, పుణ్యక్షేత్రం, నామవరం, శాటిలైట్‌సిటీ, మోరంపూడి గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ఆ ప్రాంతాల ప్రజలు రవాణాపరంగా ఇబ్బందులు పడుతున్నారని, ఆ గ్రామాల మీదుగా పల్లెవెలుగు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

ఘనంగా వీరభద్రుడి ఉత్సవం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే : రాజమహేంద్రవరం పుష్కరఘాట్‌లో కొలువైన వీరభద్రుడి ఆలయంలో స్వామికి సోమవారం విశేష పూజలు చేశారు. వీరభద్రుడి ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రధానార్చకుడు మేడా బ్రహ్మాజీ నిర్వహణలో అభిషేకం చేశారు. వీరభద్రుడి ఊరేగింపులో కళాకారులు, శూలధారులు సందడి చేశారు. ఆలయ కమిటీ నిర్వహణలో భక్తులకు అన్నదానం చేశారు. మార్చి 4, 5 తేదీల్లో వీరభద్రుడి సంబరం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

గోదావరి ప్రక్షాళనకు నడుం బిగించాలి: గోరంట్ల

శాసనసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి

కడియం, న్యూస్‌టుడే: పుష్కరాల నేపథ్యంలో గోదావరి కాలుష్య ప్రక్షాళనకు ఇప్పటి నుంచే నడుం బిగించాలని గ్రామీణ ఎమ్మెల్యే, తెదేపా రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు గోరంట్ల బుచ్చయ్యచౌదరి పేర్కొన్నారు. శాసనసభలో సోమవారం ఆయన మాట్లాడారు. కోట్లాది భక్తులు పుణ్యస్నానాలు చేస్తారన్నారు. భక్తుల సౌకర్యం కల్పనకు శ్రీకారం చుట్టాలన్నారు. డ్రైనేజీ సమస్య, గోదావరి కలుషితం వల్ల రాజమహేంద్రవరంలో చాలా నష్టం వాటిల్లుతోందన్నారు. వివిధ ప్రాంతాల్లోని కాలుష్యమంతా ధవళేశ్వరం బ్యారేజ్ వద్దకు చేరుతోందన్నారు. దీనిని మళ్లించాల్సిన అవసరం ఉందన్నారు. రాజమహేంద్రవరంలో ఇరుకు సందులు అధికంగా ఉన్నాయని, మోట నుంచి నగరం మధ్యలో 30 కిలోమీటర్ల మేర బైపాస్ రహదారి నిర్మించాలన్నారు.

ఆసుపత్రుల్లో వేసవి కష్టాలు

పరిశీలన

కడియం, కోరుకొండ, ధవళేశ్వరం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం గ్రామీణం, రాజానగరం నియోజకవర్గాల్లోని ఆసుపత్రుల్లో పలు సమస్యలు వేధిస్తున్నాయి. కొన్నిచోట్ల ఫ్యాన్లు తిరగట్లేదు. ఇంకొన్నిచోట్ల జనరేటర్ లేదు. భానుడి భగభగలు నెమ్మదిగా మొదలవుతున్నాయి. ఈ క్రమంలో వేసవిలో మరిన్ని ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యల పరిష్కారంపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

పనిచేయని ఫ్యాన్లు..

కడియంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఓపీ సంఖ్య ఇటీవల గణనీయంగా పెరిగింది. సుమారు ఎనిమిది మంది వైద్యులు అందుబాటులో ఉన్నారు. అన్నిరకాల పరీక్షలు జరుగుతున్నాయి. ఫ్యాన్లు సరిగా తిరగకపోవడంతో ఇంటి నుంచి తెచ్చుకుంటున్నారు. అరకొర సదుపాయాల మధ్య వైద్య సేవలు అందుతున్నాయి. దోమల నివారణకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. బాలింతలు, నవజాత శిశువులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రివేళ రోగులకు అవస్థలు తప్పట్లేదు. దోమల బెడద విపరీతంగా ఉండటంతో రోగులు పట్టించుకోవడం లేదు. దోమల వల్ల రోగులు తెచ్చుకుంటున్నామని రోగులు వాపోతున్నారు.

జనరేటర్‌కు మరమ్మతులు..

ధవళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జనరేటర్ మరమ్మతులకు గురైంది. అత్యవసర సమయంలో ఇన్వర్టర్ వాడుతున్నారు. ఆర్వో ప్లాంట్ లేకపోవడంతో తాగునీటి క్యాన్లలో నీటిని అందిస్తున్నారు. వైద్యాధికారి సత్యనారాయణ తెలిపారు. ప్రసూతి వార్డులో రాత్రి సమయంలో దోమల బెడద అధికంగా ఉంటుంది. వీటి నివారణకు ప్రాంగణంలో పిచ్చిమొక్కలు, చెట్లు తొలగించాలని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వైద్యాధికారి చెప్పారు.

ఒకరితోనే సేవలు

కోరుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకరే వైద్యుడు ఉండటంతో రోగులు ఇబ్బంది పడుతున్నారు. 24 గంటల ఆసుపత్రి కావడం, మండల కేంద్రంలో ఉండటంతో రోగుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఇక్కడ ఇద్దరు వైద్యులు ఉండాల్సింది. మూడు నెలలుగా ఒక వైద్యురాలిని డిప్యుటేషన్‌పై వేరే ప్రాంతానికి బదిలీ చేశారు. ప్రస్తుతం ఒకరితోనే సేవలు కొనసాగుతున్నాయి. మహిళా వైద్యులు లేకపోవడంతో గర్భిణులు, బాలింతలు ఇబ్బంది పడుతున్నారు.

కార్యక్రమంలో వీసీ ప్రసన్నశ్రీ, అధికారులు

నన్నయ విశ్వవిద్యాలయంతో తరమండల్ ఒప్పందం

రాజానగరం: నన్నయ విశ్వవిద్యాలయం, తరమండల్ టెక్నాలజీస్ మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరిందని వీసీ ఎస్.ప్రసన్నశ్రీ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ఇంజినీరింగ్, పీజీ విద్యార్థులకు స్పేస్, డిఫెన్స్, క్వాంటం టెక్నాలజీలో మైనర్ స్పెషలైజేషన్ కోర్సులు తీసుకొచ్చేందుకు ఈ ఒప్పందం ఉపయోగపడుతుందన్నారు. పరిశ్రమ నిపుణుల ద్వారా బోధన, కార్యశాలలు, ఇంటర్న్‌షిప్‌లు లభిస్తాయన్నారు. భౌతికశాస్త్ర విభాగాధిపతి శీలం రాజ్యలక్ష్మి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ వి.పెర్సిస్‌ను అభినందించారు. రిజిస్ట్రార్ కె.వి.స్వామి, తరమండల్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు, సీఈవో ఎ.వినీల్ జుడ్సన్ పత్రాలను మార్చుకున్నారు. ● నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఎస్.ప్రసన్నశ్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా 40 ఏళ్లు పూర్తి చేసుకోవడంతో ఆమెను సత్కరించారు.

విద్యార్థుల విజ్ఞానయాత్ర

పాతతుంగపాడు గ్రామంలోని జడ్పీ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థులుసోమవారం రామచంద్రపురంలోని ఆర్టోస్ శీతలపానీయ పరిశ్రమను సందర్శించారు. ప్రిన్సిపల్ కమలాదాస్ మాట్లాడుతూ విజ్ఞాన యాత్రలో భాగంగా అక్కడకు వెళ్లి, వివిధ దశల్లో డ్రింక్ తయారీని తెలుసుకున్నారన్నారు. క్షేత్రపర్యటనలతో ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చన్నారు. ప్రధానోపాధ్యాయుడు కమలాదాస్, మెంటర్ బి.శ్రీనును జిల్లా సైన్స్ అధికారి నెహ్రూ అభినందించారు. – న్యూస్‌టుడే, రాజానగరం

నేలపై ప్రమాదం..

శాటిలైట్‌సిటీ బి-బ్లాక్ తాగునీటి ట్యాంక్ పక్కన ఉన్న బోర్ తీగ ప్రమాదకరంగా నేలపై ఉంది. రక్షణ పైపు లేకుండా నేలపై వదిలేశారు. తాగునీటిని పట్టుకునే మహిళలు, చిన్నారులు ఆ ప్రాంతంలో తిరుగుతుంటారు. ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు పరిశీలించి, రక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. – న్యూస్‌టుడే, మోరంపూడి

నరసాపురంలో వివరాలు సేకరిస్తున్న కమిషనర్ రాహుల్ మీనా, అధికారులు

బాధితులను పరామర్శిస్తున్న బత్తుల వెంకటలక్ష్మి

నరసాపురంలో పశువుల నుంచి రక్త నమూనాల సేకరణ

కల్తీ కలకలం.. యంత్రాంగం అప్రమత్తం

కోరుకొండ, రాజానగరం: లాలాచెరువు పరిధిలోని అనూరియా ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనమైంది. దీని మూలాలు కోరుకొండ మండలం నరసాపురంలో ఉండటంతో జిల్లా యంత్రాంగం అంతా సోమవారం ఇక్కడకు వచ్చింది. పాల కల్తీ ఘటనకు సంబంధించి స్వరూప్‌నగర్‌లో 31 మంది నుంచి రక్తనమూనాలు సేకరించారు. పాలచర్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డా.బెనడిక్ట్, టెక్నీషియన్ అలీ ఇంటింటికీ వెళ్లి నమూనాలు తీసుకున్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో బాలప్రకాష్ పర్యవేక్షించారు. ● ఒక పాల క్యానులోనే కల్తీ జరిగినట్లు తెలుస్తోందని ఏలూరు రేంజీ డీఐజీ అశోక్‌కుమార్ తెలిపారు. కోరుకొండ మండలం నరసాపురంలోని పాల వ్యాపారి గణేష్ పాలకేంద్రాన్ని సోమవారం రాత్రి ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ దర్యాప్తు, ఫోరెన్సిక్ బృందాలు వేగంగా విచారణ చేస్తున్నాయన్నారు. త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. కేంద్రంలోని వస్తువులను ఆయనే స్వయంగా ఫొటోలు, వీడియోలు తీసుకున్నారు. * నరసాపురంలో కలెక్టర్ కీర్తి చేకూరి, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, ఎస్పీ నరసింహకిషోర్, ఆర్డీవో కృష్ణనాయక్, డీపీహెచ్‌వో శ్రీనివాస్ పర్యటించారు. పాలకేంద్రాన్ని పరిశీలించి, గ్రామస్థులు, రైతులతో మాట్లాడారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సతీమణి వెంకటలక్ష్మి అధికారులతో పాటు గ్రామంలో పర్యటించారు.

ఆర్థిక చేయూత..: స్వరూప్ నగర్ కాలనీవాసి రాధాకృష్ణ మూర్తి ఆక్యూట్ రీనాల్ ఫెయిల్యూర్‌తో మృతిచెందడంతో సోమవారం నియోజకవర్గ శాసనసభ్యుడు బత్తుల బలరామకృష్ణ సతీమణి, 'నా సేన కోసం నా వంతు'కమిటీ కో-ఆర్డినేటర్ వెంకటలక్ష్మి మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి రూ.50,000 ఆర్థిక సాయం అందించారు. కాలనీలోని అదే సమస్యతో చికిత్స పొందుతున్న బాధితుల ఇళ్లకు వెళ్లి ఆరోగ్యపరిస్థితి తెలుసుకున్నారు.

'చలో విజయవాడ' విజయవంతానికి పిలుపు

రాజానగరం: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక పింఛనుదార్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) ఈనెల 25న చలో విజయవాడ నిర్వహిస్తోంది. దీనిని విజయవంతం చేయాలని సంఘ రాష్ట్ర ఎయిడెడ్ కన్వీనర్ ఎస్.జె.త్రినాథ్‌బాబు, సంఘ మండల శాఖ అధ్యక్షుడు బండి ధర్మరాజు, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఆర్థిక కార్యదర్శి వీరబాబు కోరారు. సోమవారం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. 12వ వేతన సంఘాన్ని నియమించాలని, ఐఆర్ 30 శాతం ప్రకటించాలని, పాత పింఛను విధానం పునరుద్ధరించాలని, పీఎఫ్ సరెండర్ లీవ్ బకాయిలు చెల్లించాలని తదితర సమస్యలపై కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

బాధిత కార్మికుడికి న్యాయం చేయండి..

వి.ఎల్.పురం: నరేంద్రపురం గ్రామపరిధిలోని ఐశ్వర్య ఆగ్రో ఫుడ్ ఇండస్ట్రీస్‌లో ప్రమాదానికి గురైన బాధిత కార్మికుడు ఎస్.కె.బాషాకు న్యాయం చేయాలంటూ ఐఎఫ్‌టీయూ, రైతుకూలీ సంఘం నాయకులు డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. బాధిత కార్మికుడికి పూర్తిస్థాయి వైద్యం చేయించడంతోపాటు రూ.15 లక్షల నష్టపరిహారం పరిశ్రమ యాజమాన్యం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ పీజీఆర్‌ఎస్‌లో అధికారులకు వినతిపత్రం అందించారు.

పరీక్షా సమయం

బొమ్మూరు: ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయి. హుకుంపేటలో ఎస్.ఆర్.కళాశాలలో పరీక్ష రాయాలంటే విద్యార్థులు జాతీయ రహదారి దాటి వెళ్లాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో పిల్లలు, తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు.

నిబంధనలకు నీళ్లు.. రహదారులకు తూట్లు

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: ఇసుక దందా అక్రమార్కులకు వరంగా మారుతోంది. నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు, అధికారుల సూచనలు పాటించకుండా పరిమితికి మించి అధిక లోడుతో ఇసుక రవాణా చేస్తున్నారు. రవాణా శాఖ ఆదేశాలు విస్మరించి పరిమితికి మించిన సామర్థ్యంతో వాహనాలు తిప్పుతున్నారు. విపరీతమైన లోడుతో వెళ్తున్న భారీ వాహనాలతో రూ.కోట్లు వెచ్చించి నిర్మిస్తున్న రహదారులు ధ్వంసమవుతున్నాయి. ఇసుక రీచ్‌ల నుంచి రాజమహేంద్రవరంతో పాటు విశాఖ, తెలంగాణలోని పలు ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్నారు. అనుమతి పొందిన ఇసుక ర్యాంపుల నుంచి వాహనాలకు జారీ చేసే వే బిల్లుల్లో కూడా లోడు నిబంధనలను ఎవరూ పాటించట్లేదు. ఫలితంగా రహదారులు ఛిద్రమై వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు.

పరిమితికి మించి తరలింపు..

లారీలు, టిప్పర్లలో టైర్ల సంఖ్య బట్టి సామర్థ్యాన్ని నిర్ణయిస్తారు. 14 చక్రాల లారీకి 30 టన్నుల లోడు వేసేందుకు మాత్రమే అనుమతి ఉన్నా, 40 నుంచి 50 టన్నులు తరలిస్తున్నారు. 12 చక్రాల లారీకి 25 టన్నుల వరకే అనుమతి ఉన్నా 40 టన్నుల లోడు ఇసుక బిల్లులు లేకుండా వాహనాల్లో తరలిస్తుండటం గమనార్హం. రాజమహేంద్రవరం గ్రామీణంలోని బాలాజీపేట, రాజవోలు, బొమ్మూరు, కాతేరు, కొంతమూరుల్లోని రోడ్లు దెబ్బతింటున్నాయి. నియంత్రించాల్సిన అధికారులు పట్టించుకోవట్లేదని స్థానికంగా పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి.

బాలాజీపేటలో అధిక లోడుతో వెళ్తున్న ఇసుక లారీ

లింకు డాక్యుమెంట్ పోయినది

శ్రీమతి గోకిన శ్రీరామలక్ష్మి, W/o సాయిబాబు, D.No.56-7-65, విద్యానగర్, రాజమహేంద్రవరం అర్బన్, E.G.Dt, AP-533105 నందు నివసిస్తున్నారు. వీరికి చెందిన లింకు డాక్యుమెంట్ నెం. 8/1994 OF SRO రాజానగరం Dt:24-03-1994 ఈ డాక్యుమెంట్‌తో లాలాచెరువులో గల మా బంధువుల ఇంటి వద్దనుండి బొమ్మూరు సెంటర్‌కి ఆటోలో వెళ్తుండగా మార్గమధ్యలో పడిపోయినది. దొరికినవారు తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

94904 40033

అంగన్‌వాడీ కార్యకర్తల ఆందోళన

రాజానగరం: సమస్యల పరిష్కారం కోరుతూ రాజానగరం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు సోమవారం కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేశారు. ప్రాజెక్ట్ అంగన్‌వాడీ కార్యకర్తల నాయకురాలు ఎం.మార్తమ్మ మాట్లాడుతూ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, గ్రాడ్యుటీ అమలు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న 164 సూపర్‌వైజర్ పోస్టులు భర్తీ తదితర డిమాండ్లు అమలు చేయాలని కోరారు. అంగన్‌వాడీ సంఘ కార్యదర్శి పి.సుజాత, సెక్టార్ లీడర్ యు.విశాలి, సంఘ నాయకురాలు కె.కల్యాణి, ఎం.వెంకటలక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

టెండరు ప్రకటన

బి.ఆర్.కె.రాయల్ సిటీ, రాజమండ్రి నందు లీ పెయింటింగ్ పనులు మరియు సి.సి. టీవి కెమెరాలు సరఫరా & ఇన్‌స్టలేషన్ పనుల నిమిత్తం అనుభవజ్ఞులైన ఏజెన్సీలు / కాంట్రాక్టర్ ల నుండి కొటేషన్లు ఆహ్వానిస్తున్నాము. సైట్ విజిట్ మరియు పూర్తి వివరాల కోసం సంప్రదించండి. ఫోన్ : 9030752155

మేనేజ్‌మెంట్ కమిటీ

BRK Royal City Flat Owners Association
Opp : East Railway Station, Aava Road, Rajahmundry, E.G.District, A.P

క్షణాల్లో నగలు మాయం: అంతర్ జిల్లా నేరస్థురాలి చేతివాటం

అమలాపురం పట్టణం: ఆటోలు, బస్సుల్లో ప్రయాణిస్తూ ప్రయాణికుల లగేజీ, హ్యాండ్ బ్యాగ్‌ల్లోని విలువైన వస్తువులను చోరీ చేసే మహిళను పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం అమలాపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ రాహుల్‌మీనా ఆ వివరాలు వెల్లడించారు. ఉప్పలగుప్తం మండలం బొరాయిపాలేనికి చెందిన తాటికొండ సత్యదేవి, ఆమె భర్త.. దుస్తులు కొనేందుకు సొంత ఆటోలో ఆదివారం రాత్రి అమలాపురం వచ్చారు. హైస్కూల్ సెంటర్ నుంచి గోఖలే సెంటర్ మధ్య ఓ మహిళ ప్రయాణికురాలి మాదిరి చంటిబిడ్డను ఎత్తుకుని వారి ఆటో ఎక్కి క్షణాల వ్యవధిలో దిగిపోయింది. ఇంతలో 3 తులాల బంగారు ఆభరణాలు ఉన్న తన హ్యాండ్ బ్యాగు పోయినట్లు సత్యదేవి గుర్తించారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేశారు. సీసీ టీవీ ఫుటేజీ పరిశీలించి, ఆటోలో ప్రయాణించిన మహిళ చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. గోకవరంలోని డ్రైవర్స్ కాలనీకి చెందిన మండి శివపార్వతి చేసినట్లు గుర్తించి అరెస్టు చేశారు. ఆ నగలతో పాటు గతంలో చోరీ చేసిన రూ.20.5 లక్షల విలువైన 141.350 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.

ఆకతాయి చేష్టలు.. తీగలకు నిప్పులు

మోరంపూడి, న్యూస్‌టుడే: పిడింగొయ్యి నుంచి బుచ్చయ్యనగర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కనే కొందరు ఆకతాయిలు మంటలు వేశారు. 11 కేవీ విద్యుత్తు తీగలు కాలి పడిపోయాయి. అటుగా వెళ్తున్న పంచాయతీ సిబ్బంది షేక్ కరీముల్లా, మరుకుర్తి దుర్గారావు లైన్‌మెన్‌కు సమాచారం అందించారు. వాటికి విద్యుత్తు సరఫరా నిలిపేసి, మంటలు ఆర్పడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు.

మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడముట్టించితిని, విశ్వాసము కాపాడుకొంటిని. 2 తిమోతి 4:7

ఆదరణ కూడిక

ది. 24-02-2026, మంగళవారం ఉ॥ 10.00 గం॥లకు
జి.డి.ఎమ్. మిత్కా ప్రార్థన మందిరము
బాలాజీపేట రాజమండ్రి

ప్రార్థన ప్రాణంగా, విశ్వాసమే ఊపిరిగా, అనేకులకు ఆదర్శంగా నిలిచి, మీ ప్రేమను మాకు పంచిన మీకు మా వందనం.

శ్రీమతి తాడిపర్తి లిల్లీప్రసన్న M.Pharmacy
జననం: 04-11-1972 మరణం: 18-02-2026

ఇట్లు: భర్త: టి.వి.శ్రీధర్

కుమార్తె: లలిత ప్రియ B.Arch, M.Sc (PM) London
కుమారుడు: ప్రిన్స్, M.Tech

శ్రీమతి & శ్రీ డా॥ కామంచిలి సుకుమార్, రిటైర్డ్ సివిల్ సర్జన్
శ్రీమతి & శ్రీ కామంచిలి సిద్ధుకుమార్, సూపరింటెండింగ్ ఇంజినీర్, జెన్‌కో
శ్రీమతి & శ్రీ కామంచిలి ప్రసన్నకుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, పంచాయతీరాజ్

కెనరా బ్యాంకు (సిండికేట్ బ్యాంకు), దివాన్‌చెరువు
13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఖాతాదారుల అత్యుత్తమ సేవలో కెనరా బ్యాంకు, దివాన్‌చెరువు బ్రాంచ్ నేటికి 12 వసంతాలు పూర్తి చేసుకొని 13వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ శ్రీ A.తిరుమల వెంకటేష్‌బాబు గార్కి ఇతర సిబ్బంది అందరికీ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
A.తిరుమల వెంకటేష్‌బాబు గారు, బ్రాంచ్ మేనేజర్
దాసరి శ్రీనివాసరావు

కెనరా బ్యాంకు (సిండికేట్ బ్యాంక్) - దివాన్‌చెరువు
13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బత్తుల నాగేశ్వరరావు (నాగు)

కెనరా బ్యాంకు (సిండికేట్ బ్యాంక్) - దివాన్‌చెరువు
13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీలక్ష్మి గణపతి ఫ్రూట్స్ - దివాన్‌చెరువు
అన్నవరం, పందికట్ల నాగు, దివాన్‌చెరువు

కెనరా బ్యాంకు (సిండికేట్ బ్యాంక్) - దివాన్‌చెరువు
13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
SD గ్రూప్స్ - శ్రీ హర్షిత EM స్కూల్

కెనరా బ్యాంకు (సిండికేట్ బ్యాంక్) - దివాన్‌చెరువు
13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
తిక్కన మురళకృష్ణ, దివాన్‌చెరువు
S/o తిక్కన అన్నవరం

కెనరా బ్యాంకు (సిండికేట్ బ్యాంక్) - దివాన్‌చెరువు
13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బాయిడి దుర్గారావు

కెనరా బ్యాంకు (సిండికేట్ బ్యాంక్), దివాన్‌చెరువు
13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
గొల్లపల్లి వెంకటేశ్వరరావు

కెనరా బ్యాంకు (సిండికేట్ బ్యాంక్) - దివాన్‌చెరువు
13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
చల్లపల్లి సత్యనారాయణ
రంగంపేట

కెనరా బ్యాంకు (సిండికేట్ బ్యాంక్) - దివాన్‌చెరువు
13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మట్ట దుర్గారావు

కెనరా బ్యాంకు (సిండికేట్ బ్యాంక్) - దివాన్‌చెరువు
13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మల్లారపు సత్యానందం

కెనరా బ్యాంకు (సిండికేట్ బ్యాంక్) - దివాన్‌చెరువు
13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వంక వీర వెంకట సత్యనారాయణ
శ్రీ సూర్య ఏజెన్సీస్, దివాన్‌చెరువు

కెనరా బ్యాంకు (సిండికేట్ బ్యాంక్) - దివాన్‌చెరువు
13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
తణుకు నాగేశ్వరరావు
ల్యాండ్‌లార్డ్, రియల్‌ఎస్టేట్, దివాన్‌చెరువు

కెనరా బ్యాంకు (సిండికేట్ బ్యాంక్) - దివాన్‌చెరువు
13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కడియం దుర్గారావు
Cell: 99125 19556, 99491 75469

13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కెనరా బ్యాంకు (సిండికేట్ బ్యాంక్) - దివాన్‌చెరువు
లక్కు
శ్రీలలిత వెడ్డింగ్

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

సెల్ టవర్ నిర్మాణంపై ఆందోళన

పనులను అడ్డుకున్న స్థానికులు

నిడదవోలు : మండలంలోని శెట్టిపేటలో జనావాసాల మధ్య చేపడుతున్న సెల్ టవర్ నిర్మాణ పనులను తక్షణమే నిలుపుదల చేయాలని కోరుతూ సోమవారం స్థానికులు అడ్డుకుని ఆందోళనకు దిగారు. శెట్టిపేట గొల్లగూడెం నుంచి బొడవసేట వెళ్లే రహదారిలో ఒక ప్రైవేటు సంస్థ సెల్ టవర్ నిర్మిస్తోంది. ఈ ప్రాంతంలో 200 కుటుంబాలు, పక్కనే జడ్పీ ఉన్నత పాఠశాల ఉంది, సెల్ టవర్ నిర్మాణం వల్ల ప్రజలు, విద్యార్థులు అనారోగ్యం బారినపడే ప్రమాదం ఉందన్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని టవర్ నిర్మాణ పనులను నిలుపుదల చేయాలని వారు కోరారు.

స్మార్ట్ మీటర్ల బిగింపు నిలిపివేయాలి

దేవరపల్లి : ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన స్మార్ట్ మీటర్ల బిగింపును దేవరపల్లిలో నిలిపివేయాలని చంద్రబాబు నాయుడు కాలనీ అభివృద్ధి కమిటీ కార్యదర్శి ఆడపా సుబ్బారావు డిమాండ్ చేశారు. గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని వ్యతిరేకిస్తూ దేవరపల్లి విద్యుత్తుశాఖ కార్యాలయం వద్ద సోమవారం ఆందోళన చేపట్టి, ఏఈ సీహెచ్ వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు ఉండవల్లి కృష్ణారావు, సీపీఐయం మండల కన్వీనర్ ఎస్.భగత్, అయినపర్తి శ్రీనివాసరావు, ఆడపా గోవర్ధన, యాగంటి సత్యనారాయణ, ఒరుగంటి రామరాజు, పాల్గొన్నారు.

ముగిసిన కల్యాణోత్సవాలు

ఉండ్రాజవరం : మండలంలోని మోర్తలో కొలువైన గోరేశ్వరుని కల్యాణోత్సవాలు ముగిసిన సందర్భంగా సోమవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు, అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

తాగునీటి సమస్య పరిష్కారం..

దేవరపల్లి : దేవరపల్లి పంచాయతీ పరిధిలో అచ్యుతాపురం-బుచ్చియ్యపాలెం రహదారిలో ఉన్న బోరు మరమ్మతులకు గురవడంతో రెండు రోజుల నుంచి ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను డిప్యూటీ ఎంపీడీవో వై.రాజారావు దృష్టికి తీసుకెళ్లగా స్పందించి సిబ్బందిని పంపి మరమ్మతులు చేయించారు.

పలకకు మరమ్మతులు..

తాళ్లపూడి : మలకపల్లిలోని అంబేడ్కర్ వీధిలో రోడ్డు మధ్యలో మురుగు కాలువపై పగిలిన సిమెంట్ పలకకు మరమ్మతులు చేశారు. ఈనెల 11న 'ఈనాడు'లో 'పలక పగిలి ప్రమాదకరంగా' శీర్షికన ప్రచురితమైన వార్తా కథనానికి సర్పంచ్ రాపాక రాజేశ్వరి, ఇన్‌ఛార్జి కార్యదర్శి కామేశ్వరి స్పందించి ఈ పనులు చేయించారు.

మురుగు పారక ఇక్కట్లు

సమస్య : శ్రీనివాసపురం ప్రధాన డ్రెయిన్‌లో చెత్తాచెదారం పేరుకుపోయి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. డ్రెయిన్ వెంబడి పిచ్చి మొక్కలు పెరిగి శుభ్రత పనులు సరిగ్గా జరగడం లేదు.
- ఎస్.నాగేశ్వరరావు, కొవ్వూరు

సమాధానం : డ్రెయిన్‌లో మురుగు పారడంతోపాటు పిచ్చి మొక్కలను తొలగించే పనులు చేపడతాం.
- సీహెచ్ వెంకటేశ్వర్లు, పురపాలక కమిషనర్

- న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

దుర్వాసనతో అవస్థ..

సమస్య : ప్రకాశరావుపాలెంలో కృష్ణుడి ఆలయం వీధిలో డ్రెయిన్ పూడుకుపోవడంతో మురుగు రోడ్డుపై చేరుతోంది. ఆ ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతుండడంతో ఇబ్బంది పడుతున్నాం.
- స్థానికులు

సమాధానం : డ్రెయిన్‌లో పూడికతీత చర్యలు చేపడతాం.
- లావణ్యవతి, పంచాయతీ కార్యదర్శి

- న్యూస్‌టుడే, నల్లజర్ల

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కొవ్వూరు: 80085 74497
నిడదవోలు: 80085 74501, గోపాలపురం: 91212 29084

కలల గూడు.. సాకారానికి అడుగులు

• మూడు నియోజకవర్గాల్లో 12,632 మందికి లబ్ధి

న్యూస్‌టుడే, తాళ్లపూడి, కొవ్వూరు పట్టణం

పేదలకు సొంత గూడు సాకారం దిశగా అడుగులు పడుతున్నాయి. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) 2.0 పథకం కింద సొంత స్థలం ఉన్న పేద, మధ్యతరగతి ప్రజలు ఇంటి కోసం దరఖాస్తు చేసుకోవాలని గతంలో ప్రభుత్వం సూచించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున దరఖాస్తులు రాగా గృహ నిర్మాణశాఖ అధికారులు క్షేత్రస్థాయి సర్వే పూర్తి చేసి తుది నివేదిక అందించారు. అర్హులందరికీ ఏప్రిల్ నుంచి కేంద్ర ప్రభుత్వం కొత్త ఇళ్లను మంజూరు చేయనుంది.

వైకాపా హయాంలో మంజూరు చేసి నిర్మాణాలు పూర్తికాని ఇళ్లపై అధికారం మారిన వెంటనే కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ ప్రక్రియ వచ్చే నెల 3వ తేదీ వరకు కొనసాగనుంది.

అత్యంత పేదలకే తొలి ప్రాధాన్యం..

ప్రభుత్వం దృష్టి సారించిన విషయం తెలిసిందే. దీంతోపాటు కొత్త గృహాలను మంజూరు చేసే దిశగా లబ్ధిదారుల నుంచి వివరాలు సేకరించారు. గృహనిర్మాణశాఖ అధికారులు సర్వే చేసి వివరాలను కేంద్రప్రభుత్వ పోర్టల్‌కు పంపించారు. ఇందులో అత్యంత పేదలకే తొలిప్రాధాన్యం ఇస్తూ కేంద్రం ఇళ్లు మంజూరు చేయనుంది. వీటి నిర్మాణాలు రెండు విడతలుగా చేపట్టనున్నారు. సొంత స్థలం ఉంటే అక్కడే ఇళ్లు మంజూరు చేయనుంది. స్థలం లేకపోతే గ్రామీణప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలం కేటాయించి ఇల్లు మంజూరు చేయనున్నారు. ఇలా సొంతస్థలం ఉన్నవారు, లేనివారి వివరాలను గృహనిర్మాణశాఖ అధికారులు సేకరించారు. ఒంటరి మహిళలు, వితంతవులు, వికలాంగులు, ఎస్సీ, ఎస్టీలు, బీసీలు ఇలా ప్రాధాన్య క్రమంలో ఇళ్లను మంజూరు చేయనున్నారు.

కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల్లో ఇలా..

నియోజకవర్గం	సర్వే చేసిన దరఖాస్తులు	ఎస్సీలు	ఎస్టీలు	వికలాంగులు
కొవ్వూరు	2121	18	752	22
నిడదవోలు	2379	14	3268	18
గోపాలపురం	8132	16	665	22

ఈ పథకానికి ఇటీవల నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదముద్ర వేసింది. ఈ మూడు నియోజకవర్గాల పరిధిలో 12,632 మంది లబ్ధి పొందనున్నారు. వీటిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాతోపాటు సర్వే పూర్తయిన 12,632 దరఖాస్తులు ఉన్నాయి. పీఎంఏవై (గ్రామీణ్) 2.0 కింద వచ్చిన దరఖాస్తుల్లో ఎస్సీలు 48, ఎస్టీలు 4685 మంది దరఖాస్తు చేసుకున్నారు. 62 వికలాంగులకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయి. ఈ పథకం ద్వారా నిర్మించే ఇళ్లకు రూ.1.80 లక్షల నుంచి రూ.2.39 లక్షలు ఆర్థికసాయం అందనుంది.

ఆర్థిక సాయం పెంపు..

పీఎం జన్‌మన్, స్వచ్ఛభారత్ కింద నిధులు మంజూరు కానున్నాయి. స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇచ్చే రుణం కూడా మంజూరు చేయనున్నారు.

తాళ్లపూడిలో సర్వే చేస్తున్న గృహనిర్మాణశాఖ అధికారులు

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

తాళ్లపూడి : మలకపల్లి విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో మరమ్మతులు చేపడుతున్నందున మలకపల్లి, తిరుగుడుమెట్ట, వద్దిపర్రు, పెనకనమెట్ట, పెద్దేవం, రావూరుపాడులో మంగళవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ శ్రీనివాసు తెలిపారు.

దేవరపల్లి : యాదవోలు, కృష్ణంపాలెం విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలోని 11కేవీ యాదవోలు పట్టణం, ఏజెన్సీ ఫీడర్లలో ఆవశ్యక పనుల నిమిత్తం మంగళవారం ఉదయం 9 నుంచి 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ నారాయణ అప్పారావు తెలిపారు.

కాపుల అభ్యున్నతికి కృషి చేయాలి

నల్లజర్ల : నల్లజర్లకు చెందిన రంగస్థల కళాకారుడు ఉన్నమట్ల వెంకటేశ్వరరావును సోమవారం తాడేపల్లిగూడెంలోని బీవీఆర్ కళా మందిరం వ్యవస్థాపకుడు బుద్దాల వెంకట రామారావు ఆధ్వర్యంలో గానగంధర్వ బిరుదుతో సత్కరించారు. దీనిపై నల్లజర్లలో జరిగిన సమావేశంలో హర్షం వ్యక్తం చేశారు. కాపుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలని కాపు జేఏసీ రాష్ట్ర కన్వీనర్ శెట్టిపల్లి శివనాగరాజు కోరారు. అచ్యుత సత్యనారాయణ, కందుల రవిశేఖర్, కలం సత్యనారాయణ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకాలను పునరుద్ధరించాలి

శాసన సభలో మన వాణి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : అయిదేళ్ల వైకాపా పాలనలో కొవ్వూరు నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాల నిర్వహణ పూర్తిగా విస్మరించారని.. లక్ష్యం మేరకు ఆయకట్టుకు నీరందించే ప్రణాళికకు నిధులు కేటాయించాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు కోరారు. ఆయన సోమవారం శాసనసభ సమావేశంలో మాట్లాడారు. కుమారదేవం, పైడిమెట్ట, వేగేశ్వరపురం, చాగల్లు, బ్రాహ్మణగూడెం ఎత్తిపోతల పథకాల ద్వారా 17,940 ఎకరాల ఆయకట్టుకు నీరందించాల్సి ఉందన్నారు. పంపులు, మోటార్లు పాడవడంతోపాటు కొన్ని చోట్ల మరమ్మతులకూ ఆస్కారం లేకుండా ఉందన్నారు. అయిదు పథకాల పునరుద్ధరణకు రూ. 35 కోట్లతో ప్రతిపాదనలు చేసి నియోజకవర్గ పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రికి సమస్యను వివరించామన్నారు. పనులు చేయించేందుకు ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారన్నారు. ప్రత్యేకించి పైడిమెట్ట ఎత్తిపోతల పథకంలో తొలి దశలో నాలుగు పంపులు ఉండగా రెండు, రెండో దశలో మూడింటికి ఒక పంపు మాత్రమే పని చేస్తోందన్నారు. దీంతో 4950 ఎకరాల్లో సగం భూములకే నీరందుతోందన్నారు. రూ.15 కోట్లు కేటాయించి ఈ పథకాన్ని పునరుద్ధరించాలని కోరారు. కుమారదేవంలో ట్రాన్స్‌ఫార్మరు పాడైతే దాతలు, సీఎస్ఆర్ నిధులతో మరమ్మతులు చేయించినట్లు తెలిపారు.

న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి

కొవ్వూరు పట్టణం : న్యాయబద్ధమైన తమ డిమాండ్లను పరిష్కరించాలని సహకార సంఘాల సీఈవోలు డిమాండ్ చేశారు. సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక (జేఏసీ) ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె సోమవారం కొనసాగింది. కొవ్వూరులోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆవరణలో ఉద్యోగులు వంటావార్పు కార్యక్రమం చేపట్టి నినాదాలు చేశారు. ఆయా సంఘాల సీఈవోలు మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వు 36ను తక్షణం అమలుపరచాలని, వేతన సవరణతో పాటు మధ్యంతర భృతి చెల్లించాలని, ఉద్యోగ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచాలని, గ్రాట్యూటీ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ఆరికిరేవుల, దొమ్మేరు, కాపవరం, మలకపల్లి, పశివేదల సొసైటీల సీఈవోలు చావా ప్రసాద్, కరిబండి ప్రసాద్, అమజాల నాగేశ్వరరావు, పసలపూడి రవికుమార్, బి.సాయిరామకృష్ణ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న సొసైటీల సీఈవోలు, సిబ్బంది

పాల కేంద్రాల పరిశీలన

ఉండ్రాజవరం : రాజమహేంద్రవరం ప్రాంతంలో తలెత్తిన కల్తీ పాల సమస్యకు సంబంధించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని ఆయా గ్రామాల్లోని పాల సేకరణ కేంద్రాల నిర్వాహకులు, పాడి రైతులతో సోమవారం సమావేశాలు నిర్వహించారు. పాల కేంద్రాలను పరిశీలించి నిర్వహణపై సూచనలిచ్చారు. తహసీల్దార్ పీఎన్‌డీ ప్రసాదు, వెటర్నరీ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

అర్జీల సత్వర పరిష్కారమే ధ్యేయం

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : అర్జీల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు. కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో 14 మంది నుంచి ఆమె అర్జీలను స్వీకరించారు. కుక్కల బెడద, అండగల్, 1బీలో పేరు మార్పు, నిషేధిత జాబితాలో చేరిన భూమిని ఇప్పించాలని, మురుగు సమస్య నుంచి పంట భూములను కాపాడాలని, ప్రధాన రహదారికి ఇరువైపులా ఇసుక, మట్టితో ఇబ్బందులు, భూమిరీసర్వేలో భూమి వ్యత్యాసాలు, మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాల లబ్ధి తదితర అంశాలపై అర్జీలు అందాయి. డివిజన్ స్థాయిలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్జీని స్వీకరించి సమస్య వింటున్న ఆర్డీవో రాణి సుస్మిత

రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి

నల్లజర్ల, న్యూస్‌టుడే: పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ తదితర పథకాల ద్వారా లబ్ధిపొందేందుకు రైతులంతా విశిష్ట గుర్తింపు సంఖ్య కలిగి ఉండాలని జిల్లా వ్యవసాయాధికారి కె.రాబర్ట్‌పాల్ పాల్ పేర్కొన్నారు. నల్లజర్లలోని 1, 2, ప్రకాశరావుపాలెం రైతు సేవా కేంద్రాలను ఆయన సోమవారం సందర్శించి ఈ-క్రాప్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ప్రతీ రైతు ఏపీఎఫ్ఆర్ ఐడీలు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సోమశేఖరం, తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశరావుపాలెంలో సూచనలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి రాబర్ట్‌పాల్

నీటి వృథాకు అడ్డుకట్ట

ఈనాడు కథనానికి స్పందన

నిడదవోలు : పట్టణంలోని రామ్‌నగర్ మూడు డాబాల వీధి శివారులో తాగునీటి వృథాకు అధికారులు అడ్డుకట్ట వేశారు. గత కొద్ది రోజులుగా కొళాయిల నుంచి తాగునీరు వృథాగా పోతుండడంపై ఈ నెల 16న 'ఈనాడు'లో 'తాగునీరు వృథా పట్టదా..?' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టారు.

రోడ్డు మధ్యలో గుంత

దేవరపల్లిలోని గోపాలపురం వెళ్లే రహదారిలో ఇందిరమ్మ కాలనీ సమీపంలో ప్రధాన రహదారిపై గుంత పడడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దేవరపల్లి నుంచి గోపాలపురం వెళ్లడానికి కీలక మార్గం కావడంతో ఎక్కువ మంది ఇటుగా రాకపోకలు సాగిస్తుంటారు. ఆ ప్రాంతంలో విద్యుత్తు దీపాలు లేకపోవడంతో రాత్రి సమయంలో గుంతను గమనించక వాహనదారులు అందులోపడి ప్రమాదానికి గురవుతున్నారు. ఈ విషయం ర.భ. శాఖ ఏఈ శ్రీనివాస్ విజయ్ దృష్టికి తీసుకెళ్లగా గుంత పూడేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, దేవరపల్లి

బీటలువారిన సిమెంట్ రహదారి

నిడదవోలు మండలంలోని జీడిగుంట గోదావరి రేవులకు వెళ్లే మార్గంలోని సిమెంట్ రోడ్డు పలు చోట్ల బీటలువారి ప్రమాదకరంగా మారింది. ఈ రహదారిలో నిత్యం రైతుల పంటపొలాలకు వెళ్తుంటారు. వివిధ పనుల నిమిత్తం వందలాది మంది ఈ రహదారి మీదుగానే రాకపోకలు సాగిస్తారు. ఎంతో ప్రాధాన్యత గల ఈ రహదారిని పునర్నిర్మించాలని ప్రజలు, వాహన చోదకులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, నిడదవోలు

వేగ నియంత్రికలకు రంగు ఏది..?

జాతీయ రహదారి నుంచి నల్లజర్ల శివారు పోతవరం ఫ్లైఓవర్ పక్కన ఉన్న సర్వీసు రోడ్డులోకి వెళ్లే మార్గంలో వేగ నియంత్రికలకు వేసిన రంగు వెలిసిపోయింది. దగ్గరికి వచ్చేంత వరకు అవి కనిపించకపోవడంతో సడన్ బ్రేకులు వేసి ప్రమాదాలబారిన పడుతున్నారు. నల్లజర్ల, అచ్చన్నపాలెం, అనంతపల్లి సర్వీసు రోడ్లపై ఉన్న వేగనియంత్రికల వద్ద కూడా ఇటువంటి పరిస్థితే నెలకొంది. జాతీయ రహదారి ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణమూర్తిని వివరణ కోరగా తెలుపు రంగు వేస్తామన్నారు.
– న్యూస్‌టుడే, నల్లజర్ల

అంచులేక....ప్రమాదకరంగా మారి....

దేవరపల్లి ఇసుకవాగు వద్ద ప్రధాన రహదారి అంచు కుంగిపోవడంతో ప్రమాదకరంగా ఉంది. కాలువను ఆనుకుని రక్షణ గోడ లేకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు వాపోతున్నారు. సమీపంలో వేంకటేశ్వరస్వామి ఆలయం ఉండడంతో నిత్యం ఈ మార్గంలో భక్తులు రాకపోకలు సాగిస్తుంటారు. దీనిపై డిప్యూటీ ఎంపీడీవో వై.రాజారావును వివరణ కోరగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.
– న్యూస్‌టుడే, దేవరపల్లి

మత్తు పదార్థాల రవాణా : యువకుడి అరెస్టు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : మాదక ద్రవ్యాల రవాణా, అసాంఘిక కార్యకలాపాలకు ప్రయత్నిస్తున్న యువకుడిని అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ పి.విశ్వం తెలిపారు. వివరాల ప్రకారం.. పట్టణ పరిధి విజయవిహార్ కూడలి సమీపంలో బంగారమ్మ మెస్‌కు చెందిన యజ్జల సాయి కార్తిక్‌పై 2022లో గంజాయి అక్రమ రవాణా, మాదక ద్రవ్యాల నిరోధక చట్టం ప్రకారం పట్టణ స్టేషన్లో రెండు కేసులు నమోదయ్యాయి. అవి న్యాయస్థానంలో విచారణలో ఉన్నాయి. అయినా సాయికార్తిక్ ప్రవర్తనలో మార్పు రాలేదు. మాదక ద్రవ్యాల రవాణా నిరోధక చట్టం నివేదిక ఆధారంగా అతనిని ఏడాదిపాటు జైలులో నిర్బంధించాలని ఎస్పీ నుంచి ఉత్తర్వులు రావడంతో డీఎస్పీ జి.దేవకుమార్ పర్యవేక్షణలో సోమవారం ఉదయం సాయికార్తిక్‌ను అదుపులోనికి తీసుకుని రాజమహేంద్రవరం సెంట్రల్‌జైలుకు తరలించారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ : యువకుడు మృతి

• మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

చరణ్‌బాబు (పాత చిత్రం)

చాగల్లు : రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన ఎస్.ముప్పవరం గ్రామ శివారులో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. చాగల్లుకు చెందిన ఆర్.చరణ్‌బాబు(19) క్యాటరింగ్ పనులు చేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉంటున్నాడు. ఆదివారం క్యాటరింగ్ కోసం స్నేహితుడు పి.హర్షతో కలిసి ద్విచక్ర వాహనంపై నిడదవోలు బయలుదేరారు. నిడదవోలు మండలం తాడిమళ్లకు చెందిన సీహెచ్ నాని, కాటకోటేశ్వరానికి చెందిన మాధవి మరో ద్విచక్ర వాహనంపై చాగల్లు వైపు వస్తున్నారు. ఎస్.ముప్పవరం గ్రామ శివారులో చరణ్‌బాబు ప్రయాణిస్తున్న వాహనాన్ని వారు ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో చరణ్‌బాబు, నాని, మాధవిలకు తీవ్ర గాయాలయ్యాయి. హర్ష స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. క్షతగాత్రులను తొలుత నిడదవోలు ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం చరణ్‌బాబును రాజమహేంద్రవరం తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. నాని కాకినాడ, మాధవి నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. చరణ్‌బాబుకు తల్లి వెంకటలక్ష్మి, అన్నయ్య, వివాహితులైన ఇద్దరు అక్కలు ఉన్నారు. చరణ్ మృతితో వారంతా కన్నీరుమున్నీరువుతున్నారు. చరణ్‌బాబు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై హుస్సేన్ తెలిపారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

కొవ్వూరులో హాల్‌టికెట్ నంబర్లు సరి చూసుకుంటూ..

కొవ్వూరు పట్టణం, తాళ్లపూడి, నిడదవోలు, గోపాలపురం, న్యూస్‌టుడే : ఇంటర్మీడియట్ పరీక్షలు సోమవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ప్రథమ సంవత్సరం విద్యార్థులు తెలుగు, సంస్కృతం, హిందీ పరీక్షలు రాశారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు జరిగిన ఈ పరీక్షలకు విద్యార్థులంతా సకాలంలో కేంద్రాలకు చేరకున్నారు. పట్టణంలో ప్రభుత్వ బాలుర కళాశాలలో 299 మందికి 17, బాలికల కళాశాలలో 196 మందికి 19 మంది గైర్హాజరయ్యారు. కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీటి, ఇతర సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకున్నామని పర్యవేక్షక అధికారులు తెలిపారు. ● తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 352 మందికిగాను 326 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు సీఎస్ సూర్యకళ, డీవో సునీల్ తెలిపారు.
● నిడదవోలు పట్టణంలో ప్రభుత్వ బాలురు, బాలికల జూనియర్ కళాశాలలు, ఎస్ఎఫ్ఎస్‌లో రెండు కేంద్రాలు, శశి జూనియర్, సమిశ్రగూడెం వికాస్ కళాశాలలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ● గోపాలపురంలోని గౌతమి కళాశాల కేంద్రంలో 308 మంది, డా.బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల ఆశ్రమ బాలికల పాఠశాలలో 297 మంది పరీక్షకు హాజరయ్యారు.

గోపాలపురంలో డా. బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల ఆశ్రమ బాలికల పాఠశాల వద్ద సందడి

పెద్ద బోర్డులు పెట్టరూ..

కొవ్వూరు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు సుమారు 200 మంది ఉంటారు. కేంద్రం వద్ద రెండు కాగితాలపై 8 గదులకు సంబంధించి కేటాయించిన హాల్‌టికెట్ల నంబర్లు వేసి ఉంచారు. గతంలో పెద్ద బోర్డుపై అందరికీ కనిపించేలా తరగతి గదులు, వాటిలో పరీక్ష రాయాల్సిన నంబర్లను ఏర్పాటు చేసేవారు. దీంతో కేటాయించిన గదిని చూసుకోవడం సులభంగా ఉండేది. తొలి రోజు సోమవారం విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. బోర్డు, నంబర్లు రాసే కాగితాల పరిమాణాన్ని పెంచాలని పలువురు కోరుతున్నారు.

మేలైన యాజమాన్య పద్ధతులతో కందలో అధిక దిగుబడి

● ఐసీఏఆర్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుధాకర్ పాండే

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : కంద సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చని భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుధాకర్ పాండే అన్నారు. కొవ్వూరు ప్రాంతీయ ఉద్యాన పరిశోధన స్థానం, వాడపల్లిలో కంద సాగు క్షేత్రాలను సోమవారం పరిశీలించారు. కొత్త రకాల అభివృద్ధి కార్యాచరణపై శాస్త్రవేత్తలతో సామూహిక చర్చ, అంతర్జాల మాధ్యమంలో వెంకట్రామన్నగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ కె.ధనుంజయరావు, పలువురు శాస్త్రవేత్తలతో కంద పంట అభివృద్ధిపై సూచనలు చేశారు. భారత దుంప పంటల పరిశోధన సంస్థ (తిరువనంతపురం) డైరెక్టర్ డాక్టర్ జి.బైజు మాట్లాడుతూ మన దేశంలో విత్తనం ప్రాముఖ్యాన్ని తెలిపారు. కొవ్వూరు పరిశోధన స్థానంలో అభివృద్ధిపరిచిన గజేంద్ర రకం దేశంతోపాటు ఇతర దేశాల్లోనూ బాగా ప్రాచుర్యం పొందిందన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా మరిన్ని రకాలను రైతులకు అందించాలన్నదే లక్ష్యమన్నారు. జాతీయ వాణిజ్య పంటల పరిశోధన స్థానం డైరెక్టర్ డాక్టర్ శేషమాధవ్ మాట్లాడుతూ విలువ ఆధారిత ఉత్పత్తుల ప్రాముఖ్యాన్ని వివరించారు. తక్కువ కాల పరిమితిలో పండించే రకాలను వివరించారు. ఉద్యాన విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు (వెంకట్రామన్నగూడెం) డాక్టర్ రామానందం మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులను తట్టుకుని దుంప పంటలు పెరుగుతాయన్నారు. నాణ్యత గల విత్తన దుంపలను ఎంచుకోవాలన్నారు. ఐసీఏఆర్ ప్రధాన శాస్త్రవేత్త విక్రమాదిత్యపాండే, ప్రాంతీయ సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ డి.వెంకటస్వామి, సీటీసీఆర్ఐ (కేరళ) ప్రధాన శాస్త్రవేత్తలు ఆషాదేవి, షెర్లి, కొవ్వూరు ప్రాంతీయ ఉద్యాన పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త మమత, శాస్త్రవేత్త శివకుమార్, ఇతర శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

కంద సాగు క్షేత్రాన్ని పరిశీలిస్తున్న సుధాకర్ పాండే, భారత దుంప పంటల పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ జి.బైజు, శాస్త్రవేత్తలు

కనీస వేతనం ఇచ్చి.. పథకాలు అమలుచేయాలి

ఆర్డీవో కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టిన అంగన్‌వాడీ సిబ్బంది

కొవ్వూరు పట్టణం, పెరవలి : ప్రభుత్వం తమకు కనీస వేతనాలు ఇచ్చి సంక్షేమ పథకాలను అమలు చేసే అంశాలను శాసనసభలో ప్రస్తావించాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సీహెచ్ మాణిక్యాంబ అన్నారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం వద్ద అంగన్‌వాడీ ఉద్యోగులు సోమవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. దీనిని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.సుందరబాబు ప్రారంభించి మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్‌వాడీ సిబ్బందికి వేతనాలు పెరగలేదన్నారు. వారి సమస్యల పరిష్కారానికి 2023లో 42 రోజులపాటు సమ్మె చేపట్టారన్నారు. 2024లో వేతనాలు పెంచుతామని, సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినా ఫలితం లేదన్నారు. కొవ్వూరు ప్రాజెక్టు అధ్యక్షురాలు పి.విజయకుమారి, చినబ్రహ్మమ్మ, సీహెచ్ భవాని, బి.గౌతమి, జి.సుశీల, ఎ.శ్రీదేవి, మనీషాషరీఫ్ వహించగా 10 సెక్టార్ల పరిధిలోని అంగన్‌వాడీ సిబ్బంది హాజరయ్యారు. ● పెరవలిలోనూ అంగన్‌వాడీ కార్యకర్తలు రిలే నిరాహార దీక్ష చేశారు. సీఐటీయూ నాయకుడు జువ్వల రాంబాబు మద్దతు తెలిపారు. అంగన్‌వాడీల సంఘం మండల క్యాదర్శి కె. కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

మా క్లయింటు ఖమ్మం జిల్లా, ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, మామిడిగూడెం గ్రామం, డోర్ నెం. 1-34 కాపురస్తులు పేరాబత్తుల చంద్రరావు గారి కుమారుడు పేరాబత్తుల సూర్యప్రకాశరావు గారు మాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయనదేమనగా,

మా క్లయింటు ది.28-02-2015వ తేదిన పశ్చిమ గోదావరి జిల్లా, తాళ్ళపూడి మండలం, ప్రక్కిలంక గ్రామ కాపురస్తులు కందుల వీరవెంకటరామారావు గారి భార్య కందుల సత్యవేణి గారి వద్ద నుండి ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని 14,10,000/-కు క్రయము పొందుటకు వ్రాతకాలమునందు పూర్వమే దఫదఫాలుగా రూ.14,00,000/- అడ్వాన్స్‌గా చెల్లించినారు. మిగిలిన సొమ్ము 10,000/- వారు రిజిస్ట్రేషన్ సమయమున చెల్లించుటకు, వారి పేరున రెవెన్యూ రికార్డుల్లో నమోదు అయిన వెంటనే మా క్లయింటు పేరున గాని, వారు కోరిన వారి పేరున గాని క్రమమైన దస్తావేజులపై మా క్లయింటు ఖర్చులపై రిజిస్టరు చేయించుటకు అంగీకరిస్తూ వారి పేరున క్రయ అగ్రిమెంటు వ్రాయించి ఇవ్వడమైనది. దర్మిలా కందుల సత్యవేణి గారి కుమారులు 1) కందుల సూర్యనారాయణమూర్తి గారి ది.31-10-2022వ తేదిన మరియు 2) కందుల నాగ వీరాంజనేయ చంద్రశేఖర్ గారు 04-01-2023వ తేదిన కాలం చేయడం వలన, కుటుంబసభ్యుల ధ్రువపత్రం రావడం వల్ల మా క్లయింటు పేర్న క్రయదస్తావేజు వ్రాసి రిజిస్టరు చేయుట జాప్యం వాయిదాల పై వాయిదాలు పడుతూ వచ్చు చున్నది. మా క్లయింటు కోరిక మేరకు ఆస్తిని మా క్లయింటుకు ఓరల్‌గా కందుల సత్యవేణి దర్మిలా స్వాధీనం చేసినారు. అప్పటి నుండి వారు వారియొక్క సంపూర్ణహక్కులతో అనుభవించుచున్నారు. దర్మిలా మా క్లయింటు క్రయదారుడు అయిన కందుల సత్యవేణి గారి ది.11-01-2024వ తేదిన కాలం చేసినారు. మా క్లయింటు అనేక సార్లు వారి వారసులైన 1) వేదుల రోజా, 2) కత్తి భాగ్యలక్ష్మి, 3) జట్టు వెంకట నాగరత్నం, 4) నాగపూరి సూర్యకుమారి మరియు 5) పేరాబత్తుల శాంతి జాప్యం జేస్తూ, వాయిదాల పై వాయిదాలు వేయుచువచ్చినారు.

ఇట్లుండగా మా క్లయింటుకు గల అగ్రిమెంటు హక్కులను కప్పిపుచ్చి వారి హక్కులు భంగం చేయు ఉద్దేశ్యముతో పై ఆసామీలు వేదుల రోజా, 2) కత్తి భాగ్యలక్ష్మి, 3) జట్టు వెంకట నాగరత్నం, 4) నాగపూరి సూర్యకుమారి మరియు 5) పేరాబత్తుల శాంతి షెడ్యూలు ఆస్తిపై లావాదేవీ జరుపుతున్నట్లు మా క్లయింటులకు తెలియవచ్చినది. వారు చేయు లావాదేవీలు చట్టప్రకారం చెల్లనేరవు. అవి మా క్లయింటును బైండ్ చేయవని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

తూర్పు గోదావరి జిల్లా, తాళ్ళపూడి మండలం, వేగేశ్వరపురం సబ్-రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన తాళ్ళపూడి గ్రామ పంచాయితీలో గల కుకునూరు గ్రామం తాలూకు జిరాయితీ ఆర్.ఎస్.నెం. 7/1 లో య. 1-48 సెంట్లు, ఆర్.ఎస్.నెం. 3/7లో య.0-96 సెంట్లు, ఆర్.ఎస్.నెం.2/3బిలో య.0-38 సెంట్లు వెరసి య. 2-82సెంట్లు భూమి యావత్తు యాజిమెంట్ హక్కులతో సహా.

పి.ఆర్.ఎస్.మిత్ర, అడ్వకేటు
రాజమండ్రి. సెల్ నెం. 98497 13545

(c) eenadu

మండపేట

• మండపేట • అనపర్తి

పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే జోగేశ్వరరావు

తెదేపాలో చేరిక

మండపేట: స్థానిక 14వ వార్డుకు చెందిన పలువురు కార్యకర్తలు సోమవారం ఎస్సీసెల్ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు సమక్షంలో అధిక సంఖ్యలో మహిళలు తెదేపాలో చేరారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. తెదేపా పట్టణ అధ్యక్షుడు మత్తం నాగ, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఉంగరాల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలంటూ ఆందోళన

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ), అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) నాయకులు డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టీయూ, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం పీజీఆర్ఎస్‌లో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు మాట్లాడారు. ముఖ్యంగా కేశవరం, జి.యర్రంపాలెం, పుణ్యక్షేత్రం, నామవరం, శాటిలైట్‌సిటీ, మోరంపూడి గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ఆ ప్రాంతాల ప్రజలు రవాణాపరంగా ఇబ్బందులు పడుతున్నారని, ఆ గ్రామాల మీదుగా పల్లెవెలుగు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

మండపేట: 80085 74183 ద్వారపూడి: 98490 93850
అనపర్తి: 95333 66637 అంగర: 97044 16418
రాయవరం: 80085 74185

వ్యర్థాలు తొలగించారు..

సమస్య: మండపేట మండలం ఏడిద గ్రామం రథం వీధిలో రహదారి పక్కన వ్యర్థాలు పోస్తున్నారు. దీంతో దుర్వాసన వస్తోంది. దోమల సమస్య ఎక్కువగా ఉంది. -సుధాకర్, ఏడిద

పరిష్కారం: వ్యర్థాల సమస్యను పంచాయతీ కార్యదర్శి పి. శ్రీనివాస్‌కు తెలియజేయగా స్పందించారు. సిబ్బంది పంపించి చర్యలు తీసుకున్నారు. -న్యూస్‌టుడే, ద్వారపూడి

మండపేట.. బస్టాండ్ ఎక్కడట?

మండపేట, న్యూస్‌టుడే: మండపేట నియోజకవర్గ కేంద్రానికి వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రయాణికులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. బస్సుల్లో ప్రయాణిస్తున్న వారి సంఖ్య పెరుగుతున్నా కాని వారికి సౌకర్యాలు కల్పించడంలో మాత్రం అధికారులు విఫలమవుతున్నారు. ఇక్కడి బస్టాండ్‌లో నిలబడితే కాకినాడ, రాజమహేంద్రవరం వెళ్లవచ్చు. అదే బస్టాండ్ బయట రోడ్డుపై ఎండలో నిలబడితే గాని విజయవాడ, హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లలేము. ఇది మండపేట పట్టణంలోని ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య.

విజయవాడ వెళ్లాలంటే రోడ్డుమీద.. కాకినాడకు షెడ్డులో నిలబడాల్సిందే

అసలే రద్దీ.. ఆపై ఇబ్బంది..

భారీ వరిధాన్యం, పదుల సంఖ్యలో ఆసుపత్రులు, 40కి పైగా విద్యాసంస్థలు, పదుల సంఖ్యలో విద్యార్థులు, వ్యాపారం రాకపోకలతో పట్టణం నిత్యం రద్దీగా ఉంటుంది. ఇక్కడి ప్రజలు కనీసం బస్టాండ్ సౌకర్యం లేక, ఎన్ని ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే వారు కరవయ్యారు. ఏ పట్టణం అభివృద్ధి చెందాలన్నా మెరుగైన రవాణా సౌకర్యం ఉండాలి. అందుకే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రహదారులు విస్తరణతో పాటు ఎయిర్ పోర్టులను సైతం నిర్మిస్తున్నారు. మండపేటకు మాత్రం ఎటువంటి రవాణా సౌకర్యం లేకపోవడం శోచనీయం. రెండు దశాబ్దాల క్రితం ఏడిద రోడ్డులో దాతల సహకారంతో ఆర్టీసీ బస్టాండ్ నిర్మించినా రహదారి అనుకూలంగా లేక వారం కాకుండానే సర్వీసులు నిలిపేశారు. సూర్య కన్వెన్షన్ హాలు వద్ద పూర్వం లయన్స్ క్లబ్ నిర్మించిన షెల్టరే దిక్కయ్యింది. ఇటీవల మున్సిపల్ అధికారులు 40 సంవత్సరాలుగా పాతుకుపోయిన దుకాణాలను తొలగించడంతో కొంత వరకు ప్రయాణికులు ఉపశమనం కలిగింది. కేవలం ఒక వైపు వెళ్లే వారికి మాత్రమే ఇది ఆకారం సౌకర్యంగా ఉపయోగపడుతుంది. విజయవాడ, రావులపాలెం మీదుగా, రామచంద్రపురం-రాజమహేంద్రవరం వెళ్లే బస్సులు కాకినాడ వెళ్లే బస్సులు మాత్రం లోపలికి వస్తాయి. అదే బస్సులో ఇటు రావులపాలెం, విజయవాడ వెళ్లాలంటే మాత్రం ఎండన ఎండుతూ... వానకి తడుస్తూ నిలబడి ఉండాల్సిందే.

ప్రత్యామ్నాయాలు ఇవీ..

ప్రస్తుతం బస్టాండ్ పక్కన మున్సిపాలిటీకి చెందిన చెరువు గట్టు స్థలం తుప్పలతో ఖాళీగా ఉంది. 4 ఎకరాల విస్తీర్ణం గల ఆ చెరువులో బట్టలు ఉతికే అవకాశం కూడా లేదు. కొద్దిపాటి గట్టు కలిపినట్టయితే ఎటువంటి ఆశ కర్యం ఉండదు. సమీపంలో నిరుపయోగంగా ఉన్న రావుల చెరువును బస్టాండ్ అవసరాలకు కూడా పరిశీలించవచ్చు. రవాణా సౌకర్యం కోసం కొద్ది స్థలాన్ని ఇస్తే ఎంతో మేలు జరుగుతుందని స్థానికులు కోరుతున్నారు.

ఆదేశాలు లేవు బస్టాండ్ పక్కన ఖాళీ స్థలాన్ని కలిపేందుకు ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదేశాలు లేవు. అటువంటి ఆదేశాలు ఉంటే పరిశీలిస్తాం. టీవీ రంగారావు, మున్సిపల్ కమిషనర్, మండపేట

25న చలో విజయవాడ

రాయవరం, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయ, సమస్యల సాధనకై ఈనెల 25న విజయవాడలో తలపెట్టిన శంఖారావాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) సోమవారం మండల గౌరవాధ్యక్షుడు దేవరకొండ సుబ్బారావు పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, డీఏ మంజూరు, మధ్యంతర భృతి ప్రకటన, సీపీఎస్ రద్దు, పీఆర్సీ కమిషన్ నియామకం తక్షణమే జరగాలన్నారు. సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు నిర్వహించే ధర్నాకు కార్యకులు, ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు హాజరు కావాలని అన్నారు.

విద్యాభివృద్ధికి దాతల సహకారం అవసరం

రంగంపేట, న్యూస్‌టుడే : ప్రభుత్వం ప్రయివేటు సంస్థలకు ధీటుగా విద్యాభివృద్ధికి కృషి చేస్తోందని, దీనికి దాతల సహకారం అందిస్తే మరింత ప్రోత్సాహం లభిస్తుందని జిల్లా తెదేపా మాజీ ప్రధానకార్యదర్శి ఆళ్లగోవిందు అన్నారు. సోమవారం రంగంపేట మండలం వడిశలేరులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల(మెయిన్) విద్యార్థులకు ఐడీ కార్డులను వినాయక పేపరు ప్యాకింగ్స్ కంపెనీ సమకూర్చింది. సంస్థ అధినేత కె.మురళీ మోహన్‌ను గోవిందు, ప్రధానోపాధ్యాయుడు మురళీమోహన్ సత్కరించారు.

అర్తమూరులో బ్రహ్మోత్సవాలు

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని అర్తమూరు గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి 18వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఆరో రోజు కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. యజ్ఞాచార్యులు కొండూరి వెంకటరమణాచార్యులు ఆధ్వర్యంలో నిత్య పూజలు నిర్వహించారు. అనంతరం నగర సంకీర్తన, విష్ణు సహస్ర నామ పారాయణం, శ్రీవారికి ఊంజల్ సేవ వేద పండితుల మంత్రోచ్ఛరణలతో వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో సత్తి బులి స్వామి రెడ్డి, కర్రి బాపిరెడ్డి, ఉద్దగిరి ఆంజనేయులు, వెలగల శివారెడ్డి, కమిటీ సభ్యులు, మాలధారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

కోరుమిల్లిలో సాయి బాబా వారి అలంకరణ

కపిలేశ్వరపురం : మండలంలోని కోరుమిల్లిలో గోదావరి ఏటిగట్టుపై కొలువైన శ్రీ శిర్డీ సాయిబాబా ఆలయ 18వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు కాశీ కృష్ణ ఆధ్వర్యంలో స్వామివారికి విశేష పూజలు, పంచామృతాలతో అభిషేకాలు, కాకడ హారతి కార్యక్రమాలు నిర్వహించి, బాబా వారిని ప్రత్యేకంగా అలంకరించారు. పరిసర గ్రామాల భక్తులు దర్శించుకుని, పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు.

స్వర్ణ రథం వచ్చేస్తోంది..

బిక్కవోలు,న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్యం బాగుపడాలని, చెత్త రహిత గ్రామాలుగా మార్చాలనే ప్రభుత్వ ప్రయత్నాల్లో భాగంగా బిక్కవోలు మండలానికి స్వర్ణ రథం వచ్చింది. దీన్ని ఏ రోజు ఏ గ్రామాల్లో తిప్పాలో ఎంపీడీవో శ్రీనివాస్ షెడ్యూలు రూపొందించి సోమవారం విడుదల చేశారు. దాని ప్రకారం సోమవారం ఇల్లపల్లి, రంగాపురం గ్రామాల్లో, మంగళవారం బలభద్రపురం, కాపవరం, బుధవారం పందలపాక, కొమరిపాలెం, తొస్సిపూడి, గురువారం బిక్కవోలు, ఆర్.ఎస్.పేట, శుక్రవారం ఆరికిరేవుల, మెళ్లూరు, శనివారం కొంకుదురు, ఊలపల్లి గ్రామాల్లో చెత్తను సేకరిస్తుంది. అట్టపెట్టెలు, ప్లాస్టిక్ వస్తువులు, ఇనుప ముక్కలు సేకరించి వాటికి ధర నిర్ణయించి నిత్యావసరాలు అందిస్తారని వెల్లడించారు.

పురాతన ఆలయాలు... పట్టించుకుంటే మేలు..

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలం కోరుమిల్లిలోని నవ జనార్దన స్వామి ఆలయాల్లో ఒకటిగా విరాజిల్లుతున్న జనార్దన స్వామి ఆలయం, ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన ఉగ్ర నరసింహ స్వామి ఆలయాలకు రక్షణ కరవైంది. భారీగా వర్షాలు పడితే ఆలయం ప్రాంగణంలోకి అడుగు పెట్టే పరిస్థితి లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఆలయాల ఎదురుగా ఉన్న సీసీ రోడ్డు సుమారు రెండు అడుగుల మెరక అవడంతో వర్షపు నీరు నేరుగా గర్భగుడిలోకి వెళ్లిపోతుంది. ఆ సమయంలో గర్భాలయం, అంతరాలయాలతో పాటు, ఆలయ ప్రాంగణం మొత్తం బురదమయంగా మారుతోందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు ముఖ మండపం స్లాబు తరచూ పెచ్చులూడి పడుతుండడంతో భయాందోళనలకు గురవుతున్నారు. స్వామివారిని ఉత్సవాల సమయంలో ఊరేగించే రథానికి ప్రత్యేక స్థలం లేకపోవడంతో, గుడి ఎదురుగా ఉన్న రహదారి వద్ద ఉంచి పరదాలు కప్పుతున్నారు. రథాలకు రక్షణ లేకపోవడంతో ప్రత్యేకశాల నిర్మించి ఆలయాన్ని పునర్నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

మండపంలో పెచ్చులూడుతున్న స్లాబు

పునర్నిర్మాణానికి సానుకూల స్పందన

ఈ రెండు ఆలయాలను నిర్మించడానికి ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. పుష్కరాల నిధులతో ఆలయాలను పునర్నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపించాము. దేవదాయ శాఖ ఉన్నతాధికారులతో పాటు, ఆర్కియాలజీ నిఋలు ఆలయాలను తనిఖీ చేసి పునర్నిర్మాణానికి సానుకూలంగా స్పందించారు. నిధులు విడుదలైతే వచ్చే పుష్కరాల లోపు నిర్మాణాలు పూర్తిచేయడానికి చర్యలు చేపడతాం

– కార్యనిర్వహణాధికారి, రామకృష్ణ

నిబంధనలకు నీళ్లు.. రహదారులకు తూట్లు

ధవళేశ్వరం : ఇసుక దందా అక్రమార్కులకు వరంగా మారుతోంది. నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు, అధికారుల సూచనలు పాటించకుండా పరిమితికి మించి అధిక లోడుతో ఇసుక రవాణా చేస్తున్నారు. రవాణా శాఖ ఆదేశాలు విస్మరించి పరిమితికి మించిన సామర్థ్యంతో వాహనాలు తిప్పుతున్నారు. విపరీతమైన లోడుతో వెళ్తున్న భారీ వాహనాలతో రూ.కోట్లు వెచ్చించి నిర్మిస్తున్న రహదారులు ధ్వంసమవుతున్నాయి. ఇసుకు రీచ్‌ల నుంచి రాజమహేంద్రవరంతో పాటు విశాఖ, తెలంగాణలోని పలు ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్నారు. అనుమతి పొందిన ఇసుక ర్యాంపుల నుంచి వాహనాలకు జారీ చేసే వే బిల్లుల్లో కూడా లోడు నిబంధనలను ఎవరూ పాటించట్లేదు. ఫలితంగా రహదారులు ఛిద్రమై వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు.

పరిమితికి మించి తరలింపు..

లారీలు, టిప్పర్లలో టైర్ల సంఖ్య బట్టి సామర్థ్యాన్ని నిర్ణయిస్తారు. 14 చక్రాల లారీకి 30 టన్నుల లోడు వేసేందుకు మాత్రమే అనుమతి ఉన్నా, 40 నుంచి 50 టన్నులు వరకు తరలిస్తున్నారు. 12 చక్రాల లారీకి 25 టన్నుల వరకే అనుమతి ఉన్నా 40 టన్నుల లోడుకు బిల్లులు లేకుండా వాహనాల్లో ఇసుక తరలిస్తున్నారు. రాజమహేంద్రవరం గ్రామీణంలోని బాలాజీపేట, రాజవోలు, బొమ్మూరు, కాతేరు, కొంతమూరుల్లోని రోడ్లు దెబ్బతింటున్నాయి. అధికారులు పట్టించుకోవట్లేదని స్థానికంగా పెద్దఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి.

నన్నయ విశ్వవిద్యాలయంతో తరమండల్ ఒప్పందం

రాజానగరం: నన్నయ విశ్వవిద్యాలయం, తరమండల్ టెక్నాలజీస్ మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరిందని వీసీ ఎస్.ప్రసన్నశ్రీ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ఇంజినీరింగ్, పీజీ విద్యార్థులకు స్పేస్, డిఫెన్స్, క్వాంటం టెక్నాలజీలో మైనర్ స్పెషలైజేషన్ కోర్సులు తీసుకొచ్చేందుకు ఈ ఒప్పందం ఉపయోగపడుతుందన్నారు. పరిశ్రమ నిపుణుల ద్వారా బోధన, కార్యశాలలు, ఇంటర్న్‌షిప్‌లు లభిస్తాయన్నారు. భౌతికశాస్త్ర విభాగాధిపతి శీలం రాజ్యలక్ష్మి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ వి. పెర్సిస్‌ను అభినందించారు. రిజిస్ట్రార్ కె.వి.స్వామి, తరమండల్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు, సీఈవో ఎ.వినీల్ జుఢ్సన్ పత్రాలను మార్చుకున్నారు. ● నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఎస్.ప్రసన్నశ్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా 40 ఏళ్లు పూర్తి చేసుకోవడంతో ఆమెను సత్కరించారు.

పిల్లలను బడిలో చేర్పించాలని వినతి

అంగర : కపిలేశ్వరపురం మండలంలోని ఇటుక బట్టీల కార్మికులకు చెందిన బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని ఆలమూరు శ్రమ స్వచ్ఛంద సంస్థ సభ్యులు అధికారులను కోరారు. ఈ మేరకు మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో సీడీపీవో పూర్ణిమ, ఎంఈవో తాతారావులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ శేషగిరిరావు మాట్లాడుతూ మండలంలోని 94 ఇటుక బట్టీల్లో రాష్ట్రంలోని అనేక జిల్లాలతో పాటు, పశ్చిమ బెంగాల్, కలకత్తా, ఒడిశా రాష్ట్రాల నుంచి 416 కుటుంబాలు పని చేస్తున్నాయని అన్నారు. వారిలో 18 ఏళ్ల లోపు పిల్లలు 135 మంది ఉన్నారని, వారందరినీ సర్వే చేసి స్థానిక అంగన్‌వాడీలు, పాఠశాలల్లో చేర్పించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు నాగరాజు, భవాని, దుర్గారావు పాల్గొన్నారు.

ఎంఈవోకు వినతి అందజేస్తున్న సంస్థ సభ్యులు

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

రాయవరం, రంగంపేట, మండపేట, అనపర్తి గ్రామీణం న్యూస్‌టుడే: రాయవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. సోమవారం తొలి రోజు పరీక్షలకు 248 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 233 మంది హాజరైనట్లు ముఖ్య పర్యవేక్షణాధికారి(సీఎస్) చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. డీవో సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలకు చెందిన వారిలో 15 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. మండపేట గ్రామీణ సీఐ పి.దొరరాజు పరీక్షా కేంద్రాన్ని సందర్శించి 144 సెక్షన్ అమలు, కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా లైవ్ స్ట్రీమింగ్‌ను పరిశీలించారు. మంగళవారం ద్వితీయ సంవత్సర విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.

★ రంగంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని రెండు కేంద్రాలలో తెలుగు ప్రథమ సంవత్సర పరీక్ష జరిగింది. 734 మంది విద్యార్థులకు 700 మంది హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్లు బి.హేమ, ఎన్.పద్మావతి తెలిపారు.

కేటాయించిన రూములు చూసుకుంటున్న విద్యార్థులు

★ మండపేట పట్టణం పరిధిలో ఆదిత్య, విజ్ఞాన్, విద్యావికాస్, శ్రీ వైష్ణవి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం పరీక్షలు నిర్వహించారు. మొత్తం 1966 మంది విద్యార్థులకు 1884 మంది హాజరైనట్లు కస్టోడియన్ సమర్పణ కుమార్ తెలిపారు. మొత్తం 82 మంది గైర్హాజరయ్యారు. ఉదయం 9 గంటలకు పరీక్ష ప్రారంభం కాగా 8.30 గంటల నుంచి విద్యార్థులను పరీక్ష కేంద్రానికి అనుమతించారు.

★ అనపర్తి మండలంలోని అనపర్తి, లక్ష్మీనరసాపురం, అనపర్తి కొత్తూరు గ్రామాల్లోని ఎమ్ఎన్ఆర్, జీబీఆర్, గురుకుల కళాశాలల్లో నాలుగు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 1504 మంది విద్యార్థులకు 1449 మంది హాజరయ్యారని ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ తెలిపారు.

వేతనాలు పెంచాలని కోరుతూ అంగన్‌వాడీల నిరసన

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురంలోని మండపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద సోమవారం అంగన్వాడీ కార్యకర్తలు నిరసన ప్రదర్శన చేపట్టారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేశారు. మండల అధ్యక్షురాలు ఎం.బేబీ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుంచి తమకు వేతనాలు పెరగలేదన్నారు. కనీస వేతనాన్ని రూ.26,000 చేసి, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు అందరికీ సంక్షేమ పథకాలు అమలుచేయాలని, మే నెలంతా వేసవి సెలవుల జీవో ఇవ్వాలని, లబ్ధిదారులకు నాణ్యమైన సరకులు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి సీహెచ్ రాణి, ఉపాధ్యక్షురాలు ఎం.సూర్యకుమారి, సెక్టార్ లీడర్లు వి.మంగా దేవి, కమల, తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద నిరసనలో కార్యకర్తలు

హలీంకు గులాం కావాల్సిందే..!

న్యూస్‌టుడే, శ్యామలా సెంటర్ : రంజాన్ నెలను ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో చేస్తారు. రోజంతా ఉపవాసం ఉండి సాయంత్రం ప్రార్థనలు చేసి ఉపవాస దీక్ష ముగించిన అనంతరం హలీంను ఎంతో ఇష్టంగా తింటారు. పోషక విలువలతో కూడిన దీనిని తింటే రోజంతా ఉపవాస దీక్షలో కోల్పోయిన శక్తి ఒక్కసారిగా వస్తుందనటంలో సందేహం లేదు. అందుకే ఈ హలీంను ముస్లిం సోదరులతో పాటు అన్ని మతాల వారుఇష్టంగా తింటారు.

తయారీకి 10 గంటలు

హలీంను వండేందుకు ప్రత్యేకంగా పెద్ద పెద్ద బానలు, బట్టీలు ఏర్పాటు చేస్తారు. దీనిని తయారు చేసేందుకు కనీసం 8నుంచి 10గంటల సమయం పడుతుంది. ఉదయం 8గంటలకే చికెన్, మటన్‌తోపాటు జీడిపప్పు, గోధుమలు, బాదం, మసాలాలు, రవ్వ, నెయ్యి వంటి పదార్థాలను బానలో వేసి కట్టెలతో వండుతారు. దీనికి సుగంధ ద్రవ్యాలు కలిపి వండటం వల్ల ఘుమఘుమలాడే వాసన వస్తుందంటారు ఈ వంటకాన్ని తయారు చేస్తున్న షేక్ అబ్దుల్ రెహ్మాన్.. గ్రామీణ ప్రాంతాల నుంచి రాజమహేంద్రవరానికి హలీంను వండేందుకు విజయవాడ, హైదరాబాద్ నుంచి నిపుణులను తీసుకువచ్చి రాజమహేంద్రవరంలో ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసి వారిచే వండిస్తున్నారు. వీరికి అడ్వాన్స్ ఇచ్చి దుకాణాలు నిర్వహిస్తున్నారు. ఒక్కో దుకాణంలో సుమారు 20 నుంచి 30కేజీల వరకు హలీం తయారు చేస్తున్నారు. ఒక్క రాజమహేంద్రవరం జాంపేట మార్కెట్‌లో 25కుపైగా దుకాణాలు ఉండగా త్రీస్టార్ హోటల్స్, సాధారణ హోటల్లోనూ దీనిని విక్రయిస్తున్నారు. వీటి ధర రూ.150నుంచి రూ.200వరకు ఉంటుంది. ఒక్క రంజాన్ మాసంలోనే విక్రయాల విలువ రూ.కోటి దాటుతుంది. రాజమహేంద్రవరం చుట్టుపక్కల ప్రాంతాలైన కడియం, రావులపాలెం, రాజానగరం, కొంతమూరు, వడిశలేరు, రంగంపేట తదితర ప్రాంతాల నుంచి నిత్యం ఇక్కడకు వస్తుంటారని ముఖ్యంగా ఆదివారాల్లో దుకాణాలు భోజనప్రియులతో కిటకిటలాడతాయని దుకాణదారులు చెబుతున్నారు.

హలీం దుకాణం వద్ద కొనుగోలుదారుల రద్దీ

ఘనంగా సంత్ గాడ్గెబాబా జయంతి

మండపేట : భాజపా జిల్లా అధ్యక్షుడు పిలుపు మేరకు సంత్ గాడ్గెబాబా 150వ జయంతి వేడుకలు మండపేటలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. గురజాపు శ్రీనివాస్ అధ్యక్షతన రజకపేట రామాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాజపా నాయకులు కోన సత్యనారాయణ, కోటిపల్లి సాయరాం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి.. ఇద్దరికి గాయాలు

అనపర్తి గ్రామీణం : అనపర్తి మండలం పులగుర్త శివారున ఆదివారం రాత్రి జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ఇద్దరికి గాయలయ్యాయి. పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలం రేగడి గ్రామానికి చెందిన పువ్వాల కైలాష్(25) ఉపాధి నిమిత్తం మండపేట మండలం అర్తమూరులోని ఓ డెయిరీ ఫారంలో పనిచేస్తున్నారు. అతనికి భార్య, ముగ్గురు సంతానం. ఆదివారం రాత్రి కైలాష్ చెల్లూరులో పనిచేస్తున్న తన భార్య సంతు వద్దకు ద్విచక్రవాహనంపై బయలుదేరారు. అదే సమయంలో మాచవరానికి చెందిన రామకృష్ణారెడ్డి, దివ్యజ్యోతి దంపతులు తమ వాహనంపై మండపేట వెళుతున్నారు. పులగుర్త సమీపానికి వచ్చేసరికి కైలాష్ అతి వేగంగా మరో వాహనాన్ని ఓవర్ టేక్ చేస్తూ ఎదురుగా వస్తోన్న రామకృష్ణారెడ్డి ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో కైలాష్ అక్కడికక్కడే మరణించగా రామకృష్ణారెడ్డి, దివ్యజ్యోతిలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనపై సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అనపర్తి అదనపు ఎస్సై దుర్గా ప్రసాద్ తెలిపారు.

తాగిన మైకంలో సొంతింటికే నిప్పు

బిక్కవోలు : మద్యం తాగిన మైకంలో నివాసం ఉంటున్న తన ఇంటికే నిప్పు పెట్టుకున్నాడో వ్యక్తి. సోమవారం రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం ఉదయం నుంచి మద్యం మత్తులో అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కత్తి పట్టుకుని తిరిగాడు ముత్యాలు అనే వ్యక్తి. అతని ప్రవర్తన పట్ల చుట్టుపక్కల వారు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సోమవారం రాత్రి తన పూరి గుడిసెకు నిప్పు అంటించాడు. దీంతో పాటు అతని ఇంటిని ఆనుకుని ఉన్న తాతారావు అనే వ్యక్తి తాటాకు ఇల్లు, రెండు గడ్డివాములు, ఓ దుకాణం దగ్ధం అయ్యాయి. అనపర్తి నుంచి అగ్నిమాపక సిబ్బంది వెళ్లి మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రెండు సిలిండర్లు పేలినట్లు చెబుతున్నారు. పెద్ద శబ్దం రావడంతో చుట్టుపక్కల వారు భయభ్రాంతులకు గురయ్యారు. దాదాపు రూ.6 లక్షల ఆస్తి నష్టం జరిగి ఉంటుందని అంచనా వేస్తున్నట్టు అగ్నిమాపక దళ అధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

ట్రక్కును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

మండపేట, న్యూస్‌టుడే: స్థానిక విజ్ఞాన్ కళాశాల సమీపంలో సోమవారం సాయంత్రం ఆర్టీసీ బస్సు ట్రక్కును ఢీకొన్న సంఘటనలో త్రుటిలో ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సామర్లకోట వెళుతున్న ఆర్టీసీ బస్సు ఇనుప రాడ్లతో వెళుతున్న ట్రక్కును వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు ముందు భాగం అద్దం పూర్తిగా ధ్వంసమైంది. ప్రయాణికులకు ఎవరికి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇరువర్గాల మధ్య రాజీ కుదరడంతో ఎవరి దారిన వారు వెళ్లిపోయారు.

అద్దాలు పగిలిన ఆర్టీసి బస్సు

ఎర్రన్నాయుడు జయంతి వేడుకలు

రాయవరం: మాజీ కేంద్రమంత్రి, తెదేపా దివంగత నేత కింజరపు ఎర్రన్నాయుడి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తుల్యభాగ నదీ తీరాన ఆయన విగ్రహానికి తెదేపా గ్రామ శాఖ అధ్యక్షుడు కోట వెంకట రమణ, మండల శాఖ ఉపాధ్యక్షుడు చల్లా సత్యనారాయణ, జనసేన నాయకులు దేవిశెట్టి చిన్ని తదితరులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రాయవరం ఎంపీపీ నౌడు వెంకటరమణ ఆధ్వర్యంలో వెలమ సంఘీయుల ఎర్రన్నాయుడి విగ్రహానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు వల్లూరి శ్రీనివాస్, దొంతంశెట్టి బాల, వెలుగుబంట్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

అదనపు పరిహారం కోసం వినతి

రంగంపేట: ఏడీబీ రోడ్డు విస్తరణలో భాగంగా రంగంపేట మెయిన్ సెంటరులో ఇరువైపులా ఉన్న దుకాణాలు, ఇళ్లను ఇటీవల తొలగించారు. అవసరమైన దానికంటే 2అడుగులు అదనంగా ఇళ్లను తొలగించారని బాధితులు రాజమహేంద్రవరంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం అందించారు. తన స్థలాన్ని రోడ్డు విస్తరణ కోసం సేకరించారని, నేటికీ పరిహారం అందించలేదని స్థానిక రైతు కంటిపూడి వెంకట్రావు ఫిర్యాదు చేశారు.

లోన గంజాయి.. పైన కూరగాయలు

రూ.1.19 కోట్ల విలువైన సరకు పట్టివేత

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: గంజాయి రవాణా కోసమే రెండు వాహనాలను స్మగర్లు కొనుగోలు చేశారు. వాటికి రహస్య అరలు తయారు చేయించారు. అందులో గంజాయి ప్యాకెట్లను ఉంచి ఎవరికీ అనుమానం రాకుండా పైన కూరగాయల లోడుతో ఒడిశా నుంచి అల్లూరి జిల్లా మీదుగా వస్తూ సోమవారం పోలీసులకు పట్టుబడ్డారు. 80 ప్యాకెట్లలో 160 కేజీల గంజాయితోపాటు రెండు బొలెరోలు, ఒక కారు, మోటారు సైకిల్, తొమ్మిది సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.1.19 కోట్లు ఉంటుందని నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

● తూర్పుగోదావరి జిల్లా మండపేటలోని సైదులుపేటకు చెందిన గుల్లిపల్లి హరిబాబు (36) ప్రధాన నిందితుడు. కంప్యూటర్స్ సైన్స్ చదివాడు. 2018లో 80 కేజీల గంజాయితో పట్టుబడి జైలుకు వెళ్లాడు. అక్కడ గంజాయి నిందితులతో కలిసి ముఠాగా ఏర్పడ్డాడు. కారాగారం నుంచి బయటకు వచ్చాక ఇద్దరు నిందితుల పేరుతో రెండు బొలెరో వాహనాలను కొనుగోలు చేశాడు. వాటికి రహస్య అరలు తయారు చేయించాడు. ఒడిశాలో కొనుగోలు చేసిన గంజాయిని రహస్య అరల్లో దాచి పైన కూరగాయల లోడుతో ఇప్పటివరకు 12 పర్యాయాలు రవాణా చేశాడు. తాజాగా తమిళనాడులోని దిండిగల్‌కు గంజాయి తరలించే క్రమంలో ముఠా పోలీసులకు దొరికిపోయింది. పట్టుబడిన వారిలో మండపేటలోని రాజారత్నం వీధికి చెందిన వీరవల్లి దుర్గారావు, అల్లూరి జిల్లా పెదబయలు మండలం వన్నాడ గ్రామానికి చెందిన కొర్రా బొంజిబాబు, బయరాజులు గ్రామానికి చెందిన బొండా ప్రభాకర్, జి.మాడుగుల మండలం కరకపల్లికి చెందిన వంతల దావీదు ఉన్నారు. మండపేటకు చెందిన మాచవరపు ప్రసాదు, జి.మాడుగుల మండలం కరకపల్లికి చెందిన వంతల ఎలియా పారిపోయారు. వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

● నిందితులు ఒడిశాలోని కోటిపల్లి, జాస్‌బాయ్, మల్కాన్‌గిరి, అల్లూరి జిల్లా పెదబయలు, జి.మాడుగుల, చెరుకుంపాకలు, చింతపల్లి, రంపుల ఘాటీ, రింతాడ, రత్నంపేట, ఆడాకుల మీదుగా వస్తూ అనకాపల్లి జిల్లా నాతవరం మండలం వెదురుపల్లి వద్ద పోలీసులకు దొరికిపోయారు. నిందితుల్లో ఒకరు పారిపోతుండటంతో హెచ్ కానిస్టేబుల్ మూడు కిలోమీటర్లు వెంబడించి పట్టుకున్నారు. గంజాయితో నిందితులను అరెస్టు చేసిన సీఐ రేవతమ్మ, ఎస్సైలు తారకేశ్వరరావు (నాతవరం), రుషికేశ్వరరావు (కృష్ణదేవిపేట), రాజారావు (నర్సీపట్నం గ్రామీణం)ను డీఎస్పీ అభినందించారు.

ఉరేసుకుని వృద్ధుడి ఆత్మహత్య

గచ్చిబౌలి (హైదరాబాద్), న్యూస్‌టుడే: చెట్టుకు ఉరేసుకుని వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గచ్చిబౌలి ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా రంగంపేటకు చెందిన పొలిగంటి చదువుల జైపాల్ రెడ్డి(60) కొన్నేళ్లుగా గచ్చిబౌలిలో ఉంటున్నారు. స్థానికంగా ఓ దుకాణంలో పని చేసి, కొంతకాలంగా ఖాళీగా ఉంటున్నాడు. గచ్చిబౌలి టీఎన్‌జీవోస్ కాలనీ పార్కులో చెట్టుకు ఉరేసుకుని ఉండటంతో.. సోమవారం సాయంత్రం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదని తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

రూ.కోట్లు పోసి విశ్రాంతి ఇచ్చేశారు

అలంకార ప్రాయంగా వాహనాలు నిలుపు ప్రాంతాలు

లక్ష్మీనగర్ వద్ద పరిస్థితి ఇదీ

ఈనాడు-ఏలూరు: జాతీయ రహదారిపై ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలిపి ప్రమాదాలకు కారణం కాకుండా జాతీయ రహదారుల సంస్థ రూ.కోట్లతో వాహనాల నిలుపు ప్రాంతాలు (ట్రక్ లేబైలు) రెండు నిర్మించింది. కానీ ఏం ప్రయోజనం? వాటిలో ఒక దానిని వినియోగంలోకి తేకుండా నిరుపయోగంగా వదిలేసింది. రెండో దాంట్లో దుస్థితిపై 'ఈనాడు-ఈటీవీ' పరిశీలన కథనం.

జిల్లాలో యథావిధిగా కొందరు డ్రైవర్లు రహదారిపై వాహనాలు నిలిపి విశ్రాంతి తీసుకుంటున్నారు. వాటిని ప్రమాదవశాత్తూ వెనుక నుంచో ముందు నుంచో వాహనాలు వచ్చి ఢీకొని నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. నెల క్రితం దెందులూరు వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొని ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు మృత్యువాత పడ్డారు. జిల్లాలో ఇలాంటివి నెలకు ఒకటి, రెండు జరుగుతూనే ఉన్నాయి.

అక్కడ ఇదీ పరిస్థితి

➡ గంటల తరబడి వందల కిలోమీటర్లు లారీ నడుపుతూ వచ్చే డ్రైవర్లు విశ్రాంతి తీసుకోవటానికి ఉద్దేశించిన ఈ ట్రక్ లేబైలు లక్ష్మీనగర్ వద్ద రహదారికి రెండు వైపులా ఏర్పాటు చేశారు.

➡ వాటిలో పెట్రోలు బంకు, ప్రథమ చికిత్స కేంద్రం, డార్మెటరీలు, మరుగుదొడ్లు, హోటల్, మెకానిక్ వర్క్ షాపు ఇలా అనేక సౌకర్యాలు కల్పించాలి. ఇక్కడ డ్రైవర్లకు భద్రత ఉంటుంది.

➡ లక్ష్మీనగర్ వద్ద ఒకవైపు ఉన్న ట్రక్ లేబైలో పెట్రోలు బంకు ఒక్కటే వినియోగంలో ఉంది. ఇదొక్కటే డ్రైవర్లకు ఉపయోగం. మిగిలినవన్నీ మూతే.

➡ ఇక్కడ కనీసం తాగడానికి నీళ్లు లేవు. చోదకులు లారీల్లో వంట చేసుకుని వాటి కింద విశ్రాంతి తీసుకుంటున్నారు.

➡ కనీసం మరుగుదొడ్లకు తాళాలు తీయకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని డ్రైవర్ హుస్సేన్ వాపోయారు.

➡ డార్మెటరీల్లో మంచాలు, లాకర్లు దుమ్ము కొట్టుకుపోతున్నాయి. దాబా, వర్క్‌షాపునకు తాళాలు వేసి ఉన్నాయి.

కట్టుదిట్టంగా 'పది' పరీక్షలు: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో పరీక్షల నిర్వహణపై సోమవారం అధికారులతో సమావేశమై మాట్లాడారు. మార్చి 16 నుంచి ప్రారంభమయ్యే పది పరీక్షలకు 24,019 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు చెప్పారు. ఎక్కడా చూచిరాతలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఏపీ సార్వత్రిక విద్యాపీఠం దూరవిద్య ఇంటర్ పరీక్షలు మార్చి 2 నుంచి, పది పరీక్షలు మార్చి 16 నుంచి ప్రారంభమవుతాయని ఆమె పేర్కొన్నారు. డీఆర్వో విశ్వేశ్వరరావు, డీఈవో వెంకట లక్ష్మమ్మ పాల్గొన్నారు.

బాధలు తీర్చేలా.. బాధ్యత పెంచేలా!

'మీ కోసం' వినతుల స్వీకరణలో మార్పు

కలెక్టరేట్‌లో అర్జీలు ఇచ్చేందుకు బారులు తీరిన ప్రజలు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీ కోసం)లో ప్రజల నుంచి వినతులు స్వీకరించే విధానంలో మార్పు తెచ్చారు. మొన్నటి వరకు వేదికపై కలెక్టర్, జేసీ, ఇతర ఉన్నతాధికారులు కూర్చొని అర్జీలు తీసుకునేవారు. తర్వాత వాటిని సంబంధిత శాఖల అధికారుల వద్దకు పంపేవారు. ఈ విధానాన్ని పూర్తిగా మార్చేశారు. ఇకపై నేరుగా జిల్లా అధికారుల వద్దకెళ్లి వినతులు అందజేయనున్నారు. వాటిని పరిశీలించి ఎప్పటిలోపు పరిష్కరిస్తారో అర్జీపై రాయనున్నారు. ఆ తర్వాతే ప్రజలు కలెక్టర్, జేసీ వద్దకెళ్లి వినతులు ఇవ్వనున్నారు. నిర్ణీత గడువు లోపు పరిష్కార మార్గం చూపకుంటే సదరు అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నారు.

మొత్తం 323 అర్జీలు.. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన మీ కోసం కార్యక్రమానికి వినతులు వెల్లువెత్తాయి. జిల్లా వ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా మొత్తం 323 అర్జీలు సమర్పించారు. కలెక్టర్ వెట్రిసెల్వి, డీఆర్వో విశ్వేశ్వరరావు, ఇతర అధికారులు వినతులు స్వీకరించారు.

వడ్డించలేక.. వన్నె తేలేక!

అంగన్‌వాడీ కేంద్రాల్లో సిబ్బంది కొరత

పెదపాడు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్త్రీ, శిశు సంక్షేమ శాఖను బలోపేతం చేసింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టింది. పౌష్టికాహారం పంపిణీలో పారదర్శకత తీసుకొచ్చింది. కొన్నిచోట్ల కార్యకర్తలు, సహాయకుల కొరత వేధిస్తోంది. ఆయా పోస్టుల భర్తీపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడంతో.. క్షేత్రస్థాయిలో సమస్యలు ఎదురవుతున్నాయి.

వంటపనిపై ప్రభావం.. జిల్లాలో 160 అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని చాలా కాలంగా భర్తీ చేయలేదు. ఆ ప్రభావం పౌష్టికాహారం పంపిణీపై పడుతోంది. లబ్ధిదారులకు సకాలంలో నిర్దేశిత సరకులు అందజేయడం లేదు. కొన్నిచోట్ల పిల్లలకు నాణ్యమైన పోషకాహారం వండి వడ్డించలేకపోతున్నారు. ఆయా గ్రామాల్లో పిల్లలను కేంద్రాలకు పంపడానికి తల్లిదండ్రులు వెనకడుగు వేస్తున్నారు. 'జిల్లాలో ఖాళీల వివరాలు సేకరిస్తున్నాం. రెండ్రోజుల్లో ప్రక్రియ పూర్తి చేస్తాం. ఆ తర్వాత నోటిఫికేషన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటాం' అని ఐసీడీఎస్ పీడీ పి.శారద తెలిపారు.

జిల్లా వివరాలిలా..

అంగన్‌వాడీ కేంద్రాలు	2,225
ఆర్నెల్లు నుంచి మూడేళ్లలోపు పిల్లలు	40,857
మూడు నుంచి ఆరేళ్లలోపు చిన్నారులు	23,732
గర్భిణులు	7,837
బాలింతలు	7,520
భర్తీకాని కార్యకర్తల పోస్టులు	112
సహాయకులు	48

నమ్మలేని పాపాలు

రాజమహేంద్రవరం ఘటనతో ఉమ్మడి జిల్లా ప్రజలు ఉలికిపాటు

ఈనాడు డిజిటల్, భీమవరం, ఉంగుటూరు, కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే

● లింగపాలెం మండలం మల్లేశ్వరంలో జయరాజు ఆటోలో రైతులు ఇళ్లకు వెళ్లి పాలు సేకరిస్తారు. వాటిలో యూరియా, నూనె, పాలపిండిని కలిపి రెట్టింపు చేసి విక్రయిస్తుండగా 2023 జూన్ 26న పోలీసులకు చిక్కారు.

● పాశ్చానగరంలో మంగయ్య యూట్యూబ్‌లో చూసి యూరియా, నూనె, డిటర్జెంట్‌తో కల్తీ పాలు తయారీ కేంద్రం నిర్వహిస్తున్నారు. 2022 నవంబరులో పోలీసులు ఆ కేంద్రంపై దాడి చేసి అతన్ని జైలుకు పంపారు.

● వైద్యుడు చెప్పినా.. రోజూ గ్లాసు పాలు తాగడానికి కొందరు భయపడుతున్నారు.

● పెరుగు వేసుకుని తినాలా? వద్దా అని మరికొందరు సంశయిస్తున్నారు.

ఇదీ లెక్క

● ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్క ప్రకారం ప్రతి మనిషికి రోజుకు 180 మి.లీ పాలు అవసరం.

● ఉమ్మడి జిల్లాలో సుమారు 2.23 లక్షల పాడి (ఆవులు, గేదెలు) ద్వారా 2.5 నుంచి 3 లక్షల లీటర్ల పాలు మాత్రమే ఉత్పత్తి అవుతున్నాయి.

రాజమహేంద్రవరంలో కల్తీ పాల ఘటన వెలుగులోకి రావడంతో ఉమ్మడి జిల్లావాసులు ఉలికిపడ్డారు. నిత్య పోషణంగా భావించే పాల విషయంలో ఆలోచిస్తున్నారు. ఏలూరు జిల్లాలో 6,80,728, పశ్చిమలో 6,30,949 కుటుంబాలున్నాయి. ఒక్కో కుటుంబం సగటున రోజుకు అర లీటరు పాలు వాడుతున్నట్లు లెక్క. దీన్ని బట్టి నిత్యం 8 లక్షల లీటర్ల అవసరం. గ్రామీణ ప్రాంతాల్లో గతంలో పాడి రైతులు ఎక్కువగా ఉండేవారు. వారు ఇంట్లోకి సరిపడా పాలు ఉంచుకుని మిగతావి విక్రయించేవారు. కాలక్రమేణ పశు సంపద తగ్గుతూ వస్తోంది. దాంతో అవసరానికి తగ్గ పాల ఉత్పత్తి తగ్గి కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో లాభార్జనే ధ్యేయంగా అక్రమార్కులు కల్తీకి తెర లేపుతున్నారు. కొందరు కృత్రిమ పాలు తయారు చేస్తున్నారు.

అక్రమం కోసమే: ప్రజలు లీటరు పాలకు రూ.75-100 వరకు ఖర్చు పెడుతున్నారు. కొందరు 10 లీటర్ల కల్తీ పాలు అమ్మినా రూ.వెయ్యి వరకు సంపాదించవచ్చనే ఉద్దేశంతో కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారు. కొవ్వులేని పాలల్లో ల్యాక్టోజ్, ప్రొటీన్, మినరల్స్ అనే పదార్థాలుంటాయి. వీటిని పెంచేందుకు కల్తీ చేస్తున్నారు. చిక్కదనంతో పాటు రంగు, ఎక్కువకాలం నిల్వ కోసం రసాయనాలు కలుపుతున్నారు. ఇంత జరుగుతున్నా ఆహార తనిఖీ, ప్రజారోగ్య, పశు సంవర్ధక శాఖ అధికారులు చేపట్టాల్సిన తనిఖీలు మచ్చుకైనా లేవు. ఉమ్మడి జిల్లాలో త్వరలో తనిఖీలు చేపడతామని ఆహార భద్రత నియంత్రణాధికారి వెంకటేశ్వరరావు తెలిపారు.

జీర్ణకోశ వ్యవస్థ దెబ్బతింటుంది

పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. చిక్కదనం కోసం వాడే యూరియా వల్ల మూత్రాశయం, మూత్రపిండాలు దెబ్బతింటాయి. నిల్వ కోసం కలిపే ఫార్మలిన్ రసాయనంతో జీర్ణకోశ వ్యవస్థ దెబ్బతింటుంది. మహిళల్లో హార్మోన్ల లోపాలు తలెత్తడం, రక్త ప్రసారానికి కారణమవుతుంది. - వి.సురేంద్రకుమార్, వైద్యులు

కల్తీ ఇలా..

● రెండు లీటర్ల పాలల్లో యూరియా, వరి పిండి, సోడా వంటివి కలిపి 5 నుంచి 6 లీటర్లు తయారు చేస్తున్నారు.

● ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లు నిషేధం ఉన్నా.. వాటిని రహస్యంగా తెచ్చి గేదెలకు ఇచ్చి కొందరు పాల దిగుబడి పెంచుతున్నారు.

● గ్లూకోజ్, గంజి పౌడరు, సోడియం హైడ్రాక్సైడ్, జంతువుల కొవ్వు, కొన్ని రకాల పొడులను కలిపే వారూ ఉన్నారు.

ఈ విధంగా కనిపెట్టొచ్చు..

● నున్నటి గ్రానైట్ రాయిపై చుక్క పాలు వేస్తే త్వరగా జారిపోతే మంచివి. నెమ్మదిగా జారితే కల్తీవే.

● పాలల్లో కొన్ని చుక్కల అయోడిన్ ద్రావణాన్ని కలిపితే నీలి రంగులోకి మారితే పిండి పదార్థం కలిపినట్లే.

● అర టేబుల్ స్పూన్ సోయాబీన్ పిండిని ఒక చెంచా పాలతో కొద్దిసేపు కలపాలి. అయిదు నిమిషాల తర్వాత ఎరుపు రంగు లిట్మస్ కాగితాన్ని ముంచినప్పుడు నీలి రంగులోకి మారితే యూరియా కలిపినట్లే.

విధిని ఎదిరించి.. వైకల్యాన్ని జయించి!

వీల్‌చైర్ క్రికెట్ రాష్ట్ర జట్టు కెప్టెన్‌గా పాలకొల్లు యువకుడు

పాలకొల్లు, న్యూస్‌టుడే: సంకల్ప బలం ముందు వైకల్యం ఓడింది. దివ్యాంగుడైన ఓ యువకుడు క్రికెట్‌పై మక్కువతో కఠోర సాధన చేసి వీల్‌చైర్ క్రికెట్ క్రీడాకారుడిగా రాణించడంతో పాటు రాష్ట్ర జట్టుకు సారథ్యం వహించే స్థాయికి చేరుకున్నారు. పాలకొల్లు పట్టణ పరిధి రామాలయంపేటకు చెందిన నేతిని శేఖర్ పుట్టుకతోనే దివ్యాంగుడు. చిన్ననాటి నుంచి ఆయనకు క్రికెట్ అంటే ఎంతో ఇష్టం. దీంతో వీల్‌చైర్ క్రికెట్‌లో సాధన చేసి ఆ క్రీడపై పట్టు సాధించారు. ఆర్నెల్ల కిందట విశాఖలో జరిగిన ఎంపికల్లో ప్రతిభ చూపి రాష్ట్ర జట్టులో స్థానం దక్కించుకున్నారు. అప్పటి నుంచి టోర్నీల్లో జట్టులో కీలకపాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం విశాఖలో జరుగుతున్న జాతీయ టోర్నీలో ఆంధ్రా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు.

నాలుగు జట్లతో పోటీ.. దేశవ్యాప్తంగా అయిదు జోన్లలో 20 రాష్ట్రాల జట్లు వీల్‌చైర్ క్రికెట్ ఆడుతున్నాయి. దక్షిణ భారతదేశంలో ఆంధ్రా క్రికెట్ బోర్డు కౌన్సిల్ ఆధ్వర్యంలో 23 నుంచి జరుగుతున్న టూర్నమెంట్ జాతీయ స్థాయి పోటీల్లో మన రాష్ట్రంతో పాటు తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల జట్లు తలపడుతున్నాయి. మూడు మ్యాచ్‌లు ఆడిన తర్వాత ఎక్కువ పాయింట్లు సాధించిన జట్టును ఢిల్లీలో జరిగే నాకౌట్ పోటీలకు ఎంపిక చేస్తారు. ఈ టోర్నీలో రాణించి ఆంధ్రా జట్టును నాకౌట్ దశకు చేర్చాలనే పట్టుదలతో ఆడుతున్నట్లు శేఖర్ తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనే లక్ష్యంతో ప్రతికూల పరిస్థితులకు సైతం ఎదురీదుతూ విధిరాతను మార్చుకోవడానికి దృఢ సంకల్పంతో కృషి చేస్తున్న శేఖర్ నేటితరానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. వీల్‌చైర్ క్రికెట్‌కు వయసుతో నిమిత్తం లేదని అన్ని వయసుల వారు ఒకటే కేటగిరిలోకి వస్తారని ఆయన తెలిపారు.

ఏలూరులో తనిఖీ చేస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి

సీఆర్ఆర్ జూనియర్ కళాశాల వద్ద విద్యార్థినుల బారులు

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

తొలిరోజు 94 శాతం మంది హాజరు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం వార్షిక పరీక్షలు సోమవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. తొలి రోజు 56 కేంద్రాల్లో తెలుగు/సంస్కృతం/హిందీ/ఉర్దూ సబ్జెక్టులకు నిర్వహించారు. మొత్తం 17,864కి 16,850 మంది విద్యార్థులు హాజరయ్యారు. 1014 మంది పరీక్ష రాయలేదు. 94 శాతం హాజరు నమోదైంది. 15 కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, రెండింటిని ఆర్ఐవో, చెరో నాలుగింటిని జిల్లా పరీక్షల కమిటీ, సిట్టింగ్ స్క్వాడ్‌లు, పది కేంద్రాలను కస్టోడియన్లు తనిఖీ చేశారు. ఎక్కడా చూచిరాత కేసు నమోదు కాలేదని ఆర్ఐవో కె.యోహాన్ తెలిపారు.

● ఏలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ వెట్రిసెల్వి తనిఖీ చేశారు. కేంద్రంలో మౌలిక వసతులపై ఆరా తీశారు. ఆమె వెంట ఆర్ఐవో యోహాన్, ఏలూరు తహసీల్దారు గాయత్రి తదితరులు ఉన్నారు. ● ఏలూరు చైతన్య కళాశాల పరీక్ష కేంద్రం వద్ద భద్రత ఏర్పాట్లను ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలిచ్చారు.

ఔషధ దుకాణాలపై మెరుపు దాడులు

తాళాలేసి జారుకున్న పలువురు వ్యాపారులు

ఈనాడు-ఏలూరు, న్యూస్‌టుడే-జంగారెడ్డిగూడెం పట్టణం: ఉమ్మడి జిల్లాలో మందుల దుకాణాలపై ఔషధ నియంత్రణ విభాగం సోమవారం మెరుపు దాడులు నిర్వహించింది. ఈ ఆకస్మిక తనిఖీలతో కొందరు వ్యాపారులు మధ్యాహ్నానికే దుకాణాలు మూసి అందుబాటులో లేకుండా ఫోన్లు ఆపేసి వెళ్లిపోయారు. ఏలూరు, పశ్చిమ గోదావరితో పాటు తూర్పుగోదావరి, ఎన్టీఆర్, ప్రకాశం జిల్లాలకు చెందిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, ఏడీ, డీడీ స్థాయి అధికారులు బృందాలుగా ఏర్పడి చేసిన పరిశీలనలో పలు దుకాణాల్లో ఉల్లంఘనలు బయట పడ్డాయి. డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ నిబంధనలు ఉల్లంఘించి ఔషధాలు, చర్మ సంబంధిత లోషన్లు విక్రయిస్తున్నారని గుర్తించారు. వాటికి వైద్యుల చీటీ లేకపోయినా విక్రయించినట్లు నిర్ధారించారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా లేదని, దాడుల సమయంలో ఉన్న నిల్వలకు.. ఇన్వాయిస్ బిల్లులకు పొంతన లేదని, జీఎస్టీ వంటివి ఎగవేతకు పాల్పడుతున్నారని, బిల్లులు అరుదుగా ఇస్తున్నారని తెలుసుకున్నారు. 'ఉదయం నుంచి సాయంత్రం వరకు 44 దుకాణాలపై తనిఖీలు జరగ్గా వాటిల్లో పలు ఉల్లంఘనలు గుర్తించాం. వారికి షోకాజ్ నోటీసులిచ్చి చర్యలు తీసుకుంటాం' అని ఏలూరు జోన్ ప్రాంతీయ ఉప సంచాలకురాలు రమాదేవి తెలిపారు.

జంగారెడ్డిగూడెంలో తనిఖీ చేస్తున్న అధికారులు

'ఈనాడు' కథనంతో కదలిక.. గర్భస్రావాలు అధికంగా నమోదవుతున్న జిల్లాల్లో ఏలూరు 3వ స్థానంలో ఉంది. ఐదారుల మాసాల క్రితం జిల్లా పరిధిలోని మన్యం ప్రాంతంలో పలు దుకాణాల్లో గర్భ విచ్ఛిత్తి మందులు ఉంచి విక్రయిస్తుండగా అప్పట్లో దాడులు చేసి ఏడు షాపుల లైసెన్సులు రద్దు చేశారు. కారణాలేమైనా ఆ తర్వాత తనిఖీలు నిలిచిపోయాయి. మన్యంలో నమోదైన గర్భస్రావాలపై రాష్ట్ర మహిళా కమిషన్ సైతం క్షేత్రస్థాయికి వెళ్లి ఆరా తీసింది. కానీ కీలకమైన ఔషధ విభాగం అధికారుల్లో ఉలుకూపలుకూ లేదు. ఈ నిర్వాకంపై ఆదివారం 'ఈనాడు'లో 'మందులోళ్లు.. మాయలోళ్లు' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఉన్నతాధికారులు స్పందించారు.

శ్రీవారి దర్శనం సంతృప్తికరం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: భక్తులకు అందిస్తున్న సౌకర్యాలపై ప్రభుత్వం నిర్వహిస్తున్న అభిప్రాయ సేకరణలో ద్వారకాతిరుమల దేవస్థానం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ఏడు ప్రధాన దేవాలయాల్లో దర్శనం సంతృప్తికరంగా ఉందా, తాగునీటి సదుపాయం బాగుందా.., ప్రసాదం తాజాగా, రుచిగా ఉందా..దేవాలయాల్లో పారిశుద్ధ్యం ఎలా ఉంది అని ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయ సేకరణ చేపట్టింది. శ్రీవారి ఆలయంలో ఆ సేవలన్నింటిపై సరాసరి సంతృప్తిశాతం గత నెల 75.6 కాగా ఈ నెల 76.0 పెరిగి మొదటి ర్యాంకు దక్కించుకుంది. దర్శనం సంతృప్తికర శాతంలో గత నెల మూడో స్థానంలో ఉండగా ఈ నెల మొదటి స్థానానికి చేరుకుంది. పారిశుద్ధ్యం సంతృప్తికర శాతం గతం కంటే ఇప్పుడు తగ్గింది. ప్రసాదం తాజాగా, రుచిగా, తాగునీటి సదుపాయం సంతృప్తి శాతం స్థానాల్లో ఎటువంటి మార్పులేదు.

ఉద్యోగావకాశాలు

పోస్టు వివరాలు	ఖాళీలు	అర్హత
జనరల్ మేనేజర్	1	అడ్మినిస్ట్రేషన్‌లో 10 సం॥లు అనుభవం గల వారికి ప్రాధాన్యత
మేనేజర్ (హెచ్.ఆర్)	1	హెచ్.ఆర్ వర్క్ అనుభవం మరియు పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ తెలిసిన వారికి ప్రాధాన్యత
మేనేజర్	2	3సం॥లు పనిచేసిన అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత
డేటా ఎంట్రీ ఆపరేటర్స్	5	ఏదైనా డిగ్రీ మరియు కంప్యూటర్ నాలెడ్జ్ (Word, Excel, Internet) గలవారికి ప్రాధాన్యత
రిసెప్షనిస్ట్	1	10వ తరగతి ఆపైన చదివి మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత

సెలెక్ట్ అయిన వారికి 15,000/- నుండి 50,000/- వేల వరకు జీతం. PF, ESI అలవెన్సు ఉండును.
ఆసక్తి గలవారు 09-03-2026 లోపు మీ పూర్తి బయోడేటాను మాకు అందజేయగలరు. సెలెక్ట్ అయిన వారికి వెంటనే ఉద్యోగం ఇవ్వబడును.
AMARAVATHI MULTI PROJECTS & SERVICES PVT LTD
2nd Floor, Upadhi Bhavan, Opp. GAIL Office Street, AVA Road, Rajahmundry-533103,
Mail: Amaravathimultiprojectspvtltd@gmail.com, ✆ 77993 88888

ఉద్యోగావకాశాలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి పొంది ISO ఆథరైజ్డ్ సోలార్ కంపెనీ రాజమండ్రి కేంద్ర కార్యాలయంగా ఉమ్మడి తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలో పని చేయుటకు ఈ క్రింది సిబ్బంది కావలెను.

పోస్టు వివరాలు	ఖాళీలు	అర్హత
అసిస్టెంట్ జనరల్ మేనేజర్	1	అడ్మినిస్ట్రేషన్, బిజినెస్ డెవలప్‌మెంట్స్‌లో అనుభవం గల వారికి ప్రాధాన్యత
గ్రాఫిక్ డిజైనర్స్(ఆఫీస్)	2	గ్రాఫిక్ డిజైనింగ్‌లో అనుభవం గల వారికి ప్రాధాన్యత
ఏరియా మేనేజర్లు	18	మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత
వర్క్ సూపర్‌వైజర్లు	6	ఇంటర్ ఆపైన చదివి మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత
గోడౌన్ సూపర్‌వైజర్లు	4	ఇంటర్ ఆపైన చదివి మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత
పార్ట్‌టైమ్ ఏజంట్లు	30	నెలకు లక్ష రూపాయలు ఆపై సంపాదించుకునే అవకాశం కలదు.

మంచి జీతం PF, ESI, ఫీల్డ్‌లో పనిచేసేవారికి ట్రావెలింగ్ అలవెన్సు ఉండును.
ఆసక్తి గలవారు 09-03-2026 లోపు మీ పూర్తి బయోడేటాను మాకు అందజేయగలరు. సెలెక్ట్ అయిన వారికి వెంటనే ఉద్యోగం ఇవ్వబడును.
INDIAN GREEN ENERGY SOLUTIONS
1st Floor, Upadhi Bhavan, Opp. Gail Office Street, Ava Road, Rajahmundry - 533103,
✆ 0883-2444458, Mail: indiangreenenergysolutionsadm@gmail.com
ఇళ్ళకు, వ్యాపార సంస్థలకు కరెంట్ బిల్ లేకుండా సోలార్ కనెక్షన్‌ను ఈ రోజే తీసుకోండి.

గనుల శాఖ డీడీపై బదిలీ వేటు

ఇన్‌ఛార్జిగా జగన్నాథరావు బాధ్యతల స్వీకరణ

ఈనాడు-ఏలూరు: జిల్లా గనుల శాఖ ఉప సంచాలకుడు పాపారావుపై బదిలీ వేటు పడింది. ఆయన్ని ప్రభుత్వం ఖనిజాభివృద్ధి సంస్థకు బదిలీ చేసింది. కాకినాడ జిల్లా గనుల శాఖ డీడీ జగన్నాథరావును ఇన్‌ఛార్జిగా నియమించగా ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించారు. దస్త్రాల పరిశీలన.. పరిష్కారంలో పాపారావు జాప్యం చేయటాన్ని తీవ్రంగా పరిగణించి ప్రభుత్వం బదిలీ చేసింది. కొవ్వూరు పరిసరాల్లో ఓ క్వారీ అనుమతుల జారీలో ఆలస్యం చేయటంతో దరఖాస్తుదారు ప్రభుత్వానికి ఫిర్యాదు చేయగా విచారించి వెంటనే చర్యలకు ఉపక్రమించినట్లు సమాచారం. రాజమహేంద్రవరం సహాయ సంచాలకుల కార్యాలయం అనుమతులకు సిఫార్సు చేసినా డీడీ స్థాయిలో ఆ దస్త్రాన్ని తొక్కిపట్టినట్లు తెలిసింది. కలెక్టర్ వెట్రిసెల్వి సైతం ఆయన పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ల సదస్సుకు శాఖాపరమైన సమాచారాన్ని అందించటంలోనూ నిర్లక్ష్యం వహించారని ఆగ్రహించారు. పోలవరం గుత్తేదారు నుంచి ప్రభుత్వానికి రావాల్సిన రాయల్టీ రుసుములు రాబట్టడంలో, అనధికార మట్టి తవ్వకాలను నియంత్రించటంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించటం లేదని ఉన్నతాధికారులు ఆగ్రహంగా ఉన్నారు. ఇటీవల డీఆర్సీ సమావేశంలో మట్టి అక్రమ తవ్వకాలపై చర్చ జరగ్గా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ సైతం డీడీ పాపారావును ప్రశ్నించారు. ఇవన్నీ ఆయన బదిలీకి కారణమైనట్లు సమాచారం. సుమారు ఏడాది నుంచి జిల్లాలో ఆయన పనిచేస్తున్నారు.

గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తులు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఏపీ గురుకుల పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా సమన్వయకర్త వెంకటేశ్వరరావు తెలిపారు. అయిదో తరగతిలో ప్రవేశానికి, 6, 7, 8 తరగతుల్లో మిగులు సీట్లకు, ఇంటర్, డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు ఏప్రిల్ 24న పరీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు మార్చి నెలాఖరులోపు https://aprs.apcfss.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

చినఅమిరం (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: విద్యార్థుల్లారా.. మీకు అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తి ఉందా.. అయితే ఇంకెందుకు ఆలస్యం. . పాఠశాల దశలోనే అవగాహన కల్పించేందుకు ఇస్రో యువ విజ్ఞాన కార్యక్రమం (యువికా) ఆహ్వానిస్తోంది. ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి. గతంలో జిల్లాలోని కొందరు విద్యార్థులు సద్వినియోగం చేసుకున్నారు.

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని 9వ తరగతి విద్యార్థులు అర్హులు.

ఈ నెల 27 నుంచి మార్చి 31లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. యువికా-26 మే 11 నుంచి 22 వరకు ఉంటుంది.

దరఖాస్తులు ఆన్‌లైన్‌లో డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఐఎస్ఆర్వో. జీవోవి. ఇన్ వెబ్‌సైట్‌లో పంపించాలి.

ఇలా వెళ్లొద్దాం.. ఇస్రో చూసొద్దాం

అంతరిక్ష విజ్ఞానం, రాకెట్ ప్రయోగాలు, రాకెట్లు, ఉపగ్రహాల నమూనాల తయారీ విధానం, శాస్త్రవేత్తలతో ముఖాముఖి, రిమోట్ సెన్సింగ్, డీప్‌స్పేస్ నెట్‌వర్క్, రేడియో టెలిమెట్రీ ట్రాకింగ్, స్పేస్‌ప్రోబ్స్, రోవర్లు, లాండర్లు, గ్రహాల మినరాలజీ మ్యాపింగ్ తదితర వాటిపై అవగాహన కల్పిస్తారు.

రెండు జిల్లాల్లో 9వ తరగతి విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. యువికా కార్యక్రమానికి ఎంపికైన విద్యార్థులకు ప్రయాణ, భోజన, వసతి సౌకర్యాలు ఇస్రో ఉచితంగా కల్పిస్తుందని డీఈవో ఇ.నారాయణ తెలిపారు

ఏడు చోట్లకు పంపిస్తారు.. ఎంపికైన విద్యార్థులను దేశవ్యాప్తంగా ఏడు ప్రాంతాల్లోని ఇస్రో కేంద్రాల్లో ఏదొక చోటకు తీసుకెళ్తారు. అవి డెహ్రాడూన్ (ఉత్తరాఖండ్), తిరువనంతపురం (కేరళ), సూళ్లూరుపేట (ఆంధ్రప్రదేశ్), బెంగళూరు (కర్ణాటక), అహ్మదాబాద్ (గుజరాత్), హైదరాబాద్ (తెలంగాణ), షిల్లాంగ్ (మేఘాలయ)

గతేడాది ఇస్రోకు వెళ్లిన విద్యార్థి బృందం

సూళ్లూరుపేట వెళ్లా.. గతంలో 15 రోజులు సూళ్లూరుపేటలో ఉన్నాను. స్పేస్ సెంటర్లలో సైన్సుకు సంబంధించిన విశేషాలు, నవగ్రహాల సముదాయం గురించి వివరించారు. రాకెట్ తయారీ, ప్రయోగాల గురించి తెలుసుకున్నా. శాస్త్రవేత్తలతో మాట్లాడటంతో కొత్త విషయాలు తెలిశాయి. - **మరపట్ల రత్నకుమారి, దండగర్ర జడ్పీ పాఠశాల**

దరఖాస్తుకు సంప్రదించండి.. చాలామందికి దరఖాస్తు, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ తర్వాత ఏం చేయాలో తెలియడం లేదు. ఎనిమిదో తరగతిలో సాధించిన మార్కులు, ఎన్‌సీసీ, క్రీడలు, గత మూడేళ్లలో సైన్సు ప్రదర్శనలో ప్రతిభతో పాటు ఆన్‌లైన్‌లో నిర్వహించిన క్విజ్ పోటీలో రాణించాలి. ఎలాంటి సందేహాలున్నా, దరఖాస్తు చేసుకునేందుకు నంబరు 9182973499లో సంప్రదించండి. - **జి.శివరామకృష్ణ, దర్శిపర్రు మోడల్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం**

Estd : 1914 THE ELURU CO-OP URBAN BANK TECU BANK ది ఏలూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్
పరిపాలనా కార్యాలయం: I వ అంతస్తు, డోర్ నెం: 4-1-14, కెనాల్ రోడ్డు, అగ్రహారం, ఏలూరు-534001, ఏలూరు జిల్లా, సెల్: 9133372519

ఉద్యోగ ప్రకటన

అనుభవజ్ఞులైన బోర్డు ఆఫ్ డైరక్టర్లు మరియు ప్రొఫెషనల్స్ చే నిర్వహించబడుతూ, బ్యాంకింగ్ రంగంలో 112 సంవత్సరములుగా సేవలు అందించుచున్న TECU బ్యాంక్‌కు ప్రస్తుతం 9 శాఖలను కలిగి ఉంది. ఏలూరు కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ బ్యాంకులో "చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్" (CEO)గా పనిచేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి.

1. అర్హతలు (Eligibility Criteria): అభ్యర్థి గ్రాడ్యుయేట్ అయి ఉండాలి. ఈ క్రింది అర్హతలు కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
● బ్యాంకింగ్‌లో CAIIB వంటివి/బ్యాంకింగ్ & ఫైనాన్స్‌లో డిప్లొమా. ● కో-ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో డిప్లొమా లేదా సమాన అర్హత. ● చార్టర్డ్ అకౌంటెంట్/కాస్ట్ అకౌంటెంట్/MBA (ఫైనాన్స్) లేదా. ● ఏదైనా విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్.
2. వయస్సు: కనీసం 35 సంవత్సరాలు పూర్తి చేసి ఉండాలి. ● 65 సంవత్సరాలు వయస్సు మించరాదు.
3. అనుభవం: బ్యాంకింగ్ రంగంలో మధ్య/ఉన్నతస్థాయి మేనేజ్‌మెంట్‌లో కనీసం 8 సంవత్సరాల అనుభవం. ● Urban Cooperative Bankలు లేదా. ● రుణాలు, ఏసెట్ ఫైనాన్సింగ్ చేసే NBFCలో పనిచేసే అనుభవం కూడా పరిగణలోకి తీసుకొనబడుతుంది.
4. తెలుగు మరియు ఇంగ్లీష్ భాషపై పూర్తి అవగాహన ఉండాలి.

దరఖాస్తు విధానం: అర్హత కలిగి, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ది.10.03.2026వ తేది లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. బయోడేటా ఫారం, విద్యార్హత పత్రాలు, అనుభవ ధ్రువపత్రం జత చేయాలి. దరఖాస్తులను పైన చూపబడిన పరిపాలనా కార్యాలయం, ఏలూరు చిరునామాకు పంపగలరు. వివరములకు www.tecubank.com ను చూడగలరు. ఈ-మెయిల్ అడ్రస్: hr@tecubank.com
షార్ట్ లిస్ట్ చేసిన అభ్యర్థులను వ్యక్తిగత ఇంటర్వ్యూ కోసం సమాచారం ఇవ్వబడుతుంది.
దీనిపై ఎటువంటి కరస్పాండెన్స్ ఆమోదించబడదు.
ప్రదేశం: ఏలూరు, సం/-
తేదీ: 23-02-2026 చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

(c) eenadu

పడుతున్నాయ్ దొంగల కళ్లు.. అందుకే కెమెరా కళ్లు

కుక్కునూరు, న్యూస్‌టుడే: మిరప పంట ధరలు ఈ ఏడాది ఆశాజనకంగా ఉన్నాయి. పండు మిరపను కోసి, ఎండబెట్టాలి. ఈ ప్రక్రియకు ఎకరాల్లో స్థలం అవసరం. దీంతో రైతులు పంట పొలాల్లోనే కల్లాలు చేసి, అక్కడ ఆరబోస్తారు. ఈ ఏడాది ధర కాస్త ఎక్కువగా పలుకుతుండటంతో, వాటిపై చోరుల కన్ను పడింది. రాత్రిపూట కల్లాల్లో ఎవరూ కాపలా ఉండరు. ఇదే అదనుగా దొంగతనాలు జరిగే అవకాశాలు ఉండటంతో, రైతులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పుడు ఏ మిర్చికల్లంలో చూసినా సీసీ కెమెరాలు కనిపిస్తున్నాయి. కొంతవరకు దొంగతనాలకు ఈ విధానం కళ్లెం వేస్తోందని రైతులు చెబుతున్నారు. కుక్కునూరులోని ఓ మిర్చికల్లంలో సీసీ కెమెరా ఏర్పాటు చేసిన దృశ్యమిది.

కాపులను రెచ్చగొట్టడం తగదు: బడేటి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే చంటి

పవరుపేట(ఏలూరు అర్బన్), న్యూస్‌టుడే: మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కాపులను రెచ్చగొట్టేలా మాట్లాడటం తగదని తెదేపా జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. పవరుపేటలోని విడిది కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసి జైలుకెళ్లొచ్చిన వైకాపా నేత అంబటి రాంబాబును పరామర్శిస్తూ.. ముద్రగడ ఇష్టానుసారంగా మాట్లాడటాన్ని ఖండిస్తున్నామన్నారు. అంబటి స్వాతంత్ర్యోద్యమంలో పోరాడి జైలుకు వెళ్లారా? అని ప్రశ్నించారు. ఇప్పటికే ముద్రగడ తన చేష్టలతో విలువలు కోల్పోయారని, ప్రస్తుతం తన వ్యాఖ్యలతో మరింత దిగజారుతున్నారని దుయ్యబట్టారు. తన పేరును రెడ్డిగా మార్చుకున్న పద్మనాభం.. కాపుల ప్రతినిధిగా ఎలా మాట్లాడతారని ఎద్దేవా చేశారు. తెదేపా నాయకులు పార్థసారథి, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

27న సైన్స్ కళా సమ్మేళనం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: సైన్స్ దినోత్సవం సందర్భంగా ఈ నెల 27న సాయంత్రం స్థానిక సాహిత్య మండలిలో సైన్స్ కళా సమ్మేళనం నిర్వహిస్తున్నారు. స్థానిక అన్నే భవన్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఏవీఆర్ విజ్ఞాన కేంద్రం, హేలాపురి బాలోత్సవం తదితర సంఘాల నాయకులు నరసింహారావు, పి.పురుషోత్తం వివరాలు వెల్లడించారు.

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము
ద్వారకా తిరుమల (చిన్న తిరుపతి), ఏలూరు జిల్లా-534426, ఫోన్: 08829 - 271427
Website: www.dwarakatirumala.org, e-mail: eo_dwarakatirumala@yahoo.co.in

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
REV65-AT0MPD/1/2026-J1, Dt:21/02/2026

శ్రీ స్వామి వారి అన్నదానం ట్రస్ట్ నందు ఔట్ సోర్సింగ్ పద్ధతి పై పని చేయు పని వార్లను ది.01.04.2026 నుండి ది.31.03.2027 వరకు సప్లయి పొందుటకు ది.09-03-2026 సా॥ 5 గం॥ల వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్లు కోరబడుచున్నవి మరియు తేది.01-04-2026 నుండి 31-03-2028 వరకు 24 నెలల కాలమునకు శ్రీ స్వామి వారి గోశాల నందు గల గజలక్ష్మీ (ఏనుగు) నకు పచ్చి మేత సప్లయి నిమిత్తం ఇ-ప్రొక్యూర్‌మెంట్, సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. ప్రథమ ధరావత్తు రూ.30,000/-. 1. ఇ-ప్రొక్యూర్ మెంట్ నందు టెండరు వివరములు www.apeprocurement.gov.in సైట్ నందు ది.24.02.2026 నుండి ది.09.03.2026 మధ్యాహ్నం 1 గం॥ వరకు పొందవచ్చును. సీల్డ్ టెండరు షెడ్యూల్ కొరకు రూ.1,000/- మరియు GST రూ.180/- లు చెల్లించి కార్యాలయము నందు పొందవచ్చును. 2. సీల్డ్ టెండరు ది.09.03.2026 ఉదయం 10 గం॥ల నుండి మధ్యాహ్నం 12 గం॥ లోపుగా టెండరు బాక్స్ నందు దాఖలు చేయవలెను. 3. సీల్డ్ టెండరు తెరుచు తేది.11.03.2026 సాయంత్రం 4.30 ని॥ల తదుపరి. ఇతర వివరముల కొరకు ఆఫీసు పనిచేయు సమయంలో ఫోన్: 08829-271427, 9989109349 లను సంప్రదించగలరు.

శ్రీ యస్.వి. సుధాకరరావు, అధ్యక్షులు మరియు వ్యవస్థాపక ధర్మకర్త
సం/- వై. భద్రాజీ, కార్యనిర్వహణాధికారి (FAC)

కార్మికుల సంక్షేమానికి కృషి: మంత్రి

సుభాష్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న నాగశేషు తదితరులు

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: కార్మిక సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, వారి సంక్షేమానికి ప్రత్యేక పథకాలు అమలు చేయనుందని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. బువ్వనపల్లికి చెందిన జనసేన నాయకుడు సంకు నాగశేషు ఇటీవల కంటి శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆయన్ను సోమవారం మంత్రి పరామర్శించారు. ఈ సందర్భంగా తమ సమస్యలు పరిష్కరించాలని పలువురు భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు వినతి పత్రం అందజేశారు. మంత్రి మాట్లాడుతూ.. అయిదేళ్ల వైకాపా పాలనలో కార్మికులకు సంక్షేమ పథకాలు అందక తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఇసుక రేవులు మూసేయడంతో.. స్థానికంగా ఇసుక దొరక్క భవన నిర్మాణ పనులు జరగలేదని, దాంతో కార్మికులకు నెలల తరబడి ఉపాధి కరవైందన్నారు. కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అమలు చేస్తుండటంతో.. భవన నిర్మాణ రంగం ఊపందుకొందని ఆయన పేర్కొన్నారు. నాయకులు గంధం పల్లం రాజు, దాసరి అప్పన్న, వేగిరెడ్డి యుగంధర్, ముత్యాల స్వామి, నిమ్మల దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

HCG The Specialist in Cancer Care — adding life to years
సిటీ క్యాన్సర్ సెంటర్
చలసాని వెంటక కృష్ణయ్య వీధి, సూర్యారావుపేట, విజయవాడ-2
ఫోన్: 0866-2436661, 2432180, 9885260759
ఈవినింగ్ క్లినిక్స్
ప్రతి రోజు 5 to 7 PM అపాయింట్‌మెంట్స్ కొరకు
డా॥ ఎం. గోపిచంద్ — M.S., M.Ch., DNB., Surgical Oncologist
డా. కె. లక్ష్మీప్రియదర్శిని — MD., DM., Medical Oncologist
డా.. వి.ఎస్.ఎన్. రావు — DCP., DMRT., MD (RT)., Radiation Oncologist
నవ్యాంధ్రప్రదేశ్‌లో అత్యంత అనుభవజ్ఞులైన అతిపెద్ద క్యాన్సర్ వైద్య బృందం గల హాస్పిటల్

'మీ కోసం' ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పీజీఆర్ఎస్(మీ కోసం) ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తున్నట్లు ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ తెలిపారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి 48 ఫిర్యాదులందాయి. భూ వివాదాలు, కుటుంబ తగాదాలు, మోసపూరిత లావాదేవీల తదితరాలపై ఎక్కువ అర్జీలొచ్చాయి. వాటన్నింటినీ విచారించి నివేదిక ఇవ్వాలని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు.

బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ శివకిశోర్

కూరగాయల సాగు.. ఆదాయం బాగు..!

వేగవరం గ్రామంలో రైతు సత్యనారాయణ పెంచుతున్న కాకర పాదులు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం వేగవరం గ్రామానికి చెందిన రాఘవరాజు సత్యనారాయణ కూరగాయల సాగు చేస్తూ.. ఏడాది పొడవునా ఆదాయం గడిస్తున్నారు. మొదటి నుంచి ఆయన సంప్రదాయ పంటలైన వరి, మొక్కజొన్న, సపోట, అరటి వంటి వాటిని సాగు చేసేవారు. మార్కెట్‌లో ధరల హెచ్చుతగ్గులు, కూలీ ఖర్చులతో ఏం మిగిలేది కాదు. దీంతో ఆయన నిత్యం ఆదాయం ఉండేలా కూరగాయల పాదులు పెంచాలని నిర్ణయించుకున్నాడు. రెండేళ్ల కిందట తన వ్యవసాయ క్షేత్రంలో కొద్దిపాటి భూమిలో కాకర పాదులను ప్రయోగాత్మకంగా సాగు చేశాడు. అప్పట్లో నాణ్యమైన దిగుబడితోపాటు మంచి గిట్టుబాటు ధర రావడంతో పూర్తిగా కూరగాయల సాగు కొనసాగించాలని అనుకున్నాడు. దీంతో తనకున్న మూడెకరాలతోపాటు మరో నాలుగెకరాల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకుని కాకర, బీర, దొండ పాదులను రెండేళ్లుగా సాగు చేస్తున్నాడు.

పక్కా ప్రణాళికతో..

సత్యనారాయణ తన వ్యవసాయ క్షేత్రంలో కూరగాయల పాదులు ఒకదాని తర్వాత మరొకటి చేతికి వచ్చేలా ప్రణాళికాబద్ధంగా పంటలను సాగు చేస్తున్నారు. సుమారు నాలుగెకరాల్లో కాకర పాదులకు సంబంధించిన విత్తనాలు నూజివీడు నుంచి కొనుగోలు చేసి తీసుకొచ్చి నాటారు. ఎకరాకు రూ.1.50 లక్ష చొప్పున వెచ్చించి కర్రలతో పందిరి ఏర్పాటు చేశారు. పంట కాలపరిమితి ఆరు నెలలు మాత్రమే కావడంతో అనంతరం ఆ పందిరికే బీర పాదులను ఎక్కించి సాగు చేస్తున్నారు. మరో మూడెకరాల్లో దొండ పాదులు పెంచుతున్నారు. వచ్చిన కాపును జంగారెడ్డిగూడెం, ఖమ్మం, వరంగల్ తదితర మార్కెట్లలో విక్రయిస్తున్నారు. పంటల మధ్య విరామ సమయంలో భూమికి అదనపు పోషణ విలువలు వచ్చేందుకు ఎకరాకు టన్ను చొప్పున పశువుల పెంట వేసి దుక్కి దున్నుతున్నారు. పంటలకు చీడపీడలు ఆశించకుండా జీవామృతం పిచికారీ చేస్తున్నారు.

☛ 'చిన్న, సన్నకారు రైతులకు కూరగాయల సాగు ఉపయుక్తం. ఉన్న కొద్ది పాటి భూమిలోనే రెండు, మూడు రకాల పంటలు వేస్తే ఒకదానిలో నష్టం వచ్చినా..మరొకదానిలో లాభం వచ్చే అవకాశముంది. కూలీ ఖర్చులు తగ్గుతాయి. ఏడాదికి రూ.2లక్షల వరకు ఆదాయం వస్తోంది..'అని రైతు రాఘవరాజు సత్యనారాయణ తెలిపారు.

రైతేరాజు

ఆక్వా చెరువుల్లో మైక్రోసిస్టిస్‌తో నష్టాలు

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: ఆక్వా చెరువుల్లో పచ్చనితెట్టు (మైక్రోసిస్టిస్)తో చేపలు, రొయ్యలు రోగాల బారిన పడటమో. . మృత్యువాత పడటమో జరుగుతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా దీని నివారణ సాధ్యమని ఆక్వా నిపుణుడు అడబాల గోపాలరావు తెలిపారు. సైనో బ్యాక్టీరియా జాతికి చెందిన మైక్రోసిస్టిస్ అనేది చప్పనీటిలో అధిక ప్రభావం చూపుతోంది. రైతులు దీనిని ఫైటోప్లాంక్టన్‌గా అపోహపడుతున్నారు.

పచ్చని తెట్టుతో చెరువు నీరు

విషపూరితం.. చెరువు నీటిపై తేలే పచ్చని తెట్టు విషపూరితం. చేపలు, రొయ్యలకు ఆహారంగా పనికిరాదు. ఎబాటో టాక్సిన్, న్యూరో టాక్సిన్లను ఉత్పత్తి చేయడం ద్వారా విషపూరితం అవుతుంది. దీనిని చేపలు, రొయ్యలు తినడం వల్ల వాటి పేగు వ్యవస్థ దెబ్బతింటుంది. వాటిల్లో అరుగుదల పూర్తిగా లోపిస్తుంది. వాటిల్లో పేగు ఒరుపు, చీము పడుతుంది. దీని ఉనికి ఉన్న చెరువుల్లో ఎదుగుదల లోపించి సమయం, మేత వృథా అవుతాయి. రైతులు తీవ్ర నష్టాల పాలవుతున్నారు. గతంలో కొన్ని చెరువుల్లో మాత్రమే కనపడేది. ప్రస్తుతం నూటికి 50నుంచి 60 శాతం చెరువుల్లో దీని ఉనికి ఉంది.

నివారణ ఇలా.. ఎరువుల వినియోగాన్ని తగ్గించి నత్రజని, పాస్ఫరస్‌లు చెరువు నీటిలో కలవకుండా చూడాలి. మురుగు, చప్పనీటిని శుద్ధి చేసిన అనంతరం చెరువులోకి నింపాలి. ఏరియేటర్లను నిర్ణీత సమయంలో తిప్పుతూ చెరువు నీటిలో ఆక్సిజన్ శాతం పెంచాలి. ఆల్గీసైట్స్ అనే బ్లూగ్రీన్ ఆల్గేను చంపే రసాయనాలు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. చెరువు నీటికి హాని కలగకుండా రొయ్య, చేపలకు బలాన్ని అందించే కాపర్‌క్యూర్, పొటాషియం సల్ఫేట్, హైడ్రోజన్ పెరాక్సైడ్ వంటి రసాయనాలను రెండు మూడు పర్యాయాలు చెరువు నీటిలో చల్లడం ద్వారా పూర్తిగా నిర్మూలించవచ్చు. మైక్రోసిస్టిస్ వచ్చిన చెరువుల్లో ముందుగా చర్యలు తీసుకోవాలి. నివారణ చర్యలతో పూర్తిగా తగ్గిన వెంటనే చేపలు, రొయ్యల ఎదుగుదలను పెంచే ప్రొబయోటిక్, లివర్‌ను బలోపేతం చేసే ఔషధాలు, మినరల్ మిక్చర్ మేతలో కలిపి అందించాలి.

ప్రశ్న: పుచ్చ సాగులో ఎరువుల యాజమాన్యం తెలపండి ?
- నరసింహమూర్తి, కొయ్యలగూడెం

ఉద్యాన విశ్వవిద్యాలయం న్యూస్‌టుడే

సమాధానం: మొక్కలు నాటే ముందు ఎకరం విస్తీర్ణంలో యూరియా 45 కిలోలు, సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ 125 కిలోలు, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ 50 కిలోలు వేసుకోవాలి. దీని వల్ల ఉత్పత్తి పెరుగుతుంది. 30 రోజుల తర్వాత యూరియా, పొటాష్ అందించాలి. 45 రోజుల తర్వాత 13-0-45 వేయాలి. పూత, పిందె దశలో అధిక బరువు కోసం ఉపయోగపడుతుంది. ఎరువులను లేత తడిలో 3 దఫాలుగా అందించడం ద్వారా నాణ్యమైన అధిక దిగుబడులు పొందవచ్చు.

డా. పి.విజయలక్ష్మి, ప్రధాన శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం, వెంకట్రామన్నగూడెం

మీరూ అడగొచ్చు ✆చరవాణి 73826 33692

మొక్కజొన్నలో సస్యరక్షణతో అధిక ఫలసాయం

కలపర్రు: సాగు చేస్తున్న మొక్కజొన్న తోట

పెదపాడు, న్యూస్‌టుడే : జిల్లాలో రబీ పంటగా మొక్కజొన్న సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. వాతావరణం అనుకూలిస్తే ఎకరానికి 40 క్వింటాళ్ల దిగుబడులొస్తాయని ఆశిస్తున్నారు. జిల్లాలో 2024-25 సంవత్సరం రబీలో 48,878 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేపట్టగా 2025-26లో 67,636 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. మొక్కజొన్న సాగులో తెగుళ్ల నివారణ, సస్యరక్షణ చర్యలు తీసుకుంటే మంచి దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాఖ ఏలూరు ఏడీఏ అనిల్‌కుమారి సూచిస్తున్నారు.

☛ పంట 30 రోజుల దశలో పేనుబంక ఆశిస్తుంది. ఆకులు పసుపు రంగులోకి మారి ముడుచుకుపోతాయి. దీని నివారణకు డైమిథోయేట్ మందు 2 మిల్లీలీటర్లు, ఎసిఫేట్ 1.5 మిల్లీ గ్రాముల మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ☛ నల్లులు ఆశించకుండా పొలంలో కలుపు లేకుండా చూసుకోవాలి. ఒక వేళ ఆశిస్తే నివారణకు డైకోఫాల్ 5.0 మిల్లీ లీటర్ల మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ☛ తెల్లదోమ నివారణకు వేప నూనె 5 గ్రాముల సబ్బుపొడిలో కలిపి పిచికారీ చేయాలి. ☛ కాండం తొలుచు పురుగు నివారణకు మోనోక్రొటోఫాస్ 1.6 మిల్లీ లీటర్ల మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ☛ గులాబీ రంగు పురుగు ఎక్కువగా ఉంటే కార్బొఫ్యూరాన్ 3జీ గుళికలను ఎకరానికి మూడు కిలోలు ఆకుసుడుల్లో వేయాలి.

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం-530001, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank.in

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రావిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/ తనఖాదారు/హామీదారుల నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 13.03.2026 న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/ తనఖాదారు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది మరియు సమయం: 13-03-2026, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును

1 ఋణగ్రహీత : 1) M/s పూజిత ఇండస్ట్రీస్ (పార్ట్‌నర్‌షిప్ ఫర్మ్), ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మేనేజింగ్ పార్ట్‌నర్: శ్రీ కొలనువాడ సత్యనారాయణ రాజు, ఆర్ ఎస్ నెం.629, నీలాద్రిపురం రోడ్డు, ఉంగుటూరు గ్రామం మరియు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. 2) శ్రీ కొలనువాడ సత్యనారాయణ రాజు (మేనేజింగ్ పార్ట్‌నర్), తండ్రి : శ్రీ వెంకట కృష్ణం రాజు, డోర్ నెం.7-18, మెయిన్ రోడ్, 11వ వార్డు, అలంపురం గ్రామం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (eAB) దగ్గర, అలంపురం గ్రామం, పెంటపాడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534166. 3) శ్రీమతి కొలనువాడ ప్రసన్న లక్ష్మి (పార్ట్‌నర్), భర్త : శ్రీ కొలనువాడ సత్యనారాయణ రాజు, డోర్ నెం.7-18, మెయిన్ రోడ్, 11వ వార్డు, అలంపురం గ్రామం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (eAB) దగ్గర, అలంపురం గ్రామం, పెంటపాడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534166. 4) శ్రీమతి కొలనువాడ సూర్య కుమారి (పార్ట్‌నర్), తండ్రి : శ్రీ కొలనువాడ సత్యనారాయణ రాజు, డోర్ నెం.7-18, మెయిన్ రోడ్, 11వ వార్డు, అలంపురం గ్రామం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (eAB) దగ్గర, అలంపురం గ్రామం, పెంటపాడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534166. 5) శ్రీమతి కొలనువాడ గోపి సునీత (పార్ట్‌నర్), తండ్రి : శ్రీ కొలనువాడ సత్యనారాయణ రాజు, డోర్ నెం. 7-18, మెయిన్ రోడ్, 11వ వార్డు, అలంపురం గ్రామం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (eAB) దగ్గర, అలంపురం గ్రామం, పెంటపాడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534166. 6) శ్రీ కొలనువాడ సత్యనారాయణ రాజు (హామీదారు), తండ్రి : శ్రీ వెంకట కృష్ణం రాజు, డోర్ నెం.7-18, మెయిన్ రోడ్, 11వ వార్డు, అలంపురం గ్రామం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (eAB) దగ్గర, అలంపురం గ్రామం, పెంటపాడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534166. 7) శ్రీమతి కొలనువాడ ప్రసన్న లక్ష్మి (హామీదారు), భర్త : శ్రీ కొలనువాడ సత్యనారాయణ రాజు, డోర్ నెం.7-18, మెయిన్ రోడ్, 11వ వార్డు, అలంపురం గ్రామం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (eAB) దగ్గర, అలంపురం గ్రామం, పెంటపాడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534166. 8) శ్రీమతి కొలనువాడ సూర్య కుమారి (హామీదారు), తండ్రి : శ్రీ కొలనువాడ సత్యనారాయణ రాజు, డోర్ నెం.7-18, మెయిన్ రోడ్, 11వ వార్డు, అలంపురం గ్రామం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (eAB) దగ్గర, అలంపురం గ్రామం, పెంటపాడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534166. 9) శ్రీమతి కొలనువాడ గోపి సునీత (హామీదారు), తండ్రి : శ్రీ కొలనువాడ సత్యనారాయణ రాజు, డోర్ నెం.7-18, మెయిన్ రోడ్, 11వ వార్డు, అలంపురం గ్రామం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (eAB) దగ్గర, అలంపురం గ్రామం, పెంటపాడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534166.

బకాయి మొత్తం : తేది. 31.01.2026 నాటికి రూ.5,13,00,085.78 (అక్షరాల ఐదు కోట్ల పదమూడు లక్షల ఎనభై ఐదు రూపాయల డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

భాగం-ఎ: ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా (ప్రస్తుతం ఏలూరు జిల్లా) ఉంగుటూరు మండలం, ఆర్ ఎస్ నెం.629 నందు విస్తీర్ణం ఎ. 6.24 సెంట్లు ఫ్యాక్టరీ భూమిలోని మెస్సర్స్ పూజిత ఇండస్ట్రీస్ వద్ద డోర్ నెం.2-158 తో గల ACC షీట్ ఫ్యాక్టరీ షెడ్ M/s పూజిత ఇండస్ట్రీస్ వారికి చెందినది. హద్దులు: తూర్పు: కొండారెడ్డి సుబ్బారావు గారి భూమి, దక్షిణం: ఇమ్మని రవీంద్ర గారి భూమి, ఉత్తరం: దారి కొరకు వదిలిన పుంత మరియు పి. వీరా స్వామి గారి భూమి, పడమర: ఆర్ & బి రోడ్డు.

భాగం-బి: ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా (ప్రస్తుతం ఏలూరు జిల్లా), ఉంగుటూరు మండలం, ఆర్ ఎస్ నెం.629 నందు డోర్ నెం.2-158 తో గల ఇప్పటికే ఉన్న M/s పూజిత ఇండస్ట్రీస్‌లోని మెషినరీ & ఎక్విప్‌మెంట్ M/s పూజిత ఇండస్ట్రీస్ వారికి చెందినది.

స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

(అనుబంధం-1లో పేర్కొన్న ప్లాంట్ & మెషినరీ వివరములు)

SL No.	Description of the Machinery & Equipment	Qty No.
1	Pulper with conveyor and all accessories	1 Set
2	Vaccum Pumps with Motors	1 Set
3	Pressure Screen	1 Set
4	S.R.Box	1 No
5	M.S Tank 12 m for Chest	2 No's
6	Centri Cleaners with drive & drive parts	1 Set
7	Micro Shower	1 No
8	Refiner with Motor and VFDs	1 Set
9	Felt Rolls	10 No's
10	Mould Assembly with vat and Touch roll complete unit	1 Set
11	Separ plast with complete assembly including motors	1 Set
12	Side Screens	1 Set
13	Johnson screen with motor	1 Set
14	Under ground Agitators	2 No's
15	C.I. Dryer cylinders	19 No's
16	M.G-14'	1 No
17	Rewinder	1 No
18	EOT Crane	1 No
19	Tractor with attachment	1 No
20	Boiler with all accessories 5 ton	1 Set
21	Pipelines, Valves, Fittings	1 Set
22	Electrical Transformer, Cables, Controls, Control Panels, VF drives etc	1 Set
23	Work shop Machinery	1 Set
24	Miscellaneous Machinery	1 Set

రిజర్వు ధర: రూ. 4,89,50,000/- ధరావత్తు మొత్తం: రూ. 48,95,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 4,90,000/-

క్రింద పేర్కొన్న విక్రయం పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసుల వివరాలు తెలుపబడినవి. M/s పూజిత ఇండస్ట్రీస్ WP/21975/2024, గౌరవనీయ హైకోర్టు ఆఫ్ అమరావతి, A.P. SA/334/2024 లో విశాఖపట్నంలోని డెట్ రికవరీ ట్రిబ్యునల్‌లో పెండింగ్‌లో ఉన్నాయి [illegible]

విక్రయ నిబంధనలు మరియు షరతుల వివరాల కొరకు దయచేసి https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్: https://www.unionbankofindia.bank.in/auction-property/view-auction-property.aspx [illegible] ubin0817295@unionbankofindia.bank.in, [illegible] 9324517291.

తేది : 24.02.2026, స్థలం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పనుల్లో పురోగతి చూపాలి: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో పంచాయతీరాజ్, నీటి యాజమాన్య సంస్థ ద్వారా చేపట్టిన పనుల్లో పురోగతి చూపాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయా శాఖల అధికారులతో సోమవారం జూమ్ సమావేశం నిర్వహించారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి రమేష్ మాట్లాడుతూ.. 2024-25లో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం పరిధిలో చేపట్టిన 1,576 పనులకు రూ.176 కోట్లు మంజూరైనట్లు చెప్పారు. రూ.89 కోట్లతో 1,389 పనులు పూర్తి చేశామన్నారు. ఉపాధిహామీ పథకం కింద రూ.103 లక్షలతో వాటర్ షెడ్ల నిర్మిస్తున్నామని, ఇప్పటి వరకు రూ.93.64 లక్షలు ఖర్చు చేశామని డ్వామా పీడీ సుబ్బారావు పేర్కొన్నారు. ★ ఆర్‌డబ్ల్యూఎస్, [illegible] శాఖ అధికారులతో కలెక్టర్ వెట్రి సెల్వి సోమవారం దూర దృశ్య సమావేశం నిర్వహించారు. జిల్లాలోని 45 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణ పనులు, 108 గ్రామీణ సచివాలయాల్లో [illegible] ఇంటి కుళాయి [illegible] పాల్గొన్నారు.

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థానిక కలెక్టరేట్‌లో [illegible] అమలుపై కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షించారు. వయోజన [illegible] ఈ నెల 28న ప్రీ ఫైనల్, మార్చి 29న ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మొత్తం 3,350 కేంద్రాల్లో 97,200 మంది వయోజనులు పరీక్షలకు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. డీఆర్వో విశ్వేశ్వరరావు, వయోజన విద్యాశాఖ ఉప సంచాలకుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కోర్కెలు తీర్చే కల్పవల్లి.. పెద్దింట్లమ్మ

కైకలూరు, న్యూస్‌టుడే: భక్తుల కోర్కెలు తీర్చే పెద్దమ్మతల్లి పాహిమాం.. అంటూ భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కొల్లేటికోటలో పెద్దింట్లమ్మ జాతర కోలాహలంగా సాగుతోంది. 6వ రోజు సోమవారం దేవస్థాన ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో శ్రీజలదుర్గా సమేత పెద్దింటమ్మకు కలాశార్చన, కుంకుమపూజ, పుష్పాలంకరణ, బాలభోగం, ధూపసేవ తదితర పూజా కార్యక్రమాలు వైభవోపేతంగా నిర్వహించారు. పలు గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారి సేవలో తరించారు. సాయంత్రం అష్టోత్తరం, పంచహారతుల సేవ నిర్వహించారు. అనంతరం కైకలూరు భక్తబృందం నిర్వహించిన మురళీకోలాటం, కూచిపూడి నాట్య ప్రదర్శన ఆకట్టుకుంది.

3న శ్రీవారి ఆలయం మూసివేత

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: చంద్రగ్రహణం సందర్భంగా ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయాన్ని వచ్చే నెల 3న మూసివేయనున్నట్లు ఆలయ ఈవో వై.భద్రాజీ తెలిపారు. ఆ రోజు ఉదయం 6.20 గంటల లోపు స్వామివారి ప్రాతఃకాలార్చన ముగించి ఆలయాన్ని మూసి వేస్తామని చెప్పారు. తిరిగి రాత్రి 7.30 గంటలకు దేవాలయాన్ని తెరిచి ఏకాంతంగా శుద్ధికార్యక్రమాలను నిర్వహిస్తామని వివరించారు. ఆ రోజు ఆర్జిత సేవలు, దర్శనాలు రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మరుసటి రోజు అనగా 4 నుంచి ఆర్జిత సేవలు, దర్శనాలు యథావిధిగా జరుగుతాయని పేర్కొన్నారు.

గురుకుల పాఠశాలకు కొత్త భవనం నిర్మిస్తాం

శాసనసభలో ఎమ్మెల్యే ప్రశ్నకు మంత్రి డోలా సమాధానం

ఈనాడు, అమరావతి: ఉంగుటూరు నియోజకవర్గంలో ఇటీవల వర్షాలకు కుంగిపోయిన గురుకుల పాఠశాలను సాస్కి పథకం కింద నిధులు కేటాయించి కొత్త భవనం నిర్మిస్తామని, వేసవి సెలవుల్లో పనులు పూర్తి చేస్తామని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు. సోమవారం శాసనసభ ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యుడు పత్సమట్ల ధర్మరాజు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. 'కూటమి ప్రభుత్వం వచ్చాక. ...పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, మంచి వసతులు అందుబాటులో ఉండాలని మరమ్మతులు, కొత్త భవనాల నిర్మాణానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించింది. ఉంగుటూరు నియోజకవర్గంలోని 11 వసతి గృహాలు ప్రభుత్వ భవనాల్లోనే కొనసాగుతున్నాయి. వీటికి మరమ్మతులకు రూ.89 లక్షలు మంజూరు చేశాం. నారాయణపురం, భీమడోలు, గణపవరం, కైకాల లోని వసతి గృహాలను పరిశీలించి మరమ్మతుల అవసరముంటే నిధులు మంజూరు చేసి పనులు చేపడతాం' అని వివరించారు.

సచివాలయ ఉద్యోగులపై దాడి

కైకలూరు, న్యూస్‌టుడే: ఏకీకృత కుటుంబ సర్వే చేస్తున్న సచివాలయ ఉద్యోగులపై దాడి చేసిన ఘటన ఇది. కైకలూరు మండలం పందిరిపల్లిగూడెంలో ఈనెల 21న సర్వే నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బంది టి.సురేశ్, సీహెచ్.గోపాలకృష్ణపై అదే గ్రామానికి చెందిన బలే సాయికుమార్.. మా వివరాలు మీకెందుకు చెప్పాలంటూ దుర్భాషలాడుతూ దాడికి తెగబడ్డాడు. మీకు ఇష్టం లేకపోతే వివరాలు చెప్పాల్సిన అవసరం లేదని తెలిపినా..సర్వే వివరాలు నమోదు చేసే ఫోన్ లాక్కొని నేలకేసి కొట్టి నష్టం కలిగించాడు. సదరు వ్యక్తితో తమకు ప్రాణహాని ఉందని కైకలూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై రాంబాబుకు సచివాలయ ఉద్యోగులు సోమవారం ఫిర్యాదు చేశారు.

పన్నెండేళ్లుగా పరారీలో ఉన్న నిందితుడి అరెస్ట్

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఓ హత్య కేసులో పన్నెండేళ్లుగా పరారీలో ఉన్న నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. వారి కథనం మేరకు. . 2009 ఫిబ్రవరి 9న ఆగిరిపల్లి మండలం తోటపల్లిలోని దుగ్గిరాల బాలరావమ్మ తిరునాళ్లలో జరిగిన ఘర్షణలో నరహరశెట్టి సత్యనారాయణ అనే వ్యక్తి హత్యకు గురయ్యారు. ఈ కేసులో అయిదుగురు నిందితులను అదుపులోకి తీసుకుని కోర్టుకు హాజరుపరచగా రిమాండ్ విధించారు. వారిలో బాబ్జీ అలియాస్ అలవాల వెంకటేశ్వరరావు అనే వ్యక్తి బెయిల్‌పై వచ్చి 2014 నుంచి కోర్టు వాయిదాలకు హాజరు కావడం లేదు. దాంతో 15వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి వారెంట్ జారీ చేశారు. నిందితుడి కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి గాలించగా.. గుంటూరు సమీపంలో ఉన్నట్లు పోలీసులు గుర్తించి ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని సోమవారం నూజివీడు కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్సై కె.శుభశేఖర్ తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.ల్లో)
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213 చికెన్ స్కిన్‌లెస్ - 243.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 137, 146, 157 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం: సీపీఐ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సన్నద్ధం కావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం సమితి సమావేశం నిర్వహించారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు జేవీ రమణరాజు అధ్యక్షత వహించారు. వనజ మాట్లాడుతూ.. నరేంద్రమోదీ ప్రధానమంత్రి అయ్యాక దేశంలో మతోన్మాదం, మతోన్మాద భావజాలం పెరిగిపోయిందన్నారు. ప్రజా వ్యతిరేక మతోన్మాద విధానాలను దీటుగా ఎదుర్కోవాలని కోరారు. నాయకులు ఎం.కృష్ణచైతన్య, బండి వెంకటేశ్వరరావు, కె.దారయ్య, హేమశంకర్, యామిని రాము, బాబు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు కాలువకు గండి

ఉంగుటూరు, న్యూస్‌టుడే: నాచుగుంట అండర్ టన్నెలు(యూటీ) వద్ద ఏలూరు కాలువ గట్టుకు సోమవారం గండి పడింది. కాలువ నీరు యూటీలో పడి తోకలపల్లి మురుగు డ్రెయిన్‌లోకి వృథాగా పోతోంది. ఇప్పటికే వంతుల వారీ విధానం అమలవుతోంది. గండి పూడ్చకుండా జలవనరుల శాఖాధికారులు చోద్యం చూస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే శివారు ఆయకట్టుకు సాగునీరందే పరిస్థితులు కనిపించడం లేదు. గతేడాది జనవరిలో ఇదే ప్రాంతంలో కాలువకు గండి పడటం గమనార్హం.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU e Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

JOBS
శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భోజ. 20K. ✆ 99120 11499, 99120 11899

REAL ESTATE
FLAT FOR SALE
రాజమండ్రిలో గ్రూప్‌హౌస్‌నందు 2 BHK ఫ్లాట్స్ కేవలం 20 లక్షలు, నెలకు రూ.20 వేలు అద్దె. ఆసక్తి గలవారు వెంటనే సంప్రదించగలరు. ✆ 90002 54511.

HOUSE FOR SALE
తాడేపల్లిగూడెం డా॥ శంకర్‌రావు గారి హాస్పటల్ దగ్గరలో తూర్పు ఫేసింగ్ 253 చ॥గ॥ G+2 ఇండివిద్యువల్ ఇల్లు (5 పోర్షన్స్) అమ్మకం. ✆ 99634 88447.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 4.75 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

(c) eenadu

ఏలూరు

●ఏలూరు ●దెందులూరు ●ఉంగుటూరు

సారా రహిత జిల్లాగా ఏలూరు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏలూరును సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దామని ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ.ఆవులయ్య అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోన్న నవోదయం 2.0లో భాగంగా జిల్లా వ్యాప్తంగా సారా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహిస్తున్నామని చెప్పారు. చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 126, జంగారెడ్డిగూడెంలో 18, నూజివీడులో 74, పోలవరంలో 30, భీమడోలులో 40 మంది సారా నేరస్థులను బైండోవర్ చేశామన్నారు. సారా, డ్రగ్స్ వినియోగంతో కలిగే అనర్థాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. సారా తయారీ, విక్రయాలపై ఆధారపడి జీవిస్తున్న వారికి మార్పు కార్యక్రమం ద్వారా ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని ఆయన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటపాటల విద్య

చిన్నారుల నృత్యాన్ని పరిశీలిస్తున్న సుజాతరాణి

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: పెదనిండ్రకొలనులోని అంగన్‌వాడీ కేంద్రాలను ఐసీడీఎస్ ఆర్జేడీ బి.సుజాతరాణి సోమవారం తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో దస్త్రాల నిర్వహణ, పిల్లల హాజరు పట్టికను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆటపాటలతో విద్యనందిస్తున్నట్లు చెప్పారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు విధిగా పౌష్టికాహారం పంపిణీ చేయాలని ఆదేశించారు. ఆమె వెంట సీడీపీవో రాజశేఖర్, పర్యవేక్షణాధికారిణి భాగ్యలక్ష్మి తదితరులున్నారు.

స్వచ్ఛ దెందులూరుగా మారుద్దాం: చింతమనేని

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రలో భాగంగా దెందులూరును స్వచ్ఛ నియోజకవర్గంగా మార్చనున్నట్లు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఇందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు. పెదవేగి, పెదపాడు, ఏలూరు గ్రామీణ మండలాలకు కేటాయించిన స్వచ్ఛ రథాలను సోమవారం ఏలూరు జడ్పీ అతిథి గృహం ఆవరణలో ప్రారంభించి మాట్లాడారు.

స్వచ్ఛ రథాన్ని ప్రారంభిస్తున్న ప్రభాకర్

బాధిత కుటుంబానికి పరామర్శ.. జగన్నాథపురం(పెదవేగి): జగన్నాథపురం ఎస్సీ కాలనీలో సంభవించిన అగ్ని ప్రమాదంలో వన్నెకూటి మహేశ్వరరావు, గుమ్మడి రత్నమ్మ ఇళ్లు దగ్ధమయ్యాయి. సమాచారం తెలుసుకొన్న ఎమ్మెల్యే ప్రభాకర్ ఘటనా స్థలికి చేరుకొని బాధితులను పరామర్శించారు. రూ.5 వేలు చొప్పున సాయం చేశారు.

సమస్యల పరిష్కారానికి వినతి

పవరుపేట(ఏలూరు అర్బన్), న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్-1938 నాయకులు కృష్ణ, మోహన్ విజ్ఞప్తి చేశారు. పవరుపేటలోని విడిది కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే చంటిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఉపాధ్యాయులకు రావాల్సిన వివిధ రకాల బకాయిలు విడుదల చేయించాలని కోరారు.

మురుగు కదలదు.. దోమ వదలదు!

నగరంలో అస్తవ్యస్తంగా పారిశుద్ధ్యం

ఏలూరు నుంచి చాటపర్రు కెళ్లే మార్గంలోని ప్రధాన డ్రెయిన్‌లో వ్యర్థాలు పేరుకుపోయిన దృశ్యమిది. వీటిని రోజుల తరబడి తొలగించకపోవడంతో.. మురుగు ముందుకెళ్లడం లేదు. ఫలితంగా దోమల ఆవాస ప్రాంతంగా మారింది.

నిద్ర కరవైంది

తంగెళ్లమూడిలోని కాలువల్లో సక్రమంగా పూడిక తీయడం లేదు. మురుగు పారక దుర్వాసన వస్తోంది. దోమలతో రాత్రివేళ నిద్ర కరవైంది. ఎక్కడా దోమల నివారణ మందులు పిచికారీ చేయడం లేదు. **- ఆర్.నాగలక్ష్మి**

ఊసే లేదు..

ఆరో డివిజన్ సుంకరవారితోటలో నివసిస్తున్నాం. మా ప్రాంతంలోని డ్రెయిన్లలో నెలలుగా పూడిక, చెత్త తొలగించడం లేదు. దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. ఫాగింగ్ ఊసే లేదు. **- కె.వాసు**

చాటపర్రు(ఏలూరు వన్‌టౌన్), న్యూస్‌టుడే

నగరంలో దోమలు విజృంభిస్తున్నాయి. డ్రెయిన్లలో రోజుల తరబడి పూడిక తీయడం లేదు. మురుగు ముందుకెళ్లడం లేదు. వీధుల్లో ఎక్కడికక్కడ చెత్త కుప్పలు పేరుకుపోయాయి. నగరంలో 50 డివిజన్లు ఉండగా.. సుమారు 3 లక్షలకు పైగా జనాభా నివసిస్తున్నారు. పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉండటంతో.. నగరవాసులు దోమలతో ఆవాసం చేస్తున్నారు. అవి రాత్రింబవళ్లు విజృంభిస్తుండటంతో.. కంటి మీద కునుకు లేకుండా బతుకుతున్నారు.

దృష్టి సారించాలిక్కడ

శాంతినగర్, సత్రంపాడు, విద్యానగర్, పుష్పలీలానగర్, తంగెళ్లమూడి, బీడీ కాలనీ, కబడీగూడెం, ఆముదాల అప్పలస్వామి కాలనీ, బాప్టిస్టు పేట, పోస్టల్‌కాలనీ, రాణీనగర్, వంగాయగూడెం, సుబ్రహ్మణ్యం కాలనీ, చాటపర్రు, సుంకరవారితోట, పడమర వీధి, లక్ష్మమ్మ చెరువుగట్టు తదితర ప్రాంతాల్లో దోమల బెడద ఎక్కువ ఉంది. ఇక్కడ అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.



నగరంలోని కత్తేపువీధిలో డ్రెయినేజీ అస్తవ్యస్తంగా మారిన చిత్రమిది. మురుగు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో దుర్గంధం వస్తోంది. రాత్రివేళ దోమలు విజృంభిస్తున్నాయి.

ఫాగింగ్ ఏది?

నగరపాలక సంస్థ పరిధిలోని ఫాగింగ్ యంత్రాలు మరమ్మతులకు గురయ్యాయి. వాటిని బాగు చేయించేందుకు అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఎక్కడా పూర్తిస్థాయిలో ఫాగింగ్ చేయడం లేదు. దోమల వ్యాప్తితో పిల్లల నుంచి పెద్దల వరకూ జ్వరాలతో బాధపడుతున్నారు. 'నగరంలో పారిశుద్ధ్యం మెరుగు పరుస్తాం. దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం' అని నగర కమిషనర్ భాను ప్రతాప్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? మెయిన్ బజారులో కొందరు రోడ్డుపైనే వాహనాలు ఆపుతుండటంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. సాయంత్రం వేళ సమస్య తీవ్రంగా ఉంది. **- రమణ**

✔ నిర్దేశిత ప్రాంతంలో నిలుపుదల చేయాలి. లేనిపక్షంలో చర్యలు తీసుకుంటాం. **- సత్యనారాయణ, ఒకటో పట్టణ సీఐ**

పెదపాడు, న్యూస్‌టుడే: ? వీరమ్మకుంట-పాతముప్పర్రు మార్గంలోని వట్లూరు డ్రెయిన్‌పై నిర్మించిన వంతెన ప్రహరీ దెబ్బతింది. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. **- సాంబశివరావు**

✔ రక్షణ గోడ పునర్నిర్మిస్తాం. **- ఎం.శేషుకుమార్, ర.భ.శా. ఏఈ**

గణపవరం, న్యూస్‌టుడే: ? జల్లికొమ్మర మీదుగా ప్రవహిస్తున్న డ్రెయిన్‌లో చెత్తాచెదారాలు పడేస్తున్నారు. వ్యర్థాలు కుళ్లిపోయి దుర్వాసన వస్తోంది. **- కవల రాంబాబు, స్థానికుడు**

✔ వ్యర్థాలు తొలగిస్తాం. **- వెంకటేశ్వరరావు, డ్రెయిన్స్ ఏఈ**

? గణపవరంలో పశువులు గుంపులుగా సంచరిస్తున్నాయి. దీంతో చోదకులు గాయపడుతున్నారు. **- లక్ష్మీపతిరాజు, గ్రామస్థుడు**

✔ మూగజీవాల యజమానులకు నోటీసులు ఇస్తున్నాం. స్పందించకుంటే చర్యలు తీసుకుంటాం. **- డీఎస్ఆర్ ప్రసాద్, ఈవో**

పెట్టె మార్చారు

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: తోకలపల్లి ఇందిరమ్మ కాలనీలో తక్కువ ఎత్తులో దర్శనమిస్తున్న ఫ్యూజు పెట్టెను సిబ్బంది మార్చారు. 'ఎత్తు తక్కువ.. ప్రమాదం ఎక్కువ' శీర్షికన సోమవారం 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి విద్యుత్తు ఏఈ ప్రసాద్‌రాజు స్పందించి సమస్య పరిష్కరించారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

పెదపాడు, న్యూస్‌టుడే: ఆర్‌డీఎస్ఎస్ పనుల్లో భాగంగా పెదవేగి విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో మంగళవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ అంబేడ్కర్ తెలిపారు. గార్లమడుగు ఫీడర్ పరిధిలోని వ్యవసాయ బోర్లకు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 3; సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య రెండు విడతలుగా విద్యుత్తు సరఫరా ఇస్తామని ఆయన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఎర్రన్నాయుడి సేవలు చిరస్మరణీయం

విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

కైకరం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: నిత్య శ్రామికుడిగా, బడుగుల ఆత్మీయుడిగా ఎర్రన్నాయుడు చిరస్మరణీయ సేవలందించారని సర్పంచి సలగాల గోపి అన్నారు. ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా.. కైకరం ఎన్టీఆర్ ఉద్యానం ఆవరణలోని ఆయన విగ్రహానికి సోమవారం పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు సిరిబత్తిన కృష్ణమోహన్, పామర్తి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

భీమడోలు: వెలమపేటలో ఎర్రన్నాయుడు విగ్రహానికి తెదేపా నాయకులు పుష్పాంజలి ఘటించారు. ఆయన సేవలను నాయకులు గన్ని నాగ గోపాలం, దూసనపూడి పుల్లయ్య నాయుడు, శేషపు శేషగిరి తదితరులు కొనియాడారు.

నూతన కౌలు చట్టం అమలుకు డిమాండ్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: కౌలు రైతుల సంరక్షణకు ప్రభుత్వం నూతన కౌలు చట్టం అమల్లోకి తేవాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణయ్య డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్ ఎదుట సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేపట్టారు. కృష్ణయ్య మాట్లాడుతూ.. కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం అందించాలని, హమాలీ ఛార్జీలు వెంటనే చెల్లించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలు విడనాడాలన్నారు. భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులిచ్చి పంట రుణాలు, నష్టపరిహారాలు, వ్యవసాయ పథకాలు అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం కలెక్టర్ వెట్రిసెల్వికి వినతిపత్రం అందజేశారు. సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ.రవి, జిల్లా కో-కన్వీనరు వి.శ్రీరామచంద్రమూర్తి, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భాస్కరరావు, కె.శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.లింగరాజు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న నాయకులు, కౌలు రైతులు

చేతికందేలా నియంత్రిక

ఏలూరు కొత్త బస్టాండు సమీపాన చేతి కందే ఎత్తులో విద్యుత్తు నియంత్రిక, ఫ్యూజ్ పెట్టె ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతం నిత్యం రద్దీగా ఉంటుంది. నియంత్రికను ఆనుకొని పలువురు చిరు వ్యాపారులు సాగిస్తున్నారు. ప్రమాదం జరగక ముందే నియంత్రిక, ఫ్యూజు పెట్టె ఎత్తు పెంచాలి. **- న్యూస్‌టుడే, ఏలూరు**

దుర్వాసన వీడక

ఏలూరు నరసింహారావుపేట ర.భ.శా. కార్యాలయ ప్రహరీ వెంబడి మురుగు కాలువను శుభ్రం చేయడం లేదు. రోజుల తరబడి వ్యర్థాలు తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోంది. ఈ మార్గంలో రాకపోకలు సాగించే ప్రయాణికులు, వాహనదారులు ముక్కులు మూసుకుంటున్నారు. **- న్యూస్‌టుడే, ఏలూరు నగరం**

చెరువు నింపక

ఉంగుటూరు మండలం నాచుగుంటలోని మంచినీటి చెరువు అడుగంటింది. అరకొరగా ఉన్న నీరు సైతం రంగుమారింది. ఏలూరు కాలువలో నీరు పుష్కలంగా ప్రవహిస్తున్నా.. చెరువును నింపడంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. బోర్ల ద్వారా ప్రజలకు నీరందిస్తున్నారు. **- న్యూస్‌టుడే, నాచుగుంట(ఉంగుటూరు)**

వాహనాలు కదలక

గణపవరంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ జటిలమవుతోంది. ఇరుకు దారులు, పోలీసుల పర్యవేక్షణ లేకపోవడంతో.. ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోతున్నాయి. విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు ఇళ్లకెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. **- న్యూస్‌టుడే, గణపవరం**

వ్యర్థాలు తొలగక

ఏలూరు జిల్లా గ్రంథాలయానికి రోజూ వందల మంది పాఠకులు వస్తుంటారు. గ్రంథాలయం ప్రాంగణంలో చెత్తాచెదారం, వ్యర్థాలు పడేస్తున్నారు. వాటిని తొలగించకపోవడంతో.. పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపట్టాలి. **- న్యూస్‌టుడే, ఏలూరు**

యుద్ధప్రాతిపదికన పనులు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఆశ్రం ఆసుపత్రి సమీప వేసవి జలాశయం పనులను కో-ఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు, ఇంజినీరింగ్ అధికారులు సోమవారం పరిశీలించారు. పెదబాబు మాట్లాడుతూ.. యుద్ధప్రాతిపదికన చేపడుతున్న పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని గుత్తేదారును ఆదేశించారు. ఆయన వెంట ఎంఈ సురేంద్రబాబు, విద్యుత్తు డీఈ నారాయణరావు, ఏఈ పవన్ ఉన్నారు.

పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

ఉంగుటూరు, భీమడోలు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు సోమవారం పకడ్బందీగా ప్రారంభమయ్యాయి. ఉంగుటూరు మండలం నారాయణపురంలోని మహాత్మాగాంధీ ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో 236కి 216 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. భీమడోలులో శ్రీవేంకటేశ్వర, శ్రీమాధురి జూనియర్ కళాశాలల్లో 699కి 50 మంది గైర్హాజరయ్యారు.



పెదపాడు: గది నంబరు చూసుకుంటున్న విద్యార్థులు

పెదపాడు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో మొదలయ్యాయి. తొలి రోజు 301కి 293 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.

తప్పని ప్రయాణ కష్టాలు

ఉంగుటూరు, తణుకు- న్యూస్‌టుడే: ఇంటర్ పరీక్షల నేపథ్యంలో.. సోమవారం తణుకు నుంచి ఏలూరు వెళ్లిన మొదటి బస్సు.. తిరుగు ప్రయాణంలో చేబ్రోలు, నారాయణపురం, ఉంగుటూరు స్టాపుల వద్ద ఆపలేదు. పరీక్షలకెళ్లే విద్యార్థులున్నా.. డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై విమర్శలొచ్చాయి. పిల్లలు ప్రైవేట్ వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా బస్సులు ఆపాలని డ్రైవర్లకు సూచించామని తణుకు డీఎం సుధారాణి తెలిపారు.

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	కపుల్ ఫ్రెండ్లీ
అంబిక మినీ	హే బల్‌వంత్
సాయి బాలాజీ	ఆల్ఫా
బాలాజీ	అమరావతికి ఆహ్వానం
సత్యనారాయణ 1	సీతా పయనం
సత్యనారాయణ 2	బూకి
సత్యనారాయణ 3	నావాబ్ కేఫ్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	మన శంకర వరప్రసాద్ గారు
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	లవ్ స్టోరీ
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	సీతా పయనం
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	ఫంకీ
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	మన శంకర వరప్రసాద్ గారు
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	అనగనగా ఒక రాజు

నడవలేం.. రాలేం!

వైకల్య శాతం తగ్గింపుపై లబోదిబో

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే

'వారు పుట్టుకతోనే దివ్యాంగులు. వంద శాతం వైకల్యమున్నా.. సదరం శిబిరాల్లో శాతాన్ని తగ్గించేశారు. తమకు న్యాయం చేయాలంటూ మండల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా.. పట్టించుకున్న పాపాన పోలేదు. తోడు లేనిదే బయటకు అడుగుపెట్టలేని మేము ఎన్నిసార్లు తిరగగలం. ఇంకెన్నిసార్లు విన్నవించగలం. చేసేది లేక.. వ్యయప్రయాసలకోర్చి కలెక్టరేట్‌కొచ్చాం. ఇక్కడైనా సమస్యకు పరిష్కారానికి లభిస్తుందని ఆశిస్తున్నాం' అని పలువురు దివ్యాంగులు గోడువెల్లబోసుకున్నారు. సోమవారం 'మీ కోసం'లో కలెక్టర్ వెట్రిసెల్వికి అర్జీలు సమర్పించారు.

లబ్ధి పొందలేకున్నా..

నా పేరు ఎం.సుజాత. భీమడోలు మండలం ఆగడాల లంక గ్రామం. చిన్న వయసులోనే పోలియో సోకింది. రెండు కాళ్లు పని చేయవు. నాకు 90 శాతం వైకల్యమున్నట్లు సదరం శిబిరంలో ధ్రువపత్రమిచ్చారు. దాంతో ప్రతినెలా రూ.6 వేలు పింఛను వస్తోంది. ఇటీవల చేపట్టిన పునఃపరిశీలనలో 65 శాతం వైకల్యమున్నట్లు రాసేశారు. దీన్ని సరిచేయాలని మండల కార్యాలయం చుట్టూ అనేకసార్లు తిరిగా. ప్రయోజనం లేదు. వైకల్య శాలం తగ్గించడంతో ప్రభుత్వ పరంగా పథకాల లబ్ధి పొందలేకపోతున్నా.

రెండు కాళ్లూ పనిచేయవు

నా పేరు ఎన్.రాము. భీమడోలు మండలం పూళ్ల గ్రామం. పుట్టుకతోనే పోలియో సోకింది. రెండు కాళ్లూ పని చేయవు. సదరం శిబిరంలో 90 శాతం వైకల్యమున్నట్లు వైద్యులు నిర్ధారించి ధ్రువపత్రం ఇచ్చారు. ఇటీవల చేపట్టిన పునఃపరిశీలనలో 20 శాతం తగ్గించేశారు. దివ్యాంగుల విభాగంలో రూ.6 వేలు వస్తోంది. ప్రస్తుతం వైకల్య శాతం తగ్గించేయడంతో ఇతరత్రా ప్రభుత్వ ఫలాలు అందడం లేదు.

రూ.15 వేలు ఇవ్వాలి

నా పేరు సీహెచ్ ధర్మేంద్ర తేజ. వయసు 23 ఏళ్లు. మాది ముసునూరు గ్రామం. జన్యు లోపంతో పుట్టుకతోనే వైకల్యం ఏర్పడింది. లేచి నడవలేను. సరిగా మాట్లాడలేను. సదరం శిబిరంలో వైకల్య శాతం 100 ఉన్నట్లు వైద్యులు ధ్రువపత్రం ఇచ్చారు. దివ్యాంగుల విభాగంలో ప్రతినెలా రూ.6 వేలు పింఛను ఇస్తున్నారు. దాన్ని రూ.15 వేలకు పెంచాలి.

మరికొన్ని వెతలిలా..

● తమ గ్రామంలో విద్యుత్తు స్తంభాలు వేశారని, కనెక్షన్ మాత్రం ఇవ్వలేదని భీమడోలు మండలం భోగాపురానికి చెందిన ఆర్.పౌలురాజు ఫిర్యాదు చేశారు. ● తమ వీధిలో అయిదుగురికి ఇళ్లు మంజూరయ్యాయని, శ్లాబుల వరకు నిర్మించుకున్నాక మిగతా డబ్బులు ఇవ్వడం లేదని పెదవేగి మండలం వీరంపాలేనికి చెందిన వి.దుర్గమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ● హిందూ దేవాలయాలపై జరిగిన దాడులపై సమగ్ర విచారణ చేపట్టాలని భాజపా నాయకుడు విక్రమ్ కిశోర్ తదితరులు వినతిపత్రం అందజేశారు. అంతర్వేది ఆలయంలో రథం అగ్నికి ఆహుతైన ఘటనతోపాటు రాముని విగ్రహం తల భాగాన్ని తొలగించడంపై విచారించాలని వారు విజ్ఞప్తి చేశారు.

బాధిత కుటుంబాలకు అండ

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: బాధిత కుటుంబాలకు పోలీసు ఉద్యోగుల సహకార సంఘం కొండంత అండగా నిలుస్తోందని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ అన్నారు. గోపాలపురం పోలీసుస్టేషన్ హెడ్ కానిస్టేబుల్ డి.మధుసూదన్ గత నెల విధులు నిర్వర్తిస్తూ మృతి చెందారు. స్థానిక పోలీసు జిల్లా ప్రధాన కార్యాలయంలో మృతుడి భార్య సంధ్యకు సొసైటీ ద్వారా రూ.1,35,661 చెక్కును సోమవారం ఎస్పీ అందజేశారు. బాధిత కుటుంబానికి సహాయ సహకారాలు అందజేస్తామని ఎస్పీ తెలిపారు.

సంధ్యకు చెక్కు ఇస్తున్న ఎస్పీ ప్రతాప్ శివకిశోర్

హ్యాండ్‌బాల్ పోటీల్లో సత్తా

దెందులూరు, న్యూస్‌టుడే: అంతర్ జిల్లాల హ్యాండ్‌బాల్ క్రీడా పోటీల్లో గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ కళాశాల విద్యార్థుల జట్టు రజత పతకం సాధించింది. కాకినాడ జిల్లా గొల్లల మామిడాల డీఆర్ఎల్ కళాశాలలో రెండ్రోజుల పాటు సాగిన పోటీల్లో రెండో స్థానం సొంతం చేసుకున్నారు. విద్యార్థులను ప్రధానాచార్యుడు నతానియేలు, పర్యవేక్షకురాలు పతాంజలి సోమవారం అభినందించి సత్కరించారు. జట్టు మేనేజర్‌గా అధ్యాపకుడు డాక్టర్ వై.పోల్‌రెడ్డి వ్యవహరించారు. విద్యార్థులు పాల్గొన్నారు.

లారీ యజమానుల ఆందోళన

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: వంగూరులోని ఎఫ్‌సీఐ గిడ్డంగుల ఎదుట సోమవారం లారీ యజమానులు ఆందోళన చేపట్టారు. నియోజకవర్గ లారీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు బూరుగుపల్లి కృష్ణారావు, ఆళ్ల కార్తీక్ మాట్లాడుతూ.. దెందులూరు నియోజకవర్గానికి రావాల్సిన బియ్యం లోడ్‌లను ఏలూరుకు చెందిన లారీలకు కేటాయించడం దారుణమన్నారు. తమకు న్యాయం చేయకుంటే ఆందోళనను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఆందోళనకారులతో పౌరసరఫరాలశాఖ అధికారులు చర్చలు జరిపారు. న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

వివాదాల జోలికెళ్లొద్దు

గణపవరం, న్యూస్‌టుడే: ఫ్లెక్సీల ముద్రణ నిర్వాహకులు వివాదాలకు దూరంగా ఉండాలని నిడమర్రు సీఐ రజనీ కుమార్ సూచించారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఫ్లెక్సీల తయారీదారులతో సోమవారం సమావేశమై మాట్లాడారు. అసాంఘిక, అశ్లీల, రాజకీయ వైరం కలిగించేలా ఫ్లెక్సీలు ముద్రించవద్దన్నారు. పోలీసుల సూచనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

'చేయూత' బృందం తోడ్పాటు

దెందులూరు, న్యూస్‌టుడే: కిడ్నీలు పాడై అనారోగ్యంతో బాధపడుతున్న కొత్తపల్లికి చెందిన ఏడుకొండలు 15 రోజులకోసారి విశాఖపట్నంలో డయాలసిస్ చేయించుకుంటున్నారు. ఆయనకు చేయూత బృందం అండగా నిలిచింది. వైద్యానికి రూ.10 వేలు, బియ్యం బస్తా, నిత్యావసర సరకులను సోమవారం వితరణ చేశారు.

నేత్రపర్వంగా ఆలయాల వార్షికోత్సవం

తంగెళ్లమూడి (ఏలూరు ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: తంగెళ్లమూడి సీతారామనగర్ చెరువు గట్టుపై కొలువైన కోదండ రాముడు, కనక దుర్గమ్మ ఆలయాల ప్రథమ వార్షికోత్సవాన్ని సోమవారం నేత్రపర్వంగా నిర్వహించారు. తొలుత ఆయా ఆలయాల్లోని మూలవిరాట్‌లు, ఉత్సవమూర్తులకు ప్రత్యేకాభిషేకాలు, అర్చనలు, పూజలు చేశారు. అనంతరం పట్టువస్త్రాలు, ఆభరణాలు, పుష్పాలతో అలంకరించారు. ఆలయావరణలో మహిళలు సామూహిక కుంకుమ పూజలు చేశారు. మధ్యాహ్నం మహాన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఏర్పాట్లను ఆలయ నిర్వాహకులు పర్యవేక్షించారు.



సామూహిక కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

ఏపూరులో అభయాంజనేయస్వామి.. ఏపూరు(పెదపాడు): ఏపూరు రైల్వే పైవంతెన వద్దనున్న రామాలయం ప్రాంగణంలో 45 అడుగుల అభయాంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించి 11 ఏళ్లు పూర్తవడంతో.. సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. తొలుత సీతారామ దాసాంజనేయస్వామికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అభయాంజనేయస్వామికి విగ్రహానికి సుందరంగా అలంకరించారు. భక్తులు 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.

కుష్ఠు రోగులకు లెప్రా సేవలు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పది రాష్ట్రాల్లోని కుష్ఠు బాధితులకు 37 ఏళ్లుగా సేవలందిస్తున్నామని లెప్రా సొసైటీ రాష్ట్ర సమన్వయకర్త మామిడి రాధిక తెలిపారు. స్థానిక లెప్రా సొసైటీలో సోమవారం ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కోసి పంచిపెట్టారు. సర్వజన ఆసుపత్రిలో కుష్ఠు బాధితులకు వివిధ వైద్య సేవలందిస్తున్నామని చెప్పారు. ఫిజియోథెరపిస్టు కోసల, యూపీహెచ్‌సీ వైద్యాధికారిణి మానస, వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

దొరికిన బంగారు గొలుసు అందజేత

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: నగరానికి చెందిన సురేశ్ కుమార్ ఒకటో పట్టణంలోని కోటదిబ్బ మైదానంలో రోజూ నడక సాగిస్తుంటారు. ఆయనకు రూ.2 లక్షలు విలువైన బంగారు గొలుసు దొరికింది. దాన్ని వాకర్స్ సంఘం దృష్టికి తీసుకెళ్లారు. వాకర్ కేశవరావు పోగొట్టుకున్నట్లు తెలుసుకొని.. సోమవారం గొలుసు అందజేశారు. ఈ సందర్భంగా సురేశ్‌కుమార్ సత్కరించారు.

జలవనరులకు జవసత్వాలు!

కాలువ ఆధునికీకరణకు నిధులు మంజూరు



దెందులూరు, న్యూస్‌టుడే: వైకాపా అయిదేళ్ల పాలనలో కీలక జలవనరులు గోదావరి, కృష్ణా ప్రధాన కాలువలు ఆధునికీకరణను విస్మరించారు. కాలువల్లో కర్ర, బద్ద నాచు, గుర్రపు డెక్క పేరుకుపోయి.. సాగునీరు ముందుకెళ్లని పరిస్థితి నెలకొంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. జలవనరుల సంరక్షణకు ప్రాధాన్యమిస్తోంది. ఉంగుటూరు నుంచి దెందులూరు నియోజకవర్గంలోని పోణంగి పుంత వరకు గోదావరి కాలువ కింద 37 వేల ఎకరాల్లో వరి సాగవుతోంది. కాలువలో పూడిక నీటి ప్రవాహానికి ఆటంకంగా మారింది. దిగువనున్న శివారు పొలాలకు సాగునీరందక అన్నదాతలు అవస్థలు పడుతున్నారు.

వేసవి జలాశయానికీ.. ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలోని వేసవి జలాశయానికీ నీరందక అడుగంటింది. మోటార్లకూ నీరందక తోడటం ఆపేశారు. సమస్య పరిష్కారానికి ఇంజినీరింగ్ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కాలువలో కర్ర, బద్ద నాచు, గుర్రపు డెక్క, పూడిక తొలగింపునకు నిధులు మంజూరు చేసింది. భీమడోలు మండలం పూళ్ల నుంచి పోణంగి పుంత వరకు 33 కి.మీ. మేర రూ.40 లక్షలతో ఆధునికీకరణ పనులు ప్రారంభించారు.

నీటి సంఘాలకు.. కాలువ కింద గుండుగొలను, పోతునూరు డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ఆయా నీటి సంఘాలకు పనులు అప్పగించారు. ఇంజనీర్ల పర్యవేక్షణలో యుద్ధప్రాతిపదికన పనులు చేపడుతున్నారు. కాలువలోని ప్రతి నీటి బొట్టు పొలాల్లోకి చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. 'వీలైనంత త్వరగా పనులు పూర్తి చేస్తాం. పూర్తిస్థాయిలో నీరందించేందుకు చర్యలు చేపడతాం' అని జలవనరులశాఖ ఏఈ సుబ్రహ్మణ్యం తెలిపారు.

చీకట్లో వెళ్లండి.. చతికిల పడండి!

పెదపాడు, న్యూస్‌టుడే: ఆరు వరుసలుగా విస్తరించిన పదహారో నంబరు జాతీయ రహదారిపై రాత్రివేళ ప్రయాణం ప్రమాదకరంగా మారింది. వాహనాలు సజావుగా రాకపోకలు సాగించేలా, సర్వీసు రోడ్ల వెంబడి వెలుగులు ప్రసరించేలా ఏర్పాటు చేసిన దీపాల వ్యవస్థ సక్రమంగా పని చేయడం లేదు. నెలలో కనీసం పది రోజులు కూడా వెలగడం లేదు. విషయమై వాహనదారులు, ప్రయాణికులు తరచూ ఫిర్యాదు చేస్తున్నా.. పోలీసులు సైతం మొత్తుకుంటున్నా గుత్తేదారు తీరులో మాత్రం మార్పు రావడం లేదు.



జాతీయ రహదారిపై అంధకారం

నిర్వహణ నీరుగారి.. జాతీయ రహదారుల నిర్వహణను ఎన్‌హెచ్ఏఐ అధికారులు పర్యవేక్షించాల్సి ఉండగా.. తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటం విమర్శలకు తావిస్తోంది. వాహనదారులు గొడవ చేసినప్పుడు మాత్రమే దీపాలు వెలుగుతున్నాయి. కొన్నాళ్లకే మళ్లీ ఆగిపోతున్నాయి. దాంతో కృష్ణా జిల్లా చినఅవుటుపల్లి నుంచి ఏలూరు జిల్లా గుండుగొలను వరకు అంధకారం అలముకుంటోంది. గుత్తేదారు సకాలంలో విద్యుత్తు బిల్లులు చెల్లించకపోవడంతో సమస్యకు మూలమని ఎన్‌హెచ్ఏఐ అధికారులు చెబుతుండటం గమనార్హం.

WANTED

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో నూతనముగా నిర్మించిన 132/33KV సబ్‌స్టేషన్, APTRANSCO, ధర్మాజీగూడెం నందు అనుభవం కలిగిన డిప్లమో (EEE), I.T.I ఎలక్ట్రీషియన్ మరియు 10వ తరగతి అభ్యర్థులు కావలెను. OC అభ్యర్థులు 60% మార్కులు, రిజర్వేషన్ అభ్యర్థులు 50% మార్కులు కలిగి ఉండవలెను. మరియు 132/33KV సబ్‌స్టేషన్ జంగారెడ్డిగూడెం నందు 10వ తరగతి చదివిన అభ్యర్థులు కావలెను. వయస్సు 18 నుండి 35 సంవత్సరముల మధ్య ఉండాలి.

సంప్రదించండి
ఎస్.వి. రమణారెడ్డి
Ph: 99635 11234

(c) eenadu

సీతారామచంద్రస్వామి విగ్రహాల ఊరేగింపు

టి.నరసాపురం, న్యూస్‌టుడే: వీరభద్రవరంలో పునఃనిర్మించిన రామాలయంలో ఈ నెల 26న ప్రతిష్ఠించబోయే సీతారామ, లక్ష్మణ, ఆంజనేయస్వామి విగ్రహాలను గ్రామంలో సోమవారం ఊరేగించారు. అంతకుముందు ఆలయం వద్ద ఆ విగ్రహాలకు ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 24 నుంచి 26వరకు ఆలయం వద్ద నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పట్టిసీమ ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు

పోలవరం, న్యూస్‌టుడే: అఖండ గోదావరి మధ్యలోని పట్టిసీమ ఆలయానికి సోమవారం అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు. స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దూరప్రాంతాల నుంచి భక్తులు వాహనాలపై రావడంతో రేవు కళకళలాడింది.

చింతలపూడి

• చింతలపూడి • పోలవరం

రూ.50 లక్షలతో డ్రెయిన్ పనులు ప్రారంభం

పనులు ప్రారంభించిన విజయకుమారి

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కొయ్యలగూడెంలోని కళాశాల రహదారి నుంచి ఎస్సీ కాలనీ వైపు వెళ్లే ప్రధాన డ్రెయిన్ నిర్మాణ పనులను సోమవారం సర్పంచి ముప్పిడి విజయకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామీణ నీటి సరఫరా విభాగం డీఈ రామారావు మాట్లాడుతూ మొత్తం పది పనులుగా విభజించి ఈ డ్రెయిన్‌ను సుమారు 850 మీటర్ల మేర రూ.49 లక్షలతో నిర్మించనున్నామని చెప్పారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కొయ్యలగూడెంలో నూతనంగా చేపట్టిన సుబ్రహ్మణ్యేశ్వర ఆలయ నిర్మాణానికి కొల్లూరు సత్తిబాబు, లక్ష్మీప్రద దంపతులు రూ.1,01,116ల విరాళాన్ని అందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు. ఈ మేరకు భక్తుడు చెక్కు అందజేశారని చెప్పారు.

చిన్నారి పునర్విక కోసం.. కదిలిన యువలోకం

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రాణాంతక ఎస్ఎంఏ(స్పైనల్ మస్క్యులర్ అంట్రోఫీ) వ్యాధి బారిన పడిన ఏడు నెలల చిన్నారి పునర్వికశ్రీ చికిత్స కోసం తమ వంతు సాయం అందించడానికి కన్నాపురం యువత, మహిళలు సోమవారం స్వచ్ఛందంగా కదిలారు. ఒక్క ఇంజక్షను కోసం రూ.16 కోట్లు ఖర్చవుతుందని తెలిసి గ్రామంలో ఇంటింటికి తిరిగి విరాళాల సేకరణ ప్రారంభించారు. పునర్వికను కాపాడుదామని నినదిస్తూ ఫ్లెక్సీలతో ప్రదర్శనలు చేపట్టారు. గ్రామస్థుల నుంచి అందుతున్న మద్దతుతో తొలి రోజు మొత్తం రూ.2,09,684 విరాళంగా అందిందని, విరాళాల సేకరణను కొనసాగించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో 50 మందికి పైగా యువకులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

విరాళాలు సేకరిస్తున్న యువత, మహిళలు

రహదారి భద్రత.. అందరి బాధ్యత..

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఏఎస్పీ

సమావేశంలో మాట్లాడుతున్న సుస్మిత, పాల్గొన్న విద్యార్థులు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు సామాజిక బాధ్యతతో మెలగాలని, తమ భద్రతతోపాటు ఎదుటి వారి భద్రతను సైతం కాపాడాలని ఏఎస్పీ సుస్మిత అన్నారు. సోమవారం 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో రహదారి భద్రత-తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జంగారెడ్డిగూడెం సూర్య విద్యాసంస్థల ప్రాంగణంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు విధిగా వాహన పత్రాలు కలిగి ఉండాలన్నారు. రహదారుల వెంబడి ఏర్పాటు చేసిన సూచిక బోర్డులను గమనిస్తూ వాటిని అనుసరించాలని సూచించారు. శిరస్త్రాణం ధరించడం వల్ల ప్రమాద తీవ్రత తగ్గే అవకాశముందని, ద్విచక్రవాహనం నడిపే వారు శిరస్త్రాణం ధరించడం దినచర్యగా మార్చుకోవాలని చెప్పారు. ముఖ్యంగా రహదారిపై ప్రయాణించేటప్పుడు అధిక వేగం వద్దని, ప్రమాదం జరిగితే కుటుంబ పరిస్థితి ఏమవుతుందనే ఆలోచన మనలో ఉండాలని అన్నారు. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదానికి కారణమైతే.. వాహన యజమానులపై లేదా తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తున్నామని గుర్తు చేశారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతిఒక్కరూ లైసెన్సు పొందాలని, చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యాలపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఏఎస్పీ ఆకాంక్షించారు. ట్రాఫిక్ ఎస్సై కుటుంబరావు, ఏఎంవీఐ రవిగోపాల్, విద్యాసంస్థల ప్రిన్సిపల్ ఈ.శ్రీనివాసరావు, కరస్పాండెంట్ కరుటూరి రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

చైతన్యం తెస్తా.. రహదారి భద్రతపై అధికారులు చెప్పిన విషయాలు తూచా తప్పకుండా పాటిస్తా. నాతో పాటు మా తల్లిదండ్రులు, ఇతర కుటుంబసభ్యులు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా వారిలో చైతన్యం తెస్తా. - జి.నాగస్నేహ, విద్యార్థిని

లైసెన్సు పొందిన తర్వాతే.. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సదస్సులు అధికారులు వివరించారు. 18 ఏళ్లు దాటిన వారు లైసెన్సు కలిగి ఉండాలని చెప్పారు. లైసెన్సు పొందిన తర్వాతనే ద్విచక్ర వాహనం నడుపుతా. - కె.సంపూర్ణలక్ష్మి

అనర్థాలు తెలిశాయి.. మా వయస్సు వారే ఎక్కువగా రోడ్డు ప్రమాదాల బారినపడుతున్నట్లు అధికారులు చెప్పారు. మితిమీరిన వేగం, చరవాణిలో మాట్లాడుతూ బండి నడిపితే కలిగే అనర్థాలు అర్థమయ్యాయి. రహదారిపై ఏదైనా ప్రమాదం జరిగితే 108కి సమాచారం అందించడం, క్షతగాత్రులను ఆసుపత్రికి చేర్చడం వంటివి చేయాలని తెలిసింది. - సీహెచ్ దాత్య

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ?చింతలపూడి ఆశ్రం వీధికి వెళ్లే రహదారి గుంతలుపడి అధ్వానంగా మారింది. మలుపులో ఉన్న డ్రెయిన్ మరింత ఇబ్బందికరంగా ఉంది. - రవికుమార్, స్థానిక యువకుడు
✔ రహదారి మరమ్మతులు చేస్తాం. డ్రెయిన్ సరిచేసి సమస్య పరిష్కరిస్తాం. - రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్

ఆర్డీవో కార్యాలయంలో 'మీకోసం'

బాధితులతో మాట్లాడుతున్న కిశోర్

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక (మీకోసం)లో ఇన్‌ఛార్జి ఆర్డీవో ఐ.కిశోర్ వినతులు స్వీకరించారు. జంగారెడ్డిగూడెం డాంగేనగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ నిర్మాణంతోపాటు చికిత్సకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని పట్టణానికి చెందిన వి.సూర్యారావు, వంగా గోపి, ఎస్.దుర్గయ్య తదితరులు వినతి అందించారు. జంగారెడ్డిగూడెం మసీదు వెనుక వీధిలో రోడ్డు మార్జిన్లను ఆక్రమించి పురపాలక చట్టాలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని జంగారెడ్డిగూడేనికి చెందిన చాబత్తుల రవి ఫిర్యాదు చేశారు. మైసన్నగూడెం గ్రామానికి చెందిన తగరం నాగమణి పింఛన్ మంజూరు కోరుతూ అర్జీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఇన్‌ఛార్జి ఆర్డీవో ఐ.కిశోర్ తెలిపారు.

కొలువుదీరిన పోలవరం ఏఎంసీ పాలకవర్గం

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: పోలవరం ఏఎంసీ పాలకవర్గ సభ్యులు సోమవారం బాధ్యతలు చేపట్టారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఏఎంసీ కార్యదర్శి మోహనరావు డైరెక్టర్లతో ప్రమాణస్వీకారం చేయించారు. ఏఎంసీ ఛైర్మన్ పొట్టా రామారావు, వ్యవసాయశాఖ కేఆర్‌పురం సబ్‌డివిజన్ ఏడీ పి.జి.బుజ్జిబాబు, నూతన డైరెక్టర్లు పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారం చేసిన సభ్యులు

న్యాయవాదుల విధుల బహిష్కరణ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: న్యాయవాదులకు రక్షణ చట్టం లేకపోవడంతో వారిపై దాడులు జరుగుతున్నాయని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జీఎస్ఆర్ మూర్తి అన్నారు. కర్నూలు బార్ అసోసియేషన్ ప్రతినిధి, న్యాయవాది పవన్‌కుమార్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం విధులు బహిష్కరించి నిరసన తెలిపారు.

ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల కేటాయింపుపై హర్షం

శాసనసభలో మాట్లాడుతున్న బాలరాజు

వేలేరుపాడు(జీలుగుమిల్లి), న్యూస్‌టుడే: ఎస్టీ సబ్‌ప్లాన్ కింద ఇటీవల రాష్ట్ర బడ్జెట్‌లో రూ.24,908 కోట్లు కేటాయించడంపై పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు శాసనసభలో గిరిజన సంక్షేమ శాఖపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. ఐటీడీఏల ద్వారా ఆదివాసీల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయమన్నారు. గతేడాది గిరిజనుల అభివృద్ధికి రూ.8,158 కోట్లు, ఈ ఏడాది ఎస్టీ కాంపోనెంట్ కింద రూ.9,190 కోట్లు కేటాయించడం ద్వారా గిరిజనులపై కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇట్టే అర్థమవుతుందన్నారు. మన్యంలో రోడ్లు, తాగునీరు, విద్యుత్తు, పక్కా ఇళ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు గిరిజన విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్, ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ పాఠశాలలు, కళాశాలల ద్వారా నాణ్యమైన ఉచిత విద్య అందిస్తుండటంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడుతున్నాయని చెప్పారు.

రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌ను సత్కరించిన నేతలు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్ జంగారెడ్డిగూడెంలో ఓ ప్రైవేటు కార్యక్రమానికి సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక బుట్టాయగూడెం రోడ్డులో దళిత నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం పూలమాలలతో సత్కరించారు.

55 మంది ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతులు

ఉద్యోగోన్నతులు పొందిన వారితో పీవో రాములు నాయక్

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న 55 మంది ఉపాధ్యాయులకు సోమవారం ఉద్యోగోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ మేరకు కేఆర్‌పురం ఐటీడీఏ వద్ద కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. పీవో రాములు నాయక్ ఉత్తర్వులు అందజేశారు. 24 మంది తెలుగు, 17 మంది హిందీ భాషా పండితులు, 14 మంది వ్యాయామోపాధ్యాయులకు ఉద్యోగోన్నతులు కల్పించినట్లు గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు జగన్నాథరావు తెలిపారు. డీవైఈవో రవి ప్రసన్న కుమార్, ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జలగం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని వినతి

చింతలపూడి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో వంతెనల నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఆర్‌అండ్‌బీ ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబును ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ సచివాలయంలో సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. జంగారెడ్డిగూడెం మండలంలోని బైనేరు వంతెన, పట్టెనపాలెం వంతెన, కామవరపుకోట-లింగపాలెం మండలాలను కలిపే గుండేరు వంతెన నిర్మాణాలకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే వినతిపత్రంలో కోరారు.

బాధ్యతలు స్వీకరించిన వేలం నిర్వహణాధికారులు

జంగారెడ్డిగూడెం వేలం కేంద్రం-32 నిర్వహణాధికారిగా బాధ్యతలు స్వీకరించిన మార్గరేట్ గ్రేస్‌ను సత్కరిస్తున్న రైతులు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణంలోని రెండు పొగాకు వేలం కేంద్రాలకు సంబంధించి నూతన వేలం నిర్వాహణాధికారులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు వేలం కేంద్రం -18 నిర్వహణాధికారిగా ప్రశాంత్, వేలం కేంద్రం- 32 నిర్వహణాధికారిగా మార్గరేట్ గ్రేస్‌లు విధుల్లో చేరారు. ఆయా బోర్డుల పరిధిలోని రైతులు పలువురు వారిని కలిసి సత్కరించారు.

కౌలు రైతులకు నిధులు కేటాయించాలి

తహసీల్దార్ ప్రమద్వరాకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: కౌలు రైతులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలంటూ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణ తెలిపారు. ఈ మేరకు చింతలపూడి తహసీల్దార్ ప్రమద్వరాకు సోమవారం వినతి పత్రం అందజేశారు.

పిచ్చి మొక్కలు పెరిగి.. నిరుపయోగంగా మారి!

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెంలో నిర్మించిన మినీ రైతు బజారు నిరుపయోగంగా మారింది. పోలవరం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ద్వారా 2018లో రూ.5 లక్షల వ్యయంతో వారపుసంత ప్రదేశంలో దీనిని నిర్మించారు. అప్పటి నుంచి ఇందులో ఒక్కసారి కూడా దుకాణాలు నిర్వహించిన దాఖలాలు లేవు. అందుకోసం పట్టించుకున్న అధికారులు లేరు. ప్రస్తుతం ఆవరణలో పిచ్చి మొక్కలు పెరిగిపోయి, ప్రధాన ద్వారం వద్ద ఇనుప గేట్లు ఊడిపోయి అస్తవ్యస్తంగా ఉంది.

చెట్టు.. ముట్టుకుంటే ముప్పు

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: ఓ మేడిచెట్టు వద్ద అమర్చిన విద్యుత్తు మీటరును చూడండి.. వేలేరుపాడు మండలం మల్లారం గ్రామంలో తాగునీటి మోటారుకు విద్యుత్తు సరఫరా కోసమని ఇలా తక్కువ ఎత్తులో అమర్చి వదిలేశారు. వర్షాలు కురిసినప్పుడు, చిన్నపిల్లలు చెట్టును తాకితే విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఊరికి దూరంగా.. అడ్డాగా!

వేలేరుపాడు, న్యూస్‌టుడే: వేలేరుపాడు మండలం రామవరం పంచాయతీ పరిధి గ్రామాల్లోని చెత్తను తరలించేందుకు భూదేవిపేట సమీపంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ఏర్పాటు చేశారు. పంచాయతీ కేంద్రమైన రామవరంతోపాటు తెల్లపల్లి, మల్లారం, చెరువుగొల్లగూడెం, విప్పలగుంపు గ్రామాలకు సుమారు 6 కి.మీ. దూరంలో ఇది ఉండటంతో పదేళ్లుగా అక్కడకు వ్యర్థాలను తరలించడం లేదు. దీంతో నిరుపయోగంగా మారింది. ఆకతాయిల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. భవిష్యత్తులో కూడా దాని వలన ఉపయోగం ఉండబోదని ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు.

దారి పక్కనే గుంత.. ప్రయాణికుల చింత

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి మండలం రాఘవాపురం ఉన్నత పాఠశాల సమీపంలో ప్రధాన రహదారి పక్కనే పైపులైన్ల మరమ్మతుల కోసం గుంతతవ్వి పూడ్చకుండా వదిలేశారు. దీంతో ఇబ్బంది పడుతున్నామని చోదకులు తెలిపారు. 'రహదారి పక్కనే ఉన్న గుంతలు పూడ్చిస్తాం' అని చింతలపూడి ఎంపీడీవో కామేశ్వరి చెప్పారు.

దుకాణ సముదాయం వద్దని ధర్నా

ప్రదర్శన చేస్తున్న సంఘాల నాయకులు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెంలో గిరిజన కళాశాల బాలుర వసతిగృహానికి చెందిన స్థలంలో దుకాణ సముదాయాన్ని నిర్మించ వద్దని కోరుతూ కేఆర్‌పురం ఐటీడీఏ వద్ద విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేశారు. ప్రధాన ద్వారం ముందు ప్రదర్శనతో పలు నినాదాలు చేస్తూ ఆందోళన కొనసాగించారు. పీవైఎల్ రాష్ట్ర నాయకుడు ఇ.భూషణం మాట్లాడుతూ ఐటీడీఏ అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల గిరిజన విద్యార్థులు అవస్థలకు గురై విద్యకు దూరం అయ్యే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పీవో రాములు నాయక్‌కు వినతిపత్రం అందజేశారు.

బుట్టాయగూడెంలో వీఆర్వోల నిరసన

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: తమ అధికారి నుంచి వేధింపులను అరికట్టాలని కోరుతూ మండలంలో పనిచేస్తున్న వీఆర్వోలు బుట్టాయగూడెంలో సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఎన్నో ఇబ్బందులు, సమస్యలు ఎదుర్కొంటూ అధికారులకు కావాల్సిన సమాచారాన్ని సేకరించి ఇవ్వడంతో పాటు, ప్రజలకు రెవెన్యూ సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు.

కనీస వేతన మొత్తం పెంచండి

దీక్ష చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: తమకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని అంగన్‌వాడీ కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు.

సహకార సంఘాల ఉద్యోగుల ధర్నా

కామవరపుకోట, న్యూస్‌టుడే: కామవరపుకోట సహకార సంఘం కేంద్ర శాఖ కార్యాలయం వద్ద సీఐటీయూ మద్దతుతో సహకార సంఘ ఉద్యోగులు ధర్నా చేపట్టారు.

నిర్లక్ష్యం.. నీరుగారిన లక్ష్యం..!

చుక్క సాగునీరు అందివ్వని చెక్‌డ్యాంలు

తలుపులు లేని దుస్థితిని చూపుతున్న గిరిజన రైతు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: మన్యం గ్రామాల్లో చెక్‌డ్యాంలు చుక్కనీరు అందించలేని దుస్థితిలో ఉన్నాయి. కొండవాగుల నుంచి వచ్చే నీటిని అదుపు చేసి గిరిజన రైతులకు సాగునీరు అందించడంతో పాటు భూగర్భ జలాలు పెంచాలనే లక్ష్యంతో కేఆర్‌పురం ఐటీడీఏ రూ.లక్షల వ్యయంతో వీటిని నిర్మించింది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో వాటి నిర్వహణ పట్టించుకోకపోవడం, దెబ్బతిన్న ప్రదేశాలు మరమ్మతులకు నోచుకోక ఏళ్ల తరబడి నిరుపయోగంగా ఉన్నాయి. వీటిని వినియోగంలోకి తీసుకొచ్చేందుకు పట్టించుకున్న నాథులు లేరు.

ఒక్క రూపాయీ.. మంజూరు కాలేదు

మన్యం గ్రామాల్లో సాగునీటి వనరుల కల్పన, మెరుగు, నిర్వహణకు ఐటీడీఏలో ప్రత్యేక చిన్నతరహా జలవనరుల విభాగం ఉంది. గిరిజన రైతులకు సాగునీటి వనరుల అభివృద్ధికి కీలకమైన ఈ విభాగం ద్వారా వైకాపా అయిదేళ్ల పాలనలో పలుమార్లు రూపొందించి పంపిన ప్రతిపాదనలు ఆమోదం, మంజూరుకు నోచుకోక మురుగున పడ్డాయి.

ఇసుక, మట్టి మేటలు వేసి..

బుట్టాయగూడెం మండలం మారుమూల గ్రామమైన రామనర్సాపురం సమీపాన పురేళ్ల గండి వాగు అనుసంధానంతో పదేళ్ల కిందట ఐటీడీఏ ద్వారా చెక్‌డ్యాం నిర్మించారు. నిర్మించిన కొద్ది కాలానికే దీని తలుపులు కొట్టుకుపోయాయి. ఎగువన ఇసుక, మట్టి మేటలు వేసే చుక్కనీరు నిల్వని పరిస్థితి నెలకొంది.

✦ మారుమూల ముంజులూరు గ్రామంలో కొండవాగు అనుసంధానంతో నిర్మించిన చెక్‌డ్యాం గోడలు కొట్టుకుపోయి పదేళ్లుగా నిరుపయోగంగా ఉంది. రాగప్పగూడెం, విప్పలపాడు గ్రామాల శివారులోని చెక్‌డ్యాంల దుస్థితి కూడా ఇదే. 'చెక్‌డ్యాంల మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపాం. మంజూరు కాగానే పనులు చేస్తాం' అని ప్రత్యేక చిన్న తరహా జలవనరుల విభాగం ఏఈఈ సురేశ్ తెలిపారు.

ఐటీడీఏ ద్వారా నిర్మాణాలు ఇలా.. మండలాలు బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, పోలవరం ● చెక్‌డ్యాంలు 48 ● ఆయకట్టు సుమారు 3 వేల ఎకరాలు

ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

జంగారెడ్డిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని పరీక్షా కేంద్రానికి హాజరైన విద్యార్థులు

జంగారెడ్డిగూడెం పట్టణం, చింతలపూడి, పోలవరం, జీలుగుమిల్లి, న్యూస్‌టుడే: చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల్లోని అన్ని కేంద్రాల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాశారు. ఆయా కేంద్రాల వద్దకు ఉదయం 8 గంటలకే విద్యార్థులు చేరుకున్నారు. 8.30 గంటలకు అధికారులు లోపలికి అనుమతించారు. అన్ని చోట్ల క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాలను ఏఎస్పీ సుస్మిత పరిశీలించారు. ● చింతలపూడి మండలంలోని అర్పణ, హయగ్రీవ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నిర్వహించిన ప్రథమ సంవత్సరం పరీక్షలకు 722 మంది హాజరుకావాల్సి ఉండగా 673 మంది హాజరయ్యారు. ● జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు సాంఘీక సంక్షేమ బాలుర వసతి గృహం, కళాశాల, డీఎన్ఆర్ వృత్తి విద్యాలయం, జీలుగుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 152 మంది ప్రథమ సంవత్సరం విద్యార్థులకు గాను, 113 మంది పరీక్షలు రాయగా, 39 మంది గైర్హాజరైనట్లు పరీక్షల ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీరామూర్తి తెలిపారు. ● పోలవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 76 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 70 మంది హాజరైనట్లు ప్రిన్సిపల్ కె.సజీని చెప్పారు. పరీక్ష కేంద్రాన్ని పోలవరం డీఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు సందర్శించి కట్టు దిట్టంగా భద్రత ఏర్పాట్లు చేశారు.

రైతులకు సూచనలిస్తున్న ఉద్యాన అధికారి షాఫియా

తెగుళ్ల నివారణ తప్పనిసరి

చింతలపూడి, న్యూస్‌టుడే: కోకో పంటలో తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఉద్యాన అధికారి షాఫియా అన్నారు. మండలంలోని తీగలవంచ గ్రామంలోని కోకో పంటలను ఆమె సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు.

శ్మశానవాటిక అభివృద్ధి పనులు ప్రారంభం

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: శ్మశానవాటిక అభివృద్ధి నిమిత్తం ఎంపీ నిధుల నుంచి రూ.20 లక్షలు మంజూరయ్యాయని గ్రామ సర్పంచి సాయిల సత్యనారాయణ అన్నారు. చక్రదేవరపల్లి గ్రామంలో శ్మశానవాటిక అభివృద్ధి పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

నేడు స్కౌట్స్, గైడ్స్ పరీక్షా శిబిరం ప్రారంభం

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణలో భాగంగా ద్వితీయ సోపాన్ స్థాయిని పూర్తిచేసిన అభ్యర్థులకు మూడో ముఖ్యమైన తృతీయ సోపాన్ బ్యాడ్జ్ పరీక్షా శిబిరం(టెస్టింగ్ క్యాంప్) 24న మంగళవారం ప్రారంభం కానుంది. జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 28 వరకు కొనసాగనున్న ఈ శిబిరంలో జిల్లాలో అయిదు ఉన్నత పాఠశాలల నుంచి అభ్యర్థులు హాజరవుతారని డీఈవో ఎం.వెంకటలక్ష్మమ్మ పేర్కొన్నారు.

మూర్తిరాజు సేవలు అమూల్యం

గెలుపొందిన వాలీబాల్ క్రీడకారులతో ప్రతినిధులు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: చింతలపాటి మూర్తిరాజు విద్యాభివృద్ధికి చేసిన కృషి అమూల్యమైందని భారతీయ మైత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పి.పోతురాజు అన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని శేషాద్రినగర్‌లోని పురపాలక క్రీడా ప్రాంగణంలో మూర్తిరాజు జ్ఞాపకార్థం వాలీబాల్ పోటీలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మూర్తిరాజు స్ఫూర్తితో మైత్రి ఫౌండేషన్, క్రీడాభివృద్ధి సంస్థ సంయుక్తంగా పోటీలు నిర్వహించి బహుమతుల అందించినట్లు చెప్పారు.

కోడి పందేలపై దాడి

టి.నరసాపురం: న్యూస్‌టుడే: సాయంపాలెంలో కోడిపందేలపై పోలీసులు సోమవారం దాడి చేశారు. ఈ దాడిలో నలుగుర్ని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.ఆరు వేలు, ఒక కోడి పుంజు, ఒక కోడి కత్తి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఎం.జయబాబు తెలిపారు.

ప్రాణం విలువైనది

చోదకుడితో ముఖం కడిగిస్తున్న పోలీసులు

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ప్రాణం చాలా విలువైనదని సీఐ క్రాంతికుమార్ అన్నారు. చింతలపూడిలో ఆదివారం తెల్లవారుజామున పోలీసులు వాహన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన చోదకుల ముఖాలను నీటితో కడిగించారు. నిద్ర మత్తులో వాహనాలు నడపడం ప్రమాదకరమన్నారు. అతి వేగం వల్ల వాహనం అదుపుతప్పి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వివరించారు.

నూజివీడు
• నూజివీడు • కైకలూరు

ఏలూరుకు బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని వినతి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ముదినేపల్లి నుంచి జిల్లా కేంద్రం ఏలూరుకు బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని భాజపా జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిశోర్, మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ వెట్రిసెల్వి, జిల్లా రవాణా శాఖ అధికారులను వారు కలిసి వినతిపత్రాలు అందించారు. వివిధ పనులపై ఆర్టీవో, ఆర్డీవో, జిల్లా కార్యాలయాలకు రావడానికి ముదినేపల్లి మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

కలెక్టర్‌కు సమస్య తెలుపుతున్న విక్రమ్‌కిశోర్, కోటప్రోలు

విద్యతోనే పేదరికం దూరం

ముసునూరు, నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: విద్యార్థినులు చదువుతో పాటు అన్నిరంగాల్లోనూ రాణించాలని సబ్‌కలెక్టర్ వినూత్న అన్నారు. సోమవారం ముసునూరు బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ కె.లక్ష్మీకుమారి ఆధ్వర్యంలో 43వ పాఠశాల వార్షికోత్సం జరిగింది. ఈ కార్యక్రమానికి సబ్‌కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్య పేదరికాన్ని దూరం చేస్తుందన్నారు. అనంతరం విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎంపీపీ కొండా దుర్గభవాని, జడ్పీటీసీ సభ్యుడు ప్రతాప్, ఎస్ఎంసీ ఛైర్మన్ సాయిల పంగడియ్య పాల్గొన్నారు. ★ నూజివీడు పట్టణంలో పరిశుభ్రత కార్యక్రమంలో ఈ వారం శానిటేషన్ హీరోగా ఎంపికైన వై.నిఖిల్‌కు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సబ్‌కలెక్టరు బొల్లిపల్లి వినూత్న నూతన వస్త్రాలను బహూకరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు : 80085 74698	ఆగిరిపల్లి: 9121229090
ముసునూరు: 93983 81268	చాట్రాయి: 8008574700
కైకలూరు : 73060 88555	మండవల్లి: 8106099008
కలిదిండి : 90594 84862	ముదినేపల్లి: 8008574693

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు 9వ వార్డులో చెత్త సేకరణ సక్రమంగా చేయక వ్యర్థాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడి రాకపోకలకు స్థానికులు అవస్థలు పడుతున్నారు. దీనిపై స్థానికుడు మహర్షి 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ ఈవో ఫణిరాజకుమారి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆమె చెత్త, వ్యర్థాలు తొలగింపజేసి సమస్యను పరిష్కరించారు.

ఇష్టారాజ్యంగా పంటకాలువల ఆక్రమణలు

శివారు గ్రామాలకు తాగునీటి ఇక్కట్లు

☛ మండవల్లి మండలం కైకలూరు కెనాల్‌లో అయ్యవారిరుద్రవరం శివారు నుంచి చావలిపాడు వరకు, మోటూరు, చంద్రయ్య కాలువల్లో కొందరు ఆక్వా సాగుదారులు పెద్ద తూరలు ఏర్పాటు చేసి కొన్నేళ్లుగా నీటి చౌర్యానికి పాల్పడుతున్నారు.

☛ కైకలూరు మండలం రాచపట్నం నుంచి సీతనపల్లి, ఆటపాక, ఆలపాడు వరకు పంట కాలువల్లో ఆక్వా చెరువులకు నీరు వెళ్లేందుకు కొందరు రైతులు శాశ్వత తూరలు ఏర్పాటు చేశారు. గతంలో అధికారులు కొన్ని తొలగించినా ఇంకా అనేక చోట్ల ఇదే దుస్థితి నెలకొంది.

☛ గతంలో కాకరవాడ వద్ద క్యాంబెల్ కాలువ సమీపంలోని చెరువుదారుడు అక్రమంగా తూరలు ఏర్పాటు చేశారు. చివరకు రైతులు తీవ్ర అభ్యంతరం తెలపడంతో అధికారులు వాటిని తొలగించారు. ఈ కాలువపై మరిన్ని అక్రమ తూరలు ఉన్నాయని రైతుల వాదన.

మండవల్లి, కైకలూరు, ముదినేపల్లి, న్యూస్‌టుడే: ఒకరి స్వార్థం వేలాది మంది ప్రజలకు శాపంగా మారుతోంది. పంట కాలువలను సొంత ఆస్తుల్లా భావించి ఆక్రమించేస్తున్నారు కొందరు ఆక్వా రైతులు. మరికొందరు తమ చెరువులకు నీరు మళ్లించేందుకు తూరలు ఏర్పాటు చేస్తుండటంతో దిగువ గ్రామాలకు నీరు వెళ్లక వారికి ఏటా తాగునీటి కష్టాలు తప్పడం లేదు.

సమన్వయం కొరవడి.. పంటకాలువపై తూరలు ఏర్పాటుకు జలవనరుల శాఖ అధికారుల అనుమతులు తప్పని సరి. మండవల్లి మండలం పులపర్రులో మోటూరు ఛానెల్‌నే ఆక్రమించి తూరలు ఏర్పాటు చేస్తున్నారు. చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం సమన్వయ లోపంతో చోద్యం చూస్తోంది. తాగునీరు విడుదల చేసిన సమయంలో హడావుడి చేసి నామమాత్రపు చర్యలతో సరిపెట్టడం తప్ప శాశ్వత పరిష్కారం చూపలేక పోతున్నారు.

పులపర్రులో మోటూరు ఛానెల్‌లో తూర పెడుతూ..

పర్యవేక్షణ లేక.. పంటకాలువపై పర్యవేక్షణ కొరవడటంతో శివారు గ్రామాలకు నీరు సక్రమంగా అందడం లేదు. వంతు పూర్తయ్యే సమయానికి కనీసం 80 శాతం మంచినీటి చెరువులు నిండని పరిస్థితులు గతంలో అనేకం చోటు చేసుకున్నాయి. దీంతో ఆయా గ్రామాల్లో వేసవి వస్తే గుక్కెడు నీటి కోసం ఇక్కట్లు తప్పడం లేదు. దీనిపై మండవల్లి తహసీల్దారు బి.గోపాల్‌ను సంప్రదించగా అనుమతులు లేకుండా పంటకాలువల్లో తూరలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం బలివే రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు అమరబాబు, భాస్కరరావు స్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, విశేష పూజలు చేశారు. స్వామివారితో పాటు రాజరాజేశ్వరి అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. భక్తులు స్వామిని దర్శించుకొని పూజలు చేశారు. భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఈవో సీతారామయ్య, ఛైర్మన్ బొమ్మకంటి శ్యామలరావు ఏర్పాట్లు చేశారు.

28 నుంచి అమృతేశ్వరస్వామి కల్యాణోత్సవాలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: సింగరాయపాలెంలోని గంగాపార్వతీ సమేత అమృతేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాలను ఈనెల 28 నుంచి మార్చి 4 వరకు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను ఆలయ ఛైర్మన్ మీగడ ఫణీంద్రకుమార్, పాలకవర్గం, ఈవో ఆకుల కొండలరావు పర్యవేక్షిస్తున్నారు. 28న పెండ్లికుమారుని చేయడం, గ్రామోత్సవం, మార్చి 1న అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, అశ్వవాహనంపై ఊరేగింపు, ఎదురుకోలు సన్నాహం, కల్యాణం, 2న నంది వాహనంపై ఊరేగింపు, రథోత్సవం, 3న త్రిశూలస్నానం, పల్లకీలో ఊరేగింపు, రాత్రికి చంద్రగ్రహణం సందర్భంగా దర్శనం నిలిపివేత, 4న పవళింపు సేవ చేస్తామని ఆలయ అధికారులు తెలిపారు.

మధ్యాహ్న భోజనం రుచిగా ఉండాలి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పట్టణ, మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం రుచి, శుచిగా వండేలా చూడాలని నూజివీడు ఎంఈవో-2 సంగెపు జమలయ్య తెలిపారు. సోమవారం నూజివీడు మండలంలోని బత్తులవారిగూడెంలో ఎంపీయూపీ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం రుచి చూశారు. మెనూ పాటిస్తున్నారా లేదా అని ఆరా తీశారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంఈవో-2 జమలయ్య

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి

ముసునూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి గ్రామాలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని తెదేపా మండలాధ్యక్షుడు గద్దె రఘు, గ్రామ అధ్యక్షుడు, సొసైటీ ఛైర్మన్ ఉప్పలపాటి గణేశ్ అన్నారు. సోమవారం ముసునూరు మండలం గోపవరంలో రూ.47 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.

గోపవరంలో పనులు ప్రారంభిస్తున్న నాయకులు

త్వరితగతిన పరిష్కారం చూపించాలి: సబ్‌కలెక్టర్

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ వస్తున్న ప్రజల సమస్యలను సంబంధిత శాఖల అధికారులు వేగంగా పరిష్కరించి వారికి మనోధైర్యాన్ని అందించాలని నూజివీడు సబ్‌కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న తెలిపారు. సోమవారం నూజివీడులోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సబ్‌కలెక్టర్ల కార్యాలయంలో నిర్వహించారు. మొత్తం 36 సమస్యలు సబ్‌కలెక్టర్ దృష్టికి వచ్చాయి. ఆయా సమస్యలను సంబంధిత అధికారులకు సిఫార్సు చేసి పరిష్కరించాలని ఆదేశించారు.

అర్జీదారు నుంచి సమస్య తెలుసుకుంటున్న వినూత్న

★ ఆగిరిపల్లి మండలంలోని తాడేపల్లిలో సర్వే నం.109-2లో ఉన్న భూమిలో చెట్లను నరికివేశారని పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడంలేదని రావిచర్ల చెందిన దాసరి నాగరాజు విన్నవించారు. తక్షణమే సమస్యను పరిష్కరించాలని డీఎస్పీని సబ్‌కలెక్టర్ ఆదేశించారు.

★ లింగపాలెం మండలం యడవల్లిలో ఉన్న వివిధ సర్వే నంబర్లలో ఉన్న తన భూమికి హద్దులు చూపించి పాస్ పుస్తకాలు ఇప్పించాలని గోగులంపాడుకు చెందిన బి.కృష్ణకుమారి కోరారు.

అసెంబ్లీలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్యేలు కామినేని, జ్యోతుల నెహ్రూతో కైకలూరు విద్యార్థులు

యువత రాజకీయాల్లోకి రావాలి

మండవల్లి, న్యూస్‌టుడే: అమరావతిలోని అసెంబ్లీని కైకలూరు వైవీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, జ్యోతుల నెహ్రూలు విద్యార్థులతో ముచ్చటించారు. విలువలతో కూడిన రాజకీయాలు చేసేందుకు యువత ముందుకు రావాలని కోరారు. భవిష్యత్తులో రాష్ట్రాన్ని నడిపించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీలత, అధ్యాపకులు జ్ఞానప్రసూనాంబ, సంధ్య, పీడీ శివనాగరాజు పాల్గొన్నారు.

శోభనాచలుని హుండీల ఆదాయం లెక్కింపు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లిలోని శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో హుండీల ద్వారా రూ.3,26,670 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో సీహెచ్ సాయి తెలిపారు. సోమవారం దేవాదాయశాఖ అధికారులు, భక్తుల సమక్షంలో సిబ్బంది హుండీల ద్వారా వచ్చిన కానుకలు లెక్కించారు.

మోటార్లతో నీరు తరలింపు

కైకలూరు, న్యూస్‌టుడే: వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని కైకలూరు పంచాయతీ ఈవో ఫణిరాజకుమారి అన్నారు. పంట కాలువలకు తాగునీరు విడుదల చేసిన తరుణంలో గడిచిన రెండురోజులుగా కైకలూరు రైల్వేస్టేషన్ సమీపంలోని రాజీవ్ జలాశయం చెరువులోకి మోటార్ల ద్వారా నీటిని నింపుతున్నారు. ఈ ప్రక్రియను సోమవారం పంచాయతీ అధికారులతో పాటు వైస్ ఎంపీపీ మంగినేని రామకృష్ణ, కూటమి నాయకులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు పరిశీలించారు.

మరియమాత ధన్యురాలు

రాజవరం (ఆగిరిపల్లి), న్యూస్‌టుడే: లోక రక్షకుడైన ఏసు క్రీస్తుకు జన్మనిచ్చిన మరియ మాత ధన్యురాలని ఎన్.బాలజోజి తెలిపారు. ఆగిరిపల్లి మండలం రాజవరంలో వరప్రసాద మాత ఉత్సవాల రెండో రోజు సోమవారం ప్రార్థనలు నిర్వహించారు. దివ్యపూజ బలిని ఫాదర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్య సందేశంలో వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు పాపాలు విడిచి పరిశుద్ధులుగా జీవించాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఫాదర్ అల్లం ప్రతాప రెడ్డి, గ్రామ సర్పంచి జాలా భూషణం, సంఘస్థులు, భక్తులు పాల్గొన్నారు.

శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలని ఆందోళన

ముదినేపల్లి, న్యూస్‌టుడే: వణుదుర్రు గ్రామస్థుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలంటూ సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సచివాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. కుళాయిల ద్వారా సరఫరా అవుతున్న మురుగునీటి సీసాలను పట్టుకుని నిరసన తెలిపారు. వ్యకాస జిల్లా నాయకులు ఎస్.మహంకాళిరావు మాట్లాడుతూ శుద్ధి చేసిన నీటిని ప్రతి రోజు సరఫరా చేయాలని, మట్టి రోడ్లను, సీసీ రహదారులుగా అభివృద్ధి చేసి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి జె.ఈశ్వరీకుమారికి వినతిపత్రాన్ని అందించారు. వ్యకాస ప్రధాన కార్యదర్శి చిన్నం మాధవరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కార్యదర్శికి వినతిపత్రాన్ని అందిస్తున్న వ్యకాస నాయకులు

కలిదిండి ఎంపీడీవోగా రమణబాబు

కలిదిండి, న్యూస్‌టుడే: కలిదిండి ఎంపీడీవో (ఎఫ్ఏసీ)గా కె.రమణబాబు సోమవారం విధుల్లో చేరారు. ఈయన ఇప్పటివరకు మండవల్లి ఎంపీడీవోగా పని చేశారు. ఇంతకు ముందు ఇక్కడ ఎంపీడీవోగా పని చేసిన ఆర్ ఫణీంద్ర ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్‌కు ఓఎస్డీగా వెళ్లారు. మండలంలోని కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది ఫణీంద్రకు వీడ్కోలు.. రమణబాబుకు స్వాగతం పలికారు.

క్రీడలతో మానసికోల్లాసం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందని గ్రామ సర్పంచి జాలా భూషణం తెలిపారు. ఆగిరిపల్లి మండలం రాజవరం వరప్రసాదమాత మహోత్సవాల సందర్భంగా ఉత్సవ యూత్ కమిటీ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. ఈదర జట్టు ప్రథమ, తృతీయ, రాజవరం జట్టు ద్వితీయ, స్థానాలు కైవసం చేసుకున్నాయి. విజేతలకు బహుమతులు అందజేశారు.

దిమ్మె కట్టారు.. ఏర్పాటు మరిచారు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: వణుదుర్రు శివారు కొత్తపల్లిలో విద్యుత్తు లో వోల్టేజీ సమస్యతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో నూతన పరివర్తకం ఏర్పాటు చేయడానికి దిమ్మె ఏర్పాటు చేశారు. ఇది నిర్మించి రెండు నెలలు కావస్తున్నా నేటికీ ఏర్పాటు చేయలేదు. విద్యుత్తు ఏఈ పూర్ణచంద్రరావును సంప్రదించగా.. పరివర్తకాల స్టాక్ లేకపోవడంతో జాప్యం జరుగుతోందని, పదిరోజుల్లో ఏర్పాటు చేస్తామని వివరించారు.

ఇనుము.. ఇలానే వదిలేశారు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో ముదినేపల్లి మండలం పెదగొన్నూరులో ఆప్షన్-3 కింద జగనన్న ఇళ్ల కోసం ఇనుము తెచ్చి జడ్పీ పాఠశాలలో దించారు ఏళ్ల తరబడి వృథాగా ఉండటంతో తుప్పు పట్టింది. దీంతో వాటిని ముదినేపల్లిలోని గృహనిర్మాణ సంస్థ గోదాము వద్దకు చేర్చారు. కానీ సుమారు 4 టన్నులు ఎండ, వానకు తడుస్తూ తుప్పుపట్టి పోతోంది. దీనిపై గృహనిర్మాణ సంస్థ ఏఈ శేషగిరిరావును సంప్రదించగా ఇనుము తుప్పుపట్టకుండా గోదాములో భద్రపరిచామన్నారు. పెదగొన్నూరు నుంచి తెచ్చిన ఇనుము మాత్రమే బయట ఉందన్నారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్ణయం తీసుకుంటామన్నారు.

అధ్వాన దారి.. ప్రమాదకరంగా మారి

మండవల్లి, న్యూస్‌టుడే: ఆ రోడ్డులో ఉన్న ఒకే గొయ్యి పదుల సంఖ్యలో ప్రమాదాలకు కారణమైంది. మండవల్లి మండలం ప్రత్తిపాడు- తక్కెళ్లపాడు రోడ్డులో ఏర్పడిన భారీ గొయ్యితో వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురై ఆసుపత్రుల పాలవుతున్నారు. తక్కెళ్లపాడుకు కి.మీ. దూరంలో ఏర్పడిన ఈ భారీ గొయ్యిని స్థానికులు రాళ్లతో కప్పివేశారు. వాటిమీద వాహనదారులు జారి పడుతున్నారు. దీనిపై ఆర్అండ్‌బీ డీఈ అనిల్‌ను వివరణ కోరగా వెంటనే మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

స్వచ్ఛ లక్ష్యానికి తుప్పు

ముసునూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో చెత్తను సంపద కేంద్రాలకు తరలించి పరిసరాలను శుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని గత తెదేపా ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు విద్యుత్తు ఆటోలు సమకూర్చింది. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం వాటిని పట్టించుకోలేదు. దీంతో రూ. లక్షల విలువైన వాహనాలు తుప్పుపట్టాయి. ముసునూరు మండలంలోని పంచాయతీ కార్యాలయాల వద్ద మూలకు చేరి నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. దీనిపై డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణను వివరణ కోరగా వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ముసునూరులో నిరుపయోగంగా వాహనం

తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

వ్యవసాయానికి పదిశాతం నిధులు కేటాయించండి

ముసునూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు కనీసం 10 శాతం నిధులు కేటాయించి రైతులను ఆదుకోవాలని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు డిమాండ్ చేశారు. సోమవారం ముసునూరు తహసీల్దార్ ప్రశాంతిని నాయకులతో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ.. 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కేవలం 4.31 శాతం మాత్రమే కేటాయించడం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే విధంగా ఉందన్నారు.

చిన్ననాటి మిత్రుడికి సాయం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: పెదగొన్నూరు శివారు విశ్వనాద్రిపాలెంకు చెందిన, అనారోగ్యంతో ఉన్న జయరాజ్‌కు బాల్యస్నేహితులు సాయం అందించారు. గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 2003-04లో పదో తరగతి చదివిన జయరాజ్‌ను సోమవారం అతని ఇంటి వద్ద కలిసిన స్నేహితులు ఆర్థికసాయం రూ.64 వేలు అందించారు.

ప్రాణం భద్రం సోదరా!

కలిదిండి, న్యూస్‌టుడే: 'ప్రాణం భద్రం సోదరా!' అంటూ ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యాన పోలీసులు సోమవారం కలిదిండిలో ప్రచారం నిర్వహించారు. శిరస్త్రాణం లేకుండా ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న 50 మందిని గుర్తించారు. వీరిలో శిరస్త్రాణం లేని 20 మంది చోదకులతో అప్పటికప్పుడు కొత్తవి కొనుగోలు చేయించారు.


వాహనదారులతో శిరస్త్రాణం కొనుగోలు చేయించిన ఎస్సై వెంకటేశ్వరరావు

ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

కైకలూరు, ముదినేపల్లి, ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు నిఘానేత్రాల పర్యవేక్షణలో సోమవారం ప్రారంభమయ్యాయి. కైకలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, విజ్ఞాన్ జూనియర్ కళాశాలల్లోని పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అన్ని మౌలిక వసతులను కల్పించారు. సీతనపల్లి, కొల్లేటికోట పీహెచ్‌సీల ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స కేంద్రాలను అందుబాటులో ఉంచారు. * ముదినేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 175 మందికి 162 మంది విద్యార్థులు హాజరవ్వగా, 13 మంది గైర్హాజరయ్యారు. కైకలూరు రూరల్ సీఐ రవికుమార్, ఎస్సై వీరభద్రరావు పరీక్షా కేంద్రం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. చీఫ్ సూపరింటెండెంట్ ఓఎస్ఎన్. మూర్తి, డిపార్ట్‌మెంటల్ అధికారి సుధాకర్ పర్యవేక్షించారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు కేంద్రంలో తనిఖీలు చేశాయి.

★ ఆగిరిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు పరీక్షకు నలుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ జి.సుజాత ఫ్లారెన్స్ తెలిపారు. మొత్తం 126 మంది విద్యార్థులకు 122 మంది హాజరయ్యారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం, ఎస్సై కె.శుభశేఖర్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.

కైకలూరు: సిబ్బంది వద్ద హాల్‌టికెట్ నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు

84 మంది గైర్హాజరు.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు పట్టణంలోని వివిధ కళాశాలల్లో నిర్వహించిన ఇంటర్ పరీక్షకు 84 మంది గైర్హాజరయ్యారని పర్యవేక్షకురాలు ఎం.స్వర్ణలత తెలిపారు. బాలయోగి గురుకులంలో 225 కు 241 మంది, శారద కళాశాలలో 432కు 416, మడుపల్లి తాతయ్య జూనియర్ కళాశాలలో 198 కు 179, వాగ్దేవిలో 293కు 286, సెయింట్‌ఆన్స్‌లో 290కు 278, సిద్ధార్థలో 337కు 323 మంది హాజరయ్యారు.

కొనసాగుతున్న సహకార ఉద్యోగుల సమ్మె

ముదినేపల్లి, నూజివీడు రూరల్, మండవల్లి, న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మె సోమవారం ఎనిమిదో రోజు కొనసాగింది. స్థానిక కేడీసీసీ బ్యాంక్ వద్ద నిర్వహించిన ఆందోళనలో పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులు సంక్షేమం కోసం జారీ చేసిన జీవో నం.36ను తక్షణమే అమలు చేయాలని కోరారు. సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ హెచ్ఆర్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. * ఏపీ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ నూజివీడు నియోజకవర్గ కార్యదర్శి చాట్ల పుల్లారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూజివీడు సహకార సంఘం ఉద్యోగులు నిర్వహిస్తున్న సమ్మెకు తమ పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019, 2024 వేతన సవరణలు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో అక్కినేని ఆంజనేయ ప్రసాద్, ఎన్.శ్రీనివాసరావు, ఎ.శివప్రసాద్, రాజశేఖర్, విమలదేవి పాల్గొన్నారు. * మండవల్లి కేడీసీసీ బ్యాంక్ వద్ద సహకార సంఘాల సిబ్బంది నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా సిబ్బంది నిరసన తెలిపారు. 2019 తర్వాత చేరిన వారిని రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ దీక్షకు బ్రాంచ్ మేనేజరు సత్యనారాయణ సంఘీభావాన్ని తెలిపారు.

ముదినేపల్లి బ్యాంక్ వద్ద నినాదాలు చేస్తున్న సహకార ఉద్యోగులు

కోతులు, కుక్కలే ప్రధాన సమస్య

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు పురపాలక సంఘంలో ప్రధాన సమస్య కోతులు, కుక్కలేనని, వాటి నిర్మూలనకు అధికారులు తీసుకుంటున్న చర్యలు చెప్పాలంటూ సభ్యులు పట్టుబట్టారు. సోమవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఆర్టీవీ.దుర్గ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కుక్కలు, కోతులు నిత్యం ఎవరో ఒకరిని గాయపరుస్తున్నాయంటూ అధికార, ప్రతిపక్ష సభ్యులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ కొర్రపాటి శివయ్య మాట్లాడుతూ కుక్కలకు ఒక షెల్టర్ ఏర్పాటు చేసి వాటిని తరలిస్తామన్నారు. కోతులను పట్టించి అడవులకు తరలించే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సచివాలయాల్లో సిబ్బంది రెండు నెలలుగా ప్రజలకు అందుబాటులో ఉండటం లేదన్నారు. వివిధ పనుల నిమిత్తం వచ్చేవారు నానా అగచాట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషనర్ మాట్లాడుతూ యూనిఫైడ్ సర్వే కారణంగా కొంత ఇబ్బంది ఉన్న మాట వాస్తవమేనని, ఒకరిని సచివాలయంలో ఉండేలా చర్యలు చేపట్టామన్నారు.

మాట్లాడుతున్న ఛైర్ పర్సన్ దుర్గ

ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్

ముసునూరు, న్యూస్‌టుడే: జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని సీపీఐఎంఎల్ లిబరేషన్ కార్యదర్శి వేముల బక్కయ్య డిమాండ్ చేశారు. సోమవారం ముసునూరు మండలం చింతలవల్లిలో ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని కూలీలతో కలిసి నిరసన తెలిపారు. ఉపాధి హామీ సమస్యలపై మార్చి 2న కలెక్టరు కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామని, కూలీలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కువైట్‌లో ఉన్న అమ్మకోసం బిడ్డల ఎదురు చూపులు

కలిదిండి, న్యూస్‌టుడే : తమ భవితను బాగు చేయడానికి కువైట్‌లో పనికి వెళ్లిన అమ్మ కోసం ఆ ఆడబిడ్డలు ఎదురు చూస్తున్నారు. దిక్కుతోచని స్థితిలో పొరుగు దేశంలో అవస్థలు పడుతున్న అమ్మను తలుచుకుంటూ మదన పడుతున్నారు. కలిదిండి శివారు ఇందిరా కాలనీకి చెందిన వెంకన్న, ఆయన ఇద్దరు కుమార్తెలు సామాజిక మాధ్యమాల వేదికగా కన్నీరు పెట్టుకుంటున్న వైనం వైరల్ అవుతోంది. తన భార్య ప్రశాంతి కుటుంబ పోషణ నిమిత్తం రెండేళ్ల కిందట కువైట్ వెళ్లిందని వెంకన్న చెబుతున్నారు. తన తల్లి చనిపోవడంతో ఆమె తిరిగి స్వదేశానికి రావడానికి ప్రయత్నించగా అక్కడ ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. ఇంటి యజమానులు ఆమె పాస్‌పోర్టును ఇవ్వకుండా ఉద్దేశపూర్వకంగా అడ్డుపడుతున్నారని ఆవేదన చెందుతున్నారు. ఏడు నెలలుగా కువైట్‌లో అవస్థలు పడుతున్న ప్రశాంతిని స్వదేశానికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సాయం చేయాలని సామాజిక మాధ్యమాల ద్వారా భర్త, పిల్లలు ప్రాధేయ పడుతున్నారు.

చెత్త తొలగదు.. మురుగు పారదు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి-గన్నవరం ప్రధాన రహదారిలో గ్యాస్ ఏజెన్సీ పక్క వీధిలో మురుగు పారేందుకు గోతులు తీసి వదిలేశారు. ఫలితంగా మురుగు కదలక దుర్వాసన వస్తోందని, దోమలు ఉద్ధృతి తీవ్రంగా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెత్త వ్యర్థాలను సైతం తొలగించక పోవడంతో ఆ ప్రాంత వాసులు అవస్థలు పడుతున్నారు. వ్యర్థాలు లేకుండా, మురుగు నిలువ కుండా చర్యలు తీసుకుంటామని డిప్యూటీ ఎంపీడీవో బి.ఆనంద్‌బాబు స్పష్టం చేశారు.

పరీక్షల వేళ.. ఆరోగ్యం జాగ్రత్త!

కలిదిండి, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలని కెరీర్ గైడెన్స్ ప్రొఫెసర్ సూదాబత్తుల విజయ్ కుమార్ సూచించారు. గుర్వాయిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం పదో తరగతి విద్యార్థులకు 'పరీక్షల్లో ఒత్తిడిని జయించే సూత్రాలు' అనే అంశంపై అవగాహన కల్పించారు. 2024-25 విద్యా సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన 6-9 తరగతి విద్యార్థులకు ధ్రువపత్రాలు, బహుమతులు అందించారు. హెచ్ఎం వెంకట్రావు, మానవత సేవా సంస్థ ఛైర్మన్ పేటేటి వివేకానంద, మండల అధ్యక్షుడు నూకల శ్యామలరావు గుప్తా పాల్గొన్నారు.

పంట నమోదుకు త్వరపడండి

మండవల్లి, న్యూస్‌టుడే: మినుము పంట నమోదు గడువు ఈనెల 25తో ముగియనుండటంతో సిబ్బంది త్వరితగతిన ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఏడీఏ వెంకటమణి సూచించారు. మండవల్లి సబ్‌డివిజన్ కార్యాలయంలో ముదినేపల్లి, మండవల్లి వీఏఏలతో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి రైతుకు తప్పని సరిగా విశిష్ట నంబర్ కేటాయించాలన్నారు. ఇందులో ఏవోలు శ్రీనివాసరావు, వేణుమాధవ్ పాల్గొన్నారు.

మండవల్లిలో అవగాహన కల్పిస్తున్న ఏడీఏ వెంకటమణి

इंडियन बैंक Indian Bank ALLAHABAD
జోనల్ కార్యాలయం, ప్రెమిసెస్ విభాగం, 26-25-25, ఎస్.ఆర్.పి. రోడ్డు, గాంధీనగర్, విజయవాడ-520003. ఫోన్స్: 0866-2579047, 9440808781 / 7000485559

భాస్కరరావుపేటలో ఆఫీసు ప్రాంగణం కొరకు లీజుకు టెండర్లను ఆహ్వానిస్తూ నోటీసు

ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన ఇండియన్ బ్యాంకు భాస్కరరావుపేట (మూలలంక) లో తమ శాఖ కోసం లీజు ప్రాతిపదికన (నిర్మించిన / నిర్మాణంలో ఉన్న ప్రాంగణం) ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న ఆఫీసు ప్రాంగణం కొరకు, యజమానుల నుండి 2 బిడ్ వ్యవస్థ (టెక్నికల్ & ఫైనాన్షియల్ బిడ్) క్రింద టెండర్లను ఆహ్వానిస్తోంది. 1200 చదరపు అడుగుల నుండి 1600 చదరపు అడుగుల కార్పెట్ ఏరియా పరిధిలో, గ్రౌండ్ ఫ్లోర్ లో పార్కింగ్ సౌకర్యంతో, బ్రాంచిని ఏర్పాటు చేయటానికి 15 సంవత్సరాల కాలానికి లీజుకు కావలెను.
టెండర్ ఫారంలను ఇండియన్ బ్యాంక్ వారికి డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా రూ.250/- (తిరిగి ఇవ్వబడదు) చెల్లించి బ్రాంచి లేదా జోనల్ కార్యాలయం నుండి లేదా బ్యాంకు వెబ్‌సైట్ (https://indianbank.bank.in) నుండి తేదీ: 24.02.2026 నుండి 16.03.2026 వరకు పొందవచ్చు. బిడ్ లు జోనల్ కార్యాలయంలో సమర్పించడానికి చివరి తేదీ: 16.03.2026, మధ్యాహ్నం 03:00 గంటల వరకు మాత్రమే.
ఎటువంటి కారణములు చూపకుండా ఏదైనా లేదా అన్నీ ఆఫర్లు తిరస్కరించే హక్కు బ్యాంకుకు కలదు.
జోనల్ మేనేజర్

(c) eenadu

ఆలోచనలు విరియాలి.. ఆవిష్కరణలు మెరవాలి..!

ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. పాఠశాల స్థాయిలోనే సృజనాత్మకత వెలికితీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. విద్యార్థి ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా పోలీసు కన్వెన్షన్ హాల్, ఐజర్స్‌పోలీస్ లైన్ (ఉమామార్కండేశ్వరస్వామి కళ్యాణ మండపం వద్ద) జాంపేట, రాజమహేంద్రవరంలో ఫిబ్రవరి 26వ తేదీన మెగాసైన్స్ ఫెయిర్ నిర్వహిస్తోంది.

SRI GOWTHAMI Learning for Life K-10 SCHOOL
GANDHIPURAM | SRIRAMNAGAR
RAJAMAHENDRAVARAM
93486 55501 | 93486 55503

ఈనాడు

నిబంధనలు: ● 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు మాత్రమే. ● ప్రాజెక్టును ముందుగా నమోదు చేసుకోవాలి. ● ఒక ప్రాజెక్టుకి ఇద్దరు విద్యార్థులకు అనుమతి. ● పాఠశాల/ బ్రాంచ్ ఒక ప్రాజెక్టుకు మాత్రమే అనుమతి. ● మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఉంటాయి. ● పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం. రిజిస్ట్రేషన్ చివరి తేదీ: ఫిబ్రవరి 24

నమోదుకు: 77027 79616
సమయం: ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గం॥ల వరకు..

వైద్య, ఆరోగ్యశాఖపై ఫిర్యాదులకు

టోల్‌ఫ్రీ నంబరు 1100

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే ఇబ్బందులకు నేరుగా ఫిర్యాదు చేసేందుకు టోల్‌ఫ్రీ నంబరు 1100ను ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించిన ప్రచార గోడపత్రికలను, స్టిక్కర్లను సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ షాన్‌మోహన్ ఆవిష్కరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణ, సిబ్బంది అనుచిత ప్రవర్తన, జనన, మరణ నమోదు, కుటుంబ ఆరోగ్య సర్వీసులు, వ్యాధి నిరోధక టీకాలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు వంటి వాటిలో నిర్లక్ష్యం గుర్తిస్తే ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. రేబిస్ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన గోడపత్రికలనూ విడుదల చేశారు. డీఎంహెచ్‌వో నరసింహనాయక్, వైద్యాధికారులు సుబ్బరాజు, ప్రభాకర్, ప్రత్యూష, సూర్యచంద్రరావు పాల్గొన్నారు.

ఈనాడు కాకినాడ

రూ.లక్షలు పోశారు.. తుప్పు పట్టించారు

కాకినాడ జిల్లా కరప మండలం నడకుదురు మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఎండకు ఎండుతూ.. వానకు నానుతూ తుప్పుపడుతున్న మెకనైజ్డ్ డ్రైనేజ్ క్లీనింగ్ మిషన్ వాహనాలు ఇవి. గతంలో తెదేపా అధికారంలో ఉన్న 2018-19 మధ్య కాలంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మండలంలో ఒక ఎస్సీ లబ్ధిదారుకి చొప్పున అందించేందుకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు 32 వాహనాలు తీసుకొచ్చారు. గ్రామాల్లో మురుగు కాలువలను శుభ్రం చేయడంతో పాటు ఉపాధి కల్పించడం దీని ఉద్దేశం. యూనిట్ విలువ రూ.15లక్షలు కాగా ట్రాక్టర్, ట్రైలర్‌ను అందజేయాలి. ఇందులో 65 శాతం ఖర్చును లబ్ధిదారుడు విడతల వారీగా చెల్లించాల్సి ఉండగా.. మిగిలిన 35 శాతం ప్రభుత్వమే భరిస్తుంది. ఆ సమయంలో సరఫరాదారు ఒక్క ట్రైలర్‌ను మాత్రమే పంపిణీ చేసి ట్రాక్టర్లను సమకూర్చకపోవడంతో అప్పట్లో తెదేపా ప్రభుత్వం లబ్ధిదారులకు అందించలేకపోయింది. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం దీనిని పూర్తిగా గాలికి వదిలేసింది. దీంతో ఆ యంత్రాలన్నీ తుప్పు పట్టి ఇప్పటికీ అవి నిరుపయోగంగానే దర్శనమిస్తున్నాయి. ఈ విషయాన్ని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్యవతి దృష్టికి తీసుకెళ్లగా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం. కమిటీతో విచారణ చేయిస్తుందని, సరఫరాదారుపై కేసు పెట్టిందని పేర్కొన్నారు.

– ఈనాడు, కాకినాడ

మూడో నేత్రం.. భద్రత కట్టుదిట్టం...!

● నిఘా కళ్లు పట్టేస్తున్నాయ్

ఈనాడు, కాకినాడ: నేరాలు కట్టడి.. ఛేదనలో స్మార్ట్ పోలీసింగ్‌తో మంచి ఫలితాలు వస్తున్నాయి. ఓ వైపు డ్రోన్లతో పెట్రోలింగ్ చేస్తున్నారు. మరో వైపు అత్యాధునిక సీసీ కెమెరాలతో జిల్లా నలుమూలలా నిఘా పెడుతున్నారు. గతంలో ఏదైనా నేరంలో నిందితులను గుర్తించడానికి రోజులు, వారాలు సమయం పట్టేది. ఇప్పుడున్న సాంకేతికత ఉపయోగించుకుని గంటల్లోనే నేరస్థుల భరతం పడుతున్నారు. గతేడాది జరిగిన మేజర్ నేరాల్లో సుమారు 77 కేసులు సీసీ ఫుటేజీలతోనే ఛేదించగలిగారు. 6,400 గంటలు డ్రోన్ పెట్రోలింగ్‌తో కాకినాడ పోలీసులు తొలి స్థానంలో నిలిచారు.

రెడ్‌లైట్ వెలిగితే చాలు..

ఏఎన్‌పీఆర్ : ఆటోమేటిక్ నంబరు ప్లేట్ రికగ్నేషన్ కెమెరా ఇది. ట్రాఫిక్ కూడళ్లలో రెడ్ లైట్ వెలిగిన వైపు ఇది యాక్టివేట్ అవుతుంది. ఎవరి వాహనాలైనా జీబ్రాలైన్ దాటితే నంబరు ప్లేట్ల చిత్రం తీసి కమాండ్ కంట్రోల్ రూంకు పంపిస్తుంది. అక్కడ వాటిని పరిశీలించి వాహన యజమానులకు చలానాలు వేస్తారు. కాకినాడలో ఇప్పటి వరకు ఈ తరహా చలనాలు వేయలేదు.. ఇకపై అమలు చేయనున్నట్లు పోలీసులు చెబుతున్నారు. వీటిని నగరంలోకి వచ్చి, పోయే మార్గాల్లో వినియోగిస్తుంటారు.

కూడలిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

అపసవ్యదిశలో వాహనాలు నడిపితే..

ఏటీ కెమేరా: ముఖ్యమైన కూడళ్లలో అమర్చుతారు. ఆయా ప్రాంతాల్లో నిర్దేశిత సంఖ్య కంటే ఎక్కువ మంది ఉంటే పోలీసులను అలెర్ట్ చేస్తుంది. వన్ వే, నో పార్కింగ్ జోన్‌లలో ఏర్పాటు చేస్తుంటారు. అపసవ్యదిశలో వాహనాలు వచ్చినా, నో పార్కింగ్‌లో వాహనాలు నిలిపినా పోలీసులకు సమాచారం పంపిస్తుంది.

పాత నేరస్థులు కనిపిస్తే..

ఎఫ్ఆర్ఎస్: ఫేషియల్ రికగ్నేషన్ సిస్టమ్ కెమెరా ఇది. పాత నేరస్థుల జాబితాను ఫొటోలతో సహ అనుసంధానిస్తారు. ఇవి ఉన్న ప్రాంతాల్లో ఎవరైనా పాత నేరస్థులు వస్తే వారి ఫొటోలను కమాండ్ కంట్రోల్ రూంకు పంపిస్తుంది. జిల్లాలో 144 మంది పాత నేరస్థుల కదలికలను గుర్తించి పోలీసులను అప్రమత్తం చేశాయి.

ఎటు కావాలంటే అటు..

పీటీజెడ్: పాన్, టిల్ట్, జూమ్ ఇది. రద్దీ ప్రాంతాలు, ర్యాలీలు, కళాశాలలు ఉన్న వైపు వీటిని అమర్చుతారు. కమాండ్ కంట్రోల్ రూం నుంచే నియంత్రించి ఎటు వైపు దృశ్యాలు కావాలో అటు తిప్పి రికార్డు చేయిస్తారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు, డ్రోన్ల వినియోగం బహుళ ప్రయోజనకారిగా ఉంటున్నాయి.. పోలీసులు వెళ్లలేని ప్రాంతాలకు డ్రోన్లను పంపించి అప్రమత్తం చేయడంతో ఆకతాయిలు, మందుబాబుల ఆగడాలు తగ్గుముఖం పట్టాయి. కాకినాడ నగరంలో సీసీ కెమెరాలతో పాత నేరస్థులు, రౌడీషీటర్ల కదలికలు తెలుసుకుంటున్నాం.' అని ఎస్పీ బిందుమాధవ్ అన్నారు.

జిల్లాలో ప్రభుత్వం అమర్చిన కెమెరాలు (మ్యాట్రిక్స్) : 550

పోలీసుల ప్రోత్సాహంతో ప్రైవేటు వ్యక్తులు, సంస్థలు ఏర్పాటు చేసినవి : 3,720

ఒకరోజు ముందే పింఛను

కాకినాడ కలెక్టరేట్: ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారులకు మార్చికి సంబంధించి ఒకరోజు ముందే పింఛను పంపిణీ చేయనున్నట్లు డీఆర్‌డీఏ పీడీ జి.శ్రీనివాసరావు తెలిపారు. మార్చి 1వ తేదీ ఆదివారం కావడంతో ఫిబ్రవరి 28న శనివారం జిల్లా వ్యాప్తంగా 620 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని లబ్ధిదారులకు సొమ్ము అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మార్చికి జిల్లాలో 2,68,958 మందికి రూ.117.02 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని చెప్పారు.

పీఎం కౌశల్ వికాస్‌తో నైపుణ్య శిక్షణ

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన ద్వారా రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. దీనికి సంబంధించిన కోర్సుల వివరాలతో కూడిన గోడపత్రికను సోమవారం ఆయన నైపుణ్యాభివృద్ధి విభాగం అధికారులతో కలిసి ఆవిష్కరించారు. జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో స్కిల్ హబ్ ఏర్పాటు చేశామని, ఇక్కడ నైపుణ్య శిక్షణకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

అదిగదిగో.. అమృత్ ధార

● కాకినాడ, కోనసీమ జిల్లాల్లో రూ.405 కోట్లతో 18 పనులు

ఈనాడు, కాకినాడ: కొన్నేళ్లుగా ఊరిస్తున్న అమృత్ 2.0 పనులు త్వర్వలోనే పట్టాలెక్కబోతున్నాయి. ఇటీవలే టెండర్ల ప్రక్రియ పూర్తయి, గుత్తేదారుతో పని ఒప్పందం చేసుకున్నారు. కాకినాడ, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లో రూ.405 కోట్లతో 18 పనులు చేపట్టనున్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యం చేసిన ఈ పథకాన్ని కూటమి సర్కారు వచ్చిన తర్వాత గాడిలోకి తీసుకువచ్చింది. తాజా ఎస్ఎస్ఆర్ అంచనాలతో రెండు జిల్లాల్లోని 11 పట్టణ స్థానిక సంస్థల్లో ఒకే ప్యాకేజీగా చేపట్టనున్న పనులను హైదరాబాద్‌కు చెందిన సివెట్ ప్రాజెక్ట్సు అనే గుత్తేదారు సంస్థ దక్కించుకుంది.

ఏలేరు జలాశయం నుంచే ..

కాకినాడతో పాటు ఏలేశ్వరం, గొల్లప్రోలు, పెద్దాపురం, సామర్లకోట, పిఠాపురానికి ఏలేరు జలాశయం నుంచే తాగునీటిని అందించనున్నారు. 2056 నాటికి జనాభా పెరుగుదలను అంచనా వేసి ఆ మేరకు సరఫరా చేస్తారు. ముడి నీటిని సామర్లకోటలో ఉన్న సాంబమూర్తి జలాశయానికి తరలించి అక్కడి నుంచి కాకినాడ నగర పరిధిలోని నీటి శుద్ధి ప్లాంట్ల ద్వారా సరఫరా చేస్తారు.. మిగతా పురపాలక, నగర పంచాయతీలకు గ్రావిటీ కాలువ ద్వారానే పంపించి వాటి పరిధిలో శుద్ధిచేసి కుళాయిలు ద్వారా అందిస్తారు. కోనసీమ జిల్లాలో తాగునీటి పథకాలను ఉన్నతీకరించి, చెరువులను పునరుద్ధరించి నీటి సమస్య పరిష్కరించనున్నారు.

కాకినాడ జిల్లాలో పట్టాలెక్కనున్న పనులు పరిశీలిస్తే.. మంజూరైన పని	అంచనా విలువ (రూ.కోట్లలో)
కాకినాడ తాగునీటి సరఫరా ఉన్నతీకరణ ప్రాజెక్టు	256.48
మురుగునీటి పారుదల నిర్వహణ	82.87
పిఠాపురం తాగునీటి సరఫరా ఉన్నతీకరణ ప్రాజెక్టు	57.37
సామర్లకోట పురపాలికలో తాగునీటి సరఫరా అభివృద్ధి పనులు	38.98
పెద్దాపురం పురపాలికలో ఉన్నతీకరణ ప్రాజెక్టు	36.21
తుని నృతీకరణ ప్రాజెక్టు	15.04
గొల్లప్రోలులోని 9.89 ఎకరాల చెరువు అభివృద్ధి	4.10

పైపులైన్ కోసం లేఖలు

ఏలేరు జలాశయం నుంచి కాకినాడ జిల్లాలోని పట్టణ స్థానిక సంస్థలన్నింటికీ పైపులైన్లు వేయడానికి రహదారుల వెంబడి కాలువలు తవ్వాల్సి ఉంటుంది. ఇందుకు జాతీయ రహదారులు, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల అనుమతుల కోసం ప్రజారోగ్య శాఖ లేఖలు రాసింది. అనుమతులు రాగానే పనులు మొదలవుతాయి.

సజావుగా ఇంటర్ పరీక్షలు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఇంటర్ ప్రథమ పరీక్షలు జిల్లాలో సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. మొత్తం 58 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. జనరల్, వృత్తివిద్య కోర్సులకు సంబంధించి 20,774 మందికి 20,104 మంది విద్యార్థులు హాజరయ్యారు. 670 మంది గైర్హాజరయ్యారు. తొలిరోజు పరీక్షలు సజావుగా సాగాయని జిల్లా ఇంటర్ విద్య అధికారులు తెలిపారు. విద్యార్థుల వెంట తల్లిదండ్రులు, బంధువులు రావటంతో ఆయా సెంటర్ల వద్ద హడావుడి నెలకొంది. రాష్ట్ర పరిశీలకులు జయలక్ష్మి, జిల్లా ఇంటర్ విద్య అధికారి వి.కేశవరావు, పరీక్షల జిల్లా కమిటీ సభ్యులు జె.రాంబాబు, వి.శ్రీనివాస్, డీవీకే వర్మ కేంద్రాలను సందర్శించారు. అన్ని సెంటర్ల వద్ద పోలీసు బందోబస్తుతో పాటు వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు.

సమయం అయిపోతుండడంతో పరుగెత్తుతూ వస్తూ...

కాకినాడ పీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులు

రేవులు దాటడమే పెద్ద పరీక్ష

మ్రరిమూల రేవు నుంచి నడిగాడి వైపు మరపడవలో వస్తున్న విద్యార్థులు

పి.గన్నవరం, ఐ.పోలవరం, న్యూస్‌టుడే: లంక గ్రామాల విద్యార్థులు ప్రతిఏటా ఇంటర్, పదోతరగతి పరీక్షలు రాయాలంటే అవస్థలు తప్పడం లేదు. సోమవారం నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు మొదలయ్యాయి. వీటి తరువాత పదోతరగతి, డిగ్రీ, బీటెక్, ఇతర తరగతుల వారికి జరుగుతాయి. ఈ సమయంలో మైదాన ప్రాంతాల నుంచే ఆయా కేంద్రాలకు చేరుకోవాలంటే నానా ఇబ్బందులు పడుతుంటారు. లంకగ్రామాల వారు రేవులు దాటి పరీక్షలు రాసి తిరిగి ఇళ్లకు చేరుకునేసరికి రాత్రి అవుతుంది. మళ్లీ ఉదయాన్నే రెండు మూడు గంటల ముందుగా బయలుదేరుతుంటామని వాపోతున్నారు.

ఈ ప్రాంతాల్లో..

పక్కనే ఉన్న పశ్చిమగోదావరి జిల్లా అయోధ్య లంక, మర్రిమూల గ్రామాల విద్యార్థులు నిత్యం వశిష్ఠ గోదావరి నదీపాయను మరపడవల్లో రేవులు దాటి పి.గన్నవరం వైపు ఉన్న పాఠశాలలు, కళాశాలల్లో చదువుతుంటారు. ఐ.పోలవరం మండలంలో వృద్ధగౌతమి మధ్యలో ఉన్న గోగుల్లంక, భైరవలంక నుంచి గుత్తెనదీవి రేవు దాటి జి.వేమవరం వైపు వస్తుంటారు. పెదమల్లంక, ఆనగార్లంక, బూరుగులంక, జి.పెదపూడి లంక, అరిగెలవారిపేట, ఊడుమూడిలంక నుంచి 150 మందికి పైగా విద్యార్థులు ఉంటారు. వీరంతా రాకపోకలకు నిత్యం పడే వెతలు అన్నీఇన్నీ కావు.

ప్రాణాలు మృత్యువు పాలు

● మరో ముగ్గురి మృతితో రాజమహేంద్రవరంలో విషాదం
● పాల కల్తీ వల్లేనని దాదాపు నిర్ధారణకు వచ్చిన అధికారులు

ఈనాడు, రాజమహేంద్రవరం, న్యూస్‌టుడే, కంబాలచెరువు: ప్రశాంత నగరం రాజమహేంద్రవరంలో కల్లోలం సృష్టించిన కిడ్నీ వ్యాధులతో స్థానికులకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. ఇప్పటివరకు 16 మంది బాధితులను అధికారులు గుర్తించగా వారిలో నలుగురు మృతి చెందినట్లు నిర్ధారించారు. కిడ్నీ సమస్యతో బాధపడుతూ రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో ఈనెల 20న మృతి చెందారని కుటుంబసభ్యులు చెబుతున్న బి.కనకరత్నం పేరును ఈ జాబితాలో చేర్చలేదు. ఘటనలకు పాల కల్తీ ప్రధాన కారణంగా ఇప్పటికే ఓ అంచనాకు వచ్చారు. కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ నరసింహకిశోర్ ఇతర అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించి సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. కాగా కోరుకొండ నరసాపురానికి చెందిన పాల వ్యాపారి గణేష్ నిర్వహిస్తున్న కేంద్రంలోని ఓ క్యాన్‌లో కల్తీ జరిగినట్లు తెలుస్తోందని ఐజీ అశోక్‌కుమార్ వెల్లడించారు.

12 మందికి చికిత్స

కిడ్నీ సమస్యతో ఇప్పటివరకు చౌడేశ్వరినగర్ పరిసరాలకు చెందిన కృష్ణవేణి (76), టి.రమణి (58), రాధాకృష్ణమూర్తి (74), శేషగిరిరావు (72) మృతి చెందారు. చౌడేశ్వరనగర్, స్వరూప్‌నగర్, ఆర్టీఏ కార్యాలయం వెనుక ప్రాంతానికి చెందిన జి.వెంకటేశ్వరరావు (67), ఆర్.సూర్యకుమారి (62), జి.వెంకటలక్ష్మి (69), జి.సూర్యారావు (79), బి.వీరలక్ష్మి (60), కె.సత్యనారాయణ (82), కె.కృష్ణారావు (64), ఎన్.కొండబాబు (62), జైకృత్‌రాజ్ (2.9 ఏళ్లు), డి.రితిక్ (2), ఎ.రుహన్య(5 నెలల శిశువు), బి.అనంత లక్ష్మి (72) వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. రాజేంద్రనగర్‌కు చెంది పిచ్చుక నాగేశ్వరరావు ఇదే సమస్యతో ఓ ఆసుపత్రిలో చేరినా అధికారులు ఇంకా నిర్ధారణ చేయలేదు.

లాలాచెరువులో రక్తనమూనాల సేకరణ శిబిరం

తల్లడిల్లిన కుటుంబ సభ్యులు

మహాశివరాత్రి పర్వదినం వరకు సందడిగా గడిపిన ఇంటి పెద్దలు, పిల్లలు ఒక్కసారిగా ఆసుపత్రిపాలై వెంటిలేటర్లపై ప్రాణాలతో పోరాడుతుండడాన్ని కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. బాధితులకు డయాలసిస్ నిత్యం చేస్తున్నా ఇప్పటికీ చాలా మందికి మూత్ర విసర్జన కావడంలేదని తెలిపారు.

పాల వ్యాపారిపై నాలుగు హత్య కేసుల నమోదు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలో కిడ్నీ సమస్యలకు కారణమైన కోరుకొండ మండలం నరసాపురానికి చెందిన పాల వ్యాపారి గణేశ్వరరావుపై నాలుగు హత్య కేసులు నమోదయ్యాయి. పోలీసులు సోమవారం రాత్రి అతనిని అరెస్టుచేశారు. కల్తీ పాలు తాగడం వల్లే చౌడేశ్వరనగర్‌కు చెందిన తాడి కృష్ణవేణి, తాడి రమణి, శేషగిరిరావు మృతిచెందారంటూ వీరి పిల్లలు మూడోపట్టణ పోలీసులకు వేర్వేరుగా ఫిర్యాదులందించారు. దీంతో సీఐ అప్పారావు మూడు హత్య కేసులు నమోదు చేశారు. స్వరూప్‌నగర్‌కు చెందిన ఎం.రాధాకృష్ణమూర్తి మృతిపై ఆయన కుమార్తె వెంకటదుర్గ ఫిర్యాదుతో బొమ్మూరు పోలీసులు హత్య కేసు కట్టారు.

ఎంతో ఆరోగ్యంగా ఉండేవారు..

నా సోదరుడు శేషగిరిరావు ఆరోగ్యంగా ఉండేవారు. మధుమేహం మినహా ఎలాంటి వ్యాధులు లేవు. అప్పటికప్పుడే మూత్రం నిలిచిపోవడంతో 17న రాత్రి ఆసుపత్రిలో చేర్చాం. వెంటిలేటర్ పెట్టారు. గణేష్ వద్దే పాలు పోయించుకుంటున్నాం. ఆదివారం నుంచి కోమాలోనే ఉన్న శేషగిరి సోమవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ప్రభుత్వం ఇలాంటి కల్తీని అరికట్టాలి. **- వాణి, మృతుడు శేషగిరిరావు సోదరి, లాలాచెరువు**

పిల్లాడు మాట్లాడే స్థితిలో లేడు..

మా బాబు జైకృత్‌రాజ్ ఇన్నిరోజులైనా కనీసం మాట్లాడే స్థితిలో కూడా లేడు. 16న పాలు తాగిన తరువాత జ్వరం వచ్చింది. ఆసుపత్రులకు తీసుకెళ్లగా బుధవారానికి కిడ్నీ సమస్యని తేలింది. పిల్లాడిని ఇలా చూస్తుంటే తట్టుకోలేకపోతున్నాం. ఇలా పాలు కల్తీ చేసుకుంటూపోతే ఎవరు బాధ్యత వహిస్తారు..? ఇప్పటికే బాబుకు మూడుసార్లు డయాలసిస్ చేశారు. మళ్లీ చేయాలంటున్నారు. **- ఉమాదుర్గ, జైకృత్‌రాజ్ సమీప బంధువు**

వెల్లువెత్తిన అర్జీలు

సమస్య తెలుసుకుంటున్న కలెక్టర్ షాన్‌మోహన్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కలెక్టరేట్ సోమవారం కిటకిటలాడింది. గత రెండువారాలు పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ నిర్వహించకపోవడంతో ఈ సారి కార్యక్రమాలకు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వెల్లువెత్తారు. మొత్తం 789 మంది అర్జీలు దాఖలు చేశారు. పీజీఆర్ఎస్‌లో కలెక్టర్ షాన్‌మోహన్, జేసీ అపూర్వభరత్, జిల్లా స్థాయి అధికారులు వినతులు స్వీకరించగా, రెవెన్యూ క్లినిక్‌లో డీఆర్వో తిప్పేనాయక్, ఆర్డీవోలు మల్లిబాబు, శ్రీరమణి ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు అర్జీలు తీసుకున్నారు.

ఉద్యోగావకాశాలు

పోస్టు వివరాలు	ఖాళీలు	అర్హత
జనరల్ మేనేజర్	1	అడ్మినిస్ట్రేషన్‌లో 10 సం॥లు అనుభవం గల వారికి ప్రాధాన్యత
మేనేజర్ (హెచ్.ఆర్)	1	హెచ్.ఆర్ వర్క్ అనుభవం మరియు పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ తెలిసిన వారికి ప్రాధాన్యత
మేనేజర్	2	3సం॥లు పనిచేసిన అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత
డేటా ఎంట్రీ ఆపరేటర్స్	5	ఏదైనా డిగ్రీ మరియు కంప్యూటర్ నాలెడ్జ్ (Word, Excel, Internet) గలవారికి ప్రాధాన్యత
రిసెప్షనిస్ట్	1	10వ తరగతి ఆపైన చదివి మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత

సెలెక్ట్ అయిన వారికి 15,000/- నుండి 50,000/- వేల వరకు జీతం, PF, ESI అలవెన్సు ఉండును.
ఆసక్తి గలవారు 09-03-2026 లోపు మీ పూర్తి బయోడేటాను మాకు అందజేయగలరు. సెలెక్ట్ అయిన వారికి వెంటనే ఉద్యోగం ఇవ్వబడును.

AMARAVATHI MULTI PROJECTS & SERVICES PVT LTD
2nd Floor, Upadhi Bhawan, Opp. GAIL Office Street, AVA Road, Rajahmundry-533103,
Mail: Amaravathimultiprojectspvtltd@gmail.com, ✆ 77993 88888

ఉద్యోగావకాశాలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి పొంది ISO ఆథరైజ్డ్ సోలార్ కంపెనీ రాజమండ్రి కేంద్ర కార్యాలయంగా ఉమ్మడి తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలో పని చేయుటకు ఈ క్రింది సిబ్బంది కావలెను.

పోస్టు వివరాలు	ఖాళీలు	అర్హత
అసిస్టెంట్ జనరల్ మేనేజర్	1	అడ్మినిస్ట్రేషన్, బిజినెస్ డెవలప్‌మెంట్‌లో అనుభవం గల వారికి ప్రాధాన్యత
గ్రాఫిక్ డిజైనర్స్(ఆఫీస్)	2	గ్రాఫిక్ డిజైనింగ్‌లో అనుభవం గల వారికి ప్రాధాన్యత
ఏరియా మేనేజర్లు	18	మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత
వర్క్ సూపర్‌వైజర్లు	6	ఇంటర్ ఆపైన చదివి మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత
గోడౌన్ సూపర్‌వైజర్లు	4	ఇంటర్ ఆపైన చదివి మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత
పార్ట్‌టైమ్ ఏజంట్లు	30	నెలకు లక్ష రూపాయలు ఆపై సంపాదించుకునే అవకాశం కలదు.

మంచి జీతం PF, ESI, ఫీల్డ్‌లో పనిచేసేవారికి ట్రావెలింగ్ అలవెన్సు ఉండును.
ఆసక్తి గలవారు 09-03-2026 లోపు మీ పూర్తి బయోడేటాను మాకు అందజేయగలరు. సెలెక్ట్ అయిన వారికి వెంటనే ఉద్యోగం ఇవ్వబడును.

INDIAN GREEN ENERGY SOLUTIONS
1st Floor, Upadhi Bhavan, Opp. Gail Office Street, Ava Road, Rajahmundry - 533103,
✆ 0883-2444458, Mail: indiangreenenergysolutionsadm@gmail.com
ఇళ్ళకు, వ్యాపార సంస్థలకు కరెంట్ బిల్ లేకుండా సోలార్ కనెక్షన్‌ను ఈ రోజే తీసుకోండి.

డెల్టా క్యాన్సర్ సెంటర్
A Unit of Rajamahendri Healthcare Private Limited
గుర్తింపుతో భద్రత, చికిత్సతో ఆశ.
ఉచితంగా రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష & డాక్టర్ కన్సల్టేషన్
ఈ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా...
ఈ అవకాశం ఫిబ్రవరి 1 నుండి 28 వరకు మాత్రమే
"ప్రారంభ దశలో గుర్తిస్తే ప్రాణాలు కాపాడవచ్చు - ఈ రోజే మీ ఆరోగ్యాన్ని ప్రాధాన్యతగా తీసుకోండి".
ఇప్పుడే కాల్ చేయండి ✆ 9 613 613 613

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఎక్కడ ఉన్నా ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. 50లక్షలు లోపు, అయోధ్య కోఆపరేటివ్ బ్యాంక్. ✆ 93969 99669.

REAL ESTATE

GENERAL

Site for Development 726 Sq.yd. K. Savaram, Vundrajavaram Mandalam, Tanuku East Godavari. ✆ 9676567999, 9866309661.

పెద్దాపురం గుర్రాల సెంటర్, నవోదయ స్కూల్ దాటిన తరువాత విల్లాస్ 35 లక్షలలో, కాకినాడ పల్లంరాజునగర్‌లో 450 గజాల స్థలం అమ్మకం. ✆ 9550058067

FLAT FOR SALE

GENERAL

రాజమండ్రిలో గ్రూప్‌హౌస్‌నందు 2 BHK ఫ్లాట్స్ కేవలం 20 లక్షలు, నెలకు రూ.20 వేలు అద్దె. ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు. ✆ 90002 54511.

PLOT FOR SALE

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి పిడింగొయ్యి పంచాయతీలో DTCP అప్రూవ్ కలిగిన N/E 272 చ॥గ॥లు, N/F 272 చ॥గ॥ల స్థలములు అమ్మకం. Contact: 7382 19 4444.

TO LET

COMMERCIAL

అమలాపురం, పుల్లయ్యరామాలయం సెంటర్లో G+1 గల 2450 చదరపు గజముల కమర్షియల్ బిల్డింగ్ విశాలమైన పార్కింగ్‌తో అద్దెకు. 96761 15339, 93917 25999.

JOBS

కాకినాడ సైడా కాలేజీ నందు టెలీకాలర్స్(F) కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. కాల్: 73823 15999, 73820 15999.

రాజమండ్రి దేవిచౌక్‌లో గల శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ M/F కావలెను. Qul: డిగ్రీ, Contact: 99898 76799.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. శ్రీ వసతి, భో.జి. 20K. ✆ 99120 11499, 99120 11899.

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Contact: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ, Cell: 94909 98888.

SECURITY GUARDS

కాకినాడ, పెద్దాపురం, ధవళేశ్వరం లలో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Contact Cell: 85004 98115, 98665 94189.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-75 పైII
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	18,000
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	18,000-21,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

క్షణాల్లో నగలు మాయం

● అంతర్ జిల్లా నేరస్థురాలి చేతివాటం
● రూ.20.5 లక్షల విలువైన బంగారం స్వాధీనం

అమలాపురం పట్టణం: ఆటోలు, బస్సుల్లో ప్రయాణిస్తూ ప్రయాణికుల లగేజీ, హ్యాండ్ బ్యాగ్‌ల్లోని విలువైన వస్తువులను చోరీ చేసే మహిళను పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం అమలాపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ రాహుల్‌మీనా ఆ వివరాలు వెల్లడించారు. తూర్పుగోదావరి జిల్లా గోకవరంలోని డ్రైవర్స్ కాలనీకి చెందిన నేరస్థురాలు మండి శివపార్వతి(33)ని అరెస్టు చేసి సుమారు రూ.20.5 లక్షల విలువైన 141.350 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఆమెపై అమలాపురం పట్టణం, రూరల్, గోపాలపురం, గోకవరం, కర్నూల్, కాకినాడ, పశ్చిమగోదావరి జిల్లాల్లోని పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయి.

సీసీ టీవీ ఫుటేజీ ఆధారంగా..

ఉప్పలగుప్తం మండలం బొరాయిపాలేనికి చెందిన తాటికొండ సత్యదేవి, ఆమె భర్త.. దుస్తులు కొనేందుకు సొంత ఆటోలో ఆదివారం రాత్రి అమలాపురం వచ్చారు. హైస్కూల్ సెంటర్ నుంచి గోఖలే సెంటర్ మధ్య ఓ మహిళ ప్రయాణికురాలి మాదిరి చంటిబిడ్డను ఎత్తుకుని వారి ఆటో ఎక్కి క్షణాల వ్యవధిలో దిగిపోయింది. ఇంతలో 3 తులాల బంగారు ఆభరణాలు ఉన్న తన హ్యాండ్ బ్యాగు పోయినట్లు సత్యదేవి గుర్తించారు. వెంటనే పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీసీ టీవీ ఫుటేజీ పరిశీలించారు. ఆటోలో ప్రయాణించిన మహిళ చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ఆమెను పట్టుకున్నారు. ఆదివారం రాత్రి అపహరించిన నగలతోపాటు గతంలో చోరీ చేసిన వాటిని ఆమె నుంచి స్వాధీనం చేసుకున్నారు.

(c) eenadu

यूनियन बैंक ऑफ़ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / భారత ప్రభుత్వ రంగ సంస్థ

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్, విశాఖపట్నం

డోర్ నెం.26-15-150, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం-530001, ఆంధ్రప్రదేశ్. ఫోన్ నంబర్: 0891-2537792 /2537782, మొబైల్: 9324517291, బ్రాంచ్ ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank.in

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)] **స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఖర్చులు, వ్యయాలతో కలిపి మొత్తము రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 13-03-2026న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు ధరావత్తు సొమ్ము క్రింద వివరించబడినవి.

ఇ-వేలం తేది మరియు సమయం: 13-03-2026, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు

(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును

1 ఋణగ్రహీతలు: 1) శ్రీ కలగత వీర నరసింహారావు, తండ్రి : చంద్రరావు, డి.నెం.1-153, అశోక్ నగర్, చింతలమోరి, మలికిపురం, కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533250. 2) శ్రీమతి కలగత విజయ కుమారి, భర్త : వీర నరసింహారావు, డి.నెం.1-153, అశోక్ నగర్, చింతలమోరి, మలికిపురం, కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533250.

బకాయి మొత్తం : తేది. 31.12.2025 నాటికి రూ.38,10,994/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల పది వేల తొమ్మిది వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

డా॥ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా (మామిడికుదురు ఎస్ఆర్ఓ), మలికిపురం మండలం, చింతలమోరి పంచాయితీ ఏరియా, శంకరగుప్తం గ్రామం వద్ద డోర్ నెం.1-252, ఆర్ ఎస్ నెం.214/2B నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 1.19 సెంట్లులోని ఎకరా 0.15 సెంట్లులోని విస్తీర్ణం ఎకరా 0.07 ½ సెంట్లు లేదా 363.00 చ॥గ॥లు భూమి మరియు G+1 భవనం శ్రీ కలగత వీర నరసింహారావు, తండ్రి: చంద్రరావు గారికి చెందినది. హద్దులు: తూర్పు: శ్రీ దొండపాటి లక్ష్మీ నారాయణ గారి ఆస్తి, దక్షిణం: రోడ్డు & శ్రీ నల్లి సంపతి రావు గారి ఆస్తి, పడమర: శ్రీ చంద్రశేఖర్ గారి ఆస్తి, ఉత్తరం: శ్రీ దొడ్డ లక్ష్మీ నారాయణ గారి ఆస్తి. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా ఎన్‌కంబ్రెన్సెస్: లేవు.

గమనిక: ఋణగ్రహీతచే డిఆర్‌టి విశాఖపట్నంలో 87/2024 నంబర్‌తో S.A దాఖలు చేయబడింది.

రిజర్వు ధర: రూ. 27,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,70,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 27,000/-

2 ఋణగ్రహీతలు : (1). M/s. శ్రీ లక్ష్మీకాంత బాయిల్డ్ & రా రైస్ మిల్, మేనేజింగ్ పార్టనర్ శ్రీ మల్లిడి వీర రాఘవ రెడ్డి, తండ్రి : నాగి రెడ్డి, డి నెం.2-50A, లొల్ల-అనపర్తి రోడ్, లొల్ల గ్రామం రామవరం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (2) శ్రీ మల్లిడి వీర రాఘవ రెడ్డి (మేనేజింగ్ పార్టనర్), తండ్రి : నాగి రెడ్డి, డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయతీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (3) శ్రీ మల్లిడి వెంకట కృష్ణ వర ప్రసాద రెడ్డి (మేనేజింగ్ పార్టనర్), తండ్రి : వీర రాఘవ రెడ్డి, డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయతీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (4) శ్రీమతి మల్లిడి గంధవతి (పార్టనర్), భర్త : వీర రాఘవ రెడ్డి, డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయతీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (5) శ్రీ తాడి పెద్దా రెడ్డి (పార్టనర్), తండ్రి : వెంకట సుబ్బారెడ్డి, డి.నెం.4-143, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (6) శ్రీమతి మల్లిడి శశికళ (పార్టనర్), భర్త : నాగి రెడ్డి, డి.నెం. 1-19, తూర్పు వీధి, పంచాయతీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పు గోదావరి జిల్లా-533264. హామీదారులు : (1) శ్రీ మల్లిడి వీర రాఘవ రెడ్డి, తండ్రి : నాగి రెడ్డి, డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయతీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (2) శ్రీ మల్లిడి వెంకట కృష్ణ వర ప్రసాద రెడ్డి, తండ్రి : వీర రాఘవ రెడ్డి, డి.నెం. 1-19, తూర్పు వీధి, పంచాయతీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (3) శ్రీమతి మల్లిడి గాంధావతి, భర్త : వీర రాఘవ రెడ్డి, డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయతీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (4) శ్రీ తాడి పెద్దా రెడ్డి, తండ్రి : వెంకట సుబ్బా రెడ్డి, డి.నెం. 4-143, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (5) శ్రీమతి మల్లిడి శశికళ, భర్త : నాగిరెడ్డి, డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయతీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (6) శ్రీ పంత రవీంద్రారెడ్డి, తండ్రి : రమణా రెడ్డి, డి నెం.23-3-357, G2-సాయి బాలాజీ కాజిల్, 2వ వీధి, టెక్కెమిట్ట, నెల్లూరు దర్గామిట్ట, నెల్లూరు జిల్లా-524003. (7) శ్రీ వాకా శ్రీనివాస రెడ్డి, తండ్రి : వెంకటేశ్వర్లు, ప్లాట్ నెం.86, హెచ్.నెం.5-4-7/6, రామయ్య నగర్ రోడ్ నెం.4, బచ్‌పన్ స్కూల్ దగ్గర, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. (8). శ్రీ బొమ్మన పెంచలయ్య, తండ్రి : రమణయ్య, డి.నెం.26-1-2001, పెద్దభావి ఉమారెడ్డి గుంట, నెల్లూరు-524004. (9) శ్రీ ఆర్. మురుగున్, తండ్రి : S.K. రాజన్, 10, 3వ క్రాస్, S. G. పాల్య, C. V. రామన్ నగర్, బెంగళూరు, కర్ణాటక-560093. (10) శ్రీ చిట్టా వెంకటేశ్వర్లు, తండ్రి : లేటు రామకృష్ణయ్య, డి.నెం.7-1-204, యాదవ్ వీధి, రంగనాయకులపేట, నెల్లూరు-524001. (11) శ్రీమతి మల్లిడి దుర్గా లక్ష్మి, భర్త : వెంకట రెడ్డి, డి.నెం.1-94, రామవరం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (12) శ్రీమతి తేటల సత్యవతి, C/o. వీర రాఘవ రెడ్డి, డి.నెం.1-19, తుర్పు వీధి, పంచాయతీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి-533264. (13) శ్రీ నల్లమిల్లి నాగి రెడ్డి, తండ్రి : చిన్న సత్తి రెడ్డి, సర్వే నెం.9-37, రామవరం, అనపర్తి మండలం, తూర్పు గోదావరి-533264. (14) శ్రీ బి. వి. సురేష్ రెడ్డి, తండ్రి : వెంకు రెడ్డి, 269, KHB కాలనీ, కరమంగళ 5వ బ్లాక్, బెంగళూరు సిటీ-560095. (15) శ్రీ బక్కయ్య మూడి భాస్కర్, తండ్రి : మాధవయ్య, డి.నెం.16-14-11786, పినాకిని నగర్, హరనాథ పురం, నెల్లూరు-524002. (16) శ్రీ నల్లమిల్లి చిన్న సత్తిరెడ్డి, తండ్రి : చిన నత్తిరెడ్డి, డి నెం.9-37, రామవరం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి-533264. (17) శ్రీ మల్లిడి వెంకట రెడ్డి, తండ్రి : నాగి రెడ్డి, డి నెం.1-94, రామవరం, అనపర్తి మండలం, తూర్పు గోదావరి-533264. (18) శ్రీ మల్లిడి నాగిరెడ్డి, తండ్రి : వీర రాఘవ రెడ్డి, డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయతీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (19) M/s. వెంకటేశ్వర రైస్ అండ్ ఫ్లోర్ మిల్, రామవరం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264.

బకాయి మొత్తం : తేది.31.12.2025 నాటికి రూ.42,64,13,049/- (అక్షరాల నలభై రెండు కోట్ల అరవై నాలుగు లక్షల పదమూడు వేల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి మండలం, రామవరం గ్రామం, సర్వే నెం.237/1, వార్డు నెం.1, డి నెం.1-19 వద్ద విస్తీర్ణం 621.00 చ॥గ॥లులోని రెసిడెన్షియల్ భూమి & భవనం శ్రీ మల్లిడి వీర రాఘవ రెడ్డి, తండ్రి : నాగిరెడ్డి గారికి చెందినది. హద్దులు : ఉత్తరం : మల్లిడి వెంకట రెడ్డి గారి ఆస్తి భాగం మరియు శ్రీ మల్లిడి నాగిరెడ్డి గారి ఆస్తి భాగం, దక్షిణం : రోడ్డు, తూర్పు : రోడ్డు, పడమర : శ్రీ మల్లిడి నాగిరెడ్డి గారి ఆస్తి. స్వాధీనత యొక్క స్వభావం : లాంఛనాత్మకంగా

రిజర్వు ధర: రూ. 83,35,000/- ధరావత్తు సొమ్ము: రూ. 8,33,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 84,000/-

3 ఋణగ్రహీతలు : M/s. మణి హాస్పిటల్స్ (మణి ఎంటర్‌ప్రైజ్ యొక్క యూనిట్), డి నెం.9-37-11, 1వ రోడ్డు, సౌత్ సెంట్రల్ ఎదురుగా నర్సీపట్నం, ఆంధ్రప్రదేశ్-531116. మేనేజింగ్ పార్టనర్ : శ్రీ మద్దిపాటి చైతన్య చౌదరి, మణి హాస్పిటల్స్, డి నెం.9-37-11, సౌత్ సెంట్రల్ ఎదురుగా, నర్సీపట్నం, ఆంధ్రప్రదేశ్-531116. పార్టనర్ : శ్రీ బి. సత్య తేజ, హెచ్ నెం.4-22/2, మొగల్ సెంటర్, వినాయకుని దేవాలయం దగ్గర, ఉండ్రాజవరం మండలం, వేలివెన్ను, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534329. హామీదారులు : 1) శ్రీ మద్దిపాటి చైతన్య చౌదరి, మణి హాస్పిటల్స్, డి నెం.9-37-11, సౌత్ సెంట్రల్ ఎదురుగా, నర్సీపట్నం, ఆంధ్రప్రదేశ్-531116. 2) శ్రీ ముళ్ళపూడి భీమ రాజు, తండ్రి : కృష్ణారావు, ఇంటి నెం. 4-58/1, కొత్తపేట, చాగల్లు, పశ్చిమ గోదావరి జిల్లా-534342. 3) శ్రీ బి. సత్య తేజ, హెచ్ నెం.4-22/2, మొగల్ సెంటర్, వినాయకుని దేవాలయం దగ్గర, ఉండ్రాజవరం మండలం, వేలివెన్ను, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534329. 4) శ్రీ ముళ్ళపూడి లక్ష్మణ్ కుమార్, తండ్రి: ముళ్ళపూడి భీమ రాజు, ఇంటి నెం. 4-58/1, కొత్తపేట, చాగల్లు, పశ్చిమ గోదావరి జిల్లా-534342. 5) శ్రీ ముళ్ళపూడి రామ్ కుమార్, తండ్రి: ముళ్ళపూడి భీమ రాజు, ఇంటి నెం.4-58/1, కొత్తపేట, చాగల్లు, పశ్చిమ గోదావరి జిల్లా-534342. 6) శ్రీమతి మద్దిపాటి శివ పార్వతి, భర్త : మద్దిపాటి చైతన్య చౌదరి, ఇంటి నెం. 6-38, మెయిన్ రోడ్, పోలవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534315.

బకాయి మొత్తం: తేది. 31.12.2025 నాటికి బకాయి రూ.1,82,45,526/- (అక్షరాల ఒక కోటి ఎనభై రెండు లక్షల నలభై ఐదు వేల ఐదు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

పశ్చిమ గోదావరి జిల్లా (ఇప్పుడు తూర్పు గోదావరి జిల్లా), కొవ్వూరు సబ్ డివిజన్, చాగల్లు మండలం, గ్రామం యొక్క ఆర్.ఎస్. నెం.655/1బి, డి నెం. 4-238/1 & 4-237 నందు 1382.00 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలంలో నిర్మించబడిన రెసిడెన్షియల్ భవనం (i) శ్రీ ముళ్ళపూడి భీమరాజు, (ii) శ్రీ ముళ్ళపూడి లక్ష్మణ్ కుమార్, (iii) శ్రీ ముళ్ళపూడి రామ్ కుమార్ మరియు (iv) శ్రీమతి మద్దిపాటి శివ పార్వతి పావని గార్లకు చెందినది. హద్దులు: తూర్పు: ఎమ్. భీమరాజు & ఇతరులు వదిలిన రోడ్డు, దక్షిణం: ముళ్ళపూడి వెంకట రామకృష్ణ శ్రీనివాస్ గారి స్థలం మరియు ఇల్లు, పడమర: ఎమ్. భీమరాజు & ఇతరులు వదిలిన రోడ్డు, ఉత్తరం: ముళ్ళపూడి రామ్ మోహన్ చౌదరి గారి స్థలం మరియు ఇల్లు. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 1,01,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 10,10,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,01,000/-

4 ఋణగ్రహీతలు : 1) శ్రీ పిబోడి పల్లం రాజు, తండ్రి: లేటు కృష్ణ మూర్తి, డి నెం.6-142, రాజుపాలెం, చినకొండేపూడి, రఘుదేవపురం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా-533287. 2) శ్రీ పిబోడి దుర్గా ప్రసాద్, తండ్రి: లేటు కృష్ణ మూర్తి, డి నెం.6-142, రాజుపాలెం, చినకొండేపూడి, రఘుదేవపురం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా-533287. హామీదారు: శ్రీమతి పిబోడి లక్ష్మి గాయత్రి, భర్త : పల్లం రాజు, డి.నెం.6-142, రాజుపాలెం, చినకొండేపూడి, రఘుదేవపురం, సీతానగరం మండలం, తూర్పుగోదావరి జిల్లా-533287.

బకాయి మొత్తం : తేది. 31.12.2025 నాటికి రూ.69,06,221/- (అక్షరాల అరవై తొమ్మిది లక్షల ఆరు వేల రెండు వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

తూర్పు గోదావరి జిల్లా, సీతానగరం మండలం, చినకొండేపూడి గ్రామం & పంచాయితీ, ఆర్ ఎస్ నెం.524/1 నందు శ్రీ పిబోడి పల్లం రాజు, తండ్రి : లేటు కృష్ణ మూర్తి గారికి చెందిన విస్తీర్ణం 345.00 చ॥గ॥లు (247+98) లోని ఇంటి నెం.6-190 తో ఉన్న రెసిడెన్షియల్ భూమి మరియు జి+1 భవనం. హద్దులు : ఐటమ్ నెం.1 : (247.00 చ॥గ॥లు) : తూర్పు: 3 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి, దక్షిణం: పంచాయితీ దారి, పడమర : 4.5 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి, ఉత్తరం : 3 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి. ఐటమ్ నెం.2 : (98.00 చ॥గ॥లు) : తూర్పు: 4.5 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి, దక్షిణం: 3 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి, పడమర : వడ్లమూరు వెంకట సూర్యనారాయణ రాజు గారి స్థలం, ఉత్తరం : వడ్లమూరు వీరభద్రరాజు గారి స్థలం.

గమనిక: డిఆర్‌టి విశాఖపట్నంలో థర్డ్ పార్టీ వారు S.A. నెం. 610/2025 దాఖలు చేశారు. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 23,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,30,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 23,000/-

5 ఋణగ్రహీతలు : 1) M/s. రాజ్ ఎగ్జిమ్స్, డి నెం. 51-10-2, పురంవారి వీధి, జగన్నాయక్‌పూర్, కాకినాడ-533002. 2. శ్రీ బచ్చు సత్యనారాయణ, తండ్రి: వెంకటేశ్వర్లు (లేటు), M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క మేనేజింగ్ పార్టనర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. 3. శ్రీమతి బచ్చు అరుణ, భర్త: సత్యనారాయణ, M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క పార్టనర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. హామీదారు(లు) : 1. శ్రీ బచ్చు సత్యనారాయణ, తండ్రి: వెంకటేశ్వర్లు (లేటు), M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క మేనేజింగ్ పార్టనర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. 2. శ్రీమతి బచ్చు అరుణ, భర్త: సత్యనారాయణ, M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క మేనేజింగ్ పార్టనర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. 3. శ్రీమతి పంకాయల సులోచన, భర్త: వెంకట సూర్యనారాయణ మూర్తి, డి.నెం.3-2-108/A, వార్డు నెం.5, స్టేట్ బ్యాంక్ వీధి, కుచిమంచివారి అగ్రహారం, అమలాపురం-533201. 4. శ్రీ. చాగంటి సుందర పర్వతీశ్వరరావు, తండ్రి: వీరేశ్వరరావు, డి.నెం.53-4-3, అత్తోటవారి వీధి, శివాలయం దగ్గర, జగన్నాయక్‌పూర్, కాకినాడ-533002. 5. శ్రీ అరిగెల సూకరాజు, తండ్రి: లచ్చన్న దొర, డి.నెం. 18-16-16, మంత్రిప్రగడవారి వీధి, సూర్యనారాయణపురం, కాకినాడ-533001. 6. శ్రీ కోట జగదీశ్ నాగ ప్రకాశ్, తండ్రి: సూర్యనారాయణ, డి.నెం. 16-33-27, సాంబమూర్తినగర్, 1వ వీధి, కాకినాడ-533001. 7. శ్రీ కోట సురేష్ మురళీ కృష్ణ, తండ్రి: సూర్యనారాయణ, డి.నెం. 17-11-4/6A, రెవెన్యూ కాలనీ, 4వ వీధి, కాకినాడ-533001. 8. శ్రీ గొల్లపల్లి సుబ్బారావు (అలియాస్ జి శ్రీకాంత్), తండ్రి: అప్పారావు, డి.నెం. 69-7-20/A, 1వ అంతస్తు, అమ్మకుటీర్, ఆశ్రమం స్కూల్ నార్త్ గేటు ఎదురుగా, కాకినాడ-533005. 9. మరణించిన శ్రీ బాదంపూడి సత్యనారాయణకు ప్రాతినిధ్యం వహిస్తున్నవారు చట్టబద్ధమైన వారసులు: శ్రీ బాదంపూడి తరుణ్, తండ్రి: లేటు బాదంపూడి సత్యనారాయణ, చిరునామా: డి.నెం. 17-11-10/బి, డెయిరీ ఫార్మ్ సెంటర్, వార్డు-13, కాకినాడ-533001. 10. మరణించిన శ్రీ బాదంపూడి సత్యనారాయణకు ప్రాతినిధ్యం వహిస్తున్నవారు చట్టబద్ధమైన వారసులు: శ్రీ బాదంపూడి గణేష్ కుమార్, తండ్రి: లేటు బాదంపూడి సత్యనారాయణ, చిరునామా: డి.నెం. 17-11-10/బి, డెయిరీ ఫార్మ్ సెంటర్, వార్డు-13, కాకినాడ-533001.

బకాయి మొత్తం : తేది.31.12.2025 నాటికి రూ.5,06,53,066.14/- (అక్షరాల ఐదు కోట్ల ఆరు లక్షల యాభై మూడు వేల అరవై ఆరు రూపాయల పద్నాలుగు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరములు

తూర్పు గోదావరి జిల్లా (ఇప్పుడు కాకినాడ జిల్లా), కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, కాకినాడ, శ్రీ నగర్, బృందావన్ నగర్, పాత వార్డు నెం. 14, వార్డు నెం. 6, బ్లాక్ నెం. 2, టి.ఎస్. నెం. 2092/2, డి.నెం. 2-31-7, మొత్తం 406.40 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉన్న రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ "శ్రీనిధి టవర్స్", 4వ అంతస్తులోని ఫ్లాట్ నెం. ... చ॥అ॥ల ... అవిభాజ్య వాటాతో ... ఫ్లాట్ నెం. TF-8 శ్రీ బాదంపూడి సత్యనారాయణ పేరునగలదు. ... హద్దులు: తూర్పు: ... దక్షిణం: ... పడమర: ... ఉత్తరం: ... స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 20,25,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,02,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 21,000/-

6 ఋణగ్రహీత : M/s. దుర్గా ఆక్వా ఫీడ్స్, ప్రొప్రయిటర్: శ్రీమతి వడాల దుర్గా రాణి, భర్త : శ్రీ వడాల దుర్గేశ్వరావు, డి.నెం. 89-29-04/1, ఫ్లాట్ నెం.102, కింగ్స్ ప్యారడైజ్, సాయి పవిత్ర నగర్, రెడ్డీస్ పార్క్ దగ్గర, మోరంపూడి రోడ్, రాజమండ్రి. హామీదారు : శ్రీ వడాల దుర్గేశ్వరావు, తండ్రి : శ్రీ సూర్య ప్రకాశరావు, డి.నెం. 89-29-04/1, ఫ్లాట్ నెం. 102, కింగ్స్ ప్యారడైజ్, సాయి పవిత్ర నగర్, రెడ్డీస్ పార్క్ దగ్గర, మోరంపూడి రోడ్, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా-533107.

బకాయి మొత్తం : తేది.31.12.2025 నాటికి రూ.69,36,355.00 (అక్షరాల అరవై తొమ్మిది లక్షల ముప్పై ఆరు వేల మూడు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు ఎస్ఆర్ఓ, పరిధి, శంఖవరం మండలం, కత్తిపూడి గ్రామం మరియు పంచాయితీ, ఆర్ ఎస్ నెం.151 నందు విస్తీర్ణం ఎ. 0.90 సెంట్లు లేదా 4356.00 చ॥గ॥లులోని రెసిడెన్షియల్ ఖాళీ స్థలం శ్రీ వడాల దుర్గేశ్వరావు గారికి చెందినది. హద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: కటికోయిలా సుభద్ర గారి ఆస్తి భాగం మరియు ఇతరుల భూమి, ఉత్తరం: ఇతరుల భూమి, దక్షిణం: నేమల అప్పారావు గారి భూమి. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 39,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,95,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 40,000/-

7 ఋణగ్రహీతలు : (1) M/s. శ్రీ వరలక్ష్మి ట్రేడర్స్, ప్రొప్రయిటర్: శ్రీ కటూరు సురేష్, షాప్ నెం.194, MGNC కాంప్లెక్స్, ధ్వారపూడి (గ్రామం), మండపేట మండలం, డా॥ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341. (2) శ్రీ కటూరు సురేష్ (ప్రొప్రయిటర్), తండ్రి : సుబ్బారావు, డి.నెం.4-63/3, 4వ బ్లాక్, ద్వారపూడి గ్రామం, మండపేట మండలం, డా॥ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341. (3) శ్రీ కటూరు సుబ్బారావు, డి.నెం.7-234, బంగారమ్మ కాలనీ, మేడపాడు, ... డా॥ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341. హామీదారులు : (1) శ్రీ దండమూడి శ్రీహరి రావు, తండ్రి : లేటు వీర్రాజు, కేశవరం గ్రామం, మండపేట మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341. (2) శ్రీమతి దండమూడి వరలక్ష్మి, భర్త : దండమూడి శ్రీహరి రావు, కేశవరం గ్రామం, మండపేట మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341.

బకాయి మొత్తం : తేది.31.01.2026 నాటికి రూ.17,30,229.00 (అక్షరాల పదిహేడు లక్షల ముప్పై వేల రెండు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1: తూర్పు గోదావరి జిల్లా, తొర్రేడు, శ్రీ కటూరు సురేష్, ... డి నెం.6-126/1, ఆర్ ఎస్ నెం.174/2 నందు విస్తీర్ణం 177.75 చ॥గ॥లులోని రెసిడెన్షియల్ ఇల్లు శ్రీ దండమూడి శ్రీహరి రావు గారికి చెందినది. హద్దులు : తూర్పు : శ్రీ వెల్లికూటి శ్రీనివాస్ గారి ఆస్తి, పడమర: సోమరాజు నడక దారి, ఉత్తరం : కాశెంపూడి సూరిబాబు గారి ఆస్తి, దక్షిణం: శ్రీ దండమూడి సత్యనారాయణ గారి ఆస్తి. స్వాధీనత యొక్క స్వభావం : లాంఛనాత్మకంగా

రిజర్వు ధర: రూ. 20,15,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,01,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 21,000/-

ఆస్తి నెం.2: డా॥ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ద్వారపూడి, మండపేట ఓవర్ బ్రిడ్జ్ సెంటర్ దగ్గర, ఫ్లాట్ నెం.27, L.P. నెం.130/2012, డి.నెం. 10-99 దగ్గర, ఆర్ ఎస్ నెం.24 లో విస్తీర్ణం 194.44 చ॥గ॥లులోని ఖాళీ స్థలం శ్రీమతి దండమూడి వరలక్ష్మి గారికి చెందినది. హద్దులు: తూర్పు : ఖాళీ స్థలం ఫ్లాట్ నెం.34, పడమర: ... రోడ్డు, దక్షిణం : ఖాళీ స్థలం ఫ్లాట్ నెం.26, ఉత్తరం: శ్రీ కటూరు సురేష్ గారి - ఫ్లాట్ నెం.28. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 7,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 75,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 7,500/-

ఆస్తి నెం.3: డా॥ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, ద్వారపూడి గ్రామం, గ్రామ పంచాయితీ, డి.నెం.4-50, 4-63/3, 4వ బ్లాక్, ఆర్.ఎస్.నెం.10/1 నందు విస్తీర్ణం 146.00 చ॥గ॥లులోని రెసిడెన్షియల్ భవనం శ్రీ కటూరు సురేష్ గారికి చెందినది. హద్దులు: తూర్పు : శ్రీమతి కటూరు మల్లమ్మ గారి ఆస్తి, పడమర: నడకదారి, దక్షిణం: శ్రీమతి గిరిజ దండమూడి గారి ఆస్తి, ఉత్తరం : సాధారణ పంచాయతీ దారి. గమనిక: ... స్వాధీనత యొక్క స్వభావం : లాంఛనాత్మకంగా

రిజర్వు ధర: రూ. 26,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,65,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 27,000/-

8 ఋణగ్రహీత : శ్రీ గొంతెకొద్ది రవి కుమార్, తండ్రి : వీర వెంకట సత్యనారాయణ, డి.నెం. 2-265/1, గొంతెకొద్దివారి వీధి, లింగంపర్తి గ్రామం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా-533429. హామీదారు : శ్రీ గొంతెకొద్ది వీర వెంకట సత్యనారాయణ, తండ్రి : లేటు రాఘవులు, C/o. డి.నెం.6-424, 25 రెడ్డీస్ అపార్ట్‌మెంట్, ... కాకినాడ-533105.

బకాయి మొత్తం : తేది.31.12.2025 నాటికి రూ.53,82,028/- (అక్షరాల యాభై మూడు లక్షల ఎనభై రెండు వేల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

తూర్పు గోదావరి (ఇప్పుడు కాకినాడ జిల్లా), ఏలేశ్వరం మండలం, శ్రీ సూర్య జూనియర్ కాలేజ్ దగ్గర, యర్రవరం-ఏలేశ్వరం రోడ్డు, యర్రవరం గ్రామం, ఆర్.ఎస్ నెం.21/2, డి నెం. 4-169 వద్ద విస్తీర్ణం ఎకరా 1.43 సెంట్లులోని ఇందులో 191.66 చ॥గ॥లులోని ఖాళీ స్థలం మరియు భవనం G+2 శ్రీ గొంతెకొద్ది రవి కుమార్, తండ్రి : శ్రీ గొంతెకొద్ది వీర వెంకట సత్యనారాయణ గారికి చెందినది. హద్దులు: తూర్పు: ... పడమర: ... ఉత్తరం: ... దక్షిణం: ... స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 20,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,05,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 21,000/-

9 ఋణగ్రహీతలు : (1) M/s ధనలక్ష్మి ట్రేడర్స్, డి నెం.9-2స్టోర్, రాజానగరం రోడ్, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533343. ప్రొప్రయిటర్/మేనేజింగ్ పార్టనర్స్ : 1. శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి, 2. శ్రీ మేడపాటి సోమి రెడ్డి, 3. శ్రీమతి మేడపాటి సరోజిని. (2) శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి (మేనేజింగ్ పార్టనర్ M/s. శ్రీ ధనలక్ష్మి ట్రేడర్స్), తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి, డి.నెం.2-121, ముస్సుప్ గారి వీధి, బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. (3) శ్రీ మేడపాటి సోమి రెడ్డి (మేనేజింగ్ పార్టనర్ M/s శ్రీ ధనలక్ష్మి ట్రేడర్స్), తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి, డి.నెం.2-121, పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా-533343. (4) శ్రీమతి మేడపాటి సరోజిని (పార్టనర్ M/s. శ్రీ ధనలక్ష్మి ట్రేడర్స్), భర్త : మేడపాటి సత్యనారాయణ రెడ్డి, డి నెం. 2-218, పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. హామీదారులు : (1) శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి, తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి, డి నెం.2-121, ముస్సుప్ గారి వీధి, బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా-533343. (2) శ్రీ మేడపాటి సోమి రెడ్డి, తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి, డి.నెం.2-121, పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. (3) శ్రీమతి మేడపాటి సరోజిని, భర్త : మేడపాటి సత్యనారాయణ రెడ్డి, M/s ధనలక్ష్మి ట్రేడర్స్ యొక్క పార్టనర్, డి.నెం.2-218, పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా-533343. (4) M/s విశ్వేశ్వర రైస్ మిల్ & ధాన్యం ఖాళీ చేసే సామర్థ్యం... ... M/s. విశ్వేశ్వర రైస్ మిల్లు పార్ట్‌నర్స్ ... (5) శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి ... (6) శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి (M/s. విశ్వేశ్వర రైస్ మిల్లు పార్ట్‌నర్), తండ్రి : సోమిరెడ్డి, ... (7) శ్రీ మేడపాటి సోమి రెడ్డి (M/s. విశ్వేశ్వర రైస్ మిల్లు పార్ట్‌నర్) ... (8) మరణించిన శ్రీ మేడపాటి సత్యనారాయణ రెడ్డి యొక్క చట్టబద్ధమైన వారసులు (M/s. విశ్వేశ్వర రైస్ మిల్ పార్ట్‌నర్), తండ్రి : సోమిరెడ్డి, 2-218, పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం ... (9) శ్రీ రాజ రాజేశ్వరి ... (10) శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి ... (11) శ్రీ మేడపాటి సోమి రెడ్డి ... (12) శ్రీమతి మేడపాటి సత్యవతి ... (13) శ్రీమతి మేడపాటి గంగాభవాని ... (14) శ్రీమతి మేడపాటి దుర్గా మహాలక్ష్మి ... (15) మరణించిన శ్రీ మేడపాటి సత్యనారాయణ రెడ్డి, తండ్రి : సోమిరెడ్డి యొక్క చట్టబద్ధమైన వారసులు, డి నెం. 2-218, పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343.

బకాయి మొత్తం : తేది.31.12.2025 నాటికి రూ.23,71,07,471/- (అక్షరాల ఇరవై మూడు కోట్ల డెబ్బై ఒక్క లక్షల ఏడు వేల నాలుగు వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

తూర్పు గోదావరి జిల్లా, బిక్కవోలు మండలం మరియు సబ్-రిజిస్ట్రార్, బలభద్రపురం గ్రామ పంచాయితీ, డి నెం.4-187, ఆర్ ఎస్ నెం.144/1 నందు విస్తీర్ణం ఎ. 0.84 సెంట్లు లేదా 4065.60 చ॥గ॥లులో నిర్మించబడిన రూరల్ గోదాం మరియు భూమి శ్రీమతి మేడపాటి దుర్గ మహాలక్ష్మి, భర్త : మేడపాటి సోమిరెడ్డి గారికి చెందినది. రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2259/2011, తేది.10.08.2011 ప్రకారం హద్దులు: తూర్పు : ... పడమర: ... ఉత్తరం: ... దక్షిణం: ... స్వాధీనత యొక్క స్వభావం : లాంఛనాత్మకంగా

ఎన్‌కంబ్రెన్సెస్: లేవు. గమనిక : ...

రిజర్వు ధర: రూ. 1,40,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 14,05,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,41,000/-

10 ఋణగ్రహీతలు : (1). M/s. సాయిన్నా ఎగ్జిమ్స్, రిజిస్టర్డ్ ఆఫీస్: డి.నెం. 38-4-26, T-1, 4వ అంతస్తు, సత్య సాయి రెసిడెన్సీ, తిలక్ వీధి, కాకినాడ-533001. (2) శ్రీ వేగేరి శ్రీరామమూర్తి, మేనేజింగ్ పార్టనర్: M/s. సాయిన్నా ఎగ్జిమ్స్, శ్రీ సాయి గణేష్ గార్డెన్స్, వివేకానంద వీధి సెంటర్, అచ్చంపేట జంక్షన్, తిమ్మాపురం (పోస్టు) కాకినాడ-533005. (3) శ్రీ బచ్చు సత్యనారాయణ, తండ్రి: వెంకటేశ్వర్లు (లేటు), పార్టనర్: M/s. సాయిన్నా ఎగ్జిమ్స్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్ నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. (4) శ్రీమతి బచ్చు అరుణ, భర్త: సత్యనారాయణ, పార్టనర్: M/s. సాయిన్నా ఎగ్జిమ్స్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్ నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. హామీదారులు: (1) శ్రీ బచ్చు సత్యనారాయణ, తండ్రి: వెంకటేశ్వర్లు (లేటు), ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్ నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. (2) శ్రీమతి బచ్చు అరుణ, భర్త: సత్యనారాయణ, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్ నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. (3) శ్రీ వేగేరి శ్రీరామమూర్తి, డి.నెం. 5-123/C, శ్రీ సాయి గణేష్ గార్డెన్స్, వివేకానంద వీధి సెంటర్, అచ్చంపేట జంక్షన్, తిమ్మాపురం (పోస్టు) కాకినాడ-533005. (4) శ్రీ పులఖండం సూరిబాబు, తండ్రి: నరసింహారావు, ఫ్లాట్ నెం.4, సెక్టార్-16, ననవద, థానే జిల్లా, మహారాష్ట్ర-400705. (5) శ్రీ వెలుగుబంటి లక్ష్మారావు అలియాస్ లక్ష్మణరావు, తండ్రి: కాశీ విశ్వనాథరావు, చిరునామా: డి.నెం. 1-73, దుర్గా దేవాలయం దగ్గర, పనసపాడు గ్రామం, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా-533005. (6) శ్రీ వెలుగుబంటి రాంబాబు, తండ్రి: కాశీ విశ్వనాథరావు, చిరునామా: డి.నెం. 1-74, దుర్గా దేవాలయం దగ్గర, పనసపాడు గ్రామం, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా-533005. (7) శ్రీ. వెలుగుబంటి సుబ్బారావు, తండ్రి: కాశీ విశ్వనాథరావు, చిరునామా: డి.నెం. 1-76, దుర్గా దేవాలయం దగ్గర, పనసపాడు గ్రామం, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా- 533005, (8) శ్రీ. వెలుగుబంటి రాంబాబు, తండ్రి: కాశీ విశ్వనాథరావు, చిరునామా: డి.నెం. 1-77, దుర్గా దేవాలయం దగ్గర, పనసపాడు గ్రామం, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా- 533005.

బకాయి మొత్తం: తేది. 31.12.2025 నాటికి రూ. 23,32,98,452.55/- (అక్షరాల ఇరవై మూడు కోట్ల ముప్పై రెండు లక్షల తొంభై ఎనిమిది వేల నాలుగు వందల యాభై రెండు రూపాయల యాభై ఐదు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరములు

1: తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం కాకినాడ జిల్లా), కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం గ్రామపంచాయితీ మరియు గ్రామం, సర్వే నెం. 375/1, ప్లాట్ నెం. 183 లోని 311.11 చ॥గ॥, సర్వే నెం. 376, ప్లాట్ నెం. 189 లోని 250.83 చ॥గ॥ విస్తీర్ణం, కలిపి మొత్తం 561.94 చ॥గ॥ రెసిడెన్షియల్ ఖాళీ భూమి శ్రీ పులఖండం సూరిబాబు, తండ్రి: నరసింహారావు పేరునగలదు. ఐటమ్ నెం.1: ప్లాట్ నెం. 183 లోని 311.11 చ॥గ॥: తూర్పు: ప్లాట్ నెం. 182, పడమర: ప్లాట్ నెం. 184, ఉత్తరం: ప్లాట్ నెం. 176, దక్షిణం: 60 అ॥ల వెడల్పు రోడ్డు. ఐటమ్ నెం.2 : ప్లాట్ నెం. 189 లోని 250.83 చ॥గ॥: తూర్పు: ఈ ప్లాట్‌లో మిగిలిన స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: 60 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ఈ సర్వే నంబర్‌లో మిగిలిన స్థలం. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 973/2017 తేది.06.04.2017).

రిజర్వు ధర: రూ. 39,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,90,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 39,000/-

2: తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం కాకినాడ జిల్లా), కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం గ్రామ పంచాయితీ మరియు గ్రామం, సర్వే నెం. 380/1, ప్లాట్ నెం. 9 లోని 128.33 చ॥గ॥, సర్వే నెం. 375/1, ప్లాట్ నెం. 179 లోని 311.11 చ॥గ॥ కలిపి మొత్తం విస్తీర్ణం 439.44 చ॥గ॥ రెసిడెన్షియల్ ఖాళీ భూమి శ్రీ పులఖండం సూరిబాబు, తండ్రి: నరసింహరావు పేరునగలదు. ఐటమ్ నెం.1: ప్లాట్ నెం. 9 లోని 128.33 చ॥గ॥: తూర్పు: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ఈ ప్లాట్‌లో నందు రాఘవ స్థలం, ఉత్తరం: ఎల్.పి. నెం. 22/2000 స్థలం, దక్షిణం: 33 అ॥ వెడల్పు రోడ్డు. ఐటమ్ నెం.2: సర్వే నెం. 375/1, ప్లాట్ నెం. 179 లోని 311.11 చ॥గ॥: తూర్పు: ప్లాట్ నెం. 178, పడమర: ప్లాట్ నెం. 180, ఉత్తరం: ప్లాట్ నెం. 172, దక్షిణం: 60 అ॥ వెడల్పు రోడ్డు. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 972/2017 తేది. 06.04.2017).

రిజర్వు ధర: రూ. 29,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,90,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 29,000/-

3: తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం కాకినాడ జిల్లా), కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం గ్రామపంచాయితీ మరియు గ్రామం, సర్వే నెం. 376, 375/1 లోనున్న ప్లాట్ నెం. 198 లోని 294 చ॥గ॥, ప్లాట్ నెం. 220 లోని 80 చ॥గ॥, ప్లాట్ నెం. 374 లోని 311.66 చ॥గ॥ కలిపి మొత్తం విస్తీర్ణం 685.66 చ॥గ॥ రెసిడెన్షియల్ ఖాళీ భూమి శ్రీ పులఖండం సూరిబాబు, తండ్రి: నరసింహారావు పేరునగలదు. ఐటమ్ నెం.1: సర్వే నెం. 376, ప్లాట్ నెం. 198 లోని 294 చ॥గ॥: తూర్పు: ప్లాట్ నెం. 199, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 197, దక్షిణం: ఇదే సర్వే నెం.లో ప్లాట్. ఐటమ్ నెం.2: సర్వే నెం. 376, ప్లాట్ నెం. 220 లోని 80 చ॥గ॥: తూర్పు: ప్లాట్ నెం. 221, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 219, దక్షిణం: ఇదే సర్వే నెం.లో స్థలం. ఐటమ్ నెం.3: సర్వే నెం. 375/1, ప్లాట్ నెం. 374 లోని 311.66 చ॥గ॥: తూర్పు: ప్లాట్ నెం. 375, పడమర: ప్లాట్ నెం. 373, ఉత్తరం: ప్లాట్ నెం. 365, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 971/2017, తేది. 06.04.2017).

రిజర్వు ధర: రూ. 47,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 4,75,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 47,500/-

4: తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం కాకినాడ జిల్లా), కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం గ్రామపంచాయితీ మరియు గ్రామం, సర్వే నెం. 380/1, ప్లాట్ నెం. 3 లోని 264.00 చ॥గ॥, ప్లాట్ నెం. 4 లోని 240.17 చ॥గ॥, ప్లాట్ నెం. 8 లోని 144.83 చ॥గ॥ కలిపి మొత్తం విస్తీర్ణం 649 చ॥గ॥ రెసిడెన్షియల్ ఖాళీ భూమి శ్రీ పులఖండం సూరిబాబు, తండ్రి: నరసింహారావు పేరునగలదు. ఐటమ్ నెం.1: ప్లాట్ నెం. 3 లోని 264 చ॥గ॥: తూర్పు: ప్లాట్ నెం. 4, పడమర: ప్లాట్ నెం. 2, ఉత్తరం: ఎల్.పి. నెం. 22/2000 స్థలం, దక్షిణం: 33 అ॥ వెడల్పు రోడ్డు. ఐటమ్ నెం.2: ప్లాట్ నెం. 4 లోని 240.17 చ॥గ॥: తూర్పు: ప్లాట్ నెం. 5, పడమర: ప్లాట్ నెం. 3, ఉత్తరం: ఎల్.పి. నెం. 22/2000 స్థలం, దక్షిణం: 33 అ॥ వెడల్పు రోడ్డు. ఐటమ్ నెం.3: ప్లాట్ నెం. 8 లోని 144.83 చ॥గ॥: తూర్పు: ప్లాట్ నెం. 9, పడమర: ప్లాట్ నెం. 7, ఉత్తరం: ఎల్.పి. నెం. 22/2000 స్థలం, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 970/2017 తేది.06.04.2017). స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 40,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 4,05,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 40,500/-

11 ఋణగ్రహీతలు : M/s. వరలక్ష్మి రైస్ & జనరల్ స్టోర్స్, ప్రొప్రయిటర్: మానేపల్లి వెంకట రమణ, తండ్రి: సుబ్బారావు, డోర్ నెం. 3-120, మెయిన్ రోడ్డు, సర్పవరం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా-533005. ప్రొప్రయిటర్ : శ్రీ మానేపల్లి వెంకట రమణ, తండ్రి: సుబ్బారావు, డోర్ నెం. 3-339, జడ్‌పి హై స్కూల్ దగ్గర, సర్పవరం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా-533005. హామీదారు : శ్రీ మానేపల్లి చలమారావు, తండ్రి: సుబ్బారావు, డోర్ నెం. 3-32, పంచాయితీ ఆఫీసు వెనుక, సర్పవరం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా-533005.

బకాయి మొత్తం : తేది.31.12.2025 నాటికి రూ.3,30,77,560/- (అక్షరాల మూడు కోట్ల ముప్పై లక్షల డెబ్బై ఏడు వేల ఐదు వందల అరవై రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

ఆస్తి నెం.1 : కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం గ్రామం మరియు గ్రామ పంచాయితీ మునుపు కాకినాడ సబ్ రిజిస్ట్రీ, ప్రస్తుతం సర్పవరం సబ్ రిజిస్ట్రీ, కొత్త సర్వే నెం. 235/2/A, పాత సర్వే నెం. 191, పట్టా నెం. 84, శ్రీ మానేపల్లి చలమారావు పేరునగల ఎ. 0.55 సెంట్లు లేదా 2662 చ॥గ॥ విస్తీర్ణంలోని స్థలం. హద్దులు: తూర్పు: పార్టిషియన్ డీడ్ ప్రకారం ఈ నెంలో 4వ ఎగ్జిక్యూటెంట్ అనగా ఎమ్. వెంకట రమణకు కేటాయించిన ఆస్తి, పడమర: NFCL పైప్ లేన్ రోడ్డు, ఉత్తరం: లక్ష్మీ, శ్రీవిజయ, గాయత్రి భూమి, దక్షిణం: బస్సా సత్యవేణి భూమి. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 96,30,000/- ధరావత్తు సొమ్ము: రూ. 9,63,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,00,000/-

ఆస్తి నెం.2 : కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం గ్రామం మరియు గ్రామ పంచాయితీ మునుపు కాకినాడ సబ్ రిజిస్ట్రీ, ప్రస్తుతం సర్పవరం సబ్ రిజిస్ట్రీ, ఎస్.నెం. 37/6, ఎల్.పి.నెం. 493/1986, శ్రీ మానేపల్లి చలమారావు పేరునగల ప్లాట్ నెం.1 లోని 97.33 చ॥గ॥ విస్తీర్ణం గల స్థలం. హద్దులు: తూర్పు: 24.00 అ॥ – రోడ్డు, పడమర: 24.00 అ॥ పార్టిషియన్ డీడ్ ప్రకారం ఈ నెంలో 3వ ఎగ్జిక్యూటెంట్‌కు కేటాయించిన ఆస్తి, ఉత్తరం: 36.6 అ॥ – లంకపల్లి కస్తూరిబాయి ఇల్లు, దక్షిణం: 36.6 అ॥ – పార్టిషియన్ డీడ్ ప్రకారం ఈ నెంలో 4వ ఎగ్జిక్యూటెంట్ అనగా ఎమ్. వెంకట రమణకు కు కేటాయించిన ఆస్తి. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 12,60,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,26,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 20,000/-

ఆస్తి నెం.3 : కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం గ్రామం, గ్రామ పంచాయితీ మునుపు కాకినాడ సబ్ రిజిస్ట్రీ, ప్రస్తుతం సర్పవరం సబ్ రిజిస్ట్రీ, ఎస్.నెం. 29/4, మొత్తం విస్తీర్ణం 517.60 చ॥గ॥లులోని ఉత్తరం వైపున శ్రీ మానేపల్లి చలమారావు పేరునగల 257.64 చ॥గ॥ విస్తీర్ణం (డీడ్ ప్రకారం) & 223.39 చ॥గ॥లు విస్తీర్ణం (వాస్తవంగా) స్థలం. హద్దులు: తూర్పు: 37.00 అ॥ – 10 అ॥ల వెడల్పు నడక దారి, పడమర: 33.00 అ॥ – నడక దారి, ఉత్తరం: 67 అ॥ – మండా సదాశివ రావు గారి స్థలం, దక్షిణం: 65.6 అ॥ – పార్టిషియన్ డీడ్ ప్రకారం ఈ నెంలో 4వ ఎగ్జిక్యూటెంట్‌కు కేటాయించిన ఆస్తి. స్వాధీనత యొక్క స్వభావం : నిర్మాణాత్మకంగా

గమనిక: కాంపిటెంట్ అథారిటీ నుండి చెల్లుబాటు అయ్యే ప్లాన్ లేకుండా ఆస్తి నెం.3 లోని భవనం నిర్మించబడినది.

రిజర్వు ధర: రూ. 39,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,90,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 40,000/-

12 ఋణగ్రహీతలు : శ్రీ పీతల శుభకర్ బాబు, తండ్రి: పి రాజారావు, డి.నెం. 2-42, రామాలయం వీధి, గడ్డనపల్లి, కిర్లంపూడి మండలం, కాకినాడ, కాకినాడ జిల్లా-533431. ఋణగ్రహీత ఆఫీస్ చిరునామా : శ్రీ పీతల శుభకర్ బాబు, SR ASST MPP, మారేడుమిల్లి, రంపచోడవరం, తూర్పుగోదావరి జిల్లా-533228. హామీదారు : శ్రీ పి. కృపా రత్నం, తండ్రి: పి భాస్కర రావు, సీతంశెట్టి నగర్, రంపచోడవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా-533288.

బకాయి మొత్తం: తేది. 31.12.2025 నాటికి బకాయి రూ.30,85,143/- (అక్షరాల ముప్పై లక్షల ఎనభై ఐదు వేల నూట నలభై మూడు రూపాయలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

శ్రీ పీతల శుభకర్ బాబు గారికి చెందిన ఆస్తి : ఐటమ్-1 : కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్, గంగనపల్లి గ్రామం, కొత్త ఆర్.ఎస్. నెం.91/1 వద్ద విస్తీర్ణం 897 చ॥గ॥లో అవిభాజ్యపు వాటా 85 చ॥గ॥లు. హద్దులు: తూర్పు: 22 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ఎమ్. జార్జి రాజ రత్నం గారికి చెందిన ఆస్తి, ఉత్తరం: కె. సాలోమోన్ రాజు గారికి చెందిన ఆస్తి, దక్షిణం: ఇతరులకు చెందిన ఆస్తి. ఐటెం-2: కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్, గంగనపల్లి గ్రామం, కొత్త ఆర్ ఎస్ నెం.91/1 వద్ద "శ్రీ వీరభద్ర నివాస్", గ్రౌండ్ ఫ్లోర్‌లోని విస్తీర్ణం 750 చ॥అ॥లుతో సెమీ-ఫినిష్డ్ 2 BHK ఫ్లాట్ నెం.జి2. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.జి1, పడమర: ఇతరుల యొక్క స్థలం, ఉత్తరం: శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం.

కో-ఆర్డినేట్స్ : 16.971619 N, 82.206852 E స్వాధీనత యొక్క స్వభావం : నిర్మాణాత్మకంగా

రిజర్వు ధర: రూ. 11,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,10,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 15,000/-

13 ఋణగ్రహీతలు : 1) శ్రీ రాజవరపు వెంకట వరాహ కృష్ణ కుమార్, తండ్రి : ఆర్ వి గోపాలరావు, డి నెం.68-8-1/3, ఎస్‌బిఐ కాలనీ, అశోక్ నగర్, కాకినాడ-533003. 2) శ్రీమతి రాజవరపు వెంకట లక్ష్మి, భర్త : రాజవరపు వెంకట వరాహ కృష్ణ కుమార్, డి నెం. 68-8-1/3, SBI కాలనీ, అశోక్ నగర్, కాకినాడ-533003.

బకాయి మొత్తం : తేది. 31.12.2025 నాటికి రూ.36,89,584/- (అక్షరాల ముప్పై ఆరు లక్షల ఎనభై తొమ్మిది వేల ఐదు వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఎ : కాకినాడ జిల్లా (ఇంతకుముందు తూర్పు గోదావరి జిల్లా), కాకినాడ రూరల్ మండలం, రమణయ్యపేట గ్రామం & గ్రామ పంచాయితీ, ఇంతకుముందు కాకినాడ సబ్ రిజిస్ట్రీ, ప్రస్తుతం సర్పవరం సబ్ రిజిస్ట్రీ, సర్వే నెం.69/1, 69/2, డి నెం. 9-12 దగ్గర, ఎల్ పి నెం.64/1980 లోని ప్లాట్ నెం.2 మొత్తం విస్తీర్ణం 1044.56 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న విస్తీర్ణం 50 చ॥గ॥లు లేదా 41.80 చ॥మీ॥లు. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.1 తో ఉన్న స్థలం, పడమర: నాయుది ఆదికేశవులు రెడ్డి గారికి చెందిన ప్లాట్ నెం.3 తో ఉన్న స్థలం, దక్షిణం: సర్వే నెం.69/3 లోని భూమి, ఉత్తరం: 40 అ॥ల వెడల్పు రోడ్డు.

షెడ్యూల్-బి : షెడ్యూల్-ఎ ఆస్తి నందు "సంఘమిత్ర రెసిడెన్సీ" లోని మొత్తం బిల్టప్ ఏరియా 1360 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలు మొ॥విటో కలిపి) నాల్గవ అంతస్తులోని (4F-4) (సౌత్‌వెస్ట్ కార్నర్) రెసిడెన్షియల్ త్రీ బెడ్ రూమ్ ఫ్లాట్ నెం.4 (4F-4) తో కలదు. హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.4F-3, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: కారిడార్ & లిఫ్ట్, దక్షిణం: ఓపెన్ టు స్కై. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 37,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,70,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 50,000/-

బిడ్‌ను సమర్పించే ముందు మరియు ఇ-వేలం అమ్మకపు ప్రక్రియలో పాల్గొనే ముందు, వేలం అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్: https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్: https://www.unionbankofindia.bank.in/auction-property/view-auction-property.aspx లను సందర్శించాలని సూచించడమైనది. ఆస్తిపై బ్యాంకుకు తెలిసిన ఎటువంటి ఎన్‌కంబ్రెన్సెస్ లేవు. ఆసక్తి గల బిడ్డర్లు వేలం వివరాలు మరియు ఆస్తి తనిఖీకి సంబంధించిన వివరాలను తెలుసుకోవడానికి అధీకృత అధికారిని సంప్రదించవచ్చు. ఇమెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank.in, సంప్రదింపు ఫోన్ నంబర్: 9324517291

తేది : 24.02.2026, స్థలం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

బాడీబిల్డర్లను ప్రోత్సహించేందుకే పోటీలు

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: బాడీబిల్డర్లను ప్రోత్సహించేందుకు న్యూ ఆంధ్రా బాడీబిల్డింగ్ అసోసియేషన్ ప్రతినెలా ఒక్కో జిల్లాలో రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహిస్తుందని అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఖాసిం, జిల్లా కార్యదర్శి కిరణ్‌రెడ్డి తెలిపారు. కాకినాడ ఆనందభారతి మైదానంలో ఏర్పాటుచేసిన పోటీలను తెదేపా నాయకుడు వనమాడి మోహనవర్మ సోమవారం ప్రారంభించారు. రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 160 మంది పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా ఖాసిం, బాబి, రమేష్, ఆనంద్, కోటిపల్లి సురేష్‌కుమార్ వ్యవహరించారు. విజేతలకు రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ తోట సుధీర్, డైరెక్టర్ కడలి ఈశ్వరి, బిషప్ రెడ్డి జ్యోతి కుమార్, డా.శేషగిరిరావు, జనసేన నాయకుడు దుగ్గన బాబ్జి నగదు బహుమతులు అందజేశారు. న్యూకాకినాడ జిల్లా బాడీబిల్డర్స్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఛైర్మన్ పద్మనాభం, అధ్యక్షుడు రాజేశ్వరరావు, కిరణ్‌రెడ్డి, రమణ, శేషు, సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

దేహదారుఢ్య పోటీలో బాడీబిల్డర్లు

గోల్డ్ డిపాజిట్ పథకంలో అన్నవరం ఆలయ బంగారం

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానానికి భక్తుల నుంచి హుండీలు, నేరుగా కానుకల రూపంలో వచ్చిన 9.646 కిలోల (స్వామివారి అలంకరణకు అనువుగా లేని, నిరుపయోగంగా ఉన్న) బంగారు ఆభరణాలను ఎస్‌బీఐ విశాఖపట్నం ప్రధాన శాఖలో సోమవారం డిపాజిట్ చేశారు. ఈ ప్రక్రియ ద్వారా సురక్షితమైన పెట్టుబడి, భద్రత, వడ్డీ రూపంలో అదనపు ఆదాయం సమకూరనుంది. ఈవో వి.త్రినాథరావు, డిప్యూటీ కమిషనర్ బాబూరావు, సహాయ కమిషనర్ మంజుల, దేవాదాయశాఖ ఆభరణాల తనిఖీ అధికారి పల్లంరాజు సమక్షంలో తనిఖీ చేసి బ్యాంకు ప్రతినిధి ఏఈవో ఎల్.శ్రీనివాస్‌కు అందించారు. ఈ బంగారాన్ని కరిగించి స్వచ్ఛత ఆధారంగా నికరం లెక్కించి బ్యాంకు అధికారులు బాండ్లు జారీ చేస్తారు. గతంలో 32.790 కిలోల బంగారం (నాలుగు పథకాల్లో) డిపాజిట్ చేయడంతో వడ్డీ రూపంలో ఆదాయం వస్తోంది. అప్పట్లో 2.25 శాతం వడ్డీ ఉండేదని, ప్రస్తుతం కేవలం 0.3 శాతం రానున్నట్లు తెలుస్తోంది. మొదట్లో రూ.33 లక్షల వరకు వడ్డీ రూపంలో ఆదాయం వచ్చేది. రేట్లు తగ్గడంతో ప్రస్తుతం రూ.16 లక్షలు మాత్రమే వస్తోంది.

బంగారు ఆభరణాలు

జ్ఞాపిక అందిస్తున్న డీవైఈవో సత్యనారాయణ

భాషలపై అవగాహన పెంచడమే లక్ష్యం

రమణయ్యపేట: విద్యార్థులకు వివిధ భాషలపై అవగాహన పెంచడం లక్ష్యంగా జిల్లా స్థాయి లాంగ్వేజ్ ఫెస్టివల్ నిర్వహించామని, భారీగా కదిలివచ్చి, ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారని డీవైఈవో సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఎస్పీ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్ఏ ఏఎస్‌వో జోగిరెడ్డి అధ్యక్షతన సోమవారం డీవైఈవో ముఖ్యఅతిథిగా జిల్లా స్థాయి లాంగ్వేజ్ ఫెస్టివల్ నిర్వహించారు. డీవైఈవో మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యార్థి తెలుగు, ఆంగ్లం, హిందీ తదితర భాషలు తప్పనిసరిగా చదవడం, రాయడం, మాట్లాడడం నేర్చుకోవాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విజేతలకు బహుమతులు అందించారు. ఎంఈవో శ్రీనివాస్ కుమార్, హెచ్ఎం సత్యవోలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సత్యదేవుని ఆదాయం రూ.94.41 లక్షలు

అన్నవరం: అన్నవరం సత్యదేవుని హుండీ ఆదాయం రూ. 94.41 లక్షలు సమకూరింది. గత 18 రోజుల ఆదాయాన్ని హుండీలు తెరచి ఛైర్మన్ రోహిత్, ఈవో వి.త్రినాథరావుల సమక్షంలో సోమవారం లెక్కించారు. రూ.88,04,479 నగదు, రూ.6,37,386 చిల్లర నాణాలు మొత్తం రూ.94,41,865 ఆదాయం సమకూరిందని ఆలయ అధికారులు తెలిపారు. 12 గ్రాముల బంగారం, 190 గ్రాముల వెండి, పలు విదేశీ డాలర్లు కూడా వచ్చాయి.

అంగన్‌వాడీల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

కాకినాడ కలెక్టరేట్: అంగన్‌వాడీ కేంద్రాల్లో చేపట్టిన తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణ పనులు వచ్చేనెల 5 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశించారు. సోమవారం ఐసీడీఎస్, ఇంజినీరింగ్ శాఖల అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని 125 అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీటి వసతి కల్పన, 101 చోట్ల మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు. ఐసీడీఎస్ పీడీ లక్ష్మి, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాస్, పాల్గొన్నారు.

ఆటోమేషన్‌తో లాజిస్టిక్ రంగం బలోపేతం

గాంధీనగర్, న్యూస్‌టుడే: డిజిటల్ టెక్నాలజీ, ఆటోమేషన్, డేటా అనలిటిక్స్ వినియోగంతో లాజిస్టిక్స్ రంగం మరింత బలోపేతం అవుతుందని కాకినాడ సీ పోర్ట్సు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎం.మురళీధర్ అన్నారు. సోమవారం జేఎన్‌టీయూకేలో మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో లాజిస్టిక్స్‌పై ఆరు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన మురళీధర్ మాట్లాడుతూ లాజిస్టిక్స్ రంగంలో సంప్రదాయానికి భిన్నంగా ఆలోచించడం అత్యవసరమన్నారు. సరుకు సరైన సమయానికి, సరైన ప్రదేశానికి చేరడం వ్యాపార విజయానికి కీలకమన్నారు. జేఎన్‌టీయూకే ఉపకులపతి సీఎస్ఆర్‌కే ప్రసాద్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల రంగం కీలకపాత్ర పోషిస్తుందన్నారు. యువ పారిశ్రామిక వేత్తలు నూతన ఆలోచనలతో ముందుకు రావాలని సూచించారు. వర్క్‌షాప్ నోడల్ అధికారి, విభాగాధిపతి కె.మీరాసాహెబ్, ఓఎస్‌డీ కోటేశ్వరరావు, ప్రిన్సిపల్ ఎన్.మోహనరావు, అధ్యాపకులు, విద్యార్థులు, పరిశ్రమల నిపుణులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న కాకినాడ సీపోర్టు సీవోవో మురళీధర్

అధ్యక్షుడు బొజ్జా శ్రీనివాస్, నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

కాపు ఉద్యోగుల సంక్షేమానికి కృషి

జిల్లా అధ్యక్షుడు బొజ్జా శ్రీనివాస్

సర్పవరం, న్యూస్‌టుడే: కాపు ఉద్యోగుల సంక్షేమానికి, తమ సామాజిక వర్గంలో ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు చేయూత అందించేందుకు కాపు ఉద్యోగ సేవాసమితి కృషి చేస్తుందని కాకినాడ జిల్లా నూతన అధ్యక్షుడు బొజ్జా శ్రీనివాస్ తెలిపారు. సోమవారం కాకినాడ సహకార శ్రీ నిలయంలో కాపు ఉద్యోగ సేవాసమితి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా తిరగటి వీరవెంకట సత్యనారాయణ, కంచుమర్తి మురళీమోహన్ వ్యవహరించగా 26 మంది ప్రతినిధులు, ఏడుగురు సలహామండలి సభ్యులను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బొజ్జా శ్రీనివాస్, గౌరవాధ్యక్షుడిగా బావిశెట్టి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి మేడసాని సత్యనారాయణ, కోశాధికారి నున్న వీరవెంకట సత్యనారాయణరావు, అసోసియేట్ అధ్యక్షుడిగా గుండబోగులు సత్తెప్పనాయుడు ఇతర సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో 200 మంది పాల్గొన్నారు.

కుల రాజకీయాలు వద్దు

ముద్రగడకు ఎంపీ సానా హితవు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కులాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడం తగదని వైకాపా నాయకుడు ముద్రగడ పద్మనాభరెడ్డికి రాజ్యసభ సభ్యుడు(ఎంపీ) సానా సతీష్‌బాబు హితవు పలికారు. గుంటూరులో పద్మనాభరెడ్డి కూటమి ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలకు ఆయన స్పందించారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. ముద్రగడ తన పేరును మార్చుకున్న రోజే కాపుల కోసం మాట్లాడే హక్కును కోల్పోయారని వ్యాఖ్యానించారు. కాపుల ఆత్మగౌరవాన్ని రాజకీయాల కోసం వినియోగించుకోవడాన్ని మానుకోవాలని సూచించారు. సీఎంను దూషించిన అంబటిని సమర్థించటం సిగ్గు చేటన్నారు. అంబటి గతంలో కాపులపై చేసిన వ్యాఖ్యలకు ఎందుకు స్పందించలేదని నిలదీశారు.

పరపతి సంఘాలను రైతులు కాపాడుకోవాలి

పెద్దాపురం, న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలను రైతులు కాపాడుకోవాలని డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి కోరారు. సోమవారం పెద్దాపురం మండలంలోని కట్టమూరు పీఏసీఎస్ నూతన ఛైర్మన్లు, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో రామస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత చాలామందికి పదవులు వరిస్తున్నాయన్నారు. రైతులు సకాలంలో రుణాలు చెల్లించి కొత్తవి పొందాలన్నారు. అంతకు ముందు పరపతి సహకార సంఘం ఛైర్మన్ సానిపిన శ్రీదేవి, డైరెక్టర్లు నున్నా సత్యనారాయణమూర్తి, గంగుమళ్ల శ్రీనివాస్‌లతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఎలిశెట్టి నాని, నూనె రామారావు, మాదిరెడ్డి రామకృష్ణ, దూళ్ల నాగేంద్ర, అడపా శివ, గంగాధర్, మాదిరెడ్డి దత్తకుమార్, వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి

నూరుశాతం ఇంటిపన్ను వసూలు లక్ష్యం

సర్పవరం, న్యూస్‌టుడే: ఆర్థిక సంవత్సరం ముగియవస్తున్న నేపథ్యంలో జిల్లాలో ఇంటి పన్ను వసూళ్లు నూరు శాతం లక్ష్యంగా పెట్టుకుని అధికారులు, సిబ్బంది పనిచేయాలని, ఎప్పటికప్పుడు నివేదికలను ఉన్నతాధికారులకు ఇవ్వాలని ఇన్‌ఛార్జి డీపీవో లక్ష్మణరావు సూచించారు. కాకినాడ గ్రామీణం రమణయ్యపేటలో అధికారులలో కలిసి పర్యటించి సూచనలిచ్చారు. ఎంపీడీవో సతీష్ మాట్లాడుతూ కాకినాడ గ్రామీణంలో రూ.15 కోట్లకు గాను ఇప్పటివరకు రూ.10 కోట్లు వసూలైందన్నారు. మార్చి మొదటి వారం లోపు 90 శాతం సాధించాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో శ్రీరామాంజనేయులు, కార్యదర్శి పాండురంగారావు వెంట ఉన్నారు.

వసతిగృహాల్లో సౌకర్యాల కల్పనకు విరాళం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని బీసీ సంక్షేమ వసతిగృహాల్లో సౌకర్యాలకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది, పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ వైద్యాధికారులు రూ.లక్ష విరాళంగా సమకూర్చారు. వీటిలో కొనుగోలు చేసిన పంకాలను సోమవారం కలెక్టర్ షాన్‌మోహన్‌కు డీఎంహెచ్‌వో జె.నరసింహనాయక్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ శాఖ వైద్యాధికారులు, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. జిల్లాలోని ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు సామాజిక సేవ కింద వసతి గృహాల్లో సౌకర్యాలకు విరాళాలు అందజేయాలని కోరారు. డీఐవో కేవీ సుబ్బరాజు, వైద్యాధికారులు ఐ.ప్రభాకర్, ప్రత్యూష, డిప్యూటీ డెమో కె.సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

దీక్షా శిబిరంలో కౌలు రైతులు, సంఘ ప్రతినిధులు

కౌలు రైతుల 30 గంటల దీక్ష

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కౌలు రైతులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సోమవారం ఉదయం 11 గంటల నుంచి కలెక్టరేట్ వద్ద ఏపీ కౌలురైతు సంఘం, జిల్లా శాఖ ఆధ్వర్యంలో 30 గంటల దీక్ష చేపట్టారు. శిబిరాన్ని సీనియర్ ఉద్యమ నాయకుడు అయితాబత్తుల రామేశ్వరరావు ప్రారంభించారు. సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మోర్త రాజశేఖర్, వల్లు రాజబాబు మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి నాయకులు సీసీఆర్‌సీ చట్టాన్ని రద్దు చేసి, ఎల్ఈసీ చట్టాన్ని తెస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటి వరకు చర్యలు చేపట్టలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక.. కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ, పంట నష్ట పరిహారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. ఎరువులు, పురుగుల మందుల ధరలు తగ్గించాలని, గిట్టుబాటు ధర కల్పించాలని, క్వింటాలు ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి అప్పారెడ్డి, ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సీహెచ్.రమణి, పెన్షనర్స్ సంఘ జిల్లా నాయకుడు యుఎస్ఎన్ రెడ్డి, కె.సత్తిరాజు, సంజయ్‌కుమార్, టేకుమూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

మా క్లయింట్లు అయిన కాజులూరు మండలం, శలపాక కాపురస్తులు మాధవరపు సత్యనారాయణ మూర్తి గారి కుమారులు (1) విజయరత్న మరియు (2) అరుణ్ తేజ గార్లు ఇచ్చిన బోగట్టాపై లోకులకు తెలియజేయునది,

ఈ దిగువ షెడ్యూలు దాఖలా వ్యవసాయ భూమి చేపల చెరువుగా గలది స.నెం.505/13నందు య.6.63ట్లులో మధ్యనగల య.2.00ట్లును మా క్లయింటుకు విక్రయించదలచి సదరాస్థిని ది.01-08-1965 సం॥రం తేదీన ద.నెం.3996/P/1965రు గల వాటాల జాబితా ద్వారా మొసలికంటి సూరయ్య పంతులు గారికి ఆయన సోదరులతో అతను చేసుకున్న పంపకాలలో ఆయనకు రాబడినదని, ఆయన సోదరుడు రామారావు గారి భార్య వెంకుబాయమ్మ, దత్తత కుమారుడు సత్యనారాయణ గార్లు ఏ విధమైన వ్రాతమూలకములు చేయకుండా మరణించిన పిదప తన సోదరులతో పంచుకోగా ఆయనకు దఖలుపడ్డ 1/3వ పంతు వాటా వచ్చినదనియూ, అతను తన జీవితకాలంలో వ్రాసిన రిజిష్టర్డు వీలునామా ది.24-03-1990 సం॥రం తేదీన ద.నెం.7/1990రు వ్రాసిన దర్మిలా ఆయన ది.23-12-1995 సం॥రం తేదీన కాలంచేసినారు. సదరు సూరయ్య పంతులు గారి ఆస్తి ఆయన మరణానంతరం ఆయన Legatees సదరు వీలునామా రీత్యా ఎవరికి దఖలుపడిన ఆస్తులు వారు స్వాధీనం చేసుకొని విక్రయించగా, ఆయన భార్య రుక్మిణమ్మ అనే రుక్మిణీబాయి గారికి గల జీవితకాలం హక్కులతో సదరు స.నెం.505/13 నందు య.2.00ట్లును ఆమె ఏ విధమైన క్రియములు జరుపకుండా ది.30-01-2023 సం॥రం తేదీన చనిపోగా, వెస్టెడ్ రిమైండరు హక్కుదారు మొసలికంటి వెంకట కృష్ణారావు గారికి పై వీలు రీత్యా దఖలుపడినదనియూ, ఆయనకు కలిగిన ద్వితీయ కుమారుడు రమేష్‌బాబు ది.19-11-2000 సం॥రం తేదీన మైనరుగా ఉండగా కాకినాడ బీచ్‌నందు స్నానమాచరిస్తూ మునిగి చనిపోయినట్లును, ఆయన భార్య రమాకుమారి మరియు జ్యేష్ఠ కుమారుడు సురేష్‌బాబులు మా క్లయింట్లుకు చెబుతూ సదరు కొన్ని మరణాలకు మరణం సదరు లోకల్ సంస్థలందు నమోదు కాలేదనియు, వారు తప్ప మరే యితర వారసులు ఎవ్వరూ లేరనియూ, ఆయన తండ్రి సూరయ్య పంతులు గారు ది.01-08-1965 సం॥రం తేదీగలరిజిష్టర్డు వీలునామాయే ఆయన ఆఖరి వీలునామా అనియూ మరియే ఇతర వీలునామాలు తదపరి వ్రాసియుండలేదని ఆస్తిని కాలోచిత ధరకు ఆఫర్ చేయుచున్నారు. గాన లోకులు పై ప్రకటనని వివరము చదివి వాటిపై ఏ విధమైన అభ్యంతరములున్ననూ, అలాగే సదరాస్తిపై లోకులుకు గల యావత్తు అగ్రిమెంట్లు, క్లెయిములు, తనఖాలు వగైరా లావాదేవీలు ఏమియున్ననూ అవన్నియూ ఈ ప్రకటన తేదీ లగాయతు 7 రోజులలోపున వ్రాతపూర్వకమైన ఆధారములతో మాకు తెలియజేయగలరు. అట్లు గడువులోపున రాని అభ్యంతరములు పరిగణింపబడవు. వారలు చట్టరీత్యా నష్టపోవుదురని గమనించగలరు. మా క్లయింట్లు గడువులోపున ఏ విధమైన ఆక్షేపణలు రానిచో, పై విషయములు, టైటిల్ సరియైనవి అని భావించి సదరు భూమికి క్రయ దస్తావేజు ఏర్పాట్లు గావించుకొందురు.

షెడ్యూలు: కాకినాడ జిల్లా, తాళ్ళరేవు మండలం, పటవల గ్రామం, ప్రస్తుత స.నెం.505/13A నందు పూరా య.4.63 ట్లులో గల చెరువు నందు దక్షిణంవైపు గల య.2.00ట్లు చెరువుకు హద్దుల మధ్యన గల భూమి: తూర్పు: పంట కాలువ, పడమర: కాకినాడ-యానాం ఎన్.హెచ్.216 రోడ్డు, ఉత్తరం: ఈ నెంబరులో గల య.2.60 ట్లు చెరువు భూమి, దక్షిణం: పోతుల పాపారావు గారి చెరువు భూమి. యిందుల యావత్తు యాజిమెంటు హక్కులతో సర్వం సహా.

కాకినాడ
ది.23-02-2026

నక్కా వెంకట నరసింహారావు
అడ్వకేట్
హోటల్ బ్లూమ్ ప్రక్కన, రైల్వే స్టేషన్ ఎదుట
రామారావుపేట, కాకినాడ, సెల్: 9440179779

రామచంద్రపురం పురపాలక సంఘం

ఆర్.ఓ.సి.నెం.124/25-ఇ1, తేది: 23-02-2026

ఇ. ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ నోటీసు

రామచంద్రపురం పురపాలక సంఘం నందు 15వ ఆర్థిక సంఘం & పురపాలక సంఘ సాధారణ నిధులు నుండి రూ.1,78,33,130/-లతో 46 పనులు చేయుటకు అంచనాలతో టెండర్లు పిలువబడినవి.

టెండర్ బిడ్ డౌన్‌లోడ్ : ప్రారంభ తేది: 22-02-2026 ఉ॥ గం.10.00 ల నుండి
ముగింపు తేది: 25-02-2026 మ॥ గం॥ 3.00 ల వరకు

ఇప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు

టెండర్ బిడ్ డౌన్‌లోడ్ : ప్రారంభ తేది: 22-02-2026 ఉ॥ గం॥ 10.00 ల నుండి
ముగింపు తేది: 09-03-2026 మ॥ గం॥ 3.00 ల వరకు

మిగిలిన వివరములు http://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు.

సం/- కె.వి.ఆర్.ఆర్.రాజు, కమిషనర్, రామచంద్రపురం మున్సిపాలిటీ

Indian Bank — భాస్కర్ నగర్ శాఖ

50 బిల్డింగ్స్ సెంటర్, కాకినాడ
ఫోన్: 9490694512 ఇమెయిల్ bhaskarnagar@indianbank.co.in

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన

"APPENDIX - IV-A" (రూలు 8 (6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) నిబంధనతో చదవబడిన ఆర్థిక ఆస్తుల భద్రత మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ అమలు చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ నోటీసు.

సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, దిగువ వివరించిన, ఇండియన్‌బ్యాంక్ భాస్కర్‌నగర్ శాఖ వారికి తనఖాగా ఛార్జ్ చేయబడిన స్థిరాస్తిని, ఇండియన్ బ్యాంక్, భాస్కర్‌నగర్ శాఖ యొక్క అధీకృత అధికారి, భౌతికంగా / నిర్మాణాత్మకంగా (సింబాలిక్) స్వాధీనం చేసుకోవడం జరిగింది. ... రూ.89,40,841/- ... 22-02-2026 ... 11-03-2026 ... [illegible]

స్థిరాస్తి వివరాలు

... రిజర్వు ధర: రూ.34,00,000/-, EMD: రూ.3,40,000/-, బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: Rs.50,000/- ... https://www.ebkray.in, తేదీ: 11-03-2026 ... 10 AM TO 4PM, ఆస్తి ID నెం.: IDIB006603373215.

QR CODE: Bank Website : www.indianbank.in | E-auction website | Property Location | Video of property | Photos of Property

... (https://www.baanknet.com) ... 8291220220 ... support.ebkray@psballiance.com ... (https://www.baanknet.com) ... 8291220220 ... (https://www.Baanknet.com) ...

ప్రదేశం: కాకినాడ, తేదీ: 23-02-2026 — సంప్రదించండి: 1. కె. శంకరరావు - 9705021291, 2. కె.పి.ఎస్. కుమార్ - 8121002161 — Sd/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. ... రాజమహేంద్రవరం-533101 ... http://www.shriramfinance.in/auction

బకాయి అప్పయ్యాల గారికి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

... అగ్రిమెంట్ నెం.MNDP1TF2202280004 ... [illegible]

అగ్రిమెంట్ నెం.	ఆస్తి రిజర్వ్‌ధర	EMD మొత్తం	బిడ్ పెంపుదల మొత్తం	EMD చెల్లింపు విధానం	వేలం తేదీ	EMD చెల్లించవలసిన చివరి తేదీ	ఆస్తి తనిఖీ తేదీ
MNDP1TF2202280004	రూ.28,71,200/-	రూ.2,87,120/-	రూ.10,000/-	డిడి రూపంలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట తీయవలెను	31.03.2026	30.03.2026	28.03.2026

... ప్రదేశం: రాజమహేంద్రవరం తేది.23.02.2026 సం/- అధీకృత అధికారి, శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ చిరునామా: డి.నెం: 6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి వీధి, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ... MNDP1TF2101270002 ... [illegible]

తేది: 20.02.2026 ప్రదేశం: రాజమండ్రి — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ స్టేట్, గిండి, చెన్నై-600 032.
ఆఫీస్ చిరునామా: డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి వీధి, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ... సెక్షన్ 13(12)కు అనుబంధిత ... 1. పెమ్మాడి నిరంజన్ కుమార్ ... MNDP1TF1803290004 ... 29.03.2018 ... [illegible]

తేది: 20.02.2026 ప్రదేశం: రాజమండ్రి — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్

చదువు

e-mail: edc@eenadu.in

ఎంబీఏ ఫైనాన్స్‌తో ఎలాంటి అవకాశాలు?

బీబీఏ చదువుతున్నాను. ఎంబీఏ ఫైనాన్స్‌తో ఎలాంటి అవకాశాలు ఉంటాయి, ఈ కోర్సు ఎక్కడ చదివితే బాగు. - సుధీర్

బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బీబీఏ) పూర్తి చేసుకున్న తర్వాత మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ) ఫైనాన్స్ స్పెషలైజేషన్ అద్భుతమైన కెరియర్ అందిస్తుంది. ప్రతి వ్యాపార సంస్థకూ ఆర్థిక వ్యవహారాలు కీలకం. అందువల్ల ఫైనాన్స్ నిపుణులకు డిమాండ్ ఎప్పుడూ ఉంటుంది. బ్యాంకులు, ఇన్వెస్ట్‌మెంట్ సంస్థలు, మల్టీ నేషనల్ కంపెనీలు, స్టాక్ మార్కెట్ సంస్థలు, ఫిన్‌టెక్.. లాంటి అనేక సంస్థల్లో ఎంబీఏ ఫైనాన్స్ పూర్తిచేసిన వారికి వివిధ ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ముఖ్యంగా ఫైనాన్షియల్ అనలిస్ట్, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్, రిస్క్ మేనేజర్, పోర్ట్‌ఫోలియో మేనేజర్, క్రెడిట్ అనలిస్ట్, కార్పొరేట్ ఫైనాన్స్ మేనేజర్ లాంటి ఉద్యోగాలు అందుబాటులో ఉంటాయి.

✦ ఎంబీఏ ఫైనాన్స్ చేసినవారికి వేతనాలూ ఆకర్షణీయంగానే ఉంటాయి. ఒక మోస్తరు బిజినెస్ స్కూళ్లో క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ద్వారా ఉద్యోగం పొందినవారికి సాధారణంగా సంవత్సరానికి ఆరు నుంచి ఎనిమిది లక్షల రూపాయల వరకు ప్రారంభ వేతనం లభిస్తుంది. ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్, కన్సల్టింగ్ లాంటి రంగాల్లో పనిచేస్తే ఇంకా అధిక జీతాలు పొందగలరు. తక్కువ వ్యవధిలోనే కెరియర్‌లో పై స్థాయికి చేరుకోవచ్చు. ప్రారంభంలో ఫైనాన్షియల్ అనలిస్ట్‌గా చేరి, కొన్నేళ్ల అనుభవంతో మేనేజర్‌గా ఎదగవచ్చు. ఉద్యోగ ప్రతిభను బట్టి భవిష్యత్తులో చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ స్థాయికీ చేరుకోవచ్చు.

✦ ఎంబీఏ చదవడానికి విద్యా సంస్థ ఎంపిక చాలా ముఖ్యమైంది. భారతదేశంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లు, ఎక్స్‌ఎల్‌ఆర్‌ఐ, ఎఫ్‌ఎంఎస్ దిల్లీ లాంటి విద్యా సంస్థల్లో అత్యుత్తమ మేనేజ్‌మెంట్ విద్యను, ప్లేస్‌మెంట్ అవకాశాలను పొందవచ్చు. వీటిలో ప్రవేశం కోసం క్యాట్, ఎక్స్‌ఏటీ లాంటి వాటిలో ప్రతిభ చూపాలి. ఆ తర్వాత గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూల్లోనూ రాణించాలి. వివిధ ఐఐటీలు, ఎన్ఐటీలు, ప్రైవేటు బిజినెస్ స్కూళ్లు కూడా ఎంబీఏ ఫైనాన్స్ కోర్సు అందిస్తున్నాయి. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ లాంటి కేంద్రీయ విశ్వవిద్యాలయాలతో పాటు రాష్ట్ర స్థాయిలో ఉస్మానియా, ఆంధ్ర, జేఎన్‌టీయూ, శ్రీవెంకటేశ్వర, యోగి వేమన యూనివర్సిటీ.. మొదలైన ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు కూడా ఎంబీఏను తక్కువ ఖర్చుతో అందిస్తున్నాయి. నార్సీమోంజీ సింబయాసిస్, ఇక్ఫాయ్.. తదితర ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు కూడా అత్యుత్తమ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, పరిశ్రమల అనుసంధానంతో మేనేజ్‌మెంట్ విద్యను అందిస్తున్నాయి.

మ్యాథ్స్, అకౌంటింగ్, ఆర్థిక వ్యవహారాలు, బ్యాంకింగ్, స్టాక్ మార్కెట్ మీద ఆసక్తి ఉన్నవారికి ఎంబీఏ ఫైనాన్స్ ఉత్తమ ఎంపిక అవుతుంది. సరైన విద్యా సంస్థలో చేరి, నైపుణ్యాభివృద్ధి, ప్రాక్టికల్ అనుభవం పొందితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు.

బీబీఏ చదువుతున్నప్పుడే కొన్ని ముఖ్యమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుంది. అకౌంటింగ్ ఎంఎస్ ఎక్సెల్, ఫైనాన్షియల్ మోడలింగ్, డేటా అనాలిసిస్, స్టాక్ మార్కెట్‌లపై అవగాహన మొదలైన విషయాల్లో దృష్టి పెట్టాలి. అలాగే ఇంటర్న్‌షిప్పుల ద్వారా ప్రాక్టికల్ అనుభవం పొందడం కూడా చాలా అవసరం. అదనంగా సీఎఫ్ఏ, ఎఫ్ఆర్ఎం, సీఎంఏ లాంటి ప్రొఫెషనల్ కోర్సుల్లో ఏదైనా పూర్తి చేస్తే కెరియర్‌లో మరింత ప్రగతి సాధించవచ్చు.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

నాన్ టీచింగ్ పోస్టులు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్ (ఎన్ఐఎంహెచ్ఏఎన్ఎస్) నాన్-టీచింగ్ (గ్రూప్-బీ, సీ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్: 01
- ✦ ఈఈజీ టెక్నీషియన్: 03
- ✦ లైబ్రరీ అసిస్టెంట్: 03
- ✦ ఆర్టిస్ట్: 03
- ✦ ఫొటోగ్రాఫర్: 02
- ✦ స్టెనోగ్రాఫర్ గ్రేడ్-II: 09
- ✦ అసిస్టెంట్ ఇన్‌స్ట్రక్టర్: 04
- ✦ మెడికల్ రికార్డ్స్ టెక్నీషియన్: 03
- ✦ జూనియర్ సెక్రటేరియల్ అసిస్టెంట్: 22
- ✦ హాస్పిటల్ అసిస్టెంట్: 02 ✦ బార్బర్: 02

అర్హత: పోస్టును అనుసరించి పదో తరగతి, సంబంధిత విభాగంలో డిప్లొమా, మాస్టర్స్ డిగ్రీతో పాటు పని అనుభవం ఉండాలి.

వయసు: సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్‌కు 35 ఏళ్లు; ఈఈజీ టెక్నీషియన్, లైబ్రరీ అసిస్టెంట్‌కు 30 ఏళ్లు; ఇతర పోస్టులకు 27 ఏళ్లు మించకూడదు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 04-03-2026.

దరఖాస్తు ఫీజు: యూజీ/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్‌లకు గ్రూప్-బీ పోస్టులకు రూ.1180, గ్రూప్-సీ రూ.885; ఎస్సీ/ ఎస్టీలకు గ్రూప్-బీ పోస్టులకు రూ.885, గ్రూప్-సీ పోస్టులకు రూ.590. దివ్యాంగులకు ఫీజు ఉండదు.

వెబ్‌సైట్: https://nimhans.ac.in/

కొత్త ఉద్యోగాలకు మీరెంత సిద్ధం?

అన్ని వృత్తుల వారికీ..

ఇటీవలి కాలంలో ఉద్యోగ ప్రపంచం ముఖచిత్రం పూర్తిగా మారుతుంది. డిగ్రీ ఉందా లేదా అనే దానికంటే మీ నైపుణ్యాలు ఏమిటి? మీరు ఏం చేయగలరు? ఎంత వేగంగా కొత్తవి నేర్చుకోగలరు? వీటినే పరిశీలిస్తున్నారు. అందువల్ల ఉద్యోగాలు ఆశించేవారు డిగ్రీలతో పాటు నైపుణ్యాలూ పెంచుకుంటేనే పోటీలో ముందుంటారు.



కాలేజీల్లో చెప్పే సిలబస్‌కీ, సంస్థలు/పరిశ్రమలకు కావలసిన నైపుణ్యాలకూ మధ్య పెద్ద అంతరం ఉంది. ఆ ఖాళీని పూడ్చాల్సింది విద్యా సంస్థలు కాదు, విద్యార్థే. డిజిటల్ యుగంలో 'లెర్నింగ్ ఎబిలిటీ' అంటే నేర్చుకుంటూ ముందుకెళ్లే సామర్థ్యం, మీ డిగ్రీ కంటే విలువైన ఆస్తి. రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ లాంటి టెక్నాలజీలతో ఉద్యోగాలు పోతాయన్న భయం చాలా మందిలో ఉంది. కానీ కొన్ని ఉద్యోగాలు మాయమవుతున్నా, కొత్త తరహా కొలువులూ పుట్టుకొస్తున్నాయి. ఐటీ మాత్రమే కాదు.. హెల్త్‌కేర్, ఫైనాన్స్, మార్కెటింగ్, ఎనర్జీ, అగ్రికల్చర్ ప్రతి రంగంలోనూ టెక్నాలజీ కలవడం వల్ల కొత్త ఉద్యోగాలు తయారవుతున్నాయి. ఉదాహరణకు ఏఐ టూల్స్‌ను అర్థం చేసుకునే హెచ్‌ఆర్ ప్రొఫెషనల్స్, క్లైమేట్ రిస్క్ అనలిస్టులు, డిజిటల్ కన్సల్టెంట్లు ప్రస్తుతం డిమాండ్‌లో ఉన్న ఉద్యోగాలు.

కోడింగ్ కథ ముగిసినట్లేనా?

ఇప్పుడు చాలా మంది విద్యార్థుల్లో ఉన్న సందేహం.. 'చాట్‌జీపీటీ లాంటి లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ కోడ్ కూడా రాస్తున్నాయి కదా, ప్రోగ్రామింగ్ ఉద్యోగాలు ఉంటాయా?' ఈ భయం సహజమే. రొటీన్‌గా చేసే కోడ్ రాయడం, టెంప్లేట్‌లపై ఆధారపడే పనులు చాలా వరకు ఆటోమేట్ అవుతున్నాయి. ఒకప్పుడు జూనియర్ డెవలపర్లు కొన్ని రోజుల పాటు చేసే పనిని ఇప్పుడు కొన్ని సెకన్లలో ఏఐ చేస్తోంది. కానీ దీని అర్థం కోడింగ్ అవసరం ఉండదని కాదు. 'ఎలా కోడ్ టైప్ చేయాలి' అన్న దానికంటే 'ఏ సమస్యకు ఏ కోడ్ అవసరం' అన్న ఆలోచనకే ఇప్పుడు విలువ పెరిగింది.

ఆలోచనలదే పైచేయి

ఎల్ఎల్ఎంలు మీరు చెప్పినదాన్ని అనుసరిస్తాయి, కానీ ఏ సమస్య ముఖ్యమో, దానికి సరైన పరిష్కారం ఏదో నిర్ణయించలేవు. ఒక సిస్టమ్ డిజైన్ చేయడం, డేటా అర్థం చేసుకోవడం, తప్పు జరిగితే కారణం గుర్తించడం, రియల్ వరల్డ్ పరిమితులను కోడ్‌లోకి తీసుకురావడం ఇవన్నీ ఇంకా మానవ ఆలోచన మీదే ఆధారపడి ఉన్నాయి. హెల్త్‌కేర్, ఫైనాన్స్, గవర్నెన్స్ లాంటి రంగాల్లో ఒక చిన్న కోడ్ తప్పిదం పెద్ద నష్టానికి దారి తీస్తుంది. అక్కడ 'కోడ్ రాసింది ఎవరు' కంటే 'కోడ్‌ని అర్థం చేసుకున్నది ఎవరు' అన్నదే కీలకం. అందుకే కోడ్ రాయగలవాళ్ల కంటే కోడ్‌ను ఆలోచించి, రూపొందించగలవాళ్లకు డిమాండ్ పెరుగుతోంది.

ఈ రోజుల్లో బేసిక్ కోడింగ్ ప్రతి ఒక్కరికీ అవసరమైన జీవన నైపుణ్యంగా మారింది. కోడింగ్ నేర్చుకోవడం అంటే అందరూ సాఫ్ట్‌వేర్ డెవలపర్లు కావాలని కాదు. సమస్యను చిన్న భాగాలు చేయడం, తర్కబద్ధంగా ఆలోచించడం, సాంకేతికత ఎలా పనిచేస్తుందో అర్థం చేసుకోవడం ఇదంతా కోడింగ్ ద్వారా వస్తుంది. ఎక్సెల్‌లో ఆటోమేషన్ చేయడం, డేటాను విశ్లేషించడం, ఏఐ టూల్స్‌ని సరిగా ఉపయోగించడం ఇవన్నీ బేసిక్ కోడింగ్ అవగాహనతోనే సాధ్యం. రేపటి ప్రపంచంలో కోడ్ రాయనివాళ్లు కూడా కోడ్ అర్థం చేసుకునే వారిగా మారాలి. అదే కెరియర్ భద్రతకు నిజమైన పునాది.

సస్టెనబిలిటీ

ఈ మాట ఇప్పుడు కేవలం ట్రెండ్ కాదు, అవసరం. రెన్యూవబుల్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, స్మార్ట్ సిటీస్, ఎలక్ట్రిక్ వాహనాల రంగాల్లో ప్రభుత్వం భారీగా పెట్టుబడులు పెడుతోంది. ఈ ప్రభావంతో పర్యావరణ ఇంజినీర్లు, సస్టెనబిలిటీ మేనేజర్లు, సోలార్ టెక్నీషియన్లకు అవకాశాలు పెరుగుతున్నాయి. అలాగే హెల్త్‌టెక్ రంగం వేగంగా విస్తరిస్తోంది. టెలి మెడిసిన్, హెల్త్ ఇన్ఫర్మేటిక్స్, మెడికల్ డేటా అనాలిసిస్, ఫార్మా రిసెర్చ్ లాంటి విభాగాల్లో కొత్త ఉద్యోగాలూ వస్తున్నాయి. డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరో కీలక రంగం. క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ లాంటి నైపుణ్యాలున్నవారికి డిమాండ్ తగ్గడం లేదు. భారత్‌లోని గ్లోబల్ కేపబిలిటీ సెంటర్(జీసీసీ)లు డిజిటల్ మార్కెటింగ్, డేటా అనలిటిక్స్, ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్, గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ రంగాల్లో పెద్ద ఎత్తున నియామకాలు చేస్తున్నాయి. కానీ ఇవన్నీ మన సంప్రదాయ సిలబస్‌లో పూర్తిగా ఉండవు. అందుకే మీ కెరియర్ మ్యాప్ మీరే రూపొందించుకోవాలి.

కాలేజీలో ఎలా సిద్ధపడాలి?

మొదటి, రెండో సంవత్సరాలు మీ పునాది ఏర్పరచుకునే కాలం. పాఠ్యపుస్తకాలకే పరిమితం కావద్దు. కోర్సెరా, ఎడ్ఎక్స్, స్వయం లాంటి వేదికల్లో ఉచిత కోర్సులు నేర్చుకోండి. ప్రాథమిక డేటా అనలిటిక్స్, ఏఐ టూల్స్ ఎలా పనిచేస్తాయో అర్థం చేసుకోండి.

- ✧ లింక్డ్ఇన్‌లో ఒక మంచి ప్రొఫెషనల్ ప్రొఫైల్ తయారుచేసుకుని, ఆసక్తి ఉన్న రంగాలను ఫాలో అవ్వండి.
- ✧ మూడో, నాలుగో సంవత్సరాలకు వచ్చేసరికి సిద్ధాంతం (థియరీ) నుంచి ఆచరణకు వెళ్లాలి. ఇంటర్న్‌షిప్పులు, లైవ్ ప్రాజెక్టులు అందిపుచ్చుకోవడానికి ప్రయత్నించండి.
- ✧ మీ పని పటిమను చూపించేలా ఒక 'పోర్ట్‌ఫోలియో ఆఫ్ ప్రూఫ్' తయారు చేసుకోండి. మీరు చేసిన ప్రాజెక్టులు, బ్లాగ్ పోస్టులు, కేస్ స్టడీలు, ఫ్రీలాన్స్ పనులు ఏవైనా సరే ఇందులో చేర్చండి.
- ✧ హ్యాకథాన్లు, బిజినెస్ ప్లాన్ పోటీలు మీ సమస్యా పరిష్కార సామర్థ్యాన్ని పెంచుతాయి.
- ✧ సర్టిఫికేషన్లు, నానో డిగ్రీల ద్వారా నిరంతరం స్కిల్స్ అప్‌డేట్ చేసుకుంటూ ఉండండి. ఇంజినీరింగ్ విద్యార్థులకే కాదు. బీకామ్, బీఏ, బీఎస్సీ, ఎంబీఏ లాంటి కోర్సులు చదువుతున్నవారికీ ఇదే వర్తిస్తుంది.
- ✧ బీకామ్, ఎంబీఏ విద్యార్థులు ఎక్సెల్, పవర్ బీఐ, ఫిన్‌టెక్, జీఎస్టీ టూల్స్ నేర్చుకోవాలి.
- ✧ ఆర్ట్స్ విద్యార్థులు డిజిటల్ కంటెంట్, యూఎక్స్ రిసెర్చ్, డేటా ఆధారిత స్టోరీ టెల్లింగ్ వైపు చూడవచ్చు.
- ✧ అగ్రికల్చర్ విద్యార్థులు అగ్రి-టెక్, ప్రెసిషన్ ఫార్మింగ్, ఫుడ్ టెక్నాలజీని కలపాలి.
- ✧ మెడికల్ నేపథ్యం ఉన్నవారు హెల్త్ ఇన్ఫర్మేటిక్స్, పబ్లిక్ హెల్త్ అనాలిసిస్ లాంటి రంగాల్లోకి వెళ్లవచ్చు.
- ✧ ఏ స్ట్రీమ్ అయినా సరే, డిజిటల్ సాధనాలపై ప్రాథమిక అవగాహన మాత్రం తప్పనిసరి అని గుర్తుంచుకోవాలి.

- రహ్మాన్

దరఖాస్తు చేశారా?

☛ డీఆర్‌డీఓ-ఐఎస్ఎస్ఏలో గ్రాడ్యుయేట్, డిప్లొమా అప్రెంటిస్లు
చివరి తేదీ: 27.02.2026

☛ కేంద్ర సంస్కృత విశ్వవిద్యాలయంలో నాన్-టీచింగ్ పోస్టులు
చివరి తేదీ: 27.02.2026

జనరల్ నాలెడ్జ్ — మాదిరి ప్రశ్నలు

◆ స్వతంత్ర్య భారతదేశ మొదటి రక్షణ మంత్రిగా ఎవరు సేవలు అందించారు?

జ: సర్దార్ బల్‌దేవ్‌సింగ్ (1942 క్రిప్స్ మిషన్, 1946 క్యాబినెట్ మిషన్‌ల సమయంలో సిక్కు సమాజానికి ప్రాతినిధ్యం వహించిన ప్రతినిధుల్లో ఈయన ఒకరిగా ఉన్నారు. 1947, ఆగస్టు 15 నుంచి 1952, మే 13 వరకు భారత మొదటి రక్షణమంత్రిగా సేవలందించారు).

◆ రీసెర్చ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా (భారతదేశ పరిశోధన రాజధాని)గా పేరు పొందిన నగరం ఏది?

జ: కోల్‌కతా (కోల్‌కతా అనేక ప్రతిష్ఠాత్మక, చారిత్రక పరిశోధనా సంస్థలకు కేంద్రంగా ఉంది. ఫిజిక్స్, కెమిస్ట్రీ, లైఫ్ సైన్సెస్, మ్యాథమెటిక్స్, ఎర్త్ సైన్సెస్ వంటి కోర్ సైన్స్‌ల్లో ఈ నగరం అద్భుత ప్రతిభను కనబరుస్తోంది. నేచర్ ఇండెక్స్ ర్యాంకింగ్స్ ప్రకారం శాస్త్రీయ పరిశోధనల నాణ్యత, ఉత్పాదకతలో కోల్‌కతా దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది.)

◆ 'గుర్రాల భూమి' (ల్యాండ్ ఆఫ్ హార్సెస్)గా పేరు పొందిన దేశం ఏది?

జ: మంగోలియా (మంగోలియాలో మనుషుల కంటే (దాదాపు 3.5 మిలియన్ల జనాభా) గుర్రాల సంఖ్య (దాదాపు 4 మిలియన్లు) ఎక్కువగా ఉంటుంది. మంగోలియాలో సుమారు 30% ప్రజలు సంచార (నోమాడిక్) జీవనాన్ని గడుపుతున్నారు. వీరి దైనందిన పనులకు, రవాణాకు గుర్రాలు అత్యంత కీలకంగా ఉన్నాయి).

◆ భారతదేశ యాలకుల నగరం (కార్డమమ్ సిటీ ఆఫ్ ఇండియా) అని ఏ నగరాన్ని పిలుస్తారు? జ: బోడినాయకనూర్

మరింత సమాచారం

ఈనాడు ప్రతిభ
◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

సహజమైనా.. మానవ కారకమైనా.. విధ్వంసమే!

జనరల్ స్టడీస్ — విపత్తు నిర్వహణ

విపత్తులంటే భూకంపం, సునామీ మొదలైన తీవ్రత ఎక్కువగా ఉండే ప్రమాదాలే కాదు. వాతావరణం కాలానుగుణంగా మారడం వల్ల ఒక్కసారిగా ముంచుకొచ్చే విపరీత పరిస్థితులూ వాటి కిందకే వస్తాయి. సాధారణ పరిణామాలుగా కనిపించే వడగాలులు, చలిగాలులు కూడా ఒక్కోసారి ప్రాణాంతకమవుతాయి. గాలివాన, వడగళ్లు లాంటివి అధిక ప్రాణ, ఆస్తి నష్టాలను మిగులుస్తాయి. వాటితోపాటు మానవ నిర్లక్ష్యం, ఆధిపత్య భావజాలం, అలజడులు సృష్టించే లక్ష్యంతో జరిగే అతివాద, తీవ్రవాద సంఘటనలు పెను విధ్వంసాలకు మూలాలుగా మిగులుతున్నాయి. ఇలాంటి విపత్తులు, వాటి సామూహిక ప్రభావాల గురించి పోటీ పరీక్షార్థులు తెలుసుకోవాలి. దేశంలో అలాంటి పరిస్థితులు ఉన్న ప్రాంతాలు, వివిధ రకాల మానవ కారక విపత్తులకు సంబంధించిన ఉదాహరణలను గుర్తుంచుకోవాలి.

వేడి గాలులు

వేసవి కాలంలో వాతావరణ అననుకూల పరిస్థితులతో ఎక్కువ వేడితో కూడిన గాలులు వీస్తాయి. ఈ పరిస్థితి వర్షాకాలం కంటే ముందుగానే వచ్చి జూన్ వరకు కొనసాగుతుంది. అసాధారణ స్థితుల్లో జులై వరకూ ఉండవచ్చు. దేశంలో వేడిగాలులు ఎక్కువగా తూర్పు, పశ్చిమ మధ్య ప్రాంతాల్లో సంభవిస్తాయి. ఇటీవలి కాలంలో వేడి గాలుల తీవ్రత పెరుగుతుండటం మరణాల రేటును ప్రభావితం చేస్తోంది. ◆ దేశం మొత్తం 2002, ఏప్రిల్‌లో అసాధారణ హెచ్చు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 2002, మే 10న అత్యంత హెచ్చు ఉష్ణోగ్రత విజయవాడ వద్ద గన్నవరంలో 49 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. ◆ డ్యూర్నల్ టెంపరేచర్ రేంజ్ (డీటీఆర్) తగ్గడం వల్ల పట్టణ ప్రాంతాల్లో మానవ మరణాల రేటు పెరుగుతోంది. వేసవిలో ఉష్ణోగ్రత పెరిగినప్పుడు, రాత్రి పూట చల్లదనం తగ్గి, వేడిగాలుల తాకిడితో ఉష్ణోగ్రత మరింత పెరుగుతుంది.

చలిగాలులు, పొగమంచు

ఉపఖండంలోకి ఉత్తరం వైపు నుంచి అత్యల్ప ఉష్ణోగ్రతతో గాలులు వీయడాన్ని చలిగాలులుగా పరిగణిస్తారు. ఈ స్థితితో తూర్పు ప్రాంతంలో అకస్మాత్తుగా చల్లని పవనాలు వీస్తాయి, పశ్చిమ ప్రాంతాల్లో గందరగోళ పరిస్థితులు ఏర్పడతాయి. చలిగాలులు ప్రధానంగా 20 డిగ్రీల ఉత్తర-తూర్పు ప్రాంతంలో మొదలై, విస్తార పవనాలుగా మారతాయి. మహారాష్ట్ర, కర్ణాటకలోనూ వీటి ఉనికి ఉంది. ఇటీవలి కాలంలో పట్టణ ప్రాంతాలతో పాటు ఉత్తర్‌ప్రదేశ్, బిహార్‌లో ఇళ్లు లేని పేదలు చలిగాలుల తాకిడికి మరణిస్తున్నారు.

ఉరుములతో కూడిన గాలివాన, వడగళ్లవాన, ధూళి తుపాను

శీతాకాలంలో దక్షిణ ప్రాంతంలో ఉరుములతో కూడిన గాలివాన, ధూళి తుపానులు, వడగళ్ల వాన ప్రమాదకరంగా మారుతున్నాయి. ఇలాంటి ప్రమాదకర వాతావరణమే మధ్య, ఈశాన్య, ఉత్తర, వాయవ్య ప్రాంతాల్లో తలెత్తుతోంది. వడగళ్ల ప్రభావం అస్సాం లోయలో తీవ్రంగా ఉంది. ఉత్తరాఖండ్, ఝార్ఖండ్, మహారాష్ట్రలోని విదర్భలోనూ ఉంటుంది. ఉరుములతో కూడిన గాలివానలు కోల్‌కతా, దిల్లీ, జైపుర్, అహ్మదాబాద్‌లోనూ సంభవించాయి. ◆ సాధారణంగా పెను తుపానుతో కూడిన గాలివాన దేశంలో అరుదు. అవి వచ్చినప్పుడు మాత్రం విధ్వంసం ఎక్కువగా జరుగుతుంది.

సామూహిక విధ్వంసక ఆయుధాలు

అణు, రసాయన, పారిశ్రామిక, జీవ ఆయుధాలను ఉపయోగించి ఎక్కువ సంఖ్యలో ప్రాణనష్టాన్ని కలిగించే ఆయుధ సంపత్తినే 'సామూహిక విధ్వంసక ఆయుధాలు' అంటారు. ఈ మాట 2003 నుంచి బాగా వాడుకలోకి వచ్చింది. న్యూక్లియర్, రసాయన, బయోలాజికల్, రేడియోలాజికల్ ఆయుధాలు ఈ కోవలోకి వస్తాయి.

అణ్వాయుధాలు: కేంద్రక విచ్ఛిత్తి, సంలీన చర్యల ద్వారా విధ్వంసక శక్తిని పొందే విస్ఫోట ఆయుధాన్నే అణ్వాయుధం అంటారు. తక్కువ సామర్థ్యం ఉన్న అణుబాంబు సైతం అతిపెద్ద సంప్రదాయ ఆయుధాల కంటే శక్తిమంతమైనది. అణుబాంబుల కంటే హైడ్రోజన్ బాంబులు వెయ్యి రెట్లు ఎక్కువ విధ్వంసం సృష్టిస్తాయి.

మానవకారక విపత్తులు

మానవ నిర్లక్ష్యం, అశ్రద్ధ, స్వార్థపూరిత చర్యలతో మానవకారక వైపరీత్యాలు సంభవిస్తాయి. దేశ ఆర్థిక వ్యవస్థ, ఉత్పాదక సామర్థ్యాలకు దీర్ఘకాల నష్టాన్ని కలిగిస్తాయి. సహజ విపత్తులతో పోల్చుకుంటే వీటి వల్లే ప్రమాదం ఎక్కువగా జరుగుతోంది. మానవ కారక విపత్తులు సామాజిక పరమైనవి, సాంకేతిక పరమైనవి అని రెండు రకాలుగా ఉంటాయి.

సామాజికపరమైన మానవ కారక విపత్తులు: సమాజంలో ప్రజల మానసిక ఆరోగ్య పరిస్థితి సరిగా లేకపోవడం, రాజకీయ అలజడి, పౌర తిరుగుబాట్లు, పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, ఉగ్రవాదం, తీవ్రవాద చర్యలు, తొక్కిసలాటలు.

సాంకేతికపరమైన మానవ కారక విపత్తులు: రోడ్డు, రైల్వే ప్రమాదాలు; అగ్ని ప్రమాదాలు, వివిధ ప్రయోగాల సమయంలో విషవాయువులు విడుదల కావడం, న్యూక్లియర్ రియాక్టర్లు దెబ్బతినడం, పెద్ద పెద్ద నిర్మాణాలు కూలిపోవడం. మనిషి బాధ్యతారాహిత్యం వల్ల జరిగేవే 'మానవ కారక విపత్తులు'.

హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో బాంబు పేలుళ్లు (2013)

ఉదా: భోపాల్ గ్యాస్ దుర్ఘటన (1984), దిల్లీలో ఉపహార్ సినిమా హాల్ అగ్ని ప్రమాదం (1997), రాజధాని ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పడం (2002), తమిళనాడులోని కుంభకోణం పాఠశాలలో అగ్ని ప్రమాదం (2003), హైదరాబాద్‌లో దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్లు (2013).

తీవ్రవాదం/ఉగ్రవాదం

ఆయుధాలతో దాడులు, ఆత్మాహుతి దాడులు, విమానాలు/ రైళ్లను హైజాక్ చేయడం, ప్రాణ, ఆస్తి నష్టం సృష్టించి రాజకీయ, మతపరమైన లక్ష్యాల సాధన కోసం అవలంబించే హింసాత్మక విధానాలను తీవ్రవాదం అంటారు. **ఉదా:** 2001లో న్యూయార్క్‌లో హైజాక్ చేసిన విమానాలతో భవనాలను ఢీకొట్టారు.

రసాయన విపత్తులు

◆ 1984, డిసెంబరు 3న భోపాల్‌లోని యూనియన్ కార్బైడ్ ఇండియా లిమిటెడ్ అనే పురుగు మందుల తయారీ ప్లాంటులో జరిగిన విస్ఫోటంతో వేల మంది మరణించారు. మిథైల్ ఐసోసైనేట్ అనే విషవాయువు విడుదలతో ఊపిరాడక దాదాపు 3000 మంది మరణించారు. ◆ 2020, మే 2న వైజాగ్‌లోని పాలిమర్స్ పరిశ్రమ నుంచి స్టైరిన్ గ్యాస్ విడుదలై 12 మంది మరణించారు.

బయోలాజికల్ విపత్తులు

రోగకారక సూక్ష్మజీవులను ఒక ప్రదేశంలో వ్యాప్తి చెందించడం వల్ల ఏర్పడే విపత్తులను బయోలాజికల్ విపత్తులు అంటారు. వీటిని సంఘ విద్రోహులు లేదా తీవ్రవాదులు జరిపితే 'బయో టెర్రరిజం'గా పిలుస్తారు. జీవాయుధాలను తయారుచేయడం, ప్రయోగించడం సులువు.

రేడియోధార్మిక విపత్తులు

రేడియోధార్మిక పదార్థంతో ప్రాణ, ఆస్తి నష్టాలతో పాటు పర్యావరణానికి హాని కలిగించే వాటిని రేడియోధార్మిక విపత్తులు అంటారు.

రచయిత: సక్కరి జయకర్

సీనియర్ ఇంటర్ — రసాయనశాస్త్రం

లోహ నిష్కర్షణలో ప్రాథమిక సూత్రాలు

ఫైనల్ పరీక్షలు 2026 — ముఖ్యమైన ప్రశ్నలు - జవాబులు

2 మార్కులు

1. ప్లవన ప్రక్రియలో నిమ్నకారుల పాత్ర ఏమిటి?

జ: ప్లవన ప్రక్రియలో నిమ్నకారులను ఉపయోగించడం ద్వారా రెండు సల్ఫైడ్ ధాతువులను వేరుచేయడం సాధ్యమవుతుంది.

ఉదా: ZnS, PbS కలిగిన ధాతువులో NaCN ను నిమ్నకారిణిగా వాడతారు. ఇది ZnS ను నురుగలోనికి రాకుండా అడ్డుకొని PbSను నురుగలోకి వచ్చేటట్లు చేస్తుంది.

2. కాపర్ లోహ నిష్కర్షణంలో సిలికా పాత్రను తెలపండి.

జ: కాపర్ లోహ నిష్కర్షణలో సిలికా ఆమ్లాన్ని ద్రావకారిగా ఉపయోగిస్తారు. ఐరన్‌లోని మలినాలతో సిలికా చర్యజరిపి లోహ మలాన్ని ఏర్పరుస్తుంది.

$$\underset{\text{గాంగ్}}{FeO} + \underset{\text{ద్రావకారి}}{SiO_2} \longrightarrow \underset{\text{లోహమలం}}{FeSiO_3}$$

3. 'పోలింగ్'ను విశదీకరించండి.

జ: లోహాలతో ఆయాలోహాల ఆక్సైడ్లు మలినాలుగా ఉన్న సందర్భాల్లో ఈ పద్ధతిని ఉపయోగిస్తారు. మలిన లోహాన్ని ద్రవస్థితిలోకి మార్చి కార్బన్ పొడితో కప్పి, పచ్చి కర్రలతో కలుపుతారు. పచ్చి కర్రలు, కార్బన్ నుంచి వెలువడిన క్షయకరణ వాయువులు లోహ ఆక్సైడ్‌ను తిరిగి శుద్ధ లోహంగా మారుస్తాయి.

ఉదా: Cu, Sn లోహాలను ఈ పద్ధతిలో శోధనం చేస్తారు.

4. ఖనిజం, ముడిఖనిజాల(ధాతువు) మధ్య తేడా ఏమిటి?

జ: **ఖనిజం:** భూమి పైపొరల్లో సహజసిద్ధంగా లభించేది ఖనిజం. లోహం రసాయన సమ్మేళనాలను ఖనిజాలు అంటారు.

ముడిఖనిజాలు: ఖనిజాల్లో కొన్నింటిని మాత్రమే రసాయనికంగా, వాణిజ్యపరంగా లోహ నిష్కర్షణకు ఉపయోగిస్తారు. ఈ ఖనిజాలను ధాతువులు అంటారు.

4 మార్కులు

1. మండల శోధనను వివరించండి.

జ: మలినాలు ఘనస్థితిలో ఉన్న లోహంలో కంటే గలనస్థితిలో ఉండే లోహంలో ఎక్కువ కరిగి ఉంటాయనే నియమం మీద ఈ పద్ధతి ఆధారపడి ఉంది. అపరిశుద్ధ లోహపు కడ్డీకి ఒక చివర తిరిగే వృత్తాకార తాపకం బిగించి ఉంటుంది. ముందుకు తిరిగే తాపకంతో పాటు గలన మండలం తిరుగుతుంది. తాపకం ముందుకు జరుగుతున్న కొద్దీ, గలనం నుంచి శుద్ధలోహం స్ఫటికీకరణం చెందుతుంది. మలినాలు పక్కనున్న గలన మండలంలోకి వెళతాయి. ఈ ప్రక్రియను అనేకసార్లు పునరావృతం చేస్తారు. తాపకం ఒకేదిశలో ఒక చివర నుంచి ఇంకొక చివరకు తిరుగుతూ ప్రయాణిస్తుంది. ఒక చివరన మలినాలు సాంద్రీకరణం చెందుతాయి. ఈ చివరే సరిహద్దు. (cut off). చాలా ఎక్కువ స్వచ్ఛత ఉన్న అర్ధవాహక శ్రేణి లోహాలను పొందడానికి ఈ పద్ధతి చాలా ఉపయోగకరం.

ఉదా: జెర్మేనియం, సిలికాన్, బోరాన్, గాలియం, ఇండియం.

మరికొన్ని ప్రశ్నలు-జవాబులు

రచయిత: డాక్టర్ పి. త్రినాథరాజా

బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి: ఆర్పీఐ

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి, అనారోగ్య సమస్యలతో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్పీఐ) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. పిట్టా వరప్రసాద్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం స్పందించి కల్తీ ఆహార పదార్థాల తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

కాకినాడ

నగరంలో సినిమాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సినిమాస్ 4ప్లెక్స్- బూకీ, నవాబ్ కేఫ్, కపుల్ ఫ్రెండ్లీ, మన శంకరవరప్రసాద్ గారు, దేవీ మల్టీప్లెక్స్ 4ప్లెక్స్- నవాబ్ కేఫ్, బూకీ, కపుల్ ఫ్రెండ్లీ, విత్ లవ్, లక్ష్మీ- సీతాపయనం, సత్యగోల్ - కపుల్ ఫ్రెండ్లీ, తిరుమల- మన శంకరవరప్రసాద్ గారు, నీలాద్రి 1- పంకి, నీలాద్రి 2- నారీనారీ నడుమ మురారి, శ్రీప్రియ - హే బలవంత్, పద్మప్రియ- పంకి, సూర్య1(వాకలపూడి) - పంకి, సూర్య 2.- ఆల్ఫా మెన్ లవ్ వెంజియన్స్.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1
మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
కాకినాడ నగరం: 80085 74157
సాంబమూర్తినగర్: 91548 46719, మసీదుసెంటర్: 91541 18210
గాంధీనగర్: 80085 74159, బాలాజీచెరువు: 80085 74154

పైపులైను మరమ్మతులు

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ జయేంద్రనగర్ ప్రధాన రహదారి పక్కన మంచినీటి పైపులైను పగిలిపోవడంతో నీరు వృథాగా పోతోంది. దీనిపై ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టారు.

అడ్డంగా వదిలేస్తే వెళ్లేదెలా?

కాకినాడ జగన్నాథపురం, మున్సిపు కూడలికి వెళ్లే ప్రధాన రహదారికి అడ్డుగా కంకర, ఇతర బిల్డింగ్ మెటీరియల్స్ వేయడంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. స్థానిక వంతెన వద్ద నుంచి విష్ణువు ఆలయం వరకు వెళ్లే రహదారి ఆక్రమణలకు గురైందని స్థానికులు పేర్కొన్నారు. రహదారి అడ్డుగా తినుబండారాల దుకాణాలు, అరటి పళ్ల బండ్లు, బిర్యానీ, టీ షాపులతో ఇరుగ్గా మారింది. రోడ్డు దాటాలంటే కష్టంగా ఉంటోందని సంబంధిత అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించి రహదారి విస్తరణ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, మసీదుసెంటర్

భూసమస్యలు.. అర్జీలు కోకొల్లలు

పరిష్కరించాలని బాధితుల వేడుకోలు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: భూ, రీసర్వే సమస్యలు పరిష్కరించాలని అర్జీదారులు వేడుకున్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్‌లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన రైతులు, ప్రజలు కలెక్టర్, జేసీకి వినతులు అందజేశారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ అనుమతుల్లేకుండా లేఔట్లు వేసి, ప్లాట్లు అమ్ముకుంటున్నారని, కుడా అధికారులు ఇష్టారీతిన ప్లాన్లు, అనుమతులు జారీ చేస్తున్నారని, జాయింట్ ఎల్పీఎంల పేరుతో రెవెన్యూ అధికారులు మోసం చేస్తున్నారని, రీసర్వేలో అన్యాయంగా జిరాయితీల భూములను నిషిద్ధ జాబితాలో చేర్చారని ఫిర్యాదు చేశారు. నాలుగు, అయిదు సార్లు తిరిగినా క్షేత్రస్థాయిలో యంత్రాంగం పట్టించుకోవడం లేదని, మీరే ఆదుకోవాలని మొరపెట్టుకున్నారు.

నా భూమిని మరొకరి పేరుతో మార్చేశారు

పెదపూడి మండలం ఏపీ త్రయం గ్రామంలో చేపల చెరువు సాగు చేస్తున్నాను. రీసర్వేలో జాయింట్ ఎల్పీఎం నంబరు 2098తో పట్టాదారు పాసుపుస్తకం జారీ చేశారు. సింగిల్ ఎల్ఎంపీ చేసే క్రమంలో నాకు చెందిన 7.45 ఎకరాల భూమిని మరొకరి పేరుతో రాసిచ్చేశారు. దీనిపై ఆర్డీవోకు ఫిర్యాదు చేయగా, నా పేరుతో ఎల్పీఎం జారీ చేయాలని తహసీల్దారును ఆదేశిస్తూ ఉత్తర్వులిచ్చారు. అయినప్పటికీ మార్పు చేయకుండా తహసీల్దారు అన్యాయం చేస్తున్నారు. దీనిపై కలెక్టర్ షాన్‌మోహన్‌కు విన్నవించాను.

- దాసర విశ్వేశ్వర సత్యనారాయణ, కాకినాడ

అక్రమ నిర్మాణాలు అరికట్టండి

పెదపూడి మండలం రామేశ్వరంలోని సర్వే నంబరు 73/4,73/5లోని 95 సెంట్లలో అనధికారికంగా లేఅవుట్ వేశారు. ఇక్కడ నిర్మాణాలకు కుడా అధికారులు అనుమతిస్తున్నారు. కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారు. కాకినాడ గ్రామీణ మండలం, గంగనాపల్లిలోని రాంరెడ్డినగర్‌లో నాన్ లేఅవుట్ అక్రమ రోడ్లను మార్చేశారు. వీటిపై చర్యలు చేపట్టాలి. - ఊట కృష్ణ, గంగనాపల్లి, కాకినాడ గ్రామీణ మండలం

అన్యాయంగా నిషిద్ధ జాబితాలో చేర్చేశారు

తాళ్లరేవు మండలం పటవల గ్రామంలో సర్వే నంబరు 113/2లో నాకు 26 సెంట్ల వ్యవసాయ భూమి ఉంది. 1933 నుంచి ఈ భూమిని సాగు చేసుకుంటున్నాం. ఈ వివరాలు 1బీ, అడంగల్‌లో ఉన్నాయి. పట్టాదారు పాసుపుస్తకం ఉన్నాయి. రీసర్వేలో ఈ భూమిని 22ఎలో చేర్చేశారు. గత కొంత కాలంగా కలెక్టరేట్, తహసీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాను. ఇప్పటికైనా న్యాయం చేసి మా భూమి మాకు అప్పగించాలి. - యన్నపు సుబ్బారావు, పటవల, తాళ్లరేవు మండలం.

మత్స్య ఉత్పత్తులతో ఆదాయం పెంపు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: మత్స్య ఉత్పత్తుల ద్వారా అనేక ఆదాయ మార్గాలున్నాయని రాష్ట్ర మత్స్య సాంకేతిక శిక్షణ సంస్థ (ఎస్‌ఐఎఫ్‌టీ) ప్రిన్సిపల్ డా.ఎస్.అంజలి అన్నారు. జగన్నాధపురంలోని సంస్థలో సోమవారం కరెంగార్ జిల్లాలోని సుందర నగర్ గ్రామ పెద్దమల్లి మత్స్య సొసైటీ సభ్యులకు క్యాచ్ ప్రోగ్రాం కింద శిక్షణ ఇచ్చారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ చేపలను విలువ ఆధారిత ఉత్పత్తులుగా విభజించి పలు రకాలుగా ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. ఆన్‌లైన్ మార్కెటింగ్ ఆదరణ పెరుగుతోందన్నారు. పలువురు మత్స్యకార సంఘ మహిళలు పాల్గొన్నారు.

కలెక్టర్ షాన్‌మోహన్‌కు మొక్క అందజేస్తున్న జిల్లా రిజిస్ట్రారు ప్రసాదరావు

కలెక్టర్‌ను కలిసిన జిల్లా రిజిస్ట్రార్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్టాంపులు, రిజిస్ట్రేషన్‌శాఖ జిల్లా రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన కె.ప్రసాదరావు సోమవారం కలెక్టర్ షాన్‌మోహన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై చర్చించారు.

కిర్లంపూడి తహసీల్దార్‌గా సాయికిరణ్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కిర్లంపూడి మండలం తహసీల్దార్(ఎఫ్ఏసీ)గా కె.సాయికిరణ్ నియమితులయ్యారు. కిర్లంపూడిలో ఉప తహసీల్దారుగా పనిచేస్తున్న ఆయనను అక్కడే తహసీల్దారుగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా సాయికిరణ్ సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ షాన్‌మోహన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

పారిశుద్ధ్య కార్మికుడిని తొలగించడం అన్యాయం

కాకినాడ కలెక్టరేట్: విధుల్లో గాయపడిన పారిశుద్ధ్య కార్మికుడిని తూరంగి పంచాయతీ అధికారులు తొలగించడం అన్యాయమని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జోన్-2 ఇన్‌ఛార్జి సబ్బతి ఫణేశ్వరరావు పేర్కొన్నారు. ఈ మేరకు కార్మికుడు గింజాల శివరామకృష్ణతో కలిసి ఆయన సోమవారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌లో కలెక్టర్ షాన్‌మోహన్‌కు ఫిర్యాదు చేశారు. గతేడాది ఫిబ్రవరి 15న కాలుకు గాయమయ్యిందని, చికిత్స కాలంలో అప్పటి పంచాయతీ ఈవో మెడికల్ లీవు మంజూరు చేశారని తెలిపారు. సగం జీతం చెల్లించేవారని, అది నా కుటుంబానికి ఎంతో ఆసరా నిలిచిందని తెలిపారు. ఆరోగ్యం బాగుపడిన తర్వాత విధులకు వెళితే ఇప్పటి ఈఓ ఆ రావడాన్ని పంపించేశారని శివరామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి విధుల్లోకి తీసుకుని తన కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకున్నారు.

ఇఫ్తార్ విందు..

కాకినాడ జగన్నాథపురం జె. రామారావుపేటలోని మక్కా మసీదులో సోమవారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. మసీదు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ విందులో ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పెద్దలతో పాటు చిన్నారులు పాల్గొన్నారు. ఇఫ్తార్ విందు అనంతరం రాత్రి 8.30 ప్రత్యేక తరావీ ప్రార్థనలు నిర్వహించారు. - న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్ (కాకినాడ)

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ది యంగ్మెన్స్ హ్యాపీక్లబ్ నెలవారీ సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా డంటు కాకిక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నృత్యాంజలి మ్యూజిక్, డాన్స్ అకాడమీ విద్యార్థుల శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు, శ్రీరమణ కళానిలయం గుంటూరు వారి మాతృత్వం నాటిక అలరించాయి. సంస్థ అధ్యక్షుడు దంటు భాస్కరరావు, పి.వి.రావు, చిన్నిబిల్లి రవి ఆనంద్, మార్ని జానకిరామ్ చౌదరి, కెర్ల పుల్లారావు, మణిబాల తదితరులున్నారు.

మాతృత్వం నాటికలో ఓ సన్నివేశం

బలవంతంగా భూసేకరణ తగదు

● నాలుగు గ్రామాల రైతుల ఆందోళన

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: యు.కొత్తపల్లి మండలంలోని కొమరగిరి, కొత్తపల్లి, సుబ్బంపేట, కుతుకుమిల్లి గ్రామాల్లోని భూములను బలవంతంగా భూసేకరణ పేరుతో లాక్కోవాలని చూస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లో భూములిచ్చేది లేదని ఆయా గ్రామాల రైతులు సోమవారం కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించారు. పరిశ్రమల ఏర్పాటుకు కొమరగిరి గ్రామంలో 250 ఎకరాలు సేకరించాలని ప్రయత్నిస్తున్నాయని, ఏపీఐఐసీ వెబ్‌సైట్‌లో ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా గుర్తించామని, దీనిని అంగీకరించేది లేదని తెలిపారు. ఇప్పటికే ఈ మండలంలో సెజ్, ఇతర పరిశ్రమలు, గృహ నిర్మాణాలకు పెద్ద ఎత్తున భూసేకరణ చేయడంతో తీవ్రంగా నష్టపోయామని, మళ్లీ ఇప్పుడు 250 ఎకరాలు సేకరించాలని ప్రయత్నించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ షాన్‌మోహన్‌కు వినతి పత్రం అందజేశారు.

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న రైతులు

మత్స్య సంపదపై హక్కు కల్పించాలి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: పెదపూడి చెరువుల్లో సహజ మత్స్య సంపదపై హక్కు కల్పించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ వద్ద మత్స్యకారులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యకారుల వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు బి.శివన్నారాయణ మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా పెదపూడిలోని రెండు చెరువుల్లో సహజ మత్స్య సంపదపై 270 కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. 2011లో రక్షిత మంచినీటి పథకాలకు చెరువులను కేటాయించగా, తాము అభ్యంతరం చెప్పలేదని, వీటిలోని మత్స్య సందపను ఇప్పుడు తమకు దక్కకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జేసీ అపూర్వభరత్‌కు వినతి పత్రం అందజేశారు. నిరసనకు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దువ్వ శేషబాబ్జీ, రైతు సంఘం కార్యదర్శి అప్పారెడ్డి మద్దతు తెలిపారు.

నినాదాలు చేస్తున్న మత్స్యకారులు

కూలకముందే మేల్కొండి

నగరపాలక సంస్థ పరిధిలోని 42వ డివిజన్ స్వామినగర్ ప్రాంతానికి వెళ్లే ప్రధాన రహదారి వంతెన మరమ్మతులకు గురైంది. సామర్లకోట - కాకినాడ కాలువపై వేసిన తాత్కాలిక వంతెనే ఇక్కడి ప్రజలకు రాకపోకలకు దిక్కు. కొన్ని రోజులుగా ఇదీ కుంగిపోయింది. రెయిలింగ్ ఊడిపోయింది. దీంతో భయం భయంగా రాకపోకలు సాగిస్తున్నారు. దీన్ని బాగు చేయాలని, శాశ్వత వారధి నిర్మాణం చేపట్టాలని సీపీఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు తదితరులు సోమవారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌లో జేసీ అపూర్వభరత్‌కు వినతి పత్రం అందజేశారు. – న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

మూసుకుపోతే ఇలా.. మురుగు పారేదెలా..

స్థానిక టూటౌన్ రామాలయం పక్కన, భానుగుడి ప్లైవంతెన ఆనుకుని ఉన్న వీధిలో మురుగు కాలువలో చెత్తా చెదారం పేరుకుపోయింది. రోజుల తరబడి అలాగే ఉండటంతో దుర్గంధంతో పాటు దోమలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. నగరపాలక అధికారులు స్పందించి వెంటనే మురుగు కాలువలు పరిశుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, గాంధీనగర్

వృథాను అరికట్టరూ..

కాకినాడ మాదిరెడ్డివారివీధిలో కుళాయి నుంచి వృథాగా మంచినీరు పోతోంది. మంచి నీటి కుళాయి మర సరిగా లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ఆ ప్రాంతమంతా నీరు నిల్వ ఉండి అధ్వానంగా మారుతోంది. గతకొన్ని రోజులుగా ఇలాగే ఉందని సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు విన్నవిస్తున్నారు.

– న్యూస్‌టుడే, మసీదుసెంటర్

అధ్వానంగా నడకమార్గం

కాకినాడ వెంకటేశ్వరనగర్ ఉద్యానం ఆనుకుని కాలువపై ఏర్పాటు చేసిన పుట్‌పాత్ శిథిలమై అధ్వాన స్థితిలో దర్శనమిస్తోంది. సిమెంటు దిమ్మెలు పగిలిపోవడంతో పాటు కాలువ మూసుకుపోయి దుర్వాసన వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. నగరపాలక అధికారులు స్పందించి పుట్‌పాత్‌కు మరమ్మతులు చేయించడంతోపాటు కాలువను శుభ్రం చేయించాలని విజ్ఞప్తిచేస్తున్నారు.

–న్యూస్‌టుడే, భానుగుడిసెంటర్

ట్రాఫిక్ వెతలు తీర్చాలని వినతి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నగరంలోని ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని మాజీ కార్పొరేటర్ గోడి సత్యవతి, భాజపా నాయకుడు వెంకట్ సోమవారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌లో జేసీ అపూర్వభరత్‌కు వినతి పత్రం అందజేశారు. ఎస్.అచ్యుతాపురం రైల్వేగేటు వద్ద వన్‌వేలో ట్రాఫిక్ పక్కాగా అమలు చేయాలని, కొండయ్యపాలెం ప్లైవంతెన వద్ద పోలీసు బీటు కొనసాగించాలని కోరారు. నగరంలోని రహదారులపై ఏర్పడిన గుంతలు పూడ్చాలని విన్నవించారు.

● స్థానిక 7వ డివిజన్‌లోని అంబేద్కర్ సామాజిక భవనం వీధిలో సర్వీసు రోడ్డును మూసివేసి అక్రమంగా ఇళ్లు నిర్మిస్తున్నారని, చర్యలు చేపట్టాలని భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు ఏడి కృష్ణ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

● స్థానిక సంతచెరువు పార్కులో సదుపాయాలు కల్పించాలని వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ వి.వెంకటేశ్వరరావు కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌లో వినతి పత్రం అందజేశారు. మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని, దీపాలు సక్రమంగా వెలిగేలా చూడాలని, మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలని కోరారు.

అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

సాంబమూర్తినగర్ (కాకినాడ), న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కరించని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని అంగన్‌వాడీ సిబ్బంది హెచ్చరించారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కాకినాడ అర్బన్ ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సోమవారం రిలే దీక్షలు చేపట్టారు.

అర్బన్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద దీక్షలో పాల్గొన్న కార్యకర్తలు

దీక్షలను ప్రారంభించిన సీఐటీయూ జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ, అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్షురాలు ఎం.విజయ, కోశాధికారి రామలక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైనా వేతనాలు పెంచకపోవడం దారుణమన్నారు. మరోపక్క హెల్పర్లకు రూ.7 వేలు మాత్రమే వేతనమిచ్చి, ప్రభుత్వ ఉద్యోగం సాకుతో సంక్షేమ పథకాలను వర్తింపచేయకపోవడం తగదని పేర్కొన్నారు. సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. రమణమ్మ, జ్యోతి, శ్రీదేవి, సూర్యకుమారి, నాగూర్, సుధా, రత్నం, వసంత, సత్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రత

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసామని ఎస్పీ బిందుమాధవ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకున్నామన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టామన్నారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందని, అంతే కాకుండా డ్రోన్ కెమెరాలతో నిఘా కూడా ఏర్పాటు చేశామని చెప్పారు.

పరీక్ష కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు

సమయానికి బస్సులు తిరిగేలా ఏర్పాట్లు

సాంబమూర్తినగర్: ఇంటర్ పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలో బస్సులన్నీ సక్రమంగా, సమయానికి తిరిగేలా అన్ని ఏర్పాట్లు చేశామని ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా సిబ్బందికి తగు సూచనలు ఇచ్చామన్నారు. ఇంటర్ పరీక్షలు పూర్తయ్యేవరకు ప్రతి డిపోలోను ట్రాఫిక్ ఇన్‌ఛార్జిలు అందుబాటులో ఉంటారని చెప్పారు.

ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: విద్యార్థులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని ముందుకు సాగాలని జిల్లా సైన్సు అధికారి ఎం.శ్రీనివాస్ వినీల్ అన్నారు. కాకినాడ శాంతినగర్ భాష్యం పాఠశాలలో సోమవారం సైన్సు ఎక్స్‌పోను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వినీల్ పాల్గొని విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రాజెక్టులను తిలకించి వారిని అభినందించారు. ఏఐ టీచర్, పీజో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్, రైన్ హార్వెస్టింగ్ సిస్టమ్, వెహికల్ ఎవైడ్ రోబోట్, ఫీటస్ ఇన్‌సైడ్ స్టేజిస్, చంద్రయాన్-3, డీఎన్ఏ స్ట్రక్చర్, బ్లడ్ గ్రూపింగ్, వాటర్ సైక్లింగ్ తదితర ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపల్స్ ఆర్.శ్రీనివాసరావు, ఎస్.రాజశేఖర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రాజెక్టును తిలకిస్తున్న శ్రీనివాస్ వినీల్

జనాభా లెక్కల సేకరణకు సన్నద్ధం కావాలి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: జనాభా లెక్కల సేకరణకు సిబ్బంది సన్నద్ధం కావాలని నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ కోరారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో జనాభా లెక్కల ఫీల్డ్, మాస్టర్ ట్రైనర్లు, జిల్లా సెన్సస్ అధికారులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనుందని, నగర పరిధిలో సమగ్ర జనాభా లెక్కల సేకరణకు అందరూ సహకరించాలని పేర్కొన్నారు. అదనపు కమిషనర్ సుధాకర్, డీసీపీ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థలో..

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో వచ్చే సమస్యల పరిష్కారానికి ఆయా విభాగాల అధికారులు చొరవ తీసుకోవాలని నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ కోరారు. సోమవారం ఆయన నగరపాలక సంస్థ కార్యాలయంలో పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకకరించారు.

ప్రొఫెసర్లుగా పదోన్నతి

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో పనిచేస్తున్న పలువురు అసోసియేట్ ప్రొఫెసర్లకు పదోన్నతి కల్పిస్తూ ఏపీ వైద్య ఆరోగ్య శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. డా.ఎం.ఇందిర, డా.షాహిదా పర్వీన్, డా.డి.ఉషశ్రీ, డా.ఆర్‌జీ మధు, డా.పి.కుసుమలత, డా.వి.విజయ భాస్కరరావు ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందినవారిలో ఉన్నారు.

కొత్తపేట మార్కెట్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ సత్యనారాయణ

సౌకర్యాల కల్పనకు కృషి

కాకినాడ నగరం: లలితా నగర్‌లో వసతుల కల్పనకు తక్షణ చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ తెలిపారు. సోమవారం ఆయన 50వ డివిజన్ పరిధిలోని లలితానగర్, తదితర ప్రాంతాలను పరిశీలించారు. పార్కును సందర్శించారు. పార్కులో క్రీడా, వ్యాయామ సామగ్రి సరిగాలేదని, దీపాలు వెలగడం లేదని స్థానికులు వివరించారు. అక్కడి నివాసాల వద్ద గల లెట్రిన్ గొట్టాలకు దోమల నివారణనెట్‌లను కట్టారు. తర్వాత కొత్తపేట మార్కెట్‌ను సందర్శించారు. ఎంహెచ్‌వో పృథ్వీచరణ్, డీఈ అర్జున్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

5న ఆశా వర్కర్ల చలో విజయవాడ

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో మార్చి 5న చలో విజయవాడ, మహాధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జి పిలుపునిచ్చారు. సోమవారం సుందరయ్యభవన్‌లో ఆశా వర్కర్ల జిల్లా కమిటీ సమావేశం జరిగింది. యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.నాగలక్ష్మి, చంద్రమళ్ల పద్మ మాట్లాడుతూ అధికారంలోకి వస్తే కనీస వేతనాలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కూటమి నాయకులు నేటికీ అమలు చేయలేదన్నారు. మహాధర్నాకు ఆశా వర్కర్లంతా హాజరు కావాలని పేర్కొన్నారు. సీఐటీయూ నాయకుడు రాజ్‌కుమార్, ఆశా వర్కర్ల సంఘ నాయకులు లలిత, పద్మావతి, దుర్గాదేవి, వేణి, నాగలక్ష్మి, అనంతలక్ష్మి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జి

పరిశుభ్రతే భగవత్‌సేవ

గాంధీనగర్, న్యూస్‌టుడే: సంత్ గాడ్గే బాబా మహరాజ్ సంచార సన్యాసిగా ఏ గ్రామానికి వెళ్లినా గ్రామంలో మురికి, చెత్తను చీపురుతో శుభ్రపరుస్తూ తన భక్తులకు పరిశుభ్రత ద్వారా భగవత్ సేవ చేయమని ప్రబోధించేవారని భారతీయజనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు అన్నారు. సోమవారం ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో సెంట్రల్ మండలాధ్యక్షురాలు గోడి సత్యవతి అధ్యక్షతన సంత్ గాడ్గే బాబా మహరాజ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతాప్‌నగర్ ట్రెజరీ కాలనీ దూళి దర్శన్ బాబా ఆలయం వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా విజయలక్ష్మి, రెడ్డి చిన్నలకు ప్రధానమంత్రి సన్నిధి పెట్టుబడి సాయం కింద మంజూరైన చెక్కులను అందించారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దానం వెంకట మెంటారావు, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గోవిందరాజు, వెంకట్రావు, టి.రామకృష్ణ, సుభాష్‌చంద్రబోస్, చోడిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో భాజపా జనతా వారధి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో సోమవారం భాజపా జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో జనతా వారధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక్కడకు వచ్చిన అర్జీదారులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. పది కీలకమైన సమస్యలపై కలెక్టర్ షాన్‌మోహన్, జేసీ అపూర్వభరత్‌తో చర్చించారు. వీటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. తిరుపతి లడ్డూలో కెమికల్ నెయ్యి వినియోగం విషయంలో ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, దీనికి బాధ్యులైన వారిపై చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నట్లు వివరించారు.

మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జైలు, జరిమానా

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: ఒకటో పట్టణ పీఎస్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి 21 మందిపై కేసులు నమోదు చేసినట్లు కాకినాడ ఒకటో పట్టణ సీఐ ఎం.నాగదుర్గారావు తెలిపారు. వారిని న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా ఏడుగురికి జైలు, 13 మందికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధించారని చెప్పారు.

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

నాగేశ్వరస్వామి కల్యాణోత్సవం

గొల్లప్రోలు: తాటిపర్తిలో శ్రీఅపర్ణా సమేత నాగేశ్వరస్వామి దివ్య కల్యాణ మహోత్సవం సోమవారం రాత్రి కనుల పండువగా జరిగింది. డాక్టర్ ఆకొండి వెంకటేశ్వరశర్మ, ప్రధాన అర్చకులు ప్రభాకరశాస్త్రి ఆధ్వర్యంలో వేదపండితులు కల్యాణం జరిపించారు. వ్యాఖ్యాతగా వెంకట బంగారేశ్వరశర్మ వ్యవహరించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ సత్యనారాయణ తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

అనధికార లేఅవుట్లపై ఫిర్యాదు

సామర్లకోట: సామర్లకోటలో అనధికార లేఅవుట్లకు అడ్డుకట్ట వేయాలని మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి శ్యామ్‌దయాకర్ కౌన్సిలర్ నేతల హరిబాబు తదితరులతో కలిసి కాకినాడలో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్‌లో జేసీకి ఫిర్యాదు చేశారు. జగ్గమ్మగారిపేట సమీపంలోని భూమిని అనధికారికంగా ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్నారన్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.

జేసీకి ఫిర్యాదుపత్రం ఇస్తున్న నాయకులు

పోటీల్లో అరట్లకట్ట విద్యార్థినుల ప్రతిభ

కరప: కాకినాడలో జరిగిన జిల్లా స్థాయి లాంగ్వేజ్ ఫెస్టివల్ పోటీల్లో అరట్లకట్ట పాఠశాల విద్యార్థినులు ప్రతిభచాటడంపై హెచ్‌ఎం శ్రీనివాసకుమార్ హర్షం వ్యక్తం చేశారు. గీతామాధురి సంస్కృత శ్లోకాలు, సాయిసౌజన్య, నాగవెంకటలక్ష్మి డిబేట్, కథల్లో గీతామాధురి కథల పోటీల్లో ప్రథమ, ఇంగ్లిష్ డిబేట్‌లో మాలాశ్రీ, నక్కా మల్లీశ్వరిలో ద్వితీయ స్థానాల్లో నిలిచారన్నారు.

పండగలా జనసేన సభ్యత్వ నమోదు

కొత్తపల్లి: జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఆదేశాల మేరకు ఆ పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం పండగలా జరుగుతోంది. పార్టీ మండల అధ్యక్షుడు రావు అక్షయ్ ఆధ్వర్యంలో సోమవారం పొన్నాడ, శ్రీరాంపురం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి సభ్యత్వాలు నమోదు చేశారు. బాపన్నదొర, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రత నియమాలు పాటించండి

పిఠాపురం: ఆటోడ్రైవర్లు రహదారి భద్రత నియమాలు పాటించాలని, లేకుంటే కేసులు తప్పవని సీఐ శ్రీనివాస్, ఎస్సై మణికుమార్ హెచ్చరించారు. సోమవారం పిఠాపురం ఉప్పాడ బస్టాండ్‌కూడలి వద్ద ఆటోడ్రైవర్లకు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ సిగ్నళ్లు, రోడ్డు సూచికలు, వేగ పరిమితుల గురించి వివరించారు.

'పది'లో ఉత్తమ ఫలితాలపై శ్రద్ధ వహించాలి

కరప: పదో తరగతి విద్యార్థులు సాధించేలా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని ఎంఈవో సత్యనారాయణ సూచించారు. గురజనాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం హెచ్‌ఎం సాయిమోహన్ అధ్యక్షతన ఆయన హైదరాబాద్ క్షత్రియ యూత్ ఫెడరేషన్ రూ.25 వేలతో సమకూర్చిన పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. వీరవేణి, సుబ్రహ్మణ్యం, ప్రసాదరావు పాల్గొన్నారు.

అర్జీలన్నీ పరిష్కరిస్తాం

పిఠాపురం: పీజీఆర్ఎస్‌లో నమోదైన అర్జీలన్నీ పరిష్కరిస్తామని పీడీ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం పిఠాపురంలోని పాడా కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు పంచాయతీ రాజ్, రెవెన్యూ, పురపాలిక, తదితర శాఖలకు 71 అర్జీలు వచ్చాయి. వాటిని ఆన్‌లైన్ చేసి సంబంధిత అధికారులు అక్కడికక్కడే చర్చించారు. ఏపీడీ వసంతమాధవి తదితరులు పాల్గొన్నారు.

పట్టాల్లోనే స్థలం కట్టేదెలా గృహం!

న్యూస్‌టుడే, పిఠాపురం

పిఠాపురం పట్టణంలో గత ప్రభుత్వ హయాంలో అర్హులకు ఇళ్ల స్థలాలిచ్చేందుకు రూ.కోట్లు ఖర్చుచేసి ప్రభుత్వ స్థలాలు సేకరించారు. దాదాపు లోతట్టు ప్రాంతాలు, పంట పొలాల్లోనివే తీసుకున్నారు. వాటిని చదును చేయకుండా వదిలేశారు. వాటి అభివృద్ధికి పురపాలిక నుంచి అదనపు నిధులకోసం ప్రతిపాదనలు పంపినా అప్పటి ప్రభుత్వం స్పందించలేదు. దాంతో స్థలాలు బాగోక పేదలకు అప్పగించలేదు. ఇప్పటికీ అదే పరిస్థితి కొనసాగుతోంది. మరోపక్క స్థలాలు సిద్ధం చేసిన అధికారులు వార్డులు, సచివాలయాల వారీగా అర్హులను గుర్తించారు. 2020 డిసెంబరులో అట్టహాసంగా వైకాపా నేతలు వీరికి పట్టాలు పంపిణీ చేశారు. 4,200 మందికి 48 గజాల చొప్పున స్థలాలు ఇస్తామన్నారు. ఎన్నికల ముందు స్థలాలు చూపించపోయినా లబ్ధిదారుల పేరున సచివాలయాల్లో ఉచితంగా రిజిస్ట్రేషన్లు చేసేశారు. ఈ ప్రక్రియ జరిగి రెండేళ్లవుతున్నా.. పేదలకు స్థలాలిచ్చే ప్రక్రియ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఏటా వాటిని చదును చేసేందుకు, ఎత్తు చేసేందుకు అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు పంపుతూనే ఉన్నా ఫలితం కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో ఏడాదిగా సీపీఐ నేత సాకా రామకృష్ణ ఆధ్వర్యంలో పోరాడుతున్నారు. సోమవారం పీజీఆర్ఎస్ వద్ద నాయకులు బేడీలు వేసుకుని ఆందోళనకు దిగారు.

చేతికి బేడీలతో నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు, బాధితులు

సేకరణ వివరాలు (ఎకరాల్లో)..

ప్రాంతం	స్థలం
నరసింగపురం	67
ఏడుకాలువలు	18.49
కుమారపురం	6.82
మసీదు మాన్యం	5.17
సపోటా తోట	3.42

అయిదేళ్లు అవుతోంది..

నాకు పట్టా ఇచ్చి అయిదేళ్లు అవుతోంది. ఏడు కాలువల ప్రాంతంలో మీకు స్థలం ఇస్తారని గతంలో వాలంటీరు చెప్పారు. రిజిస్ట్రేషన్ కూడా చేయించారు. కానీ నేటికీ స్థలం ఎక్కడుందో చూపించలేదు. అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు. తక్షణం స్థలం చూపిస్తే ఇల్లు కట్టుకుంటాం. - ముప్పిడి జాస్మిన్, అగ్రహారం

పట్టించుకోవడం లేదు..

ప్రతి వారం పీజీఆర్ఎస్‌లో అర్జీలు ఇస్తున్నాం. నాయకులు కూడా మా తరఫున పోరాడుతున్నారు. గతంలో స్థలాల వద్దకు కూడా వెళ్లి నిరసన తెలిపాం. ఎవరూ పట్టించుకోవడం లేదు. స్థలాలు అప్పగిస్తే ఇల్లు కట్టుకుంటాం. అద్దె ఇళ్లల్లో ఉండలేకపోతున్నాం. - పిల్లి సుధారాణి, మిరపకాయలవీధి

చర్యలు చేపడతాం

సేకరించిన స్థలాలు మున్సిపాలిటీ అధీనంలో ఉన్నాయి. వాటిని చదును చేసేందుకు రూ.30 కోట్లు అవసరమని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే సమస్య పరిష్కరించేలా కృషి చేస్తున్నాం. - శ్రీనివాసరావు, పాడా పీడీ

మార్చి 1న రాష్ట్ర స్థాయి ఎడ్ల పరుగు పోటీలు

గొల్లప్రోలు: చేబ్రోలు శివారు మల్లవరం రోడ్డులోని పెద్దింటమ్మతల్లి ఆలయం పక్కన పుంతలో మార్చి 1న రాష్ట్ర స్థాయి ఎడ్ల పరుగు పోటీలు జరుగుతాయని నిర్వహణ కమిటీ ప్రతినిధులు తెలిపారు. తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మ, చేబ్రోలు రైతులు, ప్రజల సహకారంతో సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో ఎడ్ల పరుగు పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు 4, 5వ స్థానాల్లో నిలిచిన ఎడ్ల జతల యజమానులకు ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు.

13న ప్రేయర్ ఫర్ స్టూడెంట్స్

సామర్లకోట: ప్రేయర్ ఫర్ స్టూడెంట్స్ కార్యక్రమం మార్చి 13న సామర్లకోట మండల పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నామని అసోసియేషన్ అధ్యక్షుడు చంటి సోమవారం తెలిపారు. ఆ రోజు సాయంత్రం 4 గంటలకు స్థానిక సీబీఎం సెంటినరీ హైస్కూల్ ఆవరణలో పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల విజయాన్ని కాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.

చిరు పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

పెద్దాపురం: పెద్దాపురం పట్టణ పరిధిలోని ఇండస్ట్రియల్ పార్కులో చిన్నపాటి పరిశ్రమలు స్థాపించుకునే వారికి తక్కువ ధరలకు ప్లాట్లు కేటాయించి ప్రోత్సహించాలని సీపీఎం నాయకులు కోరారు. సోమవారం పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలోని ఏవోకు వినతి పత్రం అందించారు. సూరిబాబు, క్రాంతికుమార్, శ్రీనివాస్, అప్పన్న, నరసింహమూర్తి, సత్తిబాబు పాల్గొన్నారు.

మా భూములను లాక్కోవొద్దు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: యు.కొత్తపల్లి మండలంలోని కొమరగిరి, కొత్తపల్లి, సుబ్బంపేట, కుతుకుమిల్లి గ్రామాల్లోని భూములను బలవంతంగా భూసేకరణ పేరుతో లాక్కోవాలని చూస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లో భూములిచ్చేది లేదని ఆయా గ్రామాల రైతులు సోమవారం కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించారు. పరిశ్రమల ఏర్పాటుకు కొమరగిరిలో 250 ఎకరాలు సేకరించాలని ప్రయత్నిస్తున్నాయని, ఏపీఐఐసీ వెబ్‌సైట్‌లో ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా గుర్తించామని, దీనిని అంగీకరించేది లేదన్నారు. ఇప్పటికే సెజ్, ఇతర పరిశ్రమలు, గృహ నిర్మాణాలకు భారీ భూసేకరణతో తీవ్రంగా నష్టపోయామని, మళ్లీ ఇప్పుడు 250 ఎకరాల సేకరణపై ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ షాన్‌మోహన్‌కు వినతి పత్రం అందజేశారు.

విన్నపాలు వినవలె..

గూడు పోయింది.. గోడు వినరూ..

భార్య శాంతికుమారి, ముగ్గురు పిల్లలు లక్ష్మణ్, అమూల్య, నిసితో ఉన్న ఇతని పేరు బాలకృష్ణ. కాజులూరు మండలం తిప్పరాజుపురం చివర దూడల గరువు నివాసి. భార్యభర్తలు కూలి పని చేసుకొంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. గత ఏడాది అక్టోబరులో విద్యుదాఘాతంతో ఇతను ఉంటున్న తాటాకుల ఇల్లు మంటలకు ఆహుతైపోయింది. కట్టుబట్టలతో రోడ్డున పడ్డారు. అధికారులు స్పందించి గూడు కట్టించాల్సిందిగా వేడుకొంటున్నారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో తన దీనస్థితిని అధికారులకు వెళ్లబోసుకున్నారు. – ఈనాడు, కాకినాడ

మురుగు వెళ్లేందుకు మార్గం చూపుతాం

తాళ్లరేవు: ప్రతి డ్రెయిన్ నుంచి మురుగు బయటకు వెళ్లే మార్గం చూపుతామని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ సుకీర్తి అన్నారు. తాళ్లరేవు పంచాయతీ పరిధిలోని పరదేశమ్మపేట నుంచి జాతీయ రహదారి వరకు రూ.45 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు, డ్రెయిన్ పనులకు సంబంధించి లెవెలింగ్‌ను జేఈ సుకీర్తి పరిశీలించారు.

ఇంటర్ పరీక్షలు.. తొలిరోజు ప్రశాంతం

పెద్దాపురం: పెద్దాపురంలోని మహారాణి, సాగర్ జూనియర్ కళాశాల కేంద్రాల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. మహారాణి కళాశాలలో 526 కు 506, సాగర్ కళాశాలలో 477 కు 458 మంది హాజరయ్యారు. సామర్లకోటలో పరీక్ష రాయాల్సిన ఓ విద్యార్థిని పెద్దాపురంలోని కేంద్రానికి వచ్చింది. చివరికి బంధువుల సాయంతో అక్కడికి వెళ్లి పరీక్ష రాసింది. పలువురు ఆలస్యంగా కేంద్రాలకు వచ్చారు. ● సామర్లకోట: సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేవీఎస్, ప్రగతి కళాశాలల్లో విద్యార్థులు పరీక్ష రాశారు. కేంద్రాల వద్ద నిఘాను డీఎస్పీ శ్రీహరిరాజు పర్యవేక్షణలో సీఐ కృష్ణభగవాన్ పరిశీలించారు. ● రమణయ్యపేట: కాకినాడ గ్రామీణ మండలంలో 1073 కు 1061 మంది హాజరయ్యారు. ● పిఠాపురం: పిఠాపురంలోని అంబానిలో 13 మంది, ఆర్‌ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ కళాశాలలో 22, హనుమంతరాయలో 11 మంది, గురుకుల కళాశాలలో ఏడుగురు గైర్హాజరయ్యారు. ● కరప: వేళంగి ప్రభుత్వ కళాశాలలోని కేంద్రంలో 125 కు 113 మంది పరీక్ష రాశారు. ● తాళ్లరేవు: తాళ్లరేవు మండల పరిధిలో 286 కు సోమవారం 266 మంది ఇంటర్ పరీక్షలకు హాజరయ్యారు.

పెద్దాపురంలో పరీక్ష కేంద్రానికి వస్తున్న విద్యార్థులు

పసరు నీటి సరఫరాను అరికట్టాలి

సామర్లకోట: సామర్లకోటలో పురపాలిక ద్వారా ప్రజలకు సరఫరా చేస్తున్న పసరు నీటిని అరికట్టాలని మానవహక్కుల పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు అప్పలకొండ కోరారు. ఆ మేరకు సోమవారం పురపాలిక కార్యాలయంలో మేనేజర్ రవికి వినతి పత్రం అందజేశారు.

అంచుల్లో వ్యర్థాలమయం

పిఠాపురంలోని పలు ప్రాంతాల్లో కొబ్బరిబోండాల వ్యాపారం జరుగుతోంది. ఖాళీ అయిన తరువాత తీసుకొచ్చి నరసింగపురం మార్గంలో ఏలేరు కాలువ చెంతన ర.భ.శాఖ రోడ్డు పక్కన పడేస్తున్నారు. అవి కాలువలోకి జారిపోతున్నాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈవోపీఆర్డీ రామకృష్ణకు చెప్పగా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పిఠాపురం

అయ్యో.. ఇది సామాజిక స్థలం

వాకాడలోని ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాన్ని సక్రమంగా వినియోగించకపోవడంతో సామాజిక స్థలంలోనే వ్యర్థాలు వేస్తున్నారు. ఆయా కేంద్రాల్లో చెత్తను విభజించి తడి చెత్తనుంచి పంచాయతీ అధికారులు సేంద్రియ ఎరువు తయారు చేయకపోవడంతో దారుల పక్కనే కుప్పలవుతున్నాయి. డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావుకు చెప్పగా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కరప

ఇలా వాహనాలు ఇబ్బందికరం

గొల్లప్రోలు ప్రధాన రహదారితోపాటు సాయిబాబా గుడి ఎదుట, పెద వీధిలో రోడ్డుపై వాహనాలు నిలుపుతుండడంతో సమీప ప్రజలు, వ్యాపారులతోపాటు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులకు వచ్చేవారికి సమస్య ఏర్పడుతోంది. వాహనాలు నిలపకుండా చర్యలు చేపడతామని ఎస్సై రామకృష్ణ తెలిపారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

కాలువ నిర్వహణ తీరు దారుణం

గొల్లప్రోలులోని రాయవరం రోడ్డులో వ్యర్థాలతో ప్రధాన కాలువ మూసుకుపోయి మురుగు ప్రవహించక ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, గుర్రపుడెక్కతో మూసుకుపోయింది. దుర్వాసన, దోమల ఉద్ధృతితో రోగాలు ప్రబలే పరిస్థితులేర్పడ్డాయి. తొలగింపు చేపడతామని పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ తెలిపారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

'దారి'కొచ్చిన సౌకర్యం

కొత్తపల్లి నుంచి కొమరగిరి మీదుగా పండూరు వరకు ఉన్న రహదారిని అభివృద్ధి చేయడంతో ప్రయాణికుల కష్టాలు తీరాయి. గత అయిదేళ్లలో గుంతలు కూడా పూడ్చకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యేవారు. ఆర్టీసీ సర్వీసు కూడా నిలిచిపోయింది. కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో దారి నిర్మించడంతో జనం కష్టాలు తీరాయి. – న్యూస్‌టుడే, కొత్తపల్లి

రైలు ఢీకొని మహిళ మృతి

దుర్గాభవానీ

పిఠాపురం: పిఠాపురంలోని చిట్టోడితోట ప్రాంతానికి చెందిన ఎల్.దుర్గాభవానీ(32) ఓ లాడ్జిలో పని చేస్తోంది. ఈమెకు భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సోమవారం ఉదయం ఆమె పిఠాపురం రైల్వేస్టేషన్ వద్ద పట్టాలు దాటుతుండగా విశాఖపట్నంవైపు వెళ్తున్న గూడ్స్ రైలు ఢీకొని మృతిచెందింది. సామర్లకోట రైల్వే ఎస్సై లోవరాజు ఆధ్వర్యంలో మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా పోలీసులు ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

దొండపాటి కుమార్

గొల్లప్రోలు: చేబ్రోలు శివారు బైపాస్‌రోడ్డులో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కాకినాడ రేచర్లపేటకు చెందిన దొండపాటి కుమార్(22) మృతి చెందినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఈ ప్రమాదంలో కుమార్ సోదరుడు నాగేంద్ర గాయపడ్డాడన్నారు. బైక్‌పై వెళ్తున్న కుమార్, నాగేంద్ర ఒక్కసారిగా ఆగిన కారును ఢీకొట్టి రోడ్డుపైపడి తీవ్రంగా గాయపడ్డారు. కుమార్ మృతిచెందాడు. నాగేంద్రను కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. వారి తండ్రి అబ్బులు ఫిర్యాదుతో సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామకృష్ణ వివరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325
పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

సమస్య: ఆంజనేయనగర్‌లోని మురుగు కాలువల్లో పూడిక తీయడం లేదు. - సరోజిని

పరిష్కారం: కార్యదర్శి పాండురంగారావుకు చెప్పగా సిబ్బందితో శుభ్రం చేయించారు.

- న్యూస్‌టుడే, రమణయ్యపేట

సమస్య: కాపులవీధిలో కాలువ పూడిక పేరుకుంది. - స్థానికులు

పరిష్కారం: కార్యదర్శి సత్యనారాయణ పూడిక తీయించారు.

- న్యూస్‌టుడే, కొత్తపల్లి

సమస్య: దేవీనగర్‌లో డ్రెయిన్ పూడింది. - స్థానికులు

పరిష్కారం: పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ సిబ్బందితో తొలగింపజేశారు. - న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సమస్య: సిరిగలపల్లిలంకలో దీపాలు వెలగడం లేదు. - శ్రీను

పరిష్కారం: కార్యదర్శి ఉమామహేశ్వరికి చెప్పగా మరమ్మతులు చేయించారు. - న్యూస్‌టుడే, కరప

సమస్య: వరహాలయ్యపేటదారిపై చెత్తపోగులున్నాయి. - భద్రరావు

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు చెప్పగా కార్మికులతో తొలగింపు చేపట్టారు.

- న్యూస్‌టుడే, పెద్దాపురం

సమస్య: సీతయ్యగారితోటలో కాలువల్లోంచి మురుగు రోడ్డుపైకి వస్తోంది. - శ్రీను

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్ పూడిక తీయించారు.

- న్యూస్‌టుడే, పిఠాపురం

సహకార.. సమరస్వరం

✦ పిఠాపురం: పిఠాపురం డీసీసీ బ్యాంకు వద్ద సహకారం సంఘాల ఉద్యోగులు దీక్షలకు సోమవారం సీపీఎం నాయకులు మద్దతు తెలిపారు. పాడా కార్యాలయంలో వినతి పత్రం అందించారు. నాయకులు సూర్యనారాయణరెడ్డి, రాఘవ, వీరభద్రరావు, కుంచే చిన్నా, కరణం విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు. ✦ కరప: కరపలోని డీసీసీబీ బ్రాంచి కార్యాలయం వద్ద సోమవారం మండల పరిధిలోని పీఏసీఎస్ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. పీఏసీఎస్ సీఈవో రాయుడు వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, పరుశురామ్, ఖండవల్లి గుణ తదితరులు పాల్గొన్నారు. ✦ తాళ్లరేవు: తాళ్లరేవు డీసీసీబీ వద్ద ఉద్యోగుల దీక్షలో నాయకుడు బోనం గౌరీశంకర్ తదితరులు మాట్లాడారు. ✦ పెద్దాపురం: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం సహకార సంఘాల ఉద్యోగులు పెద్దాపురం కోఆపరేటివ్ బ్యాంకు బ్రాంచి వద్ద నిరసన తెలిపారు. మారుతీబాబు, సత్యనారాయణ పాల్గొన్నారు.

తాళ్లరేవులో నిరసన తెలుపుతున్న సహకార సంఘాల ఉద్యోగులు

అంగన్‌వాడీ.. నిరసన వేడి..

పిఠాపురంలో నినదిస్తున్న అంగన్‌వాడీలు

పిఠాపురం: అంగన్‌వాడీలు గత ప్రభుత్వంలో సమ్మెకు దిగినప్పుడు కూటమి పార్టీల నేతలు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పిఠాపురం ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట రిలే దీక్షలు ఆరంభించారు. సంఘ అధ్యక్షురాలు పద్మావతి మాట్లాడారు. ఏపీ రజక వృత్తిదారుల సంఘ జిల్లా అధ్యక్షుడు కోనేటి రాజు, సీఐటీయూ మండల కన్వీనర్ కుంచే చిన్నా తదితరులు మద్దతిచ్చారు. ● తాళ్లరేవు: తాళ్లరేవు ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట ప్రాజెక్టు లీడర్ యాళ్ల మంగాదేవి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ హెల్పర్లు ఒక రోజు రిలే నిరాహార దీక్ష సోమవారం చేపట్టారు. సూర్యకళ, సూర్యావతి, శ్రీదేవి, పార్వతి తదితరులు పాల్గొన్నారు. ● పెద్దాపురం: అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేసే ఆయాలు, సహాయకులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ సోమవారం పెద్దాపురం ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట రిలే దీక్షలు చేపట్టారు. సీఐటీయూ నాయకులు క్రాంతికుమార్, ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు టీఎల్ పద్మ, ఎస్తేరు రాణి, నాగమణి, స్నేహలత, పాపాయమ్మ, మహాలక్ష్మి, విజయ, ఫాతిమా పాల్గొన్నారు. ● సర్పవరం: రమణయ్యపేట ఏపీఐఐసీకాలనీలోని సీడీపీవో కార్యాలయం ఎదుట ధర్నాలో సీఐటీయూ కార్యదర్శి రాజా, యూనియన్ కార్యదర్శి వీరమణి, ప్రతినిధులు భవానీ, వరలక్ష్మి, రాజేశ్వరి, పద్మావతి, చామంతి, అనురాధ, దుర్గ పాల్గొన్నారు.

పి.మల్లవరంలో ఊరేగిస్తున్న భక్తులు

వీరభద్రుడికి ఉత్సవశోభ

తాళ్లరేవు: పి.మల్లవరంలో వీరభద్రుడి సంబరం, ఊరేగింపు సోమవారం వైభవంగా జరిగింది. భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ప్రతినిధులు వెంకటేశ్వరరావు, గోపీ, సత్యనారాయణ, సత్తిబాబుపాల్గొన్నారు.

మత్స్య సంపదపై హక్కు కల్పించాలి

కాకినాడ కలెక్టరేట్: పెదపూడి చెరువుల్లో సహజ మత్స్యసంపదపై హక్కు కల్పించాలని సోమవారం కలెక్టరేట్ వద్ద మత్స్యకారులు ఆందోళన నిర్వహించారు. మత్స్యకారుల వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు శివన్నారాయణ ఆధ్వర్యంలో జేసీకి విన్నవించారు. శేషబాబ్జీ, అప్పారెడ్డి పాల్గొన్నారు.

కార్మికుడి తొలగింపు అన్యాయం

కాకినాడ కలెక్టరేట్: విధుల్లో గాయపడిన పారిశుద్ధ్య కార్మికుడిని తూరంగి పంచాయతీ అధికారులు తొలగించడం అన్యాయమని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఫణేశ్వరరావు పేర్కొన్నారు. కార్మికుడు గింజాల శివరామకృష్ణతో కలిసి సోమవారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌లో కలెక్టర్ షాన్‌మోహన్‌కు ఫిర్యాదు చేశారు.

నీటిపిల్లి సంరక్షణ.. బాధ్యత

తాళ్లరేవు: కోరింగ అభయారణ్యంలో సంచరించే నీటి పిల్లిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ధనుంజయరావు అన్నారు. చినబొడ్డువెంకటాయపాలెంలో సోమవారం అవగాహన కల్పించారు.

తాగిన వాహన చోదకులకు జైలు

తాళ్లరేవు: కోరింగ స్టేషన్ పరిధిలో సోమవారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. 12 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

పల్లె పరిసరం.. పారిశుద్ధ్య దూరం

– న్యూస్‌టుడే, కొత్తపల్లి

ఒకప్పుడు గ్రామాల ప్రజలు, పశువులకు ఎంతగానో ఉపయోగపడిన గ్రామ చెరువులు ప్రస్తుతం డంపింగ్ యార్డులుగా దర్శనమిస్తున్నాయి. గ్రామాల్లో సేకరించిన చెత్తనంతా తీసుకొచ్చి చెరువుల్లో వేస్తున్నారు. ఫలితంగా నీరు కలుషితమై వినియోగానికి పనికిరాకుండా పోతున్నాయి. చెరువుల నిర్వహణ సక్రమంగా ఉన్న సమయంలో వీటి నుంచి పంచాయతీలకు ఆదాయం వచ్చేది. ప్రస్తుతం గ్రామ చెరువుల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించడంతో కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా వాటిని అభివృద్ధిపరచాలని ప్రజలు కోరుతున్నారు.

● యు.కొత్తపల్లి మండలం వాకతిప్పలో ప్రభుత్వ కార్యాలయాల ఎదురుగా ఉన్న చెరువును అధికారుల సాక్షిగా డంపింగ్‌యార్డుగా మార్చారు. సమీపంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఉండడంతో రోగులు, వైద్య సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఈ సమస్యపై ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పీహెచ్‌సీకి వచ్చిన సమయంలో స్థానికులు వివరించారు. దాంతో ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం అక్కడ చెత్తను దూరంగా తరలించినా ఆ తర్వాత సమస్య మళ్లీ మొదటికొచ్చింది. కొత్తపల్లిలో ముత్యాలమ్మ చెరువు, యండపల్లి జడ్పీ పాఠశాల పక్కనే ఉన్న చెరువులూ ఇదే తరహాలో ఉన్నాయి. మండలంలోని అన్ని పంచాయతీల్లో ఈ తీరే నెలకొంది. ● పిఠాపురం మండలంలోని రాపర్తి, రాయవరం, భోగాపురం, జములపల్లి, జల్లూరు, కోలంక గ్రామాల్లోని జల వనరుల్లో చెత్త వేయడంతో విస్తీర్ణం తగ్గిపోవడంతోపాటు నిరుపయోగంగా ఉన్నాయి. పశువులు వాటిలోని నీటిని తాగలేని దుస్థితి. ● గొల్లప్రోలు మండలంలోని గొల్లప్రోలు రంగప్పచెరువు, రాజు చెరువు, తాటిపర్తిలో కోదండరామచెరువులతీ అదే పరిస్థితి.

కుతుకుడుమిల్లిలో చెరువు పక్కనే వేసిన చెత్తకు నిప్పు

సంరక్షణకు చర్యలు తీసుకుంటాం

గ్రామాల్లో వినియోగంలోని చెరువులను గుర్తించి సంరక్షించేందుకు చర్యలు చేపడతాం. వాటిలో పేరుకుపోయిన చెత్తను దూరంగా తరలిస్తాం. ఎవరూ చెత్త వేయకుండా హెచ్చరికలు జారీ చేస్తాం.

– గోవిందరాజు, డిప్యూటీ ఎంపీడీవో

(c) eenadu

ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి

కోటనందూరు, న్యూస్‌టుడే: రైతులకు ప్రభుత్వ పథకాలు అందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ (ఏపీఎఫ్ఆర్) తప్పనిసరిగా చేయించుకోవాలని తుని ఏడీ చంద్రశేఖర్ తెలిపారు. సచివాలయాలకు అనుబంధంగా ఉన్న రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రీ ప్రక్రియ దాదాపు పూర్తయిందని ఆయన పేర్కొన్నారు. కోటనందూరు మండలంలో 8,992 మంది సాగు రైతులు 8,424 మందికి ఈ ప్రక్రియ పూర్తయిందన్నారు. మిగిలిన వారు ఈ నెల 28లోపు నమోదు చేయించుకొని 11 అంకెల గుర్తింపు సంఖ్య (రైతు ఐడీ) పొందాలన్నారు. రానున్న రోజుల్లో వ్యవసాయ పథకాలు అమలుకు రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి చేస్తారని సూచించారు.

తుని

•తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

తూతూమంత్రంగా పీజీఆర్ఎస్

గండేపల్లి, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్‌లు తూతూ మంత్రంగా జరుగుతున్నాయి. అన్ని శాఖల అధికారులు హాజరు కావాల్సి ఉండగా ఆ పరిస్థితి కనిపించడం లేదు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి శాఖల అధికారులు మాత్రమే హాజరయ్యారు. ప్రయాసలకోర్చి ఆయా సమస్యల పరిష్కారానికి దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు గంటల సమయం వేచి ఉండి అసహనానికి గురయ్యారు. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని అర్జీదారులు కోరుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

సమస్య: కృష్ణాపురం రామాలయం వీధిలోని కాలువలు పూడికతో నిండిపోయాయి. దుర్వాసన వస్తోంది. - చంద్రరావు

సమాధానం: పూడిక తీయిస్తాం. - సురేష్, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, తొండంగి

కిర్లంపూడి తహసీల్దార్‌గా సాయికిరణ్

కలెక్టర్‌కు మొక్కను అందజేస్తున్న తహసీల్దార్ (ఎఫ్ఏసీ) సాయికిరణ్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కిర్లంపూడి మండలం తహసీల్దార్(ఎఫ్ఏసీ)గా కె. సాయికిరణ్ నియమితులయ్యారు. కిర్లంపూడిలో ఉప తహసీల్దార్‌గా పని చేస్తున్న ఆయనను అక్కడే తహసీల్దార్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ షాన్‌మోహన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

అన్న క్యాంటీన్ పేదల ఆకలి తీరుస్తోంది

జగ్గంపేట గ్రామీణం: అన్న క్యాంటీన్ పేదల ఆకలి తీర్చుతుందని తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు జీను మణిబాబు అన్నారు. ప్రధాన రహదారిలో ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద సోమవారం గోకవరం గ్రామానికి చెందిన కొల్లిపాకుల ప్రకాష్ ఆర్థిక సాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, సుంకవిల్లి సత్యనారాయణ, పీలా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ముందుకు సాగే దారేది

• ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని పంట కాలువలు • కూటమి ప్రభుత్వం రూ.7 కోట్లతో పనులకు ప్రతిపాదన

న్యూస్‌టుడే, తుని గ్రామీణం

అన్నదాతకు అండగా ఉండే సాగునీటి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. నీరు సమృద్ధిగా ఉన్నప్పటికీ శివారు భూములకు చేరే అవకాశం లేకపోవడంతో రైతన్నలకు అవస్థలు తప్పడం లేదు. సాగు నీటి కొరతతో ఆర్థికంగా నష్టపోతున్నారు. నియోజకవర్గంలోని ప్రధాన సాగునీటి కాలువల్లో పేరుకుపోయిన పూడికను ఏళ్లుగా తొలగించకపోవడంతో తుప్పలు, చెత్తతో నిండిపోయి సాగునీటి కాలువలు మురుగు కాలువలను తలపిస్తున్నాయి. రబీ సీజన్ రానున్న నేపథ్యంలో కాలువల ఆధునికీకరణకు చర్యలు తీసుకోవాలని పంట భూములకు పూర్తిస్థాయిలో నీరందేలా అధికారులు చొరవ చూపాలని రైతులు కోరుతున్నారు.

తేటగుంట వద్ద జీలకాక కాలువ దుస్థితి

నియోజకవర్గంలో ఇదీ పరిస్థితి..

నియోజకవర్గంలో తుని, తొండంగి, కోటనందూరు మండలాల పరిధిలో సుమారు 84 సాగునీటి చెరువులున్నాయి. వీటి పరిధిలో సుమారు 30 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఆయకట్టు పరిధిలో పంట భూములకు సాగునీరు అందించేందుకు ఒక దానికి ఒకటి అనుసంధానం చేస్తూ సుమారు 18 కిలోమీటర్ల పొడవునా కాలువలు ఉన్నాయి. కోటనందూరు పైన ఉన్న రౌతులపూడి, తుని మండలానికి ఎగువన ఉన్న శంఖవరం మండలం మీదగా వాగులు వంకలు నుంచి వచ్చే నీరు పాయకరావు పేట, తొండంగి మండల చెరువులకు, తాండవ నదికి అనుసంధానం చేశారు. అయితే అవి ప్రస్తుతం పూర్తిగా పూడికతో నిండిపోవడంతో నీరు ముందుకు కదలని పరిస్థితి. రైతులు శ్రమదానం చేస్తూ కాలువలను తాత్కాలికంగా మెరుగు పర్చుకుంటున్నారు. చెరువు గట్టువ పడుతున్న గండిలను రైతులు తమ సొంత నిధులతో పూడ్చుకుంటున్నారు.

ఆధునికీకరణకు ప్రతిపాదన

సాగునీటి కాలువల ఆధునికీకరణపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించడంతో మైనర్ ఇరిగేషన్ శాఖ అంచనాలు సిద్ధం చేసింది. సుమారు నియోజకవర్గ పరిధిలో ఈ వ్యవస్థను మెరుగుపర్చేందుకు రూ. 7 కోట్లతో ప్రతిపాదన చేసినట్లు సంబంధిత శాఖ ఏఈ భవానీ తెలిపారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన వెంటనే పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

ఏలేశ్వరం కాలువ పరిస్థితి..

ఏలేశ్వరం, ప్రత్తిపాడు: ఏలేశ్వరం పట్టణంలో ప్రధాన రహదారి పక్కన ఉండే ఏలేశ్వరం పంట కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడంతో పాటు కాలువ ఆక్రమణలకు గురవుతోంది. పట్టణ సమీపంలోని తిమ్మరాజు చెరువుకు 36 అడుగుల బంద కాలువలో ఏలేశ్వరం ఒకటి. పట్టణంలో 8 కిలోమీటర్ల పొడవునా.. ప్రయాణించే ఈ కాలువ ఆధారంగా సుమారు 5వేల ఎకరాల సాగు జరుగుతోంది. ఈ కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను ఏటా రెండు సార్లు తొలగిస్తే తప్ప నీరు ముందుకు పారే పరిస్థితి లేదు. ఇందుకు ఏడాదికి రూ.లక్షలు ఖర్చవుతోంది. ఏలేశ్వరంలో నిత్యం 8 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. వీటిలో సగం పాలిథిన్ కవర్లు, గ్లాసులు, సీసాలే ఉంటున్నాయి. 6 అడుగుల వెడల్పు, 4 అడుగుల లోతు మాత్రమే ఉంటుంది. వ్యర్థాలను అదుపు చేయలేని పరిస్థితిలో పంటలకు కలుషిత నీరే అందించాల్సి వస్తోంది.

భావప్రకటనకు వ్యవహారిక భాష అనుకూలం

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సమాజంలో మార్పులు, సమస్యలు, జీవన విధానాన్ని ప్రతిబింబించడంలో అన్ని వర్గాల ప్రజలు సాహిత్యాన్ని సులభంగా అర్థం చేసుకునేలా, భావప్రకటనకు వ్యవహారిక భాష అనుకూలమైన మాధ్యమంగా నిలుస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దేవరపల్లి చెన్నారావు అన్నారు. 'వ్యవహారిక భాష - ఆధునిక సాహిత్యం'పై జాతీయస్థాయి వెబినార్‌ను సోమవారం కళాశాలలో నిర్వహించారు. కళాశాల విద్యా కమిషనర్ డా.కె. నారాయణభరత్ గుప్తా, జాయింట్ డైరెక్టర్ చెప్పెడి కృష్ణ ముఖ్య వక్తలుగా వెబినార్‌లో ప్రసంగించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఆధునిక కాలంలో రచయితలు, కవులు తమ రచనల్లో వ్యవహారిక భాషను విస్తృతంగా ఉపయోగిస్తున్నారన్నారు. వివిధ కళాశాలలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు వెబినార్‌ను ఆసక్తిగా తిలకించారన్నారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని వినతి

శంఖవరం, న్యూస్‌టుడే: మండలంలోని కత్తిపూడిలో దోమలు పెరిగిపోవడంతో గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారని.. నివారణకు పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గాబు సుభాష్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు సోమవారం పంచాయతీ కార్యదర్శి మధుశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. కాలువల్లో పూడికలు తొలగించి పారిశుద్ధ్యం మెరుగుపరచాలని కోరారు. తుని ఆత్మ కమిటీ వైస్ ఛైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం, శ్రీను తదితరులు ఉన్నారు.

కల్వర్టు పరిశీలన

గండేపల్లి: మండల కేంద్రమైన గండేపల్లి శివాలయం నుంచి మంచినీటి చెరువు మీదుగా జాతీయ రహదారికి వెళ్లే మార్గంలో కల్వర్టు నిర్మాణం చేపట్టేందుకు ఆర్అండ్‌బీ అధికారులు సోమవారం పరిశీలించారని.. నిర్మాణ వ్యయాన్ని అంచనా వేశారని స్థానిక తెదేపా నాయకుడు బొల్లంరెడ్డి రామకృష్ణ తెలిపారు.

మాట్లాడుతున్న జడ్జి గోపీనాథ్

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రత్తిపాడు: ప్రత్తిపాడు జేఎఫ్‌సీఎం కోర్టులో మార్చి 14న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి ఎల్.గోపీనాథ్ సూచించారు. అదాలత్‌కు సంబంధించి సోమవారం ప్రత్తిపాడు, అన్నవరం, ఏలేశ్వరం, కిర్లంపూడి పోలీసు అధికారులతో, న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. బెంచి కోర్టు మేజిస్ట్రేటు శారదామణి, ప్రత్తిపాడు సీఐ సూర్య అప్పారావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్. చిట్టిబాబు, న్యాయవాదులు ఎ.సుగుణ, దేవి తదితరులు పాల్గొన్నారు.

కూటమితో రహదారులకు మహర్దశ

శంఖవరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రాకతో రహదారులకు మహర్దశ కలిగిందని రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు అన్నారు. మండలంలోని నెల్లిపూడి శివారు శాంతి ఆశ్రమం అడ్డు రోడ్డు నుంచి ఎస్.జగ్గంపేట మీదుగా శంఖవరం వరకు రూ. 4.07 కోట్లతో మంజూరైన రహదారి నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలను కలుపుతూ రహదారులు నిర్మాణం చేపడుతున్నామన్నారు. ప్రత్తిపాడు ఏఎంసీ ఛైర్మన్ బద్ది మణి, జిల్లా అధికార ప్రతినిధి రమణ, నాయకులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో పాల్గొన్న వెన్నా ఈశ్వరుడు, తదితరులు

లెక్కిస్తున్న సిబ్బంది, శ్రీవారి సేవకులు

లోవ హుండీ ఆదాయం లెక్కింపు

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: తలుపులమ్మ అమ్మవారి లోవ దేవస్థానం హుండీ ఆదాయం లెక్కింపు ఎంఎస్ఎన్ ఛారిటీస్ సహాయ కమిషనర్ సీహెచ్ సురేష్‌నాయుడు పర్యవేక్షణలో సోమవారం జరిగింది. 66 రోజులకు సంబంధించి హుండీల ద్వారా రూ. 46.21లక్షల ఆదాయం వచ్చినట్లు దేవస్థానం డిప్యూటీ కమిషనర్ విశ్వనాథరాజు తెలిపారు. ఆలయ నిబంధనల మేరకు దేవస్థానం బ్యాంక్ ఖాతాలో జమచేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, శ్రీవారి సేవకులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

కరాటేలో చిన్నారుల సత్తా

తుని, న్యూస్‌టుడే: రామచంద్రపురంలో జరిగిన అంతర్రాష్ట్ర కరాటే ఛాంపియన్‌షిప్-2026 పోటీలో తుని పట్టణానికి చెందిన జపాన్ కరాటే మార్షియల్ ఆర్ట్స్ గోజురే స్టైల్, షోటోకాన్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన 14 మంది విద్యార్థులు కటా, కుమిటీ విభాగాల్లో 20 బంగారు, 5 రజత పతకాలు సాధించినట్లు శిక్షకుడు డి.సతీష్ తెలిపారు. జపాన్ స్టోటోకాన్ కరాటే ఇన్‌స్టిట్యూట్ విద్యార్థి మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించినట్లు శిక్షకుడు ఎస్.రమణ తెలిపారు.

పతకాలు అందుకున్న విద్యార్థులతో శిక్షకులు

మీరూ ఫిర్యాదు చేయవచ్చు..

ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో రోగులకు ఏవిధమైన ఇబ్బందులు వచ్చినా ఫిర్యాదు చేయవచ్చని సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.అన్నపూర్ణ తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఆయా విభాగాల వద్ద ప్రత్యేకంగా 'ఫిర్యాదుల పెట్టె' ఏర్పాటు చేశారు. లిఖితపూర్వకంగా సమస్య తెలియజేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. తరచూ పెట్టెను పరిశీలించి ఆయా ఫిర్యాదులను పరిష్కరిస్తున్నామని తెలిపారు. వైద్యులు, ఆర్ఎంవో, తనను కూడా నేరుగా కలసి ఫిర్యాదులు తెలియజేయవచ్చన్నారు. మెరుగైన వైద్యసేవలు అందించేందుకు నిరంతరం అన్ని విభాగాల వైద్యులు, సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు.

- న్యూస్‌టుడే, తుని పట్టణం

శంఖవరం ఐసీడీఎస్ కార్యాలయం వద్ద..

అంగన్‌వాడీల నిరసన

జగ్గంపేట గ్రామీణం సీఐకి వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీ యూనియన్ నాయకులు

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ పిలుపు మేరకు మండల పరిధి అంగన్‌వాడీ కార్యకర్తలు సోమవారం స్థానిక సీడీపీవో కార్యాలయం ఎదుట నిరసన చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తమ సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని కోరారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం ఇవ్వాలని నినాదాలు చేశారు. అనంతరం సీఐ వైఆర్‌కే శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో బి.సుజాత, రాజేశ్వరి, గంగాభవాని, శుభారత్నం, చంటమ్మ, కుమారి, అనంతలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

శంఖవరం: రౌతులపూడి, శంఖవరం మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు శంఖవరం ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ముఖ ఆధారిత యాప్‌ల వినియోగం తగ్గించడంతోపాటు పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బుల్లమ్మ, రత్నకుమారి, ఆశాజ్యోతి, సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

అన్నవరంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

అన్నవరం, న్యూస్‌టుడే : అన్నవరంలో గుర్తు తెలియని వ్యక్తి సోమవారం మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కొండపై రామాలయం వద్ద ఓ వ్యక్తి (60)కి మూర్ఛ వచ్చి అస్వస్థతకు గురై అపస్మారక స్థితికిలోకి వెళ్లడంతో 108 వాహనంలో తుని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందారు. ఎవరు, ఏ ప్రాంతానికి చెందిన వారు అనే వివరాలు తెలియరాలేదు. సమాచారానికి అన్నవరం పోలీసులను సంప్రదించాలని ఎస్సై ప్రసాద్ తెలిపారు.

చికిత్స పొందుతూ సైకిల్ మెకానిక్...

తుని, న్యూస్‌టుడే: పెట్రోలు దాడిలో తీవ్రంగా గాయపడిన సైకిల్ మెకానిక్ కె.నానాజీ (45) కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందారు. ఎస్సై విజయబాబు తెలిపిన వివరాల మేరకు.. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం శ్రీరాంపురం గ్రామానికి చెందిన కె.నానాజీ, రామభద్రపురం గ్రామానికి చెందిన బైక్ మెకానిక్ రాజుల మధ్య ఈ నెల 18న వివాదం చోటుచేసుకుంది. రాజు, నానాజీపై పెట్రోలు పోసి నిప్పుపెట్టడంతో 50 శాతానికి పైగా శరీరం కాలిపోయింది. వెంటనే తుని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యానికి కుటుంబ సభ్యులు కాకినాడ జీజీహెచ్‌కు తీసుకువెళ్లారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. నిందితుడు రాజుని అరెస్టుచేసి కోర్టుకు హాజరుపరచగా, న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు తెలిపారు.

గుండాటపై దాడి.. ఆరుగురి అరెస్టు

ప్రత్తిపాడు: మండలంలోని ఒమ్మంగి శివారున నిర్వహిస్తున్న గుండాట శిబిరంపై ఎస్సై లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం దాడి చేసి ఆరుగురిని అరెస్టు చేసి రూ.15,700లు నగదు స్వాధీనం చేసుకున్నారు.

శంఖవరంలోని కేజీబీవీ నుంచి వస్తున్న విద్యార్థులు

కోటనందూరులో..

ప్రత్తిపాడులో జాతీయ రహదారి దాటుతూ...

మొదటి రోజు ప్రశాంతం

శంఖవరం, జగ్గంపేట గ్రామీణం, కోటనందూరు, ఏలేశ్వరం, తుని, రౌతులపూడి, ప్రత్తిపాడు, కిర్లంపూడి, న్యూస్‌టుడే: ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు సోమవారం ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ప్రత్తిపాడు, జగ్గంపేట, తుని నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ఆయా పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు విద్యార్థులు ఉదయం 8 గంటలకే చేరుకున్నారు. అధికారులు, సిబ్బంది తనిఖీలు నిర్వహించి 8.45 నుంచి లోపలికి అనుమతించారు. తాగునీటి సదుపాయం కల్పించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చీఫ్ సూపరింటెండెంట్లు, అధికారులు, పోలీసులు పర్యవేక్షించారు. మంగళవారం ఇంటర్ ద్వితీయ ఏడాది పరీక్షలు ప్రారంభమవుతాయి. ● శంఖవరం మండలంలో 622 మందికి 33 మంది, జగ్గంపేట మండలంలో 926 మందికి 63 మంది, కోటనందూరు మండలంలో 295 మందికి, 19 మంది, తుని మండలంలో 2,992 మందికి 139 మంది, రౌతులపూడి మండలంలో 174 మందికి 12 మంది, ప్రత్తిపాడు మండలంలో 468 మందికి 7 మంది, కిర్లంపూడి మండలంలో 991 మందికి 29 మంది గైర్హాజరయ్యారు.

ఏలేశ్వరంలో పరీక్షా గది నంబర్ చూస్తూ..

వైభవంగా వెంకన్న కల్యాణం

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఎన్.సూరవరం గ్రామంలోని లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త చింతంనీడి అబ్బాయి ఆధ్వర్యంలో సోమవారం స్వామివారి కల్యాణం నిర్వహించారు. వేద పండితులు ప్రత్యేక పూజలు, శాంతి హోమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అన్న సమారాధన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, నియోజకవర్గానికి చెందిన సీఐలు, ఎస్సైలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కల్యాణం నిర్వహిస్తున్న ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త అబ్బాయి దంపతులు

శివయ్యకు ప్రత్యేక పూజలు

మండలంలోని తాళ్లూరులోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజాము నుంచే భక్తులు అర్చకులు అభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ● శృంగవరం, ఎం.చామవరం గ్రామాల్లోని శ్రీ ఉమావర్ధిని నాగలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. నందనవనంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణలో భక్తులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, గండేపల్లి, రౌతులపూడి

ఘనంగా తిరుచ్చి ఉత్సవం

మండలంలోని కాట్రావులపల్లిలో శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం విశేష పూజలు నిర్వహించారు. శ్రీమాన్ పాణింగపల్లి సత్యపవన్‌కుమార్ ఆచార్యుల ఆధ్వర్యంలో అర్చక స్వామి సుదర్శనం నాగసీతారామాచార్యులు పర్యవేక్షణలో స్వామివారిని అలంకరించి హోమాలు నిర్వహించారు. విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, అగ్ని ప్రణయనం, కుంభారాధన, ప్రధాన హోమం, లఘు పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి అమ్మవార్లను శేష వాహనంపై ఊరేగించారు. -న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

స్వచ్ఛ రథం ప్రారంభోత్సవానికి పిలవలేదు

జగ్గంపేట గ్రామీణం: మండలంలోని గుర్రంపాలెం పంచాయతీ పరిధిలో జరిగే ఏ కార్యక్రమాలకు తనను పిలవడం లేదని సర్పంచు చీపురుపల్లి లక్ష్మి వాపోయారు. ఇటీవల గ్రామంలో స్వచ్ఛ రథం ప్రారంభోత్సవంలో తనకు సమాచారం ఇవ్వకుండా కూటమి నాయకులే ప్రారంభించేశారని ఆరోపించారు.

కదలలేను.. ఆదుకోరూ...

చిత్రంలో అడుగు తీసి వేయని పరిస్థితిలో తన భార్య సూరాడ మంగ సాయంలో నిలబడి ఉన్న ఈయన పేరు సూరాడ శ్రీను. తొండంగి మండలం దానయ్యపేటకు చెందిన ఇతను చేపల వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషించేవారు.. ఏడాది కిందట పక్షవాతం రావడంతో మంచానికే పరిమితమయ్యారు. ఇతనిపైనే ఆధారపడిన భార్య, ఇద్దరు ఆడపిల్లలు పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. ప్రస్తుతం ఇల్లు గడవటమే కష్టంగా మారింది. ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చే పింఛను మంజూరు చేసి ఆదుకోవాలని వారు కోరుతున్నారు. దీనిపై సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో తన గోడును జిల్లా ఉన్నతాధికారులకు విన్నవించుకోవడానికి వచ్చారు. - ఈనాడు, కాకినాడ

ఆంగ్లంలో ప్రతిభ

విద్యార్థినికి జ్ఞాపిక అందిస్తున్న సెలక్షన్ కమిటీ సభ్యులు

తొండంగి, న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖ సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆంగ్ల భాషా ప్రావీణ్యంపై సోమవారం కాకినాడలో నిర్వహించిన పోటీల్లో తొండంగి పీఎం శ్రీ ఉన్నత పాఠశాల ఏడో తరగతి విద్యార్థులు వై.జలజ, ఐ.తరుణ్ జిల్లాలో ద్వితీయ స్థానంలో నిలిచారని ప్రధానోపాధ్యాయుడు సత్యన్నారాయణ, ఆంగ్ల ఉపాధ్యాయుడు మాకినీడి వీరబాబు తెలిపారు. జిల్లా విద్యాశాఖ సెలక్షన్ కమిటీ విద్యార్థులకు బహుమతులు అందించింది. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

ప్రత్తిపాడు: జిల్లా స్థాయి భాషా ఉత్సవాల్లో భాగంగా ప్రత్తిపాడు జడ్పీ ఉన్నత పాఠశాల ఏడో తరగతి విద్యార్థిని సగరపు ప్రవల్లిక చేసిన ఝాన్సీ లక్ష్మీభాయి ఏకపాత్రాభినయానికి ప్రథమ స్థానం దక్కిందని ప్రధానోపాధ్యాయుడు జాన్ ప్రసాద్ తెలిపారు. విద్యార్థినులు జ్యోతి, ప్రేక్షణలు తెలుగు పద్యాలు 100, 50 చదివి అందరి మన్ననలు పొందారన్నారు. విద్యాశాఖాధికారుల చేతుల మీదుగా బహుమతులు పొందారని తెలిపారు.

ఉచిత నేత్రవైద్య శిబిరం

కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

కిర్లంపూడి, న్యూస్‌టుడే: శృంగరాయునిపాలెం, ఎస్.తిమ్మాపురం గ్రామంలో సోమవారం కాకినాడ శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి వైద్యులు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 800 మందికి పరీక్షలు చేశారు. ఆసుపత్రిలో ఉచితంగా 350 మందికి కళ్లద్దాలు అందించడంతో పాటు, 70 మందికి శుక్లం ఆపరేషన్లు చేసేందుకు కృషి చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బూరుగుపూడి సర్పంచి పాటంశెట్టి సూర్యచంద్ర శిబిరాన్ని పర్యవేక్షించారు.

రాచపల్లిలో హోమియో..

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: విశ్వమానవతా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని రాచపల్లిలోని అరుణాచలేశ్వర దేవస్థానంలో ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. డాక్టర్ మంతిన వీనీల, తదితరులు వైద్యులు సేవలందించారు. మందులు పంపిణీ చేశారు.

ఆలయ నిర్మాణానికి నిధుల మంజూరు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: మండలంలోని లింగంపర్తి గ్రామంలోని పురాతన రామాలయాన్ని పునఃనిర్మించేందుకు సోమవారం కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు. అగ్నికుల క్షత్రియ సంఘ సభ్యులు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరడంతో ఆమె స్పందించి రూ.10 లక్షలు మంజూరు చేశారు. తెదేపా, జనసేన, భాజపా, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నెల్లిపూడిలో పల్లెనిద్ర

శంఖవరం, న్యూస్‌టుడే: మండలంలోని నెల్లిపూడి గ్రామంలో సోమవారం రాత్రి అన్నవరం అదనపు ఎస్సై ప్రసాద్ పల్లెనిద్ర చేశారు. శాంతి భద్రతలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు రామారావు, రామకృష్ణ, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

On Instructions by my Client M/s Shriram Finance Ltd., Aryapuram Branch, Rajamahendravaram-1 issue this Notice to General Public. My Client Intends to Sanction loan to Karri Ramachandra Reddy, S/o Buchireddy Jaggampeta Village and Mandal Previously E.G.Dt Currently Kakinada District on the Security of the below mentioned property belongs to them by way of registered equitable mortgage.

SCHEDULE OF THE PROPERTY/TIES

ACC roof Shed bearing Door No.12-273 in an area of 1403-6 Sq. yards = Ac.0-29 cents = 0-117 hectares on western side out of Ac.0-79 cents in full in sub divided RS No.308-5B1 out of Ac 5-12 cents in RS No.308-5 situated at Jaggampeta Village, within Jaggampeta Gram Panchayati Board, within Jaggampeta Mandal, within Sub Registrar of Jaggampeta, previously E.G.Dist., currently Kakinada District within the following boundaries: **EAST:** Land belongs to Karri Divya Sri; **SOUTH:** Land belongs to Koduri Venkata Rao; **WEST:** Land belongs to claimant; **NORTH:** Cart Passage way Together with electrical service connection and all easement rights (As per Regd. Sale Deed dated 17-01-2025 (Vide Doct No. 1371/25))

PURAMSETTI SATYA RAMESH
K.VENKATA LAKSHMI, ADVOCATES, 79-21-08-6, Sri Lakshmi APt.,-1 Law College Road Rajahmundry. 99665 18871
Dt.23-02-2026, RAJAMAHENDRAVARAM.

(c) eenadu

డిజిటల్ ఆర్థికతకు పెద్దపీట

డేవిడ్ జపోల్స్కీతో కరచాలనం చేస్తున్న మంత్రి ఎంబీ పాటిల్

ఈనాడు, బెంగళూరు : డిజిటల్ ఆర్థికతకు రాష్ట్రం పెద్దపీట వేస్తోందని భారీ పరిశ్రమలు, వాణిజ్యశాఖ మంత్రి ఎంబీ.పాటిల్ అన్నారు. ఆయన సోమవారం బెంగళూరులో ఉత్తర వలయంలో అమెజాన్ కార్పొరేట్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియాలో రెండో అతి పెద్ద కార్పొరేట్ కార్యాలయం బెంగళూరులో ఏర్పాటు చేయటం డిజిటల్ ఆర్థికతతో రాష్ట్రం సాధిస్తున్న ప్రగతికి సంకేతమన్నారు. ఈ ఆర్థికత కారణంగా రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3.80 లక్షలుగా నమోదయ్యింది. దేశంలో ఈస్థాయి తలసరి ఆదాయం మరే రాష్ట్రంలో లేదని మంత్రి గుర్తు చేశారు. దేశానికి రూ.1.6 లక్షల కోట్ల జీఎస్టీ భాగస్వామ్యం, ప్రపంచ ఇన్నోవేషన్ సూచీలో 21వ స్థానం, టెక్ నగరాల సూచీలో భారత ఏకైక నగరంగా బెంగళూరు నిలిచిందని గుర్తు చేశారు. ఇదే సమయంలో ఈ-కామర్స్ విభాగం లోనూ రాష్ట్రం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా అమెజాన్ సీనియర్ ఉపాధ్యక్షుడు డేవిడ్ జపోల్స్కీ మాట్లాడుతూ ఇటీవల దిల్లీలో ముగిసిన ఏఐ సమ్మేళనంలో బెంగళూరు నగర అంకురాలు తయారు చేసిన ఏఐ ఉత్పత్తులు ప్రపంచం దృష్టిని ఆకర్షించాయన్నారు. బెంగళూరు నగరం దేశ ఈ-కామర్స్ విపణికి కేంద్రమన్నారు. వేలాది స్థానిక యువతకు ఉపాధితో పాటు సాంకేతిక పర్యావరణం, శూన్య కర్బన పర్యావరణ వ్యవస్థలు ఈ కార్యాలయంలో ఉన్నాయని సంస్థ ఇండియా మేనేజర్ సమీర్ కుమార్ తెలిపారు.

తప్పు తెలుసుకున్న స్నేహమయి కృష్ణ

మైసూరు, న్యూస్‌టుడే : నగల వ్యాపారి వినోద్- ముడా మాజీ కమిషనర్ నటేశ్ మధ్య ఆడియో దస్త్రాన్ని నమ్మి నేను మోస పోయానని సహ కార్యకర్త స్నేహమయి కృష్ణ విచారం వ్యక్తం చేశారు. పోలీసుల విచారణ సమయంలో తన తప్పును తెలుసుకున్నానని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాలిని రజనీశ్‌కు బేషరతుగా క్షమాపణలు చెప్పానన్నారు. నటేశ్‌కు తాను క్షమాపణలు చెప్పలేదని, చెప్పే అవసరం కూడా లేదని పేర్కొన్నారు. వినోద్ చేసిన ఆరోపణల్లో వాస్తవాలను పోలీసుల విచారణ అనంతరం వెలుగులోకి వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. మరో వైపు బెంగళూరులోని బసవేశ్వరనగర ఠాణాలో పవిత్ర అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదుతో కృష్ణపై కొత్త కేసు నమోదైంది. ఆచార్య మైలారప్పపై తాను పెట్టిన కేసును వెనక్కు తీసుకోవాలని స్నేహమయి కృష్ణ బెదిరిస్తున్నాడని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఆరోపించింది.

మోహన్‌దాస్‌పాయ్ నోట.. అభినందనల మాట!

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : దీపాంజలినగర- పీఈఎస్ కళాశాల మధ్య నైస్ రహదారి అనుసంధానం పనులు పూర్తి కావడం పట్ల పారిశ్రామికదిగ్గజం మోహన్‌దాస్ పాయ్ హర్షం వ్యక్తం చేశారు. చక్కని రహదారిని పూర్తి చేసినందుకు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను ట్యాగ్ చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ప్రతిసారీ నగరంలో రహదారులు అధ్వాన స్థితికి చేరాయని, నగర వ్యవహారాల బాధ్యుడు శివకుమార్ ఏ పనినీ పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ వస్తున్న పాయ్ ఇప్పుడు ఒక్కసారిగా ప్రశంసలు గుప్పిస్తూ ట్వీట్ చేశారు. దీపాంజలి నగర కూడలి నుంచి హొసకెరెహళ్లి పీఈఎస్ కళాశాల వరకు 1.5 కి.మీ. మేర నైస్ సంస్థ పూర్తి చేసిన ఈ రహదారితో చుట్టుపక్కల ప్రాంతాల్లో వాహన రద్దీ సమస్యలు గణనీయంగా తగ్గుముఖం పట్టనున్నాయి.

అధిష్ఠానంపై లేఖాస్త్రం

● 31 మంది శాసనసభ్యుల కొత్త గళం ● ముంచుకొచ్చిన మంత్రివర్గ విస్త'రణం'

అధిష్ఠానం.. కింకర్తవ్యం ఏమిటే తేలేదెన్నడు?

ఈనాడు, బెంగళూరు : కాంగ్రెస్ అధిష్ఠానం మరెంతో కాలం మౌనంగా ఉండే అవకాశం లేదు. నాయకత్వ మార్పు విషయంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య- ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లకు మాత్రమే సర్దిచెబితే సరిపోయేది. ప్రస్తుతం వీరికి తోడు అహింద నేతల దండు పదేపదే దిల్లీకి వస్తుండటంతో పార్టీ అగ్రనేతలు ఆలోచనలో పడే పరిస్థితి ఎదురైంది. తాజాగా కొత్తగా విధానసభలో అడుగుపెట్టిన ఎమ్మెల్యేల బృందం పదునైన లేఖాస్త్రాన్ని సంధించటంతో అధిష్ఠానానికి అసలైన సవాలు ఎదురవుతోంది. ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా రాష్ట్ర కాంగ్రెస్‌లో నెలకొన్న సందిగ్ధతను నివారించటమొక్కటే అధిష్ఠానం ముందున్న కర్తవ్యం.

ఆ హస్తమెవరిది?

మొన్నటికి మొన్న 2023 విధానసభ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ సభ్యులు 135 మంది. వీరిలో 38 మంది తొలిసారి ఎన్నికైనవారు. వీరంతా ఎప్పటిలాగే సాధారణ పరిస్థితులుంటే నోరు మెదిపేవారు కాదేమో? ఆరేడు నెలలుగా పార్టీలో నెలకొన్న సందిగ్ధతపై తీవ్రంగా మనోవేదనకు గురవుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ అగ్రనేతలు సీఎం పీఠంపైనే దృష్టి సారించటం, మిగిలిన మంత్రులు ఎమ్మెల్యేలకు అందుబాటులో లేకపోవటంతో కొత్తవారి పరిస్థితి డోలాయమానంలో పడింది. అది ఎంతలా అంటే.. తమ జిల్లాలకు చెందిన మంత్రులు కూడా ఫోన్లకు అందుబాటులో లేకపోవటం, గ్యారంటీల కారణంగా నియోజకవర్గ పనులు మూలన పడటంతో వీరంతా ఏకంగా అధిష్ఠానానికి మొరపెట్టుకోక తప్పింది కాదు. సోమవారం దాదాపు 31 మంది ఎమ్మెల్యేలు లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలా, రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లకు ఏకకాలంలో లేఖాస్త్రాన్ని సంధించారు.

వారి డిమాండ్లివే..

'పార్టీ 135 స్థానాలతో ఘన విజయం సాధించటంలో మా పాత్ర కూడా ఉంది. మేము నియోజకవర్గానికి ఏదో చేస్తామని ఓటర్లు విశ్వాసాన్ని ఉంచారు. ఏడాదిన్నరగా అగ్రనేతలు, మంత్రులెవరూ మా నియోజకవర్గాన్ని పట్టించుకోలేదు. ఇన్‌చార్జ్ మంత్రులు ఏడాది కాలంగా మా నియోజకవర్గానికి రాలేదు. చివరకు ఫోను చేసినా స్పందించటం లేదు.



ఏఎస్ పొన్నణ్ణ



పి.రవికుమార్ గణిగ

ఇక్బాల్ హుస్సేన్

అశోక్ రై

నారా భరత్‌రెడ్డి

డాక్టర్ పరమేశ్వర్

డీకే- సిద్ధు రాజకీయ నాటకం.. తుది ఘట్టం

కనీసం మంత్రివర్గ విస్తరణ లేదా ప్రక్షాళన చేస్తే మా పరిస్థితి మెరుగుపడుతుంది. దేశంలో చాలా రాష్ట్రాల్లో తొలిసారి ఎమ్మెల్యేలు మంత్రులయ్యారు. కొన్ని చోట్ల ఏకంగా ముఖ్యమంత్రులే అయ్యారు. మాకు ఎవరి నాయకత్వం ఉన్నా ఒకటే. కొత్త మంత్రివర్గంలో చోటి కల్పిస్తే మా ఎన్నికకు ఓ అర్థం చెప్పినట్లు అవుతుంది' అంటూ ఎమ్మెల్యేల బృందం ఈ లేఖలో ఏకరవు పెట్టింది. ఈ 31 మందిలో రవికుమార్ గణిగ, ఏఎస్. పొన్నణ్ణ, బీబీ చిమ్మనకట్టి, అశోక్ రై, ఎన్‌టీ శ్రీనివాస్, ఏసీ శ్రీనివాస్, ఇక్బాల్ హుస్సేన్, బి.దేవేంద్ర, నారా భరత్‌రెడ్డి, నయన మోటమ్మ, శివగంగ బసవరాజ్, మహేంద్ర తమ్మణ్ణ తదితరులున్నారు. వీరిలో దాదాపు 18 మంది డీకే మద్దతుదారులు కావటంతో ఈ లేఖ రాజకీయ వర్గాల్లో మరింత ఆసక్తి రేకెత్తిస్తోంది.

అహింద ఒత్తిడి

మంత్రి సతీశ్ జార్ఖిహొళి నేతృత్వంలో అహింద (అల్ప సంఖ్యాక- హిందుళిద- దళిత) నేతల బృందం గత నాలుగు రోజుల్లో రెండు సార్లు దిల్లీకి వెళ్లింది. వెళ్లిన ప్రతిసారీ మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్‌తో సుదీర్ఘంగా చర్చిస్తోంది. ఈ బృందంలో ఎస్టీలు, ఎస్సీలు, అల్ప సంఖ్యాక నేతలుండగా వీరు సిద్ధరామయ్య, డీకేలకు ప్రత్యామ్నాయ నాయకత్వం కోసం అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే సందర్భంగా సిద్ధు తాజాగా తన ఎక్స్‌లో పోస్ట్ చేసిన వ్యాఖ్యల్లో దళితనేతకు ముఖ్యమంత్రి అవకాశం అనే ప్రస్తావన తెచ్చి ఆ సముదాయ నేతల్లో ఆశలు రేకెత్తించారు. తాను కాకపోతే దళిత నేతకు పట్టం కట్టాలని అధిష్ఠానం ముందు డిమాండ్ పెట్టినట్లు తెలుస్తోంది. ఈ వ్యాఖ్య వైరల్‌గా మారగానే డాక్టర్ జి.పరమేశ్వర్- కేంద్ర మంత్రి కుమారస్వామి ప్రత్యేక భేటీ మరో చర్చకు దారి తీసింది. కుమారస్వామి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పరమేశ్వర్ ఉపముఖ్యమంత్రిగా ఉండటం ఇక్కడ ప్రస్తావించాల్సిన అంశం. పరమేశ్వర్ నాయకత్వానికి ఎమ్మెల్యేల ఓటింగ్ అనివార్యమైతే మద్దతిచ్చేందుకు మేము సిద్ధమని కుమారస్వామి హామీ ఇచ్చారని తెలుస్తోంది. ఈ పరిణామాలు పార్టీ పునాదులకు బీటలు వాల్చకముందే అధిష్ఠానం అప్రమత్తం కావాల్సి ఉంది.

ప్రియమైన ప్రాణం కరిగిపోయిందిలా..

హాసన, న్యూస్‌టుడే : వారిద్దరికీ చాన్నాళ్లుగా ద్విచక్రవాహనాల్లో పేరొందిన బుల్లెట్ నడపాలని కోరిక. రోజూ స్కూటీలు, స్కూటర్లు సవారీ చేస్తున్నా.. ఆ బండి నడపాలని ఉబలాటపడటమే ప్రాణం మీదకు తెచ్చింది. ఓ మిత్రుడిని అడిగి ఆ వాహనాన్ని సమకూర్చుకున్నా.. దాన్ని నడిపే విధానంలో మెలకువలు తెలియక ముప్పు తెచ్చుకున్నారు. హాసన శివార్లలోని పారిశ్రామిక వాడ వద్ద ఆదివారం రాత్రి సంభవించిన రోడ్డు ప్రమాదంలో ప్రియ (23) అనే యువతి దుర్మరణం చెందింది. ఆమె స్నేహితురాలు స్వాతి (24) తీవ్రంగా గాయపడింది. వీరిద్దరూ ఎంఎస్సీ చివరి సంవత్సరం విద్యార్థినులు. తలకు శిరస్త్రాణం ధరించకుండా బుల్లెట్‌ను నడుపుతున్న సమయంలో ఓ స్పీడ్‌బ్రేకర్ వద్ద జోరుగా వెళుతున్న వాహనం అదుపు తప్పి కిందపడింది. శిరస్త్రాణం ధరించక పోవడంతో ప్రియ తల పగిలి ఆసుపత్రికి తీసుకువెళ్లేలోగా మరణించింది. స్థానిక ఆసుపత్రిలో స్వాతికి చికిత్స అందించి, మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలించారు.

తడ'బడి'న బండి

బెంగళూరు (యశ్వంతపుర) : రాజధాని నగరంలో ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు సోమవారం అదుపుతప్పింది. బ్రేకులు దెబ్బతిని ప్రమాదానికి గురైంది. మహాలక్ష్మీ లేఔట్ రహదారిపై పది మంది విద్యార్థులను తీసుకెళుతున్న సమయంలో అది ఓ విద్యుత్తు స్తంభాన్ని ఢీకొంది. సమాచారం అందుకున్న మల్లేశ్వరం సంచార ఠాణా పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. స్థానిక శాసనసభ్యుడు గోపాలయ్య విద్యార్థులను పరామర్శించారు.

అకారణంగా అరెస్టు: భైరతి

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : రౌడీషీటరు బిక్లు శివ హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యే భైరతి బసవరాజ్‌కు పరప్పన అగ్రహార కారాగారం అధికారులు '1864' నంబరును కేటాయించారు. తాను చేయని తప్పునకు అరెస్టయ్యానని కారాగారంలో బసవరాజ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారని సమాచారం. తనకు, శివ కుటుంబానికి మొదటి నుంచి గొడవలు ఉన్నాయని, అతడ్ని హత్య చేయించవలసిన అవసరం లేదని సన్నిహితుల వద్ద ఆక్రోశించారు. గురువారంతో ఆయన న్యాయనిర్బంధం ముగియనుంది.

ఏటీఎం కేంద్రంలో దోపిడీయత్నం

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : ఓ ఏటీఎం కేంద్రంలో నిందితులు దోపిడీకి సోమవారం తెల్లవారు జామున విఫలయత్నం చేశారు. హలసూరు గేట్ పోలీసుఠాణా పరిధి కబ్బన్‌పేటలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఏటీఎం కేంద్రంలో యంత్రాన్ని పగులగొట్టేందుకు ప్రయత్నించారు. యంత్రం కదలకపోవడంతో దుండుగులు తోక ముడిచారని దర్యాప్తు అధికారులు గుర్తించారు. దుండగులు వెళ్లిపోయాక వచ్చిన కొందరు వినియోగదారులు ఈ విషయాన్ని పోలీసులకు వెల్లడించడంతో వారు దర్యాప్తు ప్రారంభించారు.

నమ్మితే.. నట్టేట ముంచాడు

● హలో.. ఎప్పుడూ ఇంట్లోనే ఉంటావా? అలా మా ఇంటి వరకూ రావచ్చుకదా. ఇక్కడ ఎవరూలేరు. కాసేపు ఇద్దరం ముచ్చట్లాడుకోవచ్చు. నీవేమీ భయపడాల్సింది లేదు. నా మిత్రుడు కూడా తోడుగా ఉంటాడు. నిన్ను క్షేమంగా ఇంటికి వెనక్కి పంపడం నాదీ పూచీ. సరేనా..?' అంటూ డిక్సిన్ బతిమాలుతుంటే ఆమె కాదనలేక పోయింది. 'సరే.. వస్తా. కాసేపు మాట్లాడతా' అంటూ ఉత్సాహంగా బయలుదేరింది. ఆమె (19) డిక్సిన్ ఇంటికి చేరుకునే సరికి అక్కడ అతని మిత్రుడు నిఖిల్ ఉన్నాడు. ముగ్గురూ కాసేపు హాయిగా మాట్లాడుకున్నాక.. ఆమెకు శీతల పానీయం అందించారు. ఎంతో ఆనందంగా అందుకుని అలా.. గుటకలేస్తూ సీసా ఖాళీ చేసింది. అంతే..

● కట్ చేస్తే.. డిక్సిన్ నుంచి వచ్చిన ఓ వీడియో చూసి ఆమె కళ్లు బైర్లు కమ్మేలా చేశాయి. కాళ్లకింద భూమి కదిలిపోయినంత పనైంది. ఆ రోజు ఇద్దరూ కలిసి అందించిన శీతల పానీయం కారణంగా ఆమె స్పృహతప్పి పడిపోయింది. అదే అదునుగా మృగాళ్లిద్దరూ ఆమెపై పడ్డారు. అంతటితో వదిలారా.. ఇదిగో ఇలా వీడియో తీసి ఆమెకే పంపారు. 'నాకు తెలుసు మీ ఇంట్లో దండిగా డబ్బు ఉందని. రూ.లక్షలు వెంటనే కావాలి. పంపిస్తావో.. ఈ వీడియోలు అందరూ చూసేలా చేస్తావో నీ ఇష్టం' అంటూ హెచ్చరించడంతో దిక్కుతోచని పరిస్థితి. చక్కగా కళాశాలలో చదువుకోవాలని తల్లిదండ్రులు స్వేచ్ఛ ఇస్తే.. ఈ మృగాళ్ల బారిన పడ్డానే అంటూ కన్నీరు మున్నీరైంది. అలా ఆవహించిన అచేతనత్వాన్ని ఒక్కసారిగా వదిలించుకుని రాజధాని నగరంలోని అమృతహళ్లి ఠాణా మెట్లెక్కింది. పక్కా ఆధారాలతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. పశ్చిమబెంగాల్‌కు చెందిన నిందితుడు డిక్సిన్, అతని మిత్రుడి వేట ప్రారంభించారు.

-న్యూస్‌టుడే, యశ్వంతపుర

కణజాల సేకరణకు కొత్త విధానం

శస్త్రచికిత్సలో పాల్గొన్న వైద్య బృందం

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : ప్రారంభ దశలోనే ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను గుర్తించేందుకు కర్ణాటకలో మొదటిసారిగా 63 ఏళ్ల మహిళకు న్యావిగేషన్ ఆధారిత బ్రాంకోస్కోపీని నిర్వహించామని బన్నేరుఘట్టలోని ఫోర్టిస్ ఆసుపత్రి వైద్యులు ప్రకటించారు. ఈ తరహా పరీక్ష విధానంతో ఊపిరితిత్తుల నుంచి కణజాలాన్ని తేలికగా సేకరించవచ్చని (బయాప్సీ) ఆసుపత్రి వైద్య నిపుణుడు డాక్టర్ శ్రీవత్స తెలిపారు. బయాప్సీ అనంతరం రోగి త్వరగా కోలుకునేందుకు ఈ విధానం సహకరిస్తుందని చెప్పారు. ఊపిరితిత్తుల మధ్య భాగం నుంచి 2 సెంమీ పరిమాణంలోఉన్న గడ్డను తొలగించేందుకు ముందస్తుగా బయాప్సీ చేశామన్నారు. అది క్యాన్సర్ కణజాలమని పరీక్షల్లో గుర్తించామని తెలిపారు. తక్కువ సమయంలో, కచ్చితత్వంలో బయాప్సీ పరీక్ష చేసేందుకు నేవిగేషన్ బ్రాంకోస్కోపీ సహకరిస్తుందని ఆయన వివరించారు. బయాప్సీ పరీక్షల్లో వైద్యులు, వైద్యేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి సాధనకు ఉద్యమపథం



వేదికపై తాపీ పనిలో మమేకమైన సిద్ధు, శివుడు

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అమలులోకి తీసుకువచ్చిన ప్రజాదరణ పొందిన పథకాలను కేంద్ర ప్రభుత్వం బలహీనపరుస్తోందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ధ్వజమెత్తారు. వీజీ జీ రామ్ జీ చట్టం.. మునుపటి నరేగా అందించిన ఉపాధి హామీని భూస్థాపితం చేస్తోందని ఆరోపించారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తిరిగి కొనసాగించాలని డిమాండ్ చేస్తూ చిక్కబళ్లాపురలో సోమవారం నిర్వహించిన జనజాగృతి ఆందోళనను ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, మంత్రులు సుధాకర్, భైరతి సురేశ్, కాంగ్రెస్ వ్యవహారాల బాధ్యుడు రణదీప్ సింగ్ సూర్జేవాలా తదితరులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కర్ణాటకతో పాటు, కాంగ్రెస్, ఇతర విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల హితాన్ని కాపాడడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. కొత్త చట్టంతో కూలి కార్మికులు, ఆదివాసీలు, సన్నకారు రైతులు, మహిళలకు అన్యాయం జరుగుతుందని చెప్పారు. పాత పథకం ద్వారా 12.16 కోట్ల మంది గ్రామీణులకు పని లభించేదని గుర్తు చేశారు. గ్రామ స్వరాజ్యం అనే పరికల్పనకు మన్రేగా శక్తి నింపిందన్నారు. కొత్తగా తీసుకువచ్చిన చట్టం ద్వారా ఇకపై రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం నిధులను కేటాయించవలసి వస్తుందని చెప్పారు. కొత్త చట్టాన్ని రద్దు చేసి, పాత పథకాన్ని కొనసాగించాలని తాము పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్మికులతో కలిసి తలపై నిర్మాణ సామగ్రి పెట్టుకుని సీఎం, డీసీఎం, రణదీప్ సింగ్ సూర్జేవాలా తదితరులు నిరసన వ్యక్తం చేశారు.

తలపై ప్లాస్టిక్ బొచ్చెతో డీకే సందడి

ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు, ఆయా సంఘాల ప్రతినిధుల సమావేశంలో సిద్ధరామయ్య

పేదల సంక్షేమమే పరమావధి

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : విధానసభలో 2026-27వ ఏడాదికి పద్దును ప్రవేశపెట్టేందుకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కసరత్తును సోమవారం కొనసాగించారు. తన నివాస కార్యాలయం కృష్ణలో అధికార పార్టీకి చెందిన వెనుకబడిన వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు, నేతలతో సమవేశమయ్యారు. గత బడ్జెట్‌లో ప్రకటించిన పథకాలు, విడుదలైన నిధులు, ఆయా నియోజకవర్గాల్లో ఆగిన పనులకు సంబంధించి ఎమ్మెల్యేల నుంచి వివరాలు తీసుకున్నారు. పథకాలు ఆగేందుకు కారణాలపై ఆరా తీశారు. వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ఈసారి సమగ్రంగా నిధులు కేటాయిస్తామని నేతలకు సీఎం హామీ ఇచ్చారు. అంతకు ముందు దళిత సంఘర్షణ సమితి నేతలతో పాటు షెడ్యూల్డు కులాలు, తెగలకు చెందిన నేతలతో బడ్జెట్‌కు ముందస్తు సభను సిద్ధరామయ్య నిర్వహించారు. వారి వినతులనూ పరిశీలించారు. సంక్షేమ పథకాలకు పెద్దపీట వేయడానికే నిర్ణయించామని నేతలకు హామీనిచ్చారు. జనరంజక పాలనకు ఉపకరించే రీతిలో నిధుల కేటాయింపు ఉంటుందన్నారు.

గళమెత్తిన దివ్యాంగులు

స్వాతంత్ర్య ఉద్యానవనంలో ధర్నా చేస్తున్న దివ్యాంగులు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బెంగళూరు స్వాతంత్ర్య ఉద్యానవనంలో కర్ణాటక దివ్యాంగుల సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ శాఖల్లో కేటాయించిన ఉద్యోగాలను భర్తీచేయాలని, సంక్షేమ నిధులు పూర్తిస్థాయిలో వ్యయం చేయాలని వారు నినదించారు. ప్రభుత్వ నియామకాల్లో ఐదు శాతం రిజర్వేషన్ పూర్తి స్థాయిలో అమలు చేయాలని సమాఖ్య నేతలు డిమాండ్ చేశారు. దివ్యాంగులపై జరుగుతున్న దాడులను నియంత్రించి రక్షణ కల్పించాలని కోరారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా చట్టాలను సవరించాలని ఒత్తిడితెచ్చారు.

ఠాణా కూల్చివేత

నిజమే.. ఠాణాను కూల్చివేస్తున్నారు. ప్రజోపయోగ పనుల కోసం ఈ పని చేయక తప్పిందికాదు. హుబ్బళ్లిలో కీలకమైన ఓ ఉపరితల వంతెన పనుల కోసం ఉపనగర ఠాణా కూల్చివేత పనులు సోమవారం ప్రారంభించారిలా

- న్యూస్‌టుడే, హుబ్బళ్లి

తాఖీదులకు స్పందించని రణవీర్

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : తుళునాడు దైవాలను అవమానించి, దూషించిన ఆరోపణలు ఎదుర్కొంటున్న బాలీవుడ్ నటుడు రణవీర్‌కు హైగ్రౌండ్స్ ఠాణా పోలీసులు ఇచ్చిన నోటీసులకు స్పందించలేదు. గోవాలో ఇటీవల నిర్వహించిన ఫిలింఫేర్ అవార్డుల కార్యక్రమంలో కాంతార చిత్రం గురించి మాట్లాడుతూ, నట, దర్శకుడు రిషబ్ శెట్టి ముందే అనుచిత వ్యాఖ్యలు, సంజ్ఞలు చేశారు. దీనిపై న్యాయవాది ప్రశాంత్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణకు హాజరు కావాలని పలుసార్లు నోటీసులు ఇచ్చినా, రణవీర్ సింగ్ నుంచి స్పందన రాకపోవడంతో మరోసారి నోటీసులు జారీ చేసి, అనంతరం కోర్టు సహకారంతో విచారణ చేయాలని హైగ్రౌండ్స్ పోలీసులు తీర్మానించారు. మరోవైపు తనపై నమోదైన కేసును రద్దు చేయాలని కోరుతూ రణవీర్ సింగ్ ఉన్నత న్యాయస్థానంలో అర్జీ వేసుకున్నారు. అర్జీ ఈ వారమే విచారణకు వచ్చే అవకాశం ఉంది.

భయాన్ని అధిగమిస్తేనే విజయం!

తన జలవర్ణ చిత్రాన్ని అందుకుంటున్న విశ్రాంత మేజర్ జనరల్ బక్షి

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : యువత అంతరంగ భయాన్ని వీడి ముందడుగు వేస్తే విజయం సొంతం చేసుకోవచ్చని విశ్రాంత మేజర్ జనరల్ జీడీ బక్షి విద్యార్థులకు పిలుపునిచ్చారు. దేశ ప్రేమ అంటే అది కేవలం మాట మాత్రమే కాదని, జీవన విధానమని పేర్కొన్నారు. మారతహళ్లి వాగ్దేవి విలాస విద్యాసంస్థలో 'పుటాణి ప్రపంచ' పేరిట నిర్వహిస్తున్న బాలల ఉత్సవాన్ని ప్రారంభించి, తాను రచించిన 'బియాండ్ ఫియర్' పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. సైనిక అధికారిగా తన సేవా అవధిలో తీసుకున్న నిర్ణయాలు, పోరాటాలను విద్యార్థులకు వివరించారు. ప్రముఖ సైకత శిల్పి సుదర్శన్ పట్నాయక్ రూపొందించిన తన శిల్పం చక్కగా ఉందని మెచ్చుకున్నారు. సంస్థ సీఈఓ కె హరీశ్, ట్రస్టీలు, ప్రిన్సిపల్, బోధన సిబ్బంది వేడుకల్లో పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

అంతర్జాతీయ ఈతపోటీల్లో గోపీచంద్ సత్తా

ప్రజాప్రతినిధులు, అధికారుల ప్రశంసలు

బళ్లారి, న్యూస్‌టుడే: కృషి, పట్టుదల ఉంటే అవయ లోపం అడ్డురాదు.. దేన్నైనా సాధించవచ్చని గోపీచంద్ నిరూపించాడు.. ఆస్ట్రేలియాలో జరిగిన ప్రపంచ పారా స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో ద్వితీయ స్థానంలో నిలిచి బళ్లారికి కీర్తిప్రతిష్ఠలు తెచ్చాడు. ఈనెల 16 నుంచి 21 వరకు ఆస్ట్రేలియాలో అంతర్జాతీయ స్థాయి పారా స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో బళ్లారికి చెందిన గోపీచంద్ కర్ణాటక తరపున ప్రాతినిధ్యం వహించాడు. 4×100 మీటర్ల మిడ్ రిలేలో ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకాన్ని సొంతం చేసుకున్నాడు. బళ్లారి జిల్లా నుంచి పారా స్విమ్మర్‌కు వచ్చిన మొదటి అంతర్జాతీయ పతకం సాధించి రికార్డ్ సృష్టించాడు.

ఆస్ట్రేలియాలో ఈతకొలను వద్ద భారత జాతీయ పతాకంతో గోపీచంద్

అనుకోని ప్రమాదం..

సండూరు తాలూకాలో దరోజి గ్రామానికి చెందిన రాజశేఖర్, వసంతల కుమారుడు గోపీచంద్. దరోజీలో రెండో తరగతి చదువుతున్న సమయంలో 2014 నవంబరు 16న రోడ్డు దాటుతున్న సమయంలో కేఎస్‌ఆర్టీసీ బస్సు ఢీకొని రెండు కాళ్లు పోయాయి. చికిత్స చేయించినా ప్రయోజనం లేకపోవడంతో వైద్యులు కాళ్లు తొలగించారు. అయినా గోపీచంద్ తనలో ఉన్న కృషి, పట్టుదలను వదల్లేదు. 2016 నుంచి ప్రముఖ ఈత శిక్షకురాలు రజని లక్క సాయంతో తర్ఫీదు పొందాడు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించడంపై పలువురు గోపీచంద్‌లో విశేష ప్రతిభ ఉందని గుర్తించారు. బెంగళూరులో ప్రముఖ అంతర్జాతీయ ఈత శిక్షకుడు శరత్ గైక్వాడ్ వద్ద శిక్షణ తీసుకున్నాడు. ఆరేళ్లుగా 16 అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాల్లో జరిగిన పోటీల్లో పాల్గొన్నాడు. శ్రీలంకలో నిర్వహించిన పారా స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొని రెండు బంగారు పతకాలు సాధించాడు. కర్ణాటక ప్రభుత్వం తరపున మొదటి సారిగా ఆస్ట్రేలియాలో జరిగిన ఈత పోటీల్లో పాల్గొని తన సత్తా చూపించి ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు బి.నాగేంద్ర, నారా భరత్‌రెడ్డి, డీసీ కె.నాగేంద్రప్రసాద్, ఎస్పీ డా.డి.సుమన్ పెన్నేకర్, జిల్లా పంచాయతీ సీఈవో మహమ్మద్ హ్యారీస్ సుమైర్, తదితరులు అభినందించారు. గోపీచంద్‌తో బళ్లారికి అంతర్జాతీయ స్థాయిలో పేరు రావడంతో సంతోషంగా ఉందని అభినందించారు.



ఈతలో శిక్షణ తీసుకుంటున్న గోపీచంద్

ఎప్పుడూ కుంగిపోలేదు

తన కుమారుడికి ప్రమాదంలో రెండు కాళ్లు పోయినా..మేం ఎంతో కుంగిపోయాం..అయినా గోపీచంద్ ఏనాడు కుంగిపోలేదు. అతని మొహంలో ఆ బాధ కనిపించలేదు. బళ్లారిలో ద్వితీయ పీయూసీ చదువుతూనే బెంగళూరులో శిక్షణ తీసుకుని అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించడం సంతోషంగా ఉందని గోపీచంద్ తండ్రి రాజశేఖర్ తెలిపారు.

పవన విద్యుత్తు పనులతో రైతుల్ని కష్టపెడతారా?

కొప్పళలో పవన విద్యుత్తు సంస్థల ప్రతినిధులతో చర్చిస్తున్న మంత్రి శివరాజ్ తంగడిగి

గంగావతి,న్యూస్‌టుడే: రైతులకు ఇబ్బంది కలుగకుండా పవన విద్యుత్తు పనులు చేసుకోవాలని మంత్రి శివరాజ్ తంగడిగి నిర్మాణ సంస్థలకు సూచించారు. ఆయన సోమవారం పవన విద్యుత్తు సంస్థల ప్రతినిధులతో సమావేశమై చర్చించారు. 60 నుంచి 70 టన్నుల సామర్థ్యం ఉన్న భారీ వాహనాల సంచారంతో రహదారులు, రైతుల పొలాలకు హాని కలుగుతోందన్న ఫిర్యాదులు అందాయన్నారు. తమ సమస్యలకు పవన విద్యుత్తు స్పందించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారన్నారు. అవి పునరావృతం కారాదన్నారు. పవన విద్యుత్తు కావాలి అదే సమయంలో తమకు తోచినట్లు పనులు చేయడం సమంజసం కాదన్నారు. దీనివల్ల సమస్యలు ఎదురైతే ప్రజలు తమను నిలదీస్తారన్నారు. సీఎస్‌ఆర్ నిధులతో రహదారులు అభివృద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో పాలనాధికారి సురేశ్ ఇట్నాళ, లోక్‌సభ సభ్యుడు రాజశేఖర్, కుష్టగి శాసనసభ్యుడు దొడ్డన గౌడ పాల్గొన్నారు.

బాలికపై అతిథి ఉపాధ్యాయుడి అత్యాచారం?

కంప్లి, న్యూస్‌టుడే: ఓ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదివే 11 ఏళ్ల విద్యార్థినిపై అతిథి ఉపాధ్యాయుడు అత్యాచారం చేశాడంటూ బాలిక తల్లిదండ్రులు, గ్రామస్థులు సోమవారం పాఠశాల ముందు ధర్నా చేశారు. ఈనెల 16న ఉదయం 8.30 గంటలకు అతిథి ఉపాధ్యాయుడు ఇల్లు శుభ్రం చేయాలంటూ బాలికను తన ఇంటికి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడంటూ బాలిక తల్లిదండ్రులు పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు వచ్చేంత వరకు ధర్నా కొనసాగిస్తామని మహిళలు పట్టుబట్టారు. తప్పు చేసిన వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పోలీసులు నచ్చజెప్పి ఆందోళనకారులతో ధర్నా విరమింపజేశారు. గ్రామ నాయకుడు అళ్లళ్లి వీరేశ్ మాట్లాడుతూ సక్రమంగా విధులు నిర్వహించని ఉపాధ్యాయులను బదిలీ చేయాలి. అతిథి ఉపాధ్యాయులను తీసుకుంటే మహిళలకు ప్రాధాన్యమివ్వాలన్నారు. వాల్మీకి నాయక మహాసభ తాలూకా అధ్యక్షుడు నీరగంటి వీరేశ్ మాట్లాడుతూ తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు.

పాఠశాల ముందు ధర్నా చేస్తున్న మహిళలు

పాఠశాల వద్ద గుమిగూడిన జనం

యువతరం స్ఫూర్తి ఛత్రపతి శివాజీ

గంగావతి, న్యూస్‌టుడే: యువతరానికి ఛత్రపతి శివాజీ స్ఫూర్తి ప్రదాత అని కొప్పళ శాసనసభ్యుడు రాఘవేంద్ర హిట్నాళ అన్నారు. ఆయన సోమవారం కొప్పళలో జరిగిన శివాజీ జయంతిలో పాల్గొని మాట్లాడారు. భారతీయులు గర్వించదగ్గ దేశభక్తుడు అన్నారు. శాసనమండలి సభ్యురాలు హేమలతానాయక్, అదనపు జిల్లాధికారి సిద్ధరామేశ్వర, మారుతి, విశ్వనాథ్, గవిసిద్ధప్ప పాల్గొన్నారు.

కొప్పళలో శివాజీకి నివాళులర్పిస్తున్న శాసనసభ్యుడు రాఘవేంద్ర హిట్నాళ

1న జేడీఎస్ కార్యకర్తల సమావేశం

హొసపేటె, న్యూస్‌టుడే: వచ్చే నెల 1న హగరిబొమ్మనహళ్లిలో జేడీఎస్ భారీ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని ఆ పార్టీ హగరిబొమ్మనహళ్లి ఎమ్మెల్యే నేమరాజ్ నాయక్ తెలిపారు. సోమవారం ఆయన హగరిబొమ్మనహళ్లిలో మాధ్యమాలతో మాట్లాడారు. పార్టీ యువ నాయకుడు నిఖిల్ కుమారస్వామి, రాష్ట్రస్థాయి నాయకులు సమావేశంలో పాల్గొంటారని చెప్పారు. నియోజకవర్గంలో, జిల్లాలో పార్టీని బలోపేతం చేయటానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా ఈ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు విడమరచి చెబుతామన్నారు.

భూకబ్జాలపై దద్దరిల్లిన పాలికె సమావేశం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర పాలికె సాధారణ సమావేశం తొమ్మిది నెలలు తర్వాత స్థానిక సమస్యలు, భూ కబ్జాలపై వాడీవేడిగా జరిగింది. అధికార, ప్రతిపక్ష కార్పొరేటర్లు కబ్జాలను తెరపైకి తీసుకురావడంతో ప్రత్యేక సమితిని ఏర్పాటు చేసి దర్యాప్తు చేయిస్తామని ఎమ్మెల్యే బి.నాగేంద్ర భరోసా ఇచ్చారు. బళ్లారి నగర పాలికె సాధారణ సమావేశాన్ని సోమవారం జిల్లా పంచాయతీ నజీర్ సభాభవనంలో మేయర్ పూజారి గాదెప్ప అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి రాజ్యసభ సభ్యుడు డా. సయ్యద్ నాసీర్ హుసేన్, ఎమ్మెల్యేలు బి.నాగేంద్ర, నారా భరత్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్మశానవాటికనూ వదల్లేదు

బళ్లారి నగర పాలికెలోని బెంగళూరు రహదారిలోని శ్మశానానికి కేటాయించిన స్థలంలోని 11.50 ఎకరాలకు నగర పాలికె అధికారులు ఫారం-2 ఇచ్చి భూకబ్జాలను ప్రోత్సహిస్తున్నారని కార్పొరేటర్లు ఇబ్రహీంబాబు, శ్రీనివాస్ మోత్కార్ ప్రశ్నించారు. వేదికపై ఉన్న రాజ్యసభ సభ్యుడు డా.సయ్యద్ నాసీర్ హుసేన్ గొంతు కలిపారు. తాను దిల్లీలో ఉన్న సందర్భంలో ఈ విషయం తెలియగానే డీసీ, కమిషనర్, సంబంధిత పోలీస్ స్టేషన్లు సీఐలతో మాట్లాడాను. తక్షణమే భూ కబ్జాలకు పాల్పడిన వారిని సస్పెన్షన్ చేసి, కేసు నమోదు చేయాలని కమిషనర్ మంజునాథకు చెప్పాను. ఇంత వరకు భూ కబ్జాలకు పాల్పడిన వారిని ఎందుకు సస్పెన్షన్ చేయలేదని ప్రశ్నించారు. దీనిపై కమిషనర్ మాట్లాడుతూ భూ కబ్జాలో ఫారం-2 తీసుకున్న వారితో పాటు, దీనికి సహకరించిన నగర పాలికె అధికారులు, సిబ్బందిపై కేసు నమోదు చేయించాం. దీనిపై విచారణ జరుగుతోందని వివరణ ఇచ్చారు. తక్షణమే మీ స్థాయిలో ఉన్న సిబ్బందిని సస్పెన్షన్ చేయి, మిగిలిన అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు. భూ కబ్జాలకు పాల్పడానికి సహకరించిన ఉప కమిషనర్ నందీష్‌ను సమావేశానికి ఆహ్వానించడం, వేదికపై కూర్చోపెట్టడంపై రాజ్యసభ సభ్యుడు అసంతృప్తి వ్యక్తం చేయడంతో అధికారి సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు. నగరంలోని మిల్లర్‌పేటలో ఇళ్ల మధ్య వక్ఫ్ బోర్డుకు సంబంధించిన మూడు ఎకరాలకు ఫారం-2 ఇవ్వడంతో పాటు బుడా అనుమతి ఇచ్చిందని గత 15రోజులు నుంచి పత్రాలతో కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఇబ్రహీంబాబు ఆరోపించారు. బళ్లారి నగర పాలికె 8వ వార్డు అంధ్రాళ్‌లోని ప్రభుత్వ స్థలంలో ప్రభుత్వ పాఠశాలను నిర్మించాలని తనతో పాటు స్థానిక కార్పొరేటర్ రామాంజినేయులు పరిశీలించామన్నారు. ఉన్న పళంగా కొందరు భూ కబ్జాలకు పాల్పడి ఇంటి స్థలాలు వేసి ఫారం-2 తీసుకుని వాటిని విక్రయిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి ఆరోపించారు. కప్పగల్లు రహదారిలో పార్క్ స్థలాన్ని ఆక్రమించుకుని పట్టా చేయించుకున్నారని స్థాయి సమితి అధ్యక్షుడు హనుమంతప్ప ఆరోపించారు. ఎమ్మెల్యే బి.నాగేంద్ర మాట్లాడుతూ నగరంలో రెవెన్యూ స్థలాలు, నగర పాలికె స్థలాలు వక్ఫ్‌బోర్డ్, ఇతర ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాలు భూ కబ్జాలపై పరిశీలించి సమగ్ర నివేదిక ఇవ్వడానికి డీసీ, ఏసీ, డీఎస్పీ స్థాయి అధికారులతో పాటు కొంత మంది కార్పొరేటర్లతో సమితిని ఏర్పాటు చేసి విచారణ చేయిస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం వార్డుల వారీగా తాగు నీరు, భూగర్భ మురుగు కాలువ, రహదారులు, ఉద్యానవనాలు, శ్మశానాలు అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు.

భూ కబ్జాలపై పత్రాలను చూపిస్తూ మాట్లాడుతున్న కార్పొరేటర్ ఇబ్రహీంబాబు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బి.నాగేంద్ర, చిత్రంలో మేయర్ పూజారి గాదెప్ప, ఉపమేయర్ ముబీనా, రాజ్యసభ సభ్యుడు డా.సయ్యద్ నాసీర్ హుసేన్, ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి తదితరులు

ఘనంగా రాఘవేంద్రుని ఉత్సవం

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు పీడబ్ల్యూడీ క్యాంపులోని శ్రీరాఘవేంద్రస్వామి సన్నిధానంలో శ్రీగురుసార్వభౌముని 431వ వర్ధంతోత్సవం సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ నెల 19 నుంచి ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. రోజంతా జరుగుతున్న భజనలు, ఉపన్యాసాలు, సంగీత కార్యక్రమాలు ఆకట్టుకుంటున్నాయి. 24న రాత్రి జరిగే కార్యక్రమంతో ముగుస్తాయి. సోమవారం బెంగళూరుకు చెందిన ప్రముఖ ప్రవచనకారుడు గరురాజదాస్ శ్రీ గురు కారుణ్య అనే అంశంపై అందించిన ప్రవచనం, హుబ్బళ్లి ఆర్.పి.కులకర్ణి బృందం అందించిన సంగీత కార్యక్రమం ప్రేక్షకులను కట్టిపడేశాయి. రాయర మఠం విచారణకర్త రాఘవేంద్ర రావు కులకర్ణి, ప్రధాన అర్చకులు నవీన్ ఆచార్య, బ్రాహ్మణ సమాజం పెద్దలు, గోవిందరావు, ఎం.కె. గోర్కర్, వెంకణ్ణాచార్య జోషి, శ్రీధర్ కులకర్ణి, ప్రహ్లాదగుడి పాల్గొన్నారు.

రాయర మఠంలో భక్తి గేయాల సంగీత కార్యక్రమం

నేడు 'హంపీ' స్నాతకోత్సవం

ముగ్గురు సాధకులకు నాడోజ పురస్కారం

హొసపేటె, న్యూస్‌టుడే: కన్నడ విశ్వవిద్యాలయం 34వ స్నాతకోత్సవాన్ని 24న సాయంత్రం వర్సిటీ ఆవరణలో నిర్వహిస్తామని ఉపకులపతి డాక్టర్ డి.వి. పరమ శివమూర్తి వెల్లడించారు. రాష్ట్రంలోని ముగ్గురు సాధకులైన డాక్టర్ జి.రామకృష్ణ (సాంస్కృతిక క్షేత్రం), ఆచార్య సి.మహాదేవప్ప (సాహిత్య క్షేత్రం), డాక్టర్ హెచ్.సి.సత్యన్ (సామాజిక క్షేత్రం)లకు ప్రతిష్ఠాత్మక నాడోజ పురస్కారానికి ఎంపికచేశామని తెలిపారు. ముగ్గురు సాధకులకు రాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ పురస్కారం ఇవ్వనున్నారని తెలిపారు. సాహిత్య క్షేత్రంలో ఎనలేని సేవలందిచిన 104 ఏళ్ల ఆచార్య సి.మహాదేవప్పను గుర్తించి పురస్కారం ఇవ్వడం ఆనందదాయకమని తెలిపారు. కార్యక్రమంలో ఉన్నత విద్యాశాఖ మంత్రి డాక్టర్ ఎం.సి.సుధాకర్ పాల్గొంటున్నారు. విశ్రాంత ప్రాధ్యాపకుడు డాక్టర్ కె.మరుళసిద్ధప్ప స్నాతకోత్సవ కీలకోపన్యాసం చేస్తారు. మొత్తం 107 మంది అభ్యర్థులకు పరిశోధక పట్టా (పీహెచ్‌డీ) ప్రదానం చేస్తున్నామన్నారు. ఇందులో దళిత, గిరిజన వర్గానికి చెందిన అభ్యర్థులే ఎక్కువ సంఖ్యలో ఉండటం విశేషమని తెలిపారు. మహిళలు, దళితులు, వెనుకబడిన వర్గాలపై విద్యార్థులు ఉత్తమమైన పరిశోధనలు చేశారని గుర్తుచేశారు. రాష్ట్రంలో అంతరించిపోతున్న ముక్రి అనే తెగలపై అదే వర్గానికి చెందిన సి.పి.శివచంద్ర అనే విద్యార్థి అద్భుతమైన పరిశోధన చేశారని హర్షం వ్యక్తం చేశారు. వర్సిటీలో ఖాళీగా ఉన్న ప్రాధ్యాపకుల స్థానాలను భర్తీచేయాలి, నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. కులసచివుడు డాక్టర్ విరూపాక్షి పూజారహళ్లి, నాలుగు విభాగాల ముఖ్యులు మాధవ పెరాజె, హెచ్.డి.ప్రశాంత్, శివానంద్ విరక్త మఠ, శైలజా హిరేమఠ, అధ్యయన విభాగం సంచాకలుడు అమరేశ్ యతగల్, శకుంతలా చౌడానాయక్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ డి.వి.పరమశివమూర్తి

కన్నడనాట దిగ్గజాలకు నాడోజ పురస్కారాలు

హొసపేటె, న్యూస్‌టుడే: హంపీ కన్నడ విశ్వవిద్యాలయం 34వ స్నాతకోత్సవం మంగళవారం జరుగుతోంది. కన్నడనాట పలు రంగాల్లో సేవలందించిన ముగ్గురు దిగ్గజాలకు ప్రతిష్ఠాత్మక నాడోజ పురస్కాం ప్రదానం చేయనున్నారు. వారి వ్యక్తిగత వివరాలు ఇలా ఉన్నాయి..



డాక్టర్ జి.రామకృష్ణ: బెంగళూరులో నివాసం ఉంటున్న డాక్టర్ జి.రామకృష్ణ విద్యార్థి దశనుంచే మార్క్స్ సిద్ధాంతాలకు ఆకర్షితులయ్యారు. దానికి తోడు కన్నడ నాట సాహిత్య, సంస్కృతి రంగాల్లో ఎనలేని సేవలందించారు. విదేశాల్లో జరిగిన ఎన్నో పరిశోధనాధారిత సమ్మేళనాల్లో పాల్గొని ప్రసంగించారు. ఇప్పటి వరకూ 14 పుస్తకాలను రాశారు. 86 ఏళ్ల వయస్సులో సాహిత్య రంగానికి సేవలందిస్తూనే ఉన్నారు.

ఆచార్య సి.మహాదేవప్ప: 104 ఏళ్ల వయోవృద్ధుడు ఆచార్య సి.మహాదేవప్ప సాహిత్య రంగానికి అద్భుతమైన సేవలందించి తెరచాటుగా ఉండిపోయారు. బెంగళూరులో నివాసం ఉంటున్న మహాదేవప్ప బెంగళూరు, మైసూరు, చిక్కమగళూరు కళాశాలల్లో ప్రాధ్యాపక వృత్తి నిర్వహించారు. హస్తప్రతుల్లో ఆయనకు పెట్టింది పేరు, నేడు ఆయన నివాసమే హస్తప్రతుల గ్రంథాలయంగా మారింది. కన్నడ, తమిళ, ఆంగ్ల భాషలో పలు పుస్తకాలు రాశారు.

డాక్టర్ హెచ్.సి.సత్యన్: హాసనలో పుట్టి పెరిగిన ఈయన ప్రస్తుతం బెంగళూరులో నివాసం ఉంటున్నారు. రవాణా శాఖలో అధికారిగా, రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్‌గా ఉత్తమ ప్రజా సేవలందించారు. సమాచార హక్కు కమిషనర్‌గా సేవలందించిన సమయంలో రూ.2.12కోట్ల వరకూ జరిమానా విధించారు. సమాచార హక్కు గురించి ప్రజల్లో అవగాహన తీసుకురావటానికి నాటక ప్రదర్శనలు, సాంస్కృతికోత్సవాలను ఏర్పాటు చేశారు.

ఎద్దుల బండిని ఢీకొన్న ప్రైవేటు బస్సు .. ఒకరి మృతి

చెళ్లకెర(చిత్రదుర్గ),న్యూస్‌టుడే: హొళల్కెర తాలూకా రామగిరి క్రాస్ వద్ద చిత్రదుర్గ శివమొగ్గ జాతీయ రహదారిలో ముందర వెళ్తున్న ఎద్దుల బండిని వెనుకవైపు నుంచి వేగంగా వచ్చిన ప్రైవేటు బస్సు ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా మరో అయిదుగురు గాయపడిన సంఘటన సోమవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో జరిగిందని పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు.. మంగళూరు నుంచి బళ్లారికి వెళ్తున్న ప్రైవేటు బస్సు రహదారి పక్కన చీకట్లో వెళ్తున్న ఎద్దుల బండిని గమనించని బస్సు చోదకుడు బండిని ఢీకొన్నాడు. ఈ దుర్ఘటనలో బండి తలకిందులుగా పడిపోగా, దానిలో ప్రయాణిస్తున్న అవళహళ్లి గ్రామానికి చెందిన చంద్రప్ప (50) ప్రమాద స్థలంలోనే మృతి చెందారు. బండిలో ఉన్న కాటప్ప, నాగేంద్రప్ప, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని హొళల్కెర, శివమొగ్గ ఆసుపత్రులకు తరలించారు. బాధితులు అవళహళ్లి నుంచి దేవుని పూజల కోసం ఎద్దుల బండిలో వెళ్తుండగా ఈ ఘటన జరిగిందన్నారు. హొళల్కెర పీఎస్ఐ సచిన్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

ప్రమాదానికి కారణమైన బస్సు

కారు ఢీకొని పాదచారి దుర్మరణం

చెళ్లకెర(చిత్రదుర్గ),న్యూస్‌టుడే: చెళ్లకెర పట్టణ సమీపాన బెంగళూరు- బళ్లారి రహదారిని దాటుతున్న వ్యక్తిని వేగంగా దూసుకొచ్చిన కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన సోమవారం తెల్లవారుజామున జరిగిందని పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు.. తాలూకాలోని మన్నేకోట గ్రామానికి చెందిన చంద్రప్ప (45) తన స్నేహితులతో కలిసి ఐచర్ లారీలో వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించడానికి బెంగళూరుకు వెళ్లి సొంతూరికి తిరిగొస్తుండగా దారి మధ్యన కాలకృత్యాలు తీర్చుకోవడానికి లారీ నుంచి దిగారు. రోడ్డుకు అటు వైన ఉన్న మరుగుదొడ్డికి వెళ్లి రోడ్డును దాటుతుండగా కారు ఢీకొనడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందారు. చోదకుని అదుపు తప్పిన కారు రహదారి పక్కన ఉన్న స్తంభాలను ఢీకొని పల్లపు ప్రాంతంలో బోల్తా పడింది. కారులో ప్రయాణిస్తున్న కొండ్లహళ్లికి చెందిన శివు, అజ్జంపురకు చెందిన చందన్ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చెళ్లకెర ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.

భారతీయ కళలు..ప్రపంచానికే తలమానికం

భరతనాట్యం చేస్తున్న కళాకారిణి అశ్రిత

సమూహనృత్యం చేస్తున్న శ్రీజాబృందం

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: భారతీయ శాస్త్రీయ కళలు ప్రపంచానికే తలమానికంగా నిలిచాయని రాఘవేంద్రస్వామి మఠం వ్యవస్థాపకులు ప్రసన్నాచార్ పేర్కొన్నారు. రాఘవేంద్ర సప్తాహ మహోత్సవాల్లో భాగంగా ఐదోరోజు ఆదివారం రాఘవేంద్రస్వామి ప్రవచన మంటపంలో తుంగ గంగా సాంస్కృతిక కళాట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తుంగా సాంస్కృతిక వైభవ-2026 అనే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మనదేశంలో ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను ఐక్యతతో ఆచరిస్తామన్నారు. ప్రాచీన కళల పరంపరను నవతరానికి అందించేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. శ్రీజాబృందం ప్రదర్శించిన నృత్య ప్రదర్శన భక్తులను తన్మయపరిచింది. కళాకారులకు జ్ఞాపిక, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. వేదపండితులు ప్రసన్నాచార్, వాద్యకళాకారుడు శ్రీధర్, నాట్యగురువు శ్రీజా, పరిమళ, భామిని ఆచార్యలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత వేదఅధ్యాపకులు సిరుగుప్ప కృష్ణాచార్, అమృత, సింధు, బాంధవి, రాఘవి, రశ్మి, దీప్తి, ప్రీతిక, మంజుల, నిరుపమ, నిగమ, అశ్రిత, అన్విత, మఠం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వేదపండితుడు ప్రసన్నాచార్‌ను సత్కరిస్తున్న శ్రీధర్ ఆచార్, కృష్ణాచార్

దుర్గమ్మ చెంతకు సిడిబండి రథం

బళ్లారి, న్యూస్‌టుడే: నగర ప్రజలు ఆరాధ్య దైవంగా కొలిచే బళ్లారి నగర కనక దుర్గమ్మ సిడిబండి రథం సోమవారం రాత్రికి దుర్గమ్మ ఆలయానికి చేరుకుంది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు సిడిబండిని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక దుగ్గి మాదయ్య వీధిలోని కనకదుర్గమ్మ ఆలయం సిడిబండి రథాన్ని గానుగ సముదాయం ప్రజలు సిద్ధం చేశారు. మధ్యాహ్నం కుమ్మరి సముదాయం నుంచి బోనాలను తీసుకొచ్చారు. అనంతరం బోవి కాలనీ నుంచి వాల్మీకి సముదాయంతో పాటు గానుగ సముదాయం నుంచి ఇంటింటికీ బోనాలను దుగ్గి మాదయ్య కాలనీలో దుర్గమ్మ ఆలయానికి తీసుకుని వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం 6 గంటలకు గానుగ కాలనీ నుంచి మూడు జతల ఎద్ల ఊరేగింపును ప్రారంభించారు. ఇంటింటికీ భక్తులు ఎద్దులకు బెల్లం కొబ్బరి పండ్లు తినిపించి హారతి ఇచ్చారు. అప్పటికే సిడిబండి వద్దకు చేరుకున్న ఎమ్మెల్యేలు బి.నాగేంద్ర, నారా భరత్‌రెడ్డి హారతి ఇచ్చారు. గానుగ సముదాయం ప్రజలు మూడు జతల ఎద్లును కట్టి కుమ్మరి, వాల్మీకి, గానుగ సముదాయం ప్రజలు పూజలు చేసి సిడిబండిని ప్రారంభించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులు సిడిబండిని దర్శనం చేసుకున్నారు. కౌల్‌బజార్‌లో ఓ రోజు ముందే సిడిబండి ప్రారంభమైంది. దుగ్గి మాదయ్య వీధి నుంచి కౌల్ బజార్ ప్రధాన రహదారి, పోలీస్ స్టేషన్, రైల్వే మొదటి గేటు, పైవంతెన, ఏళు మక్కల ఆలయం, డా.బి.ఆర్.అంబేడ్కర్ కూడలి, బసవనకుంట, వాల్మీకి కూడలి, పార్వతినగర ప్రధాన రహదారి మీదుగా ఆలయానికి చేరుకుంది. మంగళవారం సాయంత్రం సిడిబండి రథోత్సవం జరగనుంది.

కనకదుర్గమ్మకు విశేష బంగారు అలంకరణ

కౌల్‌బజార్ దుగ్గి మాదయ్య కాలనీకి తరలివచ్చిన భక్తులు

సిడిబండికి హారతి ఇస్తున్న ఎమ్మెల్యేలు బి.నాగేంద్ర, నారా భరత్‌రెడ్డి

(c) eenadu

బళ్ళారి

• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

కొప్పళ బంద్‌కు పిలుపు

కొప్పళ బంద్ నినాదపత్రాలు ప్రదర్శిస్తున్న పోరాట సమితి ప్రతినిధులు

గంగావతి, న్యూస్‌టుడే: బల్డోటా ఉక్కు కర్మాగారం విస్తరణను వ్యతిరేకిస్తూ సంయుక్త కార్యాచరణ సమితి మంగళవారం కొప్పళ బంద్‌కు పిలుపు ఇచ్చింది. సమితి ఆధ్వర్యంలో గత 116 రోజులుగా పట్టణంలో దీక్ష చేస్తున్న విషయం తెలిసిందే. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో బంద్ పాటిస్తున్నట్లు సమితి ప్రధాన సంచాలకుడు అల్లమప్రభు బెట్టదూరు తెలిపారు. ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు ఒకరిపై ఇంకొకరు వేలెత్తి చూపుకొంటూ ప్రజల సమస్యను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. అందుకే బంద్ అనివార్యం అయిందని, అందరూ సహకరించాలని కోరారు.

మాతా శిశు ఆసుపత్రికి వైద్యుల్ని నియమించరూ

ఉప తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న కార్యకర్తలు

మాన్వి,న్యూస్‌టుడే: పట్టణంలోని మాతా శిశు ఆసుపత్రికి మహిళా వైద్యుల్ని నియమించాలని, స్కానింగ్ నిపుణులు, చంటి పిల్లల, అనస్తీషియా వైద్యుల్ని నియమించాలని కర్ణాటక రక్షణ వేదిక (శివరామే గౌడ) డిమాండ్ చేసింది. వేదిక తాలూకా శాఖ అధ్యక్షుడు నరసింహ ఇతర సభ్యులు ముఖ్యమంత్రికి రాసిన వినతిపత్రాన్ని ఉప తహసీల్దార్ వినాయకరావుకు అందించారు. ఆసుపత్రిలో వైద్యులు ఇతర సాంకేతిక సిబ్బంది లేకపోవడంతో మహిళా రోగులు, గర్భిణులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కార్యక్రమంలో వేదిక ప్రముఖులు దీపక్‌యాదవ్, రవికుమార్, తాయప్ప, అంజియాదవ్, అనిల్‌కుమార్, హరీశ్ కాతరకి, శంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మద్యం విక్రయాలు బంద్

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి కనకదుర్గమ్మ సిడిబండి రథోత్సవం శాంతియుతంగా నిర్వహించడానికి మంగళవారం మద్యం విక్రయాలు, రవాణాను నిషేధిస్తున్నట్లు జిల్లా పాలనాధికారి కె.నాగేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 10 గంటల వరకు దుర్గమ్మ దేవస్థానం చుట్టు పక్కల కిలోమీటరు దూరం వరకు మద్యం విక్రయాలు, రవాణాను పూర్తిగా నిషేధిస్తున్నట్లు చెప్పారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సేవాభావంతో ముందుకు సాగుదాం

నూతన కార్యవర్గ సభ్యులతో సమితి నాయకులు, స్వామీజీ

కంప్లి, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా సేవాభావంతో ముందుకు సాగుదామని దళిత సంఘర్ష సమితి (ప్రొఫెసర్ కృష్ణప్ప) రాష్ట్ర సంచాలక సంచాలకుడు కె.మల్లికార్జున తెలిపారు. కంప్లిలో సోమవారం జరిగిన దళిత సంఘర్ష సమితి నూతన కార్యవర్గసభ్యుల పదగ్రహణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రొఫెసర్ కృష్ణప్ప మార్గదర్శనంలో కలిసికట్టుగా శ్రమిద్దామన్నారు. సమితి తాలూకా సంచాలకుడు గుండప్ప మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యం. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. పట్టణ శాఖ అధ్యక్షుడు హెచ్.శ్రీనివాస్ మాట్లాడారు. హంపీ మాతంగ పర్వత పూర్ణానంద భారతి స్వామీజీ సాన్నిధ్యం వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు ఎ.దుర్గేశ్, శంభు లింగ, హనుమంత, ఎ.లక్ష్మీపతి, మరి స్వామి, ఆర్.పి.శశికుమార్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల ఆందోళన

డీసీ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తున్న సంఘం సభ్యులు, కార్మికులు

బళ్లారి, న్యూస్‌టుడే: ఏఐయూటీయూసీ, కర్ణాటక రాష్ట్ర సంయుక్త అక్షర దాసోహ కార్మిక సంఘం సంయుక్తంగా మధ్యాహ్న భోజన కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ సోమవారం డీసీ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డీసీ కార్యాలయం అధికారికి అందజేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి. ఈ బడ్జెట్‌లో గౌరవ ధనం పెంచుతున్నట్లు ప్రకటించి, నిధులు కేటాయించాలని కోరారు. ప్రతి నెలా 5వ తేదీ లోపు బ్యాంకు ఖాతాకు వేతనం జమ చేయాలన్నారు. విశ్రాంతి పొందిన కార్మికులకు ఉద్యోగ భద్రత కోసం రూ.5 లక్షల ప్రోత్సాహ ధనం మంజూరు చేయాలని కోరారు. సంఘం జిల్లా కార్యదర్శి డా.ప్రమోద్, సభ్యులు నాగరత్న, దేవదాస్, కిరణ్‌కుమార్, చైతన్య, ప్రవీణ్, అనసూయమ్మ, శాంతమ్మ పాల్గొన్నారు.

విజ్ఞానయాత్రలతో విషయ పరిజ్ఞానం

పచ్చజెండా ఊపి విజ్ఞానయాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హంపయ్యనాయక్

సిరివార,(మాన్వి): ఎల్లప్పుడూ తరగతి గదుల్లో కూర్చుని చదువుకునే విద్యార్థులకు ఆటవిడుపుగా మానసికోల్లాసాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేకించి విజ్ఞానయాత్ర సౌకర్యాన్ని కల్పించిందని ఎమ్మెల్యే హంపయ్యనాయక్ పేర్కొన్నారు. తాలూకాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏర్పాటు చేసిన కర్ణాటక దర్శన బస్సులకు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాటాడుతూ ప్రవాస కార్యక్రమం వల్ల విద్యార్థులకు విషయ పరిజ్ఞానం వృద్ధి చెందుతుందని, చూసిన దృశ్యం కలకాలం నిలిచిపోతుందన్నారు. క్షేత్ర శిక్షణాధికారి చంద్రశేఖర్ దొడ్డమని మాట్లాడుతూ పేదల పిల్లలు సైతం మనోరంజనకు దూరంగా ఉండరాదన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవాస భాగ్యాన్ని కల్పించిందన్నారు. విద్యార్థులను పర్యటనకు తీసుకెళ్తున్న ఉపాధ్యాయులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా బస్సుల డ్రైవర్లను ఎమ్మెల్యే సన్మానించారు. విద్యార్థులకు బ్యాగులు వితరణ చేశారు. పట్టణ పంచాయతీ అధ్యక్షుడు హాజీచౌదరి, తాలూకా పంచాయతీ మాజీ అధ్యక్షుడు దానసగౌడ, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆరీఫ్‌మియా, మల్లికార్జున వాల్మీకి, అమరేశప్ప, రంగనాథ్‌నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధ్యానసాధనతో..జ్ఞానజ్యోతిని వెలిగించాలి

సూర్యనారాయణ దంపతులను సత్కరిస్తున్న ధ్యానసాధకులు

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: నిత్యం ధ్యానసాధనతో జ్ఞానజ్యోతిని వెలిగించుకోవాలని పతంజలి ఆధ్యాత్మిక ధ్యానకేంద్రం నిర్వాహకులు ధ్యానరత్న పురస్కార గ్రహీత సూర్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం పాపయ్యహాల్ ఆవరణలోని పతంజలి ధ్యానకేంద్రం రజతమహోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. బ్రహ్మజ్ఞానాన్ని తెలుసుకునేందుకు సాధన మార్గమే ధ్యానం. ధ్యానం శూన్యంలోకి వెళ్లడం, బ్రహ్మాండమంతటా విస్తరించి ఉన్న గొప్పశక్తి మార్గమన్నారు. మూడురకాల సాధనలో ధ్యానం చివరిదని తెలిపారు. ధ్యానంలో సాధన చేస్తే వెయ్యిరెట్ల వెలుగు లభిస్తుందన్నారు. ధ్యాన మార్గంతోనే జ్ఞానజ్యోతి లభిస్తుందని ఆనాడు గౌతమబుద్ధుడే చెప్పాడన్నారు. ఆరోగ్యవంత సమాజాన్ని నిర్మించేందుకు ధ్యానం చేసి ధ్యాన సాధకులు కావాలని పిలుపునిచ్చారు. ధ్యానపండితులు మీరాకేశవ్ మాట్లాడుతూ నగరంలో ధ్యానకేంద్రం నిర్మించి రజతమహోత్సవాలు జరుపుకోవడంలో సూర్యనారాయణ బృందం చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. మాజీ శాసనసభ్యుడు సోమశేఖరరెడ్డి, భాజపా ఉపాధ్యక్షురాలు ఉజ్వలశ్రీధర్ తదితరులు మాట్లాడారు. సూర్యనారాయణ దంపతులను, సీనియర్ యోగా సాధకులను ఘనంగా సత్కరించారు. సాధకులు, కార్పొరేటర్లు ఈరమ్మ, హనుమంత, ప్రముఖులు మోక్షలక్ష్మీకుమారి, హిరేహాళ్ మంజునాథ్ పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

23-02-2026 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1601.83	1609.45
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	403	9,063
నీటి నిల్వ (టి.ఎం.సి)	23.978	36.505

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

21 నిమిషాల్లోనే ముగిసిన పద్దు

• రూ.360.15 కోట్లతో పాలికె బడ్జెట్ • నిధుల కేటాయింపు సరిగాలేదని కార్పొరేటర్ల ధ్వజం

బడ్జెట్ పత్రాలతో సమావేశానికి హాజరైన కార్పొరేటర్లతో పాటు మేయర్ పూజారి గాదెప్ప

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర పాలికె 2026-27 ఏడాది బడ్జెట్ సమావేశాన్ని కేవలం 21 నిమిషాల్లోనే ముగించింది. మేయర్ పూజారి గాదెప్ప అధ్యక్షతన సోమవారం ఉదయం స్థానిక జిల్లా పంచాయతీ కార్యాలయం ఆవరణలోని నజీర్ సభాభవనంలో బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ముందు నగర పాలికె లెక్కపత్రాలు స్థాయి సమితి అధ్యక్షుడు వి.కుబేర బడ్జెట్ ప్రతిని విడుదల చేసి, మేయర్, ఉప మేయర్, కమిషనర్, ప్రతిపక్షనేత, కార్పొరేటర్లకు స్వాగతం పలికారు. అనంతరం మేయర్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2025-26లో మిగులు బడ్జెట్ రూ.101.79 కోట్లుగా చూపించారు. నగర పాలికెకు రూ.259.36 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేశారు. గతేడాది మిగులు బడ్జెట్, ఆదాయం మొత్తం రూ.360.15 కోట్లుగా చూపించారు. ఖర్చులు, వివిధ అభివృద్ధి పనులకు ఖర్చు చేస్తూ రూ.96.03 కోట్లు మిగులు బడ్జెట్ ప్రవేశపెట్టారు.

సమావేశానికి హాజరైన కార్పొరేటర్లు

రంగాలవారీ అంచనాలు ఇలా..

● బళ్లారి నగర పాలికెలో నిర్వహించే వివిధ జయంతులకు మొత్తం రూ.12 లక్షలు కేటాయించారు. విద్యార్థులు ప్రతిభా కారంజి ప్రోత్సాహధనానికి రూ.5 లక్షలు కేటాయించారు.

● సమాజాభివృద్ధికి శ్రమిస్తున్న పాత్రికేయుల యోగక్షేమ నిధికి రూ.25 లక్షలు కేటాయించారు.

● నగర పాలికెలోని 39 వార్డుల్లో అత్యవసర తాగునీరు. తదితర పనులకు రూ.1.20 కోట్లు కేటాయించినట్లు మేయర్ ప్రకటించారు.

● బళ్లారిలో నిర్వహించే 88వ అఖిలభారత కన్నడ సాహిత్య సమ్మేళనానికి రూ.కోటి, బళ్లారి ఉత్సవానికి రూ.2కోట్లు కేటాయించారు.

● నగర పాలికె అభివృద్ధికి శ్రమిస్తున్న ఉద్యోగుల భవనం నిర్మాణానికి రూ.25 లక్షలు, వీధి కుక్కల ఆశ్రమం, షెడ్డు నిర్మాణం, ఇతర ఖర్చులకు రూ.1.55 కోట్లు అవసరమని పేర్కొన్నారు.

● వీధి పశువులను గోశాలకు తరలింపునకు రూ.15లక్షలు, ఉద్యానవనాల అభివృద్ధికి రూ.25 లక్షలు, యూజీడీ మరమ్మతులకు రూ.3.56 కోట్లు, నగరంలో ఆస్తులను డ్రోన్ కెమెరాల ద్వారా సర్వే చేయించడానికి రూ.1.50 కోట్లు ప్రతిపాదించినట్లు మేయర్ ప్రకటించారు.

● నగరంలో రహదారులపై పడిన గుంతలను పూడ్చడానికి రూ.50 లక్షలు, పుట్‌పాత్‌ల నిర్మాణం, అభివృద్ధికి రూ.75 లక్షలు, మురుగు కాలువల మరమ్మతులకు రూ.1.50 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించారు.

నిధులు కేటాయించాలని కోరుతున్న ప్రతిపక్షనేత శ్రీనివాస్ మోత్కార్, కార్పొరేటర్ ఇబ్రహీంబాబు

తప్పుల తడకగా లెక్కలు

2016-17 ఏడాది నుంచి నగర పాలికె ప్రవేశపెట్టిన లెక్కలు, ఖర్చులు చేసిన లెక్కల్లో వ్యత్యాసాలు ఉన్నాయి. నిధుల దుర్వినియోగం అవుతున్నట్లు అనుమానం వస్తోంది. దీనిపై సమగ్ర దర్యాప్తు చేయించాలని కార్పొరేటర్ ముండ్లూరు ప్రభంజన్‌కుమార్ కోరారు. ఉద్యానవనాల అభివృద్ధి కేటాయించిన రూ.25 లక్షలు సరిపోవడం లేదు. నిధులు పెంచాలని ప్రతిపక్షనేత శ్రీనివాస మోత్కార్ కోరారు. పన్నుల చెల్లింపులో పలు అక్రమాలు జరుగుతున్నాయి. దీనిపై విచారణ చేయించాలని కార్పొరేటర్ ఇబ్రహీం బాబు కోరారు. సమావేశంలో ఉప మేయర్ ముబీనా, స్థాయి సమితి అధ్యక్షుడు వివేక్, కుబేర, హనుమంతప్ప, కవిత, కమిషనర్ మంజునాథ్, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

● పౌరకార్మికులకు సురక్షిత పరికరాలు, సామగ్రికి రూ.80 లక్షలు, సెలవు రోజుల్లో విధులు నిర్వహిస్తున్న పౌరకార్మికులకు వేతనం ఇవ్వడానికి రూ.1.50 కోట్లు కేటాయించారు.

● నగర పాలికెలో ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన వారి కోసం రూ.25 లక్షలు, అత్యవసర పరిస్థితుల్లో రహదారులు, పుట్‌పాత్‌లు మరమ్మతులకు రూ.25 లక్షలు, తాగునీటిని సరసరా చేస్తున్న ఓహెచ్ ట్యాంకుల నిర్వహణకు రూ.25లక్షలు, తాగునీటిని శుద్ధీకరణ చేయడానికి రూ.కోటి, బోరుబావులను పునశ్చేతన చేయడానికి రూ.28 లక్షలు, తాగు నీటి కొత్త గొట్టాలు వేయడానికి రూ.50లక్షలు, నగరంలో ఆర్వో కేంద్రాల మరమ్మతులకు రూ.20 లక్షలు ప్రతిపాదించారు.

● క్రీడాకారులను ప్రోత్సహించడానికి రూ.25 లక్షలు, సామూహిక మరుగుదొడ్ల నిర్వహణకు రూ.50 లక్షలు, శ్మశానాల అభివృద్ధికి రూ.కోటి, మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించే యంత్రాలకు రూ.4 కోట్లు పునర్వసతి గృహాల నిర్వహణకు రూ.36 లక్షలు, దళిత, గిరిజన, దివ్యాంగులు, పేద విద్యార్థులు అభివృద్ధి, పుస్తకాలు, ల్యాప్‌టాప్‌లు, తదితర వాటికి రూ.2.42 కోట్లు, అడ్డ రహదారులు నామఫలకాల ఏర్పాటుకు రూ.25లక్షలు కేటాయించారు.

పర్యాటక మార్గదర్శులకు వైద్యపరీక్ష శిబిరం

శిబిరంలో వైద్యపరీక్షలు చేయించుకుంటున్న జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి

హొసపేటె, న్యూస్‌టుడే: ఇన్నర్‌వీల్ క్లబ్, పర్యాటక శాఖలు సంయుక్తంగా సోమవారం తాలూకాలోని రైతు భవనంలో హంపీ పర్యాటక మార్గదర్శులకు ఉచిత వైద్యపరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి ప్రారంభించి మాట్లాడారు. దేశ, విదేశాల పర్యాటకులకు హంపీ గత వైభవాన్ని చాటిచెప్పడంలో పర్యాటక మార్గదర్శుల పాత్ర కీలకమని కొనియాడారు. ఇప్పటికే ఎండలు మండుతున్నాయి, ఈ నేపథ్యంలో మార్గదర్శులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇలాంటి శిబిరాలను కనీసం ఆరు నెలలకోసారి ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ఇన్నర్‌వీల్ క్లబ్ జిల్లా గవర్నర్ జయశ్రీ రాజగోపాల్, అధ్యక్షురాలు నైమిశా రెడ్డి, కార్యదర్శి ఆరతి, పర్యాటక శాఖ ఉపసంచాలకుడు ప్రభులింగ తళ్లికేరి, పట్టణ పంచాయతీ ముఖ్యాధికారి ఈరణ్ణ తదితరులు పాల్గొన్నారు.

సిరివార సింధనూరుకొద్దు..

పట్టణంలో పాదయాత్ర చేస్తున్న ఆందోళనకారులు

సిరివార(మాన్వి): సిరివార తాలూకాను నూతనంగా ఏర్పడే సింధనూరు జిల్లాలో కలపరాదని, సమీపంలో ఉన్న రాయచూరులోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ పట్టణ ప్రముఖులు, వివిధ సంఘాలు, సంస్థల నిర్వాహకులు పట్టణంలో పాదయాత్ర నిర్వహించారు. ఎన్నో పోరాటాలు చేసిన క్రమంలో సిరివార తాలూకా ఏర్పడిందని ఇప్పుడు కొత్తగా ఏర్పడే జిల్లాలో కలిపితే అవే పాత సమస్యలు పునరావృతం అవుతాయని ఆందోళనకారులు ఆవేదన వ్యక్తం చేశారు. సిరివార కోసం రక్తాన్నైనా చిందిస్తాం కాని సింధనూరులో కలవనివ్వమని నినాదాలు చేశారు. జిల్లాపానాధికారికి రాసిన వినతిపత్రాన్ని రాయచూరు సహాయ అధికారి హంపణ్ణ సజ్జన్‌కి అందించారు. ఈ సందర్భంగా సిరివార తహసీల్దార్ అశోక్ పవార్, కాంగ్రెస్, భాజపా, దళ్, సీపీఐ పార్టీలు, కార్మిక సంఘాలకు చెందిన వై.శరణప్పనాయక్ గుడదిన్ని, చుక్కిసూగప్ప సాహుకార్, జె.శరణప్పగౌడ, ఎన్.ఉదయ్‌కుమార్, ఆర్.కె.అమరేశప్ప, జె.దేవరాజ్ గౌడ, మల్లికార్జునపాటిల్ తదితరులు పాల్గొన్నారు.

కేపీఎస్ మ్యాగ్నెట్ పథకం రద్దుకు వినతి

ఎమ్మెల్యే బి.నాగేంద్రకు వినతిపత్రం అందజేస్తున్న సంఘం జిల్లా అధ్యక్షురాలు ఈశ్వరి తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: బాలురు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రాధాన్యమివ్వాలని ఏఐఎంఎస్‌ఎస్ నేతృత్వంలో గ్రామీణ క్షేత్రం ఎమ్మెల్యే బి.నాగేంద్రకు వినతిపత్రం అందజేసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఏఐఎంఎస్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు ఈశ్వరి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు కేపీఎస్ మ్యాగ్నెట్ పథకం కింద మూసివేస్తున్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. ఉపాధి హామీ పథకంలో మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలి. పిల్లలు, మహిళల ఆరోగ్యానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి. ప్రభుత్వ ప్రాథమిక, సముదాయ ఆరోగ్య కేంద్రాలు, తాలూకా, జిల్లా ఆసుపత్రుల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలి. ఖాళీగా ఉన్న వైద్యులు, ఆరోగ్య సిబ్బందిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సభ్యులు విజయలక్ష్మి, విద్యా, రేఖ, గిరిజా పాల్గొన్నారు.

గంగావతి: ప్రభుత్వ పాఠశాలల మూసివేతపై హ్యాటి గ్రామస్థులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఏఐడీఎస్‌వో జిల్లా సంచాలకుడు గంగరాజ్ అళ్ళళ్లి మాట్లాడుతూ జిల్లాలో 350 పాఠశాలలు మూసివేత జాబితాలో ఉన్నాయన్నారు. పంచాయతీకి ఒకటి చొప్పున కేపీఎస్ మ్యాగ్నెట్ పాఠశాలల స్థాపనకు ఈ చర్యలు చేపట్టారన్నారు. దీనికి స్థానిక శాసనసభ్యుడు శ్రీకారం చుట్టడంపై ఆక్రోశం వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయాలను నిర్లక్ష్యం చేస్తే పోరాటం తీవ్రం చేస్తామని హెచ్చరించారు.

పాఠశాలల మూసివేతపై నిరసన వ్యక్తం చేస్తున్న హ్యాటి గ్రామస్థులు

పరిశ్రమలతోనే తుంగభద్ర జలాలు కలుషితం

ప్లకార్డులు పట్టుకుని బాధ్య తహసీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న కేఆర్‌ఎస్ కార్యకర్తలు

సింధనూరు, న్యూస్‌టుడే: తుంగభద్ర జలాల్ని విషపూరితంగా మార్చుతున్న చుట్టపక్కల పరిశ్రమలను మూసేయాలని.. ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించాలని కర్ణాటక రైతు సంఘం డిమాండ్ చేసింది. తుంగభద్ర జీవజలాలపై వేల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. వేల ఎకరాల్లో పంట సాగు ఈ నీటితోనే సాగిస్తున్నారు. జలాశయంలోకి ఎంఎస్‌పీ, బల్డోటా తదితర అనేక భారీ పరిశ్రమలు వదులుతున్న కలుషితాల కారణంగానే విషపూరితం అవుతున్నాయి. తుంగభద్ర తల్లి పదికాలాలపాటు ఉండాలన్నా, ప్రజల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించాలన్నా ఈ పరిశ్రమలను మూసివేయడం ఒక్కటే మార్గమని కేఆర్‌ఎస్ కార్యకర్తలు సూచించారు. ఈ మేరకు నినాదాలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి రాసిన వినతిపత్రాన్ని సింధనూరులో బాధ్య తహసీల్దారుకు సమర్పించారు. కేఆర్‌ఎస్ జిల్లా కార్యదర్శి చిట్టిబాబు, తాలూకా అధ్యక్షుడు రమేశ్‌పాటిల్, టీయూసీఐ బి.ఎస్.యరదిహాళ, తిమోతి, రేణుకమ్మ, మరియమ్మ తదితరులు పోరాటంలో పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలివ్వాలని వినతి

పీడబ్ల్యూడీక్యాంపులో నీటిపారుదల అధికారులకు వినతిపత్రం ఇస్తున్న కరవే కార్యకర్తలు

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు తాలూకా గొరేబాళ క్యాంపులో 36వ ఉపకాలువను ఆనుకుని కాలువగట్టుపై సుమారు 50 ఏళ్లుగా కొట్టాలు వేసుకుని నివాసముంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇప్పించాలని కర్ణాటక రక్షణా వేదిక నాయకులు అధికారులను కోరారు సోమవారం పీడబ్ల్యూడీ క్యాంపులోని నీటిపారుదల కార్యాలయానికి పలువురు కాలువగట్టు కొట్టాలవాసులను వెంటబెట్టుకుని వెళ్లిన కరవే నాయకులు ఈ మేరకు అధికారులకు వినతి పత్రం అందించారు. అనేక సంవత్సరాలుగా గట్టుపైనే నివాసం ఉంటున్న ఈ ప్రజల నుంచి కాలువకు ఎలాంటి హాని లేదని, వ్యర్థాలు, కలుషితాలు కాలువలో కలుపుతున్నారనే ఫిర్యాదులు లేవన్నారు. పేద ప్రజలకు పట్టాలిప్పించే చర్యలు తీసుకోవాలని కరవే అధ్యక్షుడు సురేశ్ గొబ్బరకల్, దావల్ సాబ్ దొడ్డమని తదితరులు అధికారులను కోరారు.

సహకార రంగంతో దేశాభివృద్ధి

సహకార సప్తాహ రజత మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న స్వామీజీలు, అతిథులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: సహకార రంగంతో దేశాభివృద్ధికి తోడ్పాటు లభిస్తుందని కర్ణాటక రాష్ట్ర సౌహార్ద సంయుక్త సహకార సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు జి.నంజేగౌడ పేర్కొన్నారు. పట్టణంలోని నిట్టూరు నరసింహమూర్తి బయలు ప్రాంగణంలో ఆదివారం రాత్రి సహకార రజత మహోత్సవ ముగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పేదలు, చిరు వ్యాపారులు, పశుపోషణ, పరిశ్రమలు తదితర వాటికి రుణ సౌకర్యం కల్పించడం ద్వారా అనేక మందికి ఆర్థిక సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. జిల్లాస్థాయి క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, రక్తదానం వంటి సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించి సభ్యులు, ఖాతాదారులకు ఆరోగ్య అవగాహన, వినోదం పంచడం అభినందనీయమని పేర్కొన్నారు. అవినాశ్ నృత్య కళా బృందం, సూపర్ ఛాంప్స్, అప్పు డాన్స్ విద్యార్థులతో దేశభక్తి, సినీగేయాలు, భరతనాట్యం, కూచిపూడి నృత్యాలతో శ్రోతలను అలరించారు. హాల్వి చరణగిరి పీఠాధిపతి అభినవమహంత స్వామి అధ్యక్షత వహించగా బసవభూషణ స్వామి, మాజీ శాసనసభ్యుడు టి.ఎం.చంద్రశేఖరయ్య స్వామి, పికార్డ్ బ్యాంకు అధ్యక్షుడు చొక్కా బసవనగౌడ, రాష్ట్ర సహకార సమాఖ్య నిర్దేశకులు హనుమంతయ్య, శ్రీధర్, శైలజా, చార్టర్డ్ అకౌంటెంట్ నాగనగౌడ పాల్గొన్నారు.

పాటకు నృత్యం చేస్తున్న విద్యార్థులు

ఎస్సీ వర్గీకరణ అమలుకు పట్టు

మంత్రి శివరాజ్ తంగడగికి వినతిపత్రం సమర్పిస్తున్న సంఘాల నాయకులు

కారటగి, న్యూస్‌టుడే: దళిత వర్గీకరణను సంపూర్ణంగా అమలుచేయాలని డిమాండు చేస్తూ ఎస్సీ సంఘాల నాయకులు కారటగిలో స్థానిక ఎమ్మెల్యే, జిల్లా బాధ్య మంత్రి శివరాజ్ తంగడగికి సోమవారం వినతిపత్రం సమర్పించారు. కర్ణాటక విద్యార్థి సంఘటన రాష్ట్ర కార్యదర్శి దురుగేశ్ బరగూరు, మాదిగ రక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడు ముదుకప్ప ఎం.హొసమని మాట్లాడుతూ సుప్రీం కోర్టు 2024లో దళిత వర్గీకరణ విషయమై తీర్పు ఇచ్చింది. వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా అమలు చేయాలి. ఈ విషయమై బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించాలన్నారు. మంత్రి తంగడగి మాట్లాడుతూ ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుంటుంది. ముఖ్యమంత్రితో చర్చించి బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావిస్తామన్నారు. న్యాయవాది యమనూర, చిన్న రాజణ్ణ ఈళిగనూరు, మారెప్ప, శోభా పూజార్ తదితరులు పాల్గొన్నారు.

హొసపేటె: దళితుల కులవర్గీకరణపై రాబోయే బడ్జెట్ సమావేశంలో ప్రభుత్వం పునః పరిశీలన చేయాలి. అన్యాయానికి గురైన కొన్ని దళిత వర్గాలకు న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేస్తూ కులవర్గీకరణ అమలు పోరాట సమితి ఆధ్వర్యంలో సభ్యులు సోమవారం పాలనాధికారి కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఆందోళనకు నేతృత్వం వహించిన కరియప్ప గుడిమని, జగన్నాథ్, మల్లికార్జున కొటగినహాళ్ తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం మూడు కేటగిరీల్లో అమలు చేసిన కులవర్గీకరణలో లంబాడీ, భోమి, కొరమ, కొరచ సహా చాలా సముదాయాలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. న్యాయమూర్తి నాగమోహన్‌దాస్ సిద్ధం చేసిన నివేదికను తిరగరాసిన ప్రభుత్వ పెద్దలు కొందరు మంత్రుల కోసం వర్గీకరణను అమలు చేసిందని దుయ్యబట్టారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో మరోసారి పరిశీలన చేసి అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేస్తూ జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరికి వినతిపత్రం సమర్పించారు.

జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరికి వినతిపత్రం సమర్పిస్తున్న పోరాట సమితి ప్రముఖులు

పాఠ్యపుస్తకాలకు నిప్పు

హొసపేటె, న్యూస్‌టుడే: తరగతి గదిలో నిల్వచేసిన పాఠ్యపుస్తకాలకు ఆకతాయలు నిప్పుపెట్టిన ఘటన హగరిబొమ్మనహళ్లిలో సోమవారం ఉదయం వెలుగుచూసింది. ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలోని ఓ గదిలో విద్యార్థులకు పంపిణీ చేసి మిగిలిన వాటిని నిల్వ చేశారు. ఉదయం ఉపాధ్యాయులు వచ్చిచూడగా పుస్తకాలు కాలిపోయినట్లు గుర్తించారు. కొన్ని రోజుల క్రితం తరగతి గదుల తాళాలను బద్దలు కొట్టిన చోరులు ఏమీ దొరక్క వెనుదిరిగారు. తాజాగా పుస్తకాలను కాల్చడంతో ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

(c) eenadu

దర్శన్‌కు తుపాకీ లైసెన్సుపై న్యాయస్థానంలో వ్యాజ్యం

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి హత్య కేసులో కారాగారం చేరిన నటుడు, ఏ2 దర్శన్‌కు ఉన్న తుపాకీ లైసెన్సును రద్దు చేస్తూ పోలీసులు ఇచ్చిన ఆదేశాలపై జస్టిస్ ఎం.నాగప్రసన్న స్టే ఇచ్చారు. మొదటిసారి బెయిలుపై దర్శన్ కారాగారం నుంచి బయటకు వచ్చిన సందర్భంలో తుపాకీ వినియోగించకుండా అనుమతిని రద్దు చేశారు. తుపాకీ వినియోగించేందుకు 2008లోనే దర్శన్ అనుమతి పొందారని, ఒక్కసారి కూడా దురుపయోగం చేసిన ఆరోపణలు లేవని ఆయన తరఫు సీనియరు న్యాయవాది సీవీ నాగేశ్ న్యాయస్థానానికి తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలపై మార్చి 6 వరకు స్టే ఇచ్చి, విచారణను న్యాయమూర్తి వాయిదా వేశారు.

బెయిలుకు విన్నపం

రేణుకాస్వామి హత్య కేసులో ఏ2గా ఉన్న నటుడు దర్శన్ బెయిలు కోసం 57వ సిటీ సివిల్, సెషన్స్ న్యాయస్థానంలో అర్జీ వేసుకున్నారు. విచారణను నిత్యం కొనసాగించాలని తన అర్జీలో దర్శన్ కోరాడు. సాక్షుల విచారణలో జాప్యం జరగడంతో దర్యాప్తు ముందుకు సాగడం లేదని దర్శన్ తరఫు న్యాయవాదులు పేర్కొన్నారు. తనకు బెయిలు మంజూరు చేయాలని కోరుతూ దర్శన్ ఇప్పటికే ఉన్నత న్యాయస్థానంలో ఒక అర్జీ వేసుకున్నాడు. సివిల్ కోర్టులో వేసుకున్న అర్జీ ఇదే వారం విచారణకు వస్తుందని ఆయన తరఫు న్యాయవాదులు తెలిపారు.

మెట్రో ఉక్కు సంకల్పం!

తొలిసారిగా.. మెట్రో ఉక్కు వంతెన పనులు

శరవేగంగా బెళ్లందూరు మెట్రోస్టేషన్ నిర్మాణం

రూపుదాల్చనున్న 'బెళ్లందూరు' ప్రాంగణ విన్యాసమిదీ

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాజధాని నగరంలోని హొరమావు కూడలిలో నీలి నడవా (బ్లూ కారిడార్) మెట్రోరైలు మార్గంలో 'సిల్డ్ వైడాక్' వంతెన పనులు కీలకంగా మారాయి. అత్యాధునిక సాంకేతికతతో ఈ పనులు చేపట్టామని అధికారులు వెల్లడించారు. పొడవైన ఉక్కు వంతెన నిర్మాణం నిపుణలకూ పెద్ద పరీక్షగానే మారింది. పనులు అత్యంత జాగ్రత్తగా కొనసాగిస్తున్నారు. సిల్క్‌బోర్డు కూడలి- కె.ఆర్.పురం-హెబ్బాళ మధ్య మెట్రో ఉపరితల వంతెన నిర్మాణ పనులు కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. ఈ పనుల్లో భాగంగానే హొరమావు కూడలి వద్ద సిమెంట్ వంతెన నిర్మాణం కష్టతరం కావడంతో బీఎంఆర్‌సీఎల్ 'సిల్డ్ వైడాక్'ను ప్రతిపాదించారు. రాత్రిళ్లు వంతెన నిర్మాణ పనులు చేపట్టి ఉక్కు కమ్మీలను అమర్చారు. పొడవైన వంతెన పనులకు ఈ 'ఉక్కు' సంకల్పం మేలని నిపుణులు ప్రతిపాదించడంతో స్థానిక అధికారులు ముందడుగు వేశారు. సిల్క్‌బోర్డు కూడలి నుంచి కె.ఆర్.పురం వరకు ఏడాది ఆఖరిలో ప్రయోగాత్మకంగా రైలు సంచారాన్ని ప్రారంభించనున్నారు. రెండు ప్రాంతాల మధ్య వంతెన నిర్మాణ పనులు పూర్తి చేశారు. మెట్రో స్టేషన్ల నిర్మాణం చేపట్టారు. రైలు సంచారం ప్రారంభిస్తే అవుటర్ రింగ్‌రోడ్డులో సంచార రద్దీ గణనీయంగా అదుపులోకి వస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అవుటర్ రింగ్‌రోడ్డులో ఐటీ, బీటీ సంస్థలు, టెక్‌పార్కులు అధికం. దాదాపు ఎనిమిది లక్షల మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఆయా కంపెనీల్లో పని చేస్తున్నారు. కంపెనీ, సొంత వాహనాల్లో విధులకు హాజరవుతున్నారు. మెట్రో రైలు సంచారం ప్రారంభిస్తే వాటికి విశ్రాంతి లభిస్తుందని భావిస్తున్నారు.

బీఎంఆర్‌సీఎల్‌తో ఒప్పందం చేసుకుంటున్న ప్రెస్టీజ్ గ్రూపు అధికారులు

బీఎంఆర్‌సీఎల్‌తో ఒప్పందం

బీఎంఆర్‌సీఎల్‌తో ప్రెస్టీజ్ గ్రూపు ఒప్పందం చేసుకుంది. అవుటర్‌రింగ్ రోడ్డులోని బెళ్లందూరు మెట్రోస్టేషన్‌కు 'ప్రెస్టీజ్ బెళ్లందూరు మెట్రో' అని నామకరణం చేసుకునేందుకు ఒప్పందం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. స్టేషన్ నిర్మాణానికి రూ.80 కోట్లు ఈ సంస్థ వ్యయం చేస్తుంది. ఈ ప్రయాణ ప్రాంగణం నుంచి ప్రెస్టీజ్ గ్రూపు కార్యాలయంలోకి ఉద్యోగులు వెళ్లడానికి ఉపకరించేలా రూ.10 కోట్లతో పాదచారి వంతెన నిర్మాణాన్నీ చేపట్టారు. ప్రాంగణం, పాదచారి మార్గం నిర్వహణ బాధ్యతలు 30 ఏళ్ల పాటు ఆ ప్రైవేటు సంస్థ చేపడుతుంది. ఈ పరిధిలో వాణిజ్య ప్రకటనలు ప్రదర్శించే హక్కు పొందినట్లవుతుంది.

పట్టాలపై పడుకున్న ప్రేమికుడు

శివమొగ్గ : తాను ప్రేమించిన యువతి పట్టించుకోవడం లేదని ట్రాకుపై పడుకుని ఆత్మహత్యకు ప్రయత్నించిన దుర్గేశ్ (18) అనే యువకుడ్ని భద్రావతి న్యూటౌన్ ఠాణా పోలీసులు సోమవారం రక్షించారు. గస్తీ నిర్వహిస్తున్న నాగరాజ, సలీం అనే కానిస్టేబుళ్లకు రైల్వే ట్రాకుపై పడుకున్న దుర్గేశ్ కనిపించాడు. వారు వెంటనే స్పందించి, ఆ యువకుడిని పట్టుకుని, ఠాణాకు తీసుకువచ్చారు. అతన్ని సముదాయించగా, ప్రేమ వైఫల్యంతో ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పాడు. ఈ వయసులో ఉండేది ప్రేమ కాదని.. ఆకర్షణ అని వివరించి, చక్కగా చదువుకుంటే, నువ్వు కోరుకున్న వారితో చక్కని జీవితాన్ని గడపవచ్చని కౌన్సెలింగ్ ఇచ్చారు. తల్లిదండ్రులను ఠాణాకు పిలిపించి ఆ యువకుడిని అప్పగించారు.

సహ ఖైదీలపై దాడి

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : రౌడీషీటరు బిక్లు శివ హత్య కేసులో నిందితుడు ప్రదీప్ తన సహ ఖైదీలపై దాడి చేశాడు. సురేశ్, మధుకిరణ్ అనే విచారణ ఖైదీలపై దాడి చేసిన అతన్ని సిబ్బంది పట్టుకుని మరో బ్యారక్‌లోకి మార్చారు. అతనిపై ఎన్‌సీఆర్ నమోదు చేసుకుని విచారణకు ఆదేశించామని కారాగారం అధికారులు తెలిపారు.

కారం పొడి చల్లి.. నగల దుకాణంలో దోపిడీ

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : తుమకూరు జిల్లా శిరాలో 'జగదాంబ నగల దుకాణం'లోకి ముసుగులు ధరించి వచ్చిన దుండగులు ఆదివారం దోపిడీకి పాల్పడి పరారయ్యారు. తక్కువ మంది వినియోగదారులు ఉన్నప్పుడు అక్కడకు వచ్చిన దుండగులు అందరి కళ్లలో కారం పొడి చల్లి, తుపాకీలతో బెదిరిస్తూ రూ.30 లక్షల విలువైన ఆభరణాలను దోచుకుని పరారయ్యారు. దోపిడీ సొత్తు విలువను అంచనా వేస్తున్నామని పోలీసులు తెలిపారు. నిందితులు రాజస్థాన్‌కు చెందిన వారని అనుమానిస్తున్నారు. సీసీ కెమెరా ఫుటేజ్‌లో రికార్డయిన వీడియోల ఆధారంగా శిరా ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

సంచిలో నవజాత శిశువు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కుణిగల్ తాలూకా ఎడెయూరు సిద్ధలింగేశ్వర దేవాలయం వద్ద ఐదు రోజుల వయసున్న నవజాత శిశువును కన్నవాళ్లు వదిలి వెళ్లారు. సోమవారం ఉదయం ఆలయానికి వచ్చిన భక్తులు ఆలయం వెలుపల గోడ వద్ద ఉన్న ఓ సంచిని గుర్తించారు. దగ్గరకు వెళ్లగా చిన్నారి ఏడుపు వినిపించింది. వారి ఫిర్యాదుతో పోలీసులు అక్కడకు వచ్చి మగ బిడ్డను తీసుకుని జిల్లా ఆసుపత్రిలోని సఖి కేంద్రానికి తరలించారు. శిశువు తల్లిదండ్రులను గుర్తించే ప్రయత్నాన్ని చేస్తున్నామని ఎడెయూరు ఠాణా పోలీసులు తెలిపారు.

చిక్కలో బంద్ విజయవంతం

శృంగేరి సమీప బాళేహొన్నూరులో నిర్మానుష్యంగా మారిన ఓ వీధి

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : అడవి ఏనుగు దాడిలో మరణించిన బోరమ్మ (33) కుటుంబ సభ్యులకు పరిహారం ఇవ్వాలని వెళ్లిన చిక్కమగళూరు జిల్లా హుణసెహళ్లి గ్రామస్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడాన్ని ఖండిస్తూ స్థానిక సంఘాలు, రైతులు ఇచ్చిన పిలుపునకు చక్కని స్పందన లభించింది. శృంగేరి, ఎన్ఆర్ పుర, కొప్ప తాలూకాలు, చిక్కమగళూరు తాలూకా ఖాండ్య హోబళిలో బంద్‌కు చక్కని స్పందన లభించింది. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం మూడు వరకు దుకాణాలు, వ్యాపార సంస్థలు మూసివేశారు. రవాణా సదుపాయాలు పూర్తిగా నిలిచిపోయాయి. బాళెహొన్నూరు అటవీశాఖ కార్యాలయాలకు బందోబస్తు కల్పించారు. మృతురాలి కుటుంబానికి రూ.50 లక్షల పరిహారాన్ని ఇవ్వాలని కోరుతూ ధర్నాకు దిగితే లాఠీఛార్జ్ చేసి పాతిక మందిని అరెస్టు చేశారని మాజీ ఎమ్మెల్యే జీవరాజ్, జనతాదళ్ అధికార ప్రతినిధి సుధాకర్ శెట్టి ఆక్రోశించారు.

ఏనుగు ఆటకట్టు..

కాఫీ, అరటి, ఇతర తోటల్లో విధ్వంసానికి పాల్పడుతూ, వారం రోజుల్లో ఇద్దరిపై దాడి చేసి చంపిన అడవి ఏనుగును అటవీశాఖ అధికారులు, ఉద్యోగులు బంధించారు. ఎన్ఆర్‌పుర తాలూకా హుణసెహళ్లి గ్రామం వద్ద ఈ ఏనుగు దాడిలో బోరమ్మ అనే కార్మికురాలు గత శనివారం మరణించగా, అంతకు వారం రోజుల ముందు యల్లప్ప అనే కార్మికుడిని ఏనుగు చంపింది. కార్యాచరణలో 75 మంది సిబ్బంది, కుమ్కీ ఏనుగులు పాల్గొనడం ప్రస్తావనార్హం. ఎదురైన ఏనుగుకు మత్తు ఇంజక్షన్లు చేసి పట్టుకున్నారు.

అత్తపై అంత కోపమా?

బెళగావి, న్యూస్‌టుడే : ముగళఖోడ సమీపంలోని ఖణదాళ గ్రామంలోని హులికాంతేశ్వర స్వామి ఆలయంలో హుండీలను తెరచి నగదు లెక్కించే సమయంలో రూ.100 నోటుతో కలిపి వేసిన ఒక చీటీ దేవాదాయ శాఖ సిబ్బందికి దొరికింది. 'వచ్చే ఏడాది జాతర సమయానికి మా అత్త చనిపోవాలి' అని ఆ చీటీలో ఉన్నట్లు గుర్తించారు. ఫిబ్రవరి 13 నుంచి 17 వరకు గ్రామంలో జాతర నిర్వహించారు. ఒక చీటీలో తమ కష్టాలు నివారించాలని ప్రార్థన చేయగా.. మరో చీటీలో అత్త మరణాన్ని కోరుతూ ఒక మహిళ కోరిందని ఆలయ నిర్వహణ సమితి అధ్యక్షుడు రామకృష్ణ దళవాయి ఆందోళన వ్యక్తం చేశారు. దేవుడి పేరిట ఇలాంటి కోరికలు మంచిది కాదని.. అందరూ బాగుండాలనే సంకల్పం ముఖ్యమని భక్తులకు సూచించారు.

తప్పిన ప్రాణాపాయం..

మండ్య, న్యూస్‌టుడే : కేఆర్‌పేటె తాలూకా అక్కి హెబ్బాళు వద్ద సంభవించిన రోడ్డు ప్రమాదంలో 60 మంది ప్రయాణికులు గాయపడ్డారు. కేఆర్ పేటె నుంచి భేర్య వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సుకు బ్రేకులు విఫలం కావడంతో ప్రమాదం సంభవించింది. రహదారి పక్కన వేసిన రెయిలింగ్‌ను ఢీకొని బస్సు నిలవడంతో పెను ప్రమాదం తప్పింది.

గాన, తాళ, వాద్య కళాకారులకు సన్మానం

వీణా మోహన విలాసం!

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : నగరంలో ప్రముఖ సంగీత సంస్థ ఉడుప ప్రతిష్టాన ఆదివారం రాత్రి కొనసాగించిన సంగీతోత్సవాలు కళాభిమానులకు వీనులవిందుగా మారింది. ఈ కచేరీలలో హిందుస్తానీ, కర్ణాటిక్ సంగీతం, వివిధ తాళవాద్య విన్యాసాలు సమ్మోహన పరిచాయి. పండిత్ విశ్వమోహన్ భట్ మోహన వీణానాదం సభను మైమరపింప చేసింది. సుందర జనాకర్షక రాగాలలో ఒకటైన 'మోహన'.. వీణపై అలవోకగా పలికించిన తీరు వర్ణనాతీతం. మోహన వీణానాదంలో ఆయన ఆవిష్కరించిన స్వర నాద తరంగాలు ప్రేక్షకుల్ని కొత్త లోకంలో విహరింప చేశాయి. వయ్యాలికావల్ చౌడయ్య స్మారక మందిరం ఈ సంగీతోత్సవానికి వేదిక! ఆ ప్రాంగణం ప్రేక్షకులతో కిక్కిరిసిపోయింది. విద్వాన్ శశాంక్ సుబ్రహ్మణ్యం (వేణువు), హరీష్ శివరామకృష్ణన్ (గానం), దర్శన్ దోషి (డ్రమ్), శెల్డన్ డిసిల్వా (బాస్ గిటార్)తో పాటు మంజునాథ సత్యశీల్, రాహుల్ అద్వానీ, హిమాంశు మహంత్ తదితరుల పక్కవాయిద్యాలు వేణువుతో కలిసి స్వరలయలను పులకింప చేశాయి. కళాకారులందరినీ చివరన ఘనంగా సత్కరించారు.

పండిత్ విశ్వమోహన్‌భట్ మోహన వీణా కచేరి

'సమున్నతంగా హిందూ ధర్మాచరణ'

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: దేశంలో సనాతన హిందూ ధర్మం అంతరించే ముప్పు ఉందని కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి హెచ్‌డీ కుమారస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ హిందూ ధర్మాన్ని ఆచరించాలని పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం రాఘవేంద్ర స్వామి గురువైభవోత్సవాల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. మంగళవారం రాఘవేంద్ర స్వామి 431వ జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సోమవారం స్వామి వారికి తితిదే బొక్కసం సూపరింటెండెంట్ గురురాజాచార్ అధికారికంగా పట్టు వస్త్రాలను తీసుకువచ్చారు. మండపంలో పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులకు శాస్త్రోక్తంగా అందజేశారు. అక్కడి నుంచి పీఠాధిపతి రాఘవేంద్ర స్వామి మూల బృందావనం వరకు తలపై మోసుకుని తీసుకెళ్లి రాఘవేంద్రుడి పాదాల వద్ద ఉంచారు. పీఠాధిపతితోపాటు కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి హెచ్‌డీ కుమారస్వామి వెళ్లి మూలబృందావనాన్ని దర్శించుకున్నారు.

బృందావనానికి పట్టువస్త్రాలను తీసుకెళ్తున్న శ్రీమఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు, పక్కన కేంద్రమంత్రి హెచ్‌డీ కుమారస్వామి

నకిలీ అధికారులకు కటకటాలు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : మానవహక్కుల సంరక్షణ, అవినీతి నియంత్రణ దళం (అనిద) అధికారులం అంటూ వచ్చి రూ.24 లక్షల నగదు దోచుకుని పరారైన తొమ్మిది మందిని దేవనహళ్లి ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరో ముగ్గురి కోసం గాలింపు తీవ్రం చేశారు. కృష్ణకుమార్, వేణుగోపాల్, సంపంగి రామ, అహ్మద్, నారాయణ స్వామి, వెంకటేశ, మురుగేశన్, శివ, లతీఫ్‌లను నిందితులుగా గుర్తించారు. స్థానికుడు శంకరప్ప అనే వ్యక్తికి మీరు ఇచ్చే రూపాయికి చిన్న కిటుకుతో మూడు రెట్లు అధికంగా ఇస్తామని ప్రధాన నిందితుడు కృష్ణకుమార్ ఫోన్ చేసి చెప్పాడు. నగలు తాకట్టు పెట్టి నగదు తీసుకుని వస్తున్న శంకరప్పను దారి మధ్యలో నిందితులు అడ్డగించి, తాము అధికారులమని బెదిరించి నగదు తీసుకుని పరారయ్యారు. తన నగదుకు సంబంధించి దేవనహళ్లి ఠాణాకు రాగా, ఆ పేర్లతో తమ వద్ద అనిద అధికారులు లేరని చెప్పడంతో కంగుతిన్నారు. ఆయన ఫిర్యాదుతో కార్యాచరణ నిర్వహించి తొమ్మిది మందిని అరెస్టు చేసి, నగదు జప్తు చేసుకున్నారు. పరారీలో ఉన్న ఇతర నిందితుల కోసం గాలింపు తీవ్రం చేశారు.

ముందస్తు సమాచారంతోనే చంద్రు లమాణి అరెస్టు

గదగ, న్యూస్‌టుడే : క్లాస్-1 గుత్తేదారు విజయ్ పూజార్ నుంచి శిరహట్టి ఎమ్మెల్యే డాక్టర్ చంద్రు లమాణి లంచం తీసుకుంటున్నట్లు లోకాయుక్త అధికారులకు రెండు రోజుల కిందటే ఉప్పందింది. ఎమ్మెల్యే నగదు డిమాండ్ చేస్తూ విజయ్‌కు చేసిన ఫోన్ కాల్ ఆడియో దస్త్రం ఆధారంగా డాక్టర్ చంద్రు లమాణిపై నిఘా ఉంచారు. ఎమ్మెల్యేకు చెందిన బాలాజీ ఆసుపత్రిపై దాడి సమయంలో ఎమ్మెల్యేతో పాటు ఆయన వ్యక్తిగత కార్యదర్శి గురు లమాణి, సహాయకుడు మంజునాథ్‌ను అదుపులోనికి తీసుకున్నామని లోకాయుక్త అధికారులు తెలిపారు. లమాణి, ఆయన ఇద్దరు వ్యక్తిగత కార్యదర్శులను కోగిలు లేఅవుట్‌లోని చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానంలో న్యాయమూర్తి నివాసంలో హాజరు పరచగా, మార్చి 3 వరకు న్యాయనిర్బంధానికి పంపిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

బాగలకోటెలో మళ్లీ శివాజీ జయంతికి చర్యలు

బాగలకోటె, న్యూస్‌టుడే : కలహాలతో అట్టుడికిన బాగలకోటెలో మరోసారి శివాజీ జయంతి వేడుకలు ఆచరించాలని స్థానిక హిందూ సంఘాల నేతలు నిర్ణయించారు. రాళ్లదాడి జరిగిన చోటు నుంచే మరోసారి గురువారం ఊరేగింపు ప్రారంభిస్తామని హిందూ జాగరణ వేదికె రాష్ట్ర సంచాలకుడు జగదీశ్ కారంత్ తెలిపారు. శివాజీ మహారాజు జయంతి ఊరేగింపు సమయంలో గత గురువారం రాత్రి జరిగిన ఘటనను ఖండిస్తూ హిందూ సంఘాల నాయకులు, కార్యకర్తలు శనివారం బంద్‌ను పాటించడం తెలిసిందే. పట్టణంలో మంగళవారం వరకు నిషేధాజ్ఞలు కొనసాగుతాయని ఎస్పీ సిద్ధార్థ గోయల్ స్పష్టం చేశారు. బాగలకోటెలో పరిస్థితులు అదుపులోనికి వచ్చాయని ఆయన తెలిపారు. గురువారం మరోసారి ఊరేగింపు అనుమతి కోరుతూ ఇప్పటి వరకు తమకు ఎటువంటి వినతులు రాలేదని ఆయన స్పష్టం చేశారు.

నిందితుల కోసం గాలింపు

హాసన : ఏటీఎంలో జమ చేయవలసిన నగదును తమ సొంత అవసరాలకు మళ్లించుకుని పరారైన బీఎల్ నందీశ్, ఎంపీ మధుకుమార్ ఆచూకీ కోసం లేఅవుట్ ఠాణా పోలీసులు గాలింపు తీవ్రం చేశారు. సీఎంఎస్ కంపెనీలో పని చేస్తూ వీరిద్దరూ రూ.3.4 కోట్ల నగదును దొంగిలించారని సీఎంఎస్ కంపెనీ బ్రాంచ్ మేనేజరు గుర్తించారు. బూవనహళ్లి, దాసరకొప్ప గ్రామాలకు చెందిన వీరిద్దరూ ఇతర సిబ్బందికి తెలియకుండా, కొద్ది రోజులుగా రికార్డుల్లో నగదు జమ చేసినట్లు రాసి, నగదును దొంగిలించారని ప్రాథమిక విచారణలో గుర్తించారు.

ముగ్గురు బిడ్డలకు జన్మనిచ్చిన తల్లి

మండ్య, న్యూస్‌టుడే : కర్ణాటకలోని కృష్ణరాజపేట (కేఆర్‌పేటె) తాలూకా అక్కి హెబ్బాళు గ్రామ నివాసి అరిఫా భాను ముగ్గురు మగబిడ్డలకు జన్మనిచ్చారు. కాన్పు కోసం అరిఫా భర్త అఫ్తాబ్ ఆమెను మైసూరులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ఆదివారం చేర్పించిన కొద్ది సేపటికి పుత్రోత్సాహం ఉక్కిరిబిక్కిరి చేసింది. కాన్పు అనంతరం తల్లీ, బిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు సోమవారం వెల్లడించారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	65
క్యారెట్-	55
బీరకాయలు-	55
క్యాబేజీ-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	55
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	115
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	35
టమాటా(సాధారణ)-	25
గుమ్మడి-	30
ఆలుగడ్డ-	35
ఉల్లి(మేలురకం)-	35
ఉల్లి(సాధారణ)-	25
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	210

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	395
సిమ్లా ఆపిల్-	285
గ్రీన్ ఆపిల్-	345
అరటి కాయలు-	35
సపోటా-	45
పైనాపిల్-	65
బొప్పాయి-	40
ఆరంజి-	95
బత్తాయి-	55

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

బిహారులో మరణించిన వారి విధి విధానాలు పూర్తి

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : చరవాణి వ్యసనానికి గురైన మేనల్లుడు అమోఘ కీర్తి (13)ని హత్య చేసిన పశ్చాత్తాపంతో బిహారులో కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మహత్య చేసుకున్న గుబ్బి వాసులు నాగేంద్రప్రసాద్, అతని తల్లి సుమంగళ, చెల్లెళ్లు శిల్ప, శ్రుతిలకు అక్కడే అంత్యక్రియలు పూర్తి చేశామని వారి సమీప బంధువు శ్యామ్ తెలిపారు. తుమకూరు జిల్లా గుబ్బి తాలూకాలోని జైన మందిరంలో సంప్రదాయక విధానాలను సోమవారం పూర్తి చేశారు. బిహారులోని రాజగిరిలో తమ అంత్యక్రియల కోసం నాగేంద్రప్రసాద్ మంచంపై రూ.1.17 లక్షల నగదును, 50 గ్రాముల ఆభరణాలు ఉంచారని శ్యామ్ తెలిపారు. తల్లి, చెల్లెళ్లు ఇద్దరి నోటికి టేపు వేసి, హత్య చేసి, తాను నిద్రమాత్రలు తీసుకుని, ఉరి వేసుకున్నాడని పోలీసులు తమ నివేదికలో పేర్కొన్నారని ఆయన వెల్లడించారు.

సొంతూరుకు వస్తే.. దారుణ హత్య

బెళగావి, న్యూస్‌టుడే : ఉపాధి కోసం వేరే ఊరిలో ఉంటున్న కల్మేశ్ కోటి (50) అనే వ్యక్తి, తిరిగి కిత్తూరు సమీపంలోని తన సొంత ఊరు హిరేనందిహళ్లి గ్రామానికి వచ్చినప్పుడు ప్రత్యర్థులు దారుణంగా హత్య చేశారు. నాలుగు రోజుల కిందట అతన్ని హత్య చేసి, మొక్కజొన్న తోటలో పడేశారని దర్యాప్తు అధికారులు సోమవారం గుర్తించారు. మారణాయుధాలతో దాడి చేసి హత్య చేసిన నిందితులు, అతని మర్మాంగాన్ని కోసి పడేసి పరారయ్యారు. ఆర్థిక సమస్యలు, ఆస్తి లావాదేవీలు, ఓ మహిళతో వివాహేతర సంబంధంతోనే ఈ హత్య జరిగిందని అనుమానిస్తున్నామని ఎస్పీ రామరాజన్ తెలిపారు. కిత్తూరు గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రైల్వే కార్యాలయం జప్తు

హుబ్బళ్లి, న్యూస్‌టుడే : న్యాయస్థానం ఆదేశించినా, రైతులకు పరిహారం ఇవ్వని రైల్వే శాఖ కార్యాలయాన్ని జప్తు చేసుకోవాలని న్యాయమూర్తి ఆదేశించారు. భూపరిహారం ఇవ్వని నేపథ్యంలో డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ కార్యాలయం నుంచి మేజా బల్ల, కంప్యూటర్లు, ఇతర పరికరాలను రైతులు తీసుకువెళ్లారు. గంగావతిలో రైల్వే స్టేషన్ నిర్మాణానికి 2017లో 16 మంది రైతుల నుంచి 12.5 ఎకరాల వ్యవసాయ భూమిని రైల్వే శాఖ జప్తు చేసుకుంది. ప్రతి ఎకరానికి రూ.18 లక్షలను రైతులకు పరిహారంగా ప్రభుత్వం అందించింది. తమకు అదనపు పరిహారం ఇవ్వాలని కోరుతూ రైతులు కొప్పళ జిల్లా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వారికి అదనంగా 50 శాతం పరిహారాన్ని ఇవ్వాలని ఉన్నత న్యాయస్థానం కూడా సూచించింది. ఇప్పటి వరకు ఆ పరిహారం ఇవ్వకపోవడంతో హుబ్బళ్లి రైల్వే స్టేషన్‌లోని చీఫ్ ఇంజినీరు కార్యాలయాన్ని జప్తు చేసుకోవాలని న్యాయమూర్తి ఆదేశించారు.

వర్ణం.. అంతరంగాల సువర్ణం!

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : చిత్రరాజమంటేనే ఓ సంబరం! అలాంటి అపురూప కళాతోరణాల వేదికగా మారింది వసంత నగర్ 'ఆర్ట్‌హౌస్ గ్యాలరీ'! ఈ వేదికపై సుందర వర్ణ చిత్రప్రదర్శన ప్రారంభమైంది. ప్రముఖ సీనియర్ వర్ణచిత్ర కళాకారుడు సి.ఎస్.కృష్ణశెట్టి ఈ ప్రదర్శన ప్రారంభించారు. కళాకారులు వి.జి.వేణుగోపాల్, జె.సెంథిల్‌కుమార్, నింగనగౌడ పాటిల్ అనే ముగ్గురు ప్రముఖ కళాకారులు మరెంతో భావగర్భితంగా రూపొందించిన అపురూప చిత్రాలు చూపరులను ఆలోచింపజేసేవిగా ఉన్నాయి. వేణుగోపాల్ చిత్రాలు మానవ జీవన అనుభవాల ఆత్మపరిశీలనగా కానవస్తాయి. సెంథిల్‌కుమార్ చిత్రవర్ణన మరో కోణంలో చూడొచ్చు. మానవ అంతరంగ వైరుధ్యాలను చిత్రాల్లో చూపే ప్రయత్నం చేశారు. మానవుడిని పక్షులు, జంతువుల జీవితాలతో పరోక్షంగా పోల్చే ప్రయత్నం ఓ విశేషం. వేగంగా మార్పులు చెందుతున్న ప్రస్తుత కాలంలో సామాన్యుడి మౌన భావాలు, భాష, అతడిలోని ఆలోచన తరంగాలు.. వేటికవే ప్రత్యేక చిత్తరువులు. మరో కళాకారుడు నింగనగౌడ కుంచె కొత్త ఒంపులతో అలరించింది. మానవుడు తనకు అవసరమైన వస్తువులను ఉపయోగించుకుని, అవసరం తీరాక త్యజించే విధానాన్ని సున్నితంగా వివరించే ప్రయత్నం చేశారు. జీవితంలో ఆత్మీయుడైన వ్యక్తి చివరికి వ్యర్థంగా ఎలా మారేదీ మనోభావనలతో వివరించారు. స్నేహం.. వికటించినప్పుడు నిందించే తీరు ఆయన రంగుల విల్లైంది. ప్రతిచిత్రం వెనుక తమదే జీవితం ఉందా.. అని వీక్షకులను ఆలోచనలలో పడేసే ఈ భావాత్మక చిత్రప్రదర్శన ఈనెల 28 వరకు కొనసాగుతుంది.



ప్రకృతి సొబగులకు దర్పణం పట్టే రంగుల విల్లు



సెంథిల్‌కుమార్ తీర్చిదిద్దిన చక్కని కళారూపం

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ముఖ్య అతిథి కృష్ణ శెట్టి, జయంతి తదితరులు

వైద్య విద్యార్థి బలవన్మరణం

దావణగెరె, న్యూస్‌టుడే : నగరంలోని ఒక ప్రైవేటు వైద్య కళాశాలలో డెర్మటాలజీ విభాగంలో పీజీ చేస్తున్న సిద్ధార్థ త్రయంబక (30) అనే విద్యార్థి విషాన్ని ఇంజెక్టు చేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆదివారం సాయంత్రమైనా హాస్టల్ గది తలుపు తెరవకపోవడంతో అనుమానంతో సహాధ్యాయిలు ఫిర్యాదు చేయడంతో హాస్టల్ ప్రతినిధులు తలుపులు పగలగొట్టారు. అప్పటికే సిద్ధార్థ మరణించాడని గుర్తించారు. మరణోత్తర పరీక్షలు నిర్వహించిన మహారాష్ట్రలోని సతార్ జిల్లా కరాడ్‌కు చెందిన అతని తల్లిదండ్రులకు భౌతికకాయాన్ని సోమవారం అప్పగించారు. ఆత్మహత్యకు కారణాలు గుర్తించవలసి ఉందని లేఅవుట్ ఠాణా పోలీసులు తెలిపారు.

ఇంటి ఆవరణలో కొండచిలువలు

కార్వార, న్యూస్‌టుడే : కార్వారలోని కఠినకోణ ప్రాంతంలోని ఒక ఇంటి ఆవరణలో ఆరు కొండచిలువలు కనిపించాయి. విజయ తళేకర అనే వ్యక్తి ఇంట్లో కాంక్రీటు స్తంభాల నిర్మాణం కోసం తీసుకువచ్చిన ఇనుప, ఇతర సామగ్రి మధ్యలో మొదట ఒక కొండచిలువను గుర్తించారు. వనపాలకుడు గోపాలనాయకకు సమాచారం అందించగా, తన సహాయకునితో వచ్చి వాటిని పట్టుకుని స్థానిక అడవిలో విడిచి పెట్టారు. కార్యాచరణకు రెండు గంటల సమయం పట్టింది. పట్టుకున్న కొండచిలువలు 8 నుంచి 12 అడుగుల పొడవు ఉన్నాయని గోపాలనాయక తెలిపారు.

కొండచిలువ వద్ద గోపాలనాయక తదితరులు

(c) eenadu

1న పోలీసుజాగృతి పరుగు

బెంగళూరు(యశ్వంతపుర): సైబర్ నేరాలు మాదకద్రవ్యాల విక్రయాలు పెరుగుతుండటంతో ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు పోలీసుశాఖ,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా మార్చి1న జాగృతి పరుగుల కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు రాష్ట్ర డీజీపీ డాక్టర్ ఎం.ఎ.సలీం తెలిపారు. సోమవారం ఇక్కడ జరిగిన కార్యక్రమంలో జాగృతి కార్యక్రమానికి సంబంధించిన రూట్‌మ్యాప్, టీ షర్ట్‌లను ఆయన విడుదల చేశారు. 5కిలోమీటర్లు, 10 కిలోమీటర్ల పరుగును విధానసౌధ ముందు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. కబ్బన్‌పార్క్ మీదుగా పరుగులు సాగుతాయని 10 వేల మంది పాల్గొంటారని తెలిపారు. జిల్లా కేంద్రాల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలను చేపడతామన్నారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ జనరల్ మేనేజర్ జోహ్నిత్యా, పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్, ఐజీపీ సందీప్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

చంద్రబోస్‌కు శ్రీకృష్ణదేవరాయల పురస్కారం

ఆహ్వానపత్రాన్ని ప్రదర్శిస్తున్న చంద్రబోస్‌తో సమితి ప్రతినిధులు

బెంగళూరు (మల్లేశ్వరం): ప్రముఖ సినీ సాహితీవేత్త చంద్రబోస్‌కు ఉగాది ఉత్సవాలకు శ్రీకృష్ణదేవరాయ పురస్కారాన్ని అందిస్తున్నామని తెలుగు విజ్ఞాన సమితి ప్రకటించింది. ఆయనతో పాటు సంగీత దర్శకుడు కూడా ఈ అవార్డును అందుకోనున్నారు. సమితి ప్రధాన కార్యదర్శి ఇడమకండి లక్ష్మీ రెడ్డి నేతృత్వంలోని సభ్యులు హైదరాబాద్‌లో చంద్రబోస్‌ను కలుసుకుని ఆహ్వానపత్రాన్ని అందజేశారు. ఈ ఏడాది సినీ రంగానికి చెందిన వారికే శ్రీకృష్ణదేవరాయ పురస్కారాన్ని అందిస్తున్నామని సమితి అధ్యక్షుడు ఎ రాధాకృష్ణరాజు తెలిపారు.

హోసూరు కబుర్లు

మాజీ ఎమ్మెల్యేతో కాంగ్రెస్ కార్యదర్శి భేటీ

మనోహరన్‌కు పూలగుత్తి అందించి జన్మదిన శుభాకాంక్షలు తెల్పుతున్న సెల్వకుమార్

హోసూరు,న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే, ఐ.ఎన్.టి.యు.సి. కార్మిక సంఘం జాతీయ నాయకుడైన కె.ఎ.మనోహరన్‌ను కలిసిన ఎ.ఐ.సి.సి.కార్యదర్శి సెల్వకుమార్ జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయన నేరుగా ఢిల్లీ నుంచి ఇక్కడికి చేరుకొని మనోహరన్ నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఇద్దరు నాయకులు హోసూరు తళి రోడ్డులోని స్టేడియంలో నిర్వహిస్తున్న క్రీడోత్సవంలో పాల్గొన్నారు. నిర్వాహకులు నాయకుల్ని ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఎస్.ఎ.మురళీధరన్, డీసీసీ అధ్యక్షుడు హరీష్ సంపెంగి, పట్టణ అధ్యక్షుడు త్యాగరాజన్, మహిళా నాయకులు సరోజ, లలిత, డి.ఎం.కె. నాయకుడు మునిరత్న తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

పోలీసు కమిషనర్ కార్యాలయాన్ని ప్రారంభించాలి

హోసూరు, న్యూస్‌టుడే: పారిశ్రామికంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణంలో తక్షణం పోలీసు కమిషనర్ కార్యాలయాన్ని ప్రారంభించాలని మాజీ ఎమ్మెల్యే కె.ఎ.మనోహరన్ ఒత్తిడి చేశారు. సోమవారం స్థానిక కామరాజకాలనీలోని ఐ.ఎన్.టి.యు.సి. కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి, వ్యాపారాల కోసం అధిక సంఖ్యలో పలు కుటుంబాలు హోసూరు వస్తున్నాయన్నారు. అభివృద్ధితో పాటు ఇక్కడ నేరాలు పెరుగుతున్నాయని చెప్పారు. హోసూరు టౌన్, సిప్‌కాట్, హడ్కో, మహిళా పోలీసు స్టేషన్, మత్తిగిరి, నల్లూరు పోలీసుస్టేషన్లు అందుబాటులో ఉన్నాయి. వీటిని సమన్వయం చేసేందుకు కమిషనర్ కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. విలువైన వ్యవసాయ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడానికి యత్నించడాన్ని ఆయన ఖండించారు. రైతు కుటుంబాలు తమ జీవనాధారమైన భూములు కోల్పోతాయని, బీళ్ల చెందుతున్నాయన్నారు. ప్రభుత్వం అందుబాటులో ఉన్న పోరంబోకు భూములను సేకరించి ఉపయోగించుకోవాలని మనోహరన్ సూచించారు. ఇప్పటికే స్వాధీనం చేసుకున్న భూములకు మార్కెట్ ధర నిర్ణయించి బాధిత రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

గ్రామ సహాయకుల ఆందోళన

రాస్తారోకో చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

డెంకణీకోట న్యూస్‌టుడే: రెవెన్యూశాఖ గ్రామ సహాయకులు సోమవారం తాలూకా కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. అందరికీ సమాన వేతనం ఇవ్వాలి, ఖాళీలను భర్తీ చేయాలంటూ తదితర డిమాండ్లు చేశారు. ఆపై రాస్తారోకో నిర్వహించారు. ఆందోళనలో తాలూకా అధ్యక్షుడు చూడప్ప అధ్యక్షతన, కార్యదర్శి మణిమారన్ నేతృత్వంలో పురుష, మహిళా సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విషయం తెలిసిన వెంటనే డెంకణీకోట డీఎస్పీ ఆనందరాజ్, ఎస్.ఐ నాగరాజు తదితరులు ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారుల్ని అరెస్టు చేశారు. వ్యక్తిగత పూచీకత్తుపై వారిని సాయంత్రం విడుదల చేశారు.

ఒంటరి ఏనుగుతో టమాటా పంట ధ్వంసం

డెంకణీకోట న్యూస్‌టుడే: శివారులోని తావరకెరె గ్రామానికి చెందిన రైతు నాగమ్మ అప్పు చేసి ఎకరా భూమిలో టమాటా పంట పెట్టింది. ఈ పంటను ఆదివారం రాత్రి ఒంటరి ఏనుగు వచ్చి తొక్కి సర్వ నాశనం చేసింది. ఉదయం పంట దుస్థితిని చూసిన నాగమ్మ ఆవేదన చెందింది. తగిన పరిహారం ఇప్పించాలని ఆమె అధికారులను కోరుతున్నారు.

బార్ మేనేజర్ దారుణ హత్య....

కెలమంగలం (డెంకణీకోట) న్యూస్‌టుడే: కెలమంగలం రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద గల లివింగ్ లెజెండ్ ఆర్ ఆర్ బార్ అనే బారుకు చెందిన మేనేజర్ ఆదివారం రాత్రి దారుణహత్యకు గురయ్యాడు. కుంభకోణం శివారు సాకుట్టై గ్రామానికి చెందిన వైరాగ్‌రాజ్ తనయుడు దినేష్‌కుమార్(36) ఈ బార్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. రాత్రి 11 గంటలకు బార్ మూసి తన స్నేహితుడు కుంభకోణానికి చెందిన ముత్తుతో కలిసి రూమ్‌కి వెళ్తుండగా హోసూరు నుంచి నంబర్ ప్లేటు లేని కారులో వచ్చిన నలుగురు ఆగంతకులు దినేష్‌కుమార్‌ను దారుణంగా నరికారు. ఆకస్మిక దాడిని చూసి స్నేహితుడు ముత్తు తప్పించుకొని పారిపోయాడు. ఈ దాడిలో దినేష్‌కుమార్ అక్కడికక్కడే చనిపోయాడు. సమాచారం అందుకొన్న వెంటనే డెంకణీకోట డీఎస్పీ ఆనందరాజ్, కెలమంగలం ఇన్‌స్పెక్టర్ శంకర్ ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని కృష్ణగిరి ఆసుపత్రికి తరలించారు. స్నిఫర్ డాగ్ సహాయంతో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు గురైన దినేష్‌కుమార్‌పై తంజావూర్ జిల్లా కుంభకోణంలో ఒక హత్య కేసు ఉందని పోలీసులు గుర్తించారు.

ఉద్యాననగరిలో ఊపందుకొన్న పనులు

శివనగర రహదారిలో తారు పనులు, నాణ్యతను పరిశీలిస్తున్న నిపుణులు

బెంగళూరు(యలహంక),న్యూస్‌టుడే: నగరంలోని వివిధ ప్రాంతాల్లో తారు పనులు శరవేగంగా సాగుతున్నాయి. ప్రధాన రహదారులతో పాటు వార్డు స్థాయి రహదారులకు కంకర తారు మిశ్రమం వేస్తున్నారు. గుంతలతో నిండిన రహదారులను మొదట ఎంపిక చేసుకున్నారు. రాత్రిళ్లు తారు పనులు చేపడుతున్నారు. కంకర, తారు మిశ్రమంలో నాణ్యతను పరిశీలించేందుకు సాంకేతిక నిపుణులు నిరంతరం పరిశీలిస్తున్నారు. నాణ్యత తక్కువైతే నిపుణులు హెచ్చరించి నాణ్యతకు పెద్దపీట వేస్తున్నారు. శివనగర, తిమ్మయ్య రోడ్డు,

శరవేగంగా కొనసాగుతున్న తారు పనులు

రాజాజీనగర, బసవేశ్వరనగర తదితర ప్రాంతాల్లో పాడైన రహదారులకు తారు వేయడం మొదలు పెట్టారు. ఇప్పటికే నగర రహదారులకు కంకర తారు మిశ్రమం వేసి పనుల్లో వేగాన్ని పెంచాలని ఉపముఖ్యమంత్రి డీకేశివకుమార్ అధికారులకు సూచించిన విషయం తెల్సిందే. దీంతో రాత్రిళ్లు తారు వేసే పనులను చేపడుతున్నారు. వర్షాల ప్రారంభానికి ముందే తారు పనులు పూర్తి చేస్తామని జీబీఏ అధికారులు తెలిపారు. కొన్ని ప్రదేశాల్లో సిమెంట్ రహదారి పనులు చేపట్టి కొనసాగిస్తున్నారు.

భూస్వాధీన ప్రక్రియ ప్రారంభం

భూస్వాధీన ప్రక్రియను పరిశీలిస్తున్న కేరైడ్ సంస్థ ఎండీ లక్ష్మణ్‌సింగ్, చీఫ్‌కమిషనర్ మహేశ్వరరావు తదితరులు

బెంగళూరు(యశ్వంతపుర): నగర సంచార రద్దీ నియంత్రించేందుకు చేపట్టిన సబర్బన్ రైలు నిర్మాణ పనులు, భూస్వాధీన ప్రక్రియను సోమవారం ఇక్కడ గ్రేటర్ బెంగళూరు ప్రాధికార(జీబీఏ) చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు, కేరైడ్ ఎండీ లక్ష్మణ్‌సింగ్ తదితరులు కలిసి పరిశీలించారు. మోహన్‌కుమార్‌నగర, మత్తికెరె, ముత్యాలనగర, కస్తూరినగర తదితర ప్రాంతాల్లో సాగుతున్న పనులను సమీక్షించారు. సబర్బన్ రైలు మార్గం నిర్మాణ పనుల కోసం భూస్వాధీన ప్రక్రియ పరిశీలించి ఆస్తులు కలిగిన వ్యక్తులతో మాట్లాడారు. భూస్వాధీన ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, అందుకు జీబీఏ సహకరించాలని కె.రైడ్ సంస్థ ఎండీ లక్ష్మణ్‌సింగ్ కోరారు. చిన్నసంద్ర నుంచి చిక్కబాణవార వరకు మల్లిగె సబర్బన్ మార్గంలో రైలు సంచారాన్ని 2027కల్లా ప్రారంభించాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు. అందులో భాగంగా ఆమార్గంలో రైలు నిర్మాణ పనుల్లో వేగం పెంచారు. భూస్వాధీన ప్రక్రియకు సహకరిస్తామని చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు తెలిపారు.

జయచంద్రను సత్కరిస్తున్న సంఘం సభ్యులు

ఆరోగ్యానికి ప్రాధాన్యమివ్వాలి

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యానికి ప్రాధాన్యమివ్వడం ద్వారా, చికిత్స ఖర్చులను గణనీయంగా తగ్గించుకోవచ్చని ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండూరావు పేర్కొన్నారు. దిల్లీలో కర్ణాటక ప్రతినిధి టీబీ జయచంద్ర, లోక్‌సభ సభ్యుడు పీసీ మోహన్‌తో కలిసి కర్ణాటక వీడియో జర్నలిస్టుల సంఘం బెంగళూరు ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య, వైద్య పరీక్షల శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. సంఘం కొత్తగా సిద్ధం చేసిన కేవీజేఏ లోగో ఉన్న టీషర్టులను నేతలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కిరణ్ కుమార్ స్వామి, హరి ప్రసాద్, సంజీవ్ కుమార్, కృష్ణ పాల్గొన్నారు.

లాల్‌బాగ్‌ను తలపించే ఫల పుష్ప ప్రదర్శన

ప్రముఖ సాహిత్యవేత్త బీఎల్ వేణు గౌరవార్థం ఏర్పాటు చేసిన రంగువల్లుల చిత్రం

చిత్రదుర్గం,న్యూస్‌టుడే: జిల్లాలో రానున్న రోజుల్లో లాల్‌బాగ్ మాదిరిగా ఫల పుష్ప ప్రదర్శన ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా బాధ్యమంత్రి డి సుధాకర్ పేర్కొన్నారు. ఆదివారం రాత్రి ఆయన ఇక్కడ జిల్లా ఉద్యానవనాల శాఖ ఆవరణలో ఏర్పాటు చేసిన 33వ ఫల పుష్ప ప్రదర్శనను తిలకించి మాట్లాడారు. రైతులు తోటలు, ఉద్యాన పంటలను పండించడం వల్ల కచ్చితమైన ఆదాయాన్ని పొందవచ్చన్నారు. కోలారు, చిక్కబళ్లాపుర తదితర జిల్లాల్లో మాదిరిగా జిల్లాలో కూడా తోటలు, పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచడానికి కృషి చేస్తున్నామన్నారు. జిల్లాకు ఎగువ భద్రా పథకం కింద సాగునీరు అందితే తోటలు, పంటల సాగు విస్తరిస్తుందన్నారు. ఫల పుష్ప ప్రదర్శనను తిలకించిన చెళ్లకెర ఎమ్మెల్యే టి రఘుమూర్తి మాట్లాడుతూ ఈ ప్రదర్శన రైతుల్లో స్ఫూర్తిని నింపుతోందన్నారు. జిల్లాలో పూలసాగుకు యువ రైతులు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో విధాన పరిషత్ సభ్యులు నవీన్, జిల్లా పాలనాధికారి వెంకటేశ్, తోటలు ఉద్యానవనాల శాఖ జేడీసవిత తదితరులు పాల్గొన్నారు.

ప్రేక్షకులను ఆకట్టుకొంటున్న ప్రదర్శన: ఫలపుష్ప ప్రదర్శన ప్రేక్షకుల్ని విపరీతంగా ఆకట్టుకుంటోంది. రోజూ వేల మంది విద్యార్థులు, మహిళలు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు తరలి వచ్చి తిలకించి సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రదర్శనలో ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రసిద్ధి చెందిన నాయకనహట్టి తిప్పేరుద్ర స్వామి ప్రతిమ, దేవాలయం నమూనాలు ప్రదర్శనలో తలమానికంగా నిలిచాయి. చిత్రదుర్గ పేరును ఇనుమడింపజేసిన, రంగువల్లులతో చిత్రించిన ఒనకే ఓబవ్వ, ప్రముఖ సాహిత్య వేత్త డాక్టర్ బీఎల్ వేణుల చిత్రపటాలు, క్రోటాన్ మొక్కలతో రూపుదిద్దుకొన్న పిరమిడ్, బోన్సాయ్ మొక్కల ప్రదర్శన, వివిధ రకాల పూల మొక్కలు, స్వాగత ద్వారం, చేపల ఆక్వేరియం, పుచ్చకాయల్లో తీర్చిదిద్దిన జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీతల చిత్రాలు, కూరగాయలతో నిర్మించిన రక రకాల వస్తువులు, చిత్రాలు ప్రేక్షకుల్ని అలరిస్తున్నాయి.

రాష్ట్ర ప్రసిద్ధి చెందిన నాయకనహట్టి తిప్పేరుద్రస్వామి దేవాలయం నమూనా

రూ.26 లక్షల సొత్తు స్వాధీనం

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ, చిత్రంలో స్వాధీనం చేసుకొన్న సొత్తు

తుమకూరు, న్యూస్‌టుడే: శిరా సమీపంలోని కళ్లంబెళ్ల ఠాణా పరిధిలోని జగదాంబ నగల దుకాణంలో ఆదివారం మధ్యాహ్నం దోపిడీకి పాల్పడి పరారైన నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.26 లక్షల విలువైన ఆభరణాలు, వెండి వస్తువులను స్వాధీనపరుచుకున్నారు. పరారయ్యే క్రమంలో నిందితులు స్థానిక మేకెరహళ్లి అడవిలోకి వెళ్లగా, రాత్రంతా గాలించి వారిని పట్టుకున్నామని తుమకూరు జిల్లా ఎస్పీ అశోక్ తెలిపారు. రాజస్థాన్‌కు చెందిన అరవింద కుమార్, దుంగార్ సింగ్, మహేంద్ర సింగ్, మధుసింగ్‌లను నిందితులుగా గుర్తించామని చెప్పారు. నగల దుకాణంలో దినేశ్, నాచిదేవిల కళ్లలో కారం పొడి చల్లి, తుపాకులతో బెదిరిస్తూ వీరు దోపిడీకి పాల్పడ్డారని తెలిపారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసు బృందాన్ని, శిరా గ్రామీణ ఠాణా పోలీసులను ఎస్పీ అభినందించారు.

సంతోషభారతి, నారాయణ్, శివరాజ్ తదితరులతో సన్మానితులు

నగర జీవనం ఒత్తిళ్ల మయం

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే: వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంలో అందరూ ఒత్తిళ్లతో జీవితాన్ని గడుపుతున్నారు. ఆహారపద్ధతి, జీవనశైలి సరైన రీతిలో లేదు. ఈ కారణంగా చిన్నవయసులోనే వ్యాధులకు గురౌతున్నారని విద్యావాచస్పతి సంతోషభారతి శ్రీపాదరు అన్నారు. సోమవారం శ్రీమహాదేవప్ప ప్రతిష్ఠాన, డాక్టర్ సోలంకి కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య పరీక్షలు, శస్త్ర చికిత్స శిబిరాన్ని సంతోషభారతి, నటుడు, డైరెక్టర్ ఎస్.నారాయణ్, పాలక పక్షం నాయకుడు ఎం.శివరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సంతోషభారతి మాట్లాడుతూ ఆరోగ్య రక్షణ కోసం పోషకాహారం తీసుకోవడంతో పాటు, ఒత్తిడి నివారణకు యోగా, ధ్యానం చేయాలన్నారు. నిర్వాహకుడు ఎస్.నారాయణ్ మాట్లాడుతూ నేత్రదానం మహత్తరమైందన్నారు. డాక్టర్ రాజ్‌కుమార్ ప్రజలకు నేత్రదానం గురించి వివరించారు. అందరూ అప్పుడప్పుడు నేత్ర పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శివరాజ్ మాట్లాడుతూ మహాదేవప్ప ప్రతిష్ఠాన ఆరోగ్యం, క్రీడా, సాహిత్యం, సాంస్కృతిక రంగాలకు సహకారం అందిస్తూ ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా వయోవృద్ధుల్ని సన్మానించి గౌరవించారు. వైద్యశిబిరంలో ఐదువందల మందికి పైగా ఉచిత శస్త్ర చికిత్సలు చేశారు. వారికి ఉచితంగా కళ్లద్దాలను కూడా వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాలికె మాజీ సభ్యులు ఎస్.కేశవమూర్తి, మహాదేవమ్మ, ప్రఖ్యాత గాయకుడు కిక్కేరి కృష్ణమూర్తి, కాంగ్రెస్ నాయకులు నరసింహమూర్తి, జనార్దన్, డాక్టర్ నర్పత్ సోలంకి పాల్గొన్నారు.

విజయవంతమైన సాల్వ్‌కాన్

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే: నేటి ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాన్ని చూపే దిశలో యువతను ప్రోత్సహించేందుకు పీఈఎస్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన సాల్వ్‌కాన్-2026 విజయవంతం అయిందని నిర్వాహకులు ప్రకటించారు. నిమ్హాన్స్, బెంగళూరు సైన్స్ గ్యాలరీ, టీచ్ ఫర్ ఇండియా, అజీం ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం, రోహిణి నీలేకని ఫిలాంత్రఫీస్, రెయిన్ మేటర్ ఫౌండేషన్, నెట్ యాప్, సెల్కో ఫౌండేషన్ తదితర 88 సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో 1700కు పైగా యువత పాల్గొన్నారు. యువత సూపర్ పవర్ అని, వారి మేధస్సును సరైన దిశలో వినియోగించుకుంటే మన దేశం మరింత అభివృద్ధి పథంలో కొనసాగుతోందని రెయిన్ మ్యాటర్ ఫౌండేషన్ ప్రతినిధి కైలాశ్ నాథ్ పేర్కొన్నారు. ఆరోగ్యాన్ని, శరీరాన్ని సమన్వయం చేసుకునే అంశాలను నిమ్హాన్స్ వైద్య నిపుణులు వివరించారు. రీప్ బెనిఫిట్ సహ వ్యవస్థాపకుడు కులదీప్ దంతేవాడియా, ఇతర సంస్థల ప్రతినిధులు అశ్విని హిరేమఠ్, దీపక్ ధనుంజయ, ప్రియాంక ఫ్రాన్సిస్ తదితరులు కార్యక్రమంలో యువతకు మార్గనిర్దేశనం చేశారు.

మాదిరి న్యాయస్థానం పోటీలకు చక్కని స్పందన

న్యాయకోవిదులు, ఆచార్యులతో కలిసి ప్రమాణపత్రాన్ని ప్రదర్శిస్తున్న విజేతలు

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే: జాతీయ మానవహక్కుల కమిషన్, సమ్య లా ఛాంబర్స్‌తో కలిసి ప్రెసిడెన్సీ కళాశాలలో అంతర్జాతీయ మాదిరి న్యాయస్థానం పోటీలకు చక్కని స్పందన లభించింది. మూడు రోజుల పాటు కొనసాగిన పోటీలను సర్వోన్నత న్యాయస్థానంలో విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ శివరాజ్ పాటిల్ ప్రారంభించగా, ముగింపు వేడుకలకు జస్టిస్ వెంకటేశ్ నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విజేతలకు ప్రమాణపత్రాలు వితరణ చేశారు. దేశీయ, విదేశీ న్యాయకళాశాలల నుంచి 44 జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. బంగ్లాదేశ్, శ్రీలంక, బెంగళూరు నేషనల్ న్యాయ కళాశాల, జోధ్‌పూర్ జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం, దిల్లీ విశ్వవిద్యాలయం, పుణెలోని సింబయాసిస్ న్యాయ కళాశాలల నుంచి పాల్గొన్న విద్యార్థులకు ఐదు రౌండ్లలో పోటీలు కొనసాగాయి. తమిళనాడు జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు విజేతలుగా నిలువగా, మొదటి రన్నరప్‌ను ఎంకేపీవీ ఆర్‌వి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లీగల్ స్టడీస్, రెండో రన్నరప్‌గా తమిళనాడులోని డాక్టర్ అంబేడ్కర్ న్యాయవిశ్వవిద్యాలయం విద్యార్థులు నిలిచారు. మాదిరి న్యాయస్థానం పోటీల ద్వారా విద్యార్థులు చక్కని నైపుణ్యాలను పెంచుకోవచ్చని జస్టిస్ వెంకటేశ్ నాయక్ విద్యార్థులకు సూచించారు. ప్రెసిడెన్సీ వర్సిటీ ప్రో వైస్‌ఛాన్స్‌లర్ డాక్టర్ విద్యాశంకర్ శెట్టి, డీన్ డాక్టర్ సరోజ్ శర్మ బోహ్రా అతిథులను సత్కరించారు.

బియాండ్ లేబుల్స్ ప్రతితో విద్యార్థులు, ఆచార్యులు

చిన్న అడుగుతోనే పెద్ద కల సాకారం

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే: ప్రతి పెద్ద కలను సాకారం చేసుకోవడం చిన్న అడుగుతోనే ప్రారంభం అవుతుందని ప్రాక్టికల్ ఒకేషనల్ ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ గాయత్రి నరసింహన్ పిలుపునిచ్చారు. సంస్థ మూడో స్నాతకోత్సవంలో భాగంగా ఇక్కడ నిర్వహించిన కార్యక్రమంలో బియాండ్ ద లేబుల్ అనే మార్గదర్శకను విడుదల చేశారు. దివ్యాంగుల సంక్షేమ శాఖ కమిషన్ దాస్ సూర్యవంశి, తిరువళ్లూరులోని ఇందిరా వైద్య కళాశాల ఆచార్యురాలు డాక్టర్ బృందా వెంకటరామన్, రాష్ట్రపతి నుంచి నారీశక్తి పురస్కారాన్ని అందుకున్న రచయిత్రి పుష్పా ప్రియ తదితరులతో కలిసి విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేసిన మాట్లాడారు. కౌశల్యాన్ని పెంచుకుంటే, ఉపాధి అవకాశాలు ఎక్కువ అవుతాయని ఆమె తెలిపారు. కౌశల్యాభివృద్ధి అనేది నిరంత ప్రక్రియ అని నిపుణులు వివరించారు.

ప్రారంభమైన బ్రహ్మరథోత్సవ వేడుకలు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: హుళిమావులోని శ్రీసత్యనారాయణ స్వామి బ్రహ్మరథోత్సవ వేడుకలు ప్రారంభం అయ్యాయి. ఆలయం 21వ వార్షికోత్సవం, బ్రహ్మరథోత్సవాలను పురస్కరించుకుని మార్చి 2 వరకు వేడుకలను నిర్వహిస్తామని ఆగమిక హర్షవర్ధన్, ప్రధాన అర్చకుడు వై లక్ష్మీకాంత భట్టాచార్య తెలిపారు. ఈ నెల 28 నిర్వహించే బ్రహ్మ రథోత్సవాల్లో దళపతి హెచ్‌డీ దేవేగౌడ, విశ్వ ఒక్కలిగ మహాసంస్థాన మఠాధిపతి నిశ్చలానంద స్వామి, లోక్‌సభ సభ్యుడు తేజస్వి సూర్య, ఎమ్మెల్యే సతీశ్ రెడ్డి తదితరులు పాల్గొంటారని ట్రస్టీ వేణుగోపాల తెలిపారు.

మంత్రి సుధాకర్‌పై భగ్గుమన్న మహిళలు

ఆందోళనలో పాల్గొన్న మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు

చింతామణి,న్యూస్‌టుడే: శిడ్లఘట్ట నగర సభ కమిషనర్, మహిళా ఐఏఎస్ అధికారి గురించి అవహేళనగా, తీవ్రమైన పదజాలంతో వ్యాఖ్యానించిన స్థానిక ఎమ్మెల్యే, ఉన్నత విద్యాశాఖ మంత్రి ఎం.సి.సుధాకర్‌పై మహిళలు భగ్గుమన్నారు. తన అనుచరునితో మంత్రి చరవాణిలో జరిపిన సంభాషణ ఆడియో వైరల్ అయి జిల్లాలో తీవ్ర సంచలనంగా మారింది. దీన్ని ఖండిస్తూ శిడ్లఘట్ట మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు సోమవారం ధర్నా నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో సదరు మంత్రివర్యునిపై ఫిర్యాదు చేశారు. వెంటనే మంత్రి క్షమాపణలు చెప్పాలని, ఇలాంటి మహిళా వ్యతిరేకుల వల్లే అన్ని రంగాల్లోనూ మహిళలు ముందుకు రాలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. వైరల్ అయిన ఆడియో తనది కాదని మంత్రి సుధాకర్ పేర్కొన్నారు. ఆ ఆడియోలో అన్ని విషయాలు సత్యదూరమని, అసలు అది తన గొంతు కూడా కాదన్నారు. నగరసభ కమిషనర్‌పై ఈ చర్య కుట్ర కూడా కావచ్చని మంత్రి అనుమానం వ్యక్తం చేశారు.

హిందూ సంప్రదాయాన్ని పాటిద్దాం

పావగడ,న్యూస్‌టుడే: తాలూకాలోని లింగదహళ్ళి గ్రామంలో శ్రీవాసవి కల్యాణ మంటపంలో హిందూ సమాజోత్సవ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాలూకాలోని న్యాయదగుంటె, వదనకల్లు, సాసలకుంట, రంగసముద్ర గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలు హాజరయ్యారు. కార్యక్రమంలో నిడిగల్లు ఆశ్రమ అధ్యక్షుడు సంజయ్ కుమార్ స్వామీజీ దివ్య సాన్నిధ్యం వహించి మాట్లాడుతూ హిందు సంప్రదాయాన్ని తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ సందర్భంగా స్వామీజీని పలువురు నేతలు శాలువా, పూలహారాలు వేసి ఘనంగా సన్మానించారు.

వేర్వేరు ప్రాంతాల్లో నలుగురి మృతి

బెంగళూరు(యలహంక),న్యూస్‌టుడే: నగరంలోని మూడువేర్వేరు ప్రాంతాల్లో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతిచెందారు. కేఆర్‌పురం పోలీసుఠాణా పరిధిలోని బూదిగెరె ఉపరితల వంతెన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో కె.ఆర్.పురం నివాసులు పునీత్(23), నితీన్(24) మృతి చెందారు. అర్ధరాత్రి వేగంగా సంచరిస్తున్న ద్విచక్రవాహనం ముందు వస్తున్న బోలేరో వాహనాన్ని ఢీకొనటంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు.

● సూలిబెలె పోలీసుఠాణా పరిధిలోని తరబనహళ్లి వద్ద కారును బైక్ ఢీకొనటంతో ద్విచక్రవాహనదారుడు పునీత్(35) మృతి చెందారు. అర్ధరాత్రి సమయంలో ఆ ఘటన జరిగినట్లు పోలీసులు తెలిపారు. యలహంక సంచార పోలీసుఠాణా పరిధిలోని యలహంక కోగిలు క్రాస్ వద్ద వేగంగా వచ్చిన లారీ, ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. ఘటనలో ద్విచక్రవాహనదారుడు వికాస్(23) గాయపడ్డారు. చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

ముగ్గురు మాదకద్రవ్యాల సరఫరాదారులకు అరదండాలు

బెంగళూరు(బాణసవాడి),న్యూస్‌టుడే: నగరంలోని వివిధ ప్రాంతాల్లో మాదకద్రవ్యాలు విక్రయిస్తున్న నిందితులు కేరళ నివాసులు అతిక్(20), హేమంత్‌వేణు(19), అభిరామ్(21)లను బాగలూరు పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రెండు కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. కాడుసోణ్ణప్పనహళ్లి సమీపంలోని నగరగిరి ఉపనగర వద్ద ఉన్న రిసార్ట్ వద్ద నిందితులు గంజాయి విక్రయిస్తుండగా పోలీసులు దాడి చేసి అరెస్టు చేశారు. కేసుదర్యాప్తులో ఉంది.

ఎలుగుబంటి సంచారంతో భీతిల్లిన జనం

పావగడ,న్యూస్‌టుడే: తాలూకాలోని ముగదాళబెట్ట, కరియమ్మనపాళ్య గ్రామాల్లో రాత్రిళ్లు నిత్యం ఎలుగుబంటి సంచరిస్తుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. దీంతో రైతులు రాత్రి వేళల్లో పొలాల దగ్గరకు, సమీప గ్రామాలకు వెళ్లడానికి కూడా జంకుతున్నారని వాల్మీకి జాగృతి వేదిక కార్యదర్శి భాస్కర నాయక విలేకరులకు తెలిపారు. అటవీ శాఖాధికారులు ఈ ఎలుగుబంటిని బంధించాలని కోరారు.

ముగిసిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి, శారీరక సామర్థ్యం, జట్టు మనోభావం కల్పించే నేపథ్యంలో డాక్టర్ బి.ఎస్.రావు స్మారకంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఈ పోటీల ముగింపు వేడుకల్లో ముఖ్య అతిథులుగా బొమ్మనహళ్లి ఎమ్మెల్యే సతీష్‌రెడ్డి, ఎలక్ట్రానిక్ సిటీ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు ఎం.నారాయణ, సెంటర్ ఫర్ కౌంటర్ టెర్రరిజం, కర్ణాటక పోలీసు ఉప సంచాలకుడు ఎ.బాలకృష్ణ, మడివాళ విభాగం సహాయక పోలీసు కమిషనర్ వి.కె.వాసుదేవ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ స్థాయి కరాటేలో పేరొందిన చైత్రశ్రీ, కర్ణాటక బుల్డోజర్స్ జట్టు సీసీఎల్ ఆటగాడు నటుడు అరుణ్‌బచన్ పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా చైతన్య విద్యా సంస్థలు, కర్ణాటక సీఈఓ జి.సునీల్ కుమార్ పాల్గొన్నారు. అథ్లెటిక్స్ తదితర క్రీడా పోటీల్లో విద్యార్థులు పాల్గొని బహుమతులు అందుకున్నారు.

వేదికపై సతీశ్‌రెడ్డి తదితర ముఖ్యులతో చైత్రశ్రీ

సీఎం కప్ విజేత ఏటీఎస్ అటాకర్స్ జట్టు

జ్ఞాపికతో విజేత జట్టు సభ్యులు

బెంగళూరు(క్రీడలు), న్యూస్‌టుడే: 9 డ్రీమ్స్ సంస్థ తొలిసారి నిర్వహించిన సీఎం కప్ బ్యాడ్మింటన్‌లో ఏటీఎస్ అటాకర్స్ జట్టు విజేతగా నిలిచింది. తుదిపోరులో ప్రత్యర్థి ప్రోవిన్ ప్యాంథర్స్ జట్టుపై ఘన విజయం సాధించి జ్ఞాపికను సొంతం చేసుకొంది. కర్ణాటక బ్యాడ్మింటన్ సంఘం ప్రాంగణంలో జరిగిన ఈ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో బెంగళూరు పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్, ముఖ్యమంత్రి మాధ్యమ సలహాదారుడు కె.వి.ప్రభాకర్ విన్నర్, రన్నరప్ జట్లకు జ్ఞాపికలు ప్రదానం చేశారు. రెండ్రోజుల పాటు నిర్వహించిన ఈ టోర్నీలో ఎనిమిది జట్లు పాల్గొన్నాయి. ప్రజాప్రతినిధులు, ఐఏఎస్, ఐపీఎస్, పోలీసు, ప్రభుత్వ అధికారులు, వైద్యులు, సినీనటులు, మాధ్యమ విభాగం ప్రతినిధులు ఈ పోటీల బరిలో పాల్గొన్నారు. మంత్రి డాక్టర్ ఎం.సి.సుధాకర్, మాజీ ఎమ్మెల్సీ నారాయణస్వామి, ఐఏఎస్ అధికారి సెల్వకుమార్, ఐపీఎస్ అధికారులు మిథున్, రమేశ్ బానోథ్, కేపీఎస్ అధికారులు సతీశ్, యోగీశ్, సీనియర్ పోలీసు అధికారులు పరమేశ్వర్ తదితరులు ఈ టోర్నీలో వేర్వేరు జట్ల తరపున పాల్గొన్నారు.

(c) eenadu

కార్యాలయ అధికారికి వినతిపత్రం అందిస్తున్న కరవే కార్యకర్తలు

మాతా శిశు ఆసుపత్రికి వైద్యుల్ని నియమించండి

మాన్వి: పట్టణంలోని మాతా శిశు ఆసుపత్రికి మహిళా వైద్యుల్ని నియమించాలని, స్కానింగ్ నిపుణులు, చంటి పిల్లల, అనస్తీషియా వైద్యుల్ని నియమించాలని కర్ణాటక రక్షణ వేదిక (శివరామేగౌడ) డిమాండ్ చేసింది. వేదిక తాలూకా శాఖ అధ్యక్షుడు నరసింహ ఇతర సభ్యులు ముఖ్యమంత్రికి రాసిన వినతిపత్రాన్ని ఉప తహసీల్దార్ వినాయకరావుకు అందించారు. ఆసుపత్రిలో వైద్యులు ఇతర సాంకేతిక సిబ్బంది లేకపోవటంతో మహిళా రోగులు, గర్భిణులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కార్యక్రమంలో దీపక్‌యాదవ్, రవికుమార్, తాయప్ప, అంజియాదవ్, అనిల్‌కుమార్, హరీశ్ కాతరకి, శాంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బళ్లారి

• బళ్లారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

ప్రసంగిస్తున్న డీహెచ్‌ఓ సురేంద్ర

25,000 మందికి కంటి శస్త్రచికిత్సలు

రాయచూరు, న్యూస్‌టుడే: ఏడాదికి ఒకసారి కంటి పరీక్షలు చేయించుకోవాలని డీహెచ్‌ఓ డాక్టర్ సురేంద్రబాబు సలహా ఇచ్చారు. అవయవాల్లో అతి ముఖ్యమైన కళ్ల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించవద్దని కోరారు. నవోదయ వైద్య కళాశాల ఎస్‌ఆర్ హెగ్డే సభా భవనంలో కంటి రక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న డీహెచ్‌ఓ మాట్లాడుతూ చూపు కోల్పోకుండా ఉండేందుకు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో తరచూ పరీక్షలు, శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయని వివరించారు. నవోదయ రిజిస్ట్రార్ డాక్టర్ తాడిపత్రి శ్రీనివాస్ ప్రసంగిస్తూ ప్రభుత్వ మార్గదర్శనం ప్రకారం జిల్లా అంధత్వ నియంత్రణ సంఘం సహకారంతో 2003 నుంచి ఇంతవరకూ నవోదయ ఆసుపత్రిలో పాతిక వేల మందికిపైగా శస్త్ర చికిత్సలు చేయించుకున్నారని, వందమందికి పైగా నేత్రదానాలు చేశారని వివరించారు. నవోదయ డైరెక్టర్ డాక్టర్ అప్పుల్‌రెడ్డి, కంటి విభాగం ముఖ్యులు డాక్టర్ అనుపమ, ఆర్‌సీహెచ్ అధికారిణి డాక్టర్ నందితా తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు సౌకర్యాలు కల్పించరూ!

అధికారికి విజ్ఞాపనపత్రం ఇస్తున్న కార్మికులు

రాయచూరు, న్యూస్‌టుడే: 'దేశ వ్యాప్తంగా కట్టడ, నిర్మాణ రంగాల్లోని శ్రామికులకు ఈఎస్ఐ, భవిష్యనిధి సౌకర్యాలు వర్తింప చేయాలి. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సొంతంగా కార్మిక చట్టాలను రూపొందించుకునే స్వేచ్ఛను కల్పించాలి. నెలకు కూలి రూ.36 వేలు అందేలా, 60 ఏళ్లు నిండిన వారికి రూ.6 వేల పింఛను మంజూరు చేసేలా చట్టాన్ని తేవాలని' కట్టడాలు, రాళ్లు కొట్టే క్వారీ కార్మికుల సంఘం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనందప్ప నాయకత్వంలో శ్రమజీవులు ఇక్కడి టిప్పు సుల్తాన్ ఉద్యానవనంలో ధర్నాకు దిగారు. మధ్యాహ్నం సంబంధిత అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. బిల్డర్స్ వద్ద వసూలు చేస్తున్న సెస్‌ను రెండు శాతం పెంచాలన్నారు. గర్భిణులైన మహిళా కార్మికులకు ఆరు నెలలు సెలవుతో కూడిన వేతనం, గృహాలు లేని వారికి స్థలాలను కేటాయించి, నిర్మాణానికి బ్యాంకులు రుణం ఇప్పించాలి. 250 రోజులు ఉపాధి లభించేలా చట్టంలో సవరణలు చేయాలని విన్నవించారు.

యాత్రికులకు అందిన వరం

రాయచూరు, న్యూస్‌టుడే: సోలాపూరు(మహారాష్ట్ర)-అనకాపల్లి(ఆంధ్రప్రదేశ్) మధ్య రాకపోకలు సాగించే వారపు రైలు సేవలను పొడిగించారు. గతేడాది అక్టోబరు చివర్లో ఈమార్గంలో 01477, 01478 నంబరు రైళ్లను ప్రారంభించారు. షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి ఆఖరికి సేవలు నిలిపివేయాల్సి ఉంది. ప్రయాణికుల రద్దీ, హోలీ పండగ, వేసవి సెలవుల నేపథ్యంలో సోలాపూరు-అనకాపల్లి రైలును జులై 10 వరకు, అనకాపల్లి-సోలాపూర్ రైలును జులై 11 వరకు పొడిగించారు. సోలా

● సోలాపూరు- అనకాపల్లి రైలు సేవల పొడిగింపు

పూరులో శుక్రవారం ఉదయం 9.30 గంటలకు రైలు బయలుదేరుతుంది. గాణిగాపురం, కలబురగి, వాడి, యాదగిరి, కృష్ణా మీదుగా రాయచూరు స్టేషన్‌కు మధ్యాహ్నం 1.53 గంటలకు చేరుతుంది. మంత్రాలయం, ఆదోని, గుంతకల్లు, అనంతపురం, ధర్మవరం, కదిరి, మదనపల్లె, పీలేరు, పాకాల మీదుగా రాత్రి 11.05 గంటలకు తిరుపతి చేరుకొని ఆగుతుంది. రేణిగుంట, శ్రీకాళహస్తి, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, యలమంచిలి మార్గంలో అనకాపల్లికి మరుసటి రోజు మధ్యాహ్నం ఒంటి గంటకు చేరుతుంది. అనకాపల్లిలో సాయంత్రం 5.35 గంటలకు బయలుదేరి మరుసటిరోజు సాయంత్రం 4.03 గంటలకు రాయచూరుకు వస్తుంది. సోలాపూరుకు రాత్రి 11.50 గంటలకు చేరుతుంది.

యాదగిరి రైల్వే స్టేషన్

దేవాలయాలకు వెళ్లేందుకు అనుకూలం

గాణిగాపురం(దత్తాత్రేయ దేవస్థానం), మంత్రాలయం రాఘవేంద్ర స్వామి, కదిరి లక్ష్మీ నరసింహుడు, తిరుమల వెంకన్న, శ్రీకాళహస్తి వాయు లింగేశ్వరుడు, విజయవాడ కనకదుర్గమ్మ, అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయాలకు వెళ్లి రావటానికి అనుకూలంగా ఉంది. ఏసీ స్లీపర్లు, రెండు సాధారణ బోగీలు ఉన్నాయి. వారపు రైలు అయినందున బెర్తు సులువుగానే లభిస్తుంది. మొత్తం 34 స్టేషన్లలో ఆగుతుంది.

విద్యుత్తు రంగాన్ని ప్రైవేటీకరించొద్దు

సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు

రాయచూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు రంగాన్ని ప్రైవేటీకరించొద్దని 'కర్ణాటక రైతుల వ్యవసాయ సంరక్షణ సమితి' కేంద్ర, రాష్ట్ర సర్కార్లపై ఒత్తిడి తెచ్చింది. రాష్ట్ర గౌరవాధ్యక్షుడు బసవరాజ గౌడ, జిల్లాధ్యక్షుడు సంగమేశ్ నాయక్ నేతృత్వంలో అన్నదాతలు సోమవారం ఇక్కడి అంబేడ్కర్ కూడలి వద్ద ధర్నా చేశారు. రైతు నాయకులు ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పంపుసెట్లకు స్మార్ట్ కార్డులు ఇవ్వాలని, డిజిటల్ మీటర్లను అమర్చేందుకు రూ.10 వేల డిపాజిట్ కట్టించుకోవాలని నిర్ణయించడం శోచనీయమన్నారు. కర్షకుల వ్యతిరేకంగా ఉన్నందున వాటిని అమలు చేయొద్దని ఒత్తిడి తెచ్చారు. విద్యుత్తు కనెక్షన్లను ఆధార్‌తో అనుసంధానం చేయవద్దని, ట్రాన్స్‌ఫార్మర్ల స్తంభాలను, తీగలను ఉచితంగా పంపిణీ చేయాలని, ఉదయం నుంచి సాయంత్రం వరకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయించాలని కోరారు. కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకొస్తే ఉచిత విద్యుత్తును కోల్పోతారని, భారీగా ఛార్జీలు పెంచే ప్రమాదం ఉన్న దృష్ట్యా తామే వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు.

పరిశ్రమలతోనే తుంగభద్ర జలాలు కలుషితం

ప్లకార్డులు పట్టుకుని బాధ్య తహసీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న కేఆర్‌ఎస్ కార్యకర్తలు

సింధనూరు, న్యూస్‌టుడే: తుంగభద్ర జలాల్ని విషపూరితంగా మార్చుతున్న చుట్టపక్కల పరిశ్రమలను మూసేయాలని, ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించాలని కర్ణాటక రైతు సంఘం డిమాండ్ చేసింది. తుంగభద్ర జీవజలాలపై వేల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. వేల ఎకరాల్లో పంట సాగు ఈ నీటితోనే జరుగుతున్నాయి. జలాశయంలోకి ఎంఎస్‌పీఎల్, బల్డోటా తదితర అనేక భారీ పరిశ్రమలు వదులుతున్న కలుషితాల కారణంగానే విషపూరితం అవుతున్నాయి. తుంగభద్ర తల్లి పదికాలాలపాటు ఉండాలన్నా, ప్రజల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించాలన్నా ఈ పరిశ్రమలను మూసివేయడం ఒక్కటే మార్గమని కేఆర్‌ఎస్ కార్యకర్తలు సూచించారు. ఈ మేరకు నినాదాలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి రాసిన వినతిపత్రాన్ని సింధనూరులో బాధ్య తహసీల్దారుకు సమర్పించారు. కేఆర్‌ఎస్ జిల్లా కార్యదర్శి చిట్టిబాబు, తాలూకా అధ్యక్షుడు రమేశ్‌పాటిల్, టీయూసీఐ బి.ఎస్. యరదిహాళ, తిమోతి, రేణుకమ్మ, మరియమ్మ తదితరులు పోరాటంలో పాల్గొన్నారు.

గళమెత్తిన దివ్యాంగులు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బెంగళూరు స్వాతంత్ర్య ఉద్యానవనంలో కర్ణాటక దివ్యాంగుల సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ శాఖల్లో కేటాయించిన ఉద్యోగాలను భర్తీ చేయాలని, సంక్షేమ నిధులు పూర్తిస్థాయిలో వ్యయం చేయాలని వారు నినదించారు. ప్రభుత్వ నియామకాల్లో ఐదు శాతం రిజర్వేషన్ పూర్తి స్థాయిలో అమలు చేయాలని సమాఖ్య నేతలు డిమాండ్ చేశారు. దివ్యాంగులపై జరుగుతున్న దాడులను నియంత్రించి రక్షణ కల్పించాలని కోరారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా చట్టాలను సవరించాలని ఒత్తిడి తెచ్చారు.

కన్నడ, తెలుగు భాషల బంధం విడదీయలేనిది

ఉపన్యసిస్తున్న కిషన్‌రావు

రాయచూరు, న్యూస్‌టుడే: కన్నడ, తెలుగు భాషల మధ్య అవినాభావ సంబంధముందని విశ్రాంత ఆధ్యాపకుడు (హైదరాబాద్) గోనవార కిషన్‌రావు పేర్కొన్నారు. కృష్ణ దేవరాయల పాలనలో మొదలైన అనుబంధం విడదీయలేని విధంగా పెనవేసుకుందని తెలిపారు. జిల్లా, తాలూకా కసాప, విమలాబాయి భగతరాజ నిజామతి ప్రతిష్ఠాన సంయుక్తంగా శివబాయి తుకారాం రామ్ నిజామతి దత్తి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. సాధకుల ప్రేరణ పురస్కారాలను ప్రదానం చేసింది. 'కన్నడ, తెలుగు భాషల సాంస్కృతిక బాంధవ్యం' అనే అంశంపై కిషన్‌రావు ప్రసంగిస్తూ కన్నడిగులు తెలుగు పదాలను, తెలుగువాళ్లు కన్నడ పదాలను సులభంగా చదవడం సాధ్యపడుతుందన్నారు. శ్రీనాథుడు పద్యాలు కన్నడలో, బసవణ్ణ, సర్వజ్ఞ త్రిపదిలు, భైరప్ప, అనంతమూర్తి, గిరీశ్ కర్నాడ్ కృతులు తెలుగులో అనువాదం కావటమే రెండు భాషల సాంస్కృతిక బాంధవ్యానికి నిదర్శనమని చెప్పారు. తాలూకా కసాప అధ్యక్షుడు విజయ రామచంద్ర ప్రసంగిస్తూ రాయచూరు నగరం, తాలూకాలోని ప్రజల నిత్య జీవనం తెలుగుతో మమేకమైందని తెలిపారు. గౌరవ కార్యదర్శి రావుత్‌రావు బరూరు, సంఘటనా కార్యదర్శి శరణప్ప, పాత్రికేయుడు చంద్రకాంత్ మసాని, జిల్లా కసాప మాజీ అధ్యక్షుడు బసవప్రభు పాటిల్, ప్రముఖులు వెంకటరావు కులకర్ణి, బషీర్ అహ్మద్, శ్రీనివాస్ గట్టు వేదిక మీద ఆసీనులయ్యారు.

అల్పసంఖ్యాకులను ఆదుకోవాలని ఒత్తిడి

సమావేశంలో మాట్లాడుతున్న మహేశ్

రాయచూరు, న్యూస్‌టుడే: మంగళముఖీల ఆరోగ్యం, సంక్షేమానికి బడ్జెట్‌లో రూ.250 కోట్ల నిధులను సమకూర్చాలని, ప్రత్యేక కార్పొరేషన్‌ను ప్రకటించాలని సామాజికవేత్త మహేశ్ పాటిల్ ఒత్తిడి తెచ్చారు. అధికారంలోకి వస్తే భారీగా నిధులు కేటాయిస్తామన్న కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీని నెరవేర్చి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని హితవు పలికారు. ఆయన సోమవారం పత్రికా భవన్‌లో విలేకర్లతో మాట్లాడారు. వసతి యోజనల్లో ఏటా గృహాలను మంజూరు చేయాలని, వ్యవసాయం చేస్తున్న రైతులకు రెండెకరాల భూమిని మంజూరు చేయాలని కోరారు. పింఛన్‌ను రూ.2 వేలకు పెంచాలని, స్వయం సహాయ సంఘాల నుంచి రాయితీతో కూడిన రుణాన్ని ఇప్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆప్తమిత్ర సంస్థ ప్రతినిధి అంబమ్మ మాట్లాడుతూ అన్ని ధరలు పెరిగినందున రూ.1200 పింఛను ఏ మాత్రం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో ఎం.ఆర్.భేరి, కె.పి.అనిల్‌కుమార్, విద్యా పాటిల్ పాల్గొన్నారు.

వర్ణం.. అంతరంగాల సువర్ణం!

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : చిత్రరాజమంటేనే ఓ సంబరం! అలాంటి అపురూప కళాతోరణాల వేదికగా మారింది వసంతనగర్ 'ఆర్ట్‌హౌస్ గ్యాలరీ'! ఈ వేదికపై సుందర వర్ణ చిత్రప్రదర్శన ప్రారంభమైంది. ప్రముఖ సీనియర్ వర్ణచిత్ర కళాకారుడు సి.ఎస్.కృష్ణశెట్టి ఈ ప్రదర్శన ప్రారంభించారు. కళాకారులు వి.జి. వేణుగోపాల్, జె.సెంథిల్‌కుమార్, నింగనగౌడ



ప్రకృతి సొబగులకు దర్పణం పట్టే రంగుల విల్లు

● ఆకట్టుకుంటున్న అపురూప చిత్రాలు

పాటిల్ అనే ముగ్గురు ప్రముఖ కళాకారులు మరెంతో భావగర్భితంగా రూపొందించిన అపురూప చిత్రాలు చూపరులను ఆలోచింపజేసేవిగా ఉన్నాయి. వేణుగోపాల్ చిత్రాలు మానవ జీవన అనుభవాల ఆత్మపరిశీలనగా కానవస్తాయి. సెంథిల్‌కుమార్ చిత్రవర్ణన మరో కోణంలో చూడొచ్చు. మానవ అంతరంగ వైరుధ్యాలను చిత్రాల్లో చూపే ప్రయత్నం చేశారు. మానవుడిని పక్షులు, జంతువుల జీవితాలతో పరోక్షంగా పోల్చే ప్రయత్నం ఓ విశేషం. వేగంగా మార్పులు చెందుతున్న ప్రస్తుత కాలంలో సామాన్యుడి మౌన భావాలు, భాష, అతడిలోని ఆలోచన తరంగాలు.. వేటికవే ప్రత్యేక చిత్తరువులు. మరో కళాకారుడు నింగనగౌడ కుంచె కొత్త ఒంపులతో అలరించింది. మానవుడు తనకు అవసరమైన వస్తువులను ఉపయోగించుకుని, అవసరం తీరాక త్యజించే విధానాన్ని సున్నితంగా వివరించే ప్రయత్నం చేశారు. జీవితంలో ఆత్మీయుడైన వ్యక్తి చివరికి వ్యర్థంగా ఎలా మారేదీ మనోభావనలతో వివరించారు. స్నేహం.. వికటించినప్పుడు నిందించే తీరు ఆయన రంగుల



సెంథిల్‌కుమార్ తీర్చిదిద్దిన చక్కని కళారూపం

విల్లైంది. ప్రతిచిత్రం వెనుక తమదే జీవితం ఉందా.. అని వీక్షకులను ఆలోచనలలో పడేసే ఈ భావాత్మక చిత్రప్రదర్శన ఈనెల 28 వరకు కొనసాగుతుంది.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ముఖ్య అతిథి కృష్ణ శెట్టి, జయంతి తదితరులు

ఇళ్ల పట్టాలివ్వాలని వినతి

పీడబ్ల్యూడీక్యాంపులో నీటిపారుదల అధికారులకు వినతిపత్రం ఇస్తున్న కరవే కార్యకర్తలు

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు తాలూకా గొరేబాళ క్యాంపులో 36వ ఉపకాలువను ఆనుకుని కాలువగట్టుపై సుమారు 50 ఏళ్లుగా కొట్టాలు వేసుకుని నివాసముంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇప్పించాలని కర్ణాటక రక్షణా వేదిక నాయకులు అధికారులను కోరారు సోమవారం పీడబ్ల్యూడీ క్యాంపులోని నీటిపారుదల కార్యాలయానికి పలువురు కాలువగట్టు కొట్టాలవాసులను వెంటబెట్టుకుని వెళ్లిన కరవే నాయకులు ఈ మేరకు అధికారులకు వినతిపత్రం అందించారు. అనేక సంవత్సరాలుగా గట్టుపైనే నివాసం ఉంటున్న ఈ ప్రజల నుంచి కాలువకు ఎలాంటి హాని లేదని, వ్యర్థాలు, కలుషితాలు కాలువలో కలుపుతున్నారనే ఫిర్యాదులు లేవన్నారు. పేద ప్రజలకు పట్టాలిప్పించే చర్యలు తీసుకోవాలని కరవే అధ్యక్షుడు సురేశ్ గొబ్బరకల్, దావల్‌సాబ్ దొడ్డమని తదితరులు అధికారులను కోరారు.

భక్తిశ్రద్ధలతో భజనలు

సింధనూరు రాయర మఠంలో భక్తి గేయాల సంగీత కార్యక్రమం

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు పీడబ్ల్యూడీ క్యాంపులోని శ్రీరాఘవేంద్రస్వామి సన్నిధానంలో శ్రీగురుసార్వభౌముని 431వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ నెల 19 నుంచి ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. రోజంతా జరుగుతున్న భజనలు, ఉపన్యాసాలు, సంగీత కార్యక్రమాలు ఆకట్టుకుంటున్నాయి. 24న రాత్రి జరిగే కార్యక్రమంతో ముగుస్తాయి. సోమవారం బెంగళూరుకు చెందిన ప్రముఖ ప్రవచనకారుడు గురురాజదాస్ శ్రీ గురు కారుణ్య అనే అంశంపై అందించిన ప్రవచనం, హుబ్బళ్లి ఆర్.పి.కులకర్ణి బృందం అందించిన సంగీత కార్యక్రమం ప్రేక్షకులను కట్టిపడేశాయి. రాయర మఠం విచారణకర్త రాఘవేంద్రరావు కులకర్ణి, ప్రధాన అర్చకులు నవీన్ ఆచార్య, బ్రాహ్మణ సమాజం పెద్దలు, గోవిందరావు, ఎం.కె. గోర్కర్, వెంకణ్ణాచార్య జోషి, శ్రీధర్ కులకర్ణి, ప్రహ్లాదగుడి పాల్గొన్నారు.

నేడు క్రీడా, సాంస్కృతికోత్సవం

రాయచూరు, న్యూస్‌టుడే: స్థానిక వ్యవసాయ విజ్ఞాన విశ్వవిద్యాలయం ఆవరణలో మంగళవారం క్రీడా, సాంస్కృతికోత్సవం జరగనుంది. జిల్లా పాలనాధికారి నీతీశ్ ప్రారంభిస్తారని, ఆర్థిక శాఖ, జిల్లా బాధ్య కార్యదర్శి రితీష్‌కుమార్ సింగ్, వర్సిటీ ఉపకులపతి హనుమంతప్ప పాల్గొంటారని జడ్పీ సీఈవో ఈశ్వరకుమార్ వెల్లడించారు. క్రీడా, కళాభిమానులు హాజరు కావాలని కోరుతున్నారు. గ్రామీణాభివృద్ధి, పంచాయత్ రాజ్, యువ సబలకరీణ, క్రీడా శాఖ సహకారంతో నిర్వహిస్తారు.

ప్రియమైన ప్రాణం కరిగిపోయిందిలా..

హాసన, న్యూస్‌టుడే : వారిద్దరికీ చాన్నాళ్లుగా ద్విచక్రవాహనాల్లో పేరొందిన బుల్లెట్ నడపాలని కోరిక. రోజూ స్కూటీలు, స్కూటర్లు సవారీ చేస్తున్నా.. ఆ బండీ నడపాలని ఉబలాటపడటమే ప్రాణం మీదకు తెచ్చింది. ఓ మిత్రుడిని అడిగి ఆ వాహనాన్ని సమకూర్చుకున్నా.. దాన్ని నడిపే విధానంలో మెలకువలు తెలియక ముప్పు తెచ్చుకున్నారు. హాసన శివార్లలోని పారిశ్రామికవాడ వద్ద ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో ప్రియ (23) అనే యువతి దుర్మరణం చెందింది. ఆమె స్నేహితురాలు స్వాతి (24) తీవ్రంగా గాయపడింది. వీరిద్దరూ ఎమ్మెస్సీ చివరి సంవత్సరం విద్యార్థినులు. తలకు శిరస్త్రాణం ధరించకుండా బుల్లెట్‌ను నడుపుతుండగా ఓ స్పీడ్‌బ్రేకర్ వద్ద జోరుగా వెళుతున్న వాహనం అదుపు తప్పి బోల్తాపడింది. శిరస్త్రాణం ధరించక పోవడంతో ప్రియ తలకు బలమైన గాయమై ఆసుపత్రికి తీసుకువెళ్లేలోగా మరణించింది. స్థానిక ఆసుపత్రి నుంచి స్వాతిని మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలించారు.

సంచిలో నవజాత శిశువు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కుణిగల్ తాలూకా ఎడెయూరు సిద్ధలింగేశ్వర దేవాలయం వద్ద ఐదు రోజుల నవజాత శిశువును కన్నవాళ్లు వదిలి వెళ్లారు. సోమవారం ఉదయం ఆలయానికి వచ్చిన భక్తులు ఆలయం వెలుపల గోడ వద్ద ఉన్న ఓ సంచిని గుర్తించారు. దగ్గరకు వెళ్లగా చిన్నారి ఏడుపు వినిపించింది. వారి ఫిర్యాదుతో పోలీసులు వచ్చి మగ బిడ్డను తీసుకుని జిల్లా ఆసుపత్రిలోని సఖి కేంద్రానికి తరలించారు.

దర్శన్‌కు తుపాకీ లైసెన్సుపై న్యాయస్థానంలో వ్యాజ్యం

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి హత్య కేసులో కారాగారం చేరిన నటుడు, ఏ2 దర్శన్‌కు ఉన్న తుపాకీ లైసెన్సును రద్దు చేస్తూ పోలీసులు ఇచ్చిన ఆదేశాలపై జస్టిస్ ఎం. నాగప్రసన్న స్టే ఇచ్చారు. మొదటిసారి బెయిలుపై దర్శన్ కారాగారం నుంచి బయటకు వచ్చిన సందర్భంలో తుపాకీ వినియోగించకుండా అనుమతిని రద్దు చేశారు. తుపాకీ వినియోగించేందుకు 2008లోనే దర్శన్ అనుమతి పొందారని, ఒక్కసారి కూడా దుర్వినియోగం చేసిన ఆరోపణలు లేవని ఆయన తరఫు సీనియరు న్యాయవాది సీవీ నాగేశ్ న్యాయస్థానానికి తెలిపారు.

ప్రణాళిక, పర్యవేక్షణ లేక పనుల జాప్యం

మాట్లాడుతున్న ఎంపీ కుమార్‌నాయక్

రాయచూరు,(మాన్వి): పనులు చేపట్టేటప్పుడు దూరదృష్టి, సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయకపోవటంతోనే అమలులో జాప్యం జరుగుతోందని, వీటిని పూర్తి చేయటం సవాలుగా పరిణమించిందని రాయచూరు లోక్‌సభ సభ్యుడు జి.కుమార్‌నాయక్ పేర్కొన్నారు. ఆయన జిల్లా పర్యటన సందర్భంగా **న్యూస్‌టుడే**తో ప్రత్యేకంగా మాట్లాడారు.

జేజేఎం పనుల నత్తనడక: రూ.2200 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన జేజేఎం పనుల్ని 2024లోనే పూర్తి చేయాల్సి ఉండగా ఇప్పటికీ పనులు నిర్మాణ దశలోనే ఉండటం దురదృష్టకరమన్నారు. ముందుగా నీటి వనరుల్ని గుర్తించి, చెరువులు, నీటి తొట్టెలు ఏర్పాటు చేసి పైపులైన్స్ వేస్తే ఈ సమస్య వచ్చేది కాదన్నారు. పైపులైన్లు వేసి నీటి వనరుల కోసం వెతుక్కోవటంతో ఈ యోజన నత్తనడకన నడుస్తోందన్నారు. తాను గత 15రోజులుగా నియోజకవర్గాల వారీగా పర్యటించి పనుల్ని స్వయంగా పరిశీలించినట్లు తెలిపారు.

పక్కా ప్రణాళికలు

ఒక జిల్లా ఒక పంట విషయంలో రాయచూరు పేరులేకుండా ఉందని, దీనిని సాకారం చేసేందుకు అధికారులు పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. వ్యవసాయ ఆధారిత జిల్లా అయినందున పుష్కల అవకాశాలున్నాయని వాటిని ఏర్పాటు చేయటం, వినియోగించుకోవటంలో బాగా వెనుకబడ్డామని, దీనిని అధిగమించేందుకు చర్యలు చేపడతామన్నారు.

శరవేగంగా రైల్వే పనులు

గిణిగెరా మహబూబ్‌నగర్ రైల్వేలైను నిర్మాణం పనుల్లో భాగంగా తాను కేంద్ర మంత్రి అశ్వనికుమార్, దక్షిణ, నైరుతి వలయాల అధికారులతో సమావేశమై పలు ప్రతిపాదనల్ని అందించినట్లు తెలిపారు. సింధనూరు నుంచి కొప్పళకల్ వరకు వేగంగా పనులు జరుగుతున్నాయన్నారు. కొప్పళకల్ నుంచి మాన్వి, రాయచూరుకు 2028 డిసెంబరు నాటికి పనులు పూర్తి చేయాల్సి ఉందని చెప్పారు. రాయచూరు సమీపంలోని మమదాపూర్ వద్ద గ్రేటర్ రాయచూరు స్టేషన్, బైపాస్ రైల్వే, ఎక్స్ క్రాస్ పనులకు సంబంధించి ప్రతిపాదనలు ముందుకు తెచ్చామన్నారు. ఇవి కార్యరూపం దాల్చితే దేశంలోని అన్ని రాష్ట్రాలకు రాయచూరు ఎగుమతులు, దిగుమతుల మధ్య కేంద్రంగా మారనుందన్నారు. బాగలకోట, లింగసుగూరు, రాయచూరు రైల్వే పనులకు సంబంధించి 2012లోనే సర్వే పనులు పూర్తైనా ఒక్క అడుగు కూడా ముందుకు వెళ్లలేదన్నారు. బళ్లారి-సింధనూరు-లింగసుగూరు పనులు కూడా ముందుకు కదలలేదన్నారు. వాడి-గదగ పనులు మాత్రం ఆశాజనకంగా సాగుతున్నాయని, ఈ మార్గానికి సిరివారని కూడా అనుసంధానాన్ని ప్రతిపాదించామని, భూస్వాధీన పనులు చేపట్టాల్సి ఉందని తెలిపారు.

పేదల సంక్షేమమే పరమావధి

ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు, ఆయా సంఘాల ప్రతినిధుల సమావేశంలో సిద్ధరామయ్య

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : విధానసభలో 2026-27వ ఏడాదికి పద్దును ప్రవేశపెట్టేందుకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సోమవారం కసరత్తును కొనసాగించారు. తన నివాస కార్యాలయం కృష్ణలో అధికార పార్టీకి చెందిన వెనుకబడిన వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు, నేతలతో సమావేశమయ్యారు. గత బడ్జెట్‌లో ప్రకటించిన పథకాలు, విడుదలైన నిధులు, ఆయా నియోజకవర్గాల్లో ఆగిన పనులకు సంబంధించి ఎమ్మెల్యేల నుంచి వివరాలు తీసుకున్నారు. పథకాలు ఆగేందుకు కారణాలపై ఆరా తీశారు. వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ఈసారి సమగ్రంగా నిధులు కేటాయిస్తామని నేతలకు సీఎం హామీ ఇచ్చారు. అంతకు ముందు దళిత సంఘర్ష సమితి నేతలతో పాటు షెడ్యూల్డు కులాలు, తెగలకు చెందిన నేతలతో బడ్జెట్‌కు ముందస్తు సభను సిద్ధరామయ్య నిర్వహించారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

23-02-2026 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1601.83	1601.83
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	403	403
నీటి నిల్వ (టి.ఎం.సి)	23.978	23.978

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

విజ్ఞానయాత్రలతో విషయ పరిజ్ఞానం

పచ్చజెండా ఊపి విజ్ఞానయాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హంపయ్యనాయక్

సిరివార, (మాన్వి): ఎల్లప్పుడూ తరగతి గదుల మధ్య కూర్చుని చదువుకునే విద్యార్థులకు ఆటవిడుపుగా మానసికోల్లాసాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేకించి విజ్ఞానయాత్ర సౌకర్యాన్ని కల్పించిందని ఎమ్మెల్యే హంపయ్యనాయక్ పేర్కొన్నారు. తాలూకాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏర్పాటు చేసిన కర్ణాటక దర్శన బస్సులకు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాటాడుతూ ప్రవాస కార్యక్రమం వల్ల విద్యార్థులకు విషయ పరిజ్ఞానం వృద్ధి చెందుతుందని, చూసిన దృశ్యం కలకాలం నిలిచిపోతుందన్నారు. క్షేత్ర శిక్షణాధికారి చంద్రశేఖర్ దొడ్డమని మాట్లాడుతూ పేదల పిల్లలు సైతం మనోరంజనకు దూరంగా ఉండరాదన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవాస భాగ్యాన్ని కల్పించిందన్నారు. విద్యార్థులను పర్యటనకు తీసుకెళ్తున్న ఉపాధ్యాయులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా బస్సుల డ్రైవర్లను ఎమ్మెల్యే సన్మానించారు. విద్యార్థులకు బ్యాగులు వితరణ చేశారు. పట్టణ పంచాయతీ అధ్యక్షుడు హాజీచౌదరి, తాలూకా పంచాయతీ మాజీ అధ్యక్షుడు దానన గౌడ, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆరీఫ్ మియా, మల్లికార్జున వాల్మీకి, అమరేశప్ప, రంగనాథ్‌నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిరివార సింధనూరుకొద్దు..రాయచూరే ముద్దు

పట్టణంలో పాదయాత్ర చేస్తున్న ఆందోళనకారులు

సిరివార, (మాన్వి): సిరివార తాలూకాను నూతనంగా ఏర్పడే సింధనూరు జిల్లాలో కలపరాదని, సమీపంలో ఉన్న రాయచూరులోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ పట్టణ ప్రముఖులు, వివిధ సంఘాలు, సంస్థల నిర్వాహకులు పట్టణంలో పాదయాత్ర నిర్వహించారు. ఎన్నో పోరాటాలు చేసిన క్రమంలో సిరివార తాలూకా ఏర్పడిందని ఇప్పుడు కొత్తగా ఏర్పడే జిల్లాలో కలిపితే అవే పాత సమస్యలు పునరావృతం అవుతాయని ఆందోళనకారులు ఆవేదన వ్యక్తం చేశారు. సిరివార కోసం రక్తాన్నైనా చిందిస్తాం కాని సింధనూరులో కలవనివ్వమని నినాదాలు చేశారు. జిల్లాపాలనాధికారికి రాసిన వినతిపత్రాన్ని రాయచూరు సహాయ అధికారి హంపణ్ణ సజ్జన్‌కు అందించారు. ఈ సందర్భంగా సిరివార తహసీల్దార్ అశోక్ పవార్, కాంగ్రెస్, భాజపా, దళ్, సీపీఐ పార్టీలు, కార్మిక సంఘాలకు చెందిన వై.శరణప్పనాయక్ గుడదిన్ని, చుక్కిసూగప్ప సాహుకార్, జె.శరణప్ప గౌడ, ఎన్.ఉదయ్‌కుమార్, ఆర్.కె.అమరేశప్ప, జె.దేవరాజ్‌గౌడ, మల్లికార్జునపాటిల్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

పచ్చంగా.. రోగాలు చుట్టేయంగా

మండల పరిధిలోని ములుగుందం గ్రామంలో జడ్పీ పాఠశాల, దస్తగిరిస్వామి దర్గా ఆనుకుని పెద్ద చెరువు ఉంది. ఊరిలోని మురుగు నీరంతా దీనిలోకి చేరుతోంది. నెలల తరబడి కదలకపోవడంతో పచ్చగా మారి భరింపరాని దుర్గంధం వస్తోంది. ఊరి మధ్యలో ఉండటం.. దోమల బెడద తీవ్రంగా ఉండటంతో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోగాలు ప్రబలుతున్నాయని వారు వాపోతున్నారు. తగిన చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, ఆస్పరి

సంతృప్తి చెందేలా సమస్యలు పరిష్కరించాలి

వినతిపత్రం పరిశీలిస్తున్న కలెక్టర్ డా.సిరి

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ డా.ఎ.సిరి అధికారులను ఆదేశించారు. కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. కలెక్టర్‌తోపాటు జేసీ నూరుల్ ఖమర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. డీఆర్వో వెంకటనారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పల్లె రహదారులకు పండగ

■ రెండో విడత కింద రూ.55.73 కోట్లతో పనులు

కర్నూలు నగరం (జడ్పీ), న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని గత వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. ఏళ్ల తరబడి రహదారులు అధ్వానంగా మారినా కనీసం మరమ్మతులకు చర్యలు తీసుకోలేదు. ఫలితంగా జనం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తరచూ ప్రమాదాలతో అల్లాడారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం మొదటి నుంచి రహదారుల అభివృద్ధిపై దృష్టి సారించింది. గ్రామీణుల కష్టాలు తొలగించేలా పెద్దఎత్తున నిధులు కేటాయించింది. ఇప్పటికే ఉపాధి హామీ నిధులతో పల్లె పండగ-1 కింద వివిధ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణాలు పూర్తి చేసింది. ప్రస్తుతం పల్లెపండగ-2 కింద పనులు సాగుతున్నాయి. రూ.55.73 కోట్ల నిధులతో 85 కి.మీ. మేర సీసీ రహదారులు నిర్మించేందుకుగాను అనుమతి లభించింది.

మార్చినాటికి పూర్తి చేసేలా..

పల్లె పండగ-2 కింద సీసీ రహదారుల పనులను ఈ ఏడాది మార్చినాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. తొలి దశలో రాష్ట్రస్థాయిలో తొలిస్థానంలో నిలిచిన కర్నూలు జిల్లా.. తిరిగి అదే స్థానం సాధించేందుకు పోటీ పడుతోంది. 7 నియోజకవర్గాల పరిధిలో 540 పనులకుగాను 501 వరకు పురోగతిలో ఉన్నాయని పంచాయతీరాజ్ ఇంజినీర్లు చెబుతున్నారు.

కృష్ణగిరి మండలంలో జరుగుతున్న రహదారి పనులు

మంజూరైన పనుల వివరాలు

నియోజకవర్గం	మొత్తం పనులు	విలువ (రూ.కోట్లలో)	పురోగతిలో ఉన్నవి
ఆదోని	43	4.14	43
ఆలూరు	145	12.95	139
మంత్రాలయం	109	9.96	96
ఎమ్మిగనూరు	54	5.39	52
కోడుమూరు	82	8.62	72
పాణ్యం	24	2.34	20
పత్తికొండ	83	12.33	79

భూమంత్రఖాళీ

● లేఅవుట్లలో రిజర్వు భూమిపై అక్రమార్కుల కన్ను

ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పలు పురపాలక సంఘాల పరిధిలో ఉన్న లేఅవుట్ కాలనీల్లో ఆక్రమణల దందా సాగుతోంది. దశాబ్దాల కిందట వేసిన లేఅవుట్లలో చాలామంది స్థలాలు కొనుగోలు చేశారు. ఆయా యజమానులు లేఅవుట్ నిబంధనలు పాటించి 10 శాతం స్థలాలను ఆయా ప్రాంతాల్లో రిజర్వుగా ఉంచారు. ఇవన్నీ నిబంధనల ప్రకారం సంబంధిత పురపాలక సంఘాలకు చెందాల్సి ఉంది. కానీ వీటిని సైతం కొందరు అమ్మేసుకుంటున్నారు. మరికొన్నిచోట్ల ఇవి కబ్జాకు గురవుతున్నాయి. ఇంత జరుగుతున్నా పట్టణ ప్రణాళిక అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. – న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

ఎక్కడెక్కడ జరుగుతోందంటే..

● కర్నూలు శివారు ప్రాంతం.. తాండ్రపాడు సమీపంలో మూడు దశాబ్దాల కిందట వేసిన వెంచరులో జనం పెద్దసంఖ్యలో స్థలాలు కొనుగోలు చేశారు. లేఅవుట్‌లో భాగంగా ఐదు ఎకరాల ఖాళీ స్థలాన్ని రిజర్వు చేసింది. ఈ స్థలాన్ని కొన్నేళ్ల కిందట సదరు సంస్థ నిర్వాహకులు తిరిగి తమ పేరిట రెగ్యులరైజ్ చేసుకున్నారు. ప్రస్తుతం దీని విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.కోట్లు పలుకుతోంది.

● నంద్యాల పట్టణ పరిధిలో రెండు దశాబ్దాల కిందట ఓ సంస్థ గేటెడ్ కమ్యూనిటీ పేరిట గృహాలు నిర్మించి విక్రయించింది. అర ఎకరా స్థలాన్ని లేఅవుట్‌లో భాగంగా గ్రామ పంచాయతీకి అప్పగించింది. తర్వాత మూడేళ్ల కిందట ఆ ఖాళీ స్థలంలో ప్లాట్లు వేసి అమ్మేయడం గమనార్హం.

● నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్‌లో ఒక రిజర్వు స్థలంలోని నాలుగు సెంట్లను మరొకరికి రిజిస్ట్రేషన్ చేశారు. దీనిపై పలువురు సహకార శాఖకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది.

అధికారులు పట్టించుకోక..

ఉమ్మడి జిల్లాలో కర్నూలు నగరపాలక సంస్థతోపాటు నంద్యాల, ఆదోని, ఎమ్మిగనూరు, డోన్, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, నందికొట్కూరు పురపాలక సంఘాలు, నగర పంచాయతీలైన గూడూరు, బేతంచెర్ల ప్రాంతాలు.. కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) పరిధిలో ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో లేఅవుట్లకు అనుమతులు ఇచ్చినప్పుడు భూముల దస్తావేజులను సమగ్రంగా పరిశీలించి డీపీ నంబర్లు ఇస్తారు. ఈ సమయంలోనే ప్రధాన, అంతర్గత రహదారులు, పార్కులు, ఖాళీ స్థలాలను ఖరారు చేస్తారు. కానీ ఆక్రమణలకు గురవుతున్న సమయంలో అధికారులు దృష్టి సారించడం లేదు.

ప్లాట్లు వేసి.. విక్రయించి

నిబంధనల ప్రకారం లేఅవుట్లలో వివిధ సామాజిక అవసరాల నిమిత్తం నిర్ణీత స్థలంలో 10 శాతం భాగం వదలాలి. ఇందులో భవిష్యత్తు అవసరాల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, కమ్యూనిటీ భవనాలు తదితరాలకు ఉపయోగించాలి. ఒక రకంగా ఇవి సంబంధిత పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఉంటాయి. కొన్నిచోట్ల ఈ ఖాళీ స్థలాల్లో సైతం పలువురు యజమానులు ప్లాట్లు వేసి విక్రయిస్తున్నారు. ఆ స్థలాలు తమవేనంటూ ప్లాట్లు వేసి అమ్మేస్తున్నారు. ప్రత్యేకించి కర్నూలు నగరపాలక సంస్థతోపాటు నంద్యాల, ఆదోని పురపాలక సంఘాల పరిధిలో ఈ రకం దందా ఎక్కువగా సాగుతోంది.

హంస సహితుడై.. సూర్య విరాజితుడై

ఎగువలో సూర్యప్రభ వాహనంపై జ్వాలానృసింహుడు

అహోబిలం బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఎగువ అహోబిలంలో జ్వాలా నృసింహస్వామి హంస వాహనంపై విహరించారు. ఎగువ, దిగువ ఆలయాల్లో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఎగువలో మధ్యాహ్నం స్వామి, అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకం జరిపారు. సాయంత్రం స్వామివారు సూర్యప్రభ వాహనంపై కొలువుదీరి సూర్య విరాజితుడై దర్శనమిచ్చారు. దిగువ అహోబిలంలో ఉదయం బ్రహ్మముహూర్త కాలంలో ధ్వజారోహణ జరిగింది. అనంతరం ప్రహ్లాదవరదస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లు ఆలయ తిరువీధుల్లో ఊరేగారు. మధ్యాహ్నం స్వామి, అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకం చేశారు. రాత్రి స్వామివారు సింహ వాహనంపై కొలువుదీరి తిరు వీధుల్లో ఊరేగారు. మఠం పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్, ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్, మణియార్ సౌమ్యనారాయణన్, సీపీవో రామానుజన్ ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుగుతున్నాయి. – న్యూస్‌టుడే, అహోబిలం (ఆళ్లగడ్డ గ్రామీణం)

దిగువ అహోబిలంలో సింహ వాహనంపై ప్రహ్లాదవరదస్వామి విహారం

పోలీసు పీజీఆర్‌ఎస్‌కు 122 ఫిర్యాదులు

బాధితుడి సమస్య వింటున్న ఎస్పీ విక్రాంత్‌పాటిల్

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : నగరంలోని కొత్తపేటలో ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 122 మంది ఎస్పీకి ఫిర్యాదులు అందజేసి తమ సమస్యలు విన్నవించారు. ఉద్యోగాల పేరుతో డబ్బు తీసుకుని మోసగించారని పలువురు బాధితులు ఫిర్యాదు చేశారు. తమ స్థలాలు ఆక్రమణకు గురవకుండా చూడాలని మరికొందరు విన్నవించారు.

కర్నూలు మార్కెట్‌లో శనగల కొనుగోలు కేంద్రం

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌యార్డులో జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ద్వారా శనగల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మార్కెట్ కమిటీ సెక్రెటరీ ఆర్.జయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాఫెడ్ సంస్థ మార్క్‌ఫెడ్ నోడల్ ఏజెన్సీ ద్వారా శనగలు క్వింటా రూ.5,875 మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందన్నారు. ఈ-పంట నమోదు చేసుకున్న రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి మద్దతు ధరకు దిగుబడులు అమ్ముకోవాలని సూచించారు.

రంజాన్ వేళలు

పట్టణం	ఇఫ్తార్ (మంగళ)	సహేరీ (బుధ)
కర్నూలు	6:29	5:16
నంద్యాల	6:26	5:16
ఆదోని	6:27	5:15
ఆళ్లగడ్డ	6:25	5:20
బనగానపల్లి	6:28	5:13

చెత్త మాటున.. ఇంధన దాహం

● కానరాని జీపీఎస్ విధానం
● పురపాలక సంఘాల్లో నిధులు పక్కదారి

ఉమ్మడి జిల్లాలోని పురపాలికల్లో ఇంధనం వినియోగంపై సరైన లెక్కలు తేలడం లేదు. 2014-19లో తెదేపా ప్రభుత్వ హయాంలో చెత్త తరలింపు వాహనాలకు జీపీఎస్ పద్ధతిని అమలు చేశారు. ఆ తర్వాత వైకాపా ప్రభుత్వం దీనికి స్వస్తి పలికింది. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటికీ అమలు చేయడం లేదు. ఫలితంగా చెత్త తరలింపు పేరుతో నిధులు పక్కదారి పడుతున్నాయన్న విమర్శలున్నాయి.

– న్యూస్‌టుడే, ఆదోని, నంద్యాల పురపాలికలు, ఎమ్మిగనూరు

ఆదోని పట్టణంలో చెత్త తరలించే వాహనాలు

➡ ఉమ్మడి కర్నూలు జిల్లాలో కర్నూలు నగరపాలక సంస్థతోపాటు తొమ్మిది పురపాలక సంఘాలున్నాయి. వీటి పరిధిలో ప్రతిరోజూ 500 మెట్రిక్ టన్నులకుపైగా చెత్త పోగవుతూ ఉంటుంది. వీటిని డంపింగ్ యార్డులకు తరలించేందుకుగాను పెద్దఎత్తున వాహనాలు వినియోగిస్తుంటారు.

➡ నంద్యాల పట్టణంలో 6 కంప్యాక్టర్లు, 12 ట్రాక్టర్లున్నాయి. నిత్యం 110 మెట్రిక్ టన్నుల చెత్త పోగవుతూ ఉంటుంది. డీజిల్ కోసం ప్రతినెలా రూ.11 లక్షల వరకు వెచ్చిస్తున్నారు. అన్ని వాహనాలకు జీపీఎస్ ఉందని.. అప్పుడప్పుడూ వాహనాల మరమ్మతుల సమయంలో జీపీఎస్ విధానం పనిచేయడం లేదని చెబుతున్నారు.

➡ ఆదోనిలో పురపాలక సంఘం పరిధిలో పెద్ద, చిన్న కంప్యాక్టర్లతోపాటు ఎనిమిది ట్రాక్టర్లు, మినీ లారీ ఉంది. పట్టణ పరిధిలో ప్రతిరోజూ 80 మెట్రిక్ టన్నుల చెత్త పోగు పడుతుంది. నెలకు సుమారు రూ.5 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు డీజిల్ వినియోగిస్తున్నట్లు లెక్కలు చూపుతున్నారు. కాగా ఏ వాహనానికి కూడా జీపీఎస్ లేదు.

లెక్కలు తేలక..

ట్రాక్టర్‌కు 3-4 కి.మీ.కు ఒక లీటర్ డీజిల్ వినియోగిస్తున్నారు. చిన్న కంప్యాక్టర్లు 2-3 కి.మీ.లు, పెద్ద వాహనం రెండు కి.మీ. ఒక లీటరు చొప్పున డీజిల్ వాడుతున్నారు. ఇవి సాంకేతికంగా పనిచేస్తున్న నేపథ్యంలో డీజిల్ వినియోగం అధికంగా ఖర్చవుతుందని సిబ్బంది పేర్కొంటున్నారు. ప్రతిరోజూ ఏ వాహనం.. ఎంతమేర తిరిగిందో తెలుసుకొనే వెసులుబాటు లేదు.

వీధుల్లో చెత్త కదలక..

కర్నూలు నగరపాలక సంస్థతోపాటు నంద్యాల, ఆదోని తదితర ప్రాంతాల్లో చెత్త సరిగా తొలగడం లేదు. కానీ వాహనాలకు మాత్రం డీజిల్ వేయించినట్లు లెక్కలు చూపుతున్నారు. ప్రతినెలా రూ.లక్షల్లో వ్యవహారం కావడం.. అందులోనూ ప్రజారోగ్య విభాగం కావడంతో చెత్త తరలింపు పేరుతో అధిక మొత్తంలో నిధులు ఖర్చు చేస్తున్నారు. వీటికి సరైన లెక్కలు ఉండటం లేదన్న విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో ప్రత్యేక దృష్టి సారిస్తే ప్రజాధనం వృథాకాకుండా ఉంటుంది.

దారి.. నాణ్యత జారి

మండల పరిధిలోని గాజులదిన్నె జలాశయం అడ్డ రోడ్డు నుంచి ఈదులదేవరబండ వరకు రూ.లక్షలు ఖర్చు వెచ్చించి మరమ్మతులు చేపట్టారు. పనుల్లో నాణ్యత లోపించింది. ఫలితంగా పలు ప్రాంతాల్లో తారు మొత్తం చెదిరిగిపోయి అధ్వానంగా మారుతోంది. కొన్ని ప్రాంతాల్లో అప్పుడే గుంతలు ఏర్పడ్డాయి. 0 నుంచి సుమారు 14 కి.మీ. మేర ప్యాచ్‌వర్క్ పనులకు అధికారులు చర్యలు తీసుకున్నారు. దీనికిగాను ప్రభుత్వం రూ.23 లక్షల వరకు నిధులు కేటాయించింది. అధికారుల పర్యవేక్షణ కరవవడంతో నాణ్యత కరవైంది. పైపై పనులు చేయడంతో వాహనదారులు నిత్యం ప్రమాదాలబారిన పడుతున్నారు. దీనికితోడు వీధి దీపాలు లేకపోవడంతో వాహనదారులు అదుపు తప్పి పడిపోతున్నారు. ఎల్ఎల్‌సీ పంట కాలువ వంతెన దగ్గరి నుంచి పిల్లిగుండ్ల గ్రామం వరకు అడుగడుగునా గుంతలు ఉన్నాయి. రహదారి పనుల పేరుతో రూ.లక్షలు ఖర్చు చేసినా ఎలాంటి ప్రయోజనం లేకపోయిందని జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రహదారికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేస్తే ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొంటున్నారు.

– న్యూస్‌టుడే, గోనెగండ్ల

దళారులు తిష్టేసి.. కర్షకులను తరిమేసి

■ రైతుబజార్‌కు తాళం వేసి అన్నదాతల నిరసన

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : నగరంలోని సి.క్యాంపు రైతుబజార్‌లో దళారుల దాష్టీకం రోజురోజుకు శ్రుతిమించుతోంది. రైతులు తాము పండించిన తాజా కూరగాయలను వినియోగదారులకు సరసమైన ధరలకు విక్రయించే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన రైతుబజార్‌లో దళారులు తిష్ట వేశారు. అన్నదాతలను బయటకు వెళ్లగొట్టి స్టాళ్లను ఆక్రమించుకుని వ్యాపారం సాగిస్తున్నారు. సి.క్యాంపు రైతుబజారుకు ప్రతిరోజూ 2 వేల మందికిపైగా వినియోగదారులు వస్తుంటారు. భారీగా వ్యాపారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో పలువురు రైతులకు కేటాయించిన స్థలాలను ఆక్రమించుకున్నారు.

రైతుబజార్ గేటుకు తాళం వేసిన రైతులు

న్యాయం చేయండి

'రైతుబజార్‌లో కూరగాయలు అమ్మేందుకు స్టాళ్లు లేవు. దళారులు మా కూరగాయలను విసిరిపడేస్తున్నారు. మా జోలికొస్తే మీ అంతు చూస్తామని బెదిరిస్తున్నారు. 180 నుంచి 200 మంది వరకు స్టాళ్లను ఆక్రమించారు' అని రైతులు కలెక్టర్ డా.సిరికి కలెక్టరేట్‌లో విన్నవించారు. స్పందించిన ఆమె దళారులను బయటకు గెంటేయాలని జేసీ నూరుల్‌ఖమర్, ఏడీఎం నారాయణమూర్తిని ఆదేశించారు. వెంటనే రైతుబజార్‌కు వెళ్లాలంటూ మార్కెటింగ్‌శాఖ ఏడీఎం నారాయణమూర్తికి సూచించారు.

ప్రశ్నిస్తే దాడులే..

● రైతుబజార్‌లో వ్యాపారులు, దళారులు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారు. తూకాల్లో మోసాలకు పాల్పడుతున్నారు. బోర్డుపై రాతలకు.. వారు విక్రయించే ధరలకు పొంతన ఉండటం లేదు. కిలోపై రూ.1- 5 వరకు అధికంగా వసూలు చేస్తున్నారు. కూరగాయలు కొన్నవారికి చిల్లర కూడా ఇవ్వడం లేదు. వినియోగదారులు చిల్లర అడిగితే లేదంటూ దబాయిస్తున్నారు. దాడులకు కూడా పాల్పడుతున్నారు.

● రైతుబజారులో రైతులెవరైనా ప్రశ్నిస్తే మూకుమ్మడిగా దాడులు చేసి చితకబాదుతున్నారు. ఏ పార్టీ అధికారంలోకి వస్తే.. ఆ పార్టీ రాజకీయ నాయకుల పంచన చేరి.. రైతుబజార్‌లో తమ స్థానాలను పదిలం చేసుకుంటున్నారు.

స్టాల్ ఇవ్వడం లేదు : ఇమాంబీ, పి.రుద్రవరం

మేము ఐదెకరాల పొలంలో ఉల్లి, టమాట, గోరుచిక్కుడు, కాలీఫ్లవర్ తదితర పంటలు పండిస్తున్నాం. మా పొలంలో పండించిన కూరగాయలను విక్రయించేందుకు కష్టపడి నగరంలోని రైతుబజార్‌కు తీసుకొస్తే మాకు స్టాల్ కేటాయించడం లేదు. మొత్తం స్టాళ్లన్నీ దళారుల గుప్పిట్లోనే ఉన్నాయి. రైతులను నేలపై కూర్చోమంటున్నారు. ఇది అన్యాయమంటే రౌడీయిజం చేస్తూ బెదరగొడుతున్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

టౌన్ మోడల్ కళాశాల వద్ద బారులుదీరిన విద్యార్థినులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి సంవత్సరం పరీక్షకు 26,925 మందికిగాను 26,102 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆర్ఐవో లాలెప్ప తెలిపారు. మొదటిరోజు ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదన్నారు. అధికారుల బృందాలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు చెప్పారు. కాగా అన్ని కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకున్నారు. కొందరు విద్యార్థులు చివరి సమయంలో హడావుడిగా పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులు సరైన సమయానికి చేరుకోవాలని.. లేకుంటే అనుమతి ఉండదని అధికారులు పేర్కొంటున్నారు.

స్టేట్ ఫుడ్ ల్యాబొరేటరీకి రూ.18.84 కోట్లు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : కర్నూలు వైద్య కళాశాలలోని స్టేట్ ఫుడ్ ల్యాబొరేటరీ ఏర్పాటుకు రూ.18.84 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. అవసరమైన పరికరాలు, సిబ్బంది, మైక్రోబయాలజీ ల్యాబొరేటరీ, జనరేటర్‌కు ఈ నిధులు ఖర్చు చేయనున్నారు.

వైభవంగా వసంతోత్సవం

గూళ్యం (హాలహర్వి), న్యూస్‌టుడే: ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల ఇలవేల్పు గాది లింగేశ్వరస్వామి వసంతోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. స్వామికి ఉదయాన్నే విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక నైవేద్యం సమర్పించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మొక్కులు చెల్లించేందుకు భారీ ఎత్తున బారులుతీరారు. మహిళలు కలశాలతో స్వామివారి సన్నిధికి చేరారు. ఎద్దుల పరశ, ఎద్దుల క్రయవిక్రయాలు మంగళవారం జరగనున్నాయి. స్వామిని దర్శించుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి జనం తమ కుటుంబ సమేతంగా భారీగా రానున్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి రాధాకృష్ణ, ఆలయాభివృద్ధి సేవాసమితి సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు.

తేరు బజారులో భక్తజనసందోహం

నిధులున్నా.. నిర్లక్ష్యమే

● మూలుగుతున్న రూ. 45 కోట్లు

కేంద్ర ప్రభుత్వం నిధులిస్తోంది.. ఖర్చు చేయడంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. ఫలితంగా నిధులు మురిగిపోయే పరిస్థితి. రాష్ట్రంలో 79 కేంద్ర ప్రాయోజిత పథకాలు అమలవుతున్నాయి.. గ్రామీణ పేదరిక నిర్మూలన, బడుగు బలహీన వర్గాల సంక్షేమం, స్త్రీ, శిశు సంక్షేమం, విద్య, వైద్యం, సేంద్రియ వ్యవసాయం, పరిశ్రమలు, గృహ నిర్మాణాలు తదితర వాటికి సంబంధించిన పథకాలు అమలవుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఆయా పథకాలకు నిధులు సమకూరుతున్నాయి. ప్రధానంగా విద్య, వైద్యం, వ్యవసాయం, అనుబంధ రంగాల్లో కేంద్ర ప్రాయోజిత నిధుల వెచ్చింపు నత్తనడకన సాగుతోంది. దీంతో వేలాది మందికి పథకాల ప్రయోజనాలు అందకుండా పోయే పరిస్థితి నెలకొంది.

– న్యూస్‌టుడే, కర్నూలు కలెక్టరేట్

సమయం సమీపిస్తున్నా..

▶▶ ఈ ఆర్థిక సంవత్సరం ఆరంభం నుంచి ఇప్పటి వరకు కర్నూలు జిల్లాకు రూ.211 కోట్లు మంజూరవగా.. ఈ ఏడాది జనవరి వరకు పరిశీలిస్తే రూ.192 కోట్లు ఖర్చు చేశారు. 91 శాతం నిధుల వెచ్చింపుతో రాష్ట్రంలో కర్నూలు జిల్లా ఐదో స్థానంలో నిలిచింది. నంద్యాల జిల్లాకు రూ.246 కోట్ల నిధులు విడుదలవగా గత నెలాఖరు వరకు రూ.220 కోట్లు వెచ్చించారు. 89 శాతం వరకు ఖర్చు చేసి రాష్ట్రంలో నంద్యాల 9వ స్థానంలో నిలిచింది.

▶▶ కేంద్ర ప్రాయోజిత పథకాల నిధుల్లో కర్నూలు జిల్లా రూ.19 కోట్లు, నంద్యాల జిల్లా రూ.26 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో మార్చి నెలాఖరుకల్లా ఈ మొత్తం ఖర్చు చేయాల్సి ఉంది.

శిరసావహించరు

● యథేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన

ఉమ్మడి జిల్లాలో చాలామంది వాహనచోదకులు నిబంధనలు పాటించడం లేదు. ఫలితంగా నిత్యం ప్రమాదాలకు కారణమవుతున్నారు. పోలీసు అధికారులు తనిఖీలు చేస్తున్నా.. జరిమానా విధిస్తున్నా పట్టించుకోవడం లేదు. అతివేగం.. చరవాణిలో మాట్లాడుతూ వాహనాలు నడపడం.. మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలబారిన పడుతున్నారు. రహదారి ప్రమాదాల నివారణకుగాను అధికారులు చర్యలు తీసుకుంటున్నా ప్రయోజనం అంతంతమాత్రమే.

– న్యూస్‌టుడే, కర్నూలు నేరవిభాగం, ఆదోని నేరవిభాగం

కర్నూలు జిల్లాలో గతేడాది నిబంధనలు ఉల్లంఘిస్తూ పట్టుబడిన వాహనదారుల వివరాలు

అంశం	పట్టుబడిన వారు
అతివేగంతో నడిపినవారు	7,304
చరవాణిలో మాట్లాడటం	1,091
శిరస్త్రాణం పెట్టుకోనివారు	10,735
పట్టుబడిన మైనర్లు	720
సీటు బెల్టు ధరించనివారు	249
మద్యం మత్తులో నడిపినవారు	9,360

ఉమ్మడి కర్నూలు జిల్లాలో 6 లక్షలకుపైగా వాహనాలు ఉన్నాయి. ఇందులో 3 లక్షలకుపైగా ద్విచక్ర వాహనాలు ఉంటాయని అంచనా. చాలా ప్రాంతాల్లో ద్విచక్ర వాహనదారుల కారణంగానే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రాణాలు కోల్పోతున్నవారిలో ఎక్కువమంది వీరే ఉంటుండటం గమనార్హం. గతేడాది కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద ప్రైవేటు బస్సు ప్రమాద ఘటనకు వాహనచోదకుడి నిర్లక్ష్యమే కారణమని స్పష్టమైంది. మద్యం మత్తులో వాహనచోదకుడు రోడ్డు ప్రమాదానికి గురై హైవేలో కిందపడి ప్రాణాలు కోల్పోగా బస్సు డ్రైవర్ అతివేగంతో సదరు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి కొద్దిదూరం వరకు లాక్కుని వెళ్లటంతో మంటలు రేగి 19 మంది ప్రయాణికులు బుగ్గి అయ్యారు.

చర్యలు తీసుకుంటున్నా..

❑ వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించేలా కేంద్ర ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేస్తోంది. అయినప్పటికీ చాలా మంది నిర్లక్ష్యం చేస్తున్నారు. కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవడం లేదు. ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించడం లేదు.

❑ ఉమ్మడి జిల్లాలో గతేడాది పరిశీలిస్తే 33 వేల మందికిపైగా ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించకుండా వాహనాలు నడపడంతో సుమారు రూ.3 కోట్ల వరకు జరిమానా విధించారు. చరవాణుల్లో మాట్లాడుతూ వాహనాలు నడపడం.. మద్యం మత్తులో వెళుతూ పట్టుబడటం తదితర కేసులు సైతం భారీగా నమోదయ్యాయి.

❑ ఉమ్మడి జిల్లాలో గతేడాది జరిగిన రహదారి ప్రమాదాల్లో 609 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఎక్కువమంది ద్విచక్ర వాహనదారులే ఉండటం గమనార్హం.



(c) eenadu

బొప్పాయి.. తెగుళ్లతో ముప్పోయి

సస్యరక్షణతో తప్పనున్న నష్టాలు

చాగలమర్రి, న్యూస్‌టుడే: బొప్పాయి సాగు విస్తీర్ణంలో, దిగుబడిలోనూ మన దేశం ప్రపంచంలోనే గుర్తింపు పొందింది. మన రాష్ట్రంలో అనంతపురం, వైఎస్ఆర్ కడప, కర్నూలు, ప్రకాశం జిల్లాల్లో ఎక్కువ విస్తీర్ణంలో సాగవుతోంది. ఉమ్మడి కర్నూలు జిల్లా పరిధిలో వెయ్యి హెక్టార్లలో బొప్పాయి సాగైంది. నంద్యాల జిల్లా పరిధిలో ఈ ఏడాది 680హెక్టార్లలో సాగు చేశారు. 60శాతం పంట రింగుస్పాట్, ఆకుముడత తెగుళ్ల బారిన పడిందని చాగలమర్రి ఉద్యాన అధికారి దస్తగిరి తెలిపారు. పంటను కాపాడుకుని అధిక దిగుబడి తీసుకోవచ్చని తెలిపారు.

ఇవీ లక్షణాలు: ● బొప్పాయి పంట ప్రస్తుతం 8నుంచి 9నెలల వయసులో ఉంది. బొప్పాయిలో వైరస్ తెగులు ఎక్కువ నష్టం కలిగిస్తోంది. వీటిలో ప్రధానంగా రింగుస్పాట్ వైరస్ 8నుంచి 9నెలల కాలంలోని ఎక్కువగా వ్యాపిస్తుంది.

యాజమాన్యం ఇలా... : ● బొప్పాయి నారులో రసం పీల్చే పురుగులు చొరబడి 40నుంచి 60 సైజు ఉన్న నైలాన్ మెష్ హౌస్‌లో పెంచాలి. ఈ పురుగు ఆశించే వంగజాతి మరియు గుమ్మడి జాతి పంటలను పొలం చుట్టూ పక్కల పెంచరాదు. ● బొప్పాయి తోట చుట్టూ మొక్కలు నాటే 15రోజుల ముందు అవిస, మొక్కజొన్న, జొన్న రెండు వరుసల చొప్పున రక్షణ పంటలుగా వేసుకోవాలి. దీని వల్ల రసం పీల్చే పురుగులను, తెగుళ్ల వ్యాప్తిని తగ్గించవచ్చు. ● నారు మొక్కలపైన పొలంలో నాటే మూడు రోజుల ముందు లీటరు నీటిలో అసిఫేట్ 1.5గ్రాములు కలిపి పిచికారీ చేయాలి. ● పొలంలో తెల్లదోమ, పేను బంక ఉద్ధృతిని నియంత్రించడానికి పసుపు రంగు జిగురు పూసిన కార్డుల (అట్టపెట్టె)ను ఎకరాకు 12నుంచి 15చొప్పున పంట కంటే ఎత్తులో అమర్చాలి. ● రసం పీల్చే పురుగులను గమనించిన వెంటనే నివారణ చర్యలు చేపట్టాలి. దీనికి లీటరు నీటిలో వేపనూనె 2.5మి.లీ+అసిఫేట్ 1.5గ్రాములు+ జిగురు 0.5మి.లీ. కలిపి 15రోజుల వ్యవధిలో పురుగు ఉద్ధృతిని అనుసరించి పిచికారీ చేయాలి.

● రింగ్‌స్పాట్ వైరస్ సోకిన మొక్కలో దిగుబడిని, కాయనాణ్యత పెంచడానికి లీటరు నీటికి 10గ్రాములు యూరియా+జింక్‌సల్ఫేట్ 1.5గ్రాము+బోరాన్ ఒక గ్రాము కలిపి 30రోజుల వ్యవధిలో 8నెలల వరకు పిచికారి చేయాలి.

● ఆకు ముడత తెగుళ్ల లక్షణాలు ఉన్న మొక్కలు గమనిస్తే.. తొలగించి కాల్చి వేయాలి.

ఆకుముడత, రింగ్‌స్పాట్ వైరస్ సోకిన పంటను పరిశీలిస్తున్న ఉద్యాన అధికారి

తక్కువ నీరు.. దిగుబడి జోరు

రైతేరాజు

హాలహర్వి, న్యూస్‌టుడే: ఉన్న నీటితోనే జొన్న సాగు చేపట్టి, అధిక దిగబడి సాధించేందుకు రైతులు అసక్తి చూపుతున్నారు. బల్లూరులో జొన్న పంట అధికంగా సాగవుతోంది. ఆలూరు నియోజకవర్గంలోని మారుమూల పల్లె బల్లూరు. ఇక్కడ వంద కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. వ్యవసాయమే జీవనాధారం. 1200 ఎకరాలకుపైగా వ్యవసాయ భూమికుండగా.. ఇందులో సుమారుగా 1100 ఎకరాల వరకు జొన్న పంట సాగు చేశారు. ఏడాదికి రెండు పంటలు సాగు చేస్తారు.

పెరిగిన గిరాకీ : ప్రస్తుతం మధుమేహం, రక్తపోటుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి వారికి వైద్యులు అధికంగా జొన్న రొట్టెలు ఆహారంగా తీసుకోవాలని సూచనలు చేస్తుంటారు. దీంతో జొన్న సాగుకు రైతులు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఒక ఎకరానికి రూ.10వేల నుంచి రూ.15వేల వరకు పెట్టుబడి ఖర్చు అవుతుంది. మూడు నెల్లలో పూర్తిస్థాయిలో పంట చేతికందుతుంది. ఇందుకు ఎరువులు, మందుల పిచికారీ సైతం తక్కువగా ఉంటుంది. నీటి తడులు ఒకటి, రెండుసార్లు ఇస్తే సరిపోతుంది. ప్రస్తుతం ప్రత్యేక యంత్రాలు రావడంతో ఇబ్బందులు తప్పాయి. ఒక్కో ఎకరానికి సుమారు 15 నుంచి 20 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. ప్రస్తుతం మార్కెట్లో జొన్న క్వింటాలు రూ.2,500 నుంచి రూ.2,750 పలుకుతోందని రైతులు చెబుతున్నారు. జొన్న పంట అంటే బళ్లారి గుర్తుకొస్తుంది. రెండేళ్లుగా ప్రభుత్వం సైతం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుండటంతో సాగుపై మరింతగా ఆసక్తి చూపుతున్నారు.

బల్లూరు గ్రామంలో సాగైన జొన్న పంట

సందేహాలు సమాధానాలు

?: వేరుసెనగ పంటపై ఆకులపై గోధుమ రంగు మచ్చలు వస్తున్నాయి. ఆకులు ఎండి పోయి కనిపిస్తున్నాయి. నివారణ తెలియచేయండి. - రమణయ్య, పసుపుల

✓: దీన్ని ఆకుముడత తెగులు, లేదా అగ్గి తెగులు అంటారు. పంట వేసిన 20 రోజులు దాటాక వస్తుంది. తల్లి, పిల్ల పురుగులు ఆశించడంతో వస్తుంది. తల్లి పురుగులు బూడిద రంగులో ఉంటాయి. తొలిదశలో ఆకులపై గోధుమ రంగులో మచ్చలు వస్తాయి. పిల్ల పురుగులు పచ్చదనాన్ని తినివేయడంతో ఆకులన్నీ ఎండి పోతాయి. దూరం నుంచి చూస్తే ఆకులు కాలిపోయినట్లు కనిపిస్తాయి. నివారణ 200 లీటర్ల నీటికి క్వినాల్‌ఫాస్ 400 మి.లీ. లేదా మోనోక్రోటోఫాస్ 320 మి.లీ. లేదా క్లోర్‌పైరిఫాస్ 500 మి.లీ. లేదా 200 మి.లీ మందును కలిపి పిచికారీ చేసి నివారించుకోవచ్చు.

?: వరిలో ఆకులు పండుబారి పోతున్నాయి. కింది ఆకులపై ఇటుకు రంగు మచ్చలు వ్యాపిస్తున్నాయి. నివారణ తెలుపండి. - సుబ్బారెడ్డి, యాగంటిపల్లె

✓: దీన్ని కంకర తెగులు అంటాం. ఎక్కువగా పొట్ట, పైరు పక్వానికి వచ్చే దశలో వస్తుంది. తెగులు లక్షణాలు కనిపించిన మూడు నుంచి నాలుగు రోజుల్లోనే పంట అంతటా వ్యాపిస్తుంది. ఉష్ణోగ్రతలు పెరిగినప్పుడు ఈ తెగులు సోకుతుంది. లక్షణాలు కనపడిన వెంటనే కార్బెండిజమ్ 50 శాతం మందును 1 గ్రాము లీటరు నీటికి పైరు బాగా తడిసేలా పిచికారీ చేయాలి.

- న్యూస్‌టుడే, బనగానపల్లి

వేసవిలో కూరగాయల సాగు.. ఆదాయం బాగు

మహానంది, న్యూస్‌టుడే: వేసవిలో అధిక ఉష్ణోగ్రత, పొడిగాలులు, తక్కువ తేమ, కూరగాయల సాగుకు ప్రతిబంధకాలవుతున్నాయి. మెలకువలు పాటిస్తే.. లాభాలు పొందొచ్చని మహానందిఫారం డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన పరిశోధనా స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ రామాంజనేయులు పేర్కొన్నారు.

● వేసవిలో తీగజాతి రకాలైన కాకర, బీర, సొర, దొండ, పొట్ల, దుంప జాతి కూరగాయలైన చేమ, కంద, ముల్లంగి తోపాటు టమాట, ఆకుకూర పంటలు సాగు చేయవచ్చు వేసవికి అనువైన నీటి ఎద్దడిని తట్టుకునే రకాలను ఎన్నుకోవాలి.

● నారు నీడలో పెంచాలి. తప్పనిసరిగా రసం పీల్చే పురుగులు నివారణ కిలో విత్తనానికి 5 గ్రాముల ఇమిడాక్లోప్రిడ్ మందుతో విత్తనశుద్ధి చేయాలి. నారుమళ్లపై నైలాన్ వల ఏర్పాటు చేసుకుంటే రసం పీల్చే పురుగులు, వైరస్ తెగుళ్ల సమస్య అధిగమించవచ్చు. మళ్లలో మొత్తం విస్తీర్ణాన్ని ఒకేసారి విత్తకూడదు.. విడతల వారీగా విత్తుకోవడం వల్ల ఒక పంట నష్టపోయినా.. ఇంకో సమయంలో విత్తిన పంట నుంచి మంచి లాభం పొందే అవకాశం ఉంటుంది.

తీగజాతి సాగులో కాకర

● కూరగాయల్లో సుమారు 80-90 శాతం నీరు ఉంటుంది. వేసవిలో నీటిఎద్దడి ఏర్పడితే దిగుబడితోపాటు నాణ్యత కూడా గణనీయంగా తగ్గిపోతుంది. మొక్కల తొలిదశలో నీటి ఎద్దడి ఏర్పడితే మొక్కల పెరుగుదల, పక్వదశకు వచ్చే కాలపరిమితి పెరుగుతుంది.

● **ఎరువుల యాజమాన్యం:** వేసవిలో నీటి ఎద్దడి ఉన్నప్పుడు ఎరువుల యాజమాన్యంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలి. అధిక మోతాదులో సేంద్రియ ఎరువులు, వాటితోపాటు జీవన ఎరువులు వాడితే మంచి ఫలితం ఉంటుంది.

రాఘవేంద్రుని సేవలో.. ఏకరూప దుస్తుల్లో

మంత్రాలయంలో గురు రాఘవేంద్ర వైభవోత్సవాల్లో సేవలందించేందుకు వివిధ ప్రాంతాల నుంచి మహిళలు తరలివచ్చారు. వీరంతా ఒకే రంగు వస్త్రాలు ధరించి సేవలు అందించారు. ఈ దృశ్యం ఆకట్టుకుంది. - న్యూస్‌టుడే, మంత్రాలయం గ్రామీణం

బస్తాలపై ప్రయాణం.. ప్రాణాపాయం

పంట దిగుబడులను గోదాములకు తరలించే క్రమంలో రైతులు, కూలీలు ప్రమాదకర ప్రయాణాలు సాగిస్తున్నారు. ట్రాక్టర్లలో బస్తాలపైకి కూర్చుని ప్రయాణిస్తున్నారు. వాహనాలు అదుపుతప్పినా, బస్తాలు జారినా కింద పడి ప్రమాదాలకు గురికాక తప్పదు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నా ప్రజల్లో మార్పు రావడం లేదు. ఆళ్లగడ్డ సమీపంలో జాతీయ రహదారిపై ట్రాక్టర్‌లో బస్తాలపై కూర్చొని రైతులు ప్రయాణించసాగారు. ప్రమాదాలకు తావివ్వకుండా రైతన్నలు స్వతహాగా ఇలాంటి ప్రమాదకర ప్రయాణాలకు స్వస్తి పలకాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

జన సందోహం మధ్య గంజహళ్లి ఉరుసు

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మతసామరస్యానికి ప్రతీకగా నిలిచింది మహాత్మ బడేసాహెబ్ స్వామి ఉరుసు. సోమవారం వేలాది మంది జన సందోహం మధ్య ఉరుసును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన వారితో దర్గా కిటకిటలాడింది. సోమవారం తెల్లవారుజామున గ్రామంలో దర్గా పీఠాధిపతులు ఇళ్ల నుంచి తీసుకొచ్చిన గంధాన్ని మేళతాళాలతో ఊరేగించి స్వామి సమాధిపై చల్లారు. అలాగే అత్తరు చల్లి పట్టువస్త్రాలు సమర్పించారు. దర్శనానికి వచ్చిన భక్తులకు పీఠాధిపతులు గంధం పంచారు. కోర్కెలు తీరిన భక్తులు ఊరేగింపులో వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఉరుసులో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక పోలీసు బలగాలతో పర్యవేక్షించినట్లు సీఐ చంద్రబాబు చెప్పారు.

భక్తులతో కిటకిటలాడుతున్న దర్గా

గంధాన్ని ఊరేగింపుగా తీసుకెళ్తున్న పీఠాధిపతులు

పోరాటం వంద రోజులు.. అలుపెరగని అడుగులు

☛ ఆదోని జిల్లా సాధనకు కట్టుబడి దీక్షలు ☛ ఐకాస ఆధ్వర్యంలో వినూత్న ప్రదర్శనలు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: జిల్లాలో వెనుకబడిన పశ్చిమ ప్రాంతంలోని ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని డిమాండు చేస్తూ.. ఐకాస ఆధ్వర్యంలో ఆదోని పట్టణంలో నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, మహిళలు, ప్రజలు కదిలొచ్చారు. ఆదోని జిల్లాగా ప్రకటించాలని డిమాండు చేస్తూ.. సోమవారం పెద్ద ఎత్తున ప్రదర్శనలు చేపట్టారు. ఆదోని జిల్లా సాధన సమితి నాయకులు రఘురామయ్య, కృష్ణమూర్తిగౌడు, ఆశోకనందరెడ్డి, దస్తగిరినాయుడు, కోదండ, టి.వీరేశ్, దేవిశెట్టి ప్రకాశ్, ప్రకాశ్‌జైన్, లలితమ్మ, సుభాన్‌తమ్మ తదితరులు మాట్లాడుతూ.. జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలైన ఆదోని, ఎమ్మిగనూరు, ఆలూరు, మంత్రాలయం, పత్తికొండ నియోజకవర్గాలు అభివృద్ధి చెందాలంటే ఆదోని కేంద్రంగా ఆదోని జిల్లాగా ప్రకటించాలని డిమాండు చేశారు. ఆదోని జిల్లా సాధనకు వంద రోజులుగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్నా.. ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించకపోవడం బాధాకరమన్నారు. జిల్లా సాధించే వరకు ఉద్యమం ఆపే ప్రసక్తేలేదన్నారు.

● ఆదోని పట్టణంలో మహిళలు కుంభాలతో నిరసన ప్రదర్శన చేపట్టారు. స్థానిక తిమ్మారెడ్డి బస్టాండు నుంచి మహిళలు కుంభాలు మోసుకొని ఐకాస నాయకులు పట్టణంలో పెద్దఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. ప్రధాన రహదారులు, కూడళ్ల మీదుగా రిలే దీక్షల శిబిరం వరకు సాగింది. సీపీఐ నాయకులు, కార్యకర్తలు వంద మంది రిలే నిరాహారదీక్షలో కూర్చొని ఆదోని జిల్లా కోసం మద్దతు తెలిపారు. ఐకాస ఆధ్వర్యంలో వంటా వార్పు కార్యక్రమం చేపట్టి ప్రజలకు అన్నదానం చేశారు.

● ఆదోని జిల్లా కోసం అవసరమైతే ఆమరణ నిరాహారదీక్ష చేపడతానన్న ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఎక్కడ అని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ప్రశ్నించారు. రిలే నిరాహారదీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సాయిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఆదోని జిల్లా కోసం వంద రోజులుగా దీక్షలు చేపడుతున్నా.. ఒక్కరోజు కూడా శిబిరాన్ని సందర్శించకపోవడం దారుణమన్నారు. స్థానిక నిర్మల్ థియేటర్ వద్ద రిలే నిరాహారదీక్షలు చేస్తానని గతంలో ఎమ్మెల్యే పార్థసారథి చెప్పారని.. ఇందుకోసం ఐకాస గళమెత్తిన వెంటనే దీక్షలు చేపట్టకుండా వెళ్లిపోవడం ఏమిటని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఆదోని జిల్లాగా ప్రకటిస్తామని పేర్కొన్నారు.



ఆదోని జిల్లా సాధనకు ప్రధాన రహదారిపై ఐకాస నాయకుల నిరసన

కుంభాలు మోసుకొని వెళ్తున్న మహిళలు

నేడు రాఘవేంద్ర స్వామి 431వ జన్మదిన వేడుకలు

మంత్రాలయం గ్రామీణం: మంత్రాలయం రాఘవేంద్ర స్వామి 431వ జన్మదిన వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా జరగనున్నాయి. చెన్నైకి చెందిన రాఘవేంద్ర స్వామి నాదహార సేవా సంఘం వారు శ్రీమఠం ప్రాకారంలో సుమారు 500 మందితో నాదహార సేవను నిర్వహించనున్నారు.

కుడా అనుమతులు తీసుకోవాలి

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: కుడా పరిధిలోని ఉమ్మడి కర్నూలు జిల్లాలో అనుమతి లేకుండా ప్లాట్లు వేసుకున్న వారు, భవనాలు నిర్మించుకున్న వారు వెంటనే అనుమతులు తీసుకోవాలని కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. కుడా కార్యాలయంలో అధికారులను సంప్రదించి ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుము కట్టి అనుమతులు తీసుకోవాలన్నారు.

వాము గరిష్ఠ ధర రూ.26,140

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం క్వింటా వాము గరిష్ఠ ధర రూ. 26,140 పలికింది. ఎండు మిర్చి సూపర్-10 రకాలు రూ. 18,889, మిర్చి-దేవనూరు డీలక్స్ రకాలు రూ. 18,799, బ్యాడిగ రకాలు రూ. 18,101, వేరుసెనగకాయలు రూ. 10,099, పొద్దు తిరుగుడు విత్తనాలు రూ. 6,520, ఆముదాలు రూ. 6,090, మొక్కజొన్నలు రూ. 1,501, కందులు రూ. 7,861, కందుల వడకలు రూ. 4,240, శనగలు రూ. 5,251, ఉల్లి రూ. 1,289, కొర్రలు రూ. 2,829, మినుములు రూ. 8,100, సజ్జలు క్వింటా గరిష్ఠ ధర రూ. 2,020తో వ్యాపారులు కొనుగోలు చేశారు.

శ్రీశైలంలో మాంసాహారం బాక్స్‌పై వివాదం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైలంలోని పర్యాటక శాఖ ఆధ్వర్యంలోని ఏరియల్ రోప్‌వేలో పని చేసే అన్యమతానికి చెందిన ఉద్యోగి ఒకరు మాంసాహారం బాక్స్‌తో వస్తున్నట్లు నరేంద్రమోదీ విచార్ మంచ్ సౌత్ ఇండియా అధ్యక్షుడు ఎ. అరవింద్‌రెడ్డి సోమవారం ఆరోపించారు. తనకు వచ్చిన సమాచారాన్ని దేవస్థానం, పోలీస్ అధికారులకు తెలపడంతో 22వ తేదీన రోప్‌వేలో తనిఖీ చేశారన్నారు. రోప్ వే టికెట్ కౌంటర్‌లో ఉన్న మాంసాహారం బాక్సును ముందుగానే సదరు ఉద్యోగి మాయం చేశాడని ఆరోపించారు. రోప్ వేలో మాంసాహారం సరఫరా చేస్తున్న ఉద్యోగిపై నిఘా పెట్టి విచారణ చేయాలన్నారు.

రెవెన్యూ క్లినిక్‌లో 176 వినతుల స్వీకరణ

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాలలో నిర్వహించిన రెవెన్యూ క్లీనిక్‌లకు 176 వినతులు అందాయి. స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్లీనిక్‌లలో రెవెన్యూ గ్రామ, వార్డు సచివాలయ సేవలకు సంబంధించి ఐదు, అడంగల్ సవరణలు 59, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఎ భూములు 13, అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణ 13, అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలు 33, రెవెన్యూ, కోర్టు విచారణలు, ఆర్వోఆర్‌కు సంబంధించినవి 26, సర్వే, రీ-సర్వే అంశాలు 38, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించిన వినతులు రెండు అందాయి.

దీక్ష చేస్తున్న కౌలు రైతులు

కౌలు రైతులకు పెట్టుబడి సాయం అందించాలి

కర్నూలు వి.క్యాంపు, న్యూస్‌టుడే: అన్నదాత సుఖీభవ పథకం కింద కౌలు రైతులకు రూ.20 వేల పెట్టుబడి సాయం అందజేయాలని కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, రామకృష్ణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ రైతు సంఘం, కౌలు రైతుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం కర్నూలులోని ధర్నాచౌక్ వద్ద 30 గంటల దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాత కౌలు రైతు చట్టాన్ని రద్దు చేసి కొత్త చట్టం అమలు చేయాలన్నారు. భూ యజమాని సంతకం లేకుండానే కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పంటల బీమా, పరిహారం, రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కోటకొండ సూరి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగన్న, ఆంజనేయులు, అంజిబాబు, కౌలు రైతులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుకు మల్లన్న ప్రసాదం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామివార్ల ప్రసాదాలను సోమవారం వెలగపూడి సచివాలయంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, ఈవో ఎం. శ్రీనివాసరావు అందజేశారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగియడంతో ఎమ్మెల్యే, ఈవో సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శ్రీశైలంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

సీఐను సస్పెండ్ చేయాలని న్యాయవాదుల డిమాండు

కర్నూలు గాయత్రి ఎస్టేట్, న్యూస్‌టుడే: న్యాయవాది పవన్‌కుమార్‌పై దాడి చేసిన సీఐ విక్రమ్‌సింహను సస్పెండ్ చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. న్యాయవాదిపై దాడిని ఖండిస్తూ జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సోమవారం విధులు బహిష్కరించి అసోసియేషన్ కార్యాలయం నుంచి ఎస్పీ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. జిల్లా పోలీసు కార్యాలయం ముందు రాస్తారోకో చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉన్నతాధికారులు స్పందించి సుమోటోగా సీఐపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా అదనపు ఎస్పీ హుస్సేన్‌పీరా వచ్చి వారి సమస్యను తెలుసుకున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని గడువు కోరడంతో ఆందోళన విరమించారు. జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరినాథ్‌చౌదరి, కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. దాడికి నిరసనగా మంగళవారం కూడా న్యాయవాదులు విధులు బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.

ఆందోళన చేస్తున్న న్యాయవాదులు

ప్రతి ఒక్కరూ హిందూ ధర్మాన్ని ఆచరించాలి

- కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: దేశంలో సనాతన హిందూ ధర్మం అంతరించే ముప్పు ఉందని కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి హెచ్‌డీ కుమారస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ హిందూ ధర్మాన్ని ఆచరించాలని పిలుపునిచ్చారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం రాఘవేంద్ర స్వామి గురు వైభవోత్సవాల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. మంగళవారం రాఘవేంద్ర స్వామి 431వ జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సోమవారం స్వామి వారికి తితిదే బొక్కసం సూపరింటెండెంట్ గురురాజాచార్ అధికారికంగా పట్టు వస్త్రాలను తీసుకువచ్చారు. ఆయనకు శ్రీమఠం ముఖద్వారంలో మఠం అధికారులు, పండితులు, సిబ్బంది స్వాగతం పలికారు. అక్కడి నుంచి పల్లకిలో పట్టువస్త్రాలను మేళతాళాలతో ఊరేగింపుగా శ్రీమఠం ముందుకు తీసుకొచ్చారు. అక్కడి నుంచి సాంప్రదాయబద్ధంగా పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని మఠంలో ప్రవేశించి ప్రదక్షిణలు చేశారు. అనంతరం మండపంలో పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులకు శాస్త్రోక్తంగా అందజేశారు. అక్కడి నుంచి పీఠాధిపతి రాఘవేంద్ర స్వామి మూల బృందావనం వరకు తలపై మోసుకుని తీసుకెళ్లి రాఘవేంద్రుడి పాదాల వద్ద ఉంచారు. పీఠాధిపతితోపాటు కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి హెచ్‌డీ కుమారస్వామి వెళ్లి మూలబృందావనాన్ని దర్శించుకున్నారు. అనంతరం మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్రమంత్రి మాట్లాడారు. మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మహిమలు, చరిత్ర గురించి ఆయన కొనియాడారు.

రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి తితిదే పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు, పక్కన కేంద్రమంత్రి హెచ్‌డీ కుమారస్వామి

జనగణన శిక్షణకు హాజరుకావాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ఈనెల 24 నుంచి 26వ తేదీ వరకు జిల్లా స్థాయి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి తెలిపారు. సోమవారం స్థానిక పీజీఆర్ఎస్ హాల్‌లో జనగణన శిక్షణ కార్యక్రమంపై ఆమె సమీక్షించారు.

ఉరుకుంద నరసింహ దేవస్థానం ఛైర్మన్‌గా టి.జి.పాండురంగా శెట్టి

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉరుకుంద నరసింహ ఈరన్న స్వామి దేవస్థానం పాలక మండలి ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. 13 మంది సభ్యులు, 1 ప్రధానార్చకుడితో కలిపిన జాబితాతో సోమవారం విడుదల చేశారు. దేవస్థానం పాలకమండలి ఛైర్మన్‌గా టి. జి. పాండురంగా శెట్టిని ఎంపిక చేసినట్లు తెలిపారు. 13 మంది సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది.

పాతబస్తీలో దారుణ హత్య

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు పాతబస్తీలో మందుబాబుల మధ్య జరిగిన గొడవ హత్యకు దారితీసింది. ఖండేరివీధికి చెందిన అమడచింత మనోహర్ (32) హత్యకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే.. మనోహర్ ఓ బ్యాంకు రికవరీ బృందంలో సభ్యుడిగా పనిచేసేవారు. ఇతనికి భార్య మేరీ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇతని తమ్ముడు మారుతి అమెజాన్ డెలివరీ డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేస్తున్నారు. ఆదివారం రాత్రి మారుతి తన మేనమామ విజయ్‌తో కలిసి పాతబస్టాండు అంబేడ్కర్ విగ్రహం వద్దకు వెళ్లారు. అక్కడ బార్ వద్ద ఉన్న బండిమెట్టకు చెందిన ఎరుకలి రాముడు అలియాస్ మూగి అకారణంగా విజయ్‌ను తిట్టాడు. ఎందుకు తిట్టావని ఆయన ప్రశ్నించడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. మారుతి జోక్యం చేసుకుని ఉదయం మాట్లాడుకుందామని నచ్చజెప్పి తన విజయ్‌ని తీసుకొని ఇంటికెళ్లారు. తర్వాత కాసేపటికి ఎరుకలి రాముడు, అతని స్నేహితుడు బండిమెట్ట రాజు మారుతికి ఫోన్‌చేసి బెదిరించారు. దీంతో ఆయన ఉదయం మాట్లాడుకుందామని ఫోన్ కట్ చేశారు. తర్వాత ఎరుకలి రాముడు, బండిమెట్ట రాజు, బండిమెట్ట నగేష్ కలిసి మారణాయుధాలతో ఆటోలో ఖండేరివీధిలోని ఐటీఐ కళాశాల వద్దకు వెళ్లారు. అక్కడున్న మారుతి, విజయ్‌లపై కత్తులతో దాడి చేశారు. అక్కడికి సమీపంలోని ఇంట్లో ఉన్న మారుతి అన్న మనోహర్ వారి కేకలు విని అక్కడికి వచ్చారు. ఘర్షణను అదుపు చేసే యత్నం చేశారు. ఈసందర్భంగా నిందితులు ముగ్గురూ మనోహర్ మెడ, ముఖంపైన కత్తులతో పొడిచి పారిపోయారు. తీవ్రంగా గాయపడిన మనోహర్‌ను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. గాయపడిన మారుతి, విజయ్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందారు. కర్నూలు డీఎస్పీ బాబూప్రసాద్ సీఐలు, ఎస్సైలు ఘటనా స్థలానికి చేరుకుని స్థానికులను, బాధితులను విచారించారు. మారుతి ఫిర్యాదు మేరకు కర్నూలు ఒకటో పట్టణ పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్య, హత్యాయత్నం ఇతర చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. జనసేన నాయకులు, ప్రజాసంఘాల నాయకులు ఆసుపత్రికి వచ్చి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

హత్యకు గురైన మనోహర్

కత్తి దాడిలో గాయపడిన మారుతి

14 మంది ఆటో డ్రైవర్లపై కేసు

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: మండలంలోని హనుమాపురం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్లు ఎమ్మిగనూరు పట్టణంలో ఆటోలను లైన్‌లో పెట్టుకొనే విషయంలో ఘర్షణకు దిగారు. ఈ ఘటనకు సంబంధించి ఇరు వర్గాలకు చెందిన 14 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నిరంజన్‌రెడ్డి సోమవారం విలేకరులకు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్లు పూజారి నవీన్, బోయ రామాంజినేయులు ఈ నెల 21న ఎమ్మిగనూరులో ఆటోలు లైన్ పెట్టుకొనే విషయంలో గొడవ పడ్డారన్నారు. ఈ విషయంపై తిరిగి 22న సాయంత్రం హనుమాపురం గ్రామంలో బోయ రామాంజినేయులు ఇంటి వద్ద ఇరు వర్గాలు గొడవకు దిగి దాడులు చేసుకొని ఆటోల అద్దాలు ధ్వంసం చేసుకొన్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ ఘర్షణలో ఇరు వర్గాలకు చెందిన 14 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

లైంగిక వేధింపులపై ఫిర్యాదు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలులోని బుధవారపేటకు చెందిన మధుకుమార్ మైనరైన తన కుమార్తెను లైంగిక వేధింపులకు గురిచేస్తున్నాడంటూ బాధితురాలి తల్లి సోమవారం కర్నూలు మూడో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మద్యం మత్తులో తన కుమార్తె వెంటపడి అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని పేర్కొన్నారు. ఈనెల 14వ తేదీన తమ ఇంటి ముందు నిల్చుని మీ కుమార్తెను తనకిచ్చి పెళ్లి చేయకుంటే చంపేస్తానంటూ బెదిరించాడని ఆరోపించారు. అతని ప్రవర్తనను సెల్‌ఫోన్‌తో చిత్రీకరిస్తుండగా ఇంట్లోకి చొరబడి వస్తువులు, వాహనాన్ని ధ్వంసం చేశాడని, అతనిపై చర్యలు తీసుకొని రక్షణ కల్పించాలని కోరారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

JOBS

BUSINESS OFFER

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెని 7382114647.

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే మొదటినెల 5 వేలు కమీషన్. వర్కర్స్ జీ: 15K, ఫ్రీవసతి, ఫుడ్. 81215 41212.

REAL ESTATE

PROPERTY FOR SALE

FOR SALE
Sale of Commercial Property on 26.02.2026, having an extent of 0.11 cents 515 links or 557.33 Sq.Yds along with buildings there on situate in the village limits of Moolasagaram Village, Nandyal Mandal, Andhra Pradesh.
For further details Call: Mr. Venkateshwarlu on 9642006111. Mr. Sreedhara on 9916165915 and Ramesh Kumar on 888 611 2124

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బోయబొంతిరాళ్లలో సుంకులమ్మ విగ్రహ ప్రతిష్ఠ

బోయబొంతిరాళ్ల(కృష్ణగిరి), న్యూస్‌టుడే: బోయ బొంతిరాళ్ల గ్రామంలో ఈ నెల 25 నుంచి సుంకులా పరమేశ్వరిదేవి నూతన దేవాలయం, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచి రవి మోహన్, గ్రామ ప్రజలు తెలిపారు. 27న అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ ఉంటుందన్నారు. ఈ నెల 26న ఎద్దులకు బండ లాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.

వైభవంగా ఓబులేశ్వరస్వామి ప్రభోత్సవం

తొగలగల్లు(ఆస్పరి), న్యూస్‌టుడే: మండలంలోని తొగలగల్లు గ్రామంలో కొండపై కొలువైన భూమినీళా చెంచులక్ష్మీ ఓబులేశ్వరస్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా ప్రభోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమాలను నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి అంజనయ్య, ఆలయ నిర్వాహకులు, గ్రామపెద్దలు, పాల్గొన్నారు.

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

మండల సర్వసభ్య సమావేశం నేడు

తుగ్గలి, న్యూస్‌టుడే: తుగ్గలి మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపీపీ రామాంజినమ్మ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విశ్వమోహన్ తెలిపారు. ప్రజాప్రతినిధులు పాల్గొని గ్రామాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. తమ శాఖల ప్రగతి నివేదికలతో సమావేశానికి మండల స్థాయి అధికారులు హాజరు కావాలని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆదోని: 77996 66004 ఆలూరు: 80085 62277 పత్తికొండ: 80085 73822

హొళగుంద, న్యూస్‌టుడే: ?: స్థానిక ఈబీసీ కాలనీ నాల్గో ప్రధాన రహదారిలో వీధి దీపాలు వెలగడం లేదు - రుద్రప్ప హొళగుంద ✔: వీధి దీపాలను ఏర్పాటు చేసి, సమస్యను పరిష్కరిస్తాం - రాజశేఖర్ గౌడ, పంచాయతీ అభివృద్ధి అధికారి, హొళగుంద.

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలోని టీజీకే.నగర్‌లోని తితిదే కల్యాణ మండపం ప్రాంతంలో నివాస ప్రాంతాల్లో బహిరంగంగా కొందరు మల విసర్జన చేస్తున్నారు. - చంద్ర, ఆదోని ✔: ప్రజారోగ్య విభాగం ద్వారా సమస్య పరిష్కరిస్తాం. - నయీమ్ అహ్మద్, కమిషనర్, ఆదోని పురపాలక సంఘం

మద్దికెర, న్యూస్‌టుడే: ?: మద్దికెరలోని గిడ్డియ్య వీధిలోకి వెళ్లే ప్రధాన రహదారి మొత్తం గుంతలమయంగా మారింది. - రాఘవేంద్ర, మద్దికెర ✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - సుధాకర్, పంచాయతీ కార్యదర్శి, మద్దికెర

ఎరుకలచెరువు (కృష్ణగిరి), న్యూస్‌టుడే: ?: ఎరుకల చెరువు గ్రామంలో చెరువు వైపు వెళ్లే ప్రధాన రహదారిలో కాల్వలు లేక మురుగు పారడం లేదు. దారిలో నడిచేందుకు ఇబ్బందిగా ఉంది. - శ్రీనివాసులు, ఎరుకల చెరువు

✔: చెరువు వైపు వెళ్లేదారిలో కాల్వలు లేవు. త్వరలో అధికారులకు తెలిపి సమస్య లేకుండా చేస్తాం.

- ప్రవీణ్, సర్పంచి

చిప్పగిరి, న్యూస్‌టుడే : ?: నంచెర్లలో తాగునీటి కోసం ప్రజలు అవస్థలు పడుతున్నారు.

- రామాంజనేయులు, నంచర్ల

✔: ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, బోరువేయించేందుకు చర్యలు తీసుకుంటాం. - వెంకట్ రమణి, ఏఈ, చిప్పగిరి

తుగ్గలి, న్యూస్‌టుడే: ?: చెన్నంపల్లి నుంచి రామలింగాయపల్లికి వెళ్లే దారిలో కల్వర్టు వద్ద కోతకు గురై ప్రమాదకరంగా ఉంది. - మల్లికార్జున, రామలింగాయపల్లి

✔: చెన్నంపల్లి రామలింగాయపల్లి మార్గంలో అధిక వర్షాలకు కోతకు గురైన రహదారిని పరిశీలించి తగిన చర్యలు తీసుకొంటాం. - వెంకటేశ్వర్లు, పీఆర్ ఏఈ

అసంఘటితరంగ కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా.పార్థసారథి

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అసంఘటితరంగ కార్మికుల సంక్షేమానికి కృషి చేయడంతో పాటు వారిలో నైపుణ్యం పెంచి, ఆదాయం పెరిగే మార్గాలు కల్పించాలని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. అసెంబ్లీలో సోమవారం ఈ అంశంపై ఆయన మాట్లాడారు. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలతో గత ప్రభుత్వంలో కార్మికుల కోసం ఈ-శ్రమ్ పోర్టల్‌ను తెరపైకి తెస్తే.. పూర్తిస్థాయిలో కార్మికుల వివరాలు నమోదు కాలేదన్నారు. 2014-19 మధ్య తెదేపా హయాంలో 7.58 లక్షలు మంది నమోదైతే, వైకాపా ప్రభుత్వంలో కేవలం 2 లక్షల మంది మాత్రమే నమోదయ్యారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలల్లోనే 18 లక్షల మందికి పైగా కార్మికులు పేర్లు నమోదు చేసుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు.

ఆగిన విస్తరణ.. తప్పని యాతన

● ప్రధాన రహదారికి మాత్రమే మరమ్మతులు ● పత్తికొండలో వాహనాల రద్దీతో జనం అవస్థలు

రహదారికి ఇరువైపులా అంచులు వేయకుండా వదిలేశారిలా..

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండ పట్టణంలో ప్రధాన రహదారుల విస్తరణ ఇప్పట్లో లేనట్లే కనిపిస్తోంది. నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో కొన్నేళ్లుగా ఇరుకు రహదారులతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రహదారుల విస్తరణ చేపట్టాలని ఆయా వర్గాల నుంచి ఎప్పటి నుంచో ప్రజల నుంచి డిమాండ్ ఉండగా గత వైకాపా హయాంలో 2023లో రహదారుల విస్తరణ చేపట్టేందుకు ప్రయత్నాలు జరిగినా అది పూర్తిస్థాయిలో ముందడుగు పడలేదు. విస్తరణ చేపట్టే ప్రక్రియ పారదర్శకంగా లేదనే కారణంతో పాటు, గృహాలు కోల్పోయే వారికి ప్రభుత్వ పరంగా అందే పరిహారం విషయంలోనూ స్పష్టత లేకపోవడం, అందుకు తగ్గ నిధులు కేటాయించడంలో ప్రభుత్వం ముందుకు రాకపోవటం తదితర కారణాలతో రహదారికిరువైపులా ఉన్న కొందరు నివాస గృహాల వారు కోర్టును ఆశ్రయించడం, ఈ లోపు సార్వత్రిక ఎన్నికలు రావటంతో అది కాస్తా నిలిచిపోయింది. అంబేడ్కర్ కూడలి నుంచి పాత ఊరి వాకిలి వరకు మాత్రం కొంత మేర విస్తరణ చర్యల్లో భాగంగా ఆక్రమణలు తొలగించినా అది ముందుకు సాగలేదు. దీంతో పట్టణంలోని ట్రాఫిక్ సమస్య యథా రాజా తథా ప్రజా అన్న చందంగా మారిపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఓ సారి పట్టణంలో దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు(ప్యాచెస్)వేయగా ఇటీవల సుమారు రెండు కి.మీ. పరిధిలో పత్తికొండ మార్కెట్‌యార్డు నుంచి అంబేడ్కర్ కూడలి వరకు సుమారు రూ.2.50 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు వేశారు. గుంతల దారికి మోక్షం లభించిందన్న మాటే గానీ రహదారుల కిరువైపులా బెర్మలు (మట్టితో అంచులు) వేయలేదు. దీంతో వాహనదారులు, భారీ వాహనాలు దారి చివరకు వెళ్లినప్పుడు ఒరిగిపోయి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరో వైపు బీటీ రోడ్డు పూర్తి చేయటంతో ఇక విస్తరణ చేపట్టే అవకాశాలు లేవనే భావన నెలకొంది.

పట్టణంలోని గుత్తిరోడ్డు మలుపు వద్ద ఇరుకు రోడ్డు కారణంగా నిలిచిపోయిన వాహనాలు

ఇదీ పరిస్థితి..

పత్తికొండ పట్టణ జనాభా 40వేలతో పాటు నియోజకవర్గ కేంద్రం, రెవెన్యూ డివిజన్ కేంద్రం కావటంతో వివిధ ప్రాంతాల నుంచి నిత్యం వేలాదిగా పత్తికొండ పట్టణానికి వివిధ పనుల నిమిత్తం వస్తుంటారు. రోజు రోజుకు పెరిగిపోతున్న జనాభా, వాహనాల సంఖ్యకు అనుగుణంగా ప్రస్తుతం ఉన్న రహదారులు ఏ మాత్రం సరిపోవటంలేదు. దీంతో పట్టణంలోని గుత్తిరోడ్డు మలుపు వద్ద, ఆర్టీసీ బస్టాండ్, తేరుబజార్, ఎంపీడీవో కార్యాలయం, నాలుగు స్తంభాల కూడలి, పాత ఊరు వాకిలి, అంబేడ్కర్ కూడలి తదితర ప్రాంతాల్లో వాహనాల రద్దీ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎదురెదురు వాహనాలు వచ్చినప్పుడు పరిస్థితి మరింత దయనీయంగా ఉంటోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇరుకు దారుల కారణంగా కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, డోన్, అనంతపురం, బెంగళూరు తదితర ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులను సైతం పోలీసులు బైపాస్ దారుల్లో మళ్లిస్తుండటంతో మహిళలు, వృద్ధులు, ఇతర ప్రయాణికులు అవస్థలు పడాల్సి వస్తోంది. ప్రధాన కూడళ్లలో సైతం తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, పాలకులు, అధికారులు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పట్టణంలో రహదారుల విస్తరణ చేపట్టాలని కోరుతున్నారు.

పనుల్లో నిర్లక్ష్యం.. జలం ఆలస్యం

మండల కేంద్రమైన చిప్పగిరిలో తాగునీటి పైపులైన్ ఏర్పాటు కోసం గుంత తవ్వి పనులు పూర్తిచేయకుండా వదిలేశారు. జల్‌జీవన్ పథకం రూ.40 లక్షల వ్యయంతో సత్యానంద దర్గా ఆవరణలో 60 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన కొత్త ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మించారు. ట్యాంకు నెల రోజుల కిందట పైపులైన్ ఏర్పాటు చేశారు. ట్యాంకు నిర్మాణం పూర్తిచేసి ఆరు నెలలు కావస్తున్నా.. వినియోగంలోకి తేలేదు. చిప్పగిరిలోని ఎత్తైన కొండాగేరి, మాల, ఎస్సీ కాలనీలకు తాగునీటి సరఫరా సక్రమంగా జరగడం లేదు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, చిప్పగిరి

ఇప్పుడు నిర్మిస్తేనే.. వారధి సాధ్యం

హాలహర్వి మండలం అమృతాపురం నుంచి సిద్ధాపురం గ్రామానికి వెళ్లే రహదారిలో వాగు ఉంది. ఇరు గ్రామాల రాకపోకలకు ఈ దారే ఆధారం. అలాంటి రహదారిపై గతంలో పిల్లిగుంతో కూడిన వంతెన నిర్మించారు. నీటి ప్రవాహంతో కోతకు గురైంది. దీంతో రాకపోకలు సాగించే సమయంలో ప్రమాదాలకు నిలయంగా మారింది. నీరు పారుతున్న సమయంలో ద్విచక్ర వాహనదారులు, ఎడ్ల బండ్లతో వెళ్లే రైతులు ప్రమాదాలకు గురవుతున్నారు. మరమ్మతులు చేపట్టి ప్రమాదాలు నివారించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, హలహర్వి

కాలం మారినా.. కంకర దారి, కంపచెట్లే

బ్రిటిష్ కాలం నాటి చిప్పగిరి-మద్దికెర రహదారికి నేటికీ మోక్షం కలగడం లేదు. రహదారికి ఇరువైపులా కంపచెట్లు పెరిగాయి. ఈ రహదారిని బ్రిటిష్ కాలంలో బళ్లారి-కర్నూలు రహదారిగా పిలిచేవారు. వేలాది మంది బ్రిటిష్ సైనికులు, నిత్యావసరవస్తువులు ఈ దారిలోనే తరలించే వారు. పత్తికొండను రెవెన్యూ డివిజన్ చేసిన తర్వాత మరింతా ప్రాధాన్యం పెరిగింది. చిప్పగిరి, హాలహర్వి మండలాల ప్రజలు పత్తికొండకు వెళ్లేందుకు ఇదే అనుకూలం. చిప్పగిరి-మద్దికెర మధ్య 10 కి.మీ. రహదారి బాగు చేస్తే నంచెర్ల రైల్వే స్టేషన్‌తోపాటు, దౌల్తాపురం, నంచర్ల గ్రామాల ప్రజలు అనువుగా ఉంటుంది. – న్యూస్‌టుడే, చిప్పగిరి

బొమ్మ చూడలేదు.. పాఠం నేర్వలేదు

నిర్వహణకు అవసరమైన నిధుల కొరతతో ప్రభుత్వం అందించే పలు విలువైన వస్తువులు మూలనపడుతున్నాయి. మద్దికెర బాలుర ఉన్నత పాఠశాలలో గతంలో విద్యార్థులకు పాఠాలు, ఇతర విజ్ఞాన అందించేందుకు ఏర్పాటు చేసిన టెలివిజన్ పనిచేయడం లేదు. మరమ్మతు చేయించకుండా ఇలా పడేశారు. విలువైన పరికరం నిరుపయోగంగా మారింది. చాలా పాఠశాలల్లో ఇదే పరిస్థితి నెలకొంది. నిర్వహణ లేక, మరమ్మతుకు నోచుకోక మూలన పడ్డాయని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, మద్దికెర

ప్రయాణించాలంటే.. వణుకు



పాఠ పత్రికేయం

హొళగుంద నుంచి ఆదోనికి వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. 28కి.మీ. మేర దూరం ఉన్న ఈ దారంతా మోకాలి లోతు గుంతలు పడి, కంకర తేలి ప్రమాదకరంగా ఉంది. నిత్యం వందలాది వాహనాలు ఈ దారిలో రాకపోకలు సాగిస్తుంటాయి. విద్యార్థులు కళాశాలకు, ఉన్నత పాఠశాలకు సరైన సమయానికి చేరుకోలేకపోతున్నారు. ఆర్టీసీ బస్సులు రహదారి మధ్యలోనే ఆగిపోయి, సమయానికి గమ్యస్థానాలకు చేరుకోలేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఆదోనిలోని మార్కెట్‌కు పంట దిగుబడులు తరలించాలంటే, రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఆటోలు, ట్రాక్టర్లలో దిగుబడులను ఈ మార్గంలో తరలించే క్రమంలో 8 కి.మీ. దూరమైనా ఎల్లార్తి, కమ్మరచేడు మీదుగా వెళ్తా... ఎక్కువ బాడుగ చెల్లిస్తున్నాం.

– దిడ్డి వెంకటేష్, హొళగుంద

చిత్రాలు పంపాల్సిన: 90142 01212

పాఠశాలలో లైంగిక దాడిపై విచారణ

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గురుకుల పాఠశాలలో బాలుడిపై జరిగిన లైంగిక దాడిపై సోమవారం జిల్లా బాలల సంరక్షణ శాఖ అధికారిణి శారద విచారణ చేపట్టారు. అర్ధరాత్రి సమయంలో సంఘటన జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని వెల్లడించారు. లైంగిక దాడిలో గాయపడిన బాలుడి ఆరోగ్యం నిలకడగానే ఉందని ఆమె చెప్పారు. ఈ ఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు దాడికి పాల్పడిన ముగ్గురు విద్యార్థులతో పాటు, వారిని ప్రోత్సహిస్తున్న ప్రిన్సిపల్, ఉపాధ్యాయుడిపై కేసు నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఆలూరు, న్యూస్‌టుడే: విద్యార్థిపై లైంగిక దాడిని ఖండిస్తూ సోమవారం డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆలూరు అంబేడ్కర్ కూడలి వద్ద నిరసన తెలిపారు. లైంగిక దాడి ఘటన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శులు మైన, ఉమేశ్ డిమాండు చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీరామ్, మురళి, బసవరాజు, ఆకాశ్, మహేశ్, మాజీ నాయకులు రామాంజి, సూరి, నవీన్ పాల్గొన్నారు.

రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తి రైల్వేస్టేషన్ సమీపంలోని డోన్ రైల్వే గేట్ల ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. వయస్సు 40 నుంచి 50 మధ్య ఉంటుందని రైల్వే పోలీసులు తెలిపారు. ఆయన మృతదేహాన్ని వెల్దుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రంలోని శవపరీక్ష గదిలో ఉంచారు.

కుక్కకాటుకు 11 మందికి గాయాలు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: మల్లెపల్లి గ్రామంలో పిచ్చికుక్క దాడిలో సుమారు 11మంది గాయపడ్డారు. పశువులను కూడా కరిచినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామంలో కొన్ని రోజులుగా పిచ్చికుక్క స్వైర విహారం చేస్తోంది. ఈ కుక్క సోమవారం మల్లెపల్లి గ్రామానికి చెందిన చిన్నస్వామి, రాజేష్, గోవిందరెడ్డి, శైలజ, మధు, నాగార్జున, రామాంజనేయులు, రాములమ్మ, రాంబాబుతోపాటు, అల్లుగుండులో ఇద్దరిని, బొమ్మిరెడ్డిపల్లిలో ఓ చిన్నారిని కరిచింది.

నాణ్యతతో పనులను చేపట్టాలి..

దిగువ కాలువపై జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న బోర్డు ఎస్ఈ నారాయణనాయక్

హొళగుంద, న్యూస్‌టుడే: దిగువ కాలువపై పనులను నాణ్యతతో చేపట్టాలని బోర్డు ఎస్ఈ నారాయణనాయక్, గుత్తేదారులకు సూచించారు. హొళగుంద మండల పరిధిలోని పెద్దగోనేహాళ్ గ్రామ సమీపంలో దిగువ కాలువ పరిధిలో 204 కి.మీ నుంచి 210 కి.మీ వరకు జరుగుతున్న లైనింగ్ పనులను సిబ్బందితో కలిసి సోమవారం పరిశీలించారు. ఎస్‌డీవోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, సురేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

భూమిపూజలో పాల్గొన్న వెంకప్ప, బొజ్జమ్మ

దేవనకొండ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామీణ రహదారులతో పాటు, కాలనీలోని సీసీరోడ్లు కూడా గుంతలు లేకుండా ఉన్నాయని జనసేన ఇన్‌ఛార్జి వెంకప్ప, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బొజ్జమ్మ అన్నారు. దేవనకొండ శివారు కాలనీలో రూ. 5లక్షలతో, కొత్తపేటలో రూ.10లక్షలతో సీసీ రోడ్ల పనులకు సోమవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతి, పీఆర్ డీఈఈ మనోహర్, మండల కన్వీనర్ విజయ్, సింగిల్ విండో ఛైర్మన్ రాజశేఖర్, ఏఈఈ ఉదయ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

తొలగిన చెత్త ... తీరిన చింత

పొక్లెయిన్‌తో చెత్తను తొలగిస్తున్న చిప్పగిరి సర్పంచి గోవిందరాజులు

చిప్పగిరి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన చిప్పగిరి బస్టాండ్ వద్ద ఉన్న కుంటలోని చెత్తతోపాటు, మురుగు కాలువను చిప్పగిరి సర్పంచి గోవిందరాజులు ఆధ్వర్యంలో సోమవారం తొలగించారు. ఈ నెల 21వ తేదీన 'ఈనాడు' లో ప్రచురించిన 'దుర్వాసనతో ప్రయాణికులకు అవస్థలు' అనే కథనానికి అధికారులు స్పందించారు. కుంటలో, గ్రామంలోని ఇతర ప్రాంతాల్లో ఉన్న చెత్త కుప్పలను తొలగించారు. మురుగు కాలువలు శుభ్రం చేశారు.

ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వద్దు

అర్జీదారులతో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చేయొద్దని ఆదోని ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్ అన్నారు. ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. గడువులోగా అర్జీలు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. మండల స్థాయి అధికారులు బాధ్యతతో పనిచేయాలన్నారు. కాలయాపన చేయకుండా సమస్యలు తీర్చాలన్నారు. మొత్తం 37 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారిణి వసుంధర, తహసీల్దారు శేషఫణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలకు సీసీ కెమెరాల అందజేత

ఆదోని విద్య, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలలో భద్రత కోసం 1993-94వ సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు సీసీ కెమెరాలను విరాళంగా అందించారు. సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్‌కు వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లక్ష్మన్న, వెంకటేశు, ఈరన్న, బండారి నాగరాజు, చుక్క నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడుకు సీసీ కెమెరాలు అందిస్తున్న పూర్వ విద్యార్థులు

విద్యార్థులు నైతిక విలువలు తెలుసుకోవాలి

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు నైతిక విలువలు తెలుసుకున్నప్పుడే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోగలరని మండల విద్యాధికారి-1 భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదోని ఆర్ఆర్ లేబర్ కాలనీ పురపాలక ఉన్నత పాఠశాలలో సోమవారం పాఠశాల వార్షికోత్సవం ప్రధానోపాధ్యాయుడు రవి అధ్యక్షతన జరిగింది. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గిరిబాబు, ఉరుకుందప్ప, ఉపాధ్యాయుడు రమేశ్ నాయుడు, పాఠశాల ఉపాధ్యాయులు వీరచంద్రయాదవ్, గిడ్డారెడ్డి, నిర్మల, మహేశ్వరి, శ్రీనివాసులు, ఆఫ్రిన్, హనుమంతు, చక్రపాణి, మధుసుదన్, రామకృష్ణ, గోవిందు, అనిల్, వికాస్, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్ దృష్టికి మొలగవల్లి పాఠశాల సమస్యలు

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మొలగవల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమస్యలు తాండవిస్తున్నాయని, వాటిని పరిష్కరించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ విద్యాశాఖమంత్రి నారా లోకేశ్‌కు విన్నవించారు. విజయవాడలో సోమవారం మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. రామకృష్ణ మాట్లాడుతూ.. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల భవనం శిథిలావస్థకు చేరి, పెచ్చులూడి పడుతోందని వివరించారు. అసంపూర్తి నిర్మాణాలు పూర్తిచేయాలని కోరారు. 400 మంది విద్యార్థులు ఉండే ఈ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండే వంటశాల షెడ్డు అసంపూర్తిగా ఉందని, తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరినట్లు వెల్లడించారు. భోజనశాల, గ్రంథాలయం కూడా నిర్మించాలన్నారు. మంత్రి లోకేశ్ స్పందిస్తూ.. ఆరు నెలల్లో పూర్తిచేయిస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ఉన్నారు.

ఉరుసు వేడుకలు

దేవనకొండ, న్యూస్‌టుడే: మండలంలోని వెలమకూరు గ్రామంలో గోకారమయ్య ఉరుసు వేడుకలు నిర్వాహకులు, గ్రామస్థులు నిర్వహించారు. సోమవారం వేకువజామున స్వామి వారి అశ్వాన్ని వెండి ఆభరణాలు, పూలతో అలంకరించి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. భక్తులు దర్గాలో మొక్కులు తీర్చుకున్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ విధానం.. బాధ్యతల యువతరం

○ సామాజిక సేవలో విద్యార్థులు
○ గ్రామీణ ప్రాంతంలో సేవ కార్యక్రమాలు

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సుమారు 300 మంది విద్యార్థులు ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథం)లో సేవలందిస్తున్నారు. మూడు బృందాలుగా ఏర్పడి సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఎన్ఎస్ఎస్ డివిజన్ అధికారి జోనాథన్ విక్లిఫ్, అధికారులు వెంకటరామిరెడ్డి, ఉమాదేవి ఆధ్వర్యంలో విద్యార్థులు చదువుతూనే.. సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఆదోని చుట్టుపక్కల ఉత్సవాలు జరిగినా.. పెద్దఎత్తున నిర్వహించే ప్రభుత్వ కార్యక్రమాల్లో.. ఉచిత వైద్య శిబిరాల్లో.. స్వచ్ఛందంగా సేవలందిస్తుంటారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాయంగా నిలుస్తుంటారు. దీనికి తోడు మారుమూల గ్రామాలకు వెళ్లి ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తూ.. గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ పలు విషయాలపై చైతన్యం కల్పిస్తున్నారు. గత నెలలో మంత్రాలయం మండలం మాలపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వారం రోజులు పాటు ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో విద్యార్థులు గ్రామంలో తిరుగుతూ గ్రామీణులకు అక్షరాస్యత ప్రాధాన్యత, బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే నష్టాలు, అంటరానితనం, మనుషుల అక్రమ రవాణా, బాలికల రుతుక్రమంపై అవగాహన సదస్సు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ క్రమంలో గ్రామంలో సేంద్రియ వ్యవసాయం, సేంద్రియ ఎరువుల వాడకం వల్ల కలిగే లాభాలను తెలుసుకోవడంతో పాటు గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

బాల్య వివాహాలు, అక్షరాస్యతపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

తోటి వారితో స్నేహంగా..

- కామళే మేఘన, బీకాం, ఆదోని

చదువుతో పాటు సామాజిక సేవ చేయాలన్న లక్ష్యంతో ఎన్ఎస్ఎస్‌లో చేరా. సామాజిక కార్యక్రమాల్లో తోటి విద్యార్థులతో కలిసి పాల్గొనడం ఆనందంగా ఉంది. బయటి ప్రపంచం తెలుస్తోంది. మాలపల్లిలో జరిగిన ప్రత్యేక శిబిరంలో గ్రామస్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు వారిని చైతన్యపరిచాం. ఆలోచన శక్తి పెరుగడంతో పాటు ఆనందం కలుగుతుంది.

నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి

- టి.రాజ్‌కుమార్, బీఎస్సీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థి, ఆదోని

ఎన్ఎస్ఎస్‌లో చేరి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తుండటం వల్ల నాలో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. ఇది భవిష్యత్తులో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలకు మేలు చేస్తుంది. ప్రజలతో మమేకం కావడం, కొత్త విషయాలు తెలుసుకోవడం ఇదో మంచి అవకాశం. గ్రామీణ ప్రాంతంలో పలు అంశాలపై అవగాహన కల్పించాం.

(c) eenadu

ఎమ్మిగనూరు
• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

మొక్కల పెంపకంతో ప్రకృతి పరిరక్షణ

విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయుడు

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థి దశలో మొక్కల పెంపకం అనేది భవిష్యత్తులో ప్రకృతి పరిరక్షణకు తొలి అడుగని జీవీఆర్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు జె.రామచంద్రుడు పేర్కొన్నారు. వృత్తి విద్య కోర్సులో భాగంగా సోమవారం జీవీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు కిచెన్ గార్డెన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఆకుకూరలు, కూరగాయల పంట మొక్కల విత్తనాలు నాటారు. కార్యక్రమంలో వృత్తి విద్య శిక్షకుడు భీమ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత లోపిస్తే బిల్లులు ఇవ్వం

సి.బెళగల్ గ్రామీణం, న్యూస్‌టుడే: నిర్మాణాల్లో నాణ్యత లోపిస్తే బిల్లులు నిలిపివేస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గోసేనాయక్ హెచ్చరించారు. మండల కేంద్రంలో కూడలిలో నిర్మిస్తున్న మూత్రశాల నిర్మాణం పనులను ఆయన సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల మేరకు ముడి సరుకు వినియోగించాలని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు 8008573824
కోడుమూరు 9885988357
కౌతాళం 8008574913

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: మాత్రాల తిమ్మప్ప కాలనీలో రోడ్లు గుంతలమయంగా మారి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. **- శ్రీనివాసులు, స్థానికుడు** ✔: రహదారికి మరమ్మతులు చేయిస్తాం. **- నీరజా, డీఈ** ?: గంజహళ్లి రహదారిలో విరిగిపోయిన బోరు ప్రమాదకరంగా ఉంది. వెంటనే తొలగించండి. **- లక్ష్మన్న, కాలనీవాసి** ✔: పరిశీలించి విరిగిపోయిన బోరును తొలగిస్తాం. **- నీరజా, డీఈ**

సి.బెళగల్, న్యూస్‌టుడే: ?: ఈర్లదిన్నె గ్రామంలో నటరాజ్ కాంపెక్స్ నుంచి సీసీ రహదారి, కాలువలు నిర్మించాలి. **- నాగరాజు ఈర్లదిన్నె గ్రామం** ✔: మండల పంచాయతీరాజ్ శాఖ ఏఈ వెంకటప్రకాష్ దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటాం. **- మహేశ్వరి, డిప్యూటీ ఎంపీడీవో, సి.బెళగల్** ?: సి.బెళగల్ గురుకుల పాఠశాలకు ప్రహరీ నిర్మాణం చేపట్టాలి. **- రామ్మోహన్ రెడ్డి, సి.బెళగల్** ✔: సర్వశిక్షా అభియాన్ ఏఈ శివశంకర్ దృష్టికి తీసుకెళ్లి ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. **- రాణెమ్మ, ఎంపీడీవో, సి.బెళగల్**

?: పోలకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో చెత్తాచెదారాన్ని తొలగించాలి. **- రంగన్న, స్థానికుడు**
✔: పంచాయతీ సర్పంచితో చర్చించి పీహెచ్‌సీ పరిధిలో చెత్తాచెదారాన్ని తొలగింపజేస్తాం. **- రాణెమ్మ, ఎంపీడీవో**

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మండల పరిధిలోని జాలవాడి గ్రామంలో చాలా రోజుల నుంచి మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. అపరిశుభ్రతతో ఇబ్బందులు పడుతున్నాం. **- ఈరన్న, జాలవాడి**
✔: సమస్యను గ్రామ కార్యదర్శి, సర్పంచి దృష్టికి తీసుకెళ్తాం. పంచాయతీలో నిధులను అనుసరించి పారిశుద్ధ్య పనులు చేపడతాం. **- ప్రభావతిదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు**

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ?: మెయిన్ బజార్ సిమెంట్ దారి గుంతలమయంగా ఉంది. దీనికి తోడు ఇళ్ల ముందు ఇష్టానుసారంగా వేగ నిరోధకాలు నిర్మించుకున్నారు. **- ఈరన్న, కోడుమూరు** ✔: పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం. **- మంజుల, తాత్కాలిక పంచాయతీ కార్యదర్శి**

ఇంటర్ పరీక్షలకు పటిష్ట బందోబస్తు

ఎమ్మిగనూరు పట్టణం, కోసిగి, గోనెగండ్ల, గూడూరు గ్రామీణం, సి.బెళగల్, న్యూస్‌టుడే: ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి కేంద్రాల్లోకి అనుమతించారు. కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎమ్మిగనూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 370 మందికి 356, జీనియస్ గ్లోబల్ కాలేజీలో 389 మందికి గాను 368 మంది హాజరయ్యారు. కోసిగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 290 మందికి గాను 284 మంది విద్యార్థులు హాజరయ్యారు. గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 279 మందికి గాను 268, శ్రీసాయి వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో 324 మంది విద్యార్థులకు గాను 315 మంది హాజరయ్యారు.

ఎమ్మిగనూరు: ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులను తనిఖీ చేస్తున్న అధ్యాపకులు

సామాజిక తనిఖీపై సమన్వయ సమావేశం

నందవరం, న్యూస్‌టుడే: నందవరం ఎంపీడీవో సోమవారం జాతీయ ఉపాధిహామీ పథకంలో జరిగిన పనులపై 2024-25 ఆర్థిక సంవత్సరానికి సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పుల్లయ్య సూచించారు. 12 పంచాయతీల్లో ఉపాధిహామీ పథకం ద్వారా పనులు చేపట్టిన అధికారులతో సామాజిక తనిఖీ, సమన్వయ సమావేశాన్ని చేపట్టారు. చేసిన పనులపై తనిఖీ బృందం గ్రామాల్లో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఆడిట్ చేస్తోందన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా వేతనాల రూపంలో రూ.6,21,80332, మెటీరియల్ రూపంలో రూ.4,88,30,703 ఖర్చు చేశారన్నారు. చేపట్టిన పనులపై తనిఖీ ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఆర్పీ రాజు, పంచాయతీరాజ్ ఏఈ నరసింహులు, ఏపీవో శ్రీనివాసులు, ఈసీ నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

పేచీ.. అభివృద్ధి నిలిచి

● రూ.2 కోట్లకు పైగానే పనులకు వీడని గ్రహణం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కంకర తేలిన, గుంతల దారులు, మొదలుకాని పైపులైన్ పనులు.. ప్రస్తుతం కాలనీల్లో పరిస్థితి ఇది. వైకాపా హయాంలో అభివృద్ధి పనుల కోసం గుత్తేదారులు టెండర్లు వేసి వదిలేశారు. పనులు ఆరు నెలల్లో పూర్తి చేయాల్సి ఉండగా పట్టించుకోలేదు. మూడేళ్లు గడిచినా కనీసం పనులు చేపట్టకుండా వదిలేశారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

అంబేడ్కర్ సర్కిల్‌నుంచి ఎద్దుల మార్కెట్ రహదారి

నామమాత్రంగా చేసి

పట్టణంలో సాధారణ, 15వ ఆర్థిక నిధుల కింద టెండర్లు పిలిచి గుత్తేదారులకు పనులు అప్పగించారు. పురపాలికలో 21 పనులకు దాదాపు రూ.2 కోట్లు నిధులు మంజూరు చేసి వదిలేశారు. గుత్తేదారులు ఆరు నెలల్లోపు పనులు పూర్తి చేయాల్సి ఉంది. కొందరు తమకు లాభాలు వచ్చే పనులు చేపట్టి మిగిలిన వాటిని నామమాత్రంగా చేసి బిల్లులు చేసుకున్నారు. అధికారులు కూడా పట్టించుకోక మూడేళ్లుగా ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు.

రెండేళ్లుగా మొండికేశారు

ఈ చిత్రంలో కనిపిస్తున్నది పట్టణంలోని అంబేడ్కర్ సర్కిల్ నుంచి ఎద్దుల మార్కెట్ వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు. దీనికి రూ.74 లక్షలతో టెండర్లు పిలిచారు. రెండేళ్లు పూర్తయినా బిల్లులు రాకపోవడంతో గుత్తేదారుడు పనులు చేపట్టేందుకు ముందుకు రావడం లేదు. దీంతో దుమ్ముధూళితో ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు.

ఇదీ పరిస్థితి

- ఎమ్మిగనూరు పట్టణంలో సాయిగణేష్ కాలనీలో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనుల టెండరును రెండేళ్ల కిందట గుత్తేదారు దక్కించుకున్నారు. రోడ్డు పొడవునా మట్టి తవ్వి వదిలేశారు. వారికి నోటీసులు జారీ చేయకుండా మళ్లీ వారికే పనులు అప్పగిస్తుండటం గమనార్హం.
- ఎస్సీ కాలనీలో రూ.15 లక్షల విలువైన సీసీ రోడ్డు, కాలువ పనులు చేపట్టకుండా వదిలేశారు.
- 33, 18 వార్డుల్లో దాదాపు రూ.30 లక్షలతో సీసీ రోడ్లు, కాల్వల పనులను రెండేళ్ల కిందట కర్నూలుకు చెందిన గుత్తేదారు దక్కించుకున్నారు. కనీసం వాటిని మొదలుపెట్టలేదు.
- పాత ఆంజనేయస్వామి వీధిలో కల్వర్టు, వంతెన పనులు చేపట్టకుండా వదిలేశారు.
- క్లబ్ ఏరియా ప్రాంతంలో సీసీ రోడ్డు, డ్రైనేజీ కోసం రూ.27 లక్షలతో పనులు దక్కించుకొని సగంలో వదిలేశారు.
- 23వ వార్డుతో పాటు లక్ష్మీపేట, గౌడ్ కాలనీ, ఎన్టీఆర్, శివన్ననగర్ కాలనీల్లో రోడ్లు, కాల్వల పనులు పూర్తి చేయలేదు. దాదాపు 21 పనులు పూర్తిగా నిలిచిపోయాయి.

గుర్తు చెరిపేశారు

పేదల కోసం అప్పటి ప్రభుత్వం ఎన్టీఆర్ కాలనీలో 1985లో దాదాపు 550 ఇళ్లను నిర్మించింది. అప్పటి ముఖ్యమంత్రి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. చిహ్నం చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేశారు. అక్కడి ఖాళీ స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు చిహ్నం పక్కన ఉన్న గోడలను పూర్తిగా తొలగించారు. అధికారులు చొరవచూపి చిహ్నం ప్రహరీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. – న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

అదనపు గదులకు మోక్షమెన్నడో

మండలంలోని కె.శింగవరం ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో పై అంతస్తులో 'నాడు- నేడు' రెండో విడత కింద ఒక గదికి పైకప్పు, మరో గది పిల్లర్లు వేసి వదిలేశారు. రెండేళ్లయినా పనులు పూర్తి కాలేదు. కూటమి ప్రభుత్వంలోనైనా గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కె.శింగవరం (సి.బెళగల్)

కర్రలే ప్రమాద సూచికలు

పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ మూడోలైన్‌లో చిన్న కల్వర్టు నిర్మించారు. కల్వర్టు కడ్డీలు తేలి శిథిలమైంది. మరమ్మతులకు నోచుకోకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశముంది. దాపరించాయి. దీనిపై స్థానికులు అధికారులకు విన్నవించినా స్పందించలేదు. దీంతో కాలనీవాసులు కర్రలను అడ్డుపెట్టుకున్నారు. రాకపోకలు సాగించే వారికి జాగ్రత్తలు సూచిస్తున్నారు. – న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

వృథాగా పోతున్నా పట్టించుకోరా?

మండలంలోని టీఎస్ కూలూరులో కుళాయికి బిరడా లేక తాగునీరు వృథాగా పోతోంది. గ్రామ శివారులో ఉన్న వీధులకు సక్రమంగా తాగునీరందడం లేదని స్థానికులు వాపోతున్నారు. వేసవిలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉండనుంది. ఈ నేపథ్యంలో కుళాయిలకు బిరడాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు గ్రామీణం

పేదల స్థలాలను కబ్జా చేశారు

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: నగర పంచాయతీలోని ఎర్రగుంట్ల గ్రామ రహదారిలో అప్పటి (1992)తెదేపా హయాంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించారు. పేదల స్థలాలు, పార్కు, స్థలాలను పట్టణానికి చెందిన కొంత మంది వైకాపా నాయకులు కబ్జాచేశారని సోమవారం నగర పంచాయతీ కార్యాలయం ఎదుట కాలనీ వాసులు, తెదేపా నాయకులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. తెదేపా నాయకులు మాట్లాడుతూ పేదల కోసం కేటాయించిన స్థలాలను కబ్జా చేయడమే కాకుండా, పార్కు, స్థలాన్ని కూడా ఆక్రమించడం సిగ్గుచేటన్నారు. నగర పంచాయతీ కమిషనర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఛైర్మన్ కె.రామాంజనేయులు, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేశ్, తెదేపా యువజనాధ్యక్షుడు సృజన్, కౌన్సిలర్ పాషావలి, వీర కుమార్, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి కుమారస్వామికి ఆత్మీయ వీడ్కోలు

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: మంత్రాలయంలో రాఘవేంద్ర స్వామి గురువైభవోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. కార్యక్రమాల్లో భాగంగా స్వామి దర్శనార్థం కేంద్రమంత్రి హెచ్.డి.కుమారస్వామి రాఘవేంద్ర స్వామిని దర్శించుకుని, పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు ఆశీస్సులు పొందారు. సోమవారం మధ్యాహ్నం మంత్రి తిరుగు పయనమయ్యారు. హెలిప్యాడ్ వద్ద ఆయనకు సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్, తహసీల్దారు రమాదేవి, నాయకులు, మఠం అధికారులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. అనంతరం ఆయన హెలికాప్టర్‌లో కర్నూలు విమానాశ్రయానికి చేరుకుని అక్కడినుంచి విమానంలో బయలుదేరి వెళ్లారు.

హెలిప్యాడ్ వద్ద కేంద్రమంత్రి కుమారస్వామికి వీడ్కోలు చెబుతున్న సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్, అధికారులు

శ్రీమఠం పీఠాధిపతికి బిరుదు

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం రాఘవేంద్ర స్వామి గురువైభవోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి యోగీంద్ర మండపంలో శ్రీమఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులకు యుఎస్ఏకు చెందిన యోగా సంస్కృతి విశ్వవిద్యాలయం (ఫ్లోరిడా) వారు ప్రతిష్ఠాత్మకమైన వ్యాద దాసయోగి అవార్డును అందజేశారు. అనంతరం పీఠాధిపతి రాజా ఎస్.గిరి ఆచార్యకు సాహిత్యంలో డాక్టరేటును అందజేశారు. అనంతరం బి.జి.కిరణ్‌కుమార్, మునిరాజులను సత్కరించారు. యోగా సంస్కృతి విశ్వవిద్యాలయం వారు కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీషానంద్, రాఘవేంద్ర రాజ్‌కుమార్‌లకు డాక్టరేట్‌లను ప్రదానం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పీఠాధిపతికి బిరుదును అందజేస్తున్న యోగా సంస్కృతి విశ్వవిద్యాలయం ప్రతినిధులు

న్యాయవాదిపై దాడి అమానుషం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కర్నూలు న్యాయవాది పవన్‌కుమార్‌పై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు రషీదుల్లా తెలిపారు. పట్టణంలో సోమవారం ర్యాలీ నిర్వహించి అనంతరం తహసీల్దార్ శ్రీనివాసులుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ న్యాయవాదిపై నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌లో సీఐ దాడి అమానుషమన్నారు. ఆయన్ను తక్షణమే విధుల నుంచి సస్పెండ్ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం నాయకులు జగన్నాథ్‌రెడ్డి, మురళీకృష్ణ, గురురాజరావు, తిమ్మప్ప, మల్లికార్జున, మధు, దస్తగిరి, ఏసుబు, చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న న్యాయవాదులు

మండలానికి రూ.1.68 కోట్ల నిధులు మంజూరు

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలానికి పల్లెపండగ ఫేజ్-3, ఉపాధి హామీ పథకం కింద రూ.1.68 కోట్లు నిధులు మంజూరయ్యాయని తెదేపా మండలాధ్యక్షుడు సురేష్‌నాయుడు, సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటపతిరాజు తెలిపారు. ఈ నిధులతో మండలంలో అన్ని గ్రామాల్లో సీసీరోడ్లు, కాలువలు నిర్మిస్తామన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా నిధులు విడుదల చేసి కూటమి ప్రభుత్వం అభివృద్ధికి బాటలు వేస్తోందన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కురువ వీరేష్, సాద్రి బసవరాజ్, రాజానంద్, గిరి, మూకయ్య, శ్రీధర్, చూడి సురేష్, గొట్టయ్య, లింగేష్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అక్రమ తరలింపుపై విచారించాలి

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: కౌతాళం జడ్పీ ఉన్నత పాఠశాలలో శివరాత్రి సెలవుల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం నిల్వ ఉంచిన బియ్యాన్ని అక్రమంగా తరలించారనే ఆరోపణలపై ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేసి నిజానిజాలను బయటపెట్టాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం పీజీఆర్ఎస్‌లో వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు.

జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరికి వినతిపత్రం ఇస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు తొలగించాలని వినతి

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని చిలకలడోణ గ్రామంలో ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను తొలగించాలని గ్రామానికి చెందిన నేపాల్ రత్నం, రంగన్న, ఆనందు, గాబ్రియేలు, రాజు, నాగరాజు, సల్మాను, తేలన్న ప్రకాష్ తదితరులు సోమవారం కర్నూలు జిల్లా సబ్ కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ భూమిలో గ్రామానికి చెందిన కొందరు గుడిసెలు నిర్మించుకున్నారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న చిలకలడోణ గ్రామస్థులు

బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి మొండిచేయి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించి వ్యవస్థను సర్వనాశనం చేసిందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్నగౌడ్ ఆరోపించారు. వ్యవసాయ కార్మిక రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేపట్టారు. ఆయన మాట్లాడుతూ కనీసం రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి కనీసం 10 శాతం కేటాయించాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో వెంకటేశ్, ఇస్మాయిల్, నరసింహులు, నాగరాజు, సుంకన్న, రవి, వెంకటేశు, తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం.. నెరవేరని లక్ష్యం

సి.బెళగల్ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం సదుద్దేశంతో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం కాస్తా అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారుతోంది. సి.బెళగల్‌లో తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమమే ఇందుకు నిదర్శనం. ఉదయం పది గంటలు దాటినా పీజీఆర్ఎస్ మొదలు కాకపోవడంతో ప్రజలు వెనక్కువెళ్లారు. 8 మంది అధికారులు అలస్యంగా వచ్చారు. సమస్యలు పరిష్కరించాలని బురాన్‌దొడ్డి గ్రామానికి చెందిన వీరేష్ అర్జీ ఇచ్చారు. తహసీల్దార్ వెంకటలక్ష్మి వివరాలు తెలుసుకున్నారు. జిల్లా అధికారులు దృష్టి సారించి కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చరవాణి చూస్తూ కాలక్షేపం చేస్తున్న అధికారులు

కోడుమూరు గ్రామీణం: తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక చిన్నబోయింది. సోమవారం 'న్యూస్‌టుడే' 11.30 సమయంలో పరిశీలించగా తహసీల్దార్ నాగరాజు, గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్ నాగేష్‌లు మాత్రమే హాజరయ్యారు. పశుసంవర్ధక శాఖ లద్దగిరి సహాయకులు స్వాతి సంతకం చేసి వెళ్లిపోయారు. రెవెన్యూకు సంబంధించి మూడు వినతులు వచ్చాయన్నారు.

In the Court of the Prl. Sr. Civil Judge Kurnool
G.W.O.P.10/2026
N.MAHESWARI ..Petitioner
V/s
NIL ..Respondent
జనరల్ నోటీసు

కర్నూలు జిల్లా, కోడుమూరు మండలం, వర్కూరు గ్రామము ప్రజలకు తెలియజేయడము ఏమనగా పై నెంబర్ G.W.O.Pలో 1)N.శ్రీలక్ష్మి 2) N. వైష్ణవి మైనర్లుగా ఉన్నారని మైనర్ గార్డియన్‌గా అర్జీదారు అయిన N.మహేశ్వరి W/o. లేటు నారప్పగారి మధుశేఖర్, H.No: 2-121/1, వర్కూరు గ్రామము, కోడుమూరు మం, కర్నూలు జిల్లా అను ఆమె తనను గార్డియన్‌గా నియమించమని, మరియు మైనర్ల పేరుమీద ఉన్న షెడ్యూల్ ఆస్తిని విక్రయించుటకు పర్మిషన్ ఇప్పించమని కోరుతూ అర్జీ దాఖలు చేసినారు. ఇందుపైన ఎవరికైనా ఆక్షేపణ ఉన్న 9-3-2026 తేదీన పగలు 10:30 గం॥కు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

షెడ్యూలు-A: An Agricultural Land in Sy.No: 26-1, Varkur Village, Kodumur Mandal to an Extant of Ac. 1.79 cents with in the following.
Boundaries: East: Land of Telugu Krishnamurthi, **West:** Rastha, **North:** Land of Narappagari Gorantla, **South:** Land of Narappagari Ramudu.
షెడ్యూలు-B: A House in Sy.No:230 bearing Door No: 2-121/1, 2nd Ward, Varkur Village, Panchayat, Kodumur Mandal, Kodumur Sub-District Kurnool District Constructed in an Extant of 106 Sq. yards covered under Assessment No: 343 with in the following boundaries, **East:** House of Gourammagari Venkatesh, **West:** House of Mulinti Ramudu, **North:** House of Gaddamaiah, **South:** Rasta.

కోర్టువారి ఉత్తర్వు మేరకు
B.మోహన్ క్రిష్ణ, B.శివశంకర్, A.రామాంజనేయులు
అర్జీదారు పరం అడ్వకేట్లు, కర్నూలు. Ph: 85008 40030.

రైతులకు శింగవరమేనా

☛ పథకం పైప్‌లైన్లకు రంధ్రాలు పడి తరచూ మరమ్మతులు

కె.శింగవరం(సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని కె.శింగవరంలో తుంగభద్ర నదీ తీరాన తెదేపా హయాంలో 1984లో భంభం ఆంజనేయ స్వామి ఎత్తిపోతల పథకం నిర్మించారు. నాడు 1200 ఎకరాలకు సాగునీరు అందించిన ఈ పథకం పరిధిలో ప్రస్తుతం 600 ఎకరాలకే పరిమితమైంది. ఆరేళ్లుగా గొట్టం మార్గం రంధ్రాలు పడటం, విద్యుత్తు మోటార్ల సామర్థ్యం తగ్గడం వంటి కారణాలతో ఈ పరిస్థితి నెలకొంది.

కె.శింగవరం పంపుహౌస్‌లో సామర్థ్యం తగ్గిన విద్యుత్తు మోటార్లు

పట్టించుకోని గత ప్రభుత్వం

పథకం పంప్‌హౌస్‌లోని 75 హార్స్ పవర్ గల 3 విద్యుత్తు మోటార్లు తరచూ మరమ్మతులకు గురవుతుండటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. తెదేపా ప్రభుత్వంలో నూతన విద్యుత్తు మోటార్లు మంజూరైనా అనంతరం వచ్చిన వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో ఎలాంటి నిధులు కేటాయించకపోవడంతో రైతులు మరమ్మతులకు తమ డబ్బులు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి దాపురించింది. కూటమి ప్రభుత్వంలో అయినా పథకం పంపుహౌస్‌లో సామగ్రిని మార్చాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

అన్నదాతల సొంత డబ్బులతో..

ఎత్తిపోతల పరిధిలో కృష్ణదొడ్డిలో 5 వేల ఎకరాలు, రేమట 2,500, మునగాల 3000, చింతమానుపల్లె 1820, పులకుర్తి 10,000 ఎకరాల ఆయకట్టు ఉంది. వైకాపా ప్రభుత్వంలో ఈ ఎత్తిపోతల పథకాలకు ఆర్థిక పరిపుష్టి కల్పించకపోవడంతో రైతుల పాలిట గుదిబండగా మారాయి. దీంతో అన్నదాతలు మరమ్మతులు భరించలేక నష్టపోతున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా నిర్వహణకు నిధులు కేటాయించి ఆదుకోవాలని రైతుసంఘం సభ్యులు కోరుతున్నారు.

- నదీతీరాన తిమ్మందొడ్డి ఎత్తిపోతల పథకం 750 ఎకరాలకు సాగునీరు అందించేది. ప్రస్తుతం పథకం మూలనపడి 10 ఏళ్లుగా నిరుపయోగంగా ఉంది. అయినా ఐడీసీ శాఖ వారు ఏ మాత్రం పట్టించులేదు. గుండ్రేవుల ఎత్తిపోతల పథకం 600 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం పథకం కేవలం 70 ఎకరాల సాగుకు పరిమితమైంది. కొత్తకోట ఎత్తిపోతల పథకం 600 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఏర్పాటు చేయగా.. నాసిరకం పనుల కారణంగా పూర్తయి మూడేళ్లు కావస్తున్నా ప్రారంభానికి నోచుకోవడం లేదు. కొండాపురం ఎత్తిపోతల పథకం పరిధిలో ఐడీసీ ఆధ్వర్యంలో 350 ఎకరాలకు ఖరీఫ్, రబీ పంటలు సాగు చేస్తున్నారు.

4 ఎకరాల్లో మొక్కజొన్న వేశా

– రంగన్న, రైతు, కె.శింగవరం

నేను కె.శింగవరంలో భంభం ఆంజనేయ స్వామి ఎత్తిపోతల పథకం కింద 4 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశా. రూ.80 వేలు పెట్టుబడి పెట్టా. పథకం విద్యుత్తు మోటార్లు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. నీటితడులు అందించక నష్టపోతామేమోనన్న ఆందోళన వెంటాడుతోంది.

సంక్షిప్త సమాచారం

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ శివారులోని కర్నూలు రహదారి బాటమారెమ్మ గుడి వద్ద సోమవారం జరిగిన ప్రమాదంలో వెంకటగిరికి చెందిన భార్యాభర్తలు ఉమారాజు, జయలక్ష్మి గాయపడ్డారు. ద్విచక్ర వాహనంపై భార్యభర్తలు వెళ్తుండగా వెనుక నుంచి కారు ఢీకొట్టింది.

కోడుమూరు గ్రామీణం: కోడుమూరులో శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయాన్ని పునర్ నిర్మించాలని యునైటెడ్ జర్నలిస్టు ఫోరం నాయకులు లక్ష్మన్న, వీరన్న తదితరులు తహసీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. శిథిలావస్థకు చేరటంతో పాఠకుల నుంచి ఆదరణ కొరవడిందన్నారు.

గురజాల(నందవరం), న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రమైన గురజాల శ్రీరామలింగేశ్వర స్వామిని సోమవారం మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు.

అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా నాయకులు మోహన్, గఫూర్‌మియాలు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఐసీడీఎస్ కార్యాలయం ఆవరణలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. నాయకులు మాట్లాడుతూ.. కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని కోరారు. ఈ నెల 27 వరకు దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. వచ్చే నెల 2న ఛలో విజయవాడ కార్యక్రమం ఉంటుందన్నారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా అంగన్వాడీ వర్కర్ల, హెల్పర్లకు కనీస వేతనం చెల్లించాలని ఆ సంఘం అధ్యక్షురాలు (సీఐటీయూ) గోవర్ధనమ్మ డిమాండు చేశారు. పట్టణంలో తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో సోమవారం రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. కార్యక్రమంలో సీఐటీయూ అధ్యక్షులు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సిబ్బందికి మద్దతు తెలుపుతున్న సీఐటీయూ నాయకులు

ప్రింటర్స్ డే శుభాకాంక్షలు
వ్యవస్థాపకులు : జాన్‌గూటన్‌బర్గ్
ఎమ్మిగనూరు పట్టణ, గ్రామీణ ప్రజలకు, మిత్రులకు ప్రింటర్స్ అసోసియేషన్ మిత్రులకు మరియు ప్రింటర్స్ వర్కర్స్ సోదరులకు, ప్రింటర్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ..
కీ॥శే॥ నరాల చిన్న తిప్పన్న
ప్రొ॥ నరాల క్రిష్ణ
స్టాఫ్: యస్.వెంకటేష్, జి.వీరేష్
Sree Srinivasa Printers Since -1975
శ్రీ శ్రీనివాస ప్రింటర్స్
అంబేద్కర్ సర్కిల్, గంజిహళ్లి రోడ్, ఎమ్మిగనూరు
సెల్: 92472 74401, 96034 15748

(c) eenadu

కర్నూలు
•కర్నూలు •పాణ్యం

ప్రజా సమస్యలు త్వరగా పరిష్కరించండి

వినతిని పరిశీలిస్తున్న కమిషనర్ విశ్వనాథ్

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగర ప్రజలు పీజీఆర్ఎస్‌లో ఇచ్చే వినతులను పరిశీలించి సమస్యలను త్వరగా పరిష్కరించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. ఎస్బీఐ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి 22 వినతులను స్వీకరించారు. అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు పాల్గొన్నారు.

మహిళా ప్రాంగణం తనిఖీ

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని దిశా వన్‌స్టాప్ సెంటర్, మహిళా ప్రాంగణాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్లు, దస్త్రాలు పరిశీలించారు. రిజిస్టర్‌లో అధికారుల సంతకాలు లేకపోవడాన్ని గుర్తించి కచ్చితంగా చేయాలని ఆదేశించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85010 05408, పత్తికొండ : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ: ? : స్వామిరెడ్డినగర్, లక్ష్మీనగర్‌లలో దోమల బెడద అధికమైంది. ఫాగింగ్ చేయాలి. – నరేశ్

? : ఇందిరాగాంధీనగర్, సీతారామనగర్‌లలో రోడ్డు పక్కన చెత్త పేరుకుపోతోంది. సకాలంలో వ్యర్థాలు తరలించేలా చూడాలి.

స్పందన✓: దోమల నియంత్రణకు ఫాగింగ్ చేస్తాం. చెత్త తరలించేలా చూస్తాం. – నగరపాలక అధికారులు

ఎల్ఆర్ఎస్, బీపీఎస్‌ను సద్వినియోగం చేసుకోండి

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలు బీపీఎస్, ఎల్ఆర్ఎస్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి టీజీ భరత్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. అనుమతి లేని నిర్మాణాలు, అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవచ్చన్నారు. బీపీఎస్‌కు మార్చి 11, ఎల్ఆర్ఎస్‌కు ఏప్రిల్ 23వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. గడువు తీరినా క్రమబద్ధీకరించుకోని వారిపై చర్యలు తప్పవన్నారు.

క్రీడాకారులకు మంత్రి అభినందన

క్రీడాకారులను అభినందిస్తున్న మంత్రి భరత్

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : గోవాలో ఈనెల 12 నుంచి 15వ తేదీ వరకు జరిగిన దక్షిణాసియా ట్రెడిషనల్ ఆర్చరీ పోటీలో కర్నూలు క్రీడాకారులు పతకాలు సాధించారు. అండర్-12 విభాగంలో నందిరెడ్డి గుణిత్‌రెడ్డి, అండర్-8 విభాగంలో రయాన్‌రెడ్డి, అండర్-10 విభాగంలో వై.విమల్‌కుమార్ పతకాలు సాధించారు. వీరిని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ తన స్వగృహంలో సోమవారం అభినందించారు. కార్యక్రమంలో ట్రెడిషనల్ ఆర్చరీ సంఘం సంయుక్త కార్యదర్శి వై.శ్రీరాములు, కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గొట్టాలకు చిల్లులు.. గొంతెండుతున్న జనాలు

★ పైపులైన్ల లీకేజీలతో తాగునీరు నేలపాలు

★ వేసవి సమీపించినా స్పందించని నగరపాలక

పెద్దపాడు రస్తాలోని రాజీవ్ గృహకల్ప సముదాయం సమీపంలో నెల రోజులకు పైగా పైపులైన్ లీకవుతోంది.

ఉల్చాల రోడ్డులోని భ్రమరాంబనగర్ సమీపంలో వృథాగాపోతున్న నీరు

కర్నూలు నగరపాలక సంస్థ, కలెక్టరేట్, న్యూస్‌టుడే : వేసవి ఎండలు క్రమంగా పెరుగుతున్నాయి. ఏటా వేసవిలో నగరంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తలెత్తుతాయి. ఇప్పటికే శివారు కాలనీలకు సక్రమంగా నీరు అందదు. రెండు రోజులకోసారి సరఫరా చేయాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో తాగునీరు వృథా కాకుండా జాగ్రత్త పడాల్సి ఉన్నా.. నగరపాలక యంత్రాంగం ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. పలు కాలనీల్లో పైపులైన్ల లీకవుతున్నాయి. ఫలితంగా శివారు ప్రాంతాలకు సరిపడా నీళ్లు అందడం లేదు. వేసవిలో నీటిఎద్దడి తీవ్రరూపం దాల్చకముందే నగరపాలక అధికారులు పైపులైన్లకు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

వీకర్ సెక్షన్ కాలనీ నుంచి ఎల్.పేట వెళ్లే మార్గంలో ఆదిత్య నగర్ సమీపంలో పైపులైనుకు రంధ్రాలు పడి పెద్ద ఎత్తున నీరు నేలపాలవుతోంది. ఇది శివారు ప్రాంతం కావడంతో అధికారులెవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు.

నగరపాలక సంస్థ : కర్నూలు	వార్డులు : 52
జనాభా : సుమారు 8 లక్షల మంది	పైపులైన్లు : 703 కి.మీ
రోజుకు సరఫరా చేయాల్సిన మంచినీరు : 120 ఎంఎల్‌డీ	
ప్రస్తుతం సరఫరా చేస్తున్నది : 95 ఎంఎల్‌డీ	

పరిశీలన

రెండు రోజులకోసారే సరఫరా

కర్నూలు పరిధిలోని వార్డులకు ప్రతిరోజు, కల్లూరు పరిధిలోని వార్డులకు రెండు రోజులకు ఒకసారి నీరు సరఫరా చేస్తున్నారు. నగరంలోని ఆయా వీధుల్లో తాగునీటి పైపులైన్లకు లీకేజీలు ఏర్పడ్డాయి. మరమ్మతుల పేరుతో నగరపాలక సంస్థ ఏటా రూ.లక్షల్లో ఖర్చు చేస్తున్నా ఫలితం ఉండటం లేదు. మరమ్మతులు చేయించిన చోటే మళ్లీ లీకేజీలు ఏర్పడుతున్నాయి.

● వీకర్‌సెక్షన్ కాలనీ, బుధవారపేట, గణేశ్ నగర్, జొహరాపురం నుంచి వెంకాయపల్లెకు వెళ్లే రస్తా, పాతనగరం, బిర్లాగడ్డ, పెద్దపాడు రస్తా, కల్లూరు కాలనీల్లో పలుచోట్ల పైపులైన్లు దెబ్బతిని నీరు వృథా అవుతోంది.

కాలువల్లో పూడిక తొలగించరూ..

సోమిశెట్టినగర్-2 సమీపంలోని మదర్‌ల్యాండ్‌లో వీధుల్లో మురుగు కాలువలు మట్టి, వ్యర్థాలతో పూర్తిగా పూడిపోయాయి. మురుగునీరు ప్రవహించే అవకాశం లేక ఇళ్ల మధ్యనే నిల్వ ఉంటోంది. దుర్వాసన, దోమల సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. – శ్రీనివాసులు, స్థానికుడు న్యూస్‌టుడే, కర్నూలు బి.క్యాంపు

పౌర పాత్రికేయం

మీ సమస్యలు, చిత్రాలను కింది నంబరుకు వాట్సప్ చేయండి 92905 05026

వాలిన స్తంభాలు.. ప్రజలకు గుబులు

ఉల్చాల రోడ్డులోని భ్రమరాంబనగర్‌లో రెండు విద్యుత్తు స్తంభాలు ఒరిగిపోయి ప్రమాదకరంగా ఉన్నాయి. ఏ క్షణాన కూలిపోతాయోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. వీటిని సరిచేయాలని నగరపాలక, విద్యుత్తుశాఖ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరగకముందే వీటిని సరిగా పాతించాలని కోరుతున్నారు.– న్యూస్‌టుడే, కర్నూలు మార్కెట్

దారంతా బీటలు.. వాహనదారుల పాట్లు

వెంకటరమణ కాలనీ పరిధిలోని అమీన్ అబ్బాస్‌నగర్‌లో సీసీ రహదారులు ఛిద్రమయ్యాయి. నిలువునా పగుళ్లు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. ఈ దారిలో రాకపోకలు సాగించే ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాల బారినపడుతున్నారు. సీసీ రహదారులకు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, కర్నూలు వెంకటరమణ కాలనీ

మురుగు పారదు.. ప్రయాణం సాగదు

కల్లూరు అర్బన్ పరిధిలోని ఎల్కూరు బంగ్లాకు వెళ్లే దారిలో నారాయణ కళాశాల వెనుక గురురాజనగర్, వివిధ కొత్త కాలనీలు వెలిశాయి. ఈ కాలనీల్లోని రోడ్లు, కాలువలు ఏర్పాటు చేయలేదు. స్థానికులే ఇళ్ల మధ్య కచ్చా కాలువలు, మట్టిరోడ్లు ఏర్పాటు చేసుకున్నారు. బండరాళ్లు, గుంతలతో కూడిన రోడ్లపై రాకపోకలకు అవస్థలు తప్పడం లేదని ఆయా కాలనీల వాసులు వాపోతున్నారు. ఇళ్ల మధ్యే మురుగునీరు నిల్వ చేరడంతో దుర్వాసన, దోమల సమస్య తీవ్రంగా వేధిస్తున్నాయంటున్నారు. నగరపాలక అధికారులు స్పందించి తమ కాలనీల్లో సీసీరోడ్లు, కాలువలు నిర్మించాలని విన్నవిస్తున్నారు.– న్యూస్‌టుడే, కర్నూలు మార్కెట్

దారంతా చెత్త.. రాకపోకలకు వ్యథ

కల్లూరు వీధుల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయాయి. పారిశుద్ధ్య సిబ్బంది సకాలంలో తొలగించకపోవడంతో రహదారులపైనే దర్శనమిస్తున్నాయి. కుక్కలు, పశువులు వాటిని చిందరవందర చేయడంతో రహదారులపై పేరుకుపోతున్నాయి. దీంతో రోడ్లు అపరిశుభ్రంగా మారడంతో పాటు దుర్వాసన వ్యాపిస్తోందని స్థానికులు వాపోతున్నారు. నగరపాలక అధికారులు స్పందించి చెత్త సేకరణ సక్రమంగా జరిగేలా చూడాలంటున్నారు. – న్యూస్‌టుడే, కల్లూరు గ్రామీణ

భరించలేని దుర్వాసన.. సర్వజన వేదన



కర్నూలు జీజీహెచ్‌లోని మాతాశిశు విభాగం భవనం వెనకవైపు మురుగునీటి పైపులు లీకవుతున్నాయి. కొన్ని పైపులు విరిగిపోయాయి. దీంతో భవనమంతా పాచిపట్టి అధ్వానంగా మారింది. చుట్టుపక్కల భరించరాని దుర్వాసన వ్యాపిస్తోంది. వైద్యులు, సిబ్బంది, రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి వీటిని మరమ్మతులు చేయించాలని రోగులు, వారి సహాయకులు విన్నవిస్తున్నారు. – ఈనాడు, కర్నూలు

జాహ్నవి.. కిక్ బాక్సింగ్‌లో విజయదుందుభి

● రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణిస్తున్న విద్యార్థిని

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : నగరంలోని డాక్టర్స్‌కాలనీలోకి చెందిన జాహ్నవి కిక్ బాక్సింగ్‌లో సత్తా చాటుతోంది. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఐదేళ్లుగా బాక్సింగ్‌లో శిక్షణ తీసుకుంటోంది. నిత్యం శిక్షకుల పర్యవేక్షణలో సాధన చేస్తూ మెలకువలు నేర్చుకుని పోటీల్లో రాణిస్తోంది. జిల్లా, రాష్ట్రస్థాయిలో జరిగిన పలు పోటీల్లో పతకాలు సాధించింది. జాతీయస్థాయి పోటీల్లో పతకాలు సాధించాలన్న లక్ష్యంతో కఠోర సాధన చేస్తున్నట్లు జాహ్నవి చెబుతోంది.

● 2023లో నగరంలోని త్రినాథ్ అకాడమీలో జరిగిన జిల్లాస్థాయి కిక్‌బాక్సింగ్ పోటీల్లో 28 కిలోల విభాగంలో పాయింట్ ఫైట్‌లో స్వర్ణం, మ్యూజికల్ ఫామ్‌లో కాంస్యం పతకం గెలుపొందింది. ● 2024 జనవరి 4న నగరంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో పాయింట్ ఫైట్, మ్యూజికల్ ఫామ్‌లో బంగారు పతకాలు అందుకుంది. ● 2024 జూన్‌లో ఎన్టీఆర్ జిల్లాలోని జగ్గయ్యపేటలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాయింట్ ఫైట్‌లో రజతం, మ్యూజికల్ ఫామ్‌లో స్వర్ణ పతకాలు సాధించింది. ● 2025 జనవరి 4న గుత్తి పెట్రోల్ బంకు సమీపంలోని ఇండస్ పాఠశాల ఆవరణలో జరిగిన జిల్లాస్థాయి కిక్‌బాక్సింగ్ పోటీల్లో రెండు స్వర్ణ పతకాలు గెలుపొందింది. ● 2025 ఏప్రిల్‌లో నగరంలోని టీజీవీ కల్యాణ మండపంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాయింట్ ఫైట్, మ్యూజికల్ పామ్ విభాగాల్లో బంగారు పతకాలు గెలుచుకుంది. ● 2025 ఆగస్టులో చెన్నైలో జరిగిన జాతీయస్థాయి కిక్‌బాక్సింగ్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించింది. ● 2025 సెప్టెంబరు 21న నగరంలోని త్రినాథ్ అకాడమీలో జరిగిన ఖేలో ఇండియా సిటీ లీగ్ పోటీల్లో బంగారు పతకం అందుకుంది. ● మార్చి 5 నుంచి 8వ తేదీ వరకు బెంగళూరులో జరుగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది.

మార్కెట్‌యార్డులో నూతన గేటు ప్రారంభం

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్మించిన నూతన గేటును మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు గోల్కొండ అజ్మత్‌బీ, ఉపాధ్యక్షుడు శేషగిరిశెట్టి,

గేటును ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ గోల్కొండ అజ్మత్‌బీ, సభ్యులు

కార్యదర్శి ఆర్.జయలక్ష్మి, పాలకవర్గ సభ్యులు సోమవారం ప్రారంభించారు. మార్కెట్ యార్డులో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు ఈ గేటు నిర్మించినట్లు వారు వెల్లడించారు. ఈ గేటు తెరవకుండా చూడాలని స్థానిక రెవెన్యూ కాలనీ వాసులు హైకోర్టును ఆశ్రయించారన్నారు. హైకోర్టు ఆదేశానుసారం కలెక్టర్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ, రెవెన్యూ కాలనీవాసులతో సమావేశం నిర్వహించి, ఇరువర్గాల ఏకాభిప్రాయంతో గేటు ప్రారంభించినట్లు వారు వివరించారు.

ముగిసిన జిల్లాస్థాయి బాక్సింగ్ పోటీలు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : స్థానిక ఎ.క్యాంపు మాంటిస్సోరి ఉన్నత పాఠశాల ఆవరణలో రెండు రోజుల పాటు జరిగిన జిల్లాస్థాయి బాక్సింగ్ పోటీలు సోమవారం ముగిశాయి. సబ్ జూనియర్ 40 కిలోల విభాగంలో ఎం.జ్యోత్స్న స్వర్ణం, సహన రజతం, అక్షిత కాంస్య పతకాలు అందుకున్నారు. క్యాడెట్ 60 కిలోల విభాగంలో లక్ష్మీపార్వతి బంగారు, కె.లక్ష్మి రజతం, గీతాంజలి కాంస్యం సాధించారు. జూనియర్ 55 కిలోల విభాగంలో హిమనవ్య బంగారు, హరి

పతకాలు అందుకున్న క్రీడాకారులు

రజతం, సబ్ జూనియర్ 55 కిలోల విభాగంలో రోహిణి స్వర్ణం, క్యాడెట్ 60 కిలోల విభాగంలో చేతన్‌చౌదరి రజతం, హర్ష కాంస్యం, 65 కిలోల విభాగంలో మణికుమార్, సిద్ధార్థ కాంస్య పతకాలు, 75 కిలోల విభాగంలో రోహిత్‌రెడ్డి బంగారు పతకాలు సాధించారు. వీరికి జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు బహుమతులు అందజేశారు.

సమతుల ఆహారంతోనే ఆరోగ్యం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : సమతుల ఆహారం తీసుకోవడం ద్వారానే ఆరోగ్యంగా ఉంటామని ప్రిన్సిపల్ వెంకటరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని కేవీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలోని హోమ్‌సైన్స్ విభాగంలో సోమవారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార పదార్థాల తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. అనంతరం విద్యార్థినులు తాము తయారు చేసిన ఆహార పదార్థాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో హోమ్‌సైన్స్ హెచ్‌వోడీ అర్చిచక్ర, అధ్యాపకురాలు ఝాన్సీరాణి పాల్గొన్నారు.

ఆహార ప్రదర్శనలో విద్యార్థినులు

గంజాయి విక్రయాలు అరికట్టాలి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : నగరంలో గంజాయి విక్రయాలను పూర్తిస్థాయిలో కట్టడి చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు శ్యామల, సభ్యులు కోరారు. స్థానిక కొత్తపేటలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం వారు అదనపు ఎస్పీ హుస్సేన్‌పీరాను కలిసి వినతిపత్రం అందజేశారు.

ప్రింటర్స్ డే శుభాకాంక్షలు



శ్రీ పూజా డిజిటల్ ఫ్లెక్స్ & ఆఫ్‌సెట్ ప్రింటర్స్

ప్రొ: ఎ.వెంకటేష్ 98850 47995 90000 07995

షాపు నెం- 15, భవాని కాంప్లెక్స్, పాత బస్టాండు, కర్నూలు. poojaoffsetprinters@gmail.com

ఫ్లెక్సీ బ్యానర్స్, లైటింగ్ బోర్డ్, హోర్డింగ్స్, LED బోర్డ్ చేయబడును

పెండ్లి పత్రికలు, విజిటింగ్ కార్డ్స్, పాంప్లెట్స్, బ్రోచర్స్, అన్ని రకముల మల్టీకలర్స్‌లో చేయబడును.

రిజిస్ట్రార్‌ను తొలగించకుంటే ఉద్యమిస్తాం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : రాయలసీమ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌ను విధుల నుంచి తొలగించకుంటే ఉద్యమిస్తామని ఏఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి నాగార్జున హెచ్చరించారు. ఆర్‌యూలోని పరిపాలన భవనం వద్ద ఏఐఎస్ఏ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఆర్పీఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు సోమవారం కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్యాంపస్‌లో అవినీతి, అక్రమాలు పెరిగిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్‌కుమార్, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు రమణకుమార్, ఆర్పీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలతో ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

బంగారుపేట వాసి అరెస్టు

కర్నూలు నేరవిభాగం: నగరంలోని బంగారుపేటకు చెందిన గిడ్డయ్యను నాలుగో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. ఈనెల 7న పాతబస్తీలోని గడ్డవీధికి చెందిన షేక్ ఖలీల్‌బాషా ఆర్టీసీ బస్టాండు మీదుగా ఇంటికి వెళ్తుండగా నిందితుడు అడ్డగించి దాడిచేసి సెల్‌ఫోన్, బైకు లాక్కుని పరారయ్యాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని గుర్తించి సోమవారం అరెస్టు చేసి సెల్‌ఫోన్, బైకు స్వాధీనం చేసుకున్నారు.

నిరసన దీక్షలో పాల్గొన్న అంగన్‌వాడీ సిబ్బంది

రూ.26 వేల కనీస వేతనం చెల్లించాలి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : అంగన్‌వాడీలకు రూ.26 వేల కనీస వేతనం చెల్లించాలని కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నాచౌక్ వద్ద నిరసన దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలకు సీఐటీయూ నగర కార్యదర్శి మహమ్మద్ రఫీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు పి.నిర్మల, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునియప్ప మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని, ఈమేరకు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సంఘం (సీఐటీయూ) జిల్లా అధ్యక్షురాలు బలదరగమ్మ, కర్నూలు ప్రాజెక్టు అధ్యక్షురాలు కృష్ణవేణి, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా కార్యదర్శి చౌడేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించండి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఏఐటీయూసీ నగర కార్యదర్శి బి.వెంకటేష్ డిమాండ్ చేశారు. ఏపీ భవన నిర్మాణ కార్మికుల సంఘం రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్ సమీపంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వాడుకున్న కార్మికుల నిధిని

కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

బోర్డుకు తిరిగి జమ చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్ డా.ఎ.సిరికి వినతిపత్రం అందజేశారు. ఏఐటీయూసీ జిల్లా నాయకుడు లెనిన్‌బాబు, నాయకులు డి.నల్లన్న, రామాంజనేయులు, ఆర్.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పారదర్శక సేవలే లక్ష్యం

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌కు పంట ఉత్పత్తులను తీసుకొచ్చే రైతులకు పారదర్శకమైన సేవలు అందించడమే మార్కెట్ కమిటీ లక్ష్యమని సెక్రెటరీ ఆర్.జయలక్ష్మి తెలిపారు. కర్నూలు మార్కెట్‌యార్డులో ఛైర్‌పర్సన్ గోల్కొండ అజ్మత్‌బీ, ఉపాధ్యక్షుడు శేషగిరి శెట్టి, కమిటీ సభ్యులతో కలిసి సోమవారం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. జీరో వ్యాపారం జరగడం లేదన్నారు. తమ పాలకవర్గం వచ్చినప్పటి నుంచి రైతులకు అన్నివిధాలా అండగా ఉన్నామని మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ గోల్కొండ అజ్మత్‌బీ తెలిపారు.

బ్యాంకు అధికారులపై చర్యలకు డిమాండు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : దళిత యువ పారిశ్రామికవేత్తలను మోసగిస్తున్న ఓ బ్యాంకు అధికారులపై తక్షణమే చర్యలు చేపట్టాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డి.రాఘవేంద్ర డిమాండ్ చేశారు. బ్యాంకు అధికారులను అరెస్టు చేయాలని, దళిత క్రైస్తవుల సమాధులను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక కలెక్టరేట్ సమీపంలోని గాంధీ విగ్రహం వద్ద సోమవారం ధర్నా చేశారు. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేస్తామన్న ప్రభుత్వ హామీ దళితులకు వర్తించదా అని ప్రశ్నించారు. నాయకులు యేసురాజు, అబ్దుల్లా, హుస్సేన్‌బాషా పాల్గొన్నారు.

గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

సంక్షిప్త సమాచారం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించే వరకు పోరాటాలకు సిద్ధం కావాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహులు, సుధాకరప్ప పిలుపునిచ్చారు. స్థానిక కేకేభవన్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : నగరంలో మత్తు పదార్థాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించినట్లు డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర, ఉపాధ్యక్షుడు హుసేన్‌బాషా, సహాయ కార్యదర్శి ప్రకాష్, హరికిషన్‌రెడ్డి తెలిపారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని విద్యుత్తు, మంచినీటి సరఫరాలో సమస్యలు తలెత్తకుండా చూడాలని, మసీదుల సరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని సోమవారం జేసీకి వినతిపత్రం సమర్పించినట్లు ఆవాజ్ నగర కమిటీ నాయకులు ఇక్బాల్‌హుసేన్, షరీఫ్, అబ్దుల్‌దేశాయ్ తెలిపారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో జిల్లా అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయించాలని సీపీఎం నాయకులు రాధాకృష్ణ, రాముడు, శ్రీనివాసరావు, హరీష్‌కుమార్ కోరారు. ఈమేరకు సోమవారం కలెక్టరేట్‌లో అధికారులకు వినతిపత్రం సమర్పించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అశోక్ నగర్ బ్రాంచి, కర్నూలు.
డో.నెం. 45/26-23, షాపింగ్ కాంప్లెక్స్, అశోక్ నగర్, కర్నూలు.
ఇమెయిల్ ఐడి: ubin0802930@unionbankofindia.bank.in, Ph: 9324902931
స్థిరాస్తుల అమ్మకం
[illegible]
27-03-2026
[illegible]
IFSC CODE: UBIN0802930
[illegible]
unionbankofindia.bank.in https://baanknet.com
తేది: 13-02-2026
ప్రదేశం: కర్నూలు
అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఈనాడు మార్కాపురం
మంగళవారం 24 ఫిబ్రవరి 2026 5

పశ్చిమాన పైచేయికి పట్టు!

- సీఎం పర్యటనను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న జిల్లా నేతలు
- 50 వేల మందితో బహిరంగ సభ నిర్వహణకు సన్నాహాలు

ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, మార్కాపురం, పెద్దదోర్నాల, ఒంగోలు నేరవిభాగం

మార్కాపురం జిల్లా ఆవిర్భావం అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటిస్తున్న నేపథ్యంలో ఘనంగా స్వాగతించేందుకు జిల్లా నేతలు సన్నద్ధమవుతున్నారు. కొత్త జిల్లా ఇచ్చిన విషయాన్ని ప్రజలకు చాటేందుకు దీన్ని అవకాశంగా తీసుకోవాలని పట్టుబట్టి మరీ జిల్లా కేంద్రంలో బహిరంగ సభ నిర్వహణకు సీఎం నుంచి అనుమతి పొందారు. ఆ మేరకు జన సమీకరణ చేసి సత్తా చాటాలని ఎమ్మెల్యేలు, నాయకులు భావిస్తున్నారు.

వెలిగొండ ప్రాజెక్టు ఫీడరు కాలువ శంకుస్థాపనకు బుధవారం ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం పర్యటనకు ఇప్పటి వరకు అధికారికంగా షెడ్యూలు వెలువడకున్నా, తొలుత శంకుస్థాపన అనంతరం మార్కాపురంలో బహిరంగ సభ నిర్వహించేందుకు అధికారులు ప్రణాళిక రూపొందించారు. పెద్దదోర్నాల మండలం గంటావానిపల్లెలో సీఎం హెలికాప్టర్‌లో దిగి అక్కడ కాలువ పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం అక్కడ నుంచి అవసరమైతే సొరంగం తవ్వకం పనులు చూసేందుకు అవకాశం ఉంటే నేరుగా వెళతారు.

ఫీడరు కాలువ లైనింగ్ పనులు

సొరంగం వద్ద హెలీప్యాడ్ సిద్ధం చేశారు. సమయా భావంతో వీలు కాకుంటే రెండో సొరంగం లైనింగ్ పనులను దృశ్య మాధ్యమం ద్వారా వీక్షించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పెద్దదోర్నాల మండలంలో జరిగే శంకుస్థాపన కార్యక్రమాలను మార్కాపురంలోని సభా వేదికపై లైవ్‌లో ప్రజలు వీక్షించేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

జిల్లా పరిధిలోని వారికే అవకాశం: కొత్తగా ఆవిర్భవించిన మార్కాపురం జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల నుంచే జన సమీకరణ చేపడుతున్నారు. మార్కాపురంలో బహిరంగ సభ నిర్వహించాలని ఎమ్మెల్యే నారాయణరెడ్డి పట్టుబట్టడంతో తొలుత గంటావానిపల్లెలో నిర్వహించాల్సిన సభను ఇక్కడకు మార్చారు. తెదేపా యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి జన సమీకరణపై దృష్టిసారించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి తమకు 10 వేల మందితోనే సభ నిర్వహించాలని అనుమతులిచ్చారని, తాము 50 వేల మందితో నిర్వహించేందుకు ఒప్పించామని తెదేపా జిల్లా అధ్యక్షుడు, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. మరోవైపు కొత్త జిల్లాకు వస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వరాల జల్లు కురిపిస్తారని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.

శరవేగంగా జరుగుతున్న రహదారి నిర్మాణం

పొగాకు బేళ్ల నిల్వలకు బోర్డు అనుమతి తప్పనిసరి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: శీతల గిడ్డంగుల్లో పొగాకు బేళ్ల నిల్వకు బోర్డు అనుమతి తప్పనిసరి అని వేలం కేంద్రం నిర్వహణాధికారి తులసి సూచించారు. 2025-26 పంట కాలానికి పొగాకు వేలం కేంద్రాల ప్రారంభ తేదీలపై ఒంగోలు-2 వేలం కేంద్రంలో సోమవారం ఒంగోలు, నాగులుప్పలపాడు, మద్దిపాడు మండలాల రైతు నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 20 రోజులపాటు పొగాకును మండెలపై ఉంచి, ఆ తర్వాత గ్రేడ్ల వారీగా బేళ్లు కట్టాలన్నారు. బోర్డు నిబంధనలకు విరుద్ధంగా బేళ్లు ప్రైవేటు వ్యాపారులకు అమ్మవద్దన్నారు. ఎక్కడైనా ఫిర్యాదులు అందితే తనిఖీ చేపట్టి రైతులపై చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. మార్చి 25న వేలం కేంద్రంలో కొనుగోళ్లు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని రైతు నాయకులు కోరారు. సమావేశంలో రైతు సంఘం నాయకులు, పెద్దసంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ఏందిరొయ్యా... ఈ దారుణాలు!

- కబ్జా కోరల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని సముద్ర తీరం
- తొలగిస్తే పచ్చదనంతోపాటు ఉపాధి అవకాశాలు సాధ్యం

సాధారణంగా సముద్ర తీర ప్రాంత నియంత్రణ మండలి (సీఆర్‌జెడ్) పరిధిలో 500 మీటర్ల వరకు ఎలాంటి ఆక్రమణలు ఉండకూడదు. సింగరాయకొండ మండలంలో సముద్రాన్ని ఆనుకుని రొయ్యల చెరువులు తవ్వేసి పర్యావరణానికి తీరని హాని చేస్తున్నారు. ఇక్కడే కాదు.. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని తీర ప్రాంతంలో ఎక్కడా పచ్చదనం మచ్చుకు కూడా కానరావడం లేదు. ఆక్రమణలు తొలగిస్తే పచ్చదనంతో పాటు కొంతమందికి ఉపాధి కల్పించవచ్చు. - ఈనాడు, ఒంగోలు

సింగరాయకొండ మండలం ఊళ్లపాలెంలో సముద్రాన్ని ఆనుకుని రొయ్యల చెరువులు

జిల్లా సరిహద్దులో సహజ సిద్ధంగా పెరిగిన మడ అడవులను స్వార్థంతో నరికేసి రొయ్యల చెరువులుగా మారుస్తున్నారు. అటు తరువాత నెల్లూరు జిల్లా సరిహద్దు వరకు జిల్లా పరిధిలోని తీర ప్రాంతంలో పచ్చదనం కనిపించడం లేదు. ఈ భూములను ఆక్రమించి రొయ్యల చెరువులతో పాటు కొన్నిచోట్ల పంటలు సైతం సాగు చేస్తున్నారు. తీర ప్రాంతం అంచున జిల్లా పరిధిలో ఆక్రమణలు లెక్కిస్తే సుమారుగా 400 హెక్టార్ల ప్రభుత్వ భూమి పరాధీనంలో ఉంది. ఒకప్పుడు సముద్ర గాలుల నుంచి రక్షణకు నాటిన సరుగుడు చెట్లు సైతం తొలగించి అమ్మేసుకున్నారు. ఎక్కడా కూడా సముద్రం ఒడ్డున ఖాళీ స్థలం అన్నది కనిపించడం లేదు. వందల ఎకరాలు ఆక్రమణలో ఉండడంతో రానున్న కాలంలో సముద్ర గాలుల నుంచి మనల్ని మనం కాపాడుకోలేని పరిస్థితి నెలకొంటుంది.

చెట్లు పెంచితే రెండింతల లాభం

సముద్ర తీరంలో సీఆర్‌జెడ్ పరిధిలోని ఆక్రమణలో ఉన్న భూముల్లో సరుగుడు చెట్లు పెంచడం అటవీశాఖ బాధ్యత. ఇవి కొంతకాలం పెంచిన తరువాత కొట్టేసి అమ్ముకుంటున్నారు. వీటి సంరక్షణ బాధ్యత స్థానికంగా ఉన్నవారికి అప్పగిస్తే పంట చేతికొచ్చిన అనంతరం చెరి సగం సొమ్ములు పంచుకునే అవకాశం ఉంటుంది. కొంతకాలానికి తిరిగి మొక్కలు పెంచి అటవీ శాఖతో పాటు స్థానికులు కూడా ఆదాయం పొందవచ్చు. చెట్లు పెంచితే సముద్ర గాలుల నుంచి రక్షణతోపాటు భావితరాలకు ఎంతో మేలు జరుగుతుంది. తీర ప్రాంత పచ్చదనానికి రూ.కోట్లు కోట్లు వెచ్చించాల్సిన అవసరం లేదు.

పర్యాటకంగా ఎంతో అభివృద్ధి

జిల్లాలోని పాకల, కొత్తపట్నం సముద్ర తీర ప్రాంతాల్లోని దట్టమైన చెట్లు పెంచితే కేరళ మాదిరి పర్యాటక అభివృద్ధికి దోహదం చేస్తుంది. పల్లె వనం కింద సముద్రతీరాల సమీపాన సహజ సిద్ధంగా అడవులు అభివృద్ధి చేస్తే ఎకో టూరిజం కింద కాటేజీలు వంటివి నిర్మించి, పర్యాటకులు అటు సముద్రం, ఇటు అడవి ప్రకృతి ఒడిలో సేద తీరేలా చేయవచ్చు. పర్యాటకుల రాకపోకలతో స్థానికులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయి. అటవీశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమష్టిగా అడుగులు ముందుకేస్తే మంచి ఫలితాలొస్తాయని పర్యావరణ, పర్యాటక రంగాల నిపుణులు పేర్కొంటున్నారు.

బ్రిడ్జి కోర్సుకు 19,420 మంది విద్యార్థులు

- పదో తరగతి పుస్తకాల బదులు సాఫ్ట్‌కాపీలు

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

తొమ్మిదో తరగతి విద్యార్థులకు ముందస్తుగా పదోతరగతి సిలబస్ బోధించేందుకు చేపడుతున్న బ్రిడ్జి కోర్సుకు మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ ఏడాది మార్చి 12వ తేదీ నుంచి 15వ తేదీ వరకు పాఠశాలల్లో సన్నద్ధత కార్యక్రమం చేపట్టాలి. 16వ తేదీ నుంచి పదోతరగతి సిలబస్ బోధన ప్రారంభమవుతుంది. పాఠశాలలకు ఏప్రిల్ 24వ తేదీ నుంచి వేసవి సెలవులు ఇస్తారు. విద్యాసంవత్సరం కూడా ఆ తేదీతో పూర్తవుతుంది. బ్రిడ్జి కోర్సును ఆప్షనల్‌గా కాకుండా తప్పనిసరిగా అమలు చేసేలా ప్రణాళిక రూపొందించారు. ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో 19,420 మంది 9వ తరగతి విద్యార్థులున్నారు. వీరిలో బాలురు 10,703 మంది, బాలికలు 8,717 మంది ఉన్నారు. దాదాపు 40 రోజులపాటు ఈ ప్రత్యేక బోధన జరుగుతుంది. కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని మార్చి 2వ తేదీ నుంచి 12వ తేదీలోగా 9వ తరగతి పరీక్షలు పూర్తిచేసి మార్కులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు.

పుస్తకాలకు బదులు సాఫ్ట్‌కాపీలు: బ్రిడ్జి కోర్సు మొదలయ్యే సమయానికి పదోతరగతి పాఠ్యపుస్తకాలు ముద్రణ పూర్తికాదు. ప్రత్యామ్నాయంగా ఎస్‌సీఈఆర్టీ నుంచి సాఫ్ట్‌కాపీలను నేరుగా ప్రధానోపాధ్యాయుల లాగిన్‌కు పంపుతారు. ఐఎఫ్‌పీ ప్యానల్స్ వినియోగించి బోధన చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతో ఈ ఏడాది ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమం చేపట్టారు. దీనిద్వారా పదోతరగతిలో ఉత్తీర్ణత శాతం పెరుగుతుందని భావిస్తున్నారు. మార్చి 15వ తేదీ నుంచి ఒంటిపూట బడులు: అకడమిక్ క్యాలెండర్ ప్రకారం మార్చి 15వ తేదీ నుంచి ఒంటిపూట బడులు ప్రారంభిస్తారని డీఈవో కార్యాలయానికి సమాచారం అందింది. ఈలోగా అన్ని తరగతుల పరీక్షలు పూర్తిచేయడానికి షెడ్యూలు ప్రకటించారు.

మార్చి 3న త్రిపురాంతకం ఆలయాల మూసివేత

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: మార్చి 3వ తేదీన చంద్రగ్రహణం సందర్భంగా త్రిపురాంతకం ఆలయాలను మూసివేయనున్నట్లు ఈవో డి.అనిల్‌కుమార్ తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు నిత్య దర్శనాలు, అర్చనలు, అన్నదాన తదితర సేవలు నిలిపి వేయనున్నట్లు వివరించారు. గ్రహణ విమోచనం అనంతరం శాస్త్రోక్తంగా శుద్ధి కార్యక్రమాలు నిర్వహించి మరుసటి రోజైన 4వ తేదీ ఉదయం నుంచి దర్శనాలు పునరుద్ధరించనున్నట్లు ఆయన తెలిపారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

ఒంగోలు పీవీకేకే కళాశాల కేంద్రంలో పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులు

ఒంగోలు నగరం, ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఉమ్మడి ప్రకాశం జిల్లాలో సోమవారం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొత్తం 67 కేంద్రాల్లో తొలి రోజు జూనియర్ ఇంటర్ పరీక్షలు నిర్వహించారు. జనరల్ విద్యార్థులు 20,997 మందికి 19,795 మంది, ఒకేషనల్ విద్యార్థులు 2,062 మందికి 1,789 మంది హాజరయ్యారు. ఏడు పరీక్ష కేంద్రాలను ఆర్ఐవో కె.ఆంజనేయులు తనిఖీ చేయగా, 48 కేంద్రాలను స్క్వాడ్ బృందాలు పరిశీలించాయి. ప్రైవేటు కళాశాలల విద్యార్థుల కోసం వాటి యాజమాన్యాలు బస్సులు ఏర్పాటు చేయగా, ప్రభుత్వ కళాశాల విద్యార్థుల కోసం ఆర్టీసీ ఆయా సమయాల్లో బస్సులు నడిపింది. అంధ విద్యార్థుల కోసం ఒంగోలు నగరంలోని ఎన్‌జీవో కళాశాల కేంద్రంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ముందుగా సహాయకులు కావాలని దరఖాస్తు చేసుకున్నవారికి అనుమతి ఇవ్వడంతోపాటు అదనపు సమయం కేటాయించారు. మంగళవారం సీనియర్ ఇంటర్ విద్యార్థులకు పరీక్ష జరుగుతుంది. అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు యంత్రాంగం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసింది. ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లకుండా తనిఖీలు నిర్వహించారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసివేయించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అవాంతరాలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఒంగోలు కేంద్రం నుంచి ఎస్పీ ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ అధికారులకు సూచనలు చేశారు. ఇంటర్ పరీక్షల ప్రక్రియ ముగిసే వరకు ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఎటువంటి అవాంతరం తలెత్తినా డయల్-112, పోలీసు వాట్సాప్ నంబరు 9121102266కు సమాచారమివ్వాలని ఎస్పీ సూచించారు.

సహాయకుల సాయంతో పరీక్ష రాస్తున్న అంధ విద్యార్థులు

కుమార్తెను పరీక్ష కేంద్రానికి ఎత్తుకుని తీసుకెళుతున్న తండ్రి

రామానుజ తిరుమంజన సేవ

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీలో గల శ్రీదేవీ భూదేవీ సమేత అమలక లక్ష్మీనారాయణస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రామానుజ తిరుమంజనం నిర్వహించినట్లు దేవస్థాన కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమానికి త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్షంగా పర్యవేక్షించి ధర్మ ప్రవచనాలు బోధించారని అన్నారు. అనంతరం వికాస తరంగిణి మహిళా సేవకులు, భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అధ్యక్ష కార్యదర్శులు గోళ్ల వరలక్ష్మి, వెంకటరెడ్డి, సత్యనారాయణరెడ్డి ఇతర కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

చెవిలో పువ్వుతో వినూత్న నిరసన

మార్కాపురం, న్యూస్‌టుడే: సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం ఆగదని సీఐటీయూ జిల్లా నాయకుడు డీకేఎం రఫీ, జిల్లా వ్యవసాయ, కార్మిక సంఘం నాయకుడు గుమ్మా బాలనాగయ్యలు డిమాండు చేశారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం వారంతా చెవిలో పువ్వు పెట్టుకుని వినూత్న నిరసన తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సహకార సంఘాల ఉద్యోగులకు జీవో 36ను అమలు చేయాలని, 2019, 2024 పీఆర్సీలను అమలు చేయాలని, పీఆర్సీ ఇవ్వని పక్షంలో 50 శాతం తగ్గకుండా మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండు చేశారు. ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని, సంఘాల లాభనష్టాలతో సంబంధం లేకుండా ఉద్యోగులకు వేతనాలివ్వాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

చెవిలో పువ్వుతో నిరసన తెలుపుతున్న సహకార సంఘాల నాయకులు, ఉద్యోగులు

చిరుత సంచారంపై ఆందోళన

తర్లుపాడు, న్యూస్‌టుడే: తర్లుపాడు మండలం రోలుగుంపాడు, తాడివారిపల్లి, నాగెళ్లముడుపు గ్రామాల పరిసరాల్లో చిరుత పులి సంచరిస్తోందన్న వదంతులతో ఆయా గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఒంగోలు-కర్నూలు రహదారిలో చిరుత తిరుగుతోందని వార్త వ్యాపించడంతో వాహనచోదకులు రాకపోకలు సాగించేందుకు భయపడుతున్నారు. అటవీశాఖ ఎఫ్ఎస్‌వో మౌలాలీ మాట్లాడుతూ ఆదివారం రాత్రి ఓ యువకుడు ద్విచక్ర వాహనంపై బేస్తవారపేట నుంచి పొదిలి వెళ్తుండగా రోలుగుంపాడు సమీపంలో చిరుత పులి కనిపించిందని తాడివారిపల్లి వద్దనున్న అటవీశాఖ చెక్‌పోస్టు సిబ్బందికి తెలిపారని వివరించారు. దీంతో సోమవారం ఆయా ప్రాంతాలను పరిశీలించి చిరుత కాలి జాడలు గుర్తించే ప్రయత్నం చేశామని ఎక్కడా కనిపించలేదన్నారు. బేస్తవారపేట మండలం కొనపల్లి పంచాయతీ తుంగోడు పరిసరాల్లో చిరుత పులి జాడలున్నట్లు గుర్తించామని ఆయన వివరించారు.

9లో ఇద్దరు... 7లో ముగ్గురు!

ఎక్కడైనా విద్యార్థులు ఎక్కువగా ఉండి ఉపాధ్యాయులు తక్కువగా ఉండడం చూస్తాం. విద్యార్థులు తక్కువగా ఉండి ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది ఎక్కువగా ఉన్న పరిస్థితి కనిగిరి పట్టణంలోని ఎల్ఎంకే ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో నెలకొంది. ఉన్నత పాఠశాల నడవాలంటే కనీసం 75 మంది విద్యార్థులుండాల్సి ఉండగా, ఇక్కడ అంత మంది లేరు. రోజూ బడికి వచ్చేది 14 మంది మాత్రమే కాగా, 30 మంది హాజరవుతున్నట్లు నమోదు చేస్తుండడం గమనార్హం. ఈ విషయమై ఎంఈవో నారాయణరెడ్డి మాట్లాడుతూ 30 మంది హాజరు నమోదు కాగా, బడికొచ్చేవారు 15 మంది లోపే ఉన్నారన్నారు. ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది 15 మంది ఉన్నారని తెలిపారు. డిప్యూటీ డీఈవో ఆదేశాల మేరకు వీరందరని త్వరలోనే ప్రభుత్వ పాఠశాలలకు పంపుతామని వివరించారు. - న్యూస్‌టుడే, కనిగిరి

దివ్యాంగ మహిళా రైతు నిజాయతీ

కంభం, న్యూస్‌టుడే: పోరుమామిళ్లపల్లి గ్రామానికి చెందిన మారబత్తుని వెంకటరమణ, సావిత్రి దంపతులు... కుమారుడు వెంకటనరేష్ సాయంతో దేవనగరంలోని పొలంలో కూరగాయాలు, బొప్పాయి, వివిధ రకాల పూలు సాగు చేస్తున్నారు. దివ్యాంగురాలైన సావిత్రి... పొలం వద్దే దుకాణం ఏర్పాటు చేసి ఆయా పంట ఉత్పత్తులను విక్రయిస్తుంటారు. హైదరాబాద్‌లోని కొండాపూర్‌కు చెందిన పులి పావని తురిమెళ్లలోని బంధువుల ఇంటికి ఆదివారం వచ్చారు. సాయంత్రం... తిరిగి వెళ్లే క్రమంలో ఈ దుకాణం వద్ద ఆగి బొప్పాయి, మునగ తదితరాలు కొనుగోలు చేశారు. ఆ సమయంలో రూ.16 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలున్న హ్యాండ్‌బ్యాగును దుకాణం వద్ద మరిచిపోయారు. తరువాత ఆ బ్యాగును గుర్తించిన సావిత్రి... ఫోన్ నంబరు వంటి వివరాలేవీ లేకపోవడం, అప్పటికే చీకటి పడడంతో ఇంటికి తీసుకెళ్లి భద్రం చేశారు. మరోవైపు సోమవారం తెల్లవారుజామున హైదరాబాద్‌లోని ఇంటికి చేరుకున్న పావని... బ్యాగు పోయిన విషయం గుర్తించారు. కూరగాయల దుకాణం వద్ద మరిచిపోయి ఉంటామన్న అనుమానంతో తురిమెళ్లలోని బంధువులకు ఫోన్ చేశారు. వారు దుకాణానికి వచ్చి వాకబు చేయగా... తామే జాగ్రత్త చేశామని నిజాయతీగా బ్యాగును అప్పగించారు. ఈ సందర్భంగా సావిత్రి, ఆమె కుటుంబీకులను స్థానికులు అభినందించారు.

పావని బంధువులకు ఆభరణాలున్న సంచిని అందజేస్తున్న రైతు సావిత్రి, ఆమె కుమారుడు

తవ్వేశారు.. వదిలేశారు!

జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి పైపులైన్ల ఏర్పాటుకు రహదారులను తవ్వేసి వదిలేశారు. పట్టణ పరిధిలోని విజయ టాకీస్, పెద్దనాగులవరం తదితర ప్రాంతాల్లోని ఏ వీధిలో చూసినా ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో రాకపోకలు సాగించేందుకు పట్టణ ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాల బారిన పడుతున్నామని వారంతా భయాందోళన చెందుతున్నారు. మరోపక్క మురుగు ఎక్కడికక్కడ పేరుకుపోతుండడంతో దుర్వాసన, దోమలబెడదతో నానా అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు. తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని వారంతా కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మార్కాపురం అర్బన్

మహిళలకు ఆర్థిక భరోసా!

- ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, కల్యాణలక్ష్మి పథకాల అమలు

న్యూస్‌టుడే, కలెక్టరేట్

స్వయం సహాయక సంఘాల మహిళా కుటుంబాలకు చెందిన పిల్లల విద్య, వివాహాలకు కూటమి ప్రభుత్వం చేయూతనివ్వనుంది. పావలా వడ్డీకి రుణ సదుపాయం కల్పించడం ద్వారా వారి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి సంకల్పించింది. ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, కల్యాణ లక్ష్మి పథకాలకు శ్రీకారం చుట్టింది. పథకాలను మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని అమల్లోకి తీసుకురానున్నారు. ఇప్పటికే సూక్ష్మ రుణ ప్రణాళిక ద్వారా పారదర్శకంగా బ్యాంకు రుణాలిస్తున్నారు. తద్వారా ఎక్కువ మంది మహిళలు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. కొంతమంది మహిళలు ఆర్థికంగా వెనుకబడి ఉండడంతో వీరికి కుటుంబ వ్యక్తిగత అవసరాలు నిమిత్తం ప్రైవేటు రుణాలను అధిక వడ్డీకి తీసుకుంటున్నారు. ఇది పేద మహిళలకు ఆర్థిక భారంగా మారింది. దీంతో కేవలం పావలా వడ్డీకే విద్యాలక్ష్మి, కల్యాణలక్ష్మి పథకాల ద్వారా గరిష్ఠంగా రూ.లక్ష వరకు రుణం ఇవ్వనున్నారు. దీన్ని తీర్చేందుకు నాలుగేళ్లపాటు గడువు ఇస్తారు.

వెలుగు భవన్‌లో సమావేశమైన సమాఖ్య సంఘాల మహిళలు

48 గంటల్లో రుణం..

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మొత్తం 44,868 స్వయం సహాయక సంఘాలుండగా, 4,41,037 మంది సభ్యులున్నారు. తమ వాటా సొమ్ముతో పాటు ప్రభుత్వం ఇచ్చిన రివాల్వింగ్ ఫండ్‌తో స్త్రీనిధి బ్యాంకును ఏర్పాటు చేసుకున్నారు. వ్యక్తిగత అవసరాల నిమిత్తం ఇప్పటికే రుణాలు పొంది తిరిగి చెల్లిస్తున్నారు. ఇందుకు రూపాయి వడ్డీ వసూలు చేస్తున్నారు. తాజాగా అమలు చేయనున్న రెండు కొత్త పథకాలకు స్త్రీనిధి బ్యాంకు నుంచి పావలా వడ్డీకే రుణాలిచ్చే విధి, విధానాలు ఖరారు చేశారు. దరఖాస్తు చేసుకున్న 48 గంటల్లో రుణాన్ని బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారు.

మంజూరు ఇలా..

సభ్యురాలి కుటుంబంలో ఇద్దరు పిల్లలు పాఠశాల/కళాశాలల్లో చదువుతూ వారికి ఫీజు అవసరాల నిమిత్తం నగదు అవసరమైతే రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకు ఇవ్వనున్నారు. ఇందుకు సంబంధిత విద్యాసంస్థల్లో చేర్పించిన ప్రవేశపత్రం, ఫీజు వివరాల రసీదు చూపించాలి. కుటుంబంలో వివాహం చేయాల్సిన కుమార్తె ఉంటే పెళ్లి ఖర్చుల నిమిత్తం ఇదే తరహాలో గరిష్ఠంగా రూ.లక్ష వరకు రుణం ఇస్తారు. ఇందుకు పెళ్లి శుభలేఖ, వివాహ ఖర్చు అంచనా వివరాలు సమర్పించాలి. దీన్ని పరిశీలించి సంబంధిత అధికారులు రెండు రోజుల్లోనే రుణ మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారు. సభ్యురాలు సంఘంలో చేరి కనీసం ఆరు నెలలై ఉండాలి. ఇప్పటికే రుణం తీసుకుని ఉన్నా వాటిని సక్రమంగా చెల్లిస్తూ ఉంటేనే అర్హులవుతారు.

కలుషిత జలం... తాగేదెలా జనం?

జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణంలో సుమారు 549 ఎకరాల్లో విస్తరించిన చెరువు కలుషితమవుతోంది. పట్టణ వీధుల్లోని మురుగు కాలువలు చెరువుకు నీరందించే కాలువలోకి కలపడమే ఇందుకు ప్రధాన కారణం. భగత్‌సింగ్ కాలనీలోని కాలువలను చెరువుకు నీరు చేరే కాలువలోకి కలపడంతో కాలనీ వీధుల్లోని వ్యర్థాలే కాకుండా ఇళ్లల్లోని మురుగు నీరంతా కాలువ ద్వారా చెరువులోకి చేరుతోంది. కాలువ వెంబడి ఉన్న గృహాల నుంచి వచ్చే నీరంతా కూడా చెరువులోకే మళ్లించారు. మురుగు, రసాయనాలు, ప్లాస్టిక్ తదితర వ్యర్థాలతో చెరువులోని నీరు దుర్గంధం వెదజల్లుతోంది. ఇది భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పట్టణవాసులకు ఈ చెరువు నీరే తాగునీటికి ఆధారం. తక్షణమే అధికారుల స్పందించి చెరువు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, మార్కాపురం అర్బన్

(c) eenadu

ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయండి

ఫీడరు కాలువ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజాబాబు, ఇన్‌ఛార్జి ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, తెదేపా నేత ఎరిక్షన్‌బాబు

న్యూస్‌టుడే, మార్కాపురం, పెద్దదోర్నాల, ఒంగోలు నేరవిభాగం : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. మార్కాపురం - తర్లుపాడు రహదారిలో జరుగుతున్న బహిరంగ సభ ఏర్పాట్లను సోమవారం ఆయన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జేసీ శ్రీనివాసులు కలిసి పరిశీలించారు. ముందుగా వెలిగొండ ప్రాజెక్టు ఫీడరు కాలువ వద్ద ఏర్పాట్లను వారు ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త వెంకటేష్, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తముల అశోక్‌రెడ్డి, తెదేపా యెర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబుతో కలిసి పరిశీలించారు. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వీరివెంట జడ్పీ సీఈవో చిరంజీవి, డీపీవో వెంకటేశ్వరరావు, డీఆర్‌డీఏ, డ్వామా పీడీలు నారాయణ, జోసెఫ్ కుమార్, ఆర్అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈలు రవినాయక్, వెంకటేశ్వరరావు, సబ్‌కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న, విద్యుత్తుశాఖ ఈఈ నాగేశ్వరరావు తదితరులున్నారు.

సిద్ధమవుతున్న వేదిక..గ్యాలరీలు: మార్కాపురం- తర్లుపాడు రహదారిలో బహిరంగ సభ నిర్వహణకు ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. సభావేదిక, అన్ని రంగాల వారికి వేర్వేరుగా గ్యాలరీలు సిద్ధం చేస్తున్నారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

పటిష్ఠ బందోబస్తు : ముఖ్యమంత్రి పర్యటనకు జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసింది. ఇన్‌ఛార్జి ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. సీఎం పర్యటనను పురస్కరించుకుని ముందస్తు ఏర్పాట్ల నిమిత్తం ఇప్పటికే పలుమార్లు పర్యటించి పరిశీలించారు. పర్యటనకు నలుగురు డీఎస్పీలు, 23 మంది సీఐలు, 65 మంది ఎస్.ఐ.లు, 132 మంది ఎ.ఎస్.ఐ.లు, హెడ్ కానిస్టేబుళ్లు, 300 మంది కానిస్టేబుళ్లు, 57 మంది మహిళా సిబ్బంది, 240 మంది హోంగార్డులు, మరో 50 మంది ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బంది బందోబస్తు విధుల్లో భాగం కానున్నారు.

సీఎం రాక.. పనులు చకచకా: వెలిగొండ ప్రాజెక్టు ఫీడరు కాలువ నిర్మాణపనులు శరవేగంగా జరుగుతున్నాయి. కాలువను తవ్వుతూ, లైనింగ్ వేస్తూ పనుల్లో వేగం పెంచారు. గంటవానిపల్లె నుంచి ఫీడరు కాలువ వరకు 1.5 కిలోమీటర్ల తారు రహదారితోపాటు సమీపంలో హెలీప్యాడ్ నిర్మాణం పూర్తి చేశారు. దీని సమీపంలో పైలాన్ పనులు చేస్తున్నారు.

రెవెన్యూ సమస్యలే అధికం

❖ మీ కోసంలో 204 దరఖాస్తులు

మార్కాపురం కలెక్టరేట్‌లో దరఖాస్తులు పరిశీలిస్తున్న కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, అధికారులు

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీ కోసం)లో రెవెన్యూ సమస్యలే అధికంగా వచ్చాయి. కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి పర్యవేక్షణలో అధికారులు మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాల నుంచి ప్రజలు దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రతి దరఖాస్తుకు అధికారులు సమాధానం చెప్పాలన్నారు. అర్జీల పట్ల నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు 204 దరఖాస్తులు అందజేశారు. వీటిలో 126 రెవెన్యూ సమస్యలకు చెందినవే ఉన్నాయి. పట్టాదారు పాసుపుస్తకాలు, వెబ్‌ల్యాండ్ నమోదు చేయడం, భూములు ఆక్రమించడంతో పాటు సర్వే చేయడం, భూ పంపిణీ చేయడానికి, భూములను రద్దు చేయడం వంటి సమస్యలతో దరఖాస్తులు వచ్చాయి. మరో 78 దరఖాస్తులు పింఛన్లు, రహదారులు, పలు శాఖలకు సంబంధించిన వాటిపై వచ్చాయి. ఈ కార్యక్రమంలో అధికారులు బాలాజీ విశ్వనాథ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను పరిశీలిస్తున్న పోలీసులు

ప్రజలు మెచ్చేలా పోలీసులు పనిచేయాలి

మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: చిన్న చిన్న సమస్యలను ఆయా స్టేషన్ల పరిధిలోనే పరిష్కరించేలా సిబ్బంది పని చేయాలని మార్కాపురం డీఎస్పీ నాగరాజు సూచించారు. సోమవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి పలు గ్రామాల నుంచి 43 మంది వివిధ సమస్యలపై వచ్చారు. ప్రతి ఫిర్యాదును డీఎస్పీ నాగరాజు పరిశీలించి సంబంధిత స్టేషన్ ఎస్ఐలతో మాట్లాడారు. వినతులిచ్చిన ప్రతి ఒక్కరు సంతృప్తి చెందేలా పోలీసులు పని చేయాలని తెలియజేశారు. స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. భూ వివాదాలు, ఉద్యోగ మోసాలు, కుటుంబ సమస్యలపై అధికంగా ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు.

తప్పిపోయిన బాలిక అప్పగింత

కనిగిరి, న్యూస్‌టుడే: తప్పిపోయిన బాలిక ఆచూకీని కనిగిరి పోలీసులు అరగంటలో కనుగొని తల్లికి అప్పగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. పొదిలి మండలం తలమల్లకు చెందిన మమత తన నాలుగేళ్ల కుమార్తె మోక్షితను.. కనిగిరిలోని ఓ ఆసుపత్రిలో చూపించేందుకు సోమవారం వచ్చారు. రక్త పరీక్ష నివేదిక కోసం తల్లి లోపలకు వెళ్లి వచ్చేసరికి కుమార్తె కనిపించలేదు. పరిసరాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ య.శ్రీనివాసులు, ఎస్సై సందీప్ వెంటనే స్పందించి... సీసీ కెమెరాల ఫుటేజీ, చుట్టు పక్కల ప్రాంతాలను సిబ్బందితో గాలించారు. చివరకు కనిగిరి దొరువు వద్ద బాలికను గుర్తించి తల్లికి అప్పగించారు. ఈ విషయమై ఎస్పీ విహర్షవర్ధన్‌రాజు కనిగిరి పోలీసులను అభినందించారు.

బాలికను తల్లికి అప్పగిస్తున్న సీఐ శ్రీనివాసులు, ఎస్.ఐ. సందీప్

పుచ్చ సాగులో మెలకువలు!



కంభం, న్యూస్‌టుడే: ప్రస్తుత పరిస్థితులు పుచ్చ సాగుకు అనుకూలం. కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే మంచి రంగు, రుచితో మేలైన దిగుబడి సాధించవచ్చని కంభం, ఉద్యాన శాఖ అధికారిణి శ్వేత తెలిపారు.

- పూత దశలో మొదట మగ పువ్వులు, ఆ తర్వాత 7 నుంచి 10 రోజుల్లో ఆడ పువ్వులు వస్తాయి. పూత ఎక్కువగా రావాలంటే పాస్ఫరస్ అవసరం. పిందె పండటానికి, కాయ పెరగడానికి పొటాష్ ఉపయోగపడుతుంది. పూత దశలో 00-52-34(ఎంకేపీ), 13-00-45 మందులను లీటరు నీటికి 5 గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలి. పిందె రాలకుండా బోరాన్ 1గ్రాము లీటరు నీటిలో కలిపి చల్లాలి.
- బోరాన్ లోపం ఉంటే పూత రాలుతుంది. మెగ్నీషియం లోపం కనిపిస్తే ఆకులు పసుపు రంగులోకి మారతాయి. ఆహార తయారీ తగ్గుతుంది. 7-10 రోజుల తేడాతో బోరాన్ 1 గ్రాము, మెగ్నీషియం సల్ఫేట్ 5 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. మైక్రో న్యూట్రియెంట్ మిశ్రమం 2 నుంచి 3 గ్రాములు లీటరు నీటిలో కలిపి చల్లాలి. ఉదయం 6 నుంచి 10 గంటల మధ్య మందులు పిచికారీ చేయకూడదు.
- పరపరాగ సంపర్కం బాగా జరగడానికి తేనెటీగలు అవసరం. ఎకరాకు 1 నుంచి 2 తేనెటీగల పెట్టెలు ఉంచితే మంచి ఫలితం వస్తుంది. అవసరమైతే చేతితోనూ ఉదయం 6 నుంచి 9 గంటల మధ్య పరాగసంపర్కం చేయాలి.

పిందె నిలిచేందుకు.. ప్లానోఫిక్స్ 0.5 మి.లీ.(పిందె రాలిపోతే), హ్యూమిక్ యాసిడ్ 2 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. సముద్ర శైవల సారం 3 మి.లీ. లీటరు నీటిలో కలిపి చల్లాలి. నత్రజని ఎక్కువగా వాడకూడదు. మల్చింగ్‌తో నేలలో తేమ నిలుస్తుంది. మొక్కకు 2, 3 కాయలు ఉంచితే మంచి పరిమాణంలో వస్తాయి. బిందు సేద్యం పరికరాలు ఉపయోగించడం మంచిది. నీరు ఎక్కువగా నిల్వ ఉండకూడదు.

ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం.. ఎకరాకు 4 నుంచి 5 టన్నులు బాగా మాగిన పశువుల ఎరువు వేయాలి. 32-40 కిలోల భాస్వరం, 16-24 కిలోల పొటాష్, 40 కిలోల నత్రజని ఎరువులు వేయాలి. నత్రజనిని రెండు విడతలుగా వేయాలి. ప్రథమ దశ, కాయలు ఎదిగే సమయంలో నీరు ఇవ్వాలి. కాయలు పక్వానికి వచ్చాక ఎక్కువ నీరు కడితే పగిలి నాణ్యత తగ్గుతుంది. * కలుపు నివారణకు పెండిమిథాలిన్ ఎకరాకు 1.25 లీటర్లు లేదా అలాక్లోర్ 1.0 లీటర్లు పిచికారీ చేయాలి. పూత రావడానికి ముందు తీగ చివర్లు తుంచితే పక్క తీగలు అభివృద్ధి చెంది దిగుబడి పెరుగుతుంది. బోరాక్స్ 3-4 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

మీ కోసం

పశుగ్రాస పథకం.. పాడి రైతులకు వరం

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: జిల్లాలో వ్యవసాయం తరువాత రైతులకు భరోసా కల్పించేది పాడి పరిశ్రమే. వరిగడ్డి, ఇతర పశుగ్రాసాల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం బహుళ వార్షిక పశుగ్రాస పథకాన్ని ఉపాధి హామీ పథకానికి అనుసంధానం చేసింది. పశుగ్రాసానికి అవసరమైన సామగ్రి కొనుగోలుకు నగదు, కూలీల వేతనాలు చెల్లిస్తుంది. అర్హులైన వారు ఉపాధి పథకం కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు. • ఎకరా వరకు పశుగ్రాసం సాగుకు అనుమతి ఉంటుంది. పొలంతో పాటు బోరు ఉండాలి. చిన్న, సన్నకారు రైతులు అర్హులు. • ఉపాధి హామీ పథకం జాబ్‌కార్డు, భూమికి సంబంధించిన 1బి, ఆధార్, రేషన్‌కార్డు, బ్యాంకు ఖాతా పాసుపుస్తకం ఉండాలి. • దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఉపాధి హామీ పథకం ఏపీవో క్షేత్రస్థాయిలో పరిశీలించాక సాంకేతిక సహాయకుడు అంచనాలు తయారు చేస్తారు. పశువులు ఉన్నదీ లేనిదీ గ్రామ పశుసంవర్ధక శాఖ సహాయకుడు నిర్ధారించాక నిధులు మంజూరు చేస్తారు. • ఎకరంలో సాగు చేసే పశుగ్రాసానికి రెండేళ్ల వరకు ఉపాధి హామీ పథకం ద్వారా 184 రోజుల పని దినాలకు రూ. 56,488 చొప్పున రైతుల వ్యక్తిగత ఖాతాలోకి నగదు జమవుతుంది.

సమస్య • పరిష్కారం

▸ **సమస్య:** మా పశువు ఈనే సమయంలో మెయ్యి దిగింది. కారణం తెలియజేయండి? –వెంకటరెడ్డి, పూసలపాడు

సమాధానం : పోషణ లోపం, ఎండు మేత ఎక్కువగా తినడంతో ఈనే సమయంలో చూడి పశువుల్లో మెయ్యి దిగుతుంది. చూడి పశువుకు పచ్చి మేత వేయాలి.

▸ **సమస్య:** నట్టల నివారణ మందుతో జీవాలకు కలిగే లాభం ఏంటి? –నారాయణ, పూసలపాడు

సమాధానం : నట్టల నివారణ మందు తాగించడం ద్వారా పరాన్న జీవులు చనిపోతాయి. అవి లోపల ఉంటే తినే ఆహారం పూర్తిగా జీవాలకు అందదు. శరీరం క్షీణించి సూక్ష్మజీవులు చేరి పలు రకాల వ్యాధుల బారిన పడే అవకాశం ఉంటుంది.

-నాగార్జునరెడ్డి, పశువైద్యాధికారి, పూసలపాడు

-న్యూస్‌టుడే, బేస్తవారపేట గ్రామీణం

రైతేరాజు

రైతు వ్యవసాయ క్షేత్రం

పంటల సాగులో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగంతో ఫలితం లేకపోగా.. పెట్టుబడి పెరిగిపోవడం, నాసిరకం దిగుబడులు రావడం, మార్కెట్లో గిట్టుబాటు ధర దక్కక.. ఏటికేడు నష్టాలు చవిచూసి.. విసిగివేసారిన ఓ మహిళ.. తోటి రైతుల వద్ద ప్రకృతి వ్యవసాయ పద్ధతులు తెలుసుకుని మంచి ఫలితాలు సాధిస్తున్నారు. **- న్యూస్‌టుడే, కొత్తపట్నం**

ప్రకృతి సాగు.. ఫలితాలు బాగు!

కొత్తపట్నానికి చెందిన బడితల వసంత అనే రైతుకు 1.20 ఎకరాల భూమి ఉంది. అయిదేళ్ల కిందటి వరకు వేరుశనగ, చామగడ్డ సాగుచేశారు. తెగుళ్లు, పురుగుల నివారణకు విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగు మందులు పిచికారీచేసేవారు. వాటి వల్ల ఉపయోగం లేకపోగా ప్రతికూల ఫలితాలు వచ్చాయి. పెట్టుబడి సైతం పెరిగింది. ఆశించిన దిగుబడులూ రాలేదు. వచ్చిన అరకొర కూడా నాణ్యంగా ఉండేవి కావు. దీంతో మార్కెట్లో మంచి ధర దక్కేది కాదు. ఈ కారణంగా అప్పులపాలయ్యే వారు. ఏం చేయాలో పాలుపోని స్థితిలో తోటి రైతులు ద్వారా ప్రకృతి వ్యవసాయం గురించి తెలుసుకున్నారు. దానిపై ఆసక్తి పెంచుకుని సంబంధిత అధికారుల వద్ద మెలకువలు తెలుసుకున్నారు. ఏం పంటలు సాగు చేస్తే బాగుంటుందో అవగాహన పెంచుకున్నారు.

ఏం చేశారంటే..: భూమిలో ముందుగా దుక్కి దున్నించి..ఏ గ్రేడ్, ఏటీఎంలుగా విభజించారు. ఎకరంలో వేరుశనగ, మరో 20 సెంట్లలో ఏ గ్రేడ్‌లో బెండ, చిక్కుడు, అలసంద, మొక్కజొన్న, పొద్దు తిరుగుడు, ఏటీఎంలో క్యారెట్, ముల్లంగి, బీట్‌రూట్, గణుసుగడ్డలు, సొర, బీర, కాకర, దోస, టమాట, వంగ వేశారు. చీడపీడల నివారణకు సొంతంగా కషాయాలు, జీవామృతం తయారు చేసుకుని అందిస్తున్నారు. మంచి దిగుబడులు సాధిస్తున్నారు. వాటిని మార్కెట్లో విక్రయిస్తూ లాభాలు గడిస్తున్నారు. ఏడాదికి రూ.80 వేల వరకు పెట్టుబడి అవుతోందని, అన్ని ఖర్చులు పోనూ రూ.90 వేల నుంచి రూ.లక్ష వరకు ఆదాయం వస్తోందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి ఉన్న వారికి సూచనలు, సలహాలు ఇవ్వడానికి సిద్ధమని వసంత పేర్కొన్నారు.

'చరిత్రలో నిలిచిపోయేలా సీఎంకు స్వాగతం'

మాజీ మంత్రి ఉమామహేశ్వరావు, వేదికపై ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, తదితరులు

మార్కాపురం, న్యూస్‌టుడే: వెనుకబడిన మార్కాపురం జిల్లా చేస్తామని సీఎం చంద్రబాబునాయుడు మాట ఇచ్చారు. ఆ మాట నిలబెట్టుకున్న మనిషి ఆయనదే. ఆయన రాకతో మార్కాపురం రానున్న సీఎంకు చరిత్రలో నిలిచిపోయేలా స్వాగతం పలకాలని మాజీ మంత్రి, రాష్ట్ర తెదేపా నాయకుడు దేవినేని ఉమామహేశ్వరావు అన్నారు. సోమవారం రాత్రి మార్కాపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మార్కాపురం పట్టణం, మండలం, తర్లుపాడు మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు ఈ నెల 25న మార్కాపురం పర్యటనకు వస్తున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు అపూర్వంగా స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. స్వాగతం అనేది చరిత్రలో నిలిచిపోయేలా ఉండాలన్నారు. ❖ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ సీఎం బహిరంగ సభకు మార్కాపురం నియోజకవర్గంతో పాటు జిల్లాలోని ప్రజలు అందరూ అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, పీడీసీసీ మార్కాపురం, మిట్టమీదపల్లి ఛైర్మన్లు జవ్వాజి రామాంజులరెడ్డి, గోలమారి నాసర్‌రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, తెదేపా పట్టణ అధ్యక్షులు కందుల రామిరెడ్డి పాల్గొన్నారు.

పోలీసులు వేధిస్తున్నారంటూ ఆత్మహత్యాయత్నం

❖ విష రసాయనాలతో సెల్ఫీ వీడియో

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: స్థలం విషయంలో తమ కుటుంబ సభ్యులను పోలీసులు వేధిస్తున్నారంటూ ఓ వ్యక్తి పురుగు మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడినట్టు సెల్ఫీ వీడియో విడుదల చేసిన సంఘటన త్రిపురాంతకం మండలంలోని పాత అన్నసముద్రంలో సోమవారం చోటుచేసుకుంది. బాధితుల తెలిపిన వివరాల ప్రకారం.. పాత అన్నసముద్రం గ్రామానికి చెందిన పంపనాటి సుబ్బయ్య స్థలంలో కొంతమంది రహదారి వేసేందుకు సిద్ధమయ్యారు. అయితే దీనిని అడ్డుకున్న సుబ్బయ్య కుటుంబ సభ్యులపై దౌర్జన్యం చేయడమే కాకుండా.. తప్పుడు ఫిర్యాదు చేసి.. స్టేషన్‌కు పిలిపించి వేధిస్తున్నారని ఆరోపిస్తూ పంపనాటి అంకారావు అనే వ్యక్తి సెల్ఫీ వీడియోను తన కుటుంబ సభ్యులకు పంపించారు. ఈ వీడియోలో పొలం వద్ద పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్టు గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే పొలం వద్దకు వెళ్లి తీవ్ర అస్వస్థతతో ఉన్న అంకారావును స్థానికంగా ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అనంతరం పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం వినుకొండ తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న భాజాపా నాయకుడు డా.ఏలూరి రామచంద్రా రెడ్డి పోలీసుల నుంచి సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనపై లోతైన విచారణ చేయాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజును కోరారు. అనంతరం వినుకొండ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అంకారావును పరామర్శించారు. ❖ ఈ ఘటనపై త్రిపురాంతకం ఎస్ఐ అస్సాన్ 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. పంపనాటి సుబ్బయ్య ఇంటి పక్కన ఉన్న రోడ్డును ఆక్రమించి రాకపోకలకు ఇబ్బందులు పెడుతున్నారంటూ తమకు ఫిర్యాదు వచ్చిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు..

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 122, రిటైల్ లైవ్ - 149, చికెన్ విత్ స్కిన్ - 216, చికెన్ స్కిన్‌లెస్ - 246

శ్రీ రామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
వెబ్‌సైట్ : website: http://www.shriramfinance.in./Auction, బ్రాంచ్ ఆఫీస్: డి.నెం.37-1-41, 1వ అంతస్తు, ... ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఏపీ-523001 ...

సాగం వెంకట రమాదేవి, భర్త: వెంకటరెడ్డి గారికి చెందిన స్థిరాస్తుల వేలం అమ్మకపు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) & 8(6) ఇందలి నిబంధనలతో చదవవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటర్ వద్ద తాకట్టు/ఛార్జ్ చేయబడిన ఈ క్రింది వివరించిన స్థిరాస్తి 'ఎక్కడ వుంది ఎలా ఉన్నది అదే' 'ఏలా ఉన్నది అలానే' మరియు 'అక్కడ ఏమి ఉన్నదో అ ప్రాతిపదికన' అనే పద్ధతిలో ది. 31.03.2026 తేదీన ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు విక్రయించబడుతుంది. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క మొత్తం బకాయిలు రాబట్టుకును ది. 08.08.2023 నాటికి రూ. 68,16,356/- మరియు ది.09.08.2023 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర రుసుము వసూలు కోసం ఈ విక్రయం జరుగుతోంది. దీనికి సంబంధించి సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద ది. 08.08.2023 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడినది. ఈ క్రింద పేర్కొన్న ఋణగ్రహీతలు / హామీదారులకు:

అగ్రిమెంట్ నెంబరు: **GDLRUTF2002270001, GDLRUTF2103180005.**

ఋణగ్రహీత / హామీదారు(ల) పేర్లు మరియు చిరునామా :

1) సాగం వెంకటరెడ్డి, తండ్రి: చలమా రెడ్డి, ఇంటి.నెం.10-27-67/ఎ, మోదం పల్లె గ్రామం, గిద్దలూరు (పోస్ట్ & మండలం), ప్రకాశం జిల్లా.

2) సాగం వెంకట రమాదేవి, భర్త : వెంకట రెడ్డి, ఇంటి.నెం.10-27-67/ఎ, మోదం పల్లె గ్రామం, గిద్దలూరు (పోస్ట్ & మండలం), ప్రకాశం జిల్లా.

3) చింతల చెఱువు రామమూర్తి, తండ్రి: వెంకటేశ్వర్లు, ఇంటి.నెం.10-27-30/1ఎ, యస్‌వి కాలని, యస్‌వి ఐటిఐ దగ్గర, గిద్దలూరు పోస్ & మండలం, ప్రకాశం జిల్లా.

స్థిరాస్తి వివరణ: **(సాగం వెంకట రమాదేవి, భర్త : వెంకట రెడ్డి గారికి చెందిన ఆస్థి)**

(ఈ ఆస్థి శ్రీమతి సాగం వెంకట రమాదేవి, భర్త : వెంకట రెడ్డి గారికి చెందిన దస్తావేజు నెంబరు 1184/2020, 1972/2021 ద్వారా రిజిస్టర్ చేయబడిన ఆస్థి).

ప్రకాశం జిల్లా, మార్కాపూరం రిజిస్ట్రేషన్ జిల్లా, గిద్దలూరు సబ్ జిల్లా, గిద్దలూరు మండలం, గిద్దలూరు నగర పంచాయితీ, మోదంపల్లె గ్రామ అకౌంట్స్, వార్డ్ నెం.10, బ్లాక్ నెం.27, గిద్దలూరు - నంద్యాల రోడ్డులో వున్న సర్వే నెం.39/1 నందలి 0.21 సెంట్లు లేదా 9147.6 చ॥అడుగులు లేదా 1016.4 చ॥గజాలు లేదా 853.776 చ.మీటర్ల విస్తీర్ణంలో గల స్థలం మరియు అందులో డి.నెం.10-27-129/బి, అసెస్‌మెంట్ నెం.10729తో నిర్మించబడిన షాపు రూములకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** సాగం వెంకటరెడ్డి గారి స్థలం, **పడమర:** మొరస వీరమ్మ మరియు మొరస చిన్న బలరాములు గారి భూమి, **ఉత్తరం:** నంద్యాల-ఒంగోలు ఆర్ & బి రోడ్డు, **దక్షిణం:** మొరస వీరమ్మ మరియు మొరస చిన బలరాములు గారి భూమి.

పైన పేర్కొన్న హద్దుల మధ్య తూర్పు నుండి పడమరకు 119 అడుగులు మరియు ఉత్తరం నుండి దక్షిణానికి 76.9 అడుగులు మొత్తం కలిపి 9176.6 చ॥అడుగులు లేదా 1016.4 చ॥గజాలు లేదా 853.756 చ॥మీటర్లవిస్తీర్ణం గల స్థలం మరియు అందులోని 1710 చ॥అ॥ల విస్తీర్ణంలో నిర్మించబడిన జిఐ షీట్ రూఫ్డ్ రూములు మరియు 730 చ॥అ॥ల విస్తీర్ణంలో నిర్మించబడిన ఆర్‌సిసి రూఫ్డ్ రూములు అన్ని ఉపకరణములు, సౌకర్యములతో కలవు.

ఆస్థి యొక్క రిజర్వ్ ధర **రూ. 86,73,600/-** (అక్షరాల ఎనభై ఆరు లక్షల డెభై మూడు వేల ఆరు వందల రూపాయలు మాత్రమే), **ధరావత్తు** (ఇయండి) మొత్తం: **రూ.8,67,360/-** (అక్షరాల ఎనిమిది లక్షల అరవై ఏడు వేల మూడు వందల అరవై రూపాయలు మాత్రమే). **తెలిసిన ఇతర భారములు/ ఇసి: ఏమీ లేవు.**

అగ్రిమెంట్ నెం.	ఆస్తి యొక్క రిజర్వు ధర	ఇ.ఎం.డి మొత్తం	ఇ.ఎం.డి చెల్లించు విధానం	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేది	ఇ.ఎం.డి చెల్లించు తేది	ఆస్తి తనిఖీ చేయు తేది
GDLRUTF2002270001 GDLRUTF2103180005	రూ. 86,73,600/- (అక్షరాల ఎనభై ఆరు లక్షల డెభై మూడు వేల ఆరువందల రూపాయలు మాత్రమే)	రూ. 8,67,360/- (అక్షరాల ఎనిమిది లక్షల అరవై ఏడు వేల మూడువందల అరవై రూపాయలు మాత్రమే)	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట డిడి రూపంలో చెల్లించగలరు	రూ. 25,000/-	31.03.2026	30.03.2026	28.03.2026

ఆసక్తిగల బిడ్డర్‌లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఈ-బిడ్డింగ్ ప్రక్రియ పై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి. **మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం.9833922941,** శ్రీ గౌరవ్ నంబూదిరి **<gaurav.n@samil.in>** మరియు ఆస్థికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, యస్‌కె. ఎండి.షర్ఫుద్దీన్, సెల్: 9963460490,** నందు సంప్రదించగలరు.

మరే ఇతర ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధికృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **"శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్"** యొక్క వెబ్‌సైట్ **(https://eauctions.Samil.in/home)** పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరుచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ **https://eauctions.Samil.in/home** లో ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై **"శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"** వెబ్‌సైట్ లో ఇవ్వబడిన లింక్ **https://www.shriramfinance.in/auction** ను చూడండి.

గమనిక: "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' ఎన్‌సిఎల్‌టి, చెన్నై వారి ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పుననుసరించి ఇన్‌కార్పోరేషన్ సర్టిఫికేట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు **"శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"** గా మార్చబడినది.

ప్రదేశం : గిద్దలూరు, తేది : 23-02-2026. సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

లారీ ఢీకొని యువకుడి దుర్మరణం

శివయ్య

కొమరోలు గ్రామీణం, న్యూస్‌టుడే: లారీ ఢీకొని ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పామూరిపల్లె ఎస్సీ కాలనీకి చెందిన సూరె శివయ్య (25).. కొమరోలులోని ఓ క్షౌరశాలలో పనిచేస్తున్నారు. ఆదివారం రాత్రి పనులు ముగించుకుని ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో పోరుమామిళ్ల నుంచి విజయవాడకు పైపుల లోడుతో వెళ్తున్న లారీ అదుపు తప్పి... శివయ్య వాహనాన్ని ఢీకొట్టింది. తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న ఎస్సై నాగరాజు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. మృతదేహన్ని గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సోమవారం... శివయ్యకు భార్య మౌనిక, 11 నెలల చిన్నారి ఉన్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు.. : మార్కాపురం: ద్విచక్ర వాహనం అదుపుతప్పి పుల్లలచెరువు గ్రామానికి చెందిన ఓ యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం మార్కాపురం పట్టణంలో చోటు చేసుకుంది. మార్కాపురం పట్టణ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పుల్లలచెరువు గ్రామానికి చెందిన షేక్ అమీన్ రియాన్ (26) రెండు రోజుల కిందట మార్కాపురం పట్టణంలో అత్తారింటికి వచ్చాడు. సోమవారం ఉదయం మార్కాపురం నుంచి యర్రగొండపాలెం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మార్కాపురం ఆర్టీసీ డిపో దాటిన తర్వాత సాగర్ నీటి మ్యాన్ హోల్ వద్దకు రాగానే దానిని ఢీ కొట్టి అదుప్పు తప్పి ద్విచక్ర వాహనం బోల్తాపడినట్లు చెప్పారు. వాహనంపై నుంచి పడి తల రోడ్డుకు బలంగా తగలడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పట్టణ ఎస్సైతో పాటు పోలీసు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం మృతదేహన్ని శవపరీక్ష నిమిత్తం మార్కాపురం సర్వజన వైద్యశాలకు తరలించారు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు పట్టణ ఎస్సై ఎం.సైదుబాబు తెలిపారు.

▸ **భార్య మూడు నెలల గర్భవతి:** షేక్ అమీన్ రియాన్ మార్బుల్స్ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఏడు నెలల కిందట వివాహం జరిగింది. సంతోషంగా జరిగిపోతున్న జీవితంలో ఊహించని విధంగా జరిగిన ప్రమాదం వారి కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. భార్య రేష్మ ప్రస్తుతం మూడు నెలల గర్భవతి.

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

ఒంగోలు నేర విభాగం: భర్త ప్రవర్తనతో మనస్తాపం చెందిన ఓ వివాహిత ఉరివేసుకుని మృతి చెందిన సంఘటన ఒంగోలు కేశవరాజుకుంటలో సోమవారం జరిగింది. స్థానికంగా నివసించే **ఆకుల సుజాత** (29) ఇంట్లో ఫ్యానుకు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. సుజాతకు నాలుగేళ్ల కిందట రాజశేఖర్ అనే వ్యక్తితో వివాహమైంది. వీరికి ఒక కుమార్తె ఉన్నారు. స్థానికంగా వెండి దుకాణంలో పనిచేసే రాజశేఖర్ కొన్నాళ్లుగా వేరొక మహిళతో సన్నిహితంగా ఉంటున్నాడు. అదేమని ప్రశ్నించిన భార్యను శారీరకంగా, మానసికంగా హింసించటంతో పాటు తనతో సన్నిహితంగా ఉంటున్న మహిళను నేరుగా ఇంటికి తీసుకొచ్చేవాడని సుజాత బంధువులు చెబుతున్నారు. భర్త ప్రవర్తనలో మార్పు రాకపోవటంతో సుజాత జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె కుటుంబీకుల ఫిర్యాదు మేరకు తాలూకా సీఐ విజయ్‌కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులో/ ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

LAND FOR SALE

Land For Sale ఒంగోలు-కొత్తపట్నం రోడ్డులో ... గ్రామంలో రోడ్డుకు ఆనుకొని ఉన్న 76 సెంట్లు వ్యవసాయ భూమి కలదు. సెల్: 9542209665, 6304567326

EDUCATION

DISTANCE EDUCATION

ఆచార్యనాగార్జున యూనివర్సిటీ దూరవిద్యాకేంద్రం నిర్వహిస్తున్న M.Sc (అన్నికోర్సులు), M.A (అన్నికోర్సులు) MBA, MCA, M.Com, MLiSc కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. గీతం డిగ్రీకాలేజి, ఒంగోలు. సెల్: 9849124970, 9030568558.

REAL ESTATE

FLAT FOR SALE

B.K ఎన్‌చాటింగ్‌ఎన్‌క్లేవ్ (గేటెడ్ కమ్యూనిటి), రాంనగర్, ఒంగోలులో 3-BHK ఫ్లాట్, 1705Sft, NE కార్నర్ అమ్మకమునకు కలదు. సంప్ర: 99499 11577.

PLOT FOR SALE

ఒంగోలు, మంగమూరురోడ్డు SKY బాక్స్ క్రికెట్ గ్రౌండ్ దగ్గర 20 గదుల ప్లాట్స్ అమ్మకమునకు కలవు. Cell: 99891 89598.

JOBS

ఒంగోలు LUCKY షాపింగ్ మాల్ ఎదురు గల JOCKEY షోరూమ్ నందు పనిచేయుటకు అనుభవంగల సేల్స్ బాయ్స్ కావలెను. సంప్ర: 99898 48485.

ప్రముఖ బ్యాంకులో స్కానింగ్ కోసం అభ్యర్థులు అవసరం. అర్హత: ఇంటర్/ ఏదైనా డిగ్రీ, ఒంగోలు. ఫోన్ నంబర్: 9710545017.

సాయి గ్రానైట్స్ చీమకుర్తిలో పని చేయుటకు క్వారీ నందు పనిచేసిన ఎకౌంటెంట్స్ కావలెను. మరియు పర్మిట్స్ తీసే అనుభవం కలిగిన వారు కావలెను. 99599 50995.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భో.జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

Tally అకౌంటెంట్ బిల్లింగ్ పర్సన్ (ఒంగోలు టౌన్‌లో చేయుటకు) కావలెను. ఆకర్షణీయమైన జీతం. Cont: 97034 02722

FACULTY/ TEACHERS

నలంద CBSE స్కూల్ కావలి, గాయత్రి నగర్ నందు పనిచేయుటకు I to V తెలుగు టీచర్, PROs & వాచ్‌మెన్, ఆయాలు కావలెను. మంచి జీతం + ఉచిత భోజనం, వసతి(నాన్ లోకల్స్) కల్పించబడును. ✆ 6265397498, 9121024992

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటన కర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కనిగిరి

• కనిగిరి • గిద్దలూరు

చుట్టూ మురుగు.. పట్టేదెలా నీరు!

రాచర్ల మండలం ఆకవీడు ఐనతలపాలెంలోని సింగిల్ ఫేజ్ మోటారు వద్ద పరిస్థితి ఇది. చుట్టూ మురుగు పేరుకుపోవడంతో స్థానికులు అందులోనే బిందెలు పెట్టి నీరు పట్టుకోవాల్సి వస్తోంది. చుట్టూ ప్లాట్ ఫాం ఏర్పాటు చేయాలని అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేకపోయిందని స్థానికులు చెబుతున్నారు. డిప్యూటీ ఎంపీడీవో వెంకటేష్ స్పందిస్తూ... సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, రాచర్ల

దారి పక్కనే చెత్త

కందులాపురం పంచాయతీ కట్ట భగవాన్ ఆలయానికి వెళ్లే దారిలో వ్యర్థాలు పేరుకుపోయాయి. అక్కడ పందులు చేరుతుండడంతో పరిస్థితి మరింత దిగజారుతోంది. వందలాది నివాసాలు, వివిధ కార్యాలయాలు ఉన్న ప్రాంతం కావడంతో సమస్యగా మారింది. డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మి స్పందించి సిబ్బందిని పంపి చెత్త తొలగింపునకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్‌టుడే, కంభం

అయిదేళ్లు అసంపూర్తిగానే..!

అర్ధవీడు మండలం మాగుటూరు సచివాలయం ఆవరణలోని మరుగుదొడ్ల నిర్మాణమిది. అయిదేళ్లుగా అసంపూర్తిగానే దర్శనమిస్తోంది. కొద్దిపాటి పనులు చేస్తే వినియోగంలోకి వచ్చే అవకాశం ఉన్నా ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, అర్ధవీడు

కీలక మార్గం... వ్యర్థాల మయం

కనిగిరి పట్టణం పాత కూచిపూడిపల్లి నుంచి పవిత్ర కల్యాణమండపం, జర్నలిస్టు కాలనీకి వెళ్లే దారి దుస్థితిది. ఇరవై ఏళ్ల క్రితం వేసిన గ్రావెల్ మార్గం దెబ్బతినడం... ఇరువైపులా చెత్త పారబోస్తుండడంతో రాకపోకలకు సమస్యగా మారింది. దీనికితోడు మురుగు నీటిని ఇటే మళ్లిస్తుండడంతో పరిస్థితి మరింత దిగజారుతోంది. మున్సిపల్ అధికారులు స్పందించి సీసీ రోడ్డు నిర్మించాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కనిగిరి

ఇళ్ల మధ్యనే దుర్గంధం

హెచ్‌ఎంపాడు ఎస్సీకాలనీని ఆనుకుని ఉన్న కాలువను ఏళ్లుగా శుభ్రం చేయకపోవడంతో వ్యర్థాలు, మురుగు పేరుకుపోయి దుర్గంధం వెలువడుతోంది. చిల్ల చెట్లు సైతం పెరిగి పూర్తిగా రూపు కోల్పోయింది. దోమల సమస్య పెరిగిందని... కాలువను బాగు చేయాలని పంచాయతీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని స్థానికులు వాపోతున్నారు. - న్యూస్‌టుడే, హనుమంతునిపాడు

కుళాయిలు సరే... నియంత్రికలేవీ?

కనిగిరి పట్టణంలోని పలు కాలనీల్లోని కుళాయిలకు నియంత్రికలు లేక నీటి సరఫరా సమయంలో చాలా వరకు వృథాగా పోతున్నాయి. ఇందిరా కాలనీ, బీసీ కాలనీ, పెద్ద మసీదు తదితర ప్రాంతాల్లో సమస్య ఎక్కువగా ఉంది. మున్సిపల్ అధికారులు స్పందించి నీటి వృథాకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, కనిగిరి

ఇంటర్ విద్యార్థి బలవన్మరణం



విజయవాడ, గిద్దలూరు- న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా పెనమలూరులోని ఓ కార్పొరేట్ కళాశాల విద్యార్థి ఆదివారం అర్ధరాత్రి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. గిద్దలూరు మండలం బురుజపల్లి తండాకు చెందిన గణేష్‌నాయక్ (19) ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. రెండ్రోజుల క్రితం మరో విద్యార్థి ఫోన్‌కు ఓ అభ్యంతరకర మెసేజ్ చేశాడు. ఈ వ్యవహారం తల్లితండ్రులకు తెలుస్తుందన్న భయంతో ఆదివారం రాత్రి 10.30 గంటల సమయంలో కళాశాల గోడదూకి బయటకు వెళ్లాడు. ఆటోలో రైల్వే స్టేషన్‌కు చేరుకొని రాత్రి ఒంటి గంట సమయంలో బలవన్మరణానికి పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. తన సోదరుడికి ఫోన్ చేసి ఆటోడ్రైవర్‌కు రూ.వంద ఫోన్‌పే చేయాలని కోరినట్లు తెలిసింది. తల్లిదండ్రులు బాలాజీనాయక్, ఆదిలక్ష్మిలకు సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటిన కళాశాలకు చేరుకొన్నారు. ఉన్నత స్థానాల్లో నిలుస్తాడని భావిస్తే ఇలా విగతజీవిగా మారాడని కన్నీరుమున్నీరుగా విలపించారు. ప్రభుత్వ రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కారు బోల్తా... ఇద్దరికి గాయాలు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: దేవనగరం నుంచి వస్తున్న కారు అదుపుతప్పి రహదారి పక్కన బోల్తా పడింది. ముండ్లపాడు సమీపంలో సోమవారం ఉదయం చోటుచేసుకున్న ఘటనలో... కారు నడుపుతున్న కొండా శేఖర్‌రెడ్డి, ఆయన మనుమడికి గాయాలయ్యాయి. స్థానికులు వారిని గిద్దలూరులోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.

వక్తృత్వ పోటీల్లో ప్రతిభ

బేస్తవారపేట: జేవీవీ ఆధ్వర్యంలో ఒంగోలులో నిర్వహించిన జిల్లాస్థాయి వక్తృత్వ పోటీల్లో బేస్తవారపేట జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎం.వి.దివ్యలక్ష్మి ద్వితీయ స్థానంలో నిలిచింది. ఆమెను ఎంఈవో-1 మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యాయులు సోమవారం అభినందించారు.

ముఖ్యమంత్రి సభకు తరలిరండి

కనిగిరి, న్యూస్‌టుడే: ఈ నెల 25న మార్కాపురంలో జరగనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు బహిరంగ సభకు కనిగిరి నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని ఎమ్మెల్యే, తెదేపా ఒంగోలు పార్లమెంట్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల తెదేపా అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, ముఖ్య నాయకులతో అమరావతి మైదానంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఎన్నడూ లేనివిధంగా కనిగిరికి పలు పథకాలు మంజూరు చేయడంతో పాటు... పశ్చిమ ప్రజల ఆకాంక్షల మేరకు మార్కాపురాన్ని ప్రత్యేక జిల్లా చేశారన్నారు. వెలుగొండ పూర్తికి అవసరమైన నిధులు మంజూరు చేసేందుకు ప్రాజెక్టు సందర్శనకు సీఎం వస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామం నుంచి అభిమానులు తరలి రావాలని కోరారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం, నాయకులు మనోహరరావు, శ్రీనివాసరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, ఫిరోజ్, తిరుపతిరెడ్డి, రంగబాబు, షరీఫ్, వెంకటరెడ్డి, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

కనిగిరిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

గిద్దలూరు పట్టణం: ముఖ్యమంత్రి సభ జయప్రదానికి అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. తెదేపా గిద్దలూరు పట్టణ నాయకులు, కార్యకర్తలతో సోమవారం రాత్రి నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఇబ్బంది లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పట్టణ అధ్యక్షుడు షానేషావలి, మాజీ సర్పంచి దప్పిలి విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ప్రతాప్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా వరసిద్ధి వినాయకుడి వేడుక

గిద్దలూరు పట్టణం: గాంధీబొమ్మ కూడలిలోని వరసిద్ధి వినాయకస్వామి ఆలయ 24వ వార్షిక వేడుకను సోమవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేపట్టారు. మధ్యాహ్నం దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ చేపట్టారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కోలాట ప్రదర్శన భక్తులను అలరించింది.

నేటి నుంచి ప్రతిష్ఠామహోత్సవాలు

రాచర్ల, న్యూస్‌టుడే: మండలంలోని జేపీ చెరువు గ్రామంలో నూతనంగా నిర్మించిన పట్టాభిరామస్వామి ఆలయ ప్రతిష్ఠ పూజలు ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు. 26న విగ్రహ ప్రతిష్ఠ ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 26న ఎడ్ల బల ప్రదర్శన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

కనిగిరి, న్యూస్‌టుడే: ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఎక్కడా లోటుపాట్లు తలెత్తకుండా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. కనిగిరి పట్టణంలోని ఎంఎస్ఎం డిగ్రీ, నేతాజీ, కృష్ణచైతన్య, ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రాల్లో సుమారు 1,200 మంది పరీక్ష రాశారు. మొదటి రోజు కావడంతో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు, అధ్యాపకులు రావడంతో ఆయా కేంద్రాల వద్ద సందడి నెలకొంది. అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. ▶ కంభం: మొత్తం నాలుగు కేంద్రాల్లో పరీక్ష నిర్వహించారు. 1,549 మందికి 1437 మంది హాజరయ్యారు. ఎస్సై శివకృష్ణారెడ్డి కేంద్రాలను పరిశీలించారు. ▶ సి.ఎస్.పురం: కస్తూర్బా విద్యాలయం కేంద్రానికి 140 మందిని కేటాయించగా 126 మంది పరీక్ష రాసినట్లు పర్యవేక్షకులు గుత్తి రమణయ్య, డీవో బ్రహ్మయ్యలు తెలిపారు. పామూరు సీఐ శ్రీనివాసరావు, ఎస్సై వెంకటేశ్వరనాయక్ కేంద్రాన్ని సందర్శించారు. ▶ గిద్దలూరు పట్టణం: ఇక్కడ ఏర్పాటు చేసిన మూడు కేంద్రాల్లో 733 మందికి గానూ 669 మంది హాజరయ్యారు. ▶ పామూరు: ఆదిత్య, ఒమేగా, ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించగా... 733 మందికి 678 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు. సీఐ మాకినేని శ్రీనివాసరావు బందోబస్తు పర్యవేక్షించారు.

కనిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులు

ఊరిస్తున్న డీఎస్సీ ప్రకటన!

☛ ఔత్సాహిక అభ్యర్థుల్లో ఆనందం

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ వేసి 16 వేల పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసింది. ప్రస్తుతం మరో అడుగు ముందుకేసి ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని చెప్పడం... ఉగాదికి 3,600 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని స్వయానా విద్యాశాఖామంత్రి లోకేశ్ తాజాగా ప్రకటించడంతో ఔత్సాహిక అభ్యర్థుల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో డీఎస్సీ కోచింగ్‌కు రాష్ట్రస్థాయిలోనే పేరున్న కనిగిరి పట్టణంలో శిక్షణ తీసుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అభ్యర్థులతో సందడి నెలకొంది. 'న్యూస్‌టుడే' వారిని పలకరించగా పలువురు తమ అభిప్రాయాలను ఇలా పంచుకున్నారు. – న్యూస్‌టుడే, కనిగిరి

ఉమ్మడి జిల్లాకు ప్రాధాన్యమివ్వాలి...

2020 నుంచి సిద్ధమవుతున్నా. మొన్నటి డీఎస్సీలో అవకాశం చేజారింది. ఉగాదికి వచ్చే ప్రకటనలో కచ్చితంగా విజయం సాధిస్తానన్న నమ్మకం ఉంది. రానున్న డీఎస్సీలో ఉమ్మడి జిల్లాకు ప్రాధాన్యమిచ్చి ఎక్కువ పోస్టులు కేటాయించాలన్నది మా విజ్ఞప్తి. – మండ్లా ప్రసాద్, కనిగిరి

ఆనందంగా ఉంది...

ఉపాధ్యాయ పోస్టు సాధించాలన్న లక్ష్యంతో గత ఆరేళ్లుగా సిద్ధమవుతున్నాను. గత ఏడాది ప్రకటన వచ్చినా అనుకున్న స్థాయిలో రాణించలేక అవకాశం కోల్పోయాను. ఉగాదికి కొత్త డీఎస్సీ ప్రకటన ఇస్తామని విద్యాశాఖా మంత్రి లోకేశ్ ప్రకటించడం ఆనందంగా ఉంది. ఈసారి ఎలాగైనా కొలువు సాధించాలన్న పట్టుదలతో శిక్షణ తీసుకుంటున్నాను.
– మారెళ్ల వెంకటసాయిరాం, పాలేటిపల్లి

కొలువు సాధిస్తా...

మొన్నటి మెగా డీఎస్సీతో ఏళ్లుగా నిరీక్షిస్తున్న వేలాది మంది అభ్యర్థుల కల నెరవేరింది. నాకు త్రుటిలో అవకాశం చేజారింది. ఈసారి ఎలాగైనా ఉపాధ్యాయ కొలువు సాధించాలన్న లక్ష్యంతో సిద్ధమవుతున్నాను. మిత్రుల సహకారమూ బాగుంది. ఉద్యోగం సాధించే ఇంటికి వెళ్తా. – గుర్రపుశాల వెంకటేశ్వర్లు, రాజంపల్లి

ప్రభుత్వానికి కృతజ్ఞతలు...

ఉపాధ్యాయ కొలువులు సాధించాలని నాలా వేలాది మంది అభ్యర్థులు కలలు కంటున్నారు. మా ఆకాంక్షలు నెరవేర్చేలా ఏటా పోస్టులు భర్తీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం గొప్ప విషయం. ఈ విషయంలో ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాం. ప్రస్తుతం ఓ గది అద్దెకు తీసుకుని మిత్రులతో కలిసి సిద్ధమవుతున్నా.
– సింగం మల్లేశ్వరరావు, కొండారెడ్డిపల్లి

విద్యా ప్రణాళికలపై సమీక్ష

విద్యా సామర్థ్యాలను పరిశీలిస్తున్న పీడీ అనిల్‌కుమార్

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: కస్తూర్బా విద్యార్థినుల భద్రత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సమగ్ర శిక్షా అభియాన్ జిల్లా ప్రాజెక్టు అధికారి అనిల్‌కుమార్ హెచ్చరించారు. సి.ఎస్.పురం విద్యాలయాన్ని సోమవారం తనిఖీ చేశారు. ఇంటర్ పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో ఆ విద్యార్థులతో మాట్లాడారు. అనవసర ఆందోళనలకు గురికాకుండా పరీక్షలు బాగా రాయాలని సూచించారు. పదో తరగతి విద్యార్థుల వంద రోజుల ప్రణాళిక అమలు తీరును సమీక్షించారు. వసతుల విషయంలో లోపాలు తలెత్తితే బాధ్యులపై చర్యలు తప్పవని సిబ్బందికి స్పష్టం చేశారు. ప్రిన్సిపల్ షేక్ రేష్మ, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు

పి.సి.పల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు తీసుకున్నారని తెదేపా మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య తెలిపారు. 25న మార్కాపురంలో జరగనున్న ముఖ్యమంత్రి సభకు అందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను ఆహ్వానించాలని కోరారు. జిల్లా బీసీసెల్ నాయకులు బ్రహ్మయ్య, క్లస్టర్ ఇన్‌ఛార్జి ప్రతాప్, నేరేడుపల్లి సర్పంచి మల్లికార్జున, నాయకులు హనుమారెడ్డి, నాగేంద్రబాబు, మాల్యాద్రి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన విద్యుత్తు స్తంభాల ఏర్పాటు

పామూరు, న్యూస్‌టుడే: రాచూరి వారి వీధిలో శిథిలావస్థకు చేరిన విద్యుత్తు స్తంభాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేస్తున్నారు. సమస్యను తెదేపా నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షుడు హరీష్... ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో నూతన స్తంభాలు మంజూరు చేయించారు. సోమవారం ప్రారంభమైన పనులను ఏడీ కృష్ణారెడ్డి పర్యవేక్షించారు. సాంబయ్య, రామారావు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

పామూరు, న్యూస్‌టుడే: వగ్గంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో ప్రతిభ చూపిన ఎనిమిది మంది విద్యార్థులకు మానవత సంస్థ సభ్యులు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఒక్కొక్కరికి రూ.500 చొప్పున మొత్తం రూ.నాలుగు వేలు, జ్ఞాపిక, ప్రశంసాపత్రాలు అందజేశారు. వెండిదండి వెంకటేశ్వరరెడ్డి, సాల్మన్‌రాజు, సంస్థ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నారాయణస్వామి ఆలయ ఆదాయం లెక్కింపు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానానికి ఆదివారం వివిధ రూపాల్లో రూ.2,46,751 ఆదాయం లభించినట్లు ఈవో ఎస్.నరసింహబాబు తెలిపారు. దర్శనం, అభిషేకం టికెట్లు, లడ్డూ ప్రసాదం అమ్మకాలు; శాశ్వత అన్నదాన పథకం, మహా ప్రాకార నిర్మాణానికి విరాళాల రూపంలో ఈ మొత్తం వచ్చినట్లు వివరించారు.

విజ్ఞాన యాత్రలతో పిల్లలకు మేలు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: వృత్తి విద్య కోర్సులతో మంచి ఉపాధి అవకాశాలు సొంతం చేసుకోవచ్చని సి.ఎస్.పురం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని షేక్ ఖాదరున్నీసా బేగం తెలిపారు. పీఎంశ్రీలో భాగంగా 9, 10 తరగతుల విద్యార్థులను సోమవారం విజ్ఞాన యాత్రకు తీసుకెళ్లారు. కనిగిరిలోని 132 కేవీ విద్యుత్తు ఉప కేంద్రం, సూపర్ మార్కెట్‌ను సందర్శించారు. అక్కడ జరిగే కార్యకలాపాలను వివరించారు. వృత్తి విద్య శిక్షకులు ఎం.రవి, పి.మహేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కృషి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: ముస్లిం మైనార్టీలకు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డిని కలిసి రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ ఛైర్మన్ షేక్ మౌలానా ముస్తాక్ అహమ్మద్ విన్నవించారు. ఎమ్మెల్యేను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలు చర్చించారు. మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని... అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఛైర్మన్‌ను సన్మానించారు. ఏఎంసీ ఛైర్మన్ బైలడుగు బాలయ్య, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అశోక్‌రెడ్డితో మాట్లాడుతున్న మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ ముస్తాక్ అహమ్మద్

చెత్త రహిత గ్రామాలే లక్ష్యం

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: చెత్త రహితంగా గ్రామాలను తీర్చిదిద్దాలని ఉప ఎంపీడీవో వి.బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. పంచాయతీలకు సరఫరా చేసిన చెత్త సేకరణ రిక్షాలు, డబ్బాలను... తెదేపా మండల అధ్యక్షుడు బి.రమేష్‌తో కలిసి సోమవారం పంపిణీ చేశారు. 23 పంచాయతీలకు 28 రిక్షాలు వచ్చినట్లు తెలిపారు. క్లాప్ మిత్రలు తమ విధులను సమర్థంగా నిర్వహించాలన్నారు. సొసైటీ అధ్యక్షుడు సీహెచ్.వెంకటరెడ్డి, నాయకులు మాలకొండయ్య, ఎం.శ్రీనివాసులు, బి.వెంకటాద్రి, ఆర్.వెంకటేశ్వర్లు, పంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

రిక్షాలను ప్రారంభిస్తున్న ఉప ఎంపీడీవో బ్రహ్మానందరెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు రమేష్

పాములు.. పర్యావరణ హితకారులు

తర్లుపాడు, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో 'పాములు..పర్యావరణ హితకారులు' అన్న అంశంపై స్నేక్ క్యాచర్ నిరంజన్ సోమవారం అవగాహన కల్పించారు. వివిధ రకాల పాములను ప్రదర్శించారు. వాటి జీవన విధానాన్ని పిల్లలకు తెలియజేశారు. విష, విషరహిత పాములను గుర్తించే పద్ధతిని ప్రయోగాత్మకంగా వివరించారు. రైతులకు స్నేహితులుగా ర్యాట్‌స్నేక్స్ ఉంటాయని... వాటివల్ల ఎలుకల సంఖ్య తగ్గి పంటలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. పాము కాటుకు గురైతే తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాముల గురించి వివరిస్తున్న స్నేక్ క్యాచర్ నిరంజన్

ఆసుపత్రికి పరికరాలు వితరణ

బేస్తవారపేట, న్యూస్‌టుడే: బేస్తవారపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన పలు పరికరాలను అమరావతికి చెందిన ఎస్‌బీఐ, అవేర్ గ్రూప్ సంస్థలు సమకూర్చాయి. సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ఈ వితరణ చేపట్టాయి. బ్యాంకు బేస్తవారపేట శాఖ మేనేజర్ బి.శివకుమార్, అవేర్ సంస్థ సమన్వయకర్త కృష్ణ పడాల్, వైద్యురాలు డాక్టర్ కావ్య, సీహెచ్‌వో తులసి ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య పరికరాలు, ఇతర సామగ్రి అందజేస్తున్న ఎస్‌బీఐ, అవేర్ సంస్థ ప్రతినిధులు

26న కనిగిరిలో ఏపీటీఎఫ్ ధర్నా

సి.ఎస్.పురం: పీఆర్సీని నియమించి జులై 2023 నుంచి వర్తింపజేయాలని, 30 శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని ఏపీటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కనిగిరిలో 26న చేపట్టనున్న ధర్నాలో ఉపాధ్యాయులంతా పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.శ్రీనివాసులు, ఆనంద్‌బాబు కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు చాలావరకు అపరిష్కృతంగానే ఉన్నాయన్నారు. తెలుగు మాధ్యమం కొనసాగించాలని, ఆరోగ్య కార్డులను సమర్థవంతంగా నిర్వహించాలని, ఎంఈవోల బడిలీలు చేపట్టాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కనిగిరి : 8008574114

గిద్దలూరు పట్టణం : 8008574135

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: **అర్ధవీడు:** పాపినేనిపల్లి సచివాలయం సమీప వీధిలో సీసీ రోడ్డుకు అనుసంధానంగా కల్వర్టు నిర్మించక... వర్షాల సమయంలో నీరు నిలిచి లోతట్టు గృహాల్లోకి చేరుతోంది. – స్థానికులు
✓: కల్వర్టు నిర్మించి సమస్య పరిష్కరిస్తాం.
– శ్రీకాంత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి

?: **అర్ధవీడు:** మాగుటూరు సుగాలితండాలో కాలువలు లేక వీధుల్లోనే మురుగు నిలిచి అవస్థలు పడుతున్నాం. – బాలునాయక్
✓: ప్రతిపాదనలు పంపాం. అనుమతులు రాగానే కాలువలు నిర్మిస్తాం.
– నరేష్, పంచాయతీ కార్యదర్శి

?: **కనిగిరి:** వెంకటేశ్వర థియేటర్ నుంచి గార్లపేట రోడ్డులోకి వెళ్లే సీసీ రోడ్డు దెబ్బతిని.. వాహనదారులు, పాదచారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. – ప్రసాద్‌కుమార్
✓: రోడ్డును పరిశీలించి మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం.
– కోటేశ్వరరావు, మున్సిపల్ ఏఈ

?: **హనుమంతునిపాడు:** కొండారెడ్డిపల్లి నుంచి హెచ్‌ఎంపాడుకు వచ్చే పైపులైను దెబ్బతిని కలుషిత జలాలు సరఫరా అవుతున్నాయి. – ఎం.వెంకటేశ్వర్లు
✓: పైపులైను బాగు చేసి సమస్య లేకుండా చూస్తాం. – శ్రీకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

సేద్యానికి నిధులు పెంచాలని వినతి

బేస్తవారపేట: వ్యవసాయ, అనుబంధ రంగాలకు రాష్ట్ర బడ్జెట్‌లో పది శాతం నిధులు కేటాయించాలని ఏపీ రైతు సంఘం గిద్దలూరు నియోజకవర్గ కార్యదర్శి పుల్లయ్య, సహాయ కార్యదర్శి జోసెఫ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఉచిత పంటల బీమా ఎత్తివేత, ప్రకృతి విపత్తుల సహాయ నిధి ఖాళీ కావడం రైతులను అభద్రతకు గురిచేయడమేనని పేర్కొన్నారు. ఎన్నికల హామీ మేరకు నూతన కౌలు చట్టాన్ని అమలు చేయాలని కోరారు.

వెలిగొండకు నిధులు కేటాయించాలని నిరసన

పామూరు, న్యూస్‌టుడే: వెలిగొండ ప్రాజెక్టుకు రూ.2 వేల కోట్లు కేటాయించి నిర్వాసితులకు ఆర్‌ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొమ్మలపాటి మాల్యాద్రి డిమాండ్ చేశారు. ఈ మేరకు పామూరులోని మమ్మీడాడీ కూడలిలో సోమవారం నిరసన చేపట్టారు. వెలిగొండతోనే మార్కాపురం జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు తాగు, సాగు నీటి ఇక్కట్లు తీరుతాయన్నారు. జూన్ నాటికి నీరిస్తామని ప్రభుత్వం చెబుతున్నా బడ్జెట్‌లో రూ.396 కోట్లే కేటాయించడం తగదన్నారు. నూతన జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలన్నారు. ఖాదర్ బాషా, సయ్యద్ షర్మిల, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

హెచ్‌యల్‌సి కందుకూర్ బ్రాంచి-64471, గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్, కందుకూర్, యస్‌పియస్‌ఆర్ నెల్లూరు-జిల్లా

ముందస్తు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8 (5) మరియు (6) ప్రకారము ఫైనాన్షియల్ అస్సెట్స్ యొక్క సెక్యూరిటైజేషన్ మరియు రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ప్రకారం విక్రయానికి సంబంధించిన నోటీసు

ఋణగ్రహీత చిరునామా: శ్రీ పచ్చిపులుసు శ్రీకాంత్, తండ్రి: ప్రసాదరావు, డోర్ నెం. 4-91, పాత పోస్టాఫీస్ రోడ్, పామూరు-పోస్టు మరియు మండలం, ప్రకాశం జిల్లా-523108.
హామీదారు చిరునామా: శ్రీ పచ్చిపులుసు చంద్రకాంత్, తండ్రి: ప్రసాదరావు, డోర్ నెం. 4-91, పాత పోస్టాఫీస్ రోడ్, పామూరు-పోస్టు మరియు మండలం, ప్రకాశం జిల్లా-523108.
యన్‌పిఏ లోన్ అకౌంట్ నెం హోమ్ లోన్: 30866553730

మీరు పామూరు ఎడిబి బ్రాంచి, పామూరు మండలం, ప్రకాశం జిల్లాలో హోమ్ లోన్ సౌకర్యాన్ని పొందియున్నారు. ఖాతా నియమ నిబంధనల ప్రకారం లేనందున షెడ్యూల్‌లోని ఆస్థిని తనఖా చేయబడినది.

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం-2002 ప్రకారం భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(2) 9వ నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ది:22-10-2025వ తేదీ నాటికి రూ.2,44,770/- (అక్షరాల రెండులక్షల నలభైనాలుగువేల ఏడువందల డెబ్బై రూపాయిలు మాత్రమే)** మరియు వడ్డీ, ఖర్చులతో సహా **శ్రీ పచ్చిపులుసు శ్రీకాంత్,** తండ్రి: ప్రసాదరావు, డోర్ నెం. 4-91, పాత పోస్టాఫీస్ రోడ్, పామూరు-పోస్టు మరియు మండలం, ప్రకాశం జిల్లా-523108 వారు బకాయి చెల్లించుటలో విఫలమైనందున సెక్షన్ 13(4) రూల్ 8(1) ప్రకారం స్వాధీనత చేసుకొనబడినది. స్వాధీనత ప్రకటన (ఈనాడు తేది:18-01-2026 న మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ది:18-01-2026 న) పత్రికా ప్రకటన రూల్స్ 8(2) ప్రకారం ప్రచురించడమైనది.

ది:22-10-2025 తేది నోటీసులో డిమాండ్ చేసిన విధంగా బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల వ్యవధిలో తిరిగి చెల్లించకుంటే దిగువ వివరించిన విధంగా బ్యాంకుకు తనఖా పుంచబడిన ఆస్తిని ప్రజల నుండి టెండర్లను / కొటేషన్లను ఆహ్వానించటం ద్వారా ఈ-వేలం / పబ్లిక్ ఆక్షన్‌లో విక్రయించబడుతుందని తెలియజేయుటమైనది. విక్రయమునకు సంబంధించిన ఆస్థి వివరము దిగువ పొందుపరచబడినవి.

తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరము

(ఈ ఆస్థి యొక్క రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నెం.7692/2007, తేది:28.11.2007)

ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్, కనిగిరి సబ్ రిజిస్ట్రేషన్, పామూరు మండలం మరియు పామూరు గ్రామ పంచాయితీ, సర్వే నెం.6/110 లోని 133.33 చ॥గ॥ల ఆస్థి శ్రీ పచ్చిపులుసు శ్రీకాంత్, తండ్రి: ప్రసాదరావు గారికి చెందిన ఆస్తికి **హద్దులు: తూర్పు:** ఐలూరి మహాలక్ష్మమ్మ మరియు ఇతరుల స్థలం, **దక్షిణం:** పంచాయితీ రోడ్డు, **పడమర:** దుగ్గిన వెంకట సుబ్బయ్య యొక్క స్థలం, **ఉత్తరం:** పంచాయితీ రోడ్డు.

ప్రదేశం: కందుకూరు
తేది : 21-02-2026

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వై.పాలెం: గిరిజన గురుకుల జూనియర్ కళాశాల కేంద్రం వద్ద...

పెద్దదోర్నాల ప్రభుత్వ జూ. కళాశాల వద్ద నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు

తొలిరోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పరీక్షలు సోమవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మార్కాపురం జిల్లాలోని మార్కాపురం, వైపాలెం, కనిగిరి, గిద్దలూరు నియోజకవర్గాలోని 31 సెంటర్లలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యాయని ఆర్ఐవో ఆంజనేయులు తెలిపారు. సోమవారం జరిగిన పరీక్షకు మార్కాపురం నియోజకవర్గంలో 1910 మందికి 1792, వైపాలెం నియోజకవర్గంలో 1857 మందికి 1691 మంది హాజరైనట్లు పేర్కొన్నారు.

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏపీ గిరిజన గురుకుల జూనియర్ కళాశాల, గౌతమి, వాగ్దేవి కళాశాల్లో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలిలో ప్రభుత్వ, శ్రీవీరిశెట్టి, శ్రీవివేకానంద జూనియర్ కళాశాల కేంద్రాల్లో సోమవారం నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఆయా కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ విధించారు. పొదిలి ఎస్సై ఎస్.రాజేష్ కేంద్రాలను పరిశీలించారు. మూడు కేంద్రాల్లో 690 మంది విద్యార్థులను పరీక్షకు కేటాయించారు. మొదటిరోజు కావడంతో విద్యార్థులకు తోడుగా తల్లిదండ్రులు సైతం కేంద్రాల వద్దకు వచ్చారు.

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పెద్దదోర్నాల ప్రభుత్వ జూనియర్ కళాశాల, వసంత జూనియర్ కళాశాల, కస్తూర్బా గాంధీ విద్యాలయం, మోట్ల మల్లికార్జునపురంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులతో పాటు పెద్దారవీడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పరీక్షలు రాశారు. 390 మంది పరీక్ష రాసినట్లు ప్రిన్సిపల్ మహాలక్ష్మమ్మ తెలిపారు.

పొదిలి: ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థులు

మార్కాపురంలో పరీక్ష రాసి బయటకొస్తూ..

మార్కాపురం

• మార్కాపురం • యర్రగొండపాలెం

పొదిలి వేలం కేంద్రం అధికారి బాధ్యతల స్వీకరణ

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి పొగాకు వేలం కేంద్రం నిర్వహణాధికారిగా కె.రాజగోపాల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కందుకూరు కేంద్రంలో పనిచేస్తూ బదిలీపై పొదిలి వచ్చారు. పొగాకు రైతు ఎస్.చంద్రశేఖర్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313

యర్రగొండపాలెం : 8008552658

అగ్ని ప్రమాదాల కట్టడికి ముందస్తు చర్యలు

❒ మార్కాపురం అగ్నిమాపక శాఖ అధికారి రామకృష్ణతో 'న్యూస్‌టుడే'..

న్యూస్‌టుడే, మార్కాపురం:

మార్కాపురం ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ తోనే జరుగుతున్నాయి. వాటిని నివారించడానికి కంపెనీల యజమానులు.. పెద్ద పెద్ద భవంతుల నిర్వాహకులు, ఇంటి యజమానులు తప్పనిసరిగా ఈ వేసవిలో అప్రమత్తంగా ఉండాలి. లేదంటే అగ్నిప్రమాదాలు జరిగితే నష్టం తీవ్రత ఎక్కువగా ఉంటుంది. మావంతు ప్రయత్నంగా ప్రమాదాల కట్టడికి ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నాం.. అని మార్కాపురం అగ్నిమాపకశాఖ అధికారి రేగలగడ్డ రామకృష్ణ అన్నారు. ఈ వేసవిలో ఇక్కడ అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. దీంతో అగ్ని ప్రమాదాల తీవ్రత కూడా ఎక్కువే. ఈ నేపథ్యంలో మార్కాపురం అగ్నిమాపకశాఖ ఎలాంటి చర్యలు తీసుకోబోతోందనే విషయమై అధికారి రామకృష్ణతో 'న్యూస్‌టుడే'తో ముఖాముఖి నిర్వహించింది. ఆ వివరాలు..

ముఖాముఖి

సకాలంలో స్పందిస్తున్నాం..

మార్కాపురం అగ్నిమాపకశాఖ అధికారి కార్యాలయం పరిధిలో మార్కాపురం, తర్లుపాడు, పెద్దారవీడు, కొనకనమిట్ల, పొదిలి, దోర్నాల పరిధిలోని కొన్ని గ్రామాలు ఉంటాయి. ప్రమాదాలు జరిగినప్పుడు సకాలంలో వెళ్లి బాధితులకు అండగా నిలుస్తున్నాం.

సిబ్బందికి, నీటికి కొరత లేదు

ఈ కార్యాలయం పరిధిలో అధికారితో పాటు 17 మంది సిబ్బంది ఉన్నారు. సిబ్బంది కొరత లేదు. కేంద్రంలో బోరుతో పాటు నీటి నిల్వ కేంద్రం (సంపు) ఉంది. నీటికి కొరత లేదు. అత్యవసర సమయాల్లో నీటి అవసరం ఎక్కువగా కావాల్సి వచ్చినప్పుడు సర్వీసింగ్ కేంద్రాలు ఉన్నాయి.

తరచూ విద్యుత్తు తీగలను చెక్ చేయాలి

మార్కాపురం డివిజన్‌లోని 15 మండలాల్లో ఎక్కువగా అగ్నిప్రమాదాలు విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తోనే సంభవిస్తున్నాయి. అందుకని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అంతర్గతంగా ఏర్పాటు చేసుకునే విద్యుత్తు తీగలు ఎప్పటికప్పుడు సక్రమంగా ఉన్నాయో లేదో చూసుకోవాలి. కనుక కనీసం 10 ఏళ్లకు ఒక్కసారి విద్యుత్తు వైరింగ్ మార్చుకోవాలి.

ఎండుటాకులను తొలగించండి..

వేసవిలో ఎండుటాకులు ఎక్కువగా రాలినప్పుడు వేడికి మంటలు రేగే ప్రమాదం ఉంది. కాబట్టి ఎండుటాకులను ఎప్పటికప్పుడు తొలగించాలి. అంతేకాకుండా పొలాల చుట్టూ ఉండే కంచెకు ఎండు గడ్డితో పాటు ఎండిపోయిన కర్ర ఉండకుండా చూసుకోవాలి.

● వేసవి వచ్చిందంటే పిల్లలు, యువకులు చెరువులు, కుంటల్లో ఈతకు వెళ్తారు. లోతు తెలియక, ఈత రాక మృత్యువాత పడే వీలుంటుంది. కాబట్టి మొదట ఈత నేర్పాలి. చెరువులు, కుంటల వద్ద ప్రత్యేక నిఘా పెడతాం.

అప్పుడు ఒప్పించాం.. ఇప్పుడు మెప్పిద్దాం

● సీఎం సభ విజయవంతానికి పిలుపు

పొదిలి, న్యూస్‌టుడే: మార్కాపురం జిల్లా ఏర్పడిన తరువాత తొలిసారి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాకు వస్తున్నందున బహిరంగ సభకు భారీగా తెదేపా నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పొదిలిలో పొదిలి, కొనకనమిట్ల మండలాల తెదేపా నాయకులు, కార్యకర్తల అత్యవసర సమావేశంలో మాట్లాడారు. ప్రత్యేక జిల్లా ఆవశ్యకతను సీఎంకు తెలియజేసి ఒప్పించాం, ఇప్పుడు ఆయనను మెప్పించాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. రెండు మండలాల నుంచి 20 వేల మంది కార్యకర్తలు హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో ఏఎంసీ ఛైర్మన్ సయ్యద్ ఇమాంసాహెబ్, మర్రిపూడి ఎంపీపీ వాక వెంకటరెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి జి.భాస్కర్, మండలపార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

వై.పాలెం: గోడ ప్రతిని ఆవిష్కరిస్తున్న నాయకులు

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: ఈనెల 25న జరిగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను జయప్రదం చేసేందుకు ప్రతి కార్యకర్త తరలిరావాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. జిల్లాకు మొదటిసారి వస్తున్నందున ఘన స్వాగతం పలకాలన్నారు. ఈ సందర్భంగా పర్యటనకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

వెలిగొండకు నిధులు కేటాయించాలని నిరసన

నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

కార్మికుల ధర్నాలతో దద్దరిల్లిన కలెక్టరేట్

మార్కాపురం, న్యూస్‌టుడే:

మార్కాపురం కలెక్టరేట్ సోమవారం ధర్నాలతో దద్దరిల్లింది. స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం మీ కోసం కార్యక్రమాన్ని కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా కంభం మండలంలోని కందులాపురం గ్రామానికి చెందిన మదర్ థెరిసా కాలనీకి చెందిన వాసులు ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. 18 ఏళ్లుగా గ్రామంలో కాలనీకి అప్రోచ్ రోడ్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పేర్కొంటూ కార్యాలయం ముందు బైఠాయించారు. కార్యాలయం నుంచి బయటకు వచ్చిన ఆర్డీవోతో ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు పానుగంటి షాలేంరాజ్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మందాటి పీటర్, ఎన్.జయరాజ్, దారివేముల రమేష్, కాలనీవాసులు సల్మాన్, కృపాశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

❒ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని నాయకులు, కార్మికులు ధర్నా నిర్వహించారు. ❒ రైతు సంఘం జిల్లా నాయకుడు గాలి వెంకటరామిరెడ్డితో పాటు నాయకుడు బి.రామిరెడ్డిలతో పాటు రైతులు కలిసి మార్కాపురం జిల్లాకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టాలని వినతిపత్రం అందజేశారు. ❒ మార్కాపురం ప్రాంతంలో మట్టి అక్రమ రవాణ జోరుగా జరుగుతుందని రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ❒ మార్కాపురం చెరువులో ఉన్న ఆక్రమణలను తక్షణమే తొలగించాలని రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులు, కందులాపురం గ్రామస్థులు

రోడ్లపై గోవులు.. ప్రమాద హేతువులు

మార్కాపురం పట్టణ ప్రధాన రహదార్లలో ఆవులు గుంపులు గుంపులుగా సంచరిస్తుండడంతో ప్రయాణదారులు అవస్థలు పడుతున్నారు. ఆహారం కోసం రోడ్ల వెంట తిరుగాడుతూ ప్రమాదాలకు హేతువులవుతున్నాయి. రాత్రి వేళల్లో వెలుతురు కనపడక ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, బస్సులు సైతం ఆవులను తప్పించబోయి ప్రమాదాలకు గురి అవుతున్నాయి. మున్సిపల్ అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని పురవాసులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, మార్కాపురం గ్రామీణం

ఒకటేమో వేగవంతం.. రెండోది నిస్తేజం

దోర్నాల మండలంలో గంటవానిపల్లె, బోడేనాయక్ తండా పంచాయతీల్లో పంచాయతీ భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయి. ఒక్కొక్క భవన నిర్మాణానికి రూ.32 లక్షలు ఖర్చు చేయనున్నారు. గంటవానిపల్లెలో నాయకులు స్థల సేకరణలో అధికారులకు సహకరించడంతో పంచాయతీ భవన నిర్మాణ పనులు చకచకా జరుగుతున్నాయి. అదే సమయంలో ...బోడేనాయక్ తండాలో నాయకుల మధ్య ఉన్న మనస్పర్థలు స్థల సేకరణకు అడ్డంకిగా నిలిచాయి. వారు స్థల సేకరణలో అధికారులకు సహకరించకపోవడంతో పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి నోచుకోలేదు. –న్యూస్‌టుడే, పెద్దదోర్నాల

గంటవాని పల్లెలో సాగుతున్న భవన నిర్మాణం

గాడ్గేబాబా సేవలు మరువలేనివి

మార్కాపురం, న్యూస్‌టుడే: స్వచ్ఛ భారత్ స్ఫూర్తి ప్రదాత సంత్ గాడ్గే బాబా సేవలు దేశానికి మరువలేనివని.. ఆయన ఎంతో మందికి ఆదర్శమని భాజపా రాష్ట్ర నాయకులు ఏలూరి రామచంద్రారెడ్డి, రాజా శ్రీకాంత్ అన్నారు. సోమవారం స్థానిక భాజపా కార్యాలయంలో సంత్ గాడ్గే బాబా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్వచ్ఛత, సామాజిక సేవ, మానవత విలువల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు అన్నారు. కార్యక్రమంలో భాజాపా అసెంబ్లీ కన్వీనర్ పి.వి.కృష్ణారావు, నాయకులు షేక్ షబానా, సుబ్బారావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సంత్ గాడ్గేబాబా చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న భాజపా రాష్ట్ర, జిల్లా నాయకులు

ప్రత్యేక అవసరాల పిల్లలపై శ్రద్ధ

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: భవిత కేంద్రానికి వచ్చే దివ్యాంగ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంఈవో-2 టి.రాజశేఖరెడ్డి అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో సోమవారం ప్రత్యేక అవసరాల విద్యార్థులకు నిర్వహించిన ఫిజియోథెరపీ క్యాంపును ఆయన పరిశీలించారు. క్రమంతప్పకుండా కేంద్రానికి హాజరయ్యేలా చర్యలు తీసుకుని వారి ఎదుగుదలకు తోడ్పాటునందించాలని తల్లిదండ్రులను ఆయన కోరారు. కార్యక్రమంలో ఫిజియోథెరపీ వైద్యులు అంకారావు, ఐఈఆర్టీలు బాల విజయ, నాసిర్, ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వం ఎన్నికల హామీలు నెరవేర్చాలి

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ప్రభుత్వం మానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలుపరచాలని కోరుతూ రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) ఆధ్వర్యంలో ఈ నెల 25న విజయవాడ ధర్నాచౌక్‌లో తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశానాయక్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కార్యాలయంలో సమావేశమై మాట్లాడుతూ 11వ పీఆర్సీలోని బకాయిల చెల్లింపు, 12వ పీఆర్సీ కమిటీ నియామకం, మధ్యంతర భృతి ప్రకటన తదితర హామీల అమలు కోసం చేస్తున్న పలు దశల పోరాటాల్లో భాగంగా మూడో దశలో నిర్వహిస్తున్న ఛలో విజయవాడలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్యకర్తలు పాల్గొనాలన్నారు. అనంతరం కార్యాలయ ఆవరణలో కరపత్రాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో టీఎస్కే ప్రసాద్, శ్యామ్యూల్, తిరుపతినాయక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం కార్యాలయంలో కరపత్రాలను చూపుతున్న ఎస్టీయూ సభ్యులు

పాములు.. పర్యావరణ హితకారులు

తర్లుపాడు, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 'పర్యావరణంలో వన్యప్రాణుల హితం ఏ మాత్రం' అనేదానిపై విద్యార్థులకు మార్కాపురం స్నేక్ క్యాచర్ నిరంజన్ అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'పాములు..పర్యావరణ హితకారులు' అనే అంశంపై ప్రత్యేక అవగాహన చేశారు. అందులో భాగంగా వివిధ రకాల పాములను విద్యార్థుల ముందు ప్రదర్శించారు. వాటి జీవన విధానంపై సవివరంగా పిల్లలకు తెలియజేశారు. విషరహిత పాములు, విషపూరిత పాములు వాటిని గుర్తించే పద్ధతిని ప్రయోగాత్మకంగా ప్రదర్శనలో చూపించి వివరించారు. రైతులకు స్నేహితులుగా ర్యాట్‌స్నేక్స్ ఉంటాయని వాటివల్ల ఎలుకల సంఖ్య తగ్గించడంతో ఎంతో ఉపయోగకరమన్నారు. పాము కాటుకు నాటు వైద్యం కాకుండా ప్రథమ చికిత్స ఆసుపత్రిలో పాలీవీనమ్ అనే మందును తీసుకోవాలన్నారు. పాములు కనిపించిన వెంటనే వాటిని సంరక్షించేందుకు తీసుకోవాల్సిన చర్యలతోపాటు వ్యక్తులు తీసుకోవాల్సిన జాగ్రతలపై అవగాహన చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పాముల గురించి వివరిస్తున్న స్నేక్ క్యాచర్ నిరంజన్

రజక విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలిలో రజక విద్యాసేవా సంక్షేమ సంఘం, ఉద్యోగ, ఉపాధ్యాయుల డైరీని సోమవారం ఆ సంఘం ఏపీ, తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు దేవలూరి శంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభ కలిగి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సంఘం తరపున చదువుల కోసం ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఏడాది కొంత మంది విద్యార్థులకు ప్రోత్సాహక నగదు అందజేసి వారి చదువు మధ్యలో ఆగిపోకుండా చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాయల కాశిబాబు, ఆర్.సుబ్బారావు, తిరుపతయ్య, శ్రీను, కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



డైరీని ఆవిష్కరిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు శంకర్

డాక్టరేట్ ప్రదానం

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల్లో పొలిటికల్ సైన్స్ అధ్యాపకులుగా పనిచేస్తున్న కాకర్ల శ్రీనివాసరావుకు ఇటీవల తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్ ప్రదానం చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకంపై ఆయన పరిశోధన జరిపినందుకు డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాల్లో ఆయనను ప్రిన్సిపల్ శ్రీధర్‌నాయుడు, వైస్ ప్రిన్సిపల్ ప్రదీప్, అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

ప్రతిభావంతులకు బహుమతుల అందజేత

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: పదో తరగతి ప్రి ఫైనల్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంఈవో-2 టి.రాజశేఖరెడ్డి తన సొంత డబ్బుతో సోమవారం బహుమతులను అందించారు. సొంత డబ్బులతో పరీక్ష అట్ట, జామెట్రీ బాక్స్, పెన్‌ను అందజేశారు.

అధ్వాన రోడ్లకు మరమ్మతులు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి పట్టణంలోని మార్కాపురం అడ్డరోడ్డు నుంచి చిన్నబస్టాండ్ వరకు దెబ్బతిన్న రోడ్లకు అధికారులు మరమ్మతులు చేయిస్తున్నారు. పట్టణంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. పలుచోట్ల పడిన గుంతలు రోజురోజుకు పెద్దవవుతుండటంతో ప్రయాణికులు మరింత ఇబ్బంది పడుతున్నారు. ఎట్టకేలకు మెయింటెనెన్స్ గ్రాంట్‌లో ఉన్న నిధులతో పట్టణంలో దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేయిస్తున్నట్లు ఆర్ అండ్ బి ఏఈ స్రవంతి తెలిపారు. దీంతో తాత్కాలికంగానైనా సమస్య పరిష్కారమైంది.

గుంతలకు తారుతో ప్యాచ్‌లు వేస్తున్న కార్మికులు

గుండెపోటుతో నాగెళ్లముడుపు వీఆర్వో మృతి

తర్లుపాడు: మండలంలోని నాగెళ్లముడుపు గ్రామ సచివాలయానికి చెందిన వీఆర్వో భీమనబోయిన మల్లికార్జున్ గుండెపోటుతో మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌లోని వనస్థలిపురంలో తన మేనమామ నూతన గృహ ప్రవేశానికి వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో మార్గ మధ్యలో ఒక్కసారిగా గుండె నొప్పి రావడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు. ఆయన మృతికి పలువురు సంతాపం తెలిపారు.

అంబేద్కర్ నగర్‌లో పారిశుద్ధ్య చర్యలు

వై.పాలెం పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌లో పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. ఈ ప్రాంతంలోని అధ్వాన పరిస్థితిపై ఇటీవల 'ఈనాడు'లో 'అధ్వాన పారిశుద్ధ్యం.. చర్యలు శూన్యం' శీర్షికన వార్త ప్రచురితమైంది. దీనిపై స్పందించిన అధికారులు కాలువల్లో పూడిక తీయించి మురుగు పారుదలకు ఆటంకం లేకుండా చేశారు. చెత్తకుప్పలు తొలగించి బ్లీచింగ్ చల్లించారు. –న్యూస్‌టుడే, యర్రగొండపాలెం

నిర్వహణ లోపం.. నీటి కష్టాలు తీవ్రం

న్యూస్‌టుడే, త్రిపురాంతకం

త్రిపురాంతకం మండలంలోని ... ఏర్పాటు చేశారు. దీంతో కొంత కాలం పాటు అది ప్రయాణికుల దాహార్తి తీర్చినప్పటికీ నిర్వహణ లోపంతో ప్రస్తుతం పనిచేయని స్థితికి చేరింది. వేసవి కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, ట్రాక్టర్ కార్మికులు మధ్యాహ్న వేళల్లో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. సంబంధిత అధికారులు లేదా స్వచ్ఛంద సంస్థ స్పందించి చేతిపంపును అవసరమైన మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకు రావాలి. తద్వారా రహదారి వెంట వెళ్లే వేలాది మంది దాహం తీరుతుందని పలువురు పేర్కొంటున్నారు.

यूनियन बैंक Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మేడిపి బ్రాంచ్, త్రిపురాంతకం మం, ప్రకాశం జిల్లా. ఫోన్ : 83099 91030

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినను తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది.05-03-2026 గురువారం మ॥ 3.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలం వేయగా వచ్చిన సొమ్ముతో సదరు అకౌంటు పూర్తిగా చెల్లుబాటు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారులు ఎవరైనా మరణించి యున్నచో వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులను తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

లోన్ ఖాతా నెంబరు.	ఋణగ్రహీతల పేర్లు & చిరునామా	స్థూల బరువు
025416540006405	శ్రీ వంకాయలపాటి సుబ్బారావు తండ్రి: చిన్న వెంకటేశ్వర్లు, పాత ...	25.9
025416540006432	శ్రీ ...	14.5

తేది: 23.02.2026, స్థలం: మేడిపి — సం/- బ్రాంచ్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఈనాడు నంద్యాల
మంగళవారం ఫిబ్రవరి 24, 2026

మినుము రైతుకు కష్టకాలం

దెబ్బతింటున్న మినుము

అన్నదాతలను వివిధ రకాల తెగుళ్లు కలవరపెడుతున్నాయి. మినుము పంటను మాత్రం ఆశించే తామర పురుగు ఈ ఏడాది పత్తి, మినుముకు సైతం సోకింది. రబీలో సాగుచేసిన మినుము పంటపై తామర పురుగు ఉద్ధృతి అధికంగా ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. – న్యూస్‌టుడే, పాణ్యం

వేలాది ఎకరాల్లో సాగు

జిల్లాలో 49,413. 28 ఎకరాల్లో మినుము సాగవుతోంది. ఆత్మకూరు మండల పరిధిలో 5,806. 99 ఎకరాలు, జూపాడుబంగ్లా 4,711, కొత్తపల్లి 6,432, పాములపాడు 3,908, పాణ్యం మండల పరిధిలో 3,295 ఎకరాల్లో సాగులో ఉంది. ధరలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ తెగుళ్ల నేపథ్యంలో దిగుబడులపై ప్రభావం పడుతోంది. గతంతో పోల్చుకుంటే రబీలో మినుము పంట విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. ఖరీఫ్‌లో మొక్కజొన్న సాగు చేసిన రైతులు సైతం మినుము వైపు మొగ్గు చూపారు.

దిగుబడులపై ప్రభావం

మినుముకు ఎక్కువగా బూడిద, పండాకు తెగుళ్లు అధికంగా ఆశించేవి. ప్రస్తుతం తామర పురుగు ఉద్ధృతి పెరిగింది. పూత దశలో ఉన్న పంటను తామర పురుగు ఆశించడంతో పూత రాలి దిగుబడులు తగ్గే పరిస్థితి నెలకొందని రైతులు పేర్కొంటున్నారు. దీనికితోడు ఎండు తెగులు అధికంగా ఆశించిందని చెప్పారు. ఫలితంగా పంట పూత, కాయ దశలో ఎండిపోతోందని చెబుతున్నారు.

పెట్టుబడులు పెరిగి..

మినుము పంటపై తెగుళ్ల బెడద తీవ్రంగా ఉండటంతో రైతులు పెద్ద ఎత్తున మందులు పిచికారీ చేస్తున్నారు. ఒక్కో విడతలో ఎకరాకు రూ.3 వేల విలువైన మందులు వినియోగిస్తుండటం గమనార్హం. పలు విడతలవారీగా మందులను ఉపయోగించాల్సి వస్తోంది. దీనికి తోడు ఎరువులు, విత్తనాలు, సేద్యం ఖర్చులు కలిపి మరో రూ.20 వేలు ఖర్చవుతోందని రైతులు పేర్కొన్నారు. ఎకరాకు కేవలం 3 నుంచి 5 క్వింటాళ్ల దిగుబడులు మాత్రమే వస్తోంది. మినుము క్వింటా రూ.8,500 నుంచి రూ.9,500 పలుకుతోంది. ధర బాగానే ఉన్నప్పటికీ దిగుబడులు తగ్గిపోవడంతో కనీసం పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేదని అన్నదాతలు వాపోయారు.

ఎప్పటికి బాగుసేతురో

మండల పరిధిలో ఒంటెద్దుపల్లె ఆర్ అండ్ బీ రహదారిలో పడమటి వంకపై ఉన్న వంతెన ఏళ్ల కిందట కూలిపోయింది. ఒంటెద్దుపల్లె నుంచి రెండు కిలోమీటర్లు వెళితే వైఎస్సార్ కడప జిల్లా పెద్దముడియం మండలం పాలూరు మీదుగా జమ్మలమడుగు వెళ్లే జాతీయ రహదారిలో కలుస్తుంది. ఈ మార్గంలో ఆళ్లగడ్డ, కోవెలకుంట్ల, జమ్మలమడుగు పట్టణాలకు అధిక సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ నేపథ్యంలో శిథిలాలను తొలగించి కొత్త వంతెన నిర్మించాలని పలువురు విన్నవిస్తున్నారు.
– న్యూస్‌టుడే, ఉయ్యాలవాడ

భూమంత్రఖాళీ

● లేఅవుట్లలో రిజర్వు భూమిపై అక్రమార్కుల కన్ను

ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పలు పురపాలక సంఘాల పరిధిలో ఉన్న లేఅవుట్ కాలనీల్లో ఆక్రమణల దందా సాగుతోంది. దశాబ్దాల కిందట వేసిన లేఅవుట్లలో చాలామంది స్థలాలు కొనుగోలు చేశారు. ఆయా యజమానులు లేఅవుట్ నిబంధనలు పాటించి 10 శాతం స్థలాలను ఆయా ప్రాంతాల్లో రిజర్వుగా ఉంచారు. ఇవన్నీ నిబంధనల ప్రకారం సంబంధిత పురపాలక సంఘాలకు చెందాల్సి ఉంది. కానీ వీటిని సైతం కొందరు అమ్మేసుకుంటున్నారు. మరికొన్నిచోట్ల ఇవి కబ్జాకు గురవుతున్నాయి. ఇంత జరుగుతున్నా పట్టణ ప్రణాళిక అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. – న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

ఎక్కడెక్కడ జరుగుతోందంటే..

- కర్నూలు శివారు ప్రాంతం.. తాండ్రపాడు సమీపంలో ఓ సంస్థ మూడు దశాబ్దాల కిందట వేసిన వెంచరులో జనం పెద్దసంఖ్యలో స్థలాలు కొనుగోలు చేశారు. లేఅవుట్‌లో భాగంగా ఐదు ఎకరాల ఖాళీ స్థలాన్ని రిజర్వు చేసింది. ఈ స్థలాన్ని కొన్నేళ్ల కిందట సదరు సంస్థ నిర్వాహకులు తిరిగి తమ పేరిట రెగ్యులరైజ్ చేసుకున్నారు. ప్రస్తుతం దీని విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.కోట్లు పలుకుతోంది.
- నంద్యాల పట్టణ పరిధిలో రెండు దశాబ్దాల కిందట ఓ సంస్థ గేటెడ్ కమ్యూనిటీ పేరిట గృహాలు నిర్మించి విక్రయించింది. అర ఎకరా స్థలాన్ని లేఅవుట్‌లో భాగంగా గ్రామ పంచాయతీకి అప్పగించింది. తర్వాత మూడేళ్ల కిందట ఈ ఖాళీ స్థలంలో ప్లాట్లు వేసి అమ్మేయడం గమనార్హం.
- నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్‌లో ఒక రిజర్వు స్థలంలోని నాలుగు సెంట్లను మరొకరికి రిజిస్ట్రేషన్ చేశారు. దీనిపై పలువురు సహకార శాఖకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది.

అధికారులు పట్టించుకోక..

ఉమ్మడి జిల్లాలో కర్నూలు నగరపాలక సంస్థతోపాటు నంద్యాల, ఆదోని, ఎమ్మిగనూరు, డోన్, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, నందికొట్కూరు పురపాలక సంఘాలు, నగర పంచాయతీలైన గూడూరు, బేతంచెర్ల ప్రాంతాలు.. కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) పరిధిలో ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో లేఅవుట్లకు అనుమతులు ఇచ్చినప్పుడు భూముల దస్తావేజులను సమగ్రంగా పరిశీలించి డీపీ నంబర్లు ఇస్తారు. ఈ సమయంలోనే ప్రధాన, అంతర్గత రహదారులు, పార్కులు, ఖాళీ స్థలాలను ఖరారు చేస్తారు. కానీ ఆక్రమణలకు గురవుతున్న సమయంలో అధికారులు దృష్టి సారించడం లేదు.

ప్లాట్లు వేసి.. విక్రయించి

నిబంధనల ప్రకారం లేఅవుట్లలో వివిధ సామాజిక అవసరాల నిమిత్తం నిర్ణీత స్థలంలో 10 శాతం ఖాళీగా వదలాలి. ఇందులో భవిష్యత్తు అవసరాల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, కమ్యూనిటీ భవనాలు తదితరాలకు ఉపయోగించాలి. ఒక రకంగా ఇవి సంబంధిత పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఉంటాయి. కొన్నిచోట్ల ఈ ఖాళీ స్థలాల్లో సైతం పలువురు యజమానులు ప్లాట్లు వేసి విక్రయిస్తున్నారు. ఆ స్థలాలు తమవేనంటూ ప్లాట్లు వేసి అమ్మేస్తున్నారు. ప్రత్యేకించి కర్నూలు నగరపాలక సంస్థతోపాటు నంద్యాల, ఆదోని పురపాలక సంఘాల పరిధిలో ఈ రకం దందా ఎక్కువగా సాగుతోంది.

హంస సహితుడై.. సూర్య విరాజితుడై

ఎగువలో సూర్యప్రభ వాహనంపై జ్వాలానృసింహుడు

అహోబిలం బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఎగువ అహోబిలంలో జ్వాలా నృసింహస్వామి హంస వాహనంపై విహరించారు. ఎగువ, దిగువ ఆలయాల్లో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఎగువలో మధ్యాహ్నం స్వామి, అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకం జరిపారు. సాయంత్రం స్వామివారు సూర్యప్రభ వాహనంపై కొలువుదీరి సూర్య విరాజితుడై దర్శనమిచ్చారు. దిగువ అహోబిలంలో ఉదయం బ్రహ్మముహూర్త కాలంలో ధ్వజారోహణ జరిగింది. అనంతరం ప్రహ్లాదవరదస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లు ఆలయ తిరువీధుల్లో ఊరేగారు. మధ్యాహ్నం స్వామి, అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకం చేశారు. రాత్రి స్వామివారు సింహ వాహనంపై కొలువుదీరి తిరు వీధుల్లో ఊరేగారు. మఠం పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్, ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్, మణియార్ సౌమ్యనారాయణన్, సీఏవో రామానుజన్ ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుగుతున్నాయి. – న్యూస్‌టుడే, అహోబిలం (ఆళ్లగడ్డ గ్రామీణం)

దిగువ అహోబిలంలో సింహ వాహనంపై ప్రహ్లాదవరదస్వామి విహారం

నిధులున్నా.. నిర్లక్ష్యమే

● మూలుగుతున్న రూ. 45 కోట్లు

కేంద్ర ప్రభుత్వం నిధులిస్తోంది.. ఖర్చు చేయడంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. ఫలితంగా నిధులు మురిగిపోయే పరిస్థితి. రాష్ట్రంలో 79 కేంద్ర ప్రాయోజిత పథకాలు అమలవుతున్నాయి.. గ్రామీణ పేదరిక నిర్మూలన, బడుగు బలహీన వర్గాల సంక్షేమం, స్త్రీ, శిశు సంక్షేమం, విద్య, వైద్యం, సేంద్రియ వ్యవసాయం, పరిశ్రమలు, గృహ నిర్మాణాలు తదితర వాటికి సంబంధించిన పథకాలు అమలవుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఆయా పథకాలకు నిధులు సమకూరుతున్నాయి. ప్రధానంగా విద్య, వైద్యం, వ్యవసాయం, అనుబంధ రంగాల్లో కేంద్ర ప్రాయోజిత నిధుల వెచ్చింపు నత్తనడకన సాగుతోంది. దీంతో వేలాది మందికి పథకాల ప్రయోజనాలు అందకుండా పోయే పరిస్థితి నెలకొంది.
– న్యూస్‌టుడే, కర్నూలు కలెక్టరేట్

సమయం సమీపిస్తున్నా..

- ఈ ఆర్థిక సంవత్సరం ఆరంభం నుంచి ఇప్పటి వరకు కర్నూలు జిల్లాకు రూ.211 కోట్లు మంజూరవగా.. ఈ ఏడాది జనవరి వరకు పరిశీలిస్తే రూ.192 కోట్లు ఖర్చు చేశారు. 91 శాతం నిధుల వెచ్చింపుతో రాష్ట్రంలో కర్నూలు జిల్లా ఐదో స్థానంలో నిలిచింది. నంద్యాల జిల్లాకు రూ. 246 కోట్ల నిధులు విడుదలవగా గత నెలాఖరు వరకు రూ.220 కోట్లు వెచ్చించారు. 89 శాతం వరకు ఖర్చు చేసి రాష్ట్రంలో నంద్యాల 9వ స్థానంలో నిలిచింది.
- ఆర్థిక సంవత్సరం ముగింపునకు ఇక 36 రోజులే ఉంది. కేంద్రం నుంచి వచ్చే నిధులన్నీ ఖర్చు చేయకుంటే ఎలా అని సీఎం చంద్రబాబు ఇటీవల నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్సులో పేర్కొన్నారు. నిధులు ఖర్చు చేయకుండా ఏ ప్రాజెక్టు ఆగిపోయినా.. అందుకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని సీఎం హెచ్చరించారు.
- కేంద్ర ప్రాయోజిత పథకాల నిధుల్లో కర్నూలు జిల్లా రూ. 19 కోట్లు, నంద్యాల జిల్లా రూ.26 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో మార్చి నెలాఖరుకల్లా ఈ మొత్తం ఖర్చు చేయాల్సి ఉంది. ఈ నిధులు వినియోగమై పేదలకు లబ్ధి చేకూరేనా అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

ఆలయ ప్రాంగణంలో వెండి రథోత్సవం నిర్వహిస్తున్న సిబ్బంది

మల్లన్నకు వెండి రథోత్సవం

శ్రీశైల మహాక్షేత్రంలో సోమవారం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు వెండి రథోత్సవం వైభవంగా జరిగింది. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో వెండి రథాన్ని అందంగా ముస్తాబు చేశారు. ఉత్సవమూర్తులను వెండి రథంపై ఆశీనులు చేశారు. అర్చకులు మంగళ హారతులతో పూజలు చేశారు. అనంతరం భక్తుల శివనామస్మరణల మధ్య మల్లన్నకు ఆలయ ప్రాంగణంలో వెండి రథోత్సవం నిర్వహించారు.
– న్యూస్‌టుడే, శ్రీశైలం ఆలయం

జనాన్ని ముంచారు.. సర్వం దోచారు

● 'వెల్త్ అండ్ ఫైనాన్స్ సొల్యూషన్' నిందితుల ఆస్తులు ఫ్రీజ్

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన 'వెల్త్ అండ్ ఫైనాన్స్ సొల్యూషన్' ఆస్తులను ఫ్రీజ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉద్యోగాలు ఇస్తామంటూ అమాయక ప్రజల నుంచి ఆన్‌లైన్ ఉద్యోగాల పేరుతో ఒక్కొక్కరి నుంచి రూ.2 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు సంస్థ వసూలు చేసింది. కొన్ని నెలల పాటు జీతాలు సక్రమంగా ఇవ్వడంతో వందలాది మంది 'వెల్త్ అండ్ ఫైనాన్స్ సొల్యూషన్' నిర్వాహకుల మాటలను విశ్వసించి డబ్బులు చెల్లించారు. ఆ తర్వాత కంపెనీ ఎత్తేయడంతో లబోదిబోమంటూ బాధితులు ఆందోళన చేపట్టారు. ఈ ఘటనపై గతేడాది అక్టోబరు 14వ తేదీన బాధితుల ఫిర్యాదు మేరకు సంస్థ నిర్వాహకులు ఎ.రాజారెడ్డి, ఎస్.మహేశ్వరరెడ్డి, బాచిరెడ్డి వీరారెడ్డి, బి.శ్రీకాంతరెడ్డిపై దొర్నిపాడు పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. విచారణ అనంతరం నలుగురు నిందితులను నవంబరు 16న పోలీసులు అరెస్టు చేశారు. వీరు అనంతపురం జిల్లా యల్లనూరు మండలం గొడ్డుమర్రి గ్రామంలోనూ ఇలాంటి అక్రమ వసూళ్లకు పాల్పడటంతో అక్కడా కేసులు నమోదయ్యాయి. బాధితుల నుంచి వసూలు చేసిన మొత్తాన్ని తమ పేర్లతోపాటు బినామీల పేర్లతో నిందితులు స్థిర, చరాస్తులు కొనుగోలు చేశారు. కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాలతో ఎస్పీ సునీల్ షొరాణ్ విచారించి.. మోసం జరిగిన క్రమాన్ని నివేదిక రూపంలో అందించారు. ఈ నేపథ్యంలో నిందితుల ఆస్తులను ఫ్రీజ్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

బాధితులకు న్యాయం జరిగేనా?

నిందితుల ఆస్తులు ఫ్రీజ్ చేయాలంటూ ఆదేశాలు రావడంతో తమకు న్యాయం జరుగుతుందని బాధితులు ఆశగా ఎదురుచూస్తున్నారు. దాదాపు 131 మంది బాధితులు డబ్బులు ఇచ్చినట్లు సమాచారం. మరెందరో నగదు చెల్లించి మోసపోయారు. కాగా ఫ్రీజ్ చేసిన ఆస్తుల విలువ మాత్రం తక్కువగా ఉంది. తమకు న్యాయం చేయాలంటూ గతంలో బాధితులు పలుమార్లు నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో వారికి న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

రంజాన్ వేళలు

పట్టణం	ఇఫ్తార్ (మంగళ)	సహెరీ (బుధ)
కర్నూలు	6:29	5:16
నంద్యాల	6:26	5:16
ఆదోని	6:27	5:15
ఆళ్లగడ్డ	6:25	5:20
బనగానపల్లి	6:28	5:13

27న ఉద్యోగమేళా

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం జ్ఞానాపురంలోని నేషనల్ ఐటీఐ కళాశాలలో ఈనెల 27న ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి కళ్యాణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదో తరగతి, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ పాసైన అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలు, పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో ఉద్యోగమేళాలో పాల్గొనవచ్చని తెలిపారు.

నంద్యాల పట్టణంలో పరీక్ష కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థులు

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

● 617 మంది విద్యార్థుల గైర్హాజరు

నంద్యాల విద్య, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. నంద్యాల జిల్లాలో మొత్తం 55 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆయా ప్రాంతాల్లో అవసరమైన వసతులు కల్పించారు. మొత్తం 15,744 మంది విద్యార్థులకుగాను 15,127 మంది పరీక్షకు హాజరుకాగా.. 617 మంది గైర్హాజరయ్యారు. అన్ని కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని డీఐఈవో శంకర్‌నాయక్ తెలిపారు. కాగా కొందరు విద్యార్థులు చివరి సమయంలో హడావుడిగా పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులు సరైన సమయానికి చేరుకోవాలని.. లేకుంటే అనుమతి ఉండదని అధికారులు పేర్కొంటున్నారు.

అక్షరాస్యత శాతం పెంపునకు చర్యలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో అక్షరాస్యత శాతం పెంచేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. స్థానిక పీజీఆర్ఎస్ హాలులో అక్షరాంధ్ర కార్యక్రమం, ప్రభుత్వ కార్యక్రమాల్లో పాటించాల్సిన ప్రొటోకాల్ నియమాలు తదితర అంశాలపై ఆమె సోమవారం అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1,00,686 మంది మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దేలా లక్ష్యం నిర్దేశించామని తెలిపారు. ముఖ్యంగా పొదుపు సంఘాల మహిళలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ఈనెల 28వ తేదీన నిర్వహించనున్న పరీక్షకు వంద శాతం హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో నిర్వహించే అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రొటోకాల్ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో రామునాయక్, వయోజనవిద్య సంక్షేమ శాఖ ఉప సంచాలకులు చంద్రశేఖర్‌రెడ్డి, డీఎల్డీవో శివారెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషన్న తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యమొద్దు

వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ రాజకుమారి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమానికి 171 వినతులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వంపై నమ్మకంతో వినతులు ఇస్తారని.. వీటి పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావు ఇవ్వకూడదన్నారు. జిల్లాలో ఇంకనూ 2,455 వినతులు పరిష్కార దశలో ఉన్నాయన్నారు. నిర్ణీత గడువులోగా వీటిని పరిష్కరించాలని ఆదేశించారు. డీఆర్వో రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

చెత్త మాటున.. ఇంధన దాహం

● కానరాని జీపీఎస్ విధానం
● పురపాలక సంఘాల్లో నిధులు పక్కదారి

ఉమ్మడి జిల్లాలోని పురపాలికల్లో ఇంధనం వినియోగంపై సరైన లెక్కలు తేలడం లేదు. 2014-19లో తెదేపా ప్రభుత్వ హయాంలో చెత్త తరలింపు వాహనాలకు జీపీఎస్ పద్ధతిని అమలు చేశారు. ఆ తర్వాత వైకాపా ప్రభుత్వం దీనికి స్వస్తి పలికింది. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటికీ అమలు చేయడం లేదు. ఫలితంగా చెత్త తరలింపు పేరుతో నిధులు పక్కదారి పడుతున్నాయన్న విమర్శలున్నాయి.
– న్యూస్‌టుడే, ఆదోని, నంద్యాల పురపాలికలు, ఎమ్మిగనూరు

ఆదోని పట్టణంలో చెత్త తరలించే వాహనాలు

- ఉమ్మడి కర్నూలు జిల్లాలో కర్నూలు నగరపాలక సంస్థతోపాటు తొమ్మిది పురపాలక సంఘాలున్నాయి. వీటి పరిధిలో ప్రతిరోజూ 500 మెట్రిక్ టన్నులకుపైగా చెత్త పోగవుతూ ఉంటుంది. వీటిని డంపింగ్ యార్డులకు తరలించేందుకుగాను పెద్దఎత్తున వాహనాలు వినియోగిస్తుంటారు.
- నంద్యాల పట్టణంలో 6 కంప్యాక్టర్లు, 12 ట్రాక్టర్లున్నాయి. నిత్యం 110 మెట్రిక్ టన్నుల చెత్త పోగవుతూ ఉంటుంది. డీజిల్ కోసం ప్రతినెలా రూ.11 లక్షల వరకు వెచ్చిస్తున్నారు. అన్ని వాహనాలకు జీపీఎస్ ఉందని.. అప్పుడప్పుడూ వాహనాల మరమ్మతుల సమయంలో జీపీఎస్ విధానం పనిచేయడం లేదని చెబుతున్నారు.
- ఆదోనిలో పురపాలక సంఘం పరిధిలో పెద్ద, చిన్న కంప్యాక్టర్లతోపాటు ఎనిమిది ట్రాక్టర్లు, మినీ లారీ ఉంది. పట్టణ పరిధిలో ప్రతిరోజూ 80 మెట్రిక్ టన్నుల చెత్త పోగు పడుతుంది. నెలకు సుమారు రూ.5 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు డీజిల్ వినియోగిస్తున్నట్లు లెక్కలు చూపుతున్నారు. కాగా ఏ వాహనానికి కూడా జీపీఎస్ లేదు.

లెక్కలు తేలక..

ట్రాక్టర్‌కు 3-4 కి.మీ.కు ఒక లీటర్ డీజిల్ వినియోగిస్తున్నారు. చిన్న కంప్యాక్టర్లు 2-3 కి.మీ.లు, పెద్ద వాహనం రెండు కి.మీ. ఒక లీటరు చొప్పున డీజిల్ వాడుతున్నారు. ఇవి సాంకేతికంగా పనిచేస్తున్న నేపథ్యంలో డీజిల్ వినియోగం అధికంగా ఖర్చవుతుందని సిబ్బంది పేర్కొంటున్నారు. ప్రతిరోజూ ఏ వాహనం.. ఎంతమేర తిరిగిందో తెలుసుకొనే వెసులుబాటు లేదు.

వీధుల్లో చెత్త కదలక..

కర్నూలు నగరపాలక సంస్థతోపాటు నంద్యాల, ఆదోని తదితర ప్రాంతాల్లో చెత్త సరిగా తొలగడం లేదు. కానీ వాహనాలకు మాత్రం డీజిల్ వేయించినట్లు లెక్కలు చూపుతున్నారు. ప్రతినెలా రూ.లక్షల్లో వ్యవహారం కావడం.. అందులోనూ ప్రజారోగ్య విభాగం కావడంతో చెత్త తరలింపు పేరుతో అధిక మొత్తంలో నిధులు ఖర్చు చేస్తున్నారు. వీటికి సరైన లెక్కలు ఉండటం లేదన్న విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో ప్రత్యేక దృష్టి సారిస్తే ప్రజాధనం వృథాకాకుండా ఉంటుంది.

పథకం నీరుగారి

● జనానికి తాగునీటి కష్టాలు

కుందూ నదిలో నీరు సమృద్ధిగా ఉంది. సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు కళకళలాడుతున్నాయి. అయినా కొన్ని గ్రామాలకు గుక్కెడు నీరు అందడం లేదు. ఫలితంగా జనం తాగునీటికి అల్లాడుతున్నారు. ఏళ్లుగా సమస్య వేధిస్తున్నా ఎవరూ దృష్టి సారించడం లేదు. ఇప్పుడే ఎండలు మండుతున్నాయి. రానున్న రోజుల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుంది. ఈ సమయంలోనైనా అధికారులు స్పందించి తాగునీటి సమస్య పరిష్కరించాల్సి ఉంది. – న్యూస్‌టుడే, కోవెలకుంట్ల, ఉయ్యాలవాడ

రూ.1.5 కోట్లతో ఏర్పాటు

ఉయ్యాలవాడ మండలంలో కుందూ నది నుంచి సంజామల మండల పరిధిలోని గ్రామాలకు తాగునీరు అందించేందుకు 1992లో రూ. 1.5 కోట్లు కేటాయించారు. ఈ నిధులతో ఉయ్యాలవాడ మండలంలోని తుడుమలదిన్నె, మాయలూరు గ్రామాల మధ్య సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మించారు. ఉయ్యాలవాడ విద్యుత్తు సబ్‌స్టేషన్ నుంచి సమ్మర్ స్టోరేజీ ట్యాంకుకు 24 గంటల విద్యుత్తు సరఫరా చేసి సంజామల మండలంలోని ఆర్. లింగందిన్నె, గిద్దలూరు, మిక్కినేనిపల్లె, మంగంపల్లె, కానాల, సంజామల, రెడ్డిపల్లె తదితర గ్రామాలకు నీటి సరఫరా చేసేవారు.

నాలుగేళ్లుగా ఇబ్బందులే..

- సంజామల మండలంలోని తొమ్మిది గ్రామాలకు తాగునీరు సమృద్ధిగా అందుతుండేది. నంద్యాల-ఎర్రగుంట్ల రైల్వే మార్గం వేయటంతో గత నాలుగేళ్లుగా విద్యుత్తు సరఫరా చేసేందుకు వీలుపడలేదు. నొస్సం నుంచి సమ్మర్ స్టోరేజీ ట్యాంకునకు అధికారులు విద్యుత్తు సౌకర్యం కల్పించారు. 24 గంటల విద్యుత్తు కాకుండా తొమ్మిది గంటలపాటు మాత్రమే సరఫరా అవుతుండటంతో మిక్కినేనిపల్లె, గిద్దలూరు, లింగందిన్నె గ్రామాలకు మాత్రమే ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు నీటిని సరఫరా చేస్తున్నారు. మిగిలిన ఆరు గ్రామాలకు నీరు సరిగా అందకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉండటంతో నీటి కష్టాలు అధికమవుతున్నాయి.
- రైల్వే మార్గం సమీపంలో భూమార్గం ద్వారా విద్యుత్తు కేబుళ్లు అమర్చి ఉయ్యాలవాడ సబ్‌స్టేషన్ నుంచి 24 గంటల విద్యుత్తును సరఫరా చేస్తే తాగునీటి సమస్య తీరుతుందని జనం పేర్కొంటున్నారు. ఈ దిశగా అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

శిరసావహించరు

● యథేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన

ఉమ్మడి జిల్లాలో చాలామంది వాహనచోదకులు నిబంధనలు పాటించడం లేదు. ఫలితంగా నిత్యం ప్రమాదాలకు కారణమవుతున్నారు. పోలీసు అధికారులు తనిఖీలు చేస్తున్నా.. జరిమానా విధిస్తున్నా పట్టించుకోవడం లేదు. అతివేగం.. చరవాణిలో మాట్లాడుతూ వాహనాలు నడపడం.. మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలబారిన పడుతున్నారు. రహదారి ప్రమాదాల నివారణకుగాను అధికారులు చర్యలు తీసుకుంటున్నా ప్రయోజనం అంతంతమాత్రమే.
– న్యూస్‌టుడే, కర్నూలు నేరవిభాగం, నంద్యాల నేరవిభాగం

నంద్యాల జిల్లాలో గతేడాది నిబంధనలు ఉల్లంఘిస్తూ పట్టుబడిన వాహనదారుల వివరాలు

అంశం	పట్టుబడిన వారు
అతివేగంతో నడిపినవారు	217
చరవాణిలో మాట్లాడటం	9,230
శిరస్త్రాణం పెట్టుకోనివారు	23,159
పట్టుబడిన మైనర్లు	1,020
సీటు బెల్టు ధరించనివారు	1,441
మద్యం మత్తులో నడిపినవారు	8,836

ఉమ్మడి కర్నూలు జిల్లాలో 6 లక్షలకుపైగా వాహనాలు ఉన్నాయి. ఇందులో 3 లక్షలకుపైగా ద్విచక్ర వాహనాలు ఉంటాయని అంచనా. చాలా ప్రాంతాల్లో ద్విచక్ర వాహనదారుల కారణంగానే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రాణాలు కోల్పోతున్నవారిలో ఎక్కువమంది వీరే ఉంటుండటం గమనార్హం. గతేడాది కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద ప్రైవేటు బస్సు ప్రమాద ఘటనకు వాహనచోదకుడి నిర్లక్ష్యమే కారణమని స్పష్టమైంది. మద్యం మత్తులో వాహనచోదకుడు రోడ్డు ప్రమాదానికి గురై హైవేలో కిందపడి ప్రాణాలు కోల్పోగా బస్సు డ్రైవర్ అతివేగంతో సదరు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి కొద్దిదూరం వరకు లాక్కుని వెళ్లటంతో మంటలు రేగి 19 మంది ప్రయాణికులు బుగ్గి అయ్యారు.

చర్యలు తీసుకుంటున్నా..

- వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించేలా కేంద్ర ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేస్తోంది. అయినప్పటికీ చాలా మంది నిర్లక్ష్యం చేస్తున్నారు. కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవడం లేదు. ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించడం లేదు.
- ఉమ్మడి జిల్లాలో గతేడాది పరిశీలిస్తే 33 వేల మందికిపైగా ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించకుండా వాహనాలు నడపడంతో సుమారు రూ.3 కోట్ల వరకు జరిమానా విధించారు. చరవాణుల్లో మాట్లాడుతూ వాహనాలు నడపడం.. మద్యం మత్తులో వెళుతూ పట్టుబడటం తదితర కేసులు సైతం భారీగా నమోదయ్యాయి.
- ఉమ్మడి జిల్లాలో గతేడాది జరిగిన రహదారి ప్రమాదాల్లో 609 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఎక్కువమంది ద్విచక్ర వాహనదారులే ఉండటం గమనార్హం.

(c) eenadu

బొప్పాయి.. తెగుళ్లతో ముప్పోయి

వాగలమర్రి, న్యూస్‌టుడే: బొప్పాయి సాగు విస్తీర్ణంలో, దిగుబడిలోనూ మన దేశం ప్రపంచంలోనే గుర్తింపు పొందింది. మన రాష్ట్రంలో అనంతపురం, వైఎస్‌ఆర్ కడప, కర్నూలు, ప్రకాశం జిల్లాల్లో ఎక్కువ విస్తీర్ణంలో సాగవుతోంది. ఉమ్మడి కర్నూలు జిల్లా పరిధిలో వెయ్యి హెక్టార్లలో బొప్పాయి సాగైంది. నంద్యాల జిల్లా పరిధిలో ఈ ఏడాది 680 హెక్టార్లలో సాగు చేశారు. 60 శాతం పంట రింగ్‌స్పాట్, ఆకుముడత తెగుళ్ల బారిన పడిందని వాగలమర్రి ఉద్యాన అధికారి దస్తగిరి తెలిపారు. పంటను కాపాడుకుని అధిక దిగుబడి తీసుకోవచ్చని తెలిపారు.

ఇవీ లక్షణాలు: ● బొప్పాయి పంట ప్రస్తుతం 8 నుంచి 9 నెలల వయసులో ఉంది. బొప్పాయిలో వైరస్ తెగులు ఎక్కువ నష్టం కలిగిస్తోంది. వీటిలో ప్రధానంగా రింగ్‌స్పాట్ వైరస్ 8 నుంచి 9 నెలల కాలంలోని ఎక్కువగా వ్యాపిస్తుంది.

యాజమాన్యం ఇలా... : ● బొప్పాయి నారులో రసం పీల్చే పురుగులు వాటికి

ఆకుముడత, రింగ్‌స్పాట్ వైరస్ సోకిన పంటను పరిశీలిస్తున్న ఉద్యాన అధికారి

40 నుంచి 60 సైజు ఉన్న నైలాన్ మెష్ హౌస్‌లో పెంచాలి. ఈ పురుగు ఆశించే వంగజాతి మరియు గుమ్మడి జాతి పంటలను పొలం చుట్టుపక్కల పెంచరాదు. ● బొప్పాయి తోట చుట్టూ మొక్కలు నాటే 15 రోజుల ముందుగా అవిసె, మొక్కజొన్న, జొన్న రెండు వరుసల చొప్పున రక్షణ పంటలుగా వేసుకోవాలి. దీని వల్ల రసం పీల్చే పురుగులను, తెగుళ్ల వ్యాప్తిని తగ్గించవచ్చు. ● నారు మొక్కలపైన పొలంలో నాటే మూడు రోజుల ముందు లీటరు నీటిలో అసిఫేట్ 1.5 గ్రాములు కలిపి పిచికారీ చేయాలి.

సస్యరక్షణతో తప్పనున్న నష్టాలు

● పొలంలో తెల్లదోమ, పేను బంక ఉద్ధృతి నియంత్రించడానికి పసుపు రంగు జిగురు పూసిన కార్డుల (అట్టపెట్టెల)ను ఎకరాకు 12 నుంచి 15 చొప్పున పంట కంటే ఎత్తులో అమర్చాలి. ● రసం పీల్చే పురుగులను గమనించిన వెంటనే నివారణ చర్యలు చేపట్టాలి. దీనికి లీటరు నీటిలో వేపనూనె 2.5 మి.లీ.+అసిఫేట్ 1.5 గ్రాములు+ జిగురు 0.5 మి.లీ. కలిపి 15 రోజుల వ్యవధిలో పురుగు ఉద్ధృతిని అనుసరించి పిచికారీ చేయాలి. ● రింగ్‌స్పాట్ వైరస్ సోకిన మొక్కలో దిగుబడిని, కాయనాణ్యత పెంచడానికి లీటరు నీటికి 10 గ్రాముల యూరియా+జింక్‌సల్ఫేట్ 1.5 గ్రాము+బోరాన్ ఒక గ్రాము కలిపి 30 రోజుల వ్యవధిలో 8 నెలల వరకు పిచికారీ చేయాలి. ● ఆకు ముడత తెగుళ్ల లక్షణాలు ఉన్న మొక్కలు గమనిస్తే.. తొలగించి కాల్చి వేయాలి.

తక్కువ నీరు.. దిగుబడి జోరు

బల్లూరు గ్రామంలో సాగైన జొన్న పంట

హాలహర్వి, న్యూస్‌టుడే: ఉన్న నీటితోనే జొన్న సాగు చేపట్టి, అధిక దిగుబడి సాధించేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. బల్లూరులో జొన్న పంట అధికంగా సాగవుతోంది. ఆలూరు నియోజకవర్గంలోని మారుమూల పల్లె బల్లూరు. ఇక్కడ వంద కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. వ్యవసాయమే జీవనాధారం. 1200 ఎకరాలకుపైగా వ్యవసాయ భూమి ఉంది.. ఇందులో సుమారుగా 1100 ఎకరాల వరకు జొన్న పంట సాగు చేశారు. ఏడాదికి రెండు పంటలు సాగు చేస్తారు.

పెరిగిన గిరాకీ: ప్రస్తుతం మధుమేహం, రక్తపోటుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి వారికి వైద్యులు అధికంగా జొన్న రొట్టెలు ఆహారంగా తీసుకోవాలని సూచనలు చేస్తుంటారు. దీంతో జొన్న సాగుకు రైతులు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఒక ఎకరానికి రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు పెట్టుబడి ఖర్చు అవుతుంది. మూడు నెలల్లో పూర్తిస్థాయిలో పంట చేతికందుతుంది. ఇందుకు ఎరువులు, మందులు పిచికారీ సైతం తక్కువగా ఉంటుంది. నీటి తడులు సైతం ఒకటి, రెండుసార్లు ఇస్తే సరిపోతుంది. ప్రస్తుతం ప్రత్యేక యంత్రాలు రావడంతో ఇబ్బందులు తప్పాయి. ఒక్కో ఎకరానికి సుమారు 15 నుంచి 20 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. ప్రస్తుతం మార్కెట్‌లో జొన్న క్వింటాలు రూ.2,500 నుంచి రూ.2,750 పలుకుతుండటంతో రైతులు లాభపడుతున్నారు. జొన్న పంట అంటే బల్లూరే గుర్తుకొస్తుంది. రెండేళ్లుగా ప్రభుత్వం సైతం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుండటంతో సాగుపై మరింతగా ఆసక్తి చూపుతున్నారు.

రైతేరాజు — సందేహాలు సమాధానాలు

వేరుసెనగ పంటపై ఆకులపై గోధుమ రంగు మచ్చలు వస్తున్నాయి. ఆకులు ఎండి పోయి కనిపిస్తున్నాయి. నివారణ తెలియచేయండి. - రమణయ్య, పసుపుల

✔: దీన్ని ఆకుమచ్చ తెగులు లేదా అగ్గి తెగులు అంటారు. పంట వేసిన 20 రోజుల దాటాక వస్తుంది. తల్లి, పిల్ల పురుగులు ఆశించడంతో వస్తుంది. తల్లి పురుగులు బూడిద రంగులో ఉంటాయి. తొలిదశలో ఆకులపై గోధుమ రంగులో మచ్చలు వస్తాయి. పిల్ల పురుగులు పచ్చదనాన్ని తినివేయడంతో ఆకులన్నీ ఎండి పోతాయి. దూరం నుంచి చూస్తే ఆకులు కాలిపోయినట్లు కనిపిస్తాయి. నివారణకు 200 లీటర్ల నీటికి క్వినాల్‌ఫాస్ 400 మి.లీ. లేదా మోనోక్రోటోఫాస్ 320 మి.లీ. లేదా ట్రైజోఫాస్ 500 మి.లీ. లేదా నొవాల్యురాన్ 200 మి.లీ. మందును కలిపి పిచికారీ చేసి నివారించవచ్చు.


[illegible]

✔: వరిలో ఆకులు పండుబారి పోతున్నాయి. కింది ఆకులపై ఇటుక రంగు మచ్చలు వ్యాపిస్తున్నాయి. నివారణ తెలుపండి. - సుబ్బారెడ్డి, యాగంటిపల్లె

✔: దీన్ని కంకర తెగులు అంటారు. ఎక్కువగా పొట్ట, పైరు పక్వానికి వచ్చే దశలో వస్తుంది. తెగులు లక్షణాలు కనిపించిన మూడు నాలుగు రోజుల్లోనే పంట అంతటా వ్యాపిస్తుంది. ఉష్ణోగ్రతలు పెరిగినప్పుడు ఈ తెగులు సోకుతుంది. లక్షణాలు కనిపించిన వెంటనే జాప్యం లేకుండా కార్బెండజిమ్ 50 శాతం మందును 1 గ్రాము లీటరు నీటికి కలిపి పైరు బాగా తడిసేలా పిచికారీ చేయాలి.

వేసవిలో కూరగాయల సాగు.. ఆదాయం బాగు

మహానంది, న్యూస్‌టుడే: వేసవిలో అధిక ఉష్ణోగ్రత, పొడిగాలులు, తక్కువ తేమ, కూరగాయల సాగుకు ప్రతిబంధకాలవుతున్నాయి. మెలకువలు పాటిస్తే.. లాభాలు పొందొచ్చని మహానంది డాక్టర్ వైఎస్‌ఆర్ ఉద్యాన పరిశోధనా స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ రాఘవేంద్రనాయక్ పేర్కొన్నారు. ● వేసవిలో తీగజాతి రకాల్లైన కాకర, బీర, సొర, దొండ, పొట్ల, దుంప జాతి కూరలైన చేమ, కంద, ముల్లంగి తోపాటు టమాట, ఆకుకూర పంటలు సాగు చేయవచ్చు. వేసవికి అనువైన నీటి ఎద్దడిని తట్టుకునే రకాలను ఎన్నుకోవాలి. ● నారు నీడలోనే పెంచాలి. తప్పనిసరిగా రసం పీల్చే పురుగుల నివారణకు కిలో విత్తనానికి 5 గ్రాముల ఇమిడాక్లోప్రిడ్ మందుతో విత్తనశుద్ధి చేయాలి. నారుమళ్లపై నైలాన్ వల ఏర్పాటు చేసుకుంటే రసం పీల్చే పురుగులు, వైరస్ తెగుళ్ల సమస్య అధిగమించవచ్చు. మళ్లల్లో మొత్తం విత్తనాన్ని ఒకేసారి విత్తకుండా.. విడతల వారీగా విత్తుకోవడం వల్ల ఒక పంట నష్టపోయినా.. ఇంకో సమయంలో విత్తిన పంట నుంచి మంచి లాభం పొందే అవకాశం ఉంటుంది.

తీగజాతి సాగులో కాకర

● కూరగాయల్లో సుమారు 80-90 శాతం నీరు ఉంటుంది. సాగులో నీటిఎద్దడి ఏర్పడితే దిగుబడితోపాటు నాణ్యత కూడా గణనీయంగా తగ్గిపోతుంది. మొక్కల తొలిదశలో నీటి ఎద్దడి ఏర్పడితే మొక్కల పెరుగుదల, పక్వానికి వచ్చే కాలపరిమితి పెరుగుతుంది.

● **ఎరువుల యాజమాన్యం:** వేసవిలో నీటి ఎద్దడి ఉన్నప్పుడు ఎరువుల యాజమాన్యంలో కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అధిక మోతాదులో సేంద్రియ ఎరువులు, వాటితోపాటు జీవన ఎరువులు వాడితే మంచి ఫలితం ఉంటుంది.

నిర్వహణ అధ్వానం.. నీరందని వైనం

ఆళ్లగడ్డ దశ దిశను మార్చింది వ్యవసాయమే. వ్యవసాయంలో సాగునీటి అందించే వనరుగా ఉన్న కేసీ కాల్వ ఇప్పటికీ నిర్లక్ష్యానికి గురవుతోంది. ఆళ్లగడ్డ పరిధిలో 27వ లాక్ కింద పంట కాల్వలు అధ్వానంగా ఉన్నాయి. ఎస్. లింగందిన్నె నుంచి ఆళ్లగడ్డ పురపాలిక పరిధిలోని పాలసాగరం వరకు నీరం దించడంలో కీలకంగా ఉన్న పంట కాల్వలకు నిర్వహణ లోపించింది. ముళ్ల చెట్లు, పిచ్చిమొక్కలు, పూడికతో నిండిపోయాయి. కాల్వల బాగుకు ప్రభుత్వం ఎన్నో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నా అవి క్షేత్రస్థాయిలో ఫలితం ఇవ్వడం లేదని రైతులు వాపోతున్నారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

బస్తాలపై ప్రయాణం.. ప్రాణాపాయం

పంట దిగుబడులను గోదాములకు తరలించే క్రమంలో రైతులు, కూలీలు ప్రమాదకర ప్రయాణాలు సాగిస్తున్నారు. ట్రాక్టర్లలో బస్తాలపై కూర్చొని ప్రయాణిస్తున్నారు. వాహనాలు అదుపుతప్పినా, బస్తాలు జారినా కింద పడి ప్రమాదాలకు గురి కాక తప్పదు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నా ప్రజల్లో మార్పు రావడం లేదు. ఆళ్లగడ్డ సమీపంలో జాతీయ రహదారిపై ట్రాక్టర్‌లో బస్తాలపై కూర్చొని రైతులు ప్రయాణించసాగారు. ప్రమాదాలకు తావివ్వకుండా రైతన్నలు స్వతహాగా ఇలాంటి ప్రమాదకర ప్రయాణాలకు స్వస్తి పలకాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

సంస్కృతికి నిలయం భారతదేశం

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: మన భారతదేశం సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమని జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని కేవీఎం పురపాలక పాఠశాలలో సోమవారం జిల్లాస్థాయి భాషా పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వ భావనను సాధించటమే మన దేశ లక్ష్యమని అన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ అధికారిణి మాధవిలత, సమన్వయకర్త ప్రసన్నకుమార్, సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న డీఈవో జనార్దన్‌రెడ్డి

వాము గరిష్ఠ ధర రూ.26,140

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం క్వింటా వాము గరిష్ఠ ధర రూ. 26,140 పలికింది. ఎండుమిర్చి సూపర్-10 రకాలు రూ. 18,889, మిర్చి-దేవనూరు డీలక్స్ రకాలు రూ. 18,799, బ్యాడిగ రకాలు రూ. 18,101, వేరుసెనగకాయలు రూ. 10,099, పొద్దు తిరుగుడు విత్తనాలు రూ. 6,520, ఆముదాలు రూ. 6,090, మొక్కజొన్నలు రూ. 1,501, కందులు రూ. 7,861, కందుల వడకలు రూ. 4,240, శనగలు రూ. 5,251కు కొనుగోలు చేశారు.

జనగణన శిక్షణకు తప్పనిసరిగా హాజరుకావాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో నిర్వహించనున్న జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ఈనెల 24 నుంచి 26వ తేదీ వరకు జిల్లా స్థాయి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి తెలిపారు. సోమవారం స్థానిక పీజీఆర్‌ఎస్ హాల్‌లో జనగణన శిక్షణ కార్యక్రమంపై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమానికి సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరై మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకోవాలని ఆదేశించారు. అధికారులకు ఎటువంటి మినహాయింపులు ఉండవన్నారు. 164 మంది అధికారులను మూడు బృందాలుగా విభజించి పూర్తి స్థాయి ఆన్‌లైన్ విధానంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అధికారులు బాధ్యతగా వ్యవహరించి శిక్షణలో చురుగ్గా పాల్గొనాలని వివరించారు.

చట్ట పరిధిలో న్యాయం చేస్తాం

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరించి న్యాయం చేస్తామని ఎస్పీ సునీల్ షొరాణ్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్‌ఎస్) కార్యక్రమానికి 88 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని బాధితుల నుంచి ఎస్పీ స్వయంగా స్వీకరించి సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఎక్కువగా సివిల్ పంచాయితీలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయన్నారు.

బాధితుల సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ సునీల్ షొరాణ్

పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: అహోబిలం లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఎస్పీ సునీల్ షొరాణ్ సూచించారు. ఆయన సోమవారం అహోబిలంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. కల్యాణోత్సవానికి వేలాది సంఖ్యలో భక్తులు తరలిరానున్న నేపథ్యంలో భద్రత ఏర్పాట్లపై డీఎస్పీ ప్రమోద్‌తో చర్చించారు. ఎగువ, దిగువ ఆలయాల్లోని కల్యాణ వేదిక వద్ద గ్యాలరీలను, పార్కింగ్ ప్రదేశాలు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వాహనాలకు కేటాయించిన ప్రదేశాల్లోనే పార్కింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా బందోబస్తు కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీఐ బి.వి.రమణ, ఎస్సై వరప్రసాద్ పాల్గొన్నారు.

బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయండి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని దివ్యాంగ సంఘం ఐకాస జిల్లా అధ్యక్షుడు దేవరాజు డిమాండు చేశారు. నంద్యాల కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పీజీఆర్‌ఎస్ కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. 20 ఏళ్లుగా దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయడంలో అధికారులు, పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు.

సీఎం చంద్రబాబుకు మల్లన్న ప్రసాదం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామివార్ల ప్రసాదాలను సోమవారం వెలగపూడి సచివాలయంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, ఈవో ఎం. శ్రీనివాసరావు అందజేశారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగియడంతో ఎమ్మెల్యే, ఈవో సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శ్రీశైలంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

సీఎం చంద్రబాబుకు మల్లన్న ప్రసాదాలు అందజేస్తున్న ఎమ్మెల్యే , ఈవో

మహానందీశునికి ఘనంగా పల్లకి సేవ

మహానంది, న్యూస్‌టుడే: మహానంది పుణ్యక్షేత్రంలో గంగా కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్లకు ఘనంగా పల్లకి సేవ నిర్వహించారు. సోమవారం రాత్రి వేదపండితులు శాంతారామ్‌భట్, నాగేశ్వరశర్మ, అర్చకులు శరభయ్యస్వామి వేదోక్తంగా పూజలు చేశారు. అనంతరం అంతర ప్రాకారోత్సవాన్ని నిర్వహించారు. ఉదయం పలు ప్రాంతాలకు చెందిన భక్తులు నగర సంకీర్తన చేశారు.

మహానంది పల్లకి ఉత్సవంలో పండితులు, భక్తులు

సంగమేశ్వర గర్భాలయ శిఖరాగ్ర దర్శనం

కొత్తపల్లి, న్యూస్‌టుడే: శ్రీశైలం జలాశయం వెనుక జలాలు తగ్గుముఖం పట్టడంతో నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలంలోని సంగమేశ్వర గర్భాలయం క్రమంగా బయటపడుతోంది. గత ఏడాది జూన్ 27న గర్భాలయం కృష్ణమ్మ ఒడిలోకి చేరుకుంది. సోమవారం శ్రీశైల జలాశయ నీటి మట్టం 863.50 అడుగులకు తగ్గడంతో శిఖర భాగం రెండు అడుగుల మేర బయటపడింది.


బయటపడుతున్న శిఖరం

అహోబిలం హుండీ ఆదాయం రూ.55 లక్షలు

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఎగువ అహోబిలంలో హుండీ నగదును సోమవారం ఆలయ నిర్వాహకులు లెక్కించారు. ఈ లెక్కింపు ద్వారా ఆలయానికి రూ. 55.17 లక్షల ఆదాయం సమకూరింది. బంగారం 124 గ్రాములు, వెండి 1.480 కేజీలు వచ్చినట్లు సీఏవో రామానుజన్ తెలిపారు. భక్తులు రెండు నెలల పాటు కానుకల రూపంలో హుండీలో నగదు సమర్పించగా వచ్చిన ఆదాయమని సీఏవో చెప్పారు. నేడు దిగువ అహోబిలంలో హుండీ నగదు లెక్కించనున్నారు. కార్యక్రమంలో అర్చకులు మధు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

హుండీ నగదు లెక్కిస్తున్న సిబ్బంది

పల్లకి సేవలో పాల్గొన్న భక్తులు

నేత్రపర్వంగా యాగంటీశుని ఉత్సవం

యాగంటి(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో నేత్రపర్వంగా ఉమామహేశ్వరుడి పల్లకిసేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకిని అందంగా అలంకరించి అందులో ఉత్సవ విగ్రహాలుంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పల్లకితో ప్రాకార ఉత్సవం గావించారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ మౌళీశ్వరరెడ్డి, పాతపాడు సర్పంచి మహేశ్వరరెడ్డి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో మాంసాహారం బాక్స్‌పై వివాదం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైలంలోని పర్యాటక శాఖ ఆధ్వర్యంలోని ఏరియల్ రోప్‌వేలో పని చేసే అన్యమతానికి చెందిన ఉద్యోగి ఒకరు మాంసాహారం బాక్స్‌తో వస్తున్నట్లు నరేంద్రమోదీ విచార్ మంచ్ సౌత్ ఇండియా అధ్యక్షుడు ఎ.అరవింద్‌రెడ్డి సోమవారం ఆరోపించారు. తనకు వచ్చిన సమాచారాన్ని దేవస్థానం, పోలీస్ అధికారులకు తెలపడంతో 22వ తేదీన రోప్‌వేలో తనిఖీ చేశారన్నారు. రోప్ వే టికెట్ కౌంటర్‌లో ఉన్న మాంసాహారం బాక్సును ముందుగానే సదరు ఉద్యోగి మాయం చేశాడని ఆరోపించారు. రోప్‌వేలో మాంసాహారం సరఫరా చేస్తున్న ఉద్యోగిపై నిఘా పెట్టి విచారణ చేయాలన్నారు.

కార్మికులకు న్యాయం చేయండి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: జిల్లాలోని సీహెచ్‌సీ, ప్రాంతీయ ఆసుపత్రుల్లో పని చేస్తున్న కార్మికులకు పాత కాంట్రాక్టు సంస్థ వేతనాలు ఇవ్వకుండా అన్యాయం చేసిందని, వేతనాలు చెల్లించి కార్మికులకు న్యాయం చేయాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు మురళీధర్, పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు డిమాండు చేశారు. నంద్యాల కలెక్టరేట్ ఎదుట సోమవారం ఏఐటీయూసీ నాయకులు, కార్మికులు ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ కార్మికులకు రెండు నెలల వేతనాలు, కొన్ని నెలలుగా పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు చేయకుండా ఇబ్బందులకు గురి చేశారన్నారు. వీటిని కార్మికులకు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సుశీలమ్మ, లక్ష్మీదేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు, కార్మికులు

రెవెన్యూ క్లినిక్‌లో 176 వినతుల స్వీకరణ

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాలలో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌లకు 176 వినతులు అందాయి. స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్లినిక్‌లలో రెవెన్యూ గ్రామ, వార్డు సచివాలయ సేవలకు సంబంధించి ఐదు, అడంగల్ సవరణలు 59, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఎ భూములు 13, అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణ 13, అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలు 33, రెవెన్యూ, కోర్టు విచారణలు, ఆర్‌వోఆర్‌కు సంబంధించినవి 26, సర్వే, రీ-సర్వే అంశాలు 38, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించిన వినతులు రెండు అందాయి. భూ సంబంధిత సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్‌లు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని కలెక్టర్ రాజకుమారి తెలిపారు. గ్రామ స్థాయిలోనే సమస్యలను పరిశీలించి వేగంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

క్లినిక్‌లలో వినతులు ఇస్తున్న ప్రజలు

అన్నదాత సుఖీభవ అమలు చేయాలి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, కార్యదర్శి రామచంద్రుడు డిమాండు చేశారు. నంద్యాల కలెక్టరేట్ ఎదుట సోమవారం ఏపీ రైతు సంఘం, కౌలు రైతు సంఘం నాయకులు 36 గంటల నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షలను సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రమేష్‌కుమార్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ భూ యజమానికి సంబంధం లేకుండా కౌలు రైతులందరికీ పంట రుణాలు ఇవ్వాలన్నారు. రైతుల పేరుపై ఉన్న రుణాలు రద్దు చేయాలని కోరారు. కౌలు రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20 వేలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ క్రాప్ నమోదులో కౌలు రైతుల పేర్లు నమోదు చేసి, వాటి ఆధారంగా రాయితీ విత్తనాలు, ఎరువులు, ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలన్నారు. కౌలు రైతుల కోసం కౌలు చట్టాన్ని తీసుకురావాలన్నారు. కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, మార్క్, నరసింహుడు, సుబ్బరాయుడు, బాల వెంకట్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట నిరాహార దీక్ష చేస్తున్న ఏపీ కౌలు రైతు, రైతు సంఘాల నాయకులు

మైక్రోఫైనాన్స్ వేధింపులకు వ్యక్తి బలి


వెంకటరమణ

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: మైక్రోఫైనాన్స్ వేధింపులకు ఓ వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నంద్యాల జిల్లా ఆత్మకూరులోని వెంగళరెడ్డినగర్‌కు చెందిన వెంకటరమణకు భార్య శారద, కుమార్తె మమత, కుమారుడు ఉన్నారు. కుమార్తె మమత అయిదేళ్ల క్రితం గంగాధర్ ఆచారిని ప్రేమ వివాహం చేసుకుంది. వెంకటరమణ తన అల్లుడు గంగాధర్‌ను వెంకటకృష్ణారెడ్డికి చెందిన మైక్రోఫైనాన్స్ సంస్థలో కలెక్షన్ ఏజెంటుగా చేర్పించాడు. ఈ క్రమంలో గంగాధర్ రూ.పది లక్షల లెక్కలు చూపించలేదంటూ కృష్ణారెడ్డి, ఆయన అనుచరులు ఖాళీ బాండ్లపై సంతకాలు చేయించుకున్నారు. వారి ఒత్తిడి తాళలేక బయట వ్యక్తుల వద్ద రూ.5 లక్షలు అప్పు తీసుకువచ్చి చెల్లించారు. మిగిలిన అప్పు చెల్లించకపోతే ఇళ్లు రాయించుకుంటామని, కేసు పెడతామని బెదిరించేవారు. దీంతో ఒత్తిళ్లు భరించలేక గంగాధర్ ఊరు వదిలి వెళ్లిపోయాడు. అనంతరం తన భర్త వెంకటరమణను వేధించడంతో ఈనెల 21వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడని భార్య శారద తెలిపారు. హుటాహుటిన ఆత్మకూరు ఆసుపత్రికి, మెరుగైన వైద్యం కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ.. సోమవారం తెల్లవారుజామున మరణించాడు. మైక్రోఫైనాన్స్ సంస్థ నిర్వాహకుడు వెంకటకృష్ణారెడ్డితో పాటు మరో ముగ్గురు వ్యక్తులపై భార్య శారద పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఆత్మకూరు అర్బన్ సీఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

రామకృష్ణ (పాత చిత్రం)

బూరుగల (ప్యాపిలి), న్యూస్‌టుడే: అప్పుల బాధ తాళలేక ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. రాచర్ల పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. బూరుగల గ్రామానికి చెందిన రైతు కె.రామకృష్ణ(55) పదెకరాల పొలం కౌలుకు తీసుకొని మొక్కజొన్న, కంది, వేరుశనగ, పొగాకు పంటలను సాగు చేశారు. సాగు కోసం తెలిసిన వారి వద్ద రూ.10 లక్షల అప్పు చేశారు. మూడేళ్లుగా సరైన దిగుబడులు రాకపోవడంతో మనస్తాపానికి గురయ్యాడు. చేసిన అప్పు ఎలా తీర్చాలో తెలియక దిగులు చెంది ఆదివారం పొలంలోనే పురుగుల మందు తాగారు. గమనించిన కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక సోమవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రాచర్ల పోలీసులు తెలిపారు.

దేవస్థానం ఉద్యోగి బలవన్మరణం

మహానంది, న్యూస్‌టుడే: మహానంది దేవస్థానంలో రికార్డు అసిస్టెంటుగా పనిచేసే చల్లగాలి లక్ష్మయ్య(54) తన ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎస్సై ఎన్.రామమోహన్‌రెడ్డి, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మయ్య శ్వాసకోశ సంబంధిత వ్యాధితో బాధపడుతుండేవారు. దీంతో ఆదివారం రాత్రి ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారని, సోమవారం ఉదయం పరిసరాల్లోని వ్యక్తులు గుర్తించి తమకు సమాచారం ఇవ్వడంతో వచ్చి చూసినట్లు మృతుని భార్య రాజేశ్వరి తెలిపారు. లక్ష్మయ్య మొదటి భార్య మరణించడంతో రాజేశ్వరిని పెళ్లి చేసుకున్నారు. వీరికి ఐదుగురు సంతానం. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES
JOBS

BUSINESS OFFER
బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెని 7382114647.

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే మొదటినెల 5 వేలు కమీషన్. వర్కర్స్ జీ: 15K, శ్రీవసతి, ఫుడ్. 81215 41212.

REAL ESTATE

PROPERTY FOR SALE

FOR SALE
Sale of Commercial Property on 26.02.2026, having an extent of 0.11 cents 515 links or 557.33 Sq.Yds along with buildings there on situate in the village limits of Moolasagaram Village, Nandyal Mandal, Andhra Pradesh.
For further details Call: Mr. Venkateshwarlu on 9642006111. Mr. Sreedhara on 9916165915 and Ramesh Kumar on 888 611 2124

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నంద్యాల

•నంద్యాల •నందికొట్కూరు •శ్రీశైలం •పాణ్యం

ల్యాబ్‌లో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు

నంద్యాల నేరవిభాగం, నందికొట్కూరు, న్యూస్‌టుడే: ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద డ్రోన్ కెమెరాలతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ సునీల్ షొరాణ్ అన్నారు. సోమవారం జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేసినట్లు తెలిపారు. నందికొట్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గదుల కొరత కారణంగా ల్యాబ్‌లో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడంతో ఇబ్బంది పడ్డారు.

బాల్య వివాహాలతో అనర్థం

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన పెరగాలని జిల్లా బాలల సంరక్షణ అధికారి స్వప్న ప్రియదర్శిని అన్నారు. సోమవారం మండలంలోని సుగాలిమెట్ట గ్రామంలో బాల్య వివాహాల నిరోధం, మహిళా ఆరోగ్యం, చిన్నపిల్లలు మొబైల్ వాడకంపై తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) నందికొట్కూరు : 94403 61729, ఆత్మకూరు : 90149 09024, నంద్యాల : 98853 28120

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని క్రాంతినగర్‌లో మురుగు శుభ్రం చేయక, దుర్వాసన, దోమల బెడద అధికమైంది. - వరుణ్, స్థానికుడు

?: పట్టణంలోని తెలుగుపేటలో, బైటిపేటలో కాల్వలు శుభ్రం చేయడంలేదు. -అరుణ్, రవి, స్థానికులు

?: నంద్యాల పట్టణంలోని నీలిపేటలో వీధికుక్కల బెడద అధికమైంది. -అలి, స్థానికుడు

✔: సిబ్బందిని పంపి కాల్వలు శుభ్రం చేయిస్తాం. మురుగును తొలగిస్తాం. కుక్కలు పట్టించి సమస్య పరిష్కరిస్తాం. -లక్ష్మీనారాయణశర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ?: మండలంలోని పాణ్యం గ్రామ పరిధిలోని పొలాల రస్తాలు సక్రమంగా లేవు - రంగయ్య, ✔: ఉపాధి పనుల ద్వారా రస్తాలను వేయిస్తాం - శేషన్న, ఏపీవో, పాణ్యం

త్యాగధనులు రేనాటి సూర్యచంద్రులు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రేనాటి సూర్యచంద్రులుగా పేరు పొందిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, బుడ్డా వెంగళరెడ్డిల సంస్మరణ సభను సోమవారం నిర్వహించారు. స్థానిక శ్రీశైల పబ్లిక్ స్కూల్‌లో రేనాటి సూర్యచంద్రుల స్మారక సమితి అధ్యక్షుడు మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో అంతర్జాతీయ శాస్త్రవేత్త డా. కె. రవీంద్రనాథ్, డా. వీవీ హయగ్రీవాచార్యులు, డా. సురేశ్‌బాబు, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ సులోచన, ఉయ్యాలవాడ, బుడ్డా వంశీకులు గోపాల్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, నంది రైతు సమాఖ్య అధ్యక్షుడు బెక్కెం రామసుబ్బారెడ్డి, ఆర్వీ సుబ్బారెడ్డి, కాతా రామిరెడ్డి, కర్నాటి నారాయణరెడ్డిలు జ్యోతి వెలిగించారు. కార్యక్రమంలో మాతృభాష పరిరక్షణ సమితి కార్యదర్శి అస్సెం శ్రీనివాసరెడ్డి, శివారెడ్డి, కవులు మహ్మద్ రఫీ, డా. నీలం వెంకటేశ్వర్లు, కొప్పుల ప్రసాద్, నీలకంఠమాచారి, ఓబులేసు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

రేనాటి సూర్యచంద్రుల పుస్తకాలను ఆవిష్కరిస్తున్న అతిథులు

అభివృద్ధికి దూరంగా.. సమస్యలకు దగ్గరగా..

కాలనీ: వైఎస్సార్‌నగర్ (వార్డు:38)
జనాభా: దాదాపు 5 వేలు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలోని హరిజనవాడ, వైఎస్సార్‌నగర్ కాలనీల్లో పేద ప్రజలు అధికంగా నివసిస్తున్నారు. ఈ కాలనీల్లో గత వైకాపా పాలనలో ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదు. దీంతో ఈ కాలనీల్లోని ప్రజలు నిత్యం సమస్యలతో సతమతమవుతున్నారు. ఈ కాలనీల్లో కనీస వసతులు కరవై అవస్థలు పడుతున్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు. కాలనీల్లో కనీస మౌలిక వసతులు కల్పించి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

వైఎస్సార్‌నగర్‌లో పాడైన బహిరంగ వ్యాయామ పరికరాలు

☛ శివారు కాలనీల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

సమస్యలు:

- కాలనీవాసుల కోసం ఏర్పాటు చేసిన బహిరంగ వ్యాయామశాలలో పరికరాలు పాడై నిరుపయోగంగా మారాయి.
- ఈ కాలనీలో అంతర్గత రోడ్లన్నీ మట్టి దారులే. దీంతో చిన్న వర్షం కురిసినా రోడ్లు బురద, చిత్తడిగా మారి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు.
- ప్రధాన కాల్వలను శుభ్రం చేయకపోవడంతో చెత్తాచెదారం పేరుకుపోయింది. రహదారుల పక్కనే చెత్త, వ్యర్థాలు పడిస్తుండటంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది.
- కాలనీల్లో కాల్వలు లేవు. ఖాళీ స్థలాల్లో మురుగు చేరి దుర్వాసన, దోమలు పెరుగుతున్నాయి.
- కుక్కల బెడద అధికంగా ఉంది. మహిళలు, చిన్నారులు బయటికి రావడానికి భయపడుతున్నారు.
- దొంగతనాలు అధికంగా జరుగుతున్నాయి. పోలీసుల గస్తీ పెంచడంతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

కాలనీ: హరిజనవాడ(వార్డు:1)
జనాభా: దాదాపు 5 వేలు

సమస్యలు:

- హరిజనవాడలో నూతనంగా నిర్మిస్తున్న నీళ్ల ట్యాంకును గత పాలకులు పూర్తి చేయలేదు. నూతన నీళ్ల ట్యాంకు పనులు పూర్తి చేస్తే ఈ కాలనీల్లోని ప్రజలకు తాగునీటి కష్టాలు తీరుతాయని ఈ కాలనీవాసులు కోరుతున్నారు.
- మద్దిలేరు వాగుపై నిర్మించిన వంతెన శిథిల స్థితిలో ఉంది. వాగు ఉప్పొంగితే హరిజనవాడ నీట మునుగుతోంది. రక్షణ గోడ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.
- రహదారులను పైప్‌లైన్ పనుల కోసం పగలగొట్టారు. కానీ సిమెంటు రోడ్డు వేయకుండా కంకర మట్టి వేసి వదిలేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.
- ఈ కాలనీలో కాల్వలు సరిగా శుభ్రం చేయకపోవడంతో దోమలు, దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.
- విద్యుత్తు నియంత్రికలు రహదారుల పక్కన రక్షణ గోడలు లేకుండా ప్రమాదకరంగా ఉన్నాయి. నియంత్రికల చుట్టూ కంచెలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

హరిజనవాడలో పూర్తికాని నీళ్ల ట్యాంకు

సంక్షిప్త సమాచారం

మహానంది, న్యూస్‌టుడే: మహానంది మండలంలో గాజులపల్లె గ్రామంలోని శివరామకృష్ణ విద్యాలయంలో శాంతిరామ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

వెలుగోడు, న్యూస్‌టుడే: విద్యార్థులు విద్యతో పాటు ఆరోగ్యపరమైన సూత్రాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ వైద్యులు రామచంద్రన్ రాయల్ పేర్కొన్నారు. వెలుగోడులోని ఆదర్శ పాఠశాలలో ఆల్ ఇండియా మెడికల్ ఔట్‌రీచ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కెరీర్, గైడెన్స్, ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు.

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: పాండురంగాపురం గ్రామంలోని రుక్మిణీ సమేత పాండురంగస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు సోమవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి.

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలోని జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సోమవారం హిందుస్థాన్ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ యజమాని శ్రీహరి సౌజన్యంతో రూ.40వేల విలువ చేసే మూడు చక్రాల సైకిళ్లను పంపిణీ చేశారు.

గడివేముల, న్యూస్‌టుడే: మండలంలో చెత్త సేకరణ కొరకు 13 త్రిచక్ర వాహనాలను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో వాసుదేవగుప్త తెలిపారు.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ఎస్ కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ స్థలానికి సర్వే నిర్వహించారు.

సున్నిపెంట సర్కిల్: కార్మిక చట్టాలు అమలు చేయాలని శ్రీశైలం మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు అన్వర్‌బాషా, కార్యదర్శి పుష్పారాజులు సోమవారం కోరారు.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: తమ్మరాజుపల్లె సమీపంలో అడ్డంగా వచ్చిన వడ్ల కారు ఢీకొట్టడంతో కర్నూలుకు చెందిన మౌనికకు గాయాలైనట్లు స్థానికులు తెలిపారు.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: మండల కేంద్రం పాణ్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 12 అర్జీలు అందినట్లు తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి రోజు క్రమం తప్పకుండా విద్యార్థులు పాఠశాలకు వచ్చేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఎంఈవో2 సుబ్రహ్మణ్యం అన్నారు.

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం ఒకటో పట్టణ స్టేషన్‌పరిధిలో వ్యభిచార గృహంపై దాడి చేసినట్లు సీఐ సుధాకర్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఈ దాడిలో ఐదు మందిపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు తెలిపారు.

ముమ్మరంగా తాగునీటి పైపులైన్ పనులు

సున్నిపెంటలో తాగునీరు పైపులైన్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. శ్రీశైలం ఆనకట్ట అందుబాటులో ఉన్నా.. తాగునీరు సమస్య తీవ్రంగా ఉంది. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి జల్‌జీవన్ మిషన్ కింద ఇంటింటి కుళాయికి పైపులైన్ వేసేందుకు రూ.5 కోట్లను మంజూరు చేయించారు. ప్రస్తుతం 40శాతం వరకు పనులు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. దాదాపు 10 కిలోమీటర్ల మేర పనులు పూర్తి చేశారు. ఇంటింటి కుళాయి పనులు పూర్తయితే తాగునీరు కష్టాలు తీరుతాయని ప్రజలు భావిస్తున్నారు. -న్యూస్‌టుడే, సున్నిపెంట సర్కిల్

దారులు అధ్వానం.. ప్రయాణం నరకం

నంద్యాల శివారులోని ఆటోనగర్‌లో దారులు అధ్వానంగా ఉన్నాయి. ఈ కాలనీలో మట్టి రోడ్లే ఉన్నాయి. రోడ్లన్నీ గుంతలమయంగా మారి వర్షాకాలంలో వర్షపు నీరు నిలిచి దారుణంగా మారుతున్నాయి. ఈ దారుల్లో రాకపోకలు సాగించడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్లలో లారీలు బోల్తాపడిన ఘటనలు ఉన్నాయి. అధికారులు, పాలకులు చర్యలు తీసుకొని కొత్త రోడ్లు నిర్మించాలని కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

ఇరవై రోజులైనా.. ఇలాగే వదిలేసి..

నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్‌లో డివైడర్ ఎత్తు పెంచడానికి పాత దాన్ని పగలగొట్టి సిమెంటు రాళ్లు తొలగించకుండా అలాగే వదిలి వేయడంతో రోడ్డులో ప్రమాదకరంగా ఉన్నాయి. నిత్యం రద్దీగా ఉండే రహదారిలో రాత్రి సమయంలో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. దాదాపు ఇరవై రోజులైనా తొలగించడం లేదు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

-న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

పరిసరాలు.. చెత్తకు నిలయాలు

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రంలో పాటు పలు ప్రభుత్వ భవనాల పరిసరాలు చెత్తచెదారంతో నిండిపోయాయి. ప్రతినెలా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశాలు ఉన్నా.. ఇక్కడి పొదలు తొలగించడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పొదలు ఏపుగా పెరగడంతో పాములు తిరిగే అవకాశం ఉందని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ భవనాలను శుభ్రంగా ఉంచాలని, ఆహ్లాదకర వాతావరణాన్ని కలిగించాలని ప్రజలు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, గాజులపల్లె, (మహానంది)

మహానందీశుడిని దర్శించుకున్న బలగం వేణు

మహానంది, న్యూస్‌టుడే: మహానందిలోని రుద్ర గుండం పుష్కరిణిలో ప్రవహించే జలం పవిత్రమైందని బలగం సినీ దర్శకులు వేణు పేర్కొన్నారు. సోమవారం మహానంది చేరుకొని గంగా కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లకు ప్రత్యేక పూజలు చేసుకున్నారు.

మహానందిలో బలగం సినీ దర్శకులు వేణుతో అభిమానులు

వీబీజీ రామ్‌జీపై క్షేత్రస్థాయిలో అవగాహన

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: వికసిత భారత్ రోజ్‌ఘార్ ఆజీవికా మిషన్(వీబీజీ రామ్‌జీ) నూతన చట్టంపై అవగాహన కల్పించేందుకు ఆరు వారాల కార్యక్రమాలను నిర్వహించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ ఆదేశించినట్లు ఎంపీడీవో సుగుణశ్రీ సోమవారం వివరించారు. ఈ చట్టంపై ఉన్న అపోహలను తొలగించి వాస్తవ పరిస్థితులను వివరించాలని అన్నారు. గ్రామాల్లో రచ్చబండ, గ్రామ సభలు నిర్వహించి శ్రామికులతో చర్చ నిర్వహించాలన్నారు.

ఉపాధి పనులు కల్పించండి

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డేవిడ్, రామచంద్రుడు, కుళాయిస్వామి డిమాండ్ చేశారు. సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సల్మాన్, ప్రసాదు, ఏసుపాదం పాల్గొన్నారు.

శ్రీనిధి రుణాలు ఇవ్వాలి

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: మండలంలోని పొదుపు స్వయం సహాయ సంఘాలకు శ్రీనిధి రుణాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకుడు రత్నమయ్య డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. తహసీల్దారు పద్మావతికి వినతిపత్రం అందజేశారు.

నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

నంద్యాల విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని రామకృష్ణ విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. రామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాలలో నాంది ఫౌండేషన్, మహీంద్రా ప్రైడ్ క్లాస్‌రూమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్‌పై ఉచిత శిక్షణ తరగతులను సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ హేమంత్‌రెడ్డి, ఇంతియాజ్ అహమ్మద్, అధ్యాపకులు కుమార్, అనిల్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సంతు బాబా గాడ్కే జయంతి

గోస్పాడు, న్యూస్‌టుడే: స్వచ్ఛ భారత్ పితామహుడు సంతు బాబా గాడ్కే చిరస్మరణీయుడని భాజపా జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు పేర్కొన్నారు. సోమవారం గోస్పాడులో సంతు బాబా గాడ్కే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భాజపా ఓబీసీ జిల్లా అధ్యక్షుడు జక్కుల శ్రీధర్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బెక్కెం నాగేశ్వరరెడ్డి, రజకసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, బంగారయ్య, శ్రీరాములు పలువురు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భాజపా జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు

బ్యాంకు రుణాలను సరళతరం చేయాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: బ్యాంకు రుణాలను సరళతరం చేసి రైతులను ఆదుకోవాలని భాజపా కోరింది. ఈ మేరకు సోమవారం కలెక్టర్ రాజకుమారిని కలిసి వినతిపత్రం అందజేశారు. భాజపా జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు మాట్లాడుతూ రుణాలకు పూచీకత్తు అడుగుతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి కశెట్టి చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాందిని, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి భవాని, ఉపాధ్యక్షులు నాగేశ్వరరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, నరేష్‌కుమార్‌రెడ్డి, అంకన్న, ప్రసాద్, భరత్, మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: గతంలో ఇచ్చిన హామీ మేరకు అంగన్‌వాడీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని అంగన్‌వాడీ కార్మికుల సంఘం అధ్యక్షురాలు కాశమ్మ, కోశాధికారి వరలక్ష్మీలు సోమవారం అన్నారు. సున్నిపెంటలోని అంబేడ్కర్ సర్కిల్ సెంటర్‌లో అంగన్‌వాడీ కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. కాశమ్మ, వరలక్ష్మీ, సీపీఐ కార్యదర్శి పులిరాజులు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ నెల 27 వరకు దీక్షలు కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఓబులయ్య, నరసింహ, అన్వర్ బాషా, పుష్పారాజు, గురువయ్య, అంగన్‌వాడీ కార్మికులు వెంకటమ్మ, సువర్ణ రాణి, మల్లేశ్వరి, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ సర్కిల్ ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్మికులు

ఘనంగా జగజ్జనని ఆలయ వార్షికోత్సవం

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలోని జగజ్జనని ఆలయ వార్షికోత్సవాన్ని సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, అమ్మవారికి అభిషేకాలు, మహా మంగళ హారతులు జరిపించారు. భక్తులు కలశాలతో పవిత్ర జలాలను తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. పూజల్లో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాలను దుర్గ ఫ్రెండ్స్ యూనిట్, జగజ్జనని దేవాలయం సభ్యుల పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని యూనియన్ జిల్లా కార్యదర్శి నిర్మలమ్మ, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు డిమాండు చేశారు. పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట సోమవారం అంగన్‌వాడీ కార్యకర్తలు, సీఐటీయూ నాయకులు నిరసన చేపట్టారు. వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తల వేతనం పెంచాలని కోరారు. నిరసనలో తోట మద్దులు, లక్ష్మణ్, మహమ్మద్ గౌస్, వెంటకలింగం, సునీత, వసంత, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రం విద్యార్థుల ప్రతిభ

పగిడ్యాల, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లాలోని భవిత కేంద్రాలలో చదువుతున్న ప్రతిభావంతులకు విద్యాశాఖ, సమగ్ర శిక్ష సంయుక్తంగా ఆర్ట్ సాంస్కృతిక కార్యక్రమ పోటీలు నిర్వహించారు. పగిడ్యాల భవిత కేంద్రానికి చెందిన ఆరు మంది విద్యార్థులు సత్తాచాటినట్లు ఎంఈవోలు సూభాన్, మురళీమోహన్ రెడ్డి తెలిపారు.

కేసీ కాలువకు నీటి విడుదల

నందికొట్కూరు, నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కర్నూలు-కడప కాలువకు నీటిని విడుదల చేశారు. తుంగభద్ర నదిలో నీరు లేకపోవడంతో ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేసిన మల్యాల హెచ్ఎన్ఎస్, ముచ్చుమర్రి కేసీ ఎత్తిపోతల పథకాల నుంచి 350 క్యూసెక్కుల చొప్పున 700 క్యూసెక్కుల నీటిని సోమవారం అధికారులు విడుదల చేశారు. నాయకులు, అధికారులు స్పందించి రెండు పథకాల నుంచి నీటిని కాలువకు విడుదల చేయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ పంటలకు నీరు తరలించే పనిలో నిమగ్నమయ్యారు.

ముచ్చుమర్రి వద్ద కేసీ కాలువలోకి పారుతున్న నీరు

అలివి వలతో వేటాడితే చర్యలు

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: అలివి వలతో వేటాడితే కఠిన చర్యలు తప్పవని నందికొట్కూరు ఎఫ్‌డీవో భరత్‌లాల్‌నాయక్ హెచ్చరించారు. శాతనకోట సమీపంలోని కృష్ణానది తీరం వెంట దాడులు నిర్వహించారు. అక్రమ వేటగాళ్లు 90 కేజీల ఎండు చేప పిల్లలను వదిలి పరారయ్యారు.

చెత్తశుద్ధి యంత్రం వద్ద పురపాలక ఛైర్మన్, కమిషనర్,

నందికొట్కూరులో చెత్తశుద్ధి కేంద్రం ఏర్పాటు

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు పురపాలకలోని డంపింగ్ యార్డులో చెత్తశుద్ధి యంత్రాన్ని సోమవారం పురపాలక ఛైర్మన్ దాసి సుధాకరరెడ్డి, కమిషనర్ వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ డంపింగ్ యార్డులోని 30వేల మెట్రిక్ టన్నుల చెత్తను రీసైక్లింగ్ చేస్తున్నట్లు చెప్పారు. ఇంటింటికీ శుద్ధ జలాలను అందించేందుకు కూటమి ప్రభుత్వం రూ. 129.87 కోట్లు మంజూరు చేసినట్లు ఛైర్మన్ తెలిపారు. గతంలో రూ. 119 కోట్లతో పనులు ప్రారంభమై వివిధ దశల్లో నిలిచిపోయాయన్నారు. వాటిని పునఃప్రారంభించేందుకు కూటమి ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, వాటికి టెండర్లు పిలిచారన్నారు.

SVR ENGINEERING COLLEGE (AUTONOMOUS)
Ayyalur (V), Nandyal (M), Nandyal (Dist.)-518502, A.P.
RECRUITMENT NOTIFICATION
Applications are invited from eligible candidates for **Faculty and Staff Positions** in various departments for the academic year 2026-27. Qualifications and Pay Scale are as per AICTE norms. For more details please visit **www.svrec.ac.in.**
Date: 23-02-2026 Sd/- PRINCIPAL

ప్రింటర్స్ డే శుభాకాంక్షలు
నేడు ప్రింటర్స్ డే సందర్భంగా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, వర్కర్స్‌కు ప్రింటర్స్ డే శుభాకాంక్షలు..
రామ గోపాల్ ప్రింటర్స్
రాజ్ టాకీస్ దగ్గర, నంద్యాల.
G.R.K.ప్రసాద్
Ex. సెక్రటరీ
సెల్: 9989306016

ప్రింటర్స్ డే శుభాకాంక్షలు
నేడు ప్రింటర్స్ డే సందర్భంగా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, వర్కర్స్‌కు ప్రింటర్స్ డే శుభాకాంక్షలు
రాహుల్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్
రామనాథ్ థియేటర్ వెనుక, శ్రీనివాస సెంటర్, నంద్యాల.
కె.చంద్రమౌళీశ్వర రెడ్డి
సెల్: 96665 99499

ప్రింటర్స్ డే శుభాకాంక్షలు
నేడు ప్రింటర్స్‌డే సందర్భంగా మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రింటింగ్ ప్రెస్ ఓనర్లకు, వర్కర్స్‌కు, అధికారులకు మా శుభాకాంక్షలు...
శ్రీ ఆఫ్‌సెట్ ప్రింటర్స్
ప్రొ॥ M.P.రవిశేఖర్
సెల్: 9866367466
ప్రెసిడెంట్ :-
నంద్యాల ప్రింటర్స్ అసోసియేషన్
జాయింట్ సెక్రెటరీ :-
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆఫ్‌సెట్ ప్రింటర్స్ అసోసియేషన్

అభాగ్యులను ఆదుకోండి

◆ పింఛను కోసం దివ్యాంగుల పాట్లు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం ఓబులంపల్లె గ్రామానికి చెందిన నూర్జహాన్(30), గోరీబు(19) చిన్నతనం నుంచే దివ్యాంగులు. వీరు భోజనం చేయాలన్నా, వ్యక్తిగత పనులు చేసుకోవాలన్నా ఒకరు సాయం చేయాలి. పుట్టినప్పటి నుంచి వీరు మంచానికే పరిమితమయ్యారు. తల్లిదండ్రులే వారి బాగోగులు చూస్తున్నారు. ప్రభుత్వం పింఛన్ పెంచి ఆదుకోవాలని కోరుతున్నారు. సోమవారం నంద్యాల కలెక్టర్ కార్యాలయంలో పీజీఆర్ఎస్ కార్యక్రమంలో పింఛన్ పెంపు వర్తింపజేయాలని వ్యయ ప్రయాసలతో.. నానా అవస్థలు పడుతూ తల్లిదండ్రులు, బంధువులు వీరిని వీల్‌ఛైర్‌లో తీసుకొచ్చి కలెక్టర్‌కు అర్జీలు ఇచ్చారు. పింఛన్ కొరకు ప్రభుత్వ కార్యాలయాలకు, పీజీఆర్ఎస్ కార్యక్రమానికి దివ్యాంగులను ఇబ్బందులకు గురి చేస్తూ తీసుకురావాల్సిన అవసరంలేదని, ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చినప్పుడు పింఛన్ పెంపు వర్తిస్తుందని అధికారులు చెబుతున్నారు.

కార్యాలయాల చుట్టూ తిరుగుతూ..

✾ నూర్జహాన్ అనే యువతికి 30 ఏళ్ల వయస్సు ఉంది. ఈమె పుట్టుకతోనే దివ్యాంగురాలు. మాటలు రావు. చిన్నప్పుడే పోలియో సోకడంతో మంచానికే పరిమితమైంది. ఎవరైనా ఒకరు ఆమె బాగోగులు చూసుకోవాలి. భోజనం చేయాలన్నా, వ్యక్తిగత పనులు తల్లిదండ్రులే చూసుకుంటున్నారు. దివ్యాంగురాలి కింది రూ.6 వేల పింఛన్ వస్తోంది. పూర్తిగా అంగవైకల్యం ఉన్న కారణంగా తల్లిదండ్రులు రూ.16 వేల పింఛన్ కోసం దరఖాస్తు చేసుకొని కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. పింఛను సైట్ తెరుచుకోవడం లేదని అధికారులు చెబుతున్నారని, త్వరగా పింఛన్ పెంచి ఇవ్వాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

నూర్జహాన్

నడవలేని స్థితిలో..

✾ గోరీబుకు 19 ఏళ్లు. ఈమె మానసిక దివ్యాంగురాలు. మతిస్థిమితం బాగాలేదు. ఎప్పుడు ఎలా ప్రవర్తిస్తుందో తెలియదు. చిన్నప్పటి నుంచి మంచానికే పరిమితమైంది. తండ్రి మంచాన పడ్డాడు. తల్లి కూలీ పనులకు వెళ్లేది. కానీ కూతురు, భర్త మంచానికే పరిమితం కావడంతో ఇద్దరి బాగోగులు ఇంటి వద్దే ఉంటూ చూసుకుంటోంది. ప్రస్తుతం రూ. 6 వేల పింఛన్ వస్తోంది. మంచానికి పరిమితమైన దివ్యాంగులకు వర్తించే రూ. 16 వేల పింఛన్ కోసం కలెక్టరేట్‌లో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమానికి గ్రామం నుంచి ఆటో మాట్లాడుకొని వచ్చారు. అధికారులు చర్యలు తీసుకొని త్వరగా పింఛన్ పెంపు వర్తించేలా చూడాలని తల్లిదండ్రులు ప్రాధేయపడుతున్నారు.



పత్రాలు అందుకుంటున్న ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం

ఉద్యోగాలు సృష్టించే ఆలోచనలు ఉండాలి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉద్యోగాలు సృష్టించే విధంగా ఆలోచనలు, ప్రణాళికలు ఉండాలని అనంతపురం రతన్‌టాటా ఇన్నోవేషన్ సీఈవో హఫీజ్‌బాషా అన్నారు. సోమవారం మండలంలోని ఆర్జీఎం, శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాలలో వ్యాపార సృజనాత్మకత ప్రాధాన్యం అనే అంశంపై అవగాహన కల్పించారు. ఆవిష్కరణాత్మక ఆలోచనలు పెంచుకుని స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రిన్సిపల్‌లు జయచంద్రప్రసాద్, సుబ్రహ్మణ్యం, డైరెక్టర్ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో ఆరు గేదెలు మృతి

చిన్నదేవళాపురం(బండిఆత్మకూరు), న్యూస్‌టుడే: బండిఆత్మకూరు మండలంలోని చిన్నదేవళాపురం గ్రామంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన అగ్నిప్రమాదంలో మాబుకు చెందిన ఆరు గేదెలు అక్కడికక్కడే మృతిచెందగా మరో 12 గేదెలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో సుమారు రూ.10 లక్షల ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు. కేసీకెనాల్ ప్రాజెక్టు అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు కంచర్ల సురేశ్‌రెడ్డి, నేతలు లాయర్ కృష్ణారెడ్డిలు, పాలశంకర్ బాధితుడిని పరామర్శించారు.

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

స్పందించారు.. పరిష్కరించారు

తమ్మరాజుపల్లె-బేతంచెర్ల ఘాట్ రోడ్డులో రక్షణ గోడ పనులు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: నాలుగేళ్ల క్రితం బేతంచెర్ల నుంచి తమ్మరాజుపల్లె వరకు 16 కి.మీ మేర రెండు వరుసల రహదారి నిర్మించేందుకు పనులు చేపట్టారు. నిర్మించిన కొద్ది కాలానికే రహదారి గుంతలమయమైంది. ఘాట్ రోడ్డులో రక్షణ గోడలు సైతం ధ్వంసమయ్యాయి. సమస్యను తెలియజేస్తూ జనవరి 15న 'ప్రమాదాలు అడ్డుకోలేరు' శీర్షికన ఈనాడులో చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన ఆర్అండ్‌బీ ఏఈ మధు రోడ్డు మరమ్మతులకు ఉన్నతాధికారులకు నివేదించారు. ఈ మేరకు రూ.12.50 లక్షల నిధులు మంజూరుకాగా గుత్తేదారుడు మరమ్మతులు, రక్షణ గోడల నిర్మాణం చేపట్టారు.

స్పందనకు వందనం

శిరివెళ్ల, న్యూస్‌టుడే: మండలంలోని యర్రగుంట్ల నుంచి జీనపల్లె వరకు గల బీటీ రహదారి దెబ్బతింది. వాహన దారులు పడుతున్న అవస్థలు తెలియజేస్తూ 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా'లో వార్త ప్రచురితమైంది. దీనిపై స్పందించిన ఆర్అండ్‌బీ అధికారులు 10 కి.మీ. మేర మరమ్మతు పనులు చేపట్టారు.

అవుకు, న్యూస్‌టుడే: అవుకులోని పలు వీధుల్లో నెలకొన్న తాగు నీటి సమస్యపై ఈనెల 23న 'ఈనాడు'లో చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు ట్యాంకర్ల ద్వారా ఇంటింటికి నీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకున్నారు. రెండు రోజుల్లో సమస్యను శాశ్వతంగా పరిష్కరించనున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో హరిప్రసాద్ తెలిపారు.

ఇష్టానుసారంగా బదిలీలు చేపట్టడం దారుణం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: డోన్ రైల్వే డిపోల పరిధిలో లోకోపైలెట్లు, అసిస్టెంట్ లోకోపైలెట్లను ఉన్నతాధికారులు ఇష్టానుసారం బదిలీ చేయడం దారుణమని దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ డిప్యూటీ డివిజన్ ప్రధానకార్యదర్శి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బదిలీ ప్రక్రియను వ్యతిరేకిస్తూ దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఆధ్వర్యంలో సోమవారం సంఘం నాయకులు, ఉద్యోగులతో రైల్వేస్టేషన్ ప్రాంగణంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 20న లోకోపైలెట్లు, అసిస్టెంట్ లోకోపైలెట్లను బదిలీ చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, మెహతా, అబ్దుల్లా, నరేష్, రంగస్వామి, రామచంద్రరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న సంఘం నాయకులు, ఉద్యోగులు

పుస్తక భాండాగారాలకు కష్టకాలం

★ సిబ్బంది, కొత్త పుస్తకాల కొరత

డోన్ పట్టణం, ప్యాపిలి, బేతంచెర్ల, న్యూస్‌టుడే: విజ్ఞాన భాండాగారాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. సెస్ బకాయిలు విడుదల కాకపోవడం.. సిబ్బంది, కొత్త పుస్తకాల కొరత వల్ల ఉద్యోగార్థులు, పాఠకులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రంథాలయాల్లో ఏళ్లుగా ఖాళీలను భర్తీ చేయకపోవడంతో నిర్వహణ కష్టంగా మారింది. సొంత భవనాలు లేకపోవడం, పాఠకులకు సరైన వసతులు లేకుండా పోయాయి.

ఏళ్లుగా అద్దె భవనంలోనే..

డోన్ పట్టణం కొండపేటలోని గ్రంథాలయాన్ని ఏళ్లుగా అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. ఇక్కడ 12,938 పుస్తకాలను అందుబాటులో ఉన్నాయి. 1,411 మంది పాఠకుల సభ్యత్వం ఉంది. రోజూ 50 మంది దాకా పాఠకులు వస్తుంటారు. పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు అరకొరగా ఉన్నాయి. 2022 నుంచి కొత్త పుస్తకాలకు దిక్కే లేకుండా పోయింది. గదులు ఇరుకుగా ఉండటం, పాఠకుల సంఖ్యకు తగ్గట్టు కుర్చీలు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పూర్తి స్థాయిలో సెస్సు అందడం లేదు. అటెండరు పోస్టు ఖాళీ ఉంది. మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో గ్రంథాలయం భవనం కోసం స్థలం కేటాయించినా.. నిధులు మంజూరు చేయించడంలో పాలకులు, ఉన్నతాధికారులు అశ్రద్ధ వహిస్తున్నారు.

డోన్‌లో అద్దె భవనంలో కొనసాగుతున్న గ్రంథాలయం

పాఠకుల అవస్థలు

ప్యాపిలిలో చిల్లాకట్ట వద్ద ఉన్న గ్రంథాలయం ఉంది. ఇక్కడి లైబ్రేరియన్ ఏడాదిన్నర కిందట కర్నూలులోని ప్రధాన కార్యాలయానికి డిప్యుటేషన్‌పై వెళ్లారు. అటెండర్ లేక ఏళ్లు గడుస్తోంది. దీంతో స్వీపర్ గ్రంథాలయాన్ని చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ 8,808 పుస్తకాలు ఉండగా 1,300 మందికి సభ్యత్వం ఉంది. రోజుకు 60 మంది పాఠకులు వస్తుంటారు. భవనం ప్రహరీ నిర్మించలేదు. తాగునీరు సౌకర్యం లేదు. గ్రంథాలయానికి 200 పుస్తకాలు అవసరమవుతుందని ప్రతిపాదించినా మంజూరుకాలేదు. బేతంచెర్లలోని గ్రంథాలయంలో 8 కంప్యూటర్లు, 12 వేల పుస్తకాలు ఉన్నాయి. 1,318 మందికి సభ్యత్వం ఉంది. సెస్ మంజూరు కాకపోవడంతో వసతులు కరవయ్యాయి. రోజూ 50 మంది పాఠకులు వస్తుంటారు. గ్రంథాలయానికి రూ.17 లక్షల వరకు సెస్ రావాల్సి ఉంది. పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు అవసరం ఉంది. కూటమి ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పాఠకులు, విద్యార్థులు కోరుతున్నారు.

శనగ పంట పండింది

దొర్నిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని ఉమాపతినగర్ గ్రామానికి చెందిన రైతు ప్రసాద్‌బాబు శనగ సాగు చేసి అధిక దిగుబడి సాధించారు. మొత్తం 22 ఎకరాల్లో 250 క్వింటాళ్ల దిగుబడులు సాధించారు. వీటిలో తెల్ల శనగ రకం పంటను 14 ఎకరాల్లో సాగు చేస్తే 140 క్వింటాళ్లు, ఎర్ర శనగ రకం 8 ఎకరాల్లో సాగు చేస్తే 110 క్వింటాళ్ల దిగుబడులు వచ్చాయని రైతు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ?: శ్రీనివాస థియేటర్ ప్రాంతంలో వీధి దీపాలు సరిగా వెలగడం లేదు. - **బొజ్జన్న, శ్రీనివాసనగర్.** ✔: సిబ్బందితో దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - **సురేష్, మున్సిపల్ ఏఈ.**

శిరివెళ్ల: ?: గోవిందపల్లె కోళ్లఫారం కాలనీలో వేగ నియంత్రికలు ఏర్పాటు చేయాలి. - **కుమార్, స్థానికుడు.** ✔: వేగ నియంత్రికల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. - **వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి.**

కోవెలకుంట్ల గ్రామీణం: ?: సంత మార్కెట్ వెనక వీధిలో కుళాయిలకు తాగు నీరు సరఫరా జరగక ఇబ్బందులు పడుతున్నాం. - **సుబ్బమ్మ, స్థానికురాలు.** ✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో.**

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ?: సాధుకొట్టం సమీపంలో రహదారికి మరమ్మతులు చేస్తున్నారు. చాలా రోజులైనా పనులు పూర్తి చేయలేదు. - **రమణ, సాధుకొట్టం.** ✔: త్వరితగతిన పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం. - **హుసేని, ఆర్అండ్‌బీ ఏఈ, బనగానపల్లి.**

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ?: అహోబిలం గ్రామంలో కొత్తకొట్టాల చెంచుగూడెంలో దోమల బెడద ఎక్కువైంది. - **పాములేటి, అహోబిలం.** ✔: దోమల నివారణ మందులు చల్లిస్తాం. - **నూర్జహాన్, ఎంపీడీవో.**

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: అగ్రికల్చర్ కార్యాలయం లైనులో నాలుగు రోజులకోసారి కుళాయి నీళ్లు వస్తున్నాయి. - **శివరామిరెడ్డి, బేతంచెర్ల.** ✔: కాలనీలో నీళ్ల సమస్య రాకుండా చర్యలు తీసుకుంటాం. - **మధుతేజారెడ్డి, ఏఈ.**

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రముఖ వైష్ణవ క్షేత్రం అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కళారాధన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. తిరుపతికి చెందిన అన్నమాచార్య ప్రాజెక్ట్ వారు అన్నమయ్య సంకీర్తనలు ఆలపించగా, కళాకారిణుల కూచిపూడి నృత్యాలు ఆకట్టుకున్నాయి.

గిరిజనులకు తాగునీటి కష్టాలు

చాగలమర్రి మండలంలోని ఎం.తండా గ్రామంలో తాగునీటి కోసం గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో నీటిని సరఫరా చేసేందుకు ఉపయోగించే ప్రధాన ఓహెచ్ఎస్ ట్యాంకు వద్ద పైపులైన్లు పగిలి నీరు కలుషితం అవుతోంది. కలుషితమైన నీరు కుళాయిలకు వస్తోంది. పైపులైన్లు పగిలి నీరు సక్రమంగా రాకపోవడంతో కుళాయిల వద్ద నీటి కోసం గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తుందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణం చర్యలు చేపట్టాలని గిరిజనులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఎం.తండా(చాగలమర్రి)

నిర్వహణ లేక వృథాగా శౌచాలయం

డోన్ రైల్వేస్టేషన్‌లోని రెండో ప్లాట్‌ఫాంలో ఉన్న శౌచాలయం నిరుపయోగంగా మారింది. దీన్ని గుత్తేదారుడు అప్పజెప్పి నిర్వహణ కొనసాగించేలా రైల్వే అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉన్నా చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. నిత్యం రైల్వేస్టేషన్‌కు వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు వందల సంఖ్యలో ప్రయాణికులు వస్తుంటారు. ప్రయాణికులకు అత్యవసరమైతే ఇబ్బందులు ఎదుర్కొనే దుస్థితి నెలకొంది. శౌచాలయాన్ని వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకుంటే బాగుంటుంది. - న్యూస్‌టుడే, డోన్ పట్టణం

పనులు మరిచారు.. అవస్థలు తెచ్చారు

బేతంచెర్ల పట్టణంలో సబ్‌రిజిస్ట్రార్ పక్కన పార్కు వెళ్లే రహదారిపై పైపులైన్ మరమ్మతుల కోసం గుంత తవ్వారు. వారం రోజులు అవుతున్నా పట్టించుకోలేదు. దీంతో స్థానికులు, ద్విచక్ర వాహన చోదకులు ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణం మరమ్మతులు చేపట్టి గుంతను పూడ్చి వాహన చోదకులకు ఇబ్బందులు లేకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ అధికారులు తక్షణం స్పందించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, బేతంచెర్ల

నిధుల్లేక నిలిచిన నిర్మాణం

బనగానపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిధులు లేక అదనపు తరగతి గదుల నిర్మాణం మధ్యలో నిలిచిపోయింది. పాఠశాలలో 750కి పైగా విద్యార్థులు ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాడు నేడు కింద మంజూరైన రూ.40 లక్షల నిధులతో నాలుగు తరగతి గదుల నిర్మాణం చేపట్టారు. పనులన్నీ దాదాపు పూర్తి చేశారు. వాకిళ్లు, కిటికీలు అమర్చితే వినియోగంలోకి వస్తుంది. అధికారులు స్పందించి పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని విద్యార్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, బనగానపల్లి

సర్వీసు దారి.. వాహనాలు నిలిచి

హైవే నుంచి యు.కొత్తపల్లె సర్కిల్ మీదుగా గుత్తి నుంచి డోన్ పట్టణంలోకి వచ్చేందుకు సర్వీసు రహదారి నిర్మించారు. అయితే సర్వీసు రహదారి ప్రవేశ మార్గంలో హోటల్ ఉన్న కారణంగా భారీ వాహనాలు నిలిపేస్తున్నారు. ఏమాత్రం ఏమరపాటుగా వచ్చినా ఇక్కడ ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉంది. అధికారులు స్పందించి అక్కడి కూడలిలో సరైన సూచికలు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, డోన్

శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మార్కెట్ యార్డులో సోమవారం శనగల కొనుగోలు కేంద్రాన్ని మార్క్‌ఫెడ్ డీఎం హరినాథరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌కు సంబంధించిన శనగ క్వింటా రూ.5,875 చొప్పున కొనుగోలు చేయనున్నామన్నారు. రైతులు నాణ్యమైన పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. ఈ-క్రాపింగ్ చేయించుకుని కొనుగోలుకు రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారి నుంచి మాత్రమే శనగలను కొనుగోలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఏడీఏ విజయశేఖర్, ఏవోలు కృష్ణ కిశోర్‌రెడ్డి, సుమతి, శ్రీనివాస్‌రెడ్డి, రంగ నేతాజీ, ప్రమీల, ప్రవీణ్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం నుంచి శనగ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు మార్కెట్ యార్డు ఛైర్మన్ మధులత, సింగిల్ విండో అధ్యక్షుడు గువ్వల సుబ్బారెడ్డి సోమవారం తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు ముందుగా తమ పేర్లను రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

బేతంచెర్ల, డోన్, న్యూస్‌టుడే: సమాజాభివృద్ధికి, ఆపదలో ఉన్న పేదలను ఆదుకునేందుకు రోటరీ క్లబ్ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని డా.వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం రోటరీ క్లబ్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా క్లబ్ అధ్యక్షులు గుండా అశ్వర్థనారాయణ, రాజేశ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులు, రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బ్రెడ్లు పంపిణీ చేస్తున్న డా.వెంకటేశ్వర్లు, రోటరీ క్లబ్ సభ్యులు

ఉత్సవ వైభవం.. భక్తుల సంబరం

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలోని జమ్మలమడుగు దారిలో వెలసిన అష్టలక్ష్మీ కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం స్వామి వారికి ప్రాతఃకాలపూజలు, రుద్రాభిషేకం, హోమాలు నిర్వహించారు. శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తిలకించారు. సాయంత్రం తిరుమలలోని వెంకటేశ్వర వేదవిజ్ఞాన పీఠం పండితులు రామానుజాచార్యుల ప్రవచన కార్యక్రమం నిర్వహించారు.

చాగలమర్రి: హోమంలో పాల్గొన్న ఆర్యవైశ్యులు

కోవెలకుంట్ల: కల్యాణం తిలకిస్తున్న భక్తులు

చాగలమర్రి, న్యూస్‌టుడే: స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పతాక ఆవిష్కరణ, గణపతి పూజ, హోమం, పూర్ణాహుతి, వ్రతం నిర్వహించారు. ఆలయ వీరాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, లక్ష్మణబాబు, రామకృష్ణ, వరప్రసాద్ పాల్గొన్నారు.

అహోబిలంలో సినీ డైరెక్టర్ వేణు

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయాన్ని బలగం సినిమా డైరెక్టర్ వేణు సోమవారం దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా అహోబిలం చేరుకున్న ఆయన ఎగువ, దిగువ అహోబిలం ఆలయాల్లో స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనను అతిథి మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు.

అభిమానితో డైరెక్టర్ వేణు

ఆధ్యాత్మికం

పనిభారం తగ్గించాలని ఆందోళన

ఆళ్లగడ్డ, బనగానపల్లి, బనగానపల్లి గ్రామీణం, డోన్, న్యూస్‌టుడే: డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీ సిబ్బంది ఆయా పట్టణాల్లో రిలే నిరాహార దీక్ష సోమవారం ప్రారంభించారు. సీడీపీవో కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన దీక్షలో అంగన్‌వాడీలు పాల్గొన్నారు. ఆళ్లగడ్డలో సీఐటీయూ నాయకుడు టి.శ్రీనివాసులు మాట్లాడుతూ అంగన్‌వాడీల కనీస వేతనం రూ.26 వేలు చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ ప్రాజెక్టు అంగన్‌వాడీల సంఘం అధ్యక్షురాలు రాజేశ్వరి, నరసమ్మ, సుధామణి, లక్ష్మీకుమారి పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ: దీక్షలో పాల్గొన్న అంగన్‌వాడీ సిబ్బంది

బనగానపల్లి పట్టణంలో..

డోన్: ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..

ఉపాధ్యాయుడిపై పోలీసుల విచారణ

చాగలమర్రి, న్యూస్‌టుడే: పట్టణంలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రంగా ఉన్న వాసవి జూనియర్ కళాశాలపై దుష్ప్రచారం చేసిన బనగానపల్లి జడ్పీ పాఠశాల ఉపాధ్యాయుడిపై పోలీసులు విచారణ చేపట్టారు. సదరు ఉపాధ్యాయుడు వాసవి కళాశాలలో విద్యార్థులు మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతున్నారంటూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టాడు. దీనిపై వాసవి కళాశాల యాజమాన్యం అధ్యక్షులు శివప్రసాదు, కరెస్పాండెంట్ రమణగుప్తాలు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో సదరు ఉపాధ్యాయుడిపై పోలీసులు విచారణ చేపట్టారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బేతంచెర్ల, న్యూస్‌టుడే: మండలంలోని ముద్దవరం గ్రామానికి చెందిన మూల రాంభూపాల్(51) కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వారి వివరాల మేరకు.. గ్రామానికి చెందిన మూల రాంభూపాల్ వ్యాపారం చేస్తూ అప్పులు చేశారు. దీనికి తోడు అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. జీవితంపై విరక్తి చెంది ఈనెల 22న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఏఎస్సై నబీసా తెలిపారు. కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై చెప్పారు.

సంక్షిప్త సమాచారం

ప్యాపిలి, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు ఒత్తిడి లేకుండా చదివి ఉత్తీర్ణత సాధించాలని ప్రాంతీయ ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.విక్టర్ పేర్కొన్నారు. వంద రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా సోమవారం ఏనుగుమర్రి గ్రామంలోని జడ్పీ పాఠశాలలో విద్యార్థులతో సమావేశాన్ని నిర్వహించారు.

రుద్రవరం, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి భాషా సామర్థ్య పోటీల్లో రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు యతీంద్రసింహ, శశిధర్, హారిక ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించినట్లు ప్రిన్సిపల్ నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతం వంటిదని పీహెచ్‌సీ వైద్యాధికారి ముఖేష్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక పీహెచ్‌సీలో గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలపై సంబంధిత అధికారులు, సిబ్బంది స్పందించాలని ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప పేర్కొన్నారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలుంటే తమదృష్టికి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: శ్రీనివాసనగర్‌లో రహదారికి అడ్డంగా ఓ వ్యక్తి రాళ్ల గోడను నిర్మించారు. విషయాన్ని కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌గౌడ్ దృష్టికి సోమవారం తీసుకురాగా స్పందించి తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: మున్సిపల్ పరిధిలో కుక్కల దాడులు ఎక్కువయ్యాయని పుర ప్రజలు వాపోతున్నారు. తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పారిశ్రామిక శిక్ష

● అవుకు ప్రభుత్వ ఐటీఐలో వసతులు మృగ్యం

అవుకు, న్యూస్‌టుడే: ప్రతి విద్యా సంస్థను ఆదర్శంగా తీర్చిదిద్ది పేద విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు సమకూరుస్తామంటూ చేస్తున్న ప్రకటనలు కాగితాలకే పరిమితమయ్యాయి. ఇందుకు అవుకులో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ఓ నిదర్శనం. ఏళ్లు గడిచినా కనీస వసతులు సమకూరక పోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.

శిథిల భవనంలో కొనసాగుతున్న ఐటీఐ కళాశాల

పాత భవనంలో తరగతులు

● స్థానికంగా నాపరాతి గనులు పరిశ్రమలు, సిమెంట్ కర్మాగారాలు ఉండటంతో యువకులకు ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉన్నాయి. ఈ క్రమంలో వివిధ ట్రేడుల్లో యువత శిక్షణ పొందడానికి వీలుగా అవుకులో ప్రభుత్వ పరంగా ఐటీఐను ఏర్పాటు చేశారు. 18 ఏళ్ల గడిచినా కనీస వసతులు సమకూరలేదు. కళాశాలకు సొంత భవనం సమకూరక పోవడంతో బ్రిటిష్ పాలనా కాలంలో నిర్మించిన ఉప కారాగారం భవనంలో తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా గదులు లేకపోవడంతో షెడ్లు, చెట్ల కింద తరగతులు సాగుతున్నాయి.

● ప్రస్తుతం ఐటీఐలో ఎనిమిది ట్రేడుల్లో తరగతులు నిర్వహిస్తున్నారు. ఏడాది కోర్సులు మూడు, రెండేళ్ల కోర్సులు ఐదు ఉన్నాయి. ఎనిమిది విభాగాల్లో దాదాపు 380 మంది శిక్షణ పొందుతున్నారు. కీలకమైన విభాగాలకు సంబంధించి ప్రాక్టికల్స్ చేసే అవకాశం లేకుండా పోయింది.

కార్యరూపం దాల్చని నిర్మాణం

● అవుకులోని ఐటీఐ భవన నిర్మాణానికి గతంలో ప్రభుత్వం గ్రామం శివారులో పదెకరాల ప్రభుత్వ భూమిని కేటాయించింది. వసతుల కల్పన, భవనాల నిర్మాణానికి అప్పట్లో రూ.6.5 కోట్ల నిధులను కేటాయించారు. నిర్మాణం చేపట్టక పోవడంతో కేటాయించిన నిధులు రద్దయ్యాయి. భవనాల నిర్మాణం కొరకు గతంలో నిర్వహించిన టెండర్లు రద్దయ్యాయి. అనంతరం పలు మార్లు ప్రభుత్వానికి వినతులు సమర్పించినా పనులు మాత్రం ముందుకు సాగలేదు.

● సౌకర్యాలు అరకొరగా ఉండడంతో పూర్తి స్థాయి శిక్షణకు అవకాశం లేకుండా పోయింది. ఎలక్ట్రీషియన్, మోటారు మెకానిక్ శిక్షణ తరగతులు చెట్ల కిందే సాగుతోంది. ఇరుగు గదుల్లో విద్యార్థులు, అధ్యాపకులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని విద్యార్థులు, అధ్యాపకులు కోరుతున్నారు.

ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు

అలేబాద్ (ప్యాపిలి), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు 104 వాహనాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని జలదుర్గం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి హరిత పేర్కొన్నారు. అలేబాద్ గ్రామంలో సోమవారం ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు స్థానికంగానే వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మొత్తం 35 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి సుల్తానా 60 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఎన్‌సీడీ 4.0 కార్యక్రమంలో భాగంగా నాలుగు నోటి క్యాన్సర్ అనుమానిత కేసులను పరీక్షించి తగు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమాదేవి, శ్యామల, సాయిప్రణీత్, షమీవుల్లా, నిరోషా పాల్గొన్నారు.

కేసీ కాలువకు నీటి విడుదల

నందికొట్కూరు, న్యూస్‌టుడే: కర్నూలు-కడప కాలువకు నీటిని విడుదల చేశారు. తుంగభద్ర నదిలో నీరు లేకపోవడంతో ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేసిన మల్యాల హెచ్ఎన్ఎస్, ముచ్చుమర్రి కేసీ ఎత్తిపోతల పథకాల నుంచి 350 క్యూసెక్కుల చొప్పున 700 క్యూసెక్కుల నీటిని సోమవారం అధికారులు విడుదల చేశారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని డోన్ అగ్నిమాపక అధికారి రంగస్వామిగౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని నలంద పాఠశాలలోని విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. విపత్తులు సంభవించినప్పుడు క్షతగాత్రులు ఆసుపత్రికి తరలింపు, జాగ్రత్తలపై లీడింగ్ ఫైర్‌మెన్ ప్రభాకర్ విద్యార్థులకు మాక్‌డ్రిల్ చేసి చూపించారు. ఈ కార్యక్రమంతో రంగస్వామి, రాజశేఖర్, రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాక్‌డ్రిల్ చేయిస్తున్న సిబ్బంది

నిధులు విడుదల చేయాలని ధర్నా

డోన్, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మిక బోర్డును పునరుద్ధరించాలని, సంక్షేమ నిధులు వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ, ఏపీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సోమవారం ధర్నా నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న అన్ని క్లెయిమ్‌ల నిధులను తక్షణమే విడుదల చేయాలన్నారు. అనంతరం తహసీల్దారు రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు సురేంద్ర, పుల్లయ్య, అన్వర్, కుమార్, ప్రసాద్, లతీఫ్ పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రం ఆకస్మిక తనిఖీ

చాగలమర్రి, డోన్ పట్టణం, బేతంచెర్ల, శిరివెళ్ల, ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయని డీఐఈవో శంకర్‌నాయక్ తెలియజేశారు. పట్టణంలోని వాసవీ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 55 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఆళ్లగడ్డలో డీఎస్పీ కె.ప్రమోద్‌కుమార్, డోన్‌లో సీఐ ఇంతియాజ్ బాషా ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి భద్రత ఏర్పాట్లను పరిశీలించి సూచనలు ఇచ్చారు.

చాగలమర్రి: వివరాలు వెల్లడిస్తున్న డీఐఈవో శంకర్‌నాయక్

(c) eenadu

ఈనాడు ఒడిశా
మంగళవారం ఫిబ్రవరి 24, 2026

వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవం ...ఇలలో వైకుంఠం

కలశ యాత్రలో పాల్గొన్న భక్తజనం ● విశేష పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు

రాయగడ, న్యూస్‌టుడే: ఆకాశమంత పందిరి... భూదేవంత ముగ్గులు వేసి పచ్చని తోరణాలు కట్టి, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ భక్తులు జేజేలు పలుకగా బ్రహ్మాండ నాయకుడు, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పారిశ్రామికవాడ జేకేపూర్‌ కల్యాణ వేంకటేశ్వర ఆలయ 50వ వార్షికోత్సవాలను సోమవారం ప్రారంభించారు. సుప్రభాత సేవ, అభిషేకం, విశేష అలంకరణ, సహస్ర నామపుజాలు నిర్వహించారు. 108 కలశాలతో భక్తులు శోభాయాత్రగా నాగావళి నదీ జలాలను తీసుకొచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు వెంకట ప్రదీప్‌ ఆచార్యులు, రంగనాథ ఆచార్యులు క్రతువు నిర్వహించారు. ఆలయ ట్రస్ట్‌ ఉపాధ్యక్షుడు పట్నాన గౌరీ శంకర్‌, భక్తులు పాల్గొన్నారు. శనివారం వరకూ ఉత్సవాలు కొనసాగుతాయి.

పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక పెద్దబజారు పోలీసు స్టేషన్‌ పరిధిలో శ్రీరామనగర్‌ ప్రాంతానికి చెందిన పదో తరగతి విద్యార్థిని (16) ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆలస్యంగా సోమవారం వెలుగులోకి వచ్చింది. శనివారం రాత్రి బాలిక ఇంట్లో పైకప్పునకు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడగా, సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహానికి ఆదివారం పరీక్ష చేయించి కుటుంబ సభ్యులకు అందజేసి దర్యాప్తు చేపట్టారు. స్థానిక గిరి రోడ్డులోని పరీక్షా కేంద్రంలో 'పది' పరీక్షలు రాస్తున్న విద్యార్థిని శనివారం జరిగిన ఆంగ్ల పరీక్షలో చూసి రాస్తూ పట్టుబడగా విధుల్లో ఉన్న సిబ్బంది మాల్‌ ప్రాక్టీసు (ఎంపీ) కింద బుక్‌ చేస్తామని హెచ్చరించడంతో భయంతో ఆత్మహత్య చేసుకుందన్న ఆరోపణలు వచ్చాయి. దీన్ని పరీక్షా కేంద్రం సూపరింటెండెంటు, ప్రధానోపాధ్యాయిని చాందిని పండా ఖండించారు. ఈ ఏడాది ఇంతవరకూ జరిగిన పది పరీక్షల్లో ఏ ఒక్క విద్యార్థీ చూసి రాస్తూ పట్టుబడలేదని, ఆరోపణలు నిరాధారమని ఆమె సోమవారం విలేకరులకు చెప్పారు.

నాలుగో స్థానం... 'త్రిముఖ' వ్యూహం

భువనేశ్వర్‌, న్యూస్‌టుడే: రాష్ట్రం నుంచి రాజ్యసభలో నాలుగో స్థానం ఎవర్ని వరిస్తుంది? రాష్ట్రానికి చెందిన నాలుగు సీట్లు ఖాళీ అవుతున్న సంగతి తెలిసిందే. మార్చి 16న రాజ్యసభ ఎన్నికలు జరగనుండగా, ఈ నెల 26 నుంచి నామినేషన్‌ల దాఖలు ప్రక్రియ ప్రారంభం కానుంది.

భాజపా అగ్రనేతల చర్చలు

ఆసక్తికరంగా రాజ్యసభ స్థానం

కోర్‌ కమిటీ సమావేశంలో చర్చ

ఆదివారం సాయంత్రం భువనేశ్వర్‌లోని భాజపా కార్యాలయంలో ఆ పార్టీ కోర్‌కమిటీ సమావేశం జరిగిన సంగతి తెలిసిందే. శాసనసభలో సంఖ్యాబలం మేరకు.. భాజపాకు రెండు స్థానాలు ఖాయం. ఈ నేపథ్యంలో భాజపా రాష్ట్రశాఖ అధ్యక్షుడు మన్మోహన్‌ సామల్‌, పూర్వ అధ్యక్షుడు సమీర్‌ మహంతి, ప్రస్తుత రాష్ట్ర శాఖ కార్యదర్శి గోలక్‌ మహాపాత్ర్‌, మాజీ అధ్యక్షుడు బసంత పండా రేసులో ఉన్నారు. పదవీ కాలం పూర్తవుతున్న ప్రస్తుత సభ్యులు మమతా మహంత, సుజిత్‌ కుమార్‌ రెండోసారి బెర్తుల కోసం ఆశలు పెంచుకున్నారు. ఆశావహులు జాబితా సిద్ధం చేసిన కోర్‌కమిటీ కేంద్రానికి పంపించింది. దీనిపై తుది నిర్ణయం హస్తిన నాయకత్వానిదే. అది వేరెవరికైనా అభ్యర్థులుగా చేసే అవకాశం ఉంది.

నవీనే కీలకం.. రాజ్యసభలో మూడోస్థానం బిజద ఖాతాలో చేరనుంది. ఈ నేపథ్యంలో నాలుగో సీటుపైనే అందరి దృష్టి ఉంది. దీన్ని ఎవరు ఎలా సొంతం చేసుకుంటారన్నదిప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇది తమ ఖాతాలోకే చేరుతుందని, బిజద అధినేత నవీన్‌ సహకరిస్తారని భాజపా నేతలు ఆశాభావంతో ఉన్నారు. సభలో సంఖ్యాబలం లేకపోయినా పోటీకి 'సై' అంటున్న కాంగ్రెస్‌ కూడా బిజదపై ఆశలు పెంచుకుంది. ఆ పార్టీ ఈసారి తమ పక్షాన నిలుస్తుందని, దీనిపై నవీన్‌తో చర్చిస్తామని పీసీసీ అధ్యక్షుడు భక్తచరణ్‌ దాస్‌ పునరుద్ఘాటిస్తున్నారు. మరోవైపు రాజ్యసభకు బిజద ఎవరిని పంపిస్తుందన్నదీ చర్చనీయాంశమైంది. నవీన్‌ రాజకీయ వ్యవహారాల కార్యదర్శి సంతృప్త మిశ్ర, వి.కార్తికేయ పాండ్యన్‌ భార్య సుజాత కార్తికేయ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.

నవీన్‌ లెక్కలు ఎలా ఉంటాయో..

భక్తచరణ్‌ దాస్‌

ప్రధాని మోదీ మాట్లాడే అవకాశం

రాజ్యసభలో బలం పెంచుకోవాలన్న ధ్యేయం కల భాజపా కేంద్ర నాయకత్వం ఒడిశాకు సంబంధించి నాలుగో స్థానం దక్కించుకోవడానికి వ్యూహం రచిస్తోంది. ఇందులో భాగంగా ప్రధాని నరేంద్రమోదీ బిజద అధినేత నవీన్‌తో మాట్లాడి మద్దతు కూడగడతారని పరిశీలకులంటున్నారు. కాంగ్రెస్‌, భాజపాలకు బిజద సమానదూరంలో ఉందని ఆ పార్టీ అధినేత పునరుద్ఘాటిస్తున్నారు. ఇదివరకు భాజపాకు సహకరించారు. ఇది పునరావృతం కావచ్చన్న అంచనా లేకపోలేదు. దీంతో రాష్ట్ర రాజ్యసభ ఎన్నికల ముఖచిత్రం ఆసక్తికరంగా ఉంది.

3న జగన్నాథుని రాజాధిరాజ అవతారం

నల్లనయ్య

గోపాలపూర్‌, న్యూస్‌టుడే: వచ్చే నెల 3న పూరీ శ్రీక్షేత్రంలో జగన్నాథుని రాజాధిరాజ అవతారం ఏర్పాటవుతుంది. డోలా పౌర్ణమి నేపథ్యంలో చంద్రగ్రహణం ఏర్పడనుండగా ఉదయం నుంచి స్వామికి ప్రత్యేక (గోప్య) సేవలు జరుగుతాయి. రాత్రి 8 గంటలకు పురుషోత్తమునికి రాజాధిరాజ రూపంలో సేవాయత్‌లు అలంకరిస్తారు. 10 గంటల వరకు భక్తులు ఈ వేడుక చూడగలుగుతారు. తర్వాత స్వామి ఉత్సవ విగ్రహం డోలా గోవిందుని డోలా మండపంపైకి తెచ్చి పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తారు. ఈ వివరాలు శ్రీక్షేత్ర యంత్రాంగం సోమవారం పత్రికలకు విడుదల చేసింది.

నేడు భువనేశ్వర్‌లో బిజద గర్జన

ప్రసన్న ఆచార్య

భువనేశ్వర్‌, న్యూస్‌టుడే: మండీల్లో అన్నదాతల ఇబ్బందులు, పరిష్కారంలో ప్రభుత్వ వైఫల్యంపై ఫిబ్రవరి ప్రారంభం నుంచి ర్యాలీలు, ఆందోళనలు కొనసాగిస్తున్న బిజద మంగళవారం (24న) భువనేశ్వర్‌లో భారీస్థాయిలో ఆందోళన చేపడుతుందని విపక్షనేత ప్రసన్న ఆచార్య చెప్పారు. సోమవారం భువనేశ్వర్‌లోని శంఖభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ర్యాలీలో అన్ని జిల్లాల కార్యకర్తలు పాల్గొంటారని చెప్పారు. డబుల్‌ ఇంజిన్‌ పాలనా వైఫల్యాలన్నీ ఎండగడతామని, బిజద అధినేత నవీన్‌పట్నాయక్‌ ప్రసంగిస్తారని తెలిపారు. నాయకులంతా పాల్గొంటారన్నారు. సమావేశంలో బిజద ఉపాధ్యక్షుడు దేవీ ప్రసాద్‌ మిశ్ర, కార్యదర్శి సంజయ్‌దాస్‌ వర్మ మాట్లాడారు.

పెళ్లైన కొన్ని గంటల్లోనే వధువు అపహరణ

బొలంగీర్‌లో సినీఫక్కీలో చోటుచేసుకున్న ఘటన

నూతన వధూవరులు రింకు, రశ్మీ

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: పెళ్లి జరిగిన కొన్ని గంటల్లోనే నవ వధువు అపహరణకు గురైన ఘటన చర్చనీయాంశంగా మారింది. బొలంగీర్‌లో ఆదివారం వేకువజామున 3 గంటల సమయంలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బొలంగీర్‌లోని కామాక్షినగర్‌కు చెందిన యువకుడికి, బౌద్ధ్‌ జిల్లా కంటామాల్‌ పోలీసు స్టేషన్‌ పరిధి రఘురాపొడకు చెందిన యువతితో వివాహం జరిగింది. ఆదివారం రాత్రి వివాహం, ఊరేగింపు జరిగిన తర్వాత కారులో వధూవరులు వరుని ఇంటికి బయలుదేరారు. సుమారు 3 గంటల సమయంలో కారు తర్వాపట్టణ శివారులో వెళ్తున్న వధువు చేరుకునేసరికి దుండగులు వీరిని అడ్డగించారు. మారణాయుధాలతో బెదిరించి వధువును దుండగులు తెచ్చుకున్న కారులో తీసుకుపోయారు. దీనిపై వరుడు రింకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

ప్రేమ వ్యవహారమేనంటూ అనుమానాలు

వధువు అపహరణకు ప్రేమ వ్యవహారం కారణమని స్థానికులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. పక్కా ప్రణాళికతో సినీఫక్కీలో జరిగిందని చెబుతున్నారు. దీనిపై పోలీసులు మాత్రం ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. కేసును చేధించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. దర్యాప్తు పూర్తయ్యాక దీని వెనుక అసలు నిజాలు తెలుస్తాయన్నారు.

పనులు పూర్తవ్వక... తాగునీటి ఇక్కట్లు తీరక

అసంపూర్తిగా నిలిచిపోయిన ప్రాజెక్టు పనులు

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్‌ జిల్లా దశమంత్‌పూర్‌ సమితి దయార్‌ ఘణి పంచాయతీలో మురాన్‌ నది వద్ద నిర్మిస్తున్న మెగా వాటర్‌ ప్రాజెక్టు పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. నాలుగేళ్లుగా తాగునీరు అందక ప్రజలకు నిరాశ ఎదురైంది. కేవలం 66 శాతం పనులు మాత్రమే పూర్తి చేశారని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి రూ.212కోట్ల 67 లక్షలు నిధులు మంజూరు కాగా, 2022 జనవరి 5న పనులు ప్రారంభించారు. 2024 జనవరి 4 నాటికి పూర్తి కావాల్సిన పనులు నేటికీ పూర్తి కాలేదు. ఈ ప్రాజెక్టు పూర్తయితే దశమంత్‌పూర్‌ సమితిలో 16, లక్ష్మీపూర్‌లో 18 పంచాయతీల్లోని 190 గ్రామాలకు తాగునీరు అందుతుందని అధికారులు పేర్కొన్నారు. ఇటీవల స్టాండింగ్‌ కమిటీ ప్రాజెక్టు పరిశీలించి పనుల్లో జాప్యం చేసిన అధికారులపై మండిపడ్డారు. కానీ ఎలాంటి ఫలితం లేకపోయిందని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయమై 'న్యూస్‌టుడే' శాఖ ఇంజినీర్‌ జగబంధు చౌదరిని అడగ్గా త్వరలో పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

కుటుంబ కలహాలతో తమ్ముడిని హత్య చేసిన అన్న..

లాబీ (పాత చిత్రం)

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ అన్నయ్య సొంత తమ్ముడిని హతమార్చిన ఘటన గజపతి జిల్లా మోహన ఠాణాలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఠాణా అధికారి ఓం నారాయణ పాత్ర తెలిపిన వివరాల ప్రకారం గుడిసాహి గ్రామానికి చెందిన లాబీ మాలిక్‌ (29) మద్యం తాగి తన భార్య రజని మాలిక్‌తో వాగ్వాదానికి దిగాడు. ఈ సమయంలో లాబీ అన్నయ్య గోవింద మాలిక్‌, వదిన కుంతల వెళ్లి ఆపే ప్రయత్నం చేశారు. ఈ ప్రక్రియలో గోవింద, లాబీల మధ్య గొడవ జరగగా తోపులాటలో లాబీ బండరాయిపై పడి మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సోమవారం మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని సైంటిఫిక్‌ బృందంతో తనిఖీలు చేపడుతున్నారు. నిందితుడ్ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు.

కేంద్రపడలో సూపర్‌ స్పెషాలిటీ ఆసుపత్రి

భువనేశ్వర్‌, న్యూస్‌టుడే: కేంద్రపడ జిల్లా దానపూర్‌ పంచాయతీలోని రాజంగ వద్ద సాయి ఆరోగ్య మల్టీ సూపర్‌ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం పనులకు సోమవారం కేంద్రపడ ఎంపీ బైజయంత్‌ పండా శంకుస్థాపన చేశారు. వన్‌ వరల్డ్‌, వన్‌ఫ్యామిలీ మిషన్‌ సంస్థ ఆసుపత్రి ఏర్పాటు చేస్తోంది. ఎంపీ పండా విలేకరులతో మాట్లాడుతూ... ఇక్కడ ఉచిత వైద్యం జరుగుతుందని, అన్ని శస్త్ర చికిత్సలు చేస్తారన్నారు. కార్యక్రమంలో సాయి ఆరోగ్య సంస్థ ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీ పండా, సాయి ఆసుపత్రి ప్రతినిధులు

అత్యాచార ఘటనపై దర్యాప్తు ముమ్మరం

భువనేశ్వర్‌, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని జీఎస్టీ కార్యాలయం జాయింట్‌ కమిషనర్‌ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఈ ఐఆర్‌ఎస్‌ అధికారి ఒక యువతిపై అత్యాచారం చేసి, ఆ దృశ్యాలను చిత్రీకరించి బెదిరిస్తున్నట్లు షహీద్‌నగర్‌ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. దీనిపై దర్యాప్తు సాగుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం దిల్లీలోని జీఎస్టీ కార్యాలయం నుంచి ముగ్గురు అధికారులు భువనేశ్వర్‌ చేరుకుని షహీద్‌నగర్‌ ఠాణాకు వెళ్లి పరిస్థితి అధ్యయనం చేశారు. సమస్యాత్మకమైన ఈ కేసు దర్యాప్తు బాధ్యత సహాయ డీసీపీ ఆరతికి అప్పగించారు. ఈ మేరకు సంబంధిత అధికారులెవరూ ప్రసార సాధనాల ముందు పెదవి విప్పడం లేదు. దర్యాప్తు జరుగుతున్నట్లు మాత్రమే చెబుతున్నారు. మరోవైపు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారి ఎక్కడున్నారన్న దానిపైనా స్పష్టత లేదు.

రచ్చ తప్ప చర్చేది?

సభలో మళ్లీ ఉద్రిక్తత: వరుస వాయిదా

పోడియం వద్ద ప్లకార్డులతో విపక్ష సభ్యుల నినాదాలు

భువనేశ్వర్‌, న్యూస్‌టుడే: శాసనసభలో మళ్లీ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. (6వ రోజు) ఆనిల్లో కొలువుదీరిన తర్వాత సభాపతి సురమాపాడి ప్రశ్నోత్తరాలు చేపట్టారు. ఇంతలో బిజద, కాంగ్రెస్‌ (విపక్షాలు) సభ్యులు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. అన్నదాతలు, డబుల్‌ ఇంజిన్‌ పాలకుల నిర్లక్ష్యం చేస్తున్నారని, మండీల నిర్వహణ సరిగా లేదని ప్రస్తావించారు. విపక్షాల అరుపులతో ప్రశ్నోత్తరాలు సాధ్యం కాలేదు. సభ్యులు తమ సీట్లలో కూర్చోవాలని సభాపతి చేసిన విజ్ఞప్తిని విపక్ష ఎమ్మెల్యేలు పట్టించుకోలేదు. దీంతో కార్యక్రమాలు వరుస వాయిదాలు పడ్డాయి. మరోవైపు పాలక, విపక్ష నేతల పరస్పర విమర్శలు కొనసాగాయి. స్పీయలట్టి కోసం విపక్షాలు సభను స్తంభింపజేస్తున్నాయని సభా వ్యవహారాల శాఖ మంత్రి ముఖేష్‌ మహాలింగ విలేకరులకు చెప్పారు.

కొంధమాల్‌లో ఎదురు కాల్పులు: ఇద్దరు మావోయిస్టుల హతం

బలగాలు స్వాధీనం చేసుకున్న మావోయిస్టుల మృతదేహాలు, మారణాయుధాలు

మృతుల్లో మిలటరీ ప్లాటూన్‌ ఉప కమాండర్‌ జగేష్‌పై రూ.22 లక్షల రివార్డు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: కొంధమాల్‌ జిల్లా రైకియా పోలీసు స్టేషన్‌ పరిధిలోని నందబలి రిజర్వు అడవుల్లో ఆదివారం సంయుక్త భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఓ మహిళా మావోయిస్టుసహా ఇద్దరు హతమయ్యారు. వారు కంధమాల్‌-కలహండి-బౌద్ధ్‌-నయాగఢ్‌ (కేకేబీఎన్‌) డివిజన్‌కు చెందిన మిలటరీ ప్లాటూన్‌ ఉప కమాండర్‌ జగేష్‌, పార్టీ సభ్యురాలు రత్నలుగా గుర్తించామని ఒడిశా డీజీ (నక్సల్స్‌ వ్యతిరేక ఆపరేషన్‌) సంజీబ్‌ పండా చెప్పారు. కొంధమాల్‌ జిల్లా కేంద్రం ఫుల్బాణీలో సోమవారం మధ్యాహ్నం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మృత మావోయిస్టు జగేష్‌పై రూ.22 లక్షల రివార్డు ఉందని, రత్నపై రూ.1.65 లక్షల రివార్డు ఉందని ఆయన తెలిపారు. కేకేబీఎన్‌ డివిజన్‌ సీనియర్‌ మావోయిస్టు సుక్రు నాయకత్వంలో మృత మావోయిస్టులకు కొంధమాల్‌ జిల్లాలో గత ఆయిదేళ్లలో జరిగిన పలు హింసాత్మక ఘటనలు, ఎదురు కాల్పుల ఘటనల్లో ప్రమేయముందని ఆయన డీజీ పండా తెలిపారు. దేశంలో మార్చి 31వ తేదీలోగా మావోయిస్టులు లేకుండా చేయాలన్నది కేంద్ర హోంమంత్రి లక్ష్యమని పేర్కొన్న ఆయన నువాపడ, నవరంగపూర్‌, మల్కాన్‌గిరి, కొరాపుట్‌, బౌద్ధ్‌ జిల్లాల్లో మావోయిస్టు కార్యకలాపాలు లేవని చెప్పారు.

సంయుక్త భద్రతా బలగాలతో..

రైకియా ఠాణా పరిధిలోని ప్రాంతాల్లో మావోయిస్టులు ఓ శిబిరాన్ని ఏర్పాటు చేసి, పోలీసు ఇన్‌ఫార్మర్లను ముద్రవేసి స్థానిక ఆదివాసీలను హత్య చేస్తామని బెదిరిస్తున్నారంటూ నిఘా వర్గాల సమాచారంతో కొంధమాల్‌ ఎస్పీ హరీష్‌ బి.సి. సంయుక్త భద్రతా బలగాలతో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్‌ను చేపట్టారు. పదకొండు బృందాలు స్పెషల్‌ ఆపరేషన్స్‌ గ్రూపు (ఎస్‌ఓజీ), రెండు బృందాలు సీఆర్‌పీఎఫ్‌, ఓ బృందం జిల్లా స్వచ్ఛంద ఫోర్స్‌ (డీవీఎఫ్‌)లు నందబలి రిజర్వు అడవుల్లో మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టాయి. ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో గాలింపులు జరుపుతున్న బలగాలపై మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో బలగాలు కూడా దీటుగా బదులివ్వగా, సుమారు రెండు గంటలపాటు ఎదురు కాల్పులు జరిగాయి. అనంతరం ఆ ప్రాంతంలో గాలించగా బలగాలకు ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలు లభించాయి. అక్కడ శిబిరాన్ని ధ్వంసం చేసిన బలగాలు భారీగా మారణాయుధాలు, ఇతర మావోయిస్టు సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయని అదనపు డీజీ సంజీబ్‌ పండా తెలిపారు. అండర్‌ బ్యారెల్‌ గ్రనేడ్‌ లాంఛర్‌ (యూబీజీఎల్‌) అమర్చి ఉన్న ఓ ఎకే-47 రైఫిల్‌, ఆరు యూబీజీఎల్‌ గ్రనేడ్లు, 7.62 ఎంఎం సెల్ఫ్‌ లోడింగ్‌ రైఫిల్‌ (ఎస్‌ఎల్‌ఆర్‌), మ్యాగజిన్లు, తూటాలు, ఔషధాలు, వాకీటాకీలు వంటి మావోయిస్టు సామగ్రి స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. విలేకరుల సమావేశంలో దక్షిణ మండల ఐజీ నితీ శేఖర్‌, ఐజీ (ఆపరేషన్స్‌) డాక్టర్‌ దీపక్‌ కుమార్‌, డీఐజీ (ఆపరేషన్స్‌) అఖిలేశ్వర సింగ్‌, కొంధమాల్‌ ఎస్పీ హరీష్‌ బి.సి.లు పాల్గొన్నారు.

ఇదోరకమైన 'గృహ'హింస

నివాస యోగ్యంగా లేని రాజీవ్‌ ఆవాస్‌ యోజన ఇళ్లు

పూర్ణబాసి కాలనీలో ఆర్‌ఏవై గృహ సముదాయాలు

బ్రహ్మపుర బజారు, న్యూస్‌టుడే: బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) పరిధిలోని వివిధ వార్డులలో బస్తీ వాసుల కోసం నిర్మించిన రాజీవ్‌ ఆవాస్‌ గృహాలు నేడు దయనీయస్థితికి చేరుకున్నాయి. 2014లో నగరంలోనున్న 171 బస్తీల్లో 30 బస్తీలను తొలగించిన బీఈఎంసీ ఆయా ప్రాంతాల్లో రాజీవ్‌ ఆవాస్‌ యోజన (ఆర్‌ఏవై) కింద వారికి ఆశ్రయం కల్పించేందుకు చర్యలు తీసుకుంది. 2015లో ఈ మేరకు నిర్మాణం పనులు చేపట్టింది. తర్వాత విడతల వారీగా లబ్ధిదారులకు ఆయా గృహాలను మంజూరు చేసింది. నగరంలోని ధొబాబొంధొ, అయినా బొంధొ, పాయల్‌ హాలు వద్ద, నెహ్రూనగర్‌, సోమనాథ్‌ నగర్‌, ఉత్తరాముఖి, అంకులి, పూర్ణబాసి కాలనీ, అస్కా రోడ్డు ఫస్ట్‌ గేటు తదితర 12 బస్తీ ప్రాంతాల్లో అర్హులైన వారికి అధికారులు నివాసం కల్పించారు. తర్వాత వాటి నిర్వహణను గాలికొదిలేశారు. ఏడాది పూర్తవకుండానే మురుగుకాలువలు, వాటర్‌ ట్యాంకులు, సెప్టిక్‌ ట్యాంక్‌ పాడయ్యాయి. వీటిని పరిష్కరించాలని పలుమార్లు ఆయా వార్డుల కార్పొరేటర్లు, బస్తీవాసులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యమైంది.

రంగులు వెరసి, గోడలపై పెరుగుతున్న మొక్కలు

- సముదాయాలు: 12 ● గృహాలు: 2,132
- బస్తీవాసులకు ఇచ్చినవి: 2,120
- ఉంటున్న కుటుంబాలు: 1,830
- కేటాయించనివి: 302 ఇళ్లు

ప్రస్తుతం గృహ సముదాయాలు అధ్వానంగా మారుతున్నాయని, లోపల ఇళ్ల ముందు గచ్చులు పగిలిపోయాయని, వర్షం కురిస్తే ఆ నీరంతా ఇళ్లలోకి ప్రవేశిస్తోందని పూర్ణబాసి కాలనీ వాసులు చెబుతున్నారు. సక్రమ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇళ్లల్లో వాడుక నీరు బయటకు వస్తోందని వారు చెప్పారు. మరుగుదొడ్ల పైపులైన్లు విరిగడంతో అదంతా ఇళ్ల వెనుక కాలువల వద్ద పేరుపోయి దుర్గంధం వస్తోందని వాపోతున్నారు. పారిశుద్ధ్యం పనులు కూడా జరగకపోవడంతో అపరిశుభ్రంగా ఉంటోందని వారు చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటి మరమ్మతులు చేయాలని లేకుంటే సమస్య మరింత తీవ్రమై ఇళ్లు ఖాళీ చేయడం తప్ప ప్రత్యామ్నాయం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. దీనిపై కార్పొరేటరు గీతారాణి పండా 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ బస్తీలను తొలగించి రాజీవ్‌ ఆవాస్‌ పేరిట నిర్మించిన గృహాల పనులు నాసిరకంగా ఉన్నాయని, కొద్దినెలలకే ఓవర్‌హెడ్‌ నీటి ట్యాంకులు పగిలిపోయి నీరంతా వృథా అవుతోందన్నారు.

ఇళ్ల మధ్య చెత్తాచెదారాలు

గోడలపై పెచ్చులూడి నాచు, మొక్కలతో..

విడతలవారీగా మరమ్మతులు చేపడతాం

దీనిపై బీఈఎంసీ మండలి సమావేశాల్లో పలుమార్లు కార్పొరేటర్లు ప్రస్తావించగా, స్పందించిన కమిషనర్‌ ప్రథమేష్‌ అరవింద్‌ రాజెషిర్కె మరమ్మతులకు గురైన గృహ సముదాయాలను పరిశీలించి వ్యయ ప్రణాళికతో పనులు జరపాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈఈ నాగేశ్వర సుబుద్ధి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ విడతలవారీగా పైపులైన్లు మార్చడం, మరమ్మతులు, నీటి ట్యాంకర్లు ఇతరత్రా నిర్వహణ పనులు చేపడతామని ఆయన చెప్పారు.

బస్టాండు... గొంతెండు..

బస్టాండులో తాగునీటికి ఏర్పాట్లు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: ఉరుకులు, పరుగుల జీవితం అందరినీ పరుగులు పెట్టిస్తోంది. ఉదయం లేచింది మొదలు అర్ధరాత్రి వరకు నిత్యం ప్రయాణాలతో విసిగిపోతున్నారు. తక్కువ దూరానికి ద్విచక్ర వాహనాలు వినియోగిస్తున్నా దూర ప్రాంతాలకు ఇప్పటికీ పలువురు బస్సులనే ఆశ్రయిస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన బస్టాండ్‌లు అసౌకర్యాలకు నిలయాలుగా మారాయి. వేసవి ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో ఆయాచోట్ల తాగునీటి సౌకర్యం అందుబాటులో లేక నీటి సీసాలు, పొట్లాలు కొని దాహం తీర్చుకుంటున్నారు. బ్రహ్మపురలోని కొన్ని బస్టాండ్లలో తాగునీటి సౌకర్యాలు, సమస్యల్ని 'న్యూస్‌టుడే' పరిశీలించింది.

నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే బ్రహ్మపుర కొత్త బస్టాండు

స్థానిక ఎమ్కేసీజీ వైద్య కళాశాల ఆసుపత్రి రెండో ప్రవేశ మార్గం ఎదురుగా బ్రహ్మపుర అభివృద్ధి సంస్థ (బీఈడీఏ) ఆధ్వర్యంలో 2002లో కొత్త బస్టాండు ప్రారంభమైంది. ఇక్కడ ప్రయాణికుల తాగునీటి కోసం ఏర్పాటు చేసిన కొళాయిలు దీర్ఘకాలంగా నిర్వహణకు నోచుకోవడంలేదు. ఫలితంగా కొళాయి మూతలు దెబ్బతిని తాగునీటికి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

కొత్త బస్టాండులో..
- ఓఎస్‌ఆర్టీసీ బస్సులు: 50కి పైగా
- ప్రైవేటు బస్సులు: 200
- ప్రయాణికులు: ఆరు వేలమందికి పైగా..

పాత బస్టాండులో..
- సిటీ బస్సులు: 20

నగరంలోని పురాతనమైన పాతబస్టాండు మీదుగా ప్రస్తుతం రోజూ కేవలం సిటీ బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. ఉదయం 7 నుంచి రాత్రి 8.30 గంటల వరకూ ఛత్రపురం, గోపాలపూర్‌లకు రాకపోకలు చేస్తున్నాయి. ఇక్కడ ట్రాఫిక్‌ పోలీసు స్టేషన్‌ ఆనుకుని ఉన్న తాగునీటి యంత్రం సుమారు ఐదేళ్లుగా పాడైంది. ఇదే ప్రాంతంలో గతంలో బీఈఎంసీ వాటర్‌ ఏటీఎం యంత్రం అమర్చగా, అక్కడ బహుళ అంతస్థుల వాహనాల పార్కింగు భవనం నిర్మాణం కారణంగా అది ప్రయాణికులకు అందుబాటులో లేకుండా పోయింది.

బ్రహ్మపుర పాత బస్టాండులో నిరుపయోగంగా తాగునీటి మిషన్‌

తాగునీరు అందుబాటులో లేని బస్టాండ్లు

నీటి సీసాలు కొనుక్కొంటున్న ప్రయాణికులు

కొత్త బస్టాండులో దెబ్బతిన్న కొళాయి (వృత్తాల్లో)లు

రద్దీ ప్రాంతాల్లో తాగు నీటికి ఏర్పాట్లు చేస్తాం

బ్రహ్మపురలోని రద్దీ ప్రాంతాలు, వివిధ కూడళ్ల తదితర చోట్ల తాగునీటి సౌకర్యానికి త్వరలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తామని, దీనిపై త్వరలో సమావేశం నిర్వహిస్తామని బీఈడీఏ ఉపాధ్యక్షుడిగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న బీఈఎంసీ కమిషనర్‌ ప్రథమేష్‌ అరవింద రాజేషిర్కె ఆదివారం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. కొత్తబస్టాండులో దెబ్బతిన్న కొళాయిల్ని మార్చాలని వాట్కో అధికారులకు ఆదేశిస్తామన్నారు.

(c) eenadu

రాష్ట్రానికి 2023-24లో అత్యధిక కేంద్ర నిధులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రానికి 2023-24లో అధికంగా రూ. 15వేలు వేల కోట్లకు పైగా కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరైనట్లు ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి అన్నారు. శాసనసభలో ఎమ్మెల్యే రమేష్ చంద్ర బెహెరా అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ ఈ వివరాలను వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి 2023-24లో రాష్ట్రానికి రూ. 15,685.09కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఆర్థిక కమిషన్ నిధుల విషయానికొస్తే 2021-22లో రూ. 4556.77కోట్లు మంజురుకాగా, 2022-23లో ఇది రూ. 4220.80కోట్లు తగ్గింది. ఆ తరవాత 2023-24లో రూ. 4867.22కోట్లు, 2024-25లో రూ. 5450.06కోట్లు, 2025-26లో డిసెంబర్ నాటికి రూ. 3373.61కోట్లు మంజూరైనట్లు సీఎం స్పష్టం చేశారు.

గడిచిన ఐదేళ్లలో రాష్ట్రానికి మంజూరైన కేంద్ర నిధులు వివరాలను ఓసారి పరిశీలిస్తే...

సం॥	నిధులు (రూ.కోట్లలో)
2021-22	11,819.86
2022-23	11,741.21
2023-24	15,685.09
2024-25	11,384.60
2025-26 (డిసెంబర్ వరకు)	6005.92

మహిళలు అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళలంతా ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకొని 'లక్షపతి' దీదీలుగా రాణించాలని ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడ కోరారు. ఆదివారం రాత్రి భువనేశ్వర్‌లోని మిషన్‌శక్తి భవనంలో జీవిక మిషన్ సమావేశం ప్రభాతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... 2026-27లో ఎస్‌హెచ్‌జీల ఆర్థిక వికాసానికి ప్రాధాన్యమిచ్చామని, బడ్జెట్‌లో జరిగిన కేటాయింపులు అభివృద్ధికి బాటలు వేస్తాయన్నారు. ప్రతి మహిళ 'సుభద్ర శక్తి'గా అవతరించి రాష్ట్ర ఆర్థిక రంగానికి వెన్నుదన్ను కావాలన్నారు. వెనుకంజలో ఉన్న సంఘాలు ఈ ఏడాదిలో పుంజుకోవడానికి వీలుగా కార్యాచరణ ప్రణాళిక ఖరారు చేశారు. కార్యక్రమంలో మిషన్‌శక్తి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి మానసి నింబల్, సంచాలకురాలు మోనికా ప్రియదర్శిని తదితర అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో ఉపముఖ్యమంత్రి ప్రభాతి, అధికారిణులు మనసి, మోనికా

క్రియాశీలకంగా ఉన్న మావోయిస్టులు 40 మంది: సీఎం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రస్తుతానికి 40 మంది మావోయిస్టులు క్రియాశీలకంగా ఉన్నారని, వారి వెంట చిన్న గ్రూపులున్నాయని హోంశాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీలో ఎమ్మెల్యేలు రాణేంద్రప్రతాప్ స్వయిన్, ధ్రువచరణ్ సాహు అడిగిన ప్రశ్నలకు సీఎం లిఖితపూర్వక సమాధానాలిచ్చారు. ప్రస్తుతానికి కొంధమాల్, బౌద్ధ్, రాయగడ, బరగఢ్, బొలంగీర్, కలహండి జిల్లాల్లో మావోయిస్టుల కదలికలున్నాయన్నారు. గడిచిన అయిదేళ్లలో రాష్ట్రంలో జరిగిన ఎన్‌కౌంటర్లలో 48 మంది మృతి చెందారు. 78 మంది అరెస్టయ్యారు. 82 మంది లొంగిపోయినట్లు తెలిపారు. 2025లో 25 మంది కేడర్ మావోయిస్టులు హతమయ్యారన్నారు. ప్రస్తుతానికి 6 జిల్లాల్లో వారి కదలికలుండగా, గాలింపు ముమ్మరంగా జరుగుతోందన్నారు.

సీసీ కెమెరాల్లేని 83 ఠాణాలు

రాష్ట్రంలో 706 పోలీస్ స్టేషన్లున్నాయి. 83 ఠాణాల్లో సీసీ కెమెరాలు లేవని వివరించారు. రాష్ట్రంలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై నిఘా పెట్టామని, విజిలెన్స్ అధికారులకు ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛనిచ్చినట్లు మోహన్ తెలిపారు. గడిచిన అయిదేళ్లలో 310 మంది అవినీతి అధికారులు అరెస్టయ్యారని, 22 మంది ఆస్తులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రూ. 40.84 కోట్లకు పైగా ఆస్తులు స్వాధీనమయ్యాయన్నారు.

రాజేంద్ర సేవలు చిరస్మరణీయం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి రాజేంద్రనారాయణ్ సింగ్‌దేవ్ రాష్ట్రానికి ఎనలేని సేవలు చేశారని, భౌతికంగా ఆయన లేకపోయినా ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా ఉన్నారని ఉపముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్, శాసనసభాపతి సురమాపాడి ప్రస్తుతించారు. సోమవారం రాజేంద్ర నారాయణ్ వర్ధంతిని పురస్కరించుకుని భువనేశ్వర్‌లోని 120 బెటాలియన్ కూడలి వద్ద గల ఆ మహనీయుని విగ్రహం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. పలువురు ప్రముఖులు రాజేంద్ర విగ్రహం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.

రాజేంద్ర నారాయణ్ శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఉపముఖ్యమంత్రి సింగ్‌దేవ్, సభాపతి సురమాపాడి తదితర ప్రముఖులు

అన్నిచోట్లా కల్తీ సామగ్రి: మహాలింగ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కల్తీ సామగ్రి విక్రయాలు జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా కావాలని ఆరోగ్య, సభా వ్యవహారాల శాఖల మంత్రి ముఖేష్ మహాలింగ పేర్కొన్నారు. సోమవారం శాసనసభలో ఎమ్మెల్యే తారాప్రసాద్ వాహినీపతి అడిగిన ప్రశ్నకు లిఖిత సమాధానమిచ్చారు. పాలు, పెరుగు, నెయ్యి, హార్లిక్స్, జున్ను, వంట నూనెలు, అప్పడాలు, మసాలా దినుసులు, ఆవకాయ, పచ్చళ్లు, చివరికి ఉప్పు వరకు కల్తీ జరుగుతోందన్నారు. దీనిపై ఫుడ్ సేఫ్టీ, ఆహార పౌరసరఫరాల శాఖ అధికారుల బృందాలు తరచూ అన్నిచోట్లా తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు.

ముఖేష్ మహాలింగ

మహానదిలో సాహస క్రీడలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్ర క్రీడల శాఖ కటక్‌లోని మహానదిలో సాహస (అడ్వంచర్) క్రీడలు నిర్వహించారు. 3 రోజుల పోటీలను క్రీడల శాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్ ఆదివారం ప్రారంభించారు. 150 మంది యువతీయువకులు పాల్గొంటున్నారు. సోమవారం పడవల రేసింగ్ తదితర పోటీలు జరిగాయి. మంగళవారం విజేతలకు బహుమతులు అందజేస్తారు.

మహానదిలో పోటీలు

మహేంద్రగిరి పర్వతారోహణ శిబిరం

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో మహేంద్రగిరి పర్వతారోహణ శిబిరం-2026 జరిగింది. గజపతి జిల్లాలోని మహేంద్రగిరి పర్వతంపై ఆదివారం నిర్వహించిన ఇందులో ఖుర్దా జిల్లాకు చెందిన 18 వివిధ విశ్వవిద్యాలయాల నుంచి వచ్చిన యువత శిబిరంలో పర్వతారోహణ, సాహసంతో కూడిన ట్రెక్కింగ్ తదితరాలలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. రాష్ట్ర క్రీడా శాఖ ఆయా వివరాలను సోమవారం 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది.

మహేంద్రగిరి పర్వతంపై ఖుర్దా యువకులు

ముకుల్‌రాయ్ మృతికి సంతాపం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కేంద్ర మాజీ మంత్రి ముకుల్‌రాయ్ మృతిపై ఉపముఖ్యమంత్రులు కనకవర్ధన్ సింగ్‌దేవ్, ప్రభాతి పరిడ సోమవారం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో సంతాపం తెలిపారు. దివంగత నేత సేవలు ప్రస్తుతించిన వారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని జగన్నాథునికి ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆస్తుల వివరాలు తెలియజేయండి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ప్రభుత్వోద్యోగులంతా తమ ఆస్తుల వివరాలు మార్చి 31లోగా దాఖలు చేయాలని సాధారణపాలనా విభాగం (జీఏ) అధికార వర్గాలు సోమవారం పునః పత్రికా ప్రకటన ద్వారా తెలిపాయి. దీనిపై జీఏ దక్షిణ, కేంద్ర, ఉత్తర మండల ఆర్డీసీలకు, 30 జిల్లాల పాలనాధికారులకు లేఖలు రాశారు. గ్రూపు 'ఎ' నుంచి 'డి' వరకు అందరూ ఆస్తుల వివరాలు తెలియపరచాలని ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇదివరకు 2026 జనవరి 31లోగా ఆస్తులు ప్రకటించాలన్న జీఏ ఆదేశాలు అమలుకాలేదు. ఎంతో మంది దాఖలు చేయలేదు. ఈ నేపథ్యంలో మళ్లీ వ్యవధి పొడిగించారు.

నేడు జామి ఎల్లమ్మ యాత్ర

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీనీలకంఠేశ్వరాలయం ఆవరణలోని శతాబ్దాల పురాతన జామి ఎల్లమ్మ మందిరంలో మంగళవారం యాత్ర జరుగుతుంది. ఇందుకోసం మందిరం నిర్వాహక కమిటీ ప్రతినిధులు సోమవారం విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎండ నుంచి భక్తుల రక్షణ చలువ పందిళ్లు, తాగునీరు సౌకర్యాలు సమకూరుస్తున్నారు. రద్దీ నియంత్రణకు బారికేడు వ్యవస్థను సిద్ధం చేశారు. ఈ యాత్రకు బ్రహ్మపురతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలివస్తారు. మందిరం ఆవరణ, పరిసరాల్లోని చెరువు ఒడ్డున పలువురు భక్తులు కుటుంబాలతో కలిసి వంటలు వండి, ఎల్లమ్మ తల్లికి నైవేద్యం సమర్పిస్తారు. మార్చి ఒకటిన (ఆదివారం) మారుయాత్ర జరుగుతుందని కమిటీ ప్రతినిధులు తెలిపారు.

మందిరంలోని పుట్ట వద్ద ఎల్లమ్మ తల్లికి పూజలు

బరిపదలో క్రీడా సౌకర్యాలు పరిశీలించిన మంత్రి సూర్యవంశీ

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: బరిపదలో క్రీడల సౌకర్యాలు మైదానాలు, శిక్షణ కేంద్రాలను క్రీడల మంత్రి సూర్యవంశీ సూరజ్ సందర్శించారు. ఆదివారం ఆయన అక్కడి క్రికెట్ మైదానం, బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం, క్రీడా వసతి గృహాలు తదితరాలను సందర్శించి ఆయాచోట్ల సౌకర్యాలు ఎలా ఉన్నాయి, క్రీడాకారులకు శిక్షణ, అందుబాటులో కోచ్‌లు ఉన్నారా తదితరాలు పరిశీలించారు. వసతి గృహంలో ఉంటున్న క్రీడాకారులతో ఆయన కాసేపు మాట్లాడారు.

ఇండోర్ హాలును పరిశీలిస్తున్న మంత్రి

రాయగడలో రెండేళ్లలో 24 వేలకుపైగా మలేరియా కేసులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాయగడలో గడిచిన రెండేళ్లలో 24 వేలకు పైగా మలేరియా కేసులు నమోదయ్యాయి. శాసనసభలో ఎమ్మెల్యే అప్పలస్వామి కడ్రక అడిగిన ప్రశ్నకు ఆరోగ్యశాఖ మంత్రి ముఖేష్ మహాలింగ సమాధానమిస్తూ ఈ వివరాలను వెల్లడించారు. 2021లో కేవలం 2,790గా ఉన్న మలేరియా కేసులు, 2024 నాటికి ఒక్కసారిగా 13,835కి పెరిగాయి. ఇదే ఏడాదిలో మలేరియా కారణంగా ఇద్దరు చనిపోగా, 2025లో కేసుల సంఖ్య 10,913గా నమోదైంది. డెంగీ కేసుల విషయానికొస్తే 2022లో 539 నమోదు కాగా, 2025 నాటికి 55కి తగ్గాయి.

ముఖేష్ మహాలింగ

ఉత్కళ సమ్మేళన సమావేశం వాయిదా

జయపురం, న్యూస్‌టుడే: పట్టణంలో ఉన్న హరిశ్చంద్ర బక్సిపాత్ర్ మెమోరియల్ గార్డెన్‌లో కొరాపుట్ శాఖ ఉత్కళ సమ్మేళన సంఘం తరపున సోమవారం సమావేశం జరిగింది. ఈ నెల 28, మార్చి 1న జరగాల్సిన రాష్ట్ర స్థాయి సమావేశం వాయిదా పడింది. రాబోయే రోజుల్లో మరో సమావేశాన్ని ఏర్పాటు చేసి తేదీని నిర్ణయించి ప్రకటిస్తామని తెలిపారు.

సమావేశంలో పాల్గొన్న సభ్యులు

శ్రీలంకపై భారత్ గెలుపు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: కటక్ బారాబటి స్టేడియంలో జరుగుతున్న ఏడీసీపీ టీ20 ఆసియా కప్ క్రికెట్ టోర్నీలో భారత్ ఒక పరుగు తేడాతో విజయం సాధించింది. సోమవారం నిర్వహించిన అయిదో మ్యాచులో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ బరిలోకి దిగిన శ్రీలంక 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 163 పరుగులు చేసి ఓటమి పాలైంది. భారత్ క్రీడాకారుడు యశ్వంత్ నాయుడు (విజయవాడ) 4 ఓవర్లు బౌలింగ్ చేసి 12 పరుగులిచ్చి 3 వికెట్లు తీసుకుని ఆఖరి సమయంలో మ్యాచును గెలిపించాడు. దీంతో ఆయన ప్లేయర్ ఆఫ్ ది మ్యాచు బహుమతి అందుకున్నారు.

ప్లేయర్ ఆఫ్ ది మ్యాచు బహుమతి అందుకుంటున్న యశ్వంత్ నాయుడు

జగన్నాథ భజన పాటపై ఫ్యాషన్ షో ప్రదర్శన

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పర్లాఖెముండిలోని గజపతి క్రీడా మైదానంలో జరుగుతున్న జిల్లా స్థాయి సుభద్ర శక్తి మేళాలో జగన్నాథ భజన పాట పై ఫ్యాషన్ షో నిర్వహించడం జగన్నాథ భక్తులను ఆగ్రహానికి గురిచేసింది. ఈ ఉత్సవంలో ఆదివారం రాత్రి రంగురంగుల సాంస్కృతిక నృత్య, పాటల ప్రదర్శన సందర్భంగా సంస్కృతిని కించపరిచే సంఘటనలు జరిగినందున భక్తులు మండిపడ్డారు. ఓ నృత్య బృందం గుండెకు హత్తుకునే కమనీయమైన ఆహా నీలో సహిలో జగన్నాథ భజన పాటను ప్రదర్శించింది.

ఫ్యాషన్ షోలో పాల్గొన్న మహిళలు

మార్చి 14న జాతీయ లోక్ అదాలత్

బరగఢ్, న్యూస్‌టుడే: బరగఢ్ జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ కార్యదర్శి తెలిపిన వివరాల ప్రకారం... ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అందించేందుకు మొదటి జాతీయ లోక్ అదాలత్ రాబోయే "మార్చి 14వ తేదీన" నిర్వహించనున్నారు.

94,485 పోస్టుల ఖాళీ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 94,485 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి తెలిపారు. సోమవారం శాసనసభలో ఎమ్మెల్యే చంద్రమణి కహర్ అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానంగా తెలిపారు. విద్యాశాఖలో అత్యధికంగా 20,298 పోస్టులున్నాయి. హోంశాఖలో ఈ సంఖ్య 16,032గా ఉంది. ప్రజారోగ్యంతో ముడిపడి ఉన్న ఆరోగ్యశాఖలో 10,457 పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. 42 ఐఏఎస్, 67 ఐపీఎస్ పోస్టులు భర్తీ కావాల్సిఉంది. ఎమ్మెల్యే ప్రదీప్ దిశారీ అడిగిన మరో ప్రశ్నకు సీఎం లిఖిత సమాధానమిచ్చారు. రాష్ట్రంలో 42 ఐఏఎస్, 67 ఐపీఎస్, 66 ఐఎఫ్ఎస్, 330 ఓఏఎస్, 146 ఓపీఎస్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు.

బస్సు, ట్రక్ మధ్య ఇరుక్కున్న కారు

బరగఢ్, న్యూస్‌టుడే: సంబల్పూర్ నగరంలోని ఐంథపాలి చౌక్ సమీపంలో సోమవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డుపక్కన నిలిపిన ప్రయాణికుల బస్సు, నడుస్తున్న ట్రక్ మధ్యకు వెనుక నుంచి వచ్చిన కారు (ఓడి15జె7400) దూసుకెళ్లింది. ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదు నమోదు కాలేదు.

ప్రమాదానికి గురైన వాహనం

పర్యావరణ కాలుష్యంపై కార్యశాల

జయపురం, న్యూస్‌టుడే: జయపురం మహిళా కళాశాలలో సోమవారం పర్యావరణ కాలుష్యంపై కార్యశాల నిర్వహించారు. కాలుష్యం కారణంగా వాతావరణంలో తలెత్తే మార్పులు, సమస్యలు, వాటి పరిష్కారాలపై వివరించారు. విద్యార్థినులు పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కళాశాల ఛైర్మన్ డా. వివేకానంద సునా అధ్యక్షతన వాతావరణ మార్పులకు కారణాలు, సహజ వనరుల ధ్వంసం, వాటి సరైన నిర్వహణపై సూచనలు అందజేశారు.

ఘనంగా నీలాద్రి అమ్మవారి ఆలయ ప్రతిష్ఠ

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గుసాని సమితి అగ్రకండి పంచాయతీలోని బడగాం గ్రామంలో నీలాద్రి అమ్మవారి ఆలయ ప్రతిష్ఠ సోమవారం ఘనంగా నిర్వహించారు. మూడు రోజులుగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, హోమాలు, యజ్ఞాలు చేపట్టారు. గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు ప్రజలు కలశ యాత్రలో పాల్గొన్నారు. వేలాదిమంది భక్తులతో గ్రామ ప్రాంతం కిటకిటలాడింది. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నసంతర్పణ కార్యక్రమం చేపట్టారు.

నీళ్ల కుండలతో కలశ యాత్ర చేస్తున్న మహిళలు

క్రికెట్ ఛాంపియన్ వార్డు 12 జట్టు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణ బీఎన్నార్ మైదానంలో గ్రీన్ అకాడమీ సంస్థ నిర్వహించిన డే అండ్ నైట్ క్రికెట్ పోటీలో ఆదివారం రాత్రి జరిగిన ఫైనల్స్‌లో వార్డు 12 జట్టు విజేతగా నిలిచింది. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా భారత క్రికెట్ జట్టు మాజీ వికెట్ కీపర్ నయాన్ మోంగియా పోటీలను ప్రారంభించారు. విజేత వార్డు 12 (నింపురా) ఛాంపియన్ ట్రోఫీ, రూ. 50,000 నగదు అతిథులు అందజేశారు.

ఛాంపియన్ 12వ వార్డు క్రికెట్ జట్టు

పిల్లలను చరవాణులకు దూరంగా ఉంచాలి

కార్యక్రమంలో పాల్గొన్న సంఘ సభ్యులు

జయపురం, న్యూస్‌టుడే: పిల్లలను చరవాణుల వినియోగానికి దూరంగా ఉంచాలని యువ సమాజ సభ్యులు పేర్కొన్నారు. జయపురం జ్యోతి కల్యాణ మండపంలో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో సమాజ సభ్యులు మాట్లాడుతూ... నేటితరం చరవాణులకు దగ్గరై, తమ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుకుంటున్నారన్నారు. సమావేశంలో రబీంద్ర మహాపాత్ర్, సంజయ్‌కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు నిర్భయంగా ఉండాలి

సిమిలిగుడ, న్యూస్‌టుడే: మహిళలు ఎలాంటి పరిస్థితులైనా నిర్భయంగా ఎదుర్కోవాలని సునాబెడ ఎస్‌డీపీఓ సుమిత్ర జెనా పిలుపునిచ్చారు. సిమిలిగుడ ప్రభుత్వ కళాశాలలో 8 రోజులపాటు ఆత్మరక్షణ శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. సోమవారం ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సుమిత్ర పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని కొనియాడారు.

ఆత్మరక్షణపై ప్రదర్శన ఇస్తున్న విద్యార్థినులు

సునాబెడ అభివృద్ధికి కృషి

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సునాబెడ అభివృద్ధికి కృషి చేస్తానని కొరాపుట్ ఎమ్మెల్యే రఘురాం మచ్చొ పేర్కొన్నారు. హాల్ కర్మాగారానికి సంబంధించి సీఎస్ఆర్ పథకం కింద 50 లక్షల నిధులతో పురపాలక సంస్థ కార్యాలయం నుంచి హాల్ అతిథి భవనం వరకు వీధి దీపాలను ఏర్పాటు చేయగా సోమవారం ఎమ్మెల్యే మచ్చొ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సునాబెడను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మచ్చొ, రాజేంద్రలు

సమితి స్థాయిలో కంటి పరీక్షలు

జయపురం, ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా దశమంత్‌పూర్ సమితి స్థాయిలో సోమవారం ఎక్స్‌బోర్డ్ ప్రాథమిక, పొడగూడ సేవాశ్రమం పాఠశాలల్లో వీరసురేంద్రసాయి దివ్య దృష్టి యోజనలో భాగంగా ఉచిత కంటి పరీక్షలు జరిగాయి. సమితి విద్యాశాఖాధికారి అభిషేక్ బోయ్ అధ్యక్షతన డా. ప్రశాంత్‌కుమార్ దేబర్తి, నారాయణ మాఝి, బిజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ★ ఖరగ్‌పూర్ సిటిజన్ ఫోరం తన కార్యాలయంలో ఆదివారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించింది.

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

జయపురానికి జిల్లా హోదా కల్పించాలి

జయపురం, న్యూస్‌టుడే: జయపురానికి జిల్లా హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానికులు పాలనాధికారిని ఉద్దేశిస్తూ డిప్యూటీ సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. జయపురం సబ్‌డివిజన్ పరిధిలో 7 లక్షలకు పైగా జనాభా ఉన్నారని, కొత్త జిల్లా జాబితాలో జయపురాన్ని చేర్చాలని పేర్కొన్నారు.

డిప్యూటీ సబ్‌కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్థులు

ఒప్పంద కార్మికుల ఆందోళన

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ వ్యాగన్ వర్క్ షాప్ ఒప్పంద కార్మికుల పీఎఫ్, ఈఎస్ఐ బకాయిలు చెల్లించలేదని వందలాది మంది ఒప్పంద కార్మికులు నిరసన తెలిపారు. వీరికి రైల్వే కాంట్రాక్టు లేబర్ యూనియన్ మద్దతుగా నిలిచింది. బకాయిలు వచ్చేవరకు పోరాటం ఆపేది లేదని అందరూ ఐక్యతగా ముందుకు సాగుదామని ప్రకటించారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణ ఆంధ్రాభవన్ పూర్వ విద్యార్థులు ఒక సంఘంగా ఏర్పడి విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇచ్చి స్ఫూర్తిని కలిగిస్తున్నారు. సోమవారం ఒకటో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు ప్రతిభ కనబర్చిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన 27 మంది విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేశారు. విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు.

విద్యార్థినికి ప్రోత్సాహకం అందజేస్తూ..

ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణ ఛత్రీస్‌పాడా శ్రీ ప్రసన్న కల్యాణ వెంకటేశ్వర ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సోమవారం ముగిశాయి. భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్ల బహిష్కరణ

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సునాబెడ పురపాలక సంస్థకు చెందిన ఇద్దరు కౌన్సిలర్లను సోమవారం పార్టీ నుంచి బహిష్కరించినట్లు కొరాపుట్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రూపక్ తురుక్ వెల్లడించారు. 12వ వార్డు కౌన్సిలర్ మమతా కుమారి కోరా, 15వ కౌన్సిలర్ అలక లంకల పనితీరు విషయంలో ఇలాంటి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

జగన్నాథ మందిర నిర్మాణానికి ఇల్లు దానం చేసిన భక్తురాలు..

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణంలోని రాజ వీధి ప్రాంతంలో జగన్నాథ మందిరం పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాతో పాటు ఇరుగుపొరుగు రాష్ట్రాల పలువురు భక్తులు విరాళాలు అందజేస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం పట్టణంలోని సున్నారి వీధికి చెందిన కనక ప్రభ పాత్ర్ తాను ఉంటున్న ఇల్లును గుడి నిర్మాణం కోసం దానం చేసింది.

హుషారుగా జల క్రీడల శిక్షణ

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: ఒడిశా యాచింగ్ సంఘం, రాష్ట్ర క్రీడాశాఖల సంయుక్తాధ్వర్యంలో కటక్‌లో రాష్ట్రస్థాయి జల క్రీడల సాహస శిక్షణ శిబిరం ఆదివారం ప్రారంభమైంది. కటక్ మహానదిలో చిదాస్వామి ఘాట్ సూర్య దీవిలో నిర్వహిస్తున్న వీటిని రాష్ట్ర క్రీడల మంత్రి సూర్యవంశీ సూరజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఇందులో సంబల్‌పూర్, సుందరగఢ్, భవానీపట్న, కలహండి తదితర జిల్లాలకు చెందిన 150 మంది ఎన్ఎస్ఎస్ కేడెట్లు వివిధ అంశాల్లో తర్ఫీదు పొందుతున్నట్లు సంఘం వ్యవస్థాపకుడు, కోచ్ సబీర్ బక్స్ సోమవారం 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

బోటింగ్‌లో యువకుడు

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

బరగఢ్, న్యూస్‌టుడే: బరగఢ్‌లోని ఇండోర్ స్టేడియంలో సోమవారం బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ పోటీల్లో ఒడిశా రాష్ట్రం నలుమూలల నుంచి సబ్ జూనియర్, జూనియర్ విభాగాలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటున్నారు. బరగఢ్ పురపాలక అధ్యక్షురాలు కల్పనా మాఝి తదితరులు ప్రారంభ వేడుకల్లో పాల్గొన్నారు.

పాల్గొన్న క్రీడాకారులు

రైలు కింద పడి ఉపాధ్యాయుడు దుర్మరణం

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ రైల్వే డివిజన్ జిమిడిపేట రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి ఓ ఉపాధ్యాయుడు మృతి చెందాడు. మృతి చెందిన టీచర్ జిమిడిపేట కళింగ ఉన్నత పాఠశాలకు చెందిన పంచానన చౌదిరిగా (50)పోలీసులు గుర్తించారు. సోమవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. రైల్వే వర్గాలు ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుని జేబులో ఓ లెటర్ దొరికినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చౌదిరి (ఫైల్ ఫోటో)

హైవేలో కాలిపోయిన లారీ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: సుందర్‌గఢ్ జిల్లా బిజు హైవే పత్రాపల్లి వద్ద సోమవారం ఉదయం సరుకు లారీ కాలిపోయింది. అగ్నిమాపక జవానులొచ్చి మంటలు నియంత్రించినా ఫలితం లేకపోయింది. చోదకుడు సురక్షితంగా బయటపడ్డారు. సుందర్‌గఢ్ సదర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అంబులెన్స్ ఢీకొని ఆర్ఎంసీ ఉద్యోగి మృతి

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా బిసం కంటక్ పోలిస్‌స్టేషన్ కుమారీ దామినీ గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనంపై వస్తున్న గుణుపురం ఆర్ఎంసీ ఉద్యోగి పిత బాస్ రాజు (45)ని అంబులెన్స్ ఢీకొనడంతో ఆయన మృతి చెందాడు. సోమవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. పిత బాస కుమారి దామిని నుంచి గుణుపురం వస్తుండగా ఈ ఘటన జరిగింది. ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో ఘటన స్థలంలో ఆయన మృతి చెందాడు. అంబులెన్స్ చోదకుడ్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

పిత బాస ఫైల్ (ఫోటో)

విద్యుదాఘాతం ఘటనలో ఇద్దరి అరెస్టు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: పొట్టంగి సమితి దేవ్ పొట్టంగిలో ఇటీవల విద్యుదాఘాతంలో ఓ యువకుడు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇద్దరి నిందితులను పోలీసులు అరెస్టు చేసి సోమవారం కోర్టుకు తరలించారు. సునాబెడ ఎస్‌డీపీఓ సుమిత్ర జెనా అందించిన వివరాల ప్రకారం ..... జగదీష్ అనే యువకుడు పొలంలో నీళ్లు పోసేందుకు వెళ్లగా అక్కడ జంతువులు వేట కోసం అమర్చిన విద్యుత్తు తెగలు తగిలి విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. దీనిపై గ్రామస్థుల ఫిర్యాదు మేరకు పొట్టంగి పోలీసులు దర్యాప్తు జరిపి విద్యుత్ తీగలు అమర్చిన నేరంపై కృష్ణ గుంట, ఆడు హంటల్‌లను అరెస్టు చేసి కోర్టుకు తరలించారు.

అక్రమంగా గంజాయి తరలిస్తూ...

పోలీసుల అదుపులో నిందితులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: గంజాయి అక్రమంగా రవాణా జరుగుతుండగా ఎక్సైజ్ అధికారులు దాడులు జరిపి 17 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని ఇద్దరిని అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. నందపూర్ ఎక్సైజ్ అధికారి రాజు కేటీ అందించిన వివరాల ప్రకారం.... గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందడంతో ఎక్సైజ్ అధికారులు బంజాల పుట్ వద్ద సోమవారం వాహనాలను తనిఖీలు చేశారు. ద్విచక్ర వాహనంపై గంజాయి రవాణా జరుగుతున్నట్లు గుర్తించి 12 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని పొట్టంగి సమితి ఘాట్‌గుడకు చెందిన నవీన్ కోరాను అరెస్ట్ చేశారు.

బ్రౌన్‌షుగర్ స్వాధీనం: ఇద్దరి అరెస్టు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా భంజనగర్ పోలీసు స్టేషన్ అధికారులు ఇద్దరు యువకుల్ని అరెస్టు చేసి ఆదివారం వారిని న్యాయస్థానానికి తరలించారు. నిందితుల నుంచి 51.74 గ్రాముల బ్రౌన్ షుగర్, ఓ ద్విచక్ర వాహనం, రూ. 2,700 నగదు, రెండు చరవాణులు స్వాధీనం చేసుకున్నామని అధికారులు రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. సాలువాపల్లి మెయిన్ రోడ్డులో శనివారం రాత్రి గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు అనుమానంతో ఓ ద్విచక్ర వాహనాన్ని అటకాయించి, అందులో సోదాలు చేయగా, బ్రౌన్ షుగర్ లభించిందని పోలీసులు పేర్కొన్నారు.

22 మ్యూల్ బ్యాంకు ఖాతాల గుర్తింపు కేసులో నలుగురు..

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం పోలీసు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆపరేషన్ 'సైబర్ కవచ్' కింద ఆదివారం మరో 22 మ్యూల్ బ్యాంకు ఖాతాల్ని గుర్తించాయి. దీనిపై ఆరు కేసులు నమోదు చేసి నలుగుర్ని అరెస్టు చేశామని, రూ. 25,365లు స్వాధీనం చేసుకున్నామని గంజాం ఎస్పీ కార్యాలయం అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా బ్యాంకు ఖాతాల ద్వారా రూ. 1.24 కోట్ల లావాదేవీలు జరిగినట్లు గుర్తించామన్నారు.

13 తాబేలు పిల్లల స్వాధీనం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ డివిజన్‌లోని హిజలీ రైల్వేస్టేషన్ ఒకటో నెంబర్ ప్లాట్‌ఫాం వాష్‌రూమ్ పక్కన ఒక సంచి కనిపించింది. రైల్వే పోలీసులు సంచిని తెరిచి చూశారు. దాన్లో సజీవంగా ఉన్న 13 తాబేలు పిల్లలు కనిపించాయి. దీంతో వాటిని అటవీశాఖ అధికారులకు అప్పగించారు.

తాబేలు పిల్లలను స్వాధీనం చేసుకున్న రైల్వే పోలీసులు

ఆరోగ్యం, పోషకాహార నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ

నవరంగపూర్, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా కుంద్ర మిషన్ శక్తి శిక్షణా కేంద్రంలో సోమవారం ఆరోగ్య, పోషకాహార నైపుణ్యా అభివృద్ధి శిక్షణ శిబిరం జరిగింది. స్వచ్ఛంద సంస్థ హర్ష ట్రస్ట్ నిర్వహించిన కార్యక్రమాన్ని శాఖాధికారి సరోజ్‌కుమార్ ధల్ పర్యవేక్షణలో 48 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

(c) eenadu

బోరు.. ఇదేం తీరు..

ఇచ్ఛాపురం రాజావారి మైదానంలో క్రీడా సాధన చేసేవారు, నడక, పరుగు, వ్యాయామ సాధన చేసేవారికి ఉపయోగపడే మంచినీటి బోరు ఇది. కొద్ది రోజులుగా లోపల పరికరాలు పాడైపోవడంతో చేతిపంపును చాలా సేపు కొడితే గానీ కొద్దిపాటి నీరు రావడం లేదు. దీంతో క్రీడాకారులు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యపై పుర ఏఈ కిశోర్ స్పందిస్తూ బోరుకు మరమ్మతు చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

నిర్లక్ష్యం వీడరు.. వృథా ఆపరు

సోంపేట పరిధి మొగిలికొత్తూరు పాఠశాల వద్ద పైపులు రెండేళ్లుగా లీకేజీ గురై సుమారుగా నీరు వృథా పోతోంది. అయినా గ్రామీణ నీటిసరఫరా అధికారులు పట్టించుకోవడం లేదు. పలుమార్లు 'ఈనాడు'లో కథనాలు రాగా గొయ్యి తవ్వి వదిలేశారే తప్ప పనులు మాత్రం చేయలేదు. ఈ సమస్యను పంచాయతీ ఈవో ఎం.శాంతికుమారి దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారులతో మరోసారి మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, సోంపేట

పొంచి ఉన్న ప్రమాదం

పాత శాసనం సమీపంలో ఓ నేల బావి అడుగున్నర ఎత్తులో ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. అది రహదారి పక్కనే ఉండటం, అటు వైపు నుంచే రైతులు పొలాలకు వెళ్తుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై ఎంపీడీవో కె.రామారావును వివరణ కోరగా పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

మలుపులో ముప్పు

ఇచ్ఛాపురం పట్టణం 23వ వార్డు రెండో లైనులోని రోడ్డు మలుపులో ప్రమాదకర పరిస్థితి నెలకొంది. రెండు వీధులను కలిపే చోట కాలువపై ఏనాడో వేసిన సిమెంటు పలకలు దెబ్బతిన్నాయి. ఒక పలక పూర్తిగా విరిగి కాలువలో పడిపోగా, మిగిలిన వాటిలో మరో మూడు అదే పరిస్థితిలో ఉన్నాయి. రోడ్డు వెడల్పుగా ఉండటంతో పలకలు కాకుండా, శ్లాబ్ కల్వర్టు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. కొత్త పలకలు రాగానే సమస్యను పరిష్కరిస్తామని కమిషనర్ రమేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పరిశీలించి.. పరిష్కరించారు

స్పందన

ఇచ్ఛాపురం డంపింగ్‌యార్డులో ఎక్కడబడితే పేరుకుపోయి ఉన్న చెత్తపోగుల హానికర ప్లాస్టిక్ వ్యర్థాలను వేరుచేసి, పునరుత్పత్తి కోసం మార్చు చేసేందుకు కార్యక్రమాన్ని చేపట్టారు. ఇక్కడి పరిస్థితులపై గత గురువారం 'పాలిథిన్ ముప్పు.. ఆరోగ్యానికి ముప్పు' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పుర అధికారులు స్పందించారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా డంపింగ్ యార్డును పూర్తిగా శుభ్రం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

బారువ పోలీసుస్టేషన్ పరిధిలో చెరువు పక్కన పేరుకుపోయిన చెత్తచెదారాలను పంచాయతీ సిబ్బంది తొలగించారు. ఈ సమస్యపై 'ఈనాడు'లో ఈనెల 20న 'డంపింగ్ యార్డు కాదు' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి ఈవో రాజేష్ స్పందించి చర్యలు తీసుకున్నారు. – న్యూస్‌టుడే, సోంపేట

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

నగర ప్రజలకు మానసికోల్లాసం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఆనంద ఆదివారం కార్యక్రమం నిర్వహిస్తోందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. పలువురు చిన్నారులు కూచిపూడి నృత్య ప్రదర్శన, జిమ్నాస్టిక్స్, యోగాసనాలతో ఆకట్టుకున్నారు. జుంబా డ్యాన్స్, మార్షల్ ఆర్ట్స్ అలరించాయి. విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం మొక్కలు నాటారు. నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.కూర్మారావు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.
– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

జిమ్నాస్టిక్స్ ప్రదర్శనలో చిన్నారులు

నృత్యం చేస్తున్న బాలికలు

సాగర తీరంలో సందడి

గార మండలం వత్సవలస పంచాయతీ పరిధి విస్సవత్సవలసలో రామమ్మ తల్లి ఉత్సవానికి వచ్చిన భక్తులు ఆదివారం సముద్ర స్నానాలు చేశారు. అనంతరం బాలాజమ్మ ఆలయం వద్ద పూజలు చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తాగునీరు సరఫరా లేకపోవడంతో ఇబ్బంది పడ్డారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించారు. రామమ్మతల్లి ఉత్సవానికి వచ్చిన భక్తులు తిరుగు ప్రయాణంలో కూర్మనాథుడి దర్శనానికి తరలివెళ్లడంతో శ్రీకూర్మం రహదారులు కిటకిటలాడాయి. – న్యూస్‌టుడే, గార (వత్సవలస)

ప్రమాదమని తెలిసినా తప్పని ప్రయాణం

పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట నుంచి కొత్తూరు, మెట్టూరు మీదుగా గొట్టిపల్లి ప్రాంతానికి సరకుల వ్యాన్‌లో ప్రయాణికులు కిక్కిరిసి రాకపోకలు సాగిస్తున్నారు. కొత్తూరు మండలం గొట్టిపల్లి, అడ్డంగి పంచాయతీల్లో 26 గ్రామాల గిరిజనులకు ఆర్టీసీ బస్సు సదుపాయం లేదు. దీంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తూ పలుమార్లు ప్రమాదాల బారిన పడ్డారు. గొట్టిపల్లి పాలకొండ డిపో నుంచి తిరిగిన బస్సు సర్వీసును రద్దు చేయడంతో ప్రత్యామ్నాయం లేక ఇలా రాకపోకలు సాగిస్తున్నామని గిరిజనులు చెబుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక ఆర్టీసీ కంట్రోలర్ జె.వెంకట్రావు వద్ద ప్రస్తావించగా డిపో మేనేజర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లినట్లు తెలిపారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

వేడుకలో విషాదం.. ప్రమాదంలో కాలు కోల్పోయిన విద్యార్థి

● లైసెన్సు లేకుండా కారు నడిపిన సీనియర్

దేవిప్రసాద్

దుండిగల్, న్యూస్‌టుడే: కళాశాలలో సంప్రదాయ వేడుకలను ఆనందంగా జరుపుకోవాలనుకున్న ఓ విద్యార్థి ఇప్పుడు ఆసుపత్రిలో మంచానికి పరిమితమయ్యాడు. లైసెన్సు లేకుండా సీనియర్ విద్యార్థి కారు నడుపుతూ వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ప్రమాదంలో జూనియర్ తన కాలు కోల్పోయాడు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన తెలంగాణలోని హైదరాబాద్ పరిధి దుండిగల్ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. సీఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాకు చెందిన కె.తారకేశ్వరరావు, నాగమణి దంపతులు నగరానికి వచ్చి మూసాపేటలో నివాసం ఉంటున్నారు. వారి కుమారుడు దేవిప్రసాద్ దుండిగల్‌లోని ఎంఎల్ఆర్ఐటీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల 21న కళాశాలలో సంప్రదాయ వేడుకలను నిర్వహించారు. ఓ కారును అద్దెకు తెచ్చి, బ్యాండ్‌తో కళాశాలకు కిలోమీటరు నుంచి విద్యార్థులు బయలుదేరారు. ప్రదర్శన కొద్ది దూరం వెళ్లే సరికి డ్యాన్స్ చేస్తున్న దేవిప్రసాద్ విద్యార్థుల గుంపు నుంచి బయటకు వచ్చాడు. సరిగ్గా అదే సమయంలో కారు నడుపుతున్న సాయిగౌడ్ బ్రేకుకు బదులు యాక్సిలేటర్ తొక్కడంతో వాహనం వేగంగా కదిలి అతడి కాలిపై నుంచి వెళ్లడంతో అది నుజ్జునుజ్జయింది. దీంతో తీవ్రంగా గాయపడిన విద్యార్థిని సూరారంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. విద్యార్థి ఎడమ కాలు తీసేయాలని వైద్యులు తెలిపారు. బాధితుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సాయిగౌడ్‌తో పాటు ఆ వాహనాన్ని అద్దెకు ఇచ్చిన యజమానిపై కేసులు నమోదుచేశారు. సీనియర్ విద్యార్థులు అకారణంగా గొడవ పడి తమ కుమారుడిని వాహనంతో ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని దేవిప్రసాద్ తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు దుండిగల్ పోలీస్‌స్టేషన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు.

100 కిలోల గంజాయి స్వాధీనం..

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: ఒడిశా రాష్ట్రం నుంచి ఏపీలోని రాజమహేంద్రవరానికి గంజాయి తరలిస్తున్న వాహనాన్ని సోమవారం పట్టుకున్నట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం ఎస్పీ అమిత్ బర్దర్, రంపచోడవరం డీఎస్పీ జీ.ఎస్.ప్రశాంత్, రాజవొమ్మంగి సీఐ గౌరీశంకర్ ఆదేశాల మేరకు గంజాయి రవాణా చేస్తున్నారనే సమాచారంతో కింద్ర కూడలి వద్ద సిబ్బందితో వాహనాల తనిఖీ చేపట్టామన్నారు. అందులో ఒడిశా రాష్ట్రం మల్కాన్‌గిరి జిల్లా మెట్టగూడకు చెందిన లైచ్చన ఖారాను 100 కిలోలు బరువున్న గంజాయిని కారులో తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. కాగా ఒడిశా, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

లోపల గంజాయి.. పైన కూరగాయలు

● రూ.1.19 కోట్ల విలువైన సరకు పట్టివేత ● ఆరుగురి అరెస్టు.. ఇద్దరు పరారీ

గంజాయితో పట్టుబడిన నిందితులు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: గంజాయి రవాణా కోసమే రెండు వాహనాలను స్మగ్లర్లు కొనుగోలు చేశారు. వాటికి రహస్య అరలు తయారు చేయించారు. అందులో గంజాయి ప్యాకెట్లను ఉంచి ఎవరికీ అనుమానం రాకుండా పైన కూరగాయల లోడుతో ఒడిశా నుంచి అల్లూరి జిల్లా మీదుగా వస్తూ సోమవారం పోలీసులకు పట్టుబడ్డారు. 80 ప్యాకెట్లలో 160 కేజీల గంజాయితో పాటు రెండు బొలెరోలు, ఒక కారు, మోటారు సైకిల్, తొమ్మిది సెల్‌ఫోన్ల స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.1.19 కోట్లు ఉంటుందని నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

★ తూర్పుగోదావరి జిల్లా మండపేటలోని సైదులుపేటకు చెందిన గుల్లిపల్లి హరిబాబు (36) ప్రధాన నిందితుడు. కంప్యూటర్స్ సైన్స్ చదివాడు. 2018లో 80 కేజీల గంజాయితో పట్టుబడి జైలుకు వెళ్లాడు. అక్కడ గంజాయి నిందితులతో కలిసి ముఠాగా ఏర్పడ్డాడు. కారాగారం నుంచి బయటకు వచ్చాక ఇద్దరు నిందితుల పేరుతో రెండు బొలెరో వాహనాలను కొనుగోలు చేశాడు. వాటికి రహస్య అరలు తయారు చేయించాడు. ఒడిశాలో కొనుగోలు చేసిన గంజాయిని రహస్య అరల్లో దాచి పైన కూరగాయలు లోడుతో ఇప్పటి వరకు 12 పర్యాయాలు రవాణా చేశాడు. తాజాగా తమిళనాడులోని దిండుగల్‌కు గంజాయి తరలించే క్రమంలో ముఠా పోలీసులకు దొరికిపోయింది. పట్టుబడిన వారిలో మండపేటలోని రాజారత్నం వీధికి చెందిన వీరవల్లి దుర్గారావు, అల్లూరి జిల్లా పెదబయలు మండలం వన్నాడ గ్రామానికి చెందిన కొర్రా బొంజిబాబు, బయరాజులు గ్రామానికి చెందిన బొండా ప్రభాకర్, జి.మాడుగుల మండలం కరకపల్లికి చెందిన వంతల దావీదు ఉన్నారు. మండపేటకు చెందిన మాచవరపు ప్రసాదు, జి.మాడుగుల మండలం కరకపల్లికి చెందిన వంతల ఎలియా పారిపోయారు. వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

★ నిందితులు ఒడిశాలోని కోటిపల్లి, జాస్‌బాయ్, మల్కాన్‌గిరి, అల్లూరి జిల్లా పెదబయలు, జి.మాడుగుల, చెరుకుంపాకలు, చింతపల్లి, రంపుల ఘాటీ, రింతాడ, రత్నంపేట, ఆడాకుల మీదుగా వస్తూ అనకాపల్లి జిల్లా నాతవరం మండలం వెదురుపల్లి వద్ద పోలీసులకు దొరికిపోయారు. నిందితుల్లో ఒకరు పారిపోతుండటంతో హెచ్ కానిస్టేబుల్ మూడు కిలోమీటర్లు వెంబడించి పట్టుకున్నారు. గంజాయితో నిందితులను అరెస్టు చేసిన సీఐ రేవతమ్మ, ఎస్సైలు తారకేశ్వరరావు (నాతవరం), రుషికేశ్వరరావు (కృష్ణదేవిపేట), రాజారావు (నర్సీపట్నం గ్రామీణం)ను డీఎస్పీ అభినందించారు.

స్వాధీనం చేసుకున్న వాహనాలు

తొట్టె నింపక నీరుగారుతున్న లక్ష్యం

– న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

వేసవిలో మూగజీవాల దప్పికను తీర్చేందుకు ఉపాధి హామీ నిధులతో కూటమి ప్రభుత్వం నీటితొట్టెలు నిర్మించింది. ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి 180 నీటి తొట్టెలు మంజూరు కాగా ఇప్పటి వరకు 128 పూర్తి చేశారు.

వివరాలిలా

మండలం	మంజూరు	పూర్తి
కంచిలి	25	20
కవిటి	21	18
ఇచ్ఛాపురం	22	15
సోంపేట	23	12
మందస	40	29
పలాస	17	16
వజ్రపుకొత్తూరు	32	18

ప్రభుత్వం ఒక్కో నీటి తొట్టె నిర్మాణానికి రూ.32 వేలు వెచ్చించింది. రెండు నియోజకవర్గాల్లో రూ.57.60 లక్షలు కేటాయించినప్పటికీ క్షేత్రస్థాయిలో వీటి నిర్వహణపై అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో చాలా తొట్టెలు నిరుపయోగంగా మారాయి. దీంతో ప్రభుత్వ ఆశయం నీరుగారింది. వేసవి తాపం ప్రారంభమవుతున్న వేళ వాటిలో నీరు నింపి మూగజీవాల దప్పిక తీర్చాలని పలువురు కోరుతున్నారు.

ఇచ్ఛాపురం మండలం కేసుపురంలో నిరుపయోగంగా పశువుల నీటి తొట్టె

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఇచ్ఛాపురం మండలం కేసుపురం, బాలకృష్ణాపురం, మండపల్లి, కవిటి మండలం వడ్డిజల్లుపుట్టుగ, ఆర్.బెలగాం, రాజపురం, డీజీపుట్టుగ, మాణిక్యపురం, సోంపేట మండలం సోంపేట, జింకిభద్ర, నూకలూరు, కంచిలి మండలం ఎంఎస్‌పల్లి గ్రామాల్లో నిర్మించిన నీటి తొట్టెలు నీరు నింపకపోవడంతో చెత్తను తలపిస్తున్నాయి.

పలాస నియోజకవర్గంలో మందస మండలం హంసరాలి పంచాయతీ తుబ్బూరు, కొండలోగాం పంచాయతీ వైద్యనాథవీధి, టంగరపుట్టి, నర్సింగాపురం తదితర గ్రామాల్లో నీటి తొట్టెల్లో నీరు లేక నిరుపయోగంగా మారాయి.

నిర్మాణాల వరకే మా బాధ్యత.. నీటి తొట్టెల నిర్మాణమే తమ పరిధిలో ఉంటుందని ఉపాధి హామీ పథకం ఏపీడీ సీహెచ్.శ్రీనివాసరావు పేర్కొన్నారు. గ్రామీణ నీటి సరఫరా అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో వీటి నిర్వహణ చేపడతారన్నారు.

భాజపాలో చేరిన సునాబెడ పురపాలక సంస్థ అధ్యక్షుడు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా సునాబెడ పుర పాలక సంస్థ అధ్యక్షుడు రాజేంద్ర కుమార్‌పాత్ర్ బిజదను విడిచి సోమవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. భువనేశ్వర్‌లో రాష్ట్ర భాజపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మన్మోహన్ సామల్, రాష్ట్ర కార్యదర్శి, కొరాపుట్ ఎమ్మెల్యే రఘురామ్ మచ్చొ, జిల్లా అధ్యక్షులు శివ ముదిలీ, నేతలు సుమంత్ ప్రధాన్ సమక్షంలో రాజేంద్ర భాజపాలో చేరారు. ఆయనతోపాటు ఏడుగురు కౌన్సిలర్లు, కార్యకర్తలు కూడా చేరారు. రాజేంద్ర 2023 పురపాలక ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి పురపాలక సంస్థ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. కొద్దిరోజుల తర్వాత బిజదలో చేరారు. సోమవారం భాజపాలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను ఆర్.ఎస్.ఎస్. కార్యకర్తనని, భాజపాపై మమకారంతో ఈ నిర్ణయం తీసుకున్నానన్నారు.

భాజపాలో చేరిన రాజేంద్ర, కౌన్సిలర్లు, కార్యకర్తలు

ఈ సారీ వారే..

● జిల్లా స్థాయి గ్రిగ్స్ పోటీల్లో సత్తా చాటిన పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

– న్యూస్‌టుడే, పలాస క్రీడలు

ఇష్టమైన ఆట కోసం అకుంఠిత దీక్షతో నిరంతరం సాధన చేస్తూ జిల్లాస్థాయిలో సత్తా చాటుతున్నారు పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల చిన్నారులు. పేదరికం వారి క్రీడాసంకల్పానికి అడ్డంకి కాలేకపోయింది. ఈనెలలో శ్రీకాకుళంలో జరిగిన జిల్లాస్థాయి గ్రిగ్స్ పోటీల్లో సీనియర్స్ విభాగంలో టెన్నికాయిట్ క్రీడాంశంలో బాలురు, బాలికల విభాగాల్లో విజేతలుగా నిలిచి తమ పటిమను చాటుకున్నారు.

పలాస మైదానంలో సాధన చేస్తున్న విద్యార్థులు

● డబుల్స్‌లో బాలుర విభాగంలో కె.జయంత్, ఎస్.చరణ్‌రెడ్డి, కె.గౌతమ్ విజేతలుగా నిలవగా, బాలికల విభాగంలో ఎన్.దివ్య, కె.బిందుమాధవి, వై.మాధవి సత్తా చాటారు.

● గతేడాది కూడా ఇదే పాఠశాల విద్యార్థులు టెన్నికాయిట్‌లో బాలబాలికల విభాగాల్లో, ఖోఖోలో విజేతలుగా నిలిచి గేమ్స్ ఛాంపియన్‌షిప్ గెలుచుకున్నారు. ఈ ఏడాది విజేత జట్లలో ఇద్దరు జాతీయ పోటీల్లోనూ పతకాలు అందుకున్నారు.

తొలి యత్నంలోనే జాతీయస్థాయిలో పతకాలు

నెయ్యిల దివ్య: తొమ్మిదోతరగతి విద్యార్థిని. గతేడాది డిసెంబరులో కేరళ నేషనల్స్‌లో మిక్స్‌డ్ డబుల్స్‌లో రజత పతకాన్ని సాధించింది. బాలికల టీం ఛాంపియన్‌షిప్‌లో కాంస్యపతకం సొంతం చేసుకుంది. ఈ క్రీడాకారిణి గతేడాది వజ్రపుకొత్తూరు స్టేట్‌మీట్‌లో తొలిసారిగా ఆడింది. తర్వాత చింతలపూడి (ప.గో), పలాస, చిట్యాల (తూ.గో), మండపేట (కాకినాడ), చీరాల (బాపట్ల) రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించింది. తల్లిదండ్రులు నాగేష్, సావిత్రి తోపుడుబండిపై అమ్మకాలు చేస్తుంటారు.

కొరికాన జయంత్: తొమ్మిదో తరగతి విద్యార్థి. గతేడాది డిసెంబరులో కేరళ నేషనల్స్‌లో మిక్స్‌డ్ డబుల్స్‌లో, బాలుర టీం ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకాలు గెలుచుకున్నాడు. ఈ క్రీడాకారుడు జంగారెడ్డిగూడెం (ప.గో)లో తొలి స్టేట్‌మీట్ ఆడగా.. తర్వాత వజ్రపుకొత్తూరు రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ఆటగాడిగా ఎంపికయ్యాడు. చింతలపూడి (ప.గో)లో టీం ఛాంపియన్‌షిప్‌లో నాలుగోస్థానంలో నిలిచాడు. తండ్రి ధనంజయ, తాపీమేస్త్రి కాగా తల్లి సావిత్రి జీడిపరిశ్రమలో కార్మికురాలు.

యువకుల చేయూత

సీమూరులో బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న యువకులు

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కవిటి మండలం సీమూరుకు చెందిన తెప్పల శ్యామ్‌సుందర్ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఇటీవల మరణించారు. ఈ నేపథ్యంలో భార్య, ముగ్గురు పిల్లలు పడుతున్న ఇబ్బందులను గమనించిన స్థానిక, చుట్టు పక్కల గ్రామాల యువకులు కలిసి రూ.1,17,289 ఆదివారం బాధిత కుటుంబానికి అందజేశారు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఈదుపురానికి చెందిన శరత్ బెహరా ఇటీవల ప్రమాదానికి గురయ్యారు. ప్రస్తుతం బ్రహ్మపురలో చికిత్స పొందుతున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులకు ఇబ్బందులు పడుతుండటంతో విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన దీనబంధు బెహరా రూ.10,500 ఆర్థిక సాయం అందించారు. హంగారి బెహరా పాల్గొన్నారు.

AFFIDAVIT

By virtue of an affidavit sworn before the Executive Magistrate, Rayagada, vide Affidavit No. 154, Dtd. 23.02.2026, I, **Balijepalli Gouriram**, S/o. Late **Balijepalli Venkataramana Rao**, aged about 70 years, resident of J.S.Co. Colony, PO: J.S.Co., PS/Dist. Rayagada, Odisha do hereby declare that the names **Balijepalli Gouriram, Balijepalli Gouri Ram, B. Gouriram, Balaji Pali Gauri Rama** and **Balijepalli Gouriram** mentioned in my High School Examination Certificate, Aadhaar Card, PAN Card, Voter ID and SBI Bank Account are one and the same person, i.e., myself. Henceforth, I shall be known as **Balijepalli Gouriram** for all legal purposes.

చిన్నారి వైద్యానికి సాయం

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: కొండవూరుకు చెందిన చిన్నారి భువన్ ఇటీవల విద్యుదాఘాతానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మెరుగైన వైద్యం అందించేందుకు పూడిజగన్నాథపురానికి చెందిన హ్యాండ్స్ టు గెదర్ సంస్థ ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు రూ.30 వేల ఆర్థిక సాయం అందించారు. సంస్థ ప్రతినిధులు ఆదినారాయణ, గౌరిశ్రీ, శంకర్, కూర్మారావు, గణపతి, కోదండరావు, రామారావు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో యువతి ఆత్మహత్యా యత్నం

● ట్యాంక్‌బండ్ వద్ద తల్లీపిల్లలను అడ్డుకుని కాపాడిన పోలీసులు

జియాగూడ, న్యూస్‌టుడే: ప్రేమించి పెళ్లిచేసుకున్న భర్త ప్రవర్తనతో విసిగిపోయిన ఓ యువతి తన ఇద్దరు కుమారులతో కలిసి ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించింది. ఇద్దరు కుమారులను వెంటతీసుకుని ట్యాంక్‌బండ్‌లో దూకేందుకు వెళ్లిన ఆ యువతిని సైఫాబాద్ పోలీసులు అడ్డుకున్నారు. బాధితురాలితో పాటు కుల్సుంపురా ఎస్సై శ్వేత తెలిపిన వివరాల ప్రకారం... ఒడిశాకు చెందిన బి.ప్రతివ (28) గతంలో నగరంలోని ఓ షాపులో పనిచేసేది. అదే షాపులో పనిచేసే నగరంలోని జియాగూడ ఎమ్.సి.హెచ్ కాలనీకి చెందిన ప్రశాంత్ అనే యువకుడితో ప్రేమలో పడింది. చివరికి 2017లో వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులున్నారు. గత కొంతకాలంగా ప్రశాంత్ ఎలాంటి పనీ చేయకుండా తరచూ భార్యతో గొడవపడి వేధిస్తున్నాడు. అతడి వేధింపులకు తాళలేక పిల్లలతో కలిసి తాను ఆత్మహత్య చేసుకోవాలని ప్రతివ నిశ్చయించుకుంది. సోమవారం కుమారులను వెంట తీసుకుని ట్యాంక్‌బండ్‌లో దూకేందుకని వెళ్లింది. వారి అనుమానాస్పద కదలికలను పసిగట్టిన అక్కడి గస్తీ విధుల్లో ఉన్న సైఫాబాద్ పోలీసులు వారిని అడ్డుకున్నారు. సైఫాబాద్ సీఐ సీతయ్య బాధితురాలికి కౌన్సెలింగ్ ఇచ్చి తదుపరి విచారణ కోసం కేసును కుల్సుంపురా పోలీసులకు రిఫర్ చేశారు.

బాధితురాలు ప్రతివకు కౌన్సెలింగ్ ఇస్తున్న సైఫాబాద్ పోలీసులు

మాజీ మంత్రి జన్మదిన వేడుకలు

పలాస, వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు జన్మదినాన్ని పలాస నియోజకవర్గ వైకాపా నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాశీబుగ్గ కిడ్నీ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వజ్రపుకొత్తూరు పార్టీ కార్యాలయంలో కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ అధ్యక్షుడు ఎస్.గోపి, కౌన్సిలర్ బి.శ్రీను, ఎంపీటీసీ సభ్యుడు దుర్యోధన, నాయకులు ఎం.మన్మథరావు, బి.బల్లయ్య, పి.వెంకటరావు(చిట్టి), డి.రవి, వీర్రాజు పాల్గొన్నారు.

అప్రమత్తత తప్పనిసరి

పలాస గ్రామీణం: మహాదేవిపురంలో ఆదివారం పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. నారీ శక్తి, సైబర్ నేరాలు, సంకల్పం, మహిళలపై జరుగుతున్న నేరాలు, బాల్య వివాహాలు మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు. ఎస్సై నరసింహమూర్తి పాల్గొన్నారు.

రాజగోపాలరావుకు నివాళి

కాశీబుగ్గ, పలాస, న్యూస్‌టుడే: శ్రీకాకుళం మాజీ ఎంపీ దివంగత బొడ్డేపల్లి రాజగోపాలరావు వర్ధంతిని కాశీబుగ్గ కె.టి.రోడ్డులో వైకాపా నాయకులు నిర్వహించారు. స్థానిక రాజగోపాలరావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైకాపా పట్టణ అధ్యక్షుడు ఎస్.గోపి, బి.బల్లయ్య, ఎం.మన్మథరావు, బి.దుర్యోధనరావు, డి.రవి, రమణయ్య, మోహన్, ఆర్.వెంకటరమణ, ముకుందరావు తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గలో బొడ్డేపల్లి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైకాపా నాయకులు

(c) eenadu

ఈనాడు పల్నాడు
మంగళవారం ఫిబ్రవరి 24, 2026 5

ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

మొదటిరోజు 16,345 మంది హాజరు

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. 49 కేంద్రాల్లో జూనియర్ ఇంటర్ తెలుగు, సంస్కృతం పరీక్షలు నిర్వహించారు. మొత్తం 17,148 మంది విద్యార్థులకు 16,345 మంది హాజరయ్యారు. 803 మంది గైర్హాజరయ్యారు. పట్టణంలోని ఎస్కేఆర్బీఆర్ జూనియర్ కళాశాలలోని కేంద్రాన్ని కలెక్టర్ కృతికా శుక్లా తనిఖీ చేశారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఇంటర్మీడియట్ విద్య అధికారిణి నీలావతి, అధికారులకు సూచించారు. జిల్లాలో మాల్ ప్రాక్టీసులు నమోదు కాలేదని అధికారులు తెలిపారు.

ఎస్ఎస్ఎన్ కళాశాలలో పరీక్ష గదులు చూసుకుంటున్న విద్యార్థులు

అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

- న్యూస్టుడే, నరసరావుపేట అర్బన్

రంజాన్ వేళలు

ఇఫ్తార్: (మంగళవారం)
సాయంత్రం: 6.21
సహరి: (బుధవారం)
ఉదయం: 5.13

భవిష్య నిధి రూ.11.24 కోట్లు జమ

గుంటూరు, న్యూస్టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రభుత్వ, మండల పరిషత్తు ప్రాథమిక, జడ్పీ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, ఉద్యోగులు భవిష్య నిధిలో నగదు కోసం దరఖాస్తు చేసుకోగా.. ప్రభుత్వం విడతల వారీగా విడుదల చేస్తోంది. 2025 ఆగస్టులో దరఖాస్తు చేసుకున్న 132 మంది ఉపాధ్యాయులు, ఉద్యోగుల ఖాతాల్లో రూ. 11,24,42,558 సోమవారం జమ చేసింది.

కండెలు రాక.. కష్టం దక్కక..

నాసిరకం మొక్కజొన్న విత్తనాలతో రైతులకు నష్టం

ఈనాడు, నరసరావుపేట

విత్తనాలు కొనుగోలు చేసి నాటారు.. ఎరువులు చల్లారు.. మూడు నెలలపాటు పంటను కంటికి రెప్పలా కాపాడుకున్నారు.. మొక్కలు ఏపుగా పెరిగాయని ఎంతో సంతోషించారు. ఆ ఆనందం కొద్దిరోజులకే ఆవిరైంది.. కండెలు రాలేదు.. అరకొరగా వచ్చినా పిందెలస్థాయిలోనే పెరుగుదల ఆగిపోవడం చూసి మొక్కజొన్న సాగు చేసిన రైతుల వేదన వర్ణనాతీతం. నరసరావుపేట, నకరికల్లు మండలాల్లోని పలు గ్రామాల్లో వందల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేసిన రైతులు లబోదిబోమంటున్నారు. డీలర్లు తమకు నాసిరకం విత్తనాలు అంటకట్టారని, రూ.వేలల్లో పెట్టుబడులు పెట్టి నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కలెక్టరేట్ వద్ద మొక్కజొన్న మొక్కలతో కర్షకుల నిరసన

❖ వ్యవసాయ శాస్త్రవేత్తలతో మొక్కజొన్న చేలను పరిశీలించి సమస్య ఎక్కడ వచ్చిందో గుర్తించి తదుపరి చర్యలు తీసుకుంటామని డీఏవో జగ్గారావు తెలిపారు.

చేతులెత్తేస్తున్న డీలర్లు.. డిస్ట్రిబ్యూటర్లు మొక్కజొన్న విత్తనాలను డీలర్ల ద్వారా రైతులకు అమ్ముతున్నారు. గతేడాది మొక్కజొన్నకు మంచిధర లభించడంతో ఈ ఏడాది రబీలో సాగు పెరిగింది. ఎక్కువ మంది రైతులు మొక్కజొన్న సాగుకు ఆసక్తి చూపడంతో కొంత మంది నాసిరకం విత్తనాలు అంటకట్టారు. వెల్దుర్తి మండలంలోని పలు గ్రామాల్లో నకిలీ విత్తనాలు మొలకెత్తలేదు. మరికొన్నిచోట్ల మొలకెత్తినా పెరుగుదల లేదు. నరసరావుపేట, నకరికల్లు మండలాల్లో ఏపుగా పెరిగినా కండెలు సరిగా రాలేదు. ఈ విషయాన్ని విత్తనాలు కొనుగోలుచేసిన డీలర్ల దృష్టికి తీసుకెళ్తే తమకు సంబంధం లేదని చేతులెత్తేస్తున్నారని రైతులు వాపోతున్నారు.

రూ.వేలల్లో పెట్టుబడి

నాసిరకం విత్తనాల వ్యవహారాన్ని వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకెళితే తమకు సంబంధం లేదని అంటున్నారని రైతులు చెబుతున్నారు. మొక్కజొన్న సాగు చేసిన రైతులు పలువురు సోమవారం నరసరావుపేట కలెక్టరేట్‌కు వచ్చి అధికారులకు తమ గోడు వెళ్లబోసుకున్నారు. నరసరావు పేట, నకరికల్లు మండలాల వ్యవసాయాధికారులు ఫిర్యాదు తీసుకోకపోవడంతో కలెక్టరేట్‌కు వచ్చామని పమిడిపాడుకు చెందిన రైతు శ్రీనివాసరావు చెప్పారు. గ్రామంలో 30 ఎకరాల్లో మొక్కజొన్న వేశామని.. ఎకరానికి రూ. 40 వేల పెట్టుబడి పెట్టామని.. పంట సరిగా రాలేదని.. విత్తనాలు కొనుగోలు చేసిన డీలరు, వ్యవసాయ శాఖాధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఎకరానికి 40 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా.. నాసిరకం విత్తనాల కారణంగా 10 క్వింటాళ్లే వస్తోందని రైతులు చెబుతున్నారు.

ఉపాధి కల్పనలో వెనుకబాటు

సత్తెనపల్లి, పెదకూరపాడు - న్యూస్టుడే: వలసల నిర్మూలన.. ఇంటి పట్టునే ఉపాధి కల్పనకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. పథకం పేరును వీజీ రామ్ జీగా మార్చారు. నూతన పథకం ఏప్రిల్ ఒకటి నుంచి పూర్తిస్థాయిలో అమల్లోకి రానుంది. ప్రస్తుత పథకంలో 100 రోజుల పనిదినాల కల్పనలో జిల్లా వెనుకబడి ఉంది. మరో 37 రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగియనుండగా అధిక పని దినాలు పొందిన కుటుంబాలు పల్నాడులో చాలా తక్కువ ఉండటం గమనార్హం.

ఉపాధి పథకం కింద ఇంకుడు, సేద్యపు గుంతలు, రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం, పంట కాలువలు, చెరువుల్లో పూడిక తీత, మ్యాజిక్ డ్రెయిన్లు, గోకులాలు, సామాజిక మరుగుదొడ్లు, పాఠశాలల ప్రహరీల నిర్మాణం వంటివి చేపడుతున్నారు. మొన్నటివరకు వ్యవసాయ పనులు ముమ్మరంగా ఉండటంతో ఉపాధి పనులవైపు శ్రామికులు దృష్టి పెట్టలేదు. ఇప్పుడు పనులు తగ్గిపోయినందున ఉపాధి పనులు ఊపందుకునేలా చేయాల్సిన అవసరముంది.

జిల్లాలో జాబ్‌కార్డులు పొందిన కుటుంబాలు : 2,75,610
మొత్తం శ్రామికులు: 4,44,783

వంద రోజుల పనిదినాలు పూర్తిచేసుకున్న కుటుంబాలు	
2023-24	20,280
2024-25	8,093
2025-26 (ఇప్పటివరకు)	2,997

❖ ఎక్కువ రోజులు పనిదినాల కల్పనలో సత్తెనపల్లి, అమరావతి, నూజెండ్ల, బొల్లాపల్లి, పెదకూరపాడు మండలాలు ముందంజలో ఉండగా కారంపూడి, గురజాల, ముప్పాళ్ల, దాచేపల్లి, దుర్గి, నకరికల్లు అట్టడుగున ఉన్నాయి.

❖ ఉపాధి శ్రామికులకు రోజువారీ వేతనంగా రూ. 307 అందజేస్తున్నారు. గరిష్ఠంగా రూ. 270 నుంచి రూ. 290 వరకు కూలి పడుతుంది. వంద రోజుల పనిదినాల లక్ష్యాల్ని అన్ని మండలాలు అందుకోవాలని డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.

పెన్నా-గోదావరి అనుసంధానానికి భూసేకరణ

బడ్జెట్లో రూ.200 కోట్ల కేటాయింపుతో కదలిక

ఈనాడు, అమరావతి

పెన్నా-గోదావరి అనుసంధాన ప్రాజెక్టు భూసేకరణకు అడుగులు పడుతున్నాయి. ఇందుకు ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 200 కోట్లు కేటాయించిందని జలవనరుల శాఖ ఇంజినీర్లు చెబుతున్నారు. ఈ ప్రాజెక్టు తొలి దశకు 3,437.76 ఎకరాలు అవసరం. నిధుల లభ్యతను దృష్టిలో పెట్టుకుని వైకుంఠపురం నుంచి నకరికల్లు వరకు నీటిని ఎత్తిపోసేందుకు ఐదు పంపుహౌస్‌లు నిర్మించే ప్రాంతం వరకు భూసేకరణ చేయాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకు 466.35 ఎకరాలు అవసరమని తేల్చారు. రూ. 124.69 కోట్లు వెచ్చించాల్సి ఉంటుంది. పంపుహౌస్‌ల నిర్మాణ సమయంలో కాలువలకు అవసరమైన భూసేకరణతో ప్రాజెక్టు జాప్యం లేకుండా ముందుకు కదులుతుందని భావిస్తున్నారు. ఎనిమిది గ్రామాల్లో భూమి సేకరించాల్సి ఉండగా.. గతంలో మూడు గ్రామాల్లో ప్రాథమిక ప్రకటన విడుదల చేశారు. కొన్నాళ్లుగా ఈ ప్రక్రియ ఆగిపోగా.. తాజాగా బడ్జెట్లో నిధులు కేటాయించడంతో కదలిక రానుంది.

ఇంతవరకు జరిగిందిదీ.. కృష్ణా నది నీటిని నకరికల్లు వద్ద సాగర్ కుడి కాలువలోకి ఎత్తిపోసే ప్రాజెక్టును గత తెదేపా ప్రభుత్వం 2018లో ప్రారంభించింది. వైకాపా హయాంలో ఒక్కడుగూ ముందుకు పడలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక కొంతమేర పనులు జరిగినా.. ప్రాజెక్టులో కొన్ని మార్పులు చోటుచేసుకున్నాయి. ఫలితంగా పనులు కొన్నాళ్లుగా ఆగిపోయాయి. భూసేకరణకు గత బడ్జెట్లో రూ. 200 కోట్లు కేటాయించినా.. ఖర్చు చేయలేదు. ఆయా పంపింగ్ కేంద్రాలకు అవసరమైన భూమిని సేకరిస్తే ప్రాజెక్టు సామర్థ్యం పెంచినా పెద్దగా ఇబ్బందులు ఉండవని గుర్తించిన యంత్రాంగం తొలుత ఆ ప్రక్రియపై దృష్టి పెట్టింది.

లింగాపురం వద్ద పంపుహౌస్ నిర్మాణం కోసం తవ్విన బావి

భూసేకరణ ఇలా.. (అంకెలు ఎకరాల్లో)

విభాగం	సేకరించాల్సింది
ప్రైవేటు	2874.38
దేవాదాయశాఖ	233.88
ప్రభుత్వ	329.50
మొత్తం	3437.76

❖ **ప్రస్తుతం ఉన్న ప్లాన్ ప్రకారం నీటిని ఎత్తిపోసే సామర్థ్యం:** 7 వేల క్యూసెక్కులు
❖ **మొత్తం ప్రాజెక్టుకయ్యే వ్యయం** : రూ. 6020.15 కోట్లు
❖ **ఇప్పటివరకు గుత్తేదారులకు చెల్లించింది:** రూ. 1030.65 కోట్లు

ప్రయోజనాలివే...

✶ తొలి దశ పూర్తయితే సాగర్ కాలువ కింద గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లోని 9.61 లక్షల ఆయకట్టు స్థిరీకరణ. ✶ 698 గ్రామాలకు తాగునీటి భరోసా. ✶ సముద్రంలోకి వృథాగా వెళ్లే గోదావరి నీటిలో 73 టీఎంసీలు ఉపయోగించుకునే వెసులుబాటు. ✶ పత్తి, మిర్చి, వరి వంటి పంటలకు సాగునీటి లభ్యత. భూగర్భజలాల వృద్ధి.

దాచేపల్లిలో భూకుంభకోణం

దాచేపల్లి, న్యూస్టుడే: దాచేపల్లి పట్టణంలో భూకుంభకోణం వెలుగుచూసింది. స్థానిక మాదినపాడు రోడ్డులోని చిన్నకోట సమీపంలో సర్వే నంబరు 862-4బి1-ఎ1లో ప్రభుత్వ భూమి ఉంది. గత వైకాపా హయాంలో అప్పటి అధికారులు సుమారు 30 ఎకరాల్ని 39 మంది పేర్లతో ఆన్‌లైన్‌లో నమోదు చేసి, పాసు పుస్తకాలు జారీ చేశారు. వాస్తవానికి ఈ భూమి సాగులో లేదు. తాజాగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చొరవతో పట్టణంలో జ్యోతిరావు పులే విద్యాలయం ఏర్పాటుకు అనుమతులు వచ్చాయి. అందులో భాగంగా రెవెన్యూ అధికారులు స్థలం ఎంపిక చేసే క్రమంలో రికార్డులు పరిశీలించగా భూ అక్రమం బయటపడింది. రికార్డుల్లో పేర్లు ఉన్నా.. అక్కడ సాగు ఆనవాళ్లు లేకపోవడం గమనించారు. లోతుగా పరిశీలించగా పాసు పుస్తకాలు అక్రమంగా జారీ చేసినట్లు వెలుగు చూసింది. తహసీల్దార్ శ్రీనివాస్‌యాదవ్ భూమిని పరిశీలించారు. సంబంధిత 39 మందికి నోటీసులు జారీ చేశారు. దీనిపై తహసీల్దారును వివరణ కోరగా ఇప్పటికే నోటీసులు ఇచ్చామని, సంబంధిత పత్రాలు సమర్పించకుంటే భూమిని స్వాధీనం చేసుకుంటామని తెలిపారు.

ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమి

ఇళ్లు నిర్మించని గుత్తేదారుల్ని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టండి: కలెక్టర్

నరసరావుపేట అర్బన్, న్యూస్టుడే: గత ప్రభుత్వ హయాంలో పేదలకు మంజూరైన ఇళ్లకు సంబంధించి ఆప్షన్-3 కింద చేపట్టిన నిర్మాణాలు మధ్యలోనే వదిలేసిన గుత్తేదారులపై కేసులు నమోదు చేసి, తదుపరి కాంట్రాక్టుల్లో పాల్గొనకుండా బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని కలెక్టర్ కృతికాశుక్లా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో గృహ నిర్మాణ సంస్థ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడారు. 11,350 ఇళ్ల నిర్మాణాల పరిస్థితిపై ఆరా తీశారు. రిజిస్ట్రేషన్ పత్రాలు లేని స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలకు ఎన్‌వోసీలు ఇస్తామని తెలిపారు. గ్రామాల్లో ఇళ్లు మంజూరైన ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకునేలా చూడాలన్నారు. పీఎం ఆవాస్ యోజన గ్రామీణ్ బకాయిల చెల్లింపులతో సంబంధం లేకుండా నిర్మాణాల ప్రగతి ఉండాలని సూచించారు. మాచర్లలోని 21 లేఔట్లకు నీటి సరఫరా లేదని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. గృహనిర్మాణ సంస్థ పీడీ ఎన్వీ ప్రసాద్, ఈఈ శివలింగం, డీఎల్‌డీవో వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ✶ జిల్లాలో ఎత్తిపోతల పథకాలపైనా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆయా పథకాలకు సంబంధించిన పరికరాల చోరీలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. సీసీ కెమెరాల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.

సెలక్షన్ గ్రేడ్ పురపాలికగా చిలకలూరిపేట

జీవో విడుదల చేసిన ప్రభుత్వం

పండరీపురం, గాంధీపేట, కళామందిర్ సెంటర్ (చిలకలూరిపేట పట్టణం, గ్రామీణ), న్యూస్టుడే: చిలకలూరిపేట మున్సిపాలిటీని సెలక్షన్ గ్రేడ్ పురపాలక సంఘంగా మారుస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. గతనెల 28న కౌన్సిల్ తీర్మానం చేసి గ్రేడ్-1 నుంచి సెలక్షన్ గ్రేడ్ పురపాలక సంఘంగా మార్చాలని ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపించారు. దాంతోపాటు 2022-23 నుంచి 2024 -25 వరకు ఆదాయ, వ్యయ వివరాలను సమర్పించారు.

ప్రయోజనాలు ఇలా.. చిలకలూరిపేట సెలక్షన్ గ్రేడ్‌గా అప్‌గ్రేడ్ కావడంతో ఉద్యోగుల సంఖ్య పెరగనుంది. ఇంజినీరింగ్ సెక్షన్‌లో ఈఈ స్థాయి అధికారి నియమితులవుతారు. ప్రభుత్వం మంజూరు చేసే నిధుల వాటా రెట్టింపవుతుంది. తాగునీటి సౌకర్యం, రహదారుల విస్తరణ, పారిశుద్ధ్యం మెరుగు, పట్టణాభివృద్ధికి అవకాశం ఉంటుంది. ప్రస్తుత వార్షికాదాయం రూ. 22.10 కోట్లు. సెలక్షన్ గ్రేడ్‌తో మరింత పెరగనుంది. తద్వారా పురప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవకాశం ఏర్పడుతుంది.

పెరగనున్న నిధుల వాటా.. పురపాలక సంఘం సెలక్షన్ గ్రేడ్‌గా మారేందుకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్ని రకాలుగా సహకారం అందించారని పురపాలక సంఘ కమిషనర్ శ్రీహరిబాబు తెలిపారు. ప్రభుత్వం నుంచి నిధుల వాటా పెరగనుందన్నారు. తద్వారా పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు పూర్తిస్థాయిలో అవకాశం ఏర్పడుతుందని అభివృద్ధిలో మరింత పురోగతి సాధించవచ్చన్నారు.

మారింది ఇలా..

మున్సిపాలిటీగా:	30.01.1964
గ్రేడ్-2గా :	28.04.1980
గ్రేడ్-1గా :	18.05.2001
సెలక్షన్ గ్రేడ్‌గా :	23.02.2026
ప్రస్తుత జనాభా:	1,16,716

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034.

స్వాధీనతా ప్రకటన

M/s శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు (శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద మా రిజిస్టర్డు ఆఫీసును కలిగి, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. జోనల్ కార్యాలయం చిరునామా : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034 సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ పట్టికలోని వివరాలు గల ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు క్రింది ఆస్తిని తేది 21 ఫిబ్రవరి 2026 న స్వాధీనపర్చుకున్నారు.

ఋణగ్రహీత & హామీదారుల పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1. అన్నం శ్రీనివాసరావు, తండ్రి : వెంకయ్య, డి నెం.1-455, అచ్చంపేట గ్రామం, & మండలం, గుంటూరు జిల్లా-522409. 2. అన్నం అనూష, భర్త : శ్రీనివాసరావు, డి నెం.1-455, అచ్చంపేట గ్రామం, & మండలం, గుంటూరు జిల్లా-522409. 3. అన్నం గోపాలరావు, తండ్రి : వెంకయ్య, డి నెం.49 PCP, పులిచింత గ్రామం, బెల్లంకొండ మం, గుంటూరు జిల్లా-522411. 4. మన్నెం వెంక శివ రావు, తండ్రి : పెద్ద సైదయ్య, డి.నెం. 3-107, పుట్ట గూడెం గ్రామం, చింతపల్లి (పోస్ట్), అచ్చంపేట (మం), గుంటూరు డిటి-522409.	ఋణ ఖాతా నెం. STNLITF1903300013 రిఫరెన్స్ క్రింద చెల్లించవలసిన మొత్తం బకాయి రూ. 85,93,317/- (ఎనభై ఐదు లక్షలు తొంభై మూడు వేల మూడు వందల పదిహేడు రూపాయలు మాత్రమే) డిమాండ్ నోటీసు తేది: 17-07-2025

అన్నం గోపాల రావు గారి ఆస్తి వివరములు :
గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, క్రోసూరు ఉప జిల్లా, అచ్చంపేట మండలం, అచ్చంపేట గ్రామ పంచాయతీ ఏరియా, చామర్రు, డి నెం.285/1A, డోర్ నెం.1-3A ప్రక్కన విస్తీర్ణం 470 చ॥గ॥లు లేదా 396.80 చ॥మీ॥లులోని ఇంటి స్థలం మరియు RCC రూఫ్ రెసిడెన్షియల్ గ్రౌండ్ ఫ్లోర్ మరియు ప్రతిపాదిత మొదటి అంతస్తు భవనం కలదు. హద్దులు: తూర్పు: బజార్ – 97 అ॥లు, దక్షిణం: R & B రోడ్డు – 38 అ॥లు, పశ్చిమం: షేక్ సైదా వల్లి గారి స్థలం – 95 అ॥లు, ఉత్తరం: ఉప్పుగండ్ల కోదండపాణి స్థలం – 50 అ॥లు.
పైన చెప్పబడిన స్థలం విస్తీర్ణం 470 చ॥గ॥లు లేదా 396.80 చ॥మీ॥లులోని ఇంటి స్థలం మరియు RCC రూఫ్ రెసిడెన్షియల్ గ్రౌండ్ ఫ్లోర్ (1500 చ॥అ॥లు) మరియు ప్రతిపాదిత మొదటి అంతస్తు భవనం మాత్రమే. (ఈ ఆస్తి S.R.O. క్రోసూరు యొక్క దాక్యుమెంట్ నెంలు.2735/2009 మరియు 2033/2016 కి సంబంధించినది)

సాధారణ ప్రజానీకమంతటికీ ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా ఇందులో పైన తెలిపిన స్థిరాస్తిపై SFL యొక్క అధీకృత అధికారి చట్టబద్ధ లాంఛనాత్మక స్వాధీనతను కలిగియున్నారు మరియు ఈ నోటీస్ అందిన తరువాత ఋణగ్రహీతలు లేదా ఎవరేని ఇతరులు SFL యొక్క లిఖితపూర్వక ముందస్తు అనుమతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే ఇతర విధంగానూ బదిలీ చేయరాదు, లావాదేవీ జరపరాదు / అన్యాక్రాంతం చేయరాదు.
తేది: 21.02.2026, ప్రదేశం : గుంటూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034.
స్వాధీనతా ప్రకటన

ఋణగ్రహీత & హామీదారుల పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1. రాంబాబు బుర్రి, తండ్రి : వెంకటేశ్వర్లు, డి నెం.0-00, కొండముడి (గ్రా), పెదకూరపాడు (మం), గుంటూరు జిల్లా-522413. 2. బుర్రి అరుణ కుమారి, భర్త : రాంబాబు, డి నెం.0-00, కొండముడి (గ్రా), పెదకూరపాడు (మం), గుంటూరు జిల్లా-522413. 3. మురికిపూడి సురేష్ బాబు, తండ్రి : రాజారావు, డి నెం. 0-00, [illegible] గుంటూరు జిల్లా-522413.	ఋణ ఖాతా నెం. PIDUUTF2303310001 రిఫరెన్స్ క్రింద చెల్లించవలసిన మొత్తం బకాయి రూ. 28,98,010.11/- [illegible] డిమాండ్ నోటీసు తేది: 16-10-2025

బుర్రి అరుణ కుమారి గారి ఆస్తి వివరములు : [illegible] (ఈ ఆస్తి S.R.O. పెదకూరపాడు దాక్యుమెంట్ నంబర్లు 9745/2020 మరియు 3341/2023 కి సంబంధించినది)
తేది: 21.02.2026, ప్రదేశం : గుంటూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
స్వాధీనతా ప్రకటన

ఋణగ్రహీత & హామీదారుల పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1. జాకబ్ పెరికల, తండ్రి : అబ్రాహం, డోర్ నెం.1-68/1, [illegible] రాజుపాలెం, గుంటూరు (జిల్లా). 2. పెరికల విజయ్ [illegible] 3. భాగ్య శ్రీ పెరికల [illegible] 4. సాల్మన్ రాజు రెడ్డి [illegible]	ఋణ ఖాతా నెం. NARP1TF1807280006 రిఫరెన్స్ క్రింద చెల్లించవలసిన మొత్తం బకాయి రూ. 54,36,941 [illegible] డిమాండ్ నోటీసు తేది: 14-11-2025

జాకబ్ పెరికల గారి ఆస్తి వివరములు : [illegible] (ఈ ఆస్తి S.R.O. ... దాక్యుమెంట్ నెం.113/2015 కి సంబంధించినది)
తేది: 21.02.2026, ప్రదేశం : గుంటూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
స్వాధీనతా ప్రకటన

ఋణగ్రహీత & హామీదారుల పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1. రాజేష్, గుంటుపల్లి, తండ్రి : వెంకటేశ్వర్లు జి, డోర్ నెం. 6-37, [illegible] గుంటూరు. 2. బాజి షేక్ (?), [illegible] గుంటూరు జిల్లా. 3. నాగ శేషు (?), [illegible]	ఋణ ఖాతా నెం. GUNBRTF2002180002 రిఫరెన్స్ క్రింద చెల్లించవలసిన మొత్తం బకాయి రూ. 72,89,622/- [illegible] డిమాండ్ నోటీసు తేది: 09-10-2025

రాజేష్ గుంటుపల్లి గారి ఆస్తి వివరములు : [illegible] (ఈ ఆస్తి S.R.O. ... దాక్యుమెంట్ నెం.358/20205 కి సంబంధించినది)
తేది: 21.02.2026, ప్రదేశం : గుంటూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu

కంభంపాడు జూనియర్ లైన్‌మ్యాన్ సస్పెన్షన్

పిడుగురాళ్ల, మాచర్ల: మాచర్ల మండలం కంభంపాడులో పనిచేసే జూనియర్ లైన్‌మ్యాన్ గ్రేడ్-2 ఆంజనేయులు నాయక్‌ను సస్పెండ్ చేసినట్లు మాచర్ల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సింగయ్య తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్లు, స్ట్రక్చర్లు, విద్యుత్తు స్తంభాలను ఎలాంటి అనుమతులు, మంజూరు లేకుండా అనధికారికంగా షిఫ్ట్ చేశారు. అధికారుల ప్రాథమిక విచారణలో అవకతవకలు జరిగినట్లు రుజువు కావడంతో అతడిని సస్పెండ్ చేసినట్లు చెప్పారు.

APS RTC పల్లె వెలుగు

టెండరు ప్రకటన

పల్నాడు జిల్లా పరిధిలోని వివిధ డిపోలకు సంబంధించిన బస్ స్టేషన్‌లలో స్టాల్స్/ షాపులు, ఖాళీ స్థలము/ఫాస్ట్ ఫుడ్ మొ॥ వ్యాపారములు చేసుకొనుటకు సీలు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు సంబంధిత డిపో మేనేజర్ల వారి కార్యాలయములలో తేది.24-02-2026 నుండి తేది.05-03-2026 వరకు అన్ని ఆఫీసు పనిదినములలో ఉ॥10.30 గం॥ల నుండి సా॥5.00 గం॥ల వరకు అమ్మబడును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములు తేది.06-03-2026న ఉ॥10.30 గం॥ల నుండి మ॥2.00 గం॥ల లోపున జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయం, నరసరావుపేట నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు వేయవలెను. అదేరోజు మ.3.00 గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ :https://apsrtc.ap.gov.in లో tenders ను చూడగలరు. (4) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు రద్దుచేయుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

నెం. E2/797(01)/2026-DPTO/P, తేది:23-02-2026 సం/- జిల్లా ప్రజా రవాణా అధికారి, నరసరావుపేట, పల్నాడు జిల్లా.

KVB Karur Vysya Bank Smart way to bank

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

నరసరావుపేట బ్రాంచ్
ఇంటి నెం.9-10-5, బ్యాంక్ వీధి, అరండల్‌పేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601, మొబైల్: 9959077111

స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకపు నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, 9(1) అనుబంధంతో చదువబడే స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి మరియు ముఖ్యముగా ఋణగ్రహీత కమ్ టైటిల్ హోల్డర్ (01): మెస్సర్స్ అఖిల్ సాయి మెడికల్ ఏజెన్సీస్, ప్రాతినిధ్యం వహించు ఏకైక ప్రొప్రయిటర్: శ్రీ సూరే అశోక్ కుమార్, హెచ్ నెం.2-4-80/బి, మెడికల్ కాంప్లెక్స్, పాత వార్డు నెం.1, కొత్త వార్డు నెం.2, బ్లాక్ నెం.1/3, రాజగారి కోట, నరసరావుపేట, నరసరావుపేట మున్సిపాలిటీ, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601. హామీదారు (02): శ్రీమతి సూరే లీలా రాణి, భర్త: సూరే అశోక్ కుమార్, హెచ్ నెం.2-4-80/బి, మెడికల్ కాంప్లెక్స్, పాత వార్డు నెం.1, కొత్త వార్డు నెం.2, బ్లాక్ నెం.1/3, రాజగారి కోట, నరసరావుపేట, నరసరావుపేట మున్సిపాలిటీ, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601 వారికి తెలియజేయునది ఏమనగా ఋణగ్రహీత బకాయి మొత్తం రూ.1,23,71,226.93 పై. (అక్షరాల ఒక కోటి ఇరవై మూడు లక్షల డెబ్బై ఒక్క వేల రెండు వందల ఇరవై ఆరు రూపాయల తొంభై మూడు పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ + ఖర్చులు వసూలు నిమిత్తం సెక్యూర్డ్ క్రెడిటార్ ది కరూర్ వైశ్యాబ్యాంక్ లిమిటెడ్ కు తనఖా చెయ్యబడి అధీకృత అధికారి, ది కరూర్ వైశ్యాబ్యాంక్ లిమిటెడ్ వారిచే భౌతికంగా స్వాధీనం చేసుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులను "అక్కడ ఏమి ఉన్నదో అది, అక్కడ ఏమి ఉన్నదో అలాగే మరియు అక్కడ ఏమి వున్నా అదే" అనే పద్ధతి మీద తేది.18.03.2026న ఇ-వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించడమైనది.

వ. నెం.	ఋణ స్వభావం	ఖాతా నెం.	బకాయి మొత్తం (రూ. లలో)
01	SOD - KVB PHARMA PLUS	1477299000000383	Rs.1,17,92,025.65 as on 31/01/2026
02	GECL	1477808000000170	Rs.5,79,201.28 as on 07/02/2026
		మొత్తం	Rs.1,23,71,226.93

గమనిక: పైన పేర్కొన్న ఆస్తి శ్రీ సూరే అశోక్ కుమార్ పేరు మీద ఉన్న హౌసింగ్ లోన్ ఖాతా నంబరు: 1477753000000923కు తనఖా పెట్టబడినది మరియు 07.02.2026 నాటికి ఈ రుణ బకాయి మొత్తం రూ.20,46,805.84 గా ఉన్నది.

షెడ్యూల్-ఎ:
(శ్రీ సూరే అశోక్ కుమార్ గారి పేరున గల తనఖా పెట్టిన ఆస్తుల వివరాలు)
రిజర్వు ధర: 1,37,00,000/-లు ధరావత్తు మొత్తం: రూ.13,70,000/-లు
బిడ్ పెంపుదల: 1,00,000/-లు

ఆంధ్రప్రదేశ్, పల్నాడు జిల్లా, రాజుగారికోట, కోట సెంటర్ సమీపాన, పాత వార్డు నెం.1, కొత్త వార్డు నెం.2, బ్లాక్ నెం.1/3, అసెస్మెంట్ నెం.1024002189, ఇంటి నెం.2-15-56/4 మరియు ఇంటి నెం.2-4-80/బి సమీపాన టి.ఎస్.నెం.300 లో గల 151.67 చదరపు గజాల నివాస స్థలం మరియు భవనం/లు, దస్తావేజు నెం.2154/1997 తేదీ 15/02/1997 ద్వారా పొందబడినవి మరియు దస్తావేజు నెం.3249/2019 ద్వారా బ్యాంకుకు పూచీకత్తుగా ఉంచబడినవి. హద్దులు: తూర్పు: 25 అడుగుల వెడల్పు రహదారి, దక్షిణం: ఎస్. ఆనంద్ కుమార్ అలియాస్ అప్పారావు, పడమర: 10 అడుగుల వెడల్పు ఉమ్మడి గల్లీ బజారు, ఉత్తరం: సి.సత్యనారాయణ.
గమనిక: పైన పేర్కొన్న ఆస్తి శ్రీ సూరే అశోక్ కుమార్ పేరు మీద ఉన్న హౌసింగ్ లోన్ ఖాతా నంబరు: 1477753000000923 కు కూడా తాకట్టు పెట్టబడినది.

విక్రయం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు బ్యాంక్ వారి / సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్: www.kvb.co.in/Property Under Auction మరియు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ 4 క్లోజర్ (bankauctions.in), హైదరాబాద్ వెబ్ పోర్టల్ https://www.bankauctions.in నందు చూడగలరు.
సర్ఫేసి చట్టం 2002 యొక్క రూల్ 9(1) అనుబంధం క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన
ఋణగ్రహీతకు / హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయునది, వేలము తేదీకి ముందుగా పైన పేర్కొనబడిన మొత్తమును ఇప్పటి వరకు వడ్డీ మరియు అనుబంధ వ్యయములతో కలిపి చెల్లించవలసినదిగా ఈ నోటీసును ప్రకటించినారు. లేని పక్షములో ఆస్తి వేలము వేయబడును / అమ్మబడును మరియు మిగులు బకాయిలు ఏవేని ఉన్నచో అవి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో కలిపి తిరిగి రాబట్టుకొనబడును.

తేది : 23.02.2026 సం/-అధీకృత అధికారి
ప్రదేశం : నరసరావుపేట ది కరూర్‌వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

పీజీఆర్ఎస్‌కు 151 అర్జీలు

సమస్యలు ఆలకిస్తున్న కలెక్టర్ కృతికాశుక్లా

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ నిర్వహిస్తున్నామని కలెక్టర్ కృతికాశుక్లా తెలిపారు. కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. జిల్లాలో పలు మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుంచి కలెక్టర్ అర్జీలు తీసుకున్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు రెవెన్యూ అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. 151 అర్జీలు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుల అర్జీల పరిష్కారం అంశంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని ఆదేశించారు. జిల్లా అధికారులు సకాలంలో అర్జీలు పరిష్కరించాలని చెప్పారు. పెండింగ్ లేకుండా చూసుకోవాలని సూచించారు.

రెవెన్యూ క్లినిక్‌కు 40 దరఖాస్తులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: భూ సమస్యల పరిష్కారంకోసం కలెక్టరేట్‌లో రెవెన్యూ క్లినిక్‌ను సోమవారం నిర్వహించారు. సంయుక్త కలెక్టర్ సంజనాసింహ ఆధ్వర్యంలో మూడు రెవెన్యూ డివిజన్ల ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించారు. కలెక్టర్ కృతికాశుక్లా రెవెన్యూ క్లినిక్‌ను పరిశీలించారు. పలువురి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. 40 దరఖాస్తులు రాగా వాటిలో నరసరావుపేటకు చెందినవి 24, గురజాలకు సంబంధించినవి 12, సత్తెనపల్లికి చెందినవి 4 ఉన్నాయి.

వ్యవసాయానికి బడ్జెట్‌లో పది శాతం నిధులివ్వాలి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయానికి బడ్జెట్‌లో పది శాతం నిధులు కేటాయించాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవపూడి రాము కోరారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఇటీవల ప్రకటించిన రాష్ట్ర బడ్జెట్‌లో పల్నాడు జిల్లాకు ప్రత్యేకంగా కేటాయింపులు ఉంటాయని భావించిన ప్రజలకు నిరాశ మిగిలిందని పేర్కొన్నారు. జిల్లాలో కరవు నివారణ పథకం అమలు చేయాలని, వరికపూడిశెల ఎత్తిపోతల పథకం [illegible] పూర్తి చేయాలని తెలిపారు. వరికపూడిశెల ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట చేపూరి నాగేశ్వరరావు, రవికుమార్, అంజిరెడ్డి, రామలింగయ్య ఉన్నారు.

ఆర్థిక మోసాలపై అధిక ఫిర్యాదులు

సమస్య తెలుసుకుంటున్న అదనపు ఎస్పీ సంతోష్

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిష్కరించనున్నట్లు అదనపు ఎస్పీ జె.వి. సంతోష్ తెలిపారు. పట్టణంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు. బాధితుల గోడు ఆలకించి సత్వరమే పరిష్కారం చూపుతామన్నారు. ఆర్థిక లావాదేవీలు-29, భూవివాదాలు-24, భార్యాభర్తల తగాదాలు-22, ఇతర తగాదాలు-17, ఇతరాలు-25 మొత్తం 117 అర్జీలు అందినట్లు తెలిపారు.

తక్కువ ధరకు బంగారం అంటూ..

సత్తెనపల్లి మండలం భీమవరానికి చెందిన ఓ రైతు మిరప సాగు చేస్తారు. ఏటా అతని పొలంలో మిర్చి కోసేందుకు కర్ణాటక రాష్ట్రం నుంచి కొందరు కూలీలు వస్తున్నారు. ఆ పరిచయంతో వారిలో కొందరు అతనికి ఫోన్ చేసి బంగారం దొరికిందని అది తక్కువ ధరకే ఇస్తామని నమ్మబలికారు. దీంతో రైతు అక్కడికి వెళ్లగా 10 గ్రాముల నిజమైన బంగారం చూపించి నమ్మించారు. రూ.50 లక్షల విలువ చేసే ఆభరణాలు కేవలం రూ.13 లక్షలకే ఇస్తామనడంతో ఆశపడి నగదు తీసుకుని బంధువులతో కలిసి వెళ్లారు. అక్కడ ముందుగానే పథకంతో ఉన్న నకిలీ పోలీసులతో బెదిరించి రూ.13 లక్షలు, సెల్‌ఫోన్లు తీసుకుని ఉడాయించారని రైతు వాపోయారు. నిందితులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని బాధితుడు అదనపు ఎస్పీని కోరారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

నకరికల్లు మండలం గుండ్లపల్లికి చెందిన యువకుడు విజయవాడలోని ఓ హోటల్ మేనేజ్‌మెంట్ సంస్థలో 2023లో కోర్సు పూర్తి చేసుకున్నాడు. అదే కళాశాలలో పరిచయమైన వ్యక్తి చెన్నైలో తన స్నేహితుడు ఉన్నాడని, మంచి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి అతని బ్యాంకు ఖాతాలో రూ.6.30 లక్షలు జమ చేయించుకున్నాడు. నగదు తీసుకుని రెండున్నరేళ్లు కావస్తున్నా సమాధానం చెప్పకుండా దాటవేస్తున్నాడు. డబ్బులు అడిగితే [illegible] అదనపు ఎస్పీ వద్ద బాధితుడు వాపోయారు.

లిఖితకు శాప్ ఛైర్మన్ అభినందన

రవినాయుడు నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న లిఖిత

శావల్యాపురం, న్యూస్‌టుడే: ఇండోనేషియాలో ఈనెల 14 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించిన అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ టెస్ట్ సిరీస్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణి కనమర్లపూడికి చెందిన ముక్కపాటి లిఖితను రాష్ట్ర శాప్ ఛైర్మన్ రవినాయుడు మంగళగిరిలో సత్కరించారు. సిరీస్ గెలుపొందడంలో ఆమె కీలక పాత్ర పోషించిందని అభినందించారు. జిల్లా బాల్ బ్యాడ్మింటన్ కమిటీ అధ్యక్షుడు శివశంకర్ పాల్గొన్నారు.

కౌలు రైతులకు పెట్టుబడి సాయం అందించాలి!

దీక్ష చేస్తున్న కౌలు రైతులు

నరసరావుపేట అర్బన్: కౌలు రైతులకు పెట్టుబడి సాయం రూ.20వేలు అందించాలని డిమాండ్ చేస్తూ ఏపీ కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో 30 గంటల నిరసన దీక్షలు సోమవారం ప్రారంభించారు. పట్టణంలోని స్టేషన్ రోడ్డులో దీక్షా శిబిరం ఏర్పాటు చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన అన్నదాత సుఖీభవ పథకం కౌలు రైతులకు వర్తింపచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి విజయకుమార్ అన్నారు. ఏలూరి గోపాలరావు మాట్లాడుతూ [illegible] సాయం అందించడం లేదన్నారు. భూమి యజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని నిరసనదారులు డిమాండ్ చేశారు.

నీటి కుంటలో పడి యువకుడి మృతి

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని యడవల్లి సమీపంలో ఓ గ్రానైట్ క్వారీ వద్ద రోడ్డు పక్కన ఉన్న నీటి కుంటలో ప్రమాదవశాత్తు ఓ యువకుడు పడి సోమవారం దుర్మరణం చెందాడు. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రం నాదెండ్లకు చెందిన అనిల్ వెంకటేష్ (18) చిలకలూరిపేట - కోటప్పకొండ రహదారిలో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన (గ్రానైట్ క్వారీ) నీటి కుంటలో పడిపోయాడు. లోతు ఎక్కువగా ఉండటంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న స్థానికులు మృతదేహాన్ని బయటకు తీశారు. దీనికి సంబంధించి తమకు ఎలాంటి సమాచారం రాలేదని చిలకలూరిపేట గ్రామీణ ఎస్సై అనిల్‌కుమార్ తెలిపారు. మృతుడి తల్లిదండ్రులు మృతదేహాన్ని చిలకలూరిపేటలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

సుబ్రహ్మణ్యేశ్వరుడికి వెండి నెమలి వాహనం

వెండి నెమలి వాహనం అందజేస్తున్న దాతలు

అమరావతి: అమరేశ్వరాలయ ఆవరణలోని పంచముఖ సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి వెండి నెమలి వాహనం అమెరికాలో ఉంటున్న భక్తులు బహూకరించారు. అమెరికాలోని కాలిఫోర్నియాలో నివాసం ఉంటున్న యార్లగడ్డ పవన్‌కుమార్, పూర్ణిమ సౌజన్యలక్ష్మి దంపతులు రూ.8 లక్షల విలువైన వెండి నెమలి వాహనాన్ని సమకూర్చగా, వారి తరఫున మోతీశ్వరరావు ఈవో రేఖకు అందించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

గుంటూరు 16వ డివిజన్లో వెంచర్. నారాకోడూరు వెళ్ళే రోడ్డుకి దగ్గర్లో 30॥అ. రోడ్లు ఫెన్సింగ్ ఎంట్రన్స్ గేట్లు చ॥గ॥ రూ.13,500/- మాత్రమే. స్పాట్ 5. ✆ 83175 28192

JOBS

Wanted B or D Pharmacy candidates to work in a pharmacy, n Guntur city, pci registration mandatory. Call: 6300975241.

Wanted b.com or M.B.A candidates to work as an accountant in medical distribution firm in guntur city. ✆ : 63009 75241.

ప్రముఖ విద్యా సంస్థకు 1 నుండి 10 తరగతులకు బోధించుటకు టీచర్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆: 96038 65657/ 658, తెనాలి.

తాడికొండ, అడ్డరోడ్ హోటల్ KK గ్రాండ్ రూమ్స్ & కన్వెన్షన్. కంప్యూటర్ నాలెడ్జి కలిగి హోటల్ నిర్వహణ చేయుటకు సూపర్‌వైజర్ కావలెను. 98492 14413.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భో॥జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

గుంటూరు - నారాకోడూరు ప్రముఖ కంపెనీ SO, సెక్యూరిటీ గార్డ్స్ 8H 14 వేలు - 10 వేలు 4 సెలవులు. ✆ 85209 77729, 85209 77759.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజీ నందు Senior Civil Engineersగా పని చేయుటకు పురుషులు కావలెను. జీతము 50,000/- నుండి 60,000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: Civil Engineering. వయస్సు: 30 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 8978480429.

కొటక్ బ్యాంక్ అనుబంధ సంస్థకు రిటైర్డ్, VRS, స్టేట్ మరియు సెంట్రల్ ఎంప్లాయీస్, టీచర్స్, రియల్ ఎస్టేట్ వారు కావలెను. వ: 35-70, Q:10th, జీ: 12-15 వేలు ✆ 63041 81391

SECURITY GUARDS

గుంటూరు జిల్లా దాచేపల్లి నందు సిమెంట్ ఫ్యాక్టరీకై సెక్యూరిటీ గార్డ్స్/సె॥ సూ" వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ కా.జీ: 19-30K. ఉచిత రూం, క్యాంటీన్. 95738 84686, 98492 07174.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034.

స్వాధీనతా ప్రకటన

M/s శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద మా రిజిస్టర్డు ఆఫీసును కలిగి, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. జోనల్ కార్యాలయం చిరునామా : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034 సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ పట్టికలోని వివరాలు గల ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు క్రింది ఆస్తిని తేది 21 ఫిబ్రవరి 2026 న స్వాధీనపర్చుకున్నారు.

ఋణగ్రహీత & హామీదారుల పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1. సుల్తాన్ సలావుద్దీన్ షేక్, తండ్రి : హసన్ అహమ్మద్, వయస్సు సుమారు 36 సంవత్సరాలు, R/o. డి.నెం. 23-1-20, 26వ వార్డు, అచ్చంపేట్ రోడ్, సత్తెనపల్లి, గుంటూరు జిల్లా-522403. 2. సయ్యద్ ఆయేషా, భర్త : షేక్ సుల్తాన్ సలావుద్దీన్, వయస్సు సుమారు 29 సంవత్సరాలు, R/o. డి.నెం. 23-1-20, 26 వార్డు, 23-1-20, 26వ వార్డు, అచ్చంపేట్ రోడ్, సత్తెనపల్లి, గుంటూరు జిల్లా-522403. 3. షేక్ మహబూబ్ జానీ, తండ్రి : హసన్ అహమ్మద్, వయస్సు సుమారు 45 సంవత్సరాలు, R/o. డి నెం.10-1-21, పార్క్‌రోడ్, సత్తెనపల్లి, గుంటూరు జిల్లా-522403. 4. వై. శ్రీనివాసరావు, తండ్రి : సదాశివ రావు, వయస్సు సుమారు 39 సంవత్సరాలు, R/o. డి.నెం.21-6-15/2, జెట్టి వారి వీధి, సత్తెనపల్లి, గుంటూరు జిల్లా-522403.	రుణ ఖాతా నెం. NARP1TF1803310007 రిఫరెన్స్ క్రింద చెల్లించవలిసిన మొత్తం బకాయి రూ. 45,40,974/- (నలభై ఐదు లక్షలు నలభై వేల తొమ్మిది వందల డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే) డిమాండ్ నోటీసు తేది: 18-11-2025

షేక్ మహబూబ్ జానీ గారి ఆస్తి వివరములు :

ఐటమ్ నెం.1: గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి సబ్ జిల్లా, సత్తెనపల్లి మునిసిపల్ ఏరియా, సత్తెనపల్లి గ్రామం, 8వ వార్డు, డోర్ నెం.198, డోర్ నెం. 9-4-35 యొక్క పడమర వైపున, ప్లాట్ నెం.6 నందు విస్తీర్ణం ఎ. 2.99 సెంట్లులోని విస్తీర్ణం 42.2 చ॥గ॥లు లేదా 35.46 చ॥మీ॥లులోని ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: యక్కల సుధాకరరావు ఇతరుల ఆస్తి – 20 అ॥లు, దక్షిణం: కొల్లా ఆంజనేయులు ఇతరుల స్థలం – 19 అ॥లు, పడమర: 8 అ॥ల వెడల్పు గల ఉమ్మడి దారి – 20 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.8 లోని స్థలం – 19 అ॥లు. పైన చెప్పబడిన స్థలం నందు విస్తీర్ణం 42.2 చ॥గ॥లు లేదా 35.46 చ॥మీ॥లోని ప్లాట్ నెం.6 తో ఉన్న ఖాళీ స్థలం మాత్రమే.

ఐటమ్ నెం.2: గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి సబ్ జిల్లా, సత్తెనపల్లి మునిసిపల్ ఏరియా, సత్తెనపల్లి గ్రామం, 8వ వార్డు, డోర్ నెం.198, డోర్ నెం. 9-4-35 యొక్క పడమర వైపున, ప్లాట్ నెం.7 [illegible]

జటమ్ నెం.1: [illegible] ఐటమ్ నెం.2: [illegible] ఐటమ్ నెం.3: [illegible]

తేది: 21.02.2026, ప్రదేశం : గుంటూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

స్నేహితురాలితో మాట్లాడిందని..

విద్యార్థినిపై దాడి

తల్లిదండ్రుల ఆందోళన

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే: నరసరావుపేట పట్టణం ప్రకాష్‌నగర్‌లోని ఓ ప్రైవేటు పాఠశాల డైరెక్టర్ పదో తరగతి చదువుతున్న బాలికపై దాడి చేశారని ఆరోపిస్తూ బాలిక తల్లిదండ్రులు, ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి పాఠశాల ఎదుట సోమవారం ఆందోళన చేశారు. [illegible] మిది నెలల కిందట ఫీజు విషయమై తాము ప్రశ్నించామని, అప్పటి నుంచి తమపై కక్ష పెంచుకున్నారన్నారు. పాఠశాలలో సోమవారం తమ కుమార్తె స్నేహితురాలితో మాట్లాడటం గమనించి.. ఫీజు విషయమై తాము ప్రశ్నించిన విషయాన్ని మనసులో పెట్టుకుని తమ కుమార్తెపై అకారణంగా దాడి చేశారన్నారు. అస్వస్థతకు గురైన కుమార్తెను ఆసుపత్రిలో చేర్చామన్నారు. దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఒకటో పట్టణ పోలీసులను ఆశ్రయిస్తే రాజకీయ పలుకుబడితో కేసు నమోదు చేయడంలేదని ఆరోపించారు. బాధితులకు న్యాయం చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఎస్ఎఫ్ఐ నాయకులు హెచ్చరించారు. ఈ విషయమై ఒకటో పట్టణ సీఐ ఫిరోజ్‌ను వివరణ అడగ్గా.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలిక ఫిర్యాదు మేరకు పాఠశాల డైరెక్టర్‌పై కేసు నమోదు చేశామని, ప్రాథమిక దర్యాప్తు అనంతరం చర్యలు తీసుకుంటామన్నారు.

భర్త వేధింపులతో భార్య ఆత్మహత్య

వైష్ణవి (పాత చిత్రం)

గురజాల, న్యూస్‌టుడే: భర్త వేధింపులు భరించలేక భార్య రైలు కిందపడి బలవన్మరణం చెందింది. గురజాల రైల్వే హాల్ట్ సమీపంలో ఈ ఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు, బంధువుల వివరాల మేరకు.. బాపట్ల జిల్లా ఇంకొల్లుకు చెందిన [illegible] కిషోర్‌బాబుకు గుంటూరు జిల్లా పొన్నూరు మండలం మామిళ్లపల్లికి చెందిన వైష్ణవి (35)కి తొమ్మిదేళ్ల కిందట వివాహం జరిగింది. అతడికి గతంలో వివాహం కాగా భార్యకు విడాకులు ఇచ్చారు. అలాగే ఆమెకు వివాహమై భర్తకు దూరమైంది. కాగా ఇద్దరికీ ఇది రెండో వివాహం. కిషోర్‌బాబు గురజాల వాగ్దేవి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్నారు. వైష్ణవి రెంటచింతలలోని బాల వికాస్ స్కూల్‌లో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్నారు. వీరికి ఆరేళ్ల కుమారుడు రోషన్ ఉన్నాడు. ప్రస్తుతం స్థానిక సాయి బృందావన్ కాలనీలో నివాసం ఉంటున్నారు. గతంలో ఇద్దరూ మలేసియాలో కొంతకాలం పని చేసి వచ్చారు. కుమారుడు పుట్టిన రెండేళ్ల తర్వాత నుంచి భర్త వేధింపులకు గురి చేస్తున్నాడని బంధువులు తెలిపారు. అతడి ప్రవర్తన సరిగా లేకపోవడం, అనుమానంతో ప్రవర్తించడం, చిన్న విషయానికి గొడవ పడి, వేధింపులకు గురిచేసేవాడని పేర్కొన్నారు. ఇదే విషయంపై పలుమార్లు [illegible] ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు చెప్పారు. భర్త వేధింపులతో విసిగిపోయిన ఆమె సోమవారం రైలు కిందపడింది. గుర్తించిన స్థానికులు వెంటనే 108కు సమాచారం ఇవ్వగా.. సిబ్బంది అక్కడికి చేరుకుని గురజాల ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి తల్లిదండ్రులు చంద్రశేఖరరావు, పద్మజ మాట్లాడుతూ అల్లుడు కిషోర్‌బాబు, అత్త, మామలు అంజమ్మ, సాంబయ్య వేధింపులు ఎక్కువయ్యాయని, వారే చంపేసి పట్టాలపై పడవేసి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఈమేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. ఘటనపై రైల్వే పోలీసులు విచారణ చేపట్టారు.

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034.

(రూల్ 8(1) ప్రకారం) **భౌతిక స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12) కు అనుబంధమైన రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలు : 1. కాశి అన్నపూర్ణ మోడ్రన్ రైస్ మిల్లు, ప్రొప్రయిటర్ కాళంగి నాగేశ్వరరావు, తండ్రి: కాళంగి సీత రామ హరున్, డి నెం: 1/267, సినిమా హాలు రోడ్డు, నకరికల్లు గ్రామం & మండలం, గుంటూరు జిల్లా. 2. కాళంగి సీతారామ హరున్, తండ్రి: నాగేశ్వరరావు, డి నెం: 4-116, నకరికల్లు గ్రామం & మండలం, గుంటూరు జిల్లా. 3. కాళంగి నాగేశ్వరరావు, తండ్రి: సీతారామయ్య, డి నెం: 4-116, నకరికల్లు గ్రామం & మండలం, గుంటూరు జిల్లా. 4. యక్కల నరసింహరావు, తండ్రి: జ్వాల నరసింహరావు, నకరికల్లు గ్రామం & మండలం, గుంటూరు జిల్లా-522615 వారి యొక్క లోన్ అకౌంట్ నెం. VNKN3TF2112240003 క్రింద చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 91,44,838/- (అక్షరాల తొంభై ఒక్క లక్షల నలభై నాలుగు వేల ఎనిమిది వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు జరిమానాలతో గల కాంట్రాక్చువల్ ఛార్జీలతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.04-01-2025న డిమాండు నోటీసును జారీ చేశారు.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, వారికి ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజలకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమేమనగా, అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, చట్టం యొక్క సెక్షన్ 13(4) ప్రకారం క్రింద వివరించబడిన ఆస్తిని తేది.19-04-2025 న స్వాధీనం తీసుకున్నారు మరియు అధీకృత అధికారియైన దిగువసంతకందారు దిగువ తెలిపిన ఆస్తిని తేది.21-02-2026 న కార్యనిర్వాహక సిబ్బంది సహాయంతో సదరు ఆస్తిని భౌతిక స్వాధీనం తీసుకున్నారు ఎందుకనగా సదరు తనఖా భూమి ఖాళీ భూమి అయినందున, అధీకృత అధికారి ఆ ఆస్తిని నేరుగా తేది. 21-02-2026 న భౌతిక స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ప్రస్తుతం చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 91,44,838/- (అక్షరాల తొంభై ఒక్క లక్షల నలభై నాలుగు వేల ఎనిమిది వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే) + ఇప్పటి వరకు వడ్డీ మరియు ఇతర కాంట్రాక్చువల్ ఛార్జీలు, కాస్ట్స్ మరియు ఖర్చులతో కలిపి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

కాళంగి నాగేశ్వరరావు గారికి చెందిన, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్‌కు తనఖా ఉంచబడిన షెడ్యూలు స్థిరాస్తి వివరములు :

ఐటెం నెం-1: గుంటూరు జిల్లా, ఇప్పుడు పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నరసరావుపేట సబ్-జిల్లా, నకరికల్లు మండలం, నకరికల్లు గ్రామ పంచాయతీ ఏరియా, నకరికల్లు గ్రామం, డి.నెం. 28/A నందు విస్తీర్ణం 249.0 చ॥గ॥ లేదా 208.06 చ॥మీ॥ల ఖాళీ స్థలానికి హద్దులు: తూర్పు: వేల్పుల ఐతం రాజు యొక్క ఆస్తి – 92.40 అ॥, దక్షిణం: రోడ్డు – 24.25 అ॥, పడమర: సిహెచ్ వెంకటేశ్వర్లు నుండి కాళంగి నాగేశ్వరరావు గారు కొన్న ఆస్తి – 92.40 అ॥, ఉత్తరం: జయమ్మ యొక్క ఆస్తి – 24.25 అ॥.
పైన తెలిపిన విస్తీర్ణం 249.0 చ॥గ॥ లేదా 208.06 చ॥మీ॥ల ఖాళీ స్థలం మాత్రమే. (నరసరావుపేట ఎస్.ఆర్.ఓ, డాక్యుమెంట్ నెం.2577/2011 కు సంబంధించిన ఆస్తి).

ఐటెం నెం-2: గుంటూరు జిల్లా, ఇప్పుడు పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నరసరావుపేట సబ్-జిల్లా, నకరికల్లు మండలం, నకరికల్లు గ్రామ పంచాయతీ ఏరియా, [illegible] (నరసరావుపేట ఎస్.ఆర్.ఓ, డాక్యుమెంట్ నెం.2797/2011 కు సంబంధించిన ఆస్తి).

ఐటెం నెం-3: [illegible] 276.73 చ॥గ॥ లేదా 231.34 చ॥మీ॥ల ఖాళీ స్థలం మాత్రమే. (నరసరావుపేట ఎస్.ఆర్.ఓ, డాక్యుమెంట్ నెం.4477/2011 కు సంబంధించిన ఆస్తి).

ఐటెం నెం-4: [illegible] 276.81 చ॥గ॥ లేదా 231.34 చ॥మీ॥ల ఖాళీ స్థలం మాత్రమే. (నరసరావుపేట ఎస్.ఆర్.ఓ, డాక్యుమెంట్ నెం.4478/2011 కు సంబంధించిన ఆస్తి).

తేది : 21.02.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

భారీగా నకిలీ సిగరెట్ల పట్టివేత

నకిలీ సిగరెట్ ప్యాకెట్లతో విజిలెన్స్ అధికారులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల బృందం దాడుల్లో పట్టణంలో భారీగా నకిలీ సిగరెట్లు పట్టుబడ్డాయి. అనధికార సిగరెట్లు విక్రయిస్తున్నారనే పక్కా సమాచారంతో విజిలెన్సు బృందం వడ్డవల్లి ఆంజనేయస్వామి గుడి వెనుక బజారులో నోముల కోటేశ్వరరావు ఇంట్లో తనిఖీలు నిర్వహించింది. బిల్లులు లేకుండా అనధికార, నాసిరకం సిగరెట్లను నిల్వచేసి విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సీవోపీటీపీ చట్టాన్ని ఉల్లంఘించి ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేలా నకిలీ సిగరెట్లు విక్రయిస్తున్నారని ప్రాథమిక విచారణలో తేల్చారు. ఉయ్యూరు సుబ్బారావు గుప్తా నుంచి తాను సిగరెట్లను కొనుగోలు చేసినట్లు విజిలెన్సు బృందం ఎదుట కోటేశ్వరరావు అంగీకరించారు. రూ. 3. 31 లక్షలు విలువచేసే ఆరు రకాల అనధికార సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వెంకటేశ్వరరావు, సుబ్బారావుగుప్తాలపై పట్టణ పోలీసు స్టేషన్‌కు అధికారులు సమాచారం అందించారు. తనిఖీల్లో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, అసిస్టెంట్ జియాలజిస్ట్ అనిల్‌బాబు, ఎస్సై అమీర్, వీఆర్వో నరసింహారావు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 122, రిటైల్ ధర - 149, చికెన్ విత్‌స్కిన్ - 216, చికెన్ స్కిన్‌లెస్ - 246.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213 చికెన్ స్కిన్‌లెస్ - 243.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 135, 144, 155 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

తిరునాళ్లలో స్టాళ్ల ఏర్పాటుపై వివాదం

ఇరువర్గాల దాడులు, పలువురికి గాయాలు

యడ్లపాడు, న్యూస్‌టుడే: స్థానిక ఎర్రకొండ వద్ద జరుగుతున్న రహదారి మాత తిరునాళ్లలో సోమవారం ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో పలువురు గాయపడ్డారు. రహదారి మాత తిరునాళ్లలో చిరు వ్యాపారం చేసుకోవటానికి తెనాలి, సత్తెనపల్లి గ్రామాల నుంచి కొన్ని కుటుంబాల వారు జంపింగ్ టేబుల్స్ (ఆట వస్తువులు)తో ఇక్కడికి వచ్చారు. కొండ వద్ద ఆట పరికరాలు ఏర్పాటు చేసుకునే స్థలం విషయంలో వారి మధ్య తలెత్తిన వాగ్వాదం ఘర్షణకు దారి తీసింది. పరస్పరం రాళ్లు విసురుకుని ఆయుధాలతో దాడులకు తెగబడ్డారు. దాడుల్లో ఇరు వర్గాలకు చెందిన పలువురు గాయపడ్డారు. క్షతగాత్రులను యడ్లపాడు, చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు.

డ్రాపౌట్స్‌పై అధికారుల విచారణ

మాచర్ల, పట్టణం: యువకుడి వేధింపులకు బడి మధ్యలో మానేసిన బాలిక తమ స్కూలు కాదని మాచర్ల జడ్పీబాలికల ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్ఎం మల్లికార్జునరావు ఓ ప్రకటనలో తెలిపారు. 'మాయమాటలతో బాలికను వంచించిన కీచకుడు' వార్తకు విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టారు. విద్యార్థినుల డ్రాపౌట్స్‌పై ఆరా తీశారు. మరోవైపు నిందితుడిపై మాచర్ల పట్టణ పోలీసుస్టేషన్‌లో పోక్సో కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ జగదీష్ తెలిపారు.

91.9 FM Vijayawada 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

ఆచరణాత్మక నైపుణ్యాలు పెంపు

గుంటూరులోని మెడికల్ ఎగ్జిబిషన్‌లో 75త్యాళ్లూరు విద్యార్థులు

పెదకూరపాడు, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో ఆచరణాత్మక నైపుణ్యాలు పెంపొందించేందుకు విజ్ఞాన యాత్రలు దోహదపడతాయని 75 త్యాళ్లూరు జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం 75త్యాళ్లూరు జడ్పీ పాఠశాల విద్యార్థులు విజ్ఞాన యాత్రకు వెళ్లారు. గుంటూరులోని మెగా మెడికల్ ఎగ్జిబిషన్ అలాగే ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, లాం ఫాం తదితర ప్రదేశాలను సందర్శించారు. 6,7,8 తరగతుల విద్యార్థులు హాజరయ్యారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయం పండించిన పంటలతో ఆరోగ్యం చేకూరుతుందని స్థానిక ఆసుపత్రి సూపరింటెండెంట్ మహేష్ అన్నారు. స్థానిక ఆసుపత్రి వద్ద మహా రైతు ఆనందలక్ష్మి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంతో పండించిన కూరగాయల స్టాల్స్‌ను సోమవారం పరిశీలించారు. కార్యక్రమంలో గైనకాలజిస్టు దత్తశ్రీ, వైద్యమిత్ర ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

స్టాల్‌ను పరిశీలిస్తున్న వైద్యులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

వెలిగిన దీపాలు.. తొలగిన చీకట్లు

'ఈనాడు' కథనానికి స్పందన: సత్తెనపల్లి, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రధాన రహదారి సెంట్రల్ డివైడర్ వెంట ఉన్న వీధి దీపాలు పాడైపోవడంతో నెలలుగా వెలగకపోవడంతో స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఈనెల 21న 'ఈనాడు' ప్రచురితమైంది. స్పందించిన మున్సిపల్ డీఈ మధుసూదనరావు వెంటనే వీధి దీపాలు మరమ్మతు చేయించారు. దీంతో రాత్రివేళ చీకట్లు తొలగాయి.

? పట్టణంలోని ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి వద్ద నాలుగు రోడ్ల కూడలిలో రోడ్డుపైనే చెత్త, వ్యర్థాలు వేస్తున్నారు. అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. అక్కడ డస్ట్‌బిన్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. **- స్థానికులు, ఎస్‌బీఐ ఏరియా** ✔ రోడ్డుపై చెత్త, వ్యర్థాలు పడేస్తే జరిమానాలు విధిస్తాం. అక్కడ డస్ట్‌బిన్ ఏర్పాటు చేస్తాం. **- విజయసారథి, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

? రెంటచింతలలో మూడు ప్రభుత్వ బ్యాంకులున్నాయి. వారం రోజులుగా స్టేట్ బ్యాంకు ఏటీఎం పనిచేయలేదు. ఆంధ్ర గ్రామీణ బ్యాంకుకు ఏటీఎం సౌకర్యమే లేదు. యూనియన్ బ్యాంకు ఏటీఎం తరచూ పనిచేయకపోవడంతో ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారు. **- కిషోర్ రెంటచింతల** ✔ సాంకేతిక సమస్యతో యూనియన్ బ్యాంకు ఏటీఎం పనిచేయలేదు. రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తాం. - హనుమంతనాయక్, మేనేజర్, - న్యూస్‌టుడే, రెంటచింతల

? నెహ్రూనగర్‌తండాలో వీధి దీపాలు వెలగక ఇబ్బందులు పడుతున్నాం. అటవీ ప్రాంతానికి సమీపంలో ఉండటంతో రాత్రివేళ విషపురుగులు వస్తున్నాయి. **- తండావాసులు** ✔ సర్పంచిని సంప్రదించి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటా.

? కోలగుట్ల ఎస్సీ కాలనీలో సగానికిపైగా వీధి దీపాలు వెలగడం లేదు. **- కాలనీవాసులు** ✔ పరిశీలించి దీపాలు వెలిగేలా చూస్తాం.
- నాగులూ నాయక్, పంచాయతీ కార్యదర్శి – న్యూస్‌టుడే, దుర్గి

సీఎం సహాయనిధి.. పేదల పెన్నిధి

20 నెలల్లో 613 మందికి లబ్ధి

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: అనారోగ్యం, ప్రమాద సమయాల్లో వేలల్లో బిల్లులు లేక పేద కుటుంబాలు పడే ఇబ్బందులు వర్ణనాతీతం. ఆసుపత్రికి అప్పులు పుట్టక.. నా అనుకున్న వారిని కాపాడుకోవడానికి పడే బాధలు అన్నీఇన్నీ కావు. కార్పొరేట్ వైద్యశాలల్లో చేరి చికిత్సల అనంతరం వచ్చే బిల్లులు చెల్లించడానికి అష్టకష్టాలు పడుతున్నారు. ఇలాంటి వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసా ఇస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద, మధ్యతరగతి వర్గాలకు చేయూత అందిస్తోంది. వర్గాలు, రాజకీయాలకు అతీతంగా బాధిత కుటుంబాలకు ఆసరా కల్పిస్తోంది. వైద్యశాలలో అయిన ఖర్చులో 50 నుంచి 90 శాతం నగదును బాధితులకు తిరిగి ఇస్తున్నారు. గురజాల నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 613 మంది లబ్ధిదారులకు రూ.5,87,45,696 అందజేశారు. ప్రతి నెల పిడుగురాళ్లలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చెక్కులు పంపిణీ చేస్తున్నారు.



బాధితుడికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే యరపతినేని

పార్టీలకు అతీతంగా సాయం

నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా సీఎం సహాయ నిధి నుంచి సాయం అందిస్తున్నాం. రాష్ట్రంలో అత్యధికంగా గురజాల నియోజకవర్గంలో చెక్కులు ఇచ్చాం. వైకాపా వారు కూడా సహాయం పొందారు. ఈ కార్యక్రమాన్ని అభినందిస్తున్నారు. **- యరపతినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్యే**

అర్హులు ఎవరంటే.. ముఖ్యమంత్రి సహాయ నిధి పొందాలంటే స్థానికులై తెల్లరేషన్ కార్డు కలిగి ఉండాలి. వైద్యం కోసం ఆరోగ్యశ్రీ పథకాన్ని వినియోగించుకుండా, డబ్బు ఖర్చు చేసి ఉండాలి. తరువాత ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తిరిగి లబ్ధి పొందవచ్చు. గ్రామ, వార్డు సచివాలయాల్లో లేదా ఎమ్మెల్యే కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలి. రేషన్, ఆధార్‌కార్డులతోపాటు ఆసుపత్రుల్లో ఖర్చుల వివరాల బిల్లులు అందజేయాలి. ఎమ్మెల్యే ద్వారా దరఖాస్తు చేసుకుంటే, పరిశీలించి నెలరోజుల్లో బాధితులకు ఆర్థిక సహాయం చెక్కుల రూపంలో అందజేస్తారు.

విగ్రహాల పునఃప్రతిష్ఠ మహోత్సవం

కొత్తపల్లి(అచ్చంపేట), న్యూస్‌టుడే: మండలంలోని కొత్తపల్లిలో మల్లికార్జున, వీరాంజనేయ స్వామి ఆలయాల్లో విగ్రహాల పునఃప్రతిష్ఠ మహోత్సవం సోమవారం ప్రారంభమైంది. వేద పండితులు హోమాలు నిర్వహించారు. విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. ఈ నెల 25న విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు.

విద్యార్థి వసతి గృహం ఫీజు చెల్లింపు

అచ్చంపేట, న్యూస్‌టుడే: రెంటాలకు చెందిన ఎం.టెక్ విద్యార్థి మహమ్మద్ హుస్సేన్ వసతి గృహం ఫీజు రూ.10 వేలు స్నేహహస్తాలు ఫౌండేషన్ ప్రతినిధులు ఎంఈవో ప్రసాదరావు చేతుల మీదుగా సోమవారం అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు పేదల చదువుకు సాయం అందించడం అభినందనీయమన్నారు.

ఇంటింటా చెత్త సేకరించాలి

రెంటచింతల, న్యూస్‌టుడే: సంపూర్ణ పారిశుద్ధ్యం దిశగా పల్లెలు ఉండాలనే లక్ష్యంతో చెత్త సేకరణ రిక్షాలను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో స్వరూపరాణి తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గోలి, జెట్టిపాలెం, మల్లవరం, మిట్టగుడిపాడు, పశర్లపాడు, మంచికల్లు గ్రామాలకు రెండు చొప్పున పంపిణీ చేశారు. ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శౌరికుమారి, బాలునాయక్, రమేష్ నాయక్, బాలులాల్, వినోద్‌కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘ నాయకుడు చెన్నయ్య మాట్లాడుతూ కార్మికులకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేస్తున్న సెస్సును వెల్ఫేర్ బోర్డు ఖాతాకు జమ చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న 46 వేల క్లెయిమ్‌లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: మండలంలో భూమి కలిగిన రైతులందరూ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏవో పాపకుమారి తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడీ పొందిన రైతులకు మాత్రమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు వర్తిస్తాయన్నారు. మండలంలో 5904 మంది ఐడీలు పొందగా 1159 మంది నమోదు చేసుకోవాలని కోరారు.

సత్యసాయి విద్యాసంస్థల సేవలు అభినందనీయం

మాట్లాడుతున్న జస్టిస్ మన్మథరావు

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి విద్యాసంస్థల సేవలు అభినందనీయమని కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మన్మథరావు తెలిపారు. మాచర్లలోని శ్రీసత్యసాయి విద్యాసంస్థల వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 40 మంది పేద విద్యార్థులతో ఉచిత విద్య ప్రారంభించి నేడు 250 మందికి విద్య అందించడం గొప్పవిషయం అన్నారు. ప్రస్తుత సమాజంలో మనుషుల ఆలోచన విధానం మారాలన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని చదవాలన్నారు. మాతృభాషను ఎవరూ మరిచిపోవద్దన్నారు. మరో అతిథి మాచర్ల కోర్టు న్యాయమూర్తి శ్రీనివాస్ కల్యాణ్ మాట్లాడుతూ అవకాశాలు అందరికీ రావని, వచ్చినవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అభయా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలచందర్, కె.సుందర్, హెచ్‌ఎం రమాదేవి, సత్యసాయి విద్యాసంస్థల నిర్వాహకులు అక్కినేని అనిల్, శ్రీనివాసరావు, తహసీల్దార్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జలాశయంలో మత్స్యసంపద దోపిడీ

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయంలో నిషేధిత వలలు, రింగులను ఉపయోగించి మత్స్యసంపదను దోపిడీ చేస్తున్న వారిపై ఫిర్యాదు చేయనున్నట్లు స్థానిక మత్స్యకార సంఘం అధ్యక్షుడు మైలపల్లి అప్పలరాజు తెలిపారు. కాకినాడకు చెందిన కొందరు అక్రమార్కులు తెలంగాణ ప్రాంతంలోని సంఘం నాయకులతో కుమ్మక్కై చేపలను పడుతుండగా అడ్డుకున్నామన్నారు. దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

గోళ్లపాడు తిరునాళ్ల

ప్రసన్నాంజనేయస్వామి

ముప్పాళ్ల: మండలం లోని గోళ్లపాడులో ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ల సోమవారం వైభవంగా జరిగింది. స్వామికి విశేష అలంకారంచేసి పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

సత్తెనపల్లి వేద కళాశాల వద్ద విద్యార్థులు, తల్లిదండ్రుల సందడి

పిడుగురాళ్లలో పరీక్ష కేంద్రానికి వస్తున్న విద్యార్థులు

ముందుగానే వచ్చి.. ముచ్చటగా రాసి

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

అచ్చంపేట కళాశాలలో గదుల నంబర్లు సరిచూస్తూ..

న్యూస్‌టుడే, బృందం: ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబోమని ఇంటర్ బోర్డు హెచ్చరికలు చేసిన నేపథ్యంలో ముందుగానే విద్యార్థులు కేంద్రాలకు చేరుకుని ముచ్చటగా పరీక్ష రాశారు. జిల్లాలోని అన్ని కేంద్రాల్లో సోమవారం ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగాయి. పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

క్రోసూరు(అచ్చంపేట),న్యూస్‌టుడే: మండల స్థాయి అధికారులు గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కోరారు. సోమవారం రాత్రి ఆయన క్రోసూరు మండలం గరికపాడులో ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పర్యటించి, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరిస్తామన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొంటూనే, ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమం కొనసాగిస్తున్న ఎమ్మెల్యేను ప్రజలు అభినందించారు. మండల తెదేపా అధ్యక్షుడు మొగల్‌జాన్, జనసేన నాయకులు లేళ్ల వెంకట్రావు, మాజీ అధ్యక్షుడు బాషా తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్లలో సోదాలు

మాట్లాడుతున్న డీఎస్పీ జగదీష్

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ శిరస్త్రాణం ధరించాలని గురజాల డీఎస్పీ జగదీష్ చెప్పారు. సోమవారం తెల్లవారుజామున పట్టణంలోని లెనిన్‌నగర్, మారుతీనగర్ ప్రాంతాల్లో పోలీసులు ఇంటింటా సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో ఎలాంటి పత్రాలు లేని 80 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలు, గడ్డపారలు, కత్తులు, వేటకొడవళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పట్టణంలోని లెనిన్‌నగర్‌లో ఎక్కువ మంది మత్తుకు అలవాటు పడినట్లు తెలుస్తోందని, ఇటీవల గొడవల్లోనూ ఈ ప్రాంతం పేరు బాగా వెలుగులోకి వచ్చిందన్నారు. గొప్ప వ్యక్తి పేరు ఈ ప్రాంతానికి పెట్టారు. మంచిపేరు తీసుకురావాలని ప్రజలకు సూచించారు. సోదాల్లో పట్టణ సీఐ వెంకట్రావు, దాచేపల్లి సీఐ భాస్కర్, ఎస్సై మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పంటకు పరదా

రహదారి నుంచి వచ్చే దుమ్ము మిర్చి పంటపై పడకుండా మాచర్ల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతులు పరదాలు కట్టారు. కొత్తపల్లి జంక్షన్ నుంచి విజయపురిసౌత్ వరకు రహదారి నిర్మిస్తుండటంతో వచ్చిపోయే వాహనాలతో దుమ్ము రేగుతోంది. దుమ్ము పక్కనున్న మిర్చి పంటలపై పడి దిగుబడి తగ్గుతుందన్న ఉద్దేశంతో కిలోమీటర్ల పొడవున దారి వెంట పరదాలు కట్టారు. **- న్యూస్‌టుడే, మాచర్ల (కారంపూడి)**

ఎవరేం చెప్పినా.. పట్టదే!

కృష్ణా తీరంలో పందుల గుంపు

అమరావతి, న్యూస్‌టుడే: పంచారామ క్షేత్రం అమరావతిలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. అమరేశ్వరాలయం, ధ్యానబుద్ధ ఘాట్, అమరేశ్వరఘాట్ పరిసరాల్లో గుంపులుగా సంచరిస్తూ కలుషితం చేస్తున్నాయి. కృష్ణా తీరంలో ఎక్కడ చూసినా కనిపిస్తున్నాయి. ప్రజారోగ్యం దృష్ట్యా బహిరంగ ప్రదేశాల్లో వాటి సంచారంపై నిషేధం ఉన్నా, అమలు కావడం లేదు. పూజారి వీధి, స్నాన ఘాట్ల వద్ద తిరగడంతో భక్తులు అసౌకర్యంగా భావిస్తున్నారు. తాగునీటి పథకాల వద్ద తిరుగుతుండటంతో నీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉంది. ఆలయం వద్ద నది నుంచి అమరావతితోపాటు మరో నాలుగు గ్రామాలకు తాగునీరు సరఫరా చేస్తున్నారు.

ఆర్డీవో హెచ్చరించినా.. అమరావతిలో కొంతమంది పందులను పెంచుతూ కృష్ణా తీరంలో వదులుతున్నారు. ఈ విషయమై ఇటీవల ఆర్డీవో రమణకాంత్‌రెడ్డికి స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో పందుల సంచారం లేకుండా చూడాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. అయినా ఇంత వరకు అధికారులు పట్టించుకోలేదు. పంచాయతీ అధికారులు పెంపకందారులకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకొంటున్నారు.

బస్ షెల్టర్ నిరుపయోగం

మాదిపాడు(అచ్చంపేట), న్యూస్‌టుడే: మండలంలోని మాదిపాడులో బస్ షెల్టర్ శిథిలావస్థకు చేరుకుంది. 2006లో దీన్ని దాత స్థలంలో నిర్మించారు. మాదిపాడు కృష్ణానది తీర గ్రామం. తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాలకు కూడలి. సత్తెనపల్లి, గుంటూరు ఆర్టీసీ డిపో నుంచి బస్సులు నడుస్తున్నాయి. షెల్టర్ ఫ్లోరింగ్, గోడలు దెబ్బతిన్నాయి. దీంతో ప్రయాణికులు రోడ్డు పక్కన దుకాణాలను ఆశ్రయించాల్సి వస్తోంది. అధికారులు మరమ్మతులు చేయించి అందుబాటులోకి తేవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

న్యాయవాదుల నిరసన

గురజాల, న్యూస్‌టుడే: కర్నూలులో ఓ కేసు విషయంలో పోలీసు స్టేషన్‌కు వెళ్లిన బార్ అసోసియేషన్ న్యాయవాది ఎం.పవన్‌కుమార్‌పై దాడి చేసిన సీఐ విక్రమసింహాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు కోర్టు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. స్థానిక బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు కోట శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాదులు చల్లా రామిరెడ్డి, కె.వి.నాగార్జున, బి.ఎన్.వి.హనుమంతరావు, కొంగర హరిసత్యన్నారాయణ, బార్రెడ్డి నాగిరెడ్డి, మందపాటి శ్రీనివాసరెడ్డి, కె.ప్రభుదాసు, కత్తి చలమరాజు, కర్రా చినకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛరథాలు.. పల్లెకు వెలుగు రేఖలు

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: స్వచ్ఛ రథాలు.. గ్రామాలకు వెలుగు రేఖలని ఎంపీపీ కళ్లం వీర భాస్కరరెడ్డి, ఎంపీడీవో రత్నం, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు దరువూరి నాగేశ్వరరావు, తెదేపా మండల అధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు అన్నారు. నార్నెపాడులో సోమవారం స్వచ్ఛ రథం ప్రారంభించి వారు మాట్లాడారు. ఇళ్లలోని ప్లాస్టిక్, వృథా వ్యర్థాలను స్వచ్ఛ రథం వాహనానికి అందజేసి నిత్యావసర వస్తువులు అందుకోవాలన్నారు. సర్పంచి యల్లమంద, పీఏసీఎస్ అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ రథాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

శిరస్త్రాణంతో ప్రాణ రక్షణ

దుర్గి, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం తప్పనిసరిగా ధరించాలని ఎస్సై సుధీర్‌కుమార్ సూచించారు. సోమవారం స్థానిక పోలీసు స్టేషన్ వద్ద పలు వాహనాలు తనిఖీ చేశారు. ప్రధానంగా హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన చోదకులకు అపరాధ రుసుం విధించారు అలాగే అధికలోడుతో వెళుతున్న వాహనాలపై కేసులు నమోదు చేశారు.

చోరీ సొత్తు లభ్యం

రెంటచింతల, న్యూస్‌టుడే: రెండు రోజుల కిందట జెట్టిపాలెంలో చోరీకి గురైన బంగారు, వెండి నగలు లభ్యమయ్యాయి. నాగరాజు ఇంట్లోనే ఓ చెట్టు వద్ద గుర్తుతెలియని వ్యక్తులు నగలు పడేశారు. సుమారు రూ.2.57 లక్షల విలువైన నగలు, రూ.50 వేలు దొంగలు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు నాగరాజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సొమ్ము మినహా నగలు లభ్యమయ్యాయి. దీనిపై పోలీసులు విచారణ చేపట్టారు.

మత్తు జోలికెళితే జీవితాలు చిత్తు

విద్యార్థులతో మాట్లాడుతున్న సీఐ నఫీజ్‌బాషా

కారంపూడిలో సూచనలిస్తున్న సీఐ శరత్‌బాబు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: స్థానిక ఏపీఆర్‌జేసీలో విద్యార్థులకు మాచర్ల రూరల్‌సీఐ నఫీజ్‌బాషా ఆధ్వర్యంలో అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ డ్రగ్స్ దుష్ప్రభావాలు, ర్యాగింగ్, సైబర్ నేరాలతో అనర్థాలను వివరించారు. విద్యార్థులు గొడవల జోలికి వెళ్లొద్దన్నారు. లక్ష్య సాధనపై దృష్టి పెట్టాలని సూచించారు. విజయపురిసౌత్ ఎస్సై అశోక్, కళాశాల ప్రిన్సిపల్ సరోజిని పాల్గొన్నారు.

కారంపూడి: జీవితాలను చిత్తు చేసే గంజాయి వంటి మత్తు పదార్థాలు, పొగాకులకు విద్యార్థులు దూరంగా ఉండాలని కారంపూడి సర్కిల్ సీఐ శరత్‌బాబు అన్నారు. సోమవారం స్థానిక సెయింటాన్స్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమాన్ని నిర్వహించారు. మత్తుపదార్థాల వినియోగంతో జీవితాలు చిత్తు అవుతాయన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ అనిల్‌కుమార్, ఎస్సై వాసు పాల్గొన్నారు.

చెస్‌లో పట్టణ విద్యార్థి ప్రతిభ

పిడుగురాళ్ల: పట్టణంలోని తిరుమల ఆక్స్‌ఫర్డ్ పాఠశాల విద్యార్థి చెస్ పోటీల్లో ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ నరేష్ తెలిపారు. హైదరాబాద్‌లోని దుండిగల్ ఆశ్రమంలో ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చెస్ టోర్నమెంట్ నిర్వహించగా, ఏడో తరగతి విద్యార్థి లోకేష్ 60 చెస్ బోర్డులను 24 నిమిషాల్లో ఆడి రికార్డు సృష్టించాడన్నారు.

పాటల పోటీల విజేత సుబ్బారావు

విజేతలను సత్కరించిన అతిథులు, కళాసంస్థ బాధ్యులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: చైతన్య కళా స్రవంతి వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలోని సరస్వతి శిశుమందిర్‌లో ఏర్పాటు చేసిన జాతీయస్థాయి తెలుగు సినిమా పాటల పోటీల విజేతగా పెనుగొండకు చెందిన సుబ్బారావు నిలిచారు. ద్వితీయ బహుమతి ఎ.రాజు(తణుకు), తృతీయ బహుమతి దుర్గాప్రసాద్(హైదరాబాద్) గెల్చుకున్నారు. మరో 25 మందికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కళాస్రవంతి విశిష్ట సేవా పురస్కారాలతో పలువురిని సత్కరించారు. అచ్చంపేట వైద్యుడు మామిళ్లపల్లి మధుసూదనరావు, డాక్టర్ అయోధ్యకృష్ణ, డాక్టర్ వీవీ భానుకశ్యప, కళాస్రవంతి బాధ్యులు శ్రీనివాసరావు, అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాలువ నిర్మాణానికి భూమిపూజ

బెల్లంకొండ, న్యూస్‌టుడే: గ్రామాల్లో డ్రైనేజీ సమస్యకు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ శాశ్వత పరిష్కారం చూపుతున్నారని మండల తెదేపా అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి తెలిపారు. సోమవారం పాపాయపాలెం ఎస్సీ కాలనీలో రూ.4 లక్షలతో మురుగు కాలువ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో నాయకులు నాగమల్లేశ్వరరావు, కోటిరెడ్డి, ఎంపీడీవో సునీత తదితరులు పాల్గొన్నారు.

ముటుకూరు జాతరకు ఏర్పాట్లు

దుర్గి, న్యూస్‌టుడే: ముటుకూరులోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జాతర ఈ నెల 26న నిర్వహించనున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయాన్ని అలంకరిస్తున్నారు. విద్యుత్తు ప్రభలను సిద్ధం చేస్తున్నారు. 25వ తేదీ సాయంత్రం స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించనున్నారు.

డాక్యుమెంటు పోయినది

షేక్ అక్బర్ S/o ముస్తఫా, అమరావతి గ్రామం, అమరావతి (మం), పల్నాడు జిల్లా. నా యొక్క ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.2377/2016, డి.నెం.129/3లో చ॥గ॥ 235.। అమరావతి రిజిస్టర్ కాబడిన ఖాళీ స్థలము డాక్యుమెంట్ జిరాక్స్ నిమిత్తం ది.15-2-2026వ తేది సెంటర్‌కు వెళ్ళుచుండగా దారిలో పోయినది. దొరికినవారు ఈ క్రింది నెంబర్‌కు తెలియజేయగలరు.
సెల్: 9966782037

డాక్యుమెంటు పోయినది

దేవినేని వెంకట్రావు S/o పిచ్చయ్య, జలాలపురం గ్రామం, పెదకూరపాడు (మం), పల్నాడు జిల్లా. నేను నా స్వార్జితముగా 22-07-2002 నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు S/o అప్పయ్యగారి వలన విక్రయం పొంది సత్తెనపల్లి సబ్‌రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం ద.నెం.3141/2002 ఫణిదం గ్రామ డి.నెం.60/1లో య-1.00 సెంట్ల భూమికి సంబంధించిన దస్తావేజు తీసుకొని ది.10-02-2026 పెదకూరపాడు కచేరి సెంటర్‌లో జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా దారిలో పోయినది. దొరికినవారు ఫోన్ 7793977026కు తెలియజేయగలరు.

శరవేగంగా తారురోడ్డు నిర్మాణం

రాజుపాలెం, న్యూస్‌టుడే: పేరేచర్ల-కొండమోడు 167 ఏజీ జాతీయ రహదారి విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. మండలంలోని రెడ్డిగూడెం నుంచి ధూళిపాళ్ల మధ్య తారురోడ్డు నిర్మాణం చేపట్టారు. ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు పనులు పర్యవేక్షిస్తున్నారు.

సమస్యలు పరిష్కరించాల్సిందే

సహకార సంఘ ఉద్యోగుల దీక్ష

గురజాల, న్యూస్‌టుడే: దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల, యూనియన్ల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురజాల సొసైటీ బ్యాంకు ఆవరణలో నిరవధిక దీక్ష చేపట్టారు. ఈనెల 16వ తేదీ నుంచి సమ్మెలో ఉన్నామని ఉద్యోగులు తెలిపారు. జీవో నంబరు 36ను వెంటనే అమలు చేయాలని, 2019- 14 మధ్య పెండింగ్‌లో ఉన్న వేతన సవరణలు చేయాలని, ఉద్యోగ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని కోరారు. దీక్షలో జి.గోపయ్య, హెచ్.సాంబశివయ్య, పీర్ అహ్మద్, పి.అంకయ్య, బ్రహ్మేశ్వరరావు, కె.సాంబశివయ్య, సీఈవోలు పాల్గొన్నారు.

లక్ష్యం ఎక్కువ.. వసూళ్లు తక్కువ

ఆస్తిపన్నుపై పురపాలక సంఘాల దృష్టి

సత్తెనపల్లి, రాయవరం (మాచర్ల), న్యూస్‌టుడే

పట్టణాల్లో పౌరసేవల మెరుగుకు ఆస్తిపన్ను రూపంలో వచ్చే ఆదాయమే కీలకం. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు, కౌన్సిల్ సభ్యులకు గౌరవ భత్యాలు, రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన వంటివన్నీ పన్నుల రూపంలో వచ్చే ఆదాయంతోనే పురపాలక సంఘాలు చేపడుతున్నాయి. ఏటా ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలలు పట్టకుండా ఉండి, చివర్లో మొండి బకాయిలపై దృష్టి సారించడం పరిపాటిగా మారుతోంది. ఇప్పటివరకు ఆస్తిపన్ను వసూళ్ల ప్రగతిని చూస్తే లక్ష్యం ఎక్కువ.. వసూళ్లు తక్కువగా ఉన్నాయి.

✶ సత్తెనపల్లి, మాచర్లలో వసూళ్ల ప్రగతి 50 శాతం కంటే తక్కువగా ఉంది. ఆర్థిక సంవత్సరం ముగింపునకు మరో 37 రోజులే గడువు ఉంది. ఏకీకృత సర్వేలో సచివాలయ ఉద్యోగులు తలమునకలై ఉన్నారు. దీంతో వారు పన్ను వసూళ్లపై శ్రద్ధ చూపించట్లేదు. కొందరు భవన యజమానులు చివర్లో వడ్డీ రాయితీ వస్తుందని పన్నులు చెల్లించట్లేదు. ఆస్తి పన్ను బకాయిలు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్లు ప్రజల్ని కోరుతున్నారు.

మున్సిపాల్టీ	అసెస్‌మెంట్లు	డిమాండ్ (రూ.కోట్లలో)	వసూలు	ప్రగతి శాతం
సత్తెనపల్లి	16,546	8.34	3.84	46
పిడుగురాళ్ల	15,899	7.60	4.36	58
మాచర్ల	15,395	7.35	3.37	46
దాచేపల్లి	10,691	2.92	1.60	55
గురజాల	8,132	1.68	1.12	67

(c) eenadu

నరసరావుపేట

• నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

'ఆరు'లో ప్రవేశాలకు ఏప్రిల్ 12న పరీక్ష

చిరుమామిళ్ల(చిలకలూరిపేట గ్రామీణ), నూజండ్ల, న్యూస్‌టుడే: నాదెండ్ల మండలం చిరుమామిళ్ల, మండల కేంద్రం నూజండ్లలోని ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతి ప్రవేశానికి విద్యాశాఖ నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో మార్చి 31 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయా పాఠశాలల ప్రిన్సిపల్ సీహెచ్ యూస్టిగణీ, వద్దుజు సూచించారు. ఏప్రిల్ 12న తేదీ ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. పేద, బడుగు, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉచిత భోజనం, పుస్తకాలు సమవస్త్రాలు అందించడం జరుగుతుందన్నారు. ఓసీ, బీసీ విద్యార్థులకు రూ.200, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.125 ప్రవేశ రుసుము చెల్లించాల్సి ఉంది. విద్యార్థులకు రిజర్వేషన్ ఆధారంగా సీట్లు కేటాయిస్తారన్నారు. పూర్తి సమాచారానికి ఆయా పాఠశాలల్లో సంప్రదించాలని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? నరసరావుపేటలోని శ్రీరాంపురంలో బుద్ధుని విగ్రహం సమీప వీధుల్లో డ్రెయినేజీ పూడిక తీయడం లేదు. దుర్వాసన భరించలేకున్నాం. దోమలతో అవస్థలు పడుతున్నాం. **- మల్లేశ్వరరావు, స్థానికుడు**

✓ సిబ్బందిని పంపి డ్రెయినేజీ పూడిక తీయిస్తాం. **- రమాదేవి, పారిశుద్ధ్య అధికారిణి** - న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట)

? చిలకలూరిపేట పట్టణంలోని కళామందిర్ సెంటర్ సమీపంలో శివాలయం వెనుక బజారులో దుకాణాల ముందు కాలువల్లో మురుగు నీరు సక్రమంగా పారడం లేదు. ఆ ప్రాంతంలో బస్సుల కోసం వేచిచూసే ప్రయాణికులు దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు. **- రమణ**

✓ సిబ్బందిని పంపి కాలువల్లో పూడిక తీయించి నీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకుంటాం. - వెంకటేశ్వరరావు, పారిశుద్ధ్య అధికారి - న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

? పట్టణంలోని సుందరయ్య కాలనీలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. రోడ్డుపై వెళ్లే ఇద్దరు పిల్లలను కరిచాయి. దీంతో పిల్లలు, మహిళలు బయటకు వెళ్లాలంటే భయపడుతున్నారు. **- పాశం వీరాంజనేయులు, స్థానికుడు**

✓ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపడతాం. **- ఇస్మాయిల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, పురపాలక సంఘం, వినుకొండ** - న్యూస్‌టుడే, వినుకొండ రూరల్

? మండలంలోని పోట్లూరు పంచాయతీ పరిధిలోని కిష్టాపురంలో ఎన్టీఆర్ బొమ్మ పక్క వీధిలో డ్రెయినేజీలో పూడిక తీయకపోవడంతో కాలువ పూడి పోయి, ఎక్కడికక్కడే మురుగు నిలిచిపోతుంది. **- గ్రామస్థుడు కిష్టాపురం**

✓ రెండ్రోజుల్లో కాలువల్లో పూడిక తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతాం. **- రబ్బాని, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి, పోట్లూరు** - న్యూస్‌టుడే, కావల్లపురం

నాదెండ్ల మండల భాజపా అధ్యక్షుడిగా మాధవరావు

నాదెండ్ల(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: నాదెండ్ల మండల భాజపా అధ్యక్షుడిగా నల్లమోతు మాధవరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏలూరి శశికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ఎన్నికైనట్లు సోమవారం ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.శివనాగేశ్వరరావు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు నెల్లూరి ఈశ్వర్ రంజిత్, కార్యవర్గ సభ్యులు వి.నాగేశ్వరరావు, వంశీ, మహేష్, పవన్‌కుమార్, రామకృష్ణ, సుబాని, పుల్లయ్య, బాలకృష్ణ, ఎలిజబెత్‌రాణి తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం అమలుకు వినతి

వినుకొండ, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం ప్రకారం సెస్‌ను రెండు శాతం పెంచాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. వసూలైన సెస్‌ను సంక్షేమ బోర్డుకు నేరుగా జమ చేయాలని కోరారు. వృద్ధాప్యంలో కార్మికులకు పింఛను ఇవ్వాలని వారి పిల్లలకు నైపుణ్య శిక్షణ అందించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సుభాని, మల్లికార్జునరావు, మస్తాన్ పాల్గొన్నారు.

రోగాలు కొంటున్నారు

❖ తోపుడు బండ్లపై ఇష్టానుసారం విక్రయాలు
❖ కొరవడిన అధికారుల పర్యవేక్షణ

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల జీవనశైలిలో మార్పు వచ్చింది. ఆహారపు అలవాట్లు మారాయి. ప్రతిరోజూ ఫాస్ట్‌ఫుడ్, మాంసాహారం తినేందుకు ప్రజలు ఆసక్తి చూపడంతో జిల్లా కేంద్రం నరసరావుపేటలో ఇష్టానుసారంగా హోటళ్లు, రెస్టారెంట్లు వెలిశాయి. ఇవి చాలవన్నట్లు ఇబ్బడి ముబ్బడిగా తోపుడు బండ్లపై బిర్యానీ తదితర మాంసాహార విక్రయాలు పెరిగాయి. ఎక్కడ చూసినా బిర్యానీ బండ్ల వద్ద ప్రజలు గుంపులుగా దర్శనమిస్తున్నారు. రూ.50కే చికెన్ బిర్యానీ అంటూ వ్యాపారులు వినియోగదారులను ఆకర్షిస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా చాలా చోట్ల ఇలా బిర్యానీ విక్రయించే వారు నాణ్యత పాటించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఆహారంపై కనీసం మూతలు కూడా పెట్టడం లేదు. కంటికి ఇంపుగా కనిపించేందుకు విపరీతంగా రంగులు వినియోగిస్తున్నారు. నోటికి రుచిగా ఉండేందుకు అవసరానికి మించి టేస్టింగ్ సాల్ట్ కలుపుతున్నారనే విమర్శలున్నాయి. ఇటీవల గుంటూరులో ఎక్కువ రోజులు నిల్వ ఉంచిన మాంసంతో తయారు చేసిన వంటకాలను ఓ రెస్టారెంట్‌లో విక్రయిస్తున్నట్లు ఆహార నియంత్రణ అధికారుల దాడుల్లో వెల్లడైన విషయం తెలిసిందే. నరసరావుపేటలోని కొన్ని బిర్యానీ హోటళ్ల నిర్వాహకులూ ఇదే పద్ధతి పాటిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పట్టణంలో సుమారు 150 పైగానే చిన్న, పెద్ద బిర్యానీ హోటళ్లు ఉన్నాయంటే అతిశయోక్తి కాదు.

మూతలు లేని కూర గిన్నెలు

నాణ్యతకు తిలోదకాలు

కొన్ని చోట్ల తోపుడుబండ్లపై చికెన్, మటన్, చేప వంటివి వేయించి విక్రయిస్తుంటారు. వాటిపై కనీసం మూతలు పెట్టడం లేదు. రోడ్డుపై వాహనాల సంచారంతో దుమ్ము, ధూళి ఎగిరి ఆహారపదార్థాలపై పడుతున్నాయి. గతంలో బస్టాండ్ సెంటర్, పల్నాడు రోడ్డు ప్రాంతాల్లో బిర్యానీ హోటళ్లలో నిల్వ ఉంచిన మాంసం విక్రయిస్తుండగా పట్టుబడిన సంఘటనలు ఉన్నాయి. ఇలా నాణ్యత లేని ఆహారం తిన్నవారు అనారోగ్యంతో ఆసుపత్రుల పాలై జేబులు ఖాళీ చేసుకుంటున్నారు.

దాడులు నిర్వహిస్తాం

మాంసాహార వంటకాలు విక్రయించే హోటళ్లపై తరచూ దాడులు నిర్వహించి తనిఖీలు చేస్తున్నామని ఫుడ్ సేఫ్టీ అధికారి శ్రీకాంత్ తెలిపారు. నిల్వ ఆహార పదార్థాలు, నాణ్యత పాటించని వారిని గుర్తిస్తాం. ఆహారంపై ఎలాంటి మూతలు వేయకుండా విక్రయించే వారిని కూడా గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

అన్నవరం సందర్శించిన అధికారులు

రొంపిచర్ల, న్యూస్‌టుడే: మండలంలోని అన్నవరంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ టి.చంద్రశేఖర్ ఆదేశించారు. అన్నవరంలో తాగునీటి కష్టాలు తీర్చాలని గ్రామస్థులు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, కలెక్టర్ తదితరులకు ఇటీవల రిజిస్టర్ పోస్టు ద్వారా ఉత్తరాలు పంపారు. ఇదే విషయమై పీజీఆర్ఎస్‌లో అర్జీ నమోదు చేశారు. దీనిపై 'ఈనాడు'లో ఈనెల 23న 'అన్నవరం గోడు వినేదెవరు' శీర్షికన వార్త ప్రచురితం కావడంతో ఈఈ నరసింహారావు, స్థానిక ఏఈను వెంటబెట్టుకుని ఫిర్యాదుదారుడిని ఈఈ కలిసి వేసవిలో నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని వివరించారు. అనంతరం నీటి కోసం ఏర్పాటు చేసిన బోర్లు, రక్షిత మంచి నీటి చెరువును పరిశీలించారు. చెరువు నిండడంతో పాటు బోర్ల ద్వారా తాగునీటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఈఈ ఆదేశించారు.

వంతెనపై గుంతలు పూడ్చరూ

చిలకలూరిపేట నుంచి చీరాల మార్గంలో పసుమర్రు వద్ద ఓగేరు వాగు వంతెనపై గుంతలు ఏర్పడ్డాయి. రోజురోజుకు అవి పెరిగిపోతున్నాయి. వర్షం పడితే నీరు కిందకు దిగి వంతెనకు ప్రమాదం వాటిల్లే అవకాశం పొంచి ఉంది. దీంతో పాటు వంతెనపై ఎలాంటి శుభ్రత చర్యలు చేపట్టకపోవడంతో పైపులు పూడి వర్షపు నీరు కిందకు పోయే పరిస్థితి లేదు. వంతెన పక్కనే రోడ్డు దెబ్బతినడంతో వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. సమస్యను ఎన్‌హెచ్ 167-ఎ ఏఈ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి మరమ్మతులు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, పసుమర్రు (చిలకలూరిపేట గ్రామీణ)

సామాజిక తనిఖీలపై నేడు ప్రజావేదిక

నూజండ్ల, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీలు పూర్తవడంతో అందుకు సంబంధించిన ప్రజావేదిక ఈ నెల 24న నిర్వహిస్తున్నట్లు ఏపీవో ఆంజనేయులు పేర్కొన్నారు. 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు జరిగిన ఉపాధి పనులను తనిఖీ చేశారు. 17వ విడత సామాజిక తనిఖీలు పూర్తవడంతో వాటికి సంబంధించి ప్రజా వేదిక ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి ప్రజా వేదిక ఉంటుందన్నారు. ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు హాజరు కావాలని కోరుతున్నారు.

దాతల సహకారం అభినందనీయం

దాతలు సమకూర్చిన బెంచీలపై అతిథులు, విద్యార్థులు

రొంపిచర్ల, న్యూస్‌టుడే: విద్యార్థులకు బెంచీలు సమకూర్చిన దాతల సహకారం మరువలేనిదని వి.రెడ్డిపాలెం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.రవినాయక్, ఎంఈవో డి.బ్రహ్మేశ్వరరావు అన్నారు. మండలంలోని వి.రెడ్డిపాలెం పీఎంశ్రీ ఏపీ మోడల్ స్కూల్‌లో వి.రెడ్డిపాలెం గ్రామానికి చెందిన పాలకేటి రెడ్డి 10, పులి వెంకట రామిరెడ్డి 10, పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.రవినాయక్ 9, తెలుగు ఉపాధ్యాయుడు చావలి సోమేశ్వరరావు 1 బెంచి చొప్పున సమకూర్చారు. దాతలు సమకూర్చిన బెంచీలను సోమవారం దాతల బంధువులతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలు పెరిగాయని, ఆమేరకు బెంచీలు కావాలని దాతలను సంప్రదించగా స్పందించారన్నారు. కార్యక్రమంలో దాతల బంధువులు పులి వెంకొయమ్మ, నాగిరెడ్డి, బజార్‌రెడ్డి, ఎస్ఎంసీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వం హామీలు నెరవేర్చాలి

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఎస్టీయూ నాయకులు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె.కోటేశ్వరరావు, డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈనెల 25న నిర్వహించ తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను ఎస్టీయూ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు. సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐక్య పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తామన్నారు. ఓపీఎస్ పునరుద్ధరించాలని, ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పింఛను ప్రయోజనాలు వెంటనే చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను తక్షణం విడుదల చేయాలన్నారు. ఉపాధ్యాయులను బోధనేతర విధుల నుంచి తప్పించాలన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ పల్నాడు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు బొంత లెనిన్, జిల్లా ఆడిట్ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కౌన్సిలర్ విజయకుమార్, నాయకులు పద్మ జయప్రకాష్, షేక్ మస్తాన్ వలి, పటిక రమణ నాయక్, అల్లూరి శ్రీనివాసరావు, సోమ్లా నాయక్, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుతోట.. పుస్తకావిష్కరణ

వినుకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో సోమవారం తెలుగుతోట, వెలుగుబాట పుస్తకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో సయ్యద్ జఫ్రుల్లా మాట్లాడుతూ బహు గ్రంథకర్తగా గుర్తింపు పొందిన సోమన్న రాసిన గేయాలు విశేష ప్రాచుర్యం పొందాయని తెలిపారు. ఈ పుస్తకాన్ని జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు కుమారరామ్‌కు అంకితం చేస్తున్నట్లు సోమన్న ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పద్మ, డాక్టర్ కేవీఎస్ రావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రాకతో వైకాపాలో వణుకు

వినుకొండ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వినుకొండ రావడంతో వైకాపాలో వణుకు మొదలైందని వినుకొండ అభివృద్ధికి సీఎం హామీ ఇవ్వడంతో తట్టుకోలేక మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు విషప్రచారం మొదలు పెట్టారని తెదేపా నాయకులు విమర్శించారు. ఏడీసీ డైరెక్టర్ పెమ్మసాని నాగేశ్వరరావు స్థానిక తెదేపా కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వందపడకల ఆసుపత్రి తన హయాంలో అనుమతి తెస్తే ఎందుకు పూర్తి చేయలేదని బొల్లాను ప్రశ్నించారు. ఎన్నెస్పీ స్థలం మున్సిపాల్టీకి కేటాయిస్తూ జీవో తెస్తే బిల్లు ఎమ్మెల్యే జగన్ అని ఎందుకు చెప్పలేదని తెదేపా కార్యదర్శి షమీమ్‌ఖాన్ అన్నారు. ఎంఎస్ఎంఈ డైరెక్టర్ జగ్గారావు మాట్లాడుతూ వ్యక్తిగత విమర్శలు చేయడం బొల్లా నైజమని ప్రజలు ఆయనను తిరస్కరించినా తీరుమారలేదని విమర్శించారు. నియోజకవర్గంలో అశాంతి, రౌడీయిజాన్ని ఆయన ప్రోత్సహిస్తున్నాడని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ మురళీకృష్ణయాదవ్ అన్నారు. సమావేశంలో ఎస్సీ సెల్ నాయకుడు దాసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆకర్షణీయంగా రైల్వేస్టేషన్ ముఖద్వారం



వినుకొండ, న్యూస్‌టుడే: వినుకొండ రైల్వేస్టేషన్ ముఖద్వారాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. ఇప్పుడున్న పోర్టికోను వెడల్పు చేయడంతో పాటు పొడవు మరో 13 మీటర్లు పెంచుతున్నారు. దీనిలో భాగంగా పునాది తవ్వి పిల్లర్ల నిర్మాణం చేపట్టారు. ఇది పూర్తయితే ప్రయాణికులు రాకపోకలు సాగించే ప్రధాన ద్వారం విశాలంగా మారి ప్రయాణికులకు ఎండ, వానకు రక్షణగా ఉంటుందని రైల్వే అధికారులు తెలిపారు. వాహనాల రాకపోకలకు అనువుగా ఉంటుందని రానున్న రెండు నెలల్లో పనులు పూర్తి చేస్తామని చెప్పారు. వినుకొండను ఆదర్శ స్టేషన్‌గా ప్రకటించిన రైల్వేశాఖ రూ.10కోట్లతో అభివృద్ధి చేస్తుంది. ప్లాట్‌ఫారం పెంపు, షెడ్ల నిర్మాణం, లిఫ్ట్‌ల ఏర్పాటు, గదుల ఆధునికీకరణ, స్టేషన్ బయట ఆవరణ ఆధునికీకరణ పనులు తుది దశకు చేరాయి. వీటికి అదనంగా పోర్టికోను పెంచుతున్నారు.

వినుకొండ: నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు, పక్కన తల్లిదండ్రులు

చిలకలూరిపేట: ఏఎంజీ కేంద్రం వద్ద..

ఉత్సాహంగా పరీక్షకు..

వినుకొండ: ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు

ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద సందడి

చిలకలూరిపేట పట్టణం, గ్రామీణ, వినుకొండ, వినుకొండ రూరల్, నూజండ్ల, న్యూస్‌టుడే: ఇంటర్ పరీక్షల ప్రారంభంతో నరసరావుపేట, వినుకొండ, చిలకలూరిపేట నియోజకవర్గాల్లో పరీక్ష కేంద్రాల వద్ద సోమవారం ఉదయం సందడి నెలకొంది. తొలి రోజు మొదటి ఏడాది విద్యార్థులు వారికి కేటాయించిన కేంద్రాల వద్దకు చేరుకున్నారు. అరగంట ముందే సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలకు పంపించారు. వినుకొండ పట్టణంలో రెండు పరీక్ష కేంద్రాలకు 792 మందిని కేటాయించగా 68 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. చీకటీగలపాలెం ఆదర్శ పాఠశాలలో మొత్తం 279 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 15 మంది హాజరు కాలేదని పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ ఏడుకొండలు తెలిపారు. చిలకలూరిపేటలో మొత్తం 6 కేంద్రాల్లో 2131 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 57 మంది గైర్హాజరయ్యారు. నూజండ్ల, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు సోమవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. నూజండ్ల మండలం ఉప్పలపాడు అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 436 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 419 మంది హాజరయ్యారని ప్రిన్సిపల్ రమణమ్మ పేర్కొన్నారు. పరీక్షా సమయంలో 144వ సెక్షన్ అమలు చేసినట్లు ఎస్సై కృష్ణారావు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

చివరి క్షణంలో పరుగులు

తొందరేల.. ప్రమాదం పొంచి ఉండగా!

సాధారణంగా రైలు గేటు మూస్తే గేటుకు పది అడుగుల దూరంలోనే వాహనాలు ఆపాలనే నిబంధన ఉంది. అటువంటిది కొందరు రైలు వస్తున్నా పట్టించుకోకుండా వాహనాలను ఓ వైపునకు వంచి గేటు కింద నుంచి దూరి వెళ్తున్నారు. వినుకొండ ఏనుగుపాలెం రోడ్డులో రోజూ ఇలాంటి సంఘటనలు నిత్యకృత్యం. సోమవారం ఉదయం గేటు మూసి ఉన్నా ఓ యువకుడు అక్కడ సిబ్బంది మాటలు పెడచెవిన పెట్టి ఇలా గేటు దాటాడు. ఈ పద్ధతి సరి కాదని ప్రమాదకరమని సిబ్బంది హెచ్చరిస్తున్నారు. **- న్యూస్‌టుడే, వినుకొండ**

కంకర కుప్పలు.. రాకపోకలకు తిప్పలు

చిలకలూరిపేట పట్టణం కళామందిర్ సెంటర్ నుంచి చీరాల రోడ్డుకు వెళ్లే దారిలో నృసింహస్వామి దేవాలయం సమీపంలో మంత్రి కొండయ్యగారి వీధిలో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి ఇసుక, కంకర తదితర సామగ్రి మొత్తం ప్రధాన రోడ్డుపై పోశారు. దీంతో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. సమస్యను పురపాలక సంఘ ఏఈ మణికుమార్ దృష్టికి తీసుకెళ్లగా గుత్తేదారుతో మాట్లాడి రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఇసుక, కంకర కుప్పలను రోడ్డు పక్కగా ఉంచాలని సూచిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం**

నిరవధిక దీక్షలకు సిద్ధం

జీడీసీసీబీ ఎదుట ధర్నా చేస్తున్న పీఏసీఎస్ ఉద్యోగులు

వినుకొండ, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగులు సోమవారం కారంపూడి రోడ్డులోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు శాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈనెల 24లోపు చర్చలకు పిలిచి తమ న్యాయమైన డిమాండ్లను ఆమోదించకుంటే 25 నుంచి ఆమరణ దీక్షలు చేస్తామని జేఏసీ రాష్ట్ర నాయకులు యేరువ వెంకటనారాయణ హెచ్చరించారు. 2019లో విడుదల చేసిన జీవో 36ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని చట్ట ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని 2019 తర్వాత చేరిన ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరారు. ధర్నాలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు జాలాది నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్యా పథకానికి దరఖాస్తు చేసుకోండి

ఈపూరు, బొల్లాపల్లి, న్యూస్‌టుడే: కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలల్లో ఆర్టీఈ కింద ఒకటో తరగతిలో ప్రవేశాలకు నమోదు ప్రక్రియ చేపడుతున్నట్లు ఈపూరు, బొల్లాపల్లి ఎంఈవోలు డి.జ్యోతి, జి.చిన్నపరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. మార్చి 10వ తేదీ లోపు మండల విద్యావనరుల కేంద్రం లేదా గ్రామ సచివాలయల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అన్నారు. మార్చి 17న అర్హత జాబితా తయారవుతుందని, మార్చి 25న లాటరీ ద్వారా ఎంపిక ప్రక్రియ పూర్తిచేస్తారని తెలిపారు.

ఘనంగా సంత్ గాడ్గే జయంతి

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : చిలకలూరిపేట రజక జనసేవ సంఘం కార్యాలయంలో సంత్‌గాడ్గే బాబా జయంతిని సోమవారం నిర్వహించారు. ఆయన గొప్పతనం గురించి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు పల్లపు శివయ్య వివరించారు. భాజపా నాయకులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సంత్ గాడ్గే చిత్రపటానికి పూలదండ వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల శివ నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు పోట్రు పూర్ణ పూర్ణచంద్రరావు, రంజిత్, లక్ష్మీ చారి, గరికపాటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా రహదారి... అల్లాడుతున్న రైతులు

చిలకలూరిపేట మండలం గోవిందపురం నుంచి నాదెండ్ల మండలం అమీన్‌సాహెబ్‌పాలెం వెళ్లే రహదారి మూడు కి.మీ. దూరం అధ్వానంగా మారింది. రోడ్డు అంచులు దెబ్బతినడంతో పాటు పెద్ద గోతులు ఏర్పడ్డాయి. రెండు గ్రామాల ప్రజలు పొలాలకు వెళ్లాలంటే ఇదే ప్రధాన రహదారి. ఇది దెబ్బతినడంతో పంట ఉత్పత్తులు, ఎరువులు తరలించేందుకు ఇబ్బంది తప్పదని రైతులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే మరమ్మతులు చేయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సమస్యను పీఐయూ పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి నిధులు మంజూరు చేసి పనులు చేపట్టేలా కృషి చేస్తామన్నారు. **- న్యూస్‌టుడే, చిలకలూరిపేట గ్రామీణ**

బాలికోన్నత పాఠశాలకు నూతన సొబగు

కలెక్టర్ చొరవతో పనులు

వినుకొండ, న్యూస్‌టుడే: పట్టణంలో ఎన్నెస్పీ కాలనీలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలకు వసతులు సమకూరాయి. గత ప్రభుత్వ హయాంలో నాడు- నేడు కింద ఎనిమిది తరగతి గదుల నిర్మాణం చేపట్టినా అవి పూర్తి కాలేదు. ఈ నేపథ్యంలో ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వినుకొండ పర్యటన సందర్భంగా ఈనెల 17న ఎన్నెస్పీ కాలనీలో ఏర్పాట్లు పరిశీలించేందుకు వచ్చిన కలెక్టర్ కృతికాశుక్లా పాఠశాలను సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. ప్రహరీ నిర్మించాలని ఉపాధ్యాయుడు ముద్రగడ రంగయ్య విజ్ఞప్తి చేయగా అంత మొత్తం నిధులు ఇవ్వలేమని విద్యార్థులకు అవసరమైన కొన్ని వసతులు కల్పిస్తామని చెప్పి అక్కడ నుంచే జిల్లా విద్యాశాఖాధికారికి ఫోన్‌లో ఆదేశాలు ఇచ్చారు. ఆ సాయంత్రమే జిల్లా ఉప విద్యాశాఖాధికారి సుభాని ఇంజినీరింగ్ అధికారులతో వచ్చి పరిశీలించారు. సుమారు రూ.3.98 లక్షల అంచనాలతో పనులు చేపట్టేందుకు కలెక్టర్ అనుమతించడంతో పనులు మొదలు పెట్టారు. తరగతి గదుల వెలుపల గోడలను సిమెంట్‌తో ప్లాస్టరింగ్ పూర్తి చేసి రంగులు వేస్తున్నారు. పాఠశాల ఆవరణలో శిథిల నీళ్ల ట్యాంక్‌ను కూల్చి బావి పైకప్పునకు ఇనుప మెష్ అమర్చారు. వారం రోజుల్లో పనులు పూర్తి చేయడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చొరవ తీసుకుని వసతులు కల్పించిన జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో చదువుకుంటున్న 300 మంది బాలికలు కూర్చునేందుకు త్వరలో బెంచీలు సమకూరుస్తామని జిల్లా ఉపవిద్యాశాఖాధికారి తెలిపారు.

పగుళ్లకు మరమ్మతులు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: పట్టణంలో అంధుల పాఠశాల నుంచి ఆర్అండ్‌బీ కార్యాలయం వరకు, ఎక్సైజ్ కార్యాలయం నుంచి ఎన్జీవో హోం వరకు 175 మీటర్ల దూరం రూ.17 లక్షల వ్యయంతో డ్రెయినేజీ నిర్మాణ పనులు చేపట్టిన విషయం తెలిసిందే. పనులు పూర్తికాక ముందే గోడలు పగుళ్లిచ్చాయి. నాసిరకంగా పనులు జరుగుతున్న వైనంపై 'పనులు పూర్తికాక ముందే పగుళ్లు' శీర్షికన ఈనెల 18న 'ఈనాడు'లో కథనం ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. పగుళ్లకు మరమ్మతులు చేయించారు.

ఉదయం మంచు.. అంతలోనే ఎండ తీవ్రత

చిలకలూరిపేటను మంచు కప్పేస్తోంది. రెండ్రోజులుగా ఉదయం సమయంలో పట్టణంలో దట్టంగా అలుముకుంటోంది. అంతలోనే ఎండ తీవ్రత గంట గంటకు పెరిగిపోతుంది. సోమవారం ఉదయం 8గంటలైనా పట్టణాన్ని మంచు వీడలేదు. పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి పరిస్థితులు నెలకొంటాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. – న్యూస్‌టుడే, చిలకలూరిపేట గ్రామీణ

ఒప్పంద ఉద్యోగి మృతి, ఫిర్యాదులపై విచారణ

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: కోటప్పకొండపై త్రికోటేశ్వర ఆలయంలో విధులు నిర్వహిస్తున్న ఒప్పంద ఉద్యోగి చిరుమామిళ్ల నాసరయ్య మృతిపై గుంటూరులోని దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ విచారణ చేశారు. ఉన్నతోద్యోగుల వేధింపులు, ఒత్తిడికి గురి చేయటంతో మృతి చెందాడని, కొండపై కనీస వసతులు లేవని ఇటీవల జనసేన నాయకులు ఫిర్యాదు చేయటంతో కమిషనర్ సోమవారం విచారించారు. విచారణకు వెళ్లిన జనసేన నేతలు షేక్ అద్రుప్, ఎం.సోము, కృష్ణంశెట్టి ఏడుకొండలు, పార్థసారథి మాట్లాడుతూ పలు అంశాలపై లిఖిత పూర్వకంగా కమిషనర్‌కు అందించినట్లు తెలిపారు.

(c) eenadu

చచ్చినా చావే..!

గిరిజన ప్రాంతాల్లో కొన్నిచోట్ల రహదారి సౌకర్యం అందుబాటులోకి రాక జనం పడుతున్న ఇబ్బందులివి. గుమ్మలక్ష్మీపురం మండలం వనకాబడికి చెందిన పువ్వల చిన్నారావు, మిందమ్మల కుమారుడు బంగారాజు(21).. మూడు రోజుల కిందట ద్విచక్ర వాహనంపై విశాఖపట్నం వెళ్తూ అదుపుతప్పి గాయపడ్డాడు. బాధితుడు విశాఖలో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. ఈ గ్రామ రహదారి నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరైనా వివిధ కారణాలతో పనులు ప్రారంభం కాలేదు. దీంతో దేరువాడ నుంచి వనకాబడికి సుమారు మూడు కిలోమీటర్లు కర్రకు మృతదేహాన్ని కట్టి కాలినడకన తీసుకొచ్చారు. రహదారి విషయాన్ని పీఆర్ ఏఈ మురళీధర్ వద్ద ప్రస్తావించగా.. జనవరిలో అటవీశాఖ అనుమతులు వచ్చాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

తెల్లనివన్నీ పాలు కావు!

- న్యూస్‌టుడే, అయ్యన్నపేట, పార్వతీపురం పట్టణం

ఉదయం లేచింది మొదలు.. రాత్రి పడుకునే వరకు చాలా ఇళ్లలో టీ, కాఫీ లేనిదే ఏ పనీ కదలదు. చిన్నారుల నుంచి పెద్దల వరకు రోజులో ఏదో ఒక సమయంలో పాలు వినియోగిస్తారు. వంటకాలు, తినుబండారాల తయారీ.. తదితర వాటిల్లోనూ పాలు కీలకమే. దీంతో రోజురోజుకూ వినియోగం పెరుగుతోంది. దీనిని తమకు అనుకూలంగా మార్చుకుని కల్తీ వ్యాపారం సాగిస్తున్నారు కొందరు. రసాయనాలు కలిపి సొమ్ము చేసుకుంటున్నారు. తాజాగా రాజమహేంద్రవరంలో జరిగిన ఘటనతో ఇక్కడి అధికార యంత్రాంగం అప్రమత్తం కావాల్సి ఉంది.

రాష్ట్రంలో పాల ఉత్పత్తిలో ఉమ్మడి జిల్లా అయిదో స్థానంలో ఉంది. ప్రస్తుతం 4.90 లక్షల పాలిచ్చే పశువులున్నాయి. రోజూ 4.27 లక్షల లీటర్ల పాలు ఇస్తున్నాయి. ఇందులో 3.22 లక్షల లీటర్లను డెయిరీలు తీసుకుంటున్నాయి. పాల వ్యాపారులు 45 వేల లీటర్ల వరకు అమ్ముతున్నారు. మిగిలిన వాటిని గృహ వినియోగదారులు తీసుకుంటున్నారు. డెయిరీలు నిబంధనల మేరకు ప్యాకింగ్, సరఫరా, అమ్మకం చేపట్టాల్సిందే. వీటిపై నిఘా ఉంటుంది. వ్యాపారుల ముసుగులో కొందరు లాభాల కోసం కల్తీ చేస్తున్నారు.

మన దగ్గరా రాజమహేంద్రవరం తరహా పరిస్థితులు

పార్వతీపురంలోని జగన్నాథపురంలో ఓ కుటుంబం రోజుకు లీటరు పాలు వాడతారు. ఒక్కోసారి మరిగించేటప్పుడు దుర్వాసన రావడం, జిగటలా తేలడంతో అనుమానం వచ్చి వ్యాపారిని ప్రశ్నిస్తే.. ఏమీ లేదండి అని బదులిచ్చారు. రెండు, మూడు రోజుల పాటు బాగానే అందించారు. ఆ తరువాత అదే పరిస్థితి. దీంతో ఆ వ్యాపారి వద్ద పాలు తీసుకోవడం మానేశారు.

కల్తీపై కానరాని నియంత్రణ చర్యలు

ఇలా గుర్తించవచ్చు..

ఓ గ్లాసులో పాలు తీసుకుని అర టీస్పూన్ సోయాబీన్ వేసి అయిదు నిమిషాల తరువాత అందులో ఎర్ర లిట్మస్ పేపరును ఉంచాలి. నీలం రంగులోకి మారితే యూరియా కలిపినట్లే. అయోడిన్ ద్రావణాన్ని అయిదు చుక్కలు వేశాక.. ఎక్కువ నురగ ఏర్పడితే డిటర్జెంట్లు వాడినట్లే. నీలం-ఎర్ర లిట్మస్ పేపర్లు రెండూ రంగుమారితే రసాయనాలు వినియోగించినట్లు గుర్తించాలి.

ఇవి కలిపేస్తున్నారు..

ప్రోటీన్ స్థాయి ఎక్కువగా ఉండేందుకు యూరియా, నురగ వచ్చేలా డిటర్జెంట్, చిక్కగా ఉండేందుకు స్టార్చ్, నిల్వ ఉండేందుకు హైడ్రోజన్ పెరాక్సైడ్ కలిపేస్తున్నారు. కొందరు వివిధ రసాయనాలను వాడి పూర్తిగా నకిలీ పాలను అంటగట్టేస్తున్నారు. గృహాలతో పాటు కార్యాలయాలు, టీ దుకాణాలకు అందిస్తున్నారు. మరికొందరు శీతల పానీయాల తయారీలోనూ వినియోగిస్తున్నారు.

తీవ్ర ముప్పు..

కల్తీ పాలతో కిడ్నీల్లో రాళ్లు ఏర్పడడం, క్రమేణా పాడవడం, కాలేయం వాపు, గ్యాస్టిక్, పేగు పూత, కొవ్వు పెరగడం, ఒక్కోసారి గుండె పోటు, నరాల వ్యవస్థపై ప్రభావం పడుతుంది. పిల్లల్లో హార్మోన్ల సమతౌల్యత దెబ్బతింటుంది. క్యాన్సర్లు వెంటాడుతాయి. ముందుగానే గుర్తించాలి. కడుపులో నొప్పి, విరోచనాలు, కళ్లు తిరగడం, కాళ్లు, చేతుల వాపు ఉంటే వెంటనే అప్రమత్తం కావాలి. పాలు వేడి చేసి తాగాలి.

- రామ్మోహన్, వైద్య నిపుణుడు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి

చర్యలేవీ..: ఏడాదికి రూ.12 లక్షల వ్యాపారం చేసేవారు తప్పనిసరిగా లైసెన్సులు తీసుకోవాలి. పాల వ్యాపారులు విధిగా పంచాయతీల నుంచి ఎన్‌వోసీ పొందాలి. వినియోగించే పరికరాలను స్థానిక అధికారులతో పాటు ఆహార కల్తీ నియంత్రణ శాఖ సిబ్బంది తనిఖీ చేయాలి. ఆ చర్యలు కానరావడం లేదు. గతేడాది శీతల పానీయాలు, నిల్వ కేంద్రాల నుంచి 284 నమూనాలు సేకరించారు. ఇందులో 26 కేంద్రాలపై కేసులు సైతం పెట్టారు. అనంతరం ఆ విషయాన్ని వదిలేశారు.

మీ పిల్లల్లో ప్రతిభ ఉందా..

సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో పోటీలు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాల పిల్లల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అడుగులు వేసింది. సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో సహిత విద్య పిల్లలకు సీఆర్ఈ(కంటిన్యూస్ రీహేబిలిటేషన్ ఎడ్యుకేషన్) పోటీలు నిర్వహించాలని నిర్ణయించింది. తొలిసారిగా జరుగుతున్న ఈ పోటీలను జిల్లా కేంద్రంలోని చర్చి కూడలి కల్యాణ మండపంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్నారు. మీ పిల్లల్లో ఎటువంటి ప్రతిభ ఉన్నా.. వేదిక వద్దకు తీసుకొచ్చి ప్రదర్శిస్తే.. చక్కటి బహుమతి అందుకోవచ్చని అధికారులు చెబుతున్నారు.

150 మంది నమోదు

జిల్లాలో 15 భవిత కేంద్రాలున్నాయి. సహిత విద్యలో 250 మంది వరకు పిల్లలు నమోదయ్యారు. ఇలాంటి వారికి ఈనెల 24, 25వ తేదీల్లో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు సహిత విద్య కో-ఆర్డినేటర్ భానుమూర్తి తెలిపారు. ఇప్పటి వరకు 170 మంది పిల్లలు పేర్లు నమోదు చేసుకున్నారని, ఆసక్తి ఉన్నవారు ముందుకు రావాలని కోరారు.

ఏయే అంశాల్లో అంటే..

పాటలు, నృత్యాలు, ఏకపాత్రాభినయంతోపాటు కాగితాలతో బొమ్మలు చేయడం, వ్యర్థాలకు అర్థం చెప్పడం వంటి పోటీలు ఉంటాయని డీఈవో, సమగ్ర శిక్షా ఏపీసీ బ్రహ్మాజీరావు చెప్పారు.

ఆటల బడికి ఎంపికలు ఆరంభం

ఎంపిక పోటీలు ప్రారంభిస్తున్న కలెక్టరు ప్రభాకరరెడ్డి

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంత విద్యార్థులు తమకు ఆసక్తిగల క్రీడల్లో అభివృద్ధి సాధించాలని కలెక్టర్ ఎస్.ప్రభాకరరెడ్డి సూచించారు. నర్సిపురం ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి క్రీడా పాఠశాల విద్యార్థుల ఎంపిక పోటీలను సోమవారం ఆయన ప్రారంభించారు. ప్రాథమిక దశనుంచే చదువు, ఆటల్లో ఉన్నతి సాధించాలన్నారు. దీనివల్ల భవిష్యత్తులో ప్రభుత్వం అందించే క్రీడా ప్రోత్సాహకాలను పొందవచ్చన్నారు. తొలి రోజు ఎంపికలకు మొత్తం 260 మంది విద్యార్థులు హాజరయ్యారు. డీఎల్‌పీవో నాగభూషణరావు, ఎంపీడీవో సత్యం, ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, క్రీడా ప్రతినిధి మురళి, పీడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పర్యవేక్షణ లేమితో ప్రగతి శూన్యం

పార్వతీపురం, న్యూస్‌టుడే: పాలకొండ పంచాయతీరాజ్ డివిజన్ కార్యనిర్వాహక ఇంజినీర్ జి.రవిని ప్రభుత్వానికి అప్పగిస్తూ కలెక్టర్ ప్రభాకరరెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు పంచాయతీరాజ్ ముఖ్యకార్యదర్శికి ఈఈ వ్యవహారశైలిని వివరిస్తూ నివేదికను సమర్పించారు. ప్రధానంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గతేడాది డిసెంబర్ 5న భామిని పర్యటనకు వచ్చినప్పుడు సెలవు రద్దుచేసుకుని అందుబాటులో ఉండాలని ఆదేశించినా.. పట్టించుకోలేదని నివేదికలో పేర్కొన్నారు. పాలకొండ డివిజన్‌లో ఆ శాఖ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన ప్రభుత్వ ప్రాధాన్యతా పనుల ప్రగతిపై కలెక్టర్, పార్వతీపురం ఐటీడీఏ పీవో అసంతృప్తి వ్యక్తం చేశారు.

పాలకొండ పీఆర్ ఈఈ సరెండర్

డీఈఈ రాధారాణికి బాధ్యతల అప్పగింత

★ కురుపాం నియోజకవర్గంలోని కురుపాం, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస మండలాల్లో రూ.63 కోట్లతో 38 రహదారులను జిల్లా యంత్రాంగం మంజూరు చేసింది. వీటిపై ఇటీవల సమీక్ష నిర్వహించగా 14 మాత్రమే ప్రారంభించినట్లు గుర్తించారు. ఈ నిధులు మార్చి నెలాఖరులోగా వినియోగించకుంటే మురిగిపోతాయి. కార్యనిర్వాహక ఇంజినీర్ పర్యవేక్షణ లేకపోవడం వల్లే ప్రగతి లేకుండా పోయిందని అందులో పేర్కొన్నారు.

★ ఐటీడీఏ పరిధిలోని ఉద్యోగికి బదిలీ అయినా.. ఆ స్థానంలో మరొకరిని నియమించకుంటే ఐటీడీఏ పీవో అనుమతి లేకుండా ఉన్నవారిని రిలీవ్ చేయకూడదనే నిబంధన ఉంది. అందుకు భిన్నంగా కురుపాంలో సహాయ ఇంజినీర్‌గా పనిచేస్తున్న ఎం.సూర్యకుమార్‌ను విధుల నుంచి రిలీవ్ చేసి, బదిలీ ఉత్తర్వులను అమలుచేశారని తెలిపారు.

★ పీఎం జన్‌మన్ పథకం కింద రూ.33.73కోట్లతో మంజూరైన 34.77 కి.మీ. రహదారుల ప్రగతి అధ్వానంగా ఉందని పీవో నివేదించారు.

వసూళ్లపై కలెక్టర్‌కు ఫిర్యాదులు

పాలకొండ పీఆర్ డివిజన్‌లో వసూళ్లు జరుగుతున్నాయని, నగదు ఇవ్వకుంటే బిల్లులు అప్‌లోడ్ చేయడంలేదని వీరఘట్టం మండలానికి చెందిన వెండర్లు గతేడాది అక్టోబరులో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఎక్కడెక్కడ జాప్యం జరుగుతుందో అందులో వివరించారు. వీటన్నింటి ఆధారంగా కార్యనిర్వాహక ఇంజినీర్‌ను ప్రభుత్వానికి సరెండర్ చేశారు. పాలకొండ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్‌గా పనిచేస్తున్న రాధారాణికి కార్యనిర్వాహక ఇంజినీరుగా బాధ్యతలు అప్పగించినట్లు జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి వీఎస్ నగేష్ చెప్పారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

తొలిరోజు 566 మంది గైర్హాజరు

పట్టణంలోని ఓ కేంద్రంలోపరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. తొలిరోజు ఉదయం 8.30 గంటలకే విద్యార్థులు కేంద్రాలకు చేరుకున్నారు. జిల్లావ్యాప్తంగా 33 కేంద్రాలు ఏర్పాటు చేశారు. 9,009 మందికి గానూ 8443 మంది హాజరయ్యారని డీఐఈవో వై. నాగేశ్వరరావు తెలిపారు. జనరల్ విభాగంలో 5,873మంది, వృత్తి విద్యా కోర్సులకు సంబంధించి 2,570మంది పరీక్ష రాశారు. పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ప్రభాకర రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. సౌకర్యాలు, హాజరును పరిశీలించారు.

విన్నపాలు వినవలె.. వింతవింతలు

పీజీఆర్ఎస్‌కు 103 వినతులు

పార్వతీపురం, న్యూస్‌టుడే: క్షేత్రస్థాయిలో సిబ్బంది పనులను ఎంత తేలికగా తీసుకుంటున్నారో ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీలను పరిశీలిస్తే అర్థమవుతుంది. క్షేత్రస్థాయిలో సిబ్బంది నిర్వాకం వల్ల సమస్యలు పెరుగుతున్నాయి. అధికారుల చుట్టూ ప్రదక్షణలు తప్పని పరిస్థితులు ఎదురుతున్నాయి. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ ప్రభాకరరెడ్డి, డీఆర్వో హేమలత, డీఆర్‌డీఏ పీడీ సుధారాణి, ఎస్‌డీసీ దిలీప్‌కిరణ్ వినతులు స్వీకరించారు. మొత్తం 103 మంది అర్జీలు అందజేశారు.

రక్షితనీటిని అందించాలని కోరుతున్న వల్లరిగుడబ గ్రామస్థులు

‘చంపేశారు’పొండి!

మక్కువ మండలం సరాయివలసకు చెందిన ఎస్. సింహాచలం తల్లి అప్పమ్మకు భూమి ఉంది. ప్రభుత్వం ఇటీవల రైతులకు అందజేసిన అన్నదాత సుఖీభవ కోసం రైతుల వివరాలను సమర్పించిన సమయంలో రైతు మరణించినట్లు అప్‌లోడ్ చేశారు. దీంతో అన్నదాత సుఖీభవ సొమ్ము రాలేదు. పట్టాదారు పాసుపుస్తకం ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. తల్లి మరణించినట్లు రికార్డులో నమోదు కావడం వల్ల తాను ఎదుర్కొంటున్న సమస్యలను సింహాచలం సోమవారం పీజీఆర్ఎస్‌లో అధికారుల ముందు ఏకరువు పెట్టారు. సచివాలయంలో వ్యవసాయ సిబ్బంది చేసిన నిర్వాకానికి తాను ఇబ్బంది పడుతున్నట్లు వాపోయారు.

‘ఆధార్’మే లేదు

సాలూరు మండలం ఎగువడాగరవలసలో పిల్లలు ఎవరికీ ఆధార్ నమోదు కాలేదని పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీనివల్ల ఏ పథకానికీ అర్హులు కాలేని పరిస్థితి. అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు కావాలన్నా, ఇదితప్పనిసరి కావడంతో ఇబ్బంది వస్తోంది. కొందరికి జనన ధ్రువపత్రాలు ఉన్నాయని, మరికొందరికి అవీ లేక అడ్డంకిగా మారుతోంది. దీంతో గ్రామంలో పిల్లల ఆధార్ నమోదుకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయాలని యంత్రాంగాన్ని కలెక్టర్ ఆదేశించారు.

మూడేళ్లుగా పింఛను కోసం తిరుగుతున్నా..

పింఛన్ల కోసం మూడేళ్లుగా కాళ్లరిగేలా తిరుగుతున్నా ఫలితం లేకపోతోందని, మంజూరు చేయాలని అయిదుగురు దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రాగానే సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ సుధారాణి సూచించారు.

చెరువునీరే తాగుతున్నాం..

గరుగుబిల్లి మండలం వల్లరిగుడబ గ్రామస్థులు తమకు రక్షిత నీరు అందించాలని పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం సమర్పించారు. చెరువు నీరే దిక్కవుతోందని, తామరతంపర వల్ల జలం కలుషితమై పచ్చకామెర్లు, ఇతర వ్యాధుల బారిన పడి అనారోగ్యానికి గురవుతున్నామని మహిళలు పేర్కొన్నారు. గొట్టపు బావుల్లో మంచి నీరు లభించడం లేదన్నారు.

◆ తోటపల్లి జలాశయం పరిధిలో పలు చోట్ల తలుపులు లేకపోవడంతో పాత ఆయకట్టు నుంచి నీరు వృథా అవుతోందని పలువురు రైతులు ఫిర్యాదు చేశారు.

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

చీపురుపల్లి, గ్రామీణం, విజయనగరం అర్బన్: విజయనగరం జిల్లా రావివలస పంచాయతీలో ఈ నెల 28న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటించనున్న నేపథ్యంలో కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి సోమవారం ఏర్పాట్లు పరిశీలించారు. జేసీ సేధుమాధవన్, ఇతర అధికారులతో కలిసి పైలపేట, రావివలస గ్రామాలను సందర్శించారు. గ్రామ సమీపంలో ఉన్న లేఅవుట్ స్థలంలో హెలీప్యాడ్ ఏర్పాటు, నియోజకవర్గ స్థాయి తెదేపా కార్యకర్తల సమావేశ వేదిక, బీటీ రహదారికి ఆనుకుని ఉన్న స్థలంలో గ్రామ సభ నిర్వహణపై అధికారులతో చర్చించి ప్రాథమికంగా నిర్ణయించారు. ముఖ్యమంత్రి గ్రామంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయనున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని పైలపేట, రావివలస గ్రామాల్లో ఎక్కడ నిర్వహించాలనే అంశంపై సమాలోచన చేస్తున్నారు. ఏర్పాట్లపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ మాట్లాడుతూ.. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకూడదన్నారు. ముఖాముఖి, ప్రజా వేదిక వద్ద మూడు వేల మంది కూర్చునేలా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.

సూర్యఘర్ ప్రజలకు చేరువ చేయాలి

పార్వతీపురం, న్యూస్‌టుడే: ప్రతి సహాయ ఇంజినీరు తమ పరిధిలో నెలలో నలుగురు విద్యుత్తు వినియోగదారులను పీఎం సూర్యఘర్ పథకాన్ని వినియోగించే దిశగా నడిపించాలని కలెక్టర్ ప్రభాకరరెడ్డి ఆదేశించారు. జిల్లాలో సూర్యఘర్ ప్రగతిపై ట్రాన్స్‌కో ఎస్ఈ మల్లికార్జునరావుతో కలిసి ఆయన సమీక్షించారు. జిల్లాలో 11,835 మంది ఈ పథకం కోసం దరఖాస్తు చేస్తే ఇప్పటికి 1,504 ఇళ్లపై ఫలకాలను అమర్చినట్లు పేర్కొన్నారు. మరో 81 యూనిట్ల అమరికను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సౌరశక్తి ఆధారిత విద్యుత్తుతో లాభాలను వివరించి, సూర్యఘర్ పథకం ప్రజలకు చేరువ చేయాలన్నారు. సోలార్ మిత్రలుగా 50 మంది మహిళలను జిల్లాలో ఎంపిక చేశామని, వారి సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ విద్యుత్తు వినియోగదారులకు సంబంధించి సౌర విద్యుత్తు అందించేందుకు 14,110 మందిని గుర్తించామన్నారు. డివిజనల్ ఇంజినీర్లు, ఏడీఈలు, వెండర్లు పాల్గొన్నారు.

హాయ్ అంటే హాల్ టికెట్

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో మార్చి 2 నుంచి జరగనున్న ఓపెన్ స్కూల్ ఇంటర్ పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్లను వాట్సప్, మన మిత్ర ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని డీఈవో బ్రహ్మాజీరావు ఒక ప్రకటనలో తెలిపారు. సమీపంలోని స్టడీ కేంద్రంలోనూ పొందవచ్చన్నారు. ఈనెల 20 నుంచి అందుబాటులో ఉంచామన్నారు. వాట్సప్ నంబర్ 95329 00009కి హాయ్ అని సందేశం పంపి, అందులో విద్యాశాఖకు సంబంధించిన సేవలు ఎంచుకోవాలి. ఏపీ ఓపెన్‌స్కూల్ ఇంటర్‌మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్, మార్చి-2026 హాల్ టికెట్‌ను ఎంచుకోవాలి. విద్యార్థి అడ్మిన్ నంబరు, పుట్టిన తేదీ నమోదు చేస్తే హాల్ టికెట్ డౌన్‌లోడ్ అవుతుంది.

(c) eenadu

పోలిపల్లి పైడితల్లి జాతర

రాజాం, పట్టణం: రాజాం పట్టణంలోని పోలిపల్లి పైడితల్లి శత జాతర మహోత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రధానార్చకుడు సూర్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. తల్లిని పుష్పాలతో అలంకరించారు. పట్టణంలో 25 సీసీ కెమెరాలు, డ్రోన్‌తో నిఘా పెట్టినట్లు సీఐ కె.అశోక్‌కుమార్ తెలిపారు. అయిదుగురు సీఐలు, 11 మంది ఎస్సైలు, మరో వంద మంది కానిస్టేబుల్స్‌తో షిఫ్టుల వారీగా సేవలు అందిస్తున్నారు.

అలంకరణలో పైడితల్లి

కనకమహాలక్ష్మి జాతరలో సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిస్తున్న భక్తజనం

చీపురుపల్లి.. జనసంద్రం

చీపురుపల్లి, గ్రామీణం: చీపురుపల్లి జనసంద్రమైంది. కనకమహాలక్ష్మి జాతరకు సోమవారం రాత్రి భక్తులు పోటెత్తారు. చీపురుపల్లి- లావేరు రహదారి కిక్కిరిసింది. విద్యుత్తు దీపాలంకరణ ఆకట్టుకుంది. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

అమ్మవారికి సమర్పించిన సారె

ఘనంగా ఎల్లమ్మ తొలేళ్లు

విజయనగరంలోని మహారాజా ప్రభుత్వ సంగీత కళాశాల కూడలిలో కొలువుదీరిన ఎల్లమ్మ తల్లి సిరుల మహోత్సవం సోమవారం ఘనంగా ఆరంభమైంది. తొలిరోజు తొలేళ్లు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించారు. సాయంత్రం జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. మంగళవారం సిరిమానోత్సవం జరగనుంది. ఈమేరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటీ తెలిపింది. ● గంట్యాడ, బుడతనాపల్లి గ్రామాల్లో ఎల్లమ్మతల్లి జాతరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం అమ్మవారి జంగిడిని ఊరేగించారు. – న్యూస్‌టుడే, విజయనగరం కంటోన్మెంట్, గంట్యాడ గ్రామీణం

పూజలందుకుంటున్న అమ్మవారు

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శన

ప్రత్యేక కోర్టు నిర్వహించాలి

మాట్లాడుతున్న రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నాగేశ్వరరావు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: అగ్రిగోల్డ్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటు చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు, సీపీఐ కేంద్ర కార్యవర్గ సభ్యుడు ఎం.నాగేశ్వరరావు కోరారు. సోమవారం పార్వతీపురంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. అగ్రిగోల్డ్ మూతపడినప్పటి నుంచి రూ.20 వేల లోపు కట్టిన లబ్ధిదారుల్లో 10.43 లక్షల మందికి రూ.916 కోట్లు ఇప్పించగలిగామన్నారు. ప్రత్యేక కోర్టులో ఇంకా 12 వేలకు పైగా కేసులున్నాయన్నారు. యాజమాన్యం చేతిలో ఉన్న బినామీ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండు చేశారు. ప్లాట్లు, భూములను బాధితులకు పంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కువ మొత్తం కట్టిన తొమ్మిది లక్షల మందికి రూ.3 వేల కోట్లు ఇవ్వాల్సి ఉందన్నారు. వీరిలో 600 మందికిపైగా బాధితులు ఇబ్బందులతో మరణించారని వెల్లడించారు. మార్చి 2న విజయవాడలో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు, గెంబలి శ్రీనివాసరావు, సీపీఐ నాయకులు కె.మన్మథరావు, కుమార్ పాల్గొన్నారు.

కబ్జాదారుడికి పోలీసు అండ!

విజయనగరం అర్బన్, ఉడాకాలనీ, న్యూస్‌టుడే

తమ స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న ఓ వ్యక్తికి పోలీసులు అండగా నిలిచి బెదిరిస్తున్నారని విజయనగరంలోని దాసన్నపేటకు చెందిన వరలక్ష్మి, పి.లక్ష్మి, పి.దేవి, డి.ఊర్మిళ తదితరులు వాపోయారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. సర్వే నంబరు 7/13లో 12.50 సెంట్లు, 8/30లో 7 సెంట్ల భూమి ఉందని, పోలీసుల అండతో ఓ వ్యక్తి ఆక్రమణకు యత్నిస్తున్నారని ఆరోపించారు. న్యాయం చేయాలని కోరారు.

మ్యుటేషన్ కోసం తిప్పుతున్నారు

వారసత్వ భూముల మ్యుటేషన్ కోసం రెవెన్యూ అధికారులు తనను ఏడాది కాలంగా తిప్పుతున్నారని వంగర మండలం రుషింగి గ్రామానికి చెందిన కొప్పర కృష్ణారావు ఫిర్యాదు అందించారు. 93 సెంట్లు వారసత్వంగా తనకు దక్కాల్సి ఉండగా.. ఆన్‌లైన్‌లో మార్పు జరగలేదన్నారు. కారణాలు చెప్పకుండానే దరఖాస్తులను తిరస్కరిస్తున్నారని వాపోయారు.

232 అర్జీలు..

కలెక్టరేట్‌లో జరిగిన పీజీఆర్‌ఎస్‌కు 232 అర్జీలు అందాయి. అత్యధికంగా రెవెన్యూ...

వినతిపత్రాలు చూపిస్తున్న దాసన్నపేట వాసులు

...ఖకు 123 వినతులు వచ్చాయి. డీఆర్డీఏ- 22, పంచాయతీ- 21, విద్యుత్తు- 08, పురపాలక- 05, గృహనిర్మాణం- 04, వైద్యం- 07, సచివాలయం- 04, ఇతర విభాగాలకు మిగిలినవి అందాయి. జిల్లా రెవెన్యూ అధికారి ఇ.మురళి, ఆర్డీవో కీర్తి, ప్రత్యేక ఉప కలెక్టర్లు పాల్గొన్నారు.

సొంతవాళ్లే స్థలం సొంతం చేసుకున్నారు

ఈ అవ్వ పేరు బొడ్డు ఆదిలక్ష్మి. పాలకొండ సమీపం బొడ్డ మాసింగి. తనకు రావాల్సిన స్థలాన్ని ఆక్రమించుకున్నారని సోమవారం పార్వతీపురంలోని కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి పీజీఆర్‌ఎస్‌లో ఫిర్యాదు చేశారు. తన పుట్టింటి వాళ్లు పసుపు, కుంకుమ కింద ఆడపిల్లకు రెండు ఎకరాల భూమిని రాసిచ్చారు. అందులో తన వాటాను అక్క, బావలకు ఇచ్చింది. దానికి బదులు వాళ్లు బొడ్డ మాసింగిలో 11 సెంట్ల స్థలాన్ని అప్పగించారు. సొంతవాళ్లే కదా అని ఎప్పుడూ అడగలేదు. అక్క, బావ చనిపోవడంతో వారి మనవడు వరుస అయ్యే వ్యక్తి ఈ భూమిని కబ్జా చేశారని ఆరోపించారు. తనకు న్యాయం చేసి అప్పగించాలని కోరారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం

ఆదిలక్ష్మి

28 నుంచి పోటీలు.. బాబామెట్ట: రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్(వెటరన్) ఛాంపియన్‌షిప్ పోటీలు ఈనెల 28 నుంచి మార్చి 4 వరకు విజయనగరంలోని డీఎస్‌ఏ ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు జిల్లా బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడు కేపీ.నాయుడు తెలిపారు.

పనులు చేస్తారా.. రద్దు చేయాలా?

న్యూస్‌టుడే, బొబ్బిలి

'నిధులు చెల్లిస్తున్నా.. జలాశయాల ఆధునికీకరణ పనులు చేయడం లేదు. సీజన్ వచ్చినా స్పందన లేదు.. వెంటనే ప్రారంభించకుంటే కాంట్రాక్ట్ రద్దు చేస్తాం..' అంటూ జైకా పనులు ప్రారంభించని గుత్తేదారుకు అధికారులు సోమవారం నోటీసులు జారీ చేశారు. ఉమ్మడి జిల్లాలోని వెంగళరాయ, పెదంకలాం ప్రాజెక్టుల పరిధిలో కొంత మేర జైకా నిధులతో నిర్మాణాలు చేపట్టారు. పెద్దగెడ్డ, వట్టిగెడ్డ బిల్లులు చెల్లించకపోవడంతో ప్రారంభం కాలేదు. దాదాపు ఏడేళ్ల క్రితమే పనులు 30 శాతం కూడా జరగలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక బిల్లులు చెల్లించినా గుత్తేదారు ముందుకు రాలేదు.

వెంగళరాయసాగర్ కుడి ప్రధాన కాలువలో నిలిచిన లైనింగ్ పనులు

బిల్లులు చెల్లించినా

జైకాలో వెంగళరాయ సాగర్ ఆధునికీకరణకు రూ.63.50 కోట్లు మంజూరయ్యాయి. 'హెడ్‌వర్క్స్' మరమ్మతులు, అక్విడక్ట్స్, జలాశయానికి రక్షణగోడ, రెగ్యులేటర్ లీకుల నియంత్రణ, విద్యుత్తు సౌకర్యం, తూములు, షట్టర్ల ఏర్పాటు పనులు జరగాలి. హెడ్‌వర్క్స్ పనులు చేపట్టారు. కుడి ప్రధాన కాలువలో 2 కి.మీ., ఎడమ ప్రధాన కాలువలో 500 మీటర్ల లైనింగ్ మాత్రమే జరిగింది. గోముఖి నదిపై ఎడమ ప్రధాన కాలువలో అక్విడక్ట్, కుడి కాలువ పరిధిలో సీతానగరం, బొబ్బిలి మండలాల్లో పనులు ప్రారంభించారు. రూ.7 కోట్ల మేర బిల్లులు చెల్లించారు. పెదంకలాం జలాశయానికి రూ.17.30 కోట్లు మంజూరు చేశారు. అక్కడక్కడా పూడిక తీశారు. గేట్ల లీకులను సరిచేశారు.

ఉన్నతాధికారులకు నివేదించాం.. పెండింగ్‌లో ఉన్న పనులు ప్రారంభించాలని గుత్తేదారును ఆదేశించాం. నోటీసులు కూడా జారీ చేశాం. ఉన్నతాధికారులకు వీటి పురోగతి తెలియజేశాం. స్పందించకపోతే రద్దు చేసేందుకు సిఫార్సు చేస్తాం. రైతులకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపడతాం. – అప్పారావు, ఎస్‌ఈ, జలవనరులశాఖ

విస్మరించారు...

పెద్దగెడ్డ జలాశయానికి రూ.28.18 కోట్లు మంజూరు కావడంతో ఆధునికీకరణ ప్రారంభించారు. గేట్ల మరమ్మతులు, లైనింగ్, షట్టర్ల అమరిక, సైఫాన్ల నిర్మాణం, మట్టికట్టను పటిష్ఠం చేయాలి. సుమారు రూ.2.50 కోట్ల విలువైన పనులు జరిగాయి. మిగిలినవి ప్రారంభం కాకపోవడంతో శివారు ఆయకట్టుకు నీరందని పరిస్థితి. కాలువ పిచ్చిమొక్కలతో నిండింది. ● వట్టిగెడ్డ జలాశయానికి రూ.44.85 కోట్లు మంజూరవగా, స్పిల్‌వే వద్ద గేట్ల మరమ్మతులు చేపట్టారు. కాలువల పరిధిలో లైనింగ్, సైఫాన్లు చేపట్టాలి. కొన్నిచోట్ల మట్టి గట్టు పటిష్ఠం చేయాలి. చేసిన వాటికి సుమారు రూ.2 కోట్ల మేర బిల్లులు చెల్లించాలి.

గాత్రం.. రమణీయం

ఆయనో హోంగార్డు. పేరు బౌరోతు వెంకటరమణ. స్వగ్రామం వంగర మండలం కోణంగిపాడు. వంగర పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్నారు. విధుల్లో భాగంగా రాజాంలోని పోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతరలో ఉన్నారు. ఆదివారం రాత్రి ప్రముఖ గాయకులు ధనుంజయ్, శ్రీలత తదితరుల ఆధ్వర్యంలో సంగీత విభావరి జరిగింది. పాడేందుకు అవకాశం ఇవ్వాలని కోరగా.. గ్రామీణ సీఐ ఉపేంద్ర సహకారంతో వేదికపైకి వెళ్లారు. అంతే 'శ్రీతుంబర నారద నాదామృతం' గీతాన్ని అలవోకగా పాడి శ్రోతలను అలరించారు. – న్యూస్‌టుడే, రాజాం

పాట పాడుతున్న బౌరోతు వెంకటరమణ

గడువులోగా అర్జీల పరిష్కారం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: వినతులను గడువులోగా పరిష్కరించాలని, అన్న క్యాంటీన్లలో ఆహార నాణ్యత పెరగాలని కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి సిబ్బందికి సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఏకీకృత సర్వే, సచివాలయాల తనిఖీ, బోద వ్యాధి నివారణ కార్యక్రమంపై సూచనలు చేశారు. ● జాతీయ ఆరోగ్య మిషన్ అదనపు కార్యదర్శి పట్నాయక్ దిల్లీ నుంచి నిర్వహించిన దూరదృశ్య సమావేశంలో కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు. జేసీ సేధు మాధవన్, డీఆర్వో ఇ.మురళీ, సీపీవో బాలాజీ ఆయనతోపాటు ఉన్నారు.

1/70 చట్టంతో గిరిజన భూములకు రక్షణ

దిలీప్ చక్రవర్తి

పార్వతీపురం, న్యూస్‌టుడే: పార్వతీపురం, సీతంపేట ఐటీడీఏల పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల భూములకు చట్ట పరిధిలో రక్షణ కల్పించే దిశగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని గిరిజన సంక్షేమ ఉపకలెక్టరు దిలీప్ చక్రవర్తి చెప్పారు. సోమవారం 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. గిరిజన ప్రాంతంలో భూములు అన్యాక్రాంతం కాకుండా చట్టం ప్రత్యేక రక్షణ కల్పిస్తుందని పేర్కొన్నారు. 1970లో వచ్చిన 1/70 చట్టం ద్వారా గిరిజన భూములపై ఆ ప్రాంత వాసులకే హక్కులు ఉంటాయని చెప్పారు. జిల్లాలో 79 మంది గిరిజనేతరులు 512.47 ఎకరాల భూమిపై హక్కు దాఖలు పడిందన్నారు. వీరికి ప్రభుత్వం నిర్దేశించిన తేదీ కంటే ముందు నుంచి భూమిపై హక్కు ఉందని నిరూపించుకున్న నేపథ్యంలో దశాబ్దాల క్రితం పరిష్కారహక్కులు పొందారని చెప్పారు.

పెండింగ్‌లో 72 కేసులు..

స్థలాల పరిరక్షణలో భాగంగా ఈ ఏడాది జనవరి 31 వరకు 1,595 కేసులు నమోదయ్యాయని చెప్పారు. ఇందులో 2025 డిసెంబరు 31 నాటికే 1,523 పరిష్కరించామన్నారు. ఇందులో గిరిపుత్రులకు అనుకూలంగా 1085 కేసులకు సంబంధించి 5,898.25 ఎకరాలు దాఖలు పడేలా తీర్పులు వచ్చాయన్నారు. 1084లో తిరిగి అప్పగించినట్లు చెప్పారు. ఇంకా గిరిజనసంక్షేమ ఎస్‌డీసీ పరిశీలనలో 72 కేసులున్నాయని, విచారిస్తున్నట్లు పేర్కొన్నారు. గిరిజనుల భూములు ఎక్కడైనా అన్యాక్రాంతమైతే ఫిర్యాదు చేయవచ్చన్నారు.

రోడ్డు ప్రమాదంలో వలస కూలీ దుర్మరణం

గుమ్మలక్ష్మీపురం, అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: బతుకుదెరువు కోసం జిల్లా దాటి వచ్చిన ఆ కుటుంబంలో అతి వేగం తీరని శోకాన్ని నింపింది. అనపర్తి మండలం పులగుర్త శివారున జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ఇద్దరికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలం రేగడి గ్రామానికి చెందిన పువ్వాల కైలాష్(25) ఉపాధి నిమిత్తం మండపేట మండలం అర్తమూరులోని ఓ డైరీ ఫారంలో పనిచేసేవారు. అతనికి భార్య, ముగ్గురు సంతానం. ఆదివారం రాత్రి చెల్లూరులో పనిచేస్తున్న తన భార్య సంతు వద్దకు ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. అదే సమయంలో మాచవరానికి చెందిన రామకృష్ణారెడ్డి, దివ్యజ్యోతి దంపతులు తమ వాహనంపై పని నిమిత్తం మండపేట వెళుతున్నారు. కైలాష్ అతి వేగంగా ముందున్న మరో వాహనాన్ని ఓవర్ టేక్ చేస్తూ పులగుర్త సమీపానికి వచ్చేసరికి వీరి వాహనాన్ని ఢీకొట్టి తీవ్రగాయాలతో అక్కడికక్కడే మరణించగా రామకృష్ణారెడ్డి, దివ్యజ్యోతి దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అనపర్తి ఎస్సై దుర్గా ప్రసాద్ తెలిపారు.

అదుపుతప్పి యువకుడి మృతి

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై ద్విచక్రవాహనం అదుపు తప్పి బోల్తా కొట్టడంతో యువకుడు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడిన ఘటన పూసపాటిరేగ మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం మెట్టక్కివలసకు చెందిన అల్లాడ శేఖర్(28), ఎ.రాజ్‌కుమార్ బైక్‌పై విశాఖకు వెళ్తుండగా కందివలస గెడ్డ వద్ద వీరి ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పింది. దీంతో శేఖర్ అక్కడికక్కడే మృతి చెందగా, రాజ్‌కుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడ్ని చికిత్స నిమిత్తం శ్రీకాకుళంలోని జిల్లా ఆసుపత్రికి తరలించారు. రణస్థలం, పూసపాటిరేగ పోలీస్ స్టేషన్ల సిబ్బంది వివరాలు సేకరిస్తున్నారు.

స్నేహమనే మాటలో చెరో అక్షరం మనం

వారంతా అరవై ఏళ్ల కిందట చీపురుపల్లి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు. ఉద్యోగ రీత్యా వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడ్డారు. ఆరు దశాబ్దాలు గడిచినా వారిమధ్య స్నేహ బంధం మాత్రం వీడలేదు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందంలో మునిగిపోయారు. పరస్పరం ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జీవిత అనుభవాలను పంచుకున్నారు. చీపురుపల్లిలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఇందుకు వేదికైంది. ఇక్కడ 1964-65 నుంచి 68-69 విద్యా సంవత్సరాల మధ్య చదువుకున్న అయిదు బ్యాచ్‌లకు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం సందడిగా జరిగింది. కార్యక్రమానికి 65 మంది హాజరయ్యారు. పూర్వ విద్యార్థి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎంవీఎస్‌ఎన్.రాజు అధ్యక్షత వహించారు. అప్పటి ఉపాధ్యాయులు పి.ఆనందసాగర్, బి.ఉమామేశ్వరరావు, ప్రస్తుత హెచ్‌ఎం డి.ఉమామహేశ్వరిని ఘనంగా సత్కరించారు. – న్యూస్‌టుడే, చీపురుపల్లి

ఆనందసాగర్‌ను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

సమస్యల పరిష్కారానికి అంగన్‌వాడీల ఆందోళన

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వి.రమణ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.ప్రభావతి డిమాండు చేశారు. సోమవారం విజయనగరంలోని కలెక్టరేట్ వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనాలు ఇవ్వాలని, మినీ కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని కోరారు. ప్రభుత్వం స్పందించకుంటే మార్చి 2న చలో అమరావతికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

విజయనగరంలోని కలెక్టరేట్ వద్ద రిలే నిరాహార దీక్షలో కార్యకర్తలు, ఆయాలు

EENADU
Classifieds

HEALTH & CARE

NEURO

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్
Dr.Nirmala Vangapandu
M.D.(Gen.Med) DM (Neuro) JIPMER
Specialist in Brain & Nerve Problems
& General Physician
మెదడు, నరములు & వెన్నెముక వ్యాధి నిపుణులు
R.T.C.కాంప్లెక్స్ ఎదురుగా, INOX మల్టీప్లెక్స్ వెనుక వైపు, VZM
FOR APPOINTMENT : 63054 71147

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

REAL ESTATE

FLAT FOR SALE

VZM టౌన్ ఉడా కాలనీ సాయిబాబా గుడి దగ్గర గోపాల్ ఎన్‌క్లేవ్ గ్రూప్ హౌస్‌లో 1200 Sft 2BHK ఫ్లాట్ అన్ని సౌకర్యాలతో ఫర్ సేల్. ✆ 9985648460.

JOBS

Haier Exclusive Service Centerలో M.S.ఆఫీస్ సాఫ్ట్ స్కిల్స్ అనుభవజ్ఞులైన Female కావలెను. VZM ✆ 9381973800.

VZM, కోట జంక్షన్, DTDC కొరియర్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (F) కావలెను. 3.00 to 9.30, జీ: 8,500/- Con: 9885980790.

శ్రీశ్రీ ఇనిస్టిట్యూట్‌లో పనిచేయుటకు తెలుగు & ఇంగ్లీష్ DTP / Photoshop / Online work వచ్చిన కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 8919954196, 6304043376.

విజయనగరం జిల్లాలో గల శ్రీరామ్ గ్రూప్ రాజాం పరిధిలోగల రూరల్ & అర్బన్ ప్రాంతాల్లో Incharges & BDE's కావలెను. Any డిగ్రీ or డిప్లొమా కలిగి ఉండాలి. మంచి Salary, PF, ESI, Yearly బోనస్ 28,000/- కలవు. అర్బన్ బ్రాంచెస్‌లో Executive Trainee (MBA or PG) (20,000) అందరికీ వయసు 36 సం.రాలు లోపు కలిగి ఉండి, మంచి అనుభవం ఉన్నవారికి మంచి శాలరీ, ప్రాధాన్యత కలదు. Products, కలెక్షన్స్, డిపాజిట్స్, చిట్స్, లైఫ్ ఇన్సూరెన్స్ ✆ 9849824071.

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే మొదటినెల 5వేలు కమీషన్. వర్కర్స్ జీ:15K, ఫ్రీవసతి,ఫుడ్. 8121541212

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /-
(GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

స్టేషన్ల చుట్టూ తిప్పించొద్దు

సమస్యలు వింటున్న ఎస్పీ మాధవరెడ్డి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ఫిర్యాదుదారులు పదేపదే పోలీసు స్టేషన్ల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని, సత్వరమే సమగ్ర దర్యాప్తు చేపట్టి చట్టపరిధిలో చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ మాధవరెడ్డి ఆదేశించారు. సోమవారం పార్వతీపురంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో పీజీఆర్‌ఎస్ నిర్వహించారు. బాధితులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. భార్యాభర్తల గొడవలు, అన్నదమ్ములు, బంధువుల ఆస్తి తగాదాలు, అత్తింటి వేధింపులు, అధిక వడ్డీలు, ప్రేమ పేరిట మోసాలు, కుటుంబ కలహాలపై అర్జీలు ఎక్కువ ఉన్నాయి. దర్యాప్తు చేసి వాస్తవమైతే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మొత్తం తొమ్మిది వినతులు వచ్చాయి. డీసీఆర్బీ సీఐ ఆదాం, ఎస్సై రమేష్ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

మాధవీదేవిది హత్యే?

కుటుంబ సభ్యుల ఆరోపణ

బొబ్బిలి, న్యూస్‌టుడే: మాధవీదేవికి ఆత్మహత్య చేసుకునేంత ఇబ్బందులు లేవని, భర్త నరేష్ ఆమెను హత్య చేసి ఉంటాడని బొబ్బిలిలోని కుమ్మరివీధికి చెందిన ఆమె పిల్లలు నవదీప్‌సింగ్, సహస్ర, తల్లి లక్ష్మి, సోదరి ప్రసన్న ఆరోపించారు. సోమవారం స్థానికంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాధవి చనిపోయిన తర్వాత అతను ఫోన్ చేయడం, నిద్రపోయాను ఏం జరిగిందో తెలియదని చెప్పడం చూస్తే పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. బావే తమ అక్కను హత మార్చాడని మాధవీదేవి సోదరి ఆరోపించారు. అతన్ని ప్రేమించి పెళ్లి చేసుకుందని, కొన్నాళ్లు బాగానే ఉన్నారని పేర్కొంది. తర్వాత నిత్యం మద్యం తాగుతూ వేధించడం దగ్గరగా చూశామన్నారు. పిల్లలకు దిక్కెవరని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. బాబుకు మరో కొన్నిరోజుల్లో పదో తరగతి పరీక్షలు ఉన్నాయన్నారు. ఆదివారం రాజాం జాతరకు వెళ్తామని ముందురోజు చెప్పిన అక్క.. ఉదయానికే ఇలా విగతజీవిగా కనిపించిందన్నారు. దీనిపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. తమ తండ్రి ఏదో చేసి ఉంటాడని కుమారుడు నవదీప్ కూడా అనుమానం వ్యక్తం చేశాడు. సీఐ నారాయణరావు మాట్లాడుతూ నరేష్ పరారీలో ఉన్నాడని, ఆయన కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

విమానాశ్రయంలో జిల్లా యువతకు ఉపాధి కల్పించాలి

బొబ్బిలి, న్యూస్‌టుడే: భోగాపురంలో త్వరలో ప్రారంభం కానున్న అంతర్జాతీయ విమానాశ్రయంలో జిల్లా యువతకు ఉపాధి కల్పించాలని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. సోమవారం స్థానిక ఎస్‌ఎస్‌ఎస్ డిగ్రీ కళాశాలలో పౌర వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండు టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విమానాశ్రయంతో ప్రత్యక్షంగా 10 వేల మందికి, పరోక్షంగా 20 వేలమందికి ఉపాధి అవకాశాలు అందుతాయన్నారు. అన్‌గ్రౌండు స్టాఫ్, పెయింటర్లు, వెల్డర్లు, ఎలక్ట్రికల్ డ్రైవరు, హౌస్‌కీపింగ్ తదితర విభాగాల్లో స్థానిక యువతకు పని కల్పించి, తగిన శిక్షణ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు సాయి, అనిల్, లక్ష్మునాయుడు, గోపి, తిరుపతిరావు, ప్రభాకరరావు, రామచంద్రరాజు, రమేష్, వాసుదేవరావు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న పౌరవేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	132	234	244

జనగణనకు ముందస్తు కార్యాచరణ

పార్వతీపురం, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది దేశవ్యాప్తంగా జనగణన ప్రారంభం కానుంది. ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలను పూర్తి చేసే దిశగా యంత్రాంగం సన్నద్ధమవుతోంది. దీనికి ముందుగా గృహపంక్తి(హౌస్‌లిస్టింగ్) ప్రక్రియను చేపట్టనున్నారు. ఎన్యూమరేటర్లకు అప్పగించిన ఇళ్ల సంఖ్యల ఆధారంగా పేర్లు నమోదు చేయాల్సి ఉంటుంది. హౌస్ లిస్టింగ్ విధులను నిర్వర్తించే సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలను చేసేందుకు వీలుగా జిల్లా యంత్రాంగం చర్యలు ప్రారంభిస్తోంది. ఏప్రిల్‌లో ఇది జరగనుందని అధికారులు పేర్కొంటున్నారు. దీనిపై ఇప్పటికే పలు సూచనలు, మార్గనిర్దేశం చేస్తూ జిల్లా కలెక్టర్లు, జిల్లా రెవెన్యూ అధికారులకు ప్రత్యేక సమావేశం జరిగింది. ఏప్రిల్, మే నెలల్లో గృహపంక్తిని రూపొందించేందుకు కార్యాచరణ ప్రారంభించే అవకాశం ఉందని డీఆర్వో కె.హేమలత చెప్పారు.

పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు

పార్వతీపురం: జిల్లాలో పదో తరగతి పరీక్షలు నిర్వహించాల్సిన కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో విద్య, ఇతర శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. 68 కేంద్రాల్లో 10,646 మంది విద్యార్థులు రాయనున్నట్లు చెప్పారు. ఎవరికీ అసౌకర్యం కలగకూడదన్నారు. పరీక్షల రోజుల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా ట్రాన్స్‌కో అధికారులు, అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద కట్టుదిట్టమైన భద్రత కల్పించాలన్నారు. బస్సులు క్రమం తప్పకుండా నిర్దిష్ట వేళల్లో తిరిగేలా ఆర్టీసీ అధికారులు చూడాలన్నారు. ఎవరైనా అనారోగ్యానికి గురైతే తక్షణ వైద్యసాయం అందించేలా వైద్య సిబ్బంది, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. డీఈవో బ్రహ్మాజీరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

(c) eenadu

ఎక్కడికక్కడే పేరుకున్న చెత్త

పాలకొండలో శిర్లిపోతన్న, ఎల్లమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నా పారిశుద్ధ్యం మాత్రం అధ్వానంగా ఉంది. కాపువీధి, పెదకాపువీధి కూడలి, కోమటిపేట శివారు, సన్యాసేశ్వర ఆలయం, నెయ్యిలవీధి తదితర చోట్ల రహదారి, కాలువల్లో చెత్త కుప్పలుగా పేరుకుపోయింది. రోజుల తరబడి ఇలానే ఉన్నా తొలగించడం లేదు. దుర్వాసన, దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు వాపోతున్నారు. సిబ్బందితో చెత్త తొలగింపజేస్తామని నగర పంచాయతీ కమిషనర్ రత్నరాజ్ తెలిపారు.

- న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

నిరుపయోగంగా భవనం

సాలూరులోని ఒకప్పటి గ్రామీణ పోలీస్‌స్టేషన్ భవనం ఇది.. పట్టణ నడిబొడ్డున తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఉంది. 2023 నవంబరులో కొత్త భవనాన్ని ప్రారంభించారు. దీంతో పాతదాన్ని రెండేళ్లుగా నిరుపయోగంగా వదిలేశారు. ప్రస్తుతం తహసీల్దారు, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చేవారు ద్విచక్రవాహనాలు నిలిపేందుకు, ఇతర పనులకు ఆ స్థలం వినియోగిస్తున్నారు. దీనిపై సాలూరు రూరల్ సీఐ రామకృష్ణ మాట్లాడుతూ.. భవనంలో కొఠియా పోలీస్‌స్టేషన్‌ను నిర్వహించేందుకు ఉపయోగిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

అంధకారం.. చేసేదెలా ప్రయాణం

పాలకొండ- పార్వతీపురం ప్రధాన రహదారిలో స్థానిక రాయుడు కోనేరు వద్ద అంధకారం అలుముకుంది. కోనేరు గట్టు కూడలి నుంచి అగ్నిమాపక కేంద్రం వరకు వీధి దీపాలు లేవు. రాత్రి సమయాల్లో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించడం లేదు. దీంతో చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని నగర పంచాయతీ కమిషనర్ రత్నరాజ్ తెలిపారు.

– న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

కాలువ వ్యర్థాలమయం

కురుపాంలోని పలు వీధుల్లో కాలువలు పూడికతో నిండి అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. దీంతో దుర్వాసనతో పాటు దోమల బెడద ఎక్కువై ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గౌడు వీధి, శోభాలతదేవి కాలనీ, చర్చి వీధి, వంగరవీధి, ఫైనల్ వీధి, గాంధీనగర్ తదితర వీధుల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. పారిశుద్ధ్యం పనులు పూర్తిస్థాయిలో జరగడం లేదని ఆరోపిస్తున్నారు. పరిశీలించి, పూడికలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో ఉమామహేశ్వరి తెలిపారు.

– న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

ఆదర్శమన్నారు.. అధ్వానంగా మార్చారు

సాలూరులోని రామాకాలనీ పార్కును అభివృద్ధి చేసి ఆదర్శంగా మారుస్తామన్న వైకాపా ప్రభుత్వం పశువుల శాలగా మార్చింది. బొబ్బిలి పట్టణాభివృద్ధి సంస్థ నుంచి 2023లో రూ.50 లక్షలు మంజూరు చేసినట్లు ప్రకటించారు. ఎన్నికల ముందు శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించారు. బిల్లులు రాకపోవడంతో ఆగిపోయాయి. దీంతో ఇలా అధ్వానంగా తయారైంది. ప్రతిపాదనలు చేస్తామని, నిధులొస్తే పనులు చేపడతామని పుర కమిషనర్ రత్నకుమార్ తెలిపారు. – న్యూస్‌టుడే, సాలూరు

గిరిజన మండలంగా ఏర్పాటు చేయాలి

మంత్రి సంధ్యారాణికి వినతి అందిస్తున్న విప్ జగదీశ్వరి, మాజీ ఎమ్మెల్యే

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: కురుపాం మండలంలో ఉన్న నీలకంఠాపురాన్ని ప్రత్యేక గిరిజన మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే, విప్ తోయక జగదీశ్వరి, మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు, గిరిజన సంఘాల నాయకులు సోమవారం గిరిజన సంక్షేమ మంత్రి జి.సంధ్యారాణికి వినతిపత్రం అందించారు. అమరావతిలోని ఆమె ఛాంబర్‌లో మంత్రిని కలిసి గిరిజనుల సమస్యలు, జీవో నంబరు-3పై వివరించారు. మాజీ ఎంపీపీ నీలకంఠేశ్వరరావు, మన్మథ, రామారావు తదితరులు ఉన్నారు.

ఉత్సవాలు ప్రారంభం

పోతురాజు విగ్రహం

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండలో శిర్లిపోతన్న ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వేదపండితులు నాగేశ్వరశర్మ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో కుంకుమార్చనలు, హోమాలను నిర్వహించారు. తిరువీధి వేడుక నిర్వహించారు. మూలవిరాట్ పుట్టకు, పోతురాజు విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. మంగళవారం పెద్దజాతర జరగనున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కె.భీమ తెలిపారు.

ప్రత్యేక పూజలు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: రైతు బజారు సమీపంలోని రాధాకృష్ణ మందిర ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రాధాకృష్ణులను ప్రత్యేకంగా అలంకరించారు. మధ్యాహ్నం ప్రసాద వితరణ చేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

రిలే నిరాహార దీక్షలో నినదిస్తున్న ప్రతినిధులు

పార్వతీపురం గ్రామీణం, కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: అపరిష్కృతంగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ డిమాండు చేశారు. సోమవారం రాష్ట్ర వ్యాప్త రిలే నిరాహార దీక్షల్లో భాగంగా స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద దీక్షలను ప్రారంభించారు. 42 రోజుల సమ్మె సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. అంగన్‌వాడీలకు పెంచిన పనులకు తగిన వేతనం ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ సంఘ జిల్లా కార్యదర్శి జి.జ్యోతి, నాయకులు గౌరీమణి, నాగమణి, వరలక్ష్మి, అన్నపూర్ణ పాల్గొన్నారు. కురుపాంలో రాష్ట్ర అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు పి.సరళకుమారి ఆధ్వర్యంలో చేపట్టారు. సీపీఎం జిల్లా కార్యదర్శి గంగునాయుడు పాల్గొన్నారు. ★ కొమరాడ, పాచిపెంట: కొమరాడలో సంఘ జిల్లా కార్యదర్శి జ్యోతిలక్ష్మి, ఆధ్వర్యంలో జరిగింది. పాచిపెంటలో కె.పార్వతి, దాలమ్మ, సిటూ నాయకులు ఈశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది.

రూ.కోట్లు కోల్పోతున్నా.. కళ్లు తెరవరేం?

ఆర్థిక సంఘ నిధులకు దూరమవుతున్న పట్టణాలు

న్యూస్‌టుడే, సాలూరు, పాలకొండ, గ్రామీణం

పురపాలిక ఆదాయం పెంచి, పట్టణాభివృద్ధికి తమ వంతుగా అధికారులు కృషి చేయాలి. ఆదాయం పెరగక పోగా, వచ్చిన నిధులు సైతం వెనక్కిపోయే పరిస్థితి సాలూరు, పాలకొండ పట్టణాల్లో చోటుచేసుకుంటోంది. వీటి అభివృద్ధి ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. పనుల వసూళ్ల లక్ష్యం చేరక కేంద్రం ఏటా మంజూరు చేసే ఆర్థిక సంఘం నిధులు ఈసారి కూడా రాలేదు.

నిధుల లేమితో అభివృద్ధికి నోచుకోని ఇందిరానగర్ కాలనీ రహదారి

గత ప్రభుత్వ పాలనలో 14వ ఆర్థిక సంఘ నిధులు పుష్కలంగా మంజూరయ్యాయి. కొవిడ్ కష్టాలతో పనుల్లో జాప్యం జరిగిందని కేంద్రం మరో రెండేళ్లు గడువు కూడా ఇచ్చింది. అయినా చేసిన పనులకు బిల్లులు చెల్లించక గుత్తేదారులు ముఖం చాటేశారు. దీంతో పనులు పడకేశాయి. సాలూరు పురపాలికలో రూ.6.35కోట్లు మిగిలిపోగా వాటిలో రూ.2.20కోట్లు వరకు భవిష్యత్తులో వినియోగించే విద్యుత్తు ఛార్జీలకు చెల్లించారు. వీటికీ ఆడిట్ తిప్పలు తప్పడం లేదు. రూ.4.35కోట్లు వెనక్కిపోయాయి.

అక్కడ 2.. ఇక్కడ 6

ఆస్తి పన్ను వసూళ్ల లక్ష్యం చేరక 2024-25 ఆర్థిక సంవత్సరానికి పాలకొండ రూ.కోటి, సాలూరు రూ.4కోట్లు నష్టపోయాయి. ఈ ఏడాది మొదటి విడత నిధులు కేంద్రం విడుదల చేయగా ఇందులో కూడా ఈ రెండు పట్టణాలకు మొండిచెయ్యే చూపింది. సాలూరు రూ.2 కోట్లు, పాలకొండ మరో రూ.కోటి కోల్పోయింది.

హెచ్చరిస్తున్నా..

పన్నుల వసూల లక్ష్యంతోనే కేంద్రం నిధుల మంజూరు ముడిపడి ఉందని అధికారులకు తెలిసినా.. అందుకు తగ్గ చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫలితంగా అభివృద్ధికి అడ్డుకట్ట పడుతోంది. ఓ వైపు పట్టణాలు విస్తరిస్తుంటే.. మరో వైపు నిధుల లేమి వెంటాడుతోంది. ఇటువంటి తరుణంలో రావాల్సిన నిధులు రాక ప్రజలు మౌలిక సదుపాయాలకు దూరమవుతున్నారు. ఒక రెండు దశాబ్దాలుగా పన్నుల బకాయిలు చెల్లించని వాటిపై సమగ్ర విచారణ జరిపి, మృతి చెందిన, డబుల్ ఎసెస్మెంట్‌లను జాబితా నుంచి తొలగించాలి. అలా చేయడం లేదు. మార్చితో గడువు ముగుస్తుందని జనవరిలో ఈ పనులు చేపట్టారు. అదీ నిబంధనలకు విరుద్ధంగా చేసి అభాసుపాలయ్యారు.

లక్ష్యాలు చేరుకునేందుకు కృషి

లక్ష్యాలు చేరేందుకు కృషి చేస్తున్నాం. క్షేత్రస్థాయికి వెళ్లి వసూళ్లు చేస్తున్నాం. ఈ సారి పూర్తి చేసి, నిధులు సాధిస్తాం.

- రత్నరాజ్, రత్నకుమార్ (పాలకొండ, సాలూరు కమిషనర్లు)

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

?: కురుపాం మండలం కిచ్చాడలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రహరీ పనులు మధ్యలో ఆగిపోయాయి. - **శివ, స్థానికుడు** ● గుత్తేదారుకు నిధులు చెల్లించక ఆగాయి. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. **- సత్యనారాయణ, ఎంఈవో**

– న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

?: వెలగవలస పంచాయతీ బిళ్లగుడ్డివలసలో కాలువలు పూడికలతో నిండాయి. **- సత్తెయ్య దొర** ● పరిశీలించి చర్యలు చేపడతాం. **- వెంకటేశ్వర శర్మ, ఉప ఎంపీడీవో.**

– న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం.

?: జోగింపేట కాలనీలోని గొట్టపు బావి మరమ్మతుకు గురవ్వడంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాం. **- లక్ష్మణరావు** ● మరమ్మతు పనులు చేపడతాం. **- పవన్ కుమార్, ఏఈ** – న్యూస్‌టుడే, సీతానగరం

కాలువలు శుభ్రం..

పార్వతీపురం గ్రామీణం: మండలంలోని వెంకంపేట పంచాయతీ మజ్జిగౌరి కాలనీలో కాలువలు శుభ్రం చేశారు. కాలువల్లో చెత్త పేరుకుని మురుగు పారడం లేదు. సమస్యపై ఈనాడులో 'కాలువలు శుభ్రం చేయాలి' శీర్షికతో వార్త ప్రచురితమైంది. స్పందించిన సర్పంచి కృష్ణారావు, సచివాలయ కార్యదర్శి వెంకటనాయుడు సిబ్బందితో శుభ్రం చేయించారు.

చేతి పంపు బాగు

స్పందనకు వందనం

పార్వతీపురం గ్రామీణం: నర్సిపురం పంచాయతీ కారాడవలసలో చేతి పంపు బాగుచేశారు. ఎస్టీకాలనీలోని పంపు పాడై నీటికి ఇబ్బందులు పడుతున్న వైనంపై 'బోరు బాగు చేయాలి' శీర్షికతో 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన ఎంపీడీవో సత్యం ఆదేశాల మేరకు సర్పంచి బంగారమ్మ బాగు చేయించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

కురుపాంలో శంకుస్థాపన చేస్తున్న నాయకులు

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ డైరెక్టర్ కడ్రక మల్లేశ్వరరావు అన్నారు. సోమవారం కురుపాం మండలంలో పలు పనులకు శంకుస్థాపన చేశారు. కొండలేవిడి నుంచి కొనపాడుకు రూ.3 కోట్లు, గాంధీనగర్ నుంచి డి.భారామణికి రూ.2.6కోట్లతో రోడ్లు నిర్మించనున్నట్లు చెప్పారు. బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంజిత్‌కుమార్, ఏఎంసీ ఛైర్మన్ కళావతి పాల్గొన్నారు. ★ పార్వతీపురం గ్రామీణం: రూ.కోటితో నిర్మిస్తున్న పాత డీకే పట్నం-గడబవలస రోడ్డు పనులను రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జీవీ నాయుడు ప్రారంభించారు. * వెంకంపేట పంచాయతీలో రూ.4లక్షలతో సీసీ రోడ్డు, కాలువ పనులు తెదేపా యువ నేత రవికుమార్ ప్రారంభించారు.

ప్రశాంతంగా మొదటి రోజు పరీక్ష

జియ్యమ్మవలస: చినమేరంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. 642 మందికి 12 మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ జి.శివప్రసాద్ తెలిపారు. ★ సీతంపేట: గిరిజన సంక్షేమ బాలికలు 313 మంది, బాలుర గురుకుల జూనియర్ కళాశాలలో 278 మంది రాశారు. చీఫ్ సూపరింటెండెంట్, ప్రిన్సిపల్ సూర్యకుమారి, కృష్ణమోహన్ తదితరులు పర్యవేక్షించారు. ★ సాలూరు గ్రామీణం: బొడ్డవలసలోని గురుకుల పాఠశాలలో 175 మంది రాశారు.

చినమేరంగి పరీక్షా కేంద్రం నుంచి బయటకు వస్తున్న విద్యార్థులు

సమస్యలపై గళమెత్తిన విప్

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి సోమవారం శాసనసభలో గళమెత్తారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 544 పోస్టులను భర్తీ చేయాలని, జీవో నంబర్-3ను పునరుద్ధరించాలని, జీవీవీకే ఉపాధ్యాయ ఉద్యోగాలను మంజూరు చేయాలని కోరారు. అటవీ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలని, సామాజిక భవనాలు, రచ్చబండల నిర్మాణాలు చేపట్టాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాగునీటి సమస్య తీరిందని, గిరిశిఖర ప్రాంతాల్లో రహదారి నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు.

జీవో-3 పునరుద్ధరణకు చర్యలు

సీతంపేట, న్యూస్‌టుడే: షెడ్యూల్డ్ ప్రాంతంలో జీవో 3 పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడును మన్య ప్రగతి సంస్థ ఛైర్మన్ రవి తెలిపారు. నిమ్మాడలో జరిగిన ఎర్రన్నాయుడు జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం, సీతంపేటలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు పూర్తయ్యేలా చూడాలని కోరామన్నారు.

ఏజెన్సీలో పర్యటన

గుమ్మలక్ష్మీపురం: ఏజెన్సీ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుడు మణికుమార్ సోమవారం పర్యటించారు. సామాజిక ఆసుపత్రి నిర్మించిన సిమెంట్ రహదారి, భద్రగిరి పీటీజీ భవనం పనులు, లక్కగూడలో చెరువులు, రాతికట్టల నాణ్యతలను పరిశీలించారు. వైటీసీలో గర్భిణులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. సర్పంచి గౌరీశంకర రావు ఉన్నారు.

క్షయపై అవగాహన అవసరం

పాలకొండ గ్రామీణం: క్షయ వ్యాధిపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని టీబీ యూనిట్ జిల్లా సమన్వయకర్త పి.వెంకటదుర్గ పేర్కొన్నారు. స్థానిక కళాశాలలో సదస్సు నిర్వహించి వ్యాధి లక్షణాలు వివరించారు. ప్రధాన, ఉప ప్రధానాచార్యులు ఎం.శ్యాంబాబ్, బి.జయమణి పాల్గొన్నారు.

దోమల మందు పిచికారీ

జియ్యమ్మవలస: వనజ గ్రామంలో వైద్యులు సాయి ప్రసన్న, జగదీష్ పర్యవేక్షణలో దోమల మందు పిచికారీ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

రహదారి నిర్మాణానికి భూమి పూజ

వీరఘట్టం: నడిమికెల్ల గ్రామంలో రూ.లక్షతో రహదారి అభివృద్ధి పనులకు తోటపల్లి ప్రాజెక్టు మాజీ ఛైర్మన్ ఎస్.పాండురంగ భూమి పూజ చేశారు. నాయకులు పి.కృష్ణమూర్తి నాయుడు, యు.ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నివారణకు సహకరించాలి

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎంఏ నాయుడు కోరారు. సోమవారం బందలుప్పి, పెదబొండపల్లి, తాళ్లబురిడి ఉన్నత పాఠశాలల్లో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్ తవిటినాయుడు, హరి తదితరులు ఉన్నారు.

మత్తుకు దూరంగా ఉండండి

పాచిపెంట, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ పాంచాలి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం ర్యాలీ నిర్వహించారు. వాటివల్ల కలిగే అనర్థాలను హెచ్ఎం ప్రభాకరరావు, పశు వైద్యులు ప్రియాంక వివరించారు.

అకాల వర్షం

పార్వతీపురం, పట్టణం, గరుగుబిల్లి గ్రామీణం, కొమరాడ, గుమ్మలక్ష్మీపురం: జిల్లా కేంద్రంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో సోమవారం రాత్రి గాలితో కూడిన వర్షం కురిసింది. పార్వతీపురంలో 40 నిమిషాలపాటు జోరువాన కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంటలు పాడవుతాయేమోనని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు.

పొదుపు.. భవితకు మదుపు

న్యూస్‌టుడే, సాలూరు

చిన్న మొత్తాలు పొదుపు, రూ.లక్షల్లో బ్యాంకు లింకేజీ రుణాలు తీసుకున్నారు. వాటిని వ్యాపారం, ఆసక్తి ఉన్న రంగాల్లో మదుపు పెట్టి భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్నారు సాలూరుకు చెందిన మహిళలు. తమతోపాటు మరి కొందరికి ఉపాధి కల్పిస్తూ.. ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నారు.

వ్యాపారంలో రాణిస్తూ..

పట్టణంలోని కొంకివీధికి చెందిన **జి.నిర్మల** పొదుపు సంఘంలో సభ్యురాలిగా పదేళ్ల కిందట చేరారు. రూ.పది వేలు తీసుకుని కిరాణా వ్యాపారం ప్రారంభించారు. ఇటీవల మరో రూ.2లక్షల వరకు రుణం తీసుకుని భర్త సాయంతో వ్యాపారం అభివృద్ధి చేశారు. దాంతో వస్తున్న ఆదాయంతో తమ ఇద్దరు పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తూ వారి బంగారు భవితకు బాటలు వేస్తున్నారు. నెలకు రూ.15 వేలు పైనే వస్తున్నట్లు ఆమె చెబుతున్నారు.

శిక్షణ ఇస్తూ ఆదాయం..

జన్నివీధికి చెందిన **టి.రత్న** 2008 నుంచి డ్వాక్రా సభ్యురాలిగా ఉన్నారు. ఉచితంగా టైలరింగ్ శిక్షణ పొందారు. దుకాణం పెట్టారు. నేడు తోణాం, ఆంధ్ర, ఎస్.కోట, వైటీసీల్లో కొంతమంది మహిళలకు శిక్షణ ఇస్తూ ఆదాయం పొందుతున్నారు. మరో ఇద్దరికి ఉపాధి కల్పిస్తున్నారు. నెలకు రూ.15వేలు నుంచి రూ.20 వేల వరకు అదనపు ఆదాయం వస్తోంది.

ఈవెంట్స్‌తో ఇంటికి వెలుగై..

సుతాపల్లి ఆదిలక్ష్మి డిగ్రీ వరకు చదువుకున్నారు. పుట్టినరోజు, పెళ్లిరోజు, చిన్న శుభకార్యాలకు ఈవెంట్ ఆర్గనైజర్‌గా వ్యవహరిస్తున్నారు. పొదుపు సంఘం నుంచి పొందిన రుణంతో డెకరేషన్ సామగ్రి కొనుగోలు చేసి శుభకార్యాలకు డెకరేట్ చేస్తూ ఆదాయం పొందుతున్నారు. తన కిష్టమైన రంగంలో రాణించడం ద్వారా కుటుంబానికి చేదోడువాదోడుగా ఉండటం ఆనందంగా ఉందని చెబుతున్నారు. రూ.20వేలు వరకు ఆదాయం వస్తోందని చెబుతున్నారు.

ఐటీడీఏకు 26 వినతులు

సమస్యలు తెలుసుకుంటున్న ఏపీవో చిన్నబాబు

సీతంపేట, న్యూస్‌టుడే: మండల ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం సహాయ ప్రాజెక్టు అధికారి(ఏపీవో) జి.చిన్నబాబు ఆధ్వర్యంలో సోమవారం పీజీఆర్ఎస్ నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి గిరిజనులు 26 వినతులను అందజేశారు. బర్నగ్రామానికి చెందిన ఎం.సుమలత పుబ్బాడ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ గైర్హాజరవుతున్నారని ఫిర్యాదు చేశారు. పుబ్బాడకు చెందిన సరోజనమ్మ, కీరయ్య పవర్ వీడర్‌కు రుణం మంజూరు చేయాలని, మర్రిపాడుకు చెందిన హేమలత, పెద్దబగ్గకు చెందిన ముఖలింగం తమకు మినీ ట్రాక్టర్లు ఇప్పించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఏపీవో ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో పి.నారాయుడు, జీసీడీవో రాములమ్మ, డిప్యూటీ డీఎంహెచ్‌వో కె.విజయపార్వతి, జీసీసీ మేనేజర్ నర్సింహులు, డీపీఎం రమణ, ఏఈలు సత్యం, వెంకటేష్, గురుకులం సెల్ ఇన్‌ఛార్జి వెంకటరమణ తదితరులు ఉన్నారు.

కూలింది... అవస్థలు తెచ్చింది

సాలూరు మండలం కోదుకరకవలస, దత్తివలస గ్రామాల మధ్యలో సోమవారం సాయంత్రం గాలివానకు ఓ చెట్టు కూలి పడిపోయింది. రోడ్డుకు అడ్డంగా పడడంతో ట్రాఫిక్ ఒక్కసారిగా స్తంభించింది. ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. మామిడిపల్లి, కురుకుట్టి, తోణాం తదితర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. – న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

వసతి గదుల్లోనే చదువులు

పార్వతీపురం మండలంలోని రావికోన గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో గదులు చాలక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఇక్కడ 168 మంది చదువుతున్నారు. ఏడు గదులుండగా, ఒకదాంట్లో వసతి గృహం సామగ్రి, మరొకటి ఉపాధ్యాయుల విశ్రాంతి, కార్యాలయం కోసం వినియోగిస్తున్నారు. ఐదింటిలో 8 తరగతులు నిర్వహిస్తున్నారు. మూడు, అయిదు తరగతుల విద్యార్థులకు వసతిగృహంలో మంచాల పక్కనే పాఠాలు చెబుతున్నారు. ఐటీడీఏ ఏఈ గౌరునాయుడు మాట్లాడుతూ పరిశీలించి, చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

ఎర్రన్నాయుడు బాటలో నడుద్దాం

పాలకొండ గ్రామీణం, సీతంపేట, న్యూస్‌టుడే: ప్రజల కోసం పనిచేసిన దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు బాటలో నడుద్దామని తూర్పుకాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గండి రామినాయుడు పేర్కొన్నారు. సోమవారం పాలకొండ నక్కలపేటలో తెదేపా ఆధ్వర్యంలో ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు. సీతంపేటలో తెదేపా పాలకొండ నియోజకవర్గం ఇన్‌ఛార్జి పడాల భూదేవి, నాయకులు బి.జయలక్ష్మి, ఎం.మోహనరావు తదితరులు ఎర్రన్న చిత్రపటానికి నివాళులర్పించారు.

నివాళులర్పిస్తున్న తెదేపా నాయకులు

అన్నదాత సుఖీభవ అమలు చేయాలి

కలెక్టరేట్ వద్ద నిరసన చేపడుతున్న నాయకులు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసి ఆర్థిక భరోసా కల్పించాలని ఏపీ కౌలు రైతుల సంఘ కార్యదర్శి రమణమూర్తి అన్నారు. సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. ఎరువుల ధరలు పెరిగిపోయాయని, రుణాలు తెచ్చి పెట్టుబడులు పెట్టి సాగు చేస్తే ప్రకృతి విలయాలకు దెబ్బతింటున్నాయని వాపోయారు. ఒక్కోసారి సాగు బాగున్నా ధర లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. గుర్తింపు కార్డులు అందించాలన్నారు. ఎం.కృష్ణమూర్తి, బంటుదాసు, రెడ్డి వేణు పాల్గొన్నారు.

సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శన

సీతానగరం, న్యూస్‌టుడే: జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా సోమవారం జోగింపేట కేజీబీవీలో నిర్వహించిన సైన్సు సమగ్ర మహోత్సవాన్ని డిప్యూటీ డీఈవో రాజ్‌కుమార్ సందర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన 20 ప్రాజెక్టులను తిలకించి, అభినందించారు. ఎంఈవోలు సూరిదేముడు, వెంకటరమణ, ప్రత్యేకాధికారిణి సంధ్య, పీఎస్ ఉపాధ్యాయిని శైలజ, సిబ్బంది పాల్గొన్నారు. **కురుపాం గ్రామీణం:** లంకాజోడులో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. **సీతంపేట:** బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం వసంతలక్ష్మి, హెచ్‌డబ్ల్యూవో పి.అమల ఆధ్వర్యంలో జరిగాయి.

ప్రాజెక్టు పరిశీలిస్తున్న డిప్యూటీ డీఈవో

పోలీసుల విస్తృత తనిఖీలు

ఆర్టీసీ కాంప్లెక్సులో జాగిలాలతో తనిఖీలు

పాలకొండ గ్రామీణం, కొమరాడ, సీతంపేట, న్యూస్‌టుడే: సంఘ విద్రోహ చర్యలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ ఎం.రాంబాబు పర్యవేక్షణలో పోలీసులు సోమవారం పట్టణంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఆర్టీసీ కాంప్లెక్సు, కోటదుర్గ ఆలయం, పార్శిల్ కేంద్రాల్లో పోలీసులు జాగిలాలతో తనిఖీ చేశారు. ఎస్సై డి.వెంకన్న పాల్గొన్నారు. సీతంపేట ఐటీడీఏ కూడలి వద్ద ఎస్సై వై.అమ్మనరావు ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఏఎస్సై సంజీవు ఉన్నారు.

(c) eenadu

జిల్లాలో సమస్యల పరిష్కారానికి చర్యలు

కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఏజెన్సీ ప్రాంతంలో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని పోలవరం జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశమందిరంలో ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని ఇన్‌ఛార్జ్ జేసీ శుభం నొక్వాల్‌తో కలిసి కలెక్టర్ దినేష్‌కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యలపై 145 వినతులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌కు వచ్చిన ప్రతి వినతిని పరిష్కరిస్తామన్నారు. దీనిపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సాయిప్రశాంత్, ఐటీడీఏ ఏపీవో డీఎన్‌వీ రమణ, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి శ్రీనివాస విశ్వనాథ్, గిరిజన సంక్షేమశాఖ డీడీ రుక్మాంగదయ్య, వెటర్నరీ డీడీ షరీఫ్, డీఎంహెచ్‌వో సరిత, ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు, డీఆర్‌డీఏ పీడీ దాసరి రత్నాకరరావు, డీపీవో కోటేశ్వరరావు పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌లో సమస్యలు వింటున్న కలెక్టర్ దినేష్‌కుమార్

వినతులు ఇలా..

● దేవీపట్నం మండలం వెలగపల్లి-గుంపెనపల్లి గ్రామాల మధ్యలో ఉన్న సీతపల్లి వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు కొండ్ల చినకొండారెడ్డి, కుంజం శ్రీనివాసరావు, మంగాయమ్మ, సత్యవతి తదితరులు కోరారు. ● గుర్తేడు ఆశ్రమ పాఠశాలలో సెప్టిక్ ట్యాంకు శుభ్రం చేయించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనం మరమ్మతులు చేయించాలని కొడుతూరి లోవకుమారి, చెదల సోమాలమ్మ, నైని సంజన వినతి పత్రాన్ని అందించారు. ● కానివాడలో జీసీసీ సబ్‌డిపోనకు పక్కా భవనం నిర్మించాలని, ఆశావర్కర్లను నియమించాలని, కొండవేజువాడలో అంగన్వాడీ టీచర్‌ను నియమించాలని సర్పంచి పల్లాల శిల్పారాణి విన్నవించారు. ● చింతలపూడి పంచాయతీ సిరిమెట్లవలసలో కన్నేరువాగుపై నిలిచిపోయిన వంతెన పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సర్పంచి పల్లాల సన్యాసమ్మ, వైస్ ఎంపీపీ జోగిరెడ్డి కోరారు.

రామన్నవలసలో పులి సంచారం!

భయాందోళనలో గిరిజనులు

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఇటీవల పాపికొండల అభయారణ్యమైన కొండమొదలు అటవీ ప్రాంతంలో అధికారులు విడిచిపెట్టిన పెద్దపులి రంపచోడవరం మండలం కొయ్యలగూడెం మీదుగా మారేడుమిల్లి మండలం రామన్నవలస గ్రామానికి చేరుకుంది. దీనిని ఇప్పటికే అటవీ అధికారులు కూడా గుర్తించారు. మైదానప్రాంతమైన మండపేట సమీపంలో పట్టుకున్న పెద్దపులిని ఈ నెల 19న దేవీపట్నం గోదావరి పరివాహక ప్రాంతంలోని పాపికొండల అభయారణ్యంలో విడిచిపెట్టారు. అయితే ఆపులి ఆదివారం రామన్నవలస అటవీ ప్రాంతానికి చేరుకొని సోమవారం అక్కడి నుంచి పెదగెద్దాడ సమీపంలో వస్తున్నట్టు అటవీ అధికారులు గుర్తించారు. పులి మెడలో కెమెరాతో కూడిన ట్యాగ్‌ను ఉంచారు. దీంతో పులి ఎక్కడ సంచరిస్తుంది. వేటగాళ్లు ఎవరైన దాడి చేశారా అనే కోణంలో అటవీ అధికారులు నిత్యం పరిశీలిస్తున్నారు. దీనిలో భాగంగానే సున్నంపాటు సమీపంలో బర్డ్‌నెస్ట్ ప్రైవేటు రిసార్ట్స్‌కు సమీపంలో సంచరిస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ప్రజలు ఎవరూ బయటకు రావొద్దని రంపచోడవరం రేంజ్ అధికారి ఫిరోజ్ తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారుల బృందం సోమవారం సాయంత్రం రామన్నవలస సమీపంలో గస్తీ ఏర్పాటుచేశారు.

శిక్షణ ఎఫ్‌బీవోలకు అటవీ పరిస్థితులు వివరిస్తున్న అధికారులు

ఎఫ్‌బీవోలకు వృక్ష, జంతు జాతులపై అవగాహన అవసరం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: అటవీశాఖ ఉద్యోగాల్లో చేరే సిబ్బంది విధిగా ఆయా ప్రాంతాల్లోని వృక్ష జాతులు, జంతువులపై అవగాహన పెంపొందించుకోవాలని మారేడుమిల్లి అటవీ రేంజి అధికారి ఎస్‌కే ఆజాద్ తెలిపారు. తెలంగాణలోని దూలపల్లి అటవీశాఖ శిక్షణ కేంద్రంలో బీట్ అధికారులుగా ఎంపికై శిక్షణ పొందుతున్న సుమారు 50 మంది క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా సోమవారం మారేడుమిల్లి వచ్చారు. వీరందరూ వాలమూరు అటవీ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పర్యటించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మారేడుమిల్లి అడవిలో పెరుగుతున్న అరుదైన వృక్ష జాతులు, వాటి ఉపయోగాలపై బోటనిస్టు బదిరెడ్డి రాజు వారికి వివరించారు. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో సంచరించే జంతువులు, ఇక్కడి వాతావరణ పరిస్థితులు, అరుదుగా కనిపించే సీతాకోకచిలుకలపై రేంజి అధికారి ఆజాద్, సమన్వయకర్త ఆమర్తి వీరబాబు అవగాహన కల్పించారు.

నాణ్యత చిక్కిపోయింది

పోలవరం జిల్లా వ్యాప్తంగా ఆరోపణలు

గంగవరం, న్యూస్‌టుడే: పోలవరం జిల్లా వ్యాప్తంగా పాఠశాలలకు అందిస్తున్న చిక్కీల్లో (పల్లీ అచ్చుల్లో) నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా సరఫరా చేస్తున్నారని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా రంపచోడవరం, చింతూరు డివిజన్లలో అన్ని పాఠశాలలకు అందిస్తున్న చిక్కీల్లో పురుగులు సైతం వస్తున్నాయన్నారు. అచ్చులు తడితడిగా ఉండి ప్యాకింగ్‌కు అతుక్కుపోతున్నాయని ఉపాధ్యాయులు చెబుతున్నారు. అచ్చుల తయారీలో పాకానికి బెల్లానికి బదులు, పంచదార పొడి, చాక్లెట్ పౌడర్‌తో తక్కువ పల్లీలతో తయారుచేస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.

గంగవరం ఎంపీపీ పాఠశాలకు సరఫరా చేసిన చిక్కీలు


పార్వతీపురం మన్యం జిల్లాకు పంపిన నాణ్యత గల చిక్కీ | పోలవరం జిల్లాకు పంపిన నాణ్యతలేని చిక్కీ

ప్యాకింగ్‌లోనూ లోసుగులే..

ప్యాకింగ్‌కు వినియోగించే కవర్లు సైతం మైదాన ప్రాంతాల్లో, పార్వతీపురం మన్యం ప్రాంతాల్లో ఒక రకంగా.. పోలవరం జిల్లా వ్యాప్తంగా సరఫరా చేసేవి మరో రకంగా ఉండటంతో అనుమానాలకు తావిస్తోందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తున్నారు.

అధికారులు, నాయకుల అండతో..

చిక్కీలు సరఫరా చేస్తున్న గుత్తేదారులు అటు అధికారులకు, ఇటు రాజకీయ నాయకుల అండతో నాణ్యత లేని చిక్కీలను సరఫరా చేస్తూ ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని పలువురు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు ఈఅంశంపై పారదర్శకంగా దర్యాప్తు చేపట్టాలని ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, పలువురు ఉపాధ్యాయులు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం..

నాణ్యతా ప్రమాణాలపై ఇప్పటికే ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశాం. అయితే వీటిని నెలకు రెండుసార్లు సరఫరా చేయాల్సి ఉంటుంది. 60 రోజుల కాలపరిమితితో సరఫరా చేస్తున్నాం. నాణ్యతా ప్రమాణాల్లో లోపాలు ఉంటే గుత్తేదారులపై చర్యలు తీసుకుంటాం. - వెంకటరమణ, ఎండీఎం సమన్వయ కర్త, ఉమ్మడి అల్లూరి జిల్లా

రొయ్య ధర.. మళ్లీ పెరిగిందయ్యా..!

న్యూస్‌టుడే, నిడదవోలు

రొయ్యల ధర ఆశాజనకంగా ఉండటంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. కొన్నాళ్ల కిందట తుపాన్లు, అననుకూల వాతావరణ పరిస్థితులు, ఆపై అమెరికా ఆంక్షలతో ఎగుమతులపై సుంకాల పెంపు తదితర కారణాలతో ధర పడిపోయి ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. అనంతరం అమెరికా నిబంధనల సడలింపుతో కొద్దికొద్దిగా ధర పెరిగింది. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం స్పందించడంతో ఆస్ట్రేలియా, రష్యా, సౌదీ అరేబియా, యూఏఈల్లోనూ సానుకూలత లభించడంతో ధర వారం రోజులుగా నిలకడగా ఉంది. అయినా వైరస్‌ల పుణ్యమాని గిట్టుబాటు కావట్లేదు. ప్రస్తుతం మళ్లీ ధరలు పెరగడంతో రైతుల ఆశలు చిగురిస్తున్నాయి.

కౌంట్	ఈ నెల 16న రూ.లలో	23న
100	255	265
80	285	295
60	335	345
40	385	400
30	485	500

నిరాహార దీక్ష చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

'అంగన్‌వాడీల సమస్యల పరిష్కారంలో విఫలం'

రంపచోడవరం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమయ్యిందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కుంజం శాంతిరాజు ఆరోపించారు. సోమవారం స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు చేపట్టిన నిరాహార దీక్షలు ప్రారంభించారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా శాంతిరాజు మాట్లాడుతూ ఏళ్లతరబడి ఎంతో కష్టపడి పనిచేస్తున్న అంగన్‌వాడీలకు కనీస వేతనంగా నెలకు రూ.26వేలు చెల్లించి ఆదుకోవాలన్నారు. మట్ల వాణిశ్రీ, తీగల శ్రీనివాస్, కారం రామలక్ష్మి, సింగారమ్మ, బుల్లియమ్మ, బుజ్జమ్మ, సూర్యావతి, లక్ష్మి పాల్గొన్నారు.

మింగేసిన కాలకూటం

కిడ్నీ సమస్యలతో మరో ముగ్గురి మృతితో విషాదం

ఈనాడు, రాజమహేంద్రవరం, న్యూస్‌టుడే, కంబాలచెరువు: ప్రశాంత నగరం రాజమహేంద్రవరంలో కల్లోలం సృష్టించిన కిడ్నీ వ్యాధులు స్థానికులకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. ఇప్పటివరకు 16 మంది బాధితులను అధికారులు గుర్తించగా వారిలో నలుగురు మృతి చెందినట్లు నిర్ధారించారు. కిడ్నీ సమస్యతో బాధపడుతూ రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో ఈనెల 20న మృతి చెందారని కుటుంబసభ్యులు చెబుతున్న బి.కనకరత్నం పేరును ఈ జాబితాలో చేర్చలేదు. ఘటనకు పాల కల్తీ ప్రధాన కారణంగా ఇప్పటికే ఓ అంచనాకు వచ్చారు. కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ నరసింహకిశోర్ ఇతర అధికారులతో మంత్రి దుర్గేష్ సమీక్షించి సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. కాగా కోరుకొండ నరసాపురానికి చెందిన పాల వ్యాపారి గణేష్ నిర్వహిస్తున్న కేంద్రంలోని ఓ క్యాన్‌లో కల్తీ జరిగినట్లు తెలుస్తోందని ఐజీ అశోక్‌కుమార్ వెల్లడించారు.

రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో బాధితుల వద్దకు వెళ్తున్న వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండ్యన్, ఐజీ అశోక్‌కుమార్, కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ నరసింహకిశోర్ తదితరులు

12 మందికి చికిత్స

కిడ్నీ సమస్యతో ఇప్పటివరకు చౌడేశ్వరినగర్ పరిసరాలకు చెందిన కృష్ణవేణి (76), టి.రమణి (58), రాధాకృష్ణమూర్తి (74), శేషగిరిరావు (72) మృతి చెందారు. చౌడేశ్వరనగర్, స్వరూప్‌నగర్, ఆర్టీవో కార్యాలయం వెనుక ప్రాంతానికి చెందిన జి.వెంకటేశ్వరరావు (67), ఆర్.సూర్యకుమారి (62), జి.వెంకటలక్ష్మి (69), జి.సూర్యారావు (79), బి.వీరలక్ష్మి (60), ఓ.సత్యనారాయణ (82), కె.కృష్ణారావు (64), ఎన్.కొండబాబు (62), జైత్రుతాక్ (2.9 ఏళ్లు), డి.రితిక్ (2), ఎ.రూహన్య (5 నెలల శిశువు), బి.అనంతలక్ష్మి (72) వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. రాజేంద్రనగర్‌కు చెందిన పిచ్చుక నాగేశ్వరరావు ఇదే సమస్యతో ఓ ఆసుపత్రిలో చేరిన అధికారులు ఇంకా నిర్ధారణ చేయలేదు.

తల్లడిల్లిన కుటుంబ సభ్యులు

మహాశివరాత్రి పర్వదినం వరకు సందడిగా గడిపిన ఇంటి పెద్దలు, పిల్లలు ఒక్కసారిగా ఆసుపత్రి పాలై వెంటిలేటర్లపై ప్రాణాలతో పోరాడుతుండడాన్ని కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. బాధితులకు డయాలసిస్ నిత్యం చేస్తున్నా ఇప్పటికీ చాలా మందికి మూత్ర విసర్జన కావడంలేదని తెలిపారు.

48 గంటలు వేచి చూడాలన్నారు..

మా చిన్నారి కిడ్నీ సంబంధిత సమస్యతో వెంటిలేటర్‌పై ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. తొలుత వాంతి అయి, ఆ తర్వాత మూత్ర విసర్జన సైతం నిలిచిపోయింది. ప్రస్తుతం ఆసుపత్రిలో డయాలసిస్ చేస్తున్నారు. మరో రెండ్రోజులు గడిస్తే తప్ప ఏమీ చెప్పలేమన్నారు. మేము గణేష్ వద్ద నెలన్నరగా పాలు కొనుగోలు చేస్తున్నాం.
- తేజ, అయిదు నెలల శిశువు రూహన్య చిన్నాన్న

ఎంతో ఆరోగ్యంగా ఉండేవారు..

నా సోదరుడు శేషగిరిరావు ఆరోగ్యంగా ఉండేవారు. మధుమేహం మినహా ఏలాంటి వ్యాధులు లేవు. ఇప్పటివరకు మూత్రం నిలిచిపోవడంతో 17న రాత్రి ఆసుపత్రిలో చేర్చాం. వెంటిలేటర్ పెట్టారు. గణేష్ వద్దే పాలు పోయించుకుంటున్నాం. ఆదివారం నుంచి కోమాలోనే ఉన్న శేషగిరి సోమవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ప్రభుత్వం ఇలాంటికల్తీని అరికట్టాలి.
- వాణి, మృతుడు శేషగిరిరావు సోదరి, లాలాచెరువు

అభయారణ్యం.. వన్యప్రాణుల నిలయం

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: పర్యావరణ సమతుల్యతలో అడవుల పాత్ర కీలకం. ఈ అడవుల్లో వన్యప్రాణుల సంరక్షణ ప్రధానం. అడవి జంతువులు స్వేచ్ఛగా తిరగడానికి కొన్ని అటవీ ప్రాంతాలను అభయారణ్యాలుగా మార్చారు. ఈనేపథ్యంలో ఏర్పడిన పాపికొండల అభయారణ్యం దేశంలో అతిపెద్ద జాతీయ పార్కు. దాదాపుగా 1075 చదరపు హెక్టార్లలో పోలవరం, ఏలూరు జిల్లాల్లో గోదావరి తీర పరివాహక ప్రాంతంలో విస్తరించి ఉంది. ప్రముఖ పర్యాటక కేంద్రంగానూ విరాజిల్లుతుంది.

పాపికొండల్లో పర్యటిస్తున్న పర్యాటకుల బోట్

వాహనాలకు ఇలా..

పాపికొండల అభయారణ్యం ప్రముఖ పర్యాటక కేంద్రం కావడంతో, ఇక్కడికి వచ్చే సందర్శకుల సంఖ్య భారీగా ఉంటుంది. పర్యాటకులు వేసిన వ్యర్థాలను శుభ్రం చేయలనే లక్ష్యంతో ఇటీవల ఈ పర్యాటక ప్రాంతంలోకి వచ్చే ద్విచక్ర వాహనానికి రూ.20, కారుకు రూ.50, భారీ వాహనాలకు రూ.100 వసూలు చేస్తారు. చింతూరు, మారేడుమిల్లి, వీఆర్‌పురం మండలాల్లో మూడు చెక్‌పోస్టులు పెట్టి రుసుము వసూలు చేస్తున్నారు.

అభయారణ్యంలోని ట్రాప్ కెమెరాకు చిక్కిన చిరుత

ఎలా చేరుకోవాలి..

● రాజమహేంద్రవరం నుంచి వచ్చే పర్యాటకులు దేవీపట్నం మండలంలోని పోచమ్మగండి రేవులోకి చేరుకోవాలి. అక్కడి నుంచి బోటు సదుపాయం ఉంది. పర్యాటకులతో బోటు కొండమొదలు మీదుగా పాపికొండలు వీక్షిస్తూ పేరంటాలపల్లి చేరుకుంటారు. అక్కడ ఉన్న శివాలయం, కొండవాగు సందర్శించి తిరుగు ప్రయాణం అవుతారు. 5 గంటలు పడుతుంది.

● తెలంగాణ నుంచి వచ్చే పర్యాటకులు భద్రాచలం మీదుగా వరరామచంద్రపురం మండలంలోని పోచవరం రేవుకి చేరుకోవాలి. అక్కడి నుంచి బోటులో తీసుకువెళ్తారు. దీనికి 4 గంటలు పడుతుంది. పోచవరం నుంచి బయలుదేరిన వారు ముందుగా పేరంటాలపల్లి శివాలయం, జలపాతం, పాపికొండలు వీక్షించి తిరుగుప్రయాణం అవుతారు.

ఎలుగుబంటి

ఏం ఉన్నాయంటే..

తక్కువ సంఖ్యలో పెద్దపులులు, ఎక్కువ సంఖ్యలో చిరుతలు, గుంపులుగా గొర్రగేదెలు, దుప్పిలు, నక్కలు, అడవి కుక్కలు, కణుజులు, అడవికోళ్లు, ఎలుగు బంట్లు ఉన్నాయి. నెమళ్లతోపాటు, అనేకరకాల పక్షులు స్వేచ్ఛగా విహరిస్తూ, వాటి సంతతిని పెంచుకుంటున్నాయి. ఈ ఏడాది మళ్లీ జంతు గణన మొదలైంది. ఇప్పటికే ఈ సర్వేకు అవసరమైన కార్యాచరణ శరవేగంగా సాగుతోంది. దీని కోసం గోదావరి తీరప్రాంతంలో వందకు పైగా ట్రాప్ కెమెరాలు నిర్దేశిత ప్రాంతాల్లో అమర్చారు.

దుప్పి

బోట్‌లో ఏం పెడతారు..

పోచమ్మగండి నుంచి బోట్‌లో విహరించడానికి వచ్చే పర్యాటకులకు పెద్దలకు రూ.1000, చిన్నారులకు రూ.800 తీసుకుంటారు. బోట్‌లో ప్రయాణించే ముందు అల్పాహారం పెడతారు. మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, టీ ఇస్తారు. నిర్వాహకులే గైడ్‌లా వ్యవహరించి పాపికొండలు, అభయారణ్యం ప్రాంతాల గురించి వివరిస్తారు. తిరుగుప్రయాణంలో బోటులోని నిర్వాహకులు నృత్యాలు, మిమిక్రీ, ఆటపాటలతో పర్యాటకులను ఉత్సాహపరుస్తారు.

వీక్షించే ప్రాంతాలు

వరరామచంద్రపురం మండలంలోని పోచవరం గోదావరి రేవు నుంచి దేవీపట్నం మండలం పోశమ్మగండి గోదావరి రేవు నుంచి మాత్రమే పాపికొండల పర్యాటకం సాగుతుంది. అంతా బోట్‌లోనే ఉంటుంది. అందులో నుంచే అభయారణ్యాన్ని వీక్షించవచ్చు. గోదావరి పరుగులు, ఎత్తైన కొండలు, నీటిలో అప్పుడప్పుడూ తేలే పెద్ద తాబేళ్లు, పేరంటాలపల్లిలోని పురాతన శివాలయం, అక్కడే వనమూలికల మిశ్రమై జలజల పారుతున్న కొండవాగు, కొండరెడ్ల వెదురు అల్లికలు, సూర్యోదయం, అస్తమయాలు ఆహ్లాదంగా ఉంటాయి.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఎక్కడ ఉన్నా ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. 50లక్షలు లోపు, అయోధ్య కోఆపరేటివ్ బ్యాంక్. ✆ 93969 99669.

REAL ESTATE

GENERAL

Site for Development 726 Sq.yd. K. Savaram, Vundrajavaram Mandalam, Tanuku East Godavari. ✆ 9676567999, 9866309661.

పెద్దాపురం గుర్రాల సెంటర్, నవోదయ స్కూల్ దాటిన తరువాత విల్లాస్ 35 లక్షలలో, కాకినాడ పల్లంరాజునగర్‌లో 450 గజాల స్థలం అమ్మకం. ✆ 9550058067

FLAT FOR SALE

GENERAL

రాజమండ్రిలో గ్రూప్‌హౌస్‌నందు 2 BHK ఫ్లాట్స్ కేవలం 20 లక్షలు, నెలకు రూ.20 వేలు అద్దె. ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు. ✆ 90002 54511.

PLOT FOR SALE

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి పిడింగొయ్యి పంచాయతీలో DTCP అప్రూవ్ కలిగిన N/E 272 చ||గ||లు, N/F 272 చ||గ||ల స్థలములు అమ్మకం. Contact: 7382 19 4444.

TO LET

COMMERCIAL

అమలాపురం, పుల్లయ్యరామాలయం సెంటర్లో G+1 గల 2450 చదరపు గజముల కమర్షియల్ బిల్డింగ్ విశాలమైన పార్కింగ్‌తో అద్దెకు. 96761 15339, 93917 25999.

JOBS

కాకినాడ సైడా కాలేజీ నందు టెలీకాలర్స్(F) కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. కాల్: 73823 15999, 73820 15999.

రాజమండ్రి దేవిచౌక్‌లో గల శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ M/F కావలెను. Qul: డిగ్రీ, Contact: 99898 76799.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్‌, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. శ్రీ వసతి, భో,జి. 20K. ✆ 99120 11499, 99120 11899.

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Contact: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ. Cell: 94909 98888.

SECURITY GUARDS

కాకినాడ, పెద్దాపురం, ధవళేశ్వరంలలో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Contact Cell: 85004 98115, 98665 94189.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-75 పైII
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రాజవొమ్మంగి: పరీక్ష కేంద్రానికి వెళ్తున్న విద్యార్థినులు

మారేడుమిల్లిలో విద్యార్థులను తనిఖీ చేస్తున్న సిబ్బంది

ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు

రంపచోడవరం: జిల్లాలో ఇంటర్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పక్కా ఏర్పాట్లు చేసినట్టు కలెక్టర్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ దినేష్‌కుమార్‌తో పాటు ఇన్‌ఛార్జ్ జేసీ శుభం నొక్వాల్ పరిశీలించారు. పరీక్షలు జరిగే గదుల్లో విద్యుత్తు సదుపాయంతో పాటు ఫ్యాన్లు, సీసీ కెమెరాలు, తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులంతా ఒత్తిడికి గురికాకుండా ఒకటికి రెండు సార్లు ప్రశ్నాపత్రాన్ని చదివి తప్పులు లేకుండా జవాబులు రాయాలన్నారు.

280 విద్యార్థుల గైర్హాజరు.. ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు సోమవారం జిల్లాలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ప్రథమ సంవత్సరానికి సంబంధించి 2748 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా, 2468 మంది పరీక్షలకు హాజరయ్యారు. 280 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఈసీ సభ్యులు శ్రీనివాసరావు తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడులో కిడ్నీ సంబంధిత సమస్యలతో పలువురు బాధపడుతున్నారని తెలిసిన వెంటనే రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి గ్రామాన్ని సందర్శించారు. బాధిత కుటుంబాలను సోమవారం పరామర్శించి, మెరుగైన వైద్యం అందించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఒకే కుటుంబంలో కిడ్నీ తదితర సమస్యల కారణంగా తల్లి, భర్తను కోల్పోయిన కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. గ్రామంలో తాగునీటి సమస్య ఉందని, చేతిపంపుల నీరు పసుపు రంగులో ఉంటుందని గ్రామానికి చెందిన అమృత, పలువురు మహిళలు ఛైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. మంచి నీరు అందించేలా చర్యలు చేపట్టాలని కమిషనర్‌ను గ్రామస్థులు కోరారు. సర్పంచి ఆదిరాజు, జడ్పీటీసీ మాజీ సభ్యురాలు బుజ్జి చిన్నాలమ్మ, ఆదివాసీ నాయకుడు సూరిబాబు, సొసైటీ మాజీ అధ్యక్షుడు తాతారావు తదితరులు పాల్గొన్నారు.

ఉర్లాకులపాడులో బాధిత కుటుంబాన్ని పరామర్శించి సాయం అందజేస్తున్న రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూIIలలో)
కొత్తకొబ్బరి	18,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	18,000-21,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ.లలో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

మాజీ ఎంపీకి పలువురి నేతల నివాళి

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంపచోడవరం మాజీ ఎంపీ తడపట్ల రత్నాబాయి సంతాప సభను సోమవారం ఆమె నివాసం వద్ద నిర్వహించారు. సంతాప సభకు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత, మాజీ ఎమ్మెల్యేలు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, వంతల రాజేశ్వరి, చిన్నం బాబూరమేష్, నాగులపల్లి ధనలక్ష్మి, కోసూరి సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ బందం శ్రీదేవి, జడ్పీటీసీ సభ్యులు పండా వెంకటలక్ష్మి, గొర్లె బాలాజీబాబు, స్థానిక సర్పంచి మంగా బొజ్జయ్య తదితరులు హాజరై నివాళి అర్పించారు. అనంతరం పోలీసు అధికార లాంఛనాలతో సెర్మోనియల్ గాడ్ కార్యక్రమాన్ని నిర్వహించి అంజలిఘటించారు. సీఐ సన్యాసినాయుడు, డీసీసీబీ డైరెక్టర్ చాకలి నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు ఉలవల లక్ష్మి, కుంజం వంశీ, తుర్రం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రత్నాబాయి సమాధి వద్ద సెర్మోనియల్ గాడ్ కార్యక్రమాన్ని నిర్వహించి నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు, కుటుంబసభ్యులు

(c) eenadu

బాడీబిల్డర్లను ప్రోత్సహించేందుకే పోటీలు

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: బాడీబిల్డర్లను ప్రోత్సహించేందుకు స్వర్ణ ఆంధ్రా బాడీబిల్డింగ్ అసోసియేషన్ ప్రతినిధి ఒక్క జిల్లాలో రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహిస్తున్నామని అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఖాసిం, జిల్లా కార్యదర్శి కిరణ్‌రెడ్డి తెలిపారు. కాకినాడ ఆనందభారతి మైదానంలో ఏర్పాటుచేసిన పోటీలను తెదేపా నాయకుడు వనమాడి మోహనసర్స సోమవారం ప్రారంభించారు. రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 160 మంది పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా ఖాసిం, బాబి, రమేష్, ఆనంద్, కోటిపల్లి సురేష్‌కుమార్ వ్యవహరించారు. విజేతలకు రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ తోట సుధీర్, డైరెక్టర్ కదలి ఈశ్వరి, బిషప్ రెడ్డి జ్యోతి కుమార్, డా.శేషగిరిరావు, జనసేన దుగ్గన బాబ్జి నగదు బహుమతులు అందజేశారు. కాకినాడ జిల్లా బాడీబిల్డర్స్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఛైర్మన్ పద్మనాభం, అధ్యక్షుడు రాజేశ్వరరావు, కిరణ్‌రెడ్డి, రమణ, శేషు, సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

దేహదారుఢ్య పోటీలో బాడీబిల్డర్లు

గోల్డ్ డిపాజిట్ పథకంలో అన్నవరం ఆలయ బంగారం

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానానికి భక్తుల నుంచి హుండీలు, నేరుగా కానుకల రూపంలో వచ్చిన 9.646 కిలోల (స్వామివారి అలంకరణకు అనువుగా లేని, నిరుపయోగంగా ఉన్న) బంగారు ఆభరణాలను ఎస్‌బీఐ విశాఖపట్నం ప్రధాన శాఖలో సోమవారం డిపాజిట్ చేశారు. ఈ ప్రక్రియ ద్వారా సురక్షితమైన పెట్టుబడి, భద్రత, వడ్డీ రూపంలో అదనపు ఆదాయం సమకూరనుంది. ఈవో వి.త్రినాథరావు, డిప్యూటీ కమిషనర్ బాబూరావు, సహాయ కమిషనర్ మంజుల, దేవాదాయశాఖ ఆభరణాల తనిఖీ అధికారి పల్లంరాజు సమక్షంలో తనిఖీ చేసి బ్యాంకు ప్రతినిధి ఏజీఎం ఎల్.శ్రీనివాస్‌కు అందించారు. ఈ బంగారాన్ని కరిగించి స్వచ్ఛత ఆధారంగా నికరం లెక్కించి బ్యాంకు అధికారులు బాండ్లు జారీ చేస్తారు. గతంలో 32.790 కిలోల బంగారం (నాలుగు పథకాల్లో) డిపాజిట్ చేయడంతో వడ్డీ రూపంలో ఆదాయం వస్తోంది. అప్పట్లో 2.25 శాతం వడ్డీ ఉండేదని, ప్రస్తుతం కేవలం 0.3 శాతం రానున్నట్లు తెలుస్తోంది. మొదట్లో రూ.33 లక్షల వరకు వడ్డీ రూపంలో ఆదాయం వచ్చేది. రేట్లు తగ్గడంతో ప్రస్తుతం రూ.16 లక్షలు మాత్రమే వస్తోంది.

బంగారు ఆభరణాలు

జ్ఞాపిక అందిస్తున్న డీవైఈవో సత్యనారాయణ

భాషలపై అవగాహన పెంచడమే లక్ష్యం

రమణయ్యపేట, న్యూస్‌టుడే: విద్యార్థులకు వివిధ భాషలపై అవగాహన పెంచడం లక్ష్యంగా జిల్లా స్థాయి లాంగ్వేజ్ ఫెస్టివల్ నిర్వహించామని, భారీగా కదలి వచ్చి, ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారని డీవైఈవో సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఎస్పీ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్‌ఎస్‌ఏ ఏఎంవో జోగిరెడ్డి అధ్యక్షతన సోమవారం డీవైఈవో ముఖ్యఅతిథిగా జిల్లా స్థాయి లాంగ్వేజ్ ఫెస్టివల్ నిర్వహించారు. డీవైఈవో మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యార్థి తెలుగు, ఆంగ్లం, హిందీ తదితర భాషలు తప్పనిసరిగా చదవడం, రాయడం, మాట్లాడడం నేర్చుకోవాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విజేతలకు బహుమతులు అందించారు. ఎంఈవో శ్రీనివాస్ కుమార్, హెచ్‌ఎం సత్యవేణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సత్యదేవుని ఆదాయం రూ.94.41 లక్షలు

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం సత్యదేవుని హుండీ ఆదాయం రూ. 94.41 లక్షలు సమకూరింది. గత 18 రోజుల ఆదాయాన్ని హుండీలు తెరచి ఛైర్మన్ రోహిత్, ఈవో వి.త్రినాథరావుల సమక్షంలో సోమవారం లెక్కించారు. రూ.88,04,479 నగదు, రూ. 6,37,386 చిల్లర నాణాలు మొత్తం రూ. 94,41,865 ఆదాయం సమకూరిందని ఆలయ అధికారులు తెలిపారు. 12 గ్రాముల బంగారం, 190 గ్రాముల వెండి, పలు విదేశీ డాలర్లు కూడా వచ్చాయి.

అంగన్‌వాడీల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో చేపట్టిన తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణ పనులు వచ్చేనెల 5 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశించారు. సోమవారం ఐసీడీఎస్, ఇంజినీరింగ్ శాఖల అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని 125 అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీటి వసతి కల్పన, 101 చోట్ల మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు. ఐసీడీఎస్ పీడీ లక్ష్మి, పంచాయతీ రాజ్ ఎస్ఈ శ్రీనివాస్, పాల్గొన్నారు.

అత్యవసర వైద్యం.. ఎగిరొచ్చే సాయం

పాడేరు, న్యూస్‌టుడే: మన్యంలోని మారుమూల గిరిజన ప్రాంతాలకు వైద్యసేవలు అందించడం ఇప్పటికీ పెద్ద సవాలే. కొండ ప్రాంతాల్లో పాము కరిచినా.. అత్యవసరంగా ఇంజక్షన్ వేయాలన్నా అప్పటికప్పుడు దొరకని పరిస్థితి. రక్త పరీక్షలు నిర్వహించాలంటే సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో గిరిజనుల కష్టాలను దూరం చేసేందుకు కూటమి ప్రభుత్వం సరికొత్త సాంకేతిక అస్త్రాన్ని సిద్ధం చేస్తోంది. రాష్ట్రంలోనే తొలిసారి వైద్య సేవలకు డ్రోన్ ఉపయోగించే అంశాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలిస్తోంది.

● అల్లూరి సీతారామరాజు జిల్లాలో దాదాపు 244 గ్రామ పంచాయతీలున్నాయి. వాటి పరిధిలో సుమారు 3,915 గ్రామాలుండగా వాటిలో ఇప్పటికి కేవలం 1,724 గ్రామాలకు మాత్రమే రహదారి లేదు. మిగిలిన 2,191 గ్రామాలకు ఎలాంటి రవాణా సదుపాయం లేదు. అత్యవసర సమయాల్లో ఈ గ్రామాలకు చేరుకోవాలంటే కాలినడకే శరణ్యం. ఆపదలు, అనుకోని విపత్తుల సమయాల్లో ఈ గ్రామాల ప్రజలకు వైద్య సేవలందడం లేదు. కనీసం బైక్ అంబులెన్సులు కూడా వెళ్లలేని పరిస్థితి. ఈ కారణంగానే నేటికీ గిరిజన ప్రాంతాల్లో తరచూ డోలీమోతలపై గిరిజనులు ఆధారపడాల్సి వస్తోంది. ఈ పరిస్థితిని గుర్తించిన ప్రభుత్వం ఆధునిక సాంకేతికత సహాయంతో గిరిజనులకు కనీస వైద్య సేవలు అందించాలని నిర్ణయించింది. పాడేరు కేంద్రంగా పైలట్ ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది.

■ ఇప్పటికే ట్రయల్‌రన్‌లో భాగంగా చింతపల్లి, తాజంగికి డ్రోన్లు పలుమార్లు వచ్చి వెళ్లాయి. రానున్న రోజుల్లో వైద్యులు, సిబ్బంది వెళ్లలేని ప్రాంతాలకు డ్రోన్ల సహాయంతో అత్యవసర మందులు, ఇతరత్రా వ్యాక్సిన్లు పంపించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

ఆటోమేషన్‌తో లాజిస్టిక్ రంగం బలోపేతం

గాంధీనగర్, న్యూస్‌టుడే: డిజిటల్ టెక్నాలజీ, ఆటోమేషన్, డేటా అనలిటిక్స్ వినియోగంతో లాజిస్టిక్ రంగం మరింత బలోపేతం అవుతుందని కాకినాడ సీ పోర్ట్సు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎం.మురళీధర్ అన్నారు. సోమవారం జేఎన్‌టీయూకేలోని మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో లాజిస్టిక్స్‌పై ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన మురళీధర్ మాట్లాడుతూ లాజిస్టిక్స్ రంగంలో సంప్రదాయానికి భిన్నంగా ఆలోచించడం అవసరమన్నారు. సరుకు సకాలంలో సమయానికి, సరైన ప్రదేశానికి చేరడం వ్యాపార విజయానికి కీలకమన్నారు. జేఎన్‌టీయూకే ఉపకులపతి సీఎస్‌ఆర్‌కే ప్రసాద్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల రంగం కీలకపాత్ర పోషిస్తుందన్నారు. యువ పారిశ్రామిక వేత్తలు నూతన ఆలోచనలతో ముందుకు రావాలని సూచించారు. వర్క్‌షాప్ నోడల్ అధికారి, విభాగాధిపతి కె.మీరాసాహెబ్, ఓఎస్‌డీ కోటేశ్వరరావు, ప్రిన్సిపల్ ఎన్.మోహనరావు, అధ్యాపకులు, విద్యార్థులు, పరిశ్రమల నిపుణులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న కాకినాడ సీపోర్టు సీవోవో మురళీధర్

అధ్యక్షుడు బొజ్జా శ్రీనివాస్, నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

కాపు ఉద్యోగుల సంక్షేమానికి కృషి

జిల్లా అధ్యక్షుడు బొజ్జా శ్రీనివాస్

సర్పవరం, న్యూస్‌టుడే: కాపు ఉద్యోగుల సంక్షేమానికి, తమ సామాజిక వర్గంలో ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు చేయూత అందించేందుకు కాపు ఉద్యోగ సేవాసమితి కృషి చేస్తుందని కాకినాడ జిల్లా నూతన అధ్యక్షుడు బొజ్జా శ్రీనివాస్ తెలిపారు. సోమవారం కాకినాడ సహకార శ్రీ నిలయంలో కాపు ఉద్యోగ సేవాసమితి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా తిరగటి వీరవెంకట సత్యనారాయణ, కంచుమర్తి మురళీమోహన్ వ్యవహరించగా 26 మంది ప్రతినిధులు, ఏడుగురు సలహామండలి సభ్యులను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బొజ్జా శ్రీనివాస్, గౌరవాధ్యక్షుడిగా బావిశెట్టి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి మేడసాని సత్యనారాయణ, కోశాధికారి నున్న వీరవెంకట సత్యనారాయణరావు, అసోసియేట్ అధ్యక్షుడిగా గుండబోగులు సత్తెప్పనాయుడు ఇతర సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో 200 మంది పాల్గొన్నారు.

పరపతి సంఘాలను రైతులు కాపాడుకోవాలి

పెద్దాపురం, న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలను రైతులు కాపాడుకోవాలని డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి కోరారు. సోమవారం పెద్దాపురం మండలంలోని కట్టమూరు పీఏసీఎస్ నూతన ఛైర్మన్లు, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో రామస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత చాలామందికి పదవులు వరిస్తున్నాయన్నారు. రైతులు సకాలంలో రుణాలు చెల్లించి కొత్తవి పొందాలన్నారు. అంతకు ముందు పరపతి సహకార సంఘం ఛైర్మన్ సానిపిన శ్రీదేవి, డైరెక్టర్లు నున్నా సత్యనారాయణమూర్తి, గంగుమళ్ల శ్రీనివాస్‌లతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఎలిశెట్టి నాని, నూనె రామారావు, మాదిరెడ్డి రామకృష్ణ, దూళ్ల నాగేంద్ర, అడపా శివ, గంగాధర్, మాదిరెడ్డి దత్తకుమార్, వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి

నూరుశాతం ఇంటిపన్ను వసూలు లక్ష్యం

సర్పవరం, న్యూస్‌టుడే: ఆర్థిక సంవత్సరం ముగియవస్తున్న నేపథ్యంలో జిల్లాలో ఇంటి పన్ను వసూళ్లు నూరు శాతం లక్ష్యంగా పెట్టుకుని అధికారులు, సిబ్బంది పనిచేయాలని, ఎప్పటికప్పుడు నివేదికలను ఉన్నతాధికారులకు ఇవ్వాలని ఇన్‌ఛార్జి డీపీవో లక్ష్మణరావు సూచించారు. కాకినాడ గ్రామీణం రమణయ్యపేటలో అధికారులలో కలిసి పర్యటించి సూచనలిచ్చారు. ఎంపీడీవో సతీష్ మాట్లాడుతూ కాకినాడ గ్రామీణంలో రూ.15 కోట్లకు గాను ఇప్పటివరకు రూ. 10 కోట్లు వసూలైందన్నారు. మార్చి మొదటి వారం లోపు 90 శాతం సాధించాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో శ్రీరామాంజనేయులు, కార్యదర్శి పాండురంగారావు వెంట ఉన్నారు.

వసతిగృహాల్లో సౌకర్యాల కల్పనకు విరాళం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని బీసీ సంక్షేమ వసతిగృహాల్లో సౌకర్యాలకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది, పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ వైద్యాధికారులు రూ.లక్ష విరాళంగా సమకూర్చారు. వీటిలో కొనుగోలు చేసిన పంకాలను సోమవారం కలెక్టర్ షాన్‌మోహన్‌కు డీఎంహెచ్‌వో జె.నరసింహనాయక్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ శాఖ వైద్యాధికారులు, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. జిల్లాలోని ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు సామాజిక సేవ కింద వసతి గృహాల్లో సౌకర్యాలకు విరాళాలు అందజేయాలని కోరారు. డీఐవో కేవీ సుబ్బరాజు, వైద్యాధికారులు ఐ.ప్రభాకర్, ప్రత్యూష, డిప్యూటీ డెమో కె.సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభం

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెంలోని పోతంశెట్టి రామిరెడ్డి పార్కు సమీపంలో అలివేలుమంగాపద్మావతి ఆండాళ్ సహిత వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకుడు కమల్‌నాథ్ ఆధ్వర్యంలో భక్తులు గోవింద మాలధారణ చేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ పడాల పెదవెంకటరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి హోమం, నీరాజన మంత్రపుష్పం, సర్వసేనాపతి పూజలు నిర్వహించారు.

స్వామివారిని తిరుచ్చి వాహనంపై ఊరేగిస్తున్న భక్తులు

కుల రాజకీయాలు వద్దు

ముద్రగడకు ఎంపీ సానా హితవు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కులాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడం తగదని వైకాపా నాయకుడు ముద్రగడ పద్మనాభరెడ్డికి రాజ్యసభ సభ్యుడు(ఎంపీ) సానా సతీష్‌బాబు హితవు పలికారు. గుంటూరులో పద్మనాభరెడ్డి కూటమి ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలకు ఆయన స్పందించారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. ముద్రగడ తన పేరును మార్చుకున్న రోజే కాపుల కోసం మాట్లాడే హక్కును కోల్పోయారని వ్యాఖ్యానించారు. కాపుల ఆత్మగౌరవాన్ని రాజకీయాల కోసం వినియోగించుకోవడాన్ని మానుకోవాలని సూచించారు. సీఎంను దూషించిన అంబటిని సమర్థించటం సిగ్గు చేటన్నారు. అంబటి గతంలో కాపులపై చేసిన వ్యాఖ్యలకు ఎందుకు స్పందించలేదని నిలదీశారు.

మేలైన యాజమాన్య పద్ధతులతో కందలో అధిక దిగుబడి

ఐసీఏఆర్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుధాకర్ పాండే

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: కంద సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చని భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుధాకర్ పాండే అన్నారు. కొవ్వూరు ప్రాంతీయ ఉద్యాన పరిశోధన స్థానం, వాడపల్లిలో కంద సాగు క్షేత్రాలను సోమవారం పరిశీలించారు. కొత్త రకాల అభివృద్ధి కార్యాచరణపై శాస్త్రవేత్తలతో సామూహిక చర్చ, అంతర్జాల మాధ్యమంలో వెంకట్రామన్నగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ కె.ధనుంజయరావు, పలువురు శాస్త్రవేత్తలతో కంద పంట అభివృద్ధిపై సూచనలు చేశారు. భారత దుంప పంటల పరిశోధన సంస్థ (తిరువనంతపురం) డైరెక్టర్ డాక్టర్ జి.బైజు మాట్లాడుతూ మన దేశంలో విత్తనం ప్రాముఖ్యాన్ని తెలిపారు. కొవ్వూరు పరిశోధన స్థానంలో అభివృద్ధిపరిచిన గజేంద్ర రకం దేశంతోపాటు ఇతర దేశాల్లోనూ బాగా ప్రాచుర్యం పొందిందన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా మరిన్ని రకాలను రైతులకు అందించాలన్నదే లక్ష్యమన్నారు. జాతీయ వాణిజ్య పంటల పరిశోధన స్థానం డైరెక్టర్ డాక్టర్ శేషుమాధవ్ మాట్లాడుతూ విలువ ఆధారిత ఉత్పత్తుల ప్రాముఖ్యాన్ని వివరించారు. తక్కువ కాల పరిమితిలో పండించే రకాలను వివరించారు. ఉద్యాన విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు (వెంకట్రామన్నగూడెం) డాక్టర్ రామానందం మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులను తట్టుకుని దుంప పంటలు పెరుగుతాయన్నారు. నాణ్యత గల విత్తన దుంపలను ఎంచుకోవాలన్నారు. ఐసీఏఆర్ ప్రధాన శాస్త్రవేత్త విక్రమాదిత్యపాండే, ప్రాంతీయ సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ డి.వెంకటస్వామి, సీటీసీఆర్ఐ (కేరళ) ప్రధాన శాస్త్రవేత్తలు ఆషాదేవి, షెర్లి, కొవ్వూరు ప్రాంతీయ ఉద్యాన పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త మమత, శాస్త్రవేత్త శివకుమార్, ఇతర శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

సాగు క్షేత్రాన్ని పరిశీలిస్తున్న సుధాకర్ పాండే, భారత దుంప పంటల పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ జి.బైజు, శాస్త్రవేత్తలు

దీక్షా శిబిరంలో కౌలు రైతులు, సంఘ ప్రతినిధులు

కౌలు రైతుల 30 గంటల దీక్ష

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కౌలు రైతులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సోమవారం ఉదయం 11 గంటల నుంచి కలెక్టరేట్ వద్ద ఏపీ కౌలురైతు సంఘం, జిల్లా శాఖ ఆధ్వర్యంలో 30 గంటల దీక్ష చేపట్టారు. శిబిరాన్ని సీనియర్ ఉద్యమ నాయకుడు అయితాబత్తుల రామేశ్వరరావు ప్రారంభించారు. సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మోర్త రాజశేఖర్, వల్లు రాజబాబు మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి నాయకులు సీసీఆర్‌సీ చట్టాన్ని రద్దు చేసి, ఎల్ఈసీ చట్టాన్ని తెస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటి వరకు చర్యలు చేపట్టలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక.. కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ, పంట నష్ట పరిహారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. ఎరువులు, పురుగుల మందుల ధరలు తగ్గించాలని, గిట్టుబాటు ధర కల్పించాలని, క్వింటాలు ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి అప్పారెడ్డి, ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సీహెచ్.రమణి, పెన్షనర్స్ సంఘ జిల్లా నాయకుడు యుఎస్ఎన్ రెడ్డి, కె.సత్తిరాజు, సంజయ్‌కుమార్, టేకుమూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ సామగ్రితో టోకరా

అరకులోయ, న్యూస్‌టుడే: మీరు రూపాయి కూడా చెల్లించనవసరం లేదు. మీకు కావాల్సిన సామగ్రిని మీ ఇంటికి తెచ్చి అందిస్తాం అంటూ గిరిజన గ్రామాల్లో ప్రచారం చేస్తూ ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. విజయవాడ, నెల్లూరు, రాజమండ్రి తదితర ప్రాంతాలకు కొంతమంది వ్యాపారులు గిరిజన ప్రాంతాల్లో తిష్ఠ వేసి గిరిజనులను మోసం చేస్తున్నారు. వీరు స్వయంగా గ్రామాలకు వాహనాలపై వచ్చి వస్తువులు చేతిలో పెడుతున్నారు. ఎవరో ధర్మాత్ములు గిరిజనులపై కరుణ చూపిస్తున్నారనుకుంటే పొరబడినట్టే. వీరు ఈ వస్తువులకు వాయిదాల రూపంలో చెల్లించమని అడుగుతారు. ఇంతవరకు బాగానే ఉందనిపించినా... ఇక్కడే పెద్ద మోసం దాగుంది. స్వల్పకాలిక రుణం పేరుతో వీరు అంటగట్టేవన్నీ నాణ్యతలేని సామగ్రినే. మిక్సీలు, కుక్కర్లు, టీవీలు, ఇలా అన్నీ ఎలక్ట్రానిక్ పరికరాలు నకిలీ బ్రాండ్లే. చిన్నపాటి తేడా ఉండే కంపెనీల పేర్లతో ఉన్న సామగ్రిని ఆటోల్లో పెట్టుకుని గ్రామాల్లో తిరుగుతూ విక్రయాలు చేస్తున్నారు. ఇవన్నీ జాతీయ నాణ్యత ప్రమాణాల సంస్థ (ఐఎస్ఐ) మార్కులేని వస్తువులే కావడం గమనార్హం. కొనుగోలుదారుల నుంచి ఆధార్ కార్డులను తీసుకుని రూ. 1500 వస్తువును రూ. 3500 చొప్పున విక్రయిస్తున్నారు. గ్రామాల్లోని ప్రజలకు కంపెనీలపై అంతగా అవగాహన లేకపోవటంతో నిజమైన కంపెనీ వస్తువులుగా భావించి వారు చెప్పిన ధరకే కొనుగోలు చేస్తున్నారు. జిల్లాలో ప్రస్తుతం అన్నిచోట్లా ఈ వ్యాపారం జోరుగా సాగుతోంది. నకిలీ వస్తువులు కావడంతో వీటికి గ్యారంటీ, వారంటీ ఉండటం లేదు. వస్తువులు త్వరగా పాడైపోయాయని వినియోగదారులు ఫిర్యాదు చేస్తున్నా వ్యాపారులు జులుం ప్రదర్శించి తమ సొమ్ము వసూలు చేసుకుంటున్నారు. నకిలీ వస్తువుల విక్రయాలపై జిల్లా జిల్లా యంత్రాంగం దృష్టి సారించాలని గిరిజనులు కోరుతున్నారు.

గ్రామానికి ఆటోలో తీసుకువచ్చిన వస్తు సామగ్రి

అంతదూరం వెళ్లేసరికి అంతా బుగ్గి!

రెండు జిల్లాలు.. తొమ్మిది మండలాలు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

ఎండా కాలంలో అగ్ని ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఎక్కువ. ప్రజల నిర్లక్ష్యం, ఏమరపాటు ఇందుకు కారణమవుతుంది. ఈ ఏడాది మహాశివరాత్రి మరుసటి రోజు నుంచే భానుడు చుర్రుమంటున్నాడు. వేసవి ఆరంభంలోనే అగ్నిప్రమాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.

నీలంపేట వద్ద నీలగిరి తోటకు అంటుకున్న మంటలు

నర్సీపట్నం అగ్నిమాపక కేంద్రం పరిధి చాలా ఎక్కువ. ఈ కేంద్రం నుంచి చివరి గ్రామాలు, మండల కేంద్రాలు 70 నుంచి 130 కిలోమీటర్ల దూరాన ఉన్నాయి. రోలుగుంట, కోటవురట్ల, నర్సీపట్నం, మాకవరపాలెం, నాతవరం, గొలుగొండ, అల్లూరి జిల్లాలోని గూడెంకొత్తవీధి, చింతపల్లి, కొయ్యూరు మండలాలు ఈ కేంద్రం పరిధిలోనే ఉన్నాయి. ఒకే సమయంలో రెండు చోట్ల అగ్నిప్రమాదాలు సంభవిస్తే ఎలమంచిలి, తుని, రావికమతం, అనకాపల్లిలోని కేంద్రాల నుంచి శకటాలను రప్పించాల్సి వస్తోంది. 28 కి.మీ. దూరానికి 50 కి.మీ. దూరంలో ఉన్న పొరుగు కేంద్రాల నుంచి శకటం వచ్చే సరికి జరగాల్సిన నష్టం జరిగిపోతోంది.

■ నర్సీపట్నం కేంద్రం పరిధిలో గడిచిన ఐదేళ్లలో 553 అగ్నిప్రమాదాలు జరిగి రూ.9.84 కోట్ల ఆస్తి నష్టం జరిగింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ఇప్పటివరకు 18 చోట్ల ప్రమాదాలు సంభవించాయి. రూ.12.5 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని అంచనా. సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను ఆర్పడం ద్వారా రూ.51 లక్షల విలువైన ఆస్తిని కాపాడారు. తగిన వసతి, భవనం, అవసరమైన భూమి అందుబాటులో ఉన్నందున నర్సీపట్నంలో రెండో అగ్నిమాపక యూనిట్ ఏర్పాటు చేయాల్సిన అవసరముంది.

ప్రమాదాల్లో నష్టపోయేది ఎక్కువగా రైతులే కావడం గమనార్హం. మద్యం తాగేందుకు ఊరవతల తోటల్లోకి వెళ్లే వారు సిగరెట్ తాగి ఆర్పకుండా పడేస్తుండటంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. చాలా గ్రామాల్లో రోడ్డు పక్కనే చెత్తకుప్పలు ఉంటాయి. వీటికి పారిశుద్ధ్య సిబ్బంది నిప్పుపెట్టి వెళ్తుంటారు. మంటలు ఎగిసి సమీపంలోని తోటలకు అంటుకుంటున్నాయి. నెల్లిమెట్ట సమీపంలో ఇటీవల చెత్త నుంచి మంటలు ఎగసిపడుతుండటం గమనించిన పోలీసులు వెంటనే ఆర్పివేశారు.

■ రోలుగుంట మండలం కొంతలంలో ఈ నెల 12న నీలగిరి, టేకు, సరుగుడు తోటలు దగ్ధమై రూ. 1.2 లక్షల నష్టం వాటిల్లింది. అదే రోజు నాతవరం మండలం దద్దుగులలో పది ఎకరాల్లో సరుగుడు తోట, రెండు పూరిళ్లు కాలిపోయి రూ. 5 లక్షల ఆస్తి నష్టం జరిగింది. ఈనెల 8న నీలంపేట సమీపంలోని సాధూపాకల వద్ద పది ఎకరాల్లోని నీలగిరి తోటకు మంటలు అంటుకుని రూ. 2 లక్షల నష్టం వాటిల్లింది. తోటలతోపాటు గడ్డివాములు, పరికుప్పలు ఎక్కువగా కాలిపోయాయి.

నిర్లక్ష్యం ఇసుమంతైనా వద్దు..

చుట్ట, బీడీ, సిగరెట్ కాల్చి ఆర్పకుండా పడేయడం వల్లే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ నెలలో ఇప్పటివరకు జరిగిన ఘటనలను విశ్లేషిస్తే తెలుస్తోంది. పొగతాగే వారి నిర్లక్ష్యం పెను నష్టానికి దారితీస్తోంది. తోటలు ఉన్న రైతులు ఫైర్‌లైన్లు ఏర్పాటు చేసుకుంటే ప్రమాద తీవ్రత తగ్గించుకోవచ్చు. నర్సీపట్నంలో రెండో యూనిట్ అగ్నిమాపక వాహనం అవసరాన్ని జిల్లా అధికారులు సభాపతి అయ్యన్నపాత్రుడి దృష్టికి తీసుకువెళ్లారు. – పి.ఎ.స్వామి, అగ్నిమాపక అధికారి, నర్సీపట్నం

లోన గంజాయి.. పైన కూరగాయలు

- రూ.1.19 కోట్ల విలువైన సరకు పట్టివేత
- ఆరుగురి అరెస్టు.. ఇద్దరు పరారీ

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: గంజాయి రవాణా కోసమే రెండు వాహనాలను స్మగర్లు కొనుగోలు చేశారు. వాటికి రహస్య అరలు తయారు చేయించారు. అందులో గంజాయి ప్యాకెట్లను ఉంచి ఎవరికీ అనుమానం రాకుండా పైన కూరగాయల లోడుతో ఒడిశా నుంచి అల్లూరి జిల్లా మీదుగా వస్తూ సోమవారం పోలీసులకు పట్టుబడ్డారు. 80 ప్యాకెట్లలో 160 కేజీల గంజాయితోపాటు రెండు బొలెరోలు, ఒక కారు, మోటారు సైకిల్, తొమ్మిది సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.1.19 కోట్లు ఉంటుందని నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

● తూర్పుగోదావరి జిల్లా మండపేటలోని సైదులుపేటకు చెందిన గుల్లిపల్లి హరిబాబు (36) ప్రధాన నిందితుడు. కంప్యూటర్స్ సైన్స్ చదివాడు. 2018లో 80 కేజీల గంజాయితో పట్టుబడి జైలుకు వెళ్లాడు. అక్కడ గంజాయి నిందితులతో కలిసి ముఠాగా ఏర్పడ్డాడు. కారాగారం నుంచి బయటకు వచ్చాక ఇద్దరు నిందితుల పేరుతో రెండు బొలెరో వాహనాలను కొనుగోలు చేశాడు. వాటికి రహస్య అరలు తయారు చేయించాడు. ఒడిశాలో కొనుగోలు చేసిన గంజాయిని రహస్య అరల్లో దాచి పైన కూరగాయలు లోడుతో ఇప్పటివరకు 12 పర్యాయాలు రవాణా చేశాడు. తాజాగా తమిళనాడులోని దిండుగల్‌కు గంజాయి తరలించే క్రమంలో ముఠా పోలీసులకు దొరికిపోయింది. పట్టుబడిన వారిలో మండపేటలోని రాజారత్నం వీధికి చెందిన వీరవల్లి దుర్గారావు, అల్లూరి జిల్లా పెదబయలు మండలం వన్నాడ గ్రామానికి చెందిన కొర్రా బొంజిబాబు, బయరాజులు గ్రామానికి చెందిన బొండా ప్రభాకర్, జి.మాడుగుల మండలం కరకపల్లికి చెందిన వంతల దావీదు ఉన్నారు. మండపేటకు చెందిన మాచవరపు ప్రసాదు, జి.మాడుగుల మండలం కరకపల్లికి చెందిన వంతల ఎలియా పారిపోయారు. వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

గంజాయితో పట్టుబడిన నిందితులు

● నిందితులు ఒడిశాలోని కోటిపల్లి, జాస్‌బాయ్, మల్కాన్‌గిరి, అల్లూరి జిల్లా పెదబయలు, జి.మాడుగుల, చెరుకుంపాకలు, చింతపల్లి, రంపుల ఘాటీ, రింతాడ, రత్నంపేట, ఆడాకుల మీదుగా వస్తూ అనకాపల్లి జిల్లా నాతవరం మండలం వెదురుపల్లి వద్ద పోలీసులకు దొరికిపోయారు. నిందితుల్లో ఒకరు పారిపోతుండటంతో హెచ్ కానిస్టేబుల్ మూడు కిలోమీటర్లు వెంబడించి పట్టుకున్నారు. గంజాయితో నిందితులను అరెస్టు చేసిన సీఐ రేవతమ్మ, ఎస్సైలు తారకేశ్వరరావు (నాతవరం), రుషికేశ్వరరావు (కృష్ణదేవిపేట), రాజారావు (నర్సీపట్నం గ్రామీణం)ను డీఎస్పీ అభినందించారు.

అకాల వర్షం.. అంతటా కష్టం

పాడేరు, కొయ్యూరు, అనంతగిరి, పెదబయలు/గ్రామీణం, న్యూస్‌టుడే: ఈదురుగాలులతో వర్షం కురవడంతో జన జీవనం స్తంభించింది. అల్లూరి జిల్లా వ్యాప్తంగా సోమవారం పలుచోట్ల వర్షం పడింది. నిర్మాణంలోనున్న జాతీయ రహదారి చిత్తడిగా మారడంతో రాకపోకలు సాగించేందుకు వాహన చోదకులు నానా పాట్లు పడ్డారు. అనంతగిరి మండల పరిధిలో డముకు, తైడా, శివలింగపురం, పినకోట, పెదకోట, కివర్ల తదితర ప్రాంతాల్లో సాయంత్రం 5 నుంచి 6.30 గంటల వరకు వర్షం కురిసింది. పెదబయలులో వారపు సంతకు వచ్చిన వారంతా ఇబ్బందులు పడ్డారు. కొయ్యూరు మండల కేంద్రంతోపాటు కాకరపాడు, చింతలపూడి, రావణాపల్లి, నడింపాలెం, పెదమాకవరం, శరభన్నపాలెం, బాలారం, డౌనూరులో ఓ మోస్తరు వర్షం పడింది. పాడేరు నుంచి పెదబయలు వచ్చే మార్గంలో పలుచోట్ల రహదారి అంచుల్లో నీరు చేరడంతో వాహనచోదకులు నిదానంగా రాకపోకలు సాగించారు.

దారకొండలో కురుస్తున్న వర్షం

పెదబయలులో వర్షంతో సంత ప్రదేశం ఖాళీ

(c) eenadu

స్వచ్ఛభారత్ అందరి బాధ్యత

రంపచోడవరం, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ అభియాన్ అందరి బాధ్యతని భాజపా ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మంగరౌతు వీరబాబు పేర్కొన్నారు. సోమవారం స్థానిక అంబేడ్కర్ కూడలి ప్రధాన రహదారిలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించి వీధులలో చెత్తచెదారాలను తొలగించారు. తెదేపా అరకు పార్లమెంటు ఉపాధ్యక్షుడు అడబాల బాపిరాజు, జనసేన మండల కన్వీనర్ పాపోలు శ్రీనివాసరావు, బుల్లికొండలుదొర, మట్టా గంగరాజు, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం అంబేడ్కర్ కూడలి వీధులను శుభ్రం చేస్తున్న భాజపా నాయకులు

అంతర్గత రహదారులకు భూమిపూజ

కూనవరం, న్యూస్‌టుడే: కూనవరం మేజరు పంచాయతీలో అంతర్గత దారులకు సోమవారం సర్పంచి హేమంత్, కూటమి నాయకులు భూమిపూజ చేశారు. పంచాయతీలో సుమారు ముప్పై దారులలో గ్రావెల్ వేసి కొత్త రోడ్లు వేయనున్నారు. కూనవరం, ఉదయభాస్కర్ కాలనీలలో తొలుత పనులు ప్రారంభించామని హేమంత్ తెలిపారు. ఉమామహేశ్వరరావు, నాగరాజు, రామారావు, నరేంద్ర, బద్రి, కార్యకర్తలు పాల్గొన్నారు.

రహదారి పనులకు భూమిపూజ చేస్తున్న సర్పంచి హేమంత్, నాయకులు

ఉత్తమ ఫలితాలే మీరిచ్చే బహుమతి

వరరామచంద్రాపురం : విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తే, అదే పాఠశాలకు మీరిచ్చే బహుమతి అని నూపా ఫౌండేషన్ అధ్యక్షుడు అనిల్ చెప్పారు. సోములగూడెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. పరీక్షలంటే భయం తొలగించుకోవాలని సూచించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు పెన్నులు, అట్టలు, విద్యా సామగ్రిని అందించారు. ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఉపాధ్యాయులు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

బాధితులకు అందరూ సాయం చేయాలి

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: అగ్నిప్రమాద బాధితులకు అందరూ సాయం చేయాలని వీఆర్‌పురం, చింతూరు మండలాల తెదేపా అధ్యక్షులు బొర్రా నరేశ్, జమాల్‌ఖాన్ అన్నారు. సోమవారం మొద్దులగూడెంలో శరత్ కుమార్, సరోజిని కుటుంబాలకు వీఆర్‌పురం తెదేపా కమిటీ నుంచి 50 కేజీల బియ్యం, నిత్యావసరాలు అందించారు. చింతూరు జేకే ట్రస్టు నుంచి రూ.5 వేలు, బియ్యం, రగ్గులు అందజేశారు. తెదేపా మండల కార్యదర్శి రామారావు, ముత్యాల రామారావు, బొర్రా నరసింహారావు, సీపీఎం నాయకులు సున్నంరాజులు, ఎంపీపీ కారంలక్ష్మి, సుందరం తదితరుల పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేస్తున్న జమాల్‌ఖాన్

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1
రంపచోడవరం 9490877172 అడ్డతీగల 9491575045
దేవీపట్నం 7673936638 గంగవరం 9493541083

సమస్య: మారేడుమిల్లి నుంచి రంపచోడవరం వెళ్లే ప్రధాన రహదారిలోని మాటు మామిడి వంతెన సమీపంలో రహదారి కోతకు గురై, ప్రమాదకరంగా గుంత ఏర్పడింది. **- క్రాంతి, స్థానికుడు**

సమాధానం: ఆ ప్రాంతం అవసరమైన రక్షణ చర్యలు చేపడతాం.
- ప్రదీప్, ఏఈ, ర.భ.శాఖ, మారేడుమిల్లి
– న్యూస్‌టుడే, మారేడుమిల్లి

సమస్య: వై.రామవరంలో ఉన్న డొక్కా వీధిలో వారం రోజులుగా కొళాయిలు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. **- సత్తిబాబు, స్థానికుడు**

సమాధానం: పంచాయతీ సిబ్బందితో మరమ్మతులు చేయించి తాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటాం.
- సతీష్, పంచాయతీ కార్యదర్శి, వై.రామవరం – న్యూస్‌టుడే, వై.రామవరం

కళాశాల విద్య.. సౌకర్యాలు మిథ్య

మారేడుమిల్లిలో నిలిచిపోయిన అదనపు భవన నిర్మాణం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మన్యంలో ఒక ప్రభుత్వం చేపట్టిన పనులను తర్వాత వచ్చిన సర్కారు కనీసం పట్టించుకోక పోవడంతో ఆయా పనులు అసంపూర్తిగానే మిగిలిపోతున్నాయి. ఇందుకోసం అప్పటి వరకు వెచ్చించిన నిధులన్నీ నిరుపయోగం అవుతున్నాయి. ఇటువంటి పరిస్థితులకు నిదర్శనంగా నిలుస్తోంది మారేడుమిల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నిర్మించిన భవనం పరిస్థితి.

మారేడుమిల్లిలో అసంపూర్తిగా నిలిచిపోయిన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం

పదేళ్లు దాటినా పూర్తికాని పనులు..

రాష్ట్రంలో మండల వ్యవస్థ ఏర్పడిన తర్వాత అన్ని మండల కేంద్రాల్లోనూ అవసరమైన పాఠశాల, కళాశాలలు అందుబాటులోకి తీసుకుని రావాలనే సంకల్పంతో తెదేపా ప్రభుత్వం మారేడుమిల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసింది. అయితే పక్కా భవనాలు అందుబాటులో లేకపోవడంతో కళాశాలను కొంత కాలం పాటు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఆ తరువాత స్థానికంగా వీటీసీ (వృత్తి విద్యా శిక్షణ కేంద్రం) నిర్వహించిన భవనాలు ఖాళీ అవడంతో అక్కడకు మార్చారు. అనంతరం ఈ భవనాలనే పూర్తిస్థాయిలో కళాశాలకు కేటాయించడంతో 2014లో అప్పటి తెదేపా అదనపు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. గిరిజన సంక్షేమ ఇంజినీరింగు విభాగం ఆధ్వర్యంలో పనులు ప్రారంభించి పునాదుల వరకు నిర్మించిన తరువాత నిర్మాణం ఆగిపోయింది. అప్పట్లో దీనిపై 'ఈనాడు'లో కథనం ప్రచురించడంతో తిరిగి పనులు ప్రారంభించారు. సుమారు రూ.80 లక్షల అంచనా వ్యయంతో భవన నిర్మాణాన్ని దాదాపుగా పూర్తి చేశారు. అయితే 2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పనులను పక్కన పెట్టేశారు. వీటికి సంబంధించిన బిల్లులు కూడా ఇవ్వకపోవడంతో పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి.

విద్యార్థులకు తప్పని అవస్థలు

అవసరమైన భవనాలు అందుబాటులో లేక విద్యార్థులు, అధ్యాపకులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం కళాశాల్లో 184 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. సైన్సు గ్రూపు వాళ్లకు ల్యాబ్‌ల సదుపాయం అంతంత మాత్రంగానే ఉంది. ప్రస్తుతం ఉన్న గదుల మధ్యలో అట్టలు పెట్టుకుని రెండు తరగతుల చొప్పున నిర్వహిస్తున్నారు. ప్రహరీ, ఆట స్థలం కూడా లేకపోవడంతో క్రీడా సదుపాయాలు కూడా లేవు.

ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం

మారేడుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అసంపూర్తిగా నిలిచిపోయిన భవన నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. వీటికి ఆమోదం లభించి, నిధులు మంజూరైన వెంటనే పనులను తిరిగి ప్రారంభిస్తాం. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం.
- చైతన్య, డీఈఈ, గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ విభాగం, రంపచోడవరం

గుర్తు తెలియని వారికి ఆశ్రయం కల్పించొద్దు

అడ్డతీగల, న్యూస్‌టుడే: అనుమానిత వ్యక్తులకు, గుర్తు తెలియని వారికి ఆశ్రయం కల్పించొద్దని అడ్డతీగల సీఐ నరసింహమూర్తి ప్రజలకు సూచించారు. సోమవారం అడ్డతీగల సీతారామరాజు కాలనీలో సీఐ నరసింహమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. కాలనీలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల వివరాలు తెలుసుకున్నారు. ఇళ్ల వద్ద కార్లు, ద్విచక్రవాహనాల దస్త్రాలు పరిశీలించారు. ఎస్సైలు వినోద్, అంకయ్య, పార్థసారధి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పామాయిల్ సాగుతో లాభం

అడ్డతీగల, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతంలో రైతులు పామాయిల్ సాగు చేయడంతో ఆర్థికంగా లాభం పొందొచ్చని పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఏఎస్ ప్రకాష్ అన్నారు. మండలంలోని వీరభద్రపురంలో రైతులకు పామాయిల్ తోటల సస్య రక్షణ పద్ధతులపై సోమవారం అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం డ్రిప్ పరికరాలపై రాయితీ ఇస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అడ్డతీగల పీఏసీఎస్ సొసైటీ అధ్యక్షుడు హరిబాబు, సంస్థ సభ్యులు బాపిరాజు, రాంబాబు, సతీష్, కొండరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముత్యాలమ్మ పండగ

ఎటపాక, న్యూస్‌టుడే: ఏజెన్సీలో ఆదివాసీల సంప్రదాయానికి ప్రతీకగా ముత్యాలమ్మ పండగను నిర్వహించుకుంటారు. అందులో భాగంగా మండలంలోని రంగాపురం గ్రామంలో ఆదివాసీ సంస్కృతిలో భాగమైన ముత్యాలమ్మ కొలుపులను గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో సోమవారం చేసుకున్నారు. ముఖ్యులు చెల్లించి ప్రత్యేక పూజలు చేశారు.

రంగాపురంలో ముత్యాలమ్మ కొలుపులు చేసుకుంటున్న ఆదివాసీలు

కోసూరివారి వీధిలో వైద్య శిబిరం

రాజవొమ్మంగి: మండలంలోని జడ్డంగి పంచాయతీ కోసూరివారి వీధిలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని డీఎంహెచ్‌వో డాక్టర్ సరిత పరిశీలించారు. ఉర్లాకులపాడులో గిరిజనులు వ్యాధులతో అల్లాడుతున్న నేపథ్యంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న విషయం విదితమే. శిబిరంలో 63 మందిని పరీక్షించి 50 రక్తనమూనాలను సేకరించినట్లు వైద్యులు తెలిపారు. గ్రామంలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులు, చేతిపంపుల నుంచి నీటి నమూనాలను తీసుకుని పిఠాపురం పంపిస్తున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తెలిపారు. జడ్డంగి పీహెచ్‌సీ వైద్యాధికారులు నాగార్జున, పావని, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

రాజవొమ్మంగి, గంగవరం న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యంపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పలు ఆశ్రమ పాఠశాలలను సోమవారం ఛైర్మన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జడ్డంగి బాలికల ఆశ్రమోన్నత పాఠశాలను సందర్శించి, పరిసరాలు పరిశీలించారు. విద్యార్థినిలతో మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్డి తలుపులు పాడైన విషయం గమనించి వెంటనే చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. బోర్నగూడెం, గంగవరం మండలం మోహనాపురం బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలను తనిఖీ చేసి పాఠశాలలోని పరిసరాలు, వసతులను పరిశీలించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. మెనూ, భోజన నాణ్యతను పరిశీలించి, పదార్థాలను తనిఖీ చేశారు. బోర్నగూడెం పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న పాతభవనాన్ని తొలగించాలని అధికారులను ఆదేశించారు.

గంగవరం ఆశ్రమ పాఠశాలలో ఆహార నాణ్యతను పరిశీలిస్తున్న ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి

వలస ఆదివాసీ గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి

ఎటపాక, న్యూస్‌టుడే: మండలంలోని వలస ఆదివాసీ గ్రామాల్లో విద్యుత్తు, తాగునీటి సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటిని పరిష్కరించాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు కెచ్చెల రంగారెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని వలస ఆదివాసీ గ్రామాలైన చింతలపాడు, ఎర్రగుంటపాడు, పూసుగూడెం, ఎర్రకాలువ గ్రామాలను సోమవారం ఆయన సందర్శించారు. చింతూరు ఐటీడీఏ పరిధిలోని వలస ఆదివాసీ గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని, గతంలో ఐటీడీఏ పీఓగా వెంకటరమణ పనిచేసినప్పుడు కొన్ని గ్రామాలకు సోలార్ ద్వారా విద్యుత్తు సౌకర్యం ఏర్పాటు చేశారని, కానీ ప్రస్తుతం సోలార్ విద్యుత్ వ్యవస్థ పూర్తిగా పాడైపోయిందన్నారు. దీంతో ప్రజలు విద్యుత్తు, తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దాసరి సాయిబాబు, మండల కార్యదర్శి మడకం భీమరాజు, మడివి రాజు, మూడయ్య పాల్గొన్నారు.

చింతలపాడులో సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేస్తున్న సీపీఐఎంఎల్ నాయకులు

సాగునీటికి రైతుల ఇక్కట్లు

దేవీపట్నం, న్యూస్‌టుడే: వరి పొలాలకు సాగునీరు అందక తీవ్ర ఇక్కట్లు పడుతున్నామని ఆయకట్టు గిరిజన రైతులు సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. రంపచోడవరం మండలంలో ఉన్న ముసురుమిల్లి ప్రాజెక్టు నుంచి దేవీపట్నం మండలంలోనికి సాగునీరు అందుతుంది. అయితే ఇందుకూరు పంచాయతీ పరిధిలోని పెద్దరమణయ్యపేట పరిసర ప్రాంతాల్లో వరి భూములకు కొన్ని రోజులుగా సాగునీరు అందక ఎండిపోయే పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. ఈ క్రమంలో గత రెండు రోజులుగా రాత్రి సమయాల్లో నీటికోసం వెళ్తున్నామన్నారు. ప్రాజెక్టు అధికారులు చర్యలు తీసుకుని సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

విత్తన గుళికల తయారీపై అవగాహన

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: ఉర్లాకులపాడులో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రబీ డ్రై షోయింగ్ విధానంలో విత్తన గుళికల తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. సోమవారం రైతుల వివరాలు నమోదు చేసి, వారి పొలంలో విత్తన గుళికలు వేశారు. ఎంటీ పద్మజ, ఎఫ్ఎంటీలు బి.రత్నరాజు, కె.అప్పలరాజు, జి.నాగరాజు, యూనిట్ ఇన్‌ఛార్జి పి.రామస్వామి, బి.కమల, తదితరులు పాల్గొన్నారు.

తయారు చేసిన విత్తన గుళికలు చూపిస్తున్న మహిళలు

రహదారిపై కూలిన భారీ వృక్షం

దేవీపట్నం మండలం డి.రావిలంక-దండంగి రహదారిపై ఓ భారీ వృక్షం ఆదివారం కురిసిన వర్షం, ఈదురు గాలుల వల్ల నేల కూలింది. ఈ నేపథ్యంలో మన్యంతో పాటు మైదాన ప్రాంతాల నుంచి గండిపోశమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లే భక్తులు సోమవారం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ద్విచక్రవాహనదారులు పొలాల్లోంచి ఆలయానికి చేరుకోగా పెద్ద వాహనాలకు అవస్థలు తప్పలేదు. వర్షం కారణంగా కొన్ని చోట్ల మొక్కజొన్న చేలు కూడా నేలకూలాయని రైతులు చెబుతున్నారు. – న్యూస్‌టుడే, దేవీపట్నం

ఇలా వదిలేశారేంటి..!

కూనవరం మండలం కూళ్లపాడు వంతెన వద్ద పెద్ద గుంత ప్రమాదకరంగా ఉంది. నిత్యం వందలాది మంది ఈ వంతెన మీదుగా రాకపోకలు సాగిస్తాయి. రాత్రి వేళల్లో వాహనదారులు రహదారి అంచున ఉన్న గుంతను గమనించక ప్రమాదాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. సమస్యను ర.భ.శాఖ, జేఈ, సిద్దార్థ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కూనవరం

జిల్లా మారింది.. బోర్డు మార్చండి సారూ..!

ప్రభుత్వ పాలనలో పెను మార్పులు సంభవిస్తున్నా, వాటికి అనుగుణంగా మారడంలో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నాయి. మన్యంలోని రంపచోడవరం నియోజకవర్గం ఇప్పటికి రెండు జిల్లాల్లోకి మారింది. మారేడుమిల్లిలో కేంద్ర ప్రభుత్వం అధీనంలోని 'ఏకలవ్య' మోడల్ గురుకుల పాఠశాల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉండగానే ప్రారంభించడంతో అప్పటినుంచి బోర్డులో ఆ జిల్లా పేరు ఉంది. – న్యూస్‌టుడే, మారేడుమిల్లి

సీఎం సహాయనిధితో భరోసా

ఎటపాక, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధితో అభాగ్యులకు ఆరోగ్య భరోసా కలుగుతుందని తెదేపా మండల అధ్యక్ష, కార్యదర్శులు బొల్లా పుల్లయ్య, కనితి మధు అన్నారు. సోమవారం మండలంలో అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నా 10 కుటుంబాలకు స్వయంగా దరఖాస్తులు రాశారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గంతో 111 కుటుంబాలకు రూ.78 లక్షలను స్థానిక ఎమ్మెల్యే శిరీషాదేవి చొరవతో అందజేశామన్నారు.

రేలా పై యంగర్ లయన్స్ గెలుపు

కూనవరం, న్యూస్‌టుడే: కూనవరంలో గ్రామంలో జరుగుతున్న కేపీఎల్ క్రికెట్ పోటీల్లో సోమవారం ఆర్‌డీ యంగర్ లయన్స్ ఎటపాక, రేలా ఆదివాసీ కూనవరం జట్లు తలపడ్డాయి. ముందుగా బ్యాటింగ్ చేసిన యంగర్ లయన్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 150 పరుగులు చేసింది. ఛేజింగ్‌లో రేలా ఆదివాసీ జట్టు 18.2 ఓవర్లలో 103 పరుగులకే కుప్పకూలి ఓటమి చవిచూసింది. ఈఆటలో క్రీడాకారుడు బాలాజీ నాయక్‌కు ఎఫ్ఎస్‌వో సున్నం వెంకట్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అందించారు.

యువతిని మోసగించిన డిజిటల్ అసిస్టెంట్‌పై ఫిర్యాదు

చింతూరు, న్యూస్‌టుడే: తనను ప్రేమించి పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసగించిన కూనవరం మండలం వెంకటాయపాలెం సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ నరేష్‌పై చర్యలు తీసుకోవాలని ఓ యువతి చింతూరు ఐటీడీఏ పీవో శుభం నొక్వాల్‌కి ఫిర్యాదుచేసింది. ఇటీవల అదే సచివాలయం వద్ద తనకు న్యాయం చేయాలని కోరుతూ ధర్నాకు దిగడంతో పోలీసులు సమక్షంలో నరేష్ పెళ్లి చేసుకుంటానని లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చి.. ఇప్పుడు తన అక్క, బావ మాటలతో తనను పెళ్లి చేసుకోకుండా పారిపోయాడని యువతి ఫిర్యాదులో పేర్కొంది. వారిపై చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని తనకు న్యాయంచేయాలని ఆమె కోరింది. ఈ మేరకు సోమవారం ఐటీడీఏ ముందు తన కుటుంబ సభ్యులతో ప్లకార్డులు ప్రదర్శించింది.

ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

మారేడుమిల్లి, రాజవొమ్మంగి, గంగవరం, కూనవరం,వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రానికి గురుకుల కళాశాల నుంచి 120, ప్రభుత్వ కళాశాల నుంచి 96, కేజీబీవీ నుంచి 38 మంది విద్యార్థులు సోమవారం హాజరయ్యారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులను క్షుణ్నంగా తనిఖీ చేసి కేంద్రాల్లోకి పంపించినట్లు నిర్వహణ అధికారి సత్యనారాయణ తెలిపారు. ● పరీక్షలకు సంబంధించి మారేడుమిల్లిలో పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేశామని సీఐ టి.గోపీనరేంద్రప్రసాద్ తెలిపారు. సోమవారం కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆయా పరీక్ష కేంద్రాల వద్ద సిబ్బంది నియమించినట్లు తెలిపారు. ● స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం 391 మందికి 379 మంది హాజరై 12 మంది గైర్హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ షీలా తెలిపారు. ● స్థానిక ప్రభుత్వ జూనియర్, కొత్తాడ కస్తూర్బా కళాశాలల విద్యార్థులకు అడ్డతీగల ఏపీఆర్ కళాశాలలో పరీక్ష కేంద్రం కేటాయించారు. కొత్తాడ విద్యార్థినిలకు సుమారు 30కి.మీ కావడంతో ప్రిన్సిపాల్ పద్మావతి వ్యాన్‌ను ఏర్పాటు చేశారు. గంగవరం విద్యార్థులకు సుమారు 17 కి.మీ కావడంతో రవాణా సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. ● టేకులబోరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 212 మంది విద్యార్థులకు 190 మంది హాజరయ్యారు. 22మంది గైర్హాజరైనట్టు ప్రధానాచార్యుడు శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. ● వీఆర్‌పురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలకు ఏడుగురు గైర్హాజరైనట్టు కళాశాల ప్రధానాచార్యులు నాగుల మీరా తెలిపారు. ఎస్సై సంతోశ్‌కుమార్ పరీక్షా కేంద్రానికి బందోబస్తు ఏర్పాటు చేశారు.

రంపచోడవరంలో పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్

మారేడుమిల్లి ఇంటర్ పరీక్ష కేంద్రానికి వస్తున్న విద్యార్థులు

రాజవొమ్మంగి గురుకుల కళాశాల పరీక్ష కేంద్రానికి వెళ్తున్న విద్యార్థినులు

సాంకేతిక లోపంతో నిలిచిన ఆర్టీసీ బస్సు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మండలంలోని వాలమూరు సమీపంలో ఘాట్‌రోడ్‌పై సోమవారం ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సు సాంకేతిక లోపానికి గురై నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు. గోకవరం డిపోనకు చెందిన ఈ బస్సు రాజమహేంద్రవరం నుంచి భద్రాచలం వెళ్తుండగా ఆగిపోయిందని డ్రైవర్ తెలిపారు. సిబ్బంది వెంటనే గోకవరం డిపో అధికారులకు సమాచారం అందించగా మరో బస్సును పంపి ప్రయాణికులను గమ్యస్థానాలకు తరలించారు. అయితే ఘాట్‌రోడ్డుల్లో తిరిగే బస్సులను సరైన సామర్థ్యం ఉన్న వాటినే నడపాలని, తరచూ ఇదే పరిస్థితి నెలకొంటుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రహదారులను పూర్తిచేయాలని కలెక్టర్‌కు వినతి

రంపచోడవరం,రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: పెదగెద్దాడ నుంచి చెరువుపాలెం గ్రామానికి చేపట్టిన రోడ్డు పనులు ఆరేళ్లుగా నిలిచిపోయాయని ఆయా గ్రామాలకు చెందిన గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఐటీడీఏ గ్రీవెన్సులో అధికారుల దృష్టికి పలుమార్లు సమస్యను తీసుకెళ్లినా చర్యలు చేపట్టలేదని వాపోయారు. కోడె రవిబాబు, అన్నిక అప్పారావు, నేసిక రాజారావు, ముర్ల భద్రం, పూల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ● రాజవొమ్మంగి పంచాయతీలో రాజవొమ్మంగి నుంచి వయ్యేడు, బూరుగుపల్లి వరకు ఉపాధిహామీ నిధులు రూ.2.50 కోట్లతో చేపట్టిన రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరారు. సోమవారం రంపచోడవరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ దినేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

వినతిపత్రం చూపిస్తున్న గిరిజనులు

అంగన్‌వాడీల రిలే దీక్షలు

అడ్డతీగల, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్‌లను, వాటి నియమాలను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకురాలు బి.నిర్మల అన్నారు. సోమవారం అడ్డతీగలలో అంగన్‌వాడీసిబ్బంది రెండు రోజుల రిలే నిరాహార దీక్ష చేపట్టారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

మారేడుమిల్లి: అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షను అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రారంభించారు. సమస్యలు పరిష్కరించే వరకు తమ నిరసన కొనసాగుతుందని తెలిపారు. యూనియన్ నాయకులు బేబీదేవి, సీతమ్మ, శివలింగేశ్వరి, కేవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ అంగన్‌వాడీలు సీఐటీయూ ఆధ్వర్యంలో టేకులబోరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. నాయకులు రామకృష్ణ, శ్రీనివాసరావులు, అంగన్‌వాడీ కార్యకర్తలు దీక్షలో పాల్గొన్నారు. వీరికి సీపీఎం నాయకులు, ఉపాధిహామీ క్షేత్రసహాయకులు మద్దతు తెలిపారు.

గంగవరం: గంగవరం ఐసీడీయస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీలు ఐసీడీయస్ కార్యాలయానికి చేరుకొని తమ సమస్యలు పరిష్కరించాలని, సుప్రీంకోర్టు తీర్పు అమలుచేయాలని కోరుతూ నిరసన చేపట్టారు. కార్యక్రమంలో ప్రాజెక్టు లీడర్లు కోరాపు రాణి, నాగదేవి, వెంకయమ్మ, శిరీషా, రమణమ్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: వేతనాలు పెంచాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సీడీపీఓ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షను చేపట్టారు. సీఐటీయూ జిల్లా నాయకులు ఐ.వి, మండల కన్వీనర్ పులుసు బాలకృష్ణ, కోకన్వీనర్ తోట శ్రీను ప్రారంభించారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు జే.సుశీల, బి.సూర్యకుమారి, కోశాధికారి విజయకుమారి, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

గంగవరం ఐసీడీయస్ కార్యాలయం వద్ద నిరాహార దీక్షలో అంగన్‌వాడీలు

ఎటపాక సీడీపీఓ కార్యాలయం వద్ద..

100 కిలోల గంజాయి స్వాధీనం

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: ఒడిశా రాష్ట్రం నుంచి రాజమహేంద్రవరానికి గంజాయి తరలిస్తున్న వాహనాన్ని సోమవారం పట్టుకున్నట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. పోలవరం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, రంపచోడవరం డీఎస్పీ జీ.ఎస్.ప్రశాంత్, రాజవొమ్మంగి సీఐ గౌరీశంకర్ ఆదేశాల మేరకు గంజాయి రవాణా చేస్తున్నారనే సమాచారంతో కింద్ర కూడలి వద్ద సిబ్బందితో వాహనాల తనిఖీ చేపట్టామన్నారు. అందులో ఒడిశా రాష్ట్రం మల్కనగిరి జిల్లా మెట్టగూడకు చెందిన లైచ్చన ఖారాను 100 కిలోలు బరువున్న గంజాయిని కారులో తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. కాగా ఒడిశా, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

(c) eenadu

పశ్చిమాన పైచేయికి పట్టు!

• సీఎం పర్యటనను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న జిల్లా నేతలు
• 50 వేల మందితో బహిరంగ సభ నిర్వహణకు సన్నాహాలు

ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, మార్కాపురం, పెద్దదోర్నాల, ఒంగోలు నేరవిభాగం

మార్కాపురం జిల్లా ఆవిర్భావం అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటిస్తున్న నేపథ్యంలో ఘనంగా స్వాగతించేందుకు జిల్లా నేతలు సన్నద్ధమవుతున్నారు. కొత్త జిల్లా ఇచ్చిన విషయాన్ని ప్రజలకు చాటేందుకు దీన్ని అవకాశంగా తీసుకోవాలని పట్టుబట్టి మరీ జిల్లా కేంద్రంలో బహిరంగ సభ నిర్వహణకు సీఎం నుంచి అనుమతి పొందారు. ఆ మేరకు జన సమీకరణ చేసి సత్తా చాటాలని ఎమ్మెల్యేలు, నాయకులు భావిస్తున్నారు.

వెలిగొండ ప్రాజెక్టు ఫీడరు కాలువ శంకుస్థాపనకు బుధవారం ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం పర్యటనకు ఇప్పటి వరకు అధికారికంగా షెడ్యూలు వెలువడకున్నా, తొలుత శంకుస్థాపన అనంతరం మార్కాపురంలో బహిరంగ సభ నిర్వహించేందుకు అధికారులు ప్రణాళిక రూపొందించారు. పెద్దదోర్నాల మండలం గంటావానిపల్లెలో సీఎం హెలీకాప్టర్‌లో దిగి అక్కడ కాలువ పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం అక్కడ నుంచి అవసరమైతే సొరంగం తవ్వకం పనులు చూసేందుకు అవకాశం ఉంటే నేరుగా వెళతారు.

ఫీడరు కాలువ లైనింగ్ పనులు

శరవేగంగా జరుగుతున్న రహదారి నిర్మాణం

సొరంగం వద్ద హెలీప్యాడ్ సిద్ధం చేశారు. సమయాభావంతో వీలు కాకుంటే రెండో సొరంగం లైనింగ్ పనులను దృశ్య మాధ్యమం ద్వారా వీక్షించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పెద్దదోర్నాల మండలంలో జరిగే శంకుస్థాపన కార్యక్రమాలను మార్కాపురంలోని సభా వేదికపై లైవ్‌లో ప్రజలు వీక్షించేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

జిల్లా పరిధిలోని వారికే అవకాశం: కొత్తగా ఆవిర్భవించిన మార్కాపురం జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల నుంచే జన సమీకరణ చేపడుతున్నారు. మార్కాపురంలో బహిరంగ సభ నిర్వహించాలని ఎమ్మెల్యే నారాయణరెడ్డి పట్టుబట్టడంతో తొలుత గంటావానిపల్లెలో నిర్వహించాల్సిన సభను ఇక్కడకు మార్చారు. తెదేపా యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి జన సమీకరణపై దృష్టిసారించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి తమకు 10 వేల మందితోనే సభ నిర్వహించాలని అనుమతులిచ్చారని, తాము 50 వేల మందితో నిర్వహించేందుకు ఒప్పించామని తెదేపా జిల్లా అధ్యక్షుడు, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. మరోవైపు కొత్త జిల్లాకు వస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వరాల జల్లు కురిపిస్తారని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.

పొగాకు బేళ్ల నిల్వలకు బోర్డు అనుమతి తప్పనిసరి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: శీతల గిడ్డంగుల్లో పొగాకు బేళ్ల నిల్వకు బోర్డు అనుమతి తప్పనిసరి అని వేలం కేంద్రం నిర్వహణాధికారి తులసి సూచించారు. 2025-26 పంట కాలానికి పొగాకు వేలం కేంద్రాల ప్రారంభ తేదీలపై ఒంగోలు-2 వేలం కేంద్రంలో సోమవారం ఒంగోలు, నాగులుప్పలపాడు, మద్దిపాడు మండలాల రైతు నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 20 రోజులపాటు పొగాకును మండెలపై ఉంచి, ఆ తర్వాత గ్రేడ్ల వారీగా బేళ్లు కట్టాలన్నారు. బోర్డు నిబంధనలకు విరుద్ధంగా బేళ్లు ప్రైవేటు వ్యాపారులకు అమ్మవద్దన్నారు. ఎక్కడైనా ఫిర్యాదులు అందితే తనిఖీ చేపట్టి రైతులపై చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. మార్చి 25న వేలం కేంద్రంలో కొనుగోళ్లు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని రైతు నాయకులు కోరారు. సమావేశంలో రైతు సంఘం నాయకులు, పెద్దసంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ఏందిరొయ్యా... ఈ దారుణాలు!

• కబ్జా కోరల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని సముద్ర తీరం
• తొలగిస్తే పచ్చదనంతోపాటు ఉపాధి అవకాశాలు సాధ్యం

సాధారణంగా సముద్ర తీర ప్రాంత నియంత్రణ మండలి (సీఆర్‌జెడ్) పరిధిలో 500 మీటర్ల వరకు ఎలాంటి ఆక్రమణలు ఉండకూడదు. సింగరాయకొండ మండలంలో సముద్రాన్ని ఆనుకుని రొయ్యల చెరువులు తవ్వేసి పర్యావరణానికి తీరని హాని చేస్తున్నారు. ఇక్కడే కాదు.. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని తీర ప్రాంతంలో ఎక్కడా పచ్చదనం మచ్చుకు కూడా కానరావడం లేదు. ఆక్రమణలు తొలగిస్తే పచ్చదనంతో పాటు కొంతమందికి ఉపాధి కల్పించవచ్చు. - **ఈనాడు, ఒంగోలు**

సింగరాయకొండ మండలం ఊళ్లపాలెంలో సముద్రాన్ని ఆనుకుని రొయ్యల చెరువులు

జిల్లా సరిహద్దులో సహజ సిద్ధంగా పెరిగిన మడ అడవులను స్వార్థంతో నరికేసి రొయ్యల చెరువులుగా మారుస్తున్నారు. అటు తరువాత నెల్లూరు జిల్లా సరిహద్దు వరకు జిల్లా పరిధిలోని తీర ప్రాంతంలో పచ్చదనం కనిపించడం లేదు. ఈ భూములను ఆక్రమించి రొయ్యల చెరువులతో పాటు కొన్నిచోట్ల పంటలు సైతం సాగు చేస్తున్నారు. తీర ప్రాంతం అంచున జిల్లా పరిధిలో ఆక్రమణలు లెక్కిస్తే సుమారుగా 400 హెక్టార్ల ప్రభుత్వ భూమి పరాధీనంలో ఉంది. ఒకప్పుడు సముద్ర గాలుల నుంచి రక్షణకు నాటిన సరుగుడు చెట్లు సైతం తొలగించి అమ్మేసుకున్నారు. ఎక్కడా కూడా సముద్రం ఒడ్డున ఖాళీ స్థలం అన్నది కనిపించడం లేదు. వందల ఎకరాలు ఆక్రమణలో ఉండడంతో రానున్న కాలంలో సముద్ర గాలుల నుంచి మనల్ని మనం కాపాడుకోలేని పరిస్థితి నెలకొంటుంది.

చెట్లు పెంచితే రెండింతల లాభం

సముద్ర తీరంలో సీఆర్‌జెడ్ పరిధిలోని ఆక్రమణలో ఉన్న భూముల్లో సరుగుడు చెట్లు పెంచడం అటవీశాఖ బాధ్యత. ఇవి కొంతకాలం పెంచిన తరువాత కొట్టేసి అమ్ముకుంటున్నారు. వీటి సంరక్షణ బాధ్యత స్థానికంగా ఉన్నవారికి అప్పగిస్తే పంట చేతికొచ్చిన అనంతరం చెరి సగం సొమ్ములు పంచుకునే అవకాశం ఉంటుంది. కొంతకాలానికి తిరిగి మొక్కలు పెంచి అటవీ శాఖతో పాటు స్థానికులు కూడా ఆదాయం పొందవచ్చు. చెట్లు పెంచితే సముద్ర గాలుల నుంచి రక్షణతోపాటు భావితరాలకు ఎంతో మేలు జరుగుతుంది. తీర ప్రాంత పచ్చదనానికి రూ.కోట్లు కోట్లు వెచ్చించాల్సిన అవసరం లేదు.

పర్యాటకంగా ఎంతో అభివృద్ధి

జిల్లాలోని పాకల, కొత్తపట్నం సముద్ర తీర ప్రాంతాల్లోని దట్టమైన చెట్లు పెంచితే కేరళ మాదిరి పర్యాటక అభివృద్ధికి దోహదం చేస్తుంది. పల్లె వనం కింద సముద్రతీరాల సమీపాన సహజ సిద్ధంగా అడవులు అభివృద్ధి చేస్తే ఎకో టూరిజం కింద కాటేజీలు వంటివి నిర్మించి, పర్యాటకులు అటు సముద్రం, ఇటు అడవి ప్రకృతి ఒడిలో సేద తీరేలా చేయవచ్చు. పర్యాటకుల రాకపోకలతో స్థానికులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయి. అటవీశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమష్టిగా అడుగులు ముందుకెస్తే మంచి ఫలితాలొస్తాయని పర్యావరణ, పర్యాటక రంగాల నిపుణులు పేర్కొంటున్నారు.

మాలకొండలో ధరల గుదిబండ

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: మాలకొండ పుణ్యక్షేత్రం ఆవరణలో దుకాణాల నిర్వాహకులు అధిక ధరలతో దోచుకుంటున్నారని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేవాదాయశాఖ నిర్దేశించిన పరిమాణం, నిర్ణీత ధరలకే పూజాసామగ్రి, శీతల పానీయాలు, తినుబండారాలు విక్రయించాల్సి ఉన్నా అధిక ధరలకు విక్రయిస్తూ భక్తుల జేబులకు చిల్లు పెడుతున్నారని వాపోతున్నారు. ఇటీవల ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలతో ఆలయ అధికారులు దుకాణాల ముందు ధరల బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ ధరల దోపిడీ ఆగడంలేదు. లీటరు తాగునీటి సీసా ధర రూ.20 ఉండగా రూ.25 నుంచి రూ.30, శీతల పానీయాలపై రూ.5 నుంచి రూ.10 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని ఆందోళన చెందుతున్నారు. అల్పాహారశాలల్లో అధిక ధరలు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ఆలయ ఈవో చంద్రశేఖర్ మాట్లాడుతూ భక్తులు అధిక ధరలు చెల్లించాల్సిన అవసరం లేదని, దుకాణదారులు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులొస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

దివ్యాంగులకు అండగా కూటమి ప్రభుత్వం

అద్దంకి, జె.పంగులూరు, న్యూస్‌టుడే: దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ముప్పవరంలోని మండల తెదేపా క్యాంపు కార్యాలయంలో ఆయన ఏపీఎస్‌సీపీఎల్ సమకూర్చిన 35 విద్యుత్తు త్రిచక్ర వాహనాలను అద్దంకి, కొరిశపాడు, జె.పంగులూరు, బల్లికురవ మండలాలకు చెందిన దివ్యాంగులకు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అద్దంకి నియోజకవర్గంలో ఇప్పటి వరకు సీఎస్ఆర్ నిధులతో 167 ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లను పంపిణీ చేశామన్నారు. ఇంకా 140 మంది అర్జీలు పెట్టుకున్నారని, వారికి దాతల సహకారంతో విడతల వారీగా మార్చి నాటికి పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే అందుకున్న వారు తమ అవసరాలు తీర్చుకోవడానికి, జీవనోపాధులు మెరుగుపరుచుకోవడానికి వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు సీఎస్ఆర్ నిధులతో 10 వేల సైకిళ్లు పంపిణీ లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. ఇప్పటి వరకు 7500 సైకిళ్లు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు ఈఈ సల్లూరి మస్తాన్‌రావు, కుక్కల విద్యాసాగర్, ఏఎంసీ ఛైర్మన్ కరిమిడి జగన్మోహనరావు, రావూరి రమేష్, చింతల సహదేవుడు, వలపర్ల సుబ్బారావు, కోమటి ప్రసాద్, మస్తాన్‌వలీ, కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, సుబ్బారెడ్డి, ఆదిరెడ్డి, అంజనేయులు, గడ్డం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి విద్యుత్తు త్రిచక్ర వాహనం అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

చిరుత సంచారంపై ఆందోళన

తర్లుపాడు, న్యూస్‌టుడే: తర్లుపాడు మండలం రోలుగుంపాడు, తాడివారిపల్లి, నాగెళ్లముడుపు గ్రామాల పరిసరాల్లో చిరుత పులి సంచరిస్తోందన్న వదంతులతో ఆయా గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కొలుకుల-కర్నూలు రహదారిలో రాత్రి వేళల్లో చిరుత తిరుగుతోందని వార్త వ్యాపించడంతో వాహనచోదకులు రాకపోకలు సాగించేందుకు భయపడుతున్నారు. అటవీశాఖ ఎఫ్‌ఎస్‌వో మౌలాలీ మాట్లాడుతూ ఆదివారం రాత్రి ఓ యువకుడు ద్విచక్ర వాహనంపై బేస్తవారపేట నుంచి పొదిలి వెళ్తుండగా రోలుగుంపాడు సమీపంలో చిరుత పులి కనిపించిందని తాడివారిపల్లి వద్దనున్న అటవీశాఖ చెక్‌పోస్టు సిబ్బందికి తెలిపారని వివరించారు. దీంతో సోమవారం ఆయా ప్రాంతాలను పరిశీలించి చిరుత కాలి జాడలు గుర్తించే ప్రయత్నం చేశామని ఎక్కడా కనిపించలేదన్నారు. బేస్తవారపేట మండలం కొనపల్లి పంచాయతీ తుంగోడు పరిసరాల్లో చిరుత పులి జాడలున్నట్లు గుర్తించామని ఆయన వివరించారు.

బ్రిడ్జి కోర్సుకు 19,420 మంది విద్యార్థులు

• పదో తరగతి పుస్తకాల బదులు సాఫ్ట్‌కాపీలు

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

తొమ్మిదో తరగతి విద్యార్థులకు ముందస్తుగా పదోతరగతి సిలబస్‌ బోధించేందుకు చేపడుతున్న బ్రిడ్జి కోర్సుపై మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ ఏడాది మార్చి 12వ తేదీ నుంచి 15వ తేదీ వరకు పాఠశాలల్లో సన్నద్ధత కార్యక్రమం చేపట్టాలి. 16వ తేదీ నుంచి పదోతరగతి సిలబస్‌ బోధన ప్రారంభమవుతుంది. పాఠశాలలకు ఏప్రిల్‌ 24వ తేదీ నుంచి వేసవి సెలవులు ఇస్తారు. విద్యాసంవత్సరం కూడా ఆ తేదీతో పూర్తవుతుంది. బ్రిడ్జి కోర్సును అప్పటివరకు కొనసాగించేలా ప్రణాళిక రూపొందించారు. ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో 19,420 మంది 9వ తరగతి విద్యార్థులున్నారు. వీరిలో బాలురు 10,703 మంది, బాలికలు 8,717 మంది ఉన్నారు. దాదాపు 40 రోజులపాటు ఈ ప్రత్యేక బోధన జరుగుతుంది. కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని మార్చి 2వ తేదీ నుంచి 12వ తేదీలోగా 9వ తరగతి పరీక్షలు పూర్తిచేసి మార్కులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్‌ చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశాలిచ్చారు.

పుస్తకాలకు బదులు సాఫ్ట్‌కాపీలు: బ్రిడ్జి కోర్సు మొదలయ్యే సమయానికి పదోతరగతి పాఠ్యపుస్తకాలు ముద్రణ పూర్తికాదు. ప్రత్యామ్నాయంగా ఎస్‌సీఈఆర్‌టీ నుంచి సాఫ్ట్‌కాపీలను నేరుగా ప్రధానోపాధ్యాయుల లాగిన్‌కు పంపుతారు. ఐఎఫ్‌పీ ప్యానెల్స్‌ వినియోగించి బోధన చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ ఆదేశాలతో ఈ ఏడాది ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమం చేపట్టారు. దీనిద్వారా పదోతరగతిలో ఉత్తీర్ణత శాతం పెరుగుతుందని భావిస్తున్నారు. మార్చి 15వ తేదీ నుంచి ఒంటిపూట బడులు: అకడమిక్‌ క్యాలెండర్‌ ప్రకారం మార్చి 15వ తేదీ నుంచి ఒంటిపూట బడులు ప్రారంభిస్తారని డీఈవో కార్యాలయానికి సమాచారం అందింది. ఈలోగా అన్ని తరగతుల పరీక్షలు పూర్తిచేయడానికి షెడ్యూలు ప్రకటించారు.

మార్చి 3న త్రిపురాంతకం ఆలయాల మూసివేత

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: మార్చి 3వ తేదీన చంద్రగ్రహణం సందర్భంగా త్రిపురాంతకం ఆలయాలను మూసివేయనున్నట్లు ఈవో డి.అనిల్‌కుమార్ తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు నిత్య దర్శనాలు, అర్జితాలు, అన్నదాన తదితర సేవలు నిలిపి వేయనున్నట్లు వివరించారు. గ్రహణ విమోచనం అనంతరం శాస్త్రోక్తంగా శుద్ధి కార్యక్రమాలు నిర్వహించి మరుసటి రోజైన 4వ తేదీ ఉదయం నుంచి దర్శనాలను పునరుద్ధరించనున్నట్లు పేర్కొన్నారు.

రంజాన్ వేళలు
ఇఫ్తార్ : మంగళ సా.6-23
సహరీ : బుధ ఉ.5-10

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

ఒంగోలు ఏకేవీకే కళాశాల కేంద్రంలో పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులు

ఒంగోలు నగరం, ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఉమ్మడి ప్రకాశం జిల్లాలో సోమవారం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొత్తం 67 కేంద్రాల్లో తొలి రోజు జూనియర్ ఇంటర్ పరీక్షలు నిర్వహించారు. జనరల్ విద్యార్థులు 20,997 మందికి 19,795 మంది, ఒకేషనల్ విద్యార్థులు 2,062 మందికి 1,789 మంది హాజరయ్యారు. ఏడు పరీక్ష కేంద్రాలను ఆర్‌ఐవో కె.ఆంజనేయులు తనిఖీ చేయగా, 48 కేంద్రాలను స్క్వాడ్ బృందాలు పరిశీలించాయి. ప్రైవేటు కళాశాలల విద్యార్థుల కోసం వాటి యాజమాన్యాలు బస్సులు ఏర్పాటు చేయగా, ప్రభుత్వ కళాశాల విద్యార్థుల కోసం ఆర్టీసీ ఆయా సమయాల్లో బస్సులు నడిపింది. అంధ విద్యార్థుల కోసం ఒంగోలు నగరంలోని ఎన్‌ఆర్‌బీ కళాశాల కేంద్రంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ముందుగా సహాయకులు కావాలని దరఖాస్తు చేసుకున్నవారికి ఇవ్వడంతోపాటు అదనపు సమయం కేటాయించారు. మంగళవారం సీనియర్ ఇంటర్ విద్యార్థులకు పరీక్ష జరుగనుంది. అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు యంత్రాంగం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసింది. ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లకుండా తనిఖీలు నిర్వహించారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. పరిసర ప్రాంతాల్లోని జెరాక్స్ సెంటర్లను మూసివేయించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అవాంతరాలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఒంగోలు కేంద్రం నుంచి ఎస్పీ ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ అధికారులకు సూచనలు చేశారు. ఇంటర్ పరీక్షల ప్రక్రియ ముగిసే వరకు ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఎలాంటి అవాంతరం తలెత్తినా డయల్-112, పోలీసు వాట్సాప్ నంబరు 9121102266కు సమాచారమివ్వాలని ఎస్పీ సూచించారు.

సహాయకుల సాయంతో పరీక్ష రాస్తున్న అంధ విద్యార్థులు

కుమార్తెను పరీక్ష కేంద్రానికి ఎత్తుకుని తీసుకెళుతున్న తండ్రి

స్వచ్ఛ రథాలు సిద్ధం

న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం

స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలానికి ఒక స్వచ్ఛరథం ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి గ్రామానికి నెలలో రెండు సార్లు వెళ్లి గ్రామస్థుల నుంచి పనికి రాని వస్తువులను సేకరించి వారికి అవసరమైన నిత్యావసరాలు అందించనుంది. పాత ఇనుము, కాగితాలు, పుస్తకాలు, అట్టపెట్టెలు, ప్లాస్టిక్, గాజు సీసాలు, స్టీల్, అల్యూమినియం వస్తువులను కిలోల వంతున ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేస్తారు. ఆ నగదుకు సరిపడా 17 రకాల నిత్యావసర వస్తువులను తిరిగి ఇస్తారు.

వస్తువు	కిలో ధర (రూ.లలో)
ఇనుము	20
కాగితాలు	15
పుస్తకాలు	10
అట్టపెట్టెలు	10
ప్లాస్టిక్ సీసాలు	20
గాజు సీసాలు	2
స్టీల్ వస్తువులు	40
అల్యూమినియం	120

నిత్యావసరాలు: కొబ్బరినూనె, సర్ఫ్ ప్యాకెట్లు, బట్టల సబ్బులు, ఒంటి సబ్బులు, టీ పొడి, కాఫీ పొడి, కంఫర్ట్ ప్యాకెట్లు, పేస్టు, షాంపులు, పెద్ద ఉల్లిపాయలు, టూత్ బ్రష్‌లు, పెన్నులు, పెన్సిళ్లు, గోదుమ పిండి, వేరుశనగ పప్పు, మినప పప్పు, కందిపప్పు 250 గ్రాముల వంతున అందుబాటులో ఉంటాయి.

కందుకూరులో సిద్ధమైన స్వచ్ఛరథం

మహిళా రైతు నిజాయతీ

• రూ.16 లక్షల విలువైన బంగారు ఆభరణాల సంచి అప్పగింత

కంభం, న్యూస్‌టుడే: పోరుమామిళ్లపల్లి గ్రామానికి చెందిన మారబత్తుని వెంకటరమణ, సావిత్రి దంపతులు... కుమారుడు వెంకటనరేష్ సాయంతో దేవనగరంలోని పొలంలో కూరగాయాలు, బొప్పాయి, వివిధ రకాల పూలు సాగు చేస్తున్నారు. దివ్యాంగురాలైన సావిత్రి... పొలం వద్దే దుకాణం ఏర్పాటు చేసి ఆయా పంట ఉత్పత్తులను విక్రయిస్తుంటారు. హైదరాబాద్‌లోని కొండాపూర్‌కు చెందిన పులి పావని తురిమెళ్లలోని బంధువుల ఇంటికి ఆదివారం వచ్చారు. సాయంత్రం... తిరిగి వెళ్లే క్రమంలో ఈ దుకాణం వద్ద ఆగి బొప్పాయి, మునగ తదితరాలు కొనుగోలు చేశారు. ఆ సమయంలో రూ.16 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలున్న హ్యాండ్‌బ్యాగును దుకాణం వద్ద మరిచిపోయారు. తరువాత ఆ బ్యాగును గుర్తించిన సావిత్రి... ఫోన్ నంబరు వంటి వివరాలేవీ లేకపోవడం, అప్పటికే చీకటి పడడంతో ఇంటికి తీసుకెళ్లి భద్రం చేశారు. మరోవైపు సోమవారం తెల్లవారుజామున హైదరాబాద్‌లోని ఇంటికి చేరుకున్న పావని... బ్యాగు పోయిన విషయం గుర్తించారు. కూరగాయల దుకాణం వద్ద మరిచిపోయి ఉంటామన్న అనుమానంతో తురిమెళ్లలోని బంధువులకు ఫోన్ చేశారు. వారు దుకాణానికి వచ్చి వాకబు చేయగా... తామే జాగ్రత్త చేశామని నిజాయతీగా బ్యాగును అప్పగించారు. ఈ సందర్భంగా సావిత్రి, ఆమె కుటుంబీకులను స్థానికులు అభినందించారు.

పావని బంధువులకు ఆభరణాలున్న సంచిని అందజేస్తున్న రైతు సావిత్రి, ఆమె కుమారుడు

కలెక్టరేట్ వద్ద నినాదాలు చేస్తున్న రైతు సంఘం నాయకులు

వ్యవసాయ రంగానికి 10 శాతం నిధులు కేటాయించాలి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి 10 శాతం నిధులను కేటాయించాలని డిమాండు చేస్తూ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరారెడ్డి మాట్లాడుతూ అన్నదాత-సుఖీభవ పథకాన్ని కౌలు రైతులకు అమలు చేయడంతో పాటు; గతేడాది బకాయిలను వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వి.హనుమారెడ్డి, నాయకులు యు.ప్రకాశరావు, ఎస్డీ సర్దార్, నాగేశ్వరరావు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఆర్థిక భరోసా!

• ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, కల్యాణలక్ష్మి పథకాల అమలు

న్యూస్‌టుడే, కలెక్టరేట్

స్వయం సహాయక సంఘాల మహిళా కుటుంబాలకు చెందిన పిల్లల విద్య, వివాహాలకు కూటమి ప్రభుత్వం చేయూతనివ్వనుంది. పావలా వడ్డీకి రుణ సదుపాయం కల్పించడం ద్వారా వారి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి సంకల్పించింది. ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, కల్యాణ లక్ష్మి పథకాలకు శ్రీకారం చుట్టింది. పథకాలను మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని అమల్లోకి తీసుకురానున్నారు. ఇప్పటికే సూక్ష్మ రుణ ప్రణాళిక ద్వారా పారదర్శకంగా బ్యాంకు రుణాలిస్తున్నారు. తద్వారా ఎక్కువ మంది మహిళలు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. కొంతమంది మహిళలు ఆర్థికంగా వెనుకబడి ఉండడంతో వీరికి కుటుంబ వ్యక్తిగత అవసరాలు నిమిత్తం ప్రైవేటు రుణాలను అధిక వడ్డీకి తీసుకుంటున్నారు. ఇది పేద మహిళలకు ఆర్థిక భారంగా మారింది. దీంతో కేవలం పావలా వడ్డీకే విద్యాలక్ష్మి, కల్యాణలక్ష్మి పథకాల ద్వారా గరిష్ఠంగా రూ.లక్ష వరకు రుణం ఇవ్వనున్నారు. దీన్ని తీర్చేందుకు నాలుగేళ్లపాటు గడువు ఇస్తారు.

వెలుగు భవన్‌లో సమావేశమైన సమాఖ్య సంఘాల మహిళలు

48 గంటల్లో రుణం..

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మొత్తం 44,868 స్వయం సహాయక సంఘాలుండగా, 4,41,037 మంది సభ్యులున్నారు. తమ వాటా సొమ్ముతో పాటు ప్రభుత్వం ఇచ్చిన రివాల్వింగ్ ఫండ్‌తో స్త్రీనిధి బ్యాంకును ఏర్పాటు చేసుకున్నారు. వ్యక్తిగత అవసరాల నిమిత్తం ఇప్పటికే రుణాలు పొంది తిరిగి చెల్లిస్తున్నారు. ఇందుకు రూపాయి వడ్డీ వసూలు చేస్తున్నారు. తాజాగా అమలు చేయనున్న రెండు కొత్త పథకాలకు స్త్రీనిధి బ్యాంకు నుంచి పావలా వడ్డీకే రుణాలిచ్చే విధి, విధానాలు ఖరారు చేశారు. దరఖాస్తు చేసుకున్న 48 గంటల్లో రుణాన్ని బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారు.

మంజూరు ఇలా..

సభ్యురాలి కుటుంబంలో ఇద్దరు పిల్లలు పాఠశాల/కళాశాలల్లో చదువుతూ వారికి ఫీజు అవసరాల నిమిత్తం నగదు అవసరమైతే రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకు ఇవ్వనున్నారు. ఇందుకు సంబంధిత విద్యాసంస్థల్లో చేర్పించిన ప్రవేశపత్రం, ఫీజు వివరాల రసీదు చూపించాలి. కుటుంబంలో వివాహం చేయాల్సిన కుమార్తె ఉంటే పెళ్లి ఖర్చుల నిమిత్తం ఇదే తరహాలో గరిష్ఠంగా రూ.లక్ష వరకు రుణం ఇస్తారు. ఇందుకు పెళ్లి శుభలేఖ, వివాహ ఖర్చు అంచనా వివరాలు సమర్పించాలి. దీన్ని పరిశీలించి సంబంధిత అధికారులు రెండు రోజుల్లోనే రుణ మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారు. సభ్యురాలు సంఘంలో చేరి కనీసం ఆరు నెలలై ఉండాలి. ఇప్పటికే రుణం తీసుకుని ఉన్నా వాటిని సక్రమంగా చెల్లిస్తూ ఉంటేనే అర్హులవుతారు.

చెవిలో పువ్వుతో ఉద్యోగుల నిరసన

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జీవో 36 వెంటనే అమలు చేయడంతోపాటు ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లా సహకార సంఘాల ఉద్యోగుల సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ సమీపంలోని బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద సోమవారం చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడుతూ 2019 నుంచి 2024 వరకు పెండింగ్‌లో ఉన్న వేతన సవరణలు చేయడంతోపాటు అప్పటివరకు మధ్యంతర భృతి ఇవ్వాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో సంఘాల నాయకులు మనోజ్‌కుమార్, రామాంజనేయరెడ్డి, పి.హనుమంతరావు, రమేష్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

అర్జీదారుల సమస్యలు తెలుసుకుంటున్న సంయుక్త కలెక్టర్ కల్పనాకుమారి

ప్రతి అర్జీ పరిష్కారానికి శ్రద్ధ చూపాలి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పీజీఆర్ఎస్‌లో వచ్చే ప్రతి అర్జీని పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సంయుక్త కలెక్టర్ కల్పనాకుమారి సూచించారు. స్థానిక ప్రకాశం భవన్‌లో సోమవారం నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక', 'రెవెన్యూ క్లినిక్‌'లో పలు సమస్యలపై మొత్తం 341 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో పరిశీలన ద్వారా అర్జీదారులు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని ఆదేశించారు. లేని పక్షంలో అందుకు గల కారణాలను సవివరంగా తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌డీసీలు కళావతి, శ్రీధర్‌రెడ్డి, విజయజ్యోతి, మాధురి, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / सेन्ट्रल बैंक ऑफ़ इंडिया
QIS కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ బ్రాంచి-03970
కర్నూలు రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఏ.పి.-523002

ఇ-వేలం అమ్మకం ప్రకటన అనుబంధం-IV A

[రూల్ 8(6) కి సంబంధించిన నిబంధనను చూడండి] స్థిరాస్తి అమ్మకమునకు సంబంధించిన అమ్మకపు ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తి అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)
సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ఋణగ్రహీత(లు) చెల్లించవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తము వసూలు కొరకు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, QIS కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ బ్రాంచి-03970 యొక్క అధీకృత అధికారి వారిచే నిర్మాణాత్మక / భౌతికంగా స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా ఆధీనంలోనున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా ఉంటే అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై తేది.11.03.2026న ఆన్‌లైన్ వెబ్‌పోర్టల్ PSB Alliance Pvt. Ltd. పోర్టల్ https://baanknet.com నందు విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) కు ఇందుమూలముగా సూచించటమైనది. రిజర్వుధర, ధరావత్తు మరియు స్థిరాస్తి వివరములు దిగువ తెలుపబడినవి. మిగిలిన వివరముల కొరకు మరియు అమ్మకం నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ https://www.centralbankofindia.bank.in లేదా PSB Alliance Pvt. Ltd. పోర్టల్ https://baanknet.com లోని లింక్ ద్వారా తెలుసుకొనగలరు.

అకౌంట్/ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు యొక్క పేరు మరియు చిరునామా: ఋణగ్రహీత: మెస్సర్స్ శ్రీ శ్రీనివాస సాయి ఏజెన్సీస్, తరఫున శ్రీ భూమ శ్రీనివాసరావు (యజమాని) తండ్రి: చెంచు సుబ్బారావు, షాప్ నెం.1&2, సర్వే నెం.173/1C, బాలకృష్ణాపురం, గుంటూరు రోడ్డు, ప్రకాశం జిల్లా, ఒంగోలు -523001. శ్రీ భూమ శ్రీనివాసరావు, తండ్రి: చెంచు సుబ్బారావు, డి.నెం.7-15-5/2, ఫ్లాట్ నెం.S3, గుప్తాస్ రెసిడెన్సీ, లాయర్‌పేట, ఒంగోలు-523001.

డిమాండ్‌నోటీసు 13(2) తేదీ 05-02-2025 నాటికి బకాయిమొత్తం: లోన్ అకౌంట్స్: 5576453517 & 5653740106 క్రింద రూ.7,15,88,160/- (అక్షరాల ఏడు కోట్ల పదిహేను లక్షల ఎనభై ఎనిమిది వేల నూట అరవై రూపాయలు మాత్రమే) ప్లస్ వడ్డీ మరియు ఇతర ఛార్జీలు, తదుపరి రికవరీలు ఏవైనా ఉంటే తీసివేయబడును.

స్థిరాస్తి యొక్క వివరములు
ఆస్తి నెం-1: రెసిడెన్షియల్ భవనము
సర్వే నెం. ఇంటి నెం., స్థలము నెం.: సర్వే నెం.173/1C, సమీప ఇంటి నెం.3-125, అసెస్‌మెంట్ నెం. 1035042631
విస్తీర్ణము/స్థలము యొక్క ఏరియాలు/భవనము: 3888 చ॥అ॥ లేదా 54 గడీస్ లేదా 432 చ॥గ॥ లేదా 362.88 చ॥మీ॥.
లొకేషన్ సబ్-జిల్లా/జిల్లా/గ్రామము/ మునిసిపాలిటీ మొ॥: బాలకృష్ణాపురం, గుంటూరు రోడ్డు, ప్రకాశం జిల్లా, ఒంగోలు రూరల్ గ్రామము, ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్
ఆస్తికి హద్దులు: తూర్పు: 30 అ॥ వెడల్పుగల రోడ్డు - ఈ దిశలో 43 అ॥, దక్షిణం: చుండూరి శ్రీనివాసరావు యొక్క సరిహద్దు గోడ - ఈ దిశలో 82 అ॥, పడమర: సయ్యద్ జానీ యొక్క స్థలము మరియు ఇతరులు - ఈ దిశలో 52 అ॥, ఉత్తరం: పేర బ్రహ్మానందం యొక్క ఇల్లు, ఖాళీస్థలము - ఈ దిశలో 82 అ॥. ఈ హద్దుల మధ్యలోని 3888 చ॥అ॥ లేదా 54 గడీస్ లేదా 432 చ॥గ॥ లేదా 362.88 చ॥మీ॥ ఖాళీస్థలము, ఆర్‌సిసి స్ట్రక్చర్ గ్రౌండ్ + 3 ఫ్లోర్ ఆర్‌సిసి స్ట్రక్చర్డ్ భవనంతోపాటు అన్ని అసెస్‌మెంట్ హక్కులు.

1వ ఆస్తి - రిజర్వుధర: రూ.5,66,60,000/- ధరావత్తు: రూ.56,66,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

ఆస్తి నెం-2: రెసిడెన్షియల్ ఫ్లాట్
అపార్ట్‌మెంట్ యొక్క వివరములు:
సర్వే నెం. ఇంటి నెం., స్థలము నెం.: సర్వే నెం.700/1, వార్డు నెం.1, బ్లాక్ నెం.13, ప్రస్తుత డి.నెం. 7-15-8/11, సమీప డి.నెం.7-15-5/2
విస్తీర్ణము/స్థలము యొక్క ఏరియాలు/భవనము: 9798.48 చ॥అ॥ లేదా 1088.72 చ॥గ॥
లొకేషన్ సబ్-జిల్లా/జిల్లా/గ్రామము/ మునిసిపాలిటీ మొ॥: లాయర్‌పేట, ప్రకాశం జిల్లా, ఒంగోలు టౌన్, ఒంగోలు, ఎ.పి.
ఆస్తి యొక్క హద్దులు: అపార్ట్‌మెంట్‌కు హద్దులు: తూర్పు: సోమరౌతు వేణుగోపాల్ యొక్క ఆస్తి - ఈ దిశలో 120 అ॥, దక్షిణం: 30 అ॥ వెడల్పుగల మునిసిపల్ రోడ్డు - ఈ దిశలో 31.6 అ॥, పడమర: భాస్కరుని లక్ష్మీనారాయణ యొక్క ఆస్తి - ఈ దిశలో 116 అ॥, ఉత్తరం: ఒంగోలు చలపతిరావు మరియు ఇతరుల యొక్క ఆస్తి - ఈ దిశలో 32.6 అ॥.
ఫ్లాట్ యొక్క వివరాలు: సర్వే నెం. ఇంటి నెం., స్థలము నెం.: ఫ్లాట్ నెం.-S3 (రెండవ అంతస్తు)
విస్తీర్ణము/స్థలము యొక్క ఏరియాలు/భవనము: 1088.72 చ॥గ॥ విస్తీర్ణములో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 49.49 చ॥గ॥.
లొకేషన్ సబ్-జిల్లా/జిల్లా/గ్రామము/ మునిసిపాలిటీ మొ॥: గుప్తాస్ రెసిడెన్సీ, టియస్ నెం.700/1, డోర్ నెం.7-15-8/11, సమీప డి.నెం.7-15-5/2, వార్డు నెం.1, బ్లాక్ నెం.13, లాయర్‌పేట, ప్రకాశం జిల్లా, ఒంగోలు టౌన్, ఒంగోలు.
ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: అపార్ట్‌మెంట్‌కు చెందిన ఖాళీ స్థలము, దక్షిణం: అపార్ట్‌మెంట్‌కు చెందిన ఖాళీ స్థలము, పడమర: కొంతమేర ఖాళీ ప్రదేశము మరియు కొంతమేర వరండా, ఉత్తరం: కొంతమేర ఖాళీ ప్రదేశము మరియు కొంతమేర లిఫ్ట్ ప్రదేశము. ఈ హద్దుల మధ్యలో 1071 చ॥అ॥ ఆర్‌సిసి స్ట్రక్చర్ (ప్లింత్ ఏరియా మరియు కామన్ ఏరియా) ఫ్లాట్, స్టిల్ట్ ఫ్లోర్‌లో టూవీలర్ పార్కింగ్ ఏరియా అన్ని అనుషంగిక హక్కులతో సహా
పైన పేర్కొన్న ఆస్తులపై బ్యాంకుకు తెలిసినంత వరకు ఎన్‌కంబరెన్స్ వివరాలు - తెలియదు.

2వ ఆస్తి - రిజర్వుధర: రూ.43,20,000/- ధరావత్తు: రూ.4,32,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

ఇ-వేలం తేది & సమయం: 11.03.2026, ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 04.30 గం॥లలోపు (5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో)
EMDని సమర్పించుటకు ఆఖరు తేది: 11.03.2026 మ॥ 04.00 గం॥లలోపు
ఆస్తి తనిఖీ చేసుకొనుట కొరకు తేది & సమయం: 04.03.2026 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల లోపు

1) ఇ-వేలం విక్రయంలో పాల్గొనడానికి ముందుగా, ఉద్దేశించిన బిడ్డర్లు కొనుగోలుదారు రిజిస్ట్రేషన్ - ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేయాలి మరియు కొనుగోలుదారు రిజిస్ట్రేషన్ తర్వాత కొనుగోలుదారు బిడ్డర్ నమోదుకు చాలా ముందుగానే డిజి లాకర్ KYC ద్వారా సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ PSB Alliance pvt ltd portal: https://baanknet.com/eauction-psb/bidder-registration ద్వారా EKYC చేయాలి. బిడ్డర్లు PSB Alliance pvt ltd portal: https://baanknet.com/eauction-psb/bidder-registration నందు వివరములు నమోదు చేసుకోవాలి. తదనంతరం, https://baanknet.com/eauction-psb/bidder-registration ద్వారా E-వ్యాలెట్‌లో EMD ని జమచేయాలి. బిడ్డరు విక్రయ సంబంధిత ఎడ్యుకేషనల్ వీడియోలు కొరకు PSB Alliance pvt ltd portal: https://baanknet.com ను సందర్శించండి. విక్రయం యొక్క పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా బ్యాంక్ యొక్క వెబ్‌సైట్: https://www.centralbankofindia.bank.in నందు ఇవ్వబడిన లింక్‌ను చూడండి మరియు PSB Alliance pvt ltd portal: https://baanknet.com ను దర్శించండి.
2) హెచ్1 బిడ్డరు తమ బిడ్ మొత్తము (EMD అమౌంట్‌ను మినహాయించుకొని) RTGS/NEFT/ నగదు బదిలీ పద్ధతుల ద్వారా ఖాతా సంఖ్య: 3434218221, ఖాతా పేరు: "బ్యాంక్ ఆక్షన్ కడప రీజియన్", బెనిఫిషియరీ యొక్క పేరు: సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, IFSC Code: CBIN0281220 (IFSC కోడ్ నందలి 5వ అక్షరము "జీరో") నందు జమచేయవలెను.
తదుపరి వివరములకు సంప్రదించండి: శ్రీ మన్నెం మహేంద్ర, బ్రాంచ్ మేనేజర్, మొబైల్ నెం.6304906710
SARFAESI చట్టం 2002 యొక్క నిబంధన 8(6) క్రింద తదుపరి వేలం నోటీసు కొరకు జారీచేసిన చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన. ఇందుమూలముగా ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు యొక్క సెక్యూర్డ్ స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్స్ వారి యొక్క బకాయి మొత్తములను తిరిగి వసూలు చేసికొనుటకు అమ్మకం చేయగలరని ఈ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది.
తేదీ.22.01.2026 న జరిపిన గత ఈ-వేలం విఫలమైనందున, తదుపరి జరగబోవు ఈ-వేలం నిమిత్తం 15 రోజుల ముందస్తు నోటీసును ఋణగ్రహీతలకు/హామీదారులకు/తాకట్టుదారులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.
తేది: 18.02.2026, ప్రదేశము: ఒంగోలు సం/- అధీకృత అధికారి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మీ కోసంలో 75 వినతులు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీ కోసం) కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, దర్శి డీఎస్పీ బి.లక్ష్మీనారాయణ జిల్లా కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు తమ సమస్యలను అధికారులకు వివరించారు. అందిన ప్రతి ఫిర్యాదుకు చట్టపరిధిలో పరిష్కారం చూపుతామని అర్జీదారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీఆర్ ఇన్‌స్పెక్టర్ పి.దుర్గాప్రసాద్, గుడ్లూరు, సంతమాగులూరు సీఐలు నరేష్‌కుమార్, కె.వెంకట్రావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఇన్‌స్పెక్టర్ జనార్దన్‌రావు, ప్యానల్ అడ్వొకేట్ బాలాజీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

రెస్ట్ ఆఫ్ ఆంధ్ర క్రికెట్ జట్టుకు ఎంపిక

మనీష్

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రకటించిన అండర్-12 రెస్ట్ ఆఫ్ ఆంధ్ర జట్టుకు మనీష్ ఎంపికయ్యాడు. స్థానిక సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న మనీష్, చిన్న వయసులోనే క్రమశిక్షణతో కూడిన క్రీడా నైపుణ్యం ప్రదర్శిస్తూ ప్రకాశం జిల్లా ప్రతినిధిగా ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ రామారావు తెలిపారు. జట్టు తరఫున రాణించి రాష్ట్రానికి మరింత కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆకాంక్షించారు.

పుచ్చ సాగులో మెలకువలు!

కంభం, న్యూస్‌టుడే: ప్రస్తుత పరిస్థితులు పుచ్చ సాగుకు అనుకూలం. కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే మంచి రంగు, రుచితో మేలైన దిగుబడి సాధించవచ్చని కంభం, ఉద్యాన శాఖ అధికారిణి శ్వేత తెలిపారు.

- పూత దశలో మొదట మగ పువ్వులు, ఆ తర్వాత 7 నుంచి 10 రోజుల్లో ఆడ పువ్వులు వస్తాయి. పూత ఎక్కువగా రావాలంటే పాస్ఫరస్ అవసరం. పిందె పండటానికి, కాయ పెరగడానికి పొటాష్ ఉపయోగపడుతుంది. పూత దశలో 00-52-34(ఎంకేపీ), 13-00-45 మందులను లీటరు నీటికి 5 గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలి. పిందె రాలకుండా బోరాన్ 1గ్రాము లీటరు నీటిలో కలిపి చల్లాలి.
- బోరాన్ లోపం ఉంటే పూత రాలుతుంది. మెగ్నీషియం లోపం కనిపిస్తే ఆకులు పసుపు రంగులోకి మారతాయి. ఆహార తయారీ తగ్గుతుంది. 7-10 రోజుల తేడాతో బోరాన్ 1 గ్రాము, మెగ్నీషియం సల్ఫేట్ 5 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. మైక్రో న్యూట్రియెంట్ మిశ్రమం 2 నుంచి 3 గ్రాములు లీటరు నీటిలో కలిపి చల్లాలి. ఉదయం 6 నుంచి 10 గంటల మధ్య మందులు పిచికారీ చేయకూడదు.
- పరపరాగ సంపర్కం బాగా జరగడానికి తేనెటీగలు అవసరం. ఎకరాకు 1 నుంచి 2 తేనెటీగల పెట్టెలు ఉంచితే మంచి ఫలితం వస్తుంది. అవసరమైతే చేతితోనూ ఉదయం 6 నుంచి 9 గంటల మధ్య పరాగసంపర్కం చేయాలి.

పిందె నిలిచేందుకు.. ప్లానోఫిక్స్ 0.5 మి.లీ.(పిందె రాలిపోతే), హ్యూమిక్ యాసిడ్ 2 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. సముద్ర శైవల సారం 3 మి.లీ. లీటరు నీటిలో కలిపి చల్లాలి. నత్రజని ఎక్కువగా వాడకూడదు. మల్చింగ్‌తో నేలలో తేమ నిలుస్తుంది. మొక్కకు 2, 3 కాయలు ఉంచితే మంచి పరిమాణంలో వస్తాయి. బిందు సేద్యం పరికరాలు ఉపయోగించడం మంచిది. నీరు ఎక్కువగా నిల్వ ఉండకూడదు.

ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం.. ఎకరాకు 4 నుంచి 5 టన్నులు బాగా మాగిన పశువుల ఎరువు వేయాలి. 32-40 కిలోల భాస్వరం, 16-24 కిలోల పొటాష్, 40 కిలోల నత్రజని ఎరువులు వేయాలి. నత్రజనిని రెండు విడతలుగా వేయాలి. ప్రథమ దశ, కాయలు ఎదిగే సమయంలో నీరు ఇవ్వాలి. కాయలు పక్వానికి వచ్చాక ఎక్కువ నీరు కడితే పగిలి నాణ్యత తగ్గుతుంది. * కలుపు నివారణకు పెండిమిథాలిన్ ఎకరాకు 1.25 లీటర్లు లేదా అలాక్లోర్ 1.0 లీటర్లు పిచికారీ చేయాలి. పూత రావడానికి ముందు తీగ చివర్లు తుంచితే పక్క తీగలు అభివృద్ధి చెంది దిగుబడి పెరుగుతుంది. బోరాక్స్ 3-4 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

మీ కోసం

పశుగ్రాస పథకం.. పాడి రైతులకు వరం

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: జిల్లాలో వ్యవసాయం తరువాత రైతులకు భరోసా కల్పించేది పాడి పరిశ్రమే. వరిగడ్డి, ఇతర పశుగ్రాసాల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం బహుళ వార్షిక పశుగ్రాస పథకాన్ని ఉపాధి హామీ పథకానికి అనుసంధానం చేసింది. పశుగ్రాసానికి అవసరమైన సామగ్రి కొనుగోలుకు నగదు, కూలీల వేతనాలు చెల్లిస్తుంది. అర్హులైన వారు ఉపాధి పథకం కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు. • ఎకరా వరకు పశుగ్రాసం సాగుకు అనుమతి ఉంటుంది. పొలంతో పాటు బోరు ఉండాలి. చిన్న, సన్నకారు రైతులు అర్హులు. • ఉపాధి హామీ పథకం జాబ్‌కార్డు, భూమికి సంబంధించిన 1బి, ఆధార్, రేషన్‌కార్డు, బ్యాంకు ఖాతా పాసుపుస్తకం ఉండాలి. • దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఉపాధి హామీ పథకం ఏపీవో క్షేత్రస్థాయిలో పరిశీలించాక సాంకేతిక సహాయకుడు అంచనాలు తయారు చేస్తారు. పశువులు ఉన్నదీ లేనిదీ గ్రామ పశుసంవర్ధక శాఖ సహాయకుడు నిర్ధారించాక నిధులు మంజూరు చేస్తారు. • ఎకరంలో సాగు చేసే పశుగ్రాసానికి రెండేళ్ల వరకు ఉపాధి హామీ పథకం ద్వారా 184 రోజుల పని దినాలకు రూ.56,488 చొప్పున రైతుల వ్యక్తిగత ఖాతాల్లోకి నగదు జమవుతుంది.

సమస్య • పరిష్కారం

▸ **సమస్య:** మా పశువు ఈనే సమయంలో మెయ్యి దిగింది. కారణం తెలియజేయండి? -వెంకట రెడ్డి, పూసలపాడు

సమాధానం: పోషణ లోపం, ఎండు మేత ఎక్కువగా తినడంతో ఈనే సమయంలో చూడి పశువుల్లో మెయ్యి దిగుతుంది. చూడి పశువుకు పచ్చి మేత వేయాలి.

▸ **సమస్య:** నట్టల నివారణ మందుతో జీవాలకు కలిగే లాభం ఏంటి? -నారాయణ, పూసలపాడు

సమాధానం: నట్టల నివారణ మందు తాగించడం ద్వారా పలు జబ్బులు దరిచేరవు. అవి లోపల ఉంటే తినే ఆహారం పూర్తిగా జీవాలకు అందదు. శరీరం క్షీణించి సూక్ష్మజీవులు చేరి పలు రకాల వ్యాధుల బారిన పడే అవకాశం ఉంటుంది.

-నాగార్జునరెడ్డి, పశువైద్యాధికారి, పూసలపాడు

-న్యూస్‌టుడే, బేస్తవారపేట గ్రామీణం

రైతేరాజు

రైతు వ్యవసాయ క్షేత్రం

పంటల సాగులో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగంతో ఫలితం లేకపోగా.. పెట్టుబడి పెరిగిపోవడం, నాసిరకం దిగుబడులు రావడం, మార్కెట్లో గిట్టుబాటు ధర దక్కక.. ఏటికేడు నష్టాలు చవిచూసి.. విసిగివేసారిన ఓ మహిళ.. తోటి రైతుల వద్ద ప్రకృతి వ్యవసాయ పద్ధతులు తెలుసుకుని మంచి ఫలితాలు సాధిస్తున్నారు. - న్యూస్‌టుడే, కొత్తపట్నం

ప్రకృతి సాగు.. ఫలితాలు బాగు!

కొత్తపట్నానికి చెందిన బత్తుల వసంత అనే రైతుకు 1.20 ఎకరాల భూమి ఉంది. ఆయనిద్దే కిందటి వరకు వేరుశనగ, చామగడ్డ సాగుచేసేవారు. తెగుళ్లు, పురుగుల నివారణకు విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగు మందులు పిచికారీ చేసేవారు. వాటి వల్ల ఉపయోగం లేకపోగా ప్రతికూల ఫలితాలు వచ్చాయి. పెట్టుబడి సైతం పెరిగింది. ఆశించిన దిగుబడులు రాలేదు. వచ్చిన అరకొర కూడా నాణ్యంగా ఉండేవి కావు. దీంతో మార్కెట్లో మంచి ధర దక్కేది కాదు. ఈ కారణాలు అవ్వడంతో లయ్యే వారు. ఏ చేయాలో పాలు పోని స్థితిలో తోటి రైతులు ద్వారా ప్రకృతి వ్యవసాయం గురించి తెలుసుకున్నారు. దానిపై ఆసక్తి పెంచుకుని సంబంధిత అధికారుల వద్ద మెలకువలు తెలుసుకున్నారు. ఏ పంటలు సాగు చేస్తే బాగుంటుందో అవగాహన పెంచుకున్నారు.

ఏం చేశారంటే..: భూమిలో ముందుగా దుక్కి దున్నించి.. ఏ గ్రేడ్ ఏటీఎం లేఅవుట్ విధానంలో వేరుశనగ, మరో 20 సెంట్లలో ఏ గ్రేడ్‌లో బెండ, బీర, అలసంద, మొక్కజొన్న, పొద్దు తిరుగుడు, ఏటీఎంలో క్యారెట్, ముల్లంగి, బీట్‌రూట్, గణుసుగడ్డలు, సొర, బీర, కాకర, దోస, టమాట, వంగ వేశారు. చీడపీడల నివారణకు సొంతంగా కషాయాలు, జీవామృతం తయారు చేసుకుని ఉపయోగిస్తున్నారు. మంచి దిగుబడులు సాధిస్తున్నారు. వాటిని మార్కెట్లో విక్రయిస్తూ లాభాలు గడిస్తున్నారు. ఇప్పుడు రూ.80 వేల వరకు పెట్టుబడి అవుతోందని, అన్ని ఖర్చులు పోనూ రూ.90 వేల నుంచి రూ.లక్ష వరకు ఆదాయం పొందుతున్నానని వసంత తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి ఉన్న వారికి సూచనలు, సలహాలు ఇవ్వడానికి సిద్ధమని వసంత పేర్కొన్నారు.

ఐసీఏఐ నూతన భవనానికి భూమిపూజ

కార్యక్రమంలో పాల్గొన్న ఛార్టర్డ్ అకౌంటెంట్లు

ఒంగోలు నగరం: ఐసీఏఐ ఒంగోలు శాఖ నూతన భవన నిర్మాణానికి సోమవారం భూమిపూజ చేశారు. స్థానిక రామనగర్ ఒకటోలైన్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఒంగోలు ఛార్టర్డ్ అకౌంటెంట్ల సమాజ చరిత్రలో ఇది సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజని పేర్కొన్నారు. కార్యక్రమంలో సదరన్ ఇండియా రీజినల్ కౌన్సిల్ ఛైర్మన్ సుబ్బారావు, వైస్ ఛైర్మన్ ఎం.సునీల్ తదితరులు పాల్గొన్నారు.

❖ ఒంగోలు శాఖ ఛైర్మన్ చక్కా తిరుపతయ్య కుమార్ మాట్లాడుతూ సొంత భవన నిర్మాణం సభ్యుల చిరకాల స్వప్నమన్నారు. భూమిపూజ అనంతరం 2026-27 కొత్త సంవత్సరానికి నూతన కమిటీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. దామా సతీష్ ఛైర్మన్‌గా, జంకం యశ్వంత్ రెడ్డి వైస్ ఛైర్మన్‌గా, చుండూరు ప్రమోద్ కుమార్ కార్యదర్శిగా, కొణిజేటి కృష్ణకిషోర్ కోశాధికారిగా వి.శంకర్ నరేంద్రకుమార్ సికాసా ఛైర్మన్‌గా నియమితులయ్యారు. సీనియర్ సభ్యులు బాలా, కూరపాటి సుబ్బారావు, వరప్రసాద్, విజయకుమార్, జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 122, రిటైల్ లైవ్ - 149, చికెన్ విత్ స్కిన్ - 216, చికెన్ స్కిన్‌లెస్- 246

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

ఒంగోలు నేర విభాగం, న్యూస్‌టుడే: భర్త ప్రవర్తనతో మనస్తాపం చెందిన ఓ వివాహిత ఉరేసుకుని మృతి చెందిన సంఘటన ఒంగోలు కేశవరాజుకుంటలో సోమవారం జరిగింది. స్థానికంగా నివసించే ఆకుల సుజాత (29) ఇంట్లో ఫ్యానుకు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. సుజాతకు నాలుగేళ్ల క్రితం రాజశేఖర్ అనే వ్యక్తితో వివాహమైంది. వీరికి ఒక కుమార్తె ఉన్నారు. స్థానికంగా ఓ దుకాణంలో పని చేసే రాజశేఖర్ కొన్నాళ్లుగా వేరే మహిళతో సన్నిహితంగా ఉంటున్నాడు. అదే విషయమై ప్రశ్నించిన భార్యను శారీరకంగా, మానసికంగా హింసించేవాడు. ఈ క్రమంలో సోమవారం ఇంటికి వచ్చిన సుజాత మనస్తాపానికి గురై ఉరేసుకున్నారు. సుజాత తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
यूनियन बैंक ऑफ़ इंडिया / Union Bank of India — A Government of India Undertaking
యస్‌బియమ్‌సి బ్రాంచి
శ్రీ బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్, ఒంగోలు, ప్రకాశం జిల్లా - 523001.
ఫోన్: 87792 17831, e-Mail ID: ubin0817830@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకము కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్రీ బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ బ్రాంచ్, అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం సందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, భౌతికంగా స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించినవిధంగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించటమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తమును కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్రీ బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ బ్రాంచ్ వారిచే ఇ-వేలం" ద్వారా ది.13.03.2026 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. రిజర్వుధర మరియు ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.

1. ఋణగ్రహీత(లు)/ సహ-పూచీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) : 1) శ్రీ కొత్తకోట వాసుబాబు, తండ్రి: గోపాలరావు, డోర్ నెం.3-2-85, కల్లూరుపల్లి, ప్రజాశక్తి నగర్, నెల్లూరు-523166, 2) శ్రీమతి మాధురి కంచర్ల, ఫ్లాట్ నెం.404, ఆర్‌యస్‌ఆర్ అపార్ట్‌మెంట్స్, కొప్పోలు, ప్రకాశం జిల్లా-523001.
బకాయి మొత్తము : చెల్లించవలసిన బకాయి రూ.17,04,311.59/- (అక్షరాల పదిహేడు లక్షల నాలుగు వేల మూడు వందల పదకొండు రూపాయల యాభై తొమ్మిది పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, చీరాల మండలం, జోయినవారిపాలెం ఏరియా, ఈపూరుపాలెం గ్రామం, సర్వే నెం.73/11, డి.నెం.1-1 నందలి శ్రీ కొత్తకోట వాసుబాబు కు (చీరాల ఎస్.ఆర్.ఓ లోని దస్తావేజు నెం.259/2015 ప్రకారం) చెందిన 150 చ॥గ॥లు లేదా 1350 చ॥అ॥ల విస్తీర్ణం గల భూమి మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్ నివాస భవనమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : 4.5అ॥ల వెడల్పు గల గల్లీ-42.5అ॥లు, పడమర : గెల్లి అమర్‌చంద్ & ఇతరుల యొక్క స్థలం-40.5అ॥లు, ఉత్తరం: కోటపాటి చిన ఆంజనేయులు యొక్క స్థలం-74అ॥లు, దక్షిణం: పఠాన్ ఖతీజ బి యొక్క స్థలం-75.5 అ॥లు.
రిజర్వు ధర(రూ) :11,66,000/- ధరావత్తు ధర(రూ) : 1,16,600/- బిడ్ పెంపుదల : 11,660/-

2. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/ హామీదారు(లు)/ సహ-పూచీదారు(లు) :మెస్సర్స్ న్యూ విక్టరి స్పోర్ట్స్, యజమాని: శ్రీ పర్వతరెడ్డి శ్రీనివాసరావు, తండ్రి: యానాది (లేటు), డోర్ నెం.45-1-45(బి), కొత్తపట్నం రోడ్డు, ఒంగోలు,ప్రకాశం జిల్లా, ఎ.పి-523001, 2) శ్రీ పర్వతరెడ్డి శ్రీనివాసరావు, తండ్రి: యానాది (లేటు), డోర్ నెం.45-1-45(బి), కొత్తపట్నం రోడ్డు, ఒంగోలు,ప్రకాశం జిల్లా, ఎ.పి-523001, 3) శ్రీమతి పల్లపోతు లక్ష్మి పల్లవి, భర్త : సురేష్, డోర్ నెం.37/169/17, కర్నూలు రోడ్డు, మటం బజార్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523002.
బకాయి మొత్తము : చెల్లించవలసిన బకాయి రూ.31,34,519.25 (అక్షరాల ముప్పై ఒక్క లక్షల ముప్పై నాలుగు వేల ఐదు వందల పంతొమ్మిది రూపాయల ఇరవై ఐదు పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు: ప్రకాశం జిల్లా, ఒంగోలు ఎస్.ఆర్.ఓ, టంగుటూరు మండలం, టంగుటూరు గ్రామ పంచాయతి, బ్రహ్మంగారి గుడి తూర్పువైపు, చెల్లమ్మతోట ఏరియా, డి.నెం.4-104, సర్వే నెం.1243/1ఎ నందలి శ్రీ పర్వతరెడ్డి శ్రీనివాసరావు, తండ్రి: యానాదికి (లేటు) చెందిన 1146 చ॥అ॥లు లేదా 127.33 చ॥గ॥లు 106.45 చ॥మీ॥లు విస్తీర్ణము గల స్థలం మరియు అందులో నిర్మించబడిన పెంకుటిల్లు అన్ని సౌకర్యములు మరియు ఉపకరణములతో పాటు అన్ని అనుభుక్తపు హక్కులతో కలదు. దీనికి హద్దులు: ఉత్తరం: పర్వతరెడ్డి శ్రీలక్ష్మి యొక్క ఆస్తి, తూర్పు: 18 లి॥ల ఉమ్మడి మార్గము; పడమర: బ్రహ్మంగారి మఠం యొక్క స్థలం, దక్షిణం: సొంత ప్రహరీ గోడ & పర్వతరెడ్డి శ్రీనివాసరావుకు చెందిన ఆస్తి. (ది.30-09-2014 నాటి రిజిస్టర్డ్ పార్టిషన్ దస్తావేజు నెం.9316/2014 ప్రకారం, లాటిట్యూడ్: 15.343500, లాంగిట్యూడ్: 80.038028)
రిజర్వు ధర(రూ) :10,45,000/- ధరావత్తు ధర(రూ) : 1,04,500/- బిడ్ పెంపుదల : 10,450/-

3. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/ హామీదారు(లు)/ సహ-పూచీదారు(లు) :మెస్సర్స్ సౌత్ ఇండియా షాపింగ్‌మాల్, యజమానురాలు : శ్రీమతి జూపల్లి రవణమ్మ, డో.నెం.3-1-16/57/1, కర్నూల్ రోడ్డు, సిటీ యూనియన్ బ్యాంక్ ప్రక్కన, ఒంగోలు, ప్రకాశం జిల్లా. 2. శ్రీమతి జూపల్లి రవణమ్మ, భర్త : కోటయ్య, డో.నెం.2-174, తూర్పు వీరాయపాలెం, ప్రకాశం జిల్లా. 3. శ్రీ మారం వెంకట రామారావు, తండ్రి : పిచ్చయ్య, 5-8, తూర్పు గంగవరం, నాగంభొట్ల పాలెం, తాళ్ళూరు, ప్రకాశం జిల్లా. 4. శ్రీ ఆలూరి మల్లిఖార్జునరావు, తండ్రి : వెంకటేశ్వరరావు, 25-36-431, ఫార్చ్యూన్ శివాని అపార్ట్‌మెంట్, సంతపేట, వెటర్నరీ హాస్పిటల్ ప్రక్కన, ప్రకాశం జిల్లా.
బకాయి మొత్తము : చెల్లించవలసిన బకాయి రూ.15,59,761.97 (అక్షరాల పదిహేను లక్షల యాభై తొమ్మిది వేల ఏడు వందల అరవై ఒక రూపాయల తొంభై ఏడు పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు :ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్, సంతనూతలపాడు సబ్ రిజిస్ట్రేషన్, పేర్నమిట్ట గ్రామ సర్వే నెం.149, సబ్ డివిజన్ తరువాత సర్వే నెం.149/3లోని మొత్తం ఎ.23.72 సెంట్ల విస్తీర్ణమునకు పడమర వైపున గల భాగము శ్రీ ఆలూరి మల్లిఖార్జునరావు, తండ్రి : వెంకటేశ్వరరావు మరియు శ్రీమతి జూపల్లి రవణమ్మ, భర్త : కోటయ్యలకు చెందిన 736.1/4 చ॥అ॥లు లేదా 10 గదులు మరియు 16 1/4 చ॥అ॥ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.29 లోని రెసిడెన్షియల్ భూమి మరియు ఖాళీ స్థలంకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : ఉత్తరం : 30 అ.ల రోడ్డు, తూర్పు : నామినేని వెంకట కృష్ణయ్య యొక్క ఆస్తి, దక్షిణం : గడియారం వారి భూములు, పడమర : తన్నేరు వీరయ్యచే అమ్మబడిన స్థలం.
రిజర్వు ధర(రూ) : 9,39,000/- ధరావత్తు ధర(రూ) : 93,900/- బిడ్ పెంపుదల : 9,390/-

వేలము తేది మరియు సమయం : 13.03.2026, మధ్యాహ్నం 12.00 గం॥ల నుండి 5.00 గం॥ల వరకు (10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో) ఈ- వేలం వెబ్‌సైట్ website- https://baanknet.com
విక్రయమునకు సంబంధించిన నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైటు : www.unionbankofindia.co.in మరియు ఇ-వేలం ప్రొవైడర్స్ వెబ్‌సైట్: website https://baanknet.com. నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు. ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం బ్రాంచ్ మేనేజర్ అయిన శ్రీ సైదయ్య,బీమగాని మొబైల్ నెం.9866998567,e-mail : ubin0817830@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకము నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6)/రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.
ప్రదేశం : ఒంగోలు, తేది : 21.02.2026 సం/- చీఫ్ మేనేజర్, అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్‌బియమ్‌సి బ్రాంచ్, ఒంగోలు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ కె.యస్.హెచ్.శాస్త్రి (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.+91 89784 80704
ఆస్తి తనిఖీ కొరకు : 99204 59242

Appendix – IV –A
[See Proviso to rule 6(2) R/w 7(1) & 8(6) R/w 9(1)]

చరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2)కు 7(1) & 8(6)కు 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద చరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)
సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు) వారు డిమాండ్ నోటీసు తేది 27-12-2024 ప్రకారం తేది.26-12-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.3,42,30,801/- + తేది.27.12.2024 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలోనున్న దిగువ వివరించిన చరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతిపై" తేది: 16-03-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకములనకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) ఇందుమూలముగా సూచించటమైనది.
ఋణగ్రహీత'ల చిరునామా: మెస్సర్స్ మొహమ్మద్ ఇస్రార్ అహ్మద్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ ఇస్రార్ అహ్మద్ మొహమ్మద్, తండ్రి : మొహమ్మద్ ఇబ్రహీం జోహరి, డోర్ నెం.40-1-90, ఫ్లాట్ నెం.402, సుల్తాన్స్ నైన్ ఎవెన్యూ, మోడరన్ సూపర్ మార్కెట్ వెనుక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520010. శ్రీ ఇస్రార్ అహమ్మద్ మొహమ్మద్, తండ్రి : మొహమ్మద్ ఇబ్రహీం జోహరి, డోర్ నెం.40-1-90, ఫ్లాట్ నెం.402, సుల్తాన్స్ నైన్ ఎవెన్యూ, మోడరన్ సూపర్ మార్కెట్ వెనుక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520010. శ్రీమతి మొహమ్మద్ షకీలా భాను అలియాస్ షకీలా బేగం, భర్త: ఇక్బాల్ అహ్మద్, డోర్ నెం.6-57, మసీద్ వీధి, పెద కోనేరు దగ్గర, మంగళగిరి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522503. శ్రీ మొహమ్మద్ ఇబ్రహీం, తండ్రి: మొహమ్మద్ ఇస్రార్ అహ్మద్, డోర్ నెం.40-1-90, ఫ్లాట్ నెం.402, సుల్తాన్స్ నైన్ ఎవెన్యూ, మోడరన్ సూపర్ మార్కెట్ వెనుక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520010.

ఇ-వేలం తేదీ : 16-03-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది:24-02-2026 నుండి 15-03-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
షెడ్యూలు ఆస్తి వివరములు : హైపోథికేషన్‌లో ఉన్న స్టాక్ రావలసిన బకాయిలు మరియు ప్లాంట్ మరియు మెషినరీ. సదరు మెషినరీ మెస్సర్స్ మొహమ్మద్ ఇస్రార్ అహ్మద్, సర్వే నెం.2/పి, దేవవరం గ్రామం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523247 వద్ద కలదు.
హైపోథికేషన్‌లో ఉన్న ప్లాంట్ & మెషినరీ వివరములు

వ. నెం.	వివరణ	డీలర్/ తయారీదారు
1.	Hydraulic Excavator SK 380 XDLC	Kobelco
2.	Chicago Pneumatic air compressor CPS 450-200 CP 32 FR H22 X 108	Global Technics
3.	Hydraulically Crawler Drill JRD Model CD-360VH	JRD
4.	Diamond Wire Saw machine model SS60	Cutting Edge Technologies
5.	Diamond Wire Saw machine model SS20 Diamond wire saw for granite	Cutting Edge Technologies
6.	KOEL -125kva DG set	KOEL/Pump engineering Enterprises

రిజర్వు ధర : రూ.1,08,00,000/- ధరావత్తు : రూ.10,80,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
3) ట్యాక్స్ నిబంధనల ప్రకారం జీఎస్‌టి & టిసిఎస్ వర్తిస్తాయి.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.
తేది: 23-02-2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారు బ్యాంకులలో/ ఫైనాన్స్ సంస్థలలో తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. Ph.81422 92071.

LAND FOR SALE
Land For Sale ఒంగోలు - రావినూతల రోడ్డులో మండలం రామచంద్రపురం గ్రామంలో పంట పొలాలు 76 సెంట్లు వ్యవసాయ భూమి అమ్మబడును. సెల్: 9542209665, 6304567326

EDUCATION
DISTANCE EDUCATION
ఆంధ్రాయూనివర్సిటీ దూరవిద్యాకేంద్రం నిర్వహిస్తున్న M.Sc (అప్లైడ్ కెమిస్ట్రీ), M.A (ఇంగ్లిష్), MBA, MCA, M.Com, MLISc కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. గీతం డిగ్రీ కాలేజ్, ఒంగోలు. సెల్: 9849124970, 9030568558.

PLOT FOR SALE
ఒంగోలు, మంగమ్మకాలేజ్ దగ్గర SKY బ్రిక్స్ క్రికెట్ గ్రౌండ్ దగ్గర 20 గదుల ప్లాట్ అమ్మబడును. Cell: 99891 89598.

REAL ESTATE
FLAT FOR SALE
B.K ఎన్‌క్లేవ్ (నీలిమ థియేటర్ దగ్గర), రామనగర్, ఒంగోలులో 3-BHK ఫ్లాట్, 1705Sft, NE కార్నర్, అమ్మబడును. ఫోన్: 99490 11577.

JOBS
ఒంగోలు LUCKY షాపింగ్ మాల్ ఎదురు గల JOCKEY షోరూమ్ నందు పనిచేయుటకు అనుభవముగల సేల్స్ బాయ్స్ కావలెను. సంప్ర: 99898 48485.
ప్రముఖ బ్యాంకులో స్పాన్సర్ కొరకు ఆసక్తి గల యువకులు కావలెను. అర్హత: ఇంటర్/ ఏదైనా డిగ్రీ ఫోన్: 9710545017.
సాయి గ్రానైట్స్ చీమకుర్తిలో పని చేయుటకు క్వారీ నందు సూపర్‌వైజర్లు, ఎలక్ట్రీషియన్లు, ఆపరేటర్లు కావలెను. సెల్: 99539 50995.
శివ కార్తికేయ హాస్పిటల్‌లో స్టాఫ్‌నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, వర్కర్లు కావలెను. బి.ఫార్మ, ఫార్మ్.డి. 20K. సెల్: 99120 11499, 99120 11899
Tally తెలిసిన అకౌంటెంట్ బిల్డింగ్ మెటీరియల్ షాప్ కొరకు కావలెను. అనుభవజ్ఞులకు జీతం. Cont: 97034 02722

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో స్వయంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెప్పుకున్న లేదా చేసుకున్న క్లెయిములకు ఈనాడు బాధ్యత వహించదు. ప్రకటనల ద్వారా ఎలాంటి నష్టం వాటిల్లినా ఈనాడు బాధ్యత వహించదు. ప్రకటనదారుల ద్వారా ప్రజలు నుండి ఎటువంటి డబ్బు ముందస్తుగా చెల్లించవద్దని సూచించడమైనది.

FACULTY/ TEACHERS
నలంద CBSE స్కూల్ ఒంగోలు నందు పనిచేయుటకు 1 to V తెలుగు, టీచర్స్, PROs & వార్డెన్స్ అవసరం కావలెను. మంచి జీతం + వసతి కల్పించబడును. సంప్ర: 6265397498, 9121024992

కందుకూరు
• కందుకూరు • కొండపి

కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలి

నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

ఉలవపాడు, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వంలో అంగన్‌వాడీ వర్కర్స్ సమ్మె చేసిన సమయంలో కూటమి నాయకులు ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రం ఉలవపాడు సీడీపీవో కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా.. నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందన్నారు. ఆరేళ్ల లోపు పిల్లలు తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ఉండేలా జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఆయాల పదోన్నతుల్లో రాజకీయ జోక్యం నివారించాలని కోరారు. కార్యక్రమంలో వెంకయ్య, ఇందిరావతి, లతారెడ్డి, గీత, కామాక్షి, ప్రవీణ పాల్గొన్నారు.

మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం

జరుగుమల్లి, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణలో భాగంగా మన రైతన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎడ్లూరపాడు నుంచి వెంకటాద్రిపాలెం వరకు సుమారు 4.5 కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం సోమవారం నిర్వహించారు. గ్రామస్థులు రావి మధుబాబు సౌజన్యంతో మామిడి, నేరేడు, బాదం వంటి పలు రకాల పండ్ల మొక్కలు నాటారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన మురళీకృష్ణ కృష్ణారావు, పైడి ప్రసాద్‌లు మొక్కల సంరక్షణ తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం.మాధవి, ఫౌండేషన్ సభ్యులు పొన్నగంటి సురేష్, బాశం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వేలం కేంద్రం నిర్వహణ అధికారి బాధ్యతల స్వీకరణ

టంగుటూరు, న్యూస్‌టుడే: టంగుటూరు పొగాకు వేలం కేంద్రం నిర్వహణ అధికారిగా ఎం.సత్య శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఆట్లూరి శ్రీనివాసరావు కందుకూరు-2 వేలం కేంద్రానికి బదిలీపై వెళ్లగా.. ఆయన స్థానంలో సత్యశ్రీనివాస్ వచ్చారు. ఈయన గతంలో వెల్లంపల్లి, ఒంగోలు-2 వేలం కేంద్రాల్లో పనిచేశారు. ఒంగోలు ఆర్ఎం కార్యాలయం లోనూ విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఉత్తమ సేవలను అందిస్తూ.. వారి సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు.

చదువులతల్లికి పూజలు

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని కోదండ రామాలయం లోని సరస్వతి అమ్మ వారి కోవెల వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పవన్, అనీల్ స్వాములు అమ్మవారికి పంచామృతాభిషేకం, చందనాభిషేకం, మూల మంత్రహోమం నిర్వహించారు. పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అధ్యక్షుడు ఎం.వెంకటసుబ్బారావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వేలం ఆదాయం రూ.22.33 లక్షలు

టంగుటూరు, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రసిద్ధ వల్లూరమ్మ ఆలయం వద్ద వివిధ దుకాణాలకు 2026-27 సంవత్సరానికి వ్యాపారాలు చేసుకునేందుకు సోమవారం నిర్వహించిన వేలంలో పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరింది. కొబ్బరి చిప్పలు పోగు చేసుకునేందుకు రూ.8,21,000, తలనీలాలకు రూ.1,86,000, దుకాణాల నిర్వహణను రూ.12,26,000లకు పాడుకున్నారు. మొత్తంగా రూ.22,33,000 ఆదాయం సమకూరింది. అలాగే పలు దుకాణాలు, ఇతర ఆదాయ వనరులకు వేలం పాటలు వాయిదా వేసినట్లు ఆలయ ఈవో బి.రమేష్ తెలిపారు. వేలం ప్రక్రియ పరిశీలకులుగా దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ వేణుగోపాలరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ బొజ్జ శ్రీనివాసులు, ధర్మకర్త సుమన్ తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి గూళ్లు.. పూర్తయినవాటికి పగుళ్లు!

ఉలవపాడు, న్యూస్‌టుడే:

గత వైకాపా ప్రభుత్వ హయాంలో కందుకూరు నియోజకవర్గంలోని ఆయా మండలాల పరిధిలోని గ్రామాల్లో ప్రజాప్రయోజన భవనాల నిర్మాణం చేపట్టారు. వీటిలో కొన్ని నేటికీ అసంపూర్తిగా ఉండగా.. పనులు పూర్తయినవి ప్రారంభించకముందే పగుళ్లు ఏర్పడ్డాయి. నాణ్యతా లోపాలే ఇందుకు కారణమన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

◗ వైకాపా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థకు సంబంధించిన భవనాలు ఒకటి మినహా అన్నీ పూర్తయ్యాయి. వాటిల్లో కార్యకలాపాలు సైతం జరుగుతున్నాయి. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చేపట్టిన హెల్త్‌క్లినిక్ భవనాల్లో 75 శాతం అసంపూర్తిగా నిలిచిపోయాయి. నిధుల కొరత, అధికారుల నిర్లక్ష్యం వెరసి గుత్తేదారులు మధ్యలోనే పనులు నిలిపేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పాలకేంద్రాలు కేవలం ఎనిమిది మాత్రమే పూర్తికాగా మిగిలిన చోట్ల గోడలు, శ్లాబుల దశలో ఆగిపోయాయి. రైతు సేవా కేంద్రాలు మాత్రం మూడొంతుల పూర్తయినా వాటాట్ల వినియోగంలో లేవు. నాణ్యత లోపంతో పలుచోట్ల ఆయా భవనాలకు పగుళ్లు ఏర్పడ్డాయి. కొన్నిచోట్ల నేల కుంగి నెర్రెలిచ్చాయి.

నెర్రెలిచ్చిన బద్దిపూడి రైతు సేవా కేంద్రం భవనం

పోకూరులోని హెల్త్ క్లినిక్ భవనం ఇలా..

◗ ఉలవపాడు మండలంలో సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు 14 చొప్పున, హెల్త్ క్లినిక్‌లు 11 నిర్మాణం చేపట్టారు. ఒక్కో సచివాలయ భవనానికి రూ.40లక్షలు, ఆర్‌ఎస్‌కేకి రూ.19లక్షలు, హెల్త్‌క్లినిక్‌కు రూ.17 లక్షలు మంజూరు చేశారు. వీటిల్లో బద్దిపూడిలో ఆర్‌ఎస్‌కే, హెల్త్ క్లినిక్, సచివాలయం భవనాలు పెంటిమీద గోడకు మధ్య పగుళ్లు ఏర్పడ్డాయి. వరండాల్లో బండలు కుంగిపోయాయి. ఉలవపాడు, కరేడు, భీమవరం, చాకిచర్ల ప్రాంతాల్లో హెల్త్ క్లినిక్‌లు పూర్తికాలేదు.

◗ వలేటివారిపాలెం మండలం పోకూరులో హెల్త్ క్లినిక్ భవనం పగుళ్లిచ్చింది. ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ రమణమూర్తి మాట్లాడుతూ ఆయా భవనాలను పరిశీలించి, ఇబ్బందికరంగా ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కందుకూరు: 70939 81624

కొండపి: 96424 56296

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

గుడ్లూరు, న్యూస్‌టుడే

?: మండల కేంద్రం గుడ్లూరు పోస్టాఫీసు సమీపంలో మురుగు నిలుస్తోంది. దోమలు పెరుగుతున్నాయి. – అభిషేక్, స్థానికుడు

✓: పారిశుద్ధ్య కార్మికులను పంపి సమస్య పరిష్కరిస్తాం. –నరేశ్, పంచాయతీ కార్యదర్శి

మర్రిపూడి, న్యూస్‌టుడే

?: మండలంలోని వేమవరం ప్రధాన రహదారిలో సీసీ రోడ్డు అంచులో కాలువ అసంపూర్తిగా వదిలేయడంతో మురుగు నిలిచి దుర్వాసన వస్తోంది. –వెంకటేశ్వర్లు, స్థానికుడు

✓: పారిశుద్ధ్య పనులు చేయించి, బ్లీచింగ్ చల్లిస్తాం. –నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి

జరుగుమల్లి, న్యూస్‌టుడే

?: దావగూడూరులో పంట పొలాలకు వెళ్లే డొంక రోడ్లు గుంతలు పడి అధ్వానంగా ఉన్నాయి. దీంతో రైతులు పొలాలకు వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. –బ్రహ్మేంద్ర, స్థానికుడు

✓: గుంతలు పూడ్చి, రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. –సురేంద్ర, పంచాయతీ కార్యదర్శి

నిర్మించారు.. వదిలేశారు

మండల పరిధిలోని ఓవీ రోడ్డు నుంచి చెన్నిపాడు వెళ్లే రహదారి పక్కన నిర్మించిన పశువుల నీటి తొట్టి, దానికి అనుసంధానంగా ఏర్పాటు చేసిన చేతి పంపు నిరుపయోగంగా మారాయి. ముళ్ల కంపలతో ఆ ప్రాంతం నిండిపోయింది. దగ్గరలో ప్రజా అవసరాల నిమిత్తం ఏర్పాటు చేసిన మరో చేతి పంపు కూడా పనిచేయడం లేదు. దీంతో సమీప రైతులు, పశువుల యజమానులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజాధనంతో నిర్మించిన సదుపాయాలు సరైన పర్యవేక్షణ లేక వృథాగా మారుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పొన్నలూరు

ప్రారంభించి ఆరేళ్లు.. పూర్తవడానికి ఎన్నేళ్లో?

మండలంలోని అన్నెబోయినపల్లెలో ఆరేళ్ల కిందట ఉపాధి హామీ పథకం నిధులు రూ.10 లక్షలతో ప్రారంభించిన డంపింగ్ యార్డు పనులు నేటికీ పూర్తికాలేదు. ప్రారంభించిన కొద్ది రోజుల్లోనే ప్రభుత్వం మారడంతో అర్ధాంతరంగా నిలిపివేశారు. అధికారులు స్పందించి పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, లింగసముద్రం

కంచె వేశారు.. కనెక్షన్ మరిచారు!

మండలంలోని కలవళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన త్రీఫేజ్ విద్యుత్తు పరివర్తకం కొంతకాలంగా నిరుపయోగంగా ఉంది. ప్రస్తుతం దాని నుంచి విద్యుత్తు సరఫరా కావడం లేదని స్థానికులు చెబుతున్నారు. అధికారులు ఇటీవల చుట్టూ ముళ్ల కంచె కూడా ఏర్పాటు చేశారు. ఇందు కోసం సుమారు రూ.2లక్షలకు పైగా ఖర్చు చేశారని సమాచారం. ఈ విషయమై ఆ శాఖ ఏఈ మధుబాబు మాట్లాడుతూ గ్రామంలో త్వరలో స్తంభాలు, తీగలు మార్చిన అనంతరం పరివర్తకాన్ని వినియోగంలోకి తెస్తామని చెప్పారు. –న్యూస్‌టుడే, వలేటివారిపాలెం

మసక బారిన నిఘా కళ్లు!

లింగసముద్రం, వీఆర్ కోట, పెంట్రాల, వెంగళాపురం ప్రాంతాల్లో ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు మరమ్మతులకు గురై ఏళ్లు గడుస్తున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో అవి నిరుపయోగంగా మారాయి. రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టడంతో పాటు దొంగతనాలు ఛేదనలో ఇవీ కీలక పాత్ర పోషిస్తాయి. ప్రస్తుతం అవి పనిచేయపోవడం అక్రమార్కులకు వరంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కెమెరాలను బాగు చేయించాలని పలువురు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, లింగసముద్రం

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మాచవరం ఉపకేంద్రం పరిధిలో మరమ్మతుల కారణంగా మంగళవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు. లింగసముద్రం, న్యూస్‌టుడే: వెంగళాపురం, చీమలపెంట, రాళ్లపాడు, బ్రహ్మణపల్లి, లింగసముద్రం గ్రామాల్లో మంగళవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ ఫిరోజ్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

విక్కిరాలపేట రహదారిలో పొగాకు ఆకులపై కూర్చొని ప్రయాణిస్తున్న కూలీలు

ఉపాధి ప్రయాణం.. కారాదు విషాదం

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: నిత్యం ఎక్కడో ఒక చోట పచ్చి పొగాకు తరలించే ట్రాక్టర్లు ప్రమాదాలకు గురై కూలీల ప్రాణాలు తీస్తున్నా.. వారిలో కనువిప్పు కలగడం లేదు. నిర్లక్ష్య ధోరణితో ప్రమాదకర ప్రయాణాలు సాగిస్తూనే ఉన్నారు. పొగాకు ఆకు తరలించే ట్రక్కుల పైన, వాటి తలుపులపైన కూర్చొని రాకపోకలు సాగిస్తున్నారు. జరగరానిది జరిగినప్పుడు గుండెలు బాదుకునే కన్నా.. కనీస జాగ్రత్తలు తీసుకుంటే మేలని పలువురు హితవు పలుకుతున్నారు. ఉపాధి ప్రయాణం విషాదం కాకుండా చూసుకోవాలని పేర్కొంటున్నారు. మన వెనుక కుటుంబాలు ఉన్నాయన్న స్పృహతో మెలగాలని సూచిస్తున్నారు.

ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండు

ఉలవపాడు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉలవపాడులో అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోహన్ మాట్లాడుతూ వీబీజీరామ్‌జీతో కూలీలకు నష్టం జరుగుతుందన్నారు. పనిదినాలు తగ్గే అవకాశం ఉందన్నారు. అనంతరం ఎంపీడీవో సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు నాంచార్లు, మహిళా సంఘం కార్యదర్శి మంజుల, వెంకట్రావు, శివపార్వతి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు గంట బహూకరణ

గుడ్లూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రం గుడ్లూరు మిట్టపాలెం ప్రాథమిక పాఠశాలకు విద్యుత్తు గంటను జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సన్నిశెట్టి గిరిబాబు సోమవారం బహూకరించారు. ఈ సందర్భంగా దాతను ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, రసూల్, రేవతి అభినందించారు. కార్యక్రమంలో తెదేపా నాయకుడు ఉన్నం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తొలి రోజు ప్రశాంతం

సింగరాయకొండలో దివ్యాంగ విద్యార్థిని చక్రాల కుర్చీలో తీసుకెళ్తున్న కానిస్టేబుల్, సహాయకుడు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు కొండపి, కందుకూరు నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించారు. సింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 308 మందికి 294, గురుకుల పాఠశాల కేంద్రంలో 274కు 261 మంది హాజరయ్యారు. ఆయా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించారు. **టంగుటూరు, న్యూస్‌టుడే:** టంగుటూరు పోతుల చెంచయ్య మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో 202 మంది విద్యార్థులకు గాను 176 మంది హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ మాలతి తెలిపారు.

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: కొండపి కేంద్రంలో 283 మందికి 260 మంది హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. **కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే:** కందుకూరు పట్టణంలోని టీఆర్ఆర్, గాయత్రీ, నారాయణ, నాగార్జున జూనియర్ కళాశాల కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షలకు 1819 మంది విద్యార్థులకు 120 మంది గైర్హాజరైనట్లు ఆర్ఐవో వరప్రసాదరావు తెలిపారు. ఆయా కేంద్రాల వద్ద డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, సీఐ అన్వర్‌బాషా ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. **వలేటివారిపాలెం, న్యూస్‌టుడే:** మండలంలోని చుండి మోడల్ పాఠశాల కేంద్రంలో 146 మందికి 12 మంది గైర్హాజరైనట్లు ప్రిన్సిపల్ శ్రీవెంకటేశ్వర్ తెలిపారు.

ఉలవపాడు, న్యూస్‌టుడే: స్థానిక జీవీఎస్ఎం జూనియర్ కళాశాలలో 218 మంది విద్యార్థులకు 210 మంది హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ గోపీచంద్ తెలిపారు. **లింగసముద్రం, న్యూస్‌టుడే:** పెదపవనిలోని గురుకుల కళాశాల కేంద్రాన్ని స్క్వాడ్ అధికారి వేణుగోపాలరెడ్డి తనిఖీ చేశారు.

కొండపి కేంద్రం వద్ద కోలాహలం

కందుకూరులో తనిఖీ చేసి కేంద్రంలోకి అనుమతిస్తున్న సిబ్బంది

ఉలవపాడు: జాగ్రత్తగా పరీక్షలు రాయమ్మా..!

అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న సచివాలయ ఉద్యోగులు

కొవ్వొత్తులతో ప్రదర్శన

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం వివిధ సర్వేల పేరుతో వాలంటీర్ విధులను సచివాలయ ఉద్యోగులకి అప్పగించడంతో మానసిన వేదనకు గురై రాష్ట్ర వ్యాప్తంగా 70 మంది ఉద్యోగులు ఆకస్మికంగా మృతిచెందినట్లు డివిజన్ సచివాలయ జేఏసీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలో కొవ్వొత్తులతో శాంతియుత ప్రదర్శన నిర్వహించారు. ఆకస్మిక మరణాలపై విచారణ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు న్యాయం చేసి, వారికి తగిన ఆర్థిక భరోసా కల్పించాలన్నారు. సచివాలయ ఉద్యోగులకు వాలంటీర్ విధులను అప్పగిస్తూ విడుదల చేసి జీవోను వెంటనే రద్దు చేయాలన్నారు. పదోన్నతులు కల్పించి, సీనియారిటీ జాబితాను విడుదల చేయాలని కోరారు. అంతకు ముందు అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు.

కుక్క అడ్డు రావడంతో ప్రమాదం

● ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఇద్దరికి తీవ్ర గాయాలు

టంగుటూరు, న్యూస్‌టుడే: కుక్క అడ్డురావడంతో ద్విచక్ర వాహనం పైనుంచి జారిపడి ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికుల కథనం మేరకు.. టంగుటూరు మండలం మర్లపాడు గ్రామానికి చెందిన నేద్రగంటి శివయ్య, అతని బంధువు అనిల్‌కుమార్.. వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై ఆదివారం రాత్రి ఒంగోలు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు ఒంగోలు మండలం యరజర్ల వద్ద కుక్క అడ్డురావడంతో వాహనం పైనుంచి జారిపడ్డారు. ఈ ఘటనలో అనిల్‌కుమార్ తలకు తీవ్ర గాయమవడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. శివయ్యకూ గాయాలయ్యాయి. వీరిని స్థానికులు ఒంగోలు రిమ్స్‌కి తరలించగా అక్కడ చికిత్స పొందుతున్నారు. అనిల్‌కుమార్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

టంగుటూరు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతిచెందాడు. పోలీసుల కథనం మేరకు.. ఎన్టీఆర్ జిల్లా వత్సవాయికి చెందిన రేవంత్‌కుమార్(19), మరో యువకుడు నాగేంద్రబాబు. .టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం సమీపంలోని ఓ డ్రోన్ కంపెనీలో పనిచేస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనంపై టంగుటూరు వచ్చి వెళుతుండగా.. రైల్వే అండర్‌పాస్ వద్ద మరో ద్విచక్ర వాహనం వారిని ఢీకొంది. ఈ ఘటనలో రేవంత్‌కుమార్ తలకు తీవ్ర గాయం కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు, నాగేంద్రబాబు కాలు విరిగింది. వీరిద్దరినీ 108 వాహనంలో రిమ్స్‌కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రేవంత్‌కుమార్ సోమవారం ఉదయం మృతిచెందాడు. ఈ ఘటనపై క్షతగాత్రుడు నాగేంద్రబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బడిలో సాగు.. బుడతల ఆరోగ్యం బాగు!

పాఠశాలలో పెంచుతున్న కూరగాయలు

గుడ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని స్వర్ణాజిపురం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో పిల్లల ఆరోగ్యం కోసం బడితోట పేరుతో కూరగాయల మొక్కలు పెంచుతున్నారు. ఈ పాఠశాలలో ఒకటి నుంచి అయిదో తరగతి వరకు 55 మంది చిన్నారులున్నారు. వారి ఆరోగ్యం, ఎదుగుదలకు ఉపయోగపడే బెండ, గోంగూర, టమోట, పాలకూర తదితర రకాలు సాగు చేస్తున్నారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ సిబ్బంది మెనూ పాటిస్తూ, ఇక్కడ పండించే కూరగాయలను చిన్నారులకు వండి పెడుతున్నారు.

కంటిచూపు ప్రధానం

ఆధునిక జీవనంలో కంటి చూపు ప్రధాన సమస్యగా మారింది. పాఠశాల మెనూలో గుడ్డు అందిస్తున్నా.. చిన్నారులకు ఆకుకూరలతో ఎంతో ఉపయోగం ఉంటుంది. ఖాళీ సమయంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు బడితోటలో మొక్కలను సంరక్షిస్తున్నారు.

ఎదుగుదలకు ఉపయోగం

ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యం. అందుకు అనుగుణంగా పాఠశాలలో కాలానుగుణంగా ఆకుకూరలు, కూరగాయల సాగుచేపట్టాం. ఉపాధ్యాయుల సహకారంతో మరిన్ని మొక్కలు నాటేందుకు సిద్ధం చేస్తున్నాం. –రమేశ్, ప్రధానోపాధ్యాయుడు

బోరుమంటున్న బొప్పాయి రైతు

తెగుళ్లతో దెబ్బతిన్న తోటను దున్నేస్తున్న రైతు

మర్రిపూడి, న్యూస్‌టుడే: వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి సాగుచేసిన బొప్పాయి తోటలు ఏపుగా పెరిగి కాయలు కాస్తాయి అనుకుంటున్న తరుణంలో ఉన్నట్టుండి చెట్లు దెబ్బతినడంతో రైతులు లబోదిబోమంటున్నారు. మండలంలోని పన్నూరులో అంతుచిక్కని వైరస్‌తో బొప్పాయి తోటలు కళావిహీనంగా మారాయి. గ్రామంలో 20 మందికి పైగా రైతులు యర్రగొండపాలెం, కొడూరు, బెంగళూరు, అనంతరం తదితర ప్రాంతాల నుంచి మొక్కలు తెచ్చి సుమారు 60 ఎకరాలకు పైగా సాగుచేశారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టారు. చెట్లు ఏపుగా పెరిగినప్పటికీ ఆకుల్లో ముడతలు వచ్చాయి. పిందెలు కూడా రాలేదు. తెగులును అరికట్టేందుకు ఉద్యాన అధికారులు, పురుగు మందుల దుకాణదారులను ఆశ్రయించినప్పటికీ ఫలితం లేకపోవడంతో రోశిరెడ్డి అనే రైతు సాగుచేసిన 2 ఎకరాల తోటను ట్రాక్టర్‌తో సోమవారం దున్నించారు. ఎకరానికి రూ.30వేలకు పైగా ఖర్చు చేసి ఆరుగాలం శ్రమించి సాగుచేసినప్పటికీ తెగులుతో తోటలు నిలువుగా దెబ్బతినడంతో గేదెలకు వదిలేశారు. తోటలు దున్నివేయడం బాధగా ఉందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank
కెనరా బ్యాంక్ రీజనల్ ఆఫీసు, నెల్లూరు

జ్యువెల్ అప్రైజర్స్ కావలెను

మా దిగువ తెలిపిన బ్రాంచ్‌ల నందు పనిచేయుటకు అనుభవం మరియు అర్హత కలిగిన జ్యువెల్ అప్రైజర్స్ కావలెను.
వివరములకు సంబంధిత బ్రాంచ్‌ను సంప్రదించండి:

(1) కందుకూరు బ్రాంచ్: 6162	97424 73324
(2) బుచ్చిరెడ్డిపాళెం బ్రాంచ్: 6117	98495 14562
(3) రామతీర్థం బ్రాంచ్ : 13555	77991 39140
(4) మొగిలిచర్ల బ్రాంచ్: 1828	98531 21834

దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది. 04.03.2026

దరఖాస్తు చేయుటకు కనీస అర్హతలు:
(1). వయస్సు 30 సం॥ నుండి 65 సం॥ లోపు ఉండాలి.
(2). ఈ రంగంలో 5 సం॥ల కనీస అనుభవం (ఋజువు తప్పనిసరి).
(3). కనీసం 10వ తరగతి ఉత్తీర్ణులయ్యి ఉండవలెను.
(4). గుర్తింపు పత్రాలు (కెవైసి) మరియు పోలీసు వెరిఫికేషన్ సర్టిఫికెట్.
(5). ఇద్దరు వ్యక్తుల రిఫరెన్స్ మరియు వారి గుర్తింపు పత్రాలు.

కెనరా బ్యాంక్, రీజనల్ ఆఫీసు వారిచే నిర్వహించబడే నైపుణ్య పరీక్షలో అభ్యర్థులు ఉత్తీర్ణులు కావాలి.

సంప్రదించండి: కెనరా బ్యాంక్, ఫ్లాట్ నెం.5, ఓం శాంతి టవర్స్, రిత్విక్ ఎన్‌క్లేవ్, ఎ కె నగర్, నెల్లూరు-524004.
ఫోన్ : 96768 31683 & 96003 53004

(c) eenadu

అద్దంకి

•అద్దంకి • దర్శి

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

అద్దంకి, జె.పంగులూరు, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర విద్యుత్తు శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ముప్పవరంలోని మండల పార్టీ క్యాంపు కార్యాలయంలో అద్దంకి, కొరిశపాడు, జె.పంగులూరు మండలాలకు చెందిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 91 మందికి రూ.77.33 లక్షల విలువైన చెక్కులను అందజేశామన్నారు. పేదలకు కార్పొరేట్‌స్థాయి వైద్యం అందించడమే లక్ష్యంగా పెద్దఎత్తున ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందిస్తున్నామన్నారు. అద్దంకి నియోజకవర్గంలో ఇప్పటి వరకు 2509 మందికి సాయం అందించినట్లు వెల్లడించారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో మండలంలోని తెదేపా నాయకులు, పాల్గొన్నారు.

అద్దంకి, జె.పంగులూరు, న్యూస్‌టుడే : శింగరకొండ 71వ వార్షిక తిరునాళ్ల సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రచార గోడపత్రాలను మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం ఆవిష్కరించారు. జె.పంగులూరు మండలం ముప్పవరం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పాలకమండలి ఛైర్మన్ గంగ శ్రీనివాసరావు, ఈవో మద్దినేని శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ మన్నం ఏడుకొండలు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు. తిరునాళ్ల సందర్భంగా భక్తులకు అన్నివిధాలుగా సహకారం అందించాలని మంత్రి సూచించారు.

ముప్పవరంలో గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న మంత్రి గొట్టిపాటి, పాలకమండలి ఛైర్మన్, సభ్యులు

విద్యార్థులకు క్విజ్ పోటీలు

జె.పంగులూరు, న్యూస్‌టుడే: సైన్స్ దినోత్సవం సందర్భంగా అజితకుమార్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మండల స్థాయి వైజ్ఞానిక పోటీలు, 'పేర్ని సుబ్బయ్య మెమోరియల్' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వద్దమూడి వేణుబాబు తెలిపారు. ఇందులో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 6,7,8 తరగతుల విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు.

చర్చనీయాంశంగా ఎస్ఐ తీరు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే : దర్శి సబ్ డివిజన్‌లో పనిచేసే ఓ ఎస్ఐ పనితీరు ప్రస్తుతం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రెండ్రోజుల క్రితం రాత్రి వేళ మద్యం దుకాణాల వద్దకు వచ్చి ఆయన నానా హంగామా చేశారు. అయితే అధికార పార్టీ నాయకుల జోక్యంతో ఆయన అక్కడి నుంచి వెళ్లిపోయారు. మరుసటి రోజు ఉదయాన్నే తిరిగి ఆయా దుకాణాల వద్దకు వచ్చి మద్యం విక్రయిస్తున్న వారిని అదుపులోకి తీసుకుని హడావుడి చేశారు. అయితే నజరానాలు అందుకుని కేసులేమీ నమోదు చేయకుండానే అక్కడి నుంచి ఉడాయించారు. ఈ వ్యవహారం బయటకు పొక్కడంతో నిఘా విభాగం పోలీసులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

కాలుష్యం కోరల్లో గుండ్లకమ్మ

న్యూస్‌టుడే, అద్దంకి

☛ ప్రక్షాళన పట్టని యంత్రాంగం

చలమల నీటితో.. పరిశుభ్రంగా ఉండే గుండ్లకమ్మ కాలుష్యం కోరల్లో చిక్కుకుంది. ఓవైపు ఇసుక అక్రమ తవ్వకాలు.మరోవైపు ముళ్లు వచ్చి చేరుతుండటంతో పరిస్థితి నానాటికీ దిగజారుతోంది. యంత్రాంగం దీనిపై దృష్టి సారించాల్సిన తరుణం ఆసన్నమైంది.

ఏళ్ల క్రితం గుండ్లకమ్మ పరివాహకాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో రోటరీ క్లబ్ బాధ్యులు, పురపాలక అధికారులు ముందుకొచ్చారు. 'సేవ్ గుండ్లకమ్మ' పేరుతో అప్పట్లో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. నాటి ప్రభుత్వ పెద్దలు పురపాలక కమిషనర్‌ను బదిలీ చేయించడంతో ఆ కార్యక్రమం అటకెక్కింది. తర్వాత అడపాదడపా మానేసారే కరవయ్యారు. నది పరివాహక ప్రాంతాన్ని కాపాడాలని, ఆక్రమణల చెర నుంచి విడిపించాలనే సంకల్పంతో పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మన్నం త్రిమూర్తులు సహకారంతో సర్వే సిబ్బంది సరిహద్దులైతే నిర్ణయించారు. అయితే ఇతరత్రా ఆక్రమణలు, ఇసుక అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట వేయలేక పోయారు.

మృత కళేబరాలతో..

గుండ్లకమ్మ నదిలో జంతువుల వ్యర్థాలు, జంతువుల కళేబరాలను ఇష్టారాజ్యంగా తెచ్చి పడేస్తున్నారు. గుండ్లకమ్మ జలాశయం వెనుక నీరు తిమ్మాయపాలెం వరకు నిలిచిపోవడం ఇలాంటివారికి కలిసొస్తోంది. మున్సిపాలిటీ పరిధిలోని మురుగునీరంతా పూర్తిగా గుండ్లకమ్మలోకి వస్తోంది. నర్సావారిపాలెం నుంచి రామాయపాలెం వరకు నదిలో చిల్లచెట్లు పెరిగిపోయాయి. గతంలో నది నిరంతరం తేటగా ఉండేది. స్థానికులు చలమలు తవ్వుకుని ఆ నీటినే తాగేవారు. యాభై ఏళ్ల క్రితం రక్షిత మంచినీటి పథకం ఏర్పాటైన తరువాత చలమల నీటిని తాగేవారు కరవయ్యారు.

మురుగునీటితో గుండ్లకమ్మ నది

పూర్వ వైభవం సంతరించుకునేనా!

గుండ్లకమ్మ పూర్వవైభవం సంతరించుకోవటం సాధ్యమయ్యేనా అనే ప్రశ్న పట్టణవాసులను తొలిచేస్తోంది. పరివాహక ప్రాంతాన్ని శుభ్రం చేసి నడక దారి ఏర్పాటు చేయడం, సాయంత్రం వేళ ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. దాతల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రభుత్వ పెద్దలు, అధికారులు, స్వచ్ఛంద సేవాసంస్థల ప్రతినిధులు ఏకతాటిపైకి వచ్చి ప్రక్షాళనకు శ్రీకారం చుట్టాలని పట్టణవాసులు అభిలషిస్తున్నారు.

ఎమ్మెల్సీ అనంతబాబును సస్పెండ్ చేయాలి

తాళ్లూరు, న్యూస్‌టుడే : దళిత యువకుడు సుబ్రహ్మణ్యం హత్య కేసులో ఎమ్మెల్సీ అనంతబాబును వెంటనే వైకాపా నుంచి సస్పెండ్ చేయాలని జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు దారా అంజయ్య డిమాండ్ చేశాడు. దళితుల మేనమామనని చెప్పుకుంటూ దళిత యువకుడి హంతకుడికి అండగా నిలుస్తున్న జగన్ వెంటనే స్పందించాలన్నారు. ఆ కేసు విషయంలో సుప్రీంకోర్టు తీర్పు అభినందనీయమన్నారు. తాళ్లూరులో సోమవారం విలేకర్లతో మాట్లాడారు. అనంతబాబును అరెస్టు చేయకుండా వైకాపా ప్రభుత్వం కాపాడిందని విమర్శించారు. ఈ కేసులో నిందితులందరినీ వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు.

దర్శిలో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

దర్శి(తాళ్లూరు), న్యూస్‌టుడే : దర్శి పట్టణంలోని కురిచేడు రహదారిలో దర్శి మార్కెట్ యార్డులో ప్రైస్ స్టెబిలైజేషన్ సోమవారం సాయంత్రం కందుల కొనుగోలు కేంద్రాన్ని దర్శి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు. రైతులకు మద్దతు ధర ప్రకారం మేలు చేకూర్చేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తోందని, రైతులు అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులకు కల్పిస్తున్న ధరలు, నగదు చెల్లింపుల వివరాలను మార్క్‌ఫెడ్ డీఎం హరికృష్ణ వివరించారు. మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి ఏఎంసీ ఛైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శి నగర పంచాయతీ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు మండల తెదేపా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీను, మేడగం వెంకటేశ్వరరెడ్డి, దర్శి సీనియర్ నాయకులు కలవకొలను చంద్రశేఖర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దర్శి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి

పేదలకు నివేశన స్థలాలు అందజేయాలి

దర్శి(తాళ్లూరు), న్యూస్‌టుడే : పేదలకు త్వరితగతిన నివేశన స్థలాలు పంపిణీ చేయాలని, తదుపరి పక్కా గృహాలను మంజూరు చేయాలని సీపీఐ దర్శి నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఆర్.కరుణానిధి డిమాండ్ చేశారు. ఆయన సోమవారం పేదలతో దర్శిలోని తహసీల్దారు కార్యాలయానికి వెళ్లి అక్కడి సిబ్బందిని కలసి వినతిపత్రం అందజేశారు. దర్శి పట్టణ సీపీఐ కార్యదర్శి జూపల్లి కోటేశ్వరరావు, అంజమ్మ, రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మల్లాయకుంట పథకానికి మహర్దశ

కొరిశపాడు మండలం కుర్రవానిపాలెంలో తాగునీటి సమస్యను స్థానికులు మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడారు. జల్‌జీవన్ పథకంలో రూ.2.5 కోట్ల నిధులు మంజూరయ్యేలా కృషి చేశారు. ఇందులో భాగంగా మల్లాయకుంట నుంచి తాగునీటి పథకం వాటర్ ట్యాంక్ వరకు కొత్త పైప్ లైను, ఫిల్టర్ బెడ్లు, ప్లాంటు చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టనున్నారు. మల్లాయకుంట ఒడ్డు చుట్టూ ఇనుప ఫెన్సింగ్, సిమెంట్ ఫ్లోరింగ్ ఏర్పాటు చేయనున్నారు. ఈ పనులను సోమవారం గ్రామస్థుల సమక్షంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ప్రారంభించారు. - **న్యూస్‌టుడే, మేదరమెట్ల**

చెరువుల్లో అక్రమంగా చేపల పెంపకం

పంచాయతీ అనుమతులు తీసుకోకుండా అక్రమంగా చేపలు పెంచుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. కొన్ని నెలల క్రితం భారీ వర్షాలు పడటంతో మండలంలో ఉన్న 26 పంచాయతీ చెరువులు పూర్తిగా నిండాయి. ఇదే అదనుగా ఆయా గ్రామాల్లో కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా చేపల పెంపకం మొదలుపెట్టారు. ఈ విషయం అధికారులకు తెలిసినా కిమ్మనడం లేదు. చేపలు పెరిగి పెద్దవవడంతో వాటిని పట్టేందుకు నీటిని వదిలితే చెరువులన్నీ ఖాళీ అవుతాయని, పశువులకు నీరందించేందుకు అల్లాడిపోతామని పోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీలో సమాచారం ఇచ్చి వారు తీర్మానం చేసిన తర్వాత నగదు చెల్లించి పెంచాల్సిన వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. దీనిపై న్యూస్‌టుడే ఎంపీడీవో వసంతరావు నాయక్ వివరణ కోరగా, దీనిపై విచారిస్తామన్నారు. అవసరమైతే పెంపకం దారులు, కార్యదర్శులపై చట్టపరమైన చర్యలతో పాటు జరిమానా విధిస్తామన్నారు. - **దొనకొండ, న్యూస్‌టుడే**

రూ.2కోట్ల జల సంరక్షణ పనులు ధ్వంసం

☛ అడ్డుకున్న గ్రామస్థులు

కురిచేడు, న్యూస్‌టుడే

గతంలో రూ.2 కోట్లతో గ్రామంలో చేపట్టిన జల సంరక్షణ పనులను ధ్వంసం చేస్తున్న వారిని గ్రామస్థులు అడ్డుకున్నారు. ఈ సంఘటన సోమవారం బోధనంపాడు సమీపంలో చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం..బోధనంపాడు సమీపంలోని కొండను ఓ గుత్తేదారు గత ప్రభుత్వ హయాంలో అనుమతులు తెచ్చుకుని తెల్లరాయి తవ్వకాలను జరుపుకుంటున్నారు. గత రెండు రోజులుగా ఆ గుత్తేదారు తరపున కొందరు వ్యక్తులు అక్కడికొచ్చి పొక్లెయిన్‌తో చెక్‌డ్యాం, నీటి కుంటలను ధ్వంసం చేసి చదును చేశారు. గత తెదేపా హయాంలో ఐటీసీ, నాబార్డు, తరపున రూ.2 కోట్లతో అక్కడ పనులు చేశారని గ్రామస్థులు నాగరాజు, రామాంజీ, నాగరాజు, శ్రీను, గాలెయ్య తెలిపారు. గ్రామంలో భూగర్భ జలాల పెంపు, పశువుల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన చెక్‌డ్యాం, నీటి కుంటలను ఎలా తొలగిస్తారని వారు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని వారిపై చర్యలు తీసుకుని, వాటిని తిరిగి నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పనులను అడ్డుకుంటున్న బోధనంపాడు గ్రామస్థులు

విగ్రహ ప్రతిష్ఠ పూజలు

ముండ్లమూరు: మండలంలోని మారెళ్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ పూజలు ఘనంగా జరిగాయి. బీహరి లాల్‌ఆరోరా ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు చేశారు. ఈనెల 25న ప్రతిష్ఠ ఉంటుందన్నారు.

కలశ స్థాపన పూజలు చేస్తున్న భక్తులు

చికెన్‌పాక్స్‌పై అప్రమత్తత తప్పనిసరి

ముండ్లమూరు, న్యూస్‌టుడే: చికెన్‌పాక్స్‌పై అందరు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి టి.వెంకటేశ్వర్లు అన్నారు. ముండ్లమూరులోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని సోమవారం తనిఖీ చేశారు. విద్యాలయంలో చికెన్‌పాక్స్ వ్యాప్తి చెందిన నేపథ్యంలో విద్యార్థులను పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్య సమస్యలపై శ్రద్ధ వహించాలన్నారు. వ్యాధి విషయం తెలియజేయకపోవడంపై సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యురాలు జాస్మిన్, ఎస్‌వో సునీత, అధ్యాపకులు పద్మజ, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు

బంగారం అపహరణపై కేసు నమోదు

అద్దంకి, న్యూస్‌టుడే : పట్టణంలోని కట్టకిందపాలెంలో నివాసముంటున్న డి.గాయత్రి ఇంట్లోని ఏడు సవర్ల బంగారు ఆభరణాలు ఆదివారం ఉదయం చోరీకి గురవ్వగా కేసు నమోదు చేశారు. సీఐ సుబ్బరాజు అందించిన సమాచారం మేరకు..అభ్యుదయనగర్ వద్దనున్న ఆసుపత్రిలో గాయత్రి నర్సుగా పనిచేస్తున్నారు. ఆమె ఇంట్లో ఆదివారం దొంగలు పడి ఆభరణాలు చోరీ చేశారు. దీనిపై సోమవారం అద్దంకి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

అద్దంకి, న్యూస్‌టుడే : ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 8.30 గంటలకే ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీచైతన్య, విశ్వభారతి జూనియర్ కళాశాల కేంద్రాలకు విద్యార్థులు చేరుకున్నారు. పరీక్షల సందర్భంగా జిరాక్స్ కేంద్రాలు మూసివేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రం వద్ద పరీక్ష రాసేందుకు వచ్చిన ముప్పవరం ఒకేషనల్ కళాశాల దివ్యాంగ విద్యార్థిని మెట్లు ఎక్కలేకపోవటంతో కార్యాలయం వద్ద ప్రత్యేక సదుపాయం కల్పించి అక్కడే పరీక్ష రాయించారు. అద్దంకి మూడు కేంద్రాల్లో కలిపి మొత్తం 999 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 79మంది గైర్హాజరయ్యారు.

తాళ్లూరు, న్యూస్‌టుడే: తాళ్లూరులోని వీకే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. ముండ్లమూరు కేజీబీవీ ఎస్వో ఆవుల సునీత, తాళ్లూరు కేజీబీవీ ఎస్వో సుజిత, పలువురు అధ్యాపకులు పరీక్షా కేంద్రాల వద్దకు వచ్చి విద్యార్థులకు ధైర్యం చెప్పారు. డీటీ గోపాలుని ఫణీంద్ర పరీక్షల నిర్వహణ తీరును గమనించారు.

తొలిరోజు 119 మందికిగాను పదహారు మంది గైర్హాజరయ్యారు. ముండ్లమూరు కేజీబీవీ విద్యాలయానికి చెందిన విద్యార్థినులకు ఆర్టీసీ బస్సులు అందుబాటులో లేకపోవడంతో ఆటోల్లో కిక్కిరిసి కూర్చొని వచ్చారు.

దర్శి(తాళ్లూరు): దర్శిలోని ఆరు జూనియర్ కళాశాలల్లో సోమవారం 1924 మందికిగాను 170 మంది గైర్హాజరయ్యారు. ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి ఎల్.లాబాన్, కస్టోడియన్లు సీహెచ్.రామసుబ్బారెడ్డి, రాజశేఖరరావు తదితర అధికారులు తనిఖీలు చేశారు.

108 మంది హాజరు..

సంతమాగులూరు, న్యూస్‌టుడే: సంతమాగులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఈ కేంద్రంలో మొత్తం 118 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉంది. అయితే మొదటిరోజు జరిగిన తెలుగు, సంస్కృతం పరీక్షకు మొత్తం 108 మంది హాజరైనట్లు పరీక్షా కేంద్రం ప్రధాన పర్యవేక్షకురాలు శివనాగలక్ష్మి తెలిపారు.

దొనకొండ, న్యూస్‌టుడే: దొనకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 132 మందికి గానూ 129 మంది హాజరైనట్లు చీఫ్ సుందరరావు చెప్పారు. ఎస్సై త్యాగరాజు పరీక్ష కేంద్రం సమీపంలోకి ఎవరూ రాకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్ష జరిగే సమయంలో జిరాక్స్ కేంద్రాలు నిర్వహించొద్దని చెప్పారు.

బల్లికురవ : సీసీ కెమెరాల ద్వారా పరిశీలిస్తున్న ఎస్సై నాగరాజు

బల్లికురవ: బల్లికురవ జూనియర్ కళాశాలలో 87 మంది పరీక్షలు రాయగా, 13 మంది గైర్హాజరైనట్లు పరీక్ష కేంద్రం చీఫ్ అధికారి, కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్‌రావు తెలిపారు. వైద్య ఆరోగ్య సిబ్బంది కూడా పరీక్ష కేంద్రం వద్ద అందుబాటులో ఉన్నారు. ఎస్సై వై.నాగరాజు పరీక్షల నిర్వహణ గదులను సీసీ కెమెరాల ద్వారా పరిశీలించారు.

తాళ్లూరు : విద్యార్థినులతో ఎస్వో సునీత

అద్దంకి : పరీక్షాకేంద్రం వద్ద హాల్‌టికెట్ నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు

పసుపుగల్లులో ఆటో బోల్తా

• నలుగురికి గాయాలు

ముండ్లమూరు, న్యూస్‌టుడే: ఆటో బోల్తా పడిన సంఘటనలో నలుగురు గాయాల పాలైన సంఘటన పసుపుగల్లులో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు..కెల్లంపల్లి గ్రామానికి చెందిన ఎనిమిది మంది కూలీలు అద్దంకి మండలం తిమ్మాయపాలెంలోని ఇటుకల బట్టీలో పనులకు వెళ్లారు. పనులు ముగించుకుని తిరిగి స్వగ్రామానికి ఆటోలో బయలుదేరారు. పసుపుగల్లు వద్దకు వచ్చేసరికి ఓ కుక్క అడ్డు రావడంతో దాన్ని తప్పించే క్రమంలో ఆటో అదుపు తప్పి రోడ్డు అంచులో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కెల్లంపల్లి గ్రామానికి చెందిన యశోద, మరియమ్మ, నాగయ్య, మురారీలకు గాయాలయ్యాయి. వారిని పెదఉల్లగల్లులో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం దర్శిలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.

ద్వారకానగర్ కూడలిలో..: అద్దంకి, న్యూస్‌టుడే : పట్టణంలోని ద్వారకానగర్ కూడలి వద్ద జరిగిన ప్రమాదంలో పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం వైకల్లు గ్రామానికి చెందిన డి.శ్యాంసన్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన సోమవారం సాయంత్రం జరిగింది. 108 సిబ్బంది అందించిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. వైకల్లుకు చెందిన శ్యాంసన్ మరో వ్యక్తితో కలిసి ద్విచక్రవాహనంపై అద్దంకి పట్టణానికి వెళ్తుండగా, విభాగినిని ఢీకొని ప్రమాదం జరిగింది. శ్యాంసన్‌కు తీవ్ర గాయాలయ్యాయి.

ట్యాంకర్‌ను ఢీకొని..: అద్దంకి : నామ్ రహదారిపై చిన్నకొత్తపల్లి శివారు శ్రీనివాసనగర్ వద్ద నీళ్ల ట్యాంకర్‌ను సిమెంటు లోడు లారీ ఢీకొట్టింది. అంతటితో ఆగక రోడ్డు అంచులోకి దూసుకెళ్లి వేపచెట్టును ఢీకొని నిలిచింది. ఈ ప్రమాదంలో తెలంగాణ రాష్ట్రం చౌటుప్పల్‌కు చెందిన లారీ చోదకుడు ఎం.నరసింహకు గాయాలయ్యాయి. 108 వాహనంలో క్షతగాత్రుడ్ని అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మాజీ సర్పంచి మృతి

దర్శి(తాళ్లూరు), న్యూస్‌టుడే : దర్శి మండలం రామచంద్రాపురం గ్రామంలో తెదేపా సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచి రావినూతల తెల్లయ్య అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి నగర పంచాయతీ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మండల తెదేపా అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ ఫణిదపు వెంకట్రామయ్య, మాజీ సర్పంచి గొర్రె సుబ్బారెడ్డి, బోధనంపాడు సర్పంచి రామాంజనేయులు ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలియజేశారు.

అమ్మవారికి శాంతిహోమం

జె.పంగులూరు, న్యూస్‌టుడే: పంగులూరులోని రాయిని వారి వంశ దేవర రేణుకమ్మ అమ్మవారి వార్షిక వేడుకల్లో భాగంగా మూడో రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచి అమ్మవారికి అభిషేకం, పొంగళ్లు, శాంతిహోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు ప్రధానాచార్యులు వేముల శ్రీహరి చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రాయిని వంశీయులు, బంధువులతో పాటు రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ఛైర్మన్ బాచిన చెంచు గరటయ్య, బాచిన చెంచు ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం పలువురికి అన్నదానం నిర్వహించారు.

రక్షిత పథకాలకు మరమ్మతులెన్నడో!

☛ వేసవి సమీపిస్తున్న వేళ ఆందోళన

పుట్టావారిపాలెం (సంతమాగులూరు), న్యూస్‌టుడే:

వేసవి సమీపిస్తోంది. నాగార్జునసాగర్ జలాలను అద్దంకి బ్రాంచి కాలువ ద్వారా అందిపుచ్చుకునే సంతమాగులూరు ప్రాంతంలోనూ ఈసారి నీటి కష్టాలు తప్పేలా లేవని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రాంతంలో పది పీడబ్ల్యూడీ, రెండు సీపీడబ్ల్యూ రక్షిత పథకాలున్నాయి. వాటి పరిధిలో పది వేల జనాభా ఉన్న ఏల్చూరు, అయిదు వేల జనాభా ఉన్న కొమ్మాలపాడు, సంతమాగులూరు, మామిళ్లపల్లి రక్షిత పథకాలుండగా, ఇప్పటి వరకు పూర్తిగా వినియోగంలోకి రాలేదు. పుట్టావారిపాలెం, మిన్నెకల్లు రక్షిత పథకాలు ఫిల్టర్ బెడ్లలో ఇసుక మార్చాల్సి ఉంది. వెల్లలచెరువులో రూ.1.50 కోట్లతో వీధి, ఇంటి కుళాయిల ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. గురిజేపల్లి, మక్కెనవారిపాలెం, అడవిపాలెం గ్రామాల్లోని పీడబ్ల్యూడీ రక్షిత పథకాలు, సజ్జాపురం, చవిటిపాలెం గ్రామాల్లో సీపీడబ్ల్యూ పథకాలున్నాయి. కుందుర్రులో తాజాగా రూ.2.30 కోట్లతో నూతనంగా రక్షిత పథకాన్ని పూర్తి స్థాయిలో వినియోగంలోకి తెచ్చేందుకు పనులు చేపట్టారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు తక్షణం స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

అందుబాటులోకి వచ్చేనా..

వినియోగంలో లేని రక్షిత పథకాలను వేసవిలోగా అందుబాటులోకి తెచ్చేందుకు పనులు చేపడుతున్నారు. మిన్నెకల్లులో రూ.7 లక్షలతో ఫిల్టర్ బెడ్లలో ఇసుక మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మరో పది రోజుల్లో ఈ పథకం వినియోగంలోకి వస్తుందన్నారు. పుట్టావారిపాలెం రక్షిత పథకం ఫిల్టర్ బెడ్లతో ఇసుక మార్చేందుకు రూ.5.50 లక్షలతో ప్రతిపాదించారు. సంతమాగులూరులోని పథకాన్ని వినియోగంలోకి తెచ్చేందుకు రూ.70 లక్షలతో పూర్తిస్థాయి మరమ్మతులు చేస్తున్నట్లు గ్రామీణ నీటి సరఫరా విభాగపు ఏఈ ఖాశీం తెలిపారు. ఏల్చూరు రక్షిత పథకానికి నూతనంగా మరో ఫిల్టర్ అందుబాటులోకి తెస్తామన్నారు. రూ.1.90 కోట్లతో పూర్తి స్థాయిలో వినియోగంలోకి తెచ్చేందుకు మరమ్మతులు జరుగుతున్నట్లు చెప్పారు. మామిళ్లపల్లి, కుందుర్రు మినహా మిగిలిన గ్రామాల్లోని పథకాలన్నింటినీ వేసవి సమీపించే లోపు వినియోగంలోకి తెస్తామన్నారు.

పుట్టావారిపాలెం రక్షిత పథకం

క్షయపై అవగాహన అవసరం

మేదరమెట్ల, న్యూస్‌టుడే: క్షయపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని సీనియర్ ట్రీట్‌మెంట్ అధికారి బి.రాజశేఖర్ అన్నారు. కొరిశపాడు మండలం మేదరమెట్లలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్షయ లక్షణాలను వివరించారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం రావడం, దగ్గినపుడు కళ్లెలో రక్తపు చారలు కనిపించడం, ఆకలి మందగించడం, బరువు తగ్గిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే మేదరమెట్లలోని పీహెచ్‌సీలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. వ్యాధి నిర్ధరణ అయిన వారికి ఆరు నెలల పాటు ఉచితంగా మందులు అందిస్తామని తెలిపారు. వ్యాధి కాలంలో వెయ్యి రూపాయలు రోగుల బ్యాంకు ఖాతాలో జమచేస్తామని వెల్లడించారు. అనంతరం గోడ పత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అద్దంకి తాలుకా క్షయ వ్యాధి నిర్మూలన కేంద్రం సమన్వయకర్త కే.శ్రీనివాసరావు, మహాలక్ష్మి పొగాకు కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

గోడ పత్రాలు ఆవిష్కరిస్తున్న క్షయవ్యాధి నిర్మూలన కేంద్రం అధికారులు

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

సరైన పత్రాలు లేని గ్రానైట్ లారీ స్వాధీనం

మద్దిపాడు పోలీస్‌స్టేషన్ ముందు గ్రానైట్ లారీ

మద్దిపాడు, న్యూస్‌టుడే: మండల పరిధిలో అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న గ్రానైట్ లారీని సోమవారం వాణిజ్య పన్నుల అధికారులు అదుపులోకి తీసుకుని మద్దిపాడు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అనుమతులు లేకుండా అక్రమంగా గ్రానైట్‌ను తరలిస్తున్నారన్న సమాచారంతో డిప్యూటీ వాణిజ్య పన్నుల అధికారిణి సుగుణ తమ సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. సోమవారం చీమకుర్తి నుంచి గుండ్లాపల్లి పారిశ్రామిక వాడకు తరలిస్తున్న సరైన ధ్రువపత్రాలు లేని లారీని అదుపులోకి తీసుకుని మద్దిపాడు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

విగ్రహాల ఏర్పాటులో ఉద్రిక్తత

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి పట్టణంలోని దిన్నేపురంలో సోమవారం రాత్రి విగ్రహం విషయంలో ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. దిన్నేపురం కూడలిలో వివిధ సామాజిక వర్గాల నాయకుల విగ్రహాలకు రెండు వర్గాల వారు సమాయత్తం కావడంతో ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. దిన్నేపురం కూడలిలో గతంలో ఓ సామాజిక వర్గం దిమ్మెనిర్మాణానికి పూనుకున్నారు. ఆ సమయంలో విగ్రహం ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ నేపథ్యంలో అప్పట్లో పురపాలక సంఘం ఈ పనులు నిలిపివేశారు. స్థలంలో ఉన్న రేకులు తొలగింపు చేయాలని కొందరు సోమవారం జరిగే ప్రజా వేదికలో కలెక్టరకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం పురపాలక సంఘం రేకులను తొలగింపచేశారు. దీంతో గతంలో ఉన్న రేకులు ఎలా తొలగిస్తారంటూ మున్సిపల్ అధికారులను ప్రశ్నించిన ఓ వర్గం వారు తిరిగి వాటిని ఏర్పాటు చేసి విగ్రహం ఏర్పాటుకు దిమ్మె నిర్మాణం ఏర్పాటుకు సామగ్రి తొలించారు. మరో సామాజిక వర్గం కూడా దిమ్మె నిర్మాణం ఏర్పాటుకు ఆ దిశగా పనులు ప్రారంభించారు. దీంతో సోమవారం రాత్రి రెండు వర్గాల వారు భారీగా చేరుకున్నారు. సమాచారం అందుకున్న సీఐ ప్రసాదు, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్యలు ఆ ప్రాంతానికి వచ్చారు. రెండు వర్గాల వారికి సర్ది చెప్పి పంపించి వేశారు.

మాన్యం భూములు ఆక్రమించిన వారిపై చర్యలకు డిమాండు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: సంతనూతలపాడు సర్వే నం.306లో 2.53 ఎకరాల ఎస్సీల మాన్యం భూమిని ఆక్రమించిన కొంత మంది వ్యక్తుల అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ దళిత హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద సోమవారం సాయంత్రం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ.. సంతనూతలపాడులో కొందరు దొంగ డాక్యుమెంట్లతో ఎస్సీల మాన్యం భూమిని ఆక్రమించాలని ఆరోపించారు. ఆక్రమణదారులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని కోరారు. ఈ ముఠాకు సహకరిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు దారా అంజయ్య, ఎం.మురళి, జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న వివిధ సంఘాల నాయకులు

అసాంఘిక చర్యలకు పాల్పడితే కేసులు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడే ధ్యేయంగా పోలీసులు ఒంగోలులో సోమవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తాలూకా, రెండో పట్టణ సీఐలు మేడా శ్రీనివాసరావు, టి.విజయ్‌కృష్ణ సుమారు 80మంది సిబ్బందితో స్థానిక కొత్తపట్నం రోడ్డులోని ఇందిరమ్మ కాలనీలో తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు లేని 41 ద్విచక్ర వాహనాలు, నాలుగు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగంతో ఎదురయ్యే దుష్పరిణామాలను వివరిస్తూ ప్రదర్శన నిర్వహించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు.

అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

కందిపప్పు.. ఈ నెలా ఉడకలే!

రేషన్‌కార్డుదారుల ఎదురు చూపులు

–న్యూస్‌టుడే, నాగులుప్పలపాడు, మద్దిపాడు

రేషన్ దుకాణాల్లో కందిపప్పు సరఫరా నిలిచిపోవడంతో కార్డుదారులు అవస్థలు పడుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేద్దామంటే కిలో రూ.130 నుంచి రూ.150 వరకు పలుకుతుండటంతో చేసేదిలేక మిన్నకుండిపోతున్నారు. ఫలితంగా పప్పన్నం తినే భాగ్యం తమకు లేదా అని ఆవేదన చెందుతున్నారు. గతంలో చౌక దుకాణాల ద్వారా కిలో రూ.67కే అందించే వారు. వైకాపా పాలనలో కొన్ని నెలలు పంపిణీ చేసి నిలిపేశారు. బియ్యం, పంచదార మాత్రమే ప్రస్తుతం ఇస్తున్నారు. కూటమి ప్రభుత్వమైనా పేదలకు కంది పప్పు సరఫరా చేస్తుందేమోనని వారంతా ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి, శివరాత్రి పండుగలు అయిపోయాయి. కందిపప్పు మాత్రం అందలేదు. వాటితో పాటు నిత్యావసర సరకులైన గోధుమ పిండి, రాగి పిండి, చింతపండు, వంటనూనె తదితర వస్తువులు కూడా ఇస్తే బాగుంటుందన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

▫ జిల్లా వ్యాప్తంగా 1392 రేషన్ డిపోలుండగా వాటి పరిధిలో 6,51,571 రేషన్ కార్డులున్నాయి. వీటిలో 25 లక్షల మంది లబ్ధిదారులున్నారు. నెలవారీగా 651.571 టన్నుల కంది పప్పు సరఫరా చేయాల్సి ఉంటుంది.

ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల్లో ఇలా..

మండలం	చౌకధరల దుకాణాలు	రేషన్ కార్డులు
ఒంగోలు	102	65,588
కొత్తపట్టణం	31	17,725
చీమకుర్తి	51	23650
మద్దిపాడు	31	16148
ఎన్‌జీపాడు	53	21773
ఎస్ఎన్ పాడు	43	15051

తరచూ విన్నవిస్తున్నా: ఇప్పటికే కార్డుదారుల నుంచి పలు చోట్ల కందిపప్పుతో పాటు ఇతర సరకులు పంపిణీ చేయాలని అధికారులకు వినతులు అందుతున్నాయి. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని పౌర సరఫరాల అధికారులు చెబుతున్నారు.. తప్ప ఇవ్వడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి కార్డుదారుల ఆకాంక్షను నెరవేర్చాలని కోరుతున్నారు.

రహదారికి మరమ్మతులు

చీమకుర్తి: చీమకుర్తి శివరాంపురం రహదారికి అధికారులు మరమ్మతులు చేపట్టారు. గెలాక్సీపురి శివారులో ఏర్పడిన గోతులకు రోడ్లు భవనాలశాఖ వారు మరమ్మతులు చేపట్టారు. అగ్రహారం మలుపు వద్ద గోతులను పూడ్చి తారు వేయడంతో వాహన దారులకు కొంత మేర ఇబ్బందులు తొలగాయి. అగ్రహారం మంచికలపాడు గ్రామాల మధ్య ఉన్న గుంతలను పూడ్చించాలని ద్విచక్రవాహనదారులు కోరుతున్నారు. ఈ దిశగా అధికారులు చర్యలు చేపడితే పలు గ్రామాల వారికి ఎంతో ఉపయోగకరం కానుంది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

మద్దిపాడు, న్యూస్‌టుడే:

?: మద్దిపాడు మండల పరిధిలోని గాజులపాలెం రహదారి నుంచి ఘడియాపూడి, గార్లపాడు పునరావాస కాలనీకి వెళ్లు రహదారిలో భారీ వాహనాల రాకపోకల వల్ల పెద్ద పెద్ద గోతులు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
– వెంకట్రావు, గార్లపాడు పునరావాస కాలనీ.

✓: మండల పరిషత్తు అధికారులతో చర్చించి రహదారి నిర్మించుటకు చర్యలు తీసుకుంటాం.
–ఏఈ, రవిబాబు, మద్దిపాడు పంచాయతీ రాజ్ శాఖ

?: మద్దిపాడు మండలంలోని గుండ్లాపల్లి గ్రామంలో వీధి దీపాలు పగలు వెలుగుతున్నాయి. సమస్యను పరిష్కరించగలరు.
– వల్లెపు నారాయణ, గుండ్లాపల్లి గ్రామస్థుడు

✓: సిబ్బందిని పంపించి పగటి పూట వెలుగుతున్న వీధి దీపాలను వెలగకుండా తగిన చర్యలు తీసుకుంటాం. – మణిదీప్, గ్రామ కార్యదర్శి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే:

?: గోపాల్‌నగర్ ప్రాంతంలో దోమల బెడద ఎక్కువగా ఉంది. సమస్యను పరిష్కరించగలరు. – వసంతకుమార్

✓: రెండు రోజుల్లో మీ ప్రాంతంలో దోమల మందు పిచికారీ చేయిస్తాం.
– ఎన్.పిచ్చయ్య, శానిటరీ సూపర్‌వైజర్.

?: ముక్తినూతలపాడు పోలేరమ్మ గుడి సమీపంలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. సమస్యను పరిష్కరించగలరు. – స్థానికులు

✓: త్వరలో కుక్కలు పట్టించి కు.ని శస్త్రచికిత్సలు చేయిస్తాం. –ఎన్.పిచ్చయ్య, శానిటరీ సూపర్‌వైజర్

నాటక రంగం ప్రజలకు చేరువయ్యేలా కృషి

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఒంగోలు నేతాజీ కాలనీకి చెందిన ఆల్ ఇండియా కళారంగం సభ్యుడు ఏడుకొండలు యాదవ్ స్వర్ణ నంది 2026 అవార్డు గెలుచుకున్నారు. ఆదివారం రాత్రి హైదరాబాద్ నగరంలో ఆదర్శ కళానిలయం వారు జూబ్లీహిల్స్ ప్రసాద్ ప్రివ్యూ ల్యాబ్‌లో తెలుగు టెలివిజన్, స్వర్ణ నంది అవార్డ్స్ ఫంక్షన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యాజమాన్యం వారు స్వర్ణ నందిని ఏడుకొండలకు అందజేశారు. ఈ సందర్భంగా నంది అవార్డు గ్రహీత మాట్లాడుతూ.. ఎన్నో కుటుంబాలను కాపాడిన పోషిస్తున్న, ఎందరో తమలోని కళలను ప్రదర్శిస్తు భారతీయ సంస్కృతి, సంప్రదాయ కళలను ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. నాటక రంగంలో స్వర్ణ నంది 2026 అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. నాటక రంగాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా ఆల్ ఇండియా కళారంగం ప్రతినిధులు ఏడుకొండలను అభినందించారు.

అవార్డును అందజేస్తున్న ఆదర్శ కళానిలయం నిర్వాహకులు

దరఖాస్తులకు ఆహ్వానం

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: ఏపీ గురుకుల పాఠశాల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కన్వీనర్, సంతనూతలపాడు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డి.నాగేశ్వరరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2026-27కు విద్యా సంవత్సరంకు సంబంధించి సంతనూతలపాడు(బాలురు), గణపవరం(బాలురు), అమ్మనబ్రోలు బాలికల పాఠశాల్లో 5 తరగతికి, 6, 7, 8లో మిగిలిన ఖాళీల్లో ప్రవేశాలకు, రాష్ట్రంలోని 7 జూనియర్ కళాశాల్లో ఇంటర్ ప్రవేశాలకు, డిగ్రీ బాలుర ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. 31.3.206 చివరి తేదీగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఏపీఆర్ఎస్ క్యాట్-2026కు 24.4.2026న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఏపీఆర్‌జేసీ మరియు డీసీ సెట్-2026కు 24.4.2026 మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా కేంద్రాల్లో పరీక్షలు జరుగునని తెలిపారు. విద్యార్థులు పూర్తి వివరాలకు https://aprs.apcffs.in లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

కుక్క అడ్డు రావడంతో ప్రమాదం

● ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఇద్దరికి తీవ్ర గాయాలు

టంగుటూరు: కుక్క అడ్డురావడంతో ద్విచక్ర వాహనం పైనుంచి జారిపడి ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికుల కథనం మేరకు.. టంగుటూరు మండలం మర్లపాడు గ్రామానికి చెందిన నేద్రగంటి శివయ్య, అతని బంధువు అనిల్‌కుమార్.. వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై ఆదివారం రాత్రి ఒంగోలు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో సోమవారం తెల్లవారు జామున 3 గంటలకు ఒంగోలు మండలం యరజర్ల వద్ద కుక్క అడ్డురావడంతో వాహనం పైనుంచి జారిపడ్డారు. ఈ ఘటనలో అనిల్‌కుమార్ తలకు తీవ్ర గాయమవడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. శివయ్యకూ గాయాలయ్యాయి. వీరిని స్థానికులు ఒంగోలు రిమ్స్‌కి తరలించగా అక్కడ చికిత్స పొందుతున్నారు. అనిల్‌కుమార్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

మద్దిపాడు, న్యూస్‌టుడే: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా తహసీల్దారు కార్యాలయంలో ప్రజల నుంచి సోమవారం అర్జీలు స్వీకరించారు. ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి ఆరు వినతులు స్వీకరించామని డిప్యూటీ తహసీల్దార్ అజయ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కదలని మురుగు

ఉప్పుగుండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద నుంచి 216వ జాతీయ రహదారి వరకు ఉన్న మురుగు కాలువ వ్యర్థాలతో నిండి అధ్వానంగా తయారైంది. దీంతో మురుగు ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. వ్యర్థాలు కుళ్లిపోయి దుర్వాసన వెదజల్లడంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించే స్థానికులు పలు ఇబ్బందులు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, నాగులుప్పలపాడు

మహా ధర్నాను విజయవంతం చేయండి

చీమకుర్తి, న్యూస్‌టుడే: కడప నగరంలో అక్రమంగా తొలగించిన మున్సిపల్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని చీమకుర్తి పురపాలక సంఘ కార్యాలయం వద్ద సోమవారం కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ.. తొలగించిన కార్మికులు గత వారం రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నా ప్రభుత్వం స్పందించక పోవడం బాధకారమన్నారు. కార్మికులతో చర్చించి వారిని విధుల్లోకి తీసుకోవాలన్నారు. వివిధ రకాల డిమాండ్లతో 24వ తేదీన విజయవాడలో తలపెట్టిన మహా ధర్నాను విజయవంతం చేయాలన్నారు. యూనియన్ నాయకులు ఏడుకొండలు, పద్మ, పిచ్చయ్య, గోవింద, అరుణ, వెంకటేశ్వర్లు, ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి పురపాలక సంఘ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

సజావుగా ఇంటర్మీడియట్ పరీక్షలు

చీమకుర్తి, న్యూస్‌టుడే: గెలాక్సీపురి చీమకుర్తిలో రెండు పరీక్షా కేంద్రాల్లో సోమవారం ఇంటర్‌మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. సోమవారం తెలుగు, సంస్కృతం పరీక్షలకు ప్రభుత్వ జూనియర్, సాంఘిక సంక్షేమ గురుకుల కలాశాల కేంద్రంలో పరీక్షలకు విద్యార్థులు హాజరయ్యారు.

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: నిడమానూరు ఉన్నత పాఠశాల ప్లస్ టు, అమ్మనబ్రోలు ఎంఎస్ఆర్ జూనియర్ కళాశాల, ఉప్పుగుండూరులోని రెండు ఒకేషనల్ కళాశాలలు, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలతోపాటు ఐదు కళాశాలల ఇంటర్ విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో మొత్తం 240 గానూ రెగ్యులర్ 140 మంది ఒకేషనల్ 103 మంది విద్యార్థులకు పరీక్షలకు హాజరు కాగా 25 మంది గైర్హాజరయ్యారు.

మద్దిపాడు, న్యూస్‌టుడే: మద్దిపాడులోని కడియాల యానాదయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు పరీక్షకు మొత్తం 157 మంది విద్యార్థులు కేటాయించగా వారిలో 130 మంది హజరై, 27 మంది గైర్హజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ ప్రవీణరాణి, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ వర్మ తెలిపారు.

చీమకుర్తి గురుకుల కళాశాల కేంద్రం వద్ద విద్యార్థులు

అవగాహన కల్పిస్తున్న సెర్ప్ ఈజీమార్ట్ డైరెక్టర్ చంద్రబోస్, వేదికపై అధికారులు

ఈజీమార్ట్‌లను సద్వినియోగం చేసుకోండి

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: ఈజీమార్ట్‌ల నుంచి హోల్‌సేల్ ధరలకు సరకులు అందజేస్తున్నట్లు సెర్ప్ ఈజీమార్ట్ డైరెక్టర్ చంద్రబోస్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో ఈజీమార్ట్స్‌పై 30 మంది కిరాణా షాపు యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈజీ మార్ట్స్ నుంచి ఆర్డర్ పెట్టిన వెంటనే రవాణా ఖర్చులు లేకుండా కిరాణా షాపుల వద్దకే సరకులు అందజేస్తామన్నారు. అమ్ముడుపోని సరుకులను రిటర్న్ తీసుకొని ఆ ధరలకు కావాల్సిన సరకులు అందజేస్తున్నట్లు తెలిపారు. షాపుల వారు ఈజీమార్ట్‌లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం బాబూరావు, సీసీలు పాల్గొన్నారు.

కౌలు రైతులకు రుణాలివ్వాలని నిరసన

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: కౌలు రైతులకు అన్నదాత-సుఖీభవ పథకంతోపాటు, బ్యాంకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏపీ కౌలు, రైతు సంఘాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి బాలకోటయ్య మాట్లాడుతూ.. జిల్లాలో 65 శాతం మంది కౌలు రైతులు వ్యవసాయం చేస్తున్నట్లు తెలిపారు. వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకు కార్డులతోపాటు, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కౌలు రైతులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారి సమస్య పరిష్కారానికి కొత్త చట్టం తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పమిడి వెంకటరావు, జయంతిబాబు, శ్రీకాంత్, మోజస్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న రైతు సంఘాల నాయకులు

పేద విద్యార్థి చదువుకు ఆర్థిక సాయం

పేర్నమిట్ట(సంతనూతలపాడు), న్యూస్‌టుడే: పేర్నమిట్టలోని బి.వి. సుబ్బయ్య పాఠశాల్లో పదో తరగతి చదువుతున్న పేద విద్యార్థి మాధవరెడ్డి చదువుకు విద్యావేత్త, డీసీ ఛైర్మన్ నల్లూరి కృష్ణారావు ఆర్థిక సాయం చేశారు. విద్యార్థి ఉన్నత చదువుకు అవసరమైన రూ.20వేలను అతనికి అందజేశారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బొడ్డు కోటిలింగం, ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థికి నగదు అందజేస్తున్న దాత నల్లూరి కృష్ణారావు

విశ్రాంత హెచ్.ఎం. వితరణ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థి, అక్కడ హెచ్‌ఎంగా పని చేసి పదవి విరమణ చేసిన వరద ఝాన్సీ తమ కుమారుడు రవిచంద్ర జ్ఞాపకార్థం పాఠశాలకు రూ.లక్ష డిపాజిట్ బాండ్‌ను అందజేశారు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రస్తుత హెచ్‌ఎం మొవ్వ రాధికకు బాండును అందజేశారు. ఆమె మాట్లాడుతూ డిపాజిట్‌పైన వచ్చే వడ్డీ మొత్తాన్ని ప్రతి సంవత్సరం పదోతరగతిలో అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులకు నగదు బహుమతుల రూపంలో ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. శాశ్వత నగదు బహుమతులకు ఏర్పాటు చేసిన ఝాన్సీ కుటుంబ సభ్యులకు హెచ్‌ఎం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుధారాణి, నిర్మల పాల్గొన్నారు.

పీవీఆర్ స్కూలు హెచ్‌ఎం రాధికకు బాండును అందజేస్తున్న విశ్రాంత హెచ్‌ఎం వరద ఝాన్సీ

దొంగ పట్టాలతోనే భూ ఆక్రమణ

ఒంగోలు గ్రామీణం: గత ప్రభుత్వ హయాంలో ముక్తినూతలపాడు సర్వే నం.186లో దొంగ పట్టాలతోనే భూ ఆక్రమణలు జరిగాయని ఏఎంసీ మాజీ ఛైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు ఆరోపించారు. స్థానిక గుంటూరురోడ్డులోని తెదేపా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆ భూములతో తెదేపాకు సంబంధం లేదు, వైకాపా నాయకులు ఉద్దేశపూర్వకంగానే ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. నష్టపోయిన బాధితులు ఎమ్మెల్యే జనార్దన్ దగ్గరకు వచ్చి విన్నవించారు. సమావేశంలో తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు, నగర పార్టీ అధ్యక్షుడు బండారు మదన్ తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలని అంగన్‌వాడీల ఆందోళన

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ మాట్లాడుతూ.. కార్యకర్తలు, ఆయాలకు జీతాలు పెంచకపోగా పనిభారం పెరిగిందన్నారు. వేతనాలతో సంబంధం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి మార్చి 2న విజయవాడలో నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి కె.హేమీమా, స్వాతి, శ్రీదేవి, ఉషా, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

నిరహారదీక్ష చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

మద్దిపాడు, న్యూస్‌టుడే: పెరిగిన ధరలకు అనుగుణంగా అంగన్‌వాడీ సిబ్బందికి వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు వద్ద జరిగిన అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు జయప్రద, ధనలక్ష్మి, రాజకుమారి, పద్మజ, నాగలక్ష్మి, ఆదిలక్ష్మి సీఐటీయూ మండల కన్వీనర్ ఉబ్బా ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత ఇంటి పట్టాలివ్వాలని ధర్నా

మైనంపాడు(సంతనూతలపాడు), న్యూస్‌టుడే: శాశ్వత ఇంటి స్థలం పట్టాలివ్వాలంటూ మైనంపాడు ఎస్టీ వాసులు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సోమవారం ఎస్టీ వాసులు, సీపీఎం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులతో కలిసి ఈ ధర్నా చేశారు. మైనంపాడు పరిధిలోని గొర్లడొంక వద్ద సుమారు 80 ఎస్టీ కుటుంబాలు గత 40 ఏళ్లుగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు. వైకాపా హయాంలో గుండ్లవాగులో పట్టాలిచ్చారని కానీ అవి నివాసయోగ్యం కాకుండా ఉన్నాయన్నారు. ఉప్పునీటితో నిండి పునాదులు తీసిన నీరు ఊరుతుందని వాపోయారు. తమకు నివాసయోగ్యంగా ఉండే ప్రదేశాల్లో ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. అనంతరం వినతులతో కూడిన అర్జీని ఆర్ఐ రామ్‌తేజ్‌కు అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పెద్దబ్బాయి, జిల్లా కమిటీ సభ్యుడు సుబ్బారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సీపీఎం నాయకులు సుబ్బారావు, రాధ, పెంచలయ్య, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఐ రామ్‌తేజ్‌కు వినతి పత్రం అందజేసిన మైనంపాడు ఎస్టీ కాలనీ వాసులు, సీపీఎం నాయకులు

వేలం ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ ఒంగోలు కోర్టులో

E.P.No. 71/2020 in Dispute No. 69/2018

M/s. వెంకట తిరుమల చిట్‌ఫండ్ ప్రై.లిమిటెడ్- నరసరావుపేట .... DHR

వర్సెస్

తోటకూర శ్రీకాంత్ మరియు ఇతరులు .... JDRS

తోటకూర వెంకటరావు JDR5

ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తి ఇందులో JDR5 అయిన తోటకూర వెంకటరావు గారికి చెంది ఉన్నది. ఇందలి DHR కు రావలసిన EP వారెంట్ సొమ్మును రాబట్టుకొనుటకు ఇందలి JDR5 షెడ్యూల్ ఆస్తికి సంబంధించి ఐటమ్ నెంబర్-2 ని ది. **11.03.2026**వ తేదీన ఉదయం **10:30** గంటలకు పై కోర్టు వారి ఎదుట బహిరంగ వేలం జరుగుతుందని తెలియపరచటమైనది. కావున కావలసినవారు ది.**11.03.2026**వ తేదీన పై కోర్టు వారి ఎదుట హాజరు అయి బహిరంగ వేలంలో పాల్గొన వచ్చును. **షెడ్యూల్** : Item No-2: తోటకూర వెంకటరావు గారి తాలూకు ఆస్తి వివరం :- ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, ఒంగోలు టౌన్, సంతపేట, సి.ఆర్.దాస్ రోడ్, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ 6వ వార్డు, 16వ బ్లాక్, టి.యస్.నెం. 674, మొత్తం 1200 చదరపు గజముల స్థల విస్తీర్ణంలో 50 చదరపు గజముల విస్తీర్ణం సమిష్టిన అనిర్దిష్టపు, అవిభాజ్యపు స్థలమునకు హద్దులు **తూర్పు** : బుర్రి వెంకట రమణమ్మ గారి ఆస్తి - 120 అ॥లు, **దక్షిణం** : మున్సిపాలిటి రోడ్డు- 90 అ॥లు, **పడమర** : మున్సిపాలిటి రోడ్డు (రాజవీధి) -120 అ॥లు, **ఉత్తరం** : అయినీడి పిచ్చయ్య, ఆంజనేయ ప్రసాద్ వగైరాల ఆస్తి - 90 అ॥లు. షెడ్యూల్-ఎ : పైన ఉన్న హద్దులలో నిర్మాణం చేసియున్న మహాలక్ష్మి గోల్డెన్ టవర్స్ అపార్ట్‌మెంట్‌లోని ఫోర్త్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.2 దాఖలా యస్.సినెం. 4353309052244 గల ఆర్.సి.సి. ఫ్లాట్ కట్టుబడికి హద్దులు **తూర్పు** : ఓపెన్ టు స్కై, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **పడమర** : కారిడార్, **ఉత్తరం** : లిఫ్ట్ మరియు ఓపెన్ టు స్కై. ఈ హద్దులలోని 1495 చదరపు అడుగులు (ప్లింత్ ఏరియా 1295 చదరపు అడుగులు మరియు కామన్ ఏరియా 200 చదరపు అడుగులు) ఆర్.సి.సి. ఫ్లాటు, ఈ ఫ్లాట్‌కు అమర్చియున్న అన్ని హక్కులతో సహా. ఆస్తి యొక్క విక్రయ దస్తావేజు నెం. **5532/2015**,

DHR విలువ	: Rs. 23,92,000/-
మార్కెట్ విలువ	: Rs. 40,51,450/-
అమీన విలువ	: Rs. 25,00,000/-

వేలం తేది. **11-03-2026**

ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, ఒంగోలు కోర్టులో

ఇట్లు : ముత్తవరపు వెంకటేశ్వర్లు చౌదరి,
DHR తరపు న్యాయవాది, నరసరావుపేట, Ph : 9573423304
SHAIK JAKEER HUSSIAN, DHR తరపు న్యాయవాది,
Ongole, Cell No : 8125088116.

(c) eenadu

ఇక్కడా.. అవే పా పాలు!

నెల్లూరు: మాగుంట లేఅవుట్‌లో పాల విక్రయదారుల దగ్గర నమూనాలు సేకరిస్తున్న ఆహార తనిఖీ అధికారులు

ఈనాడు, నెల్లూరు: సోన్‌హౌస్‌పేట, న్యూస్‌టుడే: రోజూ గ్లాసెడు పాలు తాగాలని వైద్యులు చెబుతున్నా కొందరు భయపడుతున్నారు. మరి కొందరు గడ్డ పెరుగును చూసి తినాలా? వద్దా? అని సంశయిస్తున్నారు. ఇంకొందరు రూపాయి ఎక్కువైనా సరే మంచి పాలతో టీ పెట్టమని అడుగుతున్నారు. దీనంతటికీ ప్రధాన కారణం.. పాలలో కల్తీనే. కాసుల కక్కుర్తితో కొందరు వ్యాపారులు చేస్తున్న పాపాలు ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. జిల్లాలోని పరిస్థితులు ఇందుకు అతీతం కాదు. తాజాగా తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో వెలుగు చూసిన కల్తీ పాల సంఘటనపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. మనకు తెలియకుండానే రసాయనాలు మన శరీరంలోకి వెళుతూ.. లేనిపోని రోగాలకు కారణమవుతున్నాయని ఆవేదన చెందుతున్నారు.

గిరాకీ పెరగడంతో...

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల ప్రకారం ప్రతి మనిషికి రోజుకు 180 మిల్లీలీటర్ల పాలు అవసరం. ఈ లెక్కన జిల్లాలోని 25 లక్షల మందికి సుమారుగా 4.50 లక్షల లీటర్లకుపైగా అవసరం. వ్యాపారాలు, శుభకార్యాలను పరిగణనలోకి తీసుకుంటే.. ఈ డిమాండ్ 5.5 లక్షల లీటర్లు ఉంటుంది. కానీ, జిల్లాలో సుమారు ఆరు లక్షల గేదెలు, ఆవుల నుంచి 4 లక్షల లీటర్లు మాత్రమే అందుబాటులోకి వస్తున్నాయి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్యాకెజ్డ్ పాల ద్వారా కొంత అవసరాలు తీరుతుండగా.. మిగతావి ఎక్కడి నుంచి వస్తున్నాయన్న సందేహాలు ఉన్నాయి.

అంతా హడావుడే!

సరైన తనిఖీలు.. పర్యవేక్షణ లేకపోవడంతో.. ఏవి నాణ్యమైన పాలో తెలుసుకోవడం జనానికి ఇబ్బందిగా మారింది. వెన్నశాతం తక్కువగా ఉన్నవి రూ. 60, ఎక్కువగా ఉన్నవి రూ. 80-90 వరకు విక్రయిస్తున్నారు. ఆహార తనిఖీ అధికారులు, నగరపాలక సంస్థలోని ప్రజారోగ్య శాఖ, పశుసంవర్ధకశాఖల తనిఖీలు కనీసం లేకపోవడం గమనార్హం.

జిల్లాలో..

ఆవులు	గేదెలు	పాలిచ్చేవి	సగటున రోజుకు వచ్చే పాలు
58,370	5,52,647	2.97 లక్షలు	4.5 లక్షల లీటర్లు

కనిపెట్టొచ్చు మీరూ..

● **నీళ్లు కలిపితే:** ఓ చుక్క పాలను నున్నటి ఏటవాలు ప్రదేశంలో ఉంచినప్పుడు స్వచ్ఛమైనవి నెమ్మదిగా కదులుతూ.. అవి జారినంత తలంపై తెల్లని చార ఏర్పడుతుంది. నీళ్లు కలిపినవి త్వరగా ప్రవహిస్తాయి. పైగా ఎలాంటి చార కనిపించదు. ● **పిండి పదార్థాలు:** పాలలో కొన్ని చుక్కల అయోడిన్ ద్రావణాన్ని కలిపినప్పుడు నీలి రంగుకు మారితే.. పిండి పదార్థాల కల్తీ జరిగినట్లు. ● **యూరియా:** టీ స్పూను పాలకు అర చెంచా సోయాబీన్ పిండిని కలిపి బాగా కలియబెట్టి.. 5 నిమిషాల తర్వాత.. అందులో ఎర్ర లిట్మస్ కాగితాన్ని ముంచితే నీలి రంగుకు మారుతుంది. లిట్మస్ పేపర్లు మెడికల్, ఆయుర్వేద దుకాణాల్లో దొరుకుతాయి. ● **డిటర్జెంట్:** 5 మిల్లీలీటర్ల పాలు, 5 మిల్లీ లీటర్ల నీళ్లను కలిపి.. బాగా కలియదిప్పితే నురగ వస్తే.. డిటర్జెంట్ కల్తీ జరిగినట్లు. ● **కృత్రిమ పాలు:** వేళ్ల మధ్యలో తీసుకుని రుద్దినప్పుడు సబ్బు వంటి భావన కలుగుతుంది. వేడి చేసినప్పుడు పసుపు రంగుకు మారతాయి.

● దీనిపై డీఎంహెచ్‌వో సుజాత మాట్లాడుతూ.. 'ప్రభుత్వ ఆదేశాలతో జిల్లాలో పాల విక్రయదారుల వద్ద తనిఖీ చేశాం. రోడ్డుపై విక్రయిస్తున్న వారి నుంచి 8 నమూనాలు తీసి ల్యాబ్‌కు పంపించాం. నివేదిక వచ్చిన అనంతరం తగు చర్యలు తీసుకుంటా'మన్నారు.

డ్రగ్స్ వద్దు.. సైకిల్ తొక్కు బ్రో..

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: ఆపరేషన్ వజ్రప్రహార్‌లో భాగంగా సోమవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో 'డ్రగ్స్ వద్దు బ్రో.. సైకిల్ తొక్కు బ్రో' నినాదంతో ర్యాలీ నిర్వహించారు. నగర ఏఎస్పీ దీక్ష ర్యాలీని ప్రారంభించారు. మత్తు, మాదక ద్రవ్యాల కట్టడిలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 69 కేసులు నమోదు చేసి.. 65 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. గంజాయి విక్రయాలు, అక్రమ రవాణాకు పాల్పడుతున్న తొమ్మిది మందిపై పిట్ ఎన్‌డీపీఎస్ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపామన్నారు. ఎస్బీ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, డీటీసీ ఆర్ఐ, ఆర్ఎస్సైలు, శిక్షణ కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

స్వామి, అమ్మవార్లకు బంగారు, వెండి కిరీటాలు

నెల్లూరులోని తల్పగిరి రంగనాథస్వామి, అమ్మవార్లకు నగరానికి చెందిన భక్తులు బంగారు, వెండి కిరీటాలను సోమవారం ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డికి అందజేశారు. 364.440 గ్రాముల బరువైన బంగారు కిరీటం, 233.740 గ్రాముల వెండి కిరీటాన్ని స్వామి, అమ్మవార్ల కోసం తయారు చేయించారు. వీటి విలువ సుమారు రూ.60లక్షలు ఉంటుందని ఈవో తెలిపారు. **-న్యూస్‌టుడే, నెల్లూరు(ఆర్టీసీ)**

విజయ దీక్షతో పరీక్షకు..

నగరంలోని బీవీకే జూనియర్ కళాశాలలోని కేంద్రానికి వెళ్తున్న విద్యార్థులు

మొదటి రోజు 888 మంది గైర్హాజరు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. 81 కేంద్రాల్లో మొదటి రోజు విద్యార్థులు తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ పరీక్షలు రాశారు. చాలా మంది ఆయా కేంద్రాల వద్దకు గంట ముందుగానే చేరుకోగా.. నగరంలో ట్రాఫిక్ అంతరాయాలతో మరి కొందరు చివరి నిమిషం వరకు పరుగులు తీయాల్సి వచ్చింది. ఆర్‌ఐవో టి.వరప్రసాదరావు, జిల్లా పరీక్షల ప్రత్యేక అధికారి కృష్ణారెడ్డి తదితరులు పరిశీలించారు. డీకేడబ్ల్యూ కళాశాల కేంద్రాన్ని కలెక్టర్ హిమాన్షు శుక్లా తనిఖీ చేశారు. ఎస్పీ అజిత వేజెండ్ల పరీక్ష కేంద్రాలను సందర్శించారు. మొదటి రోజు 27,613 మందికి.. 888 మంది గైర్హాజరయ్యారు. మంగళవారం ద్వితీయ సంవత్సరం పరీక్ష జరగనుంది.

కొండంత దుఃఖంతో...

సంగం : సంగంలో కె.రామసాయి అనే విద్యార్థి సోమవారం తీవ్ర దుఃఖంలో.. విపత్కర పరిస్థితుల్లో.. ఇంటర్మీడియట్ పరీక్షకు హాజరవడం అందరినీ కలచివేసింది. విద్యార్థి తండ్రి శివకృష్ణ ఆదివారం ఆకస్మికంగా మృతి చెందారు. దాంతో ఆ ఇంట రోదనలు మిన్నంటాయి. రామసాయి సైతం తండ్రి మృతదేహం వద్ద కన్నీరుమున్నీరుగా విలపించారు. సోమవారం అంత్యక్రియలు జరగాల్సి ఉండగా.. అదే సమయంలో రామసాయి కొండంత బాధతో పరీక్షకు హాజరయ్యారు. ఇతడు తిరిగొచ్చిన అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు.

గౌరవయ్య.. సూపరయ్యా!

పొదలకూరు : ఓ విద్యార్థినిని చివరి నిమిషంలో తన ఆటోలో పరీక్షా కేంద్రానికి చేర్చి పెద్ద మనసు చాటుకున్నారు ఆటో డ్రైవరు గౌరవయ్య. పొదలకూరులో ఈ సంఘటన చోటు చేసుకుంది. పరీక్ష ప్రారంభానికి మరో ఎనిమిది నిమిషాలు మాత్రమే ఉండగా.. సంగం అడ్డరోడ్డు వద్ద తీవ్ర ఒత్తిడిలో ఉన్న తల్లీ కుమార్తెలను ఆటో డ్రైవరు గౌరవయ్య పలకరించారు. విషయం కనుక్కుని.. తన ఆటోలో దగ్గరి దారుల్లో సకాలంలో మనుబోలు రోడ్డులోని పరీక్షా కేంద్రం వద్దకు తీసుకువెళ్లారు. మరో విషయం గౌరవయ్య దివ్యాంగుడు. ఈయన ప్రయత్నాన్ని పలువురు అభినందించారు.

వైద్య కళాశాలకు 11 మంది ప్రొఫెసర్లు

నెల్లూరు(జీజీహెచ్), న్యూస్‌టుడే: వైద్య కళాశాలల్లో పనిచేస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్లకు ఉద్యోగోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు సోమవారం జారీ చేసింది. ఇందులో భాగంగా నెల్లూరు ప్రభుత్వ వైద్య కళాశాలకు 11 మంది వైద్యులు ఉద్యోగోన్నతిపై ప్రొఫెసర్లుగా రానున్నారు. డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు (తిరుపతి శ్రీవెంకటేశ్వర వైద్య కళాశాల), డాక్టర్ చలపతి (ఒంగోలు రిమ్స్), డాక్టర్ భారతి(విజయవాడ), డాక్టర్ దుర్గాప్రసాద్ (రాజమహేంద్రవరం), డాక్టర్ శారద, డాక్టర్ లక్ష్మీనారాయణమ్మ, డాక్టర్ సునీత, డాక్టర్ శశికుమార్(తిరుపతి), డాక్టర్ ఆనంద్‌బాబు, డాక్టర్ భాస్కర్ నాయక్(అనంతపురం), డాక్టర్ రామ్మోహన్(కడప జీఎంసీ) నెల్లూరు వైద్య కళాశాలకు రానున్నారు. ఇక్కడి వైద్య కళాశాల గైనకాలజీ విభాగం నుంచి డాక్టర్ భవానీని ఏలూరు మెడికల్ కళాశాలకు, ఆర్థోపెడిక్ డాక్టర్ మస్తాన్ బాషాను ఒంగోలుకు బదిలీ చేశారు.

పగుళ్లు.. అవినీతికి ఆనవాళ్లు

ఈనాడు, నెల్లూరు: కావలి, న్యూస్‌టుడే: నెల్లూరు నగరంలో ఇళ్ల మరమ్మతులు.. అధికారులకు గుబులు పుట్టిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో అక్రమార్కులతో చేతులు కలిపి నాణ్యతను గాలికి వదిలేసిన వైనం.. ఇప్పుడు వారి మెడకే చుట్టుకుంటోంది. జిల్లాలో ఆప్షన్-3 కింద నిర్మించిన 25 వేల ఇళ్లను పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ అధికారులు.. సుమారు 7094 గృహాల్లో 9,544 రకాల నాణ్యతా లోపాలు గుర్తించారు. కొన్ని అసలు పనికిరాకపోగా.. 6,899 ఇళ్లను సరిదిద్దే అవకాశం ఉందని చెబుతున్నారు. క్షేత్రంలో చూస్తే మాత్రం చాలా వరకు ఎంత చేసినా నివాసం ఉండేందుకు పనికి రావని తెలుస్తోంది. ప్రధానంగా కావలి అర్బన్, నెల్లూరు అర్బన్, రూరల్, బుచ్చిరెడ్డిపాళెంలో నిర్మించిన ఇళ్లలో బేస్‌మెంట్ స్థాయిలోనే అక్రమాలు చోటు చేసుకున్నాయి. చాలా వాటికి క్యూరింగ్ సరిగా చేయలేదు. సిమెంట్, ఇసుక సక్రమంగా కలపకపోవడంతో గోడలు పగుళ్లొచ్చాయి. ప్లింత్ బీమ్, స్లాబుల్లో గ్యాప్‌లు వచ్చాయి. వీటిని సరిచేయడం వీలుకాదు.. పైగా గుత్తేదారులు సైతం ముందుకు రావడం లేదని సమాచారం.



గోడలకు మధ్యలో స్పష్టంగా కనిపిస్తున్న ఖాళీలు

మరమ్మతులకు ముందుకు రాని గుత్తేదారులు

ఇదీ సంగతి

నాణ్యతలేని ఇళ్లు	7,094
వీటిలో గుర్తించిన లోపాలు	9,544
వీటిలో పూర్తిగా పనికిరానివి	195
క్యూరింగ్ సక్రమంగా చేయనివి	1720
పగుళ్లు వచ్చినవి	3,801
కిటికీలు, గడపల అమరికలో లోపాలు	223
గోడలు వాలినవి	36
జాయింట్లలో సిమెంట్ తక్కువ	1062
ప్లింత్ బీమ్‌లో సామర్థ్యం లేనివి	192
వర్షపు నీరు లీకవుతున్నవి	380
మధ్యలో గ్యాప్‌లు ఉన్నవి	1945

ఎలాగైనా తప్పించుకోవాలని..

గృహ నిర్మాణశాఖలో అక్రమాల నుంచి తప్పించుకునేందుకు అధికారులు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పదే పదే ఆరోపణలు చేసిన వరిగొండపై మాత్రమే ప్రత్యేక దృష్టిసారించారు. మిగిలిన చోట్ల పనులు చేయకుండానే చేసినట్లు చూపించి.. మమ అనిపిస్తున్నారు. కావలి అర్బన్‌లో బకెట్‌లో సిమెంట్ కలిపి.. బ్రష్‌తో పైపై మెరుగులు దిద్దుతున్నారు. గ్యాప్‌లు ఉన్నచోట సిమెంట్ పూసి మాయ చేస్తున్నారు. అనంతరం వాటిని లబ్ధిదారులకు అప్పగించి చేతులు దులుపుకొనేందుకు యత్నిస్తుండటంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

బిడ్డలతో కలిసి తల్లి ఆత్మహత్యాయత్నం

ప్రేమ వివాహం.. ఆపై అనుమానం

కావలి, న్యూస్‌టుడే: అప్పటికే అతడికి పెళ్లయింది. ఆ విషయాన్ని దాచాడు. మరో అమ్మాయితో ప్రేమించానన్నాడు. నువ్వే సర్వస్వమన్నాడు. ఆ మాటలను ఆమె నమ్మింది. వివాహం చేసుకున్నాక.. అప్పటికే అతడికి పెళ్లయిన విషయం తెలిసింది. అయినా ఓర్చుకుంది. ఇద్దరు బిడ్డల భవిష్యత్తు కోసం సర్దుకుపోయి కాపురం చేస్తోంది. కానీ.. అతడు అనుమానం పెంచుకున్నాడు.. నిత్యం వేధింపులకు గురి చేస్తున్నాడు. దాంతో తట్టుకోలేక ఇద్దరు బిడ్డలతో కలిసి బలవన్మరణానికి యత్నించింది. కావలి పట్టణంలోని బుడంగుంటలో సోమవారం ఈ సంఘటన చోటు చేసుకుంది. బాధితురాలి పేరు మాలతి కాగా- అతడి పేరు మణి.. మాలతి అన్నంలో ఎలుకల మందు కలిపి ఏడేళ్ల కుమారుడు, ఐదేళ్ల కుమార్తెకు తినిపించడంతో పాటు తానూ తింది. తీవ్ర అస్వస్థతకు గురైన వారిని ఇరుగుపొరుగువారు గుర్తించి.. ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అపస్మారక స్థితికి చేరుకోవడంతో మెరుగైన వైద్యం నిమిత్తం నెల్లూరుకు తీసుకువెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు, వివరాల మేరకు పోలీసులు విచారణ జరుపుతున్నారు.

లారీ ఢీకొని యువకుల దుర్మరణం

మృత్యువులోనూ వీడని స్నేహం

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: ఇద్దరూ చిన్ననాటి స్నేహితులు. చిన్న వయసులోనే కుటుంబ భారం మోస్తూ.. ఒకరు టెక్నీషియన్‌గా, మరొకరు మెకానిక్‌గా పనిచేస్తూ.. బాధ్యతగా మెలిగేవారు. ఇలాంటి వారిపై విధికి కన్ను కుట్టింది. లారీ మృత్యువు రూపంలో వచ్చి ఇద్దరినీ ఒకేసారి తిరిగిరాని లోకాలకు తీసుకువెళ్లింది. పోలీసుల కథనం మేరకు... శెట్టిగుంట రోడ్డు జీనిగాల వీధికి చెందిన స్వర్ణ హేమేంద్ర దర్శక్‌బాబు(22), వెంకటేశ్వరపురానికి చెందిన షేక్ నూరుల్లా(20) స్నేహితులు. దర్శక్‌బాబు కార్ల షోరూమ్‌లో టెక్నీషియన్‌గా పని చేస్తుండగా- నూరుల్లా ఏసీ మెకానిక్ పనులు చేస్తున్నారు. ఆదివారం రాత్రి స్నేహితులు ఇద్దరూ నగరం నుంచి ద్విచక్ర వాహనంపై జాతీయ రహదారి మీదుగా వెంకటేశ్వరపురానికి బయలుదేరారు. కొత్త పెన్నా బ్రిడ్జిపైన.. చెన్నై వైపు నుంచి కావలికి వెళుతున్న లారీ.. వీరిని అధిగమించే ప్రయత్నంలో బైక్‌ను ఢీకొంది. నూరుల్లా లారీ చక్రాల కింద నలిగి.. దర్శక్‌బాబు తలకు తీవ్ర గాయమై.. ఇద్దరూ మృతి చెందారు. నార్త్ ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని.. మృతదేహాలను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై బలరామిరెడ్డి కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నారు.

పీ4.. సివిల్స్‌కు ఉచిత శిక్షణ

జిల్లాలో 200 మందికి అవకాశం

న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్): రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పీ4(పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్ట్‌నర్‌షిప్) కార్యక్రమం పేదలకు వరంగా మారింది. ఇప్పటికే పేద కుటుంబాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, వసతిగృహాలను దత్తత తీసుకుని ఉన్నతంగా తీర్చిదిద్దుతుండగా- తాజాగా సివిల్ సర్వీసెస్‌పై ఆసక్తి ఉన్నా.. ఆర్థిక కారణాలతో ఆ దిశగా దృష్టి పెట్టలేని వారికి ఉచితంగా శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు.

సంయుక్తంగా..

డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్‌అకాడమీ, ఎన్జీవో బార్ సీవీఆర్ అకాడమీలు సంయుక్తంగా జిల్లాలోని విద్యార్థులకు సివిల్స్‌కు అవసరమైన శిక్షణ అందించేందుకు ముందుకొచ్చాయి. సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్ వైవో నందన్‌తో సమావేశమై అకాడమీ నిర్వాహకులు చర్చించారు. మూడేళ్ల పాటు పూర్తి ఉచితంగా వసతితో కూడిన శిక్షణ అందిస్తారు. మెటీరియల్ కూడా ఇస్తారు. ఔత్సాహికులు 78420 54669 నంబరులో సంప్రదించి.. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు.

విద్యార్థినులకు విజయవాడలో...

మొత్తం 200 మందికి శిక్షణ ఇవ్వనుండగా.. వీరిలో వంద మంది విద్యార్థినులకు అవకాశం కల్పించారు. మార్చి పదో తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. 15వ తేదీ ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేసిన వంద మందికి మార్చి 23 నుంచి విజయవాడలో శిక్షణ ఇస్తారు.

వినుకొండలో విద్యార్థులకు..

ఔత్సాహికులైన విద్యార్థులు మార్చి 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలి. ఏప్రిల్ 5న ప్రవేశ పరీక్ష నిర్వహించి.. అర్హత సాధించిన వంద మందిని ఎంపిక చేస్తారు. ఏప్రిల్ 22 నుంచి వినుకొండలో శిక్షణ ప్రారంభించనున్నారు.

పాత లెక్కల్లో.. అవినీతి మేత

కామధేను క్షేత్రంపై ఇంటెలిజెన్స్ గురి

కొండాపురం, న్యూస్‌టుడే: పశుసంపదకు, పాల దిగుబడిలో దేశంలోనే రెండో స్థానంలో నిలిచిన చింతలదేవి కామధేను పునరుత్పత్తి, మిశ్రమ పశుగణాభివృద్ధి క్షేత్రాలు నేడు అనేక ఆరోపణలు ఎదుర్కోవడం చర్చనీయాంశమైంది. దీనికి అంతటికి కారణం.. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఓ ఏడీ స్థాయి అధికారేనన్న విమర్శలు నెలకొన్నాయి. సంస్థ మాజీ ఛైర్మన్ ఒకరు ఇక్కడి అధికారుల నిర్లక్ష్యంపై మీడియా ముఖంగా గతంలో విమర్శలు చేయగా.. తాజాగా ఇంటెలిజెన్స్ అధికారులు రంగంలోకి దిగారు. పాత లెక్కల్లోని అవకతవకలను బయటకు తీసేపనిలో పడ్డారు. ఆ క్రమంలోనే వారం రోజుల కిందట క్షేత్రంలోని జేడీ, డీడీలను కొంత సమాచారం అడిగినట్లు తెలిసింది. ఈ విషయమై మిశ్రమ పశుగణాభివృద్ధి కేంద్రం డీడీ సత్యనారాయణను వివరణ కోరగా.. అలాంటి సమాచారమేదీ అడగలేదని సమాధానం ఇచ్చారు.

ఆరా తీసిన అంశాలు...

● పశువుల పేడను ఇష్టానుసారం, వేలం నిర్వహించకుండా రూ. 24 లక్షలకు పొట్టేళ్లను విక్రయించడం ● కేంద్రానికి సంబంధించి వేలం ప్రకటన ఏడాదికి రెండుసార్లు ఇవ్వాల్సి ఉండగా.. 2017-2023 మధ్య మూడుసార్లే ఇచ్చారు. ఇందుకు సంబంధించిన నగదును సుమారు ఆరేళ్ల తర్వాత జమ చేయడానికి కారణాలు ● ముర్రాజాతికి చెందిన 9 గేదెలను ప్రకాశం జిల్లాకు చెందిన ఒకే రైతుకు విక్రయించడంలోని ఆంతర్యమేమిటి? ● మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.పది లక్షలు ఖర్చు చేశారు? ఇందుకు సంబంధించిన అంచనాలు ఎంత? ● బ్రూసెల్లోసిస్ వ్యాధి సోకిన పశువులు ఎన్ని ఉన్నాయి?

రూ.60 కోట్లతో.. డిఫెన్స్ పరికరాల తయారీ పరిశ్రమ

ఈనాడు, నెల్లూరు: జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనులు తుది దశకు చేరుకోగా.. ఈ ప్రాంతంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు పలు సంస్థలు ముందుకొస్తున్నాయి. తద్వారా ఈ ప్రాంతానికి మహర్దశ కలగనుంది. ఇప్పటికే జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు పెద్దఎత్తున ఆసక్తి చూపుతున్నారు. ప్రధానంగా కావలి, కోవూరు నియోజకవర్గాలతో పాటు ఉదయగిరి వైపు వారి దృష్టి ఉంది. ఆ క్రమంలోనే జువ్వలదిన్నెలో రూ. 60 కోట్ల పెట్టుబడితో సాగర్ డిఫెన్స్ పరిశ్రమ ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. దీనికి సంబంధించి ఇప్పటికే 30 ఎకరాల భూమి కేటాయించగా.. ఇటీవల భూమిపూజ కూడా చేసినట్లు అధికారులు చెబుతున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి నాటికి పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇదే ప్రాంతంలో మరో రెండు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఆసక్తి చూపుతున్నా. . అంత స్థలం అందుబాటులో లేదు. దాంతో ఒక దానికి భూమి కేటాయించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్

750 మందికి ఉపాధి

సాగర్ డిఫెన్స్ పరిశ్రమ ఏర్పాటు ద్వారా ప్రత్యక్షంగా 300 మందికి, పరోక్షంగా 450 మందికి ఉపాధి లభించనుంది. ఇక్కడ రాడార్లు, డాప్లర్లు, మెరైన్ గార్డులు వినియోగించే స్పీడ్ బోట్లు తయారు చేయనున్నారు. సామగ్రిని ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుని.. ఇక్కడ బిగించనున్నట్లు సమాచారం. అనంతరం వాటిని సముద్రంలో పరిశీలించనున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటుతో మత్స్యకారులు.. ఉత్పత్తులు సులువుగా విక్రయించుకునే వెసులుబాటు లభిస్తుందని అంటున్నారు.

ఏడాదిలో పూర్తి చేసేందుకు సన్నాహాలు

● దీనిపై కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ.. జువ్వలదిన్నె ప్రాంతంలో సాగర్ డిఫెన్స్ పరిశ్రమల ఏర్పాటు చేస్తుండగా.. మరికొన్ని ముందుకొస్తున్నాయన్నారు.

రైతేరాజు వరి.. జాగ్రత్తలతో సిరి 6లో

నాణ్యమైన విద్యాబోధనతోనే సత్ఫలితాలు

కేంద్రీయ విద్యాలయంలో ల్యాబ్‌ను పరిశీలిస్తున్న చిత్తరంజన్ దాస్

నెల్లూరు(విద్య), కలిగిరి, బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి, నాణ్యమైన విద్యాబోధన ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని కేంద్ర నోడల్ అధికారి చిత్తరంజన్ దాస్ సూచించారు. పీఎంశ్రీ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టిన కలిగిరి ఆదర్శ పాఠశాలను సోమవారం ఆయన పరిశీలించారు. గతంలో ఉన్న పరిస్థితులు, పీఎంశ్రీ నిధులతో జరిగిన పనులను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రిన్సిపల్ ఎ.శ్రీను వివరించారు. ల్యాబ్, లైబ్రరీ, పాఠశాలలోని వసతులను పరిశీలించారు. నోడల్ అధికారి నగరంలోని కేంద్రీయ విద్యాలయాన్ని, బుచ్చిరెడ్డిపాళెం మండలం రేబాలలో వరిపొలాలను పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో ఎస్ఎంసీ ఛైర్మన్ పి.కొండారెడ్డి, డీఈవో బాలాజీరావు, ఏపీసీ వెంకటసుబ్బయ్య, డిప్యూటీ డీఈవో వరప్రసాద్, ఏఎంవో సుధీర్‌బాబు, ఎంఈవో జి.సురేష్, ప్రిన్సిపల్ ఎ.శ్రీను, ఏడీఏ అనిత పాల్గొన్నారు.

కలగానే.. ప్రభుత్వ నిమ్మ యార్డు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరు నిమ్మ మార్కెట్‌కు పెట్టింది పేరు. గూడూరు మండలంతో పాటు చిల్లకూరు, కోట, పొదలకూరు, కలువాయి, చేజర్ల, రాపూరు, సైదాపురం, మనుబోలు, తిరుపతి జిల్లాలోని బాలాయపల్లి, డక్కిలి, వెంకటగిరి, ఓజిలి మండలాల నుంచి ఇక్కడకు కాయలు విక్రయానికి వస్తుంటాయి. ఆ క్రమంలో ఈ మార్కెట్, ఇక్కడి కాయలు నాణ్యతపరంగా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయి. ఇదంతా నాణేనికి ఒక వైపు కాగా.. మరోవైపు ప్రభుత్వ మార్కెట్ యార్డు లేక.. రైతులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది.

13 మండలాల్లో తోటలు

జిల్లాలోని 13 మండలాల్లో సుమారు 25 వేల ఎకరాల్లో.. 15వేల మందికిపైగా రైతులు నిమ్మసాగు చేస్తున్నారు. వేసవిలో సుమారు 700 నుంచి వేయి టన్నులకుపైగా ఎగుమతి అవుతుంటాయి. అన్ సీజన్‌లో 300 నుంచి 500 టన్నుల వరకు గూడూరు నుంచి దిల్లీ, వారణాసి, గయా, కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు కాయలు ఎగుమతి అవుతుంటాయి. ఇంతటి కీలకమైన ప్రాంతంలో ప్రభుత్వ మార్కెట్ యార్డు లేకపోవడంతో.. ప్రైవేటు వ్యాపారులే ధరలు నిర్ణయిస్తున్న పరిస్థితి. ఏళ్లుగా ప్రభుత్వ యార్డు ఏర్పాటు చేస్తామని చెబుతున్నా.. అది ఆచరణలోకి రావడం లేదు. ప్రభుత్వ యార్డు అందుబాటులోకి వస్తే రైతులకు గిట్టుబాటు ధరలు కలగడంతో పాటు ప్రభుత్వపరంగా వసతులు సమకూరే అవకాశం ఉందని ఆశిస్తున్నారు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ధరలు ఆశాజనకం

పొదలకూరు, న్యూస్‌టుడే: పొదలకూరు నిమ్మ మార్కెట్లో సోమవారం 80 కిలోల బస్తా రూ. 4,500 నుంచి రూ. 7,500 వరకు పలికింది. రంజాన్ నెల ప్రారంభం.. చలివాతావరణం తగ్గుముఖం పట్టడంతో గిరాకీ పెరుగుతోందని వ్యాపారులు చెబుతున్నారు.

వీఎస్‌యూలో ఐఎస్‌వో ప్రతినిధులు

ప్రతినిధులతో రిజిస్ట్రార్, ఆచార్యులు

వెంకటాచలం : అంతర్జాతీయ ప్రమాణాల ధ్రువీకరణ ప్రక్రియలో భాగంగా ఐఎస్‌వో ప్రతినిధుల బృందం సోమవారం వీఎస్‌యూను సందర్శించింది. సభ్యులు సుందర రామయ్య (విశ్రాంత న్యాయమూర్తి), శివయ్య ఆలపాటి (హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ మేనేజింగ్ డైరెక్టర్), సుమాదేవి, మౌనిక (ఐఎస్‌వో ఆడిటర్‌లు) రిజిస్ట్రార్ సునీతతో భేటీ అయ్యారు. వివిధ అంశాలపై చర్చించారు. అన్నింట్లో మెరుగైన ప్రగతికి వీఎస్‌యూ బాగా కృషి చేస్తుందని సభ్యులు అభిప్రాయపడ్డారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
ఈనాడు క్లాసిఫైడ్స్
లీగల్ ప్రకటనలు
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
పుట్టినరోజు శుభాకాంక్షలు
వివాహ శుభాకాంక్షలు
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి: 800 800 1790

(c) eenadu

నగరంలోని పెన్నానది తీరంలో మహాకవి తిక్కన మహాభారతాన్ని రచించగా.. అందుకు గుర్తుగా నిర్మించిన మందిరం శిథిలావస్థకు చేరిన నేపథ్యంలో 2015లో నూతన భవనంతోపాటు పినాకిని పార్కును ఏర్పాటు చేశారు. ప్రస్తుతం మందిరం లోపలి భాగం దుమ్ము, చెత్తతో కనిపిస్తోంది. వారానికి ఒకసారి తాళాలు తీస్తున్నారు. తిక్కన చరిత్రను తెలియజేసే వివరాలు ఎక్కడా కానరావడం లేదు.
–న్యూస్‌టుడే, నెల్లూరు (నవాబుపేట)

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అవసరం

తోటపల్లిగూడూరు : గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు మెరుగైన వైద్యం అవసరమని శాంతా బయోటెక్ ఛైర్మన్, పద్మభూషణ్ డా.వరప్రసాద్‌రెడ్డి అన్నారు. ఆయన సహకారంతో టీపీ గూడూరు మండలం ఇస్కపాలెంలో శాంతా-వసంతా ట్రస్ట్, శంకర నేత్రాలయ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. సోమవారం ఏర్పాటు చేసిన ముగింపు సమావేశానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. . ఈ సందర్భంగా డా.వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వైద్యశిబిరంలో 800 మందికి కంటి పరీక్షలు, 100మందికి పైగా కంటి పొర శస్త్ర చికిత్సలు చేసినట్లు తెలిపారు. 36 మందికి చెన్నైలో మెరుగైన చికిత్స చేయిస్తామన్నారు. ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ ఉన్నతస్థాయిలో ఉన్నా సొంత గ్రామంపై మక్కువతో పేదలకు ఉచితంగా నేత్ర పరీక్షలు, శస్త్ర చికిత్సలు చేయించడం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ ఛైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, సర్పంచి వెంకటసుబ్బయ్య, నిర్వాహకులు చంద్రశేఖర్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఆనం మహేష్ రెడ్డి, రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

వృద్ధుడితో మాట్లాడుతున్న శాంతా బయోటెక్ ఛైర్మన్ డా.వరప్రసాద్‌రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి

లేఅవుట్లు.. అక్రమాల పుట్టలు

స్థలాలకు విలువ పెరగడంతో స్థిరాస్తి వ్యాపారం జోరుగా సాగుతోంది. దీంతో అక్రమార్కులు నిబంధనలకు నీళ్లొదులుతున్నారు. అనుమతి లేకుండా వేసి విక్రయించి రూ. కోట్లు వెనకేసుకుంటున్నారు. వీటిలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు తరువాత కాలంలో ఇబ్బందులు పడుతున్నారు. – న్యూస్‌టుడే, కావలి

కావలి పరిసరాల్లోని ఓ అనధికారిక స్థిరాస్తి క్షేత్రం

కావలి పురపాలక సంఘంలోని మద్దూరుపాడులో జాతీయ రహదారికి ఆనుకుని గత వైకాపా పాలనలో కొలువుదీరిన రెండు స్థిరాస్తి క్షేత్రాల్లో భారీ మోసాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. ఒకే ప్లాటును ఇద్దరికి విక్రయించారు. ఇప్పుడు అది ఎవరిదనే విషయమై విచారణ జరుగుతోంది. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మండల తహసీల్దార్ శ్రావణ్ కుమార్, సర్వేయర్ శ్రీనివాసులురెడ్డిని కలిసి విన్నవించారు. ఇలా దాదాపు 20 మందికి పైగా బాధితులు ఉన్నారు. చాలా మంది ప్లాట్లు కొనుగోలు చేసి ఖాళీగా వదిలేస్తున్నారు. వీటిని స్థిరాస్తి వ్యాపారులు ఇతరులకు మళ్లీ అమ్ముతున్నారు. గతంలో ఇదే రీతిలో మద్దూరుపాడులో రెండు లేఅవుట్లకు సంబంధించి వివాదాలు ఏర్పడడంతో పోలీసు కేసులు కూడా నమోదయ్యాయి. అంతకుముందు వైకాపా నాయకుడికి, చౌదరిపాలెం వాసులకు మధ్య వివాదాలు జరిగాయి.

కాలువలు ఆక్రమించి..

పట్టణ శివారులో ఉన్న ఆముదాలదిన్నెలో వేసిన మూడు లేఅవుట్లపై అనేక ఆరోపణలు ఉన్నాయి. వీటి యజమానులు తమ పలుకుబడితో దాదాపు పది వరకు పంట కాలువలను ఆక్రమించారు. ఓ నీటిగుంతను కూడా మాయం చేశారు. వీరి కబ్జాలపై 'ఈనాడు'లో ప్రచురితమైన కథనాలతో ఒక పంట కాలువను కొంతమేరకు అధికారులు పునరుద్ధరించారు. వారిలోనే ఒకరిపై మరొకరు అధికారులకు ఫిర్యాదులతో అక్రమాలు బయటపడుతున్నాయి.

సర్వే నివేదికలతో సరిచూసుకోవాలి

పి.శ్రావణ్‌కుమార్, తహసీల్దార్, కావలి

లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసే సమయంలో సర్వే నివేదికలు పరిశీలించుకోవాలి. అలా చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులుండవు. రియల్ వ్యాపారులు చెప్పినట్లుగా కొనుగోలు చేస్తే మోసపోయేందుకు అవకాశం ఉంటుంది.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 15,175
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 1,21,400
వెండి గ్రాము :	రూ. 283.30

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	139
లేయర్	90
బ్రాయిలర్స్	248
బ్రాయిలర్ స్కిన్‌లెస్	274
లేయర్ మాంసం	153

కోర్టు విధుల బహిష్కరణ నేడు

నెల్లూరు(నవాబుపేట), న్యూస్‌టుడే: కర్నూలులో న్యాయవాది పవన్‌కుమార్‌పై అక్కడి 4వ నగర పట్టణ సీఐ దాడిని ఖండిస్తూ నెల్లూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులు బహిష్కరించాలని నిర్ణయించారు.

అర్హత కలిగిన వారందరికీ ఉద్యోగోన్నతులు

నెల్లూరు(కలెక్టరేట్) : జిల్లాలోని అన్ని శాఖల్లో అర్హత కలిగిన వారందరికీ త్వరితగతిన ఉద్యోగోన్నతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జేసీ వెంకటేశ్వర్లు, డీఆర్వో విజయకుమార్, జడ్పీ సీఈవో శ్రీధర్‌రెడ్డి, డీపీవో వసుమతి, సర్వే ల్యాండ్ రికార్డ్ ఏడీ కృష్ణమోహన్‌తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ కొన్ని శాఖల్లో ఎప్పటినుంచో సర్వీసులో ఉంటూ ఉద్యోగోన్నతులు పొందని వారు ఉన్నారని, క్రిమినల్ కేసులు, శాఖాపరమైన కేసులు లేని వారందరికీ అవకాశం కల్పించాలని తెలిపారు. ఫిర్యాదులను పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలన్నారు. కార్యక్రమంలో పలువురు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

ఫిర్యాదులపై అలసత్వం తగదు: ఎస్పీ

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పట్ల అలసత్వం తగదని ఎస్పీ అజిత వేజెండ్ల సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 123 ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ సీహెచ్ సౌజన్య, ఎస్‌బీ డీఎస్పీ శ్రీనివాస రావు, నెల్లూరుగ్రామీణ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస రావు, డీసీఆర్‌బీ సీఐ రామారావు, మహిళా స్టేషన్ సీఐ సుబ్బారావు, ఎస్‌బీ సీఐ-1 వెంకటేశ్వర రావు, సీఐ-2 శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు వింటున్న ఎస్పీ అజిత వేజెండ్ల

నగదు తీసుకుని మోసం.. కోటకు చెందిన సుధీర్ రూ.1.50లక్షలు తీసుకుని తన స్థలానికి పాస్ పుస్తకాలు 1బీ అడంగల్ చేయిస్తానని చెప్పి మోసం చేశాడు. డబ్బులు అడిగితే బెదిరిస్తున్నాడని అదే గ్రామానికి చెందిన మహిళ ఫిర్యాదు చేశారు. ● తమ స్థలాన్ని వెంకటేశ్వర్లు మరికొందరు ఆక్రమించి ప్రహరీ నిర్మించారని కావలి రెండో పట్టణ ప్రాంతానికి చెందిన వృద్ధ దంపతులు వాపోయారు. ● తన కుమార్తె కనిపించడం లేదని కలిగిరి మండలానికి చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేశారు. స్థానికంగా ఉండే రమ్యతో వెళ్లినట్లు తెలిపారు. ● తమ ప్రాంతానికి చెందిన సంతోష్ అనే యువకుడు ప్రేమ పేరుతో బెదిరిస్తున్నట్లు ఓ యువతి ఫిర్యాదు చేశారు. ● గతేడాది అక్టోబరులో తమ ఇంట్లో చోరీ జరిగిందని.. సొత్తు రికవరీ చేయాలని దర్గామిట్టకు చెందిన పెద్దిరెడ్డి ఆదినారాయణ ఫిర్యాదు చేశారు. ● తన భర్త మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడని, నాతోపాటు పిల్లలను పుట్టింటికి పంపించాడని ఇందుకూరుపేటకు చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేశారు.

కెనరా బ్యాంక్ Canara Bank
కెనరా బ్యాంక్ రీజనల్ ఆఫీసు, నెల్లూరు

జ్యువెల్ అప్రైజర్స్ కావలెను

మా దిగువ తెలిపిన బ్రాంచ్‌ల నందు పనిచేయుటకు అనుభవం మరియు అర్హత కలిగిన జ్యువెల్ అప్రైజర్స్ కావలెను. వివరములకు సంబంధిత బ్రాంచ్‌ను సంప్రదించండి:

(1) కందుకూరు బ్రాంచ్: 6162	97424 73324
(2) బుచ్చిరెడ్డిపాళెం బ్రాంచ్: 6117	98495 14562
(3) రామతీర్థం బ్రాంచ్ : 13555	77991 39140
(4) మొగిలిచర్ల బ్రాంచ్: 1828	98531 21834

ధరఖాస్తుల స్వీకరణకు చివరి తేది. 04.03.2026

ధరఖాస్తు చేయుటకు కనీస అర్హతలు:
(1). వయస్సు 30 సం॥ నుండి 65 సం॥ లోపు ఉండాలి.
(2). ఈ రంగంలో 5 సం॥ల కనీస అనుభవం (ఋజువు తప్పనిసరి).
(3). కనీసం 10వ తరగతి ఉత్తీర్ణులయ్యి ఉండవలెను.
(4). గుర్తింపు పత్రాలు (కెవైసి) మరియు పోలీసు వెరిఫికేషన్ సర్టిఫికెట్.
(5). ఇద్దరు వ్యక్తుల రిఫరెన్స్ మరియు వారి గుర్తింపు పత్రాలు.

కెనరా బ్యాంక్, రీజనల్ ఆఫీసు వారిచే నిర్వహించబడే నైపుణ్య పరీక్షలో అభ్యర్థులు ఉత్తీర్ణులు కావాలి.

సంప్రదించండి: కెనరా బ్యాంక్, ఫ్లాట్ నెం.5, ఓం శాంతి టవర్స్, రిత్విక్ ఎన్‌క్లేవ్, ఏ కె నగర్, నెల్లూరు-524004. ఫోన్ : 96768 31683 & 96003 53004

షార్ట్ టెండర్ నోటీసు

ఆర్.సి.నెం. 2628/A1/GMC-NLR/2026 తేది : 23-02-2026

ప్రభుత్వ మెడికల్ కళాశాల, నెల్లూరు కార్యాలయమునకు అవసరమైన వాహనము బాడుగ రూ. 45,000/- కొరకు టెండర్లు పిలవబడమైనది. తేది : 24-02-2026 నుండి 05-03-2026 సాయంత్రం 5.00 గంటల వరకు బాడుగ వాహనమునకు సంబంధించిన టెండర్ ఫారాలు మరియు సంబంధిత నియమ నిబంధన పత్రములు పొందగలరు. తేది : 09-03-2026 నాడు సాయంత్రం 4.00 గంటలకు టెండర్లు ప్రిన్సిపల్, ప్రభుత్వ మెడికల్ కళాశాల, నెల్లూరు వారి సమక్షములో ఓపెన్ చేయబడును. అప్లికేషన్ ఖరీదు రూ. 1,000/- (అక్షరముల వెయ్యి రూపాయలు) ప్రిన్సిపల్, ప్రభుత్వ మెడికల్ కళాశాల, నెల్లూరు వారి పేరు మీద డి.డి.ని తీసుకోవలసిందిగా కోరడమైనది. టెండర్లు నిలుపుదల చేయుటకు మరియు రద్దు చేయుటకు పూర్తి అధికారములు ఈ క్రింది సంతకముదారునికి కలవు. ఈ టెండరుకు సంబంధించిన నియమ నిబంధనలు ప్రిన్సిపల్, ప్రభుత్వ మెడికల్ కళాశాల, నెల్లూరు వారి కార్యాలయము నందు 24-02-2026 నుండి 05-03-2026 తేదీ వరకు పొందగలరు.

అడిషనల్ DME & ప్రిన్సిపల్, ACSR గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, SPSR నెల్లూరు జిల్లా

వైకాపా నాయకుడి బెయిల్ రద్దు

వెంకటాచలం, నెల్లూరు, న్యూస్‌టుడే: వెంకటాచలానికి చెందిన వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య బెయిల్‌ను రద్దు చేస్తూ హైకోర్టు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. పోలీసుల వివరాల మేరకు.. ఉద్యోగం పేరుతో వెంకటశేషయ్య తనపై పలుమార్లు లైంగికంగా దాడి చేయడంతో పాటు తరచూ వేధిస్తున్నారని ఓ మహిళ ఫిర్యాదు చేయగా 2024 డిసెంబరులో ఆయనపై వెంకటాచలం పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం జైలుకు వెళ్లిన వెంకటశేషయ్య బెయిల్‌పై బయటకు వచ్చారు. ప్రాసిక్యూషన్ వారు.. ఆయనకు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలని హైకోర్టులో పిటిషన్ వేశారు. పరిశీలించిన న్యాయమూర్తి బెయిల్ రద్దు చేయడంతోపాటు నిందితుడ్ని కోర్టులో లొంగిపోవాలని ఉత్తర్వులు జారీచేసినట్లు పోలీసులు తెలిపారు.

అరటి.. కాసుల పంట

విజయమూరు, న్యూస్‌టుడే : అరటి సాగులో మంచి లాభాలు సాధించారు విజయమూరు కు చెందిన బయ్యపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి. వైల్డ్ కోడూరు నుంచి టిష్యూ కల్చర్ మొక్కలు తెచ్చారు. ఒకటిన్నర ఎకరాలో నాటారు. క్రమ పద్ధతిలో గుంతలు తీసి పశువుల ఎరువుతో రసాయనాలు కలిపి నాటారు. 15 రోజులకొకసారి నీరు పెట్టారు. 11 నెలలకు గెలలు వచ్చాయి. ఒక్కో గెల 20 నుంచి 25కేజీల వరకు వచ్చాయి. కేజీ రూ. 20 వంతున అమ్మారు. 800 గెలలు రాగా రూ. 1.50లక్షల వరకు రాబడి వచ్చింది. ఎకరానికి సుమారు రూ. 70 వేల ఖర్చులు పెట్టారు. ఎకరాకు రూ. 80 వేలకు పైగా నికరాదాయం వచ్చింది. గెలలు వదిలిన చెట్టు పక్కన వచ్చిన పిలక చెట్లను కూడా అమ్మారు. ఇది అదనపు ఆదాయం. రెండో ఏడాది సాగు ఖర్చులు గణనీయంగా తగ్గాయి. ఈ ఏడాది వర్షాలు సకాలంలో పడి తోట బాగా పెరిగింది. సాధారణంగా ఫిబ్రవరి, మార్చి నెలల్లో సాగు చేస్తారు. తొలి ఏడాది పంట కాలం 11 నెలలు. రెండో ఏడాది 10 నెలల్లోపే దిగుబడి వస్తోంది. విజయమూరు ఉద్యాన అధికారి షఫిల్ మాట్లాడుతూ విజయమూరు సబ్‌డివిజన్ పరిధిలో సుమారు 100 ఎకరాల్లో అరటి తోటలు సాగులో ఉన్నాయన్నారు. విజయమూరు ప్రాంతంలో అమృతపాణి, జి.9 వంటి రకాలు వేశారన్నారు. దిగుబడులు బాగున్నాయని రైతులు లాభపడతారని ఉంటున్నారు. అరటి తోటను రెండో సంవత్సరం తర్వాత తొలగించి కొత్తగా సాగుచేస్తే గెలతో పాటు కాయ పరిమాణం బాగా పెరుగుతుందన్నారు. టిష్యూ కల్చర్ ద్వారా పెంచిన మొక్కలకు వ్యాధులు సోకవన్నారు. కొందరు రైతులు ఖర్చు తగ్గుతుందని పిలకలు తెచ్చి నాటుతారు. దాని వల్ల వ్యాధులు సోకే ప్రమాదం ఉంటుందన్నారు.

వరి.. జాగ్రత్తలతో సిరి

సీతారామపురం, న్యూస్‌టుడే : రైతులు పంటలను ప్రతిరోజూ పరిశీలిస్తూ ఉండాలి. పంటలో పురుగులు, తెగుళ్లు ఉంటే తదుపరి నివారణ చర్యలు చేపడితే పంటను కాపాడుకోవచ్చని నెల్లూరు కృషి విజ్ఞానకేంద్రం సేద్య విభాగం శాస్త్రవేత్త డాక్టర్ కాశా కిరణ్‌కుమార్‌రెడ్డి సూచించారు.

కాండం తొలుచుపురుగు: ఈపురుగు నారుమడి దశనుంచి ఈనిక దశ వరకు ఆశించి వరిపైరును నష్టపరుస్తోంది. రబీలో మధ్యస్థం నుంచి ఎక్కువగా ఆశిస్తుంది. నారుమడిలో ఆశిస్తే మొక్కలు, పిలకదశలో ఆశిస్తే మువ్వ చనిపోతుంది. ఈనిక దశలో ఆశిస్తే కంకి పాలుపోసుకోక తెల్లకంకి ఏర్పడుతుంది. పొడి వాతావరణం, రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండి గాలిలో తేమ తక్కువగా ఉండి, సూర్యరశ్మి రోజుకు 7 గంటలకు మించి ఉన్నప్పుడు, నత్రజని ఎరువులు ఎక్కువగా వాడితే కాండం బలహీనంగా మారినప్పుడు ఈపురుగు ఎక్కువగా ఆశిస్తుంది. ● నారుమడిలో లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేయాలి. నారుమడిలో నారుపీకే వారం ముందు ఐదుసెంట్ల నారుమడిలో పలుచగా నీరుండేలా చూసుకుని 800 గ్రాముల కార్బోఫ్యూరాన్ 3శాతం సీజీ గుళికలు ఇసుకలోక లిపి చల్లుకోవాలి. నాటే సమయంలో నారుకొనలు తుంచాలి. పిలక లేదా దుబ్బు చేసే దశలో కార్బోఫ్యూరాన్ గుళికలు ఎకరానికి 10కిలోలు వేయాలి. లేదా ఎసిఫేట్75 ఎస్‌పీ 1.5గ్రాములు లేదా క్లోరిఫైరిపాస్ 2.5మి.లీ లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు 8 కిలోలు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ గుళికలు 4కిలోలు చల్లాలి. లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50ఎస్‌పీ 2గ్రాములు లేదా ఎసిఫేట్ 1.5గ్రాములు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 20ఎస్‌సీ 0.3మి.లీ ఒకలీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

వరిని పరిశీలిస్తున్న కిరణ్‌కుమార్‌రెడ్డి

దోమపోటు: రసాయనిక ఎరువులు, పురుగుమందులను విచక్షణా రహితంగా వాడితే సుడిదోమ పెరుగుతుంది. నత్రజని ఎరువులు ఎక్కువగా వాడినప్పుడు, కాలిబాటలు లేని పొలాల్లో, పైరు తొలి దశలో ఆశించే పురుగుల నివారణకు ట్రైజోఫాస్ లేదా ప్రొఫెనోఫాస్ లేదా సింథటిక్ పైరిథ్రాయిడ్, ఫోరేట్‌గుళికలు వాడినపుడు ఈపురుగుల ఉధృతి ఎక్కువ అవుతుంది.

నివారణ చర్యలు: వరి పొలాల్లో ప్రతి 2మీకు 20 సెంటీమీటర్ల కాలిబాటలు తీయాలి. పొలాన్ని అడపాదడపా ఆరబెట్టాలి. నత్రజని ఎరువులను సిఫార్సుల మేరకే వినియోగించాలి. పిలకదశలో దుబ్బుకు 10-15 దోమలు, ఈనిక దశలో 20-25 దోమలు గమనించిన వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. నివారణకు లీటరు నీటికి ఎసిఫేట్ 1.5గ్రాములు లేదా పైమెట్రోజెన్ 50డబ్ల్యూజి 0.6గ్రాములు లేదా ట్రైఫ్లూమిజోపైరిమ్ 10 ఎస్‌సి 0.48 మి.లీ లేదా డైనోటెఫ్యూరాన్ 20ఎస్‌జీ 0.4గ్రాములు లేదా ఇమిడాక్లోప్రిడ్, ఎథిప్రోల్ 80డబ్ల్యూజి 0.25గ్రాములు కలిపి పిచికారీ చేయాలి. రెండోసారి అవసరమైతే మొదట వాడిన పురుగుమందును కాకుండా వేరేది వినియోగించాలి. గడ్డుపరాన్నజీవులను నియంత్రించేందుకు పొలం గట్లపై బంతి, దనియాలు, నువ్వులు సాగు చేయాలి.

సమస్య- సమాధానం

సమస్య : సూడోమోనాస్ మందుతో ఉపయోగాలేమిటి? –బాబురావు, అల్లూరు
సమాధానం: తెగుళ్ల నివారణ జరుగుతోంది.
ప్రశ్న : దోమ మందులో తెగులు మందు కలిపి వాడుకోవచ్చా? –ఆదినారాయణ, అల్లూరు
జవాబు : కొన్ని రకాలు కలుస్తాయి. కానీ స్థానిక వ్యవసాయ శాఖ సిబ్బందిని అడిగి సలహాలు తీసుకొని మందులు వాడాలి.
ప్రశ్న : మానిపండు తెగులు రాకుండా ముందస్తు చర్యలు తెలుపగలరు? –సురేష్, అల్లూరు
జవాబు : కంకి బయటకు వచ్చే సమయంలో ప్రొపికెనజోల్, కార్బండిజం మందు పిచికారీ చేయాలి.
ప్రశ్న : హెక్సాకెనజోల్ మందును ఎకరాకు ఎంత మోతాదులో వాడాలి.? –శంకర్, అల్లూరు
జవాబు: 330 ఏంఎల్ వరకు వాడుకోవాలి.
(రైతుల సందేహాలకు వ్యవసాయాధికారిణి లలిత సమాధానాలు ఇచ్చారు.)
– న్యూస్‌టుడే, అల్లూరు

రైతేరాజు

బత్తాయి.. ఎంతో మధురం

వరికుంటపాడు, న్యూస్‌టుడే: తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు గడిస్తున్నారు మండలంలోని వేంపాడుకు చెందిన నూతలపాటి మాల్యాద్రి. రెండెకరాల్లో ఐదేళ్ల కిందట బత్తాయి తోట వేశారు. ఏడాది నుంచి ఫలసాయం అందుతోంది. నాలుగేళ్లలో దాదాపు రూ.2 లక్షల వరకు పెట్టుబడి పెట్టారు. దాదాపు రూ.70 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. గతేడాది రూ. 2.20 లక్షల వరకు ఆదాయం పొందారు. ఏడాదికి రెండు దఫాలుగా వచ్చే దిగుబడితో పెట్టుబడి పోను దాదాపు రూ.2 లక్షల వరకు మిగులుతోందని తెలిపారు. చెట్లు దాదాపు 15 ఏళ్ల వరకు ఫలసాయాన్ని అందిస్తాయి. ఇలా తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

ప్రకృతి సేద్యంతో.. మాల్యాద్రి

పులివెందుల నుంచి మొక్కలు తెచ్చి నాటాం. ఏడాదికి రూ.70 వేల వరకు పెట్టుబడి పెడుతున్నాం. రూ.2లక్షల వరకు లాభాలు వస్తున్నాయి. నాణ్యమైన దిగుబడికి ప్రకృతి వ్యవసాయ విధానం అవలంబిస్తున్నాం. భూమిలో సత్తువకు పేడ ఎరువుతోపాటు నత్రజని వంటివి సమకూర్చుకునేందుకు వివిధ రకాల సత్తువ పైర్లు వేస్తున్నాం. తెగుళ్ల ఆశించకుండా సొంతంగా తయారు చేసుకున్న కషాయాలను వినియోగిస్తున్నాం. దీంతో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తున్నాయి. కాయలకు గిరాకీ కూడా ఉంటుంది.

స్వల్ప కాలిక కోర్సుల్లో శిక్షణ

నెల్లూరు(విద్య): జాతీయ, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వెంకటేశ్వరపురంలోని ప్రభుత్వ బాలుర ఐటీఐ కళాశాలలో ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0 పథకంలో ద్వారా పదో తరగతి ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతకు స్వల్పకాలిక కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్, జిల్లా కన్వీనర్ కె.శ్రీధర్‌రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. నాలుగు చక్రాల వాహనం సర్వీస్ టెక్నీషియన్, కంప్యూటింగ్ అండ్ కంప్యూటర్ హార్డ్‌వేర్ కోర్సుల్లో శిక్షణ ఉంటుందని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు కళాశాలలో కలవాలన్నారు. వివరాలకు 94944 56326 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

లైసెన్స్ కార్డులు లేక చోదకుల కష్టాలు!

ప్రత్యేక ప్రణాళిక సిద్ధం

నూతనంగా లైసెన్స్ కార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తోంది. రెండు, మూడు నెలల్లో ప్రతి వాహనదారుడికి అధికారులు అందిస్తారు. –బి.చందర్, ఉప రవాణాశాఖ కమిషనర్

ఏడేళ్లుగా నిలుపుదల

న్యూస్‌టుడే, నెల్లూరు (రవాణా)

వాహనదారులకు లైసెన్స్ కార్డులు లేక అధికారుల తనిఖీల సమయంలో అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం ఏడేళ్లుగా వీటిని ఇవ్వడం మానేసింది. కార్డులకు నగదు చెల్లించుకుంటున్నా.. వాటిని ఇవ్వడం లేదని వాపోతున్నారు. ప్రతి వాహనదారుడికి తప్పనిసరిగా లైసెన్స్ ఉండాలన్నది ప్రభుత్వ నిబంధన. లైసెన్స్ కోసం చలానా తీసి.. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. రవాణా శాఖ వారు ఇచ్చిన తేదీల ప్రకారం ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వాహనం నడిపితే వారికి మంజూరు చేసి స్మార్ట్ కార్డుల మాదిరిగా ఇస్తారు.

నగదు వసూలు చేస్తున్నా..

అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం 2024 సంవత్సరం నవంబరు నుంచి లైసెన్స్‌కు దరఖాస్తు చేసుకున్న వాహనదారుడి నుంచి కార్డు కోసం అయ్యే ఖర్చు రూ. 200, సర్వీసు ఛార్జీలు రూ. 300, పోస్టల్ ఛార్జీలు రూ. 35 మొత్తం రూ. 535 వసూలు చేస్తోంది. నగదు వసూలు చేస్తున్నారేగానీ కార్డులు ఇవ్వడం లేదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి పాత విధానంలో లైసెన్స్ కార్డులు ఇవ్వాలని కోరుతున్నారు.

వైకాపా ప్రభుత్వంలో ఆగిన పంపిణీ

ఏడేళ్ల కిందట అధికారం చేపట్టిన వైకాపా ప్రభుత్వం కార్డులు ఇవ్వడం నిలిపేసి.. ఆన్‌లైన్‌లోనే లైసెన్స్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించింది. ఈ విషయంపై వాహనదారులు రవాణా శాఖ అధికారులను అడిగితే ప్రభుత్వం నిలుపుదల చేసిందని సమాధానం ఇస్తున్నారు.

మహిళపై పెట్రోల్ పోసి హత్యాయత్నం

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: మహిళను బలవంతంగా లోబర్చుకునేందుకు యత్నించగా.. నిరాకరించడంతో వ్యక్తి పెట్రోల్ పోసి నిప్పంటించే క్రమంలో ఇద్దరూ గాయపడ్డారు. ఈ ఘటన సోమవారం నెల్లూరుగ్రామీణ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. బుచ్చిరెడ్డిపాలెం మండలం మినగల్లుకు చెందిన తాడిపత్రి కృష్ణవేణి భర్త అశోక్ 2021లో కరోనాతో మృతి చెందారు. ఆమె నగరంలోని మినీబైపాసు రోడ్డు పులే విగ్రహం వద్ద గల ఓ ఆయుర్వేద ఆసుపత్రిలో పనిచేస్తున్నారు. బుచ్చిరెడ్డిపాలెంలోని పెద్దూరుకు చెందిన విజయకుమార్‌తో పరిచయం ఏర్పడింది. అతను ఆటో డ్రైవరుగా పనిచేస్తుంటాడు. కొంతకాలం వీరిద్దరూ స్నేహంగా ఉన్నారు. విభేదాలు తలెత్తి.. విషయం బుచ్చి పోలీసు స్టేషన్ వరకు వెళ్లింది. వీరిద్దరూ కలవకూడదని రెండు నెలల క్రితమే పెద్దలు, పోలీసులు నిర్ణయించారు. అయినా విజయకుమార్ ఆమెను కలిసే ప్రయత్నం చేశాడు. ఎలాగైనా ఆమెను కలవాలనే ఉద్దేశంతో సోమవారం ఉదయం ఆమె బస్సు దిగగానే తన ఆటోతో సిద్ధంగా ఉన్నాడు. తనతో మాట్లాడాలని ఆటోలో ఎక్కించుకొని చింతారెడ్డిపాలెంలోని చెరుకూరుకు వెళ్లే శివారు ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ మద్యం తాగి కోరిక తీర్చాలని బలవంతం చేశాడు. ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఆగ్రహం వ్యక్తం చేసిన విజయకుమార్ ముందుగానే తెచ్చుకున్న పెట్రోల్‌ను ఆమెపై పోశాడు. ఇద్దరి మధ్య పెనుగులాటలో విజయకుమార్‌పై కూడా పెట్రోల్ పడింది. అనంతరం లైటర్ వెలిగించడంతో ఇద్దరికీ నిప్పంటుకుంది. పక్కనే ఉన్న కాలువలో దూకారు. ప్రమాదంలో ఆటో పూర్తిగా దగ్ధమైంది. ఇద్దరికీ తీవ్రగాయాలయ్యాయి. జిల్లా ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఇద్దరి ఆరోగ్యం బాగానే ఉందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నెల్లూరు గ్రామీణ ఇన్‌స్పెక్టర్ జి.వేణు తెలిపారు.

బైకుల చోరీ కేసులో నిందితుడికి ఏడాది జైలు

నెల్లూరు(నవాబుపేట): మోటారు సైకిళ్ల చోరీ కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడికి ఏడాది జైలుశిక్ష విధిస్తూ రెండో అదనపు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఎల్.శారదారెడ్డి సోమవారం తీర్పు చెప్పారు. నెల్లూరు ఎస్ థియేటర్స్, షాపింగ్‌మాల్ వద్ద 2025లో ఆరు మోటార్‌సైకిళ్లు, ఒక ఆటో చోరీ జరిగింది. ఒకటో నగర పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేశారు. నెల్లూరు రూరల్ యలంవారిదిన్నెకు చెందిన పి.కల్యాణ్‌కుమార్ చోరీలకు పాల్పడుతున్నట్లు తేలింది. నిందితుడిని పట్టుకుని ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ లీలాకుమారి వాదించారు.

నమ్మించి మోసగించిన బాలుడు

బాలిక ఫిర్యాదుతో పోక్సో కేసు

ఉదయగిరి, న్యూస్‌టుడే : పట్టణంలోని ఓ ప్రాంతానికి చెందిన బాలుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఇంద్రసేనా రెడ్డి సోమవారం తెలిపారు. ఆయన వివరాల మేరకు... ఓ ప్రైవేటు కళాశాలలో బాలుడు, ఓ బాలిక ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. వారి మధ్య ఏడాదిన్నరగా పరిచయముంది. ఈ క్రమంలో బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. ఆమె గర్భం దాల్చడంతో పెళ్లి చేసుకోవాలని కోరగా నిరాకరించాడు. దీంతో బాలిక ఫిర్యాదు చేయడంతో విచారణ చేసి బాలుడిపై పోక్సో కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

EENADU Classifieds

REAL ESTATE
PLOT FOR SALE
కావలి టౌన్, ... 25 మరియు 30 అంకణముల స్థలం అమ్మకమునకు కలదు. ✆ 92987 52705.

SECURITY GUARDS
సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. నెల్లూరులో పనిచేయుటకు ... జీతం: 13,000 - 20,000, ✆ 7288004466, 7288004477, 89852 73775

JOBS

Work From Home

నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032.వెబ్‌సైట్: www.shriramfinance.in/auction
జోనల్ కార్యాలయం : డి.నెం.9/113, మిద్దెపైన, పార్కు వీధి, సూళ్లూరుపేట మండలం, నెల్లూరు జిల్లా మరియు శాఖ కార్యాలయం, సూళ్లూరుపేట

మేడా మల్లి కిషోర్ రెడ్డి గారికి చెందిన స్థిరాస్తులు అమ్మకము కొరకు ఈ-వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002, 9(1) & 8(6)తో చదువబడే క్రింద స్థిరాస్తుల ఈ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్‌అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క రూల్ 9(1)తో చదువబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2022 ప్రకారం తేది: 20.01.2026 న జారీ చేసిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన జారీ చేసిన గడువు ముగిసిన అనంతరం జారీ చేస్తున్న స్థిరాస్తుల అమ్మకం ఈవేలం నోటీసు. దిగువ తెలిపిన వారందరూ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 - చట్టంలోని 54/2002 క్రింద 8(6)తో చదువబడే సెక్షన్ 13(8) క్రింద ఉద్దేశించిన మీ యొక్క విమోచన హక్కును వినియోగించుకోవడంలో విఫలమైనందున ఈ ఈ-వేలం అమ్మకం నోటీసు జారీ చేయబడినది. ఈ నోటీసు రుణగ్రహీతలకు/ గ్యారంటార్లకు / తనఖాదారులకు / సహ-రుణగ్రహీతలకు/ కో-అప్లికెంట్లకు తెలియజేయడమైనది.
ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటారు (లు)లకు తెలియజేయడమేమనగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు / గ్యారంటార్లకు చెందిన ఆస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా / ఛార్జిలో వుంచి పొందిన బకాయి మొత్తము తేది: 24.08.2022 నాటికి రూ.68,41,518/- లను + తేది:25.08.2022 నాటి నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులను రాబట్టుకునేందుకు సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది: 24.08.2022 న జారీ చేసి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సెక్యూర్డ్ క్రెడిటార్ వారిచే స్వాధీనం చేసుకున్న ఆస్తులను "ఎక్కడ ఎలా వున్నదో అక్కడ" "అక్కడ ఎలా ఉన్నదో" అలానే మరియు "అక్కడ ఏమి ఉన్నదో" అనే పద్ధతిపై తేది: 31.03.2026 ఉదయం 11.గం॥లకు నుండి మ.1.00 గం॥ల మధ్య విక్రయించుటకు నిర్ణయించినారు.
అగ్రిమెంటు నెం.:SLRPTTF19042900112, రుణగ్రహీతలు/గ్యారంటార్ల యొక్క పేర్లు,చిరునామా:- 1) మేడా మల్లి కిషోర్‌కుమార్‌రెడ్డి తండ్రి రామలింగారెడ్డి, డి.నెం.8-25-1, ఆంధ్రాబ్యాంక్ దగ్గర, యల్లాయపాళెం (గ్రామం), కొడవలూరు (మండలం) నెల్లూరు జిల్లా - 524366 2) మేడా విద్యాధరి, భర్త మేడా మల్లి కిషోర్‌రెడ్డి డి.నెం.8-25-1, ఆంధ్రాబ్యాంక్ దగ్గర, యల్లాయపాళెం (గ్రామం), కొడవలూరు (మండలం) నెల్లూరు జిల్లా - 524366 3) గులించెర్ల రాజేష్‌రెడ్డి తండ్రి వెంకటరమణారెడ్డి, డి.నెం.5-10, పడమర వీధి, మనుబోలు గ్రామం & మండలం, నెల్లూరు జిల్లా - 524405
స్థిరాస్తుల యొక్క వివరణ: (మేడా మల్లికిషోర్‌రెడ్డి పేరున వున్న ఆస్తి వివరములు):- శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, స్టోన్‌హౌస్‌పేట్ సబ్ రిజిస్ట్రేషన్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు బిట్2, బాలాజి నగర్, పద్మావతి నగర్ ఎక్స్‌టెన్షన్, సర్వేనెం.621-ఎ, సబ్ డివిజన్ అనంతరం సర్వేనెం.621-ఎ1లో ఎ.2-68 సెంట్లు, సర్వేనెం.621-బిలో ఎ.3.78 సెంట్లు మరియు ఇందున ఎ.2.18 సెంట్లు, సర్వేనెం.621-సిలో ఎ.0.18 సెంట్లు వెరశి మొత్తం విస్తీర్ణం ఎ.2.36 సెంట్ల భూమిలో వేసిన ప్లాట్లలో డి.నెం.27-2-1995 సమీపంలోని ప్లాటు నెం.48 విస్తీర్ణం 33 1/3 అంకణములు, లేదా 266.66 చ.గ. భూమి కి హద్దులు: తూర్పు: 30అ. వెడల్పు గల రోడ్డు -40అ. దక్షిణం: ప్లాటు నెం.49 - 60అ. పడమర: ప్లాటు నెం.45 - 40అ. ఉత్తరం: ప్లాటు నెం.47-60అ. ఈ హద్దుల మధ్య 33 1/3 అంకణములు లేదా 266.66 చ.గ. స్థలం అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతోసహా. తాకట్టు రుణభారాలు: లేవు.

అగ్రిమెంటు నెంబరు	ఆస్తి యొక్క రిజర్వు ధర	ధరావత్తు	ధరావత్తు సమర్పణ విధానం	బిడ్ ఇంక్రిమెంటు మొత్తము	వేలం తేది	ధరావత్తు సమర్పణ తేది	ఆస్తుల తనిఖీ తేది
SLRPTTF 19042900112	రూ.75,00,000/-(డెబ్బై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)	రూ.7,50,000/-(ఏడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా	రూ.25,000/-	31.03.2026	30.03.2026	28.03.2026

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ ఏర్పాటు చేయడంలో, బిడ్ సమర్పణలో, ఈ బిడ్డింగ్ ప్రక్రియలో సహాయం కొరకు మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, శ్రీ గౌరవ్ సంబాద్రి సెల్: 9833922941, ఈమెయిల్ <gaurav.n@samil.in> మరియు ఆస్తి సంబంధిత వివరాలకై అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి.శ్రీనివాసులుసెల్: +91 7013073475 సంప్రదించగలరు. అధీకృత అధికారి ఏ బిడ్డు అయినా లేక అన్ని బిడ్లను ఏ కారణము తెలుపకనే తిరస్కరించుటకు అధికారము కలిగి వున్నారు. ఆన్‌లైన్ వేలము టెండరు సమర్పణ/ బిడ్ ఫారం కొరకు/ టెండరు ఓపెన్ రియు వేలము కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడగలరు.పూర్తి నియమ నిబంధనల కొరకు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో తెలుపబడిన లింకు https://www.shriramfinance.in/auction ను చూడగలరు. గమనిక : ఇందుమూలముగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ " ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ ట్రాన్స్‌పోర్ట్ లిమిటెడ్" గా మార్పు చెందింది. ఇది తేది: 30.11.2022 నుంచి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికెట్ ఇన్ కార్పొరేషన్ తేది: 30.11.2022 ద్వారా మార్పు చెందింది.

ప్రదేశము:సూళ్లూరుపేట తేది:21.02.2026 సం// అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu

కావలి

•కావలి •ఉదయగిరి •ఆత్మకూరు

సబ్‌జైలులో జడ్జి పరిశీలన

వంటశాలను తనిఖీ చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని సబ్‌జైలును కావలి సీనియర్ సివిల్ జడ్జి ఎ.గీతావాణి సోమవారం సందర్శించారు. ఖైదీలకు అందుతున్న వసతుల్ని పరిశీలించారు. ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. రిమాండ్‌లో ఉన్న వారు సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. పరివర్తనతోనే భవిష్యత్తు బాగుంటుందన్నారు. కార్యక్రమంలో లీగల్‌ఎయిడ్ సభ్యులు ఐ.సాయిప్రసాద్, లోక్‌అదాలత్ ప్రతినిధి మాల కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన

నినాదాలు చేస్తున్న న్యాయవాదులు

ఉదయగిరి: పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయవాదులు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం విధులు బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ సుభానీబాషా మాట్లాడుతూ కర్నూలులో న్యాయవాది పవన్‌కుమార్ విధి నిర్వహణలో భాగంగా కేసు విషయంలో నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌కు వెళ్లగా సీఐ అతనిపై దౌర్జన్యం చేయడం దారుణమన్నారు. ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు సుధాకర్, తుమ్మల కిరణ్‌బాబు, అల్తాఫ్, అశోక్, రహంతుల్లా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

పరిహారం అందక.. కష్టాలు పడలేక

ఆర్డీవో కార్యాలయానికి వచ్చిన అల్లూరమ్మ

న్యూస్‌టుడే, కావలి జీవనాధారమైన వ్యవసాయ భూమి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు చేకరించారు. కానీ పరిహారం ఇవ్వలేదు. దీని కోసం ఏళ్లుగా తిరుగుతున్నా అధికారులు కనికరించడం లేదు. దీంతో జీవనాధారం కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారు. కుమార్తెల పెళ్లిళ్లు చేయలేకపోతున్నారు ఇదీ జలదంకి మండలం జమ్మలపాలేనికి చెందిన పెద్దిరెడ్డి అల్లూరమ్మ దీనగాథ. సోమవారం ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో కావలి ఆర్డీవో కార్యాలయానికి వచ్చి అధికారులకు తన ఆవేదన వెలిబుచ్చారు. గ్రామంలోని సర్వే నంబరు 382-1లోని సీజేఎఫ్ఎస్ భూమి 97 సెంట్ల వరకు టిడ్కో-2 సముదాయ నిర్మాణం కోసం 2018లో ప్రభుత్వం తీసుకుంది. ఇమెకు వారసత్వంగా ఈ భూమి వచ్చింది. భూమి సేకరిస్తున్న సందర్భంలోనే పరిహారం విషయమై న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో అమెకు అనుకూలంగా తీర్పు వచ్చింది. దీన్ని అమలు చేయడంలో అధికారులు జాప్యం చేస్తున్నారు. ఎనిమిదేళ్లుగా పరిహారం ఇవ్వలేదు. ఇద్దరు కుమార్తెల వివాహం చేస్తామని దీనంగా విన్నవించారు. పరిహారం దక్కేలా చూడాలని వేడుకున్నారు.

ఆక్రమణలు అడ్డుకోండి: మండంటి చెరువు పరిరక్షణ సమితి

కావలి మండంటి చెరువు పరిసరాల్లో ఆక్రమణలకు కొందరు యత్నిస్తున్నారని అడ్డుకోవాలని ముసునూరుకు చెందిన విశ్రాంత అధ్యాపకుడు కనుమూరి భాస్కర్‌రెడ్డి, విశ్వహిందూ పరిషత్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇంటూరి రమణయ్య కోరారు. లోకాయుక్త వరకు వెళ్లినా, స్థానిక రెవెన్యూ యంత్రాంగం బాధ్యతాయుతంగా వ్యవహరించడం లేదన్నారు.

దాతలు అండగా.. వెలుగులు నిండుగా

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ-4లో ఎక్సైజ్ పూర్వ సీఐ సుంకర శ్రీనివాస్ పట్టణం లోని చిరు వ్యాపారులకు తోపుడుబండ్లు అందజేసి ఉపాధికి ఊతమిచ్చారు. 200 మందికిపైగా ఉన్న బీసీ బాలికల వసతిగృహంలో రూ.55 వేలు ఖర్చు చేసి.. ఏళ్ల తరబడి పూడుకుపోయిన సెప్టిక్ ట్యాంక్‌ను బాగు చేయించారు. వసతిగృహంలో ఫ్యాన్లు, దీపాలు తదితర సౌకర్యాలు కల్పించారు.

న్యూస్‌టుడే, కావలి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పీ- 4 కార్యక్రమంతో ఎందరికో లబ్ధి కలుగుతోంది. పేద కుటుంబాలను దాతలు దత్తత తీసుకుని వారిని బంగారు కుటుంబాలుగా మార్చడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగుతోంది. గత ఏడు నెలల్లో వివిధ సంక్షేమ కార్యక్రమాలకు సుమారు రూ. 30 లక్షల వరకు దాతలు ఇచ్చిన నిధులు ఖర్చు చేశారు. కార్యక్రమ నిర్వహణకు ప్రకాశం జిల్లా గుడ్లూరుకు చెందిన ఐ.సత్యానందం నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్నారు.

ఎన్నో పనులు: రామ్మూర్తిపేటలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో కలయిక విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు వివిధ పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజే

నియోజకవర్గ పరిధిలో..			
మున్సిపాలిటీ, మండలం	బంగారు కుటుంబాలు	సభ్యులు	దత్తత స్వీకరణ
అల్లూరు నగర పంచాయతీ	1069	2668	591
అల్లూరు గ్రామీణ మండలం	1345	3373	398
బోగోలు మండలం	2880	7674	321
దగదర్తి మండలం	1899	4929	134
కావలి మండలం	2027	5502	721
కావలి పట్టణం	2708	6849	619

పీ-4లో సాయంతో ప్రగతి బాట

స్తున్నారు. తుఫాన్‌నగర్‌కు చెందిన సంయుక్త సంస్థ వారధిగా వివిధ కార్యక్రమాలు చేపడుతోంది. ఈ సంస్థ 26 కుటుంబాలను దత్తత తీసుకుంది. వారికి ప్రతి నెలా నిత్యావసర సరకులు అందేలా చూస్తున్నారు. అలాగే 14 మంది యువతీయువకులకు ఉన్నత విద్యాభ్యాసం నిమిత్తం రూ.1.55 లక్షల వరకు అందజేశారు. మూడు నెలలపాటు మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ కేంద్రాన్ని నిర్వహించారు. పట్టణానికి చెందిన వైద్యులు పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తున్నారు. అదనపు తరగతి గదులు నిర్మిస్తున్నారు.

సమసమాజ స్థాపనే ధ్యేయం

- ఎం.వంశీకృష్ణ, ఆర్డీవో, కావలి

సమాజంలో పేద, ధనిక అంతరాలు రూపుమాపేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడనుంది. కావలి పరిధిలో విస్తృతంగా జరిగేలా చూస్తున్నాం. ఇప్పటికే రాజకీయ నాయకులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ వర్గాల వారితో సమావేశాలు నిర్వహించాం.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి: 80080 51666, 91548 46698

ఉదయగిరి: 80085 73944 ఆత్మకూరు: 8008573949

? **సమస్య:** సంగం మండలం జెండాదిబ్బలో దోమల బెడద తీవ్రంగా ఉంది. ఫాగింగ్ చేయడంలేదు.- ఎస్.పవన్‌కుమార్, జెండాదిబ్బ

సమాధానం: ఫాగింగ్ చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచిస్తాం. -షాలెట్, ఎంపీడీవో

? పట్టణంలో చాలాచోట్ల విద్యుత్తు జనుప స్తంభాలపుప్పుట్టి కూలిపోయేలా ఉన్నాయి. - సీహెచ్ రవికుమార్, రామ్మూర్తిపేట

✓ పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

- వై.వసంతకుమార్, ఏఈ, - న్యూస్‌టుడే, కావలి

? అనంతసాగరం మండలం ముస్తాపురం గ్రామంలోని ముస్లిం వీధిలోని మురుగు కాలువలు వ్యర్థాలతో నిండి దుర్వాసన వెదజల్లుతున్నాయి. -ఇర్ఫాన్, గ్రామస్థుడు

✓ సిబ్బందిని పంపి కాలువల్లోని వ్యర్థాలను తొలగిస్తాం. -అంజనేయులు, పంచాయతీ కార్యదర్శి

? ఏఎస్‌పేట మండలం దూబగుంట గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డు గోతులతో నిండింది. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. -రమణారెడ్డి, గ్రామస్థుడు

✓ దూబగుంట గ్రామంలో వెళ్లే రోడ్డు మరమ్మతులకు ప్రతిపాదనలు పంపిస్తాం. -భాదర్‌మస్తాన్, పంచాయతీ రాజ్ ఏఈ

? మా గ్రామంలోని కోనేరు ప్రాంతం సమీపంలో రోడ్డులోకి ఆక్రమణలు పెరిగాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. - హరికుమార్, అల్లూరు

✓ త్వరలో సర్వే చేసి తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. -ఉమామహేశ్వరావు, కమిషనర్, నగర పంచాయతీ - న్యూస్‌టుడే, అల్లూరు

గృహ నిర్మాణ శాఖ ఏఈ బాధ్యతల స్వీకరణ

ఉదయగిరి, న్యూస్‌టుడే : మండల గృహ నిర్మాణ శాఖ ఏఈగా సీహెచ్ వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అల్లూరు ఏఈగా ఉన్న ఆయన్ను ఇక్కడికి బదిలీ చేయడంతో విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందిస్తానని తెలిపారు.

సిమెంట్ రోడ్డు పనుల పరిశీలన

ఉదయగిరి : పట్టణంలోని పంచాయతీ బస్టాండ్ సమీపంలో కొత్త వీధికి వెళ్లే మార్గంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను పంచాయతీరాజ్ డీఈఈ మణికుమార్ సోమవారం పరిశీలించారు. పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించడంతోపాటు త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారుకు సూచించారు. కార్యక్రమంలో ఏఈ శ్రీనివాసరాజు, ఇంజినీరింగ్ సహాయకులు, తెదేపా నాయకులు తుమ్మల కిరణ్‌బాబు, మల్లు రమయ్య పాల్గొన్నారు.

సంత్‌గాడ్గే బాబా జయంతి

కావలి, న్యూస్‌టుడే: సంఘ సంస్కర్త సంత్‌గాడ్గే బాబా జయంతి వేడుకల్ని కావలిలో ఘనంగా నిర్వహించారు. సోమవారం పట్టణంలోని ఉదయగిరి కూడలి వద్ద నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేయడంతోపాటు కేక్ కోశారు. రజక సంఘం నాయకులు చిలకపాటి మధుసూదన్, బాలాజీ, శివ, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల పటిష్ఠ బందోబస్తు

దగదర్తి, న్యూస్‌టుడే: గ్రామంలోని తహసీల్దార్ కార్యాలయంలో జరిగే ప్రజా విజ్ఞప్తుల దినానికి మాలేపాటి, పమిడి వర్గాలు హాజరవుతున్నాయన్న సమాచారంతో సోమవారం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇరువర్గాల మధ్య గొడవలు జరిగే అవకాశం ఉంటుందని కావలి డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో సీఐ సాపెరాజు భారీగా పోలీసులు మోహరించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే, తెదేపా జోనల్ కోఆర్డినేటర్ రామ్‌గోపాల్‌రెడ్డి నుంచి వచ్చిన సూచనలతో మాలేపాటి, పమిడి వర్గాల వారు తహసీల్దార్ కార్యాలయానికి రాలేదు. రాష్ట్ర ఇరిగేషన్ బోర్డు మాజీ అధ్యక్షుడు రవిచంద్రనాయుడు ఇంటి దగ్గరే ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పమిడి రవికుమార్ చౌదరి వర్గం సుస్తుబుల్లి వరకూ వచ్చి వెళ్లిపోయారు.

విద్య, వైద్యానికి సాయం

బాలికకు పరీక్షల సామగ్రి ఇస్తున్న ట్రస్ట్ నిర్వాహకులు సురేంద్ర

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: గ్రామంలో విద్య, వైద్యానికి కంచర్ల శేషయ్యనాయుడు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సాయం చేస్తున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు, విశ్రాంత ఉపాధ్యాయులు కంచర్ల సురేంద్ర పేర్కొన్నారు. చిరమన జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సామగ్రి పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. కార్యక్రమంలో ఎంఈవో 2 సాయిప్రసాద్, పాఠశాల హెచ్ఎం వాణి, ఏఎస్‌పేట, శ్రీకొలను, గుంపర్లపాడు జడ్పీ పాఠశాలల హెచ్ఎంలు రుక్మిణి, నిరంజన్, నరసింహారావు పాల్గొన్నారు.

వైద్య పరికరాలు అందజేత

పీహెచ్‌సీ సిబ్బందికి వైద్య పరికరాలు అందజేస్తున్న ఎస్బీఐ మేనేజర్ నరేష్‌బాబు

కలిగిరి, న్యూస్‌టుడే: గ్రామీణులకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చేయూత ఇస్తున్నట్లు స్టేట్ బ్యాంకు కలిగిరి శాఖ మేనేజర్ కె.నరేష్‌బాబు తెలిపారు. సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా అవేర్ గ్రూప్‌తో కలిసి స్థానిక పీహెచ్‌సీకి సోమవారం బ్యాంకు తరఫున వైద్య పరికరాలు అందజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి బి.గీతారెడ్డి, పీహెచ్‌సీ, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

నీరు రాదు, దాహం తీరదు

ఏఎస్‌పేటలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో శుద్ధజల ప్లాంటు మరమ్మతులకు గురైంది. దీంతో విద్యార్థులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. బడికి వచ్చేటప్పుడు పుస్తకాల బ్యాగుతో పాటు ఇళ్ల నుంచి నీళ్ల బాటిళ్లు తెచ్చుకుంటున్నారు. అధికారులు స్పందించి ప్లాంటును మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, అనుమసముద్రంపేట

వైకాపా శ్రేణుల నిర్వాకం.. ట్రాఫిక్‌కు అంతరాయం

పట్టణంలోని ఆర్ఎస్ఆర్ కల్యాణమండపంలో నిర్వహించిన వైకాపా నియోజకవర్గ స్థాయి సమావేశంతో ఆ ప్రాంతంలో శ్రేణుల వాహనాలు రహదారిపై పెట్టడంతో వాహన రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. సోమవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి ఏడున్నర వరకు చిక్కులు తలెత్తాయి. - న్యూస్‌టుడే, కావలి

గుంతల దారి... జారిపడితే అంతే!

మండలంలోని వెంకటాపేట నుంచి నెమలిపాడు వరకు ఉన్న ఆర్ అండ్ బీ రహదారి దారుణంగా తయారైంది. అడుగు లోతు గుంతలతో వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈవిషయమై ఆర్ అండ్ బీ ఏఈ పయాజ్‌ను వివరణ కోరగా మరమ్మతులకు చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, దుత్తలూరు

150 సంవత్సరాలు.. 50 వేల ఎకరాలు

అల్లూరు డెల్టాలో నార్తుమోపూరు మట్టాన్ని 150 సంవత్సరాల క్రితం నిర్మించారు. ఇక్కడి నుంచే నీటి నియంత్రణ జరుగుతుంది. దాదాపు 50 వేల ఎకరాలకు నీరు అందుతోంది. గ్రద్దగుంట, పురిణి, ఇందుపూరు బీరంగుంట ప్రాంతాల్లోని చెరువులకు కూడా సరఫరా అవుతుంది. ఇక్కడి నుంచి అల్లూరు, రామన్న చెరువులకు ప్రవాహం సాగుతుంది. - న్యూస్‌టుడే, అల్లూరు

నిన్న దుర్గంధం.. నేడు సుందరం

పట్టణంలోని పాత దేవీ థియేటర్ వద్ద గతంలో చెత్తకుప్పలతో దుర్వాసన వెదజల్లుతుండేది. ఇక్కడ కొద్దిసేపు కూడా ఉండేవారు కాదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ కూడలి రూపురేఖలు మారిపోయాయి. పారిశుద్ధ్య విభాగం అధికారులు పాత టైర్లను తొట్టిలుగా చేసి మొక్కలు పెంచుతున్నారు. రంగవల్లులు వేసి తులసి మొక్క నాటడంతో ఆ ప్రాంతంలో పరిస్థితులు మారిపోయాయి. -న్యూస్‌టుడే, కావలి

ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రలోభం.. వ్యక్తి అరెస్టు

సంగం, న్యూస్‌టుడే: ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఒక బాలికను లోబరుచుకొని అపహరించిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసిన వైనమిది. బుచ్చిరెడ్డిపాలెం మండలం దామరమడుగుకు చెందిన ఆర్.ప్రశాంత్ వివాహితుడు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికతో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం పెంచుకున్నాడు. ఉద్యోగిస్తానంటూ మాయమాటలు చెప్పాడు. రెండు రోజుల క్రితం అమెను ద్విచక్రవాహనంపై ఎక్కించుకొని తీసుకెళ్లాడు. మార్గమధ్యలో ప్రశాంత్ కుంతర్ని కనిపెట్టిన పోన్‌లో తల్లిదండ్రులకు సమాచారమిచ్చారు. దీంతో నిందితుడు కనిగిరి రిజర్వాయర్ సమీపంలో వదిలిపెట్టి పరారయ్యాడు. బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతన్ని అరెస్టు చేశారు.

సంగంలో పోలీసుల తనిఖీ

సంగం, న్యూస్‌టుడే: సంగంలో సోమవారం ఆత్మకూరు డీఎస్పీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీ చేశారు. తిరుమనిప్పు గిరిజన కాలనీలో సంగం, ఆత్మకూరు సీఐలు శ్రీనివాసులురెడ్డి, గంగాధర్, సంగం, ఏ.ఎస్.పేట, ఆత్మకూరు ఎస్సైలు రాజేష్, జిలాని తదితరుల ఆధ్వర్యంలో వివిధ పోలీస్‌స్టేషన్ల పోలీసులు సోదాలు చేశారు. సరైన పత్రాలు లేని 31 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

ద్విచక్రవాహనం ఢీకొని ఇద్దరికి గాయాలు

తరణవాయి (సంగం): తరణవాయి గ్రామ ఎస్టీ కాలనీ వద్ద ఆదివారం రాత్రి జరిగిన ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. బుచ్చిరెడ్డిపాలెంకు చెందిన దిలీప్ ద్విచక్రవాహనంపై వ్యక్తిగత పనిమీద వచ్చి తరణవాయి గ్రామానికి చెందిన ఎస్.శీనయ్యను ఢీకొట్టడంతో ఈ సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు వారిని బుచ్చిరెడ్డిపాలెం ఆసుపత్రికి తరలించారు. సోమవారం ఫిర్యాదు అందడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

యువకుడికి.. దగదర్తి : ద్విచక్రవాహనం అదుపుతప్పి పడిపోవడంతో యువకుడు గాయపడిన సంఘటన సున్నపుబట్టి వద్ద సోమవారం జరిగింది. స్థానికుల సమాచారం మేరకు.. ద్విచక్రవాహనంపై కావలి వైపు వెళుతున్న యువకుడు పడిపోయాడు. గాయాలైన అతన్ని హైవే మొబైల్ సిబ్బంది నెల్లూరులోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితుడు అల్లూరు మండలంలోని ఇస్కపల్లికి చెందిన ప్రశాంత్‌గా గుర్తించారు.

బైక్ బోల్తా పడి.. అనంతసాగరం : అనంతసాగరంలోని హెచ్‌పీ పెట్రోలు బంకు వద్ద ఆదివారం ద్విచక్ర వాహనం అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. కలిగిరివారిపల్లి గ్రామానికి చెందిన కృష్ణ పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై అనంతసాగరానికి వచ్చారు. తిరిగి స్వగ్రామానికి బైక్‌పై వెళుతుండగా హెచ్‌పీ పెట్రోలు బంకు వద్ద అదుపు తప్పి పడిపోయాడు. ఈ ప్రమాదంలో అతనికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు అంబులెన్సు 108కు సమాచారం అందించడంతో సిబ్బంది ప్రథమ చికిత్స చేశారు. అనంతరం క్షతగాత్రుణ్ణి ఆత్మకూరు వైద్యశాలకు తరలించారు.

గడ్డి మందు తాగి ఆత్మహత్య

కావలి : మండలంలోని సిరిపురంలో ఓ వ్యక్తి గడ్డి మందు (42) అనే బేల్దారీ ఆత్మహత్య చేసుకున్నారు. కావలి గ్రామీణస్టేషన్ ఎస్సై బాజీబాబు కథనం మేరకు.. కొన్నాళ్లుగా హైదరాబాద్‌లో పనులు చేస్తున్నారు. భార్య తన బిడ్డలతో కలిసి పుట్టిల్లు ఉన్న జలదంకి మండలం బ్రాహ్మణక్కా అగ్రహారానికి వచ్చి ఇక్కడే పనులు చేసుకుంటూ జీవిస్తోంది. ఇటీవల అమె వద్దకు భర్త వచ్చి సిరిపురం రావాలని కోరగా, నిరాకరించినట్లు సమాచారం. దీంతో మనస్తాపానికి గురై శుక్రవారం స్వగ్రామంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గ్రామస్థులు అతన్ని కావలి ఆసుపత్రికి, అనంతరం నెల్లూరుకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.

భూములివ్వాలని బాధితుల ఆందోళన

ఆందోళన చేస్తున్న గిరిజనులు

జలదంకి, న్యూస్‌టుడే : మండలంలోని గట్టుపల్లి రెవెన్యూ పరిధిలోని 1491 సర్వే నంబరులో రామవరప్పాడు గిరిజనులకు ఇచ్చిన ప్రభుత్వ భూమిని గట్టుపల్లి ఎస్సీలు పట్టాలు ఇవ్వడంపై తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం బాధితులు ఆందోళన చేశారు. దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూముల మాకే ఇవ్వాలని తహసీల్దార్ ఎస్. సీతామహాలక్ష్మిని కోరారు. ఈసందర్భంగా బాధితులు మాట్లాడుతూ గ్రామంలో భూమి లేని నిరుపేదలు 49 మందికి ప్రభుత్వం ఒక్కొక్కరికి 1.50 ఎకరాల వంతున 2008లో పట్టాలు ఇచ్చి పాస్ పుస్తకాలు మంజూరు చేసిందన్నారు. నాటి నుంచి వాటిలో మామిడి మొక్కలు నాటి పెంచుకొంటున్నామన్నారు. ఇటీవల లీ సర్వేలో 1491 సర్వే నంబరులో పట్టాలు ఇచ్చిన సుమారు 14 ఎకరాలను గట్టుపల్లి ఎస్సీలకు 2009లో పట్టాలు మంజూరు చేసినట్లు గుర్తించారన్నారు. దీనిపై జిల్లా అధికారులు విచారించి న్యాయం చేయాలని కోరారు.

ప్రసన్నుడికి హుండీ రాబడి రూ.19.83 లక్షలు

బిట్రగుంట, న్యూస్‌టుడే: బిలకూటక్షేత్రం కొండబిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం హుండీల్లో భక్తులు వేసిన కానుకల లెక్కింపు జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి, ఈవో రాజ్యలక్ష్మి మాట్లాడుతూ గత నెల ఆరు రోజుల్లో భక్తులు హుండీల్లో వేసిన కానుకలు లెక్కించగా రూ.19.83 లక్షలు వచ్చాయని వెల్లడించారు. దేవదాయ శాఖ కోఆర్డినేటర్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లేశ్వరరాజు, ఆలయ ప్రధాన అర్చకులు సత్యనారాయణాచార్యులు, ట్రస్టు బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

ప్రగతి సరే.. సౌకర్యాలేవీ?

న్యూస్‌టుడే, బిట్రగుంట

ప్రసన్నుడి ఆలయ ప్రాంగణంలో ప్రగతి పనులు జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలు సమీపిస్తున్నాయి. భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో వెనుకబడుతున్నారు కనిపిస్తోంది. ఈ నెల 26 నుంచి మార్చి 8వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. తిరుమలలో మాదిరిగా నిర్వహించనున్నారు. వీటికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉంది. ఇందుకు తగినట్లుగా పనులు కల్పించడంలో పాలకులు మీనమేషాలు లెక్కిస్తున్నారు.

కొండ వెనుక ప్రమాదకరంగా చెరువు

ప్రసన్నుడి చెంత.. సమస్యల చింత

కానున్నా.. ఇప్పటికీ వ్యాపారాలు ఎక్కడ చేయాలో స్థలం చూపలేదని గుత్తేదారులు వాపోతున్నారు. చలువ పందిళ్లు, స్నానపు ట్టాలు, మరుగుదొడ్లు ఏర్పాట్లు, తాగు, వాడుక నీరు, వాహనాల పార్కింగ్ స్థలాలు వంటి వాటిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. కొద్ది రోజుల కిందట కావలిలో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. అయినా ఆశించిన పురోగతి కనిపించలేదు. క్షేత్రస్థాయిలో వెంటనే సమావేశం ఏర్పాటు చేస్తే బాగుంటుందన్న అభిప్రాయాలు ఉన్నాయి. కొండ చుట్టూ ఉన్న చిన్న కుంటలో భక్తులకు ప్రమాదాలు పొంచి ఉన్నాయి. ఇక్కడ కాపలా ఏర్పాటు చేయాలి. ఈ విషయంలో ఈవో రాజ్యలక్ష్మిని అడగ్గా భక్తులకు ఇబ్బందులు రానివ్వమని వివరించారు.

వేడుకల్లో తూర్పు వైపు నుంచి చేయాలని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఆలోచన చేశారు. అయితే తొలుత కొండ వెనుక ఏర్పాటు చేయాలని కాకపోవడంతో ఉత్తరం మెట్ల మార్గం నుంచే చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఆయామాయలో వ్యాపారులు

మూడు రోజుల్లో ఉత్సవాలు ప్రారంభం

అంగన్‌వాడీల నిరసన

ఉదయగిరి, వింజమూరు, ఆత్మకూరు: సమస్యల పరిష్కారంలో అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది సోమవారం ఆందోళన చేశారు. కావలి, ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాల్లోని సీడీపీవో ప్రాజెక్టు కార్యాలయాల వద్ద నిరసన తెలిపారు.

మా ప్రభుత్వం వస్తే ఎమ్మెల్యేల సూచనలతో పోస్టింగ్: కాకాణి

కావలి, న్యూస్‌టుడే: మా ప్రభుత్వం వస్తే గుంటూరు ఐజీ పరిధిలోని జిల్లాల్లో ఎమ్మెల్యేల సూచనలతోనే పోలీసులకు పోస్టింగులు ఇస్తామని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టంచేశారు. ప్రస్తుతం నాటకీయంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. సోమవారం కావలిలో వైకాపా నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తమ పార్టీదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో పరిశీలకులు జంకే వెంకటరెడ్డి, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కాటం రెడ్డి విష్ణువర్ధనరెడ్డి పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి చేయూత

బాధితులకు నగదు అందజేస్తున్న గ్రామస్థులు

అనంతసాగరం, న్యూస్‌టుడే: పడమటి కంభంపాడుకు చెందిన ఉదయగిరి పెంచల నరసయ్య, విజయమ్మ దంపతుల కుమార్తె పవిత్ర తిరుపతిలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో వారం రోజులుగా ఐసీయూలో ఆరోగ్యంతో చికిత్స పొందుతోంది. తల్లి విజయమ్మ చిన్న వయసులోనే మృతి చెందడంతో తండ్రే అన్నీ తానై పిల్లలను చూసుకుంటున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో కుమార్తె చికిత్సకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలిసి గ్రామ తెదేపా నాయకులు పల్లారు శ్రీనివాసులునాయుడు, పెంచలయ్య, సురేష్, గ్రామస్థులతో కలిసి రూ.80 వేలు పోగు చేసి బాధిత కుటుంబానికి అందజేశారు.

జూద స్థావరంపై దాడి

మర్రిపాడు, న్యూస్‌టుడే : మండలంలోని తిక్కవరం సమీపంలోని పొలాల్లో నిర్వహిస్తున్న జూద స్థావరంపై ఎస్సై శ్రీనివాసరావు తమ సిబ్బందితో కలిసి సోమవారం దాడి చేశారు. జూదం ఆడుతున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. ఎనిమిది చరవాణులు, రూ. 21,910 నగదు స్వాధీనం చేసుకున్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

అనంతసాగరం, న్యూస్‌టుడే: మండలానికి చెందిన పలువురు విద్యార్థులు జాతీయ స్థాయిలో జరిగిన కర్రసాము (సిలంబం) పోటీల్లో పతకాలు సాధించారు. ఆమనిచిన వెళ్ల గ్రామానికి చెందిన షౌకత్ ఆలీ కర్ర సాములో జాతీయ స్థాయిలో అవార్డులు పొందారు. గత ఏడాదిన్నర కాలం నుంచి అదే గ్రామంలోని 25 మంది బాలలకు శిక్షణ ఇస్తున్నారు. ఆదివారం తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని గిండిలో గల ధామస్ మౌంట్‌ఫోర్డ్ పాఠశాలలో వరల్డ్ ట్రెడిషనల్ సిలంబం ఫెడరేషన్ ఆధ్వర్యంలో కర్రసాము పోటీలు నిర్వహించారు. వీటికి ఐదుగురు విద్యార్థులను తీసుకెళ్లారు. ఇందులో పద్దేల షాహిన్ ప్రథమ బహుమతి సాధించారు. మొహమ్మద్ అలీ, అలీ ఇమ్రాన్, మొహమ్మద్ సులేమాన్, ఉమర్ ద్వితీయ స్థానంలో నిలిచి పతకాలు సాధించారు. వారికి ప్రముఖ తమిళ సినీ స్టంట్ మాస్టర్ జాగ్వర్ తంగం బహుమతులు అందజేశారు. వీరంతా పల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు.

డీఆర్ సేవలు ఎనలేనివి

కావలి: పట్టణంలో జవహర్‌భారతి కళాశాలలు నెలకొల్పిన విద్యావేత్త, దివంగత దొడ్ల రామచంద్రారెడ్డి సేవలు ఎనలేనివని ప్రముఖ వ్యాపారి వెంకటేశ్వర్లు, రమాదేవి దంపతులు అన్నారు. సోమవారం విశ్వోదయ సంస్థ ఆధ్వర్యంలో 60 పేద కుటుంబాలకు బియ్యం, నిత్యావసరాలతో పాటు నగదు సాయం చేశారు. డీఆర్ సేవలను కొనసాగిస్తున్న ఆయన తనయుడు రెక్టార్ విజయకుమార్‌రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డిని కొనియాడారు.

(c) eenadu

గూడూరు

•గూడూరు •కోవూరు •సర్వేపల్లి

నల్లపరెడ్డి సేవలు చిరస్మరణీయం

కోటలో నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అభిమానులు

కోట, కోవూరు, న్యూస్‌టుడే: మాజీ మంత్రి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి సేవలు చిరస్మరణీయమని మాజీ మండలాధ్యక్షుడు నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, సర్పంచి వెంకటరమణమ్మ, అన్నారు. కోటలో సోమవారం శ్రీనివాసులు రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. ఉప సర్పంచి విజయభాస్కర్, ఎంపీటీసీ సభ్యుడు మొబీన్‌బాషా తదితరులు పాల్గొన్నారు. నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి వర్ధంతిని కోవూరు మండలం పోతిరెడ్డిపాళెంలో నిర్వహించారు. వైకాపా నాయకులు ఎన్.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తుందని నాయీబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం తెలిపారు. గూడూరు పట్టణంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2026-27 బడ్జెట్‌లో బీసీలకు ప్రాధాన్యం కల్పిస్తూ నిధులు కేటాయించారన్నారు. నాయీబ్రాహ్మణులకు సెలూన్ షాపులకు 200యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇవ్వడం, సంతోషకరమన్నారు.

శాశ్వత ఉద్యోగాలు కల్పించాలి

ముత్తుకూరు, న్యూస్‌టుడే: నేలటూరులోని ఏపీ జెన్‌కోకు వచ్చిన ఆ సంస్థ ఏండీ పుల్లారావును సోమవారం భూనిర్వాసితులు, ఒప్పంద కార్మికులు కలిశారు. గ్రామం తరలింపు, శాశ్వత ఉద్యోగాలపై పైనాపురం, నేలటూరు గ్రామస్థులు ఆయనతో మాట్లాడారు. సమస్యలు పరిష్కరించాలని కోరారు.

దాటాలంటే.. దడ

శిథిలావస్థలో వంతెనలు

● విడవలూరులో జాన్‌పేట వద్ద మలిదేవి వంతెన ఇది. పూర్తిగా దెబ్బతింది. ఏటా వచ్చే వర్షాలకు ముంపునకు గురవుతుంది. దీంతో నాలుగు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయి, ఆ సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నూతన వంతెన నిర్మించాలని కోరుతున్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు.

న్యూస్‌టుడే, విడవలూరు, కోవూరు

గ్రామాల్లో వంతెనలు శిథిలావస్థకు చేరాయి. దాటాలంటే దడ పుట్టిస్తున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోవూరు నియోజకవర్గంలో బుచ్చిరెడ్డిపాలెం, కోవూరు, ఇందుకూరుపేట, కొడవలూరు, విడవలూరు మండలాల్లో పరిస్థితి తీవ్రంగా ఉంది.

ఎక్కడెక్కడంటే..

● బుచ్చిరెడ్డిపాలెం నుంచి విడవలూరు మండలం వరకు ఉండే మలిదేవి డ్రెయిన్‌పై ఉన్న వంతెన అనేక చోట్ల దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. ● ముదివర్తిలో ఇదే వంతెనకు ఇరువైపులా రక్షణ గోడలు, రోడ్డు అంచులు ధ్వంసమయ్యాయి. ప్రజలు బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు సాగిస్తున్నారు. ● పోతిరెడ్డిపాలెం, సాలుచింతలు, దామరమడుగు, ముదివర్తి, పల్లిపాలెం, పల్లిపాడు, గంగపట్నం, రాజుల కాలువ తదితర ప్రాంతాల్లో వంతెనలు లేవు. దీంతో వరదలు వచ్చినప్పుడు జనజీవనం స్తంభించిపోతోంది. ● రామచంద్రాపురం వద్ద బకింగ్‌హం కెనాల్‌పై వంతెన శిథిలావస్థకు చేరింది. పల్లిపాలెంలో చింతపంటేరుపై నూతనంగా వారధి నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు. దండిగుంటలో పైడేరుపై బ్రిడ్జి నిర్మిస్తే అల్లూరు మండలం ఇందుపూరు, విడవలూరు మండలాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని కొన్నేళ్లుగా రెండు మండలాల ప్రజలు విన్నవిస్తున్నా పాలకులకు పట్టడం లేదు.

ముదివర్తిలో రక్షణ గోడలు దెబ్బతిన్న మలిదేవి వంతెన

● కోవూరులో స్టాబీడీ కాలనీ సమీపంలో ఉన్న వంతెన పగుళ్లిచ్చి ప్రమాదకరంగా మారింది. ఇటీవల కోవూరులో పీటర్ కాలువపై వంతెన నిర్మించారని, నియోజకవర్గంలో సైతం ఆ దిశగా మరమ్మతులు చేయడం లేదా నూతనంగా నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించాలి

గూడూరు, కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలోని పలు సమస్యలపై సోమవారం అసెంబ్లీ వేదికగా గళమెత్తారు. సమస్యలు పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. - న్యూస్‌టుడే, గూడూరు పట్టణం, కోవూరు, విడవలూరు, వెంకటాచలం, కలువాయి

షుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగులకు ఆర్థిక సాయం అందించాలి: ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

కోవూరులో 15 ఏళ్ల క్రితం షుగర్ ఫ్యాక్టరీని మూసివేశారు. మూడు వేల మంది ఉద్యోగులు పనిచేస్తుండగా... ప్రస్తుతం వారిలో 2 వేల మంది చనిపోయారు. మిగిలిన వారికి ఫ్యాక్టరీకి చెందిన 126 ఎకరాల భూమిని ఉపయోగించి ఆర్థికసాయం అందిస్తే మేలు చేకూరుతుంది. దీనిపై ప్రభుత్వం ఆలోచించాలి.

పంబలేరు బ్రిడ్జి పూర్తికి చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే సునీల్‌కుమార్

గూడూరు, నెల్లూరు మధ్య అనుసంధానంగా ఉన్న పంబలేరు బ్రిడ్జిని 2017లో తెదేపా ప్రభుత్వ హయాంలో మంజూరుచేశాం. ఇప్పటివరకు పూర్తి కాలేదు. ప్రభుత్వం సత్వరం బ్రిడ్జి పూర్తికి చర్యలు తీసుకోవాలి.

భూ అక్రమాలపై సీఐడీతో విచారణ చేయించాలి : ఎమ్మెల్యే, కె. రామకృష్ణ

వైకాపా ప్రభుత్వ హయాంలో కలువాయి మండలంలో భూకుంభకోణం జరిగింది. జడ్పీటీసీ సభ్యుడు అనిల్‌కుమార్‌రెడ్డి దళారుల ద్వారా రూ.10 కోట్లు అవినీతికి పాల్పడ్డారు. అప్పటి తహసీల్దారుతో కలిసి 1000 ఎకరాల్ని తారుమారు చేశారు. ఎస్సీలకు చెందిన భూముల్ని కూడా ఓసీల పేరు మీదకు మార్చారు. వారసత్వభూములు, మేత పోరంబోకు, నాయీబ్రాహ్మణుల కోసం వేసిన లేఅవుట్‌లను కూడా ఆక్రమించారు. భూ అక్రమాలపై సీఐడీతో విచారణ చేయించాలి.

గిరిజనులకు పథకాలు అందేలా చూడాలి

ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

కేంద్ర ప్రభుత్వం అమలు చేసే ప్రత్యేక పథకాలన్నీ గిరిజనులందరికీ పూర్తిస్థాయిలో వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలి. సర్వేపల్లి నియోజకవర్గంలో గిరిజనులు దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారని.. పక్కాఇళ్లు, రహదారులు, నీటి సరఫరా, మొబైల్ ఆరోగ్య సేవలు, అంగన్‌వాడీ కేంద్రాలు, సోలార్ సిస్టం వంటి సౌకర్యాలు వారికి కల్పించాలన్నారు. దేవాలయాల్లో దళితులు, గిరిజనులకు కూడా ప్రత్యేక గౌరవం దక్కేలా చూడాలని కోరారు.

భవనం.. నిరుపయోగం!

మండలంలోని శ్యాంసుందరపురంలో నిర్మించిన తుపాను షెల్టర్ భవనం అయిదేళ్లుగా వినియోగంలో లేకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంది. ఇక్కడ సుమారు 550 కుటుంబాలు నివాసముంటున్నాయి. అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై పీఆర్ ఇన్‌ఛార్జి ఏఈ కిరణ్‌ను వివరణ కోరగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని నిధులు మంజూరు కావాల్సి ఉందన్నారు. - న్యూస్‌టుడే, కోట

అధికారులు.. ఎక్కడా?

కోవూరు ట్రెజరీ కార్యాలయం ఇది. సోమవారం ఉదయం పదకొండు గంటల సమయంలో సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. ఎనిమిది మంది సిబ్బంది ఉండగా.. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన వారు వెనుదిరిగిపోయారు. ఈ విషయమై ఎస్టీవో కిరణ్‌ను వివరణ కోరగా విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, కోవూరు

నిర్మించారు.. అసంపూర్తిగా వదిలేశారు!

మండలంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో వంటగది నిర్మాణం కోసం చేపట్టిన భవనం పర్యవేక్షణా లోపంతో అసంపూర్తిగా మిగిలింది. మధ్యాహ్న భోజనం తయారీతో పాటు సరకులు, వంట సామగ్రి భద్రపరిచేందుకు ఏడేళ్ల క్రితం భవన నిర్మాణం చేపట్టి మధ్యలోనే వదిలేశారు. దీంతో భోజన నిర్వాహకులకు ఇబ్బందులు తప్పడంలేదని అధికారులు స్పందించి వంటగది నిర్మాణాన్ని పూర్తిచేయాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

వేతనాలు పెంచాలంటూ అంగన్‌వాడీల నిరసన

ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ నాయకులు.. కోవూరులో

కోట, గూడూరు పట్టణం, విడవలూరు, కోవూరు,న్యూస్‌టుడే: కనీస వేతనాలు రూ.26 వేలకు పెంచాలని అంగన్‌వాడీలు గూడూరు, సర్వేపల్లి కోవూరు నియోజకవర్గాల్లో సోమవారం నిరసనలు చేశారు. డిమాండ్లతో కూడిన నినాదాలు చేస్తూ రోడ్లపై బైఠాయించారు. మార్చి నెల 2వ తేదీన విజయవాడలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు. **గూడూరు పట్టణం :** భవన నిర్మాణ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. గూడూరు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సంక్షేమ బోర్డు నిధులు భవన నిర్మాణ కార్మికులకే ఖర్చు చేయాలన్నారు. అనంతరం తహసీల్దార్ ప్రసాద్‌కి వినతిపత్రం అందజేశారు.

తొలి రోజు పరీక్ష ప్రశాంతం!

కేంద్రానికి వస్తున్న విద్యార్థులు.. మనుబోలు: పరీక్ష రాసేందుకు సిద్ధంగా ఉన్న విద్యార్థులు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పరీక్షలు గూడూరులో సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి సంవత్సరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులతోపాటు పరీక్ష కేంద్రాల వద్ద కోలాహలం నెలకొంది. గూడూరులో 5 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. 1477మంది విద్యార్థులకు గాను 1416 మంది హాజరై పరీక్షలు రాశారు. **బుచ్చిరెడ్డిపాళెం:** మండల పరిధిలో మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలకు 679 మంది హాజరుకావాల్సి ఉండగా 642 మంది మాత్రమే హాజరయ్యారు. **విడవలూరు, కోవూరు:** విడవలూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 135 మందికిగాను 11 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. కోవూరు మండల పరిధిలోని మొత్తం 470 మంది విద్యార్థులకుగాను 458 మంది పరీక్షకు హాజరయ్యారు. 12 మంది గైర్హాజరయ్యారు. **కోట, మనుబోలు:** కోట మండలంలో మొదటి రోజు 1060 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. మనుబోలులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన పరీక్షలకు 75 మందికిగాను 73 మంది విద్యార్థులు హాజరయ్యారు.

కారు ఢీకొని వృద్ధురాలికి గాయాలు

ఇందుకూరుపేట : కారు ఢీకొనడంతో వృద్ధురాలు తీవ్రంగా గాయపడిన ఘటన మైపాడులో సోమవారం జరిగింది. ఎస్సై నాగార్జున రెడ్డి వివరాల మేరకు మైపాడుకు చెందిన ఈశ్వరమ్మ(64) ఇంటికి నడుచుకుని వెళుతుండగా నెల్లూరు నుంచి వస్తున్న కారు బలంగా ఢీకొంది. క్షతగాత్రురాలను వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. కారు డ్రైవర్ జావిద్‌పై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

భర్త వేధింపులపై కేసు నమోదు

ఇందుకూరుపేట : భర్త వేధింపులు భరించలేక ఓ మహిళ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్సై నాగార్జున రెడ్డి వివరాల మేరకు ఇందుకూరుపేట మండలం కొత్తూరుకు చెందిన ఇరగరాజు లహరికి, కావలికి చెందిన ఏడుకొండలుతో ఆరు నెలల క్రితం వివాహం జరిగింది. నాటి నుంచి మానసికంగా వేధిస్తున్నారంటూ ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

కోడి పందెం స్థావరంపై దాడులు

మనుబోలు : బద్దెవోలు పొలాల్లో కోడి పందెం స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. 21 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

హద్దులు చూపించాలంటూ దివ్యాంగుల ధర్నా

కలువాయి : కలువాయిలో దివ్యాంగులకు ఇచ్చిన స్థలాలకు హద్దులు చూపించాలని దివ్యాంగుల ఐక్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కలువాయిలో 2002లో దివ్యాంగులకు ప్రభుత్వం పట్టాలిచ్చిందన్నారు. అప్పటినుంచి హద్దులు చూపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. **గూడూరు పట్టణం :** భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకుడు ఎల్.వి. సుబ్బయ్య కోరారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. కడివేడులో సర్వే 951నుంచి 960 వరకు ఉన్న భూములను ఎస్సీ, బీసీలకు కేటాయించి.. హద్దులు చూపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం, వెంకన్నపాలెం

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, మనుబోలు మండలం, వెంకన్నపాలెం గ్రామ పంచాయతీ PWD చెరువులో ప్రకృతి సహజసిద్ధంగా వచ్చిన మత్స్య సంపదను పట్టుకొను హక్కుపై 1435వ ఫసలీ కాలము (తేది: 30.6.2026)నకు బహిరంగ వేలమును వెంకన్నపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు **తేది: 27.02.2026** ఉదయం గం. **11.00**లకు నిర్వహించబడును. వేలం పాటలో పాల్గొనదలచిన వారు **రూ. 5,000/- డిపాజిట్ చెల్లించి** ఎవరైనా పాల్గొనవచ్చును. షరతులకు లోబడి వేలంపాట నిర్వహించబడును.

ఇతర వివరములకు కార్యాలయ పనివేళల యందు సంప్రదించగలరు.

సం/- **పంచాయతీ కార్యదర్శి,** వెంకన్నపాలెం గ్రామ పంచాయతీ
మనుబోలు మండలం. ఫోన్: 96521 66169

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) గూడూరు: 85002 02046
కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980

సమస్య: రాపూరు అగర్తకట్ట వీధిలో విద్యుత్తు తీగలుఇళ్లపై చేతికందేలా ప్రమాదకరంగా వేలాడుతున్నాయి.- స్థానికులు
సమాధానం : పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. - లక్ష్మీనరసింహం, తహసీల్దారు
? కోట మండలం కొక్కుపాడు ర.భ రోడ్డు అధ్వానంగా మారింది. - కృష్ణమూర్తి
✓ పరిశీలించి త్వరలోనే మరమ్మతులు చేపడతాం. - మల్లికార్జునరావు, ఇన్‌ఛార్జి ఏఈ
? పొదలకూరులో ప్రధాన రహదారిలో మురుగు కాలువల్లో పూడిక చేరింది. - శేఖర్
✓ పూడిక తొలగిస్తాం.- యశ్వంత్,కార్యదర్శి
? పొదలకూరు రూరల్ పరిధిలోని ఇనుకుర్తిలో పలుచోట్ల కుళాయిలు ధ్వంసమై నీరంతా వృథాగా పోతోంది. - చంద్ర, స్థానికుడు
✓సరిచేయిస్తాం. -నరసింహరావు,ఎంపీడీవో
? తోటపల్లిగూడూరు మండలం నరుకూరు పంచాయతీ పరిధిలో రోడ్డు పక్కనే వ్యర్థాలు పడేస్తుండటంతో దుర్వాసన వెదజల్లుతోంది. - శ్రీనివాసులు, స్థానికుడు
✓ వ్యర్థాల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. - ప్రవళిక, పంచాయతీ కార్యదర్శి

ప్రభుత్వమే ఆదుకోవాలి

రాపూరు, న్యూస్‌టుడే: మండలంలోని తహసీల్దారు కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కండలేరు జలాశయం కింద ఉన్న తమ భూములు ముంపునకు గురై 30ఏళ్లు దాటినా ఇంతవరకు పరిహారం అందలేదంటూ గుండవోలు గ్రామానికి చెందిన కొందరు అర్జీలు అందజేశారు. అనంతరం తహసీల్దారు లక్ష్మీ నరసింహం మాట్లాడుతూ వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 10 అర్జీలు వచ్చాయన్నారు. ముంపువాసుల సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

లారీ బీభత్సం.. ఇల్లు ధ్వంసం

కోవూరు: నెల్లూరు బ్యారేజీ సమీపంలో షుగర్ ఫ్యాక్టరీ ఎదురుగా గాంధీ గిరిజన కాలనీ వద్ద ఆదివారం అర్ధరాత్రి లారీ బీభత్సం సృష్టించింది. బుచ్చి వైపు నుంచి నెల్లూరు వస్తుండగా డ్రైవర్ నిద్రమత్తు కారణంగా అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి.. సమీపంలోని ఓ ఇంటిలోకి దూసుకెళ్లింది. డ్రైవర్‌తోసహా ఇంటిలో ఉన్న ఇద్దరికి గాయాలయ్యాయి. ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. గాయపడిన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

చేపలకు మేతగా కోళ్లవ్యర్థాలు వేస్తే చర్యలు

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: చేపలకు మేతగా కోళ్లవ్యర్థాలు వేస్తే చేపల చెరువుల లైసెన్సులు రద్దు చేస్తామని మత్స్యశాఖ జేడీ కె.శాంతి హెచ్చరించారు. సోమవారం బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామరమడుగు, కాగులపాడు గ్రామాల్లో చేపల చెరువులను పరిశీలించారు. తొమ్మిది మంది రైతులకు చెందిన చెరువుల్లో చికెన్ వ్యర్థాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. విద్యుత్తు కనెక్షన్లు తొలగించి జరిమానా విధిస్తామన్నారు. నోటీసులు ఇచ్చి పోలీస్ కేసులు పెడతామన్నారు. ఆమె వెంట ఏడీ చాన్ బాషా తదితరులున్నారు.

దాతల సహకారం అభినందనీయం

గూడూరు పట్టణం : పట్టణంలోని ప్రాంతీయ వైద్యశాలకు రోటరీక్లబ్ సభ్యులు రూ.5లక్షలు విలువ చేసే ఫిజియోథెరపీ యంత్ర సామగ్రిని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. క్లబ్ ప్రతినిధులు సురేంద్రరెడ్డి, మునిగిరీష్, శ్యామ్‌యాదవ్, వెంకటేశ్వర్లు రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **మనుబోలు:** శ్రీసేవానాథం ట్రస్ట్ వ్యవస్థాపకుడు మాచిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పలువురు వక్తలు కొనియాడారు. స్థానిక అంబేడ్కర్‌నగర్ వద్ద రూ.15 లక్షలతో నిర్మించి ముఖ ద్వారాన్ని శ్రీనాథ్ ప్రారంభించారు. 3,000 మందికి జనపనార సంచులు పంపిణీ చేశారు. గూడూరు లయన్స్ క్లబ్ సభ్యుడు మునిగిరీష్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **సైదాపురం :** ఆర్‌వైజీపాళేనికి చెందిన కల్యాణ శంకర్‌రాజు సోమవారం గ్రామంలోని శివాలయాలకు రూ.1.20 లక్షల రూపాయలు విలువ చేసే రెండు మైక్‌సెట్‌లను అందించారు.

క్షేత్ర పర్యటనలు..విజ్ఞాన వీక్షణలు

అమరావతిలో విద్యార్థులు, అధ్యాపకులు

న్యూస్‌టుడే, విడవలూరు

పాఠంలో చదివిన అంశం కన్నా క్షేత్రంలో తిరిగి తెలుసుకుంటేనే నిజమైన సమాజం అవగతమవుతుంది. జనంతో మమేకమయితే వారి సాదకబాధకాలు తెలుస్తాయి. నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ అలవరుతాయి. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు తెలిసివస్తాయి.

ఎడ్యుకేషన్ టూర్‌లో భాగంగా విడవలూరులోని పీఆర్ఆర్ అండ్ వీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 30 మంది విద్యార్థులు అధ్యాపకులతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. అమరావతిలో బౌద్ధవారసత్వాన్ని, శాతవాహన వంశానికి చెందిన చారిత్రక స్థలాలు పరిశీలించారు. కోటప్పకొండ ఆలయనిర్మాణ శైలి, ఆధ్యాత్మిక సంప్రదాయాలు, భౌగోళిక ప్రాధాన్యతను తెలుసుకున్నారు. ఉండవల్లి గుహల ద్వారా ప్రాచీన రాతి గుహల నిర్మాణం, శిల్ప విధానాలపై విలువైన విజ్ఞానం పొందారు. విజయవాడలో కృష్ణానది వ్యవస్థ ప్రాముఖ్యంపై అధ్యయనం చేశారు. ఈ పర్యటన వల్ల విజ్ఞానంతోపాటు, మానసికోల్లాసం కలిగిందని విద్యార్థులు చెబుతున్నారు.

జ్ఞానాన్ని పెంచుకున్నాం

- హర్షిణి, ప్రదీప్ బీఏ, ద్వితీయ సంవత్సరం

చారిత్రక విషయాలు స్వయంగా పరిశీలించి తెలుసుకున్నాం. అమరావతిలో బౌద్ధ వారసత్వం, శాతవాహనుల చరిత్ర తెలుసుకున్నాం. నాటి భాష, వ్యవహారిక, నిర్మాణ శైలి తెలుసుకున్నాం. మానసికోల్లాసమే కాకుండా జ్ఞాన సముపార్జనకు ఇలాంటి పర్యటనలు దోహదం చేస్తాయి.

ఉత్తరక్రియలు



జననం 28.06.1950 మరణం 05.02.2026

స్వర్గీయ యరటపల్లి జానకిరామిరెడ్డి గారు

వరగలి

ప్రేమాభిమానాలతో మా అభివృద్ధికి బాటలు పరచి మమతానురాగాలతో మా జీవితాలను తీర్చిదిద్దిన **శ్రీ యరటపల్లి జానకిరామిరెడ్డి గారు** తేది. 05.02.2026న స్వర్గస్తులైనారు.

భగవంతుడు ఆయన ఆత్మకు శాంతిని అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నాము.

శోకతప్త హృదయాలతో...

భార్య: శ్యామల

కుమారుడు - కోడలు: యరటపల్లి శరణ్ కుమార్ రెడ్డి - సాయిపృథ్వి రెడ్డి

కుమార్తె - అల్లుడు: పొన్నలూరు కవితారెడ్డి - రామచంద్రారెడ్డి

మనుమలు: సాయి హ్రిదయ్ రెడ్డి, సాయి హ్రితిక్ రెడ్డి, నితిన్ రెడ్డి, నిలేష్ రెడ్డి

మరియు **వేమారెడ్డి కుటుంబ సభ్యులు**

పెద్దకర్మ: తేది. 25.02.2026, బుధవారం ఉ॥ 10.00 గంటలకు చిల్లకూరు మండలం, వరగలి గ్రామంలోని మా స్వగృహం నందు జరుగును. కావున బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

(c) eenadu

నెల్లూరు

• నెల్లూరు • నెల్లూరు గ్రామీణం

వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో సుజాత

ప్రతివారం 300 మందికి వైద్యసేవలు

నెల్లూరు(కలెక్టరేట్): ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చే ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ సుజాత తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వారం 300 మందికి పైగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించడంతో పాటు పలు వ్యాధులకు మందులు అందిస్తున్నట్లు వెల్లడించారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

నగరాన్ని హరితవనంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: మంత్రి నారాయణ ఆలోచనల మేరకు నగరాన్ని హరితవనంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్ తెలిపారు. సోమవారం కమిషనర్ వైవో నందన్‌తో కలిసి 50వ డివిజన్ సంతపేట పేరంటాలమ్మగుడి సమీపంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మార్చి 5న జరిగే రంగనాయకులపేట తల్పగిరి రంగనాథస్వామి రథోత్సవం సందర్భంగా రథం తిరిగే రోడ్లపై ఎలాంటి గుంతలు లేకుండా రూ.5లక్షలతో ప్యాచ్ పనులు చేస్తున్నామని, ఎండ్‌టుఎండ్ సీసీరోడ్ల నిర్మాణ పనులు రూ.30లక్షలతో చేపట్టినట్లు తెలిపారు. డివిజన్ వ్యాప్తంగా పచ్చదనం కోసం రూ.10లక్షలతో మొక్కలను నాటి సంరక్షించే బాధ్యతలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కమిషనర్ నందన్ మాట్లాడుతూ నగరంలోని అన్ని ప్రాంతాల్లో ప్రతి అయిదు మీటర్లకు ఒక మొక్కను నాటి సంరక్షించే బాధ్యతను చేపట్టనున్నట్లు వెల్లడించారు. అనంతరం మూడో డివిజన్‌లో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు టి.అనూరాధ, కప్పిర శ్రీనివాసులు, సంక్రాంతి కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, కమిషనర్ నందన్

మెడికల్ మాఫియాను అరికట్టాలి

నెల్లూరు(కలెక్టరేట్): ఇన్సూరెన్స్ కంపెనీలను దృష్టిలో పెట్టుకుని దేశంలో వైద్య సేవలు జరుగుతున్నాయని సీపీఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ తెలిపారు. మెడికల్ మాఫియాను అరికట్టాలంటూ సోమవారం సీపీఐ నగర కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైద్యం కోసం ఆసుపత్రికి వెళితే వ్యాధి గురించి అడగకుండా ఏ ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి హెల్త్ ఇన్సూరెన్స్ ఉందని రోగిని అడిగి వైద్యానికి ఉపక్రమించడం సిగ్గు చేటన్నారు. కార్యక్రమంలో నాయకులు యామాల మధు, రమణయ్య, షానవాజ్, లీలామోహన్, అజీజ్, అహ్మద్ బాషా, ముక్తియార్ తదితరులు పాల్గొన్నారు.

మీరు తొలగిస్తే.. మేము ఆక్రమిస్తాం..!

కుచించుకుపోతున్న జీఎన్‌టీ రోడ్డు

న్యూస్‌టుడే, నెల్లూరు(పొదలకూరురోడ్డు)

నెల్లూరులోని ప్రధాన రహదారుల్లో ఆక్రమణలు అధికమయ్యాయి. ఎక్కడ ఖాళీ స్థలం కన్పిస్తే అక్కడ దుకాణాలు, రేకుల షెడ్లు నిర్మిస్తున్నారు. వాటిని అద్దెకు ఇస్తున్నారు. జీఎన్‌టీ రోడ్డుకు ఇరువైపులా ఆర్‌అండ్‌బీ లేదా నగరపాలకసంస్థకు చెందిన స్థలాలు ఉన్నాయి. వీటిని ఆక్రమించుకోవడం నిబంధనలకు విరుద్ధం. అయినా కొందరు స్వాధీనం చేసుకోవడమే కాదు. అద్దెలకు ఇస్తున్నారు. ఒక వేళ అధికారులు తొలగించినా.. రెండో రోజు మళ్లీ వెలుస్తున్నాయి.

వేదాయపాలెం గాంధీనగర్‌కు వెళ్లే రోడ్డు మలుపులో ఆక్రమణలు

ఈ దందా ప్రభుత్వాసుపత్రి నుంచి కరెంటాఫీసు, వేదాయపాలెం, అయ్యప్పగుడి వరకు జరుగుతోంది.

ప్రజలకు అవస్థలు

రహదారుల పక్కనున్న స్థలాలను ఆక్రమించుకోవడంతో పాదచారులు నడిచే మార్గం లేకుండాపోయింది. దాదాపు 15 అడుగులు ఆక్రమణకు గురికావడంతో వాహనాలకు, ప్రజలకు కేవలం 20 అడుగుల రోడ్డే మిగులుతోంది. రహదారులు ఇరుకైపోవడంతో తరచూ ప్రధాన రహదారులపై ప్రమాదాలు జరుగుతున్నాయి. పెద్ద వాహనాలు తిరిగే అయ్యప్పగుడి, వేదాయపాలెం ప్రాంతాల్లో ఆక్రమణలు మితిమీరిపోవడంతో ఏ క్షణాన ఏ ప్రమాదం జరుగుతుందోనన్న ఆందోళన ప్రజల్లో నెలకొంది. అధికారులు స్పందించి ఆక్రమణలు అడ్డుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు.

వెడల్పు తగ్గిన రహదారి

నగరంలోని వేదాయపాలెం, అయ్యప్పగుడి, ప్రభుత్వాసుపత్రి, కరెంటాఫీసు సెంటరు ప్రాంతాల్లో వంద అడుగుల వరకు రోడ్డును విస్తరించారు. దానికి ఇరువైపులా ఆక్రమించుకున్నారు. వేదాయపాలెం నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి విగ్రహం నుంచి గాంధీనగర్‌కు వెళ్లే మలుపులో పండ్ల దుకాణం, కార్పెంటరు దుకాణాలు ఏర్పాటు చేశారు. మలుపులో వాహనాలు తిరగడం కష్టతరంగా మారింది. జీఎన్‌టీ రోడ్డులో నేరుగా రోడ్డుపైకి దుకాణాలను అక్రమంగా ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ రోడ్డులోని కొందరు స్థలాల యజమానులు తమ భవనాల ముందున్న ఖాళీ స్థలం నగరపాలకసంస్థకు చెందినదే అయినా.. సొంతమైనట్లు దుకాణాలకు అద్దెకు ఇస్తున్నారు. నెలకు ఒక్కో దుకాణం నుంచి రూ.10వేల నుంచి రూ.20వేల వరకు వసూలు చేస్తున్నారు.

అడ్డుకుంటాం

దీనిపై కమిషనర్ వైవో నందన్ మాట్లాడుతూ 'ఇప్పటికే నగరంలో ఆక్రమణదారులకు నోటీసులు ఇస్తున్నాం. కొన్నిచోట్ల దుకాణాలు తొలగించాం. జీఎన్‌టీ రోడ్డుపై కూడా అడ్డుకుంటాం' అని తెలిపారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

మాట్లాడుతున్న బండారుపల్లి వెంకటేశ్వర్లు

నెల్లూరు(కలెక్టరేట్): ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం నగరంలోని ఎన్జీవో భవనంలో జిల్లా ఏపీ జేఏసీని పునర్ వ్యవస్థీకరించేందుకు సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఏడు ఉపాధ్యాయ సంఘాలు, 39 ఉద్యోగ సంఘాలకు చెందిన నాయకులు పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామకృష్ణ, నాయకులు కిరణ్‌కుమార్, ఆంజనేయవర్మ, లక్కాకుల పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర-2047 క్యాలెండర్ ఆవిష్కరణ

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: స్వర్ణాంధ్రప్రదేశ్ బంగారు భవిష్యత్తు కోసం పది సూత్రాలతో విజన్ డాక్యుమెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో వికసిత్ ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సమాచార ప్రజా సంబంధాల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన స్వర్ణాంధ్ర-2047 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాలెండర్‌లను జిల్లా, మండల స్థాయి కార్యాలయాలు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులకు పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేసీ వెంకటేశ్వర్లు, డీఆర్వో విజయకుమార్, జడ్పీ సీఈవో శ్రీధర్‌రెడ్డి, డీఐపీఆర్‌వో వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్చి 1న సీనియర్స్ ప్రాబబుల్స్ క్రికెట్ జట్టు ఎంపికలు

నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే: సీనియర్స్ ప్రాబబుల్స్ (మల్టీ డేస్, 1 డేస్, టీ-20) క్రికెట్ జట్టు ఎంపికలు మార్చి 1న స్థానిక ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాజశేఖర్ రెడ్డి, కె.శ్రీనివాసులు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికల్లో పాల్గొనే క్రీడాకారులు తెల్ల దుస్తుల కోడ్‌తో పాటు సొంత కిట్‌తో ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రంతో రావాలని కోరారు.

జీవన వికాసానికి గృహస్థ ధర్మాలు అవసరం

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: మానవ జీవన వికాసానికి గృహస్థ ధర్మాలను పాటించాలని విశ్రాంత తెలుగు అధ్యాపకులు ప్రవచనకర్త డాక్టర్ చీమకుర్తి వెంకటేశ్వరరావు అన్నారు. చేతన సంగీత సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో నగరంలోని టౌన్‌హాల్ రీడింగ్ రూంలో సోమవారం గృహస్థ ధర్మాలపై ప్రసంగం జరిగింది. ఆయన మాట్లాడుతూ మానవ జీవితాన్ని రుషులు నాలుగు ఆశ్రమాలుగా విభజించి, వాటిని గృహస్థులు పాటించాలని చెప్పారని అన్నారు. ప్రపంచ తెలుగు సమాఖ్య రీజనల్ ఛైర్మన్ బలరామయ్యనాయుడు మాట్లాడుతూ దేశంలో కుటుంబ వ్యవస్థ ఆదర్శవంతంగా ఉంటుందన్నారు. అనంతరం ప్రవచనకర్తను నిర్వాహకులు సత్కరించారు. కార్యక్రమంలో సినీ మాటల రచయిత రాజేంద్రకుమార్, చేతన కార్యదర్శి శేషగిరీశం, వీఆర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ప్రవచనకర్త డాక్టర్ వెంకటేశ్వరరావును సత్కరిస్తున్న సభ్యులు

బీపీఎస్‌పై అవగాహన

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: పట్టణ ప్రణాళిక సిబ్బంది అంతా తమ లాగిన్లలో ఉన్న బీపీఎల్పీ పాట్రన్స్ వెంటనే పరిశీలించి తదుపరి అధికారులకు ఆమోదం కోసం పంపించాలని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ సూచించారు. సోమవారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, లైసెన్స్ టెక్నికల్ పర్సన్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఇంకా బీపీఎస్ ద్వారా అనుమతులు పొందుటకు అర్హత కలిగిన భవనాలను గుర్తించి వెంటనే యజమానులకు అవగాహన కల్పించి బీపీఎస్ పరిధిలోకి తీసుకురావాలని ఆదేశించారు. సమావేశంలో సిటీప్లానర్ రఘునాథరావు, అసిస్టెంట్ సిటీప్లానర్ వేణు, సూపరింటెండెంట్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల తనిఖీ

జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. నగరంలోని డీకే కళాశాలలో పరీక్ష కేంద్రాలను కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ అజిత వేజెండ్ల వేర్వేరుగా పరిశీలించారు. వసతులు తెలుసుకున్నారు. -న్యూస్‌టుడే, నెల్లూరు (వేదాయపాలెం, విద్య)

డీకే కళాశాలలో పరీక్ష కేంద్రం పరిశీలిస్తున్న కలెక్టర్

విద్యార్థినికి ధైర్యం చెబుతున్న ఎస్పీ అజిత వేజెండ్ల

అశ్లీలతను అరికట్టాలని వినతి

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: నటుడు చంద్రహాస్ తన సినిమా ప్రమోషన్లలో భాగంగా పాడిన పాట అత్యంత నీచమైందని సెన్సార్ బోర్డు కట్ చేసిన పాటను ప్రముఖ సినీ నటుల ముందు పాడటం.. చట్టాన్ని ధిక్కరించడమే కాక.. అశ్లీలతను పెంపొందించేదిగా ఉందని ఐద్వా ఆరోపించింది. ఈ మేరకు సోమవారం ఐద్వా జిల్లా కమిటీ ఎస్పీ అజిత వేజెండ్లకు వినతి పత్రం అందజేశారు. ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌బీ, సీనియర్ నాయకులు అరిగెల రమణమ్మ, జిల్లా నాయకులు ఎస్.వరలక్ష్మి, ఎస్.ఆదిలక్ష్మి, జె.నాగలక్ష్మి పాల్గొన్నారు.

తొలగించి.. తస్కరించి..

వీఆర్ క్రీడా మైదానంలో రాత్రివేళ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహించేందుకు పెద్ద ఇనుప పోల్స్‌తో కూడిన లైట్లను క్రీడా కోర్టు చుట్టూ ఏర్పాటు చేశారు. నేడు అవి కానరావడం లేదు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు పర్యటనకు నగరానికి రాగా.. వీఆర్ క్రీడామైదానంలో హెలికాప్టర్ దిగేందుకు ఏర్పాట్లు చేశారు. ఆ సమయంలో వీటిని తొలగించారు. అప్పటి నుంచి కనిపించడం లేదు. - న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య)

పరీక్ష కేంద్రాల వద్ద ట్రాఫిక్ సమస్య

ఇంటర్మీడియట్ పరీక్షల ప్రారంభం సందర్భంగా సోమవారం నగరంలో పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం, మధ్యాహ్నం ట్రాఫిక్ సమస్య నెలకొంది. చిన్నచిన్న కాలనీల్లో ఉన్న కేంద్రాల వద్దకు ప్రైవేటు కళాశాలల బస్సులు రావడంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బంది పడ్డారు. ముందుకు వెళ్లలేక.. వెనక్కి రాలేక అవస్థలు ఎదుర్కొన్నారు. కేంద్రాల వద్ద ట్రాఫిక్‌ను నియంత్రించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

-ఈనాడు, నెల్లూరు

పైపులైను పగిలి.. తాగునీరు వృథా

నెల్లూరు నగరంలోని మెక్లిన్స్‌రోడ్డులో ప్రధాన తాగునీటి పైపులైను పగిలిపోయి రోడ్డుతో పాటు పరిసర వీధులు నీటితో నిండిపోయాయి. తాగునీరు భారీగా వృథాగా పోవడంతో వీధులన్నీ బురదమయంగా మారాయి. రాకపోకలు సాగించే వాహనచోదకులు, పాదచారులు అవస్థలు ఎదుర్కొన్నారు. -న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

సమాచారం లేని పనులతో సమస్యలు

నగరంలో రోడ్డు మరమ్మతు పనులు విస్తృతంగా జరుగుతున్నాయి. ముందస్తు సమాచారం.. సూచికలు లేకుండా చేస్తున్న పనులతో అవస్థలు తప్పడం లేదు. శెట్టిగుంట రోడ్డు నుంచి ఆరుజాలం వీధికి వెళ్లే చోట ప్రధాన మార్గంలో తవ్వేశారు. దీంతో అటుగా రాకపోకలు సాగించే వాహనదారులు రోడ్డు పగులగొట్టిన చోటు వరకు వచ్చి వెనుదిరుగుతున్నారు. - న్యూస్‌టుడే, నెల్లూరు(నవాబుపేట)

నిబంధనల ప్రకారమే భూసేకరణ చేయాలి

నెల్లూరు(మార్కెట్ సెంటర్): దగదర్తి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు కోసం దామవరం గ్రామంలో నిబంధనల ప్రకారమే భూసేకరణ చేపట్టాలని దామవరం రైతులు కోరారు. నెల్లూరు ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దామవరంలో శాశ్వత లీజుదారు దగ్గర 418.14 ఎకరాల భూమిని సేకరించాలని జీవో నెంబర్ 1ను విడుదల చేశారని తెలిపారు. అధికారులు ఆదరాబాదరా 28 ఎకరాల భూమిని శాశ్వత లీజుదారులుగా చేర్చడం సరికాదన్నారు.

ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ పంపిణీ

నెల్లూరు(టౌన్): దివ్యాంగుడికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ అందించారు. సోమవారం నెల్లూరులోని ఎంపీ నివాసంలో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొండాయపాలెంగేటుకు చెందిన శ్రీనాథ్‌కు పంపిణీ చేశారు.

కనీస వేతనం అమలు చేయాలి

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం సీడీపీవో కార్యాలయం ఎదుట అంగన్వాడీలు ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు అనుసరించి కనీస వేతనం ఇవ్వాలని, గ్రాట్యుటీ అమలు చేయాలన్నారు. యూనియన్ జిల్లా నాయకురాలు కామాక్షి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25, 26 తేదీల్లో ఐసీడీఎస్ పీడీ కార్యాలయం ఎదుట ధర్నాలు, 27న కలెక్టర్ కార్యాలయం ఎదుట రిలే దీక్షలు చేపడుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కత్తి శ్రీనివాసులు, సుదర్శన్, పెంచలనరసయ్య, కోటేశ్వరరావు, యూనియన్ నాయకులు రజని, మల్లమ్మ, నాగభూషణమ్మ, సంపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీడీపీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

సహకరించని వయసు.. కనికరించని మనసు

బక్కచిక్కిన వృద్ధులకు ఆసరా అందించేందుకు అధికారులకు మనసు ఒప్పుకోవడం లేదు. సరైన పత్రాలు లేవంటూ కొర్రీలు పెడుతూ కార్యాలయాల చుట్టూ తిప్పుకొంటూ పింఛనుకు అనర్హులంటూ తేల్చారు. ఆశతో వారు కలెక్టరేట్ చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.

-ఈనాడు-నెల్లూరు, న్యూస్‌టుడే, నెల్లూరు(కలెక్టరేట్)

అర్ధాంగే ఆసరా..

రెక్కాడితే 80 ఏళ్ల వయసులో అడుగు ముందుకేయలేని స్థితిలో.. ఆయనకు అర్ధాంగి చెయ్యే ఆసరాగా సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులను కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. నెల్లూరురూరల్ మండలం వావిలేటిపాడుకు చెందిన వృద్ధుడు ఎల్లసిరి వెంకటేశ్వర్లు ఎన్టీఆర్ భరోసా పింఛను కోసం వృద్ధురాలు తన భార్యను తోడు తీసుకుని కలెక్టరేట్‌కు వచ్చారు. వృద్ధులమైన తమకు పూట గడవడం కష్టంగా ఉందని, పింఛను అందించి ఆదుకోవాలని వేడుకున్నారు.

తోడు లేనిదే.. పడని అడుగులు

వయసు మీద పడటంతో కళ్లు మసకబారి పడిపోవడంతో వెన్నుపూస గాయమై మంచానికే పరిమితమయ్యారు. షేక్ జిలానీ. ఇద్దరు తోడు లేనిదే అడుగు ముందుకు వేయలేకపోతున్నారు. నగరంలోని కొత్తూరుకు చెందిన జిలానీ నడుము పని చేయదు. 55 శాతం అంగవైకల్యం ఉందని ధ్రువీకరణ పత్రం ఇచ్చారు. ఎటువంటి ఆస్తులు లేకపోయినా పింఛను ఇచ్చేందుకు అధికారులకు మనసు రావడం లేదు. కూలీ పనులు చేసుకుని జీవనం సాగించే తాను మంచానికే పరిమితం కావడంతో ఇంటి పోషణ కష్టంగా మారిందని, అధికారులు న్యాయం చేయాలని వేడుకున్నారు.

సోలార్ విద్యుత్తుతో ప్రయోజనాలు

నెల్లూరు (విద్యుత్తు), న్యూస్‌టుడే: నగరంలోని బీవీనగర్ బ్యాంకు కాలనీలో వినియోగదారులకు ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్తు వ్యవస్థను సోమవారం జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్ కె.రాఘవేంద్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్తు వినియోగదారులకు సోలార్ విద్యుత్తు వల్ల ఎంతో మేలు జరుగుతుందని.. దీర్ఘకాలికంగా ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆయా సంస్థల ప్రతినిధులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీధర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్తు పలకలు పరిశీలిస్తున్న ఎస్ఈ రాఘవేంద్రం

డివిజన్‌లో అభివృద్ధి పనులకు రూ.3.53 కోట్లు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: హరనాథపురం సెంటరులో సూర్య నమస్కారాలు, గ్రీన్ స్పేస్ డెవలప్‌మెంట్ పనులు దాదాపు పూర్తయ్యాయని తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. సోమవారం 17వ డివిజన్ హరనాథపురం కూడలిలో రూ.1.20 కోట్లతో నిర్మిస్తున్న సూర్య నమస్కారాలు, గ్రీన్ స్పేస్ డెవలప్‌మెంట్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో అభివృద్ధి పనులకు రూ.3.53 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో కొత్తవెల్లంటికి చెందిన కె.కిరణ్‌కుమార్‌రెడ్డి, అరుగుంట శివరామ్‌రెడ్డి, మానికల చెంచురామయ్య మిత్రబృందంతో కలిసి తెదేపాలో చేరగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. గ్రామ సర్పంచి తురిమెర్ల లక్ష్మమ్మ, క్లస్టర్ ఇన్‌ఛార్జి జలదంకి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపులో అధికార దుర్వినియోగం లేదు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరునగరంలో అర్హులైన వారంతా 300 చ.అ. ఉచిత టిడ్కో గృహాల కోసం దరఖాస్తు చేసుకోవాలని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ సూచించారు. సోమవారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతినగర్ పరిధిలో జరిగిన ఆక్రమణల తొలగింపులో ఎలాంటి అధికార దుర్వినియోగం లేదని, ప్రభుత్వ స్థలమని నిర్ధారించిన తర్వాతే అక్రమ నిర్మాణాన్ని తొలగించామని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 63 వినతులను అందుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్యాధికారి డాక్టర్ దినేష్, ఈఈలు శేషగిరిరావు, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడిపై రౌడీ షీటరు దాడి

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: నగరంలోని చంద్రబాబు నగర్‌లో రోహిత్, బాబిలు పక్కపక్క ఇళ్లల్లో నివాసం ఉంటున్నారు. ఇటీవల బాబిపై అదే ప్రాంతానికి చెందిన రౌడీ షీటరు రసూల్ అతని అనుచరులు దాడి చేశారు. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని రోహిత్ బాధిత కుటుంబ సభ్యులకు సూచించారు. ఆదివారం అర్ధరాత్రి రోహిత్ శ్రామిక నగర్ నుంచి ఇంటికి బయల్దేరాడు. ఇంటి వద్దకు రాగా.. రసూల్, మరో ఇద్దరు బైక్‌పై వచ్చి అడ్డుకున్నారు. నాపైనే కేసు పెట్టమని చెబుతావా? అంటూ రోహిత్ ఎడమ చెవి వద్ద కత్తితో పొడిచాడు. మిగిలిన ఇద్దరు దాడి చేశారు. బాధితుడు పెద్దగా కేకలు వేయడంతో స్థానికులు రావడాన్ని గుర్తించిన నిందితులు పరారయ్యారు. గాయాలపాలైన రోహిత్ జిల్లా ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వేదాయపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అదుపుతప్పి.. ఇంట్లోకి దూసుకెళ్లిన బల్కర్

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: ఓ బల్కర్ అదుపుతప్పి ఇంటిపైకి దూసుకెళ్లింది. పోలీసుల కథనం మేరకు.. కోవూరు చక్కెర ఫ్యాక్టరీ ఎదురుగా వారధి సెంటరు వద్ద మౌలాలి, మస్తానమ్మ దంపతులు నివాసం ఉంటున్నారు. ఆదివారం అర్ధరాత్రి తర్వాత ఒంటి గంట సమయంలో బుచ్చి నుంచి నెల్లూరు వైపు మితిమీరిన వేగంతో వస్తున్న బల్కర్ అదుపుతప్పి.. డివైడరును ఢీకొంటూ మౌలాలి ఇంట్లోకి దూసుకెళ్లింది. ప్రమాదంలో ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. పెద్ద శబ్దం రావడంతో చుట్టుపక్కల వారు అక్కడికి రాగా ఇంటి శిథిలాల కింద వృద్ధ దంపతులు గాయాలపాలై ఉండటాన్ని గుర్తించి బయటకు తీశారు. నార్త్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె.రామకృష్ణ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఘటనలో రూ.5లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లింది. నార్త్ ట్రాఫిక్ ఎస్సై అబ్దుల్ రహీం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదానికి కారణమైన బల్కర్‌ను తొలగిస్తున్న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

భూములు రైతులకే దక్కాలి

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: ఉదయగిరి మండలం పుల్లాయపల్లిలో 312 ఎకరాలు 242 మంది పేద కుటుంబాలకు సీజేఎఫ్ భూముల రూపంలో పట్టాలు ఇచ్చారని ఏపీ రైతు సంఘం అధ్యక్షుడు పి.జనార్దన్ తెలిపారు. అవి రైతులకే దక్కాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ భూములు ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు గ్రామంలోని అందరి అవసరాలకు వాడుకుంటున్నారని పేర్కొన్నారు. ఆ భూమిని ఓ సంస్థకు ప్రభుత్వం కేటాయించినట్లు తెలిసిందన్నారు. పొలాలు రైతులకే దక్కాలని కోరారు. ● పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎం.సునీల్ వినతి పత్రం అందించారు.

నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

మేమున్నాం.. మీకు తోడుగా!
(10 AM to 1 PM)
నెల్లూరు, గ్రామీణం
80085 50332
80085 74001

సమస్య: నగరంలోని చిల్డ్రన్స్ పార్కు ప్రాంతం రాంజీ నగర్ మొదటి వీధిలో దోమల సమస్య ఎక్కువగా ఉంది. చర్యలు తీసుకోవాలి. -శ్రీనివాస్

సమాధానం: దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తాం. - డాక్టర్ దినేష్, ఆరోగ్యాధికారి

? ఏసీ నగర్ మూడో వీధిలోని కాలువల్లో పూడికతీసి నెలరోజులైంది. మురుగు ముందుకు కదలడం లేదు. - రామకృష్ణ

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం. - డాక్టర్ దినేష్, నగరపాలకసంస్థ ఆరోగ్యాధికారి

? బుజబుజ నెల్లూరు పెట్రోల్ బంకు సమీపంలో చెత్త నిల్వ చేస్తున్నారు. అందులో పందులు సంచరిస్తున్నాయి. వాటి వల్ల వాహనదారులకు ప్రమాదం జరిగే అవకాశంఉంది. -మధు

✓ పందులను నగరానికి దూరంగా తరలించేందుకు చర్యలు తీసుకుంటాం. - డాక్టర్ మదన్ మోహన్, వెటర్నరీ అధికారి

- న్యూస్‌టుడే, నెల్లూరు(నవాబుపేట)

ఆవేదనలు.. నివేదనలు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అర్జీదారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పింఛన్ల కోసం వృద్ధులు, దివ్యాంగులు, రెవెన్యూ సమస్యలపై రైతులు, ఇళ్ల స్థలాల కోసం మహిళలు వినతులు అందించారు. స్థానికంగా తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని, ఉన్నతాధికారులైనా న్యాయం చేయాలని వేడుకున్నారు.

నాలుగేళ్లుగా తిరుగుతున్నా...

- కూటమల్ల రంగస్వామి, నెల్లూరు నగరం



పింఛను మంజూరు జాబితాలో పేరుంది. విడుదల మాత్రం కాలేదు. అలాగని రద్దు కూడా చేయలేదు. నాలుగేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా. సమాధానం కూడా చెప్పడం లేదు.

పూడిక తీయించరూ..

- సోము వేణురెడ్డి, వెల్లంటి

మా గ్రామంలోని బ్రాహ్మణ చెరువు ఆయకట్టు పరిధిలోని పంట కాలువ పూడికతో నిండిపోయింది. జమ్ము పెరిగి పొలాలకు నీరు రావడం లేదు. పూడిక తీత చేపట్టి 130 ఎకరాల్లోని పంట పొలాలను కాపాడాలి.

పొలంలోకి రానివ్వడం లేదు

- పుల్లయ్య, రైతు, చిత్తలూరు

నాకు 2.37 ఎకరాల భూమి ఉండగా.. దారిని కొందరు ఆక్రమించి.. పొలంలోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. అధికారులు 40 లింకుల దారి ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించినా.. తిరిగి బోగస్ పట్టా సృష్టించారు. నిమ్మ చెట్లు వేసి ఇబ్బంది పెడుతున్నారు. న్యాయం చేయాలి.

క్షేత్రస్థాయిలో నిరాశ.. అధికారులపై ఆశ

న్యూస్‌టుడే, నెల్లూరుగ్రామీణం

ఏళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా.. సమస్యలు పరిష్కారం కావడం లేదు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువస్తే స్పందన వస్తుందన్న ఆశతో భూ సమస్యలు, ఇళ్ల స్థలాలు, రీసర్వేపై అధికారుల వద్ద గోడువెళ్లబోసుకుంటున్నారు. న్యాయం చేయాలని సోమవారం నెల్లూరు రెవెన్యూ అధికారి కార్యాలయంలో విన్నవించుకున్నారు.

భూమిని ఆక్రమించారు..: నాగ రవికుమార్‌రెడ్డి

రాపూరు మండలం తెగచెర్ల గ్రామ పరిధిలో తమ స్థలం 60 అంకణాలను ఓ వ్యక్తి ఆక్రమించాడు. దీనిపై అధికారుల దృష్టికి తీసుకువెళితే ఆక్రమణలను తొలగించేందుకు జేసీబీలు వచ్చాయి. ఓ వ్యక్తి ప్రమేయంతో తొలగించకుండానే వెళ్లిపోయాయి. మా చిన్నాన్న చిన్న బుజ్జిరెడ్డితో పాటు నేను పలుమార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళుతూనే ఉన్నాం. న్యాయం చేయాలి.

తొమ్మిదేళ్లుగా చర్యలు లేవు

- బలరామిరెడ్డి

సౌత్‌మోపూరు గ్రామాన్ని ఆనుకుని ఉన్న భూమిని సర్వే చేయాలని 2017 నుంచి పలుమార్లు రుసుములు చెల్లించాం. ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదు. సర్వే చేయడంతోపాటు సాగుభూమికి పాసుపుస్తకాలు ఇప్పించాలి.

CHANGE OF NAME

I, Varadharajan Ramesh S/o late Varadharajan **(old name)** Residing at 28/2/1130, Srinivasa Nagar 1st street, Near Mypadu road, Nellore -524002,(A.P) declare that my corrected surname is **Varadarajan Ramesh S/o late Varadarajan. (New name)** This change is made since there is spelling mistake in my surname.

(c) eenadu

ఈనాడు
శ్రీ సత్యసాయి
మంగళవారం ఫిబ్రవరి 24, 2026

సర్వమతాలకు వేదిక.. ప్రశాంతి నిలయం

పల్లకీలో శ్రీసత్యసాయి ఊరేగింపు

పుట్టపర్తి, న్యూస్‌టుడే : ఆధ్యాత్మిక ఆకాంక్షలతో సాంస్కృతిక వారసత్వాన్ని మిళితం చేసి స్వరాలు ఆలపిస్తూ భక్తితో అందరి హృదయాలను చైనీస్ భక్తులు కదిలించారు. సోమవారం సాయికుల్వంత్ మందిరంలో చైనా, థాయిలాండ్, సింగపూర్, మలేషియాకు చెందిన భక్తులు శ్రీసత్యసాయిని పల్లకీలో ఊరేగింపుగా తీసుకొచ్చారు. ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జే.రత్నాకర్ దీపాలు, కొవ్వొత్తులను వెలిగించారు. చైనాకు చెందిన డాక్టర్ జూడో మాట్లాడుతూ దైవిక మార్గదర్శకత్వం, సూక్ష్మ పరివర్తన క్షణాలను గుర్తు చేసుకుంటూ... సత్యసాయి అందించిన ప్రేమ, అనురాగాలు, సేవాతత్వాన్ని భక్తులకు వివరించారు. ప్రపంచంలో సర్వమతాలకు నిలయంగా ప్రశాంతినిలయం విరాజిల్లుతోందన్నారు. సాయంత్రం సింగపూర్, మలేషియా భక్తులు సంయుక్తంగా చైనీస్ భక్తిగీతాలను ఆలపించారు. వివిధ దేశాలకు చెందిన భక్తులు రాకతో ప్రశాంతినిలయం కిక్కిరిసిపోయింది.

గీతాలను ఆలపిస్తున్న భక్తులు

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

■ మొదటి రోజు 565 మంది గైర్హాజరు

ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినులను తనిఖీ చేస్తూ..

కొత్తచెరువు, న్యూస్‌టుడే : జిల్లాలోని 42 కేంద్రాల్లో సోమవారం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు పరీక్షకు 565 మంది గైర్హాజరైనట్లు డీఐఈవో చెన్నకేశవ ప్రసాద్ తెలిపారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించమని అధికారుల ప్రకటించడంతో విద్యార్థులు అరగంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవడంతో మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ విద్యార్థులకు తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూ పరీక్షలు నిర్వహించారు. 10621 మందికి గాను 10177 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 444 మంది గైర్హాజరయ్యారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఒకేషనల్ విద్యార్థులకు జీఎఫ్‌సీ పేపర్-1 పరీక్షకు 1469 మందికి గాను 1348 మంది హాజరుకాగా 121 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. జిల్లాలోని కేంద్రాలను డీఐఈవోతో పాటు పరీక్షల మండలి సభ్యులు రామరాజు, ప్రశాంతి, ప్రశాంత్, జిల్లా నోడల్ అధికారి భీముడు నాయక్, ఆరు స్క్వాడ్ బృందాలు తనిఖీ చేశారు.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (సా॥)	సహర్ (ఉ॥)
హిందూపురం	6.30	5.24
కదిరి	6.27	5.20
ధర్మవరం	6.32	5.20

తెల్లనివన్నీ పాలు కాదు

ధనదాహం.. కల్తీమయం

గతేడాది ఫిబ్రవరిలో రాప్తాడు మండలం బండమీదపల్లికి చెందిన రామిరెడ్డి మాల్టో డెక్స్ట్రిన్ అనే పిండి పదార్థంతో నకిలీ పాలు తయారు చేస్తూ విజిలెన్స్ అధికారులకు పట్టుబడ్డాడు. అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేసి ఛార్జిషీట్ దాఖలు చేశారు. ప్రస్తుతం జేసీ కోర్టులో నడుస్తోంది.

ఇటీవల అనంతపురం నగరం బళ్లారి బైపాస్‌లోని ఓ హోటల్‌లో పెరుగును పరీక్షించగా కల్తీ అని తేలింది. జాయింట్ కలెక్టర్ నిర్వాహకులకు జరిమానా విధించారు.

శ్రీకంఠం సర్కిల్‌లో అనుమతులు, రిజిస్ట్రేషన్ లేకుండా లూజ్‌గా పాలు విక్రయిస్తున్నారు. అధికారులు ఇటీవలే నోటీసులు జారీ చేసినా స్పందించని పరిస్థితి.

ఈనాడు, అనంతపురం: పొద్దున్నే పాలు, పాలతో చేసిన టీ, కాఫీ తాగడం చాలామందికి అలవాటు. ఆరోగ్యకరమని పిల్లలకు పాలు తాగిస్తుంటారు. పాలు నాణ్యమైనవైతే నిజంగా మేలే.
● కొందరు అక్రమార్కులు వెన్నశాతం ఎక్కువ రావడానికి నూనె, చిక్కదనం కోసం పిండిపదార్థాలు, నురగ కోసం డిటర్జెంట్, యూరియా కలుపుతూ కల్తీ చేస్తున్నారు. రసాయనాలతో ఏకంగా సింథటిక్ పాలు తయారు చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు.
● 2021 నుంచి ఇప్పటివరకు ఉమ్మడి అనంతపురంలో 57 చోట్ల నుంచి పాలు, పాల ఉత్పత్తుల నమూనాలను పరిశీలించగా.. 11వాటిలో కల్తీ ఉన్నట్లు గుర్తించారు.

ఇలా కనిపెట్టవచ్చు..

★ పాలల్లో కల్తీని గుర్తించే 'మిల్క్ అడల్ట్రేషన్ టెస్టింగ్' కిట్‌లు మార్కెట్లో దొరుకుతున్నాయి. రూ.250 నుంచి రూ.500 వరకు ఉంటున్నాయి.

★ కొందరు పాలలో 20 శాతం వరకు నీరు కలిపి విక్రయిస్తున్నారు. స్వచ్ఛమైన పాలు 0.55 డిగ్రీల వద్ద గడ్డకడతాయి. ఈ ఉష్ణోగ్రత మారిందంటే నీరు కలిపారని అర్థం.

★ ఒక గిన్నెను ఏటవాలుగా ఉంచి దానిపై ఒక చుక్క పాలను వేస్తే కిందకు జారుతుంది. అలా జారిన మార్గంలో గిన్నెపై తెల్లటిధారలా కనిపిస్తే అవి స్వచ్ఛమైన పాలు.

★ చెంచాలో 2-3 మి.లీ పాలను అంతే మొత్తం నీటితో మరగబెట్టి చల్లార్చక అందులో టించర్ అయోడిన్ 5 చుక్కలు వేయాలి. నీలిరంగులోకి మారితే పిండిపదార్థాలు కలిపినట్లు.

★ మెడికల్ షాపుల్లో దొరికే 'యూరియాసే స్ట్రిప్స్'పై పాలు చుక్కలు వేయగానే గీతలు కనిపించాయంటే యూరియా కలిపారని అర్థం.

వైభవం.. కరిబసవేశ్వర రథోత్సవం

ప్రత్యేక అలంకరణలో కరిబసవేశ్వరస్వామి

మడకశిర గ్రామీణం : మండలంలోని ఆమిదాల గొంది గ్రామంలో శ్రీ గురు కరిబసవేశ్వరస్వామి బ్రహ్మ రథోత్సవాన్ని సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు స్వామికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి కొలువుదీర్చారు. భారీగా తరలివచ్చిన భక్తులు రథోత్సవంలో పాల్గొని పులకించిపోయారు

పారదర్శకంగా సమస్యల పరిష్కారం

ఫిర్యాదులు స్వీకరిస్తున్న జేసీ మౌర్యభరద్వాజ్

పుట్టపర్తి, న్యూస్‌టుడే : ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జేసీ మౌర్యభరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో జేసీ, డీఆర్‌ఓ సూర్యనారాయణ రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ నరసయ్యతో కలిసి 311 అర్జీలను స్వీకరించారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కారం చూపాలన్నారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్వర్ణఆంధ్ర-2047 విజన్ ప్రణాళికే లక్ష్యం

స్వర్ణఆంధ్ర-2047 విజన్ ప్రణాళికలో భాగంగా రూపొందించిన నూతన క్యాలెండర్‌ను జేసీ మౌర్యభరద్వాజ్ ఆవిష్కరించారు. సోమవారం కలెక్టరేట్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వర్ణఆంధ్ర 2047 విజన్ ప్రణాళిక గోడపత్రాలను జేసీ, జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. 2047 నాటికి ఏపీని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, ఆ దిశగా జిల్లా యంత్రాంగం, ప్రజలు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. డీఆర్‌ఓ సూర్యనారాయణరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

40 టన్నుల టమాటా కొనుగోలు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: ఈనెల 22న 'ఈనాడు'లో 'టమాటా కొనుగోళ్లు కొన్నాళ్లేనా?' శీర్షికన ప్రచురితమైన కథనంపై మార్కెటింగ్ శాఖ అధికారులు స్పందించారు. సోమవారం ఉదయం కక్కలపల్లి టమాటా మార్కెట్‌ను జిల్లా మార్కెటింగ్ శాఖ ఏడీ రాఘవేంద్రకుమార్, గ్రేడ్-2 కార్యదర్శి రూప్‌కుమార్ సందర్శించారు. సోమవారం మార్కెట్‌లో కిలో రూ.5.50-6.50 చొప్పున టమాటాలు కొనుగోలు చేశారు. చిత్తూరు, శ్రీకాళహస్తి, వైఎస్సార్ కడప, హిందూపురం, జమ్మలమడుగు, నంద్యాల, రాయచోటి, నాయుడుపేట, రాజంపేట, ఎమ్మిగనూరు పట్టణాలకు 4 టన్నుల చొప్పున 40 టన్నులు లారీల్లో పంపామని ఏడీఎం వెల్లడించారు.
● కక్కలపల్లి మార్కెట్‌లో టమాటా ధరలు తగ్గడంతో జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు జిల్లా మార్కెటింగ్ శాఖ 350 టన్నులు కొనుగోలు చేసి ఇతర జిల్లాలకు ఎగుమతి చేసింది. దీనికి సంబంధించి రూ.34,44,035 బకాయి ఉన్నట్లు అధికారులు తెలిపారు. చెల్లింపులు ఆలస్యమవడంతోనే కొనుగోలు చేయలేని పరిస్థితిలో ఉన్నామని ఓ అధికారి చెప్పడం గమనార్హం.

దస్త్రాల్లోనే.. డిజిలక్ష్మి

నెరవేరని ప్రభుత్వ లక్ష్యం

పుట్టపర్తి, న్యూస్‌టుడే : శ్రీసత్యసాయి జిల్లాలో మహిళలకు 'డిజిలక్ష్మి' పథకం అందని ద్రాక్షగా మారింది. డ్వాక్రా మహిళాల్లో అర్హులను ఎంపిక చేసి, వారితో కామన్ డిజిటల్ సేవా కేంద్రాలు నిర్వహించే లక్ష్యంతో సీఎస్‌పీ కేంద్రాలను తెరపైకి తెచ్చారు. ఆచరణలో ఎక్కడా కార్యరూపం దాల్చలేదు.

పుట్టపర్తి మున్సిపాలిటీ కార్యాలయం వద్ద అసంపూర్తిగా పథకం పనులు

అడుగు ముందుకు పడని తీరు

జిల్లా కేంద్రం పుట్టపర్తిలో డిజిలక్ష్మి పథకాన్ని ఏర్పాటు చేయాలని మున్సిపాలిటీ కార్యాలయం వద్ద కేంద్రం ఏర్పాటుకు సిద్ధం చేశారు. తర్వాత ఏకారణం చేతనో కార్యరూపం దాల్చలేదు. మెప్మా ఆధ్వర్యంలో జిల్లాలోని నగర, పురపాలక సంఘాల పరిధిలోని 242 కియోస్క్ సెంటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇంత వరకు బాగానే ఉన్నా నెలలు గడుస్తున్నా ఒక్క కేంద్రం కూడా ప్రారంభించిన దాఖలాలు లేవు. మొదటి విడతలో 46 ప్రాంతాల్లో ఏర్పాటుకు నివేదికలు సిద్ధం చేశారు.

పథకం : డిజిలక్ష్మి
శిక్షణ తీసుకున్న సభ్యుల సంఖ్య : 242
ఉద్దేశం : మహిళలకు ఉపాధి అవకాశాలు (బ్యాంకింగ్, బీమా, పెట్టుబడుల చెల్లింపు, వ్యవసాయం, ఆరోగ్య సేవలు, బస్సు టెక్కెట్ల బుకింగ్, పురపాలిక పన్నుల చెల్లింపులు)

సభ్యులకు శిక్షణ

జిల్లాలోని పలు మున్సిపాలిటీల్లోని 8,423 మెప్మా సంఘాలు ఉండగా, సభ్యులు 84,230 మంది సభ్యులు ఉన్నారు. ఒక్కో స్లమ్ లెవల్ సమాఖ్యల పరిధిలో 300 పేద కుటుంబాలకు ఒక డిజీలక్ష్మి సీఎస్‌పీ కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇప్పటికే 242 మందిని గుర్తించి కియోస్క్‌ల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. వీరికి మెప్మా ఆధ్వర్యంలో బ్యాంకుల ద్వారా రూ..2.50 నుంచి రూ. 3లక్షల వరకు రుణం అందిస్తామని మెప్మా ఇన్‌ఛార్జి పీడీ వాసుదేవారెడ్డి తెలిపారు.

ప్రయోగాత్మక బోధన.. విద్యార్థుల సాధన!

గోరంట్ల, హిందూపురం అర్బన్: కంప్యూటర్ ప్రపంచంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉన్నతంగా రాణించాలన్న లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకెళుతున్నాయి. అందులో భాగమే ప్రధానమంత్రి స్కూల్‌ఆఫ్ రైజింగ్ (పీఎంశ్రీ) పథకం అందుబాటులోకి వచ్చింది. ఈమేరకు బోధన ప్రయోగాత్మకంగా సాగుతోంది. గోరంట్ల మండలంలోని బూదిలి ఉన్నత పాఠశాల పథకం కింద ఎంపికైంది. అప్పటి నుంచి అంచెలంచెలుగా అభివృద్ధి కొనసాగుతోంది. ఇటీవల రసాయన శాస్త్ర విభాగం, పీఏఎల్ (పర్సనలైజ్డ్ అడాప్టివ్ లర్నింగ్) ప్రయోగశాలలు ఏర్పాటయ్యాయి. దీంతో ప్రతి విషయాన్ని విద్యార్థులకు ఉపాధ్యాయులు విభిన్నంగా పాఠాలు బోధిస్తున్నారు. గతంలో ఇంటర్మీడియట్ స్థాయిలో ఉన్న ప్రయోగాత్మక విద్య ఇప్పుడు ఎనిమిదో తరగతి నుంచే ప్రారంభమైనట్లైంది.

● ఇటీవలే పూర్తిస్థాయిలో సామగ్రి సరఫరా చేశారు. దీంతో ఉపాధ్యాయులు రసాయనాలను, వాటి చర్యలను ప్రయోగాత్మకంగా చూపిస్తూ పాఠాలు బోధిస్తున్నారు.

ప్రత్యేకంగా ల్యాబ్

పాఠశాలలో పీఏఎల్ పేరిట కొత్తగా కంప్యూటర్ ప్రయోగశాల ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా 30 ట్యాబ్‌లు సరఫరా అయ్యాయి. పాఠ్యాంశానికి అనుగుణంగా ట్యాబ్‌లో పరీక్ష నిర్వహిస్తారు. విద్యార్థుల సామర్థ్యాల మేరకు ప్రశ్నపత్రాలు ఆన్‌లైన్ ద్వారా వస్తాయి. సరైన సమాధానాలు ఇవ్వనిపక్షంలో వారికి అర్థమయ్యేలా మరో వీడియో వస్తుంది. దాన్ని అర్థం చేసుకుని అడిగిన ప్రశ్నలకు సమాధానాలు రాస్తే మరింత నైపుణ్య ప్రశ్న వస్తుంది. ఇలా సామర్థ్యాన్ని బట్టి ఆన్‌లైన్ పరీక్ష ఉండటంతో విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ ముందుకెళ్తున్నారు.

ప్రయోగాత్మకంగా బోధిస్తున్న ఉపాధ్యాయుడు

అర్థం కాని విషయాన్ని నేర్చుతోంది

-సునీత, ఎనిమిదో తరగతి

ట్యాబ్‌లో పరీక్ష రాస్తున్నందున తెలియని విషయాన్ని ఆన్‌లైన్‌లో తెలుసుకుంటున్నాం. ఏమేరకు నైపుణ్యాలు మెరుగుపరచుకోవాలో అంచనా వేసుకుని.. కష్టపడి చదువుకోవడానికి అవకాశం కలుగుతోంది. ఎంతో ఉపయుక్తంగా ఉంది.

ఆన్‌లైన్ మీద పట్టువస్తోంది

-మోహన్, ఎనిమిదో తరగతి

ఆన్‌లైన్‌లో పరీక్షలు రాస్తున్నందున కొత్త విషయాలు తెలుసుకోగలుగుతున్నాం. మాకు సమాధానం తెలియకపోతే.. ఆ అంశంపై అవగాహన కల్పించడానికి వీడియోలు వస్తాయి. దీంతో సులభంగా అర్థం అవుతోంది.

ఏడిపిస్తారు..

తెల్లారింది.. ఉదయ్ సెల్‌కు మెసేజ్ వచ్చింది. డీపీ (డిస్‌ప్లే పిక్చర్) చూస్తే అమ్మాయి బొమ్మ. పేరు శిల్ప. ఆసక్తిగా ఓపెన్ చేశాడు. హాయ్ అన్నాడు. పరిచయాలు మొదలు.. అభిరుచులన్నీ మెసేజ్ రూపంలోనే వివరించాడు. ముచ్చట్లు, పొగడ్తలు, నవ్వులు.. అన్నీ ఎమోజీలు పెడుతూ చాటింగ్‌తో కానిచ్చేశాడు.

మరుసటి రోజు..

శిల్ప మెచ్చుకోలు కోసం లవ్ సింబల్స్, కాసింత లోతైన డిస్కషన్స్ జరిగాయి. సంభాషణ ముందుకు సాగించేందుకు 'కాల్ మాట్లాడుకుందామా' అని మెసేజ్ పెట్టాడు. 'ఇప్పుడు బిజీ.. ఇంకెప్పుడైనా'.. అని రిప్లై..

వారం గడిచాక..

హలో, హాయ్ నుంచి మొదలైన సంభాషణ బుజ్జి, కన్నా, బంగారం లాంటి పదాలకు చేరింది. ఉదయ్ ప్రవర్తనలోనూ మార్పులు.. శిల్పపై ఇష్టం పెరిగిపోయింది. ముచ్చట్ల మెసేజ్‌లు.. ముద్దుల సింబల్స్ దాకా చేరింది. తన వివరాలను అన్నీ దాచుకోకుండా చెప్పేశాడు. కాస్త ధైర్యం తెచ్చుకొని మనం కలుద్దామా..అని మెసేజ్ పంపాడు. తప్పకుండా.. అంటూ అవతలి నుంచి రిప్లై.. ఇక చూస్కో గాల్లో తేలడం మొదలు పెట్టాడు.

కలవడానికి ముందురోజు..

శిల్ప మాటలు వినాలని ఆరాటం.. ఒకసారి కాల్ చేయనా అన్న మెసేజ్‌కు.. ఎలాగూ రేపు కలుస్తున్నాం కదా.. కళ్లలో కళ్లు పెట్టి మాట్లాడుకుందాం.. అని సమాధానం వచ్చింది. ఉదయ్ ముఖం సిగ్గు మొగ్గలైంది. కుతూహలం రెండింతలైంది.

కలిసే రోజు..

ఉదయ్‌కి కాళ్లు ఆడటం లేదు. బుజ్జీ నాకు నీలం రంగు చీరంటే ఇష్టం.. ఆ రంగు చీర కట్టుకొని వస్తావా.. అని మెసేజ్ టైపు చేస్తుండగా.. అవతలి నుంచి ఠక్కున ఓ మెసేజ్ వచ్చింది. దాన్ని చూసి దంగై పోయాడు. ఊహలు, కలలు వెక్కిరించాయి. ఇంతకీ వచ్చిన రిప్లై ఏంటటే.. బంగారం.. నేను అమ్మాయిని కాదు.. అబ్బాయిని.. అని..

ఆందోళన..

శిల్ప ఆడ మనిషి అనుకొని మొత్తం అకౌంట్ నంబర్లు, ఆధార్ కార్డుతో సహా అన్నీ వివరాలు చెప్పేశా.. జరగరానిదేదైనా జరుగుతుందేమోనన్న బెంగతో సైబర్ పోలీసుల వద్దకు పరిగెత్తాడు..

ఉమ్మడి అనంతపురం జిల్లాలో (అంచనా)
ఫేక్ డీపీలను నమ్మి మోసపోతున్నవారు: సగటున నెలకు 6 నుంచి 10 మంది
వలపు వల పేరుతో : నెలకు సగటున నలుగురు..

– అనంతపురం డెస్క్

కదిరి యువకుడికి గుండెమార్పిడి

● మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో శస్త్రచికిత్స

ధర్మవరం న్యూస్‌టుడే : కదిరికి చెందిన చరణ్ కుమార్‌కు బెంగళూరులోని వైదేహీ ఆసుపత్రిలో గుండెమార్పిడి చేశారు. వైద్యఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్ చొరవతో శస్త్రచికిత్స పూర్తయింది. బ్రెయిన్ డెడ్ అయిన 27 ఏళ్ల యువకుడి గుండెను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు అంగీకరించారు. ఈనెల 21న వైదేహీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ వైద్యులు పరీక్షలు బ్రెయిన్ డెడ్ అయిన యువకుడి నుంచి గుండెను సేకరించి చరణ్‌కుమార్‌కు అమర్చారు. యువకుడు గుండె సమస్యతో హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో మూడు వారాల కిందట చేరాడు. గుండెమార్పిడి చేయాలని అక్కడి వైద్యులు తెలపడంతో కుటుంబ సభ్యులు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కలిసి సమస్యను వివరించారు. ఆయన స్పందించి బెంగళూరు వైదేహీ ఆసుపత్రికి చరణ్‌కుమార్‌ను పంపారు. గుండె శస్త్ర చికిత్స నిపుణుడు డా.దుర్గాప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో చరణ్‌కుమార్‌కు గుండెను విజయవంతంగా మార్చారు. ప్రస్తుతం యువకుడు ఆరోగ్యంగా ఉన్నాడని ధర్మవరంలోని మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్‌బాబు తెలిపారు.

చరణ్ కుమార్

చట్టపరిధిలో సమస్యలకు పరిష్కారం చూపండి

ఫిర్యాదారులతో మాట్లాడుతున్న అదనపు ఎస్పీ అంకితా సురాన

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: వివిధ ప్రాంతాల నుంచి సమస్యల పరిష్కారం కోసం జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చే అర్జీదారుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దు. సకాలంలో చట్టపరిధిలో పరిష్కరించి బాధితులకు భరోసా కల్పించాలని జిల్లా ఏఎస్పీ అంకితా సురాన అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు, భూ, ఆస్తివివాదాలు తదితర ఫిర్యాదులను ఏఎస్పీ స్వీకరించారు. 96 మంది తమ సమస్యలను ఏకరవు పెట్టారు. బాధితుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించిన అదనపు ఎస్పీ... సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్లో మాట్లాడి చట్టపరిధిలో సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సీఐ రెడ్డెప్ప, డీటీఆర్బీ సీఐ లక్ష్మీకాంత్ రెడ్డి, న్యాయ సలహాదారు సాయినాథరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రగతి మార్గానికి ఉన్నతి..

● రాష్ట్రస్థాయిలో అనంత తృతీయ స్థానం

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: వెనుకబడిన కుటుంబాలకు ఉన్నతి నిధులు ఉన్నతమైన మార్గంగా మారాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ మహిళా సంఘాల్లోని సభ్యులకు ఉన్నతి, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు నేరుగా వారికే వినియోగించి వెనుకబడిన కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయి. వైకాపా హయాంలో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన సబ్ ప్లాన్ నిధులను కూడా పక్కదారి పట్టించడంతో ఆ నిధులు నేరుగా వారికి దక్కకుండా పోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేటాయించిన నిధులు వారికే వినియోగించే విధంగా గత ఆర్థిక సంవత్సరం నుంచే ప్రారంభించడంతో ఆ ఫలాలు తాజాగా కన్పిస్తున్నాయి.

భయం నుంచి భరోసా దిశగా- - గంగమ్మ, రాయంపల్లి

రాయదుర్గం మండలం రాయంపల్లికి చెందిన గంగమ్మ 40 సెంట్లలో నర్సరీ పెట్టారు. వివిధ రకాల కూరగాయలకు సంబంధించి రైతులకు ఒక్కో మొక్క 40 పైసలు చొప్పున విక్రయిస్తారు. ఈలెక్కన 5 లక్షల మొక్కలు వస్తాయి. 8 నెలలపాటు నర్సరీ పెట్టి.. అన్ని ఖర్చులు పోయి కనీసం రూ. 1.50 లక్షలు ఆదాయం పొందుతున్నారు. గతంలో చాలా ఇబ్బందులు పడేవాళ్లం. వాటికి తట్టుకోలేక పిల్లల చదువులు మాన్పించాం. తర్వాత అరుంధతి సంఘంతోపాటు ఉన్నతి ద్వారా రూ.2.50 లక్షల రుణం పొంది భయం లేకుండా జీవనం సాగిస్తున్నాం

రుణఫలం..

లక్ష్యసాధన : ఉన్నతి పథకం ద్వారా అనంతపురం జిల్లా లక్ష్యాన్ని అధిగమించింది. కేటాయించిన వాటి కంటే సెర్ప్ నుంచి ఇంకా అదనంగా నిధులను అందించి రాష్ట్రంలో అనంతపురం జిల్లా మూడో స్థానంలో నిలిచింది.

రుణాలు : గ్రామాల్లో ఆయా ప్రాంతాలకు అనువైన వాటిని ఎంపిక చేసుకుంటే సంఘం నుంచి ఇచ్చే రుణాలతోపాటు రూ.50 వేల నుంచి లక్షవరకు ఉన్నతి పథకం ద్వారా వడ్డీ లేని రుణాలు అందించారు.

వ్యాపారాలు : నర్సరీలు, హోటళ్లు, అంగళ్లు, చిరుధాన్యాలు, పిండిమిషన్లు, జ్యూస్ దుకాణాలు, షామియానా, పూల వ్యాపారం, దుస్తుల వ్యాపారం, గుజిరీ యూనిట్లు అందజేశారు.

● అనంతపురం జిల్లాలో అత్యధికంగా రుణాలు పొందిన నియోజకవర్గం: **శింగనమల (731 మంది మహిళలు)**

● శ్రీసత్యసాయి జిల్లాకు రూ.14.90 కోట్లు 3,081 మందికి ఇవ్వాలని లక్ష్యాన్ని నిర్దేశించగా ఇప్పటిదాకా రూ.8.47 కోట్లు 1156 మందికి రుణాలు ఇచ్చి రాష్ట్రంలో 14వ స్థానంలో నిలిచింది.

అందం.. ఆహ్లాదం

ఆస్వాదించే మనసుండాలి గానీ ప్రతి దృశ్యంలోనూ రమణీయం దాగి ఉంటుందనే మాట ఒక్కోసారి నిజమేనని అనిపిస్తుంది. గతంలో ఎండిన శింగనమల చెరువు, బోడి కొండలతో కళావిహీనంగా కనిపించిన పరిస్థితి. కాలం మారింది. అభివృద్ధికి బాటలు పడ్డాయి. చెరువు నిండింది. కొండలు పచ్చగా మారాయి. ఈ అందం మరింత పెరిగేలా పక్కనే గాలి మరలు తోడయ్యాయి. మొత్తంగా ఆహ్లాదకర దృశ్యం ఆవిష్కృతం అయింది. **- ఈనాడు అనంతపురం**



(c) eenadu

న్యాయపర సమస్యల్లో పేదలకు అండ

- అర్జీ రూపంలో అందిస్తే పరిష్కారం
- 'ఈనాడు-మీతోడు'లో డీఎల్ఎస్ఏ కార్యదర్శి ఎన్.రాజశేఖర్

అనంతపురం (మూడోరోడ్డు), న్యూస్‌టుడే: మహిళలు, దివ్యాంగులు, విపత్తులతో నష్టపోయిన బాధితులు, రూ.3 లక్షల్లోపు వార్షికాదాయం కలిగిన పౌరులందరికీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ(డీఎల్ఎస్ఏ) అండగా ఉంటుందని ఆ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఎన్.రాజశేఖర్ తెలిపారు. ఆయన సోమవారం 'ఈనాడు-మీతోడు' కార్యక్రమంలో భాగంగా పాఠకులు అడిగిన న్యాయ సందేహాలకు సంస్థ నుంచి ఎలా సాయం పొందవచ్చో వివరించారు. జిల్లా కేంద్రంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థతో పాటు ఉమ్మడి జిల్లాలోని ప్రతి కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవాధికార సంస్థ(ఎంఎల్ఎస్ఏ)లు అందుబాటులో ఉన్నాయన్నారు. బాధితులు తెల్ల కాగితంపై సమస్య రాసి, అర్జీ రూపంలో అందించాలన్నారు. ఇరు వర్గాలను హాజరుపరిచి రాజీ మార్గంలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం పాఠకులు అడిగిన సందేహాలకు తగు సూచనలు ఇచ్చారు.

ఫోన్‌లో సమస్య వింటున్న రాజశేఖర్

? ఇసుక అక్రమ రవాణా కేసు 14 మందిపై ఉంది. ఇందులో కొందరు నిందితులు కోర్టుకు రావడం లేదు. మా కేసు పరిష్కారంలో జాప్యం జరుగుతోంది. లోక్ అదాలత్‌లో పరిష్కారానికి అవకాశం ఉందా.
-సుబ్బరాయుడు, బుక్కరాయసముద్రం

✔ తరచూ కోర్టుకు హాజరవుతున్న నిందితులు లోక్ అదాలత్‌కు అర్జీ పెట్టుకోండి. మిగతా నిందితులను కేసు నుంచి విభజించి మీకు పరిష్కార మార్గాన్ని చూపుతారు. జరిమానా చెల్లించి కేసు నుంచి విముక్తి చేసుకోవచ్చు.

? నా కుమారుడు విద్యుత్తు శాఖలో లైన్‌మెన్‌గా ఎంపికయ్యాడు. నియామకంపై కోర్టులో కేసు పెండింగ్‌లో ఉందన్నారు. కోర్టు నుంచి తీర్పు వచ్చినా ఉద్యోగం ఇవ్వలేదు. -అంజినయ్య, గుంతకల్లు

✔ కోర్టు తీర్పు ప్రతులతో పాటు మీ కుమారుడు ఎంపికైన రికార్డులను తీసుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో సంప్రదిస్తే వాటిని పరిశీలిస్తాం.

? నేను ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలో రుణం తీసుకున్నా. చెల్లించాల్సిన దాని కన్న రూ.30 వేలు అదనంగా కలిపి ఇవ్వాలంటూ నా వాట్సాప్‌నకు నోటీసులు పంపారు. అంతేగాకుండా రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎదుట హాజరు కావాలని ఆదేశించారు. పరిష్కార మార్గం ఉందా?
- లక్ష్మీనారాయణ, రాయదుర్గం

✔ మీరు రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించడండి. పరిష్కారం కాకపోతే అర్జీ రూపంలో రాయదుర్గంలోని మండల న్యాయ సేవాధికార సంస్థలో ఫిర్యాదు చేయండి. ఫైనాన్స్ ప్రతినిధులను పిలిపించి పరిష్కారానికి కృషి చేస్తారు.

? 2004లో ఓ పేద మహిళకు ప్రభుత్వం 3 సెంట్ల ఇంటి స్థలం కేటాయించింది. ఈ భూమి పట్టాను భర్త కుదవ బెట్టాడు. దానిపై కొనుగోలు చేసిన వ్యక్తులు అగ్రిమెంటు రాసుకున్నారు. ఆమెకు న్యాయం జరుగుతుందా.
- చెన్నారెడ్డి, పెద్దపప్పూరు

✔ ప్రభుత్వ పట్టాపై అగ్రిమెంటు చెల్లదు. మీరు ఆ మహిళతో తాడిపత్రి మండల న్యాయ సేవాధికార సంస్థలో ఓ అర్జీ ఇవ్వండి. రెవెన్యూ అధికారులకు నోటీసులు పంపి, మరో పట్టా మంజూరుకు కృషి చేస్తారు.

? అన్నదమ్ముల మధ్య ఆస్తి వివాదం. మా సోదరుడు ఒకరికి అసైన్డ్ భూమి కేటాయించాం. మిగిలిన ఇద్దరం కలిసి రిజిస్ట్రేషన్ భూమి పంచుకున్నాం. అసైన్డ్ భూమి తీసుకున్న సోదరుడు తనకు భాగ పరిష్కారాల్లో వాటా ఇవ్వలేదని కోర్టుకు వెళ్లాడు.
- వెంకటేశ్, మానేపల్లి, శ్రీసత్యసాయి జిల్లా

✔ మీ వివాదం కోర్టులో ఉంది కాబట్టి మార్చి 14న జరిగే లోక్ అదాలత్‌లో రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చు. సోదరులు మాట్లాడుకొని సంబంధిత లోక్ అదాలత్‌కు అర్జీ పెట్టుకుంటే పరిష్కారానికి కృషి చేస్తాం.

? నేను ఓ ఆలయ అర్చకుడిని. కొన్నేళ్లుగా పూజలు చేస్తున్నా. ఆ గుడికి వ్యవసాయ భూమి ఉంది. గతంలో మేమే ఆ భూమిని సాగు చేసుకునే వారం. దానికి పట్టాలు చేసుకోవాలని రెవెన్యూ అధికారులు నోటీసులు పంపారు. అప్పట్లో మా పెద్దలకు తెలియకపోవడంతో చేసుకోలేదు. ప్రస్తుతం ఆ భూమిని కబ్జా చేయడానికి కొందరు యత్నిస్తున్నారు. -రామచంద్రస్వామి, హిందూపురం

✔ మీరు హిందూపురం మండల న్యాయసేవాధికార సంస్థకు మీ వద్దనున్న రికార్డులతో పాటు అర్జీ అందజేయండి. అక్కడ న్యాయమూర్తి రెవెన్యూ అధికారులకు నోటీసులు పంపి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారు.

? మా పొలం రస్తా కోసం ఎనిమిదిమంది రైతులం కలిసి భూమి కొనుగోలు చేశాం. అదే మార్గంలో మరో (9వ) రైతు ఉన్నాడు. ఆయన మరో మార్గంలో రస్తా కొనుగోలు చేశాడు. ప్రస్తుతం మా రస్తాలోనే వెళుతున్నాడు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశాం. స్టేషన్‌లో పంచాయతీ చేసి మా రస్తా వాడుతున్నందుకు 9వ రైతు డబ్బు చెల్లించాలని చెప్పారు. ఇప్పటివరకు ఆయన డబ్బు ఇవ్వలేదు. -వెంకటేశులు, గుంతకల్లు

✔ మీరు భూమి కొనుగోలు రికార్డులతో పాటు గుంతకల్లు మండల న్యాయ సేవాధికార సంస్థలో ఫిర్యాదు చేయండి. మార్చి 14న నిర్వహించే లోక్ అదాలత్‌లో పరిష్కరిస్తారు.

? ప్రభుత్వం 3 సెంట్ల స్థలం ఇంటి కోసం కేటాయించింది. ప్రస్తుతం సరిహద్దు సమస్య తలెత్తింది.
- మంజునాథ్, మడకశిర, బాలకృష్ణ, కళ్యాణదుర్గం

✔ మీ సమస్యను తెల్లకాగితంపై రాసి మీ సమీప కోర్టులో ఉన్న మండల సేవాధికార సంస్థలో అందజేయండి.

లేపాక్షి చిత్ర, శిల్పకళా సౌందర్యం అద్భుతం

ఆలయ చరిత్రను తెలుసుకుంటున్న భారత ప్రభుత్వ సహాయ కార్యదర్శి సచ్చిదానంద ప్రసాద్, తదితరులు

లేపాక్షి, న్యూస్‌టుడే: లేపాక్షి దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి ఆలయంలోని పురాతన చిత్ర, శిల్పకళా సౌందర్యం ఎంతో అద్భుతంగా ఉందని భారత ప్రభుత్వ సహాయ కార్యదర్శి (పీఎంశ్రీ పాఠశాలల పరిశీలనకు వచ్చిన కేంద్ర బృందం సభ్యులు) సచ్చిదానంద ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ఆయన స్థానిక ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు స్వాగతం పలికారు. ఆలయంలోని చారిత్రక నిర్మాణాలు, వేలాడేస్తంభం, సీతమ్మపాదం, ఏడు శిరస్సుల నాగేంద్రుడు, ఏకశిలా నంది విగ్రహం, తదితర ఆలయ చరిత్రను వివరించారు. వీరభద్రస్వామి, దుర్గాదేవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం అర్చకులు సత్కరించి తీర్థ, ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఆయన వెంట అనంతపురం, సత్యసాయి జిల్లా విద్యాధికారులు ప్రసాద్‌బాబు, కిష్టప్ప, తహసీల్దార్ సౌజన్యలక్ష్మి, ఎంఈవోలు నాగరాజునాయక్, కుల్లాయప్ప, ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.

లేగ దూడలు.. సంరక్షణ పద్ధతులు

రైతేరాజు

"బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: పాడి రైతులు తగిన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా లేగదూడలను సంరక్షించుకోవచ్చని కొర్రపాడు పశువైద్యాధికారి డాక్టర్ గోవిందరాజులు తెలిపారు. వేసవిలో లేగదూడలను సంరక్షించుకునే పద్ధతులను ఆయన ఈ కింది విధంగా వివరించారు."

ఆరోగ్యవంతమైన లేగదూడలు

తీసుకోవాల్సిన జాగ్రత్తలివిగో!

- పాడిరైతులు అధిక పాలదిగుబడి ఇచ్చే గిర్, సహివాల్, రెడ్‌సింధీ, జెర్సీ రకం లేగదూడలను సంరక్షించుకుంటే భవిష్యత్తులో ఆశించిన లాభాలు వస్తాయి.
- లేగ దూడలు పుట్టిన వెంటనే రైతులు ముక్కు, నోరు శుభ్రం చేయడంతో పాటు, పరిశుభ్రమైన కత్తెరతో బొడ్డును 3 అంగులాల దూరం ఉంచి కత్తిరించాలి. ఇన్ఫెక్షన్ కాకుండా టించర్ పూయాలి.
- ముర్రు పాలను లేగదూడలకు తాపించడం వల్ల రోగ నిరోధకశక్తి పెరుగుతుంది. మూడు నెలల పాటు పాలు తాపించి, తర్వాత కొద్దికొద్దిగా గడ్డి, దాణా అలవాటు చేయాలి.
- దూడకు నట్టల నివారణ మందులు ఆరు నెలల పాటు, ప్రతి నెలా క్రమం తప్పకుండా వేయించాలి. పెద్ద పశువులకు దూరంగా దూడలను కట్టివేయాలి.
- వేసవిలో వడదెబ్బ తగలకుండా చెట్లకింద, పశువుల పాకలో దూడలు ఉంచాలి. తగినంత నీరు తాపించాలి. పశువుల పాక చుట్టూ గోనెసంచులు కట్టి నీరు పెట్టాలి. తద్వారా వేసవి తాపం తగ్గుతుంది.
- గాలికుంటువ్యాధి, జబ్బవాపు, గొంతువాపు, బ్రూసెల్లోసిస్ టీకాలు పశువైద్యాధికారిని సంప్రదించి వేయించాలి.

కళింగర.. రాబడి తనివితీరా!

ముదిగుబ్బ, న్యూస్‌టుడే : ముదిగుబ్బ మండలంలోని రామస్వామితండాకు చెందిన రైతు లక్ష్మానాయక్ కళింగర పంట సాగు చేసి అధిక లాభాలు గడించారు. గతేడాది నవంబరులో మూడు ఎకరాల్లో పంట సాగు చేశారు. ముందుగా ఐదు మడకలతో దున్నించి రోటావేటర్‌తో భూమిని చదును చేయించారు. అనంతపురంలోని ఓ ఫర్టిలైజర్ దుకాణంలో సుప్రీత్ రకానికి చెందిన కళింగర విత్తనాలు 500 గ్రాములున్న ప్యాకెట్ రూ.1,320తో 25 ప్యాకెట్లు కొనుగోలు చేశారు. బోదులు తోలించి మల్చింగ్‌షీట్ ఏర్పాటు చేసి బిందుసేద్యం పద్ధతిలో సాగుచేశారు. బోదుల మధ్యమూడున్నర అడుగు, మొక్కల మధ్య ఒకటిన్నర అడుగు దూరంతో మొక్కలు నాటించారు.


కళింగర దిగుబడి


రైతు లక్ష్మానాయక్

తెగుళ్లను నివారిస్తూ...

మొక్క నాటినప్పటి నుంచి దిగుబడి కోసేవరకు పంటలో వైరస్, కొమ్మచీలడం, డౌనీ, బూడిద తెగుళ్ల వ్యాపించాయి. మొదటి దశలోనే గుర్తించి ప్లెసివా, మెరీవియన్ మందులు పిచికారీ చేసి, కవాచ్ మందును డ్రిప్పు ద్వారా వదిలారు. విడతలవారీగా మందులు పిచికారీ చేయడంతో తెగుళ్లను కట్టడి చేశారు.

- తోట మధ్యలో బంతిపూలు సాగుచేయడంతో తెగుళ్ల తక్కువగా వ్యాపించాయని రైతు చెబుతున్నారు. విత్తనం కొనుగోలు, సేద్యం, కూలీ ఖర్చులన్నీ కలిపి రూ.2లక్షలు పెట్టుబడి పెట్టారు.

75 రోజులకు కోత: ఎరువులు, మందులు బాగా వినియోగించడంతో పంట దిగుబడి బాగొచ్చింది. ఫిబ్రవరి మొదటి వారంలో కోత కోయగా 32 టన్నులు, రెండో కోతలో 14 టన్నులు దిగుబడి వచ్చింది. విజయవాడకు చెందిన వ్యాపారులకు ముదిగుబ్బలోనే టన్ను రూ.10,500తో విక్రయించారు. అందులో పెట్టుబడి ఖర్చులు పోయి రూ.2.83లక్షలు లాభం మిగిలింది.

సమస్య - సమాధానం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న పంట సాగు ఎక్కువగా ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో చీడపీడల నుంచి పంటను రక్షించుకోవాలని కళ్యాణదుర్గం కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త **చంద్రాయుడు** చరవాణి : 7702544492 నంబరుకు ఫోన్ చేసి పంటకు సంబంధించి సలహాలు, సూచనలు పొందవచ్చు.

సమస్య: మొక్కజొన్నకు టార్సికం ఆకుఎండు తెగులు ఆశించింది. నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి.
- నరసింహులు, జానంపల్లి

సమాధానం: ప్రస్తుతం మొక్కజొన్న పంట ఆకులపై పొడవుగా, కోలాకారపు బూడిద, గోధుమ రంగు మచ్చలు కనిపిస్తాయి. నివారణకు మాంకోజెబ్ 2.5 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి.

సమస్య: మొక్కజొన్నలో కాండం తొలుచు పురుగు ఎక్కువగా కనిపిస్తోంది. పంటను ఎలా రక్షించుకోవాలి.- గోవిందప్ప, ఆవులెన్న

సమాధానం: 10-20 రోజుల పంట కాలానికి క్లోరాంట్రా నీలిప్రోల్ 20 ఎస్‌సీ 0.3 మి.లీ లీటరు నీటిలో కలిపి పంటకు పిచికారీ చేయాలి. 20-30 పంట కాలమైతే కార్బోపిరాన్ 3జీ గుళికలు ఎకరానికి 3 కిలోలు పంట ఆకుల సుడుల్లో వేయాలి.

వర్షాలు రాక ముందే మేల్కొందాం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే : వర్షాలు కురవక ముందే ముందస్తు భూసంరక్షణ పాటించాలని ప్రకృతి వ్యవసాయం ఉమ్మడి జిల్లా ప్రాజెక్టు మేనేజరు లక్ష్మానాయక్ సూచిస్తున్నారు. ఆయన ఆదేశాలతో సీనియర్ ప్రోగ్రాం అధికారి నవీన్, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ శిక్షకులు శివశంకర్ స్థానిక వ్యవసాయ క్షేత్రాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

భూసంరక్షణ విధానాలు: చెరువు మట్టి, బూడిద, బీజాంమృతంలో తగినన్ని నీళ్లు కలుపుకొని విత్తన గుళికలు తయారు చేసుకోవాలి. ఈ విధానంతో తయారు చేసిన గుళికలు ఘనజీవామృతం పొడితో పాటు పొలాల్లో వేసుకోవాలి. తద్వారా భూమి ఆరోగ్యంగా ఉంటుంది.

ఉపయోగాలివిగో..

భూసంరక్షణ విధానాలు పాటించడం వల్ల భూమిలో విత్తే విత్తనాలకు చీమల బెడద నుంచి రక్షణ కవచంగా ఉంటుంది. 10 శాతం తేమ శాతాన్ని పెంపొందిస్తుంది. రెండు నెలల వరకు విత్తనాలు భూమిలోనే నిల్వ ఉంటాయి. తక్కువ వర్షపాతం నమోదైనా పంటలు దెబ్బతినవు. ఆతర్వాత వర్షాలు పడితే పంట నాణ్యతగా ఉంటూ దిగుబడులు బాగా వస్తాయి. దీనికి తోడు రైతుకు వ్యవసాయ పెట్టుబడులు తగ్గుతాయి.

విత్తన గుళికలు తయారు చేసే విధానాన్ని చూపుతున్న శిక్షకులు

నత్రజని వాడకంలో జాగ్రత్త

చిట్కా

శింగనమల, న్యూస్‌టుడే : వరిలో సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటిస్తే నాణ్యతతో కూడిన దిగుబడులు సాధించవచ్చని శింగనమల వ్యవసాయధికారి అన్వేష్ కూమార్ తెలిపారు. వరిలో ఎరువుల యాజమాన్యం పాటించాలన్నారు. రబీ సీజన్‌లో ఎకరాకు నత్రజని 48 కిలోలు, 24 కిలోల పోటాషియం అవసరం ఉంటుంది. 48 కిలోల నత్రజని మూడు దఫాలుగా సమానంగా ఇవ్వాల్సి ఉంటుంది. నత్రజని వాడకంలో సమతుల్యతను విస్మరించరాదు.

మొండి బకాయిల వసూలుకే ఓటీఎస్

మాట్లాడుతున్న ఏడీసీసీ బ్యాంకు ఛైర్మన్ ఎం.కేశవరెడ్డి

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: మొండి బకాయిల వసూలుకు ఏకకాల రుణ పరిష్కార పథకం (ఓటీఎస్) ఏకైక మార్గమని ఏడీసీసీ బ్యాంకు అధ్యక్షుడు ఎం.కేశవరెడ్డి తెలిపారు. ఈ పథకాన్ని వచ్చే జూన్ వరకు అమలు చేస్తామని, రైతులను చైతన్యవంతులను చేసి బకాయిలు వసూలు చేయాల్సిన బాధ్యత సొసైటీలపై ఉందన్నారు. ఆయన సోమవారం సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఓటీఎస్ ద్వారా 50 శాతం బకాయిలు మాఫీ చేస్తామని, రుణం చెల్లించలేని రైతు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొన్ని సొసైటీల్లో పాలకవర్గాలకు సమాచారం లేకుండా అప్పు ఇస్తున్నారని, వారిపై కఠినచర్యలు తీసుకోవాలని గుంతకల్లు సొసైటీ ఛైర్మన్ మస్తానప్ప డిమాండ్ చేశారు. బ్యాంకు ఉద్యోగుల్లో కొందరు తప్పులు చేస్తుండటంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఛైర్మన్ కేశవరెడ్డి హామీ ఇచ్చారు. సొసైటీల్లో ఎదురవుతున్న సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. నాబార్డు పథకాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పలువురు కోరారు. అనంతరం 2026-27 బడ్జెట్ ప్రతిపాదనలను సభ్యులు ఆమోదించారు. సమావేశంలో బ్యాంకు సీఈఓ సురేఖరాణి, రెండు జిల్లాల డీసీఓలు అరుణకుమారి, కృష్ణానాయక్ పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షల్లో 12 మంది డిబార్

ఎస్కేయూ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో జరుగుతున్న మొదటి సెమిస్టర్ పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతున్న 12 మంది విద్యార్థులు డిబార్ అయ్యారు. అనంతపురంలోని శ్రీచైతన్య డిగ్రీ కళాశాలలో ముగ్గురు, ఎస్ఎల్ఎన్ కళాశాలలో ఆరుగురు, గుత్తి ఎమ్ఎస్ నుంచి ఒకరు, ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇద్దరు డిబార్ అయినట్లు పరీక్షల విభాగం సంచాలకుడు ఆచార్య జీవీ రమణ తెలిపారు.

ఫార్మసీ పరీక్షా ఫలితాలు విడుదల

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూలో పరిధిలో నిర్వహించిన బీఫార్మసీ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. తృతీయ ఏడాది మొదటి సెమిస్టర్ రెగ్యులర్, సప్లిమెంటరీ, రెండో సంవత్సరం ఆర్15, ఆర్19 పరీక్షా ఫలితాలను వీసీ, రిజిస్ట్రార్ ఆదేశాల మేరకు పరీక్షల విభాగం అధికారులు నాగప్రసాద్‌నాయుడు, శివకుమార్, శారద, శ్రీధర్, అంకారావు విడుదల చేశారు.

సురక్షిత ప్రయాణానికి ఓఎంఎస్ : డీఆర్ఎం

గుంతకల్లు, న్యూస్‌టుడే: రైల్వే ప్రయాణికుల సురక్షిత ప్రయాణానికి ఉపయోగపడే ఓసిలేషన్ మానిటరింగ్ సిస్టం (ఓఎంఎస్) కంప్యూటర్‌ను పూర్తిస్థాయిలో వినియోగించాలని డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, ఏడీఆర్ఎం సుధాకర్ వెల్లడించారు. డివిజన్ కోసం రూ. 35 లక్షలతో కొన్న కంప్యూటర్‌ను సోమవారం రైల్వే జంక్షన్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైల్వే లైన్ల పటిష్ఠతతో పాటు రైళ్లు లైన్లలో వెళ్లే సమయంలో బోగీలు కిందకు, పైకి, పక్కకు ఎంత కదులుతాయో ఈ పరికరం రికార్డు చేసి వివరాలను అధికారులకు అందజేస్తుందని తెలిపారు. ఇంజినీరింగ్ సిబ్బంది ఒక బోగీలో ఈ పరికరాన్ని ఉంచి ట్రాక్‌లను పరిశీలిస్తారన్నారు. లైన్ల పరిస్థితి సక్రమంగా లేదని కంప్యూటర్ ఇచ్చిన రికార్డులో ఉంటే విషయాన్ని సంబంధిత అధికారులకు అప్పగించి లోపాలను సరిదిద్దుతామన్నారు.

ఓఎంఎస్‌ను ప్రారంభిస్తున్న డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, ఏడీఆర్ఎం సుధాకర్ తదితరులు

ప్రయాణికుల సురక్షిత ప్రయాణం రైల్వేలైన్లపై ఆధారపడి ఉందని తెలిపారు. దీన్ని గుంతకల్లు డివిజన్‌లో సమర్థంగా వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో కోఆర్డినేషన్ శ్రీనివాస్, సీనియర్ డీఓఎం శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'పారదర్శకంగా మద్యం దుకాణాల కేటాయింపు'

పుట్టపర్తి, న్యూస్‌టుడే: జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ నిబంధనల ప్రకారం అత్యంత పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని జేసీ మౌర్యభరద్వాజ్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లో జేసీ ఆధ్వర్యంలో మద్యం దుకాణాలు లాటరీ ప్రక్రియను నిర్వహించారు. మద్యం దుకాణాల కేటాయింపు అత్యంత పారదర్శకంగా జరిగిందని తెలిపారు. సీకేపల్లి దుకాణానికి ఒకే దరఖాస్తు రావడంతో సదరు వ్యక్తికి కేటాయించామన్నారు. ఎక్సైజ్ జిల్లా ఉప అధికారి నరసింహులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నడిపించి.. న్యాయస్థానానికి తీసుకెళ్లి

కదిరి పట్టణం, తనకల్లు, న్యూస్‌టుడే : ప్రధాన పట్టణాల్లో తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా చేసుకుని వివిధ ప్రాంతాల్లో చోరీకి పాల్పడటం, మహిళను కత్తితో బెదిరించి, భయభ్రాంతులకు గురిచేసిన నిందితుడిని తనకల్లు పోలీసులు నడిరోడ్డుపై నడిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. చేతికి బేడీలు వేసి కాళ్లకు చెప్పులు లేకుండా కదిరి ఆర్టీసీ బస్టాండు నుంచి కోర్టు వరకు రోడ్డుపై నడిపించుకుంటూ తీసుకెళ్లారు. కదిరి గ్రామీణ సీఐ నాగేంద్ర ఆయా వివరాలు వెల్లడించారు. నందిగానిపల్లికి చెందిన పసుపులేటి సాయికుమార్ అనంతపురం, అన్నమయ్య, కడప జిల్లాలోని పట్టణాల్లో చోరీలు చేస్తూ జులాయిగా తిరిగేవాడు. నిందితుడిపై నమోదైన కేసుల వివరాలను అదేగ్రామానికి చెందిన ప్రభాకర్‌రెడ్డి సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారన్న కోపంతో గతేడాది డిసెంబర్ 31న వాళ్ల ఇంటి వద్దకు వెళ్లిన సదరు యువకుడి పిన్నిని బూతులు తిట్టాడు. ఎందుకు తిడుతున్నావని ప్రశ్నించిన ఆమెపై కత్తితో దాడికి యత్నించాడు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు సాయికుమార్‌ను అరెస్టు చేశారు. నిందితుడిపై వివిధ పోలీస్ స్టేషన్లలో 28కిపైగా కేసులు నమోదైనట్లు సీఐ నాగేంద్ర తెలిపారు. నిందితుడి ప్రవర్తన మార్పు రావాలన్న ఉద్దేశంతోనే కదిరిలోని ప్రధాన రహదారుల మీదుగా చెప్పులులేకుండా నడిపించుకుంటూ న్యాయస్థానానికి తీసుకెళ్లినట్లు తనకల్లు ఎస్సై దిలీప్‌కుమార్ తెలిపారు.

కదిరిలో నిందితుడిని రోడ్డుపై నడిపిస్తున్న పోలీసులు

కాటీ కోటేశ్వర ఆలయంలో చోరీ

బత్తలపల్లి న్యూస్‌టుడే : బత్తలపల్లి సమీపంలోని కాటీ కోటేశ్వర ఆలయంలో దుండగులు పడి హుండీని పగలగొట్టి డబ్బులు, బంగారం ఎత్తుకెళ్లారు. ఆదివారం రాత్రి గుర్తు తెలియని ఐదుగురు దుండగులు ఆలయంలోకి చొరబడి అక్కడ ఉన్న హుండీని పగలకొట్టి అందులో ఉన్న రూ.80 వేల నగదు. 3 గ్రాముల బంగారాన్ని ఎత్తుకెళ్లారు. ఉదయం ఆలయం వద్దకు వెళ్లి పూజారి గమనించి పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం పోలీసులు అక్కడికి చేరుకొని పరిశీలించారు. ఆలయ సీసీ ఫుటేజీలను పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు.

అరెస్టు పేరుతో బెదిరింపులు

- కేసు కట్టకుండా ఉండేందుకు బేరసారాలు
- ఏసీబీకి చిక్కిన అవినీతి పోలీసులు

అనిల్‌కుమార్ (ఎస్సై), ఎస్సై రమణ (సీఐ)

సింహాద్రిపురం, న్యూస్‌టుడే: చోరీకి పాల్పడిన దొంగను వదిలేశారు. కాసులు రాబట్టుకోవడంపై దృష్టి పెట్టారు. అరెస్టు పేరుతో వేరొకరిని బెదిరింపులకు గురిచేశారు. ... కుడు బ్రహ్మం విక్రయించినట్లు తెలుసుకున్నారు.

- సింహాద్రిపురం ఎస్సై అనిల్‌కుమార్, పులివెందుల గ్రామీణ సీఐ ...

నిందితుడికి పది నెలల జైలు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనం చోరీ కేసు నిందితుడు పఠాన్ షాహిద్‌ఖాన్ అలియాస్ షాహిద్‌కు కదిరి న్యాయస్థానం సోమవారం పదినెలల జైలుశిక్ష, ఐదువందల జరిమానా విధించినట్లు ...

విద్యుదాఘాతంతో మెకానిక్ దుర్మరణం

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరంలోని కేతిరెడ్డి కాలనీలో ఆదివారం రాత్రి రైలు కిందపడి పశ్చిమ్‌బంగాల్‌కు చెందిన దేబామండల్(19) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. సోమవారం మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు హిందూపురం రైల్వే పోలీసులకు సమాచారమిచ్చారు. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ ఎర్రిస్వామి అక్కడికి చేరుకుని యువకుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రైల్వే పనులు చేసేందుకు పశ్చిమ్‌బంగాల్ రాష్ట్రంలోని ముదిరాబాద్ జిల్లా అజీమ్‌గంజుకి చెందిన దేవామండల్ ధర్మవరం వచ్చాడు. మద్యానికి బానిసై ఆదివారం రాత్రి మద్యం తాగేందుకు ఫోన్‌పే చేయాలని స్వగ్రామంలో ఉన్న తల్లికి ఫోన్ చేశాడు. డబ్బు పంపలేదని మనస్తాపానికిగురైన యువకుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడని హెడ్‌కానిస్టేబుల్ ఎర్రిస్వామి తెలిపారు.

పట్టాలపై గుర్తు తెలియని మృతదేహం

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కొత్తచెరువు రైల్వే సొరంగం సమీపంలో రైలు పట్టాల మధ్యలో గుర్తుతెలియని మృతదేహం ఆచూకీ లభించింది. రైలు లోకో పైలెట్ అందించిన సమాచారం మేరకు హిందూపురం రైల్వే జమేదారు ఎర్రిస్వామి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. 45 నుంచి 50 ఏళ్ల మధ్య వయసు ఉన్న మృతుడి దగ్గర ఎలాంటి ఆధారాలు లభించలేదని తెలిపారు. గుర్తుతెలియని మృతదేహాన్ని పెనుకొండ శవపరీక్ష కేంద్రానికి తరలించామన్నారు. మృతుడిని వివరాలు తెలిసిన వారు సమాచారం అందించి దర్యాప్తునకు సహకరించాలని రైల్వే పోలీసులు విజ్ఞప్తి చేశారు.

బావిలో పడి ఒకరి మృతి

రొద్దం, న్యూస్‌టుడే : మండలంలోని బొక్సంపల్లి గ్రామానికి చెందిన మారుతి (40)అనే గొర్రెల కాపరికి మూర్ఛవ్యాధి రావడంతో ప్రమాదవశాత్తు సమీపంలోని ఓ వ్యవసాయ బావిలో పడి మృతిచెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ...

EENADU Classifieds
BUSINESS SERVICES
BUSINESS OFFER
PLOT FOR SALE
JOBS
గమనిక

హిందూపురం
•హిందూపురం •పెనుకొండ •మడకశిర

పనులకు బిల్లులు ఇప్పించాలని వినతి

జేసీకి వినతి ఇస్తున్న గోరంట్ల మండల సర్పంచులు

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో 2025 జూన్ నుంచి చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు మంజూరు కాలేదని పరిశీలించి న్యాయం చేయాలని సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికలో సంయుక్త కలెక్టర్ మౌర్యభరద్వాజ్‌కు మండల సర్పంచులు వినతి అందజేశారు. ఆర్థిక సంవత్సరంలో మంజూరైన మొదటి విడత 15వ ఆర్థిక సంఘం నిధుల్లో కేవలం 40 శాతం ఇచ్చారని, రెండోవిడతలో విడుదలైన రూ.80లక్షల నిధుల్లో ఒక్కపైసా ఇవ్వలేదని ఫిర్యాదు చేశారు.

ఘనంగా జలధి ఉత్సవం

గుడిబండ, న్యూస్‌టుడే: మండలంలోని జమ్మలబండలో శ్రీ కొల్లాపురమ్మ అమ్మవారికి సోమవారం గ్రామస్థులు జలధి మహోత్సవం నిర్వహించారు. అమ్మవారిని చెరువు వద్దకు ఊరేగింపుగా తీసుకువెళ్లి అక్కడ జలిమ తవ్వి ఆ నీటితో అభిషేకం చేశారు. అనంతరం అమ్మవారిని అలంకరించి వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

అలంకరణలో కొల్లాపురమ్మ

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: తంబాళహట్టిలో కాలువలు లేక రోడ్డుపై మురుగు ప్రవహిస్తోంది. **- చిత్తప్ప**
సమాధానం: ప్రతిపాదనలు పంపాం. నిధులు రాగానే కాలువల పనులు చేపడతాం. **- తిప్పేస్వామి, సర్పంచి, హేమావతి**

సమస్య: హేమావతి నుంచి కే.శివరం వెళ్లే రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరిగి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. **- రామచంద్ర**
సమాధానం: ఉపాధిహామీ పథకం కింద కంపచెట్లు తొలగిస్తాం. **-శివన్న, ఏపీవో**

సమస్య: కల్లురొప్పం బీసీ కాలనీలో వీధి దీపాలు లేక అంధకారం నెలకొంది. **- మంజునాథ్**
సమాధానం: వెంటనే ఏర్పాటు చేస్తాం. **- లక్ష్మీనారాయణ, సర్పంచి, రాళ్లపల్లి**

సమస్య: వడ్రహట్టి, ఎంఎస్ తండా రోడ్డు గుంతలమయమైంది. **- దుర్గప్ప**
సమాధానం: మట్టిని తోలి చదును చేస్తాం. **-సాయికుమార్, మండల ఇంజినీరు, గుడిబండ**

–న్యూస్‌టుడే, అమరాపురం, గుడిబండ

సమస్య: మార్కండేయనగర్‌లో నెలరోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. -బషీర్
సమాధానం: పరిశీలించి చర్యలు తీసుకొంటాం. **- తిప్పన్న, మున్సిపల్ విద్యుత్తు సూపర్‌వైజర్, హిందూపురం**

–న్యూస్‌టుడే, హిందూపురం సాంస్కృతికం

సమస్యలు పరిష్కారం

గుడిబండ: మండలంలో నెలకొన్న వివిధ సమస్యలను 'ఈనాడు'లో మేమున్నాం..మీకుతోడుగా శీర్షికన ప్రచురించగా బాధ్యులు స్పందించారు. కరికెర బీసీ కాలనీలో సర్పంచి గౌరమ్మ, కల్లురొప్పంలో సర్పంచి లక్ష్మీనారాయణ, మేకలగట్టులో సర్పంచి కవిత వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. ఎస్.రాయాపురం ఎస్సీ కాలనీలో రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగును సర్పంచి రాధమ్మ హరితరాయబారులతో తొలగింపజేశారు. పూజారిపల్లిలోని కుళాయిలకు బిరడాలు బిగించి నీటి వృధాను సర్పంచి కవిత అరికట్టారు. కురుబరపల్లి ఇందిరమ్మ కాలనీలో పంచాయతీ కార్యదర్శి అమరీశ్ కుళాయిలకు నీరు సరఫరా చేసి తాగునీటి సమస్య తీర్చారు. దీంతో ప్రజలు స్పందించిన బాధ్యులకు, 'ఈనాడు'కు కృతజ్ఞతలు తెలిపారు.

హిందూపురం సాంస్కృతికం: పట్టణంలోని పట్టుగూళ్ల మార్కెట్ నుంచి ఆర్టీసీ కాలనీలో ఉన్న మురుగు కాలువలోని వ్యర్థాలను శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ పారిశుద్ధ్య కార్మికుల చేత శుభ్రం చేయించి, బ్లీచింగ్ చల్లించారు.

సామాజిక తనిఖీలు సక్రమమేనా?

పందిపర్తిలో రైతుతో కలిసి గొర్రెల షెడ్డుకు కొలతలు సరిచూస్తున్న డీఆర్పీ నరసింహమూర్తి

సోమందేపల్లి, పరిగి, న్యూస్‌టుడే: అన్ని మండలాల్లోనూ కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ఉపాధిహామీ పనుల్లో జవాబుదారీతనం పెంచాలనే ప్రధాన లక్ష్యంతో ప్రతి ఏటా సామాజిక తనిఖీలు నిర్వహిస్తోంది. గతంలో కొందరు సహాయకులతో కలిసి ఒక డీఆర్పీ పనులను పరిశీలించి, వాటికి కొలతలు వేసి సరిచూసేవారు. ప్రస్తుతం ఒక మండలానికి కేవలం ముగ్గురు డీఆర్పీలతోనే సామాజిక తనిఖీలు చేయిస్తున్నారు. ఈ విషయం ఎవరికీ సమాచారం లేకుండా గుట్టుగా సాగిస్తుండటంతో ఉపాధి పనులపై తనిఖీలు పకడ్బందీగా ముందుకు సాగడం లేదనే అనుమానాలు పలువురు కూలీలు, ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.

ముగ్గురు డీఆర్పీలతోనే సరిపెట్టారు

రూ.13 కోట్ల పనులపై తనిఖీలు

పెనుకొండ నియోజకవర్గంలోని పరిగి మండలంలో రూ.9 కోట్లు, సోమందేపల్లి మండలంలో రూ.4 కోట్ల నిధులతో 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు ఉపాధి హామీ పనులతో పాటు గోకులం షెడ్లు, పంచాయతీరాజ్ విభాగంలో సిమెంటు రహదారులు, మురుగు కాలువలు వంటి అనేక రకాల నిర్మాణాలు, పనులు చేపట్టారు. ఈ పనులపై నెల రోజులుగా పరిగి మండలంలో డీఆర్పీలు నరసింహమూర్తి, రామ్‌తులసి, రెండు రోజులుగా జయశంకర్ తనిఖీలు చేపడుతున్నారు. ఇక సోమందేపల్లికి పది రోజులుగా డీఆర్పీ సురేంద్రరెడ్డిని, మూడు రోజుల కిందట నరసింహమూర్తిని పంపించారు. మరొకరు ఎప్పుడొస్తారో మరి..?. ముగ్గురు డీఆర్పీలను కూడా ఒకేసారి పంపించడం లేదు.

గతంలో సహాయకులు సైతం..

గతేడాది వరకు ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీలకు స్వతంత్రమైన సంస్థగా ఉన్న వీఎస్ఏ (విలేజ్ సోషియల్ ఆడిట్ అసిస్టెంట్లు) ఎంపిక చేసి ఒక డీఆర్పీతో కలిసి తమకు కేటాయించిన గ్రామ పంచాయతీలకు అధికారులు పంపించేవారు. ప్రస్తుతం డీఆర్పీ ఒక్కరినే ఒక్కో గ్రామ పంచాయతీకి పంపిస్తుండటంతో ఆయనే రికార్డులు చూసి, రైతు లేక ఇతరుల సహాయంతో టేపుతో కొలతలు తీసి, వివరాలు నమోదు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

కొనసాగుతున్న తనిఖీలు

-అప్పస్వామినాయుడు, సోమశేఖర్‌రెడ్డి, ఏపీవోలు

రెండు మండలాల్లోను డీఆర్పీలు పనులను సక్రమంగా తనిఖీలు చేస్తున్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డీఆర్పీలు ఒక్కరే పనులను పరిశీలిస్తున్నారు. ఇందుకు ఆయా రైతుల సహాయం తీసుకొంటున్నారు. వారి ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసికెళ్తున్నారు.

జీవనోపాధికి వాషింగ్ మిషన్ల అందజేత

వాషింగ్ మిషన్లను అందజేస్తున్న భాజపా నాయకులు

రొద్దం, న్యూస్‌టుడే : విశ్వకర్మ యోజన కింద జీవనోపాధి కోసం రొద్దం మండలానికి చెందిన 33 మంది రజక మహిళలకు సోమవారం వాషింగ్ మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా భాజపా జిల్లా కార్యదర్శి వేణుగోపాల్ మాట్లాడుతూ గతంలో వీరికి శిక్షణ ఇచ్చారని, బ్యాంకు రుణంతో వారి జీవనోపాధికి ఉపయోగపడేలా వాషింగ్ మిషన్లు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో భాజపా మండల కన్వీనర్ పవన్, జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి తొగట రవిశంకర్, ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి పాల్గొన్నారు.

ఆరు ధోబీఘాట్ల మంజూరు

గోరంట్ల, పెనుకొండ, న్యూస్‌టుడే: పెనుకొండ నియోజకవర్గంలోని అయిదు మండలాలకు ఆరు ధోబీ ఘాట్లు మంజూరయ్యాయి. ఒక్కో నిర్మాణానికి రూ.10లక్షల ప్రకారం మొత్తం రూ.60లక్షలు నిధులు మంజూరైనట్లు స్థానిక నాయకులు, పంచాయతీరాజ్ శాఖాధికారులు పేర్కొన్నారు. నిర్మాణాలు ప్రారంభించడానికి ఏర్పాట్లు చకాచకా జరుగుతున్నాయి. ఒకగది, బోరు, నీటితొట్టెలు, ఇతరత్ర అవసరమైన పనులు చేయాల్సి ఉంటుంది. అన్ని మండలాల్లో రజక సామాజిక వర్గీయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మండలం	మంజూరైన గ్రామం
గోరంట్ల	మందలపల్లి
పరిగి	కొడిగేనహళ్లి
పరిగి	శ్రీరంగరాజుపల్లి
రొద్దం	గౌరాజుపల్లి
పెనుకొండ	మరువపల్లి
సోమందేపల్లి	సోమందేపల్లి

కనీస వేతనం చెల్లించాలని అంగన్‌వాడీల దీక్ష

పెనుకొండలోని ఐసీడీఎస్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న సీఐటీయూ, అంగన్‌వాడీలు

పెనుకొండ, న్యూస్‌టుడే: సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. సోమవారం పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 1810మినీ కేంద్రాలను ప్రధాన కేంద్రాలుగా మార్చాలని, వేతనంతో కూడిన వైద్య సెలవులివ్వాలని, అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

సోమందేపల్లి: అంగన్‌వాడీల సమ్మెకాలపు ఒప్పందాల జీవోలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి, అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు రెండు రోజుల రిలే నిరాహార దీక్షలను సోమవారం ఉదయం స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట ప్రారంభించారు. దీక్షకు వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఎం నాయకులు పెద్దన్న, మాబు, వెంకటేశులు, రవి సంఘీభావం తెలియజేశారు.

మాట్లాడుతున్న డీన్ సరోజినిదేవి

విద్యార్థి దశలోనే సేవాభావం అలవరచుకోవాలి

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: చదువుకునే దశ నుంచే విద్యార్థులు సమాజసేవను అలవరచుకోవాలని వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల డీన్ సరోజినీదేవి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని మెళవాయి గ్రామంలో జాతీయసేవా పథకం ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. వికసిత్‌భారత్ విజన్ 2047కు విద్యార్థులు తమ వంతుగా సహకారం అందించాలన్నారు. వారం రోజుల పాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచేత గ్రామంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి రంగనాథ్, ఎంఈఓ నరసింహమూర్తి, ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ పీఓలు మురళీకృష్ణ, మంజుళ, సుమతి, విజయ్, ప్రశాంతి, జ్యోతి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

భూమి పూజలో పాల్గొన్న తెదేపా నాయకులు

లేపాక్షి, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెదేపా సీనియర్ నాయకుడు నాగరాజు పేర్కొన్నారు. కంచిసముద్రం పంచాయతీ మద్దిపిలో సోమవారం రూ.50లక్షలతో నిర్మించే కల్వర్టు పనులకు ఆయన భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరు దశాబ్దాలుగా గ్రామంలో చెరువు నిండి మరువ పారితే రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. విషయాన్ని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఆయన నిధులు మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్‌గౌడ్, శ్రీరామిరెడ్డి, అంజి, రవి, హరినాథ్, తిప్పిరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బడి చెంత.. మురుగు చింత

మల్లిన మడుగు ప్రాథమిక పాఠశాల ముందు భాగంలో కాలువలోని మురుగు కదలకుండా నిలిచింది. ప్లాస్టిక్ వ్యర్థాలు మట్టితో కాలువ పూడుకుపోవడంతో దోమలు ఎక్కువై ఈప్రాంతాన ఉన్న ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై ఉప ఎంపీడీవో సుధాకర్‌ను వివరణ కోరగా కాలువలను వెంటనే శుభ్రం చేయిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, రొళ్ల**

నీరుండాల్సింది.. కట్టెలున్నాయి!

ఈ. ఈచిలెడ్డి గ్రామంలో పశువుల నీటితొట్టెకు నీరు నింపకపోవడంతో నిరుపయోగంగా మారింది. స్థానికులు కట్టెలు, కొబ్బరి మట్టలు వేసుకునేందుకు ఉపయోగిస్తున్నారు. తొట్టెను శుభ్రపరచి నీరు నింపి పశువుల దాహం తీర్చాలని రైతులు కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి మాట్లాడుతూ శుభ్రం చేయించి నీరు నింపుతామని తెలిపారు.

- న్యూస్‌టుడే, మడకశిర గ్రామీణం

నిర్మించినా నిరుపయోగమే..!

పైడేటి వద్ద పరిగి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన బహుళ ప్రయోజన సౌకర్య గోదాము రెండేళ్లుగా నిరుపయోగంగా ఉంది. వాడుకలోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై పరిగి ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు చెన్నకృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా జిల్లా అధికారులతో మాట్లాడి వాడుకలోకి తీసుకొస్తానని తెలిపారు.

- న్యూస్‌టుడే, పరిగి

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

పరిగి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చిన్నపల్లిలో సోమవారం ఆర్థిక అక్షరాస్యతపై ఆర్‌బీఐ, సీఎఫ్ఎల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. పరిగి ఎస్సై రంగడుయాదవ్, కెనరా బ్యాంకు మేనేజర్ విజయభాస్కర్‌లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక భద్రత పథకాలైన పీఎంఎస్‌బీవై, పీఎంజేజేబీవై, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పరిగి సీఎఫ్ఎల్ కౌన్సిలర్ వై.రమేశ్ మాట్లాడుతూ రూపే కార్డు కలిగి ఉన్నవారికి ప్రమాద బీమా కింద రూ.2లక్షలు వస్తుందన్నారు. సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కొల్లయ్య, మోహన్‌కుమార్, జనసేన మండల కన్వీనర్ సురేష్ పాల్గొన్నారు.

హిందూస్తాన్ క్రికెట్ జట్టు విజయం

రమేశ్‌కు మెడల్ అందజేస్తున్న నిర్వాహకులు

సోమందేపల్లి, న్యూస్‌టుడే: స్థానిక స్నేహలతానగర్ సమీపంలోని మైదానంలో సోమవారం జరిగిన ఫ్రెండ్స్ క్రికెట్ పోటీల్లో హిందూస్తాన్ జట్టు విజయం సాధించింది. మొదట ఈ జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 116 పరుగులు చేయగా.. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన డార్లింగ్ బాయ్స్ జట్టు 9 ఓవర్లలో 61 పరుగులకే ఆలౌట్ అయి ఓటమి పాలైనట్లు నిర్వాహకులు ముబారక్, షాషావలి తెలిపారు. చక్కని ఆటతీరును ప్రదర్శించిన క్రికెటర్ వేణును వారు అభినందించారు.

వ్యవసాయ అనుబంధ రంగాలకు నిధులు కేటాయించాలి

చిలమత్తూరు: వ్యవసాయ అనుబంధ రంగాలకు పది శాతం నిధులు కేటాయించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరెడ్డి, సీపీఐ పట్టణ కార్యదర్శి దాదాపీర్ సోమవారం వినతిపత్రం అందజేశారు. నరసింహప్ప, వలి, నాగరాజు, తిప్పన్నా, తదితరులు పాల్గొన్నారు.

పంట మార్పిడితో పెరగనున్న భూసారం

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: ఏడాది పొడవునా నేలలో వివిధ రకాల పంటలు సాగుచేయడం వలన భూసారం పెరుగుతుందని ఎంటీ రమేశ్ పేర్కొన్నారు. ఈ.రామగిరి గ్రామంలో రైతు ధనలక్ష్మి తన ఎకరా పొలంలో సోమవారం కంది, సజ్జ, ఆముదం, అలసంద, అనుములు, బయోడైవర్సిటీ విత్తనాలను ఘన జీవామృతంతో కలిపి సాగు చేశారు. స్థానిక రైతులతో నవధాన్యాల సాగుతో కలిగే ప్రయోజనాలపై వివరించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరుపుదాం

సమావేశమైన ఆలయ కమిటీ సభ్యులు

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీరామనవమి వేడుకల ఏర్పాట్ల విషయమై సోమవారం రాత్రి ముద్దిరెడ్డిపల్లి పాతూరులోని శ్రీరుక్మిణీపాండురంగస్వామి ఆలయ కమిటీ సభ్యులు సమావేశమయ్యారు. మూడు రోజుల పాటు జరిగే కల్యాణోత్సవ కార్యక్రమాలు ఎలా జరుపుకోవాలనే అంశాలపై చర్చించారు. మార్చి 27న శ్రీసీతారామ కల్యాణోత్సవాన్ని ఘనంగా జరుపుకొందామంటూ కమిటీ తీర్మానించింది. గౌరవాధ్యక్షుడు మద్దన జయరాములు, ప్రతినిధులు సురువు రామాంజినేయులు, చింతా రామాంజినేయులు, పామిశెట్టి గోపాల్, మనోహర్, విజయభాస్కర్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే రహదారి పనులను వేగవంతం చేయండి

పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: రైల్వే రహదారి పనులను ప్రజలకు ఇబ్బందులు లేకుండా వేగవంతం చేయాలని మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని రైల్వేరోడ్డులో జరుగుతున్న పనులను మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్, కమిషనర్ మల్లికార్జున, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డా.సురేంద్ర, బాలాజిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కోసం ఇటీవల విడుదలైన రూ.92.50కోట్ల పనులలో భాగంగా రైల్వే రోడ్డు 70అడుగులతో రెండో విడతలో భాగంగా విస్తరణ పనులు పూర్తి చేసి, పల్లా రెసిడెన్సీ నుంచి బాలాజి సర్కిల్ వరకు నూతన రహదారి నిర్మాణ పనులను చేపడుతున్నామన్నారు. త్వరలో నిర్మాణ పనులు పూర్తి చేశామని తెలిపారు. దీని వల్ల ప్రజలకు చాలా సౌకర్యవంతంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈఈ మదన్‌కుమార్, ఏఈ జనార్దన్, తెదేపా పట్టణాధ్యక్షుడు వెంకటేశ్, కౌన్సిలర్లు సతీశ్‌కుమార్, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

బైరేకుంట(చిలమత్తూరు), న్యూస్‌టుడే: మండలంలోని బైరేకుంట డివి అండ్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 220 మంది విద్యార్థులకు గాను 210 మంది పరీక్షలను రాశారు. సీఎస్ చంద్రశేఖర్, డీవో రమేశ్ పరీక్షలు పర్యవేక్షణ చేశారు.

నూతన కౌలు చట్టం తీసుకురావాలి

లేపాక్షి, న్యూస్‌టుడే: ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలు ముగిసే లోపు నూతన కౌలు చట్టం తీసుకురావాలని సీపీఐ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వారు జూనియర్ సహాయకులు పురుషోత్తంరెడ్డిని కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు.

చిత్తశుద్ధితో పనిచేస్తే క్షయ నిర్మూలన సాధ్యం

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పనిచేస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేస్తే క్షయ నిర్మూలన సాధ్యమవుతుందని లెప్రసీ, టీబీ జిల్లా అధికారి డా.అనుపమ సూచించారు. మండలంలోని చౌళూరులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించి వందరోజుల సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. తర్వాత ఆశ కార్యకర్తలు, సీహెచ్‌వో, ఏఎన్ఎంలకు శిక్షణ ఇచ్చారు. 2030 నాటికి నియంత్రణ చేయాలని పేర్కొన్నారు. డీఎల్‌టీవో సిబ్బంది మల్లికార్జున, రవి, పీహెచ్‌పీ వైద్యాధికారి చంద్రశేఖర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారులకు నాణ్యమైన భోజనం అందించండి

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: చిన్నారులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. సోమవారం డీబీ కాలనీలో బాలిక సదన్‌ను పీడీఎస్‌యూ, వైఎస్ఆర్ఎస్‌యూ, ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘాల నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదన్‌లో 21మంది చిన్నారులు చదువుకొంటున్నారని, సొంత భవనాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. చిన్నారులు ఉంటున్న సదన్‌కు అవసరమైన నీరును మున్సిపల్ సిబ్బంది అందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల నాయకులు కదిరీష్, బాబావలి, భరత్‌చంద్రలు పాల్గొన్నారు.

వెళ్లేవారు సరే.. వచ్చేవారేరి?

గోరంట్ల మండలంలో అధికారుల కొరత

తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరీక్షిస్తున్న ప్రజలు

మండలం: గోరంట్ల
గ్రామాలు: 112
జనాభా: 85వేలకు పైగా
పంచాయతీలు: 20
సచివాలయాలు: 20

గోరంట్ల, న్యూస్‌టుడే: పెద్దమండలం, అధిక జనాభా, ఉద్యోగ భారం, రాజకీయ ఒత్తిళ్లు కారణమేదైనా కాని ఏశాఖకు సంబంధించిన ఉద్యోగైనా గోరంట్ల మండలానికి రావాలంటే భయపడుతున్నారు. అది ప్రజలకు శాపంగా మారింది. బదిలీ, దీర్ఘకాలిక సెలవు, పదవీ విరమణతో ఖాళీ అయిన ఉద్యోగి సీటు భర్తీచేయాలంటే ఉన్నత ఉద్యోగులకు తలకుమించిన భారంగా మారింది. ప్రజా సమస్యలతో ముడిపడిఉన్న శాఖల్లో అధికారుల కొరత ఏళ్లుగా కొనసాగుతున్నా పాలకులు, అధికారులు ఏమీ చేయలేని పరిస్థితి కొనసాగుతోంది. కార్యాలయాల వారీగా ఒకసారి పరిశీలిస్తే పరిస్థితి అవగతం అవుతుంది.

ఎంపీడీవో కార్యాలయం

- పరిపాలనాధికారి (ఏవో), డిప్యూటీ ఎంపీడీవో (గ్రామపంచాయతీల), జూనియర్ సహాయకుడు, కరావులపల్లితండా, గడ్డంతండా, మల్లాపల్లి పంచాయతీ కార్యదర్శులు, ఆఫీసు సబార్డినేట్ పోస్టులు రెండు ఖాళీగా ఉన్నాయి. చేసిన పనులకు సకాలంలో బిల్లులు కాలేదని సర్పంచులు ఆందోళన చేస్తూనే ఉన్నారు.

తహసీల్దార్ కార్యాలయం

- తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, సీనియర్ సహాయకులు, సీఎస్‌డీఎస్, ఆర్ఎస్‌డీడీ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, గంగంపల్లి, వానవోలు, మందలపల్లి, వడిగేపల్లి, గోరంట్లలో రెండు వీఆర్వో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పూర్తి అదనపు బాధ్యతలతో తహసీల్దార్‌ను నియమించారు. పరిస్థితిని స్వయంగా జిల్లా కలెక్టర్ ఇటీవల తనిఖీ చేసిన సందర్భంగా గుర్తించారు.

★ పశుసంవర్ధక శాఖ ఏడీ శ్రీనివాసరావు ఆరునెలల క్రితం బదిలీపై వెళ్లారు. ఇంతవరకు రెగ్యులర్ అధికారి రాకపోవడంతో మండలంలోని వానవోలులో పనిచేసే వైద్యాధికారికి బాధ్యతలు అప్పగించారు

★ మండల వ్యవసాయాధికారి మునికృష్ణ ఆరు నెలల క్రితం బదిలీపై వెళ్లారు. ఇప్పటివరకు ఎవరిని నియమించలేదు. నల్లమాడ మండలం నుంచి ఇన్‌ఛార్జిగా నియమించారు. ★ పరిస్థితి ఇలా ఉండగా గోరంట్ల మండల పంచాయతీరాజ్ శాఖ ఏఈ వరప్రసాద్‌కు అదనంగా ఓబుళదేవరచెరువు, చిలమత్తూరు, లేపాక్షి మండలాలు ఇన్‌ఛార్జి ఇచ్చారు. అంటే ఆయన ముగ్గురు డీఈఈల పరిధిలో పనిచేయాల్సిన పరిస్థితి.

సీఈవోకు వినతి పంపాం

- కమలాబాయి, ఎంపీడీవో, గోరంట్ల

ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది కొరత వాస్తవమే. పరిస్థితి చాలా ఇబ్బందిగా ఉంది. విషయాన్ని రాతపూర్వకంగా సీఈవో దృష్టికి తీసుకెళ్లాం.

కాంగ్రెస్ వైఖరిపై భాజపా నిరసన

అంబేడ్కర్‌కూడలిలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న భాజపా శ్రేణులు

పెనుకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని అంబేడ్కర్ కూడలిలో భాజపా శ్రేణుల ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ కూడలి నుంచి అంబేడ్కర్ కూడలి వరకు భాజపా శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశం గర్వపడే విధంగా పీఎం నరేంద్రమోదీ నాయకత్వంలో గ్లోబల్ ఏఐ సమిట్ నిర్వహించగా, దేశ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా కాంగ్రెస్ నాయకులు, రాహుల్‌గాంధీ చిల్లర వేషాలు వేశారని యువమోర్చా నాయకులు తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి ఉదయ్‌కుమార్, అధికార ప్రతినిధి రవితేజరెడ్డి, నాయకులు బిల్లుకుల్లాయప్ప, అమర్‌దేవేంద్ర, రామకృష్ణ, హనుమంతు, రామాంజినేయులు, పలువురు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

DRAFT PAPER PUBLICATION
IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE AND J.M.F.C. AT SIRA
FDP No. 3/2021

1. Smt. Sumangalamma and anr ..Petitioners

V/s

1. G.S.Malleshappa and Others ..Respondents

R.6 (C) Eranna, S/o Late Bhadranna - Late Jayamma, Aged about 52 years, R/at Valase Village, Amarapura Mandal, Sri Sathyasai Dist, A.P.

COURT SUMMONS / NOTICE

The above petitioner have filed this petition for enforcement of the preliminary decree passed in O.S. No. 27/2017 on the file of the Prl. Senior Civil Judge and J.M.F.C. at Sira. The Petitioner has made you as a parties in this petition as you are the legal heirs of the deceased respondent no-6 Smt. Jayamma. Hence take this NOTICE and appear before this Hon'ble Court at 11:00 "O" clock, on 28-03-2026 you may appear either in persons or through your advocate on the said date and time to file OBJECTIONS failing which the court will be declare / exparte.

Given under my hand and seal of this Court of 16-02-2026

Order of this Court
Shirasthedar, Senior Civil Judge and JMFC at Sira

R.Ravikumar, B.A., L.L.B.
Advocate for Petitioners, Sira

(c) eenadu

పుట్టపర్తి
•పుట్టపర్తి •ధర్మవరం • కదిరి •రాప్తాడు

పోటీల్లో బహుమతులు సాధించిన ధర్మవరం విద్యార్థులు

నృత్యాలు అదరహో!

ధర్మవరం న్యూస్‌టుడే: ధర్మవరానికి చెందిన వినోద్ డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు మదనపల్లిలో 23న నిర్వహించిన జిల్లా స్థాయి కళా తరంగిణి సంగీత నృత్య పోటీల్లో బహుమతులు సాధించారు. జూనియర్ గ్రూప్ కేటగిరిలో ప్రథమ బహుమతి, జూనియర్ డ్యూయెట్ కేటగిరిలో ప్రథమ బహుమతి సాధించారు. జూనియర్ డ్యూయెట్ కేటగిరిలో తన్మయిరెడ్డి, సాయి తన్విత ప్రథమ బహుమతి సాధించారని కళా తరంగిణి సంస్థ నిర్వాహకుడు రాజేష్‌బాబు తెలిపారు.

సమస్యలకు పరిష్కారం చూపడమే లక్ష్యం

ధర్మవరం న్యూస్‌టుడే: ధర్మవరం ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పిర్యాదు వేదికలో ఆర్డీవో మహేష్ వినతులను స్వీకరించారు. ధర్మవరం మండలం బడన్నపల్లికి చెందిన రైతులు 40 ఎకరాలు సంబంధించి భూములు ఆన్‌లైన్‌లో నమోదు కాలేదని, సమస్యను పరిష్కరించాలని ఆర్డీవోకు విన్నవించారు. 11 వినతులు అందినట్లు ఆర్డీవో మహేష్ తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను సత్వరం పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆర్డీవో పేర్కొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న ఆర్డీవో మహేష్

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న పరిటాల శ్రీరామ్

ధర్మవరం న్యూస్‌టుడే : ధర్మవరం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో సోమవారం సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పంపిణీ చేశారు. 20 మంది లబ్ధిదారులకు రూ.15లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ 20నెలల వ్యవధిలో 304 కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులను తెప్పించి అందజేశామన్నారు. పేద కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం పడకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎం సహాయనిధి ద్వారా సాయం అందిస్తున్నారన్నారు. రాష్ట్ర విత్త నాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కమతం కాటమయ్య, నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జి మహేష్ చౌదరి, తెదేపా పట్టణాధ్యక్షుడు పరిశే సుధాకర్, తెదేపా నాయకులు ఫణికుమార్, సంధా రాఘవ, కేశగాళ్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

'జూడో క్రీడాకారిణికి అండగా ఉంటా'

ధర్మవరం పట్టణం: పట్టణ జూడో క్రీడాకారిణి గవ్వల సంధ్యాకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ భరోసా కల్పించారు. సోమవారం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో పరిటాల శ్రీరామ్ జూడో యువ సంధ్యాను పిలిపించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయి జూడో పోటీల్లో యువసంధ్యా రాణించడం అభినందనీయమన్నారు. తెదేపా నాయకులు రాఘవ, పురుషోత్తం, కోచ్ ఇనాయత్ బాషా పాల్గొన్నారు.

రైల్వే ఉపరితల వంతెనకు సొబగులు

నూతన దారి నిర్మాణానికి రూ.50 లక్షలు

బాగుపడనున్న రైల్వే ఉపరితల వంతెన

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే : ధర్మవరంలోని పోతుకుంట రైల్వే ఉపరితల వంతెన(ఆర్‌వోబీ)పై ఉన్న దారి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.50 లక్షలు మంజూరు చేసింది. పట్టణ కళాశాల సర్కిల్ నుంచి పోతుకుంటలోని ఆంజనేయస్వామి గుడి దగ్గర వరకు 800 మీటర్లు ఉన్న రైల్వే ఉపరితల వంతెనపై కొత్తగా సాంకేతికతను జోడించి నిర్మాణాన్ని చేపట్టాలని ర.భ. శాఖాధికారులు నిర్ణయించారు. 2018లో అప్పటి తెదేపా హయాంలో రూ.33 కోట్లతో పోతుకుంట రైల్వే ఉపరితల వంతెనను నిర్మించారు. ఈ దారిపై పట్టణ వాసులతోపాటు, పలు గ్రామాలకు చెందిన ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. తొమ్మిదేళ్ల కిందట నిర్మించిన వంతెన దారిలో అక్కడక్కడ గోతులు పడి ప్రమాదకరంగా తయారైంది. వంతెన దారిపై ఉన్న గోతులను గుర్తించక పలువురు వాహన చోదకులకు వేగాన్ని నియంత్రించుకోలేక కిందపడి గాయపడ్డారు.

వైకాపా ప్రభుత్వంలో నిర్లక్ష్యం

2019లో వైకాపా అధికారంలోకి వచ్చిన వెంటనే గోతుల దారికి మరమ్మతులు చేపట్టాలని ప్రజల నుంచి వినతులు ఇచ్చినా నాయకులు పట్టించుకోలేదు. పలుమార్లు మరమ్మతులకు ప్రతిపాదనలు పంపిన నిధులు రాక ప్రజలు అవస్థలు పడుతూనే ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దారులను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. దీంతో ప్రజలకు అత్యవసర దారుల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసింది.

సాంకేతిక పరిజ్ఞానంతో పనులు

రైల్వే ఉపరితల వంతెన దారిలో జాతీయ రహదారుల్లో(ఎన్‌హెచ్) నిర్మించే విధంగా అస్పాల్ట్ కెమికల్‌ను వాడి మిల్లర్ మిక్సింగ్ రోడ్డును వేసేలా అధికారులు ప్రణాళికను రూపొందించారు. ఈ మిక్సింగ్ రోడ్డును వేసిన తరువాత రెండు లేయర్లతో తారురోడ్డు నిర్మిస్తారు. భవిష్యత్తులో గుంతలు పడే అవకాశం ఉండదు. దీనిపై ర.భ.శా డీఈ నాగపుల్లారావుతో మాట్లాడగా రోడ్డు నిర్మాణానికి టెండర్ ప్రక్రియ కూడా పూర్తయిందని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య : మున్సిపాలిటీ పరిధిలోని కర్ణాటక నాగేపల్లి గంగమ్మ గుడి పరిసర ప్రాంతాల్లోని మురుగునీరు వీధుల్లో ప్రవహిస్తోంది. కాలువలను శుభ్రం చేసి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాం. - గంగరాజు, సాయిలత, కర్ణాటక నాగేపల్లి

పరిష్కారం: సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరిస్తాం. -శివయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్, పుట్టపర్తి మున్సిపాలిటీ

– న్యూస్‌టుడే, పుట్టపర్తి పట్టణం

జనసేన బలోపేతానికి కృషి

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: జనసేన పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడమే లక్ష్యంగా జనసేన ఉద్యమి సభ్యత్వం కొనసాగాలని ఆపార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి భైరవప్రసాద్ విజ్ఞప్తి చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో క్రియాశీలక కార్యకర్తల సమావేశం జరిగింది. పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యతను గుర్తుచేశారు. పార్టీకోసం పనిచేసే కార్యకర్తకు అనుకోని ప్రమాదం సంభవిస్తే ఆ కుటుంబానికి అండగా ఉండేలా రూ.5లక్షల ప్రమాదబీమా, గాయపడిన వారికి వైద్యఖర్చుల కోసం జనసేన ఉద్యమి ఉపయోగపడుతుందన్నారు. ఈసమావేశంలో నాయకులు శివకుమార్, చలపతి, లక్ష్మణ్, అనూరాధ అన్నిమండలాల కన్వీనర్లు, వీరమహిళలు పాల్గొన్నారు.

సేవాతత్పరుడు సంత్ గాడ్గే బాబా

మాట్లాడుతున్న భాజపా జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్

ధర్మవరం న్యూస్‌టుడే : ధర్మవరంలోని సిద్దయ్య గుట్ట కాలనీలో సోమవారం ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో సంత్ గాడ్గే బాబా జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా భాజపా జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాజపా జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్ మాట్లాడుతూ స్వచ్ఛత, విద్యాభివృద్ధికి సంత్ గాడ్గే బాబా కృషి చేశారన్నారు. కదిరి మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు హసనాపురం చంటి, భాజపా జాతీయ కౌన్సిల్ సభ్యుడు అంబటి సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబిలేసు, పట్టణాధ్యక్షుడు జింకా చంద్రశేఖర్, గిర్రాజు నగేష్, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు ఓంప్రకాస్ గౌడ్, మధుబాబు, సత్యమయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సజావుగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

ధర్మవరంలో పరీక్ష కేంద్రం వద్ద నోటీసు బోర్డులో హాల్‌టికెట్ నంబరు చూసుకుంటున్న విద్యార్థులు

ధర్మవరం న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణంలో సోమవారం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలు ప్రారంభమయ్యాయి. కేంద్రాలకు విద్యార్థులు తరలివచ్చారు. కేంద్రాల వద్ద విద్యార్థుల సందడి నెలకొంది. గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థులు ఆటోల్లో కేంద్రాల వద్దకు చేరుకున్నారు. ఆయా కేంద్రాల వద్ద నోటీసు బోర్డుల్లో హాల్‌టికెట్ నంబర్లను చూసుకొని వారికి కేటాయించిన గదులకు వెళ్లి విద్యార్థులు పరీక్షలు రాశారు. కేంద్రాల్లోకి వెళ్లే ముందే విద్యార్థులను కళాశాలల సిబ్బంది తనిఖీ నిర్వహించి అనంతరం అనుమతించారు.

పీఎంశ్రీ పాఠశాలలు సద్వినియోగం చేసుకోండి

ఉపాధ్యాయులు, విద్యార్థులతో అకడమిక్ మానిటరింగ్ అధికారి చంద్రశేఖర్

కొండకమర్ల(ఓబుళదేవరచెరువు), న్యూస్‌టుడే: పీఎంశ్రీ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు సమానంగా ఉన్నాయని అకడమిక్ మానిటరింగ్ అధికారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కొండకమర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో పీఎంశ్రీ పాఠశాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైజింగ్ ఇండియా పేరుతో పీఎంశ్రీ పాఠశాలలు శ్రీసత్యసాయి జిల్లాలో 44 పాఠశాలలను అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయిస్తున్నాయన్నారు. ఆయా పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రహీం, ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, నాగరాజు, ప్రతాప్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'అనుమతుల్లేని వాహనాలు సీజ్ చేస్తాం'

బుక్కపట్నం, న్యూస్‌టుడే : లైసెన్సులు లేని వాహనాలను నడిపితే సీజ్ చేస్తామని ఎంవీఐ భాగ్యశ్రీ తెలిపారు. ఆర్టీఏ క్రితం నల్లమాడ ప్రమాదానికి గురైన వాహనాలను తనిఖీ చేసేందుకు సోమవారం ఆమె బుక్కపట్నం వచ్చారు. ఈ సందర్భంగా రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనాలను తనిఖీ చేశారు. పత్రాలు లైసెన్సులు లేకుండా నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్‌ఐ నారాయణరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: వేసవి సమీపిస్తుండటంతో కదిరి - హిందూపురం ప్రధాన రహదారిలో డీఎస్పీ కార్యాలయం ఎదుట సోమవారం పోలీసు అధికారులు చలివేంద్రం ప్రారంభించారు. చలివేంద్రాన్ని కదిరి డీఎస్పీ శివనారాయణ స్వామి,ఎంపీడీఓ పోలప్ప ప్రారంభించారు.

విద్యుత్తు పరికరాలు దగ్ధం

కనగానపల్లి, న్యూస్‌టుడే: నిప్పు అట్టుకొని విద్యుత్తు పరికరాలు కాలిపోయిన ఘటన కనగానపల్లి మండలం కుర్లపల్లి సమీపాన ఆదివారం రాత్రి సమయంలో జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు ఎండు గడ్డికి నిప్పు పెట్టడంతో మంటలు వ్యాపించి విద్యుత్తు మోటారుకు ఉన్న తీగలు, స్టార్టర్ పెట్టె కాలిపోయింది.

పైపు లీకేజీతో నీరు వృథా

ధర్మవరంలోని పార్థసారథినగర్ ప్రధాన రహదారిలో తాగునీటి పైపు లీకేజీ కారణంగా నీరంతా వృథాగా పోతోంది. ఈ పైపులైన్ ద్వారా పట్టణ శివారు ప్రాంతాల్లోని పలు కాలనీలకు మంచి నీరు సరఫరా అవుతోంది. రెండు రోజులుగా పైపు లీకేజీవ్వడంతో నీరంతా పక్కనే ఉన్న డ్రైనేజీకాలువ, ప్రధాన రహదారిలోకి ప్రవహిస్తోంది. రానున్న వేసవి నేపథ్యంలో తాగునీటి ఇబ్బందులు తప్పవని ప్రజలు వాపోతున్నారు. దీనిపై డీఈ వీరేష్‌తో మాట్లాడగా ఇంజినీరింగ్ కార్మికులను పురమాయించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. -న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం

రక్షణ గోడ నిర్మించరూ!

మండల పరిధిలోని వీరజిన్నయ్యగారిపల్లి వద్ద ఉన్న మలుపు ప్రమాదకరంగా మారింది. దీనికి తోడు రోడ్డుకు ఆనుకొని ఉన్న వంకకు రక్షణ గోడ కూడా లేకపోవడం, వెంగళమ్మచెరువు నుంచి దాదాపు కిలో మీటరు రోడ్డు వాలుగా ఉంది. ఇక్కడ వాహనాల వేగ నియంత్రణ సాధ్యం కాకపోవడంతో ఆ ప్రాంతం ప్రమాదాలకు నిలయంగా మారింది. వేగ నియంత్రికలు ఏర్పాటు చేసి, వంకకు రక్షణ గోడ నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, పుట్టపర్తి పట్టణం

రోడ్డంతా చెత్త.. నడిచేదెట్టా!

మురుగుకాలువలోని చెత్త, వ్యర్థాలను తీసి రోడ్డుపై పడేస్తుండటంతో ఆమార్గంలో వెళ్లాలంటే ముక్కుమూసుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. పట్టణంలోని కల్లంగడివీధివాసులు తరచూ ఈపరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా వలీసాబ్‌రోడ్డువైపు నుంచి వచ్చే మురుగుకాలువలోని వ్యర్థాలను తొలగిస్తున్న పారిశుద్ధ్యసిబ్బంది వాటిని నడిరోడ్డుపైనే వేస్తున్నారు. అధికారులు స్పందించి వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, కదిరి పట్టణం

మానసిక రుగ్మతలను తరిమికొట్టాలి

అవగాహన కల్పిస్తున్న వైద్య అధికారులు

కదిరి, న్యూస్‌టుడే : పట్టణంలోని ఎన్జీవో హోంలో సోమవారం చిన్న పిల్లల్లో మానసిక రుగ్మతలపై అవగాహన అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కదిరి డివిజన్‌లోని హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లలో పనిచేస్తున్న ఎంఎల్‌హెచ్‌పీలకు డిప్యూటీ డీఎంహెచ్‌ఓ నాగేంద్రనాయక్‌తో పాటు పలువురు వైద్యులు పలు అంశాలను వివరించారు. అంతేగాకుండా మంచి, చెడు స్పర్శలతోపాటు పోక్సో చట్టాలను వివరించారు. అంతేగాకుండా చైల్డ్‌ఫండ్ ఇండియా ప్రతినిధులు పర్సనల్ ఏజ్ ఇన్ హైజిన్, పరిసరాల శుభ్రతలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్బీఎస్‌కే జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సునీల్, వైద్యులు అలేఖ్య, అశ్రిత, మహేశ్వరమారుతి, ఆనంద్‌వర్ధన్, ఎంపీహెచ్‌ఓ మహబూబ్‌బాషా, మానసిక వైద్య నిపుణులు, చైల్డ్‌ఫండ్ ఇండియా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రి కార్యాలయం దృష్టికి సమస్యలు

ధర్మవరం: ధర్మవరంలోని 11వ వార్డులో సోమవారం మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్‌బాబు పురపాలక అధికారులతో కలిసి పర్యటించారు. మురుగు సమస్య, తాగునీటి సమస్య ఉందని స్థానికులు మంత్రి కార్యాలయం దృష్టికి తీసుకురావడంతో వార్డులో హరీష్‌బాబు, పురపాలక ఇంజినీర్ సాయికృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌సన్ పర్యటించి స్థానికులతో సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు.

గిరిజన విద్యార్థులకు పరీక్ష సామగ్రి వితరణ

కదిరి, న్యూస్‌టుడే : కదిరి పట్టణంలోని గిరిజన గురుకులాల్లోని విద్యార్థులకు సోమవారం హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంతో దాత వెంకటలక్ష్మి పరీక్ష సామగ్రిని వితరణ చేశారు. త్వరలో పరీక్షలు రాయనున్న పదోతరగతి బాల,బాలికలకు పరీక్ష కిట్లను పంపిణీ చేసినట్లు ట్రస్టు అధ్యక్షుడు రవినాయక్ పేర్కొన్నారు. గతంలోనూ పదోతరగతి విద్యార్థులకు నమూనా పత్రాలు, పరీక్ష కిట్లను ఇచ్చామన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూసమస్యలు పరిష్కరించండి

తాడిమర్రి, న్యూస్‌టుడే : గత వైకాపా ప్రభుత్వ హయాంలో రీసర్వే పేరుతో రికార్డుల్లో సొంత భూములు మాయమయ్యాయని కునుకుంట్ల గ్రామానికి చెందిన పలువురు రైతులు వాపోయారు. సోమవారం గ్రామానికి చెందిన రైతులు పుట్టపర్తిలో జరిగిన సమస్యల పరిష్కార వేదికలో వారు ఎదుర్కొంటున్న భూ సమస్యపై డీఆర్వో సూర్యానారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు.

డీఆర్వో సూర్యనారాయణరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న రైతులు

ప్రహరీ పనులకు భూమిపూజ

గాండ్లపెంట, న్యూస్‌టుడే : గాండ్లపెంట ఉన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణ పనులను విద్యాధికారి కృష్ణానాయక్, పాఠశాల కమిటీ ఛైర్మన్ బాబాజాన్, తెదేపా మండల కన్వీనర్ వెంకట ప్రసాద్ సోమవారం పూజలు చేసి ప్రారంభించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రూ.1.10 కోట్లు వెచ్చించి 900 మీటర్ల మేర పనులు చేయనున్నట్లు తెలిపారు. కటారుపల్లి పాఠశాలలో రూ.20 లక్షలతో 90 మీటర్లకు అనుమతి మంజూరైనట్లు పీఆర్ జేఈ రెడ్డివరప్రసాద్ తెలిపారు. ప్రహరీ నిర్మాణ పనులకు సోమవారం భూమి పూజలు చేసి యంత్రాలతో పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కూటమి నాయకులు ఆనంద్, అక్రంబాషా, బాబా, గంగరాజు, రమేష్, లక్ష్మీనరస్నారెడ్డి, సూర్యశేఖర్‌రెడ్డి, ఆదిరెడ్డి, అసిఫ్, ఆంజనేయులు, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'దేశ భవిషత్తును తాకట్టు పెట్టారు'

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే : కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల మీద దాడులు చేస్తున్న వారి కార్యాలయాలపై ప్రతిదాడులు తప్పవని ఆ పార్టీ నాయకుడు తుంపర్తి పరమేష్ హెచ్చరికలు చేశారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆయన మాట్లాడుతూ దేశభవిష్యత్తును తాకట్టు పెట్టిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అంబానీ, అదానీలకు దేశ సంపదను దోచుపెడుతున్నారని విమర్శించారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేస్తోందని పార్లమెంట్ సాక్షిగా రాహుల్‌గాంధీ ప్రశ్నిస్తున్నందుకే దాడులకు పాల్పడుతున్నారన్నారు. మరోసారి ఇలాంటి పరిణామాలు చోటుచేసుకుంటే ప్రజలే సరైన తీర్పునిస్తారన్నారు. ఈకార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీల ఆందోళన

పుట్టపర్తి : ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే : న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు డిమాండ్ చేశారు. సోమవారం పుట్టపర్తిలోని సీడీపీఓ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు తమ డిమాండ్ల పరిష్కారం కోసం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన కేంద్రాలుగా మార్చాలన్నారు. ఈకార్యక్రమంలో పుట్టపర్తి ప్రాజెక్ట్ అంగన్‌వాడీ యూనియన్ నాయకురాళ్లు సుజాత, మణెమ్మ, షర్మిల, సాయిజ్యోతి, మంజుల ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

కదిరి : అంగన్‌వాడీలకు పెరిగిన ధరలకు అనుగుణంగా నిధులు, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కదిరి మున్సిపల్ కార్యాలయం వద్ద సీఐటీయూ, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో తమ సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం వేర్వేరుగా రిలేదీక్షలు చేపట్టారు. సీఐటీయూ నాయకులు జీఎల్ నరసింహులు, సాంబ, బాబ్జాన్, జగన్, ఏఐటీయూసీ నాయకులు ఆంజనేయులు, మధునాయక్, అంగన్‌వాడీ అసోసియేషన్ సభ్యులు మాబున్నీసా, సుశీల, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అంగన్‌వాడీ కేంద్రాలకు తీరని అన్యాయం చేశారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అయూబ్‌ఖాన్ విమర్శించారు. సోమవారం పట్టణంలోని సీడీపీవో కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు పలు డిమాండ్ల పరిష్కారానికి నిరసన తెలిపారు.

ఓబుళదేవరచెరువు: మహమ్మదాబాద్‌క్రాస్‌లోని ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తమకు జీతాలు పెంచాలంటూ నిరాహారదీక్ష చేపట్టారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి లక్ష్మీనారాయణ ఐసీడీఎస్‌కు నిధులు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి బాబ్జాన్ డిమాండ్ చేశారు. సోమవారం బత్తలపల్లి రెవెన్యూ కార్యలయం వద్ద అంగన్‌వాడీలు రిలే దీక్షలు చేపట్టారు. ముదిగుబ్బ సీఐటీయూ మండల కార్యదర్శి బాబ్జాన్, నాయకులు బాషా, అంగన్‌వాడీ కార్యకర్తలు రజియా, శ్రీదేవి, సత్యనారాయణమ్మ, జయసుధ, శశికళ, జయలక్ష్మి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బలోని దొరిగల్లు రోడ్డులో సోమవారం ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో ముదిగుబ్బలోని బాబ్జాన్‌కు గాయాలయ్యాయి. ఎన్నెస్పీ కొట్టాల దగ్గర కదిరికి వెళ్తున్న ఆటో అదుపుతప్పి బోల్తాపడటంతో బత్తలపల్లి మండలం అప్రాచెరువుకి చెందిన నల్లప్పకి గాయాలయ్యాయి. క్షతగాత్రులను కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు 108 సిబ్బంది రవి, నారాయణస్వామి తెలిపారు.

దాడి ఘటనపై ఫిర్యాదు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి పట్టణం అమీన్‌నగర్‌కు చెందిన మహిళపై అదే ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి దాడిచేశాడన్న ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా... వీధిలో ఆడుకుంటున్న తన మవనడు నవదీప్‌ను అదేప్రాంతానికి చెందిన సాయికుమార్ కొట్టాడు. ఎందుకు కొట్టావని ప్రశ్నించిన తనపైన దాడిచేసి గాయపరిచాడన్న శాంతమ్మ ఫిర్యాదు ఆధారంగా నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

బెదిరింపులపై కేసు

ధర్మవరం, న్యూస్‌టుడే : ధర్మవరంలోని ఇందిరానగర్‌కు చెందిన నాగలక్ష్మి అనే మహిళపై ఒకటో పట్టణ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన మేరకు సరస్వతి నగర్‌కు చెందిన భూదేవి.. వేమనారాయణ అనే వ్యక్తి నుంచి ఇందిరానగర్‌లో స్థలం కొనుగోలు చేసింది. అందులో నిర్మాణం చేసేందుకు భూదేవి వెళ్లడంతో నాగలక్ష్మి అనే మహిళ బెదిరింపులకు దిగిందని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నాగలక్ష్మిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని ఒకటో పట్టణ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు.

కట్టారు.. వదిలేశారు!

• పేరుకే ఆర్టీసీ బసాండ్
• శిథిలావస్థలో భవనం

కనీస వసతులు లేని ఆర్టీసీ బస్టాండ్

కొత్తచెరువు, న్యూస్‌టుడే : కొత్తచెరువులో దాదాపు 36 ఏళ్ల కిందట ఆర్టీసీ బస్టాండు ఏర్పాటులో విషయంలో తీసుకున్న అనాలోచిత నిర్ణయం ప్రయాణికులకు శాపంగా మారింది. కొత్తచెరువు నాలుగు రోడ్ల కూడలితో 20 వేల పైబడిన జనాభా కలిగి రవాణా, వ్యాపార పరంగా దినదినాభివృద్ధి చెందింది. పరిసర మండలాల నుంచి మెరుగైన రవాణా సౌకర్యాలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తికి చేరుకునేందుకు కీలకమైన నాలుగు రోడ్ల కూడలి ఇది. కూడలికి సుదూరంగా పెనుకొండ రోడ్డులో ఆర్టీసీ బస్టాండ్ నిర్మించి ప్రయోజనం లేకుండా పోయింది. కట్టడాలన్నీ శిథిలావస్థకు చేరుకోవడం అభివృద్ధికి అవరోధంగా మారింది.

ప్రయాణికులకు పాట్లు..

కూడలికి అరకిలో మీటరు దూరంలో బస్టాండ్ నిర్మించినా ప్రారంభం నుంచి బస్సుల రాకపోకల్లేవు. ఏమార్గం నుంచి బస్సులు వచ్చినా పెనుకొండ రోడ్డుకు వెళ్లి తిరిగి మళ్లీ కూడలి మీదుగానే వెళ్లాల్సిన పరిస్థితి. ఇటీవల తరచూ ఒకటి, రెండు బస్సులు మాత్రం బస్టాండ్‌లో తిరిగి వెళుతున్నాయి. ఇక్కడ ప్రయాణికులు కనీసం కూర్చోవడానికి కూడా సౌకర్యాలు లేవు.

కూడలిలో తప్పని పడిగాపులు

ఉమ్మడి జిల్లా కేంద్రం అనంతపురం, ధర్మవరం నుంచి, పుట్టపర్తి, గోరంట్ల, బెంగళూరు నుంచి, కదిరి, ముదిగుబ్బ నుంచి, పెనుకొండ, హిందూపురం నుంచి నాలుగు రోడ్లు కలిసే కూడలి కావడంతో వాహనాలు, జన సంచారంతో ఎల్లపుడు రద్దీగా ఉంటుంది. నాలుగు రహదార్ల వైపు ప్రయాణికుల రాకపోకలు నిరంతరం సాగుతుంటాయి. బస్టాండ్ ఒక వైపునకు ఉండటంతో బస్సులు వెళ్లే పరిస్థితి లేదు. కనీసం బస్ షెల్టర్లు కూడా లేవు. ప్రయాణికులకు పడిగాపులు తప్పడం లేదు.

● పూర్వం నుంచి నాలుగు రోడ్ల కూడలిలో గ్రామ కంఠం, ఆర్అండ్‌బీకి చెందిన దాదాపు 3 ఎకరాల భూమి ఉంది. ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి ఇది ఎంతో అనువైన ప్రదేశం. కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారుల స్వార్థం కూడలి అభివృద్ధికి శాపంలా మారింది.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

కొత్తచెరువులో ఆర్టీసీ బస్టాండ్ కూడలికి దూరంగా ఉంది. అక్కడికి ప్రయాణికులు రావడం లేదు. రోజూ బస్సులు బస్టాండ్‌కు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నాం. బస్టాండులో కూడా ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి సమస్య పరిష్కరిస్తాం. -ఇనాయతుల్లా, మేనేజరు, ఆర్టీసీ డిపో, పుట్టపర్తి

వ్యవసాయ మార్కెట్ కమిటి, కదిరి
బహిరంగ వేలము ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.19/2026-27. తేది: 22.02.2026.

వ్యవసాయ మార్కెట్ కమిటి, కదిరి మార్కెట్ యార్డు నందు పలహార భోజనశాల (క్యాంటీను) ఒక సంవత్సరము పాటు (తేది: 28-02-2026 నుండి తేది :27-02-2027 వరకు), నిర్వహించుటకు గానూ బహిరంగ ప్రకటన ఇవ్వడమైనది. ఈ బహిరంగ వేలము నందు పాల్గొనదలచిన వారు ధరావత్తు మొత్తమును రూ. 50,000/- లు SECRETARY AGRICULTURAL MARKET COMMITTEE - KADIRI వారి పేరు మీద ఏదైనా జాతీయ బ్యాంకు నందు డిమాండ్ డ్రాఫ్ట్ తీసి, మార్కెట్ కమిటీ కార్యాలయము నందు రూ. 500/- లు చెల్లించి మీ పేరుతో నియమ నిబంధనలు ఫారమును పొందువలెను. డిమాండ్ డ్రాఫ్ట్ తో బాటు పూర్తి చేసిన నియమ నిబంధనలు ఫారమును 28-02-2026 మధ్యాహ్నము 1.00 గం॥ల వరకు మాత్రమే స్వీకరించబడును. డిమాండ్ డ్రాఫ్ట్‌తో బాటు నియమ నిబంధనలు ఫారమును నిర్ణీత సమయము లోగా సమర్పించని వారు బహిరంగ వేలము నందు పాల్గొనుటకు అర్హులు కారు. మిగతా వివరముల కొరకు తేది: 23-02-2026 నుండి 27-02-2026 వరకు కార్యాలయపు పనివేళల యందు సిబ్బందిని సంప్రదించగలరు.

దరఖాస్తులు పొందిన వారు తేది: 28-02-2026 మధ్యాహ్నము 3.00 గం॥లకు శ్రీయుత సంయుక్త మార్కెటింగ్ సంచాలకులు, కడప వారి సమక్షములో లేదా సదరు అధికారిచే ధృవీకరించబడిన అధికారి సమక్షములో మార్కెట్ కమిటి, కదిరి. ప్రధానకార్యాలయము నందు జరుగు బహిరంగ వేలములో పాల్గొనవలెను.

వ.నెం.	పని పేరు	ధరావత్తు మొత్తం	నియమ నిబంధనల ఫారము ధర
1	మార్కెట్ యార్డు, కదిరి నందు క్యాంటీన్ నిర్వహణ (సంవత్సర కాలము)	రూ.50,000/-	రూ. 500/-

సదరు బహిరంగ వేలమును వాయిదా వేయుటకు మరియు రద్దు పరుచుటకు శ్రీయుత సంయుక్త మార్కెటింగ్ సంచాలకులు, కడప వారికి పూర్తి అధికారము కలదు.

సం/- శ్రీమతి యం.అనసూయ
అధ్యక్షురాలు వ్యవసాయ మార్కెట్ కమిటి, కదిరి.

సం/- నెంబలి జగదీష్
కార్యదర్శి గ్రేడ్-II, వ్యవసాయ మార్కెట్ కమిటి, కదిరి.

(c) eenadu

విందులో పాల్గొన్న శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల ప్రజాప్రతినిధులు

ఆత్మీయ భేటీ

● జిల్లా ప్రజాప్రతినిధులకు లోకేశ్ విందు

లోకేశ్‌తో కేంద్ర, రాష్ట్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, అచ్చెన్న దంపతులు

సిక్కోలు ప్రజాప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులతో మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. సోమవారం రాత్రి ఉండవల్లి నివాసంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో ఆత్మీయత ఉట్టిపడింది. లోకేశ్ ప్రతిఒక్కరిని పలకరిస్తూ.. పరిచయం చేసుకున్నారు. సరదాగా ముచ్చటించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నేతల ప్రేమలు, వారి పెళ్లిళ్లు, సిక్కోలు ప్రత్యేకత గురించి మాట్లాడుకున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో చేనేత ప్రమోషన్‌కు శ్రీకాకుళం ప్రతినిధులు పొందూరు ఖాదీతో కౌంటర్ ఇచ్చారని సరదాగా ముచ్చటించారు. ప్రజాప్రతినిధులు ఇచ్చిన వినతులకు సంబంధించి ఎన్ని పరిష్కారమయ్యాయి.? ఇంకా ఎన్ని అపరిష్కృతంగా ఉన్నాయనే నివేదికలు నేతలకు అందించారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, అచ్చెన్నాయుడు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు కూన రవికుమార్, గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, బెందాళం అశోక్, గౌతు శిరీష, ఎన్.ఈశ్వరరావు, మామిడి గోవిందరావు కుటుంబ సభ్యులతో సహ హాజరయ్యారు.- ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం

పైసలిస్తేనే పనులు..!

- న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం, ఇచ్ఛాపురం గ్రామీణం

ప్రభుత్వ కార్యాలయాలు అవినీతి కార్యకలాపాలకు కేంద్రాలుగా మారుతున్నాయి. దస్త్రం కదలాలన్నా, పని చేయాలన్నా అడిగినంత ఇస్తేనే స్పందిస్తున్నారు. లేకుంటే కొర్రీలు వేసి కాలయాపన చేస్తున్నారు. జిల్లాలో వరుసగా అవినీతి నిరోధక శాఖ అధికారులు వల విసురుతున్నా అక్రమార్జనకు అలవాటు పడిన అధికారుల్లో మార్పు రావడం లేదు. గత నెల 27న శ్రీకాకుళం నగరంలోని ఉప ఖజానా కార్యాలయంలో సచివాలయ ఉద్యోగిని వేతన బకాయిల దస్త్రం విషయంలో రూ.15 వేలు లంచం తీసుకుంటూ ఇద్దరు అధికారులు దొరికిపోయారు. ఆ మర్నాడే కంచిలిలో సోంపేట డివిజన్ ఇన్‌ఛార్జి ఏబీసీడబ్ల్యూవో సంక్షేమాధికారుల నుంచి రూ.1.84 లక్షలు వసూలు చేస్తూ అనిశాకు చిక్కారు. తాజాగా ఇచ్ఛాపురంలో మండల విద్యాశాఖాధికారి, కార్యాలయ సహాయకుడు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు.

● ప్రభుత్వ కార్యాలయాల్లో వేళ్లూనుకున్న అవినీతి

● ఇచ్ఛాపురంలో అనిశా వలకు చిక్కిన ఎంఈవో, కార్యాలయ సహాయకుడు

పట్టుబడిన నగదుతో ఎంఈవో అప్పారావు, కార్యాలయ సహాయకుడు కామేశ్వరరావు

ఏం జరిగిందంటే..

ఓ విశ్రాంత ఉపాధ్యాయుడి నుంచి రూ.10 వేలు లంచం తీసుకుంటూ ఇచ్ఛాపురం మండల విద్యాశాఖాధికారి కె.అప్పారావు, కార్యాలయ సహాయకుడు యు.కామేశ్వరరావు అనిశా అధికారులకు చిక్కారు. ఆ శాఖ డీఎస్పీ సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు.. బెన్నుగానిపేట ప్రాథమిక పాఠశాలలో వి.నిరీక్షణరావు గతేడాది డిసెంబరు 31న ఉపాధ్యాయుడిగా ఉద్యోగ విరమణ పొందారు. ఆ ప్రయోజనాలు పొందడానికి ఉప ఖజానా కార్యాలయానికి పత్రాలు పంపడానికి సన్నాహాలు చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా పాఠశాల డీడీవోగా ఉన్న ఎంఈవో అప్పారావుకు అన్నిపత్రాలు అందజేశారు. దీనిపై పలుమార్లు ఎంఈవో కార్యాలయానికి వెళ్లగా ఆయన లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు అనిశాను ఆశ్రయించారు. వారి సూచనల మేరకు సోమవారం కార్యాలయానికి వెళ్లి కామేశ్వరరావుకు రూ.10 వేలు అందజేశారు. అనిశా అధికారులు దాడి చేసి ఎంఈవో సహా సహాయకుడిని అరెస్టు చేశారు. అనంతరం ఇద్దరి ఇళ్లలో సోదాలు నిర్వహించారు. వారిని విశాఖ అనిశా న్యాయస్థానంలో హాజరుపరచనున్నారు. ఎంఈవో 2017 నుంచి ఇచ్ఛాపురంలో పని చేస్తుండగా, కామేశ్వరరావు 2006లో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా చేరారు. విద్యా శాఖ ఏడీ శ్రీనివాసులు సమక్షంలో వారిపై కేసులు నమోదు చేశారు. దాడిలో సీఐలు రమణ, భాస్కరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రన్నా.. నీ స్మృతిలో..

భౌతికంగా మా మధ్య లేకున్నా... మదిలో నిలిచే ఉన్నావంటూ దివంగత కింజరాపు ఎర్రన్నాయుడును సిక్కోలు ప్రజలు స్మరించుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ఆదర్శ నేత జయంతి వేడుకలు సోమవారం జరిగాయి. ప్రధాన కూడళ్లలో ఉన్న ఎర్రన్న విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తెదేపా ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు జిల్లాకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. జోహార్ ఎర్రన్న అంటూ నినదించారు. స్వగ్రామం నిమ్మాడ మెయిన్‌రోడ్డుపై ఉన్న ఎర్రన్నాయుడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కుమారుడు కేంద్ర



మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, సతీమణి విజయమ్మ, సోదరులు కింజరాపు ప్రభాకరరావు, ప్రసాదరావు, ఇతర కుటుంబీకులను చిత్రంలో చూడొచ్చు. - న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

కాలమేదైనా యాతనే

కాలమేదైనా గుక్కెడు నీటికి మహిళలు బిందెలు పట్టుకుని పరుగులు తీయాల్సిన దుస్థితి ఇచ్ఛాపురం పురపాలక సంఘంలో నెలకొంది. జోరున వర్షం కురుస్తున్నా, చలి వణికిస్తున్నా నీళ్ల మోత తప్పడం లేదని.. ట్యాంకర్‌తో సరఫరా చేస్తున్నా సరిపోని పరిస్థితి. పురుషోత్తపురం, ఏఎస్‌పేట ప్రాంతాల ప్రజల నీటి కష్టాలు తీరడం లేదు. మూడు వార్డుల్లో సుమారు 4 వేల మంది దాహార్తితో అల్లాడుతున్నారు. ట్యాంకర్ వచ్చే సమయానికి బిందెలతో సిద్ధంగా ఉండాలి. పోటీ ఎదురైనా శక్తి ఉంటేనే నీరు లభిస్తుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడగానే రూ.62 కోట్ల అంచనా వ్యయంతో తాగునీటి పథకం నిర్మాణానికి నిర్ణయించింది. ఏడాదిన్నరగా అడుగులు పడలేదు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ అమలు చేయాలి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ, పంట రుణాలు అమలు చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వి.రమణ, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.ప్రసాద్ డిమాండు చేశారు. శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయం సమీపంలో జ్యోతిరావ్ పూలే పార్కు వద్ద సోమవారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జిల్లాలో 30 శాతం మంది కౌలు రైతులున్నారని, వారికి గుర్తింపు కార్డులు లేక బ్యాంకు రుణాలు పొందలేకపోతున్నారన్నారు. కౌలు రైతులకు అన్యాయం జరుగుతోందన్నారు.

నిరాహార దీక్షలో పాల్గొన్న కౌలు రైతు సంఘం ప్రతినిధులు

కోనేరు.. కప్పేశారు..!

- న్యూస్‌టుడే, లావేరు

వైకాపా పాలనలో గెడ్డలు, వాగులు, చివరికి దేవుడి భూముల్నీ వదల్లేదు. ఖాళీ స్థలం కనిపిస్తే ఆక్రమించేశారు. అప్పట్లో ఆ పార్టీ నాయకుల భూదందా అడ్డూ అదుపు లేకుండాపోయింది. వారికి రెవెన్యూ యంత్రాంగం వత్తాసు పలికింది. కూటమి ప్రభుత్వం వాటిపై చర్యలు తీసుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది.

ఆక్రమణకు గురైన వెంకటరమణ కోనేరు

70 శాతం మాయం..

లావేరు మండలం మురపాక రెవెన్యూ పరిధి పీబీ నగర్ కాలనీలో వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి సంబంధించి పూర్వీకులు గుంటుకుపేట వెళ్లే రోడ్డులో కోనేరు కేటాయించారు. 22ఏలో నమోదై ఉంది. అయితే ఎస్సీ, ఎస్టీలకోనేరుగా ఉండటంతో స్థానికులు వినియోగిస్తున్నారు. సర్వే నంబరు 334-50లో ఉన్న నీటి వనరుపై వైకాపా, సమీప గ్రామానికి చెందిన నాయకుడు కన్నుపడింది.

2024 జనవరిలో రెవెన్యూ యంత్రాంగం ఆగమేఘాలపై ఓ నాయకుడి పేరిట బదలాయించారు. ఈ వ్యవహారంలో రూ.40 లక్షల వరకు చేతులు మారాయని స్థానిక ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ కోనేరును కప్పేయడం మొదలు పెట్టారు. సగం వరకు స్థిరాస్తి అవసరాలకు ఆక్రమించారు. మిగిలిన భాగం అతని ఆధీనంలో ఉంది. ప్రస్తుతం 70 శాతం మేర కప్పేయడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోనేరు ఉన్న స్థలం విలువ రూ.4 కోట్లకు పైగా పలుకుతోందని తెలిసింది.

అనువంశికంగా వచ్చినట్లు 1బీ మంజూరు

దుకాణాలు నిర్మించారు

వర్షాకాలంలో కోనేరు నిండిన తర్వాత మిగిలిన నీరు కింద ఉన్న నాయుడు చెరువుకు వెళ్తుంది. కాలువ, ప్రభుత్వ రోడ్డును అడ్డుగోలుగా ఆక్రమించి దుకాణాలు నిర్మించారు. ఈ కూడలి వ్యాపార లావాదేవీలకు కేంద్రం కావడంతో కొందరు యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నారు. రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విచారణ చేస్తాం..

మురపాక రెవెన్యూ పరిధిలో కోనేరు, సాగునీటి కాలువ ఆక్రమణపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తాం. వీఆర్వో, మండల సర్వేయరు, ఇతర సిబ్బందితో సర్వే చేయిస్తాం. ఆక్రమణకు పాల్పడినట్లు నిర్ధారణ అయితే తొలగించేలా చర్యలు తీసుకుంటాం.

- జీఎల్ఈ శ్రీనివాసరావు, తహసీల్దారు, లావేరు

కేసుల రాజీకి జాతీయ లోక్ అదాలత్ కీలక వేదిక

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: వచ్చే నెల 14న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో అపరిష్కృత కేసుల రాజీకి సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా సూచించారు. శ్రీకాకుళం నగరంలోని జిల్లా న్యాయ సేవా సదన్‌లో సోమవారం పోలీసు అధికారులతో స్టేషన్ల వారీగా కేసుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్టేషన్లలో పెండింగ్ కేసులు తగ్గాలని, బాధితులకు సత్వర న్యాయం అందేలా చూడాలని కోరారు. 1, 3, 4 అదనపు జిల్లా జడ్జిలు పి.భాస్కరరావు, సీహెచ్ వివేక్ ఆనంద్ శ్రీనివాస్, ఎస్ఎల్ పణి కుమార్, డీఎల్ఎస్ఏ కార్యదర్శి కె.హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా చిత్రంలో జిల్లా న్యాయమూర్తులు, అదనపు ఎస్పీ కేవీ రమణ

24 గంటలు.. 25 కేసులు!

జిల్లా కేంద్రంలో అతిసార కలకలం

- ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

శ్రీకాకుళం నగరంలో ఆదివారం రాత్రి నుంచి సోమవారం రాత్రి వరకు 24 గంటల్లో 25 అతిసారం కేసులు నమోదయ్యాయి. దమ్మల వీధి, కాకి వీధి, గొల్లండ రేవు, వాంబే కాలనీ, ఎలిజిబెత్ కాలనీ, బొడ్డెమ్మ కోవెల ప్రాంతాల్లో పలువురు వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురయ్యారు. కొందరు ఆసుపత్రిలో చేరారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆయా వీధులను సందర్శించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రులకు తరలిస్తున్నారు. కొంత మందికి వీధుల్లోనే డీఎంహెచ్‌వో కె.అనిత ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించారు. కార్మికులు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కుళాయి నుంచి సరఫరా అయిన నీరు, శుచిగా లేని ఆహారమే కారణమని బాధితులు చెబుతున్నారని తెలిపారు. సమగ్ర విచారణ చేస్తామని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో నెలకొన్న పరిస్థితిపై కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్ కలెక్టర్‌తో మాట్లాడి వివరాలు ఆరా తీశారు. సోమవారం రాత్రి అంతా వైద్యారోగ్య శాఖ, మున్సిపల్ సిబ్బందిని ఆయా వీధుల్లోనే ఉండాలని ఆదేశించారు.

బాధితురాలిని ఆసుపత్రికి తరలిస్తున్న వైద్య సిబ్బంది

కాచి వడబోసిన నీరు తాగండి : ప్రజలు కాచి వడపోసిన నీరు తాగాలని కలెక్టర్ నగర ప్రజల్ని కోరారు. పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. కుళాయిల ద్వారా సరఫరా అయ్యే నీటిని నేరుగా తాగొద్దని.. రెండు, మూడు రోజుల కిందట నిల్వ చేసిన నీటిని పట్టుకుని ఉంచితే బయట పారబోయాలన్నారు. బాధితులున్న వీధుల్లో ట్యాంకర్లతో రక్షిత నీరు అందిస్తామని పేర్కొన్నారు. వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని తెలిపారు. అతిసారం బారిన పడితే కంట్రోల్ రూం 08942-229080 కు సమాచారమివ్వాలని కోరారు.

కలెక్టర్ పర్యవేక్షణలో బాధితులకు వైద్య సేవలు అందిస్తున్న సిబ్బంది

కుళాయి కనెక్షన్ల తొలగింపు : అపరిశుభ్రత, తాగునీరు కలుషితం కావడంతో అతిసారం బారిన పడి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. కాలువలు ఆనుకుని ఉన్న కుళాయి కనెక్షన్లు తొలగించారు. కలెక్టర్, అధికారులు పర్యటన సమయంలో పొట్టి శ్రీరాములు కూరగాయాల మార్కెట్ నుంచి గోల్కొండరేవుకు వెళ్లే మార్గంలో ఇళ్ల మధ్య మేక, పొట్టేళ్ల చర్మాలు, ఇతర వ్యర్థాలు గుట్టలుగా కనిపించాయి.

మీ భూమికి స్వేచ్ఛ..!

● మాసోత్సవాల్లో 22ఏ జాబితా నుంచి ఉపశమనం

- ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం

గత పాలకుల నిర్లక్ష్యంతో నిషేధిత జాబితాలో చేరిన భూములను తొలగించేందుకు కూటమి ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. త్వరలో మాసోత్సవాలు నిర్వహించి భూ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించింది. ఇప్పటికే రాష్ట్ర ఉన్నతాధికారులు 22ఏ జాబితాలోని ఐదు రకాల భూముల తొలగింపునకు ఆదేశాలిచ్చినా అమలుకు నోచుకోలేదు. ఈ నేపథ్యంలో ఆటో ఐడెంటిఫికేషన్ విధానం అనుసరించనున్నారు.

★ కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆధ్వర్యంలో ఇప్పటికే 22ఏ నిషేధిత జాబితాలో తొలగించాల్సినవి ప్రాథమికంగా గుర్తించారు. 30 మండలాల్లో 5,497 కేసులకు సంబంధించి 7,896 ఎకరాలను తేల్చారు. వీటిని దశలవారీగా దస్త్రాలు పరిశీలించి అర్హత కలిగిన వాటిని తొలగించేలా ప్రణాళిక చేస్తున్నారు. ఇప్పటికే 'మీ చేతికి మీ భూమి 22ఏ భూ స్వేచ్ఛ' కార్యక్రమం ద్వారా 293 అర్జీలు స్వీకరించి వాటిలో వంద మందికి పైగా బాధితులకు ఒక్క రోజులోనే న్యాయం చేశారు.

ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం..

ప్రతి గ్రీవెన్సులో భూ సమస్యలే అధికంగా వస్తున్నాయి. అన్యాయంగా నిషేధిత జాబితాలో చేర్చితే తొలగించేలా చర్యలు తీసుకుంటున్నాం. బాధితులు ఆధారాలతో ఫిర్యాదు అందజేయాలి. ఇప్పటికే కార్యాచరణ సిద్ధం చేశాం. దశల వారీగా ప్రతి ఒక్కరికీ న్యాయం చేసేలా కృషి చేస్తాం.

- స్వప్నిల్ దినకర్ పుండ్కర్, కలెక్టర్

★ వైకాపా ప్రభుత్వంలో కొందరు రెవెన్యూ అధికారులు ఆ పార్టీ నేతలతో అంటకాగారు. అప్పట్లో జరిగిన రీసర్వేలో అర్హత లేని 5,944 ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేశారు.

★ వీటిలో వైకాపాకు చెందిన వ్యక్తుల ప్రభుత్వ భూములే ఉన్నాయి. చెరువులు, ఎల్‌సీ ల్యాండ్స్, ఎలాంటి ఆధారాలు లేని ఖాళీ సర్కారు జాగాలను దోచేందుకు పన్నాగం వేశారు.

ఇష్టారాజ్యంగా రీసర్వే..

★ 22ఏ నుంచి తొలగించాలంటే లంచాలు ఇవ్వడం లేదా రాజకీయ నేతల అండ ఉంటేనే చేశారు. సామాన్యుడికి న్యాయం జరగలేదు.

★ నిషేధిత జాబితాలో చేర్చాల్సిన వాటిని కాక జిరాయితీ భూములను సైతం ఇష్టారాజ్యంగా చేర్చేశారు. బాధిత రైతులు కాళ్లు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగినా న్యాయం జరగలేదు.

డివిజన్ల వారీగా ప్రాథమికంగా గుర్తించిన భూ వివరాలు..

డివిజన్	కేసులు	విస్తీర్ణం (ఎకరాలు)
టెక్కలి	1,523	1,721.65
పలాస	2,054	3,339.85
శ్రీకాకుళం	1,920	2,834.90

పుస్తక ప్రియులు గ్రంథాలయాలకు వెళ్లే ప్రయాస లేకుండా కేంద్ర ప్రభుత్వం నూతన విధానాన్ని అమల్లోకి తెచ్చింది. వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు, ఇతర పుస్తకాలు చదవాలనుకునే వారు ఉన్నచోటు నుంచి కదలకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకునే వీలు కల్పించింది. విలువైన పోటీ పరీక్షల పుస్తకాలను డిజిటల్ రూపంలో తీసుకొచ్చింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఆధ్వర్యంలో డిజిటల్ గ్రంథాలయాన్ని ఆవిష్కరించారు. ఇందులో విషయ నిపుణుల వీడియో పాఠాలు కూడా అందుబాటులో ఉంటాయి. పాఠశాల, కళాశాల స్థాయి నుంచి ఇంజినీరింగ్, న్యాయవిద్య, వైద్య, సాహిత్యం, సంస్కృతి-సంప్రదాయాలు.. ఇలా అన్ని విభాగాలకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను అన్ని భాషల్లో సంక్షిప్తంగా ఉంచారు.

చూడండి.. చదువుకోండి..!

అరచేతిలో డిజిటల్ గ్రంథాలయం

మీకోసం

వినియోగించుకోవడం ఇలా..

స్మార్ట్‌ఫోన్, డెస్క్ టాప్, ల్యాప్‌టాప్‌లో డిజిటల్ గ్రంథాలయాన్ని సులువుగా వినియోగించుకోవచ్చు. తొలుత ఏదైనా సెర్చ్ ఇంజిన్‌లోకి వెళ్లి ndl.iitkgp.ac.in లింకుపై క్లిక్‌చేయాలి. డిజిటల్ లైబ్రరీ తెరుచుకున్న తర్వాత ఏ అంశం కావాలో ఎంపిక చేసుకుని చదువుకోవచ్చు. ఆ విషయానికి సంబంధించిన వీడియోలూ వీక్షించొచ్చు. వాటిని డౌన్‌లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. నేషనల్ డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా (ఎన్‌డీఎల్ఐ) అని టైపు చేస్తే ప్లేస్టోర్ నుంచి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అరచేతిలో లైబ్రరీ చూడండి.. చదువుకోండి.- న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కర్రే సూచిక.. రాళ్లే రక్షణ..!

మెళియాపుట్టి- టెక్కలి ప్రధాన రహదారిలో జలకలింగపురం వద్ద కల్వర్టుపై గుంత ఏర్పడింది. సామర్థ్యానికి మించిన బరువుతో భారీ వాహనాల రాకపోకలతోనే ఈ పరిస్థితి ఎదురైందని ప్రయాణికులు వాపోతున్నారు. రాత్రి వేళ దీన్ని గుర్తించక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గుంత పడిన చోట కర్రను సూచికగా పెట్టి, చుట్టూ రాళ్లు ఉంచి సరిపెట్టారు. రూ.7.60 లక్షలతో కల్వర్టు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని ర.భ. శాఖ ఏఈ హరనాథరావు అన్నారు.

- న్యూస్‌టుడే, మెళియాపుట్టి

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

తొలి రోజు హాజరు 96.75 శాతం

జిల్లాలోని ఇంటర్మీడియట్ పరీక్షలు తొలి రోజు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ప్రథమ సంవత్సర ఇంటర్ పరీక్షకు 96.75 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 71 కేంద్రాల్లో రాశారు. 662 మంది గైర్హాజరయ్యారు. శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోని కేంద్రాన్ని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్ఐవో ఆర్.

శ్రీకాకుళం నగరంలోని ఓ పరీక్ష కేంద్రం వద్ద వేచి ఉన్న విద్యార్థులు

సురేష్‌కుమార్‌తో పాటు పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు పలు కేంద్రాలను పరిశీలించారు. తొలిరోజు చూచిరాత కేసులు నమోదు కాలేదని ఆర్ఐవో వెల్లడించారు. - న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

రేపు ఉపాధి మేళా

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సీడాప్ సంయుక్తంగా ఈ నెల 25న ఉపాధి మేళా నిర్వహించనున్నట్లు డీఆర్‌డీఏ పీడీ పి.కిరణ్‌కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. డీమార్ట్, ఫ్యూజన్ ఫైనాన్స్ అసోసియేట్స్ సంస్థల్లో క్యాషియర్, కొనుగోలు, రిలేషన్‌షిప్ అధికారి పోస్టుల నియామకానికి ఎంపికలు జరుగుతాయన్నారు. శ్రీకాకుళంలోని నెహ్రూ యువ కేంద్ర భవనంలో మేళా జరుగుతుందని తెలిపారు. పదో తరగతి, ఆపై విద్యార్హత కలిగి ఉండి 19-35 ఏళ్ల మధ్య వయసు గలవారు అర్హులన్నారు. రేషన్, ఆధార్ కార్డులు, విద్యార్హత ధ్రువపత్రాలతో హాజరు కావాలని సూచించారు. ఇతర వివరాలకు 79897 44612, 81069 45415కు నంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఉద్యానోదయం..

ఉద్యాన సాగువైపు యువ రైతుల ఆసక్తి

- న్యూస్‌టుడే, సోంపేట

జిల్లాలో యువ రైతులు ఉద్యాన పంటల వైపు మళ్లుతున్నారు. సాగునీటి ఇబ్బందులున్న సముద్ర తీర, ఉద్దానం, గిరిజన ప్రాంతాల్లో పొలాలను కొబ్బరి, జీడి తోటలుగా మార్చుకుంటూ మెరుగైన ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. ఆరేడేళ్లకు ఫలసాయం అందుకునే అవకాశం ఉండటంతో ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు. ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని కష్టాలు అధిగమిస్తున్నారు.

★ సోంపేట మండలం ఎకువూరుకు చెందిన రైతు ఈశ్వరరావు ఎకరా పొలంలో వరి సాగు చేస్తే పెట్టుబడి కూడా రాక నష్టపోయేవారు. ప్రభుత్వం అందించిన ప్రోత్సాహకాలు వినియోగించుకుంటూ పొలంలో కొబ్బరి మొక్కలు నాటారు. ఏడేళ్ల తర్వాత దిగుబడులు రావడంతో రెండు నెలలకు రూ.10 వేలకు పైగా ఆదాయం వస్తోంది.

సోంపేట మండలం ఎకువూరు వద్ద కొబ్బరి తోటగా మారిన పంట పొలం

★ ఈ ఏడాది జిల్లాలో 14,195 ఎకరాలను ఉద్యాన తోటలుగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పొలాల్లో నీటి కుంటలు తవ్వుకోవడానికి ఉపాధి పథకంలో అవకాశం కల్పించారు. తక్కువ నీరు వినియోగించి ఉద్యాన పంటల సాగుకు వీలుగా 90 శాతం రాయితీపై మొక్కలు, బిందు, తుంపర పరికరాలు సమకూర్చుతున్నారు. జీడి విస్తరణ పథకం కింద హైబ్రీడ్ మొక్కలు సరఫరా.. మూడేళ్ల పాటు చీడపీడల నివారణ, నిర్వహణకు పూర్తిస్థాయిలో సాయం అందిస్తున్నారు. ఈక్రమంలో ఏటా 5 వేల ఎకరాలకు పైగానే పంట పొలాలు తోటలుగా మారుతున్నాయి.

పెరిగిన విస్తీర్ణం

కొబ్బరి, జీడి విస్తరణ, పునరుద్ధరణ పథకాల ద్వారా జిల్లాలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. జిల్లాలో లక్ష ఎకరాలకు పైగానే తోటలున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలు సద్వినియోగం చేసుకుంటే ఉపాధి అవకాశాలు పెంచుకోవచ్చు.

- రత్నాల వరప్రసాద్, జిల్లా ఉద్యానశాఖాధికారి

★ సోంపేట మండలం రుషికుద్ద, గొల్లగండి, బారువ, ఉప్పలాం, ఎర్రముక్కాం, కవిటి మండలం మాణిక్యపురం, బల్లిపుట్టుగ, కుసుంపురం, జగతి, బెజ్జిపుట్టుగ, బొరివంక కంచిలి మండలం కుత్తుమ, ఇచ్ఛాపురం మండలం బూర్జపాడు, కేశపురం, ఈదుపురంలో వ్యవసాయ భూముల్లో మూడో వంతు కొబ్బరి తోటలుగా మారాయి. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో 3వేల ఎకరాలకు పైగా పొలాలు తోటలుగా మారాయి.

★ జిల్లాలో సాగు భూమి 8 లక్షల ఎకరాలుండగా 5.5 లక్షల ఎకరాల్లో పంటలు పండించే పరిస్థితి ఉంది. గిరిజన, ఉద్దానం ప్రాంతాల్లో ఏటా వ్యవసాయం తగ్గుతోంది.

★ ఇచ్ఛాపురం నుంచి రణస్థలం వరకు తీర మండలాల పరిధిలో వివిధ కారణాలతో వ్యవసాయ పంటల విస్తీర్ణం తగ్గుతోంది. భూములు ఖాళీగా ఉంచకుండా కొబ్బరి, జీడి తోటలు పెంచుతున్నారు.

★ ప్రభుత్వం ఉద్యాన పంటల సాగుకు రాయితీలు అందిస్తోంది. సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, కేంద్ర ఆయిల్‌పామ్, ఉపాధి హామీ, కొబ్బరి అభివృద్ధి బోర్డు పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఉద్యాన తోటల విస్తరణకు చర్యలు చేపట్టారు.

(c) eenadu

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శ్రీకాకుళం అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీలు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. జిల్లా అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం శ్రీకాకుళం అర్బన్ ప్రాజెక్టు కార్యాలయం ఆవరణలో నిరసన తెలిపారు. కనీస వేతనం, మినీ వర్కర్ల అర్హతల సడలింపు, గ్రాట్యుటీ అమలుకు నిబంధనలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉద్యోగ ఖాళీల భర్తీ వంటివి ప్రధాన డిమాండ్లను గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లలో మహిళా, శిశు సంక్షేమశాఖకు సరిపడా కేటాయింపులు చేయలేదన్నారు. 2024 సమ్మె సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ నెల 27వ తేదీ వరకు జిల్లా స్థాయిలో ఈ నిరాహార దీక్షలు ఉంటాయని సీఐటీయూ టౌన్ కన్వీనర్ ఆర్.ప్రకాశరావు తెలిపారు. విజయవాడలో మార్చి 2న నిర్వహించనున్న మహా ధర్నా కార్యక్రమంలో వర్కర్లు, హెల్పర్లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

అర్బన్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలో కార్యకర్తలు

చికెన్ ధరలు

రకం	బ్రాయిలర్ లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	150	255	275

మీ కోసంలో 127 అర్జీల స్వీకరణ

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన మీ కోసంలో 127 అర్జీలు వచ్చాయి. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తోపాటు సహాయ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, టెక్కలి, పలాస ఆర్డీవోలు, తహసీల్దార్లు వినతులు స్వీకరించారు.

❖ జి.సిగడాం మండలం గడబపాలెం గ్రామానికి చెందిన పలువురు మీ కోసంలో స్థానిక ఎమ్మెల్యే, రెవెన్యూ అధికారులపై ఫిర్యాదు చేశారు. పార్కింగ్ పార్కు అని చెప్పి ఎమ్మెల్యే తన భార్య పేరిట ఒక ప్రైవేటు లిమిటెడ్‌కు రిజిస్ట్రేషన్ చేయించారని, ఆ భూమిలను కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని వారంతా వాపోయారు. తమ పూర్వీకుల నుంచి సర్వే నంబరులో మొత్తం 202 ఎకరాల్లో సాగు చేస్తున్నామని, ప్రభుత్వం పట్టాలు కూడా ఇచ్చిందన్నారు. న్యాయం చేయాలని కోరారు.

❖ ఎస్పీ గ్రీవెన్స్‌లో జిల్లా అదనపు ఎస్పీ కె.వి. రమణ ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధి నుంచి 51 అర్జీలు స్వీకరించి సంబంధిత స్టేషన్ అధికారులతో మాట్లాడారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

రణస్థలం, న్యూస్‌టుడే: విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం కుందివలస గెడ్డ వంతెన వద్ద జాతీయ రహదారిపై సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. విశాఖ నుంచి శ్రీకాకుళం వైపు ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వస్తుండగా ఈ ఘటన జరిగింది. ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఆమదాలవలసలోని మెట్టక్కివలసకు చెందిన అల్లాడి శేఖర్, అదేకాలనీకి చెందిన రాజ్‌కుమార్ వివాహ ఆహ్వాన పత్రికలు పంచేందుకు సోమవారం విజయనగరం వెళ్లారు. సాయంత్రం తిరిగి వస్తుండగా కుందివలస గెడ్డపై ప్రమాదం చోటు చేసుకుని శేఖర్ మృతి చెందగా రాజ్‌కుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదని, పూసపాటిరేగ పోలీసులు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు.

చోరీకి పాల్పడిన మైనర్లు

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: నగరంలోని ఎల్‌బీఎస్ కాలనీలోని ఓ ఇంట్లో ఇద్దరు మైనర్లు రెండుతులాల బంగారం రూ.4 వేలు నగదు దొంగతనం ఘటన దర్యాప్తునయమైంది. రంగంలోకి దిగిన పోలీసులు నగరంలోని ఓ కార్పొరేట్ స్కూల్లో ఎనిమిది తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు చోరీ చేసినట్లు గుర్తించారు. తల్లిదండ్రుల ఆధ్వర్యంలో మేరకు ఒకటో పట్టణ సీఐ పైడపు నాయుడు కౌన్సెలింగ్ చేశారు. నగదు, బంగారాన్ని బాధితులకు అప్పగించినట్లు తెలిపారు.

తప్పిన ప్రమాదం

పలాస, న్యూస్‌టుడే: పలాస రైలు నిలయంలో సాంకేతిక లోపంతో నిలిచిన గూడ్స్ సిబ్బంది మరమ్మతులు చేపడుతుండగా ఒకటి కదిలింది. అది గమనించిన ఉద్యోగులు కేకలు వేయగా గార్డ్ సడన్ బ్రేక్ వేయడంతో పెను ప్రమాదం తప్పింది. పలాస నుంచి విశాఖ వైపు వెళ్లే రైలు సోమవారం ఉదయం పలాసకు చేరుకున్న సమయంలో చక్రాల్లో సాంకేతిక లోపం కారణంగా నిలిపివేశారు. డ్రైవర్ అధికారులు మరమ్మతులు చేపట్టేందుకు ఉపక్రమించారు.. ఇంతలోనే సిగ్నల్ ఇవ్వడంతో రైలు కదిలింది. పనులు చేపడుతుండగా రైలు కదలడంతో అందరూ ఆందోళన గురయ్యారు. అప్పటికే రైలు స్టేషన్ దాటి రైల్వే గేటు మధ్యలో ఆగిపోవడంతో గంటపాటు రాకపోకలు నిలిచిపోయాయి. వాహనదారులు, ప్రయాణికులు ఇక్కట్లు తప్పలేదు.

పలాస ఎల్‌సీ గేటు సమీపంలో నిలిచిన గూడ్స్ రైలు

సాగునీరు, ఉపాధి కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నా

ఎర్రన్నాయుడి జయంతి కార్యక్రమంలో కేంద్రమంత్రి కె. రామ్మోహన్ నాయుడు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: గల్లీ నుంచి ఢిల్లీ వరకు కేంద్ర మాజీ మంత్రి ఎర్రన్నాయుడి స్థానం ఎప్పటికీ ప్రత్యేకమైనదని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఎర్రన్నాయుడి జయంతిని జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఏడురోడ్ల కూడలి, ప్రజాసదన్, 80 అడుగుల రహదారి, సింహద్వారం, పెద్దపాడు కూడలి, పార్టీ కార్యాలయాల్లో ఆయన విగ్రహానికి, చిత్ర పటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ' జిల్లాకు సాగు నీరు, ఉపాధి అవకాశాలు కల్పించి తండ్రి ఆశయం నెరవేర్చాలని లక్ష్యంతో పని చేస్తున్నా. నేరడి బ్యారేజీ పనులపై కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో మాట్లాడా. ఒడిశా ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తున్నా. కూటమి హయాంలోనే నేరడి బ్యారేజీ పనులు పూర్తి చేసి ప్రారంభిస్తాం. కేంద్ర బడ్జెట్‌లో రేర్ ఎర్త్ కారిడార్ ప్రకటన ద్వారా మొదటి లబ్ధి పొందేది శ్రీకాకుళం జిల్లాయే' అని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు మొదలవలస రమేష్ తదితరులు పాల్గొన్నారు.

80 అడుగుల రహదారిలో ఎర్రన్నాయుడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తదితరులు

పోరాడుతున్నా.. పట్టించుకోవడం లేదు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: అగ్రిగోల్డ్ బాధితుల దశాబ్దాలుగా పోరాడుతున్నా న్యాయం జరగకపోవడం దారుణమని సీపీఐ జాతీయ కార్యవర్గసభ్యుడు, అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు హెచ్చరించారు. మార్చి 2 నుంచి రిలే దీక్షలు చేపడతామని, 5 నుంచి నిరవధిక నిరాహార దీక్షలు చేస్తామన్నారు. శ్రీకాకుళంలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం అగ్రిగోల్డ్ బాధితులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో సమస్యలు పరిష్కరించాలన్నారు. రూ. వేల కోట్ల ఆస్తులు అటాచ్‌మెంట్‌లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన విక్రయించి, లేదా ప్రభుత్వమే వేలం వేసి బాధితులకు నిధులు విడుదల చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈ.వి.నాయుడు, వి.తిరుపతిరావు, ఉపాధ్యక్షుడు జయసింహ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు

సత్ప్రవర్తనతో మెలిగితే.. సమాజంలో గుర్తింపు

ఆహార పదార్థాల నాణ్యత పరిశీలిస్తున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి హరిబాబు

గార (అంపోలు), న్యూస్‌టుడే: సత్ప్రవర్తన అలవర్చుకుని శిక్షా కాలం అనంతరం సమాజంలో మంచి వ్యక్తులుగా గుర్తింపు తెచ్చుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు అన్నారు. గార మండలం అంపోలు కేంద్ర కారాగారాన్ని సోమవారం పరిశీలించారు. ఖైదీలతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, సదుపాయాలు, కేసులు పురోగతిపై వర్చించారు. కారాగారం పరిసరాలు, వంటశాల, ఆహార పదార్థాల నాణ్యత తనిఖీ చేశారు.

ఉమారుద్ర కోటేశ్వరాలయ హుండీ ఆదాయం లెక్కింపు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలో గుడివీధిలో పంచలింగక్షేత్రం ఉమారుద్రకోటేశ్వరాలయంలోని హుండీ కానుకలు సోమవారం లెక్కించారు. ఆలయ అర్చకులు ఆదిలక్ష్మి రామ్‌జీ, ధర్మకర్తల మండలి సభ్యులు, దేవాదాయశాఖ అధికారులు, భక్తుల సమక్షంలో తెరిచినట్లు ఆలయ ఈవో మునగవలస సుకన్య తెలిపారు. గత 89 రోజులకు రూ.2,38,567 ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు.

కోర్టు ప్రాంగణంలో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

న్యాయవాదిపై దురుసు ప్రవర్తన సరికాదు

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: కర్నూలు కోర్టు బార్ అసోసియేషన్ సభ్యుడు, సీనియర్ న్యాయవాది ఎ.వి. నర్సిమార్‌పై పోలీస్ అధికారి విక్రమసింహ దాడిచేయడాన్ని న్యాయవాదులు ఖండించారు. ఈమేరకు సోమవారం స్థానిక జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో విధులు బహిష్కరించి, నిరసన తెలిపారు. ఏజీపీ పెద్ది వరహానరసింహులు, సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ నాటిక 'మమ్మల్ని బతకనివ్వండి'

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా సుమిత్ర కళాసమితి ఆధ్వర్యంలో బాపూజీ కళామందిరంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఆహ్వాన నాటిక పోటీలు సోమవారం అలరించాయి. విజయవాడ సాంస్కృతిక సమితి వారు 'మమ్మల్ని బతకనివ్వండి' నాటిక, విశాఖపట్నం కె.వి.మెమోరియల్ 'నిష్కృతిపై గెలుపుకి' నాటిక ప్రదర్శనలు, బహుమతి ప్రదానోత్సవంతో ముగిశాయి. సుమిత్ర కళాసమితి అధ్యక్షుడు ఎం.ప్రసాద్ శంకర్‌రావు అధ్యక్షతన జరిగిన సభలో మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, తెదేపా పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు మొదలవలస రమేష్, పి.ఎం.జె.బాబు అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఉత్తమ నాటిక 'మమ్మల్ని బతకనివ్వండి' ప్రథమ స్థానం, అభినయ ఆర్ట్స్ గుంటూరు వారి సమయం నాటిక ద్వితీయ, ఉత్తమ జ్యూరీ ప్రదర్శనగా గుంటూరు వారి 'తలమర్లపో తున్నది' బహుమతి గెలుచుకున్నాయి. మూడు రోజుల జరిగిన నాటిక పోటీల్లో విజేతలకు మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు బహుమతులు, జ్ఞాపికలు అందించారు.

నాటికలో ఓ సన్నివేశం

బహిరంగ ప్రకటన

మా క్లయింట్లయిన శ్రీకాకుళం జిల్లా, పొందూరు మండలం, తేలుకి గ్రామం పరిధిలో వారి పెద్దలు కలిపి సర్వే నెంబర్ 88/8P ... సారకట్టి మండలం, ఆలుబు గ్రామ కాపురస్తులు కొట్టాయి వైకుంటరావు గారి కుమారుడు కోట్టాయి ప్రసాదరావు గారి ... బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా:

మా క్లయింట్లు శ్రీకాకుళం జిల్లా, కోటబొమ్మాళి మండలం, కోటబొమ్మాళి మంచాపలేట గ్రామ కాపురస్తులు మంచాల లేటు రామారావు గారి కుమారుడు మంచాల కల్యాణ్‌కుమార్ ద్వారా షెడ్యూల్ ఆస్తిని ఖరీదు చేయుటకు 28-7-2026 తేదీన అగ్రిమెంట్ చేసుకొని ఉన్నారు. నాటి నుండి నేటి వరకు మా క్లయింట్ సదరు ఆస్తికి సంపూర్ణ స్వాధీన హక్కు అనుభవంలో ఉన్నారు. ఈ దశలో సదరు మంచాల కల్యాణ్‌కుమార్ సదరు పై షెడ్యూల్ ఆస్తిని ఇతరులకు అమ్మినట్లు తెలిసినది. కావున ఎవరు షెడ్యూల్ ఆస్తిని క్రయ విక్రయాలు జరుపకూడదని ఇందుమూలంగా తెలియజేయడమైనది. అట్టి వ్యవహారాలు చెల్లవని ... అట్టివారు ఏమైనా నష్టపోయినచో ... తీసుకోబడును.

షెడ్యూల్ ఆస్తి వివరములు

శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి సబ్ రిజిస్ట్రార్, కోటబొమ్మాళి మండలం, కోటబొమ్మాళి పంచాయితీ, కోటబొమ్మాళి రెవెన్యూ గ్రామ లిమిటులో గురిబిల్లి కోటబొమ్మాళి గ్రామం మంచాపేట గ్రామ పంచాయితీ యందు సర్వే నెం. 88/8P ఇది వార్డు నెం 1-301 డోర్ నెం. 1-301 G+2 డాబా ఇల్లు మరియు సదరు ఇంటికి గల కరెంట్ సర్వీసు SC132236K774000218, నీటి కుళాయి కలిగి ఇంటి స్థలము. తూర్పు: పడమరలకు 66 అడుగులు, ఉత్తర దక్షిణాలకు 120 అడుగులు, టి ఇల్లు. హద్దులు: తూర్పు: మంచాల నారాయణ గారి ఖాళీ స్థలం, దక్షిణం: మంచాల వెంకటరావు గారి ఖాళీ స్థలం, పడమర: తారు రోడ్డు, ఉత్తరం: పుట్ల దమ్మన్నలు గారి ఇల్లు.

సంపతిరావు వాసుదేవరావు

అడ్వకేట్, శ్రీకాకుళం సెల్: 9440513541, 9110342975

EENADU Classifieds

JOBS

శ్రీకాకుళం జిల్లాలో గల శ్రీకాకుళం టౌన్ రణస్థలం, ఆమదాలవలస, టెక్కలి, పలాస లోని BC & రూరల్ ప్రాంతాలలో BM's, Outlet Incharges, BDE's, కలెక్షన్ బాయ్స్ ... 42 సంవత్సరాల వయస్సు ... 9849824071.

హైదరాబాద్ యూనిట్ హాస్టల్ లో ... 8121541212

ఖమ్మం ప్రకటనలు బుక్ చేయుటకు సంప్రదించండి 5 లైన్ల ప్రకటన కేవలం 315/- (GST 5% అదనం) మరిన్ని వివరములకు సంప్రదించండి: 8008597609

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులను సూచించడమైనది. ప్రకటనలు పేర్కొన్న విషయాలు అన్నింటినీ ఈనాడు ధృవీకరించడంలేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించే సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుంచి ఎట్టి విధమైన వసూళ్ళు చేయరాదు. డబ్బులు వసూలు చేసే ప్రకటనకర్తలపై బ్యాంక్ - వినియోగదారుల చట్టం ప్రకారం చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి ఉంది.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (Union Bank of India)

అసెట్ రికవరి బ్రాంచ్, డోర్ నెం.26-15-150, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం-530001, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank.in

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/ తనఖాదారు/హామీదారుల నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు ''ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే'' ''అక్కడ ఏమి ఉన్నదో అదే'' మరియు ''అక్కడ ఏది ఉన్నా'' పద్ధతిలో తేది.13.03.2026 న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/ తనఖాదారు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది మరియు సమయం: 13-03-2026, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు

(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును

1 ఋణగ్రహీత : M/s అప్సర స్టోన్ క్రషర్స్ యూనిట్ I, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ : శ్రీ పిసిని సూర్యనారాయణ, యూనిట్ చిరునామా: సర్వే నెం.371-33, కృష్ణాపురం, మెయిన్ రోడ్, పొందూరు, శ్రీకాకుళం-532 168, ఆం.ప్ర. ఋణగ్రహీత : శ్రీ పిసిని సూర్య నారాయణ, తండ్రి : లేటు సూరయ్య (అప్సర స్టోన్ క్రషర్ యూనిట్-I యొక్క ప్రొప్రయిటర్), డి నెం.1-171, బురిడి కంచారం గ్రామం & పోస్ట్, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా-532168, ఆం.ప్ర. హామీదారు : శ్రీమతి చింతా రమణమ్మ, భర్త : తవిటి నాయుడు (అప్సర స్టోన్ క్రషర్ యూనిట్-I యొక్క హామీదారు), డి నెం.5-102, రాపాక గ్రామం, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా-532168, ఆం.ప్ర. ఋణగ్రహీత : M/s అప్సర స్టోన్ క్రషర్స్ యూనిట్ II, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ : శ్రీమతి పిసిని శ్యామల ప్రాతినిధ్యం వహిస్తున్నారు, యూనిట్ చిరునామా : సర్వే నెం.373-30, కృష్ణాపురం, మెయిన్ రోడ్, పొందూరు, శ్రీకాకుళం-532 168, ఆం.ప్ర. ప్రొప్రయిటర్ : శ్రీ పిసిని శ్యామల, భర్త : లక్ష్మణ నాయుడు (అప్సర స్టోన్ క్రషర్ యూనిట్-II యొక్క ప్రొప్రయిటర్), డి నెం.1-171, బురిడి కంచరాం గ్రామం & పోస్ట్, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా-532168, ఆం.ప్ర. హామీదారు : శ్రీ పిసిని సూర్య నారాయణ, తండ్రి : లేటు సూరయ్య (అప్సర స్టోన్ క్రషర్ యూనిట్-II యొక్క హామీదారు), డి నెం.1-171, బురిడి కంచారం గ్రామం & పోస్ట్, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా-532168, ఆం.ప్ర. బకాయి మొత్తం : తేది.31.12.2025 నాటికి బకాయి రూ. 91,37,103/- (అక్షరాల తొంభై ఒక్క లక్షల ముప్పై ఏడు వేల నూట మూడు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

(సేల్ డీడ్ నెం.2555/2011 తేది.25.07.2011 ఎస్.ఆర్.ఓ పొందూరు ప్రకారం ఆస్తి శ్రీ పిసిని సూర్యనారాయణ, తండ్రి : లేటు సూర్య గారి పేరున కలదు) శ్రీకాకుళం జిల్లా, పొందూరు యొక్క సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, పొందూరు మండలం, బుడిరికంచరాం గ్రామం & గ్రామ పంచాయితీ, సర్వే నెం.222-3, డి నెం. 1-10, 1-11, 1-12 వద్ద ఎ. 0.15 సెంట్లు లేదా 0.060 హెక్టార్లు లేదా 726 చ॥గ॥లు (వాస్తవానికి 528.00 చ॥గ॥) లోని రెసిడెన్షియల్ భూమి మరియు భవనం శ్రీ పిసిని సూర్యనారాయణ గారి పేరున గలదు. హద్దులు: ఉత్తరం: మజ్జి సింహాద్రి గారి భూమి, దక్షిణం: పైలా సూర్యనారాయణ & ఇతరుల భూమి, తూర్పు: గొర్లె సూర్యనారాయణ గారి భూమి, పడమర: పైలా లక్ష్మమ్మ గారి ఆస్తి. స్వాధీనత యొక్క స్వభావం : నిర్మాణాత్మక

రిజర్వు ధర: రూ. 33,75,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,37,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 34,000/-

2 ఋణగ్రహీత : M/s శ్రీ యం.పి. బాలాజీ స్టోన్ క్రషర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ పప్పల వెంకటరమణమూర్తి, యూనిట్ చిరునామా: సర్వేనెం. 299-8, మెయిన్ రోడ్, పొందూరు గ్రామం, శ్రీకాకుళం జిల్లా-532168, ఎ.పి. ఋణగ్రహీత : శ్రీ పప్పల వెంకటరమణమూర్తి, తండ్రి: శ్రీ నారాయణమూర్తి (ప్రొప్రయిటర్: M/s శ్రీ యం పి బాలాజీ స్టోన్ క్రషర్స్), డి.నెం. 1-15, మెయిన్ రోడ్, పొందూరు, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా-532168, ఎ.పి. హామీదారు : శ్రీమతి పప్పల రాజ్యలక్ష్మి, భర్త: శ్రీ పప్పల వెంకటరమణమూర్తి (హామీదారు: M/s శ్రీ యం పి బాలాజీ స్టోన్ క్రషర్స్), డి.నెం. 1-15, మెయిన్ రోడ్, పొందూరు, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా-532168, ఎ.పి. ఋణగ్రహీత : M/s రాజ్యలక్ష్మి క్రషర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీమతి పప్పల రాజ్యలక్ష్మి, యూనిట్ చిరునామా: సర్వేనెం. 299-8, మెయిన్ రోడ్, పొందూరు గ్రామం, శ్రీకాకుళం జిల్లా - 532168, ఎ.పి. ఋణగ్రహీత : శ్రీమతి పప్పల రాజ్యలక్ష్మి, భర్త: శ్రీ పప్పల వెంకటరమణమూర్తి (ప్రొప్రయిటర్: M/s రాజ్యలక్ష్మి క్రషర్స్), డి.నెం. 1-15, మెయిన్ రోడ్, పొందూరు, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా-532168, ఎ.పి. (6). హామీదారు: శ్రీ పప్పల వెంకట రమణమూర్తి, తండ్రి: శ్రీ నారాయణమూర్తి (హామీదారు: M/s రాజ్యలక్ష్మి క్రషర్స్), డి.నెం. 1-15, మెయిన్ రోడ్, పొందూరు, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా - 532168, ఎ.పి. ఋణగ్రహీత : M/s శ్రీ విజయదుర్గ రా మెటీరియల్ సప్లయర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీమతి సీపాన స్వాతి, యూనిట్ చిరునామా: సర్వేనెం. 27-1, మెయిన్ రోడ్, పొందూరు గ్రామం మరియు మండలం, శ్రీకాకుళం-532168, ఎ.పి. ఋణగ్రహీత : శ్రీమతి సీపాన స్వాతి, భర్త: శ్రీ శంకర మూర్తి (ప్రొప్రయిటర్: M/s శ్రీ విజయదుర్గ రా మెటీరియల్ సప్లయర్స్), మెయిన్ రోడ్, బాలాజీ థియేటర్ పక్కన, పొందూరు, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా-532168, ఎ.పి. హామీదారు : శ్రీమతి పప్పల రాజ్యలక్ష్మి, భర్త: శ్రీ పప్పల వెంకటరమణమూర్తి (హామీదారు: M/s శ్రీ విజయదుర్గ రా మెటీరియల్ సప్లయర్స్), డి.నెం. 1-15, మెయిన్ రోడ్, పొందూరు, పొందూరు మండలం, శ్రీకాకుళం జిలా-532168, ఎ.పి. బకాయి మొత్తం : తేది.31.12.2025 నాటికి బకాయి రూ. 1,62,32,399/- (అక్షరాల ఒక కోటి అరవై రెండు లక్షల ముప్పై రెండు వేల మూడు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు : (సేల్ డీడ్ 04/2007 తేది 26.12.2006 ప్రకారం ఆస్తి శ్రీమతి పప్పలరాజ్య లక్ష్మి, భర్త: శ్రీ పప్పల వెంకట రమణమూర్తి పేరున ఎగ్జిక్యూట్ చేయబడినది). శ్రీకాకుళం జిల్లా, పొందూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, పొందూరు మండలం, పొందూరు గ్రామం, రాజాం నుండి చిలకపాలెం రోడ్డు ఉత్తరం వైపు, డి.నెం. 1-15, సర్వే నెం. 203 నందు విస్తీర్ణం 2771.58 చ॥గ॥ లేదా 2317.40 చ॥మీ॥ల విస్తీర్ణంలోని భూమి మరియు ఆర్‌సిసి రూఫ్ షెడ్. హద్దులు: ఉత్తరం: బండి మార్గం, దక్షిణం: పి గుణవతి యొక్క ఆస్తి స్థలం, తూర్పు: టీకే నాగరాజు యొక్క గోడౌన్, పడమర: చిట్టివలస జ్యూట్ మిల్స్ & స్థలం. స్వాధీనత యొక్క స్వభావం : నిర్మాణాత్మకంగా

రిజర్వు ధర: రూ. 1,17,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 11,70,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,17,000/-

3 ఋణగ్రహీత : M/s నరసయ్య KSK ఫిల్లింగ్ స్టేషన్ (ప్రొప్రయిటర్ : గోర సురేష్), సర్వే నెం.592-10, మరియం పబ్లిక్ స్కూల్ ఎదురుగా, చింతువలస గ్రామం, గార మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532404. ప్రొప్రయిటర్ : శ్రీ గోర సురేష్, తండ్రి : జి. నరసయ్య, హెచ్ నెం. 15-65, సర్వే నెం.592-10, మరియం పబ్లిక్ స్కూల్ ఎదురుగా, చింతువలస గ్రామం, గార మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532404. హామీదారు : శ్రీమతి గోర విజయ, భర్త : గోర సురేష్, హెచ్ నెం. 15-65, సర్వే నెం.592-10, మరియం పబ్లిక్ స్కూల్ ఎదురుగా, చింతువలస గ్రామం, గార మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532404. బకాయి మొత్తం : తేది. 31.12.2025 నాటికి బకాయి రూ.53,82,804/- (అక్షరాల యాభై మూడు లక్షల ఎనభై రెండు వేల ఎనిమిది వందల నాలుగు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

శ్రీకాకుళం జిల్లా, గార మండలం, శ్రీకూర్మం రెవెన్యూ గ్రామం, చింతువలస గ్రామం, సర్వే నెం.593/1P, విస్తీర్ణం 2081.20 చ॥గ॥లు (0.43 సెంట్లు)లోని రెసిడెన్షియల్ భూమితో పాటు అందులో నిర్మించబడిన ఆర్‌సిసి రూఫ్ (GF+FF) భవనం ప్లింత్ ఏరియా 766.25 చ॥అ॥లు (GF 386.50 చ॥అ॥లు + FF 379.75 చ॥అ॥లు) శ్రీ గోర సురేష్, తండ్రి: జి. నరసయ్య పేరున గలదు. హద్దులు: తూర్పు: కోరాడ ఈశ్వర రావు గారి మెట్ట భూమి, దక్షిణం: రాణ పెంటయ్య మెట్ట భూమి, పడమర: సిసి రోడ్డు, ఉత్తరం: గోర చిన్న అప్పలరామయ్య మెట్ట భూమి. శ్రీకాకుళం జెఎస్ఆర్ఓ, రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ 1584/2000. స్వాధీనత యొక్క స్వభావం : నిర్మాణాత్మకంగా

గమనిక: ఋణగ్రహీత షెడ్యూల్ చేయబడిన ఆస్తిని భౌతికంగా స్వాధీనం చేసుకునేందుకు సంబంధించిన CJM ఉత్తర్వు CrlMP/19/2024 అమలుకు వ్యతిరేకంగా 05 ఏప్రిల్ 2024 తేదీన IA/879/2024 మరియు IA/880/2024 సంఖ్యల కింద పిటిషన్ దాఖలు చేశారు. విశాఖపట్నం DRT భౌతిక స్వాధీనంపై స్టే ఉత్తర్వులు జారీ చేసింది మరియు కేసు విచారణలో ఉంది.

రిజర్వు ధర: రూ. 1,00,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 10,00,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,00,000/-

4 ఋణగ్రహీత (చిరునామా-1) : మెస్సర్స్ శివ శంకర్ ట్రేడర్స్, ప్రొప్రయిటర్: శ్రీ మళ్ల మనోజ్ కుమార్, తండ్రి: నాగరాజు, డి.నెం.15-3-103/ఎ, యల్లమ్మ వీధి, పలాస, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532222. (చిరునామా-2) : మెస్సర్స్ శివ శంకర్ ట్రేడర్స్, C/o. M/s. శ్రీ రాజ రాజేశ్వరి క్యాష్యూ ఇండస్ట్రీస్, గాడూరు గ్రామం, గరుడభద్ర పంచాయితీ, వజ్రపుకొత్తూరు మండలం, శ్రీకాకుళం జిల్లా-532222. ప్రొప్రయిటర్ : శ్రీ మళ్ల మనోజ్ కుమార్, తండ్రి: నాగరాజు, డి.నెం. 15-3-103/ఎ, యల్లమ్మ వీధి, పలాస, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532222. హామీదారు : శ్రీమతి మళ్ల ప్రవల్లిక, భర్త: మళ్ల మనోజ్ కుమార్, డి.నెం. 15-3-103/ఎ, యల్లమ్మ వీధి, పలాస, శ్రీకాకుళం జిల్లా-532222. బకాయి మొత్తం: తేది. 31.12.2025 నాటికి బకాయి రూ.2,03,45,734/- (అక్షరాల రెండు కోట్ల మూడు లక్షల నలభై ఐదు వేల ఏడు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1: ఆంధ్రప్రదేశ్, శ్రీకాకుళం జిల్లా, పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ, ఉదయపురం గ్రామం & గ్రామ పంచాయితీ, సర్వే నెంలు. 293/5, 293/6, 293/7, పట్టా నెం.143, సమీప డోర్ నెం. 18-2-345 నందు విస్తీర్ణం 2121.66 చ॥గ॥ (617.50+665.00+839.16) రెసిడెన్షియల్ ఖాళీ భూమి శ్రీమతి మళ్ల ప్రవల్లిక & శ్రీ మళ్ల మనోజ్ కుమార్ వారికి చెందినది. హద్దులు: సేల్ డీడ్ ప్రకారం హద్దులు: డాక్యుమెంట్ నెం. 2899/2016 (617.50 చ॥గ॥లు) : తూర్పు: శివకాత్యాయణి రావు & ఎమ్ పాపారావు యొక్క మెట్ట భూమి, పడమర: 20 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: శ్రీ మనోజ్ కుమార్ యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం: ఎమ్ ప్రవల్లిక యొక్క ఖాళీ స్థలం. డాక్యుమెంట్ నెం 2898/2016 (665.00 చ॥గ॥లు): తూర్పు: శివకాత్యాయణి రావు & ఎమ్ పాపారావు యొక్క మెట్ట భూమి, పడమర: 20 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: ఎమ్ మనోజ్ కుమార్ యొక్క స్థలం, ఉత్తరం: బి. కృష్ణరావు యొక్క స్థలం. డాక్యుమెంట్ నెం. 2777/2016 (839.16 చ॥గ॥లు): తూర్పు: కె దశవేంద్ర రావు & ఎస్ శివ కాత్యాయణిరావు యొక్క మెట్ట భూమి, పడమర: 20 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: డి రజిని యొక్క స్థలం, ఉత్తరం: జాన్ గొల్లపల్లి యొక్క స్థలం. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 97,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 9,70,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 97,000/-

ఆస్తి నెం.2: ఆంధ్రప్రదేశ్, శ్రీకాకుళం జిల్లా, పలాస మండలం, కాశీబుగ్గ సబ్-రిజిస్ట్రార్, కేదారిపురం పంచాయితీ, గంగువాడ గ్రామం, సమీప డోర్ నెం. 3-140, సర్వే నెంలు. 252/20, 252/7, 255/27, 252/13, 252/12, 252/14, 252/11, 252/10, 252/4, పట్టా నెం.2, 102, 10, 119, 85, 147, 65, 129, 152, 141, 142, శ్రీ. మళ్ల మనోజ్ కుమార్, తండ్రి: లేటు ఎమ్ నాగరాజు పేరున గల 2007.73 చ॥గ॥ (200.00+ 283.33+ 248.44+ 100.00+ 100.00+ 200.00+ 629.20+ 150.00+ 48.38+ 48.38) విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ ఖాళీ స్థలం యావత్తు. హద్దులు: రిజిస్టర్డ్ సేల్ డీడ్ ప్రకారం: డాక్యుమెంట్ నెం. 1987/2015 (200.00 చ॥గ॥): తూర్పు: పి సూర్య నారాయణ యొక్క మెట్ట భూమి, పడమర: ఎ అయ్యప్ప యొక్క మెట్ట భూమి, దక్షిణం: పి బాబురావు యొక్క మెట్ట భూమి, ఉత్తరం: రోడ్డు. డాక్యుమెంట్ నెం. 2047/2015 (283.33 చ॥గ॥): తూర్పు: ఎమ్ మనోజ్ కుమార్ యొక్క మెట్ట భూమి, పడమర: పి ధనుంజయ యొక్క ఆర్‌సిసి ఇల్లు, దక్షిణం: పి బాబురావు యొక్క మెట్ట భూమి, ఉత్తరం: రోడ్డు, రాజమార్గం. డాక్యుమెంట్ నెం. 2475/2015 (248.44 చ॥గ॥): తూర్పు: పి పాపి నాయుడు యొక్క మెట్ట భూమి, పడమర: పి ధనుంజయ & పి తిరుపతి యొక్క మెట్ట భూమి, దక్షిణం: పి సీతారాం యొక్క మెట్ట భూమి, ఉత్తరం: ఎమ్ మనోజ్ కుమార్ యొక్క మెట్ట భూమి. డాక్యుమెంట్ నెం. 3044/2015 (100.00 చ॥గ॥): తూర్పు: పి శంకర రావు యొక్క మెట్ట భూమి, పడమర: పి మొర్రి నాయుడు యొక్క మెట్ట భూమి, దక్షిణం: జి లోకనాథం మెట్ట భూమి, ఉత్తరం: ఎమ్ మనోజ్ కుమార్ యొక్క మెట్ట భూమి. డాక్యుమెంట్ నెం. 3001/2015 (100.00 చ॥గ॥): తూర్పు: పి రాజారావు యొక్క మెట్ట భూమి, పడమర: పి మొర్రి నాయుడు యొక్క మెట్ట భూమి, దక్షిణం: జి లోకనాథం మెట్ట భూమి, ఉత్తరం: ఎమ్ మనోజ్ కుమార్ యొక్క మెట్ట భూమి. డాక్యుమెంట్ నెం. 3470/2015 (200.00 చ॥గ॥): తూర్పు: ఎమ్ మనోజ్‌కుమార్ యొక్క మెట్ట భూమి, పడమర: పి లోకనాథం యొక్క మెట్ట భూమి, దక్షిణం: పి లోకనాథం మెట్ట భూమి, ఉత్తరం: ఎమ్ మనోజ్ కుమార్ యొక్క మెట్ట భూమి. డాక్యుమెంట్ నెం. 4205/2015 (629.20 చ॥గ॥): తూర్పు: ఎమ్ మనోజ్‌కుమార్ యొక్క మెట్ట భూమి, పడమర: జి కోదండరావు యొక్క మెట్ట భూమి, దక్షిణం: వి బసెమ్మ మెట్ట భూమి, ఉత్తరం: పి పాపారావు యొక్క మెట్ట భూమి. డాక్యుమెంట్ నెం. 2649/2015 (150 చ॥గ॥): తూర్పు: ఎమ్ మనోజ్‌కుమార్ యొక్క మెట్ట భూమి, పడమర: పి కామేష్ యొక్క మెట్ట భూమి, దక్షిణం: పి మొర్రినాయుడు మెట్ట భూమి, ఉత్తరం: పి నారాయణ యొక్క మెట్ట భూమి. డాక్యుమెంట్ నెం. 2648/2015 (48.38 చ॥గ॥): తూర్పు: పి పాపినాయుడు యొక్క మెట్ట భూమి, పడమర: ఎమ్ మనోజ్‌కుమార్ యొక్క మెట్ట భూమి, దక్షిణం: పి సంపతిరావు మెట్ట భూమి, ఉత్తరం: ఎమ్ మనోజ్‌కుమార్ యొక్క మెట్ట భూమి. డాక్యుమెంట్ నెం. 2647/2015 (48.38 చ॥గ॥): తూర్పు: పి పాపినాయుడు యొక్క మెట్ట భూమి, పడమర: ఎమ్ మనోజ్‌కుమార్ యొక్క మెట్ట భూమి, దక్షిణం: పి మొర్రినాయుడు మెట్ట భూమి, ఉత్తరం: ఎమ్ మనోజ్‌కుమార్ యొక్క మెట్ట భూమి. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 20,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,00,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 20,000/-

5 ఋణగ్రహీత: శ్రీ సూరు శ్యామ సుందర రావు, తండ్రి: దానయ్య, డి.నెం. 1-270, పాండురంగ వీధి, కేశుపురం గ్రామం, ఇచ్చాపురం మండలం, శ్రీకాకుళం జిల్లా-532312. సహ-ఋణగ్రహీత: శ్రీమతి. డి. సుజాత, భర్త: సూరు శ్యామ సుందర రావు, డి.నెం. 1-270, పాండురంగ వీధి, కేశుపురం గ్రామం, ఇచ్చాపురం మండలం, శ్రీకాకుళం జిల్లా-532312. బకాయి మొత్తం: తేది. 31.12.2025 నాటికి రూ. 35,96,571/- (అక్షరాల ముప్పై ఐదు లక్షల తొంభై ఆరు వేల ఐదు వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు. అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు :

ఇచ్చాపురం మండలం, కేశుపురం రెవిన్యూ గ్రామం, కేశుపురం పాండురంగ వీధి పడమర వైపుగా, సమీప డోర్ నెం. 1-270, సర్వే నెం. 352/33, శ్రీ సూరు శ్యామసుందరరావుకు చెందిన 266.60 చ॥గ॥ లేదా 223.944 చ॥మీ॥ రెసిడెన్షియల్ స్థలము మరియు అందులోని బిల్డింగ్. హద్దులు: తూర్పు: రహదారి (రోడ్డు), దక్షిణం: సూరు ఊర్వశి ఖాళీ స్థలము, పడమర: రహదారి (రోడ్డు), ఉత్తరం: రోడ్డు. స్వాధీనత యొక్క స్వభావం : లాంఛనాత్మక

రిజర్వు ధర: రూ. 40,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 4,05,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 41,000/-

6 ఋణగ్రహీత : M/s విఘ్నేశ్వర రా మెటీరియల్ సప్లయర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ శ్రీమతి చింతా రమణమ్మ, యూనిట్ చిరునామా: డి నెం. 1, రాపాక గ్రామం, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా-532168, ఆం.ప్ర. ప్రొప్రయిటర్ : శ్రీమతి చింతా రమణమ్మ, భర్త : శ్రీ తవిటి నాయుడు (ప్రొప్రయిటర్), డి నెం.5-102, రాపాక గ్రామం, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా-532168, ఆం.ప్ర. హామీదారులు : 1) శ్రీమతి చింతా రమణమ్మ, భర్త : శ్రీ తవిటి నాయుడు (ప్రొప్రయిటర్), డి నెం.5-102, రాపాక గ్రామం, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా-532168, ఆం.ప్ర. 2) శ్రీ యెలకల రాజు, తండ్రి : అక్కన్న (హామీదారు), రాపాక గ్రామం, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా-532168, ఆం.ప్ర. బకాయి మొత్తం : తేది.31.12.2025 నాటికి బకాయి రూ. 66,63,615/- (అక్షరాల అరవై ఆరు లక్షల అరవై మూడు వేల ఆరు వందల పదిహేను రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

(సేల్ డీడ్ నెం.3544/2016, తేది.17.11.2006 ప్రకారం శ్రీ యలక రాజు, తండ్రి : శ్రీ వై. అక్కన్న గారి పేరున కలదు) : శ్రీకాకుళం జిల్లా, పొందూరు యొక్క సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, పొందూరు మండలం, కొంచాడ రెవెన్యూ గ్రామం, పొందూరు రైల్వేస్టేషన్ దగ్గర, సర్వే నెం. 34-3 నందు విస్తీర్ణం ఎకరా 0.20 సెంట్లు లేదా 0.080 హెక్టార్లలోని ఖాళీ భూమి. హద్దులు : ఉత్తరం: బండ్ల దారి, దక్షిణం: బండ్ల దారి, తూర్పు: బండ్ల దారి, పడమర: శ్రీమతి బి. అమ్మాజి గారి భూమి. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 33,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,35,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 34,000/-

7 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): శ్రీమతి చిప్పాడ గౌరి, భర్త : బాల మురళీ కృష్ణ - దరఖాస్తుదారు, చిరునామా : ఆదివరపుపేట వీధి, నరసన్నపేట, శ్రీకాకుళం జిల్లా-532421. సహ-ఋణగ్రహీత: శ్రీబాలమురళికృష్ణచిప్పాడ-సహ-దరఖాస్తుదారు చిరునామా: ఆదివరపుపేటవీధి, నరసన్నపేట, శ్రీకాకుళంజిల్లా-532421. హామీదారు: మరణించిన శ్రీమతి కోరాడ సుజాత యొక్క ఎస్టేట్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు చట్టపరమైన వారసులు : శ్రీ కె వి రామచంద్రరావు, కలివరపు పేట, నరసన్నపేట-532 421. మరణించిన హామీదారు యొక్క చట్టపరమైన వారసులు. హామీదారు : మరణించిన శ్రీమతి కోరాడ సుజాత యొక్క ఎస్టేట్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు చట్టపరమైన వారసులు : శ్రీ కె వి భాగ్యరాజు, తండ్రి: కె వి రామచంద్రరావు, కలివరపు పేట, నరసన్నపేట-532 421 మరణించిన హామీదారుని యొక్క చట్టపరమైన వారసులు. బకాయి మొత్తం : తేది. 31.12.2025 నాటికి రూ. 34,67,311.00 (అక్షరాల ముప్పై నాలుగు లక్షల అరవై ఏడు వేల మూడు వందల పదకొండు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

(నరసన్నపేట జెఎస్ఆర్ఓ, రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.289/2017) శ్రీకాకుళం జిల్లా మరియు నరసన్నపేట ఎస్ఆర్ఓ, నరసన్నపేట పంచాయితీ మరియు మండలం, బ్లాక్ నెం.10, వార్డు నెం.9, కొత్త డోర్ నెం.9-53, సర్వే నెం.18/1 వద్ద బొరిగివలస రెవెన్యూ గ్రామం, బొంతలవీధి యొక్క పడమర వైపున విస్తీర్ణం 194.44 చ॥గ॥లులోని రెసిడెన్షియల్ భూమితో అందులో నిర్మించిన ఆర్‌సిసి బిల్డింగ్ శ్రీమతి చిప్పాడ గౌరి గారికి చెందినది. హద్దులు : తూర్పు: పంచాయితీ రోడ్డు, పడమర: సున్నపు రాంబాబు గారి స్లాబ్ ఇల్లు, ఉత్తరం : అంపోలం వసంతకుమార్ గారి స్లాబ్ ఇల్లు, దక్షిణం : సడకదారి. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 23,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,35,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 24,000/-

8 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): (1) M/s. శ్రీ వెంకటేశ్వర రా మెటీరియల్స్ & సప్లయర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ. పిసిని లక్ష్మునాయుడు, తండ్రి: పి సూర్యనారాయణ, యూనిట్ చిరునామా: చిలకపాలెం-పొందూరు రోడ్, నందివాడ గ్రామం, లోలుగు పోస్ట్, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా - 532168, ఎ.పి., ప్రొప్రయిటర్: శ్రీ పిసిని లక్ష్మునాయుడు, తండ్రి: పి సూర్యనారాయణ, డి.నెం. 1-171, బురిడికంచారం గ్రామం, లోలుగు పోస్ట్, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా – 532168, ఎ.పి. హామీదారు: శ్రీ యెలకల కోటి, తండ్రి: వై. గురుమూర్తి, డి.నెం. 3-139, రాపాక గ్రామం, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా – 532168, ఎ.పి. బకాయి మొత్తం : తేది. 31.12.2025 నాటికి రూ. 37,06,289/- (అక్షరాల ముప్పై ఏడు లక్షల ఆరు వేల రెండు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే)+ తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు : శ్రీకాకుళం జిల్లా, పొందూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, పొందూరు మండలం, కొంచాడ రెవెన్యూ గ్రామం, ఖాతా నెం. 664, సర్వే నెం. 34-3 లో ఎ. 0.10 సెంట్లు లేదా 484.00 చ॥గ॥ విస్తీర్ణంలో ఖాళీ భూమి శ్రీ యెలకల కోటి గారుకు చెందిన ఆస్తి మరియు హద్దులు: ఉత్తరం: కొల్లిపేట రోడ్డు, తూర్పు: అటుకుల జోగా రావు మెట్ట భూమి, పడమర: బి. అమ్మాజీ యొక్క ఆస్తి, దక్షిణం: బండి మార్గం. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 11,20,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,12,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 11,200/-

బిడ్‌ను సమర్పించే ముందు మరియు ఇ-వేలం అమ్మకపు ప్రక్రియలలో పాల్గొనే ముందు, వేలం అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్: https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్: https://www.unionbankofindia.bank.in/auction-property/view-auction-property.aspx లను పూర్తిగా పరిశీలించాలని బిడ్డర్లుకు సూచించడమైనది. ఆస్తిపై బ్యాంకుకు తెలిసిన మేరకు ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేవు. ఆసక్తి గల బిడ్డర్లు వేలం వివరాలు మరియు ఆస్తి తనిఖీకి సంబంధించిన వివరాలను తెలుసుకోవడానికి అధీకృత అధికారిని సంప్రదించవచ్చు. ఇమెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank.in, సంప్రదింపు ఫోన్ నంబర్: 9324517291

తేది : 24.02.2026, స్థలం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

– న్యూస్‌టుడే, పలాస, కాశీబుగ్గ

పలాస పట్టణంలో ఎల్లమ్మ దేవత కొల్వైన వీధి కల్పవల్లిగా, రోగాలు నయం చేసే దన్వంతరి మాతగా, సంతతి ప్రసాదించే సంతాన లక్ష్మిగా, భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతోంది. ఏటా మహాశివరాత్రి దాటిన వచ్చే రోజుల తర్వాత మృగశిర నక్షత్రంలో వచ్చే జామిఎల్లమ్మ జాతరకు ఆంధ్ర, ఒడిశా నుంచి మొక్కులు తీర్చుకునేందుకు పెద్దఎత్తున భక్తులు తరలివస్తుంటారు.

నేడు అగ్నిగుండం

మంగళవారం భాగంగా కొళ్ళకిత వంశీయుల ఆధ్వర్యంలో అగ్నిగుండం నిర్వహిస్తారు. ఎల్లమ్మ దేవాలయం వద్ద ఉదయం పదిగంటల వేళ యాత్రకు ఉపక్రమిస్తారు. పూజల అనంతరం అమ్మవారి జంగిట, మేళతాళాలతో పట్టణ పొలిమేర వరకు ఊరేగింపుతో వెళ్లి అక్కడ నుంచి వాహనంలో తర్వాత మొదటి అగ్నిగుండం జమీందారుల ఇంటికి వెళ్తారు. అక్కడే అగ్నిగుండం తొక్కి మొదటి పడి కంద ఆయా జమీందారుల ఇంటి నుంచి బియ్యం సేకరిస్తారు.

కోర్కెలు తీర్చే కల్పవల్లి ఎల్లమ్మ తల్లి

పలాస కాపువీధిలో ఎల్లమ్మ దేవత

25న సింధూర పంట

రెండో రోజు బుధవారం ఉదయం నుంచి రాత్రి 9 గంటల వరకు ఎల్లమ్మ అమ్మవారికి పూజలు చేస్తారు. రాత్రి 9 గంటలకు కొళ్ళకిత వంశీయులు ఆలయంలోనే భోజనాలు పూర్తిచేసి రాత్రి 11 గంటల నుంచి అమ్మవారి ఎదుట పసుపు కొమ్ముల్లతో సింధూర పంట చేస్తారు. అనంతరం ఎల్లమ్మ, ఎర్నెమ్మ, పోతురాజు విగ్రహాలతో ఆలయం నుంచి తెల్లవారుజాము వరకు ఊరేగింపు జరుపుతారు.

26న జామి అమ్మవారి జాతర

25 రాత్రి 12 గంటల నుంచి ఎల్లమ్మ, ఎర్నెమ్మ, పోతురాజు విగ్రహాలతో తెల్లవారుజాము వరకు పట్టణంలో ఊరేగించి ఆలయానికి చేరుకుని ముందుగా కొళ్ళకిత వంశీయులు జామి ఎల్లమ్మకు పూజలు చేస్తారు. ఉదయం 6 నుంచి రాత్రి 11 గంటల వరకు భక్తులకు దర్శనం కల్పిస్తారు.

గతేడాది పాసులతో గందరగోళం

గతేడాది జాతరలో దర్శనం కోసం వచ్చిన భక్తులకు రూ.20, రూ.100 చొప్పున టికెట్లు, దాతలు, వీఐపీలకు ఉచిత పాసులు ఇచ్చారు. ఉచిత పాసులు లెక్కకు మించి రావడం, వారికి, రూ.100 టిక్కెట్టు వారికి క్యూలైన్‌ ఒక్కటే కావడంతో ఇబ్బందులు తప్పలేదు. దీంతో కొళ్ళకిత వంశీయులు, ఆలయంలో జరిగిన తొక్కిసలాట మటన నేపథ్యంలో ఈ ఏడాది జాతర కట్టుదిట్టంగా జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

★ ఇనుప బారికేడ్ల మాదిరి క్యూలైన్లు, టికెట్‌ కౌంటర్లు సచివాలయం వెనక ఉండేలా ఏర్పాటు చేశారు. పాదరక్షలు ప్రభుత్వ సామాజికఆసుపత్రి ఎదురుగా ఉన్న సచివాలయం వద్ద విడిచిపెట్టేలా మైకుల ద్వారా ప్రచారం చేస్తున్నారు. డీఎస్పీ షేక్‌ షహబాజ్‌ అహ్మద్‌ పర్యవేక్షణలో సీఐ వై.రామకృష్ణ భద్రతా చర్యలు పరిశీలించారు.

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

తెరపై ఈనాడు

పలాసలో... ఎన్వీ మార్క్స్‌: మన శంకర వరప్రసాద్‌గారు, హరిశంకర్‌: హే బలవంత్, భాన్సరాయి: వైభవ్‌ ఇచ్ఛాపురంలో... మణికంఠ ఎల్‌ మార్క్స్‌: హే బలవంత్, పూర్ణ: మన శంకర వరప్రసాద్‌గారు సోంపేటలో... ఎస్‌ఎస్‌మార్క్స్‌: మన శంకర వరప్రసాద్‌గారు, శివ: హే బలవంత్
– న్యూస్‌టుడే, పలాస, ఇచ్ఛాపురం, సోంపేట

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 8008574279 9063144707

సమస్య: సంతబొమ్మాళి సమీపంలో పాత రహదారిపై కల్వర్టుకు రక్షణ గట్టు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. - బి.రమణమూర్తి, ఇచ్ఛాపురం సమాధానం: పరిశీలించి, అవసరమైన ప్రతిపాదనలు చేస్తాం. - డి.విక్రమ్, ఏఈ, ఆర్‌అండ్‌బీ శాఖ, ఇచ్ఛాపురం – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

? రెయ్యిపాడు పంచాయతీలో జల్‌జీవన్‌ మిషన్‌ కింద ఇంటింటి కుళాయిలు ఏర్పాటు చేసి, నీరందించడం లేదు. - కె.అమ్మన్న, రెయ్యిపాడు ★ సంబంధిత శాఖాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషిచేస్తాం. - మోహిని, పంచాయతీ కార్యదర్శి, రెయ్యిపాడు – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

ఇంటర్‌ పరీక్షలు ప్రారంభం

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురంలోని మూడు కేంద్రాల్లో ఇంటర్‌ పరీక్షలు ప్రారంభమయ్యాయి. నిమిషం ఆలస్యమైనా ప్రవేశం లేదని అధికారులు హెచ్చరించిన నేపథ్యంలో సోమవారం ఉదయం 8 గంటలకే విద్యార్థులు కేంద్రాల వద్ద కనిపించారు. స్వర్ణభారతి కేంద్రంలో 507 మంది పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు చేయగా 12, ఆదిత్య కళాశాల కేంద్రంలో 437 మందికి 17, ప్రభుత్వ బాలికల జూనియర్‌ కళాశాలలో 266 మందికి 8 మంది గైర్హాజరయ్యారు. అన్ని కేంద్రాల్లో పట్టణ వైద్యకేంద్రం సిబ్బంది శిబిరాలు, పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

పల్లెలు మురిసేలా పండగ వచ్చింది

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

మరోసారి పల్లెకు పండగొచ్చింది. సిమెంటు రోడ్లతో అంతర్గత రహదారులకు నూతన కళ తెచ్చింది. వైకాపా హయాంలో అంతగా ప్రాధాన్యం దక్కని సీసీ రోడ్ల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వంలో విడతల వారీగా పనులు సాగుతున్నాయి. సీసీ రహదారులతో గ్రామాల్లో మౌలిక వసతుల లకు పెద్ద పీట వేసి, అనుబంధంగా పక్కా మురుగు కాలువల నిర్మిస్తే రోడ్ల నాణ్యత పెరుగుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

రూ.15.7 కోట్లు అంచనాలతో రెండో విడత పనులు

★ ఇప్పటికే గ్రామాల్లో ప్రధాన అంతర్గత మార్గాలు సీసీ రహదారులుగా మారగా, రెండో విడతలో ఇరుకు దారులకు మట్టికి కలగనుండని అధికారులు పేర్కొంటున్నారు. అందులో భాగంగానే రెండో విడతలో ఒక్క మండలానికి సుమారు రూ.3.85 కోట్ల వరకు నిధులు మంజూరయ్యాయి. చెల్లింపుల్లో కొంత జాప్యంతో నిదానంగా మొదలైన ప్రస్తుతం ఆయా పనులు ఊపందుకున్నాయి.

ప్రభుత్వ విప్‌ సూచనలతో..

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో గతేడాది పల్లె పండగ మొదటి విడతలో పెద్ద ఎత్తున సీసీ రహదారుల అభివృద్ధి పనులు చేపట్టారు. దీంతో కనీస గ్రావెల్‌తోనూ అభివృద్ధికి నోచుకుని రోడ్లు కొత్త రూపు సంతరించుకున్నాయి. మొదటి విడతలో కేటాయించిన నిధులతో ప్రభుత్వ విప్‌, ఎమ్మెల్యే బెందాళం అశోక్‌ సూచనలతో ఒక్కో మండలానికి సుమారు రూ.5 కోట్ల వరకు పనులు విభజించారు. దీంతో ఇబ్బందికరంగా ఉన్న రహదారులకు తొలి విడతలోనే మోక్షం కలిగింది.

పనుల పూర్తికి చర్యలు

మొదటి దశ పనులు కొన్ని పెండింగ్‌ ఉన్నాయి. పూర్తయిన వాటికి సంబంధించి దాదాపు 90 శాతానికి పైగా బిల్లులు చెల్లింపు చేశారు. రెండో విడత పనులు జనవరిలోనే మొదలయ్యాయి. మార్చి చివరి నాటికి పనులన్నింటినీ పూర్తి చేయాలన్న లక్ష్యంతో కార్యాచరణ సిద్ధం చేశాం.
– ఎ.సూర్యప్రకాష్‌, డీఈ, ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఇలా..	మొదటి విడత అంచనా : రూ.94 కోట్లు, మొదలు పెట్టిన పనులు : 1,019, పూర్తయిన పనులు : 430, నిర్మాణ విస్తీర్ణం : 56 కి.మీ.			
	రెండో విడత అంచనా : రూ. 15.7 కోట్లు,	పనుల సంఖ్య : 201,	నిర్మాణ విస్తీర్ణం : 27 కి.మీ.	

పొలం గట్టే దిక్కు..!



దశాబ్దాలుగా పొలం గట్టునే వెడల్పు చేసుకుని రాకపోకలు సాగిస్తున్నారు. 108, 104 వంటి అత్యవసర సేవలు దూరమవ్వడంతో ఇబ్బందులు తప్పడం లేదని, రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు. పీఆర్‌ జేఈ నాగభూషణ్‌ను వివరణ కోరగా రహదారి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

కొండపూరు పంచాయతీ తుబలపాలెంకు నేటికీ రహదారి సౌకర్యం లేదు. స్థానికులు

వైభవంగా రాకురాణి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

సున్నలరేవు (లక్ష్మీదేవిపేట)లో గ్రామదేవత రాకురాణి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభించారు. నాలుగు రోజులపాటు జరిగే కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు గ్రామపెద్దల ఆధ్వర్యంలో రాకురాణి అమ్మవారి విగ్రహాన్ని రథంపై ఆశేష భక్తజనం నడుమ మేళతాళాలు, సాంప్రదాయిక వాద్యాలతో ఊరేగించారు. అనంతరం మహిళలు ముత్తాయిదువలతో చల్లదనం పూజలు చేశారు. 26న విగ్రహ, యంత్ర, ప్రాణ ప్రతిష్ఠ, ఆలయ శిఖర పూజలు నిర్వహించనుండగా.. మార్చి 1న సాయంత్రం 5 గంటల నుంచి గ్రామ సమారాధన చేపట్టనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

కనులపండువగా డోలోత్సవాలు

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కవిటి మండలం బెజ్జిపుట్టుగ గ్రామంలో చక్రధర పెరుమాళ్‌ స్వామి డోలోత్సవాలు కనులపండువగా జరుగుతున్నాయి. ఆలయ ధర్మకర్త పొందర కృష్ణారావు ఆధ్వర్యంలో స్వామివారికి సుప్రభాత సేవ, నిత్య పూజలు చేస్తున్నారు. అనంతరం మంగళవాయిద్యాల నడుమ తిరువీధి నిర్వహిస్తున్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటున్నారు. రాత్రి నిర్వహించిన హరికథ గానం, అనంతరం స్వెర్రా నృత్యరంగిణి కళాకారుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

పాడైంది.. శుద్ధజలం అందకుంది..

మందసలోని పోస్ట్‌మెట్రిక్‌ వసతి గృహంలోని శుద్ధ నీటి ప్లాంటు ఇది. వారం రోజులుగా మరమ్మతులకు గురైంది. విద్యార్థులు కాచిన నీరు తాగుతున్నారని, మరమ్మతులు చేయించాలని వేడుకుంటున్నారు. వసతి గృహ అధికారి బి.అప్పారావు తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

మురుగు తిష్ఠ

రత్తకన్న ఉన్నత పాఠశాల ఆవరణలో మురుగు నిలిచిపోతోంది. బడికి పశ్చిమ వైపు ఉన్న ఖాళీ స్థలంలోకి వాడుక, వర్షపునీరు వెళ్లేది. అలానే కాలువలు నిర్మించారు. నాడు నేడు పనుల ఎత్తు తరువాత సాగడంతో క్రమపద్ధతి లేకుండా పోయింది. పశ్చిమం వైపు ఉన్న ఖాళీస్థలాన్ని యజమాని మట్టి పోసి ఎత్తుచేయడంతో మురుగు పాఠశాలలో తిష్ఠ వేస్తోంది. కమిషనర్‌ రమేష్‌ను వివరణ కోరగా పాఠశాల కమిటీతో సమావేశమై పరిష్కార చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఆదర్శ నేత.. ఎర్రన్నాయుడు

జాతీయ స్థాయి నేతగా, శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేసి స్థానిక ప్రజల గుండెల్లో చోటు సాధించిన మహానేత, ఆదర్శవాది కింజరాపు ఎర్రన్నాయుడు అని కూటమి నాయకులు అన్నారు.

మందస: దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, ఇతర పరికరాలు అందజేత

పలాస రైల్వేకాలనీ సీతారామాలయంలో అన్నదానంలో పాల్గొన్న తెదేపా నాయకులు

ఎర్రన్నాయుడు జయంతిని పురస్కరించుకుని పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో సోమవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలాస రైల్వేకాలనీలో సీతారామాలయ ప్రాంగణంలో పేదలకు అన్నదానం చేశారు. ఎర్రన్నాయుడు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నినదించారు. – న్యూస్‌టుడే, పలాస, ఇచ్ఛాపురం పట్టణం

ఇచ్ఛాపురం బస్టాండ్‌లో ఎర్రన్నాయుడు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న తెదేపా నాయకులు

వైకాపా ప్రభుత్వంలో 70 మంది బీసీల హత్య: అశోక్‌

శాసనసభలో సోమవారం వివిధ సంక్షేమశాఖలకు సంబంధించిన పద్దులపై చర్చ సందర్భంగా ప్రభుత్వ విప్‌, ఎమ్మెల్యే బెందాళం అశోక్‌ మాట్లాడారు. వైకాపా ప్రభుత్వం బీసీలను పూర్తిగా అణగదొక్కింది. 70 మంది బీసీలు హత్యకు గురయ్యారు. తెదేపాలోని ఆ వర్గం నేతలపై తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేసింది. కూటమి ప్రభుత్వంలో బీసీలకు పూర్వ వైభవం వచ్చింది. అన్ని రంగాల్లోనూ ప్రాధాన్యం లభించింది. బడ్జెట్‌లోనూ వారి సంక్షేమానికి పెద్దఎత్తున నిధులు కేటాయించారు. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ బీసీలు తెదేపా పక్షానే ఉంటారు' అని అన్నారు. – న్యూస్‌టుడే, అమరావతి

ఆత్మీయ సమావేశం.. మదినిండా సంతోషం

ఉండవల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేశ్‌ విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల ప్రజాప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరినీ పలకరించి, యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఫొటోలు తీసుకుని, భోజనం చేశారు. ఇచ్ఛాపురం, పలాస ఎమ్మెల్యేలు బెందాళం అశోక్‌, గౌతు శిరీష కుటుంబాలను చిత్రాల్లో చూడొచ్చు. – న్యూస్‌టుడే, అమరావతి

డిమాండ్ల సాధనకు నిరాహార దీక్ష

పలాస, కాశీబుగ్గ, సోంపేట, మందస, న్యూస్‌టుడే: న్యాయబద్ధమైన తమ డిమాండ్లను అమలు చేయాలని అంగన్‌వాడీ కార్యకర్తలు కోరారు. ఈ మేరకు సోంపేట, కాశీబుగ్గ, మందసలో సోమవారం నిరాహార దీక్షలు చేపట్టారు.

కాశీబుగ్గలో అంగన్‌వాడీ కార్యకర్తల నిరసన

వానరాల బెడద

వీర గున్నమ్మపురం, కుంటి కోట, మకర జోల గ్రామాలకు వెళ్లే రహదారులపై వానర మూకలు సంచరిస్తున్నాయి. దీంతో ఈ దారిలో ప్రయాణం భయానకంగా మారింది. ఒంటరిగా వెళ్లేవారు, చిన్నపిల్లలపై అవి దాడులు చేస్తున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. వానరాలు కనిపించాక వాటిని కర్రలతో బెదిరించి చేయకుండా ఉంటే వాటి నుంచి ఎలాంటి ప్రమాదం ఉండదని మందస అటవీ శాఖ అధికారి రాము తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

మౌలిక వసతుల కరవు

అంపురం ఎస్సీ కాలనీ వెనక ఖాళీ స్థలంలో కాంగ్రెస్‌ ప్రభుత్వం 20 మందికి పైగా ఇంటి స్థలాలు కేటాయించింది. మౌలిక వసతులు లేని కారణంగా చాలా ఏళ్లు లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టలేదు. ఇటీవల ఆరుగురు ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నారు. కాలువలు, రహదారి సౌకర్యం లేకపోవడంతో అవస్థలు పడుతున్నామని వారు వాపోతున్నారు. డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రస్వామిని వివరణ కోరగా సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

స్తంభం కూలితే ప్రమాదం

ఇచ్ఛాపురం పుర పరిధి ఉప్పలవీధి నుంచి కొండివీధి, డబ్బూరివీధికి వెళ్లే మార్గంలో వీధి కూడలి వద్ద ఉన్న విద్యుత్తు స్తంభం ఊగిసలాడుతూ, ఓ వైపు వాలి ఉంది. పాత ఇనుపస్తంభం కావడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని పుర ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇనుప స్తంభం పటిష్ఠంగానే ఉందని, పరిశీలించి ప్రమాదకరంగా మారితే మార్పు చేస్తామని విద్యుత్తు ఉపకేంద్ర ఏఈ గోవిందరావు తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

మత్స్యకారులకు పరిహారం చెల్లించండి

సోంపేట, న్యూస్‌టుడే: వేటసాగించే రూ.18 లక్షల విలువైన పడవ మునిగి నాశనమవ్వడంతో 15 మత్స్యకార కుటుంబాలు జీవనోపాధికి ఇబ్బంది పడుతున్నాయని, పరిహారం అందించి వారిని ఆదుకోవాలని సోంపేట జడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద, వైకాపా నాయకుడు జోగారావు కోరారు. ఈ మేరకు సోమవారం మత్స్యకార ప్రతినిధులతో కలిసి కలెక్టర్‌ స్వప్నిల్‌ దినకర్‌ పుండ్కర్‌కు వినతిపత్రం అందజేశారు. కొర్లాం ప్రాథమిక వైద్యకేంద్రంలో వైద్యుడిని నియమించాలని, సోంపేట సామాజిక ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న 8 పోస్టులు భర్తీ చేయాలని విన్నవించారు.

పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

కవిటి గ్రామీణం: రామయ్యపుట్టుగ గ్రామానికి చెందిన కె.ధర్మరాజు భార్య అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఆయనతోపాటు కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1992-93లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేశారు. సోమవారం తక్షణసాయంగా రూ.30 వేలు అందజేసి, భవిష్యత్తులో చేదోడు వాదోడుగా ఉంటామని ధైర్యం చెప్పారు.

నేరాలపై పోలీసుల అవగాహన

పలాస గ్రామీణం, కాశీబుగ్గ: విహార యాత్రలు, వేరే ప్రాంతాలకు వెళ్లేటప్పుడు ఇళ్లలో చోరీలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నరసింహమూర్తి సూచించారు. డోర్‌ కర్టెన్లు వాడాలని, బయట గేటుకు తాళం వేయకపోవడమే మంచిదన్నారు. సుబ్బుగుడ్డిలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. నారీ శక్తి, సైబర్‌ నేరాలు, సంకల్పం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

విజ్ఞాన ప్రదర్శనలో నూతన ఆవిష్కరణలు

సైన్సు విజ్ఞాన ప్రదర్శనలతో విద్యార్థుల్లో మేధాశక్తి పెరుగుతుందని ప్రధానోపాధ్యాయుడు అనీల్‌కుమార్‌ అన్నారు. ఇసకలపాలెం ఉన్నత పాఠశాలలో సైన్స్‌ సమగ్ర మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలు ప్రదర్శించి వివరించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, సోంపేట

ఆయిల్‌ పామ్‌ సాగుపై శిక్షణ

మందస, న్యూస్‌టుడే: మందస, సోంపేట, పలాస మండల రైతులకు సోమవారం ఆయిల్‌ పామ్‌ సాగుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మూడు మండలాల్లోని 20 మంది రైతులను ఎంపిక చేసి మన్యం జిల్లాలోని వీరఘట్టం, పార్వతీపురం మండలాల పరిధిలోని ఆయిల్‌ పామ్‌ తోటలు, మిల్లుల వద్దకు తీసుకెళ్లి సాగు లాభాలపై అవగాహన కల్పించారు. ఉద్యాన శాఖాధికారి శంకర దాస్‌ పాల్గొన్నారు.

ఉపాధి పథకానికి తూట్లు..!

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచిందని బొడ్డపాడులోని ఉపాధి కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి త్వరగా పనులు కల్పించాలని కోరారు. ఈ మేరకు స్థానిక సచివాయల సిబ్బందికి ఏఐసీసీటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. నాయకులు కుత్తుం దుష్యంత్‌ పాల్గొన్నారు.

సామ్రాజ్యవాద దాడిని ఐక్యంగా తిప్పికొట్టాలి

నగరంపల్లిలో సీపీఎం జిల్లా నాయకుడు బమ్మిడి ఆనందరావు ఆధ్వర్యంలో సోమవారం కార్ల్‌ మార్క్స్‌ రచించిన కమ్యూనిస్టు ప్రణాళిక పుస్తకావిష్కరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పుస్తకాలను ఆవిష్కరించి ప్రసంగించారు. వర్ధమాన దేశాలపై అమెరికా చేస్తున్న సామ్రాజ్యవాద దాడిని శ్రామిక వర్గాలు ఐక్యంగా తిప్పికొట్టాలన్నారు. నిరంకుశ విధానాలపై మండిపడ్డారు. పుస్తకంలో పలు అంశాలు వివరించారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు ఎన్‌.మోహనరావు, సుగుణవతి, ఈశ్వరమ్మ, రామకృష్ణ పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

ఒత్తిడి తీవ్రం.. యాతన అదనం

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: వివిధ రకాల సర్వేలు, వార్డు సేవలతో నిత్యం ఒత్తిడికి గురవుతున్నామని ఇచ్ఛాపురం పురపాలకసంఘ పరిధిలోని సచివాలయ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు.

మృతులకు నివాళులర్పిస్తున్న సచివాలయ సిబ్బంది

వార్డు, గ్రామ సచివాలయాల్లో పనిచేస్తూ మృతి చెందిన, ఆత్మహత్య చేసుకున్న వారికి పురపాలకసంఘ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద వార్డు సచివాలయాల కార్యదర్శులు, ఇతర సిబ్బంది సోమవారం కొవ్వొత్తులతో నివాళులర్పించారు. వార్డు సచివాలయాల ఐక్య కార్యవర్గ అధ్యక్షుడు వాసుదేవరావు, ప్రధాన కార్యదర్శి కామేశ్వరరావు, ఉపాధ్యక్షురాలు సూర్యకుమారి పాల్గొన్నారు.

తమపై పని భారం తగ్గించాలని పంచాయతీ కార్యదర్శులు కోరారు. ఈ మేరకు కవిటిలో ఎంపీడీవో ఎల్‌.త్రినాథ్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు.

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

యువ సంకల్పం.. దుర్గ చెరువు ఆహ్లాదం

– న్యూస్‌టుడే, సోంపేట

సోంపేటలో సేద తీరే కేంద్రాలు కనుమరుగవడంతో స్థానిక లయన్స్‌క్లబ్‌ ప్రతినిధులు దుర్గ చెరువు వద్ద ఆహ్లాదకర వాతావరణం ఉండేలా చర్యలు చేపట్టారు. ప్రభుత్వ విప్‌, ఎమ్మెల్యే బెందాళం అశోక్‌ను కలిసి తమ ఆలోచనను పంచుకోగా ఆయన ప్రోత్సహించడంతో పంచాయతీ అనుమతి తీసుకొని పనులు ప్రారంభించారు.

★ మెజార్టీ భాగం యువకులే క్లబ్‌లో సభ్యులుగా ఉండటంతో అన్ని వర్గాలకు ఉపయోగపడేలా సేదతీరే కేంద్రం ఏర్పాటుకు సొంత నిధులతో పనులు మొదలు పెట్టారు. అందులో భాగంగా పొదలు, పనికిరాని మొక్కలు తొలగించి చెరువు గట్లను చదును చేశారు. మట్టి లోపలకు జారకుండా ఇరువైపులా రాళ్లను పేర్చి రక్షణ గోడ నిర్మించారు.

★ ఉత్తర గట్టుపై ఉన్న దుర్గమ్మ ఆలయాన్ని మోటారు యూనియన్‌ సభ్యులు అన్నివిధాలుగా తీర్చిదిద్ది ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చారు. అమ్మవారి ఆలయం గట్టు నుంచి వంతెన ఏర్పాటు చేశారు.

★ అభయాంజనేయ విగ్రహం, నాగదేవత ఆలయం, ఇతర నిర్మాణాలతో విజయదుర్గ ఆలయం నిత్యం భక్తులతో రద్దీగా ఉంటుంది. చెరువుకు సంబంధించిన మిగిలిన రెండు గట్లు వినియోగించుకొని ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటుకు లయన్స్‌ క్లబ్‌ యువత చర్యలు చేపట్టింది. ఇప్పటి వరకు సుమారు రూ.3 లక్షల వ్యయంతో రాతి కట్టడం, ఇతర నిర్మాణాలు చేపట్టారు.

★ రూ.20 లక్షలతో వాకింగ్‌ట్రాక్‌, పార్కు, చుట్టూ మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వ్యాయామశాలతోపాటు చిన్నపిల్లలు ఆడుకోవడానికి పరికరాలు, కూర్చోడానికి బల్లలు ఏర్పాటు చేస్తున్నారు. ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు చర్యలు చేపట్టారు.

★ క్లబ్‌ అధ్యక్షుడు వైశ్యరాజు గోపికిరణ్‌ మాట్లాడుతూ పట్టణంలో సేదతీరే కేంద్రం లేకపోవడంతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్న అంశాన్ని గుర్తించామని, క్లబ్‌లో ఉన్న యువత ఆలోచన మేరకు చెరువు అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

జీవనోపాధి కల్పనకు కృషి చేద్దాం

ఇచ్ఛాపురం గ్రామీణం, పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: మహిళా సంఘాల సభ్యులకు రుణాలు ఇచ్చి జీవనోపాధులు కల్పించుకొనేలా ప్రోత్సహించాలని ఏపీఎం ప్రసాదరావు సూచించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మహిళా సంఘాలతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జీవనోపాధి కల్పనలో జిల్లాలో రెండో స్థానంలో ఉన్నామని, మొదటి స్థానానికి చేరేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఆయన కోరారు. ★ పలాస స్త్రీ శక్తి భవనంలో మండలంలోని వీవోఏ, వీవో అధ్యక్షులు, వీవో ఆరోగ్య సబ్‌ కమిటీ సభ్యులకు ఆహారం, పోషణ, ఆరోగ్యం, నీరు, పరిశుభ్రతపై ఏపీఎం జాంబవతి శిక్షణ ఇచ్చారు. కోశాధికారి త్రివేణి, కార్యదర్శి పార్వతి, ఉపాధ్యక్షురాలు అంబిక పాల్గొన్నారు.

కూటమితోనే గ్రామాభివృద్ధి

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు సీపాన వెంకటరమణ అన్నారు. సోమవారం కవిటి మండలంలో కొమ్ము పుట్టుగ, మధ్యపుట్టుగ గ్రామాలకు ఎన్‌ఆర్‌ఈజీఎస్‌ నిధులు రూ.20 లక్షలతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.

చిన్నారి వైద్యానికి విరాళాల సేకరణ

సోంపేట, న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లాకు చెందిన చిన్నారి పునర్విక అరుదైన శ్వాసకోశ వ్యాధితో బాధపడుతోంది. మెరుగైన వైద్యం కోసం సాయం అందించేందుకు సోమవారం స్థానిక యువత విరాళాలు సేకరించారు.

(c) eenadu

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

వైభవంగా దత్తాత్రేయ ఆలయ వార్షికోత్సవం

సారవకోట, న్యూస్‌టుడే: సత్రాం గ్రామంలో కొలువైన దత్తాత్రేయ స్వామి ఆలయ వార్షికోత్సవం వైభవంగా జరుగుతోంది. ఆదివారం ప్రారంభమైన ఈ ఉత్సవాల్లో స్థానిక, పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అరటి గెలలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ నెల 24 వరకు వేడుకలు నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

ఆలయ ప్రాంగణంలో వేలాడదీసిన అరటి గెలలు

ఆటో, ద్విచక్రవాహనం ఢీ.. ఆరుగురికి గాయాలు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: తలగాం కూడలిలో సోమవారం ఆటో, ద్విచక్రవాహనం ఢీకొన్న ఘటనలో టెక్కలి, సంతబొమ్మాళి మండలాలకు చెందిన ఆరుగురు గాయపడ్డారు. స్థానికుల కథనం ప్రకారం.. నౌపడా రైల్వే స్టేషన్ నుంచి టెక్కలి వస్తున్న ఆటోను ద్విచక్రవాహనంపై వస్తున్న ఇద్దరు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఆటో లోపల ఉన్న బి.జయరావు, వి.కల్యాణి, కె.అప్పారావు, ఎన్.రాజేశ్వరితో పాటు ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న ఎరకన్నపేట వాసులు సీహెచ్ గవిరేష్, ఐ.లచ్చోడు గాయపడ్డారు. క్షతగాత్రులను టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆత్మీయ సమావేశం.. మదినిండా సంతోషం

ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రి నారా లోకేశ్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, వారి కుటుంబ సభ్యులతో సోమవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరినీ పలకరించి, యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఫొటోలు తీసుకుని, అంతా కలిసి భోజనాలు చేశారు. – న్యూస్‌టుడే, అమరావతి

మంత్రి నారా లోకేశ్‌కు వెంకటేశ్వరస్వామి ప్రతిమ అందిస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు, చిత్రంలో కుటుంబ సభ్యులు

నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కుటుంబం

స్టేట్ బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం

స్టేట్ బ్యాంకు సేవలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడం శుభపరిణామమని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. నూతన శాఖను నిమ్మాడలో సోమవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్‌కుమార్ పటేల్, జనరల్ మేనేజర్ హేమంత్ కుమార్, రీజనల్ మేనేజర్ ఉదయ్‌కుమార్ సింగ్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఓఎస్డీ ప్రభాకరరావు, నాయకులు ప్రసాదరావు, గోవిందరాజులు, కింజరాపు సురేష్ పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, ఎత్తురాళ్లపాడు (కోటబొమ్మాళి)

తల మీద అపాయం..
తలకెక్కేదెలా పాఠం..!

– న్యూస్‌టుడే, నరసన్నపేట, జలుమూరు, సారవకోట, పోలాకి

నరసన్నపేట నియోజకవర్గంలోని పలు పాఠశాలల భవనాలు దయనీయ స్థితికి చేరాయి. పైకప్పు పెచ్చులూడి పడుతుండటంతో పిల్లలు బిక్కుబిక్కుమంటూ పాఠాలు వింటున్నారు. వేర్వేరు చోట్ల అంగన్‌వాడీ కేంద్రాలు, వరండాల్లో తరగతులు జరుగుతున్నాయి. చిన్నపాటి వర్షం పడినా ఇబ్బందులు తప్పడం లేదు. నాడు-నేడులో భాగంగా విద్యాలయాల రూపురేఖలు మార్చామని వైకాపా నాయకులు గొప్పలు చెప్పినా క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. నియోజకవర్గంలోని పాఠశాల భవన పనులకు నిధులు సమకూర్చాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఈనెల 20న శాసనసభలో ప్రస్తావించిన విషయం తెలిసిందే.

ఇదీ పరిస్థితి..

నాలుగు మండలాల్లో మొత్తం 338 విద్యాలయాలున్నాయి. వీటిలో 50 ఉన్నత పాఠశాలలు. [illegible] మరమ్మతులు చేపట్టకపోవడంతో చాలా భవనాలు శిథిలావస్థకు చేరాయి. నియోజకవర్గంలో 25 పాఠశాలల భవనాలు వినియోగానికి దూరమయ్యాయని ఎమ్మెల్యే రమణమూర్తి అసెంబ్లీలో వివరించారు.

విద్యార్థుల్లో భయం

నరసన్నపేట పట్టణంలోని బుచ్చిపేట, కొత్తపోలవలస పాఠశాలలు పూర్తిగా శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా మారాయి. నాడు-నేడు పనులు జరిగిన మలేవలస ఉన్నత పాఠశాల భవనం పైకప్పు కుప్పకూలిన విషయం తెలిసిందే. ఆ సమయంలో పిల్లలు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. వంశధార కాలనీలోని పాఠశాలలో పైకప్పు పెచ్చులూడి విద్యార్థులపై పడిన నేపథ్యంలో పక్కనే ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో తరగతులు నిర్వహిస్తున్నారు. కిల్లాం, జోగంపేట, నరసన్నపేట జీఆర్‌ఎం, పెద్దపేట బడుల్లోనూ భవనాలు దయనీయంగా తయారయ్యాయి. పోలాకి మండలంలో అంబీరుపేట, కోటిపేట గ్రామాల్లో భవనాలు వినియోగానికి దూరంగా ఉన్నాయి. గంగివలసలో పైకప్పు పెచ్చులూడి పడుతున్నాయి. జలుమూరు మండలంలో గొల్లపేట, మట్టవానిపేట, రామయ్యవలస, వాసుదేవపురం, సారవకోట మండలం రైవాడ, కురుడింగి, రేగులపాడు ప్రాంతాల్లో పరిస్థితి ఇలాగే ఉంది.

భయానకంగా గంగివలస ప్రాథమిక పాఠశాల భవనం పైకప్పు

ఉన్నతాధికారులకు నివేదించాం.. శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాల వివరాలను ఉన్నతాధికారులకు నివేదించాం. నిధులు మంజూరైతే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

– శాంతారావు, శ్రీనివాసరెడ్డి, మాధవరావు, వెంకటరమణ, ఎంఈవోలు

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజాసమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యులదృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: నందిగాం మండలం సైలాడ పంచాయతీ బంజీరుపేట గ్రామంలో సౌర రక్షిత మంచి నీటి పథకం మరమ్మతులకు గురైంది. 8 నెలలుగా తాగునీటికి ఇక్కట్లు ఎదుర్కొంటున్నాం.
– బందాపు బాలకృష్ణ, స్థానికుడు

● పరిశీలించి, పథకాన్ని బాగు చేయిస్తాం.
– కురేష్ బెహరా, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్, నందిగాం – న్యూస్‌టుడే, నందిగాం

?: విద్యుత్తు సరఫరాలో హెచ్చుతగ్గుల వల్ల కొత్తపేటలోని పలు వీధుల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉపకరణాలు కాలిపోతున్నాయి. **– నీలవేణి, ఏఎన్‌ఎం, కొత్తపేట**

● తక్షణమే సిబ్బందిని పంపించి, సమస్యను పరిష్కరిస్తాం. **– కోటేశ్వరరావు, ఏఈ, కోటబొమ్మాళి** – న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

పెరిగిన మొక్కలు.. చెరిగిన అక్షరాలు

నరసన్నపేట మండలం లుకులాం- కొమనాపల్లి మార్గంలో కొత్తపోలవలస గ్రామం పేరును సూచించే బోర్డులో అక్షరాలు చెరిగిపోయాయి. చుట్టూ పనికిరాని మొక్కలు పెరిగిపోయాయి. దీంతో ఊరికి కొత్తగా వచ్చేవారు, రహదారి గుండా ప్రయాణించే వారు పేరు తెలియక ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత సిబ్బంది స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు చేపడతామని ర.భ.శాఖ ఏఈ శ్రీనివాసరావు చెప్పారు.

– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

వేసవి వస్తోంది.. సమస్య వెంటాడుతోంది

హిరమండలం పరిధిలోని పలు గ్రామాల్లో చేతిపంపులు మరమ్మతులకు గురయ్యాయి. కొన్ని నెలలుగా ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే వారే లేకుండా పోయారని ఎం.అవలంగి, గొట్టా బ్యారేజీ కూడలి, సుభలయ ఆర్‌ఆర్ కాలనీ రోడ్-7, గులుమూరు ఎస్సీ వీధి, హిరమండలం మేజర్ పంచాయతీ వాసులు వాపోతున్నారు. ఎం.అవలంగిలో నిరుపయోగంగా మారిన బోరును చిత్రంలో చూడొచ్చు. సిబ్బందికి తెలియజేస్తామని ఎంపీడీవో ఆర్.కాళీప్రసాదరావు పేర్కొన్నారు.

– న్యూస్‌టుడే, హిరమండలం

విద్యుత్తు తీగలు.. యమపాశాలు..!

కొత్తూరు అఫీషియల్ కాలనీకి వెళ్లే దారిలో నివాసాల పక్కన విద్యుత్తు తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని నెలలుగా పరిస్థితి ఇలాగే ఉన్నా పట్టించుకునే వారే లేకుండా పోయారని, ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సమస్యను ట్రాన్స్‌కో ఏఈ నిరంజన్ దృష్టికి తీసుకెళ్లగా.. సిబ్బందితో మాట్లాడి తీగలు సరిచేస్తామని చెప్పారు.

– న్యూస్‌టుడే, కొత్తూరు

మురుగు కదలదు... చింత తీరదు

నందిగాం దిగువ బీసీ కాలనీలో కాలువల్లేక వాడుక నీరు ముందుకు కదలడం లేదు. మురుగు నివాసాల ఎదుటే నిలిచి దుర్గంధం, దోమల బెడదతో అవస్థలు ఎదుర్కొంటున్నామని స్థానికులు పేర్కొంటున్నారు. వర్షం పడితే ఇక్కట్లు మరింత పెరుగుతున్నాయని, రోగాలు ప్రబలక ముందే కాలువలు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ వద్ద ప్రస్తావించగా.. స్థానిక పాలకులతో మాట్లాడి, సమస్యను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.

– న్యూస్‌టుడే, నందిగాం

సచివాలయం.. అయోమయం..!

జలుమూరులో వైకాపా హయాంలో గ్రామ సచివాలయం మంజూరవడంతో పనులు ప్రారంభించారు. బిల్లులు సకాలంలో అందక పోవడంతో గుత్తేదారు చివరి దశలో నిర్మాణాన్ని వదిలేశారు. నాలుగేళ్లు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోవడంతో దిష్టిబొమ్మలా మిగిలింది. వేరే దారి లేక సిబ్బంది ఇరుకు గదిలోనే విధులు నిర్వహిస్తున్నారు. చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. నిధులు విడుదలైన వెంటనే పనులు చేపడతామని మండల ఇంజినీర్ కె.శ్రీధర్ తెలిపారు.

– న్యూస్‌టుడే, జలుమూరు

ఎర్రన్న ఆశయసాధనకు కృషి చేద్దాం

టెక్కలి: బన్నువాడలో ఎర్రన్నాయుడు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్థులు

మెళియాపుట్టిలో రాధాకాంత గోవిందస్వామి ఆలయం వద్ద..

దివంగత నేత, కేంద్ర మాజీమంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు ఆశయసాధనకు కృషిచేద్దామని పలువురు నేతలు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన జయంతి సందర్భంగా టెక్కలి, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. జోహార్ ఎర్రన్న అంటూ నినాదాలు చేశారు.

– న్యూస్‌టుడే బృందం

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఎత్తురాళ్లపాడు(కోటబొమ్మాళి), న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై తర్లిబొడ్డపాడు వద్ద సోమవారం రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. పోలీసుల కథనం ప్రకారం.. శ్రీకాకుళంలో ఓ ఆసుపత్రిలో పనిచేస్తున్న లింగాల పూర్ణిమ, పిన్ని లక్ష్మితో కలిసి నందిగాం గురుకుల పాఠశాలలో చదువుతున్న కుమార్తెను చూసేందుకు ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. తర్లిబొడ్డపాడు వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఘటనలో పూర్ణిమ, లక్ష్మికి గాయపడగా చికిత్స నిమిత్తం టెక్కలి జిల్లా ఆసుపత్రికి స్థానికులు తరలించారు.

27న హుండీ ఆదాయం లెక్కింపు

కోటబొమ్మాళి: ఈనెల 27న కొత్తమ్మతల్లి దేవస్థానం హుండీ ఆదాయాన్ని లెక్కించనున్నట్లు ఈవో వాకచర్ల రాధాకృష్ణ తెలిపారు. దేవాదాయ శాఖ సోంపేట ఇన్‌స్పెక్టర్ సమక్షంలో లెక్కింపు జరుగుతుందన్నారు.

డిమాండ్లు పరిష్కరించాలి

టెక్కలి, కొత్తూరు, సారవకోట, కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు సోమవారం నిరసన తెలిపారు. సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, రూ.26 వేల వేతనం ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండు చేశారు. పలు ప్రాంతాల్లో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.

కొత్తూరులో రిలే దీక్షల్లో పాల్గొన్న అంగన్‌వాడీ కార్యకర్తలు

సారవకోటలో నినాదాలు చేస్తూ..

వచ్చే నెల 4న జలదీక్షలు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కొండపేట ఎత్తిపోతల పథకానికి మరమ్మతులు చేపట్టాలని కోరుతూ వచ్చేనెల 4న నీలంపేట పంచాయతీ గుంటజన్నాథపురంలో జలదీక్షలు చేపట్టనున్నట్లు సీపీఎం, సీఐటీయూ జిల్లా కార్యదర్శులు గోవిందరావు, ఈశ్వరరావు తెలిపారు. ఎత్తిపోతల సాధన కమిటీ నేతృత్వంలో గ్రామంలో సోమవారం జరిగిన నిరసన ప్రదర్శనలో వారు పాల్గొన్నారు. రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మరమ్మతులు చేపట్టేందుకు ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని కోరారు.

గుంట జగన్నాథపురంలో నిరసన ప్రదర్శన

దివ్యాంగుల సమస్యలపై వినతి

హిరమండలం, న్యూస్‌టుడే: దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వైకాపా దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు వెలమల బాలరాజు పేర్కొన్నారు. ఈమేరకు జిల్లా కేంద్రంలో సోమవారం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు వినతి పత్రం అందజేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసరావు, టి.హరినారాయణ ఉన్నారు.

చిన్నారి వైద్యానికి విరాళాల సేకరణ

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పునర్విక కోసం కోటబొమ్మాళి ప్రకాశ్‌నగర్ కాలనీ యువత సోమవారం విరాళాలు సేకరించారు. కొత్తపేట, కోటబొమ్మాళి ప్రాంతాల్లో ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆర్థిక సాయం చేయాలని కోరారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

నందిగాం, టెక్కలి పట్టణం, నరసన్నపేట, పోలాకి, జలుమూరు, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే చేరుకోవడంతో సందడి వాతావరణం నెలకొంది. అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

జలుమూరులో విద్యార్థులను తనిఖీ చేస్తున్న సిబ్బంది

మహిళ ఆత్మహత్యాయత్నం

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం మండలం ఎ.ఎస్.కవిటి గ్రామానికి చెందిన ఎ.నాగవేణి సోమవారం గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నించారు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సదరు మహిళ, భర్త తిరుపతిరావు కుటుంబ సభ్యులతో ఎ.ఎస్.కవిటిలో ఉంటున్నారు. ఆదివారం రాత్రి భర్తతో గొడవ జరగడంతో సోమవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డి మందు తాగారు. విషయం సోదరికి తెలియజేశారు. కుటుంబ సభ్యులు పాతపట్నం సామాజిక ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యానికి శ్రీకాకుళం తీసుకెళ్లారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రతిభా పరీక్ష

కొత్తూరు, న్యూస్‌టుడే: నివగాం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఐదో తరగతి విద్యార్థులకు సోమవారం ప్రతిభా పరీక్ష నిర్వహించారు. గులివిందపేట పాఠశాలకు చెందిన లుకలాపు జితేంద్రప్రసాద్, పారాపురం ప్రాథమిక పాఠశాలకు చెందిన డి.జాహ్నవి, గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి చెందిన పెద్దకోట తన్విశ్రీ మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. ఎంఈవో ఎన్.శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు బోడ శ్రీను, మాధవరావు, ప్రకాశరావు పాల్గొన్నారు.

ఓర్పు అలవర్చుకోవాలి

సారవకోట, న్యూస్‌టుడే: ఓర్పు అలవర్చుకుంటే భవిష్యత్తు బాగుంటుందని సత్యసాయి సేవాసంస్థల విద్యాజ్యోతి విభాగం జిల్లా బాధ్యుడు ఎం.జనార్దనరావు సూచించారు. మానవత్వ విలువలపై సారవకోట కేజీబీవీ, అలుదు ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పాతపట్నం జోనల్ కన్వీనర్ అన్నయ్యనాయుడు, ఎంఈవో-2 భూలక్ష్మి పాల్గొన్నారు.

గృహహింసపై కేసు నమోదు

కోటబొమ్మాళి: భార్య ఫిర్యాదు మేరకు పోలాకి మండలం గోవిందపురానికి చెందిన సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ పెనుబర్తి శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులపై గృహహింస, వరకట్న వేధింపుల కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సత్యనారాయణ తెలిపారు. కిష్టుపురం పంచాయతీ బలరాంపురం గ్రామానికి చెందిన లక్ష్మితో శ్రీనివాసరావుకు 2024లో వివాహమైంది. అదనపు కట్నం కోసం మానసికంగా, శారీరకంగా చిత్రహింసలకు గురిచేస్తున్నారని ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ పేర్కొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

కొత్తూరు, న్యూస్‌టుడే: కొత్తూరులో సోమవారం నిర్వహించిన వైద్య శిబిరానికి స్పందన వచ్చింది. స్థానిక భగత్‌సింగ్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జెమ్స్ ఆసుపత్రి వైద్యులు పరిసర గ్రామాల ప్రజలకు పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.

పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గ ఎన్నిక

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం మండలం పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గ ఎన్నిక సోమవారం జరిగింది. ఎన్నికల అధికారిగా డిప్యూటీ ఎంపీడీవో రవీంద్ర వ్యవహరించారు. గౌరవాధ్యక్షుడిగా వి.రామచంద్రరావు, అధ్యక్షుడిగా ఎన్.పాపారావు, ఉపాధ్యక్షుడిగా ఎ.సత్యనారాయణ, కోశాధికారిగా ఆర్.జ్ఞానేశ్వరి ఎన్నికయ్యారు.

టెట్ నుంచి మినహాయించండి

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: ఇన్‌సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఏపీటీఎఫ్ నేతలు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడికి సోమవారం నిమ్మాడలో వినతిపత్రం అందజేశారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు కేశవరావు, శ్రీనివాసరావు, మండల ప్రధానకార్యదర్శి రాజశేఖర్, ఉపాధ్యాయుడు గురయ్య ఉన్నారు.

స్వచ్ఛరథం ప్రారంభం.. జలుమూరు: పరిసరాలను శుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకెళ్లాలని ఎంపీపీ వాన గోపి అన్నారు. జలుమూరులో స్వచ్ఛరథాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. తెదేపా మండలాధ్యక్షుడు రాజేంద్రనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు స్వామిబాబు, సర్పంచి రామచంద్రరావు పాల్గొన్నారు.

సందడిగా వైజ్ఞానిక ప్రదర్శన

టెక్కలి, న్యూస్‌టుడే: బూరగాం ఉన్నత పాఠశాలలో సోమవారం వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. సైన్స్ ఉపాధ్యాయులు ఉమేష్‌కుమార్, రోజారమణి ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రాజెక్టులను ప్రదర్శించారు. హెచ్‌ఎం హరిప్రసన్న, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బూరగాం పాఠశాలలో ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

ఐటీడీఏ ఏర్పాటుకు తీర్మానం చేయాలి

సారవకోట, న్యూస్‌టుడే: మెళియాపుట్టి కేంద్రంగా ఐటీడీఏ ఏర్పాటుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్తు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబయోగి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సారవకోటలో సంఘ నాయకులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు.

సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: ప్రస్తుతం సైబర్ మోసాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సెల్‌ఫోన్ వినియోగించే అందరూ అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్లు జోగేంద్రనాయుడు, రాములమ్మ, రామారావు అన్నారు. సోమవారం స్థానిక ఉపాధి హామీ పథకం వేతనదారులకు అవగాహన కల్పించారు.

రబీ సాగు.. బాగు..!

– న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వరి సాగులో మంచి దిగుబడులు వచ్చాయి. రబీలో వరితో పాటు ఆరుతడి పంటలపై రైతులు దృష్టి సారించారు. వంశధారలో నీటి నిల్వలు ఉండటంతో పాతపట్నం నియోజకవర్గ వ్యాప్తంగా సాధారణ విస్తీర్ణం కంటే ఎక్కువగా సాగు చేస్తున్నారు. ప్రధానంగా వరి, మొక్కజొన్న, చోడి పంటలకు డిమాండ్ ఉంది. గతేడాది దిగుబడులు, ధరలు బాగుండటంతో ఆసక్తి చూపుతున్నారు. వ్యవసాయశాఖ సిబ్బంది రబీ సీజన్‌కు సంబంధించి ఈ- క్రాప్ నమోదు ముమ్మరంగా చేపడుతున్నారు. పాతపట్నం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో వరి, మొక్కజొన్న 1,566, 2,209 హెక్టార్లలో రైతులు సాగు చేస్తున్నారు. మిగిలిన పంటలు 4,088 హెక్టార్లలో పండిస్తున్నారు.

పంట విస్తీర్ణం (హెక్టార్లలో)

మండలం	వరి	మొక్కజొన్న	ఇతర పంటలు
మెళియాపుట్టి	230	180	935
కొత్తూరు	118	160	472
పాతపట్నం	142	969	1,011
ఎల్ఎన్‌పేట	656	455	1,036
హిరమండలం	420	445	634

రైతులు సహకరించాలి.. వాతావరణం అనుకూలించడంతో రబీలో ఈ ఏడాది గతంతో పోల్చుకుంటే సాగు విస్తీర్ణం పెరిగింది. సిబ్బంది ముమ్మరంగా ఈ- క్రాప్ నమోదు చేపడుతున్నారు. కొన్ని చోట్ల సాంకేతిక కారణాల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రైతులు సహకరిస్తే నమోదు వేగంగా జరుగుతుంది.
– బి.రాజ్‌గోపాల్, వ్యవసాయశాఖ ఏడీ, కొత్తూరు

కోవిలాంలో ఈ- క్రాప్ నమోదు చేస్తున్న వ్యవసాయ సహాయకుడు

వైద్య ఖర్చులకు చేయూత

కొత్తూరు, న్యూస్‌టుడే: కొత్తూరు కేంద్రంగా ప్రజలకు సేవలందిస్తున్న భగత్‌సింగ్ ట్రస్టు సభ్యులు ఔదార్యాన్ని చాటుకున్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరిన ముగ్గురికి రూ.60 వేల సహాయాన్ని సోమవారం అందజేశారు. మాల్లా అనురాధ(కొత్తూరు), గులివిందల మాధవరావు(ఇరపాడు), బిడ్డిక గంగరాజు(తాటిమానుగూడ)లకు రూ.20 వేలు చొప్పున అందజేశారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న భగత్‌సింగ్ ట్రస్టు సభ్యులు

అభివృద్ధే తెదేపా మంత్రం

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: అభివృద్ధే తెదేపా మంత్రమని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శివ్వాల కిశోర్‌బాబు పేర్కొన్నారు. పూశాం- ఎస్.కె.బాలేరు బీటీ రహదారి పనులకు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు రూ.2 కోట్లు నిధులు మంజూరు చేయించారు. ఈ మేరకు పూశాం వద్ద తెదేపా నాయకులు సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పోలినాయుడు, మోహనరావు, గోవిందరావు పాల్గొన్నారు.

రహదారి పనులకు భూమి పూజ చేస్తున్న తెదేపా నాయకులు

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు కుటుంబ సభ్యులతో లోకేశ్

పట్టువస్త్రాలు ఇస్తున్న శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

ఆత్మీయ సమావేశం.. మదినిండా సంతోషం

చిత్రపటాన్ని అందిస్తున్న ఎంపీ కలిశెట్టి కుటుంబ సభ్యులు

ఈనాడు, అమరావతి: ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేశ్‌ను సోమవారం సిక్కోలు నేతలు కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లోకేశ్ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు. ఎంపీ, ఎమ్మెల్యేల కుటుంబ సభ్యులతో భోజనం చేశారు.

ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌తో

'బ్రూనో బలిదానం' పుస్తకావిష్కరణ

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జనవిజ్ఞాన వేదిక ప్రచురించిన సత్యాన్వేషణలో బ్రూనో బలిదానం పుస్తకాన్ని సోమవారం యూటీఎఫ్ కార్యాలయంలో ఎడ్యుకేషన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గొంటి గిరిధర్, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిశోర్‌కుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీరామ్మూర్తి విడుదల చేశారు. శాస్త్రీయ విజ్ఞానం కోసం సజీవ దహనానికి కూడా వెనకాడకుండా బలిదానం చేసుకున్న బ్రూనో గొప్ప దార్శనికుడన్నారు. మూఢవిశ్వాసాలను సమాజం నుంచి దూరం చేయాలని పిలుపునిచ్చారు.

పుస్తకాలు ప్రదర్శిస్తున్న జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు

తెరపై ఈనాడు

● సరస్వతి: ఫంకీ ● ఎస్‌వీసీ(రామలక్ష్మణ): మన శంకరవరప్రసాద్ గారు ● సన్‌మ్యాక్స్: హే బల్‌వంత్ ● మారుతి : బూకీ ● కిన్నెర : విత్ లవ్ ● కీర్తన: ఆల్ఫా ● కీర్తిక: నవాబ్ కేఫ్ ● సూర్య : కపుల్ ఫ్రెండ్లీ

–న్యూస్‌టుడే, పాతబస్టాండ్

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

సమస్య: మున్సిపాలిటీ పరిధి ఐజేనాయుడు కాలనీ వీధుల్లో మురుగుకాలువలు పూడికలతో పేరుకుపోవడంతో అవస్థలు పడుతున్నాం. గోవిందరావు, స్థానికుడు

సమాధానం: వాటిని తొలగించే ఏర్పాట్లు చేపడతాం. టి.రవి, మున్సిపల్ కమిషనర్, ఆమదాలవలస

? రైల్వేస్టేషన్ కూడలి వద్ద ప్రధాన రహదారిపై ఆటోలు ఇష్టానుసారంగా నిలపడంతో ట్రాఫిక్ సమస్య నెలకొంటుంది. హరిణి, స్థానికురాలు

◆ ఆటోలు ఆపకుండా చర్యలు తీసుకుంటాం. బాలరాజు, ఎస్సై ఆమదాలవలస

–న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

ఆపద సమయంలో ప్రాణదాతలయ్యారు..

రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న గ్రామీణ యువత

– న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం, ఎచ్చెర్ల

గ్రామీణ యువత అత్యవసర సమయంలో రక్తదానం చేస్తూ ప్రాణదాతలుగా నిలుస్తున్నారు. పలు ప్రమాదాల్లో గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి నేరుగా వెళ్లి సహాయం చేస్తున్నారు. వివిధ సంఘాలుగా ఏర్పడి సమాజసేవలో భాగస్వామ్యులుగా మారుతున్నారు. చదువుకుంటునే ఇతర కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారు. రక్త నిల్వలు నిండుకుంటున్న నేపథ్యంలో అంతా ముందుకొచ్చి ఆదర్శంగా నిలవాలని కోరుతున్నారు.

ఆమదాలవలస కేవీకేలో రక్తదానం చేస్తున్న యువత (పాతచిత్రం)

42 సార్లు రక్తదానం చేశా..

ఆపదలో ఉన్న వారికి నావంతు సహాయం చేస్తున్నా. ఇప్పటికి వరకూ 42 సార్లు రక్తదానం చేశాను. చిరంజీవి ఛారిటబుల్ ట్రస్టు ద్వారా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి అందిస్తున్నాం. ప్రస్తుతం జిల్లాలో రక్త నిల్వలు నిండుకున్నాయి. యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి.

-కంచరాన లోకేశ్వరరావు, నెల్లిమెట్ట, ఆమదాలవలస

అవగాహన కల్పిస్తున్నా..

రక్తదానం చేసి ఇతరులు ప్రాణాలు కాపాడేందుకు అవకాశం రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను. రక్తం ఇవ్వడం వల్ల మన ఆరోగ్యం బాగుంటుంది. ఇప్పటి వరకూ నేను 17 సార్లు రక్తదానం చేశాను. కళాశాల, పాఠశాల, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తున్నాను. నాతోపాటు మరో పది మందిని తీసుకెళ్లి రక్తదానం చేయిస్తున్నాను.

- దానేటి రాజశేఖర్ లచ్చయ్యపేట, పొందూరు

బాధ్యతగా చేయాలి..

రక్తదానం చేయడంతో ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపగలం. ఇదే స్ఫూర్తితో ఇప్పటి వరకూ 18 సారు రక్తం ఇచ్చాను. వివిధ ఆసుపత్రులకు వెళ్లి నావంతు కృషి చేస్తున్నాను. ఈ కార్యక్రమం ఒక బాధ్యతగా చేయాలి.

-పైడి నరేష్, ఫరీద్‌పేట, ఎచ్చెర్ల

ఆలయ ఈవోకు విరాళం అందిస్తున్న రవికుమార్, చాయామణి దంపతులు

శ్రీముఖలింగేశ్వరునికి రూ.లక్ష విరాళం

జలుమూరు, న్యూస్‌టుడే: శైవ క్షేత్రం దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగేశ్వరస్వామికి శ్రీకాకుళం పట్టణానికి చెందిన కెరసా రవికుమార్, చాయామణి దంపతులు రూ.1 లక్ష విరాళంగా ఇచ్చారు. ఆలయ ఈవో ఏడుకొండలు, పాలకమండలి అధ్యక్షుడు శివప్రసాద్ పాడికి చెక్కు రూపంలో సోమవారం అందజేశారు. వీటిని స్వామి పేరున బ్యాంకు ఖాతాలో జమచేసి ఆలయాభివృద్ధికి ఖర్చు చేస్తామని ఈవో తెలిపారు.

శుద్ధ జలం దూరం..

జి.సిగడాం మండలం పాలఖండ్యాం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నాడు-నేడు కింద మంజూరు చేసిన నీటి శుద్ధ యంత్రం కొన్ని నెలలుగా మరమ్మతులకు గురైంది. దీంతో విద్యార్థులకు శుద్ధజలం అందక ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయమై మండల విద్యాశాఖాధికారి రవి వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు చేపడతామన్నారు.

– న్యూస్‌టుడే, జి.సిగడాం

వ్యర్థాలతో అవస్థలు..

ఆమదాలవలస మండలం గోపీనగరం కొత్త రోడ్డు, గాజుల కొల్లివలస పంచాయతీ రాధాకృష్ణాపురం వద్ద రహదారి పక్కన వ్యర్థాలను పడేస్తున్నారు. ఇవి గాలికి రోడ్డుపైకి రావడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. సమీపంలో ఉన్న దాబాలు నుంచి వీటిని తెచ్చి ఇక్కడ వేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయమై ఈవోపీఆర్డీ గోపాలరావు వద్ద వివరణ కోరగా పరిశీలించి, సమస్య పరిష్కరిస్తామన్నారు.

–న్యూస్‌టుడే, గోపీనగరం(ఆమదాలవలస గ్రామీణం)

పునాదులకే పరిమితం..

పొందూరు మండలం లైదాం గ్రామ పంచాయతీ పరిధిలోని రైతు భరోసా, ఆరోగ్యకేంద్ర భవనాలు పునాది దశలోనే దర్శనమిస్తున్నాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో వీటిని ప్రారంభించారు. రైతు భరోసా కేంద్రాలకు వచ్చే ఎరువులు, వ్యవసాయ పరికరాలు ఉంచేందుకు భవనం లేక సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి నిర్మాణాలను పూర్తిచేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

–న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

మాకో దారి చూపండి..

సరుబుజ్జిలి మండలం సుబ్బపేటలో సీసీ రహదారులు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా వరద నిలిచి దోమల బెడద ఎక్కువగా ఉందని వాపోతున్నారు. అధికారులు స్పందించి సీసీ రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ రాజ్ శాఖ ఏఈ వద్ద ప్రస్తావించగా పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

నిత్యం వెలుగులే..

గార మండలం శ్రీకూర్మం పంచాయతీ మొండపేట గ్రామంలో 3 నెలలుగా వీధి దీపాలు పగలు, రాత్రి తేడా లేకుండా వెలుగుతున్నాయి. దీంతో మరమ్మతులకు గురై పాడైపోతున్నాయని, పంచాయతీపై బిల్లుల భారం పడుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈవిషయంపై పంచాయతీ కార్యదర్శి కె. ఈశ్వరమ్మ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా తీగల్లో సమస్య వల్ల అలా జరుగుతోందని సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

–న్యూస్‌టుడే,గార(కూర్మం)

కూరగాయల ధరలు

శ్రీకాకుళం రైతుబజారులో కూరగాయల నిన్నటి ధరలు (కిలో రూపాయల్లో): ● టమాటాలు 10 ● వంకాయలు 26/36 ● బెండ 40 ● పచ్చిమిర్చి 66 ● కాకర 40 ● బీర 46 ● కాలీఫ్లవర్ 15/20 ● క్యాబేజీ బుట్ట 18 ● క్యారెట్ 30 ●దొండ 28 ● బంగాళదుంపలు 16 ● ఉల్లిపాయలు 20/24 ● గోరుచిక్కుడు 36 ● ఆనప 16 ● అరటికాయ(జత) 16 –న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

సీడీపీవో కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తల నిరసన

అంగన్‌వాడీలకు కనీసం వేతనం ప్రకటించాలి

బూర్జ, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలకు కనీసం వేతనం పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ బూర్జ సీడీపీవో కార్యాలయం వద్ద సోమవారం నిరసనలు తెలిపారు. సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సిబ్బంది బూర్జ ఐసీడీఎస్ ప్రాజెక్టు వద్ద ఆందోళనలు నిర్వహించారు. కార్యకర్తలు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

రణస్థలం: ఎర్రన్నాయుడు విగ్రహం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు

గార: ఎస్డీఎన్‌పేటలో ఎర్రన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న తెదేపా శ్రేణులు

ఎర్రన్నాయుడి ఆశయ సాధనకు కృషి

కేంద్రమంత్రి మాజీ దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడి సేవలు ఎనలేనివని వక్తలు అన్నారు. శ్రీకాకుళం, ఆమదాలవలస, ఎచ్చెర్ల నియోజకవర్గాల వ్యాప్తంగా సోమవారం జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, రణస్థలం, గార

ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శన

లావేరు, న్యూస్‌టుడే: లావేరు మండలం బుడుమూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సైన్స్ సమగ్ర మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. విద్యార్థులు వినూత్నంగా, సొంతంగా సైన్స్ ప్రాజెక్టులను రూపొందించినట్లు ప్రధానోపాధ్యాయుడు ఆర్.పూర్ణచంద్రరావు తెలిపారు. జీవశాస్త్రం, భౌతికశాస్త్రం ఉపాధ్యాయులు గోవిందరావు, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ఇలాగైతే రోగాలు రావా?

శ్రీకాకుళం నగరంలోని చిన్నబజారు రహదారి నుంచి పుణ్యపు వీధికి వెళ్లే రహదారిలో సీసీ కాలువలు పూడికతో నిండిపోయి వాడుకనీరు రహదారిపైకి వచ్చి నిలిచిపోతోంది. నగరపాలక సంస్థ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు, వాహన చోదకులు, స్థానికులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.కూర్మారావు వివరణ కోరగా పూడిక తొలగించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

–న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

శాసనసభలో మన ఎమ్మెల్యేల గళం

ఈనాడు, అమరావతి, ఆమదాలవలస పట్టణం, కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: అమరావతిలో జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో ఆమదాలవలస, ఎచ్చెర్ల, శ్రీకాకుళం నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కూన రవి, ఎన్.ఈశ్వరరావు, గొండు శంకర్‌లు పాల్గొని వివిధ సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లారు. ఆ వివరాలు వారి మాటల్లోనే..

ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి: కూన రవి

కేజీబీవీల్లో ఒప్పంద ప్రాతిపదికన పనిచేస్తున్న ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, ఉపాధ్యాయులను ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేసి రెగ్యులర్ ఉద్యోగులుగా మార్చాలి. వారు సంతకం చేసి ఇచ్చే ధ్రువపత్రాలను కొన్ని కేంద్రప్రభుత్వ సంస్థలు పరిగణనలోకి తీసుకోవడం లేదు. దీంతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. దీనిపై విద్యాశాఖ దృష్టిసారించి విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలి.

ఆలయాల్లో దాడులపై కఠిన చర్యలు అవసరం: ఎన్.ఈశ్వరరావు

గతంలో ఎన్నడూ లేని విధంగా వైకాపా ప్రభుత్వ హయాంలో హిందూ దేవాలయాలపై దాడి జరిగింది. రామతీర్థం, అంతర్వేది, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయాల నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం వరకు వారు దేనిని వదల్లేదు. అప్పటి వైకాపా మంత్రులు హిందువుల మనోభావాల్ని దెబ్బతీసేలా మాట్లాడారు. భవిష్యత్తులో ఇలాంటి ఎక్కడా జరగకుండా ప్రభుత్వం కఠిన విధానాలు అమలు చేయాలి

ఉద్యోగుల బకాయిలకు ప్లాట్లు ఇవ్వాలి : గొండు శంకర్

వైకాపా ప్రభుత్వం ఉద్యోగులకు రూ.30 వేల కోట్ల వరకు బకాయిలు పెట్టింది. ఇందులో కూటమి సర్కారు వచ్చాక రూ.5 వేల కోట్లు విడుదల చేసింది. ఇంకా రూ.25 వేల కోట్లు బకాయిలున్నాయి. వాటి విలువకు సమానంగా ప్లాట్లు కేటాయించాలని కొంతమంది ఉద్యోగులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. దీన్ని పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం పరిశీలించాలి.

రహదారి పనుల్లో నాణ్యత ముఖ్యం

లావేరు, న్యూస్‌టుడే: పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా మంజూరైన రహదారి పనుల్లో నాణ్యత పాటించాలని ఎచ్చెర్ల డివిజన్ పంచాయతీరాజ్‌శాఖ డీఈఈ శ్రీరాములు గుత్తేదారులను ఆదేశించారు. లావేరు మండలం పెద్దరావుపల్లి పంచాయతీ ఆరంగిపేట కూడలి నుంచి నక్కపేట, కూనపువానిపేట మీదగా జాతీయ రహదారి సెగుడుపేట వరకు రూ.1.20 కోట్లతో 2.6 కిలోమీటర్ల పొడవునా జరుగుతున్న రహదారి పనులను ఆయన సోమవారం పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఈ ఎస్‌వీ.పోలినాయుడు, స్థానిక సర్పంచి హేమసుందర్ పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయండి

రణస్థలం, న్యూస్‌టుడే : అగ్రిగోల్డ్ బాధితులకు డబ్బులు చెల్లించాలని, లేకుంటే నిరాహార దీక్షలు చేస్తామని అగ్రిగోల్డు కస్టమర్లు, ఏజెంట్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం రణస్థలం మండలంలోని అగ్రిగోల్డు భూములను పరిశీలించారు.

సహాయకుల సేవలు అమూల్యం

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: వైద్యసేవలో సహాయక సిబ్బంది లేకుంటే ఏదీ సాధ్యం కాదని, వారి అవిశ్రాంత కృషికి సమాజం రుణపడి ఉంటుందని లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్‌అధ్యక్షురాలు డా.పైడి సింధూర అన్నారు. స్థానిక సింధూర ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో జాతీయ కార్మికుల ప్రశంస దినోత్సవాన్ని నిర్వహించారు. సహాయ సిబ్బంది సత్కరించారు.

28న పంచ సహస్ర కలాల అర్చన

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలో పాలకొండరోడ్డులో విజయగణపతి ఆలయంలో పంచ సహస్ర కలముల అర్చన పూజలు చేయనున్నట్లు ఆలయ అర్చకులు పెంట శ్రీధర్ తెలిపారు. ఈ నెల 28న స్వామి సన్నిధిలో 5,008 కలముల అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

శాంతారామ్ సేవలు మరువలేనివి..

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర కన్వీనర్‌గా పనిచేసిన కాళ్లకూరి శాంతారామ్ వర్ధంతి పొందూరులో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. తెదేపా మండలాధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహనరావు, గ్రామ సర్పంచి రేగిడి లక్ష్మి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

బూర్జ, న్యూస్‌టుడే: మండలంలోని టీఆర్‌రాజుపేట వద్ద పాలకొండ నుంచి శ్రీకాకుళం వైపు ద్విచక్రవాహనంపై వస్తున్న ఎచ్చెర్ల మండలం ఖమ్మపేటకు చెందిన అంబటి అరవింద్ ఆదివారం రాత్రి అదుపు తప్పి ప్రమాదానికి గురయ్యాడు. వెంటనే స్థానికులు ఆసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

శేషగిరిరావుకు నివాళి

రాగోలు (శ్రీకాకుళం గ్రామీణం), న్యూస్‌టుడే : ప్రపంచ ప్రఖ్యాత ఎనస్తీషియా నిపుణుడు డాక్టర్ మల్లంపాటి శేషగిరిరావు(85)కు శ్రీకాకుళం గ్రామీణ మండలం రాగోలు జెమ్స్ ఆసుపత్రి సిబ్బంది నివాళులు అర్పించారు. గుంటూరులో పుట్టిన ఆయన ఆంధ్రా మెడికల్ కళాశాలలో చదువు పూర్తిచేసి, భారత్, అమెరికాల్లో సేవలు అందించారన్నారు. తెలుగువారికి శేషగిరిరావు గర్వకారణమన్నారు.

విద్యా సామగ్రి వితరణ

పొందూరు మండలం లోలుగు ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు సోమవారం విద్యా సామగ్రి పంపిణీ చేశారు. స్థానిక శ్రీసత్యసాయి భజనమండలి సభ్యులు 85 మంది చిన్నారులకు వీటిని అందించారు. ఈ సందర్భంగా సత్యసాయి మండలి కన్వీనర్ రాము మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి, మంచి మార్కులు తెచ్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

–న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

జి.సిగడాంలో అధికారికి వినతిపత్రం ఇస్తున్న సభ్యులు

లావేరు, జి.సిగడాం, శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో పంచాయతీ అభివృద్ధి అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం లావేరు మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో పి.వెంకటరాజు, డిప్యూటీ ఎంపీడీవో పద్మజాకు పలువురు వినతిపత్రం అందించారు. తొలుత జిల్లా పంచాయతీ అభివృద్ధి అధికారుల అసోసియేషన్ క్యాలెండరు ఆవిష్కరించారు. కార్యదర్శుల మండలాధ్యక్షుడు శంకరరావు, కార్యదర్శి పి.వెంకటరమణ, కోశాధికారి కెల్ల రామకృష్ణ, జిల్లా సంఘం సహాధ్యక్షుడు జ్యోతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. జి.సిగడాం, శ్రీకాకుళం గ్రామీణ మండలాల ఎంపీడీవో కార్యాలయాల్లో పంచాయతీ అభివృద్ధి అధికారుల అసోసియేషన్ సభ్యులు వినతిపత్రాలు సమర్పించారు.

ఉద్యమానికి ఊపిరి పాట

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: పాట ఉద్యమానికి ఊపిరి వంటిదని ప్రజా గాయకుడు ఉదయ భాస్కర్ అన్నారు. సోమవారం శ్రీకాకుళం నగరంలోని అంబేడ్కర్ విజ్ఞాన మందిరంలో బహుజన కళామండలి ఆధ్వర్యంలో కళాకారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా దళిత సంఘాల నాయకులు ఎం.కృష్ణయ్య, కె.వేణు, వై.గురుమూర్తి, డి.గణేష్, బి.బుద్ధుడు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజా గాయకుడు ఉదయభాస్కర్

అక్రమాలు అరికడదాం.. ప్రగతి సాధిద్దాం!

స్వర్ణ పంచాయతీల ద్వారా పన్ను వసూళ్లలో పారదర్శకతకు పెద్దపీట

– న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

గ్రామ పంచాయతీల పాలనలో సంస్కరణల దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రధానంగా పన్ను వసూళ్ల వ్యవస్థను ప్రక్షాళన చేసి తదనుగుణంగా 'స్వర్ణ పంచాయతీ' వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. ఆర్థిక లావాదేవీలన్నీ పారదర్శకంగా జరిగేలా ఈ నూతన విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ఆన్‌లైన్ చేసి డిజిటల్ చెల్లింపులకు అవకాశం కల్పించింది.

ఆమదాలవలస నియోజకవర్గ వివరాలు..

మండలం	పంచాయతీలు	లక్ష్యం (రూ.లక్షల్లో)	వసూలు
సరుబుజ్జిలి	21	22.70	14.97
ఆమదాలవలస	30	52.79	28.76
పొందూరు	29	1.17 (కోట్లు)	57.73
బూర్జ	30	32.35	22.70

సరుబుజ్జిలి: ప్రథమ స్థానంలో నిలిచిన మతలబుపేట గ్రామం

◆ ఇప్పటి వరకు పంచాయతీల్లో ఆస్తి, కుళాయి, వ్యాపార పన్నుల వసూళ్లకు సిబ్బంది ఇంటింటికీ వెళ్లి నోటీసులు ఇచ్చి ఆ తర్వాత వసూళ్లు చేసేవారు. ఇందులో జరుగుతున్న అవకతవకలు గుర్తించి గత ఆర్థిక సంవత్సరం నుంచి డిజిటల్ విధానాన్ని అమలుచేస్తున్నారు.

◆ సరుబుజ్జిలిలో మతలబుపేట, పెద్దపాలెం, పొందూరులో గోరింట, బొడ్డేపల్లి, బూర్జలో వైకుంఠపురం, జంగాలపాడు, ఆమదాలవలసలో చింతలపేట, నిమ్మతొర్లాడ గ్రామాలు మండలాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయి.

వివరాల నమోదు ఇలా..

◆ ఆన్‌లైన్‌లో పన్ను చెల్లింపులకు స్వర్ణ పంచాయతీ వెబ్‌పోర్టల్‌ను తెరవాలి. ◆ ఆర్థిక సంవత్సరం, జిల్లా, మండలం, పంచాయతీ ఎంపిక చేయాలి. ◆ యజమాని పేరు, ఆస్తి అసెస్‌మెంట్, ఇల్లు పాత అసెస్‌మెంట్ నంబర్లలో ఒకటి ఎంపిక చేసి వివరాలు నమోదు చేయాలి. ◆ ఇంటర్నెట్‌బ్యాంకింగ్, యూపీఐ పేమెంట్ల ద్వారా పన్ను చెల్లించవచ్చు. ◆ పీడీఎఫ్ రూపంలో రసీదు డౌన్‌లోడ్ అవుతుంది.

పూర్తిస్థాయి వసూళ్లే లక్ష్యం..: డిజిటల్ విధానంలో ఇంటి పన్ను వసూలు ప్రక్రియ వేగవంతం చేశాం. మార్చి నెలాఖరుకు పూర్తి స్థాయిలో వసూలు చేసే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. - **ఎం.పావని, సీపాన రామ్మోహన్, వాసుదేవరావు, తిరుపతిరావు, నాలుగు మండలాల ఎంపీడీవోలు**

ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి

రణస్థలం, న్యూస్‌టుడే: నారువ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.భాస్కరరావుపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కలెక్టరు స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. పాఠశాల లావాదేవీల కోసం కొత్తగా విద్యా కమిటీ ఛైర్మన్‌గా ఎన్నికైన ముగతమ్మ పేరుతో ఖాతాలు తెరవకుండా వైకాపా హయాంలో ఉన్న కమిటీ వారి పేరుతోనే కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని అందులో పేర్కొన్నట్లు తెలిపారు.

NAME CORRECTION

I, KARRI JAGADESWARARAO S/o VEERASWAMY, Narasapuram Vill, Kotabommali (PO), Srikakulam (Dt.) AP do hereby confirm that In my Aadhar Card my name was wrongly entered as "KARRI JAGADEESH" instead of "KARRI JAGADESWARARAO". I request the Aadhar authorities to correct my name as "KARRI JAGADESWARARAO" In my Aadhar Card. By Deponent K. JAGADESWARARAO

(c) eenadu

టీవీకే, డీఎంకే మధ్యే యుద్ధం

నిర్వాహకులు బహుమతిగా అందజేసిన వేల్‌తో విజయ్

- 50ఏళ్లకు ఓసారి జరిగే ఎన్నికలుగా భావించండి
- వేలూర్ సభలో విజయ్ ఉద్ఘాటన

చెన్నై, న్యూస్‌టుడే: ప్రస్తుతం జరగనున్న శాసనసభ ఎన్నికలు ఐదేళ్లకు ఓ సారి జరిగేవి కావని, 50ఏళ్లకు ఓసారి జరిగే ఎన్నికలుగా భావించాలని టీవీకే నిర్వాహకులకు ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్ సూచించారు. ఈ ఎన్నికల్లో టీవీకే, డీఎంకే మధ్యనే యుద్ధమన్నారు. డీఎంకే ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల ద్వారా స్విచ్ఛాప్ చేయాలని, టీవీకేను గెలిపించాలని పిలుపునిచ్చారు. వేలూర్ అగరంచేరిలో సోమవారం జరిగిన పార్టీ నిర్వాహకుల సమావేశంలో ప్రచార వాహనం నుంచి విజయ్ ప్రసంగించారు. "మా ఓటు - మా హక్కు. మమ్మల్ని ఎవరూ కొనలేరు. మా ఓటు విజిల్ చిహ్నానికే. ఎవరినీ నమ్మి మోసపోము. మా మాట నుంచి మారబోము. ఇది నిజం" అంటూ నిర్వాహకులతో ప్రతిజ్ఞ చేయించారు. తర్వాత ఎప్పటిలాగే పిట్టకథతో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. స్టాలిన్ ఇచ్చిన తప్పుడు వాగ్దానాలను నమ్మి మోసపోయిన ప్రజలకు సరైన సమయంలో టీవీకే వచ్చిందన్నారు. టీవీకే అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి గ్రామానికి నేరుగా వచ్చి కార్యకర్తలను కలుస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుత శాసనసభ ఎన్నికలను తమిళనాడుకు, ఎన్డీయే మధ్య జరిగే ఎన్నికలుగా స్టాలిన్ చెప్పారని, ఆయన దిల్లీలో ఏమైనా పోటీ చేస్తున్నారా? ప్రధాని పదవికి పోటీ చేస్తున్నారా? అని ప్రశ్నించారు. ఈ ఎన్నికలు రాష్ట్ర ప్రజలకు అవినీతి, లంచం, సరైన పరిపాలన అందించని డీఎంకే, స్టాలిన్‌కు మధ్య జరిగే యుద్ధమని తెలిపారు. విజయ్‌కు, స్టాలిన్‌కు, స్వచ్ఛమైన శక్తి టీవీకేకు, దుష్టశక్తి డీఎంకే మధ్య జరిగే యుద్ధమని పేర్కొన్నారు.

ఆస్తుల వివరాలు వెల్లడించగలరా?

రాష్ట్రంలో ఇప్పటివరకు జరిగిన ఎన్నికలు ఓ ఎత్తని, ప్రస్తుతం జరగనున్న ఎన్నికలు మరో ఎత్తని తెలిపారు. రాజకీయాల్లోకి రాకముందు స్టాలిన్ కుటుంబ ఆస్తులు ఎంత?, వచ్చిన తర్వాత ఎంత?, ఆ ఆస్తులు ఎలా సంపాదించారు?, అధికారంలోకి వచ్చిన తర్వాత అపహరించారా?, బహిరంగంగా వెల్లడించగలరా? అని సవాల్ విసిరారు. దీనిని ప్రశ్నిస్తే అవినీతి పరులందరూ తమపై బురద చల్లుతారన్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం తప్పుగా ఉందని, రాష్ట్రానికి అవసరంలేదని పేర్కొన్నారు. ఇంకా పలు గ్రామాలకు, కొండ గ్రామాలకు బస్సు, ఆస్పత్రి వసతులు లేవని, దీంతో ఇంట్లోనే ప్రసవం చేసే ముప్పు ఉందని తెలిపారు. ఈ దుష్టశక్తి, అట్రాసిటీకి ఎండ్ కార్డు వేయాలంటే వారిని స్విచ్ఛాప్ చేయడం ఒక్కటే మార్గమని చెప్పారు.

కొత్త ప్రకటనలు

టీవీకే అధికారంలోకి వస్తే మహిళలు, బాలికలు, బాలల భద్రత నంబరు వన్‌గా ఉంటుందని, శాంతిభద్రతలు చాలా కఠినంగా ఉంటాయని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల ప్రమాణాలు నాణ్యంగా ఉంటాయని తెలిపారు. పోటీ పరీక్షలకు లక్షలు వెచ్చించి శిక్షణ పొందే అవసరం లేకుండా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే పాఠ్యాంశాలు ఉంటాయని, ఉన్నత పాఠశాలల పాఠ్యప్రణాళికల్లో రాజ్యాంగం అంశాలను చేర్చనున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకుల పనితీరు, వాటిని సంప్రదించే విధానం గురించి విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించేలా పరీక్షల్లేని ప్రయోగాత్మక పాఠాలను బోధించనున్నట్లు, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు పరిశుభ్రమైన, సురక్షితమైన రెస్ట్ రూమ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు, మత్తు పదార్థాలులేని రాష్ట్రాన్ని రూపొందించనున్నట్లు, కలెక్టర్లు, ఎస్పీల్లో సగం మంది మహిళలు ఉండేలా చర్యలు చేపట్టనున్నట్లు, కొండ గ్రామాల్లో ప్రసవాలు చేసే వసతితో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్సు వసతి కల్పించనున్నట్లు ప్రకటించారు. విజయ్‌కు వేల్ (శూలం), వెండి కత్తి, సెంగోల్, పార్టీ చిహ్నంలోని జంట ఏనుగుల ప్రతిమలను బహూకరించారు.

సింహ వాహనంపై కామాక్షమ్మ కటాక్షం

కాంచీపురం కామాక్షి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న మాసి మాస వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు సోమవారం ఉదయం లక్ష్మి, సరస్వతి సమేత కామాక్షమ్మను బంగారు సింహ వాహనంపై, రాత్రి గజ వాహనంపై మాడ వీధుల్లో ఊరేగించారు. కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి సమక్షంలో కార్యక్రమాలు జరిగాయి. - న్యూస్‌టుడే, కాంచీపురం

ఈనాడు
తమిళనాడు
మంగళవారం ఫిబ్రవరి 24, 2026

ఉల్సాన్ స్ఫూర్తి.. తూత్తుకుడికి కీర్తి

- గ్రీన్‌ఫీల్డ్ గ్లోబల్ షిప్‌బిల్డింగ్ ఏర్పాటుకు సన్నాహాలు
- ఏటా భారీఎత్తున నౌకల తయారీకి అవకాశం
- పెద్దఎత్తున రానున్న అనుబంధ పరిశ్రమలు

దక్షిణ కొరియాలోని షిప్‌యార్డు నగరం ఉల్సాన్ తరహాలో.. తమిళనాడులోని తూత్తుకుడిని మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకొచ్చాయి. తాజాగా తమిళనాడు బడ్జెట్‌లో దీని ఏర్పాటుకు ప్రకటన చేయడంతో మరింత వేగంగా ఈ ప్రాజెక్టు ముందుకెళ్లేందుకు అవకాశం ఏర్పడింది. - ఈనాడు-చెన్నై



ఉల్సాన్‌లోని అతిపెద్ద షిప్‌యార్డు

తూత్తుకుడిలోని వీఓసీ పోర్టు

అక్కడి సంస్థతో ఒప్పందం

దక్షిణ కొరియాలోని 7వ అతిపెద్ద మెట్రో నగరంగా ఉల్సాన్ పేరొందింది. షిప్‌బిల్డింగ్ రాజధాని అని పిలుస్తారు. ప్రపంచంలోని అతిపెద్ద షిప్‌యార్డు ఇక్కడ ఉండటంతో పాటు నౌకల తయారీ, నిర్వహణ, ఎగుమతుల సామర్థ్యాన్ని ఈ నగరం భారీగా అందిపుచ్చుకుంది. వాతావరణ కాలుష్యం కాకుండా హైడ్రోజన్, అమ్మోనియా సాంకేతికతల్లో సైతం ఈ ప్రాజెక్టు అందిపుచ్చుకుంది. నౌకల తయారీ, మరమ్మతుల్లో కృత్రిమ మేధ(ఏఐ) వాడటంతో పాటు స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్ టెక్నిక్‌లను అవలంబిస్తోంది. ఇక్కడి నుంచి పర్యావరణహిత నౌకలు బయటికి వస్తున్నాయి. ఇలా ఏటా వేలాది నౌకల్ని తయారు చేస్తోంది. దీన్ని సైతం హెచ్‌డీ హుండాయ్ సంస్థనే నిర్వహిస్తోంది. ఇదే సంస్థతో ఇప్పుడు తమిళనాడు ఒప్పందం కుదుర్చుకుని తూత్తుకుడిని సైతం భారత్‌లో అతిపెద్ద షిప్‌బిల్డింగ్ ప్రాజెక్టుకు వేదిక చేయాలని యోచిస్తోంది.

దేశంలోనే తొలి క్లస్టర్

తూత్తుకుడిని గ్రీన్‌ఫీల్డ్ గ్లోబల్ షిప్‌బిల్డింగ్ క్లస్టర్‌గా మార్చేందుకు మార్గం సుగమమైంది. దేశంలోనే తొలిసారిగా తీసుకురానున్న షిప్‌బిల్డింగ్ క్లస్టర్ ఇది. అంతర్జాతీయ ప్రమాణాలతో నౌకల తయారీ, మరమ్మతులు, వాణిజ్య ఉత్పత్తుల ఎగుమతుల సౌకర్యాలు పెరగనుండగా, సముద్ర ఆధారిత వాణిజ్య పెంపుదలకు ఈ క్లస్టర్ ఎంతగానో ఉపయోగపడనుంది. హెవీ ఇంజినీరింగ్ పరిశ్రమలు ఇక్కడికి రానున్నాయి. వీఓ చిదంబరనార్ పోర్ట్ అథారిటీతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చేపడుతోంది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు ఏర్పాటుకోసం స్పెషల్ పర్పస్ వెహికిల్ (ఎస్పీవీ)ని నియమించింది. దీనికి 'నేషనల్ షిప్‌బిల్డింగ్ అండ్ హెవీ ఇండస్ట్రీస్ పార్క్ - తమిళనాడు (ఎన్ఎస్‌హెచ్ఐపీ-టీఎన్) అని పేరుపెట్టింది. సిప్‌కాట్ కూడా ఈ క్రతువులో భాగమవుతోంది.

ఇక్కడే ఎందుకంటే..

పోర్టుకు, నౌకలకు సంబంధించి ఇదివరకు కొంత మౌలిక వసతులు, అనుబంధ పరిశ్రమలు తూత్తుకుడిలో ఉండటం లాభించింది. షిప్‌బిల్డింగ్ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన స్థలం ఇక్కడ అందుబాటులో ఉండటంతో ఈ ప్రాంతాన్ని ఎంపికచేశారు. సముద్రతీరం నుంచి 2 కి.మీ మేర ఈ ప్రాజెక్టు విస్తరించనుంది. సుమారు 1000ఎకరాల్లో షిప్‌యార్డులు రాబోతున్నట్లు స్పష్టత వస్తోంది. మిగిలిన 860 ఎకరాల్లో అనుబంధ పరిశ్రమలు రాబోతున్నాయి. ● ట్రిలియన్ డాలర్లపై గురి తమిళనాడు షిప్‌బిల్డింగ్ పాలసీని సైతం తీసుకువస్తామని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా బడ్జెట్‌లో ప్రకటన చేసింది. తద్వారా ప్రపంచవ్యాప్తంగా భారీగా పెట్టుబడులు ఆకర్షించాలని చూస్తోంది. రూ. 30వేల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకోగా.. దీని ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 2030కి ఒక ట్రిలియన్ డాలర్లకు చేరుకునేలా దోహదపడుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఆకాంక్షిస్తోంది.

గ్రీన్‌ఫీల్డ్ గ్లోబల్ షిప్‌బిల్డింగ్ వివరాలు

- ప్రాజెక్టు వ్యయం - రూ.5,200కోట్లు
- విస్తీర్ణం - 1,860 ఎకరాలు
- షిప్‌బిల్డింగ్ సామర్థ్యం - 3,00,000 టన్నులు
- లక్ష్యం - రూ.30,000కోట్ల పెట్టుబడులు
- ఉపాధి అవకాశాలు - 55వేలు

రాష్ట్ర స్వయం ప్రతిపత్తిపై జాతీయ స్థాయిలో అవగాహన: స్టాలిన్

ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: రాష్ట్ర స్వయం ప్రతిపత్తిపై జాతీయ స్థాయిలో అవగాహన కల్పించాలని భావిస్తున్నట్లు ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. చెన్నైలోని ఓ ప్రైవేటు వార్తా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న స్టాలిన్ ప్రసంగిస్తూ... సమాఖ్య పాలనకు కొంచెమైనా గౌరవం ఇవ్వని భాజపా ప్రభుత్వం కేంద్రంలో పరిపాలిస్తోందని, ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలను వంచిస్తోందని ఆరోపించారు. గవర్నర్ల ద్వారా పాలనాపరమైన ఇబ్బందులను కలిగించడం నుంచి కృత్రిమ ఆర్థిక భారాన్ని కలిగించి రాష్ట్రాలను స్తంభింపచేసే వరకు అన్నీ చేస్తోందని, ఇదేవారికి తెలిసిన రాజకీయమని విమర్శించారు. వాటన్నింటినీ ఎదుర్కొని రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పథంలో తీసుకెళ్లినట్లు తెలిపారు. మిగతా రాష్ట్రాలను బెదిరించి ప్రభుత్వాన్ని పడగొట్టి తమ అధికారాన్ని ఏర్పాటు చేసేందుకు ఉపయోగించిన వాషింగ్ మెషిన్ ఫార్ములాను తమిళనాడులోనూ తీసుకొచ్చేందుకు కూటమి ఏర్పాటు చేశారన్నారు. దర్యాప్తు సంస్థలతో తమనూ బెదిరించడానికి ప్రయత్నిస్తోందని తెలిపారు. మహారాష్ట్రలో ప్రాంతీయ పార్టీని చీల్చి అధికారంలోకి వచ్చి ప్రస్తుతం ముస్లింలకు 5శాతం రిజర్వేషన్‌ను రద్దు చేశారని, మహిళా సహాయనిధి పథకంలో 28లక్షల మంది మహిళలను తొలగించారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాల గురించి ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసి నివేదిక తొలి భాగాన్ని ఇటీవల విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ... నివేదిక ప్రతులను అన్ని పార్టీలకు పంపి జాతీయ స్థాయిలో రాష్ట్ర స్వయంప్రతిపత్తి భావజాలం గురించి అవగాహన కల్పించాలని భావిస్తున్నామని తెలిపారు.

విద్యార్థుల్లో కుల వివక్ష పెరగడానికి కారణమెవరు?: ఈపీఎస్

సైదాపేట, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో కుల వివక్ష పెరగడానికి కారణమం ఎవరని ముఖ్యమంత్రి స్టాలిన్‌ను అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి ప్రశ్నించారు. సోమవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... తూత్తుక్కుడి జిల్లా సాత్తాన్‌కుళం దగ్గర ఈ నెల 19న జీవానందం అనే ప్లస్‌వన్ విద్యార్థిని సహచరులు కులం పేరుతో దూషించి దాడి చేశారన్నారు. ఈ ఘటన జరిగి నాలుగు రోజులవుతున్నా ఎలాంటి చర్యలూ తీసుకోలేదని వార్తలు వస్తున్నాయని చెప్పారు. వేదికలపై సామాజిక న్యాయం గురించి మాట్లాడే ముఖ్యమంత్రి ఈ సామాజిక అన్యాయానికి ఏమి బదులిస్తారని ప్రశ్నించారు. విద్యార్థి జీవానందంపై జరిగిన దాడి గురించి వెంటనే కేసు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డీఎంకే ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని తెలిపారు.

ఈ ఏడాది పద్మ అవార్డులకు ఎంపికైన రాష్ట్రానికి చెందినవారిని గిండిలోని లోక్‌భవన్‌లో సోమవారం గవర్నర్ ఆర్ఎన్ రవి సముచితంగా సత్కరించారు. - న్యూస్‌టుడే, చెన్నై

కాంగ్రెస్‌కు సీట్లు ఖరారు కాలేదు: గిరీశ్ చోడంకర్

చెన్నై, న్యూస్‌టుడే: డీఎంకేతో సీట్ల పంపకాలు ముగియలేదని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల బాధ్యులు గిరిశ్ చోడంకర్ తెలిపారు. సోమవారం డీఎంకే ఎంపీ కనిమొళిని కలిసిన సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కనిమొళిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. సీట్ల సర్దుబాటు ఇంకా ఖరారు కాలేదన్నారు. తాము ఆశించే సీట్ల గురించి ఇప్పటికే డీఎంకేకు స్పష్టం చేశామని తెలిపారు. అధికారంలో భాగస్వామ్యం కన్నా సీట్లే మొదట ఖరారు కావాలని, ప్రస్తుతం దాని గురించే చర్చలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య 5,67,07,380

- తుది ఓటర్ల జాబితా విడుదల
- 'సర్' ప్రక్రియతో 74 లక్షల పేర్లు తొలగింపు

ఓటర్ల జాబితా విడుదల చేసి మాట్లాడుతున్న అర్చనా పట్నాయక్

చెన్నై, న్యూస్‌టుడే: రాష్ట్ర ఓటర్ల తుది జాబితాను సోమవారం విడుదల చేయగా అందులో 5,67,07,380 ఓట్లు చోటు చేసుకున్నాయి. ఓటర్ల జాబితాలో ప్రత్యేక సమగ్ర సరవణ పనులు ముగియగా తుది ఓటర్ల జాబితాను సోమవారం చెన్నై సచివాలయంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అర్చనా పట్నాయక్ విడుదల చేశారు. అందులో 5,67,07,380 మంది ఓటర్లు ఉండగా పురుషులు 2,77,38,925, మహిళలు 2,89,60,838 మంది, ఇతరులు 7,617 మంది ఉన్నారు. 18-19ఏళ్ల ఓటర్లు 12.51 లక్షలు, దివ్యాంగులు 4.63 లక్షలు, 85ఏళ్లకు పైబడినవారు 3.99 లక్షల మంది ఉన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా 5,36,991 మంది ఓటర్లు చెంగల్పట్టు జిల్లాలోని షోళింగనల్లూర్ శాసనసభ నియోజకవర్గంలో ఉండగా 4,28,772 మంది ఓటర్లతో రెండో స్థానంలో తిరువళ్లూర్ జిల్లాలోని ఆవడి శాసనసభ నియోజకవర్గం ఉంది. అత్యల్పంగా 1,16,896 మంది ఓటర్లు చెన్నై జిల్లాలోని హార్బరు నియోజకవర్గంలో ఉండగా 1,34,879 మంది ఓటర్లతో దాని తర్వాతి స్థానంలో చెన్నై జిల్లాలోని ఎగ్మోర్ శాసనసభ నియోజకవర్గం ఉంది. గత ఏడాది అక్టోబరు 27 నాటికి రాష్ట్ర ఓటర్ల జాబితాలో 6,41,14,587 మంది ఉండగా డిసెంబరు 19 నాటి ముసాయిదా ఓటర్ల జాబితాలో 5,43,76,756 మంది ఉన్నారు. ఎస్ఐఆర్ పనుల సమయంలో 4.23లక్షల మందిని అనర్హులుగా జాబితా నుంచి తొలగించగా మరో 27.53 లక్షల మందిని అర్హులుగా చేర్చారు.

చెన్నై జిల్లాలో నియోజకవర్గాలవారీగా ఓటర్ల వివరాలు

వ.స	నియోజకవర్గం సంఖ్య-పేరు	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
1	11. డాక్టర్ రాధాకృష్ణన్ నగర్	93,576	1,02,201	79	1,95,856
2	12. పెరంబూర్	1,07,995	1,14,726	71	2,22,792
3	13. కొళత్తూర్	99,607	1,07,607	37	2,07,251
4	14. విల్లివాక్కం	76,947	82,785	32	1,59,764
5	15. తిరు. వి. క. నగర్ (రి)	85,724	93,008	61	1,78,793
6	16. ఎగ్మోర్ (రి)	65,677	69,149	53	1,34,879
7	17. రాయపురం	75,870	81,004	57	1,56,931
8	18. హార్బరు	58,221	58,620	55	1,16,896
9	19. చేపాక్కం-తిరువల్లికేణి	79,412	84,396	58	1,63,866
10	20. థౌజండ్‌లైట్స్	73,500	80,343	65	1,53,908
11	21. అన్నానగర్	87,325	94,029	48	1,81,402
12	22. విరుగంబాక్కం	95,025	1,01,461	50	1,96,536
13	23. సైదాపేట్టై	96,950	1,03,685	62	2,00,697
14	24. త్యాగరాయనగర్	74,682	80,228	33	1,54,943
15	25. మయిలాపూర్	93,017	1,01,691	23	1,94,731
16	26. వేళచ్చేరి	1,02,235	1,09,411	45	2,11,691
	మొత్తం	13,65,763	14,64,344	829	28,30,936

● ఓటర్ల జాబితాను ఎన్నికల కమిషన్ అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచారు. ఓటర్లు తమ పేర్లను సరిచూసుకొని ఓటరు నమోదిత అధికారి నిర్ణయానికి 15 రోజుల్లోపు జిల్లా కలెక్టరుకు అప్పీల్ చేయవచ్చు. దాని తీర్పు సంతృప్తికరంగా లేకపోతే కలెక్టరు ఉత్తర్వు అందించిన రోజు నుంచి 30 రోజుల్లోపు ప్రధాన ఎన్నికల అధికారికి రెండో అప్పీల్ చేసుకోవచ్చు. ఓటరు జాబితాలో పేర్ల చేర్పునకు ఫారం-6, సవరణకు ఫారం-8, తొలగింపునకు ఫారం-7 ఆన్‌లైన్ ద్వారా లేక ప్రత్యక్షంగానూ సమర్పించాలి. 18-19 ఏళ్లలోపు తొలిసారి ఓటరుగా నమోదు చేసుకున్నవారికి, సవరణలకు దరఖాస్తు చేసుకున్నవారికి, ఇతర రాష్ట్రాల నుంచి తమిళనాడుకు చిరునామా మార్పించిన వారికి నమోదిత ఇంటి చిరునామాకు స్పీడ్ పోస్ట్ ద్వారా ఓటరు కార్డు పంపనున్నారు. ఓటరు జాబితాలో పేర్ల చేర్పునకు అర్హులైనవారు వెబ్‌సైట్ ద్వారా, ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు 1950 అనే టోల్‌ఫ్రీ నంబరు ద్వారా జిల్లా కేంద్రాలను, 1800-4252-1950 అనే టోల్‌ఫ్రీ నంబరు ద్వారా రాష్ట్ర కేంద్రాన్ని సంప్రదించవచ్చు.

మామల్లపురం లైట్ హౌస్ ఎక్కడానికి నిషేధం

మామల్లపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన మామల్లపురానికి ప్రతిరోజు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి, ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. ఇక్కడ పురాతన శిల్పకళా కట్టడాలతో పాటు సుమారు 100ఏళ్ల క్రితం నిర్మించిన లైట్‌హౌస్ ఉంది. దీనిపైకి ఎక్కే పర్యాటకులు తీర ప్రాంత అందాలను ఆస్వాదిస్తారు. ఈ క్రమంలో లైట్ హౌస్ నిర్మాణాన్ని బలోపేతం చేయడానికి సోమవారం నుంచి పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. ఈ కారణంగా ఎటువంటి ముందస్తు ప్రకటన లేకుండా లౌట్ హౌస్ ఎక్కడానికి నిషేధించారు. దీంతో పర్యాటకులు నిరాశ చెందుతున్నారు.

సబర్బన్ ప్రయాణికుల కష్టాలు వర్ణనాతీతం

మామల్లపురం, న్యూస్‌టుడే: చెన్నై ఎగ్మోర్ రైల్వే స్టేషన్‌లో పునరుద్ధరణ పనులు జరుగుతున్నందున సబర్బన్ రైళ్ల సర్వీసులను పరిమితంగా నడుపుతున్నారు. దీంతో తాంబరం బస్టాండు, రైల్వే స్టేషన్ ప్రయాణికులతో కిటకిటలాడాయి. సాధారణంగా చెన్నై బీచ్-తాంబరం-చెంగల్పట్టు మార్గంలో 208 సబర్బన్ రైళ్లు నడుస్తుండగా ప్రస్తుతం 164 మాత్రమే నడుపుతున్నారు. ఈ కారణంగా ఉద్యోగాలకు వెళ్లేవారు, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా ఎగ్మోర్ రైల్వే స్టేషన్‌లో సబర్బన్ రైళ్ల ప్లాట్‌ఫారాలు మార్పు చేయడంతో ఒక్కో రైలు మధ్య వ్యవధి 20 నిమిషాలు పడుతోంది. సరైన సమయానికి రైళ్లు అందుబాటులో లేకపోవడంతో తాంబరం, పెరుంగళత్తూర్, క్రోంపేట, పల్లావరం తదితర ప్రాంతాల నుంచి నిత్యం ప్రయాణించే సుమారు 3.50లక్షల మంది బస్టాండుకు వెళ్లి బస్సుల ద్వారా గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు.

ప్రయాణికులతో కిక్కిరిసిన తాంబరం రైల్వే స్టేషన్

హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రాలకు నిబంధనలు: ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: జాతీయ వైద్య కమిషన్ నియమాలను అనుసరిస్తేనే హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రాలకు రిజిస్ట్రేషన్ లైసెన్సులు మంజూరు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తమిళనాడు వైద్య సంస్థల ఫిర్యాదుల సవరణ చట్టం ప్రకారం ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య సంస్థలకు మాత్రమే కాకుండా సిద్ధ, ఆయుర్వేద, హోమియోపతి, యునాని ఆస్పత్రులకు కూడా రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రాల రిజిస్ట్రేషన్, పర్యవేక్షణలో కొన్ని సమస్యలు ఉన్నాయని గుర్తించారు. బ్యూటీపార్లర్లు, స్కిన్ వైటెనింగ్ సెంటర్ల పేరుతో అవి పనిచేస్తున్నందున ఆరోగ్యశాఖ ప్రత్యక్ష పర్యవేక్షణలోకి రావట్లేదు. దీంతో అధికారులు అలాంటి కేంద్రాలపై చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఈ క్రమంలో కొత్త విధానాలతో ప్రభుత్వ ఉత్తర్వు జారీ అయింది. దాని ప్రకారం జాతీయ వైద్య కమిషన్ నియమాలను అనుసరిస్తేనే హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రాలకు రిజిస్ట్రేషన్ లైసెన్సులు జారీ అవుతాయి. వైద్య మండలిలో రిజిస్టరయిన అధీకృత వైద్యులు మాత్రమే చికిత్స చేయడానికి అనుమతి ఉంది. చికిత్స పొందుతున్న వ్యక్తి సమ్మతి ముందుగానే అవసరం. ఆరోగ్య శాఖ పర్యవేక్షణ, తనిఖీకి లోబడి కేంద్రాలు పనిచేయాలి. సరైన వైద్యార్హతలు లేకుండా చికిత్స అందిస్తున్నట్లు తేలితే సంబంధిత వ్యక్తి లేదా సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా మార్పులు చేశారు.

వీవోసీ విగ్రహానికి ఉప రాష్ట్రపతి శంకుస్థాపన

కార్యక్రమంలో మాట్లాడుతున్న సీపీ రాధాకృష్ణన్

ప్యారిస్, న్యూస్‌టుడే: మదురై వండియూర్‌లో వీవో చిదంబరం పిళ్లై 140 అడుగుల విగ్రహం నిర్మించనున్నారు. ఇందుకుగాను ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సంపన్న కుటుంబంలో జన్మించిన వీవో చిదంబరం విద్యా సదుపాయాలు అంతగాలేని ఆ రోజుల్లోనే న్యాయ విద్యను అభ్యసించారని తెలిపారు. బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను జైల్లో వేసిన తర్వాత కుటుంబం పేదరికంతో ఇబ్బంది పడిందని, బ్రిటిష్ ప్రభుత్వం ఎంత చిత్రహింసలు పెట్టినా వందేమాతరం నినాదం చేసేందుకు ఆయన ఎప్పుడు వెనకడుగు వేయలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి ఎల్. మురుగన్, ఏసీఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఏసీ షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

ఐదు సీట్లు డిమాండ్ చేస్తున్న ఎంఎంకే

- సొంత గుర్తుతోనే ఎండీఎంకే పోటీ

చెన్నై, న్యూస్‌టుడే: డీఎంకేతో సీట్ల సర్దుబాటు చర్చల సందర్భంగా ఐదు సీట్లను ఎంఎంకే డిమాండ్ చేయగా ఈసారి సొంత గుర్తుతోనే పోటీ చేయనున్నట్లు ఎండీఎంకే స్పష్టం చేసింది. రానున్న శాసనసభ ఎన్నికల దృష్ట్యా కూటమి పార్టీలతో సీట్ల సర్దుబాటు చర్చలను ఐయూఎంఎల్‌తో సోమవారం డీఎంకే ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అన్నా అరివాలయంలో మనిదనేయ మక్కళ్ కట్చి అధ్యక్షుడు జవాహిరుల్లా నేతృత్వంలోని కమిటీ, ఎండీఎంకే ప్రిసీడియం ఛైర్మన్ ఆడిటర్ అర్జున్‌రాజ్ నేతృత్వంలోని కమిటీ వేర్వేరుగా టి.ఆర్.బాలు నేతృత్వంలోని డీఎంకే సీట్ల సర్దుబాటు కమిటీతో చర్చలు జరిపాయి. తర్వాత మీడియా ప్రతినిధులతో జవాహిరుల్లా మాట్లాడుతూ... 2021 ఎన్నికల్లో పోటీ చేసిన పాపనాశం, మణప్పారై నియోజకవర్గాల్లోనూ గెలిచామన్నారు. ఈ ఎన్నికల్లో ఐదు స్థానాలు కోరామని, ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయిస్తామని వెల్లడించారని తెలిపారు. ఈ ఎన్నికల్లోనూ డీఎంకే గుర్తుతోనే పోటీ చేస్తామన్నారు. ఆడిటర్ అర్జున్‌రాజ్ మాట్లాడుతూ... చర్చలు సుముఖంగా జరిగాయన్నారు. రాజ్యసభ సీటు, అదనపు నియోజకవర్గాలను కోరామని తెలిపారు. పోటీ చేయనున్న అంచనాల జాబితాను ఇవ్వలేదన్నారు. రెండు, మూడు రోజుల్లో రెండో విడత చర్చలకు ఆహ్వానిస్తారని, ఆ తర్వాత తమ తర్వాతి విడత చర్యలను వెల్లడిస్తామని తెలిపారు. సీట్ల సంఖ్యను తగ్గించుకోవాలని తమతో చెప్పలేదన్నారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ చిహ్నంతో పోటీ చేస్తామని తెలిపారు.

అర్జున్‌రాజ్

విలేకరులతో మాట్లాడుతున్న జవాహిరుల్లా

(c) eenadu

రంజాన్ వేళలు
ఇఫ్తార్ : మంగళవారం (సా) 6.21
సహర్ : బుధవారం (ఉ) 5.03

తాంబరం-తిరుచ్చిరాపల్లి ప్రత్యేక రైళ్ల సేవల్లో మార్పు

వడపళని, న్యూస్‌టుడే: తాంబరం నుంచి తిరుచ్చిరాపల్లి వరకు నడుస్తున్న ప్రత్యేక రైళ్ల సేవను రెగ్యులర్ సర్వీసులుగా రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది. ఆ మేరకు **06190/06191** నెంబర్లతో నడుస్తున్న ప్రత్యేక రైలు మార్చి 1వ తేదీ నుంచి కొత్త నెంబరుతో నడవనుందని దక్షిణ రైల్వే ఓ ప్రకటనలో పేర్కొంది.

● **16808** తిరుచ్చిరాపల్లిలో మార్చి 1 నుంచి (మంగళ, బుధవారాలు మినహా) 05.35కు బయలుదేరి అదేరోజు తాంబరానికి 12.30కి చేరుతుంది.

● **16807** తాంబరంలో మార్చి 1 నుంచి 15.30కు బయలుదేరి అదేరోజు తిరుచ్చిరాపల్లికి 22.40కి చేరుకుంటుంది. చెంగల్పట్టు, మేల్‌మరువత్తూర్, దిండీవనం, పన్రుట్టి, తిరుప్పాదిరిపులియూర్, చిదంబరం, సిర్కాళి, మయిలాడుత్తురై, కుంభకోణం, పాపనాశం, తంజావూర్, తిరువెరుంబూర్ స్టేషన్ల మీదుగా తిరుచ్చిరాపల్లి చేరుతుంది.

● **బోగీల్లో మార్పులు... 06019/06020** డాక్టర్ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్-హజరత్ నిజాముద్దీన్-డాక్టర్ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ ప్రత్యేక రైలు 18 ఏసీ త్రీటైర్ బోగీలతో నడుస్తుందని దక్షిణ రైల్వే తెలిపింది. చెన్నై సెంట్రల్‌లో ఫిబ్రవరి 23 నుంచి మార్చి 9 వరకు (సోమ), హజరత్ నిజాముద్దీన్‌లో ఫిబ్రవరి 26 నుంచి మార్చి 12 వరకు (గురు) నడిచే రోజుల్లో బోగీల్లో మార్పు ఉంటుంది.

దీపం వెలిగించేందుకు ప్రతిజ్ఞ చేద్దాం

సైదాపేట, న్యూస్‌టుడే: తిరుప్పరంకుండ్రం కొండపై దీపం వెలిగించేందుకు ప్రతిజ్ఞ చేద్దామని భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై మురుగన్ భక్తులకు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... కార్తిక నక్షత్రం, షష్ఠి తిథి కలిసిన ఈ శుభ దినాన తిరుప్పరంకుండ్రం కొండపై దీపం వెలిగించేందుకు ప్రతిజ్ఞ చేసి స్కందషష్ఠి పారాయణం చేసి మురుగన్‌ను స్తుతిద్దామని తెలిపారు. ముందుగా తిరుప్పరంకుండ్రం కొండపై దీపం వెలిగించే విషయంపై మార్చి 2న గిరి ప్రదక్షిణకు వెళ్లేందుకు భాజపా నిర్ణయించింది.

ఇంజినీరింగ్‌లో కొత్త గ్రేడింగ్ విధానం

✧ వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు
✧ అన్నా వర్సిటీ ప్రకటన

- న్యూస్‌టుడే, వడపళని

అన్నా విశ్వవిద్యాలయం

ఇప్పటివరకు అవలంబిస్తున్న సాపేక్ష గ్రేడింగ్ విధానం (రిలేటివ్ గ్రేడింగ్ సిస్టమ్) కాకుండా రానున్న విద్యా సంవత్సరం (2026-27) నుంచి సంపూర్ణ గ్రేడింగ్ విధానాన్ని అనుసరించేందుకు అన్నా విశ్వవిద్యాలయం సిద్ధమైంది. వర్సిటీ తీసుకున్న కొత్త నిర్ణయంతో విద్యార్థుల సమష్టి పనితీరుకు బదులుగా వ్యక్తిగత స్కోర్ల ఆధారంతో గ్రేడ్లను నిర్ణయిస్తారు. కొత్త గ్రేడింగ్ విధానాన్ని ఇంజినీరింగు కళాశాలలు అవలంబించాలని అన్నా వర్సిటీ ఆదేశాలు కూడా జారీ చేసింది.

8 పాయింట్ల గ్రేడింగ్ ఇలా..

గ్రేడ్	వివరాలు	మార్కుల ప్రకారం గ్రేడింగ్ విధానం
ఎస్	ఔట్‌స్టాండింగ్	10 (91 - 100)
ఏ+	ఎక్సలెంట్	9 (81 - 90)
ఏ	వెరీ గుడ్	8 (71 - 80)
బి+	గుడ్	7 (66 - 70)
బి	అబవ్ యావరేజ్	6.5 (61 - 65)
సీ+	యావరేజ్	6 (56 - 60)
సి	శాటిస్‌ఫ్యాక్టరీ అచీవ్‌మెంట్	5 (50 - 55)
యు	రీఅప్పీరియన్స్	0 (50 కన్నా తక్కువ)

నైపుణ్యాలు మెరుగు

వర్సిటీ అకడమిక్ కౌన్సిల్ 2025 నిబంధనల మేరకు స్వయం ప్రతిపత్తి లేని కళాశాలల్లోని అన్ని యూజీ, పీజీ విద్యార్థులకు సంపూర్ణ గ్రేడింగ్ వ్యవస్థను ఆమోదించింది. ఆ మేరకు వర్సిటీ రిజిస్ట్రార్ కళాశాలల ప్రిన్సిపల్స్‌కు సర్క్యులర్ కూడా పంపారు. 2026-27 విద్యా సంవత్సరంలో చేరే యూజీ, పీజీ విద్యార్థులకు మూల్యాంకనం, ఉత్తీర్ణత కోసం గ్రేడింగ్ సిస్టమ్‌ను అనుసరించాలని ఆదేశించారు. 91 నుంచి 100 మార్కులు పొందిన విద్యార్థులకు 'ఎస్' గ్రేడ్ ఇస్తారు. ఈ గ్రేడు సాధించిన విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు, విమర్శనాత్మకంగా విశ్లేషించే, సమాచారాన్ని బాగా వివరించే శక్తి సామర్థ్యలతో ఉంటారని పేర్కొన్నారు.

ప్రతిభ ఉన్నవారికి మేలు

ఒక్కో సబ్జెక్టుకు వేల సంఖ్యలో విద్యార్థులు హాజరవుతారని, మంచి ప్రతిభ కలిగిన వారికి సరైన గ్రేడ్ రావడం లేదని వర్సిటీ అధికారి ఒకరు తెలిపారు. 200 కటాఫ్ మార్కులకుగాను 200 మార్కులు సాధించిన విద్యార్థి, 200 కటాఫ్ మార్కులకు 100 మార్కులు సాధించిన విద్యార్థి ఒకే రకమైన పరీక్షలు రాస్తున్నారని, మంచి ప్రతిభ ఉన్నవారికి అందించే సంపూర్ణ గ్రేడింగ్ విధానంతో వారి పనితీరు మరింత కచ్చితంగా తెలుస్తుందని వివరించారు.

నూతన విధానం ఉత్తమం

ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం వర్సిటీ ప్రవేశపెట్టిన కొత్త గ్రేడ్లతో.. 56 నుంచి 60 మార్కులు సాధించిన విద్యార్థులకు సీ+ గ్రేడ్ దక్కుతుంది. 50 నుంచి 55 మార్కులున్న వారికి 'సి' గ్రేడ్ లభిస్తుంది. ప్రస్తుత విధానం మేరకు 50 నుంచి 60 మార్కులు సాధించిన విద్యార్థులు సీ గ్రేడ్ అందుకుంటున్నారు. రిలేటివ్ గ్రేడింగ్ విధానం కొద్దిమంది విద్యార్థులకు మాత్రమే ఉపయోగకరంగా ఉంటుందని పలువురు ఆచార్యులు పేర్కొన్నారు. 100కి 95కి పైగా మార్కులు సాధించిన వారు కూడా ఏ+ గ్రేడ్ పొందలేరు. కావున సంపూర్ణ గ్రేడింగ్‌తో టాప్ స్కోరర్లు వారి మార్కుల ప్రకారం వారి గ్రేడ్‌ను పొందడానికి సాయపడుతుందని స్వయంప్రతిపత్తి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ప్రిన్సిపల్ ఒకరన్నారు. గ్రేడింగ్ విధానంతో టాప్ గ్రేడింగులు సాధించే విద్యార్థుల సంఖ్య తగ్గుతుందని మరికొందరు ప్రిన్సిపల్స్ పేర్కొన్నారు.

సింహ వాహనంపై సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహం

ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

తిరుత్తణి, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుత్తణి సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో మాసి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడో రోజైన సోమవారం ఉదయం స్వామివారు దేవేరులతో కలిసి సింహ వాహనంపై మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. తెల్లవారుజామునే మూలవిరాట్టుకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, పూజలు నిర్వహించారు.

వైభవంగా కుంభాభిషేకం

కలశాన్ని పవిత్ర జలంతో అభిషేకిస్తున్న శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి

పెరియపాళ్యం, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా పెరియపాళ్యం సమీపం తండలంలో ఆదినారాయణ పెరుమాల్ ఆలయం ఉంది. శిథిలావస్థకు చేరడంతో కంచి కామకోటి పీఠం తరపున పునరుద్ధరించారు. పనులు పూర్తవడంతో సోమవారం కుంభాభిషేకం వైభవంగా నిర్వహించారు. కంచి కామకోటి పీఠాధిపతి శ్రీశంకర విజయేంద్ర సరస్వతి నేతృత్వంలో పవిత్ర జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి విమాన కలశాలపై అభిషేకించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశారు.

ప్రభుత్వ పథకాలపై విద్యా వాలంటీర్ వివాదాస్పద వ్యాఖ్యలు

■ ప్రధానోపాధ్యాయుడిపై చర్యలకు సిఫారసు

మాట్లాడుతున్న విద్యా వాలంటీర్

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: తెన్‌కాశి జిల్లా సెంగోట్టైలోని ఎస్ఆర్ఎం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో కొన్నిరోజుల క్రితం అవగాహన కార్యక్రమం జరిగింది. అందులో మాట్లాడిన ఓ మహిళా వాలంటీర్.. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అందజేసిన 'మగళిర్ ఉరిమై తొగై' సాయం గురించి ప్రస్తావించారు. ఆ పథకం సరైనదని కొందరు, కాదని మరికొందరు విద్యార్థినులు చేతులెత్తారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరలైన నేపథ్యంలో వివాదాస్పదమైంది. ఆమెపై చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీవాపై చర్యలకు ఉన్నతాధికారులకు సిఫారసు చేస్తూ తెన్‌కాశి జిల్లా ప్రధాన విద్యాధికారిణి రేణుక పంపిన లేఖ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. అందులో.. తాను ఇటీవల ఎస్ఆర్ఎం పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసి వెళ్లగా ప్రధానోపాధ్యాయుడు జీవా ఎలాంటి సెలవు తీసుకోకుండా పాఠశాలకు రాలేదని, మహిళా విద్యా వాలంటీర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రశ్నలు లేవనెత్తుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను విమర్శించారని, సంబంధిత అధికారుల అనుమతి లేకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని, ప్రధానోపాధ్యాయుడు ఆయన బాధ్యతలను కూడా విస్మరించారని, కావున జీవాపై తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

తిరునెల్వేలి కార్పొరేషన్ బడ్జెట్ దాఖలు

బడ్జెట్ ప్రతులను సైకిలుపై తీసుకొస్తున్న మేయర్ రామకృష్ణన్

తిరునెల్వేలి, న్యూస్‌టుడే: తిరునెల్వేలి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ రామకృష్ణన్ అధ్యక్షతన 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కార్పొరేషన్ బడ్జెట్‌ను సోమవారం ప్రవేశపెట్టారు. ఇందులో రూ.2.40 కోట్ల మిగులు ఉంటుందని మేయర్ ప్రకటించారు. మొత్తం రాబడి రూ.404 కోట్లు కాగా, వ్యయం 402 కోట్లుగా అంచనా వేశారు. నగరం అంతటా తాగునీటి సరఫరా, డ్రోన్ల ద్వారా ఆస్తి సర్వే, డిజిటల్ పార్కింగ్ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ప్రకటించారు. తామరభరణి నది కాలుష్యాన్ని నివారించడం, వ్యర్థాల నుంచి విద్యుత్ తయారు చేసే ప్లాంట్లను స్థాపించడం లాంటి అంశాలను ప్రకటించారు. సమావేశంలో కమిషనర్ మోనికా రాణా, డిప్యూటీ మేయర్ రాజు, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు. ముందుగా మేయర్ రామకృష్ణన్ బడ్జెట్ ప్రతులను తన సైకిలుపై సమావేశ ప్రాంగణానికి తీసుకొచ్చారు.

స్టాలిన్‌తో కేసీ వేణుగోపాల్ భేటీ

విమానాశ్రయంలో కేసీ వేణుగోపాల్

చెన్నై, న్యూస్‌టుడే: డీఎంకే కూటమి అధ్యక్షుడు స్టాలిన్‌తో ఏఐసీసీ ప్రధానకార్యదర్శి కె.సి.వేణుగోపాల్ సమావేశమైన నేపథ్యంలో ఆయన ఏం మాట్లాడి ఉంటారనే చర్చ రాజకీయ వర్గాల్లో నెలకొంది. రానున్న శాసనసభ ఎన్నికల దృష్ట్యా డీఎంకే కూటమిలో సీట్ల సర్దుబాటు చర్చలకు ఆదివారం తెరలేచిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి ఏఐసీసీ ప్రధానకార్యదర్శి కె.సి.వేణుగోపాల్ చెన్నైకు చేరుకుని ముఖ్యమంత్రి స్టాలిన్‌ను కలిశారు. సుమారు 45 నిమిషాలపాటు సమావేశం కొనసాగింది. ఎక్కువ సంఖ్యలో సీట్లు, అధికారంలో భాగస్వామ్యం, కాంగ్రెస్ ఆశించే నియోజకవర్గాలు వంటి అంశాలపై ఆయన స్టాలిన్‌తో చర్చించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం ఆయన చెన్నై నుంచి కొచ్చికి విమానంలో వెళ్లారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో ఆయన్ను మీడియా ప్రతినిధులు 'చర్చలు సంతృప్తికరంగా ఉన్నాయా?' అని ప్రశ్నించగా సమాధానం చెప్పకుండా అభివాదం చేస్తూ వెళ్లిపోయారు.

ఈపీఎస్, మోదీకి ఓటమి తప్పదు

మాట్లాడుతున్న ఉదయనిధి స్టాలిన్

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: రానున్న శాసనసభలో ఈపీఎస్, మోదీకి ఓటమి తప్పదని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ పేర్కొన్నారు. కోయంబత్తూర్ జిల్లా కినియూర్‌లో ఆదివారం రాత్రి జరిగిన డీఎంకే యువజన విభాగ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. మోదీకి బానిసగా ఎడప్పాడి పళనిసామి ఉన్నారని విమర్శించారు. ఇంటింటికీ డీఎంకే ప్రభుత్వ విజయాలను తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. అందరూ కలిసి పనిచేస్తే భారీ విజయం సాధించగలమని పేర్కొన్నారు.

గంజాయి హబ్‌గా రాష్ట్రం

ఎడప్పాడి

పొన్నేరి, న్యూస్‌టుడే: రాష్ట్రం గంజాయి హబ్‌గా మారిందని, ముఖ్యమంత్రి స్టాలిన్ అసమర్థ పాలనకు ఇది నిదర్శనమని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి ధ్వజమెత్తారు. ఆయన తిరువళ్లూర్ జిల్లా పొన్నేరిలో ఆదివారం రాత్రి జరిగిన ప్రచార సభలో మాట్లాడారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, ప్రతిరోజు జరుగుతున్న హత్యలు, దోపిడీలు, దొంగతనాలు అందుకు నిదర్శమన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన స్టాలిన్, ఆయన తనయుడు ఉదయనిధి స్టాలిన్, చెల్లెలు కనిమొళి, అల్లుడు శబరీశన్ ఆస్తులు జమ చేయడానికి అధిక సమయం కేటాయిస్తున్నారని ఆరోపించారు. అవినీతికి మారు పేరైన స్టాలిన్ పాలనకు అంతిమ ఘడియలు సమీపించాయని తెలిపారు.

మాట్లాడుతున్న పళనిసామి

ఘనంగా గ్లోబల్ పీస్ ఫెస్టివల్

ప్రసంగిస్తున్న కేఏ పాల్

టీనగర్, న్యూస్‌టుడే: భారతదేశం ప్రపంచ శాంతికి నాయకత్వం వహించాలని, ఐక్యత ద్వారానే మనం శాంతి నెలకొల్పగలమని ప్రముఖ శాంతి ప్రబోధకుడు, ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు డా.కేఏ పాల్ పేర్కొన్నారు. ఆయన నేతృత్వంలో ఆదివారం సాయంత్రం చెన్నై నందనం వైఎంసీఏ మైదానంలో గ్లోబల్ పీస్ ఫెస్టివల్ ఘనంగా జరిగింది. ప్రపంచవ్యాప్తంగా సాగుతున్న యుద్ధాలను ఆపాలని, శాంతిని నెలకొల్పాలని ఆకాంక్షిస్తూ నిర్వహించిన ఈ సభకు భారీ సంఖ్యలో ప్రజలు, మత పెద్దలు, యువత తరలివచ్చారు. కేఏ పాల్ ప్రసంగిస్తూ.. కొన్ని దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాల వల్ల ప్రాణనష్టం జరుగుతోందని, ప్రపంచ నాయకులు తక్షణమే శాంతి దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా భారతదేశంలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. తమ సభకు తమిళనాడు ప్రభుత్వం సకాలంలో అనుమతి ఇవ్వకపోవడంపై మరోసారి విరుచుకుపడ్డారు. తిరునెల్వేలి ఎంపీ రాబర్ట్ బ్రూస్, భాజపా నేతలు కొందరు పాల్గొన్నారు.

ఇంగ్లండ్‌కు చెందిన జాక్ అనే మహిళ తన భర్తతో మామల్లపురం వచ్చి ఓ హోటల్‌లో బస చేశారు. ప్రస్తుతం జాక్ గర్భంతో ఉంది. ఈ క్రమంలో భార్యను ఆశ్చర్యపరిచే విధంగా భర్త సోమవారం హోటల్ యాజమాన్యం సాయంతో సీమంతం జరిపారు. దంపతులు తమిళనాడు సంప్రదాయ దుస్తులు ధరించి సందడి చేశారు.
– మామల్లపురం, న్యూస్‌టుడే

రాష్ట్ర జాలర్లు 12 మంది అరెస్టు

చెన్నై, న్యూస్‌టుడే: తమ సముద్ర జలాల్లోకి చొరబడి చేపలు పట్టారన్న అభియోగంపై తమిళనాడుకు చెందిన 12 మంది జాలర్లను శ్రీలంక నావికాదళం అరెస్టు చేసింది. రామనాథపురం జిల్లా పాంబన్ హార్బరు నుంచి చేపలు పట్టేందుకు ఫిషింగ్ బోటులో సముద్రంలోకి వెళ్లిన 12 మంది జాలర్లను ధనుష్కోడి, తలైమన్నార్ మధ్య శ్రీలంక నావికాదళం సోమవారం అరెస్టు చేసింది. తమ సముద్ర జలాల్లోకి చొరబడినట్లు ఆరోపించి బోటు సహా జాలర్లను శ్రీలంకలోని తలైమన్నార్ నావికా దళ కేంద్రానికి తీసుకెళ్లింది.

విడిపించాలని కేంద్రానికి స్టాలిన్ లేఖ

చెన్నై: శ్రీలంక నావికాదళం అరెస్టు చేసిన రాష్ట్ర జాలర్లను విడిపించాలని కోరుతూ కేంద్ర విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్‌ను ముఖ్యమంత్రి స్టాలిన్ కోరారు. సోమవారం ఆయన రాసిన లేఖలో... రామనాథపురం ఫిషింగ్ హార్బరు నుంచి చేపలు పట్టేందుకు సముద్రంలోకి వెళ్లిన రామేశ్వరానికి చెందిన 12 మంది జాలర్లను శ్రీలంక నావికాదళం అరెస్టు చేసిందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రానికి చెందిన 259 ఫిషింగ్ బోట్లు, ప్రస్తుతం అరెస్టైన వారు సహా 116 మంది జాలర్లు శ్రీలంక కస్టడీలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఆ బోట్లను, జాలర్లను విడిపించడానికి వెంటనే దౌత్యపరమైన చర్యలను చేపట్టాలని కోరారు.

చెన్నై మహానగర పాలక సంస్థ తరపున మెరినాలోని బ్లూఫ్లాగ్ బీచ్ ఫేజ్-2లో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ తెరపై భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారాన్ని ఆసక్తిగా తిలకిస్తున్న సందర్శకులు – న్యూస్‌టుడే, చెన్నై

భాజపా ప్రధాన ఎన్నికల కార్యాలయం 26న ప్రారంభం

సైదాపేట, న్యూస్‌టుడే: భాజపా ప్రధాన ఎన్నికల కార్యాలయాన్ని ఈనెల 26వ తేదీ కేంద్ర మంత్రి పీయుష్ గోయెల్ ప్రారంభించనున్నట్లు సమాచారం. చెన్నై అమైందకరైలోని అయ్యావు మహాల్‌లో ఇందుకుగాను ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ కార్యాలయంలో ఎన్నికలకు సంబంధించి 30 విభాగాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. పనులన్నీ 25వ తేదీలోపల ముగించనున్నారు. తర్వాత పార్టీ కార్యాలయం కూడా అక్కడే తాత్కాలికంగా పని చేయనున్నట్లు సమాచారం.

ఆస్పత్రిలో చేరిన మంత్రి మా.సుబ్రమణియన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి మా.సుబ్రమణియన్ గత రెండ్రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో చెన్నై గిండిలోని కలైజ్ఞర్ సెంటినరీ ఆస్పత్రిలో చేరారు. ఆరోగ్యం మెరుగుపడగానే రెండ్రోజుల్లో డిశ్చార్జవుతారని సమాచారం.

విద్యుత్ చౌర్యం.. రూ.8.78లక్షల జరిమానా

అన్నానగర్, న్యూస్‌టుడే: ఆవడి ప్రాంతంలో అధికారుల పరిశీలనలో 11 విద్యుత్ చౌర్యం కేసులు గుర్తించారు. అక్రమ వినియోగదారులకు రూ.8.78లక్షల జరిమానా విధించారు. విద్యుత్ శాఖ విడుదల చేసిన ప్రకటనలో.. తమిళనాడు విద్యుత్‌శాఖకు చెందిన చెన్నై సెంట్రల్, నార్త్, సౌత్, వెస్ట్, చెంగల్పట్టు, కాంచీపురం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఈనెల 11వ తేదీ ఆవడి ప్రాంతంలో తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా 11 విద్యుత్ చౌర్యం కేసులు గుర్తించి రూ.8,77,593 జరిమానా విధించారు.

అపహరణకు గురైన బాలుడిని

30 నిమిషాల్లో రక్షించిన పోలీసులు

ప్యారిస్, న్యూస్‌టుడే: తూత్తుకుడి జిల్లా కులశేఖరపట్టినం పోలీస్‌స్టేషన్ పరిధి కీళమలైయన్ వీధిలోని ఓ కిరాణా దుకాణం వద్ద ఆదివారం ఆడుకుంటున్న రెండున్నరేళ్ల బాలుడిని ద్విచక్ర వాహనంపై వచ్చిన దంపతులు కిడ్నాప్ చేశారు. అది చూసిన బిడ్డ తల్లి పెద్దగా కేకలు వేసింది. సమాచారం మేరకు కులశేఖరపట్టినం పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టరు రేణుక, హెడ్ కానిస్టేబుళ్లు రామచంద్రన్, సెంథిల్‌కుమార్, జెబకుమార్ గస్తీ నిర్వహించి కిడ్నాప్ చేసిన దంపతులను 30 నిమిషాల్లో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం బాలుడిని రక్షించి తల్లిదండ్రులకు అప్పగించారు. దర్యాప్తులో నిందితులు చెన్నైకి చెందిన లింగదురై, అతని భార్య జయంతిగా తెలిసింది. వారిని అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో బాలుడిని త్వరగా రక్షించిన పోలీసులను జిల్లా ఎస్పీ మదన్ అభినందించారు.

ఉన్నత విద్యాశాఖపై అన్బుమణి ఆరోపణలు అవాస్తవం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: విద్యార్థుల సంక్షేమంపై శ్రద్ధ కలిగినట్లు అన్బుమణి మొసలి కన్నీరు కారుస్తున్నారని మంత్రి కోవి చెళియన్ విమర్శించారు. ఆయన ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో... గ్రామీణ విద్యార్థుల ఉన్నత విద్య అవసరాలను పూర్తిగా తీర్చే లక్ష్యంతో ప్రభుత్వం 38 ఆర్ట్స్, సైన్స్ కళాశాలలు, నాలుగు వ్యవసాయ కళాశాలలు, ఓ పాలిటెక్నిక్ కళాశాల, ఓ న్యాయ కళాశాల, ఓ వర్సిటీని ఏర్పాటు చేసిందన్నారు. 41 వృత్తి శిక్షణ కళాశాలలు సహా మొత్తం 85 కొత్త కళాశాలలు ప్రారంభమయ్యాయని, తద్వారా అదనంగా 28,351మంది విద్యార్థులు ప్రయోజనం పొందారన్నారు. ఆర్ట్స్, సైన్స్ కళాశాలల్లో విద్యార్థుల హాజరు 2019-2020 విద్యా సంవత్సరంతో పోలిస్తే భారీగా పెరిగిందన్నారు. అయితే అన్బుమణి తన కూటమిని, తన దిల్లీ యజమానులను సంతృప్తి పరచడానికి ఉన్నత విద్యాశాఖపై ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు.

25 నుంచి మద్రాసు వర్సిటీలో అంతర్జాతీయ సదస్సు

టీనగర్, న్యూస్‌టుడే: మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ ఆధ్యాత్మిక రచయిత, యోగా మాస్టర్ శార్వరి సాహిత్యం, జీవితంపై ఈ నెల 25వ తేదీ నుంచి మూడు రోజుల పాటు అంతర్జాతీయ సాహితీ సదస్సు నిర్వహించనున్నారు. చెన్నై మెరీనా తీరంలోని విశ్వవిద్యాలయ రజతోత్సవ ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సదస్సుకు వర్సిటీ తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య విస్తాలి శంకరరావు అధ్యక్షత వహించనున్నారు. ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ సెంటినరీ సెలబ్రేషన్ కమిటీ వైస్ ఛైర్మన్ కాట్రగడ్డ ప్రసాద్ హాజరుకానున్నారు. భాజపా తమిళనాడు విభాగ కో-ఇన్‌ఛార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, విశ్వర్షి డా.వాసిలి వసంతకుమార్ తదితరులు విశిష్ట అతిథులుగా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా మాస్టర్ శార్వరి జీవిత చరిత్రపై దృశ్య ప్రదర్శన, ప్రత్యేక సంచిక ఆవిష్కరణ జరుగుతాయి. సదస్సులో భాగంగా మొత్తం 13 విద్యా సమావేశాలు జరగనున్నాయి. ఇందులో దేశ విదేశాల నుంచి వచ్చే పరిశోధకులు, మేధావులు మాస్టర్ శార్వరి రచనలపై పత్ర సమర్పణ చేయనున్నారు.

భార్య పిటిషన్‌పై జవాబిచ్చేందుకు శ్రీధర్ వెంబుకి గడువు

ప్యారిస్, న్యూస్‌టుడే: భార్య దాఖలు చేసిన విడాకుల కేసుకు సంబంధించిన పిటిషన్‌పై జవాబు ఇచ్చేందుకు ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీధర్ వెంబు తదితరులు మార్చి 11వ తేదీ వరకు అవకాశం ఇవ్వాలని మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీధర్ వెంబు భార్య పర్మిళ శ్రీనివాసన్ విడాకులు కోరుతూ అమెరికాలోని కాలిఫోర్నియా కోర్టులో పిటిషన్ వేశారు. ఈ కేసుకి సంబంధించి మద్రాసు హైకోర్టులోనూ పిటిషన్ దాఖలు చేశారు. కాలిఫోర్నియా కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులో తిరునెల్వేలిలో ఉంటున్న శ్రీధర్ వెంబు, ఆయన సంస్థ అధికారి రాధా వెంబు మొదలైన 10మంది పత్రాలు, సాక్ష్యాలను కోర్టు కోరారు. కావున వారి వాంగ్మూలాలను నమోదు చేసి, వాటిని కాలిఫోర్నియా కోర్టుకి పంపేందుకు మద్రాసు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి లేదా న్యాయవాదిని కోర్టు కమిషనర్‌గా నియమించాలని కోరారు. అదేవిధంగా కాలిఫోర్నియా కోర్టులో కేసు ఉందని, శ్రీధర్ వెంబు, సంస్థ అధికారులు భారత్‌లో ఉన్నారని, కావున వారి నుంచి పత్రాలు సేకరించేలా ఉత్తర్వులు ఇవ్వాలని, కమిషనరు ముందు అమెరికాకి చెందిన తన న్యాయవాది వీసీ ద్వారా సాక్షులను విచారించేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్ జస్టిస్ ధనపాల్ ఎదుట సోమవారం మళ్లీ విచారణకు వచ్చింది. అప్పుడు శ్రీధర్ వెంబు, ఆయన బంధువులు, సంస్థకు చెందినవారు జవాబు పిటిషన్ దాఖలు చేసేందుకు గడువు కావాలని కోరారు. అనంతరం విచారణను మార్చి 11కి వాయిదా వేసిన న్యాయమూర్తి.. ఆ రోజు జవాబు పిటిషన్ దాఖలు చేయాలని ఉత్తర్వులు ఇచ్చారు.

శ్మశానవాటిక ఆక్రమణలను తొలగించండి

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: కోయంబత్తూర్ జిల్లా కినత్తుక్కడవు సమీపం సోలవంపాళైయంలోని శ్మశానవాటిక ఆక్రమణలకు గురవడంతో స్థలం లేక ఒక మృతదేహంపై మరో మృతదేహాన్ని పూడ్చిపెట్టే దుస్థితి ఏర్పడిందని, ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కలెక్టరేట్‌లో సోమవారం వినతిపత్రం అందజేశారు. దాదాపు 84 సెంట్ల విస్తీర్ణంలో ఉన్న శ్మశానవాటికను నాలుగు గ్రామాల ప్రజలు ఉపయోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో చుట్టుపక్కలవారు దానిని ఆక్రమించి, వాహనాలను పార్కింగ్ చేసి, చెత్త వేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

వన్యప్రాణుల దాహం తీర్చడానికి చర్యలు

తొట్టెల్లో నీరు నింపుతున్న దృశ్యం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లా గూడలూర్ ప్రాంతంలోని సీఘూర్ అటవీ సర్కిల్‌లో వన్యప్రాణుల దాహం తీర్చడానికి తాగునీటి తొట్టెలలో నీరు నింపే పనులలో అటవీశాఖ సిబ్బంది నిమగ్నమయ్యారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతోంది. దీంతో వన్యప్రాణులు అధికంగా ఉన్న నీలగిరి జిల్లాలో వాగులు, వంకలలో నీటి ప్రవాహం తగ్గింది. దీంతో అటవీశాఖ తరపున తొట్టెలను నీటితో నింపుతున్నారు.

చెరువు తెగి గ్రామంలోకి ప్రవేశించిన నీరు

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా గుమ్మిడిపూండి సమీపం పెరువాయల్‌లో 103 ఎకరాల విస్తీర్ణంలో చెరువు ఉంది. చెరువుకట్ట సోమవారం వేకువజామున తెగడంతో గ్రామంలోకి నీరు ప్రవేశించింది. జలవనరుల శాఖాధికారులు పోలీసుల సాయంతో దెబ్బతిన్న కట్టను సరిచేశారు.

పొన్నమరావతిలో కోలాహలంగా జల్లికట్టు

ఎద్దులను లొంగదీసే యత్నంలో క్రీడాకారులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుకోట్టై జిల్లా పొన్నమరావతి సమీపం అమ్మన్‌కురిచ్చి ముత్తుమారియమ్మన్ ఆలయ కుంభాభిషేక వేడుకల్లో భాగంగా సోమవారం జల్లికట్టు పోటీ నిర్వహించారు. పోటీని ఇలుప్పూర్ ఆర్డీవో గోకుల్‌సింగ్ ప్రారంభించారు. ముందుగా వాడివాసల్ నుంచి ఆలయ ఎద్దులను వదిలారు. 750 ఎద్దులు, 270మంది క్రీడాకారులు పాల్గొన్నారు. గెలుపొందిన ఎద్దుల యజమానులు, క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.

దివ్యాంగులకు సంక్షేమ సాయం అందజేత

దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలు అందిస్తున్న మంత్రి గీతాజీవన్

సైదాపేట, న్యూస్‌టుడే: దివ్యాంగులకు సంక్షేమ సాయం అందజేసే కార్యక్రమం చెన్నైలోని సాంఘిక సంక్షేమ కమిషన్ కార్యాలయ సమావేశ హాలులో సోమవారం జరిగింది. ముందుగా పునర్వ్యవస్థీకరించిన దివ్యాంగుల సంక్షేమ బోర్డు మొదటి సమావేశం మంత్రి గీతా జీవన్ అధ్యక్షతన జరిగింది. అనంతరం దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను మంత్రి అందజేశారు. కార్యక్రమాల్లో శాఖ కార్యదర్శి మధుమతి, దివ్యాంగుల సంక్షేమ విభాగ కమిషనర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హిందూ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం

గిండి, న్యూస్‌టుడే: చెన్నై పట్టాభిరామ్‌లోని ధర్మమూర్తి రావుబహదూర్ కలవల కణ్ణన్ చెట్టి హిందూ కళాశాలలో వాల్యూ బేస్డ్ ఎడ్యుకేషన్ సెల్ తరపున ప్రత్యేక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. సెల్ సమన్వయకర్త డా. జైనబీ ప్రారంభించారు. కార్యవర్గ సభ్యురాలు డా.తుమ్మపూడి కల్పన అతిథిగా విచ్చేసిన వివేకానంద కళాశాల విశ్రాంత సంస్కృత శాఖాధ్యక్షుడు డా.ప్రశాంత్ కల్లేను పరిచయం చేశారు. ఆయన 'సాహిత్యంలో విలువలు' అనే అంశంపై ప్రసంగించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. అనంతరం అతిథిని నిర్వాహకులు జ్ఞాపికతో సత్కరించారు.

అతిథి ప్రశాంత్ కల్లేకు జ్ఞాపిక అందజేస్తున్న నిర్వాహకులు

రేషన్ దుకాణం ప్రారంభించాలని ఆందోళన

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై జిల్లా చెయ్యారు మార్కెట్ దగ్గర మూడేళ్ల క్రితం నిర్మించిన రేషన్ దుకాణ భవనాన్ని ఇప్పటివరకు ప్రారంభించలేదు. సిబ్బంది కొరత, యంత్రాలు లేకపోవడం కారణంగా తెలుస్తోంది. దీంతో 1200 మంది రేషన్‌కార్డుదారులు ఇబ్బందులు పడుతున్నారు. దుకాణం ప్రారంభించాలని అధికారులకు విన్నవించినా ఫలితం లేదు. ఈ నేపథ్యంలో కామరాజర్ నగర్, కన్నికాపురం ప్రాంతాలకు చెందిన సుమారు 50మంది సోమవారం రాస్తారోకో చేశారు. పోలీసులు నచ్చజెప్పడంతో శాంతించారు.

సంబరాల్లో చిత్రబృందం

కృష్ణ 25వ సినిమా చిత్రీకరణ పూర్తి

చెన్నై: బాలకృష్ణన్ దర్శకత్వంలో కృష్ణ తన 25వ చిత్రంలో నటించారు. క్రైమ్ థ్రిల్లర్ కథాంశంతో రూపొందిన ఈ చిత్రంలో బిందు మాధవి నాయిక. 'కళుగు' తర్వాత వీరిద్దరూ జంటగా నటించిన చిత్రమిది. ఇంకా టైటిల్ ఖరారు కాని ఈ సినిమా చిత్రీకరణ పనులు కేరళ, కుట్రాలం తదితర ప్రాంతాల్లో చేపట్టారు. ప్రస్తుతం ఆ పనులు ముగియడంతో చిత్రబృందం సంబరాలు చేసుకుంది. ఈ ఏడాది ఆఖరిలోపు చిత్రాన్ని విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.

తాయ్ కిళవి ట్రైలర్ విడుదల

చెన్నై, న్యూస్‌టుడే: వర్ధమాన దర్శకుడు శివకుమార్ మురుగేశన్ దర్శకత్వంలో రాధిక ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'తాయ్ కిళవి'. శివకార్తికేయన్ ప్రొడక్షన్స్, పేషన్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి నివాస్ కె ప్రసన్న సంగీతం సమకూర్చారు. సింగం పులి, అరుళ్‌దాస్, బాల శరవణన్, మునీశ్‌కాంత్, ఇళవరసు తదితరులు ముఖ్యపాత్రల్లో నటించిన ఈ చిత్రం 27న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది.

కొట్టుకాళి బృందానికి ఎస్కే అభినందనలు

చెన్నై: కేరళలోని కొచ్చిలో శుక్రవారం జరిగిన 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డుల ప్రదాన కార్యక్రమంలో దక్షిణ భారతదేశ చిత్రపరిశ్రమ పలు పురస్కారాలు అందుకున్న విషయం తెలిసిందే. సూరి ప్రధాన పాత్రలో నటించిన 'కొట్టుకాళి' చిత్రానికి రెండు విభాగాల్లో పురస్కారాలు వరించాయి. ఉత్తమ దర్శకుడిగా వినోద్‌రాజ్, ఉత్తమ నటిగా అన్నా బెన్ పురస్కారాలు అందాయి. వారికి ఆ చిత్ర నిర్మాతయైన నటుడు శివకార్తికేయన్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను తన 'ఎక్స్'లో పంచుకున్నారు.

శివకార్తికేయన్ పంచుకున్న ఫొటో

'ఓపెన్ ఏఐ'తో హెచ్‌సీఎల్ గువి భాగస్వామ్యం

విజేతలకు నగదు బహుమతి అందిస్తున్న హెచ్‌సీఎల్ గువి ప్రతినిధులు

వడపళని, న్యూస్‌టుడే: ఐఐటీ మద్రాస్ ఇంక్యుబేటెడ్ ఎడ్‌టెక్ సంస్థ అయిన 'హెచ్‌సీఎల్ గువి (ప్రస్తుతం 'హెచ్‌సీఎల్ గ్రూప్‌లో భాగం) ఇండియా ఇంపాక్ట్ సదస్సు 2026లో 'ఓపెన్ ఏఐ'తో భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. అధునాతన సాధనాలు, అభ్యాసాలను పొందుపరచడానికి భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ఐఐటీ సోమవారం ఓ ప్రకటన విడుదల చేసింది. భాగస్వామ్యంతో ఆధునిక అభివృద్ధి పద్ధతులు, ప్రపంచ వ్యాప్తంగా సమలేఖనం చేయబడిన వర్క్‌ఫ్లోలు, వాస్తవ ప్రపంచ సవాళ్ల పరిష్కారాలను కనుగొనేందుకు వీలుగా ఉండబోంది. భాగస్వామ్యం గురించి హెచ్‌సీఎల్ గువి వ్యవస్థాపకుడు, సీఈవో అరుణ్ ప్రకాశ్ మాట్లాడుతూ... దేశ భవిష్యత్తు, విస్తరణ సామర్థ్యాన్ని స్కేల్‌లో నిర్మించడంపై ఆధారపడి ఉంటుందని అన్నారు. దేశవ్యాప్తంగా 100కు పైగా నగరాల నుంచి 15వేలకు పైగా బృందాలలో 40 వేల మంది వరకు ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి అభిషేక్ సింగ్ బిల్డథాన్‌ను ప్రారంభించారు. దేశవ్యాప్తంగా జరిగిన ఆన్‌లైన్ రౌండ్ తర్వాత టాప్ 200 జట్లు భారత్ మండపంలో ఆఫ్‌లైన్ గ్రాండ్ ఫినాలేకు చేరుకున్నారు. వీరంతా స్కేలబిలిటీ, డిజైన్లను ప్రదర్శించారు. విజేతలకు హెచ్‌సీఎల్ గువి నగదు బహుమతిని అందజేసింది. హెచ్‌సీఎల్ టెక్ సీనియర్ ఉపాధ్యక్షుడు అభినవ్ ఘోష్, ఏఐసీటీఈ చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్ బుద్ధ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ దెబాషిష్ మిత్రా తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయశాఖ నిర్మాణాలు ప్రారంభం

భవనాలు ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: హిందూ దేవాలయ, ధర్మాదాయశాఖ తరఫున చెన్నై కొళత్తూర్‌లోని అరుళ్మిగు కపాలీశ్వరర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు రూ.31.45 కోట్ల వ్యయంతో భవనాలు నిర్మించారు. వాటిని సోమవారం ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు.

● **చెన్నై:** ఉత్తర చెన్నై అభివృద్ధి పథకం కింద సీఎండీఏ తరఫున నిర్మించిన కొళత్తూర్ ఏసీ బస్టాప్, చెన్నై మహానగర పాలకసంస్థ తరఫున నిర్మించిన రోడ్డు వెంబడి పార్కు, 2 ఉమాదం చౌక దుకాణాలు, సమీకృత బాలల అభివృద్ధి కేంద్రం, ఆధునిక బస్ షెల్టర్‌ను స్టాలిన్ ప్రారంభించారు.

చెన్నై: ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో సచివాలయంలో సోమవారం 24వ మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు కానున్న, విస్తరించనున్న 46 పెట్టుబడి ప్రాజెక్టులకు ప్రోత్సాహ రాయితీలు అందించడానికి అనుమతి ఇచ్చారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో రూ.31,592.39 కోట్ల పెట్టుబడులతో 61,521 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.

పులీశ్వరి ఆలయానికి ప్రపంచ ఖ్యాతి

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: మయిలాడుతురై జిల్లా సీర్కాళి సమీపం కొళ్లిడంలోని పులీశ్వరి అమ్మవారి ఆలయం జాకీ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకుంది. ఆలయాన్ని సందర్శించిన కొందరు ప్రముఖులు అందులోని ప్రత్యేకతలను గమనించి జాకీ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లారు. వారు ఇక్కడికొచ్చి పరిశీలనలు చేసి ప్రపంచ రికార్డుకు అర్హత ఉన్నట్లు తేల్చారు. భారత పురావస్తుశాఖ పరిశీలన ప్రకారం 150 ఏళ్ల చరిత్ర ఉన్న ఆలయం ఇది. ఈ ఆలయం 108 శక్తి క్షేత్రాల్లో 50వది. ఇది సంగం కాలం నాటి సాహిత్యాలలో ఆగనూరు, సిలప్పదికారంతో ముడిపడి ఉంది. ప్రపంచ రికార్డు నిర్వాహకులు ఆలయ విశేషాలను తమ పుస్తకంలో ముద్రించారు.

కొళ్లిడం పులీశ్వరి అమ్మన్ ఆలయం

అనారోగ్యానికి గురైన ఏనుగుకు చికిత్స

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఈరోడ్ జిల్లా సత్యమంగళం పులుల అభయారణ్యం తాళవాడి కొండ ప్రాంతంలోని మదియనూర్ గ్రామంలో రైతు గురుసామి తోటలో సుమారు 40ఏళ్ల వయసున్న ఆడ ఏనుగు నాలుగు రోజుల క్రితం చొరబడింది. ఆరోగ్యం క్షీణించడంతో స్పృహ కోల్పోయింది. ఎండ తీవ్రతకు పైకి లేచి నిలబడలేక అక్కడే పడుకుంది. గుర్తించిన రైతులు తాళవాడి అటవీశాఖ అధికారులకు సమాచారం చేరవేశారు. వారు అక్కడకు చేరుకొని ఏనుగుపై నీళ్లు చల్లారు. అనంతరం వెటర్నరీ వైద్యులు చికిత్స అందించారు. ప్రస్తుతం కొంతమేర కోలుకోవడంతో క్రేన్ ద్వారా పైకెత్తి నడిచేలా చేస్తున్నారు.

క్రేన్ సాయంతో ఏనుగును నడిపిస్తున్న దృశ్యం

కుమార్తె పెళ్లి.. దివి నుంచి దిగొచ్చిన తండ్రి

ఏఐ సాయంతో ఇమేజ్ రూపకల్పన

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: వివాహ వేదికలో వధువుకు తండ్రి లేని లోటును కృత్రిమ మేధ తీర్చింది. తమిళనాడులోని తేని జిల్లా కంబంకి చెందిన సుబ్బయ్య మూడేళ్ల క్రితం మరణించారు. ఆయన చిన్న కుమార్తె రూపశ్రీ, కౌశిక్‌ల వివాహం ఆదివారం కంబంలో జరిగింది. వధువుకు తండ్రి లేని లోటు తీర్చడానికి బంధువులైన యువకులు ఏఐ సాయంతో సుబ్బయ్య మళ్లీ జీతో ఓ వీడియోను సిద్ధం చేశారు. అందులో.. సుబ్బయ్య కల్యాణ మండపం లోపలికి నడుస్తూ వేదికపైకి ఎక్కి వధూవరులను విడివిడిగా ఆశీర్వదించడం తదితరాలను పొందుపరిచి వేదికపై ఉన్న తెరపై ప్రసారం చేశారు. ఆ వీడియో చూసిన వధువు కుటుంబీకులు, బంధువులు భావోద్వేగానికి గురయ్యారు.

కుమార్తెను ఆశీర్వదిస్తున్న సుబ్బయ్య

గ్రామ సహాయకుల రాస్తారోకో

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: వేతనాలు పెంచాలని, కొత్త వేతన విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ గ్రామ రెవెన్యూ సహాయకులు సోమవారం ఊత్తుకోట తాలూకా కార్యాలయం ఎదుట రాస్తారోకో చేపట్టారు. సంఘ జిల్లా కార్యదర్శి అరుళ్ అధ్యక్షత వహించారు. అనుమతి లేకుండా ఆందోళన చేయడంతో పోలీసులు 45 మందిని అరెస్టు చేశారు.

ఎన్‌ఎల్‌సీఐఎల్ సందర్శించిన కేంద్ర మంత్రి

వడపళని, న్యూస్‌టుడే: కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సోమవారం నేషనల్ లిగ్నైట్ కార్పొరేషన్ లిమిటెడ్(ఎన్‌ఎల్‌సీఐఎల్)లోని టౌన్‌షిప్‌లో ఉన్న జంతు పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర బొగ్గు, గనులశాఖ కార్యదర్శి విక్రమ్ దేవదత్, కోల్ ఇండియా ఛైర్మన్ సనోజ్ కుమార్ ఝా, ఎన్‌ఎల్‌సీ సీనియర్ అధికారులతో సమావేశమయ్యారు. ఎన్‌ఎల్‌సీలో జరుగుతున్న పనుల గురించి ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ప్రసన్నకుమార్ మోటుపల్లి మంత్రి కిషన్ రెడ్డికి వివరించారని ఎన్‌ఎల్‌సీ సోమవారం ఎక్స్‌లో పోస్టు చేసింది.

బోటు సవారీలో కిషన్ రెడ్డి, ప్రసన్నకుమార్ మోటుపల్లి తదితరులు

కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష

తిరునెల్వేలి, న్యూస్‌టుడే: తిరునెల్వేలి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న వివిధ పథకాల పురోగతిపై అధికారులు సమీక్షించారు. ఎంపీ రాబర్ట్ బ్రూస్, జిల్లా కలెక్టర్ సుకుమార్ తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో కేంద్ర నిధులతో సాగుతున్న మౌలిక సదుపాయాల పనులు, తాగునీటి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాల ప్రస్తుత పరిస్థితి గురించి ఎంపీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగులో ఉన్న పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

సముద్రపు అలల్లో చిక్కుకుని ఐటీ ఉద్యోగిని మృతి

సహోద్యోగి గల్లంతు

ప్యారిస్, న్యూస్‌టుడే: సముద్రం అలల్లో చిక్కుకుని మహిళా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మృతిచెందింది. పోలీసుల వివరాల మేరకు... చెన్నైలోని ఓ ప్రైవేటు సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్న 30 మంది ఉద్యోగులు ఈస్ట్ కోస్ట్ రోడ్డు ప్రాంతంలోని కానత్తూర్ పోలీస్‌స్టేషన్ పరిధికి చెందిన పనైయూర్ వద్ద ఉన్న నైనార్ కుప్పం బీచ్‌కి ఆదివారం వెళ్లారు. అప్పుడు కొందరు సముద్రంలో దిగి స్నానం చేస్తుండగా అకస్మాత్తుగా వచ్చిన రాక్షస అలల్లో మహారాష్ట్రకి చెందిన మయూరి(25), జై(25) చిక్కుకున్నారు. వెంటనే స్నేహితులు కాపాడేందుకు యత్నించి విఫలమయ్యారు. చాలా సేపటి తర్వాత మయూరిని తీరానికి తీసుకొచ్చారు. వెంటనే ఆస్పత్రికి తరలించగా అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. అదేవిధంగా జై అనే వ్యక్తి కోసం గాలిస్తున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం

తిరుత్తణి, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా నెమిలి సమీపం ఇలుపైదండలం గ్రామానికి చెందిన విజయ్(22), అరికిలపాడికి చెందిన యువకేష్(22) అనే యువకులు ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, చిత్తూరు జిల్లా నగరి నుంచి ద్విచక్రవాహనంపై వస్తుండగా తిరుత్తణి పొన్‌పాడి సమీపంలో ఓ ప్రైవేటు పరిశ్రమకు చెందిన బస్సు ఢీకొట్టింది. ప్రమాదంలో బైక్‌పై ఉన్న యువకులు రోడ్డుపై ఎగిరిపడ్డారు. తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. తిరుత్తణి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

యువకేష్, విజయ్ (పాతచిత్రాలు)

మరో ఘటనలో దంపతులు...

తిరువణ్ణామలై: తిరువణ్ణామలై జిల్లా వందవాసి సమీపం కీల్‌సాతమంగళం గ్రామానికి చెందిన ఆప్‌ఆండైరాజన్(49) పంచాయతీ యూనియన్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు. ఈయన భార్య జీవిత(41) ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయిని. వీరి కుమార్తె దివ్యశ్రీ(16) ప్లస్‌టూ చదువుతోంది. ముగ్గురు ఆదివారం రాత్రి వందవాసి సమీపంలో జరిగిన ఓ వివాహ విందులో పాల్గొని ద్విచక్ర వాహనంపై రాత్రి తిరుగు ప్రయాణమయ్యారు. మార్గంమధ్యలో ఎదురుగా వేగంగా వచ్చిన కారు వారి బైక్‌ను ఢీకొంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముగ్గురిని ఆస్పత్రికి తరలిస్తుండగా ఆప్‌ఆండైరాజన్, జీవిత మృతి చెందారు. దివ్యశ్రీ తిరువణ్ణామలై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.

వేర్వేరు ఘటనల్లో రైళ్లు ఢీకొని ఇద్దరు...

రెడ్‌హిల్స్: తిరువళ్లూర్ జిల్లా తిరునిండ్రవూరు రైల్వే స్టేషన్ సమీపంలో సోమవారం పట్టాలు దాటుతున్న సుమారు 30ఏళ్ల వ్యక్తి ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అదేవిధంగా అదే ప్రాంతంలో ఆదివారం రాత్రి పట్టాలు దాటుతున్న 45ఏళ్ల వయసున్న వ్యక్తి ఘటనా స్థలిలోనే మృతి చెందాడు. మృతుల వివరాలు తెలియరాలేదు. తిరువళ్లూర్ రైల్వే పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టర్‌తో పాటు బావిలో పడి రైతు...

సేలం: సేలం జిల్లా కురంగుచావడి సమీపం వాతియార్ వట్టం ప్రాంతానికి చెందిన వెంకటేశన్(54) రైతు. ఈయన ఆదివారం తన పొలంలో ట్రాక్టర్ నడుపుతుండగా బ్రేకులు విఫలమయ్యాయి. దీంతో ట్రాక్టర్ వేగంగా సమీపంలోని 80 అడుగుల లోతున్న బావిలోకి దూసుకెళ్లింది. ట్రాక్టర్ సహా వెంకటేశన్ బావిలో పడ్డాడు. సమాచారం మేరకు సూరమంగళం పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని వెంకటేశన్ మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టానికి తరలించారు. క్రేన్ సాయంతో ట్రాక్టర్‌ను కూడా బయటకు తీశారు.

వెంకటేశన్ (పాతచిత్రం)

మురుగునీటి కాలువలో పడి హమాలీ...

రెడ్‌హిల్స్: తిరువళ్లూర్ సమీపం వళ్లువర్‌పురానికి చెందిన బాబు(56) హమాలీ. ఈయన రాజా వీధిలో ఆదివారం రాత్రి నడిచి వెళ్తుండగా అదుపుతప్పి మురుగు నీటి కాలువలో పడి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. తిరువళ్లూర్ టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బాబు (పాతచిత్రం)

టానిక్ అనుకోని పురుగుల మందు తాగిన దివ్యాంగురాలు...

ఆర్కేనగర్: తిరుచ్చి సెట్టియపట్టికి చెందిన తిరుపతిరాజా సోదరి మారికన్ను(42)కు మతిస్థిమితం లేదు. దీంతో ఆమె మందులు వేసుకుంటోంది. ఈ నేపథ్యంలో గత శుక్రవారం రాత్రి టానిక్ అనుకోని పురుగుల మందు తాగేసింది. దీంతో కుటుంబీకులు తిరుచ్చి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తండ్రిని హత్య చేసిన కుమారుడి అరెస్టు

నిందితుడు విశ్వ

వేళచ్చేరి, న్యూస్‌టుడే: కళ్లకురిచ్చి జిల్లా శంకరాపురానికి చెందిన దేవరాజ్(45)కు భార్య దీప, కుమారులు విశ్వ, దైవీకన్ ఉన్నారు. దేవరాజ్ మద్యానికి బానిసై ప్రతిరోజూ కుటుంబ సభ్యులతో గొడవ పడేవాడు. ఈనెల 14వ తేదీ భార్యను కొట్టడంతో ఆగ్రహించిన విశ్వ తండ్రిపై కత్తితో దాడి చేసి పారిపోయాడు. తీవ్రంగా గాయపడిన దేవరాజ్‌ను సేలం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రెండు రోజుల క్రితం మృతి చెందాడు. శంకరాపురం పోలీసులు కేసు నమోదు చేసి సోమవారం ఉదయం విశ్వను అరెస్టు చేశారు. కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు.

అధికారి హత్య కేసులో నిందితుడు...

విల్లివాక్కం: కృష్ణగిరి జిల్లా హోసూర్ కుంబారపేటకు చెందిన డీఎంకే కృష్ణగిరి వెస్ట్ జిల్లా డిప్యూటీ కార్యదర్శి శ్రీనివాసన్ కుమారుడు ఆదిత్య ఆదివారం సాయంత్రం హోసూర్ రాయక్కోట టీఎన్‌హెచ్‌బీ నివాసం ప్రాంతంలోని అన్నై అరవింద్ నగర్‌లో స్నేహితులతో కారులో వెళ్తున్నాడు. అప్పుడు ఆ ప్రాంతంలో ఉన్న కార్మికశాఖ సహాయ ఇన్‌స్పెక్టగర్ శివమూర్తి(54) తన ఇంటి ముందు బైక్ నిలిపి ఉంచారు. దీంతో ఆదిత్య హారన్ కొట్టాడు. శబ్దం విని శివమూర్తి, ఆయన కుమారుడు కృపాకరన్, కోడలు హంసవేణి ఇంట్లోంచి బయటకు వచ్చారు. అప్పుడు వారి మధ్య వాగ్వాదం జరిగింది. ఆక్రోశంతో ఆదిత్య వారిని కారుతో ఢీకొట్టాడు. దీంతో గాయపడిన ముగ్గురిని హోసూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో శివమూర్తి ప్రాణాలు కోల్పోయారు. హోసూర్ టౌన్ పోలీసులు దర్యాప్తు చేపట్టి ఆదివారం రాత్రి ఆదిత్యని అరెస్టు చేశారు.

పోక్సో కేసులో చేనేత కార్మికుడు...

పళ్లిపట్టు: తిరువళ్లూర్ జిల్లా పళ్లిపట్టు సమీపం పొదటూరుపేటకు చెందిన చేనేత కార్మికుడు సెందిల్‌కుమార్ కుమార్తె ఎనిమిదో తరగతి చదువుతోంది. ఇదిలా ఉండగా సోమవారం అతను తన కుమార్తె, ఆమె స్నేహితురాలిని ద్విచక్ర వాహనంపై పాఠశాలకు తీసుకెళ్తున్నాడు. మార్గంమధ్యలో కుమార్తె స్నేహితురాలు.. ఓ ముఖ్యమైన కాగితం ఇంట్లో మరచిపోయానని చెప్పడంతో సెందిల్ కుమార్ తన కుమార్తెను అక్కడే దించి ఆ బాలికను తీసుకుని వారి ఇంటికి వెళ్లాడు. అప్పుడు బాలిక తనకు తల్లిదండ్రులు లేరని, పెదనాన్న సంరక్షణలో ఉన్నట్లు చెప్పింది. దాన్ని అదనుగా భావించిన అతను ఇంట్లో ఎవరూ లేకపోవడంతో లైంగికంగా వేధించాడు. బాలిక తప్పించుకుని పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులకు విషయం చెప్పింది. వారు తిరుత్తణి మహిళా పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేపట్టి పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి జైలుకు తరలించారు.

ప్రియుడితో కుమార్తెను అత్యాచారం చేయించిన తల్లి...

ప్యారిస్: చెన్నై సాలిగ్రామానికి చెందిన సెక్యూరిటీగార్డు భార్యకు దక్షిణామూర్తి అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడింది. విషయం తెలిసిన ఆమె కుమార్తె తల్లితో మాట్లాడటం మానేసింది. ఈ నేపథ్యంలో కుమార్తెకు నిద్రమాత్రలు ఇచ్చి ప్రియుడితో అత్యాచారం చేయించిన విషయం తెలిసిందే. ఘటనపై వడపళని ఆల్ ఉమెన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో యువతి తల్లిని పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. పరారీలో ఉన్న దక్షిణామూర్తి కోసం గాలిస్తున్నారు.

రోగిపై లైంగిక వేధింపులకు పాల్పడిన వార్డ్ బాయ్...

అన్నానగర్: చెన్నై కొరుక్కుపేటకు చెందిన ఓ మహిళకు మధుమేహం కారణంగా కాలి పాదాన్ని తొలగించారు. కాలికి కట్టు ఉండటంతో ఆస్పత్రికి వెళ్లలేని పరిస్థితి. అందువల్ల స్టాన్లీ ప్రభుత్వ ఆస్పత్రిలో వార్డు బాయ్‌గా పనిచేస్తున్న శేఖర్ అనే వ్యక్తి ఆమె ఇంటికి వెళ్లి కాలికి డ్రెస్సింగ్ చేసేవాడు. శనివారం డ్రెస్సింగ్ చేయడానికి వచ్చిన శేఖర్ మహిళను లైంగికంగా వేధించాడు. ఆమె కేకలు వేయడంతో పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఆర్కే నగర్ పోలీసులు దర్యాప్తు జరిపి కొడుంగయూర్‌కు చెందిన శేఖర్‌ను ఆదివారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచి జైలుకు తరలించారు.

శేఖర్

నిశ్చితార్థం తర్వాత యువతిని మోసగించిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్...

ఆవడి: చెన్నై ట్రిప్లికేన్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేస్తున్న యువతికి, ఆవడిలోని మోరై ప్రాంతానికి చెందిన ఐటీ ఉద్యోగి కార్తిక్‌కు గత ఏడాది అక్టోబర్ 24న పెళ్లి నిశ్చితార్థం జరిగింది. ఈ ఏడాది ఫిబ్రవరి 21న రిసెప్షన్, 22న పెళ్లి అని ఇరు కుటుంబాలు నిర్ణయించాయి. పెళ్లి తేదీ దగ్గర పడుతున్న సమయంలో తనకు పెళ్లి ఇష్టం లేదని వేరే అమ్మాయిని వివాహం చేసుకోబోతున్నాని కార్తిక్ చెప్పాడు. దీంతో యువతి ఆవడి ఆల్‌ఉమెన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. నిశ్చితార్థం అనంతరం కార్తిక్ తనతో సన్నిహితంగా ఉన్నాడని, శారీరకంగా దగ్గరయ్యాడని, ఇప్పుడు తనని వివాహం చేసుకోను అంటున్నాడని యువతి ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసిన పోలీసులు కార్తిక్‌ను ఆదివారం అరెస్టు చేశారు.

కార్తిక్

దారి దోపిడీకి పాల్పడిన ఇద్దరు బాలురు...

అన్నానగర్: పెరంబూర్‌కు చెందిన 12వ తరగతి చదువుతున్న 17ఏళ్ల బాలుడు శనివారం రాత్రి ఓట్టేరిలోని సేమాత్తమ్మన్ ఆలయం సమీపంలో స్నేహితులతో మాట్లాడి ఇంటికి వెళ్తున్నాడు. అప్పుడు ద్విచక్ర వాహనంపై వచ్చిన ముగ్గురు యువకులు అడ్డుకుని సెల్‌ఫోన్, డబ్బులు ఇవ్వమని బెదిరించారు. బాలుడు నిరాకరించడంతో కత్తితో దాడి చేసి సెల్‌ఫోన్, డబ్బులు లాక్కొని పారిపోయారు. గాయపడిన బాలుడిని స్థానికులు కీల్పాక్కం ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందిన అనంతరం బాలుడు ఓట్టేరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు జరిపిన పోలీసులు 17, 15ఏళ్ల వయసున్న బాలురను ఆదివారం అరెస్టు చేశారు. వారు పెరవళ్లూర్‌లో ద్విచక్ర వాహనాన్ని దొంగిలించినట్లు తేలింది. ఆదివారం వారిని జువైనల్ కోర్టులో హాజరుపరచి బాలల సంరక్షణ కేంద్రానికి తరలించారు.

వ్యభిచార కేంద్రం నడుపుతున్న ఇద్దరు మహిళలు...

గిండి: తూత్తుకుడిలోని తాళముత్తు నగర్‌లోని కొన్ని ప్రాంతాల్లో వ్యభిచార కేంద్రాలు నడుపుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఆ మేరకు పోలీసులు పలుచోట్ల తనిఖీలు నిర్వహించారు. ఓ ఇంట్లో సోదాలు జరిపి వ్యభిచార కేంద్రం నడుపుతున్నట్లు గుర్తించారు. ఇద్దరు యువతులను రక్షించారు. కేంద్రం నిర్వాహకులు మునీశ్వరి, అంతోనియమ్మాల్‌ను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు ఆదివారం పోలీసులు ఓ ప్రకటనలో తెలిపారు.

గంజాయి తరలిస్తున్న ముగ్గురు...

రెడ్‌హిల్స్: తిరువళ్లూర్ జిల్లా రెడ్‌హిల్స్ సమీపం మొండిఅమ్మన్ నగర్‌లో పోలీసులు సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. రెండు ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న ముగ్గురు వ్యక్తులను ఆపి వారి చేతుల్లోని సంచులను సోదా చేశారు. అందులో ఉన్న 12 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తిరుప్పూర్ జిల్లా మడత్తుకుళానికి చెందిన చిరంజీవి, అశ్విన్, కోవై జిల్లా కంబళపట్టికి చెందిన మదన్ కుమార్‌ను అరెస్టు చేసి పొన్నేరి కోర్టులో హాజరుపరచి రిమాండుకు తరలించారు.

జీఎస్టీ అధికారులుగా నటించి 1.5 కిలోల బంగారు నగల దోపిడీ

అరెస్టయిన జితేంద్ర కుమార్

ప్యారిస్, న్యూస్‌టుడే: జీఎస్టీ అధికారులుగా నటించి 1.5 కిలోల బంగారు నగలను దోపిడీ చేసిన ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల మేరకు... చెన్నై షావుకారుపేటకి చెందిన రావల్ సింగ్ కొరియర్ సంస్థ నడుపుతున్నారు. ఇదిలా ఉండగా ఈ నెల 6వ తేదీ సంస్థకు మీనంబాక్కం విమానాశ్రయ కార్గో నుంచి పార్సిల్ ఆర్డర్ వచ్చింది. దీంతో రావల్ సింగ్.. తన సంస్థలో పనిచేస్తున్న గోవారామ్, పక్క మరో కొరియర్ సంస్థలో పనిచేస్తున్న జితేంద్ర కుమార్‌లను విమానాశ్రయానికి వెళ్లి పార్సిల్ తీసుకురావాలని చెప్పాడు. వారు వెళ్లి తిరిగి రాలేదు. రావల్ సింగ్ వారి సెల్‌ఫోన్లను సంప్రదించగా స్విచ్ఛాఫ్ వచ్చాయి. కాసేపటికి గోవారామ్ ఆటో డ్రైవర్ సెల్‌ఫోన్ నుంచి రావల్ సింగ్‌కి ఫోన్ చేశాడు. తాము పార్సిల్ తీసుకొస్తుండా ఇద్దరు వ్యక్తులు తమని అడ్డగించి జీఎస్టీ అధికారులమని చెప్పి పార్సిల్, సెల్‌ఫోన్లు తీసుకున్నారని, తమని ఆటోలో తీసుకెళ్లి పెరుంగళత్తూర్‌లో దించి వెళ్లిపోయారని చెప్పాడు. వెంటనే రావల్ సింగ్ పోలీసులకి ఫిర్యాదు చేశారు. పోలీసులు గోవా రామ్, జితేంద్ర కుమార్‌లను స్టేషన్‌కి తీసుకెళ్లి విచారించారు. జితేంద్ర కుమార్ కొరియర్ సంస్థకు వచ్చే బంగారు నగలు ఉన్న పార్సిళ్లను కాజేసేందుకు సొంత రాష్ట్రమైన రాజస్థాన్ నుంచి స్నేహితులను రప్పించి, జీఎస్టీ అధికారుల పేరుతో మోసం చేసి 1.5 కిలోల బంగారు నగలున్న పార్సిల్ తీసుకెళ్లినట్లు తెలిసింది. ఈ విషయం గోవా రామ్‌కి తెలియదు. అనంతరం జితేంద్ర కుమార్, అతని స్నేహితుడు ధన్‌రాజ్ శర్మలను ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు. అదేవిధంగా నగల పార్సిళ్లను రాజస్థాన్‌కి తీసుకెళ్లిన వారికోసం పోలీసులు గాలిస్తున్నారు.

క్రైం కార్నర్

ఆన్‌లైన్ ద్వారా పాడైన చాక్లెట్లు డెలివరీ

తిన్న బాలికకు అస్వస్థత

అన్నానగర్, న్యూస్‌టుడే: చెన్నై సమీపం తిరుముల్లైవాయల్‌కు చెందిన ఓమన అనే మహిళ తన మనవరాలికి ఆన్‌లైన్ ద్వారా చాక్లెట్లు ఆర్డర్ చేసింది. రూ.1199 విలువ కలిగిన చాక్లెట్ల ప్యాకెట్ రాయితీతో రూ.908.50కి డెలివరీ అయింది. అందులోని చాక్లెట్ తిన్న బాలిక వాంతులు చేసుకొని తీవ్ర కడుపునొప్పితో బాధపడింది. చాక్లెట్‌ను పరిశీలించగా రంగు భిన్నంగా ఉండటంతో వెంటనే దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. ఇందుకు సంబంధించి ఆహార భద్రతా విభాగానికి ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని, కస్టమర్ సర్వీస్ సెంటర్‌కు ఫిర్యాదు చేస్తే దానికి వేరే చాక్లెట్‌తో భర్తీ చేస్తామని మాత్రమే చెప్పారని బాలిక కుటుంబం ఆరోపించింది.

జల్లికట్టు పోటీలో 34మందికి గాయాలు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తిరుచ్చి జిల్లా ఆలందూర్‌లోని తానా ముళత్తై ముత్తుమారియమ్మన్ ఆలయంలో జరుగుతున్న ఉత్సవాల సందర్భంగా ఆదివారం జల్లికట్టు పోటీ నిర్వహించారు. 741 ఎద్దులు, 218మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీలో 14 ఎద్దులు పొడవడంతో ఏడుగురు ఎద్దుల యజమానులు, 13మంది క్రీడాకారులు, ఏడుగురు ప్రేక్షకులు గాయపడ్డారు. వారికి అక్కడే ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో చికిత్స అందించారు. 8మంది పరిస్థితి విషమంగా ఉంది. వారిని తిరుచ్చి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ఇంట్లో ఆత్మలు వెళ్లగొడతామని 70సవర్ల నగలు మాయం

ఒకరి అరెస్టు, మహిళ కోసం గాలింపు

గిండి, న్యూస్‌టుడే: ఇంట్లో ఆత్మలు ఉన్నాయని, వెళ్లగొడతామని చెప్పి 70సవర్ల బంగారు నగలు కాజేసిన సంఘటన చెన్నై కొడుంగైయూరులో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. కొడుంగైయూర్ సమీపం ఎవర్‌రెడీ కాలనీకి చెందిన భుజంగర్‌రామ్ అనే వ్యక్తి తన ఇంట్లో 70సవర్ల బంగారు నగలు చోరీకి గురైనట్లు కొడుంగైయూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి ఇంట్లో వ్యక్తులే తీసుంటారని చెప్పారు. దీంతో భుజంగర్‌రామ్ తన కుమార్తెను విచారించగా.. తన స్నేహితురాలైన జయశ్రీ ద్వారా పరిచయమైన శ్రీదీపదర్శన్ మోసగించినట్లు చెప్పింది. ఇంట్లో ఆత్మలున్నాయని, వాటిని వెళ్లగొట్టడానికి బంగారం కావాలని శ్రీదీపదర్శన్ చెప్పడంతో ఇచ్చినట్లు తెలిపింది. పోలీసులు నిందితుల కోసం గాలించి అరుంబాక్కానికి చెందిన శ్రీదీపదర్శన్‌ను ఆదివారం అరెస్టు చేశారు. పరారీలో ఉన్న జయశ్రీ కోసం గాలిస్తున్నారు. నిందితుడి నుంచి 63 సవర్ల నగలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

నగదు, నగల చోరీ

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా మీంజూరు సమీపం అరియన్‌వాయల్‌కు చెందిన గణేశన్ ప్రభుత్వ ఈ-సేవా కేంద్రంలో పనిచేస్తున్నారు. ఈయన తన కుటుంబంతో చెన్నై వెళ్లి సోమవారం ఇంటికి చేరుకోగా తాళం పగులగొట్టి ఉంది. లోపలకెళ్లి చూడగా బీరువాలోని 4 సవర్ల బంగారు నగలు, రూ.10 వేల నగదు కనిపించలేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు మీంజూరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నవవరుడి బలవన్మరణం

ప్యారిస్, న్యూస్‌టుడే: తూత్తుకుడి జిల్లా ఆరుముగనేరికి చెందిన రవికుమార్ కుమారుడు ఇమ్మానువేల్ ఎడిసన్(26)కు ఫిబ్రవరి 16వ తేదీ వివాహమైంది. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం అడైక్కలాపురం వద్ద తిరుచ్చెందూర్ నుంచి తిరునెల్వేలికి వెళ్తున్న రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రియురాలి గొంతు కోసిన యువకుడు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఒడిశా రాష్ట్రానికి చెందిన ప్రకాశ్(22).. అదే ప్రాంతానికి చెందిన 22ఏళ్ల యువతిని ఐదేళ్లుగా ప్రేమిస్తున్నాడు. ఇద్దరూ ఉపాధి కోసం తమిళనాడు వచ్చారు. ప్రకాశ్ కరూర్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో, యువతి తిరుప్పూర్ జిల్లా పల్లడంలోని ఓ బనియన్ కంపెనీలో పనికి చేరారు. కొన్నిరోజులుగా యువతి మరో యువకుడితో ప్రేమలో ఉన్నట్లు తెలుస్తోంది. దాని గురించి ప్రకాశ్ ఆమెను నిలదీయగా వారి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో ప్రియురాలికి నచ్చజెప్పి సొంతూరుకు తీసుకెళ్లాలని ఆమెను తిరుప్పూర్ రైల్వేస్టేషన్‌కు రమ్మన్నాడు. ఆదివారం రైల్వేస్టేషన్‌కు వచ్చిన ఆ యువతి.. తన కొత్త ప్రియుడిని ప్రకాశ్‌కు పరిచయం చేసింది. ఇకపై అతనితోనే జీవిస్తానని చెప్పింది. దీంతో ఆక్రోశానికి గురైన ప్రకాశ్ బ్లేడుతో యువతి గొంతు కోసి పారిపోయాడు. ఆమెను తిరుప్పూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు ప్రకాశ్‌ని అరెస్ట్ చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షల ప్రారంభం

ఓ పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థుల రద్దీ

సమయం మించిపోతుందంటూ విద్యార్థి పరుగు

తొలిరోజు 30,217 మంది హాజరు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ఇంటర్ మొదటి సంవత్సరం వార్షిక పరీక్షలు సోమవారం ప్రశాంత వాతావరణంలో మొదలయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 84 కేంద్రాల్లో జరిగిన తెలుగు భాష పరీక్షకు 29,686 మంది విద్యార్థులకు గాను 28,999 మంది హాజరయ్యారు. 14 కేంద్రాల్లో జరిగిన ఒకేషనల్ పరీక్షలకు 1,328 మందికిగాను 1,224 మంది హాజరయ్యారు. ఉదయం ఆయా కేంద్రాల వద్దకు విద్యార్థులు ముందుగానే చేరుకున్నారు. మంగళవారం ద్వితీయ సంవత్సరం విద్యార్థుల పరీక్షలు ప్రారంభం కానున్నాయి. తొలిరోజు తిరుపతి నగరంలోని పలు కేంద్రాలను కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తనిఖీ చేశారు. ఎలాంటి మాపీకి తావివ్వకుండా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. సీసీ కెమెరాల పనితీరును తెలుసుకున్నారు.

ఎస్వీ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రం వద్ద బారులు తీరిన విద్యార్థులు

కల్తీతో అనారోగ్యంపాలు

ఈనాడు- తిరుపతి: అనారోగ్యంతో ఉన్నప్పుడు కోలుకోవడానికి పాలు తాగమని వైద్యులు సూచిస్తారు. ప్రస్తుతం కల్తీరాయుళ్లు స్వచ్ఛమైన పాలను కల్తీ చేస్తుండటంతో అందరిలో ఆందోళన నెలకొంది. తాజాగా రాజమహేంద్రవరంలో నలుగురి మృతికి కల్తీ పాలే కారణమని అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ పరిణామం మన జిల్లాలోనూ యంత్రాంగం అప్రమత్తం కావాల్సిన అవసరాన్ని చెబుతోంది.

పాడిపైనే ఉపాధి ఎక్కువ..

జిల్లాలో పశు సంపద రంగం తర్వాత పాడిపైనే ఎక్కువ మంది ఉపాధి పొందుతున్నారు. ఇందులో గృహ వినియోగంతో పాటు చిల్లింగ్ సెంటర్ల నుంచి డెయిరీ నిర్వాహకులు ఎక్కువగా కొనుగోలు చేస్తుంటారు.

జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల్లో తయారీ

కుప్పం నియోజకవర్గానికి సరిహద్దుగా ఉన్న కర్ణాటకలోని బళ్లగిరిలో అక్కడి పోలీసులు, ప్రజారోగ్య విభాగం అధికారులు దాడులు చేశారు. ఇందులో శాంతిపురం మండలానికి చెందిన ఇద్దరు, రామకుప్పం మండల వాసి ఒకరిని అరెస్టు చేశారు. వీరు కాలం చెల్లిన పాల పొడిని తక్కువ ధరకు కొనుగోలు చేసి పామోలిన్, యూరియా, నీరు కలిపి కల్తీ పాలను తయారు చేసేటట్లు వెల్లడైంది.

చిక్కదనం.. వెన్న కోసం

- పాలు చిక్కగా, తెల్లగా ఉండటానికి యూరియా, గంజి, డిటర్జెంట్, మాల్టోడెక్స్‌ట్రిన్, పామోలిన్, పిండి పదార్థాలు, ఇతర రసాయనాలు కలుపుతున్నారు.
- వెన్న శాతం పెంచడానికి వెజిటబుల్ కొవ్వులు, చెడిపోకుండా ఉండటానికి సంరక్షణకారులు (ప్రిజర్వేటివ్స్), నిల్వ ఉండటానికి స్టెబిలైజర్స్ పాలల్లో కలుపుతారు.
- ఒక లీటరు పాలకు అదనంగా మరో లీటరు కృత్రిమంగా తయారు చేస్తుంటారు.
- ఆవులు పాలు ఇచ్చేందుకు ఆక్సిటోసిన్ ఇంజక్షన్లు వాడుతున్నారు.

ఉచితంగా పరీక్షలు..

- తిరుపతిలోని కళాశాల ఆఫ్ డెయిరీ టెక్నాలజీలో నమూనాలు ఇస్తే పరీక్షలు చేస్తారు.
- ఇక్కడ ఎక్కువగా డెయిరీలు, ఎక్కువ పరిమాణంలో పాలు కొనుగోలు చేసే వారు పరీక్షలు చేయించుకుంటారు.

ప్రభావం ఇలా..

కల్తీ పాలు తాగడం వల్ల కాలేయం, మూత్రపిండాలు ముందుగా ప్రభావితమవుతాయి. పిల్లల్లో ఆస్తమా తలెత్తుతుంది. వాంతులు, విరేచనాలు అవుతాయి.

ఇలా గుర్తించండి..

- జిల్లాలో దాదాపు 90 శాతం ఆవు పాల ఉత్పత్తే జరుగుతోంది.
- ఆవు పాలు కొంత పసుపు రంగులో, గేదెవి తెల్ల రంగులో ఉంటాయి.
- ఆవు పాలు అని చెప్పి అవి తెలుపు రంగులో ఉంటే కల్తీ జరిగినట్టే.
- రంగు, రుచి, వాసనను బట్టి కల్తీ పాలను గుర్తించవచ్చు.
- వెన్న శాతం మరీ ఎక్కువగా, లేదంటే తక్కువగా వచ్చినా అనుమానించాల్సిందే.
- పరీక్ష నాళికలో 5 మి.లీ. పాలను తీసుకుని అందులో 2 మి.లీ. అయోడిన్ వేసి కలిపితే పాలు ముదురు ఎరుపు రంగులోకి మారితే మాల్టోడెక్స్‌ట్రిన్ కలిపినట్టు.
- పాలు చుక్క చేతి వేలికి రాసుకుంటే నెమ్మదిగా జారిపోవాలి. చిక్కగా ఉంటే కల్తీ జరిగినట్టు.

బొజ్జ నిండాలి.. బజ్జోవాలి

ఈ చిత్రం చూడండి. శ్రీవారి దర్శనానికి హైదరాబాద్ నుంచి తిరుమలకు ఓ కుటుంబం కారులో వచ్చింది అందులో ఓ చిన్న పాప కూడా ఉంది. ఆమెకు ఊయలలో కూర్చోబెట్టి ఆహారం పెడితే తినడం అలవాటు. అందుకే ఇలా కారులోనే ఇలా ఊయల కట్టి ఆహారం తినిపిస్తూ కనిపించారు. ఇలా పెడితే తినగానే నిద్రపోతుందని వారు చెప్పారు. – న్యూస్‌టుడే, తిరుమల

మాటలు చెప్పి.. మూటలు కాజేసి

ఓటీపీ, పాస్‌వర్డ్‌లు పంచుకుంటే కుచ్చుటోపే

లావాదేవీల్లో ఓటీపీలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ చెప్పొద్దు. కాలాలకు అనుగుణంగా దుస్తులు, ఆహారంలో మార్పులు చేసుకున్నట్లే పాస్‌వర్డ్‌లను మార్చుకోవడం తప్పనిసరి. డిజిటల్ మోసాలను అరికట్టే విషయంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. – 'మన్ కీ బాత్'లో ప్రధాని నరేంద్రమోదీ సూచన

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: డిజిటల్ ప్రపంచంలో అప్రమత్తంగా లేకపోతే మోసపోక తప్పదని చెప్పడానికి పైఉదాహరణలే నిదర్శనం. ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు, ఆధార్ నంబర్లు గుర్తు తెలియని వ్యక్తులకు సైతం ఇస్తూ మోసపోతున్న ఘటనలు తరచూ చోటు చేసుకుంటున్నాయి. ఇందులో విద్యావంతులే ఎక్కువగా ఉండటం గమనార్హం. సైబర్ నేరగాళ్ల వలకు చిక్కి నష్టపోతున్నారు.

ఎవరికీ చెప్పొద్దు..

- నంబర్లతో వచ్చే లింకులను హ్యాకర్స్ నుంచి వచ్చినవిగా గుర్తించి అప్రమత్తం కావాలి.
- హెల్ప్‌లైన్ పేరిట వచ్చే లింకులు.. ఓటీపీల జోలికెళ్లవద్దు
- ఫోన్ చేసి ఓటీపీ చెప్పమంటే అంగీకరించవద్దు. వెంటనే పోలీసులకు చెప్పాలి.
- నమ్మకం లేని వ్యక్తులు.. ఫోన్లకు స్పందించకూడదు. వారు అడిగే ఆధార్ నంబర్, బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్, ఓటీపీ, సీవీవీ నంబరు, కేవైసీని పంచుకోవద్దు.

మూడు నెలలకోసారి మార్చండి

ప్రభుత్వ పథకాలు పొందేవారు.. పెన్షన్ తీసుకునే వారు.. నగదు లావాదేవీలు జరిపే వారు.. కేవైసీ, రిజిస్ట్రేషన్, బ్యాంకుల నుంచి ప్రజల వ్యక్తిగత డేటా లీక్ అవుతూ ఉంటుంది. ఇది వరకే కొందరికి పాస్‌వర్డ్, బ్యాంకు వివరాలు వెల్లడించి ఉంటారు. దీర్ఘ కాలం అదే పాస్‌వర్డ్ ఉంచితే అక్రమాలు జరిగే అవకాశం ఉంటుంది. అందుకే ప్రతి మూడు నెలలకోసారి.. డేటా సురక్షితం కాదని తెలిసిన వెంటనే పాస్‌వర్డ్, పిన్ నంబర్లు మార్చుకోవాలి.

- **స్ట్రాంగ్ పాస్‌వర్డ్ అవసరం:** హ్యాకర్లు గుర్తించేలా పాస్‌వర్డ్, పిన్ నంబర్లు పెట్టుకోకూడదు. మన నుంచి కాజేసిన చరవాణి సమాచారంతో ఆ నంబర్లను తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. వరుస సంఖ్యలు, పుట్టిన తేదీలు ఇలా సులువైనవి పెట్టుకోవడం సురక్షితం కాదు. సంఖ్యలు.. ఆంగ్ల పదాలు.. ఆల్ఫాబీటా పదాలతో కూడి స్ట్రాంగ్ పాస్‌వర్డ్ పెట్టుకుంటే హ్యాకర్లు గుర్తించలేరు.

అసలు ఓటీపీలు ఇలా..

- ఈకేవైసీ, నగదు ఉపసంహరణ, నగదు బదిలీ, బిల్లుల చెల్లింపులకు సంబంధించి లావాదేవీలు జరిపితే ఆయా శాఖల నుంచి ఓటీపీలు వస్తుంటాయి. వీటి మాటున సైబర్ నేరగాళ్లు కొద్దిపాటి మార్పులతో సమాచారాలు పంపిస్తారు. ఓటీపీ నంబరు చరవాణికి వచ్చే మెసేజ్‌లో ముందు రెండు ఆంగ్ల పదాల తర్వాత ఏ సర్వీసు నుంచి వచ్చిందనే ఆరు ఆంగ్ల అక్షరాల తర్వాత పీ,ఎస్,టీ,జీ అని వస్తే అసలు ఓటీపీలుగా భావించాలి.
- **పి- ప్రొవైడర్:** క్రెడిట్ కార్డు రుణాలు నెలవారీ చెల్లింపులుగా మార్చుకోమని వచ్చే సమాచారం, స్విమ్ కార్డు రీఛార్జ్‌ల సమాచారం, బీమా వాయిదా చెల్లింపులకు సంబంధించిన సమాచారాల నిమిత్తం వచ్చే సమాచారాలు.. ఓటీపీలు నిజమైనవిగా నమ్మవచ్చు.
- **ఎస్ - సర్వీసెస్:** జీతాలకు సంబంధించి, ప్రభుత్వ దరఖాస్తుల సమాచారం, పథకాలకు ఎంపికైన సేవల సమాచారం.. చెల్లింపులకు వచ్చే ఓటీపీలను అంగీకరించవచ్చు
- **టి - ట్రాన్‌జాక్షన్:** డెబిట్, క్రెడిట్ కార్డులతో నగదు ఉపసంహరణ.. బదిలీల నిమిత్తం చివర టీ అని వచ్చే ఎస్ఎంఎస్ ఓటీపీని నమ్మి వెల్లడించవచ్చు.
- **జి - గవర్నమెంట్:** ప్రభుత్వ సంస్థల నుంచి ప్రజలకు వచ్చే సమాచారం.. నగదు బదిలీల నిమిత్తం వచ్చే సమాచారం చివరన జీ అని వస్తుంది.

ఉత్సవర్లకు.. విశేష అభిషేకాలు

శాస్త్రోక్తంగా శాంతి అభిషేకాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయంలో పదమూడు రోజుల పాటు నిర్వహించిన మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు శాంతి అభిషేకంతో ముగిశాయి. ఈ విశేషోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఆలయ ఆవరణలోని అలంకార మండపం వద్ద సంకల్పపూజలు నిర్వహించారు. ఆలయ అనువంశిక ప్రధాన దీక్షా గురుకుల్ స్వామినాథన్ నేతృత్వంలో యాగ పూజలు జరిగాయి. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పూర్ణాహుతి కార్యక్రమంలో సంకల్ప పూజలు ముగించారు. అనంతరం అలంకార మండపంలో కొలువుదీరిన శ్రీజ్ఞానప్రసూనాంబిక సమేత సోమస్కందమూర్తి, శ్రీ-కాళ-హస్తులు, భరద్వాజ మహర్షి, శ్రీవినాయకస్వామి, శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, భక్తకన్నప్ప, చండికేశ్వరుడు, దక్షిణామూర్తి, నిత్యకల్యాణ, నిత్యోత్సవ, ప్రదోషమూర్తులు, గౌరీదేవి, అయ్యప్ప, తొండమాన్ చక్రవర్తితో పాటు వివిధ ఉత్సవ మూర్తుల విశేష పూజా ద్రవ్యాలతో అభిషేకాలు పూర్తి చేశారు. చివరగా యాగకలశంలోని పవిత్రజలంతో అభిషేకాలు జరిపారు. ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్, ఈవో బాపిరెడ్డి, ట్రస్టుబోర్డు సభ్యులు పాల్గొన్నారు.

సంకల్ప పూజలు నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు

నైతిక విలువల్లేని ఏ పనైనా విషంతో సమానం

చాగంటి కోటేశ్వరరావు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: నైతిక విలువలు లేని ఏపనైనా విషంతో సమానమని, ప్రతి విద్యార్థి చిన్ననాటి నుంచే నైతిక విలువలతో కూడిన చదువు, నిజాయతీతో కూడిన క్రమశిక్షణ అలవర్చుకోవాలని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, నైతిక విలువల సలహాదారు చాగంటి కోటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'విలువల విద్యా సదస్సు'కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. జాతిపిత మహాత్మాగాంధీ సాధారణ జీవితం ఈ దేశానికి స్వాతంత్ర్యం, చైతన్యం తెచ్చిందన్నారు. నిజాయతీ, క్రమశిక్షణ, పరిశుభ్రతపై ఆయన చూపిన కట్టుబాటును విద్యార్థులకు వివరించారు. వ్యక్తులు మారితేనే సమాజం మారుతుందని, ప్రతివిద్యార్థి తన జీవితంలో ఆలోచనలను ఉన్నతం చేస్తూ ఆచరణలో పెట్టాలని సూచించారు. పరిశుభ్రత ఆరోగ్యానికి తొలిమెట్టని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్రకృతి, పర్యావరణాన్ని రక్షించే దిశగా విద్యార్థులు అడుగులు ముందుకేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎస్ఈఆర్టీ డైరెక్టర్ ఎం.వి.కృష్ణారెడ్డి, డీఈవో కేవీఎన్ కుమార్, సమగ్రశిక్షా అధికారి గౌరీశంకర్, పద్మావతి మహిళా వర్సిటీ రిజిస్ట్రార్ ఉష తదితరులు ప్రసంగించారు.

జ్యోతి వెలిగిస్తున్న చాగంటి, చిత్రంలో కలెక్టర్ వెంకటేశ్వర్, డీఈవో కేవీఎన్ కుమార్ తదితరులు

26న సివిల్స్‌పై అవగాహన సదస్సు

తిరుపతి(వ్యవసాయం), న్యూస్‌టుడే: తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర పశువైద్య వర్సిటీ పరిధిలోని పశువైద్య కళాశాలలో ఈనెల 26న సివిల్ సర్వీసెస్‌పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల అసోసియేట్ డీన్ డా.జగపతి రామయ్య తెలిపారు. సివిల్స్ కోచింగ్‌లో జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన డా.పి.వి.లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ ఛైర్మన్ డా.పి.వి.లక్ష్మయ్య, ఎందరో ఔత్సాహికులను ఐఏఎస్, ఐపీఎస్‌లుగా తీర్చిదిద్దిన పలువురు నిపుణులు ఈ సదస్సుకు హాజరవుతున్నట్లు ఆయన వివరించారు. సివిల్స్ అవకాశాలు, యూపీఎస్సీకి సన్నద్ధత, సిలబస్, పరీక్షా విధానం, సన్నద్ధతకు అవసరమైన వనరుల అంశాలపై సందేహాలను నివృత్తి చేయనున్నట్లు డా.జగపతిరామయ్య వివరించారు.

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు ఎనిమిది గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడుగంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. ఆదివారం శ్రీవారిని 76,506 మంది భక్తులు దర్శించుకోగా రూ.4.20 కోట్ల హుండీ కానుకలు లభించాయి. శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద సోమవారం 14 వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి మంగళవారం వేకువజామున మూడు నుంచి రాత్రి పది గంటల వరకు దర్శనం కానుంది. శ్రీవారి మెట్టు నడకదారి భక్తులకు మరో రెండువేల టోకెన్లు జారీ చేశారు.

రైతేరాజు 6లో

In the Court of the Hon'ble Principal Junior Civil Judge, At: Tirupathi
O.S. No. 643 of 2022
Between
M మెస్సర్స్ ICICI బ్యాంక్ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ కలిగి ఉంది. ICICI బ్యాంక్ లిమిటెడ్ తిరుపతి RV టవర్స్‌లో 10-14-577, తిలక్ రోడ్ తిరుపతి-517501
దాని అధికారిక సంతకందారుడి ప్రతినిధి ..Plaintiff
And
కిరణ్ కుమార్ రెడ్డి కొండా S/o రామకృష్ణ రెడ్డి కొండ వయస్సు 43 సంవత్సరాలు Occ: Sr Asst Emp-7525, O/o తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క వైకుంఠం-2 సమీపంలో 300 రూపాయలు వైకుంఠం కాంప్లెక్స్, తిరుమల-517501
మరియు కూడా
R/o-18-3-79, శ్రీ హరి కాలనీ, ఖాదీ కాలనీ ప్రాంతం, సాయి బాబా దేవాలయం దగ్గర తిరుపతి చిత్తూరు జిల్లా-517501 ..Defendant
పైన పేర్కొన్న దావా నంబర్లో పైన పేర్కొన్న ప్రతివాది సమన్లు అందజేయడం కోసం **17.03.2026**కి వాయిదా వేయబడింది. అందువల్ల పైన పేర్కొన్న ప్రతివాది వాయిదా పడిన రోజున **ఉదయం 10:30 గంటలకు** పైన పేర్కొన్న కోర్టు ముందు స్వయంగా లేదా తన న్యాయవాది ద్వారా హాజరు కావాలి మరియు తన అభ్యంతరాలను తెలియజేయాలి. అలా చేయకపోతే, పై దావా అతను లేకపోవడంతో నిర్ణయించబడుతుందని ఇందుమూలముగా తెలియజేస్తున్నాము.
(కోర్టు ఆదేశాల ప్రకారం)
వాయిదా తేదీ 17.03.2026
అడ్వకేట్ విష్ణు గ్రోవర్
(వాదికి న్యాయవాది)

పూజ స్ఫూర్తి.. దేశానికి కీర్తి

తిరుపతి(క్రీడలు), న్యూస్‌టుడే: 30 దేశాలు.. 50కిపైగా అంతర్జాతీయ స్థాయి టోర్నీలు.. మూడు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లు, రెండు ఆసియా ఛాంపియన్‌షిప్‌ల్లో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించి.. దేశ కీర్తిని నిలబెడుతున్నారు దండు పూజ. పీవీ సింధు, కిందాబి శ్రీకాంత్, స్వాతిక్ సాయిరాజ్ వంటి క్రీడాకారులతో కలిసి ఒకే అకాడమీలో శిక్షణ పొంది వివిధ టోర్నీల్లో రాణించినా ఆశించిన స్థాయిలో పేరు రాలేదు. తిరుపతికి చెందిన ఈ యువతికి ఇటీవల కూటమి ప్రభుత్వం నూతన క్రీడా పాలసీలో భాగంగా ప్రోత్సాహకంగా రూ.8 లక్షల ఆర్థిక సాయం అందించడంతో గుర్తింపు దక్కింది.

పతకాలు కొల్లగొట్టి...

గాయత్రినగర్‌కు చెందిన ఆచార్య డి.జయచంద్ర, దేవకి దేవి దంపతుల కుమార్తె పూజ. కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయంలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ పూర్తి చేసింది. తండ్రి ఆచార్యుడిగా తిరుపతి పశువైద్య కళాశాలలో పనిచేస్తున్నారు. అతనూ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కావడంతో ఆయన స్ఫూర్తితో ఐదేళ్ల వయసు నుంచే పూజ షటిల్ బ్యాడ్మింటన్‌లో సాధన ఆరంభించింది. పదేళ్ల సాధనలో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తాచాటి 2012 నుంచి జాతీయ స్థాయిలో పతకాలు కైవసం చేసుకుంది. 2012లో ఇంఫాల్ వేదికగా జరిగిన జాతీయ ఛాంపియన్‌షిప్‌లో టీమ్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం, 2014లో పట్నా వేదికగా జరిగిన అండర్- 19 జాతీయ ఛాంపియన్‌షిప్‌లో మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో స్వర్ణం, మహిళా డబుల్స్‌లో కాంస్య, 2019లో అసోంలో జరిగిన జాతీయ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య, 2023 పుణేలో జరిగిన జాతీయ ఛాంపియన్‌షిప్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో కాంస్య పతకాలు, 2023లో గోవా వేదికగా జరిగిన 37వ జాతీయ పోటీల్లో దండు పూజ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ డబుల్స్‌లో స్వర్ణం, మహిళా టీమ్ ఈవెంట్‌లో కాంస్యం దక్కించుకుంది.

ఆర్థిక సహకారం లేక..

2023లో టోక్యో వేదికగా జరిగిన ఒలింపిక్స్‌లో అవకాశం పొందటానికి సంవత్సరానికి 16 అంతర్జాతీయ ఛాంపియన్‌షిప్‌ల్లో రాణించాల్సి ఉంటుంది. ఆపై ప్రయాణం సాగించడానికి ఆర్థిక సహకారం లేకపోవడంతో వెనుకబడింది. తన ప్రతిభకు గుర్తింపుగా 2023లో క్రీడా కోటా ద్వారా కర్ణాటక ఆదాయ పన్ను శాఖలో కొలువు వరించింది. ప్రస్తుతం బెంగళూరులో ఆదాయ పన్ను ఇన్‌స్పెక్టర్‌గా విధులు పని చేస్తోంది.

కలెక్టరేట్‌కు తరలివచ్చిన అర్జీదారులు

వినతుల వెల్లువ

తిరుపతి (కలెక్టరేట్)న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి అర్జీదారులు పెద్దఎత్తున తరలివచ్చారు. వివిధ విభాగాలకు చెందిన 443 అర్జీలు వచ్చాయి. వీటి పరిష్కారంలో అలసత్వం చూపొద్దని కలెక్టర్ వెంకటేశ్వర్ అధికారులకు సూచించారు. జేసీ ఆర్.గోవిందరావు, డీఆర్ఓ నరసింహులు, డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, శివశంకర్ నాయక్, రోజ్‌మాండ్ అర్జీలు స్వీకరించారు.

ఆచార్యులుగా పదోన్నతులు.. బదిలీలు

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: పదోన్నతుల స్క్రీనింగ్ కమిటీ సిఫార్సులకు వైద్య ఆరోగ్య శాఖ ఆమోదం తెలిపింది. స్పెషాలిటీల వారీగా పలువురు అసోసియేట్ ప్రొఫెసర్లకు ఆచార్యులుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వ కార్యదర్శి సౌరభ్ గౌర్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. విశాఖ, కడప నుంచి డా.హసంతి, డా.చరిత, డా.మల్లికార్జునను తిరుపతి ఎస్వీఎంసీకి, ఇక్కడి నుంచి డా.హెచ్.రాజకుమారిని నెల్లూరుకు, డా.రాజ్యలక్ష్మి, డా.వాణిశ్రీలను విజయవాడకు, డా.దేవసేనను పిడుగురాళ్లకు, డా.శ్రీనివాసరావును నెల్లూరుకు, డా.రవిశంకర్‌ను పిడుగురాళ్లకు, ఈఎన్‌టీ డా.శ్రీనివాస్‌ను కడపకు, జనరల్ సర్జరీ నుంచి డా.శారదను, పిడియాట్రిక్ విభాగం నుంచి డా.శశికుమార్‌ను, ఓబీజీ నుంచి డా.లక్ష్మీనారాయణమ్మ, డా.సునీతను నెల్లూరుకు మార్చారు. ఎస్వీఎంసీ ఓబీజీ నుంచి డా.నిర్మలాదేవిని ప్రసూతి ఆస్పత్రికి బదిలీ చేశారు. అనంతపురం నుంచి డా.పద్మశ్రీ, గుంటూరు నుంచి డా.సాధనను ఎస్వీఎంసీకి, ఇక్కడి రేడియోడయాగ్నోస్టిక్స్ నుంచి డా.శ్రీధర్‌ను కర్నూలు కళాశాలకు బదిలీ చేశారు.

104FM Tirupati (104 Mee FM)
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

చెంగలయ్య కష్టం చూసైనా చలించండయ్యా..!

ఈ చిత్రంలో కనిపిస్తున్న దివ్యాంగుడి పేరు సాయి చెంగలయ్య. వయసు 50 సంవత్సరాలు. స్వస్థలం తడ మండలం అండగుండల గ్రామం. పోలియో కారణంగా పుట్టుకతోనే రెండు చేతులు, కాళ్లు పనిచేయడం లేదు. పూర్తిగా మంచపైనే ఉంటున్నారు. ఇంతకాలం తల్లిదండ్రులే ఆలనాపాలనా చూస్తూ వచ్చారు. ఇటీవల వారు కాలం చేశారు. అన్ని అర్హతలున్న తనకు పింఛను మొత్తాన్ని రూ.6000 నుంచి రూ.15000లకు పెంచాలంటూ విన్నవించడానికి తిరుపతి కలెక్టరేట్‌కు సోమవారం ఇలా కష్టాలు పడుతూ వచ్చారు. దూరపు బంధువులు.. గ్రామస్థులు సాయం చేశారు. అధికారులను కలిసిన అధిక పింఛను ఇప్పించాలని కోరారు. క్షేత్రస్థాయి సిబ్బందికి అనేక సార్లు విన్నవించినా సమస్య పరిష్కారం కావడం లేదంటూ వాపోయారు.

– ఈనాడు, తిరుపతి

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
ఈనాడు క్లాసిఫైడ్స్
లీగల్ ప్రకటనలు
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
జన్మదిన శుభాకాంక్షలు
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

బహుళ పంట.. లాభాల నిశ్చింత

నాయుడుపేట, పెళ్లకూరు, న్యూస్‌టుడే: ఉన్న కొద్దిపాటి మెట్ట పొలాన్ని సాగు భూమిగా మార్చి బహుళ పంట సాగుతో అధిక దిగుబడులు, రాబడి సాధిస్తున్నారు పెళ్లకూరు మండలంలోని శిరసనంబేడుకు చెందిన రైతు కె. కేశవరెడ్డి. ఇతని సాగు పద్ధతులు సన్న, చిన్నకారు రైతులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి.

● కొంతకాలం కిందట పక్క గ్రామం నుంచి శిరసనంబేడుకు వలస వచ్చిన ఆయన శివారు ప్రాంతంలో బీడుగా ఉన్న 1.5 ఎకరాల్లో భూమిని అతితక్కువ ధరకు కొనుగోలు చేశారు. ఈ ప్రాంతంలో నీటి లభ్యత తక్కువ ఉన్నా వ్యవసాయంపై మక్కువతో సాగుకు ఉపక్రమించారు. మొదట రూ.5 లక్షల పెట్టుబడి పెట్టి మెట్టభూమిని సాగుకు సిద్ధం చేసి చుట్టూ రక్షణగా కంచె నిర్మించారు. నీటి కోసం ఫిల్టర్ పాయింట్ ఏర్పాటు చేశారు.

రైతేరాజు

సాగు ఇలా..

రాళ్ల భూమి కావడంతో మొదట తైవాన్ జామ నాటారు. ఇవి పెరిగిన తరువాత ఇదే భూమిలో డ్రాగన్, సపోటా, మామిడి, బత్తాయి, నిమ్మ, ఉసిరి మొక్కలు నాటారు. మధ్యలో అంతర సాగు కింద వివిధ మొక్కలు, ఆకుకూరలు సాగు చేశారు. గట్టులో టేకు, ఎర్రచందనం, కొబ్బరి వేశారు. నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని డ్రిప్ పద్ధతిలో నీటిని సరఫరా చేసే పరికరాలు ఏర్పాటు చేశారు. వేసవిలో మామిడి, కొబ్బరి, మిగతా సమయంలో పూలు, కూరగాయాలు ఇతర పండ్లు వస్తున్నాయి. వీటిని నాయుడుపేటకు తరలించి విక్రయిస్తున్నారు. ఇలా నెల మొత్తం ఐదు టన్నుల వరకు ఉద్యాన ఉత్పత్తులు, అమ్మకాల ద్వారా ఏడాదికి ఖర్చులుపోను రూ.5 లక్షల వరకు రాబడి పొందుతూ ఇతర రైతులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.

ప్రశ్న జవాబు

రేణిగుంట,న్యూస్‌టుడే:

ప్రశ్న: వరిపంట కంకిదశలో తెల్లగా వెన్నుపోతుంది. దీనికి కారణమేమిటి, ఎలా నివారించాలి?

- రైతు దామోదర్, పిల్లపాళెం

జవాబు: మోగి పురుగు ఈనె మొదలులో రంధ్రం చేసి కణాలన్నింటినీ తింటూ తెల్ల వెన్ను రావడానికి కారణమవుతుంది. దీని నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ పొడిమందు సాయంత్రం వేళలో ఎకరానికి 200 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేసుకున్నట్లయితే నష్టాన్ని నివారించవచ్చు.

- సునీల్‌కుమార్, మండల వ్యవసాయాధికారి, రేణిగుంట

ధాన్యం పొందడంలో జాగ్రత్తలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: జిల్లాలోని పలు ప్రాంతాల్లో వరి చేతికందే దశకు చేరుకుంది. ముందస్తుగా నాటిన రైతులు పంట కోతలు కోస్తున్నారు. అయితే ధాన్యం ఉత్పత్తులు పొందడంలో జాగ్రత్తలు పాటించకుంటే నష్టాలు చవిచూడాల్సిన పరిస్థితి తప్పదు.

■ వరి కోతకు వచ్చే 15 రోజుల నుంచే నీటి తడులను పూర్తిగా నిలిపి వేయాలి. పొలంలో కల్తీ గింజలు లేకుండా వేరు చేయాలి. ■ చివరి గింజ వచ్చే వరకు పంటను కోయకూడదు. అలా చేస్తే తాలు వచ్చే ప్రమాదముంది. తాలు ఎక్కువగా ఉంటే అమ్ముకోవడానికి అవస్థలు పడాల్సి ఉంటుంది. ■ మంచు ఉన్న సమయంలో పంట కోస్తే గింజలు మెత్తపడి నలుపు రంగులోకి మారే అవకాశముంది. ■ యంత్రంతో కోసే సమయంలో రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలి. ■ పంట కోసిన తరువాత వీలైనంతగా ఆరబెట్టాలి. ■ ఆరబెట్టే సమయంలో పల్చగా పోయాలి. ■ ఆరబోసిన తరువాత రోజుకు ఒకసారి ధాన్యాన్ని తిరగబోయాలి. దీంతో అడుగున ఉన్న గింజలు పైకి, పైన ఆరినవి అడుగకు చేరడంతో ధాన్యం అంతా పూర్తిగా ఆరేందుకు అవకాశం ఉంటుంది. ■ ధాన్యం ఆరబెట్టకపోతే గింజలు రంగుమారి నాణ్యత దెబ్బ తినే అవకాశముంది. చెత్త, మట్టి, తేమ లేకుండా చూసుకోవాలి. తాలు ఎక్కువగా వస్తే గాలికి ఆరబోయాలి. ■ తేమ 17 శాతంలోపు ఉంటేనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేస్తుంది. ■ సన్నరకం ధాన్యం ఇళ్లల్లో దాచుకునే సమయంలో బస్తాలను నేలమీద కాకుండా చెక్క బల్లలపై నిల్వ చేసుకుంటే ప్రయోజనం ఎక్కువ. **- రమేష్‌బాబు, ఏడీఏ, శ్రీకాళహస్తి వ్యవసాయ డివిజన్**

పశుబీమా.. పాడిరైతుకు ధీమా

కలకడ, న్యూస్‌టుడే: జిల్లాలో రైతులు పాడి పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. వ్యవసాయం చేస్తున్నా లాభాల కంటే నష్టాలే అధికంగా ఉన్నందున ఎక్కువ మంది రైతులు పశుపోషణపై ఆధారపడుతున్నారు. జిల్లాలో బీమా సౌకర్యం మళ్లీ ప్రారంభమైంది. ప్రభుత్వం నుంచి బడ్జెట్ విడుదల కావడంతో అధికారులు అన్నిచోట్లా ప్రారంభించారు. నిధుల లభ్యతను బట్టి అమలు చేస్తున్నారు. పశుపోషకులకు పథకం ద్వారా లబ్ధి చేకూరనుంది. అనారోగ్యంతో మరణించిన పశువులకు బీమా కింద పరిహారం కూటమి ప్రభుత్వంలో ఒక కుటుంబం గరిష్ఠంగా 10 పశువులకు బీమా చేయించుకోవచ్చు. ఒకసారి చేయిస్తే మూడేళ్ల వరకు వర్తిస్తుంది. పశువులతో పాటు మేకలు, గొర్రెలకు బీమా సౌకర్యం కల్పిస్తుంది

ఆధునిక పద్ధతుల్లో సంపంగి సాగు

రేణిగుంట, న్యూస్‌టుడే: కరకంబాడి పంచాయతీ గొల్లపల్లెకు చెందిన రైతు జయశంకర్ సంపంగి సాగులో రాణిస్తున్నాడు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సహకారంతో హైబ్రిడ్ సింగిల్ రకమైన 'ఆర్కా ప్రజ్వల్' దుంపలను ఎంచుకున్నారు. 30 సెం.మీ. ఎడంతో బోదెలు వేసి వాటిపై 30 సెంటీమీటర్ల దూరంతో నాటారు. ఎకరాకు పది టన్నుల పశువుల ఎరువును దుక్కిలో వేశారు. సిఫారసు మేరకు 80 కిలోల నత్రజని, 80 కిలోల భాస్వరం, 80 కిలోల పొటాష్ ఆరు దఫాలుగా రెండు మాసాల వ్యవధిలో వేశారు. ప్రదర్శన క్షేత్రంలో కలుపు యాజమాన్యం కోసం నాటిన 72 గంటలలోపు ఎకరాకు 1.2 కిలోల అట్రాజిన్ కలుపు మందును పిచికారి చేసి 40 రోజుల తరువాత, 75 రోజులప్పుడు చేతితో రెండుసార్లు కలుపు తీశారు. నులిపురుగుల నివారణకు చివరి దుక్కిలో ఎకరాకు వంద కిలోల వేపపిండి, రెండు కిలోల చొప్పున ట్రైకోడెర్మ విరిడి, సూడోమోనాస్ ఫ్లోరెసెన్స్, సెపిలో మైసెస్ లిలాసినస్ కలిపి ఉపయోగించారు. ప్రజ్వల్ రకంలో పొడవాటి పూలకాడ (95 సెం.మీ) ఉండటంతో పుష్పాలు54 పూల బరువు 2.24 గ్రాములు ఉంటోంది. స్థానిక రకం (ఎకారకు-2038 కిలోలు)తో పోలిస్తే 52 శాతం అధిక దిగుబడి (ఎకరాకు 3096), రెట్టింపు నికర రాబడి రూ.83 వేలు, అధిక ఆదాయ వ్యయ నిష్పత్తి (2.17)ని పొందుతున్నారు. మూడేళ్లుగా రైతు ఈ రకాన్ని సాగు చేస్తూ గ్రామంలోనే ఆదర్శంగా నిలిచారు. గత డిసెంబర్‌లో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కేవీకేను సందర్శించిన సమయంలో రైతు జయచంద్ర తన అధిక దిగుబడులను ఇక్కడ పంచుకున్నారు.

బతుకు భారం.. పింఛనే ఆధారం

పీజీఆర్ఎస్‌లో దరఖాస్తుల వెల్లువ

తిరుపతి (కలెక్టరేట్, నేరవిభాగం), న్యూస్‌టుడే: అర్జీలకు పరిష్కార మార్గాలు చూపడంలో అలసత్వం ప్రదర్శించొద్దని కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ జిల్లా అధికారులను హెచ్చరించారు. సోమవారం జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అర్జీలు స్వీకరించారు. డీపీవోలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు 83 ఫిర్యాదులు అందాయి. వాటికి తక్షణ పరిష్కారం చూపాలని ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశించారు. చట్టప్రకారం విచారించి ప్రజలకు కచ్చితమైన న్యాయం అందేలా చూడాలని అధికారులను ఆయన ఆదేశించారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలకు సంబంధించిన ఫిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కలెక్టరేట్‌లో పలువురు బాధితులు తమ కష్టాలు వివరించి పింఛను మంజూరుకు విన్నవించారు.

అర్జీలు పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

క్యాన్సర్‌తో చేయి తొలగించారు

క్యాన్సర్ గడ్డను తొలగించాలని నా కుడి చెయ్యిని సగం తీసేశారు. దీంతో కూలి పనులపై ఆధారపడి నేను ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. స్పందించి పింఛన్ మంజూరు చేస్తే కాస్త ఊరటనిస్తుంది. కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలి. **- వెంకటసుబ్బమ్మ, రైల్వేకోడూరు**

ముగ్గురు బిడ్డలతో బతికేదెలా?

నాకు ముగ్గురు పిల్లలు. పుట్టినప్పటి నుంచి ఎదుగుదల, మానసిక వైకల్యంతో నడవలేని స్థితిలో ఉన్నారు. రవి(30), వీరభద్ర(25), రాజేశ్వరి(20)లకు ఇప్పటివరకు సదరం ధ్రువపత్రాలు లేక పింఛను రావడం లేదు. రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితి. మా పిల్లల పోషణకు పింఛను చాలా అవసరం. అధికారులు స్పందించాలి. **- మునెమ్మ, కరకంబాడి బీసీకాలనీ, రేణిగుంట**

కుక్కకాటుతో కష్టాలు

ఐదేళ్ల కిందట నా కుమారుడు భానుప్రసాద్‌ను కుక్క కరిచింది. అప్పటి నుంచి ఫిట్స్ వస్తోంది. కాళ్లుచేతులు చచ్చుబడిపోతున్నాయి. ఇప్పుడు మా అబ్బాయికి 12 సంవత్సరాలు. ఆరోగ్య పరిస్థితి ఏమాత్రం మెరుగుపడలేదు. కూలి పనిచేసే జీవనం సాగిస్తున్నాం. బిడ్డ అవసరాల కోసం పింఛను మంజూరు చేయాలి. **- భవాని, దాగువగుల్లూరు, పుత్తూరు**

జాతీయస్థాయిలో వేము కళాశాల విద్యార్థుల ప్రతిభ

పూతలపట్టు, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి హ్యాకథాన్ కోడ్ సంగ్రామంలో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచారని పి. కొత్తకోట వేము ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ నవీన్ కిలారి తెలిపారు. బెంగళూరులో అలైన్స్ విశ్వవిద్యాలయం నిర్వహించిన హ్యాకథాన్ కోడ్ సంగ్రామంలో తమ కళాశాల విద్యార్థులు జాహ్నవి, అశ్విన్, రాంచరణ్‌తేజ, మదన్, గిరిధర్ వినూత్నంగా రూపొందించిన సాంకేతిక పరిజ్ఞానంతో 'డిజిటల్ సేఫ్టీ అండ్ సైబర్-హైజీన్ ఫర్ ఉమెన్' ప్రాజెక్టు రూ.లక్ష నగదు బహుమతి సాధించి ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. మరో ప్రాజెక్టుకు బెస్ట్ యూఐ/యూఎక్స్ డిజైన్ అవార్డుతో పాటు రూ.10వేల నగదు బహుమతి వచ్చిందన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ చంద్రశేఖరనాయుడు, అధ్యాపకులు సోమవారం అభినందించారు.

విద్యార్థులతో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు

ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.10 లక్షల విరాళం

అదనపు ఈవో వెంకయ్య చౌదరికి విరాళం డీడీ అందిస్తున్న దాతలు

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు హైదరాబాద్‌కు చెందిన సాతులూరి తాండవ కృష్ణమూర్తి రూ.10,01,116 విరాళం సోమవారం అందించారు. అదనపు ఈవో వెంకయ్య చౌదరిని స్థానిక క్యాంపు కార్యాలయంలో కలిసి విరాళం డీడీ సమర్పించారు. తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి తదితరులు వెంట ఉన్నారు.

ఒప్పంద పత్రాలను చూపుతున్న ఐఐటీ డైరెక్టర్, అపోలో విశ్వవిద్యాలయ ప్రతినిధులు

పరిశోధన సహకారానికి ఒప్పందం

ఏర్పేడు: విద్య, పరిశోధన సహకారం అందించడానికి అపోలో విశ్వవిద్యాలయంతో తిరుపతి ఐఐటీ సోమవారం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్. సత్యనారాయణ అపోలో విశ్వవిద్యాలయ ప్రతినిధులతో కలిసి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. పరస్పర సహకారంతో మెరుగైన పరిశోధనలు చేపట్టే పరిజ్ఞానం విశ్వవిద్యాలయాల్లో సత్ఫలితాలు సాధిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

శ్రీవారి పుష్కరిణిలో తెప్పోత్సవాల ట్రయల్ రన్

తిరుమల: ఈనెల 26 నుంచి మార్చి 2వ తేదీ వరకు జరగనున్న శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాల నేపథ్యంలో సోమవారం సాయంత్రం స్వామివారి పుష్కరిణిలో ట్రయల్ రన్ నిర్వహించారు. అదనపు ఈవో వెంకయ్యచౌదరి పాల్గొని ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఈఈ శ్రీనివాసరావు, సుధాకర్, డీఈ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ హిందూ ధర్మాన్ని ఆచరించాలి

మంత్రాలయం గ్రామీణం: ప్రతిఒక్కరూ హిందూ ధర్మాన్ని ఆచరించాలని కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి హెచ్‌డీ కుమారస్వామి అన్నారు. కర్నూలు జిల్లాలోని మంత్రాలయం రాఘవేంద్ర స్వామి గురువైభవోత్సవాల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. మంగళవారం రాఘవేంద్ర స్వామి 431వ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించనున్నారు. తితిదే బొక్కసం సూపరింటెండెంట్ గురురాజాచార్ పట్టువస్త్రాలు సమర్పించారు.

అయోడిన్ లోపంతో మానసిక వైకల్యం

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: అయోడిన్ లోపం కారణంగా పిల్లల్లో మానసిక వికాసం.. శారీరక ఎదుగుదలలో జాప్యం జరుగుతుందని డీఎంహెచ్‌వో డా. బాలకృష్ణ నాయక్ పేర్కొన్నారు. జాతీయ అయోడిన్ లోప నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాదిలో వ్యాధుల గుర్తింపు సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సోమవారం సర్వే కేంద్రాల పనితీరును ఆయన పరిశీలించారు. శాస్త్రీయ నమూనాలో 30 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఎంపిక చేసి వాటి పరిధిలో ఎంపిక చేసిన పాఠశాలల్లో 6-12 ఏళ్ల విద్యార్థులను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల గొంతువాపును బట్టి వారి ఇళ్లలో ఉపయోగించే ఉప్పు నమూనాలు, కొంతమంది మూత్ర నమూనాలు సేకరించి ప్రయోగశాలకు పంపిస్తున్నామన్నారు.

భక్తపరాధీనుడు.. శ్రీకాళహస్తీశ్వరుడు

బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: "నిజమైన భక్తికి పట్టాభిషేకం చేసిన మహిమాన్విత క్షేత్రంగా శ్రీకాళహస్తి దినదిన ప్రవర్ధమానం చెందుతోందని.. ఇక్కడ కొలువుదీరిన శ్రీకాళహస్తీశ్వర స్వామి భక్తపరాధీనుడిగా భక్తులచే పూజలందుకుంటూ ముక్తిని ప్రసాదిస్తున్నట్లు" బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు అన్నారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ముగింపు సందర్భంగా ధూర్జటి కళా ప్రాంగణంపై సోమవారం ఆధ్యాత్మికోపన్యాసం చేశారు. ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టేసాయిప్రసాద్, ఈవో బాపిరెడ్డి, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి కుటుంబీకులు బృందమ్మ, రిషితారెడ్డిలు స్వాగతం పలికారు.

ఉగాది కథల పోటీల ఫలితాలు

తిరుపతి (బైరాగిపట్టెడ): ఉగాదిని పురస్కరించుకొని విశ్వశ్రీ సాహితీ సమాఖ్య, రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన జాతీయ కథల పోటీ ఫలితాలను సోమవారం నిర్వాహకులు ప్రకటించారు. ఆచార్య మధురాంతకం నరేంద్ర, ఆచార్య కొలకలూరి మధుజ్యోతి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఐదు రాష్ట్రాల నుంచి 175 కథలు వచ్చాయని, మొదటి బహుమతి రూ.5116 (మాయింటికి రండి, రచయిత ఉషాబాల, హైదరాబాద్), ద్వితీయ బహుమతి రూ.3116 (పోత, రచయిత ఎం.కె.కుమార్, తిరుపతి), తృతీయ బహుమతి రూ.2116 (సాక్షి కథ, ఎస్.ఎల్.కె. భరద్వాజ భీమునిపట్నం) విజేతలుగా ఎంపిక చేయగా మరో ఐదు కథలకు రూ.1,116 చొప్పున ప్రోత్సాహక బహుమతులు ప్రకటించారు. వీరికి మార్చి 15న తిరుపతిలోని కచ్ఛపి ఆడిటోరియంలో బహుమతులు అందజేయనున్నారు.

రీసర్వే సరే.. ఆక్రమణల మాటేంటి

కబ్జాదారుల చెరలో ప్రభుత్వ భూములు

నాయుడుపేట, న్యూస్‌టుడే: పట్టణంలో ఎల్ఏసాగరం రెవెన్యూ పరిధిలో రీసర్వే పూర్తయినా కబ్జాదారుల చెరలోని చెరువులు, కాలువలు, ప్రభుత్వ స్థలాలకు మోక్షం లభించలేదు. నాయుడుపేట పారిశ్రామిక కూడలి కావడంతో ఇరువైపులా జాతీయ రహదారులు విస్తరించాయి. దీంతో ఇళ్ల స్థలాలు, వ్యవసాయ భూముల ధరలకు రెక్కలొచ్చాయి. అంకణం లక్ష నుంచి నాలుగు లక్షల రూపాయలు పలుకుతోంది.

రియల్టర్ల బరితెగింపు : కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కబ్జాదారులు ఏల్ఏసాగరం రెవెన్యూ పరిధిలోని చెరువులు, పంట కాలువలు, ప్రభుత్వ స్థలాలను ఇప్పటికే పెద్దఎత్తున ఆక్రమించారు. ఇళ్ల ప్లాట్లు వేసి విక్రయించారు. దీనిపై స్థానికులు పలుమార్లు ఫిర్యాదు చేయడంతోపాటు కోర్టులను ఆశ్రయించారు. ఇక్కడి చెరువులు, పంట కాలువలు, ప్రభుత్వ స్థలాలను గుర్తించి రెవెన్యూ రికార్డుల్లో వివరాలు నమోదు చేశారు. ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి స్థలాలు స్వాధీనం చేసుకోవాల్సి ఉంది. ఆక్రమణదారులు పరపతి కలిగిన వ్యక్తులు కావడంతో రెవెన్యూ అధికారులు దృష్టి సారించడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

స్వాధీనం చేసుకున్నా వట్టించుకోరు: ఎల్‌ఏ సాగరం సర్వేనంబరు 59లో 0.93 సెంట్లు 66-5లో 0.50 సెంట్లు ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల నుంచి మూడేళ్ల కిందట రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకుని పురపాలిక శాఖకు అప్పగించారు. అగ్రహారపేట వద్ద మరో ఎకరాన్ని స్వాధీనం చేసుకుని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయగా మళ్లీ ఆక్రమించి చదును చేశారు. అన్నాచెరువు, పెద్దచెరువు, రాఘవరెడ్డి చెరువుల్లో 57 ఎకరాలు ఆక్రమించి ఇళ్ల ప్లాట్లు వేశారు. వీటి విలువ రూ. వందకోట్లకు పైగా ఉంటుంది. సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసినా స్వాధీనం చేసుకోలేదు. ఈ విషయమై తహసీల్దారు రాజేంద్ర స్పందిస్తూ రీసర్వేలో గుర్తించిన ఆక్రమణలను రికార్డుల్లో నమోదు చేసినట్లు తెలిపారు

ఎల్ఏసాగరంలో ఆక్రమణలోని ప్రభుత్వ భూమి

ఆక్రమణలు ఇలా..

చెరువు	సర్వే నంబరు	విస్తీర్ణం ఎకరాల్లో
అన్నాచెరువు	140	10.55
పెద్ద చెరువు	109	68.78
రాఘవరెడ్డి చెరువు	161	16.75

సమస్యల పరిష్కారమే ప్రధానం

తిరుపతి(జీవకోన), న్యూస్‌టుడే: వినియోగదారుల ఫిర్యాదుతో వెలుగులోకి వస్తున్న విద్యుత్తు సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని, వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా అధికారులను అప్రమత్తం చేస్తున్నామని ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ లోతేటి అన్నారు. తిరుపతిలోని కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ సీఎండీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని తొమ్మిది జిల్లాలకు సంబంధించి 59 వినతులు వచ్చాయని, ప్రతి సమస్యనీ సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యలు పునరావృతం కాకుండా పరిష్కరించేలా దిశానిర్దేశం చేశామన్నారు. డైరెక్టర్లు పి. అయూబ్ ఖాన్, కె.గురవయ్య, కె. రామమోహన్‌రావు, సీజీఎంలు జె. రమణాదేవి, ఆర్. పద్మ, కె.ఆదిశేషయ్య, ఉమాపతి, మురళీకుమార్, కృష్ణారెడ్డి, సి. హెచ్. రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న సీఎండీ శివశంకర్ లోతేటి

తిరుమలలో పోలీసుల నాకాబందీ

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపేందుకు తిరుపతి జిల్లా పోలీసుశాఖ పటిష్ఠ చర్యలు చేపట్టింది. ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, తితిదే సీవీఎస్‌వో మురళీకృష్ణ ఆదేశాలతో అదనపు ఎస్పీ రామకృష్ణ పర్యవేక్షణలో బాలాజీనగర్‌లో విస్తృతస్థాయి నాకాబందీ నిర్వహించారు. 90 మంది సిబ్బంది ఆరు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి 820 ఇళ్లను తనిఖీ చేశారు. సరైన గుర్తింపు కార్డులులేని 16 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. గుర్తింపు పత్రాలులేని 11 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఇళ్లను అపరిచిత వ్యక్తులకు బాడుగకు ఇవ్వవద్దని, సరైన గుర్తింపు కార్డులు లేని ఎవరినీ పనుల్లో నియమించవద్దని స్పష్టం చేశారు.

స్థానికుల వివరాలు సేకరిస్తున్న పోలీసులు

విద్యుదాఘాతంతో రైతు దుర్మరణం

గెరటయ్య (పాత చిత్రం)

బాలాయపల్లి, న్యూస్‌టుడే: పంటకు నీటిని అందించేందుకు విద్యుత్తు మోటారు వేసేందుకు వెళ్లి విద్యుదాఘాతంతో రైతు కొమ్మి గెరటయ్య(57) ప్రాణాలు కోల్పోయాడు. నిండలి పంచాయతీ వాక్యం గ్రామంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. నిమ్మసాగులో పేరున్న కొమ్మి గెరటయ్య మోటారు స్విచ్ వేసే సమయంలో రేకుబాక్స్‌కు విద్యుత్తు సరఫరా కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై గోపి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. గెరటయ్య మృతిపట్ల ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సంతాపం తెలిపారు.

రూ.85 లక్షలు కాజేసిన వ్యక్తి అరెస్టు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: మంజూరు చేసిన రుణాల్లో కొంత.. వసూలు చేసిన సొమ్ములో మరికొంత కాజేసిన నిందితుడిని అరెస్టు చేసినట్లు తిరుపతి తూర్పు సీఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. తిరుపతి ఎయిర్ బైపాస్ రోడ్డులో నవ్య ఆటో ఫైనాన్స్ సంస్థను వై.దీప నడుపుతున్నారు. ఆటో నిర్వాహకులకు ఫైనాన్స్ ఇస్తూ వసూలు చేస్తుంటారు. ఆ విధులు నిర్వహించేందుకు చంద్రగిరి పాతపేటకు చెందిన యుగంధర్ (33)ను నియమించుకున్నారు. రూ.లక్ష రుణం ఇచ్చినట్లు పత్రాల్లో నమోదు చేసి రూ.40 వేలు మాత్రమే ఆటో నిర్వాహకులకు ఇచ్చి మిగిలిన సొమ్ము కాజేసేవారు. ఇలా సుమారు రూ.85 లక్షలు కాజేసినట్లు సంస్థ యజమాని దీప ఫిర్యాదు చేశారు. రుణాలను నిందితుడు తన సొంతానికి వాడుకున్నట్లు గుర్తించారు. కేసు నమోదు చేసి ఆదివారం సాయంత్రం స్థానిక అన్నమయ్య కూడలి వద్ద నిందితున్ని అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు.

జ్వరంతో విద్యార్థిని మృతి

రేణిగుంట, రామసముద్రం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ చదువుతున్న ఓ విద్యార్థిని జ్వరంతో మృతి చెందినట్లు గ్రామీణ పోలీసులు సోమవారం తెలిపారు. అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలానికి చెందిన విద్యార్థిని (16) ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. శుక్రవారం విద్యార్థినికి జ్వరం రావడంతో కళాశాల యాజమాన్యం రేణిగుంటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స చేయించారు. రుయాలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు పేర్కొన్నారు.

ద్విచక్ర వాహనం పెడల్ తగిలి..

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: ప్రమాదంలో ఓ రైతు మృతిచెందిన ఘటన సోమవారం చిన్నఓరంపాడులో చోటుచేసుకుంది. రైల్వేకోడూరు మండలం లక్ష్మయ్యగారిపల్లెకు చెందిన కంచర్ల రవి(49), ఓబులవారిపల్లె మండలంలోని చిన్నఓరంపాడు కమ్మపల్లెలో మూడేళ్లు నివాసం ఉంటున్నాడు. సోమవారం రెడ్డిపల్లెచెరువు కట్ట సమీపంలో పొలానికి వెళ్లి ఉదయం అల్పాహారం తినేందుకు సైకిల్‌పై చిన్నఓరంపాడులోని హోటల్ వద్దకు వచ్చారు. సైకిల్ నుంచి దిగే క్రమంలో పక్కనే కోడూరు నుంచి రాజంపేటకు వస్తున్న ద్విచక్రవాహనంపై పడ్డాడు. ద్విచక్రవాహనం పెడల్ తలకు తగలడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కేసు నమోదు చేసి విచారిస్తున్నామని ఎస్సై మహేష్‌నాయుడు తెలిపారు.

8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
RNC రేవంత్ న్యూరో కేర్
శ్రీ సరస్వతి విద్యానికేతన్ స్కూల్ ఎదురుగా,
4వ లైన్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి.
ఫోన్ : 0877-2226086, 9912806086
ప్రత్యేకతలు :-
● పక్షవాతము
● మూర్ఛవ్యాధి
● తలనొప్పి
● మెడ, నడుము నొప్పి
● నరములు, కండరముల బలహీనత
● కాళ్లు, చేతులు తిమ్మిర్లు, మంటలు
● కళ్ళుతిరుగుట
● స్పృహకోల్పోవుట
● చేతులు, కాళ్ళు వణుకుట
● మతిమరుపు
● నిద్ర సమస్యలు



డా॥ ఎం. రేవంత్ రెడ్డి, MD., DM
(JIPMER, Pondicherry)
మెదడు, వెన్నుపూస మరియు నరముల వైద్యనిపుణులు
మాకు సహాయ సహకారాలు అందించిన గౌరవనీయులైన డాక్టర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు అందరికీ పేరు పేరునా 8వ వార్షికోత్సవ సందర్భంగా
కృతజ్ఞతాభి వందనములు

EENADU Classifieds

FINANCIAL SERVICES
స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఎక్కడ ఉన్నా ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. 50 లక్షలు లోపు, అయోధ్య కోఆపరేటివ్ బ్యాంక్. ✆ 93969 99669.

HEALTH & CARE
PAEDIATRIC
శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పురిటి బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE
FLAT FOR SALE
GENERAL
TIRUPATI 3BHK Flat for SALE. Spacious 2000 Sqft East Facing in Narayana Puram, Lift & Car Parking Available.9703358869.

తిరుపతి గెస్ట్‌లైన్ హోటల్‌కి ఆనుకొని మాస్టర్ ప్లాన్ 80 feet రోడ్డుకు AB AAVAS Phoenix Tower Smart Homesలో 2 BHK, 3 BHK Flats సేల్స్‌కు కలవు. RERA Project. 9505502346.

TO LET
2 BHK Apt With Car Parking, At Vaishnavi Apts, Kt Road, Tirupathi For Rent 18000/Pm. Contact: 92465 44817, 98498 60397.

JOBS
EXP. FEMALE Tele Caller, Salary: 10K - 15K + Bonus Q: Above Inter, Follow-up calls only. Leelamahal, TPT ✆ 98486 25575.
హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే మొదటినెల 5వేలు కమీషన్. వర్కర్స్ జీ:15K, ఫ్రీవసతి,ఫుడ్. 8121541212
అడ్మినిస్ట్రేటివ్ పర్సన్స్ కావలెను. Qly: డిగ్రీ/ MBA అనుభవం, ఉత్సాహవంతులైన వారు తిరుపతి టౌన్‌లో పనిచేయుటకు. ఆకర్షణీయమైన జీతం. ✆ 97034 02722
ఆటో డ్రైవర్ కావలెను. అనుభవం, లైసెన్స్ కలిగి ఉండవలెను. (తిరుపతి టౌన్‌లో పనిచేయుటకు) ఆకర్షణీయమైన జీతం. Cont: 97034 02722

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600 Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తిరుపతి

• తిరుపతి • చంద్రగిరి

బస్సు డ్రైవర్లకు అవగాహన

తిరుపతి(ఆర్టీసీ), న్యూస్‌టుడే: స్థానిక అలిపిరి డిపోలో సోమవారం ఆర్టీసీ విద్యుత్తు ఏసీ బస్సు డ్రైవర్లకు తిరుమల ట్రాఫిక్ సీఐ హరిప్రసాద్ అవగాహన కల్పించారు. వేసవిలో నిబంధనలు పాటిస్తూ ప్రమాద రహితంగా వాహనాలు నడపాలని, తిరుమలలో అధిక సర్వీసులు నడిపే సమయంలో నిర్దేశిత స్థలంలోనే బస్సులు ఆపాలని, భక్తులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని దిశానిర్దేశం చేశారు. డిపో మేనేజర్ హరిబాబు పాల్గొన్నారు.

నేడు న్యాయవాదుల వైద్య శిబిరం

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే: కోర్టు ప్రాంగణంలో మంగళవారం ఉదయం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి వి.విద్యానాథ రెడ్డి తెలిపారు. న్యాయమూర్తులు, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు.

రేపు బీఎంఎస్ 'నిరసన దినం'

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) దేశవ్యాప్త నిరసనలో భాగంగా నగరంలో బుధవారం 'నిరసన దినం' నిర్వహిస్తున్నట్లు బీఎంఎస్ నగర నాయకులు వెంకటాద్రి యాదవ్, చంద్రశేఖర్ పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సోమవారం వారు మాట్లాడారు.

తలకోన ఆలయ హుండీ లెక్కింపు

యర్రావారిపాలెం, న్యూస్‌టుడే: తలకోన సిద్ధేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపును సోమవారం చేపట్టినట్లు ఈవో రవీంద్రరాజు తెలిపారు. 26 రోజులకుగాను రూ.6,46,865 వచ్చిందని, అన్నదానం హుండీ ద్వారా మరో రూ.18,122 వచ్చినట్లు వెల్లడించారు. సూళ్లూరుపేట అధికారి ప్రసన్నలక్ష్మి, ఆలయ అధ్యక్షుడు సోమనాథ్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

నగరపాలిక: 80080 20003, తిరుపతి (విద్యుత్): 93936 28003
తిరుచానూరు: 80082 30008, తిరుపతి జీకేసీ: 80080 40005
తిరుపతి (గ్రామీణ): 80085 74564, చంద్రగిరి: 80085 74561

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: సమస్య: కేశవాయనగుంటలోని జగ్జీవన్ పార్కు ముందున్న పెద్దకాలువ పూడిపోయింది. ఇటీవల ఆధునికీకరణ పనులు చేపట్టారు. పనులు దాదాపుగా పూర్తయినా పూడిక కొంత ఉండిపోయి మురుగు పారడం లేదు. **- మహేష్, తిరుపతి**

సమాధానం: పరిశీలించి వెంటనే కాలువను శుభ్రం చేయిస్తాం.

సమస్య: రైల్వేకాలనీలోని సీపీఎం కార్యాలయం మార్గం గుంతలమయంగా మారింది. చాలా సంవత్సరాల క్రితం వేసిన సిమెంట్ రోడ్డు దెబ్బతింది. **- జయరాం, రైల్వేకాలనీ**

సమాధానం: కాలువ శుభ్రతతోపాటు గుంతలు పూడ్చేందుకు చర్యలు చేపడతాం. **- శ్యాంసుందర్, నగరపాలిక ఎస్‌ఈ**

రోజంతా రొచ్చే

నగరంలోని శ్రీకోదండ రామస్వామి ఆలయానికి ఎదురుగా ఉన్న ఆంజనేయస్వామి ఆలయం వద్ద సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు మురుగు ఉప్పొంగింది. దీంతో అటుగా వచ్చే భక్తులు, స్థానికులు.. తిరుమలకు కాలినడకన వెళ్లే శ్రీవారి భక్తులు.. వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో నిత్యం వాటిని తొలగించి సాయంత్రానికి సమస్యను పరిష్కరించారు. **- ఈనాడు, తిరుపతి**

ఫుట్‌పాతకాలు

ఆక్రమణలపై వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: చిరువ్యాపారం పేరుతో నగరంలోని ప్రధానవీధులు, రహదారులను పెద్దఎత్తున అన్యాక్రాంతం చేస్తున్నారు. నగరం మొత్తం వెతికినా కి.మీ. నడకదారి కళ్లచూడలేని దుస్థితి. ఇన్నాళ్లూ తోపుడుబండ్లతో సాగిన చిరువ్యాపారం ఇప్పుడు ఫుట్‌పాత్‌లు ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేస్తున్నా.. పట్టించుకునే వారు లేరు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా గ్రీన్ జోన్, రెడ్ జోన్‌లను ఏర్పాటుచేసి చిరువ్యాపారులను కట్టడి చేయకపోతే తిరుపతి ప్రతిష్ఠ మంట కలవడం ఖాయమని నగరవాసులు హెచ్చరిస్తున్నారు.

నగరంలో ఆక్రమణకు నిలువుటద్దం

ఈ ప్రాంతాలే నిదర్శనం

శ్రీనివాసం, విష్ణునివాసం, తిరుమల బైపాస్ రోడ్డు, పాత నగరపాలక సంస్థ కార్యాలయం, ప్రకాశం పార్కు పరిసరాలు, బాలాజీకాలనీ నుంచి ఎస్వీయూ మెయిన్‌గేట్, సంగీత కళాశాల నుంచి వెస్ట్‌చర్చి అండర్ బ్రిడ్జి, ఏపీ ఎస్పీడీసీఎల్ కార్యాలయ పరిసరాలు, బైరాగిపట్టెడ దారి, రామానాయుడు పాఠశాల వద్ద, జగ్జీవన్ రామ్ పార్కు, లీలామహల్ కూడలి నుంచి గెస్ట్‌లైన్ డేస్ కూడలి వరకు

రూ.కోట్ల నిధులు వృథా

నగరంలోని ప్రధాన రహదారులను తితిదే నిర్వహిస్తోంది. శ్రీవారి భక్తులకు తిరుపతి సుందరంగా కనిపించేలా.. ప్రశాంతంగా తిరుమలకు చేరేలా సుందరీకణ కోసం తితిదే, తిరుపతి నగరపాలక సంస్థలు ఏటా రూ.20 నుంచి రూ.30 కోట్లు వెచ్చిస్తున్నాయి. ఫుట్‌పాత్‌లు ఆధునికీకరించిన గంటల వ్యవధిలోనే వాటిపై ఆక్రమణలు వెలుస్తుండటంతో నిధులు బుడిదలో పోసిన పన్నీరే అవుతోంది. ముఖ్యంగా తిరుమల బైపాస్ రోడ్డుకు ఇరువైపులా స్మార్ట్‌సిటీ నిధులు రూ.50 కోట్లకు పైగా వెచ్చించినా ఎక్కడా ఫుట్‌పాత్ దాఖలాలు లేకుండా చేశారు.

● తిరుపతిలోని కృష్ణాపురం ఠాణా దాటాలంటే పెద్ద సాహసం చేయాల్సిందే. నడిరోడ్డు వరకు తోపుడుబండ్లు నిలిపి ఉంచడంతో ఉదయం నుంచి రాత్రి వరకు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. 80 అడుగులకు పైగా వెడల్పు రోడ్డున్న ఈ ప్రాంతంలో వాహనాలు దాటుకునే పరిస్థితి ఉండదు.

● మహిళా వర్సిటీ పరిసరాలు, కొత్తగా నిర్మించిన సీతమ్మ మార్గం చాలావరకు ఆక్రమణలతో నిండిపోయింది. చిరు వ్యాపారులు పాదచారులను రోడ్డుపైకి నెట్టి ఫుట్‌పాత్‌లు యథేచ్ఛగా వాడుకుంటున్నారు. నగరపాలక సంస్థ అధికారులు, పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు అంటూ నగరపాలక కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో స్థానికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్వీయూ రోడ్డు ఇటీవల పూర్తిగా చిరువ్యాపారులతో నిండిపోతుండటంతో ఆ మార్గం రద్దీ ప్రాంతంగా మారింది.

సదస్సు ప్రారంభిస్తున్న వీసీ నరసింగరావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, సదస్సు కన్వీనర్ ఆచార్య చెంద్రాయుడు

వనరుల సమృద్ధితోనే దేశ పురోభివృద్ధి

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: సారవంతమైన భూమి, కావలసినంత నీరు, ప్రకృతి వనరులు సమృద్ధిగా ఉన్న దేశం అన్ని రంగాల్లో ముందంజలో ఉంటుందని వక్తలు పేర్కొన్నారు. ఎస్వీయూ భూగోళశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మూడురోజుల అంతర్జాతీయ సదస్సు సోమవారం ప్రారంభమైంది. ఉపకులపతి ఆచార్య నరసింగరావు మాట్లాడుతూ సమకాలీన సవాళ్లను పరిష్కరించడంలో జియోస్పేషియల్ టెక్నాలజీల ప్రాముఖ్యతను వివరించారు. దక్షిణ బిహార్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య కామేశ్వర్‌నాథ్ సింగ్, డీజీఎస్ఐ అధ్యక్షుడు ఆచార్య దీపేంద్రనాథ్ దాస్, సెక్రటరీ జనరల్ ఆచార్య బి.సి.వైద్య, సదస్సు కన్వీనర్ ఆచార్య ఎన్.చంద్రాయుడు మాట్లాడారు.

ఉద్యోగ, ఉపాధి లక్ష్యంగా శిక్షణ

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తితిదే నిర్వహణలోని శ్రీపద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థినులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించే స్థాయిలో నాణ్యమైన శిక్షణ అందించాలని తితిదే జేఈవో డా.ఎ.శరత్ అధ్యాపకులకు సూచించారు. సోమవారం కళాశాలను తనిఖీ చేసిన ఆయన కెరీర్ గైడెన్స్, నాణ్యమైన ఫలితాలు, ఉపాధి అవకాశాల సాధన వంటి అంశాలపై అధ్యాపకులకు దిశానిర్దేశం చేశారు. నాణ్యమైన ఫలితాలు సాధించేందుకు కట్టుబడి పనిచేయాలని సూచించారు. ప్రిన్సిపల్ డా.ఎం.పద్మావతమ్మ, అదనపు ఆరోగ్యాధికారి డా.సునీల్, ఈఈ ప్రసాద్, డీఈ సరస్వతి పాల్గొన్నారు.

అభివృద్ధికి కొలమానంగా బడ్జెట్

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూఅర్థశాస్త్ర విభాగంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ 2026- 27పై కార్యశాల నిర్వహించారు. ఉపకులపతి ఆచార్య నరసింగరావు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అభివృద్ధికి కొలమానంగా ఉందని, విద్యారంగం బలోపేతం కోసం ఈ బడ్జెట్ ఊతమిస్తుందన్నారు. రిజిస్ట్రార్ భూపతి నాయుడు, విశ్రాంత ఆచార్యులు మునిరత్నం నాయుడు, హెచ్‌వోడీ డా.రాధిక, ఆచార్యులు ఆర్.సునీత, రమేష్‌బాబు, వినోదిని, సునీత, అకడమిక్ కన్సల్టెంట్లు, పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్షలకు 2484 మంది హాజరు

చంద్రగిరి, న్యూస్‌టుడే: చంద్రగిరి పరిధిలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు తెలుగు, సంస్కృతం, హిందీ పరీక్షలు సోమవారం నిర్వహించారు. ఐదు కేంద్రాల్లో తొలిరోజు 2,531 మందికిగాను 2,484 మంది హాజరైనట్లు కస్టోడియన్ కొమురి వివరించారు.

పచ్చిపాలపల్లి దళితవాడకు శ్మశానం ఏర్పాటు చేయాలి

పాకాల: దామలచెరువు పంచాయతీ పచ్చిపాలపల్లి దళితవాడకు శ్మశానాన్ని ఏర్పాటు చేయాలంటూ గ్రామస్థులు సోమవారం తహసీల్దారు సాయిసంతోష్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. శ్మశాన వాటిక లేని కారణంగా మృతదేహాలను ఖననం చేయడంలో ఎదుర్కొంటున్న అవస్థలను వారు వివరించారు. కొత్తకోట రామమూర్తి, కోదండయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఔషధ వనం విస్తరణ పనులు ప్రారంభం

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: జాతీయ సంస్కృత వర్సిటీలో సోమవారం ఔషధ వనం విస్తరణ పనులు ప్రారంభించారు. పూజలు నిర్వహించి పలు మొక్కలు నాటారు. ఉపకులపతి జీఎస్సార్ కృష్ణమూర్తి, సీనియర్ మెడికల్ అధికారి డా.బి.బాల దత్తాత్రేయ, ఆరోగ్య కేంద్రం ఇన్‌ఛార్జి డా.పి.శ్వేత తదితరులు పాల్గొన్నారు.

మామిడి రైతులకు ఫ్రూట్ కవర్ల పంపిణీ

పాకాల, న్యూస్‌టుడే: మామిడి రైతులు నాణ్యమైన దిగుబడులు సాధించాలన్న లక్ష్యంతో సోమవారం ఉద్యానాధికారి తేజస్ రాయిల్లి ఫ్రూట్ కవర్లను పంపిణీ చేశారు. మండలి విదతో భాగంగా సోమవారం పాకాల పరిసర ప్రాంతాల రైతులకు వీటిని అందజేశారు. తెదేపా మండల ప్రధాన కార్యదర్శి పల్లాల, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి ఎం.వెంకటేశ్వర్లు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు కోదండయ్య, వనకరాజ్ పాల్గొన్నారు. **చిన్నగొట్టిగల్లు:** ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో రైతులకు తెదేపా మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి ఆధ్వర్యంలో ఫ్రూట్ కవర్లు పంపిణీ చేశారు. ఉద్యానవనశాఖ అధికారిణి ఆశా, ప్రధాన కార్యదర్శి మదనమోహన్, క్లస్టర్ ఇన్‌చార్జి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు కవర్లు అందజేస్తున్న అధికారులు

22ఏ జాబితా నుంచి తొలగించండి : ఎమ్మెల్యే

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: నగరపాలక పరిధిలోని పలు కాలనీలు, భూములను 22ఏ జాబితా నుంచి తొలగించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఉదయం జీరో అవర్‌లో అసెంబ్లీలో మాట్లాడుతూ 30 ఏళ్లకు పైగా నివాసం ఉంటున్న భూములను నిషేధిత జాబితాలో ఉంచటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ద్వారకనగర్, రామచంద్రనగర్, రామచంద్రానగర్, శివజ్యోతి నగర్, చింతలచేను, జీవకోన, చెన్నారెడ్డి కాలనీతోపాటు మరికొన్ని ప్రాంతాలను ప్రస్తావించారు. వైకాపా పాలనలో మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి తనకు అనుకూలంగా లేని ప్రాంతాలను అందులో చేర్చారని ఆరోపించారు.

కమిషనర్‌కు 35 వినతులు

తిరుపతి(నగరపాలిక) : స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి 35 వినతులు అందాయి. కమిషనర్ ఎన్.మౌర్య అధికారుల సమక్షంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వాటికి అధికప్రాధాన్యమిచ్చి సమాధానాలు ఇవ్వాలని, వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

విగ్రహ ఏర్పాటు ప్రతిపాదన అభినందనీయం

తిరుచానూరు : చంద్రగిరికోటలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, జనవరి 17న ఆయన జయంతిని అధికారికంగా ప్రకటించాలని ఎమ్మెల్యే పులివర్తి నాని శాసనసభలో ప్రస్తావించడం అభినందనీయమని తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మౌనిక మునిశేఖర్ అన్నారు. సోమవారం మార్కెట్ యార్డు ఆవరణలో ఎమ్మెల్యే పులివర్తి నాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. డైరెక్టర్లు విజయకుమారి, రమణ, ప్రసన్న, సూరి, చిన్న, ధనంజయులు, గోపాల్ పాల్గొన్నారు.

బంగారు కుటుంబానికి ఆటో పంపిణీ

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీ4 అమలులో భాగంగా తిరుచానూరుకు చెందిన మంగమ్మ కుమారుడు శరవణకు థింక్‌గ్యాస్ సంస్థ స్పాన్సర్ చేసిన ఆటోను సోమవారం కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ లబ్ధిదారునికి అందజేశారు. జిల్లా రవాణాశాఖ అధికారి కె.మురళీమోహన్, థింక్‌గ్యాస్ ప్రతినిధులు గౌతమ్ ఈనంద్, ప్రసాద్, చాణిక్య తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ కూలి.. సమస్యలు పెరిగి

పనపాకంలోని జడ్పీ ఉన్నత పాఠశాలకు ప్రహరీ కరవైంది. స్వర్ణముఖి నది ఒడ్డున ఉన్న ప్రహరీ ఏడాది కిందట కూలిపోవడంతో మూగజీవాలు లోపలకు వస్తున్నాయి. ప్రహరీని పునరుద్ధరించాలని విద్యార్థులు, స్థానికులు విన్నవిస్తున్నారు. నివేదిక రూపొందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, అనుమతులు రాగానే చేపడతామని చంద్రగిరి ఎంఈవో-1 లలితకుమారి తెలిపారు.

- న్యూస్‌టుడే, చంద్రగిరి

రామసేతు రోడ్డులో జర భద్రం

తుమ్మలగుంట రామ సేతు వంతెన వద్ద సర్వీస్ రోడ్డు ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. కుంగిన రోడ్డు కారణంగా ఏదేని అనుకోని ఘటన జరగక ముందే సంబంధిత అధికారులు పర్యవేక్షించి మరమ్మతు చేయించాల్సి ఉంది. **-ఈనాడు, తిరుపతి**

దారికొచ్చేనా స్వామీ..?

శ్రీనివాసమంగాపురం నుంచి చంద్రగిరికి వెళ్లే మార్గంలో ఓవర్‌బ్రిడ్జి వద్ద రహదారి రాళ్లు తేలి గుంతలమయమైంది. ఈ మార్గంలో నిత్యం శ్రీవారి భక్తులు, స్థానికులు, విద్యార్థులు, రైతులు రాకపోకలు సాగిస్తుంటారు. గుంతను తప్పించి వెళ్లే క్రమంలో వెనుక నుంచి వచ్చే వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు పర్యవేక్షించి మరమ్మతు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. **- ఈనాడు, తిరుపతి**

ఆచార్య మృతికి సంతాపం

తిరుపతి (ఎస్వీయూ): ఎస్వీయూ బయోకెమిస్ట్రీ విభాగంలో సీనియర్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆచార్య శిష్లా దుర్గాశ్రీనివాసమూర్తి సోమవారం మధ్యాహ్నం మృతిచెందారు. మూడు దశాబ్దాలుగా విభాగంలో సేవలందిస్తూ విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. అనేక అంశాలపై పరిశోధనలు చేసి విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించారు. మృతికి వర్సిటీ వీసీ ఆచార్య నరసింగరావు, రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, సీడీసీ డీన్ ఆచార్య చెంద్రాయుడు, విద్యార్థులు సంతాపం ప్రకటించారు.

వసతిగృహానికి రూ.89 వేల సామగ్రి వితరణ

తిరుపతి(వ్యవసాయం), న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వర పశువైద్య వర్సిటీ పరిధిలోని పశువైద్య కళాశాల బాలుర వసతి గృహానికి రూ.89 వేల విలువైన డీప్ ఫ్రీజర్, 80 లీటర్ల సామర్థ్యంగల వసువుల్ని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా అందజేసింది. సీఎస్సార్ నిధులతో సమకూర్చిన వస్తువుల్ని సోమవారం బ్యాంకు ఆర్ఎం సోమంచిశర్మ, తుమ్మలగుంట బ్రాంచ్ చీఫ్ మేనేజర్ అంకయ్య, మేనేజర్ సూర్యప్రకాష్ చేతుల మీదుగా వర్సిటీ అధికారి డా.వైకుంఠ రావు, అసోసియేట్ డీన్ డా.జగపతిరామయ్య, వార్డెన్ రాంబాబునాయక్‌కు అందజేశారు.

ఫ్రీజర్ అందజేస్తున్న బ్యాంకు అధికారులు

కబ్జా పెట్టినా కదలరంతే

రూ.కోటి విలువైన స్థలం ఆక్రమణ

తిరుచానూరు, న్యూస్‌టుడే: తిరుచానూరు పంచాయతీ పరిధిలో రహదారి స్థలం కబ్జాకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దామినేడు రెవెన్యూ దాఖలా సర్వేనెం. 55/1, 55/3, 56 తదితర సర్వే నంబర్లలోని 30 అంకణాలకు పైగా భూమిని పంచాయతీకి దానం ఇస్తూ దాని యజమానులు 2001 జులై 26న గిఫ్ట్‌డీడ్ కింద రిజిస్ట్రేషన్ చేశారు. జాతీయ రహదారికి దగ్గరగా ఉండటంతో ఇక్కడి భూముల ధరలకు రెక్కలొచ్చాయి. అంకణం ఖరీదు రూ.3 లక్షలకు పైగానే ఉంది. దానిపై కళ్లు పడ్డ కబ్జాదారులు పంచాయతీ పాలకుల నుంచి ఎటువంటి ఇబ్బందులు రావని అంచనాకు వచ్చాక చదును చేయడం పూర్తిచేశారు. దాదాపు రూ.కోటి విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుండటంపై గ్రామానికి చెందిన కొందరు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆక్రమణపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని, రికార్డులు పరిశీలించి పంచాయతీ భూమిగా తేలితే స్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటామని పంచాయతీ ఇన్‌ఛార్జ్ కార్యదర్శి మణి పేర్కొన్నారు.

కబ్జా చేసిన పంచాయతీ స్థలాన్ని చదును చేసిన దృశ్యం

విద్యార్థి నాయకుల కిడ్నాప్ కేసు విచారణ వేగవంతం

తిరుచానూరు, న్యూస్‌టుడే: కలెక్టరేట్ ఎదుట ఇటీవల జరిగిన విద్యార్థి నాయకుల కిడ్నాప్ కేసు విచారణను తిరుచానూరు పోలీసులు వేగవంతం చేశారు. మోహన్‌బాబు వర్సిటీకి చెందిన పీఆర్వో సతీష్, సిబ్బంది మునిచంద్ర, వాసును మూడురోజుల కిందట కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకున్నారు. డీఎస్పీ ప్రసాద్ ఆధ్వర్యంలో సీఐ సునీల్‌కుమార్, సిబ్బంది అన్ని కోణాల్లో వారిని విచారణ చేస్తున్నారు. ఘటన వెనుక ఎవరున్నారు? ఎవరి ఆదేశాలతో ఈ పని చేశారో ఆరాతీశారు. ఈ కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న సినీనటుడు మోహన్‌బాబు, ఆయన కుమారుడు మంచు విష్ణును విచారణకు రావాలంటూ పలు దఫాలుగా పోలీసులు నోటీసులు ఇచ్చినా వారి నుంచి ఎటువంటి స్పందన లేదని తెలుస్తోంది.

ఆర్టీసీ డ్రైవర్‌పై ఆటోవాలాల దాడి

తిరుపతి(నేరవిభాగం) : తిరుమలకు వెళ్తున్న ఆర్టీసీ బస్సుకు దారి ఇవ్వకుండా ఆ డ్రైవర్‌పైనే ఇద్దరు ఆటోడ్రైవర్లు దాడికి పాల్పడ్డారు. అలిపిరి సీఐ రామ్‌కిషోర్ వివరాల మేరకు.. 'కేవీబీపురం మండలం సదాశివపురం గ్రామానికి చెందిన షణ్ముగం శ్రీకాళహస్తి డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. సోమవారం ప్రయాణికులతో తిరుమలకు వెళ్లేందుకు బాలాజీ బస్టాండుకు వచ్చారు. అక్కడి రహదారిపై అడ్డుగా ఉన్న బారికేడ్లను పక్కకు జరపమని విధుల్లో ఉన్న విజిలెన్స్ సిబ్బందిని కోరారు. వారు బారికేడ్లు తొలగించేందుకు యత్నించారు. ముందున్న జీపు, ఆటోడ్రైవర్లు బస్సును అడ్డుకుని ఆ మార్గంలో వెళ్లడం కుదరదంటూ వాగ్వాదానికి దిగారు. వారి మధ్య మాటలు పెరగడంతో.. ఆటో డ్రైవర్లు రాజశేఖర్, రూపేష్ ఆర్టీసీ డ్రైవర్ షణ్ముగంపై దాడికి పాల్పడ్డారు. ఆటో డ్రైవర్లను అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు.

డ్రైవర్ నిద్రమత్తులో కారు బీభత్సం

తిరుచానూరు, న్యూస్‌టుడే: తిరుపతి-తిరుచానూరు మార్గంలోని పద్మావతిపురం వద్ద సోమవారం ఉదయం ఓ కారు బీభత్సవం సృష్టించింది. నెల్లూరుకు చెందిన భానుముఖేష్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి దర్శనార్థం వచ్చారు. స్వగ్రామానికి తిరిగి వెళ్తుండగా పద్మావతిపురానికి వచ్చే సమయానికి ఆయన నిద్రలోకి జారుకోవడంతో కారు రోడ్డు పక్కన నిలిపి ఉన్న ద్విచక్ర వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో మూడు ద్విచక్ర వాహనాలు దెబ్బతినగా అజిత్ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డారు. మరో ఇద్దరు స్వల్పగాయాలతో బయటపడ్డారు.

36 మందికి జరిమానా

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే: నగరంలో డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన 16 మంది వాహన చోదకులకు జరిమానా విధిస్తూ తిరుపతి ప్రత్యేక కోర్టు రెండో తరగతి న్యాయమూర్తి వి.ధనలక్ష్మి సోమవారం తీర్పు వెలువరించినట్లు కోర్టు పోలీసు శివుడు, కోర్టు సిబ్బంది తెలిపారు. వారితోపాటు ట్రాఫిక్ అంతరాయం కేసుల్లో మరో 20 మందికి రూ.10వేల చొప్పున జరిమానా విధించారు.

మండుటెండ.. ఏదీ షెల్టర్ల అండ

పాకాల, న్యూస్‌టుడే: ఎండలు ఈ ఏడాది అప్పుడే ఠారెత్తిస్తున్నాయి. ప్రయాణమంటేనే జనం హడలిపోతున్నారు. తప్పదన్న స్థితిలో బస్సుల కోసం వేచిఉండాలన్నా కాసింత నీడ లేక మండుటెండలోనే పడిగాపులు పడాల్సివస్తోంది. కొన్నిచోట్ల బస్ షెల్టర్లున్నా అవి కూడళ్లకు దూరంగా ఉండటం, లేదంటే ఎక్కడో దుకాణాల మధ్య ఆక్రమణల చెరలో ఉండటంతో ప్రయాణికుల అవస్థలు కొనసాగుతున్నాయి.

✷ మండల కేంద్రం పాకాలలో నిత్యం వందలాదిమంది మంది ప్రభుత్వ కార్యాలయాలకు వస్తుంటారు. ప్రధానంగా తహసీల్దారు, ఎంపీడీవో, వ్యవసాయశాఖ తదితర కార్యాలయాలున్న మండల కార్యాలయం కూడలి వద్ద బస్సులకు వేచి ఉండే ప్రయాణికులు నీడ లేక రోడ్డుపక్కన చెట్లను ఆశ్రయిస్తున్నారు.

✷ నేంద్రగుంటలోని షెల్టర్ ఆక్రమణకు గురైంది. వాహనదారులు తోడు కొందరు వ్యాపారులు అక్కడ తిష్ఠ వేస్తుండటంతో ప్రయాణికులు రోడ్డుపైనే నిలబడాల్సి వస్తోంది.

✷ పాకాలలోని చిత్తూరు క్రాస్ వద్ద షెల్టర్ అవసరమున్నా నిర్మాణం లేదు. అక్కడ చిన్న షెల్టరున్నా నిరుపయోగంగా మారింది.

✷ మ్యాంగోనగర్ వద్ద నిర్మించిన షెల్టర్ ఓ పక్కన దుకాణాల మధ్యలో ఉండటంతో వాహనాల పార్కింగ్, పండ్ల దుకాణదారులకు ఉపయోగపడుతోంది.

✷ దామలచెరువు హైస్కూల్ గేటులో బస్సులు ఆగేచోట కాకుండా అటుఇటుగా దూరంలో రెండుచోట్ల దుర్గంధం మధ్య బస్ షెల్టర్లు నిర్మించారు. ప్రయాణికులు అటువైపు వెళ్లే అవకాశం లేకపోవడంతో ఎండలో ఎండుతూ, వర్షంలో తడుస్తూ బస్సు ఎక్కాల్సి వస్తోంది.

✷ పదిపుట్లబైలు క్రాస్‌వద్ద షెల్టర్ నిర్మించినా రోడ్డును మరోవైపునకు మార్చడంతో అది మూలనపడింది.

దామలచెరువు హైస్కూల్ గేటు వద్ద మండుటెండలోనే ప్రయాణికులు

జాతీయ రహదారిపై దామలచెరువులో కూడలికి దూరంగా షెల్టర్

శ్రీకాళహస్తి

• శ్రీకాళహస్తి • సత్యవేడు • రైల్వేకోడూరు

వైభవంగా తిరుచ్చి సేవ

శ్రీకాళహస్తి గ్రామీణం (ఏర్పేడు): మండలంలోని తొండమాన్‌పురంలో వెలిసిన శ్రీ అభయ హస్త వేంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ప్రత్యేక అలంకరణలో తిరుచ్చి అధిరోహించి గ్రామ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం అశ్వవాహనంపై కొలువుదీరి భక్తులకు అభయమిచ్చారు.

తిరుచ్చిపై దర్శనమిస్తున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి

వ్యర్థాలు ఇచ్చుకో.. సరకులు పుచ్చుకో

పుల్లంపేట, న్యూస్‌టుడే: ఇళ్లలోని ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు స్వచ్ఛరథం వద్ద అందజేస్తే.. బదులుగా నిత్యావసరాలు అందిస్తామని సరుకులు అందిస్తామని ఎంపీపీ వెంకట సూబ్బారెడ్డి, ఎంపీడీవో జయశ్రీ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో స్వచ్ఛరథంను ఆయన పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. మాట్లాడుతున్న ఇళ్లలోని వ్యర్థాలు బయట పారవేయకుండా చెత్త బండి వద్దనే అప్పగించాలన్నారు. సర్పంచి శ్రీనివాసులరెడ్డి, కార్యదర్శి కరుణశ్రీ పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందిస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో

అభినందన సభలో ట్రస్టుబోర్డు ఛైర్మన్, సభ్యులు, అధికారులు

సమష్టి సహకారంతో విజయవంతం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సమష్టి కృషితోనే మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించామని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టేసాయిప్రసాద్ అన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ప్రాంగణంలోని బ్రహ్మగుడి ఆవరణలో బ్రహ్మోత్సవాలు ముగింపు పురస్కరించుకుని అభినందన సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఈవో బాపిరెడ్డి మాట్లాడుతూ చక్కటి ప్రణాళికలతో అధికారులు, ట్రస్టుబోర్డు సభ్యుల అందరి సహకారాలతో పూర్తి స్థాయిలో విజయవంతం చేయగల్గినామని తెలిపారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు సూచనలతో ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ బ్రహ్మోత్సవాలు విజయవంతం చేశామని వివరించారు. దాతల సహకారం మరువలేనిదన్నారు. పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ముక్కంటి ఆలయ అనువంశిక ప్రధాన దీక్షా గురుకుల్ స్వామినాథన్, ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, డీఎస్పీ నరసింహమూర్తి, పుర కమిషనర్ భవానీప్రసాద్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల జీవనాడి.. రైతన్న ఐడీ

ఫార్మర్ రిజిస్ట్రీ పేరిట బాసట • నమోదుకు విముఖతపై అవగాహన

పుల్లంపేట, న్యూస్‌టుడే: రైతన్నలకు ప్రభుత్వ అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలు అందించేందుకు కేంద్రం ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియ చేపట్టింది. అసైన్డ్ పొలాలు మినహా సాగుభూమి ఉన్న ప్రతి రైతుకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ చేస్తారు. ఈ క్రమంలో పీఎం కిసాన్‌తోపాటు భవిష్యత్తులో వివిధ పథకాల అమలుకు ఇది తప్పనిసరి కానుంది.

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో ప్రవీణ్

నమోదు ఎలా..

కేంద్రం ఇచ్చిన వెబ్‌సైట్‌లో రైతే స్వయంగా ఆధార్ నంబరుతో లాగిన్ అయి నమోదు చేసుకోవచ్చు. సమీపంలోని రైతు సేవా కేంద్రంలో సంప్రదిస్తే వారు పూర్తి చేస్తారు.

నియోజకవర్గ గణాంకాలు

మండలం	రైతులు	నమోదు	పెండింగ్
రైల్వేకోడూరు	7536	4670	2866
ఓబులవారిపల్లె	7490	4437	3053
చిట్వేలి	7376	3913	3463
పుల్లంపేట	6221	3583	2638
పెనగలూరు	6963	5093	1870

అవసరమైన పత్రాలు	ప్రయోజనాలు
పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్‌కార్డు నకళ్లు, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీ.	పీఎంకిసాన్ ఆర్థిక సాయం, పంటల బీమా, పెట్టుబడి సాయం, ఎరువులు, విత్తన రాయితీలు, వ్యవసాయ పరికరాలు, డ్రోన్లు, బ్యాంకు రుణాలు, ఇతర వ్యవసాయ అవసరాలు.

గుర్తింపు సంఖ్య తప్పనిసరి

ప్రభుత్వ పథకాలు వర్తించాలంటే రైతులంతా ఈ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి. భవిష్యత్తులో అన్నింటికీ ఇదే ప్రామాణికం. సకాలంలో నమోదు చేసుకుంటునే పీఎం కిసాన్ నిధులు పొందగలరు. ఇప్పటికే ఆ పథకం కింద నగదు జమవుతున్న వారికి అవసరం. - ప్రవీణ్, ఏవో, పుల్లంపేట

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి : 80085 74555
నాగలాపురం: 98854 43308
ఓబులవారిపల్లె: 99664 67525
రైల్వేకోడూరు: 97035 72572

నాగలాపురం, న్యూస్‌టుడే: సమస్య: జంబుకేశవపురంలో వీధి దీపాలు సక్రమంగా వెలగటం లేదు. పలు చోట్ల అంధకారం నెలకొంది. నూతన దీపాలు ఏర్పాటుచేయాలి. - బాలాజీ, స్థానికుడు

సమాధానం: పరిశీలించి వారంలో చర్యలు తీసుకుంటాం. - కృష్ణయ్యశెట్టి, సర్పంచి

బ్రాహ్మణ వీధిలో పారిశుద్ధ్య చర్యలు

స్పందనకు వందనం

నాగలాపురం, న్యూస్‌టుడే: స్థానిక బ్రాహ్మణ వీధిలో పంచాయతీ సిబ్బంది సోమవారం పారిశుద్ధ చర్యలు చేపట్టారు. ఇక్కడి అధ్వాన పారిశుద్ధ్యంపై 'మేమున్నాం.. మీకు తోడుగా'లో ఈనెల 21న వార్త ప్రచురితమైంది. దీనికి సర్పంచి చిన్నదురై సుధ స్పందించారు. పంచాయతీ సిబ్బందితో కాలువలు శుభ్రం చేయించి, వ్యర్థాలు తరలించి బ్లీచింగ్ పౌడర్ పిచికారీ చేయించారు.

పోటీలు ప్రారంభిస్తున్న మాజీ మంత్రి గోపాలకృష్ణారెడ్డి సతీమణి బృందమ్మ

జాతీయ సీనియర్ టెన్నిస్ పోటీలు ప్రారంభం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని విక్రం స్పోర్ట్స్ అకాడమీ నేతృత్వంలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సంస్మరణార్థం 4వ బొజ్జల-విక్రం జాతీయ సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. విక్రం టెన్నిస్ అకాడమీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి గోపాలకృష్ణారెడ్డి సతీమణి బృందమ్మ, కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ చంద్రశేఖర్ సంయుక్తంగా మాట్లాడుతూ వయస్సు మళ్లినప్పటికీ క్రీడల్లో తమదైన నైపుణ్యాన్ని ప్రదర్శించే క్రీడాకారుల కోసం ఈ పోటీలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. విక్రం విద్యా సంస్థల కరస్పాండెంట్ మునిలక్ష్మి, విశ్రాంత జిల్లా జడ్జి రామకృష్ణ, రామకృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

చలో విజయవాడను జయప్రదం చేయండి

వరదయ్యపాలెం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఎస్టీయూ ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి వెంపల్ల చిన్నయ్య పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఇప్పటికే మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయిలలో నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రభుత్వం స్పందించకపోవడంతోనే రాష్ట్రస్థాయి ఉద్యమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులందరూ ఈ కార్యక్రమానికి భారీగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

నిబంధనలు పాటించాలి

రేణిగుంట, న్యూస్‌టుడే: అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ కూడలి వద్ద ద్విచక్రవాహనచోదకులకు ఆయన అవగాహన కల్పించారు. హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలని, వాహనానికి సంబంధించిన రికార్డులు అన్ని పెట్టుకోవాలని, వేగంగా వెళ్లరాదని సూచించారు. సీఐ జయచంద్ర పాల్గొన్నారు.

ఇరకంగౌతమ్‌ను అభినందిస్తున్న జిల్లా అధ్యక్షుడు

బీసీ సంక్షేమ సంఘ మండలాధ్యక్షుడిగా గౌతమ్

వరదయ్యపాలెం, న్యూస్‌టుడే: రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా మండలంలోని తొండూరు పంచాయతీ శ్రీహరికోటకాలనీకి చెందిన ఇరకం గౌతమ్, ఉపాధ్యక్షులుగా సిమిడి హేమచంద్ర నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు శంకర్‌రావు నుంచి వచ్చిన నియామక పత్రాలను సోమవారం జిల్లా అధ్యక్షుడు కంభం లోకయ్య, ప్రధాన కార్యదర్శి మధు శర్మ, ఉపాధ్యక్షుడు ప్రవీణ్ వారికి అందించారు.

ఏర్పాట్ల పర్యవేక్షణలో నిమగ్నమైన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

ఘనంగా క్రీడా మహోత్సవాల ఏర్పాట్లు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: అసెంబ్లీ క్రీడా మహోత్సవాల ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తెలిపారు. విజయవాడ వేదికగా మంగళవారం నుంచి ప్రారంభం కానున్న క్రీడా మహోత్సవాల ఏర్పాట్ల పర్యవేక్షణలో భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. శాప్ ఛైర్మన్ రవినాయుడుతో కలిసి సోమవారం ఏర్పాట్లు పరిశీలించినట్లు వివరించారు.

అంగన్‌వాడీల పోరుబాట

న్యూస్‌టుడే బృందం: ఎన్నికల హామీలు వెంటనే అమలు చేయాలని అంగన్‌వాడీలు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 20 నెలలవుతున్నా.. సమస్యలు పట్టించుకోకపోవడం దుర్మార్గమని వక్తలు అన్నారు. మూడు నియోజకవర్గాల పరిధిలోని అంగన్‌వాడీలు ఐసీడీఎస్, తహసీల్దారు, ఎంపీడీవో కార్యాలయాల ఎదుట సోమవారం 'రిలే నిరాహార దీక్షలు' చేపట్టారు. వారికి సీఐటీయూ, ఐద్వా నాయకులు మద్దతు పలికారు. శ్రీకాళహస్తి ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, బీఎన్‌కండ్రిగలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట, రేణిగుంట, సత్యవేడు, పిచ్చాటూరు, రైల్వేకోడూరు ఐసీడీఎస్ కార్యాలయాల ఎదుట ఆయాల ప్రాజెక్టుల పరిధిలోని అంగన్‌వాడీలు దీక్షలు చేపట్టారు.

సత్యవేడులో..

పిచ్చాటూరులో..

తొట్టంబేడు: రిలే నిరాహార దీక్షలు చేస్తున్న అంగన్‌వాడీలు, ప్రజా సంఘాలు

రైల్వేకోడూరులో..

గిరిజన సాధికారతపై అవగాహన కల్పిస్తున్న తెదేపా నేతలు

గిరిజనుల అభ్యున్నతే లక్ష్యం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: గిరిజనుల అభ్యున్నతి ప్రధాన లక్ష్యమని రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు ఎం.సుబ్బయ్య అన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసంతో గిరిజనుల బాగోగులు పట్టించుకునే వాళ్లు లేకుండా పోయారని తెలిపారు. ఎస్టీ విద్యార్థుల భవిష్యత్తు కోసం రూ.4.22 కోట్లతో యూపీఎస్సీ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం కేంద్రాలుగా మూడు రీజియన్లల్లో ఉచిత యూపీఎస్సీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసిందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల రవి పాల్గొన్నారు.

నిబంధనల మేరకే ఇంటి పట్టాలు

పెనగలూరు(పుల్లంపేట), న్యూస్‌టుడే: దివ్యాంగులకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇంటి పట్టాలు అందిస్తామని తహసీల్దారు అమరేశ్వరి చెప్పారు. సోమవారం మండలంలోని దివ్యాంగులు ఇంటి పట్టాల కోసం ఆర్డీవోకు అర్జీ అందజేసినట్లు తహసీల్దారుకు తెలిపారు. అర్హులకు పట్టాలు ఇవ్వాలన్నారు. స్పందించిన తహసీల్దారు దివ్యాంగుల పూర్తి సమాచారం అందజేయాలన్నారు. వివరాలను ఉన్నతాధికారులకు పంపి.. అనుమతి రాగానే ఇస్తామని వారికి నచ్చజెప్పారు.

నియంత్రిక.. నిలబడేనా..!

శ్రీకాళహస్తి పట్టణం నుంచి ఊరందూరుకు వెళ్లే మార్గంలో విద్యుత్తు నియంత్రిక పట్టుజారుతోంది. నియంత్రికను అమర్చిన సిమెంటు వరలు ఓ వైపునకు ఒరిగిపోయాయి. ఇలాగే ఉంటే నియంత్రిక పూర్తి స్థాయిలో జారి పోయే ప్రమాదముంది. వీటిని బాగు చేయించే దిశగా విద్యుత్తు శాఖ అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

మట్టిరోడ్డు.. దుమ్ము చుట్టుముట్టు

మండలంలోని బెస్తపల్లి-పెనగలూరు ప్రధాన రహదారి నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో ఓబిలి గ్రామం ఉంటుంది. ఈ గ్రామానికి వెళ్లే తారు రోడ్డు కంకర లేచి పోయి మట్టిరోడ్డును తలపిస్తుంది. ద్విచక్రవాహనదారులు వెళ్లినా దుమ్ము రేగుతూ ఇబ్బంది కరంగా మారింది. అధికారులు స్పందించి ఆ రహదారిని బాగు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పెనగలూరు (పుల్లంపేట)

క్లస్టర్ మారి.. భవనం నిరుపయోగం

మండలంలోని కారణిలో 2020వ సంవత్సరంలో రూ.21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రాన్ని నిర్వహించారు. కూటమి పాలనలో రైతు సేవా కేంద్రంగా పేరు మార్చారు. ఈ కేంద్రం క్లస్టర్ల ఏర్పాటుతో సంపూర్ణంగా నిరుపయోగమైంది. విలువైన ప్రజాధనంతో నిర్మించిన భవనాన్ని విద్యార్థులకు ఉపయుక్తంగా మార్చాలని స్థానికులు కోరుతున్నారు. ఏవో చిట్టిబాబును వివరణ కోరగా.. క్లస్టర్ల ఏర్పాటుతో కారణి.. బైటకొడియంబేడు పరిధిలోకి రావడంతో భవనం ఉపయోగించడం లేదన్నారు. ఎరువుల పంపిణీ, గోదాముగా ఉపయోగిస్తామన్నారు. - న్యూస్‌టుడే, నాగలాపురం

వృథా ఆగదు.. కలుషితం వదలదు

మండలంలోని లక్ష్మీపురం ఎస్టీకాలనీలో తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా మారింది. కుళాయిలు సక్రమంగా లేక నీరు వృథా అవుతుంది. ఆ నీరంతా అక్కడే నిలిచి అపరిశుభ్రత నెలకొంది. పైపులైన్లు లీకేజీలు ఉండటంతో కలుషిత నీరు తాగునీటి పైపుల్లో కలిసి సరఫరా అవుతున్నాయి. దీంతో రోగాల బారిన పడుతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు. పలుమార్లు పంచాయతీ సిబ్బందికి విన్నవించినా స్పందన లేదని.. ఉన్నతాధికారులు దయ చూపాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, బీఎన్‌కండ్రిగ

మురుగులో తిరిగితే.. రోగాలు రావా..?

మండలంలోని నేతివారిపల్లెలో పారిశుద్ధ్యం పడకేసింది. వీధులన్నీ మురుగు నిల్వలతో అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. కాల్వలు లేకపోవడం, ఉన్నవి పూడుకుపోవడంతో మురుగు రహదారిపైనే నిలుస్తుంది. కొన్ని చోట్ల నెలల తరబడి పారిశుద్ధ్య చర్యలు చేపట్టలేదని గ్రామస్థులు వాపోయారు. ప్రధాన వీధిలో మురుగు నిలిచి.. వాహనాలు, పాదచారులు అందులో నుంచే రాకపోకలు సాగించాల్సి వస్తుంది. ఇలా తిరిగితే రోగాలు రావా అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. ఎంపీడీవో శ్రీనివాసులును వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, చిట్వేలి, (ఓబులవారిపల్లె)

రేషన్ బియ్యం పట్టివేత

సత్యవేడు, న్యూస్‌టుడే: మండంలోని కొత్త మారికుప్పం పంచాయతీ అమాసరెడ్డి కండ్రిగ సమీప దేవాలయం వద్ద తమిళనాడుకు తరలించడానికి ఆటోలో ఉంచిన 1500 కిలోల రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం అడిషనల్ ఎస్సై లావణ్య బృందం అమాసరెడ్డి కండ్రిగ వద్ద తనిఖీ చేపట్టారు. అనుమానాస్పదంగా ఉన్న ఆటోను పరిశీలించగా రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. నాయుడుపేటకు చెందిన కల్పనను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యాన్ని రెవెన్యూ అధికారులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయినాథ్ చౌదరి తెలిపారు.

నేటి నుంచి ఆర్జిత సేవల పునరుద్ధరణ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా నిలుపుదల చేసిన ఆర్జిత సేవలు మంగళవాకం నుంచి నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. ఈ నెల 10వ తేదీ నుంచి 23వ తేదీ వరకు అన్నీ ఆర్జితసేవలు రద్దు పరిచారు. ప్రస్తుతం బ్రహ్మోత్సవాలు పూర్తవడంతో మంగళవారం నుంచి యథాతథంగా అన్నీ అందుబాటులో ఉంటాయని ఆలయ అధికారులు తెలిపారు.

28 మందికి నియామక పత్రాలు

ఉద్యోగాలు సాధించిన వారితో నిర్వాహకులు

నారాయణవనం, న్యూస్‌టుడే: స్థానిక ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఆఫ్ క్యాంపస్ సెలక్షన్‌లో 28 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసినట్లు కళాశాలల ఛైర్మన్ వెంకటసుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ ఆనందకుమార్ తెలిపారు. సోమవారం వారు మీడియాతో మాట్లాడుతూ. . శనివారం కళాశాలలో ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగం బీటెక్, డిప్లమా, యూజీ, విద్యార్థిని, విద్యార్థులకు ఆఫ్ క్యాంపస్ సెలక్షన్లను నిర్వహించగా, 58 మంది నిరుద్యోగ యువత పాల్గొన్నారన్నారు. 28 మంది ఉద్యోగ అర్హత పొందారని తెలిపారు. వీరికి చెన్నైకు చెందిన ఎడ్యూట్రీ ప్రైవేట్ కంపెనీ ప్రతినిధులు కళాశాలలో నియామక పత్రాలు అందజేశారు.

వ్యవసాయానికి పదిశాతం నిధులివ్వాలి

వరదయ్యపాలెం, న్యూస్‌టుడే: రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి పదిశాతం నిధులు కేటాయించి, రైతాంగాన్ని ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం నియోజకవర్గ గౌరవాధ్యక్షుడు ఆంబాకం చిన్నిరాజ్ డిమాండ్ చేశారు. రైతాంగాన్ని, కౌలు రైతులను ఆదుకోవాలని కోరుతూ సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద అఖిల భారత రైతుసంఘం, ఏపీ రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. నియోజకవర్గ కార్యదర్శి ఆర్.ధనంజయులు మాట్లాడుతూ ఉచిత పంట బీమాను అమలు చేయాలన్నారు. రెవెన్యూ అధికారికి వినతిపత్రాన్ని అందించారు. సిద్దులయ్య, బుర్రాచంద్రశేఖర్, కృష్ణమూర్తి, చంద్ర, ధనంజయులు పాల్గొన్నారు.

తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న రైతుసంఘం నాయకులు

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

పెనగలూరు(పుల్లంపేట), న్యూస్‌టుడే: మండలంలోని శింగనమల, కంభాలకుంట, శింగారెడ్డిపల్లె, కొత్త శింగనమల తదితర గ్రామాల్లో బాధిత కుటుంబాలకు సీఎం సహాయ నిధి చెక్కులను తెదేపా నాయకురాలు వరలక్ష్మి అందజేశారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆమె పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: వాహనదారులందరూ విధిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని సీఐ శ్రీనివాసులు, ఎస్సై మహేష్‌నాయుడు తెలిపారు. సోమవారం చిన్నఓరంపాడు వద్ద ఉన్న జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేశారు. హెల్మెట్, సీట్‌బెల్టు వినియోగం, రోడ్డు భద్రతపై వాహనదారులు, యువకులకు అవగాహన కల్పించారు.

సమ్మె బాటలో సహకార ఉద్యోగులు

తంగేళ్లపాళెం పీఏసీఎస్ కార్యాలయం ఎదుట దీక్షలో సహకార ఉద్యోగులు

తొట్టంబేడు: సహకార సంఘ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ ఆ సంఘం ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. తంగేళ్లపాళెం పీఏసీఎస్ కార్యాలయం ఎదుట సోమవారం ఉద్యోగులు నిరవధిక సమ్మెలో భాగంగా దీక్ష చేపట్టారు. శ్రీకాళహస్తి డీసీసీ బ్యాంకు పరిధిలోని తంగేళ్లపాళెం, కోవనూరు, కాటూరు, కాపుగున్నేరి సొసైటీ ఉద్యోగులందరూ సమ్మెలో పాల్గొన్నారు. పదవీవిరమణ వయసు 62ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. చిరంజీవిరెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ట్రావెల్స్ బస్సు డ్రైవర్‌కు రిమాండ్

తొట్టంబేడు, న్యూస్‌టుడే: మద్యం మత్తులో ప్రమాదకరంగా బస్సు నడిపిన ప్రైవేటు ట్రావెల్స్ డ్రైవర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి తెలిపారు. ఎంవీఐ దామోదరనాయుడు, సీఐ నాగార్జునరెడ్డితో కలిసి సోమవారం రెండో పట్టణ పోలీసు స్టేషన్‌లో నిందితుడి వివరాలు ఆయన వెల్లడించారు. జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి వాహనాలు నడుపుతున్న వారికి బ్రీత్ అనలైజర్‌తో తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ క్రమంలో తిరుపతి నుంచి హైదరాబాద్‌కు ప్రయాణికులతో వెళ్తున్న కావేరి ట్రావెల్స్ బస్సు ఆపి తనిఖీ చేయగా డ్రైవర్ జానయ్య అధిక మోతాదులో మద్యం తాగినట్లు తేలిందన్నారు. అతనిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ మేరకు కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించింది.

తహసీల్దారుకు వినతి

రైల్వేకోడూరు: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని, వారి సమస్యలను పరిష్కరించాలని అన్నమయ్య జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి మాదరాజు గంగాధర్ డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దారు అమర్‌నాథ్‌కు వినతి అందజేశారు.

నారాయణవనం: శ్రీకృష్ణదేవరాయల జయంతిని అధికారికంగా నిర్వహించాలని బలిజ సంఘం నాయకులు కోరారు. సోమవారం తహసీల్దార్ రోజారాణికి వినతి పత్రాన్ని అందజేశారు.

CHANGE OF NAME
I, SYED ASMAARA (Old Name), W/o Syed Haneef, residing at Door No. 17-626, Annai Nagar, Near Check Post, Renigunta, Tirupathi District., A.P. Pin Code: 517520. I have changed my name as **SYED ASMA ARA (New Name)** here after my name is known as **SYED ASMA ARA (New Name).**

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం



వరదయ్యపాలెం: చివరి నిమిషంలో పరీక్షాకేంద్రానికి పరుగెడుతున్న విద్యార్థులు

న్యూస్‌టుడే బృందం: ఇంటర్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. మూడు నియోజకవర్గాల పరిధిలోని కేంద్రాల్లో మొదటిరోజు పరీక్ష ప్రశాంతంగా జరిగింది. శ్రీకాళహస్తిలో 1809 మందికి గాను 1768 మంది హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను రెండో పట్టణ సీఐ నాగార్జున రెడ్డి తనిఖీలు చేశారు. ఓబులవారిపల్లె మండలంలో 149 మందికి 141 మందే వచ్చారు. నాగలాపురంలోని ప్రభుత్వ, అక్షర జూనియర్ కళాశాలల్లో 506 మంది విద్యార్థులకు గాను 492 మందే హాజరైనట్లు ప్రిన్సిపల్‌లు శ్రీలత, ప్రేమ్‌కుమార్‌లు తెలిపారు. సత్యవేడులో 312 మందికి గాను 307 మంది, వరదయ్యపాళెంలో 13 మంది గైర్హాజరైనట్లు ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రాధ తెలిపారు.

శ్రీకాళహస్తిలో బందోబస్తు నిర్వహిస్తున్న రెండో పట్టణ సీఐ నాగార్జునరెడ్డి

మురుగు.. ఎన్నటికి కనుమరుగు

• అధ్వానంగా పక్కా కాల్వల నిర్వహణ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కౌన్సిల్ లేకపోవడం వైకాపాకు బాగా కలిసొచ్చింది. వీలైనంత మేర అడ్డగోలుగా ప్రభుత్వ నిధులు ఇతర అభివృద్ధికి మళ్లించుకోవడంతో అభివృద్ధి ఊసెత్త లేదు. గత ప్రభుత్వం దృష్టికి సమస్యలు తెస్తున్నా పట్టించుకునే వాళ్లు లేకుండా పోయారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వ హయాంలో మురుగు కాల్వలు బాగుపడతాయని, దుర్గంధపు కష్టాలు తీరుతాయని ఆయా వార్డుల్లో ప్రజలు నిరీక్షిస్తున్నారు.

ఎం.ఎం.వాడలో నిర్వహణ లేక రోడ్డుపైనే పారుతున్న మురుగు

పట్టించుకుంటే ఒట్టు..

ఎస్సీ కాలనీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా మంజూరు చేసే ఎస్సీ గ్రాంటును ఇక్కడి కాలనీల బాగుకు ఖర్చు చేసిన దాఖలాలు లేవు. ఏళ్లుగా మురుగు పేరుకుపోయింది. ఈ కారణంగా దోమల బెడదతో ఇబ్బందులు తప్పడం లేదు. విష జ్వరాలు, అనారోగ్య సమస్యలతో అవస్థలు పడుతున్నారు.

ప్రధాన కాల్వలు బాగు..

కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక దాదాపు రూ.75 లక్షలతో పట్టణంలోని ప్రధాన కాల్వల్లో వ్యర్థాలు తొలగించారు. ఏళ్లుగా పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు బయటకు తీయించారు. దీంతో వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వర్షపునీరు సులభతరంగా వెళ్లిపోయాయి.

దుర్భరంగా పేద వాడలు

పట్టణంలోని ఎం.ఎం.వాడలో మురుగు ఎక్కడికక్కడ పేరుకుపోయింది. కాల్వల్లో ప్రవాహం లేకపోవడం, కాలనీ పక్కనే పెద్ద మురుగు గుంతతో అక్కడి ప్రజలు దుర్గంధంతో పాటు దోమల బెడదతో అవస్థలు పడుతున్నారు. సున్నపు దళితవాడ కాల్వలు వ్యర్థాలతో నిండాయి. నివాస గృహాల మధ్యే చెత్త వేస్తున్నారు. వి.ఎం.పల్లిలో కాల్వల పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. శుభ్రం చేయకపోవడంతో వ్యర్థాలు పేరుకుపోయాయి. • కన్నలి కాల్వ అభివృద్ధి అసంపూర్తిగా నిలిచిపోవడంతో అక్కడి దళితవాడల పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. చెంచులక్ష్మీకాలనీలోనూ నిత్యం ఇబ్బందులు తప్పడం లేదు.

సూళ్లూరుపేట

• సూళ్లూరుపేట • వెంకటగిరి

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

వెంకటగిరి, న్యూస్‌టుడే: రైతులు పండించిన పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పెంచలయ్య కోరారు. సోమవారం తహసీల్దారు కార్యాలయం వద్ద సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో రైతులకు సరైన నిధులు కేటాయించలేదన్నారు. కౌలు రైతులకు బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. పెండింగ్‌లోని నీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు. తహసీల్దారు నరసింహారావుకు వినతి పత్రం అందించారు. బాలకృష్ణయ్య, రైతులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీకృష్ణ వార్షికోత్సవాలు

నాయుడుపేట, న్యూస్‌టుడే: పట్టణంలో ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శ్రీకృష్ణ భగవద్గీత మందిరం 32వ వార్షికోత్సవ వేడుకలను సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం మందిరంలో శ్రీకృష్ణభగవాన్‌కు అభిషేకాల అనంతరం ప్రత్యేకంగా అలంకరించి భగవద్గీత సందేశాలు వినిపించారు. శ్రీకృష్ణ సత్యభామల వివాహాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కోట వెంకటేశ్వర్లు, పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో శ్రీకృష్ణభగవాన్

స్వర్ణముఖిపై హైలెవల్ వంతెన నిర్మించాలి

● అసెంబ్లీలో ఎమ్మెల్యే విజయశ్రీ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయశ్రీ

నాయుడుపేట, న్యూస్‌టుడే: పట్టణంలో తిమ్మాజీకండ్రిగ సమీపంలో స్వర్ణముఖినదిపై హైలెవల్ వంతెన నిర్మించాలని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కోరారు. సోమవారం అసెంబ్లీలో జీరోఅవర్‌లో ప్రస్తావించారు. ఈ ప్రాంతంలో గతంలో చిన్నకాజువే నిర్మించారన్నారు. ప్రస్తుతం నాయుడుపేట-వెంకటగిరి పట్టణాల మధ్య వాహనాల రాకపోకలు పెరిగాయని మేనకూరు పారిశ్రామిక వాడకు నిత్యం 300 వరకు భారీ వాహనాల రాకపోకలు సాగిస్తుంటాయి. వర్షా కాలంలో నదికి వరద నీరువస్తే రాకపోకలు స్తంభిస్తున్నాయి. అవసరాలను దృష్టిలో ఉంచుకుని వంతెన నిర్మిస్తే రెండు పట్టణాలకు అనుకూలంగా ఉంటుంది.

సర్వేయర్ల సంఘ అధ్యక్షుడిగా లక్ష్మణ్‌బాబు

నాయుడుపేట, న్యూస్‌టుడే: డివిజన్ గ్రామ సర్వేయర్ల సంఘం అధ్యక్షుడిగా పెళ్లకూరు మండలం నెలబల్లి గ్రామ సర్వేయరు పల్లమాల లక్ష్మణ్‌బాబు ఎంపికయ్యారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సోమవారం జరిగిన సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్ గ్రామ సర్వేయర్ల సంఘంలో ఈ ఎన్నిక జరిగింది. డివిజన్ ఎన్నికల అధికారి ప్రకాష్, రాజాలు పాల్గొన్నారు. సర్వేయర్లు ఎన్నికైన సభ్యులను ఘనంగా సన్మానించారు.

పనులు సాగక.. సమస్యలు తీరక

❖ ముందుకు కదలని ఎఫ్‌డీఆర్ పనులు

పిచ్చిమొక్కలతో నెర్రికాలువ

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సూళ్లూరుపేట మండలంలో రైతు శ్రేయస్సుకు కూటమి ప్రభుత్వం 2024-25 సంవత్సరంలో ఎఫ్‌డీఆర్ పథకం కింద 19 చెరువుల మరమ్మతులకు రూ.3.02 కోట్లు మంజూరు చేసింది. ఈ పనులను కొందరు గుత్తేదారులు దక్కించుకున్నారు. కానీ గుత్తేదారులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు మధ్య సమన్వయ లోపంతో పనులు ప్రారంభం కాలేదు. దీంతో రెండు పనులు చేసి మిగిలిన వారు పనులు చేసేందుకు నిరాకరించారు. నిధులు మంజూరైనా పనులు ప్రారంభంకాకపోవడంతో అంతర్గం తెలియడం లేదు. ఈ వేసవిలో పనులు చేస్తే వచ్చే వర్షాకాలంలో ఇబ్బందులు తొలగనున్నాయి.

అధ్వానంగా మారిన కాలువలు

సూళ్లూరుపేట మండలంలోని నెర్రికాలువ, పుచ్చకాలువ, దొండకాలువలు పిచ్చి మొక్కలతో మూసుకుపోయాయి. నెర్రికాలువ 16.6 కి.మీ మీటర్ల సూళ్లూరుపేట పరిధిలో ఉంటుంది. దీని కింద 16 చెరువులు, పంట సాగు 15000 వేల ఎకరాలు. వర్షా కాలంలో సక్రమంగా ముందుకు నీరు పోక పోవడంతో సూళ్లూరు, గోపాల్‌రెడ్డి పాళెం, వాటంబేడు తదితర చెరువుల కింద రైతులు ఇబ్బందిపడుతున్నారు. కాలువలు సరిగా లేక పోవడంతో చుట్టు పక్కల పొలాలు వర్షా కాలంలో ముంపునకు గురై రైతులు మండల ఎకరాల్లో పంట నష్ట పోతున్నారు. ఇప్పటికైనా మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

2024-25 మంజూరైన పనులు	నిధులు రూ.లక్షల్లో
సుగ్గుపల్లి ట్యాంక్	9.90
పడేటి ట్యాంక్ దామరాయి	4.80
కొత్త ట్యాంక్ కొళ్లపట్టు	4.50
ముదురాల ట్యాంక్ కడపట్ర	4.60
కుదిరి హెచ్‌డబ్ల్యు ట్యాంక్	25.00
దొండ కాలువ	39.50
మంగానెల్లూరు ట్యాంక్	20.00
దామానెల్లూరు ట్యాంక్	40.00
అనిగిరి ట్యాంక్ బేరి పంట్రంగం	5.00
కాటేరి ట్యాంక్ బేరి పంట్రంగం	5.00
సిద్దమయ్య ట్యాంక్ కడపట్ర	5.00
కొత్త ట్యాంక్ రాగన్నపట్టెడ	5.00
పుచ్చకాలువ	10.00
పెరిమిటిపాడు ట్యాంక్	15.00
కాళంగి నది	9.90
వెలగల పన్నూరు ట్యాంక్	10.00
మంగళంపాడు ట్యాంక్	25.00
కుదిరి ట్యాంక్	25.00
నెర్రికాలువ	39.00

❖ మంజూరైన పనులు: 19
❖ మంజూరైన నిధులు: రూ.3.02 కోట్లు
❖ పూర్తి చేసిన పనులు: రెండు
❖ చెల్లించిన నగదు: రూ.35 లక్షలు

పనులు చేపట్టేందుకు ముందుకు రావడంలేదు

సూళ్లూరుపేట మండలంలో గుత్తేదారులు పనులు చేపట్టేందుకు ముందుకు రాలేదు. దీంతో పనులు నిలిచి పోయాయి త్వరలోనే టెండర్లు పిలిచి మరమ్మతులు చేపడతాం. రైతులకు చెరువులు అందుబాటులోకి తీసుకొస్తాం. - కస్తూరయ్య, డీఈ, ఇరిగేషన్

మేమున్నాం.. మీకు తోడుగా..

నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 88979 08890
వెంకటగిరి: 80085 73966
సమయం 10 AM TO 1 PM

నాయుడుపేట, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలో పేట ఎల్ఐసీ బ్యాంకు ఎదురు చిన్నమాల కాల్వ స్థలం ఆక్రమణకు గురవుతోంది. రెవెన్యూ, పుర అధికారులు చర్యలు తీసుకోవాలి. - ఎస్‌కేఆర్ కాలనీ వాసులు

సమాధానం: రెవెన్యూ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం. - ఫజుల్లా, కమిషనర్, నాయుడుపేట

నాయుడుపేట, న్యూస్‌టుడే: సమస్య: మండలంలో దిగువ చావాలి సమీపంలో అండర్‌పాస్ దగ్గర తాగునీటి పైపులైను దెబ్బతిని తాగునీరు కలుషితం అవుతోంది. - తిరుపతయ్య, సానికుడు

సమాధానం: దెబ్బతిన్న పైపులైను పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. - మనోజ్‌కుమార్, ఏఈ, పెళ్లకూరు

వెంకటగిరి, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని 16వ వార్డు తాజ్‌మహల్ సందులోని సైడు కాలువల్లో వ్యర్థాలు తొలగించి చాలారోజులైంది. ప్లాస్టిక్ కవర్లు, ఇతర వ్యర్థాలు ఉన్నాయి. గాలికి తిరిగి కాలువలోకి చేరుతున్నాయి. - రంగనాథం, వెంకటగిరి

సమాధానం: కాలువలో వ్యర్థాలను తొలగిస్తాం. కార్మికులకు తగు సూచనలు చేస్తాం. - రామారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, వెంకటగిరి

రహదారులకు మరమ్మతు

స్పందనకు స్పందన

వాకాడు, న్యూస్‌టుడే: మండలంలోని వాకాడు-దుగరాజపట్నం రహదారి, వాకాడు బైపాస్ రోడ్డు, బజారు వీధి, దుగరాజపట్నం గ్రామాల్లో గత కొంత కాలంగా రథ రోడ్లు అధ్వానంగా మారాయి. పలుమార్లు మేమున్నాం మీకు తోడుగాలో ఫిర్యాదులు నాలు ప్రచురించడంతో స్పందించిన రథ ఈఈ రామాంజనేయులు రోడ్లకు మరమ్మతులు చేపట్టారు. దీంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తొలగనున్నాయి.

రోటరీక్లబ్ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని వినతి

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట రోటరీక్లబ్ భవన నిర్మాణానికి ఐదు సెంట్లు భూమి కేటాయించాలని సోమవారం తిరుపతిలో డీఆర్వో నరసింహులుకు రోటరీ అధ్యక్షుడు నాగరాజు వినతి పత్రం అందించారు. క్లబ్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని కార్యాలయానికి స్థలం కేటాయించాలని కోరారు. సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయికి వినతి పత్రం అందజేశారు. రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, సభ్యులు హరి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నిధుల కొరతతో నిలిచిన భవనం

కురుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న పాఠశాల భవనం అసంపూర్తిగా దర్శనమిస్తోంది. భవనం పైకప్పు పెచ్చులు ఊడి ప్రమాద భరితంగా మారడంతో వైకాపా నాడు-నేడులో నిధులు మంజూరు చేసింది. అంతలో ప్రభుత్వం మారడంతో నిధులు కొరతతో పాఠశాల భవనం అసంపూర్తిగా నిలిచి పోయింది. అధికారులు స్పందించి పూర్తి చేయాల్సి ఉంది. - న్యూస్‌టుడే, ఓజిలి

అసంపూర్తి పనులతో అస్తవ్యస్తం

పెళ్లకూరులో మురుగునీటి కాల్వల నిర్మాణం అధ్వానంగా ఉంది. పీఎంఈజీపీ పథకంలో మురుగు నీటి కాల్వల నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరయ్యాయి. సక్రమంగా లైనింగ్ పనులు చేపట్టక పేతులు దులుపుకున్నారు. కాల్వల నిర్మాణానికి కొన్నిచోట్ల సీసీ రహదారులను ధ్వంసం చేశారు. వీటిని సరిచేయక వదిలేశారు. కొత్తగా నిర్మించిన కాల్వల నుంచి దిగువ వైపునకు వెళ్లేలా అనుసంధానం చేయకుండానే అసంపూర్తిగా ఎక్కడ మురుగు అక్కడే నిలుస్తోంది. ఎన్నికలాలనీలో అపరిశుభ్రత తాండవిస్తోంది. ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మనోజ్‌కుమార్ మాట్లాడుతూ గుత్తేదారుకి నోటీసులు ఇచ్చి సరిచేస్తామన్నారు. - న్యూస్‌టుడే, పెళ్లకూరు

ఆధార్‌కు వచ్చి ఇలా నిరీక్షించి

మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ కేంద్రానికి వచ్చే వ్యక్తులు ఆధార్ సరిచేసుకునేందుకు రోజంతా నిరీక్షించాల్సి వస్తోంది. సోమవారం కేంద్రానికి వచ్చిన వ్యక్తులు మధ్యాహ్నం భోజనం వెంట తెచ్చుకుని ఇలా ఆరు బయట చిన్న పిల్లలతో కలిసి భోజనం చేశారు. సకాలంలో ఆధార్ సరిచేసుకునే అవకాశం కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, నాయుడుపేట

ప్రశాంతంగా ఇంటర్ పరీక్ష

పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులు

సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే: సూళ్లూరుపేట పట్టణం పరిధిలో మూడు పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. సోమవారం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు మొదటి రోజు పరీక్ష ముగిసింది. మూడు పరీక్షా కేంద్రాల్లో జరిగిన పరీక్షలో ప్రథమ సంవత్సరం 78 విద్యార్థులకు 739 మంది హాజరయ్యారు. ● 143 మంది పరీక్షలకు హాజరు.. దొరవారిసత్రం, న్యూస్‌టుడే: స్థానిక బీసీ బాలుర గురుకుల పాఠశాల, మావిళ్లపాడు ఆదర్శ పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలల విద్యార్థులు 143 మంది సోమవారం ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరయ్యారు. ఆదర్శ పాఠశాల విద్యార్థులు సూళ్లూరుపేట పరీక్ష కేంద్రంలోనూ, మిగిలిన విద్యార్థులు నాయుడుపేట పరీక్ష కేంద్రంలో రాశారు. కేజీబీవీ విద్యార్థినులకు ప్రభుత్వం రవాణా సౌకర్యం కల్పించక పోవడంతో ఆటోల్లో పరీక్ష కేంద్రాలకు హాజరయ్యారు.

5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

ఓజిలి, న్యూస్‌టుడే: మండలంలోని ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో 2026, 2027 విద్యా సంవత్సరంలో ఐదో తరగతి ప్రవేశాలకు ఎస్టీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ గుణాసగరిసింగ్ తెలిపారు. రాష్ట్రంలోని 28 ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయాల్లో ఈ ప్రవేశాలు జరుగుతున్నాయన్నారు. అందులో భాగంగా ఓజిలి మండలం వెంకటాపురం కండ్రిగ గ్రామంలోని ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో బాలురకు 34, బాలికలకు 34సీట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉగాదికి టిడ్కో ఇళ్లను అందిస్తాం

టిడ్కో ఇళ్ల పనులను పరిశీలిస్తున్న కమిషనర్ ఫజులుల్లా, సిబ్బంది

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట పురపాలక సంఘం పరిధిలోని లబ్ధిదారులకు ఉగాదికి టిడ్కో గృహాలను అందిస్తామని కమిషనర్ ఫజులుల్లా తెలిపారు. స్థానిక 16 నెంబరు జాతీయ రహదారి ఆనుకుని బిరదవాడ వద్ద టిడ్కో ఇళ్ల పనులను సోమవారం కమిషనర్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. టిడ్కో గృహాల వద్ద కంపచెట్లను తొలగించి, వీధి దీపాలు వేస్తున్నామన్నారు. తాగునీటి వసతి పనులు పూర్తయ్యాయని, పారిశుద్ధ్య సమస్య లేకుండా చేస్తామన్నారు. 365, 430 చదరపు అడుగుల ఇళ్ల లబ్ధిదారులు నిర్ణయించిన నగదు చెల్లించాలన్నారు. రిజిస్ట్రేషన్లు జోరుగా జరుగుతున్నాయన్నారు. మౌలిక వసతుల కల్పన కొన్ని రోజుల్లో పూర్తి అవుతుందన్నారు.

వ్యవసాయానికి పది శాతం నిధులు కేటాయించాలి

తడ, న్యూస్‌టుడే: బడ్జెట్లో వ్యవసాయానికి, దాని అనుబంధ రంగాలకు పది శాతం నిధులు కేటాయించాలని జిల్లా రైతు సంఘం కార్యదర్శి సి.సుధాకర్‌రెడ్డి డిమాండు చేశారు. ఈ మేరకు స్థానిక తహసీల్దారు శరత్‌బాబుకు వినతి పత్రం అందించారు. అప్పుల్లో కూరుకు పోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో, అన్నదాత సుఖీభవ పథకం అమల్లో, రైతులకు పెట్టుబడి సాయంగా రూ.20వేలు అందిస్తామన్న హామీ అమల్లో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందన్నారు. సీపీఐ మండల కార్యదర్శి కుమార్, రైతు సంఘం జిల్లా సభ్యులు శేఖర్, రమేష్, పరమశివం, ఏడుమల్లె తదితరులు పాల్గొన్నారు.

'భూ పరిహారంలో తేడాలొస్తే ఆందోళన'

వాకాడు, న్యూస్‌టుడే: తూపిలిపాలెం వద్ద ఏర్పాటు చేస్తున్న దుగరాజపట్నం ఓడరేవు భూముల పరిహారంలో పేదలకు, పెద్దలకు మధ్య తేడాలు వస్తే ఆందోళన తప్పదని భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు పాపారెడ్డి పురుషోత్తంరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పసుపులేటి కోటేశ్వరరావు హెచ్చరించారు. సోమవారం పీజీఆర్ఎస్‌లో మండలంలోని పాతెటిపాలెంలో ప్రభుత్వ ఆక్రమణ, ఓడరేవు భూముల పరిహారంలో అవకతవకలకు పాల్పడవద్దని తహసీల్దార్ ఇక్బాల్‌కు వినతిపత్రం సమర్పించారు. మండల భాజపా మాజీ అధ్యక్షుడు వల్లిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాడిలో తిమ్మాజీకండ్రిగ ఆదర్శం

● పాల ఉత్పత్తితో ఆర్థిక పురోగతి

పశుగణాభివృద్ధిశాఖ డీడీ నుంచి బహుమతులు అందుకుంటున్న మహిళా రైతు

నాయుడుపేట, న్యూస్‌టుడే: మండలంలో తిమ్మాజీకండ్రిగ రైతులు పాడి పరిశ్రమ, లేగ దూడల పెంపకంలో స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. గ్రామంలో రైతులందరూ వ్యవసాయానికి అనుబంధంగా పశువులను పెంచుతూ లాభాలు పొందుతున్నారు. ఇక్కడి రైతులు ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించి రోజుకు ఎకరానికి 40 బస్తాల ధాన్యం దిగుబడి సాధిస్తారు. గతంలో ఈ గ్రామం జాతీయస్థాయిలో ఆదర్శ గ్రామంగా కూడా నిలిచింది. 70 వరకు పలుకుబడులతో మంచి ఆదాయం గడిస్తున్నారు.

లేగ దూడల పెంపకంలో..

లేగ దూడల పెంపకంలో పశుగణాభివృద్ధి శాఖ లెక్కల ప్రకారం ఈ గ్రామం ఆదర్శంగా ఉంది. స్థానిక రైతు అధికారుల సూచనల మేరకు పాడిపశువు పెంచి పట్టణ ప్రజలకు నాయుడుపేట పట్టణంలో విక్రయిస్తుంటారు. లీటరుకు రూ.60 నుంచి చేయించి జాగ్రత్తలు తీసుకుంటారు. క్రమంతప్పకుండా వ్యాక్సిన్లు వేయించడం, దూడలకు సన్నిపాలు వదలడంతో పశుసంతతి అభివృద్ధి చెందుతోంది. దూడలు పెంపకంలో ఆదర్శంగా నిలుస్తున్నందుకు ఏపీ పశుగణాభివృద్ధి శాఖ గ్రామంలో రైతులకు నాలుగు రోజులు క్రితం బహుమతులు ప్రదానం చేశారు. ... లకు కృత్రిమ గర్భధారణ

పాల దిగుబడి వివరాలు

గ్రామం: తిమ్మాజీకండ్రిగ
పాడి పశువులు: 300
పాల ఉత్పత్తి: 1500 లీటర్లు
రోజుకు రాబడి రూ.1.05లక్షలు

అంగన్‌వాడీల వేతనాలు పెంచాలి

ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

వెంకటగిరి, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో పని చేస్తున్న కార్యకర్తలు, ఆయాల వేతనాలు పెంచాలని సోమవారం ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెంగయ్య మాట్లాడుతూ 2014 నుంచి ఇప్పటి వరకు అంగన్‌వాడీల వేతనం, ఆహార నిధులు పెంచలేదన్నారు. పోషణ ట్రాకర్, ఈకేవైసీ, ఎఫ్‌ఆర్ఎస్ యాప్‌లతో అంగన్‌వాడీలపై వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు చేపడతామన్నారు. స్వరూపారాణి, ప్రసన్నలక్ష్మి, వరలక్ష్మి, రమ, నిర్మల, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి కుంభాభిషేక ఉత్సవాలు

నాయుడుపేట, న్యూస్‌టుడే: తుమ్మూరు సమీపంలోని శ్రీకోదండ రామాంజనేయస్వామి ఆలయ కుంభాభిషేక మహోత్సవ వేడుకలు మంగళవారం నుంచి మూడు రోజులు పాటు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి నవీన్‌కుమార్ తెలిపారు. మొదటి రోజున గణేష్‌పూజ పుణ్యాహవచనం, అంకురార్పణ, మండపారాధన, 25న దాన్యాధివాసం, గ్రామోత్సవం, 26న ఆలయశిఖర ప్రతిష్ఠ నిర్వహించనున్నట్లు తెలిపారు.

రేపు ప్రత్యేక విద్యుత్తు అదాలత్

బాలాయపల్లి, న్యూస్‌టుడే: ఈ నెల 25వ తేదీన స్థానిక విద్యుత్తు ఉపకేంద్రం వద్ద ప్రత్యేక విద్యుత్తు అదాలత్ నిర్వహిస్తున్నట్లు డిస్కం ఏఈ ఏడుకొండలు తెలిపారు. విద్యుత్తు అదాలత్ ఛైర్మన్, రిటైర్డ్ న్యాయమూర్తి శ్రీనివాస ఆంజనేయమూర్తి మరో ముగ్గురు సభ్యుల బృందం పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట డిస్కం ఈఈ శ్రీనివాసులు హాజరవుతున్నట్లు తెలిపారు. బాలాయపల్లి, డక్కిలి, వెంకటగిరి మండలాల వినియోగదారులు పాల్గొని సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు.

పాఠశాలకు ఆట స్థలాన్ని కేటాయించాలి

తహసీల్దారుకు వినతి పత్రాన్ని అందిస్తున్న ఎంపీపీ వెంకటేశ్వర్లు, జగదీష్, కోటిరెడ్డి

డక్కిలి, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు క్రీడామైదానాన్ని కేటాయించాలని ఎంపీపీ వెంకటేశ్వర్లు, జగదీష్, మండల తెదేపా అధ్యక్షుడు పోలంరెడ్డి కోటిరెడ్డి సోమవారం తహసీల్దారు శ్రీనివాసులుకు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రజా విజ్ఞప్తుల స్వీకరణలో భాగంగా పలు సమస్యలపై విజ్ఞాపనలు అందినట్లు తహసీల్దారు శ్రీనివాసులు తెలిపారు. అర్జీలపై క్షేత్ర స్థాయిలో వీఆర్వోలు పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

చెత్త నిల్వలు తొలగించాలి.. వెంకటగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని 14వ వార్డు పరిధిలోని బొగ్గులమిట్ట, దర్గాపురం, హనుమాన్ నగర్ ప్రాంతాల్లో చెత్త నిల్వలను సక్రమంగా తొలగించడం లేదని ఆ వార్డు కౌన్సిలర్ శంకరయ్య అన్నారు. సోమవారం సచివాలయంలో ప్రజావిజ్ఞప్తుల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వీధి దీపాల సక్రమంగా వెలగడం లేదని, పారిశుద్ధ్య పనుల సక్రమంగా చేపట్టడం లేదన్నారు. అన్న క్యాంటీన్లను పట్టణ ప్రధాన కేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరారు.

ఆర్టీసీలో అభివృద్ధి పనుల పరిశీలన

ఆర్టీసీ బస్టాండ్‌లో పనులు పరిశీలిస్తున్న ఇంజినీరింగ్ అధికారులు

వెంకటగిరి, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్టాండ్‌లో అభివృద్ధి పనులను తిరుపతికి చెందిన డీఈ లక్ష్మీనారాయణ సోమవారం పరిశీలించి పలు సూచనలు చేశారు. స్థానిక ప్రజాప్రతినిధి, ప్రయాణికుల కోరిక మేరకు బస్టాండ్‌ను ఆధునికీకరణ చేస్తున్నట్లు తెలిపారు. 37 ఏళ్ల కిందట నిర్మించిన బస్టాండ్‌లో కొంత మేర మార్పులు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే క్రమంలో పనులు ఆధునాతనంగా తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. పెచ్చులూడుతున్న పిల్లర్లను పరిశీలించి వాటిని పటిష్ఠ పరచాలన్నారు. బస్టాండ్‌లో పెరిగి వచ్చిన చెట్లు కొమ్మలను తొలగించాలని సూచించారు. ఆయన వెంట ఏఈ జీవన్ కోటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

తప్పుడు కేసులు పెట్టే నైజం వైకాపాదే

మాట్లాడుతున్న మాజీ ఏఎంసీ ఛైర్మన్ రాజేశ్వరరావు

వెంకటగిరి, న్యూస్‌టుడే: తప్పుడు కేసులు పెట్టే నైజం వైకాపాదేనని మాజీ ఏఎంసీ ఛైర్మన్ పెసల్లూరు రాజేశ్వరరావు అన్నారు. సోమవారం తెదేపా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. గతంలో శాంతియుతంగా నిరసన తెలిపితే ఎమ్మెల్యే సహా పలువురిపై అక్రమంగా తప్పుడు కేసులు పెట్టారన్నారు. తిరుమల లడ్డూ పై పక్కాగా ఆధారాలు లభించినా వైకాపా నేతలు ఎదురుదాడి చేస్తున్నారన్నారు. వైకాపా నేతల ఒత్తిడికి తలొగ్గిన అధికారులను నేడు జైలు పాలవుతున్నారని విమర్శించారు. 21 మంది పుర కౌన్సిలర్లు మారారని వైకాపా నేత రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. వారి బిల్లు మాజీ మంత్రి రాజ్యలక్ష్మి పాలనలో, గత వైకాపా పాలనలోనే దాదాపు 16 మందికి పైగా కౌన్సిలర్లు వైకాపాలోకి మారారన్నారు. తెదేపా పాలనలో కేసులు లేకుండా మారారన్నారు. ఇవేమీ తెలియనట్లు అర్థంలేని మాటలు మాట్లాడటం సరికాదన్నారు. వెంకటగిరి ఎమ్మెల్యే ఛైర్మన్ నేనీ నాయుడు మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా నిరసన ర్యాలీ చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి సోషల్ మీడియాలో పెట్టారన్నారు. కార్యక్రమంలో తెదేపా పట్టణాధ్యక్షుడు సత్యనారాయణ, కౌన్సిలర్ శేఖర్, నేతలు బాబు, గోపి తదితరులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణంతో తగ్గనున్న దూరం

పలు గ్రామాలకు ప్రయోజనం

దుప్పలవారికండ్రిగ వద్ద కాళంగి నదిపై నిర్మాణంలో ఉన్న వంతెన

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: మండలంలోని వెదురుపట్టు పంచాయతీ దుప్పలవారికండ్రిగ ఎస్టీ కాలనీ సమీపంలో ఉన్న కాళంగి నదిపై వంతెన నిర్మాణం వేగంగా సాగుతోంది. ఇది పూర్తైతే పలు గ్రామాలకు ప్రయోజనం చేకూరనుంది. చెన్నై కోల్‌కతా జాతీయ రహదారిపైకి చేరుకోవడానికి 20 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. దీంతో దొరవారిసత్రం, సూళ్లూరుపేట, బుచ్చినాయుడుకండ్రిగ, పెళ్లకూరు మండలాల్లోని పలు గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కానున్నాయి. ముఖ్యంగా తుంగ మడుగు, నరసాంబాపురం గ్రామాల ప్రజలు దొరవారిసత్రం వెళ్లాలంటే సూళ్లూరుపేట మీదుగా సుమారు 35 కి.మీ మేర ప్రయాణించి రావాల్సి వచ్చేది. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే 15 నిమిషాల్లోనే దొరవారిసత్రం మండల కేంద్రానికి చేరుకోవచ్చు. నాయుడుపేట రోడ్డుకు జాతీయ రహదారికి అనుసంధానం ఏర్పడుతుంది.

బ్రిడ్జి వివరాలు

పథకం పేరు: ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన

పనిపేరు: కాళంగి నదిపై 160 మీ పొడవున వంతెన నిర్మాణం

నిర్మాణ వ్యయం: రూ.12.3 కోట్లు

పనిపూర్తయ్యేది: మార్చి 2026

వీఆర్వోలకు పదోన్నతులు

చిట్టమూరు, న్యూస్‌టుడే: మండలంలో పని చేస్తున్న ముగ్గురు వీఆర్వోలకు ప్రభుత్వం పదోన్నతులు కల్పించినట్లు తహసీల్దార్ రమయ్య సోమవారం పేర్కొన్నారు. ఎల్లసిరి, ఈశ్వరవాక, యాకసిరి గ్రామాల వీఆర్వోలు కోటయ్య, వెంకటేశ్వర్లు, సుబ్రమణ్యంలను సీనియర్ సహాయకులుగా పదోన్నతి పొందినట్లు తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు అందాయన్నారు.

కరెంటోళ్ల నిర్లక్ష్యం.. రైతులకు శాపం

విద్యుత్తు తీగలను ఎత్తిపట్టుకున్న రైతన్న

దొరవారిసత్రం: రైతన్నల కష్టాలు కరెంటోళ్లకు పట్టడం లేదు. పొలాల్లో యమపాశాల్లా విద్యుత్తు తీగలు వేలాడుతున్నా పట్టించుకోవడం లేదు. స్తంభాలు కూలేందుకు సిద్ధంగా ఉన్నా సరిచేయడం లేదు. కొత్త కనెక్షన్ల కోసం దొంగలు ధ్వంసం చేస్తున్నా పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. దొరవారిసత్రం మండలంలోని వెదురుపట్టు సమీపంలోని వ్యవసాయ పొలాల్లో విద్యుత్తు తీగలు వేలాడుతుండటంతో పంట కోతలు జరిపేందుకు రైతులు అవస్థలు పడుతున్నారు. యంత్రాలకు తగలకుండా తీగలు ఎత్తిపట్టుకుంటున్నారు. విద్యుత్తు నియంత్రికలను దొంగలు ఎత్తుకుపోయినా వాటి వద్ద విద్యుత్తు తీగలు కిందకు కరంగా వేలాడుతున్నా వాటిని బాగు చేయలేదు. ఓ వైపు కూటమి ప్రభుత్వం విద్యుత్తు సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు 'కరెంటోళ్ల జనబాట' వంటి కార్యక్రమాలు చేపడుతున్నా సమస్యలు పరిష్కారం కావడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాల్సి ఉంది.

SSC మార్క్స్ మెమో పోయినది

ROSANURU HARI KRISHNA, S/o KRUSHNAIAH, ద్వారకపురం (గ్రా), నాయుడుపేట (మం.), తిరుపతి జిల్లా అనే నాకు సంబంధించిన SSC మార్క్స్ మెమో తేదీ 31.1.2026 నాయుడుపేట నుంచి మా ఇంటికి వెళ్ళుచుండగా పోయినది. కావున దొరికినవారు ఈ క్రింది నంబరును సంప్రదించి ఇచ్చిన యెడల తగిన పారితోషికం ఇవ్వబడును. కావున తెలియజేయడమైనది.

సెల్: 93984 27038

‘ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన’ నేడు

విశాఖపట్నంలోని ‘డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ హాల్, బుల్లయ్య కాలేజ్ పక్కన, రామా టాకీస్ వద్ద నిర్వహణ.

GGU
GODAVARI GLOBAL UNIVERSITY
RAJAMAHENDRAVARAM, A.P.
Call: 994 999 3483 | www.ggu.edu.in

ఈనాడు- విశాఖపట్నం: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ‘ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన’ నిర్వహిస్తోంది. ‘డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ హాల్, బుల్లయ్య కాలేజ్ పక్కన, రామా టాకీస్ దరి, విశాఖపట్నంలో మంగళవారం ఉదయం 9.30 గంటలకు ఈ మెగా సైన్స్ ఫెయిర్ ప్రారంభం కానుంది. విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని వివిధ పాఠశాలలకు చెందిన ఆరు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు తమ ప్రాజెక్టులతో పాల్గొననున్నారు. వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా విద్యార్థులను ప్రోత్సహించడం ‘ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన’ ముఖ్య ఉద్దేశం. సుమారు 100 ప్రాజెక్టులు ప్రదర్శించనున్నారు.

క్యూలైన్లలో అత్యవసర ద్వారాలుండాలి

సింహాచలం, న్యూస్‌టుడే: చందనోత్సవం సందర్భంగా అప్పన్న స్వామి నిజరూప దర్శనానికి వచ్చే భక్తులు క్యూలైన్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా సాగిపోయేలా ఏర్పాట్లు చేయాలని సింహాచలం దేవస్థానం ఈవో జె.వెంకటరావు ఆదేశించారు. సోమవారం సాయంత్రం గోపాలపట్నం సీఐ ఎల్.ఎస్.నాయుడు, ఏఈవో రమణమూర్తి, ఈఈ రాంబాబు, డీఈఈ రామరాజుతో కలిసి సింహగిరిపై క్యూలైన్ల ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో సమీక్షించారు. క్యూలైన్లు ప్రారంభమయ్యే ప్రాంతం, కొనసాగే మార్గాలు పరిశీలించారు. క్యూలైన్ల మధ్యలో అత్యవసర ద్వారాల ఏర్పాటు, భద్రతపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రతికూల వాతావరణం ఎదుర్కొంటూ ముందుకు

ఈజిప్టు తీరంలో ఐఎన్ఎస్ సుదర్శిని నౌక

సింధియా, న్యూస్‌టుడే: భారత నౌకాదళ సెయిలింగ్ ట్రైనింగ్ నౌక ‘ఐఎన్ఎస్ సుదర్శిని’ ఈజిప్టు నేవల్‌బేస్ సఫగాకు చేరినట్లు సోమవారం నేవీ వర్గాలు తెలిపాయి. ఈ నౌక లోకయాన్ యాత్రలో భాగంగా 16 రోజుల్లో 1832 నాటికల్ మైళ్ల దూరం ప్రయాణించినట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి. భారత నౌకాయానంలో ఇది మరో మైలురాయి అని అభివర్ణించాయి. ఈ సందర్భంగా అక్కడి నేవల్ బేస్ కమాండర్ రియర్ అడ్మిరల్ రమీఅహ్మద్ ఇస్మాయిల్ మహ్మద్ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికినట్లు వెల్లడించాయి. నౌకాయానంలో ప్రతికూల వాతావరణాన్ని సైతం ఎదుర్కొంటూ ఇది ముందుకు సాగుతోందని వివరించాయి. ఈ సందర్శనలో భాగంగా ఆ దేశ నేవీ అధికారి సుదర్శిని నౌక సీవోకు జ్ఞాపిక అందజేసినట్లు ఆ వర్గాలు తెలిపాయి.

మత్తు తలకెక్కి.. అతివేగంతో రోడ్డెక్కి

ప్రాణాలు పోతున్నా మారని తీరు...

ఈనాడు-విశాఖపట్నం: నగర రహదారులపై ఎక్కడో ఒకచోట నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. మత్తు, అతివేగం వల్ల నిండు ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. ద్విచక్ర వాహన చోదకులే ఎక్కువగా ప్రమాదాలబారిన పడుతున్నారు. అతివేగానికి, మద్యం మత్తుకు కళ్లెం వేసే తనిఖీలు ఇంకా సమర్థంగా నిర్వహించాల్సి ఉంది.

చీకట్లో గుర్తించక: పారిశ్రామిక ప్రాంతాలు, ఎన్ఏడీ కూడలి, తెలుగు తల్లి పైవంతెన, బీచ్ రోడ్డు, బీఆర్‌టీఎస్ మార్గాల్లో రాత్రి వేళల్లో పలువురు ద్విచక్ర వాహన చోదకులు అతివేగంగా నడుపుతున్నారు. బీచ్ రోడ్డులో నిర్మానుష్య ప్రదేశాల్లో మద్యం, గంజాయి తాగి గమ్యానికి చేరుకునే క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నారు.

ద్విచక్ర వాహన ప్రమాదాలు

సంవత్సరం	ప్రమాదాలు	మృతులు	క్షతగాత్రులు
2023	350	95	215
2024	295	130	265
2025	252	141	250

కాలనీల్లో కొన్నిచోట్ల వీధిదీపాలు లేక వేగ నిరోధకాలు, గుంతలు గుర్తించక అదుపుతప్పి పడిపోతున్నారు.





సిబ్బంది చేతివాటం?:

బ్రీత్ అనలైజర్స్‌తో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేసే కొందరు సిబ్బందే మద్యం మత్తులో ఉంటున్నారనే ఆరోపణలూ వస్తున్నాయి. మరికొందరు మద్యం తాగిన వారిని గుర్తించినా వదిలేసేందుకు డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు చర్చ సాగుతోంది. కొందరిపై ఇలా ఆరోపణలు రాగా... వాస్తవం తేలిన తరువాత కొందరిపై సీపీ చర్యలు తీసుకున్న ఉదంతాలున్నాయి. బీచ్ రోడ్డులో నిర్మానుష్య ప్రదేశాల్లో మద్యం తాగిన వారిని పట్టుకున్నా కొందరు సమీప దుకాణాల నెంబర్లకు మందుబాబులతో ఫోన్‌పే చేయించి వదిలేస్తున్నారు. గతేడాది డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో రూ.10.49 కోట్ల జరిమానా విధించారు.

డీఎస్ఎన్ఎల్‌యూలో ‘మధ్యవర్తిత్వం’పై పోటీలు

సబ్బవరం, న్యూస్‌టుడే: దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం (డీఎస్ఎన్ఎల్‌యూ)లో విస్-ప్రీ మూట్ 2వ ఎడిషన్ జరిగింది. విల్లెం సి. విస్ ఇంటర్నేషనల్ కమర్షియల్ ఆర్బిట్రేషన్ మూట్ (విస్ మూట్) అనేది అంతర్జాతీయ చట్టం. దాంతో పాటు మధ్యవర్తిత్వంపై దృష్టి సారించే న్యాయవిద్యార్థుల కోసం ప్రపంచంలో జరిగే ప్రధాన వార్షిక పోటీ ఆస్ట్రియాలోని వియన్నాలో నిర్వహిస్తారు. సన్నాహక పోటీల్లో భాగంగా మాదిరి కోర్టు (విస్-ప్రీ మూట్)ను డీఎస్ఎన్ఎల్‌యూలో చేపట్టారు. దేశంలోని ప్రముఖ లా యూనివర్సిటీల నుంచి 20జట్లు పాల్గొన్నాయి. ముగింపు కార్యక్రమానికి ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. మధ్యవర్తిత్వం సబ్జెక్టుతో డీఎస్ఎన్ఎల్‌యూ ఈ పోటీ నిర్వహించడం సముచిత నిర్ణయమన్నారు. న్యాయ విద్యార్థులు ఈ విషయంలో సాధన చేసి మధ్యవర్తుల లోటు తీర్చడానికి కృషి చేయాలన్నారు. మాదిరి కోర్టులో విజేతలకు జ్ఞాపికలు, ధ్రువపత్రాలు అందించారు. డీఎస్ఎన్ఎల్‌యూ ఉపకులపతి ప్రొఫెసర్ సూర్యప్రకాశరావు ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ డాక్టర్ విశ్వచంద్రనాథ్ మాదాసు పాల్గొన్నారు.

విజేతలకు జ్ఞాపికలు అందిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరినాథ్

కూడలిలో హడల్!!

దాదాపు వారం రోజుల క్రితం ఎండాడ కూడలిలో భారీ వాహనాలు ఢీకొన్న ఘటన ఉలిక్కిపడేలా చేసింది. మళ్లీ సోమవారం అదే తరహాలో ఓ కంటైనర్ వాహనం అదుపుతప్పి దూసుకుపోవడంతో స్థానికులు హడలిపోయారు. మధురవాడ నుంచి హనుమంతవాక వైపు కంటైనర్ వస్తున్న సమయంలో... కూడలిలో ఎండాడ వైపు మలుపు తిరుగుతున్న కారును డ్రైవర్ తప్పించబోయాడు. దీంతో సమీప కొండ వైపు కంటైనర్ దూసుకుపోయింది. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. రోడ్డుకు అడ్డంగా కంటైనర్ నిలిచిపోవడంతో దాదాపు అరగంట పాటు జాతీయ రహదారిపై వందలాది వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయాయి. ఆరిలోవ ఎస్సై ధర్మేంద్ర, సిబ్బంది వాహనాలు వెళ్లేలా చర్యలు తీసుకుని క్రమబద్ధీకరించారు. -న్యూస్‌టుడే, ఎండాడ

‘పది’ పరీక్షలకు పటిష్ఠ ఏర్పాట్లు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: మార్చిలో జరిగే పదో తరగతి పరీక్షలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ హరేంధిరప్రసాద్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. మార్చి 16 నుంచి ఏప్రిల్ ఒకటి వరకు మొత్తం 135 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయన్నారు. జిల్లాలో 30,633 మంది విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారన్నారు.

★ ఓపెన్ స్కూలు ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 2 నుంచి 13 వరకు జరుగుతాయన్నారు. 1,247 మంది హాజరవుతారన్నారు. ఓపెన్ స్కూల్ పదో తరగతి పరీక్షలు మార్చి 16 నుంచి 28 వరకు జరుగుతాయని, 1,141 మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. సమావేశంలో డీఆర్వో సత్తిబాబు, ఏడీసీపీ రాజ్‌కుమార్, డీఈఓ ప్రేమకుమార్, డీఎంహెచ్ఓ జగదీశ్వరరావు, విద్యుత్తుశాఖ ఈఈ లక్ష్మణరావు, సమాచార శాఖ డీడీ సదారావు తదితరులు పాల్గొన్నారు.

ఏడు రోడ్లు కదా.. అంతుతేలని కథ!

ఈనాడు, విశాఖపట్నం: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చేసరికి విశాఖ మహానగరాభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) నిర్మిస్తున్న ఏడు రహదారులు పూర్తవ్వాలి. జూన్ నాటికి గడువు విధించుకున్నారు. దీంతో భూసేకరణలో ఇబ్బందులున్నప్పటికీ...సేకరణ అయినంత వరకు పనులు త్వరత్వరగా చేసేస్తున్నారు.

★ జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యం
★ ఇప్పటికీ పూర్తికాని భూసేకరణ
★ ‘భోగాపురం’ అనుసంధానానికి ఆటంకాలెన్నో

1 తిమ్మాపురం-మారికవలస: మొత్తం ఏడు మార్గాల్లో... 6.30 కి.మీ.మేర, 30 మీటర్ల వెడల్పున ఈ రోడ్డు మాత్రమే పూర్తయింది.

2 అడివివరం-శొంఠ్యాం: 85 శాతం భూసేకరణ పూర్తయింది. అటవీశాఖ భూముల విషయంలో అనుమతులు రావాల్సి ఉంది. ఫిబ్రవరి నెలాఖరుకు ఆ సమస్య పరిష్కారం అవుతుందని భావిస్తున్నారు. దీంతో ముఖ్యమైనప్పటికీ..రోడ్డు నిర్మాణాల్లో వస్తోంది. చిక్కులు లేని చోట తారు రోడ్డు పనులు పూర్తి చేయడం గమనార్హం.

3 తాళ్లవలస-నేరెళ్లవలస: 87 శాతం భూసేకరణ పూర్తయింది. మిగిలినది నెలాఖరుకు కొలిక్కి రానుంది. నేరెళ్లవలస నుంచి చాలా వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించాల్సి వస్తోంది. కొన్ని చోట్ల కొండను తవ్వి పనులు చేస్తున్నారు.

4 బోయపాలెం-కాపులుప్పాడ: 30 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తున్నారు. భూసేకరణ 94 శాతం పూర్తయింది. పనులు కొంత జోరుగా జరుగుతున్నాయి. ఇంకా సగం నిర్మించాల్సి ఉంది.

విస్తరించిన అడివివరం- శొంఠ్యాం మార్గం

రోడ్డు	పొడవు (కి.మీ.)	పనులపురోగతి (శాతం)
అడివివరం-శొంఠ్యాం	8	35
తాళ్లవలస-నేరెళ్లవలస	3.83	39
బోయపాలెం-కాపులుప్పాడ	3.10	58
వేపగుంట-పినగాడి	8.10	15
వేపగుంట-జుత్తాడ	6.05	5
భీమిలి-దొరతోట	6.02	0
తిమ్మాపురం-మారికవలస	6.3	100

5 వేపగుంట-పినగాడి: 18 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తున్నారు. వీఎంఆర్‌డీఏ నిర్మిస్తున్న 3.20 కి.మీ. మేర భూసేకరణ 70 శాతం పూర్తవ్వగా పనులు నెమ్మదిగా సాగుతున్నాయి. జీవీఎంసీ చేపట్టాల్సిన 3.92 కి.మీ. భాగం అసలు ముందుకు కదలడం లేదు. భూసేకరణతో పాటు పనులు ప్రారంభించాలి.

6 వేపగుంట-జుత్తాడ: 70 శాతం భూసేకరణ జరిగింది. పనులు నత్తనడకన జరుగుతున్నాయి. జీవీఎంసీ ఆధ్వర్యంలో కొద్ది రోజుల కిందటే పనులు ప్రారంభించారు.

7 భీమిలి-దొరతోట: ప్రభుత్వం నుంచి ఇంకా కొన్ని అనుమతులు రావాల్సి ఉంది. ఈ పనులు ఎప్పుడు ప్రారంభిస్తారో తెలియదు.

మే నాటికి: ‘వీఎంఆర్‌డీఏ చేపట్టిన రోడ్లను ఎట్టిపరిస్థితుల్లో మే నాటికి పూర్తిచేస్తాం. ఇప్పటికే పనులు అన్ని చోట్ల యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి. పూర్తయిన రోడ్లకు ఒకే రోజు అన్నిచోట్ల బీటీ వేయించాలనే ఆలోచన ఉంది. అవసరమైన చోట క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నాం’ అని **వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్‌భరత్** పేర్కొన్నారు.

‘రత్నాచల్ ఎక్స్‌ప్రెస్’కు ఎల్‌హెచ్‌బీ బోగీలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: ప్రయాణికుల సౌకర్యార్థం మంగళవారం నుంచి విజయవాడ-విశాఖ మధ్య రాకపోకలు సాగించే రత్నాచల్ ఎక్స్‌ప్రెస్‌కు (12718/17) ఎల్‌హెచ్‌బీ బోగీలు అమర్చుతున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు.

★ మార్చి 1 నుంచి 23 వరకు సంబల్‌పుర్-నాందేడ్ (20809), మార్చి 2 నుంచి 24 వరకు నాందేడ్- సంబల్‌పుర్ (20810) రైళ్లకు 2 థర్డ్ ఏసీ, ఓ స్లీపర్ బోగీ జత చేయనున్నట్లు తెలిపారు.

★ మార్చి 4 నుంచి 25 వరకు సంబల్‌పుర్- ఈరోడ్ (08311), మార్చి 6 నుంచి 27 వరకు ఈరోడ్-సంబల్‌పుర్ (08312) రైళ్లకు 2 థర్డ్ ఏసీ, ఓ స్లీపర్ బోగీలను జత చేయనున్నట్లు తెలిపారు.

పని తీరు మార్చుకోకపోతే.. సెలవు పెట్టి వెళ్లండి

పట్టణ ప్రణాళిక అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్, డీఆర్వో సత్తిబాబు, జేసీ విద్యాధరి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పని తీరు మార్చుకోని అధికారులు సెలవు పెట్టి వెళ్లాలని, అంతేగాని ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను హెచ్చరించారు. సోమవారం ఆయన కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో జేసీ విద్యాధరి, డీఆర్వో సత్తిబాబు, అదనపు కమిషనర్ సత్యవేణి, ఇతర అధికారులతో కలిసి ప్రజా వినతులు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు 197 వినతులు అందజేశారు. జీవీఎంసీకి-84, పోలీసు-17, ఇతర శాఖలకు-96 విన్నపాలు వచ్చాయి. అనంతరం పట్టణ ప్రణాళిక విభాగంలో నిర్లక్ష్యంగా ఉంటున్న పది మంది అధికారులను కలెక్టరేట్‌కు పిలిపించి కలెక్టర్ గట్టిగా ప్రశ్నించారు. గతంలో రెండుసార్లు మెమోలు ఇచ్చినా.. పనితీరు ఎందుకు మార్చుకోలేదని ప్రశ్నించారు. ఇకనైనా నిర్ణీత గడువులోపు వినతులు పరిష్కరించాలన్నారు. ప్రతి వారం పురోగతి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

అమ్మినోళ్లకు డబ్బులు.. కొన్నోళ్లకు జబ్బులు!!

ఈనాడు, విశాఖపట్నం: తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో కల్తీ పాల ఘటన వణికిస్తోంది. ప్రాణాలు తీసేంత స్థాయిలో జరిగిన కల్తీ ఉదంతం కలకలం రేపుతోంది. ఈ నేపథ్యంలో మహానగరం విశాఖలో పరిస్థితి ఎలా ఉంది? అని ఎంతో మందిలో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇటీవల అధికారులు 40 చోట్ల తనిఖీలు చేసి ప్రమాణాలు పాటించని కొందరు విక్రేతలపై కేసులు నమోదు చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇళ్లు అద్దెకు తీసుకొని మోసపూరిత విధానాలతో కల్తీలకు పాల్పడి పాల ఉత్పత్తులు కృత్రిమంగా తయారు చేసే ముఠాలు నగరంలో ఉన్నట్లు గుర్తించారు.

ఇటీవల అధికారులు స్వాధీనం చేసుకున్న కల్తీ నెయ్యి ఉంచిన బకెట్లు

‘కల్తీ’తో మాయగాళ్ల ఇష్టారాజ్యం

రసాయనాలు కలిపి: పూర్ణ మార్కెట్ ప్రాంతంలో కల్తీ నెయ్యి తయారు చేస్తూ ఇటీవల కొందరు చిక్కారు. కొన్ని డబ్బాల్లో పాల పౌడర్‌ను వేసి వాటిల్లో పామాయిల్ నిల్వ చేస్తున్నారు. వీటికి ప్రమాదకర రసాయనాలు కలిపి ముద్దగా వచ్చిన పదార్థాన్ని వేడి చేసి డబ్బాల్లో వేసి సీలు ప్యాకింగ్‌తో నెయ్యి పేరుతో విక్రయానికి ఉంచారు. కర్ణాటక నుంచి వచ్చిన కొందరు ఇలా కల్తీకి పాల్పడు తున్నట్లు ఆహార భద్రతాధికారులు తనిఖీల్లో గుర్తించారు. భారీగా పామాయిల్ ప్యాకెట్లు, నిల్వ చేసిన ఇతర రసాయనాలు బయటపడ్డాయి. నమూనాలు ప్రయోగశాలకు పంపగా తయారు చేసిన పదార్థాలు సురక్షితం కాదని తేలింది. వారిపై కేసు నమోదు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే సదరు వ్యక్తులకు తాఖీదులు పంపారు.

మూడు జిల్లాల్లో తనిఖీలు: ‘తూర్పు గోదావరి జిల్లాలో చోటు చేసుకున్న కల్తీ పాల వ్యవహారంతో అప్రమత్తమయ్యాం. అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, విశాఖ జిల్లాల్లోని పాల సేకరణ కేంద్రాలు, నిల్వ పాయింట్ల నుంచి నమూనాలు సేకరించాలని తనిఖీ అధికారులను ఆదేశించాం. శుభ్రత, శాస్త్రీయ పద్ధతులు పాటిస్తున్నారా లేదా అనేది తనిఖీ చేస్తాం’ అని ఆహార భద్రత సహాయ తనిఖీ అధికారి కల్యాణచక్రవర్తి పేర్కొన్నారు

అప్రమత్తంగా ఉండాలి: గృహాలకు వచ్చే పాలను కల్తీ చేసే ప్రమాదం లేకపోలేదని ఆహార భద్రతాధికారులు హెచ్చరిస్తున్నారు. పాల పౌడర్లలో యూరియా, మరికొన్ని పదార్థాలు కలిపి స్వచ్ఛమైన పాలులా కనిపించేలా, అనుమానం రాకుండా ఉండేందుకు వాటికి నురుగు వచ్చేలా చేస్తారు. నగరంలో పాల కల్తీ కేసులు ఇటీవల నమోదవ్వనప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. రైతుల నుంచి కొందరు మధ్యవర్తులు కొనుగోలు చేసి ఇంటింటికీ సరఫరా చేసే సందర్భాలు, నిల్వ కేంద్రాల్లో ఈ రకమైన మోసాలకు పాల్పడే అవకాశం ఉందంటున్నారు. నగరంలో 85 శాతం మంది ప్యాకెట్ పాలే వినియోగిస్తున్నట్లు సమాచారం.

రాంగ్ నంబర్‌తో పరిచయమై.. డబ్బు కోసం హంతకుడై..

మహిళ హత్య కేసులో నిందితుడి అరెస్టు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: రాంగ్ నంబర్ ద్వారా పరిచయమై, తదుపరి మహిళకు దగ్గరై చివరకు డబ్బు, బంగారం కోసం ఆమెను హత్య చేసిన కేసులో నిందితుడు ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. ఈ ఘటనకు సంబంధించి డీసీపీ లతామాధురి ఆరిలోవ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం వెల్లడించిన వివరాలివి. విజయనగరం జిల్లా బొబ్బిలి కోనేరుగట్టుకు చెందిన వంజరాన శివగంగరాజు అలియాస్ టాటూ శివ బెట్టింగ్, వ్యసనాలకు బానిసై జులాయిగా తిరుగుతుండేవాడు. తండ్రి సింహాచలం మరణించగా తల్లి, భార్య ఇద్దరు పిల్లలున్నారు. విశాఖ నగరంలోని ఆరిలోవ ప్రాంతానికి చెందిన కాపు లక్ష్మి (45) రాంగ్‌కాల్ ద్వారా పరిచయమైంది. ఆమెకు సోషల్‌మీడియా ద్వారా మరింత దగ్గరయ్యాడు. లక్ష్మి చీటీలు నిర్వహిస్తూ, వడ్డీకి అప్పులిస్తుండేది. మాయమాటలు చెప్పి ఆమె నుంచి తరచూ అవసరాలకు డబ్బులు తీసుకునేవాడు. విషయం ఆమె భర్త, పిల్లలకు తెలియడంతో కట్టడి చేశారు. అప్పటికే శివ పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయాడు. ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేరని గ్రహించి ఈనెల 11న ఉదయం 10.30 గంటల సమయంలో లక్ష్మి వద్దకు వచ్చి తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నానంటూ డబ్బులు కావాలని కోరాడు. ఇప్పటికే చాలా డబ్బులు ఇచ్చానని చెప్పి ఆమె నిరాకరించింది. ఇంట్లో డబ్బులు ఉన్న విషయాన్ని గ్రహించి ఆమె గొంతు నులిమి ఊపిరాడకుండా చేశాడు. చనిపోయిందని నిర్ధారించుకున్నాక ఇంట్లో ఉన్న రూ. 5 లక్షలతో పాటు ఆమె ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలు తీసుకుని పరారయ్యాడు. మృతురాలి భర్త రమణ ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు ముందుగా దన్‌బాద్, అక్కడ నుంచి కాశీ, దిల్లీ తిరిగి దన్‌బాద్ మీదుగా తమిళనాడు పారిపోవాలని ప్రయత్నిస్తుండగా సెల్‌టవర్ల లొకేషన్ ఆధారంగా విశాఖ రైల్వే స్టేషన్‌లో పట్టుకున్నారు. నిందితుడి నుంచి నగదు, బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో ఇన్‌ఛార్జి క్రైం ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి, సీఐలు చక్రధర్, మల్లేశ్వరరావు, ఎస్సైలు భద్రరావు, హరికృష్ణ, రాందాసు పాల్గొన్నారు. నిందితుడ్ని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని సీపీ శంఖబ్రత బాగ్చీ అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ లతామాధురి

మార్చి 25న ఏయూ స్నాతకోత్సవం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం 91, 92 సంయుక్త స్నాతకోత్సవం మార్చి 25వ తేదీన నిర్వహించనున్నట్లు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు ప్రకటన విడుదల చేశారు. ఆరోజు ఉదయం 11 గంటలకు బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఈ స్నాతకోత్సవం జరుగుతుంది. గతంలో దరఖాస్తు చేసిన వారందరూ ఈ స్నాతకోత్సవంలో పట్టాలు అందుకోనున్నారు. పట్టాలను స్వీకరించే వారు ఉదయం 10 గంటలకు ప్రాంగణానికి చేరుకోవాలని సూచించారు.

‘ఇండో-పసిఫిక్’లో భారత్ పాత్ర కీలకం

తూర్పు నౌకాదళ ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ సంజయ్‌భల్లా

‘డిఫెన్స్ ప్రొడక్షన్ పవరింగ్ ఇండస్ట్రియల్ గ్రోత్’ నివేదికను విడుదల చేస్తున్న ఈఎన్‌సీ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్‌భల్లా, రాజీవ్‌సింగ్, పి.ఆర్.హరి, జి.సతీష్‌రెడ్డి, గౌతమ్‌నందా

మధురవాడ, సాగర్‌నగర్, న్యూస్‌టుడే: దేశ భద్రతను సుస్థిరం చేసేందుకు ఇండో పసిఫిక్ ప్రాంతంలో భారత శక్తి సామర్థ్యాల ప్రదర్శన ఎంతో ముఖ్యమని తూర్పు నౌకాదళ ప్రధానాధికారి, వైస్ అడ్మిరల్ సంజయ్‌భల్లా అన్నారు. సోమవారం విశాఖపట్నంలో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసీసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన ‘డిఫెన్స్ స్టార్టప్ అండ్ అటానమస్ సిస్టమ్స్ సమిట్’కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ‘స్వదేశీ ఉత్పత్తుల తయారీ.. రక్షణ రంగం ఆధునికీకరణకే కాకుండా దేశ వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తికి సైతం బాటలు వేస్తోంది. సాయుధ దళాలకు అవసరమైన సాంకేతికతను దేశీయంగా తయారు చేసుకోవడానికి ఇది సరైన సమయం. నౌకాదళం అభివృద్ధిలో ఎంఎస్ఎంఈలు కీలకంగా మారాయి. ప్రస్తుతం మనం వినియోగిస్తున్న చాలా నౌకలు, ఇతర వ్యవస్థల రూపకల్పనలో ఎంఎస్ఎంఈలు పాలుపంచుకున్నాయి’ అని వివరించారు. ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్, ఏపీ ప్రభుత్వ సలహాదారు, జాతీయ భద్రతా మండలి సభ్యుడు డాక్టర్ జి. సతీష్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశ రక్షణ రంగ ఉత్పాదక సామర్థ్యాన్ని పెంపొందించడంలో ఏపీ ప్రభుత్వం నైపుణ్యతను వివరించారు. స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలు వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఐసీసీ డైరెక్టర్ జనరల్ రాజీవ్‌సింగ్ మాట్లాడుతూ.. ‘ఆత్మనిర్భర్ భారత్’ ద్వారా రక్షణ ఉత్పత్తుల తయారీ రంగంలో దేశీయ సామర్థ్యాన్ని పెంచడానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం ‘డిఫెన్స్ ప్రొడక్షన్ పవరింగ్ ఇండస్ట్రియల్ గ్రోత్’ పేరుతో రూపొందించిన నాలెడ్జ్ రిపోర్టును అతిథులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ లిమిటెడ్ (జీఆర్ఎస్ఈ) సీఎండీ, రక్షణ, ఏరోస్పేస్ అండ్ స్పేస్ ఐసీసీ నేషనల్ ఎక్స్‌పర్ట్ కమిటీ విశ్రాంత ఛైర్మన్ కమోడోర్ పి.ఆర్.హరి, రక్షణ, ఏరోస్పేస్ విభాగం ఐసీసీ జాతీయ కమిటీ కో-ఛైర్మన్ కమాండర్ గౌతమ్‌నందా తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థి నాగదిలీప్‌ను వీల్‌ఛైర్‌లో తీసుకొస్తున్న కుటుంబ సభ్యులు, సిబ్బంది

మొదటి రోజు ప్రశాంతం

‘ఇంటర్ ప్రథమ’ పరీక్షలకు 98.47 శాతం హాజరు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు సోమవారం నుంచి పరీక్షలు ప్రారంభమయ్యాయి. తెలుగు, హిందీ, సంస్కృతం పరీక్షలు జరగగా సెట్-1 ప్రశ్నపత్రాలు అందజేశారు. జిల్లాలో 85 కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షల్లో 41,166 మంది విద్యార్థులకు 40,537 మంది(98.47శాతం) హాజరైనట్లు ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షకులు(ఆర్ఐఓ) పి.మురళీధర్ తెలిపారు. నగరంలోని పలు పరీక్ష కేంద్రాల్లో ఆర్ఐఓ తనిఖీ చేశారు. మద్దిలపాలెంలోని డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏవీఎన్ కళాశాలకు చెందిన దివ్యాంగ విద్యార్థి ఎస్.నాగదిలీప్ వీల్‌ఛైర్‌లో వచ్చి పరీక్ష రాశారు.

రంజాన్ వేళలు ఇఫ్తార్: మంగళవారం 6:05 గం॥లకు
సహరి: బుధవారం 5:01 గం॥లకు

‘డయల్ యువర్ సీఎండీ’కి అంతంతమాత్రమే స్పందన

13 జిల్లాల నుంచి 43 ఫిర్యాదులు రాక

గురుద్వారా, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారానికి ఈపీడీసీఎల్ సోమవారం గురుద్వారా దరి కార్పొరేట్ కార్యాలయంలో చేపట్టిన ‘డయల్ యువర్ సీఎండీ’ కార్యక్రమానికి స్పందన అంతంతమాత్రంగానే వచ్చింది. 13 జిల్లాల నుంచి కేవలం 43 మంది వినియోగదారులు సమస్యలను సీఎండీ పృథ్వీతేజ్ దృష్టికి తీసుకొచ్చారు. 13 జిల్లాల కార్యక్రమం అయినప్పటికీ ప్రచార లోపం కారణంగా ఆశించినంతగా స్పందన రావడం లేదని, కార్యక్రమ ఉద్దేశం క్షేత్రస్థాయికి చేరుకునేలా అవగాహన కల్పించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

(c) eenadu

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం-530001, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank.in

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/ తనఖాదారు/హామీదారుల నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు ''ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే'' ''అక్కడ ఏమి ఉన్నదో అదే'' మరియు ''అక్కడ ఏది ఉన్నా'' పద్ధతిలో తేది.13.03.2026 న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/ తనఖాదారు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది మరియు సమయం: 13-03-2026, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు

(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును.

1 ఋణగ్రహీత(లు): 1) M/s ఇన్ఫినిటి షిప్పింగ్ & ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం: 7-5-42, 1వ అంతస్తు, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఎదురుగా, పాండురంగాపురం, విశాఖపట్నం-530003. 2) శ్రీ నరవ అప్పారావు (డైరెక్టర్), తండ్రి: లేటు గురువులు, డి.నెం: 14-15-17/3, శ్రీ రామ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం. 4, గ్రౌండ్ ఫ్లోర్, గోఖలే రోడ్డు, మహారాణిపేట, విశాఖపట్నం-530002. 3) శ్రీ నరవ రాజశేఖర్ (డైరెక్టర్), తండ్రి: ఎన్ అప్పారావు, ఎమ్‌వివి ఎన్‌క్లేవ్, 1వ అంతస్తు, ఎల్ఐజి-4, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-530017. 4) శ్రీమతి నరవ అనురాధ (డైరెక్టర్), భర్త: నరవ అప్పారావు, శ్రీ రామ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం. 4, గ్రౌండ్ ఫ్లోర్, గోఖలే రోడ్డు, మహారాణిపేట, విశాఖపట్నం-530002. 5) శ్రీ పి ఆర్ జె శ్రీనివాస రాజు, తండ్రి: పి హరినాథ రాజు (డైరెక్టర్), డి.నెం: 49-54-23, గ్రీన్ పార్క్ కాలనీ, బి ఎస్ లేఅవుటు, సీతమ్మధార, విశాఖపట్నం-530013. 6) శ్రీమతి పి పి హేమ శ్రీదేవి (డైరెక్టర్), భర్త: పి ఆర్ జె శ్రీనివాస రాజు, డి.నెం: 49-54-23, గ్రీన్ పార్క్ కాలనీ, బి ఎస్ లేఅవుటు, సీతమ్మధార, విశాఖపట్నం-530013. 7) శ్రీమతి చిట్టూరి జానకీరామ్ (డైరెక్టర్), భర్త: సిహెచ్ ఎస్ ఆర్ ప్రసాద్, డి.నెం: 10-3-8/51, ఫ్లాట్ నెం 508, కైలాసమెట్ట, విశాఖపట్నం-530003. హామీదారులు: 1) శ్రీ నరవ అప్పారావు (హామీదారు), తండ్రి: లేటు గురువులు, డి.నెం: 14-15-17/3, శ్రీ రామ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం. 4, గ్రౌండ్ ఫ్లోర్, గోఖలే రోడ్డు, మహారాణిపేట, విశాఖపట్నం-530002. 2) శ్రీ నరవ రాజశేఖర్ (హామీదారు), తండ్రి: ఎన్ అప్పారావు, ఎమ్‌వివి ఎన్‌క్లేవ్, 1వ అంతస్తు, ఎల్ఐజి-4, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-530017. 3) శ్రీమతి నరవ అనురాధ (హామీదారు), భర్త: నరవ అప్పారావు, శ్రీ రామ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం. 4, గ్రౌండ్ ఫ్లోర్, గోఖలే రోడ్డు, మహారాణిపేట, విశాఖపట్నం-530002. 4) శ్రీ పి ఆర్ జె శ్రీనివాస రాజు (హామీదారు), తండ్రి: పి హరినాథ రాజు (డెరెక్టర్), డి.నెం: 49-54-23, గ్రీన్ పార్క్ కాలనీ, బి ఎస్ లేఅవుటు, సీతమ్మధార, విశాఖపట్నం-530013. 5) శ్రీమతి పి పి హేమ శ్రీదేవి (హామీదారు), భర్త: పి ఆర్ జె శ్రీనివాస రాజు, డి.నెం: 49-54-23, గ్రీన్ పార్క్ కాలనీ, బి ఎస్ లేఅవుటు, సీతమ్మధార, విశాఖపట్నం-530013. 6) శ్రీమతి చిట్టూరి జానకీరామ్ (హామీదారు), భర్త: సిహెచ్ ఎస్ ఆర్ ప్రసాద్, డి.నెం: 10-3-8/51, ఫ్లాట్ నెం 508, కైలాసమెట్ట, విశాఖపట్నం-530003. 7) శ్రీమతి నరవ సుధారాణి (హామీదారు), భర్త: యన్ రాజశేఖర్, ఎమ్‌వివి ఎన్‌క్లేవ్, 1వ అంతస్తు, ఎల్ఐజి-4, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం- 530017. 8) శ్రీ డి. వెంకట రామరాజు (తనఖాదారు/హామీదారు), తండ్రి: సూర్యనారాయణ, ఫ్లాట్ నెం. 2, డోర్ నెం: 7-5-42, పాండురంగాపురం, విశాఖపట్నం-530003. 9) శ్రీమతి డి. లక్ష్మీదేవి (తనఖాదారు/హామీదారు), భర్త: దంతులూరి వెంకట రామరాజు, ఫ్లాట్ నెం. 2, డోర్ నెం: 7-5-42, పాండురంగాపురం, విశాఖపట్నం-530003. 10) శ్రీ పేరిచర్ల హరినాథరాజు (తనఖాదారు/హామీదారు), తండ్రి: శ్రీ పి జోగిరాజు, డి.నెం: 49-54-23, గ్రీన్ పార్క్ కాలనీ, బి ఎస్ లేఅవుటు, సీతమ్మధార, విశాఖపట్నం-530013. 11) శ్రీమతి పేరిచర్ల వెంకట సుబ్బలక్ష్మీ (తనఖాదారు/హామీదారు), భర్త: పి హరినాథరాజు, డి.నెం: 49-54-23, గ్రీన్ పార్క్ కాలనీ, బి ఎస్ లేఅవుటు, సీతమ్మధార, విశాఖపట్నం-530013.

బకాయి మొత్తం: తేది. 31-12-2025 నాటికి బకాయి రూ.40,76,30,099.12 (అక్షరాల నలభై కోట్ల డెబ్బై ఆరు లక్షల ముప్పై వేల తొంభై తొమ్మిది రూపాయల పన్నెండు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1: భాగం-1 : విశాఖపట్నం జిల్లా, జివిఎంసి విశాఖపట్నం పరిధి, మధురవాడ యస్ఆర్ఓ., కొమ్మాది గ్రామం, సర్వే నెం. 53/5, పట్టా నెంలు. 192 & 193 లో శ్రీమతి పి పి హెచ్ శ్రీదేవి, భర్త: శ్రీ పేరిచర్ల రామజోగి శ్రీనివాసరాజు గారికి చెందిన ఎ. 0.455 సెంట్లు (2,202.20 చ॥గ॥) రెసిడెన్షియల్ ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: గలగాని సూరి బాబుకు చెందిన భూమి, పడమర: ఎ. భాగ్యలక్ష్మికి చెందిన భూమి, ఉత్తరం: ఎస్.నెం. 39/2 మెట్టు, దక్షిణం: పిఆర్‌జె శ్రీనివాసరాజు భూమి మరియు తరువాత కొత్తకోట వెంకటరావు ఆస్తి.

భాగం-2 : విశాఖపట్నం జిల్లా, జివిఎంసి విశాఖపట్నం పరిధి, మధురవాడ యస్ఆర్ఓ., కొమ్మాది గ్రామం, సర్వే నెం. 53/5, పట్టా నెంలు. 192 & 193 లో శ్రీ పేరిచర్ల రామజోగి శ్రీనివాసరాజు, తండ్రి : పి. హరినాథ రాజు గారికి చెందిన ఎ. 0.455 సెంట్లు (2,202.20 చ॥గ॥) ఖాళీ భూమి. హద్దులు: తూర్పు: గలగాని సూరి బాబుకు చెందిన భూమి, పడమర: ఎ. భాగ్యలక్ష్మికి చెందిన భూమి, ఉత్తరం: ఎస్.నెం. 39/2 లోని ఆ ఆస్తి తరువాత పి పి హెచ్ శ్రీదేవి గారి ఆస్తి, దక్షిణం: కొత్తకోట వెంకటరావు ఆస్తి. స్వాధీనత యొక్క స్వభావం : లాంఛనాత్మక

రిజర్వు ధర: రూ. 3,90,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 39,00,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 3,90,000/-

ఆస్తి నెం.2: భాగం-1: విశాఖపట్నం, భీమునిపట్నం యస్ఆర్ఓ మరియు మండలం, కాపులుప్పాడ గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం. 40/12 నందు శ్రీ పేరిచర్ల రామజోగి శ్రీనివాసరాజు గారికి చెందిన ఎ. 0.30 సెంట్లు లేదా 1452.00 చ॥గ॥ రెసిడెన్షియల్ ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: పిఆర్‌జె శ్రీనివాసరాజుకు చెందిన భూములు, పడమర: పిఆర్‌జె శ్రీనివాసరాజుకు చెందిన భూములు, ఉత్తరం: పిఆర్‌జె శ్రీనివాసరాజుకు చెందిన భూములు, దక్షిణం: నీటి కాలువ.

భాగం-2: విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం, కాపులుప్పాడ గ్రామం మరియు పంచాయితీ, (ఎస్.నెం.37/4లో ఎ.0.47 సెంట్లు, ఎస్.నెం.37/5లో ఎ.0.12 సెంట్లు, ఎస్.నెం.40/2లో ఎ.0.19 సెంట్లు, ఎస్.నెం.40/3లో ఎ.0.22 సెంట్లు, ఎస్.నెం. 40/8లో ఎ. 0.24 సెంట్లు, ఎస్.నెం. 40/11లో ఎ.0.26 సెంట్లు, ఎస్.నెం.40/12లో ఎ.0.24 ½ సెంట్లు మరియు ఎస్.నెం. 40/13లో ఎ. 0.11 ½ సెంట్లు) కలిపి మొత్తం ఎ. 1.86 సెంట్లు ఖాళీ స్థలం శ్రీ పేరిచర్ల రామజోగిశ్రీనివాసరాజు గారికి చెందినది. ఆస్తికి హద్దులు: తూర్పు: కాలువ, పడమర: శ్రీ ఎన్. వీరభాస్కరరాజు & రుద్రరాజు సాయికృష్ణరాజుకి చెందిన ఆస్తి, ఉత్తరం: ఎస్.నెం.37/2 లో భూమి, దక్షిణం: కాలువ తరువాత ఎ. 0.05 సెంట్లు శ్రీ పేరిచర్ల రామజోగిశ్రీనివాసరాజు గారికి చెందినది.

భాగం-3: విశాఖపట్నం, భీమునిపట్నం, కాపులుప్పాడ గ్రామం మరియు పంచాయితీ, ఎస్.నెం. 40/19 లోని ఎ.0.05 సెంట్లు మరియు ఎస్.నెం. 40/20 లోని ఎ.0.03 సెంట్లు కలిపి మొత్తం ఎ. 0.08 సెంట్లు ఖాళీ స్థలం శ్రీ పేరిచర్ల రామజోగి శ్రీనివాసరాజు గారికి చెందినది. ఆస్తి హద్దులు: తూర్పు: గోర్జే, పడమర: కాలువ, ఉత్తరం: కాలువ, దక్షిణం: సర్వేనెం. 41 లోని భూమి.

భాగం-4: విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం, కాపులుప్పాడ గ్రామం మరియు పంచాయితీ, ఎస్.నెం. 84/5లో 0.17 ½ సెంట్లు ఖాళీ స్థలం శ్రీ పేరిచర్ల రామజోగిశ్రీనివాసరాజు గారికి చెందినది. ఆస్తి హద్దులు: తూర్పు: ఇతరులకు గుడ్ల ఎర్రయ్య అమ్మిన భూమి, పడమర: గుడ్ల ఎర్రయ్య & వగైరా వారు ఇతరులకు అమ్మిన భూమి, ఉత్తరం: గుడ్ల పొల్లయ్య ఇతరులకు అమ్మిన భూమి, దక్షిణం: నీటి కాలువ. స్వాధీనత యొక్క స్వభావం : లాంఛనాత్మక

రిజర్వు ధర: రూ. 6,95,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 69,50,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 6,95,000/-

ఆస్తి నెం.3: భాగం-1: విశాఖపట్నం, ఆనందపురం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, భీమునిపట్నం మండలం, నిడిగట్టు గ్రామం & పంచాయతీ, పాత ఎస్.నెం. 20/1, క్రొత్త ఎస్.నెం. 20/1ఎఫ్, పట్టా నెం. 162, శ్రీమతి పి పి హెచ్ శ్రీదేవి, భర్త: పిఆర్‌జె శ్రీనివాసరాజుకు చెందిన ఎ. 0.82 సెంట్లు లేదా 3968.80 చ॥గ॥ ఖాళీ భూమి. ఆస్తికి హద్దులు: తూర్పు: ఎస్.నెం. 20/1 భాగంలో మిగిలిన భూమి, పడమర: పేరిచర్ల రామ జోగి శ్రీనివాసరాజుకు చెందిన ఆస్తి, ఉత్తరం: కొణతాల పైడిరాజు & ఇతరులకు చెందిన ఆస్తి, దక్షిణం: పిపిహెచ్ శ్రీదేవికి చెందిన ఆస్తి.

భాగం-2: విశాఖపట్నం జిల్లా, ఆనందపురం యస్ఆర్ఓ, భీమునిపట్నం మండలం, నిడిగట్టు గ్రామం మరియు పంచాయితీ, ఎస్.నెం. 20/1H (భాగం) నందు శ్రీమతి పి పి హెచ్ శ్రీదేవి భర్త: పిఆర్‌జె శ్రీనివాసరాజుకు చెందిన ఎ. 1.78 సెంట్లు లేదా 8615.20 చ॥గ॥ ఖాళీ భూమి. ఆస్తికి హద్దులు: తూర్పు: ఎస్. నెం. 20/1 H(భాగం)లో మిగిలిన భూమి, పడమర: ఎస్.నెం. 20/1G & 1Fలో భూమి, ఉత్తరం: ఎస్.నెం. 24లో భూమి, దక్షిణం: ఎస్.నెం. 20/1C లోని భూమి (పిఆర్‌జె శ్రీనివాసరాజు భూమి).

భాగం-3: విశాఖపట్నం, ఆనందపురం యస్ఆర్ఓ, భీమునిపట్నం మండలం, నిడిగట్టు గ్రామం & పంచాయతీ, పట్టా నెం. 162, ఎస్.నెం.20/1 నందు శ్రీ పేరిచర్ల రామ జోగి శ్రీనివాస రాజుకు చెందిన 1.68 ఎకరాలు లేదా 8131.20 చ॥గ॥ ఖాళీ భూమి. ఆస్తికి హద్దులు: తూర్పు: బుద్దల మంగవేణికి చెందిన భూమి, పడమర: బోర ఆదినారాయణకు చెందిన భూమి, ఉత్తరం: బోర సింహాద్రి & మద్దుల వెంకటేశ్వర్లుకు చెందిన సర్వే నెం.24లో భూమి, దక్షిణం: మామిడి ఆదినారాయణకు చెందిన భూమి.

భాగం-4: విశాఖపట్నం, ఆనందపురం యస్ఆర్ఓ, భీమునిపట్నం మండలం, నిడిగట్టు గ్రామం మరియు పంచాయితీ, ఎస్.నెం. 20/1 భాగం, పట్టా నెం. 162 నందు శ్రీ పేరిచర్ల రామ జోగి శ్రీనివాసరాజుకు చెందిన 1.05 ఎకరాలు లేదా 5082.00 చ॥గ॥ ఖాళీ భూమి. ఆస్తికి హద్దులు: తూర్పు: మద్దాల అచ్చియమ్మ ఇతరులకు విక్రయించిన మెట్ట భూమి, పడమర: గుజ్జా పెద అప్పయ్య ఇతరులకు విక్రయించిన మెట్ట భూమి, ప్రస్తుతం పి హరినాథ రాజు, ఉత్తరం: బోర రెడ్డి మరియు ఇతరులకు చెందిన మెట్టభూమి, దక్షిణం: బోర నూకన్న ఇతరులకు విక్రయించిన మెట్ట భూమి, మరియు నీలి నాగ సత్యనారాయణ మరియు పి ఉమామహేశ్వరి, మాణిక్యం.

భాగం-5: విశాఖపట్నం, ఆనందపురం యస్ఆర్ఓ పరిధి, భీమునిపట్నం మండలం, నిడిగట్టు గ్రామం మరియు పంచాయితీ, పట్టా నెం. 162, ఎస్.నెం.20/1B నందు శ్రీ పేరిచర్ల హరినాథరాజుకు చెందిన 0.24 ఎకరాలు లేదా 1161.60 చ॥గ॥ ఖాళీ స్థలం. ఆస్తికి హద్దులు: తూర్పు: గజ్జి రాములు ఇతరులకు విక్రయించారు (ప్రస్తుతం భూమి పిఆర్‌జెఎస్ రాజుకు చెందినది), పడమర: కొనుగోలుదారు మెట్టభూమి, ఉత్తరం: మద్దుల కుటుంబ సభ్యులు ఇతరులకు విక్రయించిన మెట్ట భూమి, దక్షిణం: చిలుకూరి శ్రీనివాసరావు మరియు ఇతరులకు చెందిన భూమి.

భాగం-6: విశాఖపట్నం జిల్లా, ఆనందపురం యస్ఆర్ఓ పరిధి, భీమునిపట్నం మండలం, నిడిగట్టు గ్రామం మరియు పంచాయితీ, పట్టా నెం.162, ఎస్.నెం. 20/1B నందు శ్రీ పేరిచర్ల హరినాథరాజుకు చెందిన ఎ. 0.80 సెంట్లు లేదా 3872.00 చ॥గ॥ ఖాళీ భూమి. ఆస్తికి హద్దులు: తూర్పు: సూరిశెట్టి నీరజ మెట్ట భూమి, పడమర: గెడ్డ, ఉత్తరం: మద్దుల కుటుంబ సభ్యులు పిఆర్‌జె శ్రీనివాస్‌కు విక్రయించిన మెట్ట భూమి, దక్షిణం: చిలుకూరి శ్రీనివాసరావు మరియు ఇతరులకు చెందిన మెట్ట భూమి.

భాగం-7: విశాఖపట్నం జిల్లా, ఆనందపురం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, భీమునిపట్నం మండలం, నిడిగట్టు గ్రామం & పంచాయితీ, ఖాతా నెం. 424, ఎస్.నెం.20-1A, శ్రీమతి పేరిచర్ల వెంకట సుబ్బలక్ష్మి, భర్త: హరినాథరాజుకు చెందిన 1.00 ఎకరా లేదా 4840.00 చ॥గ॥ ఖాళీ స్థలం. ఆస్తికి హద్దులు: తూర్పు: పిఆర్‌జె శ్రీనివాసరాజు చెందిన మెట్టభూమి, పడమర: నీటి కాలువ, ఉత్తరం: సర్వే నెం. 24 మెట్ట భూమి, దక్షిణం: మామిడి ఆదినారాయణ ఇతరులకు విక్రయించిన మెట్ట భూమి ప్రస్తుతం పి హరినాథ రాజు గారిది.

రిజర్వు ధర: రూ. 15,60,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,56,00,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 15,60,000/-

2 ఋణగ్రహీత(లు): 1) లేటు శ్రీ సంపతి సుబ్బ రామయ్య, డి నెం.2-24-11, LIG-B114, సెక్టార్-6, టెంపుల్ దగ్గర, MVP కాలనీ, విశాఖపట్నం-530017. 2) శ్రీమతి సంపతి అంజమ్మ, డి నెం.2-24-11, LIG-B114, సెక్టార్-6, టెంపుల్ దగ్గర, MVP కాలనీ, విశాఖపట్నం-530017. హామీదారు(లు) : 1) లేటు శ్రీ సంపతి సుబ్బ రామయ్య యొక్క చట్టపరమైన వారసుడు : శ్రీ సంపతి మధు సూధన్, తండ్రి : లేటు సంపతి సుబ్బ రామయ్య, డి నెం.2-24-11, LIG-B114, సెక్టార్-6, టెంపుల్ దగ్గర, MVP కాలనీ, విశాఖపట్నం-530017. 2) లేటు శ్రీ సంపతి సుబ్బ రామయ్య యొక్క చట్టపరమైన వారసులుగా శ్రీమతి సంపతి పద్మజ ప్రాతినిధ్యం వహిస్తున్నారు, తండ్రి : లేటు సంపతి సుబ్బ రామయ్య, డి నెం.2-24-11, LIG-B114, సెక్టార్-6, టెంపుల్ దగ్గర, MVP కాలనీ, విశాఖపట్నం-530017.

బకాయి మొత్తం: తేది. 31-12-2025 నాటికి బకాయి రూ.17,87,084.81 (అక్షరాల పదిహేడు లక్షల ఎనభై ఏడు వేల ఎనభై నాలుగు రూపాయల ఎనభై ఒక్క పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

(రిజిస్టర్ డాక్యుమెంట్ నెం.2708/1981 తేది.25.04.1981 ప్రకారం ఆస్తి శ్రీ సంపతి సుబ్బరామయ్య, తండ్రి : నరసయ్య గారికి చెందినది).

విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, పెదవాల్తేరు గ్రామం, MVP లేఅవుట్, సెక్టార్-6, సర్వే నెం.12 నందు విస్తీర్ణం 167 చ॥గ॥లు లేదా 139.62 చ॥మీ॥లు స్థలంలోని ఆర్‌సిసి ఇల్లు గ్రౌండ్ ఫ్లోర్ 900 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తు 900 చ॥అ॥లు, డోర్ నెం.2-24-11, మున్సిపల్ అసెస్‌మెంట్ నెం.35367, ఫ్లాట్ నెం. LIG B-114/6 తో కలదు. మొత్తం ఆస్తి హద్దులు: తూర్పు: ముప్పలవానిపాలెం లేఅవుట్ యొక్క LIG స్థలం నెం. B-115/6, దక్షిణం: 20 అడుగుల రోడ్డు, పడమర: LIG ముప్పలవానిపాలెం లేఅవుట్ యొక్క స్థలం నెం.B-113/6, ఉత్తరం: ముప్పలవానిపాలెం లేఅవుట్ యొక్క LIG స్థలం నెం.B-92/6. స్వాధీనత స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 1,19,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 11,90,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,19,000/-

3 ఋణగ్రహీతలు: 1) M/s. డెక్కన్ ఇస్పాట్ లిమిటెడ్ (ఋణగ్రహీత), రిజిష్టర్డు ఆఫీసు, 21, సిర్కర్ బై లేన్, సోనీ హౌస్, కలకత్తా-700007. 2) M/s. డెక్కన్ ఇస్పాట్ లిమిటెడ్ (ఋణగ్రహీత), లోకల్ ఆఫీస్: 3వ అంతస్తు, సత్య సూర్య కాంప్లెక్స్, ద్వారకానగర్, విశాఖపట్నం-530016. 3) శ్రీ అరికిరేవుల నారాయణ మూర్తి (డైరెక్టర్), డోర్ నెం. 4-46-1/2, మెయిన్ రోడ్డు, పెదవాల్తేరు కాలనీ, విశాఖపట్నం-530017. 4) శ్రీ అశోక్ కుమార్ జోషి (డైరెక్టర్), 73, డి బ్లాక్, బంగూర్ అవెన్యూ, కలకత్తా, పశ్చిమ బెంగాల్-700055. 5) శ్రీ సంజయ్ దాస్ (డైరెక్టర్), 139/2, ప్రతిభా స్కూల్, సబ్బవరం, విశాఖపట్నం-531035. కో-ఆబ్లికెంట్/హామీదారు/తనఖాదారు: 6) శ్రీ అరికిరేవుల నారాయణ మూర్తి, డోర్ నెం. 4-46-1/2, మెయిన్ రోడ్డు, పెదవాల్తేరు కాలనీ, విశాఖపట్నం-530017. 7) శ్రీ అశోక్ కుమార్ జోషి, 73, డి బ్లాక్, బంగూర్ అవెన్యూ, కలకత్తా, వెస్ట్ బెంగాల్-700055. 8) శ్రీ సంజయ్ దాస్, 139/2, ప్రతిభా స్కూల్, సబ్బవరం, విశాఖపట్నం-531035. 9) శ్రీ కపిల్ సేతి, ఎ, 393, సరితా విహార్, న్యూ ఢిల్లీ-110044. 10) M/s ట్రూవుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, డోర్ నెం. 9-19-56/3, 2వ అంతస్తు, సిబిఎమ్ కాంపౌండ్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003. 11) M/s డెక్కన్ వెనియర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ., అసకపల్లి గ్రామం, సబ్బవరం మండలం, విశాఖపట్నం-531035. 12) లేటు శ్రీ చిరంజీవి లాల్ అగర్వాల్ యొక్క చట్టబద్ధమైన వారసురాలు: శ్రీమతి సుశీలాదేవి అగర్వాల్, భర్త: లేటు చిరంజీవి లాల్ అగర్వాల్, డోర్ నెం: 4-69-27, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-530017. 13) లేటు శ్రీ చిరంజీవి లాల్ అగర్వాల్ యొక్క చట్టబద్ధమైన వారసులు: శ్రీ రాజీవ్ అగర్వాల్, తండ్రి: లేటు చిరంజీవి లాల్ అగర్వాల్, డోర్ నెం: 4-69-27, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-530017. (14) లేటు శ్రీ చిరంజీవి లాల్ అగర్వాల్ యొక్క చట్టబద్ధమైన వారసులు: శ్రీ సంజీవ్ అగర్వాల్, తండ్రి: లేటు చిరంజీవి లాల్ అగర్వాల్, డోర్ నెం: 4-69-27, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-530017.

బకాయి మొత్తం: తేది.31.12.2025 నాటికి బకాయి రూ.16,23,19,386.62/- (అక్షరాల పదహారు కోట్ల ఇరవై మూడు లక్షల పంతొమ్మిది వేల మూడు వందల ఎనభై ఆరు రూపాయల అరవై రెండు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరములు :

ఆస్తి నెం. 1: విశాఖపట్నం మున్సిపల్ పరిధి, ద్వారకానగర్ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, ద్వారకానగర్ ఏరియా, అల్లిపురం వార్డు, డోర్ నెం. 48-9-19, టియస్.నెం. 653 నుండి 683, విశాఖపట్నం హౌస్ బిల్డింగ్ సొసైటీ లేఅవుట్‌లో ఫ్లాట్ నెం. 264ఎ లో మొత్తం విస్తీర్ణం 1494 4/9 చ॥గ॥లు లేదా 1249.55 చ॥మీ॥ మరియు ఫ్లాట్ నెం. 269ఎ లో మొత్తం విస్తీర్ణం 1459 4/9 చ॥గ॥ లేదా 1220.28 చ॥మీ॥లు, మొత్తం 2953.88 చ॥గ॥ (2469.82 చ॥మీ॥లకు సమానం) విస్తీర్ణంలో నిర్మించబడిన "సత్య సూర్య కాంప్లెక్స్" బిల్డింగ్‌లోని కామన్ ఏరియాతో మూడవ అంతస్తులో (లెవల్ – 5 వద్ద) బిల్టప్ ఏరియా 942 చ॥అ॥లతో కమర్షియల్ స్పేస్ (ఆఫీస్ స్పేస్) M/s. డెక్కన్ వెనియర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి చెందినది. మొత్తం 2953.88 చ॥గ॥ల విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్ధేశ్యపు వాటా భూమి 28 చ॥గ॥ లేదా 23.41 చ॥మీ॥ల నందు కమర్షియల్ స్పేస్. స్థలానికి హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం. 265ఎ మరియు 268ఎ, పడమర: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: VIP రోడ్డు, ఉత్తరం: 40 అ॥ల వెడల్పు రోడ్డు. కమర్షియల్ ఆఫీస్ స్పేస్‌కు హద్దులు: తూర్పు: అమ్మకందారుని యొక్క ఆస్తి & వరండా, దక్షిణం: సెట్ బ్యాక్, పడమర: M/s డెక్కన్ వెనియర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఆస్తి, ఉత్తరం: M/s డెక్కన్ వెనియర్స్ ప్రైవేట్ లిమిటెడ్. (సేల్ డీడ్ నెం. 2273/2000 ప్రకారం M/s డెక్కన్ వెనియర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ పేరున గల ఆస్తి).

ఆస్తి నెం. 2: విశాఖపట్నం మున్సిపల్ పరిధి, ద్వారకానగర్ సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, ద్వారకానగర్ ఏరియా, అల్లిపురం వార్డు, డోర్ నెం. 48-9-19, టియస్.నెం. 653 నుండి 683, విశాఖపట్నం హౌస్ బిల్డింగ్ సొసైటీ లేఅవుట్‌లో ఫ్లాట్ నెం. 264ఎ లో మొత్తం విస్తీర్ణం 1494 4/9 చ॥గ॥లు లేదా 1249.55 చ॥మీ॥ మరియు ఫ్లాట్ నెం. 269ఎ లో మొత్తం విస్తీర్ణం 1459 4/9 చ॥గ॥ లేదా 1220.28 చ॥మీ॥లు, మొత్తం 2953.88 చ॥గ॥ (2469.82 చ॥మీ॥లకు సమానం) విస్తీర్ణంలో నిర్మించబడిన సత్య సూర్య కాంప్లెక్స్ బిల్డింగ్‌లోని కామన్ ఏరియాతో మూడవ అంతస్తులో (లెవల్ – 5 వద్ద) బిల్టప్ ఏరియా 995 చ॥అ॥లతో కమర్షియల్ స్పేస్ (ఆఫీస్ స్పేస్) M/s. డెక్కన్ వెనియర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి చెందినది. మొత్తం 2953.88 చ॥గ॥ల విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్ధేశ్యపు వాటా భూమి 29 చ॥గ॥ లేదా 24.24 చ॥మీ॥ల నందు కమర్షియల్ స్పేస్. స్థలానికి హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం. 265ఎ మరియు 268ఎ, పడమర: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: VIP రోడ్డు, ఉత్తరం: 40 అ॥ల వెడల్పు రోడ్డు. కమర్షియల్ ఆఫీస్ స్పేస్‌కు హద్దులు: తూర్పు: అమ్మకందారుని యొక్క ఆస్తి , దక్షిణం: సెట్ బ్యాక్, పడమర: సెట్ బ్యాక్, ఉత్తరం: అమ్మకందారుని యొక్క ఆస్తి. (సేల్ డీడ్ నెం. 2272/2000 ప్రకారం M/s డెక్కన్ వెనియర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ పేరున గల ఆస్తి).

ఆస్తి నెం. 3: విశాఖపట్నం మున్సిపల్ పరిధి, ద్వారకానగర్ సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, ద్వారకానగర్ ఏరియా, అల్లిపురం వార్డు, డోర్ నెం. 48-9-19, టియస్.నెం. 653 నుండి 683, విశాఖపట్నం హౌస్ బిల్డింగ్ సొసైటీ లేఅవుట్‌లో ఫ్లాట్ నెం. 264ఎ లో మొత్తం విస్తీర్ణం 1494 4/9 చ॥గ॥లు లేదా 1249.55 చ॥మీ॥ మరియు ఫ్లాట్ నెం. 269ఎ లో మొత్తం విస్తీర్ణం 1459 4/9 చ॥గ॥ లేదా 1220.28 చ॥మీ॥లు, మొత్తం 2953.88 చ॥గ॥ (2469.82 చ॥మీ॥లకు సమానం) విస్తీర్ణంలో నిర్మించబడిన సత్య సూర్య కాంప్లెక్స్ బిల్డింగ్‌లోని కామన్ ఏరియాతో మూడవ అంతస్తులో (లెవల్ – 5 వద్ద) బిల్టప్ ఏరియా 259 చ॥అ॥లతో కమర్షియల్ స్పేస్ (ఆఫీస్ స్పేస్) M/s. డెక్కన్ వెనియర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి చెందినది. మొత్తం 2953.88 చ॥గ॥ల విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్ధేశ్యపు వాటా భూమి 6.00 చ॥గ॥ లేదా 5.01 చ॥మీ॥ల నందు కమర్షియల్ స్పేస్. స్థలానికి హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం. 265ఎ మరియు 268ఎ, పడమర: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: VIP రోడ్డు, ఉత్తరం: 40 అ॥ల వెడల్పు రోడ్డు. కమర్షియల్ ఆఫీస్ స్పేస్‌కు హద్దులు: తూర్పు: అమ్మకందారుని యొక్క ఆస్తి, దక్షిణం: సెట్ బ్యాక్, పడమర: M/s. డెక్కన్ వెనియర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఉత్తరం: M/s. డెక్కన్ వెనియర్స్ ప్రైవేట్ లిమిటెడ్. మరియు 110 చ॥అ॥ల కారు పార్కింగ్ మరియు హద్దులు: తూర్పు: ఓపెన్, దక్షిణం: అమ్మకందారుని యొక్క పార్కింగ్ ప్రదేశం, పడమర: అమ్మకందారుని యొక్క పార్కింగ్ ప్రదేశం, ఉత్తరం: షాపు నెం.34. (సేల్ డీడ్ నెం. 2271/2000 ప్రకారం M/s డెక్కన్ వెనియర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ పేరున గల ఆస్తి).

అదనపు సమాచారం: మొత్తం 2953.88 చ॥గ॥ల విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్ధేశ్యపు వాటా 63 చ॥గ॥ విస్తీర్ణంతో ఆస్తి నెం.లు 1, 2 మరియు 3 లోని మొత్తం నిర్మాణపు ఏరియా 2,196 చ॥అ॥ల తో కమర్షియల్ ఆఫీస్ ఆస్తి. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 95,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 9,50,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 95,000/-

బిడ్‌ను సమర్పించే ముందు మరియు ఇ-వేలం అమ్మకపు ప్రక్రియలలో పాల్గొనే ముందు, వేలం అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్: https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్: https://www.unionbankofindia.bank.in/auction-property/view-auction-property.aspx లను పూర్తిగా పరిశీలించాలని బిడ్డర్లుకు సూచించడమైనది. ఆస్తిపై బ్యాంకుకు తెలిసిన మేరకు ఎటువంటి ఎన్‌కంబ్రెన్సెస్ లేవు. ఆసక్తి గల బిడ్డర్లు వేలం వివరాలు మరియు ఆస్తి తనిఖీకి సంబంధించిన వివరాలను తెలుసుకోవడానికి అధీకృత అధికారిని సంప్రదించవచ్చు. ఇమెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank.in, సంప్రదింపు ఫోన్ నంబర్: 9324517291

తేది : 24.02.2026, స్థలం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

'పోలీస్ కమిషనరేట్'లో 120 ఫిర్యాదులు స్వీకరణ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: నగర పోలీస్ కమిషనరేట్‌లో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు 120 ఫిర్యాదులు అందాయి. సీపీ శంఖబ్రతబాగ్చీ హాజరై బాధితులతో మాట్లాడి, భరోసా కల్పించారు. అనంతరం ఆయన వివిధ స్టేషన్ల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.

బాధితుల సమస్యలు తెలుసుకుంటున్న సీపీ శంఖబ్రతబాగ్చీ

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మహా విశాఖ నగర పాలక సంస్థకు వచ్చే ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించినా, ఒప్పించి వచ్చిన ఫిర్యాదు మళ్లీ వచ్చినా సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని కమిషనర్ కేతన్‌గార్గ్ హెచ్చరించారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించిన తర్వాత వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జెడ్సీలతో మాట్లాడారు. పీజీఆర్ఎస్‌లో మొత్తం 140 ఫిర్యాదులు రాగా, వాటిల్లో పరిపాలన విభాగానికి- 19, రెవెన్యూ-13, ప్రజారోగ్యం-5, ప్రణాళిక-72, ఇంజినీరింగ్-25, ఉద్యానవనం-4, యూసీడీ విభాగానికి-2 ఉన్నాయి.

వీసీలో పాల్గొన్న జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్, ఇతర అధికారులు

ఉత్సాహంగా జాతీయ స్థాయి వీల్‌చైర్ క్రికెట్ పోటీలు

సబ్బవరం, న్యూస్‌టుడే: 5వ జాతీయ స్థాయి వీల్‌చైర్ క్రికెట్ పోటీలు సోమవారం అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం గుల్లేపల్లిలోని ఓ ప్రైవేటు స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 26వ తేదీ వరకు జరగనున్న ఈ పోటీలకు ఆంధ్ర, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన వివిధ ప్రతిభావంతులైన (డిఫరెంట్ డిజేబుల్డ్) క్రీడాకారులు తరలి వచ్చారు. ఏపీ దివ్యాంగుల క్రికెట్ కౌన్సిల్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సంయుక్తంగా చేపట్టిన ఈ పోటీల ప్రారంభ కార్యక్రమానికి పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ ముఖ్య అతిథిగా హాజరై వీల్‌చైర్ క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ క్రికెట్ అసోసియేషన్ దివ్యాంగుల విభాగ క్రికెట్ కమిటీ ఛైర్మన్ సురవరపు సుబ్బారావు, దివ్యాంగుల క్రికెట్ కౌన్సిల్ సభ్యులు యడ్లపల్లి సూర్యనారాయణ కృషిని ప్రశంసించారు. ఏపీ దివ్యాంగ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ నోడల్ సంస్థ సభ్యులు సమకూర్చిన వీల్‌చైర్లను గండి బాబ్జీ నిర్వాహకులకు అందజేశారు. అనంతరం ఏపీ మెడికల్ హైయర్ కమిటీ సభ్యులు, డాక్టర్ బొడ్డేపల్లి రఘు ఈ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అవతార్ స్పోర్ట్స్ ఎండీ సీతాపో ఎం.వెంకటరమణ, శ్రీకాకుళం వీల్‌చైర్ క్రికెట్ సంఘం అధ్యక్షుడు జి.పి. నాయుడు, భువనేశ్వర్, తదితరులు పాల్గొన్నారు. ★ తొలిమ్యాచ్‌లో టాస్ గెలిచిన తెలంగాణ జట్టు బ్యాటింగ్ ఎంచుకొని 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 116 పరుగులు చేసింది. అనంతరం రెండో బ్యాటింగ్‌కు దిగిన ఆంధ్ర జట్టు 16.2 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి విజయం సాధించింది. ఏపీ క్రీడాకారుడు అప్పలరాజు మ్యాన్ ఆఫ్ ద ప్లేయర్‌గా ఎంపికయ్యాడు. ★ రెండో మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఒడిశా 9.3 ఓవర్లలో 12 పరుగులు చేసి ఆల్‌అవుట్ అయింది. ఛత్తీస్‌గఢ్ జట్టు 1.5 ఓవర్లకు 13 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. కిశోర్ మ్యాన్ ఆఫ్ ద ప్లేయర్ దక్కించుకున్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న గండి బాబ్జీ

నగర మార్కెట్లోకి ఈ-విటారా ఎలక్ట్రిక్ కారు

పెదవాల్తేరు, ఏయూ ప్రాంగణం(సిరిపురం), న్యూస్‌టుడే: విశాఖ నగర మార్కెట్లోకి మారుతి ఈ-విటారా ఎలక్ట్రిక్ కారును అందుబాటులోకి తీసుకొచ్చారు. సిరిపురం కూడలి దరి దసపల్లా హిల్స్ నెక్సా షోరూం వరుణ్ మోటార్స్‌లో సోమవారం ఈ-విటారా కారును యూనియన్ బ్యాంకు డీజీఎం జె.సింహాచలం, మారుతి ఏరియా మేనేజర్ సర్కార్, వరుణ్ నెక్సా హెడ్ ఆబ్స్‌ఖాన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రీమియం డిజైన్, అధునాతన ఎలక్ట్రిక్ సాంకేతికత, పర్యావరణ అనుకూల పనితీరుతో వినియోగదారులను ఈ-విటారా ఆకట్టుకుంటుందని షోరూం ప్రతినిధులు తెలిపారు.

ఈ-విటారా ఎలక్ట్రిక్ కారు ఆవిష్కరణలో పాల్గొన్న యూనియన్ బ్యాంకు డీజీఎం జె.సింహాచలం, మారుతి ఏరియా మేనేజర్ సర్కార్, వరుణ్ నెక్సా హెడ్ ఆబ్స్ ఖాన్ తదితరులు

త్వరితగతిన గృహ నిర్మాణాలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: జిల్లాలో టిడ్కో గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని టిడ్కో (టౌన్‌షిప్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) మేనేజింగ్ డైరెక్టర్ బి.సునీల్ కుమార్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. మొత్తం 16 లేఅవుట్లలో 7,344 గృహాలు లబ్ధిదారులకు అందాయని, మిగిలిన లేఅవుట్లో నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. బ్యాంకు లింకేజీ సమస్యలు ఉంటే పరిష్కరించాలని యూసీడీ సిబ్బందిని ఆదేశించారు. ఉగాది నాటికి ఇళ్లు పూర్తి చేసి, లబ్ధిదారులకు అందించే ఏర్పాట్లు చేయాలన్నారు. కమిషనర్ కేతన్‌గార్గ్, అదనపు కమిషనర్ సత్యవేణి, గృహ నిర్మాణశాఖ ఇంజినీర్లు, వివిధ జోన్ల జెడ్సీలు పాల్గొన్నారు.

PILES
New Treatment without Operation. I.R.C / Surgery
Dr. A. SIVAJI, MS
ANNAPOORNA HOSPITAL
Dwarakanagr, Vizag-16.
E.H.S / Health Cards Accepted
Ph: 7901502248

యూసీసీ క్రికెట్ పోటీలు ప్రారంభం

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే: విశాఖ రైల్వే స్టేడియంలో సోమవారం యునైటెడ్ క్రికెట్ క్లబ్ (యూసీసీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఆంధ్ర క్రికెట్ సంఘం మాజీ ఉపాధ్యక్షుడు ప్రశాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... టోర్నీలో పాల్గొనే క్రీడాకారులు ప్రతిభ చూపి, గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో యూసీసీ అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్.వి. ఆర్.మూర్తి, వై.వెంకటేష్, నిర్వాహక కమిటీ అధ్యక్షుడు పి.సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ★ తొలి మ్యాచ్‌లో కేవలర్స్ సీసీ జట్టు 209 పరుగులతో విక్టోరియా సీసీ జట్టుపై గెలుపొందింది. కేవలర్స్ జట్టు 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 263 పరుగులు చేసింది. జట్టులో మునీమ్మద 76, డి.వి.ఎస్.శ్రీరామ్ 60, కె.ఎస్.ఎస్.జయంత్ 55 పరుగులు చేశారు. అనంతరం విక్టోరియా జట్టు 60 పరుగులకు ఆలౌటైంది. ★ రెండో మ్యాచ్‌లో వైజాగ్ కోల్ట్స్ జట్టు 17 పరుగుల తేడాతో గాజువాక గ్రీన్స్ జట్టుపై గెలుపొందింది. వైజాగ్ కోల్ట్స్ జట్టు 20 ఓవర్లలో 240 పరుగులు చేసింది. ఎం. యువన్ 77, ఎస్.ఏ.రాహుల్ 47 పరుగులు చేశారు. గాజువాక గ్రీన్స్ జట్టు 20 ఓవర్లలో 223 పరుగులే చేసింది.

ప్రారంభోత్సవానికి హాజరైన ఏసీఏ మాజీ ఉపాధ్యక్షుడు ప్రశాంత్, యూసీసీ అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్.వి.ఆర్.మూర్తి, వై.వెంకటేష్,తదితరులు

'చదరంగం' విజేతలకు ట్రోఫీలు అందజేత

సాగరనగర్, న్యూస్‌టుడే: అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయూ) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ వర్సిటీ వేదికగా మూడు రోజుల పాటు జరిగిన దక్షిణ మండల (సౌత్ జోన్) అంతర విశ్వవిద్యాలయాల మహిళల చదరంగం (చెస్) పోటీలు సోమవారంతో ముగిశాయి. దక్షిణ భారతదేశంలోని 80 యూనివర్సిటీల జట్లు తలపడగా తమిళనాడు విశ్వవిద్యాలయాల జట్లు విజేతగా నిలిచాయి. యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్, ఎస్ఆర్ఎమ్, భారతీయార్, పెరియార్ వర్సిటీల జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ, నాలుగో స్థానాలను కైవసం చేసుకున్నాయి. గీతం ప్రొ-వీసీ ప్రొఫెసర్ వై.గౌతమ్ రావు, క్యాంపస్ లైఫ్ అసోసియేట్ డీన్ అరుణ్‌కార్తిక్, లక్ష్మీభాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డీన్ (గ్వాలియర్) కృష్ణకాంత్ సాహు విజేతలకు ట్రోఫీలు, బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు. గీతం క్రీడా విభాగం డిప్యూటీ డైరెక్టర్ జి.శ్రీనివాస్, మేనేజర్ కె.తపస్వి, జీవీ కుమార్, ప్రసాద్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో గీతం క్రీడా విభాగాధికారులు

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	120	110
లైవ్	147	130
డ్రెస్డ్	213	230
స్కిన్‌లెస్	243	240

పబ్లిక్ నోటీసు

ఇందుమూలంగా అందరికీ తెలియజేయడం ఏమనగా విజయనగరం టౌన్ షిరిడి నగర్, తోటపాలెం కాపురస్తులు కరణం లేట్ పైడితల్లి గారి కుమారుడు కరణం శివరామకృష్ణగారు విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం టౌన్ లాసన్స్ బే కాలనీకు చెందిన ప్రస్తుతము చైతన్యనగర్, మద్దిలపాలెంలో నివాసము ఉంటున్న బుడ్డిగ లేట్ లక్ష్మణమూర్తి గారి భార్య అయిన లేట్ జయలక్ష్మి, యితని సంతానము అయిన బుడ్డిగ మాధవ శ్రీనివాసరావు మరియు బుడ్డిగ కవితల నుండి ఈ నోటీసు షెడ్యూల్ ఆస్తిని కొనుగోలు చేయు నిమిత్తము తేదీ .05-12-2019 న ఒక క్రయ పురోణి మరియు తేదీ 01-08-2021 న ఒక క్రయ పురోణి వ్రాయించుకొని వున్నారు. ఈ విషయమై విశాఖపట్నం నాల్గవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో O.S. 242/2022 నెంబరు దావా పెండింగులో వున్నది. రెండవ పురోణి విషయమై నా క్లయింట్ బుడ్డిగ లేట్ లక్ష్మణమూర్తి గారి సంతానము అయిన బుడ్డిగ మాధవ శ్రీనివాసరావు మరియు బుడ్డిగ కవిత లకు తేదీ 20-02-2026 న లీగల్ నోటీసు జారీ చేసి వున్నారు. ఐతే పై వ్యక్తులు ఈ విషయాలను దాచి పెట్టి నా క్లయింట్‌కు నష్టము కలిగించే ఉద్దేశ్యముతో నోటీసు షెడ్యూల్ ఆస్తిని ఇతరులకు అమ్మడానికి ప్రయత్నం చేయుచున్నట్లు తెలియవచ్చినది. ఈ ఆస్తిని కొనుగోలు చేయడానికి నా క్లయింట్ పూర్తి హక్కులు కలిగి వున్నారు. కావున నా క్లయింట్ హక్కులకు భంగము కలిగించే విధముగా ఎవరైనను ఈ ఆస్తిపై ఎటువంటి లావాదేవీలు జరిపినను అందుకు వారు నష్టపోవుదురు అని మరియు అటువంటి లావాదేవీలు నా క్లయింట్ హక్కులను బంధించ లేవని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూల్

జిల్లా: విశాఖపట్నం టౌన్: విశాఖపట్నం ఏరియా: లాసన్స్ బే కాలనీ (శాంతి ఆశ్రమం దగ్గర) సర్వే నెంబర్ : 49/2సి లో 700 చదరపు గజములు తేదీ. 05-12-2019 గల మొదటి పురోణి ద్వారా మరియు 702 చదరపు గజములు తేదీ. 01-08-2021 గల రెండవ పురోణి ద్వారా పొందడమైనది.

తేది. 23-02-2026 విజయనగరం

షేక్ రహీమ్,ఎం.ఏ. ఎం.ఎల్
న్యాయవాది
ఆబాద్ వీధి, విజయనగరం, ఫోన్ : 9440540386

ఏపీ పీజీఈసెట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష (ఏపీపీజీఈసెట్-2026)కు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా మార్చి 6వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవచ్చునని సెట్ కన్వీనర్ ఆచార్య పి.మల్లికార్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 28, 29, 30 తేదీల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎంటెక్, ఎం.ఫార్మసీ, ఫార్మా-డిలో ప్రవేశాల కోసం రాష్ట్రంలో 13 కేంద్రాల్లో ఈ పరీక్ష జరుగుతుందని తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఎక్కడ ఉన్నా ఏసంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. 50లక్షలులోపు, అయోధ్య కోఆపరేటివ్ బ్యాంక్. ✆ 93969 99669.

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ 'మం' గోవిందాపురం రోడ్డు హైవేకి 1/2km తారురోడ్డు ఫేసింగ్ 8 & 3.1/2 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకుకలదు. ✆ 9440255187.

PLOT FOR SALE

KOTHAVALASA

కొత్తవలస-రాయపూర్ హైవేకి1KMలో 516E పెందుర్తి-అరకు రానున్న హైవేకి 2KMలో VMRDA PLOTS గజం: 12వేలు. 7416862947, 9182857713

TO LET

WANTED

GENERAL

RK బీచ్‌రోడ్డుకు దగ్గరగా 2BHK (or) 3BHK Full Furnished House required 3Months ఇల్లు అద్దెకు కావలెను. ✆ 9848299619.

JOBS

FIRST TIME IN VIZAG
GOLDEN OPPORTUNITY
India's leadings MNC Company inviting
All Gazetted Officers, BANKERS, NRI's, STEEL PLANT VRS & State | Central RETIRED Employees
FIXED SALARY + INCOME Upto 12 LAKHS
PENSION FACILITY
Family Medical Benefit
Please Contact for Details 92484 31540
ROOPA HR Manager
D.No. 48-14-92, Near Ramatalkies Road Vizag-530013

WANTED MARKETING EXECUTIVES
Interview Timings: 10 AM to 6 PM
THURSDAY 26-02-2026
HARI HARA ENGINEERING
UPVC & ALUMINIUM DOORS & WINDOWS
Autonagar, Visakhapatnam
9885842255, 8977712462

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే మొదటినెల 5వేలు కమీషన్. వర్కర్స్ జీ:15K, ప్రీవసతి,ఫుడ్. 8121541212

ఉద్యోగ అవకాశం (పదవీ విరమణ చేయువారికి) ప్రముఖ అగ్రగామి సంస్థలో ఈక్రింది అర్హత కలిగిన వారికి వైజాగ్ మా బ్రాంచీలయందు ఉద్యోగావకాశం కల్పించబడును. అర్హత: 1. ప్రభుత్వ & ప్రైవేట్ సంస్థల్లో పదవీ విరమణ చేయువారు (స్త్రీ/పు) 2. వర్క్‌ఫ్రం హోం, పార్ట్‌టైమ్ జాబ్ చేయు ఆసక్తి కలవారు షిఫ్ట్ డ్యూటీస్ వారికి కూడా అవకాశం. నెలకు ప్యాకేజ్ : 70 వేల రూ॥ నుండి లక్షా యాభై వేల వరకు. గత అనుభవాన్ని, అర్హతను పరిగణనలోనికి తీసుకొని తగు ఉద్యోగం, ప్యాకేజ్ ఇంటర్వ్యూ సమయంలో నిర్ణయించబడును. వెంటనే నియామకం కల్పించబడును. ఇంటర్వ్యూ: ఫిబ్రవరి 24, 25. ✆ 9290060887, 9177296835.

ఫ్రీ ల్యాబ్ టెక్నీషియన్ కోచింగ్‌తో జాబ్, ఏజ్18-35, ఇంటర్‌సైన్స్‌తో, 900 గం। మెడికల్ కోచింగ్ వైజాగ్‌లో స్టైపెండ్, Govt. ఫ్రీ సర్టిఫికెట్ 8074699673

SECURITY GUARDS

సెక్యూరిటీగార్డ్స్ :- మధురవాడ ఏరియాలో చేయుటకు గార్డ్స్ కావలెను. 8 గం॥ డ్యూటీ, వ: 25-45, 10th, మంచి జీతం, ✆ 9440387815, 0891-2721672

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్
స్క్రీన్-1:
హే బలవంత్
స్క్రీన్-2:
ఆల్ఫా

పెందుర్తి

నేడు ఏయూలో 'హెల్మెట్ ఫర్ లైఫ్' ర్యాలీ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ప్రజలకు శిరస్త్రాణం ప్రాధాన్యతను తెలియజేస్తూ ఆంధ్ర విశ్వవిద్యాలయం సామాజిక బాధ్యతగా 'హెల్మెట్ ఫర్ లైఫ్' ద్విచక్రవాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య హరినాథ్ తెలిపారు. ఏయూ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. మంగళవారం ఉదయం 11 గంటలకు ఏయూ పరిపాలనా భవనం నుంచి ర్యాలీ ప్రారంభించి సిరిపురం కూడలి, రేడియో కేంద్రం, ఆర్‌కే బీచ్ మీదుగా ఏయూ కన్వెన్షన్ సెంటర్ వరకు సాగుతుందన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

పరవాడ, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని లంకెలపాలెం హైస్కూల్ హెచ్ఎం రౌతు నాగేశ్వరరావు అన్నారు. పాఠశాలలో సోమవారం దాతల సహకారంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్య నివారణకు పెద్దఎత్తున మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. పాఠశాలను పచ్చదనంతో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మొక్కలు అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, పీఎంసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: సమస్య: బంటాకాలనీలోని కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. -వెంకటరావు, రామారావు, స్థానికులు. ✓: వెంటనే పరిశీలించి శుభ్రత చర్యలు చేపడతాం. -ప్రసాదరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ-భరణికం మార్గంలో వీధిదీపాలు లేక రాత్రి వేళ ఇబ్బందులు పడుతున్నాం. -రమణ, పరవాడ ✓: మీప్రాంతంలో త్వరలో వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. -మల్లికార్జునరావు, డిప్యూటీ ఎంపీడీవో, పరవాడ

'భవన నిర్మాణ కార్మికుల్ని ఆదుకోండి'

కార్పొరేషన్, న్యూస్‌టుడే : భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంఘం (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి పడాల రమణ కోరారు. సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద కార్మికులు, ఏఐటీయూసీ ప్రతినిధులు నిర్వహించిన ఆందోళనలో ఆయన పాల్గొన్నారు. కార్మిక సంక్షేమ బోర్డులో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లు వెంటనే చెల్లించాలని, కార్మికుడు మరణిస్తే రూ. 5 లక్షలు పరిహారం, మట్టి ఖర్చులు రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమాన్ని గత వైకాపా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కూటమి ప్రభుత్వం స్పందించి... తగిన న్యాయం చేయాలని కోరారు. అనంతరం 'చలో కలెక్టరేట్' పేరిట ర్యాలీ నిర్వహించి, కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశారు. కార్మిక, ఏఐటీయూసీ నాయకులు కూన కృష్ణారావు, పిల్లి వీర్రాజు, బోర రమణ, నూకరాజు, సూరిబాబు, నారాయణరావు, ఈశ్వరరావు, శివారెడ్డి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనలో పాల్గొన్న కార్మికులు, ఏఐటీయూసీ ప్రతినిధులు

కాలువలు నిర్మించారు.. అవుట్‌లెట్ మరిచారు

పెందుర్తి-సబ్బవరం రోడ్డులో తప్పని అవస్థలు

పెందుర్తి, న్యూస్‌టుడే: సంకల్పం మంచిదే అయినా సరైన ప్రణాళిక, ముందు చూపు లేకపోతే ఎదురయ్యే పరిణామాలు సమస్యలు సృష్టిస్తాయని నిరూపించేందుకు జీవీఎంసీ 96వ వార్డులో భారీ ఎత్తున చేపట్టిన కాలువల నిర్మాణమే ఉదాహరణ. పెందుర్తి - సబ్బవరం, పెందుర్తి - ఆనందపురం మార్గాల్లో రూ.కోట్ల వ్యయంతో జీవీఎంసీ అధికారులు రహదారి విస్తరణ, కాలువల నిర్మాణం పనులు చేపట్టారు. దీని వల్ల ప్రజలకు మేలు జరగడంతో పాటు మురుగు సమస్యలు తీరుతాయని భావించారు. కానీ, అవుట్‌లెట్‌లు లేకుండానే పనులు చేపట్టడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.

అవుట్‌లెట్ లేక వీధి చివర పేరుకుపోయిన వ్యర్థాలు

మరోచోట కాలువలో పెద్దఎత్తున నిలిచిపోయిన మురుగు నీరు

కొన్ని నెలలుగా ఇక్కట్లు

పెందుర్తి - సబ్బవరం రోడ్డులో కాలువల నిర్మాణం జరిగి మూడు నెలలవుతోంది. ప్రస్తుతం ఆ కాలువల్లో మురుగు ప్రవహిస్తున్నా అవుట్‌లెట్ సదుపాయం లేకపోవడంతో ఎక్కడి మురుగు అక్కడే నిలిచిపోయింది. పెద్ద కాలువలు కావడంతో వ్యర్థాలతో పాటు మురుగు భారీ ఎత్తున పేరుకుపోయి తీవ్రమైన దుర్వాసన, దోమలతో నివాసితులు ఇబ్బంది పడుతున్నారు. కాలువలు ఇళ్ల ముందే ఉండడంతో నిత్యం నరకం అనుభవిస్తున్నామని వాపోతున్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

కొత్తగా నిర్మించిన కాలువలపై పలకలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదకరంగా మారాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు, వృద్ధులు కాలువలు దాటాలంటే భయపడాల్సి వస్తోందన్నారు. ఇటీవల ఓ చిన్నారి మురుగులో పడిపోగా.. స్థానికులు సకాలంలో స్పందించడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకుంది. ఈ విషయంపై గత నెలలో పెందుర్తి జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటికీ ఎలాంటి చర్యలు లేవని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. దీనిపై వార్డు ఏఈ శివరామ్‌ప్రసాద్ వద్ద ప్రస్తావించగా.. త్వరలో అవుట్‌లెట్ కోసం కల్వర్టు నిర్మాణం చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

వినతుల స్వీకరణ

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట జోనల్ కార్యాలయంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం జరిగింది. జెడ్సీ శంకరరావు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. చినముషిడివాడ, దొగ్గవానిపాలెం, పులగానిపాలెం, బాలాజీలేఅవుట్‌లలో రహదారులు నిర్మించాలని, వీధి దీపాలు, మంచినీటి సదుపాయం కల్పించాలని పలువురు వినతులిచ్చారు. పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: వీఎంఆర్‌డీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి 16 ఫిర్యాదులు అందాయి. ప్రణాళిక విభాగానికి 10, ఎస్టేట్ 3, సాంకేతిక విభాగానికి 1, పరిపాలన 2 ఫిర్యాదులు వచ్చాయి. వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్ భరత్ ఫిర్యాదులు స్వీకరించారు.

అర్జీదారుల సమస్యలు తెలుసుకుంటున్న జెడ్సీ శంకరరావు

ఎట్టకేలకు గెడ్డలో పూడికల తొలగింపు

స్పందనకు వందనం

పాపయ్యరాజుపాలెం (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 95వ వార్డు పాపయ్యరాజుపాలెం సాయిబాబా ఆలయం సమీపంలో కొన్నాళ్లుగా గెడ్డలో వ్యర్థాలు పేరుకుపోయి తరచూ ఇబ్బందులు తలెత్తాయి. ఈ సమస్యపై సోమవారం 'ఈనాడు'లో వెలువడిన కథనానికి వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమణమూర్తి స్పందించారు. సిబ్బందితో గెడ్డలో పూడిక తీయించి శుభ్రత చర్యలు చేపట్టారు.

కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

పెందుర్తి, న్యూస్‌టుడే: స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో చేపట్టిన రెండు రోజుల ప్రాంగణ ఎంపికలు సోమవారం ప్రారంభమయ్యాయి. ప్రిన్సిపల్ ఫ్లోరా, కరస్పాండెంట్ థియోఫిలస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐబీఎం, సిస్కో, డెల్, హెచ్‌పీ తదితర సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొని అభ్యర్థులకు తొలి దశ ఇంటర్వ్యూలు నిర్వహించారు. రెండో దశ ఇంటర్వ్యూలు మంగళవారం చేపడతామని, కొత్తగా వచ్చే వారు సైతం పాల్గొనవచ్చని కరస్పాండెంట్ పేర్కొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న వివిధ సంస్థల ప్రతినిధులు

మహిళలకు ఉచిత శిక్షణ

సింహపురికాలనీ(వేపగుంట), న్యూస్‌టుడే: స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా మహిళలకు ఉచిత కారుడ్రైవింగ్ శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం సింహపురికాలనీలో ప్రారంభించారు. నాబార్డు సంస్థ ద్వారా అందించే శిక్షణ తరగతులను మహిళలు వినియోగించుకోవాలని కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు కోరారు. సంబంధిత ఉచిత శిక్షణ కార్యక్రమంపై అవగాహన ర్యాలీతోపాటు, శిక్షణ తరగతులను కార్పొరేటర్ జెండా ఊపి ప్రారంభించారు. నాబార్డు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు, నాబార్డు సంస్థ ప్రతినిధులు

స్వచ్ఛతకు తొలి ప్రాధాన్యం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖ జిల్లాలో స్వచ్ఛతకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ అన్నారు. భీమిలి మండలం తాటితూరు, ఆనందపురం మండలం ఎల్‌వీపాలెం, పెందుర్తి మండలం ఎస్ఆర్‌పురం గ్రామాలకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సమకూర్చిన మూడు బ్యాటరీ స్వచ్ఛరథాలను సోమవారం ఆయన కలెక్టరేట్‌లో ప్రారంభించారు. ప్రతి 'ఈ-ఆటో' విలువ రూ.1.40 లక్షలు ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో వ్యర్థాల సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణకు వాహనాలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఎంపీఏ.శ్రీనివాసరావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్ఈ రామస్వామి, పంచాయతీరాజ్ డీఈ సత్యనారాయణ, ఏపీడీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛరథాలను ప్రారంభిస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

లారీ ఢీకొని మహిళ దుర్మరణం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: లారీ ఢీకొని మహిళ దుర్మరణం పాలైన ఘటన సోమవారం జాతీయ రహదారి బీహెచ్‌పీవీ కూడలిలో చోటు చేసుకుంది. గాజువాక ట్రాఫిక్ పోలీసుల వివరాల ప్రకారం... సబ్బవరం సమీప ఆరిపాకకు చెందిన కరక ఈశ్వరమ్మ(41) బీహెచ్‌పీవీ కూడలిలో రోడ్డు దాటుతుండగా షీలానగర్ నుంచి గాజువాక వైపు వెళ్తున్న లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని, లారీని స్టేషన్‌కు తీసుకెళ్లారు. మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈశ్వరమ్మ బీహెచ్‌పీవీ నుంచి మింది వెళ్లే మార్గంలోని దుకాణంలో చెప్పులు కొనుగోలుకు వచ్చినట్లు సమాచారం.

ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండలంలో ఇంటర్మీడియట్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ప్రథమ సంవత్సరం సాధారణ, ఒకేషనల్ విభాగాలకు సంబంధించిన పరీక్షలు జరిగాయి. పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బధిర విద్యార్థులకు కేంద్రాన్ని కేటాయించారు. స్క్రైబ్ అవసరమైన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం ఆ సదుపాయం ఏర్పాటు చేసింది. పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏడు కేంద్రాల్లో ఈ పరీక్షలు జరిగాయి. ఆయా కేంద్రాల వద్ద పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీస్ స్టేషన్ నుంచి పరీక్ష పత్రాలు రవాణా చేసే సమయంలో ఆద్యంతం పోలీసు సిబ్బందికి సీఐ సూచనలిచ్చారు.

పరవాడ, సబ్బవరం, న్యూస్‌టుడే: పరవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థులు 417 మందికి గాను 403 మంది హాజరైనట్లు పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ జామి లక్ష్మీకుమారి తెలిపారు. ఈ కేంద్రాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీ చేసింది. డిపార్ట్‌మెంట్ అధికారిగా శివకుమార్ వ్యవహరించారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు ★ సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనూ ఈ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. పి.సూర్యశ్రీ, బి.మురళీధర్ తదితర అధికారులు పర్యవేక్షించారు.

పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద పరీక్ష అనంతరం విద్యార్థుల కోలాహలం

బిల్లుల ఉపసంహరణకు డిమాండ్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని విశాఖ జిల్లా పింఛనుదారుల సంఘం అధ్యక్ష, కోశాధికారులు డీడీ.ప్రసాదరావు, టి.గోపాలకృష్ణ కోరారు. పింఛనుదారులకు ఇబ్బంది కలిగించేలా ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన బిల్లుల్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ ఈనెల 22, 23న హరియాణాలో అఖిల భారత పింఛనుదారుల సమాఖ్య ఆధ్వర్యంలో మహాసభలు జరిగాయి. ఆయా సభలకు హాజరైన జిల్లా ప్రతినిధులు పలు సమస్యలపై ప్రస్తావించి, నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్రం స్పందించి న్యాయం చేయకపోతే... ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

వేపగుంట, న్యూస్‌టుడే: సింహపురికాలనీ 11 కేవీ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా అప్పన్నపాలెం, జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ, సింహపురి లేఅవుట్ ఫేజ్-1, ఫేజ్-2, పన్నాపాలెం నగర్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏపీఈపీడీసీఎల్ జోన్-3 ఈఈ బి.సింహాచలం నాయుడు తెలిపారు.

నేడు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్ మంగళవారం విశాఖ రానున్నారు. విజయవాడ నుంచి ఉదయం 8.30 గంటలకు నగరానికి చేరుకుని, స్థానికంగా ఏర్పాటు చేసే కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం తిరిగి విజయవాడకు పయనమవుతారు.

భూసమస్యలపై 115 అర్జీలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : రెవెన్యూ సంబంధిత సమస్యలపై సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌కు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు 115 వినతులు అందజేశారు. విశాఖ, భీమిలి ఆర్డీఓలు సుధాసాగర్, సంగీత్‌మాథుర్, ఆయా మండలాలకు చెందిన తహసీల్దార్లు, పలువురు డిప్యూటీ కలెక్టర్లు పాల్గొన్నారు. ఆయా సమస్యలపై ఆరా తీసి, పరిష్కారానికి హామీ ఇచ్చారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఆర్డీఓలు, తహసీల్దార్లు, డిప్యూటీ కలెక్టర్లు

'వికసిత భారత్ - ఏయూ అవకాశాలు' గోడపత్రిక ఆవిష్కరణ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏయూ ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో 'వికసిత భారత్, స్వర్ణాంధ్ర 2047 - ఏయూ అవకాశాలు' అనే అంశంపై నిర్వహించనున్న ప్యానెల్ డిస్కషన్ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. మార్చి 7న ఇంజినీరింగ్ కళాశాలలోని డాక్టర్ వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో ప్యానెల్ డిస్కషన్ జరగనుందన్నారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాలల్లో చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదిగి వివిధ రంగాల్లో స్థిరపడ్డ వారు హాజరై ప్రసంగించనున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఐవీఎన్ఎస్‌కే విశ్వనాథరావు, వీఆర్ రావు, ఎస్.జోగేంద్ర, సీహెచ్ రవిశంకర్, డీన్‌లు ఆచార్య డి.లలితాభాస్కరి, ఆచార్య కె.రాజేంద్రప్రసాద్, డి.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

వికసిత భారత్ గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఏయూ వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్, తదితరులు

క్వాంటమ్ కంప్యూటింగ్‌పై సదస్సు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ గాయత్రి విద్యా పరిషత్ (జీవీపీ) డిగ్రీ అండ్ పీజీ కోర్సుల కళాశాలలో 'క్వాంటమ్ కంప్యూటింగ్ ఫర్ జెన్-జెడ్' అనే అంశంపై సోమవారం సాంకేతిక సదస్సును ప్రారంభించారు. జీవీపీలో కొత్తగా నెలకొల్పిన క్వాంటమ్ ఇన్నోవేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ సదస్సు మూడు రోజుల పాటు జరగనుంది. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.ఎస్.బోస్, సభ్యుడు ప్రొఫెసర్ పి.వి.శర్మ మాట్లాడారు. పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థుల్లో క్వాంటమ్ కంప్యూటింగ్‌పై అవగాహన, ఆధునిక సాంకేతిక రంగాల్లో నైపుణ్యత పెంపొందించే లక్ష్యంగా ఈ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. సెంటర్ కన్వీనర్ డాక్టర్ శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

'గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావడం నా అదృష్టం'

సబ్బవరం, న్యూస్‌టుడే: గ్లోబల్ సమ్మిట్‌కు హాజరై తిరిగి వచ్చిన సందర్భంగా అనకాపల్లి జిల్లా సబ్బవరం ప్రతిభ విద్యాలయం విద్యార్థిని దొడ్డి హర్షితను సోమవారం పలువురు అభినందించారు. ఆమె ఈనెల 19న దిల్లీలోని భారత్ మండపంలో జరిగిన గ్లోబల్ సమ్మిట్‌కు హాజరైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 'గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావడం నా అదృష్టం. ఇండియా థింకర్ ప్రెన్యూర్ ఛాలెంజ్‌లో టాప్ 50లో ఒకరిగా నిలిచా. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నాయని తెలిసి కూడా ఈ సమ్మిట్‌లో పాల్గొనేందుకు నా తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం ఎంతో ప్రోత్సహించారు. అక్కడ నా ప్రాజెక్టుకు మంచి స్పందన వచ్చింది. ఈ విషయంలో మెంటార్ రాజశేఖర్ ఎంతో సహకరించారు. ఆస్ట్రేలియాలో స్థిరపడిన ఓ వ్యక్తి నా ఆలోచనను మెచ్చుకున్నారు.' అని ఆమె పేర్కొంది. అనంతరం హర్షితను నిర్వాహకులు ఆదిరెడ్డి రమణ, డైరెక్టర్ శరత్ తేజ, వైస్ ప్రిన్సిపల్ కనకమహాలక్ష్మి, రాజశేఖర్, పూజిత తదితరులు అభినందించారు.

దొడ్డి హర్షితను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్య ప్రతినిధులు, ఉపాధ్యాయులు

IN THE COURT OF THE HON'BLE ADDL. DISTRICT JUDGE CHEVELLA RANGAREDDY DISTRICT AT: CHEVELLA
I.A.No. 1384 OF 2025
IN
O.S No. 729 OF 2025
Between:
B. Satyanarayana & others.
... Petitioner/ Plaintiffs
AND
B. Laxmi & others
...Respondents/ Defendants
To
Aloysis Wicket S/o. Wicket S. Ignativs, Aged 60 years, Occ: Finance Manager, R/o. Plot No.188, Simhadri Puram Colony, H.B. Colony, Visakhapatnam-530 022, AP.
NOTICE
Whereas the Petitioner /Plaintiffs filed the above case against you & others. The case is posted on 10-03-2026 for your appearance before the said court on the said date at 10: 30 AM., if you fails to appear on the said date and time before the said court the case will be decided as per law.
// BY ORDER OF THE COURT //
P. RAVI, Advocate,
Sangareddy, Cell: 9440848595

మాతృభాషా దినోత్సవ పోటీల్లో ప్రతిభ

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం నిర్వహించిన పోటీల్లో స్థానిక ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల విద్యార్థులు మెరుగైన ప్రదర్శన చేసినట్లు ప్రధానోపాధ్యాయిని కవిత తెలిపారు. పద్యం, భావం చెప్పడంలో ఎస్.కృష్ణచరిత ప్రథమ స్థానం, తెలుగు అక్షరాలతో చిత్రలేఖనం అంశంలో వి.అమృత వర్షిణి, కె.భాగ్యశ్రీ ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సంబంధిత విద్యార్థినులను అభినందించారు.

జ్ఞాపికలు అందుకున్న విద్యార్థినులతో ప్రధానోపాధ్యాయిని కవిత, ఉపాధ్యాయులు

అంగన్‌వాడీలకు కనీస వేతనాలు చెల్లించాలి

కార్పొరేషన్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీలకు కనీస వేతనాలు చెల్లించాలని, కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటలక్ష్మి కోరారు. పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద అంగన్‌వాడీలు నిరసన చేపట్టారు. వైకాపా హయాంలో చేపట్టిన ఆందోళనలకు చంద్రబాబునాయుడు, లోకేశ్, పవన్‌కల్యాణ్ మద్దతు ప్రకటించారని, అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యల్ని పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తగిన న్యాయం చేయాలని కోరారు. సంఘం సభ్యులు నూకరత్నం, తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

అష్టలక్ష్మీ నమోస్తుతే..

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రి క్షేత్రంలో జరుగుతున్న ఫాల్గుణ పక్షోత్సవాల్లో భాగంగా సోమవారం మహాలక్ష్మీ అమ్మవారి సన్నిధిలో భక్తజనం అష్టలక్ష్మీ స్తోత్ర పారాయణం చేశారు. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు సిరుల తల్లిని విశేషంగా అలంకరించి శ్రీసూక్త సహిత కుంకుమార్చన జరిపారు. ధూపదీప సేవలు చేసి నివేదనలు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక పారాయణం చేశారు. అర్చకులు భక్తులను వేద మంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.

ఘనంగా అమ్మవారి ఉత్సవాలు...

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ పైడిమాంబ, తానాం పరదేశిమాంబ అమ్మవారి ఉత్సవాలు రెండోరోజు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటుచేసిన ఎల్ఈడీ విద్యుత్తు దీపాలంకరణ ఆకట్టుకుంది. అమ్మవారి గరగను, ఘటాలను గ్రామపురవీధుల్లో ఊరేగించారు. పెద్దఎత్తున బాణసంచా కాల్చారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గ్రామ పెద్దలు, ఉత్సవకమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పరవాడలో పైడిమాంబ గరగ ఊరేగింపు

గ్రామాల్లో జాతరకు భారీ ఏరాట్లు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ పైడిమాంబ, తానాం పరదేశిమాంబ, దేశపాత్రునిపాలెం పోలమాంబ అమ్మవారి జాతర మంగళవారం జరగనుంది. ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. సాయంత్రం అమ్మవార్ల అనుపోత్సవం, రాత్రికి పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. సీఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

కల్యాణం..కమనీయం

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: నాయుడుతోట సమీప రవినగర్ శేషాద్రి శిఖరంపై గల కల్యాణ వేంకటేశ్వస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి వారి కల్యాణోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అన్నసమారాధన చేపట్టారు. బ్రహ్మోత్సవాల చివరిరోజైన మంగళవారం చక్రస్నానం తదితర కార్యక్రమాలు జరుగుతాయని అర్చకులు శ్రీనివాసస్వామి తెలిపారు.

రవినగర్ శేషాద్రి శిఖరంపై కల్యాణ వేడుక నిర్వహిస్తున్న అర్చకులు

ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపనకు అంకురార్పణ

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరి క్షేత్రపాలకుడు బాలాత్రిపుర సుందరీ సమేత త్రిపురాంతక స్వామి ఆలయ ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠాపన ప్రక్రియకు పండితులు సోమవారం శాస్త్రోక్తంగా అంకురార్పణ చేశారు. ఆలయ ప్రధానార్చకులు వెంకటరమణమూర్తి శర్మ నేతృత్వంలో పండితులు వైదిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పార్వతీ పరమేశ్వరుల ఉత్సవమూర్తులను శోభాయమానంగా అలంకరించి నాదస్వర మంగళవాయిద్యాల నడుమ ఆలయ ప్రదక్షిణగా యాగశాల ప్రవేశం జరిపించారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, కుంభావాహన పూజలు జరిపారు. సాయంత్రం మృత్సంగ్రహణం, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠాపన, హోమం, ధ్వజారోహణ కార్యక్రమం జరిగాయి. సింహాచలం దేవస్థానం ఈవో జె.వెంకటరావు సతీసమేతంగా పూజల్లో పాల్గొని కంకణధారణ చేశారు. మంగళవారం విశేష హోమాలు, పూజలు, గ్రామ తిరువీధి జరగనున్నాయి.

పూజల్లో పాల్గొన్న ఈవో వెంకటరావు దంపతులు

(c) eenadu

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేష్ - **మన శంకర వరప్రసాద్ గారు**
రాములమ్మ - **భర్త మహాశయులకు విజ్ఞప్తి**
తాతా - **హే బలవంత్!**
సప్తగిరి - **కపుల్ ఫ్రెండ్లీ**

నేడు ఏయూలో 'హెల్మెట్ ఫర్ లైఫ్' ర్యాలీ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ప్రజలకు శిరస్త్రాణం ప్రాధాన్యతను తెలియజేస్తూ ఆంధ్ర విశ్వవిద్యాలయం సామాజిక బాధ్యతగా 'హెల్మెట్ ఫర్ లైఫ్' ద్విచక్రవాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య హరినాథ్ తెలిపారు. ఏయూ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. మంగళవారం ఉదయం 11 గంటలకు ఏయూ పరిపాలనా భవనం నుంచి ర్యాలీ ప్రారంభించి సిరిపురం కూడలి, రేడియో కేంద్రం, ఆర్కే బీచ్ మీదుగా ఏయూ కన్వెన్షన్ సెంటర్ వరకు సాగుతుందన్నారు.

భీమిలి

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

తాటితూరు (గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: ఇందూ జ్ఞానవేదిక విజయరాంపురం కమిటీ ఆధ్వర్యంలో భీమిలి మండలం మజ్జివలస, యాతపేట, లక్ష్మీపురం గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారాన్ని సోమవారం నిర్వహించారు. కమిటీ అధ్యక్షులు కె.త్రినాథరావు, సభ్యులు సురేశ్, అచ్చియ్యమ్మ, లక్ష్మి, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

మజ్జివలసలో ప్రచారం చేస్తూ...

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: రుషికొండలో సిల్వర్ ఓక్స్ స్కూల్‌కు వెళ్లే దారిలో రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభాలు ఉన్నాయి. – కళావతి, ✓: వీధి దీపాలు అధికారులతో చర్చించి సమస్య పరిష్కరిస్తాం. – చక్రవర్తి, విద్యుత్ అధికారి

?: మిథిలాపురి వుడాకాలనీ (మధురవాడ) దారిలో విద్యుద్దీపాలు వెలగడం లేదు. – కాలనీవాసులు, ✓: విద్యుత్ దీపాలకు మరమ్మతులు చేపడతాం. – సాయిరాం, విద్యుత్ ఏఈ

?: సాయిరాం కాలనీ (మధురవాడ)లో కనీస మౌలిక వసతులు లేక అవస్థలు పడుతున్నాం. – కాలనీవాసులు, ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – అయ్యప్పనాయుడు, జెడ్సీ

?: మారికవలస (మధురవాడ) సర్వీస్ రోడ్డులో ఎక్కడికక్కడ వాహనాలు నిలిపేస్తున్నారు. – కృష్ణ, ✓: ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూస్తాం. – పీఎంపాలెం ట్రాఫిక్ పోలీసులు

?: వైఎల్పీలేఅవుట్ (ఎండాడ) ప్రధాన దారిలో భవన నిర్మాణ వ్యర్థాలు గుట్టలుగా డంప్ చేస్తున్నారు. – జయరామ్, ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – గోవింద్, సచివాలయ కార్యదర్శి

పట్టని నిబంధనలు.. ఇష్టానుసారంగా నిర్మాణాలు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: మధురవాడ జోన్‌లో నిబంధనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఖాళీ స్థలం పన్ను (వీఎల్‌టీ) చెల్లించాలనే నిబంధనను కొందరు యజమానులు తుంగలో తొక్కుతున్నారు. అధికారుల అండదండలతో భారీ షెడ్లు వెలుస్తున్నాయి. తద్వారా ఖాళీ స్థలంగా చూపించాల్సిన భూమిని 'నిర్మాణం' కింద మార్చి పన్ను ఎగవేతకు పాల్పడుతున్నారు.

▮ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాల్సిన సిబ్బంది మామూళ్ల మత్తులో జోగుతూ అక్రమార్కులకు వంతపాడుతున్నారు. సామాన్యుడు ఇల్లు కట్టుకోవాలంటే నిబంధనల పేరుతో భయపెట్టే యంత్రాంగం పెద్దల విషయంలో చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

ఓ లేఅవుట్‌లో అనధికారికంగా వెలుస్తున్న రేకుల షెడ్డు

దుకాణాలు, వాణిజ్య కేంద్రాలు..: ఈ తరహా నిర్మాణాలు మధురవాడ జోన్ పరిధి పీఎంపాలెంలో జోరుగా సాగుతున్నాయి. ఆఖరి బస్టాప్ కూడలికి చేరువగా వీఎల్‌టీ ఎగ్గొట్టి భారీ షెడ్లలో దుకాణాలు నిర్మిస్తున్నారు. అలాగే సౌండ్ అండ్ సౌండ్ లేఅవుట్‌లో ఓ అకాడమీ పేరుతో రెండు రేకుల షెడ్లతో పాటు క్రీడా నెట్ ఏర్పాటు చేసి వాణిజ్య కేంద్రంగా మారుస్తున్నారు. స్థానిక ఎస్‌బీఐ లేఅవుట్‌లో జీప్లస్‌త్రీ అనుమతి తీసుకుని టీడీఆర్ లేకుండా అనధికారికంగా అయిదో అంతస్తు దర్జాగా నిర్మిస్తున్నారు. పీఎంపాలెం రామాలయం వెనుక పార్కు పక్కన ఎల్ఐజీ నివాస సముదాయాల మధ్య అనుమతి లేకుండా రెండు నిర్మాణాలు జరుగుతున్నాయి. వీటిపై ఫిర్యాదులు అందినా చర్యలు తీసుకోవడంలో సచివాలయ సిబ్బంది వెనుకడుగు వేస్తున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం..: వీఎల్‌టీ చెల్లించకుండా నిర్మిస్తున్న కట్టడాలను పరిశీలించి కూల్చివేతకు చర్యలు చేపడతాం. అదనపు అంతస్తు నిర్మాణంపై అనుమతులు పరిశీలించి పనులు నిలుపుదల చేస్తాం. – శాస్త్రి శబ్నాన్ (మధురవాడ జోన్, ఏసీపీ)

ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపనకు అంకురార్పణ

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరి క్షేత్రపాలకుడు బాలాత్రిపుర సుందరీ సమేత త్రిపురాంతక స్వామి ఆలయ ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠాపన ప్రక్రియకు పండితులు సోమవారం శాస్త్రోక్తంగా అంకురార్పణ చేశారు. ఆలయ ప్రధానార్చకులు వెంకటరమణమూర్తి శర్మ నేతృత్వంలో పండితులు వైదిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పార్వతీ పరమేశ్వరుల ఉత్సవమూర్తులను శోభాయమానంగా అలంకరించి నాదస్వర మంగళవాయిద్యాల నడుమ ఆలయ ప్రదక్షిణగా యాగశాల ప్రవేశం జరిపించారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, కుంభావాహన పూజలు జరిపారు. సాయంత్రం మృత్సంగ్రహణం, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠాపన, హోమం, ధ్వజారోహణ కార్యక్రమం జరిగాయి. సింహాచలం దేవస్థానం ఈవో జె.వెంకటరావు సతీసమేతంగా పూజల్లో పాల్గొని కంకణధారణ చేశారు. మంగళవారం విశేష హోమాలు, పూజలు, గ్రామ తిరువీధి జరగనున్నాయి.

పూజల్లో పాల్గొన్న ఈవో వెంకటరావు దంపతులు

జెడ్సీగా విజయకుమార్ బాధ్యతల స్వీకరణ

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి జోనల్ కమిషనర్‌గా ఎం.విజయకుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పోలవరం జిల్లా చింతూరులో పంచాయతీరాజ్ డివిజనల్ అధికారిగా పని చేస్తున్న ఆయన్ను ప్రభుత్వం జీవీఎంసీలో డిప్యుటేషన్‌పై ఇక్కడికి నియమించారు. గతంలో ఆయన పద్మనాభం ఎంపీడీఓగా పని చేశారు. కొత్తగా నియమితులైన విజయకుమార్‌ను వివిధ విభాగాల సిబ్బంది పుష్పగుచ్ఛాలతో స్వాగతించి సత్కరించారు. ఇంత వరకు భీమిలి జెడ్సీగా మధురవాడ జోనల్ కార్యాలయం రెవెన్యూ అధికారి టి.నాగేంద్రకుమార్ వ్యవహరించారు.

వైభవంగా అనంత పద్మనాభస్వామి పెళ్లిరాట

పద్మనాభం, న్యూస్‌టుడే: అనంత పద్మనాభ స్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయంలో వేద పండితులు స్వామి వారి పెళ్లిరాట మహోత్సవం నిర్వహించారు. 27న స్వామి వారి కల్యాణం, మార్చి 1న తెప్పోత్సవం, 2న రథోత్సవం, 4న శ్రీపుష్పయాగం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కె.రాంబాబు, కె.రమణ, కె.నగేష్ కుమార్, కె.లక్ష్మి, ఎర్రినాయుడు, సంసార నారాయణరావు, సన్యాసినాయుడు, టి.సావిత్రి, బుగత రాము, ఎం.సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రుడికి ఆర్థిక చేయూత

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడిన జి.మోహనరావు అనే వ్యక్తికి తగరపువలస పద్మశాలి సేవా సంఘం తరఫున సోమవారం ఆర్థిక సహాయం చేశారు. సంఘం అధ్యక్షుడు కొప్పల రమేశ్, తదితరులు బాధితుడి నివాసానికి వెళ్లి మంచంపై ఉన్న ఆయనకు రూ.15 వేలు అందించారు. సంఘం ప్రతినిధులు కొప్పల కృష్ణ, కోసూరు వెంకటేశ్, కానూరి రామారావు, చింతల సురేశ్, గిడుతూరి పూర్ణచంద్రరావు, బొజ్జా రమణ, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతకు తొలి ప్రాధాన్యం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖ జిల్లాలో స్వచ్ఛతకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ అన్నారు. భీమిలి మండలం తాటితూరు, ఆనందపురం మండలం ఎల్‌వీపాలెం, పెందుర్తి మండలం ఎస్ఆర్‌పురం గ్రామాలకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సమకూర్చిన మూడు బ్యాటరీ స్వచ్ఛరథాలను సోమవారం ఆయన కలెక్టరేట్‌లో ప్రారంభించారు. ప్రతి 'ఈ-ఆటో' విలువ రూ.1.40 లక్షలు ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో వ్యర్థాల సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణకు వాహనాలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఎంపీఏ.శ్రీనివాసరావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్ఈ రామస్వామి, పంచాయతీరాజ్ డీఈ సత్యనారాయణ, ఏపీడీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

'భవన నిర్మాణ కార్మికుల్ని ఆదుకోండి'

కార్పొరేషన్, న్యూస్‌టుడే : భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంఘం (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి పడాల రమణ కోరారు. సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద కార్మికులు, ఏఐటీయూసీ ప్రతినిధులు నిర్వహించిన ఆందోళనలో ఆయన పాల్గొన్నారు. కార్మిక సంక్షేమ బోర్డులో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లు వెంటనే చెల్లించాలని, కార్మికుడు మరణిస్తే రూ.5 లక్షలు పరిహారం, మట్టి ఖర్చులు రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమాన్ని గత వైకాపా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కూటమి ప్రభుత్వం స్పందించి... తగిన న్యాయం చేయాలని కోరారు.

ఆక్రమణల తొలగింపునకు అడ్డుకట్ట

జేసీబీని అడ్డుకున్న దృశ్యం

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం మండలం కుసులవాడ పంచాయతీ పరిధిలోని ఇచ్ఛాపురం గిరిజన గ్రామంలో ఆక్రమణలు తొలగించేందుకు వెళ్లిన రెవెన్యూ అధికారులను సోమవారం కొంతమంది స్థానిక గిరిజనులు అడ్డుకున్నారు. 'ఈనాడు'లో సోమవారం 'కొండైనా కొట్టేస్తాం. . వాగైనా కప్పేస్తాం' శీర్షికతో ప్రచురితమైన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. వాటిని తొలగించేందుకు యంత్రాలతో వస్తున్నారన్న సమాచారం మేరకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు గ్రామంలోని అమాయక గిరిజనులను ఉసిగొల్పి అక్కడికి రాకుండా చేశారు. దారిలో నీలగిరి చెట్లు నరికి పడేశారు. యంత్రాలు, వాహనాలకు అడ్డుగా పడిపోయారు. దీంతో తహసీల్దార్ శ్రీనుబాబు పోలీసుల సాయంతో అక్రమార్కులు వేసిన రహదారి ప్రాంతానికి చేరుకోవడానికి ప్రయత్నించగా పదే పదే అడ్డుపడ్డారు. చీకటి పడటంతో చివరకు సిబ్బంది వెనక్కి వచ్చేశారు. మరోవైపు జలవనరుల శాఖ ఏఈ విజయకుమార్ తమ సిబ్బందితో ఇచ్ఛాపురం గ్రామాన్ని సందర్శించి కబ్జాకు గురైన గెడ్డవాగును గుర్తించారు. దీనిపై ఉన్నతాధికారులకు మంగళవారం నివేదిక ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

▮ తహసీల్దార్ శ్రీనుబాబు మీడియాతో మాట్లాడుతూ.. చీకటి పడటంతో అక్రమ రహదారిని తొలగించకుండా వెనుకకు రావడం జరిగిందన్నారు. మంగళవారం పూర్తిస్థాయిలో సంబంధిత దస్త్రాలను పరిశీలించి గిరిజనులకు అవగాహన కల్పించి అక్రమంగా నిర్మించిన రహదారిని తొలగిస్తామని పేర్కొన్నారు.

కుప్పలు తీయకుంటే తిప్పలే..

సింహగిరిపై భూగర్భ విద్యుత్తు పనుల తీరు

సింహాచలం, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ ఆధ్వర్యంలో నగర వ్యాప్తంగా చేపట్టిన భూగర్భ విద్యుత్తు పనులు సింహాచలం కొండపై కూడా కొనసాగుతున్నాయి. ఇక్కడ తీగలు అమర్చే పనులు ఇంచుమించు పూర్తయ్యాయి. అయితే అనుబంధ పనులు మాత్రం అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. ఏప్రిల్ 20న చందనోత్సవం, మార్చి 29న వార్షిక తిరుకల్యాణ మహోత్సవాలు జరగనున్నాయి. ఈలోగా పనులు పూర్తికాకుంటే ఇబ్బందులు తప్పవని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

దేవస్థానం అనుమతిస్తే సత్వరమే పనులు..: ప్రస్తుతం సింహగిరిపై భూగర్భ విద్యుత్తు పనుల్లో భాగంగా రెండు చోట్ల నూతన ట్రాన్స్‌ఫార్మర్లు అమర్చాల్సి ఉందని విద్యుత్తు శాఖ అధికారులు చెబుతున్నారు. దీంతో కొండ దిగువకు మెట్లమార్గంలో తీగలు అమర్చాల్సిన పనులు ఉన్నాయి. దీనికి దేవస్థానం నుంచి అనుమతులు రావాల్సి ఉంది. ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు స్థలాలు చూపించాల్సి ఉంది. అలాగే మెట్లమార్గం అభివృద్ధి చేయనున్న నేపథ్యంలో భూగర్భ తీగల ఏర్పాటుకు అనువైన స్థలాన్ని దేవస్థానం ఎంపిక చేయాల్సి ఉంది. ఇవి కాకుండా ఇప్పటికే తవ్విన గోతులను విద్యుత్తు శాఖ పూడ్చాల్సి ఉంది.

సింహగిరిపై ఘాట్‌రోడ్డు మలుపు వద్ద పేరుకుపోయిన మట్టి కుప్పలు

ఎక్కడికక్కడ గోతులు..: కొండ దిగువ నుంచి కొండపై వరకు విద్యుత్తు సరఫరా జరిగేందుకు అధికారులు భూగర్భ విద్యుత్తు పనులు ప్రారంభించారు. తొలుత సింహగిరిపై చేపట్టారు. సుమారు 3.9 కిలోమీటర్ల మేర విద్యుత్తు తీగలు వేశారు. ఇందుకోసం పలు ప్రాంతాల్లో గోతులు తవ్వి తీగలు అమర్చారు. తవ్వకాల్లో వచ్చిన మట్టిని మాత్రం ఎక్కడికక్కడ కుప్పలుగా వదిలేశారు. లోవతోట ప్రాంతంలో చేపట్టిన పనుల కారణంగా ప్రస్తుతం ద్విచక్రవాహనాల పార్కింగ్‌కు ప్రాంగణం లేకుండాపోయింది.

▼ మార్చి 3న డోలోత్సవం నుంచి భక్తుల రద్దీ పెరుగుతుంది. రాబోయే కల్యాణోత్సవం, చందనోత్సవం నాటికి ఆయా పనులను పూర్తి చేయాల్సిన అవసరముంది. దీనిపై భూగర్భ విద్యుత్తు పనులు పర్యవేక్షిస్తున్న ఏఈ ఎల్‌వీ రమణ మాట్లాడుతూ గోతులను సత్వరమే పూడ్చివేస్తామన్నారు. దేవస్థానం అనుమతులు రాగానే మిగతా పనులను చందనోత్సవం లోపల పూర్తి చేస్తామని వివరించారు.

'సత్రం భూములు కాజేసే యత్నాలు అడ్డుకోండి'

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే : అనకాపల్లిలోని కామమ్మ సత్రం భూములు 1.11 ఎకరాలు కాజేసే యత్నాలు జరుగుతున్నాయని, దీనిని అడ్డుకోవాలని కోరుతూ విశాఖపట్నంలోని కన్యకాపరమేశ్వరి దేవస్థాన సభ్యులు అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. అనకాపల్లి ఆర్డీఓ, తహసీల్దార్ సైతం అర్జీ ఇచ్చారు. అయితే.. ఈ భూముల అంశం చర్చనీయాంశమైన నేపథ్యంలో రెవెన్యూ రికార్డుల ప్రకారం ఇది ఇనాం భూమిగానే ఉందని, 22ఏ నిషేధిత జాబితాలో లేదని కలెక్టర్ కార్యాలయం నుంచి ఓ ప్రకటన విడుదల చేశారు. సెటిల్‌మెంట్ ఫర్ అడంగల్ (ఎస్ఎఫ్ఏ) యల్లపు సమ్మన్న పట్టాదారుగా నమోదయ్యాయన్నారు. గతంలో కన్యకాపరమేశ్వరి దేవస్థానానికి దత్తత ఇచ్చినట్లు రెవెన్యూ రికార్డుల్లో అడంగల్‌లో నమోదు కాలేదని అందులో పేర్కొన్నారు. ▮విజిలెన్స్ (ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్) రికార్డుల ప్రకారం ఇది దేవాదాయ భూమిగా ఉందని జిల్లా దేవాదాయ శాఖ అధికారి సుధారాణి తెలిపారు. ఒకే భూమిపై దేవాదాయశాఖ అధికారులు ఒకలా, కలెక్టర్ కార్యాలయ వర్గాలు మరొకలా పేర్కొనడం గమనార్హం. అయితే నిషేధిత జాబితా నుంచి ఈ భూములను తొలగించడం వ్యూహాత్మకంగా జరిగిందనే చర్చ సాగుతోంది.

చిరువర్తకులకు హాకర్స్ జోన్లు కేటాయించాలి

మధురవాడ జోన్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న చిరువర్తకులు

కొమ్మాది, న్యూస్‌టుడే: హాకర్స్ జోన్లు కేటాయిస్తామని చెప్పి దుకాణాలను తొలగించారని, నెలలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదని చిరువర్తకులు ఆవేదన వ్యక్తం చేశారు. మధురవాడ జోన్ కార్యాలయం ఎదుట సీఐటీయూ, విశాఖ జిల్లా తోపుడుబండ్లు, చిల్లర వర్తకుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేపట్టారు. ముందుగా కొమ్మాది శివశక్తినగర్ రోడ్డు నుంచి మధురవాడ పైవంతెన మీదుగా జోనల్ కార్యాలయం వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. వీధి విక్రయదారులకు జారీ చేస్తామని చెప్పిన గుర్తింపు కార్డులు, హక్కుపత్రాలు వెంటనే ఇవ్వాలని, హాకర్స్‌జోన్లకు స్థలాలు కేటాయించి దుకాణాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జెడ్సీ అయ్యప్పనాయుడుకు వినతిపత్రాన్ని అందజేశారు. నాయకులు డి.అప్పలరాజు, పి.రాజ్‌కుమార్, కే.సురేష్, వై.ధనుర్జీ, ఎస్.రాజశేఖర్, ఏ.ఆదినారాయణ, పి.వరలక్ష్మి, ఆర్.లక్ష్మి, కె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నేత్ర పరీక్షలు

కొమ్మాది, న్యూస్‌టుడే: చిన్నారులు నేత్ర రుగ్మతల బారినపడకుండా ముందే కంటి పరీక్షలు చేపట్టి అంధత్వ నివారణకు చర్యలు తీసుకోవాలనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో నేత్ర పరీక్షలను నిర్వహించింది. గ్లోబల్ సర్వీస్ వీక్ పేరిట సోమవారం చేపట్టిన ఈ కార్యక్రమంలో 8 మంది దేశ, విదేశీ వైద్యనిపుణులతో పాటు 60 మందికి పైగా వాలంటీర్లు పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమారు 2500కు పైగా చిన్నారులకు సుమారు రూ.6.50 లక్షల విలువ చేసే ప్లస్ ఆప్టిక్స్ కెమెరాలతో స్క్రీనింగ్ పరీక్షలు చేపట్టారు. సమస్యలున్న వారికి కళ్లద్దాలు అందజేశారు. కొంతమందికి చికిత్సలు అవసరమని గుర్తించారు. లయన్స్ క్లబ్ ఎండీ 316 ప్రతినిధులు మాట్లాడుతూ ఈనెల 28 తేదీ వరకు గ్లోబల్ సర్వీస్ వీక్ పేరిట పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.

కంటి పరీక్షలు చేస్తున్న వైద్య నిపుణులు

ఆరోగ్య కేంద్రంలో మద్యం తాగితే చర్యలు

ఎండాడ, న్యూస్‌టుడే: ఎండాడలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుబాబులు హల్‌చల్ చేస్తున్నారని 'ఈనాడు'లో 'మందుబాబులకు అడ్డాగా ఆరోగ్య కేంద్రం' శీర్షికతో సోమవారం కథనం ప్రచురితమైంది. స్పందించిన సీఐ బాలకృష్ణ ఆరోగ్య కేంద్రం ప్రాంగణాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రాత్రి వేళ గస్తీ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. సమీప గుజరాతీ భవన నిర్వాహకులతో మాట్లాడిన ఆయన భవనాన్ని వివాహాలు, శుభకార్యాలకు అద్దెకు ఇచ్చినప్పుడు పలువురు ఆరోగ్య కేంద్రం ఆవరణలో మద్యం తాగుతుండటంపై మండిపడ్డారు. ఇలాంటి పునరావృతమైతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆరోగ్య కేంద్రం ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న సీఐ బాలకృష్ణ

బాలలకు ఆరోగ్య శిబిరం

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: చిప్పాడ దివీస్ లేబొరేటరీస్ ఆధ్వర్యంలో చిననాగమయ్యపాలెం మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో బాలల ఆరోగ్య శిబిరం సోమవారం నిర్వహించారు. ఇందులో భాగంగా పెదనాగమయ్యపాలెం, చిన నాగమయ్యపాలెం ఎంపీయూపీ, పాతపాలెం ఎంపీపీ పాఠశాలల విద్యార్థులకు డాక్టర్ కల్యాణి, తదితరులు పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందించారు. దివీస్ సీఎస్ఆర్ మేనేజర్ సురేశ్‌కుమార్ దేవళ్ల, లైజనింగ్ అధికారి నర్సింహ, ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

బాలలకు మందులు అందిస్తున్న డాక్టర్ కల్యాణి, దివీస్ సీఎస్ఆర్ మేనేజర్ సురేశ్‌కుమార్

సహకార సంఘాల ఉద్యోగుల నిరవధిక సమ్మె

ఆనందపురం, న్యూస్‌టుడే: వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల (ఐక్య వేదిక) ఆధ్వర్యంలో సోమవారం ఆనందపురం డీసీసీబీ బ్రాంచి ఆవరణలో నిరవధిక సమ్మె సోమవారం చేపట్టారు. ప్యాక్స్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్.నారాయణరావు మాట్లాడుతూ.. జీవో.36 వెంటనే అమలు చేయాలన్నారు. యూనియన్ నాయకులు జి.రామకృష్ణ, టి.సన్యాసిరావు, కె.కోటేశ్వరరావు, ఈసీ సభ్యులు ఎం.అప్పారావు, టి.కుమారి, కోశాధికారి డి.జయరావు, ఎం.అవతారం, తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం బ్రాంచి వద్ద సమ్మె చేస్తున్న సహకార సంఘాల ఉద్యోగులు

క్వాంటమ్ కంప్యూటింగ్‌పై సదస్సు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ గాయత్రీ విద్యా పరిషత్ (జీవీపీ) డిగ్రీ అండ్ పీజీ కోర్సుల కళాశాలలో 'క్వాంటమ్ కంప్యూటింగ్ ఫర్ జెన్-జెడ్' అనే అంశంపై సోమవారం సాంకేతిక సదస్సును ప్రారంభించారు. జీవీపీలో కొత్తగా నెలకొల్పిన క్వాంటమ్ ఇన్నోవేషన్ సెంటర్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరగనుంది. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.ఎస్.బోస్, సభ్యుడు ప్రొఫెసర్ పి.వి.శర్మ మాట్లాడారు. పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థుల్లో క్వాంటమ్ కంప్యూటింగ్‌పై అవగాహన, ఆధునిక సాంకేతిక రంగాల్లో నైపుణ్యత పెంపొందించే లక్ష్యంగా ఈ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. సెంటర్ కన్వీనర్ డాక్టర్ శ్రీదేవి, గాయత్రీ మహిళా ఇంజినీరింగ్ కళాశాల (కొమ్మాది) వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుధీర్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.కాంతికిరణ్, ఏయూ ఇంజినీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.స్వప్న తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకుడు డాక్టర్ కిరణ్‌కు జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

హోరాహోరీగా కరాటే, తైక్వాండో పోటీలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: జేఎన్‌టీయూజీవీ పరిధిలోని ఆరు జిల్లాల అంతర ఇంజినీరింగ్ కళాశాలల బాలుర, బాలికల కరాటే, తైక్వాండో సెలక్షన్ ట్రైల్స్ సోమవారం హోరాహోరీగా జరిగాయి. అవంతి విద్యా సంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.ప్రియాంక, వైస్ ఛైర్మన్ శివనందీశ్ పోటీలను ప్రారంభించారు. వివిధ ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన దాదాపు 70 మంది తలపడ్డారు. కరాటేలో విజేతలకు ఒడిశాలోని ఫకీర్‌మోహన్ విశ్వవిద్యాలయంలో, తైక్వాండో విజేతలకు మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లోని సాగి విశ్వవిద్యాలయంలో అఖిల భారత అంతర కళాశాలల పోటీలు ఉంటాయన్నారు. వచ్చే నెల 16 నుంచి 20వ తేదీ వరకూ పోటీలు జరుగుతాయన్నారు. న్యాయ నిర్ణేతలు ప్రవీణ్, మూర్తి, అప్పారావు, రెమో, ప్రిన్సిపల్ మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీలను ప్రారంభిస్తున్న అతిథులు, న్యాయనిర్ణేతలు

డిజిటల్ యుగంలో పేరెంటింగ్‌పై అవగాహన

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీ గీతం మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో 'ఎంపవరింగ్ ఉమెన్ పేరెంటింగ్ ఇన్ ఎ డిజిటల్ వరల్డ్' అనే అంశంపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ శిశు మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ శేఖర్ శశిధర్ మాట్లాడారు. తల్లిదండ్రులు పిల్లలతో భావోద్వేగపూర్వక సంబంధం పెంపొందించుకుంటే వారి మొబైల్ స్క్రీన్ టైమ్ తగ్గించొచ్చన్నారు. గీతం ఆయా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ టి.మాధవి, డాక్టర్ నివేదిత, డాక్టర్ చిక్కాల స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ శేఖర్ శశిధర్‌కు చిత్రం పటం అందజేస్తున్న నిర్వాహకులు

సింహాద్రినాథుడికి వైభవంగా సహస్రనామార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై కొలువుదీరిన అప్పన్న స్వామి సన్నిధిలో సోమవారం సహస్రనామార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు స్వామి, అమ్మవార్లను చూడముచ్చటగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆసీనులను చేశారు. తులసీ దళాలతో సహస్రనామార్చన జరిపారు. అనంతరం నిత్య కల్యాణోత్సవాన్ని కనులపండువగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని సేవించారు.

స్వామి, అమ్మవార్లు

నిత్య కల్యాణంలో పాల్గొన్న భక్తులు

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

కొమ్మాది, న్యూస్‌టుడే: ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మధురవాడ రిక్షాకాలనీలో ఉన్న గురుకుల ప్రతిభా పాఠశాల, కళాశాల, మధురవాడ బక్కన్నపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల, మారికవలస గిరిజన సంక్షేమ కళాశాల, మారికవలస శ్రీచైతన్య జూనియర్ కళాశాలల పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పీఎంపాలెం పోలీస్‌స్టేషన్ సీఐ బాలకృష్ణ నేతృత్వంలో పోలీసు సిబ్బంది చర్యలు తీసుకున్నారు.

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో తొలి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగింది. అరగంట ముందుగా విద్యార్థులు కేంద్రానికి చేరుకున్నారు. ప్రైవేటు కళాశాలలకు చెందిన విద్యార్థులను బస్సుల్లో తీసుకొచ్చారు. కేంద్రం వద్ద పోలీసులు 144 సెక్షన్ విధించారు.

తగరపువలస, గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: తాళ్లవలస తిరుమలలో 575 మంది, నారాయణలో 647 మంది, తగరపువలస శ్రీ బాసరలో 553 మంది, శ్రీ వివేకానందలో 276 మంది, భీమిలి ప్రభుత్వ కళాశాలలో 568 మంది, చిట్టివలస శ్రీ కృష్ణాలో 442 మంది, మూలకుద్దు కేథరిన్‌లో 367 మంది, సంగివలస శశిలో 648 మంది, చిట్టివలస తిరుమలలో 544 మంది, నారాయణలో 452 మంది, పెద్దిపాలెం శ్రీభవిష్యలో 345 మంది పరీక్ష రాశారు. జోన్-1 పరిధిలో 11 పరీక్షా కేంద్రాల్లో తొలిరోజు 98.5 శాతం మంది పరీక్షలకు హాజరైనట్లు అధికారులు చెప్పారు.

మధురవాడ రిక్షాకాలనీ గురుకులంలో ప్రధాన గేటు వద్ద హాల్‌టికెట్లను పరిశీలించి లోపలకు పంపిస్తున్న సిబ్బంది

భీమిలిలో పరీక్ష కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థులు

ప్రజా సమస్యలు పరిష్కరించండి

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ మధురవాడ జోన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో వినతిపత్రాలను జెడ్సీ అయ్యప్పనాయుడు స్వీకరించారు. కొమ్మాది కూడలి నుంచి కారుషెడ్ కూడలి వరకు ఇరువైపులా కాలువలపై ఉన్న సిమెంట్ పలకలు పలుచోట్ల విరిగిపోయి ఉన్న వాటిని బాగు చేయించాలని పౌరసంక్షేమ సంఘం అధ్యక్షులు నాగోతి సూర్యప్రకాష్ విన్నవించారు. జీవీఎంసీ 7వ వార్డు సుద్దగెడ్డ వద్ద దోభీఖానా ఏర్పాటుకు స్థలం ఉందని, ఆ స్థలంలో నిర్మాణం చేపట్టేందుకు అనుమతులు ఇవ్వాలని తెదేపా నాయకులు పిళ్లా వెంకటరావు రజకులతో కలిసి జెడ్సీని కోరారు. నడక వంతెన నిర్మాణానికి సరిపడా స్థలం ఉందని, మిగిలిన స్థలంలో చిరుదుకాణాల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని శ్రీపైడితల్లమ్మ చేతివృత్తుల సంక్షేమ సంఘంతో పాటు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తెడ్డు వెంకటేశ్వరరావు, సంఘం అధ్యక్షకార్యదర్శులు బర్ల శ్రీను, వానపల్లి శ్రీను తదితరులు విజ్ఞప్తి చేశారు.

జెడ్సీ అయ్యప్పనాయుడుకు వినతిపత్రం అందిస్తున్న పౌర సంక్షేమ సంఘం ప్రతినిధులు

(c) eenadu

విశాఖ తూర్పు

సెల్లార్లలో ఆక్రమణల తొలగింపు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగరంలోని పలు భవనాల సెల్లార్లను ఆక్రమించి వ్యాపారాలు కొనసాగిస్తున్న వారిపై సోమవారం జీవీఎంసీ పట్టణ ప్రణాళికాధికారులు దాడులు నిర్వహించారు. ఆపరేషన్ లంగ్స్ 3.0 పేరిట డాబాగార్డెన్స్, ఎంవీపీకాలనీ, 90వ వార్డు గవరవీధి, బుచ్చిరాజుపాలెం, గాజువాక తదితర ఏడు చోట్ల ఆక్రమణలు తొలగించినట్లు పట్టణ ప్రధాన ప్రణాళికాధికారి ఏ.ప్రభాకరరావు తెలిపారు. సెల్లార్లు ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న వారు స్వచ్ఛందంగానే తొలగించాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు.

నేడు ఏయూలో 'హెల్మెట్ ఫర్ లైఫ్' ర్యాలీ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ప్రజలకు శిరస్త్రాణం ప్రాధాన్యతను తెలియజేస్తూ ఆంధ్ర విశ్వవిద్యాలయం సామాజిక బాధ్యతగా 'హెల్మెట్ ఫర్ లైఫ్' ద్విచక్రవాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య హరినాథ్ తెలిపారు. ఏయూ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. మంగళవారం ఉదయం 11 గంటలకు ఏయూ పరిపాలనా భవనం నుంచి ర్యాలీ ప్రారంభించి సిరిపురం కూడలి, రేడియో కేంద్రం, ఆర్కే బీచ్ మీదుగా ఏయూ కన్వెన్షన్ సెంటర్ వరకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉద్యోగులు, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769

మద్దిలపాలెం: 9912120229

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 13వ వార్డు పరిధి చినగదిలి దీనదయాళుపురం వీధి కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు నీరు నిలిచిపోతోంది. – సురేష్ ✓: సిబ్బందిని పంపి కాలువల్లో వ్యర్థాలు తొలగిస్తాం. మురుగు నీరు నిలిచిపోకుండా శుభ్రం చేస్తాం. – పి.వెంకటేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

సుందర్‌నగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: ?: సుందర్‌నగర్ కొండ చివరి భాగంలో కొంతమంది భవన నిర్మాణ వ్యర్థాలు పారబోస్తున్నారు. దీంతో అనధికార డంపింగ్‌యార్డును తలపిస్తున్నది. – బలగ సుధాకర్ ✓: పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. పునరావృతం కాకుండా చూస్తాం.– శివస్వామినాయుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ?: విశాలాక్షినగర్ పరిధిలోని ఎస్సీ, ఎస్టీకాలనీలో రోజు విడిచి రోజు కుళాయిలు విడిచిపెడుతున్నారు. ప్రతిరోజు ఇవ్వాలి.– మానస, గృహిణి ✓: పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. – శ్రీనివాస్, ఏఈ. శివాజీపాలెం

మద్దిలపాలెం), న్యూస్‌టుడే ?: జీవీఎంసీ 22వ వార్డు పీతలవానిపాలెం, ఆరు కుళాయిల వీధి ప్రాంతాల్లోని కాలువల్లో పూడికలు తొలగించడం లేదు. దుర్వాసన వస్తోంది. – రాంబాబు ✓: సిబ్బందిని పంపించి పూడికలు తొలగిస్తాం. – శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

స్పందనకు వందనం

భూగర్భ లీకేజీ అరికట్టారు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: విశాలాక్షినగర్ సీతకొండ చివరి భాగంలో ఫారెస్ట్ గెస్ట్ హౌస్ వద్ద భూగర్భ మురుగు నీటి శుద్ధి కేంద్రం నుంచి మురుగునీరు నేరుగా సముద్రంలోకి కలిసిపోతుందని నడక సంఘం ప్రతినిధులు 'ఈనాడు మేమున్నాం మీకుతోడుగా' దృష్టికి తీసుకుని వచ్చారు. సోమవారం వార్త ప్రచురితమైంది. భూగర్భ డ్రైనేజీ ఏఈ శ్రీనివాస్ పరిశీలించి సమస్యను పరిష్కరించారు.

ఎం.ఎం.టి.సి.కాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 15వ వార్డు ఎం.ఎం.టి.సి.కాలనీ ప్రాంతాల్లోని కాలువల్లో పూడికలు తొలగించడం లేదని సోమవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిశోర్ స్పందించారు. సిబ్బందితో కాలువల్లో పూడికలు తీయించి పరిసరాలను శుభ్రం చేయించారు.

రైల్వే కార్యాలయం పనులు వేగవంతం

ధారపాలెం(ఆరిలోవ), న్యూస్‌టుడే: దక్షిణ కోస్తా రైల్వే ప్రధాన కార్యాలయం నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. కూటమి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టడంతో ముడసర్లోవ ప్రాంతంలో రైల్వేజోన్ కొరకు కేటాయించిన భూముల్లో నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి. శ్రీకృష్ణాపురం బీఆర్టీఎస్ రోడ్డులోని గురుకుల పాఠశాల దగ్గర నేరుగా జోనల్ కార్యాలయానికి వెళ్లేందుకు రహదారి నిర్మిస్తున్నారు. సుమారు 120 అడుగుల వెడల్పుతో మధ్యలో డివైడర్ ఉండేలా నిర్మిస్తున్నారు. రహదారికి రెండు వైపులా కల్వర్టులు కడుతున్నారు. ఈ మార్గం ప్రారంభమైతే బీఆర్టీఎస్ నుంచి కార్యాలయానికి వెళ్లే మార్గం కొంతదూరం తగ్గనుంది. అంతకు ముందు ఉన్న మార్గం ముడసర్లోవ డంపింగ్ యార్డు పైన కొండ పక్క నుంచి ఉండేది. బీఆర్టీఎస్ నుంచి సుమారు మూడు కిలోమీటర్లు దూరం ఉండేది. దూరం కావడంతో పాటు రోడ్డు బాగు లేదని రైల్వే అధికారులు అభ్యంతరం తెలపడంతో కొత్తగా దగ్గర దారి కొరకు భూములు కేటాయించి రోడ్డు వేస్తున్నారు.

రైల్వే జోన్ కార్యాలయానికి వెళ్లేందుకు నిర్మిస్తున్న రోడ్డు

గత ప్రభుత్వంలో నెమ్మదించినా..: వైకాపా ప్రభుత్వ హయాంలో ముడసర్లోవలో రైల్వే జోన్ కార్యాలయం కొరకు కేటాయించిన భూముల్లోకి వెళ్లేందుకు అధికారులు ఆసక్తి చూపలేదు. అక్కడకు వెళ్లే మార్గం ఇరువైపులా భవన నిర్మాణ వ్యర్థాలతో పాటు తుప్పలు పెరిగిపోయి ఉండటంతో మొదట రైల్వే అధికారులు అడ్డంకులు లేవనెత్తారు. వైకాపా ప్రభుత్వం మాత్రం ఈ రోడ్డునే వినియోగించుకోవాలని చెప్పడంతో పనులు నెమ్మదించాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎంపీ శ్రీభరత్, తూర్పు ఎమ్మెల్యే రామకృష్ణబాబు చర్యలు చేపట్టారు. జోన్ కార్యాలయానికి వెళ్లేందుకు మార్గం నిర్మాణం కోసం కొత్తగా భూములు కేటాయించి ఇవ్వడంతో రైల్వే ఇంజినీరింగ్ అధికారులు ముందుకొచ్చారు. దీంతో పనులు ఊపందుకున్నాయి.

'వికసిత భారత్ - ఏయూ అవకాశాలు' గోడపత్రిక ఆవిష్కరణ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏయూ ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో 'వికసిత భారత్, స్వర్ణాంధ్ర 2047 - ఏయూ అవకాశాలు' అనే అంశంపై నిర్వహించనున్న ప్యానెల్ డిస్కషన్ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. మార్చి 7న ఇంజినీరింగ్ కళాశాలలోని డాక్టర్ వైఎస్ మూర్తి ఆడిటోరియంలో ప్యానెల్ డిస్కషన్ జరగనుందన్నారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాలల్లో చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదిగి వివిధ రంగాల్లో స్థిరపడ్డ వారు హాజరై ప్రసంగించనున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు బీవీఎస్ఎస్‌కే విశ్వనాథరావు, వీఆర్ రావు, ఎస్.జోగేంద్ర, సీహెచ్ రవిశంకర్, డీన్లు ఆచార్య డి.లలితాభాస్కరి, ఆచార్య కె.రాజేంద్రప్రసాద్, డి.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

వికసిత భారత్ గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఏయూ వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్, తదితరులు

'తూర్పు జోన్'కు 26 అర్జీలు రాక

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ తూర్పు జోన్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 26 వినతులు వచ్చాయన్నారు. వాటిలో రెవెన్యూ-4, ప్రజారోగ్యం-5, పట్టణ ప్రణాళికకు-13, ఇంజినీరింగ్-3, యూసీడీ-1 వచ్చాయని అధికారులు తెలిపారు. సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జెడ్సీ ఆదేశించారు.


వినతులు స్వీకరిస్తున్న జెడ్సీ కె.శివప్రసాద్

పీసీ సర్కార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న దృశ్యం

ఘనంగా ఇంద్రజాలికుల దినోత్సవం

ఇందిరానగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: బాలవికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ తహసీల్దారు కార్యాలయం పక్కన ఉన్న ప్రభుత్వ బాలికల గృహంలో ప్రముఖ ఇంద్రజాలికుడు సీనియర్ పీసీ సర్కార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీ సర్కార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఇంద్రజాలంలో ఆయన చేసిన అద్భుతాలను సంస్థ కార్యదర్శి నరవ ప్రకాశరావు బాలికలకు వివరించారు. గోపాలపట్నానికి చెందిన ఇంద్రజాలికుడు అన్వర్‌బాషా మ్యాజిక్‌షో చేసి అందరిని ఆశ్చర్యపరిచారు. కార్యక్రమంలో బాలికల గృహం సూపరింటెండెంట్ నయోమి, సిబ్బంది పాల్గొన్నారు.

నిధుల సేకరణకు సైకిల్ యాత్ర

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: పోలియో నిర్మూలన కోసం నిధులు సేకరించాలనే లక్ష్యంతో నగరంలోని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి 355 కి.మీ సైకిల్ యాత్ర చేశారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి సోంపేట, శ్రీకాకుళం, రాజాం, బొబ్బిలి, విజయనగరం మీదుగా విశాఖలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల వరకు యాత్ర చేసినట్లు మద్దిలపాలెం రోటరీ క్లబ్ అధ్యక్షుడు కామేశ్వరరావు తెలిపారు. ఆయనకు విశాఖ క్లబ్ సభ్యులు ఏయూ మైదానంలో సాదర స్వాగతం పలికారు. 'ఎండ్ పోలియో' కార్యక్రమానికి ప్రతి సభ్యుడు ఉదారంగా విరాళాలు అందించాలని సైకిల్ యాత్రతో పిలుపునిచ్చారన్నారు. ఈ యాత్రలో రోటరీ ప్రాంతీయ పోలియో ఛైర్ రాంబాబు, శశిజైస్వాల్ నరేన్, అడపా భాస్కర్, రఘుపతి, జగన్, కోనేరు మధు, బాబి, సత్యశ్రీ, నందిని, గాయత్రి, నీరజ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ్ చక్రవర్తితో విశాఖ రోటరీ క్లబ్ ప్రతినిధులు, సభ్యులు

గడువులోగా సమస్యలు పరిష్కరించండి

సిరిపురం (ఏయూ ప్రాంగణం), న్యూస్‌టుడే: వీఎంఆర్డీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి 16 ఫిర్యాదులు అందాయి. ప్రణాళిక విభాగానికి 10, ఎస్టేట్ 3, సాంకేతిక విభాగానికి 1, పరిపాలన 2 ఫిర్యాదులు వచ్చాయి. వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్ ఫిర్యాదులు స్వీకరించారు. నిర్ణీత కాలపరిమితిలోగా సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రణాళిక విభాగానికి చెందిన వాటిలో అత్యధికంగా ఇటీవల చేపట్టిన మాస్టర్‌ప్లాన్ సవరణకు చెందినవే. కార్యక్రమంలో కార్యదర్శి పి.మురళీకృష్ణ, ప్రధాన పట్టణ ప్రణాళిక అధికారిణి వి.శిల్ప, ఎస్టేట్ అధికారి దయానిధి సిబ్బంది పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్

యువత నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

ఎంవీపీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: యువత సాంకేతిక పరిజ్ఞానంతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సమత కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దీపికాదాస్ అన్నారు. ఎంవీపీకాలనీలోని కళాశాలలో సోమవారం బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఐటీ రంగంలో బీసీఏ విద్యార్థులకు అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు లక్ష్య సాధనతో ముందుకుసాగాలన్నారు. అనంతరం విద్యార్థులు నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు. ప్రిన్సిపల్ సారబంది, వైస్ ప్రిన్సిపల్ బి.శిల్ప, విభాగాధిపతి టి.హరినాథ్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న సమత కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దీపికాదాస్ తదితరులు

కారులో అగ్ని ప్రమాదం.. తప్పిన ముప్పు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: విద్యుదాఘాతం కారణంగా ఓ కారులో మంటలు చెలరేగాయి. ఆ వివరాలిలా ఉన్నాయి. పెదవాల్తేరు వీఐపీ రోడ్డులో ఎ.నారాయణరావు, తన భార్యతో కలిసి కారులో వస్తుండగా ఒక్కసారిగా కారులో మంటలు చెలరేగాయి. దీంతో కారును పక్కకు ఆపి ఇద్దరూ దిగిపోవడంతో ప్రమాదం తప్పింది. బాధితుడి ఫిర్యాదు మేరకు మూడో పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వీఎంఆర్డీఏ పనుల పురోగతిపై సమీక్ష

సిరిపురం(ఏయూ ప్రాంగణం), న్యూస్‌టుడే: వీఎంఆర్డీఏ ప్రణాళిక విభాగం అధికారులతో సంస్థ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్ సోమవారం సమీక్ష నిర్వహించారు. మాస్టర్‌ప్లాన్ ప్రాధాన్యత, రహదారుల రైట్ ఆఫ్ వే(ఆర్ఓడబ్ల్యూ) నిర్మాణ పరిహారం చెల్లింపులు, టెండర్ల స్థితి, పనుల పురోగతి, విద్యుత్తు స్తంభాల మార్పిడి, అమలు గడువులపై సమగ్రంగా చర్చించారు. అడవివరం - శొంఠ్యాం రహదారిలో ఉన్న ప్రైవేట్ నిర్మాణాల తొలగింపు ఈనెల 24 నుంచి ప్రారంభించాలని, 14కేవీ విద్యుత్తు స్తంభాల మార్పిడి పనులు మార్చి 15లోగా పూర్తి చేయాలని, ఈకో-సెన్సిటివ్ జోన్ పరిధిలో పనులు ఆలస్యం కాకుండా చేపట్టాలని, రక్షిత అటవీ ప్రాంత పరిధి(1.8కి.మీ)లో పనులు ప్రభుత్వం నుంచి అనుమతులు పొందిన తరువాత మాత్రమే చేపట్టాలన్నారు. తాళ్లవలస - కొత్తవలస రహదారి నిర్మాణంలో అంగీకారం తెలిపిన కట్టడాలను తక్షణమే తొలగించాలని, స్పందించని యజమానులకు నోటీసులు జారీ చేసి వారితో ప్రత్యక్షంగా చర్చించి సమస్యను పరిష్కరించాలన్నారు. బోయపాలెం - కాపులుప్పాడ, వేపగుంట - పినగాడి రహదారి టీడీఆర్ చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి ఆదివారం రహదారి నిర్మాణ పనులను డ్రోన్ ద్వారా చిత్రీకరించాలని నిర్ణయించారు. సమావేశంలో సంయుక్త కమిషనర్ రమేశ్, ప్రధాన ఇంజినీర్ వినయ్‌కుమార్, ప్రధాన ప్రణాళిక అధికారిణి వి.శిల్ప, ఆర్డీవో సంగీత్ మాధుర్, పర్యవేక్షక ఇంజినీర్ భవానీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్

మనిషికి మనసే పెద్ద శత్రువు

ఎంవీపీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: జ్ఞాన వైరాగ్యమే భాగవత పరమార్థం అని ప్రముఖ ప్రవచనకర్త సామవేదం షణ్ముఖశర్మ పేర్కొన్నారు. విశాఖ రుషిపీఠం, సత్సంగం ఆధ్వర్యంలో ఎంవీపీకాలనీ సెక్టార్-6లోని ఏబీసీ పార్కులో భాగవతం ప్రవచన యజ్ఞం ఐదో రోజు సోమవారం కొనసాగింది. ఈ సందర్భంగా సప్తమ స్కంధం లోని ప్రహ్లాదుని జ్ఞాన భక్తి విధానాన్ని భక్తులకు వివరించారు. ఏది భద్రం, ఏది ఉత్తమం అని తండ్రి హిరణ్యకశ్యపుడు అడిగిన ప్రశ్నకు ప్రహ్లాదుడు ఇచ్చిన సమాధానం ప్రవచనరూపంలో ఆసక్తిగా తెలియజేశారు. అందరి క్షేమం కోరే వాడే భగవంతుడు అని వివరించారు. మనసు కంటే పెద్ద శత్రువు ఎవరూ లేరన్నారు. మనసును అదుపులో ఉంచుకోవాలని తెలియజేశారు.

ప్రసంగిస్తున్న సామవేదం షణ్ముఖ శర్మ

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 9వ వార్డు విశాలాక్షినగర్, ఎస్సీఎస్టీ కాలనీ ప్రాంతాల్లోని పలు యూజీడీ మ్యాన్‌హోల్స్ ప్రమాదకరంగా మారాయి. రహదారి కన్నా కిందకు కుంగిపోవడంతో రాకపోకలు సాగించే సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో ప్రయాణికులు భయపడుతున్నారు. ప్రమాద సూచికగా స్థానికులు టైరును మ్యాన్‌హోల్ వద్ద ఉంచారు. తక్షణమే సంబంధిత సిబ్బంది స్పందించి మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

మ్యాన్‌హోల్ వద్ద ప్రమాద సూచికగా ఉంచిన టైరు

ప్లకార్డులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

వ్యర్థాలతో ఎరువుల తయారీపై అవగాహన

ఎంవీపీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: ఎంవీపీకాలనీలోని సెవెంత్‌డే అడ్వెంటిస్ట్ పాఠశాలలో పరిసరాల పరిశుభ్రత, ఇంటి నుంచి వెలువడే వ్యర్థాలతో ఎరువుల తయారీపై విద్యార్థులకు గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జె.వి.రత్నం సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యర్థ రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. పర్యావరణ హిత నినాదాలతో కూడిన ప్లకార్డులను విద్యార్థులతో ప్రదర్శించారు. కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ విశాఖ కోఆర్డినేటర్ శ్రుతిశ్రీ, ఛైల్డ్ రైట్స్ ప్రొటక్షన్ ఫోరం రాష్ట్ర కోకన్వీనర్ విశాలాక్షి, పాఠశాల ప్రిన్సిపల్ నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత హోమియో వైద్య శిబిరానికి స్పందన

ఆటోమోటివ్(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 22వ వార్డు కళాభారతి ఆడిటోరియం రహదారి మార్గంలో హీలియోస్ హోమియోపతి వైద్యశాల ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కీళ్లనొప్పులు, చర్మ సమస్యలు, మైగ్రేన్, మధుమేహం పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సుమారు 180 మంది పరీక్షలు చేయించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో హోమియో వైద్యులు డాక్టర్ యమున, డాక్టర్ జస్మిత, డాక్టర్ లిఖిత పాల్గొన్నారు.

శిబిరానికి వచ్చిన వారిని పరీక్షిస్తున్న వైద్యులు

'పది' విద్యార్థులకు కీలక సమయమిది

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: మార్చి 15 నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఈ 20 రోజులు చాలా కీలకమని డీఈఓ ఎన్.ప్రేమకుమార్ అన్నారు. సోమవారం రాత్రి తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చదువుతో పాటు ఇంట్లో ప్రశాంత వాతావరణం పిల్లలకు కల్పించాలని, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంచాలని, మంచి ఆహారం అందించాలని సూచించారు. ఒత్తిడి లేకుండా తక్కువ సాధనతో ఎక్కువ మార్కులు వచ్చేలా ఉపాధ్యాయులు తర్ఫీదు ఇచ్చేలా కృషి చేయాలన్నారు. డిప్యూటీ డీఈఓ సోమేశ్వరరావు, చినగదిలి మండల విద్యాశాఖాధికారులు సీహెచ్ రవీంద్రబాబు, అనురాధ, జిల్లా కామన్ బోర్డు కార్యదర్శి కృష్ణకుమార్, తోటగరువు పాఠశాల ప్రధానోపాధ్యాయిని జీకే దుర్గాభవాని, అడివివరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇమంది పైడిరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులతో డీఈవో

గోల్డ్ డిపాజిట్ పథకంలో అన్నవరం ఆలయ బంగారం

అన్నవరం, న్యూస్‌టుడే : అన్నవరం దేవస్థానానికి భక్తుల నుంచి హుండీల్లోకి, నేరుగా కానుకల రూపంలో వచ్చి స్వామివారి అలంకరణకు అనువుగా లేని, నిరుపయోగంగా ఉన్న 9.646 కిలోల (మిశ్రమ, రాళ్లతో సహా ఉండే) బంగారు ఆభరణాలు ఎస్‌బీఐ విశాఖపట్నం ప్రధాన శాఖలో సోమవారం డిపాజిట్ చేశారు. ఈ పక్రియ ద్వారా సురక్షితమైన పెట్టుబడి, భద్రత, వడ్డీ రూపంలో అదనపు ఆదాయం సమకూరనుంది. ఈవో వి.త్రినాథరావు, డిప్యూటీ కమిషనర్ బాబూరావు, సహాయ కమిషనర్ మంజుల, దేవాదాయశాఖ ఆభరణాల తనిఖీ అధికారి పల్లంరాజుల సమక్షంలో తనిఖీ చేసి బ్యాంకు ప్రతినిధి ఏఈవో ఎల్.శ్రీనివాస్‌కు అందించారు. ఈ బంగారాన్ని కరిగించి స్వచ్ఛత ఆధారంగా నికరం లెక్కించి బ్యాంకు అధికారులు బాండ్లు జారీ చేస్తారు. * గతంలో 32.790 కిలోల బంగారం (నాలుగు పథకాల్లో) డిపాజిట్ చేయడంతో వడ్డీ రూపంలో ఆదాయం వస్తోంది. అప్పట్లో 2.25 శాతం వడ్డీ ఉండేదని, ప్రస్తుతం కేవలం 0.3 శాతం రానున్నట్లు తెలుస్తోంది. మొదట్లో రూ.33లక్షల వరకు వడ్డీ రూపంలో ఆదాయం వచ్చేది. రేట్లు తగ్గడంతో ప్రస్తుతం రూ.16 లక్షలు మాత్రమే వస్తున్నాయి.

బంగారాన్ని బ్యాంకు అధికారులకు అప్పగిస్తున్న ఆలయ అధికారులు

వైభవంగా పైడితల్లి అమ్మవారి జాతర

శివాజీపాలెం(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 22వ వార్డు శివాజీపాలెంలోని వేపచెట్టు పైడితల్లి అమ్మవారి ఆలయ ప్రథమ జాతర ఆలయ సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు పసుపు, కుంకుమ కలిపిన కలశాలను ఊరేగించి ఆ జలాలతో అమ్మవారికి అభిషేకాలు చేశారు.

కలశాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

'సత్రం భూములు కాజేసే యత్నాలు అడ్డుకోండి'

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలోని కామమ్మ సత్రం భూములు 1.11 ఎకరాలు కాజేసే యత్నాలు జరుగుతున్నాయని.. దీనిని అడ్డుకోవాలని కోరుతూ విశాఖపట్నంలోని కన్యకాపరమేశ్వరి దేవస్థాన సభ్యులు అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదుచేశారు. అనకాపల్లి ఆర్డీఓ, తహసీల్దార్‌కు సైతం అర్జీ ఇచ్చారు. అయితే.. ఈ భూముల అంశం చర్చనీయాంశమైన నేపథ్యంలో రెవెన్యూ రికార్డుల ప్రకారం ఇది ఇనాం భూమిగానే ఉందని, 22ఏ నిషేధిత జాబితాలో లేదని కలెక్టర్ కార్యాలయం నుంచి ఓ ప్రకటన విడుదల చేశారు. సెటిల్‌మెంట్ ఫర్ అడంగల్ (ఎస్ఎఫ్ఏ) యల్లపు సమ్మన్న పట్టాదారుగా నమోదయ్యాయన్నారు. గతంలో కన్యకాపరమేశ్వరి దేవస్థానానికి దత్తత ఇచ్చినట్లు రెవెన్యూ రికార్డులు, అడంగల్‌లో నమోదు కాలేదని అందులో పేర్కొన్నారు. * ఐజీఆర్ఎస్ (ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్) రికార్డుల ప్రకారం ఇది వెంకటేశ్వరస్వామి దేవస్థానం భూమిగా ఉందని జిల్లా దేవాదాయ శాఖ అధికారి సుధారాణి తెలిపారు. ఒకే భూమిపై దేవాదాయశాఖ అధికారులు ఒకలా, కలెక్టర్ కార్యాలయ వర్గాలు మరొకలా పేర్కొనడం గమనార్హం. అయితే నిషేధిత జాబితా నుంచి ఈ భూములను తొలగించడం వ్యూహాత్మకంగా జరిగిందనే చర్చ సాగుతోంది.

ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపనకు అంకురార్పణ

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరి క్షేత్రపాలకుడు బాలాత్రిపుర సుందరీ సమేత త్రిపురాంతక స్వామి ఆలయ ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠాపన ప్రక్రియకు పండితులు సోమవారం శాస్త్రోక్తంగా అంకురార్పణ చేశారు. ఆలయ ప్రధానార్చకులు వెంకటరమణమూర్తి శర్మ నేతృత్వంలో పండితులు వైదిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పార్వతీ పరమేశ్వరుల ఉత్సవమూర్తులను శోభాయమానంగా అలంకరించి నాదస్వర మంగళవాయిద్యాల నడుమ ఆలయ ప్రదక్షిణగా యాగశాల ప్రవేశం జరిపించారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, కుంభావాహన పూజలు జరిపారు. సాయంత్రం మృత్సంగ్రహణం, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠాపన, హోమం, ధ్వజారోహణ కార్యక్రమం జరిగాయి. సింహాచలం దేవస్థానం ఈవో జె.వెంకటరావు సతీసమేతంగా పూజల్లో పాల్గొని కంకణధారణ చేశారు. మంగళవారం విశేష హోమాలు, పూజలు, గ్రామ తిరువీధి జరగనున్నాయి.

పూజల్లో పాల్గొన్న ఈవో వెంకటరావు దంపతులు

పేరుకుపోయిన వ్యర్థాలు

చినగదిలి(ఆరిలోవ), న్యూస్‌టుడే: ఆరిలోవ హెల్త్ సిటీ ప్రాంగణంలో ఖాళీగా ఉన్న స్థలాల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. ఆ ప్రాంతంలో మరుగుదొడ్లు లేక ఆసుపత్రుల మధ్య ఖాళీ స్థలాల్లో మూత్ర విసర్జన చేస్తున్నారని, పశువులు, పందుల సంచారం ఎక్కువగా ఉండటంతో పరిసరాలు దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు చెబుతున్నారు. జీవీఎంసీ అధికారులు పరిశీలించి ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు తొలగించాలని, మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

హెల్త్ సిటీ ఆసుపత్రుల వద్ద ఇలా..

స్వచ్ఛతకు తొలి ప్రాధాన్యం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ జిల్లాలో స్వచ్ఛతకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ అన్నారు. భీమిలి మండలం తాటితూరు, ఆనందపురం మండలం ఎల్‌వీపాలెం, పెందుర్తి మండలం ఎస్ఆర్‌పురం గ్రామాలకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సమకూర్చిన మూడు బ్యాటరీ స్వచ్ఛరథాలను సోమవారం ఆయన కలెక్టరేట్‌లో ప్రారంభించారు. ప్రతి 'ఈ-ఆటో' విలువ రూ.1.40 లక్షలు ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో వ్యర్థాల సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణకు వాహనాలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఎంవీఏ.శ్రీనివాసరావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్ఈ రామస్వామి, పంచాయతీ రాజ్ డీఈ సత్యనారాయణ, ఏపీడీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛరథాలను ప్రారంభిస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

నేడు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే : రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్ మంగళవారం విశాఖ రానున్నారు. విజయవాడ నుంచి ఉదయం 8.30 గంటలకు నగరానికి చేరుకుని, స్థానికంగా ఏర్పాటు చేసే కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం తిరిగి విజయవాడకు పయనమవుతారు.

(c) eenadu

నూకాంబిక అమ్మవారికి ప్రత్యేక పూజలు

మురళీనగర్, న్యూస్‌టుడే: జీవీఎంసీ 49వ వార్డు బర్మాక్యాంప్ జైభారత్‌నగర్‌లో కొలువైన నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర మహోత్సవాలు ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. బుధవారం ఉదయం 9:30 నుంచి 10:30 గంటల మధ్య ఉత్సవాలకు సంబంధించిన పందిరిరాట పూజలు గ్రామప్రజల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

విశాఖ ఉత్తరం

• విశాఖ ఉత్తరం • విశాఖ దక్షిణం

‘భవన నిర్మాణ కార్మికుల్ని ఆదుకోండి’

కార్పొరేషన్, న్యూస్‌టుడే : భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంఘం (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి పడాల రమణ కోరారు. సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద కార్మికులు, ఏఐటీయూసీ ప్రతినిధులు నిర్వహించిన ఆందోళనలో ఆయన పాల్గొన్నారు. కార్మిక సంక్షేమ బోర్డులో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లు వెంటనే చెల్లించాలని, కార్మికుడు మరణిస్తే రూ.5 లక్షలు పరిహారం, మట్టి ఖర్చులు రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమాన్ని గత వైకాపా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కూటమి ప్రభుత్వం స్పందించి... తగిన న్యాయం చేయాలని కోరారు. అనంతరం ‘చలో కలెక్టరేట్’ పేరిట ర్యాలీ నిర్వహించి, కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశారు. కార్మిక, ఏఐటీయూసీ నాయకులు కూన కృష్ణారావు, పిల్లి వీర్రాజు, బోర రమణ, నూక రాజు, సూరిబాబు, నారాయణరావు, ఈశ్వరరావు, శివారెడ్డి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనలో పాల్గొన్న కార్మికులు, ఏఐటీయూసీ ప్రతినిధులు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : ?: జీవీఎంసీ 41వ వార్డు కాన్వెంట్ కూడలి నుంచి శ్మశానవాటికకు వెళ్లే మార్గంలో లారీలు అడ్డుగా ఉంటున్నాయి. స్థానిక మార్కెట్ నుంచి సరకు ఎగుమతి, దిగుమతి కోసం వచ్చిన లారీలను అనధికారికంగా పార్కింగ్ చేస్తున్నారు. – చిన్నారావు, అల్లిపురం. ✓: సిబ్బందితో క్షేత్రస్థాయి పరిశీలన చేయించి, చర్యలు చేపడతాం.
– ఝాన్సీ, పట్టణ ప్రణాళిక అధికారి

అల్లిపురం, న్యూస్‌టుడే : ?: జీవీఎంసీ 34వ వార్డు పరిధి కాలువల్లో పేరుకుపోతున్న వ్యర్థాలను సకాలంలో తొలగించడం లేదు.
– వెంకటేశ్వరరావు, అచ్చియమ్మపేట
✓: అధికారులతో మాట్లాడి, శుభ్రత పనులకు ఆదేశాలు జారీ చేస్తాం.
– డాక్టర్ కృష్ణంరాజు, ఏఎంహెచ్‌వో.

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: గాంధీనగర్ అభయాంజనేయస్వామి ఆలయం వెనుక గ్రీన్ బెల్టులో చెత్త పేరుకుపోయింది. – రాజా
✓: సిబ్బందిని పంపించి శుభ్రం చేయిస్తాం.
– వెంకటేశ్వరరావు, 24వ వార్డు పారిశుద్ధ్య అధికారి

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 51వ వార్డు రామన్నకాలనీ, గాంధీనగర్‌లోని గెడ్డలు వ్యర్థాలతో నిండిపోయాయి. – ఎం.అజయ్ ✓: సిబ్బందిని పంపించి పూడికలు తొలగిస్తాం. – వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ?: జీవీఎంసీ 37వ వార్డు ప్రభుత్వ గృహ సముదాయం వద్ద అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు గుమిగూడి మద్యం తాగుతూ, స్థానికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.
– రాజశేఖర్, స్థానికుడు ✓: రాత్రి గస్తీ నిర్వహించి, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగే వాళ్లపై చర్యలు తీసుకుంటాం.
– వరప్రసాద్, ఒకటోపట్టణ సీఐ.

వీడని నిర్లక్ష్యం.. ప్రాణాలు బలి..

గురుద్వారా, న్యూస్‌టుడే

కొంతమంది వాహనచోదకుల నిర్లక్ష్యం నిండు ప్రాణాలను బలితీసుకుంటోంది. రోడ్డెక్కిన తర్వాత వాహనాలను ఇష్టానుసారంగా నడపటం ఇతరులకు శాపంగా మారుతోంది. నగరంలో ఇటీవల కాలంలో పెరుగుతున్న ప్రమాదాలే దీనికి నిదర్శనం. ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం, అతివేగం, మద్యం తాగి నడపడం వంటి కారణాలే ప్రధానంగా కనిపిస్తున్నాయని పోలీసులు చెబుతున్నారు. నగరంలో ప్రధానమైన సత్యం కూడలి నుంచి గురుద్వారాకు వెళ్లే జాతీయ రహదారిపై ఇటీవల ట్రాలీ ఢీకొని ఓ వ్యక్తి మృత్యువాత పడ్డాడు. వీటిపై పోలీసులు జరిపిన దర్యాప్తులో ట్రాలీ డ్రైవర్ నిర్లక్ష్యం, సిగ్నల్ వ్యవస్థను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా నడపటమే కారణంగా తేలింది.

కీలకంగా మారిన జాతీయ రహదారి..: నగరంలో మద్దిలపాలెం నుంచి గురుద్వారా, సీతమ్మధార నుంచి జగదాంబ ప్రాంతాలకు వెళ్లాలంటే వాహనదారులు జాతీయ రహదారినే ఎక్కువగా వినియోగిస్తారు. ప్రమాదాల నియంత్రణకు ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు చేసి జరిమానాలు విధిస్తున్నా మద్యం మత్తులో జరిగే ప్రమాదాలు తగ్గుముఖం పట్టడం లేదు. ట్రాఫిక్ యంత్రాంగం పలు విధాలుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా వాహనచోదకుల నిర్లక్ష్యానికి ప్రాణాలు మూల్యంగా చెల్లించాల్సి వస్తోంది. ఫలితంగా కుటుంబాలు రోడ్డున పడాల్సిన దుస్థితి తలెత్తుతోంది. ఉదయం, సాయంత్రం సమయాల్లో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో సిగ్నల్ వ్యవస్థ, ట్రాఫిక్ సిబ్బంది ఉంటున్నా కూడా ఘటనలు చోటుచేసుకోవడంతో అధికారులకు ఏం చెయ్యాలో దిక్కుతోచని పరిస్థితి నెలకొంటోంది.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

ఇటీవల జరిగిన ప్రమాదాలు..: ■ రెండు నెలల కిందట ఓ ద్విచక్ర వాహనదారుడు తన తల్లిని వెనుక కూర్చోబెట్టుకొని ఇంటికి వెళ్తుండగా ఆశీల్‌మెట్ట కూడలి దగ్గర వాహనం అదుపుతప్పి బస్సు మార్గంలోకి వెళ్లడంతో ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ అక్కడికక్కడే దుర్మరణం చెందింది. ■ నెల రోజుల కిందట సత్యంకూడలి నుంచి గురుద్వారా వైపు వెళ్తున్న ట్రాలీ తెల్లవారుజామున 3 గంటల సమయంలో మలుపు తిరుగుతున్న పాల వాహనాన్ని ఢీకొట్టడంతో వెనుక ఉన్న ఓ వ్యక్తి మృతిచెందగా మరో ఇద్దరు గాయాలపాలయ్యారు.

బాధ్యత వహించాలి: మితిమీరిన వేగం, శిరస్త్రాణం ధరించకపోవడం, మద్యం మత్తులో అధికం శాతం యువత రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. ట్రాఫిక్ నిబంధనలు పెడచెవిన పెట్టి ప్రమాదాలు కోరి తెచ్చుకుంటున్నారు. వీటి నియంత్రణకు కళాశాలల్లోని విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రధాన కూడళ్లలో సైతం ప్రచారం చేస్తున్నాం. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను బాధ్యతగా తీసుకుంటేనే వీటిని నియంత్రించగలం. – ప్రభాకరరావు, ద్వారకా సబ్‌డివిజన్ ట్రాఫిక్ సీఐ

■ ఏడాదిలో కాలంలో ద్వారకా పోలీస్‌స్టేషన్ పరిధిలో: ప్రమాదాలు 29, మృతులు 6, క్షతగాత్రులు 22

బిల్లుల ఉపసంహరణకు డిమాండ్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని విశాఖ జిల్లా పింఛనుదారుల సంఘం అధ్యక్ష, కోశాధికారులు డీడీ.ప్రసాదరావు, టి.గోపాలకృష్ణ కోరారు. పింఛనుదారులకు ఇబ్బంది కలిగించేలా ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన బిల్లుల్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ ఈనెల 22, 23న హరియాణాలో అఖిల భారత పింఛనుదారుల సమాఖ్య ఆధ్వర్యంలో మహాసభలు జరిగాయి. ఆయా సభలకు హాజరైన జిల్లా ప్రతినిధులు పలు సమస్యలపై ప్రస్తావించి, నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్రం స్పందించి న్యాయం చేకపోతే... ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

ర్యాలీలో పాల్గొన్న జిల్లా ప్రతినిధులు ప్రసాదరావు, గోపాలకృష్ణ తదితరులు

నేడు ఏయూలో ‘హెల్మెట్ ఫర్ లైఫ్’ ర్యాలీ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ప్రజలకు శిరస్త్రాణం ప్రాధాన్యత తెలిపేలా ఏయూ ఆధ్వర్యంలో ‘హెల్మెట్ ఫర్ లైఫ్’ ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహిస్తామని విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య హరినాథ్ తెలిపారు. ఏయూ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం 11 గంటలకు ఏయూ పరిపాలనా భవనం నుంచి ర్యాలీ మొదలవుతుందన్నారు. సిరిపురం కూడలి, రేడియో కేంద్రం, ఆర్కే బీచ్ మీదుగా ఏయూ కన్వెన్షన్ సెంటర్ వరకు కొనసాగుతుందన్నారు.

అయోడిన్ లోపంపై విద్యార్థులకు అవగాహన

అక్కయ్యపాలెం(దొండపర్తి), న్యూస్‌టుడే: అయోడిన్ లోపం వాటి వల్ల వ్యాధుల గురించి దొండపర్తి సమీప నెహ్రూబజార్ వద్దనున్న జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వైద్యురాలు హారిక సోమవారం అవగాహన కల్పించారు. అయోడిన్ లోపం వల్ల థైరాయిడ్, గొంతులో చిన్నచిన్న కాయలు ఏర్పడి జ్వరాలు వస్తాయన్నారు. అయోడిన్ కలిగిన ఉప్పును వాడాలన్నారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గొలగాని వీరారావు, స్థానిక యూపీహెచ్‌సీ వైద్యురాలు శ్రావణి, ఎన్‌సీడీ కన్సల్టెంట్ డాక్టర్ విశ్వనాథన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరోజిని, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను పరీక్షిస్తున్న వైద్యురాలు హారిక, చిత్రంలో కార్పొరేటర్ వీరారావు, ఆరోగ్య సిబ్బంది

శిక్షణలో పాల్గొన్న వార్డు తెదేపా అధ్యక్షుడు ముక్కా కిశోర్‌కుమార్, స్థానిక నేతలు

వార్డు తెదేపా బూత్ కన్వీనర్లకు శిక్షణ

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 26వ వార్డు తెదేపా కార్యాలయంలో వార్డులోని బూత్ కన్వీనర్లకు శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. వార్డు తెదేపా అధ్యక్షుడు ముక్కా కిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళగిరిలోని కేంద్ర కార్యాలయానికి చెందిన ఐటీడీపీ శిక్షకుడు చింతు కన్నంనాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని అవగాహన కల్పించారు. బూత్ కన్వీనర్లు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. వారి సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వార్డు పరిశీలకులు ఆవాల నారాయణస్వామి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

‘భూ కేటాయింపులు రద్దు చేయాలి’

వన్‌టౌన్, న్యూస్‌టుడే : బావికొండ బౌద్ధక్షేత్రంపై ఇమేజినోవేట్ క్యాంపస్ కోసం కేటాయించిన భూముల్ని వెనక్కి తీసుకోవాలని బుద్ధిస్టు మాన్యుమెంట్స్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ మేరకు వారు సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి, కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కొండపై ప్రైవేటు సంస్థకు భూములు కేటాయించడంతో చారిత్రక ఆధారాలు కనుమరుగవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పురాతన బౌద్ధక్షేత్రాల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. సంఘం ప్రతినిధులు కొత్తపల్లి వెంకటరమణారావు, రాంప్రభు, విజ్ఞానంద్, మధుబాబు, అప్పారావు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న సభ్యులు

తపాలా శాఖ ఆధార్ శిబిరాలకు స్పందన

బాపూజీనగర్‌లో మహిళ వివరాలు తీసుకుంటున్న సిబ్బంది

మాధవధార, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తపాలా శాఖ ఆధ్వర్యంలో ఆధార్ నవీకరణకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు పోస్టల్ అధికారులు తెలియజేశారు. వారం రోజులు పాటు పలు ప్రాంతాల్లో శిబిరాలు నిర్వహిస్తున్నామని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని పోస్టల్ కార్యాలయం సిబ్బంది కోరుతున్నారు. నూతన ఆధార్ నమోదుతో పాటు, ఆధార్‌లో పేర్లు, చిరునామా, పుట్టిన తేదీ, ఫోన్ నెంబర్లు మార్పు, బయోమెట్రిక్ అప్‌డేట్ సేవలు అందించనున్నట్లు తెలిపారు. సోమవారం 104 ఏరియా బాపూజీనగర్‌లో శిబిరం ఏర్పాటు చేశారు. 24, 25 తేదీల్లో మాధవధార ప్రాథమిక పాఠశాలలో, 26న ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో శిబిరాలు నిర్వహిస్తామన్నారు.

■ **ఏఎంసీ వైద్యులకు పదోన్నతులు**

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఆంధ్ర వైద్య కళాశాల(ఏఎంసీ)లోని వివిధ విభాగాల్లో సహ ప్రొఫెసర్లుగా సేవలు అందిస్తున్న వారిలో కొందరికి ప్రొఫెసర్లుగా పదోన్నతి కల్పించి, బదిలీ చేశారు. మెడికల్ ఆంకాలజీ విభాగంలోడాక్టర్ కె.శిల్పకు, ఆప్తమాలజీలో డాక్టర్ మాధవికి, సైకియాట్రీలో డాక్టర్ కె.బాలరవికుమార్‌కు పదోన్నతి కల్పించి, ఏఎంసీలోనే నియమించారు. పీడియాట్రిక్ సర్జరీలో డాక్టర్ జి.హసంతిని తిరుపతి ఎస్‌వీఎంసీకి, కమ్యూనిటీ మెడిసిన్‌లో డాక్టర్ పీజే శ్రీనివాస్‌ను విజయనగరం జీఎంసీకి, ఈఎన్‌టీలో డాక్టర్ బి.రామచంద్రరావును కాకినాడ ఆర్ఎంసీకి, జనరల్ సర్జరీలో డాక్టర్ బి.వెంకటరావు, గైనకాలజీలో డాక్టర్ సుధాపద్మశ్రీని విజయవాడ ఎస్ఎంసీకి, రేడియాలజీలో డాక్టర్ ఎన్.రాధను పాడేరు వైద్య కళాశాలకు బదిలీ చేశారు. ఆనందపురంలో పని చేస్తున్న డాక్టర్ ఎస్.ఎస్.భాగ్యమ్మను ఏఎంసీ బయోకెమిస్ట్రీ విభాగానికి బదిలీ చేశారు.

■ **అందంగా.. ఆదాయం ఆర్జిస్తూ..!**

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : వాణిజ్య ప్రకటనలతో అందంగా, ఆకర్షణీయంగా కనిపిస్తున్న లోకోమోటివ్‌ను వాల్తేర్ రైల్వే తీసుకొస్తున్నారని సీనియర్ డీసీఎం పవన్ కుమార్ తెలిపారు. మూడేళ్ల కాలపరిమితితో విశాఖ కేంద్రంగా పనిచేస్తున్న గుత్తేదారుడికి చెందిన పది ‘డబ్ల్యూఏపీ-7 ఎలక్ట్రిక్ లోకోమోటివ్’లపై వాణిజ్య ప్రకటనలకు ఒప్పందం కుదిరిందన్నారు. రైల్వే ఆస్తుల్ని వినూత్నంగా వినియోగిస్తూ, ఆదాయం ఆర్జించేందుకు ఆలోచనలు చేస్తున్న బృందాన్ని వాల్తేర్ డీఆర్ఎం లలిత్‌బోహ్రా అభినందించారు.

లోకోమోటివ్‌పై వాణిజ్య ప్రకటనలు

వైభవంగా పోలమాంబ పరస

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 30వ వార్డులో సోమవారం శ్రీ పోలమాంబ అమ్మవారి పరసను వైభవంగా నిర్వహించారు. భక్తులు తెల్లవారుజాము నుంచే అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు వివిధ పిండి వంటలతో సిద్ధం చేసిన సారెను ఊరేగించి, అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. సాయంత్రం 5 గంటలకు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పోలమాంబ అమ్మవారి సేవా సంఘం ధర్మకర్త విజయలక్ష్మి, అధ్యక్షులు డి.కనకరావు, కార్యదర్శి జి.శ్రీనివాసరావు, సభ్యులు శంకరరావు, లలితప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఊరేగింపులో పాల్గొన్న మహిళా భక్తులు

ఘనంగా సంత్ గాడ్గే బాబా జయంతి

మాధవధార, న్యూస్‌టుడే: ఓబీసీ, దళిత వర్గాలు అనుసంధానం కావడానికి సంత్ గాడ్గే బాబా చేసిన కృషి మరువలేనిదని భాజపా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగలి గోపీశ్రీనివాసరావు పేర్కొన్నారు. జీవీఎంసీ 50వ వార్డు వంశీనగర్‌లో సోమవారం భాజపా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ప్రముఖ సామాజిక సంస్కర్త సంత్ గాడ్గే బాబా జయంతి ఉత్సవాలను నిర్వహించారు. స్వచ్ఛత, శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకొచ్చారన్నారు. ఈ సందర్భంగా పలువురు రజకులను ఆయన సత్కరించారు. కార్యక్రమంలో భాజపా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రొంగలి విజయచంద్రుడు, వార్డు అధ్యక్షుడు కూన వెంకటరావు, భాజపా నాయకులు ఎస్.రామకృష్ణ, టి.పద్మజ తదితరులు పాల్గొన్నారు.


రజకులను సత్కరిస్తున్న ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.గోపీశ్రీనివాసరావు

వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి వినతి

మాధవధార, న్యూస్‌టుడే: జీవీఎంసీ 49వ వార్డులో కప్పరాడ ఎన్‌జీజీఓఎస్ కాలనీలో ఉన్న వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఉత్తరం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఆలయం పక్కనున్న సింహాచలం దేవస్థానం స్థలంలో కోనేరు, కల్యాణ మండపం నిర్మించాలని, దేవస్థానం నుంచి అనుమతులు మంజూరు చేయాలని వినతిలో కోరారు. త్వరలోనే తగు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు

నేడు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే : రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్ మంగళవారం విశాఖ రానున్నారు. విజయవాడ నుంచి ఉదయం 8.30 గంటలకు నగరానికి చేరుకుని, స్థానికంగా ఏర్పాటు చేసే కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం తిరిగి విజయవాడకు పయనమవుతారు.

■ **గుర్తుతెలియని మృతదేహాలు లభ్యం**

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జగదాంబ కూడలి బస్‌స్టాప్, కేజీహెచ్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తుల మృతదేహాలను స్వాధీనం చేసుకుని, కేజీహెచ్ శవాగారంలో భద్రపరిచామని సీఐ దివాకర్ తెలిపారు. సోమవారం ఆయాచోట్ల మృతదేహాలను గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అందులో ఒకరి వయసు 65 ఏళ్లు, మరొకరి వయసు 60 ఏళ్లు ఉంటాయని, వారిద్దరూ యాచకులని భావిస్తున్నట్లు సీఐ తెలిపారు. బంధువులు ఎవరైనా ఉంటే స్టేషన్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు.

కనీస వేతనాలు చెల్లించాలి

కార్పొరేషన్, న్యూస్‌టుడే : అంగన్‌వాడీలకు కనీస వేతనాలు చెల్లించాలని, కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటలక్ష్మి కోరారు. పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద అంగన్‌వాడీలు నిరసన చేపట్టారు. వైకాపా హయాంలో చేపట్టిన ఆందోళనలకు చంద్రబాబునాయుడు, లోకేశ్, పవన్‌కల్యాణ్ మద్దతు ప్రకటించారని, అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యల్ని పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తగిన న్యాయం చేయాలని కోరారు సంఘం సభ్యులు నూకరత్నం, తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

బీవీకే కళాశాల ఎదుట విద్యార్థులు, తల్లిదండ్రులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : ఇంటర్ తొలి ఏడాది పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. బీవీకే కళాశాల, సంపత్ వినాయగర్ ఆలయం సమీప పరీక్ష కేంద్రాల వద్దకు ఉదయం 7.30 గంటలకే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో చేరుకున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో తీవ్ర రద్దీ నెలకొంది. ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోయింది. ఉదయం 8.30 గంటల వరకు విద్యార్థులను లోపలకు అనుమతించకపోవడంతో వారంతా రోడ్లపైనే వేచి ఉన్నారు. ఆ తర్వాత విద్యార్థులు కేంద్రాల్లోకి వెళ్లారు. పరీక్ష పూర్తయ్యే వరకు విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక రహదారులు, విభాగినులు, దుకాణాలు, చెట్ల నీడలోనే వేచి ఉన్నారు.

మాధవధార, న్యూస్‌టుడే: ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. 104 ఏరియా ప్రియదర్శిని జూనియర్ కళాశాలలో ఉదయం 8 గంటలకే విద్యార్థులు, తల్లిదండ్రులు చేరుకున్నారు. 8.30 గంటల తర్వాత విద్యార్థులను లోపలికి అనుమతించారు. మొత్తం 542 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఒకేసారి విద్యార్థులు, తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలతో రావడంతో బీఆర్టీఎస్ రహదారిలో ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

ప్రియదర్శిని కళాశాల వద్ద..

అవార్డులు పొందిన క్యాడెట్లతో డీఆర్ఎం లలిత్‌బోహ్రా, తదితరులు

ఉత్తమ ప్రతిభకు పురస్కారాలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : తూ.కో.రైల్వే వాల్తేరుకు చెందిన ఆరుగురు స్కౌట్స్ అండ్ గైడ్స్ క్యాడెట్లకు రాష్ట్రపతి అవార్డులు లభించాయని రైల్వే అధికారులు తెలిపారు. ప్రపంచ ఆలోచన దినోత్సవం సందర్భంగా సోమవారం విశాఖ రైల్వేస్టేషన్ సమీప ‘అరణ్య-ది అవుట్‌డోర్ యాక్టివిటీ క్యాంపింగ్ సెంటర్’లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వాల్తేర్ డీఆర్ఎం లలిత్‌బోహ్రా పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ చూపిన ఇద్దరికి రాష్ట్రపతి రోవర్లు, ఇద్దరికి రాష్ట్రపతి గైడ్లు, ఇద్దరికి రాష్ట్రపతి స్కౌట్స్ పేరిట అవార్డులు అందించారు. తూ.కో.రైల్వే మహిళా సంఘం అధ్యక్షురాలు జ్యోత్స్నబోహ్రా, ఏడీఆర్ఎంలు రామారావు, శాంతారావు తదితరులు పాల్గొన్నారు.

■ **ఆటోలో మర్చిపోయిన బ్యాగు అప్పగింత**

ప్రయాణికుడికి బంగారు ఆభరణాలు అందజేస్తున్న క్రైం సీఐ చక్రధర్

గురుద్వారా, న్యూస్‌టుడే : ప్రయాణికుడు ఆటోలో మర్చిపోయి వదిలేసిన బ్యాగును ద్వారకా పోలీసులు గంటల వ్యవధిలో కనిపెట్టి తిరిగి యజమానికి అప్పగించారు. నగరానికి చెందిన పి.ప్రసాద్ సోమవారం ఉదయం రాజాం నుంచి విశాఖ వచ్చాడు. ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఆటో ఎక్కి ద్వారకానగర్ బస్టాప్‌లో దిగాడు. తన వెంట తెచ్చుకున్న బ్యాగును ఆటోలో మరిచిపోయాడు. వెంటనే ఆ వ్యక్తి ద్వారకా క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా సిబ్బంది స్పందించి ఆటోను గుర్తించి డ్రైవర్‌ను సంప్రదించగా స్టేషన్‌కు వచ్చి సంచి అందజేశాడు. అందులో ఆరు తులాల బంగారు ఆభరణాలు ఉండటంతో ద్వారకా సబ్‌డివిజన్ సీఐ చక్రధర్ యజమానికి అప్పగించాడు.

రోడ్లను శుభ్రం చేసి.. చెత్త తొలగించి..

మురళీనగర్, న్యూస్‌టుడే

జీవీఎంసీ 49వ వార్డు మాణిక్యాంబ రజక కాలనీలో భాజపా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. భాజపా నాయకులు ఎన్.రవికుమార్ నేతృత్వంలో స్థానిక భాజపా నాయకులు పాల్గొని రహదారులను శుభ్రం చేశారు. కాలనీలో పేరుకుపోయిన చెత్తను, ఖాళీ స్థలాల్లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు.

శుభ్రత పనుల్లో పాల్గొన్న ఓబీసీ మోర్చా సభ్యులు

వినతులు స్వీకరిస్తున్న జెడ్సీ బి.రాము

సమస్యల పరిష్కారానికి కృషి

మాధవధార, న్యూస్‌టుడే: ప్రజలు తమ పరిధిలో ఉన్న సమస్యలను పీజీఆర్ఎస్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జీవీఎంసీ నార్త్ జోన్ కమిషనర్ బి.రాము పేర్కొన్నారు. మాధవధార వుడాకాలనీలోని నార్త్ జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు స్వీకరించారు. యూసీడీకి 2, ఇంజినీరింగ్ 2, టౌన్‌ప్లానింగ్ 1 మొత్తం 5 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలియజేశారు. పలు విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భూ సమస్యలపై 115 వినతులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : రెవెన్యూ సంబంధిత సమస్యలపై సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌కు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు 115 వినతులు అందజేశారు. విశాఖ, భీమిలి ఆర్డీఓలు సుధాసాగర్, సంగీత్‌మాధుర్, ఆయా మండలాలకు చెందిన తహసీల్దార్లు, పలువురు డిప్యూటీ కలెక్టర్లు పాల్గొన్నారు. ఆయా సమస్యలపై ఆరా తీసి, పరిష్కారానికి హామీ ఇచ్చారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఆర్డీఓలు, తహసీల్దార్లు, డిప్యూటీ కలెక్టర్లు

స్వచ్ఛతకు తొలి ప్రాధాన్యం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ జిల్లాలో స్వచ్ఛతకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ అన్నారు. భీమిలి మండలం తాటితూరు, ఆనందపురం మండలం ఎల్‌వీపాలెం, పెందుర్తి మండలం ఎస్ఆర్‌పురం గ్రామాలకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సమకూర్చిన మూడు బ్యాటరీ స్వచ్ఛరథాలను సోమవారం ఆయన కలెక్టరేట్‌లో ప్రారంభించారు. ప్రతి ‘ఈ-ఆటో’ విలువ రూ.1.40 లక్షలు ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో వ్యర్థాల సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణకు వాహనాలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఎంవీఏ.శ్రీనివాసరావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్ఈ రామస్వామి, పంచాయతీరాజ్ డీఈ సత్యనారాయణ, ఏపీడీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛరథాలను ప్రారంభిస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

(c) eenadu

గాజువాక

•గాజువాక •విశాఖ పశ్చిమం

జిల్లాలో స్వచ్ఛతకు తొలి ప్రాధాన్యం: కలెక్టర్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ జిల్లాలో స్వచ్ఛతకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ అన్నారు. భీమిలి మండలం తాటితూరు, ఆనందపురం మండలం ఎల్‌వీపాలెం, పెందుర్తి మండలం ఎస్ఆర్‌పురం గ్రామాలకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సమకూర్చిన మూడు బ్యాటరీ స్వచ్ఛరథాలను సోమవారం ఆయన కలెక్టరేట్‌లో ప్రారంభించారు. ప్రతి 'ఈ-ఆటో' విలువ రూ.1.40 లక్షలు ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో వ్యర్థాల సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణకు వాహనాలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఎంవీవీ.శ్రీనివాసరావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్ఈ రామస్వామి, పంచాయతీరాజ్ డీఈ సత్యనారాయణ, ఏపీడీ అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 89వ వార్డు సాయినగర్‌లోని కాలువల్లో పూడికలు తొలగించడం లేదు. -రాజు, సాయినగర్
✓: సిబ్బందిని పంపించి పూడిక తొలగిస్తాం. -గోపీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: జీవీఎంసీ 90వ వార్డు కాకానినగర్ ప్రధాన రహదారిలో కొన్ని వీధిదీపాలు వెలగడం లేదు. -రామారావు, కాకానినగర్ ✓: మీ ప్రాంతంలోని వీధిదీపాలకు మరమ్మతులు చేపడతాం. -గోవిందరావు, వీధిదీపాల నిర్వాహకులు

● ఆలయంలో పూజలు

అగనంపూడి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 79వ వార్డు శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకుడు అంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన రుద్రాభిషేకంలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

● నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

గోపాలపట్నం, న్యూస్‌టుడే: గోపాలపట్నం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో నిర్వహణ పనుల కారణంగా మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏపీఈపీడీసీఎల్ ఏఈ-3 డివిజనల్ ఇంజినీర్ బి.సింహాచలం నాయుడు, స్థానిక ఏఈ శ్యామ్‌సుందర్ పేర్కొన్నారు. దీనదయాళ్ శ్రీరామ్‌నగర్, ప్రశాంత్‌నగర్, వుడాకాలనీ, రజకకాలనీ, లక్ష్మీపోలిగ్రౌండ్ ఏరియా, నాయుడు క్వార్టర్స్, రైతుబజార్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని తెలిపారు.

● రైతుబజార్‌లో రైతులకు అవగాహన

గోపాలపట్నం, న్యూస్‌టుడే: గోపాలపట్నం రైతుబజార్‌లో బాల్యవివాహాలు, మత్తు పదార్థాల తదితర అంశాలపై రైతులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్టేట్ అధికారి జి.ప్రసాద్, జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య ఛైర్మన్ ఎ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న రైతులు

● నూతన నియామకం

మల్కాపురం, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 40వ వార్డుకు చెందిన గుత్తుల మధుబాబు భారత మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) జిల్లా కమిటీలో ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర యూనియన్ సోమవారం ఓ ప్రకటనలో ఈ విషయం వెల్లడించినట్లు ఆయన పేర్కొన్నారు. తన ఎంపికకు సహకరించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

● నేడు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్ మంగళవారం విశాఖ రానున్నారు. విజయవాడ నుంచి ఉదయం 8.30 గంటలకు నగరానికి చేరుకుని, స్థానికంగా ఏర్పాటు చేసే కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం తిరిగి విజయవాడకు పయనమవుతారు.

● సెల్లార్లలో ఆక్రమణల తొలగింపు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగరంలోని పలు భవనాల సెల్లార్లను ఆక్రమించి వ్యాపారాలు కొనసాగిస్తున్న వారిపై సోమవారం జీవీఎంసీ పట్టణ ప్రణాళికాధికారులు దాడులు నిర్వహించారు. ఆపరేషన్ లంగ్స్ 3.0 పేరిట దాబాగార్డెన్స్, ఎంవీపీకాలనీ, 90వ వార్డు గవరపేట, బుచ్చిరాజుపాలెం, గాజువాక తదితర ఏడు చోట్ల ఆక్రమణలు తొలగించినట్లు పట్టణ ప్రణాళికాధికారి ఎ.ప్రభాకరరావు తెలిపారు.

నిర్మాణాలు తొలగించిన తర్వాత..

● 'భవన నిర్మాణ కార్మికుల్ని ఆదుకోండి'

కార్పొరేషన్, న్యూస్‌టుడే : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంఘం (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి పడాల రమణ కోరారు. సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద కార్మికులు, ఏఐటీయూసీ ప్రతినిధులు నిర్వహించిన ఆందోళనలో ఆయన పాల్గొన్నారు. కార్మిక సంక్షేమ బోర్డులో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లు వెంటనే చెల్లించాలని, కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షలు పరిహారం, మట్టి ఖర్చులు రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమాన్ని గత వైకాపా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కూటమి ప్రభుత్వం స్పందించి... తగిన న్యాయం చేయాలని కోరారు. అనంతరం 'చలో కలెక్టరేట్' పేరిట ర్యాలీ నిర్వహించి, కలెక్టరేట్‌లో వినతిపత్రాలు అందజేశారు. కార్మిక, ఏఐటీయూసీ నాయకులు కొల్లి సూర్యప్రకాష్, పిల్లి వీరాజు, బోర రమణ, నూకరాజు, సూరిబాబు, నారాయణరావు, ఈశ్వరరావు, శివాజీ, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

కూడళ్లు.. ప్రమాద లోగిళ్లు..!

వరుస ఘటనలతో ప్రయాణికుల బెంబేలు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : జాతీయ రహదారి షీలానగర్ కూడలి నుంచి ఆటోనగర్ కూడలి వరకు, షీలానగర్ నుంచి కాన్వెంట్ కూడలికి వెళ్లే పోర్టు రోడ్డులో ప్రయాణం చేయాలంటే ద్విచక్ర వాహనచోదకులు బెంబేలెత్తిపోతున్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో పలువురి ప్రాణాలు గాల్లో కలిసిపోవడంతో పాటు, మరికొందరు గాయాల బారిన పడడంతో...పలువురు ఆందోళన చెందుతున్నారు.

షీలానగర్‌లో అడ్డదిడ్డంగా వాహన రాకపోకలు

ఇదీ పరిస్థితి..: » పోర్టుతో పాటు, పారిశ్రామిక ప్రాంతంలో వివిధ సంస్థల నుంచి సరకుల ఎగుమతి, దిగుమతి కోసం రాకపోకలు సాగించే లారీలు ఆయా మార్గాల్లోనే ప్రయాణిస్తుంటాయి. రాత్రి సమయంలో, తెల్లవారుజామున, ఉదయం వేళల్లో లారీలు మితిమీరిన వేగంతో ప్రయాణిస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

» గాజువాక, అనకాపల్లి పరిసర ప్రాంతాలకు చెందిన వారు విశాఖ నగరానికి వెళ్లడానికి పోర్టు రహదారినే ఆశ్రయిస్తుంటారు. వారిలో కొందరు ద్విచక్ర వాహనచోదకులు నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ... ప్రమాదాల బారిన పడుతున్నారు. అలాగే ప్రధాన కూడళ్లలో పాదచారులు భారీ వాహనాలను గమనించకుండా రోడ్డు దాటుతుండడంతో ఇబ్బందులు తప్పడం లేదు.

» ఆయా ప్రాంతాల్లో సేవా మార్గాలు అధ్వానంగా ఉండడం, ఎక్కడికక్కడ లారీల అనధికార పార్కింగ్, పూర్తిస్థాయిలో పని చేయని సిగ్నల్స్, ట్రాఫిక్ పోలీసుల పర్యవేక్షణ లేకపోవడం, తదితర సమస్యలతో ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు ఆందోళన చెందుతున్నారు.

ఇటీవల జరిగిన ఘటనలు

★ ఆరు నెలల కాలంలో షీలానగర్ నుంచి బీహెచ్‌పీవీ కూడలి వరకు జరిగిన ప్రమాదాల్లో నలుగురు, పోర్టు రోడ్డులో మరో ఇద్దరు మృతి చెందారు. ఆయా ఘటనల్లో గాయపడిన వారు దాదాపు పది మంది వరకు ఉన్నారు.

★ వీటితో పాటు పోలీసు కేసులు నమోదు కాని ఘటనల్లో, ఇతర చిన్న చిన్న ప్రమాదాల్లో అనేక మంది గాయపడ్డారు.

★ ఇప్పటికైనా పోలీసులు, ఆర్‌అండ్‌బీ, జీవీఎంసీ తదితర విభాగాలకు చెందిన అధికారులు స్పందించి... ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

'సత్రం భూములు కాజేసే యత్నాలు అడ్డుకోండి'

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలోని కామమ్మ సత్రం భూములు 1.11 ఎకరాలు కాజేసే యత్నాలు జరుగుతున్నాయని.. దీనిని అడ్డుకోవాలని కోరుతూ విశాఖపట్నంలోని కన్యకా పరమేశ్వరి దేవస్థాన సభ్యులు అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదుచేశారు. అనకాపల్లి ఆర్డీఓ, తహసీల్దార్‌కు సైతం అర్జీ ఇచ్చారు. అయితే.. ఈ భూముల అంశం చర్చనీయాంశమైన నేపథ్యంలో రెవెన్యూ రికార్డుల ప్రకారం ఇది ఇనాం భూమిగానే ఉందని, 22ఏ నిషేధిత జాబితాలో లేదని కలెక్టర్ కార్యాలయం నుంచి ఓ ప్రకటన విడుదల చేశారు. సెటిల్‌మెంట్ ఫర్ అడంగల్ (ఎస్ఎఫ్ఏ) యల్లప్ప సమ్మన్న పట్టాదారుగా నమోదయ్యాయన్నారు. గతంలో కన్యకాపరమేశ్వరి దేవస్థానానికి దత్తత ఇచ్చినట్లు రెవెన్యూ రికార్డులు, అడంగల్‌లో నమోదు కాలేదని అందులో పేర్కొన్నారు. ★ ఐజీఆర్ఎస్ (ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్) రికార్డుల ప్రకారం ఇది వెంకటేశ్వరస్వామి దేవస్థానం భూమిగా ఉందని జిల్లా దేవాదాయ శాఖ అధికారి సుధారాణి తెలిపారు. ఒకే భూమిపై దేవాదాయశాఖ అధికారులు ఒకలా, కలెక్టర్ కార్యాలయ వర్గాలు మరోలా పేర్కొనడం గమనార్హం. అయితే నిషేధిత జాబితా నుంచి ఈ భూములను తొలగించడం వ్యూహాత్మకంగా జరిగిందనే చర్చ సాగుతోంది.

లారీ ఢీకొని మహిళ దుర్మరణం

ఈశ్వరమ్మ

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : లారీ ఢీకొని మహిళ దుర్మరణం పాలైన ఘటన సోమవారం జాతీయ రహదారి బీహెచ్‌పీవీ కూడలిలో చోటు చేసుకుంది. గాజువాక ట్రాఫిక్ పోలీసుల వివరాల ప్రకారం... సబ్బవరం సమీప ఆరిపాకకు చెందిన కరక ఈశ్వరమ్మ(41) బీహెచ్‌పీవీ కూడలిలో రోడ్డు దాటుతుండగా షీలానగర్ నుంచి గాజువాక వైపు వెళ్తున్న లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని, లారీని స్టేషన్‌కు తీసుకెళ్లారు. మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈశ్వరమ్మ బీహెచ్‌పీవీ నుంచి మిందివెళ్లే మార్గంలోని హోల్‌సేల్ దుకాణంలో చెప్పులు కొనుగోలుకు వచ్చినట్లు సమాచారం.

అందంగా.. ఆహ్లాదంగా..

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం చెరువు వద్ద ఇటీవల మోడల్ లైటింగ్‌ను ఏర్పాటు చేశారు. చెరువు చుట్టూ ఉన్న వాకర్స్ జోన్, పార్క్‌లో దీపాలు అమర్చడంతో... ఆయా పరిసరాలు అందంగా, ఆహ్లాదకరంగా మారాయి. స్థానికంగా నివాసం ఉండే విశ్రాంత ఉద్యోగులు, మహిళలు, చిన్నారులు రోజూ సాయంత్రం పూట సేద తీరుతున్నారు.

గెడ్డ ఆధునికీకరణ పనులు షురూ..!

గాజువాక, న్యూస్‌టుడే : జీవీఎంసీ 71వ వార్డులో నివాసాల మధ్య ప్రమాదకరంగా ఉన్న మురికిగెడ్డ ఆధునికీకరణ పనులను జీవీఎంసీ శ్రీకారం చుట్టింది. శ్రామికనగర్- కుంచమాంబకాలనీ మీదుగా ప్రవహిస్తున్న పాత గెడ్డ పునరుద్ధరణకు ప్రత్యేక నిధులు మంజూరు కావడంతో చురుగ్గా పనులు జరుగుతున్నాయి. 16వ ఆర్థిక సంఘం నిధుల నుంచి విడుదలైన రూ.20 కోట్లతో గాజువాకలో ఎక్కడికక్కడ మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరుస్తున్నారు. పనులు పూర్తయితే ముంపు కష్టాలకు శాశ్వతంగా చెక్ పడుతుందని ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు.

సిగ్నల్స్ పని చేయక ఇబ్బందులు

దర్పణం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : నిత్యం రద్దీగా ఉండే దిగువ ట్యాంక్ సెంటర్ వద్ద ట్రాఫిక్ కష్టాలు తీరడం లేదు. కూడలిలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ సరిగా పని చేయకపోవడంతో వాహనచోదకులు అడ్డదిడ్డంగా రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. కూడలిలో సమస్య పరిష్కారానికి గతంలో పలుమార్లు అధికారులు హామీ ఇచ్చినా... నేటికీ నెరవేరలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

క్రీడా ప్రతిభకు ప్రశంసలు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : క్రీడాంశాల్లో ప్రతిభ చూపిన వెటరన్ క్రీడాకారులను సోమవారం బెల్ క్రీడా మైదానంలో సత్కరించారు. బీహెచ్‌పీవీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, ఉరుకూటి చందు, సంఘం కార్యదర్శి తేజ భాస్కరరావు, ప్రతినిధులు బాబూరావు, నూకరాజు, ప్రసాద్, జాతీయ కబడ్డీ క్రీడాకారుడు కనకరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అసోసియేషన్ సభ్యులు రామారావు ఆల్ ఇండియా మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ఓ బంగారు, ఓ రజత, జి. సీతారామ్ రెండు బంగారు, రెండు రజత పతకాలు సాధించారన్నారు. ఇతర పోటీల్లో ఈవీఎస్ఆర్‌కే. చైతన్య రజత, జి.అఖిల్, సూర్యతేజ కాంస్య పతకాలు సొంతం చేసుకున్నారన్నారు.

వెటరన్ క్రీడాకారులను సత్కరించిన కార్పొరేటర్లు, సంఘం సభ్యులు

24న 'చలో విజయవాడ'

అక్కిరెడ్డిపాలెం, గాజువాక, న్యూస్‌టుడే : జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికులందరూ ఈనెల 24న 'చలో విజయవాడ' కార్యక్రమంలో పాల్గొనాలని మున్సిపల్ వర్కర్స్ సంఘం ప్రతినిధి గొలగాని అప్పారావు కోరారు. సోమవారం గాజువాకలో పారిశుద్ధ్య కార్మికులు నిర్వహించిన నిరసన ప్రదర్శనలో ఆయన మాట్లాడారు. కనీస వేతనాలు అమలు చేయాలని, ఒప్పంద కార్మికుల్ని క్రమబద్ధీకరించాలని, మృతి చెందిన కార్మికుల వారసులకు ఉపాధి కల్పించాలని, ఇతర సమస్యల్ని పరిష్కరించాలని కోరారు. సంఘం సభ్యులు నాగరాజు, గణేశ్, మీనాక్షి, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న పారిశుద్ధ్య కార్మికులు

8న 'పింక్ సఖి శారీ వాక్'

అక్కిరెడ్డిపాలెం, గాజువాక, న్యూస్‌టుడే : మార్చి 8న బీచ్‌రోడ్డులో 'పింక్ సఖి శారీ వాక్' కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. సోమవారం గాజువాకలో నిర్వహించిన కార్యక్రమంలో గోడపత్రిక ఆవిష్కరించారు. మహిళల ఆరోగ్యంపై, క్యాన్సర్ నివారణ చర్యలపై అవగాహనతో పాటు మహిళల సాధికారత లక్ష్యంగా కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. రోహిత్ మెమోరియల్ ట్రస్ట్, హెచ్‌సీజీ ఆసుపత్రి సంయుక్తంగా రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో నిర్వహించే కార్యక్రమానికి సినీనటి, సామాజిక కార్యకర్త గౌతమి నేతృత్వం వహిస్తారన్నారు. ట్రస్టు ప్రతినిధులు పల్లా మురళీ, దిలీప్‌కుమార్, ప్రేరణ, సోమశేఖర్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

బిల్లుల ఉపసంహరణకు డిమాండ్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని విశాఖ జిల్లా పింఛనుదారుల సంఘం అధ్యక్ష, కోశాధికారులు డీడీ. ప్రసాదరావు, టి. గోపాలకృష్ణ కోరారు. పింఛనుదారులకు ఇబ్బంది కలిగించేలా ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన బిల్లుల్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ ఈనెల 22, 23న హరియాణాలో అఖిల భారత పింఛనుదారుల సమాఖ్య ఆధ్వర్యంలో మహాసభలు జరిగాయి. ఆయా సభలకు హాజరైన జిల్లా ప్రతినిధులు పలు సమస్యలపై ప్రస్తావించి, నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్రం స్పందించి న్యాయం చేకపోతే... ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

'కనీస వేతనాలు చెల్లించాలి'

కార్పొరేషన్, న్యూస్‌టుడే : అంగన్‌వాడీలకు కనీస వేతనాలు చెల్లించాలని, కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటలక్ష్మి కోరారు. పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద అంగన్‌వాడీలు నిరసన చేపట్టారు. వైకాపా హయాంలో చేపట్టిన ఆందోళనలకు చంద్రబాబునాయుడు, లోకేశ్, పవన్‌కల్యాణ్ మద్దతు ప్రకటించారని, అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యల్ని పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తగిన న్యాయం చేయాలని కోరారు. సంఘం సభ్యులు నూకరత్నం, తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

అమ్మవార్ల విగ్రహాల ఏర్పాటు

అక్కిరెడ్డిపాలెం, పెదగంట్యాడ, న్యూస్‌టుడే : పెదగంట్యాడ సమీప నెల్లిముక్కు గ్రామ ప్రజల ఆరాధ్య దేవత పెంటమాంబ ఆలయ ఆవరణలో నూతనంగా దుర్గాలమ్మ, కుంచుమాంబ, శ్రీశక్తి, మరిడిమాంబ అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం గణపతి పూజ, యాగశాలలో అఖండ జ్యోతి, మూలమంత్ర హోమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. నిర్వాహకులు జి. మహేశ్వరరెడ్డి, వై. శ్రీనివాస్, సోమనాథరెడ్డి, ఈశ్వరరావు, అప్పలరెడ్డి, సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ఆవరణలో పూజలు చేస్తున్న దృశ్యం

మాదకద్రవ్యాల వినియోగంతో అనర్థాలు

అక్కిరెడ్డిపాలెం, గాజువాక, న్యూస్‌టుడే : మాదకద్రవ్యాల వినియోగంతో అనేక అనర్థాలు జరుగుతాయని జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం గాజువాకలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యుడు రమేశ్ మాట్లాడుతూ... నేటి సమాజంలో యువత, విద్యార్థులు గంజాయి మత్తు బారిన పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై ప్రజలకు అవగాహన కల్పించేలా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో 28 వరకు యాత్రలు, సదస్సులు ఉంటాయన్నారు. డీవైఎఫ్ఐ ప్రతినిధులు రాజు, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు

సామాజిక భవనాల్లేక ఇక్కట్లు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 86వ వార్డు రాసాలమ్మకాలనీ, సైమన్‌నగర్, ఫకీరుతక్యా, తలారివానిపాలెంలో సామాజిక భవనాలు లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు అన్నారు. సోమవారం ఆయన జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రత్యేకంగా నిధులు విడుదల చేసి, సామాజిక భవనాల నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి పరిధి సెక్టార్-1లో ఉక్కు పునరావాస కాలనీలకు మెరుగైన విద్యుత్తు సరఫరా అందించేలా ఉపకేంద్రం ఏర్పాటు చేయాలని స్థానిక అఖిలపక్ష నాయకులు కోరారు. ఈ మేరకు వారు సోమవారం కశింకోట కార్యాలయంలో ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ జి.ప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అఖిలపక్ష నాయకులు బి.సత్యనారాయణ, ఎల్.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్‌కు సమస్య వివరిస్తున్న కార్పొరేటర్ కోటేశ్వరరావు

కుటుంబం చెంతకు తప్పిపోయిన యువకుడు

ఎన్ఏడీకూడలి (బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే: బిహార్ రాష్ట్రానికి చెందిన గోవింద కుమార్ (20) మానసిక స్థితి బాగోలేక ఇటీవల నగరానికి వచ్చేశాడు. ఇతడి గురించి స్థానికుల ద్వారా బుచ్చిరాజుపాలెం నిరాశ్రయుల వసతిగృహం మేనేజర్ ఎ.మమత తెలుసుకుని మానసిక వైద్యశాలలో చేర్పించగా కోలుకున్నాడు. అతడిని శ్రద్ధా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బిహార్‌లోని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఆమె సోమవారం వెల్లడించారు. 8నెలల క్రితం తప్పిపోయిన కుమారుడు కనిపించడంతో తల్లిదండ్రులు ఎంతో ఆనందించి కృతజ్ఞతలు తెలిపినట్లు ఆమె పేర్కొన్నారు.

గోవిందకుమార్‌ను కుటుంబ సభ్యులకు అప్పగించిన ట్రస్ట్ సభ్యులు

ఏఎంసీ వైద్యులకు పదోన్నతులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఆంధ్ర వైద్య కళాశాల(ఏఎంసీ)లోని వివిధ విభాగాల్లో సహ ప్రొఫెసర్లుగా సేవలు అందిస్తున్న వారిలో కొందరికి ప్రొఫెసర్లుగా పదోన్నతి కల్పించి, బదిలీ చేశారు. మెడికల్ ఆంకాలజీ విభాగంలో డాక్టర్ కె.శిల్పకు, ఆప్తమాలజీలో డాక్టర్ మాధవికి, సైకియార్టీలో డాక్టర్ కె.బాలరవికుమార్‌కు పదోన్నతి కల్పించి, ఏఎంసీలోనే నియమించారు. పీడియాట్రిక్ సర్జరీలో డాక్టర్ జి.హసంతిని తిరుపతి ఎస్వీఎంసీకి, కమ్యూనిటీ మెడిసిన్‌లో డాక్టర్ పీజే శ్రీనివాస్‌ను విజయనగరం జీఎంసీకి, ఈఎన్టీలో డాక్టర్ బి.రామచంద్రరావును కాకినాడ ఆర్ఎంసీకి, జనరల్ సర్జరీలో డాక్టర్ బి.వెంకటరావు, గైనకాలజీలో డాక్టర్ సుధా పద్మశ్రీని విజయవాడ ఎస్ఎంసీకి, రేడియాలజీలో డాక్టర్ ఎన్.రాధను పాడేరు వైద్య కళాశాలకు బదిలీ చేశారు. అనంతపురంలో పని చేస్తున్న డాక్టర్ ఎస్.ఎన్.భాగ్యమ్మను ఏఎంసీ బయోకెమిస్ట్రీ విభాగానికి బదిలీ చేశారు.

వేర్వేరు పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

మల్కాపురం, న్యూస్‌టుడే: మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇటీవల జరిగిన పలు పోటీల్లో ప్రతిభ చాటి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందుకున్నారు. నగర పరిధిలోని శ్రీ కృష్ణ విద్యామందిర్‌లో యూత్ ఫర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల 'చిగురు' అనే కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా చేపట్టిన క్విజ్, యోగా తదితర పోటీల్లో మల్కాపురం జీవీఎంసీ పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచి పతకాలు సాధించారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో సంబంధిత విద్యార్థులను ప్రధానోపాధ్యాయిని లంక అరుణకుమారి ఉపాధ్యాయులు అభినందించారు.

పతకాలు, ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో ప్రధానోపాధ్యాయిని అరుణకుమారి

వీఎంఆర్‌డీఏ పనుల పురోగతిపై సమీక్ష

సిరిపురం(ఏయూ ప్రాంగణం), న్యూస్‌టుడే: వీఎంఆర్‌డీఏ ప్రణాళిక విభాగం అధికారులతో సంస్థ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్ సోమవారం సమీక్ష నిర్వహించారు. మాస్టర్‌ప్లాన్ ప్రాధాన్యత, రహదారుల రైట్ ఆఫ్ వే (ఆర్ఓడబ్ల్యూ) నిర్మాణ పరిహారం చెల్లింపులు, టెండర్ల స్థితి, పనుల పురోగతి, విద్యుత్తు స్తంభాల మార్పిడి, అమలు గడువులపై సమగ్రంగా చర్చించారు.

భూ సమస్యలపై 115 వినతులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : రెవెన్యూ సంబంధిత సమస్యలపై సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌కు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు 115 వినతులు అందజేశారు. విశాఖ, భీమిలి ఆర్డీఓలు సుధాసాగర్, సంగీత్‌మాథుర్, ఆయా మండలాలకు చెందిన తహసీల్దార్లు, పలువురు డిప్యూటీ కలెక్టర్లు పాల్గొన్నారు. సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఆర్డీఓలు, తహసీల్దార్లు, డిప్యూటీ కలెక్టర్లు

తొలిరోజు ప్రశాంతం..!

ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

అక్కిరెడ్డిపాలెం, గాజువాక, న్యూస్‌టుడే : ఇంటర్మీడియట్ తొలి ఏడాది పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. గాజువాక చైతన్యనగర్‌లో 6 కేంద్రాలు ఏర్పాటు చేయడంతో... విద్యార్థుల రద్దీ ఎక్కువగా కనిపించింది. దీంతో ఆ మార్గంలో ట్రాఫిక్ స్తంభించింది. మంగళవారం నుంచి ఇంటర్ ద్వితీయ ఏడాది పరీక్షలు ప్రారంభంకానున్నాయి.

గాజువాకలో గదుల వివరాలు చూసుకుంటున్న విద్యార్థులు

ఎన్ఏడీకూడలి, గోపాలపట్నం, న్యూస్‌టుడే: ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా గోపాలపట్నం ఎస్‌వీఎల్ఎన్ కళాశాల, ఎన్ఏడీకూడలిలో శ్రీచైతన్య, నారాయణ, గాయత్రి కళాశాలల ప్రాంగణాలు విద్యార్థులు, తల్లిదండ్రులతో కిటకిటలాడాయి. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 114 విధించారు. ఆయా సమయాల్లో ఎన్ఎస్‌టీఎల్ 80అడుగుల రహదారి వాహనాలతో స్తంభించింది.

ఎన్ఏడీకూడలి పరీక్ష కేంద్రం వద్ద ..

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : కూర్మన్నపాలెం నారాయణ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో సోమవారం 435 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఒక్క విద్యార్థి రాలేదని నిర్వాహకులు తెలిపారు.

అంతర్జాతీయ థింకింగ్ డే వేడుకలు

మల్కాపురం, న్యూస్‌టుడే: మల్కాపురం పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో స్కౌట్ అండ్ గైడ్ ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ థింకింగ్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేవీ ప్రిన్సిపల్ సత్యజిత్ మిశ్రా వేడుకల ప్రాధాన్యతను వివరించారు. స్కౌట్ మాస్టర్ జగన్‌మోహన్‌రావు పర్యవేక్షణలో సర్వ ధర్మ ప్రార్థన చేపట్టారు. ★ జీవీఎంసీ 63వ వార్డు ఆదర్శ రాయల్ విద్యాలయంలో ప్రిన్సిపల్, స్కౌట్ మాస్టర్ దాసరి వేణుగోపాల్ ఆధ్వర్యంలోనూ ఈ వేడుకలు జరిగాయి. ముందుగా థింకింగ్ డే గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్వ ధర్మ ప్రార్థనలో ప్రిన్సిపల్ సత్యజిత్ మిశ్రా తదితరులు

(c) eenadu

వెలుగుల వేడుక

రాజాం, పట్టణం, న్యూస్‌టుడే: రాజాం పట్టణంలోని పోలిపల్లి పైడితల్లి శత జాతర మహోత్సవాల్లో సందడి ఇది. రెండోరోజు సోమవారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.

మానిటరింగ్ కమిటీ నియామకం

విజయనగరం విద్యావిభాగం: విశాఖ ఎకనామిక్ రీజియన్(వీఈఆర్) కింద జిల్లాలో చేపట్టే వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా జిల్లాస్థాయి మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేస్తూ కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఛైర్మన్‌గా సంయుక్త కలెక్టర్, సభ్యులుగా జిల్లా పరిశ్రమల కేంద్రం ప్రబంధకుడు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, కన్వీనరుగా ముఖ్య ప్రణాళికాధికారి వ్యవహరిస్తారన్నారు.

స్వచ్ఛతలో లోపాలు!

– న్యూస్‌టుడే, అయ్యన్నపేట(విజయనగరం)

ఉదయం లేచింది మొదలు.. రాత్రి పడుకునే వరకు చాలా ఇళ్లలో టీ, కాఫీ లేనిదే ఏ పనీ కదలదు. చిన్నారుల నుంచి పెద్దల వరకు రోజులో ఏదో ఒక సమయంలో పాలు వినియోగిస్తారు. వంటకాలు, తినుబండారాల తయారీ.. తదితర వాటిల్లోనూ పాలు కీలకమే. దీంతో రోజురోజుకూ వినియోగం పెరుగుతోంది. దీనిని తమకు అనుకూలంగా మార్చుకుని కల్తీ వ్యాపారం సాగిస్తున్నారు కొందరు. రసాయనాలు కలిపి సొమ్ము చేసుకుంటున్నారు. తాజాగా రాజమహేంద్రవరంలో జరిగిన ఘటనతో ఇక్కడి అధికార యంత్రాంగం అప్రమత్తం కావాల్సి ఉంది.

రాష్ట్రంలో పాల ఉత్పత్తిలో ఉమ్మడి జిల్లా అయిదో స్థానంలో ఉంది. ప్రస్తుతం 4.90 లక్షల పాలిచ్చే పశువులున్నాయి. రోజూ 4.27 లక్షల లీటర్ల పాలు ఇస్తున్నాయి. ఇందులో 3.22 లక్షల లీటర్లను డెయిరీలు తీసుకుంటున్నాయి. పాల వ్యాపారులు 45 వేల లీటర్ల వరకు అమ్ముతున్నారు. మిగిలిన వాటిని గృహ వినియోగదారులు తీసుకుంటున్నారు. డెయిరీలు నిబంధనల మేరకు ప్యాకింగ్, సరఫరా, అమ్మకం చేపట్టాల్సిందే. వీటిపై నిఘా ఉంటుంది. వ్యాపారుల ముసుగులో కొందరు లాభాల కోసం కల్తీ చేస్తున్నారు.

పార్వతీపురంలోని జగన్నాథపురంలో ఓ కుటుంబం రోజుకు లీటరు పాలు వాడతారు. ఒక్కోసారి మరిగించేటప్పుడు దుర్వాసన రావడం, జిగటలా తేలడంతో అనుమానం వచ్చి వ్యాపారిని ప్రశ్నిస్తే.. ఏమీ లేదండి అని బదులిచ్చారు. రెండు, మూడు రోజుల పాటు బాగానే అందించారు. ఆ తరువాత అదే పరిస్థితి. దీంతో ఆ వ్యాపారి వద్ద పాలు తీసుకోవడం మానేశారు.

మన దగ్గరా రాజమహేంద్రవరం తరహా పరిస్థితులు

కల్తీపై కానరాని నియంత్రణ చర్యలు

ఇలా గుర్తించవచ్చు..

ఓ గ్లాసులో పాలు తీసుకుని అర టీస్పూన్ సోయాబీన్ వేసి అయిదు నిమిషాల తరువాత అందులో ఎర్ర లిట్మస్ పేపరును ఉంచాలి. నీలం రంగులోకి మారితే యూరియా కలిపినట్లే. అయోడిన్ ద్రావణాన్ని అయిదు చుక్కలు వేశాక.. ఎక్కువ నురగ ఏర్పడితే డిటర్జెంట్లు వాడినట్లే. నీలం-ఎర్ర లిట్మస్ పేపర్లు రెండూ రంగుమారితే రసాయనాలు వినియోగించినట్లు గుర్తించాలి.

ఇవి కలిపేస్తున్నారు..

ప్రొటీన్ స్థాయి ఎక్కువగా ఉండేందుకు యూరియా, నురగ వచ్చేలా డిటర్జెంట్, చిక్కగా ఉండేందుకు స్టార్చ్, నిల్వ ఉండేందుకు హైడ్రోజన్ పెరాక్సైడ్ కలిపేస్తున్నారు. కొందరు వివిధ రసాయనాలను వాడి పూర్తిగా నకిలీ పాలను అంటగట్టేస్తున్నారు. గృహాలతో పాటు కార్యాలయాలు, టీ దుకాణాలకు అందిస్తున్నారు. మరికొందరు శీతల పానీయాల తయారీలోనూ వినియోగిస్తున్నారు.

తీవ్ర ముప్పు..

కల్తీ పాలతో కిడ్నీలో రాళ్లు ఏర్పడడం, క్రమేణా పాడవడం, కాలేయం వాపు, గ్యాస్టిక్, పేగు పూత, కొవ్వు పెరగడం, ఒక్కోసారి గుండె పోటు, నరాల వ్యవస్థపై ప్రభావం పడుతుంది. పిల్లల్లో హార్మోన్ల సమతౌల్యత దెబ్బతింటుంది. క్యాన్సర్లు వెంటాడుతాయి. ముందుగానే గుర్తించాలి. కడుపులో నొప్పి, విరోచనాలు, కళ్లు తిరగడం, కాళ్లు, చేతుల వాపు ఉంటే వెంటనే అప్రమత్తం కావాలి. పాలు వేడి చేసి తాగాలి.

- రామ్మోహన్, వైద్య నిపుణుడు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి

చర్యలేవీ..: ఏడాదికి రూ.12 లక్షల వ్యాపారం చేసేవారు తప్పనిసరిగా లైసెన్సులు తీసుకోవాలి. పాల వ్యాపారులు విధిగా పంచాయతీల నుంచి ఎన్‌వోసీ పొందాలి. వినియోగించే పరికరాలను స్థానిక అధికారులతో పాటు ఆహార కల్తీ నియంత్రణ శాఖ సిబ్బంది తనిఖీ చేయాలి. ఆ చర్యలు కానరావడం లేదు. గతేడాది శీతల పానీయాలు, నిల్వ కేంద్రాల నుంచి 284 నమూనాలు సేకరించారు. ఇందులో 26 కేంద్రాలపై కేసులు సైతం పెట్టారు. అనంతరం ఆ విషయాన్ని వదిలేశారు.

పింఛన్ల పంపిణీ వేదిక ఎక్కడ పెడదాం

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

చీపురుపల్లి, గ్రామీణం, విజయనగరం అర్బన్: రావివలస పంచాయతీలో ఈ నెల 28న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించనున్న నేపథ్యంలో కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి సోమవారం ఏర్పాట్లు పరిశీలించారు. జేసీ సేధుమాధవన్‌తో కలిసి గ్రామ సమీపంలో ఉన్న లేఅవుట్ స్థలంలో హెలీప్యాడ్ ఏర్పాటు, నియోజకవర్గ స్థాయి తెదేపా కార్యకర్తల సమావేశ వేదిక, బీటీ రహదారికి అనుకుని ఉన్న స్థలంలో గ్రామ సభ నిర్వహణపై అధికారులతో చర్చించారు. ముఖ్యమంత్రి.. గ్రామంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయనున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని పైలపేట, రావివలసల్లో ఎక్కడ నిర్వహించాలనే అంశంపై సమాలోచన చేస్తున్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకూడదన్నారు. ముఖాముఖి, ప్రజా వేదిక వద్ద మూడు వేల మంది కూర్చునేలా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.

సభాస్థలి ఏర్పాట్లపై జేసీ సేధుమాధవన్‌తో చర్చిస్తున్న కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి

తొలిరోజే హాల్‌టికెట్ల సమస్య

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. కొందరు విద్యార్థులు తొలిరోజే హాల్‌టికెట్ల సమస్యతో ఇబ్బంది పడ్డారు. ఫీజు బకాయిలు ఉండడంతో కొన్ని కళాశాలల యాజమాన్యాలు ఇచ్చేందుకు నిరాకరించినట్లు తెలుస్తోంది. కొందరికి ఆలస్యంగా అందించాయి. ఈ క్రమంలో విజయనగరంలోని తోటపాలెం కేంద్రానికి సకాలంలో చేరుకోలేక ఓ విద్యార్థి పరీక్ష రాయలేని పరిస్థితి తలెత్తింది. ఫిర్యాదు చేస్తే తమ పిల్లాడికి ఏమవుతుందోనన్న భయంతో తల్లిదండ్రులు గోప్యంగా ఉంచారు.

విజయనగరం: పరీక్షా కేంద్రం వద్ద క్యూలైన్లలో విద్యార్థులు

హాల్ టికెట్ నంబర్ చూసుకుంటూ..

అనుమతించకపోవడంతో..

పబ్లిక్ డొమైన్‌లో హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షకు హాజరుకావచ్చు. వాటిపై ప్రధానాచార్యుల సంతకాలు లేకపోతే ఇన్విజిలేటర్లు కేంద్రాల్లోకి అనుమతించడం లేదని పలువురు తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. మరోవైపు ఫీజులు కట్టాలని ఇప్పటికే కొన్ని కళాశాలలవారు సమాచారాన్ని అందించారు.

● ఫీజులు కట్టని వారికి ఇవ్వని కళాశాలలు ● ఇంటర్ పరీక్షకు దూరమైన విద్యార్థి

40 కేంద్రాల తనిఖీలు..

జిల్లాలో 66 కేంద్రాల్లో 20,430 మందికి గానూ 19,568 మంది రాశారు. 40 కేంద్రాలను అధికారులు తనిఖీ చేశారు. కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి కె.ఎల్.పురంలోని శ్రీలక్ష్మీగణపతి జూనియర్ కళాశాలను పరిశీలించారు. చూచిరాతలకు అవకాశం లేకుండా చూడాలన్నారు.

● హాల్ టికెట్ల సమస్య లేకుండా చూస్తామని, ఎలాంటి ఇబ్బందులున్నా 93929 11825ను సంప్రదించవచ్చని డీఐఈవో తవిటినాయుడు తెలిపారు. ప్రధానాచార్యుల సంతకాలు తప్పనిసరి కాదని పేర్కొన్నారు.

హాజరు ఇలా..

పరీక్ష	విద్యార్థులు	రాసినవారు
జనరల్	17,997	17,490
వృత్తివిద్య	2,433	2,078

ఆత్మీయ ఆతిథ్యం.. తీయని అనుబంధం

మంత్రి లోకేశ్‌తో కూటమి నేతల సమావేశం

లోకేశ్‌కు వెంకన్న చిత్రపటం బహూకరిస్తున్న మంత్రి కొండపల్లి, కుటుంబ సభ్యులు

ఎంపీ కలిశెట్టి కుటుంబ సభ్యులతో మంత్రి

జిల్లాకు చెందిన కూటమి ప్రజాప్రతినిధులతో మంత్రి లోకేశ్

ఈనాడు– విజయనగరం: అమ్మా.. ఎలా ఉన్నారు.. తమ్ముడూ ఆరోగ్యం బాగుందా.. చెల్లీ.. పిల్లలు ఏమంటున్నారు.. ఇలా చిన్నా, పెద్దా అందరితో ఆత్మీయ పలకరింపులు.. సరదా సంభాషణలతో గడిపారు. కుటుంబ సమేతంగా వచ్చిన అందరికీ ఆప్యాయంగా స్వాగతం పలికి, విందుతో ఆతిథ్యమిచ్చి, బహుమతులు అందించారు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్. ఉండవల్లిలోని నివాసంలో సోమవారం రాత్రి నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గానికి చెందిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు కిమిడి కళా వెంకటరావు, బేబి నాయన, కోండ్రు మురళీమోహన్, ఎన్.ఈశ్వరరావు, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ కుటుంబ సమేతంగా, ఎమ్మెల్యేలు అదితి గజపతిరాజు, లోకం నాగమాధవి ఒంటరిగా హాజరయ్యారు. లోకేశ్‌కు చిత్రపటాలను అందించారు. కళా సతీమణి చంద్రమౌళి పొందూరు ఖాదీ వస్త్రాలను ఇచ్చారు. అందరూ కలిసి ఫొటోలు దిగారు.

ప్రాణాలు పీక్కు తినేస్తున్నారు..

రెవెన్యూ శాఖలో తగ్గని ధనదాహం

ఈనాడు, విజయనగరం

రెవెన్యూ కార్యాలయాల్లో అవినీతి ఊడలు బలంగా నాటుకుపోయాయి. ప్రతీ పనికి కొందరు అధికారుల నుంచి సిబ్బంది వరకు చేయి చాపుతున్నారు. లంచం ఇవ్వనిదే కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు దస్త్రాలు కదలడం లేదు. ప్రభుత్వాలు ఎన్ని వచ్చినా.. పాలకులు ఎంత మంది మారినా.. ఈ శాఖలో అవినీతికి అడ్డుకట్ట పడటం లేదు. చిన్న పనికి సైతం పెద్ద మొత్తంలో ఆశిస్తున్నారు. అవినీతి నిరోధక శాఖ దాడుల్లో పట్టుబడుతున్నా, కేసులు నమోదవుతున్నా, లంచాలు తీసుకోవడానికి వెనుకాడటం లేదు.

గత ఏడాది జిల్లాలో ముగ్గురు వీఆర్వోలు అనిశాకు చిక్కారు. వీరంతా మ్యుటేషన్ల పనులకు లంచం అడిగినవారే. భూముల రీసర్వేలో లోపాలు, రికార్డుల్లో తప్పుడు నమోదును సవరించాలని కోరుతూ మ్యుటేషన్‌కు చాలామంది రైతులు దరఖాస్తు చేసుకుంటున్నారు. తొలుత వీఆర్వో పరిశీలించి ఆర్ఐ ద్వారా తహసీల్దారుకు పంపిస్తారు. అక్కడ పరిశీలించి ఆమోదిస్తారు. ఎకరాకు మ్యుటేషన్‌కు రూ.5 వేలు నుంచి రూ.20 వేలు వరకు తీసుకునే వీఆర్వోలు.. ఇప్పుడు భూముల విలువను బట్టి రూ.లక్షల్లో డిమాండ్ చేస్తున్నారు. కొత్తవలస, వేపాడ, భోగాపురం, డెంకాడ, విజయనగరం మండలాల్లో పనిచేసే ఎక్కువ మంది వీఆర్వోలు తక్కువ విస్తీర్ణం మ్యుటేషన్ అయినా రూ.లక్ష పైనే ఇవ్వాలని పట్టుబడుతున్నారు. అంతెందుకంటే.. ఇక్కడ భూముల ధరలు ఎక్కువని బదులిస్తున్నారు. అడిగినంత ఇస్తేనే మ్యుటేషన్ చేస్తాం.. లేదంటే అలా ఉండాల్సిందే.. అంటూ పరోక్షంగా హెచ్చరిస్తున్నారు. మ్యుటేషన్లకు దరఖాస్తు చేసుకున్న రైతులను జలగల్లా పీల్చేస్తున్నారు. జిల్లా అధికారులు షోకాజు నోటీసులు ఇస్తున్నా.. ఆరోపణలపై చర్యలు తీసుకోవాలని సీసీఎల్‌కు సిఫార్సు చేస్తున్నా ఏ స్థాయిలోనూ మార్పు కనిపించడం లేదు.

అనిశాకు చిక్కిన వీఆర్వో చిట్టిబాబు

మ్యుటేషన్‌కు రూ.లక్ష లంచం

అనిశా వలకు చిక్కిన వీఆర్వో

భోగాపురం, న్యూస్‌టుడే: భోగాపురం మండలం సవరవిల్లి రెగ్యులర్ వీఆర్వో, చాకివలస ఇన్‌ఛార్జి వీఆర్వో అంబటి రాంపైడి చిట్టిబాబు అవినీతి నిరోధక శాఖ (అనిశా) అధికారులకు చిక్కారు. చాకివలస గ్రామానికి చెందిన రైతు లెంక బంగారు నాయుడు నుంచి రూ.లక్ష లంచం తీసుకుంటుండగా సోమవారం దాడి చేసి పట్టుకున్నారు. రెవెన్యూ పరిధిలోని 8-2లో 0.738 ఎకరాల భూమిని తన బాబాయి లెంకా అప్పలనర్సింహారావు పేరిట మ్యుటేషన్ చేసి, పాసు పుస్తకాలు ఇవ్వాలని వీఆర్వోను బంగారునాయుడు కోరారు. ఇందుకు రూ.3 లక్షల డిమాండ్ చేసినా చివరకు రూ.2.40 లక్షలకు అంగీకరించాడు. ఆ మొత్తం చెల్లించడానికి కూడా బాధితుడు ఇష్టపడకపోవడంతో ముందుగా రూ.లక్ష ఇవ్వాలని, మిగిలిన మొత్తం పని పూర్తయిన తర్వాత ఇవ్వాలని చెప్పాడు. దీంతో బాధితుడు అనిశా అధికారులను ఆశ్రయించారు. సోమవారం సాయంత్రం తహసీల్దారు కార్యాలయంలో చిట్టిబాబు రైతు నుంచి రూ.లక్ష తీసుకుంటుండగా అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. అనంతరం అరెస్టు చేసి విశాఖపట్నం ఏసీబీ కోర్టులో హాజరుపర్చేందుకు తీసుకెళ్లారు.

వైద్యురాలిని కాలేనని.. వేదన మిగిల్చింది

యువతి బలవన్మరణం

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: వైద్యురాలిగా స్థిరపడాలన్నది ఆ విద్యార్థిని కల. క్షణికావేశంలో తీసుకున్న ఓ నిర్ణయంతో అది కల్లగా మారింది. నీట్‌లో వరుసగా విఫలం కావడంతో ప్రాణం తీసుకుంది. ఈ విషాదకర ఘటన విజయనగరంలో చోటుచేసుకుంది. ఒకటో పట్టణ సీఐ చౌదరి వివరాల ప్రకారం.. నగరపాలిక పరిధిలోని పోలయ్యపేటలో నివాసం ఉంటున్న ఆర్.రామారావు ఆర్ఎంపీ. భార్య రాజ్యలక్ష్మి ఏఎన్ఎం. వీరికి కుమార్తె హిమవర్షిణి(20), ఓ కుమారుడు ఉన్నారు. ఇద్దరినీ వైద్యుల్ని చేయాలనేది తల్లిదండ్రుల లక్ష్యం. ఆ దిశగా పిల్లలిద్దరూ పయనిస్తున్నారు. ఇందులో భాగంగా హిమవర్షిణి ఇప్పటికే రెండు సార్లు ప్రవేశ పరీక్ష రాసింది. విఫలం కావడంతో మనో వేదనకు గురైంది. ఎప్పటికీ డాక్టరు కాలేనేమోనని పలుమార్లు కుటుంబ సభ్యుల వద్ద బోరుమంది. ఇటీవల జీఎన్ఎం కోర్సు కోసం నగరంలోని ఓ నర్సింగ్ సంస్థలో చేరి అక్కడే వసతి గృహంలో ఉండి చదువుకుంటోంది. ఆదివారం సెలవు కావడంతో ఇంటికి వచ్చింది. సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పంకాకు ఉరేసుకుంది. సమాచారం అందించడంతో మహారాజా ఆసుపత్రికి తరలించామని సీఐ వెల్లడించారు.

క్రీడాకారులకు అండగా నిలుస్తాం

బాలికకు బ్యాట్ అందిస్తున్న గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు, చిత్రంలో ఎంపీ కలిశెట్టి తదితరులు

విజయనగరం బాబామెట్ట: విజ్జీ మైదానాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయనున్నట్లు గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు తెలిపారు. మైదానంలో సోమవారం జరిగిన జిల్లా క్రికెట్ సంఘం వార్షిక సమావేశంలో మాట్లాడారు. క్రీడాకారులకు అన్ని విధాలా అండగా నిలుస్తామన్నారు. ఇటీవల అండర్-15 క్రికెట్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపిన పుష్పితాగౌడ్, హర్షితాగౌడ్‌కు బ్యాట్లను అందించారు. సంఘం అధ్యక్షుడు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, కార్యదర్శి పి.సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు. అశోక్ గజపతిరాజు సుమారు 2 గంటల పాటు మైదానంలో తిరిగి..క్రీడాకారులతో మాట్లాడి, కోర్టులను పరిశీలించారు. 1984 నాటి శిలాఫలకం వద్ద ఫొటోలు దిగారు.

పాలిటెక్నిక్ కళాశాలలో మౌలిక వసతుల కల్పన

అదితి వినతిపై స్పందించిన మంత్రి

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్: తెదేపా ప్రభుత్వ హయాంలో విజయనగరంలో పాలిటెక్నిక్ కళాశాలకు కొత్త భవనాలను మంజూరు చేస్తే వైకాపా ప్రభుత్వం వాటిని రద్దు చేసిందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన క్లస్టర్ బేస్డ్ విధానాన్ని అనుసరించి దీని ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, సాస్కీ పథకం కింద మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యురాలు అదితి గజపతిరాజు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. 'ఉన్నత విద్యలో ఇంజినీరింగ్‌తో సమానంగా పాలిటెక్నిక్, ఐటీఐ, డిగ్రీ కీలకం. కంపెనీలకు కావాల్సిన నైపుణ్యాన్ని విద్యార్థుల్లో పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఒక ప్రాంతంలో వచ్చే పరిశ్రమలు, దానికి సంబంధించిన అనుబంధ పరిశ్రమలన్నీ ఒకే క్లస్టర్ పరిధిలో ఉంటాయి' అని మంత్రి పేర్కొన్నారు. అదితి మాట్లాడుతూ.. కళాశాలకు అప్పటి మాన్సాస్ ఛైర్మన్ పీవీజీ.రాజు 15 ఎకరాల భూమిని విరాళంగా ఇచ్చారని గుర్తు చేశారు. భవనం మరమ్మతుల కోసం రూ.1.10 కోట్లు, నూతన భవన నిర్మాణానికి రూ.10 కోట్లు కావాలన్నారు.



మాట్లాడుతున్న అదితి గజపతిరాజు

(c) eenadu

గడువులోగా పరిష్కారం.. విజయనగరం అర్బన్: వినతులను గడువులోగా పరిష్కరించాలని, అన్న క్యాంటీన్లలో ఆహార నాణ్యత పెరగాలని కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి సిబ్బందికి సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం పీజీఆర్ఎస్ నిర్వహించారు. సమావేశ మందిరంలో తనిఖీ, భోజ్ వ్యాధి నివారణ కార్యక్రమంపై సూచనలు చేశారు. జేసీ సేతు మాధవన్, డీఆర్వో ఇ.మురళి, సీపీవో బాలాజీ పాల్గొన్నారు.

మహారాజశ్రీ విజయనగరం సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో

EP 33/2025 OS 16/2020

Between
తోలేటి అప్పలనాయుడు - DHr
And
బండిపల్లి ఈశ్వరరావు - JDr

వేలం ప్రకటన

పై ఇందలి అంశముల అనుసారం JDr యొక్క స్థిరాస్తిని వేలం వేసి దాఖలు అయిన బాకీ వసూలు చేయడానికి తేది 09-03-2026 ఉదయం 10.30 గంటలకు కోర్టు ఆవరణలో వేలం వేయబడును. ఆసక్తి కలవారు పై కోర్టులో హాజరై వేలంలో పాల్గొనవచ్చును. మిగతా వివరములు కోర్టు వారి ఆఫీసులో సంప్రదించవలెను.

షెడ్యూలు

విజయనగరం జిల్లా, భోగాపురం మండలం, పోలిపల్లి గ్రామంలో సర్వే నెం. 62/2లో 0–11½ సెంట్లు (556.6 చ.గ) విస్తీర్ణం భూమి.

DHr విలువ	: రూ. 20,00,000/-
అసెస్ విలువ	: రూ. 23,00,000/-
బజారు విలువ	: రూ. 27,83,000/-
JDr విలువ Not furnished	

పల్లా రవి, న్యాయవాది, విజయనగరం, సెల్: 9440853666

బహిరంగ ప్రకటన (హెచ్చరిక)

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా మా క్లయింటు బూరిడి శ్రీనివాసు (Buridi Srinivasu, S/o Swamulu, Flat No: 101, NU Symphony Apartment, MVP XI Sector, VSP-17, 9848199093) మాకు ఇచ్చిన భోగట్టాపై ఈ బహిరంగ ప్రకటన/హెచ్చరిక జారీచేయడమైనది.

1) 47/1, A.c1.45 cents, 2) 47/2 Ac.0.66½ cent, 3) Sy.No.45/1 Ac.0.62 cents, 4) 47/2 Ac.0.41½ cents out of my client side deed property Ac.8.42 cents ... 1) Kolluri Jagannmohan Rao, S/o Ramaraju, R/o Pendurthi, 2) Alluri Satyanarayana Raju, S/o Subbaraju, R/o Zeroyiti Kumaram 3) Pericherla Gayatri, w/o Manga Raju, R/o Zeroyiti Kumaram, 4) Katragadda Nageswara Rao, S/o Venkateswara Rao ... Registry General Power of Attorney-Cum-Agreement of Sale, dated 10/08/2022, document no.3514/2022 ... Sale deed, dated 28/02/2025, Doc. No.811/2025 ... S.Kota Junior Civil Judge ... O.S.84/2025 ... Injunction Petition I.A. 364/2025 ...

సృష్టిస్తామని మా క్లయింటును బెదిరిస్తూ మరియు ప్రచారం చేస్తూయున్నారు. కనుక పైన తెలిపిన భూములను, పైన తెలిపిన వ్యక్తుల నుండి గానీ, వారి నుండి దస్తావేజులు పొందిన వారి నుండి గానీ ఎవరైనా లోకులు/ప్రజలు సదరు దావాలో గల భూములను కొనుగోలు చేసినట్లయితే నష్టపోవుదురని, వారిపై మా క్లయింట్ తీసుకొనబోయే చర్యలకు బాధ్యులు అగుదురు అని ఇందుమూలముగా ప్రజలకు తెలియజేస్తూ హెచ్చరించడమైనది.

T.T.V. RAMANAJEE / D. SEETHA RAMA RAJU
Visakhapatnam Advocates, S.Kota/Visakhapatnam
Date: 23/02/2026 Ph No: 9849168434, 9866465979

పోలిపల్లి పైడితల్లి జాతర

అలంకరణలో పైడితల్లి

రాజాం, పట్టణం: రాజాం పట్టణంలోని పోలిపల్లి పైడితల్లి శత జాతర మహోత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రధానార్చకుడు సూర్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. తల్లిని పుష్పాలతో అలంకరించారు. పట్టణంలో 25 సీసీ కెమెరాలు, డ్రోన్‌తో నిఘా పెట్టినట్లు సీఐ కె.అశోక్‌కుమార్ తెలిపారు. అయిదుగురు సీఐలు, 11 మంది ఎస్సైలు, మరో వంద మంది కానిస్టేబుళ్లతో పిప్పల వారీగా సేవలు అందిస్తున్నారు.

కనకమహాలక్ష్మి జాతరలో సాంస్కృతిక కార్యక్రమాలు తిలకిస్తున్న భక్తజనం

చీపురుపల్లి.. జనసంద్రం

చీపురుపల్లి, గ్రామీణం: చీపురుపల్లి జనసంద్రమైంది. కనకమహాలక్ష్మి జాతర సోమవారం రాత్రి భక్తులు పోటెత్తారు. చీపురుపల్లి- లావేరు రహదారి కిక్కిరిసింది. విద్యుత్తు దీపాలంకరణ ఆకట్టుకుంది. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

అమ్మవారికి సమర్పించిన సారె

ఘనంగా ఎల్లమ్మ తొలేళ్లు

విజయనగరంలోని మహారాజ ప్రభుత్వ సంగీత కళాశాల కూడలిలో కొలువుదీరిన ఎల్లమ్మ తల్లి సిరుల మహోత్సవం సోమవారం ఘనంగా ఆరంభమైంది. తొలిరోజు తొలేళ్ల నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించారు. సాయంత్రం జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. మంగళవారం సిరిమానోత్సవం జరగనుంది. ఈమేరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటీ తెలిపింది. ● గంట్యాడ, బుదతనపల్లి గ్రామంలో ఎల్లమ్మతల్లి జాతర ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం అమ్మవారి జంగిడిని ఊరేగించారు. - న్యూస్‌టుడే, విజయనగరం కంటోన్మెంట్, గంట్యాడ గ్రామీణం

పూజలందుకుంటున్న అమ్మవారు

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శన

కబ్జాదారుడికి పోలీసు అండ!

విజయనగరం అర్బన్, ఉడాకాలనీ, న్యూస్‌టుడే: తమ స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న ఓ వ్యక్తికి పోలీసులు అండగా నిలిచి బెదిరిస్తున్నారని విజయనగరంలోని దాసన్నపేటకు చెందిన వరలక్ష్మి, పి.లక్ష్మి, పి.దేవి, డి.ఉర్మిళ తదితరులు వాపోయారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. సర్వే నంబరు 7/13లో 12.50 సెంట్లు, 8/30లో 7 సెంట్ల భూమి ఉందని, పోలీసుల అండతో ఓ వ్యక్తి ఆక్రమణకు యత్నిస్తున్నాడని ఆరోపించారు. న్యాయం చేయాలని కోరారు. చెప్పకుండానే దరఖాస్తులను తిరస్కరిస్తున్నారని వాపోయారు.

232 అర్జీలు..

కలెక్టరేట్‌లో జరిగిన పీజీఆర్ఎస్‌కు 232 అర్జీలు అందాయి. అత్యధికంగా రెవెన్యూ

వినతిపత్రాలు చూపిస్తున్న దాసన్నపేట వాసులు

మ్యుటేషన్ కోసం తిప్పుతున్నారు

వారసత్వ భూముల మ్యుటేషన్ కోసం రెవెన్యూ అధికారులు తనను ఏడాది కాలంగా తిప్పుతున్నారని వంగర మండలం కొప్పర గ్రామానికి చెందిన కొప్పర కృష్ణారావు వినతిపత్రం అందించారు. 93 సెంట్ల వారసత్వంగా తనకు దక్కాల్సి ఉండగా.. ఆన్‌లైన్‌లో మార్పుచేయడం లేదన్నారు. కారణాలు

శాఖకు 123 వినతులు వచ్చాయి. డీఆర్డీఏ- 22, పంచాయతీ- 21, విద్యుత్తు- 08, పురపాలక- 05, గృహనిర్మాణ- 04, వైద్యం- 07, సచివాలయం- 04, ఇతర విభాగాలకు మిగిలినవి అందాయి. జిల్లా రెవెన్యూ అధికారి ఇ.మురళి, ఆర్డీవో కీర్తి, ప్రత్యేక ఉప కలెక్టర్లు పాల్గొన్నారు.

సొంతవాళ్లే స్థలం సొంతం చేసుకున్నారు

ఈ అవ్వ పేరు బొడ్డు ఆదిలక్ష్మి. పాలకొండ సమీపంలో బొడ్డు మానంగి. తనకు రావాల్సిన స్థలాన్ని ఆక్రమించుకున్నారని సోమవారం పార్వతీపురంలోని కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. తన పుట్టింటి వాళ్లు పసుపు, కుంకుమ కింద ఆడపిల్లలకు రెండు ఎకరాల భూమిని రాసిచ్చారు. అందులో తన వాటాను అక్క, బావలకు ఇచ్చింది. దానికి బదులు వాళ్లు బడ్డు మాసింగిలో 11 సెంట్లు స్థలాన్ని అప్పగించారు. సొంతవాళ్లేకదా పత్రాలు ఎందుకని అడగలేదు. అక్క, బావ చనిపోవడంతో వారి మనవడు వరుస అయ్యే వ్యక్తి ఈ భూమిని కబ్జా చేశారని ఆరోపించారు. తనకు న్యాయం చేసి అప్పగించాలని కోరారు. - న్యూస్‌టుడే, పార్వతీపురం

ఆదిలక్ష్మి

పనులు చేస్తారా.. రద్దు చేయాలా?

న్యూస్‌టుడే, బొబ్బిలి

'నిధులు చెల్లిస్తున్నా.. జలాశయ ఆధునికీకరణ పనులు చేయడం లేదు. నీటిపారుదల స్పందన లేదు. వెంటనే ప్రారంభించకుంటే కాంట్రాక్టు రద్దు చేస్తాం..' అంటూ జైకా పనులు ప్రారంభించని గుత్తేదారుకు అధికారులు సోమవారం నోటీసులు జారీ చేశారు. ఉమ్మడి జిల్లాలో వెంగళరాయ, పెదంకలాం ప్రాజెక్టుల పరిధిలో కొంత మేర బిల్లులు జరిగినా నిర్మాణాలు చేపట్టలేదు. పెద్దగెడ్డ, వట్టిగెడ్డ బిల్లులు చెల్లించకపోవడంతో ప్రారంభం కాలేదు. దాదాపు ఏడేళ్ల కిందట 30 శాతం కూడా జరగలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక బిల్లులు చెల్లించినా గుత్తేదారులు ముందుకు రావడం లేదు.

వెంగళరాయసాగర్ కుడి ప్రధాన కాలువలో నిలిచిన లైనింగ్ పనులు

బిల్లులు చెల్లించినా

జైకాలో వెంగళరాయ సాగర్ ఆధునికీకరణకు రూ.63.50 కోట్లు మంజూరయ్యాయి. హెడ్‌వర్క్స్ మరమ్మతులు, అక్విడక్టు, జలాశయానికి రక్షణగోడ, రెగ్యులేటర్ లీకుల నియంత్రణ, విద్యుత్తు సౌకర్యం, తూములు, షట్టర్ల ఏర్పాటు పనులు జరగాలి. హెడ్‌వర్క్స్ పనులు చేపట్టారు. కుడి ప్రధాన కాలువలో 2 కి.మీ., ఎడమ ప్రధాన కాలువలో 500 మీటర్ల లైనింగ్ మాత్రమే జరిగింది. గోముఖి నదిపై ఎడమ ప్రధాన కాలువలో అక్విడక్టు, కుడి కాలువ పరిధిలో సీతానగరం, బొబ్బిలి మండలాల్లో పనులు ప్రారంభించాలి. రూ.7 కోట్ల మేర బిల్లులు చెల్లించారు. పెదంకలాం జలాశయానికి రూ.17.30 కోట్లు మంజూరు చేశారు. అక్కడక్కడా పూడిక తీశారు. గేట్ల లీకులను సరిచేశారు.

> **ఉన్నతాధికారులకు నివేదించాం..** పెండింగ్‌లో ఉన్న పనులు ప్రారంభించాలని గుత్తేదారును ఆదేశించాం. నోటీసులు కూడా జారీ చేశాం. ఉన్నతాధికారులకు వీటి పురోగతి తెలియజేశాం. స్పందించకపోతే రద్దు చేసేందుకు సిఫార్సు చేస్తాం. రైతులకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపడతాం.
> - అప్పారావు, ఎస్ఈ, జలవనరులశాఖ

విస్మరించారు...

పెద్దగెడ్డ జలాశయానికి రూ.28.18 కోట్లు మంజూరు కావడంతో ఆధునికీకరణ ప్రారంభించారు. గేట్ల మరమ్మతులు, లైనింగ్, షట్టర్ల అమరిక, సైఫాన్ల నిర్మాణం, మట్టికట్టల పటిష్ఠం చేయాలి. సుమారు రూ.2.50 కోట్ల విలువైన పనులు జరిగాయి. మిగిలినవి ప్రారంభం కాకపోవడంతో కొత్తగా ఆయకట్టు నీరందని పరిస్థితి. కాలువ పిచ్చిమొక్కలతో నిండింది. ● వట్టిగెడ్డ జలాశయానికి రూ.44.85 కోట్లు మంజూరవగా, స్పిల్‌వే వద్ద గేట్ల మరమ్మతులు చేపట్టారు. కాలువల పరిధిలో లైనింగ్, సైఫాన్లు చేపట్టాలి. కొన్నిచోట్ల మట్టి గట్టు పటిష్ఠం చేయాలి. చేసిన వాటికి సుమారు రూ.2 కోట్ల మేర బిల్లులు చెల్లించాలి.

స్నేహమనే మాటలో చెరో అక్షరం మనం

వారంతా అరవై ఏళ్ల కిందట చీపురుపల్లి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు. ఉద్యోగ రీత్యా వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడ్డారు. ఆరు దశాబ్దాలు గడిచినా వారిమధ్య స్నేహబంధం మాత్రం వీడలేదు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందంలో మునిగిపోయారు. పరస్పరం ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జీవిత అనుభవాలను పంచుకున్నారు. చీపురుపల్లిలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఇందుకు వేదికైంది. ఇక్కడ 1964-65 నుంచి 68-69 విద్యా సంవత్సరాల మధ్య చదువుకున్న అయిదు బ్యాచ్‌లకు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం సందడిగా జరిగింది. కార్యక్రమానికి 65 మంది హాజరయ్యారు. పూర్వ విద్యార్థి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎంవీఎస్ఎన్.రాజు అధ్యక్షత వహించారు. అప్పటి ఉపాధ్యాయులు పి.అనందసాగర్, బి.ఉమామేశ్వరరావు, ప్రస్తుత హెచ్‌ఎం డి.ఉమామహేశ్వరిని ఘనంగా సత్కరించారు.

- న్యూస్‌టుడే, చీపురుపల్లి

ప్రత్యేక కోర్టు నిర్వహించాలి

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: అగ్రిగోల్డ్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటు చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు, సీపీఐ కేంద్ర కార్యవర్గ సభ్యుడు ఎం.నాగేశ్వరరావు కోరారు. సోమవారం పార్వతీపురంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. అగ్రిగోల్డ్ మూతపడినప్పటి నుంచి రూ.20 వేల లోపు కట్టిన లబ్ధిదారుల్లో 10.43 లక్షల మందికి రూ.916 కోట్లు ఇప్పించగలిగామన్నారు. ప్రత్యేక కోర్టులో ఇంకా 12 వేలకు పైగా కేసులున్నాయన్నారు. యాజమాన్యం చేతిలో ఉన్న బినామీ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండు చేశారు.

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం-530001, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank.in

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/ తనఖాదారు/హామీదారుల నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది.13.03.2026 న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/ తనఖాదారు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది మరియు సమయం: 13-03-2026, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు

(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును

1 ఋణగ్రహీత: M/s. Arar స్టీల్స్, డి.నెం 45-58-18-1/10, ఫ్లాట్ నెం. 302, రాజేశ్వరి ప్లాజా, నరసింహ నగర్, విశాఖపట్నం-530016. మేనేజింగ్ పార్ట్‌నర్: శ్రీ కొల్లి రాజేష్, డి.నెం 8-3-8, ఫ్లాట్ నెం. 4, సాయి రామ కృష్ణ ఎన్‌క్లేవ్, పెదవాల్తేరు, విశాఖపట్నం-530017. పార్ట్‌నర్: శ్రీమతి చిన్నారి శ్రీ రమ్య, డి.నెం 8-3-8, ఫ్లాట్ నెం. 4, సాయి రామ కృష్ణ ఎన్‌క్లేవ్, పెదవాల్తేరు, విశాఖపట్నం-530017. పార్ట్‌నర్: శ్రీ వట్టికూటి పార్థసారథి, డి.నెం 10-58/5, జి-5 డిఎస్ఆర్ మెరైన్, విశాలాక్షి నగర్, విశాఖపట్నం-530040. హామీదారు: శ్రీ కొల్లి రాజేష్, డి.నెం. 8-3-8, ఫ్లాట్ నెం. 4, సాయి రామ కృష్ణ ఎన్‌క్లేవ్, పెదవాల్తేరు, విశాఖపట్నం-530017. హామీదారు: శ్రీమతి చిన్నారి శ్రీ రమ్య, డి.నెం 8-3-8, ఫ్లాట్ నెం. 4, సాయి రామ కృష్ణ ఎన్‌క్లేవ్, పెదవాల్తేరు, విశాఖపట్నం-530017. హామీదారు: శ్రీ వట్టికూటి పార్థసారథి, డి.నెం 10-58/5, జి-5 డిఎస్ఆర్ మెరైన్, విశాలాక్షి నగర్, విశాఖపట్నం-530040.

బకాయి మొత్తం: తేది.31.12.2025 నాటికి బకాయి రూ. 2,75,68,592/- (అక్షరాల రెండు కోట్ల డెబ్బై ఐదు లక్షల అరవై ఎనిమిది వేల ఐదు వందల తొంభై రెండు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

విజయనగరం జిల్లా & ఎస్ఆర్ఓ, విజయనగరం టౌన్ & మున్సిపాలిటీ, సంతపేట దక్షిణం వార్డు, MC వార్డు నెం.8, P.W. మార్కెట్ (ప్రిన్స్ ఆఫ్ వేల్స్ మార్కెట్) నందు ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం.024333 మరియు అసెస్‌మెంట్ నెం.1093015859, డి నెం.8-2-33 భాగం, డోర్ నెం. 8-2-150 వద్ద టి ఎస్ నెం.1044 భాగం నందు విస్తీర్ణం 107.76 చ॥గ॥లు లేదా 90.51 చ॥మీ॥లులోని భూమితో పాటు ప్లింత్ ఏరియా 970.00 చ॥అ॥లుతో ఆర్‌సిసి స్లాబ్డ్ కమర్షియల్ షాప్ శ్రీమతి చిన్నారి శ్రీ రమ్య, భర్త: రాజేష్ గారికి చెందినది. ఆస్తి హద్దులు: తూర్పు: చిన్నారి వీరస్వామి ఆస్తి, దక్షిణం: ఇతరుల షాప్, పడమర: చిన్నారి శ్రీ సాయి మహా లక్ష్మి మరియు శ్రీ సాయి మధుస్మిత గార్ల ఆస్తి, ఉత్తరం: పిడబ్ల్యు మార్కెట్ రోడ్డు. స్వాధీనత యొక్క స్వభావం: నిర్మాణాత్మకంగా (గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం.2896/2014 తేది.18.06.2014 & రెక్టిఫికేషన్ డాక్యుమెంట్ నెం.3219/2014 తేది 02.07.2014). * బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు. విశాఖపట్నంలోని గౌరవనీయ డెట్స్ రికవరీ ట్రిబ్యునల్‌లో SA/640/2024 ద్వారా హామీదారులు దాఖలు చేసిన సెక్యూరిటైజేషన్ దరఖాస్తు మరియు అది పరిష్కారం కోసం పెండింగ్‌లో ఉంది.

రిజర్వు ధర: రూ. 90,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 9,00,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 90,000/-

2 ఋణగ్రహీతలు: 1) M/s. శ్రీ గణేష్ ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మేనేజింగ్ పార్ట్‌నర్: శ్రీ ఎ.వి. వరప్రసాద్, డి నెం.2-142, నల్లమిల్లి, రంగంపేట మండలం, తూర్పు గోదావరి-533343. 2) శ్రీ అంపలం వెంకట వరప్రసాద్ (మేనేజింగ్ పార్ట్‌నర్), తండ్రి: వెంకట రమణ, డి నెం. 3-270/3, జువ్వల వీధి, బిక్కవోలు, తూర్పు గోదావరి-533343. 3) శ్రీ అంబటి సూరెడ్డి (పార్ట్‌నర్), తండ్రి: సత్తియ్య, డి.నెం.17-11, వంగవారి వీధి, బిక్కవోలు, తూర్పు గోదావరి-533343. హామీదారులు: 1) శ్రీ అంపలం వెంకట వరప్రసాద్, తండ్రి: వెంకట రమణ, డి నెం.3-270/3, జువ్వల వీధి, బిక్కవోలు, తూర్పు గోదావరి-533343. 2) శ్రీ అంబటి సూరెడ్డి, తండ్రి: సత్తియ్య, డి నెం.17-11, వంగవారి వీధి, బిక్కవోలు, తూర్పు గోదావరి-533343. 3) శ్రీ అంబటి వీర వెంకట సత్య రాజేష్ రెడ్డి, తండ్రి: సత్తిరెడ్డి, డి నెం.11-8-1/C, రామారావుపేట, కాకినాడ-533006. 4) శ్రీ మారోజు శ్రీనివాస్, తండ్రి: నూకరాజు, డి నెం.5-117, బిక్కవోలు, తూర్పు గోదావరి-533343. 5) శ్రీ సబ్బెళ్ల మోహన్ మురళీ వెంకట శివ ప్రసాద్ రెడ్డి, తండ్రి: వీర రాఘవ రెడ్డి, ధ్వజస్తంభం వీధి, జి. మామిడాడ, కాకినాడ జిల్లా-533344.

బకాయి మొత్తం: తేది. 31.12.2025 నాటికి బకాయి రూ.1,36,67,288/- (అక్షరాల ఒక కోటి ముప్పై ఆరు లక్షల అరవై ఏడు వేల రెండు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1: విజయనగరం జిల్లా, జామి మండలం, భీమసింగి గ్రామం, L.P. నెం.6/2005/V, సర్వే నెంలు. 415, 416, 417, 419, 420, 421, 422, 431, 432, 433, 434 నందు విస్తీర్ణం 340.00 చ॥గ॥లులోని ప్లాట్ నెం.226 తో ఉన్న రెసిడెన్షియల్ ఖాళీ స్థలం శ్రీ మారోజు శ్రీనివాస్, తండ్రి: నూకరాజు గారికి చెందినది. ఆస్తి హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.225, దక్షిణం: రోడ్డు, పడమర: ప్లాట్ నెం.227, ఉత్తరం: ప్లాట్ నెం.221. స్వాధీనత యొక్క స్వభావం: భౌతికంగా

రిజర్వు ధర: రూ. 7,05,000/- ధరావత్తు సొమ్ము: రూ. 70,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 7,100/-

ఆస్తి నెం.2: విజయనగరం జిల్లా, జామి మండలం, భీమసింగి గ్రామం, L.P. నెం.6/2005/V, సర్వే నెంలు. 415, 416, 417, 419, 420, 421, 422, 431, 432, 433, 434 నందు విస్తీర్ణం 310.00 చ॥గ॥లులోని ప్లాట్ నెం.225 తో ఉన్న రెసిడెన్షియల్ ఖాళీ స్థలం శ్రీ మారోజు శ్రీనివాస్, తండ్రి: నూకరాజు గారికి చెందినది. ఆస్తి హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.224, దక్షిణం: రోడ్డు, పడమర: ప్లాట్ నెం.226, ఉత్తరం: ప్లాట్ నెం.222. స్వాధీనత యొక్క స్వభావం: భౌతికంగా

రిజర్వు ధర: రూ. 6,84,000/- ధరావత్తు సొమ్ము: రూ. 68,400/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 7,000/-

ఆస్తి నెం.3: విజయనగరం జిల్లా, జామి మండలం, భీమసింగి గ్రామం, L.P. నెం.6/2005/V, సర్వే నెంలు. 415, 416, 417, 419, 420, 421, 422, 431, 432, 433, 434 నందు విస్తీర్ణం 293.00 చ॥గ॥లులోని ప్లాట్ నెం.224 తో ఉన్న రెసిడెన్షియల్ ఖాళీ స్థలం శ్రీ మారోజు శ్రీనివాస్, తండ్రి: నూకరాజు గారికి చెందినది. ఆస్తి హద్దులు: తూర్పు: ఇతరుల ఆస్తి, దక్షిణం: రోడ్డు, పడమర: ప్లాట్ నెం.225, ఉత్తరం: ప్లాట్ నెం.223. స్వాధీనత యొక్క స్వభావం: భౌతికంగా

రిజర్వు ధర: రూ. 6,46,000/- ధరావత్తు సొమ్ము: రూ. 64,600/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 6,500/-

ఆస్తి నెం.4: విజయనగరం జిల్లా, శృంగవరపుకోట సబ్-రిజిస్ట్రీ, జామి మండలం, భీమసింగి గ్రామం, L.P. నెం.6/2005/V, సర్వే నెంలు. 415, 416, 417, 419, 420, 421, 422, 431, 432, 433, 434 నందు విస్తీర్ణం 201.60 చ॥గ॥లులోని ప్లాట్ నెం.179 తో ఉన్న రెసిడెన్షియల్ ఖాళీ స్థలం శ్రీ S.M.M.V.శివ ప్రసాద్ రెడ్డి, తండ్రి: వీర రాఘవ రెడ్డి గారికి చెందినది. ఆస్తి హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: ఇతరుల ఆస్తి, పడమర: ప్లాట్ నెం.180, ఉత్తరం: ప్లాట్ నెం.178. స్వాధీనత యొక్క స్వభావం: భౌతికంగా

రిజర్వు ధర: రూ. 4,46,000/- ధరావత్తు సొమ్ము: రూ. 44,600/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 4,500/-

బిడ్‌ను సమర్పించే ముందు మరియు ఇ-వేలం అమ్మకపు ప్రక్రియలలో పాల్గొనే ముందు, వేలం అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్: https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్: https://www.unionbankofindia.bank.in/auction-property/view-auction-property.aspx లను పూర్తిగా పరిశీలించాలని బిడ్డర్లకు సూచించడమైనది. ఆస్తిపై బ్యాంకుకు తెలిసిన మేరకు ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేవు. ఆసక్తి గల బిడ్డర్లు వేలం వివరాలు మరియు ఆస్తి తనిఖీకి సంబంధించిన వివరాలను తెలుసుకోవడానికి అధీకృత అధికారిని సంప్రదించవచ్చు. ఇమెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank.in, సంప్రదింపు ఫోన్ నంబర్: 9324517291

తేది: 24.02.2026, స్థలం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గాత్రం.. రమణీయం

పాట పాడుతున్న బౌరోతు వెంకటరమణ

ఆయనో హోంగార్డు. పేరు బౌరోతు వెంకటరమణ. స్వగ్రామం వంగర మండలం కోణంగిపాడు. వంగర పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్నారు. విధుల్లో భాగంగా రాజాంలోని పోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతరలో ఉన్నారు. ఆదివారం రాత్రి ప్రముఖ గాయకులు ధనుంజయ్, శ్రీలత తదితరుల ఆధ్వర్యంలో సంగీత విభావరి జరిగింది. పాడేందుకు అవకాశం ఇవ్వాలని కోరగా.. గ్రామీణ సీఐ ఉపేంద్ర సహకారంతో వేదికపైకి వెళ్లారు. అంతే 'శ్రీతుంబర నాథ నాథామృతం' గీతాన్ని అలవోకగా పాడి శ్రోతలను అలరించారు.

- న్యూస్‌టుడే, రాజాం

సమస్యల పరిష్కారానికి అంగన్‌వాడీల ఆందోళన

విజయనగరంలోని కలెక్టరేట్ వద్ద రిలే నిరాహార దీక్షలో కార్యకర్తలు, ఆయాలు

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వి.రమణ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.ప్రభావతి డిమాండు చేశారు. సోమవారం విజయనగరంలోని కలెక్టరేట్ వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనాలు ఇవ్వాలని, మినీ కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని కోరారు. ప్రభుత్వం స్పందించకుంటే మార్చి 2న చలో అమరావతికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్లు అయిన విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం గ్రామం, S.B.I Colony, Quarter No.12 లో వాస్తవ్యులు సూరంపల్లి విహారి గారి భార్య దంగేటి కావ్య కుసుమ గారు నాకిచ్చిన భోగట్టాపై ఈ క్రింది బహిరంగ ప్రకటన జారీచేయడమైనది.

ఈ దిగువ షెడ్యూల్ ఆస్తి భోగాపురం S.R.Oలో రిజిష్టర్ కాబడిన DOC No.5061/2019లు గిఫ్ట్ దస్తావేజు మూలముగా చందక నారాయణప్పడు గారి కుమారుడు వెంకటేష్ గారికి దఖలు పడినటువంటి ఆస్తిని, వీరి వద్ద నుండి నా క్లయింట్లు కొనుగోలు చేసుకొనుటకు నిర్ణయించుకున్నారు.

సదరు ఆస్తిపై ఎవరికైనను ఎట్టి క్రయములు, అభ్యంతరములు వగైరాలు ఉన్నచో ఈ దినము నుండి 7 రోజులలోగా ఈ క్రింది అడ్రసుకు లిఖిత పూర్వకముగా సంబంధించిన రికార్డులతో వచ్చి కలియవలెను. అట్లు కానియెడల సదరు ఆస్తి నిర్వివాద ఆస్తిగా పరిగణించి పై వ్యక్తుల నుండి నా క్లయింటు కొనుగోలు చేయగలరు. తరువాత వచ్చే ఎట్టి అభ్యంతరములైనా పరిగణించబడవనియు అవి యేవియు నా క్లయింటును బంధింపజాలవనియు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

షెడ్యూల్

విజయనగరం జిల్లా, పూసపాటిరేగ మండలం మరియు గ్రామం పంచాయతీ చెందిన పూసపాటిరేగ రెవెన్యూ పరిధిలో గల సర్వే నెం. 238/1లో 242 చ॥గ॥ సర్వే నెం. 238/2లో 121 చ॥గ॥ మరియు సర్వే నెం. 238/4లో 145.2 చ॥గ॥, వెరసి 508.2 చ॥గ॥, గల స్థలములో గల గ్రౌండ్ ఫ్లోర్ ఆర్.సి.సి స్లాబ్ ఇల్లు, డోర్ నెం. 6-238 గల స్థిరాస్తికి హద్దులు:

ఉత్తరం: మహంతి లక్ష్మి గారి జిరాయితీ మెట్టు భూమి, దక్షిణం: చందక అప్పయ్యమ్మ గారి జిరాయితీ మెట్టు భూమి, తూర్పు: రాస్తా, పడమర: NH-16 రోడ్డు.

ముమ్మిడిశెట్టి సునీల్, న్యాయవాది
ప్లాటు నెం. 304, బ్లు జే మెజెస్టిక్ అపార్టుమెంటు, ఫుట్‌బాల్ గ్రౌండ్ వెనుక, భీమునిపట్నం,
భీమునిపట్నం, తేది. 23-02-2026 విశాఖపట్నం జిల్లా-531163, సెల్. 9849668442.

మాధవీదేవిది హత్యే?

● కుటుంబ సభ్యుల ఆరోపణ

బొబ్బిలి, న్యూస్‌టుడే: మాధవీదేవికి ఆత్మహత్య చేసుకునేంత ఇబ్బందులు లేవని, భర్త నరేష్ ఆమెను హత్య చేసి ఉంటాడని బొబ్బిలిలోని కుమ్మరివీధికి చెందిన ఆమె పిల్లలు నవదీప్‌సింగ్, సహస్ర, తల్లి లక్ష్మి, సోదరి ప్రసన్న ఆరోపించారు. సోమవారం స్థానికంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాధవి చనిపోయిన తర్వాత అతను ఫోన్ చేయడం, నిద్రపోయాను ఏం జరిగిందో తెలియదని చెప్పడం చూస్తే పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. బావే తమ అక్కను హతమార్చాడని మాధవీదేవి సోదరి ఆరోపించారు. అతన్ని ప్రేమించి పెళ్లి చేసుకుందని, కొన్నాళ్లు బాగానే ఉన్నారని పేర్కొంది. తర్వాత నిత్యం మద్యం తాగుతూ వేధించడం దగ్గరగా చూశామన్నారు. పిల్లలకు దిక్కెవరని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. బాబుకు మరో కొన్నిరోజుల్లో పదో తరగతి పరీక్షలు ఉన్నాయన్నారు. ఆదివారం రాజాం జాతరకు వెళ్తామని ముందు రోజు చెప్పిన అక్క.. ఉదయానికే ఇలా విగతజీవిగా కనిపించిందన్నారు. దీనిపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. తమ తండ్రి ఏదో చేసి ఉంటాడని కుమారుడు నవదీప్ కూడా అనుమానం వ్యక్తం చేశాడు. సీఐ నారాయణరావు మాట్లాడుతూ నరేష్ పరారీలో ఉన్నాడని, ఆయన కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

28 నుంచి బ్యాడ్మింటన్ పోటీలు

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్(వెటరన్) ఛాంపియన్‌షిప్ పోటీలు ఈనెల 28 నుంచి మార్చి 4 వరకు విజయనగరంలోని డీఎస్ఏ ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు జిల్లా బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడు కేపీ నాయుడు తెలిపారు. స్త్రీ, పురుషులు సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో తలపడవచ్చని చెప్పారు. ఉత్తమ ప్రతిభ కనబరిచినవారు మార్చి 18 నుంచి 25 వరకు గోవాలో జరిగే జాతీయస్థాయి మీట్‌కు వెళ్తారని చెప్పారు.

పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు

పార్వతీపురం: జిల్లాలో పదో తరగతి పరీక్షలు నిర్వహించాల్సిన కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో విద్య, ఇతర శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. 68 కేంద్రాల్లో 10,646 మంది విద్యార్థులు రాయనున్నట్లు చెప్పారు. ఎవరికీ అసౌకర్యం కలగకూడదన్నారు. పరీక్షల రోజుల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా ట్రాన్స్‌కో అధికారులు, అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద కట్టుదిట్టమైన భద్రత కల్పించాలన్నారు. బస్సులు క్రమం తప్పకుండా నిర్దిష్ట వేళల్లో తిరిగేలా ఆర్టీసీ అధికారులు చూడాలన్నారు. ఎవరైనా అనారోగ్యానికి గురైతే తక్షణ వైద్యసాయం అందించేలా వైద్య సిబ్బంది, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. డీఈవో బ్రహ్మాజీరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	132	234	244

EENADU eClassifieds

HEALTH & CARE

NEURO

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్
మెదడు, నరములు & వెన్నెముక వ్యాధి నిపుణులు
Dr.Nirmala Vangapandu M.D.(Gen.Med) DM (Neuro) JIPMER Specialist in Brain & Nerve Problems & General Physician
R.T.C.కాంప్లెక్స్ ఎదురుగా, INOX మల్టీప్లెక్స్ వెనుక వైపు, VZM
FOR APPOINTMENT : 63054 71147

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

REAL ESTATE

FLAT FOR SALE

VZM టౌన్ ఉడా కాలనీ సాయిబాబా గుడి దగ్గర గోపాల్ ఎన్‌క్లేవ్ గ్రూప్ హౌస్‌లో 1200 Sft 2BHK ఫ్లాట్ అన్ని సౌకర్యాలతో ఫర్ సేల్. ✆ 9985648460.

JOBS

Haier Exclusive Service Centerలో M.S.ఆఫీస్ సాఫ్ట్ స్కిల్స్ అనుభవజ్ఞులైన Female కావలెను. VZM ✆ 9381973800.

VZM, కోట జంక్షన్, DTDC కొరియర్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (F) కావలెను. 3.00 to 9.30, జీ: 8,500/- Con: 9885980790.

శ్రీశ్రీ ఇనిస్టిట్యూట్‌లో పనిచేయుటకు తెలుగు & ఇంగ్లీష్ DTP / Photoshop / Online work వచ్చిన కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 8919954196, 6304043376.

విజయనగరం జిల్లాలో గల శ్రీరామ్ గ్రూప్ రాజాం పరిధిలోగల రూరల్ & అర్బన్ ప్రాంతాల్లో Incharges & BDE's కావలెను. Any డిగ్రీ or డిప్లొమా కలిగి ఉండాలి. మంచి Salary, PF, ESI, Yearly బోనస్ 28,000/- కలవు. అర్బన్ బ్రాంచెస్‌లో Executive Trainee (MBA or PG) (20,000) అందరికీ వయసు 36 సం.రాలు లోపు కలిగి ఉండి. మంచి అనుభవం ఉన్నవారికి మంచి శాలరీ, ప్రాధాన్యత కలదు. Products, కలెక్షన్స్, డిపాజిట్స్, చిట్స్, లైఫ్ ఇన్సూరెన్స్ ✆ 9849824071.

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే మొదటినెల 5వేలు కమీషన్. వర్కర్స్ జీ:15K, ఫ్రీవసతి,ఫుడ్. 8121541212

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

(c) eenadu

బొబ్బిలి

● బొబ్బిలి ● రాజాం ● గజపతినగరం ● చీపురుపల్లి

ఘనంగా రామాలయం వార్షికోత్సవం

సంతకవిటి, న్యూస్‌టుడే: అక్కరాపల్లిలో రామాలయం వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. పురోహితులు పులఖండం శ్రీధర్‌శర్మ, వేద పండితుల ఆధ్వర్యంలో సోమవారం సీతారాములకు ప్రత్యేక పూజలు, కళ్యాణం జరిపారు. అక్కరాపల్లి, కాకరాపల్లి, మందరాడ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - దేవదాయ ధర్మదాయ శాఖ
"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

విజయనగరం జిల్లా, బాడంగి మండలం, కోటిపల్లి గ్రామంలో యున్న శ్రీ రామ మందిరం దేవాలయ పునర్నిర్మాణం కొరకు టెండర్ పిలవబడుచున్నది.

I.	Reconstruction of Temple	టెండర్ No. P/COE/813/2025-46	Rs. 30.00 Lakhs

బిడ్ డాక్యుమెంట్ తేది. 24.02.2026 ఉదయం గం. 10:00 AM నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండరు దాఖలు చేయుటకు ఆఖరి తేది. 10.03.2026 సాయంత్రం గం. 04:30 PM వరకు, మిగిలిన వివరముల కొరకు https://tender.apeprocurement.gov.in లో చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ అథారిటీ
ఫోన్ నెం: 9440192341

ఉత్సాహంగా వక్తృత్వ పోటీలు

మెంటాడ, న్యూస్‌టుడే: జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో సోమవారం మండల స్థాయి వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఇందులో మెంటాడ పాఠశాలకు చెందిన డి. వైష్ణవి, వై. వైష్ణవి, ఎం. భానురేఖ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. జేవీవీ రాష్ట్ర, జిల్లా సహాయ కార్యదర్శులు జి. అప్పలనాయుడు, ఆర్. రాజగోపాల్ తదితరులు బహుమతులు అందజేశారు.

నేటి నుంచి ఎల్లమ్మ జాతర: గజపతినగరం, న్యూస్‌టుడే: మరుపల్లిలో మంగళవారం నుంచి ఎల్లమాంబ జాతర నిర్వహిస్తామని సర్పంచి రామలక్ష్మి, కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం తొళ్లేళ్ల, బుధవారం సిరిమానోత్సవం, గురువారం అనుపోత్సవం ఉంటుందన్నారు.

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ వార్షికోత్సవ జాతర శుభాకాంక్షలు
భక్తుల పాలిట కల్పవల్లి శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ జాతర శుభసందర్భంగా ప్రజలందరికీ అమ్మవారి జాతర శుభాకాంక్షలు.
శ్రీ దుర్గాభవాని స్టీల్ ఫర్నిచర్
బొబ్బిలి రోడ్ జంక్షన్, రాజాం
సెల్: 9440349368, 9000897624, 7569991500
మా వద్ద అన్ని రకముల బీరువాలు, కుర్చీలు, మంచాలు, పరుపులు, మిక్సీలు, గ్రైండర్స్, అన్ని రకముల ఫ్యాన్లు, ఫర్నిచర్ ఐటమ్స్ లభించును.
ప్రొ॥ కెల్ల దుర్గారావు & బ్రదర్స్

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ వార్షికోత్సవ జాతర శుభాకాంక్షలు
భక్తులపాలిట కల్పవల్లి శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ జాతర శుభసందర్భంగా విచ్చేయుచున్న ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, రాజాం పరిసర ప్రాంత ప్రజానీకానికి అందరికీ అమ్మవారి చల్లని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తూ...
సురగాల శ్రీదేవి రిజనల్ మేనేజర్ & సిబ్బంది
వేర్ హౌస్
బొబ్బిలి రోడ్, రాజాం

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ వార్షికోత్సవ జాతర శుభాకాంక్షలు
శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ జాతరకు విచ్చేయుచున్న రాజాం పరిసరప్రాంత ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులందరికి అమ్మవారి 100వ జాతర శుభాకాంక్షలు..
వాసవి నర్సింగ్ హోమ్
శ్రీకాకుళం రోడ్, రాజాం Ph: 08941-251303
డా॥ గ్రంధి ప్రకాశరావు MBBS, DGO, FCCP CELL: 9985175066
డా॥ గ్రంధి సుమన్ M.S, M.CH.I
గత 35 సంవత్సరములుగా వైద్యరంగంలో మీ అందరి ఆదరాభిమానములు పొందుచున్నది.

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ జాతర శుభాకాంక్షలు
వినికిడి సమస్య గల వారికి శుభవార్త
☆ కంప్యూటరైజ్డ్ వినికిడి పరీక్షలు
☆ మూగ, చెవిటి పిల్లలకు మరియు ఆటిజం వారికి స్పీచ్ థెరపి (మాటల శిక్షణ ఇవ్వబడును)
వినికిడి మిషన్లుపై స్పెషల్ డిస్కౌంట్
Starkey Hearing Technologies
వీర్ స్పీచ్ & హియరింగ్ క్లినిక్
కర్ణాయి శ్రీనివాసనాయుడు M.Sc (Psychology) DHLS Audiologist & Speech Therapist Ex. Consultant, Apollo Hospital, Hyderabad.
శ్రీకాకుళం రోడ్, రాజాం 9989934595, 9908997632

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ వార్షికోత్సవ జాతర శుభాకాంక్షలు

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ వార్షికోత్సవ జాతర శుభాకాంక్షలు
శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ వార్షికోత్సవ జాతరకు విచ్చేయుచున్న ప్రజాప్రతినిధులకు, అధికారులకు, రాజాం మరియు పరిసర ప్రాంత ప్రజలందరికీ స్వాగతం - సుస్వాగతం. అమ్మవారి చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థిస్తూ..
గేదెల లక్ష్మీనారాయణ
రాజాం పట్టణ తెలుగుదేశం పార్టీ 4వ వార్డు అధ్యక్షులు
Cell: 9440282849

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ వార్షికోత్సవ జాతర శుభాకాంక్షలు
శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ వార్షికోత్సవ జాతరకు విచ్చేయుచున్న ప్రజాప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, రాజాం పరిసర ప్రాంత ప్రజలందరికీ అమ్మవారి జాతర శుభాకాంక్షలు...
నంది సూర్యప్రకాశరావు
రాజాం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ వార్షికోత్సవ జాతర శుభాకాంక్షలు
టంకాల కన్నంనాయుడు
రాజాం పట్టణ టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్
Ex. AMC ఛైర్మన్, సారధి-రాజాం

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
VMR రైస్ ఇండస్ట్రీస్
శ్రీకాకుళం రోడ్, అంతకాపల్లి మొగిలివలస, రాజాం. సెల్: 9014184822
VMR రైసు వాడండి ఆరోగ్యాన్ని పొందండి.
వాకచర్ల మల్లేశ్వరరావు (VJR - తాతయ్యలు) రాజాం
వాకచర్ల వంశీకృష్ణ B.Tech ప్రొ॥ VMR రైస్ ఇండస్ట్రీస్

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ జాతరకు విచ్చేయుచున్న రాజాం పరిసర ప్రాంత ప్రజలకు, మిత్రులకు, విద్యార్థిని విద్యార్థులకు అందరికీ అమ్మవారి జాతర శుభాకాంక్షలు.
అరుణోదయ "A" కాలేజ్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్
గీతం యూనివర్సిటీ సెల్ఫ్ స్టడీ & ఎగ్జామ్ సెంటర్
Cell: 9866807566, 9705989655
డైరెక్టర్: గరుగు శ్రీనివాసరావు MA, B.Ed
ప్రత్యేక శిక్షణతో ఇంటర్, డిగ్రీ, P.G. పరీక్షలలో 100% పాస్ గ్యారంటీ
సద్గురు రియల్ ఎస్టేట్ సర్వీసెస్
1,2,3 BHK Houses Ready For Sale in Rajam

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ జాతర వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ జాతరకు విచ్చేయుచున్న రాజాం పరిసర ప్రాంత ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రజలందరికీ అమ్మవారి 100వ వార్షికోత్సవ జాతర శుభాకాంక్షలు
చీకటి చిట్టినాయుడు
రిటైర్డ్ A.A.E., APEPDCL
సీతారామ థియేటర్ వెనుక, రాజాం,
సెల్ : 9490762443

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ వార్షికోత్సవ జాతర శుభాకాంక్షలు
శ్రీ లక్ష్మి ఏజెన్సీస్
H.P గ్యాస్ డీలర్, బొబ్బిలి రోడ్
రాజాం Ph: 08941-251016, 252166,
గ్యాస్ బుకింగ్ కొరకు: 9666023456
అత్యవసర సర్వీస్ కొరకు: 9490596519

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ వార్షికోత్సవ జాతర శుభాకాంక్షలు
పొగిరి సురేష్‌బాబు
రాజాం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్
సెల్: 8309633669

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ వార్షికోత్సవ జాతర శుభాకాంక్షలు
శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ జాతరకు విచ్చేయుచున్న రాజాం పరిసర ప్రాంత ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రజలందరికీ అమ్మవారి 100వ జాతర శుభాకాంక్షలు.
డా॥ మజ్జి చంద్రశేఖరం నాయుడు M.S. (Ortho)
Bone, Joint & Spine Specialist
Professor Of Orthopedics
AMC/ KGH, Visakhapatnam
Cell: 9848140391
సాయిగణేష్ క్లినిక్, రాజాం
ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్లు వైజాగ్ నందు చేయబడును

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ జాతరకు విచ్చేస్తున్న భక్తజనావళికి స్వాగత శుభాకాంక్షలు
శ్రీసప్తగిరివాస ఫిల్లింగ్ స్టేషన్
HPC డీలర్ (పెట్రోల్ బంక్)
పొందూరు రోడ్ - రాజాం, ✆ 251848
★ నమ్మకం ★ నాణ్యత ★ అత్యుత్తమ సేవలు
ప్రొ॥ అన్నెపు కామేశ్వరరావు
సెల్ : 9440437051

శ్రీశ్రీశ్రీ రాజాం పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ వార్షికోత్సవ జాతరకు విచ్చేయుచున్న భక్తకోటికి స్వాగత సుమాంజలి
భగవంతునికి భక్తునికి అనుసంధానమైనది
AMBICA DURBAR BATHI
అంబికా దర్బార్ బత్తి

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ వార్షికోత్సవ జాతర శుభాకాంక్షలు
శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ వార్షికోత్సవ జాతరకు విచ్చేయుచున్న ప్రజాప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు రాజాం పరిసర ప్రాంత ప్రజలందరికీ అమ్మవారి జాతర శుభాకాంక్షలు.
నాగిరెడ్డి సూరిబాబు
టీడీపీ 19వ వార్డు (కొండంపేట) ఇన్‌ఛార్జ్, రాజాం

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ వార్షికోత్సవ జాతర శుభాకాంక్షలు
రాజాం పరిసర ప్రాంతాల ఇలవేల్పు, భక్తులపాలిట కల్పవల్లి శ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ వార్షికోత్సవ జాతర శుభసందర్భంగా జాతరకు విచ్చేయుచున్న భక్తకోటికి స్వాగతం సుస్వాగతం. అమ్మవారి చల్లని ఆశీస్సులు ఎల్లవేళల ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తూ
దూబ ధర్మారావు
మాజీ డీసీసీబీ ఉపాధ్యక్షులు, కాగితాపల్లి, రేగిడి మండలం

ఆలయ ప్రతిష్ఠాపనోత్సవం

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: మండలంలోని టి.బూర్జవలస గ్రామంలో ఉన్న ఉమారామలింగేశ్వర ఆలయ ప్రతిష్ఠాపనోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలో భక్తులు పాల్గొన్నారు.

SSC (10వ తరగతి) ఒరిజినల్ మార్క్స్ మెమో పోయినది

విజయనగరం జిల్లా బొబ్బిలి, నా పేరు తిరుమరెడ్డి సాయి ప్రశాంతి D/o మల్లేశ్వరరావు, నేను పని నిమిత్తం బొబ్బిలి కాంప్లెక్స్ నుండి ఇంటికి నడిచి వెళుతుండగా, మార్గం మధ్యలో నా యొక్క SSC (10వ తరగతి) సర్టిఫికెట్ (Marks Memo Roll No:1206118934) పడిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. దయచేసి ఎవరికైనా ఆ సర్టిఫికెట్ దొరికితే ఈ క్రింది సెల్ నెంబర్‌కు కాల్ చేసి ఇచ్చినట్లయితే తగిన బహుమానం అందిస్తాము.

సెల్ నెంబర్ : 8985173396

దుఃఖ నివారిణి.. సిరుల ప్రదాయిని

వందేళ్లుగా పోలిపల్లి పైడితల్లి దీవెనలు

న్యూస్‌టుడే- రాజాం, రాజాం గ్రామీణం

పోలిపల్లి పైడితల్లిని దర్శించుకుంటే దుఃఖాలు తొలగిపోతాయి.. కోరిన కోర్కెలు తీరుతాయన్నది భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ నమ్మకం వందేళ్లుగా సడలలేదు. అంతకంతకు పెరుగుతోంది. పోలిపల్లి నుంచి రాజాం వచ్చి ఇక్కడ వెలిసిన ఆ తల్లి దీవెనల కోసం ఏటా మూడు రోజుల పాటు నిర్వహించే జాతరకు లక్షల మంది భక్తులు తరలిరావడం ఇందుకు తార్కాణం. ఈనెల 22 నుంచి అమ్మ శత వార్షిక జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఎమ్మెల్యే కోండ్రు మురళీకృష్ణ రూ.50 లక్షలు మంజూరు చేయడంతో ఆడంబరానికి హద్దు లేకుండా ఏర్పాట్లు చేశారు. రాజాంలోని ప్రధాన రహదారులన్నీ కిలోమీటర్ల మేర దీపాలతో అలంకరించారు.

జాతరకు తరలివచ్చిన భక్తజనం

వందేళ్ల వైభవం

రాజాంలో వెలిసిన పైడితల్లి అమ్మవారికి వందేళ్ల వైభవముంది. అంతకు మించి ఘనమైన చరిత్ర ఉంది. దేవాదాయశాఖ ప్రచురిత కథనం ప్రకారం.. రాజాం పురపాలిక పరిధిలోని కొండంపేటకు చెందిన లంకలపల్లి వంశీకులైన అప్పడు కుమారుడు వెంకప్ప వందేళ్ల క్రితం పోలిపల్లిలో జరిగిన అమ్మవారి యాత్రకు ఒక రోజు ఎడ్ల బండిపై వెళ్లారు. అక్కడ మొక్కులు చెల్లించి తిరుగు ప్రయాణంలో ఒంటరిగా వస్తుండగా.. నేను పైడితల్లిని.. పోలిపల్లి నుంచి నీ బండిపై వచ్చాను. ఈ పనస చెట్టుపై కొలువు ఉంటాను. అని పలికినట్లు లీలగా వినిపించింది. వెంటనే వెంకప్ప ఇంటికెళ్లి విషయాన్ని తన కుటుంబీకులు, బంధువులు, గ్రామస్థులకు చెప్పగా.. అప్పటి నుంచి ఆ చెట్టువద్ద పూజలు ప్రారంభించారు. రాజాంకి చెందిన వాకచర్ల మల్లయ్యకు అమ్మవారు కలలో ప్రత్యక్షమై గుడి కట్టాలని కోరగా, 1926లో నిర్మాణం ప్రారంభించి, 1927లో ప్రతిష్ఠించారు. అప్పటి నుంచి జాతర నిర్వహిస్తూ వస్తున్నారు. రవాణా సౌకర్యం లేని రోజుల్లోనే రోజూ వందల ఎడ్ల బళ్లపై జనం వేడుకకు వచ్చేవారని పెద్దలు చెబుతారు. ఫాల్గుణ మాసం శుక్ల పక్షమున పౌర్ణమి ముందు వచ్చే ఆది, సోమ, మంగళ వారాల్లో మూడు రోజులూ అమ్మవారి యాత్ర నిర్వహించడం ఆనవాయితీ. ఉత్తరాంధ్ర ప్రాంతాలతోపాటు తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు తరలివస్తున్నారు. మొక్కులు చెల్లించుకుని సాంత్వన పొందుతున్నారు.

అమ్మా.. మమ్మేలుకో

అలంకరణలో యల్లారమ్మతల్లి

జామి: ఉత్తరాంధ్ర కల్పవల్లి జామి యల్లారమ్మ తొలేళ్ల ఉత్సవం సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారు ఆవహించిన పూజారిని గద్దె నుంచి ఆలయానికి తీసుకురావడంతో జాతర ప్రారంభమైంది. ఈ సందర్భంగా తల్లిని ప్రత్యేకంగా అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలి వస్తున్నారు. పసుపు, కుంకుమ సమర్పించి, మొక్కులు చెల్లిస్తున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో ప్రసాదరావు, సేవా కమిటీ అధ్యక్షుడు అల్లాడ పెద ఎర్నిబాబు, తెదేపా మండలాధ్యక్షుడు వర్రి రమణ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

ప్రముఖులకు సత్కారం

రామలింగస్వామి సన్మానం

రాజాం పట్టణం న్యూస్‌టుడే: పోలిపల్లి పైడితల్లి జాతర సందర్భంగా సోమవారం సలాది వెంకటరమణ స్మారక పరిషత్ ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులను సన్మానించారు. వారిలో సువర్ణ కిరీట, 28 నంది, గరుడ అవార్డుల గ్రహీత మీగడ రామలింగస్వామి, గుంట్రెడ్డి బలరాంస్వామి, అమరపు కృష్ణమూర్తి, మక్క అప్పలనాయుడును సన్మానించారు.

నేటి నుంచి చిన్నమ్మతల్లి ఉత్సవాలు

ఆలయం వద్ద ఏర్పాట్లు

రామభద్రపురం: రామభద్రపురంలో చిన్నమ్మతల్లి ఉత్సవాలు మంగళవారం నిర్వహించేందుకు గ్రామస్థులు ఏర్పాట్లు చేశారు. ఉదయం 5 గంటల నుంచి గద్దె వద్ద పూజలు, మధ్యాహ్నం 3 గంటలకు అమ్మవారి ఊరేగింపు ఉంటుంది. బుధవారం వసంతులవీధి రామమందిరం వద్ద అంజలి రథం తిరుగుతుందని కమిటీ సభ్యులు, సర్పంచి ఈశ్వరరావు, ఉప సర్పంచి రామకృష్ణ తెలిపారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా బందోబస్తు నిర్వహిస్తున్నట్లు సీఐ శ్రీనివాస్, ఎస్సై ప్రసాదరావు తెలిపారు.

శ్రీశ్రీశ్రీ ఎల్లారమ్మ అమ్మవారి జాతర మహోత్సవ శుభాకాంక్షలు
తేది: 24-02-2026 మంగళవారం | బుడతనాపల్లి, గంట్యాడ
బుడతనాపల్లి, గంట్యాడ గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ ఎల్లారమ్మ అమ్మవారి జాతరకు విచ్చేసిన సమస్త భక్తజనులకు ఇవియే మా స్వాగత శుభాకాంక్షలు.
మాటూరు వెంకటరమణ
మాటూరు శ్రీనివాసరావు
శ్రీ వెంకటేశ్వర జనరల్ స్టోర్స్ బుడతనాపల్లి
శ్రీ శ్రీనివాస రైస్‌మిల్లు, సిరిపురం

శ్రీశ్రీశ్రీ ఎల్లారమ్మ అమ్మవారి జాతర మహోత్సవ శుభాకాంక్షలు
బుడతనాపల్లి గ్రామం, గంట్యాడ (మండలం)
బుడతనాపల్లి గ్రామ దేవత పండుగ శ్రీశ్రీశ్రీ ఎల్లారమ్మ అమ్మవారి జాతరకు విచ్చేసిన సమస్త భక్తజనులకు ఇవియే మా స్వాగత శుభాకాంక్షలు.. అమ్మవారి చల్లని తల్లి దీవెనలు మన అందరిపై ఉండాలని మనసారా కోరుకుంటూ...
మీ శ్రేయోభిలాషి, బుడతనాపల్లి గ్రామం

శ్రీశ్రీశ్రీ ఎల్లారమ్మ సిరిమాను జాతర మహోత్సవ శుభాకాంక్షలు
తేది: 24-02-2026 మంగళవారం
గంట్యాడ గ్రామం మరియు మండలం
గంట్యాడ గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ ఎల్లారమ్మ అమ్మవారి సిరిమాను జాతర మహోత్సవమునకు విచ్చేయుచున్న ఆం॥ప్ర॥ రాష్ట్ర సూక్ష్మ మధ్య చిన్న తరహా పరిశ్రమల శాఖామాత్యులు గౌ॥ శ్రీ కొండపల్లి శ్రీనివాస్ గారికి మరియు సమస్త భక్తజనులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు, నాయకులకు, ప్రతీ ఒక్కరికీ ఇవియే మా స్వాగత శుభాకాంక్షలు. ఆ చల్లని తల్లి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని మనసారా కోరుకుంటూ..
నడుపూరి సురేష్‌కుమార్, గంట్యాడ గ్రామం
రఘుమండ శ్రీను, గంట్యాడ గ్రామం

శ్రీశ్రీశ్రీ ఎల్లారమ్మ జాతర మహోత్సవ శుభాకాంక్షలు
24-02-2026 (మంగళవారం)
గంట్యాడ గ్రామం, మండలం
కీ॥శే॥ తీగెల ఈశ్వరరావు - కీ॥శే॥ సావిత్రమ్మ
గంట్యాడ గ్రామ శ్రీశ్రీశ్రీ ఎల్లారమ్మ అమ్మవారి జాతరకు విచ్చేసిన భక్తులకు, మిత్రులకు, అధికారులకు, శ్రేయోభిలాషులకు, ప్రజాప్రతినిధులకు, గ్రామ పెద్దలకు మా స్వాగత శుభాకాంక్షలు మరియు అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని మనసారా కోరుకుంటూ...
తీగెల రమేష్ - సుజాత
కిరాణా మర్చెంట్ - గంట్యాడ గ్రామం
ఈశ్వర కిరాణా & జనరల్ స్టోర్స్ - గంట్యాడ

శ్రీశ్రీశ్రీ ఎల్లారమ్మ సిరిమాను జాతర మహోత్సవ శుభాకాంక్షలు
గంట్యాడ గ్రామం 24-02-2026 మంగళవారం
గంట్యాడ గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఎల్లారమ్మ అమ్మవారి జాతరకు విచ్చేసిన సమస్త భక్తజనులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, గ్రామపెద్దలకు, అధికారులకు, నాయకులకు, ఇవియే మా స్వాగత శుభాకాంక్షలు... అమ్మవారి చల్లని తల్లి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కృపకు పాత్రులు కాగలరని కోరుకుంటూ...
గంట్యాడ గ్రామ పంచాయితీ సర్పంచ్ మరియు పాలకవర్గసభ్యులు మరియు పంచాయితీ అభివృద్ధి అధికారి
గంట్యాడ గ్రామం

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ జాతర శుభాకాంక్షలు
రాజాం గ్రామదేవత శ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ జాతర శుభసందర్భంగా జాతరకు విచ్చేయుచున్న భక్తులందరికి అమ్మవారి జాతర శుభాకాంక్షలు.
K. చంద్రరావు
AD: అగ్రికల్చరల్, రాజాం

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ వార్షికోత్సవ జాతర శుభాకాంక్షలు
శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ జాతరకు విచ్చేయుచున్న రాజాం పరిసర ప్రాంత ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రజలందరికీ అమ్మవారి 100వ వార్షికోత్సవ జాతర శుభాకాంక్షలు.
O.V. మనోజ్‌కుమార్
టింబర్ డిపో & ప్లైవుడ్ డిపో, రాజాం
సెల్: 9848522464

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ జాతర శుభాకాంక్షలు
శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ జాతరకు విచ్చేయుచున్న రాజాం పరిసర ప్రాంత ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రజలందరికీ అమ్మవారి జాతర శుభాకాంక్షలు.
LOTUS DIAGNOSTICS
పాలకొండ రోడ్, సురేష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎదురుగా, వైశ్యరాజు జ్యూయలరీ వెనుక, రాజాం
Cell: 9398380133
Most advanced MRI and Ultrasound Services for the 1st time in the Rajam Town
డా॥ T. శుభదర్శిని
MBBS, DMRD, DNB Radiologist (KIMS Trivendrum)

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ వార్షికోత్సవ జాతర శుభాకాంక్షలు
శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతరకు విచ్చేయుచున్న భక్తకోటికి స్వాగతం - సుస్వాగతం
జినగాం సోమశేఖర్, పుచ్చల వీధి, రాజాం

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ వార్షికోత్సవ జాతర శుభాకాంక్షలు
EXIDE
సాయి గణేష్ ఏజన్సీస్ (సేల్స్ & సర్వీసెస్)
పాలకొండ రోడ్, రాజాం. సెల్: 9948599858, 7386447888
అన్ని రకముల Exide బ్యాటరీస్ & ఎక్సైడ్ ఇన్వెర్టర్లు గ్యారంటీతో హోల్‌సేల్ రేట్లకే లభించును. రాజాంలో కంపెనీ ఆథరైజ్డ్ ఏకైక Exide షోరూం
ప్రో॥ రాగోలు తిరుపతిరావు

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ జాతర శుభాకాంక్షలు
రాజాం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతర శుభసందర్భంగా ప్రజలందరికి ఇదే మా స్వాగతం - సుస్వాగతం.
రాజాం పురపాలక సంఘం
★ అమ్మవారి జాతరకు విచ్చేయుచున్న ప్రజలందరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి.
★ ప్రజల సౌకర్యార్థం త్రాగునీరు సౌకర్యం కలదు.
ఎ. రామచంద్రరావు, కమిషనర్: రాజాం పురపాలక సంఘం

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ జాతర శుభాకాంక్షలు
హన్వి స్కిన్ కేర్
శ్రీకాకుళం రోడ్, TVS షోరూం మేడపైన, సూర్యదుర్గ కాంప్లెక్స్, రాజాం
అన్ని చర్మ/జుట్టు సంబంధిత సమస్యలు చూడబడును
మా ప్రత్యేకతలు: ★ చర్మవ్యాధులు, గోళ్లు సమస్యలు ★ జుట్టు రాలుట ★ లెప్రసీ ★ సుఖ వ్యాధులు ★ సెక్స్ సమస్యలు ★ సోరియాసిస్ ★ బొల్లి మచ్చలు ★ మొటిమలు ★ నల్లమచ్చలు ★ HIV లో చర్మ సమస్యలు ★ PRP, MESO థెరపి మొదలగు సమస్యలకు చికిత్స చేయబడును
అపాయింట్‌మెంట్‌కు : 8790813601 ఉ॥ 9.00 నుండి సా॥ 5.00 వరకు
Dr. ఉదయాన కిరణ్ కాంత్, M.D, D.V.L (Skin), Associate Professor of Dermatology

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ జాతర శుభాకాంక్షలు
రాజాం గ్రామదేవత శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ జాతరకు విచ్చేయుచున్న భక్తులందరికీ అమ్మవారి జాతర శుభాకాంక్షలు.
వాసవి మెడికల్ స్టోర్స్
మెయిన్‌రోడ్, రాజాం Cell: 9490441789
బరాటం సతీష్‌కుమార్

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ వార్షికోత్సవ జాతర శుభాకాంక్షలు
భక్తులపాలిట కల్పవల్లి శ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ వార్షికోత్సవ జాతరకు విచ్చేయుచున్న భక్తకోటికి స్వాగతం - సుస్వాగతం. అమ్మవారి చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తూ
యింకుల రామక్రిష్ణ, గాంధీనగర్ వీధి, రాజాం

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ జాతర శుభాకాంక్షలు
రాజాం గ్రామ దేవత భక్తులపాలిట కల్పవల్లి శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ జాతర శుభ సందర్భంగా అమ్మవారి చల్లని ఆశీస్సులు అందరిపై ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తూ...
డా॥ బొమ్మిడాల క్రిష్ణారావు
ఫిజీషియన్ & సర్జన్ BHMS., C.C.H
సమత హాస్పిటల్
మెయిన్ రోడ్, రాజాం Cell: 8121086210, 9618635449

వాసవి వినియోగదారులకు, ఖాతాదారులకు, శ్రీ పోలిపల్లి అమ్మవారి 100వ వార్షికోత్సవ జాతర శుభాకాంక్షలు
DRINK VASAVI! .... & BE SAFE!
Vasavi Packaged Drinking Water is Processed through Reversed Osmosis Micron Filtration and U.V. Sterilization.
Processed & Packed by : KOHINOOR Packaged Drinking Water
250ml Sachets & 20 Lts. Cans are Available
SRIVASAVI AGRO PRODUCTS
Antakapalli (Vill), Rajam- 532 127, Srikakulam
Ph : 08941 - 251896 (F) 253096 (R), Cell : 94404 36981

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ జాతర శుభాకాంక్షలు
శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ జాతరకు విచ్చేయుచున్న రాజాం పరసర ప్రాంత ప్రజలకు, భక్తులు యావన్మందికి అమ్మవారి చల్లని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తూ...
R&B సబ్ డివిజన్, రాజాం
K.V. ప్రసాదరావు, DEE, R&B, రాజాం
వాన నాగభూషణరావు, AEE, R&B, రాజాం
కుమరాపు సతీష్, AEE, R&B, సంతకవిటి

శ్రీశ్రీశ్రీ ఎల్లారమ్మ జాతర మహోత్సవ శుభాకాంక్షలు
(24-02-2026) బుడతనాపల్లి గ్రామం, గంట్యాడ (మండలం)
బుడతనాపల్లి గ్రామదేవత శ్రీశ్రీశ్రీ ఎల్లారమ్మజాతర మహోత్సవమునకు విచ్చేసిన సమస్త భక్తజనులకు, ప్రజాప్రతినిధులకు, గ్రామపెద్దలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు, నాయకులకు ప్రతిఒక్కరికీ ఇవియే మా హృదయపూర్వక స్వాగత శుభాకాంక్షలు. ఆ చల్లని తల్లి దీవెనలు ఎల్లప్పుడు మన అందరిపై ఉండాలని మనసారా కోరుకుంటూ..
రంధి రామునాయుడు, Ex. Vice MPP గంట్యాడ (మం), టిడిపి పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శి, బుడతనాపల్లి గ్రామం
రంధి సురేష్, యూనిట్ ఇన్‌ఛార్జి, టిడిపి, బుడతనాపల్లి (గ్రామం), గంట్యాడ (మండలం)

శ్రీశ్రీశ్రీ ఎల్లారమ్మ అమ్మవారి జాతర మహోత్సవ శుభాకాంక్షలు
తేది: 24-02-2026 మంగళవారం
బుడతనాపల్లి గ్రామం, గంట్యాడ(మండలం)
బుడతనాపల్లి గ్రామదేవత శ్రీశ్రీశ్రీ ఎల్లారమ్మ అమ్మవారి జాతర మహోత్సవమునకు విచ్చేయుచున్న సమస్త భక్తజనులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు, నాయకులకు, ప్రతిఒక్కరికి ఇవియే మా స్వాగత శుభాకాంక్షలు. ఆ చల్లని తల్లి దీవెనలు ఎల్లప్పుడూ మన అందరిపై ఉండాలని మనసారా కోరుకుంటూ...
మాటూరు అప్పలరాజు - మహేశ్వరి
ప్రొ॥ శ్రీ వెంకటేశ్వర మోడరన్ రైస్ & ఫ్లోర్ మిల్లు
బుడతనాపల్లి గ్రామం, గంట్యాడ (మండలం)
కుమారులు - కోడళ్లు
మాటూరు అశోక్‌కుమార్ - శిరీష
మాటూరు పవన్‌శేఖర్ - వందన
మనవరాలు: మాటూరు లషిక మరియు బంధుమిత్రులు

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ వార్షికోత్సవ జాతర శుభాకాంక్షలు
బాలాజీ రెస్టారెంట్
ప్యూర్ వెజిటేరియన్ (టిఫిన్స్ & మీల్స్)
శ్రీకాకుళం రోడ్, రాజాం
Cell: 7396449900
లేటెస్ట్ ట్రెండ్‌తో సరికొత్త రుచులతో బాలాజీ రుచులను ఆస్వాదించండి
మీ వివాహాది శుభకార్యములకు కేటరింగ్ సదుపాయం కలదు.
ప్రొ॥ B. లక్ష్మణరావు
రుచి, శుచి, శుభ్రత మా ప్రత్యేకత

రాజాం మరియు పరిసర ప్రాంత ప్రజలకు, మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు అమ్మవారి 100వ పండగ శుభాకాంక్షలు.
★ అన్నపూర్ణ రైస్‌నే వాడండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి ★
అన్నపూర్ణ రైస్ ఇండస్ట్రీస్
శ్రీకాకుళం రోడ్, రాజాం
08941-251597

శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ వార్షికోత్సవ జాతర శుభాకాంక్షలు
రాజాం పరిసర ప్రాంతాల ఆరాధ్యదైవం భక్తులపాలిటి కల్పవల్లి శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ వార్షికోత్సవ జాతర శుభసందర్భంగా భక్తులందరికీ స్వాగతం - సుస్వాగతం అమ్మవారి చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తూ..
పాలవలస రమణమూర్తి
తెలుగుదేశం పార్టీ నాయకులు
క్లాస్-I కాంట్రాక్టర్
దేవుదళ, రేగిడి ఆమదాలవలస మండలం

(c) eenadu

మురుగు సమస్య పరిష్కరించాలి

గరివిడి, న్యూస్‌టుడే: మండలంలోని శివరాంలో మురుగు సమస్యను పరిష్కరించాలని కోరుతూ మిత్ర సేవా సంఘం అధ్యక్షుడు ఆధ్వర్యంలో యువకులు కళ్లకు గంతలు కట్టుకుని ప్లకార్డులతో సోమవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న కాలువ ఆక్రమణలకు గురవడంతో మూసుకుపోవడంతో మురుగంతా రహదారిపై ప్రవహిస్తోంది. ఏడాది నుంచి ఈ సమస్య కొనసాగుతుండడంతో 15 గ్రామాల ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామన్నారు. అధికారులు తక్షణమే స్పందించి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు.

కళ్లకు గంతలు కట్టుకుని ప్లకార్డులు ప్రదర్శిస్తున్న యువత

ఆలయాల్లో దర్శనాలకు ఏర్పాట్లు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి కనకమహాలక్ష్మి జాతర మూడో రోజు కావడంతో మంగళవారం పట్టణంలో ఉన్న కోటదుర్గమ్మ, అసిరితల్లి, భగీరథమ్మ, సిర్దియల్లమాంబ, సంతాన లక్ష్మి ఆలయాలను భక్తులు ఆనవాయితీలో భాగంగా మంగళవారం దర్శించుకుంటారు. ఈ నేపథ్యంలో ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు తరలిరానున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

కోటదుర్గమ్మ ఆలయంలో పూలతో ప్రత్యేకాలంకరణ

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

రాజాంలో వీక్షిస్తున్న జనం

రాజాం పట్టణంలోని పోలిపల్లి పైడితల్లి, చీపురుపల్లి కనకమహాలక్ష్మి అమ్మవారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా రాత్రి జబర్దస్త్ నటుల స్కిట్లు, నృత్య ప్రదర్శనలు అలరించాయి. - న్యూస్‌టుడే, రాజాం పట్టణం, గ్రామీణం, చీపురుపల్లి, గ్రామీణం

రాజాంలో జబర్దస్త్ కళాకారుల ప్రదర్శన

చీపురుపల్లి ఉత్సవాల్లో అలరించిన డ్యాన్స్

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

చీపురుపల్లి, బొబ్బిలి, గజపతినగరం, సంతకవిటి, బాడంగి, తెర్లాం, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు ప్రశాంతంగా జరిగాయి. చీపురుపల్లిలో జీవీఆర్ ప్రభుత్వ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల విద్యాలయం, శ్రీనివాస, గాయత్రి జూనియర్ కళాశాలల్లో పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు ✦ బొబ్బిలిలో ఏడు కేంద్రాల్లో 1487 మంది రాశారు. గజపతినగరం, సంతకవిటి, బాడంగి, తెర్లాం కళాశాలల్లో ప్రశాంతంగా పరీక్షలు జరిగాయి.

పెరుమాళి ఆదర్శ పాఠశాల పరీక్ష కేంద్రానికి కుటుంబ సభ్యులు, కానిస్టేబుల్ సాయంతో వస్తున్న దివ్యాంగ విద్యార్థిని డి.రాములమ్మ

లోక్‌అదాలత్ సద్వినియోగం చేసుకోండి

రాజాం: అదాలత్‌ను వినియోగించుకుని సత్వరమైన న్యాయం పొందేందుకు కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ అధ్యక్షురాలు కె.శారదాంబ కోరారు. కోర్టు సముదాయంలో న్యాయవాదులు, పోలీసులు, ఎక్సైజ్ అధికారులతో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాజీకి అనుకూలమైన అన్ని క్రిమినల్, సివిల్, ప్రీ లిటిగేషన్ కేసులను ఇందులో పరిష్కరించుకోవచ్చని చెప్పారు. రాజీ కేసుల్లో కోర్టు ఫీజును వాపసు ఇస్తామన్నారు. మార్చి 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జూనియర్ సివిల్‌జడ్జి బి.జ్యోత్స్న, బార్ అసోసియేషన్ కార్యదర్శి బి.తిరుపతినాయుడు, సీనియర్ న్యాయవాదులు ఆర్.రామమూర్తి, జె.అప్పలనాయుడు, ఎస్.పోలారావు, వైవీ శ్రీనివాస్, కె.కొండలరావు, ఎస్.అప్పలనాయుడు, రాజాం సీఐ కె.అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి శారదాంబ

ఇరుకు గదుల్లో బాల్యం

శిథిల అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల అవస్థలు

న్యూస్‌టుడే, గజపతినగరం, గంట్యాడ గ్రామీణం

చిన్నారుల వికాసానికి దోహదపడేవి, వారిని క్రమంగా విద్యాభ్యాసం వైపు అడుగులు వేయించేవి అంగన్‌వాడీ కేంద్రాలు. వీటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాయి. నిర్వహణకు నిధులు కేటాయిస్తున్నాయి. .. అధికారుల ఉదాసీన వైఖరి కారణంగా నేటికీ ఆ కేంద్రాలకు పూర్తిస్థాయి సదుపాయాలు సమకూరడం లేదు. ఫలితంగా ఇరుకు గదులు, శిథిల భవనాల మధ్యే చిన్నారులు అవస్థలు పడుతున్నారు. దీంతో చాలామంది తల్లిదండ్రులు పిల్లలను పంపేందుకు నిరాసక్తి చూపుతున్నారు. గజపతినగరం, గంట్యాడ ప్రాజెక్టుల పరిధిలోని కేంద్రాల దుస్థితి ఇందుకు నిదర్శనం.

75 కేంద్రాల్లో.. గజపతినగరం, దత్తిరాజేరు, మెంటాడ, గంట్యాడ, బొండపల్లి మండలాల్లో ఏళ్ల క్రితం నిర్మించిన సుమారు 75 కేంద్రాల భవనాలు మరమ్మతులకు గురయ్యాయి. కొన్ని చోట్ల కొత్తవి నిర్మించాల్సి ఉంది. అయినా స్పందనలేదు.

ఇదీ పరిస్థితి..

ప్రాజెక్టు	కేంద్రాలు	పాడైనవి	పిల్లలు
గజపతినగరం	213	82	1460
గంట్యాడ	166	93	1120

కొత్తబగ్గాం అంగన్‌వాడీ కేంద్రంలో ఇరుకు గదిలో చిన్నారులకు పాఠాలు చెబుతున్న కార్యకర్త. ఇక్కడ 14 మంది పిల్లలకు గాను కేవలం పది మంది మాత్రమే కూర్చొనేందుకు స్థలం ఉంది.

నాడు-నేడుతో మాయ చేశారు

గత ప్రభుత్వం నాడు-నేడు పేరిట ఈ కేంద్రాలకు మరమ్మతులు చేపడతామని రెండు ప్రాజెక్టుల పరిధిలో 224 కేంద్రాలను ఎంపిక చేసింది. నిధులు జమ చేస్తామని చెప్పి కమిటీలు వేసి, వారితో బ్యాంకు ఖాతాలు తెరిపించింది. కాని నిధులు ఇవ్వకుండా కాలయాపన చేయడంతో పరిస్థితిలో మార్పులేదు. దీంతో చిన్నారులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతులు చేపట్టి అదనపు గదులు నిర్మించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

మళ్లీ ప్రతిపాదనలు పంపాం

భవనాల మరమ్మతుల కోసం ప్రభుత్వానికి మళ్లీ ప్రతిపాదనలు పంపించాం. దీంతో పాటుగా కొత్త భవనాలు నిర్మించాల్సిన ఆవశ్యకతను మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. నిధులు రాగానే పనులు చేపడతాం.
– రాజేశ్వరి, ఉమాభారతి, గజపతినగరం, గంట్యాడ సీడీపీవోలు

ప్రమాదకరంగా ముచ్చర్ల కేంద్రం వంటగది స్లాబు

అన్ని వివరాలతో సిద్ధంగా ఉండాలి

సిబ్బందికి సూచనలిస్తున్న డీడీవో హేమసుందర్

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 28న రావివలస పంచాయతీ పర్యటనకు రానున్న నేపథ్యంలో పంచాయతీకి సంబంధించిన అన్ని వివరాలతో సచివాలయ సిబ్బంది సిద్ధంగా ఉండాలని చీపురుపల్లి డీడీవో కె.హేమసుందర్ అన్నారు. ఎంపీడీవో ఐ.సురేష్‌తో కలిసి రావివలస గ్రామ సచివాలయ సిబ్బందితో సమావేశమయ్యారు. పంచాయతీ పరిధిలో పింఛన్ల వివరాలు, సంక్షేమ పథకాలు అందుకుంటున్న లబ్ధిదారులు, ఇతర అన్ని శాఖల పురోగతి వివరాలను సిద్ధం చేయాలని సూచించారు. వీరి వెంట సర్పంచి పి. మణికంఠ, నియోజకవర్గ తెదేపా రైతు సంఘం అధ్యక్షుడు పైల త్రినాథ, తదితరులున్నారు.

అందరి కలయిక.. అపూర్వ వేదిక..

లోకేశ్‌తో ఎమ్మెల్యే కోండ్రు దంపతులు

మంత్రితో ఎమ్మెల్సీ గ్రీష్మ కుటుంబ సభ్యులు

చిత్రపటం బహూకరిస్తున్న ఎమ్మెల్యే బేబినాయన దంపతులు

కుటుంబ సభ్యులతో కలిసి లోకేశ్‌కు చిత్రపటం బహూకరిస్తున్న ఎమ్మెల్యే కళా వెంకటరావు

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజధాని అమరావతి పరిధి ఉండవల్లిలోని తన నివాసంలో సోమవారం రాత్రి నిర్వహించిన జిల్లా నేతల ఆత్మీయ సమావేశానికి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు బేబి నాయన, కోండ్రు మురళీ, కళా వెంకటరావు, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ తమ కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. – ఈనాడు, విజయనగరం

శ్మశానవాటిక అవస్థలు తీరేదెన్నడో?

బొబ్బిలి మండలం కింతలవానిపేటలో తెదేపా హయాంలో శ్మశానవాటిక అభివృద్ధికి నిధులు మంజూరు చేశారు. అప్పట్లో షెడ్డు నిర్మించడానికి స్తంభాలు వేసి వదిలేశారు. తర్వాత వచ్చిన వైకాపా దీన్ని పట్టించుకోలేదు. దీంతో అంత్యక్రియలు చేయడానికి బంధువులు ఇబ్బందులు పడుతున్నారు. చెరువునే శ్మశాన వాటికగా వినియోగిస్తున్నారు. వర్షాకాలంలో చెరువు నిండితే ఇక్కట్లు ఎదుర్కొంటున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపాదనలు పంపిస్తామని ఎంపీడీవో రవికుమార్ తెలిపారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

కట్టారు.. కానీ వినియోగించరు

సంతకవిటి మండలంలోని తమరాం గ్రామంలోని సామూహిక మరుగుదొడ్లు అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. ఆరుబయట మలవిసర్జన చేయకూడదనే లక్ష్యంతో దీనిని రూ.లక్షల వ్యయంతో నిర్మించారు. కానీ ఎవరూ వీటిని వినియోగించకపోవడంతో శిథిలావస్థకు చేరి తలుపులు ఊడిపోతున్నాయి. సమస్యను పంచాయతీ కార్యదర్శి బి.కృష్ణ వద్ద ప్రస్తావించగా వినియోగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, సంతకవిటి

కార్యాలయం తెరిచేదెప్పుడో?

మెరకముడిదాంలో పేరుకే మండల వ్యవసాయ కార్యాలయం ఉన్నా వారంలో కనీసం రెండు రోజులు కార్యాలయం తెరుచుకోని దుస్థితి. సమస్యలపై మండల కార్యాలయానికి వచ్చిన రైతులు తిరుగుముఖం పట్టాల్సిన పరిస్థితి. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న రెగ్యులర్ ఏవో మెటర్నటీ సెలవులో ఉండగా ఇన్‌ఛార్జిగా దత్తిరాజేరు ఏవో అనురాధకు బాధ్యతలు అప్పగించారు. ఆమె ఒక్క రోజు కూడా కార్యాలయానికి వచ్చిన దాఖలాలు లేవు. సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు. విషయంపై ఏవో అనురాధ వద్ద ప్రస్తావించగా గర్భాం-2 సచివాలయంలో ఉన్నామన్నారు. – న్యూస్‌టుడే, మెరకముడిదాం

ఉపాధి పనులు పూర్తయితే కొత్తవి

గజపతినగరం, న్యూస్‌టుడే: ఉపాధి పథకంలో మంజూరైన పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామని, వాటిని పూర్తి చేస్తేనే కొత్త పనులకు అనుమతులు వస్తాయని ఏపీడీ రమామణి అన్నారు. ముచ్చర్ల గ్రామంలో శ్మశాన వాటికల పనులను సోమవారం పరిశీలించారు. గజపతినగరం మండలంలో 18, బొండపల్లిలో 19, దత్తిరాజేరులో 24, బొబ్బిలిలో 4 శ్మశానవాటికల నిర్మాణాలకు అనుమతులు వచ్చాయని, ఆ మేరకు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఆమెతో పాటు ఏపీవో కృష్ణవేణి, సిబ్బంది ఉన్నారు.

న్యాయం చేయాలని వినతి

అయ్యన్నపేట, న్యూస్‌టుడే: తన ఇంటికి ఇరువైపులా జేసీబీలతో తవ్వేశారని దత్తిరాజేరు మండలం గడసాం గ్రామానికి చెందిన ఎం.అప్పలకొండ సోమవారం విజయనగరంలోని ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. తన భర్త మానసిక దివ్యాంగుడని, ఇద్దరు పిల్లలతో కలిసి విశాఖలో ఉంటూ వాచ్‌వుమెన్‌గా పనిచేస్తున్నానని చెప్పారు. గతంలో కట్టుకున్న ఇల్లును ధ్వంసం చేస్తున్నారని బోరుమన్నారు. తండ్రి, సోదరిపై దాడి చేశారని, స్థానికంగా ఉండే నాయకులు వారికే వత్తాసు పలుకుతున్నారని వాపోయారు. న్యాయం చేయాలని కోరారు.

50 క్యూసెక్కుల నీరు విడుదల

మెంటాడ, న్యూస్‌టుడే: జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆండ్ర జలాశయం నుంచి చంపావతి నదిలోకి ఈ నెల 24 నుంచి మార్చి 10వ తేదీ వరకూ 50 క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నట్లు ఆ శాఖ అధికారులు ప్రకటనలో తెలిపారు. తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ఊటబావుల వద్ద నీటిమట్టాన్ని పెంచడానికి విడుదల చేస్తున్నట్లు, నదీ తీర మండలాలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

ప్లాస్టిక్ వ్యర్థం.. ఆరోగ్యానికి అనర్థం

న్యూస్‌టుడే, రాజాం పట్టణం

ప్రస్తుత సమాజంలో ప్రతి ఇంట్లోనూ వాడే వస్తువుల్లో 80 శాతం ప్లాస్టిక్ సామగ్రి, కవర్లు ఉంటున్నాయి. వాటిని ఎక్కడికక్కడ రోడ్లపై పడేస్తుండడంతో పర్యావరణానికి, ఆరోగ్యానికి హానికరమని తెలిసినా ప్రజలు వినియోగించడం మానడం లేదు. వీటిని నిషేధించాలని కోర్టులు, అధికారులు ఆదేశిస్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అమలయ్యే దిశగా అడుగులు పడడం లేదు. రాజాం పట్టణంలో 24 వార్డుల్లో ప్రతి రోజూ 8 టన్నుల చెత్తను సేకరిస్తున్నారు. ప్రధాన డ్రైనేజీలలో ప్లాస్టిక్ సామగ్రి పేరుకుపోయి మురుగు వెళ్లేందుకు మార్గంలేదు.

రాజాంలోని డోలపేట వద్ద పీహెచ్‌సీ సమీపంలో ప్లాస్టిక్ వ్యర్థాలు

ఎవరు బాధ్యులు

పట్టణంలో వీటి వినియోగంలో అటు వ్యాపారులు, ఇటు ప్రజలు, వినియోగించడం వల్ల భావితరాలకు, పర్యావరణానికి తీవ్ర నష్టాన్ని కలగజేస్తున్నాయి. ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, మార్కెట్‌లో విచ్చలవిడిగా లభిస్తున్నాయి. ఇవేమీ పట్టనట్లు అధికారులు తూతూ మంత్రంగా వ్యవహరిస్తూ అపరాధ రుసుము వేస్తుండడంతో వ్యాపారస్థులు, హోటళ్లు, జ్యూస్ పాయింట్ల నిర్వాహకులు పాలిథీన్ సామగ్రిని వినియోగించిన తర్వాత ఖాళీ స్థలాల్లో పడేస్తున్నారు. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

ప్రభావిత ప్రాంతాలు

సత్యనారాయణపురం శ్మశానవాటిక రోడ్డు, శ్రీకాకుళం రోడ్డు సౌత్, పోనుగుటివలస రహదారి, డోలపేట పీహెచ్‌సీ దగ్గర, మెంతిపేట ఎస్సీ వీధుల్లో విచ్చలవిడిగా ప్లాస్టిక్ ను పారబోస్తున్నారు.

నిబంధనలున్నా..

2023 ముందు 50-75 మైక్రాన్ల మందం ఉండేవి వాడేవారు. క్రమేణా 120 మైక్రోన్లు మందం ఉన్న కవర్లు మాత్రమే వాడాలని నిబంధనలు పెట్టడంతో ఆహార పదార్థాలకు ఎక్కువగా వినియోగిస్తుండడంతో ఆరోగ్యానికి హని కలగజేస్తున్నాయి.

స్వచ్ఛంద సంస్థల సహకారంతో..: ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రజలను చైతన్యపరుస్తున్నాం. గుడ్డ సంచుల పంపిణీ చేయడం, ప్లాస్టిక్ కవర్లు అమ్మిన వ్యాపారులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం.
–ఆకురాతి రామచంద్రరావు, కమిషనర్

మహిళ హత్య కేసులో నిందితుడి అరెస్టు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: రాంగ్ నంబర్ ద్వారా పరిచయమైన మహిళకు దగ్గరై చివరకు డబ్బు, బంగారం కోసం ఆమెనే హత్య చేసిన కేసులో నిందితుడు ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. డీసీపీ లతామాధురి ఆరిలోవ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం వెల్లడించిన వివరాలిలా.. బొబ్బిలి కోనేరుగట్టుకు చెందిన వంజరాన శివగంగరాజు అలియాస్ టాటూ శివ బెట్టింగ్, వ్యసనాలకు బానిసై జులాయిగా తిరుగుతుండేవాడు. తండ్రి సింహాచలం మరణించగా తల్లి, భార్య ఇద్దరు పిల్లలున్నారు. విశాఖలోని ఆరిలోవ ప్రాంతానికి చెందిన కాపు లక్ష్మి(45) రాంగ్‌కాల్ ద్వారా పరిచయమైంది. ఆమెకు సోషల్‌మీడియా ద్వారా మరింత దగ్గరయ్యాడు. లక్ష్మి చీటీలు నిర్వహిస్తూ, వడ్డీలు తిప్పుతుండేది. ఈ నేపథ్యంలో మాయమాటలు చెప్పి ఆమె వద్ద నుంచి తరచూ అవసరాలకు డబ్బులు తీసుకునేవాడు. విషయం ఆమె భర్త, పిల్లలకు తెలియడంతో కట్టడి చేశారు. అప్పటికే దాదాపు రూ.కోటి పైబడి శివ అప్పుల్లో కూరుకుపోయాడు. ఈనెల 11న లక్ష్మి ఇంటికి వెళ్లి డబ్బులు కావాలని కోరాడు. ఆమె నిరాకరించింది. ఇంట్లో డబ్బులున్న విషయాన్ని గ్రహించి ఆమెను గొంతు నులిమి హత్యచేశాడు. ఇంట్లో ఉన్న రూ.5 లక్షల నగదు, ఆమె ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలు తీసుకుని పరారయ్యాడు. మృతురాలి భర్త రమణ ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు తమిళనాడు పారిపోవాలని ప్రయత్నిస్తుండగా సెల్‌టవర్ల ఆధారంగా విశాఖ రైల్వే స్టేషన్‌లో పట్టుకున్నారు. ఆభరణాలను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో ఇన్‌ఛార్జి క్రైం ఏసీపీ నరసింహమూర్తి, సీఐలు చక్రధర్, మల్లేశ్వరరావు, ఎస్సైలు భద్రరావు, హరికృష్ణ, రాందాసు పాల్గొన్నారు.

ఆందోళనలో అపరాల సాగు రైతులు

మెంటాడ: ఆకాశంలో మబ్బులు ఏర్పడి సోమవారం తేలికపాటి జల్లులు పడడంతో పొలాల్లో ఇప్పటికే పండిన మినుము, పెసర పంటను ఉంచిన రైతులు ఆందోళన చెందుతున్నారు.

తీర్థమహోత్సవ ఏర్పాట్ల పరిశీలన

గంట్యాడ గ్రామీణం: బుడతనాపల్లిలో మంగళవారం జరగనున్న ఎల్లమ్మతల్లి జాతర ఏర్పాట్లను విజయనగరం రూరల్ సీఐ లక్ష్మణరావు పరిశీలించారు. ఆయన వెంట ఎస్సై సాయికృష్ణ, రామునాయుడు తదితరులున్నారు.

ధ్వంసం చేసిన వారిపై చర్యలకు డిమాండు

గుర్ల: దేవునికణపాకలో రహదారిని యంత్రాలతో ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు జిల్లా కలెక్టరుకి ఫిర్యాదు చేశారు. ఒక దాత సాయంతో రూ.6లక్షలతో నిర్మించిన రహదారిని తవ్వేసినా రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఇందుకు నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

అనాథ పిల్లలను ఆదుకోవాలి

బొండపల్లి, న్యూస్‌టుడే: అనాథ పిల్లలను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని ఆశ్రయ ఫౌండేషన్ ప్రతినిధులు సాయి, రేవంత్ లక్ష్మణ్, శ్యామ్, రవి తదితరులు అన్నారు. సోమవారం అనాథాశ్రమంలోని పిల్లలకు కర్రి జశ్వంత్, దినేష్ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నిత్యావసరల సరకులు పంపిణీ చేశారు.

ఆరులో ప్రవేశాలకు దరఖాస్తులు

దత్తిరాజేరు: మండలంలోని షికారుగంజి గ్రామంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 24వ తేదీ నుంచి మార్చి 31వ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపల్ ఈశ్వరరావు తెలిపారు. ఏప్రిల్ 12న పరీక్ష ఉంటుందన్నారు.

పంకాల అందజేత

బొబ్బిలి: రోటరీ క్లబ్ 121వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం రోటరీ క్లబ్ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీఐ కాలనీ వద్ద ఉన్న బీసీ సంక్షేమశాఖ సమీకృత వసతి గృహానికి రూ.36వేలు విలువజేసే 15 గాలి పంకాలను అందజేశారు. మల్టీడ్యాన్స్ అకాడమీ విద్యార్థులకు రూ.15 వేలు విలువజేసే దుస్తులను అందజేశారు. నిర్మల్ హృదయ్ మానసిక పాఠశాల మరుగుదొడ్ల నిర్మాణాలకోసం రూ.15 వేలు అందించారు. కార్యక్రమంలో రోటరీ జిల్లా అధ్యక్షుడు జేసీ రాజు, సభ్యులు శ్రీహరి, శివకాంత్ పాల్గొన్నారు.

చేయీచేయీ కలిపారు.. ఆలయాన్ని నిర్మించారు: రామభద్రపురం: రామభద్రపురంలో చొక్కాపువీధిలో భక్తులు చేయిచేయీ కలిపి సీతారామాలయాన్ని నిర్మిస్తున్నారు. భక్తులు సుమారు రూ.60లక్షలు పోగేసి ఆలయాన్ని నిర్మిస్తున్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు: రామభద్రపురం: జాతీయ రహదారిపై సోమవారం రాత్రి వాహనాలను సీఐ శ్రీనివాస్, ఎస్సై ప్రసాదరావు, ఏఎస్సై అప్పారావు ముమ్మరంగా తనిఖీ చేశారు.

వ్యవసాయంలో ఏఐ పరిజ్ఞానం వినియోగించాలి

బొబ్బిలి, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేయాలని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. సోమవారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ మహారాష్ట్రలో ఈ విధానం అమలులో ఉందని, మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ఏఐ అనుసంధానం చేస్తే పంటకు ఏమి అవసరమో రైతుకు సమాచారం ఇస్తుందన్నారు. దీనివల్ల రైతులు అత్యధిక దిగుబడులు సాధించొచ్చన్నారు. ముఖ్యంగా చెరకు పంటలో ఇది అక్కడ అమలవుతోందన్నారు. మన రాష్ట్రంలో అన్నిపంటలకూ వర్తింపజేయవచ్చన్నారు. మన శాస్త్రవేత్తలు, అధికారులు ఆ రాష్ట్రానికి వెళ్లి అధ్యయనం చేయాలన్నారు.

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బేబినాయన

దివ్యాంగులకు ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేయండి

బొబ్బిలి గ్రామీణం: ఉపాధి పథకం పనులు చేస్తున్న దివ్యాంగులకు ప్రత్యేకంగా సంఘాలు ఏర్పాటు చేయాలని కోరుతూ ఆ సేవా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బోను త్రినాథరావు, తాడ్డి హరిబాబు ఎంపీడీవో రవికుమార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. గతంలో ప్రత్యేక సంఘాలుండేవని, గత ప్రభుత్వ హయాంలో రద్దయ్యాయన్నారు. పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలన్నారు.

రామకోటి పుస్తకం ఆవిష్కరణ

సంతకవిటి: మామిడిపల్లిలోని అభయాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త గోరుచింతయ్య, మామిడిపల్లి భజనమండలి ఆధ్వర్యంలో రామకోటి సంకీర్తన యజ్ఞం ప్రారంభించారు. ఈ సందర్భంగా సోమవారం ఆనందాశ్రమంలో దీనికి సంబంధించిన పుస్తకాన్ని ఉత్తరాంధ్ర సాధుపరిషత్తు అధ్యక్షుడు శ్రీనివాసానందస్వామి ఆవిష్కరించారు. అర్చకుడు విశ్వేశ్వరరావు, ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆవిష్కరిస్తున్న శ్రీనివాసానంద తదితరులు

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

బొబ్బిలి గ్రామీణం, బాడంగి, గజపతినగరం, గంట్యాడ గ్రామీణం, చీరుపురల్లి గ్రామీణం, గుర్ల: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన సోమవారం తెలిపారు. బొబ్బిలి తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేసి, డీటీ సుబ్బారావుకు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ నాయకులు గోపాలం పాల్గొన్నారు. ✦ బాడంగిలో మూడు మండలాల కార్యకర్తలు నిరసన తెలిపారు. ✦ గజపతినగరంలో గంట్యాడ, బొండపల్లి, గజపతినగరం మండలాల కార్యకర్తలు నిరాహారదీక్ష చేపట్టారు. ✦ చీపురుపల్లి, గుర్ల ఐడీసీఎస్ ప్రాజెక్టు కార్యాలయాల ఆవరణల్లో సిటు నాయకుడు గౌరినాయుడు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అంగన్‌వాడీ వర్కర్లు గ్రేడు3, హెల్పర్లు గ్రేడు4గా పదోన్నతి కల్పించాలని కోరారు. సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, వేతనాలు పెంచాలని డిమాండు చేశారు.

బొబ్బిలి డీటీకి వినతిపత్రం అందజేస్తున్న కార్యకర్తలు

బాడంగిలో దీక్షా శిబిరంలో నిరసన తెలుపుతున్న మూడు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు

(c) eenadu

విజయనగరం

● విజయనగరం ● నెల్లిమర్ల ● ఎస్.కోట

ఆత్మీయ కలయిక

మంత్రి నారా లోకేశ్ ఉండవల్లిలోని నివాసంలో సోమవారం రాత్రి నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యేలు అదితి గజపతిరాజు, లోకం నాగమాధవి హాజరయ్యారు. – ఈనాడు, విజయనగరం

తెరపై ఈనాడు

● ఎస్వీఎస్: ఫంకీ ● శ్రీకృష్ణ : కపుల్ ఫ్రెండ్లీ ● ఆదిత్య : నిలవే ● లీలామహల్: నారీ నారీ నడుమ మురారీ, మనసంతా నువ్వే ● రంజనీ స్క్రీన్-1: హేయ్ బల్వంత్ ● శివరంజనీ స్క్రీన్-2: మన శంకరవరప్రసాద్‌గారు, నవాబ్ కాఫీ ● హిమగిరి: మన శంకరవరప్రసాద్‌గారు ● సప్తగిరి: హేయ్ బల్వంత్ – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

సాంకేతిక విద్యపై దృష్టి

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: గ్రామీణ పాఠశాలల్లో సాంకేతిక విద్యపై విద్యార్థులు దృష్టి సారించేలా చూడాలని ఎమ్మెల్సీ రఘురాజు అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించారు. ప్రతి విద్యాలయంలో హైస్పీడ్ ఇంటర్నెట్, నిరంతర విద్యుత్తు సౌకర్యం కల్పించాలన్నారు. కంప్యూటర్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలన్నారు.

కార్మికుల సమస్యలు తీర్చండి

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నెల్లిమర్ల జూట్‌మిల్లు కార్మికుల సమస్యలపై గురించి ఎమ్మెల్యే లోకం నాగమాధవి సోమవారం శాసనసభలో ప్రస్తావించారు. స్పీకర్ ద్వారా కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దృష్టికి తీసుకెళ్లి తక్షణమే వారికి న్యాయం చేయాలన్నారు. ప్రస్తుతం మిల్లుకు జనరల్ ప్రబంధకుడు లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. బకాయిలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు.

వసూళ్లు.. ఎవరి జేబులోకి!

ముందుకు కదలని బీపీఎస్ దరఖాస్తులు

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలో గత అయిదేళ్ల కాలంలో పట్టణ ప్రణాళిక అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పెద్దఎత్తున అక్రమ నిర్మాణాలు వెలిశాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీపీఎస్(బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం)ను అందుబాటులోకి తీసుకొచ్చింది. గతేడాది నవంబరు 12 నుంచి ఈ ఏడాది మార్చి 11 వరకు క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించింది. 1985 తర్వాత నుంచి 2025 ఆగస్టు మధ్య నిర్మించిన వారు సద్వినియోగం చేసుకోవచ్చు. ఈక్రమంలో కొందరు ముందుకు రాకపోగా.. మరికొందరు దరఖాస్తులు చేస్తున్నా అధికారులు పరిష్కరించడం లేదు. కొందరు సిబ్బంది అదనంగా వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి.

ఎవరికి వారే..

దరఖాస్తుదారులు ఎల్టీపీలను సంప్రదిస్తే వారు పత్రాలన్నీ తీసుకుని, వివరాలు నమోదు చేసి డ్రాయింగ్ ఫీజు రూపంలో కొంత మొత్తం వసూలు చేస్తారు. ఈక్రమంలో ముక్కుపిండి అధికంగా తీసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. మరోవైపు కొందరు ప్లానింగ్ కార్యదర్శులు కూడా సిటిజన్ లాగిన్ ద్వారా నేరుగా అప్‌లోడ్ చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని కొందరు చెబుతున్నారు. సంబంధం లేకపోయినా నగదు కోసం దరఖాస్తులు తీసుకుంటున్నారనే విమర్శలున్నాయి.

అవకాశం ఇలా..

❖ మదింపు, ఇతర వివరాలకు సచివాలయాల ప్లానింగ్ కార్యదర్శులను సంప్రదించాలి

❖ దరఖాస్తు రుసుము కింద రూ.10 వేలను ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలి.

❖ అనధికార, ప్లాన్ ఉల్లంఘనలతో నిర్మించిన వాటిని భవన యజమానులు bps.ap.gov.in ద్వారా నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు. లేకుంటే లైసెన్స్ టెక్నికల్ పర్సన్(ఎల్టీపీ)లను సంప్రదించవచ్చు. అపరాధ రుసుము వివరాల కోసం ఆన్‌లైన్ పోర్టల్‌లోని ఛార్జెస్ కాలిక్యులేటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి.

❖ బీపీఎస్ గడువు సమీపిస్తోంది. దీనిపై ప్రజల్లో ఇంకా పూర్తిస్థాయి అవగాహన లేదు. సచివాలయాల వారీగా మేళాలు నిర్వహిస్తే ప్రయోజనం ఉంటుందని కొందరు పేర్కొంటున్నారు.

గతంలో రూ.10.97 కోట్లు..

భవనం 1997లోపు కట్టినట్లైతే 25 శాతం తగ్గింపు ఉంటుంది. మరికొ వాటిలో వారు దరఖాస్తు చేస్తే 50 శాతం రాయితీ ఇస్తారు. 2019లో బీపీఎస్ అమలు చేసినప్పుడు 1198 దరఖాస్తులు వచ్చాయి. వాటిల్లో 1182 పరిష్కరించడం ద్వారా రూ.10.97 కోట్ల రుసుము వచ్చింది.

వేగవంతం చేస్తాం..

భవనాల క్రమబద్ధీకరణకు ఇంకా అవకాశం ఉంది. వెబ్‌సైట్ ద్వారా నేరుగా నమోదు చేసుకోవచ్చు. మార్చి 11 వరకు గడువు ఉంది. అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. సకాలంలో దరఖాస్తులను పరిష్కరిస్తాం' అని కమిషనర్ బాలస్వామి తెలిపారు.

ఇప్పుడిలా.. వచ్చిన దరఖాస్తులు: 720 | పరిష్కరించినవి: 59 | ఆదాయం: రూ.87 లక్షలు

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
విజయనగరం పట్టణం - 80089 02900
విజయనగరం గ్రామీణం - 80085 74317
ఎస్.కోట - 8008574326
బొబ్బిలి - 70959 54646

? జొన్నవలస శివారు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. - స్థానికులు ❖ సిబ్బందిని పంపించి, బాగు చేయిస్తాం. - శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ

? సీతారాంపురం గ్రామంలో కాలువలు మురుగుతో నిండి అధ్వానంగా తయారయ్యాయి. - స్థానికులు ❖ చర్యలు తీసుకుంటాం. - కుమార్, డిప్యూటీ ఎంపీడీవో

? పద్మావతినగర్‌లో విద్యుత్తు లైన్లు తక్కువ ఎత్తులో వెళ్తున్నాయి. - స్థానికులు ❖ పరిశీలించి, సరిచేస్తాం. - త్రినాథరావు, ఈఈ

– న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం, విజయనగరం పట్టణం

నగరపాలికలో సేవలు మెరుగుపడాలి

అర్జీలు పరిశీలిస్తున్న కమిషనరు బాలస్వామి

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాదులపై సకాలంలో స్పందించి, క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ కె.బాలస్వామి అన్నారు. సోమవారం సంస్థ కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్‌ఎస్‌లో వినతులు స్వీకరించారు. ప్రజా సేవలు మెరుగుపడాలని స్పష్టం చేశారు. ఈఈ వీవీఎస్ ప్రసాద్, ప్రణాళికా అధికారి కె.సాంబమూర్తి, ఏసీపీ రమణమూర్తి పాల్గొన్నారు.

విజయవంతానికి పిలుపు

బాబామెట్ట: రాజీవ్ క్రీడా మైదానంలో ఈనెల 25, 26వ తేదీల్లో జరిగే పారా బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీలను విజయవంతం చేయాలని విజయనగరం కమిషనర్ బాలస్వామి పిలుపునిచ్చారు. సోమవారం సంబంధిత గోడపత్రులను ఆవిష్కరించారు.

అపాయింట్‌మెంట్ పోయింది ... No: BK1 of 3164/2009, BK1 of 4858/2014 ... Cell : 9985681188

విద్యార్థినుల నృత్య ప్రదర్శన

వీడ్కోలు వేడుక

వేపాడ, న్యూస్‌టుడే: వేపాడ మండలంలోని బొద్దాం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక సోమవారం ఘనంగా జరిగింది. వార్షిక ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించి, బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

ఎల్.కోటలో వర్షం.. ఎల్.కోట: వేడితో సతమతమవుతున్న ప్రజలకు సోమవారం ఉపశమనం కలిగింది. ఎల్.కోట పరిసర గ్రామాల్లో 2.8 మి.మీ వర్షం కురవడంతో ఆహ్లాదం నెలకొంది.

అమ్మా.. మమ్మేలుకో

అలంకరణలో యల్లారమ్మతల్లి

జామి, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర కల్పవల్లి జామి యల్లారమ్మ తొలేళ్ల ఉత్సవం సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారు ఆవహించిన పూజారిని గద్దె నుంచి ఆలయానికి తీసుకురావడంతో జాతర ప్రారంభమైంది. ఈ సందర్భంగా తల్లిని ప్రత్యేకంగా అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలి వస్తున్నారు. పసుపు, కుంకుమ సమర్పించి, మొక్కులు చెల్లిస్తున్నారు. బస్టాండ్ నుంచి ఆలయం వరకు విద్యుత్తు దీపాలతో అలంకరించడంతో, ప్రాంగణమంతా మెరిసిపోతోంది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో ప్రసాదరావు, సేవా కమిటీ అధ్యక్షుడు అల్లాడ పెద ఎర్నిబాబు, తెదేపా మండలాధ్యక్షుడు వర్రి రమణ తదితరులు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఎస్.కోట గ్రామీణ సీఐ అప్పలనాయుడు, జామి ఎస్సై వీర జనార్దన్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. మంగళవారం జన జాతర తీర్థ మహోత్సవం జరగనుంది.

ఆలయ సమీపంలో వేషధారుల సందడి

గుంకలాంలో ఆకస్మిక తనిఖీలు

గ్రామస్థులకు సూచనలిస్తున్న పోలీసులు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: విజయనగరం మండలంలోని గుంకలాం గ్రామంతో పాటు సమీపంలోని లేఅవుట్లో పోలీసులు సోమవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఒకేసారి 60 మంది సిబ్బంది ఇళ్లను పరిశీలించారు. గదులు, బీరువాలను నిశితంగా చూశారు. అపరిచిత వ్యక్తుల వివరాలు సేకరించి, వేలిముద్రలు తీసుకున్నట్లు డీఎస్పీ గోవిందరావు తెలిపారు. 10 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నామని, ఎనిమిది మందిని స్టేషన్‌కు తరలించామన్నారు. గ్రామీణ సీఐ బి.లక్ష్మణరావు, ఎస్సైలు వి.అశోక్‌కుమార్, మాతామూర్తి, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

డెంకాడ, న్యూస్‌టుడే: డెంకాడ మండలంలోని అక్కివరంలో ఉన్న ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గానూ ఆరో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ సీహెచ్.సంధ్య తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో అయిదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు మార్చి 31 లోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఓసీ, బీసీ విద్యార్థులు రూ.200, ఎస్సీ, ఎస్టీ వారు రూ.125 పరీక్ష రుసుము చెల్లించాలన్నారు. అదనపు సమాచారం కోసం 70329 96542, 99493 49598, 81213 83784 నంబర్లను సంప్రదించాలన్నారు.

శిథిలమవుతున్న చదువుల గుడి

లక్కవరపుకోట మండలం నీలకంఠాపురంలోని ప్రాథమిక పాఠశాల ఇది. నిర్మించి ఏళ్లు గడుస్తుండటంతో భవనం శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారింది. వర్షాల సమయంలో నీరు కారుతోందని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. సమస్యను మండల సహాయ ఇంజినీరు వీరలక్ష్మి వద్ద ప్రస్తావించగా రూ.16 లక్షలతో ప్రతిపాదనలు పంపామని, నిధులు విడుదలైన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, లక్కవరపుకోట

రహదారులు లేక ఇక్కట్లు

విజయనగరం మండలం నారాయణపురంలో కొన్నిచోట్ల ఇంకా మట్టిరోడ్లే దర్శనమిస్తున్నాయి. కొత్తగా గృహ సముదాయాలు వెలుస్తున్నా సదుపాయాలు కానరావడం లేదు. ఇక్కడ ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు ఎక్కువగా నివసిస్తున్నారు. నిత్యం రాకపోకలు సాగుతుంటాయి. ఈ క్రమంలో అధికారులు స్పందించాలని కోరుతున్నారు. వర్షాల సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొంటున్నారు. సమస్యను ఎంపీడీవో వెంకటరావు వద్ద ప్రస్తావించగా నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలిపారు.

– న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

కూలిందా.. గోవిందా

నగర పంచాయతీ పరిధి నెల్లిమర్ల ప్రాంతంలో చంపావతి నదిలో నిర్మించిన ఊటబావి కూలేందుకు సిద్ధంగా ఉంది. గతంలో నదిలో వరద నీటి ప్రవాహం వల్ల దీని చుట్టూ ఉన్న మట్టి కొట్టుకుపోయిందని, కూలిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రక్షణగా ఊటబావి చుట్టూ మట్టిని వేయాలని కోరుతున్నారు. సమస్యను ఏఈ శివకుమార్ వద్ద ప్రస్తావించగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. – న్యూస్‌టుడే, నెల్లిమర్ల

రాళ్లు తేలినా వెళ్లాల్సిందే!

జామి మండలంలోని యాతపాలెం నుంచి చెరువు లోపలకు వెళ్లే రహదారి నిర్మాణాన్ని రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించారు. దీనికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. గుత్తేదారు పనులు ప్రారంభించి మధ్యలోనే వదిలేశారు. దీంతో ఈ మార్గంలో ప్రయాణించాలంటే ప్రమాదకరంగా ఉంటోందని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను ప్రాజెక్టు ఏఈ మానస వద్ద ప్రస్తావించగా త్వరలోనే నిర్మాణ పనులు చేపడతామన్నారు.

– న్యూస్‌టుడే, జామి

'భాష్యం బ్లూమ్స్' విద్యార్థుల ప్రతిభ

విజయనగరం పట్టణం: విశాఖలో ఈనెల 21, 22వ తేదీల్లో జరిగిన కరాటే ఛాంపియన్‌షిప్- 2026 పోటీల్లో విజయనగరంలోని భాష్యం బ్లూమ్స్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. 31 మంది పాల్గొని ఏడు స్వర్ణాలు, 10 రజతాలు, 29 కాంస్యాలు సాధించారని సీఈవో ఎం.సత్యం, జడ్జీవో వి.శ్రీదేవి, ప్రిన్సిపల్ ఎస్.ఉషారాణి తెలిపారు.

కక్ష సాధింపు తగదు

శృంగవరపుకోట: అనిశా నివేదిక ముసుగులో జిందాల్ భూ నిర్వాసిత రైతులపై కక్ష సాధింపు తగదని రాష్ట్ర పర్యాటక బోర్డు డైరెక్టరు ఇందుకూరి సుధారాణి బొడ్డవరలో విలేకరుల సమావేశంలో మండిపడ్డారు.

సకాలంలో అర్జీల పరిష్కారం

విజయనగరం గ్రామీణం: విజయనగరంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జి.వెంకటరావు ఆధ్వర్యంలో పీజీఆర్ఎస్ జరిగింది. ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, పరిపాలనాధికారి మోహన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల ఆందోళన

కొత్తవలస: అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో వియ్యంపేట పరిధిలోని కార్యకర్తలు కుమ్మరబంజరులో రిలే నిరాహార దీక్ష చేశారు.

అవీ..ఇవీ..అన్నీ

వ్యవసాయ రంగానికి నిధులు పెంచాలి

కొత్తవలస: వ్యవసాయ రంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో నిధులు పెంచాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సమితి ప్రధాన కార్యదర్శి డి.అప్పలరాజు, వ్యకాస జిల్లా సమితి అధ్యక్షుడు జి.భీముడు కోరారు. తహసీల్దారు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.

పరిహారం అందించాలి

ఉడాకాలనీ: బంగ్లాదేశ్‌లో చిక్కుకొని ఇటీవల ఇళ్లకు చేరిన భోగాపురం, పూసపాటిరేగ మండలాలకు చెందిన మత్స్యకారులకు ఆర్థిక సహాయం అందజేయాలని కొండ్రాజుపాలెం సర్పంచి చిన్నారావు, సీఐటీయూ జిల్లా కోశాధికారి జగన్‌మోహన్‌రావు కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు.

కార్మికుల సమస్యలపై వినతి

విజయనగరం పట్టణం: నగరపాలక సంస్థ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై కమిషనరు కె.బాలస్వామికి విజయనగరం మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ప్రతినిధులు ఎస్.రంగరాజు, జే కామేష్ వినతి పత్రం అందజేశారు.

న్యాయం చేయాలని ఫిర్యాదు

కొత్తవలస: వీరభద్రపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 400/8లో గల 19 సెంట్ల భూమిపై విచారణ చేసి, తమకు న్యాయం చేయాలని రాజపాత్రునిపాలెం గ్రామస్థులు కోరారు. జమ్మాదేవిపేటకు చెందిన ఓ వ్యక్తి అన్యాయంగా ఆక్రమించి, ఇటీవల వేరేవారికి విక్రయించారని ఆరోపించారు. తమకే కేటాయించాలని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

బాబామెట్ట: జూడో జిల్లా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక విజయనగరంలోని కామాక్షీనగర్‌లో జరిగింది. అధ్యక్షుడిగా జి.ఆనంద్, కార్యదర్శిగా బి.రామకృష్ణ, కోశాధికారిగా మహాలక్ష్మి, ఉపాధ్యక్షుడిగా కృష్ణారావు, సభ్యులుగా స్వప్న, శ్రీనివాసరావు తదితరులు ఎన్నికయ్యారు. రాష్ట్ర పరిశీలకుడు డి.శ్రీనివాసరావు, కార్యదర్శి వెంకట్, డీఎస్‌డీవో వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాల పరిశీలన

లక్కవరపుకోట: గత ప్రభుత్వ హయాంలో ఎస్.కోట, కొత్తవలస, వేపాడ, ఎల్.కోట, జామి మండలాల్లో పేదలకు అందించిన గృహ నిర్మాణ లేఅవుట్లలో చేసిన పనులపై అధికారులు ఆరా తీస్తున్నారు. దీనిలో భాగంగా జలవనరులశాఖ డీఈఈ శ్రీచరణ్, రక్షిత మంచినీటి విభాగం డీఈఈ పైడిరాజు ఆధ్వర్యంలో తనిఖీలు చేస్తున్నారు. సోమవారం పలుచోట్ల పరిశీలించారు. నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు.

రహదారికి మరమ్మతులు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: పెందుర్తి నుంచి బొడ్డవర వరకు ఉన్న జాతీయ రహదారికి మరమ్మతులు చేస్తున్నట్లు ఎన్‌హెచ్ సహాయ ఇంజినీరు సురేష్ తెలిపారు. రోడ్డు బాగులేని చోట గుంతలు పూడ్చినట్లు తెలిపారు.

కార్పొరేట్ ప్రైవేటు విద్యను వ్యతిరేకించాలి

మాట్లాడుతున్న రవిశంకర్‌రెడ్డి

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ కార్పొరేట్, ప్రైవేటు విద్యను వ్యతిరేకించాలని రివెల్యూషనరీ విద్యార్థి సంఘం(ఆర్ఎస్‌యూ) జాతీయ అధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో భాగంగా సోమవారం విజయనగరంలోని ఏపీఎన్జీవో హోంలో నిర్వహించిన సదస్సులో మాట్లాడారు. విద్యాసంస్థల్లో అక్రమ ప్రవేశాలు, పుస్తకాలు, ఏకరూపదుస్తులతో చేస్తున్న దోపిడీని అరికట్టాలన్నారు. ర్యాంకులు, మార్కుల పేరుతో తప్పుడు ప్రచారంపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. అంతకుముందు విద్యార్థులతో కలిసి గాంధీ కూడలి నుంచి ఎన్జీవోహోం వరకు ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ నాయుడు, ఉపాధ్యక్షుడు రఘురామిరెడ్డి, సహాయ కార్యదర్శి శాంతి, కార్యవర్గ సభ్యుడు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: విజయనగరంలోని పూల్‌బాగ్ సెక్షన్‌లో చెట్ల కొమ్మలను తొలగించేందుకు ఉదయం 7.30 గంటల నుంచి 11 గంటల వరకు ద్వారకానగర్ మొదటి లైన్ నుంచి ఎనిమిదో లైన్, రాజానగర్ లేఅవుట్, విజ్జీ స్టేడియం ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా ఉండదని ఏపీఈపీడీసీఎల్ విజయనగరం టౌన్ డివిజన్ ఈఈ పి.త్రినాథరావు ఓ ప్రకటనలో తెలిపారు. 11 కేవీ అశోక్‌నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కేంద్రీయ విద్యాలయం, ఏడు కోవెళ్లు, బాబామెట్ట ప్రాంతాలకు సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

అవకాశాలను సృష్టించుకోవడమే లక్ష్యం

శిక్షణలో పాల్గొన్న కళాశాల విద్యార్థులు

డెంకాడ, న్యూస్‌టుడే: ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, విజయనగరం గురజాడ జేఎన్‌టీయూ సహకారంతో డెంకాడ మండలంలోని జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కమ్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఏఐ, ఆధునిక వెబ్ టెక్నాలజీ తదితర అంశాలలో నైపుణ్యాలను అందించి ఉపాధి, సూక్ష్మ వ్యాపార అవకాశాలను సృష్టించుకోవడమే లక్ష్యంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

ఆంధ్ర నుంచి చంపావతికి నీరు

గజపతినగరం: రామతీర్థం, కుదిపి, నెల్లిమర్ల ప్రాంతాల్లోని తాగునీటి పథకాల నిల్వ సామర్థ్యం పెంచేందుకు ఆంధ్ర జలాశయం నుంచి చంపావతి నదికి మంగళవారం నుంచి 15 రోజులపాటు 50 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తామని తహసీల్దారు రత్నకుమార్ తెలిపారు. వరద వచ్చే అవకాశమున్నందున పరిసర ప్రాంతాలవారు అప్రమత్తంగా ఉండాలన్నారు.

బైక్ బోల్తా: యువకుడి మృతి

పూసపాటిరేగ: ద్విచక్రవాహనం అదుపుతప్పి బోల్తా కొట్టడంతో ఓ యువకుడు మృతి చెందాడు. శ్రీకాకుళం జిల్లా అమదాలవలస మండలం మెట్టక్కివలసకు చెందిన అల్లాడ శేఖర్(28), ఎ.రాజ్‌కుమార్ బైక్‌పై విశాఖకు వెళ్తుండగా కందివలస గెడ్డ వద్ద వీరి ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పింది. దీంతో శేఖర్ అక్కడిక్కడే మృతి చెందగా, రాజ్‌కుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడ్ని చికిత్స నిమిత్తం శ్రీకాకుళంలోని జిల్లా ఆసుపత్రికి తరలించారు. రణస్థలం, పూసపాటిరేగ పోలీస్ స్టేషన్ల సిబ్బంది వివరాలు సేకరిస్తున్నారు.

విజయోస్తు... విజయీభవ...
Online Admission Code-12272
గాయత్రి డిగ్రీ కళాశాల (ఆంధ్ర యూనివర్సిటీ అనుబంధ సంస్థ)
RTC కాంప్లెక్స్ దగ్గర, తోటపాలెం, విజయనగరం
9912340282, 8179780923
Course Offered B.Sc, Honours ❖ Computer Science ❖ Chemistry ❖ Maths ❖ Physics ❖ Zoology | Admissions Are Open for 2025-2026 | B.Com Honours ❖ Computer Applications
K.Naveen Kumar, Correspondent

శ్రీశ్రీశ్రీ జామి యల్లారమ్మ వారి జాతర మహోత్సవమునకు విచ్చేయుచున్న భక్తులకు స్వాగతం - సుస్వాగతం
అల్లు శ్రీకాంత్
SURYA ITI
Trades: Electrician, Fitter, Diesel, Mechanic
President, ALLU SRIKANTH, Cell: 9348644288, Jami Village, Jami Mandal, Vizianagaram Dist.

శ్రీశ్రీశ్రీ జామి యల్లారమ్మ తల్లి జాతర శుభాకాంక్షలు
శ్రీశ్రీశ్రీ జామి యల్లారమ్మ తల్లి జాతరకు విచ్చేయు సమస్త భక్తులకు, మా ఖాతాదారులకు, మిత్రులకు, అధికారులకు ఇవియే మా స్వాగత శుభాకాంక్షలు.
MPDO & STAFF
జామి (మండలం)

శ్రీశ్రీశ్రీ యల్లారమ్మ జాతర శుభాకాంక్షలు
శ్రీశ్రీశ్రీ జామి యల్లారమ్మ తల్లి జాతరకు విచ్చేయుచున్న సమస్త భక్తజనులకు, మిత్రులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు అందరికి ఇవే మా స్వాగత శుభాకాంక్షలు...
Ch. లోకాభి
A.E. (Housing), Jami (M)

శ్రీశ్రీశ్రీ జామి యల్లారమ్మ తల్లి జాతర శుభాకాంక్షలు
శ్రీశ్రీశ్రీ జామి యల్లారమ్మ తల్లి జాతర మహోత్సవ శుభవేళ జాతరకు విచ్చేయుచున్న సమస్త భక్తజనులకు ఆ చల్లని తల్లి దీవెనలు ఉండాలని మనసారా కోరుకుంటూ...
R. పార్వతి
AEE-RWS, Jami (M)

శ్రీశ్రీశ్రీ యల్లారమ్మ తల్లి జాతర శుభాకాంక్షలు
శ్రీశ్రీశ్రీ యల్లారమ్మ తల్లి జాతరకు విచ్చేసిన భక్తజనులకు ఆ తల్లి దీవెనలు కలగాలని ఆకాంక్షిస్తూ...
Bright Education - Golden Life
శ్రీ బాలాజీ విద్యాసంస్థలు
భీమసింగి - జామి
984 1000 MPC మార్చి 2025 | 464 470 MPC మార్చి 2025
Inter: MPC, BiPC, MBiPC, CEC, HEC | Degree: B.Sc, B.A, B.Com | Vocational: MPHW, MLT, ET, M & AT, Dairying, Computer

శ్రీశ్రీశ్రీ ఎల్లారమ్మ జాతర మహోత్సవ శుభాకాంక్షలు
24-02-2026 (మంగళవారం)
గంట్యాడ గ్రామం, మండలం
తీగల రమేష్ - సుజాత
కిరాణా మర్చంట్ - గంట్యాడ గ్రామం
ఈశ్వర కిరాణా & జనరల్ స్టోర్స్ - గంట్యాడ

(c) eenadu

బిడ్డా.. నేను అడ్డా

ఈనాడు డిజిటల్, భీమవరం, నరసాపురం, తణుకు, న్యూస్‌టుడే: బిడ్డా... అలసటగా ఉంటోంది. కాళ్లు, చేతులు లాగుతున్నాయి. ఆసుపత్రికి తీసుకెళ్లి మందులిప్పించు. ... ఓ వృద్ధురాలి ఆవేదన.

ఇది ఏ ఒక్కరిదో కాదు.. చాలా ఇళ్లలో చోటు చేసుకుంటున్న ఘటనలు... కొన్ని బయటకు వస్తుంటే.. మరికొన్ని వారి పంటికిందనే దాచుకుంటున్నారు. వృద్ధాప్యంలో ఆసరా కోరుకునే తల్లిదండ్రులు తమ పిల్లల నుంచే నిరాదరణకు గురవుతున్నారు. పట్టెడన్నం పెట్టకపోగా అనారోగ్యంతో బాధపడేవారిని కనీసం ఆసుపత్రికి తీసుకెళ్లని వారు కొందరైతే, మాటలతో వేధిస్తున్న వారు మరికొందరు. ఇలాంటి వారు ఉమ్మడి జిల్లాలో 1400 మంది వరకు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

★ నాకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. మనస్పర్థలతో ఇంటి నుంచి బయటకు వెళ్లిపోగా, రైలు నుంచి జారి పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. అధికారులు గుర్తించి కుమారుడికి సమాచారం ఇచ్చినా తెలియదంటూ తప్పుకున్నారని తణుకుకు చెందిన ఓ తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనతో మాకు సంబంధం లేదని కన్న కొడుకే అనడంతో పోలీసులు, స్థానికులు విస్తుపోయారు.

★ నరసాపురం మండలం రుస్తుంబాదకు చెందిన దివ్యాంగ దంపతులకు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలున్నారు. అందరికీ వివాహం చేశాక ఉన్న ఆస్తిని కొడుకు పేరుమీద రాశారు. ఒక పక్క వృద్ధాప్యం, మరోపక్క దివ్యాంగత్వంతో బాధపడుతున్నా... వారిని చూడకుండా రెండేళ్ల కిందట అత్తారింటికి వెళ్లిపోయాడు. ప్రస్తుతం మూడు చక్రాల సైకిల్‌పై చిరుతిళ్లు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారు.

చట్టాలున్నా... వృద్ధ తల్లిదండ్రులను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన పిల్లలు ఆస్తుల కోసం ఆరాటపడుతున్నారు తప్ప, వారి బాగోగులు పట్టించుకోవడం లేదు. సాయం అందించేందుకు చట్టాలున్నా బయటకొచ్చి చెప్పేందుకు చాలామంది వృద్ధులు భయపడుతున్నారు. ఇటీవల కాలంలో రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, ఆసుపత్రులు, నిర్మానుష్య ప్రాంతాల్లో వృద్ధులను వదిలేస్తున్న ఘటనలు ఎక్కువయ్యాయి. తనని చంపి, ఇంటిని స్వాధీనం చేసుకోవడానికి తన కుమారుడు, కోడలు ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కొట్టి ఇంట్లోంచి బయటకు గెంటేస్తున్నారని భీమవరానికి చెందిన ఓ తల్లి పోలీసులను ఆశ్రయించింది.

నిరాదరణకు గురవుతున్న వృద్ధులు

★ సమీపంలోని ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే ఆర్థిక సహకారంతోపాటు సహాయక చర్యలు తీసుకుంటామని మహిళా, వృద్ధుల సంక్షేమ శాఖ అధికారి రామ్‌కుమార్ తెలిపారు.

గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తులు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఏపీ గురుకుల పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా సమన్వయకర్త వెంకటేశ్వరరావు తెలిపారు. ఐదో తరగతిలో ప్రవేశానికి, 6, 7, 8 తరగతుల్లో మిగులు సీట్లకు, ఇంటర్, డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు ఏప్రిల్ 24న పరీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు మార్చి నెలాఖరులోపు https://aprs.apcfss.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పరీక్ష రాస్తున్న విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. భీమవరంలో జీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ చదలవాడ నాగరాణి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు, సీసీ కెమెరాలు, తాగునీటి ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని, మాస్ కాపీయింగ్‌కు పాల్పడవద్దని సూచించారు. తొలిరోజు మొదటి సంవత్సరం జనరల్, ఒకేషనల్ విద్యార్థులు 19,663 మంది హాజరు కావాల్సి ఉండగా 778 మంది గైర్హాజరయ్యారని డీఐఈవో జి.ప్రభాకరరావు తెలిపారు. 96 శాతం నమోదైనట్లు చెప్పారు.

నరసాపురంలో బారులు తీరిన విద్యార్థులు

నమ్మలేని పాపాలు

రాజమహేంద్రవరం ఘటనతో ఉమ్మడి జిల్లా ప్రజలు ఉలికిపాటు

ఈనాడు డిజిటల్ భీమవరం, నరసాపురం న్యూస్‌టుడే

● లింగపాలెం మండలం మల్లేశ్వరంలో జయరాజు ఆటోలో రైతుల ఇళ్లకు వెళ్లి పాలు సేకరిస్తారు. వాటిలో యూరియా, నూనె, పాలపిండిని కలిపి రెట్టింపు చేసి విక్రయిస్తుండగా 2023 జూన్ 26న పోలీసులకు చిక్కారు.

● పాశ్యానగరంలో మంగయ్య యూట్యూబ్‌లో చూసి యూరియా, నూనె, డిటర్జెంట్‌తో కల్తీ పాలు తయారీ కేంద్రం నిర్వహిస్తున్నారు. 2022 నవంబరులో పోలీసులు ఆ కేంద్రంపై దాడి చేసి అతన్ని జైలుకు పంపారు.

● వైద్యుడు చెప్పినా.. రోజూ గ్లాసు పాలు తాగడానికి కొందరు భయపడుతున్నారు.

● పెరుగు వేసుకుని తినాలా? వద్దా? అని మరికొందరు సంశయిస్తున్నారు.

ఇదీ లెక్క ● ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్క ప్రకారం ప్రతి మనిషికి రోజుకు 180 మి.లీ పాలు అవసరం.
● ఉమ్మడి జిల్లాలో సుమారు 2.23 లక్షల పాడి (ఆవులు, గేదెలు) ద్వారా 2.5 నుంచి 3 లక్షల లీటర్ల పాలు మాత్రమే ఉత్పత్తి అవుతున్నాయి.

రాజమహేంద్రవరంలో కల్తీ పాల ఘటన వెలుగులోకి రావడంతో ఉమ్మడి జిల్లావాసులు ఉలికిపడ్డారు. దివ్య ఔషధంగా భావించే పాల విషయంలో ఆలోచిస్తున్నారు. ఏలూరు జిల్లాలో 6,80,728, పశ్చిమలో 6,30,949 కుటుంబాలున్నాయి. ఒక్కో కుటుంబం సగటున రోజుకు అర లీటరు పాలు వాడుతున్నట్లు లెక్క. దీన్ని బట్టి నిత్యం 8 లక్షల లీటర్ల వరకు అవసరం. గ్రామీణ ప్రాంతాల్లో గతంలో పాడి రైతులు ఎక్కువగా ఉండేవారు. వారు ఇంట్లోకి సరిపడా పాలు ఉంచుకుని మిగతావి విక్రయించేవారు. కాలక్రమేణ పశు సంపద తగ్గుతూ వస్తోంది. దాంతో అవసరానికి తగ్గ పాల ఉత్పత్తి తగ్గి కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో లాభార్జనే ధ్యేయంగా అక్రమార్కులు కల్తీకి తెర లేపుతున్నారు. కొందరు కృత్రిమ పాలు తయారు చేస్తున్నారు.

అక్రమం కోసమే: ప్రజలు లీటరు పాలకు రూ.75-100 వరకు ఖర్చు పెడుతున్నారు. రోజుకు 10 లీటర్ల కల్తీ పాలు అమ్మినా రూ.వెయ్యి వరకు సంపాదించవచ్చనే ఉద్దేశంతో కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారు. కొవ్వులేని పాలల్లో ల్యాక్టోజ్, ప్రొటీన్, మినరల్స్ అనే పదార్థాలుంటాయి. వీటిని పెంచేందుకు కల్తీ చేస్తున్నారు. చిక్కదనంతో పాటు రంగు, ఎక్కువకాలం నిల్వ కోసం రసాయనాలు కలుపుతున్నారు. ఇంత జరుగుతున్నా ఆహార తనిఖీ, ప్రజారోగ్య, పశు సంవర్థక శాఖల అధికారులు చేపట్టాల్సిన తనిఖీలు మచ్చుకైనా లేవు. ఉమ్మడి జిల్లాలో త్వరలో తనిఖీలు చేపడతామని ఆహార, భద్రత నియంత్రణాధికారి వెంకటేశ్వరరావు తెలిపారు.

జీర్ణకోశ వ్యవస్థ దెబ్బతింటుంది పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. చిక్కదనం కోసం వాడే యూరియా వల్ల మూత్రాశయం, మూత్రపిండాలు దెబ్బతింటాయి. నిల్వ కోసం కలిపే ఫార్మలిన్ రసాయనంతో జీర్ణకోశ వ్యవస్థ దెబ్బతింటుంది. మహిళల్లో హార్మోన్ల లోపాలు తలెత్తడం, రక్త ప్రసరణ సమస్యలు వంటివి కలుగుతాయి. - ఐ.సురేంద్రకుమార్, వైద్యుడు

కల్తీ ఇలా.. ● రెండు లీటర్ల పాలల్లో యూరియా, వరి పిండి, సోడా వంటివి కలిపి 5 నుంచి 6 లీటర్లు తయారు చేస్తున్నారు. ● ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లు నిషేధం ఉన్నా.. వాటిని రహస్యంగా తెచ్చి గేదెలకు ఇచ్చి కొందరు పాల దిగుబడి పెంచుతున్నారు. ● గ్లూకోజ్, గంజి పొడి, సోడియం హైడ్రాక్సైడ్, జంతువుల కొవ్వు, కొన్ని రకాల పొడులను కలిపి వాడుతున్నారు.

ఈ విధంగా కనిపెట్టొచ్చు.. ● నున్నటి గ్రానైట్ రాయిపై చుక్క పాలు వేస్తే త్వరగా జారిపోతే మంచివి. నెమ్మదిగా జారితే కల్తీవే. ● పాలల్లో కొన్ని చుక్కలు అయోడిన్ ద్రావణాన్ని కలిపితే నీలి రంగులోకి మారితే పిండి పదార్థం కలిపినట్లే. ● అర టేబుల్ స్పూన్ సోయాబీన్ పిండిని ఒక చెంచా పాలతో కలపాలి. అయిదు నిమిషాల తర్వాత ఎరుపు రంగు లిట్మస్ కాగితాన్ని ముంచినప్పుడు నీలి రంగులోకి మారితే యూరియా కలిపినట్లే.

విధిని ఎదిరించి.. వీల్‌చైర్ క్రికెట్ రాష్ట్ర జట్టు కెప్టెన్‌గా పాలకొల్లు యువకుడు

వైకల్యాన్ని జయించి!

పాలకొల్లు, న్యూస్‌టుడే: సంకల్ప బలం ముందు వైకల్యం ఓడింది. దివ్యాంగుడైన ఓ యువకుడు క్రికెట్‌పై మక్కువతో కఠోర సాధన చేసి వీల్‌చైర్ క్రికెట్ క్రీడాకారుడిగా రాణించడంతో పాటు రాష్ట్ర జట్టుకు సారథ్యం వహించే స్థాయికి చేరుకున్నారు. పాలకొల్లు పట్టణ పరిధి రామారావుపేటకు చెందిన మురపాక నవీన్ శేఖర్ పుట్టుకతోనే దివ్యాంగుడు. చిన్ననాటి నుంచి ఆయనకు క్రికెట్ అంటే ఎంతో ఇష్టం. దీంతో వీల్‌చైర్ క్రికెట్‌లో సాధన చేసి ఆ క్రీడపై పట్టు సాధించారు. ఆర్నెల్ల కిందట విశాఖలో జరిగిన ఎంపికలకు హాజరై రాష్ట్ర జట్టులో స్థానం దక్కించుకున్నారు. అప్పటి నుంచి బౌలింగ్ జట్టులో కీలకపాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం విశాఖలో జరుగుతున్న జాతీయ స్థాయి టోర్నీలో ఆంధ్రా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు.

నాలుగు జట్లతో పోటీ.. దేశవ్యాప్తంగా అయిదు జోన్లలో 20 రాష్ట్రాల జట్లు వీల్‌చైర్ క్రికెట్ ఆడుతున్నాయి. దక్షిణ భారతదేశంలో ఆంధ్రా క్రికెట్ బోర్డు కౌన్సిల్ ఆధ్వర్యంలో 23 నుంచి జరుగుతున్న టూర్నమెంట్ జాతీయ స్థాయి పోటీల్లో మన రాష్ట్రంతో పాటు తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల జట్లు తలపడుతున్నాయి. మూడు మ్యాచ్‌లు ఆడిన తర్వాత ఎక్కువ పాయింట్లు సాధించిన జట్టును ఢిల్లీలో జరిగే నాకౌట్ పోటీలకు ఎంపిక చేస్తారు. ఈ టోర్నీలో రాణించి ఆంధ్రా జట్టును నాకౌట్ దశకు చేర్చాలనే పట్టుదలతో ఆడుతున్నట్లు శేఖర్ తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనే లక్ష్యంతో ప్రతికూల పరిస్థితులకు సైతం ఎదురీదుతూ విధిరాతను మార్చుకోవడానికి దృఢ సంకల్పంతో కృషి చేస్తున్న శేఖర్ నేటితరానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. వీల్‌చైర్ క్రికెట్‌కు వయసుతో నిమిత్తం లేదని అన్ని వయసుల వారు ఒకటే కేటగిరిలోకి వస్తారని ఆయన తెలిపారు.

కాలువకూట విషంలా..

నమ్మలేకపోతున్నారా.. ఇది పంట కాలువే. కాళ్ల మండలం ఎల్ఎన్‌పురంలో స్థానికులు చెత్త, వ్యర్థాలతో నింపేశారు. స్థానికంగా మద్యం గొలుసు దుకాణం ఉండటంతో తాగేసిన సీసాలు పడేస్తున్నారు. విచిత్రం ఏమిటంటే కాలువకూట విషంలా మారిన ఆ నీటినే చెరువుల్లో పెట్టి ప్రజలకు తాగునీరుగా ఇస్తున్నారు.

- న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పురం (కాళ్ల)

22ఏ భూములకు మోక్షం

ప్రతి మంగళవారం పరిష్కారం

ఈనాడు డిజిటల్, భీమవరం, పెంటపాడు, తాడేపల్లిగూడెం, న్యూస్‌టుడే: ఏళ్లుగా రెవెన్యూ శాఖలో పేరుకుపోయిన 22ఏ నిషేధిత భూముల పరిష్కారంపై అధికారులు దృష్టిసారించారు. ప్రతి మంగళవారం జేసీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి అర్జీదారుల ఫిర్యాదులు పరిశీలిస్తున్నారు. సంబంధిత భూపత్రాలతో హాజరుకావాలని వారికి ముందస్తు సమాచారం ఇస్తున్నారు. జిల్లాలో 22ఏ నిషేధిత జాబితాలో భూముల పరిష్కారానికి 241 మంది దరఖాస్తు చేసుకున్నారు.

గత మంగళవారం మొగల్తూరు, పాలకోడేరు, అత్తిలి, కాళ్ల, పోడూరు, తాడేపల్లిగూడెం మండలాల నుంచి తొమ్మిది అర్జీలు రాగా జేసీ ఆధ్వర్యంలో డీఆర్వో సంబంధిత మండలాల తహసీల్దార్లు, సర్వే సిబ్బందితో విచారణ చేసి సమస్యను పరిష్కరించారు. మంగళవారం 24 మంది అర్జీలను పరిశీలించనున్నారు. ఇప్పటికే రెండేళ్లుగా రిజిస్ట్రేషన్లు కాక ఇబ్బందులు పడుతున్న నరసాపురం మండలం చిన్నమామిడిపల్లి, పెంటపాడు మండలం దర్శిపర్రులో 1700 ఎకరాల్లో 2 వేల మంది సమస్యను పరిష్కరించారు.

వైకాపా తప్పిదంతో.. గత వైకాపా ప్రభుత్వం చేపట్టిన రీసర్వేలో కొంతమంది భూములు నిషేధిత జాబితాలోకి వెళ్లడంతో వారసులకు బదిలీ చేయలేక, ఆర్థిక అవసరాలకు అమ్ముకోలేక ఆర్థికంగా, మానసికంగా నలిగిపోతున్నారు. తమ భూములను క్రమబద్ధీకరించాలని కోరుతూ బాధితులు గడప తొక్కని కార్యాలయం లేదు. అయినా సమస్యను పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని భూసమస్యలకు పరిష్కారం చూపుతుంది.

తీరనున్న కష్టాలు రెవెన్యూ రికార్డుల్లో పట్టా భూములుగా నమోదై క్రయవిక్రయాలు జరిగిన భూములను సైతం 22ఏలో చేర్చారు. పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్నా ఆన్‌లైన్‌లో మాత్రం నిషేధిత జాబితాలో చూపిస్తున్నాయి. వైద్య అవసరాలతో పాటు పిల్లల విద్య, వివాహ, ఇతర అవసరాలకు క్రయవిక్రయాలు చేసే వీల్లేక రైతులు అప్పుల పాలవుతున్నారు. ముఖ్యంగా గతంలో ఆ భూములను కొనుగోలు చేసిన రైతులు విక్రయించిన వారిపై గొడవలకు దిగుతున్నారు. ఇలాంటి కష్టాలు తీరనున్నాయి. 22ఏ సమస్యల పరిష్కారానికి అర్జీదారులు సంబంధిత భూపత్రాలను తప్పనిసరిగా తీసుకురావాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

15 నిమిషాలు ముందే హాజరు కావాలి

పీజీఆర్ఎస్‌కు ఆలస్యంగా వస్తున్న అధికారులపై జేసీ ఆగ్రహం

ఈనాడు డిజిటల్, భీమవరం

✦ మనమీద నమ్మకంతో సుదూర ప్రాంతాల నుంచి అర్జీదారులు వస్తున్నారు.. మీరు మాత్రం సమయానికి రావడం లేదు.

✦ వచ్చే వారం నుంచి మండల స్థాయి అధికారులు తహసీల్దారు కార్యాలయంలో, డివిజన్ స్థాయి అధికారులు ఆర్డీవో కార్యాలయంలో నిర్దేశిత సమయానికి 15 నిమిషాలే ముందే హాజరై అర్జీదారుల నుంచి వినతులు తీసుకోవాలి.

✦ శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో అర్జీదారులు ఇక్కడ వరకు వస్తున్నారు. ప్రతివారం కలెక్టరేట్‌లో నిర్వహించే పీజీఆర్ఎస్‌కు 200కి పైగా అర్జీలొస్తుంటే కొన్ని మండలాల్లో కనీసం ఒక్కటి కూడా రావడం లేదు. ఇది చాలా దారుణం. ఇకపై అధికారుల హాజరును సమీక్షిస్తాం. గైర్హాజరైనా, అనధికార సెలవులు పెట్టినా చర్యలు తీసుకుంటాం.
- జేసీ హెచ్చరిక

ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు మండల స్థాయిలో తహసీల్దారు కార్యాలయంలో, పట్టణాల్లో మున్సిపాలిటీల్లో పీజీఆర్ఎస్ నిర్వహిస్తుండగా 21 శాఖల మండల, డివిజన్ స్థాయి అధికారులు హాజరు కావాలి. కానీ కొంతమంది సమయానికి రాకపోవడం, గైర్హాజరవుతున్నారు. మరి కొందరు కింది స్థాయి సిబ్బందిని పంపిస్తున్నారు. కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్ ఉదయం 10 గంటలకు ప్రారంభమైతే 10.30 వరకు అధికారులు వస్తూనే ఉంటున్నారు. దీన్ని గమనించిన జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి సోమవారం అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఎంతో దూరం నుంచి తమ సమస్యల పరిష్కారం కోసం వస్తున్నారని, వారికి అంకిత భావంతో సేవలందించాలని సూచించారు.

శ్రీవారి దర్శనం సంతృప్తికరం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: భక్తులకు అందిస్తున్న సౌకర్యాలపై ప్రభుత్వం నిర్వహిస్తున్న అభిప్రాయ సేకరణలో ద్వారకాతిరుమల దేవస్థానం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ఏడు ప్రధాన దేవాలయాల్లో దర్శనం సంతృప్తికరంగా ఉందా, తాగునీటి సదుపాయం బాగుందా.., ప్రసాదం తాజాగా, రుచిగా ఉందా.. దేవాలయాల్లో పారిశుద్ధ్యం ఎలా ఉంది అని ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయ సేకరణ చేపట్టింది. శ్రీవారి ఆలయంలో ఆ సేవలన్నింటిపై సరాసరి సంతృప్తిశాతం గత నెల 75.6 కాగా ఈ నెల 76.0 పెరిగి మొదటి ర్యాంకు దక్కించుకుంది. దర్శనం సంతృప్తికర శాతంలో గత నెల మూడో స్థానంలో ఉండగా ఈ నెల మొదటి స్థానానికి చేరుకుంది.

రండి వెళ్దాం.. ఇస్రో చూసొద్దాం

చినఅమిరం (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: విద్యార్థుల్లారా.. మీకు అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తి ఉందా.. అయితే ఇంకెందుకు ఆలస్యం. . పాఠశాల దశలోనే అవగాహన కల్పించేందుకు ఇస్రో యువ విజ్ఞాన కార్యక్రమం (యువికా) ఆహ్వానిస్తోంది. ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి. గతంలో జిల్లాలోని కొందరు విద్యార్థులు సద్వినియోగం చేసుకున్నారు.

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని 9వ తరగతి విద్యార్థులు అర్హులు.

ఈ నెల 27 నుంచి మార్చి 31లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. యువికా-26 మే 11 నుంచి 22 వరకు ఉంటుంది.

దరఖాస్తులు ఆన్‌లైన్‌లో డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఐఎస్ఆర్వో.జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌లో పంపించాలి.

గతేడాది ఇస్రోకు వెళ్లిన విద్యార్థి బృందం

అంతరిక్ష విజ్ఞానం, రాకెట్ ప్రయోగాలు, రాకెట్లు, ఉపగ్రహాల నమూనాల తయారీ విధానం, శాస్త్రవేత్తలతో ముఖాముఖి, రిమోట్ సెన్సింగ్, డీప్‌స్పేస్ నెట్‌వర్క్, రేడియో టెలిమెట్రీ ట్రాకింగ్, స్పేస్‌ప్రోబ్స్, రోవర్లు, లాండర్లు, గ్రహాల మినరాలజీ మ్యాపింగ్ తదితర వాటిపై అవగాహన కల్పిస్తారు.

రెండు జిల్లాల్లో 9వ తరగతి విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. యువికా కార్యక్రమానికి ఎంపికైన విద్యార్థులకు ప్రయాణ, భోజన, వసతి సౌకర్యాలు ఇస్రో ఉచితంగా కల్పిస్తుందని డీఈవో ఇ.నారాయణ తెలిపారు

ఏడు చోట్లకు పంపిస్తారు.. ఎంపికైన విద్యార్థులను దేశవ్యాప్తంగా ఏడు ప్రాంతాల్లోని ఇస్రో కేంద్రాల్లో ఏదొక చోటకు తీసుకెళ్తారు. అవి డెహ్రాడూన్ (ఉత్తరాఖండ్), తిరువనంతపురం (కేరళ), సూళ్లూరుపేట (ఆంధ్రప్రదేశ్), బెంగళూరు (కర్ణాటక), అహ్మదాబాద్ (గుజరాత్), హైదరాబాద్ (తెలంగాణ), షిల్లాంగ్ (మేఘాలయ)

సూళ్లూరుపేట వెళ్లా.. గతంలో 15 రోజులు సూళ్లూరుపేటలో ఉన్నాను. స్పేస్ సెంటర్లలో సైన్సుకు సంబంధించిన విశేషాలు, నవగ్రహాల సముదాయం గురించి వివరించారు. రాకెట్ తయారీ, ప్రయోగాల గురించి తెలుసుకున్నా. శాస్త్రవేత్తలతో మాట్లాడటంతో కొత్త విషయాలు తెలిశాయి. - **మరపట్ల రత్నకుమారి, దండగర్ర జడ్పీ పాఠశాల**

దరఖాస్తుకు సంప్రదించండి.. చాలామందికి దరఖాస్తు, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ తర్వాత ఏం చేయాలో తెలియడం లేదు. ఎనిమిదో తరగతిలో సాధించిన మార్కులు, ఎన్‌సీసీ, క్రీడలు, గత మూడేళ్లలో సైన్సు ప్రదర్శనలో ప్రతిభతో పాటు ఆన్‌లైన్‌లో నిర్వహించిన క్విజ్ పోటీలో రాణించాలి. ఎలాంటి సందేహాలున్నా, దరఖాస్తు చేసుకునేందుకు నంబరు 91829 73499లో సంప్రదించండి. - **జి.శివరామకృష్ణ, దర్శిపర్రు మోడల్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం**

ఉద్యోగావకాశాలు

పోస్టు వివరాలు	ఖాళీలు	అర్హత
జనరల్ మేనేజర్	1	అడ్మినిస్ట్రేషన్‌లో 10 సం॥లు అనుభవం గల వారికి ప్రాధాన్యత
మేనేజర్ (హెచ్.ఆర్)	1	హెచ్.ఆర్ వర్క్ అనుభవం మరియు పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ తెలిసిన వారికి ప్రాధాన్యత
మేనేజర్	2	3సం॥లు పనిచేసిన అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత
డేటా ఎంట్రీ ఆపరేటర్స్	5	ఏదైనా డిగ్రీ మరియు కంప్యూటర్ నాలెడ్జ్ (Word, Excel, Internet) గలవారికి ప్రాధాన్యత
రిసెప్షనిస్ట్	1	10వ తరగతి ఆపైన చదివి మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత

సెలెక్ట్ అయిన వారికి 15,000/- నుండి 50,000/- వేల వరకు జీతం, PF, ESI అలవెన్సు ఉండును.
ఆసక్తి గలవారు 09-03-2026 లోపు మీ పూర్తి బయోడేటాను మాకు అందజేయగలరు. సెలెక్ట్ అయిన వారికి వెంటనే ఉద్యోగం ఇవ్వబడును.

AMARAVATHI MULTI PROJECTS & SERVICES PVT LTD
2nd Floor, Upadhi Bhawan, Opp. GAIL Office Street, AVA Road, Rajahmundry-533103,
Mail: Amaravathimultiprojectspvtltd@gmail.com, ✆ 77993 88888

ఉద్యోగావకాశాలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి పొంది ISO ఆథరైజ్డ్ సోలార్ కంపెనీ రాజమండ్రి కేంద్ర కార్యాలయంగా ఉమ్మడి తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలో పని చేయుటకు ఈ క్రింది సిబ్బంది కావలెను.

పోస్టు వివరాలు	ఖాళీలు	అర్హత
అసిస్టెంట్ జనరల్ మేనేజర్	1	అడ్మినిస్ట్రేషన్, బిజినెస్ డెవలప్‌మెంట్స్‌లో అనుభవం గల వారికి ప్రాధాన్యత
గ్రాఫిక్ డిజైనర్స్(ఆఫీస్)	2	గ్రాఫిక్ డిజైనింగ్‌లో అనుభవం గల వారికి ప్రాధాన్యత
ఏరియా మేనేజర్లు	18	మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత
వర్క్ సూపర్‌వైజర్లు	6	ఇంటర్ ఆపైన చదివి మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత
గోడౌన్ సూపర్‌వైజర్లు	4	ఇంటర్ ఆపైన చదివి మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత
పార్ట్‌టైమ్ ఏజంట్లు	30	నెలకు లక్ష రూపాయలు ఆపై సంపాదించుకునే అవకాశం కలదు.

మంచి జీతం PF, ESI, ఫీల్డ్‌లో పనిచేసేవారికి ట్రావెలింగ్ అలవెన్సు ఉండును.
ఆసక్తి గలవారు 09-03-2026 లోపు మీ పూర్తి బయోడేటాను మాకు అందజేయగలరు. సెలెక్ట్ అయిన వారికి వెంటనే ఉద్యోగం ఇవ్వబడును.

INDIAN GREEN ENERGY SOLUTIONS
1st Floor, Upadhi Bhavan, Opp. Gail Office Street, Ava Road, Rajahmundry - 533103,
✆ 0883-2444458, Mail: indiangreenenergysolutionsadm@gmail.com
ఇళ్ళకు, వ్యాపార సంస్థలకు కరెంట్ బిల్ లేకుండా సోలార్ కనెక్షన్‌ను ఈ రోజే తీసుకోండి.

ఔషధ దుకాణాలపై మెరుపు దాడులు

తాళాలేసి జారుకున్న పలువురు వ్యాపారులు

ఈనాడు-ఏలూరు, న్యూస్‌టుడే-జంగారెడ్డిగూడెం పట్టణం: ఉమ్మడి జిల్లాలో మందుల దుకాణాలపై ఔషధ నియంత్రణ విభాగం సోమవారం మెరుపు దాడులు నిర్వహించింది. ఈ ఆకస్మిక తనిఖీలతో కొందరు వ్యాపారులు మధ్యాహ్నానికే దుకాణాలు మూసి అందుబాటులో లేకుండా ఫోన్లు ఆపేసి వెళ్లిపోయారు. ఏలూరు, పశ్చిమ గోదావరితో పాటు తూర్పుగోదావరి, ఎన్టీఆర్, ప్రకాశం జిల్లాలకు చెందిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, ఏడీ, డీడీ స్థాయి అధికారులు బృందాలుగా ఏర్పడి చేసిన పరిశీలనలో పలు దుకాణాల్లో ఉల్లంఘనలు బయట పడ్డాయి. డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ నిబంధనలు ఉల్లంఘించి ఔషధాలు, చర్మ సంబంధిత లోషన్లు విక్రయిస్తున్నారని గుర్తించారు. వాటికి వైద్యుల చీటీ లేకపోయినా విక్రయించినట్లు నిర్ధారించారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా లేదని, దాడుల సమయంలో ఉన్న నిల్వలకు.. ఇన్వాయిస్ బిల్లులకు పొంతన లేదని, జీఎస్టీ వంటివి ఎగవేతకు పాల్పడుతున్నారని, బిల్లులు అరుదుగా ఇస్తున్నారని తెలుసుకున్నారు. 'ఉదయం నుంచి సాయంత్రం వరకు 44 దుకాణాలపై తనిఖీలు జరగ్గా వాటిల్లో పలు ఉల్లంఘనలు గుర్తించాం. వారికి షోకాజ్ నోటీసులిచ్చి చర్యలు తీసుకుంటాం' అని ఏలూరు జోన్ ప్రాంతీయ ఉప సంచాలకురాలు రమాదేవి తెలిపారు.

జంగారెడ్డిగూడెంలో తనిఖీ చేస్తున్న అధికారులు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఫాల్గుణ మాసం తొలి సోమవారం సందర్భంగా పంచారామ క్షేత్రం గునుపూడి సోమేశ్వర జనార్దనస్వామికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు.

Estd : 1914 THE ELURU CO-OP URBAN BANK TECU BANK ది ఏలూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్

పరిపాలనా కార్యాలయం: 1వ అంతస్తు, డోర్ నెం: 4-1-14, కెనాల్ రోడ్డు, అగ్రహారం, ఏలూరు-534001, ఏలూరు జిల్లా, సెల్: 9133372519

ఉద్యోగ ప్రకటన

అనుభవజ్ఞులైన బోర్డు ఆఫ్ డైరక్టర్లు మరియు ప్రొఫెషనల్స్ చే నిర్వహించబడుతూ, బ్యాంకింగ్ రంగంలో 112 సంవత్సరములుగా సేవలు అందించుచున్న TECU బ్యాంకుకు ప్రస్తుతం 9 శాఖలను కలిగి ఉంది. ఏలూరు కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ బ్యాంకులో "చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్" (CEO)గా పనిచేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి.

1. **అర్హతలు (Eligibility Criteria):** అభ్యర్థి గ్రాడ్యుయేట్ అయి ఉండాలి. ఈ క్రింది అర్హతలు కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
● బ్యాంకింగ్‌లో CAIIB వంటివి/బ్యాంకింగ్ & ఫైనాన్స్‌లో డిప్లొమా. ● కో-ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో డిప్లొమా లేదా సమాన అర్హత. ● చార్టర్డ్ అకౌంటెంట్/కాస్ట్ అకౌంటెంట్/MBA (ఫైనాన్స్) లేదా. ● ఏదైనా విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్.
2. **వయస్సు:** కనీసం 35 సంవత్సరాలు పూర్తి చేసి ఉండాలి. ● 65 సంవత్సరాలు వయస్సు మించరాదు.
3. **అనుభవం:** బ్యాంకింగ్ రంగంలో మధ్య/ఉన్నతస్థాయి మేనేజ్‌మెంట్‌లో కనీసం 8 సంవత్సరాల అనుభవం. ● Urban Cooperative Bankలు లేదా. ● రుణాలు, ఏసెట్ ఫైనాన్సింగ్ చేసే NBFCలో పనిచేసే అనుభవం కూడా పరిగణలోకి తీసుకొనబడుతుంది.
4. తెలుగు మరియు ఇంగ్లీష్ భాషపై పూర్తి అవగాహన ఉండాలి.

దరఖాస్తు విధానం: అర్హత కలిగి, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ది.10.03.2026వ తేది లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. బయోడేటా ఫారం, విద్యార్హత పత్రాలు, అనుభవ ధ్రువపత్రం జత చేయాలి. దరఖాస్తులను పైన చూపబడిన పరిపాలనా కార్యాలయం, ఏలూరు చిరునామాకు పంపగలరు. వివరములకు www.tecubank.com ను చూడగలరు. ఈ-మెయిల్ అడ్రస్: hr@tecubank.com
షార్ట్ లిస్ట్ చేసిన అభ్యర్థులను వ్యక్తిగత ఇంటర్వ్యూ కోసం సమాచారం ఇవ్వబడుతుంది.
దీనిపై ఎటువంటి కరస్పాండెన్స్ ఆమోదించబడదు.

ప్రదేశం: ఏలూరు,
తేదీ: 23-02-2026
సం/-
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

(c) eenadu

రూ.కోట్లు పోసి విశ్రాంతి ఇచ్చేశారు

అలంకార ప్రాయంగా వాహనాలు నిలుపు ప్రాంతాలు

ఈనాడు-ఏలూరు: జాతీయ రహదారిపై ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలిపి ప్రమాదాలకు కారణం కాకుండా జాతీయ రహదారుల సంస్థ రూ.కోట్లతో వాహనాల నిలుపు ప్రాంతాలు (ట్రక్ లేబైలు) రెండు నిర్మించింది. కానీ ఏం ప్రయోజనం? వాటిలో ఒక దానిని వినియోగంలోకి తేకుండా నిరుపయోగంగా వదిలేసింది. రెండో దాంట్లో దుస్థితిపై 'ఈనాడు-ఈటీవీ' పరిశీలన కథనం.

లక్ష్మీనగర్ వద్ద ఇలా...

జిల్లాలో యథావిధిగా కొందరు డ్రైవర్లు రహదారిపై వాహనాలు నిలిపి విశ్రాంతి తీసుకుంటున్నారు. వాటిని ప్రమాదవశాత్తూ వెనుక నుంచో ముందు నుంచో వాహనాలు వచ్చి ఢీకొని నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. నెల క్రితం దెందులూరు వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొని ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు మృత్యువాత పడ్డారు. జిల్లాలో ఇలాంటివి నెలకు ఒకటి, రెండు జరుగుతూనే ఉన్నాయి.

అక్కడ ఇదీ పరిస్థితి

➡ గంటల తరబడి వందల కిలోమీటర్లు లారీ నడుపుతూ వచ్చే డ్రైవర్లు విశ్రాంతి తీసుకోవటానికి ఉద్దేశించిన ఈ ట్రక్ లేబైలు లక్ష్మీనగర్ వద్ద రహదారికి రెండు వైపులా ఏర్పాటు చేశారు.

➡ వాటిలో పెట్రోలు బంకు, ప్రథమ చికిత్స కేంద్రం, డార్మెటరీలు, మరుగుదొడ్లు, హోటల్, మెకానిక్ వర్క్ షాపు ఇలా అనేక సౌకర్యాలు కల్పించాలి. ఇక్కడ డ్రైవర్లకు భద్రత ఉంటుంది.

➡ లక్ష్మీనగర్ వద్ద ఒకవైపు ఉన్న ట్రక్ లేబైలో పెట్రోలు బంకు ఒక్కటే వినియోగంలో ఉంది. ఇదొక్కటే డ్రైవర్లకు ఉపయోగం. మిగిలినవన్నీ మూతే.

➡ ఇక్కడ కనీసం తాగడానికి నీళ్లు లేవు. చోదకులు లారీల్లో వంట చేసుకుని వాటి కింద విశ్రాంతి తీసుకుంటున్నారు.

➡ కనీసం మరుగుదొడ్లకు తాళాలు తీయకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని డ్రైవర్ హుస్సేన్ వాపోయారు.

➡ డార్మెటరీల్లో మంచాలు, లాకర్లు దుమ్ము కొట్టుకుపోతున్నాయి. దాబా, వర్క్‌షాపునకు తాళాలు వేసి ఉన్నాయి.

28న వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2026ను ఈ నెల 28న భీమవరం డీఎన్నార్ కళాశాలలో నిర్వహిస్తామని ప్రిన్సిపల్ జి.మోజెస్ తెలిపారు. కార్యక్రమ వివరాలు ఉన్న గోడపత్రాన్ని కళాశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణరాజు, ఉపాధ్యక్షుడు జి.పాండురంగరాజు, పరిపాలనాధికారి పి.రామకృష్ణంరాజు, జిల్లా యువజన అధికారి ఎస్.రాము ఆవిష్కరించారని ప్రకటనలో తెలిపారు.

కూరగాయల సాగు.. ఆదాయం బాగు..!

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం వేగవరం గ్రామానికి చెందిన రాఘవరాజు సత్యనారాయణ కూరగాయల సాగు చేస్తూ.. ఏడాది పొడవునా ఆదాయం గడిస్తున్నారు. మొదటి నుంచి ఆయన సంప్రదాయ పంటలైన వరి, మొక్కజొన్న, సపోట, అరటి వంటి వాటిని సాగు చేసేవారు. మార్కెట్‌లో ధరల హెచ్చుతగ్గులు, కూలీ ఖర్చులతో ఏం మిగిలేది కాదు. దీంతో ఆయన నిత్యం ఆదాయం ఉండేలా కూరగాయల పాదులు పెంచాలని నిర్ణయించుకున్నాడు. రెండేళ్ల కిందట తన వ్యవసాయ క్షేత్రంలో కొద్దిపాటి భూమిలో కాకర పాదులను ప్రయోగాత్మకంగా సాగు చేశాడు. అప్పట్లో నాణ్యమైన దిగుబడితోపాటు మంచి గిట్టుబాటు ధర రావడంతో పూర్తిగా కూరగాయల సాగు కొనసాగించాలని అనుకున్నాడు. దీంతో తనకున్న మూడెకరాలతోపాటు మరో నాలుగెకరాల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకుని కాకర, బీర, దొండ పాదులను రెండేళ్లుగా సాగు చేస్తున్నాడు.

వేగవరం గ్రామంలో రైతు సత్యనారాయణ పెంచుతున్న కాకర పాదులు

పక్కా ప్రణాళికతో..

సత్యనారాయణ తన వ్యవసాయ క్షేత్రంలో కూరగాయల పాదులు ఒకదాని తర్వాత మరొకటి చేతికి వచ్చేలా ప్రణాళికాబద్ధంగా పంటలను సాగు చేస్తున్నారు. సుమారు నాలుగెకరాల్లో కాకర పాదులకు సంబంధించిన విత్తనాలు నూజివీడు నుంచి కొనుగోలు చేసి తీసుకొచ్చి నాటారు. ఎకరాకు రూ.1.50 లక్ష చొప్పున వెచ్చించి కర్రలతో పందిరి ఏర్పాటు చేశారు. పంట కాలపరిమితి ఆరు నెలలు మాత్రమే కావడంతో అనంతరం ఆ పందిరికే బీర పాదులను ఎక్కించి సాగు చేస్తున్నారు. మరో మూడెకరాల్లో దొండ పాదులు పెంచుతున్నారు. వచ్చిన కాపును జంగారెడ్డిగూడెం, ఖమ్మం, వరంగల్ తదితర మార్కెట్లలో విక్రయిస్తున్నారు. పంటల మధ్య విరామ సమయంలో భూమికి అదనపు పోషణ విలువలు వచ్చేందుకు ఎకరాకు టన్ను చొప్పున పశువుల పెంట వేసి దుక్కి దున్నుతున్నారు. పంటలకు చీడపీడలు ఆశించకుండా జీవామృతం పిచికారీ చేస్తున్నారు.

☛ 'చిన్న, సన్నకారు రైతులకు కూరగాయల సాగు ఉపయుక్తం. ఉన్న కొద్ది పాటి భూమిలోనే రెండు, మూడు రకాల పంటలు వేస్తే ఒకదానిలో నష్టం వచ్చినా..మరొకదానిలో లాభం వచ్చే అవకాశముంది. కూలీ ఖర్చులు తగ్గుతాయి. ఏడాదికి రూ.2లక్షల వరకు ఆదాయం వస్తోంది..' అని రైతు రాఘవరాజు సత్యనారాయణ తెలిపారు.

రైతేరాజు

ఆక్వా చెరువుల్లో మైక్రోసిస్టిస్‌తో నష్టాలు

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: ఆక్వా చెరువుల్లో పచ్చనితెట్టు (మైక్రోసిస్టిస్)తో చేపలు, రొయ్యలు రోగాల బారిన పడటమో. . మృత్యువాత పడటమో జరుగుతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా దీని నివారణ సాధ్యమని ఆక్వా నిపుణుడు అడబాల గోపాలరావు తెలిపారు. సైనో బ్యాక్టీరియా జాతికి చెందిన మైక్రోసిస్టిస్ అనేది చప్పనీటిలో అధిక ప్రభావం చూపుతోంది. రైతులు దీనిని ఫైటోప్లాంక్టిన్‌గా అపోహపడుతున్నారు.

విషపూరితం.. చెరువు నీటిపై తేలే పచ్చని తెట్టు విషపూరితం. చేపలు, రొయ్యలకు ఆహారంగా పనికిరాదు. ఎబాటో టాక్సిన్, న్యూరో టాక్సిన్లను ఉత్పత్తి చేయడం ద్వారా విషపూరితం అవుతుంది. దీనిని చేపలు, రొయ్యలు తినడం వల్ల వాటి పేగు వ్యవస్థ దెబ్బతింటుంది. వాటిల్లో అరుగుదల పూర్తిగా లోపిస్తుంది. వాటిల్లో పేగు ఒరుపు, చీము పడుతుంది. దీని ఉనికి ఉన్న చెరువుల్లో ఎదుగుదల లోపించి సమయం, మేత వృథా అవుతాయి. రైతులు తీవ్ర నష్టాల పాలవుతున్నారు. గతంలో కొన్ని చెరువుల్లో మాత్రమే కనపడేది. ప్రస్తుతం నూటికి 50నుంచి 60 శాతం చెరువుల్లో దీని ఉనికి ఉంది.

పచ్చని తెట్టుతో చెరువు నీరు

నివారణ ఇలా.. ఎరువుల వినియోగాన్ని తగ్గించి నత్రజని, పాస్పరస్‌లు చెరువు నీటిలో కలవకుండా చూడాలి. మురుగు, చప్పనీటిని శుద్ధి చేసిన అనంతరం చెరువులోకి నింపాలి. ఏరియేటర్లను నిర్ణీత సమయంలో తిప్పుతూ చెరువు నీటిలో ఆక్సిజన్ శాతం పెంచాలి. అల్గీసైడ్స్ అనే బ్లూగ్రీన్ ఆల్గేను చంపే రసాయనాలు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. చెరువు నీటికి హానికలగకుండా రొయ్య, చేపలకు బలాన్ని అందించే కాపర్‌క్యూర్, పొటాషియం సల్ఫేట్, హైడ్రోజన్ పెరాక్సైడ్ వంటి రసాయనాలను రెండు మూడు పర్యాయాలు చెరువు నీటిలో చల్లడం ద్వారా పూర్తిగా నిర్మూలించవచ్చు. మైక్రోసిస్టిస్ వచ్చిన చెరువుల్లో ముందుగా చర్యలు తీసుకోవాలి. నివారణ చర్యలతో పూర్తిగా తగ్గిన వెంటనే చేపలు, రొయ్యల ఎదుగుదలను పెంచే ప్రొబయోటిక్, లివర్‌ను బలోపేతం చేసే ఔషధాలు, మినరల్ మిక్చర్ మేతలో కలిపి అందించాలి.

ప్రశ్న: పుచ్చ సాగులో ఎరువుల యాజమాన్యం తెలపండి ?

- నరసింహమూర్తి, కొయ్యలగూడెం

సమాధానం: మొక్కలు నాటే ముందు ఎకరం విస్తీర్ణంలో యూరియా 45 కిలోలు, సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ 125 కిలోలు, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ 50 కిలోలు వేసుకోవాలి. దీని వల్ల ఉత్పత్తి పెరుగుతుంది. 30 రోజుల తర్వాత యూరియా, పొటాష్ అందించాలి. 45 రోజుల తర్వాత 13-0-45 వేయాలి. పూత, పిందె దశలో అధిక బరువు కోసం ఉపయోగపడుతుంది. ఎరువులను లేత తడిలో 3 దఫాలుగా అందించడం ద్వారా నాణ్యమైన అధిక దిగుబడులు పొందవచ్చు.

ఉద్యాన విశ్వవిద్యాలయం న్యూస్‌టుడే

డా. పి.విజయలక్ష్మి, ప్రధాన శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం, వెంకట్రామన్నగూడెం

మీరూ అడగొచ్చు ✆ చరవాణి 73826 33692

అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలి: కలెక్టర్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యల్ని పరిష్కరించాలని కలెక్టర్ నాగరాణి సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఆమె పలువురు అర్జీదారులతో మాట్లాడారు. అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు. అలసత్వం లేకుండా దరఖాస్తులను ఎప్పటికప్పుడు శ్రద్ధగా పరిష్కరించాలని ఒకసారి వచ్చిన అర్జీ మరోసారి రాకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. పీజీఆర్ఎస్‌లో 204, రెవెన్యూ క్లినిక్‌లలో 41 అర్జీలు వచ్చినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి, డీఆర్వో శివన్నారాయణరెడ్డి, డ్వామా పీడీ అప్పారావు, స్వర్ణ గ్రామ-స్వర్ణవార్డు సచివాలయాల జిల్లా అధికారి దోసిరెడ్డి, కలెక్టరేట్ ఏవో వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వినతి పత్రాలు ఇచ్చేందుకు వచ్చిన వారితో మాట్లాడుతున్న నాగరాణి

సర్వే ఈ వారాంతానికి పూర్తి చేయాలి.. భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏకీకృత కుటుంబ సర్వే ఈ వారాంతానికి కచ్చితంగా పూర్తి చేయాలని కలెక్టర్ నాగరాణి స్పష్టం చేశారు. సంబంధిత అధికారులతో వివిధ అంశాలపై సోమవారం కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. ఇంకా 24 శాతం జరగాల్సి ఉన్న ఆ సర్వేపై దృష్టి సారించాలన్నారు. ఈకేవైసీ కూడా వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. పీ4 లక్ష్యసాధనలో వెనకబడి ఉన్నామని లక్ష్యం సాధించేలా తక్షణం చర్యలు చేపట్టాలన్నారు. అక్షరాంధ్ర నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బాధితుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న అద్నాన్ నయిం అస్మి

అలసత్వం వహిస్తే ఉపేక్షించం : ఎస్పీ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పోలీస్‌స్టేషన్లకు వచ్చే సామాన్యుల సమస్యల పరిష్కారానికి అలసత్వం వహించవద్దని ఎస్పీ అద్నాన్ నయిం అస్మి ఆదేశించారు. భీమవరం ఒకటో పట్టణ పోలీసుస్టేషన్ ఆవరణలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి 19 అర్జీలు వచ్చాయి. వాటిలో ప్రధానంగా కుటుంబ కలహాలు, అత్తింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, సైబర్, ఆన్‌లైన్ మోసాలు, అధిక వడ్డీల వేధింపులు ఉన్నాయన్నారు. డీఎస్పీ రఘువీర్ విష్ణు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ కె.వి.వి.ఎన్.సత్యనారాయణ పాల్గొన్నారు.

మొక్కజొన్నలో సస్యరక్షణతో అధిక ఫలసాయం

పెదపాడు, న్యూస్‌టుడే : జిల్లాలో రబీ పంటగా మొక్కజొన్న సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. వాతావరణం అనుకూలిస్తే ఎకరానికి 40 క్వింటాళ్ల దిగుబడులొస్తాయని ఆశిస్తున్నారు. జిల్లాలో 2024-25 సంవత్సరం రబీలో 48,878 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేపట్టగా 2025-26లో 67,636 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. మొక్కజొన్న సాగులో తెగుళ్ల నివారణ, సస్యరక్షణ చర్యలు తీసుకుంటే మంచి దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాఖ ఏలూరు ఏడీఏ అనిల్‌కుమారి సూచిస్తున్నారు.

☛ పంట 30 రోజుల దశలో పేనుబంక ఆశిస్తుంది. ఆకులు పసుపు రంగులోకి మారి ముడుచుకుపోతాయి. దీని నివారణకు డైమిథోయేట్ మందు 2 మిల్లీలీటర్లు, ఎసిఫేట్ 1.5 మిల్లీ గ్రాముల మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ☛ నల్లులు ఆశించకుండా పొలంలో కలుపు లేకుండా చూసుకోవాలి. ఒకవేళ ఆశిస్తే నివారణకు డైకోఫాల్ 5.0 మిల్లీ లీటర్ల మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ☛ తెల్లదోమ నివారణకు వేప నూనె 5 గ్రాములు సబ్బుపొడిలో కలిపి పిచికారీ చేయాలి. ☛ కాండం తొలుచు పురుగు నివారణకు మోనోక్రొటోఫాస్ 1.6 మిల్లీ లీటర్ల మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ☛ గులాబీ రంగు పురుగు ఎక్కువగా ఉంటే కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను ఎకరానికి మూడు కిలోలు ఆకుసుడుల్లో వేయాలి.

కలపర్రు: సాగు చేస్తున్న మొక్కజొన్న తోట

ఇంటి నుంచే పొందొచ్చు.. సమాచారం!

ఇక ఆన్‌లైన్లోనే సహ చట్టం దరఖాస్తులు

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టం దరఖాస్తు, అప్పీలు ప్రక్రియ ఇక నుంచి పూర్తిగా డిజిటల్ విధానం తప్పనిసరి కానుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 18న జీవో 25 ద్వారా మార్గదర్శకాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశం మేరకు ఈ వ్యవస్థను అమల్లోకి తెచ్చారు.

కార్యాలయాలకు వెళ్లకుండానే.. సహ చట్టం కింద ఇక దరఖాస్తు కోసం కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఆన్‌లైన్ ద్వారా ఒకసారి దరఖాస్తు చేసిన తర్వాత దాని స్థితిని కూడా తెలుసుకోవచ్చు. నిర్ణీత గడువులోగా సమాచారం అందించకుంటే అప్పీలు చేసుకోవచ్చు.

★ http://tionline.ap.gov.in వెబ్ సైట్ ద్వారా సమాచారం కోసం దరఖాస్తు చేసి నిర్ణీత రుసుమును డిజిటల్ పద్ధతిలో చెల్లించాలి. సంప్రదింపు సమాచారం, ఇ-మెయిల్ ద్వారా ఆయా దరఖాస్తుల స్థితిని తెలుసుకోవచ్చు. జిల్లా నోడల్ అధికారి ఆయా రోజుల్లో దరఖాస్తును సంబంధిత శాఖకు పంపుతారు. సంబంధిత అధికారి 30 రోజుల్లో సమాచారం అందించాల్సి ఉంటుంది. తదుపరి అప్పీలుకు 90 రోజుల వరకు గడువు విధించారు.

మార్చి 13 నుంచి అఖిల భారత స్థాయి నాటిక పోటీలు

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం కళాపరిషత్ ఆధ్వర్యంలో మార్చి 13 నుంచి నిర్వహించనున్న అఖిల భారత స్థాయి నాటిక పోటీల ఆహ్వాన పత్రికను రాజ్యసభ సభ్యుడు పాకా వెంకట సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు సోమవారం భీమవరంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాపరిషత్ అధ్యక్షుడు గుండా రామకృష్ణ, సభ్యులు కందుల సురేష్, భాస్కర్, మద్దాల శివాజీ, సూర్యనారాయణ, జవ్వాది శ్రీనివాసరావు, దగ్గు రమణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచస్థాయి కరాటే పోటీలకు ఎంపిక

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: మార్చి 1న జరిగే ఇండో- శ్రీలంక ప్రపంచస్థాయి కరాటే పోటీలకు ఎంపికైనట్లు భీమవరం పట్టణానికి చెందిన కరాటే శిక్షకుడు [illegible] విజయభాస్కర్ తెలిపారు. తంజావూరులో ఈ నెల 22న జరిగిన సీనియర్ బ్లాక్‌బెల్ట్ టెస్ట్ పోటీల్లో బహుమతులు సాధించి ప్రపంచస్థాయి పోటీలకు ఎంపికయ్యానన్నారు. ఈ పోటీల్లో పలు రాష్ట్రాలకు చెందిన 200 మంది పాల్గొన్నారని ప్రకటనలో తెలిపారు.

రొయ్యల చెరువుల్లో విష ప్రయోగం

రూ.87 లక్షల మేర నష్టం

పాములపర్రు(ఉండి), న్యూస్‌టుడే: పాములపర్రులో రెండు చెరువుల్లో రొయ్యలు విష ప్రయోగానికి గురైన సంఘటన సోమవారం వెలుగు చూసింది. 60, 40 కౌంట్‌లకు చేరిన 20 ఎకరాల చెరువుల్లోని సుమారు రూ.87 లక్షల విలువైన ఉత్పత్తులు తెల్లారేసరికి కళ్లు తేలేయడంతో బాధిత రైతులు లబోదిబోమంటున్నారు. ఈ అంశాన్ని పోలీసులు, మత్స్య, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కేశన బలుసులురావు 12 ఎకరాల లీజు చెరువులో రొయ్యలు 40 కౌంట్‌కు చేరాయి. సరిహద్దులోని తెదేపా గ్రామ మాజీ అధ్యక్షుడు కేశన యాదగిరి లీజుకు చేస్తున్న మరో 8 ఎకరాల చెరువులో 60 కౌంట్ రొయ్యలున్నాయని చెబుతున్నారు. ఉదయాన్నే అక్కడికి వెళ్లిన రైతులకు పురుగుల మందు వాసన రావడం.. చెరువులో రొయ్యలు కళ్లు తేలేస్తుండటం చూసి ఆందోళనకు గురయ్యారు. కొంతకాలంగా సాగు కలసిరాక అప్పుల పాలై తీవ్ర ఇబ్బందుల్లో నలుగుతున్న తమను ఆర్థికంగా దెబ్బతీయాలనే దురుద్దేశంతో గుర్తు తెలియని వ్యక్తులు విష ప్రయోగం చేశారని ఆరోపించారు. అధికారులు సంఘటనా స్థలికి చేరి రొయ్యల నమూనాలను కాకినాడ ప్రయోగశాలకు పంపించారన్నారు. ఈ ఉదంతానికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

మాజీ ఎమ్మెల్యే పేరిట ఇన్‌స్టా నకిలీ ఖాతా

నరసాపురం, న్యూస్‌టుడే: సైబర్ నేరగాళ్లు ఇన్‌స్టాగ్రామ్‌లో మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్ పేరుతో నకిలీ ఖాతా సృష్టించారు. దాని నుంచి ఆయన అభిమానులకు సందేశాలు పంపి డబ్బు అడుగుతూ మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తించిన జానకిరామ్ ఆ ఖాతాను బ్లాక్ చేయించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఇలాంటి సందేశాలకు స్పందించవద్దని ఆయన ప్రజలకు సూచించారు.

రూ. 70 కోట్లతో ప్రత్తిపాడు ఆర్వోబీ నిర్మాణం

ప్రత్తిపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పెంటపాడు మండలం ప్రత్తిపాడులో రూ.70 కోట్లతో చేపట్టిన ఆర్వోబీ నిర్మాణ ప్రాంతాలను సోమవారం రైల్వే డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సత్యప్రసాద్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌సీ 376 జాయింట్ సర్వే పూర్తి చేశామన్నారు. రైల్వే గేటు నిర్మాణాలు పరిశీలించి స్థానిక అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, అధికారుల సమన్వయంతో పనులు వేగవంతం అయ్యాయన్నారు. అనంతరం ఆర్డీవో ఖతీఫ్‌కౌసర్ బానో మాట్లాడుతూ స్థానికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పనులు చేపడుతున్నామన్నారు. పెంటపాడు తహసీల్దార్ ఎం.సునీల్ కుమార్, తాడేపల్లిగూడెం డీఎల్‌డీవో ఎం.ప్రభాకర్, డివిజినల్ సర్వేయర్ రామకృష్ణ, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

3న శ్రీవారి ఆలయం మూసివేత

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: చంద్రగ్రహణం సందర్భంగా ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయాన్ని వచ్చే నెల 3న మూసివేయనున్నట్లు ఆలయ ఈవో వై.భద్రాజీ తెలిపారు. ఆ రోజు ఉదయం 6.20 గంటల లోపు స్వామివారి ప్రాతఃకాలార్చన ముగించి ఆలయాన్ని మూసి వేస్తామని చెప్పారు. తిరిగి రాత్రి 7.30 గంటలకు దేవాలయాన్ని తెరిచి ఏకాంతంగా శుద్ధికార్యక్రమాలను నిర్వహిస్తామని వివరించారు. ఆ రోజు ఆర్జిత సేవలు, దర్శనాలు రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మరుసటి రోజు అనగా 4 నుంచి ఆర్జిత సేవలు, దర్శనాలు యథావిధిగా జరుగుతాయని పేర్కొన్నారు.

ఆదర్శ గ్రామంలో సర్వహంగులు

నేడు కేంద్ర బృందం పర్యటన

పెదకాపవరం(ఆకివీడు), న్యూస్‌టుడే: మండలంలోని పెదకాపవరం గ్రామాన్ని మోడల్ విలేజ్‌గా గుర్తించారు. ఈ గ్రామంలో ఉన్నత పాఠశాల, రక్షిత మంచినీటి పథకం తదితర ప్రగతి పనులకు ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఓఎస్‌డీ కఠారి వెంకటకృష్ణ కొన్నేళ్లుగా కృషి చేస్తున్నారు. ఫలితంగా ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో వసతులు సమకూరాయి. అలాగే గ్రామంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించడం దగ్గర నుంచి నాణ్యతలో నవీకరణతో పనులు పూర్తి చేయించే దిశగా పర్యవేక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో వీటిని పరిశీలించేందుకు యునిసెఫ్ అధికారుల బృందం మంగళవారం గ్రామంలో పర్యటించనుందని డీఎల్‌డీవో వై.దోసిరెడ్డి తెలిపారు. ఎ.వెంకటేశ్ నేతృత్వంలోని ముగ్గురు ప్రతినిధుల బృందం గ్రామంలోని ఉన్నత పాఠశాల, రక్షణ నీటి పథకానికి సంబంధించి మంచినీటి చెరువు, ఫిల్టర్‌బెడ్లు, మైక్రో ఫిల్టర్లు, ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ), అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించనున్నారని చెప్పారు. ముఖ్యంగా విద్యా, వైద్యం, తాగునీటి సరఫరా తీరును పరిశీలించి నివేదికను ప్రభుత్వానికి అందించనున్నారని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామంలో కేంద్రం బృందం పర్యటనకు అనుగుణంగా పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఆరోగ్య, ఐసీడీఎస్ తదితర శాఖల అధికారులు ఏర్పాట్లను సోమవారం పూర్తిచేశారు.

అభివృద్ధి చేసిన మంచినీటి పథకం

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213 చికెన్ స్కిన్‌లెస్ - 243.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 137, 146, 157 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

కార్మికుల సంక్షేమానికి కృషి: మంత్రి

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: కార్మిక సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, వారి సంక్షేమానికి ప్రత్యేక పథకాలు అమలు చేయనుందని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. బువ్వనపల్లికి చెందిన జనసేన నాయకుడు సంకు నాగేషు ఇటీవల కంటి శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆయన్ను సోమవారం మంత్రి పరామర్శించారు. ఈ సందర్భంగా తమ సమస్యలు పరిష్కరించాలని పలువురు భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు వినతి పత్రం అందజేశారు. మంత్రి మాట్లాడుతూ.. అయిదేళ్ల వైకాపా పాలనలో కార్మికులకు సంక్షేమ పథకాలు అందక తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఇసుక రేవులు మూసేయడంతో. . స్థానికంగా ఇసుక దొరక్క భవన నిర్మాణ పనులు జరగలేదని, దాంతో కార్మికులకు నెలల తరబడి ఉపాధి కరవైందన్నారు. కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అమలు చేస్తుండటంతో.. భవన నిర్మాణ రంగం ఊపందుకొందని ఆయన పేర్కొన్నారు. నాయకులు గంధం పల్లంరాజు, దాసరి అప్పన్న, వేగిరెడ్డి యుగంధర్, ముత్యాల స్వామి, నిమ్మల దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

92.7 FM Rajamahendravaram | ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులో/ ప్రైవేటు సంస్థలలో తాకట్టు ఉన్నచో విడిపించి రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్క్రాప్ క్యాష్) Ph.81422 92071.

JOBS

పెద్ద కార్పొరేట్ హాస్పిటల్‌లో వృద్ధులు, పేషెంట్స్, పిల్లలు చూసుకోవడానికి ఉద్యోగులు కావలెను. జీతం 20K. ✆ 99120 11499, 99120 11409

REAL ESTATE

FLAT FOR SALE

రాజమండ్రి గ్లోహౌస్ హోటల్ పక్కన 2 BHK ఫ్లాట్ కేవలం 20 లక్షలు. నెలకు రూ.20 వేల అద్దె. ఆసక్తి గలవారు వెంటనే సంప్రదించగలరు. ✆ 90002 54511.

HOUSE FOR SALE

తాడేపల్లిగూడెం డా॥ శంకరరావు గారి హాస్పటల్ దగ్గర తూర్పు ఫేసింగ్ 253 గజాలు (G+2) ఇండిపెండెంట్ ఇల్లు (5 పోర్షన్లు) అమ్మబడును. ✆ 99634 88447.

గమనిక

[illegible]

ప్రకటన ఇవ్వడానికి స్పందన అతివేగం

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry ★ గోదావరి జోన్ ఫ్రెష్ (ట్రేడ్) లోకల్ బల్క్ ధర ఒక్కొక్కటి రూ. 4.75 ఈ ధర ఆఫీసు: 08819-224254

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — సీతారాంపురం బ్రాంచి: డి.నెం. 30-22-76/సి, కొల్లిపర వారి వీధి, సీతారాంపురం, విజయవాడ - 520002

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సీతారాంపురం బ్రాంచి, విజయవాడ అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం [illegible]

ఇ-వేలం తేది & సమయం: 27-03-2026, మ. 12.00గం. నుండి సా. 05.00 గం. వరకు (10 నిII ల అపరిమిత స్వయం పొడిగింపుతో)

[illegible]

రిజర్వు ధర: రూ. 51,44,000/- ధరావత్తు: రూ. 5,14,400/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,000/-

https://baanknet.com, https://www.unionbankofindia.bank.in/auction-property/view-auction-property.aspx ... 8928305106, Mail ID: ubin0805106@unionbankofindia.bank.in

తేది : 20-02-2026 | ప్రదేశం : విజయవాడ | అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం-530001, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank.in

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

[illegible]

ఇ-వేలం తేది మరియు సమయం: 13-03-2026, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపు) ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును

[illegible]

రిజర్వు ధర: రూ. 19,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,90,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 20,000/-

https://baanknet.com, https://www.unionbankofindia.bank.in/auction-property/view-auction-property.aspx ... ubin0817295@unionbankofindia.bank.in, 9324517291

తేది : 24.02.2026, స్థలం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

భీమవరం

• భీమవరం • ఉండి

పునర్వికకు పునర్జన్మ కల్పిద్దాం

ఉండి, న్యూస్‌టుడే: అరుదైన వ్యాధితో బాధపడుతున్న పునర్వికకు పునర్జన్మ కల్పించేందుకు ప్రతి ఒక్కరూ చేతనైన స్థాయిలో ఆర్థిక సహకారాన్ని అందిద్దామని ఉండి నల్లా విజయలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు నల్లా సత్య కిరణ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఉండి ప్రధాన వంతెన కూడలిలో హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ అధ్యక్షుడు సాయిరామ్ ఆధ్వర్యంలో పునర్విక కుటుంబాన్ని ఆదుకునేందుకు విరాళాలను సేకరించి మాట్లాడారు. ఉండిలోని శ్రీరామకోటి మహిళా బృందం రూ.10 వేలు, విజయలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ నుంచి రూ.5 వేల నగదు సహకారాన్ని అందజేస్తున్నామన్నారు. సాయిరామ్ మాట్లాడుతూ ఆదివారం రూ.65 వేలు సేకరించామని, సోమవారం వచ్చిన మొత్తంతో కలిపి పునర్విక కుటుంబానికి అందజేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

అలుగులమ్మకు జలాభిషేకం

చెరుకువాడ (ఉండి), న్యూస్‌టుడే: చెరుకువాడలో అలుగులమ్మ జాతరలో భాగంగా సోమవారం అమ్మ వారికి మహిళలు 108 కలశాలలతో జలాభిషేకాలు చేయించారు. ఆలయ ఉత్సవ కమిటీ ప్రతినిధులు అమ్మ వారికి సామూహిక కుంకుమ పూజలు చేయించారు. అనంతరం రాజులపేటలో మంచినీటి చెరువు వద్ద నుంచి మహిళలు కలశాలతో ఊరేగింపుగా ఆలయ ప్రాంగణానికి తరలొచ్చారు. బాజా భజంత్రీలు, మేళతాళాలతో ఊరేగింపు జరిగింది. గరగల జాతర ప్రారంభమైంది. భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం:	80085 74471	గునుపూడి:	80085 74474
భీమవరం మండలం:	80085 74533	వీరవాసరం:	80085 74475
పాలకోడేరు:	80085 74467	ఉండి:	80085 74526
ఆకివీడు:	80085 74525	కాళ్ల:	94401 04042

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే:

? ఆదివారం బజార్ వేణుగోపాలస్వామి ఆలయం నుంచి రెస్టుహౌస్ రోడ్డు కూడలి వరకు ప్రధాన రహదారిలో శిథిలమైన డ్రెయిన్లలో పూడికతీయడం లేదు. దుర్వాసన వెదజల్లుతోంది. - కె.నారాయణరావు, స్థానికుడు.

✔ ఆ ప్రాంతాలు పరిశీలించి శుభ్రం చేయిస్తాను. - చంటి, పురపాలక పారిశుద్ధ్య అధికారి

దొడ్డనపూడి(కాళ్ల), న్యూస్‌టుడే: ? దొడ్డనపూడి క్రిస్టియన్ పేటలో మురుగునీరు నిలుస్తోంది. - సుమిత్ర, స్థానికురాలు.

✔ సక్రమంగా పారేలా చర్యలు తీసుకుంటాం. - పోలయ్య, కార్యదర్శి, దొడ్డనపూడి.

స్పందించారు.. బాగు చేశారు..

ఉండి, న్యూస్‌టుడే: ఉండి పెదపేటలో వీధి దీపాలు వెలిగాయి. 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన సోమవారం ప్రచురితమైన వార్తకు పంచాయతీ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ స్పందించి వీధి దీపాల పునరుద్ధరణ పనులు చేయించారు.

భీమవరం గునుపూడి: మావుళ్లమ్మ గుడి వీధి, ఆదివారం బజారు, ఛాంబర్ భవనం ప్రాంతాల్లో డ్రెయిన్లు శుభ్రం చేయడం లేదని ఆదివారం ప్రచురితం కాగా పురపాలక పారిశుద్ధ్య అధికారి ఎన్.కృష్ణారావు స్పందించి డ్రెయిన్లు శుభ్రం చేయించారు.

శుద్ధి మాట.. నీటి మూట

ఇదీ పరిస్థితి.. నాడు - నేడుతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేటు స్థాయి పాఠశాలలుగా తీర్చిదిద్దామని వైకాపా ప్రభుత్వం గొప్పలు చెప్పింది. పలు చోట్ల భవనాల నిర్మాణ పనులు మధ్యలో నిలిపివేసింది. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి యంత్రాలు ప్రారంభించిన కొద్ది రోజులకే మరమ్మతులకు గురికావడంతో పథకంలో డొల్లతనం బయటపడినట్లైంది. భీమవరం, ఉండి నియోజకవర్గాల్లోని 439 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో సుమారు 30 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. నాడు - నేడు పథకం మొదటి విడత పనుల్లో భాగంగా ఈ రెండు నియోజకవర్గాల్లో 165 పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టారు. విద్యార్థులకు శుద్ధజలం అందజేసేందుకు పాఠశాలల్లో రూ.లక్షల వ్యయంతో ఆర్వోప్లాంట్లను ఏర్పాటు చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా చిన్నపాటి ఆర్వోప్లాంట్లను ఏర్పాటు చేశారు. పలు పాఠశాలల్లో ఇవి కూడా మరమ్మతులకు గురైనట్లు ఉపాధ్యాయులు చెబుతున్నారు.

ఇది వీరవాసరం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి యంత్రం. గతంలో ఈ యంత్రానికి మరమ్మతులు చేయించారు. మళ్లీ మామూలే.

పని చేయని యంత్రాలు

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం మండలంలో నాడు-నేడులో భాగంగా మొత్తం 45 ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేశారు. అన్ని చోట్లా నీటి శుద్ధి యంత్రాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం సగానికిపైగా పాఠశాలల్లో పని చేయడం లేదు.

ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి కోసం విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. వైకాపా ప్రభుత్వం నాడు-నేడు పేరుతో అభివృద్ధి, మౌలిక సదుపాయల కల్పనకు రూ.కోట్లు నిధులు ఖర్చు చేసింది. పాఠశాలల్లో చేపట్టిన మొత్తం తొమ్మిది రకాల పనుల్లో విద్యార్థులకు శుద్ధి జలాలు అందించేందుకు ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేశారు. ఇవి చాలాచోట్ల మరమ్మతులకు గురయ్యాయి. చాలా చోట్ల వీటి శుభ్రత అంతంత మాత్రంగానే ఉంది.

స్పందన లేదు.. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి యంత్రాల నిర్వహణ బాధ్యతను అప్పట్లో ఒక ప్రైవేటు సంస్థలకు అప్పగించారు. మరమ్మతులకు గురైన యంత్రాల కోసం సదరు సంస్థకు ఫోన్ చేస్తున్నా స్పందించడంలేదని ఉపాధ్యాయులు చెబుతున్నారు. చాలాచోట్ల సాంకేతిక లోపంతో పని చేయడం లేదు. మరికొన్ని చోట్ల యంత్రాల లోనికి ఎలుకలు చేరి తీగలు కొరికివేయడంతో అవి మూలకు చేరాయి. దీంతో చాలా మంది విద్యార్థులు ఇంటి నుంచి డబ్బాల్లో నీటిని తీసుకువచ్చి తాగుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లా..

పాఠశాలల్లో తాగునీటి శుద్ధి యంత్రాలు మరమ్మతులకు గురికావడంతో సంబంధిత ఏజెన్సీకి ఫోన్ చేసినా స్పందన లేదు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లా.

-ఎం.శ్రీరామచంద్రమూర్తి, ఎంఈవో, వీరవాసరం

భీమేశ్వరుని హుండీ ఆదాయం రూ. 92 వేలు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరంలో భీమేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. 78 రోజులకు రూ.92,831లు ఆదాయం వచ్చినట్లు దేవస్థానం ఈవో తోట శ్రీనివాసరావు తెలిపారు. తాడేరు గ్రూప్ ఆలయాల ఈవో పి.త్రినాథగోవిందరావు పర్యవేక్షణలో ధర్మకర్తల మండలి ఛైర్మన్ గనిరెడ్డి త్రినాథ్, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఆంధ్రకేసరి విగ్రహం ఏర్పాటుకు కృషి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహాన్ని భీమవరంలో ఏర్పాటు చేసేందుకు తనవంతు కృషి చేస్తానని రాజ్యసభ సభ్యుడు పాకా వెంకటసత్యనారాయణ అన్నారు. రెండో బార్డోలిగా స్వాతంత్ర్య ఉద్యమంలో పేరొందిన భీమవరంలో ప్రకాశం పర్యటించి ప్రజలను ఉత్తేజితుల్ని చేశారన్నారు. అలాంటి ప్రకాశంచౌక్ కూడలిలో విగ్రహం ఏర్పాటుపై కమిటీ కార్యదర్శి చెరుకువాడ రంగసాయి, సభ్యుల వినతులను కలెక్టర్, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు.

మందుల దుకాణాల్లో తనిఖీలు

తణుకు, న్యూస్‌టుడే: తణుకులోని మందుల దుకాణాల్లో ఔషధ నియంత్రణ శాఖ అధికారులు సోమవారం తనిఖీలు చేశారు.. రాజమహేంద్రవరం, అమలాపురం డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు కల్యాణి, శ్రీనివాస్ తణుకులో 10 దుకాణాలపై దాడులు నిర్వహించగా 9 దుకాణాల్లో నిబంధనలు ఉల్లంఘించినట్లు తెలిపారు. బిల్లు లేకుండా నిషేధిత మందులను పొరుగు రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకొని విక్రయించడంతోపాటు ఫార్మసిస్టులు లేకపోవడం, చీటీ లేకుండా మందులు విక్రయించడం, కొనుగోలు, విక్రయాల బిల్లులు లేకపోవడాన్ని గుర్తించారు. పలు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వినతి

ఎంపీ సత్యనారాయణకు విన్నవిస్తున్న నిర్వాసితులు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏళ్ల తరబడి ఉంటున్న ఇళ్లను తొలగించారని మీరే న్యాయం చేయాలంటూ భీమవరం డీఎన్నార్ కళాశాల మార్గంలో యనమదుర్రు డ్రెయిన్ వెంబడి ఉండే ప్రజలు కోరారు. ఈ మేరకు వారంతా కలెక్టరేట్ వద్ద సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. పట్టాలు ఇచ్చినా స్థలాలు చూపలేదని వెంటనే స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. అక్కడికొచ్చిన రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణకు వారి సమస్యను విన్నవించుకున్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

★ భాజపా ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద జనతా వారధి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, ఎంపీ పాకా సత్యనారాయణ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసి ప్రజా సమస్యలపై వినతిపత్రం అందజేశారు. నాయకులు తోట గంగరాజు, కపర్థి తదితరులు పాల్గొన్నారు.

★ వృద్ధాప్యంలో ఉన్న మాకు న్యాయం చేయాలని బొండాడ శివారు ఎల్ఎన్ పురం గ్రామానికి చెందిన మాణిక్యం పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. మాకు జీవనాధారంగా ఉన్న 75 సెంట్ల చేపల చెరువు ద్వారా వచ్చే ఆదాయం మాకు దక్కకుండా మా పెద్ద కుమారుడు తన అవసరాలకు వాడుకుంటున్నాడని వాపోయారు.

భీమవరం దుఃఖదాయనిని ప్రక్షాళన చేద్దాం

యనమదుర్రు డ్రెయిన్‌పై శాసనసభలో ఎమ్మెల్యే ప్రస్తావన

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పశ్చిమగోదావరి జిల్లాలోని పలు నియోజకవర్గాల మీదుగా 60 కిలోమీటర్ల మేర ప్రవహిస్తూ.. భీమవరం దుఃఖదాయనిగా మారిన యనమదుర్రు డ్రెయిన్‌ను ప్రక్షాళన చేయాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు కోరారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో డ్రెయిన్ గురించి మాట్లాడారు. ఏటా వర్షాకాలంలో పలు ప్రాంతాలు ముంపులోకి చేరుతున్నాయన్నారు. కుటుంబాలు నీట మునిగిపోవడంతో పాటు వారిని పునరావాస కేంద్రాలకు తరలించి నష్టపరిహారం అందిస్తున్నామన్నారు. కిక్కిసతో తీవ్ర ఇబ్బందులున్నాయన్నారు. కాలువపై అసంపూర్తిగా ఉన్న వంతెన అప్రోచ్ పనులను సత్వరం పూర్తి చేయాలన్నారు. అందుకు మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం చెప్పారు.

నూతన ఆవిష్కరణలకు కృషి చేయండి: కలెక్టర్

సైన్సు ప్రదర్శనను పరిశీలిస్తున్న నాగరాణి

మహాదేవపట్నం(ఉండి), న్యూస్‌టుడే: నూతన ఆవిష్కరణకు నాంది పలకాలని, వినూత్న ప్రయోగాల వైపు దృష్టి సారించి మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మహాదేవపట్నం ఉన్నత పాఠశాలలో దాతలు ప్రసాదరాజు(రుద్రరాజు) జానకిరామరాజు - అరుణ కుమారుడు ఉదయ్ కుమార్‌రాజు, కోడలు అలేఖ్య రూ.6.50 లక్షల ఆర్థిక సహకారంతో నిర్మించిన బహుళ ప్రయోజన ప్రాంగణాన్ని ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రదర్శనను పరిశీలించారు. ఉత్తమ ప్రాజెక్టులను గుర్తించి రాష్ట్ర స్థాయిలో బహుమతి ప్రదానోత్సవం జరుగుతోందని తెలిపారు. పూర్వ విద్యార్థి అల్లూరి కాశీ నాగ రామకృష్ణంరాజు సహకారంతో సమకూర్చిన పరీక్షా సామగ్రి కిట్‌ను విద్యార్థులకు అందజేశారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ ఛైర్మన్ జుత్తిగ నాగరాజు, డీఈవో ఇ.నారాయణ, సమగ్ర శిక్ష ఏపీసీ శ్యామ్‌సుందర్, ఎంఈవో కేతా లక్ష్మీనారాయణ, డీఎస్‌డీవో ఎన్.మోహన్‌దాస్, ప్రధానోపాధ్యాయుడు జాన్‌బాబు, తెదేపా జిల్లా అధికార ప్రతినిధి వనిమా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రహదార్ల నిర్మాణానికి చర్యలు

కోమటిగుంట(కాళ్ల), న్యూస్‌టుడే: గ్రామంలో కొత్తగా ఏర్పడిన కాలనీలో సీసీ రహదారుల నిర్మాణానికి చర్యలు చేపట్టారు. సోమవారం కూటమి నాయకులు మార్కింగ్ పనులను పరిశీలించారు. సర్పంచి బొంతు భాగ్యశ్రీ శివకుమార్ మాట్లాడుతూ ఇప్పటికే గ్రామంలో దాదాపు సీసీ రహదారుల నిర్మాణం చేశామని, ఉప సభాపతి రఘురామకృష్ణరాజు సహకారంతో గ్రామ శివారు సూర్యారావుపేటలోని మూడు ప్రాంతాల్లో 600 మీటర్ల మేర రూ.50 లక్షలతో రహదారి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాళ్ల సొసైటీ అధ్యక్షులు ఎరుబండి రామాంజనేయులు, మాజీ సర్పంచి యలమంచిలి రామాంజనేయులు, వెంకటరమణ, శ్రీనివాసరావు ఉన్నారు.

చిట్టవలస ఓవర్ హెడ్ ట్యాంకు ప్రాంగణం

నిధులున్నా పనులు సాగక..

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: పట్టణంలో అభివృద్ధి పథంలో ఉన్న ట్యాంకు కాలనీలో నివాసితులు పలు సమస్యలతో అవస్థలు పడుతున్నారు. డ్రెయిన్లు శిథిలావస్థకు చేరడంతోపాటు చిన్నపాటి వర్షం వచ్చినా శుభ్రం చేయకపోవడంతో వీధులు అధ్వానంగా మారుతున్నాయి. కాలనీవాసులకు ఆట విడుపుకు ఉద్యానం లేదు. కాలనీలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకు ప్రాంగణం చెత్తతో నిండిపోయింది. ఈ ప్రాంగణం సుందరీకరణ నిమిత్తం రూ.5 లక్షలు మంజూరై ఏడాది కావస్తున్నా పనులు ప్రారంభించలేదని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయమై పురపాలక నీటి సరఫరా విభాగం డీఈ కె.తాతయ్య మాట్లాడుతూ గుత్తేదారు పనులు ప్రారంభించక పోవడంతో ఆలస్యమైందన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గుత్తేదారుకి నోటీసు ఇచ్చామని, త్వరలోనే పనులు చేయిస్తామన్నారు.

నేడు జనసేన సమావేశం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం నియోజకవర్గ జనసేన పార్టీ సమావేశాన్ని స్థానిక త్యాగరాజ భవనంలో మంగళవారం నిర్వహిస్తామని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు తెలిపారు. సాయంత్రం 4.30 గంటలకు జరిగే ఈ సమావేశానికి జనసేనకు చెందిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గస్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులందరూ హాజరుకావాలని ప్రకటనలో కోరారు.

25న ఎస్టీయూ సమర శంఖారావం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: విజయవాడ ధర్నాచౌక్ దగ్గర ఈ నెల 25న ఎస్టీయూ సమర శంఖారావం నిర్వహిస్తుందని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు పి.ఆర్.వి.ఎస్ సాయివర్మ, ప్రధాన కార్యదర్శి కె.వి.రామచంద్రరావు తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛనర్ల ఆర్థిక సమస్యలు పరిష్కరించుకునేందుకు సంఘటితంగా ఉద్యమించాలని కోరారు.

తూడు.. నెట్టేస్తున్నారు చూడు!

ఉండి, న్యూస్‌టుడే: ఉండి పంట కాలువలో ఎగువ నుంచి తూడు, గుర్రపుడెక్క నిరంతరం కొట్టుకొస్తోంది. ఆ వ్యర్థాలను ఎగువ నుంచి నెట్టేస్తుండటంతో శివారు ప్రాంతాల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. చిలకంపాడు, పిప్పర, కేశవరం, యండగండి, మహదేవపట్నం తదితర ప్రాంతాల్లో తొలగిస్తున్న వ్యర్థాలను దిగువకు నెట్టేస్తున్నారని పలువురు ఆవేదన చెందుతున్నారు. కాలువల్లో చెత్తా చెదారాన్ని ఎక్కడికక్కడ ఒడ్డుకు చేర్చాలని కోరుతున్నారు. ఈ అంశంపై జలవనరుల శాఖ ఏఈ ఫణిశంకర్ స్పందిస్తూ సాగునీటి పారుదలకు అవరోధాలు ఎదురవకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

చేతికందే ప్రమాదం

జువ్వలపాలెం(కాళ్ల), న్యూస్‌టుడే: జువ్వలపాలెం ప్రధాన కూడలిలో చేతికందేంత ఎత్తులో విద్యుత్తు నియంత్రికలు ప్రమాదకరంగా ఉన్నాయి. ఇదే ప్రాంతంలో పాఠశాల, పంచాయతీ కార్యాలయం ఉంది. నిత్యం ప్రజలు, విద్యార్థులు తిరిగే ప్రాంతంలో ఎటువంటి రక్షణ లేకుండా ఉండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు అధికారులు స్పందించి వాటి చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

రూ.కోట్లు పోసి..అంచులు వదిలేసి..

ప్రమాదకరంగా శ్రీరామపురం రహదారి అంచు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం పట్టణంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసిన రహదారుల అంచుల వెంబడి కంకరతో మెరక పనులు చేయలేదు. దాంతో అంచుల్లోకి వెళ్లిన వాహన చోదకులు పడిపోతున్నారు. శ్రీరామపురం రహదారిని రూ.1.20 కోట్లు, రూ.90 లక్షలతో ప్రాంతీయ ఆసుపత్రి రహదారులను అభివృద్ధి చేశారు. రెండోపట్టణంలోని శ్రీరామపురం రహదారి కిందకు దిగేటప్పుడు వాహనం అదుపు తప్పితే ఇబ్బందులు పడుతున్నారని బలుసుమూడికి చెందిన రాఘవేంద్రరాజు తెలిపారు. ఈ విషయాన్ని డీఈ వై.శ్రీను దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా రహదారి అంచుల్లో మెరక పనులు వెంటనే చేయిస్తానన్నారు.

క్యాంపస్‌ను తరలించడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని ఓ ప్రైవేటు కళాశాల క్యాంపస్‌ను మార్చవద్దంటూ ఏబీవీపీ ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన నిర్వహించారు. కో-ఎడ్యుకేషన్ కళాశాలను వేరు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామంటూ ఆందోళనకు దిగారు. చదువు పూర్తయ్యే లోపు క్యాంపస్ ఎంపికల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తామంటూ నమ్మించి పట్టించుకోవడంలేదని ఆరోపించారు. యాజమాన్యం దృష్టికి తీసుకురావాలని అధ్యాపకులు సూచించారు. కొద్దిసేపటి తర్వాత విద్యార్థి సంఘ నాయకులు అక్కడ్నుంచి వెళ్లిపోయారు.

SBI వార్షికోత్సవ శుభాకాంక్షలు
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బుధవారం మార్కెట్ శాఖ, భీమవరం
33 YEARS
ఖాతాదారులకు విశిష్ట సేవలందిస్తున్న SBI బుధవారం మార్కెట్ శాఖ, భీమవరం 33వ వార్షికోత్సవం సందర్భంగా బ్రాంచి మేనేజర్ శ్రీ వేము వంశీ కృష్ణ గార్కి మరియు సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.
శ్రీ వేము వంశీ కృష్ణ గారు
బ్రాంచి మేనేజర్
గంటా త్రిమూర్తులు - ఛైర్మన్: రాష్ట్ర కృష్ణబలిజ పూసల కార్పొరేషన్
బొమ్మదేవర త్రిమూర్తులు - అడ్వకేట్ & బ్యాంక్ లీగల్ అడ్వయిజర్, భీమవరం
అనిల్ ఉద్దరాజు - బ్యాంకు ప్యానల్ వాల్యుయర్
చాగంటి శంకరశాస్త్రి - అడ్వకేట్ & బ్యాంక్ లీగల్ అడ్వయిజర్
దుర్గాకిరణ్ షూమార్ట్, సాయి పారిస్ షూస్, సాయి లిబర్టీ షూస్, భీమవరం
రిషిక్ ఎలక్ట్రికల్స్ & శానిటరీ - మైగాపుల అశోక్‌కుమార్, భీమవరం
TOOL BOXX ఆక్వా ట్రేడింగ్ - భీమవరం
శ్రీ ప్రియ మొబైల్స్ - M.శ్రీనివాసరావు (Ex. ఆర్మీ), భీమవరం
వినాయక పెయింట్స్ - L.దేవి, మారుతి టాకీస్ సెంటర్, భీమవరం
FAIZE STEELS - మొహమ్మద్ ఇంతియాజ్, భీమవరం
శ్రీ మావుళ్ళమ్మ మెడికల్ ఏజన్సీస్ - K.V.M. మోహన్, కొవ్వాడ పుంత, భీమవరం

కరాటేలో బంగారు పతకం కైవసం

పాలకోడేరు, న్యూస్‌టుడే: వేండ్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్ వేణు కరాటే పోటీల్లో బంగారు పతకం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు త్రినాథుడు తెలిపారు. ఈ నెల 21, 22న విశాఖపట్నం వేదికగా నిర్వహించిన అండర్-17 విభాగంలో బంగారు పతకం కైవసం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా కమిటీ సభ్యులు అభినందించారు.

నేడు ఉపాధి హామీ సామాజిక తనిఖీ సభ

వీరవాసరం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ మండల స్థాయి సభను మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సోమవారం ప్రకటనలో తెలిపారు.

కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ వర్తింపజేయాలి

భీమవరం : దీక్షలకు మద్దతు తెలియజేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం వర్తింపజేయాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కేతా గోపాలన్ డిమాండ్ చేశారు. కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ సాయం, నూతన కౌలు చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరసన దీక్షల్లో భాగంగా సోమవారం భీమవరంలో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరాన్ని గోపాలన్ ప్రారంభించారు. సీఐటీయూ జిల్లా మాజీ అధ్యక్షుడు జేఎన్‌వీ.గోపాన్, బుద్ధిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కోనా జోష్‌రాజు, ఆధార్‌రాజు, జిల్లా వ్యకాసం ప్రధాన కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణలు దీక్షలకు మద్దతు తెలియజేశారు.

అరకొర నిధులతో సాగుదారులకు అన్యాయం

ఉండి, న్యూస్‌టుడే: బడ్జెట్‌లో అరకొర నిధులు కేటాయించి సాగుదారులకు ప్రభుత్వం అన్యాయం చేస్తోందని ఆంధ్రప్రదేశ్ కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమలయ్య విమర్శించారు. మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట సోమవారం నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. సీపీఐ ఏరియా కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు సీతారాంప్రసాద్, నాయకులు సూరిబాబు, నాగేశ్వరరావు, గొల్లయ్య, మీరయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించి ఛానల్ అభివృద్ధి పనులు

ఉండి, న్యూస్‌టుడే: వెలివర్రులో జలవనరుల శాఖ స్థలంలో ఆక్రమణలు తొలగించి నెంబర్.5 ఛానల్ అభివృద్ధి పనులు చేపట్టామని ఉండి డీసీ ఛైర్మన్ తోట ఫణిబాబు తెలిపారు. జలవనరులశాఖ కార్యాలయంలో డీసీ వైస్ ఛైర్మన్ మంతెన సాయిలచ్చిరాజు, తెదేపా మండల అధ్యక్షుడు కరిమెరక నాగరాజుతో కలిసి సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ సర్పంచి వెంకటేశ్వరరాజు నివాసం, కార్యాలయం జలవనరుల శాఖ స్థలంలో ఉందని సర్వేలో గుర్తించారన్నారు. సర్వేలో అధికారులను బెదిరించారని ఆరోపించారు. ప్రైవేటు స్థలాల జోలికెళ్లలేదని తెలిపారు. ఛానల్ ప్రక్షాళన పనులు జరుగుతున్నాయని మిగిలిన ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకుంటున్నారని చెప్పారు. రాజకీయ కక్షతో తొలగించామనే ప్రకటనలు అసత్యాలని, వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఉన్నత పదవి పొత్తూరికివ్వాలని రఘురామ కృష్ణరాజు చంద్రబాబుకి పంపిన లేఖ ప్రతులను మీడియాకు చూపించారు. వెలివర్రులో స్థానిక నాయకుడితో వైరాన్ని ఉపసభాపతికి అంటగట్టి రచ్చకెక్కడం ఎంతవరకూ సబబని ప్రశ్నించారు.

ఆకివీడు: రిలే దీక్షల్లో నినదిస్తూ..

అంగన్‌వాడీ కార్యకర్తల ఆందోళన

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలంటూ సోమవారం విస్సాకోడేరు ప్రాజెక్టు కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు యూనియన్ నాయకురాలు నాగరత్నం, మేరీ గ్రేస్ తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు ఎం.ఆంజనేయులు, ఐ.శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ప్రభుత్వానికి ధరలు పెంచడానికి ఉన్న శ్రద్ధ వేతనాలు పెంచడానికి లేకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో నిర్మల, లక్ష్మి, మాధవి, వరలక్ష్మి, సీతారత్నం, నాగలక్ష్మి, భవాని తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలి.. ఆకివీడు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలకు పెంపు తదితర సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు సోమవారం ఆకివీడులోని ఐసీడీఎస్ కార్యాలయం వద్ద రిలే దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో హసీనా, దేవి, పైడిశ్వరి, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

అవి ఇవి అన్నీ

పిల్లల్లో క్యాన్సర్ లక్షణాలపై అవగాహన

ఉండి, న్యూస్‌టుడే: క్యాన్సర్ లక్షణాలను ఆదిలోనే గుర్తిస్తే మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని ఉండి పీహెచ్‌సీ వైద్యాధికారిణి పీఎల్ సునంద తెలిపారు. ఉండి ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నపిల్లల్లో క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు పి.రామలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గాదిరాజు రంగరాజు, పెన్మెత్స రంగప్రసాదరాజు, మాజీ అధ్యక్షుడు సత్తి బ్రహ్మారెడ్డి తదితరులు మాట్లాడారు.

మాదక ద్రవ్యాలు, గంజాయిని అరికట్టాలి

ఆకివీడు, న్యూస్‌టుడే: మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని, డ్రగ్స్, గంజాయి వినియోగం, విక్రయాలను కట్టడి చేయాలని మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో నాయకులు సోమవారం సీఐ జగదీశ్వరరావును కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ఉదయ్ కుమారి, ఆకివీడు అధ్యక్షురాలు డోకల లక్ష్మి, లావణ్య, బొడ్డుపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు పరిష్కరించే వరకూ సమ్మె

వీరవాసరం, న్యూస్‌టుడే: న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యే వరకూ సమ్మెను కొనసాగిస్తామని సహకార ఉద్యోగుల స్పష్టం చేశారు. వీరవాసరం డీసీసీబీ కార్యాలయం వద్ద సోమవారం సహకార ఉద్యోగులు సమ్మె కొనసాగించారు. కార్యక్రమంలో ఉద్యోగులు లింగం శ్రీనివాస్, మేడిది గణపతి, అడబాల రామలింగేశ్వరరావు, యాళ్ళబండి శ్రీనివాస ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి ఫోకస్ బూత్

వీరవాసరం, న్యూస్‌టుడే: తెదేపా ఫోకస్ బూత్ కార్యక్రమంలో భాగంగా ఏపీ మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు సోమవారం వీరవాసరంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కొల్లేపర శ్రీనివాస్, కార్యదర్శి వీరవల్లి శ్రీనివాసరావుతో సమావేశమై ఫోకస్ బూత్ కార్యాచరణపై చర్చించారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. నాయకులు గుడాల వెంకట రామకృష్ణ, పంపన సుధాకర్, కాగిత శ్రీనివాసు, గుడాల శ్రీనివాసులు పాల్గొన్నారు.

25న ఛాంబర్స్ కళాశాలలో ఉద్యోగమేళా

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లు ఛాంబర్స్ కళాశాలలో ఈనెల 25న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ఛైర్మన్ కేవీఆర్ నరసింహారావు తెలిపారు. ప్రైవేటు సంస్థలో కొలువుల భర్తీకి ముఖాముఖీలు జరుగుతాయన్నారు. ఏదైనా డిగ్రీ, ఆపై చదివిన వారు అర్హులని తెలిపారు. ఎంపికైనవారికి ప్రారంభ జీతం నెలకు రూ. 18 వేల వరకు ఉంటుందని తెలిపారు.

శ్రీ దంతులూరి జగన్నాథరాజు సత్రం అనుబంధ సంస్థ
శ్రీ పద్మావతి వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం
దేవదాయ ధర్మదాయ శాఖ, భీమవరం - ఫోన్ : 7013460607

సీల్డు టెండరు ప్రకటన తేది.23.02.2026

శ్రీ పద్మావతి వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, భీమవరం పట్టణము & మండలం, పశ్చిమగోదావరి జిల్లా 2026-2027 సం॥రంనకు ఈ క్రింది తెల్పిన ఐటమ్స్ నకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం	వివరములు	టెండరు స్వభావం	కాల పరిమితి	టెండరు షెడ్యూల్ ఖరీదు	ధరావత్తు సొమ్ము రూ.	టెండరు షెడ్యూల్ జారీ చేయు తేది	టెండరుదాఖలు చేయుటకు ఆఖరు తేదీ సమయం	టెండరు తెరచు తేది/సమయం
1.	రసవర్గములు (కిరణా సప్లయి చేయుట)	సీల్డు టెండరు	ది.1.04.2026 నుండి 31.03.2027 వరకు	100/-	2000/-	ది.06.03.2026 ఉ॥ 10.00 నుండి 09.03.2026 సా॥4గం॥ల వరకు	ది.10.03.2026 ఉ॥గం॥ 10-00ల వరకు మంగళవారం	ది.10.03.2026 ఉ॥10.30 ల నుండి 11-00ల వరకు మంగళవారం
2	పాలు,పెరుగు (సప్లయిచేయుట)	--డిటో --	--డిటో --	100/-	2000/-	--డిటో --	--డిటో --	--డిటో --
3	ప్రసాదం ఆకు దొప్పలు (సప్లయి చేయుట)	--డిటో --	--డిటో --	100/-	2000/-	--డిటో --	--డిటో --	--డిటో --
4	పూలు,పూలదండలు (సప్లయిచేయుట)	--డిటో --	--డిటో --	100/-	2000/-	--డిటో --	--డిటో --	--డిటో --
5	షామియానా (సప్లయిచేయుట)	--డిటో --	--డిటో --	100/-	2000/-	--డిటో --	--డిటో --	--డిటో --
6	ప్రింటింగ్ వగైరా (సప్లయిచేయుట)	--డిటో --	--డిటో --	100/-	2000/-	--డిటో --	--డిటో --	--డిటో --
7.	కూరగాయలు (సప్లయిచేయుట)	--డిటో --	--డిటో --	100/-	2000/-	--డిటో --	--డిటో --	--డిటో --

ఇతర వివరములకు దేవాలయ కార్యాలయం పని వేళల యందు సంప్రదించగలరు. గమనిక : భక్తులు www.aptemples.ap.gov.in ద్వారా లాగిన్ అయ్యి శ్రీ స్వామి వారికి ఈ హుండీ, ఈ -విరాళములు, ఈ - పరోక్ష సేవల యందు పాల్గొనవచ్చును

భీమవరం
ది23.02.2026
శ్రీ స్వామి వారి సేవలో
ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి
కార్యనిర్వహణాధికారి

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

సాగునీటి ఎద్దడితో ఇబ్బందులా..?

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం సబ్ డివిజన్ పరిధిలో రబీ వరి సాగుకు పూర్తిస్థాయిలో నీరు అందడం లేదా? పంతుల్లోనూ నీరందక చేలు ఎండుతున్నాయా..? శివారు ప్రాంతాలకు నీరు సక్రమంగా చేరడం లేదా? ఇలాంటి సమస్యలను జలవనరుల శాఖ డీఈఈ సీహెచ్ వెంకటనారాయణ దృష్టికి తీసుకువెళ్లే అవకాశం 'ఈనాడు' కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా నిర్ణీత సమయంలో ఇక్కడ పేర్కొన్న చరవాణి నంబరుకు ఫోన్‌చేసి పేరు, ప్రాంతం వివరాలతో పాటు సమస్యను క్లుప్తంగా తెలియజేయడమే.

రేపు జలవనరుల శాఖ డీఈతో ఫోన్ ఇన్

తేదీ: 25.2.2026 (బుధవారం)	సమయం: ఉదయం 11 నుంచి 12 గంటల వరకు	ఫోన్ నంబరు 99894 98676

కళాశాలకు డ్రోన్ మంజూరు

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లు ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పీఎం ఉష పథకంలో ఆధునిక డ్రోన్ మంజూరైంది. విద్యార్థులకు డ్రోన్ వినియోగంపై శిక్షణ ఇవ్వడానికి ఇది ఉపయోగపడుతుందని ప్రిన్సిపల్ టి.రాజరాజేశ్వరి అన్నారు. గుంతకల్లు ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఏరీస్ ఆగ్రో లిమిటెడ్ (ముంబయి) సంస్థ సహకారంతో ఈ డ్రోన్ కళాశాలకు వచ్చిందన్నారు.

దుర్గమ్మకు నాసికాభరణం సమర్పణ

మొగల్తూరు, న్యూస్‌టుడే: పేరుపాలెంసౌత్‌లో కొలువైన కనకదుర్గమ్మకు గ్రామానికి చెందిన హేమ లక్ష్మీదుర్గ, రాజేశ్‌బాబు దంపతులు సుమారు 50 వేలు విలువైన బంగారు నాసికాభరణాన్ని సోమవారం సమర్పించారు. దీనిని ఆలయ అనువంశిక ధర్మకర్త సత్తినేని శేషుబాబుకు అందజేశారు.

ఎంత తీసినా తరగక..

నత్తారామేశ్వరం-మల్లిపూడి మధ్య గోస్తనీ కాలువలో పేరుకుపోయిన కిక్కస

పెనుమంట్ర, న్యూస్‌టుడే: గోస్తనీ డ్రెయిన్‌లో కిక్కస, తూడు సమస్య మళ్లీ మొదటికొచ్చింది. గతేడాది ఈ డ్రెయిన్‌లో తూడు తొలగించి ప్రవాహానికి ఆటంకం లేకుండా చేశారు. కానీ కొద్దిరోజులకే పరిస్థితి మొదటికొచ్చింది. ఏటా వర్షా కాలంలో ఈ డ్రెయిన్ పరిధిలో పొలాలు మునిగి రైతులు నష్టపోతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ సమస్యకు పరిష్కారం చూపే దిశగా చర్యలు చేపట్టింది. కానీ ఆక్రమణలు పెరిగిపోవడం, గ్రామాల్లో చెత్తను కాలువ వెంబడి వేయడంతో సోమరాజు ఇల్లింద్రపర్రు, మల్లిపూడి, జుత్తిగ, పెనుమంట్ర ప్రాంతాల్లో వంతెనల వద్ద కిక్కస, తూడు భారీగా పేరుకుపోయింది.

ముంపు తొలగక..!

పొలంలో మురుగును ఇంజిన్‌తో బయటకు తోడుతూ..

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: డ్రెయిన్ల దుస్థితితో నరసాపురం మండలం చిట్టవరం పరిధిలో సుమారు 1250 ఎకరాల ఆయకట్టు భూములు ఇప్పటికీ ముంపులో చిక్కుకున్నాయి. వశిష్ఠ గోదావరిలోకి మురుగును మళ్లించే డ్రెయిన్ ఎగదన్ని పొలాల్లో నీరు నిలిచిపోతోంది. దీంతో అన్నదాతలు ఇంజిన్లు ఏర్పాటు చేసుకొని మురుగును బయటకు మళ్లిస్తున్నారు. రబీ సాగులోనూ ముంపు సమస్య తప్పడం లేదని.. డ్రెయిన్ల వెంబడి ఆక్రమణలు తొలగించి పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలని రైతులు కోరుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	: 80085 74504	ఆచంట:	90631 44737
పాలకొల్లు	: 80085 74510	వాసవీ పెనుగొండ:	80085 74469
పోడూరు	: 90631 44741	పెనుమంట్ర:	91212 29087

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? టేలర్ హైస్కూలు సమీపాన వీధి దీపాలు వెలగటం లేదు. రాత్రి వేళ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. -దుర్గాప్రసాద్, నరసాపురం.
✔ చర్యలు తీసుకుంటాం. - గంగా వరప్రసాద్, పురపాలక డీఈ

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? గ్రామంలో కొన్ని వీధిదీపాలు పగటి పూట కూడా వెలుగుతున్నాయి. - రామాంజనేయులు
✔ వాటిని సరి చేయించేలా కార్యదర్శికి ఆదేశాలు జారీ చేస్తాం. - నవీన్‌కిరణ్, డిప్యూటీ ఎంపీడీవో

విద్యుత్తు స్తంభంపై పాదుల తొలగింపు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: కొప్పర్రు గ్రామ సచివాలయం-1 సమీపాన విద్యుత్తు స్తంభానికి పాదులు అల్లుకున్న తీరుపై ఈ నెల 22న 'తీగలపై పాదులు.. సరఫరాకు అవరోధాలు' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఏఈ కొల్లి సుధాకర్ స్పందించారు. స్తంభంపై పాదుల తొలగింపు పనులను సోమవారం చేయించారు.

శివయ్యకు బిల్వార్చనలు

పాలకొల్లు: క్షీరారామలింగేశ్వర స్వామి

నరసాపురం పట్టణం, పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లులోని పంచారామ క్షేత్రం క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయంలో, నరసాపురం పట్టణంలోని కపిలమల్లేశ్వర, కామాక్షీ సమేత ఏకాంబరేశ్వర, పార్వతీ బసవేశ్వర స్వామి, అమరేశ్వర, విశ్వేశ్వర స్వామి ఆలయాల్లో సోమవారం బిల్వార్చనలు, పంచామృతాభిషేకాలు చేశారు. అనంతరం స్వామిని పుష్పాలు, పట్టు వస్త్రాలు, ఆభరణాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

దుర్గా లక్ష్మణేశ్వరుడి హుండీ ఆదాయం రూ.3.52 లక్షలు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: లక్ష్మణేశ్వరం గ్రామంలో కొలువైన శ్రీదుర్గా లక్ష్మణేశ్వరస్వామి ఆలయంలో హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. శివరాత్రి ఉత్సవాల్లో రూ.3,52,089 ఆదాయం లభించిందని ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ వెన్నా బాబూరావు, సభ్యులు తెలిపారు.

నేటి నుంచి ప్రతిష్ఠాపనోత్సవాలు

పోడూరు, న్యూస్‌టుడే: జగన్నాథపురంలో పునర్నిర్మించిన శ్రీ రామేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ఠాపనోత్సవాలు మంగళవారం ప్రారంభం కానున్నాయి. దేవాదాయ ధర్మాదాయ శాఖ నుంచి రూ.67 లక్షలు, దాత దశిక లక్ష్మీనరసింహం సమకూర్చిన రూ.33 లక్షలతో ఆలయ నిర్మాణం పూర్తి చేశారు. మంగళవారం నుంచి ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ఠాపన పూజలు జరుగుతాయని ఈవో గుబ్బల రామ పెద్దింట్లురావు తెలిపారు. 28న దాత దశిక లక్ష్మీ నరసింహం - భారతి (అమెరికా), దశిక రామమోహనరావు-పద్మావతి దంపతుల ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠాపన జరుగుతుందని తెలిపారు.

శిక్షణతో బాసట.. కొలువు బాట!

ప్రాంగణ ఎంపికల్లో రాణిస్తున్న యువత

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: డిగ్రీ స్థాయిలోనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థుల నైపుణ్యాలు పెంపొందించుకొనేలా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉజ్వల భవిత బాటలు వేసుకుంటున్నారు. ఇటీవల జరిగిన ప్రాంగణ ఎంపికల్లో కొందరు ప్రముఖ సంస్థల్లో కొలువులకు ఎంపికయ్యారు.

అయిదు సంస్థలకు ఎంపిక.. నిత్యం మలికిపురం నుంచి పాలకొల్లు వచ్చి బీకాం చదువుతున్నా. నా తండ్రి బ్యాంకులో ఉద్యోగం చేస్తూ కొవిడ్ సమయంలో మృతి చెందారు. అప్పటి నుంచి కష్టపడి చదువుతున్నా. మంచి మార్కులు సాధిస్తున్నా. కళాశాలలో అధ్యాపకులు ఇచ్చే శిక్షణ ద్వారా అయిదు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యా. ఇటీవల టీసీఎస్‌కు కూడా ఎంపిక కావడం ఆనందాన్నిచ్చింది. - టి.విద్యామాధురి, ఛాంబర్స్ కళాశాల

ఉన్నత స్థాయికి ఎదగాలని.. నా తండ్రి వ్యవసాయం చేస్తూ నన్ను బీఎస్సీ చదివిస్తున్నారు. ఇటీవల ప్రాంగణ ఎంపికల్లో హైదరాబాద్‌కు చెందిన సంస్థలో అవకాశం వచ్చింది. అక్కడ శిక్షణకు వెళ్లి అదే సంస్థలో ఉద్యోగం సాధించా. ఎప్పటికైనా ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే నా లక్ష్యం. - సిహెచ్ ప్రసన్న, డీఎన్నార్ కళాశాల

సొంత సంస్థను స్థాపిస్తా.. నా తండ్రి ఆచంటలో చిన్న కిరాణా దుకాణం నిర్వహిస్తున్నారు. నిత్యం పాలకొల్లుకు బస్సులో వచ్చి బీకాం చదువుతున్నా. కళాశాలలో, సామాజిక మాధ్యమాల ద్వారా శిక్షణ తీసుకుంటూ కళాశాల నిర్వహించే ప్రాంగణ ఎంపికలకు హాజరవుతున్నా. ఇప్పటి వరకు ఏడు సంస్థలకు ఎంపికయ్యా. భవిష్యత్తులో సొంతంగా పరిశ్రమ ఏర్పాటు చేసి వీలైనంత మందికి ఉపాధి కల్పించాలన్నదే నా లక్ష్యం. - ఎన్.జ్ఞానసాయి సూర్యతేజ, ఛాంబర్స్ కళాశాల

లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం

మాట్లాడుతున్న న్యాయమూర్తి వాసంతి

నరసాపురం, న్యూస్‌టుడే: లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే కేసుల్లో ఇరువర్గాలకు సమన్యాయం జరుగుతుందని మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్, 10వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎ. వాసంతి పేర్కొన్నారు. వచ్చే నెల 14న నిర్వహించనున్న లోక్‌అదాలత్‌పై సోమవారం న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాజీ చేసుకునే వెసులుబాటు ఉన్న క్రిమినల్, సివిల్, మోటారు వాహన నష్టపరిహారం, చెక్కుబౌన్స్ తదితర కేసులను పరిష్కరించుకొనేలా కక్షిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇలాంటి కేసులకు సంబంధించిన బాధితులు సమాచారం కోసం తమ న్యాయవాదులు లేదా కోర్టు ఆవరణలో ఉన్న న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలన్నారు. సీనియర్ సివిల్‌జడ్జి జి.గంగరాజు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.రాజ్యలక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.విశ్వేశ్వరరావు, వి.సూర్యప్రకాశ్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

పాలకొల్లు తహసీల్దారుకు వినతి పత్రం ఇస్తున్న సభ్యులు

నిర్మాణ కార్మికులకు న్యాయం చేయండి

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు సంబంధించి పెండింగ్ క్లెయిములను పరిష్కరించి న్యాయం చేయాలంటూ పాలకొల్లులోని వెంకటేశ్వరా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రమాదాల్లో గాయపడిన, వైకల్యం బారిన పడిన కార్మికులకు సహాయ పథకాలను ప్రభుత్వం పునరుద్ధరించాలని కోరారు. సంక్షేమ బోర్డుకు జమవుతున్న మొత్తంలో ఒక శాతం సొమ్మును కార్మికులకు కేటాయించాలని కోరారు. దీనిపై పాలకొల్లు, యలమంచిలి, పోడూరు మండలాల తహసీల్దార్లకు వినతిపత్రాలు అందించారు.

సమస్యల పరిష్కారం కోరుతూ వినతి

నరసాపురం, న్యూస్‌టుడే: విద్యుత్తు మీటర్ల రీడింగ్ నమోదు సిబ్బంది తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఆ శాఖ ఈఈ కె.మధుకుమార్‌కు వినతిపత్రం అందించారు. నూతన గుత్తేదారు సంస్థ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వేతనాలు అందించేలా చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

విద్యార్థులకు ప్రత్యేక బస్సు

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట మండలం వల్లూరు పరిధి ఎంపీపాలెం విద్యార్థులు ఆచంట ఎంవీఆర్ జూనియర్ కళాశాల కేంద్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలు రాయాల్సి ఉంది. ఈ విద్యార్థుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసింది. ఉదయం 7.45 గంటలకు వల్లూరులోని ప్లస్ టూ పాఠశాల నుంచి బస్సు బయలుదేరుతుందని అధికారులు తెలిపారు.

కొనసాగిన సహకార ఉద్యోగుల సమ్మె

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: డిమాండ్ల పరిష్కారం కోరుతూ సహకార సంఘాల ఉద్యోగులు చేపట్టిన సమ్మె సోమవారం ఎనిమిదో రోజుకు చేరింది. పట్టణం, మొగల్తూరులలోని డీసీసీబీ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన శిబిరాల్లో మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. అనంతరం ప్రదర్శనగా రుస్తుంబాద వెళ్లి కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడుకు వినతి పత్రం అందించారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేయాలని కోరారు.

మొగల్తూరు ఎస్సై, సిబ్బంది బదిలీ

మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరు ఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్లను బదిలీ చేస్తూ సోమవారం ఎస్పీ అద్నాన్‌నయీం అస్మి ఆదేశాలు జారీ చేశారు. కాళ్ల మండలానికి చెందిన వ్యక్తి ద్విచక్ర వాహనం ఇటీవల పేరుపాలెంలో ప్రమాదానికి గురైంది. ఆ వాహనాన్ని యజమానికి ఇచ్చే క్రమంలో పోలీసుల తీరుపై ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఎస్సై వై.నాగలక్ష్మిని జిల్లా క్రైం రికార్డ్స్ బ్యూరోకు, కానిస్టేబుల్ రాంబాబును ఒకటో పట్టణం, రాజేశ్‌ను ఆకివీడు పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు డీఎస్పీ జి.శ్రీవేదఅరవింద 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

భూములకు నష్టపరిహారం చెల్లించాలి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: 216 జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా మొగల్తూరు మండలం కాళీపట్నంలో మా భూములకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించలేదని అక్కడ రైతులు వాపోయారు. రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ, నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడుతో కలిసి వారంతా సోమవారం కలెక్టర్ నాగరాణిని కలిసి వారి సమస్య విన్నవించుకున్నారు. నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కవురు ఆదినారాయణ, కొప్పినేని మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

వృథా.. ఆగదా!

పాలకొల్లు 31వ వార్డు పరిధి క్రిస్టియన్‌పేటలో జీడీఎం చర్చి సమీపాన పైపులైనుకు లీకేజీ ఏర్పడటంతో కొద్ది రోజులుగా వేల లీటర్ల తాగునీరు వృథాగా పోతోంది. లీకేజీ కారణంగా కుళాయిలకు పూర్తి స్థాయిలో నీరు రావడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఈ అంశంపై వాటర్ వర్క్స్ ఏఈ కృష్ణమూర్తి స్పందిస్తూ పట్టణంలో పైపులైన్ల మరమ్మతులు జరుగుతున్నాయని, త్వరలోనే సమస్య పరిష్కారమవుతుందని చెప్పారు. - న్యూస్‌టుడే, పాలకొల్లు మార్కెట్

మొండి గోడలే మిగిలాయి!

ఆచంటలో రుక్మిణి, సత్యభామ సమేత గోపాలస్వామి ఆలయ ముఖ మండపం గతంలో జీర్ణావస్థకు చేరింది. దీంతో కొన్నేళ్ల కిందట శ్లాబు తొలగించగా మళ్లీ నిర్మించలేదు. దీంతో ఆలయ ప్రాంగణంలో ఇలా మొండి గోడలు దర్శనమిస్తున్నాయి. ముఖ మండపం శ్లాబు, ఇతర నిర్మాణాలకు రూ.10 లక్షల వరకు ఖర్చవుతుందని అంచనా. ఈ అంశం ఈవో ఏవీ సత్యనారాయణ సందిస్తూ శ్లాబు నిర్మాణానికి స్థానిక దాతలు ముందుకు రావడంతో ఉన్నతాధికారుల అనుమతులు తీసుకున్నామన్నారు. త్వరలోనే పనులు ప్రారంభించే అవకాశం ఉందన్నారు. - న్యూస్‌టుడే, ఆచంట

ఆదమరిస్తే కాలువలోకే!

పెనుమంట్ర మండలం ఎస్ ఇల్లింద్రపర్రు గ్రామ శివారు దానమ్మ గుడి ప్రాంతంలో మలుపు వద్ద రహదారి గోస్తనీ-వేల్పూరు కాలువ వైపు కోతకు గురైంది. వాహనదారులు ఈ ప్రాంతంలో ఏమాత్రం ఆదమరిచినా నేరుగా కాలువలో పడిపోయే ప్రమాదం ఉంది. గతంలోనూ ఇక్కడ రహదారి అంచులు దిగబడిపోయి గుంతలు ఏర్పడటంతో తాత్కాలిక మరమ్మతులు చేసి వదిలేశారు. ఈ అంశంపై ఆర్‌అండ్‌బీ ఏఈ యశ్వంత్ స్పందిస్తూ రహదారి మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్‌టుడే, పెనుమంట్ర

కిసాన్‌మోర్చా జిల్లా కార్యదర్శిగా రామకృష్ణ

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలి మండలం గుంపర్రుకు చెందిన జడ్డు రామకృష్ణ భాజపా కిసాన్‌మోర్చా జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి నుంచి ఆయన సోమవారం నియామక పత్రం అందుకున్నారు. భాజపా నాయకులు ఉన్నమట్ల కబర్ధి, రావూరి సుధ, అల్లూరి పద్మవర్మ, యర్రంశెట్టి పద్మారావు తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు.

భాజపా జిల్లా కార్యవర్గ సభ్యుడిగా దుర్గాప్రసాద్

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: పాలకొల్లుకు చెందిన వేరుకొండ దుర్గాప్రసాద్ భాజపా జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ వివరాలను ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

సమస్య తెలుసుకుంటున్న ఆర్డీవో రాజు

నరసాపురం, న్యూస్‌టుడే: ప్రజలు అందించే అర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆర్డీవో దాసి రాజు అధికారులకు సూచించారు. నరసాపురం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజావినతుల పరిష్కార వేదిక'లో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 49 మంది మంది వినతులు అందించారని కార్యాలయ ఉద్యోగులు తెలిపారు. ఫైనాన్స్ సంస్థ రికవరీ ఏజెంట్లు దౌర్జన్యం చేస్తున్నారని రామన్నపాలేనికి చెందిన కనకదుర్గ పిర్యాదు చేశారు. పలువురు సంక్షేమ పింఛన్ల మంజూరు, భూ సర్వే తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీలు అందించారు.

బాలుడి చికిత్సకు ఆర్థిక సాయం

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: అనారోగ్యానికి గురైన మూడో తరగతి విద్యార్థి చికిత్స నిమిత్తం సోమవారం స్థానిక సొసైటీ డైరెక్టర్ వేంద్ర మురళి, ఆయన కుమారుడు పూర్ణచంద్రశేఖర్ రూ.55 వేల ఆర్థిక సాయం అందించారు. దీనికి సంబంధించిన చెక్కును ఆ బాలుడు చదువుతున్న భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ ఎన్‌వీ అప్పారావుకు అందజేశారు.

ఉపాధి హామీ పథకం పేరు మార్పు తగదు

పోడూరు, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును యథావిధిగా కొనసాగించాలని సీపీఎం నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం తహసీల్దారు సయ్యద్ మౌలానా ఫాజిల్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు పిల్లి ప్రసాద్, ఎం.మోజెస్, బూరాబత్తుల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పేదల వైద్యానికి ప్రాధాన్యం: మంత్రి

చెక్కులు పంపిణీ చేస్తున్న రామానాయుడు

పాలకొల్లు, న్యూస్‌టుడే: పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. 111 మంది లబ్ధిదారులకు రూ.86 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను ఆయన తన కార్యాలయంలో ఆదివారం రాత్రి పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, నాయకులు గండేటి వెంకటేశ్వర్లు, పెెచ్చెటి బాబు, మీసాల రామచంద్రరావు, ముప్పిరి సత్యనారాయణ పాల్గొన్నారు.

సాంకేతిక నైపుణ్యంతో ఉజ్వల భవిత.. పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థులు సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకొంటే ఉజ్వల భవిత సొంతమవుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు మండలం ఉల్లంపర్రు మాంటిస్సోరీస్ పాఠశాలలో విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు నమూనాల పవర్‌పాయింట్ ప్రదర్శన ఆదివారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు బీఆర్ఎంవీఎం ఉన్నత పాఠశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ థింకింగ్ డేను ఘనంగా నిర్వహించారు. సమగ్ర శిక్షా జిల్లా ఏపీసీ శ్యామ్‌సుందర్ పాల్గొని స్కౌటింగ్ ద్వారా చేసే సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలని వివరించారు. అనంతరం విద్యార్థులకు దేశభక్తి గీతాలు, సేవా కార్యక్రమాలపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

సమస్యలు పరిష్కరించాలంటూ రిలే దీక్షలు

పెనుమంట్ర: శిబిరంలో అంగన్‌వాడీ సిబ్బంది

పెనుమంట్ర, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రాజారామ్మోహన రాయ్ డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ సిబ్బంది చేపట్టిన రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని ఆయన సోమవారం సందర్శించి మాట్లాడారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, 164 సూపర్‌వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. మెనూ ఛార్జీలు పెంచి, సిబ్బందికి సంక్షేమ పథకాలను వర్తింపచేయాలని కోరారు. మార్చి 2న విజయవాడలో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ సిబ్బంది దీక్షా శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ నినాదాలు చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు తెలగంశెట్టి సత్యనారాయణ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు చేయూత

వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సిద్ధాంతంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో నాలుగు కుటుంబాలు ఆశ్రయం కోల్పోయాయి. సోమవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యుడు సూర్య ప్రకాశ్ బాధితులకు రగ్గులు, వంట సామగ్రి అందజేశారు. గ్రామస్థులు ముందుకు వచ్చి బియ్యం, దుస్తులు అందించారు. సీపీఎం మండల కార్యదర్శి కప్పల రత్నరాజు, కేవీపీఎస్ నాయకులు పాల్గొన్నారు.

25న ఛాంబర్స్ కళాశాలలో ఉద్యోగమేళా

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లు ఛాంబర్స్ కళాశాలలో ఈనెల 25న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ఛైర్మన్ కేవీఆర్ నరసింహారావు తెలిపారు. ప్రైవేటు సంస్థలో కొలువుల భర్తీకి ముఖాముఖీలు జరుగుతాయన్నారు. ఏదైనా డిగ్రీ, ఆపై చదివినవారు అర్హులని తెలిపారు. ఎంపికైనవారికి ప్రారంభ జీతం నెలకు రూ. 18 వేల వరకు ఉంటుందని తెలిపారు.

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని వాసవీ పెనుగొండ ఏఎంసీ ఛైర్మన్ బడేటి వీరబ్రహ్మం పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ఏఎంసీ సాధారణ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాడి రైతులకు మేలు చేసేలా పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. పుంత రహదారుల అభివృద్ధికి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామన్నారు. అనంతరం మార్కెట్ యార్డులో పనిచేసే హమాలీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు.

వాహనం అదుపుతప్పి యువకుడి మృతి

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం అదుపుతప్పిన ఘటనలో ఓ యువకుడు మృతి చెందారు. పట్టణ ఎస్సై ఎస్ఎన్ ముత్యాలరావు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణ పరిధి ఆదర్శనగర్‌కు చెందిన శ్రీశైలపు హరి కనకసాయి(31) ఆదివారం అర్ధరాత్రి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తూ స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద అదుపుతప్పి పక్కనే ఉన్న గుంతలో పడిపోయారు. స్థానికులు గమనించి 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. అంబులెన్స్ సిబ్బంది వచ్చి అప్పటికే అతడు చనిపోయినట్లు గుర్తించి పోలీసులకు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఆటో చోదకుడిపై కేసు

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట పరిధి మానేవారిపాలెం వద్ద నిర్లక్ష్యంగా ఆటో నడిపి ప్రమాదానికి కారణమైన చోదకుడిపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె. వెంకటరమణ తెలిపారు. వంకతాళ్లచెరువుకు చెందిన కొండేటి సత్యనారాయణ మోటారు సైకిల్‌పై ఇంటికి వెళ్తుండగా ఆటో ఢీకొట్టినట్లు వివరించారు. బాధితుడు పాలకొల్లు ఆసుపత్రిలో చికిత్స పొందారని తెలిపారు.

పోలీసుల అదుపులో లారీ డ్రైవరు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు సమీపాన పెదగరువు వద్ద ఆదివారం జరిగిన రహదారి ప్రమాదంలో అమలాపురానికి చెందిన యువకుడు బి. ప్రభుకుమార్(32) మృతి చెందారు. ఈ ప్రమాదానికి కారణమైన లారీ చోదకుడిని సోమవారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై జి.పృథ్వీ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని సోమవారం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

ఆలయ భూమిని చెరువులో కలిపేయడంపై ఫిర్యాదు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: కొప్పర్రులో సీతారామస్వామి దేవస్థానానికి చెందిన 4.44 ఎకరాల భూమిని ఓ వ్యక్తి పక్కనే ఉన్న ఆక్వా చెరువులో కలిపేశారంటూ కలెక్టర్ చదలవాడ నాగరాణికి సోమవారం ఫిర్యాదు చేసినట్లు దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ ఛైర్మన్ యాదంరెడ్డి సూరిబాబు తెలిపారు. కౌలు నిబంధనలకు విరుద్ధంగా భూమిని చెరువులో కలిపేయడంపై ఆలయ ఈవోను ప్రశ్నించగా హడావుడిగా కౌలు సొమ్మును ఆలయానికి జమ చేసి.. కౌలుదారుడికి మేలు చేసేలా గత నెల 30న లీజు ప్రకటన ఇచ్చారన్నారు. దీనిపై ఈ నెల 2న ఆర్డీవోకు ఫిర్యాదు చేశామన్నారు. ఈ అంశంపై విచారణ జరిపి శాఖాపరంగా చర్యలు తీసుకుంటామని దేవాదాయ శాఖ (భీమవరం) సహాయ కమిషనర్ వి.హరి సూర్యప్రకాశ్ తెలిపారు.

అదనపు కట్నం కోసం వేధింపులు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: అదనపు కట్నం కోసం భర్త, అతడి కుటుంబ సభ్యులు వేధిస్తున్నారంటూ పట్టణానికి చెందిన మహ్మద్ రహీనా ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ఆమె భర్త మహ్మద్ షబ్బీర్, అతడి తల్లిదండ్రులు, సోదరిపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

దస్తావేజులు పోయినవి

యిందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నేను అనగా సత్తి రామసీత W/o. సుబ్బిరెడ్డి (లేటు) నాకు సంబంధించిన అత్తిలి సబ్‌రిజిస్ట్రారు పరిధిలో రి.నెం. 3390/2004గా రిజిష్టరు అయిన ఒరిజినల్ ఇంటి దస్తావేజులు నేను జుత్తిగ మా ఇంటి వద్ద నుండి జిరాక్స్ కొరకు పెనుమంట్ర బైక్‌పై వెళ్తుండగా మార్గ మధ్యలో పడిపోయినవి. వెతికిననూ దొరకలేదు. కావున దొరికిన వారు దయచేసి ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

సత్తి రామసీత W/o. సుబ్బిరెడ్డి (లేటు)
D.No: 2-11/2 జుత్తిగ గ్రామం, పెనుమంట్ర మండలం
ప॥గో॥జిల్లా, సెల్: 91331 98875

ప్రకటన

హైదరాబాద్, అమీర్‌పేట, దరమకరము రోడ్డు వాస్తవ్యులైన Cherukuri Subbaraju, S/o. Late Satyanarayana Raju గారికి Partition Deeds No. 743/2020 మరియు 7028/2015 Registered at SRO - Tanuku రీత్యా వచ్చినటువంటి R.S.No. 252, 253, 275, 3, 5, 18, 10 పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు మండలం, పూలపల్లి గ్రామం ఏరియాలోని ఆస్తులు వారి కుమారుడైన Cherukuri Naga Santhosh Varun Varma గారికి Un-Regd. will వ్రాసి ఉన్నారు.

సదరు Willను ఆధారం చేసుకొని నా క్లయింట్ బ్యాంకు అయిన SBI, SME Branch, Bhimavaram వారు Cherukuri Naga Santhosh Varun Varma గారికి లోన్ ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.

సదరు వీలునామా మీద ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల 7 రోజులలో మమ్ములను సంప్రదించవలెనని ఇందుమూలంగా యావన్మందికీ తెలియపరచడమైనది.

Sd/- PALA LAKSHMI, Advocate,
Bhimavaram, Cell: 91827 43553

(c) eenadu

బస్సు ఆపడమే పరీక్ష

తొలి రోజే ఇంటర్ విద్యార్థులకు ప్రయాణ కష్టాలు

తణుకు, న్యూస్‌టుడే: ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించేదిలేదని ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఇలాంటి తరుణంలో బాధ్యతగా వ్యవహరించాల్సిన ప్రజా రవాణా వ్యవస్థ అలసత్వం ప్రదర్శిస్తుండడం విమర్శలకు తావిస్తోంది. ఓ బస్సు డ్రైవర్ నిర్వాకంతో ఇంటర్ విద్యార్థులు పరీక్ష రాసేందుకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి తొలి రోజే ఎదురైంది. సోమవారం నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో తణుకు నుంచి ఏలూరు వెళ్లిన మొదటి బస్సు తిరిగి తణుకు వచ్చే క్రమంలో చేబ్రోలు, నారాయణపురం, ఉంగుటూరు స్టాపుల వద్ద విద్యార్థులు నిరీక్షిస్తున్నా ఆపలేదు. దీంతో ఆటోలు, తదితర వాహనాలను ఆశ్రయించి అవస్థలు పడుతూ పరీక్ష కేంద్రానికి చేరుకోవాల్సి వచ్చిందని వారంతా ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల సమయంలో స్టాప్‌ల వద్దేకాకుండా విద్యార్థులు ఎక్కడ ఆపినా బస్సు ఆపేలా చర్యలు తీసుకోవాలని.. విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు కేటాయించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. దీనిపై తణుకు డిపో మేనేజర్ సుధారాణి వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా పరీక్షల సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా బస్సులు ఆపాలని డ్రైవర్లకు సూచించాం. బస్సు నంబరు చెబితే వారిపై చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

ఉజ్వల గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

లబ్ధిదారుల గ్యాస్ కనెక్షన్ అందజేస్తున్న కూటమి నాయకులు, అధికారులు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్లను సోమవారం అత్తిలి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శామ్యూల్, ఎంపీపీ మక్కా సూర్యనారాయణ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అత్తిలి మండలంలో సోమవారం 257 ఉచిత ఉజ్వల 2.0 గ్యాస్ కనెక్షన్లు అందజేసినట్లు అత్తిలి హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు తెలిపారు. కూటమి నాయకులు ఆనాల ఆదినారాయణ, పూతినీడి శ్రీనివాసు, కొరిపల్లి ప్రసాద్, కొనకళ్ల కాంతారావు, మామిడిశెట్టి నాగబాబు పాల్గొన్నారు.

ప్రశ్న: మా ఇంటి పక్కన ఖాళీ స్థలంలో చెత్త, చనిపోయిన పందులను పడేస్తున్నారు. **- కె.ప్రియదర్శిని, 21వ వార్డు**

సమాధానం: సిబ్బందిని పంపించి చెత్తతో పాటు పందుల కళేబరాలను తొలగింపజేస్తాం.

నిట్ కళాశాల నుంచి మురుగు వస్తోంది. దోమలతో ఎదుర్కొంటున్న ఇబ్బందులు వర్ణనాతీతం. చెత్తను ఇక్కడికి తీసుకొచ్చి నిప్పు పెడుతున్నారు. **- వి.వేణుగోపాల్, రూపానగర్**

మురుగు రాకుండా నివారిస్తాం. వెంటనే చెత్త తొలగించి దోమల నివారణకు చర్యలు చేపడతాం.

మా ప్రాంతంలో రహదారి తవ్వేసి డ్రెయిన్ నిర్మించారు. తవ్విన రోడ్డును అలాగే వదిలేశారు. **- సీహెచ్.కమల్‌రాజు, 33వ వార్డు**

పరిశీలించి రోడ్డును నిర్మిస్తాం.

మా ప్రాంతంలో రోడ్డు, డ్రెయిన్ నిర్మించలేదు. దోమల బెడద తీవ్రంగా ఉంది. **- జి.చిరంజీవి, 31వ వార్డు**

మున్సిపాలిటీకి నిధులు వచ్చిన వెంటనే రోడ్డు, డ్రెయిన్ నిర్మిస్తాం. దోమల నివారణకు మందు పిచికారీ చేయిస్తాం.

శ్రద్ధగా విన్నారు.. పరిష్కరిస్తామన్నారు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే

సాయంత్రం వేళ ఇంటి ముందు అరబయట కాసేపు సేదతీరుదామంటే దోమలు కుదురుగా కూర్చోనీయడం లేదు. ఎప్పటికప్పుడు పూడిక తీయక డ్రెయిన్లలో మురుగు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. తాడేపల్లిగూడెం పట్టణంలో కొన్ని ప్రాంతాల్లోని ఈ పరిస్థితులపై పుర ప్రజలు మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు వద్ద ఏకరవు పెట్టారు. 'ఈనాడు-మీతోడు' ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమంలో పలువురు ఫోన్‌చేసి సమస్యలు విన్నవించారు. కమిషనర్ ఏసుబాబు వాటన్నింటినీ శ్రద్ధగా విని సమాధానాలిచ్చారు. ఆయా సమస్యలు వెంటనే పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు అడిగిన ప్రశ్నలు.. కమిషనర్ ఇచ్చిన సమాధానాలు ఇలా ఉన్నాయి.

ఫోన్‌లో సమస్యలు వింటూ నమోదు చేసుకుంటున్న కమిషనర్ ఏసుబాబు

మా ఏరియాలో మురుగు ముందుకెళ్లడం లేదు. దోమలు, పందుల బెడద తీవ్రంగా ఉంది. **- బి.తులసి ఇందిర, 22వ వార్డు**

డ్రెయినేజీ సమస్య పరిష్కరించి పందుల సంచారం అరికడతాం. దోమల నిర్మూలనకు మందులు పిచికారీ చేయిస్తాం.

ప్రైవేటు స్థలాల్లో మొక్కలు పెరిగి దోమలు, కుక్కల బెడద ఎక్కువగా ఉంది. **- కె.గోపి, 35వ వార్డు**

స్థల యజమానులకు నోటీసులు జారీ చేస్తాం. కుక్కలను పట్టుకొని దూరంగా తరలిస్తాం.

కృష్ణుడి చెరువు ప్రాంతంలో డ్రెయినేజీ సమస్య తీవ్రంగా ఉంది. మంచి నీరు ఎక్కువ సేపు రావడం లేదు. కృష్ణుడి చెరువు వాకింగ్ ట్రాక్‌లో విద్యుత్తు దీపాల కాంతి సరిపోవడం లేదు. ఎక్కువ కాంతినిచ్చే దీపాలు అమర్చాలి. **-వి.కామేశ్వరరావు, కృష్ణుడి చెరువు ఏరియా**

డ్రెయినేజీ సమస్య పరిష్కరిస్తాం. విద్యుత్తు దీపాలు మార్పిస్తాం. నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటాం.

విపత్తుల్ని సమర్థంగా ఎదుర్కొంటున్న ప్రభుత్వం

తణుకు, న్యూస్‌టుడే: విపత్తుల శాఖ ద్వారా ప్రత్యేక నిధులు కేటాయించి అత్యవసర సమయాల్లో వినియోగించుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ కోరారు. గత ఏడాది మొంథా తుపాను పరిస్థితులను రాష్ట్ర ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కొందని గుర్తు చేశారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. గత ఏడాది మొంథా తుపాను హెచ్చరికల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో స్పందించిన తీరుపై రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేశారన్నారు. సాంకేతికతను వినియోగించుకొని తుపాను కదులుతున్న తీరును గమనించి ఎప్పటికప్పుడు ఎమ్మెల్యేలు, అధికారులను అప్రమత్తంగా చేశారన్నారు. ముఖ్యంగా పశ్చిమగోదావరి జిల్లాలో దాదాపు 8వేల హెక్టార్లలో పంట నష్టం ఏర్పడి దాదాపు 20వేల మంది రైతులు నష్టపోగా సుమారు రూ.20కోట్ల మేర ఇన్‌పుట్ రాయితీ అందించి రైతులను ఆదుకున్నామన్నారు. విపత్తుల సమయంలో ప్రజలను ఆదుకునేందుకు బడ్జెట్లో కేటాయించడం అభినందనీయమన్నారు.

వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయం

విగ్రహానికి పూలమాల వేస్తున్న రాధాకృష్ణ

తణుకు, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే దివంగత చిట్టూరి వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. వెంకటేశ్వరరావు వర్ధంతి సందర్భంగా తణుకు లయన్స్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని రాధాకృష్ణ సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు. రాజకీయం, సేవ, వ్యవసాయ రంగాలకు ఆయన చేసిన సేవలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు. ఆదర్శమైన జీవితం గడిపిన వెంకటేశ్వరరావు సేవలను ముందుకు తీసుకెళ్లేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. తణుకులో ఏదైనా పార్కును అభివృద్ధి చేసేందుకు లయన్స్ క్లబ్ సభ్యులు ముందుకొస్తే వెంకటేశ్వరరావు పేరు పెట్టేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. క్లబ్ సభ్యులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తణుకు, న్యూస్‌టుడే: లయన్స్‌క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన చిట్టూరి వెంకటేశ్వరరావు విగ్రహావిష్కరణలో ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ పాల్గొని నివాళులు అర్పించారు. క్లబ్ మాజీ గవర్నర్లు దామెర్ల రంగారావు, మాదిరెడ్డి బాపూజీ రావ్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ వంక రాజకుమారి, క్లబ్ అధ్యక్షులు పాల్గొన్నారు.

విభాగినులపై రంగుల హరివిల్లు

సుందరీకరణలో భాగంగా తాడేపల్లిగూడెంలోని రహదారుల మధ్యలోని విభాగినులకు రంగులు వేశారు. ఇన్నాళ్లు అధ్వానంగా మారిన పట్టణ రహదారులను బాగు చేయడంతో పాటు విభాగినులను రంగులతో సుందరీకరించడంతో కొత్తకళ సంతరించుకుంది. **- ఈనాడు, తాడేపల్లిగూడెం**

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: కార్మికులకు సంబంధించి పెండింగులో ఉన్న 42 వేల క్లెయిమ్‌లను సత్వరం పరిష్కరించాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సోమవారం శాసనసభలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మరణించిన, ఇతర సమస్యలున్న కార్మికుల కుటుంబాల క్లెయిమ్‌ల గురించి ప్రస్తావించారు. భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు రావాల్సిన క్లెయిమ్‌లు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. భవన నిర్మాణ సెస్ ఒక శాతం చొప్పున సంబంధిత సంస్థలో రూ.1,200 కోట్లు నిల్వ ఉందన్నారు. గత వైకాపా ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులను విస్మరించి వారికి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ప్రస్తుతం క్లెయిమ్‌లకు రూ.111 కోట్లు చెల్లిస్తే సరిపోతుందని తెలిపారు.

చేయి చేయి కలిపితేనే అభివృద్ధి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: అధికారులు, ప్రజలు చేయి చేయి కలిపితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ అధికారులిచ్చిన సూచనల ప్రకారం ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను రోడ్లపై, ఖాళీ స్థలాల్లో వేయకుండా మున్సిపల్ సిబ్బందికి అందించాలన్నారు. ఈ సందర్భంగా అర్జీలు స్వీకరించారు. వాటిలో ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించినవి నాలుగు, ప్రజారోగ్యానికి సంబంధించినవి మూడు ఉన్నాయని చెప్పారు. ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. మున్సిపల్ ఇంజినీరు వెంకటరమణ, మేనేజర్ రవి సుధాకర్, ఏసీపీ జి.సీతారాం, రెవెన్యూ అధికారి ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ క్లెయిమ్‌లు వెంటనే చెల్లించాలి

తహసీల్దార్ రాజేశ్వరికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఆరేళ్లుగా పెండింగులో ఉన్న క్లెయిమ్‌ల సొమ్ము వెంటనే లబ్ధిదారులకు చెల్లించాలని కోరుతూ భవన నిర్మాణ కార్మికులు సోమవారం తాడేపల్లిగూడెంలో భారీ ధర్నా నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా భవన నిర్మాణ కార్మికుల సంఘం గౌరవాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని, సంక్షేమ బోర్డును క్రియాశీలకంగా పనిచేయించాలని కోరారు. ఓసూరి వీర్రాజు, పడాల శ్రీనివాస్, పోలిరాతి ఆదినారాయణ, కళింగ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే వరలక్ష్మికి నివాళి

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కొబ్బరితోట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మాజీ ఎమ్మెల్యే ఈలి వరలక్ష్మి సంస్మరణ సభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి చిత్రపటానికి పలువురు ప్రముఖులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు, మాజీ ఎమ్మెల్యేలు ఈలి నాని, పసల కనకసుందరరావు, డీసీసీబీ మాజీ ఛైర్మన్ కరాటం రాంబాబు, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్, భాజపా రాష్ట్ర కార్యదర్శి బోగిరెడ్డి ఆదిలక్ష్మి, నియోజకవర్గ భాజపా బాధ్యుడు ఈతకోట తాతాజీ, తెదేపా నాయకులు గొర్రెల శ్రీధర్, దాసరి అప్పన్న, కిలపర్తి వెంకట్రావు, పాతూరి రాంప్రసాద్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రన్నాయుడి సేవలు మరువలేనివి

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: కేంద్ర మాజీ మంత్రి దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు తెదేపాకి, ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని వక్తలు కొనియాడారు. రాష్ట్ర తెదేపా ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్ ఆధ్వర్యంలో పోలీస్ ఐలాండ్ కూడలిలో సోమవారం నిర్వహించిన ఎర్రన్నాయుడి జయంతిలో వారు మాట్లాడారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పడాల వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ భాజపా బాధ్యుడు ఈతకోట తాతాజీ, కూటమి నాయకులు పట్నాల రాంపడు, వర్తనపల్లి కాశీ, పుల్లా బాబి, పాతూరి రాంప్రసాద్ చౌదరి, దాట్ల జగన్నాథరాజు, పోతుల అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

వైద్యుడిలా మారి రోగికి కుట్లేసిన సెక్యూరిటీ గార్డ్ తొలగింపు

సత్యవతినగర్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకున్న రోగికి కుట్లు వేసిన సెక్యూరిటీ గార్డ్ నాగరాజును తొలగించామని ఆసుపత్రి సూపరింటెండెంట్ విజయలక్ష్మి సోమవారం తెలిపారు. ఇటీవల ఓ రోగికి శస్త్ర చికిత్స అనంతరం కుట్లు వేయాలని సహాయ వైద్యుడికి వైద్యులు సూచించారు. సహాయ వైద్యుడికి బదులుగా నాగరాజు రోగికి కుట్లు వేసిన విషయం తన దృష్టికి వచ్చిందని.. దీనిపై విచారణ చేయగా రుజువు కావడంతో డీఎంహెచ్‌వో సూర్యనారాయణకు ఫిర్యాదు చేశామని విజయలక్ష్మి తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు నాగరాజుని విధుల నుంచి తొలగించామన్నారు.

జాతీయ స్థాయి పాటల పోటీల్లో ప్రతిభ

రాజుకు నగదు బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు

తణుకు, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి తెలుగు సినిమా పాటల పోటీల్లో ద్వితీయ స్థానం సాధించానని తణుకు పట్టణానికి చెందిన ఆకుమర్తి రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చైతన్య కళా ప్రవంతి వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో నిర్వహించిన పోటీల్లో మనసు మమత సినిమాలో 'రానిక నీ కోసం సఖీ' పాటకు ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో 56 మంది పాల్గొన్నారని.. న్యాయనిర్ణేతలుగా పిడుగురాళ్లకు చెందిన విశ్వేశ్వరరావు, ఆకివీడుకు చెందిన యస్.కోటేశ్వరరావు వ్యవహరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజును చైతన్య కళా ప్రవంతి అధ్యక్షుడు లయన్ కమతం శ్రీనివాసరావు, కార్యదర్శి గుండవరపు అమరనాథ్, పలువురు ప్రముఖులు అభినందించారు.

ఇళ్లపై యమపాశాలు

ఇది ఇరగవరం మండలం రాపాక పేదల కాలనీలోని ఇల్లు. ఇంటిని తాకుతూ విద్యుత్తు తీగలు వెళ్లడంతో యజమానురాలు ఆదిలక్ష్మి లైన్‌మెన్‌కు చెప్పినా ఏం కాదులే అని చెప్పి వదిలేశారు. దీంతో ఇంటిపైకి వెళ్లాలన్నా, గోడలు తాకాలన్నా భయమేస్తోందని ఆ కుటుంబ సభ్యులు వాపోతున్నారు.

తణుకు, న్యూస్‌టుడే: విద్యుత్తు సరఫరా కోసం ఏర్పాటు చేసిన తీగలు కొన్ని చోట్ల యమపాశాలుగా మారి ప్రజల ప్రాణాలు బలితీసుకుంటున్నాయి. అధికారులు భద్రతా ప్రమాణాలు పాటించకపోవడంతో ప్రమాదాలకు కారణమవుతున్నాయి. తణుకు నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్తు తీగలు భవనాలను తాకుతూ, చేతికందే ఎత్తులో ఉన్నాయి. ప్రధానంగా పేదల కాలనీలు, రాజీవ్, ఇందిరమ్మ కాలనీల్లో పలు చోట్ల తీగలు ఇళ్ల మీదుగా చేతికందే ఎత్తులో ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియక ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు.

పట్టించుకోని అధికారులు.. విద్యుత్తు లైన్లు ఏర్పాటు చేసే సమయంలోనే వాటిని గృహాలకు తగలకుండా, నిర్దిష్టమైన ఎత్తులో ఏర్పాటు చేయాలి. ఈ పనులను విద్యుత్తు శాఖ అధికారులు దగ్గర ఉండి పర్యవేక్షించాలి. వారు పట్టించుకోకపోవడంతో గుత్తేదారులు ఇష్టానుసారంగా వేసి వెళ్లిపోవడంతో నేడు స్థానికులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. స్థానికులు అధికారులకు చెబుతున్నా చూద్దాం, చేద్దాం అంటూ కాలయాపన చేస్తున్నారు తప్ప పట్టించుకోవడం లేదు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు స్థానికులు ప్రశ్నిస్తే మాత్రం మాకు రాతపూర్వకంగా ఫిర్యాదులు రాలేదంటూ తప్పించుకుంటున్నారు.

పైడిపర్రు జగనన్న కాలనీలో ఈ ఇంటిపై చేతికందేలా విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి

చర్యలు శూన్యం.. విద్యుత్తు తీగలు తగిలి ప్రాణాలు కోల్పోతున్నా అధికారుల్లో చలనం ఉండడం లేదు. ఇటీవల కాలంలో ఇరగవరం మండలంలో ఓ యువకుడు విద్యుత్తు తీగలు తాకి ప్రాణాలు కోల్పోయిన ఘటన స్థానికులను కలచివేసింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దీంతో విద్యుత్తు శాఖ అధికారుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

దరఖాస్తు చేసుకుంటే స్తంభాలు మారుస్తాం.. కొన్ని చోట్ల ఇళ్లకు తీగలు తాకకుండా యాంగ్యులర్స్ అమర్చుతున్నాం. ఇంకా ఇబ్బందిగా ఉన్న ప్రాంతాల్లో ఎవరైనా మీ సేవా ద్వారా దరఖాస్తు చేసుకొని స్తంభం మార్పునకు అయ్యే ఖర్చులు భరిస్తే తక్షణమే చర్యలు తీసుకుంటాం. **- బొడపాటి దివాకర్, ఏడీఈ**

చెత్త సేకరణకు ట్రాక్టర్ కొనుగోలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి పంచాయతీలో చెత్త సేకరణ కోసం నూతన ట్రాక్టర్ కొనుగోలు చేశారు. సోమవారం ఉదయం సర్పంచి గంటా విజేత నాగరాజు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యదర్శి బాస్కర్, డీసీ ఛైర్మన్ నల్లూరి సురేష్, ఉప సర్పంచి మద్దాల శ్రీనివాస్, ఎంపీపీ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **VEERAVALLI GANGA BHAVNI** (New Name) previously called as **VEERAVALI BHAVNI** (Old Name), aged 39 Years, W/o **VEERAVALLI GOVINDA RAJU** resident of D.No:873, Iragavaram Village & Mandal, West Godavari District and State of Andhrapradesh, I Have changed my name as **VEERAVALI BHAVNI** (Old Name) Hereafter my name is known as **VEERAVALLI GANGA BHAVNI** (NEW NAME), Today onwards Use my New Name for all further Transactions Cell 9346496939.

CHANGE OF NAME

I, **VEERAVALLI GOVINDA RAJU** (New Name) previously called as **VEERAVALI GOVINDA RAJU** (Old Name), aged 39 Years, S/o **PADDAYYA** resident of D.No:8-73, Iragavaram Village & Mandal, West Godavri District and State of Andhrapradesh, I Have changed my name as **VEERAVALI GOVINDA RAJU** (Old Name) Hereafter my name is known as **VEERAVALLI GOVINDA RAJU** (New Name), Today onwards Use my New Name for all further Transactions Cell 9346496939.

యువకుడి అదృశ్యంపై కేసు

పెంటపాడు, న్యూస్‌టుడే : వల్లూరుపల్లికి చెందిన దంగేటి చంద్రశేఖర్ ఉద్యోగ రీత్యా హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నాడు. కొద్ది రోజులు సెలవు పెట్టి 2024 డిసెంబర్‌లో వల్లూరుపల్లి వచ్చాడు. సెలవులు ముగిసిన తర్వాత తిరిగి హైదరాబాద్ వెళ్లి ఇంతవరకూ రాలేదని అతడి తండ్రి వెంకటరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్సై చినస్వామి తెలిపారు.

మోకాళ్లపై నిరసన తెలుపుతున్న ఉద్యోగులు, నాయకులు

ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోంది

తణుకు, న్యూస్‌టుడే: సహకార సంఘ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మొండిగా వ్యవహరించడాన్ని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.రాజారామ్మోహన్‌రాయ్ తీవ్రంగా విమర్శించారు. ఉద్యోగులు చేపట్టిన సమ్మె సోమవారం 8వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మోకాళ్లపై నిరసన తెలిపారు. రాజారామ్మోహన్‌రాయ్, సంఘం కార్యదర్శి సీహెచ్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎనిమిది రోజులుగా నిరవధిక సమ్మె చేపడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు.

హనుమంతరావుకు స్వర్ణ కంకణ ధారణ

బోడపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పెంటపాడు మండలం బోడపాడులో ప్రముఖ మృదంగ విద్వాంసుడు సరస్వతుల హనుమంతరావుకు స్వర్ణ కంకణ ధారణ సోమవారం నిర్వహించారు. గ్రామానికి చెందిన బాల మురళి భక్త సమాజం, వెంకటేశ్వర మహిళా భక్త సమాజం సభ్యులు సంయుక్తంగా స్వర్ణ కంకణాన్ని బహూకరించారు. అన్నమయ్య పద సుధ గాయకులు దాసి కాశీ విశ్వనాథం, ఉభయ గోదావరి జిల్లాల భక్త సమాజ నిర్వాహకులు, గురువులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకుంటే ఆందోళనలు ఉద్ధృతం

నిరసనలో అంగన్‌వాడీ కార్యకర్తలు

తణుకు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ.ప్రతాప్ హెచ్చరించారు. సోమవారం స్థానిక కోర్టు సమీపంలో నిర్వహించిన రిలే దీక్షలను సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.రాజారామ్మోహన్‌రాయ్ ప్రారంభించారు. సీఐటీయూ శ్రామిక మహిళా జిల్లా నాయకులు ఎ.అజయకుమారి, అంగన్‌వాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు బి.వసంత కుమారి, కార్యదర్శి ఎం.మధుశీలా, సీఐటీయూ జిల్లా నాయకుడు కామన మునిస్వామి మాట్లాడారు.

తణుకు, న్యూస్‌టుడే: తణుకు తహసీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలకు ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ సోమవారం సంఘీభావం తెలిపారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.

పెంటపాడులో నినాదాలు చేస్తూ..

కనీసం వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

పెంటపాడు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల జిల్లా అధ్యక్షురాలు కె.ఝాన్సీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. పెంటపాడు మండలం ప్రత్తిపాడులోని అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యాలయం వద్ద సోమవారం నిరాహార దీక్ష చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సిరపురపు రంగారావు మాట్లాడుతూ ధరలు పెంచడానికి ఉన్న శ్రద్ధ వేతనాలు పెంచడానికి లేకపోవడం విచారకరమన్నారు. ఆర్.అనురాధ, వరలక్ష్మి, మీనా కుమారి, నాగమణి పాల్గొన్నారు.

మందుల దుకాణాల్లో తనిఖీలు


రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

తణుకు, న్యూస్‌టుడే: తణుకులోని మందుల దుకాణాల్లో ఔషధ నియంత్రణ శాఖ అధికారులు సోమవారం తనిఖీలు చేశారు. ఇటీవల కాలంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో మందుల దుకాణాల్లో కొనసాగుతున్న అవకతవకలపై స్పందించిన ఉన్నతాధికారులు జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో దాడులు నిర్వహించారు. రాజమహేంద్రవరం, అమలాపురం డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు కల్యాణి, శ్రీనివాస్ తణుకులో 10 దుకాణాలపై దాడులు నిర్వహించగా 9 దుకాణాల్లో నిబంధనలు ఉల్లంఘించినట్లు తెలిపారు. బిల్లు లేకుండా నిషేధిత మందులను పొరుగు రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకొని విక్రయించడంతోపాటు ఫార్మసిస్టులు లేకపోవడం, చీటీ లేకుండా మందులు విక్రయించడం, కొనుగోలు, విక్రయాల బిల్లులు లేకపోవడాన్ని గుర్తించారు. పలు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి షష్ఠి పూజలు

ఇరగవరం, న్యూస్‌టుడే: సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మాస షష్ఠి సందర్భంగా రేలంగిలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. పాలు, పండ్ల రసాలతో స్వామిని అభిషేకించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

రేలంగిలో అన్నసమారాధన

ఇరగవరం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని రేలంగి తాటకేశ్వరస్వామి ఆలయంలో ట్రస్ట్‌బోర్డు ఆధ్వర్యంలో సోమవారం అన్నసమారాధన చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకుని, అన్నప్రసాదం స్వీకరించారు. ఈవో కొమ్మిరెడ్డి సూర్యనారాయణ, కమిటీ సభ్యులు సేవలందించారు.

బంగారు ధనుస్సుతో గ్రామోత్సవం


బంగారు ధనుస్సుతో సతీష్ తదితరులు

పెంటపాడు, కె.పెంటపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పెంటపాడు మండలం కె.పెంటపాడులో అయోధ్య రాముడి స్వర్ణ ధనుస్సు, రామపాదుకలను చల్లా శ్రీనివాసరావు నేతృత్వంలో గ్రామదేవత పెంట్లమ్మ ఆలయానికి సోమవారం తీసుకొచ్చారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గంధం సతీష్ ఆధ్వర్యంలో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం పెంటపాడులోని రామాలయంలో భక్తుల దర్శనార్థం స్వర్ణ ధనుస్సు, రామపాదుకలు ఉంచారు. నాయకులు పేరిచర్ల మురళీకృష్ణ, పంతం శేఖర్, కాకి చిన్ని, నరాలశెట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వీరేశ్వరస్వామికి విశేష అలంకరణ

కొండ్రుప్రోలు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం కొండ్రుప్రోలులోని భద్రకాళి సమేత వీరేశ్వరస్వామిని సోమవారం విశేషంగా అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

సజావుగా ఇంటర్ పరీక్షలు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. తాడేపల్లిగూడెం పట్టణంలో 7 ఇంటర్మీడియట్ కళాశాలలు ఉండగా ఆయా కళాశాలల నుంచి 2,566 మందికిగాను 2,494 మంది పరీక్షకు హాజరయ్యారు.

ఎస్‌సీఐఎం కళాశాల వద్ద గుమిగూడిన విద్యార్థులు

తణుకు, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. గంట ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి పోలీసు పహారా ఏర్పాటు చేశారు. పట్టణంలో మొత్తం 3,530 మంది విద్యార్థులకు 8 పరీక్ష కేంద్రాలు కేటాయించారు. తొలి రోజు జరిగిన తెలుగు, సంస్కృతం, హిందీ పరీక్షలకు 3,419 మంది హాజరయ్యారు.

ప్రకటన

మహారాజశ్రీ తణుకు సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

EP NO: 20/2023 OS NO: 105/2009

టిట్నీస్;
చేపూరి జాలరామయ్య (died) వగైరా ...డి.హెచ్.ఆర్స్ / వాదులు
మరియు
నందంపూడి సత్యనారాయణ ...జె.డి.ఆర్ / ప్రతి వాది

పై నెంబరు దావా లో డిక్రీ బాకీ రికవరీ నిమిత్తం ఈ జె.డి.ఆర్ తాలూకు E.P. schedule దాఖలా ఆస్తి **ది.13.03.2026** సం.రం. తేదీన ఉదయం గం.10-30 ని. లగాయితు వేలం వేయబడును. కావలసిన వారు పాడుకొనవచ్చును.

వేలం కాబడే ఆస్తి వివరం

A Terraced building along with vacant site in R.S.No.205/2 bearing D.No.8-26 situated at Pekeru Gram Panchayat area, Iragavaram Mandal and Penugonda sub-Registry area, W.G.Dt. is as **bounded by:** **East:** Site of Kolli Veeranna and Yedla Satti Raju 30.6 Feets, **West:** Site of Karri Subbi Reddy 22 feets, **North:** Site of Dwarampudi Raja Reddy & Karri Subbi Reddy 44 feets, **South:** Road 47 feets. Within the above boundaries an extent of 132.6 Sq.Yards of site along with terraced building therein with all fruit bearing trees, easementary rights and fixtures therein etc.

DHR's value is: Rs.1,70,000/-
Amin Value (test) is: Rs.10,00,000/-
Market Value is: Rs.5,31,900/-
Jdr value is: not mentioned
Upset price fixed by the Hon'ble court: Rs. 4,95,000/-

// BY ORDER //
ఇందుకూరి వెంకట నరసింహరాజు,
డి.హెచ్.ఆర్స్ తరుపు న్యాయవాది,
తణుకు, సెల్: 9948193227

(c) eenadu

చల్లంగా చూడు పెద్దమ్మ

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: పెద్దమ్మ దేవర మహోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం చల్ల వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెద్దమ్మ, గంగమ్మ, పోలేరమ్మ గుళ్ల నుంచి చల్లతో నిండిన బానలను తప్పెట్లు, వాయిద్యాలు, బాణసంచా కాలుస్తూ పెద్ద సంఖ్యలో భక్తులు ఊరేగింపుగా తీసుకెళ్లారు. పూజల అనంతరం చల్ల వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

ప్చ్.. ఒక్క దరఖాస్తూ రాలేదు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లాలో 11 మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ పది రోజుల కిందట అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. వీటిల్లో మూడు గీత కులాల వారికి, మిగిలిన ఎనిమిది జనరల్ కేటగిరీకి కేటాయించారు. ఈ నెల 21 వరకు స్వీకరణ అని ప్రకటించారు. సోమవారం కలెక్టరేట్‌లో లాటరీ విధానంలో దుకాణాలు కేటాయింపు ఉంటుందని ప్రకటించారు. కానీ ఒక్క వ్యాపారి టెండరు దాఖలు చేయకపోవడం గమనార్హం. దీంతో సోమవారం నిర్వహించాల్సిన లాటరీ రద్దైంది. ● ప్రొద్దుటూరు, జమ్మలమడుగు ప్రాంతాల్లో రెండు బార్లకు అధికారులు సోమవారం నోటిఫికేషన్ జారీ చేశారు. ఆసక్తి ఉన్న వారు మార్చి 2వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, 4న లాటరీ ద్వారా ఎంపిక చేస్తామని తెలిపారు.

అరెస్టు పేరుతో బెదిరింపులు

◆ కేసు కట్టకుండా ఉండేందుకు బేరసారాలు ◆ ఏసీబీకి చిక్కిన అవినీతి పోలీసులు

అనిల్‌కుమార్(ఎస్సై), ఎన్వీ రమణ(సీఐ)

ఈనాడు, కడప- న్యూస్‌టుడే. సింహాద్రిపురం, పులివెందుల: చోరీకి పాల్పడిన దొంగను వదిలేశారు. కాసులు రాబట్టుకోవడంపై దృష్టి పెట్టారు. అరెస్టు పేరుతో వేరొకరిని బెదిరింపులకు గురిచేశారు. లంచమిస్తే కేసు కట్టకుండా ఉంటామంటూ బేరసారాలకు దిగారు. చివరికి ఏబీసీ అధికారులకు దొరికిపోయి ఇప్పుడు ఊచలు లెక్కబెడుతున్నారు ఇద్దరు పోలీసులు. ఇందుకు సంబంధించిన వివరాలను సింహాద్రిపురం పోలీస్ స్టేషన్‌లో ఏసీబీ కడప డీఎస్పీ సీతారామారావు, సీఐ నాగరాజు వెల్లడించారు.

● ఇదీ సంగతి.. బంగారు గొలుసు ఒకటి చోరీకి గురైందని ఈ నెల 7న సింహాద్రిపురం పోలీసులకు ఫిర్యాదు అందింది. విచారణలో భాగంగా సీసీ కెమెరా ఫుటేజీ పరిశీలించారు. బిహార్‌కి చెందిన దిలీప్ అనే వ్యక్తితో పాటు మరొకరు చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. వారికి ద్విచక్ర వాహనాన్ని అనంతపురానికి చెందిన ఆటో కన్సల్టెన్సీ నిర్వాహకుడు బ్రహ్మం విక్రయించినట్లు తెలుసుకున్నారు. ● అసలు దొంగలను వదిలేసి: సింహాద్రిపురం ఎస్సై అనిల్‌కుమార్, పులివెందుల గ్రామీణ సీఐ ఎన్వీ.రమణ ఇక్కడే వక్రబుద్ధి చూపారు. చోరీకి పాల్పడిన దొంగలను పట్టుకోవడం వదిలేసి ద్విచక్ర వాహనం అమ్మిన వ్యక్తిని చోరీ కేసులో అరెస్టు చేస్తామంటూ బెదిరించి రూ. 7 లక్షలు డిమాండ్ చేశారు. చివరికి రూ. 2 లక్షలు తీసుకునేందుకు బేరం కుదుర్చుకున్నారు. మొదటి విడతగా రూ. 50 వేలు తీసుకున్నారు. మిగతా మొత్తం ఇవ్వాలని ఒత్తిడి తేవడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. వారి సూచనల మేరకు సింహాద్రిపురం పోలీస్ స్టేషన్‌లో ఎస్సైకి లంచంగా ఇస్తుండగా దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం సీఐని అరెస్ట్ చేశారు.

● ఎస్సైగా అనిల్ కుమార్ 2025 మార్చిలో ఎంపికయ్యారు. సింహాద్రిపురంలోనే మొదటి పోస్టింగ్. ఏడాది పూర్తి చేసుకోకుండానే లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు.
● సీఐ ఎన్వీ.రమణ 2023లో ఓసారి సస్పెండ్ అయ్యారు. తాజాగా రెండోసారి ఏసీబీ అధికారులకు దొరికారు.
● పులివెందులలోని గ్రామీణ సీఐ నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. సీఐ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న హోంగార్డు ప్రసాద్ పరారవుతుండగా వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అందులో రెండు సంచులు పట్టుబడినట్లు సమాచారం. సీఐ స్వగ్రామం శ్రీసత్యసాయి జిల్లా కదిరి.

నేడు జడ్పీ స్థాయి సంఘ సమావేశాలు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలను మంగళవారం ఉదయం 10 గంటలకు కడప జడ్పీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో ఓబులమ్మ తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు, జడ్పీటీసీ, కోఆప్షన్ సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు. అధికారులు శాఖాపరమైన ప్రగతి నివేదికలతో సమావేశాలకు రావాలని సూచించారు.

రంజాన్ వేళలు	ఇఫ్తార్ మంగళవారం (సా)	సహర్ బుధవారం (ఉ)
కడప	6.27	5.20
ప్రొద్దుటూరు	6.28	5.22

రైతేరాజు 6లో

కడప గడపనా పాపాల భైరవులు!

◆ వెలుగు చూస్తున్న కల్తీ ఘటనలు ◆ పటిష్ఠ తనిఖీలు చేపట్టని అధికారులు

ఈనాడు, కడప: పాల కల్తీ జనాన్ని కలవరపరుస్తోంది. కాసుల కక్కుర్తితో కొందరు ఈ పాపానికి ఒడిగడుతున్నారు. అనుమతి లేని కేంద్రాలను నడుపుతూ జనం ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. పటిష్ఠ తనిఖీలు, కఠిన శిక్షలు లేకపోవడంతో పాల కల్తీకి అడ్డుకట్ట పడడం లేదు.

ఉత్పత్తి తక్కువ.. వినియోగం ఎక్కువ

ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) ప్రమాణాల ప్రకారం ప్రతి మనిషికి రోజుకు 180 మిల్లీ లీటర్ల పాలు అవసరం. ఈ లెక్కన జిల్లాలో 20.61 లక్షల మందికి 3.88 లక్షల లీటర్ల పాలు కావాలి. వ్యాపారాలు, శుభకార్యాలకు కలిపి దాదాపు 4.50 లక్షల లీటర్ల మేర డిమాండ్ ఉంది. జిల్లాలో 3.99 లక్షల పాడి గేదెల ద్వారా 2.32 లక్షల పాలే ఉత్పత్తి అవుతున్నాయి. సంకర జాతి పాడి పశువులు, ఎద్దులు కలిపి కేవలం 44,600 మాత్రమే ఉన్నాయి. వీటికి జిల్లా వాతావరణం సరిపోకపోవడంతో పెంపకం కష్టమవుతోంది. దీంతో ఉత్పత్తి నామమాత్రంగానే ఉంటోంది. జిల్లా అవసరాలకు, ఉత్పత్తికి భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్యాకేజ్డ్ పాల ద్వారా కొంత అవసరాలు తీరుతుండగా. . మిగతా పాలు ఎక్కడివనే తీవ్ర అనుమానాలు రేకెత్తుతున్నాయి.

కాసుల కోసం కక్కుర్తి

వినియోగానికి అనుగుణంగా ఉత్పత్తి లేకపోవడంతో కొందరు కాసుల కక్కుర్తితో కల్తీకి పాల్పడుతున్నారు. రెండు లీటర్ల పాలల్లో యూరియా, బియ్యం పిండి, సోడా వంటివి కలిపి 5 నుంచి 6 లీటర్లుగా తయారు చేస్తున్నారు. ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లపై నిషేధమున్నా.. పాల దిగుబడి పెంపునకు రహస్యంగా తెచ్చి గేదెలకు ఇస్తున్నారు. గ్లూకోజ్, సోడియం, హైడ్రాక్సైడ్, గంజి పౌడరు, జంతువుల కొవ్వు కొన్ని రకాల పాల పొడులను పాలలో కలిపేస్తున్నారు. ఈ తరహా ఘటనలు పోరుమామిళ్ల, ప్రొద్దుటూరు, బద్వేలు ప్రాంతాల్లో గతంలో వెలుగు చూశాయి. విజిలెన్స్ విచారణలోనూ ఇదే విషయాన్ని గుర్తించారు. తదుపరి చర్యలు మాత్రం లేకుండా పోయాయి.

● రసాయనాలతో వ్యాధుల ముప్పు: కల్తీ పాలతో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. చిక్కదనం కోసం వాడే యూరియా మూత్రపిండాలను దెబ్బతీస్తుంది. నిల్వ కోసం కలిపే వాడే ఫార్మలిన్ అనే రసాయనంతో జీర్ణకోశ వ్యవస్థ అస్తవ్యస్తమవుతుంది. రసాయనాలతో ఉదర, కాలేయ సంబంధిత సమస్యలొస్తాయి.
- డాక్టర్ రవిచంద్రారెడ్డి, జనరల్ ఫిజీషియన్, ప్రొద్దుటూరు

టోల్ వలుస్తున్నా ఉలుకూ పలుకూ లేదేం!

గండికోట విహారయాత్రకు వచ్చిన విద్యార్థులు.. వసూలు చేసిన రసీదులు

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: గండికోట సందర్శనకొచ్చే వారి నుంచి అక్రమ వసూళ్లు ఇంకా అదుపులోకి రావడం లేదు. వేంపల్లెలోని ఓ పాఠశాలకు చెందిన 4, 5, 6వ తరగతి విద్యార్థులు సుమారు 160 మంది ఇటీవల గండికోట విహార యాత్రకు వచ్చారు. టోల్‌గేట్ సిబ్బంది ప్రతి ఒక్కరూ ప్రవేశ రుసుం చెల్లించాలంటూ ఆపారు. దీంతో చేసేదేమీ లేక 160 మంది విద్యార్థులకు, పది మంది ఉపాధ్యాయులకు కలిపి మొత్తం రూ.2,580 చెల్లించి కోటలోకి అడుగు పెట్టారు. ● పిల్లల నుంచి ముక్కు పిండి మరీ: ప్రస్తుతం ఎండలు మండిపోతున్నాయి. సందర్శకులకు గుక్కెడు నీళ్లు కూడా అధికారులు అందుబాటులో ఉంచడం లేదు. దీంతో కొనుగోలు చేయాల్సిన పరిస్థితి. కోటలో పర్యాటకులకు కనీస వసతులైన తాగునీరు, మరుగుదొడ్ల వంటి సదుపాయాలు కూడా లేవు. అయినా ప్రవేశ రుసుం పేరుతో సోమవారం నుంచి శుక్రవారం వరకు రూ. 20, శని, ఆదివారాల్లో రూ. 30 వరకు తీసుకుంటున్నారు. పర్యాటకుల నుంచే కాకుండా విహార యాత్రకు వచ్చే పాఠశాల విద్యార్థుల నుంచీ ముక్కు పిండి వసూలు చేయడం దారుణం. ఈ విషయమై ఓ వైపు విమర్శలు వెల్లువెత్తుతున్నా.. మరోవైపు అధికారులు మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది.

యూరియాకు కష్టకాలం

కొత్త మాధవరం ఆర్ఎస్‌కే వద్ద వరుసగా వేచి ఉన్న రైతులు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: యూరియా కోసం రైతులకు పరుగులు తప్పడం లేదు. గంటలకొద్దీ పడిగాపులు కాసినా దొరకడం గగనమవుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒంటిమిట్ట మండలంలోని కొత్త మాధవరం రైతు సేవా కేంద్రానికి 19.80 మెట్రిక్ టన్నులు(440 బస్తాలు) యూరియా వచ్చింది. ఒంటిమిట్ట, పెద్దకొత్తపల్లి, చెంచుగారిపల్లె, మలకాటిపల్లె, నర్వకాటిపల్లె, బోయపల్లి, కొత్తమాధవరం, మృకుండాశ్రమం నుంచి రైతులు ఉదయం 8.45 గంటలకే తరలి వచ్చారు. అప్పటికి కార్యాలయం తాళాలు తీయకపోవడంతో నిరసన తెలిపారు. పోలీసులు ఇక్కడికి చేరుకుని అందరినీ వరుసలో నిలిపారు. ఉదయం 10.10 గంటలకు ఆర్ఎస్‌కే బాధ్యురాలు నిహారిక వచ్చి కూపన్లు అందజేశారు. ఒక్కో రైతు తమ కుటుంబ సభ్యుల పేరిట ఉన్న రెండు, మూడు పట్టాదారు పుస్తకాలు తెచ్చారు. వచ్చిన వారికి మాత్రమే కూపను ఇస్తామని ఆమె చెప్పడంతో రైతులు కాసేపు వాగ్వాదానికి దిగారు. ఒకేరోజు మూడింటికి కాకుండా ఒక్కోరోజు ఒక పంచాయతీలో పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సై శ్రీనివాసులు, ఏవో మంజులరాణి అక్కడికి చేరుకుని కర్షకులను సర్దుబాటు చేశారు.

ప్రతిభకు పరీక్షా సమయం

కడప నగరం ఎన్జీవో కాలనీలోని నారాయణ జూనియర్ కళాశాల వద్ద హాల్‌టికెట్ నంబర్లు సరిచూసుకుంటున్న విద్యార్థినులు

కడప విద్య, కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: ● ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు జిల్లావ్యాప్తంగా 62 కేంద్రాల్లో సోమవారం ప్రారంభమయ్యాయి. ● జనరల్ విభాగంలో 16,392 మందికి గాను 15,789 మంది హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 1,334 మందికి గాను 1,189 మంది రాశారు. మొత్తంగా 17,726 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా.. 16,978 మంది హాజరై.. 748 మంది గైర్హాజరయ్యారు. ● అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఆర్ఐవో వెంకటేశ్వర్లు జిల్లా కేంద్రం నుంచి పర్యవేక్షించారు.

కేంద్రాల వద్ద 144 సెక్షన్

● ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందని, సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ సూచించారు. ● అన్ని కేంద్రాల వద్ద పోలీసు నిఘా ఉంచామని చెప్పారు. ● ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా భద్రత కల్పించినట్లు తెలిపారు.

పాపం పసివాళ్లు.. పింఛనూ ఇవ్వని అధికారులు!

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: చిత్రంలో కనిపిస్తున్న చిన్నారులు సబహాన్(6), నూర్ మహమ్మద్(4). కడప నగరం ఖలీల్‌నగర్‌కు చెందిన సయ్యద్ కరీం, సయ్యద్ బీబీజాన్ దంపతుల కుమారులు. కరీం ఆటో నడుపుకొంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. వీరికి తొలుత సుహాన అనే పాప పుట్టింది. తర్వాత సబహాన్, నూర్ మహమ్మద్ జన్మించారు. పుట్టినప్పటి నుంచీ వీరి మానసిక స్థితి సరిగా లేదు. కాళ్లు, చేతులు పని చేయవు. నడవలేరు.. మాట్లాడలేరు. పేదలైన ఆ తల్లిదండ్రులు చికిత్స నిమిత్తం చెన్నై, తిరుపతి తదితర ఆసుపత్రుల్లో చూపించినా ఫలితం లేకపోయింది. తమ పిల్లలకు కనీసం దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని వేడుకున్నా కరుణించలేదు. ఇప్పటికైనా స్పందించి ఇప్పించాలని వేడుకుంటున్నారు.

ఫిర్యాదుకు చరవాణి చాలు

గడప దాటకుండానే పీజీఆర్ఎస్ సేవలు

ముకోసం

బి.కోడూరు, న్యూస్‌టుడే: ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంతో పాటు మండల కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) నిర్వహిస్తుంటారు. వీటిల్లో సమస్యలు తెలుపుకొంటే పరిష్కారమవుతాయని పలువురు ఫిర్యాదులు అందించేందుకు సుదూర ప్రాంతాల నుంచి వ్యయప్రయాసాలకోర్చి జిల్లా, డివిజన్, మండల కేంద్రాలకు వెళ్తుంటారు. ఇప్పుడు ఆ అవసరం లేదు. గడప దాటకుండానే ఇంటి నుంచే ఆన్‌లైన్, టోల్‌ఫ్రీ నంబరు ద్వారా ఫిర్యాదు చేసే అవకాశాన్ని కూటమి ప్రభుత్వం కల్పించింది. ఇందుకు చేతిలోని చరవాణి చాలు.

చేయాల్సింది ఇలా: ● తొలుత ఫిర్యాదుదారులు(పీజీఆర్ఎస్.ఏపీ.జీఓవీ.ఇన్) అనే వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి. ● అందులో కనిపించే 'హోం'పై క్లిక్ చేసి లాగిన్ అవ్వాలి. ● సిటిజన్‌ను ఎంపిక చేసుకోవాలి. ● ఆధార్ నంబరుతో నమోదు చేయగానే మొబైల్‌కు ఓటీపీ వస్తుంది. ● చరవాణిలోని ఓటీపీ నమోదు చేసి లాగిన్ కావాల్సి ఉంటుంది. ● ఫిర్యాదు వ్యక్తిగతమా లేక సమాజానికి సంబంధించిందో తెలపాలి. ● ఫిర్యాదు అనంతరం రసీదు కూడా పొందవచ్చు. ● ఫిర్యాదు చేయగానే మీ సమస్య సంబంధిత ప్రభుత్వ శాఖ అధికారికి చేరుతుంది. ● గొడవలు, నేరాలకు సంబంధించినదైతే స్థానిక పోలీస్ స్టేషన్‌కు పంపుతారు. విచారణ చేసి నిర్ణీత గడువులోగా సమస్యకు పరిష్కారం చూపుతారు. ● చరవాణితో 1100 టోల్‌ఫ్రీ నంబరు ద్వారా సమస్యలను తెలిపి పరిష్కరించుకోవచ్చు.

ఈవో అనుమతి లేకుండా హుండీ తెరుస్తున్న వ్యక్తులు

దేవుడి సొమ్ము పంచేసుకున్నారు

గోపవరం, న్యూస్‌టుడే: గోపవరం మండలం మల్లెంకొండలో ఈ నెల 15న మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా సాగాయి. ఈ సందర్భంగా దేవుడిపై భక్తితో పలువురు మొక్కుబడులు చెల్లించుకున్నారు. భక్తికొద్దీ కానుకలు సమర్పించుకున్నారు. నిబంధనల ప్రకారం హుండీలను అధికారుల అనుమతితో తెరిచి లెక్కించాల్సి ఉంటుంది. మల్లెంకొండలో అందుకు విరుద్ధంగా ఈవో అనుమతి లేకుండానే కొందరు ప్రైవేట్ వ్యక్తులు హుండీలను తెరిచి పంచేసుకున్నారు. ఈ వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఈ విషయంపై ఈవో రామలింగారెడ్డి మాట్లాడుతూ.. తన ఆధ్వర్యంలోనే హుండీ తెరవాల్సి ఉందని.. కానీ కొందరు తనకు తెలియకుండా చేసినట్లు చెప్పారు. అదే సమయంలో ఇది పెద్ద విషయం కాదని కొట్టేయడం గమనార్హం.

చోదకుల చేతికి మళ్లీ స్మార్ట్ కార్డులు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: జగన్ సర్కార్‌లో నిలిపేసిన డ్రైవింగ్- ఆర్సీ స్మార్ట్ కార్డులను కూటమి ప్రభుత్వం మళ్లీ ప్రారంభించనుంది. ఈ మేరకు టెండర్ల ప్రక్రియను త్వరలో చేపట్టనుంది. గతంలో రవాణా శాఖ కార్యాలయంలోనే కార్డులను ప్రింట్ తీసి వాహనదారులకు ఇచ్చేవారు. 2023 ఆగస్టులో ఈ ప్రక్రియ నిలిచిపోయింది. తిరిగి ముప్పై నెలల అనంతరం పునరుద్ధరణకు నోచుకుంది. ● జిల్లాలో కడప, ప్రొద్దుటూరు, బద్వేలు, పులివెందుల ప్రాంతాల్లో రవాణా శాఖ కార్యాలయాలున్నాయి. వీటి పరిధిలో 2023 సెప్టెంబరు 1 నుంచి ఇప్పటి వరకు డ్రైవింగ్ లైసెన్సు, ఆర్సీలు కార్డులు సుమారు లక్ష వరకు అవసరమవుతాయని అధికారుల అంచనా.

28నే ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీ

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ సామాజిక భద్రతా పింఛన్లను ఈ నెల 28నే పంపిణీ చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకురాలు రాజ్యలక్ష్మి సోమవారం ప్రకటనలో తెలిపారు. మార్చి 1న ఆదివారం రావడంతో ఈ నెల 27న జిల్లాలోని గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది బ్యాంకుల నుంచి డబ్బు డ్రా చేసుకుని.. 28వ తేదీ ఉదయం నుంచే పంపిణీ చేయాలని పేర్కొన్నారు. మిగిలిన వారికి మార్చి 2న అందించాల్సి ఉంటుందని సూచించారు.

పిల్లలను కానీయొద్దు బెట్టింగ్ బంగారాజులు!

పెడదారి పడుతున్న విద్యార్థులు

● ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన ఓ యువకుడికి క్రికెట్ ఆడటం ఇష్టం. కొన్నాళ్లకు బెట్టింగ్ మాయలో పడ్డాడు. మొదట కాస్త డబ్బులు రావడంతో అత్యాశకు పోయాడు. చివరికి రూ. 4 లక్షల వరకు అప్పులు చేశాడు. రుణదాతల ఒత్తిడి తట్టుకోలేక కుటుంబ సభ్యులకు చెప్పడంతో బంగారం అమ్మి అప్పు తీర్చారు.

● ప్రొద్దుటూరుకు చెందిన యువకుడు ఒకరు కడపలోని ఓ ప్రైవేట్ బ్యాంకులో పనిచేవాడు. బెట్టింగ్, ఇతర చెడు వ్యసనాలకు బానిసై దాదాపు రూ.8 లక్షల వరకు అప్పులు చేశాడు. తీర్చలేక బలవన్మరణానికి పాల్పడ్డాడు.

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: క్రికెట్ బెట్టింగ్ విష సంస్కృతి జిల్లాలో జడలు విప్పుతోంది. ఇంతకాలం పట్టణాలకే పరిమితమైన ఈ విష వలయం ఇప్పుడు పల్లెలకూ పాకింది. ఇందులో యువతే అధికంగా చిక్కుకుంటున్నారు. చివరకు అప్పులపాలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. తల్లిదండ్రులకు చెడ్డ పేరు తెస్తున్నారు. ఇదే సమయంలో నూతన సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ కొన్ని ముఠాలు మాత్ర రూ.కోట్లు కూడబెడుతున్నాయి.

● కన్నవాళ్లు.. కన్నేసి ఉంచితే మేలు: చాలా మంది తమ పిల్లలను గారాబంగా పెంచుతున్నారు. విలువైన చరవాణులు.. అడిగినంత డబ్బు ఇస్తున్నారు. ఆ తర్వాత పర్యవేక్షణను గాలికొదిలేస్తున్నారు. సెల్‌ఫోన్లతో ఏం చేస్తున్నారన్న విషయంపై దృష్టి సారించడం మానేస్తున్నారు. దీంతో ఎక్కువ శాతం మంది యువత పెడదారిన పడుతున్నారు. పలు రకాల బెట్టింగ్ యాప్‌లు డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. కుటుంబ సభ్యులకు తెలియకుండా వాటిల్లో పందేలు కాస్తున్నారు. ఇకనైనా పిల్లలపై తల్లిదండ్రులు ఓ కన్నేసి ఉంచాలి. సెల్‌ఫోన్లు ఎందుకు ఉపయోగిస్తున్నారన్న తెలుసుకుంటే మేలు.

అశ్రునివాళి



ప్రేమ, మంచితనం, మానవత్వం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తి, కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమిస్తూ... రాజకీయవేత్తగా (B.J.P. Ex Vice Presicent) ప్రజలకు మరెన్నో సేవలు చేసి, అందరి ఆదరాభిమానాలు చూరగొన్న మీ మరణం మాకు తీరని లోటు. బాధాతప్త హృదయాలతో... మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవున్ని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ శ్రీ మద్దిరేవుల వెంకటరమణ గారు

జననం : 01.04.1953

మరణం : 23.02.2026

భార్య : మద్దిరేవుల వరకుమారి

కుమారుడు : Dr. M.N.V. గిరిధర్, కోడలు : Dr. G లావణ్య

మనవరాళ్ళు : మద్దిరేవుల లలితే, మద్దిరేవుల సుహృత

కుమార్తె : మద్దిరేవుల నాగతుషారబిందు

అల్లుడు : పి.శ్రీనివాసులు

మనవరాళ్ళు : పి.మయుష్క, పి.క్రిషిక

కుమార్తె : మద్దిరేవుల నాగశ్రీలక్ష్మి

మనుమళ్ళు : మద్దిరేవుల వేదార్య, మద్దిరేవుల వేదర్ష

ఎల్లలు దాటుతున్న పులివెందుల అరటి

ఎగుమతి కోసం అరటి దిగుబడిని లారీకి లోడు చేస్తున్న కూలీలు

పులివెందుల, న్యూస్‌టుడే: అరటి పంట సాగుకు పులివెందుల ప్రాంతం పెట్టింది పేరు. జిల్లాలో మొత్తం 13,820 హెక్టార్లలో రైతులు ఈ పంటను సాగు చేస్తుండగా.. అందులో 60 శాతం విస్తీర్ణం వరకు పులివెందుల నియోజకవర్గంలోనే ఉంది. విస్తీర్ణపరంగా లింగాల మండలం ప్రథమ స్థానంలో ఉండగా.. పులివెందుల ద్వితీయ, వేముల తృతీయ, సింహాద్రిపురం మండలాలు చతుర్థ స్థానంలో నిలుస్తున్నాయి. ఇక్కడి కాయలు నాణ్యమైనవిగా ఉండటంతో విదేశాల్లో భలే గిరాకీ ఏర్పడింది. దీంతో రైతులు ఆర్థికంగా కాస్త ఊరట చెందుతున్నారు.

మొదటి కోతలోనే పెట్టుబడి

గతంలో ఆరుగాలం శ్రమంచి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోయేవారు. పంట చేతికందే సమయంలో ప్రకృతి విపత్తులతో నేలపాలయ్యేది. ప్రస్తుతం అందుకు భిన్నమైన వాతావరణం నెలకొంది. దీంతో తోట మొదటి కోతకు వచ్చిన దిగుబడితోనే సాగు కోసం పెట్టిన పెట్టుబడులు కర్షకుల చేతికి తిరిగి వస్తున్నాయి. మిగతా రెండు కోతల్లో వచ్చినదంతా ఆదాయమవుతోంది.

విదేశాల్లోనూ భలే గిరాకీ

పులివెందుల ప్రాంతంలో పండించే అరటి ఇతర రాష్ట్రాలైన జమ్ము, కశ్మీర్, శ్రీనగర్, ఉత్తరప్రదేశ్, హరియాణా, దిల్లీ, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలకు తరలుతోంది. పులివెందుల నుంచి తాడిపత్రికి వెళ్లి అక్కడి నుంచి రైళ్లలో ముంబాయికి చేరుస్తున్నారు. అక్కడి నుంచి కంటెయినర్ల ద్వారా విదేశాలకు అరటి ఎగుమతి అవుతోంది. పులివెందుల అరటి నాణ్యతగా, రుచిగా ఉండటంతో గల్ఫ్ దేశాల్లో వినియోగదారులు బాగా ఆదరిస్తుంటారని వ్యాపారులు చెబుతున్నారు.

● తొడుగులతో మరింత నాణ్యత: అరటి పంట సాగు చేసే సమయంలో.. గెల వేసిన తర్వాత సంరక్షణకు తొడుగులను ఏర్పాటుచేసుకుంటే కాయ నాణ్యతగా పెరడగమే కాకుండా క్రిమి కీటకాలు, తెగుళ్ల దరిచేరవు. ఇందుకు ప్రభుత్వం కూడా 55 శాతం రాయితీ అందిస్తోంది. అంటే ఎకరాకు రూ. 55 వేలు ఖర్చయితే ప్రభుత్వం రూ. 25,500 రాయితీ ఇస్తోంది. రైతులు సద్వినియోగం చేసుకుని మరింత లాభాలు ఆర్జించాలి. - జి.సతీష్, ఉద్యానశాఖ జిల్లా అధికారి, కడప

తృతీయ వార్షికోత్సవ శుభాకాంక్షలు

డా॥ యస్.జహంగీర్ బాషా
Sr.Robotic Assisted Joint Replacement Surgeon
MBBS., DNB, MNAMS (Ortho) FIJR
INDIAN ARTHROSCOPY MEMBER
REGENERATIVE MEDICINE SPECIALIST

మొదటి 20 మందికి మాత్రమే

తృతీయ వార్షికోత్సవం సందర్భంగా మోకాళ్ళ నొప్పులతో బాధపడుతూ నడవలేని వారికి సువర్ణావకాశం

గౌరవనీయులు మా డా॥ యస్.జహంగీర్ బాషా, డా॥ జయభారతి అన్నారెడ్డి గార్లు JB హాస్పిటల్ ప్రారంభించి నేటికి 3 సం॥లు అయిన సందర్భంగా మా హృదయపూర్వక అభినందన మందారమాలలు. రాయలసీమలోనే ప్రప్రథమంగా Most Advanced & Latest American Johnson & Johnson కంపెనీ యొక్క Velys రోబోటిక్ కీళ్ళ మార్పిడి శస్త్రచికిత్సలు ఇప్పుడు JB హాస్పిటల్‌లో.

జెబి హాస్పిటల్ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా (24.02.2026) నమోదు చేయించుకొన్న మొదటి 20 మందికి 3 లక్షల 50 వేల రూపాయల విలువైనటువంటి రోబోటిక్ మోకాళ్ళ మార్పిడి శస్త్ర చికిత్సను 30 సంవత్సరముల మన్నిక గల అమెరికా మోకాలి చిప్పల (ATTUNE)ను వేసి అతి తక్కువ ధరకే చేయబడును.

MANAGEMENT & STAFF
JB HOSPITAL
COMPLETE ORTHO CARE & MULTI SPECIALITY HOSPITAL
D.No. 42/347-14-2-2-1, Opp. RTC Busstand Ingate, Beside Hotel Raghvendra, Indane Gas Street, Simhapuri Colony, KADAPA - 516 001, Cell : 87904 12295.

(c) eenadu

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: వేసవి కాలం సమీపిస్తోంది. పశువుల ఆరోగ్యం, పాల దిగుబడి, పునరుత్పత్తి సామర్థ్యం పచ్చిమేతలు, ఎండుగడ్డి లభ్యత, నాణ్యతపై ఆధారపడి ఉంటుంది. ఈ సీజన్‌లో పచ్చిగడ్డి తగినంత అందుబాటులో ఉండదు. సకాలంలో సమతుల పోషకాలు, ఆహారం అందకపోతే క్షీర దిగుబడి తగ్గిపోతుంది. గ్రాసం ఉత్పత్తి, నిల్వలపై పోషకులు ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో గ్రాసం వినియోగం, నిల్వలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సురేష్‌కుమార్‌రెడ్డి ఇలా సూచించారు.

వేసవిలో గడ్డికాలాన్ని ఇలా అధిగమిద్దాం!

చిట్కా

ఎండుగడ్డి: ● పశుగ్రాసం లభించే రోజుల్లో వృథా చేయకుండా నిల్వ చేసుకోవాలి. పోషక విలువలు సాధ్యమైనంత వరకు తగ్గకుండా చూసుకోవాలి. ● పచ్చి గ్రాసం కోత చేసిన తర్వాత అందులోని తేమ 35 శాతానికి తగ్గిపోయేలా చూసుకోవాలి. ఆ తర్వాత మేతను నీడలో ఆరబెట్టి అందులోని తేమ 15 శాతం తగ్గించాలి. ఇలా చేస్తే బూజు పట్టి కుళ్లిపోదు. ● ఎండుమేతగా నిల్వ చేసుకునే పశుగ్రాసాన్ని సూర్యరశ్మి బాగా ఉన్నప్పుడు కోత చేసి ఎండలో తలకిందులుగా నిలబెట్టాలి. అనంతరం అప్పుడప్పుడు కలియతిప్పాలి. ఈ విధంగా చేయడంతో గడ్డిలోని తేమ 70 శాతం నుంచి 40 శాతానికి తగ్గుతుంది.

పాతర గడ్డి: ● పశుగ్రాసం ఎక్కువగా లభించే సమయంలో, మిగులు మేతను గుంతల్లో పాతర వేసి నిల్వ చేయాలి. ● జొన్న, మొక్కజొన్న రకాలు పాతర వేయడానికి ఉపయుక్తంగా ఉంటాయి. ● చెరకు ఆకు, ఎన్‌బి-21, పారా గడ్డి కూడా వాడుకోవచ్చు. ● కాయ జాతి పచ్చిమేతలు సైలేజ్ పాతర వేసుకోవడానికి పనికిరావు. సైలేజ్ రోజుకు పాడి పశువుకు 20 కిలోలు చొప్పున అందించాలి.

డ్రాగన్ వైపు.. రైతుల మొగ్గు

రైతేరాజు

రాయితీలతో పెరుగుతున్న విస్తీర్ణం

జమ్మలమడుగులో సాగు చేస్తున్న తోట

జమ్మలమడుగు, మైలవరం, న్యూస్‌టుడే: జిల్లాలో డ్రాగన్ పండ్ల తోటల విస్తీర్ణం క్రమేపీ పెరుగుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే డ్రాగన్ తోటల సాగుకు రాయితీ పెంచడంతో వీటిని సాగు చేసేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. గత వైకాపా ప్రభుత్వంలో ఒక హెక్టారుకు రూ.50 వేలు రాయితీ ఇవ్వగా, కూటమి ప్రభుత్వం రూ.2.70 లక్షలకు పెంచింది.

● **జిల్లాలో 90.17 ఎకరాలు:** ఎర్రగుంట్ల మండలంలో అత్యధికంగా 9.67 ఎకరాల్లో డ్రాగన్ పంటను సాగు చేస్తున్నారు. అలాగే ప్రొద్దుటూరులో 9.64, మైదుకూరు 9.04, జమ్మలమడుగు 6.5 ఎకరాలు, తొండూరు 6.03, లింగాల 5.33, ముద్దనూరు 5.28, సింహాద్రిపురం 5.24, వేంపల్లె 5.18, వేముల, ఒంటిమిట్టలో మూడేసి ఎకరాలు చొప్పున జిల్లాలో 90.17 ఎకరాల్లో డ్రాగన్ తోటలు సాగులో ఉన్నాయి.

● **హెక్టారుకు రూ.2.70 లక్షలు:** గతంలో డ్రాగన్ తోటల సాగుకు హెక్టారుకు రూ.50 వేలు రాయితీ అందేవి. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో 2025- 26 నుంచి రూ.2.70 లక్షలు ఇస్తున్నారు. మొదటి ఏడాదిలో రూ.1.62 లక్షలు, రెండో ఏడాదిలో రూ.1.08 లక్షలు ఇస్తారని ఉద్యానశాఖ అధికారులు చెబుతున్నారు. తక్కువ ఖర్చుతో డ్రాగన్ ఫ్రూట్స్ సాగు చేసుకోవచ్చు. మూడో ఏడాది నుంచి దిగుబడిని ఆశించవచ్చు. జమ్మలమడుగులో పండే డ్రాగన్ పండ్లకు ఇతర రాష్ట్రాల్లో మంచి డిమాండ్ ఉంటోంది. జూన్‌లో కాపు వస్తుందని రైతు ప్రసాద్ తెలిపారు. బెంగళూరు, చెన్నై వంటి ప్రాంతాలకు ఎగుమతి చేస్తామని చెప్పారు. ఒక ఎకరాకు రూ.5 లక్షలు ఖర్చు చేస్తే చాలని అనంతరం ఎలాంటి అవసరం ఉండదన్నారు.

● **ఆధునిక పంటలపై ఆసక్తి:** రైతులు సంప్రదాయ పంటల నుంచి ఆధునిక పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుతం పోషకాహారంపై అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో డ్రాగన్ ఫ్రూట్ వంటి పంటలపై ఆసక్తి చూపుతున్నారు. ప్రారంభ దశలో పెట్టుబడి ఎక్కువగా ఉన్నా మూడో ఏడాది నుంచి వచ్చే దిగుబడి ద్వారా లాభాలు ఆశించవచ్చు. ఆర్గానిక్ పద్ధతిలో సాగు చేస్తే నాణ్యతతో పాటు ఎక్కువ ధర వచ్చే అవకాశం ఉంటుంది. **- జయ భరత్‌రెడ్డి, ఉద్యానశాఖ అధికారి, ప్రొద్దుటూరు**

ప్రశ్న: కర్బూజ పంటలో కాయ పగుళ్లు వస్తున్నాయి. నివారణకు ఏం చేయాలో తెలియజేయండి.
- టి.వెంకటసుబ్బయ్య, రైతు, ఒంటిమిట్ట

రైతు ప్రశ్న శాస్త్రవేత్త సమాధానం

సమాధానం: తీగ పెరిగినప్పుడు పక్కన వచ్చే కొమ్మలను తీసేయాలి. రెండు, మూడు తీగలుంటే ఒక్కొక్క దానికి నాలుగు నుంచి అయిదు మంచి పరిమాణం ఉన్న కాయలు వస్తాయి. కర్బూజ పెరిగే దశలో తరచూ పగుళ్లు వస్తాయి. బోరాన్ ధాతు లోపం ఉంటే ఈ సమస్య కన్పిస్తుంది. బోరాక్స్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. కాయ ఏర్పడే సమయంలో బోరాన్ పిచికారీ చేస్తే నాణ్యమైన మంచి దిగుబడి పొందవచ్చు.
- కె.అంకయ్యకుమార్, సమన్వయకర్త, కృషి విజ్ఞాన కేంద్రం, ఊటుకూరు,
- న్యూస్‌టుడే, ఒంటిమిట్ట

తెగుళ్లు నివారిస్తే.. వరిలో సిరులు



వెన్నుల్లో తాలు గింజలు

కడప, న్యూస్‌టుడే: వరి ప్రధాన ఆహార పంట. సాగునీటి వనరులున్న ప్రాంతాల్లో రైతులు విస్తారంగా సాగు చేశారు. వాతావరణంలో వచ్చిన మార్పులతో పైరును పురుగులు ఆశించి నష్టాన్ని కలిగిస్తున్నాయి. సకాలంలో మేలైన యాజమాన్యం పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి పొందవచ్చునని ఊటుకూరు ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎన్.కృష్ణప్రియ తెలిపారు.

● **కాండం తొలిచే పురుగు:** ఈ పురుగు సోకిన పిలకలు చనిపోతాయి. వెన్నులు తెల్ల కంకులుగా మారతాయి. చేలో 5 శాతం మొక్కలు జీవం కోల్పోతే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. నివారణకు క్లోరోపైరిఫాస్ 2.5 మి.లీ లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

సుడిదోమ (దోమపోటు): గోధుమ వర్ణం, తెల్ల దోమలు పంటను ఆశిస్తాయి. పిల్ల, పెద్ద దోమలు దుబ్బులు, మొదళ్ల దగ్గర చేరి రసం పీల్చడంతో పంట సుడులుగా ఎండిపోతుంది. ఎసిఫేట్ 75 ఎస్.పి 1.5 గ్రాములు లేదా ఇమిడాక్లోప్రిడ్ + ఎథిప్రోల్ 80 డబ్ల్యుజి- 0.25 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

● **అగ్గి తెగులు:** ఆకులపై నూలు కండె ఆకారంలో గోధుమ రంగు మచ్చలు ఏర్పడతాయి. పైరు పూత దశలో ఉన్నప్పుడు వెన్ను, మెడ భాగంలో ఈ చీడ ఆశిస్తే మెడ విరిగి తాలు గింజలు ఏర్పడతాయి. నివారణకు ట్రైసైక్లోజోల్ 75 శాతం 0.6 గ్రాములు లేదా ఐసోప్రోథయోలేన్ 40 శాతం 1.5 మి.లీ లీటరు నీటికి కలిపి పైరుపై పిచికారీ చేసుకోవాలి.

● **పొడ(మానిపండు):** పైరు పుష్పించే దశలో ఆశిస్తుంది. సిఫార్సు చేసిన నత్రజనిని 3-4 సార్లు వేయాలి. గట్లపైన, పొలంలో కలుపు లేకుండా చూసుకోవాలి. హెక్సాకొనజోల్ 5 ఎస్.సి 2 మి.లీ లేదా వాలిడామైసిన్ 3 ఎల్ 2 మి.లీ నీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి.

కూటమిలో విభేదాలకు వైకాపా విశ్వప్రయత్నాలు

మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, చిత్రంలో తెదేపా కడప పార్లమెంట్ అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి, తదితరులు

జమ్మలమడుగు, ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: కూటమిలో విభేదాలకు వైకాపా విశ్వప్రయత్నాలు చేస్తోందని, అది ఎప్పటికీ జరగదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం జమ్మలమడుగు, ఎర్రగుంట్ల మార్కెట్‌యార్డుల్లో శనగ కొనుగోలు కేంద్రాలను తెదేపా కడప పార్లమెంట్ అధ్యక్షుడు భూపేష్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. జమ్మలమడుగులో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల మాజీ సీఎం జగన్ జిల్లాలో పర్యటించినప్పుడు అదేదో ధరలేవని గోలపెట్టారని, ఇప్పుడు ధరలు పెరిగాయని విలేకరుల ముందుకు వచ్చి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు వంద మార్కులు వేశారని స్పష్టం చేశారు. గండికోటలో సోన్సి నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. వైకాపా నాయకులకు సోన్సి గురించి తెలియదని విమర్శించారు. రాజోలి నిర్మాణం చేపట్టాలని, వైకాపా తెచ్చిన జీవోను రద్దు చేయాలని తాను అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడినా ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి దీని గురించి తాను ప్రస్తావించలేదని చెప్పడం సిగ్గుచేటన్నారు. శనగ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ జయప్రకాశ్, మార్క్‌ఫెడ్ మేనేజర్ పరిమళ జ్యోతి, ఏడీఎం అనిత, నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్లు నాగేశ్వరరెడ్డి, నాగరాజు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

కార్మిక శాఖలో మెకానిక్‌లను చేర్చాలి

అసెంబ్లీలో మాట్లాడుతున్న కడప ఎమ్మెల్యే మాధవి

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ఏసీ, ఫ్రిడ్జ్ మెకానిక్‌లను కార్మిక శాఖ పరిధిలోకి తీసుకురావాలని కడప ఎమ్మెల్యే మాధవి కోరారు. అసెంబ్లీ సమావేశాల్లో సోమవారం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు లక్ష మంది వరకు ఏసీ, ఫ్రిడ్జ్ మెకానిక్‌లున్నారని వారిని కార్మిక శాఖలో నమోదు చేసేలా చేస్తే వారి కుటుంబాలకు ఆసరాగా ఉంటుందన్నారు. గతేడాది ఆర్థిక బడ్జెట్‌లో కూడా ఇదే అంశాన్ని ప్రస్తావించానని గుర్తు చేశారు. అసంఘటిత, గుర్తింపు లేని కార్మికులకు ఆరోగ్య బీమా అందించాలని విన్నవించారు.

అక్రమ రిజిస్ట్రేషన్‌తో స్థలాన్ని కాజేశారు

● కుమారుడి నుంచి ఇప్పించాలని తండ్రి ఆవేదన


పాలకొండ్రాయుడు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో తన పేరుతో ఉన్న 5.50 సెంట్ల స్థలాన్ని కుమారుడు శ్రీనివాసులు, కోడలు ఈశ్వరమ్మ అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు పాలకొండ్రాయుడు వాపోయారు. సోమవారం తహసీల్దారు కార్యాలయంలో జరిగిన రెవెన్యూ క్లినిక్‌లో ఫిర్యాదు చేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తన కష్టార్జితంతో కొన్న 5.50 సెంట్ల స్థలాన్ని చిన్న కుమారుడు, కోడలు తనకు తెలియకుండా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించారని దీనిపై ప్రశ్నిస్తే వారు ఇంటి నుంచి బయటకు పంపినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఆర్డీవో సాయిశ్రీకు విన్నవించానని వివరించారు.

వినతులు పరిష్కరించాలని వేడుకోలు

● అర్జీదారులతో కిక్కిరిసిన కలెక్టరేట్

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ శ్రీధర్, చిత్రంలో జేసీ నిధి మీనా, జిల్లా అధికారులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారంలో క్షేత్రస్థాయి అధికారులు పట్టించుకోవడం లేదంటూ పలువురు అర్జీదారులు వాపోతున్నారు. కనీసం సమాచారం ఇవ్వడం లేదని, పరిష్కరించినట్లు చెబుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కడప కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా పలువురు అర్జీదారులు తరలి వచ్చి కలెక్టర్ శ్రీధర్‌కు వినతి పత్రాలు అందించారు. ఆయన మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో అర్జీలను నిర్లక్ష్యం చేయొద్దని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జేసీ నిధిమీనా, డీఆర్వో విశ్వేశ్వర నాయుడు, జడ్పీ సీఈవో ఓబులమ్మ, డీఆర్‌డీఏ పీడీ రాజ్యలక్ష్మి, సహకారశాఖాధికారి వెంకటసుబ్బయ్య, పర్యాటకశాఖాధికారి సురేష్‌కుమార్ తదితరులు వినతులు స్వీకరించారు.

పింఛను ఇచ్చి ఆదుకోండయ్యా

మాది కాశినాయన మండలం అంబవరం. మా మనవరాలు పుట్టుకతోనే మాట్లాడలేదు. నిత్యం సచివాలయం వద్దకు వెళ్తే అదిగో ఇదిగో అంటున్నారే తప్ప పింఛన్ మంజూరు చేయట్లేదు. సదరం ధ్రువపత్రం వచ్చేలా చేసి పింఛను మంజూరు చేయించాలి. **- చిన్నారితో అమ్మమ్మ లక్ష్మమ్మ**

పొలం దారి ఆక్రమించారు

మా పొలానికి ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న రహదారిని ఓ వ్యక్తి ఆక్రమించుకుని చదును చేసుకున్నారు. మరో వ్యక్తికి పంటను రాయించేశారు. ఇప్పుడు మా పొలానికి సాగు నీరు అందడం లేదు. దారి సౌకర్యమూ లేదు. అధికారులు విచారణ చేపట్టి న్యాయం చేయాలి. ఈ విషయపలు దఫాలుగా స్థానికంగా అర్జీలు ఇచ్చినా స్పష్టత లేదు. **- వెంకటమహేశ్వర్‌రెడ్డి, గండ్లూరు, కొండాపురం మండలం**

కారుణ్య నియామకం కల్పించండి

మా అమ్మానాన్నలు ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేస్తూ కొంత కాలం కిందట చనిపోయారు. కారుణ్య నియామకంలో నాకు ఉద్యోగం కల్పించాల్సి ఉన్నా ఇవ్వలేదు. రేషన్ కార్డు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు అందడం లేదు. నాకు వినికిడి లోపం ఉండటంతో ప్రభుత్వం సదరం ధ్రువపత్రం మంజూరు చేసింది. అధికారులు స్పందించి న్యాయం చేయాలి. **- హరి సత్యకృష్ణ, మామిళ్లపల్లె, సీకేదిన్నె మండలం**

అతిథి అధ్యాపక పోస్టులకు ముఖాముఖి

వైవీయూ, న్యూస్‌టుడే: యోగివేమన విశ్వవిద్యాలయం పీజీ కళాశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ సైన్సెస్ విభాగ గెస్ట్ ఫ్యాకల్టీ నియామకానికి ఈ నెల 25వ తేదీ 11 గంటలకు ముఖాముఖి నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఆచార్య శ్రీనివాస్ తెలిపారు. ఏదైనా విశ్వవిద్యాలయం నుంచి 55 శాతం మార్కులతో ఎంపీఈడీ, ఎంపీఈ ఉత్తీర్ణత పొంది 35 ఏళ్ల లోపు వయస్సు ఉండాలన్నారు. వివరాలకు www.yvu.edu.in వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL DISTRICT JUDGE, KADAPA
I.A. No. 667 of 2024
in
O.S.No. 42 of 2022
Between: (1) Amanchi Satyanarayana, Son of A.Subbarayudu, aged 54 years, Hindu, business.
(2) Amanchi Saraswathi, wife of A.Satyanarayana, aged about 52 years, Hindu, House wife.
3) Amanchi Madhavi Latha, wife of Amanchi Venkata Ramana, aged 39 years, Hindu, House wife.
Petitioners 1 to 3 are residing at D.No. 20/716, Radhakrishna Nagar, Co-Operative Colony, Kadapa City.
4) Gontimukkala Madhavi, Wife of Gontimukkala Subbaiah, aged 51 years, Hindu, House wife, residing at D.No. 41/46, Bharathi Bar Street, Shankarapuram, Kadapa City. ... Petitioners
And
Sunkesula Khader Basha, Son of late Sunkesula Moula Sab having died his L.Rs., 2 and 3 Smt. S.Jaharabee and another ...Respondents
Notice to 3rd respondent
3. Anakuru Reddy Sireesha, Daughter of Late Sunkesula Khader Basha, Wife of A.Mahaboob Basha, aged 38 years, Muslim, House wife, residing at D.No. 3/298-1, Akkayapalli, Sastry Nagar, Kadapa City.
The above named petitioners filed the above Petition under Order 22 Rule 4 of C.P.C. praying the Hon'ble court to implead you as a 3rd defendant in the above suit, being the legal heir of the deceased first defendant in the above suit. If you are having any objection, please appear on 05-03-2026 at 10.30 A.M. before the above Hon'ble Court either in person or through your authorized counsel. Otherwise the matter will be decided as exparte.
// By ORDER OF THE COURT //
SRI M.V.BALI REDDY, B.A., B.L.,
ADVOCATE, KADAPA Mobile No. 9440118269

ఏపీ ఎన్జీవో మహిళా విభాగం జిల్లా కార్యవర్గం ఎన్నిక

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: నగరంలోని ఎన్జీవో సంఘం జిల్లా కార్యాలయంలో సోమవారం మహిళా విభాగం జిల్లా కార్యవర్గాన్ని సోమవారం ఎంపిక చేశారు. జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. జిల్లా అధ్యక్షురాలిగా కృష్ణకుమారి, కోఛైర్‌పర్సన్‌గా విజయనిర్మలాదేవి, వైస్ ఛైర్మన్లుగా పద్మజ, జ్యోతి, మెర్సీ రాణి, శాంతి, రాధా, షాహిదాబేగం, కన్వీనర్‌గా సునీత, కో కన్వీనర్‌గా ఈశ్వరమ్మ, జాయింట్ కన్వీనర్లుగా బి.ఈశ్వరమ్మ, విజయభారతి, సునీతకుమారి, హిమజ, సంటెమ్మ, మేరీశాంతి, ముంతాజ్‌బేగంలను ఎంపిక చేశారు.

ఎన్జీవో జిల్లా మహిళా విభాగ కార్యవర్గంతో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, తదితరులు

సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్లతో సమావేశమైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని

మార్చి 14న జాతీయ లోక్ అదాలత్

కడప న్యాయవిభాగం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా మార్చి నెల 14వ తేదీ నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కోసం కడపలోని రెండో తరగతి మేజిస్ట్రేట్లతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని సోమవారం ముందస్తుగా సమావేశమయ్యారు. మండలాల వారీగా కేసుల వివరాలు న్యాయమూర్తిని అడిగి తెలుసుకున్నారు. కడపలోని న్యాయమూర్తులు అందరితో కేసుల పరిష్కారానికి సంబంధించి న్యాయమూర్తి చర్చించారు. ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయమూర్తి బాబా ఫకృద్దీన్ పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ క్లినిక్

కమలాపురం, న్యూస్‌టుడే: భూ సంబంధిత సమస్యలు త్వరితగతిన పరిష్కరించడానికి రెవెన్యూ క్లినిక్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని కడప ఆర్డీవో జాన్ ఎర్విన్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం రెవెన్యూ క్లినిక్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భూములు, రెవెన్యూ సంబంధిత అంశాలపై ఏవైనా సమస్యలుంటే అర్జీలు ఇస్తే పరిష్కరిస్తామని చెప్పారు. రైతులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం స్థానిక మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్‌తో కలిసి ఆయన పరిశీలించారు.

బాధితుల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి

బాధితుల సమస్యలు వింటున్న ఎస్పీ నచికేత్ విశ్వనాథ్

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: బాధితుల ఫిర్యాదులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ పోలీసులను సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయం నుంచి బదలాయించే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల-పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి బాధితులొచ్చి వారి ఫిర్యాదులను ఎస్పీకి అందజేశారు. వాటిని ఆయన పరిశీలించి బాధితులతో స్వయంగా మాట్లాడారు. సివిల్ విషయాల్లో పోలీసులు జోక్యం చేసుకోవద్దన్నారు. జిల్లా నలుమూలల నుంచి 102 ఫిర్యాదులొచ్చాయని విచారించి న్యాయం చేస్తామన్నారు.

మౌలిక వసతుల కల్పనపై ఆందోళన వద్దు

మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్, చిత్రంలో చోదకులు

సిద్దవటం, న్యూస్‌టుడే : చమురు ట్యాంకర్ల చోదకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పెట్రోల్ దుకాణాల డీలర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్ తెలిపారు. సిద్దవటం మండలం భాకరాపేట శివారులోని హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థలో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. అనంతరం నెల్లూరు జిల్లా అధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ చోదకుల సమస్యలను డిపో మేనేజరు దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. మౌలిక వసతుల కల్పనపై ఎవ్వరూ ఆందోళన చెందవద్దని ఆయన వివరించారు.

జిల్లాకు యూరియా

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లాకు యూరియా వచ్చింది. సోమవారం కడప రైల్వే స్టేషన్‌కు ర్యాక్‌లో వచ్చిన యూరియాను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు. జిల్లాకు వచ్చిన 2,390 టన్నుల యూరియాను ప్రైవేట్ డీలర్లకు 1190 టన్నులు. మార్క్‌ఫెడ్‌కు 1200 టన్నులు పంపినట్లు అధికారులు తెలిపారు.

రాష్ట్రస్థాయి గణిత పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నందలూరు, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి ఆర్కే ఒలింపియాడ్ నిర్వహించిన అబాకస్, వేదిక్ గణిత పోటీల్లో శ్రీఅన్నమాచార్య అకాడమీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు పాఠశాల కరస్పాండెంట్ శివప్రసాద్ తెలిపారు. కడపలో ఆదివారం నిర్వహించిన పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 500 మంది పాల్గొనగా. . అబాకస్‌లో విభాగంలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో తేజశ్రీ, ధావన్, వేదిక గణితంలో వివిధ మాడ్యూల్స్‌లో మెహక్, యశ్వంత్, హరి లోహిత్‌లు తృతీయ స్థానాల్లో నిలిచారని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు బాలాంజినేయులు, డైరెక్టర్లు హేమలత, ఉమామహేశ్వర్, ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చిరుత సంచారంపై భయాందోళన

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: మైలవరం-కొండాపురం మండలాల సరిహద్దుల్లో చిరుతపులి కనిపించడంపై స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. బొగ్గులపల్లె-రావికుంట వెళ్లే అటవీ ప్రాంతంలోని ఎర్రరోడ్డుపై ఆదివారం రాత్రి చిరుతను చూశామని కూలీలు చెప్పారు. ఈ విషయమై ముద్దనూరు ఫారెస్టు రేంజ్ ఇన్‌ఛార్జి అధికారిణి హేమాంజలి మాట్లాడుతూ తమ సిబ్బందిని పంపి ఆరా తీస్తామన్నారు. పాదముద్రలు సేకరించిన తర్వాత నిర్ధారణకు వస్తామన్నారు.

పాత కక్షలతో ఇరువర్గాల ఘర్షణ

● ఆరుగురిపై కేసు నమోదు

ముద్దనూరు, న్యూస్‌టుడే: ముద్దనూరు ఎస్సీగిరి కాలనీలో ఆదివారం అర్ధరాత్రి ఇరువర్గాల మధ్య పాతకక్షలతో ఘర్షణ చోటుచేసుకున్నట్లు సీఐ నాగేష్‌బాబు తెలిపారు. కాలనీలో నివాసం ఉన్న మంటి బాబ్జి ఇంటి వద్ద ఉండగా అదే కాలనీకి చెందిన సన్నబి మరో అయిదుగురు అతనిపై దాడి చేశారు. గాయపడిన బాబ్జిని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇరు కుటుంబాల మధ్య పాత కక్షలతో ఘర్షణ జరిగినట్లు బాధితుడి తల్లి నాగేశ్వరమ్మ ఫిర్యాదు మేరకు ఆరుగురిపై పోలీసులు కేసునమోదు చేశారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

లింగాల, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన మండల పరిధి తేర్నంపల్లెలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. అదే గ్రామానికి చెందిన వీరప్ప(63) రజక వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం అర్ధరాత్రి దుస్తులు నానబెట్టేందుకు ధోబీఘాట్‌కు వెళ్లారు. అక్కడ నీరు నింపేందుకు స్టాటర్‌ను ఆన్ చేసే క్రమంలో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందారు. సోమవారం ఉదయం మృతుడి కుటుంబ సభ్యులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు.

కేసీ కాలువలో మృతదేహం లభ్యం

దువ్వూరు, న్యూస్‌టుడే : దువ్వూరు ఎస్సీ కాలనీ సమీపంలోని కేసీ కాలువలో సోమవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై ధనుంజయుడు తెలిపారు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో కాలువలో నుంచి మృతదేహాన్ని పోలీసులు బయటికి తీశారు. మృతునికి 60 ఏళ్ల పైబడి ఉంటాయని, దువ్వూరు వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవ పరీక్షలకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

కారు ఢీకొని జింక మృత్యువాత

ఖాజీపేట, న్యూస్‌టుడే: చెన్నముక్కపల్లె సమీపంలోని జాతీయ రహదారిపై కారు ఢీకొనడంతో జింక మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. కడప నుంచి మైదుకూరు వెళ్తున్న కారు జింకను ఢీకొట్టింది. ప్రమాదంలో గాయపడిన జింక ప్రాణాలు కోల్పోయింది. జంతువు మృతికి కారణమైన వాహనదారుడిని సమీప టోల్‌గేట్ కార్యాలయంలో సీసీ కెమెరాలతో గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.

దంపతులపై దాడి.. కేసు నమోదు

కడప నేరవార్తలు: కడప కో-ఆపరేటివ్ కాలనీకి చెందిన మల్లిక, జితేంద్రరెడ్డి దంపతులపై జరిగిన దాడి ఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అదే ప్రాంతానికి చెందిన సునీల్ వారిపై దాడికి పాల్పడగా బాధితులు పోలీసులను ఆశ్రయించారు.

డిమాండ్ల సాధనకు నిరాహార దీక్ష

దీక్షలకు సంఘీభావం తెలిపిన ఆర్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేసుయాదవ్, నాయకులు

కడప విద్య, న్యూస్‌టుడే: మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఆర్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేశుయాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష లకు సోమవారం ఆర్‌ఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి సాయి, జిల్లా అధ్యక్షుడు వంశీ, న్యాయవాది వరకుమార్‌లతో కలిసి ఆయన సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఓబులేసుయాదవ్ మాట్లాడుతూ.. దీక్షల్లో కూర్చున్న కార్మికులకు ఏదైనా జరిగితే నగరపాలక సంస్థ అధికారులే బాధ్యత వహించాలన్నారు. నాలుగు రోజులుగా కార్మికులు దీక్షలు చేస్తున్నా చర్చలు జరిపి పరిష్కరించకపోవడం సరికాదని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలన్నారు.

గణితంలో రాణిస్తే అద్భుత అవకాశాలు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ విద్యార్థులు గణితంలో రాణిస్తే ఏఐలో ఉన్నత పరిశోధనలు చేయడానికి వీలుంటుందని తమిళనాడు రాష్ట్రం వెల్లూరులోని విట్ విశ్వవిద్యాలయం గణిత శాస్త్ర విభాగ ప్రొఫెసర్ డాక్టర్ పీవీ సత్యనారాయణ అన్నారు. సోమవారం అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు కృత్రిమ మేధస్సు, యంత్ర అభ్యాసం రంగాల్లో గణిత శాస్త్ర ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. లీనియర్ ఆల్జీబ్రా, ప్రాబబిలిటీ, స్టాటిస్టిక్స్, కాల్కులస్ వంటి గణిత అంశాలు ఏఐ, ఎమ్ఎల్ అభివృద్ధిలో ముఖ్యమని చెప్పారు. నేడు ప్రపంచం కృత్రిమ మేధస్సు చుట్టూ తిరుగుతుందని, విద్యార్థులు కూడా ఈ రంగంలో రాణించి భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు పొందాలన్నారు. అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలు చెప్పారు. కార్యక్రమంలో అన్నమాచార్య కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ హరినాథ్‌రెడ్డి, పార్వతి, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విట్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ పీవీ సత్యనారాయణ.. పాల్గొన్న అన్నమాచార్య విద్యార్థులు

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER
బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెని 7382114647.

REAL ESTATE

PLOT FOR SALE
Plot for sale. 5 cents in A1 Colony, Saipeta, near Vinayaka Nagar, Kadapa. Interested parties can call to below number for further details. Contact: 9764770492.

TO LET
2 BHK Apt With Car Parking, At Vaishnavi Apts, Kt Road, Tirupathi For Rent 18000/Pm. Contact: 9246544817, 9849860397

JOBS
హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే మొదటినెల 5 వేలు కమీషన్. వర్కర్స్ జీ: 15K, ఫ్రీ వసతి, ఫుడ్. 8121541212

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ॥ 330/- మాత్రమే
Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

రాజంపేట

•రాజంపేట • బద్వేలు

చలో విజయవాడ గోడపత్రాల ఆవిష్కరణ

గోడ పత్రాలను ఆవిష్కరిస్తున్న ఎస్టీయూ నాయకులు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: ఈ నెల 25న జరిగే చలో విజయవాడ ధర్నాను విజయవంతం చేయాలని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ పుల్లయ్య పిలుపునిచ్చారు. ఎస్టీయూ ఆధ్వర్యంలో పోరుమామిళ్లలో సోమవారం కార్యక్రమానికి చెందిన సమర శంఖారావం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని అన్నారు. డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. కేంద్రం ఇచ్చిన 57 జీవోను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

రైతు బజారు ఏర్పాటుకు వినతి

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: పోరుమామిళ్లలో రైతు బజారు ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ నిధిమీనాను సోమవారం కడపలో కలిసి వినతిపత్రం అందజేసినట్లు బద్వేలు మార్కెట్ యార్డు ఛైర్మన్ సుప్రజ తెలిపారు. కలసపాడు, బి.కోడూరు, కాశినాయన మండలాలకు పోరుమామిళ్ల కేంద్రంగా ఉందని.. ఇక్కడి రైతులు తమ ఉత్పత్తుల విక్రయానికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బజారు ఏర్పాటు చేయాలని విన్నవించినట్లు చెప్పారు.

జేసీకి వినతి పత్రాన్ని అందజేస్తున్న మార్కెట్‌యార్డు ఛైర్మన్ సుప్రజ

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM to 1 PM) రాజంపేట : 9441872651 బద్వేలు గ్రామీణ : 8008573493

?: బద్వేలు పురపాలికలోని వెంకటయ్యనగర్‌లోని కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు ముందుకు కదలడం లేదు.
- నరసింహులు, స్థానికుడు

✓: పూడిక తీయించి సమస్యను పరిష్కరిస్తాం.

?: వెలుగు పాఠశాల వెనుక గట్టుపల్లె సోమశిల ముంపు వాసుల పునరావాస కాలనీలో వీధిదీపాలు వెలగడం లేదు. రాత్రివేళల్లో అంధకారం నెలకొంటోంది. - గంగాధర్, స్థానికుడు

✓: మరమ్మతు పనులు చేపట్టి దీపాలు వెలిగేలా చూస్తాం.

?: చింతబుత్తాయిపల్లెలో ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా జరగడం లేదు. - గ్రామస్థులు

✓: చెత్త సేకరణ విధిగా జరిగే చర్యలు తీసుకుంటాం. **(పై సమస్యలకు బద్వేలు పురపాలిక కమిషనరు నరసింహారెడ్డి సమాధానం చెప్పారు.)** - న్యూస్‌టుడే, బద్వేలు గ్రామీణ

రూ.లక్షలు వెచ్చించి.. మూలకు నెట్టి

అలంకారప్రాయంగా కియోస్క్ యంత్రాలు

బి.కోడూరు, న్యూస్‌టుడే: రైతులకు సులభంగా, పారదర్శకంగా సేవలు అందించడానికి గత ప్రభుత్వం ఆర్‌బీకే (ప్రస్తుతం ఆర్ఎస్కే)ల్లో కియోస్క్ యంత్రాలు ఏర్పాటు చేసింది. ఆలోచన బాగున్నా.. ఆచరణలోని నిర్లక్ష్యంతో నిరుపయోగంగా మారాయి. పలు కారణాలతో ఎక్కడా ఉపయోగిస్తున్న దాఖలాలు లేవు. లక్షలు వెచ్చించి యంత్రాలు కొనుగోలు చేసినా.. దుమ్ము, ధూళి నిండి ఆర్ఎస్కేలలో అలంకారప్రాయంగా మారాయి.

నియోజకవర్గంలో 98 చోట్ల నిరుపయోగం

నియోజకవర్గంలోని 98 కేంద్రాల్లో సుమారు రూ.73.50 లక్షల వ్యయంతో కియోస్క్ యంత్రాలు ఏర్పాటు చేయగా.. దాదాపు అన్ని చోట్ల నిరుపయోగంగా మారాయి. కొన్ని కేంద్రాల్లో మరమ్మతులకు గురవగా.. మరికొన్ని కేంద్రాల్లో అంతర్జాల సౌకర్యం అందుబాటులో లేక వినియోగించడం లేదు. కూటమి ప్రభుత్వం రాగానే ఆర్బీకేలను రైతు సేవా కేంద్రాలుగా మార్చారు. అంతే కాకుండా పలు కేంద్రాలను విలీనం చేశారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 60 రైతు సేవాకేంద్రాలు ఉన్నాయి.

తంగేడుపల్లెలో వినియోగంలో లేని యంత్రం

ప్రభుత్వ నిర్ణయం మేరకు చర్యలు

నిరుపయోగంగా ఉన్న కియోస్క్‌లపై ప్రభుత్వ నిర్ణయం మేరకు చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం చాలా యంత్రాలు పనిచేయడం లేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక రైతు సేవా కేంద్ర సిబ్బంది చరవాణుల్లో యాప్‌లు ఇన్‌స్టాల్ చేసుకుని విత్తనాలు, పురుగు మందులు తదితర సేవలు సులభంగా అందిస్తున్నారు.
- మురళీధర్‌రెడ్డి, ఏడీఏ పోరుమామిళ్ల

గ్రామస్థాయిలో తెదేపా బలోపేతానికి కృషి

నందలూరు, న్యూస్‌టుడే: గ్రామస్థాయి నుంచే పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు అన్నారు. సోమవారం మండల తెదేపా పార్టీ నూతన కార్యాలయాన్ని ఆయన నియోజకవర్గ పరిశీలకులు చిట్టిబాబుతో కలిసి ప్రారంభించారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మూసేసిన ఆల్విన్ కర్మాగారం స్థానంలో నూతన పరిశ్రమ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరుతామని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బయ్య, నాయకులు సుబ్బరాయుడు, ప్రవీణ్ కుమార్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ పాల్గొన్నారు.



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నియోజకవర్గ బాధ్యుడు చమర్తి

పంచాయతీ నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: మండలంలోని పంచాయతీల్లో 15వ ఆర్థిక సంఘం నిధులు దుర్వినియోగం చేసిన సర్పంచ్‌లు, అధికారుల నుంచి తిరిగి వసూలు చేయలేదని కలెక్టరేట్‌లో జరిగిన పరిష్కార వేదికలో సోమవారం ఫిర్యాదు చేసినట్లు తెదేపా మండల ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులు చేపట్టడానికి కేంద్రం విడుదల చేసిన ప్రజాపద్దును పలువురు దారి మళ్లించారని అన్నారు. వాటిపై విచారణ చేసి నిగ్గు తేల్చినా నిధులు రాబట్టలేదని వెల్లడించారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు ఉచితంగా కేటాయిస్తారని ఎంఈవోలు లావణ్య, బ్రహ్మయ్య తెలిపారు. ఒంటిమిట్ట, కొత్తమాధవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు, మండల సమాఖ్య (వెలుగు) కార్యాలయంలో సోమవారం కరపత్రాలను ఆవిష్కరించారు. మార్చి 10 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం

సుండుపల్లి, న్యూస్‌టుడే: సీఎం సహాయ నిధి పేదలకు వరంలాంటిదని తెదేపా నాయకులు మహేష్‌నాయుడు, రమేష్‌నాయుడులు అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో సోమవారం తిమ్మసముద్రం గ్రామానికి చెందిన కిషోర్‌కుమార్‌కు సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు.

డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు కృషి

సిద్దవటం: డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిద్దవటం ఎస్ఐ హారిక, జనవిజ్ఞానవేదిక జిల్లా అధ్యక్షుడు సమీర్‌బాషా అన్నారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో సోమవారం డ్రగ్స్, గంజాయి నివారణపై అవగాహన కరపత్రాలను ఆవిష్కరించారు. జవివే మండల అధ్యక్షుడు రామకేశవ, వెంకటసుబ్బయ్య, ఉపాధ్యాయులు హరికొండయ్య, నరసింహులు పాల్గొన్నారు.

పెట్రోల్ దాడిపై దర్యాప్తు ముమ్మరం

కాశినాయన, న్యూస్‌టుడే: గంగనపల్లెకు చెందిన యువకునిపై పెట్రోల్ పోసి నిప్పంటించి పరారైన కేసులో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్ తెలిపారు. బద్వేల్, పోరుమామిళ్ల సీఐలు రామకృష్ణ, హేమసుందరరావు, ఎస్సై యోగేంద్ర, క్లూస్ టీం దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఘటనా స్థలాన్ని కాశినాయన ఆశ్రమ ప్రాంతాన్ని డీఎస్పీ సోమవారం పరిశీలించారు. ఘటనకు స్నేహితుల మధ్య విభేదాల లేక ప్రేమ వ్యవహారమా ఇంకా పలు కోణాలలో విచారణ చేపట్టామని ఆయన వెల్లడించారు. అనుమానితునిగా ఉన్న ఓ యువకుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

చోరీ యత్నంలో నిందితులకు రిమాండ్

బద్వేలు, బి.కోడూరు న్యూస్‌టుడే: బి.కోడూరు మండలం పాయలకుంట్ల రైస్ మిల్లు వద్ద ఈ నెల 21 జరిగిన గొలుసు చోరీ కేసులో అదుపులోకి తీసుకున్న ఇద్దరు నిందితులను సోమవారం బి.కోడూరు, బద్వేలు గ్రామీణ పోలీసులు కోర్టులో హాజరు పరిచారు. సీఐ కృష్ణయ్య వెల్లడించిన వివరాల మేరకు. . పాయలకుంట్ల రైస్ మిల్లు అరటి పండ్లు అమ్ముకుంటున్న కొల్లా హరిత వద్దకు ఇద్దరు వ్యక్తులు వెళ్లి.. పళ్లు కొంటామని ఆమెను మాటల్లో పెట్టి మెడలోని బంగారు గొలుసు లాక్కొడానికి యత్నించారు. ఆమె ప్రతిఘటించడంతో వారు పరారయ్యారు. స్థానికుల సహకారంతో పోలీసులు వారిని అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. నిందితులను నందలూరు మండలం నీలిపల్లెకు చెందిన యోటూరి శివకుమార్, మరొకరు నందలూరు టౌన్‌కు చెందిన బద్రి శంకరయ్యగా గుర్తించారు. కోర్టు రిమాండ్ విధించినట్లు తెలిపారు.

మౌలిక వసతుల కల్పనకు డిమాండ్

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: పురపాలిక పరిధిలోని పేదల కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బద్వేలు పురపాలికలో డ్రైనేజీ పనుల కోసం మంజూరైన రూ.39 కోట్ల నిధుల డీపీఆర్‌లో పేదల కాలనీలను చేర్చకపోవడం బాధాకరమన్నారు. సమస్యను పరిష్కరించకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు అనిల్, బాబు, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ చంద్రశేఖర్

కనీస వేతనం కోరుతూ అంగన్‌వాడీల ఆందోళన

రాజంపేట, న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం ఆగదని అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు ఈశ్వరమ్మ అన్నారు. మూడు రోజుల రిలే దీక్షల్లో భాగంగా సోమవారం రాజంపేట ఎన్జీవో కార్యాలయం వద్ద మొదటి రోజు దీక్షను చేపట్టారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో సీఎం చంద్రబాబు ఇచ్చిన కనీస వేతనం హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. యూనియన్ నాయకులు విజయమ్మ, లక్ష్మీదేవి, శివరంజని తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీవో కార్యాలయం వద్ద రిలే దీక్షలు చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు భైరవప్రసాద్ కోరారు. ఆ సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట రిలే దీక్ష చేపట్టారు. ప్రభుత్వం అంగన్‌వాడీలకు కనీస వేతనం అందించాలని డిమాండ్ చేశారు. నాయకులు విజయమ్మ, జ్యోతి, బాలవీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో చొరవ అవసరం

సబ్‌కలెక్టర్ భావనకు సమస్యలను విన్నవిస్తున్న బాధితులు

రాజంపేట, న్యూస్‌టుడే: సమస్యలతో వచ్చే బాధిత ప్రజల కష్టాలను తెలుసుకుని వాటిని త్వరగా పరిష్కరించేందుకు చొరవ చూపాలని ఆయా మండలాల తహసీల్దార్లను సబ్‌కలెక్టర్ హెచ్.ఎస్.భావన ఆదేశించారు. స్థానిక సబ్‌కలెక్టర్ సభాభవనంలో సోమవారం జరిగిన ప్రజా పరిష్కార వేదికలో ఆమె అర్జీలను స్వీకరించారు. ఎంజీపురానికి వెళ్లే మార్గంలో దళితుల కొళ్లపారాల స్థలాలను కొందరు ఆక్రమించారని బాధితులు ఆమెకు విన్నవించారు.

● **రాజంపేట గ్రామీణ:** వారసత్వంగా వస్తున్న భూమిని అన్ని పత్రాలు ఉన్నా ఆన్‌లైన్ చేయడం లేదంటూ మండల తహసీల్దార్ పీరు మున్నిసా పెద్దకారంపల్లికి చెందిన అర్జీదారుడు నారాయణ ఫిర్యాదు చేశారు.

● **బద్వేలు:** బద్వేలు రెవెన్యూ డివిజన్‌లో ఉన్న భూసమస్యలను తక్షణం పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కోరారు. స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం జరిగిన రెవెన్యూ క్లినిక్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. కూటమి నాయకులు రోషన్న, బద్వేలు తహసీల్దార్ ఉదయభాస్కర్‌రాజు, గ్రామీణ సీఐ కృష్ణయ్య పాల్గొన్నారు.

అర్జీలను పరిశీలిస్తున్న ఆర్డీవో చంద్రమోహన్, చిత్రంలో బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

ఆక్రమిత భూములు పేదలకు ఇవ్వాలి

అట్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఆక్రమిత ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చాంద్‌బాషా కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం పలు గ్రామాల ప్రజలు తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దారు సుబ్బలక్ష్మమ్మకు వినతి పత్రం అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శులు స్వప్న, రమణయ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

ఐక్యత చాటారు.. సాగు నీరు సాధించుకున్నారు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: జనవరి అనంతరం చెరువులు, నదుల్లో నీరు తగ్గడం సాధారణం. ఈ సమయంలో సాగు నీటికి రైతులు ఇబ్బందులు పడుతుంటారు. రాబోయే సాగు నీటి కష్టాలను హస్తవరం, చెర్లోపల్లి గ్రామస్థులు ముందుగానే అంచనా వేసి పరిష్కార చర్యలు తీసుకున్నారు. చెయ్యేరులో వృథాగా పోతున్న నీటిని చెరువులోకి మళ్లించారు. వీరి ఆలోచనకు కూటమి నాయకుడు జగన్‌మోహన్‌రాజు సహకరించారు. భారీ యంత్రాలు ఏర్పాటు చేసి చెయ్యేరు నుంచి మన్నూరు చెరువులోకి నీరు చేరేలా కాలువ పూడిక తీయించారు. దీంతో చెరువు నిండుకుండలా మారింది. దాంతో వేసవి ఇబ్బందులు తప్పాయని గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యానపంటలే ఆధారం

హస్తవరం, మన్నూరు, చెర్లోపల్లి, బోయనపల్లి, కారంపల్లి, పంచాయతీల ప్రాంత రైతులు ఎక్కువగా ఉద్యాన పంటలు సాగు చేస్తుంటారు. చెరువుతో వారికి ప్రత్యేకంగా సాగు నీరు అందకపోయినా.. నీటి మళ్లింపుతో భూగర్భ జలాలు పెరిగాయి. దాంతో మారో ఆర్నెళ్ల పాటు నీటి సమస్యలు రావని రైతులు చెబుతున్నారు. గతంలో అన్నమయ్య జలాశయం నుంచి నీరు వదిలిన కూడా ఈ స్థాయిలో చెరువు నిండేది కాదని.. సమష్టి కృషితోనే సాధ్యమైందని వారు తెలిపారు.

పూర్తి స్థాయిలో నిండిన మన్నూరు చెరువు

సుమారు 200 ఎకరాల్లో వరి

రాజంపేట పరిధిలోని పోలి, మన్నూరు చెరువుల్లో నీరు ఉండడంతో సాగు నీటికి ఇబ్బందులు ఉండవని రైతులు భావిస్తున్నారు. పోలి చెరువు కింద దాదాపు 200 ఎకరాల్లో వరి పంట సాగవుతోంది. ఉద్యాన పంటలకు ఇబ్బంది లేదని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సరిచేస్తే.. దారి చూపుతా

టేకూరుపేట- పోరుమామిళ్ల ప్రధాన రహదారిలో మలుపు వద్ద ఏర్పాటు చేసిన సూచిక బోర్డు వాహనదారులకు కనిపించడం లేదు. ముందు వైపున చెట్లు పెరగడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఆ ప్రాంతంలో రోడ్డు ఇరువైపులా రెండు బావులు ఉన్నాయి. రాత్రివేళల్లో గుర్తించకపోతే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పోరుమామిళ్ల

ఈ రహదారి గుంతలమయం

నిత్యం రద్దీగా ఉండే రాయచోటి-వీరబల్లి రోడ్డు గుంతలమయంగా మారింది. రాకపోకలు సాగించాలంటే వాహనదారులు, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. అధికారులు గతంలో నామమాత్రంగా ప్యాచింగ్‌లు వేయడంతో ప్రస్తుతం అధ్వానంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని మరమ్మతులు చేయించాలని వాహనదారులు కోరుతున్నారు. ఆర్‌అండ్‌బీ ఏఈ సురేష్ మాట్లాడుతూ రోడ్డు విషయమై ఉన్నతాధికారులకు తెలుపుతామన్నారు. - న్యూస్‌టుడే, వీరబల్లి

రోడ్డెక్కిన జలం.. నోటికందడం గగనం

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని బోయనపల్లి చెంచుగారిపల్లి వద్ద నీటి పైపులైన్ పగిలిపోవడంతో తాగు నీరు వృథాగా పోతోంది. కొన్ని రోజులుగా సమస్య నెలకొన్నా.. పట్టించుకునే నాథుడే కరవయ్యారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులే నిర్లక్ష్యంగా ఉంటున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

అధ్వానం.. ప్రభుత్వ కార్యాలయ మార్గం

సిద్దవటంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లే దారి అధ్వానంగా ఉంది. రాళ్లు, మట్టి, పిచ్చిమొక్కలతో నిండి దయనీయంగా ఉంది. నడిచి వెళ్లాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దశాబ్దాలు గడుస్తున్నా దారిని అభివృద్ధి చేయకపోవడంతో పలువురు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సిమెంటు దారిని నిర్మించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సిద్దవటం

సమగ్ర విచారణ జరిపించాలి

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: యువకుల అనుమానాస్పద మృతిపై సమగ్ర విచారణ జరపాలని సీపీఐ ఏరియా కార్యదర్శి మస్తాన్ డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. దళిత యువకుల మృతిపై విచారణ జరిపి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. నాయకులు ప్రసాద్, కేశవ, సఫా, రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి సహాయార్థం విరాళాల సేకరణ

కలసపాడు, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన చిన్నారి పునర్వికను (ఎనిమిది నెలలు) కాపాడేందుకు ప్రజలు సహకరించాలని రాజుపాళెం యువత కోరారు. సోమవారం మండలంలోని పుల్లారెడ్డిపల్లె, రాజుపాళెం, కలసపాడు తదితర గ్రామాల్లో పర్యటించి ప్రజల నుంచి రూ.30 వేల విరాళాలు సేకరించారు. యువత జాన్‌బాబు, రాజశేఖర్, నాని తదితరులు పాల్గొన్నారు.

అమ్మో.. ఆ పంచాయతీకా మేం వెళ్లం!

డిప్యుటేషన్‌కు వెనుకాడుతున్న కార్యదర్శులు

సిద్దవటం, న్యూస్‌టుడే: మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీలో పనిచేయాలంటే గ్రామ కార్యదర్శులు విముఖత చూపుతున్నారు. గతంలో పంచాయతీలో జరిగిన అవకతవకలు తదితర కారణాలతో బాధ్య కార్యదర్శులుగా వెళ్లడానికి కూడా వెనుకడుగు వేస్తున్నారు. సెలవుపై వెళ్లిన కార్యదర్శి ఇప్పటికీ విధుల్లోకి చేరకపోవడంతో పంచాయతీ అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. దాంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

● మండలంలోని పంచాయతీల్లో మాధవరం-1 గ్రామ పంచాయతీ పెద్దది. సుమారు పదిహేను వేల మంది జనాభా ఉన్నారు. గతంలో ఈ పంచాయతీ పన్నులు వసూళ్లలో అవకతవకలు, రికార్డులలో పేర్లు మార్పులు లాంటి అక్రమాలు జరిగినట్లు వెలుగులోకి వచ్చాయి. వాటిపై డీఎల్‌పీవోలు పలుమార్లు విచారణ చేపట్టారు. ముగ్గురు కార్యదర్శులపై కేసులు నమోదయ్యాయి. దాంతో పాటు ఉన్న అధికారి సెలవు వెళ్లారు. దాంతో పంచాయతీ పరిధిలో చెత్త నిల్వలు, పైపులైను లీకేజీలు, విద్యుత్తు దీపాలు వెలగకపోవడం, కాలిపోయిన తదితర సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు. పంచాయతీ సమావేశాలు, పనులకు ఆమోదం, బిల్లులు మంజూరు కావడం లేదు. ● మాధవరం-1 గ్రామ పంచాయతీకి త్వరలోనే డిప్యూటేషన్‌పై మరొక గ్రామ కార్యదర్శిని నియమిస్తామని, పరిపాలన సాగడానికి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో ఫణిరాజకుమారి అన్నారు.

వాహనదారులకు శిరస్త్రాణంతో రక్షణ

కలసపాడు, న్యూస్‌టుడే: వాహనదారులు శిరస్త్రాణం ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కాపాడుకోవచ్చని ఎస్సై సుభాన్ తెలిపారు. మండల కేంద్రంలోని గిద్దలూరు ప్రధాన రహదారిలో సోమవారం సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టారు. పత్రాలు సరిగా లేని వాహనాలకు జరిమానా విధించారు. అనంతరం పలువురికి రహదారి భద్రతపై అవగాహన కల్పించారు.

విద్యా సామగ్రి పంపిణీ

సుండుపల్లి: చదువుతోనే అభివృద్ధి చెందుతామని విద్యార్థులకు ప్రోత్సాహంగా తమ వంతు బాధ్యతగా పరీక్ష సామగ్రి అందజేస్తున్నట్లు రాయవరం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వెంకటసిద్ధయ్య, సతీమణి నాగేశ్వరి అన్నారు. జి.కె.రాచపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు సోమవారం ఉచితంగా పరీక్ష సామగ్రి అందజేశారు.

పంటల సాగుకు యూరియా కొరత రానివ్వం

యూరియా పంపిణీ పరిశీలిస్తున్న ఏడీఏ లక్ష్మీమాధవి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: రబీ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులకు యూరియా కొరత రాకుండా చర్యలు తీసుకుంటామని కడప డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మీమాధవి అన్నారు. డీఏవో చంద్రానాయక్ ఆదేశాలతో ఏడీఏ సోమవారం కొత్తమాధవరం ఆర్ఎస్‌కే కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం కర్షకులతో మాట్లాడారు. ఒంటిమిట్టలో కొంతమంది ప్రైవేటు వ్యాపారులు యూరియా బస్తాను రూ.400 ఇవ్వాలని అడుగుతున్నారని ఆమెకు రైతులు ఫిర్యాదు చేశారు. ఒంటిమిట్టలో ఆర్ఎస్‌కేని తిరిగి ప్రారంభించాలని విన్నవించారు. ఏవోలు మంజులరాణి, సుమంత్‌రెడ్డి పాల్గొన్నారు.

సంత్ గాడ్గే మహారాజ్ జయంతి

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: సంత్ గాడ్గే మహరాజ్ బాబా జయంతిని పోరుమామిళ్లలో సోమవారం నిర్వహించారు. రజక సంఘం నాయకులు కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తన కీర్తనల ద్వారా ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన కల్పించారని తెలిపారు. నాయకులు గురయ్య, నారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.

బాబా చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు

భక్తిశ్రద్ధలతో తిరునాల

సుండుపల్లి, న్యూస్‌టుడే: చెన్నంశెట్టిపల్లి సమీపంలోని యల్లమ్మ తల్లి ఆలయంలో తిరునాల ఉత్సవాలు సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు.

CHANGE OF NAME/ ADDING SURNAME

I, RAMA SAMPOORNA, that my son's Name DILEEP (Old Name), S/o RAMA REDDY SEKHAR, R/o D.No. 7/4, Ramavandlapalli, T Sundupalli Mandal, Y.S.R. Kadapa Dist. I add Surname my Son's Name to RAMA DILEEP (New Name). Henceforth, my Son's name shall be known as RAMA DILEEP (New Name) for all purposes.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

ప్రొద్దుటూరు

● ప్రొద్దుటూరు ● జమ్మలమడుగు ● మైదుకూరు

భక్తిశ్రద్ధలతో పెద్దమ్మ దేవర

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: పెద్దమ్మ దేవర భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. సోమవారం చల్ల వితరణ కార్యక్రమాన్ని పెద్దమ్మ దేవర కమిటీ అధ్యక్షుడు తాతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి చేపట్టారు. పెద్దమ్మ, గంగమ్మ, పోలేరమ్మ ఆలయాల వద్ద చల్లతో నిండిన కుండలను ఊరేగింపుగా తీసుకొచ్చారు. తెదేపా కడప పార్లమెంట్ అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న పెద్దమ్మ దేవర కమిటీ అధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి

వేడుకగా శివపార్వతుల కల్యాణం

ప్రొద్దుటూరు పట్టణం : పట్టణంలోని మిట్టమడి మూడో వీధిలో శివపార్వతుల కల్యాణ మహోత్సవం వేడుకగా నిర్వహించారు. ఉదయం నుంచి అభిషేకాలు, హోమాలు చేశారు.

కల్యాణానికి హాజరైన భక్తులు

నేటి నుంచి బి.మఠం పట్టాభిషేక మహోత్సవం

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠాధిపతిగా వేంకటాద్రిస్వామి పట్టాభిషేక మహోత్సవం మంగళవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు మఠం మేనేజర్ ఈశ్వరయ్యాచారి తెలిపారు. వేదపండితుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించనున్నారు.

రామలింగేశ్వరస్వామి హుండీ ఆదాయం లెక్కింపు

ప్రొద్దుటూరు పట్టణం : ప్రొద్దుటూరు ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం సోమవారం లెక్కించారు. రూ.80,035 ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీధర్ తెలిపారు. ఆలయ డివిజన్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ధర్మకర్త శ్రీనివాసులు, అర్చకులు రాజశేఖరశర్మ, శివయ్యశర్మ పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యమందించడమే లక్ష్యం

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన వైద్యమందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెదేపా కడప పార్లమెంట్ అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు జమ్మలమడుగు మార్కెట్‌యార్డులో 25 మంది లబ్ధిదారులకు రూ.19 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నాగేశ్వరరెడ్డి, వైస్ ఛైర్మన్ మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షుడు పొన్నతోట శ్రీనివాసులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే రెవెన్యూ క్లినిక్

ప్రొద్దుటూరు గ్రామీణ, దువ్వూరు, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికే రెవెన్యూ క్లినిక్ నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో సాయిశ్రీ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ప్రొద్దుటూరు, దువ్వూరు తహసీల్దారు కార్యాలయాల్లో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌లలో ఆమె పాల్గొన్నారు. ప్రొద్దుటూరులో 43, దువ్వూరులో 45 ఫిర్యాదులను స్వీకరించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ప్రొద్దుటూరులో ఆర్డీవో సాయిశ్రీకి సమస్య విన్నవిస్తున్న అర్జీదారులు

మైనార్టీ విద్యకు గ్రహణం

● పునాది దశలోనే జూనియర్ కళాశాల భవన నిర్మాణం
● రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు బాలిష్టాలు

అమృతానగర్‌లో అసంపూర్తిగా ఉర్దూ జూనియర్ కళాశాల కట్టడాలు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రధాని జన వికాస్ యోజన (పీజేవీఎస్)లో భాగంగా ప్రొద్దుటూరు మండల పరిధిలో రూ.18 కోట్లు చొప్పున మైనార్టీ బాలురు, బాలికలకు వేర్వేరుగా రెసిడెన్షియల్ పాఠశాలలు, రూ.1 కోటితో సద్భావన మండపం పనులకు అడుగులు పడలేదు. టెండర్ల దశలోనే నిలిచిపోవడంతో పనులు రద్దు చేశారు.

● చౌడూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని తోపు భూముల్లో కేటాయించిన 4.80 ఎకరాల్లో రూ.18 కోట్లతో బాలుర రెసిడెన్షియల్ ఏర్పాటు పనులకు రైతులు వ్యతిరేకించారు. దీంతో క్షేత్రస్థాయిలో నిర్మాణాలు చేపట్టలేదు. సవరించిన నిర్మాణ సామగ్రి ధరలు పెంచకపోవడంతో బాలికల రెసిడెన్షియల్ పాఠశాలకు రూ.18 కోట్లతో టెండర్లు జారీ చేసినా గుత్తేదారులు ముందుకు రాలేదు. అమృతానగర్‌లో రూ.కోటితో సద్భావన మండపం నిర్మాణానికి గుత్తేదారులు ఆసక్తి చూపలేదు. గత వైకాపా పాలకుల నిర్లక్ష్యం, అధికారుల బాధ్యతారాహిత్యం, సాంకేతిక లోపాలతో నిధులు మంజూరైనా వినియోగించకపోవడంతో రూ.37 కోట్ల నిధులు రద్దయ్యాయి.

● అమృతానగర్‌లో పీజేవీఎస్ కేంద్రప్రాయోజిత రూ.3.60 కోట్లతో చేపట్టిన మైనార్టీ జూనియర్ కళాశాలకు నిధులలేమితో కట్టడాలు పూర్తి కాలేదు. పునాదిపై నిర్మించిన కాంక్రీటు ఇనుప కడ్డీలకు తుప్పు పడుతున్నాయి. ముళ్లచెట్లతో ప్రజాధనం వృథా అవుతోంది. రెండేళ్ల తర్వాత ఎట్టకేలకు రూ.65.46 లక్షల బిల్లులు తీసుకున్న గుత్తేదారు అసంపూర్తి పనుల నుంచి తప్పుకున్నారు.

నివేదిక రూపొందిస్తాం

మైనార్టీ జూనియర్ కళాశాల నిర్మాణం చేపట్టిన గుత్తేదారు పాత టెండరు రద్దుకు పంపిన ప్రతిపాదనకు ఆమోదం రాగానే మిగిలిన పనులు పూర్తి చేసేందుకు ఎంత వ్యయం అవుతుందో నివేదిక రూపొందిస్తాం. మూడు టెండర్లకు సంబంధించి మొత్తం రూ.37 కోట్ల పనులను గత ఆరు నెలల కిందట రద్దు చేశారు.
- మురళీధర్‌రెడ్డి, డీఈ, ఏపీఈడబ్ల్యూఐడీసీ

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
ప్రొద్దుటూరు : 9966349431
జమ్మలమడుగు : 9494294241
మైదుకూరు : 8008573447

? : తిమ్మాపురంలో కొన్ని విద్యుత్తు వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళల్లో ఇబ్బందులు పడుతున్నాం. - **నరేష్, స్థానికుడు**

☑ : గ్రామంలో వీధిదీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - **వీరారెడ్డి, ఏఈ, కొండాపురం**

? : చవ్వనాగాయపల్లెలోని కొన్ని ప్రాంతాల్లో చెత్త పేరుకు పోయింది. దుర్వాసన వస్తోంది. - **రమేష్, స్థానికుడు**

☑ : చవ్వనాగాయపల్లెలో చెత్త నిల్వలను పారిశుద్ధ్య సిబ్బందితో తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - **అనిల్, డిప్యూటీ ఎంపీడీవో** - **న్యూస్‌టుడే, కొండాపురం**

స్పందించారు.. పరిష్కరించారు

● మౌలానా ఆజాద్ ఒకటో వీధిలోని కాలువల్లో పూడికతీత పనులు చేపట్టలేదని ఈ నెల 21న మేమున్నాం మీకుతోడుగా శీర్షికన సమస్య ప్రచురితమైంది. స్పందించిన పారిశుద్ధ్య కార్యదర్శి చిన్నచెన్నయ్య కార్మికులతో పూడిక తీయించారు.

● సుందరాచార్యుల వీధి నుంచి మౌలానా ఆజాద్ ఒకటో వీధికి వెళ్లే దారిలో కాలువలో తొలగించిన వ్యర్థాలను రోడ్డుపై వదిలేశారని మేమున్నాం మీకుతోడుగాలో భాగంగా ప్రచురితమైంది. స్పందించిన వార్డు కార్యదర్శి స్పందించి చర్యలు తీసుకున్నారు. - **న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం**

కాలువ ఇలా.. మురుగు పారేదెలా?

ప్రొద్దుటూరులోని పలు వీధుల్లో మురుగు కాలువలు దెబ్బతిన్నాయి. పట్టణంలో వైఎంఆర్‌కాలనీ, హనుమాన్‌నగర్, పరకలవీధి, దస్తగిరిపేట, మోడంపల్లె తదితర వీధుల్లో కాలువలకు ఇరువైపులా గోడలు, అడుగు భాగం దెబ్బతింది. దీంతో మురుగు పారడం లేదు. ఈ విషయమై పురపాలక ఇంజినీరు శ్రీనివాసులు మాట్లాడుతూ పరిశీలించి కమిషనర్, కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. - న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం

కాలుష్య కోరల్లో వక్కిలేరు

ఖాజీపేట మండల పరిధిలోని వక్కిలేరు నది వ్యర్థాల నిలయంగా మారింది. ఇందులో చెత్త, వ్యర్థాలు వేస్తుండటంతో అధ్వానంగా మారింది. నది పరిసర ప్రాంతాల్లో దుర్వాసన రావడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. అలాగే వ్యాధులు వచ్చే అవకాశం ఉందని భయాందోళన చెందుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. - న్యూస్‌టుడే, ఖాజీపేట

నియంత్రిక.. భయంత్రిక

మైలవరం మండలం దొమ్మరనంద్యాల ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహం వద్ద విద్యుత్తు నియంత్రికతో విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉంది. హాస్టల్‌లో 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివే 150 మంది విద్యార్థులు ఉన్నారు. వసతి గృహం ఆవరణలో ఉన్న విద్యుత్తు నియంత్రికకు రక్షణ కంచె లేకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. - న్యూస్‌టుడే, మైలవరం

అమర్చారు.. వదిలేశారు

చిన్నముడియం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుద్ధి నీటి యంత్రాన్ని అమర్చారు. నిరుపయోగంగా వదిలేశారు. దీంతో చిన్నారులు స్వచ్ఛ జలం అందక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని యంత్రం వినియోగంలోకి తీసుకురావాల్సి ఉంది. ఈ విషయమై ఐసీడీఎస్ సీడీపీవో జయమ్మ మాట్లాడుతూ త్వరలోనే అంగన్‌వాడీ కేంద్రంలో శుద్ధినీటి యంత్రాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని వివరించారు. - న్యూస్‌టుడే, పెద్దముడియం

ఈ ప్రయాణం.. కాదు భద్రం

గ్రామాల నుంచి వ్యవసాయ పనులకు వెళ్లే మహిళలు ప్రమాదకరమని తెలిసినా ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న వ్యవసాయ కూలీలకు ఏదైనా ప్రమాదం జరిగితే భారీ మూల్యమే చెల్లించుకోవాల్సి వస్తుంది. కొండాపురం శివారు ప్రాంతంలో జాతీయ రహదారిపై ఆటోలో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న కూలీల చిత్రాన్ని 'న్యూస్‌టుడే' క్లిక్ మనిపించింది. - న్యూస్‌టుడే, కొండాపురం

బిల్‌గేట్స్‌పై విమర్శలు చేయడం సిగ్గుచేటు

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రపంచవ్యాప్తంగా పేరొందిన బిల్‌గేట్స్‌పై వైకాపా నాయకులు వ్యక్తిగత విమర్శలు చేయడం సిగ్గుచేటని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగారెడ్డి తప్పుబట్టారు. ఈ మేరకు సోమవారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రానికి వచ్చిన విదేశీ అతిథిపై వైకాపా వ్యాఖ్యలు అవమానించేలా ఉన్నాయని వివరించారు. గత వైకాపా ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కోల్పోయి రూ.10 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగారెడ్డి

వేతనాలు పెంచాలని అంగన్‌వాడీల ఆందోళన

ప్రొద్దుటూరు, పట్టణం, జమ్మలమడుగు గ్రామీణ, మైదుకూరు, న్యూస్‌టుడే: తమ వేతనాలు పెంచడంతో పాటు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాల ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. అంగన్‌వాడీలకు కనీసం వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రొద్దుటూరులో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

జమ్మలమడుగులో కొనసాగుతున్న నిరాహార దీక్ష

సంక్షిప్త సమాచారం

పరీక్ష సామగ్రి పంపిణీ: ప్రొద్దుటూరు విద్య: ప్రొద్దుటూరులోని వైఎస్ పురపాలక పాఠశాలలో పదోతరగతి చదువుతున్న 204 మంది బాలికలకు విశ్వశ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధి శ్రీనివాసులు తన సొంత ఖర్చుతో పరీక్ష సామగ్రి అందించారు. ఎంఈవో శోభరాణి, ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యామసుందర్‌రెడ్డి, హెచ్ఎం విజయభాస్కర్ పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశాలకు ఆహ్వానం: ఎర్రగుంట్ల: 2026-27 సంవత్సరంలో ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత ఒకటో తరగతిలో అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎర్రగుంట్ల ఎంఈవో శివప్రసాద్ సోమవారం తెలిపారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు: పెద్దముడియం: శనగ కొనుగోలు కేంద్రాన్ని జమ్మలమడుగు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసినట్లు ఏవో జాకీర్ షరీఫ్ తెలిపారు. క్వింటా మద్దతు ధర రూ.5875తో ఎకరాకు 13.60 క్వింటాళ్ల శనగలను రైతుల నుంచి మార్క్‌ఫెడ్ విక్రయించనుంది.

ముద్దనూరు: శనగలు, కందులను మద్దతు ధరకు విక్రయించేందుకు రైతులు సీఎం యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి మారెడ్డి కృష్ణారెడ్డి తెలిపారు. తిమ్మాపురంలోని రైతు సేవా కేంద్రంలో మాట్లాడారు.

కౌలు రైతులకు పథకాలు వర్తింపజేయాలి: కొండాపురం: కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేయాలని జిల్లా కౌలు రైతుల సంఘం కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి కోరారు. సోమవారం సీపీఐ మండల కార్యదర్శి మనోహర్‌బాబుతో కలిసి కొండాపురం రెవెన్యూ కార్యాలయం వద్ద మాట్లాడారు. అన్నదాత సుఖీభవ పథకం గత ఏడాది బకాయిలు వెంటనే రైతుల ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు డీటీ మల్లికార్జునకు వినతిపత్రం అందజేశారు.

ఉద్యోగి మృతికి నివాళి: ఎర్రగుంట్ల: మండల విద్యా కార్యాలయంలో అకౌంటెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రొద్దుటూరుకు చెందిన సుప్రజ(47) మృతికి సహచర ఉద్యోగులు సోమవారం నివాళి అర్పించారు. సుప్రజ తల్లి క్యాన్సర్‌తో తిరుపతిలో చికిత్స పొందుతోంది. ఈ సమయంలో ఎక్కువ ఒత్తిడికి గురై గుండెపోటుతో ఆమె మృతి చెందారు.

బెదిరించారని పోలీసులకు ఫిర్యాదు: పెద్దముడియం: చిన్నపసుపుల గ్రామానికి చెందిన పుల్లారెడ్డి వద్ద అదే గ్రామానికి చెందిన అంగడి వరప్రసాద్ అప్పుగా తీసుకున్న డబ్బులు చెల్లించినా తనకు ఇంకా బాకీ ఉన్నావంటూ బెదిరించారని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పుల్లారెడ్డి ఫిర్యాదుపై ఎస్సై సుబ్బారావు కేసు నమోదు చేశారు.

తూములకు మరమ్మతులు చేయిస్తాం: రాజుపాళెం: చాపాడు కాలువ పరిధిలోని తూములకు షట్టర్లు సక్రమంగా లేకపోవడంతో నీరు వృథా అవుతోంది. ఈ మేరకు సోమవారం చాపాడు కాలువ ఏఈ శ్రీ జ్యోతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తూములకు మరమ్మతులు చేయిస్తామన్నారు.

కారు ఢీ.. తప్పిన ప్రమాదం: చాపాడు: మైదుకూరు-ప్రొద్దుటూరు రహదారి అల్లాడుపల్లె దేవాలయ బస్టాప్ వద్ద రెండు కార్లు ఢీకొన్న ఘటన సోమవారం సాయంత్రం జరిగింది. మైదుకూరు నుంచి రాజేష్ కారులో వస్తుండగా ద్విచక్రవాహనాన్ని తప్పించే క్రమంలో డివైడర్ పైకి ఎక్కి ఎదురుగా వస్తున్న కారును ఢీకొన్నాడు. ఈ ఘటనలో మరో కారులో వస్తున్న డ్రైవర్ స్వల్పంగా గాయపడ్డారు. రెండు కార్ల ఇంజిన్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఎయిర్ బెలూన్లు తెరుచుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. పోలీసులు స్పందించి క్రేన్ ద్వారా దెబ్బతిన్న వాహనాలను తొలగించారు.

జాతీయ రహదారి విస్తరణ పనులు వేగవంతం

మైదుకూరు, న్యూస్‌టుడే : మైదుకూరు-సింగరాయకొండ జాతీయ రహదారికి మైదుకూరు ప్రాంతంలో చేపట్టిన పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఇప్పటికే 70 శాతం పనులు పూర్తి చేసినట్లు అధికారులు స్పష్టం చేశారు. మరో మూడు నెలల్లో పనులు పూర్తి చేస్తామని చెబుతున్నారు.

● మైదుకూరు నుంచి ముదిరెడ్డిపల్లె వరకు 18 కి.మీ రహదారిని 7 మీటర్ల నుంచి 10 మీటర్లకు విస్తరిస్తున్నారు. దాదాపు రూ.80 కోట్లతో చేపట్టిన పనుల్లో మైదుకూరు వద్ద నాలుగు వరుసలుగా అభివృద్ధి చేస్తున్నారు. వనిపెంట వద్ద 2.5 కి.మీ బైపాస్‌రోడ్డు వేసేందుకు నిర్ణయం తీసుకోగా ఆప్రాంత రైతులు భూములు ఇచ్చేందుకు ససేమిరా అంటున్నారు. వనిపెంట గ్రామం మీదుగా విస్తరణ చేపట్టాలని అందుకు తాము సహకరిస్తామని అధికారులకు వివరించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని వనిపెంట వద్ద బైపాస్ రోడ్డుకే అధికారులు మొగ్గు చూపుతున్నారు. బైపాస్ రోడ్డు పనులు చేపట్టేందుకు ప్రయత్నం చేయగా రైతులు అడ్డుపడ్డారు. కొందరు రైతులు కోర్టును ఆశ్రయించారు. ఇప్పటికే సమస్యను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. వనిపెంట మీదుగానే విస్తరణ పనులు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. దీనిపై త్వరలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అప్పటిలోపు మిగిలిన ప్రాంతంలో పనుల పూర్తికి అధికారులు చర్యలు చేపట్టారు.

మైదుకూరు వద్ద జరుగుతున్న రహదారి విస్తరణ పనులు

BEST OF LUCK
నేటి నుండి ఇంటర్మీడియట్ 2nd Year పరీక్షలు వ్రాయుచున్న విద్యార్థినీ, విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరుకుంటూ...
రాణి తిరుమల దేవి డిగ్రీ కాలేజి (RTD)
మైదుకూరు రోడ్డు, ప్రొద్దుటూరు, Cell: 9959218322, 9700960693
Courses: B.Com Computer Applications
B.Sc., M.Scs., B.Sc., Bio.Technology

పాడి రైతులకు సర్కారు అండ

● పెయ్య దూడల సంతతి పెంపునకు చర్యలు

పెద్దముడియం, న్యూస్‌టుడే: పల్లెల్లో పశుపోషణ తగ్గిపోతోంది. దాని ప్రభావం పాల దిగుబడిపై పడుతోంది. ఈ నేపథ్యంలో జాతీయ కృత్రిమ గర్భధారణ పథకం కింద పశుగణాభివృద్ధి సంస్థ చేపట్టిన విధానం ద్వారా పెయ్య దూడల సంతతి పెంచేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. పెయ్య దూడలతో పాల దిగుబడితో పాటు రైతులకు రాబడి వస్తుంది. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా పాల ఉత్పత్తి పెంచడంతో పాటు రైతుల అభ్యున్నతి దిశగా సర్కారు కృషి చేస్తోంది.

● జమ్మలమడుగు డివిజను పరిధిలో మొత్తం 12 మండలాలున్నాయి. మొత్తం 1.65 లక్షల పశువులున్నట్లు అధికారుల అంచనా. వీటిలో 48 వేల పాడి పశువులున్నాయి. జనాభా పెరుగుదలకు అనుగుణంగా ఏటా 15శాతం పాల దిగుబడిని పెంచాలన్నదే లక్ష్యం. పెయ్య దూడల సంతతి పెరిగితేనే పాల దిగుబడి వృద్ధి చెందుతుంది. మేలుజాతి పశువుల వీర్యాన్ని ఆధునిక పద్ధతుల ద్వారా విభజించి ఆడ దూడలు మాత్రమే పుట్టేలా ప్రత్యేకంగా ఇంజెక్షన్లు తయారు చేశారు. డివిజను వ్యాప్తంగా 9 వేల ఇంజెక్షన్లు చేయాలని పశు వైద్యశాఖ అధికారులు లక్ష్యంగా నిర్ణయించారు. గతంలో మేలు జాతి వీర్యాన్ని రూ.500కు అందజేసే వారు. కూటమి ప్రభుత్వం రూ.150కే ఇస్తోంది.

● ఈ విషయమై జమ్మలమడుగు డివిజను డిప్యూటీ డైరెక్టర్ కేవీ వీరబ్రహ్మం మాట్లాడుతూ ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి క్షేత్ర స్థాయిలో రైతులకు అవగాహన కల్పించామన్నారు. పాడిరైతులు సానుకూలంగానే స్పందిస్తున్నారని స్పష్టం చేశారు.

పెద్దముడియంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న పశువైద్య అధికారులు

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్

భూ సదస్సు కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

భూపంపిణీ చేయాలని డిమాండ్

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు ఏటి పోరంబోకు భూములన్నీ పేదలకు పెంచాలని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. స్థానిక ఎన్జీవో హోంలో వ్యవసాయ కార్మిక సంఘం, కులవివక్షత వ్యతిరేక పోరాటం సంఘాలు సంయుక్తంగా డేవిడ్ రాజు అధ్యక్షతన భూసదస్సు నిర్వహించారు. ఏటిపోరంబోకు స్థలాలను ఆక్రమించి అమ్మకాలు చేస్తున్న వారి నుంచి భూమిని రక్షించి పేదలకు పంచాలన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు అన్వేష్, సత్యనారాయణ, ముంతాజ్ బేగం, సురేష్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

మైదుకూరు: మైదుకూరు తహసీల్దారు కార్యాలయం దగ్గర ఈనెల 26న భూసదస్సు నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జి.శివకుమార్ పిలుపునిచ్చారు. సోమవారం పేదలతో కలిసి భూసదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. మైదుకూరు మండలంలో వేలాది ఎకరాల ప్రభుత్వభూమి అన్యాక్రాంతమైందని, ప్రభుత్వాలు మారినా పార్టీలు మారుతూ అక్రమార్కులు వాటిని కాపాడుకుంటున్నారని ఆరోపించారు. భూపంపిణీ చేపట్టాలనే డిమాండుతో సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సంఘం నాయకులు గురయ్య, పాములేటి, పోలయ్య, హరి, రవి, గురయ్య, లక్ష్మీదేవి, కళావతి, మేరీ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

అన్నదాతను ఆదుకోవాలని విజ్ఞప్తి

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: అన్నదాతను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి కోరారు. ఈ సందర్భంగా కడప తహసీల్దారు నారాయణరెడ్డికి సోమవారం వినతి పత్రం అందచేశారు. ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలేదన్నారు. దళారుల చేతుల్లో ఇప్పటికీ రైతులు మోసపోతున్నారని చెప్పారు. కౌలురైతులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద నిధులు పెంచాలని, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

BEST OF LUCK TO Sr. INTER STUDENTS
ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ, విద్యార్థులందరూ మంచి ఉత్తీర్ణతతో విజయాన్ని సాధించాలని ఆకాంక్షిస్తూ...
లేపాక్షి డిగ్రీ కాలేజి
సాయికుటీర్ రోడ్డు, Y.M.R. కాలనీ, ప్రొద్దుటూరు.
సెల్ నెం.: 8500231521, 9440353796.

BEST OF LUCK TO Sr. INTER STUDENTS
ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు నేడు హాజరవుతున్న విద్యార్థులకు విజయోస్తు...
DAW COLLEGE
Empower Women for a Brighter Tomorrow
జూనియర్ & డిగ్రీ మహిళా కళాశాల
పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా, కొర్రపాడు రోడ్డు, ప్రొద్దుటూరు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

సుందరయ్య నగర్‌లో నాకాబందీ

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: ఎర్రగుంట్ల పురపాలక సంఘం పరిధిలోని సుందరయ్య నగర్‌లో సీఐ విశ్వనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నాకాబందీ నిర్వహించారు. జిల్లా, డివిజన్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ సందర్భంగా వాహనాల తనిఖీ చేపట్టారు. సరైన పత్రాలు లేని 12 ద్విచక్రవాహనాలను, రెండు ఆటోలను సీజ్ చేశారు.

రాజుపాళెం: గ్రామాల్లో ప్రజలు ప్రశాంత జీవితం గడపాలని సీఐ నాగభూషణం పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం రాజుపాళెం మండలం కొర్రపాడు జడ్పీ పాఠశాలలో సోమవారం పోలీసు కళాజాత ద్వారా అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎస్సై ప్రణయ్ కుమార్‌రెడ్డి, ఏఎస్సై సిద్దయ్య, పోలీసులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు ఆలస్యంగా ప్రశ్నపత్రం

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో ఇంటర్ పరీక్ష రాస్తున్న విద్యార్థులకు 10 నిమిషాలకు పైగా ఆలస్యంగా ప్రశ్నపత్రం అందించారు. దీంతో విద్యార్థులు కాస్త ఆందోళన చెందారు. సమయమైనా ప్రశ్నపత్రం ఎంతసేపటికీ ఇవ్వకపోవడంతో కొందరు విద్యార్థులు ఇన్విజిలేటర్‌ను ప్రశ్నించారు. దీంతో ఆ గదిలో పరీక్ష రాసే వారికి అదనంగా సమయం ఇచ్చారు. పరీక్ష ముగిసిన తర్వాత విద్యార్థులు ఆ విషయాన్ని తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు ఉన్నతాధికారులకు చరవాణి ద్వారా ఫిర్యాదు చేశారు.

BEST OF LUCK TO Sr. INTER STUDENTS
నేడు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థిని, విద్యార్థులకు జయోస్తు ! విజయోస్తు !!
శ్రీ వేదవ్యాస డిగ్రీ కాలేజి

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

ఆర్టీసీ డీఎం బాధ్యతల స్వీకరణ

డీఎం నిరంజన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎన్ఎంయూ నాయకులు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: కడప ఆర్టీసీ డిపో నూతన డీఎంగా నిరంజన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న కన్యాకుమారిని బద్వేలుకు బదిలీ చేయగా, ఇక్కడ పని చేస్తున్న నిరంజన్‌ను కడపకు బదిలీ చేశారు. నిరంజన్‌ను ఎన్ఎంయూ డిపో కార్యదర్శి శ్రీనివాసులు, ఈయూ డిపో అధ్యక్షుడు రఘురామ్‌గౌడ్, కార్యదర్శి బాలవెంకటేష్, జిల్లా కార్యదర్శి ఏఆర్.మూర్తిలు పుష్పగుచ్ఛాలిచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ.. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు.

శుద్ధి జల కేంద్రం ప్రారంభం

సర్వజన ఆసుపత్రి, న్యూస్‌టుడే: రిమ్స్ మార్చురీ వద్ద నూతన ఆర్‌వో ప్లాంటు, ఇన్‌ఫెక్ట్స్ గదిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు దాత రామకృష్ణతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలు నీటి సమస్యతో ఇబ్బంది పడుతుండడంతో సామాజిక చైతన్య కార్యక్రమంలో భాగంగా చైతన్య కెమికల్స్ యాజమాన్యం ఆర్‌వో ప్లాంటును విరాళంగా ఇచ్చిందన్నారు.

ఆర్‌వో ప్లాంటును ప్రారంభిస్తున్న ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి

వర్సిటీ క్రీడల్లో కేఎస్ఆర్ఎం విద్యార్థుల రాణింపు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూఏ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈ ఏడాది వేర్వేరు చోట్ల నిర్వహించిన పలు క్రీడల్లో కేఎస్ఆర్ఎం విద్యార్థులు రాణించి ప్రతిభ చూపారని ఆ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్రఓబుల్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆ విద్యార్థులను కళాశాలలో సోమవారం అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... జూడో, హాకీ, క్రికెట్ వంటి క్రీడా విభాగాల్లో కేఎస్ఆర్ఎంకు చెందిన 11 మంది విద్యార్థులు సత్తాచాటారన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్, పీజికల్ డైరెక్టర్లు నారాయణ, వంశీనాయక్, రాజ్‌కుమార్ నాయక్ ఉన్నారు.

సత్తాచాటిన విద్యార్థులతో కేఎస్ఆర్ఎం కళాశాల మేనేజ్‌మెంట్

ఆదివారం ఆనందం అంతంత మాత్రం!

హ్యాపీ సండే కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలతో ఇన్‌ఛార్జి కమిషనర్ రాకేశ్‌చంద్రం

కడప నగరపాలక, న్యూస్‌టుడే: దైనందిన జీవితంలో ఎదురవుతున్న ఒత్తిడిని తట్టుకుని ఉత్సాహంగా ఉల్లాసంగా జీవనం సాగించడానికి 'ఆనంద ఆదివారం' పేరిట కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ప్రతి నెలా రెండు, నాలుగో ఆదివారాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని తలంచింది. ఈ నేపథ్యంలో కడపలో ఆదివారం మొక్కుబడిగా కార్యక్రమం ప్రారంభించి మమ అనిపించారు. శాసనసభ సమావేశాల నేపథ్యంలో ఎమ్మెల్యేలు అందుబాటులో లేరనే కారణంతో పలు ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేయలేదు. కడప నగరపాలక సంస్థలో పరిమిత సంఖ్యలో చిన్నారులతో ఆదివారం కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్ మనోజ్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల అనుగుణంగా ఒక్కో ఆదివారం ఒక్కో ప్రాంతంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రాజీవ్ పార్కు, అక్కాయపల్లె షాజా, భగత్‌సింగ్ పార్కు, నెహ్రూ పార్కు తదితర ప్రాంతాలను హ్యాపీ సండే కోసం ఎంపిక చేస్తున్నామన్నారు.

చేపట్టాల్సినవి ఇవీ..

● ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. సంగీతం, నృత్యం, కూరగాయలు, తేలికపాటి వ్యాయామాలు, యోగా, ధ్యానం, నడక, సైక్లింగ్ తదితర వినోద, జీవనశైలి తదితర అంశాలపై పలు కార్యక్రమాలు చేపడతారు. విద్యార్థులకు క్రీడా పోటీలు, చిత్రలేఖనం, కథలతో పాటు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహిస్తారు.

జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపిక

చక్రాయపేట(వేంపల్లె), న్యూస్‌టుడే: వేంపల్లెలోని ప్రభుత్వ వివేకానంద డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి **ఎం. భాగ్యరాజు** జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నాగేంద్ర సోమవారం తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలోని బెలగావి నగరంలో ఈ నెల 24 నుంచి మార్చి 2 తేదీ వరకు జరగనున్న జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని కళశాలలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఓబుల్‌రెడ్డి, మల్లేశ్వరమ్మ, కళాశాల అధ్యాపకులు అభినందించారు.

రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయం

లింగాల, న్యూస్‌టుడే: రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి వారిని ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమని తేదేపా నాయకులు అన్నారు. చిన్నకుడాలలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సోమవారం వారు ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ గడ్డం అమర్నాథ్, రఘునాథరెడ్డి, విశ్వనాథరెడ్డి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SHAIK NOORULLAH HUSSAIN, S/o SHAIK DASTHAGIRI SAHEB, residing at D.No.15/187, Ameen Peer Road, Kadapa, Y.S.R. Kadapa District, Andhra Pradesh – 516001, have changed my name from SHAIK NOORULLAH to SHAIK NOORULLAH HUSSAIN. Henceforth, I shall be known as SHAIK NOORULLAH HUSSAIN for all purposes.

సంక్షేమ బోర్డు బలోపేతానికి కృషి

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి బోర్డును బలోపేతం చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆ సంఘం రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ మద్దిలేటి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు, లింగన్న కోరారు. ఈ మేరకు సోమవారం కడప తహసీల్దారు కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అసోసియేషన్ నాయకులు ఆందోళన చేపట్టారు. అనంతరం తహసీల్దారు నారాయణరెడ్డికి వినతి పత్రం అందించారు.

అబాకస్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

చక్రాయపేట (వేంపల్లె), న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీల్లో వేంపల్లె ఉషాకిరణ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారని కరస్పాండెంట్ బీసీఎస్ రమణారెడ్డి సోమవారం తెలిపారు. రైజింగ్ నాలెడ్జ్ ఎడ్యుకేట్ సొల్యూషన్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆదివారం కడపలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చూపారన్నారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులను అభినందించారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో కరస్పాండెంట్ రమణారెడ్డి

నందీశ్వరాలయ ప్రతిష్ఠ వేడుకలు ప్రారంభం

చక్రాయపేట (వేంపల్లె): నందిపల్లెలో నూతనంగా నిర్మించిన నందీశ్వరాలయ ప్రతిష్ఠ వేడుకలు సోమవారం ప్రారంభమయ్యాయి. వేడుకలలో గంగానయనము, గణపతిపూజ, స్వస్తిపుణ్యాహవాచనం, అంకురార్పణం తదితర పూజా కార్యక్రమాలు అర్చకులు నిర్వహించారు. హాజరైన ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 25న మాజీ సీఎం వైఎస్ జగన్ ఈ వేడుకల్లో పాల్గొంటారని చెప్పారు. జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి, సర్పంచి సులోచనమ్మ పాల్గొన్నారు.

కలశాలను తీసుకెళ్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

కౌలు రైతులకు పెట్టుబడి సాయం అందించాలి

ధర్నా చేస్తున్న ఏపీ రైతు సంఘం ప్రతినిధులు, రైతులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం కావాలని కోరుతూ ఏపీ రైతు సంఘం నాయకులు సోమవారం కడప కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం జిల్లా ఉన్నతాధికారులకు వినతి పత్రం అందించి రైతులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెట్టుబడి సాయం రూ.20 వేలు తక్షణమే అందించాలన్నారు. నాయకులు గోపాలకృష్ణ, చిన్న సిద్ధయ్య, సుబ్బారెడ్డి, సత్యనారాయణరెడ్డి, కదిరప్ప, శ్రీనివాసరెడ్డి, చంద్రారెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీసీ ఎండీని కలిసిన విజిలెన్స్ అధికారులు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: ఆర్టీసీ నూతన ఎండీగా నియమితులైన ఎస్.బాలసుబ్రహ్మణ్యంను విజయవాడలోని కార్యాలయంలో సోమవారం ఆర్టీసీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ సంక్షేమ సంఘం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నేతృత్వంలో సంస్థ రక్షణకు కృషి చేస్తామని విజిలెన్స్ నాయకులు చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు అంకినీడు, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, అదనపు ప్రధాన కార్యదర్శి కొండారెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీసీ ఎండీ బాలసుబ్రహ్మణ్యంను సత్కరిస్తున్న ఆర్టీసీ విజిలెన్స్, సెక్యూరిటీ సంక్షేమ సంఘం నాయకులు

కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

మారుతీనగర్, న్యూస్‌టుడే: కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు ఉద్యమాలు మరింత ఉద్ధృతం చేస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ అన్నారు. స్థానిక పాతరిమ్స్‌లోని బీసీ భవన్‌లో 12వ జిల్లా మహాసభల ప్రతినిధుల సమావేశం సోమవారం నిర్వహించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అని చెబుతూ ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు కార్మికుల చట్టాలను అనగదొక్కేందుకు పని చేస్తున్నారని విమర్శించారు. స్కీం వర్కర్లుగా ఉన్న ఆశ, అంగన్వాడీ, స్కూల్ ఆయాలు, వాచ్‌మెన్‌లకు ఉద్యోగ భద్రత కరవైందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని వెంకటరామారావు, సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, అధ్యక్షుడు వేణుగోపాల్, మంజుల పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్

అదుపు తప్పి.. స్తంభాన్ని ఢీకొట్టి

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప శివార్ల రిమ్స్ వద్ద వెళ్లే దారిలో రైల్వే అండర్‌బ్రిడ్జిలో భారీ వాహనాలు వెళ్లకుండా ఏర్పాటు చేసిన ఇనుప దువ్వల దిమ్మెను ఆదివారం అర్ధరాత్రి కారు ఢీకొంది. దీంతో రెండు ఇనుప దువ్వలు నేలకూలాయి. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు. ఇనుప దువ్వలు కారుపై పడటంతో కారు దెబ్బతింది. త్రుటిలో పెను ప్రమాదం తప్పిందని అందరూ ఊపిరిపీల్చుకున్నారు. రోడ్డు మధ్యలో ఉన్న దిమ్మెకు రిఫ్లెక్టింగ్ స్టిక్కర్లు లేకపోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు భావిస్తున్నారు. రైల్వే అధికారులు దెబ్బతిన్న కారును, విరిగిన ఇనుప దువ్వలను తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

ప్రమాద స్థలంలో కారు

నిత్యావసర సరకుల పంపిణీ

పులివెందుల, న్యూస్‌టుడే: దివ్యాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని ఏఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని దివ్యాంగుల నెట్‌వర్క్ కార్యాలయంలో సోమవారం ఆయన నిత్యావసర సరకులను పంపిణీ చేశారు.

చిన్నారి చికిత్సకు విరాళాల సేకరణ

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలానికి చెందిన చిన్నారి పునర్విక చికిత్సకు కడపకు చెందిన యశ్వంత్ అనే విద్యార్థి మానవత్వంతో విరాళాలు సేకరించేందుకు సిద్ధమయ్యారు. సోదరుల సాయంతో సోమవారం కలెక్టరేట్ ఎదుట విరాళాలు సేకరించారు. రెండు రోజుల్లో రూ.40వేల వరకు విరాళాలు సేకరించినట్లు విద్యార్థి తెలిపారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

కడప విద్య, న్యూస్‌టుడే: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కడప ప్రభుత్వ పురుషుల కళాశాల (ఆర్ట్స్) ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగరాజు అన్నారు. స్థానిక శివానందపురంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకులు ప్రధాన రహదారులు, వీధులను శుభ్రపరిచారు.

పీజీ పరీక్ష కేంద్రాల తనిఖీ

మారుతీనగర్, న్యూస్‌టుడే: యోగివేమన విశ్వవిద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ మొదటి సెమిస్టర్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. విశ్వవిద్యాలయంతో పాటు ప్రొద్దుటూరు ఎస్వీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్రాలుగా విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. వైవీయూలో జరుగుతున్న పీజీ పరీక్షలను వీసీ ఆచార్య రాజశేఖర్ తనిఖీ చేశారు. 422 మంది విద్యార్థులు హాజరుకాగా ఎనిమిది మంది గైర్హాజరైనట్లు పరీక్షల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఆచార్య కృష్ణారావు తెలిపారు.

మీటరు రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యుత్తు మీటరు రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి నాగసుబ్బారెడ్డి అన్నారు. బీసీ భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్నేళ్లగా సంస్థను నమ్ముకుని పనిచేస్తున్న వీరికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. స్మాట్ మీటర్లు రావడంతో వారి కుటుంబాలు రోడ్డున పడినట్లైందన్నారు.

స్థల వివాదం.. ఇద్దరిపై కేసు నమోదు

చెన్నూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని శేషయ్యగారిపల్లె సమీపంలోని భూ వివాద విషయమై పోలీసులు కేసు నమోదు చేశారు. రెండు రోజుల కిందట సదరు స్థలంలో సుధాకర్‌రెడ్డి, వీరారెడ్డిలు చదును చేస్తుండగా.. ఆ స్థలం తమదంటూ జనార్ద న్‌రెడ్డి, ఆయన కుమారుడు రాంపవన్‌రెడ్డిలు వెళ్లి ప్రశ్నించగా ఘర్షణ చోటు చేసుకుంది. ఈ క్రమంలో తనపై దాడి చేశారని జనార్దన్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేశారు.

వైకాపా నాయకులకు అండగా ఉంటాం

కడప నగరపాలక: పలువురు కార్పొరేటర్లు వైకాపా నుంచి ఇతర పార్టీల్లోకి వెళ్లడానికి సిద్ధమైన నేపథ్యంలో ఆ పార్టీ అధ్యక్షుడు రవీంద్రనాథరెడ్డి అసమ్మతి నాయకులతో సోవారం భేటీ అయ్యారు. చిన్నచౌకుకు చెందిన కొందరు స్థానిక ప్రజాప్రతినిధులతో ఆయన తన కార్యాలయంలో మంతనాలు జరపడం రాజకీయ ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపా నుంచి పోటీ చేయాలనుకునే వారికి అండగా నిలుస్తానని దీనిపై అపోహలు వీడాలని ఆయన వారికి చెప్పారు. అయిదుగు కార్పొరేటర్లు పార్టీ మారుతున్నారనే ప్రచారం నేపథ్యంలో తీవ్ర స్థాయిలో చర్చలు సాగుతున్నాయని సమాచారం.

రైతుబజారులో కూరగాయల ధరలు

కడప వ్యవసాయం: రైతుబజారులో కూరగాయల ధరలు కిలో (నిన్నటివి) ఇలా...బంగాళదుంప-35, క్యాబేజి-25, క్యారెట్-35, బీన్స్-45, బీట్‌రూట్-45, కీర-35, దోస-35, దొండకాయలు-40, ముల్లంగి-30, అల్లం-90, కాలీఫ్లవర్-25, క్యాప్సికం-60, టమాట-10, మిరపకాయలు 40, వంకాయలు-20, బెండకాయలు-30, బీర-35, కాకర-35, మటిక్కాయ-40, చిక్కుడు-30, అలసందకాయలు-30, అనపకాయలు-35, ఉల్లిపాయలు-25.

12న ఎస్సీ, ఎస్టీల ఆత్మగౌరవ సంక్షేమ చైతన్య సభ

కడప ఏడురోడ్లు: ఎస్సీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 12న కడప నగరంలో ఎస్సీ, ఎస్టీల ఆత్మగౌరవ సంక్షేమ చైతన్య సభ నిర్వహిస్తున్నట్లు ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎన్.రాజ పేర్కొన్నారు. నగరంలోని స్థానిక మహావీర్ కూడలిలో బాబు జగ్జీవన్‌రావ్ విగ్రహం సయ్యద్ సలావుద్దీన్‌తో కలిసి ఎస్సీ సంక్షేమ సంఘం నాయకులు చైతన్య సభకు సంబంధించిన కరపత్రాలను సోమవారం ఆవిష్కరించారు.

ప్రమాదకరంగా కేబుల్ తీగలు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: నగర నడిబొడ్డున నిత్యం రద్దీగా ఉండే ఎర్రముక్కపల్లె ఎస్‌బీఐ బ్యాంకు ఎదురుగా కేబుల్ తీగలు ప్రమాదకరంగా మారాయి. ఇటీవల ఓ జిల్లాలో ఓ వాహనదారుడు వెళ్తుండగా ఇలాంటి కేబుల్ తీగలే మెడకు చుట్టుకుని కింద పడి మృతి చెందారు. అలాంటి ప్రమాదకరమైన కేబుల్ తీగలే ఈ చిత్రంలో కనిపిస్తున్నాయి. పొరపాటున తగిలితే ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని వాహనచోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సరిచేయాలని చోదకులు కోరుతున్నారు.

లీకేజీలమయం.. తాగు నీరు కలుషితం

పులివెందుల గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని నల్లపురెడ్డిపల్లెలో నీటి సరఫరా చేసేందుకు ఏర్పాటు చేసిన పైప్‌లైన్ లీకేజీతో నీరు వృథాగా పోతోంది. ఈ నీరంతా ప్రధాన రహదారిలో నిలుస్తోంది. ఈ విధంగా నిలిచిన నీరు వారాల తరబడి నిల్వ ఉండడంతో పాచిపట్టి దోమలు వృద్ధి చెందుతున్నాయి. మరోవైపు పైపు లీకేజీలతో కలుషిత నీరు సరఫరా అవుతోందని గ్రామస్థులు వాపోతున్నారు. ఈ విషయంపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ లక్ష్మిప్రసాద్‌ను వివరణ కోరగా లీకేజీ పైపునకు మరమ్మతులు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.me. జోనల్ కార్యాలయం : డి.నెం. 42/107-1, ఓబుల్‌రెడ్డి కాంప్లెక్స్, జయనగర్ కాలనీ, కడప-516002

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) క్రింద 30 రోజులు తర్వాత అమ్మకం గురించి సమాచారమిస్తూ ఉద్దేశిత అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు / గ్యారంటార్ల వివరాలు:-

1) ఫఠాన్ హాజీరా ఖనం భర్త ఎం.హఫీజుల్లా షరీఫ్, డి.నెం.8/240-4 బిస్మిల్లానగర్, అల్మాస్‌పేట, కడప - 516001
2) మఖాపాలెం హాఫీజుల్లా షరీఫ్ తండ్రి హిమాయతుల్లా షరీఫ్ ఎం., డి.నెం.19/379, హాజీ గఫూర్ సాహెబ్ వీధి, కడప - 516001
3) ఎస్.అబ్దుల్ తండ్రి జమాయివల్లి, డి.నెం.57/270, దర్గా ఐటిఐ సర్కిల్ దగ్గర, అక్కాయపల్లి, కడప - 516001

సర్/ మేడమ్,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002తో చదువబడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం,2002 క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కి రావలసిన మొత్తం రాబట్టుకొనుటకు **రుణగ్రహీత పఠాన్ హాజీరా ఖనం, భర్త ఎం.హఫీజుల్లా షరీఫ్ గార్లకు** చెందిన ఆస్తుల అమ్మకం గురించి ఉద్దేశిత అమ్మకం ప్రకటన

సూచిక : ఋణ అగ్రిమెంటు నెం. PRDTRTF2407260004

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎస్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ ట్రాన్స్‌పోర్ట్ లిమిటెడ్"గా మార్పు చెందింది. ఇది తేది: 30.11.2022 నుంచి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికెట్ ఇన్ కార్పొరేషన్ తేది: 30.11.2022 ద్వారా మార్పు చెందింది. దీని రిజిష్టర్ కార్యాలయం: శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, దక్షిణ దిశ, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై -600032 మరియు **జోనల్ కార్యాలయం డి.నెం.42/107-1, ఓబుల్‌రెడ్డి కాంప్లెక్స్, జయనగర్ కాలనీ, కడప-516002** మరియు బ్రాంచి కార్యాలయం **ప్రొద్దుటూరులో** కలదు(ఇక నుంచి కంపెనీగా/ ఋణదాతగా పిలువబడేది)

సెక్యూర్డ్ ఋణదాత - శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద **తేది: 21.08.2025** న జారీ చేసిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న తేది: **21.08.2025 నాటికి బకాయి రూ.58,12,634/- (యాభైఎనిమిది లక్షల పన్నెండు వేల ఆరు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే) తో** పాటు ఇటీవల వడ్డీ/ ఖర్చులు మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా మీరు చెల్లించవలెను. మీరు సదరు నోటీసులో నిర్దేశించిన కాలపరిమితి లోగా బకాయి మొత్తాన్ని చెల్లించనందున అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నిబంధన 8తో చదువుకొనేటి సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తులను **తేది: 30.10.2025**న లాంఛనంగా స్వాధీనం చేసుకొనిరి. మరియు చట్టంలోని సెక్షన్ 14 క్రింద ఎగ్జిక్యూటివ్ సహకారంతో **తేది: 19.01.2026**న భౌతికంగా స్వాధీనం చేసుకొనిరి.

సెక్యూర్డ్ ఆస్తి స్వాధీనం చేసుకున్నప్పటికీ, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి మీరు బకాయి మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల దిగువ వివరించిన ఆస్తిని బహిరంగ ఇ-వేలం ద్వారా ఈ నోటీసు ప్రచురించిన తేది ఈ నోటీసు చేరిన తేది నుంచి గల 30 రోజుల తర్వాత, విడిగా ఇ-వేలం అమ్మకం నోటీసు ఇచ్చి అమ్మవల్సిన అవసరం ఏర్పడింది. ఇ-వేలం జరిగే తేది మరియు సమయంతో పాతటు ఆస్తి రిజర్వు ధర మరియు ఇ-వేలం నిర్వహించనున్న సర్వీస్ ఏర్పాటుదారుని వివరాలను విడిగా మీకు తెలుపబడును.

కావున శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెల్లించాల్సిన బకాయి మొత్తం, తదుపరి వడ్డీ, ఖర్చులు, వ్యయాలలతో సహా విక్రయ ప్రకటన ప్రచురితమయ్యే లోపు చెల్లించిన యెడల విక్రయానికి సంబంధించిన ఎటువంటి చర్యలు తీసుకోకుండా రుణగ్రహీత చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద తమ యొక్క ఆస్తులను తిరిగి పొందేందుకు సమయం కేటాయించమైనదని గమనించగలరు.

కడప ఎస్.ఆర్.ఓలో రిజిష్టరు కాబడిన పఠాన్ హాజీరా ఖనం & మఖాపాళెం హాఫీజుల్లా షరీఫ్ పేరున వున్న పత్రంనెం. 19158/2024లోని స్థిరాస్తి వివరములు

వైయస్ఆర్ జిల్లా, కడప అర్బన్ జిల్లా,కడప మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పాత కడప, వార్డునెం.35, దేవునికడప హరిజనవాడ, ఉక్కాయపల్లి గ్రామ ఫీల్డ్స్, సర్వేనెం.485, పాత డి.నెం.14/57, డి.నెం.35/57, అసెస్‌మెంట్‌నెం.1013055130 గల ఆర్.సి.సి. బిల్డింగ్ హద్దులు: తూర్పు: పందేటి వీరన్న ఇల్లు మరియు సందు, పడమర: పబ్లిక్ రోడ్డు, ఉత్తరం: డి.నెం.14/56, 35/56 గల పెండ్లికట్ల వెంకటమ్మకు చెందిన ఇల్లు, దక్షిణం: డి.నెం. 14/58, 35/58 గల పెండ్లికట్ల జయన్నకు చెందిన ఇల్లు, ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 50అ లేదా 15.25 చ.మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 25అ. లేదా 7.62 చ.మీ వెరశి 138.88 చ.గ. ఖాళీ భూమి మరియు ఇందున నూతనంగా నిర్మించిన ఆర్‌సిసి బిల్డింగ్ లోని గ్రౌండ్ ఫ్లోర్‌కు కొలతలు: తూర్పు నుండి పడమర: ఉత్తరం వైపు 35.6 చ.అ. లేదా 10.85 చ.మీ. దక్షిణం వైపు: 35అ. లేదా 10.67 చ.మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: ఇరువైపులా 22అ. లేదా 6.71చ.మీ వెరశి 776.6 చ.అ. లేదా గ్రౌండ్ ఫ్లోర్ అమర్చియుండు ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లు, అన్ని ఇతర ఈజ్‌మెంటరీ హక్కులు మరియు అనుబంధ స్థలంతో సహా. (గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ ఆర్.సి.సి. బిల్డింగ్)

ప్రదేశం: కడప — సం/- అధీకృత అధికారి,
తేది: 23.02.2026 — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu